గోదావరికి వరద.. ముంపులో గ్రామాలు

తోటపల్లిలో నీట మునిగిన జామాయిల్ తోట

వరరామచంద్రాపురం, కూనవరం, ఎటపాక, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో గోదావరి, శబరి గట్లు దాటుతుంటే.. పరివాహక గ్రామాల ప్రజలకు కంటిపై కునుకుండటం లేదు. ఇళ్లలోని సామగ్రిని ముందుగా ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక గుడారాల్లోకి చేరుస్తున్నారు. చింతూరు ఐటీడీఏ నుంచి వరద సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తూ అధికార యంత్రాంగం స్థానికులకు అప్రమత్తం చేస్తోంది. సహాయక చర్యలకు బోట్లు, మరపడవలను సిద్ధం చేసింది. కూనవరంలో పాత మసీదు, శివాలయం వీధుల వరకు వరద నీరు రావడంతో సామగ్రిని మెరక ప్రాంతాలకు తరలించారు.

భద్రాచలం వద్ద 37.6 అడుగుల నీటిమట్టం

గోదావరి నీటిమట్టం భద్రాచలం వద్ద శుక్రవారం రాత్రి 7 గంటలకు 37.6 అడుగులకు చేరింది. ఎటపాక పరిధిలో గుండాల, నెల్లిపాక, సీతాపురం, గౌరిదేవిపేట, నందిగామ, తోటపల్లి, గన్నవరం, మురుమూరు సమీపంలోని పొలాల్లోకి నీరు చేరింది. కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు సామగ్రిని భద్రాచలం, పాల్వంచ తరలిస్తున్నారు.

ముందస్తు ప్రణాళికతో..: వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ ముందస్తు ప్రణాళికతో యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. ముంపు గ్రామాల ప్రజలకు రెండు రోజులుగా ఆగస్టు నెల రేషన్ బియ్యం డీలర్లతో పంపిణీ చేయించారు. శబరి వంతెన, ముంపులోని కొండ్రాజుపేట రహదారిని అధికారులు పరిశీలించారు.

నిలిచిన పాపికొండల పర్యాటకం

దేవీపట్నం, న్యూస్‌టుడే: గోదావరిలో వరద ఉద్ధృతి పెరుగుతుండటంతో శుక్రవారం నుంచి పాపికొండల విహారయాత్ర పూర్తిగా నిలిచిపోయింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద 30 మీటర్లకు నీటిమట్టం చేరడంతో పాపికొండల సందర్శనకు వచ్చే బోట్లను నిలిపివేసినట్లు జల వనరుల శాఖ ఏఈ భాస్కర్ ప్రకటించారు. గండి పోశమ్మ ఆలయం వద్ద 15 బోట్లను నిర్వాహకులు ఒడ్డుకు చేర్చారు. శని, ఆదివారాలు ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకున్న వారికి సమాచారం ఇచ్చినట్లు చెప్పారు.

మురిపించిన మంచు అందాలు

మన్యంలో మంచు అందాలు చూపరులను ఇట్టే ఆకర్షిస్తున్నాయి. పాడేరు శివారులోని వంజంగి, జీడిపగడ పరిసరాల్లో సముద్ర మట్టానికి 3600 అడుగుల ఎత్తులో ఉన్న కొండల్లో శుక్రవారం పట్టపగలే మంచు కమ్ముకుంది. పచ్చని కొండల నడుమ హిమ సోయగాలు, మేఘమాలికలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్నాయి. మన్యం అందాలను వీక్షించేందుకు పర్యాటకులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. – న్యూస్‌టుడే, పాడేరు పట్టణం

ఆగని ఇసుక అక్రమ తవ్వకాలు

చాపరాయి గెడ్డలో ఇసుక తవ్వుతున్న పొక్లెయిన్

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో గిరిజన గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణం జరుగుతోంది. పెదపాడు, కోసంగి గ్రామాలకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు దక్కించుకున్న గుత్తేదారు నిబంధనలకు విరుద్ధంగా చాపరాయి గెడ్డలో పొక్లెయిన్‌తో ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో గెడ్డ ప్రమాదకరంగా మారింది. ఇసుక తవ్వకాల వల్ల గెడ్డ మరింత లోతుగా మారే ప్రమాదముందని గిరిజనులు చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి తవ్వకాలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మండలానికి వంద గోకులాలు

విజన్2047 సమీక్షలో మంత్రి సంధ్యారాణి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ అభిషేక్, ఎమ్మెల్యే శిరీషాదేవి, కిడారి శ్రావణ్‌కుమార్, దొన్నుదొర

పాడేరు, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా మండలానికి వంద గోకులాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి, గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదేశించారు. కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర విజన్- 2047, పీ-4పై కలెక్టర్ దినేష్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. 2029 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించేలా రూపొందించిన ప్రణాళికలపై చర్చించారు. మంత్రి మాట్లాడుతూ.. బంగారు కుటుంబం - మార్గదర్శి కార్యక్రమంలో ఉన్నత ఆశయాలున్న వారంతా భాగస్వాములు కావాలని కోరారు. గిరిజనుల అభ్యున్నతికి ఐటీడీఏ రాయితీలు అందజేయాలని, సేంద్రియ పంటల సాగుపై దృష్టిసారించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రతి ఒక్కరికీ వైద్యం అందేలా ఆసుపత్రుల్లో వైద్యులతోపాటు పరికరాలు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. పీ-4లో భాగంగా పది కుటుంబాలను దత్తత తీసుకోనున్నట్లు ప్రకటించారు. అనంతరం పీ-4 గోడప్రతులను ఆవిష్కరించారు. ఎస్పీ అమిత్‌బర్దార్, సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి, సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, డీఎఫ్‌వో సందీప్‌రెడ్డి, జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర, ఇన్‌ఛార్జి డీఆర్వో లోకేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి నంద్, జిల్లా ఉద్యానాధికారి రమేష్‌కుమార్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు, డ్వామా పీడీ విద్యాసాగర్, డీఎంహెచ్‌వో విశ్వేశ్వర రావునాయుడు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమలతాదేవి పాల్గొన్నారు.

‘మీకోసం’కు 128 వినతులు

పాడేరు, న్యూస్‌టుడే: టోల్‌ఫ్రీ నంబర్ 1100కు కాల్ చేసి మీకోసం వినతుల స్థితిని తెలుసుకోవచ్చని గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక ఉప కలెక్టర్, ఇన్‌ఛార్జి డీఆర్వో లోకేశ్వరరావు చెప్పారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉండగా మంత్రుల పర్యటన నేపథ్యంలో ఆలస్యమైంది. అర్జీదారులు ఎక్కువ మంది రావడంతో ఇన్‌ఛార్జి డీఆర్వో లోకేశ్వరరావు అక్కడకు చేరుకుని 128 వినతులు స్వీకరించారు. జిల్లా సాంఘిక సంక్షేమాధికారి జి.జనార్దనరావు, జిల్లా ట్రెజరీ అధికారి ఆర్.ప్రసాద్‌రావు, జిల్లా ఉద్యానాధికారి రమేష్‌కుమార్‌రావు, డీఎల్‌పీఓ పి.ఎస్.కుమార్, ఎస్ఎం డీఈ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కిల్లోగుడ పీహెచ్‌సీకి జాతీయస్థాయి గుర్తింపు

ఎన్‌క్యూఏఎస్ బృందంతో కిల్లోగుడ పీహెచ్‌సీ సిబ్బంది (పాత చిత్రం)

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: జాతీయ నాణ్యత అంచనా ప్రమాణాలు పాటించి వైద్య సేవలు అందిస్తున్న కిల్లోగుడ పీహెచ్‌సీకి జాతీయ గుర్తింపు వచ్చిందని వైద్యాధికారి నజీబ్ తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో జాతీయస్థాయిలో 84 శాతం గుర్తింపు వచ్చిందన్నారు. గత నెలలో జాతీయ నాణ్యత అంచనా ప్రమాణాల (ఎన్‌క్యూఏఎస్) బృందం ఈ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. సిబ్బంది విధి నిర్వహణ, పరిసరాల శుభ్రత, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశు సంరక్షణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని వైద్యాధికారి పేర్కొన్నారు. జాతీయస్థాయి గుర్తింపుపై వైద్యాధికారిణి కుమార్‌రత్న, సూపర్‌వైజర్లు పుష్ప, జానకి హర్షం వ్యక్తం చేశారు.

దండిగా నిధులు.. అభివృద్ధి పరుగులు

ఉప ముఖ్యమంత్రి చొరవతో రోడ్ల నిర్మాణం

అనంతగిరి, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

కొరపర్తిలో పూర్తయిన సీసీ రోడ్డు

వైకాపా ప్రభుత్వ హయాంలో మన్యం ప్రాంతంలో అభివృద్ధి పనులకు నిధుల మంజూరు పెద్ద ప్రహసనంగా ఉండేది. మంజూరైనా పనులు ఎప్పటికి ప్రారంభమవుతాయో, ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక గిరిజన ప్రాంత అభివృద్ధి పట్టాలెక్కింది. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టిసారించడంతోపాటు అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల్లో పర్యటించి అభివృద్ధి పనులను దండిగా నిధులు మంజూరు చేశారు. పనులు జోరుగా సాగుతుండగా.. కొన్ని పూర్తయ్యాయి.

అడ్డంకులు తొలగడంతో..

అనంతగిరి మండలంలో మంజూరైన రెండు రహదారులు తొలుత అటవీ శాఖ అభ్యంతరాలతో నిలిచిపోయాయి. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మంజూరు చేసిన రహదారులు కావడం, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడంతో అటవీ శాఖ అడ్డంకులు తొలగి పనులు జోరుగా సాగుతున్నాయి. కొరపర్తిలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయింది. పాఠశాల ప్రహరీ పనులు తుది దశకు వచ్చాయి. కొద్దిరోజుల్లో అంగన్‌వాడీ కేంద్రం ప్రహరీ నిర్మాణం పూర్తికానుంది. డుంబ్రిగుడ మండలం పెదపాడుకు రోడ్డు నిర్మాణంలో భాగంగా కల్వర్టు పనులు చేస్తున్నారు.

పెదపాడు రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులు

ఏజెన్సీలో డోలీ మోతలను నివారించేందుకు కూటమి ప్రభుత్వం డోలీరహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబరులో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అనంతగిరి మండలంలో మారుమూలనున్న పినకోట పంచాయతీలో పర్యటించారు. సమిధ నుంచి చింతపాక వరకు రోడ్డు నిర్మాణానికి రూ.16.67 కోట్లు, గుమ్మంతి - రెడ్డిపాలెం రోడ్డుకు రూ.5.86 కోట్ల మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. కొరపర్తిలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.15 లక్షలు, పాఠశాల ప్రహరీకి రూ.10 లక్షలు, అంగన్‌వాడీ కేంద్రం ప్రహరీకి రూ.15 లక్షలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.2.5 లక్షలు మంజూరు చేశారు. ఈ ఏడాది డుంబ్రిగుడ మండలంలో పర్యటించిన ఆయన పెదపాడు రహదారి నిర్మాణానికి రూ.1.85 కోట్లు కేటాయించారు.

కలలోనైనా అనుకోలేదు

పినకోట పంచాయతీ రాచకీలం, దాయర్తి, గుమ్మంతి, చింతపాక గ్రామాలకు రోడ్ల నిర్మాణం జరుగుతుందని కలలోనూ అనుకోలేదు. కొరపర్తిలో అభివృద్ధి పనులు పూర్తి కావడం, రహదారి నిర్మాణ పనులు జోరుగా జరుగుతుండటం ఆనందంగా ఉంది.

– గణేష్, సర్పంచి, పినకోట

ప్రకృతి సిగలో జలసోయగాలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే

మన్యంలో పర్యాటక ప్రాంతాలంటే బొర్రా గుహలు, అరకులోయ, లంబసింగే కాదు.. మారేడుమిల్లి పరిసరాల్లోనూ ఉన్నాయి. ఇక్కడకు వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతుండటంతో పర్యాటకంగా అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రంపచోడవరం ఐటీడీఏ ఆధ్వర్యంలో తొలుత పర్యాటక రంగ అభివృద్ధి ప్రారంభమైంది. ఆ తర్వాత అటవీ శాఖ కమ్యూనిటీ బేస్డ్ ఎకో-టూరిజం (సీబీఈటీ)లో పనులు చేపట్టింది.

★ మారేడుమిల్లిలో వనవిహారి, వాలమూరులో జంగిల్‌స్టార్ నేచర్ క్యాంపు పేర్లతో వసతి కల్పించి రిసార్టులు, కాటేజీలు నిర్మించారు. జలతరంగిణి, అమృతధార జలపాతాలను అభివృద్ధి చేశారు. మారేడుమిల్లి మండలంతోపాటు వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోనూ జలపాతాలున్నాయి. వీటి వల్ల సదుపాయాలు కల్పించి ప్రాచుర్యం కల్పిస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయి.

రమ్మంటున్న ‘రాకోట’

పాతకోట పంచాయతీ రాకోట వద్ద ఎత్తయిన రాళ్లపై నుంచి జాలువారుతూ ఈ జలపాతం సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. మారేడుమిల్లికి 60 కి.మీ. దూరంలో ఉంది.. రహదారి లేకపోవడంతో చేరుకోవడం కొద్దిగా కష్టమే.

‘వలస’.. ఇంత సొగసా..

వలస జలపాతం వద్ద సందర్శకులు

చింతలపూడి పంచాయతీ వలస గ్రామానికి సమీపంలోనే ఈ జలపాతం ఉంది. ఇక్కడకు చేరుకునేందుకు రోడ్డుంది. మారేడుమిల్లి నుంచి వేటుకూరు మీదుగా చింతలపూడి వచ్చి అక్కడ్నుంచి వలస వెళ్లాలి. మారేడుమిల్లికి 20 కి.మీ. దూరం ఉంటుంది. ఇక్కడకు వచ్చే పర్యాటకు సంఖ్య ఇప్పుడిప్పుడే పెరుగుతోంది.

దుంపవలస

మారేడుమిల్లికి 45 కి.మీ. దూరంలో దుంపవలస గ్రామానికి చేరువలో ఈ జలపాతం ఉంది. రోడ్డు వసతి లేదు. సందర్శకులు 4 కి.మీ. కాలినడకన చేరుకోవాల్సి ఉంటుంది. మారేడుమిల్లి నుంచి ట్రావెల్స్ వాహనాలు అందుబాటులో ఉంటాయి.

దుమ్మధారవాడ

చింతలపూడి పంచాయతీ రచ్చవలస సమీపంలో దుమ్మధారవాడ జలపాతం ఉంది. దుమ్మధారవాడ గ్రామం వరకు వాహనాలు వెళ్తాయి. కొండలు ఎక్కితే ఈ జలపాతాన్ని మనసారా వీక్షించొచ్చు. ట్రెక్కింగ్ చేస్తూ కొండలు ఎక్కి జలపాతం అందాలను వీక్షించడం మధురానుభూతిగా నిలిచిపోతుంది.

బాలికల వసతిగృహంలో ప్రవేశాలకు దరఖాస్తు

అరకులోయ, న్యూస్‌టుడే: కంఠబంసుగుడ బాలికల వసతిగృహంలో ప్రవేశాలకు 8, 9 తరగతుల విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మేట్రిన్ ప్రమీలా తెలిపారు. ఆసక్తి ఉన్న బాలికలు సంబంధిత ధ్రువపత్రాలతో వసతిగృహంలో సంప్రదించాలని సూచించారు. విద్యార్థినులకు ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తామన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి..

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇంటర్ బోర్డు జిల్లా అధికారి భీమశంకరరావు శుక్రవారం తెలిపారు. పీజీలో 50 శాతం ఉత్తీర్ణత, బోధన అనుభవం ఉన్న వారు అర్హులన్నారు. పదవీ విరమణ పొందిన ప్రిన్సిపల్స్, జేఎల్స్, స్కూల్ అసిస్టెంట్లు, ప్రొఫెసర్లు దరఖాస్తు చేయవచ్చన్నారు. ఖాళీలు, ఇతర వివరాలకు జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపల్స్‌ను సంప్రదించాలని సూచించారు.

అందుబాటులో తిరుమల లడ్డూ ప్రసాదం

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఐ.పోలవరంలోని గోవిందగిరిపై వేంకటేశ్వరస్వామి ఆలయానికి తితిదే నుంచి లడ్డూ ప్రసాదం వచ్చింది. శనివారం స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఒక్కో లడ్డూ రూ.50కి అందజేయనున్నట్లు గోవిందగిరి సేవా బృందం సమన్వయకర్త వెంకటరామారెడ్డి చెప్పారు. లడ్డూ ప్రసాదం కావాలనుకునే వారు కవర్లు తెచ్చుకోవాలన్నారు.

గంజాయి సమూల నిర్మూలనే లక్ష్యం

మాట్లాడుతున్న ఐజీ రవికృష్ణ

పాడేరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు నడయాడిన మన్యం ప్రాంతానికి గంజాయితో చెడ్డపేరు తీసుకురావొద్దని, సమూలంగా నిర్మూలిద్దామని ఈగల్ విభాగం ఐజీ రవికృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఎస్పీ అమిత్ బర్దార్ ఆధ్వర్యంలో శుక్రవారం ‘చైతన్యం 2025’ అవగాహన కార్యక్రమం ఏర్పాటైంది. హోం మంత్రి అనిత, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

★ ఐజీ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. సాగు, రవాణాకు సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు 1972 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు. గంజాయిని నిర్మూలించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం హోం మంత్రి అనిత అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో గంజాయి విక్రయిస్తున్న 4,700 మందిని గుర్తించామన్నారు.

★ కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పోలీసు, వ్యవసాయ, ఉద్యాన, విద్య, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో గంజాయి సాగును నిర్మూలించామన్నారు. రానున్న మూడు, నాలుగేళ్లలో లక్ష ఎకరాల్లో కాఫీ సాగును విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.

★ ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్ల సహాయంతో 93 ఎకరాల్లో గంజాయి సాగును గుర్తించినట్లు చెప్పారు. 325 కుటుంబాలను గుర్తించి ప్రత్యామ్నాయ పంటలు పండించేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒడిశా నుంచి గంజాయి రవాణా జరగకుండా కట్టడి చేస్తామన్నారు.

★ కార్యక్రమంలో భాగంగా మంత్రులు అనిత, సంధ్యారాణి రైతులకు మొక్కలు, రాగి విత్తనాలు పంపిణీ చేశారు. రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి, జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, విజయనగరం రీజియన్ ఆర్టీసీ ఛైర్మన్ దొన్నుదొర, సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, డీఎఫ్ఓ సందీప్‌రెడ్డి, అదనపు ఎస్పీ ధీరజ్, ఈగల్ ఎస్పీ కె.నగేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జనసేన నాయకులు గంగులయ్య, ఏపీవో వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ విద్యాసాగర్, జిల్లా వ్యవసాయాధికారి నంద్ పాల్గొన్నారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు పద్మశాలి అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' పద్మశాలి అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జులై 12న), రేపు(ఆదివారం, జులై 13న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 9154918858, 8008001686 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

బూరుగ చేరుకున్న బియ్యం

బియ్యం దించుతున్న కూలీలు

అనంతగిరి మండలంలో మారుమూలనున్న రొంపల్లి పంచాయతీ బూరుగ, చినకోనెల గ్రామాల గిరిజనులు ఇప్పటివరకు 16 కిలోమీటర్ల దూరంలోని రొంపల్లి వెళ్లి ఉచిత బియ్యం తీసుకునేవారు. అడవి దారిలో కాలినడకన వెళ్లి రేషన్ పొందాల్సిన పరిస్థితి ఉండేది. ఆయా గ్రామాల గిరిజనుల కష్టాలను తెలుసుకున్న పౌర సరఫరా శాఖ అధికారులు.. అక్కడ రేషన్ పంపిణీ చేసేందుకు వాహనాన్ని సమకూర్చారు. ఉచిత రేషన్ బియ్యం గ్రామానికే చేరడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. వార్డు సభ్యుడు అప్పలరాజు, అధికారులకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. – న్యూస్‌టుడే, అనంతగిరి/ గ్రామీణం

రైతు సేవా కేంద్రాల్లో అర్హుల జాబితా

గంగవరం: అన్నదాతా సుఖీభవ అర్హుల జాబితాను ఆయా రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయాధికారి కె.విశ్వనాథ్ శుక్రవారం తెలిపారు. అర్హులై జాబితాలో పేర్లు లేకుంటే 13వ తేదీలోపు అర్జీ పెట్టుకోవాలని సూచించారు. దానికోసం రైతు సేవాకేంద్రాల్లో వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు తీపికబురు

రవాణా, సహాయకుడి భత్యాల పెంపు

నర్సీపట్నం, అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. చదువునేందుకు మరింత ఊతమిచ్చేలా ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న భత్యాల సొమ్మును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇన్నాళ్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల దుస్థితిని చూసి చలించిన ప్రభుత్వం రవాణా ఛార్జీలతో దివ్యాంగులకు సహాయకుడి భత్యాన్ని రెట్టింపు చేసింది.

మడకపాలెం నుంచి 5 కి.మీ. దూరంలోనున్న తారకరామా కాలనీ జడ్పీ పాఠశాలకు నుంచి వస్తున్న విద్యార్థులు

● సమగ్ర శిక్షా అభియాన్ 2006లో అమలులోకి రాగా, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాటి నుంచి భత్యాలు చెల్లిస్తున్నారు. ఆరంభంలో ఈ మొత్తం నెలకు రూ.250 ఉండేది. అనంతరం రూ.50 పెంచి రూ.300 చేశారు. ఆ తర్వాత ఇప్పటి వరకు పైసా పెంచలేదు. వైకాపా సర్కారు ఐదేళ్లలో దివ్యాంగ విద్యార్థుల ఇబ్బందులపై దృష్టిసారించనే లేదు.

● వీరంతా ఎక్కడికైనా వెళ్లాలంటే ఎవరో ఒకరి సాయం తప్పనిసరి. ఇంటి నుంచి భవిత కేంద్రానికి నెలంతా వచ్చిపోయేందుకు రూ.300తో సరిపోని పరిస్థితి. నడవలేని స్థితిలో ఉన్న వారి పరిస్థితి మరింత దయనీయం. చక్రాల కుర్చీలకే పరిమితమైన వారికి ఎవరో ఒకరి తోడు అవసరం. విద్యా వ్యవస్థలో చేపట్టిన పలు సంస్కరణల్లో భాగంగా మంత్రి లోకేశ్ దివ్యాంగుల దుస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి చెల్లించే అలవెన్సుల మొత్తం పెంచాలని సమగ్ర శిక్షా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

● దూర ప్రాంతాల నుంచి కాలినడకన వచ్చే విద్యార్థులకూ రవాణా భత్యం చెల్లించనుంది. పాఠశాలకు కిలోమీటరు కంటే ఎక్కువ దూరం నుంచి వచ్చే 1 నుంచి 5 తరగతుల పిల్లలు, 3 కి.మీ కంటే ఎక్కువ దూరంలో నివసిస్తున్న 6, 7, 8 తరగతుల విద్యార్థులు రవాణా భత్యం పొందేందుకు అర్హులు. ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున ఇస్తారు. గతంలో ఏడాదికి ఒకేసారి రవాణా ఛార్జీలు ఇచ్చేవారు. ఇకపై మూడు నెలలకోసారి చొప్పున ఇస్తారు.

● మూడు కిలోమీటర్లకు మించి పాఠశాలలకు సైకిళ్లు, ఆటోలపై వచ్చే వారికి మూడు నెలలకు ఒకసారి రవాణా భత్యంగా రూ.1800 ఇవ్వనున్నారు. జిల్లా వ్యాప్తంగా పది మండలాల్లో 35కిపైగా పాఠశాలల పరిధిలో 714 మందికిపైగా విద్యార్థులు మూడు కిలోమీటర్లు కంటే ఎక్కువ దూరం నుంచి పాఠశాలలకు వస్తున్నట్లు ప్రాథమికంగా అంచనా. వీరిలో అర్హులను గుర్తించి మూడు నెలలకోసారి విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేస్తారు.

● 'ఏళ్ల తరబడి చాలీచాలని భత్యాలతో అవస్థలు పడ్డాం. ఇన్నాళ్లకు మా ఇబ్బందులను కూటమి ప్రభుత్వం గుర్తించింది. వినికిడి లోపంతో బాధపడుతున్న మా అమ్మాయి లీలావతికి ఏడాదిలో సెలవులు పోను పది నెలలకు రూ.3 వేలు రవాణా భత్యంగా వచ్చేది. ఇప్పుడు రూ.6 వేలు కావడం సంతోషంగా ఉంది. డబ్బులు సరిపోక గతంలో ఒక్కోసారి బడికి పంపలేక పోయేవాళ్లం. ఇప్పుడు రోజూ పంపుతా'మని తల్లిదండ్రులు తుట్టా లీలావతి, సింహాచలం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

946 మందికి ప్రయోజనం...

జిల్లాలోని 946 మంది దివ్యాంగ విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది. గత ఏడాది సహాయకుల భత్యం కింద 430 మందికి రూ.3 వేల చొప్పున రూ.12.90 లక్షలు మంజూరయ్యాయి. 516 మందికి రవాణా భత్యం నిమిత్తం రూ.15.48 లక్షలు విడుదలయ్యాయి. ఈ మొత్తం ఇప్పుడు రెట్టింపు అవుతుంది. – జయప్రకాష్, సమగ్ర శిక్షా ఏపీసీ, అనకాపల్లి

సహకారానికి అపకారం చేసిందెవరు?

నిగ్గుతేల్చే పనిలో అధికారులు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

సహకార శాఖలో గత ప్రభుత్వంలో రూ.కోట్లది అక్రమాలు జరిగాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పీఏసీఎస్) నిధులు దారి మళ్లించి మరీ అధికారులు అందులో వాటాలు తీసుకున్నారు. అక్రమాలను బయటపెట్టేందుకు.. తాజాగా జిల్లా కేంద్రం సహకార బ్యాంక్ ఓ కమిటీ వేసింది. ప్రతి సొసైటీకి వెళ్లి నిధులు రికవరీ కాకపోవడానికి కారణాలు, ఖాతాదారులను స్వయంగా పిలిపించి అర్హులా కాదా అనేది తేల్చుతున్నారు. గత ప్రభుత్వంలో అధికార పార్టీకి వత్తాసు పలికి.. బినామీ రుణాలు వాడేసుకున్న వారి జాబితా త్వరలో బట్టబయలు కానుంది.

ఉమ్మడి జిల్లాలో 32 డీసీసీబీ శాఖలు ఉన్నాయి. వీటి పరిధిలో అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో 98 సహకార సంఘాలు, 320 'బీ' కేటగిరీ సొసైటీలున్నాయి. గత ప్రభుత్వ పాలనలో సుమారు రూ.40 కోట్ల నిధులు దారిమళ్లాయని డీసీసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సొసైటీల్లో ఖాతా ఉన్న వారికి అడ్డగోలుగా రుణాలు మంజూరు చేశారు. వీటితో ఏమైనా యూనిట్లు ఏర్పాటు చేశారా అంటే లేదు. వాయిదాల్లో రుణం చెల్లించాల్సి ఉన్నా.. స్థానిక నేతల సిఫార్సులతో వాయిదా వేస్తూ వచ్చారు. రుణాలు తీసుకున్న.. ఎగవేసిన వారి లెక్కలు తేల్చేందుకు ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. ముగ్గురు అధికారులతో డీసీసీబీ కమిటీ వేసింది. వీరు బోగస్ రుణాలు, అర్హులు, అనర్హుల వివరాలు సేకరిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో తనిఖీలు చేసి తుది నివేదిక తయారు చేస్తారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపైనా చర్యలు తీసుకున్నారు.

ఈ కేంద్రాల్లోనే అవకతవకలు...

రోలుగుంట మండలం జానకీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బినామీ రుణాల పేరుతో రూ.కోటికి పైగా అక్రమాలు జరిగాయి. ముఖ్య కార్యనిర్వాహణాధికారి స్వాహా చేశారని రైతులు భారీగా ఫిర్యాదులు చేశారు. ఇక్కడ గతంలో ఎలమంచిలి డివిజనల్ సహకార శాఖ అధికారి ప్రాథమిక విచారణ నిర్వహించారు. రూ.1.77 కోట్లు లెక్క కుదరలేదు.

✦ మాకవరపాలెం సొసైటీలో బినామీ పేరిట గతంలో భారీగా రుణాలు మంజూరు చేశారు. అప్పట్లో కలెక్టర్‌కు కూడా నేరుగా ఫిర్యాదులు చేశారు. ఇక్కడ సహా రైతులు ఫిర్యాదు చేశారు. ఇవే కాదు.. నర్సీపట్నం, పాయకరావుపేట, మాడుగుల, ఎలమంచిలి, చోడవరం సంఘాల్లోనూ భారీగా అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.

విచారించి చర్యలు తీసుకుంటాం...

ప్రతి సహకార సంఘంలో జరిగిన అవకతవకలను గుర్తించాం. దీనిపై జిల్లా కేంద్రం సహకార బ్యాంకు అధికారి, మరో ముగ్గురితో ఓ కమిటీ వేశాం. గతంలో ఫిర్యాదులు వచ్చిన సంఘాల్లో తనిఖీలు ముందు ప్రారంభించారు. అన్నింటిలోనూ తనిఖీలు చేస్తాం. బినామీ, అనర్హుల జాబితా తయారు చేస్తాం. దానికి అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటాం. – కోన తాతారావు, డీసీసీబీ ఛైర్మన్

హామీల అమలుతో రాష్ట్రంలో సుపరిపాలన

నక్కలపుట్టులో పథకాలు వివరిస్తున్న మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి, గిడ్డి ఈశ్వరి

పాడేరు, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసి, రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నామని జిల్లా ఇన్‌ఛార్జి, గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. పాడేరు మండలం నక్కలపుట్టు గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈనెల 21వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కలిపి రూ.7 వేలు అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధిదారులకు అందించనున్నట్లు చెప్పారు. వచ్చే నెల 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజనుల అభ్యున్నతికి నిత్యకృషితో పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా అల్లూరి జిల్లాకు నిధులు మంజూరు చేశారని చెప్పారు. ప్రధాన రహదారి పక్కన ఓ చిరువ్యాపారి వద్దకు వెళ్లి రూ.500 చెల్లించి గారెలు కొన్నారు. జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఎంవీవీ ప్రసాద్, ఎంపీపీ రత్నకుమారి, సర్పంచి శ్రీలక్ష్మి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శబరి వంతెన వద్ద సహాయక చర్యలకు సిద్ధంగా బోట్లు

గోదావరిలో నీట మునిగిన గండిపోశమ్మ ఆలయం

ముంచుకొస్తున్న ముప్పు

మోదకొండమ్మ సన్నిధిలో మంత్రి అనిత

మోదకొండమ్మకు పూజలు చేస్తున్న హోం మంత్రి అనిత

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లా పర్యటనకు వచ్చిన హోంమంత్రి వంగలపూడి అనితకు పాడేరులో కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పాడేరు మోదకొండమ్మ అమ్మవారిని మంత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాన్ని అర్చకులు, అధికారులు అందించారు.

మధ్యాహ్న భోజనం వికటించి 21 మంది విద్యార్థులకు అస్వస్థత

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

ఎటపాక, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన గొరిదేపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చోటుచేసుకుంది. ఉపాధ్యాయులు, వైద్యాధికారి తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం విద్యార్థులకు పులిహోర, టమాటా పప్పు వడ్డించారు. ప్రతి రోజులాగా మొత్తం 122 విద్యార్థులు మంది భోజనం తిన్నారు. వారిలో 21 మందికి కడుపులో నొప్పి రావడంతో సమీపంలోని గొరిదేపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉపాధ్యాయులు తీసుకెళ్లారు. వైద్యాధికారి దేవ్‌నాగ్, సిబ్బంది వీరికి చికిత్స అందించారు. మాట్లాడుతూ మధ్యాహ్నం వండిన అన్నం సరిగా ఉడకనందునే 21 మంది చిన్నపిల్లలకు అరగక కడుపునొప్పితో అస్వస్థతకు గురయ్యారని వైద్యాధికారి తెలిపారు. వారిలో ముగ్గురికి వాంతులు కావడంతో సెలైన్లు ఎక్కించి చికిత్స అందించామని, ప్రస్తుతం అందరినీ డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎంఈఓ సరియం రాజులు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం సరిగ్గా ఉడకపోవడంతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారన్నారు. అంతా క్షేమంగా ఉన్నారని, ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారన్నారు. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు సెలవులో ఉన్నందున ఆయన వచ్చిన తర్వాత విచారించి వంట మనిషి విషయంలో చర్యలు తీసుకుంటామన్నారు. కాగా ఈ ఘటనపై చింతూరు ఐటీడీఏ పీఓ అపూర్వ భరత్ ఎంఈఓను విచారణకు ఆదేశించారు.

రైతులకు జాఫ్రామొక్కల పంపిణీ

రైతులకు మొక్కలు అందిస్తున్న సెక్షన్ అధికారి మహేష్‌గిరి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గిరిజనులకు ఉచితంగా జాఫ్రా మొక్కలు పంపిణీ చేస్తున్నామని అటవీశాఖ గూడెంకొత్తవీధి సెక్షన్ అధికారి మహేష్‌గిరి తెలిపారు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గూడెంకొలనీలో ఉపాధిహామీ నర్సరీలో 50 వేల జాఫ్రా మొక్కలు సిద్ధం చేశామన్నారు. వీటిని రైతులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. రైతులు ఆధార్, భూమి పట్టా నకలు అందించాలని పేర్కొన్నారు. అటవీ సిబ్బంది గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో భారీ విజయమే లక్ష్యం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తెదేపా జెండా రెపరెపలాడాలని ఆ పార్టీ రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు కొల్లాభిలాష్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాజవొమ్మంగిలో శుక్రవారం తెదేపా బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ఏఎంసీ ఛైర్మన్ ఎల్.లక్ష్మణరావు, మండల తెదేపా అధ్యక్షుడు పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి కేవీ, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శివరామచంద్రరాజు, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నారాయణ స్వామి, ఆర్డీటీల మండల పరిశీలకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: రాష్ట్రంలో కూటమి పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కేవీ అన్నారు. దూసరపాము పంచాయతీలోని 80, 81 బూత్‌ల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ, కూటమి నాయకులు శ్రీనివాస్, బాజీ, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ యాదవ్

పోలవరం పునరావాస ప్యాకేజీ ఒకేసారి చెల్లించాలి

చింతూరు, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ తాజా అంచనాలతో ఒకేసారి చెల్లించాలని, ఈ ప్రాంతంలోని పీవీటీజీల ఆవాసాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎర్రంపేటలో శుక్రవారం మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు నివాసాలు ఖాళీ చేసే నాటికి కటాఫ్ డేట్ లేకుండా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందజేయాలన్నారు. ముంపు మండలాలను ఒకే కాంటూరుగా ప్రకటించి పరిహారం చెల్లించాలని కోరారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరావు, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం

గోతులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం రాయితీల ద్వారా ప్రోత్సాహం అందిస్తోందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. దామనాపల్లిలో ఉద్యాన పంటల సాగు, ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఉద్యాన పంటల సాగుతో అదనపు ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచి రామకృష్ణ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జీకేవీధి ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. జనన ధ్రువపత్రం లేని పిల్లలకు ఆధార్ నమోదుపై అవగాహన కల్పించారు.

నిలిచిన నీటి సరఫరా

దేవీపట్నం, న్యూస్‌టుడే: సత్యసాయి పథకం నుంచి నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. 19 నెలలుగా తమకు వేతన బకాయిలు విడుదల కాకపోవడంతో మంగళవారం నుంచి సత్యసాయి కార్మికులంతా సమ్మెచేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేవీపట్నం మండలంలో దాదాపు 25 గ్రామాలకు సత్యసాయి రక్షిత తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో నిర్వాసితులు సైతం తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. గోకవరం మండలం కృష్ణునిపాలెం ఆర్ అండ్ఆర్ పునరావాస కాలనీలో పోలవరం నిర్వాసితులు తాగునీటి పైపులో నుంచి వచ్చే కొద్దిపాటి నీటిని తెచ్చుకుంటున్నామని చెబుతున్నారు. అధికారులు సత్యసాయి కార్మికుల బకాయిలను విడుదల చేసి ప్రజల తాగునీటి ఇక్కట్లును తీర్చాలని కోరుతున్నారు

రోగులకు మెరుగైన వైద్యసేవలు

ఏరియా ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న పీవో సింహాచలం

రంపచోడవరం: ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఐటీడీఏ పీవో సింహాచలం ఆదేశించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పీవో సింహాచలం మాట్లాడుతూ జ్వరాలతో వచ్చిన రోగులకు వెంటనే రక్తపరీక్షలను చేసి వైద్యం అందించి మందులు అందజేయాలన్నారు. వార్డుల్లో ఎంతమంది రోగులు.. గర్భిణులు, బాలింతలు ఉన్నారని వైద్యులను పీవో ఆరా తీశారు. సీజనల్ వ్యాధులకు మందులు సిద్ధం ఉంచుకోవాలన్నారు. లేని మందులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం పెదగెద్దాడలో ఏకలవ్య పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను పీవో పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

సమన్వయంతో సమస్యల పరిష్కారం

గంగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు అధికారులు, సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం మాట్లాడుతూ రహదార్లు, గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తామన్నారు. రైతులకు కోతలు లేకుండా తొమ్మిది గంటలు సరఫరా చేయాలని కోఆప్షన్ సభ్యుడు ప్రభాకరావు కోరారు. తమ పంచాయతీల్లో సమస్యలను ఆయా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ప్రస్తావించగా ఎంపీడీవో లక్ష్మణరావు, తహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. మండలంలో మొత్తం 29 అభివృద్ధి పనులకు తీర్మానాలు ప్రవేశపెట్టామన్నారు. వైస్ ఎంపీపీ గంగాదేవి, ఎంఈవో మల్లేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, నీతి అయోగ్య ప్రతినిధి హేమమాధురి, ఇన్‌ఛార్జి డీఎల్‌పీవో నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత

పట్టుకున్న బియ్యం బస్తాలతో తహసీల్దార్, వీఆర్వో

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: బడదనాంపల్లి పంచాయతీ చినరేలంగిపాడులో ఒకరి ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని శుక్రవారం పట్టుకున్నట్లు తహసీల్దార్ ఎ.సత్యనారాయణ తెలిపారు. రెవెన్యూ అధికారులకు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా దాదాపు 34 బస్తాల్లో నిల్వ ఉంచిన 1,548 కేజీల బియ్యం పట్టుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని జడ్డంగి ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించామన్నారు. కార్యక్రమంలో వీఆర్వో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శాకంబరి వేడుకలు 14న

పాడేరు పట్టణం: స్థానిక ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో కొలువుదీరిన రాజరాజేశ్వరి అమ్మవారిని ఈనెల 14న శాకంబరిగా అలంకరించనున్నట్లు ఆధ్యాత్మిక బృంద సభ్యులు వెంకటరత్నం తెలిపారు. ఈ వేడుకలకు భక్తులంతా తరలిరావాలన్నారు. శుక్రవారం ఉదయం ఉమానీలకంఠేశ్వరుని జైమహావిభోశ్రీ స్వామి దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక బృంద సభ్యులు రత్నం, సోమరాజు, వెంకటరమణ ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి సత్కరించారు.

స్వామికి చిత్రపటం అందిస్తున్న సభ్యులు

అర్థమయ్యేలా బోధన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించాలని, నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో-2 సూరయ్యరెడ్డి అన్నారు. కన్నయ్యమ్మపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం బోధించాలని, మెనూ ప్రకారం ఆహారం అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు.

డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు కామాఖ్య ఆర్గనైజేషన్, కొకరో కాఫీ సంస్థల ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కళాశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ చలపతిరావు, కళాశాల హెల్త్ ఎడ్యుకేటర్ రక్షిత, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. కళాశాలలో అంతర్జాతీయ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

వైజాగ్ సర్కిల్ ఆఫీస్ : డి.నెం.9-13-45/2/8/1, 8వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 0891-2526467, సెల్: 6374137780, ఇ-మెయిల్: covizaggad@pnb.co.in

బ్యాంకు కొరకు ఆవరణ కావలెను

మా బ్రాంచి కార్యాలయము నూతనముగా ఈ దిగువ ప్రదేశము నందు లీజు ప్రాతిపదికపై ఏర్పాటు చేయుటకు చట్టబద్ధ అధికారులచే తగిన అనుమతులతో ఉన్న బాగుగా నిర్మించబడిన వ్యాపార ఆవరణ కొరకు వెంటనే స్వాధీనత చేసికొనుటకు కావలెను. అట్టి ఆవరణ క్రింది అంతస్తు లేదా లిఫ్ట్ సదుపాయంతో గల మొదటి అంతస్తు ప్రాధాన్యత కలిగి తగినంత పార్కింగ్ స్థలము, అక్కడే ఎ.టి.ఎమ్. ఏర్పాటు చేయు సౌకర్యము, 3 ఫేజ్ విద్యుత్ కనెక్షన్ 20 కె.వి.ఎ లోడ్ సామర్థ్యముతో ఉండవలెను.

వ.నెం.	ప్రదేశం	జిల్లా	కార్పెట్ ఏరియా* (చ॥అ॥లలో)
1	పాడేరు	అల్లూరి సీతారామరాజు	1280 నుండి 1700 చ॥అ॥లు

సదరు ఆస్తి యొక్క స్పష్టమైన హక్కు గల భూమి యజమానులు పూర్తి నోటిఫికేషన్ యొక్క వివరముల కొరకు మరియు సంబంధిత నమూనా దరఖాస్తు కొరకు మా వెబ్‌సైట్ www.pnbindia.in ను దర్శించండి. అప్లికేషన్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ ఆఫీస్, 8వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ప్లాజా, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం–530003 వద్ద తేది: 25-07-2025 సా॥ 04.00 గం॥ల వరకు మా సర్కిల్ ఆఫీస్ వద్ద కూడా లభించును. దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరి తేది.25.07.2025, సాయంత్రం 5.00 గం॥లలోగా సమర్పించవలెను. నియమనిబంధనలలో ఏవైనా తదుపరి మార్పుల కొరకు దయచేసి www.pnbindia.in దర్శించండి.

బ్యాంక్ ఎటువంటి బ్రోకరేజ్ చెల్లించదు. ఎటువంటి కారణం తెలుపకుండానే ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను తన స్వంత అభీష్టానుసారం అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంకుకు కలదు.

తేది: 11-07-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- సర్కిల్ హెడ్, వైజాగ్ సర్కిల్

కడుపునొప్పితో బాలింత మృతి

కొయ్యూరు, న్యూస్‌టుడే: మూలపేట పంచాయతీ జాజులబంద గ్రామానికి చెందిన బాలింత **ముర్రి కావ్య** (25) కడుపునొప్పితో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం.. నెల రోజుల కిందట ఆమెకు బాబు పుట్టాడు. ఆ తర్వాత తరచూ ఆమె కడుపునొప్పితో బాధపడుతోంది. భర్త కామేశ్వరరావు ఇటీవల డౌనూరు పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడినుంచి మెరుగైన వైద్యం నిమిత్తం నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు స్కానింగ్ చేస్తామని చెప్పి.. సెలైన్ బాటిల్ పెట్టి పంపించేశారని, ఆసుపత్రుల్లో వైద్యులు సరిగా స్పందించడం లేదని మృతురాలి భర్త ఆవేదన వ్యక్తం చేశారు. జాజులబంద రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు మధ్యలో నిలిచిపోవడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని అక్కడి గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డోలీమోతతో ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకులోయ అందాలు తిలకించేందుకు వచ్చిన కొత్త జంట రోడ్డు ప్రమాదానికి గురైంది. స్థానికుల వివరాల ప్రకారం.. విశాఖపట్నంలోని గాజువాకకు చెందిన పల్లవి దంపతులు శుక్రవారం బైకుపై అరకులోయ వచ్చారు. చాపరాయి జలవిహారిని తిలకించేందుకు అరకు నుంచి బయలుదేరారు. మార్గమధ్యలోని పంతలచింత మలుపులో కుక్క అడ్డుగా రావడంతో బైకు అదుపుతప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో దంపతులకు గాయాలయ్యాయి. పల్లవి తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతుండగా ప్రైవేటు వాహనంలో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

గాయపడిన దంపతులు

దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

చింతూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చట్టీ గ్రామంలో పోలీసులు కిరాణా దుకాణాలు, హోటళ్లు, పాన్‌షాపుల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఎస్సై రమేష్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు, మత్తు పానీయాలు విక్రయిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని వ్యాపారులను హెచ్చరించారు.

చట్టీలోని కిరాణా దుకాణాన్ని తనిఖీ పోలీసులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	81	70
లైవ్	103	90
డ్రెస్డ్	149	150
స్కిన్‌లెస్	170	160

(c) eenadu

కేసుల రాజీ మార్గం ఉత్తమం

అరకులోయ, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి న్యాయస్థానాల్లో నలుగుతున్న కేసులను రాజీ చేసుకొని మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోవచ్చని అరకులోయ ప్రథమశ్రేణి న్యాయస్థానం ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రాము అన్నారు. అరకులోయలో శుక్రవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మధ్యవర్తిత్వం- దేశం కోసం అన్న కార్యక్రమంలో భాగంగా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమేష్, న్యాయసేవాధికార సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టామని రంపచోడవరం ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ కోర్టు మేజిస్ట్రేట్, న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ ఎం.మురళి గంగాధరరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కోర్టులో 'మీడియేషన్ ఫర్ ద నేషన్ వన్ వీక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్' కార్యక్రమం నిర్వహించారు. న్యాయవాదులు, పోలీసులు, పారాలీగల్ వాలంటీర్లు రంపచోడవరంలో ర్యాలీ చేశారు. మెజిస్ట్రేట్ మురళి గంగాధరరావు మాట్లాడుతూ ఈ నెల 16వరకు ఈ కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భగవాన్, న్యాయవాదులు శ్రీనివాసరావు, వీరబాబు, జిలాని, సత్యనారాయణ, గౌరీశంకర్ పాల్గొన్నారు.

రంపచోడవరం ర్యాలీలో మేజిస్ట్రేట్ మురళీగంగాధరరావు, న్యాయవాదులు

అరకులోయలో అవగాహన కల్పిస్తున్న న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులు

టైఫాయిడ్ పరీక్షా.. పాడేరు వెళ్లండి!

జి.మాడుగుల, న్యూస్‌టుడే: గత నెలలో పెదబయలు మండలం లింగేటికి చెందిన సి.కాసులు తీవ్ర జ్వరం, తలనొప్పి, దగ్గు, జలుబుతో జి.మాడుగుల ఆసుపత్రికి వెళ్లింది. మలేరియా పరీక్ష చేసి మందులు ఇచ్చారు. జ్వరం తగ్గకపోతే టైఫాయిడ్ పరీక్ష చేసుకోవాలని, తమ ఆసుపత్రిలో పరికరాలు లేవన్నారు. పాడేరులో లేదా ప్రైవేటు క్లినిక్‌లో చేసుకోమని సిబ్బంది చెప్పారు. మరుసటి రోజు ప్రైవేటు క్లినిక్‌లో డబ్బులు చెల్లించి రక్త పరీక్ష చేయించుకోవాల్సి వచ్చింది... ఈ సమస్య ఈమె ఒక్కరికే కాదు.. జి.మాడుగుల పీహెచ్‌సీకి వచ్చే జ్వర బాధితులందరికీ ఎదురవుతోంది.

★ అసలే ఇది వ్యాధుల కాలం. వర్షాలు కురుస్తుండడంతో తాగునీరు కలుషితమవుతోంది. గిరిజన ప్రజలు వ్యాధులబారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. జ్వర పీడితుల సంఖ్య ఎక్కువ అవుతోంది. ఈ సమయంలో ఆసుపత్రుల్లో అన్నిరకాల రక్త పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉంది. జి.మాడుగుల పీహెచ్‌సీలో మలేరియా రక్త పరీక్ష మాత్రమే చేస్తున్నారు. టైఫాయిడ్‌కు పాడేరు గానీ ప్రైవేటు క్లినిక్‌లను గానీ ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు ప్రైవేటుగా వైద్యం చేయించుకోలేక ఇంటిబాట పడుతున్నారు. మరికొందరు వ్యయప్రయాసాలకు ఓర్చి పాడేరు వెళ్లి వైద్యసేవలు పొందుతున్నారు. రోజూ ఈ ఆసుపత్రికి వచ్చే 60 మందిలో సగానికిపైగా జ్వరాలతో బాధపడుతున్న వారే. దీనికి తగ్గట్లుగా జి.మాడుగుల ఆసుపత్రిలోనే అన్నిరకాల రక్త పరీక్షలు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

జి.మాడుగుల ఆసుపత్రిలో జ్వర బాధితులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు

కిట్లు అందుబాటులోకి తీసుకొస్తాం

జి.మాడుగుల ఆసుపత్రిలో మలేరియా పరీక్ష మాత్రమే చేస్తున్నారు. టైఫాయిడ్ పరీక్ష నిర్వహించడానికి కిట్లు అందుబాటులో లేవు. గోమంగి, గెమ్మెలి పీహెచ్‌సీల పరిధి నుంచి ఇక్కడకు అధిక సంఖ్యలో రోగులు వస్తున్నారు. వారికి ఇబ్బందులు లేకుండా చూస్తాం. ఉన్నతాధికారులతో మాట్లాడి టైఫాయిడ్ కిట్లు అందుబాటులోకి తీసుకొస్తాం.
– కిశోర్, వైద్యాధికారి, జి.మాడుగుల పీహెచ్‌సీ

తేలని జడ్పీ పంచాయితీ

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: 'జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారు. తనకు కేటాయించిన గ్రాంట్లను నచ్చినట్లు మంజూరు చేస్తున్నారు. జడ్పీటీసీ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వడంలేదు' అని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఛైర్‌పర్సన్ మార్పుల్సిందేనని తేల్చి చెప్పారు. వైకాపా అధినేత జగన్‌తో మాట్లాడిస్తే తమ గోడు వినిపించుకుంటామని మూకుమ్మడిగా చెప్పారు. జడ్పీ ఛైర్‌పర్సన్, సభ్యుల మధ్య రచ్చకెక్కిన వివాదం సమసిపోయేలా చేయడంలో వైకాపా అధిష్ఠానం విఫలమయ్యారు. విశాఖపట్నంలో బీచ్ రోడ్డులోని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, ఎమ్మెల్యేలు, వైకాపా జడ్పీటీసీ సభ్యులతో అత్యవసరంగా భేటీ అయ్యారు. సమ్మేళనంలో ఛైర్‌పర్సన్ వ్యవహార శైలిని తప్పు పడుతూ ఆమె తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు మాట్లాడుతూ.. ఛైర్‌పర్సన్ పద్ధతి ఏం బాగోలేదు. ఒక్కొక్కరిని ఒక్కోలా చూస్తున్నారు. గత నాలుగేళ్లలో ఇలా చెప్పుకొనే పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో మేమంతా వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకోవడంతో మీరు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెపై అవిశ్వాసం పెట్టాలని తెలుసుకొనేందుకు సభ్యులను చేతులెత్తమన్నారు. . పరిస్థితి తేలిపోతుందని పార్టీలోని ఓ కీలక నేత పేర్కొన్నారు. బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని ఛైర్‌పర్సన్‌కు సూచించారు. 'కొన్ని రోజులు ఎటువంటి రచ్చ చేయకండి.. నెల తర్వాత అధినేత జగన్ వద్దకు తీసుకెళ్తానని సభ్యులకు సూచించారు. సుమారు మూడు గంటలకుపైగా సమావేశం నిర్వహించిన పంచాయితీ తేలకుండానే ముగిసింది.

కాలువ పనుల్లో జాప్యం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగులలో డ్రైనేజీల నిర్మాణ పనుల్లో జాప్యంపై ప్రజలు మండి పడుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ప్రధాన కూడలి వద్ద నెల రోజుల క్రితం తీసిన గోతులు అసంపూర్తిగా వదిలేశారు. గోతుల్లో నిలువుగా ఇనుప ఊచలు ఏర్పాటుచేశారు. పలువురు ప్రమాదవశాత్తు అందులో పడిపోతున్నారు. గత వారం ఓ వ్యక్తి ఇందులో పడిపోగా.. ఊచ కాలికి గుచ్చుకొని గాయమైంది. దుకాణ సముదాయాలకు దగ్గరగా గొయ్యి తీయడం వల్ల వ్యాపారాలు సాగటం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు వేగవంతం చేయాలని వారు కోరుతున్నారు.

జి.మాడుగుల ప్రధాన కూడలి వద్ద తీసిన గోతి

సచివాలయం ప్రారంభమెప్పుడో?

ఎం.మాకవరం గ్రామ సచివాలయం నిర్మాణం మూడేళ్లుగా చివరి దశలోనే ఉండిపోయింది. పెయింటింగ్‌తోపాటు కొద్దిపాటి పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. వీటిని సత్వరమే పూర్తిచేసి ఈ భవనాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. – కొయ్యూరు, న్యూస్‌టుడే

ఎండిన చెట్టు... పట్టించుకుంటే ఒట్టు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి నుంచి బొదులూరు వెళ్లే ప్రధాన రహదారిలో కొత్తకాలనీ వద్ద ఒక పెద్ద చెట్టు పూర్తిగా ఎండిపోయి ఉంది. దీన్ని తొలగించక పోవడంతో స్థానికులతోపాటు, వాహనదారులు భయపడుతున్నారు. ఇదే మార్గంలో మారేడుమిల్లి, వట్టివాడ, పాములేరు, వేటుకూరు, పుల్లంగి, వాడపల్లి, వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని కానివాడ, చింతలపూడి, బొడ్డగండి, దారగెడ్డ, గుర్తేడు, పాతకోట పంచాయతీల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లాల్సి ఉంది. వీటితో పాటు ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన 'గుడిస', 'దుంపవలస' జలపాతాలకు వెళ్లే పర్యాటకులు రాత్రింబవళ్లు తిరుగుతూనే ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎప్పుడు, ఏమి జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

కల్వర్టుకు కోత.. తప్పని వెత

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కొల్లాపుట్టు పంచాయతీ బిట్రగండ, బలియగుడ ప్రజలను రవాణా కష్టాలు వెంటాడుతున్నాయి. ఇక్కడి గిరిజనులకు శాశ్వత రహదారి కలగానే మిగిలిపోతోంది. బూసిపుట్టు కూడలి నుంచి బిట్రగండ మీదుగా బలియగుడకు రహదారి నిర్మాణానికి రూ.1.49 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించిన గుత్తేదారుడు మట్టిని చదును చేసి కల్వర్టు నిర్మాణాలను చేపట్టారు. రోడ్డు పనులు నిలిచిపోయి ఆరు నెలలు అవుతోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కల్వర్టులు కోతకు గురవ్వగా, రోడ్డు చిత్తడిగా మారింది. గిరిజనులకు కాలిబాటే దిక్కవుతోంది. పనులు పునఃప్రారంభించాలని వారంతా కోరుతున్నారు.

కోతకు గురైన బిట్రగండ కల్వర్టు

అ వీ ఇ వీ

నిందితులపై కేసులు పెట్టాలి

కూనవరం, న్యూస్‌టుడే: కోతులగుట్టలోని కొమరం భీం విగ్రహాన్ని ధ్వంసంచేసి, జగ్గవరం అడ్డురోడ్డు వద్దనున్న జెండాను పీకి పడేసిన వారిపై కేసులు పెట్టాలని ఆదివాసీ జేఏసీ కార్యదర్శి కుంజా అనిల్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఆదివాసీ సమాజంపైన కక్షతోనే ఇలాంటి పనులు చేసిన ద్రోహులకు శిక్షలు తప్పవన్నారు. జోగారావు, ముత్తయ్య, రాంప్రసాద్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని తెదేపా మండలాధ్యక్షుడు పెద్దిరాజు, మండల ప్రధాన కార్యదర్శి కేవీ, పార్టీ అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు శివరామచంద్రరాజు, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ తదితరులు నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్‌ను కోరారు. శుక్రవారం రాజవొమ్మంగికి విచ్చేసిన ఆయనతో నాయకులు మాట్లాడారు. జడ్డంగి అన్నవరం-ఏలేశ్వరం రహదారి మరమ్మతులకు గురవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.

పాఠశాల ఏర్పాటుకు వినతి

కొయ్యూరు, న్యూస్‌టుడే: బూదరాళ్ల పంచాయతీ పిట్టలపాడు గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలని సర్పంచి ముత్యాలమ్మ, వార్డు సభ్యుడు సంజీవ్‌తోపాటు అక్కడి గిరిజనులు కోరారు. ఇక్కడ 40 మంది వరకు బడి ఈడు పిల్లలు ఉన్నారని చెప్పారు. గతంలో తమ గ్రామంలో ఎన్ఆర్ఎస్‌టీసీ కేంద్రం ఉండేదన్నారు. ప్రస్తుతం అది కూడా లేకపోవడంతో చిన్నారులంతా విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై శుక్రవారం పాడేరులో జరిగిన మీకోసం కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావుకు వినతి పత్రం అందించారు.

జి.మాడుగుల, న్యూస్‌టుడే: సింగర్భ పంచాయతీ రచ్చపల్లిలో పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని కోరుతూ తల్లిదండ్రులు శుక్రవారం నిరసన తెలిపారు. శిథిల భవనంలో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువుకుంటున్నారని పేర్కొన్నారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మణరావు, తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు వినతిపత్రమిస్తున్న వార్డు సభ్యుడు సంజీవ్, గ్రామస్థులు

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

మోతుగూడెం, న్యూస్‌టుడే: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని డొంకరాయి సీఆర్పీఎఫ్ బి-42 బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ ఏలుమలై పిలుపునిచ్చారు. డొంకరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సీఆర్పీఎఫ్ క్యాంపు ఆవరణలో శుక్రవారం 'వనమహోత్సవం' కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వాతావరణ సమతుల్యాన్ని కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి మొక్కను నాటి, మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల చేత మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీఆర్పీఎఫ్ అధికారులు, జవాన్లు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: తూటంగిలో శుక్రవారం వన మహోత్సవ ర్యాలీ జరిగింది. సీపీఎఫ్ స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు. సంస్థ ప్రోగ్రాం అధికారిణి నాగమణి, పంచాయతీ కార్యదర్శి హైమావతి, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ అధికారులు అందజేసిన మొక్కలతో డొంకరాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు

తూటంగిలో ర్యాలీ

రోడ్డుపై గుంత పూడ్చివేత

ఎటపాక, న్యూస్‌టుడే: ఎటపాక పోలీస్ స్టేషన్ సమీపంలో రాష్ట్రీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతను శుక్రవారం అధికారులు పూడ్చారు. భద్రాచలం నుంచి ఆంధ్రాలోని ఎటపాక మీదుగా తెలంగాణలోని దుమ్ముగూడెం, చర్ల మండలాలకు ఇసుక రవాణాకు అనేక లారీలు నడుస్తున్న క్రమంలో ఎటపాకలోని పోలీస్‌స్టేషన్ దగ్గరలో కొన్ని రోజుల క్రితం భారీ గుంత ఏర్పడింది. రాత్రి సమయంలో ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఎటపాక పోలీసులు గుంతపడిన ప్రదేశంలో గురువారం రాత్రి బారికేడ్లు ఏర్పాటు చేశారు. స్పందించిన ఇంజినీరింగ్ అధికారులు రోడ్డుపై ఉన్న గుంతను పొక్లెయిన్‌తో పూడ్చారు. గుంతను పూడ్చే సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

ఎటపాక పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డుపై గుంత పూడ్చుతున్న అధికారులు

వ్యవసాయ అధికారి బదిలీ

చింతపల్లి (గ్రామీణం), న్యూస్‌టుడే: చింతపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావును శ్రీకాకుళం జిల్లా రేగిడి బదిలీ చేశారు. ఆయన స్థానంలో గూడెంకొత్తవీధి మండలంలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారి మధుసూదనరావును ప్రభుత్వం నియమించింది.

ఎంఈసీ గ్రూప్ పునఃప్రారంభం

కొయ్యూరు, న్యూస్‌టుడే: కాకరపాడులోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఎంఈసీ గ్రూప్‌ను మూడేళ్ల తర్వాత పునఃప్రారంభించారు. ఈ గ్రూప్‌లో ప్రవేశానికి 35 సీట్లు కేటాయించారని ప్రిన్సిపల్ లక్ష్మణ్ తెలిపారు. ఎస్సీ, బీసీ, ఓసీలకు ఒక్కో సీటు, స్పోర్ట్స్ కోటాలో ఒక సీటు, మిగిలిన సీట్లన్నీ ఎస్టీలకు కేటాయించనున్నట్లు తెలిపారు.

రాయితీపై విత్తనాల పంపిణీ

కూనవరం, న్యూస్‌టుడే: కూటూరులో గిరిపుత్రులకు శుక్రవారం రాయితీపై విత్తనాలు పంపిణీ చేశారు. సర్పంచి వెంకమ్మ మాట్లాడుతూ.. రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యవర్తుల మాటలు నమ్మి నకిలీ విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు. ఏవో రమేశ్, నాగేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి నాగమల్లి పాల్గొన్నారు.

భవనం కారకుండా చర్యలు

స్పందనకు వందనం

ముంచంగిపుట్టు (గ్రామీణం), న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల ఉమ్మడి నిర్వహణలోని మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రం ప్రాజెక్టు ఆసుపత్రి భవనం వర్షానికి కారుతోంది. దీనిపై ఈనెల 11న 'ఈనాడు'లో 'గొడుగు కింద వైద్యం' శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. దీనికి సివిల్ అధికారులు స్పందించారు. ఆసుపత్రి పైకప్పుపై టార్పాలిన్ కప్పారు.

హైడ్రోప్రాజెక్టులతో మన్యానికి నష్టం

అనంతగిరి, న్యూస్‌టుడే: తమ ప్రాంతంలో హైడ్రోప్రాజెక్టు వద్దంటూ పెదకోట, కొండిబకోట గ్రామస్థులు శుక్రవారం రహదారిపై వంటావార్పుతో నిరసన తెలిపారు. ఈ ప్రాజెక్టులతో గిరిజన ప్రాంతాల రూపురేఖలు మారుతాయని, రైవాడకు నీరు అందటం కూడా కష్టతరంగా మారుతుందని చెప్పారు. ప్రభుత్వం వీటి అనుమతులు రద్దు చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. గిరిజన ప్రాంత మనుగడకు విఘాతం కలిగించే ప్రాజెక్టులను రద్దు చేయాలని కోరారు.

రహదారిపై ఆహారం తింటూ గిరిజనుల నిరసన

ఒక రోజు ముందే సంత!

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేటలో ప్రతి శనివారం సంత జరుగుతుంది. రైతులు పండించిన పంటలు, అటవీ ఉత్పత్తులు, వేరుసెనగ, సీమదుంపలు శుక్రవారమే మండల కేంద్రానికి తీసుకొచ్చి విక్రయించారు. మైదాన ప్రాంత వ్యాపారులు మండల కేంద్రానికి చేరుకొని వచ్చిన సరకులను వచ్చినట్లు కొనుగోలు చేశారు. రైతులు శనివారం కంటే శుక్రవారం వచ్చేందుకే ఆసక్తి చూపిస్తున్నారు.

హుకుంపేట తీసుకొచ్చిన వేరుసెనగ బస్తాలు

గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు

అరకులోయ, న్యూస్‌టుడే: గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అరకులోయ సీఐ హిమగిరి హెచ్చరించారు. అరకు రైల్వేస్టేషన్‌లో శుక్రవారం కిరండూల్ పాసింజర్ రైలులో తనిఖీలు చేశారు. ప్రయాణికుల లగేజీలతోపాటు అనుమానాస్పదంగా ఉన్న సంచులను తనిఖీ చేశారు. ఒడిశా నుంచి రైలులో వివిధ ప్రాంతాలకు గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం ఉందన్నారు. రాత్రిపూట నడిచే రైలులోనూ తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్ఐ గోపాలరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైలులో తనిఖీ చేస్తున్న సీఐ హిమగిరి, సిబ్బంది

పాలిటెక్నిక్ కళాశాల రద్దు తగదు

విద్యార్థులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి బాలరాజు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో నెలకొల్పిన పాలిటెక్నిక్ కళాశాల రద్దు ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కోరారు. శుక్రవారం కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. గిరిజన ప్రాంత విద్యార్థులకు వ్యవసాయ విద్య అందించేందుకు 2011 సంవత్సరంలో ఈ కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇందులో ప్రవేశాలు నిలిపివేశారన్నారు. చింతపల్లిలో గతంలో సుమారు 800 ఎకరాల్లో నెలకొల్పిన డెయిరీ ఫారం, పట్టు పరిశ్రమ, పాల డెయిరీ తదితర వాటిని నిర్లక్ష్యం చేశారని చెప్పారు. వీటిని పునరుద్ధరించడం ద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ ఉల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచి చిన్నబ్బాయి, గిరిబాబు, పొట్టయ్య, నాగరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు, న్యూస్‌టుడే: చింతపల్లిలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల రద్దుతో ఈ ప్రాంత విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కారే శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దీనిపై ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం అధికారులు పునరాలోచించాలని కోరారు.

పుల్లంగికి ఆర్టీసీ బస్సు

స్పందనకు వందనం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి మండలంతోపాటు, వై.రామవరం మండలంలోని వందలాది గ్రామాలకు ఆర్టీసీ సేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలంతా ప్రైవేటు వాహనాలపైనే ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. దీనిపై ఈ నెల అయిదున 'ఈనాడు'లో 'సేవలు అరకొర... సమస్యలు కొరకొర...!' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించారు. దీనిలో భాగంగా పుల్లంగి వరకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. ఈ బస్సు గురువారం నుంచి తిరుగుతోంది.

శాకంబరిగా ధారాలమ్మ

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండ ధారాలమ్మ శుక్రవారం భక్తులకు శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. స్థానిక వ్యాపారి అనుమాలశెట్టి శ్రీనివాసరావు అలంకరణకు అవసరమైన కూరగాయలు సమకూర్చారు. భక్తులు అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ జరిగింది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

రేఖపల్లిలో వైద్యులు, సిబ్బంది ప్రదర్శన

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వర్షాకాలంలో డెంగీ, మలేరియా తదితర విషజ్వరాలు ప్రబలే ప్రమాదముందని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని లోతుగెడ్డ పీహెచ్‌సీ వైద్యులు జానకి అన్నారు. శుక్రవారం బందబయలు గ్రామంలో ఫ్రైడే- డ్రైడే నిర్వహించారు. మంచినీటి ట్యాంకర్లను శుభ్రం చేయించారు. పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

★ రెండు కంటే అధికంగా మలేరియా కేసులు నమోదైన గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్నామని మలేరియా సబ్‌యూనిట్ అధికారి బుక్కా చిట్టిబాబు అన్నారు. శుక్రవారం తాజంగిలో దోమల మందు పిచికారీ చేశారు. వసతిగృహాల్లో ఈ పనులు చేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని ఎంపీడీవో ప్రసాదరావు కోరారు. శుక్రవారం గదబపాలెం పంచాయతీలో పర్యటించారు. గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవడంపై పంచాయతీ కార్యదర్శి పి.రామును అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రతతో రోగాలకు దూరంగా ఉండొచ్చన్నారు. సర్పంచి యు.నర్సమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, క్లాప్‌మిత్రలు పాల్గొన్నారు.

బందబయలులో నీటిని శుభ్రం చేస్తున్న సిబ్బంది

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని రేఖపల్లి వైద్యులు అనిల్‌కుమార్ వివరించారు. రేఖపల్లిలో శుక్రవారం వైద్యశాల సిబ్బందితో కలిసి ఆయన ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. దోమల నివారణ, వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, నివారణ చర్యలను వివరించారు. బాల్య వివాహాలు చేసుకోకూడదన్నారు. భద్రకాళి, సీత, శ్రీనివాస్, మంగ, శ్రీవిద్య, ఆశాలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

పాడేరు : 89853 66570, అరకులోయ: 63034 86346
రంపచోడవరం: 94908 77172

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెంలోని మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. –స్థానికులు, రాజేంద్రపాలెం, ✔: మురుగు తొలగిస్తాం. బ్లీచింగ్ చల్లిస్తాం. – కమల, పంచాయతీ కార్యదర్శి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి శివార్ల లోని కొత్తకాలనీలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో ఉపాధ్యాయులతోపాటు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – బాబూరావు, కొత్తకాలనీ, ✔: ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం. – ముత్యాలరావు, ఎంఈవో–2

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎర్రంరెడ్డి నగరంలో డ్రైనేజీ నుంచి మురుగు రహదారిపైకి వస్తోంది. – సీహెచ్ వెంకటరావు, ఎర్రంరెడ్డినగరం, రంపచోడవరం. ✔: మురుగు బయటకు రాకుండా చర్యలు చేపడతాం. – రమేష్ పంచాయతీ కార్యదర్శి, రంపచోడవరం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఏనుగురాయిలో రూ.లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ భవనం నిరుపయోగంగా ఉంది. పంచాయతీ పరిధిలో గిరిజనులు కిలగాడ, ముంచంగిపుట్టు వెళ్లి వైద్యం పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – వెంకటరావు, స్థానికుడు, ✔: భవనంలో కొన్ని పరికరాల అమరిక, విద్యుత్తు సదుపాయం కల్పించాలి. త్వరలో వినియోగంలోకి తెస్తాం. – సూర్యనారాయణమూర్తి, ఎంపీడీఓ, ముంచంగిపుట్టు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో పీహెచ్‌సీ నుంచి విద్యానగర్ వెళ్లే రహదారి గోతులమయంగా ఉంది.
– సత్యనారాయణ,రాజవొమ్మంగి, ✔: సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.
– యాదగిరీశ్వరరావు. ఎంపీడీవో

కాఫీ సొమ్ములు ఇప్పించరూ..

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జీసీసీకి పంట విక్రయించి నాలుగు నెలలవుతున్నా సొమ్ము జమ కాలేదని కొత్తపల్లి గ్రామానికి చెందిన గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. తమ గ్రామం నుంచి 6,200 కేజీల సేంద్రియ కాఫీని జీసీసీకి విక్రయించామన్నారు. దీనికి సంబంధించి రూ. 20 లక్షలకు పైగా నగదు తమకు రావాల్సి ఉందని చెప్పారు. జీసీసీ చింతపల్లి డీఎం గత నెల 30న గ్రామానికి వచ్చి విచారించి.. మూడు రోజుల్లో నగదు వేస్తారని చెప్పారన్నారు. ఇప్పటికీ రాలేదన్నారు. జర్త కృష్ణకాంత్, గుట్ట రామారావు, అన్వేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రసీదులు చూపుతున్న కొత్తపల్లి కాఫీ రైతులు

భార్య హత్య కేసులో భర్త అరెస్టు

అడ్డతీగల, న్యూస్‌టుడే: వంగలమడుగు గ్రామంలో వివాహిత ఎం.విజయకుమారి (45) భర్త చేతిలో హత్యకు గురైంది. ఈ కేసులో నిందితుడైన జోగిదొరను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. మంచంపై నిద్రిస్తున్న భార్యపై కత్తితో దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మరణించిదని పోలీసులు చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ మాట్లాడుతూ.. ప్రపంచంలో జనన, మరణ రేట్ల మధ్య తేడాను వివరించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వీకేటీ మహాలక్ష్మి, అధ్యాపకులు బి.కృష్ణ, మంగమ్మ, డి.రాజుబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: గర్భిణులు ప్రసవ సమయానికి ముందే ఆసుపత్రుల్లో చేరాలని వైద్యాధికారిణి సౌజన్య పేర్కొన్నారు. హుకుంపేటలో ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలున్నాయని చెప్పారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కూనవరంలో..

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా లాగరాయిలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి పావని ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ జనాభా వృద్ధి, మాతృ ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, జనాభా నియంత్రణ తదితర పలు అంశాలకు ప్రపంచ జనాభా దినోత్సవం ఒక వేదిక అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి సత్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

హుకుంపేటలో వైద్య సిబ్బంది మానవహారం

కూనవరం, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రాజీవ్ ఆధ్వర్యంలో గ్రామంలో సిబ్బంది ప్రదర్శన చేశారు. ప్రధాన కూడళ్లలో మానవహారం నిర్వహించి, జనాభా పెరుగుదల, నియంత్రణపై సూచనలు చేశారు. శ్రీనివాస్, సీతమ్మ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

(c) eenadu

విద్యుత్తు సరఫరాలో అంతరాయం రానీయొద్దు

ప్రసంగిస్తున్న పుల్లారెడ్డి, పక్కన రమేష్, రాందాస్, మురళీకృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో అంతరాయం రాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని సెంట్రల్ డిస్కం సీఎండీ పుల్లారెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్తు భవన్‌లో గుంటూరు సర్కిల్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన తొలి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో అంతరాయాలు బాగా తగ్గించాలన్నారు. ఇందుకోసం ముందుగానే నిర్వహణ పనులు చేయాలన్నారు. అవసరమైన సామగ్రి అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోయాయని, కరెంట్ పోయిందని.. ఫిర్యాదులొస్తే సంబంధిత అధికారులు చర్యలు తప్పవన్నారు. ప్రతి ఫీడర్‌లో ఎన్నిసార్లు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందో గణాంకాలు ఉన్నాయన్నారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమావేశంలో డైరెక్టర్లు మురళీకృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు, సీజీఎం ఫైనాన్స్ రాందాస్, ఎస్ఈ రమేష్ పాల్గొన్నారు.
* తెనాలి డివిజన్ పరిధిలో వ్యవసాయ సర్వీసులు ఇవ్వడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని అధికారులను పుల్లారెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికే మంజూరైన సర్వీసులను వెంటనే ఇవ్వాలన్నారు. ఇకనుంచి జాప్యం జరిగితే సహించేది లేదన్నారు.

రెండు పూటలా విద్యార్థుల హాజరు తప్పనిసరి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: వసతి గృహాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల హాజరు తీసుకోవాలని హెచ్‌డబ్ల్యూవోలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి ఆదేశించారు. నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో బీసీ సంక్షేమ వసతి గృహాల అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. మయూరి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రతి హాస్టల్‌లో విద్యార్థుల ప్రవేశాలు నూరు శాతం ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాలలను సందర్శించి. వారికి రావాల్సిన స్కూల్ కిట్లు అందేలా ప్రధానోపాధ్యాయులతో మాట్లాడాలన్నారు. సహాయ బీసీ సంక్షేమాధికారులు.. వారి పరిధిలోని వసతి గృహాలను నెలలో రెండు సార్లు విధిగా తనిఖీ చేసి లోపాలు సరి చేసుకునేలా సిబ్బందికి సూచనలు ఇవ్వాలని స్పష్టం చేశారు.

నగరమా.. నరకమా..!?

● గుంటూరు ట్రాఫిక్.. అదో పద్మవ్యూహం ● చిక్కుకున్నారా... విలవిల్లాడాల్సిందే

ఈనాడు – అమరావతి

9వ తేదీ ఉదయం 9 గంటలు: మాయాబజార్ కూడలి వద్ద..

10 గంటలు: ఆర్టీసీ బస్టాండు ఎదురుగా..

11.20 గంటలు: కార్పొరేషన్ ముందు

ఒక రోజో.. రెండు రోజులో కాదు.. ఉదయం.. సాయంత్రమనీ లేదు.. గుంటూరు నగరంలో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులే. నగరమే ఓ నరకంగా మారిపోయిందంటే అతిశయోక్తి కాదు. పద్మవ్యూహాన్ని తలపిస్తున్న ట్రాఫిక్‌తో జనం కష్టాలు అన్నీఇన్నీ కావు. శంకర్‌విలాస్ పైవంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాక ఈ కష్టాలు మరింతగా పెరిగాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి సూచనలు చేసినా.. అవి కాగితాలకే పరిమితమయ్యాయి. మూడు రోజులపాటు 'ఈనాడు' పరిశీలించగా.. అన్ని కూడళ్లలోనూ ఇబ్బందులు తీవ్రస్థాయిలో కనిపించాయి.

ఇదీ పరిస్థితి..

పాతబస్టాండు సెంటర్: బుడంపాడు మీదుగా పొన్నూరు రోడ్డు నుంచి వచ్చే వాహనాలన్నీ ఈ కూడలి మీదుగానే నగరంలోకొస్తాయి. చాలాకాలంగా ఇక్కడ ట్రాఫిక్ సమస్య పీడిస్తోంది.

బస్టాండు కూడలి: విజయవాడ నుంచి గుంటూరు నగరంలోకి బస్టాండు కూడలి మీదుగానే రావాలి. ఇక్కడ ఆర్టీసీ బస్సులు, ఆటోల రద్దీ ఎక్కువ. అటు చుట్టుగుంట వెళ్లే వాహనాలు, ఇటు కొత్తపేటవైపు వెళ్లాలన్నా.. ఇదే కీలకం. ఇక్కడ రద్దీకి జనం హడలిపోతున్నారు.

ఎంటీబీ సెంటర్ (హిందూ కాలేజీ సెంటర్): నగరంలోని అతి ప్రధాన కూడలి. చుట్టుగుంట, కలెక్టర్ కార్యాలయం, ప్రభుత్వ సమగ్ర వైద్యశాల, రైల్వేస్టేషన్.. ఇలా ఎటు వైపు వెళ్లాలన్నా ఈ కూడలి దాటాల్సిందే. జనానికి అసలు సిసలు నరకం చూపించే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సిబ్బంది కేవలం ఒకరిద్దరే ఉంటున్నారు.

9వ తేదీ ఉదయం 9.20 గంటలు: ఆర్టీసీ బస్టాండు నుంచి ఎన్టీఆర్ కూడలి వైపు నిలిచిన ట్రాఫిక్

అమరావతి రోడ్డు: లాడ్జి సెంటర్ నుంచి నగరాలు వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రోడ్డుకిరువైపులా చిరువ్యాపారులు రోడ్డుపైనే వ్యాపారాలు చేస్తున్నారు. ఎక్కడికక్కడ వాహనాల అడ్డగోలు పార్కింగ్ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి.

అరండల్‌పేట ప్రధాన మార్గం: శంకర్‌విలాస్ కూడలి నుంచి లాడ్జిసెంటర్ వరకు మరీ దారుణంగా ఉంటోంది. అరండల్‌పేట, బ్రాడీపేట వాణిజ్య సముదాయాలకు నెలవు. కొనుగోలుదారుల వాహనాలు, ఆటోలతో రద్దీ ఎక్కువ. సిటీ బస్సులకు రెండువైపులా వెయిటింగ్ పాయింట్స్ ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

కొరిటెపాడు సెంటర్, ఎత్తురోడ్డు సెంటర్, చుట్టుగుంట, లక్ష్మీపురం కూడలి, గుజ్జనగుండ్ల, బృందావన్ గార్డెన్స్.. ఇలా అనేక ప్రాంతాల్లో అవస్థలు తప్పడం లేదు.

ఇలా చేస్తే..

- శంకర్‌విలాస్ పైవంతెన పనుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలను సూచించిన అధికారులు.. నగరమంతటా సూచిక బోర్డుల రూపంలో ప్రదర్శించాలి.
- ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ సిబ్బందిని కేటాయించాలి.
- ప్రధాన కూడళ్లలో పోలీసు సిబ్బంది తక్కువగా ఉంటున్నారు. కొన్నిచోట్లయితే అది లేదు. పోలీసు, కార్పొరేషన్‌వర్గాలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలి.
- శంకర్‌విలాస్ పైవంతెన సహా అనేకచోట్ల రోడ్ల మధ్యన డివైడర్లు లేవు. బారికేడ్లతో అయినా.. తాత్కాలిక ఏర్పాట్లు చేపట్టాలి.

10వ తేదీ ఉదయం 11 గంటలు: హిందూ కళాశాల కూడలిలో ఇలా..

సాయంత్రం 5 గంటలు: శంకర్ విలాస్ పైవంతెనపై ఇలా..

5.30 గంటలు; అమరావతి రోడ్డులో ఆలా ఆసుపత్రి కూడలి వద్ద..

రిటర్నబుల్ ప్లాట్ల సమస్యలు పరిష్కరిస్తాం

రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల రిటర్నబుల్ ప్లాట్ల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. తుళ్లూరులోని ప్రాంతీయ సీఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో భూసమీకరణ, గ్రామకంఠం, వార్షిక కౌలు చెల్లింపులు తదితర సమస్యలపై రైతులు అర్జీలు అందించారు. అదనపు కమిషనర్ రైతుల సమస్యలను తెలుసుకొని అర్జీలు స్వీకరించారు. భూమి వ్యవహారాలు 22, ప్లానింగ్ విభాగం 2, అభివృద్ధి ప్రమోషన్ 1, సామాజిక సంక్షేమం 2, ఇన్‌ఫ్రా 1 మొత్తం 28 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి, తహసీల్దార్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు స్వల్పకాలిక కోర్సుల్లో శిక్షణ

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు పారిశ్రామిక శిక్షణ సంస్థ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం సహాయ సంచాలకుడు సాయివరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన యువత జిల్లా స్థాయి శిక్షణ కేంద్రంలో గాని, 99516 77559 నంబరులో గాని సంప్రదించవచ్చన్నారు.

చెరువు భూమిని చెరబట్టేశారు!

నకిలీ పత్రాలతో బురిడీ

ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – తుళ్లూరు

చెరువుపై కన్నేశారు.. తప్పుడు పత్రాలు సృష్టించారు.. ఎవరికీ అనుమానం రాకుండా పక్క జిల్లాలో రిజిస్ట్రేషన్ చేయించారు.

రాజధాని అమరావతి నిర్మాణం కారణంగా అనూహ్యంగా భూముల విలువ పెరగడంతో దురాశతో కొంతమంది ఆడిన నాటకంపై ఇప్పుడు బయటపడింది.

తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో సర్వే నంబరు 172లో చెరువు ఉంది. దీని విస్తీర్ణం 20.50 ఎకరాలు. దక్షిణ భాగాన సర్వే నంబరు 151 నుంచి 158 వరకు 24.80 ఎకరాల చెరువు పడక (విస్తరించిన ప్రాంతం)గా ఉన్నా ఆర్ఎస్ఆర్‌లో ప్రైవేటు వ్యక్తుల పేర్లతో పట్టాభూమిగానే ఉంది. గత వందేళ్లలో ఎలాంటి క్రయవిక్రయాలు జరగలేదు. ఇందులో రెండు సర్వే నంబర్ల పరిధిలోని కొంత భూమిని కొందరు సాగు చేస్తున్నారు. రైతులు చెరువు నీటిని పంటలకు వాడుకునేవారు. రాజధాని అమరావతి రావడంతో భూముల విలువ భారీగా పెరిగింది. దీంతో కొంత మంది ఈ చెరువుపై కన్నేశారు. పట్టా భూములుగా నమోదై ఉండడంతో 22ఏ జాబితాలో ఈ సర్వే నంబర్లు లేవు.

ఇలా సృష్టించి... : కృష్ణా జిల్లాకు చెందిన ఓ వ్యక్తి.. వడ్డమానుకు చెందిన కొంతమంది కలిసి పక్కా వ్యూహం అమలు చేశారు. చెరువు ఏర్పడకముందు ఎవరికైతే పట్టాలున్నాయో ఆయా కుటుంబాలకు చెందినవారు దాదాపు 60 మంది నుంచి 70 మంది వరకు ఉన్నారు. దీంతో కొందరి పేరు మీద 4.65 ఎకరాల భూమి ఉన్నట్టు తప్పుడు పత్రాలు సృష్టించారు. అక్కడ సాగు చేసుకుంటున్నవారి పేరు మీద కాకుండా.. వేరే వారి పేర్లపై వారి పూర్వీకుల నుంచి భూమి సంక్రమించినట్టు వాటిని తయారు చేశారు. కుటుంబ సభ్యుల ధ్రువపత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, భాగస్వామ్య డీడ్ నకిలీవి సృష్టించి వీటి సహాయంతో ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. అక్కడి అధికారులు మార్కెట్ విలువ సరిచూసుకుని, 22ఏలో లేకపోవడంతో ఆ ప్రక్రియకు ఆమోదం తెలిపారు. గ్రామంలోని రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో అక్రమాల డొంక కదిలింది. వీరు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. విచారణలో వచ్చే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నారు.

బంగారు కుటుంబాల దత్తతకు మార్గదర్శులను గుర్తించండి

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో పీ4 కార్యక్రమం ద్వారా గుర్తించిన 81,264 బంగారు కుటుంబాలకు మార్గదర్శులను గుర్తించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులతో పీ4 సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ బంగారు కుటుంబాల మార్గదర్శులను గుర్తించి వారి అవసరాలు, కావాల్సిన సహాయం చేయాలని కోరారు. ఔత్సాహికులైన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు, విద్యాసంస్థలు, విశ్రాంత ఉద్యోగులు, బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బ్యాంకర్లు, బీమా కంపెనీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ ప్రముఖులను సంప్రదించి బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా గుర్తించాలన్నారు. సమావేశంలో సీపీఓ శేషశ్రీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

నల్లబర్లీ చివరి బేలు వరకు కొనుగోలు చేస్తాం

రైతులు ఆందోళన చెందొద్దు

'న్యూస్‌టుడే'తో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి



న్యూస్‌టుడే–కలెక్టరేట్

నల్లబర్లీ పొగాకు నెలల కిందటే చేతికొచ్చింది.. కొనేవారు లేరు. మండు వేసవిలో కురిసిన వర్షాల నుంచి అష్టకష్టాలు పడి పంటను కాపాడుకున్నారు. విక్రయాల్లేక తల్లడిల్లిన రైతులకు అభయమిస్తూ ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. చివరి బేలు వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ తాటిగుట్ల నరసింహారెడ్డి చెప్పారు. పంటను అమ్మేందుకు రైతులు వివరాలు ఎలా నమోదు చేసుకోవాలి? ఎక్కడకు తీసుకురావాలో 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వివరించారు. విశేషాలు ఆయన మాటల్లోనే....

- సీడబ్ల్యూసీ గుంటూరు, సీడబ్ల్యూసీ పెదకాకాని, సీడబ్ల్యూసీ కాకుమానులో కొనుగోలు కేంద్రాలున్నాయి.
- రైతులు సమీపంలోని గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద సీఎం యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. సీఎం ఐడీ వరుస సంఖ్య వారి ఫోన్ నంబరుకు వస్తుంది. దీనినే రైతు నమోదు సంఖ్య అని కూడా అంటాం. దీని ఆధారంగా ఏ తేదీన, ఎంత మోతాదులో పొగాకును ఎక్కడికి తీసుకురావాలో సంక్షిప్త సందేశం రైతు ఫోనుకు వారం రోజుల ముందుగానే వస్తుంది. ప్రతిరోజూ కొనుగోలు తేదీ వివరాలపై సంక్షిప్త సమాచారం కూడా వస్తుంది. ముందు నమోదు చేసుకున్నవారికి ముందుగా... వరుస క్రమంలో సిస్టం జనరేటెడ్ పద్ధతిలో కొనుగోలు తేదీలు కొనసాగిస్తారు.
- జిల్లాలో 14,390 ఎకరాల్లో నల్లబర్లీ సాగు చేయగా.. 1,57,509 టన్నులు ఉత్పత్తి అయినట్టు అంచనా వేశాం. ఇప్పటివరకు 3,280 మంది రైతులు వివరాలు నమోదు చేసుకున్నారు.
- నల్లబర్లీలో తేమశాతం 20 కన్నా తక్కువగా ఉండేలా చూడాలి. చౌడు భూముల్లో సాగు చేసిన పొగాకు కొనడం లేదు. పండు గుల్ల, ప్లాస్టిక్ వస్తువులు, ఇతర వ్యర్థాలేమీ లేకుండా పొగాకును శుభ్రంగా గ్రేడింగ్ చేసి తీసుకురావాలి.
- ఉత్పత్తి ప్రామాణికంగా మూడు కేంద్రాల్లో రోజుకు 90 టన్నులు కొనుగోలు చేస్తాం. ఇప్పటివరకు 268 మంది రైతులకు కొనుగోలు షెడ్యూల్ వచ్చింది. దీనికి తుది గడువు లేదు. రైతులందరి నుంచి ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.
- కొనుగోలు కేంద్రంలో బయ్యర్ పొగాకు నాణ్యత నిర్ధారిస్తారు. క్వింటాలుకు హెచ్‌డీఆర్ రకానికి రూ.12 వేలు, హెచ్‌డీఎం రకానికి రూ.9 వేలు, హెచ్‌డీఎక్స్ రకానికి రూ.6 వేలుగా ధర నిర్ణయించాం. హెచ్‌డీఆర్ 54, హెచ్‌డీఎం 233, హెచ్‌డీఎక్స్ 250 టన్నులు కొనుగోలు చేశాం.

నెలాఖరున శంకర్‌విలాస్ వంతెన కూల్చివేత

ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు: కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో కీలకమైన శంకర్‌విలాస్ వంతెన కూల్చివేత పనులు ఈ నెలాఖరున ప్రారంభమవుతాయని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు. రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నందున ప్రజలకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో వంతెన నిర్మాణ పనులపై ఆమె అధికారులతో సమీక్షించారు. ప్రత్యామ్నాయంగా గుర్తించిన మార్గాల్లో ట్రయల్‌రన్ నిర్వహించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ట్రాఫిక్ మళ్లింపుపై రూట్‌మ్యాప్‌లతో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రత్యామ్నాయ రూట్లలో మరమ్మతు పనులు, ఆక్రమణల తొలగింపును పూర్తిస్థాయిలో చేపట్టాలని చెప్పారు. విద్యాసంస్థల ప్రారంభం.. ముగింపు సమయాల్లో కాస్త మార్పులు చేసుకునేలా సంబంధిత యాజమాన్యాలతో రవాణాశాఖ అధికారులు చర్చించాలని ఆదేశించారు. వర్షాలకు మూడు వంతెనలు, కంకరగుంట ఆర్‌యూబీ వద్ద నీరు నిల్వ ఉండకుండా అవసరమైన మోటార్లు, జనరేటర్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. సమావేశంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీనివాసమూర్తి, నగరపాలక సంస్థ ఎస్ఈ శివనాగమల్లేశ్వరరావు, సిటీప్లానర్ రాంబాబు, ట్రాఫిక్ సీఐ సింగయ్య, విద్యుత్ శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆయనది సమన్వయం.. ఈయనది అభినయం..!

ఏఎన్‌యూలో నాడు ఉన్నతాధికారి 'గుత్త పెత్తనం'

అడ్డగోలు బిల్లుల వెనుక ప్రధాన పాత్ర

ఈనాడు, అమరావతి

వడ్డించేవాడు మనవాడైతే పంక్తిలో ఎక్కడ కూర్చున్నా ఒకటే అన్నది పాత సామెత..
దోచిపెట్టే వ్యక్తి మనవాడైతే ఏ కుర్చీలో కూర్చున్నా... ఏ స్థాయిలో పని చేసినా.. దోపిడీ మాత్రం పక్కా అన్నది నేటి మాట!

దీనికి నిలువెత్తు నిదర్శనం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆ ఇద్దరు అధికారులు. గతంలో పీజీ కోర్సుల సమన్వయకర్తగా పని చేసిన అధికారికి నాటి ఉన్నతాధికారి అండదండలు పుష్కలంగా ఉండడంతో ఆయన ఆడింది ఆటగా సాగింది. దాని ఖరీదు రూ. 2 కోట్ల పైమాటే. అడ్వాన్సులు, రీకూప్‌మెంట్ బిల్లుల పేరుతో సాగించిన అక్రమాలు.. రోజుల వ్యవధిలో రూ. లక్షల్లో బిల్లులు పెట్టడం.. ఒకే రోజున నాలుగైదు ఓచర్ల మాట కథ నడిపించడం... తెలిసిందే. బరితెగించి మరీ తప్పుడు పనులు చేసినా ఆర్థిక విభాగం ఎందుకు కొర్రీ వేయలేదన్నది ప్రశ్న.

'ఆయనే' కీలకమా..? : నాడు ఉన్నతాధికారిగా పని చేసిన వ్యక్తితో సదరు సమన్వయకర్తకు సత్సంబంధాలు ఉండడం వల్లనే బిల్లుల విషయంలో పట్టించుకోలేదని వర్సిటీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అందుకే ఎంత బిల్లు పెట్టినా.. ఆర్థిక విభాగం కొర్రీలు వేయకపోవడం, ఉన్నతాధికారి ఆమోద ముద్ర వేయడం పరిపాటిగా మారిందని తెలుస్తోంది. సదరు అధికారిని పీజీ కోర్సుల సమన్వయకర్తగా నియమించిన సమయంలోనూ నిబంధనలకు తిలోదకాలివ్వడం గమనార్హం. ఆయన ఒంగోలు పీజీ సెంటర్ ప్రత్యేకాధికారిగా ఉన్నప్పుడు.. ఎంబీఏ విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల తారుమారు వ్యవహారంలో నాటి ఉన్నతాధికారులు విచారణకు ప్రత్యేక కమిటీ వేశారు. ఆయన్ను ప్రత్యేకాధికారి పదవి నుంచి తప్పించాలని, మున్ముందు పరీక్షల అంశానికి సంబంధించి ఎలాంటి బాధ్యతలు అప్పగించొద్దని నివేదికలో స్పష్టం చేసింది. ఇందుకు భిన్నంగా నాటి ఉన్నతాధికారి అండదండలతో అనతికాలంలోనే యూజీ కోర్సుల సమన్వయకర్తగా హోదా దక్కించుకున్నారు. ఇదే తరహాలో బిల్లుల మాయాజాలం చేశారు. అనంతరం పీజీ కోర్సుల సమన్వయకర్త బాధ్యతల్లోనూ అక్రమాలు ఆగలేదు. ప్రస్తుతం విజిలెన్స్ విచారణ ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశం చర్చనీయాంశమైంది.

నీటి నియంత్రణకు లస్కర్లు ఏరీ..?

లాకుల గేట్ల నిర్వహణకు ఇక్కట్లు

దుగ్గిరాల, న్యూస్‌టుడే

కొమ్మమూరు కాలువ గేట్లు

కృష్ణా పశ్చిమ డెల్టాలో లస్కర్ల కొరత ఇక్కడి దయనీయ పరిస్థితికి దర్పణం పడుతోంది. ఈ ప్రభావం నీటి నియంత్రణపై బలంగా పడుతోంది. కనీసం మూడో వంతు కూడా సిబ్బంది లేని పరిస్థితి ఇక్కడ ఉంది. ఆయకట్టు మొత్తానికి దుగ్గిరాల నుంచే నీటి సరఫరా ఉంటుంది. అతి పెద్దదైన కొమ్మమూరు కాలువ, తూర్పు ఛానల్, పశ్చిమ కాలువ, నిజాంపట్నం కాలువ, , రేపల్లె కాలువ అన్నింటిలోనూ వేల ఎకరాల ఆయకట్టు ఉంది. 27 వేల ఎకరాల ఆయకట్టు ఉన్న పెదవడ్లపూడి ఉన్నత వాహిని కూడా ఉంది. వీటి పరిధిలో మొత్తం 143 మంది లస్కర్లు అవసరం ఉండగా.. కేవలం 30 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారు.

విధులు పరిశీలిస్తే..

నిత్యం కాలువల పర్యవేక్షణ లస్కర్లదే. అధికారుల ఆదేశాల మేరకు ఆయా ఛానళ్లకు ఉన్న లాకుల గేట్లు ఎత్తడం, దించడం ద్వారా నీటి నియంత్రణ చేసే బాధ్యత లస్కర్లది. వందలాది బ్రాంచి కాలువల్లో చివర ఎకరం వరకూ నీరు తడిసేలా చూడాల్సిన పనీ వీరిదే. ఎక్కడైనా గండి పడితే వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చి యుద్ధప్రాతిపదికన గండి పూడ్చే పని లస్కర్లు పర్యవేక్షించాల్సిందే. ఒక్కొక్కరికీ రెండు లేదా మూడు బ్రాంచి కాలువల పర్యవేక్షణ అయితే చూడగలరు. ఇప్పుడు ఒక్కొక్కరికి ఏడెనిమిది కాల్వల బాధ్యత చూడాల్సి వస్తోంది. దీని వల్ల ఉన్నామనిపిస్తున్నారు తప్ప అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు కంగారు పడాల్సి వస్తోంది.

అన్ని చోట్లా కొరతే..

దుగ్గిరాల లాకుల వద్ద ప్రస్తుతం నలుగురు ఉన్నారు. వీరిలోనూ ఇద్దరు మహిళలు. వీరే తూర్పు, పశ్చిమ, నిజాంపట్నం కాలువల గేట్లు పని కూడా చూడాలి. ఇదే కాల్వపై సంగంజాగర్లమూడి వద్ద లాకులు ఉన్నాయి. కనీసంగా ముగ్గురు లస్కర్లు ఉండాలి. అక్కడా ఇబ్బందే. దుగ్గిరాల నుంచి ప్రకాశం జిల్లా స్వర్ణ వరకూ ప్రవహించే ఈ కాలువలో పలుచోట్ల లస్కర్లు లేరు. తూర్పు, పశ్చిమ నిజాంపట్నం ఛానళ్ల వెళ్లే అమృతలూరు మండలం ఇంటూరు, కూచిపూడి వద్ద లాకులు ఉన్నాయి. ఇక్కడా సిబ్బంది కొరత వేధిస్తోంది. బ్యాంక్‌కెనాల్(రేపల్లె కాలువ)కు రేవేంద్రపాడు వద్ద నలుగురికి ఇద్దరు మాత్రమే ఉన్నారు. దీనిపై జలవనరులశాఖ జిల్లా ఎస్ఈ వెంకటరత్నంను వివరణ కోరితే ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ద్వారా లస్కర్లను తీసుకోమని చెప్పారని, ఇబ్బంది ఉండదని అన్నారు.

ఆయకట్టు: 5.71 లక్షల ఎకరాలు ప్రధాన కాలువలు: 7 ఉండాల్సిన లస్కర్లు: 143 ఉన్నవారు: 30

చెరువులో రౌడీషీటర్ మృతదేహం కలకలం

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

పోలీసులపై కుటుంబ సభ్యుల ఆరోపణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి ఐతానగర్ చెరువులో రౌడీ షీటర్ 'మాతంగి భరత్ (30) మృతదేహం శుక్రవారం ఉదయం వెలుగు చూడడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై టి.నాగరాజు తెలిపిన వివరాల మేరకు భరత్‌పై వివిధ పోలీస్ స్టేషన్లలో 13 కేసులు ఉన్నాయి. తెనాలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీ షీట్ ఉంది. గత ఏడాది నవంబరులో పోక్సో కేసు నమోదు అయింది. ఆ కేసు విషయమై న్యాయస్థానంలో హాజరుకాక పోవడంతో వారెంట్ జారీ అయింది. ఈ నేపథ్యంలో అతనిని అరెస్ట్ చేయడానికి బుధవారం రాత్రి మూడో పట్టణ పోలీసులు ఐతానగర్ చెరువు సమీపంలోని అతని ఇంటికి వెళ్లారు. పోలీసులను చూసి భరత్ చెరువులో దూకాడు. పోలీసులు కొంత సమయం వెతికినా కనిపించక పోవడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇదంతా స్థానికులు గమనించారు. గతంలోనూ భరత్ పోలీసులు తనను అరెస్ట్ చేయడానికి వచ్చినప్పుడు ఇలానే చెరువులో దూకి వారికి చిక్కలేదు. శుక్రవారం ఉదయం చెరువులో మృతదేహం వెలుగు చూడడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. రాత్రి స్థానిక శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేశారు. కాగా భరత్‌కు ఈత వచ్చని, పోలీసులే చంపి చెరువులో పడేసి ఉంటారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతదేహంపై పలు గాయాలు కూడా ఉన్నట్లు వారు చెబుతున్నారు. చెరువులో దూకిన భరత్ పారిపోయి ఉంటాడన్న ఆలోచనతో ఇటు కుటుంబ సభ్యులు కాని అటు పోలీసులు కాని గురువారం చెరువులో వెతకలేదని సమాచారం. రోజంతా నీటిలో నానడం వల్ల మృతదేహం ఉబ్బిన స్థితిలో వెలుగుచూసింది. వాస్తవాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

రోజ్‌గార్ మేళా నేడు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: భారతీయ రైల్వేలతో పాటు వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో నూతనంగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు శనివారం రోజ్‌గార్ మేళా నిర్వహిస్తున్నారు. రైల్ మహల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్ఎం సుధేష్ణసేన్ హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.

ఎస్సీ యువతా.. ఇదిగో ఆర్థిక తోవ

ఉపాధికి ప్రభుత్వం అండ

రుణ ప్రణాళిక ఇలా (రూపాయలు కోట్లలో)
మొత్తం: 41.86
ఇందులో రాయితీ: 16.33
బ్యాంకులిచ్చేది: 22.93
లబ్ధిదారుల వాటా: 2.60

ఎంపిక చేయాల్సిన లబ్ధిదారులు: 990

న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు

గత వైకాపా ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఎస్సీ కార్పొరేషన్‌కు కూటమి ప్రభుత్వం జీవం పోసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో అర్హులైన వారికి సరికొత్తగా రుణాలిచ్చేందుకు ప్రణాళిక అమలు చేస్తోంది. సంప్రదాయ వ్యాపారాల స్థానంలో సాంకేతికను జోడించి యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులిచ్చింది. ఈ ప్రకారం నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. జిల్లాలో 990 మంది లబ్ధిదారులకు రూ. 41.86 కోట్ల రుణ లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. ఇందులో ప్రభుత్వ రాయితీ కింద రూ. 16.33 కోట్లను విడుదల చేయనుంది. బ్యాంకులు రూ. 22.93 కోట్ల రుణం మంజూరు చేయాల్సి ఉంది. లబ్ధిదారులు తమ వాటాగా రూ. 2.60 కోట్లను చెల్లించాల్సి ఉంటుంది.

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి రుణాలు నిలిపేసింది. పేదలకు ఎలాంటి రుణాలూ అందలేదు. దీనివల్ల అర్హత ఉన్న ఎస్సీ యువత ఎంతో నష్టపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక కొన్ని మార్పులు చేసి రుణాలిచ్చేలా ప్రణాళిక రూపొందించింది. తద్వారా ఎస్సీ యువత స్వయం ఉపాధి ద్వారా సొంతకాళ్లపై నిలబడే అవకాశం కల్పించింది.
- రుణాలను మూడు కేటగిరీగా విభజించారు.
- మొదటి కేటగిరీలో రూ. 3లక్షల్లోపు పెట్టుబడి యూనిట్లు
- రెండో కేటగిరీలో రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల్లోపు యూనిట్లు
- రూ.10 లక్షల్లోపు యూనిట్లు తృతీయ కేటగిరీ.

ఏర్పాటు చేసుకోవాల్సిన యూనిట్లు

పూలబొకేల వ్యాపారం, వర్మీ కంపోస్టు, ఐటీ సేవలు, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్, ఎల్ఈడీ బల్బుల తయారీ, ఎనర్జీ సేవింగ్స్ డివైజ్‌ల తయారీ, మొబైల్ రిపేర్, సబ్బుల తయారీ, మొబైల్ కార్‌వాష్, బేకరీ, బ్రిక్-ఫైయాష్, ఈవీ బ్యాటరీ తయారీ, రవాణా రంగంలో వాహనాలు, వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం. వీటి ద్వారా స్వయం ఉపాధిని పొంది ఆర్థికంగా లాభాలు గడించవచ్చు.

బకాయిల వసూళ్లకు డ్రైవ్



2015-16 నుంచి 2018-19 వరకు అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో 1,300 మందికి రుణాలు మంజూరయ్యాయి. లబ్ధిదారులు బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.40 కోట్లవరకు ఉన్నాయి. వీటి వసూలుకు ముగ్గురు రికవరీ అధికారులను నియమించాం. కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకాల ద్వారా అప్పట్లో రుణాలు విడుదల చేసింది. బకాయిలు చెల్లిస్తే నూతనంగా నిధులు విడుదల చేసే అవకాశం ఉంది.

– కె.శ్రీనివాస్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

(c) eenadu

ఆధార్ లేకుంది.. ఆవేదన మిగిలింది..

ప్రభుత్వ పథకాలు కోల్పోతున్న నిరుపేద కుటుంబాలు
బడికి దూరమవుతున్న చిన్నారులు

పొన్నూరు 17వ వార్డులో ఆధార్ కార్డు లేని పిల్లలు, కుటుంబ సభ్యులు

పొన్నూరు, న్యూస్‌టుడే

పొన్నూరు పట్టణ పరిధి 17వ వార్డు శ్రీనగర్ కాలనీకి చెందిన ఆదాల లింగయ్య, దుర్గ దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. వీరికి ఆధార్ కార్డులు ఉన్నాయి. నలుగురు కుమార్తెలకు జనన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో ఆధార్ కార్డు మంజూరు కావడం లేదు. ఈ కారణంగా పాఠశాలలో ప్రవేశం లేకపోవడంతో ఇంటి వద్దే ఉంటున్నారు.

ఇళ్ల వద్ద ప్రసవాలతో..

వేలాది మంది నిరుపేదలకు ఆధార్ కార్డు లేక సంక్షేమ పథకాలకు దూరమైనా గత వైకాపా పాలకులు పట్టించుకోలేదు. జిల్లా పరిధిలోని గుంటూరు, మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల పరిధిలోని శివారు ప్రాంతాల్లో అనేక మంది నిరుపేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కూలి చేస్తే తప్ప పూట గడవని పరిస్థితి వారిది. వీరిలో ఎక్కువ మంది గర్భిణులు ఇళ్ల వద్దే ప్రసవిస్తున్నారు. పుట్టిన బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రం కోసం గ్రామ పంచాయతీ, పురపాలక సంఘ కార్యాలయంలో దరఖాస్తు చేయడం లేదు. పాఠశాలల్లో ప్రవేశం పొందేటప్పుడు తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఆధార్ అడుగుతున్నారు. ఆ సమయంలో కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేస్తున్నారు. రోజులు గడిచినా జనన ధ్రువీకరణ పత్రం సమర్పించకపోవడంతో ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధార్ కార్డు మంజూరు కావడం లేదు.

1620 మంది

జిల్లాలోని 1074 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 1620 మంది విద్యార్థులకు ఆధార్ లేక దస్త్రాల్లో పేరు నమోదు కాలేదని ఉపాధ్యాయులు వెల్లడించారు. బడి బయట ఉన్న వారు సుమారు మరో 1500 నుంచి 2000 మంది ఉంటారని అంచనా వేస్తున్నారు. కొంత మంది తల్లిదండ్రులు ఆధార్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు పొందలేక పోతున్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేని విద్యార్థులకు మరో విధంగా అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టాలని నిరుపేద కుటుంబాలు కోరుతున్నాయి.

ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేసిన వారు జనన ధ్రువీకరణ పత్రం అందచేయాలి. అది లేని వారి గురించి ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. **- మహమ్మద్ జియావుల్ హక్, తహసీల్దార్ పొన్నూరు**

జీవవైవిధ్య నగరంగా అమరావతిని నిర్మిస్తాం

జ్యోతి వెలిగిస్తున్న ఏడీసీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి, చిత్రంలో స్మితాహెగ్డే, శ్రీనివాస్ తదితరులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : రాజధాని అమరావతిని జీవవైవిధ్య నగరంగా నిర్మించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అతి సుందరంగా తీర్చిదిద్దుతామని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి అన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం అభివృద్ధిపై విజయవాడ ఎంజీరోడ్డులోని ఓ హోటల్లో ఏడీసీ, ఏపీ సీఆర్డీఏ, వీఎంసీ, ఏపీ జీబీసీ, తాడేపల్లి-మంగళగిరి మున్సిపాల్టీలోని ఉద్యాన అధికారులు, సిబ్బందికి ఒకరోజు కార్యశాల శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని 320 కిలోమీటర్లలో ఏర్పాటు చేసిన రహదార్లను పచ్చదనంతో, రాకపోకలు చేసే వారికి ఆహ్లాదంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ప్రభుత్వ భవనాలు, వివిధ నిర్మాణ సముదాయాలను పచ్చదనం తోడుగుతో గ్రీనరీ చేపడుతున్నామని వెల్లడించారు. రైతులకు తిరిగి ఇచ్చే 18 ఎల్పీఎస్ జోన్లలో ఉద్యానాలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. సహజ సిద్ధంగా ఏర్పడిన కొండవీటి వాగు, పాలవాగులకు ఇరువైపులా 100 నుంచి 150 మీటర్లతో బఫర్ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్జీటీ మార్గదర్శకాలు అనుసరిస్తూ కృష్ణానది పరివాహక ప్రాంతంలో 22 కిలోమీటర్ల మేర బ్లూ-గ్రీన్ ఆలోచనలతో ముస్తాబు చేస్తామని, అందుకు అనుగుణంగా సిబ్బందిని తయారు చేస్తున్నామని తెలిపారు. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బృంద సభ్యురాలు, సెంట్రల్ ఫర్ లెర్నింగ్, బయోడైవర్సిటీ ట్రీ మ్యాపింగ్ నిపుణురాలు డాక్టర్ స్మితా హెగ్డే మంగళూరు నగరంలో అధిక ఉష్ణోగ్రతలను తగ్గించడానికి చేసిన సంస్కరణలను వివరించారు. కల్పవృక్షం, నక్షత్ర, వేప చెట్లను సంరక్షించడం వల్ల ఉష్ణోగ్రత తగ్గించడానికి కృషి చేశామన్నారు. కార్యక్రమంలో బెంగళూరు విమానాశ్రయం ల్యాండ్ స్కేప్ డివిజన్ డీజీఎం శ్రీనివాస్, బయోలాజికల్ కంట్రోల్ ఆఫ్ పెస్ట్ నిపుణులు డాక్టర్ పి.శ్రీరామ్, పర్యావరణ నిపుణులు శరన్ గౌడ, ఏ.ఎన్.సుబ్బారావు, ఏడీసీ ఉద్యాన అధికారులు వి.ఎస్.ధర్మజ, పి.విశ్వప్రసాద్, ఏపీజీబీసీ ఎండీ కె.శ్రీనివాసులు, ఏపీ సీఆర్డీఏ హార్టికల్చర్ డైరెక్టర్ ఎం.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోండి

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ చెల్లించాల్సిన విద్యుత్తు బకాయిలు రూ.42 కోట్లు వసూలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సుబాని డిమాండ్ చేశారు. సెంట్రల్ డిస్కం సీఎండీ పుల్లారెడ్డికి శుక్రవారం విద్యుత్తు భవన్‌లో కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం సుబాని మాట్లాడుతూ సామాన్య వినియోగదారులు ఒక నెల బిల్లు చెల్లించకపోతేనే విద్యుత్తు సర్వీసు తొలగిస్తున్నారని, అదే నిబంధన మాజీ ఎమ్మెల్యేకు ఎందుకు వర్తింపజేయలేదన్నారు. ఇందుకు బాధ్యులైన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంతో పాటు, లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

పిడుగురాళ్లకు 'అనుగురాజు' విగ్రహం

అనుగురాజు భారీ కాంస్య విగ్రహంతో శిల్పులు, కమిటీ ప్రతినిధులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పిడుగురాళ్లలో ప్రతిష్ఠించే 'అనుగురాజు' భారీ కాంస్య విగ్రహం తెనాలి నుంచి శుక్రవారం తరలి వెళ్లింది. 12వ శతాబ్దంలో పల్నాడును పాలించిన అనుగురాజు వాస్తవ చిత్రం అందుబాటులో లేక పోవడంతో కమిటీ ప్రతినిధులు, స్థానిక పెద్దలు తెలియజేసిన సూచనలతో చిత్రాలు గీయించి, ఆటుపై కంప్యూటర్ డిజైన్లను తయారు చేసినట్లు శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర తెలిపారు. 9 అడుగుల ఎత్తులో, 700 కిలోల కాంస్యంతో విగ్రహం తయారైంది. విగ్రహాన్ని తరలించే నేపథ్యంలో పలువురు కమిటీ ప్రతినిధులు తెనాలి సూర్య శిల్పశాలకు వచ్చారు. విగ్రహాన్ని తిలకించి సంతోషం వ్యక్తం చేసి శిల్పులను అభినందించారు.

విద్యుత్తు స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించాలి

తాడేపల్లి, న్యూస్‌టుడే: స్మార్ట్ విద్యుత్ మీటర్ల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని సీపీఐ, సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి కోరారు. తాడేపల్లిలోని అమరారెడ్డి భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విధానంలో సింగిల్ ఫేజ్ మీటర్‌కు తొమ్మిది వేలు, త్రీఫేజ్ రూ.18 వేలు చొప్పున వినియోగదారుడే 93 వాయిదాల్లో నెలనెలా చెల్లించాల్సి ఉంటుందన్నారు. 'స్మార్ట్ మీటర్ల రద్దు.. ట్రూఅప్ ఛార్జీల రద్దు' అనే నినాదంతో విజయవాడలోని దాసరి భవన్‌లో ఈ నెల 13వ తేదీ వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, జొన్నకూటి నవీన్, బర్లబాస్ తదితరులు పాల్గొన్నారు.

జీఎంసీ అంతర్గత కమిటీ విచారణ

గుంటూరు వైద్యం: గుంటూరు వైద్య కళాశాలలో పని చేసే ఉద్యోగిని ఇచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం అంతర్గత కమిటీ విచారణ చేపట్టింది. కళాశాలలోనే పనిచేసే మరో ఉద్యోగి తనకు వేర్వేరు చరవాణుల నుంచి ఫోన్ చేస్తున్నాడని, అభ్యంతరకరంగా సందేశాలు పంపుతున్నాడని ప్రిన్సిపల్‌కు తెలిపింది. ఆమె తల్లిదండ్రులు కూడా కళాశాలకు వచ్చి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై ఆచార్య ఉమాజ్యోతి నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ సభ్యులు రహస్యంగా విచారణ నిర్వహించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశముంది.

విద్యార్థినులకు అత్యాధునిక సౌకర్యాలతో వసతిగృహం

కోటేశ్వరరావుకు మనవడితో చెక్కు అందజేస్తున్న వెంకటేశ్వర్లు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రెండు వేల మంది విద్యార్థినులకు అత్యాధునిక సౌకర్యాలతో వసతిగృహం నిర్మిస్తున్నామని కమ్మజన సేవా సమితి అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు తెలిపారు. వెంగళాయపాలెంకు చెందిన గోగినేని వెంకటేశ్వర్లు కుమారుడు గురుప్రసాద్, కోడలు ఉదయలక్ష్మి, మనవడు, మనవరాలితో కలిసి కృష్ణనగర్ కుందుల రోడ్డులోని కమ్మజన సేవా సమితి విద్యార్థినుల వసతిగృహాన్ని శుక్రవారం సందర్శించారు. గోగినేని విస్సమ్మ జ్ఞాపకార్థం.. వారు రూ.6 లక్షల విరాళం నూతన వసతిగృహ భవన నిర్మాణానికి అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కును సమితి అధ్యక్షుడు కోటేశ్వరరావుకు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పద్మనాభ నాగేంద్రం, కోశాధికారి గోరంట్ల పున్నయ్యచౌదరి, సభ్యులు పెద్ది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఐటీఐల్లో రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు సాయిచంద్రప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు iti.ap.gov.in వెబ్‌సైట్‌లో ఈనెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 17న ధ్రువపత్రాల పరిశీలన, 21న కౌన్సెలింగ్ జరుగుతుందని చెప్పారు.

నేడు, రేపు అందుబాటులో ఆర్‌ఎస్‌కేలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకం ఫిర్యాదుల పరిష్కారానికి శని, ఆదివారాల్లో కూడా రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13, 14వ తేదీల్లో ఆర్‌ఎస్‌కేలలో వీఏఏలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

బీఫార్మసీ, ఎల్‌ఎల్‌బీ ఫలితాల విడుదల

ఏ.ఎన్.యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన బీఫార్మసీ, ఎల్‌ఎల్‌బీ పరీక్షల ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ శుక్రవారం విడుదల చేశారు. పరీక్ష పత్రాల పునర్మూల్యాంకనకు ఈనెల 18 లోపు రూ.2070 చెల్లించాలని తెలిపారు. వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక 14న

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ ఈనెల 14న జిల్లాకు రానున్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడలో బయలుదేరి 2.45 గంటలకు గుంటూరు చేరుకుని కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. జిల్లాలో ఎస్సీలపై జరిగిన దాడులు, సంబంధిత జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలపై సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు బయలుదేరి విజయవాడ వెళతారు.

నేడు గ్రంథాలయ పునర్వికాసంపై సదస్సు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గ్రంథాలయ వ్యవస్థ పనితీరు మెరుగుదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాడీపేట 2/6 లోని యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం ఉదయం పదిన్నర గంటలకు సభ జరుగుతుందన్నారు. సభలో మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, చెరుకూరి సత్యనారాయణ, డాక్టర్ కొల్లా రాజమోహన్ తదితరులు గ్రంథాలయాల దశ, దిశ, ప్రజల కర్తవ్యం అనే అంశాలపై ప్రసంగిస్తారన్నారు.

బావమరిది దాడిలో బావ మృతి!

కృష్ణబాబు(పాత చిత్రం)

గుండవరం (చేబ్రోలు), న్యూస్‌టుడే: మద్యం మత్తులో తరచూ భార్యను వేధిస్తున్న వ్యక్తిపై.. అతని బావమరిది దాడి చేయడంతో మృతిచెందిన ఘటన చేబ్రోలు మండలం గుండవరంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన నన్నపనేని కృష్ణబాబు(37)కు అదే గ్రామానికి చెందిన భువనతో 12 ఏళ్ల కిందట వివాహమైంది. వారికి ఇద్దరు కుమారులు. ఐదేళ్ల నుంచి మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం కృష్ణబాబు పూటుగా మద్యం తాగి ఇంటికి రావడంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి.. భార్యపై దాడి చేయబోయాడు. ఈ విషయమై భువన వారి ఇంటి సమీపంలోనే ఉంటున్న సోదరుడు గోపీని పిలిపించి. అనంతరం బావ, బావమరిది మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో గోపీ కర్రతో కృష్ణబాబు తలపై దాడిచేయడంతో తీవ్ర రక్తస్రావమై కింద పడిపోయాడు. స్థానికులు అతడిని వడ్లమూడిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సంఘటనాస్థలాన్ని పొన్నూరు గ్రామీణ సీఐ కోటేశ్వరరావు, చేబ్రోలు ఎస్సై వెంకటకృష్ణ పరిశీలించారు. దాడికి ఉపయోగించిన కట్టెను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ మండలం గరికపాడు గ్రామంలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఇది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గరికపాడు గ్రామానికి చెందిన వేల్పూరి శివయ్య(64), వెంకాయమ్మ భార్యాభర్తలు. కుమారుడు ఉన్నారు. ఆస్తి గొడవల నేపథ్యంలో భార్యాభర్తలు కొన్నాళ్లుగా విడివిడిగా ఉంటున్నారు. శివయ్య పల్నాడు జిల్లా ఈపూరు మండలం పొనుగోటివారిపాలెంలోని ఓ కోళ్ల ఫారంలో పనిచేస్తుంటే.. భార్య గ్రామంలోనే ఉంటోంది. శివయ్య అప్పుడప్పుడూ గరికపాడులోని తల్లి వద్దకు వచ్చి వెళ్తుంటాడు. ఈ నెల 6న గ్రామానికి వచ్చిన ఆయన స్థానికంగా నివాసం ఉంటున్న భార్య వద్దకు వెళ్లారు. ఆమె పొలం ఇవ్వమ్మని అడుగగా శివయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. 9వ తేదీ రాత్రి 8.30 సమయంలో భార్య ఇంటికి వెళ్లి అక్కడే నిద్ర పోయారు. మరుసటి రోజు ఉదయం అతడి కుమారుడు నరేంద్ర.. నాన్నమ్మ దగ్గరకు వచ్చి తన తండ్రి ఎంత లేపినా నిద్ర నుంచి లేవడం లేదని చెప్పాడు. అంజమ్మ అక్కడికి వెళ్లి చూసే సరికి శివయ్య విగతజీవిగా కనిపించారు. ఇప్పుడే వచ్చేస్తాను అని చెప్పి బయటకు వెళ్లి విగతజీవిగా మారిన కొడుకుని చూసుకుని ఆమె విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. తన కుమారుడు మృతిపై అనుమానం ఉందని తల్లి శుక్రవారం తాడికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాయక్ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 101, 109, 120 చికెన్ విత్ స్కిన్ - 194 చికెన్ స్కిన్‌లెస్ - 204.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

91.9 FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	35,320
అమ్మకాలు:	39,226
నిల్వలు:	3,208

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	9,500-13,000
నంబర్ 5	10,000-13,300
341	10,000-13,400

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-13,500
బాడిగ	10,000-12,500
దేవనూరు డీలక్స్	10,000-12,400
ఆర్మూర్	9,600-11,000

ఏసీ కామన్ వెరైటీ

334	9,500-12,700
నంబర్ 5	10,000-13,400
341	10,000-13,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-13,400
బాడిగ	10,000-12,600
తాలు	4,700-7,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

Union Bank of India — లక్ష్మీపురం బ్రాంచి
డి.నెం.5-87-112, 80 అ॥ల రోడ్డు, మెయిన్ రోడ్, లక్ష్మీపురం, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2241835, 8928624913. Email:ubin0540901@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లక్ష్మీపురం బ్రాంచి, గుంటూరు** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా **ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)** లకు నోటీసు ఇచ్చి తెలియజేయుసదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా **ది.30-07-2025**న ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము**, కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లక్ష్మీపురం బ్రాంచి, గుంటూరు వారిచే** దిగువ సూచించిన తేదీలలో ఇ-వేలం" ద్వారా ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావతు వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. రిజర్వుధర కంటే తక్కువకు ఆస్తి అమ్మబడదు.

ఇ-వేలం తేది మరియు సమయం : 30-07-2025 ఉ॥12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు

1) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) **మెస్సర్స్ విఘ్నేశ్వర కాటన్ తరుపున యజమాని: శ్రీ ధనేకుల మోహనరావు, తండ్రి: కోటేశ్వరరావు,** డి.నెం.3-98, జంపనివారి వీధి, పేరేచర్ల గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా-522009, **మరొక చిరునామా:** డి.నెం.8-2-10/5, కేరాఫ్ లక్ష్మీ గణేష్ కాటన్ మిల్, డిహెచ్ఆర్ ఎస్టేట్, ఎటుకూరు రోడ్డు, గుంటూరు-522017, **2) శ్రీమతి ధనేకుల సీతారావమ్మ, భర్త : మోహనరావు,** డి.నెం.3-98, జంపనివారి వీధి, పేరేచర్ల గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా-522009.

బకాయి మొత్తం: ది.30-06-2025 నాటికి రూ.1,19,92,003.88 పై॥ (అక్షరాల ఒక్క కోటి పందొమ్మిది లక్షల తొంభైరెండు వేల మూడు రూపాయలు మరియు పైసలు ఎనభైఎనిమిది మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పేరేచర్ల గ్రామం, డి.నెం.168/డి నందలి **శ్రీ ధనేకుల మోహనరావు, తండ్రి: కోటేశ్వరరావు** చెందిన 1403.6 చ॥గ॥ల విస్తీర్ణములోని ఎసి షీట్ రూఫ్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** జాయింట్ బజార్, **దక్షిణం:** సర్కారు డొంక, **పడమర:** వేమలకొండ కోటేశ్వరరావు యొక్క భూమి, **ఉత్తరం:** దాత యొక్క మిగిలిన భూమి(అనగా ఉప్పుటూరి వీరయ్య).

రిజర్వు ధర: రూ.98,10,000/- ధరావత్తు: రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

2) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) **శ్రీ చిల్లపల్లి వెంకట శివవరప్రసాదరావు, తండ్రి : రామాంజనేయులు,** డి.నెం.2-14-295ఎ/95బి, భాగ్యలక్ష్మి, మిని హోమ్స్ అపార్ట్‌మెంట్, 3వ లైను, బాలకుటీర్ వెనుక వైపు, శ్యామలా నగర్, గుంటూరు-522006, **2) శ్రీమతి చిల్లపల్లి రమాదేవి, భర్త : శ్రీ చిల్లపల్లి వెంకట శివవరప్రసాదరావు,** డి.నెం.2-14-295ఎ/95బి, భాగ్యలక్ష్మి, మిని హోమ్స్ అపార్ట్‌మెంట్, 3వ లైను, బాలకుటీర్ వెనుక వైపు, శ్యామలా నగర్, గుంటూరు-522006.

బకాయి మొత్తం: ది.30-06-2025 నాటికి రూ.21,86,965.40 పై॥ (అక్షరాల ఇరవైఒక్క లక్షల ఎనభైఆరు వేల తొమ్మిది వందల అరవైఐదు రూపాయలు మరియు పైసలు నలభై మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, గుంటూరు, శ్యామలా సగర్, 3వ లైను, డోర్ నెం.2-14-95/ఎ, 95/బి, డి.నెం.229 నందలి మొత్తం 215 చ॥గ॥ల విస్తీర్ణములోని అవిభాజిత మరియు అనిర్దేశిత వాటా అయిన 36 చ॥గ॥లు లేదా 30.09 చ॥మీ॥ల **'భాగ్యలక్ష్మి మిని హోమ్స్'** అపార్ట్‌మెంట్ 2వ అంతస్తులోని 688 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల **శ్రీమతి చిల్లపల్లి రమాదేవికి** చెందిన ప్లాట్ నెం.ఎస్.ఎఫ్ 302కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** శూన్యాకాశము.

రిజర్వు ధర: రూ.17,10,000/- ధరావత్తు: రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ **www.unionbankofindia.co.in/https://baanknet.com** ను దర్శించగలరు.
ప్రదేశం : గుంటూరు, తేది : 09-07-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లక్ష్మీపురం బ్రాంచి, గుంటూరు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

SHARES

షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్), ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్/సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్. GNT, Cont: 98854 69566.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

REAL ESTATE

GENERAL

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, కమర్షియల్ గజం 10,000/-, గజం 7000/- కమర్షియల్ గజం 15000/-. Ph: 96035 30555.

FLAT FOR SALE

BRODIPET

Flat for Sale in Brodiepet Flat No 9, 2nd Floor, Rohini Apartments, 2/3 Brodiepet, Guntur - 522004 Car Parking available. Interested parties can contact Mr. Sai Prasad, at 9849136668 for details.

TENALI

తెనాలి పాండురంగపేట, మంటావారి వీధిలో కళ్యం రెసిడెన్సీ నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకంనకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300.

LAND FOR SALE

GENERAL

మెగా ★ అవకడో ★ఫామ్ ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సరాల వరకు 2,50,000/- ఆదాయం పొందండి. 9951123379/ 9100235956.

రాజధాని అమరావతికి 90 Km లోపు 1 + 2 ఎకరాలు ... Ph: 9390060136.

PLOT FOR SALE

REPALLE

5/10 సెంట్లు స్థలం అమ్మబడును. (45x48) ... Ph: 9505885993/ 9393107955.

TENALI

తెనాలి ఐతానగర్ గోలిడొంక రోడ్‌లో CRDA అప్రూవ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు ప్రారంభ ఆఫర్: గజం - 13 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం. జలగం ఇన్‌ఫ్రా డెవలపర్స్ - 96031 53226, 99633 32222.

GENERAL

300 yards North Facing Square Plot containing old tiled house, middle of well developed neighborhood 2nd Line Nehru Nagar Guntur, a furlong from main road. M: 9849466399 Brokers Excuse.

ఇండస్ట్రియల్ హబ్ దొనకొండలో 200 చ.గజాల ప్లాటు 4 లక్షల రూపాయలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించి కొనేవారికి 100 చ.గజాల ప్లాటు పూర్తిగా ఉచితం. 8317528192.

JOBS

Looking for Senior Shift Supervisors, Maintenance Manager, Senior Time Keeper, HR Asst. Manager, Ring Frame Floor Man, Carding Fitter and Carding Floor Man for a Spinning Mill @ Medchal with minimum 10 Yrs. Exp. WhatsApp Resumes ✆ 8187860597.

Urgently required male candidates for collection job in Bajaj Finance guntur on - roles local candidates preferred. Ph: 86889 18789.

Wanted Construction site supervisor having relevant experience to work at CHIRALA area. Send resume to Whats app 80195 35334.

Walk-in Denken Solutions India Pvt ltd Experienced US IT Recruiter's for Guntur Office. (Night Shift only) Minimum 2 years experience is a must. Interviews: 13th & 20th July 9:30 am to 3:30 pm. Gujjanagundla circle, beside D mart, Guntur. 95734 84941.

Wanted B-pharmacy or D-pharmacy candidates to work in a pharmacy in Guntur city. Pci Registration Mandatory. Contact - 63009 75241.

చీరాలలో 157 సం॥ విశ్వాసం కలిగిన ... పనిచేయుటకు మేనేజర్, ... పర్సన్స్ Loan/ MF/ Tax Cons ... Age: 30-65 సం॥. ✆ 93916 41248, 89851 17531.

ఆత్మ విశ్వాసం ... ఇంటర్వ్యూ ✆ 89198 68927.

ఏరిన్ ... (CMPL Area) లో ... (experience / fresher) ... Interview: గుంటూరు ఆఫీస్. Ph: 92487 24777, 99631 11817.

గుంటూరులోని ప్రముఖ ... B.Com ... Tally ... ✆ 79892 81127.

ప్రముఖ సోలార్ సంస్థ ... (M/F) ... 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ... 12, 13 ... 9618209171, 7993856159, 9121215168.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ... ✆ 99665 61116.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ... 30 ... ramathamjob@gmail.com ...

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవాలని ... ప్రకటనకర్తలు ... ఈనాడు యాజమాన్యానికి ఎలాంటి బాధ్యత ఉండదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వడం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

శాకంబరిగా కాళీమాత



మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శివారు ప్రాంతంలోని గౌతమ బుద్ధ రోడ్డు పక్కనే ఉన్న కాళీమాత అమ్మవారి ఆలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరీ దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు పట్టు వస్త్రాలతో పాటు ఆషాఢ మాస సారె సమర్పించారు. మహిళా భక్తులు పాల్గొన్నారు.

అలంకరణలో అమ్మవారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73171 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

❖ మల్కాపురం గ్రామంలో లోతట్టు వెంట గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి దోమల బెడద ఎక్కువైందని ఈనెల 10న మేమున్నాం మీకు తోడుగా శీర్షిక ప్రచురితమైన సమస్యపై పంచాయతీ అధికారులు స్పందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు కలుపు మందు పిచ్చి మొక్కలు తొలగించారు.

? లాం గ్రామంలో లోవోల్టేజీ సమస్య అధికంగా ఉంది. - యాసిన్

✔ గ్రామంలో లోవోల్టేజీ సమస్య పరిష్కరించేందుకు పనులు చేస్తున్నాం. త్వరలో విద్యుత్తు యథావిధిగా సరఫరా అందిస్తాం. - నాగమల్లేశ్వరరావు, విద్యుత్తు శాఖ ఏఈ

? తాడికొండ అడ్డరోడ్డు ప్రధాన కూడలి వద్ద రహదారిపై కంకర రాళ్లు, ఇసుక పడ్డాయి. వాహనాలు జారి పడిపోయే ప్రమాదం ఉంది. - ఖాదర్ బాషా, ప్రయాణికుడు

✔ కంకర, ఇసుకను వెంటనే తొలగిస్తాం. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తాం. - సాయిలీల, తాడికొండ ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, తాడికొండ

పొగాకు దగ్ధం

పెదనందిపాడు: నాగభైరవారిపాలెంలో గురువారం అర్ధరాత్రి చెన్నుపాటి వెంకటసుబ్బారావుకు చెందిన సుమారు 25 క్వింటాళ్ల పొగాకు దగ్ధమైంది. అగ్ని ప్రమాదానికి గల కారణం తెలియలేదు. దాదాపు రూ. 3 లక్షలు నష్టం వాటిల్లినట్లు అంచనా.

నాయకుల హర్షం

వట్టిచెరుకూరు: నార్నె బాబుకు ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, మాజీ మంత్రి డాక్టర్ మాకినేని పెదరత్తయ్యలకు కూటమి నాయకులు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు.

తెదేపా మహిళా కార్యకర్తకు మంత్రి లోకేశ్ అండ

తాడికొండ, న్యూస్‌టుడే: కార్యకర్తలకు కష్టం వస్తే తెదేపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి నారా లోకేశ్ మరోసారి రుజువు చేశారు. తాడికొండ మండలం కంతేరు గ్రామంలో తెదేపా మహిళా కార్యకర్త కర్లపూడి వెంకాయమ్మ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం ఆమె ఉండవల్లిలో మంత్రిని కలిసి ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక ఇబ్బందులను వివరించగా.. స్పందించిన లోకేశ్ అప్పటికప్పుడు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 50,000 ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేయించారు. పెద్ద కొడుకుగా ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పక్కా ఇల్లు కట్టిస్తామని భరోసా ఇచ్చారు.

నిత్యం ఉపాధి.. నిరుపేదల పెన్నిధి

☛ జీవనోపాధికి పక్కా ప్రణాళిక ☛ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

తుళ్లూరు, న్యూస్‌టుడే

గ్రామీణ ప్రాంతంలో పేదలకు జీవనోపాధి కల్పించి ఆదుకొనేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, చిన్న సన్నకారు రైతులకు ఆదాయ మార్గాలను సమకూర్చటానికి వివిధ రకాల పథకాలను అమలు చేస్తుంది. కరవు పీడిత ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన భూమి అభివృద్ధి, పండ్ల తోటల పెంపకం, పర్యావరణ పరిరక్షణ పనులకు నిధులు విడుదల చేసింది. ఉపాధి హామీ పథకం కింద పనులు చేయించుకోదలచిన రైతులు మండలంలోని తమ శాఖ కార్యాలయంలో సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని తుళ్లూరు ఎంజీఎన్ఆర్‌జీఎస్ ఏపీవో నాగరాజు తెలిపారు. నీటి కుంటలు, ఇంకుడు గుంతలు, చెరువులు, పశువుల కొట్టాలు, పండ్ల తోటల పెంపకం పనులకు తుళ్లూరు మండలంలో అవకాశం ఉందని వెల్లడించారు.

మండలం	జనాభా (వేలల్లో)	జాబ్ కార్డులు
తుళ్లూరు	60	1244
మేడికొండూరు	66	8100
ఫిరంగిపురం	68	9,000

వడ్డమాను గ్రామంలో కాలువలో పూడిక తీస్తున్న కార్మికులు

పండ్ల తోటల పెంపకం...

మేలైన ఎరువులు, మొక్కలు, యాజమాన్య పద్ధతుల ద్వారా పండ్ల తోటల అభివృద్ధి చేయటం. దీని ద్వారా లబ్ధిదారునికి 3 సంవత్సరాల వరకు 100 రోజుల వేతన ఉపాధి కల్పించటం జరుగుతుంది. ఉదాహరణకు ఎకరం పొలంలో 70 మామిడి మొక్కల పెంపకానికి 176 పని దినాలతో మొత్తం రూ. 89,081 నిధులను ప్రభుత్వం కేటాయిస్తుంది.

నీటి, ఇంకుడు కుంటలు..

వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు తవ్వటం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని బెట్ట కాలంలో రైతులు పంటలకు వాడుకొనేందుకు వెసులు బాటు ఉంటుంది. తవ్విన మట్టిని పొలంలో ఎరువులా వాడ వచ్చు. దీని ద్వారా కార్మికులకు ఉపాధి లభిస్తుంది. 3 సెంట్ల విస్తీర్ణంలో 2 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేయవచ్చు. సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు రూ. 6 వేలు విలువైన ఇంకుడు గుంతను ప్రభుత్వం ఏర్పాటు చేసి ఇస్తుంది.

పశువులను మేపేందుకు షెడ్లు..

ఉపాధి పథకం ద్వారా పాడి పశువుల పెంపకానికి షెడ్డు నిర్మించుకొనేందుకు సహాయం అందిస్తారు. షెడ్డు నిర్మాణ ఖర్చు, కార్మికుల చేత నిర్మాణం చేయటం జరుగుతుంది. ప్రతి మండలంలో 25 షెడ్లు మంజూరు చేస్తారు. అందులో 50 శాతం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించటం జరుగుతుంది.

ఎంఈవో బాధ్యతల స్వీకరణ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు మండల విద్యాశాఖాధికారి-1గా కె.జె.బి. కెనడి శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కాకుమాను మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంఈవోగా పని చేసిన ముద్దన శ్రీనివాసరావు పాలపర్రు శ్రీరామ సింహ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా తిరిగి నియమితులయ్యారు.

వర్షంతో రైతుల్లో చిగురించిన ఆశలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడులో శుక్రవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. గుంటూరుతో పాటు కురిసిన వర్షానికి స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద ప్రధాన రహదారి, పలు రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. ఖరీఫ్ వ్యవసాయ పనులు ఊపు అందుకునేందుకు ఈ వర్షం ఉపయోగకరంగా ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పొగాకు విక్రయానికి షెడ్యూల్ ఇప్పించరూ..

పెదనందిపాడు, న్యూస్‌టుడే: బర్లీ పొగాకు విక్రయించుకునేందుకు షెడ్యూల్ ఇప్పించాలని కోరుతూ ఏవో [illegible] శుక్రవారం [illegible] రైతులు కోరారు. 20 రోజుల క్రితం సీఎం యాప్‌లో తమ పేర్లు రిజిస్టర్ (నమోదు) చేయించుకున్నామని ఇంత వరకు తమకు షెడ్యూల్ రాలేదని తమ ఇబ్బందులను ఏవోకు వివరించారు. పెదనందిపాడు మండలంలో 762 మంది పొగాకు రైతులు తమ పేర్లను రిజిస్టర్ చేయించుకున్నారని కాగా ఇప్పటికి 96 మందికి మాత్రమే షెడ్యూల్ వచ్చినట్లు అధికారులు తెలిపారు.

దివ్యాంగ విద్యార్థులకు ఆర్థిక సాయం

మేడికొండూరు, న్యూస్‌టుడే: పేరేచర్లలోని ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగ విద్యార్థులకు రవాణా ఛార్జీలు అందజేశారు. ఈ సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్లపాడు మాజీ సర్పంచి విప్పర్ల విజయభాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై సంస్థ సేవలను కొనియాడారు. మేడికొండూరు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు మండలాల పరిధిలోని విద్యార్థులకు సాయం అందించినట్లు సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ తెలిపారు.

157 మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

మంగళగిరి, న్యూస్‌టుడే: సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో సీఆర్‌డీఏ ఆధ్వర్యాన శుక్రవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. 157 మందికి పరీక్షలు చేయగా.. 59 మందికి అల్ట్రాసౌండ్, 43 మందికి పాప్‌స్మియర్, 24 మందికి ఎక్స్‌రే, 26 మందికి మామోగ్రఫీ, నలుగురికి సోనోమోగ్రఫీ పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు ఎప్పుడు..?

ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తికి వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్

తాడేపల్లి, న్యూస్‌టుడే: విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా నేటికీ డిగ్రీ ప్రవేశాలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం పట్ల పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళగిరిలోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ మధుమూర్తిని కలిసి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, మరి కొంత మంది శుక్రవారం వినతిపత్రం అందజేశారు. డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. అడ్మిషన్ల ఆలస్యాన్ని అవకాశంగా తీసుకుని పలు ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం సింగిల్ మేజర్ విధానాన్ని తీసుకొస్తే కూటమి ప్రభుత్వం డబుల్ మేజర్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై ఎలాంటి స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు మహర్షి తదితరులు పాల్గొన్నారు.

మొదటి దశతో పాటే అభివృద్ధి చేస్తే.. భూములు ఇస్తాం

తుళ్లూరు, న్యూస్‌టుడే: మొదటి దశ నిర్మాణాలతో పాటే తమ భూములను కూడా అభివృద్ధి చేస్తామంటే ప్రజా రాజధాని అమరావతికి సంతోషంగా భూములు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని పెదపరిమి గ్రామానికి చెందిన రైతు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు పేర్కొన్నారు. వైకాపా 5 ఏళ్ల విధ్వంస పాలన కారణంగా అమరావతి నిర్మాణం ఆలస్యమైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉందన్నారు. 3 ఏళ్లలో ప్రస్తుత అమరావతి 29 రాజధాని గ్రామాలతో పాటు పెదపరిమి గ్రామానికి చెందిన భూములను అభివృద్ధి చేయాలని గ్రామ రైతులు కోరుతున్నారని చెప్పారు. పెదపరిమి భూములకు సంబంధించి ఇప్పటికే సీఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేసి మ్యాపులు తయారు చేసిందని తెలిపారు. తుళ్లూరులో జరిగిన ఒక సమావేశంలో రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం తెదేపా అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు, వడ్డమాను గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. తులసి సీడ్స్ విత్తన కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. పత్తి విత్తనం నాణ్యత ప్రమాణాల నిమిత్తం ప్రయోగశాలకు పంపించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వేములూరిపాడు, అమీనాబాద్ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయాధికారులు అవగాహన కల్పించారు. ఘన, బీజామృతం తయారీ చేసే విధానం, పత్తి విత్తనం శుద్ధి ప్రక్రియ గురించి ప్రత్యక్షంగా చూపించారు. ఏవో వాసంతి, విస్తరణాధికారి సుభాని తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సుదరుపాడు గ్రామానికి చెందిన సదావర్తి అన్నదాన సత్రం నిర్వాహకులు, దాతలు గుర్రం నాగేశ్వరరావు, ఉషారాణి దంపతులు శుక్రవారం మేడికొండూరు, ఫిరంగిపురం, యడ్లపాడు, నాదెండ్ల మండలాల పరిధిలో గల 40 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు, పలకలు, పెన్నులు అందించారు.

కూటమి హయాంలోనే సమగ్రాభివృద్ధి

చిలువూరు(దుగ్గిరాల), ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలందరికీ అర్థమైందని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. శుక్రవారం రాత్రి చిలువూరులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు మహమ్మద్ జలాలుద్దీన్, షేక్ నూరుద్దీన్, కార్యకర్తలు ఉన్నారు. ◆ తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల తదితర సంక్షేమ పథకాలతో పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెదేపా జిల్లా కార్యదర్శి బొర్రా లీలాప్రసాద్ పేర్కొన్నారు. గ్రామీణ గుంటూరు మండలం ఓబులనాయుడుపాలెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని తెదేపా నాయకులు నిర్వహించారు. తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి గాలి శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు. గనికపూడి గ్రామంలో తెదేపా మండలాధ్యక్షుడు శివరామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు.



చిలువూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు



గనికపూడిలో కరపత్రాలు అందిస్తున్న తెదేపా మండలాధ్యక్షుడు శివరామ ప్రసాద్, నాయకులు

ఓబులనాయుడుపాలెంలో..

కంట కనిపెడతా.. కంత్రీల పనిపడతా..

❖ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ❖ శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర

ప్రత్తిపాడు, తాడికొండ, న్యూస్‌టుడే

నేరాలు, చోరీలు, గొడవలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవాలంటే సీసీ పుటేజీలు కీలక పాత్ర వహిస్తాయి. సంఘటన గుట్టును బయటపెట్టి కేసు ఛేదనలో పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. దీంతో గ్రామాల్లో శాంతిభద్రతలు అదుపు తప్పకుండా ఉండేందుకు, గొడవలు, వర్గపోరు తలెత్తితే పరిష్కారానికి పోలీసుశాఖ ప్రతి గ్రామంలోని ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలను దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నారు. ఇరువర్గాల మధ్య గొడవలు ఒక్కోసారి రాజకీయ రంగు కూడా పులుముకుంటున్నాయి. ఇలాంటి సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంది. వీటన్నింటిని నియంత్రించేందుకు గ్రామాల్లో నిత్యం తిరిగేందుకు పోలీసు సిబ్బందికి అవకాశం లేకపోయింది. సీఆర్‌డీఏ పరిధిలో పోలీసు శాఖలో సిబ్బంది కొరత ఉండటంతో అందుబాటులో ఉన్న వారంతా నిత్యం బందోబస్తు విధుల్లోకి వెళ్తున్నారు. దీంతో గ్రామాల్లో ఏం జరుగుతుందా..అని సీసీ కెమెరాలతో నిరంతరం పోలీసులు పరిశీలన చేస్తున్నారు. గ్రామాల్లో తరచూ వివాదాలు, గొడవలు జరుగుతున్నాయి.

తాడికొండ: లాం గ్రామంలో నిఘా నేత్రాల ఏర్పాటు, ప్రత్తిపాడులో ..

మండలాల వారీగా ఇలా..	
మండలం	సీసీ కెమెరాలు
ప్రత్తిపాడు	120
పెదనందిపాడు	80
కాకుమాను	75
వట్టిచెరుకూరు	80

చోరీలకు అడ్డుకట్ట..

తాడికొండ మండలంలో చోరీలకు అడ్డుకట్ట వేసేందుకు మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో తాడికొండ సీఐ వాసు చొరవతో నిఘా నేత్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ ప్రధాన కూడళ్లలో, గ్రామ శివారు ప్రాంతాలలో, అడ్డరోడ్డు వద్ద వీటిని ఉంచారు. స్థానిక దాతలు, తెదేపా నాయకుల సహాయంతో 250 నిఘా నేత్రాలను ఏర్పాటు చేశామని సీఐ తెలిపారు. మండలంలో 3 నెలల క్రితం ద్విచక్ర వాహనాలు, ఇళ్లలోని మోటార్లు, పంట పొలాల్లో విద్యుత్తు మోటార్లు, తీగలు వరుస చోరీలు జరిగాయి. ఈ కేసుల్లో నిందితులను సీసీ పుటేజీ సాయంతోనే పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు.

విచారణలో అత్యంత కీలకం

'గ్రామాల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాం. చోరీలు జరిగినా, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, వ్యక్తుల అదృశ్యం, ఇతర కేసుల విచారణలో వీటి పుటేజీలే కీలకం' అని ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు సీఐలు జి.శ్రీనివాసరావు, రామానాయక్‌లు చెబుతున్నారు.

వదిలేస్తే ప్రమాదమే..!

ఎక్కువ లోడుతో వెళుతున్న లారీల కారణంగా నంబూరు నుంచి చిలువూరు వచ్చే దారిలో కాల్వ వంతెన వద్ద గుంతలు పడుతున్నాయి. ఫలితంగా ప్రమాదం పొంచి ఉంది. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇలానే నిర్లక్ష్యంగా వదిలేస్తే కొద్ది రోజుల్లోనే వాహనాలు వెళ్లలేని చందాన ఉందని, అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దుగ్గిరాల

కార్మికుల సంక్షేమానికి నిరంతర పోరాటం

మంగళగిరి, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ అనేక పోరాటాలు చేసిందని డిపో అధ్యక్షులు సాంబశివరావు అన్నారు. మంగళగిరి ఏపీఎస్‌ఆర్టీసీ డిపోలో పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. రీజినల్ నాయకులు సత్యనారాయణ, మనోరంజన్ కుమార్, డిపో సెక్రటరీ నాగేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, గ్యారేజీ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్లర్క్‌పై అభియోగాలు నిరాధారం

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి పురపాలక సంఘంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో జీ-1 క్లర్క్‌గా పనిచేస్తున్న శివనాగేశ్వరరావుపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవిగా విచారణలో గుర్తించారు. 2015-16లో పీఎం ఆవాస్ యోజన లబ్ధిదారుల ఎంపికలో ఆయన నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణపై ఆయనపై విచారణకు ఆదేశించారు. క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో సదరు క్లర్క్ గుండెపోటుతో మృతి చెందారు. దీంతో విచారణ పూర్తయిన తరువాత క్రమశిక్షణ చర్యలను మున్సిపల్ పరిపాలనా విభాగం రద్దుచేస్తూ ఆదేశాలు జారీ చేసింది. తన భర్తపై అభియోగాలను తొలగించాలని, వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని భార్య పృథ్వీకుమారి కోరారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరుజిల్లా, వట్టిచెరుకూరు (మం), కొర్నెపాడు శివారు, పుల్లడిగుంట, డోర్.నెం. 9-45 కాపురస్తురాలు ఉప్పుటూరి సుబ్బారావు గారి భార్య, ఉప్పుటూరి రమాదేవి గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ది. 07-03-2002న ప్రత్తిపాడు యస్.ఆర్.ఓ.లో దస్తావేజు నెం. 151/2002రుగా వట్టిచెరుకూరు (మం), కాట్రపాడు రెవిన్యూగ్రామ సర్వే నెం. 121/3 నందలి య.1-00శెంట్ల భూమిని సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తిలో సర్వే నెంబరు ఒకచోట తప్పుగా వున్నందున ది.12-10-2011న సవరణ దస్తావేజు నెం.5294/2011గా ప్రత్తిపాడు యస్.ఆర్.ఓ. ద్వారా పొంది యున్నారు. అట్టి ఆస్తికి చెందిన పై తెలిపిన రెండు దస్తావేజులను (ద.నెం.151/2002 మరియు 5294/2011)లను ఒక కవరులో పెట్టుకొని ది.23-04-2025న క్రాప్‌లోన్ నిమిత్తం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పుల్లడిగుంట బ్రాంచ్ వద్ద ఆటోదిగి బ్యాంకు లోపలికి వెళ్ళి చూసుకొనగా సదరు పై రెండు దస్తావేజులు కనిపించలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని నాక్లయింటుకు గాని అందజేయగలరు అట్లుగాక సదరు దస్తావేజులను ఎవరైనా దుర్వినియోగ పరచియెడల నాక్లయింటు తీసుకొను చట్టపకమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

ముప్పా పాపిరెడ్డి, అడ్వకేట్,
గుంటూరు. సెల్ : 9296106521

అత్యవసర సమయాల్లో అప్రమత్తతే రక్ష

సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

దుగ్గిరాల, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం మధ్యాహ్నం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఇంట్లోనే అందుబాటులో ఉన్న వస్తువులతో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. గుండెనొప్పి వచ్చినప్పుడు అత్యవసరంగా సీపీఆర్ ఎలా చేయాలో చేసి చూపారు. ఈ సమయంలో ఒక్కోసారి బాధితుడి నాలుక వెనక్కు తిరిగి ఉంటుందని దాన్ని సరిచేయాలని చెప్పారు. 30:2 నిష్పత్తిలో అంటే 30 సార్లు ఛాతిపై ఒత్తడం, రెండు సార్లు నోటితో గాలి ఇవ్వడం చేయాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, హెచ్‌ఎం జయరత్నరాణి, మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వంకదార సుబ్బారావు, నాగూర్ ఉన్నారు.

ఇంజినీరింగ్ కార్మికులను ఆదుకోవాలి

తాడేపల్లి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీఓ ప్రకారం వేతనాలివ్వకపోతే వారికి సంఘీభావంగా ఈనెల 16 నుంచి పారిశుద్ధ్య కార్మికులు నిరవధిక సమ్మెకు దిగుతారని సీఐటీయూ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మున్సిపల్ ఇంజినీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు నిర్వహించే సమ్మెకారణంగా జరిగే చర్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ సందర్భంగా తాడేపల్లి మండలంలోని గ్రామాల్లో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. నాయకులు పల్లె కృష్ణ, ఏపీ మున్సిపల్ తాడేపల్లి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మేకల డేవిడ్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

మూడు ద్విచక్ర వాహనాల చోరీ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: గత పది రోజుల్లో దుగ్గిరాల మండలంలో మూడు ద్విచక్ర వాహనాలు చోరీ అయినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. రేవేంద్రపాడు, పేరకలపూడి, చింతలపూడిలలో ఒక్కొక్కటి చొప్పున అపహరించారన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటరవి చెప్పారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు మండలంలో బర్లి పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘ జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని అబ్బినేనిగుంటపాలెంలో శుక్రవారం జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాకుమానులో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రంలో 5 గ్రామాలకు చెందిన రైతుల పొగాకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. పెదనందిపాడు మండలంలో 16 గ్రామాలలో రైతులు పొగాకు సాగుచేశారని మరి ఇక్కడ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం సమంజసం కాదన్నారు.

పరిశుభ్రతతో డెంగీ దూరం

తాడేపల్లి: నీటిని పరీక్షిస్తున్న అధికారులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: దోమకాటు ద్వారా డెంగీ వ్యాధి రావడానికి అవకాశం ఉందని తాడేపల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి సుధీర్‌కుమార్, సూపర్ వైజర్ కొల్లి శివశంకరరావు తెలిపారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవంలో భాగంగా శుక్రవారం డ్రైడే- ఫ్రైడే కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాల శుభ్రత పాటించడంతోపాటు ఇళ్ల ఆవరణలో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు నాగ రమేష్, ఉపాధ్యాయులు చందన, శ్రీలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: డెంగీ లక్షణాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాడు పీహెచ్‌సీ వైద్యులు డా.ఎం.దుర్గాప్రసాద్ చెప్పారు. ప్రత్తిపాడులో శుక్రవారం అవగాహన ర్యాలీని గ్రామ పంచాయతీ నుంచి మల్లాయపాలెం కూడలి వరకు నిర్వహించారు.

కళాశాలకు అటానమస్ హోదా

పుల్లడిగుంట(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: పుల్లడిగుంట ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా లభించిందని ఆ కళాశాల యాజమాన్యం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. దీని వల్ల ఇక్కడ చదువుకునే విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యతోపాటు ఉపాధి అవకాశాలు అందుతాయని పేర్కొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు, వరగాని విద్యుత్తు సబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కరుణాకర్ తెలిపారు. విద్యుత్తు లైన్ల మరమ్మతులు నిర్వహించాల్సి ఉన్నందున సరఫరా ఆపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: కుర్నూతల, వట్టిచెరుకూరు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు కోత అమలు అవుతోందని మండల ఆ శాఖ ఏఈ రవితేజ శుక్రవారం తెలిపారు.

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాయపూడి, మందడం సబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏ.ఈలు చిలకరాజు, ఉమామహేశ్వరరావులు ఒక ప్రకటనలో తెలిపారు.

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రేవేంద్రపాడు, తుమ్మపూడి, శృంగారపురం, చింతలపూడి గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని డిస్కం ఏఈ వసంతరావు తెలిపారు.

మేడికొండూరు, ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల్లో పేరేచర్ల, డోకిపర్రు మినహా మిగిలిన గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందని ఏఈలు పుల్లారెడ్డి, దుర్గాప్రసాద్ తెలిపారు.

బాలుడి అదృశ్యంపై కేసు

తాడికొండ, న్యూస్‌టుడే: బాలుడి అదృశ్యంపై తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చెన్నుపాటి చంద్రశేఖర్, అనితలు తాడికొండ మండలం బడేపురం గ్రామంలో నివాసం ఉంటున్నారు. వీరికి ఒక అమ్మాయి, అబ్బాయి సంతానం. కుమారుడు వశిష్టకు 18 ఏళ్లు. ఈ నెల 9వ తేదీ బయటికి వెళ్లి కుమారుడు ఇంటికి రాకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ జిత్యా నాయక్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన మెస్సర్స్, నెహా కన్‌స్ట్రక్షన్స్ తరపున మేనేజింగ్ పార్టనర్ అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం, అషుతోష్ రెసిడెన్సీ-1, ఫ్లాటు నెం. 103 రు కాపురస్తుడు (లేటు) రుద్రరాజు విశ్వనాథరాజు గారి కుమారుడు రుద్రరాజు వెంకట రామరాజు (సెల్ నెం. 9866544566) గారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం, కొత్తపేట, డోరు నెం.3-137రు కాపురస్తులు లేటు తాతా తిరుపతయ్య గారి కుమారుడు 1) తాతా వెంకటస్వామి మరియు వీరి కుమార్తెలు అయిన బాపట్ల జిల్లా, రేపల్లె మండలం, గంగిడిపాలెం, ముత్యంజయపాలెం గ్రామం, డోరు నెం.4-88రు కాపురస్తురాలు చెన్ను నాగేంద్రబాబు గారి భార్య 2) తాతా రజని మరియు బాపట్ల జిల్లా, రేపల్లె మండలం, ఛత్రగడ్డ కమ్మరాజుగడ్డ, నార్తె కాపురస్తురాలు వాకా నాగపున్నారావు గారి భార్య, 3) తాతా శైలజ గార్ల వద్ద నుండి యీ దిగువ చూపిన షెడ్యూలు ఆస్తిని అనగా తాతా వెంకటస్వామి, వీరి సోదరుడైన తాతా సుబ్బారావు గార్లు కలిసి ది.26-07-2004వ తేదీన వారి తాలూకు స్థిరాస్తులను గురించి జాయింటు కుటుంబం ఆస్తికి విభాగపు దస్తావేజు వ్రాసుకొని, శ్రీ మంగళగిరి సబ్ రిజిష్టరు వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం. 5488/2004రుగా రిజిష్టరు కాబడిన దస్తావేజు రీత్యా ఎ-షెడ్యూలు దాఖలా 1వ అయిటం ఆత్మకూరు గ్రామం తాలూకు డి.నెం. 202/3ఎ రు య.0-75 సెంట్లు భూమి తాతా వెంకటస్వామి గారికి సంక్రమించి యున్నది. అట్టి ఆస్తికి మంగళగిరి మండల రెవెన్యూ అధికారి వారు ఖాతా నెం.394, పిపిబి అండ్ టీడి, బుక్ నెం.జి62480రుగా తాతా వెంకటస్వామి గారి పేరిటకు మంజూరు చేసియున్నారు. సదరు భూమికి సర్వే చేయించగా ఆత్మకూరు గ్రామం తాలూకు సర్వే నెం.197-1రు య.0-15 సెంట్లు, సర్వే నెం. 202/3ఎరు య.0-43 సెంట్లు, సర్వే నెం.203/2రు య.0-17 సెంట్లు వెరశి మూడు నెంబర్లు బాపతు ఏకఖండముగా గల య.0-75 సెంట్లు భూమి కలదని నిర్ధారించి అందులకు గాను ది.17-06-2025వ తేదీన మంగళగిరి మండల డిప్యూటీ తహశీల్దారు వారు ఆర్.సి.నెం. యఫ్.యల్/334594/2025రుగా ఉత్తర్వులు మంజూరు చేసియున్నారు. సదరాస్తి నేటి వరకు తాతా వెంకటస్వామి గారి పూర్తి స్వాధీన సంపూర్ణ అనుభవ హక్కు భుక్తములలో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని, తాతా వెంకటస్వామి, వీరి కుమార్తెలు వద్ద నుండి కొనుగోలు చేయుటకు సిద్ధపడి, నా క్లయింటు వారి నుండి విక్రయ అగ్రిమెంటును పొందియున్నారు. సదరాస్తిని వారి చేత నా క్లయింటు రిజిష్టరు విక్రయ దస్తావేజులను పొందుటలో ఎవ్వరికైనను, ఏవిధమైన చట్టబద్ధమైన అభ్యంతరములు గాని, తనఖాలు గాని, జాయింటు భాగ లబ్ధములు గాని, సెక్యూరిటీలు, మనోవర్తి హామీలు, కోర్టు జప్తులు గాని, మరియేమైన చెల్లవగు క్లయిములు గాని, ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయతు ఏడు (7) రోజుల లోపు అభ్యంతరములు ఏమైన ఉన్న యెడల తగు ఆధారములతో లిఖిత పూర్వకంగా న్యాయవాదినైన మాకు తెలియజేయగలరు. తదుపరి వచ్చు క్లయిములు ఏమైననూ నా క్లయింటును గాని, వారి స్థిరాస్తిని గాని, బైండు చేయజాలవని మరియు సదరాస్తి నిర్వివాదమైన ఆస్తిగా భావించి, నా క్లయింటు వారి పేరగాని, వారు కోరినవారి పేరున గాని, రిజిష్టరు విక్రయ దస్తావేజు గానీ, పలు విక్రయ దస్తావేజులు గానీ వ్రాయించుకొనగలరని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్.డి. యిలాకా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఏరియాలో ఆత్మకూరు గ్రామం తాలూకు సర్వే నెం.197-1రు య.0-15 సెంట్లు సర్వే నెం.202/3ఎ రు య.0-43 సెంట్లు, సర్వే నెం.203/2రు య.0-17 సెంట్లు, వెరశి మూడు నెంబర్లు బాపతు ఏకఖండముగా గల య.0-75 సెంట్లు లేక చ.గ.3630 లులో చ.గ.235.4లు రోడ్డు నిమిత్తం పోనూ, మిగిలిన చ.గ.3394.6లు స్థలమునకు హద్దులు: తూర్పు: లచ్చి సుబ్బారావు గారి భూమి హద్దు; దక్షిణం: జొన్నకూటి. రాములు గారి భూమి హద్దు; పడమర: మొసలి పకీరయ్య వగైరాల భూమి హద్దు; ఉత్తరం: తాతా సుబ్బారావు గారి భూమి హద్దు.

మంగళగిరి
ది.12.07.2025

మంచికలపూడి బాలయ్య, M.A., L.L.B., BLISc. Advocate,
షాపు నెం.3 స్వశక్తి కాంప్లెక్స్, అంబేద్కర్ బొమ్మ సెంటర్,
మంగళగిరి. సెల్: 9396593829

తెనాలి
• తెనాలి • పొన్నూరు

అగ్నిప్రమాద బాధిత రైతులను ఆదుకోండి

తెనాలి టౌన్: దుగ్గిరాల శీతల గోదాము అగ్నిప్రమాదం జరిగి 17 నెలలు గడిచినా నేటికీ బాధిత రైతులకు పరిహారం అందక పోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ పసుపు రైతు సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు, నాయకులు శుక్రవారం తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. సబ్ కలెక్టర్ సంజనా సింహాతో మాట్లాడారు. రైతులు తిరిగి రోడ్డు ఎక్కకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. శివశంకర రావు, వెంకట్రామయ్య, సాంబిరెడ్డి, భాస్కర రెడ్డి, బసవయ్య పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నాయకులు, రైతులు

టిడ్కో లబ్ధిదారులపై ఒత్తిడి వద్దు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెనాలి పట్టణంలోని 10, 11 వార్డులు, మండలంలోని కోపల్లె గ్రామంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమం, ప్రగతి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు, సమస్యలు తెలుసుకుని పరిష్కారాలకు హామీ ఇచ్చారు. గత వైకాపా పాలనలో టిడ్కో గృహాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన క్రమంలో లబ్ధిదారులపై బ్యాంకుల వారు ఒత్తిడి చేయవద్దని, అన్ని వసతులతో వారికి అప్పగించిన తర్వాత వాయిదాల వసూలు ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మాజీ కౌన్సిలర్, కాళీ మాత ఆలయ ఛైర్మన్ గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. ఆయన కార్యక్రమాన్ని ప్రతి నెలా రెండో శుక్రవారం నిర్వహిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పట్టణ పరిధిలోని 8వ వార్డులో మట్టి రహదారిలో రాకపోకలు సాగించలేక ఇబ్బందులు పడుతున్నాం. **-కె.అనిల్‌బాబు, 8వ వార్డు** ✔ నిధులు మంజూరు కాగానే సిమెంట్ రహదారి నిర్మిస్తాం. **-జంగం అపర్ణ, సహాయ ఇంజినీరు** ? పొన్నూరు వడ్డిముక్కల రోడ్డులో రెండ్రోజుల నుంచి చెత్త తీయడం లేదు. **-ఎన్.డేవిడ్, వడ్డిముక్కల రోడ్డు** ✔ చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి పొన్నూరు, న్యూస్‌టుడే**

స్పందనకు వందనం

❖ పొన్నూరు పట్టణ పరిధిలోని నిడుబ్రోలు మురుగు నీటి కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులు తొలగించారు. 29వ వార్డులో పాడైపోయిన చేతి పంపును బాగు చేశారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

పొన్నూరు: పట్టణ, మండల పరిధిలో విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ అధికారులు శుక్రవారం వెల్లడించారు. **చేబ్రోలు:** చేబ్రోలు, వడ్లమూడి విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఉదయం 9 నుంచి 12గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. **కొల్లిపర:** అన్నవరం, వల్లభాపురం ఫీడర్ల పరిధిలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్తుశాఖ ఏఈ ప్రతాప్ తెలిపారు. అన్నవరం, హనుమాన్ పాలెం, బొమ్మువానిపాలెం, వల్లభాపురం తదితర గ్రామాల్లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

తెనాలి టౌన్: ఈ నెల 12న తెనాలి పట్టణం, మండలంలోని గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ అశోక్‌కుమార్ తెలిపారు.

మర్చిపోయారా.. ఇలా పొందండి..!

❑ ఆర్టీసీ టికెట్ ద్వారా వస్తువుల గుర్తింపు ❑ లాస్ట్ ప్రాపర్టీ హ్యాండోవర్‌లో సమాచారం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

తెనాలి నుంచి శ్రీశైలం బస్సులో నర్సరావుపేటకు చెందిన కుటుంబం ప్రయాణించి గమ్యస్థానం రాగానే దిగిపోయింది. లగేజీ బ్యాగు లేదని గుర్తించి నర్సారావుపేట డిపో సిబ్బందికి విషయాన్ని తెలిపారు. వారు టికెట్ అడిగారు. టికెట్‌పై ఉన్న ఉద్యోగి ఐడీ నంబరు ద్వారా అతనికి సమాచారం ఇచ్చారు. బస్సులోని బ్యాగు గుర్తించి వినుకొండ డిపోలో అప్పగించారు. తర్వాత ఆ కుటుంబం బ్యాగు తెచ్చుకుంది. ◆ విజయవాడ-తెనాలి నాన్‌స్టాప్ బస్సులో ప్రయాణించిన ప్రైవేటు ఉద్యోగి తెనాలిలో దిగారు. చరవాణి ఛార్జర్, ఇతర వస్తువులు ఉన్న చేతి సంచి మర్చిపోయానని గుర్తించి డిపో అధికారులను సంప్రదించగా టికెట్ ఆధారంగా సంచి పొందారు.

30వేల మంది ప్రయాణం

తెనాలి ఆర్టీసీ డిపో నుంచి రోజూ 86 బస్సుల ద్వారా 142 గ్రామాలు, 15 నగరాలు, పట్టణాలకు సుమారు 30 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కొందరు ప్రయాణ హడావుడిలో లగేజీ, ఇతర సామగ్రి మర్చిపోతూ ఉంటారు. అలాంటి వారికి తమ వస్తువులను 'లాస్ట్ ప్రాపర్టీ హ్యాండోవర్' విధానం ద్వారా తిరిగి పొందవచ్చు. ఇందుకు ముఖ్యంగా ప్రయాణించిన టికెట్ ఉండాలి. దానిపై ఉండే బస్సు నంబరు, సిబ్బంది ఐడీ నంబర్లు సమీపంలో ఉన్న ఆర్టీసీ డిపో సిబ్బందికి తెలియజేసినప్పుడు పై ఐడీ నంబర్ల ద్వారా సమగ్ర సమాచారం తెలుసుకుని వెంటనే బాధితులకు ఫోన్ చేసి విషయాన్ని చెబుతారు.

టికెట్‌పై ఉద్యోగి ఐడీ నంబరు

జాగ్రత్తలు అవసరం

ప్రయాణ సమయంలో అందరూ తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. బస్సు దిగేముందు లగేజీని సరి చూసుకోవాలి. మర్చిపోయిన విషయాన్ని సిబ్బందికి తెలియజేసినా.. బస్సులో ఉంటే సిబ్బంది తీసుకువస్తారు. లేకుంటే పోలీసులకు ఫిర్యాదు చేసుకోవాల్సి ఉంటుంది.

లాస్ట్ ప్రాపర్టీ రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్

• నెలకు పదిమంది వస్తుంటారు
- రాజశేఖర్, తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్

ప్రయాణికులు బస్సుల్లో మర్చిపోయిన వస్తువుల వివరాలతో డిపోల్లో లాస్ట్ ప్రాపర్టీ రిజిస్టర్ నిర్వహిస్తాం. అవి నెల రోజులు డిపోలోనే ఉంటాయి. ఈలోగా యజమాని తగిన ఆధారాలతో వస్తే అన్ని పరిశీలించి అప్పగిస్తాం. ఎవ్వరూ రాకుంటే తర్వాత వేలం వేసి వచ్చిన నగదును ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తాం. బాధితులు నెలకు 10 మంది వరకు వస్తువులు పోయాయని వస్తుంటారు. టికెట్ ఆధారంగా వస్తువుల తిరిగిచ్చే ప్రయత్నం చేస్తాం.

కెప్టెన్ విజయప్రసాద్ సేవలు చిరస్మరణీయం

శాంతిదళంలో సేవలు అందించడానికి శ్రీలంక వెళ్లిన కెప్టెన్ విజయ ప్రసాద్ అక్కడ జరిగిన పోరులో వీరమరణం పొందారని, ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వెల్లంకి ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. విజయప్రసాద్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక శారద వృద్ధాశ్రమంలో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వృద్ధులకు భోజనం ఏర్పాటు చేశారు. తమ కుమారుడి పేరిట వైఎల్.నారాయణ దంపతులు విద్యారంగానికి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో వైఎల్.నారాయణ, ఆనందరావు, మురహరిరావు, భుజంగరావు, సత్యం, తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసినట్లు ఆ సంఘ పొన్నూరు శాఖ అధ్యక్షుడు ఆర్జీ రాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని పొన్నూరు ఆర్టీసీ డిపో ప్రాంగణం ఎదుట ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాజు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, ఆరేటి రామారావు, కరీముల్లా, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు డిపో వద్ద జెండా ఆవిష్కరణలో పాల్గొన్న యూనియన్ నాయకులు

తెనాలిలో ఉర్దూ ఉన్నత పాఠశాల ఏర్పాటుకు కృషి

విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలిలో ఉర్దూ ఉన్నత పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పట్టణ మారీసుపేటలోని నల్లమోతు చెంచురామానాయుడు పురపాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సుందరీకరించిన మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యంగా సాగుతున్నామని, రూ.70 వేల సొంత నిధులు వెచ్చించి పాఠశాలను సుందరీకరించిన ప్రధానోపాధ్యాయిని భట్టిప్రోలు మాధవిని అభినందించారు. విభిన్న ఆలోచనలతో పిల్లలను ఆకట్టుకునేలా పాఠశాలను తీర్చిదిద్ది ఇతరులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలెదానసీమ్, మండల విద్యాశాఖాధికారి జయంతిబాబు, ఎన్‌సీఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరిముల్లా ఇతర ఉపాధ్యాయులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ✿ మంత్రి మనోహర్ తన కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

బాజీబాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

క్యూలైన్లో భక్తులు

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని బాజీబాబా దర్గాలో రెండో శుక్రవారం కావడంతో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసి బాబావారికి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు దర్గా ఈవో ఖాజా మస్తాన్ తెలిపారు.

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రతిజ్ఞ చేయిస్తున్న మలేరియా విభాగం అధికారి సుబ్బరాయనమ్

పొన్నూరు, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా శాఖ జిల్లా అధికారి సుబ్బరాయనమ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని జీబీసీ రహదారిలో జాతీయ డెంగీ నివారణ మాసం కార్యక్రమాల్లో భాగంగా వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాత్రి నిద్రించే సమయంలో తప్పనిసరిగా దోమ తెరలు వాడాలన్నారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి,అధికారులు శివగణేష్,అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ

నారాకోడూరు (చేబ్రోలు), న్యూస్‌టుడే: జిల్లా స్థాయి పోటీల్లో నారాకోడూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఇటీవల బోయపాలెం డైట్ కళాశాలలో జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మాదకద్రవ్యాలు, పొగాకు నిషేధం అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో కె.బిందుతేజ (ప్రథమం), లింగ సమానత్వ గౌరవం అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో ఎం.దీక్షిత (ద్వితీయ) స్థానం సాధించింది. ఆయా విద్యార్థినులు నరసరావుపేట ఉప విద్యాశాఖ అధికారి సుభాని, కళాశాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందుకున్నారన్నారు.

ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర మండల పరిధిలోని చెముడుబాడు, చెముడుబాడుపాలెం తదితర గ్రామాల్లో ఎమ్మెల్సీ ఆలపాటిరాజేంద్రప్రసాద్ శుక్రవారం రాత్రి పర్యటించారు. ఆత్మీయ పలకరింపులు, సంతోషాల నడుమ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వృద్ధులను పలకరిస్తూ అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల వివరాలను ముందస్తు వ్యవసాయశాఖ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచుతున్నారని, జాబితాలు పరిశీలించుకోవాలని రైతులకు సూచించారు. పర్యటనలో తెదేపా నాయకులు వంగాసాంబిరెడ్డి, కంచర్ల అమృత రాజు, గళ్లేగంగాధరు, సిద్దెలరత్నబాబు, పసుపులేటికృష్ణ, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఆలపాటితో చెముడుబాడుపాలెం గ్రామస్థులు

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్సలు పొందిన పేదలను ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆదుకుంటోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తెనాలిలోని కార్యాలయంలో శుక్రవారం ఆయన 50 మంది లబ్ధిదారులకు రూ.50.35 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఏడాది కాలంలో తెనాలి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ద్వారా రూ.2.90 కోట్లు లబ్ధిదారులకు అందించామని మనోహర్ వివరించారు.

పొన్నూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వానికి సంక్షేమం.. అభివృద్ధి రెండు కళ్లు అని తెదేపా గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ములుకుదురులో నిర్వహించిన 'సుపరిపాలనలో.. తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ములుకుదురులో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.4.80 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి, ప్రభుత్వానికి పంపారని, నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

ఈకేవైసీ నమోదును పరిశీలిస్తున్న ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్ ప్రకాష్

తక్కెళ్లపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి జన్‌ఆరోగ్యయోజన(పీఎంజేఏవై) కార్డు పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తుందని ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. తక్కెళ్లపాడులో శుక్రవారం నిర్వహించిన పీఎంజేఏవై కార్డుల నమోదు, ఈకేవైసీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆధార్ ఉన్న ప్రతి ఒక్కరూ కార్డు తీసుకునేందుకు అర్హులని చెప్పారు. 70 ఏళ్ల లోపు వాళ్లకి రూ.5లక్షలు, పైబడిన వారికి రూ.10లక్షలు వరకు వైద్య ఖర్చులను కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలిపారు.

విపత్తుల్లో రక్షణ చర్యలపై అవగాహన

కొల్లిపర, న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో తెలుసుకుందామని ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి బబ్లువిశ్వాస్ అన్నారు. కొల్లిపర మండలం అన్నవరపులంక గ్రామంలో శుక్రవారం గ్రామస్థులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరద ముంపు, భూకంపం, భారీవర్షాలు, పిడుగుపాటు, పాముకాటుల నుంచి రక్షణ పొందేందుకు అనుసరించాల్సిన పద్ధతులు వివరించారు. చుట్టూ ఉన్న సహజ వనరులను వినియోగిస్తూ ప్రాణాలు కాపాడుకొనే ఉపాయాలు నేర్పించారు. ఎండుకొబ్బరికాయలు, ఖాళీడబ్బాలు ఎలా ప్రాణాలు కాపాడతాయో చేసిచూపించారు. ఆధునిక ఉపకరణాలతో పొందే రక్షణాత్మక చర్యలను తెలియజేశారు. సదస్సులో తహశీల్దార్ సిద్ధార్థ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కాలనీ భూమిలో సాగుకు యత్నం!

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు పట్టణ పరిధి నిడుబ్రోలులో 99 ఎకరాలు కొనుగోలు చేసి గత వైకాపా ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. కొంత సామాజిక అవసరాలు కోసం వదిలేశారు. కొద్ది రోజుల కిందట సుమారు 60 సెంట్లలో గుర్తు తెలియని వ్యక్తులు వరిపైరు సాగు చేసేందుకు దుక్కి దున్నారు. గతంలో జగనన్న కాలనీలోని కొంత భూమిలో వైకాపాకు చెందిన కార్యకర్తలు వరి పైరును సాగు చేశారు. ప్రతికల ద్వారా విషయం వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారులు స్పందించి.. వరి పైరును దమ్ము చక్రాలతో తొలగించారు. ఇప్పటికైనా దుక్కి దున్ని వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై గృహ నిర్మాణ సంస్థ సహాయ ఇంజినీరు శ్రీనివాస్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ జగనన్న కాలనీలో ప్రభుత్వ భూమిలో దుక్కి దున్నిన విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

దుక్కి దున్నిన స్థలం

శుద్ధి చేయని, రంగు మారిన నీటి సరఫరాతో అవస్థ

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకానిలో కుళాయిల ద్వారా శుద్ధిచేయని, రంగుమారిన నీరు సరఫరా అవుతోందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. 30వేలకు పైగా జనాభా ఉన్న ఈ గ్రామంలో పంప్‌హౌస్ నిర్వహణ అధ్వానంగా ఉండటంతోనే ఇలా జరుగుతోందన్న విమర్శలు న్నాయి. కొన్ని రోజుల నుంచి సరఫరా అవుతున్న రంగుమారిన నీటిని అవసరాలకు సైతం వాడుకోలేని పరిస్థితి నెలకొందంటున్నారు. చర్మ వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి శుద్ధి చేసిన తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి పనుల అంచనాల్లో జాప్యం తగదు

పెదకాకాని, న్యూస్‌టుడే: మండలంలో అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలు వేయడంలో అధికారులు తాత్సారం చేయడం తగదని ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. పెదకాకాని మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపీడీవో ఆర్.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత సమావేశంలో లేవనెత్తిన అంశాలు నేటికీ అమలు చేయకపోవడం దారుణమన్నారు. అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు కామినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు కొమ్మూరి మహేష్‌బాబు, మోపర్తి శ్రీనివాసరావు, పెండ్యాల మాధవి, సర్పంచి శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యుడు జాకీర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో గల రామలింగేశ్వరస్వామి, మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాల హుండీలు శుక్రవారం లెక్కించారు. వేర్వేరుగా నిర్వహించిన లెక్కింపులో రూ.1.32 లక్షలు, రూ.18 వేలు వచ్చినట్టు ఈవో హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

'అత్యవసర కాలంలో హక్కుల విలువ తెలిసింది'

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: హక్కుల విలువను గుర్తు చేసే ఘట్టంగా అత్యవసర కాలం చరిత్రలో నిలిచిపోతుందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు జాతీయ కార్యదర్శి శ్రవణ్ రాజు అన్నారు. ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. జాతీయ కార్యదర్శి శ్రవణ్‌రాజు, రాష్ట్ర కార్యదర్శి వెంకట్ గోపీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రవణ్‌రాజ్ మాట్లాడుతూ 1975లో విధించిన అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా అభివర్ణించారు. ప్రాథమిక, స్వేచ్ఛా హక్కులకు భంగం వాటిల్లిందన్నారు. ఆయా సంఘటనలపై నేటి తరం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సదస్సు నిర్వహించామన్నారు. రాష్ట్ర కార్యదర్శి వెంకట్ గోపీ మాట్లాడుతూ అత్యవసర సమయంలో సామాన్యుల అరెస్టులు, మీడియా స్వేచ్ఛను అణచివేశారన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ అనేక ఉద్యమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్, దాసరి రమాకాంత్, హేమంత్‌రామ్, వంశీ, గంగాధర్, మోహన్, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రవణ్ రాజ్

ఘనంగా ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

తెనాలి, న్యూస్‌టుడే: టౌన్‌ఏపీ పీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం తెనాలి బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించి కేకులు కోశారు. విజయ్‌కుమార్, సాంబశివరావు, ఎలమందయ్య పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలి

తెనాలి (కొత్తపేట): పట్టణంలోని కొత్తపేట పరిధిలో గల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, రావి సాంబయ్య బాలురోన్నత పాఠశాల రోడ్డు మార్జిన్, డ్రెయిన్‌ల పై వెలసిన ఆక్రమణలు ఈనెల 14లోపు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ వల్లూరు మహాలక్ష్మీపతిరావు పేర్కొన్నారు. వాహనాల పార్కింగ్‌తో తహసీల్దారు, ఒకటో పట్టణ పోలీసు స్టేషన్, న్యాయస్థానాలకు వచ్చేవారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆక్రమణలు తొలగించకుంటే మున్సిపల్ సిబ్బందే తొలగిస్తారని, అందుకు అయ్యే ఖర్చును ఆక్రమణ దారుల నుంచి వసూలు చేయనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతిభకు పట్టాభిషేకం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి బాలురోన్నత పురపాలక పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు లియాషా, సమీర్ బాబు, డింపుల్ శ్వేతలను ఘనంగా సత్కరించి నగదు బహుమతులు అందించారు. తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని భారతి, విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, నరేంద్ర, అప్పారావు, వీరభద్రరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ముంపు సమస్య తలెత్తకుండా పారిశుద్ధ్య పనులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: వానాకాలంలో పట్టణ పరిధిలో ముంపు సమస్య తలెత్తకుండా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నట్లు పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. శుక్రవారం పట్టణంలోని 16, 17 వార్డుల్లో పనులు పరిశీలించారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్యం తదితర సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఎంహెచ్‌వో కౌన్సిలర్లు దీవి అనిత, అన్నం పిన్నారావు, ఎంహెచ్‌వో మువ్వా ఏసుబాబు పాల్గొన్నారు.

చివలూరు ఛానల్‌కు గండి

కొల్లిపర: సాగునీటి కొరత దిగువ భూమి రైతులకు సమస్యలను తెచ్చిపెడుతోంది. ఎగువ భూమి రైతులు పంటకాలువలకు గండ్లు కొడుతున్నారు. పిడపర్రు, చివలూరు, చక్రాయపాలెం, బుర్రిపాలెం తదితర గ్రామాల వ్యవసాయ భూములకు సాగునీరందించే చివలూరు ఛానల్‌కు ఎనిమిదో మైలులో గండి కొట్టి సాగునీటిని మళ్లిస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని దిగువ భూమి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రౌడీషీటర్ అరెస్టు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఏప్రిల్‌లో పట్టణ ఐతానగర్‌లో కానిస్టేబుల్‌పై దాడి కేసులో నిందితుల్లో ఒకడిగా ఉన్న రౌడీ షీటర్ నవీన్ అలియస్ కిల్లర్‌ను తెనాలి రెండో పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. తెనాలి న్యాయస్థానంలో హాజరు పరుచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించడంతో గుంటూరు జిల్లా జైలుకు తరలించినట్లు పోలీసులు వివరించారు.

అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిపై దాడి

తెనాలి టౌన్: తాయెత్తు కడతానంటూ యువతితో అసభ్యంగా ప్రవర్తించిన పశ్చిమబెంగాల్‌కు చెందిన యువకుడిపై యువతి కుటుంబ సభ్యులు దాడి చేసి కొట్టారు. గురువారం అర్ధరాత్రి జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందింది. ✿ మద్యం మత్తులో రాత్రి జరిగిన ఘర్షణలో నాజరుపేటకు చెందిన యువకుడు గాయపడగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

మారీస్‌పేట బ్రాంచి

14-7-15, లక్ష్మీ విలాస్, ఫెర్టిలైజర్స్ బజారు, మారీస్‌పేట, తెనాలి, గుంటూరు జిల్లా-522001. ఫోన్ : 08644-230262, 227576, Email: ubin0803588@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన. [illegible]

ఇ-వేలం తేదీ మరియు సమయం : 30-07-2025 ఉ॥12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల

[illegible]

రిజర్వు ధర: రూ.28,28,000/- ధరావత్తు: రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం: రూ.30,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.39,63,000/- ధరావత్తు: రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం: రూ.40,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరముల కొరకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.co.in/https://baanknet.com ను దర్శించగలరు.

స్థలం : తెనాలి, తేది: 09-07-2025

గుంటూరు తూర్పు

తాగునీటి నమూనాలను పరీక్షించాల్సిందే

నగరపాలక సంస్థ: తాగునీటి సరఫరాలో ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల రిజర్వాయర్లను డ్రోన్ ద్వారా పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రిజర్వాయర్‌ను నిర్దేశిత గడువులోగా శుభ్రం చేయాలన్నారు. మౌలిక సదుపాయాల కార్యదర్శులు తాగునీటి సరఫరా సమయంలో తప్పనిసరిగా నమూనాలను సేకరించి క్లోరిన్ పరీక్షించాలని చెప్పారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి.. (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 34, వంగ 28, బెండ 29, పచ్చిమిర్చి 57, కాకర 38, క్యారెట్ 46, క్యాబేజీ 23, బీర 24, దొండ 40, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 42, దోస 20, పొట్ల 23, చామదుంప 28, మునగ 10, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 15, కొత్తిమీర 20, బీట్‌రూట్ 38, కీర 48, క్యాప్సికం 73, అల్లం 58, ఫ్రెంచ్ బీన్స్ 84, సొర 12, అరటి 7. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

✔ సంజీవయ్యనగర్ ప్రధాన రోడ్డు డ్రెయిన్‌లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు కిరణ్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో కాలువల్లో పూడికలు తీయించారు.
✔ ఆర్టీసీనగర్ మాజేటిలో చెత్తకుప్పలు అలాగే వదిలేయడంతో వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు మస్తాన్‌వలి 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారులకు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

స్పందనకు వందనం

పొగాకును గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని నాణ్యత లేదనే సాకుతో తక్కువ ధర పలకడం సరికాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రామారావు పేర్కొన్నారు. శుక్రవారం మట్టుగుంట కూడలిలోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. పేరంగిపురం, తక్కెళ్లపాడు, కండ్రిక, మేరికపూడి గ్రామాల రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పొగాకులో తేమ శాతం ఎక్కువగా ఉందని, నాసిరకంగా ఉన్నాయని పేరుతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోయారన్నారు. అధిక వడ్డీలకు అప్పు చేసి పంట పండిస్తే తక్కువ ధర ఇవ్వడం సరికాదన్నారు. పెదనందిపాడులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కృష్ణ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు అప్పారావు, రామారావు

రోడ్డుపై అడ్డంగా వేస్తే రాకపోకలు ఎలా?

సీతానగర్ రాములవారి ఆలయానికి వెళ్లే మార్గంలో నడిరోడ్డుపై భవన నిర్మాణ సామగ్రి వేయడంతో ఇబ్బందిగా ఉందని వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రద్దీతో ఇబ్బంది పడుతుంటే రోడ్డుకు అడ్డంగా ఇసుక కుప్పలు పోయడంతో సమస్యగా మారిందని వాపోతున్నారు. సగంరోడ్డును ఇసుక ఆక్రమించడంతో ఒకేసారి వాహనాలు వచ్చిన సమయంలో రద్దీ ఏర్పడుతోంది. ఇసుకపై వెళ్లేటప్పుడు వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నాయి. - **న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

రహదారిపై అడ్డంగా ఇసుక కుప్ప

బహుముఖం.. ఈ వాహనం

- పోలీసుల చేతికి కొత్త బైక్‌లు
- అన్ని హంగులతో రూపకల్పన

న్యూస్‌టుడే–నెహ్రూనగర్

భారీగా పెరుగుతున్న వాహనాలతో ట్రాఫిక్ పెద్ద సమస్యగా మారింది. ప్రధాన రహదారులు సహా అనుసంధాన రోడ్లు సైతం రద్దీగా ఉంటున్నాయి. ఎక్కడైనా ట్రాఫిక్ స్తంభిస్తే వెంటనే చేరుకుని క్రమబద్ధీకరించేందుకు పోలీసులకూ ఇబ్బందులుండేవి. ఈ నేపథ్యంలో కొత్త హంగులతో ద్విచక్రవాహనాలను కూటమి ప్రభుత్వం ఇటీవల అందించింది. రద్దీని నియంత్రించేందుకు.. ప్రమాదాల సమయంలో బాధితులకు ఉపయోగపడేలా వీటిని రూపొందించింది. జిల్లాలోని ట్రాఫిక్ విభాగానికి 33 వాహనాలను సమకూర్చగా.. ఇందులో మూడు రాయల్ ఎన్‌ఫీల్డులు ఉన్నాయి. మిగిలినవి టీవీఎస్ 30 అపాచీ వాహనాలు. కొద్ది రోజుల కిందట వీటిని ఎస్పీ సతీష్‌కుమార్ ప్రారంభించారు. గుంటూరు నగరానికి 2 బుల్లెట్లు, 10 ద్విచక్రవాహనాలు కేటాయించగా.. మిగిలినవి తెనాలి, మంగళగిరి, తాడేపల్లి, పొన్నూరు ప్రాంతాలకు పంపించారు.

వైర్‌లెస్ సెట్ ద్వారా సూచనలిస్తూ...

ప్రత్యేకతలివీ...

☛ వాహనానికి ముందు, వెనుక భాగంలో బ్లూ రంగులో బల్బులు వాటి పక్కనే మైక్‌లు ఉన్నాయి. ట్రాఫిక్ సమస్య ఏర్పడినప్పుడు మైక్ ద్వారా సూచనలు చెబుతూ పోలీసులు పరిస్థితిని క్రమబద్ధీకరిస్తారు. ☛ రోడ్లకు అడ్డంగా ఉన్న ఆటోలు, కార్ల డ్రైవర్లను మైక్ ద్వారా అప్రమత్తం చేస్తారు. ☛ ఊరేగింపులు, ర్యాలీల సమయంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఏయే మార్గాల్లో వెళ్లాలో మైకుల ద్వారా సూచిస్తారు. ☛ ఎక్కడైనా ట్రాఫిక్ నిలిచిపోయి.. డయల్ 112కు ఫిర్యాదు వస్తే వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుంటారు. ☛ పోలీసు జీపులు, పెద్ద వాహనాలు చిన్నపాటి సందుల్లోకి వెళ్లలేవు కాబట్టి ఈ ద్విచక్రవాహనాలతో సులువుగా చేరుకోవచ్చు. ☛ రోడ్డు ప్రమాదాల్లో ట్రాఫిక్ నిలిచిపోయి కార్లు వెళ్లే పరిస్థితి ఉండదు. ఇలాంటి సందర్భాల్లో ద్విచక్రవాహనాలపై అక్కడికి చేరుకోవచ్చు. క్షతగాత్రులను ద్విచక్రవాహనంపై కూర్చోబెట్టుకుని.. అత్యవసరమైతే వెనక పడుకోబెట్టి ఆసుపత్రులకు తరలించవచ్చు. ☛ వాహనంలో ప్రాథమిక చికిత్స అందించేందుకు అవసరమైన పరికరాలతో పెట్టె ఉంది. ☛ మద్యం సేవించి వాహనాలను నడిపేవారిని గుర్తించేందుకు శ్వాసపరీక్షలు చేసే పరికరం ఉంది.

మైక్, బ్లూ రంగు బల్బు

ప్రాథమిక వైద్యచికిత్స పరికరాలు, శ్వాసపరీక్ష పరికరాల పెట్టె

నిరంతరం పెట్రోలింగ్ చేయొచ్చు



ఈ వాహనాలతో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ట్రాఫిక్ సమస్యకు చెక్ పడుతుంది. గస్తీ తిరుగుతూ ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసులను అడ్డుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రముఖుల పర్యటనలున్నప్పుడు ట్రాఫిక్ సమస్యలు వస్తే తక్షణమే అక్కడకు చేరుకోవడానికి ఈ వాహనాలు ఉపయోగపడుతున్నాయి. **- ట్రాఫిక్ డీఎస్పీ రమేష్**

అమ్మవారికి సారె తీసుకువస్తున్న భక్తులు

కనకదుర్గమ్మ ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కాకుమానువారితోటలోని కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో ఈ నెల 11 నుంచి 13 వరకు శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పర్యవేక్షకులు తెలిపారు. శుక్రవారం అమ్మవారిని వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలతో అలంకరించారు. పల్లకిపై అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాసం సందర్భంగా భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు.

ఘనంగా ఆషాఢ మాస పూజలు

పట్నంబజారు: పొన్నూరురోడ్డులోని శ్రీ కనకదుర్గమ్మవారి దేవస్థానంలో ఆషాఢ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అమ్మవారిని శాకంబరీదేవిగా అలంకరించారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ మూరబోయిన నరసింహారావు, ఉపాధ్యక్షుడు మద్దిరెడ్డి జగన్ మోహన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ అరవ ఆంజనేయులు, ట్రెజరర్ కల్లి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

శాకంబరీదేవి అలంకరణలో అమ్మవారు

సుపరిపాలనతో సువర్ణ అధ్యాయం : ఎమ్మెల్యే నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న సుపరిపాలనతో సువర్ణ అధ్యాయం ప్రారంభమైందని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. నాలుగో డివిజన్‌లోని మారుతీనగర్‌లో నిర్వహించిన సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన మంచి పనులు, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చంద్రన్న పాలనలో ఇంటింటా సంతోషం వెల్లివిరుస్తోందన్నారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చినట్లేనని, అందరికీ అంతా మంచి జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి రూపురేఖలు మారుస్తున్నామని చెప్పారు. అన్ని డివిజన్లలో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ షజీలా, తెదేపా నాయకులు షేక్ గౌస్, రబ్బాని, హుస్సేన్, జాగర్లమూడి శ్రీనివాసరావు, అన్కర్, గుడిపల్లి వాణి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

రూ. 32.45 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: పేదలపాలిట పెన్నిధిగా ముఖ్యమంత్రి సహాయనిధి మారిందని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. 30 మందికి రూ. 32,45,601 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల్ని పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు.

ఐటీసీ బంగారు భవిష్యత్తు ప్రాజెక్టు కృషి అభినందనీయం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు ప్రాజెక్టు ద్వారా ఘన వ్యర్థాల నిర్వహణ, ఇతర సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కమిషనర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఐటీసీ బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీ నగరపాలక సంస్థ పాఠశాలలో నిర్మించిన డైనింగ్ హాల్, తుపాన్‌నగర్‌లోని సామాజిక మరుగుదొడ్లను పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గడిచిన 25 ఏళ్లుగా ఐటీసీ సంస్థ నగరంలో పర్యావరణం పట్ల ప్రజల్లో అవగాహన కలిగించేందుకు కృషి చేస్తోందని చెప్పారు. ఎన్జీవో కాలనీలో 200 మంది సామర్థ్యంతో పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ పాఠశాలలో వ్యర్థాలు, వర్షం నీటి నిర్వహణలో ఐటీసీ కృషి ద్వారా విద్యార్థులకు వాటిపట్ల ఆసక్తి పెరిగి ఇళ్ల వద్ద కూడా అమలు చేయడానికి వీలు కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐటీసీ ఏబీడీ ఉపాధ్యక్షులు వీరాస్వామి, గౌరీ నాయుడు, నారాయణ పాల్గొన్నారు.

ఎన్జీవోకాలనీ స్కూల్‌లో విద్యార్థులతో కమిషనర్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే గళ్లా మాధవి

కనులపండువగా మహోత్సవం

పట్నంబజారు, న్యూస్‌టుడే: గంటలమ్మచెట్టువీధిలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి ఆషాఢ మాస పుట్టింటి సారె మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూలు, పండ్లతో అభిషేకాలు చేశారు. అమ్మవారికి పట్టుచీరె, పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లతో ఊరేగింపుగా వచ్చిన దంపతులు పుట్టింటి సారె సమర్పించారు. వేడుకల్లో ఆలయ అధ్యక్షుడు తెల్లాకుల లక్ష్మీగురు ప్రసాద్, కొత్తూరి వెంకట నరసింహారావు, పెనుగొండ వెంకట శ్రీనివాసరావు, ఘంటసాల వెంకట సత్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆషాఢ మాస సారె మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

మహాలక్ష్మమ్మ ఆలయంలో ఉత్సవాలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: శారదాకాలనీ 27వ వీధిలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం శాకంబరీ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని వివిధ కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు.

ఉండీ ఉపయోగం లేని బస్సు షెల్టర్

నగర ప్రధాన రహదారుల్లోని బస్సు షెల్టర్లు నిరుపయోగంగా మారుతున్నాయి. కార్పొరేషన్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న బస్సు షెల్టర్లలోని బల్లలు పాడై ఏడాది కావస్తున్నా కొత్తవి ఏర్పాటు చేసేందుకు అధికారులకు తీరిక లేకుండా పోయింది. హిందూ కాలేజీ ముందు భాగంలో కార్పొరేషన్ అధికారులు నిర్మించిన బస్సు షెల్టరే ఇందుకు నిదర్శనం. ఆసుపత్రులు, మార్కెట్లు, కాలేజీలకు వెళ్లే వారంతా బస్సుల కోసం ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడ బల్లలు లేకపోవటంతో చేసేది లేక ప్రయాణికులు రోడ్లపైనే నిలబడాల్సి వస్తోంది. ఇదే అదనుగా కొందరు చిరువ్యాపారులు షెల్టర్‌లోనే మొక్కల అమ్మకాలు చేస్తున్నారు. **- పట్నంబజారు, న్యూస్‌టుడే**

హిందూ కాలేజీ సెంటర్లోని బస్సు షెల్టర్‌లో నర్సరీ

చెట్ల కొమ్మల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

ఏ.సి. కాలేజీ సెంటర్‌లో రోడ్డుపై పడి ఉన్న చెట్ల కొమ్మల్ని శుక్రవారం అధికారులు తొలగించారు. ఈ నెల 8న 'ఈనాడు'లో ప్రచురితమైన 'అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు తప్పని ట్రాఫిక్ కష్టాలు' కథనానికి అధికారులు స్పందించారు. విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల్ని తొలగించి అధికారులు దాదాపు వారం రోజు రోడ్ల పక్కనే పడేశారు. ఒకవైపు శంకర్‌విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనుల ప్రారంభంతో ఆ ప్రాంతంలో వాహనాల రద్దీ పెరిగింది. దీనికితోడు రోడ్లపై చెట్ల కొమ్మలు ఉన్న కారణంగా వాహనదారులు ఇటుగా రాకపోకలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెట్ల కొమ్మల్ని తొలగించటంతో ఊపిరి పీల్చుకున్నారు. **- పట్నంబజారు, న్యూస్‌టుడే**

ఏ.సి. కాలేజీ సెంటర్‌లో చెట్ల కొమ్మల్ని తొలగించిన అధికారులు

పారిశుద్ధ్య నిర్వహణలో గుంటూరుకు ప్రథమస్థానం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పరిశుభ్ర నగరాలు, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ అంశాల్లో గుంటూరు నగరపాలకసంస్థ మొదటి స్థానంలో నిలిచింది. రోజువారీ ఇంటింటి చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, చెత్తకుప్పల తొలగింపు, కాలువల్లో పూడికల తీసివేతపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజలను అడిగి అభిప్రాయాలు సేకరించింది. ఈ సర్వేలో మొత్తం 66.3 శాతం మంది అనుకూలంగా అభిప్రాయం తెలియజేశారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల బాధ్యతల స్వీకరణ

పట్నంబజారు: గుంటూరు ఫుడ్ సేఫ్టీ అధికారులుగా నరసింహులు, వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఫుడ్ సేఫ్టీ అధికారిగా పని చేసిన రవీంద్రరెడ్డి విజయవాడకు బదిలీ అయ్యారు. ఒంగోలు నుంచి నరసింహులు, నరసరావుపేట నుంచి వెంకటేశ్వర్లు ఇక్కడకు వచ్చారు.

శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు ఫలితమిచ్చాయి: మేయర్ రవీంద్ర

మేయర్ కోవెలమూడి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజాభిప్రాయంలో రాష్ట్రంలోనే గుంటూరు నగరపాలక సంస్థ ప్రథమస్థానంలో నిలవడం అభినందనీయమని మేయర్ కోవెలమూడి రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీలు, నగరపాలక సంస్థల్లో ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవీఆర్ఎస్) ద్వారా సర్వే నిర్వహించారని పేర్కొన్నారు. ప్రజారోగ్య కార్మికులు రోజూ ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారా? పరిసరాల్లో ఉన్న చెత్తను 24 గంటల్లో తొలగిస్తున్నారా? డ్రెయిన్లను శుభ్రం చేస్తున్నారా? అన్న అంశాలపై ఐవీఆర్ఎస్ బృందం సర్వే చేసిందన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు నగరంలో అనేక మార్పులు చేశామని తెలిపారు. శానిటరీ డివిజన్లను 23 నుంచి 57కు మార్చినట్టు పేర్కొన్నారు. రోజువారీ వేతనాలపై అదనపు కార్మికులను నియమించి ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్టు తెలిపారు. రానున్నకాలంలో నగరంలో సెంట్రల్ కమాండ్ కంట్రోల్ కేంద్రం, ప్రతి ఇంటికి ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నిందితుల వివరాలు తెలుపుతున్న సీఐ యశోదరాదేవి, ఎస్సైలు మూర్తి, మాధవి, సత్యనారాయణ

గంజాయి విక్రేతల అరెస్టు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయి విక్రయం కేసులో ఇద్దరిని గుంటూరు-2 ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్లో నిందితుల వివరాలను సీఐ యశోదరాదేవి తెలిపారు. వెంగళాయపాలేనికి చెందిన డిగ్రీ విద్యార్థి గోపి, కూలి పనులు చేసుకునే నాగేశ్వరరావు స్నేహితులు. ఇద్దరూ గంజాయికి అలవాటు పడ్డారు. జల్సాలకు డబ్బులు అవసరమై గంజాయిని విక్రయిస్తున్నారు. ఈఎస్ అరుణకుమారి ఆదేశాలతో సీఐ యశోదరాదేవి, ఎస్సైలు మూర్తి, మాధవి, సత్యనారాయణ సిబ్బందితో వెళ్లి వెంగళాయపాలెం పాలడెయిరీ వద్ద అనుమానాస్పద స్థితిలో ఉన్న గోపి, నాగేశ్వరరావులను అదుపులోకి తీసుకుని విచారించారు. చిన్న పొట్లాల్లో గంజాయిని అమ్మకానికి తీసుకొచ్చినట్టు తేలడంతో వారిని అరెస్టు చేశారు. 1.558 గ్రాముల గంజాయిని జప్తు చేశారు.

పాతగుంటూరులో పట్టపగలే చోరీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు లక్ష్మీనగర్‌లోని ఒక ఇంట్లో శుక్రవారం పట్టపగలు చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీనగర్ ఒకటో లైనుకు చెందిన ఉప్పలపాటి అంకమ్మరావు ముఠా పని చేస్తుంటాడు. అతని భార్య కూలీ పనులకు వెళ్తుంది. వీరి ఇద్దరి పిల్లలు చదువుకొంటున్నారు. శుక్రవారం అంకమ్మరావు రూ. 8 లక్షల నగదు ఇంట్లో పెట్టి తాళం వేసి సమీపంలోని సాయిబాబా దేవస్థానానికి వెళ్లాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులకొట్టి బీరువాలో ఉన్న రూ. 8 లక్షల నగదు, రెండున్నర సవర్ల బంగారపు ఆభరణాలను చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పాతగుంటూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమాజాన్ని చదువు.. అదే ప్రతిభకు పదును

డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

న్యూస్‌టుడే – గుంటూరు విద్య

డిగ్రీ విద్యార్థులు తమ పాఠ్య ప్రణాళికలను అనుసరిస్తూనే ఉపాధి అవకాశాలను త్వరగా అందిపుచ్చుకునేందుకు, నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు.. క్షేత్రస్థాయిలో ఆచరణాత్మక అనుభవాన్ని సాధించేందుకు ఇంటర్న్‌షిప్‌లు తప్పనిసరి చేశారు. జాతీయ విద్యావిధానం ప్రకారం వీరు తాత్కాలిక పని అనుభవం పొందడం అవసరం. డిగ్రీ మొదటి సంవత్సరంలో తప్పకుండా సామాజిక అంశాలపై ప్రాజెక్టులను చేయాల్సి ఉంది. దీనికి వందమార్కులు కేటాయించారు. రెండో సంవత్సరం షార్ట్ ఇంటర్న్‌షిప్ చేస్తే వంద మార్కులు, తృతీయ సంవత్సరంలో సెమిస్టర్ చేయడంపై 200 మార్కులు కేటాయించారు. వాటిని చేయడంతో పాటు ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థి దశలో ఆయా సామాజిక అంశాలు, సమస్యలపై అవగాహన ఏర్పడుతుంది. పరిష్కార మార్గాలను కనుగొనేందుకు వీలు కలుగుతుంది. ఈ నేపథ్యంలో టీజేపీఎస్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు సహా నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాల, హిందూ, జేకేసీ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు పలు అంశాలపై ఇంటర్న్‌షిప్ చేసి నివేదికలిచ్చారు.

వినోదం కోసమే మొబైల్

గుజ్జనగుండ్ల, మారుతీనగర్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో టీనేజ్, యువత మొబైల్ ఫోన్ల వినియోగంపై సర్వే చేశా. 80% మంది వినోదం కోసమే వాటిని చూస్తున్నట్టు చెప్పారు. ఎక్కువగా వాట్సాప్, యూట్యూబ్, ఇతర సామాజిక మాధ్యమాలు, గేమ్స్ యాప్‌లు చూస్తున్నారు. అలవాటు నుంచి వ్యసనంగా మారింది. ఫోన్ పరిమితికి మించి వాడితే కలిగే అనర్థాలను వారికి వివరించా. **- రావూరి రితిక్, బీకాం కంప్యూటర్స్**

పెరిగిన ఆన్‌లైన్ చెల్లింపులు

మార్కెట్, పట్నంబజారు ప్రాంతాల్లో ఆన్‌లైన్ చెల్లింపులపై సర్వే చేశాం. ఇవి పెద్దఎత్తున పెరిగినట్టు గుర్తించాం. దీంతోపాటు సమస్యలూ ఉన్నాయి. కొన్ని లావాదేవీల్లో చెల్లింపులు జరిగినా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కావడం లేదని గుర్తించాం. సర్వర్ సమస్యలు వస్తున్నాయి. రికవరీ కోసం బ్యాంకులకు వెళ్లి ఫిర్యాదులు చేయాల్సిన పరిస్థితి కనిపించింది. ఆన్‌లైన్ మోసాల్లో నష్టపోతున్న వారినీ గుర్తించాం. వినియోగదారులకు యాప్‌లు, బ్యాంకుల కస్టమర్ కేర్ సెంటర్ల నంబర్లు అందుబాటులో ఉంచాలి. ఆన్‌లైన్‌లో వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నివేదికలో సూచించాం.
- కె.సాయి, ఐ.వరప్రసాద్, బీకాం కంప్యూటర్స్

పెద్ద చదువులకు వెళ్లడం లేదు

బ్రాడీపేట, సంపత్‌నగర్ ప్రాంతాల్లో స్త్రీ విద్యపై సర్వే చేశాం. చాలామంది అమ్మాయిలు పదో తరగతి, ఇంటరుతో చదువు ఆపేస్తున్నారు. ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగా లేక వారికి వివాహాలు చేసేస్తున్నారు. కొంతమందైతే ఇష్టం లేకనే చదవ లేదని చెప్పారు.
-కె.తేజశ్రీ, బి.యశస్విని, బీకాం కంప్యూటర్స్

యువతి అనుమానాస్పద మృతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో ఒక యువతి మృతి చెందినట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం. . పల్నాడు జిల్లా ముప్పాళ్లకు చెందిన ప్రత్తిపాటి ప్రవల్లిక (23) సంజీవయ్యనగర్‌కు చెందిన కంతేటి పవన్ కల్యాణ్.. రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన కార్యాలయంలో పని చేసే క్రమంలో ఇద్దరూ ప్రేమించుకున్నారు. ఎనిమిది నెలల క్రితం వివాహం చేసుకున్నారు. కొన్నాళ్లపాటు వారి కాపురం సజావుగానే సాగింది. కొంతకాలంగా ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రవల్లిక సెల్‌ఫోన్‌ను పవన్ కల్యాణ్ పగలగొట్టాడు. సెల్‌ఫోన్‌ను బాగు చేయించుకుని వస్తానని తీసుకుని షాపులో ఇచ్చాడు. తర్వాత షాపు నుంచి ఫోన్ తీసుకురావడం మరచిపోయాడు. ఉద్దేశపూర్వకంగానే తీసుకురాలేదని ఇద్దరు గొడవ పడ్డారు. దీంతో ప్రవల్లిక మరో పడక గదిలో నిద్రపోతానని చెప్పి వెళ్లి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి ఆశీర్వాదం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఆరోగ్యరాజు తెలిపారు.

వ్యక్తి మృతిపై కేసు

గుంటూరు నేరవార్తలు: రాజాగారితోట 5వ వీధిలో 50 ఏళ్ల వ్యక్తి మృతి చెందినట్టు అందిన సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేశామని, వివరాలు తెలిసినవారు కొత్తపేట పోలీసులను సంప్రదించాలని సీఐ వీరయ్య తెలిపారు.

అనధికార కంటైనర్ తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కలెక్టరేట్ వద్ద రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రాంగణంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన కంటైనర్‌ను శుక్రవారం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల ఆదేశాల మేరకు తొలగించారు. గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన 'అక్రమంగా కంటైనర్.. నిబంధనలు బేఖాతర్' చిత్ర కథనానికి నగరపాలక సంస్థ అధికారులు స్పందించి ఈ చర్య తీసుకున్నారు. ఓ స్టాంప్ రైటర్ అక్రమంగా కంటైనర్ ఏర్పాటు చేయడంతోపాటు పక్కనున్న జీఎంసీ మరుగుదొడ్ల నుంచి విద్యుత్ కనెక్షన్‌ను అక్రమంగా వాడుతున్నట్లు ఫిర్యాదులొచ్చాయి. అధికారులు విద్యుత్ కనెక్షన్ కూడా తొలగించారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరులోని యాదవబజారులో శనివారం విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఏ.ఇ. మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు. సత్యనారాయణస్వామిగుడి వీధి, బూరెలవారివీధి, కృష్ణుడి కళ్యాణ మండపం సెంటర్, బాలాజీనగర్ 7వ లైను నుంచి 11వ లైన్ల వరకు సరఫరా ఉండదని వివరించారు. **నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** కాకుమానువారితోట, ఆటోనగర్, నెహ్రూనగర్ ఉపకేంద్రాల పరిధిలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు కాకుమానువారితోట, వల్లూరివారితోట, మాలకొండయ్యకాలనీ, వసంతరాయపురం, సంజీవయ్యనగర్, ఆటోనగర్, గడ్డిపాడు, నెహ్రూనగర్, వెంకటాద్రిపేట, మోతీలాల్‌నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని డీఈ పీహెచ్ ఖాన్, ఏఈ ఎం. రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళా కళాశాలలో జనాభా దినోత్సవం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా నేడు అభివృద్ధి చెందిన దేశాలు అల్ప జనాభాతో బాధపడుతున్నాయని ఏపీ కాలేజీ అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎన్.ఎం.మృదుల అన్నారు. శుక్రవారం ప్రభుత్వ మహిళా కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ వీఆర్.జ్యోత్స్నకుమారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి వేమూరి కోటేశ్వరరావు, డాక్టర్ ఆర్.ప్రసన్న జోసెఫిన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే చర్యలు

నగరపాలక సంస్థ: నగరంలో అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే సంబంధిత గుత్తేదారులు, పర్యవేక్షణ అధికారులపై చర్యలు తప్పవని కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లకు వర్క్‌ఆర్డర్‌లు ఇచ్చి క్షేత్రస్థాయిలో చేయించడంలో ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. ప్రతివారం అభివృద్ధి పనులపై సమీక్షిస్తామని తెలిపారు. పూడికతీత పనులు ఆక్రమణలు తొలగించాకే చేపట్టాలని చెప్పారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, డీసీ సీహెచ్.శ్రీనివాస్, ఈఈ కోటేశ్వరరావు, ఏడీహెచ్ శాంతి పాల్గొన్నారు.

T.J.P.S. COLLEGE, Guntur
(Accredited by NAAC with B++ Grade)
Walk-in-interview for Teching & Non Teaching Staff for Degree & Post Graduate Courses
Date : 16-07-2025 at 10:30 A.M.
TEACHING STAFF : P.G. Courses : MBA & MCA
U.G. Courses : Computer Science, Physics, Zoology, Electronics
NON-TEACHING STAFF : Office Assistant, Attenders
Interested Candidates should also send their resume to the given mail ID on or before 14-07-2025 and attend the Interview on 16-07-2025.
Mail ID : tjpscollege@yahoo.com
Contact No.: 90325 96578
GUNTUR 12-07-2025
CA K.V. BRAHMUM
Secretary & Correspondent

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

కాలువల్లో పూడికతీత: రైలుపేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు.

స్పందనకు వందనం

చెత్త, వ్యర్థాల తొలగింపు: నగరంపాలెం మస్తాన్‌దర్గా వెనుక వీధిలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి చెత్త తొలగించారు.

- న్యూస్‌టుడే, నగరంపాలెం

స్తంభం చుట్టూ కేబుల్ తీగల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభం చుట్టూ ఇష్టారాజ్యంగా చుట్టేసిన కేబుల్ వైర్లు, బాక్సుల్ని తొలగించారు. 'ఈనాడు'లో ఈనెల 8న 'స్తంభం ఎక్కేదెలా.. మరమ్మతులు చేసేదెలా..?' శీర్షికన వార్త ప్రచురితమైంది. చంద్రమౌళీనగర్‌లో అమరావతి ఫుడ్‌కోర్టు పక్క రహదారిలో విద్యుత్తు స్తంభానికి కేబుల్ వైర్ల చుట్టలు, బాక్సులు పెట్టడంతో మరమ్మతులు చేయడానికి సిబ్బంది ఇబ్బంది పడుతున్నట్లు వార్తలో పేర్కొన్నాం. దీనికి స్పందించిన అధికారులు స్తంభం చుట్టూ ఉన్న కేబుల్ వైర్లు, బాక్సుల్ని తొలగించడంతో పాటు మళ్లీ ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

విద్యుత్తు స్తంభానికి చుట్టిన వైర్లు తొలగించేశారిలా..

అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే సంబంధిత గుత్తేదారులు, పర్యవేక్షణ అధికారులపై చర్యలు తప్పవని కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లకు వర్క్ఆర్డర్లు ఇచ్చి క్షేత్రస్థాయిలో చేయించడంలో ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. ప్రతివారం అభివృద్ధి పనులపై సమీక్షిస్తామని తెలిపారు.

మహిళా కళాశాలలో జనాభా దినోత్సవం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా నేడు అభివృద్ధి చెందిన దేశాలు అల్ప జనాభాతో బాధపడుతున్నాయని ఏపీ కాలేజీ అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎన్.ఎం. మృదుల అన్నారు. శుక్రవారం ప్రభుత్వ మహిళా కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ వీఆర్. జోత్స్నకుమారి అధ్యక్షత వహించారు. కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి వేమూరి కోటేశ్వరరావు, డాక్టర్ ఆర్.ప్రసన్న జోస్ఫిన్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు పశ్చిమ



కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 30, వంగ 32, బెండ 20, పచ్చిమిర్చి 54, కాకర 42, బీర 42, క్యాబేజి 23, క్యారెట్ 44, దొండ 38, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 40, దోస 19, సొర 16, పొట్లకాయ 24, అరటికాయ 7, చామదుంప 28, మునగ 10, బీట్‌రూట్ 37, కీరదోసకాయ 48, బీన్స్ 84, క్యాప్సికమ్ 78, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 26, అల్లం 58, వెల్లుల్లి 110. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

కేటాయింపులే.. పనులు పూర్తవలే..

పాఠశాలల్లో మొండి గోడలతో అదనపు తరగతి గదులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో నాడు-నేడు పనులు చేపట్టి అభివృద్ధి చేశామని, అన్ని వసతులు కల్పించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే.. నేటికీ అవి అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. గుంటూరు పశ్చిమలో పలు పాఠశాలల్లో చేపట్టిన పనులు నిధుల్లేక సగంలో నిలిచిపోయాయి. కొన్ని పాఠశాలల్లో ఇప్పటికీ మొండి గోడలు దర్శనమిస్తున్నాయి. కనీసం ప్లాస్టింగ్ చేయకుండానే వదిలేశారు. ఒక పాఠశాలకు మంజూరైన నిధుల్ని మరో బడికి మళ్లించడం వల్లే ఈ పరిస్థితి దాపురించింది. రంగులతో సహా పూర్తయిన పాఠశాల ఒక్కటీ లేకపోవడం గమనార్హం. కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టి సారించి పనులు పూర్తి చేసేందుకు చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్తంభాలగరువు పాఠశాలలో ఫ్లోరింగ్ చేయకుండా వదిలేశారిలా..

కిటికీ ఏర్పాటు చేయలేదు

అరకొరగా నిధులు మంజూరు..

కేటాయించిన నిధుల్లో అరకొరగా మంజూరు చేయడం, వాటిని కూడా మరో పాఠశాలకు మళ్లించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. ఇసుక, సిమెంట్ సకాలంలో సమకూర్చని కారణంగా నెలల తరబడి పనులు ప్రారంభానికే నోచుకోలేదు. అంతకుముందు ఎస్ఎస్ఏ కింద నిర్మించిన పాఠశాలలకు ఇనుప కిటికీలకు రూ.9 వేలు ఖర్చయితే.. వైకాపా హయాంలో అద్దాల కిటికీలంటూ ఒక్కోదానికి రూ.30 వేల వరకు చెల్లించారు. గతంలో ఇనుప తలుపులు రూ.20 వేలకే రాగా, వైకాపా ప్రభుత్వం మాత్రం రూ.30 వేల వరకు ఖర్చు పెట్టింది. ఇందులోనూ వైకాపా నాయకులు చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలున్నాయి.

కిటికీలు సైతం అమర్చకుండా..

స్తంభాలగరువులోని చేబ్రోలు మహాలక్ష్మి పాఠశాలలో మొత్తం ఎనిమిది గదులకు రూ.1.05 కోట్లు కేటాయించినా.. మంజూరైన నిధుల్లో రూ.60 లక్షలే ఇక్కడ వెచ్చించారు. మిగతా సొమ్ము వేరే పాఠశాలకు మళ్లించడంతో చివరకు ఫ్లోరింగ్, పెయింటింగ్ పనులు నిలిచిపోయాయి. కొన్ని గదుల్లో కిటికీలు, గ్రిల్స్ ఏర్పాటు చేయలేదు. గ్రంథాలయం వినియోగించుకోవడం సాధ్యపడడం లేదు. పుస్తకాలను బీరువాల్లో భద్రపర్చారు. కుర్చీలు ఓ గదిలో ఉంచారు.

★ మిగిలిన పాఠశాలల్లోనూ అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తవక విద్యార్థులు అరకొర వసతుల మధ్య సర్దుకుపోతున్నారు.

రూ.1.28 కోట్లు అన్నారు.. మంజూరు రూ.49 లక్షలే..

రవీంద్రనగర్‌లోని పాఠశాలకు రూ.1.28 కోట్లు కేటాయించినా.. రూ.49 లక్షలే మంజూరు చేశారు. రూ.8 లక్షలు మరో పాఠశాలకు మళ్లించడంతో నాలుగు గదుల నిర్మాణం కేవలం స్లాబ్, గోడల వరకే పరిమితమైపోయింది. పార్కింగ్ టైల్స్ ముందుగా తెప్పించి గదుల్లో పెట్టించారు. పిల్లలు వాటిపై ఆడడంతో పాడైపోతున్నాయి. అధికారులు స్పందించి నిలిచిపోయిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో విద్యుత్తు లైన్ల వార్షిక మరమ్మతుల వల్ల శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాసబాబు తెలిపారు. దీనివల్ల నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాలతో పాటు గుంటూరు రూరల్ మండల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

పాస్ ఉంటేనే సహాయకులకు అనుమతి

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రిలోకి రోగి సహాయకులను పాస్ ఉంటేనే అనుమతిస్తామని సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ తెలిపారు. జీజీహెచ్‌లో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న 'మీ కోసం మేము' అనే కార్యక్రమంలో రమణ మాట్లాడారు. నూతన సెక్యూరిటీ పాలసీ ప్రకారం అటెండెంట్లు తప్పకుండా పాస్ తీసుకోవాల్సిందేనన్నారు. రోగి వద్ద ఒకరినే అనుమతిస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణలో ద్విచక్రవాహనాలపై తిరగొద్దన్నారు. దివ్యాంగుల ధ్రువపత్రాల కోసం ఎవరికీ లంచం ఇవ్వొద్దన్నారు. రక్తం ఇప్పిస్తామనే దళారులను నమ్మవద్దని చెప్పారు. ఇటీవలి కాలంలో గడ్డి మందు తాగి ఆసుపత్రికి వస్తున్నవారి సంఖ్య పెరిగిందన్నారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంవో బీవీ రావు తదితరులు పాల్గొన్నారు.

చూడకుంటే గుంతలోకే.. !

పట్టాభిపురం ప్రధాన రహదారిలో జూట్‌మిల్లు సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద మంచినీటి పైపు లైనుకు లీకేజీ ఏర్పడింది. మరమ్మతుల నిమిత్తం తీసిన భారీ గుంత వాహనచోదకుల్ని భయపెడుతోంది. పట్టాభిపురం నుంచి కంకరగుంట ఫ్లైఓవర్‌కు వెళ్లే రహదారిలో రోడ్డును తవ్వారు. ప్రమాద సూచిక నిమిత్తం ఏర్పాటు చేసిన బారికేడ్ పడిపోయింది. నిత్యం వేలాది వాహనాలు అటువైపుగా వెళ్తుంటాయి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం బారిన పడతారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి గుంతను పూడ్చి చదును చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, పట్టాభిపురం

యువశక్తి దేశానికి బలం

మాట్లాడుతున్న జిల్లా స్టెప్ విభాగం మేనేజర్ రాధిక

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: యువశక్తి మన దేశానికి బలమని జిల్లా యువజన సేవలు, స్టెప్ విభాగం మేనేజర్ బి.రాధిక అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో స్టెప్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. అధ్యాపకులు పద్మ, సరోజ మాట్లాడుతూ ప్రపంచ జనాభా పెరుగుదల.. ప్రకృతి వనరులను ఏవిధంగా ప్రభావితం చేస్తుందో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కౌసల్యాదేవి, స్టెప్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె సమర్పణ

గోరంట్లలోని పద్మావతీ అండాళ్ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలోని అమ్మవార్లకు ఆలయ ఆడపడుచులు 108 రకాల సారెను సమర్పించారు. అన్నపూర్ణ అమ్మవారు, పద్మావతి అమ్మవారికి, ఆండాళ్ అమ్మవారికి ఆషాఢ సారెను వైభవంగా సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కంచర్ల ఆంజనేయులు, కమిటీ సభ్యులు ధనలక్ష్మి, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గోరంట్ల

వైభవంగా శతాబ్ది ఉత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బ్రాడీపేట 2/7లోని శ్రీగౌరీ విశ్వేశ్వర ఆలయం శతాబ్ది ఉత్సవాలు రెండోరోజు కొనసాగాయి. శుక్రవారం ఉత్సవ నిర్వాహకులు బాలాత్రిపురసుందరీ షడక్షరీ హవనం, స్వయంగా భక్తులు మహాలక్ష్మీ, చండీ హోమాలను నిర్వహించారు. సాయంత్రం గౌరీదేవికి కుంకుమార్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఏడాదిలోనే అధిక శాతం హామీల అమలు

పట్టాభిపురం,న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాదిలోనే అధిక శాతం అమలు చేశారని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. 34, 38వ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో 'సుపరిపాలన-తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. గుజ్జనగుండ్ల, పాతిమాపురంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఏడాదిలో ప్రభుత్వం చేసిన మంచి పనులు, చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ఎంతో మంది తల్లులు తల్లికి వందనం ద్వారా ఇంటిలో ఉన్న పిల్లలందరికీ డబ్బు అందిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడంపై యువత హర్షం వ్యక్తం చేస్తుందని, రాజధాని అమరావతి నిర్మాణం చేసి తమ భవిష్యత్తుకు సీఎం చంద్రబాబు భరోసా కల్పిస్తారన్న నమ్మకంతో ఉన్నారన్నారు. 'పేదలు బి.ఫారం పట్టాలు కావాలని, చర్చి పనులు పూర్తిచేయాలని కోరుతున్నారు, వారికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మానం పద్మశ్రీ, తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, మల్లె ఈశ్వర్, తాళ్ల వెంకటేష్ యాదవ్, మానం శ్రీనివాస్, షేక్ అన్వర్, పఠాన్ అస్మా, మన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళ సమస్యను ఆలకిస్తున్న ఎమ్మెల్యే మాధవి

బహుముఖం.. ఈ వాహనం

● పోలీసుల చేతికి కొత్త బైక్‌లు
● అన్ని హంగులతో రూపకల్పన

న్యూస్‌టుడే-నెహ్రూనగర్

భారీగా పెరుగుతున్న వాహనాలతో ట్రాఫిక్ పెద్ద సమస్యగా మారింది. ప్రధాన రహదారులు సహా అనుసంధాన రోడ్లు సైతం రద్దీగా ఉంటున్నాయి. ఎక్కడైనా ట్రాఫిక్ స్తంభిస్తే వెంటనే చేరుకుని క్రమబద్ధీకరించేందుకు పోలీసులకూ ఇబ్బందులుండేవి. ఈ నేపథ్యంలో కొత్త హంగులతో ద్విచక్రవాహనాలను కూటమి ప్రభుత్వం ఇటీవల అందించింది. రద్దీని నియంత్రించేందుకు.. ప్రమాదాల సమయంలో బాధితులకు ఉపయోగపడేలా వీటిని రూపొందించింది. జిల్లాలోని ట్రాఫిక్ విభాగానికి 33 వాహనాలను సమకూర్చగా.. ఇందులో మూడు రాయల్ ఎన్‌ఫీల్డులు ఉన్నాయి. మిగిలినవి టీవీఎస్ 30 అపాచీ వాహనాలు. కొద్ది రోజుల కిందట వీటిని ఎస్పీ సతీష్‌కుమార్ ప్రారంభించారు. గుంటూరు నగరానికి 2 బుల్లెట్లు, 10 ద్విచక్రవాహనాలు కేటాయించగా.. మిగిలినవి తెనాలి, మంగళగిరి, తాడేపల్లి, పొన్నూరు ప్రాంతాలకు పంపించారు.

వైర్‌లెస్ సెట్ ద్వారా సూచనలిస్తూ...

ప్రత్యేకతలివీ...

☛ వాహనానికి ముందు, వెనుక భాగంలో బ్లూ రంగులో బల్బులు వాటి పక్కనే మైక్‌లు ఉన్నాయి. ట్రాఫిక్ సమస్య ఏర్పడినప్పుడు మైక్ ద్వారా సూచనలు చెబుతూ పోలీసులు పరిస్థితిని క్రమబద్ధీకరిస్తారు. ☛ రోడ్లకు అడ్డంగా ఉన్న ఆటోలు, కార్ల డ్రైవర్లను మైక్ ద్వారా అప్రమత్తం చేస్తారు. ☛ ఊరేగింపులు, ర్యాలీల సమయంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఏయే మార్గాల్లో వెళ్లాలో మైకుల ద్వారా సూచిస్తారు. ☛ ఎక్కడైనా ట్రాఫిక్ నిలిచిపోయి.. డయల్ 112కు ఫిర్యాదు వస్తే వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుంటారు. ☛ పోలీసు జీపులు, పెద్ద వాహనాలు చిన్నపాటి సందుల్లోకి వెళ్లేలేవు కాబట్టి ఈ ద్విచక్రవాహనాలతో సులువుగా చేరుకోవచ్చు. ☛ రోడ్డు ప్రమాదాల్లో ట్రాఫిక్ నిలిచిపోయి కార్లు వెళ్లే పరిస్థితి ఉండదు. ఇలాంటి సందర్భాల్లో ద్విచక్రవాహనాలపై అక్కడికి చేరుకోవచ్చు. క్షతగాత్రులను ద్విచక్రవాహనంపై కూర్చోబెట్టుకుని.. అత్యవసరమైతే వెనక పడుకోబెట్టి ఆసుపత్రులకు తరలించవచ్చు. ☛ వాహనంలో ప్రాథమిక చికిత్స అందించేందుకు అవసరమైన పరికరాలతో పెట్టె ఉంది. ☛ మద్యం సేవించి వాహనాలను నడిపేవారిని గుర్తించేందుకు శ్వాసపరీక్షలు చేసే పరికరం ఉంది.

మైక్, బ్లూ రంగు బల్బు

ప్రాథమిక వైద్యచికిత్స పరికరాలు, శ్వాసపరీక్ష పరికరాల పెట్టె

నిరంతరం పెట్రోలింగ్ చేయొచ్చు

ఈ వాహనాలతో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ట్రాఫిక్ సమస్యకు చెక్ పడుతుంది. గస్తీ తిరుగుతూ ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసులను అడ్డుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రముఖుల పర్యటనలున్నప్పుడు ట్రాఫిక్ సమస్యలు వస్తే తక్షణమే అక్కడకు చేరుకోవడానికి ఈ వాహనాలు ఉపయోగపడుతున్నాయి. **- ట్రాఫిక్ డీఎస్పీ రమేష్**

భావప్రకటన నైపుణ్యాలతోనే ఉజ్వల భవిత

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మంచి మార్కులు వచ్చినా, పాఠ్యాంశాలన్నీ తెలిసున్నా భావప్రకటన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడం కష్టమని ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో) ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ పి.శరత్‌చంద్ర అన్నారు. మార్కెట్ కూడలిలోని హిందూ కళాశాల, ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'మాస్టరింగ్ ది ఆర్ట్ ఆఫ్ రియల్ లైఫ్ కమ్యూనికేషన్ స్ట్రాటజీస్ ఫర్ సక్సెస్' అనే అంశంపై కళాశాల యాజమాన్యం సహకారంతో ఒక రోజు కార్యశాల శుక్రవారం జరిగింది. ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ అందె బాలశౌరి అధ్యక్షత వహించారు. డాక్టర్ పి.శరత్‌చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తరగతి పుస్తకాలు మాత్రమే చదివితే సరిపోదన్నారు. మార్కులతోపాటు ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు తగిన సమాధానాలు చెప్పగలగాలన్నారు. ఇగ్నో ప్రాంతీయ ఉప సంచాలకురాలు డాక్టర్ బీవై మమత భావప్రకటన నైపుణ్యాల్లోని అంశాలను విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు సి.అరుణ, వి.బ్యూలా రాణి, ఇ.సుదర్శన్, మేజర్ డాక్టర్ చుక్కా నవీన్ కుమార్, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ పొత్తూరి వేణుగోపాల్, పోలంరాజు వెంకటరాము, షేక్ హసీనా ప్రసంగించారు.



మాట్లాడుతున్న డాక్టర్ శరత్‌చంద్ర

పారిశుద్ధ్యంపై సర్వేలో జీఎంసీకి ప్రథమస్థానం: మేయర్ రవీంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజాభిప్రాయంలో రాష్ట్రంలోనే గుంటూరు నగరపాలక సంస్థ ప్రథమస్థానంలో నిలవడం అభినందనీయమని మేయర్ కోవెలమూడి రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీలు, నగరపాలక సంస్థల్లో ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవీఆర్ఎస్) ద్వారా సర్వే నిర్వహించారని పేర్కొన్నారు. గుంటూరు 67 శాతంతో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ప్రజారోగ్య కార్మికులు రోజూ ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారా? పరిసరాల్లో ఉన్న చెత్తను 24 గంటల్లో తొలగిస్తున్నారా? డ్రెయిన్లను శుభ్రం చేస్తున్నారా? అన్న అంశాలపై ఐవీఆర్ఎస్ బృందం సర్వే చేసిందన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు నగరంలో అనేక మార్పులు చేశామని తెలిపారు. శానిటరీ డివిజన్లను 23 నుంచి 57కు మార్చినట్టు పేర్కొన్నారు. రోజువారీ వేతనాలపై అదనపు కార్మికులను నియమించి ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్టు తెలిపారు. రానున్నకాలంలో నగరంలో సెంట్రల్ కమాండ్ కంట్రోల్ కేంద్రం, ప్రతి ఇంటికి ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నైపుణ్యం ఉంటే రాణిస్తారు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: నర్సింగ్ విద్యలో సరైన శిక్షణ పొందితే దేశ, విదేశాల్లో రాణిస్తారని సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ సూచించారు. జీజీహెచ్ శుశ్రుతాహాలులో శుక్రవారం ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో చదువుకుంటూ సర్వజనాసుపత్రిలో శిక్షణకు వచ్చిన నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రమణ మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులతో సంభాషిస్తూ వారి బాధలు తెలుసుకుని వాటికి పరిష్కారం తెలుసుకోవాలన్నారు. సుశిక్షితులైన నర్సులకు ఎన్నో అవకాశాలున్నాయన్నారు. జీజీహెచ్‌లో వివిధ విభాగాల్లో చికిత్స పొందే రోగుల నుంచి ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చన్నారు.

సిలబస్‌పై అవగాహనే కీలకం

కోటేశ్వరరావును సత్కరిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగంలోని పోటీ పరీక్షల్లో విజయ సాధనకు సిలబస్‌పై అవగాహనతో పాటు నిబద్ధతే కీలకమని పోటీ పరీక్షల నిపుణుడు డాక్టర్ ఇ.కోటేశ్వరరావు అన్నారు. జేకేసీ కళాశాల ఎక్స్‌టెన్షన్, ప్రాంగణ ఎంపికల విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'పోటీ పరీక్షలు' అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇంగ్లీష్, రీజనింగ్, అర్థమేటిక్‌తో పాటు వార్తాపత్రికలు, మ్యాగజైన్లు చదవడం ద్వారా సమకాలీన అంశాల్లో పట్టు లభిస్తుందని చెప్పారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలే కాకుండా ప్రభుత్వ రంగంలో బ్యాంకులు, రైల్వేలు, ఉపాధ్యాయ తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.గోపీచంద్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్ఆర్‌కే ప్రసాద్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ కె.సాంబశివరావు, ఎక్స్‌టెన్షన్ విభాగ ఉపాధ్యక్షులు పి.నాగసుశీల తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శాఖ స్థలం పరిశీలన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: వల్లూరివారితోటలోని కార్మిక శాఖ స్థలాన్ని శుక్రవారం కార్మిక, సర్వే శాఖల అధికారులు పరిశీలించి కొలతలు వేశారు. మొత్తంగా 13.50 ఎకరాల స్థలంగా ఉండగా.. అందులో ఆరు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించారు. కాగా మిగిలిన స్థలాన్ని కొలతలు వేయగా కొంత స్థలం ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఆక్రమణలు తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఆక్రమణల తొలగింపు అనంతరం పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. పరిశీలన చేసిన వారిలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ.గాయత్రీదేవి, సర్వే ఏడీ పవన్‌కుమార్, ఏసీఎల్ డి.లక్ష్మి, బి.కోటేశ్వరరావు, సర్వేయర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య కేసులో ఇద్దరి అరెస్టు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నల్లపాడు ఠాణా పరిధిలోని తురకపాలెం రోడ్డులో ఎకో పార్కు వద్ద ఒక యువకుడు దారుణ హత్యకు గురైన కేసులో ఇద్దరు నిందితుల్ని నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు. సీఐ వంశీధర్ కథనం ప్రకారం.. స్తంభాలగరువు రాజ్యలక్ష్మీనగర్‌కు చెందిన షేక్ కరీముల్లా గతంలో కారు వాటర్ సర్వీసింగ్ పాయింట్‌లో పని చేశాడు. మూడు నెలలుగా పనికి వెళ్లకుండా జులాయిగా తిరుగుతున్నాడు. దీంతో భార్య కరీమూన్.. భర్తతో మనస్పర్థలు ఏర్పడి వేరుగా ఉంటున్న సోదరి వద్దకు వెళ్లిపోయింది. ఈనేపథ్యంలో కరీముల్లా మద్యానికి బానిసయ్యాడు. కరీమూన్ అక్క అదే ప్రాంతానికి చెందిన శివరామ్‌తో వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో కరీముల్లా వెళ్లి శివరామ్‌తో గొడవ పడి చంపుతానని బెదిరించాడు. దీంతో భయపడి కరీముల్లా అడ్డు తొలగిస్తే రూ.3 లక్షలు అప్పు తీరుస్తానని స్నేహితుడైన ఆటోడ్రైవర్ మధురెడ్డికి శివరామ్ హామీ ఇచ్చాడు. మధురెడ్డి ద్వారా శివరామ్ రాయబారం నడిపి ముగ్గురు కలిసి మద్యం తాగారు. తురకపాలెం రోడ్డు వద్ద రైల్వే ఎకో పార్కు సమీపంలో మద్యం తాగిన మత్తులో ఉన్న కరీముల్లాను మధురెడ్డి, అతని స్నేహితుడు దాడికి పాల్పడ్డారు. పీక కోయడంతో పాటు కాళ్ల గిలకల వద్ద కొట్టారు. దీంతో కరీముల్లా అక్కడే మృతి చెందాడు. ఒక మృతదేహం పడి ఉందన్న సమాచారంతో పోలీసులు వెళ్లి పరిశీలించి మృతుడు కరీముల్లాగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితులు మధురెడ్డి, శివరామ్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు.

బోధన రుసుముల బకాయిలు విడుదల చేయాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బోధన రుసుముల బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేసే జీవో 77ను రద్దు చేయాలని, డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. రాష్ట్ర బాలికల విభాగం కన్వీనర్ బాల నవ్యశ్రీ మాట్లాడుతూ డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చినా, ఉన్నత చదువులకు వెళ్లాలన్నా కళాశాల యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలికి వినతిపత్రం అందించారు. ధర్నాలో జిల్లా కార్యదర్శి యశ్వంత్‌రఘువీర్, జిల్లా అధ్యక్షుడు శివ, సహాయ కార్యదర్శి అమర్నాథ్, నగర కార్యదర్శి అజయ్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

'మద్యం కుంభకోణంలో రూ.3,500 కోట్లు దోపిడీ'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణానికి సంబంధించి అసలు దొంగ బయటపడే రోజు దగ్గర్లోనే ఉందని ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ విమర్శించారు. గుంటూరులో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'మద్యం కుంభకోణంలో వెలుగులోకి వస్తోన్న విషయాలను చూసి ప్రజలు నివ్వెరపోతున్నారు. అవినీతి చేసి తప్పించుకోవడం.. కేసుల్ని తప్పుదారి పట్టించడం వంటి వ్యవహారాల్లో తలపండిన వైకాపా ముఠా.. మద్యంలో అంతర్జాతీయ కుంభకోణానికి పాల్పడ్డారు. దశల వారీగా మద్యపాన నిషేధమంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి దశల వారీగా అవినీతికి పాల్పడ్డారు. నాసిరకం మద్యం అంటగట్టి ఎంతో మంది అమాయకుల ప్రాణాలు పోయేందుకు పరోక్షంగా కారణమయ్యారు. మద్యం సరఫరా, తయారీ కంపెనీల నుంచి రూ.3,500 కోట్లు ముడుపుల రూపంలో వైకాపా దొంగల ముఠా దోచుకుంది'.. అని ధ్వజమెత్తారు.

సనాతన ధర్మం మతం కాదు.. జీవన విధానం

గుంటూరు సాంస్కృతికం: సనాతన ధర్మం మతం కాదు, అదొక జీవన విధానమని సంస్కృత భారతి సభ్యుడు ఉపద్రష్ట లక్ష్మణ సూరి అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని పద్మావతీ కల్యాణ వేదికపై శుక్రవారం రాత్రి 'సనాతన ధర్మం-జీవనమార్గం' అనే అంశంపై ఆయన మాట్లాడారు. తొలుత ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లక్ష్మణసూరి మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతి మన భారతీయ సంప్రదాయమన్నారు.

యువతి అనుమానాస్పద మృతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో ఒక యువతి మృతి చెందినట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. పల్నాడు జిల్లా ముప్పాళ్లకు చెందిన ప్రత్తిపాటి ప్రవల్లిక (23) సంజీవయ్యనగర్‌కు చెందిన కంతేటి పవన్ కల్యాణ్.. రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన కార్యాలయంలో పని చేసే క్రమంలో ఇద్దరూ ప్రేమించుకున్నారు. ఎనిమిది నెలల క్రిత వివాహం చేసుకున్నారు. కొన్నాళ్ల పాటు వారి కాపురం సజావుగానే సాగింది. కొంతకాలంగా ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రవల్లిక సెల్‌ఫోన్‌ను పవన్ కల్యాణ్ పగలగొట్టాడు. సెల్‌ఫోన్‌ను బాగు చేయించుకుని వస్తానని తీసుకుని షాపులో ఇచ్చాడు. తర్వాత షాపు నుంచి ఫోన్ తీసుకురావడం మరచిపోయాడు. ఉద్దేశపూర్వకంగానే తీసుకురాలేదని ఇద్దరు గొడవ పడ్డారు. దీంతో ప్రవల్లిక మరో పడక గదిలో నిద్రపోతానని చెప్పి వెళ్లి ఫ్యానుకు ఉరి వేసుకుంది. మృతురాలి తల్లి ఆశీర్వాదం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద స్థితి మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఆరోగ్యరాజు తెలిపారు.

T.J.P.S. COLLEGE, Guntur
(Accredited by NAAC with B++ Grade)
Walk-in-interview for Teching & Non Teaching Staff for Degree & Post Graduate Courses
Date : 16-07-2025 at 10:30 A.M.
TEACHING STAFF : P.G. Courses : MBA & MCA
U.G. Courses : Computer Science, Physics, Zoology, Electronics
NON-TEACHING STAFF : Office Assistant, Attenders
Interested Candidates should also send their resume to the given mail ID on or before 14-07-2025 and attend the Interview on 16-07-2025.
GUNTUR 12-07-2025
Mail ID : tjpscollege@yahoo.com
Contact No.: 90325 96578
CA K.V. BRAHMUM
Secretary & Correspondent

(c) eenadu

మీ ప్రేరణే కొండంత ఊపిరి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : పదమూడేళ్లుగా తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోక, పరిసరాలపై అవగాహన లేకుండా, మానవ సంబంధాలకు అర్థం తెలియక, అచేతన స్థితిలో ఉన్న ఓ చిన్నారి సాయం కోసం ఎదురుచూస్తోంది. మోపిదేవి మండలం చిరువోలులంకలో ఉంటున్న ప్రేరణ(13) విధివ శాత్తూ పుట్టుకతోనే దివ్యాంగురాలు. ఆరు నెలల ప్రాయంలోనే మాతృమూర్తి ప్రేమకు దూరమైంది. తల్లి మృతి చెందడంతో మరో వివాహం చేసుకున్న తండ్రి కన్నబిడ్డను పట్టించుకోకపోవడంతో ప్రేరణ అమ్మమ్మ వంగలపాటి లక్ష్మీకాంతమ్మ అక్కున చేర్చుకుంది. పేదరికంలో మగ్గుతున్న ఆమెకు చిన్నారిని సాకడం కష్టమైనా ఇష్టంగానే భరిస్తోంది. ప్రేరణను కనిపెట్టుకొని ఉండాల్సిన పరిస్థితుల్లో ఆమె మరో పని చేసుకునే అవకాశం లేకుండా పోయింది. దివ్యాంగురాలిగా ఆ బిడ్డకు వస్తున్న రూ.6000 పింఛనే వారికి జీవనాధారం. దాంతో ఇరువురి మనుగడ సాగించడం కష్టంగా మారడంతో ఎటూ కదలలేక మంచం మీదే ఉండే ప్రేరణకు ప్రభుత్వం చెప్పిన విధంగా పింఛను రూ.15,000 మంజూరు చేయిస్తారన్న ఆశతో లక్ష్మీకాంతమ్మ బిడ్డను తీసుకొని శుక్రవారం కలెక్టరేట్‌కు వచ్చింది. ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో నిరుత్సాహంతో ప్రేరణను తిరిగి ఇంటికి తీసుకెళ్లేందుకు ఆమె పడిన శ్రమ చూపరుల కళ్లు చెమర్చేలా చేసింది.

'మహిళలను కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటు'

చల్లపల్లి: మహిళలను కించపరిచేలా నేతలు మాట్లాడటం, అటువంటి వారిని ఎవ్వరూ నిలువరించని పరిస్థితుల్లో ఉండటం సిగ్గుచేటని ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ ఛైర్మన్, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం చల్లపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ రాజకీయాల్లో బేధాభిప్రాయాలు ఉండవచ్చు కానీ, ఇంట్లో మహిళలను విమర్శించే పరిస్థితి రాకూడదన్నారు. నాయకుడంటే ఉత్తమ నడవడిక, ఉత్తమ జీవనం కలిగి ఉండాలన్నారు. నాయకుల ప్రవర్తనల ఆధారంగా ప్రజలు వ్యవహరిస్తారని తెలిపారు. తీవ్రమైన భాషతో ఇష్టానుసారం మాట్లాడటం, పరుష పదజాలం వాడటం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఘాట్ ఘోరమాయె.. గోడు పట్టదాయె!

ఈనాడు, అమరావతి

★ శాశ్వత కేశఖండనశాలల లేక అవస్థలు
★ దుస్తులు మార్చుకునే గదులూ లేవు..

'ఇంద్రకీలాద్రికి తెలుగు రాష్ట్రాలేకాక.. దేశవిదేశాల నుంచి ఏటా కోటిన్నర మందికిపైనే భక్తులు వస్తున్నారు. అమ్మ దర్శనానికి వచ్చే భక్తులు, తలనీలాలు సమర్పించేవారు.. తొలుత దుర్గాఘాట్‌లో స్నానాలు చేశాకే కొండపైకి వస్తారు. కానీ.. ఘాట్‌లో కనీస సౌకర్యాలు లేవు. మహిళలు దుస్తులు మార్చుకునే గదులూ లేవు.'' "అరండల్ సత్రంలోని తాత్కాలిక కేశఖండనశాలలోనూ మహిళలకు అసౌకర్యంగా ఉంటోంది. అధికారులు రావడం.. పరిశీలించడం.. సౌకర్యాలను కల్పిస్తామని హామీలివ్వడం.. వెళ్లిపోవడం.. ఇదే తంతు." దుర్గాఘాట్‌లోనే గతంలో శాశ్వత కేశఖండనశాల, స్నానాలు చేసేందుకు, దుస్తులు మార్చుకునేందుకు గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండేవి. గత తెదేపా ప్రభుత్వ హయాంలో కనకదుర్గ పైవంతెన కట్టేవేళ నిర్మాణాలన్నీ అడ్డుగా ఉండడంతో తొలగించారు. వంతెన కట్టేశాక.. ఘాట్‌లోనే సకల సౌకర్యాలు కల్పిస్తామని నాటి చంద్రబాబు సర్కారు వెల్లడించింది. అప్పటికి తాత్కాలికంగా కేశఖండనశాలను అరండల్ సత్రంలో పెట్టారు. అయితే.. పైవంతెన పూర్తయ్యే వేళకు.. వైకాపా గద్దెనెక్కింది. అంతే.. శాశ్వత కేశఖండనశాల, సౌకర్యాలను గాలికొదిలేశారు.

ఏటా 20 లక్షల మందికి పైగా... దుర్గాఘాట్‌లో శాశ్వత కేశఖండనశాల, మౌలిక సౌకర్యాలన్నీ కల్పిస్తామని వెలంపల్లి గతంలో హడావుడి చేశారు. నమూనాలూ సిద్ధం చేసి.. జగన్‌తో ఆవిష్కరింపజేశారు. అక్కడితో సరిపెట్టారు. నమూనాల కోసం ఖర్చు తప్ప ఒరిగిందేమీ లేదు. భక్తుల నుంచి తీవ్రవిమర్శలు వెల్లువెత్తినా.. పట్టించుకోలేదు. ప్రధానంగా దూరప్రాంతాల భక్తులు తల్లడిల్లుతున్నారు. నిత్యం ఆలయానికి వచ్చే వారిలో కనీసం 10 శాతం మంది దుర్గాఘాట్‌లో స్నానాలు ఆచరించినా.. వారి సంఖ్య 20 లక్షల పైమాటే.

మహిళలకు ఇబ్బందులు..

పురుషులకు, మహిళలకు ఒకేచోట తాత్కాలికంగా అరండల్ సత్రంలో కేశఖండనశాల ఉండడం ఇబ్బందిగా ఉంది. మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు లేవు. తిరుపతిలో మాదిరిగా మహిళా క్షురకులను ఏర్పాటు చేస్తామన్నా అమలుకాలేదు. తలనీలాలు సమర్పించాక.. స్నానాలు చేసేందుకూ ఏర్పాట్లు లేవు. ❖ ఆరేళ్లుగా తాత్కాలిక మరుగుదొడ్లతోనే నెట్టుకొస్తున్నారు. వీటిని వాడాలంటే బకెట్‌తో నీరు తీసుకెళ్లాలి. మరుగుదొడ్ల వద్ద డ్రమ్ములను పెట్టి.. వాటిలో రోజూ నీళ్లు నింపుతున్నారు. నీరు నింపే సిబ్బంది రాకపోతే.. చుక్కలే. ❖ ఘాట్ పక్కనే తాత్కాలిక మరుగుదొడ్లు ఉండడంతో ఇక్కడ కాళ్లు కడిగిన, శుభ్రం చేసిన నీళ్లు మళ్లీ నదిలోకే వస్తున్నాయి. ❖ ఏనిమిదేళ్లకు పైగా శాశ్వత కేశఖండనశాల లేదు. పైవంతెన పూర్తయి ఐదేళ్లు దాటింది.

అక్షరాలా వెలగాలి.. ఆరోగ్యమూ మెరవాలి

క్రీడామైదానం ఉన్న విద్యాలయానికే జై

విజయవాడ సిటీ, ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే

'ఏ పాఠశాలలో బాగా చదువు చెబుతారు? ఎక్కడ చేరిస్తే ర్యాంకులు వస్తాయనే కోణంలోనే 90 శాతం మంది తల్లిదండ్రుల ఆలోచన ఉంటోంది. కానీ.. ప్రస్తుతం ఏ పాఠశాలలో క్రీడామైదానం ఉంది, ఎక్కడ చేరిస్తే మా పిల్లాడు ఆరోగ్యంగా ఉంటాడనేది ఆలోచించాల్సిన సమయమిది. ఎందుకంటే.. పాతికేళ్లకే గుండె పోటు.. మూడు పదులు దాటక ముందే మృత్యువు కబళిస్తున్న ఉదంతాలు పెరిగాయి. ప్రధాన కారణం విద్యార్థి దశలో కనీస శారీరక శ్రమ లేకపోవడమే అని వైద్యులు వెల్లడిస్తున్నారు. ప్రతి తల్లీ తండ్రి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోరుకుంటే.. కచ్చితంగా పాఠశాలలో క్రీడా స్థలాలున్నాయో లేదో చూసుకోవాల్సిన సమయమిది.'

★ **బలహీనమవుతున్నారు:** తక్కువ వయసులోనే విద్యార్థులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. చిన్న సమస్యలకు మానసికంగా కుంగిపోతున్నారు. చిన్నప్పుడే శరీరానికి ఆట అనే ఔషధాన్ని దూరం చేయడంతో.. వారు శారీరకంగా, మానసికంగా అత్యంత బలహీనులుగా మారిపోతున్నారు.

★ **పరిస్థితి ఆందోళనకరం:** పాఠశాలల్లో ఆట ఉండదు. పోనీ ఇంటికి వచ్చాకైనా.. ఉంటుందంటే.. అదీ ఉండటం లేదు. పిల్లలు ఇంటిలో ఉండేటప్పుడు 99 శాతం మంది స్మార్ట్‌ఫోన్ గేమ్‌లతోనే గడుపుతున్నారని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అయితే.. టీవీల్లో కార్టూన్ షోలు.. లేదంటే స్మార్ట్‌ఫోన్‌లో ఆటలు.. అంతే తప్ప బయట కొచ్చి ఆడే పరిస్థితి ఉండడం లేదు.

కృష్ణాజిల్లాలో ఇదీ పరిస్థితి

ప్రభుత్వ పాఠశాలలు: 1316
వీటిలో విద్యార్థులు: 1,54,000
ఆటస్థలాలు ఉన్నవి: 86 శాతం
ప్రైవేటు పాఠశాలలు: 482
విద్యార్థులు: 1.11 లక్షలపైనే
ఆట స్థలాలు లేనివి: 70 శాతం

★ **ఓ గదిని చూపిస్తూ:** విజయవాడలో కొన్ని పాఠశాలల్లో భవనంలోనే ఓ గదిని ఆట స్థలమని చూపిస్తున్నారు. అదేమంటే.. అక్కడే పిల్లలు ఆడుకుంటారని సెలవిస్తున్నారు. ఇండోర్ అని తల్లిదండ్రులకు గొప్పగా చెప్పడం.. వీళ్లు కూడా అంతే గొప్పగా మాట్లాడుకోవడం జరుగుతోంది. నగరాల్లో ప్రైవేట్ పాఠశాలలు.. రహదారుల పక్కన ఇరుకు భవనాల్లో ఉన్నాయి. ఆటస్థలం ఊసే లేక.. పిల్లల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు.

★ **స్వేచ్ఛగా ఆడాలంటే:** నిబంధనల ప్రకారం పట్టణం, నగరాల్లో పాఠశాలకు కనీసం వెయ్యి చదరపు అడుగులు, గ్రామీణ ప్రాంతాల్లో 2 వేల చదరపు అడుగుల క్రీడా మైదానాలు ఉండాలి. అప్పుడే విద్యార్థులు స్వేచ్ఛగా ఆడుకునే వీలుంటుంది.

★ **తల్లిదండ్రుల్లో మార్పొచ్చినా:** ప్రస్తుతం తల్లిదండ్రుల్లోనూ చాలా మార్పు వచ్చింది. బడిలో చేర్పే ముందు ఆట స్థలం ఎక్కడని అడిగేవాళ్లు పెరిగారు. దీంతో పాఠశాలకు దగ్గరలో ఉన్న పార్కునో, ఖాళీ స్థలాన్నో చూపించేస్తున్నారు. అదే తమ ఆట స్థలమనీ, రోజూ అక్కడికి విద్యార్థులను తీసుకెళ్లి ఆడిస్తామని ఓ కథ అల్లి చెబుతున్నారు. అంతే.. తల్లిదండ్రులు నమ్మేసి బడిలో చేర్పించేస్తున్నారు. అంతే ఆ తర్వాత ఆట అనే పదమే ఉండదక్కడ.

★ **ఇరుకు సందుల్లోనే:** చాలా ప్రైవేటు పాఠశాలలు ఇరుకు సందుల్లో రెండు మూడంతస్తుల భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటికి ఆట అనే మాటే లేదు. పైగా.. ఇండోర్‌లో ఆడుకునే సౌకర్యం ఉంటే చాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని యాజమాన్యాలు చెబుతున్నాయి. అందుకే.. తల్లిదండ్రులే ఇప్పుడు తమ బిడ్డల గురించి ఆలోచించుకుని.. ఆట ఉండే బడిలో చేర్చాలా.. వద్దా అనేది నిర్ణయించుకోవడం ఉత్తమం.

కల చెదిరె నాడు.. కళ వచ్చె నేడు

మచిలీపట్నం ఆర్టీజీఎస్ కేంద్రం

లోపల సెంట్రల్ ఏసీ పనులు

గత తెదేపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సచివాలయం నుంచే రాష్ట్రం మొత్తాన్ని నియంత్రించే విధంగా సాంకేతిక సాయంతో పారదర్శకంగా పరిపాలన, సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షించే విధంగా సరికొత్త వ్యవస్థ రియల్ టైం గవర్నెన్స్ (ఆర్‌టీజీఎస్) రూపొందించారు. ఈ సేవలు మరింత సులభతరం చేయడానికి ఉమ్మడి జిల్లాల్లో ప్రతి జిల్లా కేంద్రంలో ఆర్‌టీజీఎస్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇవి పనులు సగంలో ఉండగా అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఎక్కడికి పనులు అక్కడే ఆగిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టీజీఎస్ కేంద్రాల నిర్మాణ పనులు గాలికొదిలేయడంతో అడవుల్లా తయారయ్యాయి. కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఆర్టీజీఎస్ కేంద్రం చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి చిట్టడవిలా తయారైంది. సిమెంట్ దిమ్మలు, ఇనుప చువ్వలు ఇలా అన్నీ పాడైపోయాయి. కొన్ని ఇనుప చువ్వలు అయితే మట్టిలో కలిసిపోయాయి. జిల్లా స్థాయి అధికారులు ఉండే చోట ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన భవనాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ భవన పనులు చకచకా పూర్తి చేసేలా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. మరికొన్ని రోజుల్లోనే ఈ కేంద్రం అందుబాటులోకి రానుంది. – ఈనాడు, కృష్ణా

కేంద్ర బృందానికి సహకరించండి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర బృందానికి సహకారం అందించాలని కలెక్టర్ బాలాజీ అధికారులకు సూచించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి జాతీయ స్థాయి మానిటర్ ప్రభాత్‌శర్మ, శిక్షణ కలెక్టర్ ఫర్హీన్‌జాహిద్‌తో కలిసి ఆయన శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బృంద సభ్యులు ఈ నెల 20 వరకు మూడు మండలాల పరిధిలోని గ్రామాల్లో పర్యటించి అమలవుతున్న కేంద్ర పథకాలను పరిశీలిస్తారన్నారు. నివేదికలను ఎప్పటికప్పుడు సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిస్తారన్నారు. గ్రామీణ నీటి సరఫరా పథకాల పనులతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శిస్తారన్నారు. ఉయ్యూరు మండలం కలవపాములు, సాయిపురం, పెదఓగిరాల, కడవకొల్లు, ఆకునూరు, చిన ఓగిరాల, తోట్లవల్లూరు మండలం గరికపర్రు, కుమ్మకూరు, బొడ్డపాడు, వల్లూరుపాలెం, ఐలూరు, భద్రిరాజుపాలెం, గూడూరు మండలం కల్వపం, జక్కంచర్ల, గండ్రం, మద్దిపట్లల్లో పరిశీలన కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో డీఆర్డీఏ పీడీ, మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. కేంద్ర బృంద సహాయకులు నందలాల్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తులు వేసి.. విజేతలుగా నిలిచి..

విజేతలు టి.నిత్యశ్రీ, ఎం.మహేశ్వరి, పి.అవినాష్, సాయి అవినాష్‌లతో సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఏడుకొండలు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఏవీ రావు, కళాశాల ఇన్‌ఛార్జి అసిస్టెంట్ డైరెక్టర్, పీడీ తదితరులు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలో గురువారం ఈనాడు-ఈటీవీ ఛాంపియన్ ఆధ్వర్యంలో కళాశాల ఉద్యోగులు, పీజీ వైద్యులకు చదరంగ పోటీలు జరిగాయి. పోటీల్లో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడాకారులు ఎత్తులకు పైఎత్తులు వేసి రాణించారు. విజేతలకు సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఏడుకొండలు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఏవీ రావు, కళాశాల ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ టి.అన్నపూర్ణ ట్రోఫీలు అందజేసి అభినందించారు.

ఖాతాలు సీజ్ చేశారని.. కొత్త కంపెనీల ఏర్పాటు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: బ్యాంకు ఖాతాలు సీజ్ అయ్యాయని.. ఆగమేఘాలపై రెండు కొత్త కంపెనీలు పెట్టి మరీ డిపాజిట్లు వసూలు చేశాడు... అద్విక ట్రేడింగ్ కేసులో నిందితుడు ఆదిత్యపై నిరుడు భీమవరంలో ఒకటి, భవానీపురం ఠాణాలో రెండు కేసులు నమోదయ్యాయి. భీమవరంవాసి మస్తానయ్యకు ప్రతి నెలా 10 శాతం లాభం ఇస్తామని ఆదిత్య, సీఈవో రవికిరణ్, ఏజెంట్ వధు రూ.3 కోట్లు వసూలు చేశారు. కొన్నాళ్లు బాగానే ఇచ్చి ఆ తర్వాత చేతులెత్తేశారు. భవానీపురంవాసి శివకృష్ణనూ ఇలాగే నమ్మించి రూ.1.5 కోట్లు పెట్టుబడి పెట్టించారు. భవానీపురంవాసి ప్రసన్న కుమారిని మభ్యపెట్టి ఆమెతోపాటు.. ఆమె స్నేహితులు, బంధువుల నుంచి దాదాపు రూ.15 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్పట్లో పలు ఖాతాలను పోలీసులు ఫ్రీజ్ చేశారు. లావాదేవీలకు వీలుగా ఆదిత్య రెండు కంపెనీలను ఏర్పాటు చేశాడు. తిరంగా క్యాపిటల్స్, మోహిత్ ట్రేడింగ్ కంపెనీ పేరిట వచ్చాయి.

కేవలం జీఎస్టీ లైసెన్సుతోనే..: ఆర్బీఐ నిబంధనల మేరకు డిపాజిట్ల వసూలుకు ఎన్‌బీఎఫ్‌సీ (నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ) లైసెన్సు తీసుకోవాలి. ఇది ఉంటేనే వ్యాపారం ప్రారంభించాలి. కానీ లైసెన్సు లేకుండానే.. 2022 మార్చిలో అద్విక ట్రేడింగ్ కంపెనీ ప్రారంభించి డిపాజిట్లను సేకరించాడు. కేవలం జీఎస్టీ లైసెన్సుతో మొదలెట్టాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో బోర్డు తిప్పేసే ముందు ఎన్‌బీఎఫ్‌సీకి దరఖాస్తు చేసినట్లు తెలిసింది.

యాప్ రూపకర్తకు నెలకు రూ.9 లక్షలు

గోల్డెన్ లీఫ్ యాప్‌ను రూపొందించిన నరసింహను నెలకు రూ.9 లక్షల ప్యాకేజీ ఇచ్చి నియమించుకున్నట్లు వెలుగుచూసింది. ఇతని భార్య కీర్తికి నెలకు రూ.2.5 లక్షలు వేతనం ఇచ్చాడు. ఈ యాప్‌తోనే చాలా మాయ చేసినట్లు దర్యాప్తులో బయటకొచ్చింది. దీనిద్వారా రూ.120 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తాన్ని పక్కదారి పట్టించి కేవలం వర్చువల్‌గానే కనిపించేలా మార్పులు చేశాడు. దుబాయ్‌లోని మల్టీ బ్యాంకులో తెరిచిన ట్రేడింగ్ ఖాతా నియంత్రణ కూడా ఆదిత్య చేతిలో లేదని తెలిసింది. ఇందులో 50 మందిపైగా ప్రవాసాంధ్రులు పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. పరిస్థితిని వారు ముందే అంచనా వేసి.. ట్రేడింగ్ ఐడీ, పాస్‌వర్డ్‌లను వారే తీసేసుకుని నిర్వహించుకుంటున్నారు.

మాదక ద్రవ్యం కలిగిన ముగ్గురి పట్టివేత

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలు కలిగిన ముగ్గురు యువకులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు మెథాంఫేటమిన్ (మెత్) అనే మత్తు మందు వస్తున్నట్లు సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా ఉంచారు. అజిత్ సింగ్‌నగర్ స్టేషన్ పరిధిలోని నందమూరినగర్‌లో యువకులు అనుమానాస్పదంగా తిరగడంతో వారిని తనిఖీ చేశారు. వారి నుంచి 5.2 గ్రాముల 'మెత్' స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

ఇంజినీరింగ్ పట్టభద్రులు..

పోలీసులకు దొరికిన ముగ్గురిలో ఇద్దరు ఇంజినీరింగ్ పట్టభద్రులు కాగా.. ఒకడు ఇంటర్ చదివి మానేసినట్లు సమాచారం. హైదరాబాద్‌కు చెందిన ఆకాశ్, కోనసీమ జిల్లా కపిలేశ్వరపురానికి చెందిన వెంకట మణికంఠ గుంటూరు జిల్లాలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదివారు. 2023-24లో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఆకాశ్‌కు హైదరాబాద్‌లోని వ్యక్తులతో పరిచయాలు ఉన్నాయి. అక్కడ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విజయవాడలో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో నిఘా ఉంచారు. ఆకాశ్ కోసం గాలించారు. మహాత్మాగాంధీరోడ్డు నుంచి ట్రాక్ చేసుకుంటూ.. వెళ్లగా నందమూరినగర్‌లో ఉన్నట్లు గుర్తించి దాడులు చేశారు. ఆకాశ్‌తో పాటు మణికంఠ, అంబాపురానికి చెందిన కౌశిక్ కూడా దొరికారు. వారిని విచారణ నిమిత్తం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు అర్ధరాత్రి అప్పగించారు.

తోటలో మాటేసి.. కట్టంతా దోచేసి!

అర్ధరాత్రి జేసీబీలు పెట్టి మరీ మట్టి దందా

ఈనాడు, అమరావతి

జేసీబీతో తవ్వుతూ..

'మట్టి తవ్వకాలకు అధికారులు అడ్డుకట్ట వేస్తున్నా.. అక్రమార్కులు కొత్త మార్గాలను వెతికి మరీ పేట్రేగుతున్నారు. తాజాగా కొత్తూరు తాడేపల్లిలో పోలవరం కాలువను ఆనుకుని గుట్టగా అర్ధరాత్రి దాటాక జేసీబీలను పెట్టి తవ్వేస్తూ అడ్డంగా దొరికారు. పోలవరం కుడి ప్రధాన కాలువ వెంట కి.మీ. 167.800 నుంచి 168.100 మధ్యలో ఓ మామిడి తోట లోపల వైపు నుంచి గోప్యంగా.. 20 రోజులుగా అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు. తోట లోపలకు వెళ్లే ప్రధాన ద్వారం గేట్లు మూసి తాళాలు వేస్తున్నారు. ఈ తోట వెనుక వైపు పోలవరం కాలువ ఉంది. కాలువ వెంట మట్టి గుట్టలను తోట లోపల నుంచి జేసీబీలను పెట్టి మరీ.. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తవ్వుతున్నారు. తాజాగా అధికారులకు సమాచారం అందడంతో రాత్రి 12 గంటలు దాటాక.. తనిఖీలు చేపట్టగా.. మట్టి తవ్వుతూ జేసీబీతో సహా దొరికారు.' కొత్తూరు తాడేపల్లిలో పోలవరం కాలువ మట్టిని గత వైకాపా ప్రభుత్వ హయాంలో లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వేసి.. రూ.వందల కోట్లను కొల్లగొట్టారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక మట్టి తవ్వకాలపై నిఘా పెంచడంతో.. అర్ధరాత్రి దందా కొనసాగిస్తున్నారు. విజయవాడ సహా చుట్టుపక్కల ప్రాంతాల్లో మట్టికి డిమాండ్ ఉండడంతో.. పోలవరం కట్టను తవ్వేసి ఎత్తుకుపోతున్నారు. వైకాపా హయాంలో తవ్విన జేసీబీలనే నేడూ వాడుతున్నారు.

మామిడితోటలో మట్టి కుప్పలు

10 వేల క్యూబిక్ మీటర్ల మట్టి... జలవనరుల శాఖ ఏఈఈలు పి.సాయికౌశిక్, ఎస్.శ్రీరామ కిషోర్‌లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో 4,250 క్యూబిక్ మీటర్ల మట్టిని ఇక్కడ తవ్వేసినట్టు పేర్కొన్నారు. కానీ.. 10 వేల క్యూబిక్ మీటర్లపైనే తవ్వేసినట్టు తెలుస్తోంది. రాత్రి వేళ పెద్ద లైట్లు పెట్టి మరీ తవ్వేసి.. గుట్టల మట్టిని తీసి తోటలో పోస్తున్నారు.

అధికారులను లోపల పెట్టి తాళం..

మామిడి తోట లోపల నుంచి ఎంత మట్టి తవ్వేశారనేది అంచనా వేసేందుకు అధికారులు వెళ్లారు. తోటలో కుప్పలుగా ఎర్ర మట్టి పోసి ఉంది. వాటిని జలవనరుల అధికారులు వీడియో తీస్తుండగా.. అక్కడ పనివాళ్లు అడ్డుకోబోయారు. విధి నిర్వహణలో ఉన్న అధికారిని అడ్డుకుంటే.. నాన్‌బెయిలబుల్ కేసులు నమోదవుతాయని అనడంతో.. అధికారులను లోపల ఉంచి తోట ప్రవేశ మార్గం వద్ద గేటు మూసేసి తాళం వేసి వెళ్లిపోయారు. దీంతో ఆ తాళం పగలగొట్టి అధికారులు బయటకు వచ్చారు.

నాగాయలంకలో విద్యుత్తు విజిలెన్స్ దాడులు

రూ.7,60,000 జరిమానా విధింపు

నాగాయలంక, న్యూస్‌టుడే: మండలంలో విద్యుత్తు వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలు, ఆక్వా చెరువులపై విద్యుత్తు శాఖ విజిలెన్సు అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సీహెచ్.వాసు, డి.కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో అధికారులు 27 బృందాలుగా ఏర్పడి 2,371 గృహ సర్వీసులు, 152 వాణిజ్య సముదాయాలు, 21 ఆక్వా సర్వీసులు తనిఖీ చేశారు. వాటిలో 303 సర్వీసులకు అదనపు లోడు 380 కిలోవాట్స్ మొత్తానికి రూ.7,60,000 జరిమానా విధించినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీటర్లకు తప్పనిసరిగా సీల్ ఉండాలని, లేకపోతే సంబంధిత అధికారికి వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. తనిఖీలో అవనిగడ్డ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎన్.సుబ్రమణేశ్వరరావు, నాగాయలంక అసిస్టెంట్ ఇంజినీరు జి.వెంకటరాజు, ఉయ్యూరు డివిజన్ పరిధిలోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెక్కీ నిర్వహించి.. ముసుగులు ధరించి

స్టాంప్ పత్రాల దొంగల అరెస్టు

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్టాంప్ పత్రాల చోరీలకు పాల్పడుతున్న నిందితులను గన్నవరం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించి వివరాలను గన్నవరం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామానికి చెందిన వడ్లమూడి చెన్నారావుకు దస్త్రావేజులు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై అవగాహన ఉంది. అతడు విజయవాడ నగరంలోని కానూరులో అద్దెకు ఉంటున్న చెన్నారావు.. అదే గ్రామానికి చెందిన వడ్లమూడి రాంబాబు, వజ్రాఐపు శ్రీనివాసరావు, గన్నవరం పట్టణ శివారు మర్లపాలేనికి చెందిన ఏనుగు అంకినీడుతో కలిసి చోరీ చేయదలిచిన ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిసరాల గురించి ముందుగా రెక్కీ నిర్వహిస్తాడు. అనంతరం పథకం రచించి.. కార్యాలయానికి కిలోమీటరు దూరం నుంచి తలకు శిరస్త్రాణాలు, చేతికి గ్లౌజ్‌లు ధరించి చోరీలకు పాల్పడతారు. ఈ నెల 2వ తేదీ రాత్రి గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అదే విధంగా చోరీకి పాల్పడిన నలుగురు.. రూ.13.56 లక్షల విలువైన స్టాంప్ పత్రాలను చోరీ చేశారు. తెల్లవారుజామున కార్యాలయ తలుపులు తెరిచి ఉండటంతో చోరీ జరిగిందని భావించిన సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. సీఐ శివప్రసాద్, ఎస్సై శ్రీధర్, క్రైం సిబ్బంది రాజకుమార్ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చెన్నారావు, రాంబాబు, శ్రీనివాసరావు, అంకినీడులే ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2023, 2024లో జరిగిన చోరీ కేసుల్లోనూ వీరి పాత్ర గురించి ఆరా తీశారు. నిందితుల నుంచి మొత్తం రూ.14లక్షల విలువైన స్టాంప్‌లు, స్టాంప్ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

స్వాధీనం చేసుకున్న స్టాంప్‌లు, స్టాంప్ పత్రాలు

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our **GUDIVADA BRANCH**

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT D	40	50,000	20,00,000
TT C	30	30,000	9,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager **Mr. Y.V.D.PRASAD,** for further details. Mobile Nos: **91549-87872, 89789-78444** Land Line: **08674 - 245864, 243486**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

దుర్గమ్మకు మంత్రి కొల్లు సారె సమర్పణ

మంత్రి కొల్లు రవీంద్ర దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు శుక్రవారం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దంపతులు ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని సారెతోపాటు వెండి పాత్ర, పట్టువస్త్రాలు అందజేశారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వారికి విరాళం రశీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

డైట్‌లో జిల్లాస్థాయి చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు

అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని అంగలూరు డైట్ కళాశాలలో ప్రపంచజనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా స్థాయిలో హైస్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం, నివారణపై చిత్రలేఖనం, లింగ సమానత్వంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. చిత్రలేఖనంలో పెదతుమ్మిడి(బంటుమిల్లి మండలం), తోటమూల(పెడన), మోపిదేవి, వ్యాసరచన పోటీల్లో కౌతవరం, వడ్లమన్నాడు, గుడివాడ మాంటిస్సోరి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలల విద్యార్థులు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, సీనియర్ అధ్యాపకులు మోహినికుమారి, వినయ్‌కుమార్‌లు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు రాజ్యలక్ష్మి, శివపార్వతిలు సమన్వయకర్తగా వ్యవహరించారు.

సత్వర న్యాయం..శాశ్వత పరిష్కారం

జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ కార్యాలయం

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి జీవనం సాగిస్తే శాంతి నెలకొంటుంది. కానీ మారుతున్న కాలక్రమంలో మితిమీరిన ఆశ, క్షణికావేశం, కక్షలు, అసూయ ఇలా ఏదైనా కానీ చట్టాన్ని దిక్కరించడంతో పోలీస్ స్టేషన్లు, న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. దీంతో ప్రతి ఏటా కోర్టుల్లో కేసుల సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో సుప్రీం కోర్టు రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించేందుకే లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

తాజాగా మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశాలతో మధ్యవర్తిత్వం ద్వారా ఇరుపక్షాల అంగీకారంతో మరిన్ని కేసులు పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టారు.

సమయం, నగదు ఆదా

ఏదైనా కేసులో కోర్టుకు వెళ్లామంటే అది ఎన్నాళ్లకు పరిష్కారమవుతుందో తెలియని పరిస్థితి. కానీ లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం అందడంతో పాటు శాశ్వత పరిష్కారం దొరుకుతోంది. సమయం, నగదు ఆదా అవుతోంది. జిల్లా కోర్టు, విజయవాడతో పాటు అన్ని న్యాయస్థానాల్లో మెగా లోక్ అదాలత్ నిర్వహించే రోజున ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేస్తారు. ఇక్కడ రాజీకి ఆమోద యోగ్యమైన క్రిమినల్, సివిల్ కేసులను పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కోర్టులో నడుస్తున్న వాటిని పరిష్కరించుకోవచ్చు. న్యాయస్థానం నుంచి వచ్చిన కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకుంటే అప్పటి వరకు కట్టిన కోర్టు రుసుములను కూడా తిరిగి ఇచ్చేస్తారు.

ఏడాది	నెల	ఏర్పాటైన బెంచ్‌లు	పరిష్కరించిన కేసులు
2024	మార్చి	41	3,380
2024	జూన్	40	1,944
2024	సెప్టెంబరు	41	6,619
2024	డిసెంబరు	41	13,467
2025	మార్చి	41	10,445
2025	జులై	44	10,430

విస్తృత ప్రచారం చేస్తున్నాం

లోక్ అదాలత్‌పై న్యాయ విజ్ఞాన సదస్సులు, పారా లీగల్ వాలంటీర్లతో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాం. తాజాగా మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించేందుకు మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశాలకు అనుగుణంగా 64 మంది మధ్యవర్తులను నియమించి శిక్షణ అందించాం. వీరిలో న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు ఉన్నారు. కక్షిదారులు ఇరుపక్షాల అంగీకారంతో కేసులు పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలి. **- గుత్తాల గోపి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

పెళ్లి సంబంధాలు కోసం చూస్తున్నారా
కాపు/నాయుడు/తెలగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు కాపు/నాయుడు/తెలగ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/నాయుడు/తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (12, 13 జులై 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. **ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.**
★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

నైతిక విలువలు పాటించినప్పుడే ప్రజలకు మేలు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకునేలా పాత్రికేయులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. కేంద్ర పథకాల సమాచారాన్ని సమర్థవంతంగా వ్యాప్తి చేసే లక్ష్యంతో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) ఆధ్వర్యాన శుక్రవారం మచిలీపట్నంలో పాత్రికేయులకు వార్తాలాప్(కార్యశాల) నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను పౌరులకు తెలియజేయడంలో పాత్రికేయుల బాధ్యత కీలకమన్నారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ మీడియా నైతిక విలువలు పాటించినప్పుడే ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ, సహేతుకమైన ఆంక్షలు, పరువు నష్టం, దేశద్రోహం, కోర్టు ధిక్కారం వంటి అంశాలను వివరించారు. హిందూ లా కళాశాల ప్రిన్సిపల్ వీజేఎస్ రాయలు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, పీఐబీ డైరెక్టర్ రత్నాకర్ తదితరులు ప్రసంగించారు. సీబీసీ అదనపు డైరెక్టర్ ఆర్.రమేష్ చంద్ర పలు అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పాత్రికేయులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఆర్టీసీ ఛైర్మన్ తదితరులు

చదరంగంతో మెదడుకు పదును

ఉత్సాహంగా 'ఈనాడు-ఈటీవీ ఛాంపియన్' చెస్ పోటీలు

ఎత్తుకు పైఎత్తు వేస్తున్న వైద్య కళాశాల ఉద్యోగులు, పీజీ వైద్యులు

విజయవాడ వైద్యం, విజయవాడ క్రీడలు న్యూస్‌టుడే

చదరంగం క్రీడ మెదడుకు పదును పెడుతుందని..దీని ద్వారా పనితీరు మెరుగుపరచుకోవచ్చని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.ఏడుకొండలు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా.ఏవీ రావు అన్నారు. గురువారం విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలో ఈనాడు-ఈటీవీ ఛాంపియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం పోటీల విజేతలకు వారు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేలా క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చెస్ ఆర్బిటర్ మందుల రాజీవ్, కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ టి.అన్నపూర్ణ, కళాశాల పీడీ రాము తదితరులు పాల్గొన్నారు.

విజేతగా నిలవడం సంతోషంగా ఉంది

మా నాన్న నాకు చదరంగం ఆడడం నేర్పించారు. ఆయన స్ఫూర్తితో క్రీడలో రాణించి మొదటి స్థానం సాధించాను. ఈనాడు ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిసి పేరును రిజిస్టర్ చేయించుకున్నాను. విజేతగా నిలవడం సంతోషంగా ఉంది. **-డా.టి.నిత్యశ్రీ, మహిళా విభాగం విన్నర్**

ఉత్సాహాన్నిచ్చింది

స్కూలు విద్య చదువుతున్నప్పుడు చదరంగంపై మక్కువ పెంచుకున్నాను. అప్పటి నుంచే ఆట నేర్చుకున్నాను. వైద్యురాలిగా ఉన్నా ఖాళీ సమయాల్లో ఆడుతుంటాను. ఉద్యోగంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొంటుంటాం. ఈ సమయంలో ఆడడం కాస్త ఉత్సాహాన్నిచ్చింది. రన్నర్‌గా నిలవడం ఆనందాన్నిచ్చింది. **-డా.ఎం.మహేశ్వరి, మహిళా విభాగం రన్నర్**

ఒత్తిడి జయించాను

నిత్యం ఒత్తిడితోనే రోజువారీ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈపోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం సంతోషంగా ఉంది. ఆట ద్వారా ఒత్తిడిని జయించాను. భవిష్యత్తులో ఇటువంటి క్రీడలను కొనసాగించాలని కోరుతున్నాను. **- పి.అవినాష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పురుషుల విభాగం విన్నర్**

రెండో స్థానం సాధించడం ఆనందం

నేను స్కూలు చదివే సమయంలో చదరంగం నేర్చుకున్నాను. అప్పటి నుంచే ఆడడం మొదలు పెట్టాను. వైద్య వృత్తిలో వచ్చాక కాస్త విరామం వచ్చినా ఈనాడు పోటీలు నిర్వహిస్తోందని ఆడాను. రెండోస్థానం సాధించడం ఆనందంగా ఉంది. రోజువారీ ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం లభించింది. **- సాయి అవినాష్, పీజీ వైద్యుడు పురుషుల విభాగం రన్నర్**

నిర్లక్ష్యం మేటలు వేసి..

సాధారణంగా పశుగ్రాసం భూమిపై పెరుగుతుంది. కానీ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో గుత్తేదారుల వైఖరితో విచిత్రంగా పశువులు తినే ఇంగ్లీష్‌గడ్డిగా పిలిచే పశుగ్రాసం మాత్రం కాల్వలో పెరుగుతోంది. గుడ్లవల్లేరులోని నీలకంఠేశ్వరపురం రైల్వే వంతెన వద్ద ఉన్న పుల్లేరు వద్ద ఈ పరిస్థితి నెలకొంది. ఇక్కడ వంతెన వద్ద నెలలుగా డెక్క ఎగువనుంచి కొట్టుకువచ్చి నిలిచిపోయి గట్టిపడి ఎండి మట్టిగా మారిపోయింది. దీనిపై నేడు ఇంగ్లీష్ పశుగ్రాసం పచ్చగా ఏపుగా పెరుగుతోంది. తొలగించాల్సిన ప్రాజెక్ట్ కమిటీ నిర్లక్ష్యం వహిస్తుండగా, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తుండంపై స్థానికులు ఆగ్రహిస్తున్నారు. **- గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే**

జలవనరుల శాఖ స్థలం కబ్జాకు యత్నం!

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే

జలవనరుల శాఖ పోరంబోకు స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి సాగు చేసేందుకు దున్నకం చేసిన వేరే గ్రామ తెదేపా నాయకుడిపై మరో గ్రామ తెదేపా నాయకుడు అధికారులకు ఫిర్యాదు చేసిన వైనంపై రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని కూరాడ లాకు దిగువకు చెందిన ఓ యువ నాయకుడు పుల్లేరు కాల్వ పక్కనే మామిడికోళ్ల-గుడ్లవల్లేరు గ్రామ సరిహద్దులోని పంట బోదె పక్కనున్న దాదాపు కుంట ఇరిగేషన్ స్థలంపై కన్నేశాడు. కొద్దిరోజుల కిందట దర్జాగా ట్రాక్టర్‌తో దుక్కి దున్నాడు. ఇక విత్తనాలు వెదజల్లడమే ఆలస్యం. ప్రధాన పుల్లేరు కాల్వ పక్కనున్న తమ శాఖ స్థలాన్ని ఆక్రమించి దున్నకం చేస్తున్నా సంబంధిత శాఖాధికారుల్లో స్పందన లేదు. దీన్ని గమనించిన మామిడికోళ్ల సీనియర్ తెదేపా నేత ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులకు ఆ స్థలం ఎవరి పరిధిలో ఉందో తేల్చి చెప్పాలని కోరారు. మండల సర్వేయర్ సుల్తానాను వివరణ కోరగా స్థానిక వీఆర్వో, గ్రామ సర్వేయర్‌తో సర్వే చేయిస్తున్నట్లు చెప్పారు.

దున్నిన స్థలం

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

వడ్లమన్నాడు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వడ్లమన్నాడులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును వారు ప్రారంభించారు. గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శాయన పుష్పావతి, చాపరాల రాజేశ్వరరావు, కోలా రాధాకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న కొనకళ్ల, రాము, రావి

ఫైరింగ్‌లో మెలకువలు అవసరం

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : ప్రజల మాన, ప్రాణాలు, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఫైరింగ్ చేయాల్సి వస్తే ప్రతి బుల్లెట్ లక్ష్యాలను ఛేదించేలా ఉండాలని ఎస్పీ గంగాధరరావు స్పష్టం చేశారు. మంగినపూడి బీచ్‌లో శుక్రవారం పోలీస్ అధికారులకు నిర్వహించిన ఫైరింగ్ ప్రాక్టీస్‌ను ఆయన పర్యవేక్షించారు. ప్రతి అధికారి ఫైరింగ్‌లో మెలకువలు నేర్చుకోవాలని సూచించారు. ఇందులో ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఫైరింగ్ రేంజ్‌లో క్రమశిక్షణ కీలకమని, అధికారుల సూచనల మేరకే శిక్షణ కొనసాగాలన్నారు. నూతనంగా వచ్చే ఆయుధాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా సంసిద్ధులుగా ఉండాలన్నారు.

ప్రాక్టీస్‌ను పర్యవేక్షిస్తున్న ఎస్పీ గంగాధరరావు

సీపీఐ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: సీపీఐ కృష్ణా జిల్లా మహాసభల్లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా నార్ల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా అడ్డా ప్రసాద్‌తో పాటు మరో 35 మంది కౌన్సిల్ సభ్యులు, ఇద్దరు క్యాండిడేట్ సభ్యులను ఎన్నుకున్నట్లు కమిటీ ప్రతినిధులు శుక్రవారం గన్నవరంలో వెల్లడించారు. కార్యవర్గ సభ్యులుగా చెరుకు శ్రీనివాసరావు, హనుమాల సురేంద్రనాథ్ బెనర్జీ, పేరిశెట్టి ఉమాకాంతం, గుత్తికొండ రామారావు, కాట్రగడ్డ రామచంద్రజోషి, మున్నంగి నరసింహారావు, మల్లిపెద్ది రత్నకుమారి, ఆహ్వానితులుగా గూడపాటి ప్రకాశ్‌బాబు, మాలేంపాటి కాంచనరావులు ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసినట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పొట్టిపాడు (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు వద్ద చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రంకోటకు చెందిన సావలి శివప్రసాద్(36).. జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేస్తుంటాడు. విజయవాడ వైపు నుంచి ఏలూరుకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న శివప్రసాద్‌ను పొట్టిపాడు వద్ద వెనుక నుంచి వచ్చిన వ్యాను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ ఎక్సైజ్ హెచ్‌సీ పిచ్చేశ్వరరావు..

గుడివాడ, న్యూస్‌టుడే: నందివాడ మండలంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై విజయవాడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. గుడివాడ వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం హెడ్ కానిస్టేబుల్ చల్లగుళ్ల పిచ్చేశ్వరరావు (59) ఈనెల 9వ తేదీ ఉదయం గుడివాడ కోర్టుకు వచ్చి తిరిగి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ఏలూరు రోడ్‌లోని వీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో రోడ్డుకు అడ్డంగా వచ్చిన గేదెల వలన ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆయనను విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందగా గుడివాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొట్టి విశ్రాంత ఉపాధ్యాయుడు..

పెనమలూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటనలో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరంపూడి వెంకటరమణ(70) విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు. విజయవాడ తాడిగడపలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. గురువారం రాత్రి ఔషధాలు కొనుగోలు చేసేందుకు బయటకు వచ్చారు. వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో బందరు రోడ్డు దాటుతుండగా బెంజి సర్కిల్ వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన ద్విచక్ర వాహనం అతడిని ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటరమణకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా.. వారు వచ్చి ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి కుమారుడు పవన్‌సంతోష్ శుక్రవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విదేశీ వైద్య విద్యార్థుల నిరసన

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: విదేశాల్లో ఎంబీబీఎస్ విద్య అభ్యసించిన తమకు స్వరాష్ట్రంలో శాశ్వత గుర్తింపు ఇవ్వాలని విదేశీ వైద్య విద్య పొందిన విద్యార్థులు శుక్రవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలోని ఏపీ మెడికల్ కౌన్సిల్ కార్యాలయంలోని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి ఆదేశాల మేరకు హౌస్‌సర్జన్ చేస్తామని విద్యార్థులు లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా, వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈలోగా ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరిరావు అయిదుగురు విద్యార్థులను లోపలకు పంపాలని ఆదేశించడంతో పోలీసులు వారిని తీసుకెళ్లారు. గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్న వారిలో వంశీ అనే విద్యార్థి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఉత్తర్వుల్లో నెలరోజుల్లోగా అతని ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి, జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల మేరకు ఉంటే రిజిస్ట్రేషన్ చేయాలని పేర్కొని ఉంది. దీనిపై ఇతర విద్యార్థులు అదే ఉత్తర్వులు వర్తింపజేయాలని పట్టుబట్టారు. దీనిపై ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, కమిటీ వేసి చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. వారంతా తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని బదులిచ్చి వెళ్లిపోయారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 525 (వాణిజ్య & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: 81422 92071.

GK గోల్డ్‌లోన్స్ బ్యాంకు/ ప్రైవేటు తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ ధరకు కొనబడును లేదా అధిక ఋణం ఇప్పించబడును. ✆ 8897731257.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, అనంతవరం కమర్షియల్ గజం 10,000/-, అమరావతిలో గజం 7000/- మంగళగిరిలో గజం 15000/- Ph: 96035 30555.

FLAT FOR SALE

KANURU

Occupancyకి సిద్ధముగా E/F, W/F 3 BHK లగ్జరీ ఫ్లాట్. ★ కబోర్డ్స్ 1700 Sft, లిఫ్ట్ కార్ పార్కింగ్. 100% బ్యాంక్ లోన్‌తో కానూరు మురళీనగర్‌లో ✆ 81214 07585.

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

RAMAVARAPPADU

రామవరప్పాడు యాదవుల బజార్ లక్ష్మీ నిలయం అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో 2 BHK ఫ్లాట్ 27 లక్షలకే అమ్మకమునకు కలదు. సంప్ర: 83746 57677.

GANNAVARAM

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, మేధా IT పార్క్, NH కి దగ్గర్లో Elite Vistas గేటెడ్ కమ్యూనిటీ నందు 444 చ॥గ॥ల్లో 5 BHK Triplex Villa మరియు 267 చ॥గ॥ల్లో 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ క్లబ్ మెంబర్‌షిప్‌తో, బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 82222.

పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్‌కి అతి దగ్గర్లో ELITE బృందావన్, గేటెడ్ కమ్యూనిటీ నందు 165 చ॥గ॥ల్లో 2BHK ఇండిపెండెంట్ హౌస్‌లు పూర్తి డెవలప్‌మెంట్స్‌తో బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 71111.

GENERAL

Mid Valley City Brand new ready to move Luxury 2BHK flat with full interiors for sale. Owner: 9500057987

3 BHK లగ్జరీ ఫ్లాట్స్ ఫర్ సేల్
విజయవాడ, కరెన్సీనగర్‌లో క్వాలిటి కన్‌స్ట్రక్షన్ కలిగి ఇండిపెండెంట్గా ఫ్లోర్‌కి ఒకఫ్లాట్ కలిగిన గృహప్రవేశనముకు సిద్ధంగా ఉన్న ఫ్లాట్ అమ్మకమునకు కలదు.
9492916277

4 బెడ్‌రూమ్ ఫుల్లీఫర్నిష్డ్ అపార్ట్‌మెంట్ సేల్ (బెడ్స్, సోఫా, డైనింగ్ టేబుల్, ఎయిర్‌కండీషన్, రిఫ్రిజిరేటర్, డిష్‌వాష్, వాషింగ్ మెషిన్, హీటర్) @ పటమటలంక. కాంటాక్ట్: 7095345999.

ప్రీమియం సరికొత్త లగ్జరీ 3BHK 1953 sft పార్క్వ్యూ హోమ్ ల్యాండ్, ట్రెండ్‌సెట్ మీడోస్, మధురానగర్. ✆ 9866623879

2 B/R ఫ్లాట్ నెం: 202, 2వ ఫ్లోర్, కప్‌బోర్డ్స్, కారు పార్కింగ్‌లతో పోరంకి రాఘవ ఎస్టేట్స్ , ప్రకృతి విహార్, నీలగిరి బ్లాక్ నందు అమ్మకమునకు కలదు. ✆ 98493 29322.

LAND FOR SALE

మెగా ★అవకాడో ★ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సరాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

రాజధాని అమరావతికి 90 Km లోపు వినుకొండలో 1 + 2 బెనిఫిట్స్‌తో రిసార్ట్స్ డెవలప్‌మెంట్స్‌తో చ॥గ॥ 800/- & ఎకరం 38 లక్షలు లోపు కొని లబ్ధి పొందండి. Ph: 9390060136.

PLOT FOR SALE

11 లక్షలుగల 150 గజాలు కేవలం 10 లక్షలకే అమరావతి ORR 1KM న్యూ రైల్వే లైన్ 1KM లో ఊరు ప్రక్కన విజయవాడ 20 ని॥. ✆ 9550763551 నో బ్రో॥.

VJA, **బందరు** రోడ్డు, తాడిగడప CRDA LP No: 29/2025 గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 97054 33765, 95502 12110.

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డు, ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటీ న్యూ వెంచర్ నందు 183, 220, 350 చ॥గ॥ల CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 90322 12829.

2, 4, 5 & 20 ఎకరాలు మామిడి తోటలు/ పామాయిల్ తోటలు వ్యవసాయ భూములు మైలవరం/ G.కొండూరు ప్రాంతాల్లో కొనదలిచిన/ అమ్మదలిచిన. ఫోన్: 9502230091.

TO LET

Flat for rent Two BHK B S S Residency Flat No: 501 1146 sft; including car parking; Opp Zion High School Near Gunadala E S I; Very near to Eluru Road; Vijayawada -4 Contact: 9848183677

COMMERCIAL

విజయవాడ జమ్మిచెట్టు సెంటర్ మొగల్రాజపురం పెట్రోల్ బంక్ ప్రక్కన గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్స్ 2500 Sft (ఒక్కొక్క ఫ్లోర్) అద్దెకు ఇవ్వబడును. ✆ 98851 03855, 92466 61529.

ప్రసాదంపాడు (విజయవాడ) మెయిన్ రోడ్డు NH బస్ స్టాప్‌కి 15 మీటర్స్ అతి దగ్గరలో 2 అంతస్తుల బిల్డింగ్ Each ఫ్లోర్ 1000 S.Ft. ఆఫీసులకు, బ్యాంకులకు, షాప్/ బిజినెస్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 81425 66555.

VJA కటేళా సెంటర్ మరియు చిట్టినగర్ Opp సాయిరాం థియేటర్ 100 Ft మెయిన్ రోడ్డు ఫేసింగ్ కమర్షియల్ స్పేస్ each 2,200 Sft అద్దెకు కలవు. ✆ 98481 11550 / 81799 49919.

JOBS

విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ (M/F) కావలెను. EXP: 3-5 Yrs. Resume పంపవలసిన Mail ID: ucpl.careers@gmail.com

Looking for Senior Shift Supervisors, Maintenance Manager, Senior Time Keeper, HR Asst. Manager, Ring Frame Floor Man, Carding Fitter and Carding Floor Man for a Spinning Mill @ Medchal with minimum 10 Yrs. Exp. WhatsApp Resumes ✆ 8187860597.

Wanted Teachers For Hindi, Biology and Social for 6th to 10th and All Subjects For Primary Classes. S.S.P. School, Kankipadu. ✆ 99666 99623.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హతః 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర॥ విజయవాడ. 9618209171, 8341371036, 9121215168.

గొల్లపూడి పంటకాలువ రోడ్డులోని నాలుగు అంతస్థుల బిల్డింగ్‌లో పనిచేయుటకు Watchman మరియు పనిమనుషులు కావలెను. Cell: 87903 03852.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ Age: 25-30Y, Sal: 20K - 22K. Oul: డిగ్రీ, సొంత ఇల్లు, బైక్ కావలెను. ✆ 99495 58181, 90325 58181.

విజయవాడ 1 టౌన్ బ్రాహ్మణవీధి జమ్మిచెట్టు దగ్గర జై దుర్గా రెసిడెన్సీలో రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు పురుష అభ్యర్థి కావలెను. 12 గం. డ్యూటీ, 14 వేలు జీతం. ఉ॥ 10 to 2 గం॥లోపు స్వయంగా సంప్ర.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన

రామరాజు కాలువలో పెరిగిన నీటి ప్రవాహం

ఈనాడు కథనానికి స్పందన

పెడన, న్యూస్‌టుడే : పెడన, బందరు మండలాల రైతులకు సాగునీరు అందించే రామరాజుపాలెం బ్రాంచి కాలువలో శుక్రవారం నీటి ప్రవాహం పెరిగింది. ఇందులో ప్రవాహ స్థాయి 400 క్యూసెక్కులకు చేరిందని ఇరిగేషన్ మచిలీపట్నం సెక్షన్ ఏఈ హరీశ్ తెలిపారు.'సాగునీటి కొరత..అన్నదాత వెత' శీర్షికన ఈ నెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పెడన శాసన సభ్యుడు కాగిత కృష్ణప్రసాద్ స్పందించారు. అదే రోజు ఇరిగేషన్ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈలోపుగా పట్టిసీమ జలాలు కూడా కాలువలకు రావడంతో రామరాజుపాలేనికి మొదటి ప్రాధాన్యం ఇచ్చి నీటి ప్రవాహాన్ని పెంచారు.

తాగునీటి పథకం పరిశీలన

బంటుమిల్లి, న్యూస్‌టుడే : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు పవన్ శుక్రవారం బంటుమిల్లి రక్షిత తాగునీటి పథకాన్ని పరిశీలించారు. పూర్తి స్థాయిలో స్వచ్ఛమైన తాగు నీరు అందే విధంగా చూడాలని అక్కడి సిబ్బందికి సూచించారు. ఫిల్టర్ బెడ్లు, సంపులు, ఆర్వో ప్లాంట్‌ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బడి అభివృద్ధికి సాయం

గూడూరు, న్యూస్‌టుడే : చిట్టిగూడూరు ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి లంకా శరత్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు నవీన్ బాబు తెలిపారు. బడి అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

★ బందర్‌లోని బస్టాండ్ కూడలి నుంచి రైతుబజార్‌కు వెళ్లే రోడ్డులో పలు చోట్ల దీపాలు వెలగడం లేదని పలువురు 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా అధికారులకు తెలిపారు. దీనిపై కమిషనర్ బాపి రాజు స్పందించి సిబ్బందిని పంపి దీపాలకు మరమ్మతులు చేయించారు.

స్పందనకు వందనం

★ నగరంలోని ఇంగ్లీషుపాలెంలో రోడ్డు పక్కనున్న చెత్త తొలగించడం లేదని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. దీనిపై వారు స్పందించి సిబ్బందితో వ్యర్థాలను తీయించారు. ★ నగరంలోని గాంధీనగర్‌లో రహదారి పక్కన వేసిన చెట్లకొమ్మల వ్యర్థాలు తొలగించ లేదని ప్రయాణికులు సమస్యను అధికారులకు తెలిపారు. వారు సిబ్బందిని పంపి వాటిని తొలగింపజేశారు. సమస్య పరిష్కరించారు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు

ఆధునికీకరణ పనులు పరిశీలిస్తున్న వైస్ ఛైర్మన్

పెడన, న్యూస్‌టుడే : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వివిధ అభివృద్ధి పనులను అధికారులు ప్రారంభించారు. ఆర్థిక సంఘం నిధులు రూ. 9.50 లక్షలతో చేపట్టిన పనులను ఆదివారం లోపు పూర్తి చేస్తామని ఏఈ సీతారామాంజనేయులు తెలిపారు. సోమవారం నుంచి కార్యాలయంలోకి సందర్శకుల్ని అనుమతిస్తామని చెప్పారు. పురోగతిలో ఉన్న పనులను మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎండీ ఖాజా, కౌన్సిలర్ కటకం ప్రసాద్ తదితరులు పరిశీలించారు.

వ్యర్థాల మేట.. సమస్యల బాట

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

ఎప్పటికప్పుడు పెరిగిపోతున్న వ్యర్థాలు అటు పంట, ఇటు డ్రెయిన్ల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రధానంగా బందరు నగరంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్తతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రెయిన్లలో పూడిక తొలగింపు పనులు చేపడుతున్న తరుణంలో ఎక్కడికి అక్కడ వ్యర్థాలు గుట్టలు బయట పడటం, వాటిలో ఎక్కువ శాతం ప్లాస్టిక్ వస్తువులు ఉండడం ఆందోళన కలిగిస్తున్నాయి.

స్వచ్ఛతపై దృష్టి

మచిలీపట్నంలోని వివిధ డివిజన్ల నుంచి సేకరిస్తున్న చెత్తలో ఎక్కువ శాతం ప్లాస్టిక్ వస్తువులే ఉంటున్నాయి. ఏ డ్రెయిన్ చూసినా ఇవే మేట వేసుకుపోవడంతో క్షేత్ర స్థాయిలో సమస్య తీవ్రత స్పష్టమవుతోంది. కొందరు అయితే ఆహార పదార్థాలతో నిండిన కవర్లను వీటిల్లో వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛతపై దృష్టి సారించింది. ఇళ్ల నుంచి సేకరిస్తున్న వాటిని డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ప్రస్తుతం ఆ యార్డులోని చెత్తను కూడా పూర్తి స్థాయిలో తొలగించేలా చర్యలు తీసుకున్నారు. వైకాపా హయాంలో వ్యర్థాలను డంపింగ్ యార్డులోకి వేయకుండా పక్కన పడేయడంతో మచిలీపట్నం- చల్లపల్లి బైపాస్ రోడ్డును ముంచెత్తిన సంఘటనలు ఉన్నాయి.

నగరంలోని డివిజన్లు- 50
జనాభా: 2 లక్షలు
రోజూ ఉత్పత్తి అయ్యే చెత్త 1.80 లక్షల టన్నులు
అందులో ప్లాస్టిక్ వ్యర్థాలు 60 వేల టన్నులకుపైగా

డ్రెయిన్‌లో కలుస్తున్న చెత్త

అన్ని చోట్లా అంతే

మండల పరిధిలోని పరిస్థితి అలాగే తయారైంది. ప్రధానంగా నగరం నుంచి వచ్చే వ్యర్థాలు శివగంగ డ్రెయిన్‌లో మేట వేస్తున్నాయి. బందరు మండలం పోతేపల్లి జ్యూయలరీ పార్కు నుంచి వచ్చే చెత్త ఆ ప్రాంత డ్రెయిన్లలో ఉంటున్నాయి. గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు ఉన్నా ఎరువుల తయారీ ప్రక్రియ నిర్వహించక పోవడం, చెత్త విభజన చేయక పోవడంతో ఈ సమస్య తలెత్తుతోంది. దీంతో నీటి వనరులు కాలుష్యం కావడంతో పాటు మురుగు, పంట కాల్వల్లో నీరు దిగువకు పారక పొలాలను ముంచెత్తుతోంది. పెడన పట్టణంలో డంపింగ్ యార్డులోని చెత్త పక్కనున్న చెరువుతో పాటు పొలాల్లో చేరడంతో ఆ ప్రాంతవాసులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ డంపింగ్ యార్డు తరలించాలని ఏళ్ల తరబడి మొర పెట్టుకుంటున్నా పట్టించుకున్న వారే లేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

న్యాయవాదులతో సమావేశం

మాట్లాడుతున్న న్యాయమూర్తి భాస్కర్‌రావు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మీడియేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం కోర్టులో న్యాయవాదులతో ఆయన సమావేశం నిర్వహించారు. న్యాయవాదులు యాళ్ల శ్యాంబాబు, కుటుంబ శాస్త్రి, నాగాంజనేయులు, పవన్, సురేష్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పాటించాలి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో అరుణ కుమారి తెలిపారు. మండలంలోని నందమూరులో శుక్రవారం ఆమె పర్యటించి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, సంపద కేంద్రం, గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. గ్రామంలో చెత్త సేకరణకు చేస్తున్న విధానాన్ని చూశారు.

సత్వర న్యాయం అందించేందుకే మార్పులు

ప్రసంగిస్తున్న జిల్లా జడ్జి గుత్తాల గోపి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయ ప్రక్రియలో అనేక మార్పులు తీసుకురావడం జరుగుతుందని జిల్లా జడ్జి గుత్తాల గోపి అన్నారు. బందరు న్యాయవాదుల సంఘ కార్యాలయంలో మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంపై శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు పరిధిలోని మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశాలతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. సత్వర న్యాయం అందిస్తే కక్షిదారులకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంటుదన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులు పరస్పర సహకారంతో కక్షిదారులకు న్యాయం అందించినప్పుడే న్యాయ శాఖ గౌరవం పెరుగుతుందన్నారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు డి.పోతురాజు మాట్లాడుతూ మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారానికి న్యాయవాదులందరూ సహకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు గాజుల వెంకటేశ్వర్లు, సుజాత తదితరులతో పాటు జిల్లా కోర్టు పీపీ బండి వెంకటేశ్వరరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

తెదేపా నాయకులపై విమర్శలు తగదు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : పేదల బియ్యం నొక్కేసినోళ్లు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెదేపా పట్టణ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకట స్వామి ఎద్దేవా చేశారు. శుక్రవారం మచిలీపట్నంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పని చేసిన పేర్ని నాని కుటుంబం ఏ మూల బందరుకు పైసా పని చేసిన పాపాన పోలేదన్నారు. 2014-19 మధ్య కొల్లు రవీంద్ర చేసిన అభివృద్ధి చెప్పడానికి మేము సిద్ధమని, మీరు చేసిందేమిటో చెప్పగలరా? అని సవాల్ విసిరారు. నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఖాజా మాట్లాడుతూ కాంగ్రెస్ కన్నతల్లి లాంటిది అని చెప్పిన వ్యక్తులు ఈరోజు ఏ పార్టీలో ఉన్నారో తెలుసుకోవాలన్నారు. పేదల బియ్యం దొంగతనం చేసినోళ్లు తెదేపా నాయకులపై విమర్శలు చేసే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి పామర్తి లక్ష్మణ్, 33వ డివిజన్ ఇన్‌ఛార్జి అసదుల్ హుస్సేన్ అమీర్ తదితరులు మాట్లాడారు.పలువురు నాయకులు పాల్గొన్నారు.

బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని వినతి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లా పరిధిలోని సచివాలయ సర్వేయర్ల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని వారు కోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం చేసిన బదిలీలను నిరసిస్తూ సర్వేయర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోజ్ నేతృత్వంలో వివిధ మండలాలకు చెందిన సర్వేయర్లు శుక్రవారం సర్వే కార్యాలయం వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. కోరుకున్న ఆప్షన్లు కాకుండా ఇష్టానుసారంగా పోస్టింగ్‌లు ఇచ్చారని ఆరోపించారు. సిఫార్సులు ఉన్న 50 శాతం ప్రాధాన్యం ఇచ్చి మిగిలినవి పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అనంతరం జేసీ గీతాంజలిశర్మను కలిసి తమ సమస్యలను వివరించారు.

జేసీ గీతాంజలిశర్మకు సమస్యలు వివరిస్తున్న సర్వేయర్లు

సొసైటీల్లో ఎరువుల విక్రయాలపై పర్యవేక్షణ

పెడన, న్యూస్‌టుడే : ప్రాథమిక వ్యవసాయ సంఘాల్లో రైతులకు సాగుకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని ఏవో సజ్జా జెన్సీ తెలిపారు. నందమూరు విశాల పరపతి సంఘాన్ని ఆమె శుక్రవారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. 10-26-26, యూరియా అత్యధికంగా 1100 బస్తాలు, యూరియా ద్రావణం 1500 సీసాలు ఉన్నట్లు గుర్తించి గోదాములో పరిశీలించారు. ఎమ్మార్పీలను అధిగమించి విక్రయాలు జరపవద్దని సొసైటీ సీఈవో మోహనరావుకు సూచించారు. సొసైటీల్లో జరిగే ఎరువుల విక్రయాలపై వ్యవసాయ శాఖ పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న ఏవో జెన్సీ

పథకాలు ఇస్తాం.. పేదరికాన్ని నిర్మూలిస్తాం

పెడన : అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక 7వ వార్డు వీరభద్రపురంలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఇంటింటా వెళ్లి ఏడాది కూటమి పాలన విజయాలను ప్రజలకు వివరించారు.

వర్షంలోనూ ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పర్యటన

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : నిడమర్రు పంచాయతీలోని పోడు, ఒర్లగొందితిప్ప, నిడమర్రు, నిడమర్రు ఎస్సీపేట, తాడివెన్ను, ధర్మాపురం, బస్వానివారిపేట గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. పోడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

సుధాకర్ సేవలు స్ఫూర్తిదాయకం

మచిలీపట్నం కార్పొరేషన్: సుధాకర్ సేవలు స్ఫూర్తిదాయకమని మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అన్నారు. మాజీ కౌన్సిలర్ బొర్రా సుధాకర్ ఇటీవల మృతి చెందగా శుక్రవారం నిర్వహించాల్సిన నగరపాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. తొలుత కౌన్సిల్ సభ్యులు ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాల మౌనం పాటించారు. వెంకటేశ్వరమ్మతో పాటు డిప్యూటీ మేయర్లు శీలం భరత్, మాదపాటి విజయలక్ష్మి, ప్రతిపక్ష సభ్యులు మరకాని సమతా కీర్తి, చిత్తజల్లు నాగరాము, దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్, అన్నం ఆనంద్, పినిశెట్టి ఛాయాదేవి తదితరులు సుధాకర్ సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

మౌనం పాటిస్తున్న కౌన్సిల్ సభ్యులు

పనుల జాప్యం.. అవస్థల ప్రయాణం

న్యూస్‌టుడే, పెడన

ఒంగోలు- కత్తిపూడి 216 జాతీయ రహదారిపై పెడనలో ఎనిమిదేళ్ల కిందట చేపట్టిన రోడ్డు ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ) నిర్మాణం ఇప్పటి వరకు పూర్తి కాలేదు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల సంస్థ దీన్ని 2017లో ప్రారంభించింది. అయితే ఇప్పటి వరకు ముగ్గురు గుత్తేదారులు మారినా పనులు మాత్రం పూర్తి అయిన దాఖలాలు లేవు. ఈ నిర్మాణానికి అవసరమైన బరంతు ఇసుక ధరలు పెరిగిపోవడం పనుల జాప్యానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నా తీవ్ర జాప్యం తప్పడం లేదు.

రైల్వే గేటు వద్ద బారులుతీరిన వాహనాలు

ట్రాఫిక్ జామ్‌తో తిప్పలు

మచిలీపట్నం- విజయవాడ రైల్వే సెక్షన్‌లో దీని నిర్మాణాన్ని 2.50 కి.మీల పొడవున చేపట్టారు. ఈ సెక్షన్‌లో గేటు పడితే జాతీయ రహదారిపై వాహనాలు గేటుకు ఇరువైపులా బారులు తీరుతున్నాయి. రెండు నెలల కిందట నిర్వహణ కోసం దీన్ని మూడ్రోజుల పాటు మూసేశారు. పెడన పట్టణం మీదుగా వాహనాలు వెళ్లడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయి వాహనాలు స్తంభించాయి. హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ తదితర నగరాలు, ఇతర రాష్ట్రాల నుంచి భీమవరం, కోనసీమకు వెళ్లే వారు 216 మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. రోజుకు కనీసంగా 35 వేల వరకు వాహనాలు బంటుమిల్లి మండలం ముంజులూరు టోల్ ప్లాజా వద్ద నమోదవుతున్నాయి. ఇంత రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ఎనిమిదేళ్లుగా ఆర్వోబీ పనులు కొనసాగడంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్వోబీని త్వరితగతిన అందుబాటులోకి తీసుకు రావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిర్మాణంలో ఆర్వోబీ

మమ్మాదుకోవమ్మా.. శాకంబరి

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే : నగరంలోని పలు ఆలయాల్లో ఆషాఢమాసం శుక్రవారం సందర్భంగా అమ్మవార్లను శాకంబరిగా అలంకరించి భక్తులు పూజా క్రతువులు జరిపించారు.

పెడన, న్యూస్‌టుడే : స్థానిక పాతపేటలోని ముత్యాలమ్మకు భక్తులు ఆషాఢ సారె అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు తోట పైడేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామ దేవత పైడమ్మను వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. ఆలయ ధర్మకర్త తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : తితిదే, హిందూ ధర్మప్రచార పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వాడపాలెంలోని కోదండ రామాలయంలో జరిగిన కుంకుమ పూజలో పలువురు ముత్తయిదువులు పాల్గొన్నారు. తితిదే ప్రతినిధి ప్రసాద్ అమ్మవారి ప్రతిమ, కంకణాలు, పుస్తకం, ప్రసాదం, పసుపు, కుంకుమను భక్తులకు అందించారు.

బందరు : సువాసినులు సమర్పించిన ఆషాఢ సారె

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కృత్తివెన్ను: కృత్తివెన్ను, లక్ష్మీపురం ఉప విద్యుత్తు కేంద్రాల పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి 11 వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆ శాఖ ఏఈ జి. గోవిందరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మచిలీపట్నం కార్పొరేషన్ : నగరంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఈఈ జి. గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

గూడూరు : మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శనివారం ఉదయం 6 నుంచి 9 వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఈఈ జి.గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు.

బంటుమిల్లి : మండలంలోని గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి 11 వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవికుమార్ తెలిపారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E. P. No. 40/2019 In O. S. No.80/2017
Between:
మిరియాల రమేష్ ... D.Hr
మరియు
కన్నెగంటి శ్రీరామచంద్రమూర్తి ... J.Dr

పై నెంబరు దావా యొక్క డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J.Dr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 26-07-2025న ఉదయం గం. 10.30 ని.ల నుండి పై కోర్టు వారి ఎదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలంపాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

వేలం వేయు షెడ్యూలు ఆస్తి వివరం: కృష్ణా జిల్లా మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా మచిలీపట్నం టౌన్ భాస్కరపురంలోని మున్సిపల్ వార్డు నెం. 21, డోర్ నెం. 21/381-A (పాత డోర్ నెం. 21/381)నందు గల డాబా **1వ ప్రతి:** చ॥గ॥ 127.94ల స్థలం నందు గల RCC రూఫ్ ఇంటికి **హద్దులు : తూర్పు:** భట్ల పెనుమర్తి చంద్రశేఖరరావు గారి ఇల్లు, స్థలం వైపు యీ ఆస్తి ప్రహరీ గోడ అ. 23లు, **దక్షిణం:** సామా సరిత గారి స్థలం వైపు 2వ అయిటం ప్రహరీగోడ అ. 49లు, **పడమర:** పరిశె నిర్మలాదేవి గారి స్థలం మరియు ఇల్లు అ. 24లు, **ఉత్తరం:** భట్లపెనుమర్తి చంద్రశేఖరరావుగారి ఇల్లు, స్థలం వైపు యీ ఆస్తి ప్రహరీ గోడ అ. 23లు. యీ హద్దుల మధ్య చ.గ. 127.94లు స్థలం అందుగల RCC రూఫ్ గల డాబా ఇల్లు, దానికి సంబంధించిన యావత్తు కలప పరికరములు, బాత్‌రూమ్, లెట్రిన్, కరెంటు సర్వీస్ మీటరు, డిపాజిట్లు, ప్రహరీ గోడలు వగైరాలతో సహా. **2వ ప్రతి:** చ.గ. 65.40ల ఖాళీ నివేశన స్థలము నకు **హద్దులు: తూర్పు:** సామా సరిత గారి స్థలం అ. 68.6లు, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు అ. 6లు, **పడమర :** పరిశె నిర్మలా జ్యోతి గారి ఇల్లు మరియు స్థలం అ. 70లు, **ఉత్తరం:** 1వ ప్రతి అ. 11లు.

పై 2 ప్రతులు వెరశి చ.గ. 193.34లు స్థలం అందుగల RCC రూఫ్ గల డాబా ఇల్లు దానికి సంబంధించిన యావత్తు కలప పరికరములు, బాత్‌రూమ్, లెట్రిన్, కరెంటు సర్వీస్ మీటరు, డిపాజిట్లు, ప్రహరీ గోడలు వగైరాలతో సహా. మున్సిపల్ అసెస్ మెంట్ నెంబర్. 1070039100.

D.Hr విలువ: ₹. 6,50,000/-
అమీనా విలువ: ₹. 28,95,000/-
రిజిస్ట్రార్ వారి విలువ: ₹. 32,88,580/-
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేలంతేదీ : 26-07-2025
Ch. గోపీ కృష్ణ
D.Hr తరపున న్యాయవాది, మచిలీపట్నం,
సెల్. 98481 17019

విద్యాలయ అభివృద్ధికి సహకరించాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : విద్యాలయ అభివృద్ధికి సహకరించాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మహ్మద్ ఆసిఫ్ హుస్సేన్ కోరారు. నగరంలోని కేంద్రీయ విద్యాలయ యాజమాన్య కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. పాఠశాలలో చేపట్టిన కార్యక్రమాలను వివరించి అభివృద్ధికి కమిటీ సభ్యులు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సభ్యులు సీహెచ్ సుభాషిణి, కె.పూర్ణచంద్రరావు, డా. బి.ప్రభురామ్, ఏఆర్‌కే వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ మహ్మద్ హుస్సేన్

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : గురుకుల పాఠశాల అభివృద్ధికి అందరం సమన్వయంతో కృషి చేద్దామని వివిధ సంస్థల ప్రతినిధులు, కూటమికి చెందిన మైనార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం చిలకలపూడిలోని ప్రభుత్వ మైనార్టీ గురుకుల విద్యాలయ అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. విద్యాలయంలో ఉన్న విద్యార్థులు, అవసరమైన వసతులపై సమీక్షించారు. ప్రిన్సిపల్ బి.రవి బడికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హేమ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పలు వీధుల్లో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ప్రభావతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో ర్యాలీ చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది

పెదతుమ్మిడిలో ప్రదర్శన చేస్తూ..

బంటుమిల్లి: పెదతుమ్మిడి ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వైద్యురాలు సువర్చలా మాట్లాడారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. సూపర్‌వైజర్ ఏడుకొండలరావు, సిబ్బంది ఏసుదాసు, చాన్‌బీ, రాజారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

వర్షం.. ప్రజల హర్షం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : మచిలీపట్నంలో శుక్రవారం సాయంత్రం ఆకాశం మేఘావృతం కావడంతో పాటు వర్షం కురవడంతో నగరవాసులు సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు ఉక్కపోతతో అసౌకర్యానికి గురవుతున్న తరుణంలో వాతావరణం చల్లబడటంతో ప్రజలకు ఉపశమనం కలిగించింది. అయితే బస్టాండ్ ప్రాంగణంతో పాటు పలుచోట్ల రోడ్లపై నీరు తిష్ఠ వేయడంతో ప్రయాణికులు, వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు.

బస్టాండ్ ప్రాంగణంలో తిష్ఠ వేసిన నీరు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

గరాలదిబ్బ (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : గరాలదిబ్బ గ్రామ సమీపంలోని శివగంగ డ్రెయిన్‌లో శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న తాలూకా ఎస్సై-2 నాగరాజు మృతదేహాన్ని వెలికి తీయించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి 45 ఏళ్లు ఉండవచ్చని, గరాలదిబ్బ, గిలకలదిండి, బందరుకోట ప్రాంతానికి చెందిన వ్యక్తి అయి ఉంటాడని అనుమానిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలల పరిశీలన

పెడన గ్రామీణం: మండలంలోని నడుపూరు, కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో- 2 వైవీ హరనాథ్ శుక్రవారం పరిశీలించారు. ఏకోపాధ్యాయ బడులుగా ఉన్న వీటిల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, సమయ పాలన, విద్యా ప్రమాణాల్ని చూశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లలో పుస్తకాలు అన్ని అందాయా? లేదా అని ఆరా తీశారు.

వరుణుడు కరుణించక.. నీరు అందక..

న్యూస్‌టుడే, బంటుమిల్లి

ఖరీఫ్ సాగు ప్రారంభంలోనే రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికే మండలంలో సుమారు రెండు వేల హెక్టారల్లో వెద పద్ధతిలో వరి సాగు ప్రారంభించారు. కొన్ని రోజులుగా సరిపడా వర్షాలు కురవక పోవడంతో వారు ప్రధాన కాలువల ద్వారా ఆకారం నీరు సరఫరా అవుతుండటంతో చివరి భూములు ఎండిపోతున్నాయి. ఆ పొలాలను చూసి రైతులు వాపోతున్నారు. ఇదే కొనసాగితే నష్టం తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువల్లో నీటి ప్రవాహం పెంచి పూర్తి స్థాయిలో సాగు నీరు అందించాలని అన్నదాతలు కోరుతున్నారు.

☛ బంటుమిల్లి ప్రధాన కాలువలో రెండు అడుగుల మేర మాత్రమే నీరు ప్రవహిస్తోంది. ఇది మూడు అడుగులు దాటితే గాని పూర్తి స్థాయిలో సాగు నీరు అన్ని వ్యవసాయ భూములకు అందుతోంది. ప్రస్తుతం బంటుమిల్లి కాలువ పరిధిలో 600 క్యూసెక్కుల నీరు అవసరం ఉంది. కానీ గుడ్లవల్లేరు లాకుల నుంచి 400 క్యూసెక్కులు మాత్రమే వస్తుంది.

కాలువలో అరకొరగా ప్రవహిస్తూ..

చర్యలు తీసుకుంటున్నాం

ఇప్పటికే నీటి ప్రవాహం పెరిగింది. అవసరాలకు అనుగుణంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మూడు అడుగుల మేర నీటి ప్రవాహం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. సమస్య త్వరలో పరిష్కారమవుతోంది. - **రాజ్యలక్ష్మి, ఏఈ, నీటి పారుదల శాఖ**

ఆచూకీ లేకుండా పోయిన హోంగార్డు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : హోంగార్డు ఆచూకీ లేకుండా పోయిన సంఘటనపై ఇనగుదురుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల వివరాల మేరకు..పోలీస్ శాఖలో హోంగార్డుగా పని చేస్తున్న ఆకుల వేణుగోపాలరావు(47) ఈ నెల 9న ఉదయం 9.00 గంటలకు ఇంటి వద్ద నుంచి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లారు. ఇటీవలే తండ్రి మృతితో మానసిక ఒత్తిడిలో ఉన్న ఆయన తిరిగి ఇంటికి రాలేదు. బంధువులు, పరిచయస్థులను ఆరా తీసినా ఆచూకీ తెలియలేదు. ఈ క్రమంలో గురువారం అతను వేసుకెళ్లిన బైక్ మంగినపూడి సముద్రతీరం వద్ద గుర్తించడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు వేణుగోపాలరావు ఆచూకీ తెలిస్తే 83329 83788, 94407 96414 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

Karur Vysya Bank — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

డివిజనల్ ఆఫీస్, విజయవాడ, ఫోన్ : 0866-2485703

సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

దిగువ తెలిపిన అద్దెదారులు దిగువ తెలిపిన బ్రాంచ్‌ల నుండి సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయాన్ని పొందియున్నారు మరియు **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్** వారు పదే పదే నోటీసులు వారికి జారీ చేసినప్పటికీ, నిర్ణీత గడువులోగా దానిని పునరుద్ధరించడంలో విఫలమయ్యారు. లాకర్ అద్దె బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, మేము **తేది.28.07.2025**న సంబంధిత బ్రాంచ్ ప్రాంగణంలో **మధ్యాహ్నం 3.00 గం.లకు** పేర్కొన్న లాకర్లను తెరిచేందుకు నిర్ణయించినాము.

ఈ పబ్లిక్ నోటీసు అద్దెకు తీసుకున్న అద్దెదారులకు/ లీగల్ వారసులకు కూడా వర్తిస్తుంది. ఇంకా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బ్రేక్ ఓపెనింగ్ తేదీని మార్చే అధికారం ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి కలదు.

వ.నెం.	అద్దెదారు / వారి పేరు	లాకర్ నెంబరు	బకాయి మొత్తం(రూ.లలో)
మచిలీపట్నం బ్రాంచ్, డి.నెం.11-304, చెమ్మనగిరిపేట, మచిలీపట్నం, ఆం.ప్ర.-521001			
1	రాంప్రసాద్ ఉప్పల	1468004C005	8,850.00
2	అడబాల జయరాం	1468007C007	8,850.00
	అడబాల జయరాం	1468005C061	8,850.00
	జూపూడి వెంకటేశ్వర రావు	1468003H042	21,240.00

తేది : 12.07.2025, ప్రదేశం : విజయవాడ — అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లి.

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

కర్షకుల ఖాతాల్లో ధాన్యం నగదు జమ

పెనమలూరు, న్యూస్‌టుడే: మండలంలోని వణుకూరు, పెనమలూరు, పెదపులిపాక, గోసాల, గంగూరు, చోడవరం గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన రబీ ధాన్యం బకాయిలు రూ. 14.76 కోట్లు వారి ఖాతాల్లో గురు, శుక్రవారాల్లో జమ చేసినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. మొత్తం 629 మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు వెల్లడించారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

ఆకునూరు (ఉయ్యూరు గ్రామీణం): తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆకునూరు ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచి గోలి వసంత్‌కుమార్, తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకన్న, కొండా ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కంకిపాడు జడ్పీ పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక తెదేపా నాయకులను పాఠశాలకు పంపి ఆయా సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని సూచించారు. దీంతో నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, చిట్టూరి నాగేశ్వరరావు, పులి శ్రీనివాసరావు, కొండా నాగేశ్వరరావులు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉమాదేవితో మాట్లాడారు. ప్రధానంగా బాలికల మరుగుదొడ్ల వద్ద గోడ ఎత్తు పెంచాలని, తాగునీటి పథకానికి మరమ్మతులు, వంటశాల వద్ద చెట్టు కొమ్మ తొలగింపు, ప్రధాన గేటు మరమ్మతులు, ఆక్రమణల తొలగించాలని నిర్ణయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

✦ గన్నవరం శ్రీనగర్ కాలనీ నుంచి హైవేకు చేరుకునే మార్గం ఆరంభంలో డ్రెయినేజీపై చప్టా ధ్వంసమై రాకపోకలకు ఆటంకం కలుగుతున్న విషయాన్ని ఈవో చెన్నకేశవరావుకు తెలియజేయగా, కొత్తగా చప్టా నిర్మించి శుక్రవారం నుంచి రాకపోకలు పునరుద్ధరించారు. ✦ బొమ్ములూరులో హైవే వెంబడి పొదలు పెరిగిపోయి, వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయిన విషయాన్ని ఈవో సుభాష్‌కు తెలియజేయగా శుక్రవారం జేసీబీ సాయంతో వాటిని తొలగించారు. – న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

✦ తాడిగడప 100 అడుగుల రోడ్డులో విభాజకంపై పిచ్చిమొక్కలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈవిషయమై స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

✦ పోరంకి వసంత్‌నగర్‌లో కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈవిషయమై స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.–న్యూస్‌టుడే, తాడిగడప(కానూరు)

మీరూ కావొచ్చు మార్గదర్శి!

పీ-4 అమలుకు కార్యాచరణ.. ఇప్పటికే బంగారు కుటుంబాల గుర్తింపు

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

నియోజకవర్గంలో ఇలా..		
మండలం	బంగారు కుటుంబాలు	సభ్యులు
గన్నవరం	4,088	10,267
బాపులపాడు	4,924	12,790
ఉంగుటూరు	2,026	4,987

సమాజంలో పేదరికం నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పీ-4 పేరుతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలను గుర్తించి, దాతల భాగస్వామ్యంతో వారి సంక్షేమం, సమగ్రాభివృద్ధికి బాటలు వేసేందుకు 'బంగారు కుటుంబాలు-మార్గదర్శి'ని రూపకల్పన చేసింది. ఇప్పటికే గన్నవరం నియోజకవర్గ పరిధిలో బంగారు కుటుంబాలను గుర్తించిన అధికార యంత్రాంగం, మార్గదర్శులను అనుసంధానించేందుకు కృషిచేస్తోంది.


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న విప్ వెంకట్రావు

సమగ్ర నివేదికతో..

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం గ్రామ సచివాలయాల వారీగా బంగారు కుటుంబాలను అధికారులు ఎంపిక చేశారు. ఆయా కుటుంబాల్లో ఎంతమంది ఉన్నారు. వారి జీవన ప్రమాణాలేంటి, ఏ రకమైన చేయూతనివ్వాలనే అంశాలతో సమగ్ర నివేదిక రూపొందించారు. ఆ మేరకు ఆసక్తి ఉన్న, అందుబాటులో ఉన్న మార్గదర్శుల కోసం అన్వేషిస్తున్నారు. ఇప్పటికే మూడు మండలాల్లో 323 కుటుంబాలకు 11 మంది మార్గదర్శులను కేటాయించారు. నియోజకవర్గంలో అధికంగా పరిశ్రమలు, పలు వాణిజ్య సంస్థలు ఉండటంతో వాటి నిర్వాహకులను చైతన్యపర్చేందుకు ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ఇటీవల కలెక్టర్ డీకే బాలాజీ సైతం బాపులపాడు మండలంలోని ఓ పరిశ్రమకు స్వయంగా వెళ్లి సంప్రదింపులు జరిపారు.

డబ్బే ప్రాతిపదిక కాదు

కుటుంబాలను దత్తత తీసుకోవడమంటే కేవలం డబ్బున్న వారికే పీ-4 కార్యక్రమన్న భావన నెలకొంది. కానీ కేవలం ఆర్థిక చేయూత మాత్రమే కాకుండా విద్యార్థులకైతే వివిధ రకాల నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం, ఉద్యోగార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారికి తగిన అవగాహన కల్పించి, మరింత మెరుగైన అవకాశాలు లభించేలా దిశా నిర్దేశం చేయడం, స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో ఉద్యోగాలు, ఉపాధి వచ్చేలా చూడటం, వృద్ధులు, దివ్యాంగులు ఉంటే వారికి ఇంటి వద్దే జీవనోపాధికి ఉపయోగపడే మార్గాలు చూపించడం, వైద్య సేవలందించడం వంటివి చేయవచ్చు.

వచ్చే నెల 15 నాటికి

గన్నవరం నియోజకవర్గంలో దాదాపు 3 నెలల పాటు ఇంటింటి సర్వే నిర్వహించి బంగారు కుటుంబాలను గుర్తించాం. ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పర్యవేక్షణలో సమీక్ష నిర్వహిస్తున్నాం. వచ్చే నెల 15 నాటికి అన్ని బంగారు కుటుంబాలకు మార్గదర్శులను అనుసంధానిస్తాం.

-షాహిద్‌బాబు, ప్రత్యేకాధికారి

మధ్యవర్తిత్వం-దేశం కోసం డ్రైవ్ వాక్

గన్నవరంలో మధ్యవర్తిత్వం-దేశం కోసం 90 రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం కిలోమీటరు మేర వాక్ నిర్వహించారు. స్థానిక కోర్టు నుంచి గాంధీబొమ్మ కూడలి వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ డాక్టర్ అరుణశ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. గాయత్రి, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

జాతీయ సదస్సులో ప్రతిభ

గన్నవరం మండలం చిన్నఆవుటపల్లి డా.సి.శోభనాద్రి సిద్ధార్థ నర్సింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు జాతీయ యూత్ సదస్సులో ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు డి.శ్రీదీప్తి, ఎమ్.యూన్సీరాణి, కె.అనూషలు హరియాణా రాష్ట్రంలో జరిగిన జాతీయ యూత్ సదస్సులో పాల్గొన్నారు. అంతర్జాతీయ అవార్డు, గుర్తింపు అంశాల్లో పై విద్యార్థినులు ఇచ్చిన సందేశానికి ప్రతిభ అవార్డు లభించినట్లు ప్రిన్సిపల్ జె.వందన తదితరులు తెలిపారు.

–న్యూస్‌టుడే, చిన్నఅవుటపల్లి (గన్నవరం గ్రామీణం)

రైతులకు పారదర్శకంగా సేవలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సహకార సంఘం ద్వారా రైతులకు పారదర్శకంగా సేవలందిస్తామని మల్లవల్లి సహకార సంఘం ఛైర్మన్ షేక్ జాన్‌బాషా అన్నారు. ప్రభుత్వం త్రిసభ్య కమిటీలను ఖరారు చేసిన నేపథ్యంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా ఆరేపల్లి వెంకటేశ్వరరావు, చిన్నాల నరసింహారావు ప్రమాణ స్వీకారం చేశారు. తెదేపా నాయకులు అక్కినేని ధర్మరాజు, తూము రాధాకృష్ణ, తదితరులు అభినందనలు తెలిపారు.

ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న జాన్ బాషా

పేదల ఆర్థిక స్వావలంబనకు కృషి

తాడిగడప (కానూరు), న్యూస్‌టుడే: పేద, సామాన్య వర్గాల ఆర్థిక స్వావలంబనలే ధ్యేయంగా సహకార సొసైటీలు ముందుకు సాగుతున్నాయని తాడిగడప గోదావరి-కృష్ణా సహకార సొసైటీ ఛైర్మన్ మేడూరి జీవన్ వెంకటరావు అన్నారు. శుక్రవారం తాడిగడప సెంటర్‌లోని బ్యాంకు కార్యాలయంలో ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు కాల్‌మనీ బారిన పడకుండా సహకార సొసైటీలు కాపాడుతున్నాయన్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజరు నిరీక్షణ్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

కేక్ కోస్తున్న జీవన్‌వెంకటరావు

నడిచేందుకు దారేది..!

బాపులపాడు పంచాయతీ పరిధిలో ప్రధాన రహదార్ల వెంబడి నడక దారులు పలు చోట్ల ఆక్రమణలకు గురవగా పోగా, మరికొన్ని చోట్ల నిర్వహణ లేక ధ్వంసమయ్యాయి. గడ్డి మేట వేసింది. నడవడానికి ఏమాత్రం అవకాశం లేకుండా పోయింది. రహదారుల్లో రద్దీ బాగా పెరిగిన తరుణంలో పాదచారులు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా వాటిని అందుబాటులోకి తేవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, హనుమాన్ జంక్షన్

పాల కేంద్రం సమీపంలో ఇలా..

• సామాజిక హితం.. వికసించిన వేప వనం

కంకిపాడు, న్యూస్‌టుడే: కంకిపాడు-బొడ్డపాడు మధ్య రెండున్నర కిలోమీటర్ల మేర రహదారికి ఇరు వైపులా పెరిగిన వందలాది వేప చెట్లు ప్రయాణికులకు ఆహ్లాదం.. చల్లదనం పంచుతున్నాయి. మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా వాటిని సంరక్షిస్తే లక్ష్యం నెరవేరుతుందని సమీప బొడ్డపాడు, చినపులిపాక గ్రామస్థులు చెట్ల కిందటే భావించారు. పక్షుల ద్వారా వ్యాప్తిచెందిన విత్తనాలు రహదారి అంచుల్లో మొలకెత్తాయి. అలాగే ఖాళీ ప్రదేశంలో గ్రామస్థులు మరికొన్ని నాటారు. మొక్కలకు నష్టం చేయకుండా స్వయం కట్టడి పాటించారు. దీంతో అవి ఏపుగా, దట్టంగా పెరిగి వృక్షాలయ్యాయి. గ్రామస్థుల సామాజిక హితం ఇతరులకు ఆదర్శంగా ఉండాలని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

• వాహనాలు అండర్'పాస్' కాలేవు!

హనుమాన్ జంక్షన్ బైపాస్ మార్గంలో నిర్మించిన అండర్‌పాస్‌ల ద్వారా రాకపోకలు కష్టతరంగా మారాయి. సర్వీసు రహదారుల మీదుగా సమీపాన ఉన్న పలు గ్రామాలకు వెళ్లేందుకు వీలుగా పలుచోట్ల అండర్ పాస్‌లు నిర్మించారు. వాటిని కొందరు శాశ్వత పార్కింగ్ కేంద్రాలుగా మార్చారు. ఇష్టారీతిన వాహనాలు నిలిపేసి, రోజుల తరబడి తీయకపోవడంతో అటుగా ప్రయాణం సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. - హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

• అధ్వానంగా పారిశుద్ధ్యం

బందరుగూడెంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా తయారైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో రోజుల తరబడి చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించకపోవడంతో ఎక్కడ చూసినా అపరిశుభ్రత నెలకొందంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వర్షాకాలంలో అపరిశుభ్రత కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

పెనమలూరు, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని యువజన సర్వీసుల శాఖ మేనేజర్ డి.సుబ్బారావు అన్నారు. గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యువత శక్తి యుక్తులు, ప్రతిభను సమర్థంగా వినియోగించుకుంటే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కడియాల రవి, జిల్లా యువజన శాఖ అధికారి సుంకరరాము, డీన్‌లు రావి సత్యప్రసాద్, గురుపల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంపద చేకూరుతోంది!

కంకిపాడు (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మనవ్యర్థాల కేంద్రాల్లో తయారవుతున్న వర్మీకంపోస్టు ద్వారా ఆయా గ్రామాలకు ఆదాయం వస్తోంది. ఈ విషయంలో ఇప్పటికే కంకిపాడు, పునాదిపాడు గ్రామాల్లోని కేంద్రాలు ఆదర్శంగా నిలిచాయి. ఈ కోవలోకే కుందేరు గ్రామం కూడా చేరుతోంది. ఇక్కడ తయారైన వానపాముల ఎరువును శుక్రవారం తెన్నేరు గ్రామానికి చెందిన ఓ రైతు 510 కిలోలు కొనుగోలు చేశారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పెనమలూరు, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడోతు సింహాచలం(40) శ్రీకాకుళం నుంచి వలస వచ్చి పెనమలూరు పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో నివసిస్తున్నాడు. తాపీ పనులు చేస్తుంటాడు. వచ్చిన ఆదాయంతో రోజూ మద్యం తాగుతుంటాడు. ఈ క్రమంలో అప్పులు కూడా చేశాడు. ఈ నేపథ్యంలో భార్య సుజాత కొద్ది కాలం కిందట శ్రీకాకుళం వెళ్లిపోయారు. దీంతో ఈ నెల 10న సింహాచలం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు అతడి భార్యకు సమాచారం ఇవ్వగా ఆమె వచ్చి శుక్రవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పులు, మితిమీరిన మద్యం తాగడమే తన భర్త ఆత్మహత్యకు కారణంగా పేర్కొంది. పోలీసులు అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి స్వాధీనం: ముగ్గురి అరెస్టు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని టిడ్కో గృహ సముదాయాల సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో పట్టణ పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ తిరుగుతున్న ఉయ్యూరుకు చెందిన మహమ్మద్ షబ్బీర్ అలీ, కంకిపాడుకు చెందిన ఇంకొల్లు మణికంఠ, నాయుడు వరప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 700 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై విశ్వనాథ్ తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఆకునూరులో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్

పెదపులిపాకలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

గోసాలలో..

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

ఆకునూరు (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన చేస్తోందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆకునూరులో మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఇంటింటికి తిరిగారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

ఉయ్యూరు: ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని 8వ వార్డులో మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, నగర పంచాయతీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని)లు ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు.

పెనమలూరు, న్యూస్‌టుడే: 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని గోసాల, పెదపులిపాక, గంగూరు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను నాయకులు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో తెదేపా మండల అధ్యక్షుడు కోయ ఆనంద్, ముసునూరి శ్రీనివాస్, శ్రీధర్, గుంటూరు విశ్వేశ్వరరావు, జబ్బల్ గోస్, పర్వీన్‌సుల్తానా, మాబు సుభాని, కోనేరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కంకిపాడులో.. **కంకిపాడు (గ్రామీణం), న్యూస్‌టుడే:** కంకిపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఉదయం 9 గంటలకు 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే సమీక్షిస్తారని పేర్కొన్నారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె

పెనమలూరు, న్యూస్‌టుడే: వణుకూరులో గంగానమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆషాఢ సారె సమర్పించారు.

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం బుద్ధవరం సీతా రామచంద్రస్వామి ఆలయంలోని అమ్మవారికి, గ్రామ దేవతలు గంగానమ్మ, మహాలక్ష్మీదేవికి భక్తులు ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

వణుకూరులో గంగానమ్మకు సారె సమర్పించిన మహిళలు

శాకంబరిగా కనకదుర్గమ్మ

ఉంగుటూరు మండలం ఆత్కూరులో చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి పక్కన ఉన్న ఆలయంలో కనకదుర్గమ్మను శుక్రవారం శాకంబరిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణ

విద్యుత్తు ఉండని ప్రాంతాలు నేడు

కానూరు, పోరంకి(కానూరు), రామవరప్పాడు, హనుమాన్‌జంక్షన్, గన్నవరం గ్రామీణం, కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల నిమిత్తం కానూరులో తోటలు, పెదబావిసెంటర్,యాదవుల బజారు, రంగాబొమ్మ సెంటర్, వృద్ధాశ్రమం రోడ్డు, రాజకమల్ బిల్డింగ్, కెనడీ స్కూల్, కామయ్యతోపు పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు శాఖ ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ✦ పోరంకి పరిధిలో రామాపురంకాలని, సాలిపేట, బందరు రోడ్డు ఏరియా, డొంక రోడ్డు పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ✦ విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు ఎనికేపాడు ఉపకేంద్రం పరిధిలోని ప్రసాదంపాడులో యాదవుల బజారు, హరిజనవాడ, రామవరప్పాడులోని హనుమాన్‌నగర్, రాజుల బజారు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని గుణదల ఈఈ పి.హరిబాబు తెలిపారు. ✦ నిర్వహణ, మరమ్మతుల దృష్ట్యా హనుమాన్‌జంక్షన్ ఉప కేంద్రం పరిధిలోని బాపులపాడు, కె.సీతారాంపురం, శేరీనరసన్నపాలెం గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు సీపీడీసీఎల్ గుడివాడ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. ✦ విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు ఉంగుటూరు మండలం నందమూరు సబ్‌స్టేషన్ పరిధిలో, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఆత్కూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు శాఖ గుడివాడ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. ✦ మండలంలోని ఈడుపుగల్లు, కోలవెన్ను, కోమటిగుంట, కుందేరు గ్రామాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు కంకిపాడు ట్రాన్స్‌కో ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

పారదర్శక సేవలందించండి

పెనమలూరు, న్యూస్‌టుడే: పెదపులిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రతినిధులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శుక్రవారం అభినందించారు. సంఘ ఛైర్మన్ గుంటూరు విశ్వేశ్వరరావు, సభ్యులు అచ్చయ్య, దుర్గారావులు పోరంకిలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి, రుణాల మంజూరులో పారదర్శకంగా వ్యవహరించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి హరినీడు, ముసునూరి శ్రీనివాస్, గుజ్జర్లపూడి బాబూరావు, శ్రీధర్ పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank Smart way to bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
డివిజనల్ ఆఫీస్, విజయవాడ, ఫోన్ : 0866-2485703

సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

దిగువ తెలిపిన అద్దెదారులు దిగువ తెలిపిన బ్రాంచ్‌ల నుండి సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయాన్ని పొందియున్నారు మరియు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారు పదే పదే నోటీసులు వారికి జారీ చేసినప్పటికీ, నిర్దిష్ట గడువులోగా దానిని పునరుద్ధరించడంలో విఫలమయ్యారు. లాకర్ అద్దె బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, మేము తేది. 28.07.2025న సంబంధిత బ్రాంచ్ ప్రాంగణంలో మధ్యాహ్నం 3.00 గం.లకు పేర్కొన్న లాకర్లను తెరిచేందుకు నిర్ణయించినాము.

ఈ పబ్లిక్ నోటీసు అద్దెకు తీసుకున్న అద్దెదారులకు/ లీగల్ వారసులకు కూడా వర్తిస్తుంది. ఇంకా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బ్రేక్ ఓపెనింగ్ తేదీని మార్చే అధికారం ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి కలదు.

వ.నెం.	అద్దెదారు / వారి పేరు	లాకర్ నెంబరు	బకాయి మొత్తం(రూ.లలో)
కంకిపాడు బ్రాంచ్, డి.నెం.3-39, మెయిన్ రోడ్, కంకిపాడు, ఆం.ప్ర.			
1	బేబి సరోజిని సంబూరి	1462001A050	4,248.00

తేది : 12.07.2025, ప్రదేశం : విజయవాడ   అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లి.

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా
హనుమాన్‌జంక్షన్ శాఖ, బాపులపాడు మండలం. ఫోన్: 87909 19756, 88303 04764

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది తెలుపబడిన వ్యక్తులు మా శాఖ నందు బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి ఋణము పొంది గడువు తీరిన మీదట నోటీసులు పంపించినప్పటికి సదరు ఋణములు తీర్చనందున మాకు తాకట్టుపెట్టిన ఆభరణములు ది. 18-07-2025 శుక్రవారం గం॥ 3.00 ని॥లకు బహిరంగంగా మా శాఖ ఆవరణలో వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలం షరతులు ఇతర వివరముల కొరకు బ్రాంచి మేనేజరు గారిని సంప్రదించవచ్చును. వేలంలో పాల్గొనదలచినవారు రూ. 10వేలు ధరావత్తు సొమ్ము డిపాజిట్ చేయవలసి వుంటుంది. వేలం తేది మార్చుటకు గాని నిలిపివేయుటకు గాని మాకు సర్వాధికారములు కలవు. వేలం తరువాత బాకీ ఇంకను తీరనియెడల వారిపై కోర్టు ద్వారా చర్యలు తీసుకొనబడును.

వ నెం.	బంగారం లోను ఖాతా నెంబరు	బాకీదారుని పేరు మరియు చిరునామా	మొత్తం బంగారం గ్రాములో
1.	40813227817	పాకలపాటి ప్రదీప్‌కుమార్, S/o. జాన్, D.No. 4-134, హరిజనవాడ, హనుమాన్‌జంక్షన్, కృష్ణాజిల్లా – 521105	2 Rings 14.50

తేదీ: 11-07-2025   సం/– బ్రాంచి మేనేజరు, హనుమాన్‌జంక్షన్

వన మహోత్సవ ప్రదర్శన

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నారాయణ ఈ-టెక్నో పాఠశాల విద్యార్థులు శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కానూరులో మొక్కలు నాటారు. పెనమలూరు పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఎస్సైలు జనార్దన్, ఉషలకు మొక్కలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం మురళీకిషోర్, సమన్వయకర్త ఫాతిమాఖాన్, ప్రిన్సిపల్స్ రాజశేఖర్, హేమంత్‌కుమార్, మాధురి, మేరీ పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కానూరు

13న జట్ల ఎంపిక పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : భవానీపురం శివాలయం వీధిలోని ఆచార్య ఇనిస్టిట్యూట్‌లో ఈ నెల 13న ఎన్టీఆర్ జిల్లా అండర్-13 బాలబాలికల చెస్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ది విజయవాడ చెస్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ అక్బర్ పాషా, ఎం.రాజీవ్ తెలిపారు. ఇందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన బాలబాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు మరిన్ని వివరాలకు 90303 08811 నంబరును సంప్రదించాలని కోరారు.

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : రామలింగేశ్వర నగర్‌లోని శ్రీహర్షినందన్ స్పోర్ట్స్ అండ్ ఫన్ క్లబ్‌లో ఈ నెల 13న జిల్లా రోల్ బాల్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జిల్లా రోల్‌బాల్ సంఘం అడ్-హాక్ కమిటీ ఛైర్‌పర్సన్ టి.లలిత ప్రియ తెలిపారు. ఈ పోటీలు అండర్-11, 14, 17, 17+ విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా నిర్వహిస్తామని చెప్పారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19, 20 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి రోల్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 95059 50425 నంబరును సంప్రదించాలన్నారు.

18న డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల నిరసన

గుడివాడ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ మెమో 57ను అనుసరించి పాత పెన్షన్ సాధనకుఈ నెల 18వ తేదీన ఉమ్మడి జిల్లాల కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీన్ని విజయవంతం చేయాలని డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం ఏపీ కన్వీనర్ కె.ఎల్.శ్రీనాథ్ శుక్రవారం తెలిపారు.

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

18న డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల నిరసన

గుడివాడ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ మెమో 57ను అనుసరించి పాత పెన్షన్ సాధనకు జులై 18న తేదీన ఉమ్మడి జిల్లాల కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీన్ని విజయవంతం చేయాలని డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల పోరాట ఏపీ కన్వీనర్ కె.ఎల్.శ్రీనాథ్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నూతన పెన్షన్ విధానం అమలు కాక ముందు విడుదలైన నియామక నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన 11000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరించాలని గత ఐదేళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి చాలా సార్లు తమ గోడు వినిపించినా ఫలితం లేదన్నారు. అందువలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల పోరాట ఆధ్వర్యంలో ఈనెల 18న ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తున్నామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? గుడివాడ మార్కెట్ సెంటర్‌లో బార్ ముందు ఖాళీగా ఉన్న స్థలంలో అందరూ చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. దగ్గరలోని బారులో మద్యం సేవించిన వారు ఇక్కడే మూత్ర విసర్జన చేస్తున్నారు. దీంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. **- రాజు, కిరాణా వ్యాపారి, మార్కెట్ సెంటర్** ✔ పురపాలక సిబ్బంది పరిశీలించి చర్యలు తీసుకుంటారు. **- కమిషనర్ సింహాద్రి మనోహర్**

? గుడివాడ ఏలూరు ప్రధాన రహదారి మార్కెట్ పక్క రోడ్డు పూర్తిగా మూత్ర విసర్జన కేంద్రంగా మారింది. ఆ రహదారిలో వెళ్లలేక పోతున్నాం. **- మన్‌ప్రీత్ మన్నే, గుడివాడ** ✔ ఆ పరిస్థితుల్ని పూర్తిగా మారుస్తాం. **- కమిషనర్ సింహాద్రి మనోహర్**

మర్యాద పూర్వక కలయిక

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో చిలకలూరిపేట రాధా రంగా మిత్ర మండలి సీనియర్ నాయకులు అచ్చుకోల మురళి, భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సమ్మెట తులసి రామయ్య, జనసేన పార్టీ గుంటూరు నాయకులు నిశ్శంకరరావు, వెంకట శ్రీనివాసరావు, తన్నీరు రవి దేవరాజు ఎమ్మెల్యేను కలిసి సత్కరించారు.

పాదచారులు నడిచే మార్గంలో కొత్త మ్యాట్లు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయ అధికారులు స్పందించారు. గురువారం ఈనాడు దినపత్రికలో 'సన్నకారులతో భక్తుల ఇక్కట్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు స్పందించారు. కొత్తగా వేసిన రేకుల షెడ్డు కింద పాత మ్యాట్లను తొలగించి, కొత్తవి శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆలయ సిబ్బంది కిషోర్, శ్రీనివాసరావు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తులు నడిచేదారిలో కొత్త మ్యాట్లు ఏర్పాటు చేస్తున్న దేవస్థాన సిబ్బంది

గుర్రపుడెక్క తొలగింపు

ఈనాడు స్పందన

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: బందరు కాలువలలో గుర్రపుడెక్క పెరుకుపోయి సాగు, తాగు నీరు పారేందుకు ఇబ్బందికరంగా మారింది. దీనిపై జులై 4న 'కాలువ ఇలా.. నీరు పారేదెలా..?' శీర్షికతో ఈనాడులో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పొక్లెయినర్‌తో బందరు కాలువలోని గుర్రపు డెక్కను తొలగించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో బందరు కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క

గుర్రపు డెక్క తొలగించిన తర్వాత జలకళ

ఇనుము ధాతు లోపాలను గుర్తించాలి

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: రైతులు నారుమడులలో ఇనుము ధాతు లోపాలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలని కేవీకే సమన్వయ కర్త డాక్టర్ సుధారాణి అన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం శుక్రవారం అవనిగడ్డలో వరి నారు మడులను పరిశీలించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా.రేవతి, రైతులు పాల్గొన్నారు.

భారీ గుంతలతో నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లు

అధ్వానంగా బస్టాండు రోడ్డు

గుడివాడ, న్యూస్‌టుడే

గుడివాడ పట్టణం సత్యనారాయణపురంలోని ఐఎంఏ హాలు రోడ్ పూర్తిస్థాయిలో పాడైపోయింది. రహదారి పొడవునా కేటీఆర్ కళాశాల రోడ్డు రైల్వే గేటు నుంచి బస్టాండు వరకూ వందలాది గుంతలు రహదారిపై దర్శనమిస్తున్నాయి. ఈ గుంతలలో వాహన చోదకులు పడుతూ లేస్తూ ప్రయాణిస్తున్నారు. పామర్రు రోడ్డులోని భీమవరం రైల్వే గేటు పైవంతెన నిర్మాణం వలన మచిలీపట్నం, పామర్రుల వైపు నుంచి గుడివాడకు వాహనాలన్నీ సత్యనారాయణపురం నుంచే వస్తున్నాయి. దీంతో రోజులో వేల కొలదీ వాహనాలు ఐఎంఏ హాలు రోడ్ నుంచే గుడివాడకు రావాలి. ఇది వన్ వే కావడంతో ఆ రహదారికి గతంలో కన్నా ఇపుడు వాహనాల రాక అధికమైంది. దీనివలన రహదారిలో అడుగు అడుగుకీ నలువైపులా గుంతలు ఉన్నాయి. దీంతో లెక్కలేనన్ని గుంతలతో వాహనాలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. పైగా ఈ రహదారి వెంబడి ఉన్న కచ్చా డ్రైను వర్షాలకు రోడ్డు పైకి పొంగి పొర్లడంతో రహదారి మరింత గుంతల మయం అవుతోంది. దీనికి తోడు గత కొంత కాలంగా ఏపీ గృహనిర్మాణ శాఖ కార్యాలయం సమీపంలో కేటీఆర్ కళాశాల రోడ్ మలుపులో పురపాలక సంఘ తాగునీటి పైపు లైన్ లీకు కావడంతో పెద్ద సమస్య ఎదురైంది. ఇది ప్రధాన పైపులైన్ కావడంతో రోజంతా నీరు పొర్లి పారుతూనే ఉంటుంది. దీనివలన కూడా రోడ్డంతా నీరు చేరి రహదారి పూర్తిగా పాడైంది. దారి పొడవునా తాగునీరు నిలిచి వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. దీంతో తక్షణం పైపు లైన్ లీకును అరికట్టి రహదారిని బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. చాలా రోజులుగా తాగు నీరు వృథాగా పోతున్నా, రహదారి గుంతల మయమై పోతున్నా అధికారులు స్పందించడం లేదని సత్యనారాయణ పురం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దారి పొడవునా పారుతున్న లీకేజీ నీరు

త్వరలో పరిష్కరిస్తాం

సత్యానారాయణపురం ఐఎంఏ హాలు రోడ్‌లో చివర ప్రధాన పైపులైన్ లీకు అయ్యింది. అయితే జాతీయ రహదారుల వారు చేస్తున్న నూతన నిర్మాణాల వలన పైపులైన్ రెండో వైపు నూతనంగా నిర్మాణం చేస్తున్నాము. త్వరలో రెండో వైపు పైపు లైన్ నిర్మాణం చేసి ఈ పాత పైపు లైన్ డమ్మీ చేస్తాము. **- పురపాలక ఇంజనీరు ఏఎస్ఎన్.ప్రసాద్**

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: మండలంలోని విన్నకోట, కూరాడ, కట్టవానిచెరువు, చింతలగుంట, సింగలూరు, శేరీదగ్గుమిల్లి, తాడికుర్రు, జేమ్స్‌పేట, పుట్టిచెరువు గ్రామాల్లో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకూ లైన్ల మరమ్మతులు నిర్వహిస్తామన్నారు.

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: మండలంలోని రామకోటిపురం, రామచంద్రాపురం, మోదుమూడి రెవెన్యూ పరిధిలోని మాచవరం గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకూ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి. కృష్ణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

పమిడిముక్కల, న్యూస్‌టుడే: కృష్ణాపురం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని కృష్ణాపురం, అలీనగిపాలెం, పెనుమత్స, వీరంకి, గోపాలకృష్ణాపురం, ముసలనాయునిపాలెం, గొడపాలెం, ఐనపూరు, కూడేరు, శ్రీరంగపురం, లంకపల్లి, నిమ్మలగుంట, అప్పారావుపేటలో శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ గోవిందరావు తెలిపారు.

ఎత్తిపోతల పథకాలకు పునరుత్తేజం

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని తన కార్యాలయంలో ఏపీఎస్ఐడీసీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చెన్నారెడ్డితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పునరుద్ధరణ కోరికించిందని తెలిపారు. నియోజకవర్గంలో 8,679 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ఎనిమిది లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల మరమ్మతులకు రూ.2.45 కోట్లు, పదేళ్ల పాటు నిర్వహణ పనులకు రూ.56.88 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు. ఈ సమావేశంలో వర్క్ ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ పాల్గొన్నారు.

గోవుల సంతతి అభివృద్ధికి బుల్ సెమన్ పంపిణీ

బుల్ సెమన్‌లను గోపాలమిత్రులకు అందజేస్తున్న శ్రీమంతురాజా యార్లగడ్డ రామేశ్వరప్రసాద్

చల్లపల్లి, న్యూస్‌టుడే: గోవుల సంతతి అభివృద్ధి చేసేందుకు చల్లపల్లి రాజా మనుమలు శ్రీమంతురాజా యార్లగడ్డ రామేశ్వరప్రసాద్, హరీశ్వరప్రసాద్‌లు బుల్ సెమన్ (ఎద్దుల వీర్యం) వైల్స్‌ను గోపాలమిత్రలకు శుక్రవారం ఉచితంగా అందచేశారు. చల్లపల్లి రాజా కుమారుడు, మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన జ్ఞాపకార్థం రూ.30వేల విలువగల 300 బుల్ సెమన్‌లను వీరవల్లి గ్రామం నుంచి తీసుకువచ్చి చల్లపల్లి రాజాకోటలో జరిగిన కార్యక్రమంలో చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మచిలీపట్నం మండలాలకు చెందిన గోపాలమిత్రలకు రామేశ్వరప్రసాద్ ద్వారా పంపిణీ చేశారు. తమ తండ్రి దశదిన కార్యక్రమాల సంప్రదాయానికి ఆంబోతును గ్రామానికి ఇవ్వాలని, కానీ వాటి బాగోగులను పట్టించుకునే పరిస్థితులు ఇప్పుడు లేవని, అందుకే గోవుల సంతానోత్పత్తికి ఎద్దుల సెమన్‌ను సమకూర్చి గోపాలమిత్రల ద్వారా గ్రామాల్లో ఆవులు కలిగి ఉన్న వారికి ఉచితంగా ఈ సెమన్‌ను అందించాలని వివరించారు. సెమన్ పంపిణీ ముఖ్య ఉద్దేశాన్ని, కారణాలను గ్రామాల్లో ప్రజలకు తెలియపరచాలని సూచించారు. కార్యక్రమంలో నేతలు రావి రాజు, బొందలపాట వీరబాబు, అడపా రవి, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

సుపరిపాలనతో సకల సౌకర్యాలు

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: సుపరిపాలనతో ప్రజలకు సకల సౌకర్యాలు సాధ్యమని కూటమి ప్రభుత్వం నిరూపించిందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం మండలంలోని కొండిపర్రులో ప్రగతి పథంలో పామర్రు కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రెయినేజీ సమస్య ఎక్కువగా ఉందని మురుగునీరు పారే సౌకర్యం లేక ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోతున్నాయన్నారు. శ్మశానవాటికకు వెళ్లేందుకు సరైన మార్గం లేదని రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన నియోజకవర్గ బాధ్యుడు తాడిశెట్టి నరేష్, నూకారపు ఆంజనేయులు, కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, నాని, చాట్ల రమేష్ పాల్గొన్నారు.

వంతెన ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్ల, అధికారులు, పార్టీ నాయకులు

వేల్పూరు వంతెన ప్రారంభం

వేల్పూరు(పమిడిముక్కల), న్యూస్‌టుడే: రూ.93 లక్షలతో నిర్మించిన వేల్పూరు వంతెనను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమారరాజా శుక్రవారం ప్రారంభించారు. వేల్పూరులో ముళ్లపూడి డ్రెయిన్‌పై శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న ఈ వంతెన పునరుద్ధరణను గత పాలకులు పట్టించుకోలేదు. వర్ల ఎమ్మెల్యేగా పదవి చేపట్టగానే పమిడిముక్కల పామర్రు మండలాలకు అనుసంధానంగా ఉన్న దీని అవసరాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి నిధుల మంజూరుకు కృషి చేశారు. 9 నెలల కాలంలో వంతెన నిర్మాణం పూర్తికావటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్ల మాట్లాడుతూ బాధ్యత, జవాబుదారీతనం ఉన్న ప్రభుత్వం అనటానికి ఈ వంతెన నిర్మాణమే తార్కాణం అన్నారు. పామర్రు నియోజకవర్గంలో తాను చేపట్టిన పనులను వివరించి, ప్రజా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్పంచి ఆర్.దిలీప్‌కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు వై.వి.రమణకుమారి, ఏఈ మల్లికార్జునుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల అవసరాలు తీరే దారేదీ?

రహదారిపై ఏర్పడిన గుంత

మండలంలోని మోదుమూడి- చినగుడుమోటు ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. ఈ రహదారి వెంట 80 శాతం ఆయకట్టు ప్రాంతం ఉంది. రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన రహదారి వారి అవసరాలను తీర్చలేని విధంగా గుంతల మయంగా మారింది. దశాబ్దకాలంగా రహదారి ఎటువంటి మరమ్మతులకు నోచుకోలేదు. గుంతలు పడి, కంకర, తారు లేచి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

★ అవనిగడ్డ మండలం మోదుమూడిలోని కోనేరు చెరువు నుంచి కోడూరు మండలం చినగుడమోటు వరకు రైతులకు వినియోగపడే విధంగా 2008లో గ్రామ వాసి ఎమ్మెల్సీ దివంగత సింగం బసవపున్నయ్య నాబార్డు నిధులు రూ.4.75కోట్లతో 9.3 కిలోమీటర్ల పొడవునా రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఇందుకు రైతులు తమ పంటభూములను ఎంతో కొంత రహదారి కోసం ప్రభుత్వానికి అప్పగించారు. అప్పట్లోనే రహదారి నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణం జరగడం లేదని రైతులే ఆందోళన చేశారు. కోడూరు - అవనిగడ్డ మండలాలకు దగ్గర దారిగా ఉన్న ఈ రహదారిపై ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ రహదారిపై వ్యవసాయ ఉత్పత్తులు తీసుకు రావాలన్నా, వ్యవసాయ అవసరాలకు పనిముట్లు తీసుకు వెళ్లాలన్నా వినియోగపడని విధంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొమ్మిదేళ్లుగా ఎటువంటి మరమ్మతులు చేయలేదని వారు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

అధ్వానంగా మోదుమూడి- చినగుడుమోటు ప్రధాన రహదారి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అన్నపూర్ణాదేవికి ఆషాఢ సారె

శ్రీవల్లీదేవసేన అమ్మవార్లకు సమర్పించే ఆషాఢ సారెను చూపుతున్న ఆర్యవైశ్య మహిళలు - మోపిదేవి, న్యూస్‌టుడే

అంకమ్మతల్లికి సారె సమర్పిస్తున్న లలితా భక్తబృందం - పామర్రు, న్యూస్‌టుడే

భావదేవరపల్లి (నాగాయలంక), న్యూస్‌టుడే: భావదేవరపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలోని అన్నపూర్ణ దేవికి శుక్రవారం గ్రామస్థులు ఆషాఢ సారెను సమర్పించారు. అనంతరం అన్నదానం జరిగింది. ధర్మకర్త పూషడపు నిరంజనరావు పర్యవేక్షించారు.

అవనిగడ్డలో గ్రామ దేవతలకు సారె తీసుకు వెళుతున్న మహిళలు

కూచిపూడి నాట్య డ్రస్సులతో డ్వాక్రా మహిళలు, ఎంపీడీవో సుహాసిని, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు

టైలరింగ్ కేంద్రం పరిశీలన

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడి నాట్యంలో వినియోగించేందుకు స్థానిక డ్వాక్రా మహిళలు(టైలర్స్) తయారు చేస్తున్న దుస్తులను శుక్రవారం ఎంపీడీవో డి.సుహాసిని పరిశీలించారు. కృష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశాలతో డి.ఆర్.డి.ఏ. పి.డి పర్యవేక్షణలో కూచిపూడి సెంటరులో టైలరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ కేంద్రాన్ని ఆమె పరిశీలించి శిక్షణ పొందుతున్న 20మంది మహిళలతోపాటు శిక్షణ ఇస్తున్న టీచర్ రమ్య ద్వారా వివరాలు సేకరించి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన కూచిపూడి నాట్య డ్రస్సులను తిలకించి అభినందించారు. గ్రామ తెదేపా అధ్యక్షులు వెంపటి గోపాలకృష్ణ, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యానికి అనుగుణంగా విద్యార్థులు ఎదగాలి

చల్లపల్లి, న్యూస్‌టుడే: సమాజంలో కుటుంబ వ్యవస్థ సవాళ్లను ఎదుర్కొంటున్న నేటిరోజుల్లో విద్యార్థులు లక్ష్యానుగుణంగా ఎదగాల్సిన అవసరం ఉందని, సమాజాన్ని అభివృద్ధి చేయగల సత్తా భావిభారత పౌరులకే ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం చల్లపల్లిలోని విజయక్రాంతి జూనియర్ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్నేహం ఎంతో విలువైనదని, మంచి వ్యక్తులను స్నేహితులుగా ఎంచుకోవాలన్నారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని విద్యార్థినిలకు సూచించారు. నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయరాధిక, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, సీఐ కె. ఈశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పెనమలూరు, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోద్రోతు సింహాచలం(40) శ్రీకాకుళం నుంచి వలస వచ్చి పెనమలూరు పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో నివసిస్తున్నాడు. తాపీ పనులు చేస్తుంటాడు. వచ్చిన ఆదాయంతో రోజూ మద్యం తాగుతుంటాడు. ఈ క్రమంలో అప్పులు కూడా చేశాడు. ఈ నేపథ్యంలో భార్య సుజాత కొద్దికాలం కిందట శ్రీకాకుళం వెళ్లిపోయింది. దీంతో ఈ నెల 10న సింహాచలం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు అతడి భార్యకు సమాచారం ఇవ్వగా ఆమె వచ్చి శుక్రవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పులు, మితిమీరిన మద్యం తాగడమే తన భర్త ఆత్మహత్యకు కారణంగా పేర్కొంది. పోలీసులు అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి స్వాధీనం: ముగ్గురి అరెస్టు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని టిడ్కో గృహ సముదాయాల సమీపంలోని నిర్మానుష ప్రాంతంలో పట్టణ పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ తిరుగుతున్న ఉయ్యూరుకు చెందిన మహమ్మద్ షబ్బీర్ అలీ, కంకిపాడుకు చెందిన ఇంకొల్లు మణికంఠ, నాయుడు వరప్రసాద్‌లను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 700 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై విశ్వనాథ్ తెలిపారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

పెనమలూరు, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని యువజన సర్వీసుల శాఖ మేనేజరు డి.సుబ్బారావు అన్నారు. గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యువత శక్తియుక్తులు, ప్రతిభలను సమర్థంగా వినియోగించుకుంటే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు.

• వాహనాలు అండర్'పాస్' కాలేవు!

హనుమాన్ జంక్షన్ బైపాస్ మార్గంలో నిర్మించిన అండర్‌పాస్‌ల ద్వారా రాకపోకలు కష్టతరంగా మారాయి. సర్వీసు రహదారుల మీదుగా సమీపాన ఉన్న పలు గ్రామాలకు వెళ్లేందుకు వీలుగా పలుచోట్ల అండర్‌పాస్‌లు నిర్మించారు. వాటిని కొందరు శాశ్వత పార్కింగ్ కేంద్రాలుగా మార్చారు. ఇష్టారీతిన వాహనాలు నిలిపేసి, రోజుల తరబడి తీయకపోవడంతో అటుగా ప్రయాణం సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. **- హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే**

విద్యార్థులకు ఉపకార వేతనాల అందజేత

బహుమతులు పొందిన విద్యార్థులతో శేషులు ఎడ్యుకేషన్ ట్రస్టు సభ్యులు

పామర్రు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఏడు జడ్పీ పాఠశాలల్లో విద్య, క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు రాపర్లకు చెందిన శేషులు ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంటు కేర్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.6లక్షల విలువైన ఉపకార వేతనాలు, బహుమతులు అందించారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలు కాకర్ల అర్జునరావు, శేషారత్నం దంపతుల కుమార్తెల వితరణలతో అన్ని పాఠశాలల్లో పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన వారికి రూ.20వేలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి రూ.18వేలు, 9వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన వారికి రూ.12వేలు చొప్పున ఏడు ఉన్నత పాఠశాలలలో 22 మంది విద్యార్థులకు బహుమతులు అందించారు. ఆటల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున అందించారు. ఈ బహుమతులు కాకర్ల విజయమాధురి, కోనేరు దమయంతిమాధవి, మొవ్వా రాధికల వితరణలతో అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాలలు పాల్గొన్నారు.

వైభవంగా కౌతవరం శిర్డీసాయి గ్రామోత్సవం

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కౌతవరం శ్రీశిర్డీసాయి ఆలయంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా శుక్రవారం బాబా ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఆలయ సేవా ట్రస్ట్ ఛైర్మన్ కానూరి బాలకృష్ణమోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై బాబా పంచలోహ విగ్రహంతో మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం జరిపారు. మహిళా నిర్వాహకులు బొబ్బా ఝాన్సీరాణి, వడ్లమూడి సీతామహాలక్ష్మి, శైలజ, పద్మజ, తూము ప్రమీలరాణి, పడమట సుజాత, కళ్లేపల్లి సుధారాణి, చాపరాల విజయలక్ష్మీ తదితరులు పర్యవేక్షించారు.

బాబా ఊరేగింపులో మహిళా నిర్వాహకులు

'మోసపూరిత హామీలతో ప్రజలకు వెన్నుపోటు'

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: మోసపూరిత హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడవటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వెన్నతో పెట్టిన విద్య అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. అవనిగడ్డ వైకాపా కార్యాలయం వద్ద శుక్రవారం రాత్రి 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' పేరుతో జరిగిన వైకాపా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైకాపా నాయకులు, కార్యకర్తలపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడే ప్రసక్తి లేదన్నారు. నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, జెట్టి గురునాథం, దేవాభక్తుని చక్రవర్తి పాల్గొన్నారు.

(c) eenadu

అక్షరాలా వెలగాలి.. ఆరోగ్యమూ మెరవాలి

క్రీడామైదానం ఉన్న విద్యాలయానికే జై

విజయవాడ సిటీ, ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే

'ఏ పాఠశాలలో బాగా చదువు చెబుతారు? ఎక్కడ చేరిస్తే ర్యాంకులు వస్తాయనే కోణంలోనే 90 శాతం మంది తల్లిదండ్రుల ఆలోచన ఉంటోంది. కానీ.. ప్రస్తుతం ఏ పాఠశాలలో క్రీడామైదానం ఉంది, ఎక్కడ చేరిస్తే మా పిల్లాడు ఆరోగ్యంగా ఉంటాడనేది ఆలోచించాల్సిన సమయమిది. ఎందుకంటే.. పాతికేళ్లకే గుండెపోటు.. మూడు పదులు దాటక ముందే మృత్యువు కబళిస్తున్న ఉదంతాలు పెరిగాయి. ప్రధాన కారణం విద్యార్థి దశలో కనీస శారీరక శ్రమ లేకపోవడమే అని వైద్యులు వెల్లడిస్తున్నారు. ప్రతి తల్లీ తండ్రి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోరుకుంటే.. కచ్చితంగా పాఠశాలలో క్రీడా స్థలాలున్నాయో లేదో చూసుకోవాల్సిన సమయమిది.'

★ **బలహీనమవుతున్నారు:** తక్కువ వయసులోనే విద్యార్థులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. చిన్న సమస్యలకు మానసికంగా కుంగిపోతున్నారు. చిన్నప్పుడే శరీరానికి ఆట అనే ఔషధాన్ని దూరం చేయడంతో.. వారు శారీరకంగా, మానసికంగా అత్యంత బలహీనులుగా మారిపోతున్నారు.

★ **పరిస్థితి ఆందోళనకరం:** పాఠశాలల్లో ఆట ఉండదు. పోనీ ఇంటికి వచ్చాకైనా.. ఉంటుందంటే.. అదీ ఉండటం లేదు. పిల్లలు ఇంటిలో ఉండేటప్పుడు 99 శాతం మంది స్మార్ట్‌ఫోన్ గేమ్‌లతోనే గడుపుతున్నారని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అయితే.. టీవీల్లో కార్టూన్ షోలు.. లేదంటే స్మార్ట్‌ఫోన్‌లో ఆటలు.. అంతే తప్ప బయట కొచ్చి ఆడే పరిస్థితి ఉండడం లేదు.

ప్రభుత్వ పాఠశాలలు: 937
వీటిలో విద్యార్థులు: 90,000
ఆటస్థలాలు ఉన్నవి: 86 శాతం

ప్రైవేటు పాఠశాలలు: 516
(వీటిలో బెజవాడలోనే): 300+
విద్యార్థులు: 2 లక్షల మందిపైనే
ఆట స్థలాలు లేనివి: 90 శాతం

★ **ఓ గదిని చూపిస్తూ:** విజయవాడలో కొన్ని పాఠశాలల్లో భవనంలోనే ఓ గదిని ఆట స్థలమని చూపిస్తున్నారు. అదేమంటే.. అక్కడే పిల్లలు ఆడుకుంటారని సెలవిస్తున్నారు. ఇండోర్ అని తల్లిదండ్రులకు గొప్పగా చెప్పడం.. వీళ్లు కూడా అంతే గొప్పగా మాట్లాడుకోవడం జరుగుతోంది. నగరాల్లో ప్రైవేట్ పాఠశాలలు.. రహదారుల పక్కన ఇరుకు భవనాల్లో ఉన్నాయి. ఆటస్థలం ఊసే లేక. . పిల్లల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు.

★ **స్వేచ్ఛగా ఆడాలంటే:** నిబంధనల ప్రకారం పట్టణం, నగరాల్లో పాఠశాలకు కనీసం వెయ్యి చదరపు అడుగులు, గ్రామీణ ప్రాంతాల్లో 2 వేల చదరపు అడుగుల క్రీడా మైదానాలు ఉండాలి. అప్పుడే విద్యార్థులు స్వేచ్ఛగా ఆడుకునే వీలుంటుంది.

★ **తల్లిదండ్రుల్లో మార్పొచ్చినా:** ప్రస్తుతం తల్లిదండ్రుల్లోనూ చాలా మార్పు వచ్చింది. బడిలో చేర్చే ముందు ఆట స్థలం ఎక్కడని అడిగేవాళ్లు పెరిగారు. దీంతో పాఠశాలకు దగ్గరిలో ఉన్న పార్కునో, ఖాళీ స్థలాన్నో చూపించేస్తున్నారు. అదే తమ ఆట స్థలమనీ, రోజూ అక్కడికి విద్యార్థులను తీసుకెళ్లి ఆడిస్తామని ఓ కథ అల్లి చెబుతున్నారు. అంతే.. తల్లిదండ్రులు నమ్మేసి బడిలో చేర్పించేస్తున్నారు. అంతే ఆ తర్వాత ఆట అనే పదమే ఉండదక్కడ.

★ **ఇరుకు సందుల్లోనే:** చాలా ప్రైవేటు పాఠశాలలు ఇరుకు సందుల్లో రెండు మూడంతస్తుల భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటికీ ఆట అనే మాటే లేదు. పైగా.. ఇండోర్‌లో ఆడుకునే సౌకర్యం ఉంటే చాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని యాజమాన్యాలు చెబుతున్నాయి. అందుకే.. తల్లిదండ్రులే ఇప్పుడు తమ బిడ్డల గురించి ఆలోచించుకుని.. ఆట ఉండే బడిలో చేర్చాలా.. వద్దా అనేది నిర్ణయించుకోవడం ఉత్తమం.

కాలువలకు 11,145 క్యూసెక్కుల సాగునీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు శుక్రవారం 11,145 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 8,933, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 2,212 క్యూసెక్కులు విడుదల చేశారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 4,521, ఏలూరు కాల్వకు 1,404, బందరు కాల్వకు 1,655, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,353 క్యూసెక్కుల నీరు ఇస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి మట్టానికి గాను, 11.6 అడుగుల మేర ఉంది.

ఘాట్ ఘోరమాయె.. గోడు పట్టదాయె!

ఈనాడు, అమరావతి

'ఇంద్రకీలాద్రికి తెలుగు రాష్ట్రాలేకాక.. దేశవిదేశాల నుంచి ఏటా కోట్లాది మందికిపైగా భక్తులు వస్తున్నారు. అమ్మ దర్శనానికి వచ్చే భక్తులు, తలనీలాలు సమర్పించేవారు.. తొలుత దుర్గాఘాట్‌లో స్నానాలు చేశాకే కొండపైకి వెళ్తారు. కానీ.. ఘాట్‌లో కనీస సౌకర్యాలు లేవు. మహిళలు దుస్తులు మార్చుకునే గదులు లేవు.' 'అరుండల్ సత్రంలో తాత్కాలిక కేశఖండనశాలలోనూ మహిళలకు అసౌకర్యంగా ఉంటోంది. అధికారులు రావడం.. పరిశీలించడం.. సౌకర్యాలు కల్పిస్తామని హామీలివ్వడం.. వెళ్లిపోవడం.. ఇదే తంతు.' దుర్గాఘాట్‌లో గతంలో శాశ్వత కేశఖండనశాల, స్నానాలు చేసేందుకు, దుస్తులు మార్చుకునేందుకు గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండేవి. గత తెదేపా ప్రభుత్వ హయాంలో కనకదుర్గ పైవంతెన కట్టేటప్పుడు నిర్మాణాలన్నీ అడ్డుగా ఉండటంతో తొలగించారు. వంతెన కట్టేశాక.. ఘాట్‌లో సకల సౌకర్యాలు కల్పిస్తామని నాటి చంద్రబాబు సర్కారు వెల్లడించింది. అప్పటి నుంచి తాత్కాలికంగా కేశఖండనశాలను అరుండల్ సత్రంలో పెట్టారు. అయితే.. పైవంతెన పూర్తయ్యే వేళకు.. వైకాపా గద్దెనెక్కింది. అంతే.. శాశ్వత కేశఖండనశాల, సౌకర్యాలను గాలికొదిలేశారు.

★ శాశ్వత కేశఖండనశాల లేక అవస్థలు
★ దుస్తులు మార్చుకునే గదులూ లేవు..

ఏటా 20 లక్షల మందికి పైగా.. దుర్గాఘాట్‌లో శాశ్వత కేశఖండనశాల, మౌలిక సౌకర్యాలన్నీ కల్పిస్తామని వెలంపల్లి గతంలో హడావుడి చేశారు. నమూనాలూ సిద్ధం చేసి.. జగన్‌తో ఆవిష్కరింపజేశారు. అక్కడితో సరిపెట్టారు. నమూనాల కోసం ఖర్చు తప్ప ఒరిగిందేమీ లేదు. భక్తుల నుంచి తీవ్రవిమర్శలు వెల్లువెత్తినా.. పట్టించుకోలేదు. ప్రధానంగా దూరప్రాంతాల భక్తులు ఇబ్బందులెదుర్కొంటున్నారు. నిత్యం ఆలయానికి వచ్చే వారిలో కనీసం 10 శాతం మంది దుర్గాఘాట్‌లో స్నానాలు ఆచరిస్తారు.. వారి సంఖ్య 20 లక్షల పైమాటే.

మహిళలకు ఇబ్బందులు.. పురుషులకు, మహిళలకు ఒకేచోట తాత్కాలికంగా అరుండల్ సత్రంలో కేశఖండనశాల ఉండడం ఇబ్బందిగా ఉంది. మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు లేవు. తిరుపతిలో మాదిరిగా మహిళా క్షురకులను ఏర్పాటు చేస్తామన్నా అమలుకాలేదు. తలనీలాలు సమర్పించాక.. స్నానాలు చేసేందుకు ఏర్పాట్లు లేవు. ❖ అరకొరగా తాత్కాలిక మరుగుదొడ్లతో నెట్టుకొస్తున్నారు. వీటిని వాడాలంటే బకెట్‌తో నీరు తీసుకెళ్లాలి. మరుగుదొడ్ల వద్ద డ్రమ్ములను పెట్టి.. వాటిలో రోజూ నీళ్లు నింపుతున్నారు. నీరు నింపే సిబ్బంది రాకపోతే.. చుక్కలే. ❖ ఘాట్ పక్కనే తాత్కాలిక మరుగుదొడ్లు ఉండడంతో ఇక్కడ కాళ్లు కడిగిన, శుభ్రం చేసిన నీళ్లు మళ్లీ నదిలోకే వస్తున్నాయి. ❖ ఎనిమిదేళ్లుగా పైగా శాశ్వత కేశఖండనశాల లేదు. పైవంతెన పూర్తయి ఐదేళ్లు దాటింది.

రహదారులు.. రాసిచ్చేశారా?!

వాహనం కొనేటప్పుడు రోడ్ ట్యాక్స్ కడతాం కదా.. అంటే ఇలా రహదారులపై ఎక్కడ పడితే అక్కడ యథేచ్ఛగా నిలిపినా ఎవరూ అడగరని అనుకుంటున్నారేమో..! వీరికి బలాన్ని చేకూరుస్తూ అసలు వారిని ఇలా నిలిపినందుకు ప్రశ్నించే ట్రాఫిక్ పోలీసే కనపడరు. సామాన్యులు నోపార్కింగ్ దగ్గర వాహనాలు నిలిపారని, రైతుబజార్ల దగ్గర పార్కింగ్ గీతదాటి వాహనం బయటకు వచ్చిందని.. ఇలా రకరకాల కారణాలతో ఫొటోలు తీసి చలానా వేస్తారు.. ఆ సంగతి కూడా ఫోన్‌కి మెసేజ్ వచ్చేంత వరకూ తెలియదు. మరి నిత్యం ఇలా ప్రైవేటు వాహనాలు గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ రహదారి, పాత ప్రభుత్వాసుపత్రి దారుల్లో బారులు తీరి పెడుతున్నా ఎందుకు పట్టించుకోరనే విమర్శలు వస్తున్నాయి.

- ఈనాడు, అమరావతి

గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ ఎదురుగా ఇలా..

పాత గవర్నమెంట్ ఆసుపత్రి రహదారి పక్కన..

ఫసల్ బీమా యోజన సద్వినియోగం చేసుకోండి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాల వేళ పంటలు బీమా పరిహారం పొందేందుకు అందుబాటులోకి తెచ్చిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునర్ నిర్మించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యూ.బి.సి.ఐ.ఎస్.) సద్వినియోగం చేసుకోవాలని రైతులకు కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. ఖరీఫ్‌లో దిగుబడి ఆధారిత పీఎంఎఫ్‌బీవై కింద వరి, ఎర్ర మిరప, మొక్కజొన్న, పెసర పంటలను, ఆర్.డబ్ల్యూ.బి.సి.ఐ.ఎస్. కింద పత్తి పంటను నోటిఫై చేశామన్నారు. వరికి గ్రామం, ఎర్ర మిరపకు మండలం, మొక్కజొన్న, పెసరలకు జిల్లా స్థాయిని బీమా యూనిట్లుగా ప్రకటించినట్లు వివరించారు. పీఎంఎఫ్‌బీవై అమలుకు టాటా ఏఐజీ, ఆర్.డబ్ల్యూ.బి.సి.ఐ.ఎస్.కు ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్‌ను ఎంపిక చేశామన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి.. సాగు భూమి కలిగిన యజమానులు, సీసీఆర్సీ కార్డులు పొందిన సాగుదారులు ఆయా బీమా పథకాల్లో చేరేందుకు అర్హులని తెలిపారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందిన రైతుల వినతి మేరకు బీమా ప్రీమియాన్ని కూడా మంజూరు చేస్తామన్నారు. బీమా పరిహారం కోసం ఈ-పంట నమోదు, ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించాలని తెలిపారు. ఎకరా వరికి రూ.42,500 బీమా మొత్తం కాగా, చెల్లించాల్సిన ప్రీమియం రూ.850 అని, ఆగస్టు 15వ తేదీలోగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ వివరించారు. డీఏవో విజయకుమారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.బాలాజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తోటలో మాటేసి.. కట్టంతా దోచేసి!

అర్ధరాత్రి జేసీబీలు పెట్టి మరీ మట్టి దందా

ఈనాడు, అమరావతి

జేసీబీతో తవ్వుతూ..

'మట్టి తవ్వకాలకు అధికారులు అడ్డుకట్ట వేస్తున్నా.. అక్రమార్కులు కొత్త మార్గాలను వెతికి మరీ పేట్రేగుతున్నారు. తాజాగా కొత్తూరు తాడేపల్లిలో పోలవరం కాలువను ఆనుకుని గుట్టుగా అర్ధరాత్రి దాటాక జేసీబీలను పెట్టి తవ్వేస్తూ అడ్డంగా దొరికారు. పోలవరం కుడి ప్రధాన కాలువ వెంట కి.మీ. 167.800 నుంచి 168.100 మధ్యలో ఓ మామిడి తోట లోపల వైపు నుంచి గోప్యంగా.. 20 రోజులుగా అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు. తోట లోపలకు వెళ్లే ప్రధాన ద్వారం గేట్లు మూసి తాళాలు వేస్తున్నారు. ఈ తోట వెనుక వైపు పోలవరం కాలువ ఉంది. కాలువ వెంట మట్టి గుట్టలను తోట లోపల నుంచి జేసీబీలను పెట్టి మరీ.. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తవ్వుతున్నారు. తాజాగా అధికారులకు సమాచారం అందడంతో రాత్రి 12 గంటలు దాటాక.. తనిఖీలు చేపట్టగా.. మట్టి తవ్వుతూ జేసీబీతో సహా దొరికారు.' కొత్తూరు తాడేపల్లిలో పోలవరం కాలువ మట్టిని గత వైకాపా ప్రభుత్వ హయాంలో లక్ష క్యూబిక్ మీటర్లు తవ్వేసి.. రూ.వందల కోట్లను కొల్లగొట్టారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక మట్టి తవ్వకాలపై నిఘా పెంచడంతో.. అర్ధరాత్రి దందా కొనసాగిస్తున్నారు. విజయవాడ సహా చుట్టుపక్కల ప్రాంతాల్లో మట్టికి డిమాండ్ ఉండడంతో.. పోలవరం కట్టను తవ్వేసి ఎత్తుకుపోతున్నారు. వైకాపా హయాంలో తవ్విన జేసీబీలనే నేడూ వాడుతున్నారు.

మామిడితోటలో మట్టి కుప్పలు

10 వేల క్యూబిక్ మీటర్ల మట్టి... జలవనరుల శాఖ ఏఈఈలు పి.సాయికౌశిక్, ఎన్.శ్రీరామ కిశోర్‌లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో 4,250 క్యూబిక్ మీటర్ల మట్టిని ఇక్కడ తవ్వేసినట్టు పేర్కొన్నారు. కానీ.. 10 వేల క్యూబిక్ మీటర్లపైనే తవ్వేసినట్టు తెలుస్తోంది. రాత్రి వేళ పెద్ద లైట్లు పెట్టి మరీ తవ్వేసి.. గుట్టల మట్టిని తీసి తోటలో పోస్తున్నారు.

అధికారులను లోపల పెట్టి తాళం.. మామిడి తోట లోపల నుంచి ఎంత మట్టి తవ్వేశారనేది అంచనా వేసేందుకు అధికారులు వెళ్లారు. తోటలో కుప్పలుగా ఎర్ర మట్టి పోసి ఉంది. వాటిని జలవనరుల అధికారులు వీడియో తీస్తుండగా.. అక్కడ పనివాళ్లు అడ్డుకోబోయారు. విధి నిర్వహణలో ఉన్న అధికారిని అడ్డుకుంటే.. నాన్‌బెయిలబుల్ కేసులు నమోదవుతాయని అనడంతో.. అధికారులను లోపల ఉంచి తోట ప్రవేశ మార్గం వద్ద గేటు మూసేసి తాళం వేసి వెళ్లిపోయారు. దీంతో ఆ తాళం పగలగొట్టి అధికారులు బయటకు వచ్చారు.

దసరాలోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: ఈవో

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ అన్నారు. మల్లికార్జున మహామండపం నాలుగో అంతస్తులో దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో దేవస్థానం చేపట్టిన అభివృద్ధి పనులపై ఈవో దిశానిర్దేశం చేశారు. అన్నదాన భవనం, ప్రసాదాల పోటు, ఎలివేటెడ్ క్యూలైన్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కొండ పరిరక్షణ చర్యలు, పూజామందిరాలు, నూతన యాగశాల పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించే ప్రణాళికలో అన్ని విషయాలు పొందుపరచాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ కోటేశ్వరరావు, దాత సంకా నరసింహారావు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

జీవవైవిధ్య నగరంగా అమరావతి

జ్యోతి వెలిగిస్తున్న ఏడీసీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి, చిత్రంలో స్మితాహెగ్డే, శ్రీనివాస్ తదితరులు

విజయవాడ సిటీ:, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిని జీవవైవిధ్య నగరంగా నిర్మించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అతి సుందరంగా తీర్చిదిద్దుతామని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి అన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం అభివృద్ధిపై విజయవాడ ఎంజీరోడ్డులోని ఓ హోటల్లో ఏడీసీ, ఏపీ సీఆర్డీఏ, వీఎంసీ, ఏపీ జీబీసీ, తాడేపల్లి-మంగళగిరి మున్సిపాల్టీలోని ఉద్యాన అధికారులు, సిబ్బందికి ఒకరోజు కార్యశాల శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని 320 కిలోమీటర్లలో ఏర్పాటు చేసిన రహదారులను పచ్చదనంతో, రాకపోకలు చేసే వారికి ఆహ్లాదంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ప్రభుత్వ భవనాలు, వివిధ నిర్మాణ సముదాయాలను పచ్చదనం తొడుగుతో గ్రీనరీ చేపడుతున్నామని వెల్లడించారు. రైతులకు తిరిగి ఇచ్చే 18 ఎల్పీఎస్ జోన్లలో ఉద్యానాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. సహజ సిద్ధంగా ఏర్పడిన కొండవీటి వాగు, పాలవాగులకు ఇరువైపులా 100 నుంచి 150 మీటర్లతో బఫర్ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు.

బ్లూ గ్రీన్ ఆలోచనలతో ...

ఎన్జీటీ మార్గదర్శకాలు అనుసరిస్తూ కృష్ణానది పరివాహక ప్రాంతంలో 22 కిలోమీటర్ల మేర బ్లూ-గ్రీన్ ఆలోచనలతో ముస్తాబు చేస్తామని తెలిపారు. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బృంద సభ్యురాలు, సెంట్రల్ ఫర్ లెర్నింగ్, బయోడైవర్సిటీ ట్రీ మ్యాపింగ్ నిపుణురాలు డాక్టర్ స్మితా హెగ్డే మంగళూరు నగరంలో అధిక ఉష్ణోగ్రతలను తగ్గించడానికి చేసిన సంస్కరణలను వివరించారు. కల్పవృక్షం, నక్షత్ర, వేప చెట్లను సంరక్షించడం వల్ల ఉష్ణోగ్రత తగ్గించడానికి కృషి చేశామన్నారు. బెంగళూరు విమానాశ్రయం ల్యాండ్ స్కేప్ డివిజన్ డీజీఎం శ్రీనివాస్, బయోలాజికల్ కంట్రోల్ ఆఫ్ పెస్ట్ నిపుణులు డాక్టర్ పి.శ్రీరామ్, పర్యావరణ నిపుణులు శరన్‌గౌడ, ఏ.ఎన్.సుబ్బారావు, ఏడీసీ ఉద్యాన అధికారులు వి.ఎస్.ధర్మజ, పి.విశ్వప్రసాద్, ఏపీజీబీసీ ఎండీ కె.శ్రీనివాసులు, ఏపీ సీఆర్డీఏ హార్టికల్చర్ డైరెక్టర్ ఎం.హరిప్రసాద్ పాల్గొన్నారు.

కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 30

విజయవాడ నేరవార్తలు: జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం జులై 10 నుంచి అక్టోబరు 9 వరకు నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు సీపీ రాజశేఖరబాబు తెలిపారు. నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో సభలు, ఊరేగింపులు, నిరసనలు, ధర్నాలు చేయాలంటే అనుమతి తీసుకోవాలని కోరారు.

ఎత్తులు వేసి.. విజేతలుగా నిలిచి..

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలో గురువారం ఈనాడు-ఈటీవీ ఛాంపియన్ ఆధ్వర్యంలో కళాశాల ఉద్యోగులు, పీజీ వైద్యులకు చదరంగ పోటీలు జరిగాయి. పోటీల్లో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడాకారులు ఎత్తులకు పైఎత్తులు వేసి రాణించారు. విజేతలకు సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఏడుకొండలు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఏవీ రావు, కళాశాల ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ టి.అన్నపూర్ణ ట్రోఫీలు అందజేసి అభినందించారు.

విజేతలు టి.నిత్యశ్రీ, ఎం.మహేశ్వరి, పి.అవినాష్, సాయి అవినాష్‌లతో సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఏడుకొండలు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఏవీ రావు, కళాశాల ఇన్‌ఛార్జి అసిస్టెంట్ డైరెక్టర్, పీడీ తదితరులు

ఖాతాలు సీజ్ చేశారని.. కొత్త కంపెనీల ఏర్పాటు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: బ్యాంకు ఖాతాలు సీజ్ అయ్యాయని.. ఆగమేఘాలపై రెండు కొత్త కంపెనీలు పెట్టి మరీ డిపాజిట్లు వసూలు చేశాడు... అద్విక ట్రేడింగ్ కేసులో నిందితుడు ఆదిత్యపై నిరుడు భీమవరంలో ఒకటి, భవానీపురం ఠాణాలో రెండు కేసులు నమోదయ్యాయి. భీమవరంవాసి మస్తానయ్యకు ప్రతి నెలా 10 శాతం లాభం ఇస్తామని ఆదిత్య, సీఈవో రవికిరణ్, ఏజెంట్ వధు రూ.3 కోట్లు వసూలు చేశారు. కొన్నాళ్లు బాగానే ఇచ్చి ఆ తర్వాత చేతులెత్తేశారు. భవానీపురంవాసి శివకృష్ణనూ ఇలాగే నమ్మించి రూ.1.5 కోట్లు పెట్టుబడి పెట్టించారు. భవానీపురంవాసి ప్రసన్నకుమారిని మభ్యపెట్టి ఆమెతోపాటు.. ఆమె స్నేహితులు, బంధువుల నుంచి దాదాపు రూ.15 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్పట్లో పలు ఖాతాలను పోలీసులు ఫ్రీజ్ చేశారు. లావాదేవీలకు వీలుగా ఆదిత్య రెండు కంపెనీలను ఏర్పాటు చేశాడు. తిరంగా క్యాపిటల్స్, మోహిత్ ట్రేడింగ్ కంపెనీ పేరిట వచ్చాయి.

కేవలం జీఎస్టీ లైసెన్సుతోనే..: ఆర్బీఐ నిబంధనల మేరకు డిపాజిట్ల వసూలుకు ఎన్‌బీఎఫ్‌సీ (నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ) లైసెన్సు తీసుకోవాలి. ఇది ఉంటేనే వ్యాపారం ప్రారంభించాలి. కానీ లైసెన్సు లేకుండానే.. 2022 మార్చిలో అద్విక ట్రేడింగ్ కంపెనీ ప్రారంభించి డిపాజిట్లను సేకరించాడు. కేవలం జీఎస్టీ లైసెన్సుతో మొదలెట్టాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో బోర్డు తిప్పేసే ముందు ఎన్‌బీఎఫ్‌సీకి దరఖాస్తు చేసినట్లు తెలిసింది.

యాప్ రూపకర్తకు నెలకు రూ.9 లక్షలు: గోల్డెన్ లీఫ్ యాప్‌ను రూపొందించిన నరసింహను నెలకు రూ.9 లక్షల ప్యాకేజీ ఇచ్చి నియమించుకున్నట్లు వెలుగుచూసింది. ఇతని భార్య కీర్తికి నెలకు రూ.2.5 లక్షలు వేతనం ఇచ్చాడు. ఈ యాప్‌తోనే చాలా మాయ చేసినట్లు దర్యాప్తులో బయటకొచ్చింది. దీనిద్వారా రూ.120 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తాన్ని పక్కదారి పట్టించి కేవలం వర్చువల్‌గానే కనిపించేలా మార్పులు చేశాడు. దుబాయ్‌లోని మల్టీ బ్యాంకులో తెరిచిన ట్రేడింగ్ ఖాతా నియంత్రణ కూడా ఆదిత్య చేతిలో లేదని తెలిసింది. ఇందులో 50 మంది పైగా ప్రవాసాంధ్రులు పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. పరిస్థితిని వారు ముందే అంచనా వేసి.. ట్రేడింగ్ ఐడీ, పాస్‌వర్డ్‌లను వారే తీసేసుకుని నిర్వహించుకుంటున్నారు.

మాదక ద్రవ్యం కలిగిన ముగ్గురి పట్టివేత

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలు కలిగిన ముగ్గురు యువకులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు మెథాంఫేటమిన్ (మెత్) అనే మత్తు మందు వస్తున్నట్లు సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా ఉంచారు. అజిత్‌సింగ్‌నగర్ స్టేషన్ పరిధిలోని నందమూరినగర్‌లో యువకులు అనుమానాస్పదంగా తిరగడంతో వారిని తనిఖీ చేశారు. వారి నుంచి 5.2 గ్రాముల 'మెత్' స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

ఇంజినీరింగ్ పట్టభద్రులు.. పోలీసులకు దొరికిన ముగ్గురిలో ఇద్దరు ఇంజినీరింగ్ పట్టభద్రులు కాగా.. ఒకడు ఇంటర్ చదివి మానేసినట్లు సమాచారం. హైదరాబాద్‌కు చెందిన ఆకాశ్, కోనసీమ జిల్లా కపిలేశ్వరపురానికి చెందిన వెంకట మణికంఠ గుంటూరు జిల్లాలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదివారు. 2023-24లో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఆకాశ్‌కు హైదరాబాద్‌లోని వ్యక్తులతో పరిచయాలు ఉన్నాయి. అక్కడ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విజయవాడలో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో నిఘా ఉంచారు. ఆకాశ్ కోసం గాలించారు. మహాత్మా గాంధీరోడ్డు నుంచి ట్రాక్ చేసుకుంటూ.. వెళ్లగా నందమూరినగర్‌లో ఉన్నట్లు గుర్తించి దాడులు చేశారు. ఆకాశ్‌తో పాటు మణికంఠ, అంబాపురానికి చెందిన కౌశిక్ కూడా దొరికారు. వారిని విచారణ నిమిత్తం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు అర్ధరాత్రి అప్పగించారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our LABBIPET BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT WA	40	2,50,000	1,00,00,000
FT D	40	50,000	20,00,000
FT U	40	7,500	3,00,000
FT B	40	5,000	2,00,000
TT V	30	1,00,000	30,00,000
TT C	30	30,000	9,00,000
TT X	30	20,000	6,00,000

Please Contact Branch Manager Mr.S.VENKATESH, for further details.
Mobile No. 8008444116, Landline: 2474588 / 2476943.

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి చాక్లెట్ల స్వాధీనం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: రైళ్లలో గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్న గంజాయి చాక్లెట్లను రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జీఆర్పీ, ఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు, ఈగల్ టీమ్ బృందాలుగా ఏర్పడి శుక్రవారం రైళ్లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లోని ఏసీ, స్లీపర్, జనరల్ బోగీలు, ప్యాంట్రీ కార్లలో తనిఖీలు చేపట్టారు. ఏలూరు రైల్వేస్టేషన్ నుంచి విజయవాడ రైల్వేస్టేషన్ వరకు తనిఖీలు చేపట్టగా ఎస్1 స్లీపర్ బోగీలో ఒక బ్యాగులో గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు లభించాయి. ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కైలాష్‌కుమార్(23)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వగ్రామంలో ఓ కిరాణా దుకాణం నుంచి భాంగ్ చాక్లెట్లు 40 కొన్నానని, 220 గ్రాముల బరువున్న చాకెట్లను వినియోగించేందుకు కొన్నట్లు అంగీకరించాడు. దీంతో తనిఖీలు పెంచినట్లు రైల్వే డీఎస్పీ రత్నరాజు విజయవాడ రైల్వేస్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డీజీపీ ఆదేశానుసారం ఈగల్ టీమ్‌ను ఐజీ రవికృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల ఏలూరు నుంచి విజయవాడ వరకు తనిఖీలు చేయగా ఇదే కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి బయటపడిందని చెప్పారు. ఒరిశా, పశ్చిమ బెంగాల్‌వైపు నుంచి చెన్నైకి గంజాయి తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఎవరికీ అనుమానం రాకుండా చాక్లెట్ ప్యాకింగ్ చేసిన తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని చెప్పారు. రైళ్లలో గంజాయికి అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు డీఎస్పీ రత్నరాజు తెలిపారు. ఈ తనిఖీల్లో జీఆర్పీ సీఐ జేవీ రమణ, ఆర్పీఎఫ్ సీఐ అలీ, సత్యనారాయణపురం సీఐ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

(c) eenadu

తోటల్లో ఈగల మోత..

- ఉద్యానం ఉసురు తీస్తున్న పండు ఈగ
- నియంత్రించలేక తోటలు తొలగిస్తున్న కర్షకులు

మైలవరం, న్యూస్‌టుడే

☛ మైలవరానికి చెందిన ఓ పెద్ద రైతు జామ సాగు చేపట్టిన రెండేళ్లలోనే పదెకరాల తోటను నిర్మొహమాటంగా తొలగించారు. ఆ తర్వాత పామాయిల్ మొక్కలు పెంచారు. జామ సాగు సమయంలో రెండేళ్లలో సుమారు రూ.10 లక్షల వరకు నష్టపోయానని, తోట తొలగించాక ప్రశాంతంగా ఉందని చెబుతున్నారు. జామను పండు ఈగ పట్టిపీడించడంతో, తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని వాపోయారు.

☛ రెండ్రోజుల కిందట మార్కెట్‌లో బొప్పాయి కాయలు కొనుగోలు చేసిన వ్యక్తి, ఇంటికెళ్లాక కోసి చూస్తే పురుగులొచ్చాయి. కాయలు పైకి చూడడానికి బాగానే ఉన్నా, కోస్తేగానీ పురుగు బయటపడలేదు. ఈ రెండు ఉదాహరణలు చాలు, పండు ఈగ అనే కీటకం పండిస్తున్న రైతుల్ని, కొనుగోలు చేస్తున్న వినియోగదారులను ఎంతలా ఇబ్బంది పెడుతుంతో తెలుసుకోవడానికి.

☛ పండు ఈగ.. చూపు ఉద్యానంపై పడింది. పచ్చి, పండు తేడాలేకుండా దొరికిన కాయనల్లా కాటేస్తుంటే కనీస దిగుబడులు రావడంలేదు. దీర్ఘకాల పంటగా ఉన్న మామిడి నుంచి స్వల్పకాలికంగా ఉన్న బొప్పాయి వరకు ఏ పండును పట్టుకున్నా, ఈగ కాటుతో చిల్లుపడుతోంది. లాభాల సంగతేమో గాని..విపత్తును తట్టుకోవడమెలా అంటూ తలలు పట్టుకుంటూ తోటల్ని తొలగించేస్తున్నారు.

చెట్టుకున్న జామ కాయపై ఇలా | బొప్పాయ కాయపై ముసిరి..

డోజర్‌తో జామ తోట నేలమట్టం

పది సార్లు పరిశీలించుకోవాలి

జిల్లాలోనే అత్యధికంగా మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో ఉద్యాన పంటల సాగు జరుగుతోంది. ఒకప్పుడు మామిడి తోటలు అధికంగా ఉండగా, గడిచిన ఏడెనిమిదేళ్లుగా జామ, బొప్పాయి తోటల సాగు పెరిగింది. జామ దిగుబడుల్లో మిశ్రమ ఫలితాలతో రైతులు ఇబ్బందుల్లో ఉండడంతో క్రమేపీ మూడేళ్లుగా తోటల నరికివేతలు మొదలయ్యాయి. లాభాలు బాగున్నాయన్న ఆశతో రైతులు బొప్పాయి సాగుదిశగా పయనిస్తే, రెండేళ్లుగా ఆ పంట పరిస్థితి అంతే. గతేడాది మామిడిని చీడపీడలు సర్వనాశనం చేయగా, తినే కాయని పదిసార్లు పరిశీలించుకోవాల్సి వస్తోంది. ఇన్ని అనర్థాలకు ప్రధాన కారణం పండు ఈగ అనే కీటకం. ప్రస్తుతం ఉద్యాన పంటలను సాగుచేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

అంతంత మాత్రమే...

సహజంగా జామ, మామిడి, బొప్పాయి కాయలు చిన్న పరిమాణంలో ఉన్న దశలోనే ఈగ కాటేస్తోంది. దాంతో పక్వానికి రాకుండానే పండుగా మారి, లోపల కుళ్లిపోతోంది. గత కొన్నేళ్లుగా కీటకాలు, ఈగల నివారణకు ఉద్యానశాఖ ట్రాప్స్ (ఆకర్షిత బుట్టలు) ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. వాటి కోసం రూ.వేలల్లో ఖర్చు చేసినా, రసాయన మందుల పిచికారీ చేస్తున్నా ఫలితం పూర్తిస్థాయిలో దొరకడంలేదు. రెండు నియోజకవర్గాల పరిధిలో సుమారు 5 వేల ఎకరాల వరకు జామ, బొప్పాయి సాగవగా, నష్టాల బాటలో దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా జామ తోటల్ని తొలగించారు. ఈ ఏడాది బొప్పాయి ధర లేమితో పాటు, కీటకాల ప్రభావంతో దిక్కులు చూడాల్సి వస్తోందని చెబుతున్నారు.

ట్రాపర్లతో కొంత మేర అదుపులోకి

ఈగలు, కీటకాల నివారణకు ట్రాపర్లతో కొంత వరకు అదుపులోకి వస్తోంది. గడిచిన కొన్నేళ్లుగా ఉద్యాన పంటలపై వాటి దాడి అధికంగానే ఉంది.

- బాలాజీకుమార్, జిల్లా ఉద్యానశాఖాధికారి

రూ.50 లక్షలు స్వాహా..?

పోస్టాఫీస్‌లో కొనసాగుతన్న విచారణ

జి.కొండూరు, న్యూస్‌టుడే: కంచే చేను మేసిన చందంగా సున్నంపాడు గ్రామంలోని పోస్టాఫీస్ పనితీరు ఉందని నగదు కోల్పోయిన ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నానికి చెందిన నల్లమోతు కీర్తి 2017 నుంచి పోస్టుమాస్టర్‌గా ఇక్కడ విధులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఆమె ఖాతాదారులు దాచుకున్న సుమారు రూ.50 లక్షలు వరకు స్వాహా చేసినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. 2023లో నగదు డిపాజిట్ చేసిన వ్యక్తి తన నగదు వివరాల కోసం వెళ్తున్నా వివరాలు చెప్పకుండా పదే పదే తిప్పించుకోవడంతో అనుమానం తలెత్తింది. అక్కడే గుమస్తాగా పనిచేస్తున్న మరో అమ్మాయి ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించింది. దీంతో అధికారులు అప్రమత్తమై విచారణ చేపట్టగా ఆమె చేసిన మోసం బయటపడింది. శుక్రవారం కూడా అధికారులు ఖాతాదారుల పుస్తకాలు విచారణ చేస్తున్నారని, ఇంకా ఒక రోజు పట్టే అవకాశం ఉందని అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ తెలిపారు. పూర్తి విచారణ జరిగిన తర్వాత ఎంత నగదు గల్లంతయిందో చెపుతామని, లీగల్‌గా ఉన్న నగదుపై డిపార్ట్‌మెంట్‌దే పూర్తి బాధ్యత అని, ఆమె స్వాహా చేసిన నగదు రెండు రోజుల్లో తిరిగి కట్టాలని చెప్పినట్లు వివరించారు. ఖాతాదారులు ఎవరూ ఎటువంటి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఖాతాదారుల పాస్ పుస్తకాలు తనిఖీ చేస్తున్న రవికుమార్ తదితరులు

పెళ్లి సంబంధాలు కోసం చూస్తున్నారా

కాపు/నాయుడు/తెలగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు కాపు/నాయుడు/తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/నాయుడు/తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (12, 13 జులై 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. **ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.**

★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.



మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

నేటి నుంచి ఇంజినీరింగ్ ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్

కరెన్సీనగర్: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుబాటులో ఉన్న వివిధ కోర్సుల ప్రవేశానికి సంబంధించి ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నారు. ఈనెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు వివిధ కేటగిరీ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. 12న ఎన్‌సీసీ, స్పోర్ట్సు అండ్ గేమ్స్ ఒకటో ర్యాంకు నుంచి 60,000 వరకు హాజరుకావాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ ప్రత్యేక కేటగిరీ ఒరిజనల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు సెట్ల నకళ్లను తీసుకొని ఉదయం 9 గంటలకు పాలిటెక్నిక్ హెల్ప్ ఆధారిత కౌన్సెలింగ్ కేంద్రానికి రావాల్సి ఉంటుంది.

వసతి గృహాల నిర్వహణలో అలసత్వం వద్దు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పట్ల అధికారులు అలసత్వం వహించవద్దని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు వెల్లడించారు. నగరంలోని కలెక్టరేట్‌లో వసతి గృహాల స్థితిగతులపై శుక్రవారం ఆయన సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వసతి గృహాల్లోని విద్యార్థులకు సంక్షేమ శాఖ అధికారులు తల్లిదండ్రులతో సమానమని అన్నారు. రోజూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అన్నారు. తాగునీటి ట్యాంకుల నిర్వహణ సక్రమంగా ఉండాలని చెప్పారు. భవనాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండేలా చూడాలన్నారు. రెండు ఎకరాల విస్తీర్ణం గల వసతి గృహాల ప్రాంగణంలో పంట కుంటలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రీన్ పాస్‌పోర్టు ద్వారా మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత విద్యార్థులకు అప్పగించాలని చెప్పారు. కిచెన్ గార్డెన్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. జేసీ ఎస్.ఇలక్కియా, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జి.మహేశ్వరరావు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, వేదికపై జేసీ ఇలక్కియా, డీఆర్వో లక్ష్మీనరసింహం తదితరులు

రెక్కీ నిర్వహించి.. ముసుగులు ధరించి

స్టాంప్ పత్రాల దొంగల అరెస్టు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్టాంప్ పత్రాల చోరీలకు పాల్పడుతున్న నిందితులను గన్నవరం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించి వివరాలను గన్నవరం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామానికి చెందిన వడ్లమూడి చెన్నారావుకు దస్త్రావేజులు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై అవగాహన ఉంది. అతడు విజయవాడ నగరంలోని కానూరులో అద్దెకు ఉంటున్న చెన్నారావు.. అదే గ్రామానికి చెందిన వడ్లమూడి రాంబాబు, వజ్రాణపు శ్రీనివాసరావు, గన్నవరం పట్టణ శివారు మర్లపాలేనికి చెందిన ఏనుగు అంకినీడుతో కలిసి చోరీ చేయదలిచిన ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిసరాల గురించి ముందుగా రెక్కీ నిర్వహిస్తాడు. అనంతరం పథకం రచించి.. కార్యాలయానికి కిలోమీటరు దూరం నుంచి తలకు శిరస్త్రాణాలు, చేతికి గ్లౌజ్‌లు ధరించి చోరీలకు పాల్పడతారు. ఈ నెల 2వ తేదీ రాత్రి గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అదే విధంగా చోరీకి పాల్పడిన నలుగురు.. రూ.13.56 లక్షల విలువైన స్టాంప్ పత్రాలను చోరీ చేశారు. తెల్లవారుజామున కార్యాలయ తలుపులు తెరిచి ఉండటంతో చోరీ జరిగిందని భావించిన సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. సీఐ శివప్రసాద్, ఎస్సై శ్రీధర్, క్రైం సిబ్బంది రాజకుమార్ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చెన్నారావు, రాంబాబు, శ్రీనివాసరావు, అంకినీడులే ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. పటమట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 2023, 2024లో జరిగిన చోరీ కేసుల్లోనూ వీరి పాత్ర గురించి ఆరా తీశారు. నిందితుల నుంచి మొత్తం రూ.14లక్షల విలువైన స్టాంప్‌లు, స్టాంప్ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, పక్కన సీఐ, ఎస్సైలు

చదరంగంతో మెదడుకు పదును

ఉత్సాహంగా 'ఈనాడు-ఈటీవీ ఛాంపియన్' చెస్ పోటీలు

ఎత్తుకు పైఎత్తు వేస్తున్న వైద్య కళాశాల ఉద్యోగులు, పీజీ వైద్యులు

విజయవాడ వైద్యం, విజయవాడ క్రీడలు న్యూస్‌టుడే

చదరంగం క్రీడ మెదడుకు పదును పెడుతుందని..దీని ద్వారా పనితీరు మెరుగుపరచుకోవచ్చని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.ఏడుకొండలు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా.ఏవీ రావు అన్నారు. గురువారం విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలో ఈనాడు-ఈటీవీ ఛాంపియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం పోటీల విజేతలకు వారు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేలా క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చెస్ ఆర్బిటర్ మందుల రాజీవ్, కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ టి.అన్నపూర్ణ, కళాశాల పీడీ రాము తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు ETV ఛాంపియన్

విజేతగా నిలవడం సంతోషంగా ఉంది

మా నాన్న నాకు చదరంగం ఆడడం నేర్పించారు. ఆయన స్ఫూర్తితో క్రీడలో రాణించి మొదటి స్థానం సాధించాను. ఈనాడు ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిసి పేరును రిజిస్టర్ చేయించుకున్నాను. విజేతగా నిలవడం సంతోషంగా ఉంది. **-డా.టి.నిత్యశ్రీ, మహిళా విభాగం విన్నర్**

ఉత్సాహాన్నిచ్చింది

స్కూలు విద్య చదువుతున్నప్పుడు చదరంగంపై మక్కువ పెంచుకున్నాను. అప్పటి నుంచే ఆట నేర్చుకున్నాను. వైద్యురాలిగా ఉన్నా ఖాళీ సమయాల్లో ఆడుతుంటాను. ఉద్యోగంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొంటుంటాం. ఈ సమయంలో ఆడడం కాస్త ఉత్సాహాన్నిచ్చింది. రన్నర్‌గా నిలవడం ఆనందాన్నిచ్చింది. **-డా.ఎం.మహేశ్వరి, మహిళా విభాగం రన్నర్**

ఒత్తిడి జయించాను

నిత్యం ఒత్తిడితోనే రోజువారీ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈపోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం సంతోషంగా ఉంది. ఆట ద్వారా ఒత్తిడిని జయించాను. భవిష్యత్తులో ఇటువంటి క్రీడలను కొనసాగించాలని కోరుతున్నాను. **- పి.అవినాష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పురుషుల విభాగం విన్నర్**

రెండో స్థానం సాధించడం ఆనందం

నేను స్కూలు చదివే సమయంలో చదరంగం నేర్చుకున్నాను. అప్పటి నుంచే ఆడడం మొదలు పెట్టాను. వైద్య వృత్తిలో వచ్చాక కాస్త విరామం వచ్చినా ఈనాడు పోటీలు నిర్వహిస్తోందని ఆడాను. రెండోస్థానం సాధించడం ఆనందంగా ఉంది. రోజువారీ ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం లభించింది. **- సాయి అవినాష్, పీజీ వైద్యుడు పురుషుల విభాగం రన్నర్**

నేడు, రేపు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట: రెండో శనివారం, ఆదివారం సెలవైనా జిల్లాలోని అన్ని బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని విద్యుత్తు ఎస్ఈ తోట శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని బిల్లులు చెల్లించాలన్నారు. ఏపీసీపీడీసీఎల్ కస్టమర్ యాప్ ద్వారా ఇంటి నుంచే సర్వీసు నంబరును యాప్‌లో రిజిస్టర్ చేసుకుని కూడా బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు. గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, బిల్‌డెస్క్ యాప్‌ల ద్వారా కూడా బిల్లులు చెల్లించొచ్చన్నారు.

91.9 FM Vijayawada — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు — శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

విదేశీ వైద్య విద్యార్థుల నిరసన

పరిష్కరిస్తామని మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ హామీ

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: విదేశాల్లో ఎంబీబీఎస్ విద్య అభ్యసించిన తమకు స్వరాష్ట్రంలో శాశ్వత గుర్తింపు ఇవ్వాలని విదేశీ వైద్య విద్య పొందిన విద్యార్థులు శుక్రవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలోని ఏపీ మెడికల్ కౌన్సిల్ కార్యాలయంలోని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి ఆదేశాల మేరకు హౌస్‌సర్జన్ చేస్తామని విద్యార్థులు లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా, వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈలోగా ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరిరావు అయిదుగురు విద్యార్థులను లోపలకు పంపాలని ఆదేశించడంతో పోలీసులు వారిని తీసుకెళ్లారు. గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్న వారిలో వంశీ అనే విద్యార్థి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఉత్తర్వుల్లో నెలరోజుల్లోగా అతని ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి, జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల మేరకు ఉంటే రిజిస్ట్రేషన్ చేయాలని పేర్కొని ఉంది. దీనిపై ఇతర విద్యార్థులు అదే ఉత్తర్వులు వర్తింప జేయాలని పట్టుబట్టారు. దీనిపై ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, కమిటీ వేసి చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. వారంతా తామూ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని బదులిచ్చి వెళ్లిపోయారు.

విశ్వవిద్యాలయం ఎదుట ఆందోళన చేస్తూ..

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 525 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

చట్టసభల్లో రిజర్వేషన్ల సాధనకు ఉద్యమిస్తాం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించిన సమగ్ర కులగుణన తరహాలో జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. టిక్కిల్ రోడ్డులోని బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని సవరించి..ఓబీసీ మహిళలకు ఉప కోటానిచ్చి 2029 ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రిమిలేయర్ ఎత్తివేయాలని, ఓబీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎం.వి.ఎస్.ఎన్.మూర్తి, గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, మేకా వెంకటేశ్వరరావు, చందు, బ్రహ్మేశ్వరరావు, పునుగుపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ధర వరలు

వంకాయలు-32, టమాట-32, బెండ-26, పచ్చిమిర్చి-52, కాకర-42, బీర-32/40, క్యాబేజి-22, క్యారెట్-32/44, దొండ-34, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-26, గోరుచిక్కుళ్లు-38, దోస-20, సొర-12/15, పొట్ల-20/25, అరటి కాయ-8/7, చామదుంప-32, అల్లం-60, మునగ-7/8, ఆకు కూరలు (కట్ట)-3, కంద-60, బీట్ రూట్-30, కీరదోస-50, బీన్స్-90, క్యాప్సికమ్-82, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-7/15, పుదీనా-5/15, ముల్లంగి-10, పచ్చి మామిడి-12/10 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

-ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL — LIC HOUSING FINANCE LTD — with you, for your dream home

విజయవాడ ఏరియా ఆఫీస్: #27-10-1/1, ఫస్ట్ ఫ్లోర్, ఉమియా నివాస్, అత్తారత్తయ్య స్ట్రీట్, గవర్నర్‌పేట, విజయవాడ-520002.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికముగా స్వాధీనము చేసికొనియున్నారు.

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
లోన్ అకౌంట్ నెం. 720100002265 ఋణగ్రహీత యొక్క పేరు: అహల్య దేవి బంగారు ఏరియా ఆఫీస్: విజయవాడ సంప్రదించవలసిన నెం: 9951534212, 8792853764, 9704020357	17-02-2022 తేదీగల విక్రయ దస్తావేజు నెం. 1135/2022 ప్రకారము ఆస్తి. కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ యిలాకా, కొండపల్లి మునిసిపల్ ఏరియా, కొండపల్లి గ్రామము, ఆర్.యస్. నెం.284/1, డోర్ నెం.32-240, అసెస్‌మెంట్ నెం. 4981 నందు 310 చ॥గ॥ లేదా సమానమైన 259.200 చ॥మీ॥ స్థలము రెసిడెన్షియల్ స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: కొడాలి సాంబశివరావు యొక్క ఆస్తి; పడమర: చిల్లకల్లు వెంకటరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి; ఉత్తరం: శీరం నాగేశ్వరరావు యొక్క ఆస్తి.	రూ. 64,00,000/-	రూ. 6,40,000/- (బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-)	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number: LHFVW2720100002265 IFSC CODE: HDFC0000109, Property Id: VW2720100002265

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	24.07.2025 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	19.08.2025 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	20.08.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నాము.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s.4Closure వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితంగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s.4Closure, సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి.జయప్రకాష్‌రెడ్డి, ఫోన్: 8142000064, ఇ-మెయిల్ ఐడి: prakash@bankauctions.in & info@bankauctions.in నందు సంప్రదించగలరు. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s.4Closure వారి https://bankauctions.in వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) మరిన్ని వివరముల కోసం దయచేసి సంప్రదించండి: 9951534212, 8792853764, 9704020357.

తేది: 11.07.2025, ప్రదేశము: విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL)

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: 81422 92071.

GK గోల్డ్‌లోన్స్ బ్యాంకు/ ప్రైవేటు తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ ధరకు కొనబడును లేదా అధిక రుణం ఇప్పించబడును. ✆ 8897731257.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, అనంతవరం కమర్షియల్ గజం 10,000/-, అమరావతిలో గజం 7000/- మంగళగిరిలో గజం 15000/- Ph: 96035 30555.

FLAT FOR SALE

KANURU

Occupancyకి సిద్ధముగా E/F, W/F 3 BHK లగ్జరీ ఫ్లాట్. ★ కబోర్డ్స్ 1700 Sft, లిఫ్ట్, కార్ పార్కింగ్. 100% బ్యాంక్ లోన్‌తో కానూరు మురళీనగర్‌లో ✆ 81214 07585.

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమెండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

RAMAVARAPPADU

రామవరప్పాడు యాదవుల బజార్ లక్ష్మీ నిలయం అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో 2 BHK ఫ్లాట్ 27 లక్షలకే అమ్మకమునకు కలదు. సంప్ర: 83746 57677.

GANNAVARAM

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, మేధా IT పార్క్, NH6 దగ్గర్లో Elite Vistas గేటెడ్ కమ్యూనిటీ నందు 444 చ॥గ॥ల్లో 5 BHK Triplex Villa మరియు 267 చ॥గ॥ల్లో 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ క్లబ్ మెంబర్‌షిప్‌తో, బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 82222.

పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్‌కి అతి దగ్గర్లో ELITE బృందావన్, గేటెడ్ కమ్యూనిటీ నందు 165 చ॥గ॥ల్లో 2BHK ఇండిపెండెంట్ హౌస్‌లు పూర్తి డెవలప్‌మెంట్స్‌తో బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 71111.

GENERAL

Mid Valley City Brand new ready to move Luxury 2BHK flat with full interiors for sale. Owner: 9500057987

3 BHK లగ్జరీ ఫ్లాట్స్ ఫర్ సేల్ — విజయవాడ, కరెన్సీనగర్‌లో క్వాలిటీ కన్‌స్ట్రక్షన్ కలిగి ఇండిపెండెంట్‌గా ఫ్లోర్‌కి ఒకఫ్లాట్ కలిగిన గృహప్రవేశనముకు సిద్ధంగా ఉన్న ఫ్లాట్ అమ్మకమునకు కలదు. **9492916277**

4 బెడ్‌రూమ్ ఫుల్లీఫర్నిష్డ్ అపార్ట్‌మెంట్ సేల్ (బెడ్స్, సోఫా, డైనింగ్ టేబుల్, ఎయిర్‌కండీషన్, రిఫ్రిజిరేటర్, డిష్‌వాష్, వాషింగ్ మెషిన్, హీటర్) @ పటమటలంక. కాంటాక్ట్: 7095345999.

ప్రీమియం సరికొత్త లగ్జరీ 3BHK 1953 sft ఫార్చ్యూన్ హోమ్ ల్యాండ్, ట్రెండ్‌సెట్ మీడోస్, మధురానగర్. ✆ 9866623879

2 B/R ఫ్లాట్ నెం: 202, 2వ ఫ్లోర్, కబోర్డ్స్, కారు పార్కింగ్‌లతో పోరంకి రాఘవ ఎస్టేట్స్ , ప్రకృతి విహార్, నీలగిరి బ్లాక్ నందు అమ్మకమునకు కలదు. ✆ 98493 29322.

LAND FOR SALE

మెగా ★అవకడో ★ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సారాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

రాజధాని అమరావతికి 90 Km లోపు వినుకొండలో 1 + 2 బెనిఫిట్స్‌తో రిసార్ట్స్ డెవలప్‌మెంట్స్‌తో చ॥గ॥ 800/- & ఎకరం 38 లక్షల లోపు కొని లబ్ధి పొందండి. Ph: 9390060136.

PLOT FOR SALE

11 లక్షలుగల 150 గజాలు కేవలం 10 లక్షలకే అమరావతి ORR 1KM న్యూ రైల్వే లైన్ 1KM లో ఊరు ప్రక్కన విజయవాడ 20 ని॥. ✆ 9550763551 నో బ్రో॥.

VJA, బందరు రోడ్డు, తాడిగడప CRDA LP No: 29/2025 గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 97054 33765, 95502 12110.

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డు, ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటీ న్యూ వెంచర్ నందు 183, 220, 350 చ॥గ॥ల CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 90322 12829.

2, 4, 5 & 20 ఎకరాలు మామిడి తోటలు/ పామాయిల్ తోటలు వ్యవసాయ భూములు మైలవరం/ G.కొండూరు ప్రాంతాల్లో కొనదలిచిన/ అమ్మదలిచిన. ఫోన్: 9502230091.

TO LET

Flat for rent Two BHK B S S Residency Flat No: 501 1146 sft; including car parking; Opp Zion High School Near Gunadala E S I; Very near to Eluru Road; Vijayawada -4 Contact: 9848183677

COMMERCIAL

విజయవాడ జమ్మిచెట్టు సెంటర్ మొగల్రాజపురం పెట్రోల్ బంక్ ప్రక్కన గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్స్ 2500 Sft (ఒక్కొక్క ఫ్లోర్) అద్దెకు ఇవ్వబడును. ✆ 98851 03855, 92466 61529.

ప్రసాదంపాడు (విజయవాడ) మెయిన్ రోడ్డు NH బస్ స్టాప్‌కి 15 మీటర్స్ అతి దగ్గరలో 2 అంతస్తుల బిల్డింగ్ Each ఫ్లోర్ 1000 S.Ft. ఆఫీసులకు, బ్యాంకులకు, షాప్/ బిజినెస్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 81425 66555.

VJA కబేళా సెంటర్ మరియు చిట్టినగర్ Opp సాయిరాం థియేటర్ 100 Ft మెయిన్ రోడ్డు ఫేసింగ్ కమర్షియల్ స్పేస్ each 2,200 Sft అద్దెకు కలవు. ✆ 98481 11550 / 81799 49919.

JOBS

విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ (M/F) కావలెను. EXP: 3-5 Yrs. Resume పంపవలసిన Mail ID: ucpl.careers@gmail.com

Looking for Senior Shift Supervisors, Maintenance Manager, Senior Time Keeper, HR Asst. Manager, Ring Frame Floor Man, Carding Fitter and Carding Floor Man for a Spinning Mill @ Medchal with minimum 10 Yrs. Exp. WhatsApp Resumes ✆ 8187860597.

Wanted Teachers For Hindi, Biology and Social for 6th to 10th and All Subjects For Primary Classes. S.S.P. School, Kankipadu. ✆ 99666 99623.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర॥ విజయవాడ. 9618209171, 8341371036, 9121215168.

గొల్లపూడి పంటకాలువ రోడ్డులోని నాలుగు అంతస్థుల బిల్డింగ్‌లో పనిచేయుటకు Watchman మరియు పనిమనుషులు కావలెను. Cell: 87903 03852.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ Age: 25-30Y, Sal: 20K - 22K. Qul: డిగ్రీ, సొంత ఇల్లు, బైక్ కావలెను. ✆ 99495 58181, 90325 58181.

విజయవాడ 1 టౌన్ బ్రాహ్మణవీధి జమ్మిచెట్టు దగ్గర జై దుర్గా రెసిడెన్సీలో రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు పురుష అభ్యర్థి కావలెను. 12 గం. డ్యూటీ, 14 వేలు జీతం. ఉ॥ 10 to 2 గం॥లోపు స్వయంగా సంప్ర.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

రెడ్డిగూడెం: 80085 74707 జి.కొండూరు: 9985095965

? కొండపల్లి ఖిల్లా రోడ్డు నాలుగు కూడళ్ల ప్రాంతంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు, బోర్డులు ఏర్పాటు చేశారు. అత్యంత ట్రాఫిక్ ఉండే ఈ ప్రాంతంలో వీటి వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. - **మెల్లంపూడి శ్రీను, మాజీ వార్డు సభ్యులు**

✔ ఆ ప్రాంతం రద్దీగానే ఉంటుంది. పరిశీలించి కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. - **రమ్యకీర్తన, కమిషనర్**

? కొండపల్లి రైల్వేస్టేషన్ సెంటర్ పాత పోలీస్‌స్టేషన్ రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. - **శ్యాంబాబు, స్థానికుడు**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **వాసు, వీధి దీపాల పర్యవేక్షకుడు** - న్యూస్‌టుడే, కొండపల్లి

◆ స్థానిక పంచాయతీలోని 1 వార్డులో మురుగు కాల్వల్లో పూడిక పేరుకుపోయి మురుగు పారుదల సక్రమంగా జరగడంలేదని స్థానికులు మేమున్నాం...మీకుతోడుగాకు తెలిపిన సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. శుక్రవారం పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించారు. -న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

◆ పట్టణంలోని 8వ వార్డులో పిచ్చి మొక్కలు పెరిగాయని స్థానికులు మేమున్నాం...మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును పురపాలిక కమిషనర్ మనోజ్ దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి పురపాలిక కార్మికులతో డ్రెయినేజీలో మురుగు నీరు పారుదలకు ఆటంకం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించేశారు. ◆ పట్టణంలోని 13 వార్డులోని డ్రెయినేజీలో పూడిక తొలగించాలని స్థానికులు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్‌కు తెలుపగా ఆయన స్పందించి పురపాలిక కార్మికులతో పూడిక మట్టిని తీయించారు. ◆ పట్టణంలోని 6వ వార్డులో డ్రెయినేజీలో పూడిక మట్టి పేరుకుపోయిందని స్థానికులు తెలిపిన సమస్యపై శానిటరీ అధికారి స్పందించి పురపాలిక కార్మికులతో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, తిరువూరు

స్పందించారు.. పరిశీలించారు

అన్నేరావుపేట పంచాయతీలోని పేట చెరువులో అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయాన్ని 'ఈనాడు'లో శుక్రవారం 'అడ్డుకున్నా ఆగరు..వేడుకున్నా వదలరు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆ గ్రామ వీఆర్వో లావణ్య, వీఆర్ఏ గోపిలు అక్రమంగా మట్టి తరలించిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

కష్టపడి చదివితేనే మంచి ఉద్యోగాలు

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

పుట్రేల(విస్సన్నపేట), న్యూస్‌టుడే: విద్యార్థులు ఎంత బాగా చదివితే అంత మంచి ఉద్యోగం సాధించొచ్చని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పుట్రేల జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో సౌకర్యాలు, ఆరోగ్యాలపై విద్యార్థులను ఆరాతీశారు. అంతకుముందు తెదేపా నాయకులతో కలిసి పుట్రేలలో డ్రెయినేజీ పూడిక తీసే పనులను టెంకాయ కొట్టి ప్రారంభించారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

గంపలగూడెంలో ప్రదర్శన

న్యూస్‌టుడే, బృందం: తిరువూరు, మైలవరం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం డెంగీ మాసోత్సవంలో భాగంగా ప్రజలకు వ్యాధి సోకకుండా దోమల నియంత్రణకు, డ్రైడే ఫ్రైడేలో భాగంగా కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ప్రదర్శనలు చేశారు. ఎన్టీఆర్ జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, తహసీల్దారులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

దారంతా బండ్లే.. దాటలేక గుల్లే

వాణిజ్య సముదాయాలకు పార్కింగ్ సౌకర్యంలేక నిలిచిపోతున్న వాహనాలు

మైలవరం ప్రధాన సెంటర్‌లో రహదారిపై ఇలా..

పోస్టాఫీస్ రోడ్డులో ఇబ్బందులు

మైలవరం, న్యూస్‌టుడే

పార్కింగ్ సౌకర్యంలేని వాణిజ్య సముదాయాలు, రహదారిపైనే నిలుపుతున్న ద్విచక్ర వాహనాలు... పోటీలు పడి నడిరోడ్డుపై ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్న ఆటోవాలాలు, ఆర్టీసీ బస్సులు. వెరసి నియోజకవర్గ కేంద్రమైన మైలవరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. రద్దీ వేళల్లో అంతర్గత రహదారుల్లో నడవాలంటేనే భయంగా మారింది. సిబ్బంది కొరతతో సతమతం పేరిట ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసులు దృష్టి సారించకపోవడం అవస్థలను పెంచుతోంది.

వేల మంది రాకపోకలు

చుట్టు పక్కల మూడు మండలాల్లోని దాదాపు 25 గ్రామాల ప్రజలు నిత్యం మైలవరానికి రాకపోకలు సాగిస్తుంటారు. కిరాణా సరకుల మొదలు, ఎరువుల దుకాణాల వరకు వ్యాపార కార్యకలాపాలు విస్తృతంగా సాగుతుండడంతో నిత్యం వేలాది మంది వస్తుంటారని అంచనా. ఈ నేపథ్యంలో వాణిజ్య అవసరాలు పెరగడంతో, ఆవాసిక పట్టణంగా ఉన్న మైలవరంలో అనధికారిక వాణిజ్య సముదాయాలకు కొదవలేదు. నిర్మాణ సమయంలో నివాస గృహాలకు అనుమతులు తీసుకుని, రహదారి అంచుకు ఆనుకుని నిర్మించిన దుకాణాలు గడిచిన దశాబ్దంన్నరగా విపరీతంగా పెరిగాయి. నిర్మాతలు నుంచి రూ.వేలల్లో అద్దెలు వసూలు చేయటమే తప్ప, పార్కింగ్ సహా కనీస సౌకర్యాలు కల్పించడంలేదు.

స్థలం కేటాయించకే తిప్పలు

ప్రధాన వాణిజ్య ప్రాంతాలుగా ఉన్న ప్రధాన రహదారి, నూజివీడు రోడ్డు, పోస్టాఫీస్ రోడ్డు, వెంకటేశ్వరస్వామి ఆలయం రోడ్డు, విజయవాడ రోడ్డులో అద్దెలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఒకట్రెండు సముదాయాలకు మినహా, ఎక్కడా పార్కింగ్ స్థలం లేదు. దాంతో దుకాణాలకు వచ్చే వినియోగదారులు వారి వాహనాలను ఎక్కడికక్కడే నిలిపేస్తుండడంతో దారులన్నీ మూసుకుపోతున్నాయి. కాలు పెట్టే సందు లేక తిప్పలు పడుతున్నారు.

రోడ్డుపైనే నిలుపుదల

ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎక్కడ చూసినా ఆటోలు, బస్సులు పోటీలు పడి రహదారిపై ఎక్కడికక్కడే నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. ఒక్క నిమిషం ఆగినా రద్దీ సమయంలో ట్రాఫిక్ స్తంభిస్తోంది. పంచాయతీ కార్యాలయం కూడలి బస్టాప్‌లో ఆటో క్రమబద్ధీకరణ లేకపోవడంతో ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులు అధికమయ్యాయి. గతంలో ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని ప్రత్యేకంగా నియమించేవారు. గత కొన్నేళ్లుగా కొరత పేరిట నియంత్రణను విస్మరించడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సిబ్బంది ఏర్పాటుతో పాటు, వాణిజ్య సముదాయాల ఎదుట ఆక్రమణలను నిరోధిస్తే చాలా వరకు సమస్యలు తొలగుతాయని ప్రజలు కోరుతున్నారు.

రక్షితనీటి పథకం ట్యాంకులో క్లోరినేషన్

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీ పరిధిలోని ఎస్సీవాడ ఏరియాలో ఉన్న 60వేల లీటర్ల సామర్థ్యం గల రక్షితనీటి ట్యాంకును శుక్రవారం కడిగించి క్లోరినేషన్ చేయించినట్లు పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు తెలిపారు. ట్యాంకు దగ్గర క్లోరినేషన్ చేసిన వివరాలు, మళ్లీ ఎప్పుడు శుభ్రం చేసే సమాచారం నమోదు చేయించినట్లు వివరించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గొల్లపూడి, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా గొల్లపూడి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం గంట పాటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. మౌలానగర్, ఆంధ్ర ఆసుపత్రి ప్రాంతం, వెంకటేశ్వరనగర్, దర్గా హరిజనవాడ, కరకట్ట, మహాత్మాగాంధీ టోకు వ్యాపార కేంద్రం ప్రాంతం, వ్యవసాయ మార్కెట్‌యార్డు, ఆర్టీసీ కాలనీ, రజకపేట, గుండబోయిన వీధి, మెయిన్‌రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 9గంటల వరకు ఉండదని తెలిపారు.

విద్యాసామగ్రి పంపిణీ

జి.కొండూరు, న్యూస్‌టుడే: చెవుటూరు మోడల్ ప్రాథమిక పాఠశాలలో 90 మంది విద్యార్థులకు దాత యర్రంశెట్టి కృష్ణారావు సహకారంతో విద్యార్థులకు విద్యాసామగ్రి సమకూర్చారు. వారిని గ్రామానికి చెందిన మరో దాత బండి ధర్మరావు చేతుల మీదుగా శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, వాసు, కిరణ్, సీఆర్పీ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

ఇబ్రహీంపట్నం: మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం నేరమన్న సంగతి తల్లిదండ్రులు గ్రహించాలని ట్రాఫిక్ ఎస్సై లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం రింగుకూడలిలో ద్విచక్ర వాహనాల తనిఖీ నిర్వహించి వాహనాలు నడుపుతున్న అనేక మంది మైనర్లకు జరిమానాలు విధించారు. అనంతరం తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేశారు.

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి సమీప ఎన్నెస్పీ కాల్వ వద్ద ఉన్న సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామి గుడి వద్ద కల్యాణ మండపం నిర్మాణానికి శుక్రవారం విస్సన్నపేటకు చెందిన పలువురు దాతలు రూ.73,032 విరాళం అందజేశారని ఆలయ నిర్వాహకులు పలగాని పుల్లారావు, పర్వతం నారాయణరావు తెలిపారు. నాగబండి రవిచంద్, నాగజ్యోతి రూ.25,116, కుక్కడపు ఎర్రబాబు రూ.18వేలు, సాంబారు లక్ష్మీసరోజిని రూ.13,500, పామర్తి మాధవరావు, ధనలక్ష్మి రూ.10,116, వాడపల్లి నాగేశ్వరరావు, శ్రీకుమారి రూ.6300 అందజేశారని తెలిపారు.

ఇకనైనా అవకతవకలు లేకుండా చూడండి

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం రాత్రి ముగిసినట్లు డ్వామా పీడీ రాము తెలిపారు. గతేడాది ఏప్రిల్ 1 నుంచి ఈ సంవత్సరం మార్చి 31 వరకు 1,330 పనులు నిర్వహించగా వేతనాలకు రూ.14.1 కోట్లు, మెటీరియల్‌కు రూ.4.7 కోట్లు చొప్పున మొత్తం రూ.18.89 కోట్లు చెల్లింపులు చేసినట్లు వివరించారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లోని కొన్ని గ్రామాల్లో తప్పుడు మస్టర్లు, పని ప్రదేశంలో కొలతల్లో అవకతవకలు జరిగినట్లు పేర్కొన్నారు. వీటి నిమిత్తం రూ.5.92 లక్షలు రికవరీ చేస్తున్నట్లు, మరికొంత రూ.14.4 లక్షలు విచారణ చేస్తున్నామని అనంతరం దానిలో కూడా తేడా జరిగినట్లయితే రికవరీ చేయనున్నట్లు తెలిపారు. ఇకనైనా సిబ్బంది ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా చూడాలని క్షేత్రస్థాయి సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి అవకతవకలు జరుగకుండా ఉండేందుకు ఉపాధి నిధులు ఎక్కువ మొత్తంలో హార్టికల్చర్ పెంపకానికి కేటాయిస్తున్నట్లు తెలిపారు.

సదస్సులతో సమస్యలపై అవగాహన

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఇల్లా రవి

మైలవరం, న్యూస్‌టుడే: అకడమిక్ సదస్సులు పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచుకోవడానికి దోహదపడతాయని లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇల్లా రవి పేర్కొన్నారు. కళాశాలలో రెండ్రోజుల పాటు జీవ వైవిధ్య పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, వాతావరణ మార్పుల ద్వంద్వ సవాళ్ల పరిష్కారం అంశాలపై నిర్వహించిన జాతీయస్థాయి సదస్సు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. శుక్రవారం సదస్సు ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల మధ్య సార్థక చర్చలు సాగడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడే అంశాలు వస్తాయని చెప్పారు. అనంతరం సెమినార్‌లో పాల్గొన్న అధ్యాపకులకు, ప్రొఫెసర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ పి.రంగారావు, వృక్షశాస్త్ర విభాగాధిపతి జె.రాముడు, వివిధ విశ్వ విద్యాలయాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

చౌక బియ్యం పక్కదారి పడితే చర్యలు

అధికారులతో మాట్లాడుతున్న దేవి

గొల్లపూడి, న్యూస్‌టుడే: పేద ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఏపీ ప్రభుత్వ ఫుడ్ కమిషన్ సభ్యురాలు జి.దేవి పేర్కొన్నారు. గొల్లపూడి వ్యవసాయ మార్కెట్‌యార్డులోని ఎంఎల్ఎస్ పాయింటు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొందరు కార్డుదారుల నుంచి బియ్యాన్ని సేకరించి విదేశాలకు తరలిస్తున్నారని తెలిపారు. అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బియ్యం సరఫరాలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. డీఎస్ఓ పాపారావు, ఏఎస్ఓలు వి.శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు అధిక రాయితీలు

కృష్ణారావుపాలెం(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీలు మెండుగా కల్పించిందని జిల్లా ఉద్యానాధికారి బాలాజీ కుమార్ తెలిపారు. మండలంలోని కృష్ణారావుపాలెంలో బి.సూర్యనారాయణరాజుకు చెందిన పొలంలో పతంజలి ఫుడ్స్ కంపెనీ సౌజన్యంతో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న బాలాజీకుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుల వివరాలు ఆన్‌లైన్ చేశామని, ప్రస్తుత ప్రభుత్వం అనుమతించగానే సదరు రైతుల బ్యాంక్ ఖాతాలకు సొమ్ము జమచేస్తామన్నారు. జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి పీఎం.సుభాని, పతంజలి ఫుడ్స్ డీజీఎం వీరేంద్రచౌదరి, జడ్పీటీసీ బి.గన్యా, మండల ఉద్యానాధికారి నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యం.. నేరం

తిరువూరు, న్యూస్‌టుడే: మండల, పట్టణ పరిధిలో శుక్రవారం నిర్వహించిన తనిఖీలో విద్యుత్తు అక్రమ వినియోగదారులకు రూ.6.24 లక్షలు జరిమానా విధించినట్లు ఆ శాఖ విజిలెన్స్ ఈఈ విజయకుమారి, నూజివీడు డివిజన్ ఈఈ ఎ.సత్యనారాయణ తెలిపారు. పట్టణ, గ్రామాల్లో 37 బృందాలతో 2,997 గృహ, 461 వాణిజ్య సముదాయ సర్వీసులను ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. వారిలో 198 సర్వీసులకు 312 కిలో వాట్ విద్యుత్తును అదనంగా అక్రమంగా వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. సదరు విద్యుత్తు సర్వీసు మీటర్లకు సంబంధించిన యజమానులకు జరిమానా విధించామన్నారు. విద్యుత్తు చౌర్యం చట్టరీత్యా నేరమని, బాధ్యులను గుర్తిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. విద్యుత్తు చౌర్యంపై 94408 12363, 83310 14951 చరవాణి నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. తనిఖీలో తిరువూరు డీఈఈ పి.రామకృష్ణ, పట్టణ సెక్షన్ ఏఈ జె.కృష్ణారెడ్డి, డివిజన్ పరిధిలో విద్యుత్తు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారులు జలమయం

మైలవరంలో వర్షానికి ప్రధాన రహదారి జలమయమవడం ప్రతి ఏటా జరుగుతూ ఉంటుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు సరైన వర్షం పడకపోవడంతో, వరదలు కాదు కదా కనీసం బురద కూడా కన్పించలేదు. శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా వర్షం విరుచుకుపడడంతో చాన్నాళ్ల తర్వాత ప్రధాన రహదారి జలమయమైంది. వారం రోజులుగా ఎండలతో అల్లాడిన ప్రజలకు ఉపశమనం కలిగింది.-న్యూస్‌టుడే, మైలవరం

చూసి నడవాల్సిందే

అన్నేరావుపేట పంచాయతీ పరిధిలోని ఎస్సీవాడలో సీసీ రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ సౌకర్యం లేక పోవడంతో కొద్దిపాటి వర్షం పడినా బురదకయ్యగా మారుతోంది. స్థానిక ఇళ్లలోని వాడుక నీరంతా రోడ్డుపైకే రావడంతో.. అటుగా రాకపోకలు సాగించలేక అవస్థలు పడుతున్నామని వాహనదారులు, పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డయినా..చూడడానికి మట్టిరోడ్డులా ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

హమ్మయ్య.. తీగలు సరిచేశారు

మునగపాడు గ్రామంలో చెరువు కింద మాగాణి పొలాల్లో విద్యుత్తు తీగలు తెగిపోయి కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని స్థానికులు న్యూస్‌టుడే దృష్టికి తీసుకు రాగా సమస్యను 'తెగినా పట్టించుకోరా' శీర్షికన ఈ నెల 3వ తేదీన ఈనాడులో చిత్ర వార్త ప్రచురితమైంది. దీంతో స్పందించిన విద్యుత్తు సిబ్బంది తీగలు సరిచేసి సరఫరా పునరుద్ధరించారు. దీంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. -న్యూస్‌టుడే, జి.కొండూరు

మేలు రకం పశుగ్రాసంతో అధిక పాల దిగుబడి

మల్లేల(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని మల్లేలలో శుక్రవారం జరిగిన పశుగ్రాస వారోత్సవంలో వావిలాల పశువైద్యాధికారి డి.అభిలాష్ పాల్గొని శ్రేష్ఠమైన సీవో-4, సూపర్ నేపియర్, గిన్నీ గడ్డి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. బహువార్షిక పశుగ్రాసం ప్రయోజనాలు, గేదెలకు సరైన పౌష్టికాహారం అందించడం, అధిక పాల దిగుబడి సాధించేందుకు ఉపయుక్తంగా ఉండే సూచనలు చేశారు. వీఎల్వో ఎం.గోపాలకృష్ణ, గోపాలమిత్ర రామారావు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన అందించడమే ధ్యేయం

గొల్లపూడిలో కరపత్రాలతో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మైలవరంలో..

మైలవరం, రెడ్డిగూడెం, గొల్లపూడి, తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో కూటమి నాయకులు ఇంటింటా తిరిగి ఎన్డీయే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు.

గంపలగూడెం: తునికిపాడులో..

తిరువూరు: పెద్దవరంలో..

ఆషాఢ సారె అందుకో ముత్యాలమ్మ

ఆలయంలో భక్తులు

పెదకొమిర(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెదకొమిర శివారు తోటమూల గ్రామదేవత ముత్యాలమ్మ తల్లికి భక్తులు శుక్రవారం ఆషాఢ సారె సమర్పించారు. మూలవిరాట్‌కు విశేషాభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, చీర, జాకెట్లు, పూలు, ఫలాలు, గాజులు, పిండి వంటలతో అమ్మవారికి సారె అందజేశారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: స్థానిక కె.నాగేశ్వరరావు సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గ అమ్మవారికి, సీతానగరంలోని విజయకీలాద్రిలో పద్మావతి అమ్మవారికి సారె సమర్పించారు.

'పాలకులు విఫలం అవుతున్నారు'

సమావేశంలో రైతుసంఘం నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే: రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిరెడ్డి మాధవరెడ్డి ఆరోపించారు. మండలంలోని చంద్రగూడెంలో శుక్రవారం రైతుసంఘం 5వ మండల మహాసభ నిర్వహించి, జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడంలేదని, రాయితీ రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంరక్షణకు చట్టాలున్నా వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలేదన్నారు. అనంతరం మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడిగా చిలుకూరు సుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శిగా ధనలక్ష్మితో పాటు 14 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి సుధాకర్, నాయకులు అమ్మిరెడ్డి, వెంకటేశ్వరరావు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

లారీలోనే చోదకుడి మృతి

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం గణపవరంలోని ఓ మిల్లు వద్దకు లారీని అన్‌లోడింగ్‌కి తీసుకొచ్చిన సమయంలో దాన్ని నడుపుతున్న డ్రైవర్ దంతెల వీరభద్రరావు (60) లారీ క్యాబిన్‌లో పక్కకు ఒరిగి మృతిచెందాడు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. నాదెండ్ల ఎస్సై పుల్లారావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గ్యాస్ సమస్యతో గుండెపోటుకు గురై మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

కామేపల్లి : అత్తింటి వేధింపులు తట్టుకోలేక వివాహిత మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నాలుగేళ్ల క్రితం ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణానికి చెందిన సపావట్ కృష్ణాప్రసాద్‌తో ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని భాసిత్‌నగర్‌కు చెందిన తేజావత్ మౌనికకు (24)వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల బాలుడు ఉన్నాడు. గత కొంత కాలంగా భర్త మద్యానికి అలవాటు పడి అనుమానిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుండటంతో పది రోజుల క్రితం మౌనిక అత్తవారింటి నుంచి పుట్టింటికి వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం అత్తింటివారు ఫోన్ ద్వారా ఇబ్బందులకు గురి చేయటంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి తేజావత్ వీరన్న ఫిర్యాదు మేరకు భర్త కృష్ణాప్రసాద్, అత్త రాంకి, ఆడబిడ్డ కృష్ణవేణిలపై కేసు నమోదు చేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గోసవీడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని గోసవీడు శివారు గంగదేవిపాడు సమీప కట్లేరు నుంచి అర్ధరాత్రి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని యజమానియైన అమ్మిరెడ్డిగూడేనికి చెందిన తన్నీరు దుర్గాప్రసాద్‌పై కేసు నమోదు చేశారు.

అంగన్‌వాడీ చిన్నారులకు తులాభారం

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెనుగొలనులో అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు శుక్రవారం శిర్డీ సాయిబాబా సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తులాభారం నిర్వహించారు. కేంద్రాలకు క్రమం తప్పకుండా హాజరైన 8 మంది బాలబాలికలకు వారి బరువు మేరకు బియ్యం, పప్పు, పౌష్టికాహారం, కాయగూరలతో తులాభారం వేశారు. ఆ వస్తువులను చిన్నారుల తల్లిదండ్రులకు అందజేశారు. సూపర్‌వైజర్ వై.మునిలక్ష్మి, నిర్వాహకులు వి.నారాయణరావు, పి.హరిమాధవ్‌గుప్తా, ఆర్.నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఆరంభం సరే.. ఆచరణ లేదే..?

మూలకు చేరిన ఈ..వ్యర్థాల సేకరణ పథకం

బయటి వ్యాపారులు నిల్వ చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు

ఇబ్రహీంపట్నం గ్రామీణం, గుంటుపల్లి, న్యూస్‌టుడే: ముందస్తుగా క్షేత్రస్థాయిలో సర్వే చేయకుండా ప్రారంభించి అటకెక్కిన పథకాల జాబితాలో ఈ వ్యర్థాల సేకరణ పథకం కూడా చేరిపోయింది. పర్యావరణ పరిరక్షణలో కీలకమైన ఈ వ్యర్థాల సేకరణ పథకాన్ని గత మార్చి నెలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా కొండపల్లి పురపాలికతోపాటు ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలంలోని పది గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. గ్రామస్థులు తమ తమ ఇళ్లలోని పనికిరాని, పాడైపోయిన టీవీలు, దోమల బ్యాట్‌లు, చరవాణులు, కంప్యూటర్ల విడిభాగాలను పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలకు అందిస్తే వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా అందులోని విలువైన వాటిని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని వాటి విక్రయాల ద్వారా స్థానిక సంస్థలకు ఆదాయం కూడా వస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఆనాటి తోనే కార్యక్రమాన్ని మమ అనిపించారు.

క్షేత్రస్థాయిలో ఇలా..

ప్రభుత్వం ఈ వ్యర్థాల సేకరణ పథకం ప్రారంభం కన్నా ముందే తోపుడు బండ్ల వ్యాపారులు గ్రామాల్లో తిరుగుతూ ఇళ్ల వద్దనే ఇలాంటి వస్తువులను కొనుగోలు చేసి నగదు చెల్లిస్తున్నారు. ఆ వస్తువులను వారు గ్రామాల్లోని వ్యర్థ పదార్థాల కొనుగోలు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. వీరి వద్ద నుంచి టోకుగా రీసైక్లింగ్ పరిశ్రమల ఏజెంట్లు కొని వారివారి పరిశ్రమలకు రవాణా చేసుకుంటున్నారు. ఇలా రెండు మూడు చేతులు మారే ఈ వ్యాపారంలో నెలకు దాదాపు రూ.లక్షకు పైగా చేతులు మారుతున్నాయి.

ఉచితం అంటే....

గ్రామాల్లోని ఈ వ్యర్థాలను ఉచితంగా పంచాయతీల వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలకు ఎవరిస్తారన్న ప్రశ్న పథకం రూపకల్పన చేసిన అధికారులకు తెలియక పోవడం విచిత్రంగా ఉందని పరిశీలకులు పేర్కొంటున్నారు. అయితే ఈ విషయాన్ని ఓ మండల స్థాయి అధికారి వద్ద ప్రస్తావించగా ప్రభుత్వం కూడా ఈ వ్యర్థాలకు ధర చెల్లించే విధంగా త్వరలోనే పథకంలో మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. ఇదే అమలైతే ప్రభుత్వ లక్ష్యం దాదాపు ఆచరణలోకి వచ్చే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

నేటి అర్ధరాత్రి నుంచే సమ్మె చేస్తాం

తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం వద్ద ప్రదర్శన

తిరువూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పురపాలిక ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే శుక్రవారం అర్ధరాత్రి నుంచి సమ్మెబాట పడతామని నాయకులు హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి ఆధ్వర్యంలో శుక్రవారం సదరు ఇంజినీరింగ్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రూ.26వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ మనోజకు తమ సమ్మె బాటపై వినతిపత్రం అందజేశారు. ఎస్‌కే.బాజి, కె.శ్రీను, వాసు, రఫీ, మోహన్‌రావు పాల్గొన్నారు.

కొండపల్లి, న్యూస్‌టుడే: సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులతో నిరసన కార్యక్రమాన్ని కొండపల్లిలో శుక్రవారం నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి మహేష్ కార్మిక సంఘ నాయకులు వాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలోని వస్త్రదుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల నిర్వాహకులు అగ్నిప్రమాదాల నివారణపై మరింత అవగాహన పెంచుకోవాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు తెలిపారు. బందరురోడ్డులోని పలు వస్త్రదుకాణాలు, మాల్స్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, అగ్నిప్రమాదాల నివారణ పరికరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, నివారణ పరికరాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణ పరికరాల ద్వారా మంటలు ఆర్పే విధానాన్ని ఈ సందర్భంగా ప్రత్యక్షంగా చూపారు. డీఎఫ్‌వో మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

❖ మూడో డివిజన్ గుణదల బైబిల్ పాఠశాల రోడ్డులో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానికుడు రామచంద్ర మూర్తి 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా సమస్యను ఏఈ దీక్షితులు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి సిబ్బందితో పూడిక తీయించారు.
❖ నాలుగో డివిజన్ ఎన్టీఆర్ కాలనీలో తాగునీటి పైపు లీకేజీ అవుతోందని స్థానికుడు రాజేష్ డీఈ రామారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన తమ సిబ్బందితో దానికి మరమ్మతులు చేయించారు. ❖ కృష్ణలంక 20వ డివిజన్‌లో 20-102/347 విద్యుత్తు స్తంభానికి ఉన్న దీపం కొంత కాలంగా వెలగడం లేదని స్థానికుడు దోనెపూడి బాలు సమస్యను ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

స్పందనకు వందనం

యాసిడ్ గోదాములకు సీలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విద్యాధరపురం లక్ష్మీనగర్‌లో అనుమతి లేకుండా నివాస ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న యాసిడ్ గోదాములను నగరపాలకసంస్థ అధికారులు గుర్తించి శుక్రవారం సీళ్లు వేశారు. డీఅండ్‌వో ట్రేడ్ లైసెన్సు, ఇతర ఎటువంటి అనుమతులు పొందకుండా అక్రమంగా నిర్వహిస్తున్న గోదాముల కారణంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. స్పందించిన అధికారులు వాటికి సీళ్లు వేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో అనుమతులు పొందకుండా యాసిడ్ గోదాములు నిర్వహించడం చట్టవిరుద్ధమన్నారు. వాటి నిర్వాహకులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు అన్నపూర్ణ, సోమరాజు, ఎ.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు ఏసీ యూనిట్ల వితరణ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: మిత్సుబిషి ఎలక్ట్రికల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ విజయవాడ శాఖ సభ్యులు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వింగ్స్ టూ ఫ్లై అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి నాలుగు ఏసీ యూనిట్లు శుక్రవారం విరాళంగా అందజేశారు. విజయవాడ శాఖ మేనేజర్ పి.ప్రభాకర్, సంస్థ సభ్యులు ప్రకాష్ పాల్గొన్నారు.

విరాళం అందజేసిన అనంతరం బ్యానర్ ప్రదర్శిస్తున్న సంస్థ సభ్యులు

అంతన్నారు.. ఇంతన్నారు.. అప్పుడే వదిలేశారు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరంలో ఈ-వ్యర్థాల సేకరణను అధికారులు అటకెక్కించారు. వార్డు సచివాలయ పరిధిలోనూ ఇందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించినా.. నేటికీ అందుబాటులోకి రాలేదు. నిత్యం ఉత్పత్తయ్యే టన్నుల కొద్దీ ఎలక్ట్రానిక్ వస్తువుల్లో ఎక్కువ భాగం చెత్త, వ్యర్థాల్లో కలిసిపోతుండగా, కొంత పాత సామాన్ల దుకాణాలకు చేరుతున్నాయి.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని ఈ ఏడాది ఏప్రిల్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్ర, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. ఆ సమయంలో ఒక్కరోజులోనే ప్రజలు తమ ఇళ్లల్లో పనిచేయని ఎలక్ట్రానిక్ వస్తువులను పెద్దసంఖ్యలో తెచ్చి అధికారులకు అందించారు. ఆపై వాటిని తీసుకెళ్లి ఎక్సెల్ ప్లాంటు ప్రాంగణంలో పడేశారు. 64 డివిజన్లలోనూ ఈ-వ్యర్థాల సేకరణ చేయాలని నిర్ణయించినా అది జరగనే లేదు. అప్పట్లో తెరిచిన ఆర్ఆర్ఆర్ సెంటర్లు కొద్దిరోజులు పనిచేసినా, ఆపై తెరవడం లేదు.

తెరచుకోని ఆర్ఆర్ఆర్ సెంటర్

సిబ్బంది తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు.. ప్రస్తుతం 180 సీఎన్‌జీ వాహనాల ద్వారా చెత్త సేకరిస్తున్నారు. వీటిల్లో చెత్తతోపాటు ఈ-ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరించేందుకు ఏర్పాట్లున్నాయి. ఒక్కొక్క వాహనం ద్వారా తడిపొడి చెత్త ట్రిప్పునకు 750 కిలోల చొప్పున, ప్రమాదకర, ఎలక్ట్రానిక్ వస్తువులు 5-7 కిలోల వరకు సేకరించి తరలించే అవకాశం ఉంది. అయితే ఈ-వ్యర్థాల సేకరణపై పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నారు. దీంతో పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింట ఈ-వ్యర్థాలను సేకరించుకుని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.

నిత్యం 700 కిలోలు.. నగరంలో నిత్యం 700 కిలోలు ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించకుండా పారేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీటిని బహిరంగ ప్రాంతాల్లో పడేయడం వల్ల ఇందులోని పదార్థాలు రసాయనాలుగా మారి భూమి, నీరు, గాలిలో కలవడంతో తీవ్ర కాలుష్యం ఏర్పడుతుంది. ఫలితంగా ప్రజలు క్యాన్సర్, గుండెజబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది.

ఆదాయంగా మార్చుకోవచ్చు.. ఈ-వ్యర్థాల రీసైక్లింగ్‌తో వాటిల్లోని మినరల్స్, కెమికల్స్ ఉత్పత్తుల వల్ల స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరే వీలుంది. మరీ ముఖ్యంగా పాడైపోయిన కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఫ్యాక్స్ యంత్రాలు, ఫోన్లు, ఛార్జర్లు, మైక్రోవేవ్‌లు, ఎలక్ట్రానిక్ కుక్కర్లు, టెలివిజన్లు, డీవీడీ ప్లేయర్లు, రిమోట్ కంట్రోల్స్, స్టీరియోలు, టేప్ రికార్డర్లు, ఏసీలు, వాషింగ్ మిషన్లు, ఫ్యాన్లు, పాతమోటార్లు, కరెంట్ వైర్లు, మోటర్ హీటర్ల రీసైక్లింగ్ ద్వారా ఆదాయంతోపాటు కాలుష్యాన్ని నివారించే అవకాశం ఉంది.

మార్కెట్లకు ప్రత్యామ్నాయ స్థలాలు చూడండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని రాజీవ్‌గాంధీ పూల మార్కెట్, రాజీవ్ గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లను తరలించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంటు ప్రాంగణంలోని ఖాళీస్థలాన్ని అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు తగిన సూచనలు చేస్తూ రైల్వే స్థలంలోని కొంత భాగంలో ప్రస్తుతం పూల, కూరగాయల మార్కెట్లు కొనసాగుతున్నాయన్నారు. వాటిని ప్రత్యామ్నాయ ప్రాంతానికి తరలించాల్సి ఉన్నందున అందుకు గల అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ఇతర ప్రాంతాల్లోని ఖాళీస్థలాలను సైతం పరిశీలించాలని అధికారులకు ఆయన సూచించారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

20న నూతన కార్యవర్గం ఎన్నిక

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ సంఘంచే గుర్తింపు పొందిన ఎన్టీఆర్ జిల్లా నూతన సంఘం కార్యవర్గ ఎన్నిక ఈ నెల 20న సిద్ధార్థ వైద్య కళాశాలలో జరుగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.గిరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, 20న పరిశీలన, ఉపసంహరణ, మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఆయన చెప్పారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడాలి శేషయ్యను ఎన్నికల అధికారిగా నియమించామన్నారు.

స్థాయీ సంఘం సభ్యులుగా ఆరుగురు ఎన్నిక

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నూతన సభ్యులుగా ఆరుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థాయీ సంఘం నూతన కమిటీ సభ్యుల ఎన్నికకు అధికారులు చర్యలు చేపట్టగా, వైకాపా ఎంపిక చేసిన కార్పొరేటర్లు మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. విపక్షాలకు తగిన సంఖ్యాబలం లేకపోవడంతో ఆ పార్టీల నుంచి ఎవరూ నామినేషన్లు వేయలేదు. దీంతో నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత వైకాపా నుంచి ఆరుగురు స్థాయీ సంఘం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి.చంద్రశేఖర్ శుక్రవారం సాయంత్రం వెల్లడించారు.

ఎన్నికైనవారు.. 62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూరు జయలక్ష్మి, 1వ డివిజన్ కార్పొరేటర్ ఉద్దంటి సునీత, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల నరసకుమారి, 19వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రెహనా నాషిద్, 55వ డివిజన్ కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రహమతున్నీసా.

విజయవాడను అభివృద్ధి చేస్తాం

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంలోనే విజయవాడను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. నగరంలో రహదారులు, తాగునీరు, డ్రెయిన్లు, భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థతో పాటుగా కొండ ప్రాంతాల్లోనూ అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ పార్కు వద్ద, వీధిలో శుక్రవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. జాస్తి కృష్ణారావు, స్వర్ణాంజనేయులు, పేరేపి ఈశ్వర్, వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే ప్రజల సంక్షేమం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : కూటమి పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని 19వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు భాగం సాయిప్రసాద్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోలీస్ క్వార్టర్స్ ప్రాంతంలో ఆయన ఇంటింటా పర్యటించి.. ఏడాదిలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు దేవరాజు, కోటేశ్వరరావు, కలాం తదితరులు పాల్గొన్నారు.

మానవ శిరోజాల ఎగుమతులను నిషేధించాలి

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: మానవ శిరోజాల ఎగుమతులను నిషేధించి, దేశీయ మానవ శిరోజాల పరిశ్రమను రక్షించాలని కోరుతూ ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ శుక్రవారం సీఎం చంద్రబాబుకు లేఖ పంపించారు. గత 20 ఏళ్లుగా నాన్-రెమీ శిరోజాలకు డిమాండ్ పెరిగిందని, 2012-13 వరకు చైనా కొనుగోలుదారులు, భారతీయ ఎగుమతిదారులు నుంచి పెద్ద మొత్తంలో కొనుగోలు చేశారన్నారు. ఇది ప్రధానంగా దేవాలయాల నుంచి వేలం ద్వారా లభిస్తుందన్నారు.

ఆక్రమణలతో ఇక్కట్లు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పాలిక్లినిక్ రహదారిలో ఆక్రమణలు పెరిగిపోవడంతో రాకపోకలు సాగించడానికి ప్రజలు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల, పార్క్స్, హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల గోడలు, మదర్ థెరిస్సా కూడలిలో తోపుడు బండ్లు పెట్టుకుని కొందరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో అటుగా ప్రయాణించే వాహనదారులు నానా అవస్థలకు గురవుతున్నారు. ఈ క్రమంలో తరచూ పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయంలో ట్రాఫిక్ స్తంభిస్తోందని సిద్ధార్థ నగర్‌కు చెందిన పలువురు చెబుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

13న జట్ల ఎంపిక పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : భవానీపురం శివాలయం వీధిలోని ఆచార్య ఇన్‌స్టిట్యూట్‌లో ఈ నెల 13న ఎన్టీఆర్ జిల్లా అండర్-13 బాలబాలికల చెస్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ది విజయవాడ చెస్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ అక్బర్ పాషా, ఎం.రాజేశ్ తెలిపారు. ఇందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన బాలబాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు మరిన్ని వివరాలకు 90303 08811 నంబరును సంప్రదించాలని కోరారు.

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : రామలింగేశ్వర నగరంలోని శ్రీహర్షనందన్ స్పోర్ట్స్ అండ్ ఫన్ క్లబ్‌లో ఈ నెల 13న జిల్లా రోల్ బాల్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జిల్లా రోల్‌బాల్ సంఘం అడ్-హాక్ కమిటీ ఛైర్‌పర్సన్ టి.లలిత ప్రియ తెలిపారు. ఈ పోటీలు అండర్-11, 14, 17, 17+ విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా నిర్వహిస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19, 20 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి రోల్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 95059 50425 నంబరును సంప్రదించాలన్నారు.

17 నుంచి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య వీఎంసీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17 నుంచి మూడ్రోజుల పాటు ఉమ్మడి కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని జిల్లా బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి ఎంఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. అండర్-11, 13, 15, 17, 19 బాలబాలికలతో పాటు సీనియర్స్(స్త్రీ, పురుషులకు) పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇందులో రాణించిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికలో పాల్గొనేవారు వయసు ధ్రువపత్రంతో హాజరు అవ్వాలని సూచించారు.

ఎట్టకేలకు కాల్వ పనులు పూర్తి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

వైకాపా ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కాల్వల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. చిన్నపాటి వర్షం కురిసినా పాలిక్లినిక్ రోడ్డులో నీరు నిలిచిపోతోంది. ఫలితంగా సిద్ధార్థ నగర్, గాయత్రీనగర్, ఎస్‌బీఐ కాలనీ, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ, ఆదర్శ రంగా నగర్ తదితర ప్రాంతాల ప్రజలు బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఈ సమస్య పరిష్కరించేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.90 లక్షలతో పీబీ సిద్ధార్థ కళాశాల నుంచి మైనేని జంక్షన్ వరకు డ్రెయిన్ నిర్మించి ప్రధాన కాల్వలోకి మురుగు నీరు పంపాలని నిర్ణయించారు. కొంత మేర పనులు జరిగాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం మొక్కుబడిగా కొన్ని పనులు చేసి.. తరువాత నిలిపేశారు.

ఈనాడు కథనాలకు స్పందన

ముంపు సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

పనుల్లో కదలిక: కాల్వ పూర్తికాకపోవడంతో చిన్నపాటి వర్షానికే పిన్నమనేని పాలిక్లినిక్ రహదారి అంతటా జలమయం అవుతోంది. ఆ ప్రాంతంలోని కాలనీల అంతర్గత రహదారులు జలమయమవుతున్నాయి. ఈ సమస్యపై 'ఈనాడు'లో పలు పర్యాయాలు కథనాలు ప్రచురితమయ్యాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. శిథిలావస్థకు చేరిన కల్వర్టులను తొలగించి అభివృద్ధి చేశారు. కాల్వ పనులు ప్రారంభమయ్యాయి. అడ్డుగా విద్యుత్తు నియంత్రికలు ఉన్నాయని కొన్ని రోజుల పాటు నిలిపివేశారు. ఈ సమస్యపై కథనం రావడంతో విద్యుత్తు శాఖాధికారులు స్పందించి తొలగించారు. దీంతో కాల్వ నిర్మాణం మొదలు పెట్టారు. కాల్వ పనులు పూర్తయ్యాయని, రహదారి పక్కన ఉన్న మార్జిన్ పనులు జరుగుతున్నాయని నగరపాలక సంస్థ ఈఈ సామ్రాజ్యం తెలిపారు. కొన్ని సంవత్సరాల నుంచి అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు పూర్తికావడంతో ఆయా ప్రాంతాల వాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముంపు సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

డ్రైనేజీని అభివృద్ధి చేశాక..

పోలీసుల చేతిలో డ్రోనాయుధం

పటమట, న్యూస్‌టుడే

❖ ఈ ఏడాది మార్చి నెలలో డ్రోన్‌తో రామలింగేశ్వరనగర్ వద్ద నుంచి కృష్ణానది లోపల ప్రాంతాలను పరిశీలిస్తుండగా నది ఒడ్డున జూద శిబిరం నిర్వహించడం గమనించి పటమట స్టేషన్‌కు సమాచారం అందించారు. సీఐ పవన్ కిషోర్ ఆధ్వర్యంలో నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలానికి చేరుకుని జూద శిబిరంపై దాడిచేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

❖ ఈ ఏడాది జూన్ 30న కృష్ణానది లోపల డ్రోన్ కెమెరాతో పరిశీలిస్తుండగా కోడిపందేలు నిర్వహించడం గమనించి స్టేషన్‌కు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నిర్వాహకులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

ఒకప్పుడు శివారు ప్రాంతాలపై గస్తీ అంటే పోలీసులకు తలకు మించిన భారంగా మారేది. ఎంత నిఘా పెట్టినా ఎదో ఒక కాల్వ పక్కనో. .తోటల్లోనో.. కృష్ణానది లోపలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండేవారు. ఇటీవల సీపీ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్లకు డ్రోన్ కెమెరా అందించారు. స్టేషన్‌కు ఒక హెడ్ కానిస్టేబుల్ డ్రోన్ ఆపరేటింగ్‌పై శిక్షణ కూడా ఇచ్చారు. ఈ డ్రోన్ కెమెరాలు శివారు ప్రాంతాలు ఎక్కువగా ఉన్న స్టేషన్లకు వరంగా మారాయి. ముఖ్యంగా నగరంలోనే ఎక్కువ పరిధితోపాటు శివారు ప్రాంతాలు ఎక్కువగా కలిగి ఉన్న పటమట పోలీస్‌స్టేషన్ డ్రోన్ కెమెరా సహాయంతో శివారు ప్రాంతాలపై నిఘా పటిష్టం చేశారు. డ్రోన్ కెమెరాతో శివారు ప్రాంతాలను పూర్తిగా జల్లెడ పడుతున్నారు. కోడి పందేలు, జూద శిబిరాలు, బహిరంగ మద్యం తాగుతున్న వారిని డ్రోన్ కెమెరాతో గుర్తించి వారి ఆట కట్టిస్తున్నారు. పలు సంఘటనల్లో నేరాలు జరగకుండా ముందుగానే అరికట్టడానికి డ్రోన్ కెమెరా ఎక్కువగా ఉపయోగపడుతుంది.

కృష్ణానదిలో జూద శిబిరాన్ని గుర్తించిన డ్రోన్ కెమెరా..

అసాంఘిక కార్యకలాపాలపై పటిష్ఠ నిఘా

డ్రోన్ కెమెరాకు ఆకతాయిలు సైతం భయపడే పరిస్థితి ఉంది.

సమస్యాత్మక ప్రాంతాలివే.. రామలింగేశ్వర నగర్‌లోని కృష్ణానది పరివాహక ప్రాంతం, పటమటలంక, అంబేడ్కర్‌నగర్, రామవరప్పాడు రైల్వేస్టేషన్, రైవస్ కాలువ కట్ట, ఏలూరు కాలువ కట్ట ప్రాంతాలు, ఎనికేపాడు విజయ పార్వతి కళాశాల వెనుక ప్రాంతం, నిడమానూరు రైల్వేస్టేషన్, నిడమానూరు ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ వెనుక ప్రాంతాల్లో ఆకతాయిలు ఉంటారు. సాయంత్రం సమయాల్లో డ్రోన్ కెమెరాతో గస్తీ కాస్తున్నారు.

రోజూ పర్యవేక్షిస్తున్నాం

డ్రోన్ కెమెరాతో పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా పెంచాం. సీసీ కెమెరాల మరమ్మతులు చేపట్టడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. దీంతోపాటు ఈ ప్రాంతాల్లో రోజూ డ్రోన్ కెమెరాతో పర్యవేక్షిస్తున్నాం. బీట్ల సంఖ్య కూడా పెంచాం. ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ఆకతాయిల అల్లర్ల గురించి సమాచారం అందించి సహకరించాలి. –వల్లభనేని పవన్‌కిషోర్, పటమట సీఐ

శతకాలతో విజృంభణ

ఎస్‌కే రషీద్

కేఎన్వీ కౌశిక్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మూలపాడులోని ఏసీఏ క్రికెట్ కాంప్లెక్స్ జరుగుతున్న ఏసీఏ సెంట్రల్ జోన్ సీనియర్ మల్టీ డే క్రికెట్ టోర్నీలో భాగంగా శుక్రవారం డీవీఆర్ మైదానంలో ప్రారంభమైన గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య మ్యాచ్‌లో గుంటూరు జట్టుకు చెందిన ఎస్‌కే రషీద్ శతకం(157 నాటౌట్)తో చెలరేగాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు తొలి రోజైన శుక్రవారం ఆట నిలిపే సమయానికి 61 ఓవర్లలో రెండు వికెట్లను కోల్పోయి 275 పరుగులతో కొనసాగుతోంది. జట్టులో ఎస్‌కే రఫీ (157), ఎస్‌కే ఎండీ తౌఫిక్ (45)లు క్రీజ్‌లో కొనసాగుతున్నారు. సీపీ మైదానంలో కృష్ణా, ప్రకాశం జట్ల మధ్య ప్రారంభమైన మ్యాచ్‌లో కృష్ణా జట్టు బ్యాటర్ ఎ.బ్రహ్మతేజ (63)క్రీజ్‌లో కొనసాగుతున్నాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు ఆట నిలిపే సమయానికి 59 ఓవర్లలో ఏడు వికెట్లను కోల్పోయి 153 పరుగులతో కొనసాగుతోంది. బ్రహ్మతేజ(63), ఎం.మానస్ (0)తో క్రీజ్‌లో కొనసాగుతున్నారు. ప్రత్యర్థి బౌలర్లు బి.మునీష్‌వర్మ (3/33), జైకిషన్ (3/30)మెరిశారు. గురువారం కురిసిన వర్షం కారణంగా రెండు మైదానాల్లో మ్యాచ్‌లు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి.

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మంగళగిరి, పేరేచర్లలోని ఏసీఏ క్రికెట్ మైదానాల్లో జరుగుతున్న ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 మల్టీ డే క్రికెట్ టోర్నీలో కృష్ణా జట్టుకు చెందిన టీఎల్‌ఏ వర్మ (81 నాటౌట్)క్రీజ్‌లో నిలవగా.. మరో మ్యాచ్‌లో గుంటూరు జట్టుకు చెందిన కేఎన్వీ కౌశిక్ శతకం(170)తో విజృంభించాడు. మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో కృష్ణా, పశ్చిమ గోదావరి జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో శుక్రవారం 342 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్ బ్యాటింగ్‌ను కొనసాగించిన కృష్ణా జట్టు 152.5 ఓవర్లలో 540 పరుగులకు ఆలౌటైంది. జట్టులో జట్టులో టీఎల్‌ఏ వర్మ (81 నాటౌట్)క్రీజ్‌లో నిలవగా.. ప్రత్యర్థి బౌలర్ జె.సాయిరామ్ (3/102)మెరిశాడు. తొలి ఇన్నింగ్ బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు ఆట నిలిపే సమయానికి 26.1 ఓవర్లలో మూడు వికెట్లను కోల్పోయి 67 పరుగులతో కొనసాగుతోంది. పేరేచర్లలోని ఏసీఏ క్రికెట్ మైదానంలో గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య జరుగుతున్న మరో మ్యాచ్‌లో శుక్రవారం 417 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్‌ను కొనసాగించిన ప్రకాశం జట్టు 113.1 ఓవర్లలో 474 పరుగులకు ఆలౌటైంది. ఎం.పృథ్వీ (91)రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ కె.విజయ్‌కుమార్ (3/81)మెరిశాడు. తొలి ఇన్నింగ్ బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు ఆట నిలిపే సమయానికి 65 ఓవర్లలో నాలుగు వికెట్లను కోల్పోయి 288 పరుగులతో కొనసాగుతోంది. జట్టులో కేఎన్వీ కౌశిక్ (170)రాణించాడు.

దేశరక్షణ కోసం పనిచేయాలి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దేశభక్తిని నింపి దేశ రక్షణ కోసం పనిచేసేలా తీర్చిదిద్దాలని ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏబీవీపీ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాల నుంచి ఈట్‌స్ట్రీట్ వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట్ గోపి మాట్లాడుతూ జ్ఞానం, శీలం, ఏకత అనే మూడు సూత్రాలను విద్యార్థుల్లో పెంపొందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సంఘటన మంత్రి సుమన్, జిల్లా కన్వీనర్ దుర్గారావు, ఎస్ఎఫ్‌డీ రాష్ట్ర కన్వీనర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు

అదిరే... అదిరే

అలరించిన నృత్యం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సిద్ధార్థ ఆడిటోరియంలో శ్రీ శ్రీనివాసా గ్రావిటీ విద్యా సంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు చేసి అలరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు, డైరెక్టర్ పరుచూరి నీలిమ బహుమతులు అందజేశారు.

జగన్మాత సేవలో మంత్రి కొల్లు

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు శుక్రవారం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దంపతులు ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని సారెతోపాటు వెండి పాత్ర, పట్టువస్త్రాలు అందజేశారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేదపండితులు ఆశీర్వచనం చేశారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

ఆటోనగర్, న్యూస్‌టుడే : విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట ఆటోనగర్ ఉప విద్యుత్తు కేంద్రం పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని గుణదల ఈఈ పి.హరిబాబు శుక్రవారం తెలిపారు.

పటమట, న్యూస్‌టుడే : స్క్రూబ్రిడ్జి ఉప విద్యుత్తు కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి 11 మధ్య విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విజయవాడ టౌన్ ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు.

కృష్ణలంక, న్యూస్‌టుడే : కృష్ణలంక విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి 10 వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఈఈ పి.రవీంద్రబాబు శుక్రవారం తెలిపారు.

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : రింగు రోడ్డు సెక్షన్ పరిధిలో 11 కేవీ కళానగర్ ఫీడర్ విద్యుత్తు తీగల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 మధ్యన సరఫరాను నిలుపుదల చేస్తామని గుణదల కార్య నిర్వాహక ఇంజినీరు పి.హరిబాబు తెలిపారు.

చిట్‌ల నిర్వాహకుడిపై దాడి

కృష్ణలంక, న్యూస్‌టుడే : చిట్‌ల నిర్వాహకుడిపై దాడికి పాల్పడిన సంఘటన రాణిగారితోటలో చోటు చేసుకుంది. తమ్మిన పోతురాజు వీధికి చెందిన కోడిపిల్ల తిరుపతయ్య గతంలో రూ.5, రూ.2, ఒక లక్ష రూపాయల చిట్‌లను నిర్వహించేవాడు. 2020 కరోనా సమయంలో పలువురు సభ్యులు వీటిని పాడుకుని తిరిగి చెల్లించ లేదు. దీంతో ఆర్థికంగా నష్టాలు వచ్చి కొందరికి చెల్లింపులు చేయలేదు. కాగా అతడికి రాణిగారితోటలో రెండు గృహాలు ఉండటంతో ఒక దాన్ని విక్రయించి పలువురికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఇచ్చేసి, కుటుంబంతో హైదరాబాద్ వెళ్లాడు. కాగా అతడి కుమారుడు రాణిగారితోటలో ఉన్న మరొక ఇంటిని కూడా విక్రయించి వచ్చిన మొత్తంతో చెల్లింపులు చేపట్టాల్సిందిగా ఇటీవల తండ్రికి సూచించడంతో అతడు రాణిగారితోటకు వచ్చాడు. ఇంటి వద్దకు చేరుకునే లోపల పలువురు అతడిని అడ్డుకొని తమకు చెల్లింపులు చేయకుండా ఇంట్లోకి ఎలా వెళ్తావంటూ గొడవపడి కర్రతో దాడికి పాల్పడడంతో అతడి తలకు గాయమైంది. తనపై నారాయణ, విజయలక్ష్మి, కొండమ్మ తదితరులు దాడికి పాల్పడినట్లుగా బాధితుడు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గంజాయి తరలిస్తున్న యువకుల అరెస్టు

పటమట, న్యూస్‌టుడే: గంజాయి సరఫరా చేస్తున్న ఆరుగురు యువకులను పటమట పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 4.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం సాయంత్రం బల్లెంవారి వీధి వద్ద గంజాయి విక్రయం జరుగుతుందని సమాచారం రావడంతో సీఐ పవన్ కిషోర్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని గంజాయి సరఫరా చేస్తున్న పసుపులేటి పృద్వీన్, గరికపాటి చరణ్ శ్యామ్(కరెన్సీనగర్), కొప్పర గణేష్, తరుణ్(రామవరప్పాడు), రామచంద్రనగర్‌కు చెందిన ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

భారతీయ స్టేట్ బ్యాంకు
కృష్ణలంక శాఖ (21032), విజయవాడ-13, ఫోన్: 91005 18008
బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొన్న ఖాతాదారుడు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి గడువు తీరిననూ, నోటీసులు పంపిననూ ఋణము తీర్చనందువలన ది. 18-07-2025 శుక్రవారం మధ్యాహ్నం 4.00 గం॥లకు SBI కృష్ణలంక శాఖ నందు వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలంపాటలో పాల్గొనదలచినవారు పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్చుటకుగాని, నిలుపుటకుగాని, రద్దుపరచుటకు గాని బ్రాంచి మేనేజరుకు సర్వాధికారములు కలవు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరని యెడల ఈక్రింది తెలుపబడిన వారిపై కోర్టు ద్వారా చర్య తీసుకొనబడును.

క్రమ సంఖ్య	ఖాతా నెంబరు	పేరు / చిరునామా	స్థూల బరువు నికర బరువు
1.	43484447287	పొట్రు విఘ్నేశ్వరరావు #77-161-1/4A, సుందరయ్యనగర్, ప్రకాష్‌నగర్, విజయవాడ-520015	11.10 గ్రా 9.90 గ్రా

సం/- బ్రాంచి మేనేజర్

(c) eenadu

నందిగామ

పాఠశాల విద్యార్థులకు వితరణ

గని ఆత్కూరు(కంచికచర్ల), న్యూస్‌టుడే : మూరకొండ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గని ఆత్కూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్లు వితరణగా అందించారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 150 మంది విద్యార్థులకు దాతల చేతుల మీదుగా ప్లేట్లు పంపిణీ చేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన మొదటి ముగ్గురు విద్యార్థులకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేల నగదు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో దాతలు మూరకొండ ఏడుకొండలు, మూరకొండ శ్రీనివాస్, పొన్నం నాగ వసంతరావు, కుంటముక్కల శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎం ఓంకార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సీతారామపురానికి చెందిన గంధం పద్మ ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకేజీ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కుటుంబాన్ని పరామర్శించారు. గృహాన్ని పరిశీలించి బాధితులకు ఆర్థిక సాయం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మైనేని రాధాకృష్ణ, పేరం సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

❖ దొడ్డదేవరపాడులో దోమల బెడద ఎక్కువగా ఉందని 'ఈనాడు-మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా గ్రామస్థులు కార్యదర్శి రాజశేఖర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన సిబ్బందిచే గ్రామంలో దోమల మందు పిచికారీ చేయించారు.

❖ జుజ్జూరు ఎస్సీ కాలనీలో వీధి కుళాయిల్లో నీరు సరిగా రావడం లేదని 'ఈనాడు-మేమున్నాం..మీకు తోడు'గా ద్వారా కాలనీ వాసులు గ్రామ కార్యదర్శి మీర్జావలికి ఫిర్యాదు చేయగా స్పందించిన ఆయన సిబ్బందిని పంపి వాటర్ ట్యాంకుకు కొత్త గేట్‌వాల్ మార్చడంతో సమస్య పరిష్కారమైంది.

❖ జయంతి అమ్మవారి దేవాలయం సమీపంలో కల్వర్టు సరిగా లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుందని 'ఈనాడు-మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా గ్రామస్థులు గ్రామ కార్యదర్శి ఐవి రామారావుకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులను పంపి సీసీ తూములను అమర్చడంతో సమస్య పరిష్కారమైంది. – న్యూస్‌టుడే, వీరులపాడు

లస్కర్ల కొరతతో కాల్వల పర్యవేక్షణ ఎలా..!

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ కాల్వలపై లస్కర్లు ఏయేటికాయేడు తగ్గిపోతున్నారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయనందున నీటి పర్యవేక్షణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఎన్నెస్పీ గౌరవరం హెడ్‌రెగ్యులేటర్ మేజర్ కాలువ

ఏళ్ల తరబడి ఈ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. కనీసం నామినల్ మస్టర్ రోల్(ఎన్ఎంఆర్) పద్ధతిలో అయినా వీరిని నియమించాలని ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరాయి. ఖరీఫ్ సీజన్లో కాల్వల ద్వారా నీటిని విడుదల చేస్తారు. ఈ నీరు ఆయకట్టు చివరి భూములకు చేరాలంటే లస్కర్ల పర్యవేక్షణ ఉండాలి. జలవనరుల శాఖలో ఈ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తే.. ఆ ఖాళీలో కొత్తగా నియామకం చేయడం లేదు. ఫలితంతా కాల్వలపై పర్యవేక్షణ కొరవడి నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారుతోంది. త్వరలో సాగర్ జలాలు విడుదల కాబోతున్నాయి. ఎన్ఎంఆర్ పద్ధతిలో అయినా లస్కర్లను నియమించాలని నీటిసంఘాల అధ్యక్షులు కోరుతున్నారు.

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలోని ఎన్నెస్పీ ఎడమ కాల్వ కింద 88 వేల ఎకరాలకు సాగునీరు సరఫరా చేయాలి. నిబంధనల ప్రకారం 1500 ఎకరాలకు ఒక లస్కరు ఉండాలి. అనధికార తూముల తొలగింపు, షట్టర్ల నిర్వహణ, కంపచెట్ల తొలగింపు వంటి చిన్నపాటి పనులు నిర్వహిస్తారు. గంద్రాయి నుంచి బండిపాలెం హెడ్ రెగ్యులేటర్ వరకు 38 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ కాల్వపై 20 మంది లస్కర్లు ఉండాల్సి ఉండగా..ప్రస్తుతం ఆరుగురు పనిచేస్తున్నారు. ఇక్కడి నుంచి నందిగామ, చందర్లపాడు మండలాలకు కంచల మేజరు, ఏటూరు మేజర్లు ఉన్నాయి. వీటి ఆయకట్టులో 50 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. ఈ కాల్వల పరిధిలో 33 మంది ఉండాలి. ప్రస్తుతం నలుగురే పనిచేస్తున్నారు. మునేటి కాల్వపై సైతం సరిపడా లస్కర్లు లేనందున కొన్నిచోట్ల షట్టర్లను దొంగలు ఎత్తుకుపోతున్నారు.

మేజర్ కాల్వ పరిధిలో...	ఉండాల్సిన లస్కర్లు	పనిచేస్తున్న వారు
ఏటూరు	26	3
కంచల	7	1
గంద్రాయి -బండిపాలెం	20	6

ఎన్ఎంఆర్ విధానంలో భర్తీకి ప్రతిపాదన

ప్రస్తుతం 53 మంది లస్కర్లకు పది మంది పనిచేస్తున్నారు. ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేయడం లేదు. ఎన్ఎంఆర్ విధానంలో లస్కర్లను నియమించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపించాం. అలా అవకాశం వస్తే సాగునీటి పంపిణీపై పర్యవేక్షణ మెరుగుపడుతుంది.

– అనిల్‌కుమార్, గోపాలరావునాయక్, ఎన్నెస్పీ ఏఈఈలు

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

నందిగామ: నందిగామ ఉపకేంద్రంలో మరమ్మతుల నిమిత్తం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ స్టాలిన్‌కుమార్ తెలిపారు. దీనివల్ల శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నందిగామ పట్టణంలో, చందాపురం, ఐతవరం, అంబారుపేట గ్రామాల్లో కరెంటు ఉండదని వెల్లడించారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: తొర్రగుడిపాడు ఉప కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఈనెల 12న విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ పూర్ణచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పల్లగిరి, సోమవరం, రుద్రవరం, రాఘవాపురం, గోళ్లమూడి, కమ్మవారిపాలెం, మాగల్లు, కొండూరు, రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ, దాములూరు, కొణతమాత్మకూరు గ్రామాల్లో కరెంటు ఉండదని వెల్లడించారు.

కంచికచర్ల, న్యూస్‌టుడే : కంచికచర్ల ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 1 గంట వరకు పేరకలపాడు, గొట్టుముక్కల, కంచికచర్ల గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ దిబ్బయ్య తెలిపారు.

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ తెలిపారు. జగ్గయ్యపేట, అగ్రహారం, ముక్త్యాల, త్రిపురవరం, బూదవాడ గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల వెంట ఉన్న చెట్ల కొమ్మల కొట్టివేత కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పెనుగంచిప్రోలులో సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల సందడి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నుంచి డిప్లొమా కోర్సుల్లో విద్యార్థుల ప్రవేశాలు మొదలయ్యాయి. పాలిసెట్‌లో ర్యాంకుల ప్రకారం సాంకేతికవిద్యాశాఖ ఈనెల 10న విద్యార్థులకు కళాశాలల్లో సీట్లను కేటాయించింది. స్థానిక కళాశాలలో సీసీపీ, ఈసీఈ కోర్సుల్లో విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ధ్రువపత్రాలను ఆయా కోర్సుల అధ్యాపకులు పరిశీలించారు. ఈనెల 15వ తేదీ వరకు కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చని అధ్యాపకులు తెలిపారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి పర్యవేక్షించారు.

గొల్లమూడిలో ఆషాఢ సారె తీసుకొస్తున్న భక్తులు

జగ్గయ్యపేట: ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

శాకంబరిగా పార్వతీమాత

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గోళ్లమూడి శివాలయంలో పార్వతీమాతకు శుక్రవారం మహిళలు సామూహికంగా ఆషాఢ సారె సమర్పించారు. అమ్మవారికి కూరగాయలతో శాకంబరిగా అలంకరణ చేశారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, నూతనవస్త్రాలు సమర్పించారు. అర్చకులు బాలాజీశర్మ, రఘుశర్మ పూజలు చేశారు. కార్యక్రమంలో శివాలయ ఛైర్మన్ చావా అర్జునరావు, స్థానిక తెదేపా నాయకులు బత్తిన రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. లింగాలపాడులో పురాతన ప్రాశస్త్యం ఉన్న లక్ష్మీపేరంటాలు అమ్మవారికి మహిళలు ఆషాఢ సారె సమర్పించారు. లింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాల నుంచి మేళతాళాలతో సారె తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. పోడపాటి వంశం సమృద్ధిగా ఉండాలని పూజలు చేశారు.

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పెద్ద శివాలయంలో పార్వతీ అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా శ్రీశాకంబరి ఉత్సవం, అమ్మవారికి సారె సమర్పణ శుక్రవారం వైభవంగా నిర్వహించారు. శ్రీచంద్రమౌళీశ్వర స్వామికి అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీగురుదత్తాత్రేయస్వామికి దత్తహోమం ఆర్యవైశ్య ప్రముఖులు మొరిశెట్టి రంగారావు దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. శ్రీకృష్ణమందిరంలో సౌందర్యలహరి సామూహిక పారాయణం దేవస్థానం ఈఓ ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని గాయత్రినగర్‌లో శ్రీవేదమాతశ్రీ గాయత్రి అమ్మవారికి దేవస్థానంలో శాకంబరి ఉత్సవం నిర్వహించారు.

దేవాలయం వార్షికోత్సవాలు ప్రారంభం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాతకంచల గ్రామంలో పల్నాటి వీరుల అంకమ్మ, లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయాల తృతీయ వార్షికోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా రామిరెడ్డి వంశీయులు కొలుపు ఉత్సవం చేశారు. లక్ష్మీచెన్నకేశవస్వామి కొణతాలకు మునేటి జలాల్లో అభిషేకం చేసి మేళతాళాలతో ఊరేగింపుగా దేవాలయానికి తీసుకొచ్చారు. పుట్టమ్మబావి వద్ద వీటికి హారతులిచ్చారు. కోలాట నృత్యాలతో సందడిగా గ్రామోత్సవం చేశారు. ఈనెల 13 వరకు గ్రామంలో ఉత్సవాలు కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల నిర్వాహకులు రామిరెడ్డి సుబ్బారావు, రామిరెడ్డి శ్రీనివాసరావు, వీరామవయ్య, రామిరెడ్డి కొండ, వీరబాబు, ఎంపీటీసీ సభ్యుడు సీతయ్య పాల్గొన్నారు.

మునేటిలో చెన్నకేశవస్వామి కొణతాలను ఊరేగిస్తున్న భక్తులు

తిరుపతమ్మను దర్శించుకున్న నాగబాలాజీ మహారాజ్ స్వామీజీ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: గంపలగూడెం మండలం తోటమూలకు చెందిన స్వామి వేదానంద సరస్వతి దిగంబర నాగబాలాజీ మహారాజ్ స్వామీజీ శుక్రవారం పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజలు చేయించారు. అనంతరం వేదపండితులతో ఆశీర్వచనాలు అందించారు.

నాగబాలాజీ మహారాజ్ స్వామిని సత్కరిస్తున్న ఆలయ అధికారులు

కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

నందిగామలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సుబ్రహ్మణ్య బోస్ తదితరులు

చంద్రన్న పాలనలో ప్రగతి పరుగు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని 5వ వార్డు వైఎస్ఆర్ కాలనీలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని, రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రంలో ప్రగతి పరుగు పెడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చందర్లపాడు: తోటరావులపాడులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని తెదేపా నాయకులు శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జేవీ శ్రీనివాసరావు, కమతం సైదారావు, బోజెడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మునగచర్ల గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, సర్పంచి పంగులూరి నరసింహారావు, నాయకులు గద్దె సురేష్, కొల్లూరు నాగేశ్వరరావు, పెమ్మసాని ఆశోక్, సజ్జల రాంబాబు, ఎస్.నాగేశ్వరరావు, చంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు సుబ్రహ్మణ్యం బోస్ తెలిపారు. నందిగామలోని తొమ్మిది, పది వార్డుల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారితో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

మునేరు జలాల కలుషితానికి చెక్

తిరుపతమ్మ దేవాలయంలో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు చర్యలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవాలయానికి మరో అదనపు హంగు సమకూరబోతోంది. మురుగునీటిని శుద్ధ జలంగా మార్చేందుకు దేవాలయం వద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. ఈ కేంద్రం ఏర్పాటుతో మునేరులో మురుగు పారుదలకు చెక్ పడనుంది.

రోజుకు 90 వేల లీటర్ల వినియోగం

తిరుపతమ్మ దేవాలయం భక్తులతో నిత్యం రద్దీగా ఉంటుంది. సగటున ఏడాదికి 50 లక్షల మంది అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు ఇక్కడే స్నానాలు చేయడం, తలనీలాలు ఇచ్చి, పొంగళ్లు చేసి అమ్మవారికి సమర్పిస్తుంటారు. కేశఖండనశాల, అన్నదానం, టాయిలెట్స్ బ్లాక్, ఆలయం, అధికారుల కార్యాలయం మొత్తంగా రోజుకు 90 వేల లీటర్ల నీటిని వివిధ రకాలుగా వినియోగిస్తున్నారు.

మురుగు రాకుండా..

కలుషితం కాకుండా

దేవాలయం చెంత భక్తులు వినియోగించిన నీరంతా మురుగుగా మారి పక్కనే ఉన్న మునేరులో కలుస్తోంది. ఆ నీటిలోనే కొందరు భక్తులు పుణ్యస్నానాలు చేస్తూ అవస్థలు పడుతున్నారు.

దేవాలయానికి చెందిన మురుగంతా మునేరులో ఇలా కలుస్తూ..

భారీగా మురుగు చేరడంతో మునేరులో పలుచోట్ల మురుగునీటి తటాకాలు ఏర్పడి పందులకు ఆవాసాలుగా మారాయి. వాటిలో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఈ సమస్యపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం ఏర్పాటు చేయబోతున్న ప్లాంట్ ద్వారా మునేరులో మురుగుకు చెక్ పడనుందని ఆలయ అధికారులు చెబుతున్నారు.

రెండు భాగాలుగా ప్లాంట్లు ఏర్పాటు

దేవాలయం వద్ద కేశఖండనశాల, టాయిలెట్స్ బ్లాక్, అన్నదానం, భక్తుల విశ్రాంతి మందిరాలు ఉన్న ప్రదేశంలో ఒకటి, దేవస్థానం సత్రాలు, కార్యాలయం వద్ద మరో ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళికలు వేశారు. అధికారులు తయారుచేసిన ప్రతిపాదనల మేరకు రెండు ప్లాంట్లలో కలిపి రోజుకు 90 వేల లీటర్ల నీటిని శుద్ధి చేయడం ద్వారా 40 వేల లీటర్ల శుద్ధ జలం ఉత్పత్తి కానుంది. ప్లాంట్ల ఏర్పాటుకు రూ.45 లక్షలతో అంచనాలు తయారుచేశారు. ప్లాంట్‌లో శుద్ధి చేసిన నీటిని తాగునీటికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తారు.

ఈ ప్లాంట్లతో ప్రయోజనాలు

దేవస్థానం నుంచి వెలువడే మురుగును అడ్డుకోవడం ద్వారా పక్కనే ఉన్న మునేరు జలాలు స్వచ్ఛంగా ఉంటాయి. అక్కడ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు. ప్లాంట్ల నుంచి వచ్చిన శుద్ధ జలాన్ని తిరిగి వినియోగించడం వల్ల భూగర్భ జలాలకు మేలు జరుగుతోంది.

– కిశోర్‌కుమార్, దేవస్థానం ఈవో, రమాదేవి, దేవస్థానం ఈఈ

సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలు అవసరం

నందిగామ: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో కె. బాలకృష్ణ కోరారు. నందిగామలోని ఐదు, 8 సచివాలయాల పరిధిలో శుక్రవారం డ్రైడే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, తహసీల్దార్ సురేష్‌బాబులతో కలిసి ఆర్డీవో ఆయా వార్డుల్లో ఇళ్లకు వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో ఆర్డీవో బాలకృష్ణ, ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి, కమిషనర్ లోవరాజు

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే : అల్లూరు గ్రామంలో డెంగీ మాసోత్సవంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ప్రదర్శన చేపట్టారు. మండల తహసీల్దారు పి.రవికుమార్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో బి.రవి, అల్లూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ రవికిరణ్, వైద్య సిబ్బందితో కలిసి డెంగీ, మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: లింగాలపాడు గ్రామంలో డ్రై డే..డ్రై డే కార్యక్రమాన్ని ఎంపీడీవో పి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ గౌతమి, ఎంపీహెచ్ఈవో భిక్షాలు, ఆరోగ్య పర్యవేక్షకులు నాగేశ్వరరావు, సరోజని, ఏఎన్ఎం విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సీతారామిరెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కంచికచర్లలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

కంచికచర్ల, న్యూస్‌టుడే : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ మాధవి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం, డెంగీ వ్యతిరేక మాసోత్సవాలను పురస్కరించుకొని కంచికచర్లలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

నందిగామ గ్రామీణం: మండలంలోని లింగాలపాడు గ్రామంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

వీరులపాడు, న్యూస్‌టుడే: అల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జుజ్జూరు గ్రామంలో శుక్రవారం 'ఫ్లోరోసిస్ కమ్యూనిటీ సర్వే' నిర్వహించారు. ఎంపీపీ పాఠశాలలో 65 మంది విద్యార్థులకు దంత, ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు.

గ్రావెల్, ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి

నందిగామ: డివిజన్ పరిధిలో గ్రావెల్, ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కె.బాలకృష్ణ ఆదేశించారు. ఈమేరకు నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పోలీస్ అధికారులు, తహసీల్దార్లకు శుక్రవారం ఉత్తర్వులు పంపారు. గ్రావెల్, ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్టు పత్రికల్లో కథనాలు వస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నిఘా ఏర్పాటు చేయాలన్నారు.

WANTED

నందిగామ - జగ్గయ్యపేట పరిసర ప్రాంతాలలో ARKA SOLAR POWER రూఫ్ టాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. అర్హత: మినిమం డిగ్రీ

Cont: 63035 21185

ఆమోదయోగ్యమైన రాజీతో న్యాయం

నందిగామ, న్యూస్‌టుడే: ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రాజీతో న్యాయం జరుగుతుందని స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ రియాజ్ తెలిపారు. నందిగామలోని కోర్టుల ప్రాంగణంలో స్థానిక 16వ జిల్లా అదనపు న్యాయమూర్తి, కోర్టు న్యాయాధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం మీడియేషన్ సెంటరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి రియాజ్ పాల్గొన్నారు. అనంతరం కక్షిదారులకు రాజీపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరువర్గాల మధ్య, కక్షిదారుల మధ్య అగాధాన్ని తొలగించేలా రాజీ ఉండాలని చెప్పారు. దీని వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించాలని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, న్యాయవాదులు కన్నెకంటి జీవరత్నం, స్టాలిన్ బాబు, వేల్పుల కిషోర్, దారెల్లి అరుణ్‌కుమార్, షేక్ ఆజాద్, కోయ దివ్య, షేక్ దాదా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


పత్రాలు పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి షేక్ రియాజ్

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

పరిటాల(కంచికచర్ల), న్యూస్‌టుడే : పరిటాల సమీపంలోని కంకర క్వారీ యజమానులు ఆక్రమించి రహదారిని నిర్మించడంతో ఆనవాలు కోల్పోయిన ఎన్నెస్పీ కాలువను శుక్రవారం అధికారులు పరిశీలించారు. ఆక్రమణలకు గురైన కాచేటి వాగులో ఈనెల 10న ఆక్రమణలు తొలగించిన అధికారులు, రెండో రోజు ఎన్నెస్పీ కాల్వ పరిధిని నిర్ధారించి ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎన్నెస్పీ, మైనర్ ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఏపీపీటీడీ ఉద్యోగుల సంఘ ఆవిర్భావ దినోత్సవం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ పీటీడీ ఉద్యోగుల సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట ఆర్టీసీ డిపో వద్ద ఉన్న యూనియన్ కార్యాలయంలో శుక్రవారం కేకు కోసి వేడుకలు నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాస్, ఎస్కే హిమామ్, ఆనంద్, చిలకా నాగేశ్వరరావు, నంబూరి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

తానాలో కంచికచర్ల, వీరులపాడు వాసులు

కంచికచర్ల: అమెరికాలోని ప్రతిష్ఠాత్మక ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా)లో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన వెంకట్ కోగంటి, వీరులపాడు మండలం గోకరాజుపల్లి గ్రామానికి చెందిన నాగా పంచుమర్తి(నాగమల్లేశ్వరరావు)లు గెలుపొందారు. వెంకట్ కోగంటి, నాగా పంచుమర్తి ఇరువురూ తానాలో మొదటి నుంచి కీలకంగా వ్యవహరిస్తున్నారు. కొవిడ్ సమయంలో తానా సహకారంతో రాష్ట్రంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలో చురుకైన పాత్ర పోషించారు. వెంకట్ కోగంటి 2025 -29 సంవత్సరాలకు తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్‌గా ఎన్నిక కాగా, నాగా పంచుమర్తి 2025-27 సంవత్సరాలకు తానా స్పెషల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్‌గా గెలుపొందారు. నందిగామ నియోజకవర్గంలోని రెండు మండలాలకు చెందిన వీరిరువురూ ప్రతిష్ఠాత్మక తానాలో చోటు సంపాదించడంపై ఈ ప్రాంత ప్రముఖులు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వెంకట్ కోగంటి

నాగా పంచుమర్తి

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు, NTR జిల్లా, కంచికచర్ల మండలం, పరిటాల శివారు, నక్కలంపేట, డోర్ నెం. 6-193/1 కాపురస్తుడు కంఠంనేని విజయభాస్కర్ గారి కుమారుడు కంఠంనేని విద్యాధర్ గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మంది ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా... ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా ఆస్తి డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, ఎన్.కొత్తపల్లి పోస్టు, గచ్చకాయల పోర గ్రామ కాపురస్తుడు ఓలేటి భాగిర్తి గారి కుమారుడు ఓలేటి సత్యనారాయణ గారికి దస్తావేజు నెంబర్. 116/2010 SRO కంచికచర్ల ద్వారా చెందినదై యున్నది. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని ఓలేటి సత్యనారాయణ గారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నా క్లయింటు ఒప్పందం చేసుకొనియున్నారు. సదరు షెడ్యూలు ఆస్తిని గురించి ఎవరికైననూ ఎటువంటి క్లయిములు, బాకీలు, అగ్రిమెంట్స్, తనఖాలు, కోర్టు జప్తులు, కోర్టు ఇన్‌జంక్షన్‌లు, లీజులు, వారసత్వపు తగాదాలు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 15 రోజుల లోపుగా యీ దిగువ తెల్పిన అడ్రసుకు లిఖితపూర్వకముగా రిజిస్టర్ పోస్టు ద్వారా తెలియపర్చవలెను. లేనియెడల సదరు షెడ్యూలు ఆస్తి నిర్వివాదమైన ఆస్తిగా భావించి నా క్లయింటు క్రయధనం చెల్లించి రిజిస్టర్ దస్తావేజు పొందుదురనియూ దర్మిలా వచ్చు ఎలాంటి క్లయిములు నా క్లయింటును బైండ్ చేయజాలవనియూ తెలియజేయడమైనది.

షెడ్యూలు:- NTR జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా కంచికచర్ల గ్రామ పంచాయతీ ఏరియాలోని కంచికచర్ల గ్రామం తాలూకు డి.నెం. 654/3రు దాఖలా య॥ 2.76 సెంట్లు మింజుమలె య॥ 1.48 సెంట్లు లోని ప్లాట్ నెం. 72రు దాఖలా చ॥గ॥ 200లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు:** 33 అడుగులు వెడల్పు గల రోడ్డు హద్దు - అ: 34.0లు, **దక్షిణం:** ప్లాట్ నెం. 71రు దాఖలా స్థలము హద్దు - అ: 53.0లు, **పడమర:** ప్లాట్ నెం. 78రు దాఖలా స్థలము హద్దు - అ: 34.0లు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 73రు దాఖలా స్థలము హద్దు - అ: 53.0లు.

తుంగల తాండవకృష్ణ, B.Com., B.L.
అడ్వకేట్
అవనిగడ్డ - 521 121. ఫోన్: 98488 75646
అవనిగడ్డ, ది. 11-07-2025

అర్ధ నగ్న ప్రదర్శన చేస్తున్న కార్మికులు

ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

నందిగామ, న్యూస్ టుడే: తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఇంజినీరింగ్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద నుంచి శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే శనివారం అర్ధరాత్రి నుంచి కార్మికులు సమ్మె చేస్తారని హెచ్చరించారు. ఇంజినీరింగ్ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బచ్చలకూర లాజర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సైదా, పరిమి రవి, బ్రహ్మం, శ్రావణ్‌కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంగ్లాండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడేందుకు వెళ్తున్న జగ్గయ్యపేట క్రీడాకారులు వరుణ్‌సాత్విక్, రాజేష్‌లను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు వీసా, పాస్‌పోర్టులు అందించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతో మంది క్రికెట్ క్రీడాకారులను తయారుచేసిన కోచ్ రాజేంద్రను ప్రత్యేకంగా అభినందించారు. పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు రాజేష్‌కు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కుమారుడు శ్రీరాం కృష్ణపవన్ రూ.10 వేలు ప్రోత్సాహకంగా అందించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

బడి బయటి విద్యార్థుల గుర్తింపు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: బడికి రాకుండా బయట తిరుగుతున్న పలువురు విద్యార్థులను ఎంఈవో రవీంద్ర గుర్తించి బడికి పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎంఈవో రవీంద్ర, సీఆర్‌పీలు.. తిరుపతమ్మ ఆలయం వద్ద శుక్రవారం పరిశీలన చేయగా దుకాణాల్లో పనులు చేస్తున్న నలుగురు కేవీఆర్ జడ్పీ హైస్కూల్ విద్యార్థులను గుర్తించి ప్రశ్నించారు. వారి తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడారు. ప్రతిరోజూ బడికి రాకుంటే తల్లికి వందనం రాదని హెచ్చరించారు. ఆలయం వద్ద భిక్షాటన చేస్తున్న మక్కపేటకు చెందిన ఇద్దరు బాలికలను గుర్తించి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడారు. ఆలయం వద్ద దుకాణాల్లో పనులు చేసేవారిని, భిక్షాటన చేసే విద్యార్థులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆలయ హోంగార్డులకు సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు గోపాలరావు, బాబు, సాంబశివరావు, గిరి పాల్గొన్నారు.

విజయవాడ పశ్చిమ

యాసిడ్ గోదాములకు సీలు

విజయవాడ నగరపాలక సంస్థ: విద్యాధరపురం లక్ష్మీనగర్‌లో అనుమతి లేకుండా నివాస ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న యాసిడ్ గోదాములను నగరపాలకసంస్థ అధికారులు గుర్తించి శుక్రవారం సీళ్లు వేశారు. డీఅండ్‌వో ట్రేడ్ లైసెన్సు, ఇతర ఎటువంటి అనుమతులు పొందకుండా అక్రమంగా నిర్వహిస్తున్న గోదాముల కారణంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. స్పందించిన అధికారులు వాటికి సీళ్లు వేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో అనుమతులు పొందకుండా యాసిడ్ గోదాములు నిర్వహించడం చట్టవిరుద్ధమన్నారు. వాటి నిర్వాహకులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎల్‌వోసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వీలుగా ఎల్‌వోసీ పత్రాన్ని పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. హృద్రోగంతో బాధపడుతున్న 48వ డివిజన్ వాగుసెంటర్‌కు చెందిన అమర చైతన్యకు రూ.8లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాన్ని కార్యాలయంలో శుక్రవారం అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? చిట్టినగర్ నైజాంగేటు ప్రాంతంలో రాత్రుల్లో మందుబాబులు గలాటా పడుతున్నారు. -**సూర్యప్రకాష్** ✔ పరిశీలించి నిఘా ఏర్పాటు చేస్తాం. -**చినకొండలరావు, సీఐ, 2వ పట్టణ పోలీసు స్టేషన్**
? బ్రాహ్మణవీధి, సామారంగం చౌకీ ప్రాంతంలో రాత్రుల్లో వాహనదొంగలు అధికమయ్యాయి. -**సంతోష్‌కుమార్, స్థానికుడు** ✔ పూర్తిస్థాయిలో నిఘా ఉంది. అట్టి వాహనదారులు స్టేషన్‌లో పిర్యాదు చేయాలి. -**గురుప్రకాష్, సీఐ, 1వ పట్టణ పోలీసు స్టేషన్**
? భవానీపురం ఐరన్‌యార్డులో కాలువలో పూడిక పేరుకుపోయింది. -**ప్రసాద్‌రావు, స్థానికుడు** ✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. -**బ్రహ్మయ్య, స్థానిక శానిటరీ అధికారి** ? టేనర్‌పేట అడ్డరోడ్డులో కుక్కల స్వైర విహారం అధికంగా ఉంది. -**విఘ్నేష్, స్థానికుడు** ✔ పరిశీలించి వాటిని పడతాం. -**సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ అధికారి** ? భవానీపురం శివాలయం వీధిలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోంది. -**సుష్మా, స్థానికురాలు** ✔ మంచినీటి పైపులైన్లు లీకేజీ ఉండేమో పరిశీలిస్తాం. -**రామకృష్ణ, ఏఈ, మంచినీటి విభాగం** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

స్పందనకు వందనం

✦ భవానీపురం నులకపేట లారీస్టాండ్ ఆవరణలో చెత్త పేరుకుపోయిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై శుక్రవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుధ్య అధికారులు కార్మికులతో చెత్త తరలించారు. ✦ కామకోటినగర్ ఐదోలైన్‌లో కాలువలో పూడిక పేరుకుపోయిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ✦ కబేళా ప్రాంతంలో రెండురోజులుగా రంగుమారిన నీరు సరఫరా అవుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన మంచినీటి విభాగం అధికారులు నీటి సరఫరా చేశారు. ✦ సామారంగం చౌకీలో కుక్కల స్వైర విహారం అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టారు. – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

అంతన్నారు.. ఇంతన్నారు.. అప్పుడే వదిలేశారు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరంలో ఈ-వ్యర్థాల సేకరణను అధికారులు అటకెక్కించారు. వార్డు సచివాలయ పరిధిలోనూ ఇందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించినా.. నేటికీ అందుబాటులోకి రాలేదు. నిత్యం ఉత్పత్తయ్యే టన్నుల కొద్దీ ఎలక్ట్రానిక్ వస్తువుల్లో ఎక్కువ భాగం చెత్త, వ్యర్థాల్లో కలిసిపోతుండగా, కొంత పాత సామాన్ల దుకాణాలకు చేరుతున్నాయి.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని ఈ ఏడాది ఏప్రిల్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్ర, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. ఆ సమయంలో ఒక్కరోజులోనే ప్రజలు తమ ఇళ్లల్లో పనిచేయని ఎలక్ట్రానిక్ వస్తువులను పెద్దసంఖ్యలో తెచ్చి అధికారులకు అందించారు. ఆపై వాటిని తీసుకెళ్లి ఎక్సెల్ ప్లాంటు ప్రాంగణంలో పడేశారు. 64 డివిజన్లలోనూ ఈ-వ్యర్థాల సేకరణ చేయాలని నిర్ణయించినా అది జరగనే లేదు. అప్పట్లో తెరిచిన ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లు కొద్దిరోజులు పనిచేసినా, ఆపై తెరవడం లేదు.

తెరచుకోని ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్

సిబ్బంది తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం 180 సీఎన్‌జీ వాహనాల ద్వారా చెత్త సేకరిస్తున్నారు. వీటిల్లో చెత్తతోపాటు ఈ-ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరించేందుకు ఏర్పాట్లున్నాయి. ఒక్కొక్క వాహనం ద్వారా తడిపొడి చెత్త ట్రిప్పునకు 750 కిలోల చొప్పున, ప్రమాదకర, ఎలక్ట్రానిక్ వస్తువులు 5-7 కిలోల వరకు సేకరించి తరలించే అవకాశం ఉంది. అయితే ఈ-వ్యర్థాల సేకరణపై పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నారు. దీంతో పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింట ఈ-వ్యర్థాలను సేకరించుకుని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.

నిత్యం 700 కిలోలు.. నగరంలో నిత్యం 700 కిలోలు ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించకుండా పారేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీటిని బహిరంగ ప్రాంతాల్లో పడేయడం వల్ల ఇందులోని పదార్థాలు రసాయనాలుగా మారి భూమి, నీరు, గాలిలో కలవడంతో తీవ్ర కాలుష్యం ఏర్పడుతుంది. ఫలితంగా ప్రజలు క్యాన్సర్, గుండెజబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది.

ఆదాయంగా మార్చుకోవచ్చు.. ఈ-వ్యర్థాల రీసైక్లింగ్‌తో వాటిల్లోని మినరల్స్, కెమికల్స్ ఉత్పత్తుల వల్ల స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరే వీలుంది. మరీ ముఖ్యంగా పాడైపోయిన కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఫ్యాక్స్ యంత్రాలు, ఫోన్లు, ఛార్జర్లు, మైక్రోవేవ్‌లు, ఎలక్ట్రానిక్ కుక్కర్లు, టెలివిజన్లు, డీవీడీ ప్లేయర్లు, రిమోట్ కంట్రోల్స్, స్టీరియోలు, టేప్ రికార్డర్లు, ఏసీలు, వాషింగ్ మిషన్లు, ఫ్యాన్లు, పాతమోటార్లు, కరెంట్ వైర్లు, మోటర్ హీటర్ల రీసైక్లింగ్ ద్వారా ఆదాయంతోపాటు కాలుష్యాన్ని నివారించే అవకాశం ఉంది.

దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు శుక్రవారం భారీగా మహిళా బృందాలు ఆషాఢ సారెను సమర్పించాయి. పూలు, పండ్లు, కుంకుమ, పసుపు, పొంగళ్లు, పట్టువస్త్రాలతో మహిళా బృందాలు సంప్రదాయ పద్ధతిలో సారెను తీసుకువచ్చారు. సాధారణ భక్తులతో పాటు సారె బృందాలు పెద్ద సంఖ్యలో రావడంతో ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భవానీపురం, గవర్నరుపేట, సత్యనారాయణపురం, మంగళగిరి, గుంటూరు ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారు. మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో దుర్గమ్మ ఉత్సవమూర్తి ఎదుట లాంఛనంగా సారెను మహిళలు అందజేశారు. వేదపండితులు వారికి సామూహిక ఆశీర్వచనం చేశారు. ఈ వివరాలను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయాలని ఈవో శీనానాయక్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

దుర్గగుడి అంతరాలయ ప్రాంగణంలో మహిళల సందడి

మల్లికార్జున మహామండపంలో దుర్గమ్మ ఉత్సవమూర్తి వద్ద మహిళల పూజలు

జగన్మాత సేవలో మంత్రి కొల్లు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను శుక్రవారం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దంపతులు ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని సారెతోపాటు వెండి పాత్ర, పట్టువస్త్రాలు అందజేశారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వారికి విరాళం రశీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

మంత్రి కొల్లు రవీంద్ర దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

చౌక బియ్యం పక్కదారి పడితే చర్యలు

గొల్లపూడి, విద్యాధరపురం, న్యూస్‌టుడే: పేద ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ ఫుడ్ కమిషన్ సభ్యురాలు జి.దేవి పేర్కొన్నారు. గొల్లపూడి వ్యవసాయ మార్కెట్‌యార్డులోని ఎంఎల్ఎస్ పాయింటు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొందరు కార్డుదారుల నుంచి బియ్యాన్ని సేకరించి విదేశాలకు తరలిస్తున్నారని తెలిపారు. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్‌వో పాపారావు, ఏఎస్‌వోలు వి.శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. రామరాజ్యనగర్‌లోని అంగన్ వాడీ కేంద్రాలు, చిట్టినగర్ ఫ్రైజర్‌పేటలోని రేషన్ దుకాణం, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.

గొల్లపూడిలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యురాలు దేవి, అధికారులు

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని శాసన మండలి మాజీ సభ్యుడు బుద్ధావెంకన్న పేర్కొన్నారు. భవానీపురం 40వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధావెంకన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పథకాల గురించి వివరించారు. తెదేపా డివిజన్ అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, మాజీ కార్పొరేటర్ నారాయణ స్వామి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

భవానీపురంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న బుద్ధావెంకన్న

అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలు అందజేస్తున్న తెదేపా నేతలు

విజయవాడ వన్‌టౌన్, విద్యాధరపురం, న్యూస్‌టుడే: ప్రజల ఆశీస్సులే కూటమి ప్రభుత్వానికి శ్రీరామరక్షని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా అన్నారు. 51వ డివిజన్ కొత్తపేట కొండప్రాంతంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెదేపా సీనియర్ నాయకుడు సుకాశి కిరణ్, సంతలు సారథ్యంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టిన సంక్షేమం వివరాలను వివరించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు చిట్టిబాబు, కుంచం దుర్గారావు, జెబర రవి, ఈ.నాగేశ్వరరావు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు. ✦ లేబర్‌కాలనీలో క్యార్లర్ పునర్నిర్మాణానికి కృషి చేస్తామని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 44వ డివిజన్‌లో తెదేపా నాయకులతో కలిసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు వల్లభనేని ప్రసన్న లక్ష్మి, మైలవరపు దుర్గారావు, శ్రీనివాసరావు, గణేష్, మోహన్‌రావు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గుంటూరు నవభారత్ నగర్‌కు చెందిన ఆళ్ల శివారెడ్డి దంపతులు రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కాల్వానాయక్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత ఆళ్ల శివారెడ్డి దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కాల్వానాయక్

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని విధిగా పాటించాలని, అప్పుడే అనారోగ్య సమస్యలన్నీ దూరం అవుతాయని నగరంలోని పలు ప్రాంతాలలోని ప్రజలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సూచించారు. నగరంలోని పాతబస్తీ కొత్తపేట, వించిపేట, జక్కంపూడి ప్రాంతాలలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో లార్వా పరిశీలన, నీటి తొట్టేల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. లార్వా ఏర్పడితే దోమల వలన వచ్చే వ్యాధులను ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డా.వంశీ లాల్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

లార్వాను పరిశీలిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

అవగాహనతోనే క్షయ నివారణ

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: టీబీ ముక్త్ అభియాన్ ద్వారా ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉంటే నివారణ సులభతరం అవుతుందని వైద్యాధికారి డా.మనోజ్ఞ అన్నారు. పాతరాజరాజేశ్వరీపేటలో 222వ వార్డు సచివాలయం పరిధిలో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. పలువురికి సీవై టీబీ పరీక్షను నిర్వహించారు. ఈపరీక్ష ద్వారా టీబీ ఉంటే బయటపడుతుందని, తద్వారా దానిని నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో హెచ్‌వీ లలితకుమారి, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. టీబీ వ్యాధి లక్షణాలు కలిగిన గోడపత్రికను ఆవిష్కరించారు.

స్థాయీ సంఘం సభ్యులుగా ఆరుగురి ఎన్నిక

విజయవాడ నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నూతన సభ్యులుగా ఆరుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థాయీ సంఘం నూతన కమిటీ సభ్యుల ఎన్నికకు అధికారులు చర్యలు చేపట్టగా, వైకాపా ఎంపిక చేసిన కార్పొరేటర్లు మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. విపక్షాలకు తగిన సంఖ్యాబలం లేకపోవడంతో ఆ పార్టీల నుంచి ఎవరూ నామినేషన్లు వేయలేదు. దీంతో నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత వైకాపా నుంచి ఆరుగురు స్థాయీ సంఘం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి.చంద్రశేఖర్ శుక్రవారం సాయంత్రం వెల్లడించారు.

ఎన్నికైనవారు.. 62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూరు జయలక్ష్మి, 1వ డివిజన్ కార్పొరేటర్ ఉద్దంటి సునీత, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల నరసకుమారి, 19వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రెహానా నాషిద్, 55వ డివిజన్ కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రహమతున్నీసా.

అప్రమత్తతతో అగ్నిప్రమాదాల నివారణ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని వస్త్ర దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల నిర్వాహకులు అగ్నిప్రమాదాల నివారణపై మరింత అవగాహన పెంచుకోవాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు తెలిపారు. బందరురోడ్డులోని పలు వస్త్రదుకాణాలు, మాల్స్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, అగ్నిప్రమాదాల నివారణ పరికరాల పనితీరును పరిశీలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఆర్టీసీ ఉద్యోగులకు ఈయూ అండ

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఈయూ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు అన్నారు. ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ డిపో వద్ద ఈయూ 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని బాణాసంచా కాల్చుతూ, స్వీట్లు పంచుకుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీజేఏసీ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొని జెండా ఎగురవేశారు. అనంతరం ఈయూ రాష్ట్ర నాయకులతో కలసి కేకు కోశారు. అనంతరం మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ఈయు డిమాండ్ మేరకే గత ప్రభుత్వం ప్రభుత్వంలో విలీనం చేసిందన్నారు. విలీనం వలన ఆర్టీసీ ఉద్యోగులు కొన్ని రకాల రాయితీలను కోల్పోయారని తిరిగి వాటిని సాధించేందుకు ప్రస్తుతం సీఎం కార్యదర్శికి వినతి పత్రం అందించామని ముఖ్యమంత్రి దృష్టికి తీసువెళ్లి సమస్యను పరిష్కరించేందుక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈయూ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, ఏపీజేఏసీ అమరావతి నాయకులు, పోలీసు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనుకుల శ్రీనివాసరావు, మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి. నాగేశ్వరరావు, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు, ఇంజనీరింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఏపీజేఏసీ అమరావతి స్టేట్ ఉమెన్ ఛైర్‌పర్సన్ పారే లక్ష్మి, జనరల్ సెక్రటరీ పొన్నూరు విజలక్ష్మి, క్యాపిటల్ సిటీ ఛైర్మన్ రవిప్రసాద్, ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి బాజీ తదితరులు ఏపీ జేఏసీ నుంచి పాల్గొన్నారు. ఈయూ రాష్ట్ర నాయకులు ఎండీ ప్రసాద్, ఎండీ సిద్ధిక్, టీవీ భవాని, మందపాటి శంకరరావు, చక్రవర్తి, యస్‌కె మోహిద్దీన్, ఎస్ఎస్ నారాయణ, జీఎస్ నారాయణ, జోనల్ కార్యదర్శి వై శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి యస్ కె సాగర్, బాబు, రాధాకృష్ణ అధిక సంఖ్యలో ఈయు ఉద్యోగులు పాల్గొన్నారు.

విజయవాడ డిపో వద్ద కేకు కోస్తున్న ఎంప్లాయిస్‌యూనియన్ రాష్ట్ర నాయకులు దామోదరరావు, వెంకటేశ్వర్లు, ఈయూ రాష్ట్ర నాయకులు

నిరుద్యోగం తగ్గించేందుకే కార్యశాలలు

మాట్లాడుతున్న 17వ ఆంధ్ర బెటాలియన్ ట్రైనింగ్ జేసీవో సుబేదార్ భూపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఎన్‌సీసీ అధికారి విజయ్‌కుమార్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి కౌశల్ విశాల్ యోజన పథకాన్ని యువత వినియోగించుకోవాలని 17వ ఆంధ్ర బెటాలియన్ ట్రైనింగ్ జేసీవో సుబేదార్ భూపాల్ రెడ్డి అన్నారు. కేబీఎన్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన 'ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ కౌశల్ సమృద్ధి ఔర్ రోజ్‌గార్' అంశంపై వర్కుషాప్ నిర్వహించారు. ఈసందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ రేటు 6.2శాతం కన్నా ఎక్కువ ఉందని, దీనిని తగ్గించేందుకే వర్కుషాపులు నిర్వహించి విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఎన్‌సీసీ అధికారి విజయకుమార్, లెఫ్టినెంట్ కల్నల్ బీసీపాండే, హవాల్దార్ చంద్రమోహన్, కంప్యూటర్ విభాగాధిపతి రవీంద్ర పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కబేళా ఉప కేంద్రం పరిధిలో మరమ్మతుల కోసం ఈనెల 12న విద్యుత్తు సరఫరాను ఉదయం 8.30 గంటల నుంచి 11 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజినీర్ రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాధరపురం ఫీడరు, లైన్ల మరమ్మతులు కారణంగా బాలాజీనగర్ కాలనీ, లక్ష్మీనగర్, మోడరన్ మ్యాక్స్ ఏరియా చెరువు సెంటరు, మర్రిచెట్టు సెంటరు, సాయి బాబా గుడి ప్రాంతంలో సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీ అమ్మాహోటల్ ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీసీపీడీసీఎల్ ఈఈ పి.రవీంద్రబాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పాతబస్తీలోని విన్నకోట వారి వీధి, సింగరాజువారి వీధి, కాటూరివారి వీధి, పూలబావి వీధి, హిందూ హైస్కూల్, యూటీఐ బ్యాంక్, సుబ్బరామయ్య వారి వీధి, చేపలమార్కెట్, రిలయన్స్ ఫ్రెష్, అంగడాల వారి వీధి, కాటంరాజు వారి వీధి, రమణయ్య కూల్‌డ్రింక్స్ ప్రాంతాలలోని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా భవానీపురం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం రెండు గంటల పాటు సరఫరా నిలిపేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. టీచర్స్‌కాలనీ, అప్పాబజారురోడ్డు, ఇందిరాప్రియదర్శినికాలనీ, దర్గా స్థలాలు, హెచ్‌బీకాలనీ, తదితర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

ఉర్దూ అధ్యాపకులను కేటాయించాలని వినతి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఎస్‌ఆర్ ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఉర్దూ సెక్షన్‌కు శాశ్వత అధ్యాపకులను కేటాయించాలని తెదేపా మైనార్టీ విభాగం నాయకులు అబ్దుల్ ఖాదర్ శుక్రవారం వినతి పత్రాన్ని ఉన్నత విద్యా శాఖ కమిషనర్ భరత్ గుప్తాకు సమర్పించారు. ఎంపీ కేశినేని శివనాథ్ సిఫార్సుతో వినతి పత్రాన్ని అధికారులు స్వీకరించారు. ఈసందర్భంగా ఖాదర్ మాట్లాడుతూ నగరంలో ఏకైక ప్రభుత్వ కళాశాలలో ఉర్దూ విభాగానికి సరైన అధ్యపకులను నియమించాల్సిన అవసరాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థినుల ఆర్థిక దుస్థితిని దృష్టిలో ఉంచుకొని కళాశాలలో ఉర్దూ విభాగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.



ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నారాయణగుప్తాకు వినతి పత్రం అందజేస్తున్న తెదేపా మైనార్టీ విభాగం నాయకులు ఖాదర్

చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి మృతి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కృష్ణానదిలో చేపలు పట్టేందుకు వెళ్లిన చింతా రాంబాబు(52) ప్రమాద వశాత్తు పడిపోయి మృతి చెందిన ఘటనపై వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం కేసును నమోదు చేశారు. వైఎస్సార్ కాలనీకి చెందిన రాంబాబు, వెంకటేష్ తండ్రీకొడుకులు. రాంబాబు భార్య అనారోగ్యంతో మృతి చెందింది. ఒంటరిగా ఉంటున్న ఆయన కుమారుడితో కలిసి చేపలు పట్టేందుకు కృష్ణానదికి వెళ్లారు. రాంబాబును రక్షించేందుకు చేసిన ప్రయత్నం ఫలించక పోవడంతో మృతి చెందినట్లు కుమారుడు వెంకటేష్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

భవానీపురం, న్యూస్‌టుడే: గొల్లపూడి సాయిపురంకాలనీకి చెందిన నవీన్‌కుమార్ నగరంలోని పబ్‌లో బౌన్సర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో గొల్లపూడి మైలురాయిసెంటర్ వద్ద ఎదురుగా ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తి ఢీకొట్టాడు. గాయపడిన నవీన్‌కుమార్‌ను నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

అధ్వాన డ్రెయిన్లతో అవస్థలు

న్యూస్‌టుడే, భవానీపురం

భవానీపురంలోని పలు ప్రాంతాల్లో భూగర్భడ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారుతోంది. నేటికీ కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. కొన్నిచోట్ల పైపులైన్లు, మ్యాన్‌హోల్స్ నిర్మాణ పనులు జరుగుతుండగా, మరికొన్న ప్రాంతాల్లో నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ సరైన నిర్వహణ లేకపోవటంతో మురుగు పొంగి రోడ్డుపైకి వస్తోంది. ఫలితంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన వ్యాపిస్తుండడంతో స్థానిక ప్రజలకు ఇబ్బందిగా మారింది. రహదారి కంటే ఎత్తుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చర్చి రోడ్డు, హెచ్‌బీకాలనీ, ఊర్మిళానగర్, క్రాంబ్వే రోడ్డు, తదితర ప్రాంతాల్లో సమస్య ఎక్కువగా ఉంది. మరికొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ మూతలు పాడైపోయాయి. ఫలితంగా పాదచారులు, వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. భూగర్భడ్రైనేజీ కనెక్షన్ల కోసం నగరపాలక సంస్థ అధికారులు చాలా ప్రాంతాల్లో పన్నులు వసూలు చేశారు. అయినా పూర్తి చేయని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి భూగర్భడ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

క్రాంబ్వే రహదారిలో మ్యాన్‌హోల్ నుంచి వస్తున్న మురుగునీరు

భవానీపురంలో ప్రమాదకరంగా.

DOD:11th July 2025

Inna lillahi Wa Inna Ilaihi Raji'oon
Iltemase Surah-e-Fateha
BARAA-E- ISAALE SAWAB
Marhoom
KHADER SHARIFF BAIG Saheb
ibne Marhoom TASADDUQ HUSSAIN SAHEB
ONE OF THE FOUNDER OF
MASJID E HUSSAIN(A.S.) VIJAYAWADA.
Tadfeen On 12th July 2025
Saturday.@ 11 A.M. at Jannatul
Baqi, Eluru Road, Vijayawada.
✆ 98666 23804

(c) eenadu

విజయవాడ మధ్య

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నేడు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధారణ శిబిరాన్ని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు కంచల జయరాజ్, దాసరి నాగరాజు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, వారి కుటుంబసభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్తు ఉండని ప్రాంతాలు నేడు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్ నగర్ పరిధిలోని వైఎస్ఆర్ ఫీడర్ 11 కేవీ విద్యుత్ తీగల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు డాబా కొట్ల సెంటర్ ప్రధాన రహదారి, లారీల బజార్, కృష్ణ హోటల్ సెంటర్, వాటర్ ట్యాంక్ రోడ్డు, యాడ్ రోడ్డు, స్మైల్ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని అధికారి రవీంద్రబాబు తెలిపారు.

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యుతు లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు గాంధీనగర్ సెక్షన్ పరిధిలోని పింగళస్వామి వీధి, లక్ష్మణరావు వీధి, కొత్తా సుబ్బారావు వీధి, రైల్వేస్టేషన్, పూర్ణానందంపేట తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ పి.రవీంద్రబాబు శుక్రవారం తెలిపారు.

✪ ముత్యాలంపాడు సెక్షన్‌లోని ఏఎస్ రాజు రోడ్, కనకరాజు వీధి, కొమ్ము వారి వీధి, వానపాల వారి వీధి, పాపరాజు వీధి, పెనుమత్స వారి వీధి, దేవాలయం వీధి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

పాయకాపురం, న్యూస్‌టుడే: కండ్రిక ఫీడర్‌లోని తీగల పనుల నిమిత్తం శనివారం ఉదయం 08:30 నుంచి 11:30 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ అధికారి పి.రవీంద్రబాబు శుక్రవారం రాత్రి తెలిపారు. పాయకాపురం, బర్మా కాలనీ, నూజివీడు రోడ్డు, మణికంఠ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
63036 11232

స్థానిక 24వ డివిజన్ బోయ పాటివారి వీధి, నేతాజీ వీధి మలుపులో విద్యుత్తు స్తంభానికి కేబుల్ తీగలు చుట్టలుగా వేళాడుతున్నాయి. పాదచారుల కళ్లకు తగులుతున్నాయి. కేబుల్, విద్యుత్తు తీగలు ఏవో తెలియని పరిస్థితి నెలకొంది. దీనిపై 'ఈనాడు'లో 'విద్యుత్తు స్తంభం నిండా తీగలే..' శీర్షికతో ఈ నెల 11వ తేదీన వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు స్తంభానికి ఉన్న తీగలను తొలగించారు. - సీతారాంపురం, న్యూస్‌టుడే

నగర దారులపై ట్రాఫిక్ నరకం

రోడ్డుకు రెండువైపులా పార్కింగ్‌తో ఇక్కట్లు

గవర్నర్‌పేట, సీతారాంపురం-న్యూస్‌టుడే

విజయవాడలో ఏటా 70 వేల వాహనాలు పెరుగుతున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వివిధ అవసరాల నిమిత్తం వచ్చే వాహనాలు 50 వేలు. నగరంలో తిరిగే వాహనాలను అవి అదనం. దశాబ్దాల నాటి రోడ్లే ఇప్పటికీ ఉన్నాయి. వాహనాల సంఖ్య ఏటా పెరుగుతున్నా.. అందుకు అనుగుణంగా రహదారులు లేవు. ఇరుకు రోడ్లపైనే వాహనాలు నిలిపేయడం వల్ల.. ఇతర వాహనాల రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు.

నిత్యం తప్పని కష్టాలు

★ గవర్నర్‌పేట వస్త్ర, ఎలక్ట్రానిక్స్, బంగారం వ్యాపారాలకు కేంద్రం. సూర్యారావుపేటలో ప్రైవేట్ ఆసుపత్రులు అనేకం. నిత్యం వేలాది మంది ఆ రెండు ప్రాంతాలకు వస్తుంటారు. ★ సూర్యారావుపేటలో అంతర్గత రహదారుల్లోనూ ఇరువైపులా కార్లు నిలిపివేస్తున్నారు. గవర్నర్‌పేటలో ప్రతి వీధిలోనూ ఇదే సమస్య. ప్రధాన రహదారుల్లోకి సాయంత్రం వేలాది వాహనాలు వస్తున్న సమయంలో నత్తనడకన నడుస్తాయి. ఎక్కడైనా వాహనాలు ఆగాయా.. నిలిచిన వాహనాలను క్రమబద్ధీకరించేందుకు పోలీసులకు తల ప్రాణం తోకకు వస్తోంది. ★ ఏలూరు రోడ్డు చుట్టుగుంట కూడలి నిత్యం రద్దీగా ఉంటుంది. అల్లూరి సీతారామరాజు వంతెన రోడ్డులోనూ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. కూడలిలో సిగ్నల్‌కు ముందు ఓ హాస్పటల్ నిర్వాహకులు కారు రోడ్డుపై నిలిపి దాని ముందు బారికేడ్ ఉంచారు. దాంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.★ సీతారాంపురం కూడలిలో శ్రీసత్యసాయిబాబా మందిరం రోడ్డులో ఇరువైపులా ద్విచక్రవాహనాలు ఉంచుతున్నారు. వాటిని వాహనదారులు దాటుకొని వెళ్లడం కష్టమవుతోంది. ★ విజయ టాకీస్ కూడలి నుంచి నక్కల రోడ్డులోకి వాహనదారులు, పాదచారులు వెళ్లాలంటే ఇక్కట్లు తప్పడం లేదు. కూడళ్ల వద్ద పార్కింగ్‌కు స్థలాలు లేక ఇక్కట్లు ఎదురవుతున్నాయి.

సూర్యారావుపేటలోని ప్రైవేట్ ఆసుపత్రులు	: 250
వైద్యశాలలకు రోగులు, కుటుంబసభ్యులు	: 15,000
నిత్యం రాకపోకలు సాగించే వాహనాలు	: 40,000
గవర్నర్‌పేటలోని వ్యాపార సంస్థలు	: 7,500
వివిధ పనుల నిమిత్తం వచ్చే జనం	: 1,00,000

ఇలా చేస్తే.. కొంత మేలు

★ కొత్తగా కట్టే భవనాలకు పార్కింగ్ ఉంటేనే అనుమతులు ఇవ్వాలి. ఎన్టీఆర్ కాంప్లెక్సులో వాహనాలు నిలిపేలా చూడాలి. రద్దీ లేని రహదారుల్లో వాహనాలు నిలుపుకునేందుకు అనుమతించాలి.

★ పోలీసులు ముఖ్యమైన ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు చూపించాల్సిన అవసరం ఉంది. కొన్ని చోట్ల కొంతమంది రోజుల పాటు రహదారులను ఆక్రమించి వాహనాలు నిలుపుతున్నారు. అసలు అక్కడ నుంచి తీయడం లేదు. ట్రాఫిక్ పోలీసులు అటువంటి వారిని గుర్తించాలి. అవగాహన కల్పించి వాటిని అక్కడ నుంచి తొలగించేలా చూడాలి. తొలగించని పక్షంలో భారీ జరిమానా విధించాలి.

రాజగోపాలాచారిరోడ్డులో ఇరువైపులా నిలిపిన వాహనాలు

చుట్టుగుంట కూడలిలో...

స్మార్ట్ మీటర్ల బిగింపు అడ్డగింత

మధురానగర్, న్యూస్‌టుడే: స్థానిక 31వ డివిజన్ అంబేడ్కర్ కాలనీలో శుక్రవారం ఉదయం విద్యుత్తు సిబ్బంది నివాసాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు చేసిన ప్రయత్నాన్ని స్థానికులు అడ్డుకున్నారు. వారికి సీపీఎం నాయకులు తోడయ్యారు. స్మార్ట్ మీటర్లు బిగించేందుకు వచ్చిన సిబ్బందిని నిలదీశారు. స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. విద్యుత్తు సిబ్బంది సర్వీసు వైర్లను కోసి వెళ్లిపోయేందుకు ప్రయత్నించారు. ఆ విషయాన్ని సీపీఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా.. ఆయన విద్యుత్తు అధికారులతో మాట్లాడారు. అనంతరం కోసిన తీగలను సిబ్బంది కలిపి వెళ్లిపోయారు. దీనిపై విద్యుత్తు అధికారులు మాట్లాడుతూ.. పాడైపోయిన మీటర్ల స్థానంలో మాత్రమే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నామని తెలిపారు. సాధారణ మీటర్లు రావడం లేదని, అందుకే స్మార్ట్‌మీటరు పెడుతున్నామని, పాత మీటరుకు, దీనికి తేడా లేదని వివరించారు.

కామన్ సర్వీస్ సెంటర్లతో విశేష సేవలు

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఏపూరి రవికుమార్, సుందర్, శివప్రసాద్, తేజ్ భరత్, వేణుగోపాల్, శ్రీనివాసరావు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కామన్ సర్వీస్ సెంటర్ల (సి.ఎస్.సి.) ద్వారా దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు విశేష ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని రాష్ట్ర హెడ్ ఏపూరి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గవర్నర్‌పేటలోని ఐవీ ప్యాలెస్‌లో సీఎస్‌సీ కేంద్రాల 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. 2009లో ప్రారంభమైన సీఎస్‌సీలు 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా 2.5 లక్షల గ్రామ పంచాయతీల్లో, ఏపీలో 13 వేల పంచాయతీల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో 15 వేల మంది సీఎస్‌సీ ఆపరేటర్లు విలేజ్ లెవల్ ఎంట్రప్రెన్యూర్లుగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వాటి ద్వారా పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, పీఎం విశ్వకర్మ, ఈ-శ్రమ్ కార్డులు, పించను పథకాలు, ఆధార్, పాన్, విద్యుత్తు బిల్లులు, పాస్‌పోర్ట్ సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పల్లె ప్రాంత ప్రజలు ఆయా సేవల కోసం వేరే ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామంలోనే పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో స్పెషల్ ఐటీ సెక్రటరీ బి.సుందర్, గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టర్ శివప్రసాద్, మెప్మా డైరెక్టర్ తేజ్ భరత్, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్, ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవ బ్రోచర్ ఆవిష్కరించారు. సీఎస్సీ సెంటర్ల ద్వారా ఉత్తమ సేవలు అందించిన ఆపరేటర్లను సత్కరించారు.

చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం అవసరం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. అజిత్ సింగ్‌నగర్ ఎంబీపీ స్టేడియంలో శుక్రవారం ముగిసిన ఎన్టీఆర్ స్మారక క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విజయవాడ సెంట్రల్ తెలుగుదేశం యువత, సెంట్రల్ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సెల్ కమిటీలు ఉమ్మడిగా టోర్నీ నిర్వహించాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. టోర్నీ విజేతగా అమ్మ క్యాటర్స్, రన్నరప్‌గా ఎస్ఎస్ ఎలెవన్ జట్లు నిలిచాయి. నిర్వాహకులిచ్చిన ట్రోఫీలు, నగదుతో పాటు విన్నర్, రన్నర్ జట్లకు తన సొంత నిధులు రూ.10 వేల చొప్పున ఆయన అందించారు. నాయకులు బెజ్జం జయపాల్, వేల్పుల రాజేష్, ఎస్కే గౌస్ బాషా, పైడి శ్రీను, బత్తుల కొండా, మాల్యాద్రి, ఎస్కే జాన్‌వలి, కంచి ధనశేఖర్, ఎస్కే పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ క్యాటర్స్ జట్టుకు ట్రోఫీ, నగదు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

పాఠశాలకు వసతులు సంతోషకరం

పాయకాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో పాఠశాలకు వసతులు సమకూరడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. పాయకాపురం పుచ్చలపల్లి సుందరయ్య హైస్కూల్‌లో కోస్టల్ బ్యాంక్, రాధాకుమారి సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ని శుక్రవారం న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... దాతలు తమ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. హజరత్తయ్య గుప్తా, కోస్టల్ బ్యాంక్ ప్రతినిధులను ఎమ్మెల్యే సత్కరించారు. ప్రధానోపాధ్యాయిని కృష్ణపద్మ, తెదేపా నేతలు పైడి తులసీ, శ్రీను, బత్తుల కొండా, జలకం రాజారావు, మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

యోగా ప్రచారంలో మీడియా కృషి అనిర్వచనీయం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నెల రోజుల పాటు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకురావడంలో మీడియా కృషి అనిర్వచనీయమని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. యోగాంధ్ర విజయవంతమైన నేపథ్యంలో నగరంలోని గురునానక్ కాలనీలోని ఓ ఫంక్షన్ హాలులో మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయవాడను సిటీ ఆఫ్ విక్టరీగా తీర్చిదిద్దేందుకు, జిల్లా సమగ్రాభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని అన్నారు. ఫ్లోటింగ్ యోగా, త్రికోణ ఆసనాల్లో ప్రపంచ రికార్డులు సాధించిన నేపథ్యంలో టీం ఎన్టీఆర్ సారథి, కలెక్టర్ లక్ష్మీశను జర్నలిస్టులు సత్కరించారు. డీపీఆర్‌వో కె.వి.రమణరావు, డీపీఆర్‌వో ఎస్.వి.మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పబ్లిసిటీ సూపర్‌వైజర్ వేమూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, పక్కనే డీపీఆర్‌వో రమణరావు, డీపీఆర్‌వో మోహనరావు తదితరులు

ఎస్సార్‌ఆర్‌లో జనాభా దినోత్సవం

మాచవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సార్‌ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్, జిల్లా యువజన సర్వీసుల శాఖ సంయుక్తంగా శుక్రవారం కళాశాల సెమినార్ హాలులో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి యు.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కె.రమేష్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు యుగంధర్, శర్వాణి, యువజన సర్వీసుల శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల హక్కుల సాధనకు 20న చలో దిల్లీ

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: దేశంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ సామాజిక వర్గాలకు సామాజిక, ఆర్థిక దామాషా ప్రకారం అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లగుడు గోవింద అన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి పార్లమెంటు సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో.. బీసీ సామాజిక వర్గానికి జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని కోరుతూ ఈ నెల 20న చలో దిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. బీసీలపై దాడుల నేపథ్యంలో బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, బీపీ మండల్ సిఫార్సులు అమలు చేయాలని, ఉద్యోగులకు పదోన్నతుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. బీసీ రైతులకు వంద శాతం రాయితీతో రుణాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఫ్రైడే డ్రైడేతో వ్యాధులు దూరం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ఫ్రైడే డ్రైడే సక్రమంగా నిర్వహిస్తే.. దోమల వల్ల వచ్చే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య పాఠశాల, అజిత్‌సింగ్‌నగర్‌లో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అన్న క్యాంటీన్ పరిశీలించారు. ప్రతి రోజూ నోడల్ ఆఫీసర్లు కచ్చితంగా అన్న క్యాంటీన్లను పరిశీలించి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినియోగదారులతో మాట్లాడి ఆహార నాణ్యత, వసతుల గురించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. డాబా కొట్ల సెంటర్‌లోని 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' నగరపాలక సంస్థ తాగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, బయాలజిస్ట్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాయకాపురం : ఫ్రైడే-డ్రైడేని విధిగా పాటించడం వల్ల సత్ఫలితాలు వస్తాయని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం.ధ్యానచంద్ర అన్నారు. పాయకాపురం 62వ డివిజన్ ఎల్బీఎస్ నగర్‌లో శుక్రవారం ఫ్రైడే.. డ్రైడే.. సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ...పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

ఎల్బీఎస్ నగర్‌లో అవగాహన ప్రదర్శన

స్థాయీ సంఘం సభ్యులుగా ఆరుగురి ఎన్నిక

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నూతన సభ్యులుగా ఆరుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థాయీ సంఘం నూతన కమిటీ సభ్యుల ఎన్నికకు అధికారులు చర్యలు చేపట్టగా, వైకాపా ఎంపిక చేసిన కార్పొరేటర్లు మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. విపక్షాలకు తగిన సంఖ్యాబలం లేకపోవడంతో ఆ పార్టీల నుంచి ఎవరూ నామినేషన్లు వేయలేదు. దీంతో నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత వైకాపా నుంచి ఆరుగురు స్థాయీ సంఘం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి.చంద్రశేఖర్ శుక్రవారం సాయంత్రం వెల్లడించారు. **ఎన్నికైన వారు..**62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూరు జయలక్ష్మి, 1వ డివిజన్ కార్పొరేటర్ ఉద్దంటి సునీత, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల నరసకుమారి, 19వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రెహానా నాషిద్, 55వ డివిజన్ కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రహమతున్నీసా.

మొక్కలు నాటండి.. సంరక్షించండి

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: నాలుగేళ్ల పాటు మొక్కలు సంరక్షించిన విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్టును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఎంకే బేగ్ మున్సిపల్ పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు మైనం హుస్సేన్ అన్నారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటర్‌లోని ఎంకే బేగ్ మున్సిపల్ పాఠశాలలో ప్రభుత్వం అందించిన 100 మొక్కలను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణం రోజురోజుకీ దెబ్బతింటున్న క్రమంలో ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటి.. సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలకు రోజూ నీరు పోస్తూ సంరక్షించుకోవాలని సూచించారు.

మొక్కలను అందిస్తున్న హుస్సేన్

'వెబ్ కౌన్సెలింగ్ విధానం సచివాలయ ఉద్యోగులకేదీ?'

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు పారదర్శకమైన వెబ్ కౌన్సెలింగ్ విధానం ద్వారా చేపట్టిన బదిలీల ప్రక్రియను, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులకు ఎందుకు వర్తింప చేయలేదని ఏపీ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య, సంఘ సభ్యుడు బగ్గా జగదీష్ శుక్రవారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. ఈ నెల 5వ తేదీతో బదిలీల ప్రక్రియ ముగియాల్సి ఉండగా, పలు జిల్లాల్లోని కొన్ని శాఖల్లో ఇంకా జాబితాలు విడుదల కాకపోవడం శోచనీయమన్నారు. దివ్యాంగులు, భాగస్వామ్య, మెరిట్ ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సాంకేతికతను అందిపుచ్చుకుంటే మేలు

మాచవరం, న్యూస్‌టుడే: రానున్న రోజుల్లో విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమ రంగాల్లో వచ్చే నూతన సాంకేతిక మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని డీఆర్‌డీవో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ సీఈ మల్లేశ్వర్ అన్నారు. స్థానిక ఎస్సార్‌ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో నిర్వహించిన 'శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రస్తుత ధోరణులు, కెరీర్ అవకాశాలు' అనే అంశంపై ఆయన అతిథి ఉపన్యాసం ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ శాస్త్ర సాంకేతిక రంగాల్లోని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. అధ్యాపకులు జె.నాగేశ్వరరావు, ఎ.ఆశీర్వాదం, టి.దేవేందర్‌రెడ్డి, జీవీ గంగాధరరావు, షేక్ జుబేదా తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 14వ అదనపు జిల్లా జడ్జీవారి కోర్టులో, విజయవాడ
G.W.O.P No. 42/2025
(మైనర్ అయిన డొంకిన శశికాంత్‌కి సంబంధించిన విషయము)
బిట్వీన్:
డొంకిన శ్రావ్య (Donkina Sravya) -- పిటీషనర్
మరియు
To Whom So it May ever Concern
--రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్ నందు పిటీషనర్ మైనర్ అయిన డొంకిన శశికాంత్‌కి సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పిటీషనర్ పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ వాయిదా ది.29-07-2025వ తేదీన ఉదయం 10-30 ని॥లకు అయివున్నది. కావున సదరు మైనర్ యొక్క ఆస్తిని అమ్ముటకు ఎవరికైననూ అభ్యంతరములు వున్నయెడల పైన తెలిపిన తేదీకి పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు, అభ్యంతరములు వున్నయెడల తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున నిర్ణయం తీసుకొనబడును.

సదరు మైనరుకు సంబంధించిన ఆస్తి వివరములు

The Property consisting of an Extent of 65 Sq.yds or 54.34 Sq.Mts in Total Extent of 197 Sq.yds together with old RCC Building situated at NTS No: 14, Revenue Ward No. 9, Block No.2, Municipal Old Ward No. 23, Present Ward No.23, Old Assesment No. 25638 and New Assesment No. 195733, Present D.No. 33-22-22, Vijayawada Town, Seetharampuram, Chandra Rajeswara Rao Road, with in the Limits of Vijayawada Municipal Corporation, Vijayawada NTR District, Andhra Pradesh with all Aminities and all easementary Rights with in the following boundaries. **East:** Municipal Road by name Chandra Rajeswara Rao Road, **South:** Property of Muthiki Lakshmi Aruna, **West:** Land of Murthy and Brothers, **North:** A-Schedule property of Donkina Kanaka Rao

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది : 29-07-2025
M.S.R. LAKSHMAN, Advocate
Davu Buchaiah Colony, D.No: 21-10/258/1
Road No. 3, Vijayawada. Ph.No: 93985 59532.

సీజీహెచ్‌ఎస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా తుకారాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛనుదారులకు వైద్య సేవలు అందించే సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సీజీహెచ్‌ఎస్) విజయవాడ వెల్నెస్ సెంటర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ దారావత్ తుకారం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గవర్నర్‌పేటలోని సీజీహెచ్‌ఎస్ కార్యాలయంలో ప్రస్తుత చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విద్య నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు గద్దె తిలక్, పి.ఎన్.వి.ప్రసాద్, పి.భాగ్యారావు తదితరులు తుకారాంను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు.

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ తుకారాం, పక్కనే డాక్టర్ విద్య

పాఠశాల బస్సు నుంచి పొగలు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: సీతారాంపురం సిగ్నల్స్ వద్ద శుక్రవారం సాయంత్రం ఒక విద్యాసంస్థ బస్సు నుంచి పొగలు రావడంతో వెంటనే నిలిపివేశారు. బస్సు సీతారాంపురం కూడలి నుంచి కొత్త వంతెన వైపు వెళ్తుండగా ఇంజిన్‌లో నుంచి పొగలు రావడంతో రోడ్డు మీద జనం చూశారు. వెంటనే డ్రైవర్‌ను అప్రమత్తం చేశారు. ఆయన వెంటనే రోడ్డు పక్కన బస్సు ఆపి విద్యార్థులందరినీ కిందికి దింపేశారు. ఇంజిన్ ఆపేయడంతో పొగ రావడం నిలిచిపోయింది.

సీతారాంపురం కూడలి వద్ద నిలిచిపోయిన పాఠశాల బస్సు

జ్యోతిర్ భాను చిరస్మరణీయుడు

గవర్నర్‌పేట: రోడ్డు ప్రమాదంలో జీవన్మృతుడిగా మారి 8 మంది జీవితాల్లో వెలుగులు నింపిన జ్యోతిర్ భాను చిరస్మరణీయుడని విజయవాడ ఆర్డీఓ కావూరు చైతన్య పేర్కొన్నారు. గవర్నర్‌పేటలోని జ్యోతిర్ భాను నివాసానికి శుక్రవారం ఆయన వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంతో విషాదంలో ఉన్నా.. అవయవ దానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను అభినందించారు. అవయవ దానం చేసి స్ఫూర్తిగా నిలిచి మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. అవయవ దానానికి గౌరవ సూచికంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యులకు ఇచ్చి సత్కరించారు. రూ.10 వేలు అంత్యక్రియల కోసం అందించారు. సెంట్రల్ ఎమ్మార్వో ఎం.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

జ్యోతిర్ భాను కుటుంబ సభ్యులకు జీవన్‌దాన్ ధ్రువపత్రం ఇస్తున్న విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య

అమర్‌నాథ్‌లో అస్వస్థతకు గురైన మహిళ

ఉండి, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం కలిగొట్లకు చెందిన నారాయణ లక్ష్మీ నరసకుమారి (66) విజయవాడ పాయకాపురంలో నివాసముంటున్నారు. ఆమె తన కుటుంబ సభ్యులతో 10 రోజుల కిందట 70 మంది బృందంతో అమర్‌నాథ్ వెళ్లారు. ఈ నెల 9న అక్కడ శివాలయం మెట్ల వద్దకు డోలీపై వెళ్లేసరికి సొమ్మసిల్లి పడిపోయారు. దర్శనం అనంతరం కొండ దిగువనున్న వైద్య శిబిరంలో ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రత్యేక అంబులెన్స్‌లో శ్రీనగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం నరసకుమారి సోదరుడు కలిగొట్ల గ్రామ తెదేపా అధ్యక్షుడు యశోద కృష్ణయ్య కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను శుక్రవారం భీమవరంలో కలిసి ఆమె పరిస్థితిని వివరించారు. ఆయన శ్రీనగర్‌లో అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

కళాకారులకు ఆత్మీయ సన్మానం

గాంధీనగర్, న్యూస్‌టుడే: తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆశిష్ స్టూడియోలో కళాకారులు, సంస్థల నిర్వాహకులను ఘనంగా సత్కరించారు. సావిత్రి కళాపీఠం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి, ప్రసూనరామన్, మారేపల్లి జోషి తదితరులను సత్కరించి వారి సేవలను నిర్వాహకులు కొనియాడారు. చింతకాయల చిట్టిబాబు, డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

గాంధీనగర్, న్యూస్‌టుడే: చంద్రశేఖర్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కౌతా కళావేదికపై నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. గాయనీగాయకులు డి.చంద్రశేఖర్, సుశీల్‌కుమార్, బెల్లంకొండ భారతి, రూపశ్రీ తదితరులు తెలుగు చిత్రాల్లోని పాటలను శ్రావ్యంగా ఆలపించారు. చింతకాయల చిట్టిబాబు అతిథిగా పాల్గొన్నారు.

DOD:11th July 2025

Inna lillahi Wa Inna Ilaihi Raji'oon
Iltemase Surah-e-Fateha
BARAA-E- ISAALE SAWAB
Marhoom
KHADER SHARIFF BAIG Saheb
ibne Marhoom TASADDUQ HUSSAIN SAHEB
ONE OF THE FOUNDER OF
MASJID E HUSSAIN(A.S.) VIJAYAWADA.
Tadfeen On 12th July 2025
Saturday,@ 11 A.M. at Jannatul Baqi, Eluru Road, Vijayawada.
✆ 98666 23804

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం అవసరం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని ఎన్టీఆర్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ ఎ.విజయశాంతి అన్నారు. శుక్రవారం బావాజీపేటలోని నవజీవన్ బాలభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం కూడా పౌష్టికాహారంతోనే సాధ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు చదువులోనూ ముందుంటారని చెప్పారు. డాక్టర్ మేఘన నవజీవన్ సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఫాదర్ తంబి, అత్తయ్య, ఎం.డి.వసంత, వి.సునీత, శ్రావణ్‌కుమార్, ఆశ, పావని తదితరులు పాల్గొన్నారు.

13న మందకృష్ణ మాదిగకు సన్మానం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు ఈ నెల 13న గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎస్ఆర్ కల్యాణ మండపంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి విక్టర్‌బాబు శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

భారతీయ స్టేట్ బ్యాంకు
కృష్ణలంక శాఖ (21032), విజయవాడ-13, ఫోన్: 91005 18008
బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొన్న ఖాతాదారుడు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి గడువు తీరిననూ, నోటీసులు పంపిననూ ఋణము తీర్చనందువలన ది. 18-07-2025 శుక్రవారం మధ్యాహ్నం 4.00 గం॥లకు SBI కృష్ణలంక శాఖ నందు వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలంపాటలో పాల్గొనదలచినవారు పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్చుటకుగాని, నిలుపుటకుగాని, రద్దుపరచుటకు గాని బ్రాంచి మేనేజరుకు సర్వాధికారములు కలవు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరని యెడల ఈక్రింది తెలుపబడిన వారిపై కోర్టు ద్వారా చర్య తీసుకొనబడును.

క్రమ సంఖ్య	ఖాతా నెంబరు	పేరు / చిరునామా	స్థూల బరువు / నికర బరువు
1.	43484447287	పొట్టు విఘ్నేశ్వరరావు #77-161-1/4A, సుందరయ్యనగర్, ప్రకాష్‌నగర్, విజయవాడ-520015	11.10 గ్రా / 9.90 గ్రా

సం/- బ్రాంచి మేనేజర్

(c) eenadu

సహకారానికి అపకారం చేసిందెవరు?

నిగ్గుతేల్చే పనిలో అధికారులు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

సహకార శాఖలో గత ప్రభుత్వంలో రూ.కోట్లాది అక్రమాలు జరిగాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పీఏసీఎస్) నిధులు దారి మళ్లించి మరీ అధికారులు అందులో వాటాలు తీసుకున్నారు. అక్రమాలను బయటపెట్టేందుకు.. తాజాగా జిల్లా కేంద్రం సహకార బ్యాంక్ ఓ కమిటీ వేసింది. ప్రతి సొసైటీకి వెళ్లి నిధులు రికవరీ కాకపోవడానికి కారణాలు, ఖాతాదారులను స్వయంగా పిలిపించి అర్హులా కాదా అనేది తేల్చుతున్నారు. గత ప్రభుత్వంలో అధికార పార్టీకి వత్తాసు పలికి.. బినామీ రుణాలు వాడేసుకున్న వారి జాబితా త్వరలో బట్టబయలు కానుంది.

ఉమ్మడి జిల్లాలో 32 డీసీసీబీ శాఖలు ఉన్నాయి. వీటి పరిధిలో అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో 98 సహకార సంఘాలు, 320 'బి' కేటగిరీ సొసైటీలున్నాయి. గత ప్రభుత్వ పాలనలో సుమారు రూ. 40 కోట్ల నిధులు దారిమళ్లాయని డీసీసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సొసైటీల్లో ఖాతా ఉన్న వారికి అడ్డగోలుగా రుణాలు మంజూరు చేశారు. వీటితో ఏమైనా యూనిట్లు ఏర్పాటు చేశారా అంటే లేదు. వాయిదాల్లో రుణం చెల్లించాల్సి ఉన్నా.. స్థానిక నేతల సిఫార్సులతో వాయిదా వేస్తూ వచ్చారు. రుణాలు తీసుకుని.. ఎగవేసిన వారి లెక్కలు తేల్చేందుకు ఇదివరకే ఉత్తర్వులు వెలువడ్డాయి. ముగ్గురు అధికారులతో డీసీసీబీ కమిటీ వేసింది. వీరు బోగస్ రుణాలు, అర్హులు, అనర్హుల వివరాలు సేకరిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో తనిఖీలు చేసి తుది నివేదిక తయారు చేస్తారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపైనా చర్యలు తీసుకోనున్నారు.

ఈ కేంద్రాల్లోనే అవకతవకలు... రోలుగుంట మండలం జానకీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బినామీ రుణాల పేరుతో రూ.కోటికి పైగా అక్కడ ముఖ్య కార్యనిర్వహణాధికారి స్వాహా చేశారని రైతులు భారీగా ఫిర్యాదులు చేశారు. ఇక్కడ గతంలో ఎలమంచిలి డివిజనల్ సహకార శాఖ అధికారి ప్రాథమిక తనిఖీలోనూ.. రూ. 1.77 కోట్లకు లెక్క కుదరలేదు.

✦ మాకవరపాలెం సొసైటీలో బినామీల పేరిట గతంలో భారీగా రుణాలు మంజూరు చేశారు. అప్పట్లో కలెక్టర్‌కు కూడా నేరుగా ఆధారాలతో సహా రైతులు ఫిర్యాదు చేశారు. ఇవే కాదు.. నర్సీపట్నం, పాయకరావుపేట, మాడుగుల, ఎలమంచిలి, చోడవరం సంఘాల్లోనూ భారీగా అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.

విచారించి చర్యలు తీసుకుంటాం..
వైకాపా ప్రభుత్వంలో సహకార సంఘాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు గుర్తించాం. దీనిపై జీఎం స్థాయి ఓ అధికారి, మరో ముగ్గురితో ఓ కమిటీ వేశాం. గతంలో ఫిర్యాదులు వచ్చిన సంఘాల్లో తనిఖీలు ముందు ప్రారంభించారు. అన్నింటిలోనూ తనిఖీలు చేస్తారు. బినామీ, అనర్హుల జాబితా తయారు చేస్తారు. దానికి అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటాం.– కోన తాతారావు, డీసీసీబీ ఛైర్మన్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు పద్మశాలి అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' పద్మశాలి అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జులై 12న), రేపు(ఆదివారం, జులై 13న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 9154918858, 8008001686 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం

వ్యవసాయరంగ అభివృద్ధే లక్ష్యం: సభాపతి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: వ్యవసాయరంగంలో నర్సీపట్నం నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపడమే ఆశయమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డులో శుక్రవారం వ్యవసాయ యంత్ర పరికరాల మేళాను ప్రారంభించారు. రైతులు, నాయకులతో కలిసి పరికరాలను పరిశీలించారు. మినీ ట్రాక్టర్ నడిపారు. అనకాపల్లి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు బెల్లంతో తయారు చేసిన విలువ ఆధారిత ఉత్పత్తులను తిలకించారు. అనంతరం ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ.. వ్యవసాయ యంత్ర పరికరాల కొనుగోలుకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రూ.2 లక్షలు చెల్లిస్తే రూ.పది లక్షల విలువైన డ్రోన్‌ను ప్రభుత్వం ఇస్తోందన్నారు. మండలానికి ఇద్దరైనా వీటిని తీసుకుంటే.. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో మందుల పిచికారీ చేయవచ్చన్నారు. గొలుగొండ మండలం ఏటిగవిరంపేటకు చెందిన యువ రైతు ఐదెకరాల్లో అరటి, పామాయిల్ సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని వెల్లడించారు. ఆధునిక యంత్ర పరికరాలు తీసుకునేందుకు ముందుకు వస్తే బ్యాంకు రుణం మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో కోల్డ్‌స్టోరేజీ ఏర్పాటు చేయాలన్నదే తన అభిమతమన్నారు. పండ్లను సహజంగా మగ్గించే రైపనింగ్ ఛాంబర్‌ను త్వరలోనే వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ సభకు అధ్యక్షత వహించారు. అనకాపల్లి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త పీవీకే జగన్నాథరావు, వ్యవసాయశాఖ జిల్లా అధికారి మోహనరావు, వాణిజ్య, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ సుధాకర్, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, కౌన్సిలర్ పద్మావతి, వైస్ ఛైర్మన్ కన్నయ్యనాయుడు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలను పరిశీలిస్తున్న అయ్యన్న

చెక్కులు అందజేస్తున్న డీసీసీబీ ఛైర్మన్ తాతారావు

ఎకరాకు గరిష్ఠంగా రూ.7 లక్షల రుణం
డీసీసీబీ ఛైర్మన్ తాతారావు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రైతులు, స్వయం ఉపాధి సంఘాలకు రుణాల మంజూరును వేగవంతం చేసినట్లు డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని మూడు బ్యాంకుల్లో 328 మంది లబ్ధిదారులకు రూ.5.53 కోట్ల రుణ చెక్కులను పీఏసీఎస్ అధ్యక్షులతో కలిసి అడ్డురోడ్డులో శుక్రవారం అందజేశారు. ఎకరాకు గరిష్ఠంగా రూ.ఏడు లక్షల వరకు రుణం మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. డ్వాక్రా రుణాలకు ప్రాసెసింగ్ ఫీజు లేదని, ఇతర బ్యాంకులు రూ.4 వేల వరకు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని 98 పీఏసీఎస్‌ల్లో పాసు పుస్తకం లేకుండా 1బీ, అండగల్‌తోనే వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తామన్నారు. డీసీసీబీ సీఈవో డీవీఎస్ వర్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవర సత్యనారాయణ, నాయకులు గెడ్డం బుజ్జి, తోట నగేష్, అబద్ధం, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తీపికబురు
రవాణా, సహాయకుడి భత్యాల పెంపు

నర్సీపట్నం, అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. చదువునేందుకు మరింత ఊతమిచ్చేలా ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న భత్యాల సొమ్మును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇన్నాళ్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల దుస్థితిని చూసి చలించిన ప్రభుత్వం రవాణా ఛార్జీలతో దివ్యాంగులకు సహాయకుడి భత్యాన్ని రెట్టింపు చేసింది.

● సమగ్ర శిక్షా అభియాన్ 2006లో అమలులోకి రాగా, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాటి నుంచి భత్యాలు చెల్లిస్తున్నారు. ఆరంభంలో ఈ మొత్తం నెలకు రూ.250 ఉండేది. అనంతరం రూ.50 పెంచి రూ.300 చేశారు. ఆ తర్వాత ఇప్పటి వరకు పైసా పెంచలేదు. వైకాపా సర్కారు ఐదేళ్లలో దివ్యాంగ విద్యార్థుల ఇబ్బందులపై దృష్టిసారించనే లేదు.

● వీరంతా ఎక్కడికైనా వెళ్లాలంటే ఎవరో ఒకరి సాయం తప్పనిసరి. ఇంటి నుంచి భవిత కేంద్రానికి నెలంతా వచ్చిపోయేందుకు రూ.300తో సరిపోని పరిస్థితి. నడవలేని స్థితిలో ఉన్న వారి పరిస్థితి మరింత దయనీయం. చక్రాల కుర్చీలకే పరిమితమైన వారికి ఎవరో ఒకరి తోడు అవసరం. విద్యా వ్యవస్థలో చేపట్టిన పలు సంస్కరణల్లో భాగంగా మంత్రి లోకేశ్ దివ్యాంగుల దుస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి చెల్లించే అలవెన్సుల మొత్తం పెంచాలని సమగ్ర శిక్షా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

మడకపాలెం నుంచి 5 కి.మీ. దూరంలోనున్న తారకరామా కాలనీ జడ్పీ పాఠశాలకు నుంచి వస్తున్న విద్యార్థులు

● దూర ప్రాంతాల నుంచి కాలినడకన వచ్చే విద్యార్థులకూ రవాణా భత్యం చెల్లించనుంది. పాఠశాలకు కిలోమీటరు కంటే ఎక్కువ దూరం నుంచి వచ్చే 1 నుంచి 5 తరగతుల పిల్లలు, 3 కి.మీ కంటే ఎక్కువ దూరంలో నివసిస్తున్న 6, 7, 8 తరగతుల విద్యార్థులు రవాణా భత్యం పొందేందుకు అర్హులు. ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున ఇస్తారు. గతంలో ఏడాదికి ఒకేసారి రవాణా ఛార్జీలు ఇచ్చేవారు. ఇకపై మూడు నెలలకోసారి చొప్పున ఇస్తారు.

● మూడు కిలోమీటర్లకు మించి పాఠశాలకు సైకిళ్లు, ఆటోలపై వచ్చే వారికి మూడు నెలలకు ఒకసారి రవాణా భత్యంగా రూ.1800 ఇవ్వనున్నారు. జిల్లా వ్యాప్తంగా పది మండలాల్లో 35కిపైగా పాఠశాలల పరిధిలో 714 మందికిపైగా విద్యార్థులు మూడు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నుంచి పాఠశాలలకు వస్తున్నట్లు ప్రాథమికంగా అంచనా. వీరిలో అర్హులను గుర్తించి మూడు నెలలకోసారి విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేస్తారు.

● 'ఏళ్ల తరబడి చాలీచాలని భత్యాలతో అవస్థలు పడ్డాం. ఇన్నాళ్లకు మా ఇబ్బందులను కూటమి ప్రభుత్వం గుర్తించింది. వినికిడి లోపంతో బాధపడుతున్న మా అమ్మాయి లీలావతికి ఏడాదిలో సెలవులు పోను పది నెలలకు రూ.3 వేలు రవాణా భత్యంగా వచ్చేది. ఇప్పుడు రూ.6 వేలు కావడం సంతోషంగా ఉంది. డబ్బులు సరిపోక గతంలో ఒక్కోసారి బడికి పంపలేక పోయేవాళ్లం. ఇప్పుడు రోజూ పంపుతా'మని తల్లిదండ్రులు తుట్టా లీలావతి, సింహాచలం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

946 మందికి ప్రయోజనం...

జిల్లాలోని 946 మంది దివ్యాంగ విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది. గత ఏడాది సహాయకుల భత్యం కింద 430 మందికి రూ.3 వేల చొప్పున రూ.12.90 లక్షలు మంజూరయ్యాయి. 516 మందికి రవాణా భత్యం నిమిత్తం రూ.15.48 లక్షలు విడుదలయ్యాయి. ఈ మొత్తం ఇప్పుడు రెట్టింపు అవుతుంది. – జయప్రకాష్, సమగ్ర శిక్షా ఏపీసీ, అనకాపల్లి

సార్వత్రిక విద్యతో పది, ఇంటర్‌లో చేరే అవకాశం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యకు దూరమైన వారికి చదువుకునే అవకాశం కల్పించే ఓపెన్ స్కూల్ విధానం అర్హులకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని డీఈఓ అప్పారావునాయుడు కోరారు. అనకాపల్లిలో శుక్రవారం ఓపెన్ స్కూల్ ఏఐ కేంద్రాల సమన్వయకర్తలు, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. ముందుగా ప్రచార గోడ, కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 31 లోగా ఆన్‌లైన్ ద్వారా నేరుగా పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరే అవకాశాన్ని తెలియజేయాలని కోరారు.

రైతుల సమక్షంలోనే భూముల సర్వే

కశింకోట, న్యూస్‌టుడే: సుజల స్రవంతి ప్రాజెక్టు భూముల సర్వే రైతుల సమక్షంలోనే చేపడతామని ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి తెలిపారు. ఉగ్గినపాలెం రెవెన్యూ పరిధిలో భూసేకరణలో భాగంగా భూముల ధరను నిర్ణయించేందుకు గ్రామ సచివాలయంలో శుక్రవారం రైతులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఎకరా మార్కెట్ ధర రూ.45 లక్షల వరకు అంచనా ఉందని, దీనికి రెండున్నర రెట్లు పరిహారం అందేలా కృషిచేస్తామన్నారు. మూడు రెట్లు కావాలని రైతులు కోరారు.

నక్కపల్లిలో జాబ్‌మేళా 15న

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 15న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా అధికారి గోవిందరావు శుక్రవారం తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ, ఐటీఐ, డిప్లమా పూర్తి చేసి 18 నుంచి 35 ఏళ్లలోపు వయసున్న యువతీ, యువకులు పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. రిఫరెన్స్ నంబర్‌తోపాటు బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలతో మంగళవారం ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. వివరాలకు 82475 05171 నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

'అన్నదాతా సుఖీభవ' జాబితాలో పేరు లేదా?
ఆందోళన వద్దు.. పరిష్కారం ఉంది

అనకాపల్లి, న్యూస్‌టుడే

రైతన్నకు ఖరీఫ్‌లో పంటల సాగుకు పెట్టుబడి సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. అన్నదాతా సుఖీభవ పథకం అమలుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలో 2.43 లక్షల మంది రైతులకు సాయం అందనుంది. తుది జాబితాలను రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో కొందరి రైతుల పేర్లు జాబితాలో కనిపించడం లేదు. పేర్లులేని వారంతా ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి వారికి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. జాబితాలో పేరు లేనివారు కారణం తెలుసుకుని సంబంధిత పత్రాలు అందిస్తే వ్యవసాయశాఖ సిబ్బంది సరిచేస్తారు. వాట్సాప్ ద్వారా తనిఖీ చేసుకునే అవకాశమూ ఉంది.

వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

✦ జిల్లాలో అన్నదాతా సుఖీభవ పథకానికి 2,43,298 మంది రైతులను అర్హులుగా గుర్తించారు. జిల్లాలో అన్ని మండలాల కంటే బుచ్చెయ్యపేటలో అత్యధికంగా 14,405 మంది పథకం ద్వారా లబ్ధిపొందనున్నారు. ఆ తర్వాత మాడుగులలో 14,294 మంది రైతులకు పథకం వర్తించనుంది. పరవాడ, పాయకరావుపేట, గొలుగొండ మండలాల్లో తక్కువ మంది లబ్ధిదారులు ఉన్నారు. పరవాడలో 4,589 మంది ఉండగా, పాయకరావుపేటలో 7,141, గొలుగొండలో 7,354 మంది ఉన్నారు.

ఇవిగో మార్గాలు ✦ గతంలో ఆదాయపు పన్ను చెల్లించి ఇప్పుడు లేకపోయినా అటువంటి వారు అనర్హులుగా చూపుతున్నారు. వీరు ఆడిటర్‌ను సంప్రదిస్తే ధ్రువపత్రం ఇస్తారు. దాన్ని అందిస్తే సరిపోతుంది.

✦ కుటుంబంలో ఒకరికి పథకం వర్తిస్తుంది. ఒకే కుటుంబం నుంచి విడిపోయి వేరుగా ఉంటే గ్రామ, వార్డు సచివాలయంలో కుటుంబ సర్వేలో వేరు చేయించుకోవాలి.

✦ వెబ్‌ల్యాండ్‌లో రైతు ఆధార్ నంబరు తప్పుగా అనుసంధానం చేసి ఉంటే సంబంధిత రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి సరైన ఆధార్ నంబరును అనుసంధానం చేయించుకోవాలి.

✦ వెబ్‌ల్యాండ్‌లో ఆధార్‌తో జత కాలేదని గుర్తించినా, చనిపోయినవారి భూమి మ్యుటేషన్ జరగకపోయినా, వెబ్‌ల్యాండ్‌కు సంబంధించి కారణాలేమైనా వీఆర్వో, తహసీల్దార్ ద్వారా మార్చుకోవాలి. భూమి ఎక్కువగా ఉండి రికార్డులలో పది సెంట్లు కంటే తక్కువ ఉన్నా అనుమతించరు.

అర్హులందరికీ అందిస్తాం... అర్హులందరికీ సాయం అందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. కుటుంబం యూనిట్‌గా తీసుకుంటున్నాం. జిల్లా వ్యవసాయ శాఖ వెబ్‌ల్యాండ్ ఆధారంగా ఖరారు చేసిన జాబితాను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా ఆరు దశల్లో వడపోత అయింది. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్నారు.
– బి.మోహనరావు, జిల్లా వ్యవసాయాధికారి

రైతుబజార్ల ఆధునికీకరణకు అడుగులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం రైతుబజార్ల ఆధునికీకరణపై దృష్టిసారించింది. అనకాపల్లిలో ప్రస్తుతం కూరగాయల బజారుగా కొనసాగుతున్న మార్కెట్‌ను రైతుబజారుగా తీర్చిదిద్దేందుకు రూ.14.5 లక్షలు అవసరమని అధికారులు ప్రతిపాదించారు. నర్సీపట్నం మండలం పెదబొడ్డేపల్లిలోని పండ్లు, కూరగాయల మార్కెట్‌ను 2017లో తెదేపా ప్రభుత్వం రైతుబజారుగా మార్పు చేసింది. ఉద్యాన శాఖ కూరగాయల రైతులను గుర్తించి కార్డులు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుబజారులోని దుకాణాలను వ్యాపారులకు అద్దెకు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇటీవల ఈ మార్కెట్ కమిటీకి పాలకవర్గం ఎన్నికైంది. రైతుబజార్ ప్రక్షాళనకు ప్రతిపాదించారు. వాణిజ్య, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ సుధాకర్, ఏడీ అశోక్‌కుమార్, ఆర్డీవో రమణ శుక్రవారం సాయంత్రం రైతుబజారును సందర్శించి చేపట్టాల్సిన పనులను పరిశీలించారు.

✦ ఉమ్మడి విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలో 40 వరకు రైతుబజార్లు ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా ఆధునికీకరణ చేపట్టాలని అధికారులు యోచిస్తున్నారు. కొద్దినెలలుగా కమిటీలకు సెస్సు ఆదాయం పెరుగుతోంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే మొదటి మూడు నెలలకు జిల్లాలో రూ.66 లక్షలు ఆదాయం పెరిగింది. జిల్లా సెస్సు ఆదాయం లక్ష్యం రూ.9.67 కోట్లు. గత ఏడాది మొదటి మూడు నెలలకు రూ.2 కోట్లు రాగా ఈసారి రూ.2.66 కోట్లు వచ్చింది. వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యం పెరగడం ఆదాయం పెంపునకు దోహదపడిందని ఆర్జేడీ సుధాకర్ 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.

రైతు బజారులో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రతిపాదనలను పరిశీలిస్తున్న ఆర్డీవో రమణ తదితరులు

(c) eenadu

కోనాంపై కాలుష్యం కాటు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ప్రమాదకరమైన రసాయన వ్యర్థాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి వదిలేస్తుండటంతో జలచరాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. పూడిమడక తీరంలో జల వల రంగు మారిన చేపలు, చనిపోయిన తాబేళ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. చర్మం ఊడిపోయిన చేపలు వలల్లో పడుతున్నాయని, కొన్ని చనిపోయి తీరానికి కొట్టుకొస్తున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. ఉప్పుటేరులోనూ చేపలు చనిపోయి తేలుతున్నాయంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాలుష్యం కాటు నుంచి రక్షించాలని కోరుతున్నారు.

రంగుమారిన కోనాం చేపను చూపిస్తున్న మత్స్యకారుడు

పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకం

ఈనాడు-విశాఖపట్నం: పర్యావరణ పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని, పరిశ్రమల మధ్య పోటీతత్వం పెంచాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం సీఐఐ, పీసీబీతో కలిసి ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ... పరిశ్రమల్లో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ ఆడిట్‌లను క్రమం తప్పకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అత్యంత ప్రాధాన్యతాంశంగా సమీక్షల అజెండాలో చేర్చాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాలు నివారించడంలో ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు, రోజువారీ భద్రతా కసరత్తులు చాలా ముఖ్యమని తెలిపారు. పరిశ్రమల భద్రత, పర్యావరణ పురోగతి వంటి సమీక్షల్లో మొదటి రెండుస్థానాల్లో ఉండాలన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి సాంకేతికత మాత్రమే దీర్ఘకాలిక పరిష్కారమన్నారు. అందుకే గ్రీన్ టెక్నాలజీ తప్పనిసరని వివరించారు. ఈ క్రమంలో ప్రభుత్వం కూడా తగు ప్రోత్సాహకాలిచ్చేందుకు కసరత్తు చేస్తోందన్నారు. వ్యర్థాలను వనరులుగా చూడాలని, ఒంగోలులోని ఓ టెక్స్‌టైల్ ప్లాంటు ఉదాహరణను వివరించారు. జూట్ బ్యాగులు సాధారణ పౌరులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామిక సామాజిక పోటీపడేలా ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. సీఐఐ ఏపీ ఛైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో పారిశ్రామికాభివృద్ధి జీరో ఉద్గార వ్యవస్థల, బలమైన పర్యావరణ పర్యవేక్షణపై ఆధారపడి ఉంటుందన్నారు. వ్యర్థజలాలను భారంగా కాకుండా వనరుగా పరిగణించాలని ఏయూ పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బాల ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధ్యక్షులు నరసింహ శాస్త్రి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య

సకాలంలో సిలబస్ పూర్తికి చర్యలు

కశింకోట, న్యూస్‌టుడే: సకాలంలో సిలబస్ పూర్తి చేసేందుకు ఒక్కో ఉపాధ్యాయుడికి వారానికి 36 పీరియడ్లు ఉండాలని ఆర్జేడీ విజయభాస్కర్ సూచించారు. కశింకోట జడ్పీ బాలికోన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. పాఠశాల రికార్డులు, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు తనిఖీచేశారు. ప్రతిరోజు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఉదయం 9.30 గంటల్లోగా వంద శాతం హాజరు నమోదు చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తయారీ, సరకుల నాణ్యత పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంఈవో మూర్తి, హెచ్‌ఎం స్వర్ణకుమారి, డీఎస్‌ఓ కాళిదాస్ వెంట ఉన్నారు.

కశింకోట బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఆర్జేడీ విజయభాస్కర్

తల్లికి వందనం అందరికీ వర్తింపజేయాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: తల్లికి వందనం అందరికీ వర్తింపజేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరీ జి.ఫణీంద్ర ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు అడ్డంగా ఫీజులు దోచేస్తున్నాయన్నారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో 77ను తక్షణమే రద్దు చేయాలన్నారు. డిగ్రీ మొదటి ఏడాది అడ్మిషన్ల ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవో విజయకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్‌ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా

సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం

చెక్కు అందజేస్తున్న ప్రగడ, పప్పల, బత్తుల

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు పేర్కొన్నారు. ఎలమంచిలి పార్టీ కార్యాలయంలో 19 మందికి రూ. 15,71,609 విలువ చేసే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందచేశారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, మండల అధ్యక్షులు లాలం భరత్, పీలా తులసీరామ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు పాల్గొన్నారు.

పింఛన్‌దారుల సమస్యలను పరిష్కరించండి

అనకాపల్లి పట్టణం: పింఛన్‌దారుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డాది జగన్నాథరావు, కార్యదర్శి బీఎస్‌ఎల్ శర్మ కోరారు. జిల్లా ఖజానా కార్యాలయానికి శుక్రవారం వచ్చిన రాష్ట్ర డైరెక్టర్ ఎన్.మోహనరావును వీరు సత్కరించారు. పాస్‌వర్డ్ మార్పు ఆరునెలలకు పెంచాలని కోరారు. జిల్లా ఖజానా అధికారిణి సుభాషిణి పాల్గొన్నారు.

రాష్ట్ర ఖజానా డైరెక్టర్‌ను సత్కరిస్తున్న సభ్యులు

సమస్యలు పరిష్కరించేలా చొరవ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పోలీస్ సిబ్బంది సమస్యలు పరిష్కరించేలా చొరవ తీసుకుంటున్న ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వెల్ఫేర్‌డేలో భాగంగా సిబ్బంది నుంచి వ్యక్తిగత, వృత్తిపరంగా, శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించి నేరుగా వారితో మాట్లాడారు. సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది తమ సమస్యలను నేరుగా చెప్పి పరిష్కరించుకునేలా సహకరించాలని సూచించారు.

సిబ్బంది సమస్యలు వింటున్న జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా

తేలని జడ్పీ పంచాయితీ

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: 'జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారు. తనకు కేటాయించిన గ్రాంట్లను నచ్చినట్లు మంజూరు చేస్తున్నారు. జడ్పీటీసీ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వడంలేదు' అని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఛైర్‌పర్సన్‌ను మార్చాల్సిందేనని తేల్చి చెప్పారు. వైకాపా అధినేత జగన్‌తో మాట్లాడిస్తే తమ గోడు వినిపించుకుంటామని మూకుమ్మడిగా చెప్పారు. జడ్పీ ఛైర్‌పర్సన్, సభ్యుల మధ్య రచ్చకెక్కిన వివాదం సమసిపోయేలా చేయడంలో వైకాపా ముఖ్య నేతలు విఫలమయ్యారు. విశాఖపట్నంలో బీచ్ రోడ్డులోని శాసన మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, వైకాపా జడ్పీటీసీ సభ్యులతో అత్యవసరంగా భేటీ అయ్యారు. సభ్యులంతా ఛైర్‌పర్సన్ వ్యవహార శైలిని తప్పుపడుతూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఛైర్‌పర్సన్ పద్ధతి ఏం బాగోలేదు. ఒక్కొక్కరిని ఒక్కోలా చూస్తున్నారు. గత నాలుగేళ్లలో ఇలా చెప్పుకొనే పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. తప్పని సరి పరిస్థితుల్లో మేమంతా వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకోవడంతో మీరు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెపై అభిప్రాయమేంటో తెలుసుకునేందుకు సభ్యులను చేతులెత్తమంటే.. పరిస్థితి తేలిపోతుందని పార్టీలోని ఓ కీలక నేత పేర్కొన్నారు. బొత్స స్పందిస్తూ.. అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని, ఏకపక్ష నిర్ణయాలు సరి కాదని ఛైర్‌పర్సన్‌కు సూచించారు. 'ఎటువంటి రచ్చ చేయకండి.. నెల తర్వాత అధినేత జగన్ వద్దకు తీసుకెళ్తా'నని సభ్యులకు సూచించారు. సుమారు మూడు గంటలకుపైగా సమావేశం నిర్వహించినా పంచాయితీ తేలకుండానే ముగిసింది.

బైకు ఢీ: లారీ డ్రైవర్ మృతి

మృతిచెందిన ఏసు

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో గురువారం అర్ధరాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ మృతి చెందాడు. తూర్పుగోదావరి జిల్లా గోకవరానికి చెందిన మందపాటి ఏసు (46) లారీతో విశాఖ వైపు వెళ్తూ గురువారం రాత్రి వెదుళ్లపాలెం కూడలి సమీపంలో హోటల్ వద్ద వాహనాన్ని ఆపాడు. అనంతరం రోడ్డు దాటుతుండగా, అడ్డురోడ్డు నుంచి తుని వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఇతన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో ఏసు, ద్విచక్ర వాహనంపై ఉన్న అడ్డురోడ్డుకు చెందిన అమరారాం, శివారాంలకు గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం ఏసును తుని, అమరారాం నుంచి విశాఖకు మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి దాటిన తర్వాత ఏసు మృతిచెందాడు. అమరారాం పరిస్థితి విషమంగా ఉన్నట్లు సీఐ వెల్లడించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి ..

తుని, న్యూస్‌టుడే: తుని జీఆర్పీ పరిధిలోని నర్సీపట్నం రోడ్డు స్టేషన్ యార్డు ప్రాంతంలో పట్టాలు దాటుతుండగా విశాఖ వైపునకు వెళ్లే రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి (40) మృతి చెందాడని ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. మృతుడి ఎడమ చేతిపై మిర్సీ అనే పేరు పచ్చబొట్టు ఆంగ్ల అక్షరాల్లో ఉందన్నారు. ఇది తప్ప మృతుని వివరాలు ఏమీ తెలియరాలేదన్నారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామన్నారు. వివరాలకు జీఆర్పీ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

బాక్సింగ్ క్రీడాకారులతో కోచ్‌లు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు నర్సీపట్నం విద్యార్థులు ఎనిమిది మంది ఎంపికయ్యారు. వీరంతా ఈ నెల 12, 13 తేదీల్లో విశాఖపట్నంలోని రైల్వే గ్రౌండ్స్ బాక్సింగ్ హాలులో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నారు. జగదీష్, ధీరజ్, రాజేష్, ప్రవీణ్, మోక్షిత్, ప్రమీలా, శరణ్య, శర్వాణి ఎంపికైన వారిలో ఉన్నారు. వీరిని కోచ్‌లు అబ్బు, శేఖర్ శుక్రవారం అభినందించారు.

బేస్ బాల్ పోటీలకు..

నర్సీపట్నం ప్రాంతానికి చెందిన 32 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అనకాపల్లి బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10న మాకవరపాలెం జడ్పీ పాఠశాలలో ఎంపికలు జరిగాయి. ఈ నెల 12 నుంచి 14 వరకు అనంతపురంలో జరగనున్న పోటీల్లో పాల్గొనేందుకు వీరంతా శుక్రవారం బయలుదేరి వెళ్లారు. నర్సీపట్నానికి చెందిన అసోసియేషన్ ఛైర్మన్ అక్షజ్ కృష్ణ, అధ్యక్షుడు శివాజీ, కార్యదర్శి చిన అప్పారావు క్రీడాకారులను అభినందించారు.

బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన వారితో సంఘ ప్రతినిధులు

పెళ్లి పెట్టుబడి చీరలపై భారీ తగ్గింపు
50% నుండి 60% వరకు తగ్గింపు

JSR SILKS
జగదాంబ థియేటర్ కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం.

గంజాయి తరలిస్తున్న నిందితుల అరెస్టు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న యువకులను అనకాపల్లి పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణ సీఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన విశాల్, సర్వగీత్ సింగ్‌తో పాటు మరొకరు ఏజెన్సీలో 12 కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. అనకాపల్లి రైల్వేస్టేషన్ నుంచి మహారాష్ట్ర వెళ్లడానికి వస్తుండగా శుక్రవారం సాయంత్రం పట్టణ ఎస్సై ఈశ్వరరావు సిబ్బందితో నిర్వహించిన తనిఖీలో పట్టుబడ్డారు. వీరి నుంచి గంజాయి స్వాధీనం చేసుకుని నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ విజయ్‌కుమార్, సిబ్బంది

జూద శిబిరంపై దాడి: రూ. 1.23 లక్షల స్వాధీనం

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం పాటిమీద సమీపంలో ఓ జూద శిబిరంపై పోలీసులు దాడిచేసి భారీ ఎత్తున నగదు స్వాధీనం చేసుకున్నారు. సీఐ కె.కుమారస్వామి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పాటిమీద గ్రామ సమీపంలోని తోటల్లో జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో సీఐ సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి చేశారు. ఈ క్రమంలో మండలంతోపాటు, రాంబిల్లి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి సహా 11 మంది పోలీసులకు పట్టుబడ్డారు. వీరి నుంచి రూ. 1,23,385 నగదు, ఏడు ద్విచక్ర వాహనాలు, ఓ కారు స్వాధీనం చేసుకున్నారు. వీరందరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ వెల్లడించారు. చినదొడ్డిగల్లులో జరిగిన సత్తమ్మతల్లి జాతరకు వచ్చిన వారిలో కొందరు జూదంలో పాల్గొన్నారని అన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	81	70
లైవ్	103	90
డ్రెస్డ్	149	150
స్కిన్‌లెస్	170	160

EENADU Classifieds

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FOR SALE

Wholesale & Retail Pharmacy Shop for Sale at Allipuram. Monthly Shop Rent 20K. 8978272360 & Retail Pharmacy Shop for Sale at MVP Colony Monthly Shop Rent 20K. ✆ 9177932360.

BUILDING CONSTRUCTION

TDR FOR SALE
Contact for Plan Approvals, Constructions.
PILLA BRAHMAJI RAO
Rtd. Building Inspector
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

ఇళ్ల ప్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గజాలు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేటుకు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

EDUCATION

TUITIONS

JK Coaching Centre Tuition only Mathematics for class X (SSC, CBSE Syllabus) MVP Colony Sector-7, VSP Contact : 9440444833, 6301089821.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

FURNITURE & FURNISHING

GRAND LIVING
PREMIUM FURNITURE MALL
custom furniture, the ultimate luxury
5 FLOORS BIGGEST FURNITURE MALL
SOFA EXCHANGE MELA
MVS JEWEL PARK BUILDING, OPP ASILMETTA BUSSTOP, VIZAG
84532 89999 / 90527 51666

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్. జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు * ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ * అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో @ అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్ @ శ్రీ నవోదయ Jr. కాలేజ్, గురుద్వార్ మరియు ICAS App.లో క్లాసులు Ct: J. శ్రీనివాస్ 9966666659, 9441389808.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డెన్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సేవ్యా, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9248514644

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్మెంట్ హోమ్స్. ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్ ✆ 8919106992, 9059595022.

REAL ESTATE

FLAT FOR SALE

AKKAYYAPALEM

అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ దగ్గరలో కొత్త 2Bhk ఫ్లాట్ 52 లక్షలకే అమ్మకం. ✆ 9866321992

BEACH ROAD

2 Un used Flats for Sale. 3BHK, 2340 Sft. each, on 7th & 8th Floor, direct Seaview & 2 Car parkings @ Mythri Atlantis Apt. behind Grand Bay Hotel, Beach Road. ✆ 8977919923, 8977919920.

DWARAKANAGAR

FLAT FOR SALE
1220 Sq.Ft., 2 BHK, East Facing, 5th Floor Flat at Dharmasadan Apartment, Old Jail Road, Visakhapatnam
✆ 7702089036

KURMANNAPALEM

2 BHK 1223 Sft with Cupboards, Lift, Carparking, 3 Yrs Old S.W/F Vadlapudi Nr. Sivalayam, VEPZ Road. Cont: 9949701827.

MVP COLONY

2BHK Flat Sale, 1020 SFt, 50 UDS, Car Parking, MVP Sec-1, Sita Mansion Apartment. ✆ 8919783928, 9441751044 (No Brokers).

N A D

1150 Sft Flat West Facing 20 Feet Road Near Karasa Indian Oil Pump Near Nad. ✆ 9949174550.

PENDURTHI

చిన్నముషిడివాడ శారదాపీఠం దగ్గరలో, BRTS రోడ్డుకి 1 Km న్యూ గ్రూప్‌హౌస్ నందు N/F 2 BHK (900+80), కార్ పార్కింగ్‌తో ఈచ్ ఫ్లాట్ 32 లక్షలకు 2 ఫ్లాట్స్ అమ్మకం కలవు. ✆ 70755 53377.

SUJATHANAGAR

2 BHK Dream Home Sapthagiri Nagar, Chinamushidiwada (Beside Maseed) East Facing 1090 Sq. Ft. Spacious, well-lit, and perfect for families ✆ Call now: 8886702221.

SHEELANAGAR

Sheelanagar, Pawan Residency B-block 4F, East face, 2Bed, 2Bath, 980sft Next to Kim's icon hospital. Vizag. ✆ 9971845081

YENDADA

Commercial Spaces and Residential Flats Pre Launch Units available at Yendada and PM Palem. Ph : 9391742173

GENERAL

Deluxe 3BHK 1539 SFt. E/W Flats Opp. Road to 3 Town PS. Under Construction at Chinawaltair. Pl. Cont: 9573493811.

HOUSE FOR SALE

SUJATHANAGAR

VUDA 3BHK Duplex Houses for Sale. 2400 Sft. with Car Parking at Sujathanagar Teachers Layout. Contact: 9848215235, 0891-2558326.

LAND FOR SALE

GENERAL

విజయనగరం జిల్లా జామి మండలం జి. సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట ఒక్కసెంటు 1,50,000/- మరియు 5.86 ఎకరాలు వ్యవసాయ పంటపొలం ఒక్కఎకరం 35 లక్షలు అమ్మకానికి కలదు. సంప్రదించండి 9063890162, 8106234196.

PLOT FOR SALE

ANANDAPURAM

Urgent Sale, Kusuluwada, Nr. Anandapuram, Vizag.216 Sq.yds, N/E Corner, VMRDA Aprd. Market Price 30L, Now 25L only. Ph: 7997939997

BHEEMILI

Nerellavalasa, Near Beach Road VUDA Layout Villa Plots for Sale with Clear Title @ Bank Loan available. Ph.: 8897956418.

డైరెక్ట్ ఓనర్, 266 చ॥గ॥ ఉత్తర ఫేసింగ్ ప్లాట్ నెం. 11. ఖాళీస్థలం అమ్మకం ASR వుడా లేఅవుట్, భీమిలి దగ్గర రేటు 65 లక్షలు. సెల్: 8333085135.

BHOGAPURAM

Highway facing @ polipalli & Savaravalli Jn. All corner plots North/East facing 200,400,533 sq.yds with 90% bank loan. ✆ 8309646918.

Plots Near Bhogapuram Airport N/E Facing Plots 226 Sq.Yrds. adjacent to 60 Ft. Highway approach Road. Offer Price on Spot Bookings @ 11,999/- Per Sq.Yd. ✆ 9848117979.

KAPULUPPADA

1452 Sq Yds 80 feet road compound wall with shed site for sale. Nr. upcoming Cognizant Technology Software company at Kapuluppada ✆ 9959705699, 9666929203.

VZM ROAD

Ashadam Offer 1/2 KG Silver. VMRDA Approved (80% Bank Loan), Opp. Raghu Engg. College, 1 KM from Highway, Only 5 Plots available. Cont: 9347353716.

GENERAL

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

శ్రీమిత్రవారి ప్రతిష్ఠాత్మకమైన వెంచర్ "గోల్డెన్ మెడోస్" శొంఠ్యాం హైవేకి ఆనుకొని VMRDA Approved తో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు అమ్మకం. ✆ 9154822222.

తగరపువలస, భోగాపురం & పెందుర్తిలో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్లో ఇళ్ళ స్థలాలు బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. సంప్రదించండి 9393232313.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

COMMERCIAL SPACE FOR SALE
4690 Sft. 3rd Floor with Car Parking of 100 sft. in Stilt Floor, with 130 sqyrds UD/US Share.
Dwarakanagar Main Road Visakhapatnam
Ph: 9290035755

LEASE/ RENT

GENERAL

Rent/Lease @ MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

TO LET

BHEEMILI

2BR 10 flats TOLET group housing / coaching center / Office / Hostel etc., at Bhimili Anandavanam road point ✆ 9493026234 / 9515725367.

CHODAVARAM

చోడవరం నాడువీధి Bank of India ఆవరణలో 1250 SFt. కలిగిన బిల్డింగ్ ఆఫీసులకు, బ్యాంకులకు, వాణిజ్య అవసరాలకు అద్దెకు ఇవ్వబడును. Cont: 9849525224.

MADHURAWADA

3BHK 2030 Sft Semi Furnish Flat 2nd Flr, Nysa Homes Opp. India Bulls Apts, Midhilapuri Madhurawada. ✆ 8790655762.

GENERAL

Newly Painted Flat Eswar Gudipaty Resi, Ready to Occupy, Vizag Beach Road, Nr. Girijan Corporation Arabica Coffee Shop, Approx 1850 Sft, Sea View 2 Car Parks. ✆ 7702423699.

2BHK Fourth Floor with Car Park Eswar Gudipaty Residency Ready to Occupy Vizag Beach Rd, Nr. Girijan Corporation Arabica Coffee. ✆ 7702423699

COMMERCIAL

MADHURAWADA

Commercial Space Available for Rent. 3Floors, Each Floor 1400 Sft. Suitable for Hospitals, Hostels, Offices. Near Car Shed Junction, P.M.Palem 100 Mts from NH-5. ✆ 9160918812, 9052319523.

MADDILAPALEM

3BHK 2nd Floor Commercial Flat for Rent. Suitable for Offices / any Commercial Purpose at Maddilapalem Highway, Between Jayabheri & CMR Central. ✆ 8500340656.

GENERAL

1540 Sft Space For Rent/ Lease Bank/ Office/ Godown Darapalem Opp: Bangaramma Temple, Visakhapatnam. ✆ 8978352979, 9398142642.

Commercial Warehouse (3500 Sq.Ft) for rent in Thalavalsa, Visakhapatnam all amenities. Ph: 9440878300/ 7981741475

Comrl. Space (Bank/ Office) GD Flr. 1078 Sft. # 36-46-19, above Hamsa Honda, Opp. Muthoot Fin, BRTS Road, Kancharapalem, Vizag. ✆ 9848053626, 9848283626.

JOBS

Wanted (1) Accounts Manager (M/F), having knowledge in Tally. (2) Executive Manager (M/F). People Mailed before need not apply. Email Resume: info@premcoals.in

Wanted receptionist at the Advanced Dental Care Center, Lawsonsbay Colony, Beach Road, Near Waltair Depot. Contact : 9642544334, 08912564334.

Urgently Required Staff for New Products Launching in 2025-26. * Managers: M/F * Office Incharges: M/F * P.R.O's Female. Preffered Retd. Persons. Salary +Incentives Decide in interview On: 12th & 13th. Ph: 7093442345.

Wanted Telecallers & Marketing Managers for Corporate Ltd. Company. Eligibility 26 Years & above. Priority will given to the people who worked on any respected Govt./ Private/ Central/ Retd. Insurance & I.T. Sector. Con: K.Uma Maheswari. Phone: 7680083117.

Looking for a Site Engineer with minimum 10 Years of Civil experience for Executing Commercial Project. Contact: 7337036333.

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

Wanted Experienced Marketing Executives. Working Place Gajuwaka. Salary Negotiable. Whatsapp: 9346519358, 9346410329.

Wanted Full Time Accountant with Min. Exp. of 3-5 years, Skills Requried Tally, Inventory Audit, Data Entry, Tax Accounts & MS Excel must. Location: 26-23-18, Chaitanya Nagar, NH-5 Road, Gajuwaka, VSP 530026. Send Resumes: dharmana.gmsales@gmail.com . Ph: +919885049399.

Required DRA Certified Executive, Team Leader, Telecaller & Backend for Bank Recovery in Visakhapatnam. Attractive Salary. Ph: 9885556922.

Office Admin Managers, Office Chief Admin Officers. Retd/ VRS Emp. Income : 1,00,000 to 1,60,000/-. ✆ 9182689386/ 8555099125.

Walk-in-Interview. A Multi Crore Org. Required the below Positions in VSP Divisional Office (1) Divisional Managers: 5, M/F, Qlf: Retd./ VRS /Wouldbe Retd., Managers and Above Caders in Any Dept. Monthly Package 1.40 Lakhs. (Salary +Incentives) (2) Office Assistants: M/F, 10 Posts. Qlf: Any Degree, Min. 2Yrs. Exp. in any Dept., Monthly Package: 70,000/- (Salary+ Incentive Nego) Interviews On: 12th & 13th-July. Ph: 8121100599.

Jobs Full / Part Time. AP RERA Reg. Public Ltd. Co. Wanted Following... (1) Manager Trainees (M/F). (2) AGM (M/F). Incentives : Monthly - 1,60,000/-. Annum - 19,20,000/- as per Company Norms. Qlf : Previous Working in any Dept. Intrw on : 12 & 13 July. ✆ Meghanadh, Sr. DGM. Ph:9963666488.

WANTED
Bank based Company Offering Part Time / Full Time Employments. Age: above 30yrs. Qlf: 10th / Inter / Any Degree (only for Married Female's) Salary : 30k to 50k. Free Training will be provided with Monthly Stipend with Govt. Certification. Job Location: Cadlabs, R&B Jn, Nr NAD Kotha Road. to Schedule Interviews Call: 93925 83011 / 73824 64473

ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS, టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ ✆ 9704480659.

మహిళలకు మంచి ఉద్యోగ అవకాశం. పోస్ట్: మేనేజర్. వయస్సు: 30-, మినిమం డిగ్రీ. రిటైర్డ్ టీచర్స్, ఏదైనా ఉద్యోగం చేస్తున్నవారు, హౌస్‌వైఫ్స్ కూడా అర్హులే. ప్యాకేజ్: 15 లక్షలు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయినవారికి మాత్రమే. Con: 7330811149.

ప్రముఖ బ్యాంక్స్ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ & మేనేజర్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. Cell: 98855 96666.

కళ్యాణి స్పైసెస్‌లో పనిచేయుటకు సేల్స్ పర్సన్స్ Female & Male కావలెను. అనుభవం: 0-2 సం॥లు జీతం: 15K- 20K, విశాఖపట్నం. ✆ 8179141616, 8977772269.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర॥ విశాఖపట్నం. 8341371036.

ప్రొఫెషనల్ కొరియర్‌లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి. షాప్ నెంబర్ 37, ఉడా కాంప్లెక్స్, సిరిపురం విశాఖపట్నం. ఫోన్ నెంబర్ 0891 2540701, 7675842052.

* **Visakha** Industry Security & Rama Associates సంస్థల యందు (హౌస్ కీపింగ్/ సెక్యూరిటీ) మార్కెటింగ్ చేయుటకు మంచి అనుభవం గల మార్కెటింగ్ ఆఫీసర్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్ : 9948885487, 9248111689.

Oyo హోటల్ రూమ్స్ (Lodge) నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ cum రూమ్ బాయ్స్ కావలెను (Age below 28). భోజనం & వసతి కలదు. MVP కాలనీ, వైజాగ్. ✆ 7036488899.

DRIVERS

10సం॥ అనుభవం కలిగిన డాక్టర్ గారి కారుకి డ్రైవర్ కావలెను. MVP కాలనీ వారికి ప్రాధాన్యత. వయస్సు: 35 సం॥ నుండి 45 సం॥ మధ్య నో ఆల్కాహాల్, నో స్మోకింగ్. ఫోన్: 9440156996.

MEDICAL

Wanted Marketing Managers Maximum 5 Years Experienced in Health Care Sector SR Hospital Opp: Raithu Bazar, Gopalapatnam, VSP. ✆ 8297952222.

N.A.D. Jn.,దగ్గర మెడికల్ హోల్ సేల్స్‌లో లైన్‌మెన్స్, డెలివరి బాయ్స్ అనుభవం గలవారు మరియు మెడికల్ షాపు దగ్గర డాక్టర్ క్లినిక్ & ల్యాబ్‌లో పనిచేయుటకు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cont : 9618574849, 6300429836.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

కరపత్రాలు అందజేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి విజయ

మధ్యవర్తుల సహకారంతో కేసుల పరిష్కారం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో కేసులను మధ్యవర్తుల సహకారంతో పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి విజయ, జూనియర్ సివిల్ జడ్జి స్పందన అన్నారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా సంస్థ ఆదేశం మేరకు కోర్టులో దాఖలయ్యే సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించి సుదీర్ఘకాలంగా పోరాడే బదులు లేకుండా ఇరు వర్గాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఐయుకు సంబంధించిన కరపత్రాలను కక్షిదారులకు అందజేశారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు.

పొగాకు నియంత్రణ అందరి బాధ్యత

ప్రతిజ్ఞ చేస్తున్న డీఎంహెచ్‌ఓ హైమావతి తదితరులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తులను నివారించడం అందరి బాధ్యత అని డీఎంహెచ్‌ఓ డాక్టర్ హైమావతి అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ ఆసుపత్రిలో శుక్రవారం పొగాకు వ్యతిరేకంగా 100 మందితో సంతకాలు సేకరించారు. పొగ తాగమంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఎన్టీఆర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, ఎన్‌సీడీ పీవో ఎన్ సెరా రాణి పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

మంత్రి అనిత పర్యటన నేడు

నక్కపల్లి, న్యూస్‌టుడే: అమలాపురంలో మంత్రి వంగలపూడి అనిత శనివారం పర్యటించనున్నారు. గ్రామంలో నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. పర్యటన ఏర్పాట్లను పార్టీ నాయకులు గింజాల లక్ష్మణరావు తదితరులు పర్యవేక్షించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెం, అందలాపల్లి, తిమ్మరాజుపేట, పెదపాడు, ఖాజీపాలెం, జగ్గన్నపేట గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్, ఏఈ బానుప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు ఆధునికీకరణ పనులకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఉప్పరాపల్లి, వెంకటాపురం, లింగరాజుపాలెం, జేవీ పాలెం, సర్వసిద్ధి, కర్రివానిపాలెం, బసవపాడు, పైతారిపేట, వేమగిరి, వాకపాడు గ్రామాలకు ఆర్‌డీఎస్ఎస్ పనుల నిమిత్తం శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

చైర్మన్‌గా జనార్దన్ బాధ్యతల స్వీకరణ

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల పీఏసీఎస్ చైర్మన్‌గా వేపలపు జనార్దన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయనతోపాటు గొట్టివాడకు చెందిన సుంకర బాబ్జీ, జోగుపాలేనికి చెందిన చిటికెల సత్యనారాయణ సభ్యులుగా ప్రమాణం చేశారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, తెదేపా మండల కమిటీ అధ్యక్షులు పెట్ల లింగస్వామినాయుడు, జానకి శ్రీను, సూర్యారావు తదితరులు వీరిని సత్కరించారు.

దాబాలపై పోలీసుల దాడులు

అనకాపల్లి పట్టణం: దాబాల్లో మద్యం అమ్మినా, తాగినా కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామీణ పోలీస్‌స్టేషన్ ఎస్సై రవికుమార్ హెచ్చరించారు. అనకాపల్లి మండలంలోని జాతీయ రహదారి పక్కగా ఉన్న దాబాల్లో శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ ఎవరినీ మద్యం తాగనివ్వొద్దని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జీవిత బీమాపై జీఎస్టీ తొలగించాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ తొలగించాలని ఎల్ఐసీ ఆర్గనైజేషన్ డివిజన్ అధ్యక్షుడు నాగరాజు అన్నారు. సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ అనకాపల్లి బ్రాంచి అధ్యక్షులు రమణయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ క్షమధర్మక ఇచ్చే బోనస్ రేట్లు పెంచాలన్నారు.

ఎంపీడీఓగా చిన్నారావు

అచ్యుతాపురం: అచ్యుతాపురం ఎంపీడీఓగా బి.చిన్నారావు నియమితులయ్యారు. పిఠాపురం నుంచి ఆయన బదిలీపై వచ్చారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోరూ!

అనకాపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తిని కోరారు. శుక్రవారం కమిషనర్‌ను కలిసి వార్డులో సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు.

ఉపాధి పనులపై విచారణకు డిమాండ్

మునగపాక, న్యూస్‌టుడే: ఉపాధి పనులపై సమగ్ర విచారణ చేపట్టి అవకతవకలకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని మండల జనసేన నాయకుడు బొడ్డేడ అప్పలనాయుడు డిమాండు చేశారు. మునగపాక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సామాజిక తనిఖీ గ్రామసభలో ఆయన మాట్లాడారు. సర్పంచి దిమ్మల అప్పారావు, నాయకులు దాడి ముసిలినాయుడు, టెక్కలి పరశురామ్, బద్దెం సూర్యనారాయణ, దాడి శివ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలపై బీఎల్‌ఓలకు శిక్షణ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఓటరు దరఖాస్తులకు సంబంధించి బీఎల్వోలు రికార్డులు నిర్వహించాలని తహసీల్దార్ రమేష్‌బాబు సూచించారు. మండల పరిషత్తు సమావేశ మందిరంలో బీఎల్వోలకు ఓటర్ల జాబితాపై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నూతన ఓటర్ల దరఖాస్తులు వచ్చినప్పుడు సెక్షన్ల వారీగా నమోదు చేస్తే, పంచాయతీ, వార్డు ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం చేయడం సులభమవుతుందని తెలిపారు. ఎన్నికల ఉప తహసీల్దార్ వీరవాణి పాల్గొన్నారు.

కాలువలకు కానరాని కొత్తరూపు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: కాలువలు ఉనికి కోల్పోతున్నాయి. పాయకరావుపేట నడిబొడ్డున ఉన్న నేరెళ్ల కాలువ కొత్తరూపునకు ఎదురుచూస్తోంది. గతంలో భూమి కాలువ ద్వారా వచ్చే నీరు ఈ కాలువలోకి చేరేది. అక్కడి నుంచి పేట పరిధిలోని వ్యవసాయ భూములకు నీరందేది. స్థిరాస్తి రంగం ఉపయోగించుకోవడంతో ఇక్కడ భూములన్నీ కాలనీలుగా రూపుదిద్దుకున్నాయి. దీంతో కాలువ ఆధునికీకరణ పట్టించుకోలేదు. జీవీఆర్‌నగర్ నుంచి రాజుగారి బీడు వరకు కాలువ విస్తరించగా ప్రస్తుతం చిధ్రమైంది. పిచ్చి మొక్కలు పెరిగాయి. కాలువలో పూడిక పేరుకుపోయింది. వర్షాలకు నీరు పోయేందుకు ముందుకు ప్రవహించడంలేదు. దీంతో కాలనీలు ముంపు బారిన పడుతున్నాయి. అధికారులు స్పందించి కాలువలో పూడిక తొలగించడంతో పాటు పిచ్చి మొక్కలు తొలగించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

నేరెళ్ల కాలువ దుస్థితి ఇదీ..

గోతుల రోడ్డుకు మోక్షం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి-చోడవరం రోడ్డులో గుండాల కూడలి నుంచి తుమ్మపాల వరకు రహదారికి మోక్షం లభించింది. ఈ రోడ్డుపై గోతులను పూడ్చే పనులు ఆర్‌అండ్‌బీ అధికారులు చేపట్టారు. 800 మీటర్ల మేర రహదారి, డ్రైనేజ్ పనులకు ప్రత్యేక నిధులు రూ.కోటి కేటాయించారు. వీటిలో డ్రైనేజీ పనులు పూర్తిచేశారు. గోతులను పూడ్చే పనులు చేపడుతున్నారు. దీంతో ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యకు పరిష్కారం లభించింది. అనకాపల్లి- చోడవరం రహదారి పనుల్లో భాగంగా దర్జనగర్, బవులవాడ, మామిడిపాలెం వద్ద మరమ్మతులకు గురైన రహదారి నిర్మాణ పనులను ఎన్‌డీబీ నిధులతో చేపట్టి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌అండ్‌బీ జేఈ ప్రభ తెలిపారు.

తుమ్మపాల వద్ద రహదారి పనులు

సీహెచ్‌సీకి రోగుల తాకిడి

చికిత్స పొందుతున్న రోగులు

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోగుల తాకిడి ఎక్కువైంది. వాతావరణంలో మార్పు కారణంగా, గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ గ్రామాల నుంచి వైద్యం కోసం సీహెచ్‌సీకి భారీగా తరలివస్తున్నారు. 30 పడకలుగా ఉన్న ఈ ఆసుపత్రిని, ఇటీవలే 50 పడకలకు అప్‌గ్రేడ్ చేశారు. సాధారణ రోజుల్లో 90 నుంచి 150 మంది వరకు వచ్చే రోగులు, ప్రస్తుతం 300 నుంచి 450 వరకు వస్తున్నారంటే, గ్రామాల్లో ఎటువంటి పరిస్థితి ఉందనేది అర్థం చేసుకోవచ్చు. రాట్నాలపాలెం, తంగేడు, లింగాపురం, బైరాపట్నం, అన్నవరం, పందూరు, బొడ్డవాడ, రామచంద్రపురం నుంచి, జ్వరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులు ఎక్కువగా వస్తున్నారు. పి.కొత్తపల్లి, ఆర్లపాలేపేట, పాములవాక, రామన్నపాలెం, చిన్నబొడ్డేపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు నర్సీపట్నం వంటి పట్టణ ప్రాంతాలకు వైద్యానికి వెళ్తున్నారు. సీజనల్ వ్యాధులు తగ్గే వరకు గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కలశయాత్రకు ఘన స్వాగతం

స్వాగతం పలుకుతున్న ప్రతినిధులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రెజాంగ్ పవిత్ర కలశ యాత్ర శుక్రవారం అనకాపల్లి చేరుకున్న సందర్భంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు ఎస్.మహేశ్వరి యాదవ్ మాట్లాడుతూ వీరులు నేలకొరిగిన ప్రాంతంలో మట్టిని సేకరించి ఈ యాత్రను ప్రారంభించారని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్ష కిలోమీటర్ల మేర యాత్ర చేపట్టి నవంబరు 18న దిల్లీ చేరుకుంటుందని తెలిపారు. భారత ఆర్మీలో అహిర్ రెజిమెంట్ పునరుద్ధరించాలన్నారు. మహాసభ కార్యదర్శి దొడ్డక ఆంజనేయమూర్తి, మహిళా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి, యాత్ర కన్వీనర్ బంకా దత్తాత్రేయ, బోయిన భానుమూర్తి పాల్గొన్నారు.

చెరువులో చేపల మృత్యువాత

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కొత్తూరు నడి బొడ్డున ఉన్న ఎర్ర చెరువులో అనధికార చేపల పెంపకం సాగుతోంది. ఇటీవల చెరువులో చేపలను తరలించుకుపోయారు. ఈ సమయంలో చనిపోయిన చేపలను తిరిగి చెరువులో విడిచి వేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. చెరువులో చేపల పెంపకానికి బహిరంగంగా వేలం వేయడంతో పాటు పరిసరాల నిర్వహణ బాధ్యతలను పంచాయతీ చూడాలని స్థానికులు కోరుతున్నారు. చెరువులో అనధికార చేపల పెంపకాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని సర్పంచి సప్పారపు లక్ష్మీ ప్రసన్న వెల్లడించారు.

రహదారి విస్తరణ.. తీరనున్న అవస్థలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రహదారి విస్తరణ పనులతో రెండు గ్రామాల ప్రజల అవస్థలు తీరనున్నాయి. దక్కన్ పరిశ్రమ నుంచి రాజవరం, గజపతినగరం కూడలి వరకు ఉన్న తారురోడ్డును మరో రెండు మీటర్లు వెడల్పు చేస్తున్నారు. ఇప్పటివరకు ఇరుకు రోడ్డే ఉంది. ఒక పెద్ద వాహనం వస్తే రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ట్రాక్టర్లు, లారీలు వచ్చే సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలు పక్కకు నిలిపివేయాల్సి వస్తోంది. దీనివల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతోపాటు రాజవరం రహదారి మీదుగా పెంటకోట ఉప్పుటేరు వద్దకు వెళ్తుంటారు. అక్కడి నుంచి పెంటకోట, గోపాలపట్నం, సత్యవరం, నక్కపల్లి మండలం బంగారమ్మ పేట, గునిపూడి తదితర గ్రామాలకు ప్రయాణిస్తుంటారు. దక్కన్ పరిశ్రమ సీఎస్సార్ నిధులతో రహదారికి విస్తరణ చేపడుతున్నారు. ప్రస్తుతం పనులు చివరిదశకు చేరుకున్నాయి.

పొంచి ఉన్న ప్రమాదం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో వేగ నియంత్రణలో భాగంగా ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్లకు రంగులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనకాపల్లిలోని నాయుళ్లవీధి నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు మూడు చోట్ల స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. వీటికి హెచ్చరిక రంగులు వేయకపోవడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రైల్వేస్టేషన్‌కు వచ్చే సమయంలో వేగంగా వస్తున్న వాహనదారులు రహదారిపై స్పీడ్ బ్రేకర్లను అంచనా వేయలేకపోతున్నారు. దీనివల్ల ప్రమాదాలు ఎదురవుతున్నాయి. రంగులు వేసేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

మురుగు పోయే మార్గమేది?

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కొప్పాక జాతీయరహదారి పక్కగా మురుగు నీరు పోయేందుకు కాలువ నిర్మించి పైపులు వేశారు. తాత్కాలికంగా పనులు చేపట్టడం.. దీన్ని కొంత మంది కప్పేయడంతో నీరు పోయే మార్గం లేక చిన్నపాటి వర్షం వచ్చినా జాతీయరహదారిపై మురుగునీరు నిలిచిపోతుంది. సమస్యను పరిష్కరించేలా శాశ్వత కాలువ నిర్మాణ చేపట్టాల్సి ఉండగా ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ గొర్లిసూరిబాబు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశానికి గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరిని ప్రజాప్రతినిధులు సన్మానించారు. పీలా మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు అలసత్వం కారణంగా అన్నదాత సుఖీభవ పథకానికి రైతులు దూరమవుతున్నారన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అర్హులైన రైతులు అందరికీ అన్నదాత సుఖీభవ పథకం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గొలగాంలో గత ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పనుల్లో 1425 సిమెంట్ బస్తాలను మాయం చేశారని, ఈ పనులపై విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తుమ్మపాల సర్పంచి తట్టా పెంటయ్య నాయుడు మాట్లాడుతూ తుమ్మపాల ఇందిరానగర్‌లోని మోడల్ పాఠశాలలో ఒకే విద్యార్థి ఉన్నారని గతంలో 20 మందికి పైగా విద్యార్థులు ఉండేవారని నేడు సంఖ్య ఎలా తగ్గిందని ప్రశ్నించారు. వెంకుపాలెం ఎంపీటీసీ రాపేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో అన్నదాత సుఖీభవ పథకంలో 2500 మంది రైతులను అనర్హులుగా ఎలా గుర్తించారో చెప్పాలని ప్రశ్నించారు. ఎంపీడీవో ఆశాజ్యోతి, జడ్పీ వైస్ ఛైర్మన్ సత్యవతి పాల్గొన్నారు.

తాతయ్యబాబు, పీలా గోవిందలను సత్కరిస్తున్న ఎంపీడీవో తదితరులు

బాధితులను ఆదుకోండి

ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రోడ్డు విస్తరణ కోసం నిర్వహించిన గ్రామసభల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని హరిపాలేనికి చెందిన రోడ్డు విస్తరణ బాధితులు ఆర్డీఓ షేక్ అయిషాను శుక్రవారం అనకాపల్లిలో కలిసి ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి 2013 భూసేకరణచట్టం ప్రకారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరారు. రోడ్డు విస్తరణ వల్ల హరిపాలెం గ్రామస్థులు ఎక్కువ నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు కాండ్రేగులు వాసు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

శాకంబరిగా భగరథీ అమ్మవారు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెం-అందలాపల్లి శ్రీభగీరథీ అమ్మవారు శాకంబరిగా శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది రైతులు, మహిళలు పంటపొలాల్లో పండించిన కూరగాయాలను సమకూర్చారు. బుద్ద బలరామ్, నాగేశ్వరరావు, సత్యరాం, బీవీ.రమణ, నాయుడు తదితరులు పూజలు నిర్వహించారు.

కూరగాయలతో శ్రీభగీరథీ అమ్మవారు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి లోని దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ మండపంలో 108 అష్టోత్తర కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకాలు,, హోమం చేశారు. దేవస్థాన ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావుచ ఈవో మురళీకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో కలశాలతో పూజలు

ఎలమంచిలి గ్రామీణం: పేటబయ్యవరం దుర్గాదేవి ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరి భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన చేశారు. సర్పంచి గొన్నాబత్తుల శివలక్ష్మి, శివ పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు

కూండ్రంలో చెక్కు అందజేస్తున్న పీలా గోవింద

వృద్ధులతో మాట్లాడుతున్న బుద్ద

అనకాపల్లి, పట్టణం, కొత్తూరు, ఎస్.రాయవరం, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎంగా చంద్రబాబు నాయుడు పథకాలను అందజేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. అనకాపల్లి మండలంలోని కుంచంగి, రొంగలివానిపాలెం, కూండ్రం గ్రామాల్లో శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, పార్టీ పరిశీలకులు గంటా నూకరాజు రామునాయుడు కాలనీలో సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు వెంకుపాలెంలో ఇంటింటి ప్రచారం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్రి సన్యాసినాయుడు, శరగం నాగేశ్వరరావు, పొలమరశెట్టి సూరిబాబు, ఆడారి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. ఎస్.రాయవరంలో కర్రి శ్రీనివాసరావుతో కలిసి ఐ టీడీపీ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాస్ ఇంటింటికీ వెళ్లి తొలి ఏడాదిలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. దొప్పెర్ల, ఆవసోమవరం గ్రామ పంచాయతీల పరిధిలో తెదేపా మండల కమిటీ అధ్యక్షులు పీలా తులసీరామ్ ఇంటింటి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు ప్రతివాడ చిన్నయ్యనాయుడు, మామిడి శివఅప్పారావు, కొల్లి వరహాలరావు, ముచ్చు గంగరాజు పాల్గొన్నారు.

దొప్పెర్లలో తెదేపా నాయకుల ప్రచారం

విద్యాభివృద్ధి వికాసమే లక్ష్యం

రాంబిల్లి: పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యాభివృద్ధి వికాసమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చెప్పారు. శుక్రవారం ఆయన కస్తూర్బాగాంధీ విద్యాలయంలో రూ.71.48 లక్షలతో నిర్మించిన గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, అదనపు తరగతి గదులను, స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో రూ.1.94 కోట్లతో నిర్మించిన బాలికల వసతి గృహం, రూ.15.58 లక్షలతో నిర్మించిన బయో ల్యాబ్, రూ.20 లక్షలతో నిర్మించిన ప్రహరీని ప్రారంభించారు. ఎంపీడీఓ జయమాధవి, నాయకులు వి.దిన్నుబాబు, నూకన్నదొర, ఎంఈఓ మళ్ల సూర్యారావు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయకుమార్

సమస్యల పరిష్కారంలో అలసత్వం వీడండి

వినతులు స్వీకరిస్తున్న లక్ష్మీసుభాషిణి

కశింకోట, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారంలో అలసత్వం వీడాలని మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీ సుభాషిణి తెలిపారు. కశింకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలస్థాయి సమన్వయ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈసందర్భంగా మూడు సమస్యలపై ఫిర్యాదు అందగా వాటిలో రెండింటిని వాయిదా వేసి ఒక దానిని పరిష్కరించారు. ఎంపీడీవో వంగలపూడి రవికుమార్, డిప్యూటీ తహసీల్దారు రామకృష్ణ, ఎస్సై కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారు ఏర్పాటు చేయాలని వినతి

కలెక్టరేట్: అనకాపల్లిలో రైతు బజారు ఏర్పాటు చేయాలని ఆమ్‌ఆద్మీ జిల్లా ఇన్‌ఛార్జి కొణతాల హరనాథ్‌బాబు కలెక్టరేట్ ఏవో విజయకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందుకు వీలుగా రైతు బజారు ఉండాలన్నారు. డీసీఎంఎస్ స్థలంలో రైతు బజారు ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కోల్డ్‌స్టోరేజ్‌లను ఏర్పాటు చేసి రైతులు పండించే పంటలకు భరోసా కల్పించాలన్నారు.

కొక్కిరాపల్లిలో ఉపాధి దూరం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పురపాలిక సంఘంలో ఉన్న 23వ వార్డును తిరిగి పంచాయతీగా మార్చాలని కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ శుక్రవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి, కమిషనర్ ప్రసాద్‌రాజులకు వినతిపత్రాలు అందజేశారు. 2011లో విలీనం చేసినప్పటి నుంచి మౌలిక సదుపాయాలు సమకూరకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. ఇక్కడ 540 కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరికి ఉపాధి హామీ పథకం వర్తించకపోవడంతో ఉపాధి కోల్పోయారన్నారు.

వేతన సవరణ సంఘాన్ని నియమించండి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛన్‌దారులకు 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట-
ఎలమంచిలి- 80085 74726	80085 74750

అనకాపల్లి, న్యూస్‌టుడే ?: గవరపాలెం అగ్గిమర్రి చెట్టు వీధిలో చెత్త పేరుకుపోయింది. – కాండ్రేగుల సత్యనారాయణ, అనకాపల్లి, ✓: చెత్త తొలగిస్తాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్, అనకాపల్లి.

పాయకరావుపేట, న్యూస్‌టుడే ?: పాయకరావుపేటలోని రాజుగారిబీడు గ్రామసచివాలయం పక్క వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. – ఆర్.అప్పారావు, స్థానికుడు, ✓: కొత్తగా వీధి దీపాలు వేయిస్తాం. సమస్య పరిష్కరిస్తాం. – లవరాజు, ఈవో

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే ?: అనకాపల్లిలోని ఎర్రావారివీధిలో మినీ నీటి పథకం మరమ్మతులకు గురైంది. – నూకయ్య, అనకాపల్లి, ✓: సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. – హరీష్, ఏఈ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే ?: అచ్యుతాపురంలో క్రీడా మైదానానికి స్థలం కేటాయించాలి. –షణ్ముఖరావు, అచ్యుతాపురం, ✓: మైదానానికి స్థలం కేటాయింపుపై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తాం. –శ్యామ్, డీటీ

రైతులకు చెక్కుల పంపిణీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: కాగిత కారిడార్ రహదారిలో భూములు కోల్పోయిన రైతులకు శుక్రవారం చెక్కులు అందజేశారు. రహదారి నిర్మాణానికి సంబంధించి పలువురు రైతులనుంచి ఏపీఐఐసీ భూములను సేకరించింది. ఇందులో చాలామందికి పరిహారం చెల్లించారు. మిగిలిన వారికి తహసీల్దారు ఆర్.నరసింహమూర్తి, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు శుక్రవారం చెల్లింపులు ప్రారంభించారు. ఆ మేరకు వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి అనిత ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నారని, ఈ క్రమంలోనే పరిహార చెల్లింపులను వేగం చేశారన్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, సర్పంచి పెదపూడి శంకరరావు, ఉపసర్పంచి అయినంపూడి అప్పలరాజు, ఎస్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న తహసీల్దారు, నాయకులు

పోషకాహారంతో తల్లీబిడ్డకు ఆరోగ్యం

కోటవురట్లలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్లలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కె.వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సీహెచ్‌సీ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. అక్కడి నుంచి నేరుగా కోటవురట్ల ప్రధాన కూడలిలో మానవ హారంగా ఏర్పడ్డారు. బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలంటే, గర్భిణులు పోషకాహారం, తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కశింకోట, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని కశింకోట పీహెచ్‌సీ వైద్యాధికారిణి యశోద ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి కృషి

ఎలమంచిలి గ్రామీణం: బీసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆడారి భాస్కరరావు పేర్కొన్నారు. ఎలమంచిలిలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ దాడి అన్నపూర్ణ, మున్సిపల్ ఛైర్మన్ రమాకుమారి పాల్గొన్నారు.

పంచాయతీలకు లక్ష్యాలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని ప్రత్యేకధికారిణి నాగలక్ష్మి కోరారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వైద్యసిబ్బందికి ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఎంపీడీఓ ఎన్.జయమాధవి, ఈఓపీఆర్డీ బి.వి.ఎస్.రాజు పాల్గొన్నారు.

టీడీఆర్ బాండ్లు మాకొద్దు

మునగపాక, న్యూస్‌టుడే: అనకాపల్లి-అచ్యుతాపురం రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న బాధితులకు చట్టబద్రతలేని టీడీఆర్‌బాండ్లు తీసుకునేదిలేదని మండల సీపీఎం ఆధ్వర్యంలో మునగపాకలో శుక్రవారం 24 గంటల నిరాహారదీక్ష చేపట్టారు. సీపీఎం నాయకులు కర్రి అప్పారావు, గనిశెట్టి సత్యనారాయణ, రొంగలి రాము పాల్గొన్నారు.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం శ్రీకృష్ణ **ఆడి:** సూపర్ మ్యాన్, మిరాయ్ పావలా, వర్జిన్ బాయ్స్, ది 100, ఓ భామ అయ్యో రామ, **ఆడి:** కుమారి 21 ఎఫ్, కుబేర, మార్గన్, **ఆడి3:** సూపర్ మ్యాన్, **ఆడి3:** సూపర్ మ్యాన్, **ఆడి4:** జురాసిక్ వరల్డ్, ఎఫ్ 1 ది మూవీ, **బంగార్రాజు:** వర్జిన్ బాయ్స్, **రాజు:** 3బిహెచ్‌కె, **చోడవరం: శ్రీసాయిలక్ష్మీ:** సూపర్ మేన్, **సాయిలక్ష్మీ:** వర్జిన్ బాయ్స్, **పూర్ణ:** 3బిహెచ్‌కె.

విధుల్లో చేరుతున్న సచివాలయ సిబ్బంది

చీడికాడ, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయ సిబ్బంది విధుల్లో చేరుతున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా 36 మంది చేరినట్లు ఎంపీడీఓ హేమసుందరరావు తెలిపారు. చీడికాడ మండలంలోని 13 సచివాలయాల పరిధిలో ఏడు శాఖలకు సంబంధించి 50 మంది బదిలీపై వెళ్లారన్నారు. మిగిలినవారు చేరాల్సి ఉందన్నారు.

గొలుసు దుకాణాలను తొలగించాలి

కె.కోటపాడు: జిల్లాలోని గ్రామాలలో విచ్చలవిడిగా ఉన్న మద్యం గొలుసు దుకాణాలను తొలగించాలని ఏఐకేఎంఎస్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యర్రా దేముడు కోరారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ పోలీసులు యథావిధిగా కొనసాగించాలన్నారు. పలు డిమాండ్ల సాధనకు ఈ నెల 14న 'కలెక్టర్ గారికి చెప్పుకొందాం రండి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు శ్రీరామ్, నాగేశ్వరరావు, రాము పాల్గొన్నారు.

కె.కోటపాడులో ధర్నా కరపత్రాలను విడుదల చేస్తున్న యర్రా దేముడుతో గీత కార్మికసంఘం నాయకులు

అ ఆ ఇ ఈ

తక్కువ ధరకే వర్మీ కంపోస్టు ఎరువు

చీడికాడ, న్యూస్‌టుడే: సంపద కేంద్రాల్లో తయారు చేసిన వర్మీ కంపోస్టు ఎరువును రైతులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నామని డిప్యూటీ ఎంపీడీఓ చంద్రశేఖరరావు అన్నారు. చీడికాడ మండలం జి.కొత్తపల్లిలోని సంపద కేంద్రంలో తయారు చేసిన 160 కేజీల వర్మీ కంపోస్టు ఎరువును కేజీ రూ.8 చొప్పున శుక్రవారం విక్రయించారు. ఆసక్తిగల రైతులు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి కొల్లి సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు గోపి, పద్మ, ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూములను లాక్కోవడం తగదు

కె.కోటపాడు: వ్యవసాయానికి పనికొచ్చే మా భూములను సెజ్‌కు లాక్కోవాలని చూస్తే ప్రజా పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు హెచ్చరించారు. ఆయన శుక్రవారం చింతలపాలెం, ఆర్లి ప్రాంత భూములను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతుల అంగీకారం లేకుండా భూములను తీసుకోవడం తగదన్నారు. నాయకులు వేపల కాసులు, గొర్లి దేముడునాయుడు, రెడ్డి అప్పలనాయుడు, సూర్యనారాయణ, సూరిబాబు, బోళం కాసులు తదితరులు పాల్గొన్నారు.

13న తామరబ్బలో వైద్య శిబిరం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని తామరబ్బలో ఈ నెల 13న (ఆదివారం) ఉచిత సమగ్ర వైద్య శిబిరం జరుగుతుంది. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఈ శిబిరం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. అన్ని ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందజేస్తారు.

శుద్ధజల ప్లాంట్ పరిశీలన

మాకవరపాలెం: ఎన్టీఆర్ సుజల ప్రాజెక్టు పథకంలో వజ్రగడలో నిర్మించిన శుద్ధజల ప్లాంట్‌ను డీఈ జయరాం శుక్రవారం పరిశీలించారు. పథకం పాడాకావడంతో పనిచేయడం లేదని గ్రామ యువకులు సభాపతి అయ్యన్నపాత్రుడి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో డీఈ ప్లాంట్‌ను పరిశీలించారు. మరమ్మతు పనులు పూర్తి చేసి గ్రామస్థులకు శుద్ధజలం అందిస్తామని పేర్కొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సాంబ

చోడవరం: లయన్స్ క్లబ్ చోడవరం శాఖ అధ్యక్షుడిగా పసుమర్తి సాంబను ఎంపిక చేశారు. ఆదివారం ఆయనతో ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నట్లు ప్రస్తుత అధ్యక్షుడు నీలం నాగేంద్రబాబు, కార్యదర్శి వి.వి.వి.రమణమూర్తి తెలిపారు.

పట్టాలెక్కిన పారిశుద్ధ్య పనులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

పారిశుద్ధ్య పనులు వేగం పుంజుకుంటున్నాయి. కొత్త పరికరాల కొనుగోలుతో పురపాలికలో స్వచ్ఛత మెరుగుపడుతోంది. గతంలో ఇక్కడ పరిశుభ్రతకు అంతగా ప్రాధాన్యం ఇవ్వలేదు. శానిటేషన్‌పై వారంతో ఇప్పుడు చెత్త సమస్య క్రమేపీ పరిష్కారమవుతోంది. వార్డుల్లో సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు జిందాల్ ఫ్యాక్టరీకి తరలిస్తుండటంతో వీధుల్లో దుర్గంధం తొలగి జనం ఊపిరి పీల్చుకుంటున్నారు.

జిందాల్ ఫ్యాక్టరీకి తరలింపునకు పుష్‌కార్ట్ బిన్‌లోని చెత్తను కంపాక్టర్‌లో వేస్తున్న సిబ్బంది

ప్రత్యేక వ్యర్థ సేకరణ కేంద్రాలు

మున్సిపాలిటీలో 28 వార్డులు ఉన్నాయి. వీటిలో 22 ప్రాంతాల్లో వ్యర్థాలు ఎక్కువగా పోగయ్యే కేంద్రాలుగా గుర్తించారు. 600 చెత్త తొట్టెల (బిన్)ను పుష్‌కార్ట్‌లో ఉంచి చెత్తను సేకరిస్తున్నారు. కేంద్రాల వద్దే ఉండే వీటిలోని వ్యర్థాలను రోజూ కొత్త కంపాక్టర్ సేకరించి నేరుగా కాపులపాలెంలోని జిందాల్ ఫ్యాక్టరీకి పయనమవుతోంది. పలితంగా వీటిని యార్డుకు తరలించాల్సిన పని తప్పింది. మరోవైపు యార్డులో నిల్వ ఉన్న 6,200 టన్నుల చెత్తను కొద్ది కొద్దిగా జిందాల్‌కు పంపించడంతో యార్డులోనూ ఇవి తరుగుతున్నాయి.

» కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించారు. పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో చెత్తను తరలించే వాహనాలు మూలన పడ్డాయి. ఉన్న ఒక కంపాక్టర్ తరచూ మరమ్మతుకు వెళ్తుండేది. పరిమితవనరులతో కొండల పేరుకుపోయిన వ్యర్థాలతో డంపింగ్ యార్డే పెద్ద సమస్యగా మారింది. ఇప్పుడు ఆ సమస్య కొలిక్కివస్తున్నాయి. ఇటీవలే కొనుగోలు చేసిన కొత్త కంపాక్టర్, ఇతర వాహనాలు, డస్ట్ బిన్స్, పారిశుద్ధ్య సామగ్రి సహాయ అయ్యన్న ప్రారంభించారు. వీటి వినియోగంతో ఇప్పుడు స్వచ్ఛత క్రమంగా మార్పు కనిపిస్తోంది.

ఫిర్యాదులు తగ్గాయి



ఇక్కడ గతంలో చెత్తపై నిత్యం ఫిర్యాదులు వచ్చేవి. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోను దీనిపైనే సభ్యులు అధిక సమయం చర్చించేవారు. ఇప్పుడు ఇవి బాగా తగ్గాయి. రోజూ పురపాలక సంఘం పరిధిలో 35 టన్నుల వరకు చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో ప్రస్తుతం 30 టన్నుల వరకు సేకరించే స్థాయికి పరిస్థితి మెరుగుపడింది. గతంలో తగిన సామగ్రి, వాహనాలు లేక 20 టన్నుల సేకరణ సైతం కష్టమయ్యేది. కొత్త పరికరాలకు తోడు సిబ్బంది, అధికారుల సహకారంతో పురపాలిక స్వచ్ఛతలో చాలా మార్పు తీసుకొచ్చాం. – జంపా సురేంద్ర, మున్సిపల్ కమిషనర్

జలాశయం అభివృద్ధితో రైతు ఇంట సిరులు

మాడుగుల, న్యూస్‌టుడే: మండలంలో పెద్దేరు జలాశయం అభివృద్ధికి రూ.84 కోట్లు మంజూరు చేయడంపై మాడుగుల, చోడవరం నియోజకవర్గాల ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని జలాశయం సాగు నీటి చైర్మన్ అల్లిమల్లి జగ్గారావు అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు అధ్యక్షతన తాచేరు బంగ్లాలో శుక్రవారం పెద్దేరుకు ఉన్న 10 మంది నీటి సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ.. 'మాడుగుల నియోజకవర్గంలోనే కాక చోడవరం నియోజకవర్గంలో బుచ్చెయ్యపేట, రావికమతం మండలాల్లో జలాశయం అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న రైతుల కోరిక కూటమి ప్రభుత్వం చొరవతో ఫలించింది. జలాశయం అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, కేఎస్ఎన్ఎస్ రాజు ఎనలేని కృషి చేశారు. నీటి పారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిధులు మంజూరు చేయడంపై హర్షనీయమని' అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ మండలంలో అయిదు జలాశయాలు తెదేపా ప్రభుత్వంలోనే వచ్చాయన్నారు. జలాశయం ఉపాధ్యక్షుడు ఆర్లి గోవింద్, మండల పార్టీ కార్యదర్శి ఉండూరు దేముడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రంజిత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ జగ్గారావు, అప్పలరాజు, గోవింద్

కె.కోటపాడు చేరుకున్న యాత్ర

కె.కోటపాడు, న్యూస్‌టుడే: అఖిలభారత మహాసభ ఆధ్వర్యంలో జరుగుతున్న లక్ష కిలోమీటర్ల యాత్ర శుక్రవారం కె.కోటపాడు చేరుకుంది. వీర సైనికుల రక్తంతో తడిసిన మట్టిని కలశంగా రూపొందించి దేశమంతా ప్రచారం చేస్తామని అఖిలభారత మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్ల రాజేశ్వరరావు, అంజనేయమూర్తి, నాగ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కోరుకున్న పాలనను అందిస్తున్నాం

అనందపురంలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

కె.కోటపాడు, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు పాలనను ప్రజలు కోరుకున్నది అందిస్తున్నారని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ఆనందపురంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టరు రొంగలి మహేశ్, బీజేపీ సూర్యనారాయణ, బొడ్డు అక్కునాయుడు, కస్పూరు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

★ వయస్సు మీరిన నిరుద్యోగులు ఉపాధికై స్వయం ఉపాధికి పట్టాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, విజయనగరం జిల్లా శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. వీరు శుక్రవారం ఆనందపురంలో తెదేపా కార్యకర్త వానపల్లి జగన్నాథరావు ఉపాధి నిమిత్తం ఏర్పాటుచేసిన శుద్ధజల, శీతల పానీయాల తయారీ యంత్రాలను ప్రారంభించారు.

చీడికాడ: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్విరామంగా మాడుగుల నియోజకవర్గం ముందంజలో ఉందని ఎమ్మెల్యే అన్నారు. చీడికాడ మండలం దండిసురవరంలో శుక్రవారం ఇంటింటికీ పర్యటించారు.

★ కోల్డ్ స్టోరేజీలు, గోదాముల నిర్మాణానికి రైతులకు రాయితీపై రుణాలను పొందవచ్చని ఎమ్మెల్యే అన్నారు. చీడికాడ మండలం దండిసురవరం పీఏసీఎస్ అధ్యక్షుడిగా బొబ్బాది తాతారావు, డైరెక్టర్లుగా మడగల సోమునాయుడు, దాలిబోయిన పాల్గొనకు శుక్రవారం జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు, కోనాం జలాశయం మాజీ చైర్మన్ ముసలినాయుడు పాల్గొన్నారు.

పెద్దేరు జలాశయానికి జీవం

మధ్య తరహా నీటి పారుదలశాఖ పరిధిలోని తెన్నేటి విశ్వనాథం(పెద్దేరు) జలాశయం పనులకు మంత్రివర్గం రూ.84 కోట్ల మంజూరుకు ఆమోదం తెలపడంతో జలాశయంపై ఆధారపడిన మాడుగుల, చోడవరం నియోజకవర్గాల రైతులకు ఊరట లభించింది. – న్యూస్‌టుడే, మాడుగుల

పెద్దేరు జలాశయం

జాలంపల్లి పంచాయతీ రావిపాలెం వద్ద నిర్మించిన పెద్దేరు జలాశయం మాడుగుల, చోడవరం నియోజకవర్గాలకు చెందిన 19,786 ఎకరాలకు సాగు నీరు అందిస్తోంది. దీనికి రావికట్టు కాలువతో పాటుగా కుడి కాలువను మాడుగుల, చోడవరం నియోజకవర్గంలోని రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల్లోని భూములకు సాగు నీరు అందించేలా 19.45 కి.మీ కాలువను తవ్వారు. 2006లో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. నేటికీ జలాశయం నిర్వహణ లేక కాలువల పూడికతో నిండి సాగునీరు పారడం లేదు. దీనిపై గత ప్రభుత్వం రూ.84 కోట్లు మంజూరు చేసింది. ఇటీవల 20శాతం పనులు చేయని వాటిని రద్దు చేయాలన్న ప్రభుత్వం నిర్ణయానికి ఈ జలాశయం పనులు పూర్తి కాలేదు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, చోడవరం శాసనసభ్యుడు కేఎస్ఎన్ఎస్ రాజు జలాశయం పనులు చేయాలని గతంలో మంజూరు చేసిన నిధులు ఎప్పటిలా ఉంచాలంటూ విజ్ఞప్తిపై సమీక్షించిన కేబినెట్ రెండు నియోజకవర్గాలకు ఉపయోగపడుతున్న జలాశయం పనులు చేయడానికి నిర్ణయించి గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను యథాతథంగా ఉంచి పనులు చేయడానికి సమ్మతిని తెలిపింది.

జరగబోయే పనులు ఇలా..

ఎప్పటి నుంచో ముందుకు కదలని జలాశయం పనులు ఊపందుకునే అవకాశం వచ్చింది. కుడి కాలువ, రావికట్టు కాలువలను సీసీ చేస్తారు. గేట్లు బాగు చేస్తారు. స్పిల్‌వే పై ఉన్న 32 లైట్లు వెలిగేలా ఏర్పాటు చేస్తారు. గేట్లు ఆపరేషన్ కుంటుపడి దింపి దాన్ని సరి చేసి అత్యవసర సమయాలలోను గేట్లు పని చేసేలా చర్యలు తీసుకుంటారు. ప్రధానంగా కుడి కాలువ ద్వారా బుచ్చెయ్యపేట మండలంలో శివారు భూములకు సాగు నీరందేలా పనులు చేస్తారు. ఈ పనులతో ప్రతి నీటి చుక్క వృథా కాకుండా చేయడంతో రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆదేశాలు రావాలి..: పెద్దేరు నిధులు మంజూరుకు కేబినెట్ ఆమోదం విషయమై అధికారికంగా ఆదేశాలు రావాల్సి ఉంది. ప్రస్తుతం రూ.1.70 కోట్లు పనులు చేశాం, నిధులు మంజూరు చేస్తే వెంటనే పనులు చేపడతాం. – చిన్నంనాయుడు, డీఈఈ జలవనరుల శాఖ చోడవరం

రాజన్నపేట క్వారీవద్ద హెచ్చరికలు

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని శరభవరం శివారు రాజన్నపేట క్వారీ నిర్వహణపై రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు చర్యలు తీసుకున్నారు. అక్రమ మైనింగ్‌కు సంబంధించి నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జి పీవీఎస్ఎన్.రాజు గతంలో పలుమార్లు రెవెన్యూ, జలవనరులశాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు తహసీల్దార్ నాగమ్మ స్పందిస్తూ ఘటనా స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయించారు.

డెంగీపై అవగాహన సదస్సులు

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని చీమలపాడు శివారు కుంజుర్తి, పిడింపాలెం గిరిజన గ్రామాల్లో శుక్రవారం డెంగీపై అవగాహన సదస్సులు, ప్రజా వైద్య శిబిరాలు నిర్వహించారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. డెంగీ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఆరోగ్య విస్తరణాధికారి రామారావు, హెల్త్ ఎడ్యుకేటర్ రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ గోవింద్, ఎంఎల్‌హెచ్‌పీ జోషి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను విక్రయిస్తే చర్యలు

గొలుగొండ: గుట్కా, గంజాయి తదితర మత్తు పదార్థాలు నిల్వచేసి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గ్రామీణ సీఐ రేవతమ్మ, ఎస్సై రామారావు పేర్కొన్నారు. శుక్రవారం ఏటిగైరంపేట, రావణాపల్లిలో అనుమానిత దుకాణాలు, గృహాలను తనిఖీ చేశారు. స్థానికులతో సమావేశమై మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలను వివరించారు.

అక్రమ కేసుల కొట్టివేత!

కె.కోటపాడు: సీపీఎం నాయకులపై రెవెన్యూ అధికారులు పెట్టిన కేసులను అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ చోడవరం కొట్టివేసినట్లు ఆ పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు డి.వెంకన్న తెలిపారు. మండలంలోని కె.సంతపాలెం దళితుల భూ వివాదంలో ఈ తీర్పును ఇచ్చినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేసుపై ఏడు సంవత్సరాలు వాదప్రతివాదనలు జరిగాయన్నారు.

సంతస్థలంలో ఫెన్సింగ్ స్తంభాల ధ్వంసం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది వారపు సంత స్థలంలో ఫెన్సింగ్ స్తంభాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గతంలో ఈ స్థలంలో పశువుల సంత జరిగేది. క్రమంగా అది కనుమరుగైంది. ఖాళీగా స్థలాన్ని ఎవరూ ఆక్రమించుకోకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొబ్బరి మొక్కలు నాటించారు. స్థలం చుట్టూ 60 సిమెంటు స్తంభాలు పాతి ఫెన్సింగ్ ఏర్పాటుచేశారు. గుర్తుతెలియని వ్యక్తులు స్తంభాలను విరగ్గొట్టి కంచెను నేలమట్టం చేశారు. దీంతో కొబ్బరి మొక్కలకు రక్షణ లేకుండా పోయింది. పశువులు చొరబడి మొక్కలను పాడు చేస్తున్నాయి. కంచెను ధ్వంసం చేయడంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచి కోరుకొండ కామలక్ష్మి తెలిపారు.

విరగ్గొట్టిన సిమెంటు స్తంభాలు

జిల్లాలో 5వేలు సీసీ కెమెరాల ఏర్పాటు లక్ష్యం

దేవరాపల్లి, కె.కోటపాడు, న్యూస్‌టుడే: జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాల్లో 5వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యడం తమ లక్ష్యమని ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. దేవరాపల్లి పోలీసుస్టేషన్‌తో పాటు శ్రీరాంపురం వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టును ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎక్కడైనా మత్తు పదార్థాల వినియోగం జరుగుతుందని తెలిస్తే వెంటనే 112 కి ఫోను చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సీఐ పి.పైడపునాయుడు, ఎస్సై టి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

★ సైబర్‌నేరాల నియంత్రణకు గానూ ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్పీ తుహిన్‌సిన్హా సూచించారు. శుక్రవారం ఎ.కోడూరు పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి పోలీసులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం దర్యాప్తు చేసి పూర్తి చేయాలని ఆదేశించారు.

దేవరాపల్లి పోలీసులకు సూచనలిస్తున్న ఎస్పీ

హోం మంత్రి అనితతో స్థానిక మహిళలు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అర్హులందరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సుపరిపాలనలో భాగంగా పాడేరు వెళ్తూ మాడుగుల మండలం తాటిపర్తి వద్ద ఆగారు. స్థానిక మహిళలను పలకరించి ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరు గురించి తెలుసుకున్నారు.

ఒక రోజు ముందే సంత!

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేటలో ప్రతి శనివారం సంత జరుగుతుంది. రైతులు పండించిన పంటలు, అటవీ ఉత్పత్తులు, వేరుసెనగ, సీమదుంపలు శుక్రవారమే మండల కేంద్రానికి తీసుకొచ్చి విక్రయించారు. మైదాన ప్రాంత వ్యాపారులు మండల కేంద్రానికి చేరుకొని వచ్చిన సరకులను వచ్చినట్లు కొనుగోలు చేశారు. రైతులు శనివారం కంటే శుక్రవారం వచ్చేందుకే ఆసక్తి చూపిస్తున్నారు.

హుకుంపేట తీసుకొచ్చిన వేరుసెనగ బస్తాలు

పట్టుదలతో ప్రయత్నిద్దాం

చీడికాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ప్రయత్నిస్తే తప్పకుండా విజయం సాధిస్తారని వ్యక్తిత్వ వికాస నిపుణుడు బసు పోతన సూచించారు. చీడికాడ మండలం తురువోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మోటివేషన్, సమగ్రాభివృద్ధి శిక్షణ తరగతులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. పది శుక్రవారాలు పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బొంజుబాబు సూచించారు.

విద్యార్థులకు సూచలను చేస్తున్న ఎంఈఓ బొంజుబాబు, వ్యక్తిత్వ వికాస నిపుణులు పోతన

పశుగ్రాసాలతో అధిక పాల దిగుబడి

రోలుగుంట: పాలదిగుబడిలో పశుగ్రాసాల ప్రాముఖ్యతను పాడిరైతులు గుర్తించాలని తద్వారా ఆదాయ మార్గాలను మెరుగుపరచుకోవాలని సీనియర్ పశువైద్యాధికారి డాక్టర్ బాబూరావు పడాల్ సూచించారు. రాష్ట్రప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వారా నిర్వహిస్తున్న పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా స్థానిక పశువైద్యశాల ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మేలైన పశుగ్రాస విత్తనాలను ప్రభుత్వం 75శాతం రాయితీపై అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట పశువైద్యాధికారి నూకేశ్వరరావు, ఇతర సిబ్బంది సాయికృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

నర్సీపట్నం: జనాభా నియంత్రణలో కుటుంబాలకు ఆరోగ్యంతో పాటు సరైన ప్రణాళిక ఎంతో అవసరమని స్థానిక డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ వీరజ్యోతి సూచించారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఇక్కడి సబ్ కలెక్టరేట్‌లో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ వి.వి.రమణ, స్థానిక తహసీల్దారు రామారావు, సీడీపీఓ రమణి తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: ప్రపంచ దినోత్సవం సందర్భంగా రావికమతం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయం నుంచి సాయి బాబా గుడి వరకు ర్యాలీ చేపట్టి ప్రపంచ దినోత్సవం గురించి తెలియజేశారు. సీడీపీవో వి.మంగతాయారు, ఏసీడీపీవో ఎస్.పుష్పాదేవి పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది చౌడువాడలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వైద్యాధికారి రామ్‌చైతన్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఉమ్మడి విశాఖజిల్లా జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఇక్కడి అయ్యన్న విద్యా సంస్థల విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్ పోటీలు జరిగాయి.

చోడవరం పట్టణం: చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. దీని వల్ల కలిగే లాభనష్టాలను తెలుసుకొని ప్రజలను అవగాహన కల్పించాలని వైస్ ప్రిన్సిపల్ సత్యవతి తెలిపారు.

అవగాహన ప్రదర్శనలో ఆర్డీఓ రమణ, వైద్యాధికారులు

సహకార సంఘాలకు ఛైర్‌పర్సన్లు

మాడుగుల: మండలంలో నిలిచి పోయిన ఒమ్మలి, వీరనారాయణం, ఎం.కోటపాడు సహకార సంఘాలకు ఛైర్‌పర్సన్లను నియమిస్తూ ఉత్తర్వులు వచ్చాయని మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు అద్దిపల్లి జగ్గారావు, ఉండూరుదేముడు తెలిపారు. ఒమ్మలికి నందారపు సన్యాసిరావు, వీరనారాయణం పతివాడ వరహాలు, ఎం.కోటపాడుకు పిల్లా నాయుడు నియమితులయ్యారు. త్వరలోనే బాధ్యతలు తీసుకుంటారన్నారు.

గొలుగొండ: చోద్యం పీఏసీఎస్ అధ్యక్షుడిగా కొత్తమల్లంపేటకు చెందిన తెదేపా సీనియర్ నేత చిటికెల సాంబమూర్తిని నియమించారు. ఆయనతోపాటు డైరెక్టర్లుగా కె.నూకరాజు, జనసేన నాయకుడు ఆర్.శివ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రైతులకు మెరుగైన సేవలందిస్తామని వారు పేర్కొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా చీపురుపల్లి రామారావు (కొరువాడ), ఇతర సభ్యులుగా దొగ్గ వెంకటరావు(రొంగలినాయుడుపాలెం), రుద్ర ఈశ్వరరావు(గొట్లాం)లు నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలయ్యాయి.

చోడవరం: మండలంలోని నర్సయ్యపేట పాల ఉత్పత్తిదార్ల సంస్థ అధ్యక్షునిగా జనపరెడ్డి జగ్గారావు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో జగ్గారావును పాడి రైతులు ఎన్నుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743, చోడవరం - 80085 74732, మాడుగుల - 80085 74740 చీడికాడ - 80085 74742

చోడవరం, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రధాన రహదారిలో భోజన, ఇతర దుకాణల వాడుక నీరు రహదారి పైకి చేరుతోంది. పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. – శ్రీను, చోడవరం, ✔: ఇటీవల ఓ దఫా నీటిని పంచాయతీ అరికట్టింది. నోటీసులిచ్చి నీరు రాకుండా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాసు, కార్యదర్శి, చోడవరం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక బీసీ కాలనీలోని హాస్టల్ ప్రాంతంలో వీధిదీపం సక్రమంగా వెలగడం లేదు. – అరవిందకుమార్, నర్సీపట్నం, ✔: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. – ఎం.రవి, మున్సిపల్ ఏఈ, నర్సీపట్నం, ?: మన్యపురట్ల కొత్త కాలనీలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని కొంత మంది వ్యక్తులు నిర్వీర్యం చేశారు. .– ఉల్లంపర్తి చిలుకు, మన్యపురట్ల, ✔: పరిశీలించి పునరుద్ధరణకు చర్యలు చేపడతాం. – గృహనిర్మాణ ఏఈ, జోగారావు

పంచాయతీలకు మంచిరోజులు

రోలుగుంటలో అధికారులు, కార్యదర్శుల ర్యాలీ

రోలుగుంట: గ్రామాలస్థాయిలో ప్రజల సామాజిక అవసరాలను తీర్చగలిగి నిరంతరం అందుబాటులో ఉండేలా విధులను నిర్వహించాలని ఎంపీడీఓ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పంచాయతీల పురోగతి సూచిక-2.0 అనే అంశంపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడారు. పంచాయతీల ఆదాయ వ్యయాలపై దృష్టిసారించాలన్నారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థులకు గొడుగుల పంపిణీ

దేవరాపల్లి: వర్షాకాలంలో పాఠశాలకు వచ్చే పిల్లలు తడిసిపోకుండా గొడుగులు సత్యసాయి సేవా సంస్థలు సమకూర్చాయి. మండలంలోని చింతలపూడి, తామరబ్బ గిరిజన పంచాయతీల్లోని 8 పాఠశాలల్లో చదువుతున్న 217 మందిని ఈ సంస్థ గుర్తించింది. ఆ పిల్లలకు సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

గొడుగులతో చిన్నారులు, చిత్రంలో కసిరెడ్డి అప్పలనాయుడు తదితరులు

బి-ఎన్ రహదారిపై లోక్ అదాలత్‌లో పిటిషన్

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం కోర్టులో బి-ఎన్ రహదారి పై ఫోరం ఫర్ బెటర్ చోడవరం కార్యదర్శి డి.ఎస్.ప్రసాద్ పబ్లిక్ లిటగేషన్ కేసుగా పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల5న జరిగిన లోక్ అదాలత్‌లో మండల న్యాయాధికార సంస్థ ఛైర్మన్, తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి వద్ద పిటిషన్ దాఖలు చేసినట్లు ప్రసాదు తెలిపారు. రాష్ట్ర మంత్రి, జిల్లా అధికారులకు నోటీసులు కోర్టు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు.

భగవద్గీత శ్లోకాల పోటీల్లో స్వర్ణం

చోడవరం, న్యూస్‌టుడే: టెక్సాస్‌లో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీలలో చోడవరం పట్టణానికి చెందిన వెంపలి దేవశ్రీ అన్య బంగారు పతకం సాధించారు. గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో ఎస్‌జీఎస్ భగవద్గీత మహాయాగ పోటీలను నిర్వహించింది. పొరుగు దేశంలో విజేతగా నిలవడంపై కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
పెందుర్తి, న్యూస్‌టుడే
లక్ష్మీకాంత్ స్క్రీన్-1- **జురాసిక్ వరల్డ్** (మార్నింగ్, ఫస్ట్ షో), **కన్నప్ప** (మ్యాట్నీ, సెకెండ్ షో) స్క్రీన్-2 - **తమ్ముడు**

అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యం

సబ్బవరం, న్యూస్‌టుడే: అదృశ్యమైన బాలిక ఆచూకీ లభించినట్లు ఎస్సై బి.సింహాచలం శుక్రవారం తెలిపారు. మే9 నుంచి తన కూతురు కనిపించలేదని సబ్బవరం మండలానికి చెందిన తల్లిదండ్రులు సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆమె శ్రీకాకుళం జిల్లా మందస మండలం బుడారి సింగి గ్రామంలో ఉన్నట్లు తెలుసుకుని అక్కడికి వెళ్లారు. అనంతరం ఆమెను తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికను తీసుకెళ్లిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆర్పీలకు ట్యాబ్‌ల అందజేత

వేపగుంట, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల మహిళలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకే ఆర్పీలకు ప్రభుత్వం ట్యాబ్‌లు అందజేస్తోందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. జీవీఎంసీ జోన్-8 కార్యాలయంలో పెందుర్తి నియోజకవర్గం పరిధి 93, 94, 95, 96, 97 వార్డులకు చెందిన పలువురు ఆర్పీలకు శుక్రవారం ఎమ్మెల్యే ట్యాబ్‌లు అందజేశారు. జోన్‌లోని 10 వార్డులకు 119 ట్యాబ్‌లు మంజూరయ్యాయని ఏపీడీ చిరంజీవరావు తెలిపారు. కార్యక్రమంలో జెడ్సీ హేమవతి, కార్పొరేటర్లు బల్ల శ్రీనువాసరావు, రాపర్తి కన్నా, శానాపతి వసంత, కూటమి నేత పిన్నింటి పార్వతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం కంఫర్ట్ హోమ్స్ సమీపంలో 20ఏ/2 స్తంభానికి ఉన్న వీధి దీపం గత కొన్నాళ్లుగా వెలగడం లేదు. వీధిలో అంధకారం నెలకొంటోంది. – కొమ్ము శ్రీనివాసరావు, కంఫర్ట్ హోమ్స్. ✓: వెలగని వీధి దీపాలకు త్వరలోనే మరమ్మతు చేయిస్తాం. – హరి బహదూర్, ఏఈ, 95వ వార్డు

వేపగుంట, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 94వ వార్డు గౌతంనగర్‌లో ఎస్ఎస్26బీసీ విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపం నెల రోజులుగా వెలగడం లేదు. – బ్రహ్మానందరావు, గౌతంనగర్. ✓: వెలగని వీధి దీపానికి మరమ్మతులు చేస్తాం. – హరిబహదూర్, ఏఈ, 95వ వార్డు

పరవాడ, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం సచివాలయం సమీపంలోని వెనుకలైన్‌లో ఎస్ఎస్/13ఏ2/1, 2/2, 2/3, ఎస్ఎస్13ఏ3/1, 3/2,3/3 స్తంభాలకు వీధి దీపాలు లేకపోవడంతో చీకటి కమ్మేస్తుంది. – సత్యహరీష, స్థానికులు. ✓: క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. – రౌతు శ్రీనివాసరావు, కార్పొరేటర్

పిలుపు అందుకొని.. సమస్యను విన్నవించుకుని..

ప్రజల సమస్యలను ఫోన్‌లో వింటున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, పక్కన జెడ్సీ హేమవతి

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుతో 'ఈనాడు ఫోన్ ఇన్'కు విశేష స్పందన

ఈనాడు తోడు

వేపగుంట, న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలోని సమస్యలను ప్రజలు నేరుగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుతో చెప్పుకొనేందుకు 'ఈనాడు ఫోన్‌ఇన్' ద్వారా అవకాశం కల్పించింది. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఎమ్మెల్యే ఎంతో ఓపికతో ప్రజలు చెప్పే ప్రతీ సమస్యను విని వాటిని ఎలా పరిష్కరిస్తామో వారికి వివరించారు. జెడ్సీ హేమవతితో పాటు పలు విభాగాల అధికారులు, కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, శానాపతి వసంత పాల్గొన్నారు.

ప్రశ్న: వేపగుంట శివాలయం వీధిలో కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నాం. చినముషిడివాడ ఆక్సిజన్ డిఫెన్స్ కాలనీ, చాణక్యనగర్, రోడ్లు వేయలేదు. వేపగుంట-పినగాడి రహదారి అభివృద్ధి చెందక ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. పులగవానిపాలెం సబ్‌రోడ్డులో వేగనిరోధకాలు వేయాలి. దొగ్గవానిపాలెం జనచైతన్య లేఅవుట్‌లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. 95వ వార్డు వరలక్ష్మీనగర్‌లో, 94వ వార్డు వెంకటసాయినగర్ ఆసుపత్రి వెనుక, ఆర్‌ఆర్‌వెంకటాపురం కాలనీల్లో రోడ్లు, కాలువలు లేవు. చినముషిడివాడ కొత్తఊరు పాతఊరు మధ్యలో రహదారి కల్వర్టు లేక ఇబ్బందులు పడుతున్నాం. 97వ వార్డు శ్రమశక్తినగర్‌లో రహదారి నిర్మాణం పెండింగ్‌లో ఉండిపోయింది.

– ఈశ్వరమ్మ, వేపగుంట, మధు, శేఖర్‌రావు, బాలనాగవరాహగిరి, రామకృష్ణ, మెహిద్దీన్, చినముషిడివాడ, నారాయణమూర్తి, రమణకుమార్, చాణక్యనగర్, బాదిరెడ్డి తులసీరావు, రాంపురం, శ్రీనివాసరావు, పైడివాడ అగ్రహారం, లత, పెందుర్తి, రఘురాం, ఎస్.ఎన్.రాజు, దొగ్గవానిపాలెం, వేణి వరలక్ష్మీనగర్. ఎస్.నాగమణి వెంకటసాయినగర్

ఎమ్మెల్యే: జోన్-8 పరిధిలోని అన్ని వార్డుల్లోనూ రహదారులు, కాలువల సమస్యలను అంచలంచెలుగా పరిష్కరిస్తున్నాం. ఇప్పటికే చాలావరకు నిర్మించాం. కొన్ని కాలనీల్లో టెండరు దశల్లో ఉన్నాయి. కొద్దిరోజుల్లోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరిస్తాం.

ప్ర: జీవీఎంసీ 94వ వార్డు శివాలయం వీధిలో ప్రశాంతినగర్ వద్ద కాలువలు శుభ్రతకు నోచుకోవడం లేదు. కృష్ణరాయపురం శివారులో చెరువులోకి మురుగు నీరు చేరి తీవ్ర దుర్వాసన వస్తోంది. – ఈశ్వరమ్మ, ప్రశాంతినగర్ వేపగుంట, టి.వి.రమణమూర్తి, పురుషోత్తపురం హెచ్‌బీకాలనీ

ఎమ్మెల్యే: జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులను వెంటనే అక్కడకు పంపించి పరిశీలన చేయించి మురుగు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.

ప్ర: చినముషిడివాడ శ్మశానవాటిక సమస్యకు వేరొకచోట భూమిని కేటాయిస్తామన్నారు. ఇంకా కేటాయించలేదు. ఇబ్బందులు పడుతున్నాం. పోర్లుపాలెంలో రైల్వే వాళ్లు ప్రైవేట్ భూముల్లో పనులు చేసేస్తున్నారు. పరవాడ మండలం కన్నూరులో ఓ భూ సమస్య పరిష్కారం కాలేదు. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరువాడలో ప్రభుత్వ భూముల ఆక్రమణ ఎక్కువగా జరుగుతున్నాయి. వేపగుంట వుడా, సింహాచలం దేవస్థానం భూసమస్యలు పరిష్కారం కాకపోవడంతో అవస్థలు పడుతున్నాం. చినముషిడివాడ వుడాకాలనీ లేఅవుట్‌లో బౌండరీ గుర్తించి ఫెన్సింగ్ వేయాలి. ఆస్తి సమస్యపై రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

– ఎన్.జగ్గారావు, చాణక్యనగర్, రాపర్తి కృష్ణమోహన్, పోర్లుపాలెం, వెంకటరావు, పరవాడ, అప్పారావు, సబ్బవరం, నర్శింగరావు, ధర్మారావు, వుడాకాలనీ, బలిరెడ్డి శ్రీనివాస్, సబ్బవరం

ఎమ్మెల్యే: శ్మశానం ప్రత్యామ్నాయ స్థలం కోసం చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే పరిష్కరిస్తాం. పోర్లుపాలెం, పరవాడలో భూ సర్వే చేయిస్తాం. వేపగుంట వుడా, సింహాచలం దేవస్థానం భూ సమస్యపై అధికారులతో విస్తృతంగా కసరత్తు చేస్తున్నాం. ఇప్పటికే రెవెన్యూ, దేవస్థానం అధికారులు ఓ అంగీకారానికి వచ్చేలా చేశాం. చినముషిడివాడ వుడా లేఅవుట్‌లో సర్వే చేయించి ఎవరైనా ఆక్రమించినట్టు తేలితే వెనక్కి తీసుకుని రహదారులను అభివృద్ధి చేస్తాం.

ప్ర: నా భర్త చనిపోయి ఏడాది అవుతోంది. ఇప్పటివరకు వితంతు పింఛను మంజూరు చేయలేదు. నేను వృద్ధాప్యంలో ఉన్నాను. మాపాపకు తెదేపా హయాంలో బుద్ధిమాంద్యం పిల్లలకు ఇచ్చే పింఛను ఇచ్చారు. వైకాపాలో కొన్నాళ్లు ఇచ్చారు. మధ్యలో ఎందుకో నిలిపివేశారు. చాలా ఇబ్బందులు పడుతున్నాం.

– శ్యామల వేపగుంట, కొన్నూరు లక్ష్మి, మడక అప్పలనర్సమ్మ పరవాడ, మెహర్‌బాబా, పెందుర్తి ఎల్ఐసీ కాలనీ, సీతాలక్ష్మి ఆర్ఆర్‌వెంకటాపురం

ప్ర: పురుషోత్తపురం బస్టాపులో మెట్రో బస్సులు ఆపమని ఎన్నో పర్యాయాలు అర్జీలు ఇచ్చాం. రిక్వెస్టు స్టాపు అని ఆర్టీసీ అధికారులు బోర్డు పెట్టారు. అయినా బస్సులు ఆపడం లేదు. – వడ్డి శ్రీనివాసరావు, పురుషోత్తపురం

ఎమ్మెల్యే: వెంటనే ఆర్టీసీ ఆర్ఎంతో మాట్లాడి అక్కడ మెట్రో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటాం.

ఫోన్‌ఇన్‌కు వచ్చిన ఫిర్యాదులు విభాగాల వారీగా..	
రోడ్లు, కాలువలు	21
వివిధ భూసమస్యలు	8
దేవస్థానం, వుడా భూసమస్య	7
పింఛన్లు	5
టిడ్కో ఇళ్లు	3
విద్యుత్	3
ప్రజారోగ్యం	2
పట్టణ ప్రణాళిక	2
తల్లికివందనం	3
యూజీడీ	3
మంచినీటి సరఫరా	1
విద్యాశాఖ	1
చౌకదుకాణాలు	1
ఆర్టీసీ	1
మొత్తం	61

జడ్పీ సీఈవో క్షేత్రస్థాయి పర్యటన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురంలో చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని జెడ్పీ సీఈవో నారాయణ మూర్తి శుక్రవారం సందర్శించారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకును పరిశీలించి క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న సచివాలయ నిర్మాణం, జల్‌జీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, ఈవోపీఆర్డీ చైతన్య, పంచాయతీ కార్యదర్శి రజనీ, నాయకులు తమరాన బంగారునాయుడు, అంగటి నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నారాయణమూర్తి

ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల సభ

ప్రహ్లాదపురం(వేపగుంట), న్యూస్‌టుడే: సింహాచలం ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల సభ నిర్వహించారు. గిరి ప్రదక్షిణ భక్తులను కొండపైకి, దిగువకు తీసుకెళ్లేందుకు డ్రైవర్లు, కండక్టర్లు క్రమశిక్షణతో ఎంతో ఓపికతో విధులు నిర్వహించారని ఆర్ఎం అభినందించారు. కొండపైకి 55 బస్సులు, మిగిలిన ప్రాంతాలకు 155 బస్సుల్లో భక్తులను వారి గమ్యాలకు చేర్చామన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ సేవలందించిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు అవార్డులను ప్రకటించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శరత్, అసిస్టెంట్ మేనేజర్ రమణమూర్తి, అసిస్టెంట్ ఇంజినీర్ కొండలరావు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఎం బి.అప్పలనాయుడు

అవీ ఇవీ

ఉత్తమ నైపుణ్యాలతో మెరుగైన ఉద్యోగాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుకునే వయసులోనే నైపుణ్యాలను సాధించడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఈసీఈ విభాగాధిపతి వరప్రసాద్ అన్నారు. ఇండస్ట్రీ కనెక్ట్ భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీఈ తృతీయ సంవత్సరం విద్యార్థులకు నైపుణ్యాల పెంపుదల, ఆసక్తికర, ఉద్యోగాలను వరప్రసాద్ వివరించారు. జులై 14 నుంచి ప్రారంభం కానున్న ఉచిత శిక్షణ కార్యక్రమం గురించి తెలియజేశారు. ప్లేస్‌మెంట్ అధికారి జయలక్ష్మి, సీసీఆర్ అధికారి జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఈసీఈ విభాగాధిపతి వరప్రసాద్

ఆక్రమణల తొలగింపు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లి సర్వే నెం.1 ప్రభుత్వ భూమిలో ఆక్రమణ నిర్మిస్తున్న కట్టడాలను సబ్బవరం తహసీల్దార్ బి.చిన్నికృష్ణ పరిశీలించి వాటిని వెంటనే తొలగించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఇంటి పునాదులను శుక్రవారం సిబ్బంది తొలగించారు.

కట్టడాలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

పరవాడ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా సీనియర్ నాయకుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు అన్నారు. పరవాడ మండలం ముత్యాలమ్మపాలెంలో శుక్రవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. త్వరలోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకం సొమ్ము రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించడంతో పాటు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.ముత్యాలు, అప్పారావు, కృష్ణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతున్న రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు ముత్యాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజలకు సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధిని జోడుగుర్రాలుగా కూటమి ప్రభుత్వం ముందుకుపోతుందని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు కుటంగిరింపుగా ఉండని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తిలో శుక్రవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా' కార్యక్రమంలో పీలా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, పెంటకోట రాజేంద్రప్రసాద్, వేగి గోవింద్, అప్పారావు, కిల్లి రమేష్, పీలా జితేంద్ర, చంద్రమౌళి, చిన్న, వానపల్లి నరసింగరావు, గొంప శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో ప్రచారం చేస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, నాయకులు

మదీన్‌బాగ్(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వ వార్డు మదీన్‌బాగ్‌లో శుక్రవారం వార్డు తెదేపా అధ్యక్షుడు పాల అప్పలనాయుడు ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో పాటు త్వరలో అమలు చేయనున్న పథకాలను గురించి వివరించారు.

దాడులు అరికట్టాలని వినతి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : తెనాలిలో దళిత యువకులను నడిరోడ్డుపై కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, మల్లంలో దళితవాడను సాంఘిక బహిష్కరణ చేసిన దోషులపై కేసులు నమోదు చేయాలని విదసం ప్రతినిధులు కోరారు. వారు శుక్రవారం ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా ఇంఛార్జి మంత్రి డీబీవీ స్వామిని కలిసి వినతిపత్రం అందించారు. విదసం సమన్వయకర్త బూసి వెంకటరావు, జాజి ఓంకార్, గుడివాడ ప్రసాద్ పాల్గొన్నారు.

వసతి గృహంలో సమస్యల మోత

ఫోకస్

బాలికలు ఉంటున్న భవనం, వరండాలో నెట్టుకొస్తున్న వంటగది..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ పరిధి మెట్టపాలెం ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో పలు సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇక్కడ ప్రస్తుతం 3 నుంచి పదో తరగతి వరకు 55 మంది బాలికలు ఉంటున్నారు. 30 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉండటంతో ఈ ఏడాది వేసవి సెలవుల్లో వీటిని నేలమట్టం చేశారు. 2012లో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ.9.78 లక్షలు వెచ్చించి నిర్మించిన అదనపు భవనం వీరికి దిక్కుగా మారింది. ఈ ఒక్క గదిలోని అమ్మాయిలంతా నెట్టుకొస్తున్నారు. సామగ్రి ఉంచుకోవడానికి, పడుకోవడానికి ఈ గది సరిపోక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అందరూ ఒకేగదిలో ఉండటం వల్ల చదువుకోవడానికి ఇబ్బంది కలుగుతోందని బాలికలు వాపోతున్నారు. వార్డెన్ సైతం తన విధులను ఈ గదిలోనే నిర్వర్తిస్తున్నారు. నిర్లిప్తపాలనే మంచాలు ఉన్నా ఆ గదిలో వేయ సరిపోక కిందనే పడుకుంటున్నారు. ఆ భవనం వరండాలోనే వంటలు చేస్తున్నారు. దీనిపై వార్డెన్ రజనిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా నూతన భవనాల నిర్మాణం కోసం ఎన్టీపీసీ యాజమాన్యం సీఎస్ఆర్ నిధులు రూ.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు.

ట్రాలర్ ఢీకొని ఉద్యోగి మృతి


అశోక్‌రెడ్డి (పాతచిత్రం)

మాధవధార, న్యూస్‌టుడే: ట్రాలర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఉద్యోగి మృతి చెందిన ఘటన షీలానగర్ నుంచి పోర్టు రహదారిలో అనకాపల్లి జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరవాడ మండలం గొర్లెవానిపాలెంలో నివాసముంటున్న ముచ్చుల అశోక్‌రెడ్డి(45) పోర్టులోని ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి విధులకు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా షీలానగర్ నుంచి పోర్టుకు వెళ్లే రహదారిలో వంతెన నిర్మాణ పనులు జరుగుతుండటంతో వంతెన కింద నుంచి వెళ్తుండగా మారుతి సర్కిల్ వద్ద వెనుక నుంచి వస్తున్న ట్రాలర్ అశోక్‌రెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. అశోక్‌రెడ్డి కిందపడిపోవడంతో ట్రాలర్ అతని పైనుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎయిర్‌పోర్టు పోలీసులు అక్కడకు చేరుకొని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈయనకు భార్య లలిత, కుమార్తె(ఇంటర్), కుమారుడు(ఏడో తరగతి) ఉన్నారు. ఇంటి యజమాని ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

రైతుల ఉపాధికి భరోసా కల్పించాలి

గండి బాబ్జీకి వినతిపత్రం అందిస్తున్న వాలిమెరక గ్రామస్థులు

రాంపురం(పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం వాలిమెరక జుత్తాడ పంచాయతీ పరిధిలోని ఫలసాయం రైతుల ఉపాధికి ప్రభుత్వం భరోసా కల్పించాలని ఆ గ్రామ రైతులు కోరారు. ఏపీ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్, పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇంఛార్జి గండి బాబ్జీ రాంపురంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు వినతులు సమర్పించారు. వాలిమెరక పంచాయతీలోని సర్వే సంఖ్య 98లో దశాబ్దాలుగా జీడిమామిడి తోటల ద్వారా ఫలసాయం పండించుకుంటున్నామన్నారు. తాజాగా ఆ భూమి ఇళ్ల స్థలాలకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. లబ్ధిదారుల నుంచి ఆ భూములు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. 20 ఫిర్యాదులు వచ్చినట్లు బాబ్జీ కార్యాలయం తెలిపింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కునిగంటి కనకరాజు, శానాపతి శంకర్రావు, రైతులు పాల్గొన్నారు.

శాకంబరిగా కనకదుర్గమ్మ

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్ పురం గ్రామంలో కొలువైన కనకదుర్గమ్మ శుక్రవారం శాకంబరిగా పూజలందుకున్నారు. ఆషాఢ మాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త కాయిత ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారికి విశేష పూజలు జరిపారు. భక్తులు అధికసంఖ్యలో జగన్మాతను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

రేపు శ్రవణ నక్షత్ర పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.బోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై కొలువైన శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 13న శ్రవణ నక్షత్ర పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యులు శుక్రవారం తెలిపారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు జరుపుతామన్నారు. పరిసర గ్రామాల భక్తులు స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

WANTED
SITE IN-CHARGE (Male)
Salary:15,000/- + Conveyance
Walk in interview
July:12 (Saturday)
10 am to 5 pm
TERRACON ROYALE
Near Pinagadi Junction, Towards Pendurthi to Sabbavaram highway road
Contact: 9346601899

CHANGE OF NAME
I, BADDHIGAM RADHA MALLIKA, W/o.VAKA CHANDRA SEKHARA REDDY, Previously called as VAKA RADHA MALLIKA, Residing at Door No.8-91/1, Plot No.106, LIC Colony, Sujathanagar, Visakhapatnam-530051, Now changed my name from VAKA RADHA MALLIKA (Old name) to BADDHIGAM RADHA MALLIKA (New name) henceforth I will be called as BADDHIGAM RADHA MALLIKA for all purposes

ఘనంగా జనాభా దినోత్సవం

పరవాడలో ర్యాలీని ప్రారంభిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారిణి జయశ్రీకరిష్మా

పరవాడ, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పెందుర్తి నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరవాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారిణి జయశ్రీకరిష్మా ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యకరమైన సంతానం కోసం బిడ్డకు బిడ్డకు కనీసం మూడేళ్ల సమయమిచ్చేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. డాక్టర్ హారిక, సీహెచ్‌వో సాయిరాం, పీహెచ్ఎన్ జానకిరామ్, సిబ్బంది పాల్గొన్నారు. జీవీఎంసీ 77వ వార్డు పరిధి దేవాడ పీహెచ్‌సీలో వైద్యాధికారి ప్రదీప్ ప్రసాదురాజా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలకు చిన్న వయసులో వివాహం చేయరాదన్నారు. గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా కాన్పు సమయంలో తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది అన్నపూర్ణ, శ్రీనివాసరావు, గోపాలం, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి, న్యూస్‌టుడే: జనాభా దినోత్సవం సందర్భంగా ఏయూలో నిర్వహించిన వివిధ పోటీల్లో పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎల్.మాధవి, కె.ఢిల్లీశ్వరి, ఎం.ఐశ్వర్య, ఆర్.వై.జోయ్, జబీనా యాస్మిన్, వి.భవ్యశ్రీ ప్రతిభ చూపి బహుమతులు సాధించారు. వీరిని ప్రిన్సిపల్ ఫ్లోరా, కరస్పాండెంట్ థియోఫిలస్ అభినందించారు.

వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపిన ఆదర్శ్ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం డిగ్రీ కళాశాలలో ఆర్ట్స్ అండ్ కామర్స్ డిపార్టుమెంట్లకు చెందిన అధికారులు డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి హాజరై మాట్లాడారు. జనాభా పెరుగుదలతో పాటు వారి పోషణ, రక్షణకు అనుసరించాల్సిన విధానాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.శంకర్, ఎస్.సత్యనారాయణ, వి.రామకృష్ణ, వాణిజ్య విభాగాధిపతి ఎం.గోవిందరావు, పాల్గొన్నారు.

డ్రైనేజీలోకి దూసుకెళ్లిన లారీ

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: జాతీయ రహదారి లంకెలపాలెం కూడలిలో గురువారం అర్ధరాత్రి ఓ ట్రాలర్ లారీ అదుపుతప్పి డ్రైనేజీలోకి దూసుకెళ్లింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ నుంచి ఇనుప లోడుతో ఖమ్మం వెళ్తున్న ట్రాలర్ లారీ లంకెలపాలెం కూడలికి వచ్చేసరికి అదుపుతప్పి పరవాడ మార్గం వైపు ఉన్న ఫ్రీలెఫ్ట్‌లోని సిమెంట్ దిమ్మెలను ఢీకొట్టి రహదారి పక్కనున్న డ్రైనేజీలోకి దూసుకెళ్లి ఆగింది. అర్ధరాత్రి కావడంతో ఎటువంటి వాహనాలు, పాదచారులు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్రేన్ సహాయంతో లారీని అక్కడినుంచి తరలించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఇక్కడ తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కూడలిలో ప్రయాణమంటే భయాందోళన తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. గతనెల 23న గంగవరం పోర్టు నుంచి సిద్ధిపేటకు పప్పుల లోడుతో వెళ్తున్న లారీ ఇక్కడి కూడలిలో అదుపుతప్పి ముందున్న వాహనాలపై దూసుకెళ్లడంతో ఐదుగురు మృతి చెందగా మరో 13 మంది గాయపడ్డారు. ప్రమాదాల నివారణకు అధికార యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

కొత్తూరులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పంచకర్ల

సబ్బవరం, న్యూస్‌టుడే: 88వ వార్డులో 3.30 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఆనందదాయకంగా ఉందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ఆయన శుక్రవారం 88వ వార్డు పరిధిలో ఇందిరానగర్, కొత్తూరు బీసీ కాలనీ, రాశీనగర్, కొత్తూరు, నాగరాజు తోట, వెదుళ్లనరవ ఎన్టీఆర్ కాలనీ, శివాలయం తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, కల్వర్టులు, కాలువలు, తదితర పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ మొల్లి ముత్యాలునాయుడు, వార్డు తెదేపా అధ్యక్షుడు గంతకోరు శివకుమార్, జనసేన అధ్యక్షులు వి.శ్రీకాంత్, ఇందల రమణ, గవర సత్యం, ఉరుకూటి శ్రీను, చట్టి రాము, జీవీఎంసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

రూ.210 కోట్లతో ఎస్కేయూ బడ్జెట్

ఎస్కేయూ పాలకమండలి సమావేశంలో ఇన్‌ఛార్జి ఉపకులపతి అనిత, రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, తదితరులు

పాలకమండలి ఆమోదం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం బడ్జెట్ రూ.210 కోట్లకు పాలకమండలి ఆమోదించింది. ఎస్కేయూ పాలక మండలి సమావేశం శుక్రవారం జరిగింది. ఇన్‌ఛార్జి ఉపకులపతి అనిత, రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, స్థానిక సభ్యులు హాజరయ్యారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి ఇతర సభ్యులు వర్చువల్‌గా పాల్గొన్నారు. బడ్జెట్ పెండింగ్‌లో ఉండగా శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమోదించారు. 2025-26 సంవత్సరానికి రాబడి రూ.186 కోట్లు, మూలధనం రూ.12.73 కోట్లు పొందుపరిచారు. ఇతరత్రా క్యాపిటల్ కలిపి రూ.210 కోట్లకు బడ్జెట్ రూపొందించారు. ఉద్యోగుల వేతనాలు, ఇతర వ్యయం రూ.200 కోట్లు కేటాయించారు. పీఎం ఉషా నిధులు రూ.20 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు పాలకమండలి ఆమోదించింది.

వేరుసెనగ వేయలేం..!

ఉమ్మడి జిల్లాలో గణనీయంగా తగ్గిన సాగు విస్తీర్ణం

ఈనాడు, అనంతపురం: ఉమ్మడి అనంత జిల్లాలో ఒకప్పుడు 15 లక్షల ఎకరాల్లో వేరుసెనగ సాగు చేసేవారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం, పెట్టుబడులు పెరిగిపోవడంతో రైతులకు ఏటా నష్టాలు ఎదురవుతూ వస్తున్నాయి. గతంలో పోలిస్తే దిగుబడులు సైతం తగ్గిపోవడంతో వేరుసెనగపై అన్నదాతలు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతోంది. ఉమ్మడి జిల్లాలో వేరుసెనగ సాధారణ విస్తీర్ణం 11.07 లక్షల ఎకరాలు. ప్రస్తుతం 3 లక్షల ఎకరాలకు మించి సాగు చేయడం లేదు. 2016-17 ఖరీఫ్‌లో 10.25 లక్షల ఎకరాల్లో పంట వేయగా.. 2024 వచ్చేసరికి 2.8 లక్షల ఎకరాలకు పడిపోయింది. ఖరీఫ్‌లో కీలకమైన జూన్, జులై నెలల్లో వరుణుడు ముఖం చాటేయడం.. విత్తనం ఆలస్యం కావడం తదితర కారణాలతో వేరుసెనగ సాగు కష్టతరంగా మారింది.

పడిపోతున్న ఉత్పాదకత

కొన్నాళ్లు.. వర్షాభావం, మరికొన్నాళ్లు భారీ వర్షాలతో వేరుసెనగ దిగుబడులు పడిపోతూ వస్తున్నాయి. 2016-17లో హెక్టారుకు 3,083 కిలోల ఉత్పత్తి రాగా.. 2021-22కు 625 కిలోలకు పడిపోయింది. ఐదేళ్లలోనే 5 రెట్ల మేర దిగుబడి పడిపోవడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదు. కనీసం ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు.

భారంగా మారిన పెట్టుబడులు

పెరిగిన పెట్టుబడులతో రైతులపై ఆర్థిక భారం ఎక్కువవుతోంది. ఎకరా పొలంలో విత్తనానికి రూ.12 వేలు, ఎరువులు, మందులకు రూ.6 వేలు, కూలీలు కోతలకు రూ.12 వేలు చొప్పున ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చవుతోంది. దీనికి తోడు మద్దతు ధర లభించడం లేదు. క్వింటాకు రూ.6,700 వరకు కనీస మద్దతు ధర ఉండగా.. వ్యాపారులు కుమ్మక్కై రైతుల కష్టాన్ని దోచేస్తున్నారు. గతేడాది గరిష్ఠంగా రూ.5,800 మాత్రమే రైతులకు లభించింది.

కంది సాగుతో లాభాలు

- నారాయణ, చిన్నప్పేట, చెన్నేకొత్తపల్లి మండలం

ఏటా ఐదు ఎకరాల్లో వేరుసెనగ సాగు చేసేవాళ్లం. రెండేళ్లుగా సాగు చేయడం లేదు. కంది సాగు చేస్తున్నాం. తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తున్నాయి. ఎకరాకు 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వస్తోంది.

కుళాయి కనెక్షన్లు.. కాకిలెక్కలు

● దస్త్రాల్లో చేయని పనుల నమోదు ● గత వైకాపా పాలనలో అవినీతి దందా

గుత్తి, గుంతకల్లు, శింగనమల, తాడిపత్రి, న్యూస్‌టుడే

గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీర్లు ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల విషయంలో కాకిలెక్కలు నమోదు చేశారు. జల్‌జీవన్ మిషన్ పథకం కింద గ్రామాల్లో ప్రజలకు రక్షిత మంచినీటిని అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల పేరుతో రూ.కోట్లు గుమ్మరించారు. గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో పథకం అమలు అస్తవ్యస్తంగా మారింది. అప్పటి అధికారులు కుళాయి కనెక్షన్లు దాదాపు 70 శాతం పూర్తి చేసినట్లు రికార్డుల్లో నమోదు చేయడం గమనార్హం.

పెద్దవడుగూరులోని దళితవాడలో నీరు సరఫరా లేని కుళాయి

సాగని రెండో విడత పనులు

తొలి విడతలో అరకొరగా పనులు జరిగాయి. వైకాపా సర్పంచులే ఎక్కువ శాతం నామినేషన్‌పై చేశారు. పైపులైన్ల పనుల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. టెండర్లు నిర్వహించి నాణ్యమైన కంపెనీ పైపులను కొనుగోలు చేయలేకపోయారు. స్థానికంగా లభించే పైపులు సరిపెట్టారని తెలుస్తోంది.

అన్నీ తామే ఏర్పాటు చేసినట్లుగా..

ప్రతి గ్రామంలో 20 నుంచి 40 వరకు కనెక్షన్లు ఇచ్చి... స్థానికులే ఏర్పాటు చేసుకున్న అనధికారిక, ప్రైవేటు కుళాయిలను తామే ఏర్పాటు చేసినట్లు అధికారులు రికార్డులకు ఎక్కించారు. మూడు నియోజకవర్గాల్లో 72 వేల కనెక్షన్లు ఇచ్చినట్లు నమోదు చేశారు. అధికారిక లెక్కల ప్రకారం 86 వేల కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. గ్రామాల్లో కొన్నేళ్ల నుంచి ప్రజలు తాగునీటి కుళాయిలను అనధికారికంగా ఏర్పాటుచేసుకున్నారు. వాటిని తాము ఏర్పాటు చేసినట్లు అధికార యంత్రాంగం లెక్క చూపడం గమనార్హం.

నియోజకవర్గం	నిధులు (రూ.కోట్లలో)	అధికారుల లెక్కలో కుళాయిలు
గుంతకల్లు	23.91	29 వేలు
తాడిపత్రి	11.36	61 వేలు
శింగనమల	123.81	72 వేలు

అక్రమాలు జరిగి ఉంటే చర్యలు తప్పవు

-సురేశ్, ఎస్ఈ, అనంతపురం

కుళాయిల ఏర్పాటులో ఎలాంటి అక్రమాలు జరగలేదు. ఎక్కడైనా ప్రజలు వేసుకున్న కుళాయిలను తామే ఏర్పాటు చేసినట్లు కింది స్థాయి అధికారులు ఎవరైనా నమోదు చేసి ఉంటే విచారించి తగిన చర్యలు తీసుకుంటాం. బాధ్యులను వదిలిపెట్టం.

కొన్ని ప్రాంతాలకు ఆర్టీసీ ఛార్జీల తగ్గింపు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కొన్ని ప్రధాన నగరాలకు ప్రయాణించే ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది. ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకొనే క్రమంలో ప్రైవేటుకు దీటుగా వెళ్లేందుకు ఛార్జీలను తగ్గించింది. ఆషాఢ మాసం కావడంతో పెద్దగా రద్దీ ఉండకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో వెళ్లే ప్రయాణికులకు కొంత ఊరట లభించింది. తగ్గింపు ఛార్జీలు ఈనెల 31 వరకు మాత్రమే అవకాశం కల్పించారు. వెన్నెల ఏసీ, స్లీపర్‌కు 20 శాతం, ఇంద్ర బస్సులకు 15 శాతం ఛార్జీలు తగ్గించారు. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, తిరుపతికి అనంతపురం నుంచి పోవడంతోపాటు తిరుగు ప్రయాణంలో కూడా వర్తిస్తుంది. అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం. సుమంత్ ఆర్ ఆదోని తెలిపారు.

ప్రాంతం	ప్రస్తుతం రూ.	తగ్గింపు రూ.
తాడిపత్రి-హైదరాబాద్	1105	884
అనంతపురం-విజయవాడ	961	817
అనంతపురం-చెన్నై	832	708
అనంతపురం-తిరుపతి	579	493

పనులు పరిశీలిస్తున్న పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

రూ.35 కోట్లతో హెచ్చెల్సీ పనులు

కణేకల్లు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టుల్లో పునరుజ్జీవం నింపేలా రూ.76 వేల కోట్ల పనులకు ఇటీవల మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం తుంగభద్ర హెచ్చెల్సీ కణేకల్ సబ్ డివిజన్‌లో యర్రగుంట వద్ద జరుగుతున్న యూటీ(అండర్ టన్నెల్) పనులను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక హంద్రీనీవా కాలువ వెడల్పుతోపాటు లైనింగ్ పనుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తుంగభద్ర హెచ్చెల్సీ కాలువలో సజావుగా నీరు పారేలా పనులు చేస్తున్నామని, ఈ ఏడాది రూ.35 కోట్లతో అత్యవసర పనులు చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. వైకాపా ఐదేళ్లలో చేయలేని పనులు కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే చేసిందన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా రైతాంగం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్టు యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, మాజీ ఛైర్మన్ వన్నారెడ్డి హెచ్చెల్సీ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఈఈ పార్థసారథి, డీఈ దివాకరరెడ్డి పాల్గొన్నారు.

పట్టాలపైకి అమృత్ 2.0

● రూ.576.33 కోట్ల పనులకు టెండర్లు.. ● ఉమ్మడి జిల్లాలోని పట్టణాలకు ఉపయుక్తం

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: నగరాలు, పట్టణాల్లో మెరుగైన తాగునీటి సదుపాయాలు కల్పనకు ఉద్దేశించిన అమృత్ 2.0 పథకం అమలు విధానాలు కొలిక్కి వచ్చాయి. నగర, పురపాలికల్లో ఈ పథకం అమలుకు టెండర్లు పిలిచారు. రెండున్నర సంవత్సరాల క్రితమే అమృత్ 2.0 పనులు ప్రారంభించాల్సి ఉన్నా.. తీవ్ర జాప్యంతో తాగునీటి వనరులు, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు చేపట్టలేకపోయారు. రెండేళ్లుగా ఆయా ప్రాంతాల్లో పనులు నిర్వహించకపోవడంతో పలు పురపాలికల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. కేంద్రం సూచించిన మార్గదర్శకాల మేరకు తాగునీరు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించలేదనే ఉద్దేశంతో అప్పట్లో నిధులు ఆపేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేంద్రం దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఈ పనులను పట్టాలెక్కించారు.

★ వైకాపా హయాంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాకుండానే ఆయా ప్రాంతాలకు తాగునీటి సౌకర్యాలు కల్పించాలంటూ నిధులు కేటాయించారు. సగం ఇళ్లు కూడా పూర్తి చేయలేని దుస్థితి ఏర్పడింది. నివాసం లేని ప్రాంతాల్లో అమృత్ పథకం నిధుల వినియోగించుకోవడానికి అవకాశం లేకపోవడంతో ఎక్కడా పనులు ప్రారంభం కాలేదు.

డీపీఆర్‌లపై సమీక్షలు: ఉమ్మడి జిల్లాలో ఎక్కడెక్కడ తాగునీరు సరఫరా, పైపులైన్లు, నీటి శుద్ధి ప్లాంట్లు అవసరమో ప్రజారోగ్య విభాగం గుర్తించింది. అందుకు సంబంధించిన ప్రాజెక్టు సిద్ధం చేసి నివేదించారు. డీపీఆర్‌పై పలు దఫాలుగా సమీక్షల అనంతరం ఓ కొలిక్కి వచ్చింది. ఉమ్మడి జిల్లాలో రూ.576.33 కోట్లు పనులకు టెండర్లు పిలిచారు. ఈనెల 21వ తేదీ తుది గడువు నిర్ణయించగా నెలాఖరులోగా అర్హులైన గుత్తేదారు సంస్థను ఎంపిక చేసి ప్రజల తాగునీటి, ఇతరత్రా అవసరాలు తీర్చనున్నారు.

ఇరు జిల్లాల్లో ఇలా..

ప్రాంతం	ఒనగూరే ప్రయోజనాలు	నిధులు (రూ.కోట్లు)
అనంతపురం	తాగునీరు, శుద్ధి ప్లాంటు	107.71
తాడిపత్రి	"	77.35
గుంతకల్లు	జలవనరుల వృద్ధి	42.12
రాయదుర్గం	"	78.42
శ్రీసత్యసాయి జిల్లాలో..		
హిందూపురం	తాగునీరు, నీటిశుద్ధి, పూడికతీత	108.21
ధర్మవరం	జలవనరుల వృద్ధి	36.21
కదిరి	నీటి వసతి, పూడికతీత	24.44
పెనుకొండ	జలవనరుల వృద్ధి	100.69
మడకశిర	"	1.18

మురుగునీటి శుద్ధి ప్లాంటు చేపట్టే అనంతపురం శివారు తడకలేరు ప్రాంతం

అనంత నగరంలోని మురుగు అంతా తడకలేరు నుంచి శింగనమల చెరువులో కలుస్తోంది. తడకలేరు వద్ద 10 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మురుగు నీటి శుద్ధి ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి స్థల సేకరణ, టెండర్లు పూర్తి అయ్యాయి. పనులు మాత్రం ప్రారంభం కాలేదు. తాజాగా 2.0 ద్వారా 18 ఎంఎల్‌డీ సామర్థ్యంతో అదే ప్రాంతంలోనే మురుగు నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రూ.70.32 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. రాబోవు రోజుల్లో నగరపాలక నుంచి వెళ్లే నీరు అంతా శుద్ధి అయ్యే అవకాశం ఉంటుంది.

స్వచ్ఛనీరు... శుభ్రతతోనే గ్రామాభివృద్ధి

పి.నారాయణపురం సర్పంచి హనుమంతరెడ్డి

కూడేరు (ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలం పి.నారాయణపురం సర్పంచి హనుమంతరెడ్డి 'సర్పంచ్ సంవాద్' పోటీల్లో జాతీయ స్థాయిలో రెండో స్థానాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. భారత నాణ్యత మండలి(క్యూసీఐ) సర్పంచులను ఒక వేదికపై తెచ్చేందుకు 'సర్పంచ్ సంవాద్' పేరుతో మొబైల్ అప్లికేషన్‌ను తీసుకొచ్చింది. గ్రామాభివృద్ధి, సమాచార మార్పిడి, సాంకేతికతతదితర అంశాలపై ఆలోచనలను పంచుకునేలా చూడాలన్నది యాప్ ఉద్దేశం. దీనిపై హనుమంతరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి స్వచ్ఛ నీరు, వేర్వేరుగా తడి, పొడి చెత్త సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ తదితర అంశాల్లో అధికారులతో కలిసి సర్పంచి భాగస్వామి అయితే గ్రామాభివృద్ధి వేగవంతం అవుతుందనే అభిప్రాయాన్ని యాప్‌లో పంచుకోవడంతో ద్వితీయ స్థానంతోపాటు రూ.25 వేల నగదు లభించిందన్నారు.

తాడిమర్రిలో ప్రత్యేక అవసరాల విద్యార్థికి ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యుడు

దివ్యాంగుల భవితకు వరం!

అనంతపురం విద్య, ధర్మవరం పట్టణం, కదిరి : మానసిక, శారీరక అంగ వైకల్యంతో బాధపడే చిన్నారులతోపాటు ప్రత్యేక అవసరాల (సీడబ్ల్యూఎస్ఎన్), విద్యార్థులకు భవిత కేంద్రాలు వరంగా నిలుస్తున్నాయి. ఈ కేంద్రాల్లో ఏటా మూడేళ్ల నుంచి 18 ఏళ్ల వయసున్న దివ్యాంగులకు ప్రవేశాలు కల్పిస్తున్నారు. ఐఈఆర్పీలు (ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్) ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తూ వైకల్యంతో బాధపడే బాలలను గుర్తిస్తున్నారు. వీరిని భవిత కేంద్రాలకు రప్పిస్తూ ఫిజియోథెరపీ, యోగాసనాలు, వ్యాయామాలు చేయిస్తూనే.. అర్థమయ్యే రీతిలో బోధన చేస్తున్నారు. దివ్యాంగుల్లోనూ ప్రతిభను వెలికితీసి వారిలో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందిస్తున్నారు.

- ● జిల్లా: అనంతపురం
- ● భవిత కేంద్రాలు : 31
- ● విద్యార్థుల సంఖ్య: 2,600

ప్రత్యేక భత్యం, యంత్రాలు

భవిత కేంద్రానికి వచ్చే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక భత్యం అందిస్తోంది. రవాణా ఛార్జీ కింద ప్రతి విద్యార్థికి ప్రతి నెలా రూ.300 చొప్పున పది నెలలకు రూ.3,000 తల్లి ఖాతాకు జమ చేస్తోంది. కేంద్రానికి రాలేని స్థితిలో ఉండి తల్లిదండ్రుల సాయంతో వచ్చే విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్ కింద విద్యార్థికి రూ.250 నుంచి రూ.300 వరకు అందిస్తారు. భవిత కేంద్రానికి రాలేని స్థితి ఉన్న విద్యార్థులకు హోంబేస్డు (హెచ్‌బీఈ) అలవెన్స్ కింద ప్రతి నెలా రూ.300 చొప్పున కేంద్రం ఎన్ని నెలలు పని చేస్తే అన్నింటికి ఈ భత్యం అందిస్తున్నారు. ఇవేకాక అలీమ్‌కోం శిబిరాల సమయంలో విద్యార్థుల అవసరాలను బట్టీ వినికిడి యంత్రాలు, వీల్‌ఛైర్లు, ట్రైసైకిళ్లు, బ్రెయిల్ కిట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

వైకాపా హయాంలో కష్టకాలం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో భవిత కేంద్రాల్లో మౌలిక వసతులు కొరవడి అధ్వానంగా ఉండేవి. విద్యార్థులకు భత్యాలను సకాలంలో చెల్లించేవారు కాదు. ఫలితంగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోయేది. ఐఈఆర్పీలే సొంత డబ్బు ఖర్చు పెట్టుకుని పనులు చేసుకునేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వంలో బకాయిపడిన భత్యాలను తల్లుల ఖాతాకు జమ చేసింది. విరివిగా కొత్త యంత్రాలను పంపిణీ చేసి దివ్యాంగులకు అండగా నిలిచింది.

వైకల్యం ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం చేయూత

- దేవరాజ్, ఎస్ఎస్ఏ, ఏపీసీ

సర్వే చేసి వైకల్యంతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి ఈ కేంద్రాల్లో చేర్పిస్తున్నాం. తల్లితండ్రులు సహకరిస్తే విద్యార్థులను ఉన్నతంగా తయారు చేసి, వారిలో మార్పులు చూపిస్తాం. ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల సంక్షేమం కోసం నిధులు మంజూరు చేస్తోంది. ఏటా యంత్రాలను పంపిణీ చేస్తోంది.



ముగ్గురు మేనేజర్లు, సూపర్‌వైజర్‌పై సస్పెన్షన్ వేటు

ఆత్మకూరు సహకార సంఘంలో నిగ్గు తేలిన అక్రమాలు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: సరిగ్గా పదేళ్ల క్రితం వంక పోరంబోకు భూములకు సహకార కేంద్రం అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రూ.20 లక్షల రుణం ఇచ్చారు. ఆ భూములకు పట్టాలు ఇవ్వడం రెవెన్యూ అధికారులు చేసిన మొదటి తప్పుకాగా.. నిబంధనలకు తిలోదకాలిచ్చి రుణాలు ఇవ్వడం బ్యాంకు అధికారులు చేసిన రెండో తప్పు. తర్వాత తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఐదేళ్ల క్రితమే పాసుపుస్తకాలు రద్దు చేశారు. అయితే బ్యాంకు అధికారులు మాత్రం రుణాలు వసూలు చేయకుండా గుట్టుగా ఉంచారు. అక్రమాలను గత ఏడాది మేలో 'ఈనాడు' వెలికితీసింది. అప్పటినుంచి వరుస కథనాలు ప్రచురితం కావడంతో అధికారులు విచారణకు ఆదేశించారు. ఏడాదిపాటు రెండు దశల్లో సాగిన ఈ విచారణలో తప్పు జరిగినట్లు నిర్ధారణ అయింది. నలుగురు అధికారులపై వేటు పడింది.

మంజూరుకు బాధ్యులు వీరే..

బ్యాంకు రుణం మంజూరు ఇచ్చేముందు తొలుత భూమి సాగులో ఉందా, లేదా?, పట్టా భూమా, లేక అసైన్మెంటా.. అనేది పరిశీలించకుండానే మేనేజరు, సూపర్‌వైజర్లు రూ.20 లక్షల రుణం ఒకే కుటుంబానికి మంజూరు చేశారు. కూడేరు రెవెన్యూ గ్రామంలో వంకపోరంబోకు భూములకు ఈ రుణాలు ఇవ్వడాన్ని 'ఈనాడు' గత ఏడాది మే నుంచి వరుసగా కథనాలు ఇవ్వడంతో అధికారుల్లో అలజడి తీవ్రమైంది. విచారణ పూర్తి చేసి.. రుణం మంజూరుకు బాధ్యులైన వారిని సస్పెండ్ చేశారు. ప్రస్తుతం పుట్టపర్తిలో మేనేజరుగా పనిచేస్తున్న పి.రాజేంద్రప్రసాద్, కొత్తచెరువు మేనేజరు ఎంఎల్ఎన్ మూర్తి, ధర్మవరం మేనేజరు నాగార్జున, కొత్తచెరువు శాఖలో సూపర్‌వైజర్‌గా ఉన్న అరుణకుమారిలపై సస్పెన్షన్ వేటు పడింది. ప్రధాన కార్యాలయంలో ఉన్న డీకే దుర్గాప్రసాద్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

తప్పు జరిగినందునే చర్యలు తీసుకున్నాం

- ఎం.కేశవరెడ్డి, బ్యాంకు ఛైర్మన్

అధికారులు ఇలా తప్పులు చేస్తే బ్యాంకు నష్టాల్లోకి వెళ్తుంది. వంకపోరంబోకు భూములకు రుణాలు ఇవ్వడం తప్పే. సంయుక్త కలెక్టర్ సిఫార్సు మేరకు ఆ నలుగురిని సస్పెండ్ చేశాం.

విచారణ ఇలా

విచారణకు తొలుత డీజీఎం రాంప్రసాద్‌ను నియమించారు. సిబ్బంది సరిగా సహకరించలేదంటూ ఐదారు నెలలు నానబెట్టారు. విచారణ తూతూమంత్రంగా చేసి నివేదిక ఇచ్చారు. ఆప్కాబ్ అధికారుల నుంచి ఒత్తిడి రావడంతో అక్రమాలు నిజమేనంటూ తదుపరి నివేదిక ఇచ్చారు. సంయుక్త కలెక్టర్ శివనారాయణ శర్మ మరోసారి డీసీఓ అరుణకు మారిని విచారణకు నియమించారు. ఆమె కూడా అక్రమాలు జరిగాయని తేల్చడంతో సస్పెండ్ అనివార్యమైంది.

ఆంజనేయులు కోలుకునే దాకా వైద్యసేవలు

కలెక్టర్ ఆదేశాలు

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: ఆంజనేయులు కోలుకునేంత వరకూ ఉచిత వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ జిల్లా ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆదేశించారు. ఈ నెల 11న 'ఈనాడు'లో 'బతికున్నా ఆరోగ్యశ్రీ కార్డులో చనిపోయినట్లు నమోదు' శీర్షికన వెలువడిన కథనంపై కలెక్టర్ స్పందించారు. నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు అవసరమయ్యే సీఎంసీవో అనుమతి పత్రాన్ని జారీ చేశారు. దీంతో నగరంలోని స్నేహలత నెట్‌వర్క్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు డయాలసిస్‌తోపాటు చికిత్స అందిస్తున్నారు. గతంలో ప్రైవేట్ వైద్యశాల యాజమాన్యం డిశ్చార్జి సమయంలో రూ.13 వేలు బిల్లు తగ్గించింది. ఆంజనేయులును ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులోకి తిరిగి పేరు చేర్చేందుకు చర్యలు తీసుకున్నామని కోఆర్డినేటర్ వెల్లడించారు.

(c) eenadu

ఎఫ్ఐఆర్ నమోదైనా అరెస్టుపై ఉదాసీనత!

● ఫోర్జరీ సంతకాల కేసు పక్కదారి ● వివాదాస్పదంగా సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ వ్యవహార శైలి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సంతకాలను ఫోర్జరీ చేసిన ఘనుడు అతను. సహకారశాఖ పనిచేసే ఉద్యోగులంతా అతని బాధితులే. ప్రతి ఉద్యోగిని బెదిరింపులు తిడతారన్న ఫిర్యాదులు.. మహిళలకు సంబంధాలు అంటగట్టి లేఖలు రాసిన దురాగతాలు.. ఆ శాఖలో అతని పేరు చెబితే హడల్. అతని ఆగడాలు భరించలేక కొందరు సహకార శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఫోర్జరీ సంతకాల వ్యవహారం గుట్టురట్టయింది. వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయించాలని ఆదేశాలు అందాయి. మూడు నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసులో తీవ్రత ఉన్నా.. ఇంతవరకు ప్రాథమిక విచారణ లేదు, అరెస్టు ఊసేలేదు. చిన్నపాటి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే క్షణాల్లో అరెస్టు చేసే పోలీసులు అతనిపై మాత్రం కరుణ చూపించడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లా సహకార శాఖ అధికారి కార్యాలయం

అరెస్టు చూపని పోలీసులు

జిల్లా సహకార శాఖలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా సతీష్‌కుమార్ పనిచేస్తున్నారు. ఇతని వ్యవహార శైలిపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. విచారణకు ఆదేశించారు. అతను తెలివిగా సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు సంతకాలను ఫోర్జరీ చేసి ఎలాంటి చర్యలు తీసుకోకూడదని లేఖలను జిల్లా అధికారులకు పంపించారు. ఆ లేఖలపై ఆరా తీసిన అధికారులు ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అప్పటి డీఎల్‌సీఓ ప్రభాకర్‌రెడ్డిని ఆదేశించారు. అప్పట్లో కుంటిసాకులు చెప్పి అరెస్టు నుంచి తప్పించుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి కూడా భయపడి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విజయవాడ నుంచి ఉన్నతాధికారుల నుంచి హెచ్చరికలు రావడంతో మే నెలలో నాలుగో పోలీస్‌స్టేషన్‌లో సతీష్‌కుమార్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టిన పోలీసులు దొరకలేదని సమాధానం చెబుతూ వస్తున్నారు. అతనిపై ఎలాంటి విచారణ చేయకుండా జీతాలు చెల్లిస్తున్నారు. ఎఫ్ఐఆర్ నమోదైనా ఎందుకు అరెస్టు చేయలేదని సహకారశాఖ అధికారులు ఇప్పటివరకు పోలీసులను అడిగిన దాఖలాలు కనిపించలేదు.

కారణాలు తెలుసుకుంటాం..

అతని వ్యవహారం ఫిర్యాదులు వచ్చిన విషయం వాస్తవమే. సీఎం, మంత్రి సంతకాలను ఫోర్జరీ చేసిన విషయంపై సతీష్ కుమార్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయించాం. పోలీసులు మాత్రం అతన్ని అరెస్టు చేయలేదు. అరెస్టు చేస్తే సస్పెండ్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఎందుకు అరెస్టు చేయలేదో కారణాలు తెలుసుకుంటాం.

- అరుణకుమారి, జిల్లా సహకారశాఖ అధికారిణి

అయినవాళ్లు.. కాటేసే నేరగాళ్లు..

బాలికలపై పెరుగుతున్న అత్యాచారాలు



అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: రక్షించాల్సిన వారే రాక్షసులుగా మారుతున్నారు. వావి వరసలు మరచి పసిపిల్లలు, ఊహ తెలియని మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. కఠిన చట్టాలు, గొప్ప సాంకేతిక ప్రగతి ఉన్నా నేటికీ ఇలాంటి అకృత్యాలు జరుగుతూనే ఉన్నాయి..

పరిచయస్థులతోనే ప్రమాదం

తెలిసినవారే.. అందులోనూ బాగా దగ్గర వారే వేధింపులకు ప్రయత్నించే ఘటనలు పెరిగిపోతున్నాయి. పసిపిల్లలకు చాక్లెట్ వంటివి ఆశ చూపించి అత్యాచారాలకు పాల్పడుతుండటం, పాఠశాలకు వెళ్లే విద్యార్థినులతో సాన్నిహిత్యం పెంచుకుని లైంగిక ఆనందం పొందడం వంటి ఘటనలు ఎక్కువే. ఇటీవల కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఓ గ్రామానికి చెందిన 55 ఏళ్ల వ్యక్తి పక్కింట్లో ఉన్న ఆరేళ్ల చిన్నారికి మామిడిపండు ఆశచూపి అత్యాచారయత్నం చేశాడు. నెల్లూరు జిల్లాకు చెందిన యాభై ఏళ్ల వ్యక్తి తన ఇంట్లో పనికి కుదిరిన 13ఏళ్ల అమ్మాయిపై లైంగిక దాడి చేశాడు. ఫలితంగా చిన్నారి గర్భం దాల్చింది. శింగనమల నియోజకవర్గంలోని ఓ గ్రామంలో ఇంటి బయట నిద్రిస్తున్న 12ఏళ్ల బాలికపై సమీపంలో నివసిస్తున్న దుర్మార్గుడు బలవంతంగా స్నానాల గదిలోకి లాక్కుపోయి అత్యాచారయత్నం చేశాడు. శ్రీసత్యసాయి జిల్లాలో ఓ గ్రామంలో స్థానికంగా 15 మందికి పైగా ఓ అమ్మాయిపై రెండేళ్ల పాటు అఘాయిత్యం కొనసాగించారు. పై ఘటనల్లో అఘాయిత్యాలకు పాల్పడిన అందరూ బాధితురాలి ఇళ్లలో ఉన్నవారే, బాధితులకు బాగా తెలిసిన వారే. ఇలా ఈ కేసుల వరకు వచ్చినవి కొన్ని మాత్రమే.

జిల్లాలో ఇలా..

సంవత్సరం	మైనర్లపై అఘాయిత్యాలు
2021	92
2022	76
2023	72
2024	56
2025	19
మొత్తం	315

అప్రమత్తతతో రక్షణ..

పిల్లలు ఎంత చిన్నవారైనా ఒంటరిగా వదలవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలకు దగ్గరగా తీసుకునే వారి ప్రవర్తన ఎలా ఉందో గమనిస్తూనే ఉండాలని, పిల్లల ప్రవర్తనలో మార్పు వచ్చినా, ముభావంగా ఉన్నా తల్లిదండ్రులే చొరవ తీసుకుని ఆరా తీయాలి. పిల్లల చరవాణిలో కొందరు అశ్లీల చిత్రాలు చూసి ప్రేరేపితమైన విద్యార్థులు, తోటి విద్యార్థినుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడే ఆస్కారం ఉంది. వారిని నిత్యం గమనిస్తూ ఉండాలి. ఆడపిల్లలు ట్యూషన్, పాఠశాలకు వెళ్లే క్రమంలో ఎవరితో కలిసి వెళ్తున్నారు. ఎలా వెళ్తున్నారు. ఎప్పుడు ఇంటికి వస్తున్నారనే విషయాలపై కన్నేసి ఉంచాలి.

● సందేహాల నివృత్తి, ప్రత్యేక క్లాసులు పేరిట కొందరు ఉపాధ్యాయులు విద్యార్థినులకు దగ్గర ప్రేమపాఠాలు నేర్పుతున్నారు. అభం శుభం తెలియని బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఏడాదిన్నర క్రితం రాప్తాడు నియోజకవర్గంలోని ఓ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగికంగా వేధింపులకు పాల్పడ్డాడు. రాయదుర్గం నియోజకవర్గంలోని ఓ ఉన్నత పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు తొమ్మిది, పది తరగతులు చదివే విద్యార్థినులను చరవాణిలో వేధింపులకు గురిచేసేవాడు. విషయం బయటకు పొక్కడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు.

'బ్యాడ్ టచ్' పసిగట్టాలి

దగ్గర బంధువులు, ఇంటి పరిసరాల్లో ఉండే వారిని తల్లిదండ్రులే గమనిస్తూ ఉండాలి. పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే అడ్డుకోవాలి. పిల్లలు తప్పుదారిలో వెళ్తున్నారని తెలిస్తే సున్నితంగా తెలియజెప్పాలి. పాఠశాలల్లో 'గుడ్ టచ్..బ్యాడ్ టచ్' కార్యక్రమాల ద్వారా ఇవన్నీ వివరిస్తున్నాం.

- మహబూబ్ బాషా, డీఎస్పీ, మహిళా పోలీసుస్టేషన్, అనంతపురం

EENADU Classifieds

EDUCATION

అడ్మిషన్స్ APNCET (నర్సింగ్ సెట్) లో ర్యాంక్ రాని స్టూడెంట్స్ B.Sc (MLT), BPT (ఫిజియోథెరపీ) గవర్నమెంట్ సీట్లకు అడ్మిషన్స్ జరుగుచున్నవి. Cont: G.Murali, 9030661651. అనంతపురం.

REAL ESTATE

LAND FOR SALE

అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డులో రజాక్ ఫంక్షన్ హాల్ దగ్గర నిర్మాణానికి అనువుగా ఉన్న 4 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మబడును. వాట్సాప్ 9701609689 కాల్స్ చెయ్యకండి.

PLOT FOR SALE

అనంతపురం టౌన్ JNTU ఎదురుగా LIC Colony నందు East/ North కార్నర్ ప్లాట్ అమ్మకమునకు కలదు. (డైరెక్ట్) Contact: 7396397439.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు మహిళా ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: SSC, ఇంటర్. Age: 25 సం॥పైన జీతం+ఇన్సెంటివ్స్. సెల్: 99639 44419.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు సివిల్ ఇంజనీర్స్, ఆఫీస్ ఇన్‌ఛార్జ్ మేనేజర్స్, అర్హత: ITI (సివిల్), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ. ఇంటర్వ్యూ: 12, 13 జులై. సంప్రదించండి: 7093501055, అనంతపురం: 8341371036, శ్రీసత్యసాయి: 9121215168.

AIRTEL Xstream Fiber హిందూపురం టౌన్ నందు పనిచేయుటకు సేల్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 16,500 + ఇన్సెంటివ్స్. Qly: ఇంటర్/ డిగ్రీ. 2 వీలర్ & లైసెన్స్ ఉండవలెను. ఉమామహేశ్: 9000029003

Wanted APTITUDE Trainer: Required Aptitude Trainer to Train Engineering Graduates, Experienced Candidates Preferred. Salary Negotiable for Deserving Candidates. Contact: Corporate Training (&) Placement Officer. 7799797555.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రత్యక్షంగా చూసి తగిన విచారణ చేసుకోవలెను. ప్రకటనదారులు చెప్పే విషయాల వాస్తవికత నిర్ధారించుకోవలసిన బాధ్యత పాఠకులదే. ఫోన్ ద్వారా డబ్బులు పంపమని కోరే ప్రకటనల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ప్రకటనల్లోని విషయాలకు ఈనాడు బాధ్యత వహించదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో.. ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, కొనుగోలు.. భర్తీ.. ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోలు.. ఇళ్లు, పొలాలు, ప్లాట్లు అద్దెకు ఇవ్వడం.. అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

శభాష్.. మహేశ్

జాతీయస్థాయి పారాఫెన్సింగ్ పోటీల్లో సత్తా

ధర్మవరం, న్యూస్‌టుడే: ఆ యువకుడు.. నాలుగేళ్ల వయసులో పోలియో బారినపడ్డాడు. అయినా కుంగిపోలేదు. చదువుకుంటూనే క్రీడలపై ఆసక్తి పెంచుకున్నాడు. క్రికెట్‌పై పట్టు సాధించి రాష్ట్ర తరఫున జాతీయ దివ్యాంగుల జట్టులో స్థానం సాధించి సత్తా చాటాడు. ఆ తర్వాత పారా ఫెన్సింగ్ క్రీడలో పట్టు సాధించాడు. ఇటీవల చెన్నైలో జరిగిన జాతీయ పారా ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆటలో ప్రతిభ చూపి బంగారు, కాంస్య పతకాలు దక్కించుకున్న ఉమాపతి మహేశ్‌కుమార్ గురించి స్ఫూర్తిదాయక కథనం.

పారాఫెన్సింగ్ పోటీల్లో తలపడుతున్న ఉమాపతి మహేశ్‌కుమార్

● ధర్మవరం మండలం ధర్మపురి గ్రామానికి చెందిన ఉమాపతి మహేశ్‌కుమార్ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. ఎం.ఏ సోషల్ వర్క్, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివాడు. క్రీడలపై ఆసక్తితో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఫెన్సింగ్ అసోసియేషన్ సూచనలతో వీల్‌చైర్ ఫెన్సింగ్ క్రీడ నేర్చుకున్నాడు. 2020 నుంచి రాష్ట్ర జట్టు తరఫున వరుసగా భువనేశ్వర్, అంబాల, కోయంబత్తూర్, చెన్నైలో 5 నేషనల్ వీల్ చైర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్నాడు. 2024లో నేషనల్ పారా ఫెన్సింగ్‌లో కాంస్య పతకం సాధించాడు. అంతర్జాతీయ పారా ఫెన్సింగ్ ఛాంపియన్ పోటీల్లో దేశం తరఫున పాల్గొని పతకం సాధించడమే తన లక్ష్యమని మహేశ్ చెప్పారు.

ఈసారైనా రామగిరి ఎంపీపీ ఎన్నిక జరిగేనా?

మూడోసారి నోటిఫికేషన్

రామగిరి, న్యూస్‌టుడే: రామగిరి ఎంపీపీ ఎన్నికకు ముహూర్తం ఎప్పుడు పెట్టాలోగాని రెండుసార్లు ఎన్నిక వాయిదా పడింది. తాజాగా ముచ్చటగా మూడోసారి ఈ నెల 16న ఎన్నిక నిర్వహించడానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. రామగిరి ఎంపీపీ మీనుగ నాగమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో ఆమె స్థానంలో కొత్తవారిని ఎంపిక చేయాల్సి ఉంది. పేరూరు-1 ఎంపీటీసీ బాసే కొర్ను ఎంపీపీగా కొనసాగారు. మార్చిలో ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో అప్పట్లో మండలంలో ఉద్రిక్తత ఏర్పడింది. ఎంపీపీ ఎన్నిక విషయంలో మార్చి 26న రామగిరి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైకాపా, తెదేపా వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఉద్రిక్త వాతావరణం నడుమ మార్చి 27న భారీ పోలీస్ బందోబస్తుతో ఎన్నికలు నిర్వహించిన సభ్యులు ముగ్గురే హాజరుకావడంతో ఎన్నిక వాయిదా పడింది. తిరిగి మే 19న ఎంపీపీ ఎన్నికల నిర్వహించగా ఎంపీపీ స్థానం మహిళా రిజర్వేషన్ కావడంతో మహిళా సభ్యులు హాజరుకాక ఎన్నిక నిరవధిక వాయిదా పడింది. తాజాగా ఈ నెల 16న ఎంపీపీ ఎన్నిక నిర్వహించడానికి నోటిఫికేషన్ విడుదల కావడంతో ఉత్కంఠత నెలకొంది.

మొదటి ఇన్నింగ్స్‌లో అనంతపురం జట్టుకు ఆధిక్యం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ జిల్లా సీనియర్ క్రికెట్ మూడు రోజుల పోటీలో నెల్లూరు జట్టు చిత్తూరుపై ఇన్నింగ్స్ 59 పరుగుల తేడాతో అవలీలగా గెలిచింది. వరుస గెలుపులతో దూసుకుపోతున్న చిత్తూరు జట్టుకు నెల్లూరు జట్టు బౌలర్లు కళ్లెం వేశారు. శుక్రవారం అనంత క్రికెట్ మైదానంలో 215/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన నెల్లూరు జట్టు సుబ్రహ్మణ్యం (160) అద్వితీయమైన బ్యాటింగ్‌తో 83.1 ఓవర్లలో 413 పరుగులకు ఆలౌటైంది. చిత్తూరు బౌలరు మాధవరాయుడు 5 వికెట్లు కూల్చాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 49.2 ఓవర్లలో 230 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఇన్నింగ్స్ 59 పరుగుల తేడాతో నెల్లూరుకు విజయం వరించింది. అనంతరం కర్నూలు, అనంతపురం జిల్లా జట్ల మధ్య జరిగిన మరో పోటీ డ్రాగా ముగిసింది. అనంతపురం జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 89 పరుగుల ఆధిక్యం లభించింది. కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 178 పరుగులు చేసి ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో అనంతపురం జట్టు 204 పరుగులకు ఆలౌట్ కాగా.. అనంతరం 293 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన కర్నూలు జట్టు ఆటముగిసే సమయానికి 5 వికెట్లకు 132 పరుగులు చేసింది. దీంతో పోటీ డ్రాగా ముగిసింది.

సుబ్రహ్మణ్యం

మాధవరాయుడు

కళ్లలో కారం చల్లి.. కత్తులతో పొడిచి

యువకుడి దారుణ హత్య

కదిరి పట్టణం, కదిరిగ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి మండలం బండవాండ్లపల్లికి చెందిన నవీన్ (32) దారుణహత్యకు గురయ్యాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. నవీన్ శుక్రవారం వేకువజామునే గ్రామ శివారులో బహిర్భూమికి వెళ్లాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతణ్ని అనుసరించారు. కళ్లలో కారంచల్లి, కత్తులతో పొడిచి కిరాతకంగా హతమార్చారు. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేనేత వృత్తిపై జీవనం సాగిస్తున్న నవీన్ భార్య రెండేళ్ల కిందట కుటుంబ కలహాలతో బలవన్మరణానికి పాల్పడింది. వారి ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. కదిరి అప్‌గ్రేడ్ సీఐ నిరంజన్ రెడ్డి సిబ్బందితో కలిసి బండవాండ్లపల్లికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబసభ్యులు, గ్రామస్థులతో హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని కదిరి ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. త్వరలోనే హంతకులను పట్టుకుంటామని సీఐ చెప్పారు.

నవీన్

రానున్న ఐదు రోజుల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్‌శంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. వచ్చే ఐదో రోజులూ పగటి ఉష్ణోగ్రతలు 35.9 నుంచి 36.7 డిగ్రీలుగానూ, రాత్రి ఉష్ణోగ్రతలు 24.4 నుంచి 24.6 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. నైరుతి దిశగా గాలులు గంటకు 17 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు.

ఈ-బిడ్ కేసులో మరో నిందితురాలి అరెస్టు

అనంతపురం(మూడోరోడ్డు): ఈ-బిడ్ కేసులో మరో నిందితురాలు శ్రవంతి బాయిని సీఐడీ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కడియాల సునీల్ భార్య శ్రవంతిబాయి. ఈమె రూ.లక్షకు నెలకు రూ.30 వేలు వడ్డీగా అందజేస్తామని పెట్టుబడుల రూపంలో వసూలు చేశారు. వసూలు చేసిన వాటికి రసీదులు కూడా ఇవ్వలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు గుంతకల్లులో శ్రవంతిబాయిపై కేసు నమోదు అయింది. ఈ కేసులో కర్నూలు సీఐడీ రీజనల్ అధికారిణి, అదనపు ఎస్పీ పూజిత, సీఐ పెద్దయ్యనాయుడులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితురాలిని సీఐడీ అధికారులు జిల్లా కోర్టులో హాజరుపరిచారు. ఈ నెల 25వరకు కోర్టు విధించింది.

విహారానికి వెళ్లి.. అసువులు బాసి..

బీటీ ప్రాజెక్టులో మునిగి ఇద్దరి దుర్మరణం

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: భైరవానితిప్ప ప్రాజెక్టులో ప్రమాదవశాత్తు నీట మునిగి మన్సూర్ బాష(36), జబివుల్లా(32) దుర్మరణం చెందిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటకలోని రాంపురానికి చెందిన జబివుల్లా మూడురోజుల కిందట మొహర్రం వేడుక జరుపుకోవడానికి రాయదుర్గానికి వచ్చాడు. గురువారం మధ్యాహ్నం బంధువు మన్సూర్‌బాషతో కలిసి ద్విచక్ర వాహనంపై బీటీ ప్రాజెక్టుకు చూడటానికి వెళ్లారు. సాయంత్రం ఎడమ కాలువ గేట్ వద్ద చేపలు పట్టే ప్రయత్నాలు చేశారు. వారిద్దరికి ఈత రాకపోవటంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. రాత్రయినా ఎంతకూ ఇంటికి రాకపోవడంతో ఇరు కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం బీటీ ప్రాజెక్టుపై వద్ద స్థానికులు అనుమానాస్పదంగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. దీనిని సంబంధికులు గుర్తించి ప్రాజెక్టు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఎడమ కాలువ తూము వద్ద ఇద్దరి చెప్పులను గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గజ ఈతగాళ్ల సాయంతో ఇద్దరి మృతదేహాలను వెలికి తీయించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

జబివుల్లా

మన్సూర్‌బాష

శోకసంద్రంలో కుటుంబాలు

కర్ణాటక రాంపురానికి చెందిన జబివుల్లాకు భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. మన్సూర్‌బాషకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇరు కుటుంబాల్లో కుటుంబ పెద్దలు అకాల మరణం చెందడం.. పిల్లలు చిన్నవారు కావడంతో తాము బతికేది ఎట్లాగని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

తెదేపా మండల కన్వీనర్ పదవికి పోటాపోటీ

ఘర్షణకు దిగిన ఇరువర్గాల నాయకులు

శింగనమల, న్యూస్‌టుడే: శింగనమల మండల తెదేపా కన్వీనర్ ఎంపిక రసాబాసగా మారింది. నాయకుల మధ్య పోటీ నెలకొని రచ్చకెక్కింది. రెండు వర్గాలుగా ఏర్పడి ఘర్షణకు దిగారు. స్థానిక శ్రీదుర్గాంజనేయస్వామి దేవాలయం వద్ద శుక్రవారం మండల కన్వీనర్ ఎంపిక నిర్వహించారు. పార్టీ పరిశీలకులుగా వచ్చిన రంగయ్య పదవిని అభ్యర్థిస్తున్న వారి జాబితాను చదివి వినిపించారు. 18 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. ఆ తర్వాత మారుతీనాయుడు నాకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇదే తరహాలోనే బీసీ సామాజిక వర్గంలో కన్వీనర్‌గా అవకాశం ఇవ్వాలని అనీల్‌యాదవ్ విన్నవించారు. ఇరువురు తీవ్రంగా పోటీ పడటంతో ఏకాభిప్రాయానికి రావడం లేదని నాయకులు ఎన్నిక వాయిదా వేశారు. నాయకులు, కార్యకర్తలు బయటికి వచ్చేశారు. ఈ సమయంలో రెండు వర్గాల వారు ఎవరికి వారు తమేకే పదవి దక్కిందని కేకలు వేశారు. దీంతో రెండు వర్గాల వారు ఘర్షణకు దిగారు. ఒకరినొకరు తోసుకున్నారు. పార్టీ నాయకులు, పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. అంతిమంగా కన్వీనర్ ఎవరనేది పార్టీనే నిర్ణయిస్తుందని ఎంపిక వాయిదా వేశారు.

వాదోపవాదాలకు దిగిన తెదేపా నాయకులు

క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక ప్రక్రియ పూర్తి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కడప వైఎస్ఆర్ క్రీడా పాఠశాలలో ప్రవేశానికి జిల్లా స్థాయి ఎంపిక పోటీలు శుక్రవారం సంజీవరెడ్డి స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి శాప్ డైరెక్టర్ బి.శివ హాజరయ్యారు. రిజిస్ట్రేషన్ చేసుకుని అర్హత సాధించిన 24 మందికి ఎంపిక పోటీలు నిర్వహించారు. వీరికి పరుగు, షాట్‌పుట్, వర్టికల్ జంప్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ ఆధారంగా వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ శివ మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలలో ప్రవేశించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన వారు రాష్ట్రస్థాయిలో మరింత మెరుగ్గా రాణిస్తే ప్రవేశం లభిస్తుందన్నారు. డీఎస్ఏ శిక్షకులు జుబేద్, మంజుల, సంధ్య పాల్గొన్నారు.



షాట్‌పుట్ విసురుతున్న చిన్నారి

అల్లుడి హత్యకు రూ.4 లక్షల సుపారీ

మామ, మరో నలుగురి అరెస్ట్

ధర్మవరం, న్యూస్‌టుడే: ముదిగుబ్బలో సంచలనం సృష్టించిన తనకల్లు మండలం యర్రగుంటపల్లికి చెందిన విశ్వనాథ్ హత్య కేసులో ఐదుగురు నిందితులను ముదిగుబ్బ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. రూ.4 లక్షలకు సుపారీ ఇచ్చి అల్లుడిని మామే హత్య చేయించినట్లు విచారణలో వెల్లడయ్యింది. ధర్మవరం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ హేమంత్‌కుమార్, ముదిగుబ్బ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ శివరాముడు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

● విశ్వనాథ్ తన అత్త, మరదలితో వివాహేతర సంబంధం సాగించాడు. అత్తకు చెందిన నాలుగు ఎకరాల పొలంలో రెండు ఎకరాలు అమ్మేశాడు. ఇటీవల మళ్లీ రెండు ఎకరాలు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకొని, స్థిరాస్తి వ్యాపారుల నుంచి డబ్బు తీసుకున్నాడు. కుమారులకు ఆస్తిలో భాగం ఇవ్వకుండా అమ్మడమేమిటని విశ్వనాథ్‌ను మామ వెంకటరమణప్ప ప్రశ్నించగా అవమానపరిచాడు. తన కుటుంబానికి అల్లుడు అడ్డుగా ఉన్నాడని, ఎలాగైనా తప్పించాలని మామ కుట్ర పన్నాడు. తన స్నేహితుడు, గరిశనపల్లికి చెందిన కాటమయ్య ద్వారా ముంకముతక శంకర్ మధ్యవర్తిత్వంతో విశ్వనాథ్‌ను హతమార్చేందుకు రూ.4 లక్షలకు సుపారీ ఇచ్చాడు. అందుకు రూ.50 వేలు అడ్వాన్స్‌గా చెల్లించాడు. ఈనెల 1న టమాటా పంట డబ్బు రూ.50 వేలు ఇస్తానని చెప్పి విశ్వనాథ్‌ను కాటమయ్య ముదిగుబ్బకు రప్పించాడు. కాటమయ్య, రామకృష్ణ, మధుబాబులు కలిసి విశ్వనాథ్‌ను వేటకొడవళ్లతో నరికి తల, మొండెం వేరు చేసి పడేశారు. ఈ కేసులో వెంకటరమణప్పతోపాటు బత్తలపల్లి మండలం గరిశనపల్లికి చెందిన కమతం కాటమయ్య, ఎర్రాయపల్లికి చెందిన కమతం రామకృష్ణ, సాకే మధుబాబు, ఓబుళదేవరచెరువు మండలం శెట్టివారిపల్లికి చెందిన మంకముతక శంకర్‌ను రాళ్లఅనంతపురం క్రాస్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి మూడు వేటకొడవళ్లు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కదిరి కోర్టులో హాజరుపరచగా రిమాండుకు ఆదేశించినట్లు డీఎస్పీ వివరించారు.

నిందితుల అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ శివరాముడు

ఒకరి ప్రాణాలు కాపాడిన పోలీసులు

పామిడి, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రం మండలం కొట్టాలపల్లికి చెందిన రమేశ్ నాయుడు ఆత్మహత్యకు పాల్పడుతుండగా పోలీసులు సమాచారం అందుకొని కాపాడారు. రమేశ్‌నాయుడు అనంతపురంలో కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. నెల రోజుల కిందట వివాహం జరిగింది. కుటుంబ కలహాలతో మనోవేదనకు గురై పామిడి సమీపంలో రైలు పట్టాల వద్ద పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా అనంతపురం పోలీస్ స్టేషన్‌ను సమాచారం రావడంతో ఇక్కడి పోలీసులు అప్రమత్తమయ్యారు. సదరు యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కౌన్సెలింగ్ చేసి కుటుంబసభ్యులకు అప్పగించారు. సమయ స్ఫూర్తి ప్రదర్శించిన సీఐ యుగంధర్, కానిస్టేబుల్ రవీంద్ర, హోంగార్డు గణమద్దయ్యలను ఉన్నతాధికారులు అభినందించారు.

రమేశ్ నాయుడును కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

డెంగీతో మహిళ మృతి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కల్లూరు గ్రామానికి చెందిన ఎస్.చాందిని (23) డెంగీతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. ఈనెల 6న తీవ్ర జ్వరం రావడంతో పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యులు డెంగీ జ్వరమని చెప్పడంతో అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. భర్త సాదిక్ కూలి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. భార్య మృతితో కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతురాలికి రెండు నెలల కుమారుడు ఉన్నాడు.

2,903 ఎకరాల దేవాదాయ భూముల్ని పరిరక్షించాలి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: జిల్లాలో సుమారు 2,903 ఎకరాల దేవాదాయ భూములు ఆక్రమణలకు గురి అయ్యాయని ఆక్రమణల నుంచి వాటిని పరిరక్షించాలని కలెక్టరు వినోద్‌కుమార్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టరు శివనారాయణ శర్మతో కలిసి నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ భూములు అన్నీ సాగులోకి తీసుకొని రావాలన్నారు. ధూప, దీప నైవేద్యానికి అవసరమైన నిధులు భూముల నుంచి సమకూరుతాయన్నారు. జాతీయ రహదారులకు దేవాలయ భూములను భూసేకరణ చేసిన వాటికి ఇంకా నష్టపరిహారం ఇవ్వకుంటే వెంటనే ఇవ్వాలన్నారు. దేవాదాయశాఖ సహాయ కమిషనరు తిరుమలరెడ్డి, డీఆర్ఓ మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంత బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టరు వినోద్‌కుమార్

అదుపు తప్పి.. గుంతలోకి దూసుకెళ్లిన బస్సు!

50 మంది విద్యార్థులకు తప్పిన ప్రమాదం

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పిన ఘటన కూడేరు మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా.. కూడేరులోని సంగమేశ్వర ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు శుక్రవారం ఉదయం నాగిరెడ్డిపల్లి, ఇప్పేరు గ్రామాలకు చెందిన 50 మంది విద్యార్థులను తీసుకుని కూడేరు వైపు వస్తోంది. ఇప్పేరు దాటిన తరువాత బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో అదుపుతప్పి దారి పక్కనే ఉన్న గుంతలో కెళ్లి ఆగిపోయింది. ఈ ఘటనతో తమ పిల్లలకు ఏం జరిగిందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనగా తరలివచ్చారు. ఎవ్వరికీ ఏం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సీఐ రాజు ప్రమాద తీరును పరిశీలించి, బస్సు నిర్వహణలో లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందని గుర్తించి వెంటనే బస్సు జప్తుచేసి స్టేషన్‌కు తరలించారు.

(c) eenadu

రాయదుర్గం

• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

శాకంబరీదేవిగా అలంకరణ

రాయదుర్గం, బెళుగుప్ప, న్యూస్‌టుడే: పట్టణంలోని కోటలోని నగరేశ్వరస్వామి దేవాలయంలో వాసవీ కన్యకాపరమేశ్వరీదేవిని శుక్రవారం ఆర్యవైశ్య వినాయక సేవా సమితి సభ్యులు వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో శాకంబరీదేవిగా అలంకరించారు. తదుపరి ప్రత్యేక పూజలు చేశారు.

● బెళుగుప్పలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని భక్తులు శాకంబరీదేవిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం

ఉరవకొండ, వజ్రకరూరు, కుందుర్పి, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల అభివృద్ధిలో అధికారుల ప్రాత కీలకమని ఎంపీడీవో రవిప్రసాద్, ఉప ఎంపీడీవో సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం వివిధ శాఖ ఉద్యోగులకు ఇచ్చిన శిక్షణలో మాట్లాడారు. ● కూడేరు మండల పరిషత్ కార్యాలయంలోనూ అధికార యంత్రాంగం ఈ కార్యక్రమం చేపట్టింది. ● వజ్రకరూరు అభివృద్ధికి పంచాయతీ ఉద్యోగులు దృష్టి సారించాలని ఉప ఎంపీడీవో దామోదరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. ● కుందుర్పిలో వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ లక్ష్మీశంకర్, తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీఓ బాలాజీల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.

● బొమ్మనహాళ్‌లో గ్రామాభివృద్ధి అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ఎంపీడీవో విజయ భాస్కర్, ఈవోఆర్‌డీ దాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన శిక్షణలో వారు మాట్లాడారు.

శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీవో రవిప్రసాద్

పక్కదారి పట్టిన పేదల బియ్యం

పరోక్షంగా సహకరిస్తున్న అధికారులు

డి.హీరేహాళ్‌లో పట్టుబడిన బియ్యంతోపాటు నిందితుల అరెస్టు చూపుతున్న అధికారులు

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం: రాయదుర్గం నియోజకవర్గంలో పేదల బియ్యం పక్కదారి పడుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. వ్యాపారులు రేషన్ కార్డుదారుల నుంచి కిలో రూ.10 చొప్పున బియ్యం కొనుగోలు చేసి రాత్రిపూట కర్ణాటకకు తరలించి రూ.25 చొప్పున అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగాన్ని అడ్డుకోవాల్సిన స్థానిక పౌరసరఫరాల శాఖ, పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో డి.హీరేహాళ్, కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో ఈ వ్యవహారం యథేచ్ఛగా సాగుతోంది.

మండలం	చౌక దుకాణాలు	కార్డులు
రాయదుర్గం	51	29003
గుమ్మఘట్ట	44	16246
డి.హీరేహాళ్	33	14125
కణేకల్లు	47	19541
బొమ్మనహాళ్	39	18236

దాడులు చేసినా.. మారని తీరు

గతంలో వైకాపా హయాంలో దందా నడిపిన కొందరు మళ్లీ యథేచ్ఛగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నియోజకవర్గానికి ఆనుకుని ఉన్న కర్ణాటకలోని పలు ప్రాంతాలకు నేరుగా ఆటోల్లో బియ్యాన్ని చేరవేస్తున్నారు. ఇటీవల అనంతపురం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి బియ్యాన్ని పట్టుకున్నా.. అక్రమార్కుల ఆగడాలు నిలవడం లేదు. ఇటీవల రెవెన్యూ, పోలీస్ శాఖల్లో ఎక్కువగా బదిలీలు జరిగాయి... కొత్తగా విధుల్లో చేరిన వారైనా నిఘా పెంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

నమోదైన ఘటనలు కొన్ని..

● జులై 3న డి.హీరేహాళ్ మండలం లింగమనహళ్లి సమీపంలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి 43.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని వాహనాన్ని సీజ్ చేయడంతోపాటు చోదకుడు, యజమానిపై కేసు నమోదు చేశారు.

● జూన్ నెలలో డి.హీరేహాళ్‌లో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి 134 క్వింటాళ్ల బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. దందా నడుపుతున్న నిందితుడిపై అధికారులు కేసులు నమోదు చేశారు.

నిఘా పెంచుతాం

ఏపీ నుంచి కర్ణాటకకు బియ్యం తరలుతున్నట్లు సమాచారం ఉండటంతో ఇటీవల కొన్ని ప్రాంతాల్లో దాడులు నిర్వహించి నిందితులపై కేసులు పెట్టాం. పాత నేరస్థులపై నిఘా పెట్టి డివిజన్‌లో ఎక్కడా బియ్యం అక్రమ రవాణా కాకుండా తగు చర్యలు తీసుకుంటాం.

-వెంకటరమణ, సీఐ, గ్రామీణ సర్కిల్

'సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం'

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాదిలో ఏం సాధించారో చెప్పాలని అనంతపురం జిల్లా వైకాపా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. మండలంలోని శ్రీమద్దానేశ్వరస్వామి కళ్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో.. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ' క్యూఆర్ కోడ్ ఆవిష్కరించినట్లు తెలిపారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు 'తల్లికి వందనం'తో పిల్లల తల్లులను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి, రాయదుర్గం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప, యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి మాజీ ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్టు యార్డు ఛైర్‌పర్సన్ ఉష, రాయదుర్గం మండల కన్వీనర్ రామాంజినేయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, వేదికపై మెట్టు గోవిందరెడ్డి తదితరులు

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయం

మంత్రి పయ్యావుల కేశవ్

కణేకల్లు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. యర్రగుంటలో తెదేపా నాయకుడు వన్నారెడ్డి ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వారు మాట్లాడారు. రూ.1.75 కోట్లతో నిర్మించిన పీహెచ్‌సీ భవనాన్ని డీఎంఅండ్‌హెచ్ఓ ఈబీదేవితో కలసి ప్రారంభించారు. తదుపరి రూ.70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. నియోజకవర్గంలో తాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.390 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. బీటీపీకి కృష్ణా జలాలు తీసుకొచ్చేలా ఇటీవల కాలవ తవ్వకం పనులు ప్రారంభించామన్నారు. హంద్రీనీవా 36వ ప్యాకేజీ కింద అవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువలతోపాటు నేమకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నిధులు ఇవ్వాలని మంత్రి పయ్యావులకు, ఎమ్మెల్యే కాలవ విన్నవించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, మాజీ ఛైర్మన్ వన్నారెడ్డి, డీసీ ఛైర్మన్ కేశవరెడ్డి, తెదేపా మండల కన్వీనర్లు లాలెప్ప, బలరామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

యర్రగుంటలో పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే కాలవ

చిల్లర రాజకీయాలు చేసేది వైకాపానే: అమిలినేని

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఐదేళ్లు అధికారంలోకి ఉండి నిద్రపోయారా, చిల్లర రాజకీయాలు చేసే పార్టీ వైకాపానేనని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎర్రంపల్లి, నారాయణపురం, బోయలపల్లి, కొత్తూరు గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైకాపా ఐదేళ్లు ఏం చేసిందని, కొండగుట్టలు తవ్వేస్తూ అక్రమ సంపాదనకే సమయం సరిపోయిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు మల్లికార్జున, రామాంజనేయులు వెంకటేశులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

● కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఐదేళ్లుగా చీకట్లోనే వైకాపా పాలకులు వదిలేశారని, ఇప్పుడు ఎల్ఈటీ కాంతులతో వెలుగనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం రూ.1.70 లక్షలతో 110 వీధి దీపాలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, వైస్‌ఛైర్మన్ రాజశేఖర్, సీనియర్ నాయకులు మల్లికార్జున, జడ్పీటీసీ కొల్లాపురప్ప పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కళ్యాణదుర్గం, రాయదుర్గం: కళ్యాణదుర్గంలో పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మల నరికివేతతోపాటు ఇతర సమస్యల పరిష్కారానికి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ రాజశేఖర్ తెలిపారు. కళ్యాణదుర్గం పట్టణం, మండలం, కుందుర్పి, బెళుగుప్ప మండలాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. ● రాయదుర్గం పట్టణం, మండలం, గుమ్మఘట్ట, బొమ్మనహాళ్, డి.హీరేహాళ్ మండలాల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ.శ్రీనివాసులు నాయుడు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాతచెరువు-గోళ్ల మధ్య ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో గురువారం రాత్రి ఆటో ఢీకొనడంతో దేవమ్మ(79) మృతిచెందారు. కళ్యాణదుర్గం గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సచివాలయ సిబ్బందికి తాఖీదులు

కుందుర్పి: నిజవల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న 'గ్రామ డిజిటల్ అసిస్టెంట్' సంధ్య, 'వెల్‌ఫేర్ అసిస్టెంట్' జయకృష్ణలు 'మెగా పీటీఎం' విధులకు గైర్హాజరైనందున ఛార్జిమెమోలు జారీ చేసినట్లు ఎంపీడీఓ లక్ష్మీశంకర్ తెలిపారు.

హామీలు నెరవేర్చడమే లక్ష్యం

గుమ్మఘట్ట: కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చటమే ధ్యేయమని విప్ కాలవ శ్రీనివాసులు కుమారుడు భరత్ పేర్కొన్నారు. శుక్రవారం కలుగోడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి సన్నన్న, బేలోడు సంజీవ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ఆరా?

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: భైరసముద్రంలో ఉపాధి హామీ పథకం కింద జరిగిన సేద్యపు నీటి కుంటలను శుక్రవారం డ్వామా పీడీ సలీంబాష పరిశీలన చేశారు. ఉపాధి పథకంలో జేసీబీ యంత్రాలతో నీటికుంటల పనులు చేశారని భైరసముద్రం చెందిన పెన్నప్ప కిందటి సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన నీటికుంటల పనులను పీడీ, డీవోఈవో శ్రీనివాసులు పరిశీలించారు. కొంతమంది తప్పుడు ఉద్దేశంతో తమపై ఫిర్యాదు చేశారని క్షేత్ర సహాయకుడు ప్రభాకర్ పీడీ వద్ద వాపోయాడు. పనుల్లో యంత్రాలు ఉపయోగించలేదన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పీడీ మాట్లాడుతూ రైతులు పొలాల్లో పండ్ల తోటలు పెంచుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

కుంటను పరిశీలించి స్థానికులతో మాట్లాడుతున్న పీడీ సలీంబాషా

మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి అభ్యర్థన

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరగకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోందని, కనీసం అభ్యర్థన సమావేశమైనా ఏర్పాటు చేయాలని పలువురు తెదేపా కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవకు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు.

శుభ్రతపై ప్రత్యేక దృష్టి: జడ్పీ సీఈవో

ఉరవకొండ: గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నట్లు జడ్పీ సీఈవో శివశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం విడపనకల్లు పొలికిలో సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటింటా చెత్త సేకరణను సమర్థంగా నిర్వహించి, గ్రామంలో శుభ్రత నెలకొల్పాలన్నారు. అలాగే తాగునీటికి సంబంధించి ట్యాంకులో నీటి శుద్ధతకు సంబంధించిన చర్యలు చేపట్టాలని గ్రామస్థాయి అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో షకీలాబేగం, మండల పరిషత్ ఏవో భాస్కర్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న శివశంకర్

కల్వర్టు పనులు ప్రారంభం

ఉరవకొండ: పట్టణంలోని ఇందిరానగర్ మొదటి వీధిలో మురుగు కాలువపై కల్వర్టు పనులను శుక్రవారం వార్డుసభ్యుడు రామాంజనేయులు, తెదేపా నాయకులు వీరేశ్‌బాబు, మోహన్, నాగరాజు ప్రారంభించారు.

రైల్వే సమస్యల పరిష్కారానికి హామీ

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యల పరిష్కారానికి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న హామీ ఇచ్చారు. కర్ణాటకలో చిత్రదుర్గంలో ఒక కార్యక్రమానికి హాజరై శుక్రవారం సాయంత్రం హొసపేటకు వెళుతూ మార్గమధ్యలో రాయదుర్గం రైల్వే స్టేషన్ ప్రాంతంలో కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు. త్వరలో రాయదుర్గం మీదుగా తుమకూరు మార్గంలో కొత్త రైల్వేస్టేషన్ల ప్రారంభానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే యాక్షన్ కమిటీ సభ్యులు జయంతి సురేష్, భాజపా పట్టణాధ్యక్షుడు అంబాజీరావు, గుమ్మఘట్ట మల్లేశ్, రైల్వేమజ్దూర్ యూనియన్ నాయకుడు జనార్దన్, ఏకాంత పాల్గొన్నారు.

మంత్రికి సమస్యలు వివరిస్తున్న రైల్వే యాక్షన్ కమిటీ నాయకులు

రోడ్డుపై విద్యార్థుల బైఠాయింపు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం నుంచి పొబ్బరపల్లికి నడుపుతున్న బస్సు డ్రైవర్ గోవిందప్ప విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని శుక్రవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు శివ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆర్టీసీ డిపో ఎదుట బైఠాయించిన నిరసన తెలిపారు. బస్సు సమయపాలన పాటించాలని విద్యార్థులు చోడకుడిని కోరితే విద్యార్థుల పట్ల అనుచితంగా మాట్లాడారని వారు ఆరోపించారు. డిపో మేనేజరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇకపై బస్సు సమయానుకూలంగా నడిచేలా చర్యలు తీసుకుంటామని, విద్యార్థులు, ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని సిబ్బందిని ఆదేశిస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా జనాభా దినోత్సవం

కళ్యాణదుర్గం గ్రామీణం, కళ్యాణదుర్గం, ఉరవకొండ, వజ్రకరూరు, రాయదుర్గం పట్టణం, కుందుర్పి, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: చాపిరిలో ముద్దినాయనపల్లి వైద్యాధికారి విజయేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. ● రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి నాగరంగయ్య, హెచ్‌ఈ షఫీ జనాభా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. వజ్రకరూరు మండలాల్లోని పలు వైద్య, ఉప కేంద్రాల్లో కార్యక్రమం నిర్వహించారు. ● కేటీఎస్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడారు. ● కుందుర్పి పీహెచ్‌సీ వైద్యురాలు డా.తరణసాయి ఆధ్వర్యంలో సిబ్బంది, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ● ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జనాభా దినోత్సవంలో ప్రిన్సిపల్ హర్షలత మాట్లాడారు. ● బొమ్మనహాళ్ మండలంలోని వివిధ గ్రామాల్లో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది ప్రదర్శనలు నిర్వహించారు.

అవసరం ఎక్కువ.. ఉన్నవి తక్కువ!

సీసీ కెమెరాల ఏర్పాటులో నిర్లక్ష్యం

కెమెరాలు లేని వినాయకసర్కిల్..

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం: పట్టణంలోని సుమారు లక్ష జనాభాతోపాటు అయిదు మండలాల నుంచి నిత్యం సుమారు 20 వేల మంది ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. నియోజకవర్గం ఎక్కువ శాతం కర్ణాటకకు దగ్గరలో ఉండటంతో అనుమానాస్పద వ్యక్తులు ఎక్కువగా ప్రవేశించే ప్రమాదం ఉంది. డివిజన్‌లో ఎక్కడికి వెళ్లాలన్నా రాయదుర్గం పట్టణానికి రావాల్సిందే. పట్టణంలోని ప్రధాన కూడళ్లలోనూ సీసీ కెమెరాల ఏర్పాటు లేకపోవడం గమనార్హం. అనుకోని ప్రమాదాలు, చోరీలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగినప్పుడు ఆధారాల సేకరణకు పోలీసులు అవస్థలు పడుతున్నారు.

కెమెరాలు ఇక్కడ.. నిర్వహణ అక్కడ!

మాట్రిక్స్ కంపెనీ గతంలో పట్టణంలోని జమ్మిచెట్టు, బొడ్రాయి, పాత గడియారపు స్తంభం, మొలకాల్మూరు రోడ్డులోని వ్యవసాయ చెక్‌పోస్టు, కణేకల్లు రోడ్డులో నిఘా కెమెరాలు ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక పోలీసులు ఫుటేజీ సేకరణకు అనంతపురానికి వెళ్లాల్సి వస్తోంది. సీసీ ఫుటేజీ సేకరించేలోగా జరగాల్సిన నష్టం వాటిల్లుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

★ పట్టణంలో గురువారం ఓ వ్యక్తి బ్యాంకులో జమ చేసేందుకు తీసుకొచ్చిన నగదు కనిపించకుండా పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు పలుచోట్ల ఇళ్ల వద్ద ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించినా.. ఇప్పటికీ స్పష్టత రాలేదు.

★ నెల రోజుల క్రితం పట్టణానికి చెందిన ఓ యువకుడిని కొందరు అపహరించడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆధారాలు సేకరించేందుకు పోలీసులకు మూడు రోజుల సమయం పట్టింది.

ఎక్కడెక్కడంటే?

నిత్యం ప్రజలు సంచరించే ప్రదేశాలైన వినాయక సర్కిల్, బళ్లారి రోడ్డు, ఎస్‌బీఐ, లక్ష్మీబజారు, పాత బస్టాండు తదితర ప్రాంతాల్లో నిఘా కెమెరాలు లేవు. పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయంలో పిల్లలు ఒక్కసారిగా రోడ్డుపైకి వస్తుంటారు. ఈ సమయంలో ఆకతాయిలు ద్విచక్ర వాహనాలతో అడ్డదిడ్డంగా వచ్చి ఇబ్బందులకు గురిచేస్తుంటారు. దీనివల్ల విద్యార్థులతోపాటు పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.

దాతల సాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం

రద్దీగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తాం. ఇటీవల పట్టణంలోని ఆల్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఆవశ్యకతను చెప్పాం. రద్దీ ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటాం.

-జయనాయక్, యూపీఎస్ సీఐ, రాయదుర్గం.

వైకుంఠ సమారాధన

జననం 01-07-1956
మరణం 27-06-2025

కీ॥శే॥ శ్రీమతి ఆలేరి విజయలక్ష్మి గారు

వేసే ప్రతి అడుగులో నడిచే ప్రతి ఘడియలో.. మీరులేని లోటు.. తీర్చలేనిది.. భౌతికంగా మీరు మా మధ్య లేకపోయినను మీ ఆధునిక భావాలు మీ ప్రేమ మరియు ఆశీస్సులు సదా మమ్ముల్ని ముందుకు నడిపిస్తాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..

ఇట్లు: భర్త: ఆలేరి రాజగోపాల్ రెడ్డి
Ex-MPP, కణేకల్లు
YSRCP రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి
మరియు ఆలేరి వారి కుటుంబ సభ్యులు
గరుడచేడు గ్రామం, కణేకల్లు మం॥. సెల్: 9441755554

వీరి వైకుంఠ సమారాధన 12-07-2025 తేది శనివారం ఉ॥ 11 గం॥లకు

వేదిక: వారి స్వగృహం నందు గరుడచేడు గ్రామము, కణేకల్ మం॥ అనంతపురం జిల్లా.

విద్యార్థులకు నగదు అందజేస్తున్న దాతలు విజయరెడ్డి, ప్రదీప్‌రెడ్డి

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహం

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కల్లూరు గ్రామానికి చెందిన తరిమెల విజయరెడ్డి, తరిమెల ప్రదీప్‌రెడ్డిల మాతృమూర్తి టి.రాధమ్మ జ్ఞాపకార్థం ఇద్దరు విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో 2024-25 పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన పి.యమున, కె.అమీనాలకు శుక్రవారం ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున రూ.30 వేల నగదును దాతల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు.

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

మొహర్రంపై ఏఎస్పీ ఆరా

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని దిమ్మగుడిలో జరుగుతున్న మొహర్రం కార్యక్రమంపై తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి ఆరాతీశారు. శుక్రవారం ఆయన గ్రామానికి వెళ్లి పర్యవేక్షించారు. ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా మొహర్రం జరుపుకోవాలని గ్రామస్థులకు సూచించారు. గ్రామంలో 60మంది పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. ఆయన వెంట సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

పోలీసుల సమక్షంలో సాగుతున్న మొహర్రం

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతోందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో శుక్రవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెదేపా శ్రేణులతో కలిసి వెళ్లారు. ఈసందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పింఛన్లు, ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం నిధులు జమ చేశామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు వందశాతం బిందుసేద్యం పరికరాలు అందజేస్తున్నామన్నారు. మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ పాండు, నాయకులు ఇల్లూరు రామాంజనేయులు, చంద్రశేఖర్‌నాయుడు, సుంకన్న, తిరుమలేసు, వన్నూరప్ప, సామల మధు, గుర్రం శ్రీనివాసులు, అంజి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

చంద్రన్నతోనే ప్రజాస్వామ్య పాలన..

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: చంద్రన్నతోనే ప్రజాస్వామ్య పరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. శుక్రవారం తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, శ్రీరామిరెడ్డితో కలిసి పసలూరు గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. నీటి సమస్య ఉందని ప్రజలు తెలపడంతో అక్కడికక్కడే నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించారు. తాగునీటి శుద్ధజల ప్లాంట్‌కు రూ.70 వేలు ఖర్చవుతుందని అంచనా వేశారు. రామలింగారెడ్డి తానే సొంతంగా వారం రోజుల్లో ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆయన్ను అభినందించారు. గ్రామంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.8 లక్షల అంచనాతో సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగారు. తెదేపా నాయకులు అశోక్, లక్ష్మీనారాయణ, ఓబుళపతి, రామకృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు గుంతకల్లుకు కేంద్ర సహాయ మంత్రి రాక

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు డివిజన్‌లో రోజ్‌గార్ మేళా కింద కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను శనివారం ఇవ్వనున్నారు. పత్రాల పంపిణీ కేంద్ర భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ చేతుల మీదుగా చేయనున్నారు. ఈమేరకు రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 గంటలకు మంత్రి నియామక పత్రాలు ఇస్తారని అధికారులు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దక్షిణ మధ్య రైల్వేలో గుంటూరు, సికింద్రాబాద్, గుంతకల్లులో నియామక పత్రాలు ఇవ్వనున్నారు. గుంతకల్లులోని ఆఫీసర్స్ క్లబ్‌లో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అధికారులు పేర్కొన్నారు.

కొండెక్కిన కూరగాయల ధరలు

■ సామాన్యుడు కొనలేని పరిస్థితి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో మున్సిపల్ మార్కెట్‌లో కూరగాయల ధరలు కొండెక్కాయి. సామాన్య ప్రజలు ఆ ధరలను చూసి అవాక్కవుతున్నారు. పచ్చడి మెతుకులు తినడానికి కూడా కష్టంగా ఉందని వాపోతున్నారు. గత నెలలో సామాన్యుడికి ధరలు అందుబాటులో ఉండేవి. జులై వచ్చేసరికే ధరలు పైపైకి వెళ్తున్నాయి.

సాగు తక్కువతో..

✦ గుంతకల్లు నియోజకవర్గంలో కూరగాయల సాగు తక్కువగా ఉంది. దీంతో కర్ణాటక ప్రాంతం, మదనపల్లి నుంచి ఇక్కడి మార్కెట్‌కు ప్రతి వారం కూరగాయలు దిగుమతి అవుతున్నాయి.

✦ రెండు వారాల కిందట టమాటా కిలో రూ.15 పలికింది. ఇప్పుడు మొదటి రకం టమాటాలు రూ.40లు, రెండో రకం కిలో రూ.25 ఉంది. వందరూపాయలు తీసుకొని మార్కెట్‌కు వెళ్తే మూడు రకాల కూరగాయల కూడా రావని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మార్కెట్‌లో కూరగాయలు

✦ బెంగళూరు నుంచి బీన్స్ బీట్‌రూట్, ముల్లంగి, పచ్చిమిర్చి దిగుమతి అవుతాయి. బెండ, బీరకాయలు అనంతపురం నుంచి, మదనపల్లి నుంచి టమాటాలు దిగుమతి అవుతాయి.

✦ ఆకుకూరలు పాలు కూర, తోటకూర, మెంతికూర, గోంగూర కర్నూలు జిల్లా మద్దికెర నుంచి వస్తుంటాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

గుంతకల్లు మున్సిపల్ మార్కెట్లో కూరగాయల ధరలు (కి.రూ)

కూరగాయలు	జూన్	జులై
టమాటా	15	40
వంకాయలు	30	40
ముల్లంగి	25	30
పచ్చిమిర్చి	60	80
క్యారెట్	40	60
బీట్‌రూట్	25	30
బీన్స్	100	120
బెండ	30	60
బీర	30	60
మునక్కాయలు	80	120

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ? గుంతకల్లులో పాతబస్టాండు, గుంతబావి వీధికి వెళ్లే దారిలో పురపాలిక మరుగుదొడ్లకు ఎదురుగా పెద్ద కాలువలలో పూడిక నిండిపోయింది. మురుగు ముందుకు పారటం లేదు. **- బాషా**

✓ కాలువలో పూడికను తొలగించి సమస్యను పరిష్కరిస్తాం.
- రాజు, శానిటేషన్ కార్యదర్శి, ఇన్‌ఛార్జి, 19వ సచివాలయం

శింగనమల, న్యూస్‌టుడే : ? శింగనమల మండలం గురుగుంట్ల నుంచి వెస్టు నరసాపురం వెళ్లే దారిలో గుంతలు ఉన్నాయి. వాహనాల రాకపోకలు ఇబ్బందిగా ఉంది
- రామకృష్ణ, గురుగుంట్ల

? శింగనమల మండలం గోవిందరాయునిపేట రోడ్డు కంకర తేలి ఉంది.
- పెద్దన్న, గోవిందరాయునిపేట

✓ పైరెండు సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం. **- కృష్ణజ్యోతి, డీఈ, పంచాయతీరాజ్, శింగనమల**

తమలపాకు రైతులను ఆదుకోరూ!

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: శుభకార్యాల్లో వాడే తమలపాకులకు ధరలు లేక రైతులు దిగాలు చెందుతున్నారని, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని క్రిష్టిపాడులో శుక్రవారం సీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా సమితి సభ్యుడు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ, నియోజకవర్గ కార్యదర్శులు ఆదినారాయణ, ఓబిరెడ్డి, సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, అల్లాబకాష్, రామాంజనేయులు, రంగనాయకులు తదితరులు పాల్గొని రైతులు సాగుచేసిన తమలపాకు తోటలను పరిశీలించారు. క్రిష్టిపాడుతోపాటు రాయలచెరువులో సుమారు 200 ఎకరాల్లో తమలపాకు తోటలు సాగు చేయగా రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులకు రాయితీలు అందించడంతోపాటు గిట్టుబాటు ధరలు కల్పించి వారు డిమాండ్ చేశారు.

తమలపాకు తోటను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాడిపత్రి, న్యూస్‌టుడే: పురపాలికలో పనిచేసే ఇంజినీరింగ్ కార్మికులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు రామాంజనేయులు, హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులు ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నా చాలీచాలని వేతనాలే ఇస్తున్నారని తెలిపారు. వేతనాలు పెంచడం, పదవీ విరమణ ఫలాలు, జీవో నంబర్ 36ను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 12వ తేదీ రాత్రి నుంచి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఇంజినీరింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు జుబేర్, శ్రీరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బైకు ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

గ్రామాలను ప్రగతిబాట పట్టిద్దాం

నార్పల, న్యూస్‌టుడే: అధికారులంతా సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలని ఈవోఆర్డీ శైలజారాణి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ పురోగతి సూచికపై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఈవో కిష్టయ్య, ఏవో చన్నవీరస్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లు ఆలూరు రోడ్డులో 132 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగి అన్వర్‌బాషా శుక్రవారం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అన్వర్‌బాషా గుత్తిలో ఆర్‌టీఎస్‌ఎస్ సబ్‌స్టేషన్‌లో ఒప్పంద సహాయకుడిగా పని చేసేవాడు. ఇతను వారం రోజుల కిందట బదిలీపై గుంతకల్లుకు వచ్చాడు. బదిలీలు ఆగడంతో గుత్తికే వెళ్లాలని అధికారులు సూచించడంతో మనోవేదనకు గురై క్రిమిసంహారక మందు తాగినట్లు బంధువులు తెలిపారు. వైద్యం కోసం అనంతపురానికి తరలించామన్నారు. దీనిపై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

జనాభా పెరుగుదల అత్యంత అవసరం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా రాష్ట్ర జనాభా పెరగాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ తెహరున్నీసా తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుక్కరాయసముద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జనాభా వృద్ధితో వనరులు, పర్యావరణంపై చూపే ప్రభావాన్ని ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబం ఇద్దరు, లేక ముగ్గురు పిల్లల్ని కనాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది మోహన్‌రావు, విజయలక్ష్మి, ధనుంజయ, శివానంద తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ తెహరున్నీసా తదితరులు

ఇమాంపురం వాసులకు రహదారి కష్టాలు

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని ఇమాంపురం గ్రామానికి రహదారి కష్టాలు తప్పడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. పామిడి నుంచి గుంతకల్లు మధ్య వెళ్లే ప్రధాన రహదారి నుంచి గ్రామానికి చేరుకోవడానికి 3 కి.మీ.లు మట్టి రోడ్డులో ప్రయాణించాల్సి వస్తుంది. వర్షం వస్తే ప్రయాణ కష్టాలు వర్ణనాతీతంగా ఉంటాయి.

● గ్రామంలో 300 ఇళ్లు 1500 మంది జనాభా ఉంది. నిత్యం పనుల నిమిత్తం పామిడి, గుంతకల్లు, అనంతపురం వెళ్లడానికి వినియోగించే రోడ్డు కావడంతో నిత్యం సమస్యగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో సైతం సేవలు అందడం కష్టంగా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

మట్టి రోడ్డు దుస్థితి

అల్లుకుపోతున్న ప్రమాదం

మండల పరిధిలోని కల్లూరు గ్రామం నుంచి పామిడికి వెళ్లే దారి పెద్దమ్మ, కన్యకాపరమేశ్వరి ఆలయాల సమీపంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్తంభానికి తీగలు అల్లుకుపోయాయి. ఈదురు గాలుల సమయంలో నిప్పురవ్వలు పడుతుండటంతో పాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతోందని ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

చినుకు రాలక.. సేద్యం సాగక!

ముంగారు వర్షాలు ముందే పలకరించినా విత్తనం వేసే సమయానికి వరుణుడి జాడ లేక రైతుల్లో నిరాశతో ఉన్నారు. జూన్, జులై మాసాలు పూర్తి కావస్తున్నా చినుకుల జాడ లేక తెచ్చుకున్న విత్తనం వృథా అవుతుందనే బాధతో రైతన్నలు మనోవేదనకు గురవుతున్నారు. గత ఏడాది ఈ మాసంలో 60 శాతం మంది రైతులు పంటలను సాగు చేసుకోగా ఈసారి కనీసం 10శాతం కూడా భూమిలో విత్తనం పడలేదు. **-న్యూస్‌టుడే, పెద్దవడుగూరు**

జయనగర్‌లో మురుగు సమస్య

తాడిపత్రి పట్టణంలోని జయనగర్ కాలనీలోని వీధిలో రహదారిపై మురుగు ప్రవహిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో సమస్య నెలకొంది. ఇళ్ల వద్ద దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు బెడద ఉందని స్థానికులు వాపోతున్నారు. కొన్ని నెలలుగా సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై మున్సిపల్ ఏఈ నాగేంద్రను వివరణ కోరగా రహదారిపై మురుగు ప్రవహించకుండా అవసరమైన చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.
- న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

చెరువుకట్ట దారిలో ఆక్రమణలు

బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీ పరిధిలో ముసలమ్మ కట్ట నుంచి కలెక్టరేట్ వెళ్లే ప్రధాన రహదారిలో కొందరు పశువులు పాకలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రధానంగా చెరువుకట్టపై నాగుల కట్ట సమీపంలో రహదారి పక్కన పాకలు ఏర్పాటు చేసి పశువులను అక్కడే కట్టేస్తున్నారు. ఆటోలు, తోపుడుబండ్ల రహదారి పక్కనే నిలుపుతున్నారు. ఆయా కట్టడాలను రాత్రి సమయంలో గుర్తించకుంటే వాహన చోదకులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి పక్కన కొట్టాలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే,బుక్కరాయసముద్రం**

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో సీపీఎం పట్టణ కమిటీ నాయకులు స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ విద్యుత్తు ఛార్జీలను రద్దు చేయాలని శుక్రవారం క్యూఆర్ కోడ్ ద్వారా సంతకాల సేకరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్ల వల్ల రాబోయే కాలంలో వినియోగదారులకు, రైతులకు విద్యుత్తు ఛార్జీలు భారంగా మారుతాయన్నారు. క్యూఆర్ కోడ్ గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో పట్టణ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నెలోని నాలుగో అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఐసీడీఎస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శింగనమల ప్రాజెక్టు సీడీపీవో లలితమ్మ, సూపర్‌వైజరు వాణి తనిఖీ చేసి పలు దస్త్రాలను పరిశీలించారు. అనంతరం కేంద్రంలోని మౌలిక సదుపాయాలపై ఆరాతీశారు.

బడుగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తాడిపత్రి, న్యూస్‌టుడే : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనివాసపురం కాలనీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. కాలనీలోని మురుగు, సీసీదారులు, తాగునీటి వంటి సమస్యలపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

పేదలకు దుస్తుల పంపిణీ

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని పెన్షనర్ భవనంలో శుక్రవారం జిల్లా, పామిడి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అనంతపురం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ సహా 9మంది సభ్యులు, పామిడి కోశాధికారి ప్రభాకర్ రావు, కార్యదర్శి బసవరాజు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

చేనేతల అభ్యున్నతికి పెద్దపీట

తాడిపత్రి, న్యూస్‌టుడే : చేతి వృత్తిని నమ్ముకుని జీవనం సాగించే చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చేనేత, జౌళిశాఖ అధికారి వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక చిన్నపొలమడలో చేనేతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతలకు మగ్గం సామగ్రిని రాయితీతో అందించేందుకు రూ.1.33 కోట్లు కేటాయించారన్నారు. లబ్ధిదారుల వద్ద నుంచి కేవలం 10 శాతం డబ్బులు కట్టించుకుని సామగ్రిని అందజేస్తారన్నారు. ఈకార్యక్రమంలో చిన్నపొలమడ మాజీ సర్పంచి రవిమోహన్, అధికారులు బసవరాజు, మురళీమోహన్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా చేనేత, జౌళిశాఖాధికారి వరప్రసాద్

పొలాల్లో దొంగలు పడ్డారు!

■ యథేచ్ఛగా విద్యుత్తు తీగల చోరీ ■ లబోదిబోమంటున్న రైతులు

యాడికి, న్యూస్‌టుడే : మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యవసాయ పొలాల్లోని విద్యుత్తు నియంత్రికలు ధ్వంసం చేయడం, వ్యవసాయ మోటార్లు, విద్యుత్తు తీగలను దొంగలు చోరీ చేస్తున్నారు. వరుస చోరీల నేపథ్యంలో పలువురు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. యాడికి మండలంలో ప్రధాన సాగు నీటి వనరులు లేకపోవడంతో కేవలం వర్షాలపైనే అధిక శాతం ఆధారపడగా, మరికొందరు బోరుబావుల కింద పంటల సాగు చేసుకుంటున్నారు. దీంతో వ్యయ ప్రయాసలకోర్చి బోరుబావులను తవ్వించుకున్నారు. వీటికి విద్యుత్తు కనెక్షన్ల కోసం అప్పులు తెచ్చి రూ.లక్షలు ఖర్చు చేశారు. రాత్రిళ్లు దొంగలు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేయడం, రాగితీగలను కత్తిరించి ఎత్తుకెళ్తున్నారు. ఇటు అదనపు ఖర్చుతో పాటు పంటలు ఎండిపోవడం జరుగుతోంది. ఒకచోట కాకుండా రోజు ఏదో ఒక గ్రామాన్ని ఎంచుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు.

పొలాల్లో కాపు కాచి..

మీటరు కాదు రెండు మీటర్లు కాదు ఏకంగా వందల మీటర్ల విద్యుత్తు తీగలను ఎత్తుకెళ్తున్నారు. పొలాలు, తోటలను ఎంచుకుని, వాటి యజమానులు సంచరించని ప్రాంతాల్లో పగలు రెక్కీ నిర్వహించి రాత్రిళ్లు చోరీలకు పాల్పడుతున్నారు. విద్యుత్తు పెట్టెల నుంచి మోటారు వరకు 50 నుంచి వంద మీటర్లకు పైగా తీగలు లాగిన వాటిని చాకచక్యంగా కత్తిరించి తీసుకెళ్తున్నారు.

★ యాడికి- వేములపాడు మధ్య ఆరుగురు రైతుల విద్యుత్తు తీగలను చోరీ చేశారు.

★ ఐదు నెలల కిందట చందన- దైవాలమడుగు మధ్య ఐదు నియంత్రికలను ధ్వంసం చేసి 10 మంది రైతులకు చెందిన తోటలకు లాగిన తీగలను ఎత్తుకెళ్లారు.

★ రాయలచెరువు - కూర్మాజీపేటల మధ్య ఇద్దరి రైతుల అరటి తోట వద్ద తీగలను కత్తిరించారు. తాజాగా మూడు రోజుల ఇటుకల పరిశ్రమలోని మోటారును చోరీ చేశారు. రెండు రోజుల కిందట దైవాలమడుగు గ్రామానికి చెందిన 12 మంది రైతుల పొలాల్లో 400 మీటర్లకు పైగా విద్యుత్తు తీగలను కత్తిరించి ఎత్తుకెళ్లారు.

ప్రత్యేక నిఘా ఉంచాం

- ఈరన్న, సీఐ, యాడికి

చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టాం. రైతులు అప్రమత్తంగా ఉండాలి. చోరీల నివారణకు రాత్రి పూట గస్తీ తిరుగుతున్నాం. ఎవరైనా అనుమానాస్పదస్థితిలో సంచరిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలి.

ఆషాఢమాసం.. ఆధ్యాత్మిక సంబరం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులో ఆషాఢమాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో కన్యకా పరమేశ్వరికి విశేష పూజలు, అలంకరణ చేశారు. దేవరశెట్టి నాగశ్రీ సంతోష్ కుటుంబసభ్యులు, భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మవారికి 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఆలయ అధ్యక్షుడు గోపా జగదీశ్, జయంతి సూరి, జయంతి వెంకట్ పాల్గొన్నారు.

శాకంబరిగా చౌడేశ్వరీదేవి

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలోని గానుగ వీధిలోని చౌడేశ్వరీదేవి శుక్రవారం శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలురకాల కూరగాయలు, పండ్లతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. సకాలంలో వర్షాలు పడి పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆషాఢమాసంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేపట్టినట్లు అర్చకులు తెలిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు.

రేణుకాయల్లమ్మకు ప్రత్యేక పూజలు

గుత్తి: గుత్తికోటలోని పురాతన యల్లమ్మ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారిని శాకంబరీదేవిగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి ఏటా అమ్మవారిని శాకంబరీదేవిగా అలంకరించి పూజలు చేయడం విశేషం.

పామిడి : ఉట్టితో ఊరేగింపుగా వెళ్తున్న భావసార క్షత్రియ సమాజ్ సభ్యులు

పామిడిలో ముగింపు ఉత్సవాలు

పామిడి, న్యూస్‌టుడే : ఆషాఢ మాసం ముగింపు ఉత్సవాలను శుక్రవారం శ్రీరంగ సుభే ఫిర్కా భగవాన్ దాసు విఠోబ ఆలయం నుంచి డబ్బీదార్ ఫిర్కా ఉట్టితో భావసార క్షత్రియ సమాజ్ సభ్యులు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువత, పెద్దలు మేళతాళాల నడుమ సందడి చేస్తూ ఉట్లమాను వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉట్లమానుకు కట్టిన ఉట్టిని యువత కేరింతల మధ్య కొట్టి ఉట్ల పరుష నిర్వహించారు. ఆలయ ఈవో కృష్ణయ్య, భావసార క్షత్రియ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవారికి 108 రకాల నైవేద్యాలు



తాడిపత్రిలో చౌడేశ్వరీదేవి

గుత్తి : అలంకరణలో అమ్మవారు

(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలు

‘ముడుపులు తీసుకొని రీకౌన్సెలింగ్‌కు కుట్ర’

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కొందరితో ముడుపులు తీసుకున్నందువల్లే ఏఎన్ఎంలకు మళ్లీ రీ కౌన్సెలింగ్ నిర్వహించే కుట్ర సాగుతోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి విమర్శించారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద ఏఎన్ఎంల రీకౌన్సెలింగ్ నిలుపుదల చేయాలంటూ ఏఐటీయూసీ అనుబంధ ఏపీ గ్రామ, వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో పని చేస్తున్న వివిధ విభాగాలకు జరిగిన బదిలీల కౌన్సెలింగ్ నియామకపు ఉత్తర్వులు ఇప్పటికే అన్ని శాఖల అధికారులు ఇచ్చారన్నారు. పది రోజులు దాటుతున్నా ఏఎన్ఎంలకు బదిలీల ఉత్తర్వులు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. కొంత మందితో ముడుపులు తీసుకొని వారిని కోరుకున్న చోటుకు బదిలీ చేయడానికే రీ కౌన్సెలింగ్ నిర్వహించాలని చూస్తున్నారన్నారు. కలెక్టరుకి డీఎంహెచ్ఓకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడ్, నగర కార్యదర్శి కృష్ణుడు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గంగా : మార్గన్, **గౌరి :** జురాసిక్ వరల్డ్, **గాయత్రి :** దీర్ఘాయుష్మాన్‌భవ, **గౌతమి :** వర్జిన్ బాయ్స్, **త్రివేణి, నీలిమ :** సూపర్‌మాన్, **తరంగిణి :** కన్నప్ప, **తేజశ్విని :** ద 100, **ఎస్వీ సినిమా :** ఓ భామ అయ్యో రామ, **శాంతి :** కుబేర, **సుధా :** తమ్ముడు.

స్కూళ్లు ప్రారంభమై నెల కాలేదు..

అప్పుడే ఫీజులుం మొదలు

❖ అధిక ధరలకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు ❖ ప్రైవేటు పాఠశాలల ఇష్టారాజ్యం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ‘పాఠశాలలు పునః ప్రారంభమై నెలరోజులు కాకముందే జీసస్‌నగర్, రాంనగర్, సాయినగర్, మారుతినగర్‌లోని ప్రైవేటు పాఠశాలల్లో అప్పుడే ఫీజులు చెల్లించాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో అయితే పాఠశాలలు ప్రారంభమైన వారం రోజులకే మొత్తం ఫీజు చెల్లించాలని పట్టుపడుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను కాకుండా ఇష్టారాజ్యంగా పెంచి వసూలు చేస్తున్నారు.’

‘జాతీయ రహదారి 44 నంబరు సమీపంలో నెలకొన్న ఓ పాఠశాలలో పుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఖాజానగర్‌లోని మరో పాఠశాలలో ప్రైవేటు సిరీస్ పేరుతో ముద్రించిన పుస్తకాలు విక్రయిస్తున్నారు. పుస్తకాల ధర రూ. 8 వేల నుంచి రూ.22 వేల వరకూ విక్రయిస్తున్నారు. ప్రభుత్వ పుస్తకాలు రూ.వెయ్యికే లభిస్తున్నాయి. 6వ తరగతి నుంచి విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు రెండు రకాల పుస్తకాలు కొనుగోలు చేయాల్సిందే. తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు రెండింతల భారం పడుతోంది.’

✦ అనంత జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు విద్యారంగాన్ని వ్యాపారమయంగా మార్చేశాయి. ఫీజులు, పుస్తకాలు, ఏకరూప దుస్తులు తదితర వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నాయి. నిబంధన ప్రకారం ప్రతి పాఠశాలలో ఫీజుల పట్టికను ప్రదర్శించాలి. ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలో కూడా ఫీజుల పట్టిక కనిపించదు. ఒకటో తరగతి ప్రవేశానికే రూ 30 వేలకు పైగా ఫీజులు నిర్ణయించారు. ఇక పదో తరగతికైతే రూ. లక్షకు పైమాటే. వేలకు వేలు ఫీజులు పెంచుతున్నా విద్యాశాఖ అధికారులు కనీస పర్యవేక్షణ కూడా లేదు. వీటితోపాటు యూనిఫాంలో కూడా దోపిడీ జరుగుతోంది. ఒక పాఠశాలకు ఒక యూనిఫాం ఉంటే సరిపోతుంది. కానీ రెండు, మూడు రకాల యూనిఫాంలు నిర్ణయించారు. వాటి ధర అమాంతంగా పెంచేసి వసూళ్లకు పాల్పడుతున్నారు.

తాఖీదులు జారీ చేశాం

అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫాం విక్రయిస్తున్న పాఠశాలలకు విద్యాశాఖ అధికారి నోటీసులు జారీ చేశారు. డీఈవో ఆదేశాల మేరకు పుస్తకాలు విక్రయిస్తున్న గదులకు తాళం వేశారు. నోటీసులకు సంజాయిషీ ఇచ్చిన తరవాత తగిన చర్యలు తీసుకుంటారు. - **శ్రీనివాసరావు, ఉప విద్యాశాఖాధికారి, అనంతపురం**

నిబంధనలు గాలికి

ప్రభుత్వ నిబంధనలు చాలా పాఠశాలలు పాటించడం లేదు. ప్రభుత్వ అనుమతి లేకున్నా పాఠశాలలు నిర్వహిస్తున్నారు. 7వ తరగతి వరకే అనుమతి ఉన్నా 10వ తరగతి వరకూ నిర్వహిస్తున్నారు. రహదారులు, పెట్రోలు బంకులు పక్కన, అపార్ట్‌మెంట్లలో పాఠశాలలు నడుపుతున్నారు. అగ్నిమాపకశాఖ ధ్రువీకరణ, పర్యావరణ కాలుష్యం తదితర అనుమతులు లేవు. విద్యార్హతలేని అభ్యర్థులు ప్రైవేటు పాఠశాలలో తక్కువ వేతనానికి నియమించి పాఠాలు చెప్పిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారు.

మాయమాటలు చెప్పం.. చేతల్లో చూపిస్తాం

శ్రీనివాసనగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్, అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, పరిశీలకుడు లక్ష్మీనారాయణ, తదితరులు,

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : వైకాపా నాయకుల్లా మాయమాటలు చెప్పి తప్పించుకునే వ్యవహారం మాది కాదు. మాట ఇచ్చి తప్పే రకం కాదు. అదే మా తెదేపా ప్రత్యేకత అని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ పునరుద్ఘాటించారు. శుక్రవారం అనంతపురం నగరం శ్రీనివాసనగర్‌లో తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, పరిశీలకుడు లక్ష్మీనారాయణ, ఇతర నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి తెదేపా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రూ.118 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డంపింగ్ యార్డు తరలింపుతో పాటు నడిమివంక, మరువవంక రక్షణ గోడలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రుద్రంపేట, 80 అడుగుల రహదారిని నిర్మించామన్నారు.

ఆగమేఘాలపై విద్యుత్తు దీపాల ఏర్పాటు

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనంతపురం నగరం శ్రీనివాసనగర్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రభుత్వ పథకాలు అమలు, అభివృద్ధితో పాటు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. చాలాకాలంగా వీధిలైట్లు వెలగడం లేదని ప్రజలకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాలతో వెంటనే కొత్తవి బిగించి వెలిగించారు. దీంతో ఎమ్మెల్యేకి శ్రీనివాసనగర్ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి కుటుంబానికి పథకాలు

ఆత్మకూరు: కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల తెదేపా కన్వీనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమంలో శుక్రవారం తెదేపా నాయకులు మండల కేంద్రంలో ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను పంచారు.

ప్రతి జిల్లా అధికారి ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకోవాలి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ప్రతి జిల్లా అధికారి ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని కలెక్టరు వినోద్‌కుమార్ సూచించారు. శుక్రవారం పేదరికం నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమంపై అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 68,316 మంది బంగారు కుటుంబాలను గుర్తించామని ఇప్పటి దాకా 20 మంది మార్గదర్శకులు లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకొని ఇప్పటి దాకా 813 మందిని దత్తత తీసుకున్నారన్నారు. ఆగస్టు 15 నాటికి అర్హత ఉన్న ప్రతి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడానికి మార్గదర్శకులను గుర్తించాలన్నారు. ఈనెల 17 నుంచి ఆగస్టు 5 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించి బంగారు కుటుంబాలను ఈనెల 21 నుంచి ఆగస్టు 6 ఎంపిక చేయాలన్నారు.

సైకిళ్లు తొక్కుతున్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

జేఎన్‌టీయూకి సైకిళ్ల వితరణ

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంకు సోషియల్ ఫౌండేషన్ ట్రస్టు-ముంబయి సౌజన్యంతో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు 30 సైకిళ్లు వితరణ చేశారు. జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య చేతుల మీదుగా ప్రిన్సిపల్ చెన్నారెడ్డికి సైకిళ్లు అందజేశారు. విద్యార్థులు, ఉద్యోగులు వాటిని వినియోగించుకొనే సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. సైకిళ్లు ఉపయోగించడం వల్ల కాలుష్యం సమస్య ఉండదన్నారు. సైకిల్ తొక్కడం వల్ల శారీరక ఆరోగ్యం లభిస్తుందన్నారు. మధుమేహం, గుండెజబ్బులు వంటి వ్యాధులు దరిచేరవన్నారు. వీసీ, రిజిస్ట్రార్, బ్యాంకు అధికారులు వర్సిటీ ఆవరణలో సైకిళ్లు తొక్కారు. ఆచార్యులు భానుమూర్తి, మాధవి, శారద, బ్యాంకు అధికారులు జితేంద్రకుమార్ మిశ్ర, శ్రీనివాస సరోజ్ ఠాకూర్, శ్రీహరి, మధుబాబు పాల్గొన్నారు.

నకిలీ రికార్డులతో ఆన్‌లైన్ ఎలా చేస్తారు?

మాట్లాడుతున్న వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య

కమలానగర్, న్యూస్‌టుడే: గుత్తి అనంతపురం పరిధిలోని సర్వే నం : 164సీ, 165సీ 2.80 సెంట్లు భూమిని నకిలీ రికార్డులతో మాసినేని రామయ్య, మాసినేని అమరేంద్ర ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేయించారని వాల్మీకి సేవాదల్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య ఆరోపించారు. శుక్రవారం కోర్టు రోడ్డులోని ఓ భవనంలో ఆయన మాట్లాడుతూ.. యల్లనూరు గ్రామానికి చెందిన వాల్మీకి కుళ్లాయమ్మ భూమిని మాసినేని రామయ్య, అమరేంద్ర నకిలీ పత్రాలతో కొనుగోలు చేసినట్లు సృష్టించి కుళ్లాయమ్మపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. నకిలీ రికార్డులతో అధికారులు ఎలా ఆన్‌లైన్ చేస్తారని ప్రశ్నించారు. భూమికి సంబంధించిన అన్ని ఒరిజినల్ పత్రాలు తమతో ఉన్నాయని, జిల్లా అధికారులు పరిశీలించి కుళ్లాయమ్మకు న్యాయం చేయాలని కోరారు.

‘సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి’

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు ఈ నెల 12న అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి వెళితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కార్మిక సంఘం నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమ్మెలోకి వెళితే మంచి నీరు, వీధి దీపాలు ఆగిపోతాయన్నారు. తక్షణమే ప్రభుత్వం తగిన చొరవ చూపి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు నాగేంద్రకుమార్, గోపాల్, అనిల్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, బాలరంగయ్య, వెంకటేష్, శ్యామల పాల్గొని మద్దతు తెలిపారు.

ఐక్యత చాటుతున్న కార్మికులు, పలు సంఘాల నేతలు

మున్సిపల్ ప్రాంతీయ సంచాలకుల కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

రూ.4వేల వేతనంతో బతికేదెలా?

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరపాలక పాఠశాలల్లో పని చేసే వాచ్‌మెన్లు, స్వీపర్లకు నెలకు కేవలం రూ.4వేల వేతనంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలంటూ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం అనంతపురం మున్సిపల్ ప్రాంతీయ సంచాలకులు కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు అందరికీ సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఒకే ఉద్యోగం చేస్తున్నా కొందరికి రూ.21వేలు, ఇంకొందరికి రూ.15వేలు ఇస్తున్నారన్నారు. నగరపాలక పాఠశాలల్లో పని చేసే వర్కర్ల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఈనెల 15న చలో విజయవాడ నిర్వహిస్తున్నామన్నారు.

భవనానికి తాళం

భవనం శిథిలం.. సేవలకు దూరం!

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: నిత్యం వందలాది మందికి ప్రజలకు సేవలు అందించిన కేంద్రం అది. రెండేళ్లుగా మూత పడి చెత్తా చెదారం, దుమ్ము ధూళితో నిండిపోయింది. విషపురుగులకు ఆవాసంగా మారింది. భవనాన్ని వినియోగించుకోకపోవడంతో భవనం పూర్తిగా శిథిలం అయ్యే ప్రమాదం ఉంది. నగరంలోని రాంనగర్‌లోని మున్సిపల్ ఆర్టీ కార్యాలయం పక్కనే ఉన్న భవనం ... సమీపంలోని ప్రజలకు సేవలు అందేవి. ... చేసుకోవాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. నగరపాలక స్వాధీనం చేసుకుంది. రెండు చోట్ల సచివాలయాలకు ఉపయోగిస్తున్నారు. రాంనగర్‌లోని భవనంను మాత్రం నిరుపయోగంగా ఉంచారు. కనీసం శుభ్రం కూడా చేయడం లేదు.

జలధికి తరలిన పీర్లు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని తోపుదుర్తి గ్రామంలో శుక్రవారం పీర్లను జలధికి తరలించారు. భక్తులు బెల్లం, చక్కెరతో చదివింపులు చేయించారు. కుల, మతాలకు అతీతంగా పానకాలు సమర్పించారు. సాయంత్రం పీర్లను ఎత్తుకొని అగ్నిగుండంలో దిగి మొక్కులు చెల్లించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

శాకంబరి అలంకరణలో జగన్మాత

అనంత సాంస్కృతికం: ఆషాఢమాసం శుక్రవారం పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లను శాకంబరీ అలంకరణలో అలంకరించి పూజలు చేశారు. మొదటి రోడ్డులోని దేవాంగ కులస్థుల కుల దైవం రామలింగ చౌడేశ్వరీ దేవి, శారదానగర్ శ్రీశృంగేరి శంకరమఠం శారదాంబ దేవిని కిలోల కొద్ది పలు రకాల కూరగాయలు, పండ్లతో, పలు రకాల పుష్పాలతో అమ్మవార్లను అలంకరించారు.

మొదటి రోడ్డు రామలింగ చౌడేశ్వరీమాత

‘కార్యకర్తలకే పెద్దపీట వేస్తాం’

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: ఈనెల 20 నుంచి ప్రతి డివిజన్‌లో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో ప్రారంభిస్తున్నామని కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని ఆ పార్టీ పార్లమెంటు పరిశీలకులు నరేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిలు కోరారు. గతంలో మేం చేసిన తప్పులు గ్రహించామని మళ్లీ ఇక ఆ తప్పిదాలు ఉండవని కార్యకర్తలకే పెద్ద పీట వేస్తామన్నారు. అంతకు ముందు కొందరు నేతలు సమావేశం వేదిక మీదే కార్యకర్తలను, పార్టీకి పని చేసిన వారిని పట్టించుకోవడం లేదంటూ బహిరంగంగానే తమ ఆవేదన, ఆక్రోశం వెల్లగక్కారు. వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ. . పార్టీ జండా మోసిన వారిని పట్టించుకోవడం లేదన్నారు.

● అనంతపురం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశానికి అసంతృప్తి వాదులుగా ముద్రపడిన పలువురు నేతలు గైర్హాజరు అయ్యారు. మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి కుటుంబం, మాజీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీం అహమ్మద్, మాజీ మేయర్ రాగే పరుశురాం, వైకాపా నేత వైటీ శివారెడ్డి, చవ్వా రాజశేఖర్‌రెడ్డి గైర్హాజరయ్యారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక

ఆత్మకూరు, రాప్తాడు, న్యూస్‌టుడే: ప్రత్యేక ప్రణాళికతోనే పంచాయతీ అభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ 9 అంశాలను తీసుకొచ్చిందన్నారు. 2023-24లో జరిగిన అభివృద్ధిని అనుసరించి ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి పథకాలు అవసరమన్న వివరాలను అందజేయాలన్నారని చెప్పారు.

ఉపాధ్యాయులకు సన్మానం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: రుద్రంపేటలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఉషారాణి, భారతిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమంగళి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు శారద, వేణు, ఓబుళపతి, రమణారెడ్డి, పద్మావతి, శశికళ, సుమతిలకు స్వాగతం పలికారు.

ఆర్టీసీ విలీన సమస్యలు తీర్చాలి

అనంతపురం ఆర్టీసీ, న్యూస్‌టుడే: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన అనంతరం ఉన్న సమస్యలను తీర్చాలని ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం ఆర్టీసీ డిపో వద్ద 74వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వం నుంచి కార్మికులకు రావాల్సిన ఏపీఎస్, ఇంక్రిమెంట్లు, ఈహెచ్ఎస్ తదితర సౌకర్యాలు అందివ్వాలన్నారు. ఓబుళరత్నం, కొండయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

వృద్ధులకు మెరుగైన సేవలు అందివ్వాలి

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: వృద్ధాశ్రమాల నిర్వాహకులు వృద్ధులకు మెరుగైన సేవలు అందివ్వాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంచాలకులు అర్చన పేర్కొన్నారు. నగరంలోని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ బాలికల వసతి గృహంలో నిర్వహించిన శిక్షణ శుక్రవారం ముగిసింది. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వృద్ధాశ్రమాల సంరక్షకులకు నిర్వహించారు. శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పాతూరులోని ఉమానగర్‌కు చెందిన వృద్ధుడు రాజన్న (75) గురువారం రఘువీరా టవర్స్ వద్ద రోడ్డు దాటుతుండగా, గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడి తలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మరణించాడు.

జేసీగా బాధ్యతలు చేపట్టిన హేమ

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: వాణిజ్య పన్నుల శాఖ అనంతపురం డివిజన్ సంయుక్త కమిషనర్ ఇందుకూరు హేమ బాధ్యతలు చేపట్టారు. అనంతపురం నగరం వాణిజ్య పన్నులశాఖ అనంతపురం డివిజన్ సంయుక్త కమిషనర్ కార్యాలయం చాంబర్లో ఆమె జేసీ బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం విజయవాడకు వెళ్లిపోయారు. డివిజన్లో అధికారులు, సిబ్బందితో సోమవారం సంయుక్త కమిషనర్ సమావేశం నిర్వహించనున్నారు. వాణిజ్య పన్నుల శాఖలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీలు నేపథ్యంలో అనంతపురం డివిజన్ జేసీ శేషాద్రి విశాఖపట్నం బదిలీ అయ్యారు. ఈ స్థానంలో విజయవాడ-3వ డివిజన్ జేసీ ఇందుకూరు హేమను అనంతపురం డివిజన్ జేసీగా బదిలీ చేస్తూ రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అనంతపురం డివిజన్ సంయుక్త కమిషనర్ పదవి బాధ్యతలు హేమ చేపట్టారు.

ఎస్కేయూ ఉద్యోగిపై దాడి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో టైంస్కేల్ ఉద్యోగి నాగలింగంపై వర్సిటీలోనే దినసరి ఉద్యోగి సాయికుమార్ దాడికి చేశాడు. దాడికి సంబంధించిన వీడియో వర్సిటీలో వైరల్ అవుతోంది. నాగలింగం తనపై దాడిచేశాడని సాయికుమార్‌పై ఇటుకలపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాగలింగం వ్యాయామవిద్య విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయన భౌతికశాస్త్రం విభాగం వద్ద ఉండగా సాయికుమార్ గొడవ తలెత్తింది. అసభ్యకర పదజాలంతో దూషించడంపై వీడియో వైరల్ అవుతోంది. తమకు పొలం విషయంలో తగాదాలు ఉన్నాయని, గతంలో ఇరువర్గాలపై కేసులు కూడా నమోదైనట్లు నాగలింగం పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

రీతి మారుతున్న రహదారులు

రాప్తాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రోడ్లకు మహర్దశ వచ్చింది. వైకాపా ప్రభుత్వంలో గ్రామాల్లోని రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గ్రామాలకు ప్రజలు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గుంతలు, కంకర, రాళ్లు, రప్పలతో దారుల్లో ప్రజలు పడిన ప్రయాసలెన్నో.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు చేపట్టారు. మారుమూల గ్రామాలకు కూడా రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నారు.

● రాప్తాడు మండల వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, మట్టిరోడ్లను ప్రజలకు ఇబ్బందులు తొలగిస్తున్నారు. మండలంలోని పంచాయతీల్లో బండమీదపల్లి 35.90 లక్షలు, గొందిరెడ్డిపల్లి 14.40 లక్షలు, పుల్లలరేవు 19.30 లక్షలు, మరూరు 27.30 లక్షలు, చెర్లోపల్లి 18.40 లక్షలు, హంపాపురం రూ.19.90 లక్షలు, ఎర్రగుంట రూ.11.70 లక్షలు, రాప్తాడులో రూ.1.70 కోట్లతో, ప్రసన్నాయపల్లి రూ. 11.20 లక్షలు, అయ్యవారిపల్లి రూ.40 లక్షలు, కొత్తపల్లి రూ.6 లక్షలు, పాలచెర్ల రూ.5లక్షలు, బుక్కచెర్ల 3 లక్షలతో సీసీ రోడ్లు పూర్తి చేశారు. జడ్పీ నిధులతో బొమ్మేపర్తి రూ.10 లక్షలు, బుక్కచెర్ల రూ. 10 లక్షలు, బండమీదపల్లి 8 లక్షలుతో మట్టి రోడ్లను వేశారు.

అయ్యవారిపల్లిలో గతంలో కంపచెట్లు, గుంతలతో కూడిన మట్టిరోడ్డు

రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక ఇలా..

తెదేపాతోనే గ్రామాల అభివృద్ధి

వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం. గ్రామాల రహదారులకు గంపెడు మట్టి కూడ వేయలేదు. ఎమ్మెల్యే పరిటాల సునీత మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. చాలా గ్రామాల్లో సీసీ రోడ్లు, మట్టి రోడ్ల పనులు ప్రారంభించి పూర్తి చేశాం. - **కొండప్ప, రాప్తాడు మండల కన్వీనర్**

హోటళ్లలో తనిఖీలు

అరవిందనగర్(అనంతపురం): అనంతపురం నగరంలో రెస్టారెంట్లు, హోటళ్ల నిర్వాహకులు కొందరు వంట గదుల్లో అపరిశుభ్రత, వ్యాపార నిర్వహణకు అనుమతి తీసుకోకపోవడం తదితర లోపాలు గుర్తించామని నగరంలో చేసిన ఆకస్మిక తనిఖీలో గుర్తించామని ఫుడ్ సేఫ్టీ తనిఖీ అధికారిణి తస్లీమ్ తెలిపారు. నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలో హోటల్‌ను లైసెన్స్ తీసుకోకుండా వంటావార్పు సాగిస్తున్న తీరు గుర్తించామన్నారు. శ్రీనగర్ కాలనీ ఈరిబాబు బిర్యానీ హోటల్‌లో చికెన్ దమ్ బిర్యానీ శాంపిల్, జాతీయ రహదారిలో పిస్తా హౌస్‌లో వెజ్ బిర్యానీ, సాయినగర్లో కేఎన్‌సీ కేక్ హౌస్‌లో బట్టర్ స్కాచ్ పాస్ట్రీ (పీఎఎస్‌టీ ఆర్‌వై)లను నాణ్యత పరీక్షకు పంపించినట్లు వివరించారు.

గ్లోబల్ గ్రాంటుతో మెరుగ్గా సేవా కార్యక్రమాలు

తపోవనం: రోటరీక్లబ్ గ్లోబల్ గ్రాంటు ద్వారా ఈసారి అనేక కొత్త ప్రాజెక్టులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు రోటరీ మాజీ గవర్నర్ చిన్నపరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్న రోటరీక్లబ్ గ్లోబల్ గ్రాంటును అనేక కార్యక్రమాలకు విడుదల చేస్తుందని ఆయన వివరించారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల్లో ఉన్న 78 క్లబ్‌ల్లో విస్తృతమైన సేవా కార్యక్రమాలు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రోటరీక్లబ్ సెంట్రల్ నూతన కార్యవర్గ సభ్యులతో శుక్రవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్లోబల్ గ్రాంటు ఈసారి కోట్ల రూపాయలు విడుదల చేసే విధంగా ప్రాజెక్టులు ప్రతిపాదిస్తామన్నారు.

రుద్రంపేటలో సమస్యల తాండవం..

రుద్రంపేట పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య సమస్యలు స్థానికులకు వేదనగా మారాయి. జాతీయ రహదారి-44 శ్రీనగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి సమీపంలో డ్రైనేజీ కాలువ చెత్తతో నిండిపోయింది. మురుగు కాలువ నుంచి దుర్వాసన వెదజల్లుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు. చెత్తను తొలగించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని పాదచారులు, చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

రహదారిపై మురుగు

రుద్రంపేట పంచాయతీ పరిధి నాలుగో పోలీసుస్టేషన్ వెనుక మురుగు రోడ్డుపైకి చేరింది. దీంతో వాహన రాకపోకలకు అంతరాయంగా మారిందని స్థానికులు తెలిపారు.

- **న్యూస్‌టుడే, రుద్రంపేట**

CHANGE OF NAME

I, CHAPATLA RADHIKA (old Name) W/o : Chapatala Jayachandra Reddy, Residing at D.No. 11-1-258, Aravind Nagar, Anantapur Town & District - 515001. A.P. I have Change my name from Chapatla Radhika (Old Name) to **RADHIKAPRASANNA GOSULA** (New Name), Hence forth I am being called as **RADHIKAPRASANNA GOSULA** for all purposes.

In the Court of the Principal Junior Civil Judge Cum Judicial Magistrate of First Class, Ananthapuramu
O.S No: 197/2024

Between:
S.Gowramma ... Plaintiff
And
G.P.Laxmi Rathna ... Defendant

Notice to Defendant

To,
G.P.Laxmi Rathna wife of **P.Madhusudhan Babu,** D.No. 1/3/64, Ranga Swamy Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో Defendant అయిన మీ హాజరు నిమిత్తము **20-08-2025**వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(By Order of the Court)
H.Rama Subramanyam,
Advocate, Ananthapuramu.

(c) eenadu

కమనీయం.. సౌమ్యనాథ కల్యాణం

సౌమ్యనాథ స్వామి కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

నందలూరు, న్యూస్‌టుడే: జిల్లాలో సుప్రసిద్ధ ఆలయం సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి కల్యాణ మహోత్సవం కమనీయంగా సాగింది. ఆలయ ప్రాంగణంలోని కల్యాణ వేదికను వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. పాంచరాత్ర ఆగమ పండితులు రఘునందన్, పవన్‌కుమార్, మనోజ్‌కుమార్, సునీల్‌కుమార్, సాయి స్వాముల ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణ వేడుకలను ఘనంగా జరిపించారు. మేళతాళాలు, మంత్రోచ్చరణల నడుమ మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాల క్రతువును నిర్వహించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి కల్యాణ వేదిక వద్దకు పట్టు వస్త్రాలు తీసుకురాగా వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణం అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామిని ఆలయం చుట్టూ పల్లకిలో ఊరేగించారు. రాత్రి సౌమ్యనాథ స్వామి గజ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

కల్యాణానికి హాజరైన భక్తులు

రైళ్లలో పోలీసు బృందాల ఆకస్మిక తనిఖీ

రాజంపేట, న్యూస్‌టుడే : రైల్వే కోడూరు-రాజంపేట మధ్య నడుస్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో శుక్రవారం ఈగల్, సివిల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల బ్యాగులను క్షుణ్నంగా పరిశీలించారు. మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నట్లుగానీ, రవాణా చేస్తున్నట్లుగానీ సమాచారం ఉంటే స్థానిక పోలీసులు, 1972, లేదా 112కు ఫోన్ చేసి తెలియజేయాలని ప్రజలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు కోరారు.

ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేస్తున్న పోలీసులు

తిరుపతి-చర్లపల్లె రైలు గడువు పొడిగింపు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : చర్లపల్లె-తిరుపతి-చర్లపల్లె మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలు (07017/07018) గడువును పొడిగించినట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ఈ రైలును ఈ నెలాఖరు వరకు నడపాలని ముందుగా రైల్వే అధికారులు నిర్ణయించారన్నారు. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో రైలును ఆగస్టు నెలాఖరు వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు.

పెద్దపులీ.. కెమెరాకు చిక్కవే తల్లీ!

◆ గత ఏడాది కంటే తగ్గిన సంఖ్య ◆ తొమ్మిదిలో కన్పించింది మూడే

సిద్దవటం, న్యూస్‌టుడే : టైగర్ కారిడార్ ప్రాంతంలో ఈ ఏడాది పులుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. పులుల గణనలో భాగంగా కారిడార్ అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కెమెరాలకు గత ఏడాది కంటే తక్కువగా కన్పించడంతో అవి ఏమయ్యాయన్న సంశయం అటవీ శాఖ అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది. పులుల సంఖ్య తగ్గిందంటే వాటికి ఆవాస ప్రాంతాలు అనుకూలంగా లేనట్లా? లేదా తగిన నీరు, ఆహారం లభ్యం కాలేదా? లేదా ఇంకా ఏదైనా ప్రమాదంలో చిక్కుకున్నాయా? అన్నది ప్రస్తుతం చిక్కుమీడని ప్రశ్నగా మారింది.

మూడు నెలల కిందట పులుల గణన

జాతీయ పులుల గణనలో భాగంగా టైగర్ కారిడార్ అటవీ ప్రాంతాల్లో ఈ ఏడాది మార్చి అయిదో తేదీ నుంచి అటవీ అధికారులు పులుల గణన చేపట్టారు. నాగార్జునసాగర్‌లోని శ్రీశైలం టైగర్ రిజర్వులోని అటవీ ప్రాంతమైన గుండ్ల బ్రహ్మేశ్వర వైల్డ్‌లైఫ్ అభయారణ్యం పరిధిలో నంద్యాల, గిద్దలూరు, ఒంగోలు, అన్నమయ్య, వైఎస్సార్, కడప, తిరుపతి జిల్లాల వరకు టైగర్ రిజర్వు కారిడార్ విస్తరించింది. ఈ జిల్లాల పరిధిలో పులుల గణన చేపట్టారు.

● టైగర్ కారిడార్ పరిధిలో 2023, 2024 సంవత్సరాల్లో తొమ్మిది పులులు ఉన్నట్లు లెక్క తేలగా వాటిలో మూడు మగ పులులు, నాలుగు ఆడ పులులున్నట్లుగా నిర్ధారణ అయింది. మరో రెండింటి వివరాలు తేలలేదు. ఈ ఏడాది కేవలం మూడు పులులు మాత్రమే కెమెరాలకు చిక్కినట్లు సమాచారం. ఆరు పులులు కెమెరాల్లో నమోదు కాలేదు.

● గత ఏడాదిలో నమోదైన తొమ్మిది పులులు ప్రస్తుతం కెమెరాల్లో నమోదు కాకపోవడంపై ఎన్నో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కడప జిల్లాలో గత ఏడాది నాలుగు పులులున్నట్లు అధికారులు లెక్క తేల్చగా ఈ ఏడాది పోరుమామిళ్ల, వనిపెంట ప్రాంతాల్లో రెండు పులులు మాత్రమే కెమెరాలలో నమోదైనట్లు సమాచారం.

ఆరు పులుల జాడేదీ

● పై అటవీ ప్రాంతాల్లో ముందుగానే గుర్తించిన సుమారు 500 లొకేషన్లలో 1000 వరకు సాంకేతిక డిజిటల్ కెమెరాలు అమర్చారు. నలభై రోజుల పాటు సాగిన ఈ గణన ఏప్రిల్ 14వ తేదీ ముగియగా మరికొన్ని రోజుల పాటు అధికారులు కెమెరాలను అలాగే ఉంచి తర్వాత తొలగించారు. కెమెరాల్లో నిక్షిప్తమైన వన్యప్రాణుల చిత్రాలను విశ్లేషించేందుకు టైగర్ కారిడార్ పరిధిలో ఉన్న అన్ని రేంజీల అధికారులు శ్రీశైలంలోని టైగర్ రిజర్వు బయోల్యాబ్‌కు పంపారు.

● పులుల గణనలో కెమెరాల్లో నిక్షిప్తమైన చిత్రాలను శ్రీశైలంలోని టైగర్ రిజర్వు బయోల్యాబ్ విభాగం అధికారులు రెండున్నర నెలల పాటు విశ్లేషించారు. దాదాపుగా విశ్లేషణ పూర్తి కాగా ఇప్పటికే పులులు ఎన్ని ఉన్నాయో అధికారులు ఒక నిర్ధారణకు వచ్చారు. గతంలో కంటే ఈ దఫా పులులు తక్కువగా కెమెరాల్లో నమోదైనట్లుగా సమాచారం.

సిద్దవటం రేంజిలో పులుల ఆచూకీ కోసం కెమెరా అమర్చుతున్న అటవీ సిబ్బంది

త్వరలోనే వివరాలు వెల్లడిస్తాం

జిల్లాలో పోరుమామిళ్ల, వనిపెంట అడవుల్లోనే ప్రతి ఏటా పులులు కెమెరాల్లో కన్పిస్తున్నాయి. ఈ ఏడాది కూడా అవే ప్రదేశాల్లో ఉన్నట్లుగా సమాచారం తెలిసింది. ఈ నెల 20వతేదీన జాతీయ పులుల దినోత్సవం జరగనుండగా పులులు ఎన్ని ఉన్నాయో ప్రభుత్వం వెల్లడిస్తుంది. జిల్లాలో గత ఏడాది నాలుగు నుంచి అయిదు పులులు ఉన్నట్లుగా తెలిసింది. ఈ ఏడాదిలో ఎన్ని పులులు ఉన్నాయో లెక్క తేలాల్సి ఉంది. జిల్లాలో పులులకు కావాల్సిన ఆవాసాలు, ఆహారం బాగానే ఉన్నాయి.

- వినీత్‌కుమార్, డీఎఫ్‌వో, కడప

అంతర్జాలంలో ఆరోగ్య సమాచారం

● ప్రతి రోగికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య
● వివరాలతో రాష్ట్రంలో ఎక్కడైనా వైద్యం

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే : ప్రభుత్వం ఆసుపత్రికి వచ్చే రోగి వివరాలను అంతర్జాలంలో పెట్టే కార్యక్రమం చేపట్టింది. ఇది క్షేత్రస్థాయిలో కొనసాగుతోంది. ఇది వరకు ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగికి పేపర మీద మందుల వివరాలు రాసి ఇచ్చే వాళ్లు. ప్రస్తుతం చీటీలు రాసే కార్యక్రమానికి చరమగీతం పాడారు. గత కొన్ని నెలలుగా ఆరోగ్య కేంద్రాల్లో రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఆరోగ్య కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డు (ఈ-హెచ్‌ఆర్)లో నమోదు చేయడం వల్ల ఆ వివరాలు వైద్యులకు తెలిసిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు చాలామంది ఆరోగ్య సమాచారాన్ని మరచిపోతుంటారు. వృద్ధులకు అసలు గుర్తుండదు. ముందురోజు చేయించుకున్న చికిత్సపై వారికి అవగాహన ఉండదు. ఈ కారణంగా వారికి చికిత్సలు అందజేయడం ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. భవిష్యత్తులో కాగితాల్లో రాసే కార్యక్రమం ఎక్కడా కనపడే అవకాశం లేదు.

గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగి వివరాలను నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది

జిల్లాలో ఆరోగ్య కేంద్రాల వివరాలివి

మండలాలు	30
జిల్లా ఆసుపత్రులు	1
ఏపీవీపీ	4
సీహెచ్‌సీలు	7
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	47
అర్బన్ హెల్త్ సెంటర్లు	11

ఉపయోగాలివి

● రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి. ● ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకొని, తర్వాత మరొక ఆరోగ్య కేంద్రంలో చికిత్సకు వెళ్లినప్పుడు వైద్యులకు రోగి పరిస్థితిపై సమగ్ర అవగాహన కలిగే అవకాశం ఉంటుంది. రోగి గుర్తింపు సంఖ్యను అంతర్జాలంలో క్లిక్ చేస్తే ఆ వివరాలు వస్తాయి. అందులో వ్యాధి పేరు, వాడుతున్న మందుల వివరాలు వస్తాయి. దాని ఆధారంగా చికిత్స చేసే అవకాశం ఉంటుంది. ● రోగి తాను తీసుకుంటున్న మందుల వివరాలు మరిచిపోయినా, ఆన్‌లైన్‌లో చూసి తెలుసుకోవచ్చు. ● రాష్ట్రంలో ఎక్కడైనా గుర్తింపు సంఖ్యతో వైద్య సేవలు పొందవచ్చు. వివరాలను వైద్యులకు చెప్పకపోయినా, వారు ఆన్‌లైన్‌లో చూసి, వైద్యసేవలు అందిస్తారు. ● వ్యాధి తీవ్రతను బట్టి రోగి ఆయుష్మాన్ ఆరోగ్య భారత్‌లో రూ.5 లక్షల వరకు బీమా పొందవచ్చు.

నమోదు చేయడం ఇలా...

● ఆసుపత్రికి వెళ్లిన వారు డేటా ఎంట్రీ ఆపరేటర్ వద్దకు వెళితే ఆధార్ లేదా ఆభా కార్డు, వారి ఫోను నంబరు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. వీరికి ప్రత్యేక సంఖ్య జనరేట్ అవుతుంది. ● ఆ సంఖ్య వచ్చిన తర్వాత సిబ్బంది వైద్యుని వద్దకు తీసుకెళ్తారు. అక్కడ వైద్యుడు పరీక్షలు నిర్వహించి, మందులు రాసి ల్యాబ్ టెక్నీషియన్‌కు పంపిస్తారు. ● ల్యాబ్ టెక్నీషియన్ మందులు, రాసిన పరీక్షలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. తరువాత వైద్యుని వద్దకు వెళ్తే మందులు రాసి, ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఫార్మసిస్టు వద్దకు పంపుతారు. ● ఫార్మసిస్టు వైద్యుడు రాసిన మందులను రోగికి ఇచ్చి, ఆ వివరాలను నమోదు చేసుకుంటారు. మళ్లీ తిరిగి ఆసుపత్రికి ఎప్పుడు రావాలో చెప్తాడు. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాడు. అలా రాష్ట్రంలో ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనైనా రోగికి వైద్యసేవలు అందిస్తారు.

శనగ ... ధరలేక బెంగ

◆ మగ్గుతున్న 80 వేల మెట్రిక్ టన్నులు
◆ గోదాములు దాటక అన్నదాతల ఆందోళన

– న్యూస్‌టుడే, జమ్మలమడుగు

శనగ ధరలు పతనం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ఈ ఏడాది ఎకరాకు అయిదు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా ధర రూ.5,700 వరకు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం క్వింటా మద్దతు ధర రూ.5,650 ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా రైతులు ఆసక్తి చూపక పోవడంతో వాటిని మూసేశారు. ● ఉమ్మడి కడప జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో శనగ సాగు చేయగా సరాసరి 6 నుంచి 8 క్వింటాళ్ల మేర దిగుబడి వచ్చినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో శనగ సాగు ఎక్కువగా కాగా పులివెందుల, కమలాపురం, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు, కడప తదితర ప్రాంతాల్లో సాగు చేశారు. జిల్లాలో 18 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర రూ.5,650 ప్రకటించి మార్క్‌ఫెడ్ ద్వారా నాఫెడ్ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించినా రైతులు తమ సరకు అమ్ముకోలేదు. ఎకరాకు పెట్టుబడి రూ.35 వేల వరకు వెచ్చించిన రైతులు మద్దతు ధరకు విక్రయిస్తే తమకు నష్టమే మిగులుతుందని శనగలను గోదాముల నుంచి బయటకు తీసుకరావడంలేదు. జిల్లాలో సుమారు 80 వేల మెట్రిక్ టన్నుల శనగలు గోదాముల్లో మగ్గుతున్నట్లు అంచనా. కరువులతో పాటు శనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా, రైతులు ముందుకు రాకపోవడంతో వాటిని మూసేసినట్లు జిల్లా మార్క్‌ఫెడ్ అధికారులు చెబుతున్నారు.

గోదాముల్లో దాచుకున్న శనగలు

మద్దతు ధర పెంచాలి

శనగలకు మద్దతు ధర కనీసం రూ.7,500 ప్రకటించాలి. అప్పుడే రైతులకు కష్ట ఫలితం దక్కుతుంది. నేను 30 ఎకరాల్లో శనగ సాగు చేస్తే ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చు పెట్టాను. ఎకరాకు అయిదు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మార్కెట్‌లో సరైన ధర లేక గోదాముల్లోనే దాచుకున్నాను.

- హరి, శనగ రైతు, ఎస్.ఉప్పలపాడు, జమ్మలమడుగు మండలం

కృష్ణమ్మ జలహారం

శ్రీశైలం మల్లన్న పాదాలు కడిగి పోతిరెడ్డిపాడు నీటి నియంత్రణ కేంద్రం నుంచి జిల్లా వైపు పరుగులు పెట్టిన కృష్ణమ్మ ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్దకు శుక్రవారం చేరింది. పెన్నా సంగమంగా పేరొందిన ఈ ప్రాంతం వర్షాల్లేక మిగతా నదీ పరవళ్లు కన్పించక ఎదురుచూస్తున్న నీటి నియంత్రణ కేంద్రానికి కృష్ణవేణి పరవళ్లతో జలహారం వేసినట్లయింది. ఆనకట్ట నుంచి దిగువకు 1,800 క్యూసెక్కుల నీటి ప్రవాహం వెళ్తోందని, ప్రస్తుత నీటి మట్టం సుమారు ఎనిమిది అడుగులు ఉందని ఏఈ గంగిరెడ్డి పేర్కొన్నారు. ఆ చిత్రమే ఇది. **- న్యూస్‌టుడే, వల్లూరు**

దర్శనానికి ముక్కుమూసుకుని రామా!

చెట్టు వద్ద నిల్వ ఉన్న మురుగుతో దుర్వాసన వస్తోంది. జగదభిరాముడి దర్శనం కోసం వస్తున్న భక్తులు తొలుత ఇక్కడ ఉన్న కుళాయిల వద్ద కాళ్లు, చేతులు, ముఖం శుభ్రంగా కడుక్కొని ఆలయంలోకి ప్రవేశించడం ఆనవాయితీగా వస్తోంది. వ్యర్థ జలాలు బయటికి వెళ్లడానికి గతంలో తితిదే సివిల్ విభాగం సాంకేతిక నిపుణులు పైపులైను ఏర్పాటు చేశారు. నీరు వెళ్లడానికి గొట్టాలున్నా పూర్తి స్థాయిలో బయటికి వెళ్లడం లేదు. ఇక్కడ కొంతమేర నిలుస్తోంది. ఎక్కువ రోజులు అలాగే ఉండటంతో మురుగుగా మారుతోంది. ఇక్కడే రామయ్య క్షేత్రం చారిత్రక నేపథ్యంపై కేంద్ర పురావస్తుశాఖ అధికారులు సూచిక కూడా ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్న బోర్డు వద్ద దుర్గంధం వెదజల్లుతోంది. మర్రి చెట్టు కింద ఉన్న అరుగు, ఉద్యానంలో యాత్రికులు కాసేపు కూర్చొని సేద తీరుతున్నారు. దుర్వాసన రావడంతో పర్యాటకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కోదండరామా ఏమిటీ దుర్గతి అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తితిదే అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

పీజీ పరీక్షలు ప్రారంభం

మారుతీనగర్, న్యూస్‌టుడే : యోగివేమన విశ్వవిద్యాలయం క్యాంపస్ పోస్టు గ్రాడ్యుయేషన్ కళాశాల అనుబంధ పీజీ కళాశాలల రెండో సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థులకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షలను వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కృష్ణారావు తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్‌టిక్కెట్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 653 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 21 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య పద్మ

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : మంత్రి

చిన్నమండెం, గాలివీడు, న్యూస్‌టుడే : ఎన్డీఏ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బోడిరెడ్డిగారిపల్లెలోని తన నివాసంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఏఎన్ఎంగా పనిచేస్తున్న భద్రావతి అనారోగ్య పరిస్థితుల కారణంగా విధులకు హాజరు కాలేకపోతున్నాని, తనకు న్యాయం చేయాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి సంబంధిత ఉన్నతాధికారితో వీడియోకాల్ చేసి మాట్లాడారు. అనారోగ్యంగా ఉన్న ఆమెకు వెసులుబాటు కల్పించాలని సూచించారు. ఇందుకు ఉన్నతాధికారి సహకరిస్తామని చెప్పినట్లు మంత్రి తెలిపారు. అంతకు ముందు గాలివీడు మండలం ఎగువగొట్టివీడులో ఆయన పర్యటించారు. కస్పాలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. తెదేపా నాయకులు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎగువగొట్టివీడులో మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి హారతి పడుతున్న మహిళలు

ఉత్తరాదికి మన టమాట

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు మార్కెట్ యార్డుకు టమాటాల రాక పెరగడంతో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. మూడు రోజుల క్రితం మొదటి రకం టమాట బాక్సు ధర రూ.800లు పలకగా శుక్రవారం నాటికి రూ.200 దిగజారి రూ.600లకు చేరింది. ములకలచెరువు మార్కెట్ నుంచి మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ తదితర ప్రాంతలకు ఎగుమతి అవుతున్నాయి. వాతావరణ మార్పులతో పంట దిగుబడుల్లో నాణ్యత తగ్గడంతో ధరల్లోనూ మార్పు వచ్చింది. మార్కెట్‌కు జిల్లాలోని మదనపల్లె, సీటీఎం, తంబళ్లపల్లె, బి.కొత్తకోట, పీటీఎం మండలాలతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని బత్తలపల్లి, నల్లచెరువు, కదిరి, ఎన్‌పీకుంట, ధర్మవరం, తనకల్లు మండలాల నుంచి కాయలను రైతులు తీసుకువస్తున్నారు.



చూలాలిగా వచ్చి జోలాలికి ఓర్చి

◆ సర్కారు ఆసుపత్రుల్లోనూ పెరుగుతున్న కోతలు
◆ అరుదుగా మారనున్న సాధారణ ప్రసవాలు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే : మాతృత్వం అనేది ఎంతో మధురమైంది. గర్భిణులు 9 నెలలు బిడ్డను మోసి నెలలు నిండిన తర్వాత ఆసుపత్రికి వస్తే ఏదో ఒక సాకు చెప్పి శస్త్ర చికిత్స చేసి బిడ్డలను బయటకు తీస్తున్నారు. ఒకప్పుడు ప్రైవేటు ఆసుపత్రుల్లో మాత్రమే ఇలాంటి పరిస్థితి ఎక్కువగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులకు ఈ పరిస్థితి పాకింది. గతంలో కంటే ఎక్కువగా సిజేరియన్ కాన్పులు జరుగుతున్నాయి. ఆసుపత్రికి వచ్చే గర్భిణులు నొప్పిని భరించలేక ఆపరేషన్లు చేసేయాలని వైద్యులను కొందరు కోరుతుండగా, ఎక్కువ సమయం వేచి ఉండడం ఎందుకని కొంతమంది వైద్యులు ఆపరేషన్లు చేసి కాన్పులు చేస్తున్నారు. దీనివల్ల తల్లులు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనున్నారు. మొదటి కాన్పు ఆపరేషన్ చేసుకుంటే రెండో కాన్పు కూడా శస్త్ర చికిత్స ద్వారానే చేసుకోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి.

మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలోని కాన్పుల వార్డు

ప్రైవేటులో ఇష్టారాజ్యం

ప్రైవేటు ఆసుపత్రుల్లో లాభాపేక్ష కోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారు. దీని వల్ల జిల్లాలో సిజేరియన్ కాన్పులు పెరుతున్నాయి. జిల్లాలోని మెజార్టీ ప్రైవేటు ఆసుపత్రుల్లో 70 శాతానికి పైగా కోత ఆపరేషన్లు జరుగుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రైవేటు ఆసుపత్రులపై వైద్యశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో శస్త్రచికిత్సకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు కూడా వసూలు చేస్తున్నారు. ఇంకా మందులు, పరీక్షల పేరుతో మరో రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు డబ్బు గుంజుతున్నారు. కాన్పుకు వచ్చే గర్భిణులకు బిడ్డ అడ్డం తిరిగిందనో, రక్తం తక్కువగా ఉందనో, ఉమ్మనీరు పోయిందనో బెదరగొట్టి ఆపరేషన్లకు ఒప్పిస్తున్న సంఘటనలు ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్నాయి.

మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో ఇదీ పరిస్థితి

సంవత్సరం	సాధారణ కాన్పులు	శస్త్ర చికిత్సలు
2021–22	1,598	1,129
2022–23	1,621	1,407
2023–24	1,474	1,524
2024–25(మార్చి)	1,407	1,667

● పై పట్టిక ఆధారంగా ఒక్క మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలోని కాన్పుల విభాగంలోనే ఏవిధంగా కోత ఆపరేషన్ల కేసులు పెరిగాయో అర్థం చేసుకోవచ్చు. సాధారణం కంటే ఏటా కోతలు పెరుగుతూ వస్తున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో దీని కంటే ఎక్కువగా జరుగుతున్నాయి. అధికారులు స్పందించి సిజేరియన్ ఆపరేషన్లు తగ్గేలా చూడాలని కోరుతున్నారు.

అవగాహన పెంచుతున్నాం - డాక్టర్ రమేష్‌బాబు, ఇన్‌ఛార్జి అడిషనల్ డీఎంహెచ్‌వో

మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రమే కాన్పు చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. దీని వల్ల కాన్పుకు రూ.6 వేలు పారితోషికంగా అందజేస్తాం. మదనపల్లె పెద్ద ఆసుపత్రికి చుట్టుపక్కల వైద్యశాలల నుంచి రిస్క్ కేసులు ఎక్కువగా వస్తాయి కాబట్టి తప్పని పరిస్థితుల్లో శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. అయినప్పటికీ సాధారణ కాన్పులు చేసేందుకే వైద్యులు యత్నిస్తారు. విధిలేని పరిస్థితుల్లోనే శస్త్రచికిత్స చేస్తున్నారు.



(c) eenadu

ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగకపోతే చర్యలు : కలెక్టర్

రాయచోటి, న్యూస్‌టుడే : వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అన్ని పీహెచ్‌సీల పరిధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షా కాలంలో వచ్చే వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వైద్యాధికారులు ప్రజలతో మానవతా దృక్పథంతో స్నేహ పూర్వకంగా మెలిగి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ప్రజల నుంచి సిబ్బంది ప్రవర్తనపై అభిప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తోందన్నారు. పీహెచ్‌సీలలో పని చేసే దిగువ స్థాయి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం లేదనే విషయం తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాంటి వారు ప్రవర్తన మార్చుకోవాలని, లేనట్లయితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలను సందర్శించి సమీక్ష నిర్వహించి నివేదికలు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.లక్ష్మీనరసయ్యను ఆదేశించారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డా.రియాజ్‌బేగ్, ప్రోగ్రాం అధికారి డా.విష్ణువర్ధన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

నడవడం అలవాటు చేసుకోవాలి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : యుక్త వయసు నుంచే నడవడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముంతాజ్‌అలీ అన్నారు. శుక్రవారం ఉదయం సత్సంగ్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్‌థాన్ కార్యక్రమానికి సబ్‌కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఊపి ప్రారంభించారు. ప్రతి రోజు నడవడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లె డీఎస్పీ మహేంద్ర పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

జెండా ఊపి వాక్‌థాన్‌ను ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, ముంతాజ్‌అలీ

కోదండరాముడికి రజత పళ్లేల వితరణ

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో పూజా కైంకర్యాల నిర్వహణకు అవసరమైన రెండు రజత పళ్లేలను రాజుపాళెం మండలం వెలవలి గ్రామానికి చెందిన రావుల రామమునిరెడ్డి, రావుల వసంతకుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం బహూకరించారు. రాములోరి సన్నిధికి తీసుకొచ్చి ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్‌కు అందజేశారు.

సారా రహిత గ్రామాలే లక్ష్యం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మదనపల్లె ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సారా లేకుండా చేసేందుకు అధికారులు పలు కార్యక్రమాలు చేపట్టారు. నిత్యం తనిఖీలు చేయడం, సారా తయారీ, విక్రయాలు చేసేవారిపై కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో సారా తయారీ చాలా వరకు తగ్గుముఖం పట్టింది. ఇందులో భాగంగా మదనపల్లె మండలంలోని సీటీఎం, పోతబోలు, మొలకలదిన్నె గ్రామాల్లో సారా లేకుండా చేసినట్లు ఎక్సైజ్ సీఐ భీమలింగ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయా గ్రామాల్లో ప్రజలతో సమావేశం నిర్వహించారు. నవోదయం 2.0 కింద అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయిస్తామన్నారు. ఇకపై ఎవరైనా గ్రామాల్లో సారా తయారీ, విక్రయాలు చేస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు జబీవుల్లా, డార్విస్, ఎక్సైజ్, అటవీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీటీఎం గ్రామస్థులతో సమావేశమైన ఎక్సైజ్ సీఐ భీమలింగ, సిబ్బంది

లోపించిన శుభ్రత.. నిధులిస్తేనే ఆరోగ్య భద్రత

'ఈనాడు మీ తోడు' ఫోన్-ఇన్‌కు సమస్యల వెల్లువ

పరిష్కారానికి చొరవ చూపుతాం : డీపీవో రాధమ్మ

'మేడం.. మా ప్రాంతంలో తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నాం. మా ప్రాంతానికి నీటి ట్యాంకరు రావడం లేదు.' 'మా ఊరిలో వారానికోరోజు తాగునీరు సరఫరా చేస్తుండటంతో అవస్థలు పడుతున్నాం. ఇలా అయితే మేం ఎలా జీవనం సాగించేది.' 'మేడం.. ప్రాంతంలో కాలువలు పొంగిపొర్లుతున్నాయి. మురుగు రోడ్లపై పారుతున్నా సిబ్బంది ఎవరూ పట్టించుకోవడం లేదు..' ఇలా వివిధ సమస్యలను శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్-ఇన్‌లో జిల్లా పంచాయతీ అధికారిణి ఎ. రాధమ్మకు ప్రజలు తెలిపారు. డీపీవో ప్రజలు తెలిపిన సమస్యలను ఓపిగ్గా విని.. నమోదు చేసుకుని.. సమాధానాలిచ్చారు. ఆ వివరాలివి.. - న్యూస్‌టుడే, రాయచోటి

సమస్యలు వింటున్న జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మ

నీటి ఎద్దడితో అవస్థలు

? : పీటీఎం మండలం చలమామిడిపల్లెలో తాగునీటి సమస్య ఉంది. జడ్పీ నిధులతో బోరు వేశారు. నీరు వస్తున్నా విద్యుత్తు మోటారుకు విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేదు. - చౌడప్ప, చలమామిడిపల్లె

✓ : జడ్పీ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి బోరుకు వెంటనే విద్యుత్తు కనెక్షన్ ఇచ్చేలా కృషి చేస్తాం.

? : సంబేపల్లెలోని పాండురాజులబండ ప్రాంతంలో తాగునీరు రావడం లేదు. నీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి ట్యాంకర్ల దగ్గర పట్టుకోవాల్సి వస్తోంది. - శ్రీరాములు, స్థానికుడు

✓ : పాండురాజులబండ ప్రాంతంలో నీటి సమస్య ఉన్న మాట వాస్తవమే. ట్యాంకరుతో నీరు సరఫరా చేస్తున్నాం. ప్రజలకు అందుబాటులో ఉండేలా ట్యాంకరు నిలిపేలా ఆదేశిస్తాం.

? : వీరబల్లిలోని కొత్తపేట, పిట్టావీది, రాజావీదుల్లో వారానికి ఒకసారి నీరు సరఫరా చేస్తున్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. - కిశోర్, రాజావీది

✓ : ట్యాంకరు ఏర్పాటు చేసి నీరందించేలా సంబంధిత అధికారులతో మాట్లాడుతాం.

వీరబల్లిలో గడికోట రోడ్డులో సొంత డబ్బులతో ట్యాంకరు నీటిని కొనుగోలు చేసి పట్టుకుంటున్న గృహాల వారు

? : ఓబులవారిపల్లె మండలం చిన్నంపల్లెలో పాఠశాల వద్ద ఉన్న విద్యుత్తు నియంత్రిక పడిపోయేలా ఉంది. ప్రమాదం జరగకుండా చూడాలి. - వై.రాజు, చిన్నంపల్లె

✓ : సమస్యను విద్యుత్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం.

మురుగుతో ముప్పుతిప్పలు

? : రామసముద్రం మండలం పెదకరపల్లె పంచాయతీ ఎం.దొతవారిపల్లెలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు వీధుల్లో పారుతోంది. - రమేశ్, ఎం.దొతవారిపల్లె

✓ : గ్రామ పంచాయతీ కార్యదర్శిని పంపి కాలువలు శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం.

? : వీరబల్లిలోని పోలీసు స్టేషన్ వీధిలో కాలువ నిండి మురుగు రోడ్లపైకి వస్తుండటంతో ఇబ్బందిగా ఉంది. - సుబ్బరాయుడు, స్టేషన్ వీధి

✓ : పారిశుద్ధ్య కార్మికులను పంపి కాలువ శుభ్రం చేయించి రోడ్లపై పారకుండా చర్యలు తీసుకుంటాం.

? : వీరబల్లి మండలం సంగంవారిపల్లె పంచాయతీ మంగళపల్లెలో కాలువ మట్టితో పూడిపోయింది. తరచూ మురుగు పొంగి వీధుల్లో పారుతోంది. - రామ లక్ష్మమ్మ, మంగళపల్లె

✓ : పూడికతీత పనులు చేపట్టాలని కార్యదర్శిని ఆదేశిస్తాం. వీధుల్లో మురుగు పారకుండా చూస్తాం.

వీరబల్లిలోని స్టేషన్ వీధిలో మురుగు కాలువ దుస్థితి

పెద్దమండ్యంలో క్రీడా కేంద్రం ఏర్పాటుకు కృషి

పెద్దమండ్యం, న్యూస్‌టుడే : పెద్దమండ్యంలో క్రీడా కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని శాప్ డైరెక్టర్ జగదీశ్వరి పేర్కొన్నారు. మండలంలోని ఆమె స్వగ్రామం బండకింద తాండలో శుక్రవారం పర్యటించారు. ఆమెకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ కేంద్రం అవసరమని, ఈ మేరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పెద్దమండ్యంలో క్రీడా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు.

శాప్ డైరెక్టర్ జగదీశ్వరికి స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

రామాలయం ఏఈవోగా బాలరాజు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట కోదండరామ గ్రూపు ఆలయాలకు బాధ్య స్థాయి కార్యనిర్వహణాధికారిగా బాలరాజుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తితిదే ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 30న డిప్యూటీ ఈవో నటేశ్‌బాబు ఉద్యోగ విరమణ చేయడంతో తితిదే ధర్మకర్తల మండలి విభాగంలో డిప్యూటీ ఈవోగా పనిచేస్తున్న ప్రశాంతికి తాత్కాలికంగా పర్యవేక్షణ చేయాలని ఉన్నత స్థాయి నుంచి ఆదేశాలందాయి. ఇక్కడ పరిపాలన ప్రతిపాదనలు, ఇతర పనులు వేగవంతంగా జరగాలని తిరుపతి సాధారణ విభాగం (జనరల్ సెక్షన్)లో ఏఈవోగా పనిచేస్తున్న బాలరాజును ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆయన ఒంటిమిట్ట కోదండ రామాలయం, దేవునికడప లక్ష్మీ వెంకటేశ్వరస్వామి, జమ్మలమడుగు నారాపుర వెంకటేశ్వరస్వామి, తాళ్లపాక, నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయాల్లో పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తే కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటామని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య పేర్కొన్నారు. ఈ మేరకు మదనపల్లెలో ఈయూ వార్షికోత్సవ వేడుకలను ఒకటో డిపో ఆవరణలో జిల్లా కార్యదర్శి సీఏ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వ విధానాలతో ఆర్టీసీ సిబ్బంది ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. గత ఆరేళ్లుగా ఉద్యోగులకి ఉద్యోగోన్నతులు లేవని, కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీలో ఉద్యోగ ఖాళీల భర్తీ చేపట్టాలన్నారు. జోనల్ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ.. రాబోయే ఆర్టీసీ సీసీఎస్ ఎన్నికల్లో రాయలసీమ జిల్లాల్లో ఎంప్లాయిస్ యూనియన్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం యూనియన్ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈయూ స్థానిక డిపోలకు గౌరవాధ్యక్షుడిగా నియమితులైన నాగూర్‌వలీని అభినందించారు. అంతకు ముందు ఆర్టీసీ రోడ్డులో ఈయూ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. సమవేశంలో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య, యూనియన్ నాయకులు

కనుల పండువగా శివకేశవుల కల్యాణం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : రాజంపేట మండలం తాళ్లపాక అన్నమాచార్యుల స్వగ్రామం తాళ్లపాకలో శుక్రవారం శివకేశవుల కల్యాణం అత్యంత వైభవం జరిగింది. రాజంపేట, నందూలూరు మండలాలు నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఒకే కల్యాణం వేదికపైన భూదేవి, శ్రీదేవి, సమేతుడై శ్రీవారు, కామాక్షి సమేత శ్రీసిద్దేశ్వరస్వామి వార్ల కల్యాణం జరగడం అరుదు. తితిదే అధికారులు తాళ్లపాక గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. అన్నమాచార్యులు స్వయంగా పూజలు చేసిన సిద్దేశ్వర, చెన్నకేశవ స్వామి వార్ల ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని వారు గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే స్వామివార్లకు ప్రతి సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడంతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఇందులో భాగంగా కల్యాణం తిలకించడానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు తితిదే అధికారులు ఏర్పాటు చేశారు. స్వామి వారి కల్యాణం తితిదే వేదపండితులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తితిదే అధికారులు స్వామివారికి పట్టు వస్త్రాలు అందించారు. స్వామి వారి కల్యాణం సందర్భంగా తితిదే, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు స్వామి సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజంపేట మండలం తాళ్లపాకలో ఒకే వేదికపై శివకేశవులకు కల్యాణం నిర్వహిస్తున్న తితిదే వేదపండితులు

పోక్సో కేసులో నిందితుడికి జైలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : పోక్సో కేసులో నిందితుడికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ చిత్తూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి శంకర్‌రావు శుక్రవారం తీర్పునిచ్చారు. మదనపల్లె డీఎస్పీ మహేంద్ర, సీఐ ఎరిసావల్లి కథనం మేరకు... మదనపల్లె పట్టణంలోని సుభాష్‌రోడ్డుకు చెందిన టి.చంద్రశేఖర్ 2019 మార్చిలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించడంతో ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసు చిత్తూరు పోక్సో కోర్టులో విచారణ జరిగింది. నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతనికి 3 ఏళ్ల జైలుశిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

హత్యాయత్నం కేసులో... మూడేళ్ల జైలు

రాయచోటి, న్యూస్‌టుడే : హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ శుక్రవారం రాయచోటిలోని అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఇ.ప్రసూన తీర్పు ఇచ్చారు. 2022 జనవరి 5న రాయచోటి పట్టణం రెడ్డిస్‌కాలనీకి చెందిన షేక్ హమీద్ ఇంట్లో ఉండగా కరిమియా మసీదు వీధికి చెందిన అజాజ్ పాత కక్షల కారణంగా కత్తితో పొడిచినట్లు పట్టణ సీఐ చలపతి తెలిపారు. అప్పట్లో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు. రాయచోటి పోలీసు స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ మహ్మద్‌రఫీ కేసు నమోదు చేశారన్నారు. కోర్టులో నేరారోపణ రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పు ఇచ్చారన్నారు. బాధితుని తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్‌మోహన్‌రెడ్డి వాదించారు.

రోడ్డు ప్రమాద కారకుడికి ఆరు నెలలు...

రామసముద్రం : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతికి కారణమైన నిందితుడికి కింద కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని పై కోర్టు ఆదేశాలిచ్చినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. రామసముద్రం మండలం కేసీపల్లె గ్రామపంచాయతీ వనగానిపల్లెకు చెందిన రామప్ప తన స్నేహితుడు సయ్యద్‌కౌసర్‌తో కలిసి ద్విచక్రవాహనంపై మదనపల్లెకు వెళ్తున్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరు గ్రామీణ మండలం ఏటవాకిలి గ్రామానికి చెందిన చెంగారెడ్డి ఆటోలో చెంబకూరు నుంచి రామసముద్రానికి అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఓబులనాయునిపల్లె వద్ద ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నాడు. ప్రమాదంలో రామప్ప అక్కడికక్కడే మృతి చెందగా సయ్యద్‌కౌసర్ గాయపడ్డాడు. ఈ ఘటన 2012 అక్టోబర్‌లో జరిగింది. అప్పట్లో రామసముద్రం ఠాణాలో కేసు నమోదైంది. నిందితుడిని అరెస్టు చేశారు. 2018 నవంబరులో పుంగనూరు జేఎంఎఫ్‌సీ కోర్టులో జిల్లా న్యాయమూర్తి నిందితుడికి ఆరు నెలల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.2వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. దీన్ని సవాల్ చేస్తూ నిందితుడు పై కోర్టుకు వెళ్లగా.. మదనపల్లె కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి అదే తీర్పును ఖరారు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కార్మికులకు కనీస వేతనం అమలుకు డిమాండ్

రాయచోటి, న్యూస్‌టుడే : కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం రాయచోటిలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చిరుద్యోగులు, మున్సిపల్ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలన్నారు. తక్షణమే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, అప్కాస్ ఉద్యోగులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేయాలని డిమాండు చేశారు. మున్సిపల్ రంగంలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు పార్కు కూలీలకు, ఆఫీసు సిబ్బందికి టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కేటగిరీల వారీగా జీఓ నం: 36 ప్రకారం రూ.21 వేలు, రూ.24,500కు పెంచి జీతం ఇవ్వాలని డిమాండు చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యూటీ సత్వరం విడుదల చేయాలని ఆయన కోరారు. మదనపల్లె మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న రోజువారీ వేతన పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలల వేతనాలు చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ జిల్లా కన్వీనర్ ముబారక్ డిమాండు చేశారు. స్కూల్ స్వీపర్లు, వాచ్‌మెన్లకు కనీస వేతనం రూ.21 వేలు అమలు చేయాలని కోకన్వీనర్ శ్రీనివాసులు డిమాండు చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా, తిరుమల, చలపతినాయుడు, శేషాద్రిబాబు, కేశవరావు, వెంకటేశ్, రాధా, చంద్ర, నరసింహులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు

మోసం కేసులో యువతి అరెస్టు

❖ కేరళకు తరలింపు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మోసం కేసులో ఓ యువతిని కేరళ రాష్ట్రం పోలీసులు మదనపల్లెలో శుక్రవారం అరెస్టు చేశారు. నక్కలదిన్నెకు చెందిన యువతిపై కేరళ రాష్ట్రం ముక్కం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2023లో మోసం కేసు నమోదైంది. అక్కడి నుంచి పరారై మదనపల్లెలోని నక్కలదిన్నెలో ఉంటోంది. విషయం తెలుసుకున్న కేరళ పోలీసులు మదనపల్లెకు చేరుకుని ఆమెను అదుపులోకి తీసుకునేందుకు వచ్చారు. ఈ క్రమంలో యువతి డెటాల్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఆమెను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించిన తర్వాత ఒకటోపట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చి ఆమెను కేరళకు తీసుకెళ్లారు.

ఆసక్తికరంగా బ్యాడ్మింటన్ పోటీలు

బ్యాడ్మింటన్ విజేతలతో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసమూర్తి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఏపీ, తెలంగాణ జోన్-బి (కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు) జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ఆసక్తికరంగా సాగాయి. డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి, కడప బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మన్ జిలానీబాషా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారని అభినందించారు. జోనల్ స్థాయిలో జరిగే పోటీల్లో మరింత ప్రతిభ కనబర్చాలని సూచించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ... గత నెలలో త్రోబాల్ జోనల్‌స్థాయి పోటీలు నిర్వహించామని.. ఇప్పుడు జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఆగస్టు 2న రీజనల్ స్థాయి త్రోబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు సీఐఎస్‌సీఈ కౌన్సెల్ అనుమతి ఇచ్చిందన్నారు. అనంతరం అండర్-14, 17, 19 విభాగాలకు సంబంధించి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల రిజిస్ట్రార్ రహమతుల్లా, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, భీమయ్య, శిక్షకుడు సుమంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫసల్ బీమా... అన్నదాతకు ధీమా

గడువు లోపు ప్రీమియం చెల్లిస్తే పథకం వర్తింపు

వరి సాగును పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

కలకడ, న్యూస్‌టుడే : ఆరుకాలం శ్రమించిన రైతులకు సాగులో నష్టాలే మిగులుతున్నాయి. వాతావరణ పరిస్థితులు, తెగుళ్లు, పంట ఉత్పత్తులకు ధరలు లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు నష్టం లేకుండా బీమా వర్తింపచేసే విధంగా చర్యలు తీసుకుంది. వాతావరణ ఆధారిత, దిగుబడి ఆధారంగా పథకం అమలవుతోంది. జిల్లాలో 1,86,654 మంది రైతులుండగా, ఖరీఫ్‌లో 56,346 హెక్టార్ల సాధారణ సాగు ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

పంట	బీమా ప్రీమియం (ఎకరాకు రూ.)	పరిహారం
వేరుసెనగ	640	32,000
టమాట	1,600	32,000
వరి	200	40,000
కంది	102	20,000
ఆముదం	100	20,000

★ రైతులు సొంతంగా ప్రీమియం చెల్లించి బీమాకు నమోదు చేసుకోవాలి. బ్యాంకులో పంట రుణం తీసుకొనే సమయంలో బీమా చేయించుకోవచ్చు. జాతీయ పంటల బీమా పోర్టల్‌లో నేరుగా లేదా రైతు సేవా కేంద్రాలలోనూ ప్రీమియం చెల్లించవచ్చు. ఈ విషయమై వాల్మీకిపురం వ్యవసాయ సహాయసంచాలకులు నాగప్రసాద్ మాట్లాడుతూ.. ఈ పథకం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

★ వాతావరణ ఆధారిత పంటల (వేరుసెనగ, టమాట) బీమా నమోదు జులై 15 వరకు గడువు ఉంది. దిగుబడి ఆధారంగా పంటల (వరి, కంది, ఆముదం) బీమాకు జులై 31 వరకు గడువు ఉంది.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము :ఎస్.ఎన్.కాలనీ, రాయచోటి, అన్నమయ్య జిల్లా

స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** సందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.10.07.2025న** భౌతికంగా స్వాధీనం చేసుకోవడ మైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి,** తండ్రి పప్పిరెడ్డి గంగిరెడ్డి, డి.నెం.19/119, పప్పిరెడ్డిగారిపల్లి, హసనాపురం, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా
2) **పప్పిరెడ్డి నిషితారెడ్డి** తండ్రి పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, పప్పిరెడ్డిగారిపల్లి, , హసనాపురం, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా
3) **అన్నదానం వెంకటేష్,** తండ్రి ఎ.వెంకటరమణ, డి.నెం.2/28, దిన్నెమీద బలిజపల్లి, యర్రమనేనిపాళెం, కడప జిల్లా – 516130

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.1,59,66,965/- (ఒక కోటి యాభై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే)
ఋణ ఖాతా నెంబరు :RAYCHTF2308310014
డిమాండ్ నోటీసు తేది: 25.01.2025

స్థిరాస్తుల వివరములు:-
వైయస్ఆర్ కడప జిల్లా, రాయచోటి సబ్ జిల్లా, రాయచోటి మండలం, చెర్లోపల్ల గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా పట్టానెం.509, సర్కారు మెట్ట డి.నెం.289/5లో ఎ.2.27సెంట్లు లేదా 0.917 హెక్టార్లు మరియు సర్కారు మెట్ట డి.నెం.289/4లో ఎ.2.18 సెంట్లు లేదా 0.881 హెక్టార్లు వెరశి మొత్తం ఎ.4.45 సెంట్లు మరియు ఇందున 1888.88 చ.గ. లేదా 1579.111 చ.మీ స్థలం హద్దులు: తూర్పు: దాత, పి.మహేశ్వరరెడ్డి వద్దనున్న స్థలం, పడమర: 40అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: 40అ. వెడల్పు గల రోడ్డు. దక్షిణం: రాయచోటి –మదనపల్లి రోడ్డు. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 100 అ. లేదా 30.48 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 170అ. లేదా 51.82మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 1888.88 చ.గ. లేదా 1579.111 చ.మీ ఖాళీ స్థలం మాత్రమే

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనబడినది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గాని, లీజు లేదా తనఖా చేయుట గాని SFL వారి అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: రాయచోటి సం/- అధీకృత అధికారి,
తేది: 10.07.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Sundaram Finance Ltd, Sonalika Tiger 50 Model 2023 AP-40-N-4521 ఎక్కడ ఎలా ఉన్నా కండీషన్లో ట్రాక్టర్ అమ్మకం కలదు. సెల్: 8500667209, 8985966465.

Tractor For Sale AP-40-AH-2585 Tafe-241 DI Tractor-HP-42-2023 Model, ఎక్కడ ఎలా ఉన్నా కండీషన్లో అమ్మకమునకు కలదు. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, కడప. సెల్: 8500667209, 8500667213.

BUSINESS SERVICES

FOR SALE

Branded Saloon for Sale Kadapa Fully Equipped Unisex Saloon in a Prime Location Running Business with Trained Staff & Regular Clients Modern Interiors Beauty & Bridal Setup Products included. Cont: A.N.Reddy, 9908259555.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్ట్ చేయబడును.

REAL ESTATE

HOUSE FOR SALE

ఇల్లు అమ్మకానికి- కలసపాడు H.NO: 3-136-1, ఆర్యవైశ్య అమ్మవారిశాల వీధి 5.62 సెంట్లు (98X25), 2450 చ.అ. G+1 ఇంటి అమ్మకం, గ్రౌండ్ ఫ్లోర్: 2BHK (1200 చ.అ.), ఫస్ట్ ఫ్లోర్: 1BHK (650 చ.అ), 3 ఏళ్ల పాతది, ఫుల్ ఫర్నిష్డ్, రెడీ టు మూవ్ ఆన్ కి సిద్ధంగా ఉంది. ధర: రూ.1.20 కోట్లు (చర్చించవచ్చు) సంప్రదించండి: రమేష్ - 8247067863.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Samsung Mobile Pvt. Ltd., Kadapa, Mydukur, Proddutur Job Vacancy. Qualification: Inter, Degree, Salary: 15000 Incentive around by the Company. Kadapa Cell: 8801784423.

ప్రొద్దుటూరు HGN ఏజెన్సీ నందు పనిచేయుటకు అవుట్‌డోర్/షాపు సేల్స్‌మెన్స్, టూల్స్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 9100463787, 9515089758.

ప్రముఖ SML షోరూం నందు పని చేయుటకు సీనియర్ మెకానిక్స్, సీనియర్ ఎలక్ట్రీషియన్ కావలెను. Cont: 7075183999, 7075184999

పల్లా హాస్పిటల్, 7 రోడ్స్ సర్కిల్ నందు పని చేయుటకు C-ARM టెక్నీషియన్స్ కావలెను. Contact: 9849040153.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే
Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

సంపద సృష్టి కేంద్రాల పరిశీలన

నిమ్మనపల్లెలో కార్మికులకు సూచనలిస్తున్న డీఎల్‌పీవో నాగరాజ

నిమ్మనపల్లె: చెత్త కేంద్రాల ద్వారా సంపద సృష్టించి పంచాయతీలను ఆదాయం వైపు తీసుకెళ్లాలని డీఎల్‌పీవో నాగరాజ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండలంలోని తవళం, నిమ్మనపల్లె, అగ్రహారం చెత్త సంపద కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. పొడి, తడిచెత్తను వేరు చేయడంతో ఎరువుల తయారీకి అనుకూలంగా ఉంటుందన్నారు. ఎంపీడీవో రమేశ్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో తనిఖీలు

వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

కలికిరి, పెద్దతిప్పసముద్రం, కలకడ, న్యూస్‌టుడే : కలికిరి మండలం మేడికుర్తి బీసీ వసతి గృహాన్ని ఎంపీడీవో భానుమూర్తిరావు తనిఖీ చేశారు. సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పెద్దతిప్పసముద్రం కస్తూర్బాలో తహసీల్దార్ శ్రీరాములునాయక్, ఎంపీడీవో అబ్దుల్ కలాంఆజాద్‌లు తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంఈవో నారాయణ, సిబ్బంది ఉన్నారు. కలకడ బాటవారిపల్లెలో ఉన్న బాలుర బీసీ వసతి గృహాన్ని ఎంపీడీవో భానుప్రసాద్, ఎంఈవో మునీంద్రనాయక్‌లు పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574611
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 8008574612

– న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

?: కొండామర్రిపల్లె పంచాయతీ టీఎన్ఆర్ కాలనీలో మురుగు పారేందుకు వీల్లేదు. వర్షం కురిస్తే ఇళ్ల మధ్యలో, రోడ్డుపై నీరు నిలుస్తోంది. **- వెంకటరమణ, స్థానికుడు**

✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. **- అబ్దుల్‌షుకూర్, ఈవోపీఆర్డీ, మదనపల్లె**

?: నీరుగట్టువారిపల్లె కదిరిరోడ్డులో మురుగు కాలువ లేక రోడ్డుపై వ్యర్థపునీరు ప్రవహిస్తోంది. పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. **- సుబ్రహ్మణ్యం, నీరుగట్టువారిపల్లె**

✓: పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. **- శ్రావణి, పురపాలక సంఘం డీఈ, మదనపల్లె**

?: రాజీవ్‌నగర్, ఎన్వీఆర్ విస్తరణ ప్రాంతాల్లో మురుగు కాలువపై మట్టిదిబ్బలు, చెత్తకుప్పలు పేరుకుపోయాయి. వీటిని తొలగించాలి. **- నూర్, ఎన్వీఆర్ వీధి**

✓: కార్మికులతో మట్టిదిబ్బలు, చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- ప్రమీల, పురపాలక సంఘం కమిషనర్, మదనపల్లె**

?: తాళ్లసుబ్బన్నకాలనీ దిగువన కాలువల్లో మురుగు ప్రవహించడం లేదు. దుర్వాసన వస్తోంది. కాలువల్లో పూడిక తీయాలి. సమస్య పరిష్కరించండి. **- బాబు, మోతీనగర్**

✓: కార్మికులతో పూడిక తీయించి మురుగు ప్రవహించేలా చర్యలు తీసుకుంటాం. సమస్యను పరిష్కరిస్తాం, **- తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె**

గ్రామీణ ప్రాంతాలు.. మౌలిక వసతుల్లేక అవస్థలు

కాలువలు, కల్వర్టుల్లేక ప్రజలకు ఇక్కట్లు

రంగారెడ్డికాలనీలో దెబ్బతిన్న కల్వర్టు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. మదనపల్లె మండల పరిధిలోని కొత్తిండ్లు గ్రామ పంచాయతీలో కాలువలు, కల్వర్టులు, అంతర్గత, అనుసంధాన మార్గాలు లేవు. వీటి ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కొత్తపల్లె పంచాయతీ నుంచి విభజనతో కొత్తిండ్లు పంచాయతీ ఏర్పాటైంది. పంచాయతీ ఏర్పడి ఆరేళ్లు అయినా మౌలిక వసతుల కొరత వేధిస్తోంది.

★ పంచాయతీలో దాదాపు 4 వేలకు పైగా కుటుంబాలున్నాయి. పంచాయతీ పరిధిలో కొత్తిండ్లు, రంగారెడ్డికాలనీ, వడ్డిపల్లె, తాళ్లసుబ్బన్నకాలనీ, భవానీనగర్, కొత్తిండ్లు విస్తరణ ప్రాంతాలున్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రధాన మార్గాల్లో మాత్రమే సీసీ రోడ్లు నిర్మించారు. పదేళ్ల కిందట నిర్మించిన రోడ్లు మినహా నూతనంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేదు. ఇక్కడ ఇళ్ల నిర్మాణాలు పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. రహదారులను యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు.

★ పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు వేగవంతంగా చేస్తున్నా కాలువల్లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రధాన ప్రాంతాల్లో మినహా అంతర్గత మార్గాల్లో మినహా ఎక్కడా కాలువల నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో మురుగు పారడం లేదు. కొన్నిచోట్ల కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో వ్యర్థపునీరు ప్రవహించేందుకు వీల్లేకుండా పోయింది. రెడ్డెమ్మ పిండిమిషన్ వద్ద కల్వర్టును ఆరు నెలల కిందట తవ్వేసి వదిలేయడంతో అధ్వానంగా మారింది. ఇక్కడ అనుసంధాన మార్గం లేకపోవడంపై పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పంచాయతీలో వడ్డిపల్లె, రంగారెడ్డికాలనీ, కొత్తిండ్లలో చాలా వరకు కల్వర్టుల నిర్మాణాలు చేపట్టకపోవడంతో రాత్రివేళల్లో మహిళలు, ద్విచక్రవాహన ప్రయాణికులు, పిల్లలు ప్రమాదాలబారిన పడుతున్నారు. కొత్తిండ్లు ప్రాథమికోన్నతపాఠశాల ప్రహరీ వద్ద కాలువ లేక దుర్వాసన వస్తోంది. తాళ్లసుబ్బన్న కాలనీలో కల్వర్టులు లేవు.

భవానీ నగర్‌లో అధ్వానంగా మట్టి రహదారి

క్షేత్రస్థాయిలో పర్యటిస్తాం

క్షేత్రస్థాయిలో కొత్తిండ్లు పంచాయతీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. సీసీ రహదారులు, కల్వర్టుల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాం. మురుగు నిల్వ లేకుండా పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకుంటాం.

- తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె

బస్టాండులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

స్పందనకు వందనం

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్టాండు ఆవరణలో శుక్రవారం సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇక్కడ రోడ్డు లేకపోవడంపై ఈ ఏడాది మార్చి 26న 'ఆర్టీసీలో సమకూరని సౌకర్యాలు' శీర్షికన ఈనాడులో ప్రచురితమైంది. స్పందించిన రెండో డిపో మేనేజరు అమరనాథ్ సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు.

భక్తి శ్రద్ధలతో మొహర్రం

కొలువు తీరిన పీర్లు

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని అరికెలలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో మొహర్రం నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను ప్రత్యేకంగా అలంకరించారు. కుల, మతాలకతీతంగా ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీర్లను ఊరేగించారు. గ్రామంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

నేటి నుంచి ఎల్లమ్మ తిరునాల

కలికిరి గ్రామీణ, పీలేరు, న్యూస్‌టుడే: కలికిరి గ్రామదేవత ఎల్లమ్మ అమ్మవారి తిరునాల శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఆలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు, నగలు సమర్పించిన అనంతరం హరికథా, జాగరణతో ప్రారంభమవుతుంది. ఆదివారం ఉదయం అమ్మవారి తేరు ఊరేగింపు నిర్వహిస్తారు. సాయంత్రం పెద్దఎత్తున మహిళలు దీలు, బోనాలు సమర్పిస్తారు. ఆలయ నిర్వాహకులు రెడ్డివారి మధుసూదనరెడ్డి, యోగేష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

★ కలికిరి తిరునాలకు వచ్చే భక్తుల రద్దీ నేపథ్యంలో కలకడ-కలికిరి-సోమల మార్గంలో నడిచే భారీ లారీలు ఆది, సోమవారం రెండు రోజుల పాటు సదుం, పీలేరు మీదుగా వెళ్లాల్సి ఉంటుందని సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తెలిపారు. జాతర సందర్భంగా 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు 25 బస్సులు నడుపుతున్నట్లు పీలేరు ఆర్టీసీ డీఎం చల్లా నిర్మల అన్నారు.

శాకంబరి అలంకారంలో వాసవీ మాత

పీలేరు, న్యూస్‌టుడే: కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వాసవీమాత శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. ఆర్యవైశ్య మహిళలు పెద్దఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు వేణుగోపాల్, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

లక్ష్మిరెడ్డిగారిపల్లెలో పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలోని లక్ష్మిరెడ్డిగారిపల్లెలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఏడాదిలోపే పింఛన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేశామని, త్వరలో అన్నదాత సుఖీభవ సాయం రైతుల ఖాతాల్లో జమవుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కష్టపడుతున్నారని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. కంభంవారిపల్లె దళితవాడకు చెందిన మహిళలు నీటి సమస్యపై ఫిర్యాదు చేయగా, వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ★ లక్ష్మిరెడ్డిగారిపల్లెలో ప్రభుత్వం రాయితీపై ఇచ్చిన డ్రోన్‌ను ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. తెదేపా మండల అధ్యక్షురాలు గీతాంజలి, నాయకులు సుధాకర్ నాయుడు, గోపాల్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, యంజీవీ రమణ, శివారెడ్డిపాల్గొన్నారు.

పీలేరు గ్రామీణ: అర్హతే ప్రామాణికంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం పీలేరు మండల పార్టీ అధ్యక్షుడు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని జెండామాను, కట్టుకాల్వ వీధుల్లో సుపరిపాలనపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంచి సురేష్‌కుమార్ రెడ్డి, వార్డు నేతలు మోదీన్‌బాషా, నౌలాక్, షేక్ రియాజ్, అత్తార్ చాన్‌బాషా, సౌకత్ అలీ, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

కలికిరి: బాధితులకు సీఎం సహాయనిధి మంజూరు పత్రాలను ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అందించారు. శుక్రవారం నగిరిపల్లెలో మంజూరైన చెక్కులను బాధిత బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితులకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మదనపల్లె పట్టణం, పీలేరు, వాల్మీకిపురం, న్యూస్‌టుడే : పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. మదనపల్లె సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఎస్పీడీసీఎల్ ఈఈ గంగాధర్ తెలిపారు. మదనపల్లె పట్టణం, సీటీఎం, కురబకోట, నిమ్మనపల్లె, మండలాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. వాల్మీకిపురం మండల వ్యాప్తంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉండనుంది. పీలేరులో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ డి.ఖాదర్ ఇలాహీ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

బహిరంగ ప్రకటన

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL) వారు సర్వే నెం. 396/ఎ1 డి (ప్రస్తుత ఎల్ పి నెం. 2190), సంగసముద్రం గ్రామం, గుర్రంకొండ మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్ 900 చదరపు మీటర్ల విస్తీర్ణం **ఉత్తరం:** గుర్రంకొండ నుండి గాలివీడు రోడ్డు, **దక్షిణం:** బీడం చిన్నప్ప భూమి, **తూర్పు:** బీడం చిన్నప్ప భూమి, **పడమర:** బీడం రమణ & బీడం పెద్ద మల్లయ్య భూమి హద్దులుగా గల స్థలంలో రిటైల్ ఔట్లెట్ నెలకొల్పుటకు ప్రతిపాదిస్తున్నారని తెలియజేయడమైనది. ఇందు నిమిత్తం బీడం చిన్నప్ప, తండ్రి మల్లే గౌడ్, 9-7, దౌలత్ ఖాన్ పల్లి, గుర్రంకొండ మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండి సదరు భూమి లీజుకు తీసుకోబడుచున్నది. సదరు ఆస్తిపై ఏవిధంగానైనా, ఏమైనా హక్కు లేదా క్లెయిమ్ కలిగిన ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ (వ్యవస్థీకృత లేదా వ్యవస్థీకృతం కాని) నేటి నుండి 7 రోజులలోగా తమ క్లెయిమ్‌కు మద్దతుగా సంబంధిత మరియు అవసరమైన టైటిల్ డాక్యుమెంట్లతో దిగువ తెలిపిన చిరునామాలో దిగువ సంతకందారుకు వాటిని తెలియజేయవలెను. **సంప్రదించుట కొరకు: టెరిటరీ మేనేజర్ (రిటైల్),**

నెల్లూరు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్

23-3-171/1, బి. వి. నగర్, మినీ బైపాస్ రోడ్డు, నెల్లూరు సిటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524004.

మాజీ సీఎం రాక నేడు

కలికిరి, న్యూస్‌టుడే: మాజీ సీఎం, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం రానున్నారు. ఉదయం బెంగళూరు నుంచి బయలుదేరి వాల్మీకిపురానికి చేరుకుంటారని వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప తెలిపారు. అక్కడి నుంచి కంభం ప్రభాకర్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబసభ్యులను పరామర్శిస్తారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు బయలుదేరి రాత్రికి బెంగళూరుకు వెళ్లనున్నారు.

ఆశ్రమానికి వృద్ధురాలి అప్పగింత

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : కన్నబిడ్డలు వదిలేసిన ఓ వృద్ధురాలిని పోలీసులు ఆశ్రమంలో చేర్పించారు. స్థానిక ఎస్టేట్‌లో వృద్ధురాలు జయమ్మ ఏడుస్తూ ఉండగా స్థానికులు గుర్తించి 112కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. దీంతో మదనపల్లె రెండోపట్టణ ఏఎస్ఐ రమణ అక్కడికి చేరుకుని వృద్ధురాలిని విచారించారు. తన పేరు జయమ్మ అని తనది ప్యారంపల్లె అని తెలిపారు. తనకు నలుగురు కుమార్తెలున్నారని వారు తనని పోషించలేక మదనపల్లెకు తీసుకొచ్చి వదిలేసి వెళ్లినట్లు చెప్పారు. అయితే పిల్లల పేర్లు, వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించడంతో ఆమెను స్థానికంగా ఉన్న చైతన్య వృద్ధాశ్రమానికి తరలించారు. ఆశ్రమ నిర్వాహకుడు ఆనంద్, కవితలు వృద్ధురాలికి ఆశ్రయం కల్పించారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

మదనపల్లె నేరవార్తలు: పట్టణంలోని వారపు సంతలో ఇటీవల మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహానికి శుక్రవారం హెల్పింగ్ మైండ్స్ సంస్థ వ్యవస్థాపకుడు అబుబకర్ సిద్దిక్, బృందం అంత్యక్రియలు నిర్వహించారు. అనాథ మృతుడి కోసం ఎవరూ రాకపోవడంతో సంస్థ సభ్యులు మానవత్వం చాటుకున్నారు.

తెదేపా సీనియర్ నాయకుడి మృతికి సంతాపం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : మండలంలోని గండబోయనపల్లె పంచాయతీ కంభంవారిపల్లెకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, మార్కెటు కమిటీ మాజీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి తండ్రి **కంభం ప్రభాకర్ రెడ్డి (82)** శుక్రవారం స్వగ్రామంలో ఆకస్మికంగా మృతి చెందారు. కంభం ప్రభాకర్‌రెడ్డి నల్లారి కుటుంబానికి ఆప్తమిత్రుడిగా ఉంటూ వస్తున్నారు. ప్రభాకర్‌రెడ్డి మరణ వార్తను తెలుసుకున్న మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఫోన్‌ద్వారా ఆయన కుమారుడు నిరంజన్‌రెడ్డిని పరామర్శించారు. ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కంభంవారిపల్లెకు వెళ్లి ప్రభాకర్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాపం తెలిపారు. శనివారం ఉదయం జరిగే అంత్యక్రియల్లో మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొననున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80080 01768

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : మండల వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తాగునీటి సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణ పరిష్కారం చూపాలని జడ్పీటీసీ సభ్యురాలు నిర్మల అన్నారు. స్థానిక ఎంపీపీ సమావేశ భవనంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ అరుణమ్మ సమావేశానికి గైర్హాజరు కావడంతో వైస్ ఎంపీపీ వెంకటరమణ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మనోహర్‌రాజు మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్యను పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయం చేసుకుని పరిష్కరించాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు బ్యాగుల అందజేత

కోన అంగన్‌వాడీ కేంద్రంలో బ్యాగులు పంపిణీ చేస్తున్న నాయకులు

కలకడ: మండలంలోని కోన పంచాయతీ పరిధిలోని కోన, బంగారువాండ్లపల్లె, గంగిరెడ్డిగారిపల్లె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలోని 1, 2 తరగతుల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను కోన గ్రామానికి చెందిన చెంగల్ శివశంకర్ ఉచితంగా అందజేశారు. వాటిని స్థానిక తెదేపా నాయకులతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు శ్రీనివాసులురెడ్డి, చంద్రమోహన్, బాబు, త్యాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడి ఎన్నిక

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం గ్రామ కార్యదర్శుల మండల అధ్యక్షుడిగా మునస్వామినాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామసముద్రంలో శుక్రవారం గ్రామకార్యదర్శుల కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షుడిగా రెడ్డిశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మారెప్ప, కోశాధికారిగా లత ప్రసన్నలు ఎంపికయ్యారు.

హామీలు నెరవేర్చాలని డిమాండ్

బి.కొత్తకోట, పీలేరు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి పిలుపునిచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గ వైకాపా కార్యకర్తల సమావేశం శుక్రవారం బి.కొత్తకోటలో జరిగింది. హామీల అమలు విషయంలో ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. సమావేశంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. పీలేరులో 'బాబు షూరిటీ- మోసం గ్యారంటీ' గోడ పత్రాలను వైకాపా జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

పశువుకు టీకా వేస్తున్న సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటముని నాయుడు

కలికిరి, న్యూస్‌టుడే: పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటముని నాయుడు అన్నారు. కలికిరి మండలం బరిణేపల్లె గ్రామంలో శుక్రవారం ముద్ద చర్మ వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ నెల 11 నుంచి 31 తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పాలెం పశువైద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం : మండలంలోని వెలిగల్లు పశువుల ఆసుపత్రిని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ నీరజ తనిఖీ చేశారు. అన్ని రకాల పశువులకు టీకాలు వేయించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం బండమీదపల్లె రైతు సేవా కేంద్రంతో సహా పశువైద్యశాలలో రికార్డులను పరిశీలించారు. పశువైద్యాధికారిణి సుచరిత పాల్గొన్నారు.

దహనక్రియలు

శ్రీ కంభం ప్రభాకర్ రెడ్డి గారు

మరణం: 11.07.2025

ఆదర్శమూర్తి, పూజ్యులు, మాకు ప్రేమానురాగాలు పంచిన మహనీయులు, మంచితనానికి మారుపేరుగా నిలిచి అందరి హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించిన మహోన్నతవ్యక్తి **శ్రీ కంభం ప్రభాకర్ రెడ్డి** గారు 11.07.2025వ తేది శుక్రవారం స్వర్గస్తులైనారు. తదుపరి వీరి **దహనక్రియలు** 12.07.2025వ తేది శనివారము ఉ॥ 10.00 గం॥లకు **వాల్మీకిపురం (మం) గండబోయనపల్లి పంచాయతీ కంభంవారిపల్లి** మా స్వగ్రామం నందు జరుగునని తెలియజేయడమైనది...

శోకతప్త హృదయాలతో...

కుమారుడు: **కంభం నిరంజన్ రెడ్డి**, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మరియు **కుటుంబ సభ్యులు**

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

విద్యార్థినికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న డీడీవో జనార్దన్‌రావు, ఉపాధ్యాయులు

ప్రతిభావంతులకు ప్రోత్సాహకం

రైల్వేకోడూరు: విద్యార్థులు క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని శ్రీసత్యసాయి డీడీవో జనార్దన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం తన స్వగ్రామమైన అనంతరాజుపేటకు వచ్చారు. స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు ఎం.భువనేశ్వరి, ఎస్.ఖాదర్‌బాషా, పి.శరణ్య, పి.పల్లవి, వారి తల్లిదండ్రులను సత్కరించారు.

ఉపాధి పనుల తనిఖీ

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలోని వరిగ పాపిరెడ్డిగారిపల్లెలో జరుగుతున్న ఉపాధి పనులను పీడీ వెంకటరత్నం శుక్రవారం తనిఖీ చేశారు. ఉపాధి కూలీలతో పలు విషయాలపై మాట్లాడారు. కూలీలకు అందుతున్న వేతనాలపై సమీక్ష జరిపారు. ఉపాధి హామీలో అమలవుతున్న పలు పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తమ పొలాల్లో పంట కుంటలు తవ్వుకునేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న పీడీ వెంకటరత్నం

స్పందించారు.. పరిష్కరించారు

స్పందనకు వందనం

సుండుపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని పెద్దినేనికాలువ గ్రామం రాచపల్లి హరిజనవాడలో కాలిన రక్షిత నీటి పథకం మోటారుకు మరమ్మతులు చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. మోటారు రిపేరీ కావడంతో ఉత్పన్నమైన సమస్యపై వార్త 'మేమున్నాం మీకుతోడు'గా శీర్షికన ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు దానికి మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించారు. సుండుపల్లి శివాజీనగర్‌లో వెలగని వీధి దీపాలకు పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేశారు. 'మేమున్నాం మీకుతోడు'గా శీర్షికన వీధి దీపాలు వెలగడం లేదని వార్త ప్రచురితం కావడంతో పంచాయతీ సిబ్బంది స్పందించారు. వీధి దీపాలు బాగు చేశారు. దిగువ గుల్లావాండ్లపల్లిలో కాలిపోయిన రక్షిత నీటి పథకం మోటారుకు మరమ్మతు చేసి శుక్రవారం పునరుద్ధరించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేటలోని జాతీయ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ కేంద్రంలో సహాయ హెయిర్ స్టైలిష్ (బ్యూటీషియన్) కోర్సులో ఉచిత శిక్షణ కోసం ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు న్యాక్ జిల్లా సహాయ సంచాలకులు ఎం.రాజేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుంచి 40 సంవత్సరాలలోపు ఉండి 8వ తరగతి, ఆపై చదువు చదివిన వారు అర్హులని, వారు ఈ నెల 15లోపు రాజంపేట న్యాక్ కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

కలెక్టర్ ఆదేశాల అమలుకు వినతి

రాజంపేట, న్యూస్‌టుడే : జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ రాజంపేటలో ఎంఈఓ రఘునాథ్‌రాజు, ఎంఈఓ-2 సుబ్బరాయుడుకు పాత్రికేయులు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం సంతోషంగా ఉందని, దాన్ని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ప్రెస్‌క్లబ్, ఏపీడబ్ల్యూజే ప్రతినిధులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

సుండుపల్లి, న్యూస్‌టుడే : తెదేపా సోషియల్ మీడియాలో జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్‌రాజుకు మద్దతుగా పోస్టులు పెడుతున్నానన్న కక్షతో తనపై మహేశ్‌నాయుడు ఆధ్వర్యంలో దాడి చేశారని వరుణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై ఎం.శ్రీనివాసులు తెలిపారు. పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు జరుగుతున్న క్రమంలో గురువారం గుండ్లపల్లిలో జరిగిన చిన్నపాటి వివాదాన్ని దృష్టిలో పెట్టుకుని దాడి చేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. శుక్రవారం వివిధ గ్రామ కమిటీల ఎంపికలో తిరుగుతున్న సమయంలో మహేశ్‌నాయుడు మద్దతుదారులైన చందు, అరుణ్, సంతోష్, నాని, మనోహర్, జుబేర్‌లతో పాటు మరికొందరు కలిసి తనపై దాడి చేశారన్నారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

వాహనం ఢీకొని జింక మృతి

రామాపురం: కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలో మండలంలోని చిట్లూరు పంచాయతీ పాలన్నగారిపల్లె సమీపంలో శుక్రవారం జాతీయ రహదారి దాటుతున్న జింకను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందినట్లు అటవీ శాఖ అధికారి ధరణి తెలిపారు. రామాపురం పశు వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి అటవీ ప్రాంతంలో దహనం చేశారు.

వేధింపులపై కేసు నమోదు

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట ఎస్సీ కాలనీలో ఓ వివాహిత (35)పై ఓ యువకుడు గురువారం రాత్రి వేధింపులకు పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. ఇంట్లో తన భర్త లేని సమయంలో ఆ యువకుడు తనతో అనుచితంగా ప్రవర్తించినట్లు పేర్కొన్నారు. గట్టిగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగున వారు రావడంతో అక్కడి నుంచి పరారయ్యాడు.

వైద్య శిబిరానికి స్పందన

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటంలోని ఎగువపేటలో శుక్రవారం కడపలోని ఫాతిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నిర్వాహకులు జవాద్, సల్మాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 130 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు దంత, చర్మ, ఊపిరితిత్తులు, కంటి సమస్య, మరికొన్ని సాధారణ వ్యాధులకు చికిత్స చేశారు.

అన్నదాత సుఖీభవ జాబితాలో పేరు లేదా!

■ ఈ నెల 13 వరకు ఫిర్యాదుకు అవకాశం ■ పరిష్కార మార్గాలు సూచించిన అధికారులు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేలకు, రూ.14 వేలు కలిపి అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.20 వేలు రైతులకు అందిస్తోంది. అర్హత ఉన్నా.. లబ్ధిదారుల జాబితాలో పేరు లేని వారు కారణం తెలుసుకుని సంబంధిత పత్రాలు అందజేస్తే వ్యవసాయ శాఖ సిబ్బంది సరిచేస్తారు. రైతు సేవా కేంద్రాల్లో జాబితాలు ప్రదర్శించినందున రైతులు వాటిని పరిశీలించి అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. లేనట్లయితే నష్టపోయే ప్రమాదం పొంచి ఉంది. వాట్సాప్ ద్వారా తనిఖీ చేసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది. అర్హులందరికీ సాయం అందించాలన్న లక్ష్యంతో గ్రీవెన్స్ అవకాశం కల్పించింది. భూయజమానులతో పాటు కౌలు రైతులకు సాయం అందించనున్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారు. ప్రధానంగా ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారాలు ఇలా ఉన్నాయి.

● భూమి లేని బీసీ, ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులు. కౌలు గుర్తింపు కార్డులు పొందాలి. ఖరీఫ్‌లో ఈ-పంటలో వివరాలు నమోదు చేసుకోవాలి. అర్హత ఉన్న వారికి రూ.20 వేలు సాయాన్ని మూడు విడతల్లో అందజేస్తారు. ● డి-పట్టాదారులు, అసైన్డ్ భూములు, ఇనాం భూములు సాగు చేసేవారందరూ పథకానికి అర్హులే. ● కుటుంబంలో ఒకరు మాత్రమే పథకానికి అర్హులు. ఒకే కుటుంబం నుంచి విడిపోయి వేరుగా ఉన్నట్లయితే గ్రామ, వార్డు సచివాలయాల్లో కుటుంబ సర్వేలో వేరు చేయించుకోవాలి. తర్వాత రైతు సేవా కేంద్రాల్లో గ్రీవెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ● వెబ్‌ల్యాండ్‌లో రైతు ఆధార్ నంబరు తప్పుగా అనుసంధానం చేసి ఉంటే రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి సరైన ఆధార్ నంబరును అనుసంధానం చేయించుకోవాలి. ● వెబ్‌ల్యాండ్‌లో ఆధార్‌తో జత కాలేదని గుర్తించినా.. చనిపోయిన వారి భూమి మ్యూటేషన్ జరగకపోయినా, వెబ్‌ల్యాండ్‌కు సంబంధించిన కారణాలు ఏమైనా ఉంటే వీఆర్వో, తహసీల్దారు ద్వారా సరిచేసుకోవాలి. అనంతరం రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి. ● అటవీ భూమి సాగుదారులు.. గిరి భూమి పోర్టల్‌లో సమస్యలు ఉంటే గిరిజన సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్ తప్పుగా నమోదైనా మ్యూటేషన్ కోసం పీఓను సంప్రదించి సరిచేసుకోవాలి. ● రైతుల పేర్లు పరిశీలనలోకి రాలేదంటే వారి భూమి రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో ఆధార్‌తో జతకాలేదని గుర్తించాలి. రెవెన్యూ అధికారిని సంప్రదించి ఆధార్‌ను వెబ్‌ల్యాండ్ రికార్డులతో అనుసంధానం చేసుకుని అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. ● దేవాదాయ భూముల్లో సాగు చేస్తున్న వారిని కౌలు రైతుల కింద గుర్తించి పెట్టుబడి సాయం అందిస్తారు.

జిల్లా వ్యాప్తంగా 1,96,061 మంది రైతులు ఉండగా 1,87,795 మంది రైతులకు ఈ కైవైసీ పూర్తయింది. మిగిలిన రైతులకు వివిధ కారణాలతో ఈ కేవైసీ కాలేదు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉండి పేరు లేదని భావిస్తే సదరు రైతు అర్జీతోపాటు అవసరమైన పత్రాలను రైతు సేవా కేంద్రాల్లో సమర్పించాలి. అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని గ్రీవెన్స్ మాడ్యూల్‌లోనూ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. ఈ నెల 13 వరకు మాత్రమే ఈ అవకాశం ఉంది.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేట, నందలూరు, పుల్లంపేట, పాటూరు, చింతకాలయపల్లి, ఆకేపాడు, బ్రాహ్మణపల్లి, తాళ్లపాక, సరస్వతీపురం, చెన్నయ్యగారిపల్లి, రెడ్డిపల్లి, పుత్తనవారిపల్లి, దళవాయిపల్లి, కొండ్లోపల్లి తదితర విద్యుత్తు సబ్‌స్టేషన్ల పరిధిలో కంపచెట్ల తొలగింపు, లైన్ల నిర్వహణ పనులు చేస్తుండటంతో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్తు వినియోగదారులు గుర్తించి తమకు సహకరించాలని కోరారు.

ఆర్టీసీ బస్టాండు (రాయచోటి): రాయచోటి పట్టణం బస్టాండు రోడ్డులో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎస్పీడీసీఎల్ ఈఈ యుగంధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్తు లైన్ మార్పు చేస్తున్నందున ఉదయం 9 నుంచి సాయంత్రం వరకు బస్టాండు రోడ్డు మార్గంలో సరఫరా ఉండదన్నారు. విద్యుత్తు ఉపకేంద్రాల నిర్వహణ పనుల నిమిత్తం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

చిట్వేలి (పుల్లంపేట) : మండల పరిధిలోని చిట్వేలి, కస్తూరివారి పల్లె, బాకరాపురం సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేస్తుండటంతో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఏఈ చలపతి తెలిపారు. ఈ విషయాన్ని రైతులు, వినియోగదారులు గుర్తించి తమకు సహకరించాలని కోరారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే : మన చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరమవుతాయని మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరామయ్య పేర్కొన్నారు. జాతీయ డెంగీ నివారణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని వీధుల్లో మురుగు కాలువలు, నిల్వ ఉన్న నీటి డ్రమ్ములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి ఆవరణంలో నీరు నిల్వ, తడిచెత్త లేకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒకసారి మరుగుదొడ్లు శుభ్రం చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శివరంజని, రాజేంద్రప్రసాద్, బేబి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి తాఖీదులు

వీరబల్లి : మండలంలోని సానిపాయి సచివాలయ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం, సమయానికి రాని వారికి మెమోలు జారీ చేసినట్లు ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు. శుక్రవారం తనిఖీకి వెళ్లిన సమయంలో సిబ్బంది లేరు. ఉదయం 11 గంటలైనా సిబ్బంది రాలేదు. సిబ్బంది సమయానికి హాజరు కాకపోవడంతో ఎంపీడీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. సందర్శకులతో ఆయన మాట్లాడారు. కార్యాలయానికి సిబ్బంది సమయానికి వచ్చేలా చూస్తానని చెప్పారు. అనంతరం విధులు సక్రమంగా నిర్వర్తించకపోతే చర్యలు తీసుకుంటామని సచివాలయ సిబ్బందికి హెచ్చులుకలు చేశారు. పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీసు, ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, వీహెచ్‌ఏ, వీఆర్వోలకు తాఖీదులు ఇచ్చారు.

వెంకటేశ్వరస్వామి కల్యాణం 12న

గాలివీడు, న్యూస్‌టుడే : గాలివీడు పంచాయతీ పెద్దూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యుడు టి.రమేశ్ పేర్కొన్నారు. శ్రావణ నక్షత్రం పురస్కరించుకుని సాయంత్రం శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. కల్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

వెంకటేశ్వస్వామి మూల విరాట్

మారెమ్మకు అభిషేకం

పుల్లంపేటలో మారెమ్మను దర్శించుకుంటున్న భక్తులు

పుల్లంపేట, న్యూస్‌టుడే : పుల్లంపేట బస్టాండు సమీపాన వెలిసిన మారెమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. తొలుత అమ్మవారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.

మల్లూరమ్మకు ప్రత్యేక పూజలు

పూజలందుకొంటున్న మల్లూరమ్మ

చిన్నమండెం, న్యూస్‌టుడే : మండలంలోని కొత్తపల్లెలో వెలసిన మల్లూరమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి అభిషేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

శాకంబరీగా కన్యకాపరమేశ్వరి

శాకంబరీ అలంకారంలో వీరబల్లి కన్యకాపరమేశ్వరీ దేవి

వీరబల్లి, న్యూస్‌టుడే : వీరబల్లిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని కూరగాయలతో శాకంబరీ అలంకారం చేశారు. ఈ అలంకరణ చూపరులను ఆకట్టుకుంది. భక్తులకు అన్నదానం చేశారు.

గజ వాహనంపై సౌమ్యనాథస్వామి దర్శనం

నందలూరు, న్యూస్‌టుడే : బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తజనం తరలివచ్చారు. వారికి ఆలయ అధికారులు సౌకర్యాలు సమకూర్చారు. శుక్రవారం రాత్రి సౌమ్యనాథ స్వామి గజ వాహనంపై ఊరేగారు. వచ్చిన భక్తులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త, రాష్ట్ర తెదేపా నాయకులు సోమలరాజు చంద్రశేఖరరాజు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రాజంపేట రూరల్ సీఐ బి.వి.రమణ, ఎస్సై మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. సమస్తాంధ్ర సంస్థ అధ్యక్షులు వేసరపు సౌమ్యానంద ఆధ్వర్యంలో స్వీట్ సభ్యులు సేవలందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ మాజీ రీజనల్ ఛైర్మన్ సుబ్బరాయుడు, జనసేన రాజంపేట అధ్యక్షుడు శ్రీనివాసరాజు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు విజయసాగర్, నాయకులు శివరామరాజు, శివప్రసాద్ హాజరయ్యారు.

కల్యాణోత్సవంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు : రాజంపేట గ్రామీణ : అన్నమాచార్య విశ్వవిద్యాలయం విద్యార్థులు శ్రీ సౌమ్యనాథ స్వామి కల్యాణం సందర్భంగా భక్తులకు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణం అనంతరం భక్తులకు అందించిన అన్నప్రసాదాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్నమాచార్య కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్క భక్తునికి ప్రసాదం, మంచి నీరు అందించారు. పార్కింగ్ వద్ద భక్తులకు ఇబ్బందులు రాకుండా పనిచేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ సభ్యులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి జనార్దన్, ఫిజికల్ డైరెక్టర్ నాగముని పాల్గొన్నారు.

ఊరేగుతున్న సౌమ్యనాథ స్వామి

దోమల నియంత్రణకు చర్యలు

దోమల నియంత్రణకు ద్రావణాన్ని పిచికారీ చేస్తున్న పుర కార్మికుడు

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేట పురపాలక సంఘం పరిధిలో దోమల నియంత్రణకు పుర అధికారులు చర్యలు చేపట్టారు. పట్టణంలో కాలువల్లో దోమల సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో శుక్రవారం కడప మార్గంలోని దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఇంట్లో మిగిలిపోయిన పదార్థాలను ప్రజలు ఎక్కడపడితే అక్కడ వేయడం, కాలువల్లో పడేయడం కారణంగా దోమల సమస్య అధికమవుతుందన్నారు. ఈ విషయంలో ప్రజలు శుభ్రత పాటించాలని పుర కమిషనర్ జి.శ్రీనివాసులు కోరారు.

సుపరిపాలన అందిస్తాం

రాయచోటి, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గాజుల భాస్కర్ పేర్కొన్నారు. పట్టణంలోని దూదేకులపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల వివరాలు తెలియజేసి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రెడ్డెయ్య, లక్ష్మీశ్, రౌఫ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త మృతికి మంత్రి నివాళి

రామాపురం, న్యూస్‌టుడే : మండలంలోని కుమ్మరిపల్లె పంచాయతీ మన్నేరువాండ్లపల్లెలో తెదేపా కార్యకర్త లత మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. ఆమె కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం ప్రకటించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు భాస్కర్, ప్రదీప్‌రెడ్డి, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి మానవ వనరులే మూలధనం

రాయచోటి, న్యూస్‌టుడే : దేశాభివృద్ధికి మానవవనరే అసలైన మూలధనమని డైట్ అధ్యాపకుడు నరసింహారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని డైట్ కేంద్రంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెరుగుతున్న జనాభా, దాని ప్రభావాలు, సవాళ్లు, పరిష్కారాలపై అవగాహన కల్పించడమే జనాభా దినోత్సవం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శివభాస్కర్, రెడ్డెప్పరెడ్డి, గిరిబాబుయాదవ్, తిరుపతి, శ్రీనివాసులు, శివప్రసాద్, కలీముల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధికే కూటమి ప్రాధాన్యం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో తాగు నీరు, రోడ్లు అభివృద్ధి చేసినట్లు తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దెపల్లి ప్రతాప్‌రాజు పేర్కొన్నారు. రాజంపేట మండలం హెచ్.చెర్లోపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెర్లోపల్లిలో చాలా వరకు సమస్యలు ఉన్నాయని, వాటిని వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామంలో ఇప్పటికే చాలా వరకు రోడ్లు, తాగు నీటి బోర్లు ఏర్పాటు చేయించామన్నారు. గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని చమర్తి జగన్‌మోహన్‌రాజు చెప్పారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు శివరామరాజు, శ్రీనివాసరాజు, జయకృష్ణంరాజు, రామరాజు, సురేశ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్‌రాజు, పక్కన అద్దెపల్లి ప్రతాప్‌రాజు, నాయకులు

కుటుంబ ఆరోగ్యమే దేశ సౌభాగ్యం

రాయచోటి, న్యూస్‌టుడే : కుటుంబ ఆరోగ్యమే దేశ సౌభాగ్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆయన అవగాహన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు కావడానికి సరైన మహిళకు 18, పురుషుడికి 21 ఏళ్లు ఉండాలన్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే గర్భధారణకు అనుకూలమన్నారు. బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం అంటూ అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతటా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణంలోని బస్టాండు రోడ్డు, నేతాజీ కూడలి రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీపీహెచ్ఎన్‌వో ఇన్‌ఛార్జి బలరామరాజు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్‌రఫీ, ఆర్ఎంవో కిరణ్, డీపీఎంవో రియాజ్‌బేగ్, ఎన్ఎంఓ విష్ణు వర్ధన్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, కరీముల్లా, రాజగోపాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో లక్ష్మీనరసయ్య

సామాజిక భద్రత పథకాలపై అవగాహన

వీరబల్లి, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజరు ఆంజనేయులు, యూనియన్ బ్యాంకు మేనేజరు శ్రీనివాసులు పేర్కొన్నారు. సానిపాయి గ్రామ స్థాయి సామాజిక భద్రత పథకాలపై శుక్రవారం వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం జీవన జ్యోతి బీమా, అటల్ పెన్షన్ యోజన, బ్యాంకు, డిజిటల్ మోడ్ గురించి వివరించారు. పథకాలకు అందరూ నమోదు చేయించుకోవాలని సూచించారు. ఎవరైనా ఏదైనా కారణం వల్ల మృతి చెందితే ఆ వ్యక్తికి సంబంధించిన పత్రాలు బ్యాంకు మేనేజరుకు అందజేయాలన్నారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి, బీమా, సురక్ష బీమా ద్వారా రూ.4 లక్షలు వస్తుందన్నారు. సీఎఫ్ఎల్ కౌన్సిలర్‌కు చెప్పినా క్లెయిమ్ చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఖాదర్‌వలీ, సీఎఫ్ఎల్ కౌన్సిలర్ చంద్ర, సీసీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది

రెవెన్యూ అధికారుల విచారణ

సిద్దవటం, న్యూస్‌టుడే : మండల పరిధి పి.కొత్తపల్లెలోని రేషన్ దుకాణంపై శుక్రవారం రెవెన్యూ, పౌరసరఫరాలశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఇక్కడి చౌకదుకాణంలో తూకంలో మోసం చేస్తూ వినియోగదారులకు తక్కువ బియ్యం పంపిణీ చేస్తున్నారంటూ జనసేన నాయకుడు హరి మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై కడప జేసీ ఆరా తీశారు. ఆమె ఆదేశాల మేరకు పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు సౌజన్య, ఆర్ఐ ప్రసాద్ పి.కొత్తపల్లె గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. దీనిపై నివేదిక సిద్ధం చేసి జేసీకి పంపుతామని తహసీల్దారు తిరుమలబాబు తెలిపారు.

'హామీల అమల్లో ప్రభుత్వం విఫలం'

కరపత్రాలు ప్రదర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, రమేశ్‌కుమార్‌రెడ్డి, వైకాపా నాయకులు

రామాపురం, న్యూస్‌టుడే : ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఆర్.రమేశ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం రామాపురంలో వైకాపా కార్యాలయంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి కేవలం తల్లికి వందనం మాత్రమే అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం పథకాల అమల్లో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జగన్ తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ విధానాన్ని ఉపయోగించాలన్నారు. జగన్ జిల్లాల పర్యటనలు చేస్తుంటే కూటమి నాయకుల్లో ఆందోళన ఎక్కువ అయిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు ప్రభాకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సర్పంచి నాగభూషణ్‌రెడ్డి, సూరం సుబ్బారెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

77 జీవోను రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్

రాయచోటి, న్యూస్‌టుడే : పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నం:77ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు డిమాండు చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రశాంత్, మాధవ్ మాట్లాడారు. యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. రూ.6,400 ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన రీయింబర్స్‌మెంట్ విషయం పేపరు ప్రకటనలకే పరిమితం చేశారన్నారు. ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాల కోసం వెళ్లే వారికి కళాశాలలు ధ్రువపత్రాలు ఇవ్వకుండా వేధిస్తున్నాయన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ బాలిక విభాగం కన్వీనర్ భవిత, నాయకులు అహ్మద్, గణేశ్, సాయికిరణ్, నవదీప్, నారాయణ, శ్రీకాంత్, కిరణ్‌కుమార్, నాగార్జున, ఠాగూర్, మణికంఠ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అక్రమ నిర్మాణం తొలగింపు

సుండుపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని బుర్రలదిన్నెపల్లిలో ఇంటి ఆక్రమణ విషయమై ఇరువురి మధ్య వివాదం హైకోర్టు వరకు వెళ్లింది. కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో శుక్రవారం పోలీసు బందోబస్తుతో ఆక్రమణగా గుర్తించిన మేరకు నడవ, కొంత గోడలు తొలగించారు. తహసీల్దారు మహబూబ్ చాంద్, రాయచోటి గ్రామీణ సీఐ వరప్రసాద్, ఎస్ఐ ఎం.శ్రీనివాసులు పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు మధ్య తొలగించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

రెండు పూటలా విద్యార్థుల హాజరు తప్పనిసరి

గుంటూరు, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల హాజరు తీసుకోవాలని హెచ్‌డబ్ల్యూవోలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కె. మయూరి ఆదేశించారు. నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో బీసీ సంక్షేమ వసతి గృహాల అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. మయూరి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రతి హాస్టల్‌లో విద్యార్థుల ప్రవేశాలు నూరు శాతం ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాలలను సందర్శించి.. వారికి రావాల్సిన స్కూల్ కిట్లు అందేలా ప్రధానోపాధ్యాయులతో మాట్లాడాలన్నారు. సహాయ బీసీ సంక్షేమాధికారులు.. వారి పరిధిలోని వసతి గృహాలను నెలలో రెండు సార్లు విధిగా తనిఖీ చేసి లోపాలు సరి చేసుకునేలా సిబ్బందికి సూచనలు ఇవ్వాలని స్పష్టం చేశారు.

శాకంబరి.. నమోస్తుతే

బాపట్లలోని పోలేరమ్మ దేవస్థానంలో ఆషాఢ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూలవిరాట్‌కు శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అమ్మవారిని కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు.
- న్యూస్‌టుడే, బాపట్ల

క్రస్టుగేట్లను తాకిన సాగర్ జలాలు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : నాగార్జునసాగర్ జలాశయానికి వరద పెరిగి 1,24,800 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నాయి. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సాగర్ నీటిమట్టం 545.30 అడుగులకు పెరిగి నీళ్లు క్రస్టుగేట్లను తాకాయి. ఇది 199.5466 టీఎంసీలకు సమానం. సాగర్ ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి 4,144, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1100 క్యూసెక్కులు వదులుతున్నారు. సాగర్ జలాశయం నుంచి 5,244 క్యూసెక్కులు వదులుతున్నారు.

కూరగాయల ధరలు పైపైకి

బాపట్లలో కూరగాయలు	జూన్‌లో కిలో ధర (రూ.లలో)	జులైలో కిలో ధర (రూ.లలో)	పల్నాడులో ప్రస్తుత ధర (రూ.లలో)
టమాటా	20	40	35
వంకాయ	60	80	40
బీరకాయ	60	80	49
పచ్చిమిర్చి	50	90	65
క్యారెట్	60	90	55
కాకరకాయ	40	70	50
బంగాళదుంప	40	60	–
బెండకాయ	40	60	45
ఆకుకూర కట్ట	10	15	–

న్యూస్‌టుడే, బాపట్ల

మార్కెట్లో కూరగాయల ధరలు పెరిగి సామాన్యుల బడ్జెట్ తలకిందులవుతోంది. నెల వ్యవధిలో కొన్నింటి ధర బాగా పెరిగింది. రైతుల చేతిలో మిర్చి పంట ఉండి దిగుబడి బాగా వస్తున్నంత వరకు కిలోకు రూ.30 ధర దక్కినా వ్యాపారులు రెండింతలు పెంచి విక్రయించారు. ప్రస్తుతం దిగుబడులు తగ్గటంతో ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. రిటైల్ మార్కెట్లో మిర్చి ధర రూ. వందకు పైనే పలుకుతోంది. ● టమాటాలకు కనీసం కూలీలు కోత ధర కూడా దక్కటం లేదని నెలన్నర క్రితం వరకు రైతులు మార్కెట్ బయట రోడ్డుపై పడేసి వెళ్లిపోయారు. కిలో టమాటాలు రూ.20కే లభించాయి. నెల తిరిగే సరికి ధర పెరిగింది. కిలో వంకాయ, చిక్కుడు కాయలు, బీర కాయలు ధరలు మరింతగా పెరిగాయి. ఆకుకూరల ధర పెరిగినా నాణ్యమైన గోంగూర, తోటకూర, పాలకూర, చుక్కకూర లభించటం లేదు. వినియోగదారులు రూ.500 ఖర్చు చేసి కూరగాయలు కొనుగోలు చేసినా సంచి నిండటం లేదు. నిమ్మకాయల డజను ధర సైతం రూ.60కు పైగా పలుకుతోంది. కొత్త పంట వచ్చే వరకు ధరలు తగ్గవని వ్యాపారులు అంటున్నారు. బాపట్లలో రైతు బజారు ఉన్నా లేనట్లుగా ఉంది. కొందరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి విక్రయిస్తున్నారు. పల్నాడు ప్రాంతంతో పోలిస్తే బాపట్ల ప్రాంతంలో కూరగాయల ధరలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

నిలిచిన పనులు.. నిధులుంటేనే కదులు

అపహరణకు గురవుతున్న వైద్య కళాశాల స్టీలు

న్యూస్‌టుడే, బాపట్ల

బాపట్ల వైద్య కళాశాల నిర్మాణ పనులు ఏడాది క్రితం పునాది దశలో నిలిచిపోయాయి. నిర్మాణానికి నాబార్డు నుంచి తెచ్చిన రుణాన్ని గత ప్రభుత్వం దారి మళ్లించింది. నిధుల కొరతతో నిరుడు జులై నుంచి పనులు ఆగిపోయాయి. పీపీపీ విధానంలో కళాశాల భవనాలు నిర్మించి ప్రారంభించాలన్న ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. కేంద్రం నుంచి ప్రత్యేకంగా నిధులు వస్తేనే కళాశాల నిర్మాణ పనులు తిరిగి పట్టాలెక్కే అవకాశం ఉంది. ● వైకాపా ప్రభుత్వం 2020 మార్చిలో బాపట్లలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. పట్టణ శివారున జమ్ములపాలెం రోడ్డులో 500 పడకల బోధనాసుపత్రి, వైద్య కళాశాల, విద్యార్థుల వసతిగృహాలు, నర్సింగ్ కళాశాల భవనాల నిర్మాణానికి 54 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించింది. రూ.510 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. 2021 మే 31న భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2023 డిసెంబరు నాటికి నిర్మాణాలు పూర్తి చేసి 2025 నుంచి ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభిస్తామని అప్పట్లో పాలకులు ప్రకటించారు. ● కేంద్ర బడ్జెట్లో దేశ వ్యాప్తంగా రానున్న ఐదేళ్లలో 75 వేల ఎంబీబీఎస్ సీట్లు పెంచుతామని ప్రకటించారు. ఈ ఏడాది పది వేలు, మిగిలిన నాలుగేళ్లలో మరో 65 వేల సీట్లు పెంచాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాలల్లో అదనంగా సీట్లు పెంచటంతో పాటు కొత్త కళాశాలల నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వనుంది. బాపట్ల వైద్య కళాశాల నిర్మాణానికి నిధులు సాధిస్తే రెండేళ్లలో భవనాల నిర్మాణం పూర్తయి విద్యార్థులకు వైద్య విద్య సీట్లు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం కళాశాల నిర్మాణ పనుల కోసం తెచ్చిన స్టీలు అపహరణకు గురవుతోంది. ఉన్న స్టీలు తుప్పు పట్టకుండా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

పునాది దశలో నిలిచిన వైద్య కళాశాల భవనం


తుప్పు పట్టిన ఇనుప చువ్వలు

● నిధుల కొరతతో భవనాల నిర్మాణ పనులు నత్తనడకన సాగాయి. వైద్యకళాశాల నిర్మాణానికి నాబార్డు నుంచి రూ.270 కోట్ల రుణం తీసుకున్నారు. నాలుగేళ్లలో కేవలం పునాది దశ వరకు మాత్రమే భవనాల నిర్మాణ పనులు చేశారు. రూ.78 కోట్ల పనులు జరగ్గా గుత్తేదారుకు రూ.30 కోట్లు మాత్రమే చెల్లించారు. ఇంకా రూ.48 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. నాబార్డు నుంచి తెచ్చిన రుణాన్ని ఇతర అవసరాలకు గత వైకాపా ప్రభుత్వం దారి మళ్లించింది. దీంతో నిధుల కొరత ఏర్పడి పనులు నిలిచిపోయాయి. వైద్య కళాశాలను పీపీపీ పద్ధతిలో నిర్మించాలని కూటమి ప్రభుత్వం భావించింది. నీతి ఆయోగ్ ద్వారా నిధులు సాధించటానికి ప్రయత్నాలు ప్రారంభించింది. ఇటీవల సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ వైద్య కళాశాల నిర్మాణ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రైవేటు భాగస్వామ్యంతో కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేద్దామని సీఎం చెప్పినట్లు తెలిసింది.

విత్తన డీలర్లు స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: విత్తన డీలర్లు విధిగా స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు అన్నారు. నరసరావుపేట విత్తన డీలర్లతో జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంపెనీల నుంచి సరకు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా లాట్ నంబరు, బిల్లుపై ఉన్న లాట్ నంబరు, స్టాకుపై లాట్ నంబర్లను సరిచూసుకోవాలని ఆయన కోరారు. విత్తన దుకాణం ముందు స్టాకు బోర్డు తప్పని సరిగా ఏర్పాటు చేయలన్నారు. విత్తన చట్టాన్ని అతిక్రమించి వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన దుకాణంలో నిల్వలను ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. నరసరావుపేట ఏడీఏ కేవీ శ్రీనివాసరావు, ఏవో ఐ. శాంతి, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

ఆయన 'సమన్వయం'.. ఈయన అభినయం..!

ఏఎన్‌యూలో నాడు ఉన్నతాధికారి 'గుత్త పెత్తనం'

ఈనాడు, అమరావతి

వడ్డించేవాడు మనవాడైతే పంక్తిలో ఎక్కడ కూర్చున్నా ఒకటే అన్నది పాత సామెత..

దోచిపెట్టే వ్యక్తి మనవాడైతే ఏ కుర్చీలో కూర్చున్నా.. ఏ స్థాయిలో పని చేసినా.. దోపిడీ మాత్రం పక్కా అన్నది నేటి మాట! దీనికి నిలువెత్తు నిదర్శనం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆ ఇద్దరు అధికారులు. గతంలో పీజీ కోర్సుల సమన్వయకర్తగా పని చేసిన అధికారికి నాటి ఉన్నతాధికారి అండదండలు పుష్కలంగా ఉండడంతో ఆయన ఆడింది ఆటగా సాగింది. దాని ఖరీదు రూ. 2 కోట్ల పైమాటే. అడ్వాన్సులు, రీకూప్‌మెంట్ బిల్లుల పేరుతో సాగించిన అక్రమాలు.. రోజుల వ్యవధిలో రూ. లక్షల్లో బిల్లులు పెట్టడం.. ఒకే రోజున నాలుగైదు ఓచర్ల మాట కథ నడిపించడం... తెలిసిందే. బరి తెగించి మరీ తప్పుడు పనులు చేసినా ఆర్థిక విభాగం ఎందుకు కొర్రీ వేయలేదన్నది ప్రశ్న.

ఎంత బిల్లు పెట్టినా..

నాడు ఉన్నతాధికారిగా పని చేసిన వ్యక్తితో సదరు సమన్వయకర్తకు సత్సంబంధాలు ఉండడం వల్లనే బిల్లుల విషయంలో పట్టించుకోలేదని వర్సిటీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అందుకే ఎంత బిల్లు పెట్టినా.. ఆర్థిక విభాగం కొర్రీలు వేయకపోవడం, ఉన్నతాధికారి ఆమోద ముద్ర వేయడం పరిపాటిగా మారిందని తెలుస్తోంది. సదరు అధికారిని పీజీ కోర్సుల సమన్వయకర్తగా నియమించిన సమయంలోనూ నిబంధనలకు తిలోదకాలు ఇవ్వడం గమనార్హం. ఆయన ఒంగోలు పీజీ సెంటర్ ప్రత్యేకాధికారిగా ఉన్నప్పుడు.. ఎంబీఏ విద్యార్థులకు సంబంధించిన ఇంటర్నల్ మార్కుల తారుమారు వ్యవహారంలో నాటి ఉన్నతాధికారులు విచారణకు ప్రత్యేక కమిటీ వేశారు. అన్ని కోణాల్లోనూ పరిశీలించి ఆయన్ను ప్రత్యేకాధికారి పదవి నుంచి తప్పించాలని, మున్ముందు పరీక్షల అంశానికి సంబంధించి ఎలాంటి బాధ్యతలు అప్పగించొద్దని నివేదికలో స్పష్టం చేసింది. ఇందుకు భిన్నంగా నాటి ఉన్నతాధికారి అండదండలతో అనతికాలంలోనే యూజీ కోర్సుల సమన్వయకర్తగా హోదా దక్కడం, అప్పట్లోనూ ఇదే తరహాలో బిల్లుల మాయాజాలం చోటుచేసుకున్నాయి. అనంతరం పీజీ కోర్సుల సమన్వయకర్త బాధ్యతల్లోనూ అక్రమాలు ఆగలేదు. ప్రస్తుతం వర్సిటీలో విజిలెన్స్ విచారణ ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇప్పటికే మాజీ వీసీ, రిజిస్ట్రార్లపై విజిలెన్స్ అధికారులు వివిధ అంశాలపై విచారణ చేస్తున్న నేపథ్యంలో ఈ బిల్లుల వ్యవహారంపై చర్యలు ఎలా ఉంటాయన్నది ఉత్కంఠగా మారింది.

ఏబీసీపై వంతెన నిర్మాణ పనులు ప్రారంభం

ప్రత్యామ్నాయ రహదారి కోసం చేసిన ఏర్పాటు..

ధర్మవరం (అద్దంకి), న్యూస్‌టుడే: అద్దంకి బ్రాంచి కాలువ (ఏబీసీ)పై ధర్మవరం సమీపంలో వంతెన నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభించారు. అద్దంకి-సంతమాగులూరు రాష్ట్రీయ రహదారిపై 14వ మైలు రాయి వద్ద గల ఏబీసీపై రూ.రెండు కోట్ల నిధులను ర.భ.శాఖ మంజూరు చేసింది. వాటితో ఉపరితలంలో 12 మీటర్ల వెడల్పు, 30 మీటర్ల పొడవున వంతెన నిర్మించనున్నారు. ఇది పూర్తయితే రెండు వరసల రహదారికి మార్గం సుగమం అయినట్లే. వంతెనకు ఇరువైపులా రెండు వరసల రహదారి ఉంది. సుదీర్ఘకాలం నాటి ఈ వంతెన స్థానంలో కొత్తది నిర్మాణానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషి చేశారు. ర.భ.శాఖ ఏఈ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ తిరిగి నీటి సరఫరా జరిగే నాటికి దారి మళ్లింపు పనులు పూర్తి చేస్తామన్నారు.

ఛిద్రమైన రోడ్లు.. తప్పని అవస్థలు

బీటలు వారిన బీటీ, లేచిపోయిన కంకర రోడ్లపై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గ కేంద్రం పర్చూరు నుంచి మార్టూరుకు ప్రయాణించాలంటే చుక్కలు కనిపిస్తున్నాయని ఈ మార్గంలో ప్రయాణించే వారు వాపోతున్నారు. గత వైకాపా పాలనలో కనీసం మరమ్మతులకు నోచుకోలేదు. యద్దనపూడి- జాగర్లమూడి గ్రామాల మధ్య తారురోడ్డు నెర్రెలిచ్చింది. మరికొన్ని చోట్ల తారు, కంకరలేచి గ్రావెల్ దర్శనమిస్తోంది. ద్విచక్రవాహన చోదకులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు.
- న్యూస్‌టుడే, యద్దనపూడి, మార్టూరు

జాగర్లమూడి సమీపంలో తారురోడ్డు దుస్థితి

యద్దనపూడి సమీపంలో తారు, కంకర లేచి ఇలా..

విద్యుత్తు సరఫరాలో అంతరాయం రానీయొద్దు

మాట్లాడుతున్న పుల్లారెడ్డి, పక్కన రమేష్, రాందాస్ తదితరులు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో అంతరాయం రాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని సెంట్రల్ డిస్కం సీఎండీ పుల్లారెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్తు భవన్‌లో గుంటూరు సర్కిల్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన తొలి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో అంతరాయాలు బాగా తగ్గించాలన్నారు. ఇందుకోసం ముందుగానే నిర్వహణ పనులు చేయాలన్నారు. అవసరమైన సామగ్రి అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి నెలా రెండు నియంత్రికల నిర్వహణ చూస్తూ.. వాటి పరిధిలో ఉన్న లైన్లను తనిఖీ చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోయాయని, కరెంట్ పోయిందని.. వినియోగదారుల నుంచి ఫిర్యాదులొస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ విద్యుత్తు లైన్లలో లోపాలుంటే ముందుగానే గుర్తించాలన్నారు. ప్రతి ఫీడర్‌లో ఎన్నిసార్లు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందో గణాంకాలు ఉన్నాయన్నారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పీఎం సూర్య ఘర్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సర్కిల్‌కు కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. గుత్తేదారులు చేస్తున్న వివిధ పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తయ్యేలా పర్యవేక్షించాలన్నారు. బకాయిల వసూళ్లు నూరుశాతం జరగాల్సిందేనన్నారు. సమావేశంలో డైరెక్టర్లు మురళీకృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు, సీజీఎం ఫైనాన్స్ రాందాస్, ఎస్ఈ రమేష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

తెనాలిలో వ్యవసాయ సర్వీసులివ్వడంలో జాప్యమెందుకు?: తెనాలి డివిజన్ పరిధిలో వ్యవసాయ సర్వీసులు ఇవ్వడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని సంబంధిత అధికారులను పుల్లారెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికే మంజూరైన సర్వీసులను వెంటనే ఇవ్వాలన్నారు. ఇకనుంచి జాప్యం జరిగితే సహించేది లేదన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా

ఒంగోలు నుంచి మార్టూరు వైపు ఖాళీ అట్టపెట్టలతో వెళ్తున్న లారీ చోదకుడి నిద్రమత్తుతో అదుపుతప్పి బోల్తాపడటంతో ఒకరికి గాయాలయ్యాయి. కొరిశపాడు మండలం మేదరమెట్ల లోని జాతీయ రహదారి వంతెనపై శుక్రవారం సంఘటన జరిగింది. ప్రమాదంలో చోదకుడు చాంద్‌బాషాకు స్వల్ప గాయాలవగా హైవే అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న వాహనాన్ని పోలీసులు పక్కకు తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు.
- న్యూస్‌టుడే, మేదరమెట్ల

రోడ్డుకు అడ్డుగా పడిపోయిన లారీ

పరిశుభ్రమైన నీరు అందించేందుకు చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

బాపట్ల, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ పేరలిలో రక్షిత నీటి పథకం చెరువులో గుర్రపుడెక్క, తూటుకాడ దట్టంగా పెరిగి అధ్వానంగా మారి కొళాయిల ద్వారా అపరిశుభ్రమైన నీరు సరఫరా అవుతూ ప్రజారోగ్యం ప్రమాదంలో పడిన వైనంపై 'నీటి నిల్వలు అడుగంటి..దాహం కేకలు మిన్నంటి' శీర్షికన ఈనాడులో ఈనెల 6న ప్రచురితమైన కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. కూలీలతో చెరువును శుభ్రం చేయిస్తున్నారు. పరిశుభ్రమైన నీరు అందించటానికి చర్యలు చేపట్టారు.

చెరువు శుభ్రం చేస్తున్న కూలీలు

ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

గుంటూరు: ప్రభుత్వ ఐటీఐల్లో రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం సహాయ సంచాలకుడు సాయివరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు iti.ap.gov.in వెబ్‌సైట్‌లో ఈనెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 17న ధ్రువపత్రాల పరిశీలన, 21న కౌన్సెలింగ్ జరుగుతుందని చెప్పారు.

నిరుద్యోగ యువతకు స్వల్పకాలిక కోర్సుల్లో శిక్షణ

గుంటూరు, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు పారిశ్రామిక శిక్షణ సంస్థ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం సహాయ సంచాలకుడు సాయివరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన యువత జిల్లా స్థాయి శిక్షణ కేంద్రంలో గాని, 99516 77559 నంబరులో గాని సంప్రదించవచ్చన్నారు.

యూనిట్లు పెట్టండి.. ఆర్థికంగా ఎదగండి

ఎస్సీ యువత ఉపాధికి ప్రభుత్వం అండ

న్యూస్‌టుడే, గుంటూరు

గత వైకాపా ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఎస్సీ కార్పొరేషన్‌కు కూటమి ప్రభుత్వం జీవం పోసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో అర్హులైన వారికి సరికొత్తగా రుణాలిచ్చేందుకు ప్రణాళిక అమలు చేస్తోంది. సంప్రదాయ వ్యాపారాల స్థానంలో సాంకేతికను జోడించి యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులిచ్చింది. ఈ ప్రకారం నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. జిల్లాలో 990 మంది లబ్ధిదారులకు రూ. 41.86 కోట్ల రుణ లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. ప్రభుత్వ రాయితీ కింద రూ. 16.33 కోట్లను విడుదల చేయనుంది. బ్యాంకులు రూ. 22.93 కోట్ల రుణం మంజూరు చేయాల్సి ఉంది. లబ్ధిదారులు తమ వాటాగా రూ. 2.60 కోట్లను చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ లక్ష్యం ఇలా...
ఎంపిక చేయాల్సిన లబ్ధిదారులు: 990
రుణ ప్రణాళిక ఇలా (రూ. కోట్లలో)
మొత్తం: 41.86
ఇందులో రాయితీ: 16.33
బ్యాంకులిచ్చేది: 22.93
లబ్ధిదారుల వాటా: 2.60

రుణాలిచ్చేలా ప్రణాళిక..

పూలబొకేల వ్యాపారం, వర్మీ కంపోస్టు, ఐటీ సేవలు, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్, ఎల్‌ఈడీ బల్బుల తయారీ, మొబైల్ రిపేర్, సబ్బుల తయారీ, మొబైల్ కార్‌వాష్, బేకరీ, బ్రిక్-ఫ్లైయాష్, ఈవీ బ్యాటరీ తయారీ, రవాణా రంగంలో వాహనాలు, వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం. వీటి ద్వారా స్వయం ఉపాధిని పొంది ఆర్థికంగా లాభాలు గడించవచ్చు.

● గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి రుణాలు నిలిపేసింది. పేదలకు ఎలాంటి రుణాలూ అందలేదు. దీనివల్ల అర్హత ఉన్న ఎస్సీ యువత ఎంతో నష్టపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక కొన్ని మార్పులు చేసి రుణాలిచ్చేలా ప్రణాళిక రూపొందించింది. తద్వారా ఎస్సీ యువత స్వయం ఉపాధి ద్వారా సొంతకాళ్లపై నిలబడే అవకాశం కల్పించింది. ● రుణాలను మూడు కేటగిరీగా విభజించారు. ● మొదటి కేటగిరీలో రూ. 3లక్షల్లోపు పెట్టుబడి యూనిట్లు ● రెండో కేటగిరీలో రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల్లోపు యూనిట్లు ● రూ.10 లక్షల్లోపు యూనిట్లు తృతీయ కేటగిరీ.

బకాయిల వసూళ్లకు డ్రైవ్



2015-16 నుంచి 2018-19 వరకు అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో 1,300 మందికి రుణాలు మంజూరయ్యాయి. లబ్ధిదారులు బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.40 కోట్లవరకు ఉన్నాయి. వీటి వసూలుకు ముగ్గురు రికవరీ అధికారులను నియమించాం. కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకాల ద్వారా అప్పట్లో రుణాలు విడుదల చేసింది. బకాయిలు చెల్లిస్తే నిధులు విడుదల చేసే అవకాశం ఉంది. **- శ్రీనివాస్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ**

గురజాల తహసీల్దారు సస్పెన్షన్

గురజాల: గురజాల తహసీల్దారు వై.వి.బి.కుటుంబరావును సస్పెండ్ చేస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దాచేపల్లి తహసీల్దారుగా పనిచేసిన సమయంలో మ్యుటేషన్ విషయంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణల నేపథ్యంలో చేసిన విచారణలో అనేక అంశాలు బహిర్గతం కావడంతో సస్పెండ్ చేసినట్లు ఆర్డీవో మురళీకృష్ణ తెలిపారు. దాచేపల్లి మండల పరిధిలోని కేశానుపల్లి, పెదగార్లపాడు, భట్రుపాలెం, గామాలపాడు, మాదినపాడు గ్రామాలకు సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూన్ 15 వరకు చేసిన మ్యూటేషన్లలో ఆయన అక్రమాలకు పాల్పడ్డారని ఫిర్యాదులు వచ్చాయి. ● ఈ నేపథ్యంలో ఆర్డీవో, తహసీల్దారులతో కూడిన బృందం విచారణ చేసి కలెక్టర్‌కు నివేదించగా ఆయన చర్యలు తీసుకున్నారు. తహసీల్దారు కుటుంబరావు వీఆర్వో, ఆర్ఐ, సర్వేయర్, డిప్యూటీ తహసీల్దార్ల నివేదికలు లేకుండా మ్యుటేషన్ చేశారు. కేశానుపల్లిలో ప్రభుత్వ భూములకు సంబంధించిన 6 సర్వే నంబర్లలో పట్టాదారులవని పేర్కొన్నారు. గామాలపాడులో రెండు, పెదగార్లపాడు 2, మాదినపాడు 1, భట్రుపాలెం ఓ సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిని పట్టాదారుగా మార్చారు. ప్రభుత్వ భూములు 26 ఎకరాలను పట్టాదారులవిగా పేర్కొన్నారు.

పురుల్లో నిల్వ ధాన్యం అధరహో

న్యూస్‌టుడే, బాపట్ల

కంకటపాలెంలో ధాన్యం నిల్వ చేసిన పురులు

75 కిలోల బస్తా రూ. 2500

మొలకొలుకుల (నెల్లూరు రకాలు) ధాన్యానికి మార్కెట్లో మంచి ధర లభిస్తోంది. 75 కిలోల బస్తా ధాన్యం రూ.2500 పలుకుతోంది. బాపట్ల మండలంలో రైతులు 15 నెలల క్రితం నూర్పిడి చేసిన ధాన్యాన్ని పురుల్లో నిల్వ చేసి ప్రస్తుతం విక్రయిస్తూ అధిక ఆదాయం పొందుతున్నారు. సాంబా మసూరి ధాన్యం కన్నా ఎక్కువ ధర లభిస్తుండటం విశేషం.

● మండల పరిధిలోని కంకటపాలెం, నరసాయపాలెం, మురుకుండపాడు, జమ్ములపాలెం రైతులు మొలకొలుకులు రకాలైన ఎన్ఎల్ఆర్ 33892, ఎన్ఎల్ఆర్-9672, ఎన్ఎల్ఆర్-74, ఎన్ఎల్ఆర్-523 సాగు చేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా చివరి ఆయకట్టులో ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువగా ఏడాదికి ఒక పంటే వేస్తున్నారు. సాంబా మసూరి బీపీటీ-5204 సాగులో ఎకరాకు 32 నుంచి 35 బస్తాల దిగుబడి మాత్రమే వస్తోంది. అదే మొలకొలుకుల రకాలైతే ఎకరాకు 40 నుంచి 45 బస్తాల దిగుబడి వస్తుంది. ఎండు గడ్డికి డిమాండ్ బాగా ఉంది. ఎకరా ఎండు గడ్డి రూ.10 వేల నుంచి రూ.12 వేలు పలుకుతోంది. ● గతంతో పోల్చుకుంటే మొలకొలుకుల రకాల సాగు కొంత తగ్గింది. నూర్పిడి చేసిన తర్వాత వెంటనే రైతులు ధాన్యం విక్రయించటం లేదు. పురుల్లో ఏడాది నుంచి ఏడాదిన్నర వరకు నిల్వ చేసి మార్కెట్లో ధర బాగా ఉన్న సమయంలో విక్రయించి లాభాలు అందుకుంటున్నారు. 2024 ఏప్రిల్‌లో నూర్పిడి చేసిన 92 రకం ధాన్యాన్ని అన్నదాతలు పురుల్లో నిల్వ చేశారు. నిల్వ చేసిన ధాన్యం రెండు లక్షల బస్తాలకు పైగా ఉంటుందని అంచనా. కంకటపాలెంలో ఏ ఇంటి ఆవరణ చూసినా ధాన్యం పురులు కనిపిస్తాయి.

● నూర్పిడి చేసిన వెంటనే ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థకు విక్రయిస్తే 75 కిలోల బస్తాకు కనీస మద్దతు ధర కింద రూ.1740 మాత్రమే లభిస్తోంది. ప్రైవేటు వ్యాపారులు రూ.1650 మాత్రమే చెల్లిస్తున్నారు. నిరుడు ఈ ధర రూ. 1500 మాత్రమే. ధాన్యాన్ని పురుల్లో నిల్వ చేయడం వల్ల ప్రస్తుతం పాత మొలకొలుకుల ధాన్యం 75 కిలోల బస్తాకు అదనంగా రూ. వెయ్యి ధర లభిస్తోంది. ఎకరాకు 40 బస్తాల దిగుబడి సాధించి నిల్వ చేసిన రైతులకు ప్రస్తుతం విక్రయించటం ద్వారా రూ.40 వేల ఆదాయం అదనంగా లభిస్తోంది. అయిదెకరాల రైతు రూ.2 లక్షల అదనపు ఆదాయం పొందుతున్నాడు. పాత సాంబా మసూరి ధాన్యానికి మార్కెట్లో రూ.2300 ధర లభిస్తుండగా మొలకొలుకుల ధాన్యానికి అదనంగా రూ.200 ధర పలకటం విశేషం.

● వ్యాపారులు, మిల్లర్లు ధాన్యాన్ని కొని బియ్యంగా మార్చి ఎగుమతి చేస్తున్నారు. మంచి ధర లభిస్తుండటంతో మొలకొలుకులు సాగు చేసిన రైతులు ఆనందంగా ఉన్నారు. రైతులు సునీల్ చౌదరి, శ్రీనివాసరావులు మాట్లాడుతూ తాము పది ఎకరాల్లో పైగా ఎన్ఎల్ఆర్ 92 రకం ధాన్యం సాగు చేసి పురుల్లో నిల్వ ఉంచామని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో ధర బాగా ఉండటంతో ధాన్యం విక్రయిస్తున్నామన్నారు.

(c) eenadu

పూర్వ విద్యార్థుల వితరణ

★ పదోతరగతి ఉత్తీర్ణులకు రూ.5 లక్షల ప్రోత్సాహం

★ రూ.4 లక్షలతో సరస్వతీ విగ్రహం ఏర్పాటు

నగదు ప్రోత్సాహం అందుకున్న విద్యార్థులు

కొల్లూరు, న్యూస్‌టుడే: తమకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కారణమైన అనంతవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో సరస్వతీ విగ్రహ ఏర్పాటుకు, అక్కడ గతేడాది పదోతరగతి చదివి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పూర్వవిద్యార్థులు శుక్రవారం సహకారం అందించారు. అమెరికాలో స్థిరపడిన పూర్వ విద్యార్థి కనకమేడల శివశంకర్, తేజోవతి దంపతులు గతేడాది ఈ పాఠశాలలో పదో తరగతి చదివి ఉత్తీర్ణులైన 25 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20 వేల చొప్పున మొత్తం రూ.5 లక్షల ప్రోత్సాహక నగదు అందజేశారు. ఈ నగదును ఆయన కుటుంబ సభ్యులు, పిన్నమనేని సిద్ధార్థ వైద్యకళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కోనేరు కల్యాణి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ పాఠశాలలో 1978-79 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందజేసిన రూ.4 లక్షలతో నిర్మించిన సరస్వతీదేవి విగ్రహాన్ని పాఠశాల ప్రాంగణంలో కపుర్తలా రైల్ కోచ్ ఫ్యాక్టరీ విశ్రాంత జనరల్ మేనేజర్, పూర్వ విద్యార్థి శృంగవరపు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు కామినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

మత్తు వదలరా.. సోదరా

☛ 2016 నుంచి ఇప్పటి వరకు 900 మందిని మంచిగా తీర్చిదిద్ది పంపారు.

☛ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఇతర ప్రాంతాలకు వెళ్లి మద్యం, మత్తు పదార్థాలకు గురైన వారికి అవగాహన కల్పిస్తారు. అలాగే ప్రభుత్వం తరపున జరిగే ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లి అవగాహన కల్పిస్తారు.

కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న మానసిక వైద్య నిపుణులు డాక్టర్ బషీర్

● చినగంజాంలో పునరావాస కేంద్రం

● ఇప్పటి వరకు 900 మందిలో మార్పు

చినగంజాం, న్యూస్‌టుడే

అక్కడ.. మద్యం, ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడిన యువతను ఆ అలవాట్ల నుంచి బయటపడేలా చేసేందుకు కృషి చేస్తారు. నిరంతరం పర్యవేక్షణ.. అవగాహన.. ఎప్పటికప్పుడు మానసిక వైద్య నిపుణుల కౌన్సెలింగ్‌తో మంచిగా

దినచర్యలో భాగంగా మంచాలకు రంగులు వేసే పనిచేస్తున్న యువత

మారేందుకు.. మత్తు వదిలించేందుకు ప్రయత్నిస్తారు.. అదే చినగంజాంలోని శ్రీచైతన్య కళాంజలి రూరల్ డెవలప్‌మెంటు ఆర్గనైజేషన్.. బాపట్ల జిల్లాలో ఇదొక్కటే కేంద్రం.

చినగంజాంలోని ఈ కేంద్రానికి జిల్లాలోని కొల్లూరు, అమృతలూరు, బాపట్ల, చినగంజాం, చీరాలతో పాటు ప్రకాశం, తెనాలి, పల్నాడు తదితర ప్రాంతాల నుంచి మద్యం, మత్తుకు బానిసైనవారు వస్తుంటారు. ఇలా వచ్చిన వారిని 20 రోజుల నుంచి మూడు నెలల వరకు ఉంచుతారు.. ఆ సమయంలో ఉదయం వ్యాయామం దగ్గర నుంచి సాయంత్రం వరకు క్రమపద్ధతిలో ఆహారం ఇస్తారు. మానసిక వైద్య నిపుణులు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేస్తుంటారు. నెలకు 15 మంది చొప్పున వ్యసనపరులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. ఆరు నెలల నుంచి పోలీస్‌శాఖ పరిధిలోని ఈగల్ డిపార్టుమెంటు (నార్కోటిక్స్ డ్రగ్స్) వారు, ఎక్సైజ్‌శాఖతో కలిసి కేంద్రంలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ కేంద్రం నిర్వహణ, లోపల ఉండే వారి పరిస్థితిని ఎప్పకప్పుడు సీసీ కెమెరాల ద్వారా ఈగల్ (మంగళగిరి) వారు, మినిస్టరీ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ (దిల్లీ) వారు పర్యవేక్షిస్తుంటారు. ప్రస్తుతం ఇక్కడ కొల్లూరు, గుంటూరు, వేటపాలెం, పాతపాడు, చీరాలలోని చేనేతపురి, జాండ్రపేట, బాపట్ల నుంచి వచ్చిన వారు చికిత్స పొందుతున్నారని ఆర్గనైజేషన్ సమన్వయకర్త నాగూర్‌బాషా తెలిపారు.

☛ ఆర్గనైజేషన్ ఛైర్మన్‌గా సయ్యద్ షాహేనా, కోఆర్డినేటర్‌గా ఎస్‌డీ నాగూర్ బాషా దంపతులున్నారు. వీరు 2012లో దీన్ని స్థాపించగా 2016లో ప్రభుత్వ గుర్తింపు వచ్చింది. సాహేనా, నాగూర్‌బాషాలతో పాటు డాక్టర్ బషీర్ (సీనియర్ సైకాలజీ కౌన్సెలింగ్ నిపుణులు), ఎస్‌డీ నాగూర్‌బాబు మానసిక వైద్య నిపుణులు, మరో ఆరుగురు సిబ్బంది పనిచేస్తున్నారు. కేంద్రానికి 2019 నుంచి మినిస్టరీ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ ద్వారా నిధులు రావడం ప్రారంభమయ్యాయి. కేంద్రంలో ఉండే వారి భోజనం కోసం రోజుకు రూ.105 కేటాయిస్తారు.

రాష్ట్రాభివృద్ధికి సీఎం అహర్నిశలు కష్టపడుతున్నారు: అనగాని

కరపత్రం అందజేస్తున్న మంత్రి సత్యప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె 3వ వార్డులో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించి కరపత్రాలు అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. నాయకులు పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, దేవగిరి రంగారావు, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం వద్ద మొక్కల తొలగింపు

కేంద్రం ఎదుట శుభ్రం చేసిన తరువాత ఇలా..

నాగులపాడు(అద్దంకి): నాగులపాడు అంగన్‌వాడీ కేంద్రం ఎదుట గల చిల్ల చెట్లను శుక్రవారం తొలగించారు. ఈనాడులో శుక్రవారం ప్రచురితమైన 'నిగ్గదీసి అడుగు..ఎలా వెళ్లాలని' కథనానికి పంచాయతీరాజ్ అధికారులు స్పందించారు. జిల్లా పంచాయతీ అధికారి నుంచి శ్రీముఖం అందుకున్న పంచాయతీ కార్యదర్శి తక్షణం జార్లపాలెం పంచాయతీ సిబ్బంది సహకారంతో మొక్కలను తొలగించారు. అంగన్‌వాడీ కేంద్రం ఎదుట శుభ్రం చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణుల రాకపోకలకు అనువుగా ఉండే బండరాయిని మాత్రం సరిచేయలేదు. యంత్రం సాయంతో సరిచేస్తామని కార్యదర్శి మల్లికార్జునరావు తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

శాంతిభద్రతలే లక్ష్యం

బల్లికురవ, న్యూస్‌టుడే: శాంతిభద్రతలే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తోందని ఎస్సై నాగరాజు అన్నారు. మండలంలోని వేమవరంలో కొనసాగుతున్న పోలీస్ పికెట్‌ను శుక్రవారం సాయంత్రం ఎస్సై పరిశీలించారు. గతంలో జరిగిన జంట హత్యల నేపథ్యంలో గ్రామంలో శాంతి భద్రతలు నెలకొల్పాలనే దీన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో రాజకీయ ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి శాంతి భద్రతలకు విఘాతం కల్గించేందుకు ప్రయత్నించిన ఎం.హరికృష్ణను ముందస్తు చర్యల్లో భాగంగా బైండోవర్ చేసి, తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. ఎనిమిదేళ్లుగా పికెట్ కొనసాగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

వేటపాలెం: చీరాల-వేటపాలెం బైపాస్ రోడ్డులో బచ్చులవారిపాలెం జంక్షన్ వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గ్రామ రెవెన్యూ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. వీటిని స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

నేడు రోజ్‌గార్ మేళా

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: భారతీయ రైల్వేలతో పాటు వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో నూతనంగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు శనివారం రోజ్‌గార్ మేళా నిర్వహిస్తున్నారు. రైల్ మహల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌ఎం సుధేష్ణసేన్ హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.

ప్రభుత్వ భూమిలో మళ్లీ నిర్మాణం.. అడ్డుకున్న అధికారులు

పనులు కొనసాగిస్తున్న కూలీలు

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమిలో జరుగుతున్న శాశ్వత నిర్మాణ పనులను రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారి వెంబడి ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపట్టి విషయాన్ని గ్రహించిన తహసీల్దారు జి.శ్రీచరణ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఈనెల 5న నిలుపుదల చేయించారు. రెండు రోజుల పాటు మిన్నకుండిన ఆక్రమణదారు తిరిగి శనివారం పనులు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఆర్‌ఐ రామారావు, వీఆర్వో బాషా ఆధ్వర్యంలో పనులు ఆపించారు.

గంజాయి అక్రమ రవాణా నిరోధకానికి తనిఖీలు

రైలులో తనిఖీ చేస్తున్న డీఎస్పీ మొయిన్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణా నిరోధించే క్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు ఈగల్ టీం, రైల్వే, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి శబరి ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల వద్ద అనుమానంగా ఉన్న అన్ని రకాల బ్యాగులను సోదా చేశారు. తనిఖీల్లో చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్, మొదటి, రెండో పట్టణ సీఐలు సుబ్బారావు, నాగభూషణం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చించివేత.. కలకలం

మార్టూరు, న్యూస్‌టుడే: మండలంలోని రాజుగారిపాలెంలో ఓ సామాజిక వర్గానికి చెందిన తెదేపా నాయకుడు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చించివేయడంపై గ్రామంలో ఉత్కంఠ నెలకొంది. మూడురోజుల క్రితం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటనను పురస్కరించుకుని తెదేపా నేత ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీన్ని చింపడంతో గ్రామంలో చర్చనీయాంశమైంది. ఇది ఏవైపు ఉద్రిక్తతకు దారితీస్తుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

గంగవరంలో గంధ మహోత్సవం

పూజలు చేస్తున్న ముస్లింలు

గంగవరం (ఇంకొల్లు), న్యూస్‌టుడే: గంగవరంలోని నౌవుషాహీద్ దర్గా 404వ (ఉరుసు) గంధ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుంచి గంధం ఊరేగింపుగా దర్గా దగ్గరకు చేరుకుంది. రాత్రి 8 గంటలకు బయాన్ నిర్వహించి 9 గంటలకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆరోగ్య, విద్య, ఉద్యోగ, బర్కత్, పెండ్లి, శుభకార్య, సంతాన, వాహనప్రయాణ, విదేశీ రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు తాయెత్తులు అందజేశారు. శనివారం జియారత్ నిర్వహిస్తామని దర్గా ప్రతినిధులు తెలిపారు.

ఏటీఎం కేంద్రంలో చీకట్లు

లోపల చీకటిగా ..

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చిత్రంలో మీరు చూస్తున్న ఏటీఎం కేంద్రం.. మొదటి పట్టణ పోలీసు స్టేషను ఎదురుగా ఉన్న జంజనం కాంప్లెక్స్‌లో ఉంది. గడిచిన వారం రోజులుగా అందులో దీపాలు వెలగడం లేదు. దీంతో నగదు డ్రా చేసే వారు చీకటపడితే చాలు అందులోకి వెళ్లి వెతుక్కోవాల్సిన పరిస్థితి రావడంపై ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు మిషన్లు ఇందులో ఉన్నాయి. దీపాలు వెలగక మహిళలు లోపలికి వెళ్లేందుకు సాహసించడంలేదు. అధికారులు స్పందించి లైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

పట్టపగలే రూ.18 లక్షల విలువైన బంగారం చోరీ

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాసరావు

అమృతలూరు: పట్టపగలే ఇంట్లోని పసిడి మాయమైన ఘటన అమృతలూరులో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాపర్ల మల్లికార్జునరావు మధ్యాహ్నం 2గంటలకు భార్యతో కలిసి బాపట్ల వెళ్లారు. అదే సమయంలో ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు దొడ్డి వాకిలి తలుపు గడియ తీసుకుని లోనికి ప్రవేశించారు. ఇంటిలో బీరువాను తాళాలతో తీసి లోన ఉంచిన 180గ్రా. బంగారాన్ని చోరీ చేశారు. మళ్లీ తాళాలు వేసి వెనుకవైపు నుంచి వెళ్లారు. ఊరి నుంచి సాయంత్రం ఇంటికి వచ్చిన వారు వెనుకవైపు తలుపు చెక్క కింది పడి ఉండడాన్ని చూసి ఆందోళనకు గురయ్యారు. బీరువా తీయగా బంగారం కనిపించలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. బంగారం విలువ రూ.18లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపారు. ఘటనాస్థలిని చుండూరు సీఐ శ్రీనివాసరావు పరిశీలించి వివరాలను సేకరించారు. ఎస్సై రవితేజ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ఫ్లోరోసిస్ వ్యాధితో అప్రమత్తంగా ఉండాలి

నూజండ్ల, న్యూస్‌టుడే: ఫ్లోరోసిస్ వ్యాధి పట్ల వైద్య ఆరోగ్య శాఖ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణాధికారి డాక్టర్ గిరిధర్ అన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధి సర్వేపై నూజండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శాఖ సిబ్బందికి శుక్రవారం నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొన్నారు. భూగర్భ, నదీ జలాలు ఫ్లోరైడ్ కలిగి ఉన్నందున వ్యాపించే అవకాశం ఉందన్నారు. నూజండ్ల మండలంలో వ్యాధి బాధితులు ఎక్కువగా ఉన్నారని,. ఆ మండలంలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉందని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 101, 109, 120 చికెన్ విత్ స్కిన్ - 194 చికెన్ స్కిన్‌లెస్ - 204.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

విద్యార్థినులకు అత్యాధునిక సౌకర్యాలతో వసతిగృహం

కోటేశ్వరరావుకు మనవడితో చెక్కు అందజేయిస్తున్న వెంకటేశ్వర్లు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రెండు వేల మంది విద్యార్థినులకు అత్యాధునిక సౌకర్యాలతో వసతిగృహం నిర్మిస్తున్నామని కమ్మజన సేవా సమితి అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు తెలిపారు. వెంగళాయపాలెంకు చెందిన గోగినేని వెంకటేశ్వర్లు.. కుమారుడు గురుదీపక్, కోడలు ఉదయకృష్ణ, మనవడు, మనవరాలితో కలిసి కృష్ణనగర్ కుందుల రోడ్డులోని కమ్మజన సేవా సమితి విద్యార్థినుల వసతిగృహాన్ని శుక్రవారం సందర్శించారు. గోగినేని చిన్నమ్మ జ్ఞాపకార్థం.. వారు రూ.6 లక్షల విరాళం నూతన వసతిగృహ భవన నిర్మాణానికి అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కును సమితి అధ్యక్షుడు కోటేశ్వరరావుకు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వడ్లమూడి నాగేంద్రం, కోశాధికారి గోరంట్ల పున్నయ్యచౌదరి, సభ్యులు పెద్ది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

పేటేరు(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: రేపల్లె మండలం పేటేరు ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రం వద్ద 25 నుంచి 30 ఏళ్ల యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందాడు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిసరాలు పరిశీలించారు. గొంతు వద్ద గాయం ఉండటంతో ఎవరైనా హత్య చేసి పడేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అతని గురించి ఎటువంటి ఆధారాలు లభ్యంకాలేదని చెబుతున్నారు. మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాల శవాగారానికి తరలించారు. పేటేరు వీఆర్వో నీలా మహేష్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ మల్లికార్జునరావు శుక్రవారం తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

మక్కెనవారిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: మక్కెనవారిపాలెంలో వ్యక్తి అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.పట్టాభిరామయ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఊదరగుడి సురేష్ (42) ఈ నెల 8న బాపట్ల దగ్గరలోని నరసాయపాలెంలో బంధువు చనిపోవడంతో అక్కడికి వెళ్లారు. అదేరోజు సాయంత్రం ఎనిమిది గంటలకు మార్టూరు వచ్చి, ఇంటికి వస్తున్నానని ఫోన్‌లో కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆ తరువాత ఫోన్ స్విచ్ఛాఫ్ అయ్యింది. ఇప్పటి వరకు అతని ఆచూకీ తెలియరాలేదు. భార్య నాగవేణి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

బుల్లెట్ అపహరణపై..

అద్దంకి, న్యూస్‌టుడే: ఉత్తర అద్దంకి దామావారిపాలేనికి చెందిన షేక్ రసూల్ బుల్లెట్ ద్విచక్రవాహనం అపహరణకు గురైంది. ఇంటి ముందు నిలిపిన వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. అద్దంకిలో ఇప్పటి వరకు నాలుగు బుల్లెట్‌లు అపహరణకు గురయ్యాయి.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

SHARES

షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్), ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్/సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్. GNT, Cont: 98854 69566.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

REAL ESTATE

GENERAL

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, అనంతవరం కమర్షియల్ గజం 10,000/-, అమరావతిలో గజం 7000/- మంగళగిరిలో గజం 15000/- Ph: 96035 30555.

FLAT FOR SALE

BRODIPET

Flat for Sale in Brodiepet Flat No 9, 2nd Floor, Rohini Apartments, 2/3 Brodiepet, Guntur - 522004 Car Parking available. Interested parties can contact Mr. Sai Prasad, at 9849136668 for details.

TENALI

తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీధిలో కళ్యం రెసిడెన్సీ నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకంనకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300.

LAND FOR SALE

GENERAL

మెగా ★ అవకాడో ★ఫామ్ ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సారాల వరకు 2,50,000/- హైబిడ్ ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

రాజధాని అమరావతికి 90 Km లోపు వినుకొండలో 1 + 2 బెనిఫిట్స్‌తో రిసార్ట్స్ డెవలప్‌మెంట్స్‌తో చ॥గ॥ 800/- & ఎకరం 38 లక్షలు లోపు కొని లబ్ది పొందండి. Ph: 9390060136.

PLOT FOR SALE

REPALLE

5/10 సెంట్లు స్థలం అమ్మబడును. (45x48) తూర్పు ఫేసింగ్ 18 అ॥ రోడ్డు రేపల్లె రుచులు హోటల్ ప్రక్కన, రేపల్లెపట్నం నుండి పెనుమూడి వెళ్ళే రోడ్డు. 9505885993/ 9393107955.

TENALI

తెనాలి ఐతానగర్ గోలిడొంక రోడ్‌లో CRDA అప్రూడ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు ప్రారంభ ఆఫర్: గజం - 13 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం. జలగం ఇన్‌ఫ్రా డెవలపర్స్ - 96031 53226, 99633 32222.

GENERAL

300 yards North Facing Square Plot containing old tiled house, middle of well developed neighborhood 2nd Line Nehru Nagar Guntur, a furlong from main road. M: 9849466399 Brokers Excuse.

ఇండస్ట్రియల్ హబ్ దొనకొండలో 200 చ.గజాల ప్లాటు 4 లక్షల రూపాయలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించి కొనేవారికి 100 చ.గజాల ప్లాటు పూర్తిగా ఉచితం. 8317528192.

JOBS

Looking for Senior Shift Supervisors, Maintenance Manager, Senior Time Keeper, HR Asst. Manager, Ring Frame Floor Man, Carding Fitter and Carding Floor Man for a Spinning Mill @ Medchal with minimum 10 Yrs. Exp. WhatsApp Resumes ✆ 8187860597.

Urgently required male candidates for collection job in Bajaj Finance guntur on - roles local candidates preferred. Ph: 86889 18789.

Wanted Construction site supervisor having relevant experience to work at CHIRALA area. Send resume to Whats app 80195 35334.

Walk-in Denken Solutions India Pvt ltd Experienced US IT Recruiter's for Guntur Office. (Night Shift only) Minimum 2 years experience is a must. Interviews: 13th & 20th July 9:30 am to 3:30 pm. Gujjanagundla circle, beside D mart, Guntur. 95734 84941.

Wanted B-pharmacy or D-pharmacy candidates to work in a pharmacy in Guntur city. Pci Registration Mandatory. Contact - 63009 75241.

చీరాలలో 157 సం॥ విశ్వాసం కలిగిన కంపెనీతో కొత్త బ్రాంచ్‌లో పనిచేయుటకు మేనేజర్లు, ఫైనాన్షియల్ అడ్వైజర్స్, VRS, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ Loan/ MF/ Tax Cons ఎక్కువ డబ్బు సంపాదించాలనుకునే వారు. Age: 30-65 సం॥. ✆ 93916 41248, 89851 17531.

ఆత్మ విశ్వాసముతో సృజనాత్మక ఆలోచనలతో కుటుంబ వృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే వివాహిత మహిళలకు ఒక సదావకాశం. మార్కెటింగ్ మరియు ఆఫీసు. విద్యార్హత: ఇంటర్‌మీడియట్ ✆ 89198 68927.

ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబాయి (CMPL Area) లో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ ఎక్స్‌టెన్షన్ ట్రైనీ కావలెను (experience / fresher). అర్హత: ఏదైనా డిగ్రీ మరియు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. Interview: గుంటూరు ఆఫీస్. Ph: 92487 24777, 99631 11817.

గుంటూరులోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్, B.Com అర్హత గల Tally అనుభవం గల అకౌంటెంట్స్ కావలెను. ✆ 79892 81127.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: చెరుకుపల్లి: 9618209171, గుంటూరు: 7993856159, బాపట్ల: 9121215168.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో సత్తెనపల్లి & గుంటూరు సిటీ పరిధిలో పనిచేయుటకు యువతి యువకులు మరియు టీమ్ లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు కమీషన్ ఇవ్వబడును. ✆ 98665 61116.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-

3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/-

3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

బంగారు కుటుంబాల జాబితా ప్రదర్శించండి

చెరుకుపల్లి : మండలంలో పీ- 4 అమల్లో భాగంగా 2,043 బంగారు కుటుంబాలను గుర్తించటం జరిగిందని..వీటిలో లోటుపాట్లు ఉంటే సరిచేసి తుది జాబితాను సోమవారం సచివాలయాల్లో ప్రదర్శించాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుబానీ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సరిచేసిన జాబితాకు అనుగుణంగా ప్రతి 10 కుటుంబాలకు ఒక మార్గదర్శకుడిని ఎంపికచేసిన జాబితాను మండల పరిషత్తు కార్యాలయంలో అందించాలని ఆయన ఆదేశించారు.

జనాభా దినోత్సవం

నిజాంపట్నం, న్యూస్‌టుడే : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రదర్శన నిర్వహించారు. వైద్యాధికారి నాగార్జున మాట్లాడుతూ తల్లి కావడానికి సరైన వయస్సుతో పాటు శారీరకంగా, మానసికంగా సరిగా ఉన్నప్పుడే మాత్రమే మంచిదన్నారు. వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె రెండో వార్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. రేపల్లె గురుకుల పాఠశాలను శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. 500 మందికిపైగా బసచేసి చదువుకుంటున్న పాఠశాలలో శుద్ధజల కేంద్రం మరమ్మతులకు గురైతే ఇప్పటి వరకు బాగు చేయించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. బయట నుంచి తీసుకువస్తున్న తాగునీరు చాలక బాలికలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఉన్న గురుకుల బడిని అధికారులు సందర్శించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహిస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? చెరుకుపల్లి నాయీబ్రాహ్మణ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-ఐ సాంబశివరావు, నాయీబ్రాహ్మణ కాలనీ, చెరుకుపల్లి**
✔ సిబ్బందిని పంపి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **-ఈ విజయబాబు, కార్యదర్శి, చెరుకుపల్లి పంచాయతీ** –న్యూస్‌టుడే, చెరుకుపల్లి

? కర్లపాలెం- బాపట్ల వెళ్లే జాతీయ రహదారిలో పాత నందాయపాలెం సమీపంలో చెత్తాచెదారం వేస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతోంది. **- స్థానికులు**
✔ రహదారి పక్కన వేసిన చెత్తాచెదారం తొలగిస్తాం. రహదారి పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, ఎంపీడీవో** –న్యూస్‌టుడే, కర్లపాలెం

? మండలంలోని చందోలు ఎస్టీ కాలనీలో సీసీ రహదారి నిర్మించి సైడు బెర్ములు వేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. **- నాగేంద్రయ్య, చందోలు**
✔ పరిశీలించి అధికారులతో మాట్లాడి బెర్ములు వేసేందుకు చర్యలు తీసుకుంటాం. **-ఎలీషాబాబు, ఎంపీడీవో పీవీపాలెం** – న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

కూలేందుకు సిద్ధమైనా.. కునుకుపాటేనా

ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే

అల్లూరు ఉన్నత పాఠశాల వద్ద శిథిలావస్థలో భవనం

మండలంలోని తీర ప్రాంతమైన అల్లూరు, అలకాపురం, ఖాజీపాలెం, మండేవారిపాలెం, కోమలిలో 40 ఏళ్ల క్రితం విపత్తుల సమయంలో తలదాచుకునేందుకు తుపాను రక్షణ భవనాలు నిర్మించారు. ఈ ప్రాంతాల్లో తపాను, వరదలు ఇతర విపత్తులు ఏటా సంభవిస్తుంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఈ రక్షిత భవనాలు శిథిలావస్థకు చేరి పలు చోట్ల కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. మరికొన్ని చోట్ల పర్యవేక్షణ కరవై పనికిరాని మొక్కలు పెరిగి కిటికీలు, తలుపులు లేకుండా మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి. కొత్త నిర్మాణాలు, మరమ్మతులకు వైకాపా ప్రభుత్వం గత అయిదేళ్లుగా చర్యలు తీసుకోకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షాకాలంలో ప్రకృతి విపత్తులు ముంచుకొస్తే ఇబ్బందులు తప్పవు. శిథిలావస్థలో ఉన్న భవనాలు తొలగించి కొత్తవి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్తవి నిర్మించాలి

కోమలి, అల్లూరు, మండేవారిపాలెంలోని తుపాను రక్షిత భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. వీటిని తొలగించి కొత్త భవనాలు నిర్మించాల్సి ఉంది. అల్లూరు యాదవపాలెంలో భవనానికి మరమ్మతులు చేయాల్సి ఉంది. అల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలోని తుపాను రక్షిత భవనంపై పిచ్చి మొక్కలు పెరిగి కూలేందుకు సిద్ధంగా ఉంది. వీటిని తొలగించి కొత్త భవనాలు నిర్మించాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు అందించినా పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంలోనైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగక ముందే చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అడ్డగోలుగా నిలుపుతున్నారు!

న్యూస్‌టుడే, కొల్లూరు

కొల్లూరు బస్టాప్ వద్ద నిలిపిన వాహనాలు

మండల కేంద్రం కొల్లూరులో ఆటోలను ఎక్కడబడితే అక్కడ అడ్డదిడ్డంగా నిలుపుతుండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కొల్లూరులో వందకు పైగా ఆటోలున్నాయి. ఇవి తెనాలి, వెల్లటూరుతో పాటు గాజుల్లంక, కొత్తూర్లంక తదితర గ్రామాలకు ప్రయాణికులను చేరవేస్తుంటాయి. వీటిని స్థానిక బస్టాండు కూడలితో పాటు సమీపంలోని అంతర్గత రహదారుల్లో నిలిపి ఉంచడం వల్ల రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు వేచి ఉండేందుకు నిర్మించిన బస్‌షెల్టరులోనికి వెళ్లకుండా అడ్డుగా నిలిపేస్తున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఇదే సమస్య. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరు గంటల కొద్దీ సమయం సమీపంలోని దుకాణాల ముందు నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు చోదకులైతే బస్టాపు కూడలిలోని రహదారిపైనే ఆటోలు నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. దీంతో బస్టాపు ముందు ఆగాల్సిన ఆర్టీసీ బస్సులను రహదారి మధ్యలో నిలపాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఫలితంగా తరచూ రద్దీ నెలకొని వాహనాలు నిలిచిపోతున్నాయి. కొల్లూరు కూరగాయల మార్కెట్టు వెనుక రహదారుల్లో కనీసం ద్విచక్ర వాహనం సైతం ప్రవేశించేందుకు వీలులేకుండా ఆటోలు నిలిపేస్తున్నారు. పోలీసులు స్పందించి ఆటోలను నియంత్రించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

ఉపకరణాల పంపిణీ

ఉపకరణాలను అందుకున్న ప్రత్యేక అవసరాల పిల్లలు

అమృతలూరు: అమృతలూరు మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ప్రణీత్ కుమార్ (మూలాలాల్లు)కు వీల్ ఛైర్, రిత్విక్ సూర్య (మూలాల్లు)కు వినికిడి యంత్రం, రక్షణ (ఇంటూరు)కు ట్రైసైకిల్, గోవాడకు చెందిన సాదిక, దానీలకు బ్యాటరీతో పనిచేసే ట్రైసైకిళ్లు ఒక్కొక్కటి చొప్పున అందజేసినట్లు రిసోర్స్ పర్సన్లు రాజు, రామకృష్ణ తెలిపారు.
రేపల్లె అర్బన్: రేపల్లె తెదేపా కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని పది మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లు అందజేశారు. నేతలు అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావు, మేకా రామకృష్ణ, జీవి నాగేశ్వరరావు, ధర్మతేజ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించండి

వేమూరు, న్యూస్‌టుడే: మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసిన కూలీలకు 8వారాల నుంచి వేతనాలు చెల్లించలేదని సీపీఐఎం డివిజన్ కార్యదర్శి బి.అగస్టీన్ తెలిపారు. కూలీలతో కలసి ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకురాలు అనురాధకు వినతి పత్రం అందజేశారు.

పీఏసీఎస్‌ల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే ఆనందబాబు

అన్నదాతలకు పీఏసీఎస్‌లు వెన్నెముకలు

కొల్లూరు, వేమూరు,న్యూస్‌టుడే: అన్నదాతలకు పీఏసీఎస్‌లు వెన్నెముక లాంటివని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. మండలంలోని ఈపూరులో శుక్రవారం జరిగిన ఈపూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షుడు, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం పీఏసీఎస్‌లను నిర్వీర్యం చేసిందని, దీనికి తోడు అనేక అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. శిథిలావస్థకు చేరిన ఈపూరు పీఏసీఎస్ భవనం స్థానంలో నూతన భవన నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అధ్యక్షుడు మేకా దివాకర్, డైరెక్టర్లు దూళిపాళ్ల రామాంజనేయులు, వాసుపల్లి రత్నబాబులతో ప్రమాణం చేయించారు. తెదేపా మాజీ మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
కూటమితో సుపరిపాలన.. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే ఆనందబాబు తెలిపారు. వేమూరు మండలంలోని చదలవాడ, కొల్లూరు మండలంలోని ఈపూరులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నాయకులు ఎం.మురళీకృష్ణ, కె.మధుసుదనప్రసాద్, జి.వెంకటసుబ్బయ్య, వి.రవిప్రసాద్, ధనుంజయరావు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అమ్మిశెట్టి కిశోర్, వరహాపురం సొసైటీ అధ్యక్షుడు నాగకుమార్ పాల్గొన్నారు.

6,316 గృహాలకు కొళాయి కనెక్షన్లు

బాపట్ల, న్యూస్‌టుడే: జల్‌జీవన్ మిషన్ ద్వారా మండలంలో 37 గ్రామాల్లో 6316 గృహాలకు తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పడమర బాపట్లలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.10.22 కోట్లతో చేపడుతున్న పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎనిమిది ఓవర్ హెడ్ ట్యాంకులు, ఏడు వాటర్ సంప్‌లు, 57 కి.మీ. దూరం పైపులైన్లు నిర్మిస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వం జేజేఎం నిధులు దారి మళ్లించి పథకాన్ని నీరుగార్చిందన్నారు. పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, ఏఎంసీ ఛైర్మన్ కర్పూరి శ్రీనివాసరెడ్డి, తెదేపా మండల, పట్టణాధ్యక్షులు ముక్కామల శివ, గొలపల శ్రీనివాసరావు, జేఈ బాషా తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

పేదరిక నిర్మూలనే లక్ష్యం.. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని ఒకటో వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి కరపత్రాలు అందజేశారు. తెదేపా పట్టణాధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నేతలు మందపాటి ఆంద్రేయ, పల్లం సరోజని, చెన్నుపాటి హైమావతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

13న మెగా వైద్య శిబిరం

నగరం, న్యూస్‌టుడే: వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో ఈనెల 13న మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ప్రతినిధి కార్తీక్ చౌదరి శుక్రవారం తెలిపారు. స్థానిక కళాశాలలో ఆయన మాట్లాడుతూ రమేష్ హాస్పిటల్ 37వ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుండె, మెదడు, ఊపిరితిత్తులు, నరములు, జీర్ణకోశ వ్యాధి, కీళ్ల వైద్య నిపుణులతో పాటు స్త్రీ, ప్రసూతి, వైద్య నిపుణులు రోగులను పరీక్షించి మందులు అందిస్తారని తెలిపారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరు విద్యుత్తు ఉప కేంద్రంలో కోపిపర్రు ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు బూతుమల్లి, బలిజేపల్లి, వరహాపురం, జేతేల్లపాలెం గ్రామాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ గోపి తెలిపారు.
నగరం: ఉల్లిపాలెం విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని 33/11కేవీ ఫీడర్ మరమ్మతులు నిర్వహిస్తున్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు బెల్లంవారిపాలెం, కొలగానివారిపాలెం, యేలేటిపాలెం, బెల్లంవారిపాలెం, దూళిపూడి, అద్దంకివారిపాలెం ఆయా గ్రామ శివారు కాలనీలకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నాగుల్ మీరా శుక్రవారం తెలిపారు.
రేపల్లె అర్బన్: విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రేపల్లె గరువు, ఉప్పూడి రోడ్డు, ఇసుకపల్లి, ఉప్పూడి, కారుమూరు, వేజెళ్లవారిలంక, బొబ్బర్లంక, చోడాయపాలెం, కేశవల్లి గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.
గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ): మండల వ్యాప్తంగా నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ డీఈ ఎన్.సురేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.
కొల్లూరు: నిర్వహణ నిమిత్తం మండలంలోని గాజుల్లంక, ఆవులవారిపాలెం, పెసర్లంక, పెదలంకు, చింతల్లంక, ఈపూరులంకలోని నివాసాలకు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వేయనున్నట్లు మండల విద్యుత్తు అధికారి కుర్రా సుధాకర్ బాబు తెలిపారు.
అమృతలూరు: మండలంలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ అప్పారావు తెలిపారు. తెనాలి ఉపవిద్యుత్తు కేంద్రంలో మరమ్మతుల కారణంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 8గం.నుంచి మధ్యాహ్నం 2గం.వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.
బాపట్ల: పట్టణంలో విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయి శ్రీనివాస్ తెలిపారు.

కొల్లూరు మండల తెదేపా కన్వీనర్‌ను నియమించాలి

కొల్లూరు: మండల కన్వీనర్‌గా మైనేని మురళీకృష్ణను కొనసాగించాలని మండలంలోని తెదేపా నాయకులు అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో తెదేపా మండల నాయకుడు నాగళ్ల కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం ఐదు మండలాలు ఉంటే నాలుగు మండలాల కన్వీనర్‌లను నియమించినా కొల్లూరు మండల కన్వీనర్ నియామకాన్ని వాయిదా వేయడం కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తుందన్నారు. దీనికి తెరదించేలా మైనేనిని తిరిగి కన్వీనర్‌గా నియమించాలని కోరారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

బాపట్ల: పట్టణంలోని విజయలక్ష్మీపురం రోటరీ కల్యాణ మండపంలో రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. రోటరీ క్లబ్ బాపట్ల శాఖ నూతన అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శిగా కొత్త ఆంజనేయవరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావులతో జిల్లా గవర్నర్ ఎస్‌వీ రామ్‌ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు.

పర్యవేక్షణ లోపం.. పనులకు శాపం

అసంపూర్తి నిర్మాణం వద్ద పెరిగిన పిచ్చిమొక్కలు

మండలంలోని నడింపల్లి ఎంపీపీ (ఎల్ఈ) పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో కొత్త భవనం ఏర్పాటుకు రూ.44 లక్షలతో పనులు మొదలు పెట్టారు. పిల్లర్లు, కట్టుబడి వరకు పనులు జరిగాయి. ఆ తరువాత దాదాపు ఏడాదిగా పనులు ముందుకు సాగలేదు. గుత్తేదారుకు బిల్లులు రాలేదని నిలిపివేసినట్లు సమాచారం. దీంతో నిర్మాణం వద్ద ముళ్ల చెట్లు, పిచ్చిమొక్కలు భారీగా పెరిగాయి. నిర్మాణ సామగ్రి కూడా పాడైపోతోంది. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. **-నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే**

నీటితడి కష్టాలు

గత ఏడాది ఖరీఫ్‌లో సాగు వెనుకబడటంతో రైతులు రబీ పంటకు ఇబ్బందులు పడ్డారు. అది దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ఖరీఫ్‌లో నారుమడులు జులై మొదటి వారంలో పోద్దామని రైతులు వర్షం మీద ఆధారపడి పోశారు. తీరా సరిపడినంత వర్షం కురవకపోవడం, జలవనరుల శాఖ అధికారులు కాలువలకు నీరు విడుదల చేయకపోవడంతో నారుమడిలో విత్తనాలు కలిపిన రైతులు ట్యాంకర్ నీరు తీసుకువచ్చి తడుపుతున్నారు. పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెంలో రైతు సాంబశివరావు ఇలా ట్యాంకర్‌తో నారుమడి తడుపుతూ 'న్యూస్‌టుడే' కంటపడింది. **-పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే**

పూడిక తీయక..మురుగు పారక

జంపని కొత్త కాలనీలో పూడిక తీయకపోవడంతో ప్రధాన రహదారిలో నాలుగు రోడ్ల కూడలి వద్ద మురుగు నీరు నిలిచిపోయింది. సమస్యను పంచాయతీ అధికారులకు వివరించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు చొరవ తీసుకుని పూడిక తీసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నారు. సమస్యపై ఈవోపీఆర్‌డీ శేఖర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి చర్యలు చేపడతామని సమాధానం ఇచ్చారు. **- వేమూరు, న్యూస్‌టుడే**

ఎట్టకేలకు యాజలి డ్రెయిన్ తవ్వకాలు

ఈనాడు కథనాలకు స్పందన

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : పిట్టలవానిపాలెం, కర్లపాలెం, పొన్నూరు మండలాలోని సుమారు 10 వేల ఎకరాల్లోమురుగుపోయే యాజలి డ్రెయిన్ తవ్వటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదేళ్ల క్రితం తాత్కాలిక పనులు చేసిన రైతులకు కష్టాలు తప్పలేదు. ఐదేళ్ల వైకాపా పాలనలో కనీస మరమ్మతులు చేయకపోవడంతో వరదల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది వేసవిలో 'ఈనాడు'లో వరుసగా కథనాలు వచ్చాయి. తాజాగా జూన్ 26న కూడా కథనం ప్రచురితమవడంతో ఇవ్వటంతో స్పందించిన అధికారులు పూర్తి స్థాయిలో డ్రెయిన్ తవ్వారు. ఆరు కిలోమీటర్ల మేర ఉన్న డ్రెయిన్‌ను రూ.9 లక్షలతో గుర్రపుడెక్క తొలగింపుతో పాటు మట్టిమేటలు తొలగింపు, కోతకు గురైన చోట్ల కట్టలకు మరమ్మతులు చేసినట్లు డీఈ నరేంద్రబాబు తెలిపారు.

ఆది ఆంధ్రా సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం

బాపట్ల, న్యూస్‌టుడే: దగ్గుమల్లివారిపాలెం ఆది ఆంధ్రా సొసైటీ అధ్యక్షుడిగా గుండాల విజయ్ డేవిడ్ రాజు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని ఏవీవీ ఉన్నత పాఠశాలలో సొసైటీ ఎన్నికను ఎన్నికల అధికారి, సహాయ రిజిస్ట్రార్ లలితకుమారి శుక్రవారం నిర్వహించారు. సొసైటీలో మొత్తం 177 మంది సభ్యులు ఉండగా 158 మంది ఎన్నికలో పాల్గొన్నారు. నూతన్య కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బి.వెంకటస్వామి, డైరెక్టర్లుగా బిల్లా ఎడ్విన్‌రాజు, సలగల ఏసమ్మ, కూచిపూడి పరిశుద్ధం, మేకల సత్యానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి నుంచి ఎన్నిక పత్రాలు అందుకున్నారు. విజయ డేవిడ్‌రాజు వరుసగా నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

చెత్త వాహనాలు నిరుపయోగం

బాపట్ల, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ పాలనలో ఓ సంస్థ పురపాలక సంఘానికి ఆరు పారిశుద్ధ్య వాహనాలను సరఫరా చేసింది. ఒక్కో వాహనానికి రూ.60 వేలు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. డ్రైవర్లకు సదరు సంస్థే వేతనాలు చెల్లించాల్సి ఉంది. 2022 నవంబరులో వాహనాలు వచ్చాయి. సరిగ్గా ఆరు నెలలు కూడా పని చేయలేదు. డ్రైవర్లకు వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం చేసింది. 2023 నవంబరు నుంచి వాహనాలు నిలిచిపోయాయి. గుత్తేదారు సంస్థ రుణం చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇటీవల పారిశుద్ధ్య వాహనాలను జప్తు చేసి తీసుకెళ్లారు. కొత్త బస్టాండ్‌లో వాహనాల స్టాండ్‌లో ఉంచారు. ప్రస్తుతం వాహనాలు నిరుపయోగంగా ఉన్నాయి. పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డిని సంప్రదించగా బ్యాంకు అధికారులతో మాట్లాడతామని, వాహనాలు అప్పగిస్తే మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు.

పారిశుద్ధ్య ఆటోలు ఇలా..

బాల వికాస కేంద్రాలు ప్రారంభం

భట్టిప్రోలు: చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే లక్ష్యంతో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ సమకూర్చిన నిధులతో సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అద్దేపల్లి, రామాంజనేయ నగర్ ఎస్టీ కాలనీ, శ్రీ కోదండరామ దేవాలయాల్లో నిర్మించిన బాలవికాస కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు.

స్వచ్ఛమైన తాగునీరందించేందుకు చర్యలు

కర్లపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని పేరలి పంచాయతీ పరిధిలో వారం నుంచి రంగు మారిన తాగునీరు సరఫరా చేస్తున్నారు. అధికారులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారని 'ఈనాడు'లో ఈనెల 11న 'పదే పదే ఆదే సమస్య' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాషా, పంచాయతీ కార్యదర్శి వీరాస్వామిరెడ్డి పేరలి రక్షిత మంచినీటి చెరువును పరిశీలించి ఓవర్‌హెడ్ ట్యాంకును శుభ్రం చేయించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలి

పేటేరు(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: రేపల్లె మండలం పేటేరు శివారు మాంట్‌ఫోర్ట్ ఉన్నత పాఠశాల క్యాబినెట్‌కు ఎంపిక చేసిన విద్యార్థుల ప్రమాణస్వీకారం శుక్రవారం జరిగింది. కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

క్యాబినెట్ ప్రమాణస్వీకారంలో కమిషనర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు

స్త్రీనిధి.. పొదుపు సభ్యుల పెన్నిధి

■ పిల్లల చదువుకు విద్యా రుణం
■ ఆసరాగా నిలవనున్న కూటమి ప్రభుత్వం

ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే

పిట్టలవానిపాలెం మండలంలోని ఓ గ్రామానికి చెందిన స్వయం సహాయక సభ్యురాలికి తన కుమారుడి చదువు నిమిత్తం నగదు అవసరమైంది. స్త్రీనిధి నుంచి రుణం తీసుకుందామనుకున్నా నిబంధనలు నిరాశ మిగిల్చాయి. దీంతో ఆమె వడ్డీ వ్యాపారి వద్ద అధిక వడ్డీకి రుణం తీసుకోవాల్సి వచ్చింది.

☛ ఇదే తరహాలో నిరాశ చెందిన ఎంతో మంది సభ్యులకు కూటమి ప్రభుత్వం ఇప్పుడు వెన్నుదన్నుగా నిలిచింది. స్వయం సహాయక సంఘాల సభ్యుల పిల్లల చదువు నిమిత్తం స్త్రీనిధి ద్వారా విద్యా రుణం మంజూరు చేసేందుకు నిర్ణయించింది. ఇందు కోసం ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించింది. సంఘ సభ్యుల పిల్లల చదువుకు రూ.లక్ష వరకు రుణం అందించేందుకు కార్యాచరణ రూపొందించింది. ప్రతి సంఘానికి గరిష్ఠంగా రూ.5 లక్షల వరకు రుణం మంజూరు చేస్తారు. రుణం తీసుకున్న సభ్యురాలికి బీమా సౌకర్యం కల్పిస్తారు. రుణం పొందిన సంఘ సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ రుణం మాఫీ అవుతుంది. గతంలో 12 శాతం ఉన్న వడ్డీ రేటును 6 శాతానికి తగ్గించింది. నిర్ణీత గడువులోగా రుణం చెల్లించే వారికి అదనపు రాయితీ సైతం వర్తింపజేస్తామని అధికారులు తెలిపారు.

ఖాజీపాలెంలో సంఘ సభ్యులకు సూచనలు ఇస్తున్న మండల సమాఖ్య అధ్యక్షురాలు ఉదయలక్ష్మీ

బాపట్ల నియోజకవర్గంలో..

మండలం	పొదుపు సంఘాలు	సభ్యులు
పిట్టలవానిపాలెం	941	9532
కర్లపాలెం	1401	14724
బాపట్ల	1353	13816
	3695	38,072

సభ్యులకు అవగాహన కల్పిస్తున్నాం

ప్రభుత్వం అందిస్తున్న విద్యా రుణ సదుపాయంపై స్వయం సహాయక సభ్యులకు అవగాహన కల్పిస్తున్నాం. వారి పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడేలా అవసరమైన సభ్యురాలికి రూ.లక్ష వరకు రుణం అందిస్తాం. పొదుపు సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుంటే ఎంతో మేలు. **- చిన్నయ్య, ఏపీఎం, పీవీపాలెం**

KVB Karur Vysya Bank Smart way to bank **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్**
డివిజనల్ ఆఫీస్, విజయవాడ, ఫోన్ : 0866-2485703

సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

దిగువ తెలిపిన అద్దెదారులు దిగువ తెలిపిన బ్రాంచ్‌ల నుండి సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయాన్ని పొందియున్నారు మరియు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారు పదే పదే నోటీసులు వారికి జారీ చేసినప్పటికీ, నిర్ణీత గడువులోగా దానిని పునరుద్ధరించడంలో విఫలమయ్యారు. లాకర్ అద్దె బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, మేము తేది.28.07.2025న సంబంధిత బ్రాంచ్ ప్రాంగణంలో మధ్యాహ్నం 3.00 గం.లకు పేర్కొన్న లాకర్లను తెరిచేందుకు నిర్ణయించినాము.
ఈ పబ్లిక్ నోటీసు అద్దెకు తీసుకున్న అద్దెదారులకు/ లీగల్ వారసులకు కూడా వర్తిస్తుంది. ఇంకా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బ్రేక్ ఓపెనింగ్ తేదీని మార్చే అధికారం ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి కలదు.

వ.నెం.	అద్దెదారు / వారి పేరు	లాకర్ నెంబరు	బకాయి మొత్తం(రూ.లలో)
బుద్దం బ్రాంచ్, బుద్దం గ్రామం, కర్లపాలెం మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆం.ప్ర.-522111			
1	వెంకటరాజు దండు	4851001D007	6.018.00

తేది : 12.07.2025, ప్రదేశం : విజయవాడ అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లి.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking
మారీస్‌పేట బ్రాంచి
14-7-15, లక్ష్మీ విలాస్, ఫెర్టిలైజర్స్ బజారు, మారీస్‌పేట, తెనాలి, గుంటూరు జిల్లా-522001.
ఫోన్ : 08644-230262, 227576, Email: ubin0803588@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మారీస్‌పేట బ్రాంచి, తెనాలి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ది.30-07-2025న ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్ట్యుపల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మారీస్‌పేట బ్రాంచి, తెనాలి వారిచే దిగువ సూచించిన తేదీలలో ఇ-వేలం" ద్వారా ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావతు వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. రిజర్వుధర కంటే తక్కువకు ఆస్తి అమ్మబడదు.

ఇ-వేలం తేది మరియు సమయం : 30-07-2025 ఉ॥12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు

1) ఋణగ్రహీత(లు)/సహపూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) మెసర్స్ సాయి శివాని ట్రేడర్స్ ప్రొప్రైటర్: శ్రీ నల్లా శ్రీనివాసరావు, చిరునామా: డి.నెం.10-49/22, పోతార్లంక గ్రామం, కొల్లూరు మండలం, గుంటూరు జిల్లా-522324, 2) శ్రీమతి నల్లా ...
బకాయి మొత్తం: ది.30-06-2025 నాటికి రూ.49,07,376.93 పై (అక్షరాల ...)
ఆస్తి వివరములు : గుంటూరు జిల్లా, కొల్లూరు మండలం, కొల్లూరు గ్రామం, ...
రిజర్వు ధర: రూ.28,28,000/- ధరావత్తు: రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం: రూ.30,000/-

2) ఋణగ్రహీత(లు)/సహపూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : ...
బకాయి మొత్తం: ది.30-06-2025 నాటికి రూ.54,02,637.09 పై ...
ఆస్తి వివరములు : ...
రిజర్వు ధర: రూ.39,63,000/- ధరావత్తు: రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం: రూ.40,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.co.in/https://baanknet.com ను దర్శించగలరు.
స్థలం: తెనాలి, తేది: 09-07-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? మార్టూరు నేతాజీ కాలనీలో మురుగునీటి పారుదల లోపించి దుర్వాసన వస్తోంది. నీరు నిలిచి, చెత్త పేరుకొని అపరిశుభ్రత నెలకొంది. - **అశోక్‌బాబు, మార్టూరు**

✔ మురుగునీటి పారుదల, చెత్త తొలగింపునకు చర్యలు చేపడతాం. - **శ్రీనివాసరావు, ఈవో** –న్యూస్‌టుడే, మార్టూరు

? యనమదలలోని రహదారి వెంట మురుగుకాల్వలు రూపురేఖలు కోల్పోయి, నీటిపారుదుల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. - **శ్రీనివాసరావు, యనమదల** ✔ కాలువల పరిస్థితిని పరిశీలించి పారిశుద్ధ్యం కల్పనకు చర్యలు చేపడతాం. -**అఖిబ్‌జావెద్, ఎంపీడీవో, యద్దనపూడి** – న్యూస్‌టుడే, యద్దనపూడి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ? గ్రామంలోని మురుగు కాలువల్లో సేకరించిన వ్యర్థాలను నాగుల చెరువు పడమరవైపు ఇడుపులపాడు డొంకలో వేస్తున్నారు. వర్షం కురిస్తే డొంక బురదమయంగా మారుతుంది. వ్యర్థాలు తొలగించాలి. వెంకట్రావు, రైతు 10వ వార్డు ఇంకొల్లు ✔ పంచాయతీ పారిశుధ్య కార్మికులను పంపి, వ్యర్థాలను వేరే చోటకు తరలిస్తాం. - **రామసుబ్బారెడ్డి కార్యదర్శి, ఇంకొల్లు**

మేదరమెట్ల,న్యూస్‌టుడే: ? మేదరమెట్లలో తరచూ తాగునీటి పైపులు లీకవుతున్నాయి. నీరు వృథాగా పోతుంది. సమస్యను పరిష్కరించగలరు. - **సురేష్, మేదరమెట్ల**

✔ గ్రామంలో జల్‌జీవన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ సమస్య వచ్చింది. గుత్తేదారుతో మాట్లాడి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలని సూచిస్తాం. - **లక్ష్మీకాంత్, పంచాయతీ కార్యదర్శి, మేదరమెట్ల**

ఎన్నికల విధులు సమర్థంగా నిర్వర్తించాలి

బల్లికురవ, న్యూస్‌టుడే: బీఎల్వోలు ఎన్నికలు విధులను సమర్థంగా నిర్వర్తించాలని ఎన్నికలు రిటర్నింగ్ అధికారి సీహెచ్. విజయజ్యోతి కుమారి అన్నారు. శుక్రవారం స్థానిక విద్యావనరుల భవనంలో బీఎల్వోలకు ఎన్నికల విధుల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ రవినాయక్ మాట్లాడుతూ బీఎల్వోలు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకంగా పని చేయాలన్నారు. ఎన్నికల డీటీ సుబ్రాహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు, న్యూస్‌టుడే: ఓటు హక్కు కోసం వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు ప్రక్రియ చేపట్టాలని కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి ఎస్.లవన్న అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మండలంలోని పోలింగ్ కేంద్రాల బూత్‌లెవల్ సిబ్బందికి శిక్షణతో పాటు సలహాలు, సూచనలు చేశారు. తహసీల్దార్ జి.నాగరాజు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

వేటపాలెం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లా 2009 బ్యాచ్‌కి చెందిన కానిస్టేబుల్ బిల్లా రమేష్ (44) ఇటీవల ఆకాల మరణం చెందారు. ఆయన కుటుంబానికి ఆ బ్యాచ్ ఉద్యోగులు రూ.1,58,500 ఆర్థిక సాయం అందజేయడానికి ముందుకొచ్చారు. ఈ మొత్తాన్ని చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్ చేతుల మీదుగా రమేష్ అమ్మమ్మ దాసరి సుబ్బులుకు శుక్రవారం దేశాయిపేట పంచాయతీ ప్రసాదుపేటలో ఉన్న ఆమె ఇంటి వద్ద అందజేశారు. సాయంచేసిన తోటి కానిస్టేబుళ్లను డీఎస్పీ అభినందించారు.

సాయం అందజేస్తున్న డీఎస్పీ మొయిన్, పక్కన కానిస్టేబుల్స్

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

పర్చూరు, మార్టూరు, ఇంకొల్లు, న్యూస్‌టుడే

అవి మేజర్ పంచాయతీలు.. మండల కేంద్రాలు.. అక్కడ చూస్తే పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. మురుగు పారుదల లేక ఎక్కడికక్కడ నిలిచి.. దుర్వాసన వెదజల్లుతోంది. గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం కల్పించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో సమస్య నెలకొందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

పర్చూరు వీధుల్లో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. కాలువలను సరైన రీతిలో అనుసంధానం చేయకపోవటంతో పారుదలకు ఆటంకంగా మారింది. బొమ్మలకూడలి సెంటర్‌లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద, పోలీస్‌స్టేషన్, కెనరా బ్యాంకు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద మురుగునీరు సక్రమంగా పారుదలేక దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, రాత్రివేళల్లో బయటకు వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలుపుతున్నారు. మురుగుపారుదల లేని ప్రాంతాల్లో బ్లీచింగ్ కార్యక్రమాలు చేపట్టడం లేదని వాపోతున్నారు.

బొమ్మలకూడలి సమీపంలో..

పర్చూరులో..
- ★ వార్డులు 16
- ★ జనాభా 13,000

ఇంకొల్లులో..
- ★ వార్డులు 20
- ★ జనాభా 20,000

ఇంకొల్లులో ప్రధానంగా మంచినీరు, మురుగునీరు సమస్యలు వేధిస్తున్నాయి. ఇక్కడ వార్డుల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాల సమయంలో లోతట్టు కాలనీలు జలమయమవుతున్నాయి. పారిశుద్ధ్యం లోపించి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. చెరువుల్లోని నీటిని ఫిల్టర్ బెడ్ల ద్వారా శుభ్రపరచకుండా నేరుగా సరఫరా చేస్తుండటంతో ఆ నీటిని ప్రజలు తాగలేక వాటర్‌ప్లాంట్ల వద్ద కొనుగోలు చేసుకుంటున్నారు. ఈ పంచాయతీలోని 3 నుంచి 7 వార్డుల్లోని కాలనీలు వర్షాల సమయంలో మురుగు పారుదల లేక ముంపునకు గురవుతున్నాయి.

10వ వార్డు డీఎన్‌టీ కాలనీ వద్ద పేరుకుపోయిన మురుగు

మార్టూరులోని పలు వీధులతో పాటు శివారు ప్రాంతాల్లో మురుగునీరు పారుదల లేక నిలిచిపోతుంది. దీంతో రోడ్లపైకి చేరి దుర్వాసన వెదజల్లుతోంది. జాతీయ రహదారి సర్వీసు రోడ్డులో సైతం వర్షాల సమయంలో నిలిచిపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శివారు ప్రాంతాలకు సరైన రక్షిత మంచినీటి సరఫరా లేక ప్రజలు మంచినీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. ప్రధాన కూడలిలోని ఎస్‌బీఐ వద్ద చినుకురాలితే రోడ్డు తటాకాన్ని తలపిస్తోంది. ఫలితంగా వాహనచోదకులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంఎల్‌ఏపీ పరిశ్రమ నుంచి క్వార్టర్స్ వరకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాల్సి ఉంది.

మార్టూరులో..
- ★ వార్డులు 20
- ★ జనాభా 28,000

జాతీయ రహదారిపై నీరు

చేపట్టాల్సిన పనులు.. పర్చూరు, మార్టూరు, ఇంకొల్లు పంచాయతీల్లో మురుగునీటి సమస్యను తక్షణం పరిష్కరించేందుకు పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలి. వర్షాకాలం సమీపిస్తుండటంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంది. అధికారులు పారిశుద్ధ్యం మెరుగుదలకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బాల్యవివాహాలు కట్టడి చేయండి

వేటపాలెం, న్యూస్‌టుడే: కుటుంబ నియంత్రణ పాటిస్తూ బాల్య వివాహాలు జరగకుండా చూడాలని పీహెచ్‌సీ వైద్యులు స్వాతి కిరణ్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం సచివాలయం-2 పరిధిలోని హరిజనవాడలో మహిళలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చీరాల పీపీ యూనిట్ డాక్టరు యాకబ్ మాట్లాడుతూ కాన్పు కాన్పునకు ఎడం ఉండేటట్లు జాగ్రత్తలు పాటించాలన్నారు. డాక్టరు సాయి వైష్ణవి, చీరాల సబ్ యూనిట్ అధికారి శేషుబాబు, సూపర్‌వైజరు సుధాకర్, మార్తమ్మ ఉన్నారు.

ఎస్సీలను మోసం చేసిన జగన్

చీరాల, న్యూస్‌టుడే: దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలు రద్దు చేసి జగన్ ఎస్సీలను మోసం చేశారని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారి అభివృద్ధికి చేయూతనిస్తున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం 7వ వార్డులో నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు తరువాత ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. కరపత్రాలు అందజేశారు. పర్యటనలో పలువురు పసుపు టోపీలు పెట్టుకొని సందడి చేశారు. ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, కమిషనర్ రషీద్, అమర్‌నాథ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం బుర్లవారిపాలెంలో కార్యక్రమం నిర్వహించారు.

☆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బారులో ఎమ్మెల్యే కొండయ్య ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 165 రాగా అందులో పింఛన్లు 40, ఇళ్ల స్థలాల కోసం 120, ఇతర సమస్యలపై ఐదు ఉన్నట్లు నేతలు తెలిపారు.

పర్యటనలో భాగంగా చిన్నారులతో ఎమ్మెల్యే కొండయ్య, నేతలు

అన్ని హామీలు అమలుచేస్తాం

యద్దనపూడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను క్రమపద్ధతిన అమలు చేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. యద్దనపూడి మండలం అనంతవరంలో శుక్రవారం రాత్రి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ఆధునిక యంత్ర పరిజ్ఞానాన్ని చేరువచేస్తోందన్నారు. డ్రోన్ల వినియోగానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రం ముందుకు దూసుకుపోతోందని, వైకాపా ఐదేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన విద్యుత్తు సరఫరా కోసం భారీ రాయితీతో సోలార్ పథకాన్ని అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ముందుగా గ్రామంలోని శ్రీ గంగాపార్వతీ సమేత శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట జి.శరశ్చంద్రరావు, వంశీకృష్ణ, నల్లపనేని రంగయ్యచౌదరి ఉన్నారు.

ప్రజలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

16వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలోని 16వ వార్డులో తెదేపా నేతలు 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రచారాన్ని శుక్రవారం ప్రారంభించారు. 16వ వార్డు సమన్వయకర్త/బీసీ సెల్ అధ్యక్షుడు యర్రాకుల రామాంజనేయులు, మాజీ ఎంపీపీ మన్నెం ఏపకొండలు నేతృత్వంలో ఇంటింటికీ పర్యటించి, ఏడాదిగా చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలు అందించారు. గూడా మహాలక్ష్మీరెడ్డి, నరేష్, చెన్నుపల్లి కోటిలింగాచారి, కామినేని శ్రీనాగవల్లి, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పర్చూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేయాలని ఎంపీపీ మేకా ఆనందకుమారి తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వివిధశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. గ్రామాల్లో మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను గుర్తించి వెంటనే కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. తెలిపారు. గత 21 నెలలుగా తమకు గౌరవవేతనం అందటం లేదని పలువురు ఎంపీటీసీలు సమావేశం దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామని ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో కె.సత్యనారాయణ, అధికారులు రమేష్, రమేష్, కిశోర్, రామకృష్ణ, రమేష్, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

నేడు రోటరీ నూతన కమిటీ ప్రమాణం

మార్టూరు, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం 12న స్థానిక సాయినగర్ సమీపంలోని ఆవరణలో నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు జరిగే కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా మాదల సాంబశివరావు, కార్యదర్శిగా చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారిగా గోనుగుంట్ల రవికుమార్‌లు కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రమాణం చేస్తారని వెల్లడించారు.

KVB Karur Vysya Bank — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
డివిజనల్ ఆఫీస్, విజయవాడ, ఫోన్: 0866-2485703
సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

క్ర.సం	అద్దెదారు / వారి పేరు	లాకర్ నెంబరు	బకాయి మొత్తం(రూ.లలో)
	చీరాల బ్రాంచ్, డి.నెం.21-1-190		
1	పూర్ణచంద్రరావు వంగర	1421002B0001	5,664.00

తేదీ : 12.07.2025, ప్రదేశం : విజయవాడ అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల్లో భాగంగా శనివారం సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఆ శాఖ పర్చూరు, కారంచేడు ఏఈలు ఎల్.రమేష్‌నాయక్, జి.రాంబాబు శుక్రవారం తెలిపారు. కారంచేడు మండలంలోని కారంచేడు, కుంకలమర్రు, తిమిడితపాడు, పర్చూరు మండలంలోని మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో గల అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని చెప్పారు.

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు ఉప విద్యుత్తు కేంద్రం పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రామకృష్ణ తెలిపారు. మరమ్మతుల కోసం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉండదన్నారు.

చినగంజాం, న్యూస్‌టుడే: విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ పవన్ తెలిపారు. చినగంజాం, కొత్తగొల్లపాలెం, పెదగంజాం విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో ప్రజలు సహకరించాలని కోరారు.

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలోని సంజీవ్‌నగర్, వీఎన్ఎస్ సినిమా హాలు, ఆర్టీసీ బస్టాండ్, రామా టాకీస్ రోడ్డు, పాత బస్‌స్టాండ్ సెంటర్, ఎస్‌బీఐ పరిసరాలు, పొట్టిశ్రీరాములు బొమ్మ సెంటర్, వాసవీ మాత గుడి, అత్తులూరి బజారు, పుట్టపర్తి సాయిబాబా బజారు, బంగ్లా రోడ్డు, కమాండర్ సినిమా హాలు సెంటర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ ఎ.దావీదు తెలిపారు. కొత్త స్తంభాలు ఏర్పాటు నేపథ్యంలో నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

మేదరమెట్ల: మేదరమెట్లలోని సోమవరప్పాడు, మేదరమెట్ల విద్యుత్తు సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

వేటపాలెం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్లు మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు వేటపాలెం, చినగంజాం మండలాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ పి.శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రోడ్డు ఆక్రమించేస్తున్నారు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రసాద్ థియేటరు ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర నుంచి వేటపాలెం వైపు వరకు డివైడర్ ఏర్పాటు చేశారు. ఒకప్పుడు ఇది లేని సమయంలో తరచూ ప్రమాదాలు జరిగేవి. ప్రస్తుతం రోడ్డు కిరువైపులా ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. రహదారి వెంట దుకాణాలు పెట్టుకున్న వారు కొన్ని చోట్ల తాత్కాలిక పందిళ్లు వేసుకుంటున్నారు. మరికొందరు పక్కా నిర్మాణాలు చేస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదు. దీనికితోడు వ్యాపార ప్రకటనల బోర్డులు రోడ్డుపై పెడుతున్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రసాద్ థియేటరు ఆంజనేయస్వామి ఆలయం దాటిన తరువాత

జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమస్థానం

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ నెల 9న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో రావినూతల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రథమస్థానం లభించింది. మైనంపాడు డైట్ కళాశాలలో లింగ సమానత్వం- గౌరవం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో 10వ తరగతి విద్యార్థిని చీరాల లక్ష్మి, మాదకద్రవ్యాల వినియోగం-నివారణ అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో 10వ తరగతికి చెందిన మేడిద వర్ష ప్రథమ స్థానంలో నిలిచారు. అద్దంకి నియోజకవర్గ స్థాయిలో పిల్లల చదువులో తల్లి పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 9వ తరగతి విద్యార్థి గొట్టిపాటి శశాంక్ మూడో స్థానంలో నిలిచాడు. విద్యార్థులను హెచ్ఎం రాఘవరెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ బుజ్జి, ఉపాధ్యాయులు అభినందించారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు రాఘవరెడ్డి

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-I Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **Chennupalli Kondalu, S/o. Veeraraghavulu, R/o. D.No.39-184, Near Saibaba Temple, Gurakayapalem, Addanki, Bapatla District, Andhra Pradesh,** submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Bapatla District registration, Addanki sub registration, Korisapadu Mandal, Bodduvanipalem Sivaru, Timmanapalem Grama Panchayat and village, Survey No.362, an extent of 100 sq.yards or 83.6 sq.meters of vacant site, bounded by: **East :** Site of Koka Ramanjaneyulu, **West :** Road, **South :** Compound wall of Devarakonda Chandrasekhara Rao, **North :**House of Koka Ramanjaneyulu

Sd/- DANDURI VENKATESWARLU
Advocate & Legal Advisor, AP/793/1988
Shriram Finance Ltd., Ongole

'హామీల అమల్లో సర్కారు విఫలం'

యద్దనపూడి: పాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు గాదె మధుసూదనరెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని తనుబొద్దివారిపాలెంలో 'బాబుష్యూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయటం లేదని ఆరోపించారు. వైకాపా నేతలు, శ్రేణులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

భూమి పూజలో రోటరీ గవర్నర్ రాంప్రసాద్ తదితరులు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో మరుగు దొడ్ల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. బస్‌స్టేషన్ సమీపంలో మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా వీటిని నిర్మిస్తున్నారు. పంచాయతీకి సంబంధించిన స్థలంలో నిర్మించి, నిర్వహణ పంచాయతీకి అప్పగించనున్నారు. రోటరీ 3150 గవర్నర్ రాంప్రసాద్ శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ గుమస్తా వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్తలు రోటరీ ప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

జె.పంగులూరు, న్యూస్‌టుడే: దివ్యాంగ బాలబాలికలు ప్రభుత్వం అందించే ఉపకరణాలను ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఎంఈవో గోగుల వీరాంజనేయులు అకాంక్షించారు. పంగులూరులోని భవిత కేంద్రంలో ప్రభుత్వం సర్వశిక్షా అభయాన్ ద్వారా సమకూర్చిన వీల్‌ఛైర్స్, వినికిడి పరికరాలు తదితర 10 ఉపకరణాలను శుక్రవారం దివ్యాంగ బాలబాలికలకు ఎంఈవో పంపిణీ చేశారు. భాస్కరమూర్తి, లలితకుమారి, సోమేపల్లి శ్రీనివాసరావు, కంకణాల శ్రీనివాసరావు, గుర్రం లక్ష్మీ ప్రసాద్, యోహాన్, అరుణ పాల్గొన్నారు.

చినగంజాం, న్యూస్‌టుడే: దాతల సాయాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా మండల అధ్యక్షుడు పొద వీరయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కావూరి శారద, ఉప సర్పంచి చెరుకూరి రాఘవయ్య అన్నారు. సమాఖ్య భవనంలో ఏపీఎం గద్దె సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 25 మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి పది కిలోల బియ్యాన్ని రాజుబంగారుపాలెం, కావూరివారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఆర్ఎస్‌వీ పోతురాజు, గాదె శ్రీనివాసరెడ్డి సమకూర్చి శుక్రవారం అందజేశారు. వెలుగు శాఖ ద్వారా ఉచితంగా 15 మందికి వినికిడి యంత్రాలు, ఇద్దరికి ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లను అందజేసినట్లు ఏపీఎం తెలిపారు. విశ్రాంతమ్మ, వేణు, శ్రీలక్ష్మి, మాధవి, వెంకటస్వామి పాల్గొన్నారు.

జడ్పీ ఉన్నత పాఠశాలల పరిశీలన

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం, పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలను చీరాల ఉప విద్యాశాఖాధికారి ధర్మవరపు గంగాధర్ శుక్రవారం సందర్శించారు. తరగతి గదులను తనిఖీ చేసి 6, 10వ తరగతి విద్యార్థుల రాత పుస్తకాలు పరిశీలించారు. హెచ్ఎంలు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంఈవో బి.అజయ్‌బాబు పాల్గొన్నారు.

తల్లి పేరుతో మొక్కల పంపిణీ

మొక్కలతో విద్యార్థులు

మైలవరం(అద్దంకి), న్యూస్‌టుడే: తల్లి పేరుతో మొక్కల పంపిణీ మండలంలోని మైలవరం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం ఉదయం జరిగింది. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం పలికింది. 'తల్లి పేరుతో మొక్కలు' అంటూ పాఠశాలలో మొత్తం 102 మొక్కల్ని అటవీశాఖ వారు అందించగా 92 మందికి పంపిణీ చేశారు. మిగిలిన వాటిని సోమవారం అందించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎస్.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వి.రమేష్, ఎం.వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి, వెంకట పద్మావతి తెలిపారు. మొక్క తీసుకున్న విద్యార్థి దాన్ని బతికించాలని, తిరిగి మొక్క పురోగతిని నెలకోమారు వివరించాలని ఉపాధ్యాయులు తెలిపారు.

అంకమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణ

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లులోని పద్మాల అంకమ్మ తల్లిని శుక్రవారం వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు లలితా సహస్ర నామాలతో కుంకుమ పూజలు చేశారు. కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, హరిహర ధార్మిక సేవాసమితి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు.

ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

అద్దంకి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని బంగ్లారోడ్డు వద్ద సీఐటీయూ నాయకులు శుక్రవారం అర్ధనగ్న ప్రదర్శన చేశారు. సీఐటీయూ నేత తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కార్మికులు ఉద్యోగ విరమణ సమయం వరకు పనిచేసినా రూ.15వేలు వేతనమే తీసుకుంటున్నారని తెలిపారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. పి.ఆదాం, తోట వెంకటేశ్వర్లు, పి.జాన్, యు.శామ్యూల్, మారుతి, జాషువా, మార్కు తదితరులు పాల్గొన్నారు.

15న డయల్ యువర్ డీఎం

అద్దంకి, న్యూస్‌టుడే: ఈ నెల 15న అద్దంకి ఏపీఎస్ ఆర్టీసీ డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అద్దంకి డీఎం రామ్మోహనరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 వరకు 9959225697 అనే ఫోన్ నంబరును సంప్రదించాలని కోరారు.

రీ సర్వేలో లోపాలు సరిచేయాలి

బల్లికురవ, న్యూస్‌టుడే: భూములు రీ-సర్వేలోని జాయింటు ఖాతాలను తదితర లోపాలను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ రవినాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీటీలు రవికుమార్, ప్రహర్ష, ఆర్ఐ పోతురాజు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చీరాల బ్రాంచ్-01009, చీరాల, దర్బార్ రోడ్డు, పుటుకూరి బిల్డింగ్, బాపట్ల జిల్లా-523155, ఇ-మెయిల్ : sbi.01009@sbi.co.in

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం నోటీసు.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్ వారిచే లాంఛనాత్మకంగా స్వాధీనత చేసుకోబడి దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఉన్నది. అక్కడ అలానే" "ఏది ఉంటే అది అలానే" ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://www.baanknet.com ద్వారా విక్రయించబడతాయి.

ఆసక్తిగల కొనుగోలుదారు ఏదైనా బ్యాంకు పనిదినములో సంబంధిత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును.

యూనిట్ చిరునామా : M/s. శ్రీ రవి మార్కెటింగ్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీమతి తిరువీధుల ప్రియాంక, భర్త : బాల భాస్కర్, డి.నెం.19-92-98, ఎమ్‌జి హోల్‌సేల్ కాంప్లెక్స్, మహేంద్ర నగర్, గొల్లపూడి, విజయవాడ, కృష్ణా (జిల్లా)-521225. ప్రొప్రయిటర్ చిరునామా : శ్రీమతి తిరువీధుల ప్రియాంక, భర్త : బాల భాస్కర్, ప్రొప్రయిటర్ : M/s శ్రీ రవి మార్కెటింగ్ ఎంటర్‌ప్రైజెస్, డి.నెం.13-9-3, ముత్యాలపేట, 14వ వార్డు, నాజ్ థియేటర్ దగ్గర, పేరాల, చీరాల, బాపట్ల (జిల్లా)-523157. హామీదారుల చిరునామా : 1) శ్రీమతి తిరువీధుల ప్రియాంక, భర్త : బాల భాస్కర్, డి.నెం.13-9-3, ముత్యాలపేట, 14వ వార్డు, నాజ్ థియేటర్ దగ్గర, పేరాల, చీరాల, బాపట్ల (జిల్లా)-523157. 2) శ్రీ తిరువీధుల బాల నాగేంద్ర రవి కుమార్, తండ్రి : సూర్యనారాయణ, డి.నెం.13-9-3, ముత్యాలపేట, 14వ వార్డు, నాజ్ థియేటర్ దగ్గర, పేరాల, చీరాల, బాపట్ల (జిల్లా)-523157.

NPA : EB-MSME-CC A/c No.37774298706, EB-MSME-WCDL A/c No.42127344662, EB-GECL A/c No.40591529510

బకాయి మొత్తం : తేది.27.01.2025 నాటికి రూ.75,83,590/- (అక్షరాల డెబ్బై ఐదు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల తొంభై రూపాయలు మాత్రమే) ప్లస్ తేది.28.01.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీ తిరువీధుల బాల నాగేంద్ర రవి కుమార్, తండ్రి : సూర్యనారాయణ గారికి చెందిన ఆస్తి రిజిష్టర్డ్ పార్టీషన్ దస్తావేజు నెం. 5871/2008, తేది. 16.12.2008 ప్రకారం

ఎ-షెడ్యూల్ ఐటమ్ నెం.1 : పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, చీరాల సబ్-జిల్లా, చీరాల మండలం, చీరాల మున్సిపల్, పేరాల గ్రామం సర్వే నెం.315/10 కు సమానమైన చీరాల టి.ఎస్.నెం. 38, చీరాల పాత మున్సిపల్ వార్డు నెం.3, పాత అసెస్‌మెంట్ నెం.2936, ప్రస్తుత మున్సిపల్ వార్డు నెం.12, డి.నెం.12-3-45, పాత అసెస్‌మెంట్ నెం.17043-18044, కొత్త అసెస్‌మెంట్ నెం. 1032004342 నందు విస్తీర్ణం 1159 చ॥గ॥లులోని స్థలం మరియు ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులతో కమర్షియల్ షాపులు మరియు నివాసయోగ్యమైన భవనం మాత్రమే. హద్దులు : తూర్పు : నాలం రామచంద్ర రావు, భువనగిరి కోట సుబ్బారావు గార్ల ఇంటి స్థలం – 109.00 అ॥లు, దక్షిణం : ఉదత జాలమ్మ గారి ఇంటి స్థలం 10.06 అలు, మరలా తూర్పు : డిట్టో – 13.00 అలు, మరలా దక్షిణం : శీరం ప్రమీల గారి షాప్ గోడ – 27.06 అలు, మరలా తూర్పు : డిట్టో – 26.10 అలు, మరలా దక్షిణం : సర్కార్ బజార్ (రైల్వే స్టేషన్ రోడ్డు) 41.06 అలు, పడమర : మున్సిపల్ రోడ్డు – 142.06 అలు, ఉత్తరం : ఐటమ్ నెం.2 స్వంత స్థలం – 79.00 అ॥లు.

పై హద్దుల యందు విస్తీర్ణం 1159 చగలులోని స్థలం మరియు ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ & మొదటి అంతస్తు ఒక్కొక్క అంతస్తు షాపు విస్తీర్ణం 1577.95 చ॥అ॥లు లేదా 146.65 చ॥మీ॥లు, నివాసయోగ్యమైన భవనం విస్తీర్ణం 1761.20 చ॥అ॥లు లేదా 163.68 చ॥మీ॥లు మరియు రెండవ అంతస్తు భవనం విస్తీర్ణం 206.59 చ॥అ॥లు లేదా 19.20 చ॥మీ॥లు మాత్రమే.

రిజర్వు ధర : రూ.8,70,27,000/- ధరావత్తు : రూ.87,02,700/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-
ఇ-వేలం తేది సమయం: 19.08.2025 ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ల వరకు
(5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

అమ్మకం బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుపబడును. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా M/s PSB Alliance, https://www.baanknet.com వారి వెబ్ పోర్టల్ www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices మరియు హెల్ప్ లైన్ నెం. 8291220220, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: support.baank.net@psballiance.com మరియు ఇ-వేలము నియమ, నిబంధనలు పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరడమైనది.

ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన వివరాలకు చీఫ్ మేనేజర్, మొబైల్: 96183 10034, ఇ-మెయిల్ ఐడి: sbi.01009@sbi.co.in (లేదా) ఫీల్డ్ ఆఫీసర్, మొబైల్ నెం.99669 38883 మరియు ఆథరైజ్డ్ ఏజెన్సీ మొబైల్ నెం.90104 84184 వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

తేదీ : 07.07.2025, ప్రదేశం : చీరాల సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

శ్రీపద్మావతీ అమ్మవారు శుక్రవారం సాయంత్రం తిరుచ్చిపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. - న్యూస్‌టుడే, తిరుచానూరు

భారం అనుకోలేదు.. బంధం వదులుకోలేదు

బంధం, అనుబంధాలు ఇవే చివరి వరకు నిలిచేవి. ఈ చిత్రం చూస్తే అది నిజమేననిపిస్తుంది. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన ఓ వృద్ధుడికి తోడుగా కట్టుకున్న భార్య, తోడబుట్టిన తమ్ముడు ఉండి చికిత్స చేయిస్తున్నారు. ఆరోగ్యం బాగా లేకపోవటంతో రోగికి ఆక్సిజన్ పెట్టారు. ఒక వార్డు నుంచి మరో వార్డుకు స్ట్రెచర్‌ను సిబ్బంది ముందువైపు తీసుకెళ్తుండగా వెనక ఆయన భార్య నెట్టుకుంటూ వస్తూ కనిపించారు. మరోవైపు రోగికి పెట్టిన ఆక్సిజన్ సిలిండర్‌ను అతడి తమ్ముడు భారమైనా వెన్నంటి ఉండి తీసుకెళ్తున్నారు. అందరూ వృద్ధులే అయినా బంధం కోసం ఎంత భారమైనా భరించటానికి సిద్ధం అన్నట్లు ఉన్నారు.

-ఈనాడు, చిత్తూరు

వైద్యసేవ మాటున దోపిడీ

ప్రైవేట్‌గా నగదు వసూళ్లు

■ తిరుపతికి చెందిన ఓ న్యాయవాది విరిగిన ఎముకల శస్త్ర చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కింద చేర్చుకున్నారు. విరిగిన ఎముకను సరి చేసి అవసరమైన ఇంప్లాంట్స్, ఇతర వస్తువులతో పటిష్ఠంగా అమర్చాల్సి ఉంది. అయితే రూ.1.50 లక్షలు చెల్లించి శస్త్ర చికిత్స చేసుకున్నారు. తర్వాత ట్రస్టుకు ఫిర్యాదు చేయడంతో నగదు వసూళ్లపై కలెక్టర్ విచారణ చేపట్టారు.

■ రామచంద్రాపురం మండలానికి చెందిన వ్యక్తి కుడి చేయి స్పందన తగ్గింది. నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించగా ఎన్టీఆర్ వైద్యసేవ పరిధిలో ఓపీ చూశారు. రూ.15 వేలు చెల్లించుకుని యాంజియోగ్రామ్, రక్త పరీక్షలు చేసి మెడనరానికి స్టంట్ వేయాలని చెప్పారు. శస్త్రచికిత్సకు తగినంత డబ్బు ఎన్టీఆర్ వైద్య సేవల కింద మంజూరు చేయరని రూ.50 వేలు పైగా తీసుకున్నారు.

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: అనారోగ్యంతో ఎన్టీఆర్ వైద్య సేవల నెట్‌వర్క్ ఆస్పత్రులను సంప్రదించే పేదలను దోచుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ఉచిత శస్త్ర చికిత్సలకు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నాయి. వైద్యసేవలో అడ్మిట్ పొందాక పరీక్షలకు ఒప్పిస్తారు. సమస్య తీవ్రంగా ఉందని.. ట్రస్టు ఇచ్చే సొమ్ము సరిపోదని, అదనంగా కొంత పెట్టుకుంటే ఆపరేషన్ చేస్తామంటారు. అప్పటికప్పుడు ఇంకెక్కడికో వెళ్లలేక డబ్బు కట్టి ఆపరేషన్ చేయించుకుంటున్నారు. ట్రస్టుకు ఫిర్యాదు చేస్తారని వీడియో, రాత పూర్వక సమ్మతి తీసుకుంటారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఆహారం, ఇళ్లు చేరేందుకు బస్సు ఛార్జీలు అందజేయాలని రోగుల కుటుంబాలకు తెలిసినా.. చెకప్‌లకు వచ్చినప్పుడు పట్టించుకోరని ఫిర్యాదు చేయడం లేదు.

85 ఫిర్యాదులపై విచారణ: ఎన్టీఆర్ వైద్యసేవ కింద చికిత్స పొందిన 240 మంది రోగులు 104, ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా గత మూడు నెలల్లో ఫిర్యాదులు చేశారు. విచారణకు 85 మంది మాత్రమే స్పందించారు. 85 ఫిర్యాదులను ఈ-ఆఫీసు ద్వారా కలెక్టర్‌కు పంపితే వసూళ్లను బట్టి రెండు, మూడింతల జరిమానా విధించారు. పదే పదేగా ఫిర్యాదులు వచ్చే ఆస్పత్రులను సస్పెండ్ చేస్తారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 3,257 శస్త్ర చికిత్సలకు అనుమతులున్నా సుమారు వెయ్యి రకాల సర్జరీలు మాత్రమే జిల్లాలో చేస్తున్నట్లు సమాచారం. రూ.లక్షకు పైబడిన శస్త్ర చికిత్సలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చేయడం లేదు.

ట్రస్టు పరిధిలోని ఆస్పత్రులు

- ప్రైవేట్ - 38
- ప్రభుత్వ జిల్లా ఆస్పత్రులు - 2
- ఏరియా - 2
- పీహెచ్‌సీలు - 57
- సీహెచ్‌సీలు - 10
- తితిదే - 3

ఏడాది చికిత్సలు	శస్త్ర చికిత్సలు, (రూ.కోట్లలో)	ఖర్చు
2023 - 24	33,371	65.0
2024 - 25	21,128	39.68
2025 - 26 (ఇప్పటి వరకు)	4,890	9.30

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎన్టీఆర్ వైద్యసేవ పరిధిలోని శస్త్ర చికిత్సలకు అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. డబ్బులు అడిగితే బాధితులు 104కు డయల్ చేస్తే చర్యలు తీసుకుంటాం. - డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా సమన్వయకర్త, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు

ప్రోత్సాహం.. ముందే సాకారం..!

« తోతాపురి మామిడి రైతుకు ఈ నెలలో డబ్బు ఇవ్వడానికి కసరత్తు
« వివరాలు పునఃపరిశీలన తర్వాత చెల్లింపులు

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: కూటమి ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి కృతనిశ్చయంతో ఉంది. గత నెలలో ధరలు పతనమవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకున్నారు. తోతాపురికి కిలోకు రూ.4 అదనంగా చెల్లిస్తామని ప్రకటించారు. తాజాగా రైతుల బ్యాంకుల ఖాతాల్లో నగదు జమ చేయాలని నిర్ణయించారు. ఈ నెల 9న జరిగిన కేబినెట్ సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని అన్నదాతలకు రూ.260 కోట్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో దాదాపు 5 లక్షల టన్నుల మామిడి దిగుబడి వచ్చింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో రెండేళ్లుగా పరిశ్రమల్లో ఆడించిన గుజ్జు నిల్వలు ఉన్నాయి. సీజన్ ప్రారంభానికి ముందు సుమారు 2 లక్షల టన్నుల సరకు పేరుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం బహుళ జాతి సంస్థలతో సంప్రదింపులు జరిపినా వారు కూడా నిల్వలు తీసుకోవడానికి అంగీకరించలేదు. చివరకు ఎగుమతుల పరంగా సర్కార్ సహకరించడంతో దాదాపు 1.60 లక్షల టన్నులు అమ్ముడుపోయింది.

కలెక్టర్ల చొరవ.. చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు సుమిత్‌కుమార్, వెంకటేశ్వర్.. పారిశ్రామికవేత్తలపై ఒత్తిడి తేవడంతో 90 శాతం కర్మాగారాలు ఉత్పత్తి ప్రారంభించాయి. రైతులకు నష్టం వాటిల్లకూడదని కిలో తోతాపురికి రూ.12 కనీస ధర చెల్లించాలని స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వం రూ.4, కంపెనీలు రూ.8 ఇవ్వాలని ఆదేశించారు.

ఐదేళ్లు ఒక్క పైసా ఇవ్వని వైకాపా .. గతంలోనూ తెదేపా ప్రభుత్వం కిలోకు రూ.2.50 చెల్లించి అన్నదాతలను ఆదుకుంది. ఇప్పుడు కూడా ఎవరూ అడగకుండానే రూ.4 ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఐదేళ్ల వైకాపా హయాంలో రెండుసార్లు ధరలు తగ్గినా అప్పటి సీఎం జగన్ కనీసం ఈ అంశంపై సమీక్షించలేదు. 'పెద్దాయన' ఆదేశాలతో పరిశ్రమలు సిండికేట్ అయినా మందలించిన పాపాన పోలేదు. ఈ నెల 9న బంగారుపాళ్యం మార్కెట్ యార్డుకు వచ్చిన జగన్.. రోడ్ షోగా వచ్చి విలేకరుల సమావేశం నిర్వహించారు. రైతుల వద్దకు వెళ్లి కష్టం తెలుసుకోలేదు.

ఆగస్టులో ఇవ్వాలని అనుకున్నా..

తొలుత ప్రభుత్వం మామిడి సీజన్ ముగిసిన తర్వాత రైతులకు అదనంగా ప్రకటించిన ధర మేరకు డబ్బులు ఇవ్వాలని భావించింది. ఇప్పటివరకు వచ్చిన వివరాలను పునఃపరిశీలించి జులైలోనే సొమ్ములు ఇవ్వనున్నారు. అదే విధంగా పరిశ్రమల యాజమాన్యాలు కూడా త్వరగా నగదు ఇస్తే రైతాంగానికి ఎంతో ఉపశమనం లభిస్తుంది.

డబ్బులు పంపితే.. దోషం పోగొడతాం!

ముక్కంటి భక్తులకు ఎర వేస్తున్న మోసగాళ్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'జాతక దోషాలున్నాయి. డబ్బులు పంపితే దోషపూజలు చేయిస్తాం' అంటూ కొందరు ప్రైవేటు వ్యక్తులు భక్తులను బురిడీ కొట్టించేందుకు యత్నిస్తున్నారు. ప్రధానంగా రాహు, కేతు సర్పదోష నివారణ పూజల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతి సంతరించుకున్న శ్రీకాళహస్తీశ్వరాలయం పేరు చెప్పి ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా ఆలయంలో పనిచేసే అర్చకులకు ఈ తరహా ఫోన్లు రావడం గమనార్హం.

స్థానికేతరులే లక్ష్యం: వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడి క్షేత్రంలో రాహు, కేతు పూజలు చేయించుకునేందుకు వచ్చే యువతే లక్ష్యంగా ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారు. ఉద్యోగం, వివాహం, సంతానం సమస్యలతో ఇక్కడకు వచ్చే భక్తుల ఫోన్ నంబర్లు సేకరించి వాటికి ఫోన్ చేసి డబ్బులు పంపదని, వారి పేరుతో మేమే పూజలు చేయిస్తామని నమ్మించి మోసగిస్తున్నారు. గతంలోనూ ఈ తరహా ఫోన్‌కాల్స్ వచ్చే వారిని ముక్కంటి ఆలయ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టడంతో కొన్నాళ్ల పాటు సద్దుమణిగింది.

చరవాణి నంబర్లు సేకరించి..

ప్రైవేటు లాడ్జీల్లో బస చేసే భక్తుల వివరాలు సేకరించి నెల తర్వాత మోసగాళ్లు వాళ్లకు ఫోన్లు చేసి మభ్యపెడుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూజలే కాకుండా హోమాలు, యాగాలు, శాంతి పూజలంటూ.. రూ.వేలు దోచుకుంటున్నారు. ■ ఇటీవల ముక్కంటి ఆలయ అర్చకుని కుటుంబ సభ్యుడొకరికి ఈ తరహా ఫోన్‌కాల్ రావడంతో వారు అవాక్కయ్యారు. సదరు వ్యక్తి బయట ప్రాంతంలో ఉండటంతో ఇటువంటి కాల్ వచ్చిందని భావిస్తున్నారు. ముక్కంటి భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ అధికారులు పరోక్ష సేవలు నిర్వహిస్తోంది, ప్రైవేటు వ్యక్తుల మోసాలకు గురికావద్దని అధికారులు సూచిస్తున్నారు

వినాయక భక్తులకు సంకట ప్రయాణం

కలెక్టరు గారూ.. రోడ్డు దుస్థితి చూడరూ..!

కాణిపాకం, న్యూస్‌టుడే: సంకటాలు తీర్చే కాణిపాకం వినాయక స్వామిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు రహదారి కష్టాలు వెంటాడుతున్నాయి. తిరుపతి-చిత్తూరు ఆరు వరుసల రహదారి నుంచి చిత్తూరు-బెంగళూరు ప్రధాన రహదారిలోని తిరువణంపల్లె వరకు వెళ్లేలోగా గోతులతో భక్తులకు దేవుడు కన్పిస్తున్నాడు. తిరుపతి, కడప, హైదరాబాద్, శ్రీకాళహస్తితో ప్రధాన నగరాల నుంచి స్వామివారి దర్శనానికి రావడానికి ఉన్న ఒకేఒక రహదారి ఇది. ఆరు వరుసల రహదారి ప్రారంభం నుంచి ఒకట్రెండేళ్ల ఈ రోడ్డుపై ప్రయాణం బాగానే సాగింది. వాహనాల రాకపోకలు పెరగడంతో రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. తిరుపతి నుంచి ఈ రోడ్డు వరకు ప్రయాణం సాఫీగా సాగుతోంది. ఈ రోడ్డు నుంచి ఆలయానికి చేరుకోవడానికి గోతులతో నరకయాతన పడాల్సి వస్తోంది. గుంతల్లో వాహనాలు నడపడంతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. తిరువణంపల్లె రోడ్డు దుస్థితిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి వార్షిక బ్రహ్మోత్సవాలు నాటికైనా బాగు చేయించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

[illegible]-చిత్తూరు ప్రధాన రహదారి తిరువణంపల్లె నుంచి దుస్థితి

సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ పెరిగింది. శుక్రవారం వారాంతం ప్రారంభం కావడంతో భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్ నారాయణగిరి షెడ్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో వేచి ఉన్నారు. వీరికి దాదాపు 16 గంటల్లో, రూ.300 టికెట్ల భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 63,473 మంది దర్శించుకున్నారు. రూ.4.54 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

ఈకేవైసీకి త్వరపడండి..!

13 లోగా దరఖాస్తులకు ఆహ్వానం

పుంగనూరు, న్యూస్‌టుడే: అన్నదాత-సుఖీభవ, పీఎం కిసాన్ యోజన ద్వారా జిల్లాలోని 2,08,272 కుటుంబాలకు సాయం అందనుంది. ఈ మేరకు రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా తుది జాబితా ఖరారైంది. జిల్లాలోని 32 మండలాల్లో 2,08,272 కుటుంబాలు ఈ పథకానికి అర్హత పొందాయి. చిత్తూరు, పలమనేరు, నగరి, పుంగనూరు వ్యవసాయశాఖ సబ్ డివిజన్ల పరిధిలో ఇప్పటికే 2,07,433 మంది ఈకేవైసీ పూర్తికాగా 839 మంది ఈకేవైసీ పెండింగ్‌లో ఉంది. అత్యధికంగా వి.కోట మండలంలో 153 మంది ఈకేవైసీ చేసుకోవాల్సి ఉంది. తొమ్మిది మంది లోపు ఈకేవైసీ చేసుకోవాల్సిన మండలాల్లో ఎస్‌ఆర్ పురం, పెనుమూరు, నింద్ర, జీడీ నెల్లూరు, పెద్దపంజాణి, సదుం, నగరి, రొంపిచెర్ల, చిత్తూరు అర్బన్, గుడిపాల, పూతలపట్టు, సోమల, పాలసముద్రం మండలాలున్నాయి. రైతు సేవా కేంద్రాల్లో ప్రస్తుతం ప్రదర్శించిన జాబితా పేరు లేకపోతే ఈ నెల 13 లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.

అర్హుల జాబితా పరిశీలిస్తున్న రైతులు

జిల్లా వివరాలివా..	
పథకానికి అర్హులు:	2,08,272
ఈకేవైసీ చేసుకున్నవారు:	2,07,433
పెండింగ్‌లో ఉన్నవారు:	839

అర్హు లందరికీ లబ్ధి.. రైతులకు పెట్టుబడి అందించేందుకు కూటమి ప్రభుత్వం అన్నదాత-సుఖీభవ పథకం అర్హులందరికీ అందించనుంది. మీ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించిన జాబితాలో పేరు లేకపోతే ఈ నెల 13 లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నా. పూర్తి చేసుకోవాలి. - **శివకుమార్, సహాయ సంచాలకులు, వ్యవసాయశాఖ, పుంగనూరు**

ప్రసన్న వెంకటేశ్వరుడి పుష్పయాగానికి అంకురార్పణ

వడమాలపేట, న్యూస్‌టుడే: అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి పుష్పయాగానికి శుక్రవారం వైభవంగా అంకురార్పణ జరిగింది. శ్రీవారి సర్వసేనాధిపతి విష్వక్సేనుడు తిరుచ్చిలో ఆసీనుడవ్వగా.. గ్రామంలో తిరిగిన సేనాధిపతి అంకురార్పణకు అవసరమైన పుట్టమట్టి, నవధాన్యాలు తీసుకురాగా వేద పండితులు ఆలయ ఆవరణలో అంకురార్పణ నిర్వహించారు. పుష్పయాగంలో భాగంగా శనివారం ఉదయం 8 -10.30 గంటల మధ్య యాగశాలలో వైదిక కార్యక్రమాలు, 11-12.00 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరుడికి స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం 2.30-5 గంటల మధ్య పుష్పయాగం నిర్వహించనున్నారు. అనంతరం వీధోత్సవం జరగనున్నట్లు ఆలయాధికారి తెలిపారు.

అంకురార్పణలో అర్చకులు

ఆవు నెయ్యి ముసుగులో పామాయిల్, రసాయనాల సరఫరా: సీబీఐ

ఈనాడు, అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి నకిలీ నెయ్యి సరఫరా కేసులో సిట్ తరఫున సీబీఐ స్టాండింగ్ కౌన్సెల్ పీఎస్‌పీ సురేశ్‌కుమార్ హైకోర్టులో శుక్రవారం వాదనలు వినిపించారు. 'ఆవు నెయ్యి సరఫరా చేసే అర్హతలేదని తెలిసినా పోర్జరీ దస్త్రాలతో తితిదే టెండర్లలో పాల్గొన్నారు. పామాయిల్, రసాయనాలతో కలిపి తయారు చేసిన పదార్థాన్ని ఆవు నెయ్యి ముసుగులో తితిదేకు సరఫరా చేశారు. బెయిలిస్తే సాక్షులను ప్రభావితం చేసే ప్రమాదం ఉంది' అని పేర్కొన్నారు.

ఏఆర్ డెయిరీ ఎండీ బెయిల్‌పై ముగిసిన వాదనలు

ఇదే కేసులో బెయిలు మంజూరు చేయాలని కోరుతూ ఏఆర్ డెయిరీ ఎండీ రాజు రాజశేఖరన్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వు చేస్తున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు ప్రకటించారు.

సచివాలయ స్థాయిలోనే బియ్యం కార్డుల సవరణలు

చిత్తూరు(మిట్టూరు): బియ్యం కార్డుల్లో సభ్యుల తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్ తెలిపారు. కార్డుల్లో సభ్యుడి(యూనిట్ల)గా ఉన్న వ్యక్తి ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉంటే వీరిని తొలగించవచ్చన్నారు. ఆ వివరాలు అంతర్జాలంలో పొందుపరచాలన్నారు. లబ్ధిదారులు గ్రామ, వార్డు సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

తిరుమలలో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో అభివృద్ధి పనుల పురోగతిపై విభాగాల వారీగా అధికారులతో అదనపు ఈవో వెంకయ్యచౌదరితో కలిసి తితిదే ఈవో జె.శ్యామలరావు సమీక్షించారు. స్థానిక అన్నమయ్య భవనంలో నిర్వహించిన సమీక్షలో జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ(వర్చువల్‌గా), డీఎఫ్‌వో ఫణికుమార్ నాయుడు, సీఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆక్రమణలో 1,343 ఎకరాల భూములు

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలోని 1,343 ఎకరాల భూములు ఆక్రమణలో ఉన్నట్లు డీఆర్వో మోహన్‌కుమార్ అన్నారు. దేవాలయాల భూముల పరిరక్షణపై శుక్రవారం జిల్లా స్థాయి భూ సంరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో 17,540ల్లో దేవాదాయ శాఖ భూములు ఉన్నాయన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన సమావేశం నాటికి 4,866 ఎకరాల భూములకు 1బి, అడంగల్ వివరాలు ఆలయం పేరిట నమోదైందని, ప్రస్తుతం 5,500 ఎకరాలకు సంబంధించి నమోదు చేశామన్నారు. ఆలయాల భూములను తక్కువ ధరకు వేలంలో లీజుకి ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వీటిని సరైన ధరకు వేలం నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి చిట్టెమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్వో మోహన్‌కుమార్

జిల్లాలో 15,71,402 మంది ఓటర్లు

చిత్తూరు కలెక్టరేట్: ఈ ఏడాది జులై ఒకటి నాటికి జిల్లాలో 15,71,402 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో భాగంగా గత మూడు నెలల్లో 874 మంది మృతుల పేర్లు తొలగించాం. 833 మంది షిఫ్ట్ ఓటర్లను గుర్తించాం. 542 మంది రిపీటెడ్ ఓటర్లను తొలగించాం. జిల్లాలో 10,615 మంది ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేసేందుకు చర్యలు చేపట్టాం' అని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లను ఓటర్లకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెదేపా ప్రతినిధి సురేంద్రకుమార్, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కొత్త ఓటర్లకు ఎపిక్ కార్డులు పంపిణీ చేయాలని భాజపా ప్రతినిధి శ్రీనివాసులు కోరారు. ● జడ్పీ, 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన పనుల్ని త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్.. ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల వీసీలో ఆదేశించారు. డారు. నిధులు మంజూరైనా ప్రారంభంకాని పనుల్ని రద్దు చేయాలని, పూర్తయిన పనుల బిల్లులు అప్‌లోడ్ చేయాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సాగు చేస్తేనే.. యూరియా

⏭ ఏవోలు ప్రతిపాదిస్తేనే సరఫరా
⏭ నియంత్రణకు ప్రభుత్వ కసరత్తు

ప్రత్యేక రైల్వే వ్యాగన్లలో చిత్తూరు చేరిన యూరియా

జిల్లాలో యూరియా నిల్వ (టన్నుల్లో)..

- వంద రైతు సేవా కేంద్రాల్లో: 110
- ప్రైవేటు డీలర్లు: 900
- మార్క్‌ఫెడ్ వద్ద: 1,800
- సహకార సంస్థల్లో: సున్నా
- హోల్‌సేల్ దుకాణాల్లో: సున్నా

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: మోతాదుకు మించి యూరియా వినియోగిస్తున్న నేపథ్యంలో అన్నదాతలు కొరత ఎదుర్కొంటున్నారని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగానే సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరాలో పలు నిబంధనలు అమలుకు శ్రీకారం చుట్టింది.

ఈ ఏడాది ముందస్తు వర్షాలతో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో కూరగాయలు, ఉద్యాన పంటలు.. చిత్తూరు, గంగాధరనెల్లూరు, నగరి, పూతలపట్టు నియోజకవర్గాల్లో వరి, కూరగాయల పంటలతో పాటు పశుగ్రాసం విస్తారంగా సాగవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో 10-15 రోజులుగా యూరియా కొరతతో రైతులు అవస్థలు పడుతున్నారు. చిత్తూరులోనే అందుబాటులో లేదంటే ఇక జిల్లా వ్యాప్తంగా పరిస్థితి చెప్పనవసరం లేదు. ఈ నేపథ్యంలో ప్రైవేటు, హోల్‌సేల్ డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అడ్డుకట్ట వేయాల్సిన వ్యవసాయ శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

ఏవోలు ప్రతిపాదిస్తేనే..

మా మండలంలో పంటలు సాగవుతున్నాయి.. యూరియా అవసరమని మండల వ్యవసాయాధికారులు జిల్లా శాఖకు ప్రతిపాదిస్తేనే సదరు మండలానికి యూరియా సరఫరా చేస్తారు. ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారులు సాగు విస్తీర్ణాన్ని పరిశీలించి నివేదిస్తే ఎలాంటి సమస్య రాదు. అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే ఆ మండల రైతులకు సమస్యలు తప్పవు.

నష్టాలే అధికం..

అవగాహన లోపంతో పరిమితికి మించి నత్రజని ఎరువు వాడుతుండటంతో అన్నదాతలకు పెట్టుబడుల భారం పెంచుతోంది. భూమి ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తోంది. యూరియా అధికంగా వాడకంతో పంట విపరీతంగా పెరగడం, చీడపీడలు సులభంగా సోకడం, దిగుబడులు తగ్గిపోతాయని అధికారులు పేర్కొంటున్నారు.

కొరత రాకుండా చర్యలు..

జిల్లాలో యూరియా కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాం. ఎప్పటికప్పుడు మండల వ్యవసాయాధికారులతో సమీక్షిస్తూ అవసరాలకు అనుగుణంగా నిల్వ చేస్తున్నాం.
- **మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి**

29న ఐసర్‌లో జాతీయ సదస్సు

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి భారతీయ విజ్ఞాన శిక్షణా పరిశోధన సంస్థ (ఐసర్) కెమిస్ట్రీ ఫర్ సస్టైనబులిటీ, టుడే అండ్ టుమారో (సీఎస్‌టీటీ-2025) అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనుంది. ఈ నెల 29, 30న జరిగే సదస్సుకు పెద్దఎత్తున శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారని ఐసర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.భట్టాచార్య తెలిపారు. సదస్సులో గ్రీన్ కెమిస్ట్రీలో ఇటీవల కాలంలో సాధించిన పురోగతిని ప్రదర్శిస్తారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

పౌరసేవల్లో పొదుపు మహిళలు

పట్టణ ప్రాంతాల్లో కామన్ సర్వీసు సెంటర్ల ఏర్పాటు

పుత్తూరులో పొదుపు మహిళకు వేలిముద్ర యంత్రం అందిస్తున్న కమిషనర్ మంజునాథ్‌గౌడ్

కేంద్రాల ఏర్పాటు ఇలా..

ప్రాంతం	లక్ష్యం	ప్రస్తుతం
చిత్తూరు	111	73
నగరి	43	38
పలమనేరు	39	30
పుంగనూరు	37	32
కుప్పం	24	20
పుత్తూరు	46	43

పుత్తూరు, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పుర ప్రజలకు పౌర సేవలందించేందుకు కామన్ సర్వీసు సెంటర్లు (సీఎస్‌సీ) అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే మెప్మా ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు పూర్తి కాగా, పురపాలికలు, నగరపాలికల పర్యవేక్షణలో 'డిజి లక్ష్మి' పేరిట ఏర్పాటు కానున్నాయి. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని పట్టణ ప్రాంతాల్లో 536 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. పొదుపు సంఘాల్లో ఒక్కో సమాఖ్య పరిధిలో ఒక కేంద్రాన్ని కేటాయించారు. ఆయా సమాఖ్య పరిధిలో డిగ్రీ పూర్తిచేసిన వారికి అవకాశం కల్పించారు. పెట్టుబడి సొమ్ము రూ.2 లక్షలు బ్యాంకు రుణం అందిస్తారు. కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, అంతర్జాల సౌకర్యాన్ని సమకూర్చుకోవాలి.

● **సేవలు ఇవీ..** విద్యుత్తు బిల్లులు, పన్నులు, ఎల్‌ఐసీ పాలసీలు, రైతులు బీమా సొమ్ము చెల్లించవచ్చు. కార్మికులు ఈ-శ్రమ్ కార్డులు పొందవచ్చు.

త్వరలో ప్రారంభిస్తాం.. గుర్తించిన ప్రాంతాల్లో త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మహిళలు నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఆదాయం పొందవచ్చు. - రవీంద్ర, పీడీ, మెప్మా

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈ స్టార్ మీ స్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

(c) eenadu

పండ్లకు కవర్.. ఊజీ ఈగ పరార్..!

ఉద్యాన పంటలకు పేరుగాంచిన కుప్పంలో పండ్ల తోటలపై ఊజీ ఈగ దాడిని ఎదుర్కొనేందుకు అన్నదాతలు వినూత్న మార్గాలు ఎంచుకుంటున్నారు. మామిడి కాయలకు రక్షణగా కవర్లను ఏర్పాటు చేసిన విధంగానే.. జామ కాయలకు సైతం కవర్లను ఏర్పాటు చేస్తున్నారు. జామ చెట్లలో పిందెలు ఏర్పడిన వెంటనే కవర్లను ఏర్పాటు చేస్తే దిగుబడి చేతికందే వరకు ఊజీ ఈగల నుంచి పంటను రక్షించుకోవచ్చని రైతులు పేర్కొంటున్నారు. శాంతిపురం మండలం గంగిమ్మనపల్లె వద్ద రైతు గోపాలరావ్ పొలంలో జామ పండ్లకు ఇలా కవర్లను రక్షణగా ఏర్పాటు చేసిన దృశ్యం ఇది. - న్యూస్‌టుడే, శాంతిపురం

పర్యాటకం.. అభివృద్ధి సాకారం

❖ వడమాలపేటలో 12.7 ఎకరాల కేటాయింపు ❖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ నిర్మాణానికి శ్రీకారం

పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పర్యాటక రంగాన్ని పట్టాలెక్కించింది.. గత ఐదేళ్ల వైకాపా పాలనలో పర్యాటక రంగాన్ని నీరుగార్చింది.. జిల్లాలోని నగరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ వైకాపా ప్రజాప్రతినిధి మంత్రిగా పనిచేసినా జిల్లాలోని పర్యాటక రంగానికి ఒరిగింది శూన్యం.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగ అభివృద్ధికి ఒడిఒడిగా అడుగులు పడుతున్నాయి.. దీనిలో భాగంగానే వడమాలపేట మండలం ఎస్వీపురం వద్ద పర్యాటక రంగానికి 12.70 ఎకరాల భూమిని కేటాయించడం గమనార్హం.

అంజేరమ్మ కనుమ వద్ద కేటాయించిన భూమి ఇదే

తిరుపతి జిల్లా వడమాలపేట మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. తిరుపతి-చెన్నై జాతీయ రహదారి పుత్తూరు వద్ద గతంలో తెదేపా హయాంలో పున్నమి రిసార్ట్స్ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్మించి ప్రారంభించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఆ రిసార్ట్స్ ఆదాయ పరంగా అభివృద్ధి చెందింది. 2010లో తిరుపతి-చెన్నై రోడ్డు విస్తరణలో కొంత భాగంగా తొలగించారు. అనంతరం మూసివేశారు. తెదేపా హయాంలో ప్రైవేటుకు లీజుకిచ్చారు. అయినా ఆశించిన స్థాయిలో నడవలేదు. తిరుపతి-చెన్నై మధ్య భక్తులు, పర్యాటకులు సేద తీరేందుకు సౌకర్యవంతమైన హోటళ్లు లేవు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అంజేరమ్మ కనుమ వద్ద ఫైవ్‌స్టార్ రిసార్ట్ ఏర్పాటు చేస్తే అటు భక్తులకు, ఇటు పర్యాటకులకు, వివిధ ప్రాంతాల నుంచి పిల్లలతో వచ్చి గడిపేందుకు అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పర్యాటకశాఖను ఆదేశించడంతో అధికారులు సైతం పరిశీలించారు. ఆపై పర్యాటకశాఖకు భూమి కేటాయించారు.

12.7 ఎకరాల కేటాయింపు.. వడమాలపేట మండలం ఎస్వీపురం సమీపంలో అంజేరమ్మ కనుమ వద్ద సర్వే నంబరు 428/2లో 30సెంట్లు, 428/3లో 12.40 ఎకరాలతో కలిపి 12.70 ఎకరాలు కేటాయించారు. ఈ భూమిని ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ, విజయవాడ పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాజెక్టుకు బదలాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తాజాగా భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చారు.

ప్రైవేటు సంస్థ ద్వారా అభివృద్ధి.. అంజేరమ్మ కనుమ వద్ద ప్రైవేటు సంస్థకు లీజు పద్ధతిన భూమి అప్పగించనుంది. తద్వారా స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు దక్కే అవకాశం ఉంది. త్వరలోనే విధివిధానాలు ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయి.

యువతకు ఉద్యోగావకాశాలు.. అంజేరమ్మ కనుమ వద్ద పర్యాటకశాఖ రిసార్ట్స్ నిర్మించడం వల్ల స్థానికంగా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంది. కూటమి ప్రభుత్వం ఒక్కో రంగాన్ని ఒక్కో ప్రాంతంలో అభివృద్ధికి చర్యలు చేపడుతోంది. ఇది ఎంతో శుభపరిణామం.
- గాలి భానుప్రకాష్, ఎమ్మెల్యే, నగరి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాల అత్యున్నత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జులై 12న), రేపు (ఆదివారం, జులై 13న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

ఈ ఆఫర్‌లో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు
91547 72006
80080 02165
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ప్రపంచానికి దేశం అందించిన వరం యోగా

మాట్లాడుతున్న ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, వేదికపై ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ తదితరులు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తికి యోగ నిత్యజీవితంలో భాగం కావాలి, ప్రపంచానికి గొప్ప వరంగా యోగాను మన దేశం అందించిందని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. నగరంలోని పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో 5వ రాష్ట్ర స్థాయి యోగా పోటీల న్యాయ నిర్ణేతల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం సాగించడానికి యోగా సాధన నిరంతర ప్రక్రియగా ఉండాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విజయవంతంగా జరిగాయన్నారు. ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఎమ్మెల్యే జగన్మోహన్ మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యం, ఆధ్యాత్మిక ప్రశాంతతతో జీవించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, సుడా చైర్మన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నిధులు సక్రమంగా వినియోగించండి

సమీక్షిస్తున్న సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పాఠశాల నిర్వహణ నిధులను సక్రమంగా వాటికే వినియోగించాలని సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్షా కార్యాలయంలో ఆయన విద్యాశాఖ, సమగ్ర శిక్షా అధికారులతో శుక్రవారం సమీక్షించారు. జిల్లాలో చేపడుతున్న పాఠశాలల మరమ్మతులు, అదనపు తరగతులు, ప్రహరీ తదితర నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేసేలా ఇంజినీర్లు ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పీఎంశ్రీ నిధుల ద్వారా చేపడుతున్న కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లు, తాగునీటి కల్పన, వంట గదులు, గ్రంథాలయాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ఆటస్థలాలు, ర్యాంప్‌ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సమీక్షలో డీఈవో వరలక్ష్మి, ఏపీసీ వెంకటరమణ, ఈఈ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

కెమికల్ ప్లాంటు నెలకొల్పొద్దు

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న జేసీ విద్యాధరి

విజయపురం, న్యూస్‌టుడే: మండలంలోని బూచివానత్తం పంచాయతీ అమ్మగుంట గ్రామం, పన్నూరు గ్రామ రెవెన్యూకు సంబంధించి సర్వే నంబరు 46/, 47/1,2,3,4,5 లో గ్రీనరీ ఎకో ఇద నాల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 300 కేఎల్‌డీ గ్రెయిన్ బేస్డ్ డిస్టిలరీ యూనిట్, 09 ఎమ్‌డబ్ల్యూ కో-జనరేషన్ యూనిట్ నెలకొల్పేందుకు శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజల అభిప్రాయాలను జేసీ విద్యాధరి విన్నారు. ఈ ప్లాంటు రూ.300 కోట్లతో.. 200 మంది సిబ్బందితో ఏర్పాటు చేయనున్నారని, పర్యావరణ శాఖ అనుమతులు తీసుకున్నామని, ఒక గూడౌ ప్రయోజనాలను కంపెనీ ప్రతినిధులు వివరించారు. పన్నూరు గ్రామస్థులు మాట్లాడుతూ ఇక్కడ ప్లాంటు పెడితే 100 మీటర్ల దూరంలో పన్నూరు చెరువులోని మత్స్యసంపద దెబ్బతింటుందన్నారు. రెండు వేల మంది రైతులు 440 హెక్టార్లలో వ్యవసాయమే ఆధారంగా బతుకుతున్నామని, మిన్ని ఇక్కడ కాకుండా కోసలనగరంలో నెలకొల్పాలని, తాము పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకం కాదన్నారు. అమ్మగుంట గ్రామస్థులు మాట్లాడుతూ ప్లాంటు వల్ల తమ ఆరోగ్యాలు దెబ్బతింటాయని, గతంలో ఇక్కడ పవర్ ప్లాంటు పెట్టేందుకు చెట్లు నరికేశారన్నారు. తమ పొలాలు దెబ్బతిని సాగుకు పనికిరాకుండా పోయాయని, ప్లాంటు పెడితే ఊరు ఖాళీ చేసి వెళ్లాల్సి వస్తుందన్నారు. మిగిలిన గ్రామాల ప్రజలు సైతం ఈ ప్లాంట్ ఇక్కడ పెట్టొద్దని విన్నవించారు. అందరి అభిప్రాయాలు స్వీకరించామని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జేసీ విద్యాధరి పేర్కొన్నారు. తహసీల్దార్ శిరీష్, ఎంపీడీవో రాజేంద్ర, పర్యావరణ అధికారులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

జనాభా పెరుగుదలతో సమస్యలు

ర్యాలీ ప్రారంభిస్తున్న అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటప్రసాద్

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: చిత్తూరు నగరంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని వైద్య ఆరోగ్యశాఖాధికారులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటప్రసాద్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జనాభా పెరగడంతో వివిధ సమస్యలు వస్తున్నాయని, అందులో ఆర్థిక, ఆరోగ్యం, విద్య, వసతి, తదితరాలు ఉన్నాయన్నారు. మహిళలు కాన్పు అయిన వెంటనే గర్భం దాల్చకుండా కనీసం మూడేళ్ల వ్యవధి పాటించాలని చెప్పారు. అప్పుడే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, ఇది దేశానికి మంచిదన్నారు. ప్రభుత్వాసుపత్రి నుంచి గాంధీ విగ్రహ కూడలి వరకు ర్యాలీగా వెళ్లారు. వైద్యులు అనిల్‌కుమార్, అనూష, గిరి, జిల్లా గణాంకాల అధికారి జార్జి, తదితరులు పాల్గొన్నారు.

శ్రవణం గొప్ప లక్షణం

మాట్లాడుతున్న రాధా మనోహర్ దాస్

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: శ్రవణం గొప్ప లక్షణమని ప్రవచనకర్త రాధా మనోహర్ దాస్ అన్నారు. చిత్తూరు నారాయణి సేవా సమితి ఆధ్వర్యంలో కేపీఆర్ మ్యాన్షన్‌లో ప్రవచన కార్యక్రమం చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ మంచి శ్రోత అయినవారే మంచి వక్త కాగలరని చెప్పారు. మంచి బోధనలు విని అర్థం చేసుకుని ఆచరించినపుడే జీవితంలో మంచిగా ఎదగగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో నగర వాసులు పాల్గొన్నారు.

స్థానికులను విచారిస్తున్న అధికారులు

పరిసరాల శుభ్రతపై కేంద్ర బృందం పర్యటన

సదుం, న్యూస్‌టుడే: సదుం మండలం తాటిగుంటపాళెంలో ఏఎస్‌ఏ టీం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2025 ఆధ్వర్యంలో కేంద్రం బృందం శుక్రవారం పర్యటించారు. బృంద ప్రతినిధి రాజేష్ తాటిగుంటపాళెంలో పర్యటిస్తూ గ్రామంలో పారిశుద్ధ్యం, మురుగు నీటి నిర్వహణ, తడిచెత్త-పొడిచెత్త నిర్వహణ తదితర విషయాలపై గ్రామస్థులను విచారించి సర్వే చేశారు. కార్యక్రమంలో సర్పంచి ఎల్లప్ప, ఎంపీడీవో హరిబాబు, ఎస్‌డబ్ల్యూఎం కన్సల్టెంట్ బాలసుందరం, కార్యదర్శులు పాల్గొన్నారు.

15లోగా జాతీయ పురస్కారాల నామినేషన్‌కు గడువు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జాతీయ పురస్కారాలు-2025 సంవత్సరానికిగాను ఉపాధ్యాయులు ఈ నెల 15లోగా ఫైనల్ నామినేషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డీఈవో వరలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఉపాధ్యాయులు ఆన్‌లైన్ సెల్ఫ్ నామినేషన్స్‌కు ఈ నెల 13న చివరి తేదీ అని, ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఏపీపీగా చంద్రశేఖర్

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: చిత్తూరులోని మొదటి అదనపు జిల్లా కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా ఎం.చంద్రశేఖర్‌ను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. గతంలో ఆయన ఆరేళ్లు ప్రభుత్వ న్యాయవాది (గవర్నమెంట్ ప్లీడర్)గా పనిచేశారు. ఆయన నియామకంపై పలువురు న్యాయవాదులు, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన బీ ఫార్మసీ నాలుగో సంవత్సరం ద్వితీయ సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని పరీక్షల కార్యాలయం అధికారులు తెలిపారు.

ధర్నాలో పారిశుద్ధ్య కార్మికులు

జనాభాకు తగ్గట్టు సిబ్బంది ఉండాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: చిత్తూరు నగర విస్తీర్ణం పెరిగిన దృష్ట్యా.. జనాభాకు తగ్గట్టుగా పారిశుద్ధ్య కార్మికుల్ని నియమించాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట శుక్రవారం చేపట్టిన పుర, నగరపాలక పారిశుద్ధ్య కార్మికుల ధర్నాలో ఆయన మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లింపు, ఔట్ సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయడం, సంక్షేమ పథకాల వర్తింపు, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. నాయకులు చంద్ర, గోపీనాథ్, రమాదేవి, విజయ్‌కుమార్, జయశంకర్, వినాయక, బుల్లెమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని బాధ్యతగా విస్తరించాలి

● ఆగస్టు 15లోగా పెండింగ్ వేతనాలు
● రాయలసీమ ప్రాజెక్టు సమన్వయకర్త చంద్రశేఖర్

మాట్లాడుతున్న రాయలసీమ ప్రాజెక్టు సమన్వయకర్త చంద్రశేఖర్

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: బాధ్యతగా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని ప్రకృతి వ్యవసాయ పథక రాయలసీమ ప్రాజెక్టు సమన్వయకర్త చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక మ్యాంగో భవన్‌లో జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో శుక్రవారం సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అన్ని పంటల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రకృతి వ్యవసాయ అభ్యుదయ రైతులను ఆదర్శంగా తీసుకుని ఇతరులకు వివరించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ ముందుకెళ్లాలన్నారు. జిల్లాలో ఖరీఫ్‌లో ప్రకృతి వ్యవసాయం విస్తరణ లక్ష్యం 51,170 ఎకరాలకు.. ఇప్పటి వరకు 16,785 ఎకరాల్లో సాగైందని దీన్ని వంద శాతం విస్తరించాలన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న 10 నెలల వేతనాన్ని తక్షణమే చెల్లించాలని క్షేత్రస్థాయి సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే నెల 15 లోగా పెండింగ్‌లో ఉన్న 10 నెలల వేతనం, ఈ ఏడాది మే, జూన్ నెలలు కలిపి ఐదు నెలల వేతనాన్ని కలిపి చెల్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ప్రకృతి వ్యవసాయ పథకం జిల్లా సమన్వయకర్త సురేంద్రరెడ్డి, జిల్లా పథక మేనేజరు వాసు, సీఏలు, ఎంసీఆర్‌పీలు పాల్గొన్నారు.

మామిడి రైతుల విషయంలో చర్చకు సిద్ధమా..?

ఎమ్మెల్యే మురళీ మోహన్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: మామిడి రైతుల విషయంలో కూటమి ప్రభుత్వానికి ఉన్న బాధ్యత గురించి చర్చకు సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌కు.. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ సవాల్ విసిరారు. శుక్రవారం ఆయన చిత్తూరులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తన గురించి మాట్లాడే అర్హత సునీల్‌కు లేదని, దళితుడిపై ఉండి ఏనాడైనా దళితుల సమస్యల గురించి మాట్లాడావా అని సునీల్‌ను ప్రశ్నించారు. జగన్ గురించి మాట్లాడకూడదంటున్న ఆయనకు సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత ఏముందన్నారు. వైకాపా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వలేదని చేయి కోసుకుని రాద్ధాంతం చేసి, ఎలా బ్లాక్ మెయిల్ చేశావో ప్రజలందరికీ తెలుసన్నారు. గుజ్జు పరిశ్రమల నుంచి కమీషన్లు తీసుకున్నానని మాట్లాడారని, దమ్ముంటే ఆరోపణలు నిరూపించాలన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

గ్రేడ్-2 జేఎల్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న జేఎల్‌ఎం గ్రేడ్-2 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. సమస్యల సాధన ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్రవారం ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారంలో విద్యుత్తు యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అందరికీ ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నరేష్, వెంకటేష్, బాలకృష్ణ, ముజీబ్, మన్సూర్, జాఫర్, రాజకుమార్, దినకర్, వేణు, ప్రభాకర్, హరి, విజయసారథి పాల్గొన్నారు.



మంచితనానికి మారుపేరుగా నిలిచి,
మా అందరి హృదయాలలో
చెరగని ముద్రవేసుకుని
మీరు దైవసన్నిధికి చేరి 24 సం॥లు
గడిచినను మీ జ్ఞాపకాలు
మరవలేకున్నాము
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

శ్రీ యాపగంటి రెడ్డెన్న
Retd. H.M.
(మరణం: 12-07-2001)

భార్య: ఆర్.ఎన్.సరస్వతమ్మ, రిటైర్డ్ టీచర్
మరియు కుటుంబసభ్యులు

బాలికలను వేధించిన కేసులో మూడేళ్ల జైలు

జైలు శిక్ష పడిన నిందితుడు చంద్రశేఖర్

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: బాలికల వేధింపుల కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం స్థానిక జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి శంకరరావు తీర్పు చెప్పారు. పోక్సో కోర్టు ప్రత్యేక పీపీ మోహనకుమారి కథనం మేరకు.. ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లెకు చెందిన చంద్రశేఖర్(52) జల్సాలకు అలవాటుపడి జులాయిగా తిరిగేవాడు. మదనపల్లెలోని ఓ బాలికల ఉన్నత పాఠశాల వద్దకెళ్లి బాలికలతో అసభ్యకరంగా వ్యవహరించడమే కాక వారిని చూసి మూత్ర విసర్జన చేసేవాడు. దీనిపై హెచ్ఎం 2017 మార్చి 8న అక్కడి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు చంద్రశేఖర్‌పై పోక్సో కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. పూర్వపరాలు పరిశీలించిన పిదప నేరం రుజువు కావడంతో నిందితుడికి మూడేళ్ల జైలు, రూ.5 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ఈ కేసుకు కోర్టు లైజనింగ్ అధికారిగా సాయిసుధాకర్, కోర్టు కానిస్టేబుల్‌గా ఖాదర్‌వలి వ్యవహరించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ✆ 7901626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 29.07.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 29.07.2025, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 28/07/2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

1 ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్. తులసి రాక్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు శ్రీమతి ఎ లావణ్య, భర్త: కె తులసిరాం, సర్వే నెం.41/2a/1, 42/1, చిత్తూరు-గొడుగుచింత రోడ్డు, సంజర్లపల్లి గ్రామం, కలవగుంట పంచాయతీ, పెనుమూరు మండలం, చిత్తూరు జిల్లా-517127. 2. శ్రీమతి. ఎ లావణ్య, భర్త: కె తులసిరాం, డి.నెం.17-171, కుమ్మర వీధి, చిత్తూరు-517001.

బకాయి మొత్తం: రూ.1,62,97,469/- తేది. 30.06.2025 నాటికి + తేది. 01.07.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్ సబ్ జిల్లా, చిత్తూరు జిల్లా పరిషత్, పెనుమూరు మండలం, కలవగుంట గ్రామ పంచాయితీ, సంజర్లపల్లి గ్రామ అకౌంట్స్, (1) ఎస్.నెం 41/2A/1 (పాత నెం. 41/2) నందు మెట్ట ఎ. 1.90 లలో ఎ. 0.33, (2) ఎస్.నెం. 42/1 నందు మెట్ట ఎ. 6.32 లలో ఎ. 1.17 కలిపి మొత్తం విస్తీర్ణం 1.50 ఎకరాలు మెట్ట భూమి. హద్దులు: తూర్పు: పి. వెంకటస్వామి నాయుడు భూమి, పడమర: చిత్తూరు-గొడుగుచింత రోడ్డు, ఉత్తరం: కె తులసీరామ్ భూమి, దక్షిణం: పి. ధనలక్ష్మమ్మ మరియు ఇతరుల భూమి.

రిజర్వు ధర: రూ. 83,27,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 8,32,700/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 11.07.2025, ప్రదేశం: తిరుపతి
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

దుస్తులు ఉతికేందుకు వెళ్లి నీటిలో పడి మహిళ మృతి

చిన్నపాపమ్మ (పాతచిత్రం)

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: దుస్తులు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో జారి పడి మహిళ మృతి చెందిన ఘటన పెద్దపంజాణి మండలం గుండ్లపల్లెలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మణి భార్య చిన్నపాపమ్మ(40) శుక్రవారం గ్రామ సమీపంలోని చెరువులో దుస్తులు ఉతికేందుకు వెళ్లారు. చీకటి పడుతున్నా ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ గట్టుపైన దుస్తులు ఉండటంతో నీటిలో జారిపడి ఉంటుందనే అనుమానంతో నీటిలో గాలించగా మృతదేహం లభ్యమైంది. భర్త మణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడి కేసులో ఒకరి గుర్తింపు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: వైకాపా నేత జగన్ పర్యటనలో స్థానిక మార్కెట్ యార్డులో ఫొటోగ్రాఫర్ శివకుమార్‌పై దాడి కేసులో నిందితుల్లో ఒకరిని వి.కోటకు చెందిన శంకరాచారిగా గుర్తించామని సీఐ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే చిత్తూరుకు చెందిన చక్రి, గంగాధర నెల్లూరుకు చెందిన వినోద్‌కుమార్, మోహన్‌ను గుర్తించామని, కేసు దర్యాప్తులో ఉందని పేర్కొన్నారు.

నిందితుడికి ఆరు నెలల జైలు

రామసముద్రం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతికి కారణమైన నిందితుడికి కింద కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని పై కోర్టు ఆదేశాలిచ్చినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం కేసీపల్లె పంచాయతీ వనగానిపల్లెకు చెందిన రామప్ప తన స్నేహితుడు సయ్యద్‌కౌసర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై మదనపల్లెకు వెళ్తున్నారు. పుంగనూరు మండలం ఏటవాకిలికి చెందిన చెంగారెడ్డి ఆటోను చెంబకూరు నుంచి రామసముద్రానికి అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఓబులనాయునిపల్లె వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ప్రమాదంలో రామప్ప అక్కడికక్కడే మృతి చెందగా సయ్యద్‌కౌసర్ గాయపడ్డాడు. ఈ ఘటన 2012 అక్టోబరులో జరిగింది. అప్పట్లో రామసముద్రం ఠాణాలో కేసు నమోదైంది. నిందితుడిని అరెస్టు చేశారు. 2018 నవంబరులో పుంగనూరు జేఎంఎఫ్‌సీ కోర్టులో జిల్లా న్యాయమూర్తి నిందితుడికి ఆరు నెలల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.2వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీన్ని సవాల్ చేస్తూ నిందితుడు పై కోర్టుకు వెళ్లగా. . మదనపల్లె కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి అదే తీర్పును ఖరారు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	98
రిటైల్	120
లేయర్	112
బ్రాయిలర్	174
బ్రాయిలర్ స్కిన్ లెస్	198
లేయర్ మాంసం	190

EENADU Classifieds

HEALTH & CARE

శ్రీ విష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: Dr. K. కీర్తన గారిచే పురిటి బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24x7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 63035 53359.

REAL ESTATE

FLAT FOR SALE
GENERAL

తిరుపతి లో కరకంబాడి రోడ్డు లోని గెస్ట్ లైన్ డేస్ హోటల్ వెనుక, రాధేశ్యామ్ అపార్ట్ మెంట్ నందు ఫ్లాట్ నెం: 101, 2500 Sft, ఫుల్ ఫర్నిష్డ్, అమ్మకమునకు కలదు. Cont: 9845458960, 9440310989.

తిరుపతిలో మార్గ్ అపార్ట్ మెంట్, H బ్లాక్, D.No: 507 లోని 3BHK అపార్ట్ మెంట్ అమ్మకానికి కలదు. విశాలమైన గదులు, పార్కింగ్, బాల్కాని, 24 గంటల భద్రత కలదు. Cont: 9000890991.

PLOT FOR SALE
GENERAL

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర TCL కంపెనీకి ఎదురుగా ఇంటి నిర్మాణానికి అనువైన అన్ని వసతులతో TUDA అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. ✆ 82470 75857, 94943 92069.

అతి తక్కువ ధరల్లో, 46 సులభ వాయిదాల్లో, తుడా / డిటిసిపి అప్రూవ్డ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు: 91145 61456.

తిరుపతి CITY URBAN లొకేషన్ గల రేణిగుంట యోగానంద ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన, శ్రీనివాస మంగాపురం దాటగానే నారాయణ కాలేజీ ఎదురుగా, C. రామాపురం, తనపల్లి, కమ్మపల్లి మరియు ఏర్పేడు, IIT& IISERలకు సమీపాన KOBAKA వద్ద 3 Star Resortsతో TUDA అప్రూవల్స్ Layouts నందు Open Plots సేల్స్‌కు కలవు. Contact: ✆ 95055 02346.

తిరుపతి airport వెనుక కలనరీ, డెక్కన్ యూనివర్సిటీ, TCL కి అతి చేరువులో కురకాల్వ నందు తుడ ఫైనల్ అప్రోవెల్ ప్లాట్ అంకనం 42,000/- మాత్రమే. Cont: 80997 85333.

COMMERCIAL SPACE FOR SALE
GENERAL

3.50 Lakhs Getting per Month Rental on 15 Nos-2BHK Flats & 30 Bedrooms New Standalone Service / Homestay Apartment for Sale in Tirupati Town, Opp to Taj Hotel, Price : 7.5 Cr : ✆ 83286 57882, 91820 74441, 94401 80840.

LEASE/ RENT
GENERAL

తిరుపతి - బైరాగిపట్టెడ, 1170 sft, గ్రౌండ్ ఫ్లోర్, ఆఫీసెస్/ SPA/ ఏజెన్సీస్/ స్టాకిస్ట్‌లకు అనువుగా ఉంటుంది. Opp: సారా హాస్పిటల్. Cont: ✆ 91002 98051. Available from Oct-2025.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted for primary Teachers (Subject: English, Science & Telugu), depends upon skills, attractive salary, Contact: 77318 09480.

WANTED TEACHERS Reputed School in Renigunta seeking Passionate and Dedicated Teachers for High School (Maths, Physics, Social & P.E.T. Female) Cont: ✆ 79956 57405.

WANTED MARKETING Executives to Promote Olympiad Exams in Schools, Salary: 20K to 30K Qua: Degree + English Fluency. ✆ 94406 53530.

తిరుపతి, MRపల్లి, ధనలక్ష్మీనగర్‌లో D.No: 23-1-102/16 నెంబర్‌లోని బాలాజీ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు కావలెను. జీతం: 16,000/-. ✆ 89776 07644.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమీషన్ Based Agents కావలెను. ✆ 8978066698.

ప్రముఖ, ప్రసిద్ధిగాంచిన కంపెనీలో Team leaders గా చిత్తూరు, తిరుపతి, మదనపల్లిలో పనిచేయుటకు M/F కావలెను. Part/Full Time. Qual: Degree, MBA, MCA etc. Cell: 94403 51657.

తిరుపతి, చిత్తూరు మరియు కడప జిల్లాలో Medical Equipment సేల్స్ చేయుటకు సేల్స్ పర్సన్ (M) కావలెను. జీతం: 20-25K + TA, DA. సంప్ర॥ 83286 75684.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

గజవాహనంపై శ్రీరాముడి విహారం

టి.పుత్తూరులోని శ్రీకోదండ రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీరాముడు గజ వాహనంపై పురవీధుల్లో విహరించారు. సీతారామలక్ష్మణ విగ్రహాలకు తిరుమంజనం, క్షీరాభిషేకం, ఊంజల్ సేవ నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సిద్దేశ్వర రెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, తవణంపల్లె

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణం, గ్రామీణ మండలంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపేయనున్నామని ట్రాన్స్‌కో ఏఈలు జైసాయి, భాస్కర్‌రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం: సమస్య: మురుగు కాలువ జీకేగార్డెన్‌లో నివాసాల మధ్య చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. -స్థానికులు

సమాధానం: చెత్త వ్యర్థాలు వెంటనే తొలగింపజేస్తాం. -లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ

న్యూస్‌టుడే, పుత్తూరు: సమస్య: నారాయణవనం రోడ్డులో పేరుకుపోయిన చెత్తను కుక్కలు చిందరవందర చేయడంతో ద్విచక్ర వాహనదారులు తిప్పలు పడుతున్నారు. -సురేష్, పుత్తూరు

సమాధానం: ఈ రోడ్డులో తరచూ చెత్త తొలగించేలా చూస్తాం. -ప్రియాంక, శానిటరీ ఇన్‌స్పెక్టర్

న్యూస్‌టుడే, బంగారుపాళ్యం: సమస్య: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజనం తయారీ కేంద్రం ఎదుట నీటి కొళాయి పాడై నీరు వృథా అవుతోంది. ఆ ప్రాంతం బురదమయంగా మారుతోంది. -రాఘవ, విద్యార్థి తండ్రి

సమాధానం: నీటి వృథా అరికడతాం. -రాజేంద్ర, హెచ్‌ఎం

న్యూస్‌టుడే, పాలసముద్రం.. సమస్య: గంగమాంబపురం ఆదిఆంధ్రవాడలో ప్రధాన వీధుల్లో చెత్తాచెదారం నిండింది. -గ్రామస్థుడు

సమాధానం: చెత్తకుండీలు ఏర్పాటు చేస్తాం. -జయశంకర్, పంచాయతీ కార్యదర్శి

సూచిక బోర్డుపై తీగల తొలగింపు

మొగిలీశ్వరస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలోని సూచిక బోర్డును చుట్టుముట్టిన తీగల సమస్యపై స్పందించిన పంచాయతీరాజ్ అధికారులు హుటాహుటిన వాటిని తొలగించారు. -న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

ఆగిన నీటి వృథా

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మరుగుదొడ్ల పక్కనున్న నీటి కొళాయిల నుంచి నీటి వృథా సమస్యపై ప్రచురితమైన కథనంపై హెచ్‌ఎం రాజేంద్ర స్పందించారు. పాత కొళాయిలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయించి నీటి వృథా అరికట్టారు. -న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

హామీలన్నీ అమలు చేస్తున్నాం: ఎంపీ

కరపత్రం అందజేస్తున్న ఎంపీ ప్రసాదరావు

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 15, 16, 17, 18వ డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి కర పత్రాలు పంపిణీ చేశారు. సామాజిక పింఛన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ నిర్వహణ, గ్రామాలు, పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మేయర్ అముద, మాజీ ఎమ్మెల్యే రాజసింహులు, ఉప మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, బాలాజీ, కార్పొరేటర్లు పాల్గొన్నారు. తవణంపల్లె: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో దశాబ్దాల నాటి సమస్యలను పరిష్కరించిందని ఎన్‌ఆర్‌ఐ ప్రవీణ్ తెలిపారు. ఎ.గొల్లపల్లెలో ఆయన ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచారు. ఎ.గొల్లపల్లి ఎస్సీ కాలనీలో 40 సంవత్సరాలుగా ఇంటి పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వడం, ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించామన్నారు. తెదేపా నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

తవణంపల్లె: ఎ.గొల్లపల్లి గ్రామస్థులతో ఎన్‌ఆర్‌ఐ ప్రవీణ్

ఈ తుప్పు వదిలేదెన్నడో..?

- నగరంలో లీకేజీలతో నిత్యం నీటి వృథా
- మరమ్మతుల్లో నిలువెత్తు నిర్లక్ష్యం

ఎంజీఆర్ వీధి సమీప పైప్‌లైన్ నుంచి వృథాగా పోతున్న నీరు(పాత చిత్రం)

చిత్తూరు నగరంలోని నివాసాలకు నగరపాలక సంస్థ పైప్‌లైన్ల ద్వారా సరఫరా చేస్తున్న నీళ్లు మధ్యలోనే నేల పాలవుతున్నాయి.. కొద్దోగొప్పో బోర్ల నుంచి పైప్‌లైన్ల ద్వారా వివిధ ప్రాంతాలకు అందిస్తున్న నీరు నగరపాలక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వృథా అవుతోంది.. ఫలితంగా ప్రతి రోజు వందల లీటర్ల నీరు వృథా అవుతోంది.. దశాబ్దాల క్రితం వేసిన ఇనుప పైప్‌లైన్ల ద్వారా నీరు అందిస్తుండగా ప్రస్తుతం అవి తుప్పు పట్టి రంధ్రాలు పడి నీరు పోతోంది.
న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

నగర జనాభా: 2.20 లక్షలు.
కుటుంబాలు: 48,547
పైప్‌లైన్లు: 80 కిమీ
బోర్లు: 420

చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్ల పరిధిలో వివిధ ప్రాంతాల్లో బోర్లు, ఎన్టీఆర్ జలాశయం ద్వారా ప్రతిరోజు నీటిని నగర ప్రజలకు పైప్‌లైన్ల ద్వారా నగరపాలక సంస్థ సరఫరా చేస్తోంది. ప్రధాన పైప్‌లైన్ల నుంచి నగరంలో 17 వేల ఇళ్లకు నీటి కనెక్షన్ల ద్వారా నీరు సరఫరా అవుతోంది. ఇందుకు నగరంలో పైప్‌లైన్లు ఏర్పాటు చేశారు. అయితే నీటిని ఇళ్లకు సరఫరా చేస్తున్న పైప్ లైన్లు, వాల్వ్‌ల నుంచి లీకులు ఎక్కువగా ఉన్నాయి. పైప్‌లైన్లు తుప్పు పట్టి పగిలిపోవడం, కొత్తగా ఏర్పాటు చేసే సక్రమంగా బిగించకపోవడం తదితర కారణాలతో నీటి లీకేజీ చోటుచేసుకుంటోంది. దీంతో పగలూ రాత్రీ తేడా లేకుండా గంటల తరబడి పైప్‌లైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న సందర్భాల్లో ఇలా నీరు నేలపాలవుతోంది.

లక్ష్మీనగర్‌కాలనీలో లీకేజీ కారణంగా రోడ్డుపై నిలిచిన నీరు

పలుచోట్ల ఇలా..

నగరంలో 365 వీధులు ఉన్నాయి. ఎక్కడో ఒకచోట పైప్‌లైన్లు దెబ్బతిని నీరు వృథా అవుతోంది. ఇళ్లకు నీటి కనెక్షన్లు ఏర్పాటు చేసే సందర్భాల్లోనూ తప్పిదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాన పైప్‌లైన్ నుంచి ఇళ్లకు సరఫరా చేయడానికి ఒక అంగుళం పరిమాణం కలిగిన గొట్టాలను మురుగునీటి కాలువల నుంచి ఏర్పాటు చేశారు. ఇవి దెబ్బతింటే మురుగునీరు నేరుగా పైపుల్లోకి వెళ్లి నీరు కలుషితమవుతుంది. లోతట్టు ప్రాంతాల్లో వర్షాకాలంలో ఈ ఘటనలు తరచూ చోటుచేసుకున్నాయి. వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు ఇప్పటివరకు చేపట్టలేదు.

మరమ్మతు చేయిస్తాం.. నగరంలో పైప్‌లైన్ల నుంచి నీటి లీకులు అరికట్టడానికి చర్యలు చేపడతాం. దెబ్బతిన్న పాత పైప్‌లైన్లు గుర్తించి వాటికి మరమ్మతులు చేసి నీరు వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. -రమణ, డీఈఈ, నగరపాలక సంస్థ

భక్తిశ్రద్ధలతో మండలాభిషేక పూజలు

యాగశాలలో హోమాలు చేస్తున్న అర్చకులు

పెనుమూరు, న్యూస్‌టుడే: కలిగిరి కొండపై వెలసిన తితిదే ఆధీనంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం మండలాభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. నూతన ఆలయ కుంభాభిషేకం నిర్వహించి 41 రోజులు పూర్తయిన సందర్భంగా స్వామివారికి ఈ పూజలు చేపట్టారు. అర్చకులు వాసుదేవాచార్యులు, కృష్ణ ఆధ్వర్యంలో వివిధ హోమాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా అంకురార్పణ జరిగింది. తితిదే డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

విజయలక్ష్మి అలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వాసవీ మహిళా మండలి సభ్యులు

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో తొమ్మిది శుక్రవారాలు అష్ట లక్ష్మీదేవి పూజా కార్యక్రమంలో భాగంగా ఆరో శుక్రవారం అమ్మవారు శ్రీవిజయలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయంలోని మూలవిరాట్‌కు వడి బాల అలంకరణ చేశారు. సాయంత్రం శ్రీ విజయలక్ష్మి అలంకరణ ఆకట్టుకుంది. శ్రీ వాసవీ మహిళా మండలి సభ్యులు.. కన్యకా పరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు, పారాయణం చేశారు. అర్చన ఉభయ ప్రదానం చేశారు. సులోచన, చక్రిక, సౌమ్య, సౌజన్య, ఖ్యాతి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగంతో మానవాళికి ముప్పు

స్వాధీనం చేసుకున్న కవర్లతో డీఎస్పీ అజీజ్, కమిషనర్ కృష్ణారెడ్డి

నగరి, న్యూస్‌టుడే: నిషేధిత ప్లాస్టిక్ వాడకం మానవాళికి, మూగజీవులకు ప్రాణాంతకమని డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ పేర్కొన్నారు. పట్టణంలో శుక్రవారం అవగాహన ర్యాలీ సహా ప్లాస్టిక్ కవర్లు విక్రయించే దుకాణాలపై ఆకస్మికంగా దాడులు నిర్వహించి వంద కిలోల కవర్లు స్వాధీనం చేసుకుని రూ.8 వేలు జరిమానా విధించారు. కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల విక్రయం, వినియోగం నిషేధమని, దీన్ని అంచెలంచలుగా అమలుచేసి ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ విక్రమ్, ఆర్వో తారకరామ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, ఆర్.ఐ.ఇంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీకేబాబుతో విశ్వకర్మ సంఘం నాయకులు

సొంత భవనం నిర్మించాలి

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతి అందజేస్తున్న మహేష్

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలో బీసీ బాలుర హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మహేష్ డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను విద్యార్థులతో కలిసి శుక్రవారం వినతి అందజేశారు. ఈ హాస్టల్‌ను 2010లో అద్దె భవనంలో ప్రారంభించారని, అప్పటి నుంచి నేటివరకు అద్దె భవనంలోనే ఉందని, ప్రైవేటు భవనం కావడంతో అరకొర వసతులతో నెట్టుకొస్తున్నారన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో దాము, ఉమేష్, వినయ్, మహేష్, బాలు, కిరణ్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కొత్తగా ఎన్నికైన విశ్వకర్మ(కార్పెంటర్ల) సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే, తెదేపా నాయకులు సీకేబాబును కలిశారు. శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు విన్నవించారు. కూటమి ప్రభుత్వం కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సీకేబాబు చెప్పారు. ఎమ్మెల్యేతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు.

ఇలా వదిలేస్తే ఎలా..?

గతంలో విద్యుత్తు కోతల నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించే సమయంలో ఇబ్బందులు ఉన్నాయని తహసీల్దార్ కార్యాలయాలకు రూ.లక్షలు ఖర్చు చేసి జనరేటర్లు ఏర్పాటు చేశారు. అవి ప్రస్తుతం ఆ కార్యాలయంలో నిరుపయోగంగా పడిఉన్నాయి. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నూతన మున్సిపాలిటీకి దారి కోసం కార్యాలయం పక్కన ఉన్న జనరేటర్‌ను తొలగించి పక్కన పడేశారు. దీంతో అది వానకు తడిసి, ఎండకు ఎండుతోంది. -న్యూస్‌టుడే, పుత్తూరు

అసలే మలుపు.. ఆపై ప్రమాదకర బావి

197. రామాపురం నుంచి గొల్లపల్లె మార్గంలో ప్రమాదకరంగా ఉన్న బావితో ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. అసలే అక్కడ మలుపు, ఆపై లోతైన బావి ఉంది. నిత్యం ఈ మార్గంలో పాఠశాలల బస్సులు, ప్రయాణికులు తిరుగుతుంటారు. వాహన చోదకులు ఆదమరిస్తే ఘోర ప్రమాదం జరిగే అవకాశముంది. దీన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ బావిని పూడ్చివేయడమో లేదా ప్రమాదం జరగకుండా రక్షణ గోడనైనా నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుడిపాల

భారతీయ వైద్యంలో హోమియోకు ప్రత్యేక స్థానం

విద్యార్థినులకు ట్రోఫీ అందజేస్తున్న ప్రిన్సిపల్ శరవణన్, రవిప్రభు, ప్రజ్ఞ నయన్

పుత్తూరు, న్యూస్‌టుడే: భారతీయ వైద్యంలో హోమియోకు ప్రత్యేక స్థానం ఉందని ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు పేర్కొన్నారు. పరమేశ్వరమంగళం లోని కేకేసీ హోమియో వైద్యకళాశాలలో హోమియో ఎక్స్‌ప్లోరికా-2కే25 కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ హోమియో వైద్యం చాలా రోగాలకు అద్భుతమైన ఫలితాలు ఇస్తోందన్నారు. పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. సినీ నటి ప్రజ్ఞ నయన్ విద్యార్థులను అలరించారు. కళాశాల ఛైర్మన్ కుప్పయ్యశెట్టి, వైస్ ఛైర్మన్లు నరసింహారావు, రవిశేఖర్, ప్రిన్సిపల్ శరవణన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫొటో జర్నలిస్టుకు సంఘీభావ ర్యాలీ

చిత్తూరు నగరం: బంగారుపాళ్యంలో జగన్ పర్యటన సందర్భంగా వైకాపా మూకల దాడిలో గాయపడిన ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టు శివకుమార్‌కు సంఘీభావంగా చిత్తూరు ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లు సంఘీభావం తెలియజేశారు. స్థానిక గాంధీ విగ్రహ కూడలిలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న శివకుమార్‌ను పరామర్శించారు.

గాంధీ విగ్రహ కూడలిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఆదర్శ పాఠశాలకు విద్యాసామగ్రి వితరణ

విజయపురం, న్యూస్‌టుడే: శ్రీహరిపురం ఆదర్శ పాఠశాలకు విశ్రాంత ఉపాధ్యాయులు ఎరుకలయ్య, లలితమ్మ దంపతులు కుర్చీలను వితరణగా ప్రధానోపాధ్యాయులు వెంకమరాజుకు శుక్రవారం అందజేశారు. పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఎంఈవో హరిప్రసాద్ వర్మ కోరారు. దాతలను విద్యా కమిటీ సభ్యులు సత్కరించారు. విశ్రాంత ఎంఈవో జయదేవరాజు, విద్యాకమిటీ ఛైర్మన్ చిన్న పాపయ్య తదితరులు పాల్గొన్నారు. **పెనుమూరు, న్యూస్‌టుడే:** పులికల్లు పంచాయతీ చెర్లోపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామపెద్ద, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎం.గోపాల్‌నాయుడు విద్యా సామగ్రి వితరణగా అందించారు. ఎంఈవోలు రాజేంద్రన్, భాస్కర్‌నాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు రుద్రయ్యనాయుడు, ఉపాధ్యాయులు ధనంజయ రెడ్డి, గ్రామస్థులు నరసింహులు నాయుడు పాల్గొన్నారు.

నేడు జీడీనెల్లూరులో అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: జీడీనెల్లూరులో శనివారం మంత్రులు గొట్టిపాటి రవి, రాంప్రసాద్‌రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలిసి ఎమ్మెల్యే థామస్ పర్యటించనున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు స్వామిదాస్ శుక్రవారం తెలిపారు. అన్న క్యాంటీన్‌కు భూమిపూజ, నెల్లేపల్లెలో సీసీ రోడ్డు ప్రారంభం, సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం, చిన్నమిట్టపల్లెలో సీసీరోడ్డు ప్రారంభోత్సవాలు ఉంటాయని ఆయన వివరించారు.

నేడు గణిత ఫోరం సదస్సు

చిత్తూరు గ్రామీణ: జిల్లా గణిత సదస్సు శనివారం బృందావన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఏపీ గణిత ఫోరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమనాయుడు, వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గణిత ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్‌పై శిక్షణతోపాటు అవధాని అరుణశివప్రసాద్‌ను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు.

అటవీశాఖ అభ్యంతరాలు పరిష్కరించండి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కుమార్

యాదమరి, న్యూస్‌టుడే: సిద్ధారెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని జనావాసాలు, వ్యవసాయ భూములపై గత 60-70 సంవత్సరాల నుంచి గ్రామస్థులకు రెవెన్యూశాఖ పట్టాలు ఇచ్చిందని, అయితే ఇప్పుడు అటవీశాఖ అధికారులు ఆ భూములు అటవీశాఖవని, ఎలాంటి కార్యకలాపాలు చేపట్టరాదని అభ్యంతరం చెబుతున్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుమార్ శుక్రవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి త్వరితగతిన ఈ సమస్యకు పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారని కుమార్ విలేకరులకు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వెంకటేష్, మహేష్, ప్రభాకర్, ఇమ్మానుయేల్, సెల్వరాజ్ ఉన్నారు.

ప్రోత్సహిస్తున్నారు..

- పండ్ల తోటల పెంపకానికి చేయూత
- ఉచితంగా మొక్కలు, ఎరువుల పంపిణీ

వడమాలపేటలో మామిడి సాగు

న్యూస్‌టుడే, వడమాలపేట

మెట్ట ప్రాంతంలో పండ్ల మొక్కలు పెంపకానికి కూటమి ప్రభుత్వం సన్నకారు రైతులను ప్రోత్సహిస్తోంది.. అయిదెకరాల లోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓసీ రైతులకు నూరు శాతం ఉచితంగా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా పలు రకాల పండ్ల మొక్కలు నాటించడానికి నిధులు మంజూరు చేస్తారు.. మూడేళ్ల పాటు వాటి పోషణకు ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇస్తారు. . తొలకరిలో నాటితే వర్షాలకు చక్కగా ఎదుగుతాయి.. రైతులు తమకు నచ్చిన మేలైన రకాల పండ్ల మొక్కలను నర్సరీ నుంచి తెచ్చుకుంటే సరిపోతుంది.. ఇందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేస్తారు.

పండ్ల రకం	ఎకరానికి మొత్తం(రూ.లలో)
మామిడి	1,09950
జామ	1,46971
నిమ్మ	1,46,311
సపోట	95,584
దానిమ్మ	2,16,417
కొబ్బరి	99,183
ఆయిల్‌పామ్	55,770
యాపిల్ బేర్	1,26,189
డ్రాగన్ ఫ్రూట్	2,00,714 (అర ఎకరానికి)
మునగ	27,515 (0.25)
మల్లె	55,124 (0.25)
గులాబీ	62,355 (0.25)

570 ఎకరాల్లో నాటించాలని..

నగరి నియోజకవర్గంలో 570 ఎకరాలు ఈ ఖరీఫ్‌లో పండ్ల మొక్కలు నాటించాలని ఉపాధి హామీ పథకం అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే 30 ఎకరాల్లో మొక్కలు నాటించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సొంత భూమి నీటి వసతి ఉన్న సన్నకారు రైతులు ఉపాధి సిబ్బందిని సంప్రదిస్తే ప్రభుత్వం ద్వారా ఉచితంగా మొక్కలు అందజేస్తారు.

అంతా ఉచితంగా..

మండలంలో వందెకరాల్లో పండ్ల మొక్కలు నాటించాలనేది లక్ష్యం. ఇప్పటికే పలుచోట్ల వీటిని నాటేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు పూర్తి ఉచితంగా పండ్ల మొక్కల పెంపకానికి నగదు అందజేస్తాం. రైతులు వారికి నచ్చిన నర్సరీ నుంచి మొక్కలు తెచ్చుకోవచ్చు. దరఖాస్తు చేయగానే ప్రతిపాదనలు పంపి అనుమతులు తీసుకుంటాం. మెట్ట ప్రాంత రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. -హంసవేణి, ఏపీవో, వడమాలపేట

సమస్యలు పరిష్కరిస్తాం

పుత్తూరు, న్యూస్‌టుడే: పరమేశ్వరమంగళం ఎంపీటీసీ సభ్యుడు శ్రీజ భర్త తెదేపా నాయకుడు బాలాజీనాయుడు, ప్రవీణ్ తదితరులు శుక్రవారం చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలిశారు. ఆపై ఆయన్ను వారు సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు.

మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

గుంజ నాటి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీద్రౌపదీ దేవి సమేత శ్రీధర్మరాజుల ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చలువ పందిర్ల కోసం గుంజ నాటారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి మహాభారత హరికథా గానం ప్రారంభమవుతుందన్నారు. ఆగస్టు 1 నుంచి 10 వరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా విశేష కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

జనాభా పెరుగుదలతో పేదరికం

ఐరాల: ర్యాలీలో విద్యార్థులు, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది

ఐరాల, న్యూస్‌టుడే: దేశంలో జనాభా పెరిగితే పేదరికం వేధిస్తుందని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి రెడ్డెప్ప తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులు, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పురవీధుల్లో శుక్రవారం ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ అధికారి విజయ్, ఆరోగ్యశాఖ సీహెచ్ ఆదిలక్ష్మి, సూపర్‌వైజర్ చిన్నమ్మ, హెల్త్ అసిస్టెంట్ మునిరత్నం పాల్గొన్నారు.

పుత్తూరు: జనాభా పెరుగుదలను సమస్యగా చూడరాదని, మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటే అధిక జనాభా దేశాభివృద్ధికి ఉపయోగపడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి పేర్కొన్నారు. కళాశాల ఆర్థికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అధ్యాపకులు నరసింహులు, వరలక్ష్మి, బాబురావు, సుజన, సావిత్రి, విద్యార్థులు పాల్గొన్నారు. **చిత్తూరు గ్రామీణ:** తుమ్మింద జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంజీవి మాట్లాడుతూ యువత, వృద్ధుల నిష్పత్తి సమానంగా ఉండటమే దేశ ప్రగతికి నిదర్శనమన్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు వసంతలక్ష్మి, కాళప్ప, లలిత, అమర్‌నాథ్, శంకర్, జయమణి, జ్ఞానదీపం, రమాదేవి, ఈశ్వరి పాల్గొన్నారు.

వార్షికోత్సవ శుభాకాంక్షలు
మంగళం గ్రామ పంచాయతీ - విజయపురం మండలం
విజయపురం మండలం, మంగళం గ్రామ పంచాయతీ
నేడు వార్షికోత్సవ సందర్భంగా పంచాయతీ ప్రజలకు,
వార్డు సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మా శుభాకాంక్షలు.



శ్రీమతి వి.శాంతి యుగంధర్‌రాజు, సర్పంచ్
మంగళం గ్రామ పంచాయతీ, విజయపురం మండలం

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

శాకంబరి అలంకారంలో కన్యకాపరమేశ్వరి

బైరెడ్డిపల్లె: స్థానిక శ్రీవాసవి కన్యకాపర మేశ్వరి ఆలయంలో శుక్రవారం శాకంబరి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. వివిధ రకాల కూరగాయలతో శాకాంబరిగా అలంకరించి అర్చనలు, పూజలు జరిపారు.

వర్షాలు కురవాలని పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కీలతొరడి గ్రామస్థులు శుక్ర వారం స్థానిక శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్థులు భక్తులకు అన్న దానం ఏర్పాటు చేశారు.

13న ఉచిత నేత్ర శిబిరం.. బైరెడ్డిపల్లె: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 13న మిషన్ ఫర్ విజన్ ట్రస్టు సహకా రంతో చెన్నై శంకర్ నేత్రాలయ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వ హించనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు, న్యూస్‌టుడే: సమస్య: నక్కబండ భారత్‌న గర్‌లో రోడ్లపై మురుగు పారుతోంది. **- మంజునాథ్**

సమాధానం: చర్యలు తీసుకుంటాం. **- మునివెంకటప్ప, శానిటరీ ఇన్‌స్పెక్టరు**

సమస్య: పురపాలక పరిధిలోని వనమలదిన్నె రోడ్డులో కాలువ నుంచి మురుగు పొంగుతోంది. రోడ్లపైకి రాక ముందే నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. **- రహంతుల్లా, వనలమదిన్నె రోడ్డు**

సమాధానం: ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా మురుగు నిల్వకుండా చర్యలు తీసుకుంటాం. **- మహేష్, డీఈఈ, పుంగనూరు పురపాలిక**

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని దొరణా లచెంగన్న వీధిలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. **- సేతుపతి, పలమనేరు**

సమాధానం: కాలువలు శుభ్రం చేయడానికి చర్యలు తీసుకుంటాం. **- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**

శాంతిపురం, న్యూస్‌టుడే: సమస్య: ఎంకేపురం పంచా యతీ కేంద్రంలోని పలు వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. **- కలాయి ప్రకాష్, స్థానికుడు**

సమాధానం: దీపాలు ఏర్పాటు చేస్తాం. **- కార్యదర్శి**

సోమల, న్యూస్‌టుడే: సమస్య: సోమల బస్టాండులో నాలుగు రోడ్ల కూడలితో పాటు, సదుం మార్గంలో వీధి దీపాలు నిత్యం వెలుగుతున్నాయి. **- స్థానికులు**

సమాధానం: నిత్యం వెలుగుతున్న దీపాలకు మరమ్మతు చేస్తాం. **- లక్ష్మీదేవి, ఈవోపీఆర్డీ**

కాలువలు శుభ్రం

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని తాలూకాకచ్చేరి వీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువలు అధ్వానంగా ఉండటంతో సమస్యపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. అధికారులు ఆ మేరకు స్పందించారు.

సమస్యకు తాత్కాలిక చర్యలు

పుంగనూరు, పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీకి తాత్కాలికంగా నెట్‌ను ఏర్పాటు చేశారు. ఈ నెల 4న 'ఈనాడు'లో ప్రహరీ పున్నిర్మించరూ.. శీర్షికతో చిత్ర వార్త ప్రచురితమైంది. దీంతో కళాశాల యాజమాన్యం స్పందించి ప్లాస్టిక్ నెట్‌తో తాత్కాలికంగా అడ్డుకట్ట వేశారు.

మామిడి రైతులకు అండగా ప్రభుత్వం

సమావేశంలో పీఎస్ మునిరత్నం, అధికారులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉద్యానవన అధికారి మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన మామిడి రైతులను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందనే అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో తోతాపురి రకానికి సంబంధించి నెలకొన్న ధరల అనిశ్చితి పరిస్థితి దృష్ట్యా.. రైతులకు నష్టం రాకుండా ఉండేందుకు ప్రభుత్వం కిలోకు రూ.4లు చొప్పున మద్దతు ధర చెల్లించేందుకు సిద్ధమైందన్నారు. గుజ్జు పరిశ్రమలకు, మండీలకు, ర్యాంపుల వద్ద నియమించిన అధికారులకు వారి పాసుపుస్తకం, ఆధార్, బ్యాంకు బుక్ జిరాక్స్‌ను ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తిత్తిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్, ఏడీ పల్లవి, ఉద్యానవన అధికారి డింపు ప్రియా తదితరులు పాల్గొన్నారు.

ధరలున్నా.. సాగు లేదన్నా..!

✦ పట్టు ఉత్పత్తికి మొగ్గు చూపని రైతులు

పలమనేరులో మల్బరీ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

పలమనేరు, న్యూస్‌టుడే: కొంతకాలంగా పట్టుగూళ్ల ధరలు ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు మల్బరీ సాగుకు అనాసక్తత వ్యక్తం చేశారు. పలమనేరు పట్టుగూళ్ల మార్కెట్‌లో ఇప్పుడు పట్టు గూళ్లు కిలో రూ.640 ఉండగా.. ఇక్కడి కంటే కర్ణాటకలోని రామ్‌నగర్ మార్కెట్‌లో రూ.50 ఎక్కువనే ఉంది. ప్రస్తుతం ధరలు ఉన్నా. . పట్టు రైతులు సాగుకు ముందుకు రాకపోవడం గమనార్హం.

ప్రభుత్వ లెక్కల ప్రకారం పలమనేరు నియోజకవర్గ పరిధిలో 17,500 ఎకరాల్లో మల్బరీ విస్తీర్ణం ఉంది. వైకాపా ప్రభుత్వంలో రైతులకు రావాల్సిన రాయితీలు రాకపోవడంతో మల్బరీ సాగు విస్తీర్ణం తగ్గిపోవడానికి కారణమైంది. ఎస్సీ, ఎస్టీలకు ఎకరాకు 90 శాతం, ఇతరులకు రూ.75 శాతం సబ్సిడీ ఇవ్వాల్సి ఉండగా.. ఆ మొత్తం రైతులకు ఇవ్వలేదు. దాంతో అప్పులు చేసి మరీ రైతులు మల్బరీ సాగు చేశారు. ఒకానొక సమయంలో ధరలు లేక తీవ్రంగా నష్టపోయారు.

ఒక్క రూపాయి విడుదల కాలేదు..

ఎకరా విస్తీర్ణంలో మల్బరీ సాగు చేయడానికి యూనిట్‌కు రూ.30 వేలు కాగా... అందులో కేటగిరీ వారీగా రాయితీ ఉంటుంది. వైకాపా ప్రభుత్వం ఇందుకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. 2019-2021 వరకు మల్బరీ సాగు చేసిన రైతులకు మొత్తం రూ.2.81 కోట్లు బకాయిలు రావాల్సి ఉంది. దీంతో ఆ తర్వాత మల్బరీ నాటాలనుకునే రైతులు వెనకడుగు వేస్తున్నారు. ఫలితంగా నియోజకవర్గంలో 2021 నుంచి మల్బరీ విస్తీర్ణం పెరగలేదు.

గత ప్రభుత్వ విధానమే కారణం

జిల్లా వ్యాప్తంగా మల్బరీ విస్తీర్ణం పెరగకపోవడానికి గత ప్రభుత్వం పెట్టిన బకాయిలే కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టుగూళ్ల ధరలు పెరిగాయనే ఆశ ఉన్నా... రైతులు మల్బరీ సాగు చేయడానికి పెట్టుబడులు చేతిలో లేక సాగుకు విరామం పలుకుతున్నారు. ఈ విషయమై పలమనేరు పట్టు పరిశ్రమ అధికారిణి సరోజను సంప్రదించగా... మల్బరీ సాగు విస్తీర్ణం పెంచడానికి అన్ని విధాల కృషి చేస్తాం. రైతులకు రావాల్సిన బకాయిలను విడుదల చేస్తామన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: 33/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా కుప్పం, గుడుపల్లె మండలాల పరిధిలోని గ్రామాలు, పట్టణ పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కో ఎండీ సోమశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు అంతరాయం ఉండనున్నట్లు చెప్పారు.

పలమనేరులో.. పలమనేరు, న్యూస్‌టుడే: విద్యుత్తు సబ్ డివిజన్ పరిధిలోని పలమనేరు రూరల్, అర్బన్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని సబ్ డివిజన్ అధికారి జీవన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పుంగనూరులో.. పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో శనివారం ఉదయం 6 నుంచి 10 వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాసులు తెలిపారు.

కూటమితోనే సుపరిపాలన

కరపత్రాలు అందజేస్తున్న గౌనివారి శ్రీనివాసులు, నాయకులు

శాంతిపురం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనను అందిస్తోందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు రాజేంద్ర, నాగరాజు పేర్కొన్నారు. అనికెర, రేగడదిన్నేపల్లె, కెనమాకులపల్లె, సొన్నేగానిపల్లె తదితర పంచాయతీల్లో శుక్రవారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటా అందజేశారు. నాయకులు నాగరాజు, రమేష్, కేశవులు, మునిరత్నం పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా పట్టణానికి చెందిన ఎన్.గణేశ్, సీఎస్ రాజారెడ్డిలను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు డా.శరణ్‌కుమార్, డా.ప్రభాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఎన్.గణేశ్

సీఎస్ రాజారెడ్డి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కుప్పం గ్రామీణ: నడుమూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న డీఆర్వో సమీర్

రామకుప్పం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కుప్పం అటవీ శాఖ రేంజర్ జయశంకర్ పేర్కొన్నారు. జిల్లా ఫారెస్టు అధికారి భరణి ఆదేశాల మేరకు శుక్రవారం ననియాల అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉన్న నర్సరీ నుంచి రామకుప్పం, శాంతిపురం, వి.కోట మండలాల్లోని అన్ని పాఠశాలలకు సుమారు 20వేల మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్వో ధనుంజయుడు, బీట్ అధికారులు పాల్గొన్నారు.

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం, గుడుపల్లె మండలాల్లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు శుక్రవారం మొక్కలు పంపిణీ చేసినట్లు కుప్పం అటవీశాఖ అధికారి జయశంకర్, డీఆర్వో సమీర్ తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, వెంకటసిద్ధులు, హనీఫ్, సైదుల్లా, వేణుగోపాల్, స్నేహమాలిని, హసీనా, పద్మవేణి, మోహన్, వెంకటరత్నం, కాటయ్య, హయాత్‌బాషా, విమలవిక్టోరియా, రుక్మానంద, శివరాజు వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఎంఈవోలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, ప్రధానోపాధ్యాయిని శ్రీవాణి సన్మానించారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

జెండా ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిపో ఎదుట పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జేఆర్ఎన్ రెడ్డి, కార్యదర్శి జీవీ రమణ, ఏఐటీయూసీ నాయకుడు పీవీ రెడ్డి, సంఘ నాయకులు అన్వర్, జీఎన్ రెడ్డి, రామ్మూర్తి, రూప్లానాయక్, మస్తాన్, బావాజాన్, రమణ, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

రూల్స్ ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలి

పలమనేరు, న్యూస్‌టుడే: జేఎల్ఎం గ్రేడు-2 ఉద్యోగులకు పాత సర్వీసు రూల్ ప్రకారం ఏఎల్ఎం పోస్టులు మంజూరు చేయాలని ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు డిమాండు చేశారు. శుక్రవారం ఆ మేరకు వినతిపత్రాన్ని పలమనేరు సబ్‌డివిజన్ అధికారికి సమర్పించారు.

ఇక్కడ కనిపిస్తున్న విద్యుత్తు నియంత్రిక మండలంలోని మట్టిగాని పల్లెలోని ప్రధాన వీధిలో ఉంది. నియంత్రిక వద్ద ఉన్న ఫ్యూజులు తక్కువ ఎత్తులో ఉండటంతో అపాయం పొంచి ఉంది. ప్రత్యేకంగా దిమ్మె నిర్మించి అక్కడ నియంత్రిక ఏర్పాటు చేస్తే ప్రమాదాలకు అవకాశం ఉండదని స్థానికులు పేర్కొంటున్నారు.
- న్యూస్‌టుడే, పెద్దపంజాణి

ఆదమరిస్తే ప్రాణాలు హరీ..!

ఇంకా ఎన్నేళ్లకు పూర్తి చేస్తారు..?

మండలంలోని లింగాపురం పంచాయతీ తులసమ్మ గుడి ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మాణాన్ని 2018లో ప్రారంభించారు. వైకాపా అధికారంలోకి వచ్చాక నిధులు మంజూరు చేయకపోవడంతో ఆరేళ్లుగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. పాఠశాల చుట్టూ చెట్లు, ముళ్లపొదల కారణంగా విషసర్పాలు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయి. ప్రహరీ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

పుంగనూరు-పెద్దపంజాణి మండలాల సరిహద్దులోని బెంగళూరు మార్గంలో రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారైంది. రహదారికి ఇరువైపులా మట్టి కొట్టుకుపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు విస్తరణ చేయాలని, ఇరువైపుల మట్టితో నింపాలని వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ డీఈ సురేష్‌బాబు మాట్లాడుతూ.. కి.మీ. మేర రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని, నిధులు విడుదలైన వెంటనే పనులు చేస్తామని డీఈ పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ**

ప్రమాదాల అంచున ప్రయాణం

వంకాయలపాటివారిపల్లెలో దీపాలు వెలగవా..?

మండలంలోని వంకాయలపాటివారిపల్లెలో నెల రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే వీధిలోని ఓ విద్యుత్తు స్తంభం ఒరిగి పోవడంతో ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. సమస్యపై ఎంపీడీవో రాజశేఖర్‌బాబు, కార్యదర్శి సంతోష్‌ను విచారించగా త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామన్నారు.
- న్యూస్‌టుడే, కల్లూరు

జనాభా నియంత్రణతోనే ఆరోగ్యకర సమాజం

ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్యశాఖ సిబ్బంది ✦ సోమలలో... ✦పలమనేరులో.. ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: జనాభా నియంత్రణతోనే ఆరోగ్యకర సమాజ స్థాపన సాధ్యమని మండల వైద్యాధికారి దినేష్‌నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. చిన్న కుటుంబం చింత లేని కుటుంబమని అవగాహన చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **సోమల:** సోమల పీహెచ్‌సీ, పెద్దఉప్పరపల్లె పీహెచ్‌సీ పరిధిలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యాధికారులు జయసింహ, ప్రదీప్ కుమార్ రెడ్డి, బాలాజీ ర్యాలీ నిర్వహించారు.

పలమనేరు: కొలమాసనపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఏ దేశంలోనైనా అధిక జనాభా ఉంటే అభివృద్ధికి అవరోధమని వైద్యాధికారి విజయ్‌చందర్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా శుక్రవారం బైరెడ్డిపల్లె, తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

దాడులకు పాల్పడటం సమంజసం కాదు

పుంగనూరు, న్యూస్‌టుడే: మామిడి రైతుల పరామర్శ పేరుతో బంగారుపాళ్యం మండలంలో మాజీ సీఎం జగన్ పర్యటనలో వైకాపా కార్యకర్తలు దాడులకు పాల్పడిన ఘటనలు సమంజసం కాదని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ చౌదరి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన మామిడి కాయలను రోడ్డుపై పారబోయడం, ఓ పత్రికా ఫొటో గ్రాఫర్‌పై దాడికి పాల్పడటం తగదన్నారు.

మాట్లాడుతున్న టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్‌చౌదరి

అమ్మవారికి ప్రత్యేక పూజలు

పుంగనూరు: పట్టణంలోని బెస్తవీధిలో సుగుటూరు గంగమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీబాటగంగమ్మకు అభిషేకాలు

బైరెడ్డిపల్లె: స్థానిక శ్రీబాటగంగమ్మ, శ్రీసల్లాపురమ్మ, గుంతకురపల్లెలోని శ్రీసప్పలమ్మదేవి ఆలయాల్లో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. ఆషాఢ మాసం మూడో శుక్రవారం సందర్భంగా అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో రాహుకాలాభిషేకం

బోయకొండ(చౌడేపల్లె): బోయకొండ గంగమ్మకు శుక్రవారం భక్తిశ్రద్ధలతో రాహుకాలాభిషేకం నిర్వహించారు. రాహుకాల సమయంలో అమ్మవారికి అర్చకులు పుసుపు, కుంకుమ, గంధం, నెయ్యి, పాలు, పండ్లు తదితర ద్రవ్యాలతో అభిషేకం చేశారు.

ఆధ్యాత్మికం

గణనాథుడి సేవలో ప్రముఖులు

కాణిపాకం: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య కుటుంబ సభ్యులు, సినీ నటుడు సంతోష్ శోభన్, డ్రమ్స్ శివమణి వేర్వేరుగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈవో పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

సమకూరని వసతులు..

తప్పని అవస్థలు..!

✦ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్య సేవలకు అసౌకర్యం

శాంతిపురం మండలం ఎంకేపురంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యశాలను పంచాయతీ భవనంలోని చిన్నపాటి గదిలో నిర్వహిస్తున్నారు. ఔషధాల నిల్వలు.. అక్కడే వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. వైద్యం కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు కనీసం కూర్చోవడానికి సరైన స్థలం లేక ఆరుబయట నిరీక్షించాల్సిన దుస్థితి ఉంది.

శాంతిపురం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం వెల్‌నెస్ కేంద్రాల పేరుతో అరాకొరా వసతుల నడుమ ప్రచార్భాటంగా వైద్య సేవలను ప్రారంభించింది. ఐదేళ్ల పాలనలో సొంత భవన వసతిని విస్మరించింది. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను కేటాయించినా.. ఇతరత్రా అవసరాలకు మళ్లించినట్లు ప్రచారం సాగుతోంది. క్షేత్రస్థాయిలో వైద్య సేవల భవన నిర్మాణాలను సింహ భాగం పార్టీ నేతలకే అప్పగించడంతో.. వారి ఇష్టారాజ్యంగా నిర్మాణాల్లో జాప్యం చేశారు. పలుచోట్ల గ్రామాలకు దూరంగా ఆయుష్మాన్ ఆరోగ్య భవనాలను నిర్మించడంతో అలంకారప్రాయంగా మారాయి. శాంతిపురం మండలం దండికుప్పం పంచాయతీ కేంద్రానికి 2 కి.మీ. దూరంలో నిర్మించిన భవనం మూతపడింది. శివరామపురంలో గ్రామానికి దూరంగా నిర్మించిన భవనం వినియోగానికి నోచుకోలేదు.

ఎక్కడెక్కడంటే..

సొన్నేగానిపల్లె, గుంజార్లపల్లె, చిన్నారిదొడ్డి, అనికెర, రేగడదిన్నేపల్లె, అబకలదొడ్డి తదితర పంచాయతీల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లకు సొంత భవన వసతి లేదు. పంచాయతీలకు సంబంధించిన పాత భవనాలు, సచివాలయాల్లోని గదుల్లోనే వైద్య సేవలు అందిస్తున్నారు. శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం, కుప్పం గ్రామీణ పరిధిలో 74 కేంద్రాలు ఉండగా. . దాదాపు 70 శాతం కేంద్రాలకు భవనాలు సమకూరలేదు.

64-పెద్దూరులోని ఆరోగ్య మందిర్ స్థానిక సచివాలయంలో కొనసాగుతోంది. ఓ వైపు సచివాలయానికి వచ్చే జనం.. మరోవైపు వైద్యం కోసం వచ్చే రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆరోగ్య మందిర్ ప్రారంభం సందర్భంలో.. దాదాపు ఎనిమిదేళ్ల కిందట గ్రామ సమీపంలో చేపట్టిన భవన నిర్మాణం స్థల వివాదం వల్ల గోడల దశలో ఆగిపోయింది. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో చాలా చోట్ల ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..

ఆరోగ్య మందిర్ భవనాల కొరత, అసౌకర్యాల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా మెరుగైన సేవలు అందిస్తాం.
- వంశీకృష్ణ, పీహెచ్‌సీ వైద్యాధికారి, శాంతిపురం

అర్ధరాత్రి ఏనుగుల గుంపు హల్‌చల్

రామకుప్పం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిక్కపల్లితండా గ్రామ సమీపంలోని వంకలో శుక్రవారం అర్ధరాత్రి ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. ఘీంకార శబ్దాలు చేసుకుంటూ సమీప పంటలను తొక్కి నాశనం చేశాయి. చెలిమిచేను తండా గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఉన్న ఏనుగుల గుంపు రాత్రికి చిక్కపల్లి తండా వద్దకు చేరుకున్నాయి. గ్రామస్థులు టపాసులు పేలుస్తూ అటవీ ప్రాంతంలోకి తరిమేందుకు యత్నించారు.

శ్మశానాన్నీ వదలరా..?

రామకుప్పం, న్యూస్‌టుడే: మండలంలోని 89పెద్దూరులో మృతదేహాన్ని పూడ్చేందుకు స్థలం లేదని వాటిక ఏర్పాటు చేయాలని దళిత సంఘాలు నాలుగు రోజుల కిందట రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాయి. గ్రామానికి చెందిన వల్లెమ్మ(80) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతదేహాన్ని పూడ్చేందుకు స్థలం లేక ఇబ్బందిగా ఉందని వాపోయారు. స్థలం లేదని ముందుగా చెప్పినా సమస్య పరిష్కరించలేదన్నారు. ఆక్రమణలో ఉన్న శ్మశాన వాటికను కాపాడాలని దళిత సంఘాలు కోరాయి.

ఫొటో జర్నలిస్టుకు సంఘీభావ ర్యాలీ

గాంధీ విగ్రహ కూడలిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లు

చిత్తూరు నగరం: బంగారుపాళ్యంలో జగన్ పర్యటన సందర్భంగా వైకాపా మూకల దాడిలో గాయపడిన ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టు శివకుమార్‌కు సంఘీభావంగా చిత్తూరు ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లు సంఘీభావం తెలియజేశారు. స్థానిక గాంధీ విగ్రహ కూడలిలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న శివకుమార్‌ను పరామర్శించారు.

పాముకాటుతో వ్యక్తికి అస్వస్థత

చౌడేపల్లె: మండలంలోని 29ఏ.చింతమాకులపల్లె పంచాయతీ పంచలింగాల కొత్తూరుకు చెందిన వెంకటరమణ శుక్రవారం పాముకాటుకు గురై అస్వస్థతకు గురయ్యారు. మామిడి తోటలో ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు బాధితుడు పేర్కొన్నారు. మదనపల్లె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

(c) eenadu

లంకలు దాటి.. ఇళ్లకు చేరువై

క్రమంగా పెరుగుతున్న వరద

పిచ్చుకలంక వద్ద పరవళ్లు తొక్కుతున్న గోదావరి

పి.గన్నవరం: అయోధ్యలంక శివారు మర్రిమూల నుంచి పడవలో వస్తూ..

ఆత్రేయపురం, పి.గన్నవరం, అయినవిల్లి, న్యూస్‌టుడే: గోదావరి వరద క్రమంగా అధికమవుతోంది. మరింత పెరగవచ్చని అధికారులు పేర్కొనడంతో నది పరీవాహక లంక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాటన్ బ్యారేజ్ సమీపంలోని బొబ్బర్లంక వద్ద వరద నీరు ఇళ్లకు చేరువవుతోంది. పిచ్చుకలంక వద్ద నది పరవళ్లు తొక్కుతోంది. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద నీటి మట్టం శుక్రవారం మధ్యాహ్నం 9.60 అడుగులకు చేరింది. డెల్టా కాలువలకు 11,750 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఇందులో పశ్చిమ డెల్టాకు 6,500, తూర్పు డెల్టాకు 4,800, మధ్య డెల్టా కాలువకు 2,450 క్యూసెక్కులు చొప్పున మళ్లించారు. లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్రేయపురం తహసీల్దారు టీఆర్ రాజేశ్వరరావు, ఎంపీడీవో బీకేఎస్ఎస్ వెంకటరామన్ సూచించారు. విపత్కర పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని గ్రామస్థాయి అధికారులకు ఆదేశించారు.

తొగరపాయలోనూ.. అయినవిల్లిలంక తొగరపాయలో వరద ప్రవాహం పెరుగుతోంది. అయినవిల్లి, తొత్తరమూడిలో స్నానఘట్టాలు నీట మునుగుతున్నాయి. లంకగ్రామాల్లోని పల్లపు ప్రాంతాలకు వరద వేగంగా చేరుతోంది. అయినవిల్లిలంక, వీరవల్లిపాలెం, చింతనలంక, తొత్తరమూడిపెదలంక, కొండుకుదురు లంక, పొట్టిలంక గ్రామాలకు వరద ముప్పు పొంచి ఉండడంతో ప్రజలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలి

అమలాపురం కలెక్టరేట్: వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పైపులైన్ల లీకులు అరికట్టి ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం కాలానుగుణ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాస్థాయి నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. అతిసారం, జ్వరాలు, గన్యా వంటి వ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలన్నారు. సంక్షేమ వసతిగృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గాజుల కల్యాణదుర్గమ్మ

అమలాపురం హౌసింగ్ బోర్డుకాలనీలోని కల్యాణదుర్గమ్మను గాజులతో అలంకరించారు. ఆషాఢ మాసం సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం అమ్మవారికి సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయం నుంచి చీరలు, చలిమిడి, పానకం, పళ్లు, పువ్వులు, తీపికావిడిని ఊరేగింపుగా తీసుకువెళ్లి అందజేశారు.

- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

కమ్మేసిన పొగ.. చోదకుల బెంబేలు



రాజోలు జాతీయ రహదారి పక్కన వ్యర్థాలకు శుక్రవారం నిప్పు పెట్టడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వశిష్ఠ ఏటిగట్టుపై వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. సమీపంలోని దుకాణదారులు, బాటసారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. వాహన చోదకులకు దారి కనిపించక అవస్థలు పడ్డారు. పంచాయతీ కార్యదర్శి రెహ్మాన్‌ను వివరణ కోరగా, ఇది ఆకతాయిల పనని, తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, రాజోలు

సొంతింటి కల సాకారం దిశగా..

జిల్లాలో 9,155 ఇళ్లు పూర్తి చేయాలని లక్ష్యం

– న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ముమ్మిడివరంలో సిద్ధమైన ఇళ్లు

పేదలకు సొంతింటి కల సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేలా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనపు సాయంతో ఆదుకుంది. ఈ శ్రావణ మాసంలో సామూహిక గృహప్రవేశాలకు లక్ష్యాలను నిర్దేశించి ఆ మేరకు చర్యలు చేపట్టింది.

జిల్లాలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో 320 లేఔట్లలో 56 వేల మందికి పట్టాలు ఇచ్చారు. వీటిలో తొలి విడతగా 25,038 ఇళ్లు మంజూరు చేశారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఆసరా కల్పించిన పరిస్థితి లేదు. వరిచేలను మెరక చేయక పల్లపు భూములుగానే మిగిలిపోయాయి. కొందరు ఇళ్ల నిర్మాణానికి ముందుకొచ్చినా స్థలం ఎక్కడుందో తెలియని పరిస్థితుల్లో మిన్నకుండిపోయారు.

గృహప్రవేశాలు చేసేలా..

అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు నిర్మించుకునేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలో 9,155 ఇళ్లు పూర్తిచేసి వచ్చే శ్రావణ మాసంలో సామూహిక గృహప్రవేశాలు చేసేవిధంగా కార్యాచరణ రూపొందించింది. ఈ క్రమంలో లక్ష్యాలను నిర్దేశించడంతో వాటిని పూర్తిచేసేవిధంగా గృహనిర్మాణశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు.

అదనపు సాయం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణానికి యూనిట్ విలువ రూ. 1.80 లక్షలు మాత్రమే ఇవ్వడం, ముడిసరకులు అంతకంతకూ పెరిగిపోవడం వంటి పరిస్థితుల్లో డబ్బులు లేక మధ్యలోనే నిలిపివేసే పరిస్థితి ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు వంతున అదనపు సాయం ప్రకటించి విడుదల చేయడంతో నిర్మాణ వేగం పుంజుకుంది. జిల్లాలో 1882 ఇళ్లకు రూ.3.78 కోట్లు విడుదల కాగా వాటిలో 396 మంది నిర్మాణం చేపట్టి పూర్తిచేశారు.

జిల్లా వివరాలు ఇలా..	
పూర్తి చేయాల్సిన ఇళ్ల లక్ష్యం	9,155
ఇప్పటికే పూర్తయినవి	6,888
పూర్తి కావాల్సినవి	2,267
అదనపు సాయం పొందనున్న లబ్ధిదారులు	1,882

లక్ష్యాలను చేరుకుంటాం

లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకుని శ్రావణ మాసంలో సామూహిక గృహప్రవేశాలు చేయడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఈ నెల 25 తర్వాత ముహూర్తం ఖరారు చేసే అవకాశం ఉంది. ఆ సమయానికి వంద శాతం లక్ష్యాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. **- నరసింహారావు, పీడీ, గృహనిర్మాణశాఖ**

ఒక కూడలి.. 111 ఆక్రమణలు

తాటిపాకలో అడ్డగోలు నిర్మాణాలు

ఈనాడు, అమలాపురం; న్యూస్‌టుడే, మామిడికుదురు: జిల్లాలోని రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలతో ముఖ్యకూడలిగా ఉన్న తాటిపాక కూడలిలో ఆక్రమణలు పెరిగిపోయాయి. ఒకటి రెండు కాదు దాదాపు 111 ఆక్రమణలు.. 216 జాతీయ రహదారి కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైనుతో అనుసంధానమవడం.. కత్తిపూడి నుంచి కాకినాడ, అమలాపురం మీదుగా పాలకొల్లు, భీమవరం, ఒంగోలు వరకు విస్తరించి ఉండి రద్దీ పెరగడంతో ఆ ప్రభావం తాటిపాకపై పడుతోంది. గెద్దాడ నుంచి జగ్గన్నపేటకు వచ్చే వాహనాల తాకిడి పెరిగింది. అమలాపురం, పాలకొల్లు, నర్సాపురం, ఓడలరేవు నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో వందల సంఖ్యలో పాఠశాల, ప్రైవేటు బస్సుల తాకిడి కారణంగా గంటలకొద్దీ ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొంటున్నాయి. నాలుగు రోడ్ల ముఖ్యకూడలిలో రహదారి, గట్టు పొడవునా ఆక్రమంగా వందల సంఖ్యలో దుకాణాలు, నిర్మాణాలు చేపట్టడంతో ఈ పరిస్థితి నెలకొంది.

తాటిపాక కూడలిలో ఇరువైపులా దుకాణాలు

ఇవీ ఆక్రమణలు...: తాటిపాకలో ఇటీవల సర్వే చేసి ఆక్రమణలు గుర్తించారు. ● నగరం రోడ్డులో ఆర్‌అండ్‌బీ రహదారిపై సర్వే నం.234లో 19 అక్రమ నిర్మాణాలున్నాయి. వీటిలో 8 రేకుల షెడ్లు, డాబాలు..మూడు పక్కా భవన నిర్మాణాలు. ● కడలి రోడ్డులో సర్వే నంబరు 230లోని కాలువ గట్టుపై ఏడు ప్రాంతాల్లో అక్రమంగా అయిదు రేకుల షెడ్లు, రెండు డాబా ఇళ్లు ఉన్నాయి. ● పి.గన్నవరం మార్గంలో సర్వే నం 230, 200లో కడలి కాలువపై 20 ఆక్రమణలుండగా వాటిలో 14 రేకుల షెడ్లు, అయిదు దుకాణాలు.. ● మామిడికుదురు మండలం మొగిలికుదురులోని ర.భ రహదారిపై పంచాయతీ స్థలాలు 65 చోట్ల ఆక్రమణలకు గురైనట్లు గుర్తించారు. సర్వే నం. 169, 168, 161, 160లో 11 చోట్ల ఇంటి నిర్మాణాలు, ఒక షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు బియ్యం, ఇనుము, ఇతర చిన్నచిన్న దుకాణాలు నిర్వహిస్తున్నారు. కూడలిలోని ప్రధాన వంతెననూ ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండటం గమనార్హం.

సుందరీకరణతో పరిష్కారం..: తాటిపాక కూడలిలో రహదారి విస్తరించి సుందరీకరణ పనులు చేయడంతోపాటు ట్రాఫిక్ ఇబ్బందులకు పరిష్కారం చూపనున్నారు. కొన్ని విగ్రహాలను తొలగించి కూడలిలో ప్రత్యేక నిర్మాణం చేసి అక్కడ ఏర్పాటుచేస్తారు. ఈ ప్రాంతాన్ని వివిధ ఆకర్షణీయ కళారూపాలు, విద్యుద్దీపాలతో తీర్చిదిద్దుతారు. త్వరలో ఆక్రమణల తొలగింపు పనులు ప్రారంభిస్తామని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు.

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (12 జులై 2025, శనివారం), రేపు (13 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్ అందుబాటులో ఉన్నాయి.

● మరిన్ని వివరాలకు 8008621414 & 8008001686 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

బస్సులో వస్తువు మర్చిపోతే.. హైరానా వద్దు

ఆర్టీసీ విధానంతో భద్రం

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసేటప్పుడు హడావుడిలో వస్తువులు ఏమైనా మర్చిపోతే వాటిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇందుకు ఆర్టీసీ లాస్ట్ ప్రాపర్టీ హ్యాండోవర్ విధానాన్ని అన్ని డిపోల పరిధిలో అమలు చేస్తోంది. ఈ ప్రక్రియ తెలియక చాలా మంది బస్సుల్లో వస్తువులు పోగొట్టుకుని నష్టపోతున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, రాజోలు, రావులపాలెం, రామచంద్రపురంలో ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. ఈ నాలుగు డిపోల పరిధిలో 301 బస్సులు ఉండగా, సగటున 50 వేల మంది ప్రయాణిస్తున్నారు. రావులపాలెం ఆర్టీసీ బస్టాండ్ జాతీయరహదారిని ఆనుకుని రాజమహేంద్రవరం, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు కూడలిగా ఉండటంతో 500 బస్సులు ఈ బస్టాండ్‌కు వచ్చి వెళ్తుంటాయి. రోజూ 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.

తిరిగి ఇలా పొందవచ్చు...

టికెట్‌పై కండక్టర్ గుర్తింపు సంఖ్య ఉంటుంది. ఆ బస్సు ఏ డిపో పరిధిలో తెలుసుకుని మేనేజర్‌కు ఫోన్ చేసి టిక్కెట్‌పై ఉన్న గుర్తింపు సంఖ్య చెబితే కండక్టర్, డ్రైవర్ ఫోన్ నంబర్లు చెబుతారు. వారి ద్వారా సామగ్రి జాడ తెలుసుకోవచ్చు.

డ్రైవర్, కండక్టర్లు డ్యూటీ పూర్తి కాగానే బస్సులో ఎవరైనా మర్చిపోయిన సామగ్రి ఉంటే వాటిని డిపోలో ఎర్రింగ్ సెక్షన్‌లో డీపీ క్లర్కుకు అప్పగిస్తారు. పోగొట్టుకున్న వారు నేరుగా ఆ క్లర్కును సంప్రదిస్తే వస్తువుల వివరాలు క్షుణ్ణంగా తెలుసుకుని, నిర్ధారించుకున్న తరువాత అందజేస్తారు.

రావులపాలెం బస్టాండ్‌లో పోగొట్టుకున్న పర్సును బాధితుడికి అందిస్తున్న ఆర్టీసీ అధికారులు (పాత చిత్రం)

ఉదాహరణలు ఇవీ..

● వేమగిరికి చెందిన పల్లా శ్రీను వేమగిరి నుంచి రావులపాలేనికి ఆర్టీసీ బస్సులో వచ్చారు. బస్సు దిగే హడావిడిలో పర్స్ పోగొట్టుకున్నారు. పర్సులో డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు కార్డులు, ఆధార్‌కార్డు, నగదు రూ. 8,100 ఉన్నాయి. మరో ప్రయాణికుడు చూసి ఆర్టీసీ సిబ్బందికి వాటిని అప్పగించారు. శ్రీను ఆర్టీసీ అధికారులకు విషయం తెలపడంతో నిర్ధారించుకుని ఆయనకు పర్స్ అప్పగించారు.

● పాలకొల్లుకు చెందిన మహిళ సెల్‌ఫోన్ సీటులో మరిచిపోయి రావులపాలెం బస్టాండులో దిగిపోయారు. ఫోన్ లేదన్న విషయం గమనించేసరికి బస్సు వెళ్లిపోయింది. స్థానిక అధికారుల వద్దకు వెళ్లి టిక్కెట్ చూపగా, ఆ బస్సు కండక్టర్‌కు ఫోన్ చేయడంతో ఫోన్‌ను భద్రపరిచారు. అనంతరం ఆమెకు అందజేశారు.

అందరూ బాధ్యతగా వ్యవహరించాలి

సిబ్బంది, తోటి ప్రయాణికులు బాధ్యతగా వ్యవహరించాలి. సిబ్బంది తనిఖీ చేయడం వ్యవహరించాలి, తోటి ప్రయాణికులు ఆ వస్తువులను సిబ్బందికి అప్పగించకున్నా అవి దొరకడం సాధ్యం కాదు. బస్సుల్లో దొరికిన వస్తువులను కండక్టరు అప్పగిస్తే, పోగొట్టుకున్న వారికి సకాలంలో అందిస్తాం.

- వైవీవీఎన్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్, రావులపాలెం

లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే అనుమతులు రద్దు: కలెక్టర్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌ల ప్రతినిధులు గర్భిణులకు అనధికారికంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అనుమతులు రద్దు చేస్తామని కలెక్టర్ మహేష్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో లింగనిర్ధారణ నిషేధ చట్టం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు మాత్రమే స్కానింగ్ చేయాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ, మహిళా శిశుసంక్షేమ, పోలీసు అధికారులు నిరంతరం స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. భ్రూణ హత్యలను ఆపేద్దాం.. ఆడపిల్లలను రక్షిద్దాం అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి దుర్గారావుదొర, ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా ముగ్గురు భాజపా నేతలు

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి మంత్రివర్గంలో సభ్యుడిగా ఉన్న ఏపీ సాయి జె. శరవణన్‌కుమార్ తన మంత్రి పదవికి రాజీనామా చేస్తూ కేంద్ర హోంశాఖకు పంపించిన పత్రాల్ని ఆమోదించి ఆయన బదులు ఎ.జాన్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ అధికారి కనిష్క్‌పాటి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. పుదుచ్చేరిలోని కామరాజనగర్ నియోజకవర్గానికి భాజపా ఎమ్మెల్యే జాన్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆయన కుమారుడు రిచర్డ్ జాన్‌కుమార్ నెల్లితోప్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నారు. భాజపా నాయకులుగా తమ నియోజకవర్గాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇ.తీప్పైంథన్, జీవీఎస్ రాజశేఖరన్, వి.సెల్వంను నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా నియమిస్తూ హోంశాఖ జాయింట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్‌రాయ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నియామకాల పట్ల భాజపా పుదుచ్చేరి ఇన్‌ఛార్జి నిర్మల్‌కుమార్ సురానా, అధ్యక్షుడు రామలింగం అభినందనలు తెలియజేశారు.

బోధనా ప్రమాణాలకు ప్రాధాన్యమివ్వాలి

మలికిపురం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో బోధనా ప్రమాణాలకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సలీంబాషా అన్నారు. మేడిచర్లపాలెం, విశ్వేశ్వరాయపురం, మలికిపురం జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ఎలా ఉండాలి, విద్యా బోధనలో తీసుకోవాల్సిన మెలకువలు, సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. మేడిచర్లపాలెంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈవో వైవీవీ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు ఆరేటి త్రిమూర్తులు, చింతా బాలచింతామణి, అడబాల సత్యనారాయణ, కంకటాల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడిచర్లపాలెంలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో సలీంబాషా

వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తం

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: వరదల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో మాధవి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాలైన సఖినేటిపల్లిలంక, సఖినేటిపల్లి లాకుపేట, టేకిశెట్టిపాలెం, అప్పనరామునిలంక గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పునరావాస కేంద్రాలను గుర్తించి, రాకపోకలకు పడవలను సిద్ధంగా ఉంచాలని, పారిశుద్ధ్యం, వైద్యం, తాగునీరు తదితర సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు డ్రోన్స్ ద్వారా సర్వే చేస్తుంటామని తెలిపారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీపీ మల్లిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మాధవి

ఆలమూరు జూనియర్ కళాశాల భవనాల పరిశీలన

ఆలమూరు: ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిల భవనాలను కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ శుక్రవారం పరిశీలించారు. కొన్ని సంవత్సరాలుగా కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన నెలకొంది. ఈ సమస్యపై గతంలో అనేకసార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. కళాశాల భవనాలను తొలగించి నూతనంగా నిర్మించాలని కోరుతూ ఆలమూరు ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేకమార్లు ప్రభుత్వానికి వినతులు వెళ్లాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆర్డీవో శ్రీకర్ కళాశాలలో శిథిల భవనాల పరిస్థితిని పరిశీలించారు. ఎమ్మార్వో ప్రకాశ్‌బాబు, ఎంపీడీవో రాజు, ప్రిన్సిపల్ ఎస్ సురేష్‌రెడ్డిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కళాశాల స్థితిగతులను పరిశీలించామని, కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందించనున్నట్లు తెలిపారు.

వివరాలను తెలుసుకుంటున్న ఆర్డీవో శ్రీకర్

కాకినాడ జీజీహెచ్‌లో కీచకుల అరెస్ట్

● విద్యార్థినులను లైంగికంగా వేధించిన నలుగురిపై పోక్సో కేసు, సస్పెన్షన్

ఈనాడు, కాకినాడ: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన జీజీహెచ్‌కు చెందిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం వెలుగులోకి వచ్చిన ఈ వేధింపుల వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు, నివేదికను అందజేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. దీంతో పోలీసులు నిందితులైన జీజీహెచ్ బయోకెమిస్ట్రీ ల్యాబ్ సహాయకుడు కల్యాణ్ చక్రవర్తి, మైక్రోబయాలజీ బయోకెమిస్ట్రీ, పాథాలజీ ల్యాబ్ టెక్నీషియన్లు బి.జిమ్మీరాజు, ఎస్.గోపాలకృష్ణ, కేవీవీఎస్ ప్రసాద్‌లను గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు. వారిపై కాకినాడ ఒకటి, రెండో పట్టణ పోలీస్‌స్టేషన్లలో పోక్సో కేసుతో పాటు పలు సెక్షన్లు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి తీసుకున్న చర్యలపై హోం మంత్రి అనిత ఎస్పీ బిందుమాధవ్‌కు, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి అరుణ రంగరాయ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు.

అసభ్యంగా మాటలు.. కాదంటే బెదిరింపులు

రంగరాయ వైద్య కళాశాలలో బీఎస్సీ ఎంఎల్‌టీ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, ఒకేషనల్ కోర్సుల్లో చేరేవారు శిక్షణ కోసం జీజీహెచ్ ల్యాబ్‌లకు వెళుతుంటారు. బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, అనాటమీ ల్యాబ్‌లలో ప్రాక్టికల్స్ చేస్తుంటారు. ఈ కోర్సుల్లో 80 మార్కులు ప్రాక్టికల్స్‌లోనే సాధించాలని.. అంతా మా చేతిలోనే ఉందని..తాము చెప్పినట్లు నడుచుకోవాలని అక్కడ పనిచేసే టెక్నీషియన్లు వేధిస్తున్నారు. ల్యాబ్‌లలో సాయపడుతున్నట్లు నటిస్తూ అసభ్యంగా మాట్లాడటం, తాకడం, శిక్షణ ముగిసిన తర్వాత ఫోన్లు చేయడం, ఒంటరిగా రావాలని వేధించేవారని తెలుస్తోంది. బయోకెమిస్ట్రీ ల్యాబ్ సహాయకుడు కల్యాణ్ చక్రవర్తిపైనే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. కారు ఎక్కాలని, తన గదికి రావాలని వేధించేవారని కమిటీ ముందు విద్యార్థినులు వాపోయారు. విచారణకు రావాలని చక్రవర్తిని కమిటీ పిలిస్తే తాను రెండు రోజులు ఊళ్లో ఉండనని.. ఏమైనా అడగాలంటే ఇప్పుడే అడుక్కోండి అని బదులివ్వడం గమనార్హం. చక్రవర్తికి జిమ్మీరాజు వంత పాడటమే కాకుండా ఆయన కూడా అసభ్యంగా ప్రవర్తించేవాడని విద్యార్థినులు తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఎస్.గోపాలకృష్ణ, ప్రసాద్ సైతం వేధించేవారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ షాన్‌మోహన్ విలేకరులతో మాట్లాడారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 'వేధింపులపై విద్యార్థినులు ఈ నెల 9న మెయిల్ ద్వారా ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణమే ఆయన అంతర్గత కమిటీతో విచారణ చేయించారు. కల్యాణ్ చక్రవర్తిపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టగా, మరో ముగ్గురు సిబ్బంది పేర్లను వెల్లడించారు. మొత్తం 55 మంది విద్యార్థినులు నిందితులకు వ్యతిరేకంగా వాంగ్మూలమిచ్చారు. దీంతో నలుగురినీ సస్పెండ్ చేశాం' అని చెప్పారు.

వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందు మాధవ్, కళాశాల ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ తదితరులు

ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలి

రాజోలు, న్యూస్‌టుడే: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయరత్నం అన్నారు. రాజోలు ఆర్టీసీ డిపోను శుక్రవారం ఆయన సందర్శించారు. మరుగుదొడ్లు, తాగునీరు, గ్యారేజి, పెట్రోలు బంక్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు ఆర్టీసీ సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి అనుమతులిచ్చారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కండక్టర్ కె.ఎస్.రావు మరణించగా, కుటుంబ సభ్యులకు రూ.1.08 కోట్ల చెక్కు అందించారు. డి.పి.టి.వో ఎస్.ఎస్.పి.రాఘవ, డీఎం ధనమ్మ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఈడీ విజయరత్నం

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్ట్‌గేజ్ లోన్ చేయబడును. ✆ 96665 47338.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
12-07-2025న (శనివారం) 2 pm to 6 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సీసీసీ ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
13-07-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రోలాజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం ★ రాజమండ్రి కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 9492813554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS App లో క్లాసులు J. శ్రీనివాస్- 99666 66659.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, పల్లంరాజునగర్ రోడ్ నెం.2లో గల నార్త్ ఫేసింగ్ 170 గజాలు స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 82477 51876.

PITAPURAM

పిఠాపురం బైపాస్‌రోడ్‌ని ఆనుకొని తక్షణం ఇళ్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో స్థలములు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 89844 25999, 99495 51457.

EENADU Classifieds

GENERAL

బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వెనుక 9,50,000/- లకే 105 గజాల స్థలము అమ్మకమునకు కలవు. 90% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 85230 35939.

TO LET

సామర్లకోట, అయోధ్యారామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీస్‌లకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income. Age 50 above. Cont: 90108 09384.

రంగంపేట మండలం, కోటపాడు గ్రామంలో సుమారు 30 ఎకరాలు వ్యవసాయ భూమిని చూసుకొనుటకు సొంత 2 వీలర్ కలిగి, 20-25 సం॥ వయస్సు గల సూపర్‌వైజర్ కావలెను. కాకినాడ వాస్తవ్యులకు ప్రాధాన్యత. సంప్రదించండి. ✆ 83284 36168.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52843.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

రాజు న్యూరో & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, రాజమండ్రి నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ★ నర్సింగ్ స్టాఫ్ (GNM/B.Sc) ★ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Cont: 98853 96111.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: రాజమండ్రి. 8341371036, 9121215168.

Dr.BRA కోనసీమ జిల్లా కొత్తపేట, మారుతి సెంటర్ వద్ద గల ఇండియన్ ఆయిల్ బంకులో పెట్రోల్, డీజిల్ కొట్టుటకు యువతి, యువకులు కావలెను. ఆసక్తిగలవారు దుర్గా ఫైనాన్స్ కార్పొరేషన్, కొత్తపేట నందు సంప్ర: 90323 25441, 98485 44289.

రాజమండ్రిలోని A.V.అప్పారావు రోడ్డులోని బట్టల షోరూం నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Sal: 15,000/- 4/W/O+ ESI+ EPF కలవు. ✆ 98852 96999.

రాజమండ్రి టూ-వీలర్ ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం (ఏథర్) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. LIC Building దగ్గర, మోరంపూడి, Opp: Current Office, ✆ 800 888 4256.

మెకానిక్ హెల్పర్లు కావలెను. జీతం: 10,000/- నుండి 25,000/- వరకు. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, మెయిన్‌రోడ్, కాకినాడ, ✆ 94909 98888.

కాకినాడ, గాంధీనగర్ అడ్వకేట్ ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న టైపిస్టు కావలెను. (పనివేళలు ఉ॥ 9:30 గం॥ నుండి మ॥ 1:30 గంటల వరకు). సెల్: 95054 32929.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ఫ్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటివంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

యానాం, న్యూస్‌టుడే: దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంచి వారికి చేయూతగా నిలిచేందుకు ఇస్తున్న ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్ సూచించారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ సూచనతో ప్రభుత్వరంగ సంస్థ ఆర్ఈసీ లిమిటెడ్ సీఎస్సార్ నిధులతో మంజూరు చేసిన రూ.40 లక్షల విలువైన వివిధ ఉపకరణాలు, వాహనాలను, పరికరాలను 167 మంది దివ్యాంగులకు స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమశాఖ అధికారి సూరంపూడి రాజేంద్ర ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ, మిషన్‌శక్తి బృంద సభ్యులు సంయుక్తంగా నిర్వహించారు. ఆర్ఈసీ లిమిటెడ్ ప్రతినిధి విజయ్, ఆలిమ్‌కో సీనియర్ మేనేజర్ బీకే గుప్తా మాట్లాడుతూ యానాం ప్రాంతానికి చెందిన దివ్యాంగులు, వృద్ధుల కోసం మరింత సహకారం అందించడానికి సిద్ధమన్నారు.

కార్యక్రమంలో అధికారులు, అలిమ్‌కో ప్రతినిధులు

భద్రకాళీ సమేత వీరభద్రుడికి వెండి కవచం సమర్పణ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ భీమేశ్వరాలయంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామికి హసనబాదకు చెందిన పచ్చిపాల వీరవెంకట్రావు దంపతులు వెండి కవచాన్ని కానుకగా అందించారు. మూడు కిలోల బరువున్న ఈ కవచాన్ని రూ.3.70 లక్షలతో తయారు చేయించినట్లు దాతలు చెప్పారు. సంప్రోక్షణ పూజల అనంతరం అర్చకులు స్వామివారికి అలంకరించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	24,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

రాష్ట్రస్థాయి గైనకాలజీ సదస్సు ప్రారంభం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆఫ్ ఆబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ(ఏపీసీవోజీ) రాష్ట్రస్థాయి సదస్సు కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు గైనకాలజీ వైద్యులు, పీజీలు హాజరయ్యారు. తొలిరోజు లేప్రోస్కోపీ, హిస్టిరోస్కోపీ, మూత్రాశయ సర్జరీలపై స్థానిక జీజీహెచ్ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వైద్యనిపుణులు సంకేత్ పిశాత్, వినీత్‌మిస్రా, రామకృష్ణ హనుమాన్‌లు వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'క్వాలిటీ హెల్త్ కేర్ ఈజ్ ఎవ్రీ ఉమెన్ రైట్' అనే అంశంతో 12, 13 తేదీల్లో రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు నిర్వహిస్తామన్నారు. అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ అనురాగమయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గీతశ్రీ, కాన్ఫరెన్స్ పాటరన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్యకుమారి, ఛైర్‌పర్సన్ సత్యనారాయణ, కో ఛైర్‌పర్సన్ సత్యవతి, రవికుమార్, లక్ష్మీకిరణ్, ఉషశ్రీ, కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన వైద్యులు

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

భూకబ్జా కేసులో ముగ్గురి అరెస్టు

విశాఖపట్నం: తాత, ముత్తాతల పేరిట అమ్మిన భూములకు నకిలీ పత్రాలు సృష్టించి భూ ఆక్రమణలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పీఎంపాలెం పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు వివరాలను వెల్లడించారు. అమలాపురానికి చెందిన ఆర్.ఎస్.ఎస్.ప్రకాశరావు 1983లో రేవళపాలెం దరి బ్యాంక్ ఆఫీసర్స్ హౌసింగ్‌కాలనీ లేఅవుట్‌లో 300 గజాలు కొనుగోలు చేశారు. ఇదే లేఅవుట్‌లో పలువురు స్థలాలు కొనుగోలు చేసి నివాసాలు నిర్మించుకోగా 1 నుంచి 5వ నంబరు వరకు ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి. వీటి యజమానుల్లో ఒక్క ప్రకాశరావు తప్ప మిగిలిన వారంతా వేరే రాష్ట్రాలు, విదేశాల్లో ఉన్నారు. వీటిపై రేవళ్లపాలెం గ్రామానికి చెందిన బెవర అనిల్‌కుమార్, అతని అన్న బెవర వెంకటేష్‌తోపాటు శ్రీకాకుళం జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాగోటి దిలీప్‌కుమార్‌లు కన్నేశారు. తమ తాత, ముత్తాతల పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి సుమారు 5 ప్లాట్లకు సంబంధించిన సర్వే నంబర్లతో దాదాపుగా 1300 గజాల స్థలాన్ని కాకినాడకు చెందిన మహిళ పేరున అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో రిజిస్ట్రేషన్ చేశారు. నకిలీ పత్రాలతో గత నెల 28న అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు మరికొంత మందిని వెంటబెట్టుకుని ఆయా ప్లాట్లలో చదును చేసి స్వాధీనపర్చుకునే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న ప్రకాశరావు నిలదీయడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు. దీంతో ముగ్గురు వ్యక్తులు తాతల పేరుపై నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు తెరతీసినట్లు గుర్తించారు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ, ఎస్ఐ డి.రాము, కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలి

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో వెనుకబడిన, సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. బీసీ, ఎస్సీ సంక్షేమ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, ఇతర అంశాలను పరిశీలించి నివేదిక అందించాలన్నారు. వసతిగృహాల విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణకు బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి జ్యోతిలక్ష్మీదేవి, బీసీ సంక్షేమశాఖ అధికారి రమేష్, అధికారులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం భూసేకరణకు రూ.3.50 కోట్లు

అల్లవరం: అల్లవరం మండలం ఓడలరేవులో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు ప్రభుత్వం రూ.3.50 కోట్లు మంజూరు చేసినట్లు ఎంపీ హరీష్‌మాథుర్ తెలిపారు. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి గత ప్రభుత్వంలో ప్రతిపాదనలు పెట్టినా కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయడం హర్షించదగిన విషయమన్నారు.

రూ.366.88 లక్షల గ్రంథాలయ సెస్సు వసూలు

కర్నూలు విద్య: రాజమహేంద్రవరం, రామచంద్రపురం, కాకినాడ, పిఠాపురం, తుని మున్సిపాలిటీలు, వీటి పరిసర ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ పన్ను పూర్తిస్థాయిలో వసూలు కావడం లేదంటూ 2017లో లోకాయుక్తలో ఫిర్యాదు అందినట్లు రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో 2007 నుంచి 2017 వరకు వసూలు కానీ గ్రంథాలయ పన్ను సుమారు రూ.366.88 లక్షలను ఆయా గ్రంథాలయాలకు మున్సిపాలిటీలు చెల్లించాయని పేర్కొన్నారు.

జనాభా పెరుగుదలపై అవగాహన కల్పించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జనాభా పెరుగుదల నియంత్రణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇందుకు సంబంధించిన ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిసారించాల్సి ఉంటుందన్నారు. ఆహారం, నీటివనరులు, గృహ నిర్మాణాల ఇలా పలు అంశాలను వృద్ధి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఇజ్రాయెల్‌లో గొంది వాసి మృతి

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గొంది గ్రామంలో న్యూక్రాంతి నగర్‌కు చెందిన కె.జేమ్స్(29) అనారోగ్యంతో ఇజ్రాయెల్‌లో మృతి చెందారని బంధువులు తెలిపారు. నాలుగేళ్ల కిందట జీవనోపాధి నిమిత్తం ఇజ్రాయెల్ వెళ్లారు. ఆరోగ్యం క్షీణించడంతో పది రోజుల కిందట చనిపోయారని చెప్పారు. వీసా, పాస్‌పోర్టు రద్దు కావడంతో మృతదేహం రావడానికి ఆలస్యం అయిందని, ఇండియన్ ఎంబసీ ఏర్పాట్లు చేసి స్వగ్రామానికి పంపుతున్నట్లు బంధువులు తెలిపారు. జేమ్స్‌కు భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. అతడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

అనుమానాస్పద స్థితిలో యువకుడు..

రాజోలు: రాజోలు సుందరమ్మ చెరువుగట్టుకు చెందిన దీపాటి మణిరావు(38) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. గురువారం ఉదయం తాపీ పనికి వెళ్లి రాత్రి ఇంటికి చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఇంటి బయట మృతిచెంది ఉండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. అతడి స్వగ్రామం మలికిపురం మండలం లక్కవరం. ఉపాధి రీత్యా దుబాయ్ వెళ్లి ఏడాది క్రితం తిరిగి వచ్చారు. అప్పటి నుంచి రాజోలులో అత్తగారింట్లో ఉంటున్నారు. భార్య దీపాటి స్వర్ణలత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రాజోలు ఎస్ఐ రాజేష్‌కుమార్ తెలిపారు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

అంచనాలకు మించి ధాన్యం సేకరణ: బండారు

కొత్తపేట, న్యూస్‌టుడే: రబీ కాలంలో అంచనాలకు మించి మూడు రెట్లు అధికంగా ధాన్యం సేకరించినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం విక్రయించిన రైతులకు రూ.188.86 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కమీషన్ ఏజెంట్ల ద్వారా ధాన్యం అమ్మిన రైతులు బస్తాకు రూ.200 వరకు నష్టపోయారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర, ఇతర ఖర్చులు కలిపి బస్తాకు 1,743 అందిస్తున్నారని... వచ్చే సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

సాగర సంగమంలోకి వరదనీరు

సంగమ ప్రాంతంలో ఎర్రనీరు

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: గోదావరికి వరద నీరు వచ్చిపడుతుండటంతో తీరప్రాంత ప్రజల గుండెల్లో గుబులే. శుక్రవారం ధవళేశ్వరం బ్యారేజీ నుంచి అధిక మొత్తంలో వరదనీరు వదలడంతో గోదావరమ్మ పరవళ్లు తొక్కుతూ అంతర్వేది సాగర సంగమంలో కలిసింది. సంప్రదాయ మత్స్యకారులు తమ వలలను వచ్చి ఒడ్డున పెట్టుకున్నారు. ప్రవాహ వేగం అధికంగా ఉండటంతో గోదావరిలో చేపల వేట విరమించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ. 10 - మ. 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

డ్రెయినేజీ శుభ్రం

రావులపాలెం పట్టణం: స్థానిక జవహర్‌కాలనీలో డ్రెయిన్ పూడిక పోవడంతో మురుగునీరు ముందుకు పారక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

స్పందనకు సంకేతం

దోమల నివారణకు చర్యలు

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం పొడగట్లపల్లి శివారు జుత్తుగాపాడులో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపిన సమస్యను పంచాయతీ కార్యదర్శి సుదాకర్ దృష్టికి తీసుకెళ్లగా దోమల నివారణ మందులు చల్లించారు.

తూములు బలహీనం.. రక్షణ అవశ్యం

న్యూస్‌టుడే, మామిడికుదురు

గోదావరికి వరద పెరుగుతున్నందున తీర గ్రామాల్లో బలహీనంగా ఉన్న శిథిల అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల పరిస్థితులపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి మట్టం మరింత పెరిగితే ఇక్కడ రక్షణ ప్రశ్నార్థకంగా మారనుంది. వీటి గోడలు, స్తంభాలు దాదాపు బీటలు తీసినా ఏళ్ల కాలంగా ఎవరూ పట్టించుకోలేదు. వరద లేని కరకట్ట మధ్యలో ఉన్న స్లూయిస్‌లకు పూర్తి రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఆదుర్రులో శిథిల స్థితికి చేరిన వాడబోది స్లూయిస్

తలుపులకు రంధ్రాలు పడి.. కమ్మీలు విరిగి

వాడ్రేవుపల్లి, వాడబోది మీడియం డ్రెయిన్లకు సంబంధించి ఆదుర్రులో ఉన్న అవుట్‌ఫాల్ స్లూయిస్ శిథిలస్థితికి చేరింది. 2023 నవంబరులో దీని స్లూయిస్ ఒకవైపు కుప్పకూలింది. ప్రస్తుతం అక్కడ కర్రలతో డడీ కట్టడం తప్ప ఏవిధమైన చర్యలు చేపట్టలేదు. నాలుగు తలుపుల్లో ఒకటి పూర్తిగా తుప్పుపట్టి ఊడిపోయింది. మిగతా వాటి ఇనుప కమ్మీలు విరిగిపోతున్నాయి. దీనిపై రాకపోకలు కష్టతరంగా మారాయి. రెండువైపులా గట్టు బలహీనపడటంతో వరద తాకిడికి పరిస్థితి ఎలా ఉంటుందోనని స్థానిక గ్రామాల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. సమీపంలోని బట్టలంక స్లూయిస్, గోగన్నమఠం పరిధిలోని కడలి స్లూయిస్ కూడా ప్రమాదకరంగానే ఉన్నాయి. వాటి తలుపులకు రంధ్రాలు పడి, గోడలు బలహీనంగా మారి, రెండువైపులా గట్లు దెబ్బతినడంతో రక్షణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సఖినేటిపల్లి మండలం పెదతిప్ప స్లూయిస్ కూడా అధ్వానంగా మారడంతో స్థానికులు కలవరపడుతున్నారు.

దెబ్బతిన్న తలుపుల వద్ద అగాధం

ఇసుక బస్తాలతో పటిష్టం చేస్తాం..

అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల వద్ద ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. ఇసుక బస్తాలు, సరుగుడు కర్రలు సిద్ధం చేస్తున్నాం. స్లూయిస్ తలుపులకు రంధ్రాలు పడిన చోట వరద నీరు డ్రెయిన్లలోకి రాకుండా చర్యలు చేపడతాం. వాటికి రెండువైపులా ఉన్న గట్లను కూడా బలోపేతం చేసేలా దృష్టి పెడతాం. -టీఎల్ఎన్ మూర్తి, ఏఈఈ, వశిష్ఠ సబ్‌డివిజన్, రాజోలు

కాలువ పూడికతీత పనుల తనిఖీ

కొత్తపేట, న్యూస్‌టుడే: కౌశిక డ్రెయిన్‌లో పూడిక తొలగించి రహదారికి రెండువైపులా వేసిన మట్టిదిబ్బలు, మురుగును తక్షణమే తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ అన్నారు. శుక్రవారం పలివెల మీడియం డ్రెయిన్‌లో పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. డ్రెయిన్‌పై ఉన్న ఆక్రమణలను గుర్తించి జాబితా తయారు చేయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. కళానగర్, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, గోగివారిపేట ప్రాంతాల్లో పూడికతీత పనుల పురోగతిని పరిశీలించారు. తహసీల్దార్ వై.రాంబాబు, ఎంపీడీవో పి.నరేష్ కుమార్, డ్రెయిన్స్ ఏఈ జె.ఎల్.నాగరాజు పాల్గొన్నారు.

యోగాసనాల్లో విద్యార్థినికి బంగారు పతకం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె.తరుణశ్రీ యోగాసనాల్లో బంగారు పతకం సాధించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 6న అమలాపురం రోటరీ క్లబ్‌లో నిర్వహించిన యోగాసనాల పోటీల్లో తరుణశ్రీ ప్రతిభ కనబర్చిందని ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

ఉపాధ్యాయుడికి గ్రామస్థుల సత్కారం

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఈదరాడలోని సిద్ధార్థపేటలో ఉపాధ్యాయుడిగా ఎనిమిదేళ్లు పనిచేసి బదిలీపై వెళ్లిన షబ్బీర్ హుస్సేన్‌ను గ్రామస్థులు శుక్రవారం సత్కరించారు. విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయుడు శిరిగినీడి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ కుసుమ వనజకుమారి, సర్పంచి చుట్టుగుల్ల లక్ష్మి, ఎస్ఎంసీ ఛైర్మన్ కుసుమ ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాజోలులో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ రాజశేఖరం

రాజోలు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. రాజోలు ఆర్య వైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం మండల బూత్ కన్వీనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామశాఖ అధ్యక్షుడు పామర్తి రమణ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్‌బాబు, తెదేపా రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పటిష్ఠతకు కృషిచేయాలి

మలికిపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ పటిష్ఠతకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. గూడపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ గూడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమితులైన కానూరి గాంధిని ఆయన అభినందించారు. గ్రామాల్లో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీ గ్రామస్థాయిలో బలోపేతమవుతుందన్నారు. ఎంపీపీ వెంకటసత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగ సంఘ ఆవిర్భావ దినోత్సవం

రాజోలు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని రాజోలులో శుక్రవారం నిర్వహించారు. డిపో వద్ద ఉన్న సంఘ కార్యాలయంలో నాయకుడు ఏవీఆర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.వి.వి.ఎస్.నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎస్.ఎన్.రావు పతాకావిష్కరణ చేశారు. రీజనల్ ఉపాధ్యక్షురాలు జి.అనంతలక్ష్మి, ప్రసాద్, పీఎస్ఎన్.రావు, సాయిలత, భూషణం తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం పట్టణం: రావులపాలెం ఆర్టీసీ బస్టాండ్‌లో ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సంఘ కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరించారు. కేక్ కోసి ఆర్టీసీ ఉద్యోగులకు పంచారు. సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు రావుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా కనకదుర్గమ్మ

మామిడికుదురు: ఆషాఢ మాసం సందర్భంగా పాశర్లపూడిబాడవలోని వైనతేయ నదీ తీరంలో కొలువైన కనకదుర్గమ్మ శుక్రవారం శాకంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పలురకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారి విగ్రహాన్ని మనోహరంగా అలంకరించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చనలు చేశారు. ధర్మకర్త తోరం రమణారావు పాల్గొన్నారు.

వైభవంగా ధనలక్ష్మి అమ్మవారి తీర్థం

ధనలక్ష్మి అమ్మవారు

ఆలమూరు: చెముడులంక ధనలక్ష్మి అమ్మవారి జాతర, తీర్థమహోత్సవాలు వైభవంగా జరిగాయి. గురువారం రాత్రి జాతర నిర్వహించగా శుక్రవారం తీర్థమహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై, అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆలయాలకు విరాళాలు

స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో

వాడపల్లి (ఆత్రేయపురం): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నిర్మితమవుతున్న నిత్యాన్నదాన శాల నిర్మాణానికి రావులపాలేనికి చెందిన కంకటాల సూర్యనారాయణ, భారతి దంపతులు రూ.1,00,000 విరాళాన్ని శుక్రవారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటాన్ని ఈవో సూర్యచక్రధరరావు అందజేశారు.

విరాళం అందిస్తున్న దాత

రావులపాలెం పట్టణం: ముసలిరామాలయం ప్రాంగణంలో శిర్డీ సాయిబాబా ఆలయంలో అన్నదానానికి గ్రామానికి చెందిన సత్తి అప్పారెడ్డి, మంగాయమ్మ దంపతులు శుక్రవారం రూ.1,01,116 విరాళాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డికి అందించారు. దాతను కమిటీ సభ్యులు, తదితరులు అభినందించారు.

దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరప్రసాద్

రాజోలు, న్యూస్‌టుడే: దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(అలింకో) ద్వారా ఏర్పాటు చేసిన కృత్రిమ ఉపకరణాలను శుక్రవారం ఆయన దివ్యాంగులకు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 385 మందికి రూ.76 లక్షలతో 650 ఉపకరణాలు అందజేశారు. అలింకో డైరెక్టర్ నివాద్, డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఉప ఎంపీపీలు అనందరాజు, శ్యాంబాబు, తెదేపా రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, సర్పంచి రేవు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లిలో వెంకన్నకు బుల్లితెర నటి పూజలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరస్వామిని జబర్దస్త్ నటి వర్ష శుక్రవారం దర్శించుకుని పూజలు చేశారు. దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి ఆశీర్వచనం గావించారు. ఆమెతో సెల్ఫీ తీసుకునేందుకు పలువురు భక్తులు పోటీ పడ్డారు.

రహదారిపై ప్రయాణం.. ప్రమాదకరం

నల్లచెరువు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంచాయతీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన సీసీ రహదారి కొంత భాగం పంట బోదెలోకి కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. రాకపోకలకు విద్యార్థులు, గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారికి మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి తెలిపారు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

యునాని వైద్యం.. ఆవరణే కార్యాలయం!

నగరంలోని పీహెచ్‌సీ పాత భవనంలో చాలాకాలం కొనసాగిన యునాని వైద్యశాలకు వసతి కరవవడంతో సామగ్రి ఇలా వరండాపైకి చేరింది. భవనం శిథిల స్థితికి చేరినందున కార్యకలాపాలు నిర్వహించొద్దని అధికారులు ఇటీవల చెప్పడంతో చివరికి అరుగే శరణ్యమైంది. కొన్ని రకాల మందుల పెట్టెలను సమీపంలోని ఓ ఇంటి అరుగుపై పెట్టారు. చెంతనే ఉన్న పీహెచ్‌సీ కొత్త భవనంలో మందులు పెట్టుకుని వైద్యం చేసేందుకు అవకాశం లేకపోవడంతో ఔషధ సహాయకురాలు నిస్సహాయంగా చూస్తున్నారు. యునాని వైద్యశాలను నిర్వహించేందుకు వసతి లేకపోవడంతో ఇబ్బంది ఎదురైందని ఫార్మాసిస్ట్ బి.సోని తెలిపారు. –న్యూస్‌టుడే, మామిడికుదురు

చెట్టు కూలి పరివర్తకం ధ్వంసం

సోంపల్లి-బి.సావరం రోడ్‌లో తాగునీటి ట్యాంక్ సమీపంలో శుక్రవారం కొబ్బరిచెట్టు కూలి విద్యుత్తు స్తంభం, దానికి ఉన్న పరివర్తకం ధ్వంసమయ్యాయి. విద్యుత్తు తీగలు తెగి పడిన సమయంలో రోడ్‌పై ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోగా.. సిబ్బంది వచ్చి మరమ్మతులు చేపట్టారు. -న్యూస్‌టుడే, రాజోలు

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

నీటిని పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వరరావు

అయినవిల్లి: వర్షాకాలంలో జ్వరాలపట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నేదునూరు గ్రామంలోని పలుకాలనీల్లో పర్యటించి పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు

వెంకటలక్ష్మి

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యవహరించనున్నారు. మార్కెట్ కమిటీ జనసేనకు కేటాయించడంతో మడికికి చెందిన కొత్తపల్లి వెంకటలక్ష్మి అధ్యక్షురాలిగా, ఆలమూరు తెదేపా నాయకుడు కేతా రాంబాబు ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా ఆకుల రామాంజనేయులు, చింతలపూడి శ్రీనివాస్‌కుమార్, దూలం మంగలక్ష్మి, గాదె మంగ, కాలా సత్యవేణి, కొమ్ము దేవి, నామాల సూర్యనారాయణమూర్తి, రాయుడు నాగరామదుర్గ, టేకుమూడి సీతారామలక్ష్మి, తోరాటి సత్యకిశోర్, వెత్సా సుబ్బారావు, గుత్తుల నాగేశ్వరావు, దండ శ్రీదేవిలను నియమించారు.

సొసైటీ అధ్యక్షుల నియామకం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండలంలోని తొమ్మిది గ్రామాల్లో సహకార పరపతి సంఘాలకు అధ్యక్షులను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సొసైటీల అధ్యక్షులుగా ముదునూరి రామభద్రిరాజు (ఆత్రేయపురం), మేడిద సత్తిబాబు (లొల్ల), కనుమూరి రామలింగరాజు (పులిదిండి), కోమలి నాగసూర్యనారాయణ (రాజవరం), మెర్ల నాగేశ్వరావు (ర్యాలి), తోటకూర సుబ్బరాజు (ఉచ్చిలి), ముళ్లపూడి వెంకటకృష్ణకిశోర్ (వద్దిపర్రు), దండు సీతారామరాజు (వసంతవాడ), నాగిరెడ్డి సత్యనారాయణ (వెలిచేరు) నియమితులయ్యారు.

తేనెటీగల పెంపకంతో కర్షకులకు ఆర్థిక భరోసా

అంబాజీపేట, న్యూస్‌టుడే: తేనెటీగల పెంపకంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని కృషీవల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ సంస్థ ఛైర్మన్ గణపతి వీరరాఘవులు, సంకల్ప సేవా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.రత్నకిషోర్ అన్నారు. తేనెటీగల పెంపకంపై అంబాజీపేట కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ సంస్థ కార్యాలయంలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సును సంస్థ సీఈవో అడ్డాల గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. వీరరాఘవులు, రత్నకిశోర్ మాట్లాడుతూ ఎకరా కొబ్బరితోటలో పది పెట్టెలతో తేనెటీగల పెంపకం చేపడితే సుమారు రూ.40 వేలు ఖర్చవుతుందన్నారు. 45 రోజులకు 120 నుంచి 150 కిలోల తేనె ఉత్పత్తి చేయవచ్చన్నారు. శిక్షకుడు నటరాజ్, సంకల్ప సేవా ఫౌండేషన్ డైరెక్టరు సునీల్, శశాంక, గుబ్బల విక్రమ్, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

భవనాన్ని వినియోగించేందుకు చర్యలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం ఇరిగేషన్ సబ్‌డివిజన్ కార్యాలయం వద్ద రెండు దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న భవనాన్ని వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని డీఈఈ ఆర్.నాగార్జున తెలిపారు. పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా శుభ్రం చేయించి మరమ్మతులు చేయాల్సివస్తే ఆ పనులు కూడా చేపడతామని డీఈఈ వెల్లడించారు.

చిన్నారి శస్త్రచికిత్సకు రూ.1.25 లక్షల సాయం

ఆర్థికసాయం అందిస్తున్న సంస్థ సభ్యులు

రావులపాలెం పట్టణం: తూర్పుగోదావరి జిల్లా పెరవలి గ్రామానికి చెందిన ఆరేళ్ల కళ్యాణిమౌనిక ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ కాగితాలకు నిప్పంటుకుని శరీరంపై కాలిన గాయాలయ్యాయి. ఇప్పటికే రెండు సర్జరీలు చేయించారు. ఇంకా సర్జరీలు చేయాల్సి ఉండటంతో ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో రావులపాలేనికి చెందిన శ్రీకాశీఅన్నపూర్ణ సేవా సంస్థ, దాతలు రూ.1.25 లక్షల విరాళాన్ని సేకరించారు. ఈ మొత్తాన్ని చిన్నారి కుటుంబానికి శుక్రవారం అందజేశారు. దాతలు, సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్మశానవాటికలో ఇసుక తవ్వకాలు

పి.గన్నవరం: పి.గన్నవరం శివారు తాటికాయలవారిపాలెం సమీపంలో వశిష్ఠ ఎడమ ఏటిగట్టు దిగువన శ్మశానవాటికలో గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్థానికులు అడ్డుకున్నారు. శ్మశానవాటికలో ఇసుక తీయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు ట్రాక్టర్లను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించారు. వాటిని తహసీల్దార్‌కు అప్పగించామని ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు.

సామాజిక సేవల్లో రోటరీ ముందంజ

రోటరీ క్లబ్ కార్యవర్గంతో సభ్యులు

మలికిపురం, న్యూస్‌టుడే: సామాజిక సేవలు అందించడంలో రోటరీ స్వచ్ఛంద సేవా సంస్థ ముందంజలో ఉందని రోటరీ ఫౌండేషన్ రీజనల్ ఛైర్ పర్సన్ ఎం.ఎస్.వాసు అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాల సెమినార్ హాలులో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు బత్తుల ఝాన్సీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన మలికిపురం రోటరీక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షుడిగా గెడ్డం ఫిలిప్‌రాజు, కార్యదర్శిగా డాక్టర్ బందెల సంపత్‌కుమార్, కోశాధికారిగా దొంగ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులతో ఇన్‌స్టలేషను ఆఫీసరు ఎం.ఎస్.వాసు ప్రమాణస్వీకారం చేయించారు. రోటరీ 3020 అసిస్టెంట్ గవర్నర్ గన్నాబత్తుల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

తెలగా ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు తాలూకా తెలగా ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటయింది. శివకోటిలోని మంగెన గంగయ్య తెలగా కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడిగా పంగం శ్రీనాగవెంకటభైరవమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కొణితం శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శిగా అడబాల వెంకటవీరాస్వామినాయుడు ఎన్నికయ్యారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఆగస్టు 24న ఉపకార వేతనాలు అందజేయాలని నిర్ణయించారు. గత పాలకవర్గ సభ్యులను సత్కరించారు. అడబాల బాపన్నాయుడు, రేకపల్లి నాగేశ్వరరావు, పంగం బ్రహ్మాజీరావు, అడబాల సుబ్బారావు, పైడిపర్తి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్

అంబాజీపేట, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఇరుసుమండలో పంచాయతీ కార్యదర్శి ఆర్.ఏడుకొండలుచంటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేయడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బోధనేతర పనుల ఒత్తిడి తగ్గించాలి

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులపై బోధనేతర పనుల ఒత్తిడిని తగ్గించాలని, యాప్‌ల భారాన్ని కూడా తొలగించాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దీపాటి సురేష్‌బాబు అన్నారు. మామిడికుదురు, పాశర్లపూడిలంక, మొగలికుదురు తదితర గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరాయంగా పోరాటం సాగిస్తామన్నారు. సంఘ నాయకులు కంకటాల చంద్రశేఖర్, పంగం బ్రహ్మాజీ, యాళ్లపల్లంరాజు, చింతా రమేష్, వైవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో జనాభా దినోత్సవ ర్యాలీ

మామిడికుదురు, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నగరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ జరిగింది. కుటుంబ నియంత్రణ, ఆరోగ్య సేవలు, విద్యాభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి జాన్‌లెవీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

కొత్తపేట: జనాభా నియంత్రణ, కుటుంబ సంక్షేమం, సుస్థిర అభివృద్ధిపై యువతను చైతన్యవంతులను చేయాలని వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.పి.రాజు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఎకనామిక్స్, జువాలజీ డిపార్టుమెంట్ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉపాధి పనులు

పట్టించుకోని అధికారులు

చేపల చెరువు బాగుజేస్తున్న వేతనదారులు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేసవిలో ఆత్రేయపురం మండలంలో కాలువలు కట్టేసిన సమయంలో లొల్ల లాకుల వద్ద ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్ చెంతన ఉపాధి వేతనదారులతో నీటిలో పూడికతీత పనులకు సంబంధించి ఎలా కొలతలు తీశారని అప్పట్లో పలువురు ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే ఆ పనులను నిలిపివేశారు. ఇటీవల ఉచ్చిలి, ఆత్రేయపురం అగ్రహారం వెళ్లే రహదారి చెంతన ఒక రైతుకు సంబంధించి అరటి తోటలో బోదెలు తవ్వే పనులు చేయడంపైనా విమర్శలు వచ్చాయి. ఈ పనుల విషయాన్ని అధికారుల వద్ద ప్రశ్నించగా ఇతర చేలల్లోని మురుగు పోవడానికి బోదెలు తవ్వవచ్చని చెప్పారు. కొంత మంది రైతులు తమ చేలల్లో కూడా ఇలాంటి పనులు చేయాలని కోరారు. మిగతా గ్రామాల రైతుల పొలాల్లో పంట బోదెల ఏర్పాటు, గట్టులంకలు వేయడం వంటి పనులు చేస్తే వారికి ప్రయోజనం చేకూరుతుంది. గురువారం ఉచ్చిలి గ్రామంలో బొబ్బర్లంక రాష్ట్రీయ రహదారి పక్కన ఉన్న ప్రైవేటు చేపల చెరువులో ఉపాధి హామీ పథకం కూలీలు చెత్త, తూడు, నాచు తొలగించే పనులు చేపట్టారు. ఇలా పలు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నట్లు సమాచారం. చెరువు బాగుజేత విషయమై మండల ఉపాధి హామీ ఏపీవో విజయారెడ్డి వద్ద ప్రస్తావించగా.. ప్రైవేటు చెరువుల్లో పనులు చేయకూడదన్నారు. పనులు చేస్తున్నారన్న విషయం తెలుసుకుని వెంటనే నిలుపుదల చేసినట్లు చెప్పారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

(c) eenadu

టిడ్కో వాసులకు మౌలిక వసతుల కల్పన

ఈనాడు కథనానికి స్పందన

అల్లవరం, న్యూస్‌టుడే: బోడసకుర్రు టిడ్కో సముదాయం వద్ద పూర్తిస్థాయి వసతులు కల్పించడం జరుగుతుందని అమలాపురం పురపాలిక కమిషనర్ నిర్మల్‌కుమార్ తెలిపారు. ఈ సముదాయాల వద్ద నెలకొన్న అపరిశుభ్రతపై ఈ నెల 6న 'వ్యాధుల కాలం.. వీధుల్లో అపరిశుభ్రం' పేరుతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కమిషనర్ శుక్రవారం ఆయా పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు తాము తాగునీరు, వీధి దీపాల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారానికి మూడు రోజుల పాటు ట్యాంకు ద్వారా మంచినీరు అందిస్తామని, క్రమం తప్పకుండా చెత్త తొలగింపు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

అల్లవరం, న్యూస్‌టుడే: అల్లవరం మండలం బెండమూర్లంక ఉపకేంద్రం పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ రాంబాబు తెలిపారు. పీటీఆర్ నియంత్రికకు మరమ్మతులు నిర్వహిస్తున్నందున ఈ అంతరాయం కలగనున్నట్లు ఆయన తెలిపారు.

శ్రీవారి ఆలయ నిర్మాణానికి రూ.2.75 కోట్లు

యానాం, న్యూస్‌టుడే: యానాం మీసాల వెంకన్న ఆలయ పునర్నిర్మాణానికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగసామి రూ. 2.75 కోట్లు శుక్రవారం అందజేశారని పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెల్లించాల్సిన నగదు నిమిత్తం అడిగిన వెంటనే నిధులిచ్చి సహకరించిన సీఎం రంగసామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన మొత్తానికి భక్తుల విరాళాల్ని జతచేసి తితిదేకు అందజేస్తానన్నారు. ఫ్రాన్సుతిప్ప నివాస ప్రాంతాలు, ప్రజాపనుల శాఖకు సంబంధించిన అనేక అంశాలపై అధికారుల్ని కలిసినట్లు మల్లాడి తెలిపారు.

మైదానంలో వసతుల కరవు

యానాం, న్యూస్‌టుడే: జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఆటలు ఆడుకునేందుకు వచ్చే క్రీడాకారులు, విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాల్ని కల్పించాలని కోరుతూ యానాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరదాని దినేష్, మెల్లం శ్రీను, అరుణ్‌కుమార్, గణేష్ పరిపాలనాధికారి ఆర్. మునిస్వామికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈతకొలను శుద్ధి చేయకపోవడంతో అపరిశుభ్రంగా తయారైందని, చర్మవ్యాధులు వస్తున్నాయని వివరించారు. మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం లేవని వాపోయారు. సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: అమలాపురం హైస్కూల్ సెంటర్ కాలువలో చెత్త వేయడంతో మురుగు పారడం లేదు. **- రాజా, వ్యాపారి**

సమస్య: అమలాపురం బూపయ్య అగ్రహారంలో రోడ్డుపై చెత్త వేస్తున్నారు. దీంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **- శ్రావణ్, స్థానికుడు**

సమస్య: ముమ్మిడివరం గేట్ రోడ్డు దుమ్ము, ధూళితో నిండి అపరిశుభ్రంగా తయారైంది. **- రవి, వ్యాపారి**

సమస్య: అమలాపురం గొవ్వాలవారి వీధిలో పగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. **- కుమార్, స్థానికుడు**

సమస్య: అమలాపురం కాలేజీ రోడ్డులో చుట్టుపక్కల వారు చెత్త వేస్తున్నారు. దీంతో ఇబ్బందిగా ఉంది. **- ప్రవీణ్, వ్యాపారి**

పరిష్కారం: హైస్కూల్ సెంటర్‌లో కాలువ, బూపయ్య అగ్రహారంలో చెత్త, ముమ్మిడివరం గేట్ రోడ్డు దుమ్ము, గొవ్వాలవారి వీధిలో వీధి దీపాలు, కాలేజీ రోడ్డులో చెత్త సమస్యలు తెలుపగా సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగింపజేశారు. రోడ్డుపై మురుగు కాలువలో చెత్తవేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. - న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

స్పందనకు సంతసం

చెత్త తొలగించాలి..

సమస్య: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి బొండాయకోడుతూము ప్రాంతంలో రోడ్డు చెంతన చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. **- కె.నాగేశ్వరరావు, స్థానికుడు**

సమస్య: నగర పంచాయతీ పరిధి కొండాలమ్మచింత ప్రాంతానికి సమీపంలో రోడ్డు చెంతన చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. **- కె.నారాయణరావు, స్థానికుడు**

పరిష్కారం: కొండాలమ్మచింత, బొండాయకోడుతూము ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపి చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, ముమ్మిడివరం

అరకొర పనులు.. జనం అవస్థలు

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఈ ఏడాది మే నెలలో పనులు ప్రారంభించారు. మూడు నెలలు గడుస్తున్నా పూర్తికాలేదు. గుత్తేదారులు తమకు నచ్చినట్లు చేస్తున్నారని వాహనదారులు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సీతారావుపేట శివారు రోడ్డు(ఆనంద్ మార్గ్) ఇలా..

రూ.లక్షలు వెచ్చించినా..

సుమారు రూ.5 లక్షలతో ఈడబ్ల్యూఎస్ కాలనీలో కేవలం కంకర వేసి వదిలేశారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. రూ.20 లక్షలతో కబేలా నుంచి సావరం బైపాస్‌కు వెళ్లే రహదారి పరిస్థితి దారుణంగా ఉందని వాపోతున్నారు. సీతారావుపేట రహదారి శివారు నుంచి నల్లవంతెన బైపాస్ కలిపేలా రూ.20 లక్షల నిర్మాణం ఆగిపోయింది. కాలువ అటువైపు శ్మశానవాటిక నుంచి నల్లవంతెన బైపాస్ రోడ్డు కలిపేలా నిర్మాణం చేపట్టలేదు. కేవలం జంగిల్ క్లియరెన్స్ (చెట్లు, మొక్కల తొలగింపు)కే రూ.2.95 లక్షలు కేటాయించడం గమనార్హం.

పట్టని నాణ్యత ప్రమాణాలు

మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రహదారుల నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. గుత్తేదారులు కేవలం గ్రావెల్ వేసి మమ అనిపిస్తున్నారు. వేసిన కొద్ది రోజులకే కంకర తేలిపోతోంది. ఆయా మార్గాల్లో వాహనాలు వెళ్తుంటే దుమ్ము , ధూళి కమ్మేస్తూ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని చోట్ల ఇంకా పనులు మొదలు పెట్టని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో కౌన్సిలర్లు, అధికారులు పర్యవేక్షించి పనులు పూర్తి చేయించాలని అంతా కోరుతున్నారు. ఇవి నిర్మిస్తే ట్రాఫిక్ కష్టాలు తీరతాయని ఆశిస్తున్నారు.

కబేలా నుంచి సావరం వెళ్లే మార్గం దుస్థితి

ఆదేశాలు జారీచేస్తాం

దీనిపై మున్సిపల్ డీఈ సత్యనారాయణను వివరణ కోరగా ఈడబ్ల్యూఎస్ కాలనీ నుంచి సావరం బైపాస్, సీతారావుపేట శివారు రోడ్డు నిర్మాణాలు ఇంకా పూర్తవ్వలేదన్నారు. వీటిని నిర్మించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. పనుల్లో నాణ్యత పాటించేలా చూస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి లక్ష్యం

తాళ్లరేవు, అమలాపురం గ్రామీణం, అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. తాళ్లరేవు మండలం సుంకరపాలెంలో తెదేపా క్లస్టర్ సమన్వయకర్త మోపూరి వెంకటేశ్వరరావు, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు టిళ్లపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. వృద్ధులు, యువకులు, మహిళలతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగాబత్తుల బాలకృష్ణ, మోపూరి రెడ్డినాయుడు, చీకట్ల నాగేశ్వరరావు, తాతిపూడి నాగేశ్వరరావు, సాగి బాబ్జీరాజు, వేగేశ్న భాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు. ● అమలాపురం మండలం ఎ.వేమవరంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కూటమి పాలనలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమాల గురించి వివరించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, అధికారి వెంకటలక్ష్మి, బాబ్జి, బొర్రా ఈశ్వరరావు, మట్టా మహాలక్ష్మీ ప్రభాకర్, చొల్లంగి సాయిబాబు, వీరేష్‌కుమార్, రావూరి భాస్కరరావు, దాసం గోపి తదితరులు పాల్గొన్నారు. ● అమలాపురం పట్టణం 28వ వార్డులో నియోజకవర్గ పరిశీలకుడు పెచ్చెట్టి బాబు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, పట్టణ కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ, కర్రి దత్తుడు, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు.

సుంకరపాలెంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ఎ.వేమవరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఆనందరావు, తదితరులు

సావరం రోడ్డులో.. తెదేపా నాయకులు

స్వాహా చేసిన సొమ్ము ఇప్పించాలి

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: అమలాపురం మండలం వన్నెచింతలపూడి గ్రామానికి చెందిన గౌతమ్ మహిళా శక్తి సంఘం అధ్యక్షురాలు పరమట శారద సుమారు రూ. 1.70 లక్షలకు సమాధానం చెప్పాలని ఆ సంఘ మహిళలు అమలాపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. తమ డబ్బులను బ్యాంకుకు కట్టకుండా ఆమె సొంత అవసరాలకు వినియోగించుకున్నారని ఆరోపించారు. సొమ్ములు తిరిగి ఇప్పించాల్సిందిగా కోరుతూ ఫిర్యాదు అందజేశామన్నారు.

సాగర సంగమంలోకి వరదనీరు

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: గోదావరికి వరద నీరు వచ్చిందంటే తీర ప్రాంత ప్రజల గుండెల్లో గుబులే. శుక్రవారం దవళేశ్వరం బ్యారేజీ నుంచి అధిక మొత్తంలో వరదనీరు వదలడంతో గోదారమ్మ పరవళ్లు తొక్కుతూ అంతర్వేది సాగర సంగమంలో కలిసింది. సంప్రదాయ మత్స్యకారులు తమ వలకట్లను తీసుకువచ్చి ఒడ్డున పెట్టుకున్నారు. ప్రవాహ వేగం అధికంగా ఉండటంతో గోదావరిలో చేపల వేట విరమించారు.

బకాయిలు విడుదల చేయాలి

నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని శుక్రవారం కలెక్టరేట్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా ఫీజు చెల్లింపులు నిలిచిపోవడం వల్ల కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నాయన్నారు. కోర్సులు పూర్తయిన వారు విద్యార్హత ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. తక్షణం ప్రభుత్వం స్పందించి బకాయిలను విడుదల చేయాలని వారు కోరారు. అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

అధ్వానంగా ఏటిగట్టు రోడ్డు

వృద్ధగౌతమి గోదావరి కుడి ఏటిగట్టు పరిధి పల్లంకుర్రులోని బూలవారి మొండి నుంచి రామాలయంపేట వరకు రోడ్డు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. పదేళ్ల కిందట నిర్మించిన గ్రావెల్ రోడ్డు పాడై వర్షాలకు నీరు నిలిచి బురదమయంగా మారతుంది. దీంతో ఆక్వా రైతులు, మొక్కల తిప్ప, రామాలయంపేట తదితర శివారు ప్రాంతాల ప్రజలు ఇబ్బందిగా ఉందంటున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

మహిళలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సముద్రపు నాచుతో లాభాల పంట

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: తీర ప్రాంతాల్లో సముద్రపు నాచు పెంపకం ద్వారా ఎన్నో లాభాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. శుక్రవారం ఎస్. యానాంలో దీనిపై మహిళలకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త శ్రీహర్ష మాట్లాడుతూ ఈ మొక్కలను పెంచడం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే వీలు కలుగుతుందన్నారు. 40 మందికి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా మత్స్యశాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.

ప్రజల ఫిర్యాదులను పట్టించుకోండి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో అపరిశుభ్రత ఎక్కువైందని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, సిబ్బంది అప్రమత్తంగా ఉండి శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ ఆదేశించారు. అమలాపురం పురపాలక సంఘ కార్యాలయంలో అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బందితో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్ల పక్కన మట్టి పేరుకుపోయిందని, పిచ్చిమొక్కలను తొలగించాలని, రోడ్డుకు అడ్డంగా ఉండే ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. డీఈ సత్యనారాయణ, ఏఈలు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ నిర్మల్‌కుమార్

శాకంబరిగా అమ్మవారు

పద్మావతి, అలివేలు మంగ

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అమలాపురం మండలం బండారులంకలో వేంచేసిన పద్మావతి, అలివేలుమంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం అమ్మవార్లను శాకంబరిగా పలు రకాల కూరగాయలతో అలంకరించారు. మహిళలు సారె సమర్పించారు. శ్రీనివాసా బాల మిత్ర సంఘం ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. ● ఈదరపల్లి వంతెన వద్ద దుర్గాభవాని ఆలయంలో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి పెద్దవంతెన వద్ద ఉన్న విజయదుర్గ ఆలయంలో అమ్మవారిని 200 కిలోల కూరగాయలు, ఆకుకూరలతో శాకంబరిగా అలంకరించారు. వెత్సా వీరేష్, బంగారమ్మ దంపతులు అమ్మవారికి ఆషాఢ మాసం సారెను సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విజయదుర్గమ్మ

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా శాంతియుత పరిష్కారాలకు ప్రాధాన్యం ఇవ్వాలని రెండవ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్ పి. గోవర్ధన్ తెలిపారు. అమలాపురం కోర్టు ప్రాంగణంలో 'దేశం కోసం మధ్యవర్తిత్వం' వారోత్సవాల గోడపత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 16 వరకు వారోత్సవాలు జరుగుతాయని, మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి ఏడుగురు న్యాయవాదులకు 40 గంటల పాటు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సివిల్‌జడ్జి ఎస్. శ్రీలేఖ, స్పెషల్ మెజిస్ట్రేట్ పి. ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి అజయ్‌కుమార్, నందెపు చినవెంకటేశ్వరరావు, కళా వెంకట్రావు, బీవీ వెంకటరమణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: మధ్యవర్తిత్వ ప్రయోజనాలు గుర్తించి కేసులు పరిష్కరించుకోవాలని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ ఛైర్మన్, జూనియర్ సివిల్‌జడ్జి మహ్మద్ రహంతుల్లా సూచించారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ స్టాళ్లను ఆయన ప్రారంభించారు. గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, ప్యానల్ లాయర్ గుత్తుల శ్రీనివాసరావు, దోనిపాటి ఆంజనేయులు, కేవీఎల్‌వీ ప్రసాదరావు, ఎంటీ ప్రసాద్, ఈఎస్ఎన్ బాబు, ఎం.ఆలీహసన్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి పి.గోవర్ధన్, జడ్జి ఎస్.శ్రీలేఖ

ముమ్మిడివరం కోర్టు ప్రాంగణంలో జూనియర్ సివిల్‌జడ్జి రహంతుల్లా తదితరులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

చదరంగం పోటీల్లో ప్రతిభ

అమలాపురం పట్టణం, అమలాపురం గ్రామీణం: జిల్లాస్థాయి అండర్-15 చదరంగం పోటీల్లో బాలుర విభాగం నుంచి నలుగురు, బాలికల విభాగం నుంచి నలుగురు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని జిల్లా సంఘ కార్యదర్శి తాడి సురేష్ తెలిపారు. అమలాపురం విట్స్ పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలు సురేష్, శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొనగా 8 మంది విజేతలకు బహుమతులు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం

ఉప్పలగుప్తం: అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం ఆయన నంగవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి టీవీ, వంట పాత్రలు అందజేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.48/2011
O.S.No.117/2005

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్, అమలాపురం ...డిహెచ్ఆర్
మరియు
1. గండు అర్జునరావు వగైరాలు ...జె. డి. ఆర్స్
2. అడపా శ్రీరామకృష్ణ, తండ్రి: సూర్యనారాయణ మూర్తి, హిందువు, వ్యాపారం, వయస్సు 50 సం॥లు, R/o గాంధీనగర్, అమలాపురం ...2వ జె. డి. ఆర్.

పై నంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం 2వ జె. డి. ఆర్. తాలూకు 2వ జె. డి. ఆర్.కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తిని డి. హెచ్. ఆర్. కంపెనీ వారు వేలంకు తీసుకువచ్చుచున్నారు. సదరు వేలం ది. 28-07-2025న అయి ఉన్నది. గనుక వేలంలో పాల్గొనదలచిన వారు మిగిలిన వివరములకు డి. హెచ్. ఆర్. కంపెనీ వారి వద్ద గాని, ప్లీడరు గారిని గాని సంప్రదించవచ్చును.

షెడ్యూల్

తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మున్సిపల్ ఏరియా, అమలాపురం గ్రామం తాలూకు కళావంతుల (సూర్యబలిజ) వీధికి చెందిన 2వ జె. డి. ఆర్. అడపా శ్రీరామకృష్ణ తాలూకు 2వ జె. డి. ఆర్. స్వాధీన హక్కు భుక్తములో గల గ్రామకంఠం 167.5 చ॥గజములు ఖాళీ స్థలం, ఆర్. ఎస్. నెంబర్ 392/1 అందలి స్థలంనకు హద్దులు. **తూర్పు:** ఉమ్మడి మార్గము (42 అడుగులు); **దక్షిణం:** కోటిపల్లి శేషావతారం గారి భూమి (42 అడుగులు); **పడమర:** కోటిపల్లి శేషావతారం గారి ఇల్లు, స్థలం (35 అడుగులు); **ఉత్తరం:** నారింశెట్టి సూర్యకుమారి గారి ఇంటి స్థలం (36 1/2 అడుగులు).

పై హద్దులు మధ్యస్తమైన 167.5 చ॥గజముల ఖాళీ స్థలం మరియు మామూలు నీటి మార్గములు, దారి వగైరా సర్వం సహా.

N.B: పై జప్తు దర్మిలా అమీనా గారు Testకు ముందుగా 2వ జె. డి. ఆర్. షెడ్యూల్ దాఖలా భూమిలోని డోరు నెంబర్ 2-2-27/3 నంబరు గల డాబా ఇల్లును తొలగించినారు.

డి. హెచ్. ఆర్. విలువ: రూ.4,00,000/-లు
జె.డి.ఆర్. విలువ : తెలుపలేదు
అమీనా విలువ : రూ.12,00,000/-లు

వంక రామకృష్ణ విద్యాశంకరం
అమలాపురం, డి. హెచ్. ఆర్. తరపు అడ్వకేట్
ది. 08-07-2025 అమలాపురం

పట్టణం.. ఇక పరిశుభ్రం

– న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లా కేంద్రంగా అమలాపురం మార్పు చెందినా ఆ స్థాయి వసతులు లేక ఎక్కడికక్కడ అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తూ ఉండేది. దీంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జిల్లా అధికారులు, పర్యటనకు వస్తున్న రాష్ట్రస్థాయి నాయకులు విస్మయం వ్యక్తం చేసేవారు. గతంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు అమలాపురం పట్టణం మేజర్ పంచాయతీ కన్నా దారుణంగా ఉందని వ్యాఖ్యానించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ప్రత్యేక ప్రణాళికతో ముందుకు

అమలాపురం పట్టణ పరిధిలో ఉన్న రహదారులు, విభాగినులు(డివైడర్లు), ఉద్యానవనాలు, ఇతర ప్రాంతాల్లో పేరుకుపోతున్న చెత్త, ఇతర వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించేందుకు కమిషనర్ నిర్మల్‌కుమార్ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారు. వారాని రెండు రోజుల పాటు అన్నిశాఖల సిబ్బంది ఆధ్వర్యంలో ఒక ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో శుభ్రం చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు.

మంగళ, శుక్రవారాల్లో..

ప్రతి మంగళ, శుక్రవారం రోజుల్లో మధ్యాహ్నం నుంచి పట్టణంలో ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసి అక్కడ ఉన్న చెత్త, ఇతర వ్యర్థాలను పూర్తిగా తొలగిస్తారు. దీనిలో భాగంగా ఈ మంగళవారం ఈదరపల్లి వంతెన నుంచి పురపాలిక కార్యాలయం వరకు ఉన్న డివైడర్లు, ప్రధాన రహదారుల వెంట పేరుకుపోయిన వ్యర్థాలను, బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించారు. విభాగినుల మధ్య పిచ్చిమొక్కలను తొలగించారు.

పూర్తిస్థాయిలో చర్యలు

ఉద్యానవనాల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఇక్కడ పూర్తిస్థాయిలో శుభ్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఈ కార్యక్రమం ప్రారంభించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య పనుల్లో సిబ్బంది

అన్ని ప్రాంతాల్లోనూ పనులు

వారంలో రెండు రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టనున్నాం. దీనిని మంగళవారం నుంచి ప్రారంభించాం. దీనిలో అన్ని విభాగాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది భాగస్వాములుగా ఉంటారు. దీంతో పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకుంటాం. **- నిర్మల్‌కుమార్, అమలాపురం పురపాలిక కమిషనర్**

జనాభా దినోత్సవం

కాట్రేనికోన న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని చెయ్యేరులోని శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సెక్రటరీ కరస్పాండెంట్ డీవీఎస్ఎస్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ మాట్లాడుతూ జనాభా పెరుగుదలతో కలిగే సమస్యలను వివరించారు. ఆర్థిక అసమానతలకు దారితీసి పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ క్లబ్ ఆధ్వర్యంలో సత్కారం

కాట్రేనికోన న్యూస్‌టుడే: తెలుగు సాహిత్యంలో కృష్ణా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న కాట్రేనికోనకు చెందిన అణివిళ్ల శ్రీవాణి సుబ్బలక్ష్మిని స్థానిక ఫ్రెండ్లీ క్లబ్ వ్యవస్థాపకుడు ఆకొండి రవీంద్రజోగయ్యశాస్త్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. లక్ష్మీనారాయణమూర్తి, గ్రంధి నానాజీ, పవిత్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

శాకంబరిగా పెద్దమ్మతల్లి

మండపేట, ద్వారపూడి, న్యూస్‌టుడే: మండపేట మండలం ఏడిదరోడ్డులోని ప్రసిద్ధిచెందిన పెద్దమ్మతల్లి అమ్మవారు శుక్రవారం శాకంబరిగా దర్శనమిచ్చారు. ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పళ్లు, ఆకుకూరలతో ప్రకృతిమాతగా అలంకరించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ వాలిన వీరబాబు ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మండిపూడి చంద్రశేఖర్, కేతిన శ్రీనివాస్, అడ్డాల సత్తిబాబు, చల్లా శివరామ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

మండపేట

•మండపేట •రామచంద్రపురం

అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు

మండపేట: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ అప్పలరాజు తెలిపారు. రసాయనశాస్త్రం, సంస్కృతం, పౌరశాస్త్రం బోధించేందుకు పీజీలో 50 శాతం మార్కులు సాధించి ఆసక్తిగలవారు ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారికి కళాశాలలో 17వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహిస్తామని, ఎంపికైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారితోషికం చెల్లిస్తామని వివరించారు.

ఎమ్మెల్యే పర్యటన నేడు

రాయవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం రాయవరం మండలంలో పర్యటించనున్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఉదయం 8.30 గంటలకు చెల్లూరు, 9.30 గంటలకు కూర్మాపురం, 10.30 గంటలకు కురకాళ్లపల్లి, 11.30 గంటలకు వెంటూరులో ఎమ్మెల్యే ఇంటింటా పర్యటిస్తారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

రామచంద్రపురం: సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలు వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ కె.రత్నాలరావు తెలిపారు. రత్నంపేట మంత్రి క్యాంపు కార్యాలయం, భాష్యం, స్కూల్, శ్రీహరి చర్మ వ్యాధుల ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో సరఫరాను నిలిపివేస్తామని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | కపిలేశ్వరపురం: 97044 16418 | పామర్రు: 80085 74228

వ్యర్థాల తొలగింపు..

స్పందనకు వందనం

రాయవరం మండలం వి.సావరం రజకుల పేట వద్ద డ్రెయినేజీ అపరిశుభ్రంగా ఉందని 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా కార్యదర్శి రమణ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. డ్రెయినేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులతో తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, రాయవరం

సమస్య: ద్వారపూడి పంచాయతీ పరిధిలోని వేములపల్లిలో రహదారి పక్కన వ్యర్థాలు వేస్తున్నారు. దుర్వాసన తీవ్ర వెదజల్లుతోంది.

- కె.కృష్ణ, ద్వారపూడి

సమాధానం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణకు తెలియజేయగా ఆయన వెంటనే సిబ్బందిని పంపించి చెత్త తొలగించే పనులు చేపట్టారు.

– న్యూస్‌టుడే, ద్వారపూడి

సమస్య: వైఎస్సార్‌నగర్ 16వ వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిలో విష పురుగులు, పాములు ఇళ్లలోకి వచ్చేస్తున్నాయి.

- చిందాడ ఏసు, స్థానికుడు

సమాధానం: అవసరమైన సామగ్రి లేక మరమ్మతులు చేయలేదు. సామగ్రిని తెప్పించి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

- సునీల్, మున్సిపల్ ఏఈ

– న్యూస్‌టుడే, రామచంద్రపురం

క్షీర సాంకేతిక దర్శనిపై నిర్లక్ష్యం

✦ పశు వైద్యులకు కొరవడిన శిక్షణ

మండపేట, న్యూస్‌టుడే: మండపేటలోని రాష్ట్ర పశు సంవర్ధక శిక్షణ కేంద్రంలో ఏర్పాటుచేసిన క్షీర సాంకేతిక దర్శని పనితీరు మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పశువుల్లో గర్భధారణపై అవగాహన, శిక్షణకు వచ్చే పశు వైద్యులు, రైతులకు పాలు, పాల ఉత్పత్తులు, పోషక విలువలు కలిగిన వివిధ పశుగ్రాసాల పెంపకంపై అవగాహన కల్పించి శిక్షణ అందించేందుకు దీన్ని 2020లో ప్రారంభించారు. కొద్దికాలం సక్రమంగా నిర్వహించినా వైకాపా ప్రభుత్వ హయాంలో దీనిపై దృష్టి సారించకపోవడంతో సిబ్బంది కొరత ఏర్పడి మూతపడింది.

ఏర్పాటుకు ఉద్దేశమిది..

పాడి రైతులు పాల విక్రయాలతో లాభాలు పొందలేకపోతున్నారని, వారు అధిక లాభాలు ఆర్జించేలా పాల ఉత్పత్తుల తయారీతో పాటు మేలుజాతి పశువుల పెంపకం, పౌష్టికాహారం సాగు, తయారీపై అవగాహన కల్పించేందుకు క్షీర సాంకేతిక దర్శని (డెయిరీ టెక్నో పార్కు) ఏర్పాటుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా పశువైద్యుల ద్వారా రైతులు, పశు వైద్యానికి వచ్చేవారికి ఆయా అంశాలపై అవగాహన కల్పించేందుకు రూ.50 లక్షల ప్రత్యేక నిధులతో శిక్షణ కేంద్రం ఆవరణలో 15 షెడ్లు నిర్మించి వాటిలో ఏర్పాటుచేశారు. పశుపోషణలో నూతన సాంకేతిక పద్ధతులు తెలుసుకునేందుకు వివిధ రకాల ఖరీదైన పరికరాలు ఏర్పాటుచేశారు. పోషకాలు ఎక్కువగా ఉండే, నీరు ఎక్కువుండే ప్రాంతాలతో పాటు నీటి ఎద్దడి ప్రాంతాల్లో పండించే పశుగ్రాస విత్తనాలు, మొక్కలు తెచ్చి మడులుగా ఏర్పాటుచేసి పెంపకం చేపట్టారు. ఏటా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పశు వైద్యులు, సిబ్బంది వీటిని సందర్శించి ఇక్కడ కృత్రిమ గర్భధారణపై విజ్ఞానం పెంచుకోవడంతో పాటు శిక్షణ కూడా తీసుకుంటారనే లక్ష్యంతో అన్నీ సిద్ధం చేశారు. వీరు ఆయా గ్రామాల్లో రైతులు, పశు పోషకులకు అవగాహన కల్పించాలని క్షీర సాంకేతిక దర్శని ప్రదర్శన శాలను కూడ ఇక్కడే ఏర్పాటుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా పశు వైద్యులు నెలకు ఒక బ్యాచ్ చొప్పున 15 మంది వచ్చి రెండు వారాల పాటు ఇక్కడే వసతిగృహంలో ఉంటూ శిక్షణ పొందేవారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చేవారు. వైకాపా ప్రభుత్వం దీనిపై దృష్టి సారించకపోవడంతో క్రమంగా కేంద్రం మూతపడే స్థితికి చేరుకుంది.

తుప్పల మధ్య క్షీర సాంకేతిక దర్శని షెడ్లు

శుభ్రం చేయించి సిద్ధం చేస్తాం..

ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చేందుకు, పశువులకు చికిత్స చేసేందుకు వైద్యులు అందుబాటులో ఉన్నా కిందిస్థాయి సిబ్బంది పోస్టులు 11 ఖాళీగా ఉన్నాయి. రాత్రి సమయంలో కాపలాదారు లేక గతంలో విలువైన పరికరాలు చోరీకి గురయ్యాయి. ఈ నేపథ్యంలో నిర్వహణ సమస్యగా మారింది. ప్రస్తుతం షెడ్ల వద్ద పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటాం. - వెంకటేశ్, జేడీ, రాష్ట్ర పశు సంవర్ధక శిక్షణ కేంద్రం

రేపు తామరపల్లిలో వైద్య శిబిరం

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం తామరపల్లిలో ఈనెల 13న వైద్య శిబిరం ఏర్పాటుచేసినట్లు సర్పంచి తోకల మంగ చెప్పారు. గ్రామానికి చెందిన గోలి సూర్యనారాయణ, రామసీత నిర్వహణలో ఆరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు డా.గోలి మాణిక్య వెంకట కాశీరామ్, డా.బెల్లంకొండ రాజశేఖర్ ఊపిరితిత్తులు, మూత్రపిండాల వ్యాధులతో పాటు అన్ని రకాల వ్యాధులవారికి వైద్య సేవలు అందిస్తారని వివరించారు.

నూతన సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

సహకార సంఘాల అభివృద్ధికి పాటుపడాలి

మండపేట: ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు పాటుపడాలని ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సూచించారు. ఏడిద, చెల్లూరు సంఘాల ఛైర్మన్లు, సభ్యులు శుక్రవారం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందిచారు. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఛైర్మన్లుగా నియమితులైన దేవళ్ల వెంకట్రావు, గొడవర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇది సంక్షేమ ప్రభుత్వం

ద్వారపూడి: రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏడిద సీతానగరం, వెలగతోడు, పాలతోడు, మెర్నిపాడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో సాధించిన విజయాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు అందించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చింతా రామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు కర్రి తాతారావు, నాయకులు నల్లమిల్లి వీర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తల్లి పేరుతో మొక్క పెంచుదాం

పామర్రు: తల్లి పిల్లలను లాలించినట్లే ప్రకృతిమాత కూడా సమాజాన్ని కాపాడుతుందని, అందుకు మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందని పామర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పచ్చదళం సమన్వయకర్త సయ్యద్ అలీ అన్నారు. తల్లి పేరుతో మొక్క నాటుదాం.. పెంచుదాం అనే నినాదంతో ముందుకు సాగుదాం అని ఆయన పిలుపునిచ్చారు. హెచ్ఎం యర్రా ఈశ్వరుడు మాట్లాడుతూ తల్లి పేరుతో మొక్కలు నాటిన విద్యార్థులు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు పెరిగిన తీరును గుర్తించి విద్యార్థులకు బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చుండ్రు చౌదరి, రొంగాల మాలిని, పి.వి.రామచంద్రారెడ్డి, కృష్ణార్జునరావు, పి.శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు అందుకున్న విద్యార్థులు

ఇంటర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు

ద్వారపూడి: ఏడిద జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులకు గ్రామానికి చెందిన యడ్ల వెంకటరావు రూ.25 వేల విలువైన ఏకరూప దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. ఏటా ఇంటర్ విద్యార్థులకు దాతల సహకారంతో ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్నామని, పాఠశాలలో వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని హెచ్ఎం చింతా జయలక్ష్మి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పసుపర్తి నాగబాబు, సర్పంచి బూరిగ ఆశీర్వాదం, తెదేపా గ్రామ అధ్యక్షుడు పర్వతిన వీర్రాజు పాల్గొన్నారు.

విద్యార్థినికి దుస్తులు అందిస్తున్న దాత వెంకటరావు

చదరంగం పోటీల్లో ప్రతిభ

అమలాపురం పట్టణం, అమలాపురం గ్రామీణం: జిల్లాస్థాయి అండర్-15 చదరంగం పోటీల్లో బాలుర విభాగం నుంచి నలుగురు, బాలికల విభాగం నుంచి నలుగురు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని జిల్లా సంఘ కార్యదర్శి తాడి సురేష్ చెప్పారు. అమలాపురం విట్స్ పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలు సురేష్, శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొనగా 8 మంది విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆక్రమణలను పరిశీలిస్తున్న ఆర్డీవో అఖిల, అధికారులు

పంటకాలువ ఆక్రమణల తొలగింపునకు ఆదేశం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ ప్రధాన రహదారిని ఆనుకొని పంటకాలువపై వెలిసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆర్డీవో డి.అఖిల నీటి పారుదల, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలతో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయని ఇటీవల సర్పంచి కొత్తపల్లి అరుణ కలెక్టర్‌ను కలిసి ఆక్రమణలు తొలగించి చర్యలు చేపట్టాలని వినతిపత్రం సమర్పించిన విషయం విదితమే. దీనిపై స్పందించిన కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం ఆర్డీవో అఖిల, తహసీల్దారు, నీటి పారుదల శాఖ అధికారులు అక్రమ కట్టడాలను పరిశీలించారు. ప్రధాన రహదారి పక్కన కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ మధ్యలోని పంటకాలువను పలువురు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ కారణంగా పూడిక, చెత్త తొలగించే అవకాశం లేకపోవడంతో పాటు వ్యాపారులు వేసే వ్యర్థాలు కాలువలో పేరుకుపోతుండడంతో వరి సాగుకు అవసరమైన నీరు అందడం లేదని రైతులు పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించారు. పంటకాలువ ఆక్రమణల చెరలో చిక్కుకుందని, ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని ఆర్డీవో తహసీల్దారును ఆదేశించారు. అనంతరం తొలగింపు పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి కొత్తపల్లి అరుణ, తహసీల్దారు మృత్యుంజయరావు, నీటి పారుదల శాఖ డీఈఈ యు.రమేష్, ఏఈ వి.సుజాత పాల్గొన్నారు.

సముద్రపు నాచుతో లాభాల పంట

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: తీర ప్రాంతాల్లో సముద్రపు నాచు పెంపకం ద్వారా ఎన్నో లాభాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. శుక్రవారం ఎస్.యానాంలో దీనిపై మహిళలకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త శ్రీహర్ష మాట్లాడుతూ ఈ మొక్కలను పెంచడం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే వీలు కలుగుతుందన్నారు. 40 మందికి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా మత్స్యశాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.

బస్టాండ్ ప్రాంగణం.. మురుగుకూపం

ద్రాక్షారామ బస్టాండు ఆవరణ మురుగుకూపంలా మారింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి సేకరించిన వ్యర్థాలను ఇక్కడే వేస్తుండడంతో మినీ డంపింగ్‌యార్డులా తయారైంది. దీని నుంచి దుర్వాసనతో పాటు కాలుష్యకారకంగా మారుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. బస్టాండ్‌కు దక్షిణం వైపు చెత్త టన్నుల కొద్దీ పేరుకుపోయింది.

అందులో తమ ఆహారాన్ని అన్వేషించేందుకు పశువులు, శునకాలు, వరాహాలు తిరుగుతున్నాయి. పచ్చని మొక్కలతో కళకళలాడాల్సిన ప్రాంగణం డంపింగ్‌యార్డుగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రామచంద్రపురం డిపో మేనేజరు పి.భాస్కరరావును వివరణ కోరగా బస్టాండు పక్కన అన్నాయిపేట పంచాయతీ స్థలం ఉందని, అందులో చెత్త వేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని చెప్పారు. చెత్త వేయవద్దని పంచాయతీ పాలకులను కోరుతామన్నారు. – న్యూస్‌టుడే, ద్రాక్షారామ

ఏడాదికో రూపం.. దండి గంగమ్మ దర్శనం

✦ ఆషాఢమాసంలో ప్రత్యేక పూజలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: గ్రామదేవతల జాతరలు వైభవంగా నిర్వహించడం.. తీర్థ మహోత్సవాలు ప్రత్యేకంగా చేయడం అన్ని చోట్లా సాధారణమే అయినా రామచంద్రపురంలోని చప్పిడివారి సావరం, అనిశెట్టివారి సావరం తదితర ప్రాంతాల వారు ఆరాధ్య దేవతగా కొలిచే దండి గంగమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలకు ఓ ప్రత్యేకత ఉంది. కరోనా కష్టకాలం తర్వాత 2022 నుంచి ఏటా ఆషాఢ మాసంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న జాతరలో అమ్మవారి అలంకరణే విశేషం. ఏడాదికో అలంకరణ చేసి భక్తులకు కనులపండువగా దర్శనమిచ్చేలా దండి గంగమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్, గొల్లపల్లి కృష్ణ సోదరుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ పెద్దలు ప్రత్యేకతలు చాటుతున్నారు. గతంలో మే నెలలో నిర్వహించిన అమ్మవారి జాతర తీర్థ మహోత్సవాలను కరోనా తర్వాత ఆషాఢ మాసానికి మార్చారు. లోక కళ్యాణార్థం నిర్వహించే వేడుకల్లో ఏటా ప్రత్యేక అలంకరణలు చేస్తూ ఉత్సవాలు జరిపిస్తున్నారు. 2022లో అమ్మవారిని పూర్తిగా కూరగాయలతో అలంకరించి శాకంబరిగా తీర్చిదిద్దారు. 2023లో గాజులతో అలంకరించి సుమంగళిగా పూజించారు. దీర్ఘ సుమంగళీభవ అని ఆశీర్వదించమ్మా.. అంటూ మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. గత ఏడాదిలో పలు రంగులు, రకాల చీరలతో గ్రామ దేవతను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తమను ముత్తైదువుగా ఉండేలా దీవించేలా ఆశీర్వదించ తల్లీ అంటూ మహిళలు పూజలు చేశారు.

2024లో చీరలతో అలంకరణ

2023లో గాజులతో సుందరంగా..

2022లో శాకంబరిగా..

నేడు ఫలాలతో..

ఈ ఏడాది అమ్మవారిని వర ఫలాలు అందించాలని కోరుతూ అన్ని రకాల పండ్లతో అలంకరించాలని ఆలయ కమిటీ పెద్దలు నిర్ణయించారు. శనివారం మధ్యాహ్నానికే అన్ని రకాల ఫలాలతో అమ్మవారిని అలంకరిస్తామని కమిటీ పెద్దలు గొల్లపల్లి కృష్ణ చెప్పారు. రాత్రికి జాతర మహోత్సవం, ఆదివారం సంప్రదాయంగా తీర్థ మహోత్సవం జరిపించాలని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న రాంబాబు, న్యాయవాదులు తదితరులు

నాటక ప్రదర్శన కరపత్రం విడుదల

రామచంద్రపురం: బుద్ధునితో నా ప్రయాణం (పునరజీవ) నేపథ్యంతో ఈనెల 25న అమలాపురం కిమ్స్ ఆసుపత్రి ఆడిటోరియంలో తెలుగు నాటక ప్రదర్శన కరపత్రాల్ని శుక్రవారం ప్రధాన రోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పిల్లి రాంబాబు తదితరులు విడుదల చేశారు. బీఎస్ఐ అంబేడ్కర్ కోనసీమ జిల్లా నిర్వహణలో ప్రదర్శన జరుగుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో కోనసీమ జిల్లా అధ్యక్షుడు రాంబోది కాశి, ప్రధాన కార్యదర్శి ములపర్తి సత్యనారాయణ, న్యాయ సలహాదారు కొండేపూడి భరత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు త్రిమూర్తులు, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదల, సహనం యువత పెంచుకోవాలి

జనాభా దినోత్సవంలో విద్యార్థులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు

రామచంద్రపురం: జనాభా పెరుగుదలతో నిరుద్యోగిత పెరుగుతోందని, ఈ నేపథ్యంలో డిగ్రీతో పాటు నైపుణ్యం పెంచుకోవాలని ఆర్థికశాస్త్రం విభాగాధిపతి బి.రవికుమార్ చెప్పారు. జనాభా, యువశక్తి అంశాల్లో మన దేశం తిరుగులేని విధంగా ఉందన్నారు. వైస్ ప్రిన్సిపల్ పద్మజ మాట్లాడుతూ యువతలో పట్టుదల పనిపై నిబద్ధత, సహనం, అంకితభావం ఉన్నప్పుడే పోటీ ప్రపంచంలో విజయం సాధించగలమని చెప్పారు. కార్యక్రమంలో సుదర్శన్, డా.రమణ, డా.లక్ష్మి మాట్లాడారు. బీఏ విద్యార్థులు నవ్య, భవాని జనాభా పెరుగుదలతో లాభనష్టాలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కొందరు విద్యార్థులు పోస్టర్ ప్రజంటేషన్‌తో ఆకట్టుకున్నారు.

ద్వారపూడి: కేశవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సీహెచ్.రమ్యశ్రీ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. వైద్య సిబ్బంది వీధుల్లో ర్యాలీగా సాగారు. అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని వైద్యురాలు చెప్పారు. కార్యక్రమంలో వైద్యురాలు సంధ్య, సిబ్బంది మాణిక్యం, చిన్నమ్మ, విశాలాక్షి, జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

భాజపా అధ్యక్షుడికి బాలరాముడి విగ్రహం బహూకరణ

మండపేట, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన దేవతా మూర్తుల శిల్పి వాసా శ్రీనివాస్ తాను తయారుచేసిన బాల రాముడి పంచలోహ విగ్రహాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కి బహూకరించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆయనను కలిసిన సందర్భంగా విగ్రహాన్ని అందించినట్లు శిల్పి వివరించారు. గతంలో అయోధ్య శ్రీరామ మందిరానికి బాలరాముడి పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని అందించిన విషయం తెలిసి శిల్పి కళా నైపుణ్యాన్ని మెచ్చుకుంటూ శాలువా కప్పి మాధవ్ సత్కరించారు.

మాధవ్‌కి విగ్రహం అందిస్తున్న శిల్పి శ్రీనివాస్

ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 12వ పీఆర్సీ బకాయిలు, పెండింగ్ డీఏలు, ఇప్పటికే మృతి చెందిన, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుటీ, ఆర్జిత సెలవుల నగదు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.సత్తిబాబు, అధ్యక్షుడు డీఎంరావు, కార్యదర్శి పి.ఎల్.నారాయణ, సంయుక్త కార్యదర్శి డి.ఎస్.ఆర్ కృష్ణ, కార్యవర్గ సభ్యులు, యూనియన్ కార్మికులు, కార్యదర్శులు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు

జీవన నైపుణ్యాలపై అవగాహన పెంచుకోండి

కాజులూరు, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే జీవన నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని భీమాబాయి మహిళా మండలి ప్రోగ్రాం డాక్యుమెంటేషన్ కోఆర్డినేటర్ పి.ఎస్.ఆర్.కనకాంబరం అన్నారు. శుక్రవారం గొల్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో చట్టాలు, జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, పునరుత్పత్తి, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, లింగ ఆధారిత హింస తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ వి.అనితకుమారి, జి.చంద్రకళ మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల మనుగడకు ఊతం

✦ విద్యార్థులకు సైకిళ్ల అందజేత

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల మనుగడకు ఆయన ఊతమందిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు నిత్యం తరగతులకు హాజరయ్యేలా చేయూతనిస్తున్నారు. తమ ఊరిలోని బడిని బతికించుకోవాలనే ఆయన తాపత్రయం పదుగురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. రామచంద్రపురం మండలం కాపవరం గ్రామంలో రెండు వేల మంది జనాభా ఉంటారు. ఊరిలో తొలుత ప్రాథమిక పాఠశాలే ఉండేది. ఎంపీటీసీ సభ్యుడు రెడ్నం సతీష్ కృషితో ప్రాథమికోన్నత పాఠశాల స్థాయికి చేర్చారు. అనంతరం ఇటీవలే ఉన్నత పాఠశాలగా మార్పుచేసి పదో తరగతి వరకు పెంచారు. ఉన్నత పాఠశాల నిరంతరం కొనసాగాలంటే చుట్టుపక్కల గ్రామాల్లోని పిల్లలను పెద్ద సంఖ్యలో చేర్పించాలని ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రారంభోత్సవం రోజున ఎవరైతే దూర ప్రాంతాల నుంచి వస్తారో వారి రవాణా ఖర్చులు భరిస్తానని ఆయన ప్రకటించారు. ఆ ప్రకారం గతేడాది కందులపాలెం, తాడిపల్లి గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు ఆటో ఏర్పాటుచేసి ఆ ఖర్చు భరించారు. ఈ ఏడాది కందులపాలెం నుంచి వచ్చే ఆరుగురికి సైకిళ్లు కొనిచ్చి వారు నేరుగా వచ్చేలా ప్రోత్సహించారు. నాలుగు కిలోమీటర్ల దూరంలోని తాడిపల్లి పిల్లలకు ఇప్పటికీ ఆటో రవాణా ఖర్చులు ఆయనే భరిస్తున్నారు. తాజాగా వెల్ల నుంచి వచ్చే కాశి అక్షయ, కందలపాలెం నుంచి వస్తున్న సూర్యతేజ, కడలి కావ్యలకు శుక్రవారం ఎంపీపీ అంబటి భవానీ చేతుల మీదుగా సైకిళ్లు అందించారు. సొంతూరులోని ప్రభుత్వ పాఠశాలపై మమకారంతో ఆయన చేస్తున్న కృషిని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచి యనమదల మంగాదేవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు అందిస్తున్న సతీష్ తదితరులు

ఆలమూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు

ఆలమూరు: ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యవహరించనున్నారు. మార్కెట్ కమిటీ జనసేనకు కేటాయించడంతో మడికికి చెందిన కొత్తపల్లి వెంకటలక్ష్మి అధ్యక్షురాలిగా, ఆలమూరు తెదేపా నాయకుడు కేతా రాంబాబు ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా ఆకుల రామాంజనేయులు, చింతలపూడి శ్రీనివాస్‌కుమార్, దూలం మంగలక్ష్మి, గాదె మంగ, కాలా సత్యవేణి, కొమ్ము దేవి, నామాల సూర్యనారాయణమూర్తి, రాయుడు నాగరామదుర్గ, టేకుమూడి సీతారామలక్ష్మి, తోరాటి సత్యకిశోర్, వెత్సా సుబ్బారావు, గుత్తుల నాగేశ్వరరావు, దండ శ్రీదేవిలను నియమించారు.

అమృతమూర్తికి అశ్రుతాంజలి

మంచిమనిషి, స్నేహశీలి, సేవాతత్పరులు అయిన శ్రీ కోటి వెంకట్రావు గారి మరణానికి చింతిస్తూ

శ్రీ కోటి వెంకట్రావు గారు Ex. PACS అధ్యక్షులు Ex. DCMS డైరెక్టర్ K.గంగవరం

గ్రామ పంచాయతీ పాలకవర్గం - K.గంగవరం

పి.పిలిచే సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ మరియు పంచాయతీ సిబ్బంది, K.గంగవరం

"నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరమగును." సామెతలు - 10:7

ప్రథమ జ్ఞాపకార్థ కూడిక

కీ.శే. శ్రీ మండే సుందరరావు గారు MA, M.Ed. Head Master Retired

జననం: 15-06-1944 మరణం: 12-07-2024

అడ్రస్: కోటిపల్లి విలేజ్, కె.గంగవరం మం. కోనసీమ జిల్లా. Cell: 99485 84622, 82473 75390

M.S.S.S.Singh, BE(Mech), AMIE.DIS. Dr.M.P.S.S.Singh, M.SC, Ph.D. M.S.S.S.Singh, M.A.B.L.B.Ed.

(c) eenadu

అంతకంతకూ పెరుగుతున్న వరద

ధవళేశ్వరం: ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరుతుండడంతో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి శుక్రవారం మరింత పెరిగింది. కాటన్ బ్యారేజీ నాలుగు ఆర్మ్‌ల పరిధిలో 175 గేట్లను 0.40 మీటర్ల మేర పైకి ఎత్తారు. 3,54,343 క్యూసెక్కుల అదనపు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 2,39,000 క్యూసెక్కుల జలాలు కాటన్ బ్యారేజీ వద్దకు చేరుతున్నాయి. వ్యవసాయ అవసరాలకు తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలకు వరుసగా 4,800, 2,450, 6,500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కాటన్ బ్యారేజీ వద్ద నీటి మట్టం 9.70 అడుగులకు నమోదైంది.

సదరం.. అక్రమాలే ఆసాంతం..!

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

దివ్యాంగ పింఛన్లు పొందుతున్న అనర్హుల గుట్టు రట్టవుతోంది. వైకల్యం లేకపోయినా ఉన్నట్లు, తక్కువగా ఉంటే ఎక్కువగా ఉందని వైద్యుల నుంచి సదరం ధ్రువీకరణ పొందిన నకిలీలను పునఃపరిశీలన ద్వారా గుర్తిస్తున్నారు. 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్న వారిని అనర్హులుగా గుర్తించి వారి పింఛను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో ఆర్థో, వినికిడి, నేత్ర, మానసిక సమస్యలతో 30,935 మంది సదరం ధ్రువపత్రాల ద్వారా రూ.6 వేల చొప్పున పింఛన్లు పొందుతున్నారు. 16,789 మందికి రీఅసెస్‌మెంట్ పూర్తయింది. ఇందులో 1,353 మంది 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నట్లు తేలింది. ప్రస్తుతానికి 55 శాతానికి పైగా పునఃపరిశీలన పూర్తయింది.

నకిలీ పింఛన్ల గుట్టురట్టు

జీజీహెచ్‌లో సదరం రీఅసెస్‌మెంట్ శిబిరం (పాత చిత్రం)

గత సర్కారు నిర్లక్ష్యంతో...

గత ప్రభుత్వ హయాంలో ఒక్కో ధ్రువపత్రానికి ఒక్కో ధర నిర్ణయించి మంజూరు చేశారని ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో రూ.25 వేల వరకు ఒక్కో ధ్రువపత్రానికి వసూలు చేసి సదరం దందా నడిపించారనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ధ్రువపత్రాల పునఃపరిశీలనకు ఆదేశాలిచ్చింది.

40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నవారి లెక్క ఇలా..

నియోజకవర్గం	అనర్హులు
రాజానగరం	134
రాజమహేంద్రవరం గ్రామీణం	211
రాజమహేంద్రవరం నగరం	249
అనపర్తి	266
కొవ్వూరు	227
గోపాలపురం	236
నిడదవోలు	30

రూ.15 వేల పింఛన్లూ అదేతీరు..

మంచానికే పరిమితమైన వారు.. కిడ్నీ, గుండె మార్పిడి చేసుకున్నవారికి రూ.15 వేలు పింఛను మంజూరు చేస్తున్నారు. జిల్లాలో 1,321 మంది వీటిని పొందుతున్నారు. వీరిలో 1,308 మందికి రీఅసెస్‌మెంట్ పూర్తయింది. వైద్యాధికారులు ఇంటింటికీ వెళ్లి వారిని పరిశీలించారు. సుమారు 40-50 శాతం మంది అనర్హులుగా ఉన్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.

ఇంటి వద్దే పింఛన్ అందించాలి: కలెక్టర్

జగన్నాథపురంలో సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్న ప్రశాంతి

నల్లజర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని, ఎవరి వద్దనుంచైనా నగదు వసూలు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. మండలంలోని జగన్నాథపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీపై ఆరోపణల నేపథ్యంలో కలెక్టర్ ప్రశాంతి శుక్రవారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో 496 మందికి పింఛన్లు అందిస్తుండగా 22 శాతం మందికి ఇంటి వద్ద పంపిణీ చేయడం లేదన్నారు. అనపర్తి సచివాలయం-2 పరిధిలో వందశాతం ఇంటి వద్దనే పింఛన్ తీసుకుంటూ జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిందని తెలిపారు. లబ్ధిదారులకు ముందస్తు సమాచారం ఇచ్చి ఇంటి వద్దనే ఆ సమయంలో ఉండేలా చూడాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అంతకముందు కలెక్టర్ నల్లజర్ల రైతు సేవాకేంద్రం-1 పరిధిలో పచ్చిరొట్ట విత్తనాల సరఫరాలో జాప్యంపై ఐవీఆర్ఎస్‌లో చేసిన ఫిర్యాదుపై పరిశీలన చేశారు. డీఆర్‌డీఏ పీడీ మూర్తి, జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు, ఎంపీడీవో సింహాద్రిరావు, తహసీల్దార్ నాయుడు, మండల వ్యవసాయాధికారి సోమశేఖర్, ఉద్యానశాఖాధికారిణి బబిత తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాల నమోదుకు రేపటి వరకే అవకాశం

సచివాలయాల్లో 'అన్నదాత సుఖీభవ' జాబితా

వి.ఎల్.పురం (రాజమహేంద్రవరం) : అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వం లబ్ధి చేకూర్చనుంది. కౌలు రైతులకు సైతం దీనిని వర్తింపజేయనున్నారు. ఇప్పటికే అర్హుల జాబితా జిల్లాలోని ఆయా సచివాలయాల్లో అందుబాటులో ఉంది. అర్హత ఉండి జాబితాలో పేరు లేకపోతే అభ్యంతరాలు తెలపడానికి ఈ నెల 13 వరకు గడువు ఉంది. అభ్యంతరాల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ మాడ్యూల్ అందుబాటులోకి తెచ్చారు. ఈ పథకాన్ని వర్తింపజేసేందుకు జిల్లా వ్యాప్తంగా 1,16,561 మందికి ఈకేవైసీ చేయాల్సి ఉంది. జాబితాలోని 1,13,537 మంది ఈకేవైసీ పూర్తి చేశారు. అనర్హులుగా పేర్కొంటూ ఈకేవైసీ తిరస్కరణ అయినవారు 2,999 మంది ఉన్నారు. పెండింగ్‌లో ఉన్నవారు మరో 25 మంది ఉన్నారు. అర్హత ఉన్నా జాబితాలో తమ పేరు లేదంటూ ఇప్పటికే జిల్లావ్యాప్తంగా అనేకమంది రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు. సచివాలయాల్లో అభ్యంతరాలు నమోదు చేయించుకుంటున్నారు. వీరి పేరు జాబితాలో లేకపోవడానికి కారణాలు పరిశీలన చేసి అర్హత ఉంటే ప్రభుత్వం లబ్ధి చేకూరుతుందని అధికారులు చెబుతున్నారు. రైతు కుటుంబంలో ఒకరికే ఈ పథకం వర్తిస్తుంది. అర్హులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు రూ.20 వేల చొప్పున మూడు విడతల్లో ప్రభుత్వం అందిస్తుంది. తొలి విడతలో రూ.7 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అర్హులైన రైతులందరికీ పథకాన్ని అమలు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు(డీఏవో) తెలిపారు. మరణించినా, ఆదాయ పన్ను చెల్లిస్తున్నా, భూమి మ్యాపింగ్ కాకపోయినా, విదేశాలకు వెళ్లిపోయినవారు అనర్హులన్నారు. 2,299 మంది రైతుల ఈకేవైసీ రిజక్టు కావడానికి వివిధ కారణాలు ఉన్నాయన్నారు. ఒకవేళ అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేనివారు ఎవరైనా ఉంటే ఈ నెల 13లోగా సచివాలయాల్లో నమోదు చేయించుకోవాలని సూచించారు.

మృత్యు గుంత..!

- నాలుగేళ్ల బాలుడు దుర్మరణం
- చూసేందుకు వస్తున్న అమ్మమ్మ, మేనమామలను ఢీకొన్న వాహనం

కె.శ్రీను (పాత చిత్రం)

రాజానగరం: నాలుగేళ్ల కుమారుడు.. ముద్దుముద్దుగా కబుర్లు చెబుతుంటే ఆ తల్లిదండ్రులు మురిసిపోయారు. బాగా చదువుకోవాలని అంగన్‌వాడీలో చేర్చారు. రోజూలాగే శుక్రవారం కూడా పంపించారు. మధ్యాహ్నానికి తిరిగి వచ్చేస్తాడని ఎదురుచూస్తున్నారు. అంతలోనే పిడుగులాంటి వార్త. నీటి గుంతలో పడి మృతిచెందాడని తెలిసి హతాశులయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దివాన్‌చెరువు పరిధి రేగుల చెరువులోని జంగాలకాలనీకి చెందిన దుర్గారావు, మణమ్మ భార్యాభర్తలు. దుర్గారావు కూలిపని చేస్తుంటారు. మణమ్మ ఊరూరా తిరుగుతూ పూసలు విక్రయిస్తుంటారు. వీరికి ఆరేళ్ల కుమార్తె దివ్య, నాలుగేళ్ల కుమారుడు శ్రీను ఉన్నారు. రోజూలాగే శ్రీను శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లాడు. మధ్యాహ్నం బహిర్భూమికి వెళ్లాడు. అంతలో గుంతలో పడి మృతిచెందాడు.

పైపులైను మరమ్మతులకు..

అంగన్‌వాడీ సమీపంలో మంచినీటి పైపులైను మరమ్మతులకు పంచాయతీ సిబ్బంది నాలుగు అడుగుల లోతున గుంతలు తవ్వారు. పనులు అనంతరం పూడ్చకుండా వదిలేశారు. వీటిలో పడి పలువురు గాయపడిన ఘటనలు కూడా ఉన్నాయి. ● చిన్నారి మృతి సంగతి తెలుసుకున్న రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. వారికి రూ.లక్ష ఆర్థికసాయం చేశారు. విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ ప్రశాంతి, ఆర్డీవో కృష్ణనాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పరామర్శించారు. ఆ గంతపై ఇనుప రేకు ఏర్పాటు చేశారు.

గుంతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

వారిద్దరి పరిస్థితి విషమం..

మనుమడి మృతి వార్త తెలిసి పుట్టెడు దుఃఖంతో అమ్మమ్మ, మేనమామ డేవిడ్ కొంతమూరు నుంచి ద్విచక్రవాహనంపై దివాన్‌చెరువు వెళ్తున్నారు. అంతలో గామన్ రహదారిపై మొలాసిస్ వాహనం వీరిని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

80 శాతం రాయితీపై వ్యవసాయ డ్రోన్లు

రాజానగరం: డ్రోన్ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు సూచించారు. మండలంలోని శ్రీకృష్ణపట్నంలో భారత రైసింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పోలవరపు, మూర్తి సాగుచేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ప్రయోగాత్మకంగా 30 రకాల నవధాన్యాల విత్తనాలను డ్రోన్లతో వెదజల్లారు. తమ శాఖ ద్వారా వ్యవసాయ డ్రోన్లకు రూ.10 లక్షల వరకు 80 శాతం రాయితీపై రుణాలు ఇస్తున్నామని మాధవరావు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్ తాతారావు పాల్గొన్నారు.

గొల్లప్రోలు పీహెచ్‌సీ వైద్యాధికారిపై వేటు

మసీదు సెంటర్ (కాకినాడ): మహిళను మోసం చేసిన ఘటనలో పీహెచ్‌సీ వైద్యాధికారి సస్పెండ్ అయ్యారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కాకినాడ జిల్లా గొల్లప్రోలు పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ సుబ్బారావు.. కొవిడ్ సమయంలో రాజమహేంద్రవరంలోని ఓ వ్యక్తికి చికిత్స అందించిన సమయంలో అతని బంధువైన ఓ మహిళను నమ్మించి మోసం చేశారు. ఆమె నుంచి నగదు, బంగారు తీసుకున్నారు. దీనిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 28న వైద్యుడిని అరెస్టు చేయగా ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. ఈ విషయాన్ని పోలీసులు డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకురాగా, ఆయన ఆరోగ్యశాఖ సంచాలకులకు నివేదిక పంపించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ సుబ్బారావును సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు చేశారు. ఈ మేరకు అతడిని సస్పెండ్ చేశామని, కాకినాడ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.జె.నరసింహనాయక్ తెలిపారు.

రూ.366.88 లక్షల గ్రంథాలయ సెస్సు వసూలు

కర్నూలు విద్య: రాజమహేంద్రవరం, రామచంద్రపురం, కాకినాడ, పిఠాపురం, తుని మున్సిపాలిటీలు, వీటి పరిసర ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ పన్ను పూర్తిస్థాయిలో వసూలు కావడం లేదని లోకాయుక్తలో అందిన ఫిర్యాదు మేరకు రూ.366.88 లక్షలు ఆయా గ్రంథాలయాలకు మున్సిపాలిటీలు చెల్లించాయని రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

పురపాలక సంఘ కార్యాలయం, కొవ్వూరు

ఆర్.ఓ.సి.నెం. 5(6)/2025/ఇ1, ది.11.07.2025.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ నిధులు, MP LADS నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో మొత్తము రూ.52.85 లక్షల విలువ గల (8)పనులను చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : ది.12.07.2025న ఉదయం గం॥10.30 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : ది.28.07.2025న సాయంత్రం గం॥ 4.00 లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : ది.28.07.2025న సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట. : ది.28.07.2025న సాయంత్రం గం॥ 5.00 నుండి

సం/- **జి. సందీప్,** కమిషనర్, FAC. కొవ్వూరు పురపాలక సంఘము.

మహాత్మా జ్యోతిబాపులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు, తూర్పు గోదావరి జిల్లా

టెండరు ప్రకటన

తూర్పు గోదావరి జిల్లాలో గల 1) కొవ్వూరు (వాడపల్లి), 2) రాజమండ్రి (బొమ్మూరు), 3) అనపర్తి (మల్లంపూడి), 4) గోపాలపురం (జంగారెడ్డిగూడెం), ఎం.జె.పి. వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలకు 2025-26 సం॥రం.నకు గాను కూరగాయలు, పండ్లు, కోడిగ్రుడ్లు, చికెన్ (స్కిన్ లెస్) సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు షెడ్యూలు ఫారములు **ది. 12-07-2025 నుండి 16-07-2025** సాయంత్రం గం. 5.00ల వరకు ఎం.జె.పి. బి.సి. గురుకుల పాఠశాలలు, కొవ్వూరు, వాడపల్లి వారి కార్యాలయపు పనివేళలలో విక్రయించబడును.

టెండర్ ఫారం ధర - రూ.500/-

డి.డి.ని M.J.P.A.P. B.C. WR. SCHOOL, KOVVUR పేరు మీద SBI కొవ్వూరు (IFSC Code: SBIN0000860)లో మాత్రమే చెల్లుబాటు అగునట్లు తీసుకొనవలెను.

ధరావత్తు సొమ్ము మరియు టెండరుకు సంబంధించిన పూర్తి వివరములు టెండరు ఫారములో పొందుపరచబడినవి. పూర్తి చేసిన టెండరు ఫారములు **ది. 16-07-2025వ తేదీ సాయంత్రం గం.05.00లలోపు** కొవ్వూరు ఎం.జె.పి. గురుకుల పాఠశాల నందు గల సీల్డు టెండరు బాక్స్ నందు వేయవలెను. సదరు టెండర్లు ది. **17-07-2025 ఉదయం గం.11.00 లకు** తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టరు ఛాంబరు నందు జిల్లాస్థాయి కొనుగోలు కమిటీ, టెండరుదారుల సమక్షములో నెగోషియేషన్ పద్ధతిన ఖరారు చేయబడును. ఏ కారణముచేతనైన టెండరు రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు జిల్లా జాయింట్ కలెక్టరు గారికి సర్వ హక్కులు కలవు.

ప్రిన్సిపాల్ & జిల్లా కన్వీనరు

M.J.P.A.P. B.C. WR. పాఠశాల, కొవ్వూరు, Mobile Nos. **91605 05522, 73823 00520**

కాకినాడ జీజీహెచ్‌లో కీచకుల అరెస్ట్

● విద్యార్థినులను లైంగికంగా వేధించిన నలుగురిపై పోక్సో కేసు, సస్పెన్షన్
● ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం

వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందు మాధవ్, కళాశాల ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ తదితరులు

ఈనాడు, కాకినాడ: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన జీజీహెచ్‌కు చెందిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం వెలుగులోకి వచ్చిన ఈ వేధింపుల వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు, నివేదికను అందజేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. దీంతో పోలీసులు నిందితులైన జీజీహెచ్ బయోకెమిస్ట్రీ ల్యాబ్ సహాయకుడు కల్యాణ్ చక్రవర్తి, మైక్రోబయాలజీ బయోకెమిస్ట్రీ, పాథాలజీ ల్యాబ్ టెక్నీషియన్లు బి.జిమ్మీరాజు, ఎస్.గోపాలకృష్ణ, కేవీవీఎస్ ప్రసాద్‌లను గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు. వారిపై కాకినాడ ఒకటి, రెండో పట్టణ పోలీస్‌స్టేషన్లలో పోక్సో కేసుతో పాటు పలు సెక్షన్లు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి తీసుకున్న చర్యలపై హోం మంత్రి అనిత ఎస్పీ బిందుమాధవ్‌కు, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి అరుణ రంగరాయ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు.

అసభ్యంగా మాటలు.. కాదంటే బెదిరింపులు

రంగరాయ వైద్య కళాశాలలో బీఎస్సీ ఎంఎల్‌టీ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, ఒకేషనల్ కోర్సుల్లో చేరేవారు శిక్షణ కోసం జీజీహెచ్ ల్యాబ్‌లకు వెళుతుంటారు. బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, అనాటమీ ల్యాబ్‌లలో ప్రాక్టికల్స్ చేస్తుంటారు. ఈ కోర్సుల్లో 80 మార్కులు ప్రాక్టికల్స్‌లోనే సాధించాలని.. అంతా మా చేతిలోనే ఉందని.. తాము చెప్పినట్లు నడుచుకోవాలని అక్కడ పనిచేసే టెక్నీషియన్లు వేధిస్తున్నారు. ల్యాబ్‌లలో సాయపడుతున్నట్లు నటిస్తూ అసభ్యంగా మాట్లాడటం, తాకడం, శిక్షణ ముగిసిన తర్వాత ఫోన్లు చేయడం, ఒంటరిగా రావాలని వేధించేవారని తెలుస్తోంది. బయోకెమిస్ట్రీ ల్యాబ్ సహాయకుడు కల్యాణ్ చక్రవర్తిపైనే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. కారు ఎక్కాలని, తన గదికి రావాలని వేధించేవారని కమిటీ ముందు విద్యార్థినులు వాపోయారు. విచారణకు రావాలని చక్రవర్తిని కమిటీ పిలిస్తే తాను రెండు రోజులు ఊళ్లో ఉండనని.. ఏమైనా అడగాలంటే ఇప్పుడే అడుక్కోండి అని బదులివ్వడం గమనార్హం. చక్రవర్తికి జిమ్మీరాజు వంత పాడటమే కాకుండా ఆయన కూడా అసభ్యంగా ప్రవర్తించేవాడని విద్యార్థినులు తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఎస్.గోపాలకృష్ణ, ప్రసాద్ సైతం వేధించేవారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ షాన్ మోహన్ విలేకరులతో మాట్లాడారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 'వేధింపులపై విద్యార్థినులు ఈ నెల 9న మెయిల్ ద్వారా ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణమే ఆయన అంతర్గత కమిటీతో విచారణ చేయించారు. కల్యాణ్ చక్రవర్తిపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టగా, మరో ముగ్గురు సిబ్బంది పేర్లను వెల్లడించారు. మొత్తం 55 మంది విద్యార్థినులు నిందితులకు వ్యతిరేకంగా వాంగ్మూలమిచ్చారు. దీంతో నలుగురినీ సస్పెండ్ చేశాం' అని చెప్పారు.

దివ్యాంగ ఉద్యోగి పాత్ర సైతం..

కాకినాడ జీజీహెచ్‌లో నలుగురు ఒకేసారి అరెస్టు కావడం సంచలనంగా మారింది. వేధింపుల్లో మరో దివ్యాంగ ఉద్యోగి పాత్ర సైతం విచారణలో వెలుగుచూసిందని సమాచారం. అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తిస్తుంటాడని కొంతమంది సమాచారం ఇచ్చారు. నేడో రేపో అతనిని కూడా అరెస్టు చేసే అవకాశం ఉంది. నిందితుల్లో ఒకరైన జిమ్మీరాజు రోజూ విధులకు మద్యం తాగి వస్తాడని. .అసభ్యకరంగా మాట్లాడటం, ప్రవర్తిస్తుంటాడని తమకు ఫిర్యాదు వచ్చిందని ఓ శాఖాధిపతి వివరించారు.

ఐఐఎంకు ఎంపికైన శ్రీషిర్డీసాయి విద్యార్థిని

విద్యార్థినిని అభినందిస్తున్న విద్యాసంస్థల ఛైర్మన్ శ్రీధర్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఇటీవల విడుదలైన ఐపీ మ్యాట్ ఫలితాల్లో రాజమహేంద్రవరం శ్రీషిర్డీసాయి జూనియర్ కళాశాల విద్యార్థిని వి.అని క్రిసలిన్ జాతీయ స్థాయిలో 12వ ర్యాంకు సాధించారని శ్రీషిర్డీసాయి విద్యాసంస్థల డైరెక్టర్ టి.శ్రీవిద్య తెలిపారు. ఐఐఎం ఇండోర్‌లో ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్(ఐపీఎం)లో అర్హత సాధించారన్నారు. తమ డాక్స్ సివిల్స్ అకాడమీలో విద్యార్థిని శిక్షణ పొందినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ విద్యార్థినిని అభినందించారు.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

బహిరంగ వేలం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడు SARFAESI యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకమునకు వేలం ప్రకటన

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారికి దిగువ తెలిపిన రుణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న బ్యాంకునకు తాకట్టు పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" అనే ప్రాతిపదికన SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 21-08-2025, సమయము: సా. 4.00 గం. లకు, ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ప్రధాన కార్యాలయము, రాజమహేంద్రవరం

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 20-08-2025, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : జాంపేట

1) రుణగ్రహీత(లు): (1) శ్రీమతి మహంతి రవణమ్మ, భర్త: శ్రీనివాసరావు, (2) శ్రీమతి వలిరెడ్డి పద్మజ, భర్త: సుబ్బారావు, 2) హామీదారుడు: శ్రీ వలిరెడ్డి సుబ్బారావు, తండ్రి: నాగేశ్వరరావు

బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.9,28,838/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

స్థిరాస్థి వివరములు: 94 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి మహంతి రవణమ్మ మరియు శ్రీమతి వలిరెడ్డి పద్మజ లకు చెందిన గృహ భవనం, డోర్.నెం.20-14-8, రామచంద్రరావు పేట, రాజమహేంద్రరం, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.3171/2012, తేది:21-05-2012 మరియు సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి గోడ, పడమర: ఉమ్మడి గోడ, ఉత్తరం: కన్సెర్వెన్సీ సందు, దక్షిణం: రాజ వీధి.

రిజర్వు ధర: రూ.45,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,50,000/-

1. అత్యధిక బిడ్డుతో విజయవంతమయిన పాటదారుడు పాటధర మొత్తంలో 25% వెంటనే అధీకృత అధికారికి చెల్లించవలసి ఉంటుంది మరియు మిగిలిన మొత్తము 15 రోజులలోగా చెల్లించవలసి ఉంటుంది. పాట మొత్తం సొమ్మును 15 రోజులలోపు చెల్లించకపోయిన యెడల జమ చేసిన 25% సొమ్ము నిలిపివేయబడుతుంది. మరియు ఆస్తిని మరలా విక్రయించుటకు బ్యాంకునకు అధికారం ఉంటుంది.
2. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆస్తిని పరిశీలించడానికి ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి, ప్రధాన కార్యాలయములో అనుమతి పొందిన తరువాత అధీకృత అధికారిని సంప్రదించి ఏదైనా పని దినమున పని వేళలలో చూసుకొనవచ్చును.
3. ఏమైనా స్థానిక పన్నులు లేదా ఎక్సైజ్ డ్యూటీ మరియు ఏ రకమైన చట్టపరమైన బకాయిలు ఆస్తిపై ఉన్న యెడల అవి చెల్లించు భాధ్యత కొనుగోలుదారు వహించవలెను. ఆస్తి రిజిస్ట్రేషన్ కు అయ్యే స్టాంప్ డ్యూటీ ఖర్చులు మరియు ఇతరములు కొనుగోలుదారుడే చెల్లించవలెను.
4. ఆస్థి అమ్మకానికి సంబంధించి తుది నిర్ణయం బ్యాంక్ వారిదే, దానిపై ప్రశ్నించే అధికారము ఉండదు.
5. ఎటువంటి కారణములను చూపకుండా వేలము/అమ్మకములను రద్దు చేయు లేదా వాయిదా వేయు అధికారము బ్యాంక్ కలిగి ఉంటుంది.

ప్రదేశం : రాజమహేంద్రవరం, తేది : 10.07.2025 సం/- అధీకృత అధికారి, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు, రేపు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (12 జులై 2025, శనివారం), రేపు (13 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ ఆఫర్‌లో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

● మరిన్ని వివరాలకు **8008621414 & 8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నన్నయ వీసీకి పురస్కారం

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీ 2025 సంవత్సరానికి నెల్సన్‌మండేలా ఇన్‌స్పైర్ అవార్డు లభించింది. ప్రామిస్ పీపుల్ ఇండియా అండ్ ఆర్గనైజేషన్ వారి నుంచి ఈ గుర్తింపు లభించింది. శుక్రవారం ఆన్‌లైన్‌లో ఆమె అవార్డును అందుకున్నారు. 19 గిరిజన భాషలకు లిపిని అభివృద్ధి చేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. స్థానిక సమాజాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి సహాయ పడిన విధానంలో వారు పరిగణించారు.

గైనకాలజీ సదస్సు ప్రారంభం

మసీదుసెంటర్: ఏపీ చాప్టర్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ(ఏపీసోజీ) రాష్ట్రస్థాయి సదస్సు కాకినాడ నగరం గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ నగరంలో శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు సాగే సదస్సుకు తెలుగు రాష్ట్రాల గైనకాలజిస్టులు హాజరయ్యారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్థిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ చేయబడును. ✆ 96665 47338.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
12-07-2025న (శనివారం) 2 pm to 6 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
13-07-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం ★ రాజమండ్రి, కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 9492813554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS App లో క్లాసులు J. శ్రీనివాస్- 99666 66659.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, పల్లంరాజునగర్ రోడ్ నెం.2లో గల నార్త్ ఫేసింగ్ 170 గజాలు స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 82477 51876.

PITAPURAM

పిఠాపురం బైపాస్‌రోడ్‌ని ఆనుకొని తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో స్థలములు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 89844 25999, 99495 51457.

GENERAL

బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వెనుక 9,50,000/- లకే 105 గజాల స్థలము అమ్మకమునకు కలదు. 90% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 85230 35939.

TO LET

సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీసులకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.

రంగంపేట మండలం, కోటపాడు గ్రామంలో సుమారు 30 ఎకరాలు వ్యవసాయ భూమిని చూసుకొనుటకు సొంత 2 వీలర్ కలిగి, 20-25 సం॥ వయస్సు గల సూపర్‌వైజర్ కావలెను. కాకినాడ వాస్తవ్యులకు ప్రాధాన్యత. సంప్రదించండి. ✆ 83284 36168.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52843.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

రాజు న్యూరో & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, రాజమండ్రి నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ★ నర్సింగ్ స్టాఫ్ (GNM/B.Sc) ★ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Cont: 98853 96111.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: రాజమండ్రి. 8341371036, 9121215168.

Dr.BRA కోనసీమ జిల్లా, కొత్తపేట, మారుతి సెంటర్ వద్ద గల ఇండియన్ ఆయిల్ బంకులో పెట్రోల్, డీజిల్ కొట్టుటకు యువతి, యువకులు కావలెను. ఆసక్తిగలవారు దుర్గా ఫైనాన్స్ కార్పొరేషన్, కొత్తపేట నందు సంప్ర: 90323 25441, 98485 44289.

రాజమండ్రిలోని A.V.అప్పారావు రోడ్డులోని బట్టల షోరూం నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Sal: 15,000/- 4/W/O+ ESI+ EPF కలవు. ✆ 98852 95999.

రాజమండ్రి టూ-వీలర్ ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం (ఏథర్) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. LIC Building దగ్గర, మోరంపూడి, Opp: Current Office. ✆ 800 888 4256.

మెకానిక్ హెల్పర్లు కావలెను. జీతం: 10,000/- నుండి 25,000/- వరకు. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, మెయిన్‌రోడ్, కాకినాడ, ✆ 94909 98888.

కాకినాడ, గాంధీనగర్ అడ్వకేట్ ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న టైపిస్ట్ కావలెను. (పనివేళలు ఉ॥ 9:30 గం॥ నుండి మ॥ 1:30 గంటల వరకు). సెల్: 95054 32929.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-15** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. కార్యాలయ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) పేర్లు

Enterprise Finance Loan Agreement No: RAJA2TF2012240003

1. గుడిశెట్టి వెంకట గిరిబాబు (మరణించినారు)
2. గుడిశెట్టి వెంకట కళ్యాణి
3. శ్రీపాద హరిబాబు
4. గుడిశెట్టి రాఘవులు
5. గుడిశెట్టి సత్యనారాయణ
6. గుడిశెట్టి విజయలక్ష్మి

NPA తేదీ: 10.03.2023 | ఋణ మొత్తం: రూ.22,00,000/- | డిమాండ్ నోటీసు తేదీ: 20.06.2025

బకాయి మొత్తం: తేదీ.19.06.2025 నాటికి రూ.19,54,866/-

ప్రదేశం: రాజమహేంద్రవరం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మొలాసిస్ వ్యాను, కంటైనర్ల బీభత్సం

నలుగురికి తీవ్రగాయాలు

విభాగిని పైకి ఎక్కి ఆగిన కంటైనర్

రహదారి పై పడిన మొలాసిస్ (మడ్డి)

రాజానగరం, న్యూస్‌టుడే: గామన్ ఇండియా రహదారిపై శుక్రవారం రాత్రి మొలాసిస్ వ్యాను, కంటైనర్ల బీభత్సంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. మొలాసిస్ వాహనం ఒకటి దివాన్‌చెరువు నుంచి కొవ్వూరు వైపు వెళ్తుండగా కొంతమూరు పరిధిలో పెట్రోలు బంకు దాటిన తర్వాత ఓ ఆవును ఢీకొంది. ఆపై ద్విచక్రవాహనంపై వెళ్తున్న తల్లీ, కుమారులను ఢీకొట్టి, విభాగిని మీదుగా అవతలి రోడ్డుపైకి వెళ్లి బోల్తా పడింది. దీంతో వాహనంలో మొలాసిస్ రోడ్డుపై పడిపోయింది. హైవే సిబ్బంది ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు కోన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఆ సమయంలో ఓ కంటైనర్ దుసుకెళ్లి విభాగినిపై నుంచి అవతలి వైపునకు వెళ్లింది. ఈ క్రమంలో హైవే సిబ్బంది ఇద్దరిని ఢీకొంది. చీకటిగా ఉండటంతో సిబ్బంది వారిస్తున్నా ఆగకుండా వాహనాలు వచ్చాయి. ఇసుకలోడుతో ఉన్న 10 చక్రాల లారీ ఒకదానికి ఒకటి ఢీకొని పలు వాహనాలు దెబ్బతిన్నాయి. ఈ సంఘటనతో ఇరువైపులా భారీగా ట్రాఫిక్ నిలిచింది. గాయపడిన నలుగురినీ ప్రైవేటు ఆసుపత్రిలో తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. రాజానగరం ఎస్సై ప్రియకుమార్ ట్రాఫిక్ నియంత్రణ పర్యవేక్షించారు. దెబ్బతిన్న వాహనాలను తొలగింపజేశారు. రాజమహేంద్రవరం అగ్నిమాపక సిబ్బంది రోడ్డు శుభ్రత పనులు చేపట్టారు.

మృత్యుంజయుడు వీరబాబు..

మొలాసిస్ వాహనాన్ని తొలగించేందుకు క్రేన్ రప్పించారు. వీరబాబు ఆ పనిలో ఉండగా అంతలో కంటైనర్ దూసుకొచ్చి ఇద్దర్ని ఢీకొంది. వీరబాబు ఇంజిన్, కంటైనర్‌కు మధ్యలో ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	24,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. కార్యాలయ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) పేర్లు

Loan Agreement No. NDVL1TF2103290001

1. వాకలపూడి వెంకటరత్నం
2. కంఠమణి రామచంద్రరావు (మరణించినారు)
3. భోగిరెడ్డి రాంబాబు
4. కంఠమణి సీతామహాలక్ష్మి
5. కంఠమణి వైదేహి
5. కంఠమణి దివ్య

NPA తేదీ: 09.12.2022 | ఋణ మొత్తం: రూ.1,00,00,000/- | డిమాండ్ నోటీసు తేదీ: 22.05.2025

బకాయి మొత్తం: తేదీ.21.05.2025 నాటికి రూ.1,87,84,827/-

ప్రదేశం: రాజమహేంద్రవరం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రాజమహేంద్రవరం

డిగ్రీలో డ్యూయల్ మేజర్ విధానం అమలుచేయాలి

శ్యామలాసెంటర్: డిగ్రీలో డ్యూయల్ మేజర్ విధానం అమలు చేయాలని, ప్రవేశాల ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే కొనసాగించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు డిగ్రీ కళాశాల ఆర్జేడీ కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యంకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ఉపాధ్యక్షుడు, సహాయ కార్యదర్శి కనక, జ్యోతిర్మయి మాట్లాడారు. డ్యూయల్ డిగ్రీ విధానం అమలు చేస్తామని ఉత్తర్వులు ఇచ్చి, మళ్లీ సింగిల్ మేజర్ విధానం కొనసాగిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇంటర్న్‌షిప్ కాలాన్ని తగ్గించి, మైనర్ సబ్జెక్టు (డిపెండెంట్) పెంచాలని కోరారు. చైతన్య, శివ బాలాజీ, కార్తీక్, హేమంత్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

శ్యామలాసెంటర్: ఆర్యవైశ్య అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాజమహేంద్రవరం నగరశాఖ 2025-26 సంవత్సరానికి విద్యానిధి పథకం ద్వారా ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఆర్థిక సాయం పొందేందుకు పేద ఆర్య వైశ్య విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంఘ అధ్యక్షుడు కొల్లూరి గోపాలకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 31లోగా స్థానిక గుండువారి వీధిలోని వసతి గృహంలో దరఖాస్తులు అందించాలన్నారు.

మధ్యవర్తిత్వంతో పరిష్కార మార్గాలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం పరిష్కార మార్గాలు చూపుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం మధ్యవర్తిత్వంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

కేరళ మధ్యవర్తిత్వ కేంద్రానికి చెందిన శిక్షకులు వీవీ థాంకచన్, వీజే సురేష్ మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పిస్తారన్నారు. మధ్యవర్తిత్వ సూత్రాలు, విధానాలు, కేస్‌స్టడీలు, సీనియర్ల అనుభవాలను తెలుసుకుని ఆచరణ సాధ్యం చేయడమే లక్ష్యమన్నారు. సాయంత్రం శిక్షణ తరువాత న్యాయవాదులు జిల్లా కోర్టు నుంచి గోకవరం బస్టాండు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన న్యాయమూర్తి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి, ఇతర న్యాయమూర్తులు, ఉమ్మడి జిల్లాలోని 86 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

14 నుంచి క్వాంటమ్ సాంకేతికతపై కార్యశాల

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 19 వరకు క్వాంటమ్ టెక్నాలజీ, అవకాశాలు అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డీపీ) నిర్వహించనున్నట్లు వీసీ ఎస్.ప్రసన్నశ్రీ శుక్రవారం తెలిపారు. ఏఐసీటీఈ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ (అటల్) అకాడమీ నుంచి ఎఫ్‌డీపీ నిర్వహించడానికి అనుమతి లభించిందన్నారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా వి.పెర్సిస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్‌గా జి.కీర్తిమెరీటా వ్యవహరిస్తారని తెలిపారు. వక్తలుగా ఐసీఏఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ ఫర్ కమర్షియల్ అగ్రికల్చర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త హెచ్.రవిశంకర్, ఐబీఎమ్ క్వాంటమ్ ఎడ్యుకేటర్, సీఈవో అనుతంత్ర తదితరులు కాంటమ్ సాంకేతికతపై ఉపన్యాసం చేస్తారన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు.

వీధి వ్యాపారులకు ప్రత్యేక జోన్లు

త్వరలో గుర్తింపు కార్డులు జారీ

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: నగర వీధుల్లో, రోడ్ల పక్కన తోపుడుబళ్లు, సైకిళ్లపై కూరగాయలు, పండ్లు, పూలు వంటివి విక్రయిస్తూ జీవనం సాగించే చిరువ్యాపారులకు ప్రత్యేక జోన్లు కేటాయించనున్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా నగర పరిధిలో నిర్దేశించిన ఆయా ప్రదేశాల్లో అంతా ఒకేచోట దుకాణాలు ఏర్పాటు చేసుకుని, విక్రయాలు చేయడానికి వీలుగా చర్యలు తీసుకోనున్నారు. దీనికి ముందు చిరు వ్యాపారులందరికీ గుర్తింపు కార్డులు (ఐడీ), వెండింగ్ సర్టిఫికెట్లు జారీ చేయనున్నారు. దీని కోసం నగరంలో స్ట్రీట్ వెండర్ సర్వే చేపట్టారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), వార్డు సచివాలయ సిబ్బంది చిరువ్యాపారుల వివరాలు సేకరిస్తున్నారు.

నగరంలో తోపుడుబళ్లపై విక్రయాలు చేస్తున్న వీధివ్యాపారులు

వీరికి గుర్తింపు కార్డుల జారీ చేసేందుకు విక్రేత పాస్‌పోర్టు ఫొటో, ఆధార్‌కార్డు, నివాస పత్రం, డిక్లరేషన్ పత్రం, బ్యాంకు ఖాతా నకలు, ఫోన్ నంబరు తదితర వివరాలు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో నాలుగు వేల మంది చిరువ్యాపారులను గుర్తించి వెయ్యి మందికి ఐడీలు జనరేట్ చేశారు. సర్వే పూర్తయిన తర్వాత శాశ్వత గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు నగరపాలక సంస్థ జారీ చేయనుంది. వీధి వ్యాపారులకు ఇవే ప్రామాణికం కానున్నందున నగరంలోని ప్రతి వీధివ్యాపారి ఆర్ఎంసీలోని మెప్మా విభాగం కార్యాలయం లేదా, సర్వే సిబ్బంది వద్ద తప్పక వివరాలు నమోదు చేయించుకోవాలని మెప్మా సిటీ మిషన్ మేనేజర్(సీసీఎం) రామలక్ష్మి చెబుతున్నారు.

నగరంలో వీధి వ్యాపారులు, చిన్న దుకాణదారులు సుమారు ఎనిమిది వేల మంది వరకు ఉంటారని అంచనా. వీరిలో ఎక్కువ మంది చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి నగరవీధుల్లో విక్రయాలు జరుపుతారు. వీరు ఎక్కడ పడితే అక్కడ రోడ్లకు ఇరువైపులా, జంక్షన్ల వద్ద తోపుడుబళ్లు పెట్టి విక్రయాలు చేయడం వల్ల తరచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్న సందర్భాలు ఉన్నాయి.

విక్రయ ప్రదేశాల కేటాయింపు ఎలా చేస్తారంటే..

దీనిని దృష్టిలో ఉంచుకుని వీధి వ్యాపారులకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగానే స్ట్రీట్ వెండర్ సర్వే చేపట్టింది. వీరికి జారీ చేసే ఐడీల ఆధారంగానే త్వరలో జోన్లు కేటాయించనున్నారు. నగర పరిధిలో రెడ్, గ్రీన్, అంబర్ జోన్లు 113 వరకు గుర్తించారు. రెడ్ జోన్లు మినహా గ్రీన్, అంబర్ జోన్లలో వీధి వ్యాపారులు విక్రయాలు సాగించడానికి అనుమతిస్తారు. స్ట్రీట్ వెండర్ సర్వే పూర్తయిన వీధివ్యాపారులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేసిన తర్వాత టౌన్ వెండర్ కమిటీ అనుమతించిన ఆయా జోన్లలో విక్రయాలకు అవకాశం కల్పించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజానగరం తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి, నియోజకవర్గ సీనియర్ నాయకుడు వదల వీరవెంకట సత్యనారాయణ గాదాల గ్రామంలోని శ్రీమహాలక్ష్మీ సమేత లింగేశ్వరస్వామి పీఠంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పీఠ వ్యవస్థాపకులు చిన్నవెంకన్నబాబు స్వామీజీ పూజలు నిర్వహించి మరిన్నీ పదవులు అందుకోవాలని ఆశీస్సులు అందించారు. మహాలక్ష్మీ అమ్మవారి కరుణా కటాక్షాలు అందరికీ ఉంటాయని పేర్కొన్నారు. పీఠం ఉత్తరాధికారి దత్త నరసింహరాజు, అడ్డాల శివ, మాదారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: స్థానిక కంబాలచెరువు సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్తు పనుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు రాజమహేంద్రవరం ఏపీఈడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఆపరేషన్స్) నక్కపల్లి సామ్యూల్ తెలిపారు. నగరంలోని కోర్లంపేట, రామచంద్రరావుపేట, సాంబశివరావుపేట, దేవీచౌక్, ఎన్‌జీఆర్ సెంటర్, కంబాలపేట, జాంపేట ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, తాత్కాలిక అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

బీఎల్‌వోలు బాధ్యతగా వ్యవహరించాలి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా తయారీలో బీఎల్‌వోలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ (ఎఫ్ఏసీ) ప్రశాంతి సూచించారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో బూత్ లెవెల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫారం - 6, 6ఏ, 7,8 తోపాటు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల వివరాలు పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఎన్నికల నమోదు చట్టం తదితర వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఓటు పరిశీలన,

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

నమోదు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిక్షణలో ఎన్నికల నిర్వహణ తీరుపై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పడుతుందన్నారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటి కమిషనర్ వెంకట రమణ, మేనేజరు అబ్దుల్ మాలిక్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలను పట్టించుకోని యజమానులపై చర్యలు

నగరంలో ఖాళీ స్థలాలను పట్టించుకోని యజమానులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రశాంతి ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న చోట్ల అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలతో తీవ్ర అసౌకర్య ఉందన్నారు. దోమలు, కీటకాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నగరంలో స్వచ్ఛతను కాపాడేందుకు వార్డు సచివాలయాల వారీగా స్థల యజమానులను గుర్తించనున్నట్లు తెలిపారు. తక్షణం ఖాళీ స్థలాలను నిర్వాహకులు శుభ్రంగా ఉంచాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సిబ్బంది సమస్యలు తెలుసుకుంటున్న ఏఎస్పీ సుబ్బరాజు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): జిల్లాలోని పోలీసు ఉద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం 'పోలీసు గ్రీవెన్స్ డే' నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది నుంచి అర్జీలు స్వీకరించారు.

Notice

Smt. Duvvuri Surya Sundara Meenakshi, W/o D.V.Subrahmanyam residing at D.No. 86-24-2/6, V.L.Puram, Rajamahendravaram applied for transfer of registered Plot No. LPII/B-49 in Layout No.238/87, Padmavathi Nagar, Prakasam Nagar Block-2 of the society from the name of her father late Sri Akella Vyagreswarudu to her name in the records of the Society. Smt Duvvuri Surya Sundara Meenakshi obtained the said plot from her father late Sri Akella Vyagreswarudu vide registered will no.379/2024, dated: 05-09-2024.

Therefore objections if any from public for above transfer may be submitted to the under signed in writing within 10 days from the date of this publication, failing which to be transfer of the above plot will be effected in the name of Smt. Duvvuri Surya Sundara Meenakshi in the records of the Society.

S.Rama Krishna, Secretary.
The Prakasam Nagar Co-Operative Building Society Ltd., No.B-802
D.No. 81-21/1/3, Godavari Towers, Sri Venkateswara Nagar
Rajamahendravaram
Date: 12-07-2025 Rajamahendravaram

విద్యార్థులకు అభినందన

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతూ ఎన్‌సీసీలో రాణిస్తున్న విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. తృతీయ సంవత్సరం చదువుతున్న ప్రవీణ్‌కుమార్ దొర, కవిత ఇటీవల న్యూదిల్లీలో జరిగిన ఆలిండియా తలసైనిక్ క్యాంప్‌లో కళాశాల తరపున పాల్గొన్నారు. కవిత జనవరి 26న నిర్వహించిన కర్తవ్యపథ్‌లో పాల్గొన్నారు. ఏపీ, తెలంగాణ డైరక్టరేట్ తరపున జడ్జింగ్ డిస్టెన్స్, ఫీల్డ్ సిగ్నల్స్ అంశంపై జరిగిన పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌తోపాటు అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్‌ను అభినందించారు. ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ షేక్ యూసుబ్ బాషా, అనూష, వైస్‌ప్రిన్సిపల్ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కవిత, ప్రవీణ్‌కుమార్‌లను అభినందిస్తున్న ప్రిన్సిపల్ రామచంద్రరావు

'అష్టదేవతల దర్శనం' ప్రత్యేక యాత్ర బస్సులు

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): ఆషాఢ మాసం సందర్భంగా 'అష్టదేవతల దర్శనం' పేరిట ఆర్టీసీ ప్రత్యేక యాత్ర బస్సులు ఏర్పాటు చేస్తోంది. ఇది ఒకరోజు యాత్ర. దీనిలో భాగంగా ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎనిమిది క్షేత్రాల్లోని అమ్మవార్లను దర్శించుకునే అవకాశం భక్తులకు కల్పిస్తున్నారు. అష్టదేవతల దర్శనం యాత్రకు జిల్లాకేంద్రంలోని రాజమహేంద్రవరం డిపో నుంచి శుక్రవారం ఉదయం 5 గంటలకు 50 మంది భక్తులతో ఎక్స్‌ప్రెస్ బస్సు బయలుదేరగా ఈ నెల 18న మరికొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ యాత్రలో భాగంగా చింతలూరులో నూకలమ్మ, మట్లపాలెంలో మహాలక్ష్మి, కాకినాడలో వారవి మాత, పిఠాపురంలో పురుహూతిక, తాటిపర్తిలో అపర్ణాదేవి, పెద్దాపురంలో మరిడమ్మ, కాండ్రకోటలో నూకాలమ్మ, కడియపులంకలో ముసలమ్మ తల్లి ఆలయాలను భక్తులు దర్శించుకోవచ్చని రాజమహేంద్రవరం డిపో మేనేజర్ కె.మాధవ్ తెలిపారు. అష్టదేవతల దర్శనం యాత్ర బస్సును స్థానిక డిపో వద్ద డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) అజయ్‌బాబు ఇతర అధికారులు, భక్తులతో కలిసి ప్రారంభించారు. రాత్రి 8 గంటలకు తిరిగి డిపోనకు బస్సు చేరుతుందని డీఎం తెలిపారు. ఛార్జీ (ఒక్కొక్కరికి) రూ.500గా నిర్ణయించామన్నారు.

భక్తులతో ఆర్టీసీ సిబ్బంది

చెట్టుకు సోలార్ దీపం

ఇది తిలక్‌రోడ్డులోని ఓంకార్‌వీధి. మరి వీధి దీపం వేపచెట్టుపై ఉందేంటనుకుంటున్నారా? విషయం ఏమిటంటే ఈ వీధిలో విద్యుత్తు స్తంభాలు ఉన్నా. వీధి దీపాలు మాత్రం సక్రమంగా వెలగడంలేదు. దీంతో రాత్రి వేళ వీధంతా అంధకారం అలముకుని, దొంగల బెడద పెరిగింది. బయట ఉన్న ద్విచక్రవాహనాలు, కొన్ని వాహనాల్లో పెట్రోలును చోరులు అర్ధరాత్రి వేళలో అపహరించుకుపోవడంతో స్థానికుడు ఒకరు చొరవ తీసుకుని సోలార్ దీపాన్ని ఇలా చెట్టుకు ఇటీవల ఏర్పాటు చేయించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ దీపం ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇక్కడ వాహన చోరీలు తగ్గినట్లు చెబుతున్నారు. ఇకనైనా సంబంధిత ఆర్ఎంసీ అధికారులు స్పందించి వీధిదీపాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ఉచిత వైద్య శిబిరం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్మార్ట్ ఫోన్స్ ఎక్కువ సమయం చూడడం ద్వారా కళ్లు పొడిబారడం, తలనొప్పి, అలసట వంటి సమస్యలు తలెత్తుతాయని మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి ప్రధాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ప్రియంవద అన్నారు. ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి కంటి సమస్యలు అధిగమించడానికి 20 నిమిషాలకు ఓ సారి విరామం తీసుకోవాలన్నారు. డిజిటల్ స్క్రీన్‌కు దూరంగా ఉండడానికి ప్రయత్నించాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం మాట్లాడుతూ వైద్యుల సలహాలను విద్యార్థులు పాటించాలని సూచించారు. పూజిత, కె.అరుణ, కె.హరిబాబు తదితరులు విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు నిర్వహించారు.

విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

నాకు నువ్వు.. నీకు నేను..!

ఏడడుగుల బంధం ముందు తలొంచిన వైకల్యం..

ఆయనకు చిన్నప్పటి నుంచి రెండు కాళ్లు పని చేయవు. ఎవరైనా సాయం చేస్తే గానీ రెండు చేతికర్రలతో కనీసం నిల్చోలేరు. ఆమెకు పుట్టుకతో వినికిడి లేదు. మాటా రాదు. ఇద్దరూ భార్యాభర్తలు. ఆయనకు ఆమె చేతికర్రయితే అతను ఆమెకు గొంతుకయ్యారు. తాళ్లపూడి మండలంలోని పెద్దేవానికి చెందిన ఈ దంపతులు సదరం రీఅసెస్‌మెంట్‌కు శుక్రవారం జీజీహెచ్‌కు వచ్చారు. ఇద్దరూ దివ్యాంగులే. భర్తను ఆమె కంటిరెప్పలా కాపాడుకుంటున్న వైనం వివాహ బంధం గొప్పతనానికి అద్దం పట్టింది. **- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం**

ప్రకటన

నా క్లయింట్ తూ॥గో॥జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కాతేరు గ్రామంలోని తిరుమల ఎడ్యుకేషనల్ సొసైటీ వారిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునదేమనగా,

ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని నా క్లయింట్ మండపేట మండలం, ద్వారపూడి గ్రామ కాపురస్తులు లంజిపల్లి వీరవెంకట్రావు గారి కుమారుడు లంజిపల్లి శ్రీను గారి వద్ద నుండి క్రియ అగ్రిమెంట్ పొందియున్నారు. సదరు లంజిపల్లి శ్రీను గారు విక్రయ దస్తావేజు ది.16-09-2019 సం॥ తేదీన (6156/2019) రీత్యా శ్రీకృష్ణపట్నంలోని R.S.140లో Ac. 2.00 భూమిని క్రయం పొంది సదరు ఆస్తి వారి స్వాధీన హక్కుభుక్తములో ఉంది.

సదరు క్రయదస్తావేజు ది.16-09-2019 (6156/2019)కి లింకు డాక్యుమెంట్ అయిన సెటిల్‌మెంట్ దస్తావేజు ది.30-03-2000 (572/2000) రాజానగరం SRO ఒరిజినల్ నా క్లయింట్‌కు క్రయ దస్తావేజు రిజిస్టర్ కాలంలో అందుబాటులో లేని కారణంగా ఇచ్చుట లేదు. కావున సదరు సెటిల్‌మెంట్ దస్తావేజు ది.30-03-2000 (572/2000) ఒరిజినల్ దస్తావేజు నా క్లయింట్‌కి Delivery ఇవ్వని కారణంగా ఎవరికైననూ ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నయెడల ఈప్రకట వెలువడిన '7' రోజుల లోగా ఆధారములతో వ్రాతపూర్వకమైన అభ్యంతరాలు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపవలెను. ఓర్మిలా తెలియపర్చు అభ్యంతరములు పరిగణింపబడవు.

షెడ్యూల్: తూ॥గో॥ జిల్లా, శ్రీకృష్ణపట్నం గ్రామం, రాజానగరం మండలం (SRO) R.S.No.140లో Ac. 2-00.

P.V.S.K.SOBHANADRI SASTRY
Advocate
Dt.11.07.2025 Surya Theater Road, Rajahmundry.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

విజేతలకు బహుమతులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. చున్నీలాల్ జాజు రోటరీ మున్సిపల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు జనాభా పెరుగుదలతో ఎదురయ్యే సమస్యలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. క్లబ్ పూర్వపు గవర్నర్ గ్రంధి వెంకటేశ్వరరావు జనాభా పెరుగుదల కారణంగా ఎదురయ్యే సమస్యలు వివరించారు.

జనాభా పెరుగుదల అనర్థాలకు మూలం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ రాఘవ కుమారి పర్యవేక్షణలో ఎకనామిక్స్, ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు డిబేట్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ అధిక జనాభా కారణంగా ఎదుర్కొనే అనర్థాలను వివరించారు. అధిక జనాభా వలన కలిగే ప్రమాదాలను వివరిస్తూ దానవాయిపేట, ప్రకాశంనగర్ వీధుల్లో విద్యార్థులు ర్యాలీ చేశారు.

● ఆదిత్య బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి సమాజంలో స్థిరమైన అభివృద్ధి కోసం విద్యార్థులు తీసుకోవలసిన చర్యలు వివరించారు. సైకాలజిస్ట్ సుంకర నాగేంద్ర కిశోర్ మాట్లాడుతూ యువత చక్కటి ప్రణాళికతో లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. అధిక జనాభా అనర్థాలకు మూలమన్నారు. ప్రిన్సిపల్ రామకృష్ణ నిర్వహణలో ర్యాలీ చేశారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ తిరుపనియం

ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ఆలోచించండి

శ్యామలాసెంటర్: ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తిరుపనియం మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో మనదేశం ముందు వరుసలో ఉందన్నారు. ఉన్నత విద్యనభ్యసిస్తున్న నేటి యువత పరిశ్రమలను స్థాపించి ఉద్యోగావకాశాలు కల్పించేదిశగా ఎదగాలన్నారు. అధ్యాపకులు ఫణి, ఎ.సత్యసాయి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గర్భధారణల మధ్య అంతరం అవసరం

రాజమహేంద్రవరం వైద్యం: గర్భధారణల మధ్య సరైన అంతరం పాటించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చని డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి బొమ్మూరు కూడలి వరకు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌వో జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పీహెచ్‌సీలు, సచివాలయాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో డాక్టర్ సత్యకుమార్, డీఎస్‌వో డాక్టర్ టి.రాజీవ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో విద్యార్థినుల ప్రదర్శన

డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ఉద్యోగుల ర్యాలీ

కుర్చీల వితరణ

శ్యామలాసెంటర్: టౌన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు జీఎస్ఆర్ ఫౌండేషన్ తరపున రూ.పది వేలు విలువ చేసే కుర్చీలను డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ ప్రధానోపాధ్యాయులు సూరిబాబుకు శుక్రవారం అందజేశారు.

శ్రీ చందా సత్రం

దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

షాపులు అద్దె హక్కు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం నగరములో ఉన్న శ్రీ చందా సత్రము యొక్క పూర్తి హక్కుభుక్తమైనటువంటి దానవాయిపేట, డోరు నెం.46-7-43 నందు షాపు నెం.5, 6 రెండు షాపులకు దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశములకు లోబడి అప్పగించిన తేది నుండి 3 సంవత్సరముల కాలపరిమితికి నెలసరి అద్దె హక్కును గూర్చి రాజమహేంద్రవరం శ్రీ తనిఖీదారు, దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం వారి సమక్షమున శ్రీ చందా సత్రం కార్యనిర్వహణాధికారిణి వారిచే ది.17-07-2025 తేదిన గురువారం ఉదయం 12.00 గం॥ లకు సత్రం కార్యాలయం వద్ద టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడును. పాట దరావత్తు రూ.25,000/-లు. కావున ఆసక్తి గలవారు పాల్గొనవలసినదిగా కోరడమైనది. పూర్తి వివరములకు సత్రం కార్యాలయం పని వేళలో సంప్రదించగలరు.

తేది:11-07-2025
రాజమహేంద్రవరం

కార్యనిర్వహణాధికారిణి గ్రేడ్ -1
సెల్: 90599 22816

దుమ్ము ధూళి నుంచి కాపాడండి..!

'సేవ్ మల్లయ్యపేట' పేరుతో పోస్టర్లు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలో మల్లయ్యపేటలో ఇసుక లారీలతో దుమ్ము, ధూళి పెరిగిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సేవ్ మల్లయ్యపేట పేరుతో స్థానికులు పోస్టర్లు ముద్రించి, దుకాణాల్లో ప్రదర్శించారు. కాతేరు, కోటిలింగాల పేట వద్ద ఇసుక ర్యాంపుల నుంచి వచ్చే లారీలు పేపరుమిల్లు నార్త్ గేటు మీదుగా మల్లయ్యపేట రోడ్డులోకి ప్రవేశిస్తున్నాయి. అక్కడ నుంచి గామన్ ఇండియా బ్రిడ్జి ద్వారా జాతీయ రహదారి మీదుగా అటు విశాఖపట్నం, ఇటు హైదరాబాద్, బెంగళూరుకు ఇసుక లారీలు వెళ్తున్నాయి. ప్రధాని రహదారి కావడంతో నిత్యం ర్యాంపుల నుంచి ఈ మార్గంలో 300 నుంచి 400 వరకూ లారీలు వెళ్తుంటాయి. 20 టన్నుల భారీ ఇసుక లారీలకు తోడు, అదనంగా మరో 5 టన్నుల వరకూ లోడు పెంచేస్తున్నారు. దీంతో రోడ్డుపై ఇసుక కింద పడిపోతోంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దుమ్ము, ధూళి భారీగా రేగిపోవడంతో అటువైపు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల స్థానికులంతా కలిసి లారీని అడ్డుకొనే ప్రయత్నాలు చేశారు. గతంలో అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

దుకాణాల వద్ద వెలిసిన పోస్టర్లు

కదిలిన యంత్రాంగం..

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): మల్లయ్యపేటలో గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న దుమ్ము ధూళి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని రాజమహేంద్రవరం గ్రామీణ మండల తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ తెలిపారు. గత కొంత కాలంగా సేవ్ మల్లయ్యపేట పేరుతో స్థానికులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్, ఎంపీడీవో శుక్రవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ర్యాంపు రోడ్డు వేస్తే కొంత సమస్య తీరుతుందని గుత్తేదారుకు సూచించారు. శనివారం రోడ్డును మొత్తం శుభ్రం చేయిస్తామని.. ఓవర్‌లోడుతో వెళ్లే ఇసుక లారీలను ఒక అధికారి పర్యవేక్షిస్తారని ప్రజలకు వివరించారు.

మల్లయ్యపేట వద్ద స్థానికులతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎంపీడీవో



(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం
• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

దుమ్ము ధూళి నుంచి కాపాడండి..!
• 'సేవ్ మల్లయపేట' పేరుతో పోస్టర్లు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: రాజమహేంద్రవరం గ్రామీణం పరిధి మల్లయ్యపేటలో ఇసుక లారీలతో దుమ్ము, ధూళి పెరిగిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సేవ్ మల్లయ్యపేట పేరుతో పోస్టర్లు ముద్రించి, దుకాణాల్లో ప్రదర్శించారు. కాతేరు, కోటిలింగాల పేట వద్ద ఇసుక ర్యాంపుల నుంచి వచ్చే లారీలు పేపరు మిల్లు నార్త్ గేటు మీదుగా మల్లయ్యపేట రోడ్డులోకి ప్రవేశిస్తున్నాయి. అక్కడ నుంచి గామన్ ఇండియా బ్రిడ్జి ద్వారా జాతీయ రహదారి మీదుగా అటు విశాఖపట్నం, ఇటు హైదరాబాద్, బెంగళూరుకు వెళ్తున్నాయి. నిత్యం ఈ మార్గంలో 300 నుంచి 400 వరకూ లారీలు వెళ్తుంటాయి. 20 టన్నుల భారీ ఇసుక లారీలకు తోడు, అదనంగా మరో 5 టన్నుల వరకూ లోడు పెంచేస్తున్నారు. దీంతో రోడ్డుపై ఇసుక కింద పడిపోతోంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అటువైపు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల స్థానికులంతా కలిసి లారీని అడ్డుకొనే ప్రయత్నాలు చేశారు. గతంలో అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

దుకాణాల వద్ద వెలిసిన పోస్టర్లు

కదిలిన యంత్రాంగం..

కంబాలచెరువు, బొమ్మూరు: మల్లయ్యపేటలో గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న దుమ్ముధూళి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని రాజమహేంద్రవరం గ్రామీణ మండల తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ తెలిపారు. గత కొంత కాలంగా సేవ్ మల్లయ్యపేట పేరుతో స్థానికులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్, ఎంపీడీవో శుక్రవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ర్యాంపు రోడ్డు వేస్తే కొంత సమస్య తీరుతుందని గుత్తేదారుకు సూచించారు. శనివారం రోడ్డును మొత్తం శుభ్రం చేయిస్తామని.. ఓవర్‌లోడుతో వెళ్లే ఇసుక లారీలను ఒక అధికారి పర్యవేక్షిస్తారని ప్రజలకు వివరించారు.

పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

చెదలు పట్టి.. తలుపులు ఊడి

కొంతమూరు(సీతానగరం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సామగ్రితోపాటు ప్రధానోపాధ్యాయుల సమావేశాలు, ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించేలా గత తెదేపా ప్రభుత్వం హయాంలో ప్రతి మండల కేంద్రంలోనూ విద్యాశాఖ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. ఏటా వీటి నిర్వహణకు నిధులను మంజూరు చేసేవారు. గత వైకాపా ప్రభుత్వం మండల విద్యాశాఖ నిర్వహణ నిధులను సైతం మళ్లించింది. దీంతో నిర్వహణకు నిధులు లేని పరిస్థితుల్లో కార్యాలయాలు పాడయ్యాయి. అనపర్తి, రాజానగరం, రాజమహేంద్రవరం నియోజకవర్గాల పరిధిలోని ఆరు భవనాలు, గోకవరం మండలంలోనూ విద్యాశాఖ కార్యాలయాలు మరమ్మతులకు గురయ్యాయి. సీతానగరం మండల విద్యాశాఖ కార్యాలయం శ్లాబు లీకేజీలతో పాటు తలుపులు, కిటికీలు చెదలు పట్టి పాడైపోయాయి. కాలకృత్యాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్లు లేవు. మోటారు లేక తాగునీటికి అవస్థలు పడుతున్నారు. మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిన పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇతరత్రా సామగ్రి అంతా పక్కనే ఉన్న వెలంపేట సామాజిక భవనంలోనూ ప్రభుత్వ పాఠశాలలో ఉంచుతున్నారు. బయట నుంచి తాగునీరు తెచ్చుకుని డబ్బాల్లో పెట్టుకుంటున్నారు. రెండు అంతస్తుల విద్యాశాఖ భవనం ఎందుకు పనికిరాకుండా మారుతోందని పలువురు వాపోతున్నారు.

సీతానగరంలోని విద్యాశాఖ కార్యాలయంలో తలుపుల దుస్థితి

అయ్యో మనది కాదట..

ఇటీవల సీతానగరం మండల విద్యాశాఖ కార్యాలయ మరమ్మతులకు రూ.20 లక్షలు వచ్చాయన్నారు. పనులు చేపట్టే సమయంలో విద్యాశాఖ కోడ్ పొరపాటుతో ఆ నిధులు మీకు చూపించాయని, వాస్తవానికి విజయనగరం జిల్లా చీపురుపల్లి సీతానగరానికి మంజూరు అయ్యాయని సమగ్రశిక్ష అభియాన్ అధికారులు సరిచేసుకున్నారు. దీంతో ఇక్కడి విద్యాశాఖ అధికారులు డీలా పడ్డారు. సమావేశాలకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయాన్ని ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం..

అనపర్తి నియోజకవర్గంలో మూడుచోట్ల, గోకవరంలోను భవనాల మరమ్మతులకు రూ.40 లక్షలు మంజూరయ్యాయి. సీతానగరం నిధులు వెనక్కి వెళ్లడంతో కొత్తగా రూ.15 లక్షలకు ప్రతిపాదనలు పెట్టాం. త్వరితగతిన మరమ్మతులు పూర్తి చేస్తాం. - వీరబాబు, ఎస్ఎస్‌ఏ, ఏఈ

14న ఐటీఐలో అప్రంటీస్ మేళా

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 14న ప్రధానమంత్రి నేషనల్ అప్రంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సునీల్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థులు ఒక జత ధ్రువపత్రాల నకలుతో మేళాకు హాజరవ్వాలన్నారు. అభ్యర్థులు తమ వివరాలను అప్రెంటీస్ ఐటీఐ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకోని అభ్యర్థులు 14న ఉదయం 8 గంటలకు మేళాకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆరోగ్యకర గర్భధారణపై అవగాహన

అనపర్తి గ్రామీణం: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అనపర్తిలో రామవరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణ మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం అనే నినాదంతో ప్రదర్శన చేపట్టినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డా.మీనాక్షి తెలిపారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది శ్రీనివాస్, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమం మరిచారు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి ఆరోపించారు. అనపర్తి వైకాపా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజలపై భారం మోపుతూ విద్యుత్తు ఛార్జీలు పెంచారన్నారు. కొత్త ఛార్జీల పేరుతో కరెంటు బిల్లుల భారం పెంచారని విమర్శించారు.

ఇంధన అక్షరాస్యతపై అవగాహన

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూ ప్రాంగణంలోని గైట్ కళాశాలకు ముంబయి ఐఐటీ ఎనర్జీ స్వరాజ్ ఫౌండేషన్ వారు అయిదు సౌరశక్తి దీపాలు బహుమతిగా ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.జయానంద్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంధన అక్షరాస్యతపై 2,500 మందికి పైగా విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమాన్ని అభినందిస్తూ అందించినట్లు వివరించారు. ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి వి.సుబ్రహ్మణ్యాన్ని పలువురు అభినందించారు.

దుకాణాల్లో సోదాలు

కడియం: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమీపంలో దుకాణాల్లో కడియం సీఐ వెంకటేశ్వరరావు నేతృత్వంలో పోలీసులు శుక్రవారం సోదాలు జరిపారు. కొన్ని దుకాణాల వద్ద నిషేధిత గుట్కా, ఖైనీ ప్యాకెట్లు, సిగరెట్లు పట్టుకున్నారు. నిర్వాహకులకు అపరాధ రుసుం విధించారు. స్థానిక విక్రయ విషయాలపై ఆరా తీశారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో దేశం కోసం మధ్యవర్తిత్వం అవగాహన వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. 90 రోజుల పాటు నిర్వహించే మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మజ్జి వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోడపత్రికలను ఆవిష్కరించి, న్యాయవాదులతో కలిసి ర్యాలీ చేశారు. వంశీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో కోర్టు కేసులు త్వరగా పరిష్కరించుకోడానికి మధ్యవర్తిత్వానికి చాలా ప్రాధాన్యం ఏర్పడిందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవిషణ్ముఖరెడ్డి, రమణమూర్తి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి వంశీకృష్ణ

నర్సరీలు సందర్శించిన కర్ణాటక మంత్రి

కడియం, న్యూస్‌టుడే: కడియం నర్సరీ రైతుల కృషి అభినందనీయమని కర్ణాటక రాష్ట్ర మైనింగ్, ఉద్యానశాఖ మంత్రి మల్లికార్జున్ కొనియాడారు. కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ పార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం అయ్యప్పతో కలిసి మండలంలోని పలు నర్సరీలను శుక్రవారం సందర్శించారు. నర్సరీ సంఘం మాజీ అధ్యక్షుడు మల్లు పోలరాజు మొక్క అందించి స్వాగతం పలికారు.

మంత్రికి మొక్క అందిస్తున్న నర్సరీ సంఘం అధ్యక్షుడు రత్నం అయ్యప్ప

'భవిష్యత్తు లేదనే జగన్ అరాచకాలు'

ఊలపల్లి(రంగంపేట), అనపర్తి గ్రామీణం: కూటమి ప్రభుత్వం ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతంగా నిర్వహిస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో సుమారు రూ.700 కోట్లతో కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. శుక్రవారం ఊలపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత అభివృద్ధి ఓర్వలేని మాజీ సీఎం జగన్ ఓదార్పు యాత్రల పేరుతో దండయాత్రలు చేస్తున్నారని ఆరోపించారు. ● అనపర్తి గ్రామీణం మండలంలోని మహేంద్రవాడలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో తెదేపా నేత మనోజ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి పాల్గొన్నారు. గ్రామంలో రూ.8.34కోట్లతో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

ప్రజాసేవతోనే గుర్తింపు

బిక్కవోలు: ప్రజా సేవే ప్రత్యేక గుర్తింపు తెస్తుందని, అందులో బలభద్రపురం కూటమి నేత నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి ముందు వరుసలో ఉంటారని ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, సన్మానించారు.

పూర్తి సమయం ప్రజా సంక్షేమానికే
• ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పూర్తి సమయం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికే కేటాయిస్తున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా అనపర్తి కూటమి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. 2014-19 సమయంలో కెనాల్ రోడ్డు మరమ్మతులకు రూ.9కోట్లు మంజూరు చేయించామన్నారు. ఏడాది కూటమి పాలనలో నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాలకు రూ.314 కోట్లు, అభివృద్ధికి రూ.160 కోట్లు, డ్రైన్ శాఖ నుంచి రూ.292 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తం కొనుగోలు చేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి నియోజకవర్గ సమస్యలపై ఏనాడూ మాట్లాడలేదన్నారు. వైకాపా అయిదేళ్ల పాలన, కూటమి ఏడాది అభివృద్ధికి కొలమానంగా చర్చకు సిద్ధమన్నారు. నాయకులు కొవ్వూరి శ్రీనివాస రెడ్డి, సిరసపల్లి నాగేశ్వరరావు, రావాడ నాగు, కర్రి శేషారత్నం, కర్రి బుల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి, కూటమి నాయకులు

ప్రకటన

నా క్లయింట్ తూ॥గో॥జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కాతేరు గ్రామంలోని తిరుమల ఎడ్యుకేషనల్ సొసైటీ వారిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయనదేమనగా, [illegible] దర్శిలా తెలియపర్చు అభ్యంతరములు పరిగణింపబడవు.

షెడ్యూల్: తూ॥గో॥ జిల్లా, శ్రీకృష్ణపట్నం గ్రామం, రాజానగరం మండలం (SRO) R.S.No.140లో Ac. 2-00.

P.V.S.K.SOBHANADRI SASTRY
Advocate
Dt.11.07.2025 Surya Theater Road, Rajahmundry.

మత్తు.. యువత కావొద్దు చిత్తు

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు మార్గంలో వెళ్లకూడదని నార్త్ జోన్ డీఎస్పీ వై.శ్రీకాంత్ విద్యార్థులకు సూచించారు. నిడిగట్ల సమీపంలోని వికాస్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. గంజాయి, మాదకద్రవ్యాలతో అనర్థాలు, పోక్సో కేసు, సైబర్ నేరాల గురించి వివరించారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. సీఐ వై.సత్య కిషోర్, ఈగల్ సీఐ మోహనరావు, ఎస్సై కె.నాగరాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కోరుకొండ

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి

బొమ్మూరు: బొమ్మూరు డైట్‌లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు శుక్రవారం ప్రిన్సిపల్ జయశ్రీ నగదు బహుమతులు అందజేశారు. చిత్రలేఖనంలో పులగుర్త పాఠశాలకు చెందిన విద్యార్థులు పావని, రూప ప్రథమ, తృతీయ, శాటిలైట్‌సిటీ పాఠశాలకు చెందిన సత్య రమ్యశ్రీ ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. వ్యాసరచనలో కుసుమ, ధనశ్రీ (బొమ్మూరు గిరిజన పాఠశాల), అక్షయ దీపిక (శాటిలైట్ పాఠశాల) మొదటి మూడు స్థానాల్లో నిలిచారన్నారు. అధ్యాపకులు కె.వి.సూర్యనారాయణ, చూడామణి, రాజేష్, జలానీబాషా తదితరులు పాల్గొన్నారు.

అమృతవల్లి.. వీరుళ్లమ్మ తల్లి

ఆషాఢమాసం సందర్భంగా అనపర్తి గ్రామదేవత శ్రీవీరుళ్లమ్మతల్లి అమ్మవారు శుక్రవారం భక్తులకు శాకంబరిగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సుమారు 510 కిలోల కాయగూరలు, ఆకుకూరలతో అమ్మవారిని అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

– న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం

శాకంబరి అలంకరణలో

13న బలభద్రపురంలో గ్రామోత్సవం

బిక్కవోలు, రంగంపేట: బలభద్రపురంలో పార్వతీదేవి అమ్మవారికి ఆదివారం సారె అందించే కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకుడు కొవ్వూరి ప్రసాదరెడ్డి తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటలకు శివాలయం నుంచి ఊరేగింపుగా బయలు దేరి, వేణుగోపాల స్వామి దేవాలయానికి వస్తారని, అక్కడి నుంచి గ్రామోత్సవం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటలకు తిరిగి శివాలయానికి చేరి, సారె కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గ్రామస్థులు అందరూ పాల్గొనాలని కోరారు. ● రంగంపేట మండలం చంద్రేడు, పెదరాయవరంలోని ఆలయాల్లో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు.

అంగన్‌వాడీల బలోపేతానికి కృషి

బొమ్మూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంరక్షణ, పోషణ, విద్యాబోధనపై ప్రత్యేక దృష్టి సారించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకురాలు సీహెచ్.లక్ష్మి సూచించారు. బొమ్మూరులోని పీడీ కార్యాలయంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ అంగన్‌వాడీలో ఉపయోగించే రెండు యాప్‌లో పెండింగ్ లేకుండా వివరాలు పూర్తి చేయాలన్నారు. మిషన్ వాత్సల్య నివేదిక పంపించాలన్నారు. సూపర్‌వైజర్లు రోజూ కేంద్రాలను పరిశీలించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో చిన్నారుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

బిక్కవోలు, న్యూస్‌టుడే: కొంకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది 10వ తరగతిలో ప్రతిభ చూపిన బాలిక రెడ్డి కావ్య వర్షితకు హైదరాబాద్‌కు చెందిన ఎం.జె నాయుడు ట్రస్టు రూ.20,000 చెక్కు బహూకరించారు. శుక్రవారం కొంకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి సత్తి వీరమణి చేతులమీదుగా అందజేశారు. కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి క్వాంటమ్ సాంకేతికతపై కార్యశాల

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 19 వరకు క్వాంటమ్ టెక్నాలజీ, అవకాశాలు అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డీపీ) నిర్వహించనున్నట్లు వీసీ ఎస్.ప్రసన్నశ్రీ శుక్రవారం తెలిపారు. ఏఐసీటీఈ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ (ఏటీఏఎల్) నుంచి ఎఫ్‌డీపీ నిర్వహించడానికి అనుమతి లభించిందన్నారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా వి.పెర్సిస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్‌గా జి.కీర్తిమెరీటా వ్యవహరిస్తారని తెలిపారు. వక్తలుగా ఐసీఏఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ ఫర్ కమర్షియల్ అగ్రికల్చర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త హెచ్.రవిశంకర్, ఐబీఎమ్ క్వాంటమ్ ఎడ్యుకేటర్, సీఈవో అనుతంత్ర తదితరులు కాంటమ్ సాంకేతికతపై ఉపన్యాసం చేస్తారన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు.

సిలిండర్ లీకు.. సింగవరంలో అగ్నిప్రమాదం

సీతానగరం(కోరుకొండ): సీతానగరం మండలం సింగవరంలో శుక్రవారం అగ్ని ప్రమాదానికి పూడి గుడిసె కాలిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ములగ అప్పలరాజు, పెద్దపార్వతికి చెందిన పూరి గుడిసెలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. రూ.30 వేల నగదు, గుర్తింపు కార్డులు, విలువైన సామగ్రి కలిపి సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. కొంతకాలంగా అనారోగ్యంతో వీరిద్దరూ కుమార్తె ఇంట్లో ఉంటున్నారు. ఎవరూ లేని సమయంలో ప్రమాదం సంభవించడంతో ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. బత్తుల బలరామకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు, 25 కేజీల బియ్యం, దుప్పట్లు, దుస్తులు అందజేశారు.

నిధులు లేక.. గేటు వేయక

పాతబొమ్మూరులో ప్రాథమిక పాఠశాలకు గేటు లేదు. నాడు-నేడులో మంజూరైన నిధులతో మరుగుదొడ్డి, విద్యుత్తు వసతి కల్పించి, ప్రహరీ నిర్మించారు. ఆపై సొమ్ములు లేక గేటును ఏర్పాటు చేయలేదు. పాఠశాల సమయంలో కుక్కలు, మేకలు లోపలకు వస్తున్నాయి. గోడకు రంగులూ వేయలేదు. దీనిపై దృష్టి సారించాలని విద్యార్థులు, వారి తల్లి దండ్రులు కోరుతున్నారు. దీనిపై ఎంఈవో తులసీదాస్‌ను సంప్రదించగా నిధులు రాగానే ఏర్పాటు చేస్తామన్నారు. - బొమ్మూరు, న్యూస్‌టుడే

బైకు ఢీ: లారీ డ్రైవర్ దుర్మరణం

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో గురువారం అర్ధరాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ మృతిచెందాడు. గోకవరానికి చెందిన మందపాటి ఏసు (46) లారీతో విశాఖ వైపు వెళ్తూ గురువారం రాత్రి వెదుళ్లపాలెం కూడలి సమీపంలో హోటల్ వద్ద వాహనాన్ని ఆపాడు. అనంతరం రోడ్డు దాటుతుండగా, అడ్డురోడ్డు నుంచి తుని వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో ఏసు, ద్విచక్ర వాహనంపై ఉన్న అడ్డురోడ్డుకు చెందిన అమరారాం, శివారాంలకు గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం ఏసును తుని, అమరారాంను విశాఖకు మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి దాటిన తర్వాత ఏసు మృతిచెందాడు. అమరారాం పరిస్థితి విషమంగా ఉన్నట్లు సీఐ వెల్లడించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

707 మద్యం సీసాలు ధ్వంసం

అనపర్తి గ్రామీణం: అనపర్తి పోలీసుస్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుకున్న మద్యం సీసాలను శుక్రవారం పోలీసులు ధ్వంసం చేశారు. ఎక్సైజ్, పోలీసుల శాఖ ఆధ్వర్యంలో ఏఈఎస్ నాగరాహుల్, సీఐ సుమంత్, ఎస్సై శ్రీను నాయక్, సిబ్బందితో కలిసి 41 కేసుల్లో పట్టుకున్న 707 మద్యం సీసాలు, 146 లీటర్ల నాటుసారా ధ్వంసం చేశారు.

నాటుసారా విక్రేత అరెస్టు

రంగంపేట: మండలంలోని మర్రిపూడిలో శుక్రవారం జగన్నాథం ఏడుకొండలు అనే వ్యక్తిని 20 లీటర్ల నాటుసారాతో రంగంపేట పోలీసులు పట్టుకున్నారు. నాటుసారా విక్రయిస్తుండగా పట్టుకుని రిమాండ్‌కు పంపించినట్లు ఏఎస్సై వి.వి.సత్యనారాయణ తెలిపారు.

పిచికారీలో అజాగ్రత్త.. ఒకరి మృతి

రంగంపేట, న్యూస్‌టుడే: పురుగు మందు పిచికారీలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఒకరు మృతిచెందారు. ఏఎస్సై వి.వి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. రంగంపేటకు చెందిన చెక్కపల్లి వీర వెంకట దుర్గారావు(45) ముఖానికి తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఇటీవల పొలంలో పురుగుల మందు పిచికారీ చేశారు. ఆ సమయంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేశారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు ధ్రువీకరించారు.

ఆటో ఢీకొని మరొకరు..

బొమ్మూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని అపసవ్య దిశలో వస్తున్న ఆటో ఢీకొనడంతో ఒకరు మృతచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శాటిలైట్ సిటీకి చెందిన దివిలి మల్లేశ్వరరావు తాడితోటలో బంగారం పనిచేస్తారు. గురువారం ఉదయం తాడితోట వెళ్లి, రాత్రికి తిరిగొస్తుండగా మోరంపూడి పిట్లవాని చెరువు వద్ద ఆటో బలంగా ఢీకొంది. తీవ్రగాయాలైన మల్లేశ్వరరావును రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది శుక్రవారం మృతుడి భార్య గోవిందమ్మకు ఫోన్ చేసి చెప్పారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో బొమ్మూరు ఎస్సై కె.రమేష్ కేసు నమోదు చేశారు.

16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బిక్కవోలు శాఖ
ఖాతాదారులకు విశిష్ట సేవలు అందిస్తూ, అందరి మన్ననలు పొందుతున్న
బిక్కవోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నేడు 16వ వార్షికోత్సవం జరుపుకొంటున్న శుభవేళ
బ్రాంచి మేనేజర్ శ్రీ పైలా యువరాజు గార్కి
మరియు బ్యాంకు సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

శ్రీ శివరామన్న తాత ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
బిక్కవోలు, ఫోన్: 08857-237555
మా కస్టమర్లు తప్పనిసరిగా EKYC చేయించుకోవలెను.

బిక్కవోలు వైన్స్

జంగా వీరవెంకట సుబ్బారెడ్డి
మాజీ ఛైర్మన్: అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ, బిక్కవోలు

చందన ఏజెన్సీస్
I.O.C. డీలర్స్
కెనాల్‌రోడ్, బిక్కవోలు

శ్రీ వెంకటేశ్వరా ఏజెన్సీస్
HPCL డీలర్
బలభద్రపురం, సెల్: 98668 33555

శ్రీ లక్ష్మీగణపతి ఫొటో మేకింగ్ యూనిట్
ప్రొ: తణుకు సూరిబాబు
తణుకు చిన్నబాబు
బిక్కవోలు, సెల్: 98499 78838

పాలచర్ల వెంకట శివప్రసాద్ చౌదరి
Ex. PACS అధ్యక్షులు,
బిక్కవోలు, సెల్: 80192 99910

శ్రీ సాయికృష్ణ ఆటోమొబైల్స్ & సైకిల్ స్పేర్స్
ప్రొ: T.వీరబాబు & బ్రదర్స్
మెయిన్‌రోడ్, బిక్కవోలు, సెల్: 94412 42933

సాయిబాలాజీ ఎంటర్‌ప్రైజెస్
బలభద్రపురం, సెల్: 78936 68282

(c) eenadu

నాట్య నిలయం వార్షికోత్సవం

నిడదవోలు: నిడదవోలు పట్టణంలోని భ్రమరీ కూచిపూడి నాట్య నిలయం వార్షిక మహోత్సవాన్ని ఈనెల 12, 13వ తేదీల్లో నిర్వహించనున్నట్లు నాట్య నిలయం వ్యవస్థాపకురాలు పోతల పావని అన్నారు. రెండు రోజుల పాటు స్థానిక రోటరీ ఆడిటోరియంలో ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తామన్నారు.

ఇంటింటా స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో చురుగ్గా శుక్రవారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి తడి పొడి వివరాలను యాప్‌లో నమోదు చేశారు. ఎంపీడీవో వి.రామారావు, పంచాయతీ విస్తరణాధికారి కె.ఆంజనేయశర్మ సర్వే ప్రక్రియ పర్యవేక్షించారు.

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

దొమ్మేరు నీలాలమ్మకు సారె సమర్పణ

కొవ్వూరు పట్టణం,ఉండ్రాజవరం, నిడదవోలు, న్యూస్‌టుడే: దొమ్మేరు గ్రామదేవత నీలాలమ్మ తల్లికి సారె సమర్పణ ఉత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ● ఉండ్రాజవరంలోని కె.సావరంలో కొలువైన దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. కుంకుమ పూజలు, లలిత సహస్ర నామ పారాయణం చేశారు. ● నిడదవోలులో సందర్భంగా నిడదవోలు గ్రామ దేవత సంగాలమ్మ వారిని శాకంబరిగా అలంకరణ చేశారు.

ఆరోగ్య పట్టణంగా నిడదవోలు

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్, తదితరులు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలును ఆరోగ్య పట్టణంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం స్థానిక వర్షిటీలో దుర్గేష్ పర్యటించారు. బీసీ కమ్యూనిటీ హాల్‌లో హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో బీబీవోర్ ఉష్యర్ ట్రస్ట్, హోప్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దుర్గేష్ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా 200 మెగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థను అభినందించారు. నిడదవోలు ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే దీనికోసం సీఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబులతో మాట్లాడామన్నారు. అనంతరం పురపాలక పాఠశాలకు వెళ్లిన మంత్రి దుర్గేష్ విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నచ్చిందా అన్న ప్రశ్నకు రుచిగా ఉందని విద్యార్థులు మంత్రికి తెలిపారు. పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్, భాజపా అధ్యక్షుడు మోర్త ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి బిడ్డలు.. ఫుట్‌బాల్ మెరుపులు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లికి చెందిన పలువురు బాలురు చదువుతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో రాణిస్తున్నారు. పేదరికం వారి ప్రతిభకు అడ్డుకాదని చాటి చెప్తున్నారు. గత నెల 24న రాజమహేంద్రవరంలోని ఎస్‌ఏపీ ఆధ్వర్యంలో జరిగిన మూడు జోన్లల్లో అండర్-17 జూనియర్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొని మొదటి స్థానం సాధించారు. 29,30 తేదీల్లో చిత్తూరు జిల్లాలోని మదనపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ క్రీడను సాధన చేస్తున్న క్రీడాకారులు

సహకరిస్తే పతకాలు సాధిస్తా

నా చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాను. అమ్మ కూలి పనిచేస్తూ చదివిస్తోంది. నేను స్థానిక అంబటి సత్యనారాయణరావు జడ్పీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. గతంలో సబ్ జూనియర్ విభాగంలో జాతీయ స్థాయిలో పాల్గొన్నాను. అలాగే విశాఖపట్నం, విజయవాడ, వినుకొండ, మదనపల్లి ప్రాంతాల్లో రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో జూనియర్ విభాగంలో పోటీ పడ్డాను. ప్రభుత్వం, దాతలు ముందుకొచ్చి సహకరిస్తే ఉన్నత స్థాయిలో రాణించగలను. - బాసిన నవదీప్

పోలీస్‌శాఖలో కొలువు సాధించాలి

అమ్మానాన్న కిరాణా దుకాణం నడుపుతూ నన్ను చదివిస్తున్నారు. నేను స్థానిక జడ్పీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. హిందూపురం, విజయవాడ, మదనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నాను. క్రీడా కోటాలో పోలీస్‌శాఖలో కొలువు సాధించడమే నా లక్ష్యం. - ఆంద్రోతు వివేక్

దేశం కోసం ఆడాలి

అమ్మానాన్న కూలి పనులు చేస్తుంటారు. స్థానిక జడ్పీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. ఫుట్‌బాల్ క్రీడలో మెలకువలు నేర్చుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నాను. ఫుట్‌బాల్ క్రీడలో దేశం తరఫున ఆడి బంగారు పతకం సాధించాలి. - ప్రత్తిపాటి వెంకట లోకేశ్

తల్లిదండ్రులకు పేరు తేవాలి

నాన్న ట్రాక్టర్ డ్రైవర్, అమ్మ కూలి పనిచేస్తూ నన్ను చదివిస్తున్నారు. జడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాను. నాకు చిన్నప్పటి నుంచి ఫుట్‌బాల్ క్రీడ అంటే ఎంతో ఇష్టం. ఫుట్‌బాల్ క్రీడలో దేశం తరపున ఆడి గ్రామానికి, అమ్మానాన్నలకు మంచి పేరు తీసుకుని రావాలి. - జాన్ మార్క్

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

నిడదవోలు: నిడదవోలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రధానాచార్యురాలు బి.మేరీ సుజాత శుక్రవారం తెలిపారు. ఎకనామిక్స్, మెకానికల్ అండ్ ఆటోమొబైల్ ఇంజినీరింగ్ అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఈనెల 12 నుంచి 15 వరకు స్వీకరిస్తామన్నారు.

మాల కార్పొరేషన్‌కు నిధులివ్వాలి

కొవ్వూరు పట్టణం: మాల కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని మాల సంఘాల జేఏసీ కన్వీనర్ బి.శ్యామ్‌రవిప్రకాష్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. కార్పొరేషన్‌కు రూ.45 వేల కోట్ల నిధులివ్వాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, అధికారులను కలిసి వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

గోపాలపురం: నియోజకవర్గ, మండల ముఖ్య కేంద్రమైన గోపాలపురం అభివృద్ధికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రోత్సాహంతో వివిధ పనుల నిమిత్తం రూ.కోటి నిధులు మంజూరైనట్లు తెదేపా నాయకులు తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న మురుగు నీటి కాలువలు, కల్వర్ట్‌ల నిర్మాణానికి పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ నిధులు రూ.కోటి విడుదలయ్యాయన్నారు. ఆ పనులకు సంబంధించి శుక్రవారం స్థానిక తెదేపా నాయకులు శ్రీధర్, రమేష్, శ్రీనివాసరావు, వాసు, శరత్‌బాబు, నారాయణరావు, నాగేశ్వరరావు భూమి పూజ చేశారు.

చిన్నారి శస్త్రచికిత్సకు సాయం

రావులపాలెం పట్టణం: పెరవలి గ్రామానికి చెందిన ఆరేళ్ల కల్యాణిమౌనిక చికిత్సకు దాతలు సాయం అందించారు. గతంలో మౌనిక ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ కాగితాలకు నిప్పంటుకుని శరీరమంతా కాలి గాయాలయ్యాయి. ఇప్పటికే రెండు సర్జరీలు చేయించారు. ఇంకా సర్జరీలు చేయాల్సి ఉండటంతో ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో రావులపాలేనికి చెందిన శ్రీకాశీఅన్నపూర్ణ సేవా సంస్థ, దాతలు రూ.1.25 లక్షల విరాళాన్ని సేకరించారు. ఈ మొత్తాన్ని చిన్నారి కుటుంబానికి శుక్రవారం అందజేశారు. దాతలు, సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సాయాన్ని అందిస్తున్న సంస్థ సభ్యులు

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో పట్టణానికి చెందిన తారకరామా కిసాన్ బృందానికి రాయితీపై మంజూరైన డ్రోన్ పరికరాన్ని శుక్రవారం ఆయన అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రసాయనాల పిచికారీలో కీలకమైన డ్రోన్ రూ.9.80 లక్షలు ఉంటుందని, ఈ మొత్తంలో రైతు కేవలం రూ.1.96 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉందన్నారు. బృందానికి రూ.7.84 లక్షలు రాయితీగా లభించనుందన్నారు. రైతు బృందానికి బ్యాంక్ ఆఫ్ బరోడా రుణాన్ని అందించిందన్నారు. నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, దొమ్మేరు సొసైటీ ఛైర్‌పర్సన్ గారపాటి వెంకటకృష్ణ రామారావు, సర్పంచి కలగర సుబ్బారావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, మద్దిపట్ల సురేష్, పెనుమాక జయరాజు, కొప్పాక జవహర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

● స్థానిక తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నిర్వహించారు. రేషన్ కార్డుల మంజూరు, తల్లికి వందనం అర్హత, డ్రెయిన్ల నిర్మాణం వంటి అంశాలపై 13 మంది అర్జీలను సమర్పించారు. ప్రతివారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హక్కుల సాధన స్ఫూర్తిదాయకం

కొవ్వూరు పట్టణం: ఉద్యమాల ద్వారా ఆర్టీసీ ఉద్యోగుల హక్కులను సాధించడం స్ఫూర్తిదాయకమని ఉద్యోగ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సంఘం 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని డిపో గ్యారేజి వద్ద శుక్రవారం నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. జిల్లా అధ్యక్షుడు సీహెచ్‌వీజీ ప్రకాష్‌బాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.ఎస్.ప్రసాద్, డిపో కార్యదర్శి ఎంవీ రామారావు, అధ్యక్షుడు ఎస్‌ఎస్‌వాసు, టీవీ రాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగ సంఘ నాయకులు

విశ్రాంత ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం

నిడదవోలు, న్యూస్‌టుడే: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు పల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా కుందుల ప్రభాకరం, సహాధ్యక్షులుగా షేక్ షమీవుల్లా, గండేపల్లి సుభాష్, ఉపాధ్యక్షులుగా ఎంబీకే వాసుదేవరావు, బి.థెరిస్సారత్నం, ఎస్.శ్రీరామచంద్రమూర్తి, సానెపు వెంకటసుబ్బారావు, ప్రధానకార్యదర్శిగా బొమ్మకంటి విశ్వనాధ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా షేక్ హుస్సేన్ షరీఫ్, సహాయ కార్యదర్శులుగా షేక్ సత్తార్ సాహెబ్, ఏవీ రమణ, వై.ఉమామహేశ్వరరావును తదితర సభ్యులను ఎన్నుకున్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యవర్గ సభ్యులు

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి

ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

దేవరపల్లి, నిడదవోలు న్యూస్‌టుడే: గత వైకాపా రాక్షస, విధ్వంస పాలన నుంచి విముక్తి పొంది ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. దేవరపల్లి మండలంలోని రామన్నపాలెం, ధుమంతునిగూడెం, కృష్ణంపాలెం, యర్నగూడెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వివరించారు. కూటమి ప్రభుత్వం పింఛన్లు, తల్లికి వందనం, రహదారులు, అమరావతి, పోలవరం ఇలా అనేక రకాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని తెలిపారు. కె.మోహన్, ఉండవల్లి నరేంద్ర, బిక్కిన నాగరాజు, బొల్లిన విజయ్ భాస్కర్, కె.చిన్నబాబు, జి.హరికృష్ణ, బి.సూర్యచక్రం, సీహెచ్.రాజేష్, ఉప్పులూరి రామారావు పాల్గొన్నారు.

● నిడదవోలు పట్టణంలోని 4వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తెదేపా నిడదవోలు పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, నాయకులు ఆమత్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గడ్డర్‌కు అడ్డుకట్ట ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

నిడదవోలు మండలం సమిశ్రగూడెం వద్ద పశ్చిమడెల్టా ప్రధానకాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరడంతో వంతెనకు అటుఇటు ఇనుప గడ్డర్లు ఏర్పాటు చేశారు. అయితే వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో భారీ వాహనాలు యథేచ్ఛంగా రాకపోకలు సాగిస్తున్నాయి. దీనిపై గతనెల 16న 'ఈనాడు'లో 'భారీ వాహనాలను నిలువరించని గడ్డర్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు నిడదవోలు వైపు గడ్డర్‌కు అడ్డంగా ఇనుప కమ్మి ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

క్రైస్తవులకు పెద్దపీట: స్వామిదాసు

మాట్లాడుతున్న స్వామిదాసు తదితరులు

నల్లజర్ల: కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో క్రైస్తవులకు పెద్దపీట వేసిందని తెదేపా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. నల్లజర్లలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో పాస్టర్లకు ఏడు నెలల గౌరవవేతనం ఒక్కొక్కరికి రూ.35 వేలు ఖాతాల్లో జమ చేశారన్నారు. విదేశీ విద్య ద్వారా క్రైస్తవ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 లక్షలు ఇస్తున్నారని, క్రైస్తవులు జెరూసలేం యాత్రకు సబ్సిడీ రూ.60 వేలు ఇస్తున్నారని, వ్యాపారం చేసుకోవడానికి రూ.లక్ష సబ్సిడీ ఇస్తున్నారన్నారు. పాఠశాలలకు వెళ్లే క్రైస్తవ విద్యార్థులకు రూ.16.59 కోట్లను ఇప్పటి వరకు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంలో తామంతా మేలును పొందుతున్నామన్నారు.

సహాయ నిధితో చేయూత

చెక్కులు అందజేసిన శేషారావు, అందుకున్న లబ్ధిదారులు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధితో పేద కుటుంబాలకు చేయూత లభిస్తుందని ఏపీ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. నియోజకవర్గంలోని నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 40.81 లక్షల విలువైన చెక్కులను వేలివెన్నులో శేషారావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

బాధితునితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

నల్లజర్ల, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు సూచించారు. నల్లజర్ల, పోతవరం గ్రామాల్లోని ప్రభుత్వాసుపత్రులను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే వారందరికి సంతృప్తికరంగా సేవలు అందించాలన్నారు. వైద్య ఉద్యోగులతో సమావేశమయ్యారు. వైద్యులు తెల్లం గంగాధరరావు, సిరాజ్ ఉద్దీన్, సీహెచ్‌వో వెంకట శాస్త్రి, సారమ్మ, హెప్సిబా, వైద్య ఉద్యోగుల సంఘం నాయకుడు జీ.వి.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

గోపాలపురం, దేవరపల్లి: పనికి వెళ్లిన కుమారుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు తల్లడిల్లారు. పోలీసుల వివరాల ప్రకారం.. గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెం గ్రామానికి చెందిన మందపాటి రాజేష్ (23) టీవీలకు సంబంధించిన కేబుల్ పనులు చేస్తుంటాడు. రోజువారి పనిలో భాగంగా శుక్రవారం దేవరపల్లి మండలం గొల్లగూడెం వద్ద తెగిపోయిన కేబుల్ తీగను సరి చేయడానికి విద్యుత్తు స్తంభం ఎక్కి కింద పడిపోయాడు. తోటివారు గోపాలపురం సీహెచ్‌సీకి తీసుకు రాగా వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. తండ్రి చంటియ్య ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. రాజేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శుక్రవారం పరామర్శించారు. అతను తెదేపాలో క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ తరఫున అండగా ఉంటామని కుటుంబానికి భరోసానిచ్చారు.

నియంత్రికల్లో రాగి తీగలు చోరీ

నల్లజర్ల: విద్యుత్తు నియంత్రికలు పగలగొట్టి వాటిలో ఉన్న రాగి తీగలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన సంఘటన పోతవరంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పి.రతీశ్, జి.శామ్యూల్, జి.సూర్యచంద్రరావు, డి.రత్తయ్య, జి.యశ్వంత్ వ్యవసాయ క్షేత్రాల్లోని 3 విద్యుత్తు పరివర్తకాలు పగలగొట్టి ఉన్నాయి. వీటిని గుర్తించిన రైతులు అధికారులకు తెలియచేశారు.

భార్యను వేధిస్తున్న భర్త అరెస్టు

కొవ్వూరు పట్టణం: భార్యను వేధిస్తున్న కేసులో భర్తను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం సెంట్రల్ జైలుకు తరలించారు. వివరాలివీ.. చాగల్లుకు చెందిన చెట్టె రవీంద్ర కుమారదేవానికి చెందిన భాగ్యలక్ష్మిని గతంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. సఖ్యత కుదరక భాగ్యలక్ష్మి కుమారదేవం నుంచి వచ్చి కొవ్వూరులో నివాసం ఉంటున్నారు. ఈ విషయం తెలియని రవీంద్ర ఈ ఏడాది ఏప్రిల్ 6న కుమారదేవం వెళ్లి ఆమె నివాసం ఉండే పాకను దహనం చేశాడు. ఆమె స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం రవీంద్ర కుమారదేవం వెళ్లి గొడవ చేస్తుండగా కొవ్వూరు గ్రామీణం ఎస్సై శ్రీహరి అరెస్టు చేసి రాజమహేంద్రవరం జైలుకు తరలించారు.

కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన

ఉండ్రాజవరంలో ప్రదర్శన చేస్తున్న వైద్యులు

ఉండ్రాజవరం, దేవరపల్లి: బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించాలని మండల వైద్యాధికారి బి.దుర్గా మహేశ్వరరావు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉండ్రాజవరంలో ప్రదర్శన నిర్వహించారు. తల్లి కావటానికి సరైన వయసుతో పాటు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఇంటింటా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి వివరించారు. సీహెచ్‌వో సుబ్రహ్మణ్యం,పర్యవేక్షకులు అనుపోజు శ్రీరామ్మూర్తి, మేరీరత్నకుమారి, పీహెచ్‌ఎన్ కుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ● దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. వైద్యాధికారి బి.మౌనిక మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించాలని పేర్కొన్నారు. ఏ.శ్రీకృష్ణుడు, ఎస్.రమణ, వి.అశోక్ వర్ధన్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా భద్రం దొర

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నిడదవోలు పట్టణ అధ్యక్షుడు మేడవరపు భద్రం దొరను నియమిస్తూ ఏపీపీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నియామక పత్రాలు జారీ చేశారు. ఆయన శుక్రవారం నిడదవోలులో విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని అన్నారు.

చెడు ఆకర్షణలకు దూరంగా ఉండాలి

నల్లజర్ల: కౌమార దశలో ఉన్న బాలబాలికలు చెడు ఆకర్షణలకు లోనుకాకుండా, చదువుపై దృష్టి పెట్టాలని డైట్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.కమలకుమారి పేర్కొన్నారు. జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను దూబచర్లలోని డైట్ కళాశాల్లో శుక్రవారం నిర్వహించారు. జిల్లాలోని ఆరు ఉన్నత పాఠశాలలకు చెందిన బాలబాలికలు ఈ పోటీలో పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా నల్లజర్ల పాఠశాలకు చెందిన సుస్మిత, నారాయణపురానికి చెందిన నాగపావని, చిననింద్రకొలనుకు చెందిన రిషిత సాధించారు. చిత్రలేఖనంలో వరుసగా చిన నింద్రకొలను దీవెన, , గుండుపల్లి రుషిని, చిననింద్రకొలనుకు చెందిన హిమబిందు సాధించారు. అధ్యాపకులు గోవిందరాజు, ప్రసన్నకుమారి, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, సరోజినీ, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదాపై సీపీఎం అభ్యంతరం

నిడదవోలు: నిడదవోలు పురపాలక సంఘ ప్రతిపాదిత ముసాయిదా మాస్టర్‌ప్లాన్ పట్ల సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు అభ్యంతరం వ్యక్తంచేశారు. శుక్రవారం దీనిపై ఒక ప్రకటన విడుదల చేశారు. నిడదవోలు పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలుపై చాలా ఏళ్లుగా ప్రజలకు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇంతవరకు జరిగిన మాస్టర్ ప్లాన్ అమలుపై సమగ్రంగా సమీక్ష చేసి వివిధ వర్గాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా అమలు చేయాలని రాంబాబు కోరారు. అలా కాకుండా ముందే ప్రతిపాదిత ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు అధికారులు ప్రకటించడం సరైంది కాదన్నారు.

అవగాహన ప్రదర్శనలో సెషన్స్ జడ్జి అనురాధ

మధ్యవర్తిత్వానికి పెరగనున్న ప్రాధాన్యం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో మధ్యవర్తిత్వ ప్రాముఖ్యం భవిష్యత్తులో పెరగనుందని 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎం.అనురాధ అన్నారు. కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వం అంశంపై స్థానిక న్యాయస్థాన ప్రాంగణంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోర్టు నుంచి విజయవిహార్ కూడలి వరకు ర్యాలీ చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయాధికార సంస్థ ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వంపై 16వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కక్షిదారులు, న్యాయవాదులు మధ్యవర్తిత్వంపై అవగాహన పెంచుకుని కేసుల పరిష్కారాలకు సహకరించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వఱ్ఱే నాగమురళి, కార్యదర్శి రాజాన శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

శ్రావణమాసానికి పక్కా ఇళ్లు

కొవ్వూరు పట్టణం, గోపాలపురం, న్యూస్‌టుడే: పేదలందరికీ పక్కా గృహాలను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకొని కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోంది. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కూటమితో పేదల సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటోంది. దీనిలో భాగంగానే వచ్చే శ్రావణమాసంలో పేదలచే గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించింది. కొవ్వూరు డివిజన్లో 4465 గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 2560 గృహాలు పూర్తయ్యాయి.

నిర్మాణాల్లో కదలిక..

గృహనిర్మాణ లబ్ధిదారులలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అదనపు సాయంగా రూ.50 వేలు, రూ.70 వేలు చొప్పున కూటమి సర్కారు మంజూరు చేసింది. డివిజన్ పరిధిలో అదనపు సాయం అందించడంతో గృహాల నిర్మాణాల్లో కదలిక వచ్చింది. ఇప్పటికే సిద్ధమైన ఇళ్లతో పాటు వివిధ దశల్లో ఉన్న వాటిని వేగంగా పూర్తి చేసి శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు చేయించేందుకు సన్నద్ధమవుతున్నారు.

రెవెన్యూ డివిజన్‌లో ఇదీ పరిస్థితి..

అదనపు సాయం పొందిన వారు	: 1890
వారికి ఇచ్చిన సొమ్ము	: రూ.4.95 కోట్లు
ఇళ్ల నిర్మాణం పూర్తిచేసిన వారు	: 675

పరిశీలిస్తున్న గృహనిర్మాణ సంస్థ అధికారులు

అప్పటి నిర్ణయాలే శాపమై..

డివిజన్లో పలు గ్రామాల్లో వైకాపా సర్కారు నిర్మాణ యోగ్యం కాని శివారు భూములను పేదల ఇళ్ల కోసం సేకరించింది. కోట్లాది రూపాయలను వెచ్చించినా ఆ స్థలాల్లో నిర్మాణాలకు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు ఆసక్తి చూపలేదు. అధికారుల ఒత్తిడితో పనులు చేపట్టినవారు సైతం ఆర్థిక వెతలు, వసతుల లేమితో నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేశారు.

మార్గదర్శకాల ప్రకారం..

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహ ప్రవేశాల కార్యక్రమానికి ఇచ్చిన లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నాం. ఈ మేరకు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నాం. రోజూ పర్యవేక్షణ చేపట్టి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయిస్తాం. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అదనపు సాయంగా సొమ్ము ఇవ్వడంతో నిర్మాణాల్లో ప్రగతి కనిపిస్తోంది.

- టి.శేఖర్‌బాబు, డీఈ, గృహనిర్మాణ సంస్థ, కొవ్వూరు, గోపాలపురం

(c) eenadu

ఈనాడు ఏలూరు

కేసుల రాజీకి ప్రాధాన్యం
ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన కేసుల రాజీకి ప్రాధాన్యమిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం 'మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం'పై వారోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం స్థానిక జిల్లా న్యాయస్థానం ప్రాంగణం నుంచి అగ్నిమాపక కేంద్రం కూడలి వరకు వన్ కె వాక్ నిర్వహించారు. శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. లోక్‌అదాలత్‌లో తగాదాలు, భూ వివాదాలు, సివిల్, వాహన ప్రమాద, బ్యాంకు లావాదేవీలు, రాజీ యోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. మధ్యవర్తిత్వానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 80 మంది న్యాయవాదులు, విశ్రాంత న్యాయమూర్తులు, సమాజ సేవా కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు.

వన్ కె వాక్‌లో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని, ఏడో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు, న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రత్నప్రసాద్, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఏలూరుకు హైకోర్టు న్యాయమూర్తి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయమూర్తి, ఉమ్మడి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ కె.సురేశ్ రెడ్డి శనివారం ఏలూరుకు రానున్నారు. ఉదయం 9 గంటలకు జిల్లా విశ్రాంత అతిథి గృహానికి చేరుకుంటారు. అక్కడ కాసేపు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం జిల్లా న్యాయస్థాన సముదాయాల ప్రాంగణంలో నిర్వహించే జిల్లా స్థాయి జ్యుడీషియల్ అధికారుల కార్యశాలలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు నంబూరు బయల్దేరి వెళ్లనున్నారు.

జంగారెడ్డిగూడెంలో జోరుగా అనధికార నిర్మాణాలు

బతికుండగానే చంపేశారు
నకిలీ ధ్రువపత్రంతో ఆస్తి బదలాయింపు
12లో

నూజివీడుకు బైపాస్
4.3 కి.మీ మేర నిర్మించే యోచన

ఈనాడు-ఏలూరు: నూజివీడు పట్టణంపై ట్రాఫిక్ రద్దీని తగ్గించటానికి పట్టణం వెలుపల 4.3 కి.మీ మేర బైపాస్ నిర్మాణానికి అధికారులు ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 2022లోనే ఇక్కడ బైపాస్ నిర్మాణానికి యోచించినా కార్యరూపం దాల్చలేదు. భూసేకరణకు గతత ప్రభుత్వం చిల్లిగవ్వ విడుదల చేయలేదు. దీంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే కదలిక వచ్చింది.

విద్యార్థులతో కిటకిట.. ప్రధానంగా పట్టణంలో ట్రిపుల్‌ఐటీతోపాటు ఈ ప్రాంతంలో ఇంజినీరింగ్, ఇతర కళాశాలలు, పాఠశాలలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. విజయవాడ నుంచి నూజివీడు మీదుగా ఏలూరు, రాజమహేంద్రవరం, విశాఖపట్నం వెళ్లే వాహనాలే కాదు తెలంగాణలోని ఖమ్మం, మధిర, సత్తుపల్లి తదితర ప్రాంతాలకు నూజివీడు మీదగానే వెళతాయి. ఇలా బయటప్రాంతాల నుంచి వచ్చి, పోయే వాహనాలతో పట్టణం కిక్కిరిస్తోంది. ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. వాహన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని బైపాస్ నిర్మాణం తప్పనిసరి అని భావించి ప్రతిపాదనలు తయారుచేసి పంపారు. నూజివీడు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కొలుసు పార్థసారథి రాష్ట్ర మంత్రి కావటంతో ఈ నిర్మాణానికి అనుమతులు రావటం లాంఛనమేనని అధికారులు అంటున్నారు. నూజివీడు-మచిలీపట్నం రోడ్డు నుంచి ఎన్‌హెచ్-216ను కలిసేలా బైపాస్‌కి రూపకల్పన చేశారు. భూసేకరణకి నిధులు కోరామని ప్రభుత్వం ఆమోదం తెలిపితే నాలుగైదుమాసాల్లోనే మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలనే యోచనలో ఉన్నామని ఆర్ అండ్ బీ వర్గాలు తెలిపాయి.

శ్రద్ధ లేక.. శుద్ధి శూన్యం!

జంగారెడ్డిగూడెం, చింతలపూడి, నూజివీడు, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం, చింతలపూడి, నూజివీడు పట్టణ ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ప్రధానంగా ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ ప్రక్రియను అటకెక్కించారు. ఫలితంగా ఈ పురాలలో ప్రజలు తాగునీటికి ఎక్కువగా శుద్ధ జల ప్లాంట్లపై ఆధారపడుతున్నారు. వనరులు ఉన్నప్పటికీ పురపాలికలు తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం సీజన్ మారింది. వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా తదితర జ్వరాలు సోకే ప్రమాదం ఉంది. ఈ తరుణంలోనైనా ప్రజలకు శుద్ధ జలాలు అందించాలని కోరుతున్నారు.

పరిశీలన

జంగారెడ్డిగూడెం

ఉప్పలమెట్టలో మురుగు నీటిలో మంచినీటి కుళాయి

9 ట్యాంకులు ఉన్నాయి. వీటి శుభ్రత విస్మరించారు. 4 ఎంఎల్‌డీ నీటిని నేరుగా బోర్ల నుంచి సరఫరా చేస్తున్నారు. వీటిని క్లోరినేషన్ చేసేందుకు డోజర్లు అమర్చారు. అవి చాలా ఏళ్లుగా పని చేయడం లేదు. ప్రస్తుతం అలంకారప్రాయంగా ఉన్నాయి. దీంతో ఇక్కడ క్లోరినేషన్ లేదు. మొత్తంగా పట్టణ ప్రజలకు శుభ్రమైన నీరు అందే దారి లేదు. కొన్ని చోట్ల పైప్ లైన్లు డ్రెయిన్లు, మురుగు నీటిలో ఉన్నాయి. వీటిని మార్చాలి. పరిశుభ్రమైన నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ కేవీ రమణ పేర్కొన్నారు.

పట్టణ వాసులకు స్వచ్ఛ నీరు దూరం

చింతలపూడి పట్టణంలో 11 మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులుండగా ఎక్కడా వాటిని శుభ్రం చేస్తున్న వివరాలు లేవు. క్లోరినేషన్ కూడా సరిగా జరగడం లేదు. ట్యాంకులను శుభ్రం చేయించడతోపాటు క్లోరినేషన్ చేయిస్తామని కమిషనర్ రాంబాబు తెలిపారు.

చింతలపూడి ఆంథోనీనగర్ ఓవర్ హెడ్ ట్యాంక్‌పై కనిపించని శుభ్రం చేసిన తేదీ

జంగారెడ్డిగూడెంలో పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద పనిచేయని డోజర్

నూజివీడు పట్టణానికి కృష్ణా నీరు సరఫరా అవుతోంది. ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ ప్రక్రియ ఇక్కడ నామమాత్రం. శివారు ప్రాంతాలైన ఎన్టీఆర్ కాలనీ, ఎమ్మార్ అప్పారావు కాలనీ, ఎస్టీ కాలనీ, తదితర ప్రాంతాలకు సరిపడా అందకపోవడంతో ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్నారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న జాన్ అమృతం

మాతా శిశు మరణాల కట్టడికి చర్యలు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మాతా శిశు మరణాలు కట్టడికి పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి జాన్ అమృతం అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నగరంలో శుక్రవారం అవగాహన ప్రదర్శన చేపట్టారు. తొలుత డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద జాన్ అమృతం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏటా జులై 11 నుంచి వారం రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గర్భధారణ సమయం నుంచి ప్రసవం వరకు గర్భిణులు తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉంటేనే దేశం సౌభాగ్యంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శోభ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెదవేగిలో కేంద్ర బృందం పర్యటన

పెదవేగి, న్యూస్‌టుడే: కొప్పాక, విజయరాయి గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్-2025 కేంద్రం బృందం శుక్రవారం పర్యటించింది. ఆయా గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, పాఠశాలల మరుగుదొడ్లు, డ్రెయినేజీలు, పరిసరాల శుభ్రత, అంగన్‌వాడీ కేంద్రాలు, సచివాలయాలు, సంపద కేంద్రాలను రాష్ట్ర సమన్వయకర్త ఎస్.సందీప్, పర్యవేక్షకుడు పి.సత్తిబాబు, బృంద సభ్యులు బి.సునీల్, కె.శివకుమారి, కె.శ్రీనివాస్ పరిశీలించారు. జిల్లాలో ఉత్తమ పంచాయతీల ఎంపికకు అకాడమీ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్(ఏఎంఎస్) నుంచి రెండు బృందాలు ఆయా గ్రామాల్లో పర్యటించినట్లు ఈవోపీఆర్డీ షరీఫ్ తెలిపారు. వారి వెంట డీఎల్‌డీవో ఏబీపీవీ లక్ష్మి, ఎంపీడీవో పి.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కృష్ణంరాజు, కె.శ్రీనివాసరావు, సచివాలయాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

కొప్పాక ఆరోగ్య ఉపకేంద్రం వైద్యులతో మాట్లాడుతున్న బృంద సభ్యులు

ఇంటి వద్దకే ధ్రువపత్రాలు: డీఈవో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏపీవోఎస్ఎస్ దూరవిద్య పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన విద్యార్థుల ధ్రువపత్రాలను తపాలా ద్వారా ఇంటి చిరునామాకు పంపినట్లు డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. స్పీడ్ పోస్టుకు సంబంధించిన ట్రాకింగ్‌ను www.apopen-schoo.ap.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

14న అప్రెంటిస్‌షిప్ మేళా

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 14న అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యుడు డి.భూషణం తెలిపారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, వృత్తివిద్య కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 08812-230269 నంబర్‌ను సంప్రదించాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శాకంబరి.. సకల భాగ్యసిరి!

ఏలూరు నగరం బీడీ కాలనీ చెరువు గట్టున కొలువైన కనక దుర్గమ్మ ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. అంతకుముందు 108 మంది మహిళలు ఊరేగింపుగా సారె తీసుకొచ్చి, మొక్కులు తీర్చుకున్నారు.

– న్యూస్‌టుడే, ఏలూరు నగరం

అధరగొడుతున్న టెంకాయ!
టోకు మార్కెట్లో రూ.20

పాలకొల్లు, న్యూస్‌టుడే:

● పశ్చిమ గోదావరి జిల్లాలో ఏటా 2.10 కోట్ల కొబ్బరికాయల దిగుబడి వస్తుందని అంచనా. ఏలూరు జిల్లాలో సుమారు 5 కోట్ల వరకు ఉంటుంది. ప్రస్తుత ధరల ప్రకారం కొబ్బరి రైతుల వార్షికాదాయం సుమారు రూ.100 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో కొబ్బరి ధరలు చరిత్ర సృష్టిస్తున్నాయి. జూన్‌లో వెయ్యి కాయలకు రూ.17 వేల వరకు కొనసాగిన ధరలు తాజాగా రూ.20 వేలకు చేరాయి. మునుపెన్నడూ లేనంతగా రికార్డు స్థాయి ధర పలకడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. దిగుబడులు కూడా సరాసరిన పర్వాలేదనిపిస్తున్నాయి. పెద్దసైజులో ఉండే లంక కొబ్బరి కాయలైతే వ్యాపారులు పోటీపడి రూ.21 వేలకు కొనుగోలు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో పెదవేగి, పశ్చిమలో యలమంచిలి ప్రాంతాలు కొబ్బరి సాగుకు పెట్టింది పేరు. ఉభయ జిల్లాల్లో పాలకొల్లు కేంద్రంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలకు కొబ్బరికాయలు ఎగుమతి అవుతాయి.

జిల్లా	కొబ్బరి విస్తీర్ణం (ఎకరాల్లో)	రైతులు
ఏలూరు	35,500	25,350
పశ్చిమ	14,000	9,800

మున్ముందు మరింత డిమాండ్..

కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఉత్పత్తి తగ్గడమే ఇక్కడి కాయలకు డిమాండ్ పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు తోటల వద్దే రైతులతో ధర ఖరారు చేసుకొని కాయలను తరలిస్తున్నారు. ఆషాఢ మాసంలోనే ఇంతటి ధరలు ఉన్నాయంటే.. రానున్న శ్రావణమాసంతో పండగల సీజన్ ప్రారంభం కానుండటంతో ధర మరింత పెరుగుతుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు.

ప్రయాణ భారం దిగింది
● విద్యార్థులకు రవాణా ఖర్చులు
● ఏడాదిలో నాలుగు దఫాలుగా చెల్లింపు

✦ మాది ముదినేపల్లి మండలంలోని చినకామనపూడి గ్రామం. మా ఊళ్లో ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి తగ్గించారు. దీంతో 6, 7, 8 తరగతులకు 4 కి.మీ. దూరంలో ఉన్న వడాలి లేదా చిగురుకోటలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సమయంలో రవాణా ఛార్జీలు ప్రతి నెలా రూ.600 ఇవ్వడం వల్ల కొంత భారం తగ్గుతుందని ఏడో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని పేర్కొంది.

కలిదిండిలో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

కలిదిండి, న్యూస్‌టుడే: విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ప్రయాణ భరోసా కల్పించింది. దూర ప్రాంతంలో ఉన్న బడికి ఆర్టీసీలో వెళ్లే వాళ్లకు రవాణా భత్యం ఇవ్వనుంది. ఉమ్మడి జిల్లాలో 3,179 ప్రభుత్వ పాఠశాలల్లో 2.56 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వాళ్లందరికీ ఇది ఉపయుక్తంగా ఉంటుంది.

★ విద్యా హక్కు చట్టం ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు పాఠశాల దగ్గర్లో ఉండాలి. పాఠశాల నిర్ణీత దూరం కంటే ఎక్కువగా ఉంటే చిన్నారులకు రవాణా ఛార్జీలు ఇవ్వాల్సి ఉంది. దీనిని అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ మేరకు అర్హులైన విద్యార్థులను గుర్తించి జాబితాలు తయారు చేశారు. 3 కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉన్న 6-8 తరగతులు బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని ఏడాది చివరిలో కాకుండా నాలుగు దఫాలుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయనున్నారు.

అర్హులందరికీ వర్తించేలా..

విద్యా సంస్కరణల్లో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయిని తగ్గించడంతో 6-8 తరగతుల విద్యార్థులు దూర ప్రాంతాల్లో బడులకు వెళ్లాల్సిన నేపథ్యంలో ఆటో ఖర్చులు, ద్విచక్ర వాహనానికి ఇంధనం పెట్టు బడి భారం కాకుండా రవాణా ఛార్జీలు దోహదపడతాయి. అర్హులైన విద్యార్థులందరికీ ఇది వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పంకజ్‌కుమార్ తెలిపారు.

వరద పెరిగింది.. ముంచేసింది
బాహ్య ప్రపంచానికి దూరంగా గిరిజనులు

వేలేరుపాడు, కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరి వరద క్రమేపీ పెరుగుతుండటంతో వేలేరుపాడు మండలంలోని బోళ్లపల్లి-యడవల్లి గ్రామాల మధ్యనున్న ఎద్దువాగు వంతెన నీట మునిగింది. దీంతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి వంతెన అవతల గల 16 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరికి వరద పోటెత్తింది. ఈ క్రమంలో భద్రాచలం వద్ద శుక్రవారం ఉదయం 11 గంటలకు వరద నీటిమట్టం 34 అడుగులకు చేరగానే ఎద్దువాగు వంతెనపై నీరు వచ్చి చేరింది. దీంతో కట్కూరు, కొయిదా పంచాయతీల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలైన పేరంటాలపల్లి, టేకుపల్లి, కాకిస్‌నూరు, కొయిదా, పూసుగొంది, తాళ్లగొంది, టేకూరు, కాచారం, సిద్ధారం, కుంకుడుకొయ్యలపాకలు, కట్కూరు, భూరెడ్డిగూడెం, చింతలపాడు, చిట్టెంరెడ్డిపాలెం, ఎర్రతోగు, యడవల్లికి రాకపోకలు నిలిచిపోయాయి. వరద తగ్గుముఖం పట్టేంత వరకు ఆయా గ్రామాల గిరిజనులు బాహ్య ప్రపంచానికి దూరంగా కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుక్కునూరు మండలంలోని లచ్చిగూడెం, గొమ్ముగూడెం గ్రామాల బాధితులను దాచారంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి తరలించారు. ఎల్లప్పగూడెం, చెరువుకొమ్ముగూడెం, కౌండిన్యముక్తి గ్రామాలను కూడా అప్రమత్తం చేశారు. శుక్రవారం రాత్రి 9 గంటలకు భద్రాచలం వద్ద వరద 38 అడుగులకు చేరింది.

కుక్కునూరు-దాచారం మధ్య పంటపొలాలను ముంచేసిన వరద

తట్టాబుట్టా సర్దుకుని.. సురక్షిత ప్రాంతాలకు.. !

వేలేరుపాడు, న్యూస్‌టుడే: గోదావరి వరద అంతకంతకూ పెరుగుతుండటంతో వేలేరుపాడు మండలంలో ఒక్కసారిగా అలజడి చెలరేగింది. గతానుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ఆస్తినష్టం సంభవించకుండా ముంపు గ్రామాల ప్రజలు తట్టాబుట్టా సర్దుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్తున్నారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులకు చేరగానే రహదారులపై నిలిచే మండల కేంద్రానికి సమీపంలోని రేపాకగొమ్ము, రుద్రంకోట, తాట్కూరుగొమ్ము, తిరుమలాపురం, చిగురుమామిడి, నార్లవరం గ్రామాల ప్రజలు పిల్లాపాపలతో ట్రాక్టర్లు, ఆటోల్లో సామగ్రిని తరలిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన పలు గ్రామాల ప్రజలు నేరుగా తాడువాయి ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి తరలి వెళ్తుండగా, పలువురు దాచారం పునరావాస కాలనీ, మండలంలోని బండ్లబోరు, శివకాశీపురం, భూదేవిపేట గ్రామాలకు వెళ్తున్నారు.

సామగ్రితో తరలి వెళ్తున్న రేపాకగొమ్ము వాసులు

గోదావరిలోకి వెళ్లొద్దు: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వరద ఉద్ధృతి పెరుగుతున్నందున గోదావరిలోకి సమీప గ్రామాల ప్రజలు వెళ్లొద్దని కలెక్టర్ కె.వెట్రిసెల్వి సూచించారు. వరద నీటిలో చేపలు పట్టడం, ఈత కెళ్లడం చేయొద్దని ఆదేశించారు. పడవలు, స్టీమర్లతో నదిలో ప్రయాణించవద్దని విజ్ఞప్తి చేశారు. గర్భిణులను సమీప ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దాచారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని పునరావాస కేంద్రంలో వంటశాల ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలని ఆమె ఆదేశించారు.

కంట్రోలు రూంలు ఏర్పాటు

భద్రాచలం వద్ద గోదావరికి శనివారం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో.. కంట్రోలు రూంలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 83339 05022, జిల్లాలో 180023 31044, జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో 83092 69056, కుక్కునూరు తహసీల్దారు కార్యాలయంలో 83092 46369, వేలేరుపాడు తహసీల్దారు కార్యాలయంలో 83286 96546 నంబర్లతో కంట్రోలు రూములు ఏర్పాటు చేశామన్నారు.

సమన్వయం అవసరం: వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీ మహేశ్ కుమార్ సూచించారు.

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి : జేసీ

కామవరపుకోట, న్యూస్‌టుడే: సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి అన్నారు. శుక్రవారం తడికలపూడిలో ఆయిల్‌పామ్, కొబ్బరి తోటలలో సాగులో ఉన్న అంతర పంటలను పరిశీలించారు. రైతులకు ఏడాది పొడవునా ఆదాయం వచ్చేలా మోడల్ ఫామ్స్ ఏర్పాటుతో ఉద్యాన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నేలలో తేమ పరిరక్షణ పద్ధతులు పాటించే దిశగా పనులు చేపట్టాలని, సేంద్రియ సాగు ప్రోత్సహించాలని సూచించారు. ఉద్యాన అధికారి ఎస్.రామ్మోహన్, సహాయ సంచాలకులు, రైతులు పాల్గొన్నారు.

తడికలపూడిలో ఉద్యాన పంటలను పరిశీలిస్తున్న ధాత్రిరెడ్డి

పాలనలో మహిళల పాత్ర కీలకం: జడ్పీ ఛైర్‌పర్సన్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామీణ పాలనలో మహిళల పాత్ర కీలకమని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. స్థానిక జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో 'మహిళా సాధికారతతో సుపరిపాలన సాధ్యం' పై ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. పద్మశ్రీ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు సామాజిక న్యాయం, సమానత్వం లక్ష్యంగా పని చేయాలన్నారు. శిక్షణను ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకొని, పాలనలో సామర్థ్యాలు పెంపొందించుకోవాలని ఆమె కోరారు.

మాట్లాడుతున్న పద్మశ్రీ

ఒడిశా రైళ్లపై ప్రత్యేక నిఘా

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపామని, ఒడిశా మీదుగా ఏలూరు వైపు వచ్చే రైళ్లపై ప్రత్యేక నిఘా ఉంచామని అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఒడిశా మీదుగా వస్తున్న రైళ్లను విస్తృతంగా తనిఖీలు చేశారు. పోలీసు జాగిలాలతో గాలించారు. అనుమానిత ప్రయాణికులను ప్రశ్నించారు. రైలు ప్రయాణికుల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే 1972 నంబరుకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. రైల్వే ఎస్సై సైమన్, ఆర్‌ఎస్సై ఉదయ్‌భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికుల సామగ్రిని తనిఖీ చేస్తున్న పోలీసులు

ఒకరు తొలగింపు.. మరొకరు సస్పెన్షన్
పోలవరం సీహెచ్‌సీలో గర్భిణి మృతి ఘటనపై చర్యలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న ప్రసూతి వైద్యురాలు విష్ణువర్ధినిని తొలగిస్తూ, మరో రెగ్యులర్ వైద్యుడు సునీల్‌కుమార్‌ను మూడు నెలల పాటు సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు రెండు రోజుల కిందట ఉత్తర్వులు జారీ చేశారు. మే 14న రాత్రి మండలంలోని కొత్త కుంకాల గ్రామానికి చెందిన ఎనిమిది నెలల గర్భిణి తామా శిరీష కడుపు నొప్పితో బాధపడుతుండటంతో సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. నర్సులు పరీక్షించి డ్యూటీ డాక్టర్ వచ్చి చూస్తారన్నారు. చివరికి తెల్లవారుజామున డ్యూటీ డాక్టర్ వచ్చి చూసి ఇప్పుడు ఏమీ చేయలేమని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడం, అంబులెన్సు గేటు దాటకముందే ఆమె మరణించిన విషయం తెల్సిందే. దీనిపై బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళన వ్యక్తం చేయడంతో ఐటీడీఏ పీవో రాములునాయిక్ వచ్చి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాలతో రాజమహేంద్రవరం నుంచి డీసీహెచ్ఎస్ ఎం.పద్మ పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యులను రెండు గంటల పాటు విచారించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. జరిగిన ఘటనపై జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి, బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్యకేంద్ర సూపరింటెండెంట్ సీహెచ్ బేబీ కమల, బి.వసుంధరలు వచ్చి వైద్యులతోపాటు ఆ రోజు డ్యూటీలో ఉన్న సిబ్బందిని విచారించి వాంగ్మూలం తీసుకుని ప్రభుత్వానికి నివేదించారు. వైద్యులపై చర్యల విషయాన్ని సామాజిక ఆరోగ్యకేంద్ర సూపరింటెండెంట్ పి.రాంబాబు దొర వద్ద ప్రస్తావించగా డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

అంగీకరించక.. భరోసానివ్వక..
❖ సీసీఆర్‌సీ జారీలో తీవ్ర జాప్యం
❖ పత్రాలిచ్చేందుకు భూ యజమానుల ససేమిరా

ఏలూరు ఆర్‌ఆర్ పేట, ఉంగుటూరు-న్యూస్‌టుడే: కౌలు రైతులకు కాలం కలిసిరావడం లేదు. ఇటు సాగులో లాభాల్లేక.. అటు ప్రభుత్వ లబ్ధి అందక సతమతమవుతున్నారు. వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంట సాగుదారు హక్కు పత్రాలు (సీసీఆర్‌సీ) పంపిణీ చేయాలని నిర్ణయించింది. నిబంధనలు గుదిబండలా మారడంతో... పత్రాల జారీలో తీవ్ర జాప్యం నెలకొంటోంది. 11 నెలల కాల పరిమితితో మండలాల వారీగా లక్ష్యాలు నిర్దేశించినా. ఆచరణలో మాత్రం ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు.

నీలాద్రిపురంలో సాగు హక్కు పత్రాలు చూపుతున్న కౌలు రైతులు

మూడొంతులకు పైగా..

ఏలూరు, ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గాల్లో మూడొంతులకు పైగా కౌలు రైతులున్నారు. వీరికి ప్రభుత్వ లబ్ధి చేకూర్చేందుకు, పంట సాగుదారు హక్కు పత్రాలు జారీకి మే చివరి వారం నుంచి గ్రామాల్లో వ్యవసాయ, రెవెన్యూ శాఖ సంయుక్తంగా అవగాహన సదస్సులు నిర్వహించాయి. ఆయా శాఖల సమన్వయ లోపంతో ప్రక్రియ నామమాత్రంగా సాగింది. ఫలితంగా సరైన అవగాహన లేక.. కొందరు భూ యజమానులు అంగీకార పత్రం ఇచ్చేందుకు విముఖత చూపుతున్నారు.

మండలం	లక్ష్యం	మంజూరైనవి	చేయాల్సినవి
ఉంగుటూరు	6,305	2,828	3,477
భీమడోలు	4,651	2,581	2,070
నిడమర్రు	2,101	1,051	1,050
గణపవరం	5,000	3,316	1,684
ఏలూరు నగరం	1,444	737	707
ఏలూరు గ్రామీణం	1,426	708	718
దెందులూరు	4,751	2,178	2,573
పెదపాడ	4,062	2,900	1,162
పెదవేగి	5,671	1,807	3,864

ప్రయోజనాలెన్నో..

పంట సాగు హక్కు పొందిన కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి రాయితీ విత్తనాలు, ఎరువులు లభిస్తాయి. సాగుకు బ్యాంకు రుణాలు పొందొచ్చు. ప్రకృతి విపత్తుల సమయంలో పంట నష్టపోతే నేరుగా పరిహారం అందుతుంది. పంట ఉత్పత్తులను ఆర్‌ఎస్‌కేల్లో విక్రయించుకోవచ్చు. పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం పొందే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మూడు నియోజకవర్గాల్లో 35,411 పంట సాగుదారు హక్కు పత్రాలు మంజూరు చేయాల్సి ఉండగా.. 18,106 మాత్రమే మంజూరు చేశారు. 'పంట సాగుదారు హక్కు పత్రాల జారీని వేగవంతం చేస్తాం. దరఖాస్తుదారులందరికీ అందజేస్తాం. పాతవి పునరుద్ధరించి, రాయితీ ప్రయోజనాలు దక్కేలా చూస్తాం' అని డీఏవో హబీబ్ బాషా తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

చల్లారని వివాదం!

ఉర్దూ, ఆంగ్ల మాధ్యమాల్లో బోధనపై అనిశ్చితి

అంగీకరించని నలుగురు ఉపాధ్యాయులకు తాకీదులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏలూరులోని తూర్పు వీధి ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులకు డీఈవో వెంకట లక్ష్మమ్మ శుక్రవారం తాకీదులు జారీ చేశారు. స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్, తూర్పు వీధి పాఠశాలల్లో ఉర్దూ, ఆంగ్ల మాధ్యమ బోధనపై కొన్నాళ్లుగా వివాదం నెలకొన్న సంగతి విదితమే. ఈ అంశంపై విద్యా శాఖాధికారులు విచారణ చేపట్టారు. ఎంఈవో పాఠశాలలో విచారణకు వెళ్లిన అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తూర్పు వీధి ఉర్దూ పాఠశాల వివాదం స్థానిక ప్రజాప్రతినిధి వద్ద పంచాయితీకి వెళ్లింది. సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ నాగరాణి కొన్నాళ్ల క్రితం ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను స్థానిక డీఈవో కార్యాలయానికి పిలిపించి విచారించారు. ఇరు పాఠశాలల్లోనూ రెండు మాధ్యమాల్లో బోధన జరిగేలా చూడాలంటూ డీఈవో వెంకట లక్ష్మమ్మను ఆదేశించారు. తదనుగుణంగా రెండు బడుల్లో ఉర్దూ, ఆంగ్ల మాధ్యమాల్లో బోధన చేయాలంటూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఈవో పాఠశాల ఉపాధ్యాయులు దీనికి సమ్మతించారు. తూర్పువీధి ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం అంగీకరించలేదు. దాంతో పాఠశాలలో పనిచేసే నలుగురు ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేశారు. వీటిపై ఉపాధ్యాయులిచ్చే సమాధానాలను అనుసరించి తదుపరి చర్యలు తీసుకుంటామని డీఈవో వెల్లడించారు.

వద్దులేండి.. అక్కడే చేరతాం!

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తగ్గిన ప్రవేశాలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థి జీవితంలో.. ఇంటర్ విద్య కీలకం. 'పది' పూర్తయ్యాక ఇంటర్మీడియట్ భవిష్యత్తును నిర్దేశిస్తుంది. ఉత్తమ మార్కులు సాధించిన వారికి ఉన్నత విద్యావకాశాలు మెండుగా ఉంటాయి. ఈ నేపథ్యంలో దిగువ, మధ్యతరగతి కుటుంబాలు సైతం తమ పిల్లలను ఇంటర్‌లో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫలితంగా ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాల సంఖ్య తగ్గిపోతోంది.

వసతుల లేమితో.. ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన రెగ్యులర్ అధ్యాపకులు పూర్తి స్థాయిలో లేరు. ఒప్పంద, అతిథి అధ్యాపకులు బోధన చేస్తున్నారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు తగిన ప్రయోగశాలలు లేకపోవడం, కళాశాలల్లో అరకొర సదుపాయాలుండటంతో.. పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు.

విద్యార్థుల అడ్మిషన్లు ఇలా..

యాజమాన్యం	కళాశాలలు	2024-25	2025-26
ప్రభుత్వ	19	1,950	1,650
ప్రైవేటు	81	14,673	14,038

ఇంటింటి ప్రచారం ఉత్తిమాటే

కళాశాలల్లో ప్రవేశాల పెంపునకు వేసవి సెలవుల్లో అధ్యాపకులు ఇంటింటి తిరిగి ప్రచారం చేశారని ఇంటర్ విద్యాధికారులు చెబుతున్నారు. అవన్నీ ఉత్తి మాటలేనని తెలుస్తోంది. కొందరు అధ్యాపకులు పర్యటించారే కానీ.. ఆశించిన స్థాయిలో విద్యార్థులను చేర్పించలేకపోయారు. 'జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు నెలాఖరు వరకు గడువు ఉంది. ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరగడం కూడా ఇంటర్ ప్రవేశాలపై ప్రభావం చూపుతోంది. వేసవి సెలవుల్లో ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. విద్యార్థులను చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

బడికెళ్లాలంటే బల్లకట్టెక్కాల్సిందే!

పెంటపాడు మండలం రావిపాడులోని పేదల కాలనీ వెంకయ్యవయ్యేరు వద్ద ఉంది. 120 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను కేటాయించినా సరైన రహదారి, పంటకాలువపై వంతెన లేకపోవడంతో 20 మంది మాత్రమే ఇళ్లను నిర్మించుకుని నివాసముంటున్నారు. సౌకర్యాలు కల్పించాలని అధికారులను మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, తాత్కాలికంగా బల్లకట్టును మాత్రమే ఏర్పాటుచేశారన్నారు. నిండుగా ప్రవహిస్తున్న పంటకాలువలో బడికెళ్లేందుకు విద్యార్థులు నిత్యం ఇలా అవస్థలు పడుతున్నారు. ఏమాత్రం అదుపుతప్పినా ప్రమాదమే. ప్రత్యామ్నాయంగా జాతీయ రహదారి మీదుగా చుట్టూ తిరిగి అయిదు కిలోమీటర్ల మేర ఉన్న మట్టి, బురదరోడ్డులో ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి దగ్గర దారిగా ఉన్న పంటకాలువపై వంతెన నిర్మించాలని వారంతా కోరుతున్నారు. - ఈనాడు, తాడేపల్లిగూడెం

అవతలి ఒడ్డునున్న బల్లకట్టును లాగుతున్న విద్యార్థులు

జాగ్రత్తగా అడుగేసి..

ప్రదర్శన నిర్వహిస్తున్న ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు, కార్మికులు

వేతనాలు పెంచాలని ఆందోళన

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: హమాలీలకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఏలూరు వైఎంహెచ్ఏ హాలు నుంచి ఎమ్మెల్యే విడిది కార్యాలయం వరకు శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. మర్చంట్స్ చాంబర్ పరిధిలో వస్తువులు ఎగుమతి, దిగుమతి చేస్తున్న హమాలీలకు న్యాయమైన వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్యే బడేటి చంటికి వినతిపత్రం అందజేశారు. అక్కడ్నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఇఫ్ట్యూ నాయకులు బి.వెంకటేశ్వరరావు, బి.వెంకట్రావు, శ్రీనివాస డాంగే, జి.రాంబాబు పాల్గొన్నారు.

మలేరియా విజృంభించకుండా చర్యలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లో మలేరియా విజృంభించకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సహాయ మలేరియా నివారణాధికారి ఎం.పార్వతీశం తెలిపారు. కేఆర్‌పురం మలేరియా నివారణ కార్యాలయంతో పాటు పీహెచ్‌సీ, దండిపూడి గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ ఏడాది ఇంతవరకు జిల్లాలో 401 మలేరియా కేసులు నమోదయ్యాయి. దీనికి గల కారణాలపై అధ్యయనం చేసేందుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివారణకు పలు సూచనలు ఇచ్చారు. ఎల్ఎన్‌డీ పేట పీహెచ్‌సీ పరిధిలో కొద్ది రోజుల వ్యవధిలో 87 కేసులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అనంతరం ఆయన దండిపూడిలో మలాథియాన్ మందు పిచికారీని పరిశీలించారు. జిల్లా మలేరియా నివారణాధికారి ప్రసాద్, కేఆర్‌పురం ఏఎంవో పి.శ్రీనివాసు, బుట్టాయగూడెం సబ్ యూనిట్ అధికారి నరేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న ఏఎంవో పార్వతీశం

ముమ్మరంగా వరినాట్లు

పంటకాలువలు నిండుగా ప్రవహిస్తుండటంతో పాటు వర్షాలు చేతికందడంతో రైతులు పొలాల్లో నాట్లు వేస్తున్నారు. భీమడోలు మండలం గుండుగొలను నుంచి ఉంగుటూరు, బాదంపూడి, తాడేపల్లిగూడెం, తణుకు వరకు జాతీయ రహదారికి ఇరువైపులా వరినాట్లు వేస్తున్న పచ్చని పొలాలే దర్శనమిస్తున్నాయి. శ్రామికుల కొరత కారణంగా పశ్చిమబెంగాల్ నుంచి వలసొచ్చిన వారితో పొలం పనులు చేయిస్తున్నారు. - ఈనాడు, తాడేపల్లిగూడెం

అమర్‌నాథ్‌లో మహిళకు అస్వస్థత

కేంద్ర మంత్రి చొరవతో చికిత్స

ఉండి, న్యూస్‌టుడే: ఉండి మండలం కలిగొట్లకు చెందిన నారాయణ లక్ష్మీ నరసకుమారి (66) విజయవాడ పాయకాపురంలో నివసిస్తున్నారు. ఆమె తన కుటుంబ సభ్యులతో 10 రోజుల కిందట 70 మంది బృందంతో అమర్‌నాథ్ వెళ్లారు. ఈ నెల 9న అక్కడ శివాలయం మెట్ల వద్దకు డోలీపై వెళ్లిన ఆమె సొమ్మసిల్లి పడిపోయారు. దర్శనం అనంతరం కొండ దిగువనున్న వైద్య శిబిరంలో ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రత్యేక అంబులెన్స్‌లో శ్రీనగర్ ఆసుపత్రికి తరలించారు. నరసకుమారి సోదరుడు, కలిగొట్ల గ్రామ తెదేపా అధ్యక్షుడు యశోద కృష్ణయ్య కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను శుక్రవారం భీమవరంలో కలిసి ఆమె పరిస్థితిని వివరించారు. ఆయన శ్రీనగర్‌లో అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆమె ఐసీయూలో ఉన్నారు.

శ్రీనివాసవర్మతో మాట్లాడుతున్న ఆమె సోదరుడు యశోద కృష్ణయ్య

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్ (64187), ఎ.ఎస్.ఆర్.స్టేడియం రోడ్, ఏలూరు, ఏలూరు జిల్లా

సంక్షిప్త డిమాండు నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత / హామీదారు: మెస్సర్స్ గాయత్రి మెడికల్ & జనరల్ స్టోర్స్, మెయిన్ రోడ్, పంచాయతీ ఆఫీస్ దగ్గర, తడికలపూడి, ఏలూరు జిల్లా-534452, ఆంధ్రప్రదేశ్. దరఖాస్తుదారు: మొట్టికాయల సత్యనారాయణ, తండ్రి: ఎం.సాంబశివరావు, 3-159, మండపం వీధి, తడికలపూడి, ఏలూరు జిల్లా-534452, ఆంధ్రప్రదేశ్. సహ-దరఖాస్తుదారు: మొట్టికాయల అరుణ, భర్త: ఎం.సత్యనారాయణ, 3-159, మండపం వీధి, తడికలపూడి, ఏలూరు జిల్లా-534452, ఆంధ్రప్రదేశ్.

(II) బకాయి మొత్తం: హోమ్‌లోన్ (HL) ఖాతా నెం.: 38044066345 కు తేది. 29.06.2025 నాటికి రూ.46,90,084/-లు (అక్షరాలా నలభై ఆరు లక్షల తొంభై వేల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.30.06.2025 నుండి క్రాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు వగైరా.

(III) డిమాండ్ నోటీసు తేది: 30.06.2025 ఎన్‌పిఏ తేది : 28.06.2025

తనఖా పెట్టిన ఆస్తి వివరములు:

పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్స్, పుస్తకాలు, మిషనరీ, ఎలక్ట్రికల్ మరియు ఇతర సామగ్రి. పార్ట్-2: ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం, తడికలపూడి గ్రామము, తడికలపూడి గ్రామ పంచాయితీ పరిధిలోని డోర్ నెం.3-159, ఆర్.ఎస్.నెం.801/3 (ఆమోదించబడిన ప్లాన్ నెం.30, తేదీ: 18-01-2017) నందు 284.0 చదరపు గజాలు (అనగా 237.45 చదరపు మీటర్లు) విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి. రూఫ్డ్ రెసిడెన్షియల్ (గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల భవనానికి సంబంధించిన మొత్తం భాగం నందు గల నివాస భవనం శ్రీ మొట్టికాయల సత్యనారాయణ గారి పేరున గల కామవరపుకోట ఎస్.ఆర్.ఓ.లో డాక్యుమెంట్ నెం: 2797/2016, తేది: 21.10.2016 నందు నమోదైన రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ ఆస్తి. హద్దులు: తూర్పు: దరఖాస్తుదారు మరియు ఇతరుల ఉమ్మడి ఆస్తి - 30-2 అ॥లు, దక్షిణం: మొట్టికాయల నరసింహారావు గారి ఇల్లు మరియు స్థలం - 76-10 అ॥లు, పడమర: ముజి కన్నయ్య మరియు ఇతరులకు చెందిన ఉమ్మడి మార్గం - 38-2 అ॥లు, ఉత్తరం: మొట్టికాయల నాగ సుబ్రహ్మణ్యం గారి స్థలం - 73-0 అ॥లు.

పైన చెప్పబడిన ఋణగ్రహీత / హామీదారులు భారతీయ స్టేట్ బ్యాంక్, నిడమర్రు బ్రాంచ్, నిడమర్రు వారి నుండి ఋణం పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ, నిబంధనలను అనుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు ఋణగ్రహీత / హామీదారుల సంతకములు లేకుండా బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున పత్రికా ముఖంగా మీకు మరలా నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తములను ఈ పత్రిక ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేనిపక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 11.07.2025 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : ఏలూరు భారతీయ స్టేట్ బ్యాంక్

రిజిస్ట్రేషన్ శాఖలో సంస్కరణలు

వారసత్వ ఆస్తుల దస్త్రాలపై త్వరలో మార్గదర్శకాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే

రిజిస్ట్రేషన్ శాఖలో కూటమి ప్రభుత్వం ప్రజోపకార సంస్కరణలు తీసుకొస్తోంది. ఇప్పటికే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రారంభించిన స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ సత్ఫలితాలిచ్చాయి. క్రయ, విక్రయదారులు ఎలాంటి నిరీక్షణ లేకుండా.. చక్కగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. తాజాగా వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లలోనూ సర్కారు వెసులుబాటు కల్పించనుంది.

త్వరలో విడుదల వారసత్వ ఆస్తులను వారసులు తహసీల్దారుకు దరఖాస్తు చేసి.. కాగితాలపై రాసుకుంటున్నారు. కొందరు ఆ ఆస్తులకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం లేదు. ఫలితంగా మృతుల పేర్లు భూముల దస్త్రాల్లో ఉండిపోతుండటంతో.. సమస్యలు తలెత్తుతున్నాయి. పైగా వీటికి మ్యూటేషన్లు సకాలంలో చేయడం లేదని, తహసీల్దారు కార్యాలయాలకు తిప్పించుకుంటున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల సమీక్ష నిర్వహించారు. ఆయన ఆదేశానుసారం త్వరలోనే మార్గదర్శకాలు రానున్నాయి.

ఏలూరులో జిల్లా కార్యాలయం వద్ద రద్దీ

రూ.100 రుసుముతో.. గ్రామ/ వార్డు సచివాలయాల్లో నూతన విధానం అమలు చేయనున్నారు. వారసత్వ భూముల సంక్రమణ భాగస్వామ్య రిజిస్ట్రేషన్లను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం ఆస్తి విలువ రూ.10 లక్షల్లోపు ఉంటే రూ.100కు, ఆపైన ఉంటే రూ.1000 రుసుమును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు.

కలెక్టర్‌కు రద్దు చేసే అధికారం

రిజిస్ట్రేషన్లు అక్రమ పద్ధతుల్లో చేపడితే, వాటిని రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీకి దఖలు చేస్తూ ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. రిజిస్ట్రేషన్ అక్రమంగా సాగినట్లు ఫిర్యాదు అందగానే జిల్లా రిజిస్ట్రార్ వాటిని పరిశీలిస్తారు. ఆధారాల ప్రాతిపదికన కమిటీకి సిఫార్సు చేస్తారు. ఆధారాలు పరిశీలించాక, అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయడానికి అవకాశం ఉంటుంది.

బతికి ఉండగానే చంపేశారు

నకిలీ ధ్రువపత్రంతో ఆస్తి బదలాయింపు

పాలకోడేరు, న్యూస్‌టుడే: బతికి ఉన్న వ్యక్తి చనిపోయినట్లు నకిలీ మరణ ధ్రువపత్రం చూపి ఆస్తి మొత్తాన్ని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని మోసం చేసిన ఘటనలో శుక్రవారం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై ఎం.రవివర్మ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వేంద్ర గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధుడు కె.నాగేశ్వరరావుకు గ్రామంలో ఇళ్లు, స్థలంతో పాటు 3.41 ఎకరాల పంట భూమి ఉంది. ఇతని కుమారుడు చనిపోవడంతో కోడలు సూర్యకుమారి, మనవడు, మనవరాలు ఆస్తి తమ పేరున రాయాలని గత కొంత కాలంగా హింసిస్తున్నారు. మరో నలుగురు సహాయంతో వృద్ధుడిని ఇంటి నుంచి బయటకు గెంటేశారు. నాగేశ్వరరావు చనిపోయినట్లు నకిలీ మరణ ధ్రువపత్రంతో భీమవరంలోని గునుపూడి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 2019లో ఇళ్లు, ఆస్తి మొత్తాన్ని కోడలు రిజిస్ట్రేషన్ చేయించుకుంది. దీనిపై నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోడలు సూర్యకుమారితో పాటు మరో ఏడుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విశ్రాంత తహసీల్దార్‌పై చర్యలకు ఆదేశం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: విశ్రాంత తహసీల్దార్‌పై క్రమశిక్షణ చర్యలకు ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం లేఖ విడుదల చేసింది. ఆరేళ్ల కిందట చింతలపూడి తహసీల్దార్‌గా పనిచేసిన ఏఆర్ నరసింహరాజు, డిప్యూటీ తహసీల్దార్ సత్యరామలింగేశ్వరరాజులపై అవినీతి ఆరోపణలు రావడంతో అవినీతి నిరోధకశాఖ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. వారు నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించి ఆ వివరాలను అప్పట్లో ఉన్నతాధికారులకు నివేదించారు. వాటిని పరిశీలించిన ఉన్నతాధికారులు వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించిన ప్రతులను ఆయా శాఖలకు పంపారు.

జంగారెడ్డిగూడెంలో జోరుగా అనధికార నిర్మాణాలు

నోటీసులు ఇచ్చి.. పనులు ఆపించిన పట్టణ ప్రణాళిక విభాగం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పట్టణంలో అనధికార నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. చెరువు భూములు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, రహదారి అంచుల్లో దుకాణాలు, నివాస గృహాలు నిర్మిస్తున్నారు ఊరచెరువు, శ్రీనివాసపురం రోడ్డు, అశ్వారావుపేట రోడ్లలో అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాల్లో ఇష్టానుసారంగా కడుతున్నారు. వీటిలో అధికంగా వ్యాపార సముదాయాలే కావడం గమనార్హం. పునాదుల్లోనే అడ్డుకోవాల్సిన పట్టణ ప్రణాళిక విభాగం పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో భవనాలు పూర్తయ్యాక నోటీసులు ఇచ్చి సరిపుచ్చుతున్నారు. అనధికార కట్టడాల వల్ల భవిష్యత్తులో ట్రాఫిక్, మురుగు సమస్యలు ఏర్పడతాయి. ఊరచెరువు ఆంజనేయస్వామి గుడి రోడ్డులో రెండు దుకాణ సముదాయాలు నిర్మించారు. శ్రీనివాసపురం రోడ్డు తాండ్రపాపారాయుడు విగ్రహం సమీపంలో పంచాయతీరాజ్ రోడ్డు స్థలంలో రెండు దుకాణాలు కట్టారు. అశ్వారావుపేట రోడ్డులోను ఒకరు తన స్థలంతోపాటు ప్రభుత్వ స్థలంలోను దుకాణాలు నిర్మిస్తున్నారు. అనుమతులు లేకుండా కడుతున్న కట్టడాలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

శ్రీనివాసపురం రోడ్డులో అనుమతులు లేని కట్టడం

నోటీసులు.. అనుమతులు లేకుండా అనధికారికంగా కడుతున్న ఊరచెరువు, శ్రీనివాసపురం రోడ్డు, అశ్వారావుపేట రోడ్డులోని నిర్మాణాలకు సంబంధించి యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు టీపీవో టి.ఆజాద్ చంద్రశేఖర్ తెలిపారు. బుట్టాయగూడెం రోడ్డులో వెలసిన ఆక్రమణలను తొలగిస్తామని చెప్పారు.

పోలీసుల సంక్షేమానికి కృషి: ఎస్పీ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం సంక్షేమ దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. పోలీసులతో పాటు ఏఆర్ సిబ్బంది, హోంగార్డులు వినతిపత్రాలు అందజేశారు.

వినతిని పరిశీలిస్తున్న ప్రతాప్ శివకిశోర్

లంచం ఇవ్వాలని వేధింపులు

విధుల నుంచి పారిశుద్ధ్య మేస్త్రి తొలగింపు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: కార్మికులను లంచం ఇవ్వాలంటూ వేధిస్తున్న ఓ పారిశుద్ధ్య మేస్త్రిని విధుల నుంచి తొలగించారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో 11వ సర్కిల్ శానిటరీ మేస్త్రిగా అల్లం ఉమామహేశ్వరరావు విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన తన వద్ద పని చేస్తున్న కార్మికులను లంచం డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలొచ్చాయి. కొందరు ససేమిరా అనడంతో.. అదనపు బాధ్యతలు అప్పగిస్తూ వేధిస్తున్నారు. దీనిపై కార్మికులు బంగారు నాగమల్లేశ్వరి గత నెల 30న 'మీ కోసం'లో కలెక్టర్ వెట్రిసెల్వికి ఫిర్యాదు చేశారు. మేస్త్రిపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఉమామహేశ్వరరావును తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ నగర కమిషనర్ ఎ.భానుప్రతాప్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

తూనికలు కొలతల శాఖ తనిఖీలు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: జిల్లాలో రొయ్యలు, చేపల కొనుగోలు కేంద్రాల్లో తూనికలు కొలతల శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేసి ఎనిమిది కేసులు నమోదు చేసినట్లు జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ వి.వి.నాగరాజారావు తెలిపారు. మొగల్తూరు, కాళీపట్నం, జగన్నాథపురం, గొల్లవానితిప్ప గ్రామాల్లో నాలుగు, భీమవరం పరిసర ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ టి.రాంబాబు మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఇటీవల ఆక్వా రైతులు తూకంలో మోసం చేస్తున్నారని కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయడంతో తనిఖీలు చేశామన్నారు. ఎక్కడా తూకంలో తేడాలు లేవని ఎలక్ట్రానిక్ కాటాలకు ముద్రలు (సీలు) వేయకపోవడంతో కేసులు నమోదు చేశామన్నారు.

కలప పట్టివేత

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలం వసంతవాడలో అక్రమంగా కలప తరలిస్తున్న వ్యాన్‌ను కుక్కునూరు అటవీ రేంజి అధికారిణి కృష్ణకుమారి దాడి చేసి శుక్రవారం పట్టుకున్నారు. ఈ కలపలో 32 టేకు దిమ్మలు ఉన్నాయని, వాటి విలువ రూ.85 వేలు ఉంటుందని రేంజర్ తెలిపారు. కేసు నమోదు చేసి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 6304901226

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2021 Model Mahindra Thar Maroon Colour, 60,000 KM, For Sale. ✆ 98482 42831.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52843.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

రాజు న్యూరో & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, రాజమండ్రి నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ★నర్సింగ్ స్టాఫ్ (GNM/B.Sc) ★ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Cont: 98853 96111.

భీమవరం YAMAHA షోరూం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ ✆ 97010 51199, 83677 91999.

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీయందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ॥ 14000 to 16000. Ph: 91339 87779, 96526 74226.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry ★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పై॥ తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం: గన్ని

స్థానికులతో మాట్లాడుతున్న వీరాంజనేయులు

నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా చానమిల్లిలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పలువురు స్థానికులు నెలకొన్న సమస్యలను నివేదించగా, వాటి శీఘ్ర పరిష్కారానికి హామీ ఇచ్చారు. గన్ని వెంట నాయకులు స్వామి, పొట్టూరి సింహాచలం, కొండబాబు తదితరులున్నారు.

హామీలన్నీ నెరవేరుస్తున్నాం: బడేటి

వృద్ధుడికి కరపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఎన్నికల హామీలన్నింటినీ దశలవారీగా నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా శుక్రవారం నగరంలోని 3వ డివిజన్లో ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెదవేగి, న్యూస్‌టుడే: విజయరాయి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.ఎం.అంబేడ్కర్ తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు గమనించాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

వెంకాయమ్మ బాధ్యతల స్వీకరణ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఏలూరు నగర ఉపిత వెలుగు కార్యాలయ అధికారిణి వెంకాయమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇప్పటి వరకు తాడేపల్లిగూడెం డివిజన్ కార్యాలయంలో జూనియర్ అకౌంట్స్ అధికారిణిగా విధులు నిర్వర్తించారు. ఉద్యోగోన్నతిపై ఏలూరు వచ్చారు. ఆమెకు ఉద్యోగ సంఘ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

అడుగంటిన నీళ్లు.. ఉబికొస్తున్న కన్నీళ్లు!

- అధికారుల ప్రణాళికా లోపం
- పంపుల చెరువుల్లో దిగజారుతున్న నీటి మట్టాలు

జల మట్టం తగ్గిన పంపుల చెరువు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకూడదు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందించాలి. ఇందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి. తదనుగుణంగా చెరువులు నింపుకోవాలని ఉన్నతాధికారులు పలుమార్లు ఆదేశించినా.. క్షేత్ర స్థాయి యంత్రాంగం విస్మరించింది. ఫలితంగా చెరువులు అడుగంటి, వర్షాకాలంలోనూ నీటి ఎద్దడి నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

24 ట్యాంకులకు పంపు.. ఏలూరు నగర వాసుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు మూడు పంపుల చెరువులు, దెందులూరు చెరువులను వినియోగిస్తున్నారు. పంపుల చెరువులను కృష్ణా కాలువ నీటితో, దెందులూరు చెరువులను గోదావరి నీటితో నింపుతున్నారు. ఏలూరు ఒకటో పట్టణంలోని 9, రెండో పట్టణంలోని 15 ట్యాంకులకు ఈ నీటిని సరఫరా చేస్తుంటారు. అక్కడి నుంచి రోజూ కుళాయిల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. అనివార్య కారణాలతో ఏదైనా ఇబ్బంది తలెత్తితే.. ప్రత్యామ్నాయంగా ఏదొక చెరువు నుంచి వినియోగిస్తుంటారు.

ఇసుక మేటలేసి.. అధికారుల ప్రణాళిక లోపంతో పంపుల చెరువులు ఎండిపోతున్నాయి. ఏకంగా ఇసుక దిబ్బలు కనిపిస్తున్నాయి. ఫలితంగా భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తే ప్రమాదముందని నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇదే అదనుగా కొందరు చెరువుల్లోని చేపలు పట్టేస్తున్నారు. అధికారులు స్పందించి చెరువులను పూర్తిస్థాయిలో నింపేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. 'తాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం గోదావరి జలాలను నగరవాసులకు సరఫరా చేస్తున్నాం. కృష్ణా కాలువకు నీటిని విడుదల చేయగా, చెరువులన్నీ నింపేందుకు చర్యలు తీసుకుంటాం' అని నగరపాలక సంస్థ ఏఈ సాంబశివరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు టూటౌన్: 80085 74487	ఏలూరు గ్రామీణ: 80085 74535
పెదపాడు, పెదవేగి: 80085 74483	ఉంగుటూరు: 79933 00492

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: ? హనుమాన్ నగర్ శివాలయం నుంచి కొత్తూరు జూట్ మిల్లు కూడలి వరకు వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ ఇబ్బంది పడుతున్నాం. - **రామకృష్ణ**

✔ కొత్త వీధి దీపాల ఏర్పాటుకు నగర కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వాలి. - **సాంబశివరావు, విద్యుత్తు ఏఈ**

? కృష్ణా- ఏలూరు కాలువ దిగువనున్న గ్రామాల పంట కాలువలకు సాగునీరు విడుదల చేయలేదు. నారుమడులు వేయడం ఆలస్యమవుతోంది. - **వెంకటేశ్వరరావు, రైతు, జాలిపూడి**

✔ రెగ్యులేటర్లలో సాగునీరు విడుదల చేస్తాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. - **దుర్గారావు, కృష్ణా కాలువ ఏఈ**

? సత్యనారాయణ థియేటర్ రోడ్డులోని పలుచోట్ల గోతులు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో రాకపోకలు ప్రమాదకరంగా మారింది. తక్షణం మరమ్మతులు చేయించాలి. - **నారాయణరావు**

✔ గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. త్వరలో పనులు ప్రారంభిస్తాం. - **శేషుకుమార్, ర.భ.శాఖ ఏఈ**

నిడమర్రు, న్యూస్‌టుడే: ? పెదనిండ్రకొలను కొల్లేరు ప్రాజెక్టు నుంచి తాగునీటి సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడుతోంది. తాగునీరు కొంటున్నాం. - **నాగేశ్వరరావు, స్థానికుడు**

✔ పైపులైన్ మరమ్మతులకు గుత్తేదారుకు సమస్య తెలిపాం. ఇకపై ఇబ్బందులు లేకుండా చూస్తాం. - **రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

పెదపాడు, న్యూస్‌టుడే: ? జాతీయ రహదారి నుంచి సాయిబాబా ఆలయం మీదుగా కొత్తపల్లి వెళ్లే ప్రధాన మార్గంలో తాగేసిన కొబ్బరి బొండాలు, ఇతర వ్యర్థాలు పారబోస్తున్నారు. తీవ్ర దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నాం. - **సురేష్**

✔ రోడ్డు పక్కనున్న వ్యర్థాలు తొలగిస్తాం. ఇకపై ఎవరూ పడేయకుండా చర్యలు తీసుకుంటాం. - **గణేశ్, పంచాయతీ కార్యదర్శి**

నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: ? బావాయిపాలెంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. - **వెంకట్, స్థానికుడు**

✔ దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - **స్వామి, ఈవోపీఆర్డీ**

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ? నారాయణపురం కాలువ గట్టు, కోట్లమ్మ ఆలయం వద్ద దీపాలు వెలగడం లేదు. - **సత్యనారాయణ**

✔ దీపాలను బాగు చేయించి వెలిగేలా చూస్తాం. అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేస్తాం. - **విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

తాగునీటి పైపులైన్లకు మరమ్మతులు

నేడు సరఫరాకు అంతరాయం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ రెండో పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్స్ సమీపంలో తాగునీటి పైపులైన్లకు మరమ్మతులు చేస్తున్నందున.. శనివారం సాయంత్రం కొన్ని ప్రాంతాలకు సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు కమిషనర్ భానుప్రతాప్ తెలిపారు. ఆర్‌ఆర్‌పేట, ఎన్‌ఆర్‌పేట, న్యాయస్థానం పరిసర ప్రాంతాలు, పాల కేంద్రం, ఏటిగట్టు, లంకపేట, ఇత్తాయిపేట, రాజీవ్‌నగర్, సంతోషినగర్, పామాయిల్లు, బాలయోగి వంతెన, చేపల తూము కూడలి తదితర ప్రాంతాలకు నీటి సరఫరా ఉండదన్నారు. ఆయా ప్రాంత ప్రజలు ముందస్తుగా నీరు నిల్వ చేసుకోవాలని సూచించారు. అత్యవసరమైతే 83091 48944, 90307 16939 నంబర్లను సంప్రదించాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ధర్మరాజుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం

భీమడోలు, న్యూస్‌టుడే: రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. 'పల్లెపల్లెకు పత్సమట్ల'లో భాగంగా మల్లవరం, అగడాలలంక, లక్ష్మీపురం, కోరుకొల్లు, గుండుగొలను గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో నాయకులు ఘన స్వాగతం పలికారు. ధర్మరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. ఏడాది పాలనలో అద్భుత సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమం పథకాలకు పెద్దపీట వేశారని కొనియాడారు. గుండుగొలను వద్ద ఏలూరు కాలువపై వంతెన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. నాయకులు మదన్, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే పరమావధి: చింతమనేని

స్లూయిజ్ వద్ద కొబ్బరికాయ కొడుతున్న ప్రభాకర్

పెదవేగి, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. కొప్పాక-అంకన్నగూడెం గ్రామాల మధ్య పోలవరం కుడి కాలువపై స్లూయిజ్ వద్ద తొలిసారిగా శుక్రవారం కొబ్బరికాయ కొట్టి గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. చింతమనేని మాట్లాడుతూ.. ఈ నీటితో కొప్పాక చెరువు, అంకన్నగూడెం, పినకడిమి, దుగ్గిరాల, అమ్మపాలెం, వట్లూరు పెద్ద చెరువు వరకు పొలాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. రాబోయే రోజుల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రబీలోనూ సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ★ 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా జానంపేట, జగన్నాథపురం, కవ్వకుంట, వంగూరు గ్రామాల్లో చింతమనేని పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పాలనపై ప్రచారం చేపట్టారు. ★ అర్హులందరికీ 'తల్లికి వందనం' అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రభాకర్ అధికారులను కోరారు. దుగ్గిరాల విడిది కార్యాలయంలో శుక్రవారం సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమావేశమై మాట్లాడారు.

మెరుగైన వైద్య సేవలందించాలని వినతి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మురికివాడలు, ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో జాన్ అమృతంను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా జ్వరాలు సోకి, గిరిజన ప్రజలు అల్లాడిపోతున్నారని చెప్పారు. వారికి నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు.

ఆవరణం.. అధ్వానం

నిడమర్రు పశు వైద్యశాల ఆవరణ బురదమయంగా మారింది. ప్రస్తుతం అడపాదడపా కురుస్తున్న వర్షాలతో మరింత ఛిద్రంగా తయారైంది. పశు వైద్యశాల సిబ్బంది, పాడి రైతులు అడుగుతీసి అడుగేయలేని పరిస్థితి నెలకొంది. పలువురు రైతులు బురదలో కాలుజారి పడిన సందర్భాలూ ఉన్నాయి. అధికారులు స్పందించి పశు ఆసుపత్రి ప్రాంగణాన్ని మెరక వేసి బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

రంగుమారి.. గొంతు తడారి

గణపవరం మండలం అర్ధవరంలో మంచినీటి చెరువులో నీటిమట్టం గణనీయంగా తగ్గింది. నీరు రంగు మారి అధ్వానంగా మారింది. ఫిల్టర్ బెడ్లు పని చేయకపోవడంతో.. కుళాయిల ద్వారా కలుషిత జలాలే తాగాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెరువును శుభ్రం చేయించి, నీటితో పంపాలని కోరుతున్నారు. చెరువులో నీటిని నింపే పనులు ప్రారంభించామని.. రెండు, మూడ్రోజుల్లో నీటిమట్టం పెరిగే అవకాశముందని కార్యదర్శి రామారావు తెలిపారు. **- న్యూస్‌టుడే, అర్ధవరం(గణపవరం)**

గుంత పూడ్చక.. చింత తీరక!

ఏలూరు ఒకటో పట్టణంలోని పెద్ద వంతెనపై భారీ గుంత ఏర్పడింది. దాన్ని నెలలుగా పూడ్చకపోవడంతో.. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు గుంతను గమనించక, అదుపు తప్పి పడిపోతున్నారు. అధికారులు స్పందించి గుంతను పూడ్పించాలని ప్రయాణికులు, చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

మురుగు.. రోడ్డుపై పరుగు!

నిడమర్రు మండలం బువ్వనపల్లి కాలనీలో పారిశుద్ధ్యం లోపించింది. కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో.. మురుగు ముందుకెళ్లక వీధుల్లో ఇళ్ల ముందు నిలిచిపోతోంది. రోజుల తరబడి పేరుకుపోవడంతో దుర్వాసన రావడంతో పాటు దోమల మోత అధికంగా ఉంటోంది. స్థానికులు మురుగునీటిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువలు నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

పాత పద్ధతులు పాటించడం సరికాదు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: డిగ్రీలో డ్యూయల్ మేజర్ విధానం కొనసాగించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కె. లెనిన్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ.. తొలుత డ్యూయల్ డిగ్రీ విధానం అమలు చేస్తున్నట్లు ఉత్తర్వులిచ్చాక, ఆ తర్వాత సింగిల్ మేజర్ విధానాన్ని కొనసాగిస్తామని చెప్పడం సరికాదన్నారు. ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదలై మూణ్నెల్లు గడుస్తున్నా, డిగ్రీ ప్రవేశ ప్రక్రియ నేటికీ ప్రారంభించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు శివాజీ, శివ, రాజబాబు, జయంత్ పాల్గొన్నారు.

కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

దారుణ దారులు!

దెబ్బతిన్న పుణ్యక్షేత్రానికెళ్లే మార్గం

భీమడోలు- ద్వారకాతిరుమల మార్గంలో గోతులు

భీమడోలు, న్యూస్‌టుడే: 16, 216ఏ జాతీయ రహదారులను కలుపుతూ.. భీమడోలు మీదుగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల వెళ్లే రహదారి ప్రమాదకరంగా తయారైంది. నిత్యం వేలాది వాహనాలు తిరిగే మార్గం.. అడుగుకో గుంత చందాన మారడంతో.. వాహనదారులు, భక్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

పోలసానిపల్లి వద్ద ప్రమాదకరంగా..

కంకర తేలి.. భీమడోలు సంతమార్కెట్ నుంచి జంక్షన్ వరకున్న రహదారి కుంగిపోయి భారీ గోతులు ఏర్పడ్డాయి. అక్కడక్కడ కంకర తేలి ప్రమాదకరంగా తయారైంది. పోలసానిపల్లి గురుకుల పాఠశాల, జాతీయ రహదారి పైవంతెన సమీప గోతులు వాహనదారుల పాలిట శాపంగా మారాయి. చిన్నపాటి వర్షానికే రోడ్డు మరింత ఛిద్రమై ప్రయాణికులకు నరకం చూపుతోంది. ఈ మార్గంలో రాత్రివేళ ప్రయాణమంటేనే చోదకులు హడలిపోతున్నారు. దగ్గరకొచ్చే వరకు గుంతలు కనిపించకపోవడంతో వాహనదారులు అదుపుతప్పి ఆసుపత్రి పాలవుతున్నారు. అధికారులు స్పందించి రహదారిని పూర్తిగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ర.భ.శాఖ ఏఈ భాస్కరరావును వివరణ కోరగా.. రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

పత్తేపురం విద్యార్థుల ప్రతిభ

నిడమర్రు, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా దూబచర్ల డైట్ కళాశాలలో శుక్రవారం వివిధ పోటీలు నిర్వహించారు. ఇందులో పత్తేపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. చిత్రలేఖనంలో చొక్కాకుల దీవెన(8వ తరగతి) ప్రథమ, వ్యాసరచనలో కరిమెరికల్లా రిషిత(10వ తరగతి) తృతీయ స్థానాలు సాధించారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు జి.మల్లికార్జునరావు, గైడు ఉపాధ్యాయుడు కె.సుబ్బరాజు అభినందించారు.

జూద స్థావరంపై దాడి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఉంగుటూరు శివారులో నిర్వహించిన జూద స్థావరంపై చేబ్రోలు పోలీసులు దాడి చేశారు. పది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 24,100 స్వాధీనం చేసుకున్నారు.

దస్తావేజు పోయినది

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, కైకరం గ్రామం, కందుకూరి వారి వీధి, D.No. 5-59 కాపురస్తులు కోనా హనుమాన్‌బాబు, S/o. కోనా సత్యనారాయణ (లేటు)కి చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం. 5830/2017 కైకరం నుండి ఉంగుటూరు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావున దొరికిన వారు క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు.

కోనా హనుమాన్‌బాబు
కైకరం, సెల్: 98486 19239

ఫుటేజీలు పరిశీలించి.. సంచి అందించి!

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానికంగా ఓ మహిళా కళాశాలలో వెంకట కృష్ణవేణి డిగ్రీ చదువుతున్నారు. శుక్రవారం సాయంత్రం కళాశాల విడిచాక, ఆటో ఎక్కి కొత్త బస్టాండ్ వద్ద దిగారు. పొరపాటున తన సంచి ఆటోలో మరిచిపోయారు. అందులో విలువైన ధ్రువపత్రాలు ఉండటంతో.. మూడో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. సీఐ కోటేశ్వరరావు స్పందించి సీసీ ఫుటేజీలు పరిశీలించారు. ఆటో ఎక్కడుందో కనిపెట్టారు. డ్రైవర్ నాగేశ్వరరావుతో మాట్లాడటంతో.. సంచి ఆటోలోనే ఉందని చెప్పారు. ఆపై స్టేషన్‌కు తీసుకొచ్చి విద్యార్థినికి అందజేశారు.

జనాభా నియంత్రణతో ప్రగతి

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: జనాభా నియంత్రణతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని వైద్యులు అరుణజ్యోతి, జాహ్నవిరెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా భీమడోలు, పూళ్ల పీహెచ్‌సీల్లో శుక్రవారం అవగాహన ప్రదర్శనలు చేపట్టారు. ఆరోగ్య విస్తరణాధికారి వై.వి.లక్ష్మణరావు, ఆరోగ్య విద్యాధికారి మధుసూదన్‌రావు, రామకృష్ణ, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	లోపలికి రా చెప్తా
అంబిక మినీ	తొలిప్రేమ
సాయిబాలాజీ	జురాసిక్ వరల్డ్ రీబర్త్
బాలాజీ	ఓ బామ అయ్యో రామ
సత్యనారాయణ స్క్రీన్ 1	సూపర్‌మ్యాన్
సత్యనారాయణ స్క్రీన్ 2	మార్గన్
సత్యనారాయణ స్క్రీన్ 3	తమ్ముడు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	వర్జిన్ బాయ్స్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ది 100
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	3 బీహెచ్‌కే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	కన్నప్ప
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	తమ్ముడు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	3 బీహెచ్‌కే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కన్నప్ప

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

దెందులూరు: మాట్లాడుతున్న వైద్యాధికారిణి రోజా

దెందులూరు, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంగా జీవించవచ్చని వైద్యాధికారిణి కె.రోజా అన్నారు. గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో కాలానుగుణ వ్యాధులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యుడు ఎస్.నతానియేలు అధ్యక్షత వహించారు. కాలానుగుణ వ్యాధులు, వాటి నియంత్రణ, పరిసరాల, వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్య భద్రత తదితరాలపై వైద్యాధికారిణి పలు సూచనలు చేశారు.

నిడమర్రు గ్రామీణం: బువ్వనపల్లి, నిడమర్రు గ్రామాల్లో ఎంపీడీవో విజయకుమారి శుక్రవారం పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సిబ్బందికి సూచించారు. గృహస్థులే చెత్తను వేర్వేరు డబ్బాల్లో వేసి కార్మికులకు అందజేయాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కాలువల్లో మురుగునీరు నిలువకుండా చూడాలని, తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సంజీవరావును ఆదేశించారు.

దాతల సాయం ఎనలేనిది

చేబ్రోలు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సాయం ఎనలేనిదని సర్పంచి రాంధే లక్ష్మీసునీత అన్నారు. చేబ్రోలు ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయిని షకీలా బేగం ప్రోత్సాహంతో హనుమాన్ జంక్షన్‌కు చెందిన కేతినీడి జయప్రకాశ్ విద్యార్థులకు రాత పుస్తకాలు, విద్యా సామగ్రి సమకూర్చారు. వాటిని సర్పంచి చేతులమీదుగా శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అహ్మద్ బాషా, కో-ఆప్షన్ మాజీ సభ్యుడు షా మహ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

శాకంబరిగా సౌభాగ్యలక్ష్మీదేవి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా సత్రంపాడు సౌభాగ్యలక్ష్మీ దేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

చేబ్రోలు(ఉంగుటూరు): చేబ్రోలు కనకదుర్గమ్మ శుక్రవారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారికి అలంకరించారు.

రాట్నాలమ్మకు ఆషాఢ సారె.. రాట్నాలకుంట(పెదవేగి): రాట్నాలకుంటలోని రాట్నాలమ్మకు మహిళలు శుక్రవారం ఆషాఢ సారె సమర్పించారు. రాయన్నపాలెం, రాట్నాలకుంట గ్రామాల మహిళలు అమ్మవారిని ఆడుపడుచుగా భావించి సంప్రదాయబద్ధంగా సారె తీసుకొచ్చారు. వారికి అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. ఈవో ఎన్.సతీశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయానికి విరాళాలు.. కాగుపాడు(ఉంగుటూరు): కాగుపాడు సాయిబాబా ఆలయానికి పలువురు దాతలు రూ.4 లక్షలు విరాళాలిచ్చారు. ఆలయానికి రంగులు వేసేందుకు విజయవాడకు చెందిన మాగంటి బాబు, జ్యోతి దంపతులు రూ.2 లక్షలు, అన్నదానానికి గన్నవరానికి చెందిన వెంకట కృష్ణారావు రూ.లక్ష, కాగుపాడుకు చెందిన గూడపాటి సత్యనారాయణ, భారతి దంపతుల పేరిట పూదోట సునీత, పార్థసారథి దంపతులు రూ.లక్ష అందజేశారు. దాతలను ఆలయ కమిటీ తరపున సొసైటీ ఛైర్మన్ రవిశంకర్ అభినందించారు.

కాలువలో దూకి యువకుడి ఆత్మహత్య!

దెందులూరు, న్యూస్‌టుడే: పోలవరం కాలువలోకి దూకి గుర్తుతెలియని యువకుడు(30) ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. కాలువ సమీపంలో అతడి పాదరక్షలు, చరవాణి లభించాయి. కాలువలో ఎవరు.. ఎందుకు దూకారన్న వివరాలు తెలియరాలేదు.

విద్యుత్తు నియంత్రికలో రాగి తీగ చోరీ.. పెదవేగి, న్యూస్‌టుడే: భోగాపురానికి చెందిన రైతు నార్ని శ్రీనివాసరావు తన పొలంలో 25 సామర్థ్యమున్న విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేస్తున్నారు. ఈ నెల 4 రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నియంత్రికను ధ్వంసం చేసి రాగితీగ చోరీ చేశారు. బాధిత రైతు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రొయ్యల చెరువులో విష ప్రయోగం.. పెదపాడు, న్యూస్‌టుడే: వడ్డిగూడెం రొయ్యల చెరువులో విష ప్రయోగంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కట్టా శారదా సతీశ్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. వడ్డిగూడేనికి చెందిన ఘంటసాల సుబ్బరాజు, గుడివాకలంకకు చెందిన సైదు సత్యనారాయణకు రొయ్యల చెరువు ఉంది. 20 రోజుల కింద రొయ్యల పిల్లలు వేసి సాగు చేపట్టారు. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చెరువులో విషం కలపడంతో.. శుక్రవారం ఉదయానికి రొయ్యలన్నీ చనిపోయి తేలిపోయాయి. ఈ ఘటనతో సుమారు రూ.10 లక్షలు నష్టపోయామని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వివాహిత అదృశ్యం.. ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రెండో పట్టణానికి చెందిన వివాహిత ఈ నెల 10 రాత్రి నుంచి కనిపించడం లేదు. ఆమె భర్త ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు.

భర్త వేధింపులపై కేసు.. ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక పత్తేబాదకు చెందిన జ్యోతి, ఈశ్వరరావుకు 2012లో పెళ్లయింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. వివాహ సమయంలో జ్యోతి తల్లిదండ్రులు రూ.5 లక్షల కట్నం ఇచ్చారు. ఇటీవల జ్యోతి ఓ సీరియల్‌లో జూనియర్ ఆర్టిస్టుగా పని చేసేందుకు హైదరాబాద్ వెళ్లొచ్చారు. ఈ క్రమంలో అదనపు కట్నం తేవాలని ఈశ్వరరావు భార్యను కొట్టడంతో.. ఆమె రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదంలో మహిళకు గాయాలు.. ఏలూరు నేర వార్తలు, న్యూస్‌టుడే: దెందులూరు మండలం సోమవరప్పాడుకు చెందిన గీత ద్విచక్ర వాహనంపై ఏలూరు వైపు వస్తున్నారు. మార్గం మధ్యలోని సోమవరప్పాడు వంతెన సమీపంలో అదుపు తప్పి కిందపడిపోయారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రోడ్డు భద్రతా వాహనం హోంగార్డు నాగరాజు గమనించి, హుటాహుటిన పోలీసు వాహనంలో సర్వజన ఆసుపత్రికి తరలించారు.

KVB Karur Vysya Bank Smart way to bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
డివిజనల్ ఆఫీస్, విజయవాడ, ఫోన్: 0866-2485703

సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

దిగువ తెలిపిన అద్దెదారులు దిగువ తెలిపిన బ్రాంచ్‌ల నుండి సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయాన్ని పొందియున్నారు మరియు **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్** వారు పదే పదే నోటీసులు వారికి జారీ చేసినప్పటికీ, నిర్ణీత గడువులోగా దానిని పునరుద్ధరించడంలో విఫలమయ్యారు. లాకర్ అద్దె బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, మేము **తేది.28.07.2025**న సంబంధిత బ్రాంచ్ ప్రాంగణంలో **మధ్యాహ్నం 3.00 గం.లకు** పేర్కొన్న లాకర్లను తెరిచేందుకు నిర్ణయించినాము.
ఈ పబ్లిక్ నోటీసు అద్దెకు తీసుకున్న అద్దెదారులకు/ లీగల్ వారసులకు కూడా వర్తిస్తుంది. ఇంకా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బ్రేక్ ఓపెనింగ్ తేదీని మార్చే అధికారం ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి కలదు.

వ.నెం.	అద్దెదారు / వారి పేరు	లాకర్ నెంబరు	బకాయి మొత్తం(రూ.లలో)
ఏలూరు బ్రాంచ్, డి.నెం.22బి-5-28, పవర్‌పేట్, ఏలూరు, ఆం.ప్ర.-534002			
1	పూర్ణచంద్రరావు నూతలపాటి	1438002D071	11.800.00

తేది : 12.07.2025, ప్రదేశం : విజయవాడ — అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లి.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు, విజయవాడ.
4వ అంతస్తు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008.

అర్ధవరంలోని ప్రస్తుత ప్రాంగణం నుండి బదిలీ చేయుటకు లీజు ప్రాతిపదికపై ఆవరణ కావలెను

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అర్ధవరం, మెయిన్‌రోడ్‌లో **1000-1200** చ.అ.ల కార్పెట్ ఏరియాతో సకల సదుపాయాలు, సౌకర్యాలతో సమృద్ధికరమైన విద్యుత్తు, పార్కింగ్ సౌకర్యాలతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న / బిడ్‌ను సమర్పించే సమయంలో స్వాధీనమునకు సిద్ధంగా ఉన్న ప్లాట్ యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లు ఆహ్వానించుచున్నది. ఈ వసతి వెంటనే ఇచ్చుటకు సిద్ధముగా ఉండవలెను. ఆసక్తి కలిగిన ఆఫరుదారులు **ది.28.07.2025 తేదీ సాయంత్రం 5.00 గం॥ల లోగా** పైన పేర్కొన్న చిరునామాకు రెండు వేర్వేరు కవర్లపైన **"టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్"** అని వ్రాసి మరియు టెక్నికల్ బిడ్‌తోపాటు **రూ.5000/- బయానాను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, విజయవాడ పేరుమీద విజయవాడలో జమయ్యేలాగా డిమాండ్ డ్రాఫ్ట్‌ను తీసి వారి ఆఫర్లను సమర్పించవలెను.** పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంటు డిపార్టుమెంట్స్‌కు చెందిన ఆవరణ కలిగియున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరములకు దయచేసి www.centralbankofindia.co.in కు లాగ్‌ఇన్ కాగలరు. బ్యాంక్ వారు ఎలాంటి కారణములు చూపకుండానే ఆఫర్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కు కలిగియున్నారు. మొబైల్: మొబైల్: **6304906676, 6304906617.**

ది రీజినల్ హెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, విజయవాడ

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ బృహద్వాశిష్ఠ సాంప్రదాయ చిదానంద ఆశ్రమం, పూళ్ళ గ్రామం, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా
టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, భీమడోలు మండలం, పూళ్ళ గ్రామంలోయున్న శ్రీ బృహద్వాశిష్ఠ సాంప్రదాయ చిదానంద ఆశ్రమంకు సంబంధించిన చేపల చెరువులందు చేపల పెంపకము చేసుకొను లైసెన్స్ హక్కునకు 3 సంవత్సరముల కాలమునకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్-కమ్-బహిరంగ వేలంపాట జరుగును. వేలం పాటలో పాల్గొనువారు ఈ క్రింది పట్టికలో తెలిపిన విధముగా పాట తేదీ, సమయం, పాట జరుగు ప్రదేశములో వేలం పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

వ.నెం.	దేవస్థానం పేరు	చెరువు ఉన్న గ్రామం	వ్యవసాయ భూమి/ చేపల చెరువు/ ఇతర లైసెన్సు	ఆర్.ఎస్.నెం.	విస్తీర్ణం	ధరావతు	కాలపరిమితి	వేలంపాట జరుగు ప్రదేశం, తేదీ, సమయం
1	శ్రీ బృహద్వాశిష్ఠ సాంప్రదాయ చిదానంద ఆశ్రమం, పూళ్ళ	పూళ్ళ	చేపల చెరువు	1064/1	4.81	50,000/-	అప్పగించిన తేదీ నుండి 3 సం॥రాల॥ వరకు	శ్రీ సకలేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద ది. 26-07-2025 శనివారం ఉ॥ గం. 11.00 లకు

హెచ్చుపాటదారుడు ఒక సంవత్సరము మక్తా సొమ్ము అడ్వాన్స్‌గా చెల్లించవలెను. అడ్వాన్స్ సొమ్ము చెల్లించని యెడల ధరావతు మొత్తం అపరాధము క్రింద జమకట్టుకొనబడును. మిగతా షరతులు పాటకాలమందు చదివి వినిపించబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలయును.

పూళ్ళ, తేది: 11-07-2025 — భగవత్సేవలో — సం/- కార్యనిర్వహణాధికారి, సెల్: 91548 93690

(c) eenadu

పోలవరం
•పోలవరం • చింతలపూడి

జాగ్రత్తలతో వ్యాధులు దూరం

తడికలపూడిలో అవగాహన ర్యాలీ

కామవరపుకోట, న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని తడికలపూడి పీహెచ్‌సీ వైద్యాధికారిణి సీహెచ్.సుమ తెలిపారు. జాతీయ డెంగీ నివారణ మాసోత్సవంలో భాగంగా శుక్రవారం తడికలపూడి ఆరోగ్య కేంద్రం పరిధిలో సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. చింతలపూడి ఎస్ఈవో ప్రసాద్, శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆటోలకు బీమా తప్పనిసరి

పోలవరం, న్యూస్‌టుడే: ఆటోలు పూర్తిగా కండిషన్‌లో ఉంచడంతోపాటు బీమా, డ్రైవింగ్ లైసెన్సులు తప్పని సరిగా చేయించుకోవాలని ఎస్సై పవన్‌కుమార్ అన్నారు. పోలవరంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మద్యం తాగి ఆటోలు నడిపిన, మత్తు పదార్థాలు రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాట గంగానమ్మ కాలనీలో రేషన్ దుకాణం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక బాట గంగానమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని తెదేపా పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ శుక్రవారం ప్రారంభించారు. ఇక్కడి ప్రజలు పట్టణంలోనికి వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సి వచ్చేది. దీంతో ఎమ్మెల్యే రోషన్‌కుమార్, రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లడంతో స్థానికంగా రేషన్ షాప్ కేటాయించారని కిశోర్ తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం మెరకవీధి పోస్టాఫీసు రోడ్డులో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. దీంతో ఇబ్బంది పడుతున్నాం.
- **క్రాంతికుమార్, స్థానికుడు.**

✔ పరిసరాలను శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తాం.
- **రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

శాకంబరీ దేవిగా గంగానమ్మ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం గ్రామ దేవత గంగానమ్మ ఆషాఢ శుక్రవారం సందర్భంగా శాకంబరీ దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు క్షీరాన్నం తయారు చేసి తలపై పెట్టుకొని అశ్వారావుపేట రోడ్డులోని కుకునూరు అమ్మవారి ఆలయం నుంచి శోభాయాత్రగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు.

పోలవరం, న్యూస్‌టుడే: గూటాల గ్రామంలోని విజయకనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి మహిళలు సారె, చీరతోపాటు పలు రకాల పిండి వంటలు సమర్పించారు. అమ్మవారిని కూరగాయలతో శాకంబరీదేవిగా అలంకరించారు.

వైభవంగా బోనాల ఊరేగింపు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని రెడ్డిగణపవరంలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు శాకంబరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. బందార్లగూడెం నుంచి బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు.

నూకాలమ్మ ఆలయంలో చండీ హోమం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పట్టణంలోని నూకాలమ్మ ఆలయంలో శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన పెన్మెత్స సీతా రామరాజు, వెంకట వరలక్ష్మి కుటుంబ సభ్యులు రూ.50,116 విరాళం అందించారు. ఆలయ ఛైర్మన్ రాజాన సత్యనారాయణ పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని దేవీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

సీతారామరాజు, వరలక్ష్మి దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న రాజాన సత్యనారాయణ

అందుబాటులో సిబ్బంది.. మందులు..

ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వోతో ఫోన్ ఇన్‌కు అనూహ్య స్పందన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మలేరియా, టైఫాయిడ్, కామెర్లు, ఇతర సీజనల్ వ్యాధులు మన్యం గ్రామాలను చుట్టుముడుతున్నాయి. నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని పలువురు ఏకరవు పెట్టారు. కేఆర్‌పురం ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో జె.సురేశ్‌కుమార్‌తో ఐటీడీఏ వద్ద శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. పలు గ్రామాల ప్రజలు చరవాణి ద్వారా సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

ఫోన్‌లో సమస్యలు వింటున్న సురేశ్‌కుమార్

- **సమస్య:** గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. వర్షాకాలంలో పాముకాటు మందులు అందుబాటులో ఉంచాలి. పోలవరం సీహెచ్‌సీలో టెక్నీషియన్లు లేక అవస్థలు పడుతున్నారు. **-ముచ్చిక రంజిత్‌కుమార్‌దొర, చేగొండపల్లి**
- **సమాధానం:** వ్యాధుల నివారణకు ఏడు మండలాల్లోని వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం. పాముకాటు మందులు అందుబాటులో ఉంచాం.

ఈనాడు మీతోడు

- బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేరే రోగులకు ఆరోగ్యశ్రీ నమోదు చేశాక ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఒకసారి నమోదు చేశాక తిరిగి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించేందుకు కుదరదు అని అక్కడ తిరస్కరిస్తున్నారు. **- ఉద్దండం ఏసుబాబు, పులిరాముడుగూడెం**
- ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌కు చెప్పి సమస్య పరిష్కరిస్తాం.

- రెడ్డిగణపవరంలో దోమలు విజృంభిస్తున్నాయి. బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు భోజన సదుపాయం సక్రమంగా అమలయ్యేలా చూడాలి. **- అందుగుల ఫ్రాన్సిస్, రెడ్డిగణపవరం**
- సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా.

- పులిరాముడుగూడెంలో దోమల కారణంగా వ్యాధులు పెరిగిపోతున్నాయి. పీహెచ్‌సీలో మలేరియా నివారణ ఇంజక్షన్ల కొరత ఉంది. **- నాయక యోహాన్, పులిరాముడుగూడెం**
- మలేరియా నివారణకు అవసరమయ్యే ఇంజక్షన్లు ఐటీడీఏ ద్వారా కొనుగోలు చేశాం. పీహెచ్‌సీలకు పంపిణీ చేస్తాం. దోమల నివారణకు పంచాయతీ సిబ్బందితో ఫాగింగ్ చేయిస్తా.

- చేగొండపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండి వ్యాధులు ప్రబలుతున్నాయి. **-తెల్లవరం, మాధవరం గ్రామాల స్థానికులు**
- వెంటనే వైద్య శిబిరం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా.

- ఇటీవల మోకాళ్లకు దెబ్బలు తగిలి బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తే ఒంటి గంట లోపే రావాలని చెప్పారు. 24 గంటలూ వైద్యం అందేలా చూడాలి. **- ఒక మహిళ**
- 24 గంటలూ వైద్య సేవలు అందేలా చూస్తా.

- టి.గంగన్నగూడెం పంచాయతీలోని అన్ని గ్రామాల్లోనూ దోమల నిర్మూలనకు మలాథియన్ మందు పిచికారీ చేయించాలి. **- కొమరం వెంకటేశ్వరరావు, టి.గంగన్నగూడెం**
- మలేరియా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు గుర్తిస్తే అన్ని గ్రామాల్లో పిచికారీ చేయిస్తాం.

- వేలేరుపాడు పీహెచ్‌సీలో మరుగుదొడ్ల సదుపాయం లేక సిబ్బంది, రోగులు అవస్థలు పడుతున్నారు. **-క్రాంతికుమార్, వేలేరుపాడు**
- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా.

- వేలేరుపాడు పీహెచ్‌సీలో సమయపాలన లోపిస్తుంది. **-రవీంద్ర, రుద్రంకోట**
- సిబ్బందికి అవసరమైన ఆదేశాలిస్తా.

ఇది గ్రామ సచివాలయమేనా?

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఏ ప్రభుత్వ కార్యాలయమైనా దానిపై ఉన్న బోర్డు చూసి ఇది పలానా కార్యాలయం అని గుర్తుపడతాం. ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం గ్రామ సచివాలయాన్ని చూస్తే గుర్తించడం కష్టం. ఈ గ్రామ సచివాలయానికి గత ప్రభుత్వంలో వేసిన వైకాపా రంగులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మార్చివేశారు. అయితే అందరికీ తెలిసేలా గ్రామ సచివాలయం అని పేరు మాత్రం రాయలేదు. కొత్తగా అక్కడకు వెళ్లిన వారు ఆ సచివాలయ భవనాన్ని చూసి అయోమయానికి గురవుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నాగ దేవి మాట్లాడుతూ సచివాలయంపై బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

బోర్డు లేని తిరుమలంపాలెం గ్రామ సచివాలయం

బీఎల్ఓలకు శిక్షణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెంలోని బూత్ స్థాయి అధికారులకు శుక్రవారం స్థానిక పురపాలక కార్యాలయంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. ఓట్ల నమోదు, తొలగింపు తదితరాలకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. తహసీల్దారు స్లీవజోజి, కమిషనర్ కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు కంట్రోల్ రూం ఏర్పాటు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : భారీ వర్షాలు, గోదావరి వరదల నేపథ్యంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయాల పునరుద్ధరణకు జంగారెడ్డిగూడెం విద్యుత్తు డివిజన్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. కంట్రోల్ రూం ఫోన్ నంబరు 94910 30712కు ఫోన్ చేయాలని సూచించారు.

వరద పెరుగుతోంది.. అప్రమత్తంగా ఉండండి

ముంపు గ్రామాల్లో అధికారుల పర్యటన

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరికి వరద పోటెత్తుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. శుక్రవారం నాడు ఐటీడీఏ పీవో రాములు నాయక్ కుక్కునూరు మండలంలోని పలు లోతట్టు గ్రామాల్లో పర్యటించి వరద పరిస్థితిని సమీక్షించారు. ప్రధానంగా తక్కువస్థాయి వరదలకు మునిగిపోయే గ్రామాలను గుర్తించి, ఆ గ్రామాలను ఖాళీ చేయించే ప్రక్రియ చేపట్టారు. కుక్కునూరు మండలంలో గొమ్ముగూడెం ఆ జాబితాలో ఉండటంతో అధికారులు ఆ గ్రామస్థులతో సమావేశమై తక్షణమే గ్రామాన్ని ఖాళీ చేయాలని సూచించారు. శనివారం ఉదయానికి ఇళ్లు ఖాళీచేసి పునరావాస కేంద్రానికి తరలుతామని గ్రామస్థులు అధికారులకు తెలియజేశారు.

గొమ్ముగూడెం గ్రామస్థులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రాములు నాయక్, పక్కన తహసీల్దార్ రమేష్‌బాబు

గ్రామాన్ని ఖాళీచేసి వెళ్తున్న స్థానికులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. పోలవరం, న్యూస్‌టుడే: గోదావరిలో వరద ఉద్ధృతంగా పెరుగుతున్నందున నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. రేవుల్లో ఎక్కడ పడితే అక్కడ దిగి ప్రాణాలపైకి తెచ్చుకోవద్దని, పడవలపై ప్రయాణం చేయవద్దని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అనుమతి లేకుండా గోదావరిలో పడవలు నడిపితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కర్మాగారం కాలుష్యంపై పీసీబీ అధికారుల దృష్టి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఓ కర్మాగారం నుంచి వెలువడుతున్న వాయు కాలుష్యం, బ్రాయిలర్ బూడిద తదితరాలను పరిశీలించేందుకు ఈ నెల 7న పీసీబీ అధికారులు నమూనాలు సేకరించారు. శ్రీనివాసపురం గ్రామస్థులు కొందరు ఈ సమస్యను పీసీబీ ఈఈ కె.వి.రావుకు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశాల మేరకు కాలుష్య నియంత్రణ మండలి ఎనలిస్ట్ తేజస్విని నీటి నమూనాలు సేకరించారు. ఇందుకు సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు

జెండా వందనం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జెండా వందనం నిర్వహించారు. యూనియన్ రీజియన్ సహాయ కార్యదర్శి రంగనాయకులు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్ఎస్‌రావు, రాంబాబు, ప్రవీణ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పొట్టిపాడు (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు వద్ద చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రంకోటకు చెందిన సావలి శివప్రసాద్(36).. జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేస్తుంటాడు. విజయవాడ వైపు నుంచి ఏలూరుకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న శివప్రసాద్‌ను పొట్టిపాడు వద్ద వెనుక నుంచి వచ్చిన వ్యాను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పునాదులతో సరి.. పొరుగు పంచనే మరి..

చింతలపూడి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వంలో రూ.లక్షల వ్యయంతో పాతచింతలపూడిలో అట్టహాసంగా ప్రారంభించిన విలేజ్ క్లినిక్ భవనం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పునాది వరకు నిర్మించి వదిలేయడంతో ఊరి మధ్యలో దిష్టిబొమ్మలా మారింది. ప్రస్తుతం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి అడవిలా మారింది. విలేజ్ క్లినిక్ భవనం కోసం ఇప్పటికే రూ.5 లక్షలకు పైగా వ్యయం చేశారు. ఈ భవనం పూర్తి కాకపోవడంతో ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు సచివాలయంలో ఒక మూలన కూర్చుని విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. సచివాలయం కూడా పూర్తి కాకపోవడంతో గ్రామంలో ఉన్న పాత భవనంలో సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. విలేజ్ క్లినిక్ భవన నిర్మాణం పూర్తి చేస్తే స్థానికంగా వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని గ్రామస్థులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

పాతచింతలపూడిలో ఇలా..

శ్లాబ్ వేసి వదిలేశారు..

శివాపురంలో అసంపూర్తిగా మహిళా సమాఖ్య భవనం

చింతలపూడి, న్యూస్‌టుడే: శివాపురం గ్రామంలో పదేళ్ల కిందట నిర్మాణం ప్రారంభించిన మహిళా సమాఖ్య భవనాన్ని పట్టించుకునే నాథుడే లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. డ్వాక్రా మహిళలు సమావేశాలు, ఇతర కార్యకలాపాలు చేపట్టేందుకు ఈ భవన నిర్మాణాన్ని గత పాలకులు ప్రారంభించారు. శ్లాబ్ వరకు పనులు పూర్తయినా చుట్టూ గోడలు నిర్మించకుండా వదిలేయడంతో ఇది మందుబాబులకు అడ్డాగా మారింది. గ్రామంలోని డ్వాక్రా మహిళలు ఎవరో ఒకరి ఇంటి వద్ద సమావేశాలు ఏర్పాటు చేసుకోవాల్సి వస్తోంది. ఈ భవనం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా మారింది. ఈ భవనాన్ని పూర్తి చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని మహిళలు చెబుతున్నారు.

నాగులగూడెంలో పంచాయతీ కార్యాలయం వీధి ప్రారంభంలో పగిలిన సిమెంటు తూర

రహదారిపైనే మురుగు !

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెం గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి పంచాయతీ కార్యాలయానికి వెళ్లే రోడ్డు ప్రారంభంలో ఉన్న మురుగు కాలువపైగా రాకపోకలకు గతంలో సిమెంటు తూర ఏర్పాటు చేశారు. అయితే రెండు నెలల కిందట తూరపగిలి మురుగు రోడ్డుపైకి ప్రవహిస్తోంది. దీంతో ఇటుగా రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

కారంచేడు ఘటనకు 40 ఏళ్లు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: కారంచేడులో దళితులపై అగ్రవర్ణాలు దాడులు జరిపిన ఘటనకు నేటికి 40 ఏళ్లు అవుతోందని న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు కె.వి.రమణ అన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక బోసుబొమ్మ కూడలిలో శుక్రవారం నిరసనలు తెలిపారు.

బోసుబొమ్మ కూడలిలో నినాదాలు చేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

తాగునీటికి ఇక్కట్లు.. మునుగుతున్న వీధులు

పోలవరం, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ గూటాలలో 1986లో వేసిన పైపులైన్ ఎక్కడికక్కడ పాడై నీళ్ల కోసం గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వార్డులకు నీరు సక్రమంగా రావడం లేదని గగ్గోలు పెడుతున్నారు. పంచాయతీ కార్యాలయ ఆవరణ లోనే రక్షిత మంచినీటి పథకం నిర్మించారు. ట్యాంకు కూడా శిథిల స్థితికి చేరింది. కాంక్రీట్ స్తంభాల్లోని ఇనుప ఊచలు బయట పడుతున్నాయి. గతంలో గూటాల-1, గూటాల-2 వరకు ఈ ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేసేవారు. గూటాల-2గా మార్చడంతో అక్కడికి నీటి సరఫరా నిలిచిపోయింది. గూటాల-1లోని మహాలక్ష్మిదేవిపేట వాసులు మూడేళ్లుగా నీటి కోసం రోడ్డు కెక్కి ఆందోళన చేస్తున్నారు. కోండ్రువీధిలో రక్షిత మంచినీటి పథకం శుభ్రం చేసి సంవత్సరాలు గడిచిపోతుందని, పైకి ఎక్కడానికి లేకుండా రెయిలింగ్ దెబ్బతిందని చెబుతున్నారు. డ్రెయిన్లు సక్రమంగా లేక ఏ మాత్రం వర్షం కురిసినా నర్రావారివీధి, తోటవారి వీధుల్లో రోడ్లు మునిగిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. రోజుల తరబడి వర్షపునీటితో పాటు మురుగునీరు నిలిచిపోయి అందులోంచే రాకపోకలు సాగించడంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏటా కచ్చ డ్రెయిన్లు తీయించి ఉపయోగం కనిపించడం లేదని పక్కా డ్రెయిన్లు నిర్మించాలని కోరుతున్నారు. ఈ పరిస్థితిపై పంచాయతీ కార్యదర్శి టి.విజయకుమారిని సంప్రదించగా గ్రామస్థులు చెప్పిన విధంగా పైపులైన్ మార్చాల్సి ఉందని, అయితే పంచాయతీకి నిధుల లభ్యత లేదన్నారు. ప్రస్తుతం మహాలక్ష్మిదేవిపేటకు పైపులైన్ ఏర్పాటు జరుగుతుందని రెండు మూడు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. వీధుల్లో ఆక్రమణలు పక్కా డ్రెయిన్ల నిర్మాణానికి అవరోధంగా మారాయని చెప్పారు.

గూటాల పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ట్యాంకు

బయట పడుతున్న స్తంభాల ఊచలు

చెరువుల్లో గుర్రపుడెక్క తొలగించండి

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట పంచాయతీ సర్వసభ్య సమావేశం శుక్రవారం కార్యాలయంలో సర్పంచి అనూష అధ్యక్షతన నిర్వహించారు. ప్రధానంగా పంచాయతీ పరిధిలో పలు చెరువులలో గుర్రపుడెక్క పెరిగిందని తొలగింపు చర్యలు చేపట్టాలని 6వార్డు సభ్యులు జి.భాస్కరరావు సూచించారు. చేపల చెరువుల లీజుదారుల నుంచి పాట సొమ్ములు అధికారులు వసూలు చేయాలని సూచించారు. పంచాయతీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సర్పంచి అనూష అధికారులను ఆదేశించారు. ఉపసర్పంచి రంగబాబు సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ సమావేశంలో పాల్గొన్న సర్పంచి, అధికారులు

ఆక్రమణలతో రాకపోకలకు ఇబ్బందులు

ఆర్అండ్‌బీ రోడ్డుపైనే దుకాణాలు

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడు ప్రధాన కూడళ్లలో రోజురోజుకూ రహదారి ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. గత కొన్నేళ్లుగా ప్రధాన రహదారికి ఇరువైపులా అడ్డూ అదుపూ లేకుండా దుకాణాలు ఏర్పాటు చేయడంతో వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో ఆక్రమణదారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

పోటాపోటీగా.. మండల కేంద్రంలోని వినాయకుడి గుడి నుంచి అంబేడ్కర్ కూడలి వరకు సుమారు కి.మీ. పరిధిలో పోటాపోటీగా పలువురు వ్యాపారులు ఆర్అండ్‌బీ రహదారికి ఇరువైపులా డ్రెయిన్లు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేశారు. పూరి గుడిసెలు, రేకుల షెడ్లు, శాశ్వత భవనాలు నిర్మించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రహదారి పక్కన ఏర్పాటు చేసిన కూరగాయలు, మాంసం, ఇతర చిల్లర దుకాణాల్లో మిగిలిపోయిన వ్యర్థాలను రోడ్డు పక్కనే పడేస్తుండటంతో భరించలేని వాసన వస్తోంది. శుక్రవారం వారపు సంత రోజు వాహనాల రద్దీ మరింత ఎక్కువగా ఉంటుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మరుతోంది. ఈ పరిస్థితిపై జంగారెడ్డిగూడెం ఆర్అండ్‌బీ డీఈఈ హరికృష్ణ మాట్లాడుతూ.. ప్రధాన రహదారిని ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసిన వ్యాపారులకు వెంటనే తాఖీదులు జారీ చేయడంతో పాటు త్వరలోనే తొలగిస్తామని చెప్పారు.

అంబేడ్కర్ కూడలిలో వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా ఆక్రమణలు

వినాయకుడి గుడి సమీపంలో దారికి ఇరువైపులా..

పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి: జడ్పీ సీఈవో

కామవరపుకోట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని జడ్పీ సీఈవో శ్రీహరి తెలిపారు. శుక్రవారం కామవరపుకోటలో చెత్త సేకరణ పనులు పరిశీలించారు. గతంలో 1, 2 సచివాలయాల పరిధిలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందంటూ ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు డీపీవో అనురాధ తనిఖీలు నిర్వహించి అధికారులను హెచ్చరించారు. పంచాయతీ కార్యనిర్వహణాధికారికి షోకాజ్ నోటీసు కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలో సీఈవో సచివాలయం - 2 పరిధిలో పరిశీలనలు చేశారు. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేయాలన్నారు. అందుకు అవసరమైన రిక్షాలు కొనుగోలు చేయాలని సూచించారు. సర్పంచి అనూష ఎంపీడీవో సరళకుమారి, ఉద్యోగులు పాల్గొన్నారు.

పనులు తనిఖీ చేస్తున్న శ్రీహరి

తపాలా కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

లింగపాలెం, న్యూస్‌టుడే: ధర్మాజీగూడెంలో తపాలా కార్యాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఏలూరు సూపరింటెండెంట్ శ్రీకర్ బాబు శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తపాలా కార్యాలయ భవన నిర్మాణానికి రూ.45 లక్షలు కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 640 భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు కాగా ఏలూరు జిల్లాలో ధర్మాజీగూడెంలో భవనానికి నిధులు మంజూరైనట్లు చెప్పారు. త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని, ఆరు నెలల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు.

గ్రామాల వైపు గోదావరి పరుగు

సురక్షిత ప్రాంతాలకు ప్రజలు

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరి వరద ఉద్ధృతి గట్లు దాటి పొలాలను ముంచేసింది. తీర ప్రాంత వాసులు బతుకుజీవుడా అంటూ గ్రామాలను వదిలి ఎత్తయిన ప్రదేశాలకు వెళ్లిపోతున్నారు. శుక్రవారం సాయంత్రం వరకూ వేగంగా పెరిగిన వరద, తర్వాత నుంచి నెమ్మదించింది. ఈ నెల 8 నుంచి నదిలో ప్రవాహం పెరిగింది. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు 19.08 అడుగులు ఉన్న వరద, 9వ తేదీన కూడా అదే రీతిన నిలకడగా కొనసాగింది. మళ్లీ 10వ తేదీ నుంచి పెరగటం ప్రారంభమైంది. ఆ రోజు సాయంత్రం 6గంటలకు 25.07 అడుగులకు చేరింది. ఆ రాత్రి మరింత పెరిగి 11వ తేదీ శుక్రవారం ఉదయం 8గంటలకు 34 అడుగులకు చేరింది. అంటే ఆ ఒక్క రాత్రి 8 అడుగులు మేర నదీప్రవాహం పెరిగింది. దీంతో తీరప్రాంతం వణికిపోయింది. అధికారులు ముందుగా లోతట్టు గ్రామాలను ఖాళీ చేయించే ప్రక్రియ చేపట్టారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తమై నలుగురు జిల్లా అధికారులను కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు ప్రత్యేకాధికారులుగా నియమించింది. వారితోపాటు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పునరావాసంపై పర్యవేక్షించారు.

కుక్కునూరు-వేలేరుపాడు మార్గంలో గుండేటివాగు వద్ద రోడ్డుపైకి చేరిన వరద

రాకపోకలను నిషేధిస్తూ పోలీసులు రహదారిపై అడ్డంగా వేసిన కంచె

నిర్వాసితులకు దారి కష్టాలు

తాడువాయి (జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులకు జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం పునరావాస కాలనీలో దారి 'కష్టాలు' తప్పడం లేదు. కాలనీకి వెళ్లే మార్గం రాళ్లు లేచిపోయి, భారీ గోతులతో అధ్వానంగా మారింది. కాలనీలో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో వాడకం నీరు కాలనీ వద్ద గల ప్రధాన రహదారిపై ప్రవహించి కోతకు గురవుతోంది. ఈ నీటితో పాటు ఎగువ ప్రాంతాల్లోని వర్షపునీరు కలిసి గోతుల్లో నిలిచిపోయి మడుగులా మారుతోందని నిర్వాసితులు వాపోతున్నారు. గతంలో ఇలానే కోతకు గురవడంతో ఏర్పడ్డ భారీ గోతులను స్థానిక ఓ నిర్వాసితుడు సొంతంగా మట్టి తోలించి రోడ్డును సరిచేశారు. అధికారులు, నాయకులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, తమ దారికష్టాలు తీర్చాలని నిర్వాసితులు కోరుతున్నారు.

చల్లవారిగూడెం పునరావాసకాలనీలోని ప్రధాన మార్గం ఇలా..

పాత విధానం సరికాదు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: డిగ్రీలో డ్యూయల్ మేజర్ విధానం కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ.. తొలుత డ్యూయల్ డిగ్రీ విధానం అమలు చేస్తున్నట్లు ఉత్తర్వులిచ్చి, తర్వాత సింగిల్ మేజర్ విధానాన్ని కొనసాగిస్తామనడం సరికాదన్నారు.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

పెద్ద చెరువు మట్టికి మళ్లీ ట్రాక్టర్లు వస్తున్నాయ్..

ఎంఎన్‌కే రహదారి నుంచి నూజివీడులోకి వస్తున్న మట్టి ట్రాక్టరు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పొక్లెయిన్, ట్రాక్టర్ల యజమానుల అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. అర్ధ రాత్రి.. అపరాత్రి అన్న తేడా లేకుండా అక్రమ మార్గాన ఆదాయార్జన చేస్తున్నారు. పెద్ద చెరువు మట్టిని మూడు రోజులుగా మూడు పొక్లెయిన్లు, 20 నుంచి నుంచి 25 ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకుని చకచకా తరలిం చేస్తున్నారు. సాయంత్రం నుంచి ఈ దందా ప్రారంభం అవడంతో అధికారులు ఎవ్వరూ ఈ వైపు కన్నెత్తి చూడటంలేదు. పోతురెడ్డిపల్లి రహదారిలోని ఓ స్థలం మెరక చేసేందుకు, పట్టణంలోని పలువురు భవనాల నిర్మాణానికి ఈ మట్టిని తరలించుకు పోయారు. సబ్ కలెక్టరు స్థానికంగా ఉన్నప్పటికి చర్యలు లేవనే చెప్పాలి.

వ్యాపారుల బరితెగింపు.. ఇరిగేషన్ డీఈ అర్జునరావు, ఏఈ సలీంలు సంఘటన స్థలానికి వెళ్లి మట్టి రవాణాను నిలిపేశారు. కొద్దిసేపటికే మళ్లీ మట్టి రవాణా యథాతథంగా జరిగింది. అధికారులు మట్టి తరలించే ట్రాక్టర్లు, పొక్లెయిన్లకు కనీసం ఫొటోలు తీసి జరిమానా విధించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పెద్ద చెరువు సాగు నీటి సంఘం కనుసన్నల్లోనే ఈ తరలింపు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మండలంలోని దిగవల్లిలో సొబ్బన్న చెరువు మట్టి తరలింపు సైతం యథేచ్ఛగా సాగుతోంది. మట్టి తరలింపునకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, అక్రమ తరలింపును తక్షణమే నిలిపివేసేందుకు చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ సలీమ్ స్పష్టం చేశారు.

'సుఖీభవ' అందకపోతే 13లోగా నమోదు చేయండి

చాట్రాయి, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ నగదు రాని రైతులు వెంటనే తమ వివరాలను పూర్తి స్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో అందించి నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి బండారు శివ శంకర్ కోరారు. చాట్రాయిలో శుక్రవారం ఆయన సుఖీభవ పథకం అమలు తీరుపై రైతులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. భూమి ఉన్న ప్రతి రైతుకు పథకాన్ని వర్తించేలా చేశామన్నారు. ఇంకా సాంకేతిక కారణాలతో రాకుంటే ఈ నెల 13 లోగా నమోదు చేసుకోవాలన్నారు. ఖరీఫ్‌లో సాగు చేస్తున్న తమ పంటలకు రైతులు బీమా చేసుకోవాలని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులను ఆదుకునేలా బీమా రూపొందించినట్లు ఆయన తెలిపారు. వరి పైరుకు ఎకరాకు రూ.840, మినుముకు ఎకరాకు రూ.300 చెల్లించాలని తెలిపారు. వరికి ఆగస్టు 15, మినుముకు జులై 30 చివరి తేదీలని ఆయన తెలిపారు.

మూడేళ్లైనా ముగింపు లేదు

మురుగు, గుంతలతో ప్రజల అవస్థలు

మండవల్లి, న్యూస్‌టుడే: పామర్రు నుంచి దిగమర్రు వరకు ఉన్న జాతీయ రహదారి 165 విస్తరణ పనులు ఏళ్లుగా సాగుతున్నాయి. అసంపూర్తిగా, అర్ధ రహితంగా నిర్వహిస్తున్న పనులతో పాటు అధికారుల పర్యవేక్షణ లోపంతో మండవల్లి మండల కేంద్రంవాసులు, వాహనదారులు, వ్యాపారస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు చేయాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. అరకొర పనులతో నిత్యం ఎంతో మంది ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రస్తుతం పనులు పూర్తిగా నిలిచిపోవడంతో రోడ్డు ఎప్పుడు పూర్తవుతుందోనని ఎదురుచూస్తున్నారు.

అసంపూర్తి రోడ్డుతో.. మండవల్లి మండల కేంద్రంలో మూడు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం సగంలో నిచిలిపోయింది. స్టేషన్ రోడ్డు నుంచి ఒక వరుస రోడ్డును వేసి 6 నెలలు గడిచిపోయింది. రెండోవైపు ఎప్పుడు నిర్మిస్తారో తెలియడం లేదు. మరోపక్క మండవల్లి ఉన్నత పాఠశాల వద్ద మంచినీటి కాలువపై వంతెన నిర్మించాల్సి ఉంది. మంచాల వీధి, సినిమా హాలు సెంటర్ వద్ద ఇంకా డ్రెయినేజీ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది.

మంచాల కాలనీ వద్ద అస్తవ్యస్తంగా డ్రెయినేజీ

కొనసాగుతూనే.. కాంట్రాక్టర్ల అలసత్వం వల్ల మూడేళ్లుగా పనులు సాగుతూనే ఉన్నాయి. ఎక్కడపడితే అక్కడ తవ్వేసి వదిలేస్తుండటంతో వ్యాపారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో పెద్దఎత్తున దుమ్ము ధూళి దుకాణాల్లోకి వచ్చి చేరుతోంది. వర్షం పడితే రోడ్డు మొత్తం గుంతలు పడి వాహనాలు వెళ్లేందుకు వీల్లేకుండా ఉంది. ఎండ కాస్తే రోడ్డుపై పెద్దఎత్తున ఎగసిపడుతున్న దుమ్ముతో అవస్థలు తప్పడం లేదు. కళ్లలో పడటంతో పాటు శ్వాస తీసుకోవడానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఎన్‌హెచ్ అధికారులను వివరణ కోరగా ఇటీవల వర్షాల కారణంగా కొంత పనులు నిలిపివేసినట్లు తెలిపారు. గుత్తేదారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు.

అమ్మవారికి సారె తీసుకువస్తున్న మహిళలు

పెద్దింట్లమ్మకు ఆషాఢ సారె సమర్పణ

కైకలూరు, న్యూస్‌టుడే: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం కొల్లేటికోటలో కొలువుదీరిన పెద్దింట్లమ్మ అమ్మవారికి మహిళా భక్తులు ఆషాఢ సారెను అందించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రధాన అర్చకుడు పేపేటి పరమేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం భక్తులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. పలు రకాల తీపి పదార్థాలతో పాటు పసుపు,కుంకుమ, పట్టు వస్త్రాలు, పరిమళ పుష్పాలను సమర్పించారు. అమ్మవారికి సారె సమర్పించేందుకు కొల్లేటిలంక గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాలను నుంచి భారీగా మహిళలు తరలివచ్చారు. ★ కైకలూరు శ్యామలాంబ అమ్మవారి క్షేత్ర సముదాయంలోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామివారికి కైకలూరు వెలమపేట కాలనీ మహిళలు ఆషాఢ సారెను సమర్పించి అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

శాకంబరిగా బాలాత్రిపుర సుందరీదేవి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి సమీపంలోని బాలా త్రిపుర సుందరీ సమేత ముక్తేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు శుక్రవారం శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆమ్మవారిని పండ్లు, కూరగాయలు, ఆకు కూరలతో అలంకరించారు. కుంకుమార్చన, శ్రీచక్రాభిషేకం, లలితా సహస్ర నామార్చన, ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు :80085 74698	కైకలూరు :73060 88555
ముసునూరు :93983 81268	కలిదిండి :90594 84862

కైకలూరు, న్యూస్‌టుడే: ? కైకలూరు ఎస్టీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్లపై డ్రెయినేజీ మురుగు నీరు ప్రవహిస్తోంది. దీంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. - కృష్ణ, కైకలూరు

✔ చర్యలు చేపడతాం. - వై.ప్రసాద్, పంచాయతీ ఈవో

కలిదిండి, న్యూస్‌టుడే: ? గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితంగా ఉంటుంది. తగ దానికి పరిష్కరించాలి. - రామారావు, సానారుద్రవరం

✔ జలవనరుల చెరువును అభివృద్ధి చేశాం. లోతూ తవ్వి మట్టు బాగు చేయించి నీరు పెట్టాం. శుద్ధ జలం సరఫరా చేసే విధంగా మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. - రాఘవేంద్రరావు, పంచాయతీ కార్యదర్శి

దోమల నివారణతోనే వ్యాధులకు దూరం

చాట్రాయి, న్యూస్‌టుడే: దోమలను నివారించడం ద్వారానే వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులను అరికట్టడం సాధ్యమవుతుందని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. చాట్రాయిలో మురుగు కాలువల్లో దోమల లార్వాను నివారించే ఎబేట్ మందు పిచికారీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ దోమల వ్యాప్తికి అనువైన ప్రాంతాలను తొలుత గుర్తించి అక్కడ మందును పిచికారీ చేయాలని సూచించారు. గృహాల పరిసరాల్లో వృథా నీటిని తొలగించేలా గృహస్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వీటిని నివారిస్తే జ్వరాల వ్యాప్తిని అరకట్టవచ్చని తెలిపారు. కార్యదర్శులు జి.నాగరాజు, నాగేశ్వరరావు, పీహెచ్ఎన్ నాగమణి, హె.ఎస్. ప్రభాకరరావు, సూపర్‌వైజర్ దార్ల సురేశ్, ఆరోగ్య కార్యకర్తలు కీర్తి, రమాదేవి పాల్గొన్నారు.

సుపరిపాలనతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

చాట్రాయి, న్యూస్‌టుడే: సుపరిపాలనతో గ్రామీణ ప్రాంతాల్లో మరింత మెరుగైన రీతిలో అభివృద్ధి సాధించేందుకు సువర్ణ అవకాశమని జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్య దర్శి మోరంపూడి శ్రీనివాసరావు తెలిపారు. చనుబండలో శుక్రవారం సుపరిపాలన కార్యక్రమంలో ఆయన ఇంటింటా పర్యటిస్తూ ప్రజలతో కూటమి పాలనలో చేస్తున్న అభివృద్ధిని వివరించారు.

చనుబండలో కరపత్రం అందజేస్తున్న శ్రీనివాసరావు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెదేపా నాయకులు తెలిపారు. పిన్నమరెడ్డిపల్లిలో శుక్రవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు.

కొరుకొల్లు(కలిదిండి), న్యూస్‌టుడే: వైకాపా ఏలుబడిలో జరిగిన విధ్వంసం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందని, కూటమి ప్రభుత్వం ఆ గాయాలకు మందు వేస్తూ పాలనను గాడిలో పెడుతోందని మాజీ ఎంపీటీ పెదపాల రామారావు పేర్కొన్నారు. కోరుకొల్లు శివారు బొబ్బులిగూడెంలో శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు.

మండవల్లి, న్యూస్‌టుడే: తెదేపా నాయకుడు గురుజల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండవల్లి మండలం పుట్లచెరువులో శుక్రవారం సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

మా మంచి మాస్టారు..!

కలిదిండి, న్యూస్‌టుడే: గుర్వాయిపాలెంకి చెందిన యర్రజోయిన వెంకటేశ్వరరావు మాస్టారు పిల్లలంటే ఎనలేని ప్రీతి. వాళ్లతోనే ప్రతి గడియ గడపాలని ఆశ పడుతుంటారు. ఆ కాంక్షతోనే ఉద్యోగ విరమణ తరవాత కూడా విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. కలిదిండి శివారు ఇందిరా కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న వెంకటేశ్వరరావు ఈ ఏడాది జూన్ నుంచి ఆ బడిలో పాఠాలు చెబుతున్నారు. శుక్రవారం వెంకటేశ్వరరావు మాస్టారును సన్మానించారు. మాస్టారు మాట్లాడుతూ పిల్లల సంఖ్యకు తగ్గట్టుగా ఉపాధ్యాయుల సంఖ్య లేకపోవడంవల్ల వాళ్లు చదువులో వెనుకబడకూడదని పాఠాలు చెబుతున్నట్లు తెలిపారు. ఇది సేవ కాదని, సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

వెంకటేశ్వరరావును సన్మానించిన విద్యార్థులు, తల్లిదండ్రులు

మెరుగైన వైద్యానికి రూ.3.50 లక్షలు అందజేత

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: అత్యవసర సమయంలో పేదల వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పాటు అందిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నూజివీడు, ఆగిరిపల్లి మండలాలకు చెందిన ఐదుగురికి ఒక గంటలోనే ఎల్వోసీలను అందించి ఆయా కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా కల్పించారు. నూజివీడు మండలంలోని తూర్పు దిగవల్లికి చెందిన బి.నాగరాజుకు రూ.లక్ష ఎల్వోసీ, ఆగిరిపల్లి మండలంలోని సింహాద్రి అప్పారావుపేటకు చెందిన ఎం.మహాలక్ష్మికి రూ.2.50 లక్షలు తక్షణమే అందించారు. పాత రావిచర్లలో ఆనారోగ్యంతో కొద్ది రోజుల నుంచి ఇంటి వద్ద ఉంటున్న మణికంఠ రాజేశ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

నాగరాజుకు ఎల్వోసీ అందిస్తున్న మంత్రి పార్థసారథి

మంత్రిని కలిసిన సీఆర్టీలు.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యాశాఖలో పని చేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు మంత్రి కొలుసు పార్థసారథిని కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. 2011లో రోస్టర్ కం మెరిట్ విధానంలో ఎంపికైనట్లు తెలిపారు. 13 సంవత్సరాలు విద్యావ్యవస్థలో క్రియాశీలకంగా పనిచేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌కు సమానమైన క్వాలిఫికేషన్ ఉన్నప్పటికి కేవలం రూ.23,500 జీతంతో పని చేస్తూ ఎన్నో అవస్థలు పడుతున్నామన్నారు. వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందించారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని వినతి.. ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు సండ్రపు వాగు వద్ద గత ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని మాజీ సర్పంచి రేగుల గోపాలకృష్ణ శుక్రవారం నూజివీడులో మంత్రి పార్థసారథిని కలిసి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వ హయాంలో గోపాలకృష్ణ తన ఏడు ఎకరాల భూమిని రూ.1.30 కోట్లకు ప్రభుత్వానికి ఇచ్చినట్లు వివరించారు. ఊరికి దూరంగా ఉండటంతో పాటు మౌలిక వసతులు లేకపోవటంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి నిరాకరించారన్నారు. తాము ప్రభుత్వం నుంచి తీసుకున్న నగదును తిరిగి చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రికి వివరించారు.

యువకుడి అదృశ్యం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తూరు తండాకు చెందిన బాణావతు శ్రీకాంత్(27) తప్పిపోయినట్లు తండ్రి బాణావతు శంకర్ పట్టణ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పట్టణంలోని కొడిమెల కొండయ్య సత్రంలోని కాంప్లెక్స్‌లో వెల్డింగ్ షాపు నిర్వహించే వాడన్నారు. ఆరు నెలల క్రితం షాపునకు వెళ్తున్నానని చెప్పి తిరిగి రాలేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్య శ్రీనివాస్ తెలిపారు.

సారా అమ్మకాలపై దాడి

చాట్రాయి, న్యూస్‌టుడే: టి.గుడిపాడులో నాటు సారా అమ్మకాలపై శుక్రవారం దాడి చేసి.. ఒకరిపై కేసు నమోదు చేసినట్లు నూజివీడు ఎక్సైజ్ సీఐ మస్తానయ్య తెలిపారు. గ్రామానికి చెందిన పామర్తి సాంబశివరావు అమ్ముతున్నట్లు సమాచారంతో దాడి చేయగా పరారైనట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. దాడిలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

మీడియేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు లక్ష్మి, శివకిరణ్

మధ్యవర్తిత్వంతో వివాదాల పరిష్కారం

కైకలూరు, న్యూస్‌టుడే: వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఎంతో ఉపయోగకరమని కైకలూరు సివిల్ కోర్టు సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు వీవీఎన్‌వీ లక్ష్మి, ఎం.శివకిరణ్ అన్నారు. దేశం కోసం మధ్యవర్తిత్వం వారోత్సవాల్లో భాగంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సివిల్ కోర్టులో శుక్రవారం మీడియేషన్ ప్రత్యేక కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసేందుకు మధ్యవర్తిత్వం ఎంతో ఉపయోగపడుతుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోర్టులో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో శిక్షణ పొందిన న్యాయవాదులు సత్యనారాయణ, శివప్రసాద్, కోటయ్య కక్షిదారులకు సలహాలు అందిస్తూ మధ్యవర్తులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఐఐఐటీలో విద్యుత్తు మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు ఈఈ ఎ.సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రి ఏరియా, గొడుగువారిగూడెం, గాంధీనగర్, కుమ్మరిపేట, స్టేషన్‌తోట, ఢండం గార్డెన్స్, అజరయ్యపేటలో విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు.

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు, దానగూడెం, వైఎస్సార్ కాలనీ, కరకట్ట, ఆటపాక, జాన్‌పేట గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు నిలిపి వేస్తున్నట్లు విద్యుత్తు ఈఈ జీబీ శ్రీనివాస్ ప్రకటించారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని సూచించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలో చిగురుకోట 33 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని శనివారం విద్యుత్తు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్తు శాఖ డీఈ శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు వివరించారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	తమ్ముడు
సత్యనారాయణ మినీ	ఓ భామ అయ్యో రామ
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	సూపర్ మ్యాన్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	ది 100
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	కన్నప్ప
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తమ్ముడు
కైకలూరు: విజయలక్ష్మి జీ3	తమ్ముడు
మాగంటి సినిమాస్	మార్గన్
శ్రీవెంకటరమణ సినిమాస్	జురాసిక్ వరల్డ్ రీబర్త్
ముదినేపల్లి: పూర్ణిమ	తమ్ముడు

ఉమ్మడి ట్యాంకుతో మూకుమ్మడి కష్టాలు!

వేర్వేరు మంచినీటి చెరువులు ఉండీ తాగునీటికి ఇక్కట్లు

భాస్కరరావుపేట, మూలలంక (కలిదిండి), న్యూస్‌టుడే : ఉప్పుటేరు తీరాన ఉన్న భాస్కరరావుపేట, మూలలంక గ్రామాలకు గతంలో ఉమ్మడిగా ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఒకే చెరువు, ఒకటే ఓవర్ హెడ్ ట్యాంకు ఉండేవి. ప్రజల చొరవ, దాతల సహకారంతో ఒక్కో గ్రామానికి పది ఎకరాలు చొప్పున రెండు చెరువులు తవ్వుకున్నారు. ప్రజల్లో ఉన్న స్ఫూర్తి పాలకులు, అధికారుల్లో లేకపోవడంతో నేటికీ రెండో ట్యాంకు నిర్మాణం జరగలేదు.


శిథిలావస్థకు చేరిన మంచినీటి ట్యాంకు

రోజు విడిచి రోజు.. రెండు చెరువులకు ఒకే ట్యాంకు ఉండటంతో ఒక రోజు ఒక గ్రామానికి.. ఇంకోరోజు మరో గ్రామానికి తాగునీరు సరఫరా చేస్తున్నారు. దీనివల్ల మూలలంక పంచాయతీ పరిధిలో చినపుట్లపూడి, రామకృష్ణాపురం, తుమ్మలకాలువ, పడమటిపాలెం, భాస్కరరావుపేట పంచాయతీ పరిధిలో పోలుపేట, శాంతినగర్ గ్రామాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. దీనికితోడు ఫిల్టరు బెడ్లు అంతంత మాత్రంగా ఉండటంతో కలుషిత నీరే దిక్కవుతోందని ఆయా గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భూగర్భ జలాలు కలుషితం.. ఈ రెండు గ్రామాలు ఉప్పుటేరుకు సమీపంలో ఉండడం, చుట్టూ ఆక్వా విస్తరించడంతో భూగర్భ జలాలు కలుషితంగా మారాయి. దీనివల్ల బావులు, చేతి పంపుల వినియోగం ఏమాత్రం లేకపోవడంతో కుళాయి నీళ్లే ఆధారమవుతున్నాయి.

భాస్కరరావుపేట మంచినీటి చెరువు

రూ.2 కోట్లతో ప్రతిపాదనలు.. భాస్కరరావుపేటలో ట్యాంకు, సంపు, మైక్రో ఫిల్టర్, పైపులైన్ల నిర్మాణానికి ఆరేళ్ల కిందట జల్‌జీవన్ మిషన్ పథకంలో రూ.1.45 కోట్లు మంజూరయ్యాయి. సకాలంలో పనులు చేయకపోవడంతో అవి రద్దయ్యాయి. తాజాగా రూ.2 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు పంపించామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కృష్ణారావు వివరించారు.

ఎన్టీఆర్ కాలనీలో మెగా పారిశుద్ధ్య కార్యక్రమం

ఈనాడు కథనానికి స్పందన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని అన్ని వార్డుల్లో మెగా శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్రామిరెడ్డి తెలిపారు. గురువారం 'ఈనాడు'లో 'చెత్త తొలగదు.. కంపు వీడదు..' శీర్షికతో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కమిషనర్ స్పందించారు. 15వ వార్డు ఎన్టీఆర్ కాలనీ నుంచి మెగా శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. 15 నుంచి 20 మంది పారిశుద్ధ్య కార్మికులతో కాలనీలో రహదార్లను చీపుర్లతో శుభ్రం చేయించారు. సిబ్బంది డ్రెయిన్లలో పూడిక మట్టిని తొలగించారు. కాల్వలకు ఇరువైపులా పెరిగిన మొక్కలను తొలగించారు. పూడిక మట్టి, చెత్త తదితరాలన్నింటిని డంపింగ్ యార్డుకు తరలించారు. దోమల మందును పిచికారీ చేయించారు. సున్నం, బ్లీచింగ్ చల్లించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. జీతం తీసుకుంటూ పారిశుద్ధ్య పనులకు దూరంగా ఉంటున్న కార్మికులు ఎంతమంది ఉన్నారు.. వారు ఎందుకు విధులకు దూరంగా ఉంటున్నారు.. వారి స్థానంలో పని చేస్తున్న వారెవరు.. వంటి వివరాలను సేకరిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఇక నుంచి ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచాలన్నదే లక్ష్యమని చెప్పారు.

ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఫీజు బకాయిలను రద్దు చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నం. 77 రద్దు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నూజివీడు సబ్‌కలెక్టరు కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. అనంతరం నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్‌కు వినతి పత్రం అందించారు. జిల్లా కోశాధికారి ఎం.క్రాంతి, నూజివీడు నాయకులు కుమార్, సంతోష్, నవీన్, ప్రదీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్మరణ్‌రాజ్‌కు వినతి పత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

'వైకాపా డ్రామాలను జనం నమ్మరు'

కైకలూరు, న్యూస్‌టుడే: కోడికత్తి, గులకరాయి దాడి.. డ్రామాలతోనే వైకాపాకు 11 సీట్లు వచ్చాయని, గత తరహా నాటకాలను ప్రస్తుతం కొనసాగిస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని జగన్ గుర్తు పెట్టుకోవాలని తెదేపా మండల అధ్యక్షుడు పెన్మత్స త్రినాథరాజు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వింజరం, తామరకొల్లు గ్రామాల్లో ఇంటింటి వెళ్లి కరపత్రాలు అందించి ఏడాది పాలనపై ప్రజాభిప్రాయాలను తెలుసుకున్నారు. ★ మండల తెదేపా ప్రధానకార్యదర్శి పి.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆచవరంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. తెదేపా నాయకులు బి.నాంచారయ్య, కిట్టయ్య, మాణిక్యాలరావు పాల్గొన్నారు.

మామిడిలో కొమ్మ కత్తిరింపుతో మేలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: మామిడిలో కొమ్మ కత్తిరింపు వల్ల రైతులకు మేలు జరుగుతుందని మండల ఉద్యానశాఖ అధికారిణి కె.జ్యోతి ప్రియాంక తెలిపారు. ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామంలో శుక్రవారం కొమ్మ కత్తిరింపులు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కొమ్మ కత్తిరింపుల వల్ల కాడ సరిగా వచ్చి పురుగులు, తెగుళ్ల ఉద్ధృతి తగ్గుతుందన్నారు. ఈ పథకం కింద కొమ్మ కత్తిరించేందుకు, సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు రైతుకు హెక్టారుకు రూ.20 వేల రాయితీ లభిస్తుందని, పునరుద్ధరణ చేస్తే హెక్టారుకు రూ.4 వేలు లభిస్తుందని సూచించారు. రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సర్పంచి లింగవరపు రమేష్, ఎన్.సాంబయ్య, అల్ఫోన్సారాణి, రమేష్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జ్యోతి ప్రియాంక

వేడుకల్లో పాల్గొన్న కార్మికులు

ఈయూ ఆవిర్భావ దినోత్సవం.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ఆర్టీసీ డిపోలో ఎంప్లాయీస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. రీజినల్ నాయకులు రంగు శ్రీనివాసరావు జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఎం.గంగాధర్ రావు యూనియన్ గురించి.. యూనియన్ పోరాటాల గురించి సభ్యులకు వివరించారు. డిపో కార్యదర్శి ఈవీ కుమార్, కోశాధికారి వీఎస్ రావు, జాయింట్ సెక్రటరీలు ఎంఎస్ కుమార్, పి.సూర్య, గ్యారేజ్ నాయకులు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి.. ముసునూరు, న్యూస్‌టుడే: మొక్కలు నాటడం ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు షేక్ అల్లాభక్షు అన్నారు. శుక్రవారం ముసునూరు మండలం చెక్కపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 200 మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి ద్వారా మనం ఎన్నో ఉపయోగాలు పొందుతున్నామని, అందుకే ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రానివ్వొద్దు.. ముసునూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించాలని డీఎల్‌డీవో వెంకటరత్నం అధికారులను ఆదేశించారు. ముసునూరు మండలం రమణక్కపేటలో 20 రోజుల క్రితం పంచాయతీకి సంబంధించిన మోటార్లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. గురువారం మహిళలు ఖాళీ బిందెలతో సచివాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేయడంతో 'ఈనాడు'లో ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన శీర్షికతో కథనం ప్రచురితమైంది. శుక్రవారం డీఎల్‌డీవో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మరమ్మతులకు గురైన మోటార్లను పరిశీలించారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహకం.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని యనమదల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పాస్ అయిన విద్యార్థులకు గ్రామ పెద్దలు రూ.40వేల నగదు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. శ్రీనివాస శాస్త్రి, ఫస్ట్ అసిస్టెంట్ ఎ. జాన్సన్‌లు తెలిపారు. పాఠశాలలో పదో

అవి ఇవి అన్నీ

తరగతిలో ప్రథమ స్థానం సాధించిన రమ్యశ్రీకి రూ.5వేలు, ద్వితీయ స్థానం సాధించిన గీతికకు రూ.3వేలు, తృతీయ స్థానం సాధించిన పావనికి రూ.2వేలు మాజీ సర్పంచి పల్లెర్లమూడి రాంజీ అందించారు. మిగిలిన 29 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,116 ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కృష్ణంరాజు, గ్రామ పెద్దలు దొప్పలపూడి సాంబయ్య, జి.రవి సామ్రాట్, వెంకటేశ్వరరావు, ఎంపీపీ శిరీష, ఎస్ఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు తదితరులు తమ సహకారాన్ని అందించినట్లు చెప్పారు.

జనాభా పెరుగుదలతో నష్టం.. కైకలూరు, న్యూస్‌టుడే: జనాభా పెరుగుదలతో నిరుద్యోగం, పేదరికం అధికమై దేశం ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితులు వస్తాయని వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీలత అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి బి.వేదాంతం ఆధ్వర్యంలో స్థానిక కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపల్ అడపా కేదారి, అధ్యాపకులు హరిప్రసాద్, వీర్రాజు, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం.. మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలంలోని మోఖాసా కలవపూడి, పెరికెగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నూతనంగా నియమితులైన త్రిసభ్య కమిటీ సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. మోఖసా కలవపూడి సొసైటీ అధ్యక్షుడిగా అట్లూరి వెంకటేశ్వరరావు, సభ్యులుగా కూనపురెడ్డి శ్రీనివాసరావు, వరద శినాగేశ్వరరావు, పెరికెగూడెం సొసైటీ అధ్యక్షుడిగా బాదిన ఆదినారాయణ, సభ్యులుగా ఆగొల్లు నాగరాజు, చన్నంశెట్టి శ్రీరాములు ప్రమాణ స్వీకారం చేశారు. కూటమి నాయకులు చాపరాల దుర్గాప్రసాద్, సజ్జా సురేశ్‌బాబు, కూనపరెడ్డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిగురుకోట సహకార సంఘం త్రిసభ్య కమిటీ ఏర్పాటు.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి మండలం చిగురుకోట ప్రాథమిక సహకార సంఘం త్రిసభ్య కమిటీని ప్రభుత్వం ప్రకటించింది. మొదటి జాబితాలో చిగురుకోట కమిటీ సభ్యుల వివరాలు జారి కాలేదు. శుక్రవారం విడుదలైన రెండో జాబితాలో అధ్యక్షుడిగా చలసాని జగన్మోహనరావు, సభ్యులుగా బత్రాజు శ్యామలరాజు, కుంచె వెంకటేశ్వరరావులను ప్రకటించింది. త్వరలో ప్రమాణస్వీకారం చేపడుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపారు.

ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలో అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు తన సొంత నగదు రూ.5 వేల చొప్పున అందిస్తానని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. పలుచోట్ల అగ్ని ప్రమాదాల్లో ఇళ్ల దగ్ధమవటం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. బీసీ, ఇతర కార్పొరేషన్ల నుంచి కొంత ఆర్థిక సాయం మంజూరు చేయిస్తానని చెప్పారు.

ఎంఈవో సేవ్యానాయక్‌కు వీడ్కోలు.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి మండల ఎంఈవో-1గా విధుల నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన సేవ్యానాయక్‌కు శుక్రవారం ఉపాధ్యాయులు వీడ్కోలు సభ నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు బేతాళ రాజేంద్రప్రసాద్, గణేశ్, దుర్గాప్రసాద్, జాన్సన్‌బాబు, శ్రీను తదితరులు శాలువాలతో సత్కరించారు.

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలలో చిన్నారుల పట్ల కార్యకర్తలకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని గురజ అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించి చిన్నారులకు, గర్భిణులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పౌష్టికాహారం అందించడంలో చిన్నారుల పట్ల ఎటువంటి అశ్రద్ధ వహించరాదని వివరించారు.

చిన్న కుటుంబం.. చింత లేని కుటుంబం.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సామాజిక పరిస్థితులకు అనుగుణంగా భార్య, భర్త అవగాహనతో పిల్లలను కనాలని ప్రభుత్వ వైద్యాధికారి డా.జగన్మోహనరావు తెలిపారు. మేరా యువ భారత్, ఆనంద మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని శుక్రవారం ఆగిరిపల్లిలో ఘనంగా నిర్వహించారు. జనాభా నియంత్రణపై గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. యువతికి 21 సంవత్సరాలు, యువకుడికి 25 సంవత్సరాలు నిండిన అనంతరం వివాహం చేస్తే మంచిదన్నారు. బిడ్డకు, బిడ్డకు మధ్య ఎడమ పాటించాలని సూచించారు. కుటుంబ సంక్షేమమే దేశ సౌభాగ్యమని, అధిక జనాభాతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు టి.సంధ్యారాణి, ఎంఈవో కె.ఆనంద్‌కుమార్, ప్రిన్సిపల్ ఉమాదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ వైద్యాధికారి జగన్మోహనరావు

కడలి కోతకు 'శిలా'సాక్ష్యం!

ఆరేళ్ల క్రితం ఉప్పాడ తీరంలో గ్రామాన్ని ఆనుకుని ఉన్న భారీ రాయి

ప్రస్తుతం వంద మీటర్ల పైనే లోపలికి వెళ్లిన రాయి

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలంలోని తీర ప్రాంత గ్రామాలపై సముద్రపు కెరటాల కోత ప్రభావం తీవ్రత ఎలా ఉందనేది ఈ రాయి చెబుతోంది. ఇది ఆరేళ్ల క్రితం గ్రామాన్ని ఆనుకుని ఉండేది. ప్రస్తుతం ఇలా సముద్రం తనలో కలిపేసుకోవడంతో 100 మీటర్లకుపైగా లోతులోకి వెళ్లింది. **- న్యూస్‌టుడే, కొత్తపల్లి**

అన్నవరంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

అన్నవరం: అన్నవరం కొండపై ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఆలయ ఛైర్మన్ ఐ.వి.రోహిత్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఈవో సుబ్బారావు, అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. సత్య, రత్నగిరి కూడళ్ల వద్ద రోడ్డు విస్తరణ చేసి సీసీ రోడ్డు పనులకు రూ.6.75 లక్షల అంచనాలకు ఆమోదం తెలిపారు. పలు ప్రదేశాల్లో, కొండ దిగువన రూ.23 లక్షల అంచనాతో ప్రీ-కాస్ట్ ఆర్‌సీసీ ఆరు విభాగినులను (డివైడర్లు) ఏర్పాటు చేయనున్నారు. ఘాట్ రోడ్డు ప్రారంభం నుంచి కొండపైన కొత్త సెంటినరీ కాటేజీ వరకు నిర్మిస్తున్న మెట్ల మార్గంలో విద్యుత్తు దీపాలు, కెమెరాలు, అండర్ గ్రౌండ్ కేబుల్, సౌండ్ సిస్టమ్ తదితరాలకు రూ.27 లక్షలు, సీసీ కెమెరాల రికార్డింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు రూ.70 లక్షలతో హార్డ్‌డిస్క్‌లు, విద్యుత్తు గ్రౌండ్ కేబుల్, ప్యానల్ బోర్డు తదితరాలకు రూ.26 లక్షలు కేటాయించారు. వివిధ మరమ్మతులకు ఆమోదం తెలిపారు.

ఈనాడు
కాకినాడ

'పాడా' కార్యకలాపాలకు నిధులు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ(పాడా)లో కార్యకలాపాల నిర్వహణ, ఉద్యోగుల జీతాలకు ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేస్తూ శుక్రవారం జీవో విడుదల చేసింది. ఫిబ్రవరి నుంచి ఇక్కడ సేవలు మొదలయ్యాయి. నిధులు కావాలని గతంలో కలెక్టర్ షాన్‌మోహన్ నివేదిక పంపడంతో ప్రభుత్వం తాజాగా స్పందించింది.

జీజీహెచ్‌లో కీచకుల అరెస్ట్

విద్యార్థినులను లైంగికంగా వేధించిన నలుగురిపై పోక్సో కేసు, సస్పెన్షన్

ఈనాడు, కాకినాడ: కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన జీజీహెచ్‌కు చెందిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం వెలుగులోకి వచ్చిన ఈ వేధింపుల వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు, నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో పోలీసులు నిందితులైన జీజీహెచ్ బయోకెమిస్ట్రీ ల్యాబ్ సహాయకుడు కల్యాణ్ చక్రవర్తి, మైక్రోబయాలజీ బయోకెమిస్ట్రీ, పాథాలజీ ల్యాబ్ టెక్నీషియన్లు బి.జిమ్మీరాజు, ఎస్.గోపాలకృష్ణ, కేవీవీఎస్ ప్రసాద్‌లను గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు. వారిపై పోక్సో కేసుతో పాటు పలు సెక్షన్లు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి తీసుకున్న చర్యలపై హోం మంత్రి అనిత.. ఎస్పీ బిందుమాధవ్‌కు, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి అరుణ.. రంగరాయ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు.

వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందు మాధవ్, కళాశాల ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ తదితరులు

అసభ్యంగా మాటలు.. కాదంటే బెదిరింపులు

రంగరాయ వైద్య కళాశాలలో బీఎస్సీ ఎంఎల్‌టీ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, ఒకేషనల్ కోర్సుల్లో చేరేవారు శిక్షణ కోసం కాకినాడ జీజీహెచ్ ల్యాబ్‌లలో ప్రాక్టికల్స్ చేస్తుంటారు. ఈ కోర్సుల్లో 80 మార్కులు ప్రాక్టికల్స్‌లోనే సాధించాలని.. అంతా మా చేతిలోనే ఉందని..తాము చెప్పినట్లు నడుచుకోవాలని అక్కడ పనిచేసే టెక్నీషియన్లు వేధిస్తున్నారు. అసభ్యంగా మాట్లాడటం, తాకడం, శిక్షణ ముగిసిన తర్వాత ఫోన్లు చేయడం, ఒంటరిగా రావాలని వేధించేవారని తెలుస్తోంది. బయోకెమిస్ట్రీ ల్యాబ్ సహాయకుడు కల్యాణ్ చక్రవర్తిపైనే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. విచారణకు రావాలని చక్రవర్తిని కమిటీ పిలిస్తే తాను రెండు రోజులు ఊళ్లో ఉండనని.. ఏమైనా అడగాలంటే ఇప్పుడే అడుక్కోండి అని బదులివ్వడం గమనార్హం. చక్రవర్తికి జిమ్మీరాజు వంత పాడటమే కాకుండా ఆయన కూడా అసభ్యంగా ప్రవర్తించేవాడని విద్యార్థినులు తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఎస్.గోపాలకృష్ణ, ప్రసాద్ సైతం వేధించేవారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్ విలేకరులతో మాట్లాడారు. 'వేధింపులపై విద్యార్థినులు ఈ నెల 9న మెయిల్ ద్వారా ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేయడంతో తక్షణమే ఆయన అంతర్గత కమిటీతో విచారించారు. కల్యాణ్ చక్రవర్తిపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టగా, మరో ముగ్గురు సిబ్బంది పేర్లను వెల్లడించారు. మొత్తం 55 మంది విద్యార్థినులు నిందితులకు వ్యతిరేకంగా వాంగ్మూలమిచ్చారు. దీంతో నలుగురినీ సస్పెండ్ చేశాం' అని చెప్పారు.

పోలవరం కాలువ నిర్మాణాలకు ఆటంకం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: పోలవరం కాలువ నిర్మాణంలో భాగంగా కుమ్మరిలోవ సమీపంలోని తాండవ నదిపై నిర్మిస్తున్న అక్విడక్టు నిర్మాణానికి భూగర్భజలం అంతరాయంగా మారింది. అక్విడక్టు నిర్మాణంలో భాగంగా రెండు పిల్లర్ల నిర్మాణ పనులు చేపట్టారు. అయితే పనులు చేపడుతుండగా భూగర్భజలాలు రావడంతో వాటిని తొలగించి చేపట్టేందుకు ప్రత్యేక పరికరాలు ఏర్పాటు చేయడంతో పనులు మందకొడిగా సాగుతున్నాయి. మరోవైపు వర్షాలు కురిసి కాలువ తవ్వకాల నీరు చేరడంతో సీసీ లైనింగ్ పనులు సైతం కొనసాగించడంలో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఇటీవల కుమ్మరిలోవ కాలనీవాసులు పూర్తిగా ఖాళీ చేయడంతో కొండ తరలింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నిర్వాసిత కాలనీలో ఇళ్లస్థలాల వద్ద విద్యుత్తు, మంచినీటి సౌకర్యం కల్పించే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నీలకు పటిష్ఠ ఏర్పాట్లు

మసీదుసెంటర్(కాకినాడ): కాకినాడలో వచ్చేనెలలో నిర్వహించే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, అండర్-19 హాకీ టోర్నమెంట్ పోటీలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులకు ఆదేశించారు. కాకినాడ డీఎస్‌ఏ మైదానాన్ని శుక్రవారం జేసీ రాహుల్ మీనా, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, ఆర్ అండ్ బీ, పౌరసరఫరాలు, రవాణా, ట్రాఫిక్, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెండు కార్యక్రమాల నిర్వహణను జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. డీఆర్వో జె.వెంకటరావు, ఆర్డీవో మల్లిబాబు, ఆయా శాఖల అధికారులు సుధాకర్, దేవలానాయక్, నాగార్జున, పృథ్వీచరణ్, మల్లికార్జునరావు, హాకీ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రటరీ రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సొమ్ములొచ్చాయ్

రైతుల ఖాతాల్లో రూ.125 కోట్లు జమ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సీజన్‌లో సేకరించిన ధాన్యానికి బకాయి సొమ్ములను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. గత రెండు రోజులుగా 6 వేల మంది రైతుల ఖాతాలకు రూ.125 కోట్లు జమ చేసింది. దీంతో రైతు సేవా కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి మొత్తం సొమ్ము చెల్లించినట్లయింది. రబీలో ఏప్రిల్ నుంచి జూన్ 30 వరకు 225 రైతు సేవా కేంద్రాలు ద్వారా 1,40,211 టన్నుల ధాన్యాన్ని 15,667 మంది రైతుల నుంచి జిల్లా పౌరసరఫరాల సంస్థ సేకరించింది. వీటి విలువ రూ.322.82 కోట్లు. దీనికి సంబంధించి మే 13 వరకు రూ.197.82 కోట్లు చెల్లించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం బకాయిల చెల్లింపునకు రూ.1000 కోట్లు కేటాయించడంతో మిగిలిన సొమ్ము మంజూరైంది. జిల్లాలో ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యింది. ఈ నేపథ్యంలో ఖాతాల్లో సొమ్ము పడడంతో పెట్టుబడికి ఎంతో ఉపయోగపడతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో సేకరించిన ధాన్యాన్ని 116 సీఎంఆర్ రైస్ మిల్లులకు తరలించారు.

ధాన్యం సేకరణ (పాత చిత్రం)

ఇక్కడే లెక్క తప్పింది..

గతేడాది రబీలో జిల్లాలో కేవలం 25వేల టన్నుల ధాన్యాన్ని మాత్రమే జిల్లా పౌరసరఫరాల సంస్థ సేకరించింది. దీని దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రబీలో 50వేల టన్నుల వరకు ధాన్యం రైతు సేవా కేంద్రాలకు వస్తుందని అంచనా వేసింది. కానీ, ఈసారి రబీలో 70 శాతం వరకు బొండాలు రకం(బాయిల్డ్) సాగు జరిగింది. ఎకరాకు 45 నుంచి 60 బస్తాలు పండింది. ఈ బియ్యం దేశీయంగా, విదేశీయంగా ఎగుమతులు బాగా తగ్గిపోవడంతో ఇబ్బంది ఏర్పడింది. బహిరంగ మార్కెట్‌లో ఈ రకం ధాన్యానికి డిమాండ్ లేకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వం వీటిని సేకరించాల్సి వచ్చింది. దీంతో 50వేల టన్నుల అంచనా 1.40లక్షల టన్నులకు చేరింది. ప్రభుత్వం 50వేల టన్నుల ధాన్యానికి సరిపడా నిధులను సిద్ధం చేసుకుంది. సేకరణ రెండు రెట్లు పెరిగిపోవడంతో సొమ్ములు సర్దుబాటుకు సమయం పట్టింది. రైతులు ఈ ఖరీఫ్‌లో ఇబ్బంది పడకూడదని బకాయిలను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన రెండు రోజుల వ్యవధిలోనే వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసింది.

(c) eenadu

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (12 జులై 2025, శనివారం), రేపు (13 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ ఆషాడంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

నేడు, రేపు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు **8008621414 & 8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మాట్లాడుతున్న సదాశివం, చిత్రంలో కార్పొరేషన్ డైరెక్టర్లు

కూటమి ప్రభుత్వంతోనే నాయీబ్రాహ్మణులకు భద్రత

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే నాయీబ్రాహ్మణులకు రక్షణ, భద్రత ఉంటుందని రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం సంస్థ డైరెక్టర్లతో కలిసి జిల్లాలోని సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ మాట్లాడుతూ వాయిద్య కళాకారులకు గుర్తింపుకార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని, రాత్రిపూట రాకపోకల సమయంలో పోలీసుల నుంచి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. సెలూన్లకు రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వడంపై ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఎన్‌ఎస్‌ఎఫ్‌డీసీ ఏదుకుని, కుల వృత్తిదారులకు ప్రవేశిక పత్రాలు ఇస్తామని, వీరి ద్వారానే సెలూన్ల నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక సెంటర్ల ముసుగులో జరుగుతున్న అక్రమాలను అరికడతామన్నారు. రాష్ట్రంలో కులవృత్తుల వర్గాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆదరణ-3 పథకం కింద రూ.1000 కోట్ల బడ్జెట్ కేటాయించిందని, త్వరలో ఇది అమల్లోకి రానుందని చెప్పారు. కార్పొరేషన్ డైరెక్టర్లు కొండేపూడి సూరిబాబు, యానాపు యేసు, ఒంటి రత్నారావు, సుబ్బలక్ష్మి, నాగరాజు, ధన్వంతరి నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ, సంఘాల ప్రతినిధులు కింతాడ సత్యనారాయణ, సర్వరాజు శ్రీనివాసరావు, తగరపు శ్రీనివాస్, వేమవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, NALLA VENKATA SATYA SAI DURGA PHANI ABBISHEK, S/o NALLA SRI RAMA REDDI NAYA PRASAD, Resident of Flat. No. B2, D.No.65-4-6/A, Satya Sri Nilayam, Mehar Nagar, Near G.P.T., Kakinada Urban, Kakinada District, A.P - 533003. I have changed My Name from NALLA VENKATA SATYASAI DURGA PHANIABHISHEK (Old Name) to NALLA VENKATA SATYA SAI DURGA PHANI ABBISHEK (New Name) Hence I am being called NALLA VENKATA SATYA SAI DURGA PHANI ABBISHEK. As per Affidavit dated 11.07.2025 for all Purpose VEERABATTULA RAJU Advocate - Notary, E.G, Dist., A.P.

అతిసార వ్యాధిపై అప్రమత్తం

మసీదు సెంటర్ (కాకినాడ): డీఎంహెచ్‌వో డా. నరసింహనాయక్ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా ప్రచారంలో భాగంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అప్రమత్తతతోనే అతిసారానికి అడ్డుకట్ట వేయవచ్చని, సురక్షితమైన నీటిని తాగాలని సూచించారు.

స్వచ్ఛత బరువు.. భద్రత కరవు!

పరిశీలన

పదులాది మంది నిత్యం ప్రయాణాలు సాగించే రైల్వేస్టేషన్లు శుభ్రంగా ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం అమలుకు నిలయాలుగా ఉండాలి. కానీ అసాంఘిక కార్యకలాపాలకు, అపరిశుభ్రతకు కేంద్రాలుగా ఉండడం విస్తుగొలుపుతోంది. ప్రజారోగ్యాన్ని ప్రభావితం చేస్తోంది. రైల్వేస్ ప్రతిష్ఠకు భంగం కలిగేలా ఉన్న స్టేషన్ల పరిస్థితిని తక్షణం మార్చాల్సిన ఆవశ్యకత ఉంది. – పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట, తుని

స్టేషన్: సామర్లకోట
నిత్యం తిరిగే రైళ్లు: 80
ప్రయాణికులు: రోజుకు 13,000

ఆకతాయిల అడ్డాగా మారిన కల్వర్టు

● సమస్యలు: వీటికి పదేళ్ల అసాంఘిక కార్యకలాపాలు అధికం. పైవంతెన మెట్ల మార్గం, సత్యనారాయణపురం రోడ్డులోని కల్వర్టు వద్ద ఆకతాయిలు రాత్రిళ్లు గంజాయి, మద్యం తాగుతున్నారు. 2023, 2024లలో జీఆర్పీ పోలీసులు గంజాయి స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

▶ ఏమన్నారంటే..: జీఆర్పీ ఎస్సై వాసుతో సమస్యలు ప్రస్తావించగా మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు తనిఖీలు చేస్తున్నామన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికడతామని చెప్పారు.

స్టేషన్: పిఠాపురం
నిత్యం తిరిగే రైళ్లు: 60
ప్రయాణికులు: రోజుకు 800

● అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. సమీపంలో రాత్రుళ్లు గంజాయి, మద్యం తాగేవారుంటున్నారు. ప్రయాణికులకు మంచినీళ్లు, మరుగుదొడ్లు లేవు. ప్రహరీ, వీధి దీపాలు, స్టేషన్ ఎదుట డ్రైనేజీ లేవు. ఐదో రంగు మాత్ర విసర్జనతో పరిసరాలు అధ్వానంగా ఉంటున్నాయి.

రైల్వేస్టేషన్ ఎదుట అసాంఘికులకు అడ్డాగా పాత గృహ సముదాయం

▶ రైల్వేస్టేషన్ స్టేషన్ మాస్టర్ నాగబాబును సమస్యలపై ప్రశ్నించగా.. ఐదో వలె స్టేషన్ రూ.2 కోట్లతో సదుపాయాలు మెరుగుపరుస్తున్నారు. ప్లాట్‌ఫాంపై నిత్యం పోలీసు నిఘా ఉంచుతున్నాం. అసాంఘిక కార్యకలాపాలు జరగనివ్వమన్నారు.

స్టేషన్: తుని
నిత్యం తిరిగే రైళ్లు: 32
ప్రయాణికులు: రోజుకు 5,000

● కొండవారిపేట తూముదారివైపు ఒకటో నంబరు ప్లాట్‌ఫాం పైకి వెళ్లే మెట్ల మార్గం వద్ద రాత్రిళ్లు ఆకతాయిలు మద్యం, గంజాయి తాగి ఇబ్బంది పెడుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇటీవలే ఇక్కడ గంజాయి విషయంలో ఒకరి హత్య జరిగింది. రెండో నంబరు ప్లాట్‌ఫాంపై రైలు దిగి సర్వీసు రోడ్డు మీదుగా వెళ్లాల్సి రావడంతో రాత్రివేళ మహిళలు, యువతులకు రక్షణ కరవు.

తుని కొండవారిపేట తూముదారి వైపు మార్గం

▶ జీఆర్పీ ఎస్సై శ్రీనివాసరావును వివరణ కోరగా ప్లాట్‌ఫాంపై ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. స్టేషన్ మార్గంలో సిబ్బందితో గస్తీ పెంచాలని పోలీసులకు తెలిపామన్నారు.

స్టేషన్: గొల్లప్రోలు
నిత్యం తిరిగే రైళ్లు: 7
ప్రయాణికులు: రోజుకు 500

● రైల్వేస్టేషన్ ఆధునికీకరణ ఇటీవలే పూర్తి చేశారు. కానీ ప్లాట్‌ఫాం, ఫుట్‌పాత్ వంతెన, తాగునీటి కుళాయిలు, బెంచీల వద్ద పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. ప్రయాణికుల బెంచీలపై వీధి కుక్కలు పడుకుని ఉంటున్నాయి.

గొల్లప్రోలు రైల్వేస్టేషన్‌లో తుప్పలతో మూసుకుపోయిన కాలిబాట వంతెన

▶ స్టేషన్ మాస్టర్ సీతారాం సమస్యల గురించి అడగ్గా ప్లాట్‌ఫాం, ఫుట్‌పాత్ వంతెన ప్రాంతంలో పెరిగిన మొక్కలు తొలగించి శుభ్రపరచాలని అధికారులకు సూచించామన్నారు.

14న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈనెల 14న కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె. లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కంపెనీల్లో టెక్నీషియన్, టెలీ సేల్స్ రిప్రజెంటేటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ తదితర పోస్టులకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు చెప్పారు. పది తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ ఉత్తీర్ణులై 35 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు సోమవారం ఉదయం 9 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలని కోరారు.

లైంగిక వేధింపులకు పాల్పడ్డవారిని శిక్షించాలి

కాకినాడ జీజీహెచ్ వద్ద ఆందోళన

ఆందోళన చేస్తున్న సీఐటీయూ గ్రామీణ మహిళా సమన్వయ కమిటీ సభ్యులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జీజీహెచ్ ఆవరణలోని తల్లీబిడ్డ విగ్రహం వద్ద సీఐటీయూ గ్రామీణ మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా కన్వీనర్ జి. బేబీరాణి, కో కన్వీనర్ చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ కొంతమంది కామాంధులు మార్కుల పేరుతో విద్యార్థినులను లోబరుచుకోవడం, వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేయడం లాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జీజీహెచ్, ఆర్‌ఎంసీల్లో అవసరమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పనిప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కమిటీ మహిళా నేతలు రామలక్ష్మి, వేణు, నాగలక్ష్మి, లక్ష్మీదేవి, పుష్పంగారం, పద్మ, రాజీ, భాగ్యలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శేషబాబ్జి, వెంకటరమణ, వీరబాబు పాల్గొన్నారు.

మహిళలకు అన్యాయం జరిగితే ఉద్యమిస్తాం

మహిళలపై వేధింపులు జరుగుతుంటే అధికారులు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని వైకాపా అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ఆరోపించారు. విద్యార్థినులకు వేధింపుల ఘటనలపై శుక్రవారం ఆమె కాకినాడ జీజీహెచ్, ఆర్‌ఎంసీ అధికారులతో మాట్లాడారు. మహిళలకు అన్యాయం జరిగితే ఉద్యమిస్తామన్నారు. పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

సర్పవరం భూములు కాపాడాలని వినతి

జేసీ రాహుల్‌మీనాకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ మండలం సర్పవరం గ్రామ పరిధి లోని సర్వే నంబరు 108లోని 1.37 ఎకరాల బర్మా కాందిశీకుల భూమిని అన్యాక్రాంతం చేయడానికి కొందరు యత్నిస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. భూములు కాపాడడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో జేసీ రాహుల్‌మీనాకు వినతి పత్రం అందజేశారు. నాయకులు ఏనుగుపల్లి కృష్ణ, పిల్లి శివకుమార్, ఉల్లం రవికుమార్, సంజయ్, గుబ్బల ఆదినారాయణ పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలుద్దాం

నిర్మించిన ఇంటిని ప్రారంభిస్తున్న ఉమర్‌ఆలీషా

పిఠాపురం, న్యూస్‌టుడే: ఉన్నత స్థానంలో ఉన్నవారంతా పేదలకు తోడ్పాటు అందించాలని విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం అధిపతి డా. ఉమర్ ఆలీషా అన్నారు. శుక్రవారం పిఠాపురంలోని రథాలపేటలో ఆయన సొంత ఖర్చుతో నిర్మించిన నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి మొహిద్దీన్ బాద్‌షాను పెదపాటి ధర్మయ్య రిక్షాలో తిప్పేవారని, ధర్మయ్య మృతిచెందగా ఆయన కుమారుడు రత్నరాజు పేదరికంలో ఉన్నట్లు తెలుసుకున్నానన్నారు. వారికి అండగా నిలవాలని నిర్మించిన ఇంటి ప్రారంభోత్సవాన్ని మొహీద్దీన్ బాద్‌షా జయంతి రోజున నిర్వహించామన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు ప్రశంసించారు. అహ్మద్ ఆలీషా, జేఎన్‌టీయూ విశ్రాంత ప్రొఫెసర్ ఈశ్వర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికుల నిరసన

ధర్నాలో పాల్గొన్న కార్మికులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కాకినాడ నగర పాలక సంస్థ, వివిధ పురపాలక సంఘాలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులు నిరసన తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆప్కాస్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, ఉద్యోగ విరమణ రాయితీలు కల్పించాలని, పదవీ విరమణ చేసిన, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని, 10 గంటల పనివిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సామర్లకోటలో లైసెన్స్‌లు లేని కార్మికులతో డ్రైవర్ విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పిఠాపురంలో మరుగుదొడ్లు శుభ్రం చేసే కార్మికులకు నెలకు రూ.4వేలు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, యూనియన్ ప్రతినిధులు బొబ్బిలి ఈశ్వరరావు, బంగారు రాజేశ్, నిమ్మకాయల ఈశ్వరరావు, బండి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్ట్‌గేజ్ లోన్ చేయబడును. ✆ 96665 47338.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
12-07-2025న (శనివారం) 2 pm to 6 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
13-07-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం ★ రాజమండ్రి కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 9492813554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS App లో క్లాసులు J. శ్రీనివాస్- 99666 66659.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, పల్లంరాజునగర్ రోడ్ నెం.2లో గల నార్త్ ఫేసింగ్ 170 గజాలు స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 82477 51876.

PITAPURAM

పిఠాపురం బైపాస్‌రోడ్‌ని ఆనుకొని తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో స్థలములు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 89844 25999, 99495 51457.

EENADU Classifieds

GENERAL

బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వెనుక 9,50,000/- లకే 105 గజాల స్థలము అమ్మకమునకు కలవు. 90% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 85230 35939.

TO LET

సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీస్‌లకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.

రంగంపేట మండలం, కోటపాడు గ్రామంలో సుమారు 30 ఎకరాలు వ్యవసాయ భూమిని చూసుకొనుటకు సొంత 2 వీలర్ కలిగి, 20-25 సం॥ వయస్సు గల సూపర్‌వైజర్ కావలెను. కాకినాడ వాస్తవ్యులకు ప్రాధాన్యత. సంప్రదించండి. ✆ 83284 36168.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52843.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: రాజమండ్రి. 8341371036, 9121215168.

Dr.BRA కోనసీమ జిల్లా, కొత్తపేట, మారుతి సెంటర్ వద్ద గల ఇండియన్ ఆయిల్ బంకులో పెట్రోల్, డీజిల్ కొట్టుటకు యువతీ, యువకులు కావలెను. ఆసక్తిగలవారు దుర్గా ఫైనాన్స్ కార్పొరేషన్, కొత్తపేట నందు సంప్ర: 90323 25441, 98485 44289.

రాజమండ్రిలోని A.V.అప్పారావు రోడ్డులోని బట్టల షోరూం నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Sal: 15,000/- 4/W/O+ ESI+ EPF కలవు. ✆ 98852 95999.

రాజమండ్రి టూ-వీలర్ ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం (ఏథర్) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. LIC Building దగ్గర, మోరంపూడి, Opp: Current Office, ✆ 800 888 4256.

మెకానిక్ హెల్పర్లు కావలెను. జీతం: 10,000/- నుండి 25,000/- వరకు. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూవీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, మెయిన్‌రోడ్, కాకినాడ, ✆ 94909 98888.

కాకినాడ, గాంధీనగర్ అడ్వకేట్ ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న టైపిస్ట్ కావలెను. (పనివేళలు ఉ॥ 9:30 గం॥ నుండి మ॥ 1:30 గంటల వరకు). సెల్: 95054 32929.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-15** పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుంచి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

డిగ్రీలో డ్యూయల్ మేజర్ విధానం కొనసాగించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉన్నత విద్యామండలి తీరు రోజుకో మాట, పూటకో విధానంలా ఉందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, ఎం.గంగాసూరిబాబు ఒక ప్రకటనలో ఆరోపించారు. డ్యూయల్ డిగ్రీ అమలు పరుస్తామంటూ ఉత్తర్వులిచ్చి, తిరిగి సింగిల్ మేజర్ విధానం కొనసాగిస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత నిర్ణయానికి అనుగుణంగా డిగ్రీలో డ్యూయల్ మేజర్ కొనసాగించడంతోపాటు, ఇంటర్న్‌షిప్ భారాన్ని తగ్గించాలని, మైనర్ సబ్జెక్టులకు క్రెడిట్ పాయింట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఇంటర్ పరీక్ష ఫలితాలు వెలువడి నెలలు గడుస్తున్నా నేటికి డిగ్రీ ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించక పోవడం దారుణమని చెప్పారు. వెంటనే ఆన్‌లైన్ విధానంలో డిగ్రీ ప్రవేశాలను ప్రారంభించాలన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		24,000
పాతకాయ:	గండేరా	27,000
	గటగట	25,000
కొత్తకాయ:	గండేరా	26,000
	గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		19,000-22,000
కొత్త (పచ్చి) కాయ		19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		6,000
కిలో		400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

సత్రం భూములు స్వాధీనం

భూముల వద్ద పరిశీలిస్తున్న అధికారులు

సామర్లకోట గ్రామీణం: సామర్లకోట మండలంలోని బోయినపూడిలో ఉన్న కాకినాడ బొగ్గవరపు సుబ్బారావు సత్రానికి చెందిన 2.39 ఎకరాల భూములను శుక్రవారం దేవాదాయశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటిని గ్రామానికి చెందిన అడబాల వెంకట సత్యనారాయణకు 2007 నుంచి 2010 సంవత్సరం వరకు కౌలుకు ఇచ్చారు. 2010 తరువాత కౌలును క్రమబద్ధీకరించుకోకుండా కొనసాగారు. ఆ భూమిని ఖాళీ చేయాలని 2016లో దేవాదాయశాఖ అధికారులు నోటీసులు ఇచ్చారు. దాంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు కోర్టు తీర్పు సత్రానికి అనుకూలంగా రావటంతో అధికారులు, సర్వేయర్ల ఆధ్వర్యంలో దేవాదాయశాఖ అధికారులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. దీనికి ఈ నెల 21న కౌలు వేలం నిర్వహిస్తామని సత్రం ఈవో శివబాబు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి నాగేశ్వరరావు, తనిఖీదారు పణికుమార్, ఈవోలు నీలకంఠం, భద్రరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గైనకాలజీ సదస్సు ప్రారంభం

సదస్సుకు హాజరైన వైద్యులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ(ఏపీసీవోజీ) రాష్ట్రస్థాయి సదస్సు కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు గైనకాలజీ వైద్యులు, పీజీలు హాజరయ్యారు. తొలిరోజు లేప్రోస్కోపీ, హిస్టిరోస్కోపీ, మూత్రాశయ సర్జరీలపై స్థానిక జీజీహెచ్ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వైద్యనిపుణులు సంకేత్ పిశాత్, వినీత్‌మిస్రా, రామకృష్ణ హనుమాన్‌లు వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'క్వాలిటీ హెల్త్ కేర్ ఈజ్ ఎవ్రీ ఉమెన్ రైట్' అనే అంశంతో 12, 13 తేదీల్లో రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు నిర్వహిస్తామన్నారు. అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ అనురాగమయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గీతశ్రీ, కాన్ఫరెన్స్ పాటరన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్యకుమారి, ఛైర్‌పర్సన్ సత్యనారాయణ, కో ఛైర్‌పర్సన్ సత్యవతి, రవికుమార్, లక్ష్మీకిరణ్, ఉషశ్రీ, కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు 1100 కేజీల కూరగాయలతో అలంకరణ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు కరణం గారితోట వీధిలోని కనకదుర్గమ్మను పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో శాకంబరిగా శుక్రవారం అలంకరించారు. ఆషాఢమాసం పురస్కరించుకుని 1100 కేజీల కూరగాయలతో అలంకరణ చేశారు. హరితవర్ణంతో శోభిల్లిన అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ తాతాజీ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఎంపీ ప్రజాదర్బార్‌కు పలువురి అర్జీలు

సామర్లకోట గ్రామీణం: ప్రజల సమస్యల పరిష్కారంకోసం కొప్పవరంలోని ఎంపీ సానా సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం 13వ ప్రజా దర్బార్ నిర్వహించారు. పింఛన్లు, విద్య, ఇళ్ల స్థలాలు తదితరాలకు సంబంధించి 30 అర్జీలు వచ్చాయి. వాటిలో వ్యక్తిగత, వైద్యసంబంధ 15 అర్జీలను వెంటనే పరిష్కరించామని, మిగతావి ఆయా శాఖల అధికారులకు బదలాయించామని కార్యాలయ ఇన్‌ఛార్జి లక్ష్మణమూర్తి తెలిపారు. శ్రీనివాస్, అర్జున్, వెంకటేశ్వరరావు, న్యూటన్, హరీష్ పాల్గొన్నారు.

రూ.366.88 లక్షల గ్రంథాలయ సెస్సు వసూలు

కర్నూలు విద్య: రాజమహేంద్రవరం, రామచంద్రపురం, కాకినాడ, పిఠాపురం, తుని మున్సిపాలిటీలు, వీటి పరిసర ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ పన్ను పూర్తిస్థాయిలో వసూలు కావడం లేదంటూ 2017లో లోకాయుక్తలో ఫిర్యాదు అందినట్లు రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో 2007 నుంచి 2017 వరకు వసూలు కానీ గ్రంథాలయ పన్ను సుమారు రూ.366.88 లక్షలను ఆయా గ్రంథాలయాలకు మున్సిపాలిటీలు చెల్లించాయని పేర్కొన్నారు.

15 నుంచి కంప్యూటర్ నైపుణ్య పరీక్షలు

కాకినాడ కలెక్టరేట్: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 23 వరకు అధ్యాపక పోస్టుల అభ్యర్థులకు కంప్యూటర్ నైపుణ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఆర్వో జె.వెంకటరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సంబంధిత అధికారులకు ఏర్పాట్లపై ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ నగరంలోని ఎస్.అచ్యుతాపురం ఐయాన్ డిజిటల్ జోన్, రాయుడుపాలెంలోని సాఫ్ట్ టెక్నాలజీస్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరిశీలనకు టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించాలని సూచించారు.

విష రసాయనం తాగి బలవన్మరణం

గొల్లప్రోలు: చేబ్రోలు ఈబీసీ కాలనీకి చెందిన మాకిరెడ్డి పాండవులు(47) పేల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ నెల 10న రాత్రి పేల మందును మద్యంలో కలుపుకొని తాగాడు. పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో చేర్పగా చికిత్సపొందుతూ శుక్రవారం వేకువజామున మృతిచెందినట్లు చెప్పారు. మద్యానికి బానిసై మానసిక స్థితి సరిగా ఉండని పాండవులు ఎటో వెళ్లిపోయి ఈ నెల 10న తిరిగి ఇంటికి వచ్చి ఆత్మహత్యకు యత్నించాడన్నారు. మృతుడి కుమారుడు నాగబాబు ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. పాండవులుకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

తొండంగి ఎంపీడీవో సస్పెన్షన్



బి.రాజేశ్వరరావు

తొండంగి, న్యూస్‌టుడే: తొండంగి ఎంపీడీవో బి.రాజేశ్వరరావును సస్పెండ్ చేస్తూ పంచాయతీ రాజ్ శాఖ కమిషనరేట్ నుంచి ఉత్తర్వులు అందాయని జడ్పీ సీఈవో లక్ష్మణరావు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో ఈవోపీఆర్డీ, ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన బి.రాజేశ్వరరావు అప్పట్లో ఆరోపణలు ఎదుర్కొన్నారు. రూ.14,84,900 ల ప్రభుత్వ నిధులు సొంతానికి వినియోగించినట్లు తేలడంతో అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రూ.8,50,000 ప్రభుత్వానికి చెల్లించినప్పటికీ ఇంకా రూ.6,34,900 చెల్లించలేదు. రాజేశ్వరరావు తొండంగి మండలంలో సుమారు 9 నెలల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో సచివాలయ ఉద్యోగులు గ్రూప్ 2 శిక్షణకు వెళ్లిన సమయంలో జీతాలు మంజూరు చేశారన్న ఫిర్యాదులు ఉన్నాయి. రాజేశ్వరరావు ఇటీవల యోగాపై పాట రాసి పాడినందుకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. రాజేశ్వరరావు సస్పెన్షన్ కావడంతో ఆ స్థానంలో తుని ఎంపీడీవో సాయి నవీన్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించినట్లు సీఈవో తెలిపారు.

గొల్లప్రోలు పీహెచ్‌సీ వైద్యాధికారిపై వేటు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: మహిళను మోసం చేసిన ఘటనలో పీహెచ్‌సీ వైద్యాధికారి సస్పెండ్ అయ్యారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కాకినాడ జిల్లా గొల్లప్రోలు పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ సుబ్బారావు.. కొవిడ్ సమయంలో రాజమహేంద్రవరంలోని ఓ వ్యక్తికి చికిత్స అందించిన సమయంలో అతని బంధువైన ఓ మహిళను నమ్మించి మోసం చేశారు. ఆమె నుంచి నగదు, బంగారు తీసుకున్నారు. దీనిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 28న వైద్యుడిని అరెస్ట్ చేయగా ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. ఈ విషయాన్ని పోలీసులు డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకురాగా, ఆయన డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కి నివేదిక పంపించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ సుబ్బారావును సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు చేశారు. ఈ మేరకు అతడిని సస్పెండ్ చేశామని, కాకినాడ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.జె.నరసింహనాయక్ శుక్రవారం తెలిపారు.

(c) eenadu

కాకినాడ

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- సూపర్‌మ్యాన్, జురాసిక్ వరల్డ్ రీబర్త్, ఓభామా అయ్యో రామ, కుబేర, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఓభామా అయ్యోరామ, మార్గన్, 3బీహెచ్‌కే, ది 100, లక్ష్మీ- సూపర్‌మ్యాన్, సత్యగౌరి - వర్జిన్ బాయ్స్, తిరుమల - తమ్ముడు, సీఅండ్‌సీ 1- సూపర్‌మ్యాన్, సీఅండ్‌సీ 2- కుబేర, శ్రీప్రియ - జురాసిక్ వరల్డ్ రీబర్త్(ఉ,సా), 3బీహెచ్‌కే (మ,రా), పద్మప్రియ- సూపర్‌మ్యాన్, సూర్య1(వాకలపూడి) - తమ్ముడు, సూర్య 2 - సూపర్‌మ్యాన్..

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్: టమాట - 22, 24, వంకాయలు - 50, 52, 60, బెండకాయలు - 40, పచ్చిమిర్చి - 56, బీర - 36, 46, క్యాబేజీ - 30, క్యారెట్ - 36, దొండకాయలు - 36, బంగాళాదుంపలు - 20, 23, ఉల్లి - 23, 29, గోరుచిక్కుళ్లు - 44, దోసకాయలు - 16, చిక్కుళ్లు- 66, చేమదుంపలు - 40, బీట్‌రూట్ - 32, కీరదోస - 46, బీన్స్‌కాయలు - 76, అల్లం - 48, క్యాప్సికం - 56, చిలకడదుంపలు - 40, ఒకటి చొప్పున అనపకాయ - 15, 20, పొట్లకాయ - 25, 30, అరటికాయ - 7, 9, మునగకాడ - 6, 8, మామిడికాయ - 6, 8, నిమ్మకాయలు(డజన్) - 24, 36, 48.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ నగరం : 80085 74157
సాంబమూర్తినగర్ : 91548 46719, మసీదుసెంటర్ : 91541 18210
గాంధీనగర్ : 80085 74159, బాలాజీచెరువు : 80085 74154

కాలువ శుభ్రం చేశారు..

రెవెన్యూకాలనీ శాంతి నర్సింగ్‌హోమ్ రహదారిలో కాలువ వ్యర్థాలతో పూడిపోయిందని, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాగా స్పందించారు. సిబ్బందితో కాలువను శుభ్రం చేయించి సమస్య పరిష్కరించారు.

స్పందనకు వందనం

మూత బిగించారు..

పళ్లంరాజునగర్ ప్రధాన రహదారిలో విద్యుత్తు నియంత్రికకు ఉన్న బాక్సు మూత తెరిచి బయటకు వేలాడుతోందని, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి మూతను సరిచేశారు.

చెత్త తొలగించారు..

గొడారిగుంట-దుమ్ములపేట బైపాస్ రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి అధ్వానంగా ఉందని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

–న్యూస్‌టుడే, మసీదుసెంటర్

రోడ్డుపై వ్యర్థాలు

కాకినాడ సాంబమూర్తినగర్ సెవెన్‌హిల్స్ రహదారిలో నాలుగు రోడ్ల కూడలి వద్ద చెత్త వేయడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. నగరపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

పొగ.. ప్రజారోగ్యానికి సెగ

నివాస ప్రాంతాలను చుట్టుముడుతున్న తీరు

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

కాకినాడ శివారు సంజయ్‌నగర్ వద్ద ఉన్న డంపింగ్ యార్డులో చెత్తకు సిబ్బంది నిప్పు పెట్టడంతో వెలువడుతున్న పొగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత నాలుగు రోజులుగా పొగ తీవ్రత అధికమై రహదారిపై ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనబడటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర దుర్వాసనతోపాటు ఘాటైన వాసనతో అనారోగ్యానికి గురవుతున్నామని సమీపంలోని సంజయ్‌నగర్, పర్లోపేట వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. చాలా రోజులుగా ఇదే దుస్థితి నెలకొందని, నగరపాలక అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. డంపింగ్ యార్డు సమీపంలోనే కస్టమ్స్ కార్యాలయం ఉంది. గత మూడు రోజులుగా పొగ లోపలకు వస్తోందని, విధులు నిర్వహించలేకపోతున్నామని అధికారులతోపాటు సిబ్బంది వాపోయారు. ఉదయం 7 గంటల నుంచే తీవ్రత అధికంగా ఉంటోందని, ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందికరంగా ఉంటోందని చెబుతున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి చెత్తకు నిప్పు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పొగతో నిండిన డంపింగ్ యార్డు పరిసరాలు

రహదారి కనపడడం లేదు

గత కొన్ని రోజులుగా డంపింగ్ యార్డు వద్ద చెత్తను తగలబెడుతున్నారు. పొగతోపాటు ఘాటైన దుర్వాసన వెలువడుతోంది. పరిసర ప్రాంతాల్లో వ్యాపించడంతో రాకపోకలకు కష్టంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనాలు కనపడడం లేదు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు చర్యలు తీసుకోవాలి. – జోసెఫ్, సంజయ్‌నగర్

పాతుకుపోయి.. ఇష్టారీతిన చెలరేగి

జీజీహెచ్‌లో అరెస్టయిన కామాంధుల వెనుక కొత్త కోణాలు
విద్యార్థినుల ఫిర్యాదుతో పండిన పాపం

ఈనాడు, కాకినాడ: ఆరోగ్య సంరక్షకులకు సహాయకులుగా పనిచేసే (పారామెడికల్) కోర్సులు నేర్చుకుంటే త్వరితగతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశ. అలా విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని కొంతమంది సిబ్బంది వక్రబుద్ధి చూపుతున్నారు. కాకినాడ జీజీహెచ్ కేంద్రంగా వేధింపులకు పాల్పడుతున్న సిబ్బందిపై విద్యార్థినులు ఫిర్యాదు చేయడంతో వారి పాపం పండింది. ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు, ఒక సహాయకుడిని తక్షణం అధికారులు సస్పెండ్ చేయడంతోపాటు అరెస్టు చేశారు.

మరో ఉద్యోగి పాత్ర సైతం..

రెండేళ్ల క్రితం రంగరాయ కళాశాల వైద్య విద్యార్థిని పట్ల ఓ ల్యాబ్ టెక్నీషియన్ అనుచితంగా ప్రవర్తించడంతో అతన్ని విధుల నుంచి తప్పించారు. కేసు పెట్టి జైల్లో వేశారు. తాజాగా ఇప్పుడు నలుగురు ఒకేసారి అరెస్టు కావడం సంచలనంగా మారింది. వీరు కాకుండా మరో ఉద్యోగి పాత్ర సైతం పోలీసు విచారణలో వెలుగుచూసిందని సమాచారం. సదరు వ్యక్తి దివ్యాంగుడు. అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ ఉంటాడని కొంతమంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. నేడో రేపో అతనిని కూడా అరెస్టు చేసే అవకాశం ఉంది.

దశాబ్దాలుగా అక్కడే..

ఇప్పుడు అరెస్టయిన ల్యాబ్ సహాయకుడు, టెక్నీషియన్లు కల్యాణ్ చక్రవర్తి, జిమ్మీరాజు, కేవీఎస్ఎస్ ప్రసాద్, సరిపెల్ల గోపాలకృష్ణ జీజీహెచ్‌లో రెండు మూడు దశాబ్దాలుగా పాతుకుపోయారు. వీరు సహాయ ఆచార్యులు, ఆచార్యులను సైతం లెక్కచేయరని సమాచారం. అంతర్గత విచారణలో కొంతమంది విభాగాధిపతులు కూడా వీరిపై ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. నిందితుల్లో ఒకరైన జిమ్మీరాజు రోజూ విధులకు మద్యం తాగి వస్తాడని.. అసభ్యకరంగా మాట్లాడటం, ప్రవర్తిస్తుంటాడని తమకు ఫిర్యాదు వచ్చిందని ఓ శాఖాధిపతి వివరించారు.

ఉద్యోగ అర్హతలపైనా అనుమానాలు..

లైంగిక వేధింపుల విషయం వెలుగులోకి రాగానే ఇంటెలిజెన్స్ పోలీసులు నిందితుల పూర్తి వివరాలను సేకరించారు. అందులో ఇద్దరు అటెండర్లుగా చేరి ల్యాబ్ టెక్నీషియన్లుగా పనిచేస్తుండడాన్ని గమనించారు. టెక్నీషియన్ కావాలంటే సాంకేతికపరమైన విద్య అభ్యసించి ఉండాలి. అవేవీ లేకుండానే వీరు కొనసాగుతున్నట్లు అనుమానిస్తున్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేస్తున్నా జీజీహెచ్‌లో పర్యవేక్షణ అధికారులు ఈ విషయాన్ని ఎందుకు గుర్తించలేదు..? వారి గురించి తెలిసీ మౌనం దాల్చారా అన్నది చర్చనీయాంశమవుతోంది.

విజన్ మహిళా క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం

గాంధీనగర్, న్యూస్‌టుడే: లయన్స్ విజన్ క్లబ్ ద్వారా మహిళలు చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని లయన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ బాదం బాలకృష్ణ అన్నారు. శుక్రవారం సాయంత్రం లయన్స్ విజన్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధ్యక్షురాలిగా నల్లమిల్లి శ్రీదేవి రెడ్డి, కార్యదర్శిగా బులుసు శ్రీవాణి, కోశాధికారిగా డాక్టర్ వి.విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా రాజేశ్వరి, దేవి హర్షిత, క్లబ్ ఏవోగా రామసుందరి, మెంబర్‌షిప్ కమిటీ ఛైర్ పర్సన్‌గా ఎస్.లక్ష్మి, సర్వీస్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ముత్తా రాజేశ్వరి, విజయలక్ష్మి తదితరులు ప్రమాణం చేశారు. క్లబ్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్, జేఎన్‌టీయూకే మాజీ ఇన్‌ఛార్జి వీసీ మురళీకృష్ణ, ప్రథమ జిల్లా వైస్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాసు, ఉమామహేశ్వరరావు, ప్రసూన, ముంజులూరి విశ్వేశ్వరరావు, రమాసుందరి, ఎం.వి.శాస్త్రి, నిరంజన్, కిశోర్‌కుమార్ తదితరులున్నారు.

నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న బాలకృష్ణ తదితరులు

నేడు జీవనరేఖలు గ్రంథావిష్కరణ

గాంధీనగర్: సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో ఇంద్రగంటి నరసింహమూర్తి రచించిన జీవనరేఖలు కథాసంపుటి ఆవిష్కరణ, పరిచయ సభ జరుగుతుందని సాహితీ స్రవంతి నగరాధ్యక్షుడు మార్ని జానకిరామ్ చౌదరి తెలియజేశారు. అనంతరం జరిగే కవి సమ్మేళనం జరుగుతుందని, కవులు, సాహిత్యాభిమానులు పాల్గొనాలని సూచించారు.

ఇక్కడో కాలువ ఉండాలే!

నగరపాలక సంస్థ పరిధిలోని 2వ డివిజన్, సౌజన్య నగర్ మొదటి వీధి, ఎస్‌ఎస్‌ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డులో డ్రెయిన్లు మూసుకుపోయి.. వాటిపై పిచ్చిమొక్కలు పెరిగాయి. వీటిని తొలగించాలని, డ్రెయిన్లు బాగు చేయాలని ఎన్నిసార్లు శానిటరీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

కానరాని పచ్చదనం

కాకినాడ నగరంలోని గొడారిగుంట-బైపాస్‌రోడ్డు మధ్యలో ఏర్పాటుచేసిన విభాగినిపై గడ్డి పెరిగి కళావిహీనంగా ఉంది. ఎటువంటి మొక్కలు నాటకపోవడంతో విభాగిని అధ్వానంగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు కృషి చేయాలని పలువురు నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్(కాకినాడ)

రాకపోకలకు ఇబ్బందులు..

పళ్లంరాజునగర్ రహదారిలో మూడు రోడ్ల కూడలి వద్ద పైపులైను మరమ్మతులు నిమిత్తం గుంతలు తీశారు. తరువాత రాళ్లను సరిచేయకుండా వదిలేశారు. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

మహిళకు వేధింపులు.. నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: మహిళను వేధించిన వ్యక్తిపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. జగన్నాథపురానికి చెందిన ఓ మహిళకు వివాహమైంది. ఆమె కొంతకాలంగా భర్త నుంచి వేరుగా ఉంటోంది. అదే ప్రాంతానికి చెందిన గౌస్ మొహిద్దీన్ ఆమెను పెళ్లి చేసుకుంటానని వేధిస్తున్నాడు. ఆమె తిరస్కరించడంతో కులం పేరుతో దూషించి, అసభ్యంగా ప్రవర్తించాడు. ఇటీవల ఆ మహిళపై భౌతిక దాడి చేశాడు. గాయపడిన ఆమె జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు.

పట్టాభిరామ్ సేవలు స్ఫూర్తిదాయకం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బీవీ పట్టాభిరామ్ వివిధ రంగాల్లో అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థుల [illegible] సంఘం తరఫున పట్టాభిరామ్ సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వత్సవాయ గోపాల నరసరాజు అధ్యక్షతన జరిగిన సభలో కర్రి భామిరెడ్డి, సత్యస్వరూప్, జీవీకే వర్మ, వేదుల శ్రీరామశర్మ, డాక్టర్ జి.సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పట్టాభిరామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం ప్రతినిధులు

నిబంధనలు పాటించని ఆటోలు సీజ్.. జరిమానా

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: నగరంలో నిబంధనలకు విరుద్ధంగా, పరిమితికి మించి పాఠశాల విద్యార్థులను తీసుకెళుతున్న ఆటోవాలాలపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ బిందుమాధవ్ హెచ్చరించారు. ఆరుగురు కూర్చునే ఆటోలో సుమారు 15 మంది పిల్లలను ముందు, వెనుక, డ్రైవర్ పక్కన సైతం కూర్చోబెట్టి తీసుకెళ్తున్నారు. దీనిపై ఈనెల 9న 'ఈనాడు'లో 'కుక్కేస్తూ..వేలాడుతూ..' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకున్నారు. తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని 100 ఆటోలు సీజ్ చేసి, డ్రైవర్లకు జరిమానా విధించారు. డ్రైవర్లకు స్థానిక ట్రాఫిక్-2 స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ విద్యార్థులు, పిల్లల భద్రత, సురక్షిత ప్రయాణం చాలా ముఖ్యమన్నారు. ఇదే చివరి వార్నింగ్ అని హెచ్చరించారు. ప్రత్యేక తనిఖీల్లో కాకినాడ ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్బీ డీఎస్పీ శ్రీరామకోటేశ్వరరావు, ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

ఈనాడు స్పందన

ఆకట్టుకుంటున్న ఆభరణాల ప్రదర్శన

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా కాకినాడలో మహిళల కోసం ప్రత్యేకంగా శుక్రవారం పాన్ ఇండియా జ్యువెలర్స్ షో ప్రారంభించినట్లు సంస్థ నిర్వాహకులు సజ్జా అన్నపూర్ణ, నిరంజన్ తెలిపారు. నాగమల్లితోట జంక్షన్ వద్ద గల ద్వారంపూడి భాస్కరరెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో 20 స్టాళ్లలో బంగారు, వెండి, వజ్రాభరణాలు ప్రదర్శిస్తున్నారన్నారు. ఆదివారం రాత్రి 8గంటల వరకూ ప్రదర్శన ఉంటుందని, అవకాశాన్ని కాకినాడ నగర, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రదర్శనను తిలకిస్తున్న కొనుగోలుదారులు

SAFE EMERGENCY HOSPITAL
MEDICAL & HEALTH
AP State Government Employees
Medical Reimbursement
facility available at
SAFE EMERGENCY HOSPITAL
Bhanugudi Junction, Kakinada
Cont: 96038 39111

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 12, 23వ డివిజన్లలో కొండబాబు పర్యటించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ఆయన కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. వమ్మి బాలాజీ, గెద్దం పూర్ణచంద్రశేఖర్, గాదె శివరామకృష్ణ, గుత్తుల జగదాంబ, చింతలపూడి రవి, గుత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనపై వివరిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

మహిళల భద్రతకు పెద్దపీట

మసీదుసెంటర్(కాకినాడ): రంగరాయ వైద్య కళాశాల విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేశారని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. విద్యార్థినులు ఫిర్యాదు చేసిన 24 గంటల్లో అధికారులు వెంటనే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకున్నారని చెప్పారు. మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.

ఘనంగా మరిడమ్మ జాతర

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జగన్నాథపురంలోని మరిడమ్మతల్లి జాతర శుక్రవారం ఘనంగా జరిగింది. పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అమ్మవారిని దర్శించుకున్నారు.

పీజీలో అర్హత సాధించిన విద్యార్థులతో పీఆర్ కళాశాల అధ్యాపక బృందం

ఉన్నత విద్యతో మంచి భవిష్యత్తు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సాధారణ డిగ్రీలతో సరిపెట్టకుండా ఉన్నత విద్యలో రాణిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఆంజనేయులు అన్నారు. కళాశాలలో 2024-25లో డిగ్రీ పూర్తి చేసి వివిధ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి పీజీ సెట్ రాసి మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను శుక్రవారం అభినందించారు. అకడమిక్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, సంజీవ్‌కుమార్, డా.కె.లక్ష్మణ్, డా.జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్టీసీ కాంప్లెక్సు రైతుబజార్‌కు సెలవు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద గల రైతు బజార్ కూరగాయల వ్యాపారి ఓదూరి ఏసుబాబు అకాల మరణంతో శనివారం రైతుబజార్‌కు సెలవు ప్రకటిస్తున్నట్లు ఎస్టేట్ అధికారి కృష్ణారావు తెలిపారు. నగర వాసులు గమనించాలని కోరారు.

గేట్ క్లబ్‌తో క్రైట్ ఒప్పందం

గాంధీనగర్: క్రైట్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గేట్ ప్రత్యేక శిక్షణ కోసం హైదరాబాద్‌కు చెందిన గేట్ క్లబ్ అధ్యక్షుడు ఎం.దశరథ్ బృందంతో శుక్రవారం ఒప్పందం చేసుకున్నట్లు క్రైట్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ రేవతి, రామకృష్ణ శుక్రవారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ ఒప్పందంతో 17మంది నిపుణుల బృందం విద్యార్థులకు శిక్షణ ఇస్తుందని చెప్పారు. విద్యార్థుల కలల సాకారానికి విద్యాసంస్థల ఛైర్మన్ పోతుల విశ్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

పేద కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పేద ప్రజలకు సేలందించేందుకే నారా లోకేశ్ యువజన ఫౌండేషన్‌ను స్థాపించినట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సబ్బు అన్నారు. విజయవాడకు చెందిన కేవీ రమణ, ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె రసజ్ఞ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఫౌండేషన్ కార్యాలయంలో 50 మంది పేదకుటుంబాలకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. నలుగురు పేద విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. కర్రి వీరబాబు, మండపాక సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సం సందర్భంగా నగరంలో శుక్రవారం నిర్వహించిన ర్యాలీని డీఎంహెచ్‌వో డా.నరసింహనాయక్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివాహ వయస్సు అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. తల్లి కావడానికి సరైన వయస్సు శారీరక, మానసిక ఆరోగ్యం ముఖ్యమని చెప్పారు. డీఐవో సుబ్బరాజు, పీవోడీఎల్‌టీఓ ప్రభాకర్, అరుణ, లక్ష్మి, విల్సన్, రవి, గణాంక అధికారి శ్రీనివాసరావు, సూర్యచంద్రరావు, నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు

గాంధీనగర్: మానవ వనరుల అభివృద్ధితోనే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు అన్నారు. లక్ష్మీనారాయణ నగర్‌లో ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల, సాంబమూర్తినగర్‌లోని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలల్లో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కరుణ, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తేజేశ్వరరావు, గణాంకశాస్త్ర విభాగ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంస్థ సర్కిల్ కార్యాలయం వద్ద ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్స్ సమస్యలు పరిష్కరించాలని, జేఎల్ఎం(గ్రేడ్-2)లకు ఏఎల్ఎంలుగా నూతన సర్వీస్ రూల్స్‌లో ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. విద్యుత్తు ఉద్యోగుల సమస్యలపై ఈ నెల 21న తలపెట్టిన చలో విజయవాడను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం పర్యవేక్షక ఇంజనీరు జి.ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీరు ఎన్.ఉదయ్‌భాస్కర్‌లకు వినతి పత్రాలు అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, యూనియన్ కంపెనీ సెక్రటరీ ఎస్.శ్రీనివాసశేఖర్, దుర్గాడ రాజు, శంకరరావు, వెంకన్నబాబు, సూర్యనారాయణ తదితరులున్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

ఉద్యోగ మేళాలో 8 మంది ఎంపిక

సాంబమూర్తినగర్: జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం కాకినాడలోని ధరిత్రి అడ్వయిజరీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థలో టెలికాలర్ ఉద్యోగాలకు నిర్వహించిన మేళాకు 18 మంది హాజరయ్యారు. వీరిలో 8 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ వి.అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.సువర్చల తెలిపారు. జేకేసీ కోఆర్డినేటర్ డా.పి.సంజోత, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి, అధ్యాపకులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపికైన వారితో ప్రిన్సిపల్ అనంతలక్ష్మి తదితరులు

వేలం ప్రకటన

మహారాజ శ్రీ కాకినాడ 3వ అ॥ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 19/2016 in O.S. 961/2014
Between :
Rajana Someswararao ...DHR/వాది
and
Chekka Venkata Swamy ...JDR/ప్రతివాది

పై నెంబరు కేసులో యీ క్రింది షెడ్యూలు దాఖలా JDR (ప్రతివాది) తాలూకు స్థిరాస్తిని శ్రీ కోర్టు వారిచే ది.28-07-2025వ సం॥ తేదీన ఉదయంగం.10-30 ని॥ల నుండి వేలంకాబడును. కావున పాడుకొనదలచినవారు పూర్తి వివరములు కొరకై పై కోర్టు వారి సెంట్రల్ నాజరు వారి ఆఫీసు వద్ద గాని, DHR(వాది) తరపు అడ్వకేట్ గారి ఆఫీసు వద్ద గాని సంప్రదించవలెను.

వేలం కాబడు ఆస్థి వివరం: Previously East Godavari District at present Kakinada District, Kakinada Sub-Registry, Kakinada municipal corporation area, Kakinada, Akellavari Street, Tiled House and Godown measuring 338 sq.yards bearing Door No.36-9-2/1 within the following boundaries: **East:** 23.88 meters: House of Chekka Sreeramulu; **West:** 23.16 meters: Property belongs to Jonnada Family and pucha family; **South:** 9.36 meters: Akellavari Street; **North:** 9.30 meters: Kouthavari Street.
With all easementary rights etc.
DHr's Value : Rs. 4,40,00,000/-
Amins Value : Rs. 65,00,000/-
JDr's Value : Not Given

KARRA VENU, ADVOCATE
Kakinada Dt.11-07-2025 KAKINADA, Cell: 9849548272

IN THE COURT OF THE III ADDL.DISTRICT JUDGE: KAKINADA
ARB E.P. No.103/20,ARC No.62/2018
Between:
M/s Shiram City Union Finance Ltd., Branch at Peddapuram
Rep. though G.P.A Holder D.Rammohan, Regional Manager, (Rajahmahendravaram Zone),
Peddapuram ... **Decree Holder**
And
1.Jagadam Pallamraju
2.Jagadam Umarani
3.Guntuku NageswaraRao ..... **Judgment Debtor**

పై నెంబరు గ్రంథము నందు డిక్రీ బాకీ మరియు ఖర్చులు దర్మిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులు వసూలు చేసుకునే నిమిత్తం 1వ JDR అయిన శ్రీ జగడం పల్లంరాజు గారి యెక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ క్రింది ఇ.పి.షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టు వారు 30.07.2025 తేదీన శ్రీ కోర్టు వారి ఆవరణలో ఉదయం.10.30 ని॥ల నుండి బహిరంగంగా వేలం నిర్వహించబడునని, కావలసినవారు శ్రీ కోర్టు వారి యెదుట జరుగు వేలం పాటలో పాల్గొని పాడుకోవలసినదిగాను యిందుమూలముగా యావన్మందికి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచటం అయినది. వేలం పాటలో పాల్గొనదలచిన వారు తరుపరి వివరముల కొరకు కాకినాడ 3వ అదనపు జిల్లా కోర్టు మరియు నజారత్ వారి ఆఫీసు నందు సంప్రదించగలరు.

SCHEDULE FILD BY THE DHR
East Godavari District, Kakinada Sub-Registry, Kakinada Urban Mandal, Kakinada Municipal Corporation, Block No.33, Present Ward No.13, T.S.No: 1575 Part, Previous Assessment No.1060006465, D.No. 19-4-39, measuring 63 Sq.Yds of site together with semi constructed R.C.C building is measured and bounded by **East**: 20.06 Feet 2.6 Feet Width lane of this Property and thereafter property of S.Subhadramma, **West**: 18.6 Feet ACC Sheet shed of B. Veeranna, **North**: 29 Feet House of N.Pallalamma , **South**: 29.2 Feet Road.
Value of the Schedule property:
DHR విలువ : రూ.15,00,000
అమీనావిలువ : రూ.70,00,000
మార్కెట్ విలువ : రూ.10,71,000
JDR విలువ : ఇవ్వలేదు

GSMN స్వామి, అడ్వకేట్,
కాకినాడ 11.07.2025 గాంధీనగర్, కాకినాడ,సెల్: 9866191397, 7013511357

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

చిరు వ్యాపారులకు గొడుగులు, టోపీలు అందిస్తున్న సూరిబాబు

పవన్ స్ఫూర్తితో పేదలకు సేవలు

పిఠాపురం: ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో పేదలకు సేవలందిస్తున్నామని కొణిదెల వెంకటరావు, అంజనాదేవి సేవాసంఘం అధ్యక్షుడు కరణం సూరిబాబు అన్నారు. శుక్రవారం పిఠాపురంలో ఆ సంఘం ద్వారా చర్చిసెంటర్, కోటగుమ్మం, ఉప్పాడ బస్టాండు, పాదగయ కూడలి సమీపంలో రోడ్లపై ఎండలో ఉండే చిరు వ్యాపారులకు గొడుగులు, టోపీలు అందజేశారు. తన వ్యాపార ఆదాయంలో కొంత పేదలకు ఖర్చుచేస్తున్నట్లు చెప్పారు. సంఘ ఉపాధ్యక్షుడు రాంప్రసాద్, జనసేన నేతలు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం

తాళ్లరేవు, గొల్లప్రోలు: గాడిమొగ పీహెచ్‌సీ వైద్యురాలు జయభార్గవి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం శుక్రవారం గాడిమొగలో జరిగింది. ఎంపీహెచ్‌ఈవో బొడ్డు కుమార్ ర్యాలీ నిర్వహించారు. ● తాటిపర్తిలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి సునీతమెర్సీ, పర్యవేక్షణాధికారి అహ్మద్‌బాషా, సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు. గొల్లప్రోలు యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలోనూ డాక్టర్ అమృతరావు, లక్ష్మీరమణ, ఆనంద్ పాల్గొన్నారు.

గాడిమొగలో అవగాహన ర్యాలీ

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 | పెద్దాపురం: 80085 74198 | పిఠాపురం: 80085 65544 | ఉ॥ 10 - మ॥ 1

సమస్య: పిఠాపురం కోటగుమ్మం సెంటర్ నుంచి ఉప్పాడ బస్టాండుకు వెళ్లే మార్గంలో కాలువల్లో వ్యర్థాలున్నాయి. **- శ్రీనుబాబు**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా సిబ్బందితో కాలువలు శుభ్రం చేయించారు.

సమస్య: కరప కొత్తపేట రామాలయం వీధిలో డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుపోయి ఇబ్బందిగా ఉంటోంది. **- వెంకన్న**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నిర్మలాదేవికి చెప్పగా పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు.

సమస్య: కొత్తపల్లి గ్రామం ముత్యాలమ్మగుడి వీధిలో మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. **- శివకుమార్**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

సమస్య: గొల్లప్రోలు దేవీనగర్‌లో కాలువ పూడుకుపోయి మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. **- స్థానికులు**

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో పూడిక తీయించారు.

సమస్య: స్థానిక కొత్తపేట రహదారిపై చెత్తపోగులు తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. చర్యలు తీసుకోవాలి. **- రాజు**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణ కార్మికులతో చెత్త తొలగింపు చర్యలు చేపట్టారు.

సమస్య: వలసపాకల సంతోష్‌నగర్‌లో మురుగు కాలువల్లో పూడిక తీయక దోమలు, వాసపోస్తోంది. **- ఎం.రామచంద్రరావు**

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి మూర్తికి తెలుపగా సిబ్బందితో శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం, కరప, కొత్తపల్లి, గొల్లప్రోలు, పెద్దాపురం, సర్పవరం జంక్షన్

బీఎల్‌వోలకు ఓటర్ల జాబితాపై శిక్షణ

పెద్దాపురం: పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం పెద్దాపురం నియోజకవర్గంలోని 1 నుంచి 50 వరకు పోలింగ్ బూత్‌ల బీఎల్‌వోలకు ఓటర్ల జాబితా నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల దిల్లీలో శిక్షణ పొందిన పెద్దాపురం తహసీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ కాంతారావు బీఎల్‌వోలకు బాధ్యతలు నేర్పించారు.

ఏరోజు పాఠాలు ఆరోజే చదువుకోండి

'ఈనాడు-మీతోడు'లో ఎంఈవో-2 శివప్రసాద్

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: తరగతిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వింటూ ఏరోజుకారోజు చదువుకోవాలని పదో తరగతి విద్యార్థులకు ఎంఈవో-2 శివప్రసాద్ సూచించారు. గొల్లప్రోలు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రారంభం నుంచే ప్రణాళిక ప్రకారం అన్ని సబ్జెక్టులు చదువుతూ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. రోజువారీగా చెప్పే పాఠాల్లో అర్థంకాని విషయాలను వెంటనే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. సబ్జెక్టుల వారీగా నోట్సు చక్కగా రాసుకోవాలని సూచించారు. పాఠశాలలో నిర్వహించే పరీక్షలన్నింటిలో చక్కగా సమాధానాలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. చేతి రాతను మెరుగుపరుచుకోవాలని వివరించారు. సెల్‌ఫోన్, టీవీలతో సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలన్నారు. రోజువారీగా ఒత్తిడిని దూరం చేసేందుకు కొంత సమయం వ్యాయామం, ధ్యానం చేయాలన్నారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు అధిక మార్కులు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత విద్యావకాశాలు, అవార్డులు లభిస్తాయన్నారు. హెచ్ఎం సూర్యప్రకాశరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో-2 శివప్రసాద్

పరిశుభ్రత అవసరం

పెదపూడి: వ్యక్తిగత పరిశుభ్రత మన బాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ సూచించారు. పెదపూడి మండలం కాండ్రేగుల, శహపురం గ్రామాల్లో శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం.సత్యనారాయణరెడ్డితో కలిసి పారిశుద్ధ్యం, తాగునీటి పంపిణీ పరిశీలించారు.

నైపుణ్యాలు పెంచుకోండి

కాజులూరు: విద్యార్థి దశ నుంచే జీవన నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని భీమాబాయి మహిళా మండలి ప్రోగ్రాం డాక్యుమెంటేషన్ కోఆర్డినేటర్ పి.ఎస్.ఆర్.కనకాంబరం అన్నారు. శుక్రవారం గొల్లపాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. అనితకుమారి, చంద్రకళ పాల్గొన్నారు.

ఇళ్లకు దారి చూపండి

తాళ్లరేవు: జార్జిపేట, పోలేకుర్రు సరిహద్దు దారినుంచి నివాసాలకు వెళ్లకుండా కొందరు వ్యక్తులు ఇనుప కంచె వేయడంపై శుక్రవారం సత్యనారాయణమూర్తి, భాస్కరరావు, సత్యసురేష్, గుత్తుల తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

బాలల సంరక్షణ అందరి బాధ్యత

గొల్లప్రోలు: బాలల సంరక్షణ అందరి బాధ్యతని, బాల్య వివాహాలు జరగకుండా గ్రామ స్థాయి కమిటీలు పర్యవేక్షించాలని స్త్రీశిశు సంక్షేమశాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారిణి దుర్గాదేవి అన్నారు. గొల్లప్రోలులో జిల్లా స్త్రీశిశు అభివృద్ధి సంస్థ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల సంక్షేమ, పరిరక్షణ కమిటీ, అధికారులు, సిబ్బందికి శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు.

భోజన పథకం అమలు పరిశీలన

ఈనాడు కథనానికి స్పందన

గొల్లప్రోలు: గొల్లప్రోలు పరిధిలోని పాఠశాలలకు గురువారం మెగా పీటీఎం రోజునే మధ్యాహ్న భోజనం ఆలస్యంగా సరఫరా కావడం, కొన్నిచోట్ల సరిపోకపోవడంపై 'ఈనాడు'లో శుక్రవారం వార్త ప్రచురితమైంది. ఎంఈవో-2 విచారణ జరిపారు. హెచ్‌ఎంల నుంచి నివేదికలు తీసుకుని ఉన్నతాధికారులకు అందించామన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

తాళ్లరేవు, పెదపూడి: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. సుంకరపాలెంలో తెదేపా క్లస్టర్ సమన్వయకర్త వెంకటేశ్వరరావు, సర్పంచి సమ్మయ్య మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పర్యటించారు. ● అనపర్తి నియోజకవర్గ తెదేపా నేత నల్లమిల్లి మనోజ్ అమ్మలపుత్రరెడ్డి పాల్గొన్నారు. **సామర్లకోట, సామర్లకోట గ్రామీణం:** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెదేపా నాయకులు అన్నారు. శుక్రవారం సామర్లకోట పట్టణంలోని 21వ వార్డులో తెదేపా యువత అధ్యక్షుడు, వార్డు ఇన్‌ఛార్జి వల్లూరి దొరబాబు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు జగదీశ్‌మోహన్, రవిచంద్రప్రసాద్ హాజరయ్యారు. వార్డులో ఇంటింటా తిరుగుతూ ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. గంగాధర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు. ● ఎమ్మెల్యే చినరాజప్ప తనయుడు రంగనాగ్ హుస్సేన్‌పురంలో ఇంటింటా కరపత్రాలు అందజేశారు. శ్రీనివాస్, శ్రీనుబాబు, రామకృష్ణ, వెంకటేష్, జమ్మీ తదితరులు వెంట ఉన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెద్దాపురం: పెద్దాపురం మరిడమ్మను విజయవాడ ట్రాఫిక్ డీఎస్పీ రామచంద్రరావు శుక్రవారం కుటుంబ సభ్యులతో వచ్చి దర్శించుకున్నారు. వేదపండితులు, ఆసాదులు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను ఆలయ ఏసీ విజయలక్ష్మి అందించారు. వెంకటశాస్త్రి, ప్రసాద శర్మ, నాని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

క్లోరినేషన్ సక్రమంగా చేయాలి

కరప: తాగునీటి క్లోరినేషన్ సక్రమంగా నిర్వహించి ప్రజలు తాగేందుకు స్వచ్ఛమైన నీరు అందించాలని డీపీవో రవికుమార్ సూచించారు. కరప శివారు మేహాయపాలెంలో నీటి సరఫరా పథకం వద్ద పర్యటించి స్థానిక ట్యాంకు వద్ద తాగునీటి నాణ్యత పరీక్షించి సిబ్బందికి సూచనలు చేశారు.

ప్రకృతి సాగు చేపట్టాలి

పిఠాపురం: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలని జిల్లా పథక పర్యవేక్షణాధికారి ఎలియాజర్ తెలిపారు. శుక్రవారం వెల్దుర్తిలో రైతు పాటి శ్రీనివాసు వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కల్పించారు.

ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీనివాసనగర్, కాపురస్తులు కోణేటి చంద్రయ్య గారి కుమారుడు ప్రభాకరరావు గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ ది.17-08-2002 తేదీన పుట్టా అనిల్ శ్రీనివాస్ వద్ద నుండి సర్వే నెంబర్ 342 లో L.P.No.8/94 ఉప్పుకూర నందు గల ప్లాట్ నెంబర్ 194, కాకినాడ రిజిస్టర్ ఆఫీసు నెం. 2294/2002గా క్రయం పొంది అనుభవించుచున్నారు. సదరు దస్తావేజుకు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నెం. 2246/2002గాను మరియు వేరొక లింకు డాక్యుమెంట్ నెం.3899/1996 నెంబరు గల దస్తావేజులను నా క్లయింట్‌కు ఒరిజినల్ ఇచ్చినారు.

సదరు నా క్లయింట్ పేర పుట్టబడిన ఒరిజినల్ దస్తావేజు 2294/2002 మరియు 2246/2002, 3899/1996 గల దస్తావేజులను తన వద్ద ఉంచుకొని రెండు ఒరిజినల్స్ అనగా 2246/2002, 3899/1996 గల దస్తావేజులు నా క్లయింట్ ఇంటి పరిసరముల వద్ద కనిపించకుండా పోయినవి. ఎంత వెదికినను కనపడలేదు. కావున సదరు రెండు దస్తావేజులు ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు అందజేయవలసినదిగా కోరుచున్నారు.

మర్ల నరసింహారావు
అడ్వకేట్,
కాకినాడ,
ది. 11-07-2025. కాకినాడ, సెల్: 98482 77373

గోదాము.. ఇంకెన్నేళ్లకు వాడేము..?

కూరాడలో రైతులు పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు చేపట్టిన గోదాము భవన నిర్మాణం అసంపూర్తిగా మిగిలింది. వైకాపా ప్రభుత్వంలో నాబార్డు ద్వారా సహకార సంఘానికి రుణం ఇప్పించి ఆర్భాటంగా ప్రారంభించిన గోదాములు బిల్లులు రాక మధ్యలోనే ఆపేశారు. పీఆర్ ఏఈ శైలజ చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కరప

నెలరోజులుగా నీరు వృథా

పిఠాపురంలోని రామా థియేటర్ దగ్గర ఎల్ఐసీ కార్యాలయానికి వెళ్లే వీధి ముందు పార్కును ఆనుకుని ఉన్న ప్రాంతం వద్ద పైపులైన్ పగిలిపోయింది. దాంతో నెలరోజులుగా నీరు వృథాగా పోతుంది. సకాలంలో బాగు చేయక సమస్యగా మారింది. కలుషితమయ్యే ప్రమాదం ఉంది. పర్యవేక్షణాధికారి జనార్ధన్ మరమ్మతులు చేయిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

మురుగు కాలువపై మొక్కలేల..

కాకినాడ అర్బన్ దుర్గా విద్యుత్‌నగర్, కృష్ణానగర్, బ్యాంకుకాలనీ ప్రాంతాల్లో మురుగు కాలువలపై పెద్ద సంఖ్యలో కలుపు మొక్కలు పెరిగి మురుగు కదలడం లేదు. దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్య బాధ్యుడు జగన్ దృష్టికి తీసుకువెళ్లగా ఉన్నతాధికారులకు చెప్పి మొక్కలు, పూడిక తీయిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, సర్పవరం జంక్షన్

ఆరోగ్యకేంద్రం.. అయ్యింది శుభ్రం

గొల్లప్రోలు పీహెచ్‌సీ ప్రాంగణంలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. పీహెచ్‌సీ భవనం చుట్టుపక్కల పిచ్చిమొక్కలు పెరిగి విషసర్పాలు సంచరిస్తుండడంతో వైద్యం కోసం వచ్చే రోగులు, సిబ్బంది భయాందోళన చెందుతున్నట్లు వైద్యాధికారి సునీతమెర్సీకి 'ఈనాడు' తెలుపగా.. కూలీలతో శుక్రవారం శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

దారికాస్తున్నాయ్.. కదలనంటున్నాయ్..!

మన చైతన్యం.. జనసౌకర్యం

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట పంచాయతీ సర్పవరం జంక్షన్ నుంచి రాయుడుపాలెం కూడలి వరకు ప్రధాన రహదారిపై పెద్ద సంఖ్యలో పశువులు గుంపులుగా సంచరిస్తుండడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రమణయ్యపేటకు చెందిన బీకే మహేష్ సమస్యను 'ఈనాడు' దృష్టికి తీసుకువచ్చారు. సర్పవరం సీఐ పెద్దిరాజు పశువుల పెంపకం దారులకు సమస్య వివరిస్తున్నామని, ఇకపై మాట వినకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు.

చినజగ్గంపేటలో ఆక్రమణల పరిశీలన

గొల్లప్రోలు: చినజగ్గంపేటలోని చెరువును ఆక్రమించి గృహాలు నిర్మిస్తున్న తీరును ఇన్‌ఛార్జి తహసీల్దారు గోపాలకృష్ణ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. స్థానిక బూరవానిచెరువులో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న భవనాన్ని గుర్తించి స్థానికులతో మాట్లాడారు. చెరువు విస్తీర్ణం, ఆక్రమణల తీరుపై సిబ్బందితో చర్చించారు. ఆర్ఐ బాలకృష్ణ, వీఆర్వో నారాయణరావు వెంట ఉన్నారు.

పేదలకు భోజనాలు

సర్పవరం జంక్షన్: పుట్టినరోజున ఆడంబరాలకు పోకుండా కానిస్టేబుల్ దిలీప్‌కుమార్ పేదలకే సేవలందించడం స్ఫూర్తిదాయకమని ఐడీఏ కార్యదర్శి డా.సత్యనారాయణ తెలిపారు. సర్పవరం జంక్షన్‌లో శుక్రవారం పేదలకు నూతన వస్త్రాలు, భోజనం అందించారు. రత్నప్రసాదరావు, కృష్ణమోహన్, వెంకటేశ్వరరావు, ప్రసాద్‌నాయుడు, సత్యనారాయణరాజు అభినందించారు.

శాకంబరిగా అమ్మవారి దర్శనం

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట పంచాయతీ ఏపీఐఐసీకాలనీ దుర్గాదేవికి శుక్రవారం శాకంబరిగా అలంకారం చేశారు. అర్చకుడు భవానీ ఆధ్వర్యంలో ఆషాఢ పూజలు జరిపారు.

ఏపీఐఐసీ కాలనీ దుర్గాదేవి

నిందితులను కఠినంగా శిక్షించాలి

పెద్దాపురం: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో వేధింపులకు పాల్పడిన ఉద్యోగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం పెద్దాపురంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బేబీ, స్నేహలత, సీత, చంటి, జ్యోతి, దేవి, ఇందిరాప్రియదర్శిని, మున్నీ, సత్తిబాబు, క్రాంతికుమార్, శ్రీనివాస్, కృష్ణ, సూరిబాబు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

నిబద్ధతతో పనిచేస్తే మంచి గుర్తింపు

సామర్లకోట: నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు వస్తుందని మండల విద్యాశాఖాధికారి-2 పుల్లయ్య అన్నారు. శుక్రవారం సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ప్రధానోపాధ్యాయురాలు మీనామాధురి, ఉపాధ్యాయులు వాణిప్రభ, భారతిలక్ష్మి, సుగుణ, శ్రీదేవిలకు ప్రస్తుత హెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమానికి పుల్లయ్య, మానవ హక్కుల పరిరక్షణ జిల్లా అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ, పాఠశాల కమిటీ సభ్యులు హాజరయ్యారు. పిల్లల్లో విద్యాభివృద్ధికి, క్రీడల్లో తీర్చిదిద్దేందుకు మీనామాధురి ఎంతో కృషి చేశారన్నారు. లోవరాజు, రమణ, హనుమంతరావు, గురుప్రకాష్, లక్ష్మణ్, దొర, సతీష్, ఇందిర, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మీనామాధురిని సత్కరిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

విద్యార్థులను సురక్షితంగా తరలించాలి

పిఠాపురం: ప్రైవేటు పాఠశాల, కళాశాలలో చదివే విద్యార్థులను సురక్షితంగా తరలించాలని డ్రైవర్లను సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం పిఠాపురంలో పలు ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. ఆటోలు, బస్సులకు సంబంధించి ఫిట్‌నెస్, బీమా, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర దస్త్రాలు ఉన్నాయోలేదో పరిశీలించారు. జాగ్రత్తలు వివరించారు. ఎస్సై మణికుమార్ వెంట ఉన్నారు.

● **పెద్దాపురం:** మీ ఆటోల్లో ప్రయాణించేవారిని క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత మీదేనని, అలా చేర్చాలంటే మీరు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని సీఐ విజయశంకర్ సూచించారు. శుక్రవారం పెద్దాపురం నుంచి సామర్లకోట వెళ్లే ప్రధాన మార్గంలోని ఖాళీ స్థలంలో పట్టణానికి చెందిన ఆటోడ్రైవర్లు, యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సై మౌనిక, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకోండి

గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న జడ్జి శ్రీహరి

పిఠాపురం: కోర్టులో ఏళ్ల తరబడి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోవాలని 12వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం.శ్రీహరి తెలిపారు. శుక్రవారం పిఠాపురం కోర్టు ప్రాంగణంలో మధ్యవర్తిత్వ వారోత్సవాల గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం అవగాహన సదస్సులో మాట్లాడుతూ సత్వర న్యాయం పొందాలంటే మధ్యవర్తిత్వం అవసరమన్నారు. లోక్ అదాలత్‌లో అలాంటి కేసుల నుంచి విముక్తి పొందవచ్చన్నారు. మండల లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదిస్తే మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చన్నారు. జడ్జిలు ఎం.బాబు, ఎం.విజయరామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సేవలు వెలకట్టలేం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణానికి చెందిన మన పెద్దాపురం ఫేస్‌బుక్ టీమ్ సభ్యుల సామాజిక సేవలను వెలకట్టలేమని డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి అన్నారు. శుక్రవారం మరిడమ్మ ఆలయ ప్రాంతంలో అమ్మవారి జాతరకు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి బుధవారం వైద్యపరీక్షలకు పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి వచ్చే గర్భిణులకు అన్నదానం చేసి ఆకలి తీరుస్తున్నారన్నారు. ఎస్సై మౌనిక, టీమ్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్, కోరుకొండ ప్రశాంత్, మార్ని చిన్న, చల్లా జయశ్రీ, మరిడమ్మ, దేవత రాజేష్, ఏసీ విజయలక్ష్మి, సత్తిబాబు, కనకం, చంద్రముఖి, సతీష్, రాజా పాల్గొన్నారు.

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న రామస్వామి, ఎస్సై మౌనిక

SAFE EMERGENCY HOSPITAL
MEDICAL & HEALTH
AP State Government Employees
Medical Reimbursement
facility available at
SAFE EMERGENCY HOSPITAL
Bhanugudi Junction, Kakinada
Cont: 96038 39111

రోగాలతో ఇబ్బంది.. ఆసుపత్రి రద్దీ

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి రోగులు క్యూకడుతున్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు సతమతమవుతున్నారు. ఉదయాన్నే సీహెచ్‌సీకి చేరుకుంటున్నారు. ప్రస్తుతం 30 పడకల ఆసుపత్రిగానే ఉన్నప్పటికీ రోగులకోసం 50 పడకలు ఏర్పాటుచేసి చికిత్స అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పీహెచ్‌సీలు ఉన్నప్పటికీ మెరుగైన వైద్యంకోసం రోగులు ఇక్కడికే వస్తున్నారని వైద్యులు తెలిపారు. శుక్రవారం 230 మంది రావడంతో రద్దీ నెలకొంది. ఇప్పటికే ఇక్కడ 50కిపైగా ఇన్‌పేషెంట్లు ఉన్నారు. మరో పక్క యాక్సిడెంట్ కేసులు, 108లో వచ్చే వారితో ఆసుపత్రి కిటకిటలాడుతోంది. కాగా వైద్యం కోసం వచ్చేవారికి నిరీక్షణ తప్పడం లేదు. ఓపీ విభాగం వద్ద సరైన వసతులు లేక అవస్థలు పడుతున్నారు. వివరాలు ఆన్‌లైన్ చేసే క్రమంలో దాదాపు అరగంట నుంచి గంటసేపు వేచి ఉంటున్నామని రోగులు వాపోతున్నారు. దీని గురించి అడగ్గా వైద్యాధికారిణి సుజాత చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో చేరిన రోగులు

ఓపీ విభాగం వద్ద వరుసలో నిరీక్షణ

వేలం ప్రకటన

మహారాజ శ్రీ కాకినాడ 3వ అ॥ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 19/2016 in O.S. 961/2014

Between :
Rajana Someswararao ...DHR/వాది
and
Chekka Venkata Swamy ...JDR/ప్రతివాది

పై నెంబరు కేసులో యీ క్రింది షెడ్యూలు దాఖలా JDR (ప్రతివాది) తాలూకు స్థిరాస్తిని శ్రీ కోర్టు వారిచే **ది.28-07-2025వ సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥ల నుండి** వేలంకాబడును. కావున పాడుకొనదలచిన వారు పూర్తి వివరములు కొరకై పై కోర్టు వారి సెంట్రల్ నాజరు వారి ఆఫీసు వద్ద గాని, DHR(వాది) తరఫు అడ్వకేట్ గారి ఆఫీసు వద్ద గాని సంప్రదించవలెను.

వేలం కాబడు ఆస్తి వివరం: Previously East Godavari District at present Kakinada District, Kakinada Sub-Registry, Kakinada municipal corporation area, Kakinada, Akellavari Street, Tiled House and Godown measuring 338 sq.yards bearing Door No.36-9-2/1 within the following boundaries: **East:** 23.88 meters: House of Chekka Sreeramulu; **West:** 23.16 meters: Property belongs to Jonnada Family and pucha family; **South:** 9.36 meters: Akellavari Street; **North:** 9.30 meters: Kouthavari Street.

With all easementary rights etc.

DHr's Value : Rs. 4,40,00,000/-
Amins Value : Rs. 65,00,000/-
JDr's Value : Not Given

KARRA VENU, ADVOCATE
Kakinada Dt.11-07-2025 KAKINADA, Cell: 9849548272

శ్రీ బొగ్గవరపు సుబ్బారావు సత్రం
దేవదాయ ధర్మదాయ శాఖ, కాకినాడ
టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ నగరం మరియు మండలంలో గల శ్రీ బొగ్గవరపు సుబ్బారావు సత్రం తాలూకు సామర్లకోట మండలం బోయినపూడి గ్రామం నందు గల ఈ దిగువ పట్టికలో తెలియపర్చిన పల్లం భూమికి 2025-26 నుండి 2027-28 అనగా 3 సం॥రముల కాలపరిమితికి కౌలు హక్కునకు టెండర్ కమ్ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షమున నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు వేలం పాట షరతుల వివరములు తెలుసుకొనదలచినవారు సత్రం కార్యాలయం పనిచేయు వేళలలో సంప్రదించవలెను.

వ. నెం.	భూమి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం	పాట తేది, సమయం	బహిరంగ వేలం జరుగు ప్రదేశం
1	బోయినపూడి గ్రామం సామర్లకోట మండలం	62/1	2-39	21-7-2025 మధ్యాహ్నం 3.00 గంటలకు	బోయినపూడి గ్రామ పంచాయతీ వద్ద

కాకినాడ,
తేది:11-07-2025.
బొగ్గవరపు గోకులకృష్ణ
FFM ఛైర్మన్
సం/- జి.శివబాబు
కార్యనిర్వహణాధికారి
శ్రీ బొగ్గవరపు సుబ్బారావు సత్రం, కాకినాడ

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 43/2024 in O.S.No 104/2020

Between:
తేతల సత్యస్వరూపరెడ్డి, S/o సత్యనారాయణరెడ్డి 31 సం॥లు, వ్యాపారం మరియు వ్యవసాయం, డోర్ నెం, 4-184, రంగంపేటవారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, అనపర్తి JCJC ...DHR
And
కాకరపల్లి బాల బాలాజీ, S/o సత్యనారాయణ, 43 సం॥లు, వ్యాపారం డోర్ నెం. 2-263, మెయిన్ రోడ్, గంద్రేడు, పెదపూడి మండలం, కాకినాడ JCJC ...JDR

వేలం ప్రకటన

పై నెంబరు EP దావా గ్రంథమునకు సంబంధించి ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి శ్రీ కోర్టువారి ఎదుట ది.29-07-2025న ఉదయం 10.30 ని॥ల నుండి శ్రీ కోర్టువారి ఎదుట వేలం కాబడును. ఆసక్తిగలవారు వేలంలో పాల్గొనవలసిందిగా యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

SCHEDULE

District: Kakinada   Sub Registry: Biccavole
Mandal: Pedapudi   Village: Gandredu

In Gandredu Grampanchayat Area, In Gandredu Village, In R.S. No.306/2, In 2nd Block, a Mangalored tiled house shed, near bearing Door No: 2-213, an extent of 180 Sq. Yards = 150-49 Sq. Meters of site, belongs to JDR is bounded by: **East:** 30-00 Feet-09-14 Meters - Wall belongs to Masina Sathi Raju etc., **West:** 30-00 Feet-09-14 Meters - Rajaveedhi; **North:** 54-00 Feet - 16-45 Meters - Site belongs to Panchayat; **South:** 54-00 Feet - 16-45 Meters - Site belongs to Gubbala Suryanarayana

In the above stated boundaries, an extent of 180 Sq. Yards = 150n49 Sq. Meters of site covered with a Mangalored tiled house shed, doors, door ways, house roof, current service, fruit bearing trees, water ways, and all other easement rights there on.

DHR Value :3,00,000/-   **Warrant Amount : 7,56,993/-**

వేలం తేదీ: ది.29-07-2025
Further Hearing: 05-08-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

G.రవికుమార్, T.V.నారాయణరెడ్డి
DHR తరపు అడ్వకేట్స్

(c) eenadu

తుని
•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

తలుపులమ్మకు సారె సమర్పణ

తుని గ్రామీణం: ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపులమ్మ అమ్మవారి లోవ దేవస్థానంలో ఆషాఢమాస ఉత్సవాల నేపథ్యంలో శుక్రవారం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చి అమ్మవారికి పసుపుకుంకుమతో కూడిన సారె, చీర సమర్పించారు. అనంతరం నిర్వహించిన సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు పాల్గొన్నారు. భక్తులకు ఆలయాధికారులు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ స్వాగతం పలికారు.

వనదుర్గ ఆలయంలో చండీహోమం

అన్నవరం: అన్నవరం సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి వారం నిర్వహించే హోమంలో భాగంగా వైదిక బృందం ఆధ్వర్యంలో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

వీధి దీపాలు వెలిగించరూ..!

సమస్య: మండలంలోని దానవాయిపేట జడ్పీ ఉన్నత పాఠశాల కాలనీలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. - రాజు, స్థానికుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి వీధి దీపాలు వేయిస్తాం. - విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, తొండంగి

సర్వీసు రహదారులు, హైవే అంచుల అభివృద్ధి

ఈనాడు స్పందన

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి అధికారులు ఎట్టకేలకు నిర్మాణ పనులను చేపట్టారు. 'హైవే నిర్మాణాలు తూతూ... ప్రయాణికులకు పాట్లు' శీర్షికన ఈనాడులో 3న ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. యర్రవరంలో ఎస్‌హెచ్ అనుసంధానమై ఉన్న సర్వీసు, అప్రోచ్ రోడ్లను పునరుద్ధరించారు. హైవే అంచులపై నీరు చేరకుండా ఏర్పాట్లు చేశారు. చిన్నింపేటలో కాలువలపై ఉన్న స్లాబు రాళ్లను సరిచేశారు. ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించే పనులు శుక్రవారం జరిగాయి. పనుల నిర్మాణంపై ప్రయాణికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నిండాలి.. పండాలి
సాగరాల్లో అరకొరగా నిల్వలు

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలంలో మధ్య, చిన్న తరహా సాగు నీటి ప్రాజెక్టులు, పుష్కర ఎత్తిపోతల పథకం వరకు కరువకిపేదే వనరులు నిండాలి. ఒక్కొక్క సాగు కాలం ఖరీఫ్‌లో ఆరు వేల హెక్టార్లు పండాలి. నీటి వనరులు ఉన్నా ఏటా నిర్వహణలోపాలతో ఒడుదొడుకుల మధ్య సేద్యం సాగుతోంది. ఇప్పటికిప్పుడు నీటి వనరులన్నీ అరకొర నీటితో ఉన్నాయి. 10 వేల ఎకరాలకు సాగు నీరు అందించాల్సిన ఏ.గోకవరం సమీపంలోని సుబ్బారెడ్డి సాగర్‌లో నీటిమట్టం 80 మీటర్లు ఉంది. ఏజెన్సీ ఉపప్రవాహ ప్రాంత మన్యంలోని 40 చదరపు మైళ్ల విస్తీర్ణంలో కురిసిన వర్షం ఈ ప్రాజెక్టుకు చేరుతుంది. పూర్తి జలాశయ మట్టం 234 మిలియన్ ఘనపుటడుగులకు కనీస స్థాయిలో నీరు ఉంది. ఆగస్టు మొదటి వారంలో నీటిని విడుదల చేయాల్సి ఉంది. ఈలోగా వర్షాలు సానుకూలం అయితేనే ఆయకట్టుకు నీటి భరోసా..! మరోవైపు, ప్రాజెక్టు పరిధిలో నీటి పారుదల సమస్యలు పెద్దదిగా ఉంది.

కట్టు 'చింత' లే: మరో చిన్నతరహా సాగునీటి ప్రాజెక్టు చంద్రబాబు సాగర్ కింద 4900 ఎకరాల ఆయకట్టు ఉంది. కట్టుచింతల ప్రాజెక్టు పరిధి ఈ జలాశయాన్ని 2003లో కట్టారు. 73.66 మిలియన్ ఘనపుటడుగుల నీటినిల్వ సామర్థ్యం ఉన్న ఈ జలాశయానికి, ఎగువ ధారపల్లి, బురదకోట కొండల్లోంచి వచ్చే ఊటలు, వర్షమే ఆధారం. ఇప్పటికి నీటి నిల్వ ఉన్నా కాలువలు తవ్వక అక్కరకు రావడం లేదు. ఈ సాగునీటి పథకం పరిధిలో చివరి ఎకరాకు నీరు చేరాలంటే కుడి కాలువ 2.1 కి.మీ పొడవున, ఎడమ కాలువను 8.78 కి.మీ పొడవున తవ్వాల్సి ఉంది. ఇందుకోసం 112 ఎకరాలు భూసేకరణ జరిగి ఏళ్లు గడుస్తున్నా కాలువల తవ్వకంపై పాలకులు దృష్టి సారించలేదు.

అధికారుల వివరణ

సుబ్బారెడ్డి సాగర్ పరిధిలో నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా ఏటికాలువతో పాటు పంటకాలువల అభివృద్ధిపనులకు జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. చంద్రబాబుసాగర్ కాలువల తవ్వకం విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో ఉందన్నారు.

సుబ్బారెడ్డిసాగర్‌లో అడుగంటిన నీరు

ముఖ గుర్తింపుతో అక్రమాలకు అడ్డుకట్ట
పోషణ ట్రాకర్ యాప్‌లో నమోదు

గండేపల్లి, జగ్గంపేట: రక్తహీనత నుంచి చిన్నారులు, గర్భిణులు, బాలింతలను కాపాడి ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, సరుకులు అందజేస్తున్నాయి. ఇవి పక్కదారి పట్టకుండా అర్హులకు అందజేసేందుకు జులై 1 నుంచి పోషణ్‌ట్రాకర్ యాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. దీంతో కేంద్రాలకు ఎవరు వచ్చి సరుకులు తీసుకుంటున్నారో యాప్‌లో ముఖ గుర్తింపు చేయడంతో ఓటీపీ ఆధారిత లబ్ధిదారుల వివరాలు నమోదవుతున్నాయి.

యాప్‌లో ముఖ గుర్తింపు చేస్తున్న సీడీపీవో

మూలకు చేరిన 2జీ ఫోన్లు

గత ప్రభుత్వం బాల సంజీవని నమోదుకు ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు 2జీ ఫోన్లు అందజేసింది. అవి చాలావరకు పనిచేయడం లేదు. దీంతో ఎక్కువ మంది సిబ్బంది సొంత చరవాణులను వాడుతున్నారు. ప్రస్తుతం టేక్ హోం రేషన్ (టీహెచ్‌ఆర్) బాలింతలకు బాలామృతం, 25 గుడ్లు, రెండున్నర లీటర్ల పాలు రెండు దఫాలుగా అందజేస్తున్నారు. గర్భిణులకు అందించే బాల సంజీవని కిట్‌లో భాగంగా రెండు కిలోల బొబ్బెర్లు, కేజీ అటుకులు, చిక్కీలు, ఖర్జూరం, బెల్లం పావుకిలో, మూడు కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అర లీటర్ నూనె ఇస్తున్నారు.

పక్కాగా అమలుకే..

ఏ కేంద్రంలోనూ అక్రమాలు జరగకుండా నేరుగా లబ్ధిదారునికి సరుకులు అందేవిధంగా ముఖ గుర్తింపు అమలు చేస్తున్నాం. ప్రస్తుతం సిబ్బంది సొంత చరవాణులు వినియోగిస్తున్నారు. - పూర్ణిమ, సీడీపీవో, జగ్గంపేట

మండలం	కేంద్రాలు	గర్భిణులు	బాలింతలు	0-6 చిన్నారులు
జగ్గంపేట	60	442	358	4253
గండేపల్లి	35	264	216	2408
కిర్లంపూడి	87	380	330	3563

ఇంటింటా సంక్షేమ పత్రాల పంపిణీ

సిరిపురంలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: మండలంలోని సిరిపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఆయన వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని తప్పక నెరవేర్చి ప్రజల మన్ననలు పొందుతామన్నారు.

పోతులూరులో సుపరిపాలన

ప్రత్తిపాడు: పోతులూరు గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం శుక్రవారం జరిగింది. నాయకులు పంచాది పేరబాబు, నాగులపల్లి బాబ్జీ, బద్ది వెంకట నేతృత్వంలో గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. నాయకులు కొమ్ముల కన్నబాబు, అమరాది వెంకటరావు, వాకపల్లి, సర్పంచులు రొంగల నాగేశ్వరరావు, తటవర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

శంఖవరం: గౌరంపేటలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు ప్రచారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు బద్ది రామారావు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్నా శివ, మహేష్ తదితరులు ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు.

పోతులూరులో అభివృద్ధిని వివరిస్తున్న నేతలు

వార్డులో పుర అధికారులు, ఛైర్‌పర్సన్ పర్యటన

ప్రజలతో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్, కమిషనర్

తుని: వార్డుల్లో ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలని పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి సిబ్బందిని ఆదేశించారు. 12వ వార్డులో కమిషనర్ ఎ.వెంకట్రావు, కౌన్సిలర్ బుజ్జితో కలిసి శుక్రవారం పర్యటించారు. స్థానికులు రక్షిత తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, కాలువలు శుభ్రం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు చింతాడ రాము, పిల్లి మార్కండేయులు, మేకల దేవి, తోలేటి ప్రసాద్, కూరపాటి రఘు, కర్రి శివ పాల్గొన్నారు.

ఘనంగా యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఏలేశ్వరంలో నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు బీవీ రావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఎంఆర్ కృష్ణ, యూబీఎం కుమార్, ఎన్‌వీ రావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. ఎంప్లాయీస్ యూనియన్ చేసిన పోరాటాలతోనే ఆర్టీసీ కార్మికులకు తొలిసారిగా వేతన సవరణ జరిగిందన్నారు. యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు.

నినదిస్తున్న కార్మికులు, నాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

గండేపల్లి: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి గ్రామంలో వెంకటస్వాములు గుడివీధి, శెట్టిబలిజపేట ప్రాంతాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. శెట్టిబలిజపేట కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రధాన సమస్య డ్రైనేజీ వెళ్లే మార్గం లేక దుర్గంధభరితంగా తయారైందని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి సమస్యలన్నీ పరిష్కరించేందుకే ఈ పర్యటన అన్నారు. నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, గండేపల్లి సొసైటీ ఛైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట: రాజకీయాలకతీతంగా గ్రామాల్లో మౌలిక వసతుల అవసరాలపై ప్రజలు ప్రజాదర్బార్ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై ప్రజలు వినతిపత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. బాబాసాహెబ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల కృష్ణవర్మ, మారిశెట్టి భద్రం, రేఖ బులిరాజు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

'తెదేపా నాయకులను విమర్శిస్తే సహించం..'

జగ్గంపేట: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జడ్పీ తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్‌లను విమర్శిస్తే సహించేది లేదని జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు హెచ్చరించారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల వైకాపా నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందన్నారు. సుమన్, వల్లీ, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పితే ప్రమాదమే..!



కొత్తరాజుపాలెం నుంచి పిఠాపురం మండలం బి.కొత్తూరు మీదుగా గొల్లప్రోలు వెళ్లే ర.భ. రహదారిలో కల్వర్టు దుస్థితి ఇది. కిర్లంపూడి, రామకృష్ణాపురం, రాజుపాలెం గ్రామాల్లోని పంటపొలాల్లో దిగుడు నీరు కలిసేలా ఏలేరు ప్రధాన కాలువను ఆనుకుని నిర్మించిన కల్వర్టుకు కాలువవైపు రక్షణ గోడ పూర్తిగా ధ్వంసమైంది. కల్వర్టు ప్రదేశం మలుపు తిరిగి ఉండడంతో ఒకపక్క రోడ్డు మధ్యలోకి వచ్చిఉండడంతో ఈప్రదేశం ప్రమాదకరంగా ఉంది. ర.భ.శాఖ అధికారులు స్పందించి ఇక్కడి పరిస్థితులను మెరుగుపరచాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కిర్లంపూడి

శునకాలతో బేజారు..!

రౌతులపూడి- శంఖవరం ప్రధాన రహదారిలో శునకాలతో ఇబ్బందులు తప్పడం లేదు. ఆ వైపుగా వెళ్లే ద్విచక్రవాహనదారులు కుక్కల బెడదతో బెంబేలెత్తుతున్నారు. రోజూ పదుల సంఖ్యలో వాహనాలు తిరిగే ఈమార్గంలో గుంపులుగా శునకాలు ఎప్పుడు దాడి చేస్తాయోననే భయాందోళన వాహనదారులకు ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రౌతులపూడి

ఆదిలోనే సాగు కష్టాలు

రైతుకు ఆదిలోనే సాగు కష్టాలు మొదలయ్యాయి. ఖరీఫ్‌లో సాగుకు సిద్ధమైన గుర్రంపాలెం రైతులు ఇప్పటికే నారుమడులు సిద్ధం చేసుకున్నారు. ఆశించిన స్థాయిలో వర్షాల్లేక నారుమడులు ఎండుతున్న పరిస్థితి. మొలకలు వచ్చినప్పటికి గత వారంరోజులుగా వరుణుడు చాటేయడంతో కళ్లముందే ఎండిపోతున్నా చూస్తూ ఏమీ చేయలేని దుస్థితిలో రైతులు ఉన్నారు. వర్షాలపై ఆధారపడిన మెట్టరైతుకు ఏటా సాగునీటి కష్టాలు తప్పడంలేదు. - న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు

తుని పట్టణం: రోటరీక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. అధ్యక్షుడిగా టి.నాగిరెడ్డి, కార్యదర్శిగా డి.ప్రసన్నకుమార్, కోశాధికారిగా పి.లక్ష్మీ సూర్యనారాయణ మూర్తి ఇతర కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై.కల్యాణ చక్రవర్తి ప్రమాణస్వీకారం చేయించారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని సభ్యులు తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు

తల్లీబిడ్డ సంరక్షణకు చర్యలు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కిర్లంపూడిలో తల్లీ బిడ్డ సంరక్షణపై శుక్రవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి డా.రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ప్లకార్డులు చేతబట్టి ర్యాలీ చేశారు. సీహెచ్‌వో జ్యోతి, పీహెచ్‌ఎన్ అన్నపూర్ణ, హెల్త్ సూపర్‌వైజర్లు హెల్త్ అసిస్టెంటు, ఏఎన్‌ఎమ్‌లు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీలో వైద్యాధికారులు, సిబ్బంది

పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల పరిశీలన

గండేపల్లి: తాళ్లూరులో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు సక్రమంగా ఉన్నవి లేనిది శుక్రవారం పరిశీలించినట్లు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ (ఎస్‌ఎస్‌జీ) ఉమ్మడిజిల్లా ఇన్‌ఛార్జి ప్రశాంత్ బాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది గ్రామంలో పాఠశాలల్లోనూ, గృహాల వద్ద, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్‌సెంటర్లు వద్ద నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించామన్నారు. చెత్త సంపద కేంద్రాలు, గ్రామంలో అభివృద్ధి పనులపై రికార్డులు పరిశీలించారు. పంచాయతి కార్యదర్శులు తరంగణీ, షకీలా, బృంద సభ్యులు పాల్గొన్నారు.

తుని గ్రామీణం: వర్షాకాలం నేపథ్యంలో పంచాయతీల్లో సిబ్బంది పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీడీవో సాయి నవీన్ సూచించారు. ఎన్ఎస్వీ నగరంలో శుక్రవారం వేకువజామున చెత్త సేకరణ తీరును ఆయన అకస్మాత్తుగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల వ్యాప్తిపై చర్యలు చేపట్టాలని సూచించారు. సచివాలయ పరిపాలన తీరును పరిశీలించి సిబ్బందికి గ్రామస్థుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు.

ఓటర్ల విధి విధానాలపై బీఎల్వోలకు శిక్షణ

గండేపల్లి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల విధివిధానాలపై బీఎల్వోలకు సమగ్ర శిక్షణ ఇచ్చామని శిక్షణ రిసోర్స్ పర్సన్ సాయి కిరణ్ అన్నారు. గండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్లు దివ్య భారతి, నాగేశ్వరరావు, బూత్‌లెవెల్ అధికారులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

'దళితుల ఐక్యతపై కుట్ర తగదు..'

జగ్గంపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో దళితుల ఐక్యతపై రాజకీయ పార్టీలు కుట్ర చేయడం తగదని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు, రాక్స్ అధినేత ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. శుక్రవారం జగ్గంపేటలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ముసుగులో దేశవ్యాప్తంగా దళితుల ఐక్యతపై అన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. కొప్పుల ప్రేమ్‌బాబు, కనికళ్ల నాని, బచ్చుల చిన్నా తదితరులు పాల్గొన్నారు.

'టిప్పర్లు ఆపకుంటే దీక్షకు దిగుతా..'

శంఖవరం, న్యూస్‌టుడే: ప్రజలకు ప్రమాదకరంగా మారిన టిప్పర్ల రాకపోకలను అపకపోతే నిరాహార దీక్ష చేపడతానని సామాజికవేత్త, జనసేన నాయకుడు మేకల కృష్ణ అన్నారు. శంఖవరంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ..రౌతులపూడి మండలం నుంచి శంఖవరం, కత్తిపూడి మీదుగా వెళ్లే భారీ వాహనాలతో ప్రజా రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఉన్నాయన్నారు. పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఉపయోగం లేదన్నారు. రోజూ పరిమితికి మించి లోడుతో నల్ల రాయి, పిక్క, ఇసుక, మట్టి భారీ వాహనాల్లో ప్రయాణిస్తున్నాయన్నారు. రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. అధికారులు దీనిపై చర్యలు తీసుకోకపోతే త్వరలోనే నిరాహార దీక్ష చేపడతానన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఆర్వోప్లాంటు ప్రారంభం

కిర్లంపూడి: కిర్లంపూడిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన ఆర్వోప్లాంటును కళాశాల ప్రిన్సిపల్ కమల, ఎంఈవో జోసప్ ప్రారంభించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొని మాట్లాడారు. కిర్లంపూడిలో డిగ్రీకళాశాల ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి కూటమి ప్రభుత్వంలో సాధించి వచ్చేవిద్యాసంవత్సరానికి ఇక్కడ డిగ్రీకళాశాల ఏర్పాటయ్యేలా కృషిచేస్తామని రమేష్ అన్నారు. ఎస్ఎస్ రామ్‌కుమార్, గోకాడ రాజా, శరకణం రాజబాబు, యల్లపు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

డ్రగ్ డెలివరీపై ముగిసిన శిక్షణ

గండేపల్లి, న్యూస్‌టుడే: డ్రగ్ డెలివరీ, అభివృద్ధిపై అధ్యాపకులకు నిర్వహించిన ఐదురోజుల శిక్షణ ముగిసిందని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ రవిశంకర్ అన్నారు. సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో ఆదిత్య, ఫార్మసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెఎన్‌టీయుకె ఫార్మసీ హెడ్ బి.భవానీ, కో-ఆర్డినేటర్లు వెంకటేశ్వరరావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి వీడ్కోలు

ప్రత్తిపాడు: ఉత్తరకంచిలో సచివాలయ సిబ్బంది బదిలీ అయిన సందర్భంగా గ్రామంలో ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. అంగన్‌వాడీ కార్యకర్త పాలంకి కనకరత్నం, ఎంఎల్‌హెచ్‌వో జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు సర్పంచి మంతిన వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సచివాలయంలో పనిచేసిన ఎనిమిది మంది సిబ్బంది సేవలను అభినందించారు.

బదిలీ అయిన సిబ్బందితో సర్పంచి, అధికారులు

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

తుని, న్యూస్‌టుడే: తుని జీఆర్పీ పరిధిలోని నర్సీపట్నం రోడ్డు స్టేషన్ యార్డు ప్రాంతంలో పట్టాలు దాటుతుండగా విశాఖ వైపునకు వెళ్లే రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి (40) మృతి చెందాడని ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. మృతుడి ఎడమ చేతిపై మిర్సో అనే పేరు పచ్చబొట్టు ఆంగ్ల అక్షరాల్లో ఉందన్నారు. ఇది తప్ప మృతుని వివరాలు ఏమీ తెలియరాలేదన్నారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామన్నారు. వివరాలకు జీఆర్పీ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

గంజాయితో యువకుడి అరెస్టు

గండేపల్లి: రెండు కిలోల గంజాయితో ఉన్న యువకుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శివనాగబాబు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ.. కిర్లంపూడి గ్రామానికి చెందిన టి.రాజశేఖర్ రెండు కిలోల గంజాయితో జగ్గంపేట వచ్చి లారీ ఎక్కేందుకు నీలాద్రిరావుపేట ఆదిత్య ఆసుపత్రి వద్ద నిలబడి ఉన్నాడు. ఎస్సై శివనాగబాబు రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి పెద్దాపురం కోర్టులో హాజరుపరిచారు. 14రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. గంజాయి తరలిస్తున్న యువకుడిని పట్టుకున్న ఎస్సైను సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ అభినందించారు.

సొంత గూడు ఏదీ..?
ఏలేశ్వరం ర.భ.శాఖ కార్యాలయం దుస్థితి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరంలోని ర.భ.శాఖ కార్యాలయం.. ఏజెన్సీ, మైదాన ప్రాంతాలకు చెందిన పలు మండలాలకు ప్రధాన కేంద్రం. అడ్డతీగల, రాజవొమ్మంగి, ప్రత్తిపాడు ఇలా పలు మండలాల్లోని సుమారు 50 కి.మీ. పైబడి ఉన్న రహదారుల బాగోగులను చూసే అధికారులు, సిబ్బంది ఇక్కడే ఉంటారు. కాని పట్టణంలో శాఖకు కనీస సౌకర్యాలు కరవయ్యాయి. విలువైన ఆస్తులను శాఖ ఉన్నతాధికారులు గాలికొదిలేస్తున్నారు. సొంత భవనాన్ని వదిలిపెట్టి.. పరాయి పంచన కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఫలితంగా అధికారులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు.

అద్దె భవనంలో కొనసాగుతున్న కార్యాలయం

అరకొర వసతులతో..

ఏలేశ్వరం సీహెచ్‌సీ సమీపాన ఉన్న ప్రైవేట్ భవనంలో నెలకు రూ.1500 అద్దె చెల్లిస్తూ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. ఉన్న ఆస్తులను గాలికొదిలేసి అద్దె భవనంలో కార్యాలయాన్ని కొనసాగించడంపై విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వంపైనా ఆర్థిక భారం పడుతోంది. ఇకనైనా విలువైన స్థలాలను సంరక్షించుకోవాలని, విశాలమైన భవనంలో కార్యాలయాన్ని నిర్వహిస్తే మంచిదని పలువురు సూచిస్తున్నారు.

తుప్పల మధ్య నిరుపయోగంగా..

ఏలేశ్వరంలోని క్వారీ ఏరియాలో ర.భ.శాఖకు 4 సెంట్లకు పైగా సొంత స్థలం ఉంది. ఇక్కడే 30 ఏళ్ల కిందట కార్యాలయ నిర్వహణకు భవనాన్ని నిర్మించారు. సిమెంటు తదితర సామగ్రి నిల్వ చేసేందుకు గోదాం సమకూరింది. అప్పట్లో ర.భ.శాఖకు సొంత స్టోన్‌క్రషర్ ఉండేది. ఏళ్ల తరబడి అలంకారప్రాయంగా ఉండడంతో క్రషర్ తుప్పు పట్టింది. ఈ క్రమంలో 2002లో ఈనాడులో వచ్చిన కథనం నేపథ్యంలో క్రషర్‌ను వేలం వేసి వచ్చిన సొమ్మును శాఖకు జమ చేశారు. అప్పటి నుంచి ఇక్కడ కార్యాలయాన్ని నిర్వహించడం లేదు. గోదాం నిరుపయోగంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు ఈ రెండు నిర్మాణాలు వేదికగా మారాయి.

ఆస్తులను కాపాడుతాం..

ఇటీవలే ఏఈగా అదనపు బాధ్యతలు స్వీకరించా. పాత కార్యాలయాన్ని, ఇతర నిర్మాణాలను పరిశీలించాను. నిర్మాణం వినియోగానికి అనువుగా లేదు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. స్థలాన్ని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. - సాయి, ఏఈ, ర.భ.శాఖ, ఏలేశ్వరం

శ్రీ వేంకటేశ్వర ఐ.టి.ఐ - జగ్గంపేట
గోకవరం రోడ్, సెల్: 92474 30301
ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడ్లందు
అడ్మిషన్లు జరుగుచున్నవి.
కొద్ది సీట్లు మాత్రమే కలవు

శ్రీ నాళం వారి సత్రం, దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం
భూముల కౌలుహక్కు నిమిత్తం బహిరంగ వేలంపాట ప్రకటన

దేవదాయ ధర్మదాయ శాఖ, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం నగరంలో గల శ్రీ నాళం వారి సత్రముకు చెందిన కాకినాడ జిల్లా, తొండంగి మండలం, శృంగవృక్షం గ్రామం నందు గల వ్యవసాయ భూములకు రి.సర్వే నెంబర్లు 314/AA, 314/AB, 314/AC, 314/AE, 314/1Bలలో గల ఎ.268-64 సెంట్లు భూమిని 3 సంవత్సరముల కాలమునకు (2025-2026 సంవత్సరము నుండి 2027-2028 సంవత్సరముల వరకు) కౌలుహక్కు నిమిత్తం ది.23-07-2025 (బుధవారం) ఉదయం గం॥ 10.30లకు సత్రం కార్యాలయం, రాజమహేంద్రవరం నందు దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులకు, వంశపారంపర్య ధర్మకర్త తీర్మానమునకు లోబడి శ్రీయుత ప్రాంతీయ సంయుక్త కమిషనర్ వారి పర్యవేక్షణలో "సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలంపాట" నిర్వహించబడును. పూర్తి వివరములు తెలియజేయు కరపత్రములు కొరకు మరియు ఇతర వివరముల కొరకు సత్రం కార్యాలయం పనివేళలలో మరియు ఫోన్ నెం. 0883-2476847, 94910 91105లకు సంప్రదించండి.

రాజమహేంద్రవరం, ది.11-07-2025. శ్రీ నాళం వెంకటేష్, వంశపారంపర్య ధర్మకర్త. టి.వి.ఎస్.ఆర్ ప్రసాద్, కార్యనిర్వహణాధికారి

(c) eenadu

కాంగ్రెస్.. నా సర్వస్వం: డీకే

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి శక్తివంచన లేకుండా శ్రమిస్తానని పీసీసీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పునరుద్ఘాటించారు. పార్టీనే నా సర్వస్వమని ప్రకటించారు. పార్టీ, ప్రభుత్వ ప్రయోజనాల రక్షణే పరమావధిగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. బెంగళూరులోని భారత్ జోడో సమావేశమందిరంలో మాజీ మంత్రి బీటీ లలితానాయక్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా డీకే ప్రసంగించారు. ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై ప్రతిసారీ నేను స్పందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా అమలు చేయడంపై దృష్టి సారించడమే లక్ష్యమన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హితబోధలు మాకెంతో ఉపయుక్తమని చెప్పారు. కష్టపడిన కార్యకర్తలను గుర్తించి, వారికి పదవులు కట్టబెట్టాలనే అంశంపై దిల్లీలో ఇటీవల చర్చించినట్లు తెలిపారు. హస్తిన పర్యటన విజయవంతమైందని, వివిధ పథకాల సాధనకు మార్గం సుగమమైందన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యాధ్యక్షుడు డాక్టర్ జి.సి.చంద్రశేఖర్, కౌశల్యాభివృద్ధి మండలి అధ్యక్షుడు కాంతానాయక్, మాజీ ఎమ్మెల్సీ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

డీకే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి బీటీ లలితానాయక్ తదితరులు.. పార్టీ ఉన్నతికి శ్రమిస్తామని ప్రతిన

చదువుల కోవెల..
వెలవెల

ఈనాడు, బెంగళూరు : కన్నడనాట ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. కొత్త సర్కారు ఏర్పడిన తర్వాత ఎస్ఎస్ఎల్‌సీ ఉత్తీర్ణత పెంచే దిశగా నిబంధనలను సవరించారు. మూడు దశల్లో ఇంటర్, పదోతరగతి పరీక్షలను నిర్వహించి సగటు ఉత్తీర్ణతను నమోదు చేస్తుండగా పదో తరగతిలో గ్రేస్ మార్కులు ఇచ్చి ఉత్తీర్ణతను పెంచే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం గ్రేస్ మార్కులతో ప్రామాణికంగా తీసుకుంటే విద్యార్థుల ప్రతిభ సన్నగిల్లే ప్రమాదం ఉంటుంది. 2022 వరకు రాష్ట్రంలో పదో తరగతి ఉత్తీర్ణత 70 శాతానికి తగ్గలేదు. ఈ ఏడాది గ్రేస్ మార్కుల అవసరం లేకుండా ఉత్తీర్ణులైన వారు కేవలం 54 శాతం గా లెక్క పైగా విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వటంతో ఈ ఉత్తీర్ణత 65 శాతానికి చేరుకుంది. ఈ ఉత్తీర్ణత ప్రకారం ప్రాథమిక స్థాయి విద్యా ప్రమాణాలు తగ్గుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రమాణాలను పెంచేందుకు సర్కారు సరికొత్త మార్గదర్శకాలను రూపొందించింది. వీటితో పాటు బడుల్లో హాజరు శాతాన్ని పెంచేందుకు కొత్త పథకాలు రూపొందించింది.

పది ఫలితం పెంచాలనేదే తాజా లక్ష్యం

కొత్త విధానాలు..

విద్యార్థి సమగ్రాభివృద్ధి కోసం ప్రతిభ, సమీక్ష, పర్యవేక్షణ, విజ్ఞానాన్ని పెంచే సంస్థ పరిక్ చేపట్టిన సమీక్ష ప్రకారం రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేసిన వాటిని అనుసరించే పాఠశాలలు 60శాతం లోపే.. ఇందులో కళలపై ఆసక్తి 85శాతం, బొమ్మలతో అభ్యాసం 82శాతం, క్రీడల ఆధారిత అభ్యాసం 79 శాతం ఉండగా.. దివ్యాంగ విద్యార్థులకు సౌలభ్యాలతో కూడిన సదుపాయాలు కేవలం 36 శాతం. వీరికి శిక్షణ ఇచ్చేందుకు అర్హత ఉన్న ఉపాధ్యాయులు 30 శాతం, అందుబాటులో ఉండే ఉపకరణాలు 33 శాతమే. ఈ నివేదిక ప్రకారం ఇకపై రాష్ట్రంలోని సాధారణ, దివ్యాంగ పాఠశాలల్లో కొత్త విధానాన్ని వంద శాతం అమలయ్యేలా చేస్తామని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు తెలిపారు.

29 సూత్రాల విధానం

2025లో 1.7 లక్షల విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వటం వల్ల రికార్డుల పరంగా ఉత్తీర్ణత 73 శాతానికి చేరుకున్నా వాస్తవిక ఉత్తీర్ణత 54 శాతమే. కేవలం పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పాఠ్యాంశాలు పూర్తి చేయటం, పరీక్షలకు చివరి నిమిషంలో విద్యార్థులను పునశ్చరణ ప్రక్రియను నిర్వహించటంతో మార్కుల కోసమే విద్యార్థులు పరుగులు పెట్టే పరిస్థితి నెలకొంటుంది. ఇందు కోసం సర్కారు 29 అంశాల సూత్రాన్ని అమలు చేసింది. విద్యార్థుల ప్రతిభ పర్యవేక్షణ విధానం(ఎస్ఏటీఎస్) ద్వారా ఓ పాఠం పూర్తయిన తర్వాత ఆ విద్యార్థి ఏ స్థాయిలో అవగాహన చేసుకున్నాడో తెలుసుకునేందుకు ఈ విధానం ఉపయోగపడుతుంది. కేవలం విద్యార్థులే కాకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఈ విధానంలో భాగస్వాములను చేస్తారు. ఉపాధ్యాయులు డిసెంబరులోనే పాఠ్యాంశాలను పూర్తి చేయటం, ఆపై పునశ్చరణను ప్రారంభిస్తారు. ప్రతి వారం తల్లిదండ్రులతో సమావేశమై వారి పిల్లల చదువుపై సమీక్ష చేయాలి. ఈ విద్యాశాఖ ఉప సంచాలకుల స్థాయి నుంచి బ్లాక్ ఎడ్యుకేషన్ అధికారి వరకు ప్రతి శుక్రవారం పాఠశాలల ప్రగతిని పర్యవేక్షిస్తారు. జిల్లాల స్థాయిలో బ్లాక్ స్థాయి పాఠశాలల ప్రగతిపై నివేదిక తయారు చేస్తారు. ఇలా పరీక్షకు నెల ముందుగానే విద్యార్థి ప్రగతిని తల్లిదండ్రులకు అందేలా చేస్తారు.

దివ్యాంగుల శిక్షణ కోసం కసరత్తు

ఉచిత బస్సు ఊతం

ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అందిస్తున్న సర్కారు ఈ పథకాన్ని విద్యార్థులకు కూడా విస్తరించాలని చూస్తోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఈ విషయాన్ని శుక్రవారం స్పష్టం చేశారు. ఎల్‌కేజీ నుంచి పీయూ విద్యార్థులు ఇకపై ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే, పేద విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు బస్సుల కోసం టికెట్లు పెట్టలేని వారిని గుర్తించి వారికి ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఎక్స్ ద్వారా డీకే శివకుమార్ తెలిపారు. విద్యా ప్రమాణాలతో పాటు మధ్యలోనే బడులు వదిలేసే వారిని తిరిగి బడికి రప్పించటం, ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో ప్రవేశాల ప్రమాణాన్ని ప్రస్తుతమున్న 65శాతం నుంచి 80శాతానికి పెంచాలన్నది సర్కారు లక్ష్యం.

వెంకన్న దర్శనానికి చిక్క రైలు!

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : మధ్య కర్ణాటకలోని చిక్కమగళూరు నుంచి తిరుపతికి అందుబాటులోకి వచ్చిన కొత్త రైలు సేవలను రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. రైలును పూలు, అరటి బోదెలతో ప్రత్యేకంగా అలంకరించారు. హిరేమగళూరుకు చెందిన భాగ్యలక్ష్మి పట్టాలపైకి వచ్చి రైలుకు నమస్కరించి రైలు ఎక్కారు. తమ ఇంటి దేవుడు వేంకటేశ్వరుడని, ఏటా మూడు నాలుగు సార్లు గుడికి వెళ్లి వస్తుంటానని ఆమె తెలిపారు. ఇప్పటి వరకు బెంగళూరుకు వచ్చి అక్కడి నుంచి తిరుమల వెళ్లేవారిమని, ఇప్పుడు చిక్కమగళూరు నుంచి నేరుగా వెళ్లేందుకు అవకాశం కలగడంతో ఆమె ఆనందానికి అవధులు లేవు.

కొత్త రైలుకు జెండా ఊపుతున్న సోమణ్ణ, అధికారులు

సిద్ధరామయ్యకు కోర్టులో ఉపశమనం

హాలసూరు, న్యూస్‌టుడే : భాజపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడిందంటూ ప్రముఖ దినపత్రికల్లో మొదటి పుట మొత్తం ప్రకటనలు ఇచ్చిన కేసులో ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను విచారణ చేసే అంశంలో ఉన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. తమ పార్టీకి, నేతల పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగించేందుకు ఆధార రహిత అంశాలతో ప్రకటన ఇచ్చారని భాజపా నాయకుడు, ఎమ్మెల్సీ కేశవ ప్రసాద్ ఉన్నత న్యాయస్థానంలో పలువురిపై కేసు పెట్టారు. ఈ కేసులో ఇప్పటికే రాహుల్‌గాంధీ, డీకే శివకుమార్, ఇతర నేతల విచారణకు స్టే ఇచ్చారని, సిద్ధరామయ్యను విచారణ చేయకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సీనియరు న్యాయవాది కె.శశికిరణ్ వాదనలు వినిపించారు. వాదనలను పరిగణనలోకి తీసుకుని జస్టిస్ ఎస్ఆర్ కృష్ణకుమార్ స్టే ఇచ్చారు.

నటిని పొడిచేసి భర్త పరారీ

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : పేరొందిన బుల్లితెర నటి శ్రుతిని ఆమె భర్త అమరేశ్ కత్తితో పొడిచి పరారయ్యాడు. ఈ ఘటన బయటకు రాకుండా వారం పాటు తొక్కిపెట్టి ఉంచారు. వైద్యుల ద్వారా సమాచారం అందుకున్న హనుమంతనగర ఠాణా పోలీసులు శుక్రవారం గాలింపు చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేశారు. పలు ధారావాహికల్లో నటించిన మంజుళ, అలియాస్ శ్రుతి ఆటో డ్రైవరు అమరేశ్ (49)ను ప్రేమించి 20 ఏళ్ల కిందటే వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు సంతానం. జులై 4న రాత్రి ఆమెను కత్తితోపొడిచి పరారయ్యాడు. దాడి విషయం దాచి పెట్టి ఆమె చికిత్స పొందుతోందని పశ్చిమ విభాగం డీసీపీ ఎస్.గిరీశ్ తెలిపారు. కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని మూడు నెలల కిందట ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడం ప్రస్తావనార్హం. ఆమె కంటికి పెప్పర్ స్ప్రే చల్లి తొడ, పొత్తికడుపు తదితర ప్రాంతాల్లో అమరేశ్ పొడిచాడని గిరీశ్ చెప్పారు. బాధితురాలు ప్రస్తుతం ప్రభుత్వ విక్టోరియా వైద్యశాలలో చికిత్స పొందుతోందని, ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

భర్తతో నటి శ్రుతి

'సూక్ష్మ' వేధింపులతో తల్లీ, కుమార్తె మృతి

దావణగెరె, న్యూస్‌టుడే : కుటుంబ నిర్వహణ కోసం తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించకపోవడంతో సూక్ష్మ రుణ సంస్థ సిబ్బంది వేధించారని ఆరోపిస్తూ హరిహర సమీపంలోని గంగనరసి గ్రామానికి చెందిన సువర్ణమ్మ (56), దివ్యాంగురాలైన ఆమె కుమార్తె గౌరమ్మ (26) రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నారు. కూలిపనులు చేసుకునే వారిద్దరూ ఒక సంస్థలో రూ.3 లక్షలు రుణం తీసుకున్నారు. తుంగభద్ర నది సమీపంలోని వంతెనపై రైలుకు అడ్డుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నారు.

దర్శన్‌కు స్విస్ వీసా నిరాకరణ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో బెయిలుపై బయటకు వచ్చిన దర్శన్ విదేశాలకు వెళ్లేందుకు న్యాయస్థానం అనుమతి ఇచ్చినా.. స్విట్జర్లాండ్ దేశం వీసా ఇచ్చేందుకు నిరాకరించింది. 'డెవిల్' సినిమా చిత్రీకరణ ఇప్పటికే 80 శాతం పూర్తయింది. మిగిలిన సినిమాను స్విస్, ఇతర దేశాల్లో చిత్రీకరించేందుకు దర్శక, నిర్మాతలు ఏర్పాట్లు చేసుకున్నారు. వీసా రాకపోవడంతో మలేషియా లాంటి ఇతర దేశాలకు వెళ్లేందుకు సన్నాహాలు చేపట్టారు.

గుండెకు ఉపశమనమేదీ?

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : కన్నడనాట అర్ధాంతరంగా ఆగిపోతున్న గుండెకు ఊపిరిపోసే మార్గాలు కానరావడం లేదు. ప్రఖ్యాత హృద్రోగ నిపుణుడు డాక్టర్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం ఇటీవలే ప్రభుత్వానికి ఓ నివేదిక సమర్పిస్తూ.. అంతా సవ్యంగా ఉంది.. ప్రజలు కాస్తా నెమ్మదిగా ఉంటే గుండెకు ముప్పేమీ లేదని వెల్లడించారు. జీవన రీతులను కాసింత సరిదిద్దుకోవాలని సూచించినా.. 'గుండె'కు ఎందుకో ముప్పు ఎదురవుతూనే ఉంది. రాష్ట్రంలో శుక్రవారం కొన్ని గుండెలో అర్ధాంతరంగా ఆగిపోయాయి. వాటిలో కొందరి వివరాలు..



బంట్వాళలో యువకుడు..

మంగళూరు, న్యూస్‌టుడే : దక్షిణ కన్నడ జిల్లా బంట్వాళ బీసీ రోడ్డులోని ఎలక్ట్రిక్ దుకాణంలో మేనేజరుగా పని చేస్తున్న నట్వర్ సింగ్ (27) అనే యువకుడు గుండెపోటుతో మరణించాడు. రాజస్థాన్‌కు చెందిన అతను గత ఆరు నెలలుగా హృద్రోగానికి చికిత్స పొందేవారు. తల తిరుగుతోందని చెబుతూ కుప్పకూలిపోయాడు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు.

బీదర్‌లో ఇద్దరు..

బీదర్, న్యూస్‌టుడే : బీదర్‌కు చెందిన డాక్టర్ రవికుమార్ (42), శివరాజ్ (52) ఇద్దరూ గుండెపోటుతో శుక్రవారం మరణించారు. హులసూరి సక్రా ఫస్ట్‌గ్రేడ్ కళాశాలలో కన్నడ విభాగంలో డాక్టర్ రవికుమార్ గెస్టు లెక్చరర్‌గా గత ఆరేళ్లుగా సేవలు అందిస్తున్నారు. బసవకల్యాణ నుంచి హులసూరుకు వస్తున్నప్పుడు ఛాతీలో నొప్పి అంటే సహోద్యోగులు నేరుగా ఆసుపత్రికి తీసుకువెళ్లి చేర్పించేలోగా మరణించారు. బీదర్‌లోని క్షయరోగ కేంద్రంలో డి గ్రూపు ఉద్యోగి శివరాజ్ శుక్రవారం విధులు నిర్వహిస్తూ కుప్పకూలిపోయారు. బ్రిమ్స్‌లో చేర్పించినా, కొంత సమయానికే మరణించారు.

దత్తాత్రేయ సన్నిధిలో గృహిణి..

కలబురగి, న్యూస్‌టుడే : గాణగాపుర దత్తాత్రేయ దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలకు వచ్చిన కళావతి (45) అనే మహిళ గుండెపోటుతో మరణించింది. గురువారం సాయంత్రం రద్దీగా ఉన్న వరుసలో వెళుతూ ఆమె కిందపడిపోయింది. తొక్కిసలాటలో మరణించిందని మొదట ప్రచారం జరిగిందని ఎస్పీ అడ్డూరు శ్రీనివాసులు విచారం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలో పరిశీలించగా, ఆమె ఉన్నట్టుండి కుప్పకూలి మరణించిందని స్పష్టం చేశారు. ఆమె.. బీదర్ జిల్లా బసవకల్యాణ తాలూకా గోకుల గ్రామానికి చెందిన మహిళ అని తెలిపారు. గాణగాపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సెలవులో వచ్చిన సైనికుడూ..

బెళగావి, న్యూస్‌టుడే : సెలవుపై ఇంటికి వచ్చిన ఇబ్రహీం దేవలాపుర (37) అనే సైనికుడు గుండెపోటుతో మరణించారు. బెళగావి అనాగోళలోని ఇంట్లో తలతిరుగుతోందని కిందపడిపోయారు. స్టేషన్ బజారుకు వచ్చిన స్థానికుల సహకారంతో ఆయనను ఆసుపత్రికి తీసుకువెళ్లేలోగా మరణించారు.

పాలికె.. చెత్తపాలన

వీధి శునకాలకు ముప్పూటలా 'చికెన్ బిర్యానీ' పెట్టి వాటి కండలు బలమెక్కేలా చేస్తామని ప్రకటించిన బెంగళూరు మహానగర పాలికె అధికారులు.. ప్రజా సంక్షేమ పాలనాంశాలను గాలికి వదిలేశారు. శునకాలపై చూపే శ్రద్ధ.. వీధుల్లో గుట్టలుగా పేరుకుపోయి, రోగాలను వ్యాప్తి చేస్తున్న చెత్తకుప్పలపై చూపడం లేదు. ఏ వీధి చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లు వ్యర్థాలు కుప్ప పడుతున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణలో అభివృద్ధి చేసిన ఓ వీధి మలుపులో శుక్రవారం కనిపించిన ఈ దారుణదృశ్యమే నగర పరిస్థితి తీవ్రతకు దర్పణం. ఆ కుప్ప మధ్యలోనే నగ్నంగా ఓ మతిస్థిమితం లేని యువకుడు పడి దొర్లుతున్న తీరు హృదయ విదారకం. **- న్యూస్‌టుడే, బెంగళూరు**

చెత్తకుప్పల్లో దొర్లుతున్న యువకుడు

గజలక్ష్మి అవతారంలో చాముండి

మైసూరు, న్యూస్‌టుడే : ఆషాఢ మాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకుని మైసూరు చాముండేశ్వరి అమ్మవారిని గజలక్ష్మి, నాగలక్ష్మి అలంకారం- అవతారాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. గర్భగుడి ఆవరణలో తామర, మల్లెలు, కనకాంబరాలతో అలంకరణ చేశారు. ఆలయం ప్రధాన అర్చకుడు డాక్టర్ శశిధర్ దీక్షిత్ ఇతర అర్చకులతో కలిసి తెల్లవారుజాము మూడు గంటల నుంచి అమ్మవారి విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి ఇచ్చి ఐదు గంటల నుంచి భక్తులు దర్శనం చేసేందుకు అవకాశం కల్పించారు. నడక మార్గంలో వచ్చిన భక్తులు నేరుగా ధర్మదర్శనం క్యూ లైన్లలో వెళ్లేందుకు అవకాశం కల్పించారు. హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్, మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప, నటుడు సుదీప్ తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉచిత దర్శనం, రూ.300, రూ.2 వేల క్యూలైన్లు కూడా ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీగా కనిపించాయి.


గజలక్ష్మిగా చాముండేశ్వరి అమ్మవారు

అమ్మవారి దర్శనంలో యడియూరప్ప, రాఘవేంద్ర, ఇతర కుటుంబ సభ్యులు

కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద లక్ష్మీహెబ్బాళ్కర్

పార్టీకి పిలిచి.. హత్య

శివమొగ్గ, న్యూస్‌టుడే : మద్యం పార్టీ చేసుకుందాం రమ్మని పిలిచి.. పవన్ (28) అనే యువకుడ్ని అతని స్నేహితుడు శివకుమార్ హత్య చేశాడని పోలీసులు వివరించారు. బొమ్మనకట్టెలోని తన ఇంట్లో ఎవరూ లేరని పిలిచి, మద్యం తాగుతున్న సమయంలో గొడవ పడి కత్తితో పొడిచి హత్య చేశాడు. వినోబా నగర ఠాణా పోలీసులు హంతకుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

భట్కళకు బాంబు భయం

కార్వార, న్యూస్‌టుడే : భట్కళను 24 గంటల్లో పేల్చేస్తాం అంటూ పట్టణ పోలీసులకు గురు, శుక్రవారాల్లో ఈ-మెయిల్‌లో బెదిరింపులు వచ్చాయి. 'ఉయ్ విల్ ప్లాంట్ బాంబ్ ఇన్ భట్కళ టౌన్ అండ్ ఆల్ ది బాంబ్ విల్ బ్లాస్ట్ ఇన్ 24 హవర్స్' అనే సందేశం ఉందని పట్టణ పోలీసులు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రదేశాల్లో క్షుణ్ణంగా సోదాలు చేశారు.

తుపాకీ చూపించి దోపిడీ

కలబురగి, న్యూస్‌టుడే : కలబురగి సూపర్ మార్కెట్ సమీపంలోని సరాఫ్ బజార్‌లోని ఒక నగల దుకాణంలో శుక్రవారం దోపిడీ దొంగలు హడలెత్తించారు. మాస్కులు ధరించి, తుపాకీలో పట్టుకుని వచ్చిన నలుగురు ఆగంతకులు చూస్తుండగానే మూడు కిలోల బంగారు ఆభరణాలను దోచుకుని వచ్చిన దారిలో వెళ్లిపోయారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దుండగుల వేటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శరణప్ప వెల్లడించారు.

సంఘటన స్థలంలో కమిషనర్ డాక్టర్ శరణప్ప తదితరుల విషయసేకరణ →

పర్యాటకానికీ విద్యుత్తు వాహనాలు!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్రవ్యాప్తంగా వివిధ నగరాలకు 148 విద్యుత్తు ఆధారిత బస్సుల సంచారాన్ని బెంగళూరులోని 'సారిగె భవన్' వద్ద శుక్రవారం రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. మైసూరు, తుమకూరు, హాసన, మండ్య, చిక్కమగళూరు, దావణగెరె తదితర ప్రాంతాలకు ఈ ఏసీ బస్సులు సంచరిస్తాయని వెల్లడించారు. కొన్ని పర్యాటక కేంద్రాలకు ప్యాకేజీలు నిర్వహించడానికి ఈ ఏసీ బస్సులను ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ రామచంద్రన్, డైరెక్టర్లు శిల్పా, డాక్టర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

కొత్త వాహనాలకు పచ్చజెండా ఊపుతున్న మంత్రి రామలింగారెడ్డి తదితరులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

రెట్టింపు లాభాల పేరిట వంచన

కలబురగి, న్యూస్‌టుడే : తన వద్ద మదుపు చేస్తే రెట్టింపు లాభం ఇస్తానని వంచనకు పాల్పడిన ఆరోపణలపై తెలంగాణ నుంచి వచ్చిన భూవ్యాపారి రాము అకుల్ అలియాస్ రామచంద్రను కలబురగి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, భూవ్యాపారం పేరిట పలువురి నుంచి నగదు వసూలు చేసి వంచించాడు. మొదట విమానాశ్రయంలో ఏటీసీ ఉద్యోగిగా పని చేసిన రాము అకుల్.. ఆ తర్వాత ముంబయిలో సెకండ్ హ్యాండ్ కార్ల కొనుగోలు, విక్రయాలు చేశాడు. వాటిలో నష్టాలు రావడంతో కలబురగి, బీదర్, శహపుర, యాదగిరి, విజయనగర తదితర ప్రాంతాల్లో శ్రీమంతులను నమ్మించి భారీగా మదుపు చేయించుకున్నాడు. అతని చేతిలో వంచనకు గురైన అశోక్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ నిర్వహించారు. వీనస్ ఎంటర్‌ప్రైజ్, వీనస్ ఆగ్రో పేరిట వ్యాపారాన్ని నిర్వహించాడని గుర్తించారు.



కావేరీ తరగలపై 'గోపీనాథ' విహారం..

ఉత్కంఠభరిత పర్యాటకానికి వేదిక

గలగల పారే కావేరీ నది.. పర్యావరణానికే ప్రాణప్రదం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : అల్లంత ఎత్తైన నీలగిరి పర్వత ప్రాంతాలు.. ఆ కొండకోనల్లో భాగమైన 'గోపీనాథం' గ్రామ పరిసరాల్లోని అటవీ ప్రాంతం అందాలు.. నిండైన కొండల మధ్య గలగలపారే కావేరీమాత.. నదీమతల్లి ఒడ్డున సింగారించిన సుందర గుడార నివాసాలు.. వెరసి అద్భుత పర్యాటకం! ఒకప్పుడు వీరప్పన్ అడ్డాగా పేరొందిన 'గోపీనాథం' గ్రామ పరిసరాలు నేడు ప్రకృతి పర్యాటకానికి, ఉత్కంఠ గొలిపే జ్ఞాపకాల దొంతరలకు నెలవుగా మారాయి. వారాంతంలో యువతరం ప్రతినిధులు 'వీరప్పన్' జ్ఞాపకాలు నెమరు వేసుకోవడానికి, అక్కడి ప్రకృతి సంపద వీక్షించడానికి చామరాజనగర జిల్లాలోని తమిళనాడు సరిహద్దు 'గోపీనాథం' గ్రామానికి కదలివెళుతున్నారు. 'మిస్టరీ ట్రైల్స్' పేరిట అక్కడ అభివృద్ధి చేసిన పర్యాటక వనాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి. పర్యాటకాదరణకు నోచుకుంటున్నాయి. అటవీ శాఖ ఆధ్వర్యంలోని 'జంగిల్ లాడ్జ్'లను ముందే రిజర్వు చేసుకుని, విశ్రాంతి తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే ఆషాఢ మాసం నేపథ్యంలో చుట్టు పక్కల ఆలయాలను సందర్శిస్తున్న భక్తులు.. ఈ వన సీమ విహారానికీ ఆసక్తి చూపుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సంచారం అందుబాటులోకి వచ్చాక మైసూరు చాముండీ, చామరాజనగర ఆలయాలను దర్శించుకున్నాక 'గోపీనాథం మిస్టరీ ట్రైల్స్'కు కుటుంబ సభ్యులతో కలిసి పయనమవుతున్నారు. వర్షాకాలంలో అక్కడి చెట్లు, చేమలు పచ్చందాలతో మరిపిస్తాయి. తగిన జాగ్రత్తలతో కీకారణ్య వీక్షణకు కదలడానికి అటవీ అధికారులు సహకరిస్తున్నారు. కావేరీ నదిలో పడవ విహారంతో పాటు, ప్రత్యేక వాహనాల్లో పులులు, చిరుతలు, ఏనుగులు, జింకలను చూడటానికి 'సఫారీ'లో ముందుకు సాగవచ్చు. రెండు రోజుల పాటు ప్రకృతి ఆస్వాదనకు ప్యాకేజీలూ అందుబాటులోకి తెచ్చారు.

నీలగిరి అటవీ ప్రాంతంలో పులి సంచారం

చిరుత పులులకూ ఈ అడవులు నెలవు..

● గోపీనాథం.. ఈ పేరు చెబితేనే గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ గుర్తుకు వస్తాడు. తమిళనాడు, కర్ణాటక ప్రత్యేక దళాలు ఆయన కోసం సాగించిన వేట 'పోలీస్' రికార్డుల్లో పదిలం. కాల్పుల్లో వీరప్పన్ హతమయ్యాక.. గంధపు చెక్కల స్మగ్లింగ్ ఆగిపోయింది. ప్రత్యామ్నాయంగా పర్యాటకం విస్తరించింది. వీరప్పన్ నడయాడిన ప్రాంతాల్లో విశ్రాంతి తీసుకునే వారు నేటికీ ఓ రకమైన భయానికి గురవుతుంటారని చెబుతారు. అక్కడ నిద్రించేవేళ.. ఏ శబ్దం వినిపించినా 'అదేదో మిస్టరీ'లా భావిస్తారు. ఫలితంగా ఇక్కడి పర్యాటకానికి అటవీ శాఖ 'గోపీనాథం మిస్టరీ ట్రైల్స్' అంటూ పేరుపెట్టి యువతను ఆకట్టుకుంటోంది! చామరాజనగర జిల్లా కొళ్లేగాల సమీప మలై మహదేశ్వర కొండ ప్రాంతంలో భాగమైన ఈ కావేరీతీరం.. మరపురాని జ్ఞాపకాల సమాహారమే!

'గోపీనాథం మిస్టరీ ట్రైల్స్' పరిధిలో విశ్రాంతి కేంద్రం

కావేరి నదిలో సురక్షిత పడవ విహారం

తామరపూల అలంకరణలో బనశంకరి అమ్మవారు

ప్రత్యేక అలంకరణలో శాకంబరి దేవి

భక్తిప్రపత్తులతో శుక్రవార పూజలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : మహాలక్ష్మీ దేవి కరుణ కటాక్షాల కోసం రాజధాని నగర భక్తులు శుక్రవారం వివిధ ఆలయాల్లో నిర్వహించిన పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆషాఢ మాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని శక్తిమాత బనశంకరి అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో పోటెత్తారు. అమ్మవారి విగ్రహం వద్ద తామరపూలతో అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. శాకంబరి దేవి, పర్వత మల్లికార్జున స్వామి ఉపాలయాల్లోనూ భక్తులు పూజలు చేసుకున్నారు. నిమ్మ డొప్పల్లో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

అమ్మవారికి నిమ్మ డొప్పల హారతి ఇస్తున్న భక్తులు

'సవదత్తి' యల్లమ్మ తల్లికి భారీ కానుకలు

బెళగావి, న్యూస్‌టుడే : సవదత్తి యల్లమ్మ దేవాలయంలో ఏప్రిల్ ఒకటి నుంచి జూన్ 30 వరకు మూడు నెలల్లో హుండీలకు రూ.3.81 కోట్ల నగదు, కానుకలు వచ్చాయని అధికారులు వెల్లడించారు. రేణుకా యల్లమ్మ దేవస్థానం అభివృద్ధి ప్రాధికార కార్యదర్శి అశోక దుడగుంటి నేతృత్వంలో పూర్తి చేసిన పరకామణిలో రూ.3.31 కోట్ల నగదు, రూ.32.94 లక్షల విలువైన 340 గ్రాముల ఆభరణాలు రూ.9.79 లక్షల విలువైన 8 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయని అశోక దుడగుంటి తెలిపారు.

జనాభా నియంత్రణ అందరి బాధ్యత

బళ్లారి: జనాభా నియంత్రణపై ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, అధికారులు

కంప్లి: జాతాలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: దేశాభివృద్ధి జనాభా నియంత్రణపై ఆధారపడి ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని చిన్న కుటుంబాలకు ప్రాధాన్యమివ్వాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ యల్లా రమేష్‌బాబు అన్నారు. జిల్లా యంత్రాంగం, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాసుపత్రి ఆవరణలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన జాతాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి తెలుసుకోవాలని, జిల్లాలో నేటివరకు 10,528 మంది మహిళలకు కు.ని. శస్త్రచికిత్సలు చేసినట్లు తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన గర్భ నిరోధక ఇంజక్షన్లను 4389 మందికి వేసినట్లు చెప్పారు. ఆర్‌సీహెచ్ అధికారి డా. హనుమంతప్ప మాట్లాడుతూ పెళ్లి తర్వాత కనీసం మూడేళ్ల వరకు సంతానం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా సుపత్రి నుంచి ప్రారంభమైన జాతా నగరంలో పలు వీధులు, కూడళ్ల గుండా సాగింది.

హొసపేటె: అధిక జనాభా దేశాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ శంకర్ నాయక్ అన్నారు. మాతాశిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం జిల్లాలో 24.48 లక్షల జనాభా ఉందని, నియంత్రణకు పలు చర్యలు చేపట్టామన్నారు. ఇద్దరు పిల్లలు ముద్దు అనే నినాదాంతో ఇంటింటికీ వెళ్లి కు.ని. శస్త్రచికిత్సపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ రాధిక, డాక్టర్ నూర్‌బాషా, నర్సింగ్ అధికారి వీణా, అధికారి ధర్మనగౌడ తదితరులు పాల్గొన్నారు.

చెళ్లకెర (చిత్రదుర్గం): కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను పకడ్బందీగా చేసినప్పుడే జనాభా నియంత్రణ సాధ్యమవుతుందని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. గురుప్రసాద్ అన్నారు. చెళ్లకెర తాలూకా మీరాసాబిహళ్లిలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జనజాగృతి జాతాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జనాభా నియంత్రణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. జాతాలో ఆరోగ్య పర్యవేక్షకుడు నవీన్, ఆరోగ్య సురక్షతా అధికారి శకుంతలమ్మ, సముదాయ ఆరోగ్య అధికారి స్నేహ, ఆశా, అంగనవాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

కంప్లి: వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో కంప్లి ప్రభుత్వ సముదాయ ఆరోగ్య కేంద్రం విశ్వ జనాభా దినోత్సవం నిర్వహించింది. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన జనజాగృతి జాతాను పిల్లల వైద్యుడు సాగర్ ప్రారంభించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా జాతా సాగింది. వైద్యులు మల్లేశప్ప, విశ్వనాథ్, హారిక, క్షేత్ర ఆరోగ్య శిక్షణాధికారి కె.శోభ, ఆరోగ్య మిత్ర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


చెళ్లకెరలో జన జాగృతి జాతా

హొసపేటె: మాట్లాడుతున్న శంకర్‌నాయక్

ఉపాధ్యాయులే సమాజ మార్గదర్శకులు

ఇస్రో ఛైర్మన్ నారాయణన్ విశ్లేషణ

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ పేర్కొన్నారు. తన జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకునేందుకు ఉపాధ్యాయులు, గురువుల పాత్రను తాను మర్చిపోలేనని చెప్పారు. ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల అంతర్జాతీయ ఐఈఈఈ సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కన్యాకుమారిలో తన విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన మొదట్లో పడిన కష్టాలు ఇప్పటికీ గుర్తున్నాయని చెప్పారు. ఇస్రోను 1969లో ప్రారంభించినప్పుడు అక్కడ పని చేసిన శాస్త్రవేత్తలు సమస్యలను అధిగమించడంతో అంతరిక్ష పరిశోధనల్లో సంస్థ ఉన్నత స్థానానికి చేరుకునేందుకు అవకాశం కలిగిందని వివరించారు. సదస్సులో భాగంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు, నిపుణులు 1400కు పైగా అధ్యయన పత్రాలను దాఖలు చేయగా, వాటిలో 300 పత్రాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్ఐటీ (పుదుచ్చేరి) డైరెక్టర్ డాక్టర్ మకరంద్ మాధవ్ ఘంగ్రేకర్, ప్రెసిడెన్సీ ఛాన్సలర్ డాక్టర్ నిసార్ అహ్మద్, తదితరులు నారాయణ్‌ను ఇదే సందర్భంగా సత్కరించారు.

డాక్టర్ నారాయణన్‌ను సత్కరిస్తున్న ఆచార్యులు, సంస్థ ప్రతినిధులు

జ్యోతి వెలిగిస్తున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్

కౌశల్యాభివృద్ధికి 'బెస్ట్' మార్గం

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : విద్యార్థుల్లో కౌశల్యాభివృద్ధికి బెంగళూరులోని పీఈఎస్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన బజాజ్ ఇంజినీరింగ్ స్కిల్‌ట్రైనింగ్ (బెస్ట్) సెంటర్ సేవలను ఇతర విద్యా సంస్థలకు విస్తరించవలసిన అవసరం ఉందని కౌశల్యాభివృద్ధి శాఖ మంత్రి శరణు ప్రకాశ్ పాటిల్ పేర్కొన్నారు. వర్సిటీలోని 'బెస్ట్' కేంద్రం మొదటి వార్షికోత్సవంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. గ్రామీణ విద్యార్థులకు ఈ కేంద్రంలోని నిపుణులు ఇచ్చిన మార్గదర్శకత్వంలో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. ఒక ఏడాదిలో ఈ కేంద్రం మూడు గ్రామీణ, ఒక అంతర్గత బ్యాచ్‌లకు విజయవంతంగా శిక్షణ ఇచ్చిందని వర్సిటీ ఛాన్సలర్ ఆచార్య జవహర్ దొరెస్వామి తెలిపారు. బజాజ్ ఆటో సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతల విభాగం ప్రతినిధి సుధాకర్ గుడిపాటి, ఇతర ఆచార్యులు వార్షికోత్సవంలో పాల్గొన్నారు.

శరణు ప్రకాశ్ పాటిల్, ఆచార్య జవహర్ దొరెస్వామి

ట్రాఫిక్ ఇక్కట్లు తీర్చే 'ప్రజారవాణా వ్యవస్థ'

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువ మంది వినియోగించుకుంటేనే నగరంలో వాహన రద్దీ సమస్య అదుపులోనికి వస్తుందని ఐటీ, బీటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఎం ఖర్గే తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బెంగళూరులో 2030 నాటికి 70 శాతం మంది ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రవాణా పరిష్కరణలను అందించేందుకు ఎన్.రూట్ పేరిట మెర్సిడెజ్ బెంజ్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇండియా, డబ్ల్యూ ఆర్ఐ ఇండియా, విల్‌గ్రోటుడే, బీఎంటీసీ, బీఎంఆర్‌సీఎల్ తదితర సంస్థలు సంయుక్తగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా రవాణాను వినియోగించుకునేందుకు అనువైన క్యూఆర్ కోడ్‌లను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఓపెన్ డేటా ద్వారా అందుబాటులోకి వస్తున్న టుమోక్, నమ్మయాత్రి వంటి కొత్త సంస్థలు, యాప్‌ను వినియోగదారులు ఎక్కువగా వినియోగించుకోవడం శుభ పరిణామమని పేర్కొన్నారు. బీఎంఆర్‌సీఎల్ ఎండీ ఎం మహేశ్వరరావు, ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏకరూప్ కౌర్, బీఎంటీసీ ఎండీ ఆర్ రామచంద్రన్, బ్రాండ్ బెంగళూరు సమితి సభ్యుడు రాజీవ్ గౌడ, ఎమ్మెల్సీ నాగరాజ్ తదితరులు చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్న ప్రియాంక్ ఖర్గే, నాగరాజ్, ఇతర ప్రతినిధులు

పొంచి ఉన్న గుంత

బళ్లారి నగర నడిబొడ్డునున్న కేసీ మార్గంలో రాఘవేంద్ర కూడలి వద్ద వంతెన మధ్యలో కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. గడిగి చెన్నప్ప కూడలిలో గడియార గోపురం పనుల నేపథ్యంలో అనంతపురం-బళ్లారి వాహనాలను కేసీ రహదారిపైకి మళ్లించారు. వాహనాల రద్దీ పెరగడం, భారీ వాహనాల రాకపోకలతో వంతెనపై భారంపడి కుంగిపోయి గుంత ఏర్పడి ఇనుప కమ్మీలు బయటపడ్డాయి. వాహనచోదకులు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్న ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి కుంగిపోయిన మరమ్మతులు చేయాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బళ్లారి**

టీషర్టులు, ప్యాంట్లు అందజేత

సిరుగుప్ప తాలూకా కర్చిగనూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాత చోడి గోవిందప్ప రూ.1.20 లక్షలు వెచ్చించి టీషర్టులు, ప్యాంట్లు పంపిణీ చేశారు. మొత్తం 180 మంది విద్యార్థులు వీటిని అందుకున్నారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు బాగా చదివి రాణించాలన్న లక్ష్యంతో వారికి తన చేతనైనా సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు సిద్ధలింగప్ప, ఉపాధ్యక్షుడు నాగేంద్ర, ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, సిరుగుప్ప**

ద్విచక్ర వాహనచోదకుడి దుర్మరణం

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చెళ్లకెర తాలూకా దేవపురహట్టి గ్రామం వద్ద వాగు వంతెనపై జరిగిన ప్రమాదంలో ద్విచక్ర వాహనచోదకుడు మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవపురహట్టికి చెందిన ఓబణ్ణ(47) ద్విచక్రవాహనంపై వంతెన మీదుగా వెళుతుండగా, ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఓబణ్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన కారు చోదకుడు హొళల్కెర తాలూకా సంతేనహళ్లికి చెందిన మదన్‌కుమార్‌గా పోలీసులు గుర్తించారు. ఆయన కారును నిర్లక్ష్యంగా నడపడమే ప్రమాదానికి కారణమని పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉంది.

EENADU Classifieds
PERSONAL CLASSIFIEDS
SPIRITUAL
9394142516.
TOURS AND TRAVELS
VIP
9394142516.
గమనిక
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇప్పుడు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
బళ్లారి : 9121167525
బెంగళూరు : 9121167527

సీనియర్ నేత తిప్పణ్ణ కన్నుమూత

పలువురు ప్రముఖుల నివాళి

తిప్పణ్ణ

బళ్లారి, న్యూస్‌టుడే: విధానపరిషత్ మాజీ సభ్యుడు, సీనియర్ నేత, న్యాయవాది, అఖిల వీరశైవ మహాసభ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ఉపాధ్యక్షుడు, వీరశైవ విద్యావర్ధక సంఘం మాజీ అధ్యక్షుడు ఎన్.తిప్పణ్ణ (97) శుక్రవారం వేకువజామున కన్నుమూశారు. ఆయన పార్థివశరీరాన్ని ప్రజల సందర్శనార్థం బళ్లారి నగరంలోని మోకా మార్గంలోని నివాసంలో ఉంచారు. శనివారం సాయంత్రం చిత్రదుర్గం జిల్లా తురవనూరిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎన్.తిప్పణ్ణ తురవనూరు గ్రామంలో రుద్రణ్ణ, హంపమ్మ దంపతులకు 1928 నవంబరు 23న జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్య, చిత్రదుర్గంలో ఉన్నత పాఠశాల, దావణగెరెలో పీయూసీ, మైసూరులో బీఏ డిగ్రీ చేశారు. బెంగళూరు ప్రభుత్వ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బీ పూర్తిచేశారు. 1954లో బళ్లారి వచ్చారు. 1963 నుంచి 1976 వరకు ప్రభుత్వ న్యాయవాదిగా, 1970-84 వరకు కర్ణాటక న్యాయవాదుల సంఘం సభ్యుడిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. బళ్లారి వీరశైవ విద్యావర్ధక సంఘానికి అధ్యక్షుడిగా, కార్యదర్శిగా 40 ఏళ్ల పాటు ఉన్నారు. 41 విద్యా సంస్థలను స్థాపించి పేదలు, సామాన్య విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించారు. ధార్వాడలోని కర్ణాటక విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులుగా, హంపీ కన్నడ విశ్వవిద్యాలయం, విజయపుర కర్ణాటక మహిళా విశ్వవిద్యాలయ అకాడమిక్ సభ్యులుగా పనిచేశారు. 2001 నుంచి అఖిలభారత వీరశైవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, 2012లో మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు.

రాజకీయ ప్రవేశం: ఎన్.తిప్పణ్ణ 1977లో రాజకీయ ప్రవేశం చేశారు. మూడుసార్లు విధానపరిషత్ సభ్యులుగా, రెండుసార్లు విధానపరిషత్ అధ్యక్షుడిగా ఉన్నారు. దివంగత మాజీ సీఎం రామకృష్ణహెగ్డేతో చక్కటి సంబంధాలు ఉండేవి. 1977, 1989, 1996, 1998లో నాలుగుసార్లు బళ్లారి ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. మూడేళ్ల పాటు జేడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు.

ప్రముఖులు, సంఘాల సంతాపం: ఎన్.తిప్పణ్ణ మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ సీఎం బసవరాజ బొమ్మై ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి తాను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంలో పలు సలహాలిచ్చారని గుర్తు చేసుకున్నారు. గ్రామీణ ఎమ్మెల్యే బి.నాగేంద్ర, బళ్లారి వీరశైవ విద్యావర్ధక సంఘం సభ్యులు కేఎం మహేశ్వర స్వామి, చోరనూరు కొట్రప్ప, బసవనగౌడ, తిమ్మనగౌడ పాటీల్, నరేంద్రబాబు, అరవింద్ పాటీల్, జానెకుంటె బసవరాజ తదితరులు తిప్పణ్ణ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు.

ఎన్టీఆర్‌తో ఎన్నికల ప్రచారంలో...

సిరుగుప్ప: సీనియర్ నేత తిప్పణ్ణ మృతికి వీరశైవ సంఘం సంతాపం తెలిపింది. సిరగుప్ప పట్టణంలో ఉదయం శ్రీశైల శివశక్తి సాంస్కృతిక భవనంలో సంతాప సభ ఏర్పాటు చేసింది. ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖరయ్య స్వామి, పికార్డ్ బ్యాంకు అధ్యక్షుడు చొక్కా బసవనగౌడ తదితరులు నివాళులర్పించి మాట్లాడారు. గొప్ప న్యాయవాదిగా, రాజకీయ నేతగా, విద్యావేత్తగా ఎన్నో సేవలందించారని గుర్తు చేసుకున్నారు. వీరశైవ మహాసభ తాలూకా అధ్యక్షుడు చెన్నబసవన గౌడ, సీనియర్ న్యాయవాది హెచ్.కె.మల్లికార్జున స్వామి తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.


తిప్పణ్ణను సత్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ (పాతచిత్రం)

సిరుగుప్ప: తిప్పణ్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీరశైవ సంఘం సభ్యులు

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

పెద్దమ్మకు శాకంబరి అలంకారం

బళ్లారి కౌల్‌బజార్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించి పూజలు చేశారు. వేకువజామునుంచే అమ్మవారికి కుంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కృష్ణమూర్తి మాట్లాడుతూ ఏటా ఆషాఢ పౌర్ణమి తర్వాత వచ్చే శుక్రవారం అమ్మవారిని శాకంబరిగా అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పంటలు బాగా పండాలని, వర్షాలు బాగా కురవాలని పూజలు చేశామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు చిన్నయ్య, రాజీవ్‌గాంధీ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. -న్యూస్‌టుడే, బళ్లారి గ్రామీణ

ఆర్టీసీ బస్సులా.. మజాకా

బళ్లారి నగరం నడిబొడ్డునున్న కేసీ రహదారి నిత్యం వాహనాల రద్దీతో కిటకిటలాడుతూ ఉంటుంది. తరచూ ట్రాఫిక్ అంతరాయంతో వాహనదారులు ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి మార్గంలో శుక్రవారం మధ్యాహ్నం ప్రభుత్వ బస్సు పాడై నిలిచిపోవడంతో దాదాపు అరగంట పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో చోదకులతో పాటు ప్రయాణికులు అవస్థలు పడ్డారు. చివరికి కేఎస్ఆర్టీసీ సిబ్బంది వచ్చి దానికి మరమ్మతులు చేసి తరలించడంతో వాహనదారులు, ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. -న్యూస్‌టుడే, బళ్లారి

పాఠశాలల్లో మౌలికవసతులేవీ?

గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఏఐడీఎస్‌ఓ సభ్యులు, విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా కోళూరు ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలకు సొంత భవనం, మరుగుదొడ్లు నిర్మించాలని, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలంటూ శుక్రవారం కోళూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఏఐడీఎస్‌ఓ ప్రతినిధులు ధర్నా చేశారు. తాలూక సంఘం జిల్లాధ్యక్షుడు ఈరణ్ణ, సభ్యులు శాంతి, కుబేర్ మంజునాథ్, విద్యార్థులు గ్రామ ప్రధాన కూడలి నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. మాట్లాడుతూ పాఠశాలలో 5 నుంచి 8వ తరగతి వరకు 200 మందిపైగా పేద విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. తరగతి గదులు దుస్థితికి చేరాయని, విద్యార్థులు ఇళ్ల నుంచే తాగునీటి సీసాలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బడి సమీపంలో ప్రభుత్వ స్థలం ఉందని, అక్కడ సొంత భవనం నిర్మించాలంటూ గ్రామ పంచాయతీ అధికారి వినతిపత్రం అందజేశారు.

రైతులు, సైనికులను గౌరవించాలి

కంప్లి, న్యూస్‌టుడే: అన్నం పెట్టే రైతును, దేశాన్ని కాపాడే సైనికులను గౌరవించాల్సిన సంప్రదాయం మళ్లీ రావాలని కంప్లి తాలూకా ఎమ్మిగనూరుకు చెందిన హంపీ సావిరదేవర మఠ వామదేవ స్వామి అన్నారు. ఎమ్మిగనూరు మఠంలో గురుపూర్ణిమ రాత్రి జరిగిన గురుసిద్ధ లింగ శివాచార్య 24వ పుణ్యారాధనోత్సవంలో ఆయన మాట్లాడారు. యువత తమవంతు బాధ్యతగా సమాజ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇద్దరు జంగమ పిల్లలకు అయ్యాచార దీక్ష ఇచ్చారు. కొత్త శివ శక్తి అభినవ బళగ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మిగనూరు విశ్రాంత సైనికుడు శేకప్ప, శలిగనూరు రైతు శ్రీనివాస్ శిఖప్ప వద్దరలో పాటు పలువురు మఠాధీశులకు తులాభారం నిర్వహించారు. మాజీ మంత్రి అల్లం వీరభద్రప్ప, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్రాంత సైనికుడికి తులాభారం

కడుపు మండింది..చెత్త పడింది

☛ పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన ☛ నగరవాసులకు తప్పని ఇబ్బందులు

తేరువీధిలోని ప్రధాన రహదారిపై పేరుకుపోయిన వ్యర్థాలు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలు తీర్చాలంటూ ఐదు రోజులుగా ఆందోళన బాట పట్టడంతో నగరంలో పారిశుద్ధ్యం పడకేసింది. ఫలితంగా రోడ్లు, వీధుల్లో గుట్టలుగుట్టలుగా చెత్త పేరుకుపోయింది. ప్రధాన మార్గాల్లో ఎక్కడ చూసినా వ్యర్థాలే కనిపిస్తున్నాయి. ఆషాఢ మాసం గాలులకు చెత్తాచెదారం లేచి వాహనచోదకులు, పాదచారుల కళ్లలో పడటంతో పాటు ఇళ్లలోకి చేరుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

326 పౌర కార్మికుల కడుపుమంట: నగర పాలికెలో మొత్తం 39 వార్డులకు మొత్తం 326మంది పౌరకార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో 186మంది తాత్కాలికం. 130మంది నీటిసరఫరా కార్మికులు, 30 మంది లోడర్లు, 90మంది యూజీడీ సిబ్బంది, 13మంది క్లీనర్లు, 142మంది చోదకులున్నారు. ఇంటింటి వ్యర్థాలు సేకరించే వాహనాలు120, ట్రాక్టర్లు 5, లారీలు 13, రెండు జేసీబీలున్నాయి. ప్రస్తుతం 326మంది పౌర కార్మికులు కడుపుమండి ధర్నా చేస్తున్నారు. మిగిలిన వారు విధులు నిర్వహించాల్సి ఉంది. వారిని పర్యవేక్షించే అధికారులు, సిబ్బందీ ఆందోళనలో ఉండటంతో పనిచేయడం లేదు.

భరించలేని దుర్వాసన..రోగాల భయం: నగర పాలికెలో 24 గంటల పాటు వాహనాల రద్దీ, జనసంచారం ఉండే ప్రదేశాలు గడిగి చెన్నప్ప కూడలి-ఏపీఎంసీ వరకున్న బెంగళూరు, డా.రాజ్‌కుమార్, స్టేషన్, డబుల్ రహదారులు. వీటికిరువైపులా వాణిజ్య దుకాణాలు, తోపుడుబండ్లు, హోటళ్లు, కూరగాయలు, పండ్ల మార్కెట్ ఉండటంతో నిత్యం టన్నుల్లో వ్యర్థాలు ఉత్పత్తవుతున్నాయి. వాటిని ఎక్కడపడితే అక్కడ పడేస్తుండటంతో గుట్టలుగా పేరుకుపోయాయి. బెంగళూరు రహదారిలోని బ్రూస్‌పేటె పోలీస్‌స్టేషన్ పక్కనే బస్తాలకొద్దీ చెత్తాచెదారం పడేశారు. ఇప్పటికే వ్యర్థాలు వేసిన వాణిజ్య దుకాణాల యజమానులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో భూగర్భ డ్రైనేజీ నుంచి మురుగునీరు రోడ్లపైకి వచ్చింది. చెత్తాచెదారం, వ్యర్థాలు భరించలేని దుర్వాసన వస్తోంది. దోమలు ఉత్పత్తి అవడంతో నగరవాసులు రోగాల భయంతో ఆందోళన చెందుతున్నారు.

దొడ్డ మార్కెట్ వద్ద చెత్తాచెదారం

బెంగళూరు మార్గంలో చెత్తకు నిప్పు పెడుతున్న దుకాణం సిబ్బంది

ముగిసిన గురుపౌర్ణమి ఉత్సవం

బళ్లారి నగర పరిధి విశాలనగర్‌లోని శిర్డీ సాయిబాబా ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న గురుపౌర్ణమి ఉత్సవాలు శుక్రవారం ఉదయ్య సేవతో ముగిశాయి. ఈ సందర్భంగా బాబా విగ్రహాన్ని అలంకరించి హారతి, పల్లకి సేవ నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ ధర్మకర్త కుమారస్వామి మాట్లాడుతూ ఈ ఏడాది 230 మందిపైగా రక్తదానం చేశామని తెలిపారు. మాజీ మంత్రి శ్రీరాములు రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పటేల్‌నగర్ బాబా ఆలయంలో హోమాలు, పవళింపు సేవలు చేశామని ఆలయ ధర్మకర్త దివాకర్ వెల్లడించారు. -న్యూస్‌టుడే, బళ్లారి గ్రామీణ

కేసుల పరిష్కారానికే లోక్‌అదాలత్

సిరుగుప్ప, న్యూస్‌టుడే: న్యాయాలయ ఆవరణలో నిర్వహించే లోక్ అదాలత్‌ల ద్వారా కక్షిదారులు తమ కేసులను రాజీ విధానంలో పరిష్కరించుకోవచ్చని న్యాయమూర్తి అశోక్ ఆర్.హెచ్. సూచించారు. ఆయన శుక్రవారం సిరుగుప్పలోని న్యాయాలయంలో విలేకరులతో మాట్లాడారు. శనివారం లోక్ అదాలత్‌ను జాతీయ, రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిల్లో ఆయా కోర్టుల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ కేసులు పరిష్కారం చేసుకుంటే కక్షిదారులకు డబ్బు, సమయం ఆదా అవుతుందన్నారు. ప్రత్యర్థులు స్నేహితులుగా మారతారన్నారు. సుమారు 600 కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో న్యాయమూర్తి నసరత్ ముక్తార్ అహ్మద్‌ఖాన్, ప్రభుత్వ న్యాయవాది శివరాజ్, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు షరీఫ్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా న్యాయసేవల సమితి ఆధ్వర్యంలో నేడు న్యాయస్థానం ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని న్యాయమూర్తి రాజేశ్ హొసమని ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా కేసులను కక్షిదారులు ఇందులో రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు. న్యాయవాదులు, న్యాయమూర్తుల కేసులను అక్కడికక్కడే పరిష్కరిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

సిరుగుప్ప: మాట్లాడుతున్న న్యాయమూర్తులు అశోక్ ఆర్.హెచ్, నసరత్ ముక్తార్ అహ్మద్‌ఖాన్ తదితరులు

1100 మంది ఉపాధ్యాయుల నియామకం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత నెలకొన్న ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, అక్కడ బోధించేందుకు 1100 మందిని నియమించినట్లు ధర్మస్థల గ్రామాభివృద్ధి సంస్థ జిల్లా నిర్దేశకుడు రోహితాక్ష తెలిపారు. ఆయన శుక్రవారం సిరుగుప్పలోని సంస్థ కార్యాలయంలో తాలూకాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి, వారికి నియామక పత్రాలందజేసి మాట్లాడారు. విద్యతోనే విద్యార్థుల భవిత ఉంటుందన్నారు. వారు ఉన్నత పౌరులుగా ఎదిగేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సంస్థ నుంచి ధర్మకర్త వీరేంద్ర హెగ్గడే రాష్ట్రవ్యాప్తంగా జ్ఞానదీప పథకం కింద రూ.8.91 కోట్లు నిధులు మంజూరు చేసి, 1100 ఉపాధ్యాయులను నియమించారన్నారు. తాలూకాలో ఎనిమిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ట్యూషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస వసతుల కల్పనతో పాటు వివిధ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత, నైపుణ్య శిక్షణ ఇస్తున్నామన్నారు. తాలూకా యోజనాధికారి సుధీర్ హంగళూరు, ఉపాధ్యాయులు, పర్యవేక్షకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయ నియామక పత్రాన్ని అందిస్తున్న రోహితాక్ష

పరిమిత సంతానం ప్రాధాన్యత గుర్తించాలి

కరపత్రాలు చూపుతున్న ఆరోగ్యశాఖ అధికారులు

సిరివార (మాన్వి) : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీఎంఒ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ పరిమిత సంతానం ప్రాధాన్యతను గుర్తించాలని, గ్రామీణులకు అవగాహన కల్పించాలని సూచించారు. అధిక జనాబా వల్ల ఏర్పడే సమస్యలను వివరించారు. చిన్న కుటుంబాలతో కుటుంబ పోషణ సులభతరమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు వినోద్‌కుమార్, సునీల్ సరోదె, రశ్మి, ఆరోగ్య సురక్షాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభావతిపై దాడి దారుణం

కురుగోడు (బళ్లారి), న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్ర దళిత, గిరిజన అలెమారి అభివృద్ధి మండలి అధ్యక్షురాలు కె.పల్లవిని తొలగించాలని, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి మండలి అధ్యక్షురాలు ప్రభావతిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలంటూ కొరచె, కూరమ సంఘం సభ్యులు తహసీల్దారు నరసప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రామణ్ణ మాట్లాడుతూ పల్లవి తన ప్రవర్తనతో సమాజానికి చెడ్డ పేరు తెచ్చారన్నారు. అధ్యక్ష పదవిలో ఆమె కొనసాగడానికి అనర్హురాలని, తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో సంఘం సభ్యులు అంజినప్ప, మల్లయ్య, రామణ్ణ, యువరాజ, నాగభూషణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాబకొవి నిర్దేశకుడిగా రెండోసారి ఎన్నిక

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: రాబకొవి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య నిర్దేశకుడిగా గంగావతి తాలూకా కోటయ్య క్యాంపు పాల సంఘం అధ్యక్షుడు నెక్కంటి సత్యనారాయణ రెండోసారి ఎన్నికయ్యారు. గతంలో నిర్దేశకుడిగా ఎన్నికైన ఆయన సమాఖ్య అధ్యక్ష బాధ్యతలూ చేపట్టారు. అందరి సహకారంతో సమాఖ్య అభివృద్ధికి కృషి చేస్తానని సత్యనారాయణ శుక్రవారం ఇక్కడ తెలిపారు. ఆయనను పాల సంఘాల అధ్యక్షులు మరివాడ సత్యనారాయణ, డి.ఆర్. ప్రసాద్, కల్యాణం కాంతారావు, సిద్ధాపుర పంపాపతి తదితరులు అభినందించారు.

నెక్కంటి సత్యనారాయణ

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

11-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1624.86	1604.12
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	41,972	25,349
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	40,657	205
నీటి నిల్వ (టి.ఎం.సి)	76.031	27.330

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

వక్ఫ్ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం

మైనార్టీలను అణగదొక్కేందుకు కేంద్రం జారీ చేసిన వక్ఫ్ చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని హొసపేటె పట్టణాభివృద్ధి ప్రాధికార (హుడా) అధ్యక్షుడు మహ్మద్ ఇమామ్‌నియాజీ దుయ్యబట్టారు. ఆ చట్టానికి వ్యతిరేకంగా అఖిలభారత ముస్లిం ట్రిబ్యునల్ ఆధ్వర్యంలో ముస్లింలు శుక్రవారం పట్టణంలో నిరసన తెలిపారు. వారినుద్దేశించి మహ్మద్ ఇమామ్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని హక్కులను ఉల్లంఘించి వక్ఫ్ చట్టాన్ని తెచ్చారని మండిపడ్డారు. ఈ చట్టాన్ని రద్దు చేసేవరకు తమ పోరాటం ఆగదన్నారు. ధర్నాలో అంజుమన్ కమిటీ ప్రతినిధి గులామ్ రసూల్, వార్డు సభ్యుడు అస్లాం మాళిగి, స్థానిక ప్రముఖులు నాసిర్, ఇమ్తియాజ్, చాంద్‌బాషా, నజీర్ తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, హొసపేటె

పాలికె ఉద్యోగుల ఆందోళనకు మద్దతు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె అధికారులు, సిబ్బంది తమ సమస్యలు తీర్చాలంటూ ఐదు రోజులుగా నగర పాలికె కార్యాలయం ముందు చేపట్టిన ఆందోళనకు భాజపా మద్దతు తెలిపింది. శుక్రవారం నగర భాజపా అధ్యక్షుడు గుర్రం వెంకటరమణ నేతృత్వంలో మాజీ మంత్రి శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, నగర పాలికె ప్రతిపక్ష నేత ఇబ్రహీంబాబు, భాజపా కార్పొరేటర్లు ఆందోళనలో పాల్గొన్నారు. ఐదు రోజులుగా అధికారులు, సిబ్బంది నిరసన తెలుపుతుండటంతో చాలా పనులు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నగరంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లు తీర్చాలని కోరారు.

సమ్మెకు మద్దతు ప్రకటించిన మాజీ మంత్రి శ్రీరాములు, భాజపా అధ్యక్షుడు గుర్రం వెంకటరమణ తదితరులు

వృద్ధుడికి పింఛన్ పత్రం వితరణ

కంప్లి, న్యూస్‌టుడే: శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన బీసీ ట్రస్టు వాత్సల్య పథకం కింద కంప్లి తాలూకా ఎమ్మిగనూరులో బసవరాజ్ అనే దివ్యాంగ వృద్ధుడికి పింఛన్ పత్రం అందజేసింది. తాలూకా యోజనాధికారి రాఘవేంద్ర శుక్రవారం ఇక్కడ పత్రం అందజేసి మాట్లాడారు. బసవరాజ్‌కు ఎవరూ లేరని, ఆయన జీవనం కోసం ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన ప్రతి నెలా రూ.1000లు ఇస్తుందన్నారు. కంప్లి, కురుగోడు ప్రాంతాల్లో 28 మందికి గ్రామాభివృద్ధి యోజన పింఛన్ అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పి.టి.జగదీశ్, బి.వీరేశ్, జ్ఞాన వికాస సమన్వయ అధికారి రేఖ, సేవా ప్రతినిధులు పాల్గొన్నారు.

హీరేహళ్లికి ఆరోగ్య కేంద్రం కావాలి

ధర్నాలో పాల్గొన్న గ్రామస్థులు

చెళ్లకెర, న్యూస్‌టుడే: చెళ్లకెర తాలూకాలో పదివేలకుపైగా జనాభా కలిగిన పెద్ద గ్రామ పంచాయతీ కేంద్రం హీరేహళ్లిలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం వందలాది గ్రామస్థులు ప్రదర్శనగా తహసీల్దార్ కార్యాలయాన్ని చేరుకొని ధర్నా చేశారు. తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారు రెహాన్‌పాషాకు అందజేసి మాట్లాడారు. గ్రామంలో విద్యార్థులకు వసతి పాఠశాలను, హాస్టల్, బస్టాండులో మరుగుదొడ్లను నిర్మించాలని, కొత్త పోలీసు ఠాణా ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. స్పందించిన తహసిల్దారు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలు తెచ్చి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధర్నాలో బసవరెడ్డి, తిప్పేస్వామి, నిజలింగప్ప, రుద్రముని, రాజణ్ణ, నాగరాజ్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశక స్థానానికి నామపత్రాలు దాఖలు

కురుగోడు (బళ్లారి), న్యూస్‌టుడే: సిరిగేరి గ్రామ ప్రాథమిక కృషి పత్తిన సహకార సంఘం నిర్దేశక స్థానానికి శుక్రవారం ఎస్.ఎం.అడివయ్య స్వామి, మల్లనాయక, శ్రీదేవి, విజయకుమార్, అన్వర్‌బాష, శాంతమ్మ, రమేష్, పంపాపతి నామపత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.అడివయ్య స్వామి మాట్లాడుతూ సిరిగేరి ప్రాథమిక కృషి పత్తిన సహకార సంఘం రైతులకు ఎరువులు, రసాయన మందులు అందించడానికి ముద్దటనూరు, తెక్కలకోటె సహకార సంఘాలపై ఆధారపడాల్సి వస్తుండటం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో సిరిగేరి సహకారం సంఘం అభివృద్ధి కోసం నామపత్రాలు సమర్పించినట్లు తెలిపారు.

నామినేషన్ వేయడానికి వచ్చిన సిరిగేరి వాసులు

గిడ్డంగిపై అధికారుల దాడి

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని ఇస్లాం నగర్‌లో గౌసియా మసీదు వద్ద పాడుపడ్డ గిడ్డంగిలో పప్పులు, మసాలా, ఇతర నిత్యావసరాలను కల్తీ చేసి విక్రయిస్తున్న విషయం వెలుగు చూసింది. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న కల్తీ వ్యవహారాన్ని అధికారులు పసిగట్టారు. నకిలీ ఆహార పదార్థాలకు రసాయనాలలో తడిపి పసుపు, కారం, మసాలా తదితర పదార్థాలను కల్తీ చేసి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మాన్వి, సింధనూరు తాలూకాల ఆహార పౌరసరఫరాల శాఖ అధికారులు కల్తీ కార్యకలాపాలకు పాల్పడుతున్న కేంద్రం పై దాడి చేశారు. కల్తీ ఆహార పదార్థాలు, రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోని నుంచి రసాయనాలను తెచ్చినట్లు గుర్తించారు. ఆహారశాఖ అధికారులు గురురాజ్, దేవరాజ్, మహేశ్‌కుమార్ తదితరుల బృందం దాడుల్లో పాల్గొన్నారు. వీటిని ప్రయోగశాలకి పంపిస్తున్నట్లు అధికారులు చెప్పారు.

కల్తీ ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న అధికారులు

కళలపై ఆసక్తి పెంచుకోవాలి

యువ సౌరభలో వక్తలు

వీఎస్కేయూ (బళ్లారి), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా కళల్లోనూ రాణించాలని నగర పాలికె మేయర్ ముల్లంగి నందీశ్ అన్నారు. బళ్లారి-విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, బళ్లారి కన్నడ సాంస్కృతిక శాఖ కలిసి శుక్రవారం వీఎస్కేయూలో నిర్వహించిన 'యువ సౌరభ' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగిన కళలను వెలికితీయడానికి ఇలాంటి వేదికలు అవసరమన్నారు. ఉపకులపతి మునిరాజు మాట్లాడుతూ ఒత్తిడి నివారణకు కళలు దోహదపడతాయన్నారు. కళా అధ్యయనానికి నాటక విభాగం ఉందని, విద్యార్థులకు కళా విద్యను బోధించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రదర్శించిన కంప్లిలోని ఎమ్మిగనూరుకు చెందిన జ్ఞానేశ్వర్ బృందం సంగీత కచేరి, బళ్లారి నటరాజ కూచిపూడి నృత్యం, బళ్లారి ఛారిటబుల్ ట్రస్ట్ బృందం నృత్య ప్రదర్శన, సండూరు తాలూకా నాగలాపురానికి చెందిన శరణబసవ బృందం జానపద గేయాలు, మణికంఠ బృందం బయలాట, ఆర్.నటరాజ బృందం డోలు కుణిత ఆహూతులను అలరించాయి. కార్యక్రమాలను రిజిస్ట్రార్ ఎన్.ఎం.సాలి, ఆచార్యుడు శాంతనాయక్, కన్నడ సాంస్కృతిక శాఖాధికారి నాగరాజ, అధ్యాపకులు పర్యవేక్షించారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్ నందీశ్, ఉపకులపతి మునిరాజు తదితరులు

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యం

అలరించిన డోలు కుణిత

ప్రేమికుల మృతదేహాల వెలికితీత

గంగావతి, న్యూస్‌టుడే: తుంగభద్ర ఎడమకాలువలో దూకి గల్లంతైన ప్రేమికుల మృతదేహాలు శివపుర చెరువులో శుక్రవారం తేలాయి. ఎడమ కాలువ నీరు ఈ చెరువులో చేరి ప్రవాహం ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. మునిరాబాద్ వద్ద ప్రేమికులు ఇద్దరూ బుధవారం సాయంత్రం కాలువలో దూకారు. చేతులకు వైర్లు బిగించుకొని దూకడంతో ఇద్దరి మృతదేహాలు ఒకేచోట కనిపించాయి. సమాచారం అందుకున్న మునిరాబాద్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

చెరువు నుంచి మృతదేహాలను తీస్తున్న స్థానికులు

(c) eenadu

కావేరీ తరగలపై 'గోపీనాథ' విహారం..

ఉత్కంఠభరిత పర్యాటకానికి వేదిక

గలగల పారే కావేరీ నది.. పర్యావరణానికే ప్రాణప్రదం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : అల్లంత ఎత్తైన నీలగిరి పర్వత ప్రాంతాలు.. ఆ కొండకోనల్లో భాగమైన 'గోపీనాథం' గ్రామ పరిసరాల్లోని అటవీ ప్రాంతం అందాలు.. నిండైన కొండల మధ్య గలగలపారే కావేరీమాత.. నదీమతల్లి ఒడ్డున సింగారించిన సుందర గుడార నివాసాలు.. వెరసి అద్భుత పర్యాటకం! ఒకప్పుడు వీరప్పన్ అడ్డాగా పేరొందిన 'గోపీనాథం' గ్రామ పరిసరాలు నేడు ప్రకృతి పర్యాటకానికి, ఉత్కంఠ గొలిపే జ్ఞాపకాల దొంతరలకు నెలవుగా మారాయి. వారాంతంలో యువతరం ప్రతినిధులు 'వీరప్పన్' జ్ఞాపకాలు నెమరు వేసుకోవడానికి, అక్కడి ప్రకృతి సంపద వీక్షించడానికి చామరాజనగర జిల్లాలోని తమిళనాడు సరిహద్దు 'గోపీనాథం' గ్రామానికి కదలివెళుతున్నారు. 'మిస్టరీ ట్రైల్స్' పేరిట అక్కడ అభివృద్ధి చేసిన పర్యాటక వనాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి. పర్యాటకాదరణకు నోచుకుంటున్నాయి. అటవీ శాఖ ఆధ్వర్యంలోని 'జంగిల్ లాడ్జి'లను ముందే రిజర్వు చేసుకుని, విశ్రాంతి తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే ఆషాఢ మాసం నేపథ్యంలో చుట్టుపక్కల ఆలయాలను సందర్శిస్తున్న భక్తులు.. ఈ వనసీమ విహారానికీ ఆసక్తి చూపుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సంచారం అందుబాటులోకి వచ్చాక మైసూరు చాముండీ, చామరాజనగర ఆలయాలను దర్శించుకున్నాక 'గోపీనాథం మిస్టరీ ట్రైల్స్'కు కుటుంబ సభ్యులతో కలిసి పయనమవుతున్నారు. వర్షాకాలంలో అక్కడి చెట్లు, చేమలు పచ్చందాలతో మరిపిస్తాయి. తగిన జాగ్రత్తలతో కీకారణ్య వీక్షణకు కదలడానికి అటవీ అధికారులు సహకరిస్తున్నారు. కావేరీ నదిలో పడవ విహారంతో పాటు, ప్రత్యేక వాహనాల్లో పులులు, చిరుతలు, ఏనుగులు, జింకలను చూడటానికి 'సఫారీ'లో ముందుకు సాగవచ్చు. రెండు రోజుల పాటు ప్రకృతి ఆస్వాదనకు ప్యాకేజీలూ అందుబాటులోకి తెచ్చారు.

'గోపీనాథం మిస్టరీ ట్రైల్స్' పరిధిలో విశ్రాంతి కేంద్రం

నీలగిరి అటవీ ప్రాంతంలో పులి సంచారం

చిరుత పులులకూ ఈ అడవులు నెలవు..

● గోపీనాథం.. ఈ పేరు చెబితేనే గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ గుర్తుకు వస్తాడు. తమిళనాడు, కర్ణాటక ప్రత్యేక దళాలు ఆయన కోసం సాగించిన వేట 'పోలీస్' రికార్డుల్లో పదిలం. కాల్పుల్లో వీరప్పన్ హతమయ్యాక.. గంధపు చెక్కల స్మగ్లింగ్ ఆగిపోయింది. ప్రత్యామ్నాయంగా పర్యాటకం విస్తరించింది. వీరప్పన్ నడయాడిన ప్రాంతాల్లో విశ్రాంతి తీసుకునేవారు నేటికీ ఓ రకమైన భయానికి గురవుతుంటారని చెబుతారు. అక్కడ నిద్రించేవేళ.. ఏ శబ్దం వినిపించినా 'అదేదో మిస్టరీ'లా భావిస్తారు. ఫలితంగా ఇక్కడి పర్యాటకానికి అటవీ శాఖ 'గోపీనాథం మిస్టరీ ట్రైల్స్' అంటూ పేరుపెట్టి యువతను ఆకట్టుకుంటోంది! చామరాజనగర జిల్లా కొళ్లేగాల సమీప మలై మహదేశ్వర కొండ ప్రాంతంలో భాగమైన ఈ కావేరీతీరం.. మరపురాని జ్ఞాపకాల సమాహారమే!

కావేరి నదిలో సురక్షిత పడవ విహారం

తామరపూల అలంకరణలో బనశంకరి అమ్మవారు

ప్రత్యేక అలంకరణలో శాకంబరి దేవి

భక్తిప్రపత్తులతో శుక్రవార పూజలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : మహాలక్ష్మీ దేవి కరుణ కటాక్షాల కోసం రాజధాని నగర భక్తులు శుక్రవారం వివిధ ఆలయాల్లో నిర్వహించిన పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆషాఢ మాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని శక్తిమాత బనశంకరి అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో పోటెత్తారు. అమ్మవారి విగ్రహం వద్ద తామరపూలతో అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. శాకంబరి దేవి, పర్వత మల్లికార్జున స్వామి ఉపాలయాల్లోనూ భక్తులు పూజలు చేసుకున్నారు. నిమ్మ డొప్పల్లో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

అమ్మవారికి నిమ్మ డొప్పల హారతి ఇస్తున్న భక్తులు

'సవదత్తి' యల్లమ్మ తల్లికి భారీ కానుకలు

బెళగావి, న్యూస్‌టుడే : సవదత్తి యల్లమ్మ దేవాలయంలో ఏప్రిల్ ఒకటి నుంచి జూన్ 30 వరకు మూడు నెలల్లో హుండీలకు రూ.3.81 కోట్ల నగదు, కానుకలు వచ్చాయని అధికారులు వెల్లడించారు. రేణుకా యల్లమ్మ దేవస్థానం అభివృద్ధి ప్రాధికార కార్యదర్శి అశోక దుడగుంటి నేతృత్వంలో పూర్తి చేసిన పరకామణిలో రూ.3.31 కోట్ల నగదు, రూ.32.94 లక్షల విలువైన 340 గ్రాముల ఆభరణాలు రూ.9.79 లక్షల విలువైన 8 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయని అశోక దుడగుంటి తెలిపారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	75
క్యారెట్-	85
బీరకాయలు-	50
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	35
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	35
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	30
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	190
సాంబారు ఉల్లి-	170
బీట్‌రూట్-	40
వంకాయలు-	60
బెండకాయలు-	65
ముల్లంగి-	45
నిమ్మకాయ-	280

పండ్లు,ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	420
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	395
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	45
బొప్పాయి-	35
ఆరంజి-	195
బత్తాయి-	95

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

SPIRITUAL

వేదవిద్యా పరిషత్ వారిచే మహాలయ పక్షములలో స్వయంగా రాలేని వారితరపున తర్పణం/ పిండదానం కాశీ/ హరిద్వార్‌లో బ్రాహ్మణులచే చేయబడును. 9394142516.

TOURS AND TRAVELS

వేదవిద్యా పరిషత్‌చే కార్తీక పౌర్ణమి & ప్రతినెల కాశీయాత్ర, VIP దర్శనం ఉచితం (గుడి నిబంధనలు లోబడి) వసతి, భోజనం, నగర దర్శనం+ ప్రయాగ యాత్ర, వైదిక సేవలు. 9394142516.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

సర్కారుపై దళం పోరుబాట: నిఖిల్

ముళబాగిలు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారంటీ పథకాలు సక్రమంగా అమలు కావడంలేదని, దళిత- గిరిజనులకు ప్రత్యేకించాల్సిన నిధులు పక్కదారి పడుతున్నాయని జనతాదళ్ యువజన విభాగం రాష్ట్రాధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి ఆరోపించారు. ఆయన శుక్రవారం శ్రీనివాసపుర పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. చింతామణి కూడలి నుంచి ఆయనను నగర వీధుల్లో కార్యకర్తలు ఊరేగించారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. సర్కారు విధానాలను ఎండగడుతూ ఉద్యమాలను బలోపేతం చేస్తామని, కార్యకర్తలు సహకరించాలని పిలుపునిచ్చారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో దళ్ అభ్యర్థు విజయానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. కోలార ఎంపీ మల్లేశబాబు, ముళబాగిలు శాసనసభుడు సమృద్ధి మంజునాథ్, చింతామణి మాజీ శాసనసభ్యుడు జి.కె.కృష్ణారెడ్డి, శ్రీనివాసపుర శాసనసభ్యుడు జి.కె.వెంకటశివరెడ్డి, జిల్లా పంచాయతీ మాజీ అధ్యక్షుడు గోట్టుకుంటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధు నాయకత్వమే శిరోధార్యం: ప్రియాంక్

బెంగళూరు (హొయసలనగర), న్యూస్‌టుడే రాష్ట్రంలో నాయకత్వం మార్పు ఉండదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పటికే స్పష్టం చేశారని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రియాంక్‌ఖర్గే వెల్లడించారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. అధిష్ఠాన తీర్మానానికి కట్టుబడి ఉంటామని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీనిచ్చారనీ గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో బహిరంగంగా ఎమ్మెల్యేలు కొందరు మాధ్యమాల ముందు మాట్లాడటం మంచిది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈడీ, సీబీఐ తదితర సంస్థలను తమ రాజకీయ అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నట్లు ఆరోపించారు. ఇప్పటి వరకు భాజపా నేతల ఇళ్లపై ఎందుకు ఈడీ, సీఐడీ అధికారులు దాడులు చేయలేదని ప్రశ్నించారు.

యువతిపై సామూహిక అత్యాచారం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తుమకూరు జిల్లా చిక్కనాయకనహళ్లి సమీపంలోని ఒక గ్రామంలో యువతి (22)పై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఆ యువతికి పరిచయం ఉన్న యువకులే ఆమెను బెదిరించి, నోటికి అడ్డుగా వస్త్రాన్ని కట్టి, నిర్జన ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. బుధవారం అత్యాచారానికి గురైన బాధితురాలు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేసింది. గాలింపు చేపట్టి నిందితులను శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుల వివరాలను చిక్కనాయకనహళ్లి ఠాణా పోలీసులు వెల్లడించవలసి ఉంది.

ఆవేశంతో తమ్ముడ్ని చంపిన అన్న

హాసన, న్యూస్‌టుడే : చిన్న విషయానికి తన తమ్ముడు జోసెఫ్ మంతేరా (36)ను హత్య చేసిన సునీల్ మంతేరా (38)ని సకలేశపుర గ్రామీణ ఠాణా అరెస్టు చేశారు. గురువారం అర్ధరాత్రి వరకు ఇంట్లో మద్యం తాగుతున్న సమయంలో జరిగిన గొడవలో అందుబాటులో ఉన్న కత్తితో పొడిచి హత్య చేశాడు. బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు.

భార్య ముక్కు కొరికేశాడు..

శివమొగ్గ, న్యూస్‌టుడే : మంటరఘట్ట గ్రామానికి చెందిన విద్యను ఆమె భర్త విజయ్ ముక్కు కొరికాడు. ముక్కు ముందు భాగం మొత్తం ఊడిపడడంతో ఆమెను చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. రుణం కిస్తీ చెల్లించే విషయంలో వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ సమయంలో ఆమె ముక్కు కొరికి పరాయ్యాడు. మొదట చెన్నగిరి ఆసుపత్రిలో చేర్పించి, ప్రథమ చికిత్స ఇప్పించారు. అనంతరం మెగ్గాన్ ఆసుపత్రికి తరలించారు. పరారీలో ఉన్న నిందితుని కోసం చెన్నగిరి ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

ధర్మస్థలలో హత్యాచారాలా?

మంగళూరు, న్యూస్‌టుడే : ధర్మస్థలలో పలువురు యువతులు హత్యాచారానికి గురయ్యారని, ఆ మృతదేహాలను తానే పూడ్చానంటూ జిల్లా ఎస్పీకి న్యాయవాది సహాయంతో లేఖ పంపించిన వ్యక్తి బెళ్తంగడిలోని న్యాయస్థానం ముందు శుక్రవారం హాజరయ్యాడు. ధర్మస్థలలో తాను డి.గ్రూపు ఉద్యోగిగా పని చేస్తున్నానని చెప్పాడు. తనకు డబ్బు ఇచ్చి కొందరు బలవంతంగా శవాలను సాగించి, పూడ్చి పెట్టేలా చేశారని న్యాయమూర్తి ముందు చెప్పాడు. తనకు పాప ప్రజ్ఞ వెంటాడుతూ ఉండడంతోనే లేఖ రాసి ఇప్పుడు న్యాయస్థానం ముందు హాజరయ్యానని చెప్పాడు. అతని పోలీసులు భద్రత కల్పించాలని ఆదేశించిన న్యాయస్థానం తదుపరి విచారణను వాయిదా వేసింది.

బోనాల జాతరకు సన్నాహాలు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల జాతరను కల్యాణనగర ఓం శక్తి ఆలయంలో ఈ నెల 20న నిర్వహిస్తామని కర్ణాటక తెలంగాణా సాంస్కృతిక సంఘం ప్రకటించింది. నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్న తెలంగాణ మహిళలు పెద్ద సంఖ్యలో బోనాల జాతరలో పాల్గొనాలని సంఘం ప్రతినిధులు కోరారు. కొత్త కుండకు పసుపు, కుంకుమలతో అలంకరణ చేసి, వేపాకు తోరణాలు కట్టి, నైవేద్యంతో వెళ్లి అమ్మవారికి సమర్పించడమే బోనమని తెలిపారు. గతంలో అంటువ్యాధులతో పలువురు మరణించేవారని, ఆ సమయంలో గ్రామ దేవతలను కొలవడం, నైవేద్యాలు సమర్పించడంలో భాగంగా బోనాల జాతరలోని పరమార్థమని సంఘం ప్రతినిధులు గుర్తు చేశారు.

మరోసారి సమిత్ విచారణ

మంగళూరు, న్యూస్‌టుడే : మూడబిదరికి చెందిన ఒక హిందూ సంఘం నాయకుడు సమిత్ రాజ్‌ను మరోసారి విచారణ చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. సమిత్ ఫోన్‌లోని వీడియోలను, తొలగించిన సందేశాలను రాబట్టేందుకు ఫోన్‌ను ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపించారు. ఒక సీనియరు రాజకీయ నాయకుడి అశ్లీల చిత్రాలు, వీడియోలు కూడా అందులో ఉన్నాయి. అవి నిజమైన వీడియోలా కృత్రిమ మేధస్సుతో సృష్టించినవా అని నివేదికలో తేటతెల్లం అయ్యేంత వరకు విచారణను వాయిదా వేయాలని మొదట నిర్ణయించారు. త్వరలో ఫోరెన్సిక్ ప్రయోగశాల నివేదిక వస్తుందన్న సమాచారంతో మరోసారి సమిత్ రాజ్‌ను విచారణకు హాజరు కావాలని పోలీసులు సమన్లు జారీ చేశారు.

కంప్యూటర్‌పై శిక్షణ పొందుతున్న దృష్టిలోప దివ్యాంగులతో పాల్‌ముద్ద, సురేంద్ర రవి

దృష్టిలోప దివ్యాంగులకు శిక్షణ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : దృష్టిలోప దివ్యాంగులకు కంప్యూటర్‌లను వినియోగించుకునేందుకు శిక్షణ ఇచ్చేందుకు నగరానికి చెందిన స్నేహదీప్ ట్రస్ట్ ఫర్ డిజేబుల్డ్ ముందుకు వచ్చింది. ట్రస్టీ డాక్టర్ పాల్ ముద్ద, భారతీనగర నివాసుల సంఘం ప్రతినిధి సురేంద్ర రవి సంయుక్తంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. దృష్టిలోప దివ్యాంగులు వినియోగించుకునేందుకు అనువైన సాఫ్ట్‌వేర్ల సహాయంతో నిపుణులు శిక్షణ ఇస్తున్నామని పాల్ ముద్ద తెలిపారు. నేటి డిజిటల్ ప్రపంచంలో దివ్యాంగులు రాణించేందుకు కంప్యూటర్ శిక్షణ అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ మార్గదర్శకులు

ఇస్రో ఛైర్మన్ నారాయణన్ విశ్లేషణ

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ పేర్కొన్నారు. తన జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకునేందుకు ఉపాధ్యాయులు, గురువుల పాత్రను తాను మర్చిపోలేనని చెప్పారు. ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల అంతర్జాతీయ ఐఈఈఈ సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కన్యాకుమారిలో తన విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన మొదట్లో పడిన కష్టాలు ఇప్పటికీ గుర్తున్నాయని చెప్పారు. ఇస్రోను 1969లో ప్రారంభించినప్పుడు అక్కడ పని చేసిన శాస్త్రవేత్తలు సమస్యలను అధిగమించడంతో అంతరిక్ష పరిశోధనల్లో సంస్థ ఉన్నత స్థానానికి చేరుకునేందుకు అవకాశం కలిగిందని వివరించారు. సదస్సులో భాగంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు, నిపుణులు 1400కు పైగా అధ్యయన పత్రాలను దాఖలు చేయగా, వాటిలో 300 పత్రాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్ఐటీ (పుదుచ్చేరి) డైరెక్టర్ డాక్టర్ మకరంద్ మాధవ్ ఘంగ్రేకర్, ప్రెసిడెన్సీ ఛాన్సిలర్ డాక్టర్ నిసార్ అహ్మద్, తదితరులు నారాయణ్‌ను ఇదే సందర్భంగా సత్కరించారు.

డాక్టర్ నారాయణన్‌ను సత్కరిస్తున్న ఆచార్యులు, సంస్థ ప్రతినిధులు

జ్యోతి వెలిగిస్తున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్

కౌశల్యాభివృద్ధికి 'బెస్ట్' మార్గం

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : విద్యార్థుల్లో కౌశల్యాభివృద్ధికి బెంగళూరులోని పీఈఎస్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన బజాజ్ ఇంజినీరింగ్ స్కిల్‌ట్రైనింగ్ (బెస్ట్) సెంటర్ సేవలను ఇతర విద్యా సంస్థలకు విస్తరించవలసిన అవసరం ఉందని కౌశల్యాభివృద్ధి శాఖ మంత్రి శరణు ప్రకాశ్ పాటిల్ పేర్కొన్నారు. వర్సిటీలోని 'బెస్ట్' కేంద్రం మొదటి వార్షికోత్సవంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. గ్రామీణ విద్యార్థులకు ఈ కేంద్రంలోని నిపుణులు ఇచ్చిన మార్గదర్శకత్వంలో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. ఒక ఏడాదిలో ఈ కేంద్రం మూడు గ్రామీణ, ఒక అంతర్గత బ్యాచ్‌లకు విజయవంతంగా శిక్షణ ఇచ్చిందని వర్సిటీ ఛాన్సిలర్ ఆచార్య జవహర్ దొరెస్వామి తెలిపారు. బజాజ్ ఆటో సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతల విభాగం ప్రతినిధి సుధాకర్ గుడిపాటి, ఇతర ఆచార్యులు వార్షికోత్సవంలో పాల్గొన్నారు.

శరణు ప్రకాశ్ పాటిల్, ఆచార్య జవహర్ దొరెస్వామి

ట్రాఫిక్ ఇక్కట్లు తీర్చే 'ప్రజారవాణా వ్యవస్థ'

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ప్రజారవాణా వ్యవస్థను ఎక్కువ మంది వినియోగించుకుంటేనే నగరంలో వాహన రద్దీ సమస్య అదుపులోనికి వస్తుందని ఐటీ, బీటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఎం ఖర్గే తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బెంగళూరులో 2030 నాటికి 70 శాతం మంది ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రవాణా పరిష్కరణలను అందించేందుకు ఎన్.రూట్ పేరిట మెర్సిడెజ్ బెంజ్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇండియా, డబ్ల్యూఆర్ఐ ఇండియా, విల్‌గ్రోటుడే, బీఎంటీసీ, బీఎంఆర్‌సీఎల్ తదితర సంస్థలు సంయుక్తగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజారవాణాను వినియోగించుకునేందుకు అనువైన క్యూఆర్ కోడ్‌లను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఓపెన్ డేటా ద్వారా అందుబాటులోకి వస్తున్న టుమోక్, నమ్మయాత్రి వంటి కొత్త సంస్థలు, యాప్‌ను వినియోగదారులు ఎక్కువగా వినియోగించుకోవడం శుభ పరిణామమని పేర్కొన్నారు. బీఎంఆర్‌సీఎల్ ఎండీ ఎం మహేశ్వరరావు, ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏకరూప్ కౌర్, బీఎంటీసీ ఎండీ ఆర్ రామచంద్రన్, బ్రాండ్ బెంగళూరు సమితి సభ్యుడు రాజీవ్ గౌడ, ఎమ్మెల్సీ నాగరాజ్ తదితరులు చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్న ప్రియాంక్ ఖర్గే, నాగరాజ్, ఇతర ప్రతినిధులు

'దేవాదాయ' పరిధిలోకి ఆంజనేయ ఆలయం

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : బ్యాటరాయనపురలోని చరిత్ర ప్రసిద్ధి గాళి ఆంజనేయ స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ తన ఆధీనంలోకి తీసుకుంది. ఆలయంలో హుండీ నగదు, కానుకలను లెక్కబెడుతున్న సమయంలో కొందరు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి నివేదిక ఇవ్వాలని దేవాదాయ శాఖ అధికారులను మంత్రి రామలింగారెడ్డి ఆదేశించారు.

వందేభారత్‌లో చేతివాటం

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : వందేభారత్ రైళ్లలో ప్రయాణిస్తూ ఖరీదైన చరవాణులు దొంగిలిస్తున్న సూరజ్ పాశవాన్ అనే దొంగను నగర రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన నిందితుడి నుంచి రూ.28.32 లక్షల విలువైన 49 చరవాణులు జప్తు చేసుకున్నామని రైల్వే ఎస్పీ డాక్టర్ సౌమ్యలత తెలిపారు. జప్తు చేసుక్ను వాటిలో 13 ఐ ఫోన్లు ఉన్నాయని గుర్తించారు.

సీనియర్ నేత తిప్పణ్ణ కన్నుమూత

బళ్లారి, న్యూస్‌టుడే: విధానపరిషత్ మాజీ సభ్యుడు, సీనియర్ నేత, న్యాయవాది, అఖిల వీరశైవ మహాసభ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ఉపాధ్యక్షుడు, వీరశైవ విద్యావర్ధక సంఘం మాజీ అధ్యక్షుడు ఎన్.తిప్పణ్ణ (97) శుక్రవారం వేకువజామున కన్నుమూశారు. ఆయన పార్థివశరీరాన్ని ప్రజల సందర్శనార్థం బళ్లారి నగరంలోని మోకా మార్గంలోని నివాసంలో ఉంచారు. శనివారం సాయంత్రం చిత్రదుర్గం జిల్లా తురవనూరిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎన్.తిప్పణ్ణ తురవనూరు గ్రామంలో రుద్రణ్ణ, హంపమ్మ దంపతలకు 1928 నవంబరు 23న జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్య, చిత్రదుర్గంలో ఉన్నత పాఠశాల, దావణగెరెలో పీయూసీ, మైసూరులో బీఏ డిగ్రీ చేశారు. బెంగళూరు ప్రభుత్వ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బీ పూర్తిచేశారు. 1954లో బళ్లారి వచ్చారు. 1963 నుంచి 1976 వరకు ప్రభుత్వ న్యాయవాదిగా, 1970-84 వరకు కర్ణాటక న్యాయవాదుల సంఘం సభ్యుడిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. బళ్లారి వీరశైవ విద్యావర్ధక సంఘానికి అధ్యక్షుడిగా, కార్యదర్శిగా 40 ఏళ్ల పాటు ఉన్నారు. 41 విద్యా సంస్థలను స్థాపించి పేదలు, సామాన్య విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించారు. ధార్వాడలోని కర్ణాటక విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులుగా, హంపీ కన్నడ విశ్వవిద్యాలయం, విజయపుర కర్ణాటక మహిళా విశ్వవిద్యాలయ అకాడమిక్ సభ్యులుగా పనిచేశారు. 2001 నుంచి అఖిలభారత వీరశైవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, 2012లో మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు.

రాజకీయ ప్రవేశం: ఎన్.తిప్పణ్ణ 1977లో రాజకీయ ప్రవేశం చేశారు. మూడుసార్లు విధానపరిషత్ సభ్యులుగా, రెండుసార్లు విధానపరిషత్ అధ్యక్షుడిగా ఉన్నారు. దివంగత మాజీ సీఎం రామకృష్ణహెగ్డేతో చక్కటి సంబంధాలు ఉండేవి. 1977, 1989, 1996, 1998లో నాలుగుసార్లు బళ్లారి ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. మూడేళ్ల పాటు జేడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు.

ప్రముఖుల సంతాపం: ఎన్.తిప్పణ్ణ మృతిపట్ల పలువురు సంతాపం తెలిపారు. మాజీ సీఎం బసవరాజ బొమ్మై ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తాను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంలో పలు సలహాలిచ్చారని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి రాజకీయ రంగానికి తీరనిలోటన్నారు. గ్రామీణ ఎమ్మెల్యే బి.నాగేంద్ర సంతాపం తెలిపారు.

తిప్పణ్ణ

ఎన్టీఆర్‌తో ఎన్నికల ప్రచారంలో...

వినాయక అష్ట బంధన మహాకుంభాభిషేకం

పూజలందుకుంటున్న వినాయకుడు

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే : ఇక్కడి ఎన్నార్ పేటలో ఉన్న శక్తి వినాయక దేవస్థానంలో అష్టబంధన మహాకుంభాభిషేకం ప్రారంభమైంది. ఆషాఢ మాసం సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రత్యేక హోమం, పూజలు, సహస్రనామం, అర్చన తదితర కార్యక్రమాలను ప్రారంభించారు. ఈనెల 14వ తేదీ వరకు ప్రత్యేక పూజలకు భక్తులకు అవకాశం కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. నిత్యం అన్నదానం నిర్వహిస్తామని వెల్లడించారు.

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఆలయంలో ఆధ్యాత్మిక పూజలు

బెంగళూరు (జేపీనగర) : గురుపౌర్ణమి సందర్భంగా జేపీ నగరలోని శిర్డీ సాయి బాబా ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు కొనసాగాయి. సత్యగణపతి శిర్డీ సాయి ట్రస్టు ప్రతినిధుల నేతృత్వంలో ఆలయం ఆవరణలో పూలు, పండ్లు, కూరగాయలు, ఆకు కూరలతో అలంకరణలు చేశారు. సాయంత్రం స్నేహ నారాయణ్ బృందానికి చెందిన కళాకారుల భరతనాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఆలయం ట్రస్టీ సీఆర్ రామ్ మోహన్ రాజ్ నేతృత్వంలోని సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. శుక్ర వారం కూడా ఆలయానికి భక్తులు వచ్చి పూజలు చేసుకున్నారు.


పుష్పాలంకరణలో సాయిబాబా

హోసూరు కబుర్లు

'అధికారిని ఉద్యోగం నుంచి తొలగించాలి'

నిరసన ప్రదర్శనలో మాజీ ఎమ్మెల్యే మనోహరన్, కార్యకర్తలు

హోసూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శెల్వ పెరుందగై కాంచీపురం సమీపంలోని మురుగన్ ఆలయానికి వెళ్లినపుడు.. అక్కడి దేవదాయశాఖ అధికారి తమ నాయకునికి అవమానం జరిగే విధంగా వ్యవహరించారని, ఆ అధికారిని ఉద్యోగం నుంచి తొలిగించాలని హోసూరు మాజీ ఎమ్మెల్యే కె.ఎ.మనోహరన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హోసూరు-రాయకోట రోడ్డులో కార్యకర్తలతో కలిసి నిరసన ప్రదర్శన చేశారు. శెల్వపెరుందగై దళితుడైనందునే అధికారి నిర్లక్ష్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ డీఎంకే మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి అవమానించడం శోచనీయమన్నారు. ఆ అధికారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు త్యాగరాజన్, మహదేవన్, ఎం.మునిరాజు, ముత్తప్ప, ప్రవీణ్‌కుమార్, వీరమునిరాజ్, ప్రభాకర్, శెల్వం తదితరులు పాల్గొన్నారు. అనంతరం హోసూరులోని దేవదాయ శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు.

ఉర్దూ అకాడమీ సభ్యుడిగా హబీబుర్ రెహమాన్

హబీబుర్ రెహమాన్‌ను అభినందిస్తున్న నరేష్

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరుకు చెందిన ఉర్దూ ఉపాధ్యాయుడు హబీబుర్ రెహమాన్ చెన్నైలో ఉర్దూ పాఠశాలల విద్యాధికారిగా పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉర్దూ అకాడమీ సభ్యుడిగా ఇతడిని నియమించింది. విద్యాశాఖ ప్రాథమిక పాఠశాలల డైరెక్టర్ నరేష్ చెన్నైలో అబీబుర్ రెహమాన్‌ను అభినందించారు. హోసూరు ఉపాధ్యాయ సంఘాల పదాధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజావ్యతిరేక పాలనపై ప్రచారం

కరపత్రాలు పంచుతున్న బాలకృష్ణారెడ్డి, కార్యకర్తలు

హోసూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలనపై ఆందోళన చేస్తామని మాజీ మంత్రి పి. బాలకృష్ణారెడ్డి తెలిపారు. హోసూరు-రాయకోట రహదారిలో డీఎంకే అవినీతి పాలనపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ ప్రభుత్వంలో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు చిట్టి జగదీష్, కలసపాక్కం వి.పన్నీరుశెల్వం, రాజీ, హేమనాథ్, జయప్రకాశ్, దిల్షాద్ రెహమాన్, కుబేరన్, శివరామన్, ఆది వెంకటాచలం, తదితరులు పాల్గొన్నారు.

దయచేసి వినండి..ఈ గేటువేస్తే ఇక అంతే..

నాగశెట్టిహళ్లి రైల్వేగేట్

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగరం మధ్యలోని నాగశెట్టిహళ్లి ప్రాంతంలోని రైల్వేగేట్ వద్ద వాహనదారులు, పాదచారులకు పెద్ద సమస్యగా మారింది. అన్ని ప్రాంతాల్లో రైల్వేగేట్ల వద్ద కింద వంతెనలు నిర్మిస్తున్న చోటా సమస్యలు తప్పలేదు. నాగశెట్టిహళ్లి రైల్వేగేట్‌కు ఇప్పటి వరకు మోక్షం కలగలేదు. ఎన్నికలు వస్తే ఆ సమస్య రాజకీయ పార్టీలకు ప్రచారాస్త్రంగా మారుతోంది. యశ్వంతపుర నుంచి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వైపు సంచరించే రైళ్లు ఈ రైల్వేగేట్ మీదుగా వెళుతున్నాయి. ఓసారి గేట్ వేస్తే మళ్లీ దాన్ని తీసేందుకు గంటల సమయం పడుతోంది. సహకార నగర, భద్రప్పలేఅవుట్, డీబీసంద్ర, విద్యారణ్యపుర, తిండ్లు, కోడిగేహళ్లి తదితర ప్రాంతాల ప్రజలు మెజిస్టిక్, శివాజీనగర తదితర ప్రాంతాలకు సంచరించాలంటే ఆరైలు గేట్ మార్గం మీదుగా సాగాల్సిందే. నగరం మధ్యలోకి వచ్చిన రైలుగేట్ వద్ద కింద వంతెన నిర్మాణం చేపట్టక పోవడంపై స్థానిక ప్రజలు గతంలో అనేక సార్లు ఆందోళనలు నిర్వహించారు. ఆ రైలు గేట్ గుండా సబర్బన్ రైలు మార్గం నిర్మాణం సాగుతోంది. అవుటర్ రింగ్ రోడ్డు పక్కన రైలు గేట్ ఉంది. బీఈఎల్ కూడలి నుంచి హెబ్బాళ్‌కు సంచరించే మార్గంలోని భద్రప్ప లేఅవుట్‌లో ఉపరితల వంతెన నిర్మించారు. వంతెన రైలుగేట్‌కు సమీపంలో ఉంది. అక్కడ కింద వంతెన నిర్మించాలని పాలికె అధికారులు రైల్వేశాఖకు ప్రతిపాదనలు పంపించారు. ఇందు కోసం ఇరువైపులా భూస్వాధీనం చేసుకోవాలి. మార్కెట్ ధర కన్నా ఎక్కువగా పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉంది. ఆ పరిహారం పాలికె, రైల్వేశాఖ చెల్లిస్తుందా? అనేది వివాదాస్పదమైంది. సమీపంలో కిలోమీటరు దూరంలో కింద వంతెన నిర్మించినా అది ఆ ప్రదేశంలో ఉన్న అపార్ట్‌మెంట్ వాసులకు ఉపయోగకరంగా మారింది. నాగశెట్టిహళ్లి రైల్వే గేట్ వద్ద కింద వంతెన నిర్మిస్తే నెలకొన్న సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సివిక్ సంస్థలు సూచిస్తున్నాయి. ఏటా కింద వంతెన ప్రతిపాదనలను రైల్వేశాఖకు పంపిస్తున్నట్లు పాలికె అధికారులు తెలిపారు.

ఉపరితల వంతెన కింద సంచరిస్తున్న వాహనాలు

పచ్చదనం కోసం మొక్కల సంరక్షణ

మొక్కలు నాటుతున్న రామ్‌ప్రసాద్ మనోహర్, తదితరులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : పచ్చదనం విస్తరిస్తే వర్షాలు కురుస్తాయని, అందుకు మొక్కలు నాటేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు బెంగళూరు జలమండలి ఎండీ డాక్టర్ రామ్‌ప్రసాద్ మనోహర్ తెలిపారు. శుక్రవారం ఇక్కడ కనకపుర రహదారిలోని శోభా ఫారెస్టు వ్యూఆవరణలో ఆయన మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం రావడానికి పచ్చదనం అవసరమన్నారు. మొక్కల సంరక్షణలో భాగంగా మండలి 70 వేల మొక్కలు నాటేంటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పచ్చదనం కోసం అందరు పాటు పడాలని ఆయన పిలుపునిచ్చారు.

స్వచ్ఛమైన ప్రాణవాయువు కోసం మొక్కలు నాటాలి

బెంగళూరు (జాలహళ్లి) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, స్వచ్ఛమైన ఆక్సిజన్ కావాలంటే ఇళ్ల ముందు మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే మునిరాజు తెలిపారు. ఇక్కడ నెలగరదనహళ్లి శివపుర చెరువు గట్టుపై అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటే మనం దరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు నిసర్గ కెంపరాజు, మండ్య రవి, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు

గురుదేవుళ్లకు కళాభివందనం

గురువందనం గావిస్తున్న నృత్య కళాకారిణులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : నగరంలోని నటనం నృత్యశాల ఆచార్య దేవోభవ అనే భరతనాట్య ప్రదర్శనను నిర్వహించనుంది. ఈనెల 13న ఆదివారం సాయంత్రం జేపీ నగర్ ఆడిటోరియంలో నృత్య విదుషి రక్షా. తన శిష్యురాళ్లతో కలిసి నృత్యాభివందనం గావించనున్నారు. ఈ సందర్భంగా గురువులకు శ్రేష్ఠ ఆచార్య పురస్కారాలతో సత్కరిస్తారు. నూపుర ఫార్మింగ్ ఆర్ట్ సెంటర్‌కు చెందిన హరినూపుర, కల్యాణ్ ఫార్మింగ్ ఆర్ట్ సంస్థకు చెందిన బి.వి.దేవరాజు, నృత్య విదుషి చర్చనా పుణ్యేశ్‌లను ఈ సత్కారాలకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

రాఘవేంద్ర మఠంలో హరిదాసు కీర్తనలు

బెంగళూరు (సాంస్కృతికం): జయనగర్ ఐదో బ్లాకులోని రాఘవేంద్ర మఠంలో గురుపౌర్ణమి సందర్భంగా గురు, శుక్రవారాల్లో ఘనంగా పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం పూజా కైంకర్యాలతో పాటు భక్తులకు అన్న సంతర్పణ జరిగింది. అష్టావధానం, అనంతరం విదుషి దివ్యా గిరిధర్ శిష్యురాళ్లయిన మనస్వి కశ్యప్, వర్ధశ్రీ మురూర్‌ల భక్తిగాన లహరి భక్తులను అలరించాయి. హరిదాసుల కీర్తనలు, పదాలు మరెంతో శ్రావ్యంగా పాడి సభికుల ప్రశంసలు పొందారు.

కళాకారిణుల సంగీత కచేరి

యలహంకలో సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే విశ్వనాథ్‌తో కలిసి పరిశీలిస్తున్న చీఫ్ కమిషనర్, అధికారులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : యలహంక ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే విశ్వనాథ్..పాలికె ఉన్నతాధికారులతో పాలికె చీఫ్ కమిషనర్ మహేశ్వర్ రావు పర్యటించారు. శుక్రవారం ఇక్కడ నగర నిర్మాత కెంపేగౌడ తవ్వించిన 150 ఎకరాల విస్తీర్ణం కలిగిన చెరువును పరిశీలించారు. నడకదారి, ఉద్యానవనం, వాయువిహారులకు ఆసనాలు, మరుగుదొడ్డి ఏర్పాటు తదితర వాటిని తిలకించిన ఆయన నిర్వహణపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. యలహంక ఉపనగర, అట్టూరు, వెంకటాల తదితర ప్రాంతాల్లో పాదచారి మార్గాలను పరిశీలించారు. ఆక్రమణలను తొలగించాలని సూచించిన వెంటనే అధికారులు జేసీబీ యంత్రాలతో వాటిని తొలగించారు. కార్యక్రమంలో విభాగం కమిషనర్ కరేగౌడ తదితరులు పాల్గొన్నారు.

పాదచారి మార్గాల్లో ఆక్రమణల తొలగింపు

ఆక్రమణలను పరిశీలిస్తున్న కమీషనర్, అధికారులు

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : రాజరాజేశ్వర నగర నియోజకవర్గంలో పాదచారి మార్గాల్లో ఆక్రమణలు తొలగించడానికి అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం బీబీఎంపీ రాజరాజేశ్వరనగర జోనల్ కమిషనర్ ఆక్రమణలను పరిశీలించి తక్షణమే తొలగించాలన్ని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముద్దినపాళ్య ప్రధాన రహదారి, రిలయన్స్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో ఆక్రమణలను జేసీబీ యంత్రంతో తొలగించారు. పాదచారి మార్గాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

సోమణ్ణ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

సమావేశంలో సోమణ్ణ అభిమాన సంఘం ప్రతినిధులు

తుమకూరు: కేంద్ర మంత్రి వి.సోమణ్ణ అభిమాన బలగం ఆధ్వర్యంలో ఈనెల 20న తుమకూరు నగరంలో ఆయన జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించారు. ఉదయం 10 గంటలకు నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని మంత్రి సోమణ్ణ కార్యాలయంలో వివిధ మఠాధీశుల సమక్షంలో సోమణ్ణను అభినందించనున్నారు. ఈ సందర్భంగా ఉచిత ఆరోగ్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో అభిమాన సంఘాల ప్రతినిధులు ఎస్.శివప్రసాద్, ఎస్.పి. చిదానంద్, బ్యాటరంగేగౌడ, మహేశ్వరయ్య, బసవరాజు, సాగరనహళ్లి విజయకుమార్, మల్లసంద్ర శివణ్ణ, కొప్పల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మిపురంలో నృత్య పోటీలు ప్రారంభం

బెంగళూరు (యడియూరు), న్యూస్‌టుడే : నృత్యం చేయడం ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని ఎమ్మెల్యే గోపాలయ్య తెలిపారు. ఇక్కడ మహాలక్ష్మిపురం క్రీడాప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య పోటీలను ఎమ్మెల్యే జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పోటీల్లో 31 జిల్లాల నుంచి నృత్య శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నృత్య పోటీలను మాజీ ఎమ్మెల్యే నరేంద్ర, నిర్వాహకులు పర్యవేక్షించారు.

నృత్య పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోపాలయ్య, తదితరులు

కార్యాలయాల్లో ఫొటో, వీడియోలను అరికట్టాలి

పావగడ, న్యూస్‌టుడే : ప్రభుత్వ కార్యాలయాల్లో ఫొటోలు, వీడియోలకు అనుమతి ఇవ్వడం వల్ల ప్రతి ఒక్కరూ వచ్చి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం తహసీల్దార్ వరదరాజుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ ఇటీవల కొంత మంది అవినీతిని అరికట్టే నెపంతో ఆర్‌టీఐ కార్యకర్తల పేరుతో ప్రభుత్వ కార్యాలయాల పని వేళల్లో నేరుగా ప్రవేశించి వీడియోలు, ఫొటోలు తీసి ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సప్‌లలో పెడుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి ఎం.ఎల్.మారుతీష్, కోశాధికారి శేఖర్‌బాబు, సభ్యులు రామాంజినేయ, గంగాధర్, రవిప్రకాష్, ముక్తియార్, రాజేష్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న ఉద్యోగులు

వంచన భరించలేకే ఆత్మహత్య

బెళగావి, న్యూస్‌టుడే : కుందానగరి శహాపురజోశి వీధిలో బుధవారం ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడిన కేసు కొలిక్కి వచ్చిందని నగర పోలీసు కమిషనర్ భూషణ గులాబ్ రావు బోర్సే వెల్లడించారు. రాజేశ్ కుడతర్కర్, బసవరాజ్ సోనార్, నానా శిందేలను నిందితులుగా గుర్తించారు. వారి నుంచి రూ.56 లక్షల విలువైన ఆభరణాలను జప్తు చేసుకున్నామని కమిషనర్ తెలిపారు. తల్లి మంగళ (80), సోదరి సువర్ణ (52)లతో కలిసి సంతోష గణపతి కురుడేకర్ (47) క్రిమి నాశిని తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వారితో పాటు విషం తాగిన మరో సోదరి సునందను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా ఇంకా ఆమె పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు. ఆభరణాల తయారీతో పాటు సంతోష- బంగారాన్ని కూడా విక్రయించేవారు. ఆయన నుంచి నిందితులు 500 గ్రాముల బంగారం తీసుకుని నగదు ఇవ్వకుండా వేధించడంతో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డారని కొత్వాలు తెలిపారు.

బస్సు నుంచి కింద పడి మహిళ దుర్మరణం

బెంగళూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : యలహంక- దొడ్డబళ్లాపుర మార్గంలో మెళ్కోటే కూడలి మార్గంలో ఆర్టీసీ బస్సు ఫుట్‌బోర్డు నుంచి కింద పడిన దొడ్డరాయప్పనహళ్లి నివాసి శశికళ (45) అనే గృహిణి చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించింది. బస్సు డోరుకు చేరువలో ఆమె నిలబడగా, మార్గం మధ్యలో అది హఠాత్తుగా తెరుచుకోవడంతో కదులుతున్న బస్సు నుంచి శశికళ కింద పడింది. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించింది. దొడ్డబళ్లాపుర గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అనుమానాస్పద రీతిలో చిరుత మృతి

చామరాజ నగర : కొత్తలవాడి సమీపంలో పడి ఉన్న ఒక చిరుత కళేబరాన్ని అటవీశాఖ సిబ్బంది గుర్తించారు. చిరుత కళేబరానికి సమీపంలో ఒక లేగదూడ, జాగిలం మృతదేహాలు కూడా ఉన్నాయి. గతంలో పులి, దాని నాలుగు పిల్లలను విషం పెట్టి చంపిన రీతిలోనే చిరుతకు కూడా విషాన్ని పెట్టి ఉంటారన్న అనుమానంతో దర్యాప్తు చేపట్టారు. చిరుత పడి ఉన్న ప్రాంతాలను అటవీశాఖ అధికారులు హీరాలాల్, శ్రీపతి తదితరులు పరిశీలించారు.

ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో ముందడుగు

జ్యోతి ప్రజ్వలనలో ఉడేకృష్ణ, స్వామీజీ, పార్థసారథి, జయరామ్

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బెంగళూరు రామకృష్ణమఠానికి చెందిన వీరేశానందస్వామీజీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కెంగేరి ఉపనగరంలోని శేషాద్రిపురం పీయూ కళాశాలలో 2024-25 తొలి పీయూసీ విద్యార్థులకు స్వాగతించి.. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కరించారు. నాడోజా ఉడే పి.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోశాధికారి బి.ఎం.పార్థసారథి, ట్రస్టీలు అశోక్, సి.ప్రశాంతకుమార్, ప్రిన్సిపల్ జయరామ్, ఆర్.మంజునాథ, ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న అశ్విని

ఉడుపి: నిర్మాత అశ్విని పునీత్ రాజ్‌కుమార్ కాపులోని మారియమ్మ ఆలయం సందర్శించారు. నెల కిందటే ఆలయానికి వచ్చి పూజలు చేసుకున్న ఆమె శుక్రవారం మరోసారి విచ్చేసిన వేళ ప్రధాన అర్చకుడు వేదమూర్తి శ్రీనివాస తత్రి కల్యారు ఆశీస్సులు అందించారు. కుమార్తె వందిత, స్నేహితులతో కలిసి వచ్చి మళ్లీ దర్శనం చేసుకున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే తన మనసు కుదుటపడినట్లు ఉంటుందని అశ్విని తెలిపారు.

సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు

తుమకూరు, న్యూస్‌టుడే : సైబర్ నేరాల నియంత్రణ, దర్యాప్తు చేయడానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వి.ఎస్.ఎల్.ఐ రూపొందించిందని, దీని ద్వారా నేరాల సంఖ్యను తగ్గించవచ్చని మాజీ మంత్రి మాధుస్వామి పేర్కొన్నారు. తుమకూరు శివారులోని అక్షయ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ భద్రత సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ యతీష్, చంపకమాల, పుష్పా, నాజియాసుల్తాన్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ రాధమ్మ బదిలీ

పావగడ, న్యూస్‌టుడే : పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న రాధమ్మను బదిలీ చేశారు. ఈమె అక్రమాలకు పాల్పడుతున్నట్లు వివిధ సంఘ సంస్థలు, రైతు సంఘాల నాయకులు ఆందోళన చేయడంతో ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఆమె స్థానానికి తుమకూరు కార్యాలయంలో పని చేస్తున్న మహిమే రంగస్వామిని బదిలీ చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ శ్రీకాంత్ బెలగాల్ ఆదేశాలు జారీ చేశారు.

రేపు కోలారులో లోక్ అదాలత్

ముళబాగిలు, న్యూస్‌టుడే : కోలారు తాలూకా కోర్టు ఆవరణలో ఈ నెల 12న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కోలారు జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి, న్యాయ ప్రాధికార కార్యదర్శి నటేశ్ తెలిపారు. ఏడాదికి నాలుగు సార్లు లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. గత మార్చి 8న మొదటి అదాలత్ జరిగిందని, ఇది రెండోదన్నారు. గత అదాలత్‌లో 66,154 కేసులు అదాలత్ దృష్టికి వచ్చినట్లు న్యాయమూర్తి తెలిపారు.

న్యాయవాదుల సంక్షేమానికి చర్యలు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా న్యాయస్థానాలలో మౌలిక సదుపాలను మెరుగుపరచేందుకు, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వెల్లడించారు. సిటీ సివిల్ కోర్టు ఆవరణలో శుక్రవారం నిర్వహించిన నాడప్రభు కెంపేగౌడ జయంతి వేడుకల్లో డీకే పాల్గొన్నారు. న్యాయవాదుల సంఘం సభ్యులు, మైసూరుకు చెందిన ఆచార్య ఎం.కృష్ణేగౌడ నుంచి సత్కారం అందుకుని మాట్లాడారు. నగర పరిధిలోని న్యాయస్థానాలు అన్నింటిలో ఉత్తమ సదుపాయాలను కల్పించామని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా న్యాయవాదుల సంఘం ప్రభుత్వానికి సహకరిస్తోందని ప్రశంసించారు.

శివకుమార్‌ను సత్కరిస్తున్న న్యాయవాదుల సంఘం ప్రతినిధులు

నగలు, వజ్రాభరణాల ప్రదర్శన ప్రారంభం

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే : దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఖ్యాతి పొందిన బంగారు నగలు, వజ్రాభరణాలు నమూనాలను వినియోగదారులకు అందించేందుకు నగరంలోని రిట్జ్ కార్టిన్ హోటల్‌లో ఆసియా జువెలరి-2025 ప్రదర్శన ప్రారంభమైంది. ఈనెల 13వరకు కొనసాగుతోంది. దేశంలోని వివిధ నగలు వ్యాపార సంస్థలు తయారు చేసిన బంగారు నగలు, వజ్రాభరణాలను ప్రదర్శనలో ఉంచారు. బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, దిల్లీ తదితర నగరాల్లో తయారు చేసిన బంగారు నగల నమూనాలను ప్రదర్శనలో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రాచీన, ఆధునిక బంగారు నగలు, వజ్రాభరణాలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.

ఆభరణాలు ధరించిన రూపదర్శినులు

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

కేఎంఎఫ్ అధ్యక్ష పీఠానికి పోటీ

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే: కర్ణాటక పాల సమాఖ్య (కేఎంఎఫ్) అధ్యక్ష పీఠం కోసం కాంగ్రెస్ నేతల్లో పోటాపోటీ నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు భీమానాయక్, మాజీ ఎంపీ డీకే సురేష్ ఈసారి తీవ్ర స్థాయిలో పోటీపడుతున్నారు. భీమానాయక్ పదవీ కాలం ముగింపు దశకు వచ్చింది. ఇంకో సారి ఆయన పదవి దక్కించుకునే ఆలోచనలో పావులు కదుపుతున్నారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోదరుడు సురేష్‌కూ గద్దెనెక్కాలనే ఆలోచన ఈనాటిది కాదు. వారిద్దరితో పాటు శాసనసభ్యులు కె.వై. నంజేగౌడ, ఎస్. ఎన్. నారాయణస్వామి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఉపముఖ్యమంత్రి సాయం నేపథ్యంలో.. సురేష్‌కు ఉన్న అవకాశాలపైనే చర్చ తీవ్రస్థాయిలో సాగుతోంది.

ఆయన నాయకత్వమే శిరోధార్యం: ప్రియాంక్

బెంగళూరు (హొయసలనగర), న్యూస్‌టుడే: రాష్ట్రంలో నాయకత్వం మార్పు ఉండదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పటికే స్పష్టం చేశారని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. అధిష్ఠాన తీర్మానానికి కట్టుబడి ఉంటామని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీనిచ్చారని గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో బహిరంగంగా ఎమ్మెల్యేలు కొందరు మాధ్యమాల ముందు మాట్లాడటం మంచిది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈడీ, సీబీఐ తదితర సంస్థలను తమ రాజకీయ అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నట్లు ఆరోపించారు. ఇప్పటి వరకు భాజపా నేతల ఇళ్లపై ఎందుకు ఈడీ, సీబీడీ అధికారులు దాడులు చేయలేదని ప్రశ్నించారు.

రాహుల్ పాండేకు ఘనంగా వీడ్కోలు

రాహుల్‌ను సత్కరిస్తున్న అధికారులు

రాయచూరు, న్యూస్‌టుడే: కలబురగిలోని పాఠశాల విద్యాశాఖ అదనపు కమిషనర్‌గా బదిలీ అయిన జడ్పీ సీఈవో రాహుల్ తుకారాం పాండే అధికారులు, ఉద్యోగులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా పంచాయతీ సభాభవన్‌లో ఆయనను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ 23 నెలలు ఇక్కడ సేవలందించిన తాను ఎంతో అనుభవాన్ని గడించానని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు చక్కగా సహకరించారని, అయితే సంపూర్ణ సమాచారాన్ని ఇవ్వలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతా కలిసికట్టుగా పనిచేస్తే రాయచూరు జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం కష్టమేమీ కాదని వ్యాఖ్యానించారు. నూతన సీఈవో ఈశ్వరకుమార్, ఎస్పీ పుట్ట మాదయ్య, రాయచూరు విభాగం సహాయ కమిషనర్ గజానన బాళె, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర, జడ్పీ అధికారులు హాలసిద్ధప్ప పూజారి, రోజా, విజయశంకర్ పాల్గొన్నారు.

ఉప కాలువలు ఇలా.. నీరు పారేదెలా


మూసుకుపోయిన సుంకేశ్వరహాళ్ ఉప కాలువ

రాయచూరు, న్యూస్‌టుడే: దేవదుర్గ తాలూకా నారాయణపుర కుడి కాలువ (కృష్ణా నీరు) పరిధిలోని ఉప కాలువలు పూర్వ స్థితిని కోల్పోయాయి. కాలువల లోపల, గట్టు మీద కంపచెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చిత్రం మొత్తం మారిపోయింది. దగ్గరికి వెళ్లి చూస్తే తప్పా అక్కడ కాలువ ఉన్నట్లు గుర్తించ లేరు. ఏటా నిర్వహణ పనులు చేయనందున పొలాలకు సక్రమంగా నీళ్లు అందక అన్నదాతలు నష్టపోతున్నారు. దేవేగౌడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జిల్లాలోని లింగసూగూరు, దేవదుర్గ, రాయచూరు తాలూకాల్లో 95 కిలోమీటర్ల వరకు కాలువ పనులు జరిగాయి. దేవదుర్గ తాలూకాలోని భూములకు 15 నుంచి 18 ఉప కాల్వల ద్వారా నీరు సరఫరా అవుతుంది. రాయచూరు, లింగసూగూరు కంటే ఈ తాలూకాలోని ఉప కాలువలు అతి పెద్దవి. లక్షల హెక్టార్లలో వరి, మిరప, పత్తి, కంది సాగు అవుతున్నందున జిల్లా ఆర్థిక వృద్ధికి దోహదపడుతోంది. సాగునీరు ఆటంకం లేకుండా పారేందుకు వేసవి కాలంలో జంగిల్ కటింగ్ చేస్తారు. గత రెండేళ్లుగా ఆ పనికి పూనుకోలేదు. ఫలితంగా విపరీతంగా పిచ్చి మొక్కలు పెరిగి పోయాయి. నారాయణపుర జలాశయం నుంచి కుడి కాలువకు వదిలే నీటి ప్రమాణం తగ్గితే కంపలు, మొక్కలు, చెత్త అడ్డుగా ఉన్నందున ప్రవాహం మందగిస్తోంది. చివరి ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో నీరు అందడం గగనమవుతోంది. నీరు రాక గతేడాది వరి, మిరప దిగుబడులను కోల్పోయారు. రైతు సంఘం ఆందోళనలు చేసింది. కృష్ణా నీటిపారుదల సలహా సమితి సమావేశంలో పాల్గొన్న దేవదుర్గ ఎమ్మెల్యే కరెమ్మ నాయక్ ఉప కాలువలను శుభ్రం చేయించాలని కోరలేదని రైతు నాయకులు ఆరోపిస్తున్నారు.

ఖానాపూర్ ఉప కాలువ దుస్థితి

బడ్జెట్ లేదంటున్నారు

- ప్రభాకర పాటిల్ (రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు)

జంగిల్ క్లియరెన్స్ పనులకు నిధులు లేవని గత రెండేళ్లుగా నీటిపారుదల శాఖ అధికారులు వివరణ ఇస్తున్నారు. కాలువల రూపురేఖలు మార్చటానికి అవసరమైన వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయకపోవడం శోచనీయం. గ్యాంగ్ మెన్లకు వేతనాలు చెల్లించనందున పనులు చేయడానికి రావడం లేదు. వచ్చే ఏడాది అయినా తొలగింపు పనులు చేపట్టాలి.

సిద్దుకు కోర్టులో ఉపశమనం

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే: గత భాజపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడిందని ప్రముఖ దినపత్రికల్లో మొదటి పుట మొత్తం ప్రకటనలు ఇచ్చిన కేసులో ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విచారణ చేసే అంశంలో ఉన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. తమ పార్టీకి, నేతల పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగించేందుకు ఆధార రహిత అంశాలతో ప్రకటన ఇచ్చారని భాజపా నాయకుడు, ఎమ్మెల్సీ కేశవ ప్రసాద్ ఉన్నత న్యాయస్థానంలో పరువు నష్టం కేసు పెట్టారు. ఈ కేసులో ఇప్పటికే రాహుల్‌గాంధీ, డీకే శివకుమార్, ఇతర నేతల విచారణకు స్టే ఇచ్చారు, సిద్ధరామయ్యను విచారణ చేయకుండా స్టే ఇవ్వాలని కోరుతూ ఆయన తరఫు న్యాయవాది కె.శశికిరణ్ శెట్టి వాదనలు వినిపించారు. వాదనలను పరిగణనలోకి తీసుకుని జస్టిస్ ఎస్ఆర్ కృష్ణకుమార్ స్టే ఇచ్చారు.

పథకాల అమల్లో నిర్లక్ష్యం వద్దు

సమావేశంలో మాట్లాడుతున్న నితీష్, తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే: దళితుల, గిరిజన సంక్షేమానికి ప్రవేశపెట్టిన ఎస్సీ ఎస్టీ పథకాల నిధులను నిర్దిష్ట వ్యవధిలో వినియోగించాలని జిల్లా పాలనాధికారి నితీష్ అధికారులకు స్పష్టం చేశారు. నగరంలోని శుక్రవారం సాయంత్రం మినీ విధానసౌధలోని జిల్లా పాలనాధికారి కార్యాలయంలో జరిగిన ప్రగతిని సమీక్షిస్తూ మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలని కోరారు. తుది జాబితాను త్వరగా సిద్ధం చేసి, సౌకర్యాలను వేగంగా అందజేయాలని కోరారు. ప్రతి శాఖకు సమకూర్చిన నిధులు, ఎంత మందికి సాయం చేయాలన్న విషయంలో స్పష్టత ఉన్నందున లబ్ధిదారుల ఎంపికలో జాప్యం చేయవద్దన్నారు. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్న సంగతిని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలన్నారు. నిధులు వెనక్కి వెళ్లకుండా చూసుకోవాలని, అమల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాలీబాల్, అథ్లెటిక్ పోటీలు నిర్వహించాలని, ఆటగాళ్లకు శిక్షణ ఇప్పించి ప్రోత్సాహించాలని యువజన క్రీడాశాఖ నిర్దేశకుడు వీరేశ్ నాయక్‌కు సూచించారు. పట్టు పరిశ్రమపై అవగాహన కల్పించాలని కోరారు. జడ్పీ సీఈవో ఈశ్వర కుమార్, మహిళా శిశు సంక్షేమశాఖ ఉప నిర్దేశకుడు నవీన్‌కుమార్, ఆది జాంబవ అభివృద్ధి నిగమ అధికారి రాజేంద్ర జల్దార్, అంబేడ్కర్ అభివృద్ధి నిగమ మేనేజర్ రవి తదితరులు హాజరయ్యారు.

చిన్న సంసారం.. చక్కటి జీవితం

రాయచూరు, న్యూస్‌టుడే: పెరిగిపోతున్న జనాభాను నియంత్రించకపోతే అనర్థాలు తప్పవని డీహెచ్ఓ డాక్టర్ సురేంద్రబాబు హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఆచరించారు. డీహెచ్ఓ కార్యాలయం వద్ద సురేంద్ర అవగాహన జాతాకు పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధికి జనాబా అవసరమని చెబుతూ.. అది మితిమీరితే ప్రజలు కనీస అవసరాలను తీర్చలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తల్లిదండ్రులు మేము ఇద్దరం.. మాకు ఇద్దరు చాలు అనుకుంటే ఆ కుటుంబం జీవనం సాఫీగా సాగిపోతుందని గుర్తు చేశారు. జనాభా అదుపులో ఉంటే పౌష్టికాహారం, మెరుగైన విద్య, వైద్యాన్ని అందించడం సాధ్యపడుతుందన్నారు. పురుషుడు 21 ఏళ్లకు, మహిళ 18 ఏళ్లకు వివాహం చేసుకుని, తొలి బిడ్డ పుట్టేందుకు మూడేళ్ల సమయం తీసుకుంటే కొంత మేరకు జనసంఖ్యను కట్టడి చేయవచ్చన్నారు. జనాభాను తగ్గించేందుకు జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వైద్యాధికారులు నందితా, విజయశంకర్, శివకుమార్, చంద్రశేఖరయ్య, షాకీర్, గణేష్, ప్రజ్వల్, రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాహుల్ పాల్గొన్నారు. భగత్‌సింగ్, తీనకందిల్ కూడళ్లు, కూరగాయల మార్కెట్ మీదుగా మహావీర కూడలి వరకు జరిగిన జాతాలో విద్యార్థినులు ముందుకు సాగారు.

జాతాకు పచ్చజెండా ఊపుతున్న సురేంద్రబాబు

న్యాయవాదుల సంక్షేమానికి చర్యలు

శివకుమార్‌ను సత్కరిస్తున్న న్యాయవాదుల సంఘం ప్రతినిధులు

బెంగళూరు (గాంధీ నగర), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచేందుకు, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వెల్లడించారు. సిటీ సివిల్ కోర్టు ఆవరణలో శుక్రవారం నిర్వహించిన నాడప్రభు కెంపేగౌడ జయంతి వేడుకల్లో డీకే పాల్గొన్నారు. న్యాయవాదుల సంఘం సభ్యులు, మైసూరుకు చెందిన ఆచార్య ఎం.కృష్ణేగౌడ నుంచి సత్కారం అందుకుని మాట్లాడారు. నగర పరిధిలోని న్యాయస్థానాలు అన్నింటిలో ఉత్తమ సదుపాయాలను కల్పించామని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా న్యాయవాదుల సంఘం ప్రభుత్వానికి సహకరిస్తోందని ప్రశంసించారు.

ఆలమట్టిలో పెరిగిన నీటి మట్టం

రాయచూరు, న్యూస్‌టుడే : కృష్ణానది చుట్టు పక్కల ప్రాంతాల్లోన్లి వాననీరు ఆలమట్టిలోకి జోరుగా ప్రవహిస్తోంది. జలాశయంలో నీటి నిల్వ అధికమైంది. శుక్రవారం సాయంత్రానికి 1,07,389 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రస్తుతం 89.534 టీఎంసీలు (సామర్థ్యం 123.081) నిల్వఉంది. 33.547 టీఎంసీల నీరు చేరితే నిండిపోతుంది. దిగువన నదికి లక్ష క్యూసెక్కులను వదిలేస్తున్నారు. నారాయణపురలో 26.975 (నీటి మట్టం 33.313) టీఎంసీల నీరుంది. క్రితం రోజు మాదిరి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో ఉంది. ఈ నెల 8 నారాయణపుర కుడి, ఎడమకాలువలకు సాగునీరు విడుదల చేసిన విషయం తెలిసిందే. చివరి ఆయకట్టు రైతుల పొలాలకు నీరు చేరడం మొదలైంది.

దళిత మహిళకు తీరని ద్రోహం

విలేకరులతో మాట్లాడుతున్న విరూపాక్షి, తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే : నగర పాలక సంస్థ అధ్యక్షురాలు నరసమ్మ బలవంతంగా సెలవు తీసుకునేలా చేయించడం ద్వారా కాంగ్రెస్ దళితులకు ద్రోహం చేసిందని మాదిగ రిజర్వేషన్ ఐక్య పోరాట సమితి సంచాలకుడు ఎం.విరూపాక్షి ధ్వజమెత్తారు. దీని వెనుక మంత్రి బోసురాజు ఉన్నారని ఆరోపించారు. ఆయన శుక్రవారం పత్రికా భవన్‌లో పాత్రికేయులతో మాట్లాడారు. రిజర్వేషన్ ప్రకారం అధ్యక్షురాలైన నరసమ్మను రాజ్యాంగానికి వ్యతిరేకంగా పదవి నుంచి నిష్క్రమించేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపూర్ణ ఆరోగ్యం, ఉత్సాహంగా తిరుగుతున్న ఆమెను అధ్యక్ష బాధ్యత నుంచి తప్పించేందుకు అనారోగ్యం కారణం చూపారని మండిపడ్డారు. దళిత మహిళకు అన్యాయం చేసినందున కాంగ్రెస్ పార్టీ దళిత కౌన్సిలర్లు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాయచూరులో 55 వేల దళిత ఓట్లు ఉన్నాయని, తగిన సమయంలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారన్నారు. త్వరలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసి జరిగిన అన్యాయాన్ని వివరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 2013లో ఇలాగే వ్యవహరించిందని దుయ్యబట్టారు. సమావేశంలో నరసప్ప ఆశాపూరు, రవి కుమార్, రాజు పాల్గొన్నారు.

గజలక్ష్మి అవతారంలో 'చాముండి'

గజలక్ష్మి అవతారంలో చాముండేశ్వరి అమ్మవారు

మైసూరు: ఆషాఢ మాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకుని మైసూరు చాముండేశ్వరి అమ్మవారిని గజలక్ష్మి, నాగలక్ష్మి అలంకారం- అవతారాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. గర్భగుడి ఆవరణలో తామర, మల్లెలు, కనకాంబరాలతో అలంకరణ చేశారు. ఆలయం ప్రధాన అర్చకుడు డాక్టర్ శశిధర్ దీక్షిత్ ఇతర అర్చకులతో కలిసి తెల్లవారుజాము మూడు గంటల నుంచి అమ్మవారి విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి ఇచ్చి ఐదు గంటల నుంచి భక్తులు దర్శనం చేసేందుకు అవకాశం కల్పించారు. నడక మార్గంలో వచ్చిన భక్తులు నేరుగా ధర్మదర్శనం క్యూ లైన్లలో వెళ్లేందుకు అవకాశం కల్పించారు. హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్, మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప, నటుడు సుదీప్ తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉచిత దర్శనం, రూ.300, రూ.2 వేల క్యూలైన్లు కూడా ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీగా కనిపించాయి.

నటిని పొడిచేసి భర్త పరారీ

భర్తతో నటి శ్రుతి

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే: పేరొందిన బుల్లితెర నటి శ్రుతిని ఆమె భర్త అమరేశ్ కత్తితో పొడిచి పరారయ్యాడు. ఈ ఘటనను బయటకు రాకుండా వారం పాటు తొక్కిపెట్టి ఉంచారు. వైద్యుల ద్వారా సమాచారం అందుకున్న హనుమంతనగర ఠాణా పోలీసులు శుక్రవారం గాలింపు చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేశారు. పలు ధారావాహికల్లో నటించిన మంజుళ, అలియాస్ శ్రుతి ఆటో డ్రైవరు అమరేశ్ (49)ను ప్రేమించి 20 ఏళ్ల కిందటే వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు సంతానం. గత జులై 4న రాత్రి ఆమెను కత్తితోపొడిచి పరారయ్యాడు. దాడి విషయం దాచి పెట్టి ఆమె చికిత్స పొందుతోందని పశ్చిమ విభాగం డీసీపీ ఎస్.గిరీశ్ తెలిపారు. కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని మూడు నెలల కిందట ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడం ప్రస్తావనార్హం. ఆమె కంటికి పెప్పర్ స్ప్రే చల్లి తొడ, పొత్తికడుపు తదితర ప్రాంతాల్లో అమరేశ్ పొడిచాడని గిరీశ్ చెప్పారు. బాధితురాలు ప్రస్తుతం ప్రభుత్వ విక్టోరియా వైద్యశాలలో చికిత్స పొందుతోందని, ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

13న పురస్కారాల ప్రదానం

విలేకరులతో మాట్లాడుతున్న బషీర్ అహ్మద్, ప్రతినిధులు

రాయచూరు, న్యూస్‌టుడే : స్థానిక కన్నడ భవన్‌లో ఈ నెల 13న హాసమని మహిళా కావ్య, రంగ పురస్కారాలను ప్రదానం చేస్తామని హాసమని ప్రకాశన సంస్థ అధ్యక్షుడు బషీర్ అహ్మద్ వెల్లడించారు. ఆయన శుక్రవారం పత్రికాభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కావ్య ప్రశస్తులకు కవయిత్రులు బసమ్మ హీరేమఠ (సింధనూరు), అంబమ్మ (మాన్వి), రంగ పురస్కారాలకు కళాకారులు రామణ్ణ మర్చేడ్, అణివీరయ్య స్వామి, నాగప్ప బాళె, వెంకట నరసింహులు, రంగస్వామి, ప్రవీణ్‌రెడ్డి, సుందరేశ్, వాల్మీకి, బసవరాజ్, జలాల్ సాబ్‌ను ఎంపిక చేశామని వివరించారు. కన్నడ సాహిత్య అభిమానులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పర్వీన్ బేగం, రఫిక్, వీరభద్రయ్య పాల్గొన్నారు.

ధర్మ సంస్థాపనకు సంఘటితులు కావాలి

ఉపన్యసిస్తున్న వివేక

రాయచూరు, న్యూస్‌టుడే : ధర్మ సంస్థాపన కోసం హిందువులు సంఘటితులై పోరాటం చేయాలని హిందూ జనజాగృతి సమితి రాష్ట్ర ప్రతినిధి వివేక పిలుపునిచ్చారు. రాముడు, శివాజీ, హక్క బుక్కర పాలనా కాలంలోనూ ధర్మానికి సంకట పరిస్థితి ఎదురైతే వీరంతా గురువుల మార్గదర్శనంలో నడిచి ధర్మాన్ని రక్షించారని తెలిపారు. స్థానిక గద్వాల్ రహదారి దగ్గర్లోని మారుతి దేవస్థానం ఆవరణలో గురువారం రాత్రి గురు పౌర్ణమి మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వివేక ప్రసంగిస్తూ దేశంలో హిందువులపై నానాటికీ దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణ కన్నడ జిల్లాలో అమాయక హిందువులపై దౌర్జన్యం చేశారని, మండ్యలో గోహత్యలు జరుగకుండా అడ్డుకునేందుకు వెళ్లిన హిందువులను బంధించారని విచారం వ్యక్తం చేశారు. పశ్చిమ బంగ్లాలోని ముర్షిదాబాద్‌లో ఒక వర్గం దాడులకు హిందువులు భయపడి అస్తులను వదిలి పారిపోవడం ప్రతి హిందువు హృదయాన్ని కలచి వేసిందన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సావిత్ర పురుషోత్తం, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

పరిమిత సంతానం ప్రాముఖ్యతను గుర్తించాలి

కరపత్రాలు చూపుతున్న ఆరోగ్యశాఖ అధికారులు

సిరివార, (మాన్వి) : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ జనాబా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంఓ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ పరిమిత సంతానం ప్రాముఖ్యతను గుర్తించాలని, గ్రామీణులకు అవగాహన కల్పించాలని సూచించారు. అధిక జనాబా వల్ల ఏర్పడే సమస్యలను వివరించారు. చిన్న కుటుంబాలతో కుటుంబ పోషణ సులభతరమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు వినోద్‌కుమార్, సునీల్ సరోదె, రశ్మి, ఆరోగ్య సురక్షాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో గృహిణి మృతి

కలబురగి, న్యూస్‌టుడే: గాణగాపుర దత్తాత్రేయ దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలకు వచ్చిన కళావతి (45) అనే మహిళ గుండెపోటుతో మరణించింది. గురువారం సాయంత్రం రద్దీగా ఉన్న వరుసలో వెళుతూ ఆమె కింపడిపోయింది. తొక్కిసలాటలో మరణించిందని మొదట ప్రచారం జరిగిందని ఎస్పీ అడ్డూరు శ్రీనివాసులు విచారం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలో పరిశీలించగా, ఆమె ఉన్నట్లుండి కుప్పకూలి మరణించిందని స్పష్టం చేశారు. బాధితురాలు బీదర్ జిల్లా బసవకల్యాణ తాలూకా గోకుల గ్రామానికి చెందిన మహిళ అని తెలిపారు. గాణగాపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆపదలో తోడు, నీడ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే: పోలీసులు- పౌరుల మధ్య సంబంధ బాంధవ్యాలను మరింత మెరుగుపరచేందుకు కేఎస్‌పీ సేఫ్ కనెక్ట్ యాప్ అందుబాటులోకి వచ్చింది. ఈ యాప్ ద్వారా రియల్ టైమ్‌లో పోలీసులతో మాట్లాడేందుకు, వీడియో కాల్ చేసేందుకు అవకాశం ఉంటుంది. అపాయంలో చిక్కుకున్న యువతులు, మహిళలు తమ లైవ్ లోకేషన్‌ను స్థానిక ఠాణాకు, కమాండ్ సెంటర్‌కు పంపించేందుకు అవకాశం ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు.

ఉపాధ్యాయులే సమాజ మార్గదర్శకులు

ఇస్రో ఛైర్మన్ నారాయణన్ విశ్లేషణ

డాక్టర్ నారాయణన్‌ను సత్కరిస్తున్న ఆచార్యులు, సంస్థ ప్రతినిధులు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ పేర్కొన్నారు. తన జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకునేందుకు ఉపాధ్యాయులు, గురువుల పాత్రను తాను మర్చిపోలేనని చెప్పారు. ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల అంతర్జాతీయ ఐఈఈఈ సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కన్యాకుమారిలో తన విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన మొదట్లో పడిన కష్టాలు ఇప్పటికీ గుర్తున్నాయని చెప్పారు. ఇస్రోను 1969లో ప్రారంభించినప్పుడు అక్కడ పని చేసిన శాస్త్రవేత్తలు సమస్యలను అధిగమించి పని చేయడంతో అంతరిక్ష పరిశోధనల్లో సంస్థ ఉన్నత స్థానానికి చేరుకునేందుకు అవకాశం కలిగిందని వివరించారు. సదస్సులో భాగంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు, నిపుణులు 1400కు పైగా అధ్యయన పత్రాలను దాఖలు చేయగా, వాటిలో 300 పత్రాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్ఐటి (పుదుచ్చేరి) డైరెక్టర్ డాక్టర్ మకరంద్ మాధవ్ ఘంగ్రేకర్, ప్రెసిడెన్సీ ఛాన్సలర్ డాక్టర్ నిసార్ అహ్మద్, తదితరులు నారాయణ్‌ను ఇదే సందర్భంగా సత్కరించారు.

భాజపాలో అంతా ప్రశాంతం: జోషి

హుబ్బళ్లి, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నికల ద్వారానే ఎన్నుకుంటామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ప్రస్తుత అధ్యక్షుడు విజయేంద్రను అధిష్ఠానం కొనసాగిస్తుందా లేదా ఎన్నిక ఆధారంగా అధ్యక్షుడిని ఎన్నుకుంటుందా అనేది త్వరలో తేలుతుందన్నారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీలో ఎటువంటి వర్గ విభేదాలూ లేవని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పీఠం కోసం పలువురు నాయకుల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోందని ఎద్దేవా చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న అశ్విని

ఉడుపి: నిర్మాత అశ్విని పునీత్ రాజ్‌కుమార్ కాపులోని మారియమ్మ ఆలయం సందర్శించారు. నెల కిందటే ఆలయానికి వచ్చి పూజలు చేసుకున్న ఆమె శుక్రవారం మరోసారి విచ్చేసిన వేళ ప్రధాన అర్చకుడు వేదమూర్తి శ్రీనివాస తంత్రి కల్యారు ఆశీస్సులు అందించారు. కుమార్తె వందిత, స్నేహితులతో కలిసి వచ్చి మళ్లీ దర్శనం చేసుకున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే తన మనసు కుదుటపడినట్లు ఉంటుందని అశ్విని తెలిపారు.

గిడ్డంగిపై అధికారుల దాడి


కల్తీ ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న అధికారులు

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని ఇస్లాం నగర్‌లో గౌసియా మసీదు వద్ద పాడుపడ్డ గిడ్డంగిలో పప్పులు, మసాలా, ఇతర నిత్యావసరాలను కల్తీ చేసి విక్రయిస్తున్న విషయం వెలుగు చూసింది. గుట్టు చప్పుడు లేకుండా సాగుతున్న కల్తీ వ్యవహారాన్ని అధికారులు పసిగట్టారు. నకిలీ ఆహార పదార్థాలకు రసాయనాలలో తడిపి పసుపు, కారం, మసాలా తదితర పదార్థాలను కల్తీ చేసి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మాన్వి, సింధనూరు తాలూకాల ఆహార పౌరసరఫరాల శాఖ అధికారులు కల్తీ కార్యకలాపాలకు పాల్పడుతున్న కేంద్రం పై దాడి చేశారు. కల్తీ ఆహార పదార్థాలు, రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోని నుంచి రసాయనాలను తెచ్చినట్లు గుర్తించారు. ఆహారశాఖ అధికారులు గురురాజ్, దేవరాజ్, మహేశ్‌కుమార్ తదితరుల బృందం దాడుల్లో పాల్గొన్నారు. వీటిని ప్రయోగశాలకి పంపిస్తున్నట్లు అధికారులు చెప్పారు.

ట్రాఫిక్ ఇక్కట్లు తీర్చే 'ప్రజారవాణా వ్యవస్థ'

క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్న ప్రియాంక్ ఖర్గే, నాగరాజ్, ఇతర ప్రతినిధులు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువ మంది వినియోగించుకుంటేనే నగరంలో వాహన రద్దీ సమస్య అదుపులోనికి వస్తుందని ఐటీ, బీటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఎం ఖర్గే తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బెంగళూరులో 2030 నాటికి 70 శాతం మంది ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రవాణా పరిష్కరణలను అందించేందుకు ఎన్.రూట్ పేరిట మెర్సిడెజ్ బెంజ్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇండియా, డబ్ల్యూఆర్ఐ ఇండియా, విల్‌గ్రోటుడే, బీఎంటీసీ, బీఎంఆర్‌సీఎల్ తదితర సంస్థలు సంయుక్తగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా రవాణాను వినియోగించుకునేందుకు అనువైన క్యూఆర్ కోడ్‌లను విడుదల చేసి మాట్లాడారు. ఓపెన్ డేటా ద్వారా అందుబాటులోకి వస్తున్న టుమోక్, నమ్మయాత్రి వంటి కొత్త సంస్థలు, యాప్‌ను వినియోగదారులు ఎక్కువగా వినియోగించుకోవడం శుభ పరిణామమని పేర్కొన్నారు. బీఎంఆర్‌సీఎల్ ఎండీ ఎం మహేశ్వరరావు, ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏకరూప్ కౌర్, బీఎంటీసీ ఎండీ ఆర్ రామచంద్రన్, బ్రాండ్ బెంగళూరు సమితి సభ్యుడు రాజీవ్ గౌడ, ఎమ్మెల్సీ నాగరాజ్ తదితరులు చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.

మురిపించిన వరుణుడు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: రాజధాని నగరంతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో వారం తరువాత మరోసారి వానదేవుడు మెరిశాడు. మూడు రోజులుగా ఆకాశం మేఘావృతంగా, ఉక్కపోత ఉన్నప్పటికీ వరుణుడు మాత్రం నగరవాసులపై కరుణ చూపించలేదు. శుక్రవారం మధ్యాహ్నం పలు ప్రాంతాల్లో గంటకు పైగా భారీ వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. వర్షం నిలిచిన అనంతరం ప్రధాన రహదారుల్లో కొంత సమయం వాహన రద్దీ కొనసాగింది. వచ్చే గురువారం వరకు నగరంలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. వర్షంతో కొన్ని వార్డుల్లో విద్యుత్తు, అంతర్జాల సేవలకు అంతరాయం కలిగింది. ఎక్కడా అవాంఛిత ఘటనలు చోటు చేసుకోలేదని తెలిపారు.

పర్యాటకానికీ విద్యుత్తు వాహనాలు!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా వివిధ నగరాలకు 148 విద్యుత్తు ఆధారిత బస్సుల సంచారాన్ని బెంగళూరులోని 'సారిగె భవన్' వద్ద శుక్రవారం రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. మైసూరు, తుమకూరు, హసన, మండ్య, చిక్కమగళూరు, దావణగెరె తదితర ప్రాంతాలకు ఈ ఏసీ బస్సులు సంచరిస్తాయని వెల్లడించారు. కొన్ని పర్యాటక కేంద్రాలకు ప్యాకేజీలు నిర్వహించడానికి ఈ ఏసీ బస్సులను ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ రామచంద్రన్, డైరెక్టర్లు శిల్పా, డాక్టర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

హంద్రీకి విద్యుత్తు గండం

- రూ.1,866 కోట్ల బిల్లుల బకాయి
- వైకాపా పాపం ఎత్తిపోతలకు కష్టం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. శ్రీశైల జలాశయంలో నీటి మట్టం పెరుగుతుండటంతో హంద్రీనీవా ప్రధాన కాల్వకు ఈనెల 15 నుంచి నీటిని ఎత్తిపోయాలని అధికారులు నిర్ణయించారు. 'కూటమి' ప్రభుత్వం ప్రత్యేక చొరవతో కాల్వ విస్తరణ పనులు పూర్తయ్యాయి.. ప్రధాన కాల్వలో 3,850 క్యూసెక్కులు వెళ్లేలా సిద్ధం చేశారు. నీటిని ఎత్తిపోయడానికి విద్యుత్తు బిల్లుల బకాయి భారంలా మారింది. రూ.1,866 కోట్ల విద్యుత్తు బిల్లులు పెండింగ్‌లో ఉంది. ఐదేళ్లు అధికారంలో ఉన్న వైకాపా చిల్లిగవ్వ చెల్లించలేదు.

- ఎత్తిపోసే నీరు : 40 టీఎంసీలు
- ప్రధాన కాల్వపై ఎత్తిపోతలు : 12
- ఎన్ని రోజులు : 210-220 రోజులు
- మొత్తం ఆయకట్టు : 6.02 లక్షల ఎకరాలు
- ఉమ్మడి కర్నూలు : 80 వేల ఎకరాలు

40 టీఎంసీలు తరలించాలి

రాయలసీమకు కృష్ణా జలాలు తరలించేందుకు హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) ప్రాజెక్టు పరిధిలో మల్యాల కేంద్రంగా పనిచేస్తోంది. ఇక్కడి నుంచి శ్రీశైలం వెనుక జలాలు 40 టీఎంసీలు ఎత్తిపోస్తారు. కర్నూలు జిల్లాలో ఏడు ఎత్తిపోతల పథకాల ద్వారా 136 కి.మీ. ప్రవహించి అనంతపురం జిల్లా జీడిపల్లి జలాశయంలోకి చేరుతుంది. 554 కి.మీ. మేర వరద జలాలు ప్రవహించి చిత్తూరు జిల్లా అడవిపల్లి జలాశయానికి చేరుతుంటాయి. 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన కాల్వ విస్తరణ పనులు చేపట్టింది.. లక్ష్యం నిర్దేశించుకొని చేపట్టిన పనులు విజయవంతమయ్యాయి.

రూ.300 కోట్లు చెల్లించేందుకు అనుమతి

హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలోని మల్యాల నుంచి ఒక టీఎంసీ నీటిని ఎత్తి పోసేందుకు రూ.19-20 కోట్ల వరకు ఖర్చవుతుంది. ఏడాదికి దాదాపు రూ.670 కోట్ల నుంచి రూ. 700 కోట్ల వరకు విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించాలంటూ విద్యుత్తు శాఖ నోటీసులు జారీ చేసింది. రూ.300 కోట్లు చెల్లించేందుకు 'కూటమి' ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినట్లు ఇంజినీర్లు చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, పత్తికొండ

పైపైనే తడిపేస్తున్నారు

హంద్రీనీవా ప్రధాన కాల్వ విస్తరణ పనుల్లో నాణ్యత తేలిపోయింది. లైనింగ్ పనులకు క్యూరింగ్ సరిగా చేయడం లేదు. ఈ నెల 15న కాల్వకు నీటి విడుదల చేయనున్నారు. పనుల్లో నాణ్యత లేకపోవడంతో గండిపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొన ఊపిరికి కొసరు వైద్యం

- ఏఎంసీలో మొక్కుబడి సేవలు
- మరణాల శాతం అధికమే

పరిశీలన

★ నంద్యాల జిల్లా వడ్లరామాపురానికి చెందిన సులోచనమ్మ తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా ఆమె కుటుంబసభ్యులు ఈనెల 2న కర్నూలు సర్వజన ఆస్పత్రికి తీసుకొచ్చారు. పరిస్థితి బాగా లేకపోవడంతో ఏఎంసీలో చేర్పించారు. పూర్తిస్థాయిలో సేవలందకపోవడంతో అర్ధరాత్రి వేళ ఆమె చనిపోయిందని కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

★ పెద్దాసుపత్రిలోని ఏఎంసీలో ఇటీవల ఇలాంటి ఘటనలు పెరగడంపై ఆందోళన కలిగిస్తోంది. నిత్యం ఇద్దరి నుంచి నలుగురు వరకు మృతిచెందుతున్నారు.

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: కర్నూలు సర్వజన వైద్యశాలకు నిత్యం మూడు వేల వరకు ఓపీ ఉంటుంది. ఇందులో 15 నుంచి 20 వరకు సీరియస్ కేసులు ఉంటాయి. పరిస్థితి విషమంగా ఉన్న వారిని ఏఎంసీ (అక్యూట్ మెడికల్ కేర్ యూనిట్)లో అడ్మిట్ చేస్తారు. ప్రమాదాల బారిన పడిన వారు, పక్షవాతం, కాలేయ సమస్యలతో బాధపడుతున్న వారు, విషం తాగినవారు, పాముకాటు బాధితులు తదితరులు ఇందులో చేరుతుంటారు. ఇక్కడ చేరినవారికి పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదన్న విమర్శలున్నాయి.

అక్యూట్ మెడికల్ కేర్ యూనిట్

రోగుల యాతన

ఆక్యూట్ మెడికల్ కేర్ యూనిట్‌లో ఉదయం చీఫ్ రౌండ్లకు వెళ్తారు. అసిస్టెంట్లు, పీజీలకు సూచనలిచ్చి వెళ్లిపోతారు. మరుసటి రోజు వరకు కనిపించరన్న విమర్శలున్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ తదితరులు రెండు గంటల వరకు ఉండి పీజీలపై భారం నెట్టి వెళ్లిపోతున్నారు. చివరికి పీజీలే రోజంతా వైద్యం అందించాల్సిన పరిస్థితి. వైద్య పరీక్షలకు సంబంధించిన ట్యూబ్‌లు అందుబాటులో లేకపోవడంతో రోగుల సహాయకులు బయట నుంచి తీసుకురావాల్సి వస్తోంది. కొన్ని పరీక్షలు, మందులను బయటకు రాసిస్తుంటారు. పెద్దఎత్తున ఖర్చు చేయాల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నారు.

పని చేయని ఏసీలు

ఏఎంసీలో 20 ఏసీలు ఉండగా కేవలం 8 నుంచి 10 వరకే పనిచేస్తున్నాయి. ఆక్సిజన్ ప్యానళ్లు సరిగా పనిచేయడం లేదు. కొందరికి ఆక్సిజన్ అందుతుందో లేదో తెలియని పరిస్థితి. కొన్ని పడకల వద్ద ఫ్యాన్లు లేవు. ఉక్కపోతతో రోగులకు నరకయాతన అనుభవిస్తున్నారు. రోగులకు సంబంధించిన వైద్య పరీక్షలు రాయించుకునేందుకు, మందుల కోసం సహాయకులు కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోంది. ఏసీలు పనిచేయక వైద్యులూ ఇబ్బంది పడుతున్నారు.

ఏం చేయాలి.. ఏం చేస్తున్నారు

▸ ఏఎంసీలో 24 గంటలపాటు బాధితులకు సేవలందించాలి. ఈ విభాగంలో మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించాలి. ఇక్కడ జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన్ పీజీలు, అనస్థీషియా పీజీలు, హౌస్‌సర్జన్‌లు తదితరులు అందుబాటులో ఉండాలి. ఈ విభాగంలో 32 పడకలు ఉండగా.. సుమారు 28 వరకు వెంటిలేటర్లు ఉన్నాయి. ఈ విభాగమంతా జనరల్ మెడిసిన్ ఆధ్వర్యంలో నడుస్తుంది.

▸ మూడు షిఫ్టులకు సంబంధించి ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో పీజీలు, హౌస్‌సర్జన్లు పనిచేయాల్సి ఉంటుంది. మూడు షిఫ్టులకు సంబంధించి అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణ ఉండాలి. వీరందరినీ ప్రొఫెసర్ పర్యవేక్షించాల్సి ఉంది. వీరితోపాటు అనస్థీషియా పీజీలు, టెక్నీషియన్లు విధులు నిర్వహించాల్సి ఉంటుంది.

▸ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం వరకు వార్డుల్లోని వారందరినీ పరీక్షించి రోగుల పరిస్థితిని బట్టి పీజీలు, హౌస్‌సర్జన్లకు దిశానిర్దేశం చేస్తారు. ఈ విభాగంలోని బాధితులకు ఉత్తమ సేవలందించి మరణాల శాతం గణనీయంగా తగ్గించాల్సి ఉంటుంది.

శిలాఫలకం ఆవిష్కరణలో మంత్రి టీజీ భరత్

నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కర్నూలు నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం... రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు 45వ వార్డు అశోక్‌నగర్‌లోని పలు కాలనీల్లో శుక్రవారం వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మంత్రి మాట్లాడుతూ శ్రీనగర్‌లో రూ.49 లక్షలు, అశోక్‌నగర్ ప్రాంతంలో రూ.17 లక్షలతో కాలువల నిర్మాణం, శ్రీకృష్ణ కాలనీలో రూ.9.70 లక్షలతో రహదారి ఎత్తు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులు, తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తెలిపారు.

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: జీవో నంబరు 77 రద్దు చేయాలని, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు. పలువురు కలెక్టరేట్ గేట్లు ఎక్కి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకునేందుకు చర్యలు చేపట్టినా విఫలమయ్యారు. కొందరు గేట్లు దూకి కలెక్టరేట్ ముఖ ద్వారం వద్ద నిరసన తెలిపారు. వెళ్లిపోవాలని పోలీసులు ఆదేశించినా పట్టించుకోలేదు. చివరికి విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు మూడో పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్‌జీ, జిల్లా అధ్యక్షుడు సోమన్న మాట్లాడుతూ శాంతియుతంగా ధర్నా చేస్తున్నవారిపై పోలీసులు దాడికి పాల్పడ్డారని.. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్సుమెంటు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామి, శరత్‌కుమార్, దస్తగిరి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

దిగువకు తుంగభద్ర పరుగులు

ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగు, సాగు నీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం 7 గంటల సమయానికి 42,332 క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. జలాశయంలో 76.19 టీఎంసీల నీరు నిల్వ ఉంది. తొమ్మిది గేట్లు తెరవడంతో పాటు , కాల్వలకు 34,434 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. నాలుగైదు రోజుల్లో జిల్లాలో ప్రవేశించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. హాలహర్వి, న్యూస్‌టుడే

జలాశయం నుంచి దిగువ కాల్వలోకి నీటి ప్రవాహం

గుంతల దారి.. పడతారు జారి

ఆదోని మార్కెట్ యార్డుకు వెళ్లే బసాపురం రహదారి శిథిలావస్థకు చేరింది. రహదారి మొత్తం కంకరలేచి భారీ గుంతలు పడటంతో వాహనచోదకులు జారిపడుతున్నారు. రైతులు ఈ రహదారి మీదుగా మార్కెట్ యార్డుకు పంటల దిగుబడులను తీసుకెళ్లేటపుడు గుంతల్లో పడి నష్టపోయిన సందర్భాలూ ఉన్నాయి. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

32.3 శాతమే పంపిణీ

కర్నూలు మండిబజార్ సమీపంలోని పాత గౌలిగేరిలోని చౌక దుకాణం. దీని పరిధిలో ఖడక్‌పుర, బొంగుల బజార్ తదితర ప్రాంతాలకు చెందిన 466 మంది కార్డుదారులున్నారు. 11 రోజుల వ్యవధిలో 150 మంది (32.2 శాతం)కి రేషన్ పంపిణీ చేశారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం దుకాణం తెరిచే ఉంటుంది. దుకాణంలో సరకులున్నాయి. కార్డుదారులు రావడం లేదు. పోర్టబులిటీ కారణంగా తమ దుకాణానికి పలువురు రావడం లేదని దీనిని తొలగిస్తే కార్డుదారులు వస్తారని డీలరు చెబుతున్నారు.

చక్కదిద్దరు.. బియ్యం ఇవ్వరు

- 1.67 లక్షల మంది దూరం
- నాలుగు రోజులే గడువు

రేషన్ దుకాణాల్లో నిత్యావసరాల పంపిణీకి మిగిలింది నాలుగు రోజులు.. ఇప్పటికీ 1.67 లక్షల మందికి సరకులు అందలేదు.. 60 శాతానికి పైగా దుకాణాల్లో బియ్యం నిల్వలు నిండుకుండటంతో మూతపడ్డాయి. దీంతో పలువురు కార్డుదారులు సరకులు తెచ్చుకోలేకపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో 2,437 రేషన్ దుకాణాలున్నాయి. వీటి పరిధిలో 12.05 లక్షల మంది కార్డుదారులున్నారు. ఇప్పటివరకు 10.37 లక్షల మంది కార్డుదారులకు రేషన్ పంపిణీ చేశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు సరకులు అందిస్తోంది. నిబంధనల ప్రకారం ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు చౌక దుకాణాల్లో రేషన్ పంపిణీ ఎలా జరుగుతోంది.. పోర్టబులిటీ కింద ఎక్కువగా రేషన్ ఏ దుకాణాల్లో పంపిణీ జరుగుతోంది.. తదితర అంశాలపై పౌరసరఫరాల, రెవెన్యూ అధికారులు తనిఖీ చేయాల్సి ఉంది. రెవెన్యూ, పౌరసరఫరాల యంత్రాంగం పర్యవేక్షణ లేకపోవడంతో రేషన్ పంపిణీలో పురోగతి లేకుండా పోయిందన్న విమర్శలున్నాయి. ప్రతి నెలా 10-12 శాతం మందికి సరకులు అందడం లేదు.

నిండుకున్న నిల్వలు

▸ కొన్ని చౌక దుకాణాల్లో 100 శాతం, 110 శాతం రేషన్ పంపిణీ జరుగుతుండగా.. మరికొన్ని దుకాణాల్లో 40, 50 శాతం కూడా పంపిణీ కావడం లేదు. కార్డుదారులు ఎక్కడైనా.. ఏ దుకాణంలోనైనా సరకులు తీసుకునే వీలుంది. పోర్టబులిటీ నేపథ్యంలో కొన్ని దుకాణాల్లో రేషన్ పంపిణీ పూర్తవుతోంది. దీంతో సంబంధిత దుకాణ పరిధిలోని కార్డుదారుడికి రేషన్ అందక ఇతర ప్రాంతాల్లోని దుకాణాలకు పరుగులు తీయాల్సి వస్తోంది.

▸ పోర్టబులిటీ కారణంగా తమకు సరకులు అందడం లేదని పలువురు కార్డుదారులు చెబుతున్నారు. తాము కొంత ఆలస్యంగా దుకాణానికి వెళ్తే వేరే రేషన్ షాప్ నుంచి సరకులు తెచ్చుకోవాలంటున్నారని వాపోయారు. నిబంధనల ప్రకారం 15వ తేదీ వరకు చౌక దుకాణం తెరిచి ఉంచాలి కదా అని డీలరును అడిగితే బియ్యం నిల్వలు అయిపోయాయంటున్నారు.

స్థానిక వనరు.. ఆదాయం కనరు

- నిరుపయోగంగా జడ్పీ ఆస్తులు

ఈనాడు, కర్నూలు : జిల్లా పరిషత్‌కు రూ.కోట్ల విలువైన ఆస్తులున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదు. వీటి ద్వారా ఆదాయం పొందే అవకాశమున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొందరు పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు ఆస్తుల వివాదాలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది.

లీజుకు ఇచ్చినా ఆరేళ్లుగా మోకాలడ్డు

హోటల్‌కు లీజుకిచ్చిన శిథిల భవనం

జిల్లా పరిషత్ ప్రధాన గేటుకు ఆనుకునే ఉన్న ఓ శిథిల భవనాన్ని 2019లో తెదేపా ప్రభుత్వ హయాంలో లీజుకు ఇచ్చారు. నెలకు రూ.లక్ష అద్దె చెల్లించి హోటల్ నిర్వహించుకునేందుకు రత్నమయ్య అనే వ్యక్తి అనుమతి పొందారు. నిర్మాణ సమయంలో ఆ శిథిల భవనం పైకప్పు కూలిపోయింది, మళ్లీ దానిని నిర్మించి ఇస్తానని లీజుదారుడు అంగీకరించినప్పటికీ వైకాపా హయాంలో ఉమ్మడి జిల్లాలో చక్రం తిప్పిన ఓ నేతకు ఆ భవనాన్ని రత్నమయ్యకు కేటాయించడం ఇష్టం లేకపోవడంతో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో గత ఆరేళ్లుగా జడ్పీకి రావాల్సిన సుమారు రూ.72 లక్షల ఆదాయానికి గండిపడింది.

'ప్రకటన'లు పట్టించుకోరు

● నగరంలో జ్యోతి మాల్ ఎదురుగా జడ్పీ స్థలంలో ఓ సంస్థ హోర్డింగులు ఏర్పాటుచేసుకుని 2024-25లో మొత్తం రూ.8.06 లక్షల అద్దె చెల్లించింది. అద్దె పెంచడంతో ఆ సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీంతో హోర్డింగులపై వచ్చే ఆదాయానికి గండిపడినట్లైంది.

● జడ్పీ సీఈవో నాసరరెడ్డి అధికారిక నివాసగృహం పక్కనే ఒకప్పటి డివిజినల్ పంచాయతీ అధికారి కార్యాలయం శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉంది. దీనిని నేలమట్టం చేయకుండా అలాగే కొనసాగిస్తున్నారు.

మరమ్మతులు చేయక..

● జిల్లా పరిషత్‌కు శ్రీశైలంలో ఒక అతిథి గృహం ఉంది. 2024-25లో ఆ అతిథిగృహం నుంచి రూ.1.42 లక్షల అద్దె వచ్చింది. ఇందులోని గదులకు మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నా పట్టించుకోకపోవడంతో దానిని అద్దెకు తీసుకునేందుకు ఎవరూ ముందుకురాని పరిస్థితి తలెత్తినట్లు సమాచారం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఒక్క రూపాయి ఆదాయం కూడా సమకూరలేదు.

● జడ్పీ సమావేశ మందిరాన్ని ఖాళీ సమయాల్లో అద్దెకు ఇచ్చే వెసులుబాటు ఉంది. అద్దెకు ఇచ్చే అంశంపై ప్రచారం లేకపోవడంతో ఆదాయం అరకొరగా ఉంటోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కేవలం రూ.20 వేల అద్దె మాత్రమే లభించింది.

అతిథిగృహం.. అలంకారప్రాయం

జిల్లా పరిషత్ అవసరాలు, జడ్పీటీసీ సభ్యుల సౌకర్యార్థం జడ్పీ ప్రాంగణంలో ఒక అతిథిగృహాన్ని నిర్మించారు. గత రెండేళ్లుగా దీనిపై ఒక్క రూపాయి కూడా ఆదాయం రావడం లేదు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అతిథిగృహంలో గదులున్నప్పటికీ వాటికి ఏసీలు లేకపోవడంతో అందులో ఉండేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.

కారుచౌకగా అద్దెకిచ్చారు

ఎమ్మిగనూరు షాపింగ్ కాంప్లెక్స్ భవనంలో 12 దుకాణాలుండగా ఒక్కోదానిని కేవలం రూ.3,960 అద్దెకు ఇచ్చారు. ఎమ్మిగనూరులోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఆ భవనంలోని దుకాణాలకు భారీగా అద్దె వచ్చే అవకాశమున్నా కారుచౌకగా ఇచ్చారన్న విమర్శలున్నాయి. అద్దె పెంచగా కొందరు న్యాయస్థానానికి వెళ్లడంతో నేటికీ తక్కువ అద్దెనే కొనసాగిస్తున్నారు.

కౌలుట్లయ్య కుటుంబానికి చెక్కు అందిస్తున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

పీ4తో పేద కుటుంబాలకు ఆసరా

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పీ4 ద్వారా పేద కుటుంబాలను ఆదుకుంటున్నట్లు కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ మార్గదర్శి-బంగారు కుటుంబం కింద గోనెగండ్లకు చెందిన బోయ కౌలుట్లయ్యకు కలెక్టర్ రూ.2 లక్షల చెక్కును అందజేశారు. పేదల జీవితాల్లో వెలుగు నింపేలా స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

KIA కావలెను
M.G. Brothers Pvt. Ltd.,
(కియా షోరూమ్) నంద్యాల, కర్నూలులో దిగువ తెలిపిన వివిధ పొజిషన్ల కొరకు కనీసం డిగ్రీ అర్హత కలిగి ఆటో మొబైల్ రంగంలో అనుభవం ఉన్నవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
● సేల్స్ మేనేజర్ ● టీమ్ లీడర్ ● క్యాషియర్ ● సేల్స్ కన్సల్టెంట్స్ ● టెలీ కాలర్స్ ● అడ్మిన్ ● CRM - Sales & Service (కర్నూలు & అనంతపురం).
ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును.
సంప్రదించండి:
8333929186

గార్గేయపురంలోని డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

- వ్యర్థాల సేకరణకు 91 విద్యుత్తు వాహనాలు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఆయన శుక్రవారం నగర పరిధిలోని జొహరాపురం, నగర శివారులోని గార్గేయపురం డంపింగ్ యార్డులను పరిశీలించారు. నగరపాలక కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కర్నూలును చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. చెత్త సేకరణకు నగరానికి 91 విద్యుత్తు వాహనాలు అందిస్తామన్నారు. మూడు నెలల్లో ఇవి నగరానికి వస్తాయన్నారు. నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నిల్వ లేకుండా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యర్థాలతో 4 లక్షల టన్నుల ఎరువు తయారు చేసి మార్కెటింగ్ సంస్థల ద్వారా రైతులకు తక్కువ ధరకు అందిస్తామన్నారు. జొహరాపురం డంపింగ్ యార్డులో చెత్త నుంచి 15 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్లాంటు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

అల్లుకున్న అవినీతి బంధం

- జగనన్న కాలనీల్లో విద్యుత్తు పేరిట దోపిడీ

నంద్యాల పట్టణం, బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తామని గత వైకాపా ప్రభుత్వం ఆర్భాటం చేసింది. జగనన్న కాలనీలు అంటూ దోపిడీకి పాల్పడింది. భూసేకరణ మొదలు ఇసుక తరలింపు వరకు ఆ పార్టీ నేతలకు ఆదాయ వనరుగా మార్చారు.. ఉమ్మడి జిల్లాలో 1,91,781 మందికి పట్టాలిచ్చాం.. 1,008 జగనన్న కాలనీల్లో 1,321,707 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు మొదట ప్రకటించారు. ప్రకటించారు. నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకురావడం లేదని కర్నూలు జిల్లాలో 303, నంద్యాలలో 205 కాలనీలకు పరిమితం చేశారు. ఒక్క ఇల్లు పూర్తికాకున్నా కాలనీల్లో విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు, తీగలు బిగించి ప్రజాధనం వృథా చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో 'పెద్ద' నాయకుడి బంధువుకు లబ్ధి కల్పించేందుకు ఇలా చేసినట్లు తేలింది.

బండిఆత్మకూరులోని కాలనీలో ఒక్క ఇల్లు నిర్మించలేదు.. విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు, తీగలు, ఇతర సామగ్రి బిగించారు. ఇందుకు రెండేళ్ల కిందట రూ.12 లక్షలు వెచ్చించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ముళ్లపొదలు పెరగడంతో చిట్టడవిలా మారింది.

చోరీకి గురవుతున్న సామగ్రి

సింహభాగం కాలనీలు ఊరికి దూరంగా, కొండలు, గుట్ట ప్రాంతంలో ఉన్నాయి. ఏ ఒక్క కాలనీలో ఇళ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టలేదు. చిట్టడవిలా ఉన్న ఆ ప్రాంతానికి ఎవరూ వెళ్లడం లేదు.. అక్కడ బిగించిన విద్యుత్తు తీగలు, పరికరాలు, వస్తువులు చోరీకి గురవుతున్నాయి. బండిఆత్మకూరు, పాములపాడు, నందికొట్కూరు, పగిడ్యాల, చాగలమర్రి, ప్యాపిలి, గడివేముల, రుద్రవరం , మిడుతూరు, సంజామల, పత్తికొండ, తుగ్గలి, మంత్రాలయం, కోసిగి, దేవనకొండ, కౌతాళం, మద్దికెర, గూడూరు, సి.బెళగల్, ఆస్పరి, చిప్పగిరి, గోనెగండ్ల, నందవరం మండలాల్లోని పలు కాలనీల్లో విద్యుత్తు సామగ్రి పెద్ద ఎత్తున చోరీకి గురైనట్లు అధికారులు గుర్తించారు.

త్రీఫేజ్ పనులకు ఉపయోగించుకొనేలా

ఉమ్మడి జిల్లాలోని గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు రూ.1200 కోట్లతో పనులు చేపడుతున్నారు. పనుల్లో భాగంగా త్రీఫేజ్ విద్యుత్తు నియంత్రికలు అవసరం అవుతాయి. ప్రస్తుతం జగనన్న కాలనీల్లో వృథాగా పడి ఉన్నా నియంత్రికలను వినియోగిస్తే ఎలా ఉంటుందని అధికారులు ఆలోచిస్తున్నారు. ఇదే సమయంలో కొత్త సర్వీసులు, ఇప్పటికే ఉన్నవాటిపై అదనపు లోడు కోసం దరఖాస్తులు వస్తున్నాయి. వీటికీ జగనన్న కాలనీల్లో వృథాగా ఉన్న సామగ్రిని వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఒక కాలనీకి రూ.10 లక్షలు

▸ జగనన్న కాలనీలకు విద్యుత్తు పరికరాలు సరఫరా చేసే బాధ్యతను వైకాపా ప్రభుత్వంలో కీలకంగా ఉన్న 'పెద్ద' నాయకుడి బంధువుకు అప్పగించారు. తక్కువ మొత్తానికి టెండరు వేసి తర్వాత అంచనాలు పెంచి అనుకున్న మొత్తాన్ని రాబట్టుకుంటాడనే పేరున్న ఆయనకే బాధ్యతను అప్పగించారు. కర్నూలులో 3,450, నంద్యాలలో 3,550 ఇళ్లు పూర్తి అయ్యాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 706 కాలనీల్లో విద్యుదీకరణ కోసం రూ.450 కోట్ల వరకు ఖర్చు చేశారు.

▸ ఒక జగనన్న కాలనీలో 100 కె.వి. విద్యుత్తు నియంత్రికలు అవసరం అవుతాయని అంచనా వేశారు. ఒక్కోదానికి రూ.4 లక్షలు వెచ్చించారు. కాలనీలో ఏర్పాటు చేసే తీగలకు ప్రతి కి.మీ.కు రూ.84 వేలు, ఒక్కో స్తంభానికి రూ.4 వేలు.. ఇలా ప్రతి కి.మీ.కు 80 వేలు ఖర్చు అవుతుందని లెక్కలు వేశారు. కూలీల సొమ్ము అదనం. అన్నీ కలిపి విద్యుదీకరణకు ప్రతి కి.మీ.కు రూ.2.5 లక్షలు చొప్పున ఒక కాలనీకి కనిష్ఠంగా రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు.

నిత్య సాధన.. విజయ పథాన 12

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేస్తున్నాం. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జులై 12న), రేపు(ఆదివారం, జులై 13న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. ★ ఈ అవకాశంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు **91543 66099 & 80080 02165**

క్రీడలతో ఒత్తిడి దూరం

బహుమతులు అందుకున్న ఉద్యోగులతో ప్రజా రవాణాధికారి శ్రీనివాసులు

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే: క్రీడలతో ఒత్తిడి దూరమవుతుందని కర్నూలు ప్రజా రవాణాధికారి శ్రీనివాసులు అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడంపై అభినందనీయమని చెప్పారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కర్నూలులోని ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో ఉద్యోగులకు శుక్రవారం చదరంగం పోటీలు నిర్వహించారు. రెండు రౌండ్లలో జరిగిన పోటీల్లో కర్నూలు-1 డిపోకు చెందిన సతీష్‌కుమార్ (కండక్టర్) విజేతగా నిలిచారు. కర్నూలు-1 డిపో సహాయ మేనేజర్ సుబ్రహ్మణ్యం రన్నర్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. గెలుపొందినవారికి ప్రజా రవాణాధికారి శ్రీనివాసులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు-2 డిపో సహాయ మేనేజర్ దీప్తి సృజన, ప్రజా రవాణా కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీమఠంలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని, గ్రామ దేవత మంచాలమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా. వెంకట జ్యోతిర్మయి శుక్రవారం దర్శించుకున్నారు. సాయంత్రం మంత్రాలయం చేరుకున్న న్యాయమూర్తికి శ్రీమఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, సహాయ మేనేజర్ ఐపీ సింహమూర్తి ఘనంగా స్వాగతం పలికారు. తర్వాత అర్చకులు ఫలమంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా. వెంకట జ్యోతిర్మయిని కర్నూలు విమానాశ్రయంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

- న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

నిత్య సాధన.. విజయ పథాన

◆ చదరంగంలో రాణిస్తున్న క్రీడాకారులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ చదరంగ రేటింగ్ పోటీల్లో ఆళ్లగడ్డ చదరంగ క్రీడాకారులు సత్తా చాటారు. కర్ణాటక రాష్ట్రం బెళగాంలో జరిగిన ఈ పోటీల్లో ఇతర క్రీడాకారులను ఓడించి ఫిడే ర్యాంకింగ్‌ను సొంతం చేసుకున్నారు. ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన రామ్‌చరణ్, హుస్సేన్‌బాషా అనే ఇద్దరు జులై 1న తేదీన ఫిడే నిర్వహించిన రేటింగ్స్‌లో స్థానం దక్కించుకున్నారు.

ప్రతిభకు ప్రామాణికం

చదరంగంలో ప్రతిభకు ప్రామాణికం ఫిడే(అంతర్జాతీయ చదరంగ సంస్థ) ఇచ్చే పాయింట్లు. ప్రతిభ ఆధారంగా ఇచ్చే పాయింట్లను 'ఎలో రేటింగ్' అంటారు. ఎంత ఎక్కువ ఎలో రేటింగ్ పాయింట్లు సాధిస్తారో అంత మంచి చదరంగ క్రీడాకారుడిగా గుర్తింపు పొందుతారు. ఫిడే 1000 ఎలో రేటింగ్ పాయింట్లు నుంచి మంచి క్రీడాకారులు గుర్తిస్తుంది. శిక్షకుడు ఇమామ్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న ఆళ్లగడ్డ క్రీడాకారులు రామ్‌చరణ్, హుస్సేన్‌బాషా రేటింగ్‌ను సాధించి జాతీయస్థాయిలో రాణించేందుకు సిద్ధమవుతున్నారు.

ఎత్తు వేస్తే ప్రత్యర్థి చిత్తే

ఆళ్లగడ్డలో డిగ్రీ చదువుతున్న రామ్‌చరణ్‌కు చదరంగం అంటే మక్కువ ఎక్కువ. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించారు. 2023 జులై రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాల పోటీలు రాయలసీమ విశ్వవిద్యాలయంలో జరిగాయి. అందులో విజేతగా నిలిచారు. అదే ఏడాది డిసెంబరులో జరిగిన తమిళనాడు రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల పోటీల్లో ద్వితీయస్థానం సాధించారు. ఈ ఏడాది జూన్‌లో కర్ణాటక రాష్ట్రంలోని బెళగాంలో జరిగిన అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఆరు మ్యాచుల్లో నాల్గింటిలో విజయం, ఒక డ్రా చేసుకున్నారు. దీంతో స్టాండర్డ్ విభాగంలో 1565, ర్యాపిడ్ విభాగంలో 1438 ఎలో రేటింగ్ సాధించారు. గుకేష్ తనకు ఆదర్శమని రామ్‌చరణ్ అంటున్నారు.

ఉత్తమ ర్యాంకే లక్ష్యం

ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్న హుస్సేన్‌బాషా చిన్నతనం నుంచే చదరంగంలో రాణిస్తున్నారు. 2022లో ఇతడిలో చదరంగం ప్రతిభను గుర్తించిన శిక్షకుడు ఇమామ్ అతడి నైపుణ్యానికి సానపెట్టారు. ఆయన శిక్షణలో 2023 ఆగస్టు బళ్లారి అండర్-15 మొదటి స్థానంలో నిలిచారు. 2025 జూన్‌లో కర్ణాటక లోని బెళగాంలో జరిగిన అంతర్జాతీయ రేటింగ్ పోటీల్లో స్టాండర్డ్ విభాగంలో 1510 ఎలో రేటింగ్ సాధించారు. ఇతడి తండ్రి పెట్రోలు బంకులో పనిచేస్తున్నారు. అయినా చదరంగంలో అవకాశాలు దక్కించుకుని విజయతీరాలు చేరుతున్నారు. ప్రజ్ఞానంద, గుకేష్ స్థాయిలో రాణించాలనే పట్టుదలతో ఉన్నారు.

అదృష్టం అన్వేషణ

◆ నెలల తరబడి వజ్రాలవేట ◆ అంతా వయస్సు పైబడినవారే

తుగ్గలి మండలం జొన్నగిరి వద్ద వజ్రాలు వెతుకుతున్న ఇతర ప్రాంతాలకు చెందిన వారు

పత్తికొండ, తుగ్గలి, న్యూస్‌టుడే: పూట గడవని వారు కొందరైతే.. కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైన వారు మరికొందరు. పుట్టి పెరిగిన ఊళ్లో తమను పట్టించుకునే వారు లేక, సొంత కుమారులు, కుమార్తెలు కాదంటున్న పరిస్థితుల్లో వజ్రాన్వేషణలో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. మద్దికెర, తుగ్గలి మండలాల పరిధిలో వజ్రాలు లభిస్తాయనేది రాష్ట్ర వ్యాప్తంగా తెలిసిన విషయమే. ఏటా వస్తున్న వారు కొందరైతే.. వచ్చి ఇక్కడే స్థిరపడిపోయిన వారు మరి కొందరు ఉన్నారు. వజ్రాలు ఎలా ఉంటాయో చూడాలన్న ఆసక్తితో వస్తున్న వారు మరికొందరు. వచ్చే వారిలో 60 ఏళ్ల పైబడిన వృద్ధులే అధికం. వయసు పైబడి, ఇంట్లో వారు సరిగ్గా చూడకపోవడంతో ఇక్కడికి వస్తున్నట్లు చెబుతున్నవారే ఎక్కువగా ఉన్నారు. తూర్పుగోదావరి, రాజమండ్రి, నెల్లూరు, ప్రకాశం, ఒంగోలు, అనంతపురం, తాడిపత్రి, బళ్లారి తదితర ప్రాంతాల నుంచి ఏటా వస్తున్నారు. వీరంతా ఇక్కడే ఉన్న షెల్టర్లలో ఉంటూ వీలు కుదిరినప్పుడు అన్వేషిస్తున్నారు. తుగ్గలి మండలం జొన్నగిరి, పగిడిరాయి, మద్దికెర మండలం మదనంతపురం, పెరవలి, బసినేపల్లి గ్రామాల పరిధిలోని సత్రాలు, ఆలయాలు, పాఠశాలల్లో ఉంటున్నారు.

ఇక్కడే స్థిరపడిపోయా

- లక్ష్మీదేవి, బనకచర్ల

కుటుంబ సభ్యుల నిరాదరణతో 30 ఏళ్ల కిందట ఈ ప్రాంతానికి వజ్రాలు వెతికేందుకు వచ్చా. ఆ తర్వాత ఇక్కడే తిరిగి వెళ్లలేదు. నా కుటుంబ సభ్యులు సైతం నన్ను పట్టించుకోలేదు. పగిడిరాయి వద్ద ఉన్న దొన ప్రాంతంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఉంటూ కాలం గడుపుతున్నా. ఇప్పుడు కళ్లు కూడా కనిపించడం లేదు. స్వామి వారికి పూజలు చేస్తూ వచ్చే పింఛనుతో బతుకుతున్నా. ఇప్పటి వరకు నాకు ఒక్క వజ్రం కూడా దొరకలేదు. ఏళ్ల తరబడి వెతుకుతున్నా.. నా కంట పడలేదు. ఈ ప్రాంతంలో ఎంతో మందికి వజ్రాలు లభించాయి. వారు సంతోషంగా వెళ్లిపోయారు. నేను మాత్రం ఇక్కడే ఉండిపోయా.

మాత్రల కోసమే ఈ తిప్పలు

- శేషయ్య, ఒంగోలు

మూడేళ్ల కిందట గుండె శస్త్రచికిత్స చేయించుకున్నా. అందరూ ఉన్నా అనాథలా జీవించాల్సిన దుస్థితి నాది. రెండేళ్లుగా ఈ ప్రాంతంలో ఉన్నా. ఆర్థిక ఇబ్బందులతో నలిగిపోతున్నా. మాత్రలకు కూడా డబ్బులు లేవు. ఈ ప్రాంతంలో వజ్రాలు లభిస్తాయనే ఆశతో వెతుకుతూనే ఉన్నా. ఇప్పటి వరకు దొరక లేదు. సొంతూళ్లో ఉండలేని పరిస్థితి. ఇలా ఊరు కాని ఊరొచ్చి బతకాల్సిన దయనీయ పరిస్థితి నాది.

హైదరాబాద్ వెళ్తున్నానని చెప్పి..

- తిరుపతమ్మ, కందుకూరు

ఈ ప్రాంతంలో వజ్రాలు లభిస్తాయని అందరూ అంటుంటే విని వెతికేందుకు వచ్చా. ఇంట్లో హైదరాబాద్‌లో ఉన్న బంధువుల దగ్గరకు వెళ్తున్నానని చెప్పి వచ్చా. ఇక్కడ చూస్తే నాలాంటి వారు వేలల్లో ఉన్నారు. మా ప్రాంతం నుంచి ఆరుగురం వచ్చాము. ఓ వైపు ఎండలు, విపరీతమైన గాలి వల్ల అలసిపోతున్నాం. రోజూ హోటళ్లలో భోజనం చేసేందుకు కూడా సొమ్ము లేదు. ఏం చేయాలో పాలుపోవడం లేదు.

రూ.366.88 లక్షల లైబ్రరీ సెస్సు వసూలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం, రామచంద్రపురం, కాకినాడ, పిఠాపురం, తుని మున్సిపాలిటీలు, వీటి పరిసర ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ పన్ను పూర్తిస్థాయిలో వసూలు కావడం లేదంటూ 2017లో లోకాయుక్తలో ఫిర్యాదు అందినట్లు రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో 2007 నుంచి 2017 వరకు వసూలు కాని గ్రంథాలయ పన్ను మొత్తం రూ.366.88 లక్షలు ఆయా గ్రంథాలయాలకు మున్సిపాలిటీలు చెల్లించినట్లు పేర్కొన్నారు.

దిగువకు కృష్ణమ్మ పరవళ్లు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి 1,41,105 క్యూసెక్కుల వరద వస్తోంది. జలాశయం 3 గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

- ● శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 882.90 అడుగులు నమోదైంది. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటినిల్వ 215.807 టీఎంసీలు. ప్రస్తుతం 203.89 టీఎంసీలుగా నమోదైంది.
- ● కుడి, ఎడమ జల విద్యుత్తు కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్తు ఉత్పత్తి జరుగుతోంది.
- ● స్పిల్‌వే ద్వారా 1,48,864 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగరుకు విడుదల చేస్తున్నారు.

హాస్టల్‌లో ఉండలేం.. టీసీలు ఇవ్వండి

◆ కన్నీరు పెట్టుకున్న విద్యార్థినులు

తమ బాధను తెలియజేస్తున్న విద్యార్థినులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: తాము వసతిగృహంలో ఉండలేమంటూ కర్నూలు బి.క్యాంపులోని ప్రభుత్వ బాలికోన్నత ఉన్నత పాఠశాలలో 6, 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు కన్నీటి పర్యంతమయ్యారు. బీసీ వసతిగృహంలో వసతులు సరిగా లేవని, రాత్రి వేళలో శబ్దాలు వస్తున్నాయని.. ఇక్కడ ఉండాలంటే భయమేస్తోందంటూ 9వ తరగతి విద్యార్థిని ఇందుతోపాటు 6వ తరగతి విద్యార్థినులు ప్రధానోపాధ్యాయిని సునీతకు తెలిపారు. 'మేడం వసతిగృహంలో ఉండలేం.. మా టీసీలు ఇవ్వండి' అంటూ కన్నీరు పెట్టుకున్న దృశ్యం అందరినీ కలచివేసింది. ఈ విషయమై ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ బీసీ బాలికల వసతిగృహాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు.

ఇంటిపై బెంగతోనే ఉండలేమన్నారు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: బీసీ వసతిగృహంలో సౌకర్యాలు బాగాలేవని, తమకు టీసీలు ఇవ్వాలంటూ సి.బెళగల్ మండలం పల్లెదొడ్డి గ్రామానికి చెందిన లలిత, గీత తదితరులు విన్నవించిన విషయం షోషల్ మీడియాలో వైరల్ కావడంతో కలెక్టర్ ఆదేశాలమేరకు జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి ప్రసూన శుక్రవారం విచారణ చేపట్టారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడగా మొదటిసారి వసతిగృహంలో వదిలామని.. అక్కడ ఉండటం ఇష్టం లేక ఇంటికి వచ్చారని చెప్పారని అన్నారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయినితో మాట్లాడామని చెప్పారు. తోటి పిల్లలను సైతం విచారించామని.. వసతితోపాటు మెనూ సైతం బాగుందని పేర్కొన్నారు. పిల్లలను తిరిగి హాస్టల్‌కు పంపుతామని వారి తల్లిదండ్రులు చెప్పారని అన్నారు.

వ్యవసాయశాఖలో 20 మంది బదిలీలు రద్దు

■ ఆదేశాలుజారీ చేసిన హైకోర్టు

ఈనాడు, కర్నూలు: వ్యవసాయశాఖలో బదిలీలను అడ్డంపెట్టుకుని అడ్డగోలుగా దండుకున్న నేపథ్యంలో పలువురు బాధిత గ్రామ వ్యవసాయ సహాయకులు (వీఏఏలు) హైకోర్టును ఆశ్రయించడంతో ఉన్నతన్యాయస్థానం వారికి ఉపశమనం కల్గించింది. ఆ మేరకు వారి బదిలీలను నిలిపివేయాలని ఆదేశించి యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశించింది. హైకోర్టును ఆశ్రయించిన 20 మందికి మాత్రమే ఉత్తర్వుల ప్రకారం న్యాయం చేయాలని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యలు తీసుకుంటుండడం కలకలంగా మారింది. మొత్తం సుమారు 450 మందికి బదిలీలు కాగా వారిలో అత్యధికులకు అన్యాయమే జరిగింది. సిఫార్సు లేఖలు, నగదు ప్రలోభాలతో పోస్టింగులు ఇచ్చేశారనే ఆరోపణల నేపథ్యంలో మిగిలిన వారు ఇప్పుడు హైకోర్టుకు వెళ్లాలని యోచిస్తున్నట్లు సమాచారం.

అసలు కౌన్సెలింగే నిర్వహించలేదు...

ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు, జీవో ప్రకారం పారదర్శకంగా బదిలీలు చేస్తే తమకు నచ్చిన విధంగా పోస్టింగులు ఇవ్వలేమని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు భావించారు. దాంతో గత నెల 29, 30 తేదీల్లో సచివాలయ వీఏఏలను కౌన్సెలింగ్‌కు పిలిపించి రాత్రి వరకు కూర్చోబెట్టి వారి నుంచి ఆప్షన్ ఫారాలను తీసుకుని పంపేశారు. అదే కౌన్సెలింగ్ అన్నట్లు అందరినీ మభ్యపెట్టారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించిన 20 మందికి న్యాయం చేయడానికి వీలుగా వారు కోరుకున్న మూడు ప్రాంతాల్లోని 60 మంది వీఏఏలను కూడా బదిలీ చేయకుండా ఆపేయాల్సి వచ్చింది.

రాష్ట్ర ఉన్నతాధికారుల ఆగ్రహం....

జిల్లాలోని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులపై ఆశాఖ రాష్ట్రస్థాయి అధికారులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కూడా ఒక రెస్పాండెంట్‌గా ఉండగా బాధితులు వారి పిటిషన్లో గ్రామ, వార్డు సచివాలయ విభాగ ముఖ్య కార్యదర్శి, సంచాలకులను కూడా రెస్పాండెంట్లుగా చూపారు. దాంతో రీకౌన్సెలింగ్ జరపాలనే డిమాండు క్రమంగా బలపడుతోంది.

ముడుపులిచ్చిన వారిలో ఆందోళన...

హైకోర్టు జోక్యంతో అక్రమాలను సరిదిద్దడానికి అధికారులు చర్యలు చేపట్టడంతో కోరుకున్న చోట పోస్టింగు పొందడానికి ముడుపులు సమర్పించుకున్న వారిలో ఆందోళన మొదలైంది. ఇచ్చిన మొత్తాలను తిరిగి ఇచ్చేయాలని డిమాండు చేయాలని కొందరు యోచిస్తున్నారు.

పశ్చిమానికి పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు

➤ ఎఫ్ఆర్ఎల్ ఈఈ విజయరాజ్

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని 68 చెరువులకు హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా కృష్ణా జలాలు పారించి పూర్తి ఆయకట్టుకు నీరందించేలా కృషి చేస్తామని

ఈఈగా బాధ్యతలు చేపట్టిన విజయరాజ్‌ను అభినందిస్తున్న డీఈఈలు

శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలోని కర్నూలు ఎఫ్ఆర్ఎల్ (ఫుల్ రిజర్వాయర్ లెవల్) ఈఈ విజయరాజ్ అన్నారు. కర్నూలులోని కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. డీఈఈలు విజయకుమార్, రామకృష్ణ, శ్రీనివాసనాయక్, ఏఈఈలు మనోజ్‌కుమార్, రాజు తదితరులు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన ఇంజినీర్లతో సమీక్షించారు. 68 చెరువుల ప్రాజెక్టు పనులను గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన సమయంలో తాను డీఈఈగా విధులు నిర్వహించానని చెప్పారు. ప్రధాన కాలువ నుంచి అన్ని చెరువులకు నీరు విడుదల చేయడం ద్వారా 10,120 ఎకరాలకు నీరందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ చెరువుల నిర్వహణకు రూ.1.60 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అనుమతి రాగానే ఏజెన్సీకి బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు.

హంద్రీ ఆధునికీకరణకు రూ.17 కోట్లతో ప్రతిపాదనలు

కర్నూలు మీదుగా ప్రవహించే హంద్రీ నది, సుద్దవాగు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఇప్పటికే హంద్రీ నదిలో హద్దులు ఏర్పాటు చేశామని ఈఈ విజయరాజ్ తెలిపారు. మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు హంద్రీ నది ఆధునికీకరణ, సుందరీకరణ పనులకు సంబంధించి రూ.17 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. సుద్దవాగు ఆధునికీకరణకు రూ.11 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు.

మల్యాల నుంచి నీటి విడుదలకు ఏర్పాట్లు

బాధ్యతలు చేపట్టిన ఈఈ ప్రసాదరావు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలోని మల్యాల నుంచి నీటి విడుదలకు సిద్ధమవుతున్నామని రెండో డివిజన్ ఈఈ ఎన్.ప్రసాదరావు అన్నారు. కర్నూలులోని హంద్రీనీవా డివిజన్ కార్యాలయంలో ఈఈ (ఎఫ్ఏసీ)గా ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడి నుంచి చిత్తూరు జిల్లా అడివిపల్లి జలాశయానికి కృష్ణా జలాలు తరలించడంలో మల్యాల ఎత్తిపోతల పథకం కీలకమైనదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇక్కడి మోటార్లు, గొట్టాలు, ఇతర పరికరాలను సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు. 15వ తేదీ నుంచి నీటి విడుదల చేసే అవకాశముందని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు.

అభివృద్ధి కోసం మరో రెండు సార్లు అవకాశమివ్వండి

● మంత్రి టీజీ భరత్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: తెదేపా హయాంలో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకే సాధ్యమైందని, ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ఆయనతోనే సాధ్యమని పరిశ్రమల శాఖ

గజమాలతో మంత్రిని, ఎమ్మెల్యే బీవీని స్వాగతిస్తున్న తెదేపా కార్యకర్తలు

మంత్రి టీజీ భరత్ అన్నారు. ఎమ్మిగనూరులోని 33వ వార్డులో శుక్రవారం నిర్వహించిన 'సుపరిపాలనతో తొలిఅడుగు' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధి కోసం మరో రెండు పర్యాయాలు కూటమి ప్రభుత్వానికి అధికారం ఇవ్వాలని కోరారు. ఏడాది పాలనలో వివిధ అభివృద్ధి పనులపై దేశవ్యాప్తంగా జరిగిన సర్వేలో ఏపీకి నాలుగో స్థానం వచ్చిందన్నారు. అలాగే రూ.9.5 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వైసీపీ పాలనపై విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మిగనూరులో చేనేతల అభివృద్ధి కోసం టెక్స్‌టైల్ పార్కు మంజూరు చేసి మౌలిక వసతుల కోసం టెండర్లు పిలిచామన్నారు. అలాగే పట్టణంలో 24 గంటలు ఇంటింటికి తాగునీరు 24 సరఫరా చేసే ప్రాజెక్టు కోసం త్వరలోనే టెండర్లు పిలిచేందుకు అవకాశం ఉందన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహేష్, నాయకులు రామకృష్ణనాయుడు, షాబీర్, మహేంద్రబాబు, రంగన్న, రంగస్వామిగౌడ్, నరసింహులు, రాందాస్‌గౌడు, ఇసాక్, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యతను నిర్మూలిద్దాం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యతను నిర్మూలించాలని జేసీ డా.బి.నవ్య పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాలులో అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహణపై లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో శుక్రవారం సమీక్షించారు. జిల్లాలో 2025-26 కాలంలో 15-59 ఏళ్ల మధ్య వయస్సున్న 1,61,914 మంది నిరక్షరాస్యులను అభ్యాసకులుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. డీఆర్‌డీఏ, మెప్మా, డ్వామా శాఖలు తమతమ పరిధిలోని నిరక్షరాస్యులను గుర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమం ఆగస్టు 7 నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు సాగుతుందని తెలిపారు. జిల్లాలో 5,75,296 మంది నిరక్షరాస్యులను రానున్న మూడేళ్లలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వయోజన విద్య ఉప సంచాలకులు కె.చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, డ్వామా పీడీ వెంకటరమణయ్య, డీపీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ డా.బి.నవ్య

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

అసెట్ రికవరీ బ్రాంచి- తిరుపతి
1వ అంతస్తు, ఎస్వీ క్యాంపస్ శాఖ, ఎస్వీ విశ్వవిద్యాలయ పాలనా భవనం వెనుక, ఎస్వీ విశ్వవిద్యాలయ శాఖ, ఇ-మెయిల్ arb.tirupathi@unionbankofindia.bank, ఫోన్: 8328565422.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద హామీగల స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల నోటీసు.సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ చార్జిచేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే సంభావిత స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) & గ్యారంటార్(ల) నుండి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు** రావల్సిన దిగువ తెలుపబడిన విధంగా బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" స్థితిలో విక్రయించబడును. రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదలలు దిగువ తెలుపబడినవి:

ఇ వేలం తేదీ, సమయం: 14-8-2025, ఉ. 12.00 గం. నుండి సా. 5.00 గం. వరకు. (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)

రుణగ్రహీతలు/ తనఖారుణగ్రస్తులు/ గ్యారంటర్లు: మెసర్స్ హతైపి మోటార్లు, సర్వే నెం.133-3బి, మామిడాలపాడు గ్రామం, ఎన్‌హెచ్-7, హైదరాబాద్ హైవే రోడ్, కర్నూలు-518004, ఏ.పి. **(దరఖాస్తుదారు), శ్రీ టి.ఉదయ్ కుమార్ తండ్రి శ్రీ టి. జానకిరామన్,** నెం.201, ఇంద్రలోక్ అపార్ట్‌మెంట్స్, బాలాజీనగర్, ప్రొద్దుటూరు, కడప జిల్లా, పిన్‌కోడ్: 516360, ఏ.పి., (పార్ట్‌నర్ కమ్ గ్యారంటర్), **3) శ్రీమతి టి. హరిప్రియ భర్త శ్రీ టి. ఉదయ్ కుమార్,** నెం.201, ఇంద్రలోక్ అపార్ట్‌మెంట్స్, బాలాజీనగర్, ప్రొద్దుటూరు, కడప జిల్లా, పిన్‌కోడ్: 516360, ఏ.పి., (పార్ట్‌నర్ కమ్ గ్యారంటర్), విక్రయించబడనున్న హామీగల స్థిరాస్తి తాలూకు రాబట్టుకోవల్సిన హామీగల రుణం: **30-6-2025 నాటికి రూ. 6,20,90,508/- (ఆరు కోట్ల ఇరవై లక్షల తొంభైవేల ఐదు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే)**తోపాటు దీనిపై తదుపరి వ్యయాలు, ఖర్చులు మరియు వడ్డీ.

విక్రయించబడనున్న హామీగల స్థిరాస్తుల వివరం: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు సబ్‌రిజిస్ట్రేషన్ అధికార పరిధి, ఏ.పి., కర్నూలు జిల్లా, మామిడాలపాడు, వార్డు నెం.93, ఈనాడు కార్యాలయం ఎదురుగా, సర్వే నెం.133-3బిలో సబ్‌డివిజన్ నెం.133/బి2, డోర్ నెం.93/3-157-ఎగల, 90.00 సెంట్లు (30+30+30) విస్తీర్ణంలో నిర్మించబడిన మొత్తం 11,622 చ.అ.నిర్మిత విస్తీర్ణంగల, శ్రీ ఉదయ్ కుమార్‌కు చెందిన వాణిజ్య భూమి మరియు భవనం యావత్తు. సైటు ప్రకారం సరిహద్దులు: **తూర్పు:** కె.సి.కాలువ పోరంబోకు, **పడమర:** ఎన్.హెచ్. 44 రోడ్డు, **ఉత్తరం:** ఆటోమొబైల్ షోరూం, **దక్షిణం:** అదే సర్వే నెం.133-3బిలో భూమి.

రిజర్వు ధర: రూ.10,50,00,000/- ఇఎండి: రూ.1,05,00,000/- బిడ్ పెంపుదల సొమ్ము: రూ.11,00,000/-

సెక్యూర్డు క్రెడిటార్‌కు తెల్సిన ఏవేని ఎన్కంబ్రెన్సుల వివరాలు: సెక్యూర్డు క్రెడిటార్‌కు తెల్సినంత మేరకు సదరు ఆస్తులపై ఎట్టి ఎన్కంబ్రెన్సులు లేవు. కోర్టులు/ ట్రిబ్యునల్స్ వగైరాలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెల్సిన సదరు ఆస్తిమీద అపరిష్కృత ఏవేని స్టే/స్టేటస్ కో/లిటిగేషన్ వివరాలు: అమ్మకం డీఆర్‌టీ-II, హైదరాబాద్‌వారి సమక్షంలో అపరిష్కృతంగా ఉన్న ఎస్.ఏ.నెం.159/2025కు లోబడి ఉన్నది.

ఇఎండి దాఖలుకు చివరి తేదీ: ఇ-వేలం ముగింపు సమయంలోపు. ఏదేని సాంకేతిక లోపాన్ని నివారించుటకు తగినంత ముందుగా ఇఎండిని డిపాజిట్ చేయవల్సిందిగా మరియు ఆస్తి ఐడితో లింక్/మ్యాప్ చేయవల్సిందిగా విజ్ఞప్తి.

రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నిబంధనల కొరకు దిగువ తెలిపిన సైట్లను చూడగలరు:

10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పైనతెలిపిన తేదీ మరియు సమయంలోగా వెబ్ పోర్టల్/ వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నిర్వహించబడును. తమ మొబైల్ నెంబరు మరియు చెల్లుబాటగు ఇమెయిల్ ఐడి ఉపయోగిస్తూ https://baanknet.com (వెబ్‌సైట్ హోమ్ పేజీలో ఇవ్వబడిన బయ్యర్ రిజిస్ట్రేషన్ లింకు) ద్వారా ఔత్సాహిక బిడ్డర్లు/ కొనుగోలుదార్లు రిజిస్టరు చేసుకోవల్సి ఉంటుంది.ఔత్సాహిక బిడ్డర్లు/ కొనుగోలుదార్లు ఇంకా కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవల్సి ఉంటుంది. వెబ్‌సైట్ హోమ్ పేజీలో ఇవ్వబడిన బయ్యర్ మాన్యువల్‌చే ఔత్సాహిక బిడ్డర్లు/ కొనుగోలుదార్లు మార్గదర్శనం చేయబడతారు ● సందేహనివృత్తి కొరకు సంప్రదించవల్సిన నెంబరు: 8291220220 మరియు ఇమెయిల్ ఐడి: support.BAANKNET@psballiance.com ● వేలం సంబంధిత సందేహాల కొరకు sarfaesi@unionbankofindia.comకు ఇ-మెయిల్ చేయండి లేదా పైచిరునామాలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ ఆర్‌టిసి శాఖ (11071) కర్నూలువారిని మరియు వేలం వివరాలు పొందుటకు మరియు ఆస్తి తనిఖీకై అధీకృత అధికారి (8328565422)ని కూడా సంప్రదించవచ్చును.● బిడ్డర్లు వారి బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు వేలం అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు https://baanknet.com చూడవల్సిందిగా సూచించడమైనది. ఇ-బిడ్డింగ్ ప్రాసెస్ ముగిసిన తర్వాత కృతార్థులైన బిడ్డరుకు పిఎస్‌బి అలయెన్స్ ప్రై.లి., చే ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును.

తేదీ: 10.07.2025 ప్రదేశం: కర్నూలు — సం/-చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, అసెట్ రికవరీ శాఖ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఏడు మండలాల్లో తేలికపాటి వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో ఏడు మండలాల్లో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు తేలికపాటి వర్షం కురిసింది. కర్నూలు గ్రామీణ మండలంలో 16.4 మి.మీ.గా నమోదైంది. కర్నూలు అర్బన్ 13.6, మంత్రాలయం 4.6, గూడూరు 2.6, ఎమ్మిగనూరు 2.2, కల్లూరు 2.2, వెల్దుర్తిలో 0.2 మి.మీ.గా ఉంది. జిల్లా సగటున 1.6 మి.మీ.గా నమోదైంది. ఈనెల సాధారణ వర్షపాతం 90.7 మి.మీ. కాగా ఇప్పటివరకు 37.3 మి.మీ. పడింది.

కల్లుకుంటలో కేంద్ర బృందం పర్యటన

ఉపాధి పనుల ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామంలో శుక్రవారం కేంద్ర బృందం పర్యటించింది. కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు దిల్లీ నుంచి వచ్చిన నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం కన్సల్టెంట్ అధికారులు సంతోష్ ఫరీదా, సూర్యకాంత్ ప్రధాన్ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా డ్వామా లైజనింగ్ అధికారి ప్రదీప్‌కుమార్, ఏపీడీ లోకేశ్వర్, ఏపీవో చంద్రశేఖర్, ఈసీ ఖాదర్‌బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, పీఆర్ ఏఈ ఖాదర్‌బాషా, హౌసింగ్ డీఈ లాలికృష్ణ, ఇంఛార్జి ఏఈ నాగన్న, మాధవి ఉన్నారు.

వైద్య విద్యలో అంకితభావం ముఖ్యం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: వైద్య విద్యలో అంకితభావం అవసరమని డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.చంద్రశేఖర్ అన్నారు అకడమిక్ డీఎంఈ డా.రఘునందన్‌తో కలిసి కర్నూలు వైద్య కళాశాలలో వివిధ విభాగాధిపతులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్య నేర్పే గురువులకు ఎంతో బాధ్యత ఉందని పేర్కొన్నారు. కర్నూలు వైద్య కళాశాలలో స్కిల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైద్య కళాశాలల అభివృద్ధికి, పరిశోధన కార్యక్రమాలకు సంబంధించి ప్రతి వైద్య కళాశాలకు రూ. కోటి కేటాయిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వైద్య కళాశాలలకు సంబంధించి అవసరమైన పారా మెడికల్ కోర్సులకు ప్రతిపాదనలు పంపాలని.. వెంటనే అనుమతులు ఇస్తామని చెప్పారు. రానున్న కాలంలో వైద్య కళాశాలల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తామని అన్నారు. వైద్య పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తామని, మరింత సమర్థంగా జరిపేలా అన్ని కేంద్రాల్లో ఆన్‌లైన్ వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు.

డిజిటల్ లైబ్రరీ, ఇండోర్ గేమ్ హాలును ప్రారంభిస్తున్న వీసీ డా.చంద్రశేఖర్, అకడమిక్ డీఎంఈ డా.రఘునందన్

పరిశోధన కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం

వైద్య విద్యలో పరిశోధన కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యమిస్తామని వీసీ డా.చంద్రశేఖర్ అన్నారు. కర్నూలు వైద్య కళాశాలలో డిజిటల్ లైబ్రరీ, ఇండోర్ గేమ్ హాల్‌ను అకడమిక్ డీఎంఈ డా.రఘునందన్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.

EENADU Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

రోహిణి ఇన్‌ఫ్రా వారి నూతన ప్రాజెక్ట్ కామదేను నివాస్ - 2, బెంగుళూరు రోడ్డు లక్ష్మీపురం దగ్గర ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. అనూష: 91600 38988, 88866 62148.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

WANTED Marketing Executives for Reputed Company, No Targets, Permanent Salary: 10,000/- to 15,000/- & Good Incentives. ✆ 93912 50272.

రియల్ యాడ్స్ సొసైటీ కంపెనీకి అనుభవం కలిగిన మార్కెటింగ్ లీడర్స్, మేనేజర్లు మరియు రిసెప్షనిస్ట్స్ కావలెను. జీతం: 30 వేలు. సంప్ర: 9391551520.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమీషన్ Based Agents కావలెను. ✆ 8978066698.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో బ్రాంచ్ మేనేజర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, పీజీ, Exp: రెండు సంవత్సరాల ఫైనాన్స్ & ఇన్సూరెన్స్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. కర్నూలు. ✆ 99856 52221.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో, ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: 76589 73498, 9121215168.

కర్నూలు నగరంలోని ప్రముఖ కాలేజి నందు పనిచేయుటకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. అర్హత: డిగ్రీ/ బి.టెక్. ✆ : 98858 88313.

ఉలిందకొండలోని మా సంస్థ నందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గం॥ డ్యూటీ, 16500/- జీతం, వయస్సు 25-45. అర్హత: 12th పాస్/ ఫెయిల్ హైట్ 5.5. ✆ 91829 64173.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో తలెత్తే సాంకేతిక సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెలా రెండో శనివారం చేపట్టే నిర్వహణ కార్యక్రమాల్లో భాగంగా పత్తికొండ, మండలంలోని ఆయా ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ మహేశ్వరరెడ్డి శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన చెప్పారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తామని ఏఈ రఫీక్ తెలిపారు. స్థానికులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్తులోనూ అంతరాయం ఉంటుందని ఆయన చెప్పారు.

తప్పులు లేని ఓటరు జాబితాయే లక్ష్యం కావాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎలాంటి తప్పొప్పులకు తావులేకుండా ఓటరు జాబితాను తయారు చేసేందుకు బీఎల్‌వోలు కృషి చేయాలని మాస్టర్ ట్రైనర్, మద్దికెర తహసీల్దారు గుండాల నాయక్ అన్నారు. పత్తికొండలో శుక్రవారం బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పత్తికొండ తహసీల్దారు హుసేన్‌సాహెబ్, ఎన్నికల ఉప తహసీల్దారు లక్ష్మీ, ఆయా గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

యడవలి (మద్దికెర), న్యూస్‌టుడే: ?: మండలంలోని యడవలి ప్రధాన రహదారిపై మురుగు పారడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. – రాముడు, యడవలి

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కల్పన, సర్పంచి, యడవలి

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: నేమకల్లు ఉన్నత పాఠశాల పరిసరాల చుట్టూ చెత్త చెదారం చేరి దుర్వాసన వస్తోంది. – నాగరాజు, నేమకల్లు

✔: గ్రామ పంచాయతీ సిబ్బందితో రెండు, మూడు రోజుల్లో శుభ్రం చేయిస్తాం. – బాలన్న, ఈవోఆర్డీ చిప్పగిరి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మూసానపల్లె గ్రామంలోని బీసీ కాలనీలో వీధిదీపాలు లేక రాత్రిళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నాం. – నారాయణ, మూసానపల్లె

✔: గ్రామంలో దెబ్బతిన్న చోటల్లా వీధి దీపాలు మారుస్తున్నాం. మిగిలినవి కూడా అమరుస్తాం. – ఎంబీ. పార్వతి, సర్పంచి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ?: వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో వారం రోజులకోసారి నీటి సరఫరా చేస్తున్నారు. నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. రెండు రోజులకోసారి నీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలి. – లక్ష్మీదేవి, వెల్దుర్తి

✔: ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు సహకారంతో బ్రహ్మగుండం నుంచి కొత్తగా తాగునీటి పైపులైను ఏర్పాటు చేస్తున్నాం. – లక్ష్మీనాథ్, వెల్దుర్తి, పంచాయతీ ఈవో

ఆలూరు, న్యూస్‌టుడే: ?: ఆలూరులోని హొళగుంద వెళ్లే మార్గం నుంచి కోయనగర్ కాలనీకి వెళ్లే దారి చిన్నపాటి వర్షం కురిసినా బురదమయంగా మారుతోంది. – వన్నూరవలి, ఆలూరు

✔: నిధులు వచ్చిన వెంటనే సీసీ రోడ్డు, మురుగు కాల్వ నిర్మిస్తాం. – అరుణాదేవి, సర్పంచి, ఆలూరు

కట్రవంక కనిపించెనుగా

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండలం చింతకుంట గ్రామ శివారులో దిగువ కాల్వ కింద కట్రవంక ప్రవహిస్తుంది. వంకపై సరైనా పర్యవేక్షణ లేక చెట్లు పెరిగిపోయి చిట్టడివిలా మారింది. ఫిబ్రవరి 17వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన 'వనం కాదు.. వాగు' కథనానికి అధికారులు స్పందించారు. కాల్వలో నీటి ప్రవాహం తగ్గటంతో కంపచెట్ల తొలగింపు పనులు చేపట్టారు. దీంతో వనం కాస్తా వాగులా మారింది. దీంతో వంకకు భారీగా నీటి ప్రవాహం వచ్చినా.. ఇబ్బందులు ఉండవని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్పందనకు వందనం

యూరియా కొరత లేకుండా చూస్తాం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని ఆదోని వ్యవసాయ సహాయ సంచాలకులు బాలమద్దయ్య, వ్యవసాయాధికారి సుధాకర్ అన్నారు. ఆదోని కేడీసీఎంఎస్ గోదాములో యూరియా కొరత ఉండడంతో ఈ నెల 11వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన 'అన్నదాతకు యూరియా కష్టాలు' అనే కథనానికి వ్యవసాయ అధికారులు స్పందించారు. ఆదోని మార్కెట్ యార్డులోని కేడీసీఎంఎస్ గోదాములను శుక్రవారం తనిఖీ చేశారు. గోదాముకు వచ్చిన నిల్వలు.. సరఫరా తదితర రికార్డులు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ.. కేడీసీఎంఎస్ గోదాముకు 1200 యూరియా బస్తాలు సరఫరా చేశామని.. మండలంలోని రైతు సేవ కేంద్రాలకు యూరియా నిల్వలు పంపామన్నారు. మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రైవేటు డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు.

బలహీనపడుతున్న వ్యాయామశాల

☛ నిర్వహణ గాలికొదిలేశారు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ప్రస్తుత హైటెక్ జీవన శైలిలో ఆరోగ్యం బాగుండాలంటే వ్యాయాయం చాలా అవసరం. వైద్యులు సైతం ఇదే సలహా ఇస్తున్నారు. ప్రైవేటు వ్యాయామ శాలలకు వెళ్లాలంటే పేద, మధ్య తరగతి ప్రజలకు భారమే. ఇది మోయలేరనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఆదోని పట్టణంలోని మూడు ప్రాంతాల్లో ఆరుబయలు వ్యాయామశాలలు (ఓపెన్ జిమ్) ఏర్పాటు చేశారు. ఆదోని పట్టణంలోని రాంజల చెరువు కట్టపై ఏర్పాటు చేసిన జిమ్ పరికరాల నిర్వహణ లేక కొన్ని సరిగా పని చేయడం లేదు. మరికొన్ని పరికరాలు విరిగిపోయాయి.

● పట్టణంలోని ఇందిరానగర్, మహావీర్ కాలనీలోని ఉద్యానవనాల్లో రూ.25లక్షలు, రూ.40 లక్షల చొప్పున జిమ్ పరికరాలు ఏర్పాటు చేశారు. వీటి కొన్ని విరిగిపోయాయి. చాలా వరకు కాలనీవాసులకు ఉపయోగపడుతున్నాయి.

ఆహ్లాదం పంచాలని

రూ.2కోట్లు

ఆదోని పట్టణంలోని రాంజల చెరువును అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం అమృత్ 2.0 పథకం కింద రూ.2 కోట్లు మంజూరు చేసింది. ఇందులో చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్, కుర్చీలు ఏర్పాటు, వీధిదీపాలు, జిమ్ పరికరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. చెరువు కట్ట వద్ద ఈ పథకం కింద ఏర్పాటు చేసినా.. నిర్వహణ లేక కొన్ని పరికరాలు సరిగా పని చేయడంలేదు. ఓ పరికరం విరిగిపోయింది. వీటి చుట్టూ కనీసం ఫెన్సింగ్ సైతం ఏర్పాటు చేయలేదు. పచ్చదనం కనిపించడంలేదు. చెరువు కట్టపై జిమ్ పరికరాలు ఏర్పాటు చేయడం వల్ల జిమ్ చేసే సమయంలో కిందపడే అవకాశాలు లేకపోలేదు. పరికరాలు పని చేసేలా చూడాలని.. ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వ్యాయామం చేసేందుకు వచ్చే ప్రజలు కోరుతున్నారు.

రాంజల చెరువు కట్టపై ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు

విరిగిపోయిన జిమ్ పరికరం

పేరుకు రాయితీ.. పరికరాలు అధోగతి

రాయితీపై రైతులకు అందించాల్సిన వ్యవసాయ పరికరాలు నిరుపయోగంగా మారాయి. పత్తికొండ వ్యవసాయ కార్యాలయంలో ట్రాక్టర్ పరికరాలు ఎందుకూ పనికిరాకుండా మూలన పడి ఉండటంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన వారికి అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పత్తికొండ

అడ్డుగా రాళ్లు.. అడుగులకు ఆటంకాలు

మద్దికెర- జొన్నగిరి ప్రధాన రహదారిలో ఉన్న రామాపురం గ్రామం వద్ద వంతెనపై వెళ్తున్న పైపులైన్‌కు బండరాళ్లను అడ్డుగా ఉంచారు. భారీ వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యడవలి ప్రధాన కాలువ నుంచి జొన్నగిరి ప్రాంతంలో ఉన్న గోల్డమైన్‌కు హంద్రీనీవా నీటిని తరలించేందుకు పైపులైన్ ఏర్పాటు చేశారు. అక్కడికి నీటి సరఫరా కాకుండా చేసేందుకు గుత్తేదారు ఇలా రాళ్లను అడ్డుగా పెట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. - న్యూస్‌టుడే, పత్తికొండ

వారధి కాదిది.. వాహనాలకు దారి

హాలహర్వి మండలం చింతకుంట గ్రామ శివారులో దిగువ కాల్వ పనులు జరుగుతున్నాయి. వాహనాల రాకపోకలు సాగించేందుకు సౌకర్యంగా ఉండాలని గుత్తేదారు కాల్వకు మట్టితో అడ్డుకట్ట వేశారు. పనుల నిమిత్తం వాహనాలు ఇరువైపులా రాకపోకలు సాగించేందుకు ఏర్పాటు చేశారు. చుట్టు వాహనాలు తిరగకుండా కాల్వలో నుంచి ఇరువైపులా వచ్చేలా ఇలా ఉందని స్థానికులు పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, హాలహర్వి

ఆపదలో అండగా ఉంటాం

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని నియోజకవర్గంలో పేదల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని, ఆపదలో అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఐదుగురు బాధితులకు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా వచ్చిన రూ.1.19లక్షల చెకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ ఆచారి, సాయిప్రసాద్, అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి

సంక్షిప్త సమాచారం

ఆస్పరి, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, బాగా చదివి ప్రయోజకులు కావాలని విద్యార్థులతో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడారు. పుటకమర్రి ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మద్దికెర, న్యూస్‌టుడే: మహిళలు మాతృత్వం కోసం గర్భధారణ సమయంలో శరీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగానూ బలంగా ఉండాలని వైద్యులు రాణి, శ్రీలక్ష్మి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని మద్దికెరలోని వెల్‌నెస్ కేంద్రం నుంచి శుక్రవారం వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.

హొళగుంద, న్యూస్‌టుడే: ఓటరు నమోదుపై హొళగుంద ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని బీఎల్‌వోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ చందానాయక్, ఎన్నికల ఉప తహసీల్దార్ దీప, ఇన్‌ఛార్జి తహసీల్దార్ నిజాముద్దీన్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: పి.కోటకొండ నుంచి మాచాపురం వెళ్లే దారి సర్వే చేపట్టాలని గ్రామస్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ రామాంజనేయులు తన సిబ్బందితో పి.కోటకొండలో శుక్రవారం వెళ్లి పరిశీలించారు. సర్వే నెంబరు 643లో దారి కొందరు ఆక్రమించుకోవడంతో దారి చిన్నగా మారిందని, సర్వే చేసి మట్టిదారి చూపాలని గ్రామస్థులు విన్నవించారు. కార్యక్రమంలో వీఆర్వో మునీర్, సర్వేయర్లు అశ్వర్థ, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

కప్పట్రాళ్ల(దేవనకొండ) న్యూస్‌టుడే: కప్పట్రాళ్లకు చెందిన రంజాన్ పొలంలో బిందుసేద్యం పరికరాలను అదే గ్రామానికి చెందిన కొందరు ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారు.

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైకాపా ఎమ్మెల్సీ డాక్టరు మధుసూదన్, జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు సురేంద్రరెడ్డి అన్నారు. ఆదోని పట్టణంలో శుక్రవారం వైకాపా ఆదోని నియోజకవర్గం వైకాపా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఆస్పరిలో బస్తిపాటి నాగరాజు, వీటీ నాయుడు, పులిగాలరాజు, బొజ్జమ్మ, నాయకులు

ఆస్పరి, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ బోర్డు ఛైర్మన్ పులిగాలరాజు, ఏపీ వాల్మీకి ఫెడరేషన్ ఛైర్పర్సన్ బొజ్జమ్మలు అన్నారు. స్థానిక ఓ ఫంక్షన్ హాలులో మండలంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్ పరమారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనంతరం ఆస్పరి పట్టణంలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కృష్ణయాదవ్, జీవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, సాలీసాహెబ్, సంజన్న, వెంకటేశ్వరాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పరమ ద్రోహ అరాచకాలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని.. ఇది సరైన పద్ధతి కాదని తెదేపా ఆదోని బాధ్యుడు, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షి నాయుడు అన్నారు. తెదేపా ఆధ్వర్యంలో శుక్రవారం ఆదోని పట్టణంలోని 13వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రామస్వామి, కార్యకర్త రెడ్డి, తిమ్మప్ప, శ్రీనివాస ఆచారి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండల కేంద్రంలో సర్పంచి మల్లికార్జున ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెదేపా మండల కన్వీనర్ సుదర్శ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రహ్లాదరెడ్డి గ్రామంలోని సమస్యలు గురించి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పెండేకల్లు(తుగ్గలి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు అన్నారు. పెండేకల్లు గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొని కరపత్రాలు ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరేష్, తిరుపాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న మీనాక్షినాయుడు

హాలహర్వి: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

తుగ్గలి: మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న తెదేపా నేతలు తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకటరాముడు తదితరులు

నకిలీ ధ్రువపత్రంతో అంగన్‌వాడీ కొలువు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: నకిలీ ధ్రువపత్రంతో ఓ మహిళ అంగన్‌వాడీ ఆయా ఉద్యోగం సొంతం చేసుకున్న ఘటన ఆదోని మండల పరిధిలోని ఓ గ్రామంలో జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఆదోని మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు అధికారులు ఇటీవల పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి భర్తీ చేశారు. మండల పరిధిలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా ఉద్యోగం కోసం ఓ మహిళ నకిలీ ధ్రువపత్రంతో ఉద్యోగం సాధించినట్లు తెలుస్తోంది. మహిళ పదో తరగతి మార్కుల జాబితా, టీసీ ధ్రువపత్రాల్లో పుట్టిన సంవత్సరం మార్చి చేసి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించిందన్న విషయం బయటపడింది. తేరుకున్న ఆ మహిళ మూడు రోజుల కిందట ఆయా పోస్టుకు రాజీనామా చేశారు. కాగా అధికారులు ఈ నకిలీ ధ్రువపత్రాలపై పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తే తమపై ఎక్కడ కేసులు నమోదు చేస్తారోనని భయపడి.. కొన్ని సమస్యలు ఉన్నాయని కారణాలు చెప్పి ఆ మహిళ ఆయా పోస్టుకు రాజీనామాకు చేసినట్లు సమాచారం. నియోజకవర్గంలో ఇది రెండో ఘటన. జిల్లా అధికారులు ఇలాంటివాటిపై ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

సమస్యలపై మాట్లాడేవారే కరవయ్యారు

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆలూరు నియోజకవర్గ సమస్యలు పక్కనపెట్టి, పాలకులు రాజకీయ లబ్ధికే పరిమితమవుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఆలూరులోని పాత బస్టాండ్ ఆవరణలో శుక్రవారం సీపీఐ ఆలూరు నియోజకవర్గ 12వ మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 'వెనుకబడిన ఆలూరు నియోజకవర్గంలో రైతులకు అసవరమైన వేదవతి, నగరడోణ జలాశయాల పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రజల తాగు,సాగు నీటికి చాలా అవస్థలు పడుతున్నారు. చిన్న వర్షానికే రహదారులు జలమయం అతున్నాయి. . వాటిని పట్టించుకునే నాథుడే కరవయ్యారన్నారు. వీటిని శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలి. ఆలూరు, పత్తికొండ ప్రాంతంలో జింకల సమస్య అధికంగా ఉంది, జింకల పార్క్ ఏర్పాటు చేయాలి' అని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడారు. అంతకుముందుపట్టణంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, జిల్లా నాయకుడు నబిరసూల్, మద్దిలేటి, భూపేష్, నాగేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

In The Court of The I Addl. Junior Civil Judge: Nellore
O.S.No. 1135 / 2019
Janathula Navaneethamma - Plaintiff
Vs
1. Boppe Lakshmi Narayana
2. Boppe Madhavi - Defendants
Notice
To
D1. Boppe Lakshmi Narayana S/o Sankaraiah
D2. Boppe Madhavi W/o Lakshmi Narayana
D1 & D2 are residing at H.No. 2/7, Burujula Village, Maddikeri Mandal, Kurnool District.
పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోట్ల బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది: 16-07-2025కి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. నన్నే సాహెబ్, B.Com., B.L.,
Sk. రియాజ్ బాషా, B.A.L., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

గూళ్యంలో అరుదైన చేప

హాలహర్వి, ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో అరుదైన చేప ఆకర్షణగా నిలిచింది. వేదవతి నదిలో శుక్రవారం చేపలు పట్టి విక్రయిస్తుండగా.. అదే గ్రామానికి చెందిన ఈరన్న కొనుగోలు చేశారు.

మెరిసే రంగులతో చేప కనిపించింది. ఆ చేపను ఇంట్లో ప్రత్యేకంగా నీటిలో ఉంచారు. దీంతో ఆ చేపను చూసేందుకు స్థానికులు భారీగా ఎగబడ్డారు. ఇలాంటి చేపలు అరుదుగా ఉండటంతో దీన్ని అలాగే ఉంచుతామని పేర్కొన్నారు.

కూటమి పాలనలో ప్రజలు సురక్షితం

పి.కోటకొండ (దేవనకొండ) న్యూస్‌టుడే: ఆలూరు నియోజకవర్గ బాధ్యుడు వీరభద్రగౌడు పి.కోటకొండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సుభాన్, రంగన్న, నీలకంఠగౌడు, వీరేశ్, భాస్కర్, సిద్ద, మల్లికార్జున, మస్తాన్, చాంద్, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

చిప్పగిరి, న్యూస్‌టుడే: చిప్పగిరి, ఏరూరు, నేమకల్లు ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు పూర్వ విద్యార్థి, మునీశ్వరి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధ్యక్షుడు బంటనహాల్ రంగస్వామి రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. చిప్పగిరి కస్తూర్బా పాఠశాలకు రూ.10 వేలతో ఐదు ఫ్యాన్లను జడ్పీటీసీ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు అందజేశారు. ఎంఈవో సావిత్రమ్మ, హెచ్ఎం లతీఫ్, కస్తూర్బా ప్రిన్సిపల్ సౌజన్య, విశ్రాంత తహసీల్దారు షేక్షావలి పాల్గొన్నారు.

సామాజిక సేవలు అభినందనీయం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన తెదేపా నాయకుడు సిరివాటి కందనాతి జ్ఞాపకార్థం కుమారులు భాస్కర్, సుంకన్న శుక్రవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. తెదేపా సీనియర్ నాయకుడు కె. సాంబశివారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు తిరుపాల్ పోటీల ప్రారంభించి, వారిని అభినందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బత్తిన లోక్‌నాథ్, వెంకటపతి, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, చందోలి రంగప్ప, బీటీ గోవిందు, బుడగ జంగాల నాయకులు, కార్యకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా సీనియర్ నాయకుడు సాంబశివారెడ్డి

సీహెచ్‌సీకి వైద్యఉపకరణాల విరాళం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెల్దుర్తికి చెందిన షేక్ మహబూబ్‌అలీ తన తండ్రి స్మారకార్థం రూ.40వేలు విలువ చేసే వైద్య పరికరాలను శుక్రవారం విరాళంగా అందించారు. ఐసీయూకు అవసరమైన బెడ్‌సెట్, వీల్‌ఛైర్, తదితర యంత్రాలను ఆసుపత్రి కార్యనిర్వహణాధికారి బాలచంద్రారెడ్డికి ఇచ్చారు. వీటితో రోగులకు మెరుగైన సేవలందిస్తామని వైద్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు రంగస్వామి, సాహిత్య, మిత్రుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని కౌతాళం మండలం తిప్పలదొడ్డి గ్రామ సమీపంలో కర్ణాటక మద్యం రవాణాపై ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో తిప్పలదొడ్డి గ్రామానికి చెందిన సురేశ్‌ను అరెస్టు చేసి, అతని నుంచి సుమారు రూ.48వేలు విలువ చేసే 1968 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సైదుల్ తెలిపారు. నిందితుడు సురేశ్ పరారీలో ఉన్నాడన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్ పరిధిలోని తుగ్గలి మండలం లక్ష్మీతండా, జాప్లాతండా, రోళ్లపాడు తండా, మిద్దెతండా గ్రామాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై శుక్రవారం దాడులు నిర్వహించినట్లు సీఐ సువర్ణలత తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన దాడుల్లో 1200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఆమె చెప్పారు. జిల్లా అధికారి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడుల్లో ఎక్సైజు అధికారులు సుభాసిని, సాయి ప్రవీణ్, తేజ, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగు దారులు... ముసురుతున్న వ్యాధులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మురుగు సమస్యతో సతమతమవుతున్నారు. సరైన రహదారులు, కాల్వలు లేక మురుగతా దారులపైనే నిలుస్తుండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అసలే వర్షాకాలం, ఆపై వ్యాధులు ప్రబలే సమయం కావటంతో ఎక్కడ చూసినా పేడ దిబ్బలూ, వ్యర్థాలతో మురుగు తాండవిస్తుండటంతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. డెంగీ, మలేరియా లాంటి వ్యాధుల భయంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా దోమలు స్వైర విహారం చేస్తుండటంతో కంటిమీద కునుకులేకుండా పోతోందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అవసరమైన చోట మురుగు కాల్వలు, సీసీ రహదారులు ఏర్పాటు చేయాలనీ, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టి వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

చక్కరాళ్లలో మురుగుతో నిండిన రహదారి

ఇబ్బందులు ఎక్కడెక్కండంటే

పత్తికొండ మండల పరిధిలోని చక్కరాళ్లలోని చందోలికి వెళ్లే దారిలోని నివాసాల పక్కనే మురుగు కుంటల్లో నిల్వ ఉండటం, దారిలో సైతం మురుగు నిలిచి ముందుకు కదిలే పరిస్థితి లేకపోవటంతో సమీప కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పందికోన గ్రామంలో బీసీ కాలనీ, చందోలి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు, కోతిరాళ్ల, పులికొండ, దూదేకొండ బీసీ కాలనీలోని పలు ప్రాంతాల్లోనూ మురుగు కంపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నిధులు వచ్చిన వెంటనే పనులు

– నరసింహులు, ఈవోఆర్డీ, పత్తికొండ

ఆయా గ్రామాల్లోని పారిశుద్ధ్య సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తన దృష్టికి తెస్తున్నారు. ఆయా గ్రామాల వారీగా 15వ ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉంది. నిధులు వచ్చిన వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని 14న ధర్నా

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ప్రజలకు పెనుభారంగా మారుతున్న స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండు చేస్తూ.. సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన విద్యుత్తు శాఖ ఆదోని డీఈ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కె.లింగన్న కోరారు. ఆదోని మండలం పాండవగల్లు, పెద్దహరివాణం, సంతేకూడ్లురు గ్రామాల్లో స్మార్ట్‌మీటర్ల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాండురంగ, గోవిందు, అనీఫ్‌బాషా, అయ్యన్న, పరమేశ్, కృష్ణ, నర్సిరెడ్డి, తాయప్ప, హనుమంతరెడ్డి, కొండయ్య, రామలింగప్ప, నర్సప్ప, లక్ష్మన్న, అబ్బాస్, గర్జప్ప పాల్గొన్నారు.

బహిరంగ పత్రికా ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ అయిన పెరుమాళ్ ఫైనాన్స్ కంపెనీ, ఆదోని బ్రాంచ్, ఆదోని వారి సూచన మేరకు జారీ చేయు ఈ బహిరంగ పబ్లిక్ నోటీసు ఏమనగా శ్రీ షేక్ మస్తాన్ బాష S/o Late మస్తాన్ వలి, R/o ఇంటి నెం. 21/405/23, RTC కాలనీ, ఆదోని-518301, కర్నూలు జిల్లా ... [illegible]

శ్రీ కె.విజయభాస్కర్ రెడ్డి, అడ్వకేట్, ఆదోని.
Upstair Revenue Complex, Court Compound, Adoni. Cell: 98857 64896.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అయిదు విద్యుత్తు ఉప కేంద్రాల్లో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్తు ఏఈ సుధాకరరావు శుక్రవారం తెలిపారు. ఉదయం 10 నుంచి 1 గంట వరకు సరఫరా ఉండదన్నారు. గోనెగండ్ల, ఎర్రబాడు, కులుమాల, కైరవాడి, గంజహళ్లి గ్రామాల్లోని ఉప కేంద్రాల్లో మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమయాల్లో మార్పులు

గూడూరు గ్రామీణం: గూడూరు సబ్‌స్టేషన్ 132 కె.వి.లైను పరిధిలో షిఫ్టింగ్ పనులు జరుగుతున్నందున శనివారం నుంచి 17వ తేదీ వరకు విద్యుత్తు సరఫరా సమయాల్లో సర్దుబాటు చేస్తున్నట్లు డిప్యూటీ ఈఈ జి.జేసన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్‌-ఎ సమయంలో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, గ్రూప్‌- బి సమయంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా ఉంటుందని పేర్కొన్నారు.

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

వైద్యురాలి సస్పెన్షన్ రద్దు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ సస్పెన్షన్‌ను రద్దు చేసినట్లు శుక్రవారం ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఆమెపై క్రమశిక్షణ చర్యలు పెండింగ్‌లో ఉన్నందున ఆమెను తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. అయితే సూపరింటెండెంట్ బాధ్యతలను అప్పగించవద్దని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794 కోసిగి 9550434095

పెద్దకడబూరు: ?: గ్రామంలోని ఒంటగిరిలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. రాత్రి దోమల బెడద ఎక్కువగా ఉంది. - గ్రామస్థులు

✔: పంచాయతీ నిధులనుసంబంధి పారిశుద్ధ్య నిర్మూలన చర్యలు చేపడతాం. - ప్రభావతి దేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ?: గోనెగండ్లలోని వైఎస్సార్ కాలనీలో నిలిచిన వర్షపు నీరు మురుగుగా తయారైంది. రహదారిపై మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి. - బాషా, గోనెగండ్ల

✔: సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తాం. - అనంతశయన, డిప్యూటీ ఎంపీడీవో, గోనెగండ్ల

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: లక్ష్మీపేట రెండోల్లో రహదారి గుంతల పడి అధ్వానంగా తయారైంది. వాహనా రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల దారుల కారణంగా వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. - సోమేశ్వర్

✔: రహదారి మరమ్మతులు చేపడతాం. - శరత్, ఏఈ

?: మునెప్పనగర్ కాలనీలో మ్యాన్‌హోల్‌తో మురుగునీరు పారుతోంది. - చంద్ర, కాలనీవాసి

✔: మ్యాన్‌హోల్‌ను మూసివేయించేలా చర్యలు చేపడతాం. - శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గ్రామాల్లోనే యూరియా పంపిణీ

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రైతులకు అవసరమైన యూరియా ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో నిల్వ ఉందని అక్కడే పంపిణీ చేస్తామని మండల వ్యవసాయాధికారి శివశంకర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రైతులు యూరియా కోసం ఎమ్మిగనూరుకు రావాల్సిన అవసరం లేదన్నారు. రైతులు పంటలకు అవసరమైన మేరకు యూరియా కొనాలని, యూరియా కొరత ఉందని ఆందోళనతో కొని నిల్వ ఉంచుకోవద్దన్నారు.

త్వరలోనే ఆర్డీఎస్, వేదావతి ప్రాజెక్టుల పనులు

కూడలిలో ముఖ్యమంత్రి, మంత్రి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసిన ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతాల జీవనాడి ఆర్డీఎస్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని... రాబోయే రోజుల్లో ఆయకట్టు భూములు సస్యశ్యామలం కానున్నాయని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఆర్డీఎస్ కుడికాలువ పనులకు ఆమోదం తెలపడంతో ఎమ్మిగనూరులో శుక్రవారం చంద్రబాబు, లోకేశ్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... 2019లో ఆర్డీఎస్ కుడి కాలువ పనుల కోసం రూ.1985 కోట్లు మంజూరు చేశామన్నారు. కానీ వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో పైసా నిధులు ఇవ్వకుండా ప్రాజెక్టు పనులకు తీవ్ర ద్రోహం చేసిందన్నారు. ప్రాజెక్టు వస్తే దాదాపు 380కి పైగా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. త్వరలోనే ఆర్డీఎస్, వేదావతి ప్రాజెక్టుల పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

గూడూరు: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెదేపా మండల నాయకుడు సురేష్ అన్నారు. వై.కానాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు.

ముగతి(నందవరం): మండల పరిధిలోని ముగతి గ్రామంలో తెదేపా యువ నాయకుడు భార్గవ్ యాదవ్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు.

కోసిగి: కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని మండల తెదేపా అధ్యక్షుడు ఉలిగయ్య అన్నారు. శుక్రవారం కోసిగి మండలంలోని హల్వి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికెళ్లి సంక్షేమ పథకాలను గురించి వివరించారు. నాయకులు హనుమంతుగౌడు, సోము పాల్గొన్నారు.

ఆరోగ్య పరికరాలకు అనారోగ్యం

• ఓపెన్ జిమ్‌లో మూలనపడ్డ పలు పరికరాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది పెద్దల మాట. క్షణం తీరిక లేకుండా దైనందిన జీవితంలో పరుగులు తీస్తున్న నేటి ప్రజలు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తూ వ్యాధుల బారిన పడుతున్నారు. అందుకే రోజులో గంటసేపు వ్యాయామానికి కేటాయిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇందుకోసం పురపాలక సంఘంలో 2019లో తెదేపా హయాంలో పెద్ద పార్కులో ఓపెన్ వ్యాయామశాలను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంలో నిర్వహణ కొరవడి చాలా వరకు పరికరాలు మరమ్మతులకు గురయ్యాయి.

మరమ్మతులకు గురైన డబుల్ పుల్లర్

వైకాపా హయాంలో పైసా నిధులు లేవు

వ్యాయామ పరికరాల మరమ్మతుల కోసం గత ఐదేళ్లలో పైసా నిధులు విడుదల చేయలేదు. జిమ్‌లో ఉన్న పరికరాలకు బోల్టులు, స్ప్రింగులు, ఇతర పరికరాలు ఊడిపోయాయి. కనీసం గ్రీజు పూసిన దాఖలాలు లేవు. ప్రస్తుతం జిమ్‌లో కొన్ని పరికరాలు మరమ్మతులకు గురయ్యాయి. కొన్ని పని చేస్తున్నా ఎప్పుడు విరిగిపోతాయో తెలియని పరిస్థితి. దీంతో రోజూ జిమ్‌కు వచ్చే ప్రజలు అరకొరగా వ్యాయామం చేసుకొని వెళుతున్నారు.

రూ.20 లక్షలతో ఏర్పాటు

తెదేపా హయాంలో రూ.20 లక్షలతో పెద్ద పార్కులో ఓపెన్ వ్యాయామశాలను ప్రారంభించి పలు వ్యాయామ పరికరాలను అమర్చారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు వ్యాయామం చేసుకునేందుకు అవకాశం కల్పించారు. రోజూ 2 వేల మంది కిపైగానే ఉదయం వాకింగ్, ఇతర వ్యాయామాలు చేసేందుకు తరలివస్తున్నారు.

మరమ్మతులకు నిధులు కేటాయించాం

– గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

పెద్ద పార్కు అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశాం. మరమ్మతులు, రంగులు, పరికరాలు, ఇతర వాటి కోసం దాదాపు రూ. 5 లక్షలు కేటాయించాం. త్వరలో వీటికి కౌన్సిల్‌లో ఆమోదించి టెండర్లు పిలుస్తాం.

పిల్లరుతో బడి పిల్లలకు ప్రమాదం

పట్టణంలోని బాలుర, బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలకు వెళ్లే ప్రవేశ ద్వారం వద్ద గేటు కోసం నిర్మించిన పిల్లరు ప్రమాదకరంగా మారింది. నేల అంచున పిల్లరు కాంక్రీటు ఊడిపోయి కడ్డీలు తేలాయి. వర్షం కారణంగా అవి కాస్తా తుప్పు పట్టాయి. దీనికి తోడు పిల్లరు ఓ పక్కకు ఒరిగింది. ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గూడూరు

అసంపూర్తి పనులు.. మురుగుతో అవస్థలు

మేజరు పంచాయతీలోని మొట్టి వీధిలో గత ప్రభుత్వంలో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పనుల విషయంలో నాయకుల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా అర్ధంతరంగా నిలిచిపోయాయి. రోడ్డులో కేవలం ఒకవైపు మాత్రమే మురుగు కాల్వ నిర్మాణం చేపట్టారు. దీంతో కాలనీ రహదారి అపరిశుభ్రతకు నిలయంగా మారి దోమలు వృద్ధి చెందుతున్నాయి. నిలిచిపోయిన పనులను పూర్తి చేసి మురుగు కష్టాలు తీర్చాలని కాలనీవాసులు వాపోతున్నారు. –న్యూస్‌టుడే, గోనెగండ్ల

రోడ్డు ఎత్తుపల్లాలు.. వాహనదారులకు పాట్లు

పట్టణంలోని ఎమ్మిగనూరుకు వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టు నిర్మాణానికి ఇటీవల అర్‌అండ్‌బీ అధికారులు దారిని తవ్వించి పైపులు వేసి మట్టితో పూడ్చారు. కల్వర్టు నిర్మాణం కాంక్రీట్‌తో చేయాల్సి ఉంది. అయితే తాత్కాలికంగా మట్టితో పూడ్చారు. అదనంగా ఉన్న మట్టిని తీసేసి సరిగా చదును చేయకపోవడంతో ఆ ప్రాంతంలో ఎత్తుగా మారి ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. తగు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజలు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

ఆదమరిస్తే ప్రమాదమే...

పట్టణంలోని మైనార్టీ కాలనీకి వెళ్లేదారిలో ఉన్న మ్యాన్‌హోల్‌కు రంధ్రం పడి ప్రమాదకరంగా మారింది. రంధ్రం పడిన చోట కాలనీ వాసులు తాత్కాలికంగా రెండు బండరాళ్లను పెట్టారు. రాత్రి వేళ వాటిని గమనించక కొందరు ప్రమాదానికి గురవుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్యను పరిష్కరించడం లేదని స్థానికులు చెబుతున్నారు. మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

వైకాపా నుంచి తెదేపాలోకి 20 కుటుంబాలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: గత 20 ఏళ్లుగా వైకాపాలో సేవలందించిన, తగినంత గుర్తింపు లేక మంత్రాలయం టౌన్‌కు చెందిన దాదాపు 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి తెదేపాలో చేరాయి. మంత్రాలయం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి, ఆయన సోదరుడు, మండల సొసైటీ సహకార సంఘం ఛైర్మన్ రామకృష్ణారెడ్డి శుక్రవారం మాధవరంలోని తెదేపా కార్యాలయంలో వైకాపా నుంచి వచ్చిన గొల్ల రవి, జంగం వీరభద్ర, లక్ష్మన్న, గోవిందు తదితర కుటుంబాలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెదేపా టౌన్ అధ్యక్షుడు వరద రాజులు, సీనియర్ నాయకుడు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశులు కుటుంబాల

తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాఘవేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి

చేరికలపై రాఘవేంద్రరెడ్డి కలిసి మాట్లాడారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాఘవేంద్రరెడ్డి మంత్రాలయం మండలంలో చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు వెంకటేశ్, బంతకుంట హనుమేశ్, విరుపాక్షి, గౌడ్, బొంపల్లి నవీన్, గురురాజు తదితరులు తెలిపారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

సి.బెళగల్, న్యూస్‌టుడే: ఎంపీటీసీ సభ్యులకు 18 నెలల నుంచి జీతాలు రాకుంటే సమావేశాలకు ఎందుకు రావాలని ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు వీరన్నగౌడు అధికారులను నిలదీశారు. సి.బెళగల్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ బి.మునెప్ప అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన సమస్యను లేవనెత్తారు. దీనిపై ఎంపీడీవో స్పందించి ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. సమస్యపై సభ్యులంతా ఎంపీడీవో, ఎంపీపీలకు వినతిపత్రం అందించారు. సి.బెళగల్ కజబా వీలో ప్రత్యేకాధికారి ప్రజాప్రతినిధులను గౌరవం ఇవ్వకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. ఇంకా పలు సమస్యలను సభ్యులు లేవనెత్తారు. పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎంపీడీవో సమాధానమిచ్చారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై

ఎంపీడీవో రాణెమ్మ, ఎంపీపీ మునెప్పకు వినతిపత్రం అందిస్తున్న ఎంపీటీసీ సభ్యులు

విచారించి చర్యలు చేపడతామని తెలిపారు. సి.బెళగల్ చెరువు అభివృద్ధికి రూ.2.50 కోట్లు మంజూరు అయినట్లు టీబీపీ పోలకల్ సెక్షన్ ఏఈ సూర్యప్రకాష్ సభాముఖంగా తెలిపారు. పలువురు అధికారులు శాఖాపరంగా నివేదికలు చదివి వినిపించారు. సమావేశానికి గైర్హాజరైన సభ్యులపై అధికారులకు నివేదికలు పంపుతామని ఎంపీడీవో తెలిపారు

పండ్ల మొక్కలు మాయం.. మస్టర్లలో తేడాలు

మారందొడ్డి, సంగాల (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని మారందొడ్డి, సంగాల గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో అధికారులు అవకతవకలు గుర్తించారు. సామాజిక తనిఖీలో భాగంగా డీఆర్పీ ఓబులేశ్ నరేగా పనులను పరిశీలించారు. రైతులు దేవదానం, హనుమంతు పండ్ల తోటల్లో పండ్లతోటలు సాగు చేసినట్లు పనుల్లో చూపారు. క్షేత్ర పరిశీలనలో అక్కడ ఉల్లి పంట సాగు దర్శనం ఇచ్చింది. పనులకు రాకుండానే కొందరికి మస్టర్లు వేసి వేతనాలు చెల్లించనట్లు గుర్తించారు. వీటితోపాటు నీటికుంటల నిర్మాణాల కొలతల్లో ఉన్న తేడాల గురించి గ్రామసభలో నివేదికలు చదివి వినిపించారు. మారందొడ్డిలో సీసీ రోడ్ల నిర్మాణానికి 1.25 కోట్లు, సంగాలలో 41 పనులు కోసం రూ.32 లక్షలు వెచ్చించినట్లు నివేదికలు చదివారు. కార్యక్రమంలో ఏపీవో రామన్న ఈసీలు పృథ్వీరాజ్, రంగస్వామి, ఎస్ఆర్‌పి వెంకటేశ్‌నాయక్, టీఏలు, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

గ్రామసభలో నివేదిక చదివి వినిపిస్తున్న డీఆర్పీ ఓబులేశ్

ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి

పెద్దకడబూరులో మాట్లాడుతున్న అనురాధ

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ఓటరు నమోదుపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని మంత్రాలయం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి అనురాధ సూచించారు. స్థానిక చంద్రమ్మ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం తహసీల్దారు గీతా ప్రియదర్శిని ఆధ్వర్యంలో బీఎల్‌వోలకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.

నందవరం, న్యూస్‌టుడే: ఎన్నికల చట్టాల మార్గదర్శకాలపై బీఎల్‌వోలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య సూచించారు. నందవరం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల చట్టాలపై బీఎల్‌వోలతో వారు సమీక్షించారు. ఓటు హక్కు, ఓటర్ల జాబితా, ఎన్నికల ప్రవర్తనా

నందవరం : మాట్లాడుతున్న ఎంఆర్‌ఓ శ్రీనివాసులు

నియమావళి గురించి తెలుసుకోవాలన్నారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీటీ శశిశేఖర్‌రావు, ఈవోపీఆర్డీ సందీప్, ఏఎస్‌వో సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శక్తి టీం అవగాహన

మంత్రాలయం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిలకలదోణ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శక్తి టీం పోలీసు సిబ్బంది నాగన్న, నాగరాజులు ఈవ్‌టీజింగ్, అంతర్జాల మోసాలు, లోన్ యాప్‌ల పట్ల అవగాహన కల్గించారు. కార్యక్రమంలో మంత్రాలయం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున స్వామి, మహిళా కానిస్టేబుల్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న శక్తి టీం పోలీసులు

వైద్యశాల నిర్మాణ పనులు ప్రారంభించాలి

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయంలో వైద్యశాల నిర్మాణం పనులు ప్రారంభించాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ రమాదేవిని శుక్రవారం కలిసి సమస్యను వివరించారు. నియోజకవర్గం ఏర్పడి 20 ఏళ్లు పూర్తయినా వైద్యశాల నిర్మించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు ప్రాణేశ్, తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

మినీ కిట్ల పంపిణీ



కంది విత్తనాల కిట్లు అందుకున్న రైతులతో ఏవో మల్లేషుకుమార్

సి.బెళగల్, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండల పరిధిలో ఇంకా ఎవరైనా సాగుచేయని రైతులు ఉంటే ఉచిత మినీకిట్లు తీసుకోవాలని ఏవో మల్లేషుకుమార్ కోరారు. కందులు ఎల్‌ఆర్‌జి 52 రకం, జొన్నలు, మినుములు ఇస్తున్నటు తెలిపారు. కావాల్సిన రైతులు ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో ఇన్‌ఛార్జిలను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా ప్రధానమంత్రి పసల్ బీమా పథకానికి ఈ నెల 15 లోపు ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు.

కొరవమ్మ దేవతా విగ్రహ ఊరేగింపు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామంలో నూతనంగా తయారు చేసిన కొరవమ్మ దేవతా విగ్రహాన్ని డప్పుల, మేళతాళలతో గ్రామస్థులు ఊరేగించారు. వచ్చే శ్రావణ మాసంలో విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నట్లు గ్రామ పెద్దలు, సత్యనారాయణగౌడు, ఉప్పర నాగేశ్, దేవేంద్ర, నాగరాజు, మల్లయ్య, వెంకటేశ్ తెలిపారు.

దేవతా విగ్రహాన్ని ఊరేగిస్తున్న గ్రామస్థులు

ధార్మిక పర్యటనలో శ్రీమఠం పీఠాధిపతి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ధార్మిక పర్యటన నిమిత్తం కర్ణాటక రాష్ట్రానికి వెళ్లిన మంత్రాలయం పీఠాధిపతికి కన్నడ భక్తులు ఘనస్వాగతం పలికారు. గురువారం రాత్రి మంత్రాలయం శ్రీమఠం నుంచి కర్ణాటక రాష్ట్రం హుబ్లీకి చేరుకున్న పీఠాధిపతిని కన్నడ భక్తులు ప్రత్యేక వాహనంపై కూర్చోబెట్టి పుర వీధులలో, భజన కీర్తనలు, కోళాటాలతో ఊరేగించారు. హుబ్లీలోని రాఘవేంద్ర స్వామి మఠంలో సుదర్శన హోమం చేసి కన్నడ భక్తులకు ముద్రాధారణ చేశారు. అనంతరం ధార్వాడ ఎస్ఎస్ ఆర్ఎస్ మఠానికి చేరుకున్న పీఠాధిపతికి అక్కడ భక్తులు స్వాగతం పలికారు. తర్వాత భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చి ఫల మంత్ర అక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

కర్ణాటకలో పీఠాధిపతిని ఊరేగిస్తున్న కన్నడ భక్తులు

వేర్వేరు చోట్ల ఇద్దరు ఆత్మహత్యాయత్నం

కోసిగి : మండలంలో వేర్వేరు చోట్ల ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యాయత్నం చేశారు. పురుగుల మందు తాగి ఒకరు, ఉరివేసుకుని మరొకరు శుక్రవారం ఆత్మహత్యకు యత్నించారు. పెద్ద హరివానానికి చెందిన బలరప్ప అనే యువకుడికి మండలంలోని మూగలదొడ్డికి చెందిన ఈరేశమ్మతో నాలుగు నెలల క్రితం వివాహం జరిగింది. మొహర్రానికి భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో బలరప్ప అక్కడకు వెళ్లి అత్త, మామ, భార్యతో గొడవపడి పొలంలో పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి కోసిగి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు. కోసిగి గ్రామానికి చెందిన రామకృష్ణ అనే యువకుడు కుటుంబ సమస్యలతో ఇంట్లో ఉరివేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తల్లీ కుమారుడి అదృశ్యం

కోసిగి, న్యూస్‌టుడే: రెండేళ్ల కుమారుడితో సహా తల్లి అదృశ్యమైన ఘటనపై కేసు నమోదైంది. కోసిగి సీఐ మంజునాథ్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని జంపాపురానికి చెందిన పురుషోత్తంరెడ్డి భార్య ఉమాదేవి ఈ నెల 9న తన రెండేళ్ల కుమారుడితో సహా అదృశ్యమైంది. బుధవారం ఉదయం 11 గంటలకు జంపాపురం నుంచి వచ్చి కోసిగి రైల్వే స్టేషన్లో చెన్నై వెళ్లే రైలు ఎక్కినట్లు స్థానికులు గుర్తించి మహిళ కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. అదృశ్యం అయిన మహిళ మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళ ఆచూకి తెలిసిన వారు కోసిగి సీఐ 9121101154, ఎస్ఐ 9121101155 నంబర్లకు సమాచారం అందజేయాలని తెలిపారు.

సంక్షిప్త సమాచారం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలో గ్రామగ్రామాన కమిటీలు నియమించి వైకాపాను బలోపేతం చేస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి అన్నారు. గోనెగండ్లలోని వైకాపా కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో రాముడు పంచాయతీ సిబ్బందికి సూచించారు. గోరంట్ల, అనుగొండ, ఎర్రదొడ్డి గ్రామాల్లో కలియతిరిగారు. పలు చోట్ల అపరిశుభ్రత ఉండటంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. గోరంట్ల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఎరువుల డీలర్లతో ఎంఏవో రవిప్రకాశ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎరువుల కొనుగోలు, వాడకంపై అవగాహన కల్పించాలని డీలర్లకు సూచించారు.

కోసిగి, న్యూస్‌టుడే: మండలంలోని అగసనూరు గ్రామానికి చెందిన నర్సప్పపై పోలీసులు రెండోసారి బైండోవర్ కేసును నమోదు చేశారు. నిబంధనలు ఉల్లఘించినందుకు శుక్రవారం అతడికి కోసిగి తహసీల్దార్ రూ. 30 వేలు జరిమానా తవిధించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వెంకటగిరి ఉన్నత పాఠశాలలో మందుబాబులు వీరంగం సృష్టించారు. మధు, శేఖర్ అనే వ్యక్తులు మద్యం తాగి శుక్రవారం పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయులతో వాగ్వాదానికి దిగారు. అనుమతి లేకుండా తరగతిలోకి ప్రవేశించకూడదని చెప్పటంతో గొడవకు దిగినట్లు ఉపాధ్యాయుడు తెలిపారు. ఘటనపై పాఠశాల సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నందినిని ఓపెన్ టెన్త్ పరీక్ష రాయిస్తాం

ఎంఈవోకు ధ్రువపత్రం అందిస్తున్న నందిని

స్పందనకు స్పందన

మంత్రాలయం, న్యూస్‌టుడే: పేదరికంతో చదువుకు దూరమైన నందినిని ఓపెన్ టెన్త్ పరీక్ష రాయిస్తామని ఎంఈవో రాగన్న తెలిపారు. 'సారూ చదువుకోవాలనుంది' అనే శీర్షికతో ఈనాడులో బుధవారం ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా స్పందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎంఈవో రాగన్న మండల పరిధిలోని నందిని ఇంటికి చేరుకుని విచారించారు. బాలిక నుంచి ఓపెన్ టెన్త్ అంగీకార ధ్రువపత్రాన్ని తీసుకున్నారు. ఈనాడు కథనానికి స్పందించి చదువుకోవడానికి అవకాశం కల్పించిన అధికారులకు నందిని, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుద్ధ్య లోపం.. జనాలకు శాపం

గూడూరు, న్యూస్‌టుడే: పట్టణంలో దోమల ఉద్ధృతి పెరిగిపోయి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. నియంత్రణకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మొక్కుబడిగా కార్యక్రమాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలొస్తున్నాయి.

బీసీ కాలనీలో తొలగని వ్యర్థాలు

విజృంభిస్తున్న జ్వరాలు

నగర పంచాయతీలోని 20 వార్డుల్లో 26 వేల మంది వరకు జనాభా నివసిస్తున్నారు. గృహాల నుంచి వచ్చే మురుగు, వ్యర్థాలు, చెత్త నిర్వహణను మున్సిపాలిటీ సక్రమంగా చేపట్టలేకపోతోందని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రజలు సైతం అవగాహన రాహిత్యంతో వ్యర్థాలను కాలువలు, ఖాళీ స్థలాల్లో పారబోస్తున్నారు. కార్మికుల కొరతతో రెండు మూడు రోజులకోసారి కాలువలు శుభ్రం చేస్తుండటంతో పారిశుద్ధ్యం లోపిస్తోంది. శివారు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మరి తీసికట్టుగా మారింది. కొద్ది రోజుల క్రితం కొత్తగేరిలో ఒకరు డెంగీ బారిన పడిటమే ఇందుకు నిదర్శనం.

మురుగు కాలువలే ఆవాసాలు

పట్టణంలో కాలువలన్నీ దోమలకు నిలయాలుగా మారాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు చెత్తా చెదారం కుళ్లి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలకు అనువుగా మారింది. తూర్పు బీసీ కాలనీ మొదలు ఎస్సీ కాలనీ, పడమర బీసీ కాలనీల్లో వరద కాలువ విస్తరించి ఉంది. ఈ కాలువలోకి అయా కాలనీల మురుగునీరు కలుస్తుంది. పందులు సంచారంతో కాలువలో గుంతలు ఏర్పడి.. నీళ్లు నిలిచి దోమలకు నిలయమవుతున్నాయి. ఈ కాలనీల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా అరుబయట ఉండలేని పరిస్థితి.

దోమల నివారణకు చర్యలు చేపడతాం

– రమేష్‌బాబు, కమిషనర్

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. కాలనీల్లో ఫాగింగ్ చేయిస్తున్నాం. నిలువ నీటిలో ఆయిల్ బాల్స్ వేయిస్తున్నాం. పారిశుద్ధ్య పనులపై దృష్టి సారిస్తున్నాం. సమస్యలు ఉంటే వార్డు సచివాలయంలో ఫిర్యాదు చేయాలి. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలూ సహకరించాలి.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

పారిశ్రామిక రంగంపై పట్టు అవసరం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: నేటి యువత చదువుతోపాటు పారిశ్రామిక రంగంపై పట్టు సాధించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో 'మై సిటీ - మై రోల్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళ్తోందని చెప్పారు. అనంతపురంలో ఏర్పాటుచేసిన స్పేస్ కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.

వాము క్వింటా గరిష్ఠ ధర రూ.17,569

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం వివిధ పంట ఉత్పత్తులు వచ్చాయి. వేరుశనగకాయలు క్వింటా గరిష్ఠ ధర రూ.7,009, వాము రూ.17,569, వాము పొట్టు రూ.2,806, మొక్కజొన్న రూ.2,225, కందులు రూ.6,357, కందులు వడకలు రూ.2,919, శనగలు రూ.5,891, కొర్రలు రూ.3,409, మినుములు రూ.6,589కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ : ? అశోక్‌నగర్, సీతారాంనగర్‌లలో కాలువలు శుభ్రం చేయాలి. వ్యర్థాలు పేరుకుపోయాయి. చర్యలు చేపట్టాలి. **- నీరజ్**

? జోహరాపురంలో దోమల బెడద అధికంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. **- వినయ్**

సమాధానం: ఆయా ప్రాంతాల్లోని సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. **- నగరపాలక అధికారులు**

తెలుగు భాషను పరిరక్షించుకుందాం

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్ కల్కూర

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: తెలుగు భాషను పరిరక్షించుకునేందుకు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలుగు భాష పరిరక్షణ సదస్సు రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ కల్కూర అన్నారు. ఆయన శుక్రవారం కర్నూలులో మాట్లాడుతూ ఈనెల 12, 13 తేదీల్లో కర్నూలులో రాష్ట్రస్థాయి తెలుగుభాష పరిరక్షణ సదస్సును నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. పరిరక్షణ సమితి సమన్వయకర్త పత్తి ఓబులయ్య మాట్లాడుతూ తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. సదస్సు కార్యదర్శి డా.పార్వతి ప్రసంగించారు. 12వ తేదీన కొండారెడ్డి బురుజు వద్ద తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడినుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుంటామని సదస్సు ఉపాధ్యక్షుడు జేఎస్ఆర్‌కే శర్మ తెలిపారు.

శాకంబరిగా కన్యకాపరమేశ్వరి

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా కర్నూలు పాతబస్తీలోని చిన్నఅమ్మవారిశాలలో వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి శుక్రవారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ కార్యదర్శి నందకిశోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

ప్రజా వ్యాయామశాలలే

● పలు ప్రాంతాల్లో అధ్వానంగా పరికరాలు ● పట్టించుకోని నగరపాలక అధికారులు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రస్తుత యాంత్రీకరణ జీవనంలో ఆరోగ్యం బాగుండాలంటే వ్యాయామం ఎంతో అవసరం. ప్రైవేటు వ్యాయామశాలలకు వెళ్లాలంటే పేద, మధ్యతరగతి ప్రజలకు భారమే. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్ల కిందట నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజా వ్యాయామశాలలను నగరపాలక సంస్థ ఏర్పాటు చేసింది. రూ.కోట్లు వెచ్చించి నగరంలోని పలు ఉద్యానవనాలు, ఖాళీ స్థలాల్లో వీటిని అమర్చారు. ప్రస్తుతం వీటి నిర్వహణను గాలికొదిలేశారు. నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో పరికరాలు మరమ్మతులకు గురయ్యాయి.

సీతారాంనగర్‌కు వెళ్లే మార్గంలో దెబ్బతిన్న వ్యాయామ పరికరాలు

రూ.2 కోట్ల వరకు వెచ్చించి..

నగరంలోని పలు ఉద్యానవనాల్లో ఏళ్ల కిందట వ్యాయామ పరికరాలు అమర్చారు. ఆట మైదానాల్లో సైతం వీటిని ఏర్పాటుచేశారు. రెండేళ్ల కిందట సైతం వ్యాయామ పరికరాలను పార్కుల అభివృద్ధిలో భాగంగా సిద్ధం చేశారు. సుమారు 35 ఉద్యానవనాల్లో వీటిని ఏర్పాటు చేసినట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఇందుకుగాను సుమారు రూ.2 కోట్ల వరకు నిధులు వెచ్చించారు. చాలాచోట్ల ఈ పరికరాలు మరమ్మతులకు గురవడం గమనార్హం. సీతారాంనగర్, బీక్యాంపు తదితర ప్రాంతాల్లో ఇవి దెబ్బతిన్నా బాగు చేయించలేదు. పరికరాలు అందుబాటులో లేకపోవడంతో నగరవాసులు వ్యాయామం చేయలేకపోతున్నారు. నాసిరకం పరికరాలు ఏర్పాటు చేయడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అభివృద్ధి అంతంతమాత్రమే..

కర్నూలు నగరంలో 52 వార్డులు ఉండగా 6.5 లక్షలకు పైగా జనాభా ఉంది. నగరపాలకసంస్థ పరిధిలో 150కుపైగా ఉద్యానవనాల స్థలాలు ఉన్నాయి. ఇందులో కేవలం 50 వరకు మాత్రమే అభివృద్ధి చేశారు. వీటిల్లోనూ నిర్వహణ అధ్వానంగా ఉంది. మిగిలిన వాటిని అభివృద్ధి చేసే విషయమై నగరపాలక అధికారులు దృష్టి సారించడం లేదు. ఉద్యానవనాల్లో అమర్చిన వ్యాయామ పరికరాలు, ఆట వస్తువులు దెబ్బతిన్నాయి. చాలా ప్రాంతాల్లో వాటి మరమ్మతులు మరిచారు. కొన్ని ఉద్యానవనాల్లో కంపచెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగినా పట్టించుకోవడం లేదు. నిర్వహణ లోపంతో అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. ఉన్న అరకొర పార్కులు సైతం కళావిహీనంగా మారడంతో నగరవాసులకు ఆహ్లాదం కరవైంది.

ర్యాలీలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి, శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ వెంకటహరినాథ్ తదితరులు

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : మధ్యవర్తిత్వంతో త్వరితగతిన కేసులు పరిష్కరించుకోవచ్చని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి అన్నారు. నగరంలోని న్యాయసేవాసదన్ వద్ద వన్ కె ర్యాలీని ఆయనతోపాటు శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ వెంకటహరినాథ్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరి శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కొండారెడ్డి బురుజు వరకు సాగింది. న్యాయవాదులు నాగశేషయ్య, యు.వి.లక్ష్మి, ఎస్సీ, ఎస్టీ కోర్టు పీపీ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : నగరంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి మాట్లాడుతూ మధ్యవర్తిత్వంలో న్యాయవాదుల సహకారం ఉంటే ఎక్కువ కేసులు పరిష్కరించవచ్చన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్ చౌదరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు రవిగువేరా, న్యాయవాదులు పాల్గొన్నారు.

మేకులు తేలి.. ముప్పుగా మారి

కర్నూలు ఎ.క్యాంపు ప్రాంతంలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకుగాను నాలుగు ప్రాంతాల్లో ఫైబర్‌తో కూడిన స్పీడ్ బ్రేకర్లను ఆరు నెలల కిందట ఏర్పాటుచేశారు. కొద్ది కాలానికే అవి దెబ్బతిన్నాయి. మేకులు తేలి ప్రమాదకరంగా మారాయి. పలువురు వాహనదారులు దీని మీదుగా వెళుతూ అదుపు తప్పి పడిపోతున్నారు. వాహనాలు సైతం దెబ్బతింటున్నాయి. వెంటనే వీటిని తొలగించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, కర్నూలు వీక్యాంపు

మురుగు ప్రవాహం.. తప్పని ఆటంకం

కలెక్టరేట్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద పోస్టల్ పార్సిల్ హబ్‌కు ఎదురుగా పైపులైను లీకై మురుగు నీరంతా రహదారిపై ప్రవహిస్తోంది. ఫలితంగా వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు అందులో దిగడంతో నీరంతా చిమ్ముతోంది. వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, కర్నూలు బీక్యాంపు

యువతకు ఉపాధి చూపడంలో విఫలం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి చూపడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న విమర్శించారు. స్థానిక కేకేభవన్‌లో శుక్రవారం నిర్వహించిన డీవైఎఫ్ఐ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో నిరుద్యోగం ఎక్కువగా ఉందని.. యువతకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, నగేష్ మాట్లాడారు. అంజి, షాహిన్, రఘువరన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

'సంఘం నిధులు పక్కదారి పట్టించారు'

మాట్లాడుతున్న ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వాహన డ్రైవర్ల జిల్లా సంఘంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని.. జిల్లా అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు పదవీ కాలం ముగిసి పది నెలలవుతున్నా నిబంధనలకు విరుద్ధంగా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. ఆయన శుక్రవారం సంఘం నేతలతో సమావేశమయ్యారు. గత రెండేళ్లుగా ఆడిట్ చేయించడం లేదని.. జిల్లా సంఘ భవనానికి వచ్చే ఆదాయంలో సుమారు రూ.60 లక్షలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఆయనపై పలు ఆరోపణలు వచ్చాయని.. సంఘ సభ్యత్వ రుసుమును ఖాతాలో జమ చేయడం లేదన్నారు. సంఘ భవన సముదాయంలో 14 దుకాణాలుండగా అందులో ఒక దుకాణం కోర్టు కేసులో ఉందని.. మిగిలిన 13 దుకాణాలు అద్దెకు ఇచ్చారని చెప్పారు. ఈ నిధులు సైతం పక్కదారి పట్టాయని ఆరోపించారు. నాగేశ్వరరావును అధ్యక్ష స్థానం నుంచి తొలగించి.. ఐదుగురు సభ్యులతో తాత్కాలిక కమిటీని నియమించామన్నారు. త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సంఘంలో జరిగిన అక్రమాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

సంక్షిప్త సమాచారం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ 14న చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు కోరారు. 37వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ, 33వ వార్డులో సీపీఎం నాయకులు శుక్రవారం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో టి.రాముడు, అలివేలమ్మ, కె.ప్రభాకర్, కె.సుధాకరప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జీవో నంబరు 20ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐసీసీ సభ్యుడు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి జె.లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. నంద్యాల చెక్ పోస్టు సమీపంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు జీవో శాపంగా మారిందని, దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు రజాక్‌వలి, పఠాన్ హబీబ్, వెంకట్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేమడూరు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: రేమడూరు గ్రామం నుంచి నాగలాపురం గ్రామానికి వెళ్లే పొలాల రస్తాను మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు.

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : కర్నూలు, ఓర్వకల్లు మండలాల పరిధిలోని కళాశాలల్లో చదువుతూ తల్లికి వందనం రాని విద్యార్థులకు సంబంధించి పోస్టల్ అకౌంట్లకు ఎన్‌పీసీఐ లింక్ చేయించేలా పర్యవేక్షణ చేయాలని ఆయా మండలాల పరిధిలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, వార్డెన్లను సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాధిక శుక్రవారం ఆదేశించారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక కార్యాలయంలో కరపత్రాలను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప విడుదల చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయొద్దని.. ట్రూఅప్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ పాతనగరంలోని కవాడివీధి, చాకలిగేరి తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు సీపీఎం పాతనగరం కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: కర్నూలు విద్యుత్తు భవన్ ముందు 14వ తేదీన నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం నేత షరీఫ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాత నగరంలో శుక్రవారం ప్రచారం చేశారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: ట్రూఅప్ ఛార్జీల పేరుతో వేస్తున్న భారాలను విరమించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి నాగన్న అన్నారు. మండలంలోని లొద్దిపల్లెలో శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని కోరారు.

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

కరపత్రాలు అందజేస్తున్న తెదేపా నాయకులు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెదేపా మండల కన్వీనర్ గోవిందరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఓర్వకల్లులో శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిందని చెప్పారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారిణుల ప్రతిభ

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే: నంద్యాలలో ఇటీవల జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో రిడ్జి పాఠశాల విద్యార్థినులు లక్ష్మీ కోటేశ్వరి, ఆద్యలు అండర్-11 విభాగంలో రన్నర్స్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. వీరిని ఆ పాఠశాల సీఈవో గోపీనాథ్, డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్‌కమల్ అభినందించారు.

సమస్యలపై పోరాటం చేద్దాం

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేయాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష అన్నారు. బిర్లా కాంపౌండ్‌లోని కార్యాలయంలో శుక్రవారం సామాజిక మాధ్యమాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుంచి జిల్లా వెనుకబాటుకు గురవుతూనే ఉందని చెప్పారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం, పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి కల్పించాలనే ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ త్వరలో ఉద్యమం చేపడతామన్నారు.

సహకార సంఘాల త్రిసభ్య కమిటీలకు ప్రతిపాదనలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు, ఆదోని మండలాల్లో 5 ప్రాథమిక సహకార సంఘాల త్రిసభ్య కమిటీల నియామకానికి సంబంధించి ప్రతిపాదనలు వచ్చాయని జిల్లా సహకార అధికారి వెంకటకృష్ణ శుక్రవారం తెలిపారు. ఛైర్మన్లు, సభ్యులకు సంబంధించి సహకార సంఘాల్లో సభ్యత్వం ఉందా.. వారు సాగుదారులేనా తదితర అంశాలను పరిశీలించి పంపుతామని చెప్పారు.

అవకాశాలను వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా ఉపాధి కల్పనాధికారిణి పి.దీప్తి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువత కాలాన్ని వృథా చేసుకోకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి పి.దీప్తి అన్నారు. కర్నూలు సి.క్యాంపులోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. మొత్తం 51 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 15 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి తెలిపారు.

ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష అవసరం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను సందర్శించి ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని సమీక్షించి నివేదికలు అందజేయాలని డీఎంహెచ్‌వో డా.శాంతికళ ఆదేశించారు. నగరంలోని తన కార్యాలయంలో ఆమె శుక్రవారం ప్రోగ్రామ్ అధికారులతో సమీక్షించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వివిధ యాప్‌లలో నమోదైన వివరాలను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు.

ఏఐఎస్ఎఫ్ నాయకులపై కేసుల నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టిన ఏఐఎస్ఎఫ్ నాయకులపై కర్నూలు మూడో పట్టణ పోలీసులు శుక్రవారం కేసులు నమోదు చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు.. విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం కలెక్టరేట్ లోనికి వెళ్లే యత్నం చేశారు. పోలీసులు అడ్డుకుని ముందస్తు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. షేక్ షబ్బీర్ బాషా, దాసరి సోమన్న, శరత్, రంగస్వామి తదితరులపై కేసులు నమోదు చేశారు.

రైల్వే స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది

గంజాయి అడ్డుకట్టకు చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో కర్నూలు రైల్వే పోలీసులు, ఈగల్, ఆర్పీఎఫ్, కర్నూలు రెండో పట్టణ పోలీసులు ఉమ్మడిగా శుక్రవారం రైళ్లలో తనిఖీలు చేపట్టారు. అహ్మదాబాద్ నుంచి గుంటూరుకు వెళ్లే రైలులో తనిఖీలు చేశారు. పోలీసు జాగిలంతోనూ అనుమానితుల బ్యాగులను పరిశీలించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే ఈగల్ టోల్‌ఫ్రీ నంబరు 1972, 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రయాణికులకు సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు సుజన్‌కుమార్, సతీష్‌కుమార్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యాభివృద్ధికి కృషి

బాధ్యతలు చేపడుతున్న ప్రిన్సిపల్ లాలెప్ప

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: జిల్లా ఇంటర్ బోర్డు రీజనల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ (ఆర్ఐవో)గా కేవీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లాలెప్పను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన డీవీఈవో సురేష్‌బాబు ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇంటర్ విద్య బలోపేతానికి చర్యలు తీసుకోవడంతోపాటు విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ యూనియన్, ఏఐటీయూసీ అనుబంధ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నగరపాలక పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి మద్దిలేటి, నగర అధ్యక్షుడు బి.వెంకటేష్, నాయకులు రామాంజనేయులు, నల్లన్న, మాణిక్యం పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు చేపట్టిన కమిషనర్ పి.విశ్వనాథ

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కర్నూలు నగరపాలక కమిషనర్‌గా పి.విశ్వనాథ శుక్రవారం నగరపాలక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగరపాలక అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు.

13న ఈత ఎంపిక పోటీలు

కర్నూలు క్రీడలు(బి.క్యాంపు), న్యూస్‌టుడే: నగరంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఈత కొలనులో 13వ తేదీ ఉదయం జిల్లాస్థాయి ఈత ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు జిల్లా అక్వాటిక్ అసోసియేషన్ కార్యదర్శి జి.రామకృష్ణయాదవ్ శుక్రవారం తెలిపారు. ప్రతిభ చూపిన వారు ఈనెల 19 నుంచి 20వ తేదీ వరకు విశాఖలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. మరిన్ని వివరాలకు 92927 57888 నంబరును సంప్రదించాలని కోరారు.

In the Court of the Sr. Civil Judge: Kurnool
O.S. 55/16
Md. Shareef - Plaintiff
Vs
P.Basheer Ahamed Died
his LRs D3 to D9 - Defendant
Suit Summons to D5 to D8
D5) P.Farooq Basha S/o P.Basheer Ahamed
D6) P.Moqthiar Ahamad S/o P.Basheer Ahamed
D7) S.Fareeda Fathima D/o P.Basheer Ahamed
D8) Nimunnissa D/o P.Basheer Ahamed
all are R/o H.No. 30/6, Peta, Kurnool.
పైనెంబరు దావాలో వాది, దావా షెడ్యూలు ఆస్తిని మిగిలిన మొత్తం రూ.50,000/-లు తీసుకొని వాది పేర రిజిష్టరు చేసి ఇవ్వమని, వారు రిజిష్టరు చేసి ఇవ్వని యెడల కోర్టువారు రిజిష్టరు చేసి ఇవ్వమని (2) అట్లు రిజిష్టరు చేసి ఇవ్వని యెడల సదరు మొత్తంను 18% P.A. ప్రకారం వడ్డీతో ఇప్పించమని మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినది. ఇందులో D5 నుండి D8 ప్రతివాదులు అయిన మీకు ఆక్షేపణ ఉన్న 28-7-2025వ తేదీ పగలు 10.30 గం॥లకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.
షెడ్యూలు : కర్నూలు జిల్లా, కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, మెట్ట వీధి, ఇంటి నెం.: 30/59, క్రొత్త నెం : 30/66. **చెక్కుబంది :- తూ॥ :** పి.యాసీన్ ఇల్లు, **ప॥ :** అబ్దుల్ కరీం ఇల్లు, **ఉ॥ :** కాశింమియ్య ఇల్లు, **ద॥ :** సందు రస్తా. **తూ-ప :** 9.02 అ॥, **ఉ-ద :** 37.06 అ॥, **తూ-ప :** 9.06 అ॥, **ఉ-ద :** 7 అ॥, R.C.C ఇల్లు.
కోర్టువారి ఉత్తర్వు మేరకు
S.చాంద్‌బాషా
Advocate for Plaintiff
Kurnool. Cell: 94401 67696.

కుటుంబ నియంత్రణపై అవగాహన ముఖ్యం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ శాంతికళ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ పద్ధతులపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డి.భాస్కర్, డీఐవో డాక్టర్ నాగప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం.. అంతరం అవసరమని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోడపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.పి.శాంతికళ, జిల్లా కుష్ఠు, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా.ఎల్ భాస్కర్, సంచార వైద్యం నోడల్ అధికారి డా.ఎం.రఘు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభించిన డీఎంహెచ్‌వో డా.శాంతికళ

ఆహారం వంటపట్టక..

☛ లోపించిన పరిశుభ్రత ☛ దృష్టి సారించని అధికారులు

కర్నూలు బీక్యాంపు బాలుర ఉన్నత పాఠశాలలోని వంట గది అస్తవ్యస్తంగా ఉంది. గది ఆవరణ మురుగుతో నిండిపోయి భరింపరాని దుర్వాసన వస్తోంది. పందికొక్కులు పెద్దఎత్తున మట్టిని తవ్వేశాయి. ఈ మట్టిని తొలగించకుండానే వంట ఏజెన్సీ నిర్వాహకులు అపరిశుభ్రత మధ్యే వంట చేస్తుండటం గమనార్హం. ఫలితంగా ఆహార పదార్థాలు కలుషితమయ్యే ప్రమాదముందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు దృష్టి సారించడం లేదు.
– న్యూస్‌టుడే, కర్నూలు విద్య

వంట గదిలో అడుగడుగునా అపరిశుభ్రతే

ఫిర్యాదు చేసినా.. భోజనం రుచికరంగా చేయడం లేదంటూ పది రోజుల కిందట పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు.. మండల, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ పాఠశాలకు కేటాయించిన వంట ఏజెన్సీకి సమీపంలో ఉన్న బాలికోన్నత, ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం వడ్డించేందుకు అనుమతులు ఇచ్చారు. రెండు కళాశాలలు, రెండు పాఠశాలల్లో సుమారు 2 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో సుమారు 1,500 మందికి ప్రతిరోజూ మధ్యాహ్నం భోజనం వండి పెట్టాల్సి ఉంది.

తనిఖీలు మరిచారు.. రుచికరమైన భోజనం పెట్టకున్నా ఫర్వాలేదని.. కనీసం వంట గదినైనా శుభ్రంగా పెట్టుకోవాలని తల్లిదండ్రులు విన్నవిస్తున్నారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం వడ్డించాల్సి ఉంది. పరిశుభ్రమైన ప్రదేశంలో వండాల్సి ఉంది. అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో చాలా మంది మధ్యాహ్న భోజనం తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదన్న విమర్శలున్నాయి. నాలుగు పాఠశాలలకు కలిపి ఒకే వంట ఏజెన్సీ ఉండడంతో నాణ్యమైన భోజనం అందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై డీఈవో శామ్యూల్‌పాల్ మాట్లాడుతూ పాఠశాలను సందర్శించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

వివిధ పోస్టులకు ఇంటర్వ్యూలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశుగృహాలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులకు డీఆర్వో వెంకటనారాయణమ్మ అధ్యక్షతన జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖాముఖి నిర్వహించారు. ఒక సోషల్ వర్కర్ కమ్ ఇ.సి.ఇ. పోస్టుకు ముగ్గురు అభ్యర్థులు అర్హులు కాగా ఇద్దరు హాజరయ్యారు. జువైనల్ జస్టిస్ బోర్డులో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు 16 మంది హాజరయ్యారు. వివిధ పోస్టులకు సంబంధించి అభ్యర్థులు హాజరయ్యారు.

అమృతవల్లికి జ్యేష్ఠాభిషేకం

అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో అమృత వల్లి అమ్మవారికి జ్యేష్ఠాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామికి నిత్య పూజలు చేసి దిగువ అహోబిలంలోని ఆళ్వార్ కోనేరు లోని తీర్థాన్ని తొమ్మిది కలశాల్లో తీసుకొని ఊరేగింపుగా అర్చకులు అమ్మవారి సన్నిధికి తీసుకొచ్చారు. అమృతవల్లి అమ్మవారిని నవ కలశాలతో పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బంగారు కవచాలను సమర్పించి విశేష అలంకరణ చేశారు. ఎగువ అహోబిలంలో చెంచులక్ష్మి అమ్మవారికి జ్యేష్ఠాభిషేకం జరిపారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

నంద్యాల పట్టణం నుంచి గడి వేములకు వెళ్లే మార్గంలో పులిమద్ది గ్రామ సమీపంలో ఉన్న పాత వంతెన ప్రమాదకరంగా ఉంది. గోడలు దెబ్బతినడంతో పాటు వంతెన కుంగిపోయింది. ఈ మార్గంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఇది ఎప్పుడు కూలిపోతుందోనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

హంద్రీకి విద్యుత్తు గండం

- రూ.1,866 కోట్ల బిల్లుల బకాయి
- వైకాపా పాపం ఎత్తిపోతలకు కష్టం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : కృష్ణమ్మ పరుగులు పెడుతోంది.. శ్రీశైల జలాశయంలో నీటి మట్టం పెరుగుతుండటంతో హంద్రీనీవా ప్రధాన కాల్వకు ఈనెల 15 నుంచి నీటిని ఎత్తిపోయాలని అధికారులు నిర్ణయించారు. 'కూటమి' ప్రభుత్వం ప్రత్యేక చొరవతో కాల్వ విస్తరణ పనులు పూర్తయ్యాయి.. ప్రధాన కాల్వలో 3,850 క్యూసెక్కులు వెళ్లేలా సిద్ధం చేశారు. నీటిని ఎత్తిపోయడానికి విద్యుత్తు బిల్లుల బకాయి భారంలా మారింది.. రూ.1,866 కోట్ల విద్యుత్తు బిల్లులు పెండింగ్‌లో ఉంది. ఐదేళ్ల అధికారంలో ఉన్న వైకాపా చిల్లిగవ్వ చెల్లించలేదు.

- ఎత్తిపోసే నీరు : 40 టీఎంసీలు
- ప్రధాన కాల్వపై ఎత్తిపోతలు : 12
- ఎన్ని రోజులు : 210-220 రోజులు
- మొత్తం ఆయకట్టు : 6.02 లక్షల ఎకరాలు
- ఉమ్మడి కర్నూలు : 80 వేల ఎకరాలు

40 టీఎంసీలు తరలించాలి

రాయలసీమకు కృష్ణా జలాలు తరలించేందుకు హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ప్రాజెక్టు పరిధిలోని మల్యాల కీలకమైంది. ఇక్కడి నుంచి శ్రీశైలం వెనుక జలాలు 40 టీఎంసీలు ఎత్తిపోస్తారు. కర్నూలు జిల్లాలో ఏడు ఎత్తిపోతల పథకాల ద్వారా 136 కి.మీ. ప్రవహించి అనంతపురం జిల్లా జీడిపల్లి జలాశయానికి చేరుకుంటాయి. 554 కి.మీ. మేర వరద జలాలు ప్రవహించి చిత్తూరు జిల్లా అడివిపల్లి జలాశయానికి చేరుకుంటాయి. 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన కాల్వ విస్తరణ పనులు చేపట్టింది.. లక్ష్యం నిర్దేశించుకొని చేపట్టిన పనులు చివరిదశకొచ్చాయి.

రూ.300 కోట్లు చెల్లించేందుకు అనుమతి

హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలోని మల్యాల నుంచి ఒక టీఎంసీ నీటిని ఎత్తి పోసేందుకు రూ.19-20 కోట్ల వరకు ఖర్చవుతుంది. ఏడాదికి దాదాపు రూ.670 కోట్ల నుంచి రూ.700 కోట్ల వరకు విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించాలంటూ విద్యుత్తు శాఖ నోటీసులు జారీ చేసింది. రూ.300 కోట్లు చెల్లించేందుకు 'కూటమి' ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినట్లు ఇంజినీర్లు చెబుతున్నారు.

అల్లుకున్న అవినీతి బంధం

- రూ.కోట్లు మింగిన వైకాపా నేతలు
- విద్యుత్తు సౌకర్యం పేరిట దోపిడీ

ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తామని గత వైకాపా ప్రభుత్వం ఆర్భాటం చేసింది. జగనన్న కాలనీలు అంటూ దోపిడీకి పాల్పడింది. భూ సేకరణ మొదలు తరలింపు వరకు ఆ పార్టీ నేతలకు ఆదాయ వనరుగా మార్చారు. ఉమ్మడి జిల్లాలో 1,91,781 మందికి పట్టాలిచ్చారు.. 1,008 కాలనీల్లో 1,321,707 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు మొదట ప్రకటించారు. నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకురావడం లేదని కర్నూలు జిల్లాలో 303, నంద్యాలలో 205 కాలనీలకు పరిమితం చేశారు. ఒక్క ఇల్లు పూర్తికావున్న కాలనీల్లో విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు, తీగలు బిగించి ప్రజాధనం వృథా చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో 'పెద్ద' నాయకుడి బంధువుకు లబ్ధి కల్పించేందుకు ఇలా చేసినట్లు తెలిసింది. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, బండిఆత్మకూరు

బండిఆత్మకూరులోని కాలనీలో ఒక్క ఇల్లు నిర్మించలేదు. విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు, తీగలు, ఇతర సామగ్రి బిగించారు. ఇందుకు రెండేళ్ల కిందట రూ.12 లక్షలు వెచ్చించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ముళ్లపొదలు పెరగడంతో చిట్టడవిలా మారింది.

ఒక కాలనీకి రూ.10 లక్షలు

- జగనన్న కాలనీలకు విద్యుత్తు పరికరాలు సరఫరా చేసే బాధ్యతను వైకాపా ప్రభుత్వంలో కీలకంగా ఉన్న 'పెద్ద' నాయకుడి బంధువుకు అప్పగించారు. తక్కువ మొత్తానికి టెండరు వేసి తర్వాత అంచనాలు పెంచి అనుకున్న మొత్తాన్ని రాబట్టుకుంటాడనే పేరున్న ఆయనకే బాధ్యతలు అప్పగించారు. కర్నూలులో 3,450, నంద్యాలలో 3,550 ఇళ్లు పూర్తి అయ్యాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 706 కాలనీల్లో విద్యుదీకరణ కోసం రూ.450 కోట్ల వరకు ఖర్చు చేశారు.
- ఒక జగనన్న కాలనీలో 100 కె.వి. విద్యుత్తు నియంత్రికలు అవసరం అవుతాయని అంచనా వేశారు. ఒక్కోదానికి రూ.4 లక్షలు వెచ్చించారు. కాలనీలో ఏర్పాటు చేసే తీగలకు ప్రతి కి.మీ.కు రూ.84 వేలు, ఒక్కో స్తంభానికి రూ.4 వేలు.. ఇలా ప్రతి కి.మీ.కు అవుతుందని లెక్కలు వేశారు. కూలీల సొమ్ము అదనం. అన్నీ కలిపి విద్యుదీకరణకు ప్రతి కి.మీ.కు రూ.2.5 లక్షలు చొప్పున ఒక కాలనీకి కనిష్ఠంగా రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు.

చోరీకి గురవుతున్న సామగ్రి

నిర్మాణాలు జరగని కాలనీలు ఊరికి దూరంగా, కొండలు, గుట్ట ప్రాంతంలో ఉన్నాయి. ఏ ఒక్క కాలనీలో ఇళ్ల పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టలేదు. చిట్టడవిలా ఉన్న ఆ ప్రాంతానికి ఎవరూ వెళ్లడం లేదు.. అక్కడ బిగించిన విద్యుత్తు తీగలు, పరికరాలు, వస్తువులు చోరీకి గురవుతున్నాయి. బండిఆత్మకూరు, పాములపాడు, నందికొట్కూరు, పగిడ్యాల, మద్ది, ప్యాపిలి, గడివేముల, రుద్రవరం, మిడుతూరు, సంజామల, పత్తికొండ, తుగ్గలి, మంత్రాలయం, కోసిగి, దేవనకొండ, కౌతాళం, మద్దికెర, గూడూరు, సి.బెళగల్, ఆస్పరి, చిప్పగిరి, గోనెగండ్ల, నందవరం మండలాల్లోని పలు కాలనీల్లో విద్యుత్తు సామగ్రి పెద్ద ఎత్తున చోరీకి గురైనట్లు అధికారులు గుర్తించారు.

త్రీఫేజ్ పనులకు ఉపయోగించుకోనేలా

ఉమ్మడి జిల్లాలోని గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు రూ.1200 కోట్లతో పనులు చేపడుతున్నారు. పనుల్లో భాగంగా త్రీఫేజ్ విద్యుత్తు నియంత్రికలు అవసరం అవుతాయి. ప్రస్తుతం జగనన్న కాలనీల్లో వృథాగా పడి ఉన్నా నియంత్రికలను వినియోగిస్తే ఎలా ఉంటుందని అధికారులు ఆలోచిస్తున్నారు. ఇదే సమయంలో కొత్త సర్వీసులు, ఇప్పటికే ఉన్నవాటిపై అదనపు లోడు కోసం దరఖాస్తులు వస్తున్నాయి. వీటికీ జగనన్న కాలనీల్లో వృథాగా ఉన్న సామగ్రిని వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి బీసీ

సర్కారు బడుల్లో శుద్ధజలం

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి నియోజకవర్గంలో మారుమూల పాఠశాలలో సైతం శుద్ధజల కేంద్రం తప్పనిసరిగా ఉండాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పొదుపు భవనంలో నియోజకవర్గ స్థాయి ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాలల్లో తాగు నీటి వసతి మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కలిసి ఆయా పాఠశాలల్లో వాటర్ ప్లాంటుకు ఎంత ఖర్చు అవుతుందనే అంచనా వేసి పది రోజుల్లో తనకు నివేదిక ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం విజయంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. పాఠశాలల్లో సమస్యను గుర్తించి నివేదిస్తే నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి వెల్లడించారు.

కర్షకుల ఊపిరి తీసిన అప్పులు

పెద్దవెంకటసుబ్బయ్య (పాతచిత్రం)

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ఈర్నపాడు గ్రామానికి చెందిన పెద్ద వెంకట సుబ్బయ్య(49) అనే రైతు అప్పుల బాధ తట్టుకోలేక శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. రెండున్నర ఎకరాల సొంత భూమితో పాటు మరో 13 ఎకరాలు కౌలుకు తీసుకొని గత ఐదేళ్లుగా పంటలు సాగు చేస్తున్నారు. పంట పెట్టుబడుల కోసం అప్పులు తీసుకున్నారు. సాగులో నష్టాలు రావడంతో అప్పులు మరింత పెరిగిపోయాయని కుటుంబ సభ్యులు తెలిపారు. సుమారు రూ.20 లక్షల వరకు అప్పులు అయ్యాయని పేర్కొన్నారు. తీసుకున్న అప్పులు ఎలా తీర్చాలో తోచక నిత్యం బాధపడేవాడని మృతుని కుమారుడు వెంకట సాయి తెలిపారు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గమనించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా.. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్‌మోహన్ వివరించారు. మృతునికి భార్య కాశమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: మండలంలోని ముత్తలూరు గ్రామానికి చెందిన రైతు భాస్కర్‌రెడ్డి (48) అప్పుల బాధ తాళలేక పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. రైతు తనకున్న రెండెకరాలతో పాటు మరో 19 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పంటలు సాగు చేశాడన్నారు. సాగు కోసం రూ.19 లక్షల దాకా అప్పు చేయగా, దిగుబడులు సరిగా రాలేదు. అప్పులు తీర్చలేక ఈనెల 10వ తేదీన ఆలమూరు గ్రామ సమీపంలో పురుగుమందు తాగాడన్నారు. చికిత్స నిమిత్తం కర్నూలులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతుడి భార్య సుభద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహమ్మద్‌రఫీ తెలిపారు.

జలవాణి వినిపించాలి

- నేడు ఐఏబీ సమావేశం

జిల్లాలోని సాగునీటి సమస్యలు, ప్రాజెక్టుల మరమ్మతులు, అదనపు ఆయకట్టు కోసం ప్రజాప్రతినిధులు తమ వాణి వినిపించాల్సి అవసరం ఎంతైనా ఉంది. నంద్యాల పీజీఆర్ఎస్ భవనంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నీటి పారుదల సలహా మండలి సమావేశం(ఐఏబీ) నిర్వహించనున్నారు. ఖరీఫ్‌కు నీటిని విడుదల చేయడమే లక్ష్యంగా సమావేశం జరుగుతున్నా... సీమలోని అన్ని జిల్లాలకు ఇక్కడి నుంచే నీటిని విడుదల చేయాల్సి ఉంది. మొక్కుబడిగా సమావేశం నిర్వహించకుండా సాగు నీటి కష్టాలు తీర్చేలా చర్చ జరగాలనే అభిప్రాయం రైతుల నుంచి వినిపిస్తోంది. సమావేశానికి మంత్రులతో పాటు ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరుకావాలి. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

అలగనూరు రిజర్వాయరు

నీరు లేక ఒట్టిపోయి..

వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిపోయిన అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. 2.91 టీఎంసీల సామర్థ్యం ఉన్న ఈ రిజర్వాయరు కట్ట కుంగడంతో 2020లో వైకాపా ప్రభుత్వం రూ.3 కోట్లతో టెండర్లు పిలిచింది. పనులు ప్రారంభించిన గుత్తేదారుకు నిధులు విడుదల చేయకపోవడంతో నిర్మాణాన్ని నిలిపివేశారు. దీంతో నీరు నింపక రిజర్వాయర్ ఒట్టిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతేడాది అలగనూరు రిజర్వాయర్‌పై నివేదిక కోరింది. కానీ నిధులు మంజూరు కాలేదు.

గోరుకల్లుపై రాని స్పష్టత

గోరుకల్లు రిజర్వాయర్‌లో ముందు చూపు లేకుండా 2023లో పెద్ద ఎత్తున నీరు నిల్వ చేయడంతో కట్ట కుంగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.3.25కోట్లు విడుదల చేసింది. ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతు పనులు ఎప్పటికి పూర్తవుతాయో స్పష్టం చేయాలి.

బైపాస్ కెనాల్ నిర్మాణం ఎప్పుడు..

తెలుగుగంగ రిజర్వాయర్ సమీపంలో బైపాస్ కెనాల్ నిర్మించాలనే డిమాండ్ ఉంది. ఇందుకు గతంలోనే భూసేకరణ చేశారు. రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వ్యయం కానుంది. కాలువ నిర్మాణంతో వరద సమయంలో నీటిని నేరుగా బైపాస్ కెనాల్ ద్వారా చెన్నైకి నీటిని విడుదల చేసి మిగులు జలాలను వెలుగోడు రిజర్వాయర్‌లో నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది

డోన్ పట్టణంలోని సచివాలయాలకు మున్సిపల్ అధికారులు పలు రకాల మొక్కలను అందజేశారు. వాటిని ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజలకు పంపిణీ చేయాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో సచివాలయానికి వంద మొక్కల చొప్పున ఇచ్చినట్లు పేర్కొంటున్నారు. కానీ వాటిని విద్యార్థులు కొన్నింటిని తీసుకెళ్లగా.. మరి కొన్ని పంపిణీకి నోచుకోక అలాగే ఉండిపోయాయి. పట్టణంలోని ఒకటో సచివాలయం వద్ద ఈ పరిస్థితి నెలకొంది. మొక్కలు వచ్చి రెండు రోజులవుతోంది. వాటికి నీరు పోసి సంరక్షించే వారే కరవయ్యారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

దిగువకు కృష్ణమ్మ పరవళ్లు

నున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. శుక్రవారం జూరాల, సుంకేసుల నుంచి 1,41,105 క్యూసెక్కుల వరద వస్తోంది. జలాశయం 3 గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

- శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 882.90 అడుగులు నమోదైంది. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటినిల్వ 215.807 టీఎంసీలు. ప్రస్తుతం 203.89 టీఎంసీలుగా నమోదైంది.
- కుడి, ఎడమ జల విద్యుత్తు కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్తు ఉత్పత్తి జరుగుతోంది.
- స్పిల్‌వే ద్వారా 1,48,864 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు.
- పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 20వేల క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.

నిత్య సాధన.. విజయ పథాన
12లో

చక్కదిద్దరు.. బియ్యం ఇవ్వరు

- 1.67 లక్షల మంది దూరం
- నాలుగు రోజులే గడువు

సచివాలయం, న్యూస్‌టుడే : రేషన్ దుకాణాల్లో నిత్యావసరాల పంపిణీకి మిగిలింది నాలుగు రోజులు.. ఇప్పటికీ 1.67 లక్షల మందికి సరకులు అందలేదు.. 60 శాతానికి పైగా దుకాణాల్లో బియ్యం నిల్వలు నిండుకుండటంతో మూతపడ్డాయి. దీంతో పలువురు కార్డుదారులు సరకులు తెచ్చుకోలేకపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో 2,437 రేషన్ దుకాణాలున్నాయి. వీటి పరిధిలో 12.05 లక్షల మంది కార్డుదారులున్నారు. ఇప్పటివరకు 10.37 లక్షల మంది కార్డుదారులకు రేషన్ పంపిణీ చేశారు.

నిండుకున్న నిల్వలు

- కొన్ని చౌక దుకాణాల్లో 100 శాతం, 110 శాతం రేషన్ పంపిణీ జరుగుతుండగా.. మరికొన్ని దుకాణాల్లో 40, 50 శాతం కూడా పంపిణీ కావడం లేదు. కార్డుదారులు ఎక్కడైనా.. ఏ దుకాణంలోనైనా సరకులు తీసుకునే వీలుంది. పోర్టబులిటీ నేపథ్యంలో కొన్ని దుకాణాల్లో రేషన్ పంపిణీ పూర్తవుతోంది. దీంతో సంబంధిత దుకాణ పరిధిలోని కార్డుదారుడికి రేషన్ అందక ఇతర ప్రాంతాల్లోని దుకాణాలకు పరుగులు తీయాల్సి వస్తోంది.
- పోర్టబులిటీ కారణంగా తమకు సరకులు అందడం లేదని పలువురు కార్డుదారులు చెబుతున్నారు. తాము కొంత ఆలస్యంగా దుకాణానికి వెళ్తే వేరే రేషన్ షాప్ నుంచి సరకులు తెచ్చుకోవాలంటున్నారని వాపోయారు. నిబంధనల ప్రకారం 15వ తేదీ వరకు చౌక దుకాణం తెరిచి ఉంచాలి కదా అని డీలరును అడిగితే బియ్యం నిల్వలు అయిపోయాయంటున్నారు.

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు సరకులు అందిస్తోంది. జూన్, జులై నెలల్లో 5వ తేదీ నాటికే 70 శాతానికిపైగా రేషన్ పంపిణీ జరుగుతోంది. ఆ తర్వాత పదో తేదీ వచ్చేనాటికి 10-15 శాతం పెరగడం గగనంగా మారింది. ప్రతి నెలా 10-12 శాతం మందికి సరకులు అందడం లేదు.
- నిబంధనల ప్రకారం ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు చౌక దుకాణాల్లో రేషన్ పంపిణీ ఎలా జరుగుతోంది.. పోర్టబులిటీ కింద ఎక్కువగా రేషన్ ఏ దుకాణాల్లో పంపిణీ జరుగుతోంది.. తదితర అంశాలపై పౌరసరఫరాల, రెవెన్యూ అధికారులు తనిఖీ చేయాల్సి ఉంది. రెవెన్యూ, పౌరసరఫరాల యంత్రాంగం పర్యవేక్షణ లేకపోవడంతో రేషన్ పంపిణీలో పురోగతి లేకుండా పోయిందన్న విమర్శలున్నాయి.

స్థానిక వనరు.. ఆదాయం కనరు

- నిరుపయోగంగా జడ్పీ ఆస్తులు

ఈనాడు, నంద్యాల : జిల్లా పరిషత్‌కు రూ.కోట్ల విలువైన ఆస్తులున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదు. వీటి ద్వారా ఆదాయం పొందే అవకాశమున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొందరు పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు ఆస్తుల వివాదాలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది.

లీజుకు ఇచ్చినా ఆరేళ్లుగా మోకాలడ్డు

జిల్లా పరిషత్ ప్రధాన గేటుకు ఆనుకునే ఉన్న ఓ శిథిల భవనాన్ని 2019లో తెదేపా ప్రభుత్వ హయాంలో లీజుకు ఇచ్చారు. నెలకు రూ.లక్ష అద్దె చెల్లించి హోటల్ నిర్వహించుకునేందుకు రత్నమయ్య అనే వ్యక్తి అనుమతి పొందారు. నిర్మాణ సమయంలో ఆ శిథిల భవనం పైకప్పు కూలిపోయింది, మళ్లీ దానిని నిర్మించి ఇస్తానని లీజుదారుడు అంగీకరించినప్పటికీ వైకాపా హయాంలో ఉమ్మడి జిల్లాలో చక్రం తిప్పిన ఓ నేతకు ఆ భవనాన్ని రత్నమయ్యకు కేటాయించడం ఇష్టం లేకపోవడంతో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో గత ఆరేళ్లుగా జడ్పీకి రావాల్సిన సుమారు రూ.72 లక్షల ఆదాయానికి గండిపడింది.

అతిథిగృహం.. అలంకారప్రాయం

జిల్లా పరిషత్ అవసరాలు, జడ్పీటీసీ సభ్యుల సౌకర్యార్థం జడ్పీ ప్రాంగణంలో ఒక అతిథిగృహాన్ని నిర్మించారు. గత రెండేళ్లుగా దీనిపై ఒక్క రూపాయి కూడా ఆదాయం రావడం లేదు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదు. అతిథిగృహంలో గదులున్నప్పటికీ ఏసీలు లేకపోవడంతో ఉండేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు.

హోర్డింగుల పైన అరకొరగానే..

- నగరంలో జ్యోతి మాల్ ఎదురుగా జడ్పీ స్థలంలో ఓ సంస్థ హోర్డింగులు ఏర్పాటుచేసుకుని 2024-25లో మొత్తం రూ.8.06 లక్షల అద్దె చెల్లించింది. అద్దె పెంచడంతో ఆ సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీంతో హోర్డింగులపై వచ్చే ఆదాయానికి గండిపడినట్లైంది.
- జడ్పీ సీఈవో నాసరరెడ్డి అధికారిక నివాస గృహం పక్కనే ఒకప్పటి డివిజినల్ పంచాయతీ అధికారి కార్యాలయం శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉంది. దీనిని నేలమట్టం చేయకుండా అలాగే కొనసాగిస్తున్నారు.

మరమ్మతులు చేయక..

- జిల్లా పరిషత్‌కు శ్రీశైలంలో ఒక అతిథిగృహం ఉంది. 2024-25లో ఆ అతిథిగృహం నుంచి రూ.1.42 లక్షల అద్దె వచ్చింది. ఇందులోని గదులకు మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నా పట్టించుకోకపోవడంతో దానిని అద్దెకు తీసుకునేందుకు ఎవరూ ముందుకురాని పరిస్థితి తలెత్తినట్లు సమాచారం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఒక్క రూపాయి ఆదాయం కూడా సమకూరలేదు.
- జడ్పీ సమావేశ మందిరాన్ని ఖాళీ సమయాల్లో అద్దెకు ఇచ్చే వెసులుబాటు ఉంది. అద్దెకు ఇచ్చే అంశంపై ప్రచారం లేకపోవడంతో ఆదాయం అరకొరగా ఉంటోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కేవలం రూ.20 వేల అద్దె మాత్రమే లభించింది.

కారుచౌకగా అద్దెకిచ్చారు

ఎమ్మిగనూరు షాపింగ్ కాంప్లెక్స్ భవనంలో 12 దుకాణాలుండగా ఒక్కోదానిని కేవలం రూ.3,960 అద్దెకు ఇచ్చారు. ఎమ్మిగనూరులోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఆ భవనంలోని దుకాణాలకు భారీగా అద్దె వచ్చే అవకాశమున్నా కారుచౌకగా ఇచ్చారన్న విమర్శలున్నాయి. అద్దె పెంచగా కొందరు న్యాయస్థానానికి వెళ్లడంతో నేటికీ తక్కువ అద్దెనే కొనసాగిస్తున్నారు.

పేదల సౌధం.. దొంగల ధ్వంసం

ఈనాడు డిజిటల్, నంద్యాల: పేదల సౌధం దొంగల పాలవుతోంది.. టిడ్కో గృహ సముదాయంలో రూ.6 కోట్ల విలువైన ఇనుప కడ్డీలు, నిర్మాణ సామగ్రిని చోరీకి గురుకావడం కలకలం రేపుతోంది. 2014-19 తెదేపా ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రం నంద్యాలలో అయ్యలూరి మెట్ట(2,272), ఎస్సార్బీసీ కాలనీ(3,904), నందమూరి నగర్ శివారు(3,824)లో కలిపి పదివేల గృహాలకు పునాది వేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పట్టించుకోలేదు. నందమూరినగర్‌లో 2,320 పూర్తి చేశారు. ఇప్పటికి వరకు ఒక్కరికీ ఇళ్లు అప్పగించలేదు. పనులు పూర్తయిన ఇళ్లలో ఉన్న విలువైన సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లిపోతున్నారు. విద్యుత్తు తీగలు, తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లలోని సింకులు వంటి విలువైన వస్తువులన్నింటినీ తీసుకెళ్లారు.

ధ్వంసమైన కిటికీ అద్దాలు

గోడలు పగలగొట్టి

టిడ్కో గృహాల సామగ్రి భద్రపర్చిన గదిలోకి వెళ్లేందుకు కిటికీ అద్దాలు పగలగొట్టి, గోడను ధ్వంసం చేశారు. పట్టపగలే అందరు చూస్తుండగానే వచ్చి విలువైన వస్తువులన్నింటినీ తీసుకెళ్తున్నారని భద్రతా సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల విద్యుత్తు స్తంభాలకు ఉన్న తీగలను అపహరిస్తున్న యువకుడిని పట్టుకున్నారు. పోలీసులకు అప్పగించేలోపే అతడి బంధువులు వచ్చి సిబ్బందిపై దాడికి యత్నించి యువకుడిని తీసుకెళ్లారు.

మందుబాబులకు అడ్డా

చీకటిపడితే చాలు గృహాల సముదాయంలో మందుబాబులకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. కొంతమంది రౌడీమూకలు మద్యం మత్తులో భద్రతా సిబ్బందిపై దాడికి యత్నించి, చంపేస్తామంటూ హెచ్చరించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రాత్రివేళ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

బదిలీల నిలుపుదల

కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 33 మందికి పైగా గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు హైకోర్టుకు వెళ్లడంతో వారి బదిలీలు నిలిపివేసినట్లు ఎంపీడీవో వరప్రసాదరావు శుక్రవారం తెలిపారు. వీరు అడిగిన ప్రాంతాలకు కాకుండా దూరంగా బదిలీలు చేస్తుండటంతో కోర్టును ఆశ్రయించారన్నారు. దీనిపై కలెక్టర్ నుంచి తదుపరి ఉత్తర్వులు రావాల్సి ఉందన్నారు.

KIA కావలెను
M.G. Brothers Pvt. Ltd.,
(కియా షోరూమ్) నంద్యాల, కర్నూలులో దిగువ తెలిపిన వివిధ పొజిషన్ల కొరకు కనీసం డిగ్రీ అర్హత కలిగి ఆటో మొబైల్ రంగంలో అనుభవం ఉన్నవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
● సేల్స్ మేనేజర్ ● టీమ్ లీడర్ ● క్యాషియర్ ● సేల్స్ కన్సల్టెంట్స్ ● టెలీ కాలర్స్ ● అడ్మిన్ ● CRM - Sales & Service (కర్నూలు & అనంతపురం).
ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును.
సంప్రదించండి: 8333929186

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు 99899 97628

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేస్తున్నాము. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జూలై 12న), రేపు(ఆదివారం, జూలై 13న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు. ★ ఈ ఆషాడంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు **91543 66099 & 80080 02165**

అదృష్టం అన్వేషణ

◆ నెలల తరబడి వజ్రాలవేట
◆ అంతా వయస్సు పైబడినవారే

పత్తికొండ, తుగ్గలి, న్యూస్‌టుడే: పూట గడవని వారు కొందరైతే.. కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైన వారు మరికొందరు. పుట్టి పెరిగిన ఊళ్లో తమను పట్టించుకునే వారు లేక, సొంత కుమారులు, కుమార్తెలు కాదంటున్న పరిస్థితుల్లో వజ్రాన్వేషణలో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. మద్దికెర, తుగ్గలి మండలాల పరిధిలో వజ్రాలు లభిస్తాయనేది రాష్ట్ర వ్యాప్తంగా తెలిసిన విషయమే. ఏటా వస్తున్న వారు కొందరైతే.. వచ్చి ఇక్కడే స్థిరపడిపోయిన వారు మరికొందరు ఉన్నారు. వజ్రాలు ఎలా ఉంటాయో చూద్దామన్న ఆసక్తితో వస్తున్న వారు మరికొందరు. వచ్చే వారిలో 60 ఏళ్లు పైబడిన వృద్ధులే అధికం. వయసు పైబడి, ఇంట్లో వారు సరిగ్గా చూడకపోవడంతో ఇక్కడికి వచ్చినట్లు చెబుతున్నవారే ఎక్కువగా ఉన్నారు. తూర్పుగోదావరి, రాజమండ్రి, నెల్లూరు, ప్రకాశం, ఒంగోలు, అనంతపురం, తాడిపత్రి, బళ్లారి తదితర ప్రాంతాల నుంచి ఏటా వస్తున్నారు. వీరంతా ఇక్కడే ఉన్న షెల్టర్లలో ఉంటూ వీలు కుదిరినప్పుడు అన్వేషిస్తున్నారు. తుగ్గలి మండలం జొన్నగిరి, పగిడిరాయి, మద్దికెర మండలం మదనంతపురం, పెరవలి, బసినేపల్లి గ్రామాల పరిధిలోని సత్రాలు, ఆలయాలు, పాఠశాలల్లో ఉంటున్నారు.

తుగ్గలి మండలం జొన్నగిరి వద్ద వజ్రాలు వెతుకుతున్న ఇతర ప్రాంతాలకు చెందిన వారు

ఇక్కడే స్థిరపడిపోయా
- లక్ష్మీదేవి, బనకచర్ల

కుటుంబ సభ్యుల నిరాదరణతో 30 ఏళ్ల కిందట ఈ ప్రాంతానికి వజ్రాలు వెతికేందుకు వచ్చా. ఆ తర్వాత ఊరికి తిరిగి వెళ్లలేదు. నా కుటుంబ సభ్యులు సైతం నన్ను పట్టించుకోలేదు. పగిడిరాయి వద్ద ఉన్న దొన ప్రాంతంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఉంటూ కాలం గడుపుతున్నా. ఇప్పుడు కళ్లు కూడా కనిపించడం లేదు. స్వామి వారికి పూజలు చేస్తూ వచ్చే పింఛనుతో బతుకుతున్నా. ఇప్పటి వరకు నాకు ఒక్క వజ్రం కూడా దొరకలేదు. ఏళ్ల తరబడి వెతుకుతున్నా.. నా కంట పడలేదు. ఈ ప్రాంతంలో ఎంతో మందికి వజ్రాలు లభించాయి. వారు సంతోషంగా వెళ్లిపోయారు. నేను మాత్రం ఇక్కడే ఉండిపోయా.

మాత్రల కోసమే ఈ తిప్పలు
- శేషయ్య, ఒంగోలు

మూడేళ్ల కిందట గుండె శస్త్రచికిత్స చేయించుకున్నా. అందరూ ఉన్నా అనాథలా జీవించాల్సిన దుస్థితి నాది. రెండేళ్లుగా ఈ ప్రాంతంలోనే ఉన్నా. ఆర్థిక ఇబ్బందులతో నలిగిపోతున్నా. మాత్రలకు కూడా డబ్బులు లేవు. ఈ ప్రాంతంలో వజ్రాలు లభిస్తాయనే ఆశతో వెతుకుతూనే ఉన్నా. ఇప్పటి వరకు దొరక లేదు. సొంతూళ్లో ఉండలేని పరిస్థితి. ఇలా ఊరు కాని ఊరొచ్చి బతకాల్సిన దయనీయ పరిస్థితి నాది.

హైదరాబాద్ వెళ్తున్నానని చెప్పి..
- తిరుపతమ్మ, కందుకూరు

ఈ ప్రాంతంలో వజ్రాలు లభిస్తాయని అందరూ అంటుంటే విని వెతికేందుకు వచ్చా. ఇంట్లో హైదరాబాద్‌లో ఉన్న బంధువుల దగ్గరకు వెళ్తున్నానని చెప్పి వచ్చా. ఇక్కడ చూస్తే నాలాంటి వారు వేలల్లో ఉన్నారు. మా ప్రాంతం నుంచి ఆరుగురం వచ్చాము. ఓ వైపు ఎండలు, విపరీతమైన గాలి వల్ల అలసిపోతున్నాం. రోజూ హోటళ్లలో భోజనం చేసేందుకు కూడా సొమ్ము లేదు. ఏం చేయాలో పాలుపోవడం లేదు.

వైభవంగా భ్రమరాంబాదేవికి ఊయలసేవ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం శ్రీభ్రమరాంబాదేవికి వైభవంగా ఊయలసేవ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో విశేష పుష్పాలంకరణలతో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊయలపై కొలువుదీర్చారు. ప్రత్యేక పూజల అనంతరం మంగళహారతులు సమర్పించారు.

స్వామిఅమ్మవార్లకు పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీమఠంలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని, గ్రామ దేవత మంచాలమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా.వెంకట జ్యోతిర్మయి శుక్రవారం దర్శించుకున్నారు. సాయంత్రం మంత్రాలయం చేరుకున్న న్యాయమూర్తికి శ్రీమఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి ఘనంగా స్వాగతం పలికారు. తర్వాత అర్చకులు ఫలమంత్ర అక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు. ఎస్సై శివాంజల్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

నిత్య సాధన.. విజయ పథాన

◆ చదరంగంలో రాణిస్తున్న క్రీడాకారులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ చదరంగం రేటింగ్ పోటీల్లో ఆళ్లగడ్డ చదరంగ క్రీడాకారులు సత్తా చాటారు. కర్ణాటక రాష్ట్రం బెళగావిలో జరిగిన ఈ పోటీల్లో ఇతర క్రీడాకారులను ఓడించి ఫిడే ర్యాంకింగ్‌ను సొంతం చేసుకున్నారు. ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన రామ్‌చరణ్, హుస్సేన్‌బాషా అనే ఈ ఇద్దరూ జులై 1న తేదీన ఫిడే విడుదల చేసిన రేటింగ్స్‌లో స్థానం దక్కించుకున్నారు.

ప్రతిభకు ప్రామాణికం

చదరంగంలో ప్రతిభకు ప్రామాణికం ఫిడే(అంతర్జాతీయ చదరంగ సంస్థ) ఇచ్చే పాయింట్లు. ప్రతిభ ఆధారంగా ఇచ్చే పాయింట్లను 'ఎలో రేటింగ్స్' అంటారు. ఎంత ఎక్కువ ఎలో రేటింగ్ పాయింట్లు సాధిస్తారో అంత మంచి చదరంగ క్రీడాకారుడిగా గుర్తింపు పొందుతారు. ఫిడే 1000 ఎలో రేటింగ్ పాయింట్ల నుంచి మంచి క్రీడాకారులను గుర్తిస్తుంది. శిక్షకుడు ఇమామ్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న ఆళ్లగడ్డ క్రీడాకారులు రామ్‌చరణ్, హుస్సేన్‌బాషా రేటింగ్‌లు సాధించి జాతీయ స్థాయిలో రాణించేందుకు సిద్ధమవుతున్నారు.

ఎత్తు వేస్తే ప్రత్యర్థి చిత్తే

ఆళ్లగడ్డలో డిగ్రీ చదువుతున్న రామ్‌చరణ్‌కు చదరంగం అంటే మక్కువ ఎక్కువ. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించారు. 2023 జులై రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాల పోటీలు రాయలసీమ విశ్వవిద్యాలయంలో జరుగగా అక్కడ విజేతగా నిలిచారు. 2024 డిసెంబరులో జరిగిన తమిళనాడు రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల పోటీల్లో ద్వితీయస్థానం సాధించారు. ఈ ఏడాది జూన్‌లో కర్ణాటక రాష్ట్రంలోని బెళగావిలో జరిగిన అంతర్జాతీయ రేటింగ్స్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఆరు మ్యాచుల్లో నాలిగింటిలో విజయం, ఒక డ్రా చేసుకున్నారు. దీంతో స్టాండర్డ్ విభాగంలో 1565, ర్యాపిడ్ విభాగంలో 1438 ఎలో రేటింగ్ సాధించారు. గుకేష్ తనకు ఆదర్శమని రామ్‌చరణ్ అంటున్నారు.

ఉత్తమ ర్యాంకే లక్ష్యం

ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్న హుస్సేన్‌బాషా చిన్నతనం నుంచే చదరంగంలో రాణిస్తున్నారు. 2022లో అతడిలోని చదరంగం ప్రతిభను గుర్తించిన శిక్షకుడు ఇమామ్ అతడి నైపుణ్యానికి సానపెట్టారు. ఆయన శిక్షణలో 2023 ఆగస్టు బళ్లారి అండర్-15 మొదటి స్థానంలో నిలిచారు. 2025 జూన్‌లో కర్ణాటక లోని బెళగావిలో జరిగిన అంతర్జాతీయ ఫిడే రేటింగ్స్ పోటీల్లో స్టాండర్డ్ విభాగంలో 1510 ఎలో రేటింగ్స్ సాధించారు. అతడి తండ్రి పెట్రోలు బంకులో పనిచేస్తున్నారు. అయినా చదరంగంలో అవకాశాలు దక్కించుకుని విజయతీరాలు చేరుతున్నారు. ప్రజ్ఞానంద, గుకేష్ స్థాయిలో రాణించాలనే పట్టుదలతో ఉన్నారు.

పేదరిక నిర్మూలనకు కృషి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు విశేష కృషి చేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నంద్యాల నియోజకవర్గ లక్ష్య ప్రణాళిక అమలుపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ.. విద్యా, వ్యవసాయం, పాడిపరిశ్రమాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

● ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి ఫరూక్ తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 10వ వార్డులో మంత్రి పర్యటించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి చెప్పారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్, వార్డు ఇన్‌ఛార్జి మారుతిప్రసాద్, పుల్లయ్య, సునీల్‌కుమార్, రవి, విజయ్, రూబెన్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఫరూక్

తెదేపాపై నిందలు వేయడం తగదు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తప్పులు చేసి తెదేపా ప్రభుత్వం అభివృద్ధి చేయడం లేదని నిందలు మోపడం సరికాదని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, అందుకు అనుగుణంగానే ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. గురుకుల పాఠశాల, ఆసుపత్రి భవనాలను నిర్మించానని గొప్పలు చెప్పుకుంటున్న బుగ్గన వాటిల్లో మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి అభివృద్ధి చేసి ఉంటే డోన్ నియోజకవర్గ ప్రజలు ఎందుకు ఓడించారని ప్రశ్నించారు. మోకాలికి ఆపరేషన్ చేయించుకోవడం వల్ల పార్టీ కార్యక్రమాలకు వెళ్లలేకపోయానని, ఆ విషయాన్ని అధిష్ఠానానికి విన్నవించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి, డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు కె.సి.హరి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

రూ.366.88 లక్షల లైబ్రరీ సెస్సు వసూలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం, రామచంద్రాపురం, కాకినాడ, పిఠాపురం, తుని మున్సిపాలిటీలు, వీటి పరిసర ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ పన్ను పూర్తిస్థాయిలో వసూలు కావడం లేదంటూ 2017లో లోకాయుక్తలో ఫిర్యాదు అందినట్లు రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంతో 2007 నుంచి 2017 వరకు వసూలు కానీ గ్రంథాలయ పన్ను సుమారు రూ. 366.88 లక్షలను ఆయా గ్రంథాలయాలకు మున్సిపాలిటీలు చెల్లించాయని పేర్కొన్నారు.

ఏడు మండలాల్లో తేలికపాటి వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో ఏడు మండలాల్లో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు తేలికపాటి వర్షం కురిసింది. కర్నూలు గ్రామీణ మండలంలో 16.4 మి.మీ.గా నమోదైంది. కర్నూలు అర్బన్ 13.6, మంత్రాలయం 4.6, గూడూరు 2.6, ఎమ్మిగనూరు 2.2, కల్లూరు 2.2, వెల్దుర్తిలో 0.2 మి.మీ.గా ఉంది. జిల్లా సగటున 1.6 మి.మీ.గా నమోదైంది. ఈనెల సాధారణ వర్షపాతం 90.7 మి.మీ. కాగా ఇప్పటి వరకు 37.3 మి.మీ. పడింది.

పశ్చిమానికి పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు

◆ ఎఫ్ఆర్ఎల్ ఈఈ విజయరాజ్

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని 68 చెరువులకు హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా కృష్ణా జలాలు పారించి పూర్తి ఆయకట్టుకు నీరందించేలా కృషి చేస్తామని శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలోని కర్నూలు ఎఫ్ఆర్ఎల్ (ఫుల్ రిజర్వాయర్ లెవల్) ఈఈ విజయరాజ్ అన్నారు. కర్నూలులోని కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. డీఈఈలు విజయకుమార్, రామకృష్ణ, శ్రీనివాసనాయక్, ఏఈఈలు మనోజ్ కుమార్, రాజు తదితరులు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన ఇంజినీర్లతో సమీక్షించారు. 68 చెరువుల ప్రాజెక్టు పనులను గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన సమయంలో తాను డీఈఈగా విధులు నిర్వహించానని చెప్పారు. ప్రధాన కాలువ నుంచి అన్ని చెరువులకు నీరు విడుదల చేయడం ద్వారా 10,120 ఎకరాలకు నీరందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ చెరువుల నిర్వహణకు రూ. 1.60 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అనుమతి రాగానే ఏజెన్సీకి బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు.

హంద్రీ ఆధునికీకరణకు నిధులు

కర్నూలు మీదుగా ప్రవహించే హంద్రీ నది, సుద్దవాగు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఇప్పటికే హంద్రీ నదిలో హద్దులు ఏర్పాటు చేశామని ఈఈ విజయరాజ్ తెలిపారు. మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు హంద్రీ నది ఆధునికీకరణ, సుందరీకరణ పనులకు సంబంధించి రూ. 17 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. సుద్దవాగు ఆధునికీకరణకు రూ. 11 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు.

మల్యాల నుంచి నీటి విడుదలకు ఏర్పాట్లు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలోని మల్యాల నుంచి నీటి విడుదలకు సిద్ధమవుతున్నామని రెండో డివిజన్ ఈఈ ఎన్.ప్రసాదరావు అన్నారు. కర్నూలులోని హంద్రీనీవా డివిజన్ కార్యాలయంలో ఈఈ (ఎఫ్ఏసీ)గా ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడి నుంచి చిత్తూరు జిల్లా అడివిపల్లి జలాశయానికి కృష్ణా జలాలు తరలించడంలో మల్యాల ఎత్తిపోతల పథకం కీలకమైనదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇక్కడి మోటార్లు, గొట్టాలు, ఇతర పరికరాలను సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు. కాలువను నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు.

అహోబిలం హుండీ ఆదాయం రూ.33 లక్షలు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలం ఆలయంలో శుక్రవారం మఠం ప్రతినిధులు హుండీ సొమ్ము లెక్కించారు. మూడు నెలల పాటు భక్తులు కానుకల రూపంలో నగదును హుండీల్లో సమర్పించగా రూ. 33.96లక్షలు ఆదాయం వచ్చినట్లు మఠం ప్రతినిధి సుందరరాజన్ తెలిపారు. ఎగువ అహోబిలంలో హుండీల ద్వారా రూ. 82.83లక్షలు వచ్చింది. రెండు ఆలయాల నుంచి రూ. 1.16కోట్లు ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో మణియార్ సౌమ్యనారాయణన్, ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ సొమ్మును లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

అనవసర కాల్స్‌తో సమయం వృథా చేయవద్దు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ప్రాణాపాయ స్థితిలో వినియోగించుకునే అత్యవసర 108 సేవల లైన్‌కు అనవసర కాల్స్‌తో సమయం వృథా చేయొద్దని ఉమ్మడి కర్నూలు జిల్లా 108 డీఎం సంజీవరెడ్డి ప్రజలను కోరారు. 108 వాహన సేవలపై బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు 108 ద్వారా అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. స్థానిక వైద్యశాలలో సాధారణ వైద్యసేవలకు 108 సేవలను వినియోగించుకోకుండా అత్యవసరాల్లో ఉన్నవారికి ఉపయోగపడేలా ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా వేగవంతంగా సేవలు అందుతాయన్నారు.

మాట్లాడుతున్న 108 సేవల ఉమ్మడి కర్నూలు జిల్లా డీఎం సంజీవరెడ్డి

సెల్‌ఫోన్ కొనివ్వలేదని ఆత్మహత్య

☛ నెల రోజులు మృత్యువుతో పోరాటం

దేవనకొండ, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్ కొనివ్వలేదని ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దేవనకొండ మండలం బంటుపల్లి గ్రామంలో శుక్రవారం వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు బంటుపల్లి గ్రామానికి చెందిన సంజీవులు, రాధమ్మ దంపతులు వ్యవసాయం చేస్తూ, మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు సంతానం. చిన్నకుమారుడు శ్రీనాథ్ గౌడు(16) ఇటీవలే పదో తరగతి పూర్తి చేసుకున్నాడు. కొత్త ఫోన్ కొనివ్వలేదని గత నెల 9వ తేదీన ఇంట్లో పురుగు మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు కర్నూలు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. 30 రోజులుగా మృత్యువుతో పోరాడి మృతిచెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీనాథ్‌గౌడు (పాతచిత్రం)

రైతుకు దూరమైన పత్తి

◆ విత్తనాలు ఇవ్వని సీడ్ కంపెనీలు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ఏటా 25 నుంచి 30 వేల ఎకరాల్లో బీటీ(విత్తన పత్తి) సాగవుతోంది. ప్రకృతి కరుణించి మంచి దిగుబడులు వస్తే బీటీ సాగు చేసిన రైతుకు లాభాలు అధికంగా వస్తాయి. అందుకే కష్టమైనా విత్తన పత్తి సాగువైపు మొగ్గుచూపుతుంటారు. ఉమ్మడి జిల్లాలో బీటీ-1, 2 రకం పత్తి సాధారణంగా సాగవుతుంది. కొన్నేళ్లుగా పర్వాలేదనే స్థాయిలో సాగు చేసినా ఈ ఏడాది మాత్రం అటు విత్తన కంపెనీలు మాత్రం సాగును ప్రోత్సహించలేదు. కనీసం ఆర్గనైజర్లకు సీడ్ కూడా ఇవ్వలేదు. సీడ్ ఇవ్వకపోవడంతో పాటు మరి కొన్ని కారణాలతో ఈ ఏడాది కనీసం 3 వేల ఎకరాల్లో కూడా పత్తి సాగు చేయకపోవడం గమనార్హం.

ఈ చిత్రంలో కన్పిస్తున్న రైతు పేరు పెద్దవలి. ఏటా కనీసం 12 నుంచి 15 ఎకరాల్లో విత్తనపత్తిని సాగు చేసేవారు. ఈసారి మాత్రం కేవలం 4 ఎకరాల్లోనే సాగు చేశారు. గతంలో ఆర్గనైజర్లు పత్తి సాగుకు ముందస్తు చెల్లింపులు, ఒప్పందాలు చేసుకునేవారు. ఈసారి మాత్రం ఆర్గనైజర్లు కేవలం విత్తనం ఇచ్చి సరిపెట్టేశారు. ఇతడే సొంతంగా ఇప్పటికే రూ.2లక్షల వరకు ఖర్చు చేశారు. కేవలం ఆర్గనైజర్‌పై నమ్మకంతోనే సాగుకు సిద్ధమయ్యారు. ఆళ్లగడ్డ పరిధిలో ఏటా 2వేల ఎకరాల్లో పత్తి సాగవుతుండగా ఈసారి కనీసం వంద ఎకరాల్లో విత్తనం వేయలేదు.

బీటీ-3 వైపే కంపెనీల మొగ్గు

జిల్లాలో తులసి, వేద, ఇండో అమెరికన్, కావేరి, నూజివీడు రకం విత్తన పత్తిని సాగు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బీటీ-1, 2 రకాల సాగుకే కేంద్రం అనుమతిచ్చింది. అయితే దేశీయ మార్కెట్‌లోకి నిషేధించిన బీటీ-3 విత్తనం సాగవుతోంది. కలుపు నివారణకు కలుపు మందు(గ్రెసిల్) వాడుకోవచ్చు. ఈ మందు వాడినా పంటకు నష్టం ఉండదు. అయితే బీటీ-1, 2 రకం పత్తిలో కలుపు సమస్యకు గడ్డి నివారణ మందు వాడితే పంటపై ప్రభావం చూపుతుంది. పంటపై కలుపు మందు ప్రభావం చూపని బీటీ-3 సాగువైపు సీడ్ కంపెనీలు మొగ్గుచూపుతున్నాయి. దీంతో దేశీయ మార్కెట్‌లో బీటీ-3 విత్తనాలు వెల్లువెత్తాయి.

గత్యంతరం లేక..

బీటీ-2ను అడిగే నాథుడే లేకపోవడంతో ఆర్గనైజర్లకు కనీసం విత్తనాలు కూడా అందని స్థితి నెలకొంది. కొన్ని చోట్ల ఆర్గనైజర్లు రైతులకు బీటీ-1, 2 విత్తనాలు ఇచ్చినా తర్వాత మాట మార్చి పంటను కొనలేమని చేతులెత్తేస్తున్నారు. గత్యంతరం లేక వేసిన పంటను సైతం రైతులు దున్నేస్తున్నారు. మరోవైపు బీటీ-1, 2లో గులాబీ రంగు పురుగు నేరుగా కాయపైనే దాడి చేసి విత్తనం రాకుండా చేస్తుంది. పత్తి క్రాసింగ్‌కు కూలీల కొరత ఎదురవుతోంది. తెగుళ్లతో దిగుబడి తగ్గుతోంది. కనీసం 5 క్వింటాళ్లు రావాల్సిన సీడ్ కేవలం రెండు క్వింటాళ్లకే పరిమితమవుతోంది. మరోవైపు మొక్కజొన్న సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. వెరసి బీటీ పత్తి సాగు తగ్గింది. ఉమ్మడి జిల్లాలో సాధారణంగా 25 నుంచి 30వేల ఎకరాల్లో బీటీ(విత్తన పత్తి) సాగు చేస్తుండగా ఈ ఏడాది మాత్రం కేవలం 2 వేల ఎకరాల్లోనే సాగు చేపట్టారు.

గోడ కూలి బాలుడి మృతి

◆ మరో ఇద్దరికి గాయాలు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: అమ్మమ్మ ఇంటికి వచ్చి సరదాగా ఉన్న బాలుడు అనుకోని ప్రమాదంలో విగతజీవిగా మారడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. స్థానికులు తెలిపిన వివరాలు.. కోవెలకుంట్ల మండలం చిన్నకొప్పెర్ల గ్రామానికి చెందిన మహమ్మద్ హారీఫ్(6) తొగర్చేడులోని తాత కరీముల్లా ఇంటికి వచ్చాడు. గ్రామంలో ఓ పాత ఇంటిని పడగొట్టి శుభ్రం చేసే పనికి కరీముల్లా వెళ్లాడు. మధ్యాహ్నం భోజనానికి వచ్చిన తాతతో కలిసి బాలుడు వెళ్లాడు. ఒక్కసారిగా గోడ కూలి రాళ్లు, మట్టి మీద పడటంతో హారీఫ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో కరీముల్లాతో పాటు మరో వ్యక్తి శేషిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

మురుగు కాల్వలో మహిళ మృతదేహం లభ్యం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం రామనాథ్‌రెడ్డి నగర్‌లోని మురుగు కాల్వలో గుర్తుతెలియని మహిళ(40) మృతదేహం లభ్యమైనట్లు ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మురుగు కాల్వలోని మృతదేహం నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. నాలుగు రోజులు నుంచి మురుగు కాల్వలో మృతదేహం ఉన్నట్లు గుర్తించారు. కాల్వలో నుంచి బయటకు తీయగా ఆమె వద్ద ఉన్న పర్సులో కొన్ని డబ్బులు ఉన్నారు. కానీ ఆమెకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు తెలియలేదన్నారు. ఎవరైనా తెలిస్తే రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం స్థానిక జీజీహెచ్‌కు తరలించారు.

ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పట్టణం సంగయ్యపేటకు చెందిన షేక్ జాకీర్‌హుస్సేన్(30) ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. హుస్సేన్ ఓ కంపెనీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మొహర్రం సందర్భంగా దోర్నాలలోని అవ్వ, దామగట్లలోని అత్తగారి ఇంటికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. స్వగ్రామానికి తిరిగి వచ్చిన హుస్సేన్ శుక్రవారం తన ఇంట్లో చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. ఆర్థిక సమస్యలతోనే తన భర్త మృతి చెందినట్లు భార్య సమ్రీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

జాకీర్‌హుస్సేన్ (పాత చిత్రం)

రహదారి ప్రమాదంలో..

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: మండలంలోని చిన్నమల్కాపురం రైల్వే స్టేషన్ కూడలిలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. యర్రగుంట్ల గ్రామానికి చెందిన మధు(21) తన అక్కను చూసేందుకు బేతంచెర్ల మండలం రంగాపురం గ్రామానికి ద్విచక్రవాహనంలో వెళ్లే క్రమంలో చిన్నమల్కాపురం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో మధు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు.

లతీఫియా మసీదు వద్ద స్వల్ప ఉద్రిక్తత

◆ వక్ఫ్‌బోర్డు భూమి విషయంలో ఇరు వర్గాల వాగ్వాదం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల లతీఫియా మసీదు వద్ద స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. వక్ఫ్‌బోర్డు భూమి విషయంలో తెదేపా వర్గాలు రెండుగా విడిపోయారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ఒక వర్గంగా, రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ అనుచరులు మరో వర్గంగా విడిపోయారు. శుక్రవారం లతీఫియా మసీదులో ప్రార్థనల కోసం ఇరువర్గాలు అక్కడికి చేరుకున్నాయి. ఇరువర్గాల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా తెదేపా పట్టణ అధ్యక్షుడు ఖలీల్ మాట్లాడుతూ.. వక్ఫ్‌బోర్డు మే 14న నూతన కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. లతీఫియా మసీదుకు చెందిన వక్ఫ్‌బోర్డు ఆస్తిని కాపాడేందుకు నూతన కమిటీ ఏర్పాటు కాగా రెండు నెలల నుంచి కమిటీ వస్తుంటే కొందరు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మంత్రి ఫరూక్ సహకారంతో మసీదును అభివృద్ధిని చేస్తున్నామన్నారు. మసీదు అధ్యక్ష, కార్యదర్శులు షేక్ జాహిద్ హుస్సేన్, ఖలీల్‌లు మాట్లాడుతూ మసీదుకు చెందిన నగదు రూ. 2.50 లక్షలు బ్యాంకులో ఉన్నాయన్నారు. అభివృద్ధి చేస్తుంటే ముస్తాక్ మౌలానా అడ్డుకోవడం తగదన్నారు. అఫ్జల్ అహ్మద్, ఖాదర్ బాషా, మాలి బాషా తదితరులు పాల్గొన్నారు.

అనుచరులతో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ మౌలానా

కమిటీకి చట్టబద్ధత లేదు: ముస్తాక్ మౌలానా

లతీఫియా మసీదు కమిటీకి చట్టబద్ధత లేదని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ మౌలానా పేర్కొన్నారు. తనను అప్రతిష్ఠపాలు చేయడానికే కమిటీని నియమించారని ఆయన తెలిపారు. తాను తెదేపా మైనార్టీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు.. అప్పటి వైకాపా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడిందన్నారు. ప్రస్తుతం ప్రతి శుక్రవారం వచ్చి గొడవలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ముఖ్యమంత్రి న్యాయం చేస్తారని చెప్పారు.

EENADU Classifieds

REAL ESTATE
HOUSE FOR SALE

రోహిణి ఇన్‌ఫ్రా వారి నూతన ప్రాజెక్ట్ కామదేను నివాస్ - 2, బెంగుళూరు రోడ్డు లక్ష్మీపురం దగ్గర ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. అనూష: 91600 38988, 88866 62148.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

WANTED Marketing Executives for Reputed Company, No Targets, Permanent Salary: 10,000/- to 15,000/- & Good Incentives. ✆ 93912 50272.

రియల్ యాడ్స్ సొసైటీ కంపెనీకి అనుభవం కలిగిన మార్కెటింగ్ లీడర్స్, మేనేజర్లు మరియు రిసెప్షనిస్ట్ కావలెను. జీతం: 30 వేలు. సంప్ర: 9391551520.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమీషన్ Based Agents కావలెను. ✆ 8978066698.

ప్రముఖ ఇన్స్యూరెన్స్ కంపెనీలో బ్రాంచ్ మేనేజర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, పీజీ, Exp: రెండు సంవత్సరాల ఫైనాన్స్ & ఇన్స్యూరెన్స్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, కర్నూలు. ✆ 99856 52221.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో, ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: 76589 73498, 9121215168.

కర్నూలు నగరంలోని ప్రముఖ కాలేజి నందు పనిచేయుటకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. అర్హత: డిగ్రీ/బి.టెక్. ✆ : 98858 88313.

ఉలిందకొండలోని మా సంస్థ నందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గం॥ డ్యూటీ, 16500/- జీతం, వయస్సు 25-45. అర్హత: 12th పాస్/ఫెయిల్ హైట్ 5.5. ✆ 91829 64173.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల
•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

ముస్లిం మైనార్టీ నాయకులతో ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని రహమత్‌నగర్‌లో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే సూపర్ 6 పథకాలు అమలు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మహానంది, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మాపురం, బుక్కాపురం గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈఈ ప్రభాకరరెడ్డి శుక్రవారం తెలిపారు. రైతులకు పంటల కోసం రాత్రి 12 గంటల నుంచి విడుదల చేస్తామన్నారు. ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: గొల్లపేట నుంచి పంటపొలాలకు వెళ్లే రహదారిలో కల్వర్టుపై చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - రమణ, స్థానికుడు.
✔: పరిశీలించి చెత్తాచెదారం తొలగిస్తాం.
- జీవన్ కుమార్, పారిశుద్ధ్య పర్యవేక్షకులు.

?: కొత్తపేటలో మినీ ట్యాంకుకు బిరడాలు లేవు. నీరు వృథా అవుతున్నాయి. - రహంతుల్లా, స్థానికుడు.
✔: నీటి వృథా లేకుండా మినీ ట్యాంకుకు బిరడాలు ఏర్పాటు చేస్తాం. - అయూబ్, పురపాలక ఏఈ.

నంద్యాల పురపాలక, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీలోని వీధిదీపం వెలగక ఇబ్బందులు పడుతున్నాం. - వీరభద్రప్ప, స్థానికుడు.
✔: ఎస్‌బీఐ కాలనీకి సిబ్బందిని పంపించి వీధి దీపం ఏర్పాటు చేస్తాం. - పవన్‌కుమార్, డీఈ

?: పట్టణంలోని నీలివీధిలో కుక్కల బెడద అధికమైంది. - సురేంద్ర, స్థానికుడు.
✔: సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం.
- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: గొల్లపేట నుంచి పంట పొలాలకు వెళ్లే రహదారిలో కల్వర్టుపై చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తోంది. -రమణ, స్థానికుడు.
✔: కార్మికులకు సూచించి చెత్తాచెదారం తొలగిస్తాం.
- జీవన్ కుమార్, పారిశుద్ధ్య పర్యవేక్షకులు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్

ప్రజలందరికీ సుపరిపాలన

గడివేముల, న్యూస్‌టుడే: ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం తెదేపా అని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. గడిగరేవుల, తిరుపాడు, చిందుకూరు, కొరటమద్ది గ్రామాల్లో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ అంగజాల గీత, సర్పంచి అనసూయమ్మ, నాయకులు కంది శ్రీనివాసులు, గిరిబాబు పాల్గొన్నారు.

కనీస కసరత్తు లేక..

☛ పరికరాలు పాడవడంతో వ్యాయామానికి దూరమవుతున్న ప్రజలు

నంద్యాల రైతునగరం, పురపాలకం, న్యూస్‌టుడే : పట్టణ ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం రూ.లక్షలు వెచ్చించి పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో పురపాలక సంస్థ ఆధ్వర్యంలో వ్యాయామశాలలు ఏర్పాటు చేశారు. అధికారులు వాటి నిర్వాహణ పట్టించుకోకపోవడంతో కొన్ని పాడయ్యాయి. మరికొన్ని విరిగిపోయాయి. నర్స్ క్వాటర్స్, వైఎస్సార్‌నగర్‌లలో పరికరాల విడిభాగాలను దొంగలు అపహరించారు. అధికారులు చర్యలు చేపట్టి పాడైన పరికరాలకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

● నంద్యాల పట్టణంలో పురపాలక అధికారులు గతంలో దాదాపు రూ.కోటి ఖర్చు చేసి పది బహిరంగ వ్యాయామశాలలు ఏర్పాటు చేశారు. ఒక్కో వ్యాయామశాలలో 9 పరికరాలు ఏర్పాటు చేయగా వాటిలో ఒకటో, రెండో బాగున్నాయి. వైఎస్సార్ నగర్‌లో గత తెదేపా హయాంలో రూ.7 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేశారు. దాని చుట్టూ పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెరిగాయి. అందులోని పరికరాలు మరమ్మతులకు గురైనా అధికారులు స్పందించకపోవడంతో కొన్ని పరికరాల విడిభాగాలను దొంగలు అపహరించారు.

● ఎన్జీవోస్ కాలనీ రామాలయం, హౌసింగ్ బోర్డ్ వీధిలో రూ.14 లక్షలతో బహిరంగ వ్యాయామశాలలను ఏర్పాటు చేశారు. వీటిలో కొన్ని పరికరాలు పాడయ్యాయి.

● పట్టణంలోని లలితానగర్, పార్క్ రోడ్డులో రెండేళ్ల కిందట రూ.21 లక్షలతో వ్యాయామశాలలను ఏర్పాటు చేశారు. వాటిలో పరికరాలు పనిచేయకపోవడం గమనార్హం. ఎస్బీఐ కాలనీ చెరువు కట్టపై రూ.15 లక్షలతో మహిళలకు, పురుషులకు బహిరంగ వ్యాయామశాలలు ఏర్పాటు చేశారు. నర్స్ క్వాటర్స్‌లో గతంలో రూ.7 లక్షల వ్యయంతో వ్యాయామశాలను ఏర్పాటు చేశారు. పరికరాలన్నీ దెబ్బతిన్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

నర్స్ క్వార్టర్స్‌లో దెబ్బతిని..

వైఎస్సార్ నగర్‌లో పాడైన పరికరాలు

ఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు, న్యూస్‌టుడే: స్థానిక మార్కెట్ యార్డులో ఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. మార్కెట్ యార్డు కమిటీ తొలి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపయోగంలో ఉన్న గోదాములను వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. 340సీ జాతీయ రహదారి ద్వారా మార్కెట్‌కు వచ్చే సెస్సు ఆదాయం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, ఉప ఛైర్మన్ సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే : మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. నెహ్రూనగర్‌లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

తెదేపాతోనే అభివృద్ధి

మిడుతూరు, న్యూస్‌టుడే : రైతుల పట్ల మాజీ సీఎం జగన్ వ్యవహరించిన తీరు హాస్యాస్పదమని నియోజకవర్గ పరిశీలకుడు దేవళ్ల మురళి అన్నారు. మిడుతూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వైకాపా హయాంలో రైతులకు మేలు చేయని జగన్ మాట్లాడడం విడ్డూరమన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు కాతా రమేష్ రెడ్డి, రంగస్వామి, మౌలాలి పాల్గొన్నారు.

నూతన ఎస్ఈగా శుభకుమార్

బాధ్యతలు స్వీకరిస్తున్న శుభకుమార్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ఎస్సార్బీసీ సర్కిల్-1 ఎస్ఈగా శుక్రవారం శుభకుమార్ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎస్సార్బీసీ కార్యాలయంలో ఈఈ, డీఈ, ఏఈలు, సిబ్బంది కలిసి మర్యాదపూర్వకంగా అభినందించారు.

తెలుగుగంగ ఎస్ఈగా ప్రతాప్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: తెలుగుగంగ ఎస్ఈగా ప్రతాప్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఆయన నంద్యాల తెలుగుగంగ కార్యాలయంలో ఈ మేరకు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎస్సార్బీసీ సర్కిల్-2 ఎస్ఈ రెడ్డి శేఖరరెడ్డి తెలుగుగంగ ఎస్ఈగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఈ స్థానంలో కేసీ కెనాల్ ఈఈగా పనిచేస్తున్న ప్రతాప్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఈ మేరకు బాధ్యతలు చేపట్టారు. నూతన ఎస్ఈని కార్యాలయ అధికారులతో పాటు నీటిపారుదల శాఖ ఈఈలు, డీఈలు, ఏఈలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

ప్రతాప్‌ను అభినందిస్తున్న మైనర్ ఇరిగేషన్ ఈఈ

ఎస్పీ కలిసిన మాజీ ఎమ్మెల్యే

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల తెదేపా, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి స్థానిక కార్యాలయంలో ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణాను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని శాంతిభద్రతలపై ఆయన ఎస్పీతో మాట్లాడినట్లు తెలిపారు. ఆయన వెంట తెదేపా నాయకులు ఉన్నారు.

ఎస్పీ రాణాతో భూమా బ్రహ్మానందరెడ్డి

ఉచితంగా కేసుల పరిష్కారం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: 'దేశం కోసం మధ్యవర్తిత్వం' కార్యక్రమం ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చని న్యాయవాది వెంకటరమణ సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్, పటేల్ కూడలిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్లు శోభారాణి, రెహమాన్, శాలుమియ్యా, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాకు అడ్డుకట్ట

ఈనాడు డిజిటల్, నంద్యాల : జిల్లాలోని రైల్వే స్టేషన్‌లో అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలన, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక బృంద ఇన్‌స్పెక్టర్ సూర్యమౌళి, ఈగల్ టీం సిబ్బంది, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న అడిషనల్ ఎస్పీ

సమయపాలన మరచిన.. సచివాలయ సిబ్బంది

కొరటమద్ది గ్రామంలో సచివాలయ సిబ్బంది సమయపాలన మరిచారు. ఉదయం 10.30 గంటలైనా విధులకు రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ఒక్కరే విధుల్లో చేరేందుకు వచ్చారు. కనీసం రైతుసేవా కేంద్రం తలుపులు తీయలేదు. దీంతో వివిధ పనుల కోసం సచివాలయానికి వచ్చిన గ్రామస్థులు.. సిబ్బంది లేక బయట నిరీక్షించారు. సిబ్బంది నిర్ణీత సమయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గడివేముల

వంతెన.. పనులు ఇంతేనా..!

పాములపాడు మండలంలోని కోల్ఆనందాపురం గ్రామానికి వెళ్లే వంతెన శిథిలావస్థకు చేరడంతో రాకపోకలు సాగించేందుకు గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన వంతెన కావడంతో ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. 2007లో కేసీ కాలువపై నూతన వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దిమ్మెల స్థాయికి చేరాక పనులు నిలిచిపోయాయి. నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం తరలించేందుకు లారీలు ఊరిలోకి వచ్చేందుకు నిరాకరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పాములపాడు

నిలువునా నష్టం.. పొగాకు రైతుకు కష్టం

నందికొట్కూరు నియోజకవర్గంలో పొగాకు పండించిన రైతులు నిలువునా నష్టపోయారు. కంపెనీ ప్రతినిధులు చెప్పిన మాటలు నమ్మి.. ఒప్పందం లేకుండా పొగాకు పంటను పండించారు. కొనుగోలు సమయంలో సరకు నాణ్యత లేదని పదేపదే తిప్పి పంపడంతో విసుగు చెందిన రైతులు కల్లాల్లోనే వదిలేశారు. నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలోని శేఖర్ అనే రైతు రూ.75 వేల విలువైన ఏడు బేళ్లను వదిలేశారు. ఇలా గ్రామానికి చెందిన సుమారు 20 మంది రైతులు వదిలేయడంతో ఆరుబయట పొగాకు కుళ్లిపోతున్నాయి. -న్యూస్‌టుడే, నందికొట్కూరు

బస్సు షెల్టర్ ఇలా..ప్రయాణికులు నిలిచేదెలా

బ్రాహ్మణకొట్కూరులోని బస్సు షెల్టర్ శిథిలావస్థకు చేరి కూలిపోయింది. ప్రయాణికులు నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్నారు. మచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు హంద్రీ కృష్ణజలాలు తీసుకెళ్లేందుకు చేసిన కాలువ పనుల్లో మిగులు మట్టిని బస్సు షెల్టర్ ముందు వదిలేయడంతో అధ్వానంగా మారిందని స్థానికులు తెలిపారు. ప్రజలు అక్కడి నుంచి కర్నూలు, నందికొట్కూరు పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. సంబంధిత అధికారులు స్పందించి బస్సు షెల్టర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం,

మహానందీశునికి ఘనంగా పల్లకి సేవ

మహానందిలో పల్లకి సేవలో భక్తులు, పండితులు

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానంది దేవస్థానంలో కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ఘనంగా నిత్య కల్యాణ సేవను నిర్వహించారు. శుక్రవారం పండితులు, అర్చకులు గణపతిపూజ, పుణ్యహావాచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మాంగళ్యధారణ, ముత్యాల తలంబ్రాలు వంటి కల్యాణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి దేవస్థానం గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు ఘనంగా పల్లకి సేవోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పండితులు ఉత్సవమూర్తులకు అలంకార మండపంలో పూజలు జరిపారు. అనంతరం భక్తుల శివపంచాక్షరీ మంత్ర పఠనంతో పాటు పల్లకి సేవను చేశారు. మహానందీశుని దర్శనానికి భక్తులు తరలి వచ్చారు.

సుంకులా పరమేశ్వరీదేవికి పూజలు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది క్షేత్రంతో పాటు గ్రామపంచాయతీ పరిధిలోని మహానందీశ్వరనగర్‌లోని సుంకులాపరమేశ్వరీదేవి, శీతల బొడ్డురాయికి మహిళలు విశేష పూజలు చేశారు. ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా దేవస్థానం కాలనీ, మహానందీశ్వరనగర్‌లోని మహిళలు.. ప్రజలకు వ్యాధులు వ్యాపించకుండా కాపాడాలంటూ గ్రామదేవతలు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణ కోసం నూతన వస్త్రాలు సమర్పించారు.

గ్రామదేవతకు పూజలు చేస్తున్న మహిళా భక్తులు

మహానందిని దర్శించుకున్న న్యాయమూర్తి

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానందిలో స్వయంభువుగా వెలసిన మహానందీశ్వర సహిత కామేశ్వరీదేవి అమ్మవార్లకు కర్నూలు జిల్లా నాల్గవ అదనపు న్యాయమూర్తి లీలావతి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం న్యాయమూర్తి దైవదర్శనానికి వచ్చారు. దర్శనానంతరం అలంకార మండపంలో వేదపండితులు శాంతారామ్‌భట్ తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

మహానందిలో న్యాయమూర్తి లీలావతిని ఆశీర్వదిస్తున్న పండితులు

వర్గీకరణ ఫలాలు అందేలా కృషి

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు తమ బిడ్డలకు అందేలా కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బాషాపోగులు దరగయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్ద అనంతపురంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దశాబ్దాల పోరాటాల ఫలితంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ ఆమోదానికి కృషి చేశారన్నారు. అన్ని సామాజిక వర్గాలను కలుపుకుని మహాజన సోషలిస్ట్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి ఉపాధ్యక్షులు నాగేషులు, దేవసహాయం, వెంకటరమణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తల్లీబిడ్డ ఆరోగ్యమే.. దేశం సౌభాగ్యం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: తల్లి కావడానికి సరైన వయసు 21 ఉండాలని అప్పుడే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి సాయిబాబానగర్ వరకు అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటేనే దేశం సౌభాగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. సుదర్శన్‌బాబు, డా.అంకిరెడ్డి, డా.ప్రసన్న లక్ష్మి, డా.కాంతారావు నాయక్, డా.భరత్‌కుమార్, డా. శ్రీజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: నంద్యాలలోని పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం నంద్యాల పట్టణం, మండలంలోని ఎరువుల దుకాణాల్లో బృందం తనిఖీలు చేపట్టిందన్నారు. ఎరువుల దుకాణాలు, గోదాములు, రిటైల్, హోల్‌సెల్ దుకాణాల్లో రెండు బృందాలు తనిఖీ చేసి దస్త్రాలు, నిల్వ వివరాలు, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. సుదర్శన ట్రేడర్స్‌లో రూ.2.5 లక్షల విలువైన 18.45 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల, నందికొట్కూరు సహాయ సంచాలకులు శ్రీఆంజనేయ, గిరీష్, వ్యవసాయాధికారులు ప్రసాదరావు, షేక్షావలి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీమాతో రైతులకు ఆర్థిక సాయం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రైతులందరూ తప్పకుండా పంటల బీమా చేయించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం పంటల బీమాపై వ్యవసాయ, ఉద్యానవన, బ్యాంకు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీమా చేస్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయినా.. రైతులకు ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. జిల్లాలోని సాగు చేసిన పంటలకు బీమా చేయించే విధంగా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతుల నుంచి సమస్యలు రాకూడదన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ ఏడీ నాగరాజు, ఎల్‌డీఎం రవీంద్రకుమార్ పాల్గొన్నారు.

నీటి విడుదల చేయాలని వినతి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: కేసీ కెనాల్ ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసి రైతులకు ఆదుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైఎస్.రెడ్డి, బెక్కం రామసుబ్బారెడ్డిలు కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో సమితి సభ్యులతో కలెక్టర్ రాజకుమారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిని విడుదల చేయాలని కేసీ కెనాల్ కార్యనిర్వాహణ అధికారిని కలిసి విన్నవిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని వాపోయారు. పిండ దశలో ఉన్న పైర్లకు నీటిని విడుదల చేయకపోతే దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న రామకృష్ణారెడ్డి, రాముడు, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్‌రావు, చౌడేశ్వరరెడ్డి, బాచం వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సమితి నాయకులు

సంక్షిప్త సమాచారం

● వెలుగోడు : స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులకు తహసీల్దారు శ్రీనివాసగౌడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పీ-4 సర్వేతో పాటు మండలంలోని మధ్యతరగతి, పేదకుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం సమగ్ర సర్వే చేపట్టాలని సూచించారు.

● వెలుగోడు : పట్టణంలోని మండల పరిషత్తు కార్యాలయంలో బీఎల్‌వోలకు ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పీ-6, 6ఎ, 7, 8లను ఎలా పూర్తి చేయాలి, తొలగింపులు, సవరణలపై అవగాహన కల్పించినట్లు ఎంపీడీవో తెలిపారు.

● వేల్పనూరు(వెలుగోడు) : ఈ నెల 16వ తేదీన కర్నూలులో జరిగే ఉమ్మడి జిల్లాల గ్రామీణ వైద్యుల మహాసభకు హాజరు కావాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు జాకీర్‌హుసేన్, నాగశేషులు తదితరులు కలసి ఆహ్వానించారు.

● వెలుగోడు : పట్టణంలోని పలు కాలనీల్లో తెదేపా నాయకులు ఖలీల్‌ఖాన్, శంకర్‌రెడ్డి, సూర్యనారాయణ తదితరులు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే : పాణ్యం సమీపంలో అధిక లోడ్‌తో వెళ్తున్న ఐదు లారీలను పట్టుకున్నట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బనగానపల్లె నుంచి గడివేముల వైపు వెళ్తున్న లారీల దస్త్రాలు పరిశీలించి జరిమాన విధించామన్నారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే : బలపనూరు సమీపంలో ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు నంద్యాలకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీకొట్టింది. గాయపడిన ఇద్దరిని స్థానికులు శాంతిరాం వైద్యశాలకు తరలించారు.

పూడిక పెరిగి.. నీరు తరిగి..

☛ డిస్ట్రిబ్యూషన్ తొట్ల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు మండలం నాగటూరు ఎత్తిపోతల పథకం నుంచి పంట పొలాలకు నీరందించడం కష్టమవుతోంది. పంట కాల్వలు లేక అన్నదాతలు ఇబ్బందిపడుతున్నారు. ఎత్తిపోతల నుంచి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ వరకు నీరు వెళతున్నా.. పంట కాల్వలు లేక పొలాలకు నీరందడం లేదు. సమీప రైతులు మోటార్లు వేసుకుని నీరు పారించుకుంటున్నారు.

● నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా మండలాల పరిధిలోని 9,800 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఫేస్-1, 2 పథకాలను ఏర్పాటు చేశారు. ఈ పథకం ఆది నుంచి సమస్యలతో ముందుకు సాగుతోంది. ప్రస్తుతం విద్యుత్తు తీగలు చోరీకి గురయ్యాయి. వీటికి మరమ్మతులు చేయించాలి. 2018లో మొదటి పథకం, 2000 సంవత్సరంలో రెండో పథకం ప్రారంభమయ్యాయి. పంట కాల్వలు ఏర్పాటు చేయకుండానే గుత్తేదారులు బిల్లులు తీసుకొని వెళ్లిపోయారు. అప్పటి నుంచి నేటి వరకు పంట కాల్వలకు నీరు పారడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.

● పగిడ్యాల రహదారిలో ఉన్న డిస్ట్రిబ్యూషన్ తొట్టి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. ఇక్కడి సమీప రైతులకు నీరందక మోటార్లు వేసుకుని పంటలకు నీరు పారించుకుంటున్నారు. స్థానికంగా ఉన్న కాల్వల్లో పిచ్చి మొక్కలు పెరిగి పూడికతో నిండిపోయాయి. చుక్క నీరు ముందుకు పారడం లేదు. దీంతో అన్నదాతలు తొట్లకు మోటార్లు వేసుకుని నీటిని తోడుకుంటున్నారు.

● పంట పొలాల్లో ఏర్పాటు చేసి తొట్ల వద్ద పంట కాల్వలు లేక నీరు వదిలితే సమీప పొలాల్లో వృథాగా నీరు పారుతోంది. దీంతో అన్నదాతలు అక్కడ కూడా మోటార్లు వేసుకుని వ్యయ, ప్రయాసలతో నీటిని పంట పొలాలకు తరలించుకుంటున్నారు. అధికారులు, పాలకులు స్పందించి పంట పొలాలకు కాల్వలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

ఎత్తిపోతల డిస్ట్రిబ్యూషన్ తొట్టి వద్ద పెరిగిన మొక్కలు

కాల్వలో మొక్కలు పెరగడంతో కాల్వ దుస్థితి

పూడుకుపోయిన పంట కాల్వ

దేశ సంపద ప్రజలే

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: దేశ సంపద ప్రజలేనని డాక్టర్ వేణు కార్తికేయ పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చక్కటి అవగాహనతో ఆరోగ్యవంతమైన సంతానాన్ని పొందాలని తెలిపారు. ఇందుకు వైద్యఆరోగ్యశాఖ ఎంతో మెరుగైన సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీహెచ్ఈవో బీసీ హుస్సేన్‌రెడ్డి, పీహెచ్ఎన్ అమీనాబీ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

'రెగ్యులర్ చేయాలి'

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలని ఒప్పంద అధ్యాపకుల ఐకాస కార్యదర్శి జబ్బార్ అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు.

NAME CORRECTION
It is for general information that I, SEGU ARAVINDA SREE, residing at H.No: 25-684-361, Padmavathi Nagar, Nandyal-518501, Nandyal Dist., Andhra Pradesh, declare that my mother's name has been wrongly written as SEGU MADHAVI in my passport. The actual and correct name of my mother is SEGU VENU MADHAVI, which may be amended accordingly.
It is certified that I have complied with other legal requirements in this connection.
SEGU ARAVINDA SREE

(c) eenadu

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న కమిటీ సభ్యులు

ఘనంగా ఉరుసు మహోత్సవం

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని చిన్నమకానం వీధిలోని హజరత్ షాహే మహ్మద్‌గౌస్‌పీర్‌షా ఖాద్రీ ఉరుసు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్థానిక దర్గాలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. మధ్యాహ్నం దర్గా ఆవరణలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు లాలుమియ్యాఖాద్రీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

బేతంచెర్ల,న్యూస్‌టుడే: బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో పీ4 కార్యక్రమం గురించి కమిషనర్ హరిప్రసాద్ అధ్యక్షతన ఆర్పీలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పట్టణంలో మొత్తం 385 మంది పేదరికంలో ఉన్న వారిని గుర్తించినట్లు ఆయన తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం దాతృత్వం గలవారు ముందుకు రావాలని కోరారు. పేదరిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని గుంప్రమాన్‌దిన్నె ఎస్సీ కాలనీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. - పక్కీరయ్య.
✔: శునకాల బెడద తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసశర్మ, ఈవోపీఆర్డీ, శిరివెళ్ల.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: డి.వనిపెంట నుంచి ముత్యాలపాడు గ్రామానికి వెళ్లే దారి అధ్వానస్థితికి చేరుకుంది. మరమ్మతులు చేపట్టండి. - రవి, డి.వనిపెంట.
✔: మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తున్నాం. - కొండారెడ్డి, పీఆర్ఏఈ.

బనగానపల్లి, న్యూస్‌టుడే: ?: కొండపేటలోని మూడు స్తంభాల గుడి సమీపంలో రోడ్డుపై మురుగు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - జమీల్‌బాషా, కాలనీవాసి.
✔: మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకుంటాం. - సతీష్‌కుమార్‌రెడ్డి, ఈవో.

అవుకు, న్యూస్‌టుడే: ?: అవుకులోని మూలమ్మగుడి రహదారిలో కూడలి వద్ద మురుగు నిల్వ ఉంటోంది. - వెంకటేశ్వర్లు, అవుకు.
✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: పంచాయతీ రాజ్ విశ్రాంతి భవనానికి ప్రాంతంలో ప్రధాన కాల్వ వ్యర్థాలతో నిండిపోయింది. - వెంకటేశ్వర్లు, కొత్తబస్టాండు ఏరియా.
✔: సిబ్బందితో కాల్వలోని వ్యర్థాలను తొలగిస్తాం. - హనుమంతరెడ్డి, ఇన్‌ఛార్జి శానిటరీ అధికారి.
?: శ్రీనివాసనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో వర్షం వస్తే నీరు నిల్వ ఉంటోంది. - మల్లికార్జున, శ్రీనివాసనగర్.
✔: ప్రభుత్వ నిధులు వస్తే కాల్వల నిర్మాణాలు చేపడతాం. - సురేశ్, మున్సిపల్ ఏఈ.

చెర్లోపల్లెకు సరికొత్త శోభ

వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి బీసీ

అవుకు, న్యూస్‌టుడే: అవుకు మండలంలో పునరావాస గ్రామమైన చెర్లోపల్లెకు అన్ని వసతులు కల్పించి సరికొత్త శోభను తీసుకురానున్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామాన్ని సందర్శించి పూర్తయిన సీసీ రహదారి నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రహదారుల నిర్మాణానికి రానున్న రోజుల్లో మరో రూ.60 లక్షలు కేటాయించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకుడు ఉగ్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు ఐవీ పక్కీరారెడ్డి, కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, చల్లా విజయభాస్కరరెడ్డి, తెదేపా గిరిజన విభాగం నాయకుడు రమణానాయక్, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ అరుణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి మృతి బాధాకరం

బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వీధి కుక్కల దాడిలో చిన్నారి మధుప్రియ మృతి బాధాకరమని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. కుక్కల నియంత్రణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని పంచాయతీ అధికారులకు తెలిపారు. మధుప్రియ కుటుంబాన్ని ఆర్డీఓ నరసింహులు, ఇన్‌ఛార్జీ ఎంపీడీవో నాగరాజులు శుక్రవారం పరామర్శించారు. కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందడం బాధాకరమన్నారు.

బీఎల్ఓల విధులపై అవగాహన

డోన్, న్యూస్‌టుడే: ఓటరు నమోదు విషయంలో బీఎల్ఓలు సరైన జాగ్రత్తలు నిబంధనల ప్రకారం నమోదు చేయాలని ఆర్డీఓ నరసింహులు అన్నారు. శుక్రవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో బీఎల్ఓల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో బీఎల్ఓకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు
● ఈనాడు ఫోన్-ఇన్‌లో ఏడీఏ సుధాకర్

ఫోన్‌లో సమస్యలు వింటున్న ఏడీఏ సుధాకర్

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడీఏ సుధాకర్ అన్నారు. ఖరీఫ్ నేపథ్యంలో సాగులో యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ తదితర సమస్యలు, సలహాల కోసం ఈనాడు ఆధ్వర్యంలో కోవెలకుంట్ల వ్యవసాయ సబ్‌డివిజన్ ఏడీఏ సుధాకర్‌తో ఫోన్ ఇన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రైతులు ఫోన్ ద్వారా అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

?: మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించి ఆకు చిగుళ్లను కొరికేస్తూ పెరుగుదల లేకుండా చేస్తున్నాయి. - రామచంద్రుడు, దొర్నిపాడు.
✔: ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు సమస్య వేధిస్తోంది. దీని నివారణకు ఫార్టెంజా లేదా అంప్లిగోన్ లీటరు నీటికి 5 మి.లీ. కలిపి పంటపై పిచికారీ చేయాలి.

?: మొక్కజొన్న పంటలో కలుపు సమస్య అధికంగా ఉంది. దీని నివారణ కోసం ఎలాంటి గడ్డి మందు వాడాలి. - సూర్యనారాయణరెడ్డి, అల్లూరు.
✔: ఎకరాకు కిలో చొప్పున అట్రజన్ మందును విత్తనానికి ముందే వాడాల్సింది.

?: మినుము పంటలో పండాకు తెగులు ఎక్కువగా ఉంది. దీని నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి. - శేఖర్‌రెడ్డి, కోవెలకుంట్ల.
✔: విత్తుకోవడానికి ముందే విత్తనశుద్ధి చేసుకోవాలి. వేరే రకం విత్తనాన్ని వాడాలి. పండాకు పంటంతా వ్యాప్తి చెందకుండా ఏదైనా పురుగుమందు వాడొచ్చు.

?: వరి సాగులో పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని యంత్రసాయంతో విత్తుకోవడం ఎలాగో సలహా చెప్పగలరు. - పుల్లయ్య, పేరుసోముల.
✔: ప్రభుత్వం 50శాతం రాయితీతో వరినాటు యంత్రాలను అందిస్తోంది. యంత్ర సాయంతో నాటు వేసుకోవడం వల్ల కూలీల ఖర్చులు మిగులుతాయి.

?: వరిపంట కోసం నారుమళ్లు వేశాం. గాలులు ఎక్కువగా వీస్తుండటంతో మొలక రావడం లేదు. ఎలాంటి చర్యలు తీసుకోవాలి. - చంద్రుడు, కలుగొట్ల.
✔: నారుమళ్లలో పలుచగా నీరు ఉండేలా చూసుకోవాలి. 24 గంటల పాటు విత్తనాన్ని నీటిలో నానబెట్టాలి. సూడోమోనాస్ కిలో విత్తనానికి 4 గ్రా. కలిపి విత్తన శుద్ధి చేస్తే పెరుగుదల ఉంటుంది.

?: ఏటా ఒక కారు శనగ పంట మాత్రమే వేస్తుండటంతో లాభాలు లేక నష్టపోతున్నా. పొలాన్ని ఖాళీగా ఉంచకుండా రెండు పంటలు వేసుకునేందుకు అవకాశం ఉందా. - మధుసూదన్, కోవెలకుంట్ల.
✔: ఏటా శనగ పొలంలో ఒక పంట మాత్రమే సాగు చేయడం వల్ల రైతులు లాభాలు పొందలేకపోతున్నారు. శనగకు ముందు తక్కువ వ్యవధి ఉన్న మినుము, కొర్ర, సోయాబీన్ వంటి పంటలు వేసుకొని లాభాలు పొందవచ్చు.

ప్రమాదం ముప్పు.. కలగని కనువిప్పు

ప్రమాదమని తెలిసినప్పటికీ నాపరాళ్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టరుపై కూలీలు ప్రయాణిస్తున్నారు. బెలుం నాపరాళ్ల గనుల నుంచి ట్రాక్టర్లలో నాపరాళ్లు అధికంగా తాడిపత్రికి తరలిస్తుంటారు. గనిలో ట్రాక్టరుకు లోడు చేసి అన్‌లోడ్‌కు అదే ట్రాక్టరులో నాపరాళ్లపై కూర్చొని కూలీలు ప్రయాణిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే పెద్ద నష్టం జరుగుతుంది. అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – న్యూస్‌టుడే, కొలిమిగుండ్ల

ప్రయాణికులకు విశ్రాంతి గది

ఓర్వకల్లు మండలం సోమయాజుల పల్లె నుంచి గుత్తి అడ్డ రోడ్డు వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి 340-బి రహదారి పక్కన ప్రయాణికుల సౌకర్యార్థం విశ్రాంతి గది, మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. బేతంచెర్ల సమీపంలో బలపాలపల్లె రహదారి సమీపంలో ఒకటి, సోమయాజులపల్లె సమీపంలో, డోన్ పట్టణ సమీపంలో ఒకటి చొప్పున మొత్తం మూడుచోట్ల విశ్రాంతి గదులను నిర్మిస్తున్నారు. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

నిర్లక్ష్యానికి ఎనిమిదేళ్లు

చాగలమర్రి పట్టణంలో తహసీల్దారు భవనం నిర్మాణం ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభమై 40 శాతం పనులు జరిగి నిలిచిపోయింది. వైకాపా ప్రభుత్వం హయాంలో నిలిచి పోయిన పనులను పట్టించుకోలేదు. పిల్లర్లకు మించి మొక్కలు చెట్లుగా పెరిగిపోయాయి. పంచాయతీ రాజ్ అధికారులు ఇప్పటి వరకు మూడు సార్లు నిధుల కోసం ప్రతిపాదనలు పంపారు. కలెక్టరు ఆదేశాలు కోసం వేచిచూస్తున్నామని స్థానిక అధికారులు తెలిపారు. ఇప్పటికైనా పనులు పూర్తి చేయాలని సిబ్బంది కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చాగలమర్రి

దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం

డోన్, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషిచేస్తోందని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద విభిన్న ప్రతిభావంతులకు సహాయ పరికరాల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావుయాదవ్, ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల సహాయసంచాలకులు పాతిమా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్లసూర్యప్రకాశ్‌రెడ్డి

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉప కేంద్రం నిర్వహణ, ఇతర మరమ్మతుల కారణంగా పట్టణంలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు అధికారులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని వారు తెలిపారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఆయా విద్యుత్తు ఉప కేంద్రాల్లో విద్యుత్తు సరఫరాను శనివారం నిలిపివేయనున్నట్లు ఏఈ రాజశేఖర్ తెలిపారు. విద్యుత్తు ఉపకేంద్రాల్లో మరమ్మతు పనులు చేస్తున్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం పలుకూరు, యనకండ్ల విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ గర్జప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డోన్, న్యూస్‌టుడే: మండలంలోని మల్యాల సబ్‌స్టేషన్ పరిధిలో యాపదిన్నె ఫీడర్ కింద ఆర్‌డీఎస్ఎస్ ఆధ్వర్యంలో 11 కేవీ లైన్ పనులు చేపడుతున్నందున యాపదిన్నె, ఎద్దుపెంట, తాడూరు గ్రామాలకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని డీఈ నాగేంద్ర తెలిపారు.

మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారం

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి మల్లీశ్వరి

డోన్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కోర్టు పెండింగ్ కేసులకు సత్వర న్యాయం పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి మల్లీశ్వరి అన్నారు. శుక్రవారం డోన్ బార్ అసోసియేషన్ మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఇరు వాదుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ న్యాయసంస్థ, రాష్ట్రన్యాయసంస్థ ఆదేశాల ప్రకారం ఆయా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు మధ్యవర్తిత్వంతో ఎలాంటి ఖర్చులు లేకుండా ఇరు వర్గాల సమక్షంలో వారి అంగీకారంతో రాజీ అయితే సత్వర న్యాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మధ్యవర్తిత్వ న్యాయవాది నందిపల్లె నారాయణ, డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శీలం భాస్కర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి మద్దయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

భక్తులతో కలిసి వస్తున్న బీసీ ఇందిరమ్మ, భక్తులు

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయాధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం చీర సారె సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి ఇందిరమ్మ భక్తులతో కలిసి గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయం నుంచి చీర సారెతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూజలు చేసి సమర్పించారు. చెక్కభజన, కోలాటం భక్తులకు విశేషంగా ఆకట్టుకున్నాయి.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో ఆషాఢ మాసం మూడో శుక్రవారం సందర్భంగా వారాహిమాతకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో వాసవీ మహిళా మండలి మహిళలు పుష్పార్చన, మహామంగళ హారతి నిర్వహించారు.

అవుకు, న్యూస్‌టుడే: స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అన్నవరం సమీపంలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని శాకంబరీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు దర్శించుకున్నారు.

ఆధ్యాత్మికం

ఆలయాల్లో సినీ ప్రముఖుల సందడి

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని సినీ గాయకుడు విజయ్‌ప్రకాశ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎగువ, దిగువ ఆలయాల్లోని స్వామి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జ్యేష్ఠాభిషేకం మహోత్సవాన్ని తిలకించి అన్నమయ్య కీర్తనలు ఆలపించారు.

దర్శనానికి వెళ్తున్న సినీ గాయకుడు విజయ్‌ప్రకాశ్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు శుక్రవారం పట్టణంలోని కాళికా మాతాలయంలో పూజలు చేశారు. బ్రహ్మంగారి మఠంలో పూజల అనంతరం ఆయన హైదరాబాదుకు తిరిగి వెళ్తూ ఆళ్లగడ్డ కాళికామాతాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ అధ్యక్షుడు రవీంద్రాచారి, ఉపాధ్యక్షుడు కృష్ణమాచారి ఆధ్వర్యంలో వేద పండితులు స్వాగతం పలికారు. ఆయనతో పాటు జబర్దస్త్ నటుడు వన్స్‌మోర్ వాసు ఉన్నారు. వారు అమ్మవారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పూజల్లో పాల్గొన్న సంపూర్ణేష్ బాబు

యూనియన్ బలోపేతానికి కృషి

వేడుకలు నిర్వహిస్తున్న యూనియన్ నాయకులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఎంప్లాయిస్ యూనియన్ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోవెలకుంట్ల ఆర్టీసీ డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎంపీ నాగేశం, డీడీ గిరి అన్నారు. స్థానిక ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, రమణ, సుహాసిని, హుసేనమ్మ, వెంకటపతి, శేఖర్, బాషా పాల్గొన్నారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే ఎంప్లాయిస్ యూనియన్ ధ్యేయమని ఈయూ రీజనల్ సహాయ కార్యదర్శి రమణారెడ్డి, డిపో అధ్యక్షుడు కె సీతారాంరెడ్డి పేర్కొన్నారు. ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ వార్షికోత్సవం సందర్భంగా ఈయూ నాయకులు, సభ్యులు శుక్రవారం ఆర్టీసీ డిపో గేటు వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో లీడింగ్ హ్యాండ్ గోపాల్, నాయకులు ఎన్‌వీ రాముడు, ఎస్.కె.హుస్సేన్ పాల్గొన్నారు.

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో పంచాయతీ పురోగతి సూచిక అనే అంశంపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. శిక్షకురాలు సుజాత, నాగకిరణ్, ఎంపీడీవో రాజేంద్రప్రసాదు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీల డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ సహాయకులు, ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చారు. పంచాయతీల పురోగతిపై చర్చించారు.

జాగ్రత్తలతోనే తల్లీబిడ్డల ఆరోగ్యం

ప్యాపిలి, న్యూస్‌టుడే: పిల్లల శ్రేయస్సు కోసం తల్లులు వెంటవెంటనే గర్భం దాల్చకుండా జాగ్రత్తలు పాటించాలని పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.రంగారెడ్డి, డా.రాహుల్ పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కుటుంబ ప్రణాళిక ఏర్పాటు చేసుకుంటే ఆరోగ్యకరంగా జీవించవచ్చన్నారు.

రాజకీయాలకు అతీతంగా పథకాల అమలు

కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

బావిపల్లె (ప్యాపిలి), న్యూస్‌టుడే: పార్టీలతో పని లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్‌తో కలిసి శుక్రవారం మండలంలోని బావిపల్లె, హుస్సేనాపురం, పీఆర్‌పల్లె గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్నా తల్లికి వందనం పథకం వర్తిస్తుందన్నారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణయాదవ్, ఖాజాపీర్, బావిపల్లె లింగన్న, ప్రసాద్, సతీష్, చంద్రశేఖర్, అలేబాద్ పరమేష్, రాజశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీరారెడ్డిపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత తెదేపాతోనే సాధ్యమని గ్రామ తెదేపా నాయకులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వీరారెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం జరిగిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లెవేముల(చాగలమర్రి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల తెదేపా నాయకుడు తూర్పింటి నడిపి ఓబయ్య తెలియజేశారు. మండలంలోని మల్లెవేముల గ్రామంలో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు హరిఓబులేసు, లక్ష్మీఓబులేసు, ఓబులేసు, బాలనరసింహులు, పుల్లయ్య, కల్యాణ్, నరేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

రుద్రవరం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తోందని తెదేపా నాయకులు సురేశ్ పేర్కొన్నారు. గ్రామంలో శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాదిలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరాంజనేయులు, హేమంత్, సంజు, శ్రీనివాస్, ఎర్రమద్ది, బజారు, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులకు కరపత్రాలను అందిస్తున్న సురేశ్ తదితరులు

సంక్షిప్త సమాచారం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో విధులు నిర్వహించే సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. గ్రామంలోని 3వ సచివాలయాన్ని ఎంపీడీవో శుక్రవారం తనిఖీ చేసి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: స్థానిక పీహెచ్‌సీలో శుక్రవారం మెడికల్ కాలేజ్ సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ ఆధ్వర్యంలో ఎన్‌సీడీ 3.0 క్వాలిటీ అసెస్‌మెంట్ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో నంద్యాల మెడికల్ కళాశాల విద్యార్థులు గ్రామంలోని పలు కాలనీలో ఇంటింటికి తిరుగుతూ వ్యాధులపై సర్వే నిర్వహించారు.

టంగుటూరు (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: టంగుటూరు గ్రామంలోని పీహెచ్‌సీ కేంద్రం వైద్యులు డా.సొహైల్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్గించారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: అఖిల భారత యాదవ సంఘం చేపట్టిన కలశ యాత్ర జయప్రదం చేయాలని యాదవ సంఘం రాయలసీమ కన్వీనర్ శేషఫణి యాదవ్ కోరారు. యాత్ర ఈ నెల 18న బనగానపల్లికు చేరుకుంటుందని తెలిపారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పాఠశాలలు, దేవాలయాలు ఇతర పవిత్ర ప్రదేశాల సమీపంలో నిషేధిత మత్తుపదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సురేష్ హెచ్చరించారు. పాఠశాలల సమీపంలో అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

డోన్, న్యూస్‌టుడే: అనుభవజ్ఞుడైన చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలనే ఉద్దేశంతోనే జనసేన పార్టీ తెదేపాతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిందని జనసేనపార్టీ డోన్ నియోజకవర్గ కన్వీనర్ బ్రహ్మం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఆర్థికమంత్రి బుగ్గన.. జనసేనను తెదేపాలో కలుపుకోవాలని చూస్తున్నారనడాన్ని ఆయన ఎద్దేవా చేశారు.

పట్టణ పారిశుద్ధ్యం పట్టించుకోరా?
❍ వాడివేడిగా కౌన్సిల్ సమావేశం

కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలను చదివి వినిపిస్తున్న మున్సిపల్ సిబ్బంది

డోన్ పట్టణం న్యూస్‌టుడే: పట్టణంలోని పాతపేటలో పారిశుద్ధ్యం మెరుగుపడటం లేదని, సిబ్బందిని పెంచి పరిశుభ్రతా చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకుండా పోతుందని తెదేపా మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొట్రికె హరికిషన్ కౌన్సిల్‌లో నిలదీశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. పాతపేట కాలనీలో పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలని వైస్ ఛైర్మన్ హరికిషన్ కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. అన్న క్యాంటీన్‌లో వినియోగించే నీరంతా పక్కనున్న గుంతల్లో నిల్వ ఉండి రోడ్డుపైకి, ప్లాట్లల్లోకి వస్తుందని, ఆ ప్రాంతంలో సీసీ డ్రైన్లు నిర్మించడం ద్వారా నీరు రోడ్డుపైకి ప్రవహించకుండా చేయాలని కౌన్సిల్‌లో అధికారులను కోరారు. కౌన్సిల్‌లో మొత్తం 20 అంశాలు చర్చకు రాగా..వాటిని సభ్యులు ఆమోదించారు.

పరికరాలు ఇలా.. వ్యాయామం చేసేదెలా?

వ్యాయామ ఔత్సాహికుల కోసం ఉద్యానవనాల్లో పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. పర్యవేక్షణ లేక పోవడంతో ఏళ్ల పాటు ఉండాల్సిన పరికరాలు తక్కువ కాలంలోనే పనికిరాకుండా పోయాయి. మున్సిపాలిటీల్లో వ్యాయామ పరికరాల నిర్వహణ లేక నిరుపయోగంగా మారిపోయాయి. పలు ఆట వస్తువులు సైతం తుప్పుపట్టిపోయాయి. మున్సిపల్ యంత్రాంగం స్పందించాలని పుర ప్రజలు కోరుతున్నారు.

మూలకు చేరిన సామగ్రి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పురపాలికలో పార్కు లేకపోవడం పెద్దలోటుగా ఉంది. 2018లో తెదేపా ప్రభుత్వ హయాంలో పార్కు కోసం స్థలం మంజూరు, ప్రహరీ నిర్మాణం జరిగింది. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇక్కడ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదు. ఆళ్లగడ్డ పురపాలికగా మారి 13ఏళ్లు దాటుతున్నా పార్కు ఏర్పాటు కాగితాల్లో తప్ప క్షేత్రస్థాయిలో వాస్తవ రూపం దాల్చడం లేదు. 2017లో స్వచ్ఛాంధ్ర పథకం కింద రూ.2.80లక్షలతో వ్యాయామ పరికరాలు వచ్చాయి. వీటిని పార్కులో ఉంచి ప్రజలు నడకతోపాటు వ్యాయామం చేసేందుకు అందుబాటులో ఉంచాలి. అసలు పార్కే లేకపోవడంతో గత 8 ఏళ్లుగా ఇవి పురపాలక కార్యాలయంలోనే వృథాగా పడి ఉన్నాయి.

పరిశీలన

నిర్వహణ శూన్యం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో కేవీఎస్ కాలనీ మున్సిపల్ పార్కులో రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో 40 మందికి పైగా జిమ్ పరికరాలను వినియోగిస్తుంటారు. ఈ పార్కుకు 2019లో రూ.7.50 లక్షల విలువ చేసే పరికరాలు మంజూరయ్యాయి. 2020లో పార్కులో రూ.40వేలకు పైగా వ్యయం చేసి పరికరాలను అమర్చేందుకు, పరికరాల వద్ద సిమెంట్ బెడ్ వేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. డబుల్ ఎయిర్ వాకర్, రోవర్, చెస్ట్ ప్రెస్ డబుల్, హార్స్ రైడ్ తదితర పరికరాలను ఏర్పాటు చేశారు. పరికరాలు బాగానే ఉన్నా.. కొన్నింటికి గ్రీజ్, ఆయిల్ పట్టించకపోవడంతో గట్టిగా మారిపోయాయి. పరికరాల వద్ద గడ్డి పెరిగిపోయింది. వాటి నిర్వహణ చూసే దిక్కే లేకుండా పోయింది. డబుల్ ఎయిర్ వాకర్, రోవర్, చెస్ట్ ప్రెస్ డబుల్, హార్స్ రైడర్ వంటి పలు పరికరాల వద్ద సిమెంట్ బెడ్ సరిగ్గా వేయకపోవడంతో పరికరాలను అమర్చినప్పుడు ఇనుప చువ్వలు పైకి తేలి ప్రమాదకరంగా మారాయి.


పరికరం వద్ద తొలగించని గడ్డి

(c) eenadu

ఈనాడు ఒడిశా

వరదలతో జనజీవనం అస్తవ్యస్తం

బాధితులకు కిచిడీ వడ్డిస్తున్న మానస్‌రంజన్ భుయా

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిద్నాపూర్ జిల్లా ఘటాల్, చంద్రకోణా, కేస్‌పూర్, ఇతర ప్రాంతాలు మళ్లీ వరద గుప్పెట్లో చిక్కుకున్నాయి. పలు డ్యామ్‌ల నుంచి నీటిని విడిచిపెట్టడంతో కంసావతి, శీలావతి, సువర్ణరేఖ తదితర నదులు వరదనీటితో ఉప్పొంగాయి. దీంతో లోతట్టు ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి మానస్‌రంజన్ భుయా, జిల్లాకలెక్టర్ ఖుర్షీద్ ఆలీ ఖాదరీ వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. వరద బాధితులకు అందుతున్న సహాయాన్ని అధికారులకు అడిగి తెలుసుకున్నారు. మానస్ వరద బాధితులకు కిచిడీ వడ్డించి, ప్లాస్టిక్ పరదాలు పంచారు.

కొండలెక్కి.. వాగులు దాటి..!

వాగు దాటుతున్న కలెక్టర్ సోమేశ్, ఇతర అధికారులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఢెంకనల్ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల అమలు తీరుని సమీక్షించేందుకు కలెక్టర్ సోమేశ్‌కుమార్ ఉపాధ్యాయ్ కొండలెక్కుతూ వాగులు దాటి అధికారులను ఆశ్చర్యానికి గురిచేశారు. జిల్లాలోని వెనకబడిన సమితి కంకదహడ్ పరిధిలోని వివిధ మారుమూల గ్రామాల్లో విద్య, వైద్యం, అంగన్‌వాడీ సేవలు, ఇతర వాటిని ఆయన స్వయంగా పరిశీలించారు. కర్గాలే, కంటులో, డంగపాల్ తదితర గ్రామాల్లో పర్యటించిన సోమేశ్ అధికారులకు పలు సూచనలు చేశారు. డంగపాల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వంట పాత్రలు బాగోలేకపోవడంతో వాటిని వెంటనే మార్చాలని, కొత్తవి కొనుగోలు చేయాలని ఆదేశించారు. సొస్పాణి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత సమస్యను పరిష్కరించాలని బీడీవోకు దిశానిర్దేశం చేశారు. కంటులో గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ దీనిపై విచారణకు ఆదేశించారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

పట్టువీడని డ్రైవర్లు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: డ్రైవర్ల సంఘం సమ్మె శుక్రవారం నాలుగో రోజుకి చేరింది. ప్రైవేటు బస్సులు రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు పడ్డారు. సమ్మె చేస్తున్న డ్రైవర్లు డీజిల్, పెట్రోలు, నిత్యావసర సరకుల లారీలనూ అడ్డుకుంటున్నారు. దీంతో పెట్రోలు బంకుల్లో ఉన్న సరకు అయిపోవడంతో చాలావరకు మూతపడ్డాయి. రవాణాశాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా, ఇతర అధికారులతో డ్రైవర్ సంఘం ప్రతినిధులు రెండు పర్యాయాలు చర్చలు జరిపారు. వారి డిమాండ్లకు ఆమోదం తెలిపినా, తమకు లిఖితపూర్వకంగా ఇవ్వాలని సంఘ అధ్యక్షుడు ప్రశాంత ముండులి పేర్కొన్నారు. మరోవైపు మంత్రి జెనా భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ డ్రైవర్ల డిమాండ్లు ఆమోదించిన తర్వాత సమ్మె విరమించకపోవడం సరికాదన్నారు. ఆందోళన వీడి విధుల్లో పాల్గొనాలని కోరారు.

భువనేశ్వర్ శివారులో వాహనాలు అడ్డగించి నిరసన

రహంజ గ్రామానికి వరద తాకిడి

గ్రామంలో నిలిచిన నీరు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భద్రక్ జిల్లా రహంజ గ్రామంలో సువర్ణరేఖ నది నీరు శుక్రవారం ప్రవేశించింది. ఈ గ్రామంలోని 9వ వార్డులోని 30 కుటుంబాలు జల దిగ్బంధంలో ఉన్నాయి. రెండు గృహాల గోడలు నేల కూలాయి. రాష్ట్రంలో వర్షాలు తెరిపిచ్చాయి. నదుల నీటిమట్టాలు తగ్గాయి. ఎక్కడా వరద పరిస్థితి లేదని జలవనరుల శాఖ చంద్రశేఖర్ పాడి భువనేశ్వర్‌లో విలేకర్ల వద్ద పునరుద్ఘాటించారు. అక్కడక్కడా పల్లం ప్రాంతాల్లో వరదనీరు నిల్వ ఉందని చెప్పారు. రహంజ గ్రామంలో నీటి కాలువ ఉండటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు.

ఒడిశాను దోచుకుంటున్న అదానీ, అంబానీలు

- రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలు
- డబుల్ ఇంజిన్ పాలనంతా కమీషన్ల మయం
- భాజపా పాలనను దుయ్యబట్టిన రాహుల్, ఖర్గేలు

మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే

ఒడిశాను అదానీ, అంబానీ ఇతర అయిదారుగురు పెట్టుబడిదారులు దోచుకుంటున్నారని, పాలనా వ్యవహారాలన్నీ వారి గుప్పిట్లో ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం భువనేశ్వర్ వచ్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, పార్టీ కార్యదర్శి కె.సి.వేణుగోపాల్‌లకు విమానాశ్రయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్వాగతించారు. తర్వాత వారంతా బర్ముండ మైదానంలో ఏర్పాటైన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. అదానీ, అంబానీలకు భాజపా పెద్దలు ఎర్రతివాచీ పరుస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. డబుల్ ఇంజిన్ పాలనలో ఎంతమంది యువతకు ఉపాధి కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. ఇటీవల రథయాత్ర పూరీలో జరగ్గా, లక్షలాది మంది తిలకించారని, అదానీ కుటుంబం పూజలు చేయడానికి భాజపా ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా దారు విగ్రహాలను రథాలపై మరుసటి రోజువరకు ఉంచిందన్నారు. అదానీపై చూపుతున్న శ్రద్ధాసక్తులు ప్రజలపై ఉండా అంటూ నిలదీశారు.

40 వేల మంది మహిళలు అదృశ్యం

ఒడిశాలో ఇటీవల కాలంలో 40 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని, రోజుకు 15 అత్యాచార ఘటనలు జరుగుతున్నాయని, ఎక్కడా భద్రత లేదని, శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. భాజపా పాలకులు కమిషన్ల వేటలో పడ్డారని, దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఉద్యమించాలన్నారు. ఈ ప్రభుత్వం గద్దె దిగి, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు.

చిన్నారితో రాహుల్ ముచ్చట

బహిరంగ సభలో కూర్చున్న రాహుల్ వేదిక సమీపంలో కూర్చుని ఉన్న ఓ బాలికతో ముచ్చటించారు. వేదికపైకి రప్పించి వివరాలు అడిగారు. తన పేరు నీలం బస్తియా అని పరిచయం చేసుకున్న బాలిక పెద్దయ్యాక రాజకీయాల్లోకి వస్తానని చెప్పడంతో చాక్లెట్ ఇచ్చి ముద్దాడారు.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీని గజమాలతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే

మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ రాజధానిగా భువనేశ్వర్ ఆవిర్భావం, పరదీప్ ఓడరేవు, హిరాకుడ్ జలాశయం, నాల్కో, హాల్ తదితర భారీ నిర్మాణాలన్నీ కాంగ్రెస్ హయాంలో జరిగాయన్నారు. డబుల్ ఇంజిన్ పాలనలో ఏడాది కాలంలో ఈ రాష్ట్రంలో గొప్ప నిర్మాణాలు ఏదైనా జరిగాయా? అంటూ ప్రశ్నించారు. మోదీ ఒడిశాకు ఏం చేశారని, మాయ మాటలు చెప్పి మభ్యపెట్టడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యని ఎద్దేవా చేశారు. గోపాల్‌పూర్ తీరంలో యువతిపై అత్యాచారం ఘటనపై వివరాలు సేకరించామని, పార్లమెంట్‌లో వివరాలు ప్రస్తావిస్తామన్నారు. గంజాంలో ఇద్దరు దళితులను సగం గుండు కొట్టించిన ఆరెస్సెస్ పెద్దలు రోడ్డుపై ఈడ్చి, మూత్రం తాగించిన ఘటన అత్యంత దురదృష్టకరమన్నారు. రథయాత్రలో ముగ్గురు భక్తుల మృతి, 50 మంది గాయపడిన ఘటన పాలనా వైఫల్యానికి నిలువుటద్దమన్నారు. భువనేశ్వర్ నగరపాలక సంస్థ అధికారిపై భాజపా నేతల దాడి దుర్వినియోగానికి పరాకాష్టగా అభివర్ణించారు. బిజద పాలకులు తమ హయాంలో కమిషన్లు అందుకోగా, ఇప్పుడు భాజపా పెద్దలూ అదే చేస్తున్నారని మండిపడ్డారు. ఒడిశాలో కాంగ్రెస్ అధికారానికి వస్తుందని, దుష్టపాలన అంతమవుతుందని ఖర్గే చెప్పారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్, సీఎల్పీ నేత రామచంద్రకదం, కేంద్ర మాజీ మంత్రి శ్రీకాంత్ జెనా, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యుడు అజయ్‌కుమార్ లల్లూ, కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక, ఇతర నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ చేపట్టిన ఈ సమావేశానికి పెద్దసంఖ్యలో జనాలొచ్చారు. సమ్మె చేస్తున్న డ్రైవర్ల సంఘం కాంగ్రెస్ సభకు వచ్చిన వారికి అడ్డగించకుండా సహకరించినందుకు నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

మహమ్మారి.. తినేస్తోంది ఒంట్లో దూరి..!

పలు జిల్లాల్లో ప్రబలుతున్న అతిసారం

జాగ్రత్తలు పాటించకపోవడమే కారణమంటున్న వైద్యులు

“ దిగపొహండి సమితిలో సహదేవ్ టికరపడ పంచాయతీలోని ఉస్తపల్లిలో అతిసారం బారిన పడి వృద్ధుడు మృతిచెందగా, 10 మంది అస్వస్థతకు గురయ్యారు.

“ రాయగడ జిల్లాలో 20 మందికి పైగా అతిసారం బారిన పడగా ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకున్నారు. కొరాపుట్ జిల్లాలో మరో 24 మంది అతిసారంతో జయపురంలోని జిల్లా ప్రధానాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

– న్యూస్‌టుడే, జయపురం

రాష్ట్రంలో అతిసారం కేసులు ఈ ఏడాది ఎక్కువయ్యాయి. ఎక్కడికక్కడ పలు జిల్లాల్లో బాధితులు చికిత్స పొందుతున్నారు. దిగజారిన పారిశుద్ధ్య, కలుషిత జలం తాగడం ఇతర అలవాట్లతో ఈ పరిస్థితి తలెత్తుతుందని వైద్యులు చెబుతున్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

పరిశుభ్రత తప్పనిసరి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కలుషిత నీరు తాగకూడదు. బయట ఆహారం, అడవి పుట్టగొడుగులు తింటే అవి అతిసారానికి దారి తీయొచ్చు. వైరస్, బ్యాక్టీరియల్, ఇతర పరాన్నజీవుల శరీరంలోకి వెళ్లి జీర్ణవ్యవస్థను దెబ్బ తీస్తుంది. ఇంటి బయట ఆహార పదార్థాలు తినడం, బహిరంగ మల విసర్జన మానుకోవాలి. వేడి నీళ్లు తాగడంతోపాటు దోమ తెరలు ఉపయోగించాలి.

వ్యాధి లక్షణాలు ఇవే

విరోచనాలు, వాంతులు, డిహైడ్రేషన్‌కు గురికావడం, కాళ్లు, చేతులు లాగడం, జ్వరం, అలసట, కళ్లు తిరగడం, నోరు ఎండిపోవడం, చర్మం పొడిబారడం, తీవ్రమైన కడుపునొప్పి, పొత్తికడుపు నొప్పి, శరీరం శక్తిని కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి.

తాజా ఆహారం ముఖ్యం

అతిసారం బారిన పడిన బాధితులు కాచి వడబోసిన నీటిని తాగాలని వైద్య నిపుణులు తెలిపారు. వర్షాకాలంలో తాగునీటి ట్యాంకులు, బోరుబావులను తప్పకుండా శుభ్రం చేయాలని, ఉడకని మాంసం, ఫ్రిజ్‌లో నిల్వ చేసినవి కాకుండా తాజా పండ్లు, కూరగాయలు తీసుకుంటే ఆరోగ్యంతోపాటు అతిసారం బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చని సీడీఎంవో డా. రబీంద్రనాథ్ మిశ్ర తెలిపారు.

ప్రత్యేక వార్డులు

జిల్లా ప్రధానాసుపత్రిలో నాలుగు వార్డుల్లో 40 పడకలు, అవసరమైన మందులు సిద్ధం చేశాం. వార్డుల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ అతిసారానికి చికిత్స అందిస్తున్నాం
– మేనేజర్ రూప్సి మధుమితా, జిల్లా ప్రధానాసుపత్రి

రైల్వేలో ఉద్యోగాల పేరిట మోసం: నిందితుడి అరెస్టు

పోలీసుల అదుపులో నిందితుడు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రైల్వేలో టీటీఈ ఉద్యోగాల పేరిట అయిదుగురు యువకుల నుంచి రూ.62.50 లక్షలు తీసుకుని మోసం చేయడంతో బ్రహ్మపుర సదర్ ఠాణాలో గురువారం బాధితుల్లో ఒకరు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు కుకుడాఖండి గ్రామంలోని శాంతినగర్‌కు చెందిన ఎ.బిఘ్నేశ్వర రావు దొర (50) అనే వ్యక్తిని అరెస్టు చేసి శుక్రవారం న్యాయస్థానానికి తరలించినట్లు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ తెలిపారు. గంజాం జిల్లా పట్టపూర్ ఠాణా పరిధిలోని కంసామారి గ్రామానికి చెందిన బాధితుడు ఎస్.కృష్ణచంద్ర దొర (32) అతడి మిత్రులు నలుగురికి బిఘ్నేశ్వర దొరతో పరిచయమైంది. అతడు రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక్కొక్కరు నుంచి రూ.12.50 లక్షలు డిమాండ్ చేశాడు. కొన్ని రోజుల తర్వాత భువనేశ్వర్ తీసుకెళ్లి బసంత సింగ్, శుభలక్ష్మి రౌత్‌లను పరిచయం చేశాడు. బసంత సింగ్ తాను రైల్వేలో ఉద్యోగం చేస్తున్నానంటూ పలువురి అధికారుల చిత్రాలు చూపించాడు. దీంతో నమ్మేసిన బాధితులు భువనేశ్వర్ బర్మండా బస్టాండ్‌లో బిఘ్నేశ్వర దొరకు రూ.62.50 లక్షలు అందించారు. అనంతరం వీరిని కోల్‌కతాలోని బి.ఆర్.సింగ్ ఆసుపత్రిలో వైద్య పరీక్షల చేయించాడు. కొన్ని రోజుల తరువాత యువకులకు మెయిల్‌లో నియామకపత్రాలు వచ్చాయి. వాటిని చూసి అవి నకిలీవిగా నిర్ధారించుకుని బసంత సింగ్, శుభలక్ష్మిలకు పలుమార్లు ఫోను చేశారు. వారు బిజీగా ఉన్నామంటూ తప్పించుకోవడం, మరోవైపు నిందితుడు బిఘ్నేశ్వర దొర గ్రామంలో లేకపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు చివరకు పోలీసుల్ని ఆశ్రయించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని మిగిలిన నిందితుల్ని అరెస్టు చేస్తామన్నారు.

అరుణస్తంభం తాకే అవకాశం కల్పించండి

శ్రీక్షేత్రం అరుణస్తంభం వద్ద భక్తులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ జగన్నాథుని దర్శనానికి వస్తున్న భక్తులంతా అరుణ స్తంభాన్ని తాకే అవకాశం కల్పించాలని శ్రీక్షేత్ర యంత్రాంగానికి వినతులు చేస్తున్నారు. పురుషోత్తమ సన్నిధి ఎదుట సింహద్వారం చేరువలోని అరుణస్తంభాన్ని ఇదివరకు అందరూ ప్రార్థనలు చేసి తాకేవారు. చుట్టూ మూడడుగుల ఎత్తులో ఇనుప కంచె ఉండేది. దీన్ని తొలగించి అయిదడుగుల ఎత్తులో స్తంభం తాకే అవకాశం లేకుండా కంచె వేసేశారు. ఇతర పుణ్యక్షేత్రాల్లో గరుడ స్తంభాలను భక్తులు కౌగిలించుకునే వెసులుబాటు ఉందంటున్న భక్తులు శ్రీక్షేత్రం వెలుపలున్న అరుణస్తంభం తాకనీయకుండా ఇలా చేయడం సరికాదని కంచె తొలగించాలని భక్తులు శ్రీక్షేత్ర పాలనా కార్యాలయం అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేశారు.

ఆర్బీఐకు ప్రభుత్వం లేఖ

గోపాలపూర్, న్యూస్‌టుడే: ఆర్బీఐకు ప్రభుత్వం లేఖ రాసింది. ఇద్దరు అధికారులను పూరీ జగన్నాథుని ఆభరణాల లెక్కింపునకు కేటాయించాలని కోరినట్లు న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారు. గురువారం రాత్రి పూరీలో మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టులో పునర్నిర్మాణం జరిగిన రత్నభాండాగారానికి స్వామి సంపద తరలించి ఆర్బీఐ అధికారుల సమక్షంలో లెక్కించాలని నిర్ణయించామన్నారు. ఈ ప్రక్రియంతా వీడియో తీసి అనంతరం ఆభరణాల వివరాలు డిజిటలైజేషన్ చేస్తామన్నారు. త్వరలో లెక్కింపు తేదీ తెలియజేస్తామన్నారు.

నేడు భువనేశ్వర్‌కు నవీన్ రాక

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బిజద అధినేత, మాజీ ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ శనివారం భువనేశ్వర్ చేరుకోనున్నారు. మధ్యాహ్నం విమానాశ్రయంలో విమానం దిగనున్న ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు బిజద నేతలు, అభిమానులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. నవీన్‌కు గతనెల 22న ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగిన సంగతి తెలిసిందే. కోలుకున్న ఆయన ఆసుపత్రి నుంచి ఇటీవల డిశ్చార్జ్ అయ్యారు. కొద్ది రోజులు ముంబయిలోనే విశ్రాంతి తీసుకుని భువనేశ్వర్ వస్తున్నారు.

దౌలాల్ వైష్ణవ్‌కు సీఎం శ్రద్ధాంజలి

అశ్వినీ వైష్ణవ్‌ను పరామర్శిస్తున్న మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఇటీవల రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తండ్రి దౌలాల్‌వైష్ణవ్ దిల్లీ లోదీరోడ్ పరిధిలోని తన నివాస భవనంలో మృతి చెందారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి పాల్గొని దౌలాల్‌కు నివాళులర్పించారు. రాష్ట్రభాజపా అధ్యక్షుడు మన్మోహన్ సామల్, మరికొందరు పార్టీ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు రంగం సిద్ధం

- జిల్లాలో 43 వేలకు పైగా హెక్టార్లలో వరి సాగు లక్ష్యం

సమితి	వరి(హెక్టార్లలో)	పత్తి
బిసంకటక్	6,609	6,767
చంద్రపూర్	1,516	404
గుడారి	3,460	4,852
గుణుపురం	4,274	6,342
కె.సింగ్‌పూర్	4,081	2,273
కాశీపూర్	4,809	184
కొల్నార్	2,638	6,022
మునిగుడ	3,704	3,368
పద్మపూర్	6,161	3,232
రామన్నగూడ	2,784	10,650
రాయగడ	3,165	5,906

దుమ్మాగూడలో పత్తి విత్తనాలు నాటుతున్న మహిళలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించే అన్నదాత ఖరీఫ్ పంటలు పండించేందుకు సమయం ఆసన్నమైంది. ఈ ఏడాది రుతుపవనాల తాకిడి కాస్త ముందుగా ఉండటంతో గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సాగుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే విత్తనాల పంపిణీ పూర్తిచేసిన వ్యవసాయశాఖ అధికారులు సాగు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు జిల్లాలో 43 వేలకు పైగా హెక్టార్లలో వరి, మరో 50 వేల హెక్టార్లలో పత్తి పంటలు పండించేందుకు లక్ష్యం నిర్దేశించారు. వరుణుడి రాకతో ఇప్పటికే తడిసిన నేలలో అన్నదాతలు సాగు పనులు మొదలెడుతున్నారు. కొన్నిచోట్ల వరి నారు మళ్ల కోసం దుక్కి దున్నుతుండగా, మరికొన్ని చోట్ల పత్తి విత్తనాలు నాటుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇదివరకు దుక్కి దున్ని వదిలేసిన పొలాల్లో నీరు చేరడం గమనార్హం. వరుణుడు ఇదే మాదిరి కరుణిస్తే పంటలు బాగా పండే అవకాశాలున్నాయని కర్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బిసంకటక్‌లో..

జిల్లాలో 43,201 హెక్టార్లలో వరి సాగుకు అధికారులు లక్ష్యం నిర్దేశించగా, ఇందులో బిసంకటక్ సమితిలో అధికంగా 6,609 హెక్టార్లుగా ఉంది. అదే పత్తి పంట విషయానికొస్తే 50 వేల హెక్టార్లలో లక్ష్యం కాగా, రామన్నగూడలో అధికంగా 10,650 హెక్టార్లలో లక్ష్యం నిర్దేశించారు. సమితుల వారీగా వరి, పత్తి పంటల లక్ష్యాలను ఓసారి పరిశీలిస్తే..

వాతావరణం అనుకూలం

జిల్లా వ్యవసాయ ముఖ్య అధికారి బిష్ణుప్రసాద్ కర్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ పంటలకు వాతావరణం అనుకూలంగా ఉందన్నారు. దీంతో గతేడాది కంటే ఈ సారి ఎక్కువ పరిమాణంలో విత్తనాలు సరఫరా చేశామన్నారు. గతేడాది 7,900 క్వింటాళ్ల విత్తనాల సరఫరా కాగా, ఈ ఏడాది 8,200 క్వింటాళ్ల పంపిణీ చేశామన్నారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తే ఈ ఏడాది సీజన్లో పంటలు బాగా పండొచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

బొమ్మల యాత్రకు తగ్గని ఆదరణ

మట్టి, పేడతో తయారు చేసిన బొమ్మలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: సుమారు మూడున్నర శతాబ్దాలుగా ఆషాఢ పౌర్ణమి రోజున జరుగుతున్న 'బొమ్మల యాత్ర'కు నేటికీ ఆదరణ కనిపిస్తోందని పలువురు తెలిపారు. స్థానిక 'ఆమో సంస్కృతీ ఆమో పరంపర' (మన సంస్కృతీ, మన సంప్రదాయం) సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాత్రి స్థానిక జవురా వీధిలో ఆషాఢ పౌర్ణమి బొమ్మల యాత్ర సందర్భంగా ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. సంస్థ అధ్యక్షుడు సూర్యనారాయణ దాస్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్, దిగపొహండి ఎమ్మెల్యే సిద్ధాంత్ మహాపాత్ర్, భాజపా గంజాం జిల్లా అధ్యక్షుడు సరోజ్ సాబత్, భాజపా నాయకుడు తూతిక గోపి, బనమాలి శెఠి, బిశ్వనాథ్ పట్నాయక్ తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బొమ్మల యాత్ర ప్రత్యేకతలను వారు వివరించారు. ఈ సందర్భంగా అతిథులు మట్టి, పేడ బొమ్మల కళాకారులు, విలేకరులు, ఇతర ప్రముఖుల్ని సత్కరించారు. చివరిగా సాంస్కృతికోత్సవాలు జరిగాయి. ● ఖస్పావీధిలో జరిగిన పురాతన 'బొమ్మల యాత్ర'కు సందర్శకులు పోటెత్తారు. యాత్రలో మట్టి, పేడతో తయారు చేసిన వివిధ ఆకృతుల్లో బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అర్ధరాత్రి వరకూ యాత్రలో సందర్శకుల సందడి కనిపించింది. ఈ ప్రాంతాన్ని పాలించే మొహురిగడ రాజవంశీయులు గతంలో ఈ యాత్రను ప్రారంభించినట్లు పరిశోధకులు చెబుతున్నారు.

రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం చేసింది కాంగ్రెసే

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భాజపా దేశ అఖండత, సమగ్రత, సమైక్యత, అభివృద్ధికి కట్టుబడి ఉందని, రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం చేసింది కాంగ్రెస్‌గా రెవెన్యూ విపత్తుల నివారణ శాఖల మంత్రి సురేష్ పూజారి చెప్పారు. శుక్రవారం సాయంత్రం భువనేశ్వర్‌లో మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ ఇందిరాగాంధీ హయాంలో అత్యాయిక పరిస్థితి, దుర్మార్గ పాలన దీనికి నిలువెత్తు నిదర్శనమన్నారు. రాజ్యాంగంలో అనేక పర్యాయాలు సవరణలు చేసినది కాంగ్రెస్ పెద్దలేనని అన్నారు.

రత్నాకరుడికి హారతి

గోపాలపూర్, న్యూస్‌టుడే: జగన్నాథాష్టక పఠనం, కీర్తనలతో గోపాల్‌పూర్ స్వర్గద్వార తీరం గురువారం రాత్రి మార్మోగింది. గురు(వ్యాస) పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని శ్రీజగన్నాథ చైతన్య, చేతన సమితి భక్తులు సెగిడిపేటలోని స్వామి ఆలయం నుంచి నగర పరిక్రమణగా తీరానికి వచ్చిన భక్తులు సాగరునికి అభిముఖంగా జగన్నాథునికి, ఆది శంకరాచార్యునికి, పంచభూతాలకు పూజలు చేశారు. అనంతరం పండిత పద్మచరణ్‌దాస్ గీతాచార్యుడు కృష్ణ పరమాత్మను సద్గురువుగా చెప్పారు. మానవాళికి కర్తవ్యాన్ని బోధించే గీత అన్ని మతాలకు అతీతమైన ఉపనిషత్తుల సారాంశమన్నారు. సద్గురువులు పూజ్యనీయులని, వారి బోధనలు అనుసరణీయమన్నారు. ప్రవచనం ముందుగా 129వ సముద్రహారతి కార్యక్రమం భక్తులు చేపట్టారు. విశ్వశాంతి ధ్యేయంగా పూరీ శంకరాచార్య నిశ్చలానంద సరస్వతి సూచనల మేరకు ప్రతి పౌర్ణమి రాత్రి గోపాల్‌పూర్ స్వర్గద్వార తీరంలో సాగరహారతి వేడుకను జగన్నాథ భక్త సమితి ఆధ్వర్యంలో జరుగుతోంది.

సముద్రానికి హారతిస్తున్న భక్తులు

(c) eenadu

నాట్లు వేసి నిరసన

మల్కాన్‌గిరి జిల్లా కోరుకొండ సమితి నిలకంబెరు గ్రామంలో గ్రామ ప్రజలు రహదారిపై వరి నాట్లు నాటి నిరసన తెలిపారు. కోరుకొండ సమితి నిలకంబెరు గ్రామంలో ఉన్న వినాయక గుడి వద్ద రహదారి పూర్తిగా ధ్వంసమైంది. మరమ్మతుల కోసం గ్రామప్రజలు పంచాయతీ కార్యాలయంలో, కోరుకొండ సమితి అభివృద్ధి కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. గ్రామానికి అంబులెన్స్ రావడానికి కూడా ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. చివరికి గ్రామస్థులు శుక్రవారం ఉదయం రహదారిలో వరి నాట్లు నాటి నిరసన తెలిపారు. నిలకంబెరు పంచాయతీ అధికారి రాజేశ్వరి లెంకాని సంప్రదించగా సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, మల్కాన్‌గిరి

వైద్యుడి బదిలీని రద్దు చేయాలని ఆందోళన

నవరంగపూర్, న్యూస్‌టుడే: స్త్రీ, ప్రసూతి నిపుణుడు డా.సుమంత్‌రౌల్ బదిలీని రద్దు చేయాలని డిమాండు చేస్తూ శుక్రవారం నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సబ్‌డివిజనల్ ఆసుపత్రి ముందు ఆశా కార్యకర్తలు ఆందోళన చేశారు. కార్యకర్తలు తెలిపిన వివరాల ప్రకారం.. సబ్ డివిజనల్ ఆసుపత్రిపై దాదాపు 4 లక్షల మంది ప్రజలు ఆధారపడుతున్నారు. ఆసుపత్రిలో ఉన్న స్త్రీ, ప్రసూతి నిపుణుడు డా.రౌల్‌ను మంగళవారం జిల్లా ప్రధానాసుపత్రికి బదిలీ చేశారు. ఈ ఆసుపత్రికి ప్రతిరోజు 20 మంది గర్భిణులు, 50 మంది అల్ట్రా సౌండ్ పరీక్షల కోసం, నెలకు దాదాపు 70 మంది ప్రసవం కోసం వస్తున్నారు. ఇక్కడ వైద్యుడు లేకపోవడంతో రెండు రోజుల్లో ఆరుగురిని జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యుల కొరతతో గర్భవతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బదిలీని రద్దు చేయాలని కోరారు.

ప్లకార్డులు పట్టుకుని బైఠాయించిన ఆశా కార్యకర్తలు

హోరాహోరీగా ఖోఖో పోటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్ తరపున ఐసీఎస్ఈ జోనల్ స్థాయి అండర్-14, 17, 19 బాలబాలికల ఖోఖో పోటీలు శుక్రవారం జరిగాయి. స్థానిక కళ్లికోట విశ్వవిద్యాలయం క్రీడామైదానంలో నిర్వహించిన ఇందులో నిర్వాహక జోసెఫ్ కాన్వెంట్ స్కూల్, గురునానక్ పబ్లిక్ స్కూల్, సెయింట్‌విన్సెంట్ కాన్వెంట్ స్కూల్, కార్మెల్ హయ్యర్ సెకండరీ స్కూల్ (ఛత్రపురం), జయశ్రీ కెమికల్స్ ఉన్నత పాఠశాల (గంజాం) బాలబాలికల జట్లు తలపడ్డాయి. ఈ పోటీల తుదిపోరులో గెలుపొందిన జట్లు కేంఝర్‌లో జరగనున్న ప్రాంతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు చెప్పారు. అలాగే డీపాల్, ఎంపీవీ, గురునానక్ పబ్లిక్ స్కూళ్లలో ఐసీఎస్ఈ చదరంగం, క్యారమ్స్, తైక్వాండో, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీలు జరిగాయి. ● రాష్ట్ర ఖోఖో ఉన్నత శిక్షణ కేంద్రం వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. భువనేశ్వర్‌లో కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గురువారం నిర్వహించిన వేడుకలకు అతిథులుగా అదనపు కార్యదర్శి నెల్సన్ లక్రా, క్రీడాశాఖ ఉపకార్యదర్శి పద్మచరణ్ సాహులు హాజరయ్యారు.

కార్మెల్, జయశ్రీ పాఠశాల బాలుర జట్ల ఆట

అమ్మ కోసం మొక్క..!

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక మహామాయి మహిళా మహా విద్యాలయ మీనాక్షినగర్‌లోని నూతన ప్రాంగణం-2లో వన మహోత్సవాల సందర్భంగా శుక్రవారం 'అమ్మ కోసం మొక్క' పేరిట మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అంతా విరివిగా మొక్కలు నాటాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. మహా విద్యాలయ యూత్ రెడ్ క్రాస్, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్. చిత్రంలో ఇతర అతిథులు, నిర్వాహకులు

భోల్‌భం యాత్రపై సమీక్షా సమావేశం

జయపురం, న్యూస్‌టుడే: ఈనెల 14వ తేదీ నుంచి శ్రావణ సోమవారాలు ప్రారంభం కానున్నాయి. కొరాపుట్ జిల్లాలో విశేష శైవ పీఠమైన గుప్తేశ్వరున్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నారు. ఈ మేరకు శుక్రవారం సబ్ కలెక్టర్ సస్యరెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఆలయ ప్రాంగణంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేయాలని, దీక్షాదారులు శబరి నదిలో పవిత్ర జలంతో గుప్తేశ్వరుడికి అభిషేకం చేస్తారని తెలిపారు. ఎస్‌డీపీవో పార్థజగదీశ్, అదనపు తహసీల్దార్ స్నిగ్ధచౌదరి, బీడీవో శక్తిమహాపాత్ర్, సరఫరా శాఖాధికారి సర్వేశ్వర్ నాయక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

శివయ్యకు పూజలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలో శివుని పూజలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. గుసాని సమితి జాజిపురం గ్రామానికి చెందిన 30 మంది శివ భక్తులు బాగుసలా గ్రామ ప్రాంతంలోని మహేంద్ర తనయ నదిలో స్నానాలు ఆచరించి, అనంతరం 10 కిలోమీటర్లు కాలినడకన రామ సాగరం వద్దనున్న రామలింగేశ్వర ఆలయానికి చేరుకొని శివయ్యకు అభిషేకం, ప్రత్యేక పూజలు చేపట్టారు. గురువు టున బారిక్ మాట్లాడుతూ 30 రోజులు కాలినడకన పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న శివ మందిరాలకు వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

కాలినడకన మందిరానికి వెళ్తున్న శివ భక్తులు

శాకాంబరిగా కన్యకాపరమేశ్వరి

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం మహారాణిపేట ప్రాంతంలో ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం శాకాంబరి అలంకరణ చేశారు. ఆలయ అర్చకుడు నరేష్‌శర్మ నేతృత్వంలో అమ్మవారిని వివిధ కూరగాయలతో అలంకరించారు. అనంతరం కుంకుమార్చన, బియ్యంతో అభిషేకించారు.

అమ్మవారి దర్శనం

ముగిసిన రథయాత్ర

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: విశ్వ ప్రసిద్ధి జగన్నాథ రథయాత్ర పర్లాఖెముండి పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగి, గురువారం రాత్రితో ముగిసింది. గురుపౌర్ణమి సందర్భంగా రాత్రి భక్తులు పెద్ద సంఖ్యలో రథయాత్రలో పాల్గొని దేవతామూర్తులను దర్శించుకున్నారు. బజారు కూడలి ప్రాంతం నుంచి గుండిచా మందిరం, రాజవీధి వరకు ఏర్పాటు చేసిన స్టాల్స్, ఎగ్జిబిషన్‌లలో యాత్రికులు కిటకిటలాడారు.

ఎగ్జిబిషన్‌లో యాత్రికుల సందడి

కదలని బస్సులు.. ప్రయాణికులకు పాట్లు

గుణుపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బస్సులు ఇతర వాహనాల డ్రైవర్లు ఆందోళనకు దిగడంతో నాలుగు రోజులుగా బస్సులు నడవడం లేదు. దీంతో ఎక్కడి బస్సులు అక్కడే నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడికీ వెళ్లలేక పోతున్నారు. గుణుపురం డివిజన్‌లో పలు గ్రామాలకు చెందిన చిన్న వ్యాపారులు, రైతులు గుణుపురం వచ్చి విక్రయిస్తే గాని ఆదాయం ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సమస్య పరిష్కరించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

బైపాస్ రోడ్డులో ఆందోళన చేస్తున్న డ్రైవర్ల సంఘం

అధిక ఛార్జీల వసూలు.. రాయగడ గ్రామీణం, జయపురం, న్యూస్‌టుడే: ఒడిశా డ్రైవర్ల సంఘం స్టీరింగ్ చలో ఆందోళన పిలుపు మేరకు వాహన చోదకులు నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రయాణికులకు బస్సులు అందుబాటులో లేకపోవడంతో కారు, ట్రక్కు, ఆటో చోదకులు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. జయపురం,రాయగడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

రాయగడ బస్టాండ్‌లో కదలని బస్సులు

హాకీ సెమీఫైనల్‌కు ఒడిశా జట్టు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాంచీలో కొనసాగుతున్న 15వ జాతీయ మహిళా హాకీ పోటీల్లో ఒడిశా జట్టు ఉత్తమ ఆటతో సెమీఫైనల్‌కు చేరుకుంది. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో రాష్ట్ర జట్టు క్రీడాకారిణులు 5-0 గోల్స్‌తో బిహార్ జట్టు క్రీడాకారిణులను ఓడించారు. ఉత్తమ ఆట ప్రదర్శించిన ప్రియాంక మింజ్ ప్రత్యేక బహుమతి అందుకున్నారు. సెమీఫైనల్‌లో ఒడిశా జట్టు హరియాణతో తలపడనున్నట్లు క్రీడాశాఖ శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.

రాష్ట్ర జట్టు క్రీడాకారిణులు

ప్రభుత్వ న్యాయవాదిగా రాజేష్‌కుమార్ మిశ్ర

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా రాజేష్ కుమార్ మిశ్ర నియమితులయ్యారు. ఈయన గతంలో ఛత్రపూర్ సబ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా చేసేవారు. గజపతి అందమైన, ప్రశాంతమైనదని, జిల్లాలో గంజాయి, మూఢనమ్మకాల కేసులు చాలా ఉన్నాయని, ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మిశ్ర అన్నారు.

రాజేష్ మిశ్ర

అదనపు డీఈవో బాధ్యతల స్వీకరణ

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా అదనపు విద్యాశాఖాధికారిగా చమెలి మజ్హారు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సిమిలిగుడ బీఈవోగా విధులు నిర్వర్తించి అదనపు డీఈవోగా పదోన్నతి పొందారు. కార్యాలయంలో ఆమెకు స్వాగతం పలికారు.

చమెలి మజ్హారు

తాడు లాగితేనే.. ఊరు చేరుతాం...

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: రండి తాడు పట్టుకుని నది దాటుదాం, లేకపోతే పడవ మునిగిపోతుంది. ఇలాంటి దృశ్యం మల్కాన్‌గిరి జిల్లా చిత్రకొండ సమితి స్వాభిమాన్ ప్రాంతంలో చోటు చేసుకుంది. మల్కాన్‌గిరి జిల్లా ఖైర్‌పుట్ సమితి బోండపడ పంచాయతీ నుంచి చిత్రకొండ సమితి స్వాభిమాన్ ప్రాంతానికి వెళ్లడానికి అంగురుడ నుంచి జంత్రి వెళ్లిన నది ఒకటే దారి. ఈ నది దాటడానికి అంగురుడ నది ఒడ్డున ఓ స్తంభానికి తాడు కట్టి ఆ తాడు సహాయంతో ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. తాడు తెగిపోతే అంతే, పడవలో ఉన్న మనుషులు నదిలో మునిగిపోవడం తప్ప వేరే దారి లేదు. ముఖ్యంగా అంగురుడతో పాటు తుసెయిగుడ, బోండపడ, మరివాడ, తాబెరు, జంత్రి, కోండాజేర్, నాడమంజేర్ గ్రామ ప్రజలు ఈ పడవపై రాకపోకలు జరుపుతున్నారు. అంగురుడ నుంచి జంత్రికి, అర్గిం- దోరాపుటికి టెండర్ మంజూరు చేశారు. కాని ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు. మన బెద నుంచి కోడిగుడ, మలిగుడ నుంచి దుళిపుట్ వరకు వంతెన పనులు ప్రారంభమై నాలుగేళ్లైనా కేవలం 30 శాతం పనులు కూడా పూర్తి కాలేదు.

పడవపై తాడు లాగుతున్న ప్రయాణికులు

నోటీసులు జారీ చేశాం

ఈ విషయంపై ర.భ శాఖ విభాగానికి సంప్రదించగా వంతెన పనులు తీసుకున్న గుత్తేదారులు సరైన సమయంలో వంతెన పనులు పూర్తి చేయటం లేదు. అందుకే గుత్తేదారులకు నోటీసులు జారీ చేశాం. సరైన సమయంలో వంతెన పనులు పూర్తి చేయకపోతే గుత్తేదారులకు అందజేసిన టెండర్‌ను రద్దు చేసి కొత్తగా టెండర్ వేసి వంతెన పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యేకు మాతృ వియోగం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: పొట్టంగి మాజీ ఎమ్మెల్యే ప్రఫుల్ల కుమార్ పంగికి మాతృ వియోగం కలిగింది. మాజీ ఎమ్మెల్యే ప్రఫుల్ల తల్లి కనే పంగి(80) పొట్టంగి సమితి కోలియా పంచాయతీకి చెందిన గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. కనే కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు తెలుస్తోంది. అంత్యక్రియలకు బిజద నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డున పడేసిన వర్షాలు

ఉమురి ప్రాంతంలో ధ్వంసమైన ఇంటి వద్ద బాధితుడు బలు

జయపురం, న్యూస్‌టుడే: దాదాపు 20 రోజులుగా కురుస్తున్న వర్షాలకు జయపురం సమితిలో ఇప్పటికి 34 ఇళ్లు ధ్వంసం కాగా, ఆ జాబితాలోకి శుక్రవారం నాటికి మరో ఐదు ఇళ్లు చేరాయి. దీంతో వర్షాలు బాధితులను రోడ్డున పడేశాయి. తహసీల్దార్ చిత్తరంజన్ పట్నాయక్ నేతృత్వంలో ఆ ప్రాంత ఆర్ఐలు బాధితులకు పాలిథీన్లు అందజేశారు. క్షేత్రపరిశీలన చేసి రిపోర్టును పాలనాధికారి దృష్టికి తీసుకువెళ్తామని, ప్రభుత్వ నియమాల ప్రకారం బాధితులకు నష్టపరిహారం అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు.

ఎంసీఎల్ అధికారి అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్(ఎంసీఎల్) సీజీఎం అఖిలేష్ వర్మను గురువారం రాత్రి సీబీఐ అధికారులు అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. తదుపరి కారాగారానికి తరలించారు. సుందర్‌గఢ్‌లోని మసుంద ఎంసీఎల్ కార్యాలయంలో గురువారం సాయంత్రం వర్మ రూ.30 వేలు లంచం తీసుకుంటున్న సమయంలో అదుపులోకి తీసుకున్న అధికారులు, భువనేశ్వర్ సీబీఐ కార్యాలయానికి తెచ్చి విచారణ చేశారు. సుందర్‌గఢ్ బొగ్గుగనుల వద్ద కాల ద్వారా నిర్వాసితులైన వారికి నష్టపరిహారం చెల్లింపు కోసం అఖిలేష్ లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ అధికారులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

కుళాయి ట్యాప్‌ల చోరీ

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ పుర పాలక సంస్థ పరిధిలో 18వ వార్డులో వోసీసీ నగర్ వద్ద పాదచారుల కోసం ఏర్పాటు చేసిన కుళాయి ట్యాప్‌లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారు. బిజూ పట్నాయక్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన ట్యాంక్ నుంచి నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై పురపాలక సంస్థ అధ్యక్షుడు రాజేంద్రకుమార్ పాత్రను ప్రశ్నించగా కొత్త ట్యాప్‌లు ఏర్పాటుచేసి, ట్యాంకుల సంరక్షణ బాధ్యత తీసుకుంటామన్నారు.

గంజాయి పట్టివేత

సిమిలిగుడ, న్యూస్‌టుడే: అక్రమంగా గంజాయి నిల్వలపై ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపి ఇద్దరిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. నందపూర్ ఎక్సైజ్ అధికారి అభయ్‌కుమార్ నాయక్ వివరాల ప్రకారం.. పలు ప్రాంతాల్లో గంజాయి నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారంతో శుక్రవారం హాట్‌గుడకు చెందిన మాణిక్య హంతల్ ఇంట్లో దాడి చేసి 21.5 కిలోల గంజాయి, జయంతి గిరికి చెందిన దేరుకూపంగి ఇంట్లో 5.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

గంజాయి, అరెస్టయిన నిందితులతో ఎక్సైజ్ అధికారులు

ట్రక్కు డ్రైవర్‌పై దాడి: అదుపులో ఎనిమిది మంది

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ట్రక్కు చోదకుడిపై దాడికి పాల్పడిన కేసులో ఎనిమిది మంది డ్రైవర్లను బొలంగిర్ జిల్లా పుయింతల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాలేర్ గ్రామానికి చెందిన మనోజ్ బగ్గ(27) అనే యువకుడు సోన్‌పూర్ జిల్లా నుంచి బొలంగిర్‌లోని శారదా ఇథనాల్ ప్లాంటుకు ట్రక్కుతో సరకు తీసుకెళ్తున్నారు. ట్రక్కు బైపాస్ రోడ్డులో బోలేగాం వద్దకు చేరుకునే సరికి, అప్పటికే సమ్మెలో పాల్గొన్న ఎనిమిది మంది డ్రైవర్లు మనోజ్‌పై దాడికి పాల్పడ్డారు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు.

పట్టుబడ్డ నిందితులు

రాజీనామా చేసినవారు తిరిగొస్తారు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గోకుల్‌చంద్ర

జయపురం, న్యూస్‌టుడే: ఇటీవల జయపురం సబ్‌డివిజన్ పరిధిలోని కుంద్రాసమితికి చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు శుక్రవారం సమితి కాంగ్రెస్ అధ్యక్షుడు గోకుల్ చంద్ర పట్నాయక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజీనామా చేసినవారు త్వరలో తిరిగి పార్టీలో చేరుతారని ప్రకటించారు. సమితి అధ్యక్షులు, ఇతర పార్టీ నేతలు తమపై చిన్నచూపు చూస్తున్నారని ఐదుగురు సర్పంచులు, ముగ్గురు సమితి సభ్యులు 50 మంది కార్యకర్తలు రాజీనామా చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగవని హామీ ఇవ్వటంతో వారంతా త్వరలో పార్టీలో చేరుతారని తెలిపారు. సమావేశంలో కార్యకర్తలు రాజేశ్వరి పొర్జా, భవానీశంకర్ రథ్, లక్ష్మీకాంత్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సత్కర్మలు చేయండి: శంకరాచార్య

గోపాలపూర్, న్యూస్‌టుడే: సత్కర్మలు, నిష్కామ సేవలు శ్రీమన్నారాయణుని పాదాలకు అంకితమవుతాయని, ప్రతిఒక్కరూ సన్మార్గం అలవర్చుకోవాలని పూరీ శంకరాచార్య నిశ్చలానంద సరస్వతి చెప్పారు. గురుపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని గురువారం రాత్రి పూరీలోని గోవర్ధన(ఆది శంకరాచార్య) పీఠంలో సద్గురు పూజలు జరిగాయి. అరిషడ్వర్గాలు స్వాధీనంలో ఉంచుకుని, సదాచార పరాయణులై మహాత్ముల బాటలో ముందుకెళ్లాలని, నేను నాది అన్న స్వార్థం వీడాలన్నారు. జగన్నాథుని ఆరాధనతో దినచర్యలు ప్రారంభించాలని, యోగా, ప్రార్థనకు ఒక గంట సమయం కేటాయించాలని శంకరాచార్య బోధించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామిజీకి గురుపూజ చేశారు.

శంకరాచార్యుని సన్నిధిలో భక్తులు

ముండలిలో తెగిన టవర్‌లైను తీగ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ ముండలి మహానది బ్యారేజీ చేరువలో తొలగొడా వద్ద శుక్రవారం సాయంత్రం విద్యుత్తు టవర్ లైను తీగ తెగింది. తెలిసిన వెంటనే ఎన్‌డీఆర్ఎఫ్ జవానుల సాయంతో పవర్ బోటు ద్వారా ఘటనా స్థలానికి చేరుకున్న విద్యుత్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. పెద్ద ముప్పు తప్పిందని పేర్కొన్నారు.

హోంగార్డు పోస్టులకు ఉన్నత విద్యావంతులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రవుర్కెలా పోలీసు జిల్లాలో శుక్రవారం 110 హోంగార్డు పోస్టులకు 10 వేల మంది దరఖాస్తులు దాఖలు చేశారు. విద్యార్హత 5వ తరగతి ఉత్తీర్ణులైనవారు, కాగా ఎంబీఏ, బీటెక్, పీజీ డిగ్రీలు కలిగిన వారి అధికసంఖ్యలో ముఖాముఖి వచ్చారు, శారీరక పరీక్షల్లో పాల్గొన్నారు. విద్యార్హతలు పరిశీలించిన పోలీసు అధికారులు అవాక్కయ్యారు.

విద్యార్థులకు పోటీలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణంలోని మహేంద్రగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఒడిశా సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. జిల్లాలోని విద్యార్థులు వ్యాసరచన, కవితా పఠనం, సాహిత్యానికి సంబంధించిన సాధారణ విజ్ఞానం వంటి పోటీల్లో పాల్గొన్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈనెల 13వ తేదీన రాష్ట్ర స్థాయిలో జరిగే జూనియర్ విభాగానికి చెందిన ప్రథమ విజేత, 20వ తేదీన జరిగే సీనియర్ విభాగానికి చెందిన ప్రథమ విజేత పోటీల్లో పాల్గొంటారని జిల్లా సాంస్కృతిక అధికారిణి అర్చన కుమారి మంగరాజ్ తెలిపారు. విశ్రాంత తహసీల్దారు పూర్ణచంద్ర మహాపాత్ర్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పెట్రోలు ధరలు

జయపురం, కొరాపుట్, న్యూస్‌టుడే: చోదకులు ఆందోళన చేస్తుండటంతో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో జయపురం పట్టణంలో వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరత ఏర్పడింది. పట్టణంలో 12 పెట్రోల్ బంకులు ఉండగా ప్రస్తుతం పలుచోట్ల ఉన్న పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ లేకపోవడంతో వినియోగదారులు గాంధీ చౌక్ పెట్రోల్ బంకుపైనే ఆధారపడుతున్నారు. గంటల తరబడి చోదకులు క్యూలో నిల్చోవాల్సి వస్తోంది.

అవీ..ఇవీ..అన్నీ

బురదమయం.. కష్టాలతో జీవనం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: మిడ్నాపూర్ జిల్లా పింగా పరిధి పశ్చిమ కుల్తాపాఢా గ్రామం వర్షాలు వస్తే రోడ్లన్నీ బురదగా మారుతాయి. రాకపోకలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులకు ఆరోగ్యం దెబ్బతింటే డోలీ కట్టి తీసుకువెళ్లాల్సిందేనని వాపోతున్నారు. సంబంధిత అధికారులకు విన్నవించినా స్పందన లేదని గ్రామస్థులు తెలుపుతున్నారు.

వృద్ధురాలిని ఆసుపత్రికి తీసుకువెళుతున్న బంధువులు

ఆకాశానికి కూరగాయలు..

డ్రైవర్లు సమ్మె చేయడంతో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో కూరగాయల ధరలు ఆకాశాన్నితాకాయి. చిక్కుడు, క్యాబేజీ, టమాటా కిలో రూ.60, కాలీఫ్లవర్, దేశీయ చిక్కుడు, వంకాయలు కిలో రూ.90 నుంచి 100, మునగ కిలో రూ.160, క్యారెట్ రూ.80 చొప్పున వ్యాపారులు విక్రయిస్తుండటంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు.

కొనలేకపోతున్నాం..

జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా కాయగూరల ధరలకు రెక్కలొచ్చాయి. మధ్యతరగతి కుటుంబాలకు కాయగూరలు అందుబాటులో లేకుండాపోతున్నాయి. దీంతో వినియోగదారులు లేక వ్యాపారాలు సాగక మార్కెట్ ప్రాంతాలు కూడా విలవిల్లాడుతున్నాయి.

ఆశ్రమంలో ఉచిత హోమియో వైద్య శిబిరం

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం పట్టణం వంశధార నది తీరంలో అద్వైత వేదాంత ఆశ్రమంలో గురు పౌర్ణమి ఉత్సవాలతో పాటు ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైశ్య సంఘం అధ్యక్షుడు బాబా ప్రసాద్ ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగిన వైద్య శిబిరం శుక్రవారంతో ముగిసింది. సుమారు 60 మందికి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కల్తీలు కనిపిస్తే వదిలేది లేదు

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో పురపాలక ఈవో జ్ఞానరంజన్ త్రిపాఠి నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందం హోటల్స్, చాట్ దుకాణాల, రోడ్డుపక్కన అమ్మకాలు జరిపే ఆహార పదార్థాలు తనిఖీలు చేస్తూ కల్తీ ఆహార పదార్థాలు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలపై కొరఢా ఝులిపించారు. కల్తీ లేని ఆహారపదార్థాలు అందుబాటులోకి తేవడమే లక్ష్యమని పాలిథీన్‌రహిత మార్కెట్ స్థాపనే లక్ష్యమని అన్నారు.

జోరందుకున్న వ్యవసాయ పనులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుసాని, కాశీనగర్, గుమ్మ, పర్లాఖెముండి పట్టణ ప్రాంతాల్లో వరి నాట్లు ప్రారంభమయ్యాయి. మహిళలు ఆనందంగా వరి నాట్లు వేస్తున్నారు.

దివ్యాంగుల గుర్తింపు శిబిరం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: జిల్లా పాలనాధికారి కీర్తివాసన్ ఆదేశాల మేరకు వైద్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పొట్టంగి సమితి కేంద్రంలో సమితి స్థాయి దివ్యాంగుల గుర్తింపు శిబిరం నిర్వహించారు. సమితి అధ్యక్షురాలు కల్పన పంగి శిబిరాన్ని ప్రారంభించారు. పొట్టంగి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ముఖ్య వైద్యాధికారి భగవత్ ముర్ము అధ్యక్షతనలో వైద్య బృందం పాల్గొని దివ్యాంగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 198మంది తమ పేర్లు నమోదు చేసుకోగా, 184 మంది అర్హులుగా పరిగణించారు. దివ్యాంగులకు ప్రభుత్వ సహాయం అందుతుందని సమితి అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్ వెల్లడించారు.

దివ్యాంగులకు సంబంధించిన పత్రాల పరిశీలన

విద్యార్థులు అన్ని రంగాల్లో ఆసక్తి చూపాలి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సాహిత్యం, కళలు తదితర అన్ని రంగాల్లో ఆసక్తి కనబర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ నవీన్‌చంద్ర నాయక్ అన్నారు. జిల్లా సాంస్కృతిక కార్యాలయంలో శుక్రవారం ఒడిశా సాహిత్య అకాడమీ నిర్వహించిన జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

విద్యార్థినికి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేస్తున్న నవీన్‌చంద్ర

వృద్ధులకు వస్త్రాల పంపిణీ

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు రాయగడ సౌందర్య నిపుణుల(బ్యూటీషియన్) సంక్షేమం శుక్రవారం వస్త్రాలను, ఆహార పదార్థాలను పంపిణీ చేసింది.

అతిసారం బాధితులకు చికిత్స

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని వివిధ సమితుల్లో అతిసారం బారిన పడి పలువురు బాధితులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. తాజాగా శుక్రవారం దిగపొహండి సమితిలో ఓ చిన్నారి అతిసారంతో మృతి చెందిందన్న వార్తలు రాగా, దీనిపై వైద్యాధికారులు ఇంకా స్పందించలేదు. మరోవైపు జిల్లాలోని వివిధ ఆసుపత్రుల్లో 13 మంది అతిసారం బాధితులు చికిత్స పొందుతున్నారని జిల్లా ముఖ్య వైద్యం, ప్రజారోగ్య అధికారి (సీడీఎం, పీహెచ్‌వో) కార్యాలయవర్గాలు గురువారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. అలాగే స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రిలో మరో పది మంది బాధితులు చికిత్సలు పొందుతున్నారని వివరించాయి.

EENADU Classifieds
REAL ESTATE
PLOT FOR SALE
విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

వ్యాసపూర్ణిమ పూజలు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పెదకోమటిపేట సీతారామాలయంలో వ్యాస పౌర్ణమి ఘనంగా జరిగింది. వినయ్ శర్మ ఆధ్వర్యంలో అష్టాదశ పురాణ పుస్తకాలను పూజించారు. గురువు గొప్పతనాన్ని భక్తులకు వివరించారు. విష్ణుసహస్ర పారాయణం చేసి మంగళ నీరాజనం, తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

ఆరోగ్య సమాజమే అందరి లక్ష్యం

అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆరోగ్యకర సమాజమే అందరి లక్ష్యం కావాలని డీఎంహెచ్‌వో భాస్కరరావు పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పార్వతీపురంలో ర్యాలీ ప్రారంభించారు. ఆరోగ్యకర జననాలు, ఆసుపత్రి ప్రసవాలు పెరగాలన్నారు. కాన్పుల మధ్య తేడా, శారీరక-మానసిక ఆరోగ్యంపై గర్భిణులకు అవగాహన కల్పించారు. ఆర్బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారి జగన్‌మోహనరావు, డీపీఎంవో రఘుకుమార్, వైద్యులు విజయమోహన్, లావణ్య, కౌశిక్, రవిచంద్ర, గణేష్, లీలారాణి, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

రైళ్లలో తనిఖీలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: గంజాయి రవాణా నియంత్రణలో భాగంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం సీతానగరం ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో రాయగడ- గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలును పరిశీలించారు. పార్వతీపురం రైల్వే స్టేషన్ నుంచి విజయనగరం వరకు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. అనుమానం ఉన్న వారిని ప్రశ్నించారు. ఈగల్, జీఆర్పీ పోలీసులు పాల్గొన్నారు.

కారులో తరలిస్తున్న సారా స్వాధీనం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని దాసరిపేట సమీపంలో ఓ కారులో తరలిస్తున్న 300 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు కురుపాం ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. పాలకొండ మండలం చిన మంగళాపురానికి చెందిన డ్రైవర్ వి.సురేష్, చినమేరంగికి చెందిన బి.అనిల్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. సారా విక్రయించిన ఆర్.మాధవ, బలరాం, శ్రీకాంత్, అశోక్, కళావతిపై కేసులు నమోదు చేశామన్నారు.

వలస బాటలో తప్పటడుగులు..!

- నేరస్థులుగా మారుతున్న కొందరు జిల్లావాసులు

చోరీ తర్వాత సీసీ ఫుటేజీలో గుర్తించిన జిల్లాకు చెందిన వ్యక్తి

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

సిక్కోలు వలస జీవులకు పుట్టినిల్లు.. ఉన్న ఊళ్లో పని లేక పొట్టచేత పట్టుకుని ఇక్కడి నుంచి వేల కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటాయి. దేశవ్యాప్తంగా అనేక పట్టణాల్లో వివిధ పనుల్లో ఇంటిల్లిపాదీ శ్రమిస్తుంటారు. పండగకో.. పబ్బానికో సొంతూరికి వస్తుంటారు. ఏళ్లుగా బయట ప్రాంతాల్లోనే స్థిరపడినవారు కోకొల్లలు. కొందరు వలస పక్షులు కుటుంబంతో కలిసి సంతోషంగా జీవిస్తుంటే.. మరికొందరు అత్యాశకు పోయి వ్యసనాలకు అలవాటు పడి దారి తప్పుతున్నారు. అడ్డదారుల్లో డబ్బులు సంపాదించాలనే ఆశతో నేరాలకు పాల్పడి కటకటాల పాలవుతున్నారు.

- మెళియాపుట్టికి చెందిన దున్న కృష్ణ కొన్నేళ్ల కిందట పశ్చిమ బెంగాల్‌కు కుటుంబంతో పాటు వలస వెళ్లాడు. అక్కడ జూట్ మిల్లులో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. వ్యసనాలకు బానిసై.. అత్యాశకు పోయి చోరీలు చేయడం మొదలుపెట్టాడు. దేశవ్యాప్తంగా ఇప్పుడు అతనిపై 100కుపైగా కేసులున్నాయి.
- నరసన్నపేటకు చెందిన ఉయ్యాల రాజేష్ విజయవాడ వలస వెళ్లాడు. వయసు 24 ఏళ్లు. అక్కడ ఓ పండ్ల వ్యాపారి దగ్గర కొంతకాలం పని చేశాడు. మద్యానికి అలవాటు పడి నేర ప్రవృత్తిని ఎంచుకుని.. చిన్న వయసులోనే 40కిపైగా చోరీలకు పాల్పడ్డాడు. ఈనెల 3న ఆ యువకుడిని పోలీసులు పట్టుకున్నారు.
- ఏలూరు జిల్లాలో పొలం పనులకు వలస వెళ్లిన ఇద్దరు యువకులు దొంగ నోట్ల మార్పిడికి ప్రయత్నించి పోలీసులకు చిక్కారు. గతేడాది పలాసకు చెందిన అంబటి సంతోష్ కూడా నకిలీ నోట్ల వ్యవహారంలో తిరుపతి జిల్లాలో కటకటాలపాలయ్యాడు.

యువతే ఎక్కువ..

జిల్లా నుంచి వలస వెళ్లి పెడదోవ పడుతున్నవారిలో యువతే ఎక్కువగా ఉంటున్నారు. చదువు మధ్యలోనే ఆపేసి వ్యసనాలకు అలవాటు పడుతూ నేర ప్రవృత్తివైపు అడుగులేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది 39 వేల మంది డ్రాపౌట్లు (బడి మానేసినవారు) ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అలాంటివారు తగిన విద్యార్హత లేక చిన్నాచితక పనుల్లో చేరుతున్నారు. వచ్చే అరకొర ఆదాయం చాలక తప్పటడుగులు వేస్తున్నారు.

సన్మార్గంతోనే సమాజంలో గౌరవం..

యువత సన్మార్గంలో నడిస్తేనే సమాజంలో కుటుంబ గౌరవం పెరుగుతుంది. నేర ప్రవృత్తి, వ్యసనాలు జీవితాన్ని నాశనం చేస్తాయి. ఇటీవల ఈ ధోరణి విపరీతమవుతోంది. జిల్లాలోనూ అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పోలీసు శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. – సీహెచ్ వివేకానంద, డీఎస్పీ, శ్రీకాకుళం

ఈ అవకాశాలు అందిపుచ్చుకుంటే..

- జిల్లాలో వలసల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అలాంటి అవకాశాలను చాలామంది వదిలేసుకుని జీవితాలను పాడు చేసుకుంటున్నారు.
- ఉపాధి పథకంలో జిల్లావ్యాప్తంగా ఏటా సుమారు 7.50 లక్షల మందికి పని కల్పిస్తున్నారు. మొత్తం 3.05 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.
- పారిశ్రామికాభివృద్ధికి బాటలు పడుతున్నాయి. మూలపేట పోర్టు, ఆ ప్రాంతంలో ఫార్మా హబ్‌లు ఏర్పాటు కానున్నాయి. మరోవైపు పైడి భీమవరం వద్ద అనేక ఫార్మా కంపెనీల్లో ఉపాధి లభిస్తోంది.
- టెక్కలిలోని గ్రానైట్ పరిశ్రమ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వలస జీవులకు ఉపాధి కల్పిస్తోంది.
- వ్యవసాయ రంగంపై కూడా ఆధారపడి కుటుంబాలను పోషించుకోవచ్చు.
- యువత సాంకేతిక కోర్సుల్లో చేరి నైపుణ్యాలు పెంపొందించుకుని, ఉద్యోగ మేళాలు సద్వినియోగం చేసుకుంటే కొలువులు సాధించవచ్చు.

బతుకుపై బుస కొడుతున్నాయ్..!

★ ఆందోళన రేపుతున్న పాముకాటు మరణాలు



న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, సీతంపేట, పాలకొండ, గ్రామీణం

విష సర్పాలు ప్రాణాలు తీస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కలుగులు, పుట్టల్లో దాగున్న పాములు బయటకు వస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పొలాలకు వెళ్లే రైతులు, అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్న గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యంత్రాంగం సూచిస్తోంది. ఏజెన్సీకి ప్రధానమైన సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు 29 మంది వరకు పాము కాటు బాధితులు చికిత్స పొందారంటే తీవ్రత అర్థం చేసుకోవచ్చు. గత నెల నుంచి ఇప్పటి వరకు 16 మంది వరకు పాము కాటుకు గురవగా.. నలుగురు మృత్యువాత పడడం కలవరపెడుతోంది. 2014 నుంచి నేటి వరకు జిల్లాలో 2,142 కేసులు నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు.

- ★ సీతంపేట మండలం పత్తికగూడకు చెందిన నిమ్మక కిరణ్ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కాటుకు గురయ్యాడు. అయిదు రోజుల పాటు చికిత్స పొందినా ఫలితం లేకపోయింది. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లి దండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.
- ★ సీతంపేట మండలం చెక్కాపురానికి చెందిన మండంగి సంతోష్‌కుమార్ ఇలానే పాము కాటుకు గురై మృతి చెందాడు.
- ★ గరుగుబిల్లి మండలానికి చెందిన ఓ మహిళ పొలం పనులకు వెళ్లి పాముకాటు గురై ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

జిల్లాలో మూడేళ్లలో ఘటనలు

సంవత్సరం	పాముకాటు కేసులు	మరణాలు
2022	94	–
2023	112	–
2024	133	1
2025	68	4

(ఇప్పటి వరకు)

ఈ జాగ్రత్తలు తీసుకుంటే..

- రైతులు రాత్రివేళల్లో పొలాలకు వెళ్తే టార్చ్, చేతికర్రను వెంట ఉంచుకోవాలి.
- పొడవాటి బూట్లు ధరించాలి.
- వీలైనంత వరకు చీకటిపడక ముందే పంటపొలాల నుంచి బయటపడాలి.
- మోటార్లు, పంప్‌హౌస్‌లు, పశువుల పాకల వద్దకు వెళ్లే ముందు ఆ ఆవరణాన్ని పరిశీలించుకోవాలి.

విష సర్పం కాటు లక్షణాలు

విష సర్పం కాటు వేసిన ప్రదేశంలో గాయం స్పష్టంగా కనిపిస్తుంది. నొప్పి తీవ్రంగా ఉంటుంది. క్రమంగా శరీరమంతా వ్యాపించి తిమ్మిరిగా మారుతుంది. పాక్షిక పక్షవాతం కారణంగా నాలుక మందమైనట్లు, గొంతు, కండరాలు బిగుసుకున్నట్లుగా ఉంటుంది. కళ్లు మగతగా, శరీరం మత్తుగా మారి స్పృహ కోల్పోతారు. రెండు గాట్లు ఉంటే విషపూరితమైందని గుర్తించాలి.

పసరు మందులొద్దు..

వర్షాకాలం కారణంగా పాము కాటు కేసులు ఎక్కువగానే వస్తున్నాయి. జాగ్రత్తలు పాటించాలి. మంత్రాలు, పసరు వైద్యం అని అశ్రద్ధ చేయకుండా వెంటనే ఆసుపత్రికి తరలించి, యాంటీ వీనం ఇంజెక్షన్ ఇవ్వాలి. జిల్లాలో సీహెచ్‌సీలు, ప్రాంతీయాసుపత్రుల్లో ఈ ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించాం. – జి.నాగభూషణరావు, డీసీహెచ్ఎస్, పార్వతీపురం

శివారు భూములకు సాగునీరు అందిస్తాం

కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

సీతానగరం, న్యూస్‌టుడే: జలాశయాల ద్వారా శివారు భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే విజయచంద్ర పేర్కొన్నారు. మండలంలోని లచ్చయ్యపేట, రామవరం రెవెన్యూలో శుక్రవారం చేపట్టిన కాలువల పూడికతీత పనులను పరిశీలించారు. సీతానగరం ఆనకట్ట, వెంగళరాయ సాగర్ కాలువ నుంచి నీరు అందించేందుకు రూ.40 లక్షలతో పూడికతీత పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం రామవరం, గుమ్మిడివరం సమీపంలో శిథిల కల్వర్టులను పరిశీలించారు. నాయకులు సత్యంనాయుడు, వేణుగోపాలనాయుడు, గుంపస్వామి, స్వామినాయుడు, సింహాలరావు, ఉమామహేశ్వరరావు, సురేష్, డీఈ నారాయణరావు, ఏఈ సోమేశ్వరరావు ఉన్నారు.

పేదల గూళ్లు.. వాలిన గద్దలు

చేతులు మారుతున్న జగనన్న ఇళ్ల స్థలాలు

పాలకొండలోని అర్బన్ లేఅవుటు

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: పేదల ఇళ్ల స్థలాలు చేతులు మారుతున్నాయి.. గత ప్రభుత్వ హయాంలో గూడులేని వారికి ఇంటి నిర్మాణానికి జాగా ఇచ్చింది. వాటిని నివాసయోగ్యం కాని ప్రాంతంలో, పట్టణానికి దూరంగా ఇవ్వడంతో కొంతమంది లబ్ధిదారులు వెనకడుగు వేశారు. దీంతో పట్టాలు చేతులు మారుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గత వైకాపా ప్రభుత్వ హయాంలో 2020లో పాలకొండ పట్టణ సమీపంలోని లంబూరు, గరుగుబిల్లి గ్రామాల పరిధిలో 33 ఎకరాల పంట భూములను రైతుల నుంచి సేకరించారు. ఇక్కడ 1,514 మందికి ఇళ్ల పట్టాలివ్వగా, 1,243 మందికి గృహాలు కేటాయించారు. అనర్హులను తీసివేసి 1,100 మందికి మంజూరు చేశారు. వీరిలో 800 మంది వరకు నిర్మాణాలు ప్రారంభించి వదిలేశారు. 598 వరకు పునాదుల్లో ఉన్నాయి. 321 నిర్మాణాలు మాత్రమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు.

సదుపాయాల్లేక..

లేఅవుట్ ఉన్న ప్రాంతంలో కనీస మౌలికసదుపాయాలు లేక, నీటి సమస్య అధికంగా ఉండడంతో లబ్ధిదారులు నిర్మాణాలకు ఆసక్తి చూపడం లేదు. ఇదే అదనుగా చూసి కొందరు దళారీలుగా మారారు. స్థలాల క్రయవిక్రయాలు ప్రారంభించారు. సెంటు రూ.60వేల నుంచి రూ.లక్ష వరకు అమ్ముతున్నారు. లేఅవుటుకు చివరనున్నవి రూ.50వేల -రూ.70 వేల వరకు ధర పలుకుతున్నాయి. పునాదులు నిర్మించినవి రూ.1.50 లక్షల వరకు విక్రయిస్తున్నారు. వాస్తవానికి గత ప్రభుత్వం ఇక్కడ రిజిస్టర్ డాక్యుమెంట్లు ఇచ్చారు. దీని ప్రకారం ఇవి లబ్ధిదారులు మాత్రమే వారసత్వంగా అనుభవించేందుకు అవకాశం కల్పించారు. క్రయచీటీల ద్వారా విక్రయాలు జరుపుతూ, కొనుగోలు చేసిన వారు పట్టాతో పాటు రిజిస్టర్ డాక్యుమెంట్లు లబ్ధిదారుల నుంచి తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు వందల సంఖ్యలో ఇళ్ల స్థలాలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటితోపాటు లేఅవుటులో ఖాళీ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. రహదారులు, గెడ్డలు ఉన్న చోట్ల అధికారులు స్థలాలు వదిలేయడంతో అక్రమార్కుల కళ్లు వాటిపై పడ్డాయి. ప్రధానంగా ఓనిగెడ్డ వద్ద లేఅవుటులో ఈ పరిస్థితి ఉంది.

విక్రయాలు చెల్లవు

నిబంధనల ప్రకారం అర్బన్ లేఅవుటులోని ఇళ్ల స్థలాల విక్రయాలు చెల్లవు. లబ్ధిదారుల పేరిట మంజూరైనవి శాశ్వతం. వారసత్వంగా అనుభవించేందుకు మాత్రమే అవకాశం. లిఖితపూర్వక ఫిర్యాదు లొస్తే చర్యలు తీసుకుంటాం. – రత్నరాజ్, కమిషనర్, నగరపంచాయతీ, పాలకొండ

ఒడిశా కదా.. మీరెలా వస్తారు..?

కొఠియాలో ఆంధ్ర వైద్య సిబ్బంది అడ్డగింత

సిబ్బందికి వెళ్లిపోవాలని చెబుతున్న ఒడిశా తహసీల్దారు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండలంలోని కొఠియా వివాదాస్పద గ్రామాల్లో మరోసారి ఆంధ్ర వైద్య సిబ్బందిని ఒడిశా అధికారులు అడ్డగించారు. పణికి గ్రామంలో 104 శిబిరం నిర్వహించేందుకు శుక్రవారం తోణాం వైద్యాధికారి అజయ్‌కుమార్, సిబ్బంది వెళ్లారు. విషయం తెలుసుకున్న పొట్టంగి తహసీల్దారు దేవేంద్రసింగ్ దరువా ఆ గ్రామానికి చేరుకొని ఆంధ్ర సిబ్బందిని ప్రశ్నించారు. 'ఇది ఒడిశా ప్రాంతం.. మీరెలా వస్తారు.. వెళ్లిపోండి.. లేకపోతే పోలీసులను పిలవాల్సి వస్తుంద'ని బెదిరించారు. దీంతో చేసేది లేక సిబ్బంది ఎగువ గంజాయిభద్రకు వెళ్లి సేవలందించారు. గతంలోనూ పలుమార్లు ఒడిశా అధికారులు ఇలానే అడ్డుకున్నారు.

పట్టుకుపోయేది గంపెడు.. పట్టుబడేది పిడికెడు

పేదల బియ్యం పక్క రాష్ట్రానికి తరలింపు

న్యూస్‌టుడే, పార్వతీపురం, విజయనగరం అర్బన్, గంట్యాడ గ్రామీణం

పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చౌక ధరలకే బియ్యాన్ని ప్రతి నెలా అందిస్తోంది. గతంలో వాహనాల్లో ఇళ్ల దగ్గరకు తీసుకు వెళ్లి అందిస్తున్నామని చెప్పినా.. కొన్నిచోట్ల మార్గమధ్యలోనే బియ్యం దారి మళ్లిన పరిస్థితి. తాజాగా పాతపద్ధతిలోనే డీలర్ల ద్వారా పంపిణీ ప్రారంభించినా బియ్యం అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. అడ్డదారుల్లో ఒడిశా రాష్ట్రానికి అక్రమార్కులు తరలిస్తున్నారు.

సాలూరులో స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం(పాత చిత్రం)

ముద్ర వేయడమే వారి పని

రేషన్ కార్డుదారుల్లో ఎక్కువ మంది బియ్యం తీసుకున్నట్లు వేలిముద్రలు వేసి సరిపెడుతున్నారు. బియ్యం నేరుగా వ్యాపారుల సంచుల్లోకి చేరిపోతున్నాయి. కిలో రూ.12 నుంచి రూ.15కు కొనుగోలు చేస్తున్నారు. ఆపై అక్రమ మార్గంలో అధిక ధరకు బయట మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు.

ఇదీ పరిస్థితి..

- ★ పార్వతీపురం మండలం మీదుగా ఒడిశాలోని అలమండ, బందుగాం ప్రాంతాలకు అటు బొబ్బిలి డివిజన్, ఇటు పార్వతీపురం డివిజన్ నుంచి విచ్చలవిడిగా రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతోంది.
- ★ సాలూరులో 32, పాలకొండలో 22 క్వింటాళ్ల బియ్యం ఈ కొద్ది రోజుల్లోనే స్వాధీనం చేసుకున్నారు. వీరఘట్టం మండలం తెట్టంగి నుంచి ఒడిశాలోని గుణుపురానికి రవాణా జరుగుతుండగా విజిలెన్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
- ★ ఇటీవల వీరఘట్టం మండలం తెట్టంగి నుంచి ఒడిశాలోని గుణుపురం తరలిస్తున్న 22 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు.
- ★ జూన్‌లో బొండపల్లి మండలం కొండకిండాం, కొండ అగ్రహారం కోళ్ల ఫారాల్లో నిల్వ చేసిన 436 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. గంట్యాడ మండలం వసాదిలో 1,600 కిలోల బియ్యం స్వాధీనం చేసుకున్నారు.
- ★ పార్వతీపురం మండలం పెదబొండపల్లి నుంచి అలమండ(ఒడిశా)కు తరలిస్తుండగా ఎంఆర్‌నగర్ వద్ద విజిలెన్సు అధికారులు బియ్యం స్వాధీనం చేసుకున్నారు.

చర్యలు అంతంతమాత్రమే!

బియ్యం పట్టుబడినా వ్యాపారులు మాత్రం తమ పని యథేచ్ఛగా చేసుకుపోతున్నారు. దాడులు చేసి పలువురు వ్యాపారులు, బియ్యం తరలిస్తున్న వాహనాలను పట్టుకుంటున్నా తర్వాత ఏం చర్యలు తీసుకున్నది ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంది. తరలిపోతున్న బియ్యంతో పోల్చితే పట్టుబడినవి పిడికెడేనన్న వాదన వినిపిస్తోంది.

జిల్లాలో ఇలా..

సంవత్సరం	2022	2023	2024
నమోదైన కేసులు	08	35	14
పట్టుకున్న బియ్యం (క్వింటాళ్లలో)	532.47	805.92	325.00
విలువ(రూ.లక్షల్లో)	23.72	32.44	14.77

మూడేళ్లలో 57 కేసులు నమోదైనా..

జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు ఏడు కేసులు నమోదైనట్లు పోలీసులు చెప్పారు. 82 క్వింటాళ్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో గత మూడేళ్లలో 57 కేసులు నమోదు చేశారు. ఇందులో రూ.70,94,042 విలువజేసే 1,663 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

నిఘా పెట్టాం: రేషను బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాం. ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ మేరకు అందరికీ ఆదేశాలు జారీ చేశాం. లబ్ధిదారులకు కచ్చితంగా సరకులు అందించాలని డీలర్లను ఆదేశించాం. - కె.హేమలత, పౌరసరఫరాల అధికారిణి (ఇన్‌ఛార్జి) డీఆర్వో

ఎరువులపై ఆందోళన వద్దు

★ 20 వేల టన్నుల పంపిణీ పూర్తి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఖరీఫ్ సాగుకు సంబంధించి ఇప్పటివరకు సుమారు 20 వేల టన్నుల ఎరువులు పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 43,608 టన్నుల ఎరువు వినియోగించగా.. ఈ ఏడాది 45,277 టన్నులు కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే 19,937 టన్నులు రైతులకు అందజేశామన్నారు. రానున్న వారం రోజుల్లో మరో 1000 టన్నుల యూరియా, 300 టన్నుల డీఏపీ జిల్లాకు రానున్నట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాలు, పీఏసీఎస్‌లకు సరఫరా చేసేందుకు మార్క్‌ఫెడ్ వద్ద 560 టన్నుల ఎరువు సిద్ధంగా ఉందన్నారు.

ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్

అక్రమాలకు పాల్పడితే చర్యలు

జిల్లాలో ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, నిబంధనలు అతిక్రమించినా, పక్క జిల్లాలు, రాష్ట్రాలకు తరలించినా సంబంధిత డీలర్లు, వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాబర్ట్‌పాల్ హెచ్చరించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తిస్తే ఆయా మండలాల వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. డీలర్లు ఎవరైనా ఇతర ప్రోడక్టులతో జత చేసినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవన్నారు.

సేవలకు ప్రాధాన్యత

గోపాలపూర్, న్యూస్‌టుడే: బిర్లా కంపెనీ ఆధ్వర్యంలోని అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ సామాజిక సేవలకు ప్రాధాన్యతిస్తోందని, కంపెనీ ఇంజినీర్ ప్రతీక్ సాహు చెప్పారు. శుక్రవారం సాయంత్రం గోపాల్‌పూర్‌లోని అల్ట్రాటెక్ శాఖ కార్యాలయంలో సేవా కార్యక్రమం జరగగా కె.నాగేశ్వరరావు అధ్యక్షతన పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంజినీరు ప్రతీక్

సూక్ష్మ సేద్యం.. అధిక ప్రోత్సాహం..!

జిల్లాలో 2,500 హెక్టార్లలో సాగు లక్ష్యం

– న్యూస్‌టుడే, పొందూరు, జి.సిగడాం

వ్యవసాయ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. సాగును లాభసాటిగా మార్చాలనే ఉద్దేశంతో అడుగుల వేస్తోంది. అందులో భాగంగా మూస పద్ధతిలో పంటల సాగుకు స్వస్తి పలికి.. బిందు, తుంపర సేద్యాన్ని ప్రోత్సహిస్తోంది. వైకాపా హయాంలో గాడి తప్పిన విధానాన్ని సరి చేస్తోంది. జిల్లాలో ఈ ఏడాది భారీగా సూక్ష్మ సేద్యం సాగు జరగాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. ఎస్సీ, ఎస్టీ రైతులకు(అయిదు ఎకరాల్లోపు) వంద శాతం రాయితీ పరికరాలు అందజేయనుంది.

జిల్లాలో సూక్ష్మ సేద్యం సాగు లక్ష్యం 2025-26 సంవత్సరానికిగాను 2,500 హెక్టార్లుగా అధికారులు నిర్దేశించారు. ఇప్పటికే మండలాల్లోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా 1,450 మంది రైతులు సాగుకు అవసరమైన పరికరాలు కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటికి సంబంధించి అధికారులు క్షేత్రస్థాయి పరిశీలించారు. త్వరలోనే సంబంధిత రైతులకు పరికరాలు, సామగ్రి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సూక్ష్మ సేద్య విధానంతో నీటినే కాకుండా ఎరువుల్ని డ్రిప్ ద్వారా అందించవచ్చు. తద్వారా రైతులకు ఎరువులపై ఖర్చు 60 శాతం వరకు తగ్గుతుంది. సమయం ఆదా అవుతుంది. అవసరం మేరకు నీటి వినియోగంతో పాటు చీడ, పీడలు తగ్గి ఎరువులు, పురుగుమందుల ఖర్చులు తగ్గుతాయి.

పొందూరులో సూక్ష్మ సాగు ద్వారా పండిస్తున్న పంటలు

నమోదు చేసుకోవాలిలా..

రాయితీ పొందేందుకు అన్నదాతలు సమీపంలోని రైతు సేవా కేంద్రంలో వివరాలు నమోదు చేసుకోవాలి. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు నకలు, చరవాణి నంబరు, బ్యాంకు పాసు పుస్తకం నకలు, చెక్ బందీ(భూమి హద్దుల వివరాలు), 1బీ అందజేయాలి. ఎస్సీ, ఎస్టీలు కుల ధ్రువ పత్రం కూడా సమర్పించాలి.

పంటలన్నింటికీ ఊతం..

- ★ అయిదు ఎకరాల్లోపు సాగు చేసే ఎస్సీ, ఎస్టీలు రైతులకు 100 శాతం రాయితీపై పరికరాలు అందిస్తారు.
- ★ ఎస్సీ, ఎస్టీలు కాకుండా మిగిలిన రైతులకు 5 ఎకరాల్లోపు సాగుకు 90 శాతం, అయిదు నుంచి 10 ఎకరాల్లోపు 70 శాతం, పది నుంచి 12.5 ఎకరాలకు 50 శాతం రాయితీపై ఇస్తారు.
- ★ తుంపర సేద్య పరికరాలు అందరికీ 50 శాతం రాయితీపై అందజేస్తారు.
- ★ పండ్లు, కూరగాయలు, పూల తోటలు, సుగంధ ద్రవ్యాలు వ్యవసాయ పంటలన్నింటికీ బిందు, తుంపర సేద్యం పరికరాలు సమకూరుస్తారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

బిందు, తుంపర సేద్యం పరికరాలకు సంబంధించి రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే మండలాల్లో రైతులకు దీనిపై అవగాహన కల్పిస్తున్నాం. రైతు సేవా కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకోవాలి. – ఆర్.శ్రీనివాసరావు, పీడీ, సూక్ష్మ నీటి సాగు ప్రాజెక్టు, శ్రీకాకుళం

కొత్త పింఛన్లపై వాగ్వాదం

బలిజిపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసిన 144 మందికి ఎందుకు నేటికీ నగదు పంపిణీ చేయలేదని అధికారులను జడ్పీటీసీ సభ్యుడు ఎ.రవికుమార్ ప్రశ్నించారు. దీంతో ఎంపీపీ నాగమణి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో తెదేపా, వైకాపా సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. తెదేపాకు చెందిన నారన్నాయుడువలస సర్పంచి ఎస్.వెంకటరమణ, వెంగాపురం ఎంపీటీసీ జి.మురళి సమాధానం ఇస్తుండగా వైకాపా సభ్యులు ఘర్షణకు దిగారు. నగదు మంజూరు చేసే సమయంలో లబ్ధిదారుల పేర్లు వెబ్‌సైట్‌లో కనిపించలేదని ఏవో నగేష్ చెప్పగా.. ఆయనపైనా వైకాపా సభ్యులు మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాలకు జమకాలేని చాకరాపల్లి సర్పంచి కె.మోహనరావు ప్రశ్నించారు. మండలంలో 16,127 మంది అర్హులుండగా, కొందరు ఈకేవైసీ చేయలేదని, తప్పుడు ఆధార్ నంబర్లు ఉండటంతో వివరాలు ప్రభుత్వానికి పంపించలేదని డీపీఎం శ్రావణ్ కుమార్ తెలిపారు. రీసర్వేలో జిరాయితీ భూములను ప్రభుత్వ భూములుగా మార్చారని పెద్దింపేట ఎంపీటీసీ సాంబమూర్తి చెప్పగా.. రాతపూర్వక ఫిర్యాదు ఇవ్వాలని తహసీల్దారు బాలమురళీకృష్ణ సూచించారు. ఈ సమయంలో విద్యుత్తు సరఫరా లేకపోవడంతో సగంలోనే సమావేశం ముగించారు. ఉప ఎంపీపీలు బి.హేమలత, వి.సాయిరాం, ఎంపీడీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాగ్వాదానికి దిగిన తెదేపా, వైకాపా సభ్యులు

ఈనాడు పల్నాడు
శనివారం జులై 12, 2025

శాకంబరీ శరణు శరణు

పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారిని శాకంబరి దేవిగా శుక్రవారం అలంకరించారు. భక్తులు పూజలు చేశారు. – న్యూస్‌టుడే, సత్తెనపల్లి

పేదరిక నిర్మూలనకు మార్గదర్శకులను గుర్తించాలి: కలెక్టర్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పేదరిక నిర్మూలనకు మార్గదర్శకులను గుర్తించాలని కలెక్టర్ అరుణ్‌బాబు అన్నారు. జిల్లా అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీ-4 విధానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటికే బంగారు కుటుంబాల గుర్తింపు పూర్తయిందని ఆయా కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులను గుర్తించాలన్నారు. జిల్లా అధికారులు తమ పరిధిలోని పరిశ్రమల యాజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నతస్థాయికి చేరిన వారు, ప్రవాసాంధ్రులు, వైద్యులు, ఔషధ, ఎరువుల వ్యాపారులు, వివిధ రంగాల వ్యాపార సంస్థలతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వచ్చే సోమ, మంగళవారాల్లో స్టేక్ హోల్డర్లతో సమావేశాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లా అధికారి ఒక కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని సూచించారు. ఈనెల 17 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించాలన్నారు. బంగారు కుటుంబాల అవసరాలు తెలుసుకునేందుకు ఈనెల 21 వతేదీ నుంచి సర్వే చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఇక నిరంతర వెలుగులు

- ❖ విద్యుత్తు కష్టాలకు చెల్లుచీటీ
- ❖ ఆర్‌డీఎస్ఎస్ కింద రూ.161 కోట్లతో పనులు

న్యూస్‌టుడే, సత్తెనపల్లి

జిల్లాలో నిరంతర వెలుగులు నింపేలా.. దీర్ఘకాలంగా ఇబ్బంది పెడుతున్న విద్యుత్తు కష్టాలకు చెల్లుచీటీ పాడేలా.. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేలా నూతన పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పునరుద్ధరించిన పంపిణీ రంగ పథకం (ఆర్‌డీఎస్ఎస్) కింద జిల్లాకు రూ.161 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీటితో జిల్లావ్యాప్తంగా పనులు చేపడుతున్నారు.

❖ జిల్లాలో 30 ఫీడర్లపై ఓవర్‌లోడ్ పడి.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. లైన్‌లాస్ ఈ ఫీడర్లపై ఎక్కువగా ఉంటుంది. వీటి స్థానంలో కొత్త ఫీడర్లను ఏర్పాటు పనుల్ని చేపడుతున్నారు.

జిల్లాలో కనెక్షన్లు ఇలా..

విభాగం	మొత్తం కనెక్షన్లు
నివాస గృహాలు	4,71,941
వ్యాపార, వాణిజ్యం	52,964
పరిశ్రమలు	2,089
వ్యవసాయం	90,592
ఇతర కనెక్షన్లు	9,185

గురజాల నియోజకవర్గంలో ప్రత్యేక వ్యవసాయ ఫీడర్ల ఏర్పాటు పనులు

❖ 11 కేవీ విద్యుత్తు నియంత్రికలు 130పై ఓవర్‌లోడ్ ఉంది. ఈ ఫీడర్ల కింద వ్యవసాయ, వ్యవసాయేతర (నివాస గృహాలు, వ్యాపార, వాణిజ్య దుకాణాలు) కనెక్షన్లు కలిసి ఉన్నాయి. దీంతో రైస్‌మిల్లులు, పిండి మరలు, వెల్డింగ్ లాంటి చేతివృత్తులు చేసే వారికి సరఫరాలో లోపాలతో వెతలు ఉంటున్నాయి. 30 శాతం కంటే ఎక్కువగా వ్యవసాయ కనెక్షన్లు ఉన్న వాటిని వేరు చేస్తున్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర కనెక్షన్లు వేర్వేరుగా చేసి కొత్త ఫీడర్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సరఫరా వందశాతం మెరుగవనుంది. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్తు అందించనున్నారు.

❖ 33 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో 9 ఫీడర్లపై ఓవర్‌లోడ్ ఉంది. దీంతో సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఆ ఫీడర్లను మారుస్తున్నారు.

❖ తక్కువ ఎత్తులో ఉన్న, పాతకాలం స్తంభాల్ని మార్చి కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు.

❖ జిల్లాలో ఇప్పటికే 25 నూతన ఫీడర్ల ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. మరో 36 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మాచర్ల, గురజాల, నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో పనులు యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు.

❖ ప్రస్తుతం విద్యుత్తు ఉపకేంద్రాలు ఉన్న హెడ్‌క్వార్టర్స్ వరకే త్రీఫేజ్ సరఫరా ఉంది. మిగిలిన చోట లేదు. రాబోయే రోజుల్లో జిల్లా అంతటా త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా (24 గంటల పాటు ఉండేలా) చర్యలు తీసుకుంటున్నారు. ఆర్‌డీఎస్ఎస్ నిధులతో చేపడుతున్న పనులతో జిల్లాలో విద్యుత్తు సమస్యల్లో సింహభాగం పరిష్కారమవడమే కాకుండా సరఫరా మరింత మెరుగవుతుందని ఎస్ఈ విజయ్‌కుమార్, టెక్నికల్, కన్‌స్ట్రక్షన్ ఈఈ కె.రామ సుబ్బారావు చెప్పారు.

కొనలేం.. తినలేం..

పేదలపై కూరగాయల ధరల భారం

న్యూస్‌టుడే, చిలకలూరిపేట (గ్రామీణ, నరసరావుపేట సెంట్రల్

నెల రోజుల క్రితం వరకు సామాన్యులకు అందుబాటులో ఉన్న కూరగాయల ధరలు ప్రస్తుతం రెట్టింపయ్యాయి. జులై రెండో వారం ముగుస్తున్నా వర్షాభావం.. పొడి వాతావరణం.. ఇతర అననుకూల పరిస్థితులు కూరగాయల పంటలకు నష్టం కలిగిస్తున్నాయి. దీంతో కిలో కొనాల్సిన వినియోగదారులు అరకిలోతో సరిపెట్టుకుంటున్నారు. సాధారణంగా ఖరీఫ్ వచ్చే సరికి రబీలో సాగు చేసిన పంటలు చేతికి వస్తాయి. టమాటా, బెండ, గోరుచిక్కుడు తదితర కూరగాయల ధరలు వినియోగదారులకు అందుబాటులో ఉండేవి. రైతు బజార్లలో పాటు కూరగాయల మార్కెట్లలో ప్రస్తుత ధరలు సామాన్యులకు మింగుడు పడటం లేదు. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు కూరగాయల పంటలపై ప్రభావం చూపుతుండటంతో కూరగాయల ధరలు సామాన్యుడికి అందనంతగా పెరిగాయి. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో కూరగాయల మార్కెట్లలో నెల క్రితం రూ.100కు ఐదు రకాల కూరగాయలు వచ్చేవి. ప్రస్తుతం రెండు, మూడు రకాలకు మించి రావటంలేదని వినియోగదారులు వాపోతున్నారు. అయితే రైతుబజార్లలో కంటే, బయట కూరగాయల మార్కెట్‌లో కిలో రూ.5 నుంచి రూ.10 అదనంగా చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. ❖ ఇతర కూరగాయల ధరలు కూడా అదేరీతిలో పెరిగి సామాన్యుడికి అందుబాటులో లేకుండా ఉన్నాయని పలువురు వాపోతున్నారు.

చిలకలూరిపేట రైతు బజారులో కూరగాయల దుకాణం

	నెల క్రితం	ప్రస్తుతం
టమాట	రూ.20	రూ.35
పచ్చిమిర్చి	రూ.30	రూ.65
వంకాయ	రూ.25	రూ.40
దొండకాయ	రూ.30	రూ.45
బీరకాయ	రూ.25	రూ.49
బెండకాయ	రూ.28	రూ.45
క్యారెట్	రూ.35	రూ.55
గోరుచిక్కుడు	రూ.30	రూ.45
కాకర	రూ.35	రూ.50

రూ.300 తెచ్చినా సంచి నిండలేదు

వారానికి ఒకసారి రైతుబజారు ద్వారా కూరగాయలు తీసుకెళ్తాను. నెల క్రితం ఇవే కూరగాయలు రూ.150 నుంచి రూ.180కి వచ్చాయి. ప్రస్తుతం రూ.300 వెచ్చించినా సంచి నిండలేదు. అందరూ ఎక్కువగా వినియోగించే టమాట, మిర్చి ధరలు రెట్టింపయ్యాయి. దొండ, బెండ, వంకాయ, బీర ధరలు అదేరీతిలో పెరిగాయి. దీంతో బడ్జెట్‌లో కూరగాయల ఖర్చు అదనంగా రూ.400 పెరిగింది. మధ్య తరగతి వారు అధిక ధరల భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారు. – రాము

రెండో విడతలో 912 గోకులం షెడ్లు మంజూరు

శావల్యాపురం, న్యూస్‌టుడే : పాడి రైతులకు మరింత తోడ్పాటు అందించేందుకు ప్రభుత్వం జిల్లాలో 28 మండలాలకు కొత్తగా 912 గోకులం షెడ్లు మంజూరు చేసిందని డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి తెలిపారు. ఈ మేరకు శావల్యాపురం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 538 గోకులం షెడ్ల నిర్మాణానికి రూ.6.57కోట్లతో ఇప్పటికే 50శాతం నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యాయని, అక్కడక్కడ చిన్న సాంకేతిక సమస్యలతో రూ.35 లక్షలు మంజూరు చేయాల్సి ఉందన్నారు. అదే విధంగా జిల్లాకు 45 లక్షల పనిదినాలు కేటాయించగా ఇప్పటికే అదనంగా 54.71 లక్ష పని దినాలు పూర్తి చేయడం జరిగిందని, కేటాయించిన దాని కంటే అదనంగా 9 లక్షల పని దినాలు చేశామని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మాణం చేపట్టిన నీటి కొలనులు కొన్ని గ్రామాల్లో నిరుపయోగంగా ఉండడంపై పీడీ దృష్టికి తీసుకుని వెళ్లగా ప్రజాప్రతినిధుల సహకారం ఉన్న పంచాయతీల్లో సద్వినియోగం అవుతున్నాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 2వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారని ఇప్పటి వరకు 600 ఎకరాల్లో తోటల పెంపకానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. రెండో విడతలో మంజూరైన గోకులం షెడ్ల నిర్మాణంలో కొద్దిగా మార్పులు చేశామని, దీని వల్ల రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. అర్హులైన వారు సమీప పశు వైద్యాధికారులకు దరఖాస్తులు అందచేయాలని తెలిపారు. జిల్లా మొత్తం మీద మే 10 వరకు కూలీల వేతనాలు జమ చేశామని, మిగిలినవి త్వరలో విడుదల అవుతాయన్నారు. ఆయన వెంట జిల్లా విజిలెన్స్ అధికారి హీరాలాల్, ఏపీడీ బూసిరెడ్డి, ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి

ఎన్నాళ్లీ సాగదీత..

కారంపూడి- గురజాల రహదారిలో చర్లగుడిపాడు ఎర్రవాగుపై సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరింది. వాహనదారులు, రైతులు ప్రయాణం సాగించాలంటే భయాందోళనకు గురవుతున్నారు. గత పాలకులు విస్మరించినా పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వమైనా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. నూతన వంతెన నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరయ్యాయని, సాగర్ జలాలు ఆగిన వెంటనే పనులు చేస్తామని అధికారులు అన్నారు. కానీ మళ్లీ పంటలు పండించేందుకు సాగర్ జలాలు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నా పని చేయలేదు. ప్రమాదం జరిగేదాక నిర్మాణం చేపట్టరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. – న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

అదే తీరు.. మారరా మీరు!

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కేసు విచారణ ఎదుర్కొనేందుకు వచ్చిన వైకాపా నాయకులు మరోసారి అదే తీరు ప్రదర్శించారు. మాజీమంత్రి రాంబాబు పట్టణ పోలీసు స్టేషన్‌కు వస్తున్నారంటూ రెండ్రోజుల క్రితం నుంచి సామాజిక మాధ్యమాల్లో, పార్టీ గ్రూపుల్లో ప్రచారం చేసి శుక్రవారం నాయకులు, కార్యకర్తల్ని అధికసంఖ్యలో సమీకరించారు. పట్టణ పోలీసు స్టేషన్ ముందు పేరేచర్ల- కొండమోడు జాతీయ రహదారిపై ఇష్టారాజ్యంగా వాహనాలు ఆపారు. దీంతో ట్రాఫిక్ ఆగి ప్రజలు ఇబ్బందిపడ్డారు. పోలీసు స్టేషన్ లోపల, బయట జై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. వైకాపా శ్రేణుల తీరును చూసి వారి వైఖరి మారదని ప్రయాణికులు, ప్రజలు చర్చించుకున్నారు.

పట్టణ పోలీసు స్టేషన్ బయట రోడ్డుపై అడ్డదిడ్డంగా వైకాపా నాయకులు, కార్యకర్తల వాహనాలు

విత్తన డీలర్లు విధిగా స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: విత్తన డీలర్లు విధిగా స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు అన్నారు. నరసరావుపేట విత్తన డీలర్లతో జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంపెనీల నుంచి సరకు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా లాట్ నంబరు, బిల్లుపై ఉన్న లాట్ నంబరు, స్టాకుపై లాట్ నంబర్లను సరిచూసుకోవాలని ఆయన కోరారు. విత్తన దుకాణం ముందు స్టాకు బోర్డు తప్పని సరిగా ఏర్పాటు చేయలన్నారు. విత్తన చట్టాన్ని అతిక్రమించి వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన దుకాణంలో నిల్వలను ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. నరసరావుపేట ఏడీఏ కేవీ శ్రీనివాసరావు, ఏవో ఐ.శాంతి, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

విత్తన డీలర్లతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు, ఏడీఏ, ఏవో తదితరులు

ఫ్లోరోసిస్‌తో అప్రమత్తంగా ఉండాలి

నూజండ్ల, న్యూస్‌టుడే: ఫ్లోరోసిస్ వ్యాధి పట్ల వైద్య ఆరోగ్య శాఖ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణాధికారి డాక్టర్ గిరిధర్ అన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధి సర్వేపై నూజండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శాఖ సిబ్బందికి శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భూగర్భ, నదీ జలాలు ఫ్లోరైడ్ కలిగి ఉన్నందున వ్యాపించే అవకాశం ఉందన్నారు. నూజండ్ల మండలంలో వ్యాధి బాధితులు ఎక్కువగా ఉన్నారన్నారు. జిల్లాలో నూజండ్ల మండలంలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉందని తెలిపారు. బోరు, బావి నీటిలో ఎక్కువగా ఉన్నందున తాగునీటికి సాగర్ జలాలు వినియోగించుకోవాలని సూచించారు. 16 సంవత్సరాల లోపు విద్యార్థులకు పరీక్షలు చేయాలన్నారు. ప్రస్తుతం నీటిలో ఉన్న ఫ్లోరైడ్ శాతం తేల్చాలన్నారు. ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. సీహెచ్‌వో విమలకుమారి, ఎంఎల్‌హెచ్‌పీలు సుభాని, సరిత, మనోహర్ జోషి, నాగవేణి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణాధికారి గిరిధర్

అభివృద్ధికి ఆకాశమార్గం

సాగర్ విమానాశ్రయ విస్తరణకు ప్రభుత్వం ముందడుగు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, విజయపురిసౌత్

నాగార్జునసాగర్ వద్ద ఉన్న విమానాశ్రయం విస్తరణకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేసింది. సాధ్యాసాధ్యాలను పరిశీలించి సర్వే చేయాలని రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఇటీవల ఓ ప్రకటన జారీ చేసింది. సాంకేతిక, ఆర్థిక సాధ్యత నివేదిక తయారు చేసేందుకు అర్హత పొందిన సంస్థల నుంచి ఈ నెల 29 వరకు ఆన్‌లైన్‌లో బిడ్ల దాఖలుకు గడువు నిర్దేశించింది. ఆగస్టు 4న బిడ్‌లను తెరవనున్నారు. అలా బిడ్ దక్కించుకున్న సంస్థ సాంకేతికంగా.. ఆర్థికంగా సాధ్యాసాధ్యాలను క్షేత్రస్థాయిలో పర్యటించి, సర్వే చేసి వివరాలను రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థకు నివేదిక రూపంలో అందివ్వాలి. తర్వాత నివేదికను బట్టి ఎన్ని ఎకరాలు? ఎంత ఖర్చుతో నిర్మించాలో నిర్ణయానికి రానున్నారు.

నాగార్జునసాగర్ నిర్మాణం సందర్భంగా అప్పటి ప్రధానులు నెహ్రూ, ఇందిరాగాంధీ ఇతర ప్రముఖుల రాక కోసం చిన్నపాటి విమానాశ్రయం (ఎయిర్ డ్రోమ్) అక్కడ నిర్మించారు. 1966 సాగర్ ప్రాజెక్టు ప్రారంభం తర్వాత పట్టించుకోకపోవడంతో విమానాశ్రయం నిరాదరణకు గురైంది. 2010 నుంచి ఫ్లైటెక్ అనే ప్రైవేటు సంస్థ ఈ విమానాశ్రయం పైలెట్ శిక్షణ కోసం లీజుకు తీసుకుంది. ప్రస్తుతం చిన్నపాటి విమానాలు దిగేందుకు రన్‌వే అనుకూలంగా ఉంది. ప్రైవేటు పైలెట్‌లు శిక్షణ తీసుకుంటున్నారు.

పైలెట్‌ల శిక్షణకు ఉపయోగించే ఎయిర్‌క్రాఫ్ట్

ఎప్పటి నుంచో పరిశీలనలు..

ఇప్పుడున్న విమానాశ్రయం 80 ఎకరాల్లో విస్తరించి ఉంది. గతంలో కూడా విస్తరణ కోసం అవకాశాలను పరిశీలించేందుకు దిల్లీ నుంచి విమానాశ్రయ అధికారులు వచ్చి వెళ్లారు. చింతలతండా, బ్రహ్మానందపురం తండా, సుబ్బారెడ్డి పాలెం, నాగులవరం గ్రామం పరిధిలోని భూములు సేకరించాలనుకున్నారు. ఈసారి మాత్రం నాగులవరంలో మాత్రమే భూముల సేకరించాలనుకుంటున్నారు.

పల్నాడు రూపురేఖలు మారేలా..

నాగార్జునసాగర్ ఇప్పటికే అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా పేరుగాంచినా.. రాష్ట్ర విభజన తర్వాత మాత్రం అభివృద్ధిలో వెనుకబడింది. నాగార్జునకొండ, సాగర్ ప్రాజెక్టు, అనుపురేవు, ఎత్తిపోతల జలపాతం ఇవన్నీ చుట్టపక్కలే 15 కిలోమీటర్ల లోపే ఉండటం పర్యాటక అభివృద్ధికి సానుకూలాంశం. దీనికి తోడు కొత్తగా విమానాశ్రయం వస్తే పల్నాడు రూపురేఖలు మారిపోతాయి. మాచర్ల, వెల్దుర్తి, రెంటచింతల మండలాల్లో ఫ్యాక్షన్ తగాదాలు ఇప్పటికీ నడుస్తున్నాయి. సరైన ఉపాధి అవకాశాలు లేక యువత కూడా వలసబాట పట్టడం.. గొడవల్లో తలదూర్చడం జరుగుతున్నాయి. సాగర్ పర్యాటకానికి కేంద్రం కూడా రూ.25 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇవి పట్టాలెక్కితే.. మాచర్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

గురజాల తహసీల్దారు సస్పెన్షన్

గురజాల, న్యూస్‌టుడే : గురజాల తహసీల్దారు వై.వి.బి.కుటుంబరావును సస్పెండ్ చేస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దాచేపల్లి తహసీల్దార్‌గా పనిచేసిన సమయంలో మ్యుటేషన్ విషయంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణల నేపథ్యంలో చేసిన విచారణలో అనేక అంశాలు బహిర్గతం కావడంతో సస్పెండ్ చేసినట్లు ఆర్డీవో మురళీకృష్ణ తెలిపారు. దాచేపల్లి మండల పరిధిలోని కేశానుపల్లి, పెదగార్లపాడు, భట్రుపాలెం, గామాలపాడు, మాదినపాడు గ్రామాలకు సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూన్ 15 వరకు చేసిన మ్యూటేషన్లలో ఆయన అక్రమాలకు పాల్పడ్డారని ఫిర్యాదులు వచ్చాయి.

❖ ఈ నేపథ్యంలో ఆర్డీవో, తహసీల్దార్‌లతో కూడిన బృందం విచారణ చేసి కలెక్టర్‌కు నివేదించగా ఆయన చర్యలు తీసుకున్నారు. తహసీల్దార్ కుటుంబరావు వీఆర్వో, ఆర్ఐ, సర్వేయర్, డిప్యూటీ తహసీల్దారుల నివేదికలు లేకుండా మ్యుటేషన్ చేశారు. కేశానుపల్లిలో ప్రభుత్వ భూములకు సంబంధించిన 6 సర్వే నంబర్లలో పట్టాదారులవని పేర్కొన్నారు. గామాలపాడులో రెండు, పెదగార్లపాడు 2, మాదినపాడు 1, భట్రుపాలెం ఓ సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిని పట్టాదారుగా మార్చారు. మొత్తం ప్రభుత్వ భూములు 26 ఎకరాలను పట్టాదారులవిగా పేర్కొన్నారు. భూములు మార్చేందుకు గ్రామ సభ అమోదం కూడా పొందలేదు. అనుమతి లేకుండా గురజాల విడిచి వెళ్లవద్దని తహసీల్దారుకు కలెక్టర్ సూచించారు.

కుటుంబరావు

ఆయనది 'సమన్వయం'.. ఈయనది అభినయం!

- ⊸ ఏఎన్‌యూలో నాడు ఉన్నతాధికారి 'గుత్త పెత్తనం'
- ⊸ అడ్డగోలు బిల్లుల వెనుక ఆయనదే ప్రధాన పాత్ర

ఈనాడు, అమరావతి

వడ్డించేవాడు మనవాడైతే పంక్తిలో ఎక్కడ కూర్చున్నా ఒకటే అన్నది పాత సామెత.. దోచిపెట్టే వ్యక్తి మనవాడైతే ఏ కుర్చీలో కూర్చున్నా... ఏ స్థాయిలో పని చేసినా.. దోపిడీ మాత్రం పక్కా అన్నది నేటి మాట! దీనికి నిలువెత్తు నిదర్శనం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆ ఇద్దరు అధికారులు. గతంలో పీజీ కోర్సుల సమన్వయకర్తగా పని చేసిన అధికారికి నాటి ఉన్నతాధికారి అండదండలు పుష్కలంగా ఉండడంతో ఆయన ఆడింది ఆటగా సాగింది. దాని ఖరీదు రూ. 2 కోట్ల పైమాటే. అడ్వాన్సులు, రీకూప్‌మెంట్ బిల్లుల పేరుతో సాగించిన అక్రమాలు.. రోజుల వ్యవధిలో రూ. లక్షల్లో బిల్లులు పెట్టడం.. ఒకే రోజున నాలుగైదు ఓచర్ల మాట కథ నడిపించడం... తెలిసిందే. బరి తెగించి మరీ తప్పుడు పనులు చేసినా ఆర్థిక విభాగం ఎందుకు కొర్రీ వేయలేదన్నది ప్రశ్న.

'ఆయనే' కీలకమా..?

నాడు ఉన్నతాధికారిగా పని చేసిన వ్యక్తితో సదరు సమన్వయకర్తకు సత్సంబంధాలు ఉండడం వల్లనే బిల్లుల విషయంలో పట్టించుకోలేదని వర్సిటీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అందుకే ఎంత బిల్లు పెట్టినా.. ఆర్థిక విభాగం కొర్రీలు వేయకపోవడం, ఉన్నతాధికారి ఆమోద ముద్ర వేయడం పరిపాటిగా మారిందని తెలుస్తోంది. సదరు అధికారిని పీజీ కోర్సుల సమన్వయకర్తగా నియమించిన సమయంలోనూ నిబంధనలకు తిలోదకాలు ఇవ్వడం గమనార్హం. ఆయన ఒంగోలు పీజీ సెంటర్ ప్రత్యేకాధికారిగా ఉన్నప్పుడు.. ఎంబీఏ విద్యార్థులకు సంబంధించిన ఇంటర్నల్ మార్కుల తారుమారు వ్యవహారంలో నాటి ఉన్నతాధికారులు విచారణకు ప్రత్యేక కమిటీ వేశారు. అన్ని కోణాల్లోనూ పరిశీలించి ఆయన్ను ప్రత్యేకాధికారి పదవి నుంచి తప్పించాలని, ముమ్ముందు పరీక్షల అంశానికి సంబంధించి ఎలాంటి బాధ్యతలు అప్పగించొద్దని నివేదికలో స్పష్టం చేసింది. ఇందుకు భిన్నంగా నాటి ఉన్నతాధికారి అండదండలతో అనతికాలంలోనే యూజీ కోర్సుల సమన్వయకర్తగా హోదా దక్కడం, అప్పట్లోనూ ఇదే తరహాలో బిల్లుల మాయాజాలం చోటుచేసుకున్నాయి. అనంతరం పీజీ కోర్సుల సమన్వయకర్త బాధ్యతల్లోనూ అక్రమాలు ఆగలేదు. ప్రస్తుతం వర్సిటీలో విజిలెన్స్ విచారణ ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇప్పటికే మాజీ వీసీ, రిజిస్ట్రార్లపై విజిలెన్స్ అధికారులు వివిధ అంశాలపై విచారణ చేస్తున్న నేపథ్యంలో ఈ బిల్లుల వ్యవహారంపై చర్యలు ఎలా ఉంటాయన్నది ఉత్కంఠగా మారింది.

క్రస్టుగేట్లను తాకిన సాగర్ జలాలు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : నాగార్జునసాగర్ జలాశయానికి వరద పెరిగి 1,24,800 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నాయి. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సాగర్ నీటిమట్టం 545.30 అడుగులకు పెరిగి నీళ్ల క్రస్టుగేట్లను తాకాయి. ఇది 199.5466 టీఎంసీలకు సమానం. సాగర్ ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి 4,144, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1100 క్యూసెక్కులు వదులుతున్నారు. సాగర్ జలాశయం నుంచి 5,244 క్యూసెక్కులు వదులుతున్నారు.

నిరుద్యోగ యువతకు స్వల్పకాలిక కోర్సుల్లో శిక్షణ

గుంటూరు : నిరుద్యోగ యువతకు పారిశ్రామిక శిక్షణ సంస్థ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం సహాయ సంచాలకుడు సాయివరప్రసాద్ తెలిపారు. ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన యువత జిల్లా స్థాయి శిక్షణ కేంద్రంలో గాని, 99516 77559 నంబరులో గాని సంప్రదించవచ్చన్నారు.

బంగారు కుటుంబాల భవితకు భరోసా!

తోడ్పాటునందించేందుకు ముందుకొస్తున్న మార్గదర్శులు

వినుకొండ, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానస పుత్రిక పీ4 ప్రారంభమైంది. దాతల సాయంతో పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు 'బంగారు కుటుంబాలు-మార్గదర్శకులు' పేరుతో కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సర్వే చేయించి 81686 అర్హత కలిగిన పేదలను గుర్తించారు. వారికి తోడ్పాటునందించే మార్గదర్శకు(దాత)లను గుర్తిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రవాసాంధ్రులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, విద్యాసంస్థల అధిపతులలో ఇప్పటి వరకు (ఈనెల 9 నాటికి) 44 మంది కుటుంబాల దత్తతకు ముందుకొచ్చారు. వినుకొండ ప్రాంతంలో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ తరఫున ప్రతి గ్రామం నుంచి ఒకట్రెండు పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సంస్థ ఛైర్‌పర్సన్, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి ముందుకొచ్చారు. ఈ మేరకు ఇటీవల వినుకొండలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. చిలకలూరిపేటలో పారిశ్రామికవేత్తలను సంప్రదిస్తున్నారు.

పీ4 సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు (పాత చిత్రం)

పల్నాడు జిల్లాలో..

నియోజకవర్గం	బంగారు కుటుంబాల సంఖ్య
చిలకలూరిపేట	12549
గురజాల	10786
మాచర్ల	13285
నరసరావుపేట	10367
పెదకూరపాడు	11776
సత్తెనపల్లి	10334
వినుకొండ	12589
మొత్తం	81686

అత్యధికంగా మాచర్లలో..

జిల్లాలో మాచర్ల నియోజకవర్గంలో అత్యధికంగా పేద కుటుంబాలు ఉన్నాయి. ఆతర్వాత వరుసలో వినుకొండ, చిలకలూరిపేట ఉన్నట్లు సర్వే గణాంకాలు చెబుతున్నాయి. మిగిలిన నియోజకవర్గాలలో 10 వేలకు పైగానే ఉన్నాయి. వినుకొండ నియోజకవర్గంలో మండలాల వారీగా పరిశీలిస్తే బొల్లాపల్లి మండలంలో అత్యధికంగా 3406, ఆ తర్వాత నూజండ్లలో 2288లో ఐదు కుటుంబాలను దాతలు దత్తత తీసుకున్నారు. వినుకొండ పురపాలక సంఘంలో 2127, గ్రామీణ మండలంలో 1846లో రెండింటికి ఆసరా కల్పించేందుకు మార్గదర్శకులు అంగీకరించారు. ఈపూరు 1520 ఉంటే శావల్యాపురంలో 1402కు గాను ఒక కుటుంబానికి భరోసా లభించింది.

అత్యంత సంతృప్తినిచ్చే కార్యక్రమం

అన్నింటికన్నా నాకు సంతృప్తినిచ్చే కార్యక్రమం ఇది. అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా సేవా భావంతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. దాతలను సంప్రదిస్తే పీ4 ద్వారా పేదలకు మేలు చేకూరుతుంది.
– జీవీ ఆంజనేయులు, ప్రభుత్వ చీఫ్ విప్

(c) eenadu

తెనాలి నుంచి పిడుగురాళ్లకు 'అనుగురాజు' విగ్రహం

అనుగురాజు భారీ కాంస్య విగ్రహంతో శిల్పులు, కమిటీ ప్రతినిధులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పిడుగురాళ్లలో ప్రతిష్ఠకు 'అనుగురాజు' భారీ కాంస్య విగ్రహం తెనాలి నుంచి శుక్రవారం తరలి వెళ్లింది. 12వ శతాబ్దంలో పల్నాడును పాలించిన అనుగురాజు వాస్తవ చిత్రం అందుబాటులో లేక పోవడంతో కమిటీ ప్రతినిధులు, స్థానిక పెద్దలు తెలియజేసిన సూచనలతో చిత్రాలు గీయించి, అటుపై కంప్యూటర్ డిజైన్లతో విగ్రహాన్ని తయారు చేసినట్లు శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర తెలిపారు. 9 అడుగుల ఎత్తులో, 700 కిలోల కాంస్యంతో విగ్రహం తయారైంది. విగ్రహాన్ని తరలించే నేపథ్యంలో పలువురు కమిటీ ప్రతినిధులు తెనాలి సూర్యశిల్పశాలకు వచ్చారు. విగ్రహాన్ని తిలకించి సంతోషం వ్యక్తం చేసి శిల్పులను అభినందించారు.

వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికే అదాలత్‌లు

వినియోగదారుల సమస్యలు తెలుసుకుంటున్న సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ విక్టర్ ఇమ్మానియేల్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : వినియోగదారుల సమస్యలు తెలుసుకుని.. వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు విద్యుత్తు అదాలత్‌లు నిర్వహిస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్, విశ్రాంత జిల్లా సెషన్స్ జడ్జి ఎన్.విక్టర్ ఇమ్మానియేల్ అన్నారు. పట్టణంలోని ఐదులాంతర్ల కూడలిలోని ఎంవీఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ఏర్పాటుచేసిన విద్యుత్తు వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గతంతో పోల్చుకుంటే విద్యుత్తు సరఫరా, పంపిణీలో తలెత్తే సమస్యలపై స్పందన ఎంతో మెరుగైందని చెప్పారు. పట్టణంలోని నాగన్నకుంటలో విద్యుత్తు తీగలతో జనావాసాలకు ఉన్న ఇబ్బందుల్ని వినియోగదారుడు లోక్ అదాలత్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అదానీ స్మార్ట్‌మీటర్లతో విద్యుత్తు ఛార్జీలు అధికంగా వస్తున్నాయని కొందరు చెప్పగా.. అది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని.. దానిపై తాము మాట్లాడేది ఉండదని చెప్పారు. బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని కొందరు ఫిర్యాదు చేయగా వాటిని పరిశీలించి లోపాలుంటే దిద్దుబాటుకు చర్యలు తీసుకున్నారు. అదాలత్‌లో 11 అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు చేశారు. సాంకేతిక సభ్యుడు ఎస్.శ్రీనివాసరావు, ఆర్థిక సభ్యుడు ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, ఎస్ఈ డాక్టర్ పి.విజయ్ కుమార్, ఈఈ రాంబొట్లు పాల్గొన్నారు.

ప్రధాన సూత్రధారి ఎక్కడ?

★ సస్పెండ్ అయిన ఉద్యోగులు విధుల్లో చేరిక ★ కొనసాగనున్న విచారణ

పురపాలక సంఘ కార్యాలయం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో చిలకలూరిపేట పురపాలకసంఘ కార్యాలయంలో రూ.34 లక్షల కుంభకోణంలో వేటు పడిన ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తివేయడంతో వారంతా తిరిగి విధుల్లో చేరారు. కానీ దీనికి ప్రధాన సూత్రధారి ఎక్కడ? ఆమెపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? ఆమె వెనుక ఎవరు ఉండి నడిపిస్తున్నారు? అనే విషయాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. చిలకలూరిపేట మున్సిపాలిటీలో పన్నుల వసూళ్లను పక్కదారి పట్టించి ప్రజల సొమ్మును స్వాహా చేయడంలో ప్రధాన సూత్రధారిగా పొరుగుసేవల ఉద్యోగిని గంగాభవానిపై కేసు నమోదైంది. ఆమె పనిచేసిన సమయంలో విధులు నిర్వహించిన ఉద్యోగులను మాత్రం సస్పెండ్ చేసి తిరిగి విధుల్లోకి తీసుకున్నారు.

కుంభకోణం బయటపడింది ఇలా..

2023 ఆగస్టులో జరిగిన ఆడిట్‌లో తేడా రావడంతో క్షుణ్ణంగా పరిశీలన చేయడంతో కుంభకోణం బయటపడింది. అప్పటి నుంచి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని కనిపించకుండా పోయింది. ఈ విషయమై ప్రతి కౌన్సిల్ సమావేశంలో తెదేపాకు చెందిన కౌన్సిలర్లు ప్రశ్నించడంతో రూ.12 లక్షలు నగదు మున్సిపల్ ఖజానాకు జమ చేసి, మిగతా రూ.22 లక్షల గురించి పట్టించుకున్న పాపానపోలేదు. నెల క్రితం 10 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయడంతో పాటు నలుగురు ఉన్నతాధికారులపై చర్యలకు సిఫార్సు చేశారు. దీంతో పాటు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పురపాలకశాఖ మంత్రి నారాయణ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి సమగ్ర విచారణ కోరుతూ లేఖ రాశారు. ఇంతలో సస్పెండైన ఉద్యోగులంతా కలిసి రూ.22 లక్షలు సొమ్ము మున్సిపల్ ఖజానాకు చెల్లించారు. కందుకూరులో మేనేజర్‌గా పనిచేసిన విజయలక్ష్మి సస్పెన్షన్ కొనసాగుతుందని.. ఉద్యోగుల్లో ఒకరు మినహా 9 మంది సస్పెన్షన్ ఎత్తివేస్తూ గుంటూరు ఆర్.డి. ఉత్తర్వులు ఇవ్వడంతో వారు విధుల్లోకి చేరారు. ఈ విషయమై పురపాలక సంఘ కమిషనర్ శ్రీహరిబాబు మాట్లాడుతూ ఉద్యోగులు విధుల్లో చేరినా వారిపై విచారణ కొనసాగుతుందని, పూర్తయిన తర్వాత బాధ్యులపై చర్యలుంటాయని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ మత్స్యావతార వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము
దేవరంపాడు గ్రామము, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా - 522411
Email: eodevarampadugroup@gmail.com

శ్రీయుత ప్రాంతీయ సంయుక్త కమిషనరు, దేవదాయ ధర్మదాయ శాఖ, మల్టీజోన్-2, తిరుపతి వారు, Memo.C.No.A4/458674/07/814/2025/2 Dated 07.07.2025 న జారి చేసిన ఉత్తర్వులు ప్రకారము పల్నాడుజిల్లా, రాజుపాలెం మండలం, దేవరంపాడు కొండపైన వేంచేసియున్న శ్రీ మత్స్యావతార వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు భద్రత విషయములో ఒక గూర్ఖా జాతీయుడినే (దేవస్థానం కొండపై నిర్జన ప్రదేశం నందు ఉండును. కావున ప్రత్యేక గూర్ఖానే అవసరము) రాత్రి పూట అవసరము, ఔట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా చేయుటకు సంబంధిత ఏజెన్సీ వారు కొటేషన్స్ ది.12.07.2025 నుండి 14.07.2025 లోపు దేవస్థాన కార్యాలయమునకు సమర్పించవలసినదిగా కోరడమైనది.

ఇట్లు: కార్యానిర్వహణాధికారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ మత్స్యావతార వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము
దేవరంపాడు గ్రామము, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా - 522411
Email: eodevarampadugroup@gmail.com

శ్రీయుత ప్రాంతీయ సంయుక్త కమిషనరు, దేవదాయ ధర్మదాయ శాఖ, మల్టీజోన్-2, తిరుపతి వారు, Memo.C.No.A4/46689/07/905/2025/1 Dated 30.06.2025 న జారి చేసిన ఉత్తర్వులు ప్రకారము పల్నాడుజిల్లా, రాజుపాలెం మండలం, దేవరంపాడు కొండపైన వేంచేసియున్న శ్రీ మత్స్యావతార వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు [illegible] ఔట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా చేయుటకు సంబంధిత ఏజెన్సీ వారు కొటేషన్స్ ది.12.07.2025 నుండి 14.07.2025 లోపు దేవస్థాన కార్యాలయమునకు సమర్పించవలసినదిగా కోరడమైనది.

ఇట్లు: కార్యానిర్వహణాధికారి

బకాయిలు చెల్లించాలని నిరసన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు కళాశాలలకు చెల్లించాల్సిన రుసుముల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేక పోతుల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ల వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.3900 కోట్లు బకాయిలు పెట్టిందన్నారు. వాటిలో కూటమి ప్రభుత్వం రూ.2600కోట్లు కేటాయించినా విద్యార్థులకు నిధులు జమ కాలేదన్నారు. దీంతో కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నారని, ధ్రువపత్రాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు పీజీ కోర్సులు అభ్యసించేందుకు అడ్డంకిగా మారిన జీవో నంబర్ 77ను రద్దు చేయాలన్నారు. అనంతరం డీఆర్వో మురళికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నేతలు వి.మధు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ ఈఈగా గీతారాణి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా రోడ్లు, భవనాలు శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ (ఈఈ)గా గీతారాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు ఆర్‌అండ్‌బీ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ సాధారణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో పనిచేసిన రాజానాయక్ తిరుపతి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈఈ గీతారాణి కలెక్టర్ అరుణ్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో భవనాలు, రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ప్రజలే దేశసంపద

ర్యాలీ ప్రారంభిస్తున్న డీవో గీతాంజలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జనాభా పెరుగుదలతో పాటు లింగ సమానత్వం అవసరమని డీవో గీతాంజలి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నరసరావుపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి గాంధీ స్తూపం కూడలి వరకు ర్యాలీ సాగింది. డీవో మాట్లాడుతూ ప్రజలు దేశసంపదతో సమానమన్నారు. వేగవంతమైన జనాభా పెరుగుదల, పునరుత్పత్తి ఆరోగ్యం, లింగ సమానత్వం ఆవశ్యకతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. 2025వ సంవత్సరానికి ఐక్యరాజ్య సమితి న్యాయమైన, ఆశాజనకమైన ప్రపంచంలో యువతకు కావాల్సిన కుటుంబాలను సృష్టించేందుకు వారిని శక్తివంతం చేయడం నినాదాన్ని ప్రపంచ జనాభా దినోత్సవ ప్రత్యేక నినాదంగా తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మావతి, ఎన్‌వో నీలకంఠేశ్వరరావు, మలేరియా నివారణ అధికారి రవీంద్రరత్నాకర్, మీడియా అధికారి సాంబశివరావు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

భర్తను హతమార్చిన భార్య, ప్రియుడికి జీవితఖైదు

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: భర్తను హతమార్చిన కేసులో భార్య, ఆమెకు సహకరించిన వ్యక్తికి జీవితఖైదు విధిస్తూ స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయాధికారి ఎన్.సత్యశ్రీ శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు వినుకొండకు చెందిన శ్రీగిరికుమార్ (38)తో ప్రకాశం జిల్లా కురిచేడు మండలం బయ్యారం గ్రామానికి చెందిన స్వాతికి 2017లో వివాహమైంది. ఇద్దరు సంతానం. శ్రీగిరికుమార్ లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఆతని భార్య స్వాతికి వినుకొండకు చెందిన పట్టేపురం అలియాస్ రాజాపు మారుతిబాబుతో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలుసుకున్న కుమార్ భార్యను నిలదీశాడు. ఈ విషయమై దంపతుల మధ్య కలహాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో 2023 ఫిబ్రవరి 11న రాత్రి కుమార్ ఇంట్లో నిద్రిస్తుండగా భార్య స్వాతి తన ప్రియుడితో కలిసి కుమార్ మెడకు తాడు బిగించి గొంతునులిమి హతమార్చారు. దీనిపై మృతుడు కుమార్ తల్లి శ్రీగిరి మేరి రోజ్లిన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో స్వాతి, మారుతిబాబుపై నేరం రుజువు కావడంతో జీవితఖైదు, రూ.10వేల జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున మల్లారెడ్డి వాదనలు వినిపించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

బంగారు నగల వేలము నోటీసు

[illegible]

క్ర.సం	అకౌంట్ నెంబరు	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	బరువు
	నందిగామ బ్రాంచి (7079) : ఫోన్: 9391795757		
1	707930100224537	[illegible]	17.7
	అడిగొప్పల బ్రాంచి (7003) : ఫోన్: 9100910451		
1	700330034306598	[illegible]	47
	గణపవరం బ్రాంచి (7070) : ఫోన్: 7396590322		
1	707030100223103	[illegible] గణపవరం-522412.	16.1
	యల్లమంద బ్రాంచి (7006) : ఫోన్: 9390478306		
1	700630033259932	బచ్చనబోయిన బాజి బాబు, తండ్రి: వెంకటేశ్వర్లు, యక్కలవారి పాలెం-522601.	16.2
	కుంకలగుంట బ్రాంచి (7029) : ఫోన్: 9390478329		
1	702930033265490	చీకటి పార్వతి, భర్త: వెంకటేశ్వర్లు, చేజర్ల-522615.	11.7
2	702930033215358	షేక్ నాగూర్ సైదావలి, తండ్రి: సిద్దయ్య, కుంకలగుంట-522615.	25.2
3	702930033212722	సభావత్తు బుజ్జిబాయ్, భర్త: విజయభాస్కర్ నాయక్, చేజర్ల-522615.	12.2
4	702930033246796	రమావత్తు దుర్గానాయక్, భర్త: తిరుపతి నాయక్, చేజర్ల-522615.	34.6
5	702930033218588	తెలగనేని సురేష్, తండ్రి: వీరభద్రయ్య, కుంకలగుంట-522615.	10.3
6	702930033250663	రమావత్తు దుర్గానాయక్, భర్త: తిరుపతి నాయక్, చేజర్ల-522615.	58.8
	సిరిగిరిపాడు బ్రాంచి (7014) : ఫోన్: 9390478314		
1	701430034256947	పసుమర్తి లక్ష్మయ్య, తండ్రి: వెంకటేశ్వర్లు, సిరిగిరిపాడు-522613.	17.9
	అల్లూరివారి పాలెం బ్రాంచి (7097) : ఫోన్: 9100910443		
1	709730100110128	బొంజోతుల నాగేశ్వరరావు, తండ్రి: రామస్వామి, ఇక్కుర్రు-522601.	17.2
	బెల్లంకొండ బ్రాంచి (7098) : ఫోన్: 9100910457		
1	709830100113286	మేకల శ్రీనివాసరావు, తండ్రి: మేకల సాంబయ్య, వన్నయపాలెం-533411.	42
2	709830100116663	కొమ్మవరపు అచ్చయ్య, తండ్రి: కె.పుల్లయ్య, వన్నయపాలెం-533411.	10.4
3	709830100116928	జుజ్జూరపు నరేంద్ర, తండ్రి: జె.నాగేశ్వరరావు, వన్నయపాలెం-533411.	10.4
	జంగమహేశ్వరపురం బ్రాంచి (7083) : ఫోన్: 9100910483		
1	708330100120125	యెనుముల శంకరరెడ్డి, తండ్రి: సీతారామిరెడ్డి, జంగమహేశ్వరపురం-522415.	59.6
	ముటుకూరు బ్రాంచి (7020) : ఫోన్: 9390478320		
1	702030049282511	దొండపాటి గణేష్, తండ్రి: వెంకయ్య, ముటుకూరు-522612.	21.75
	శావల్యాపురం బ్రాంచి (7005) : ఫోన్: 9390478305		
1	700530100366310	రాఘవుల కొండలు, తండ్రి: కోటయ్య, కనమర్లపూడి-522646.	3.9
2	700530100361555	గుడిపూడి గోపి, తండ్రి: గోవిందు, ఏనుగుపాలెం-522649.	5.6

(1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. (2) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం॥లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి, మొత్తంపై 3% జి.యస్.టి అనదంగా చెల్లించి నగలను స్వంత భాధ్యత వహించి పొందవలెను. (3) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంక్ బాధ్యతవహించజాలదు. (4) వేలం పాటలో పాల్గొనే వారు తప్పనిసరిగా వారి కె.వై.సి ఒరిజినల్ చూపించుటతో పాటు జిరాక్స్ కాపీ, సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికంగా దాఖలుచేయుట తప్పనిసరి.
గమనిక: పైన ప్రచురించిన ప్రకటనలో పత్రికవారి అచ్చుతప్పులకు బ్యాంక్‌వారు భాద్యులు కాదు.
తేది : 11-07-2025, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్,
ప్రదేశం : నరసరావుపేట ప్రాంతీయ కార్యాలయం, పల్నాడు జిల్లా.

స్టీరింగ్ బోల్టు ఊడి.. అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

బోల్టు ఊడి విడిపోయిన స్టీరింగ్

బొల్లాపల్లి, వినుకొండ, న్యూస్‌టుడే: బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడు, రేమిడిచర్ల మార్గంమధ్యలో ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు స్టీరింగ్ బోల్టు ఊడి అదుపు తప్పి పక్కకు దూసుకుపోయిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలిలా.. వినుకొండ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు ఉదయం 5.30 గంటలకు వినుకొండలో బయలు దేరి మేళ్లవాగు మీదుగా కారంపూడి వెళ్లింది. అక్కడ నుంచి 50 మంది ప్రయాణికులతో తిరిగి వస్తుండగా గుమ్మనంపాడు దాటిన తర్వాత స్టీరింగ్ బోల్ట్ ఊడి అదుపుతప్పి రహదారి అంచుకు దూసుకెళ్లి ఆగింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఆందోళనకు గురైన ప్రయాణికులు వెంటనే బస్సు నుంచి కిందకు దిగారు. ఈ విషయమై డిపో మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్టీరింగ్ బోల్టు ఊడి బస్సు పక్కకు వెళ్లిందని, తర్వాత దానిని బిగించి ప్రయాణం కొనసాగించినట్లు తెలిపారు. ఈ బస్సు నిర్ణీత కిలోమీటర్ల దూరం పూర్తి చేసుకుని రెండేళ్లు దాటినా మరమ్మతులు నిర్వహించి రంగులద్ది ఇంకా ప్రయాణానికి వినియోగిస్తుండడం గమనార్హం.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 101, 109, 120 చికెన్ విత్ స్కిన్ - 194 చికెన్ స్కిన్‌లెస్ - 204.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్య & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన ప్రభుత్వరంగ సంస్థ)
యల్లమంద బ్రాంచి, డి.నెం.5-117, మెయిన్‌రోడ్డు, యల్లమంద గ్రామము, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా, ఎ.పి.-522601. ✆ 6281003914
Lr No. 7999/RONRT/SARFAESI/ 2024-25/22 Date: 11.07.2025

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన. సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) / హామీదారు(లు)కు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు బకాయి మొత్తం: 10.07.2025 తేదీనాటికి రూ.2,12,859/- (అక్షరాల రెండు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి తనఖాగా వుంచిన దిగువ తెలిపిన స్థిరాస్తులను యల్లమంద బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా/లాంఛనముగా స్వాధీనత తీసుకోబడినది. సదరు స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయిమొత్తము, కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, యల్లమంద బ్రాంచ్ వారిచే ఇ-వేలం ద్వారా ది.20-08-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ధరావత్తు సొమ్మును ది.19-08-2025, సా॥ 4.00 గం॥ లలోపు డిపాజిట్ చేయవలెను. ఆస్తుల యొక్క రిజర్వుధర మరియు ధరావత్తు సొమ్ములను దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీత(లు) యొక్క పేరు: 1) షేక్ ముజావర్ ఖాజా మహబూబ్, తండ్రి: పెద్ద సుభాని, R/o.చినతురకపాలెం గ్రామము, నరసరావుపేట మండలం, పల్నాడు-522601. **హామీదారులు/సహపూచీదారులు:** 2) షేక్ ముజావర్ ఖుర్షీద్, భర్త: పెద్ద సుభాని, R/o.చినతురకపాలెం గ్రామము, నరసరావుపేట మండలం, పల్నాడు-522601. **తనఖాదారులు:** 1) షేక్ ముజావర్ ఖాజా మహబూబ్, తండ్రి: పెద్ద సుభాని, R/o.చినతురకపాలెం గ్రామము, నరసరావుపేట మండలం, పల్నాడు-522601.

ఇ-వేలం తేది మరియు సమయం : 20-08-2025, ఉ॥ 11-00 గం॥ల నుండి

రిజర్వుధరలో 10% ను ధరావత్తు సొమ్ముగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, యల్లమంద బ్రాంచ్ వారి అకౌంట్ నెం. 700611011111740, IFSC CODE: UBIN0CG7006 కు RTGS/NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది.19-08-2025, సా॥ 4.00 గం॥లలోపు చెల్లించవలెను.

ఆస్తి యొక్క వివరములు

ఆస్తి వివరములు: ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనము. **లొకేషన్:** చినతురకపాలెం (గ్రామము), నరసరావుపేట (మండలం), పల్నాడు జిల్లా. **సర్వే నెం.:** 434/2, 428/C,433/3. **విస్తీర్ణము:** 142.61 చ॥గ॥. **యజమాని పేరు:** షేక్ ముజావర్ ఖాజా మహబూబ్. **హద్దులు: ఉత్తరం:** షేక్ గుడు మన్నన్ షరీఫ్‌కు చెందిన స్థలము-17''; **తూర్పు:** షేక్ ముజావర్ చిన సుభాని యొక్క స్థలము-75''6'; **దక్షిణం:** సయ్యద్ నాసర్‌బీకి చెందిన స్థలము-17''; **పడమర:** సాపా మహమ్మద్ యొక్క స్థలము-75''6'

రిజర్వుధర: రూ.15,95,000/-, ధరావత్తు: రూ.1,59,500/- బిడ్ పెంపుదల అమౌంట్: రూ.10,000/-

బిడ్డర్లు తమ బిడ్లను సమర్పించే ముందు మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో పాల్గొనడానికి ముందు వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం వెబ్‌సైట్: https://bankauctions.in మరియు https://apgb.bank/auctionsను సందర్శించాలని సూచించడమైనది. అధీకృత అధికారికి తెలిసినంత మేరకు ఈ ఆస్తిపై ఎటువంటి బకాయిలు లేవు. పూర్తి మరియు సరియైన సమాచారం కొరకు అధీకృత అధికారిని సంప్రదించగలరు. వేలము వేయు స్థిరాస్తిని 19-08-2025 తేదీన తనిఖీ చేసుకోవచ్చును. మరింత సమాచారం కొరకు మొబైల్ నెం. 9390478306, మెయిల్ ఐడి: bm0006@apgb.bank ను సంప్రదించవచ్చు.

ప్రదేశం: యల్లమంద; తేది: 11-07-2025 సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

ఎట్రాసిటీ కేసు నమోదు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: ప్లాట్లు ఇప్పిస్తానని రూ.61.33 లక్షలు తీసుకుని తిరిగి అడిగితే కులం పేరుతో దూషించారని ఓ మహిళ ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు విజయవాడ గుణదలకు చెందిన మహిళ 2022లో నరసరావుపేట ప్రకాష్‌నగర్‌కు చెందిన స్థిరాస్తి వ్యాపారి ప్రకాష్‌రెడ్డి, అతని బావమరిది శ్రీనివాసరెడ్డి వద్ద 28 ప్లాట్ల విక్రయానికి సంబంధించి ఒప్పందం చేసుకున్నారు. ఆ సమయంలో ఆమె రూ.61.33 లక్షల నగదు వాళ్లకు ఇచ్చింది. ఏళ్లు గడుస్తున్నా నగదు ఇవ్వకుండా, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఇటీవల ఆమె వచ్చి అడిగితే కులం పేరుతో దుర్భాషలాడారు. దీనిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితులపై ఎట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
FINANCIAL SERVICES
SHARES
PEOPLE CARE
OLD AGE HOME
REAL ESTATE
GENERAL

FLAT FOR SALE
BRODIPET
Flat for Sale in Brodiepet Flat No 9, 2nd Floor, Rohini Apartments, 2/3 Brodiepet, Guntur - 522004 Car Parking available. Interested parties can contact Mr. Sai Prasad, at 9849136668 for details.

TENALI
LAND FOR SALE
GENERAL
PLOT FOR SALE
REPALLE

TENALI
GENERAL
300 yards North Facing Square Plot containing old tiled house, middle of well developed neighborhood 2nd Line Nehru Nagar Guntur, a furlong from main road. M: 9849466399 Brokers Excuse.

JOBS
Looking for Senior Shift Supervisors, Maintenance Manager, Senior Time Keeper, HR Asst. Manager, Ring Frame Floor Man, Carding Fitter and Carding Floor Man for a Spinning Mill @ Medchal with minimum 10 Yrs. Exp. WhatsApp Resumes ✆ 8187860597.

Urgently required male candidates for collection job in Bajaj Finance guntur on - roles local candidates preferred. Ph: 86889 18789.

Wanted Construction site supervisor having relevant experience to work at CHIRALA area. Send resume to Whats app 80195 35334.

Walk-in Denken Solutions India Pvt ltd Experienced US IT Recruiter's for Guntur Office. (Night Shift only) Minimum 2 years experience is a must. Interviews: 18th & 20th July 9:30 am to 3:30 pm. Gujjanagundla circle, beside D mart, Guntur. 95734 84941.

Wanted B-pharmacy or D-pharmacy candidates to work in a pharmacy in Guntur city. Pci Registration Mandatory. Contact - 63009 75241.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జీ.ఎస్.టీ. అదనం

గమనిక

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి 8008510541

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

సమ్మె విజయవంతానికి మున్సిపల్ కార్మికుల ర్యాలీ

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు ఈనెల 12 నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ వారంతా శుక్రవారం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి పోస్టాఫీసు వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సిలార్‌మసూద్ మాట్లాడుతూ ఏడేళ్లుగా జీతాలు పెరగపోవడంతో ఇంజినీరింగ్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని, అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచకుంటే ఈనెల 12వ తేదీ రాత్రి నుంచి పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో అల్లాభక్ష, సోమశేఖర్, కిరణ్, వెంకట్, సురేష్, విజయలక్ష్మి, సామ్రాజ్యం పాల్గొన్నారు.

క్వాంటమ్ పరిజ్ఞానంతోనే భవిత

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక రంగంలో క్వాంటమ్ పరిజ్ఞానంతో ఊహించని మార్పులు, ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని జేపీ మోర్గాన్ చేజ్ సంస్థ ఉపాధ్యక్షుడు ... ఏవీ అన్నారు. ఏఎంరెడ్డి స్మారక ఇంజినీరింగ్ కళాశాలలో ఐఐటీ, గువాహటి సహకారంతో 'క్వాంటమ్ కంప్యూటేషన్‌'పై రెండు వారాల పాటు అధ్యాపకులకు నిర్వహించనున్న శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం ప్రస్తుత డిజిటల్ రంగంలో విశేష ప్రాధాన్యతను పొందుతున్నాయన్నారు. భవిష్యత్తు పరిశోధనలకు క్వాంటమ్ కంప్యూటేషన్ కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. అధ్యాపకులకు శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ బోధన దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్, డిప్లొమా విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి, విభాగాధిపతులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణం ఆర్‌పిఎల్ నగర్‌లో మురుగు కాలువ లపై పిచ్చిచెట్లు మొలిచి నిలిపోవడంతో అధ్వానంగా ఉన్నాయి. కాలువల్లో మురుగు నిలిచి దోమల ఉద్ధృతి పెరిగింది. - రహీం

? పట్టణంలో వాసవీనగర్ సాయిబాబా దేవాలయం సమీపంలో మురుగునీరు రోడ్డుపైకి పారుతోంది. - వెంకటేశ్వరరావు ✔ ఆ ప్రాంతాలు పరిశీలించి మురుగునీరు పారుదల సక్రమంగా ఉండేలా చూస్తాం. నీరు రోడ్డుపైకి చేరకుండా చర్యలు తీసుకుంటాం. - రమణరావు, పారిశుద్ధ్య అధికారి - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధి నిర్మలనగర్‌లో కోతుల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్లలోకి వచ్చి వస్తువులు చిందరవందర చేస్తున్నాయి. తోలించేందుకు ప్రయత్నిస్తే మీదకు వస్తున్నాయి. - కేజే రమేష్ ✔ ఇప్పటికే ఒకసారి పట్టించాము. రెండ్రోజుల్లో మళ్లీ పట్టించే చర్యలు చేపడతాం. - శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, బ్రాహ్మణపల్లి - న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

? యడ్లపాడు మండలం మైదవోలులోని బొడ్డురాయి సెంటర్ సమీపంలో మురుగునీరు రోడ్డుపైకి చేరుతోంది. - స్థానికులు ✔ ఆ ప్రాంతంలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - మేరీ బాయి, పంచాయతీ కార్యదర్శి, మైదవోలు ? మండలంలో లింగారావుపాలెం బీసీ కాలనీలో మురుగు కాలువల్లో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయి. - స్థానికులు ✔ సిబ్బందిని పంపి పూడిక తీత పనులు చేయిస్తాం. - శివయ్య, పంచాయతీ కార్యదర్శి, లింగారావుపాలెం - న్యూస్‌టుడే, యడ్లపాడు

? పట్టణంలో బాలయ్యనగర్ మూడో లైన్‌లో ఆయుధ వీధిదీపాలు వెలగడం లేదు. కుక్కల స్వైరవిహారంతో రాత్రిళ్లు ఆ మార్గంలో ప్రయాణించలేకపోతున్నాం. - వీఎస్ఎన్ మూర్తి ✔ సిబ్బందిని పంపి కొత్త దీపాలు ఏర్పాటు చేయిస్తాం. - జ్యోతి, మున్సిపల్ ఏఈ - న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

? పట్టణంలో మూడువారాల సెంటర్ సమీపంలో గోపాల సీతయ్య వీధిలో దీపాలు పట్టపగలు వెలుగుతున్నాయి. విద్యుత్తు వృథా అవుతోంది. - కె.శ్రీనివాసరావు ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి పగలు వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం. - శేఖర్, వీధి దీపాల నిర్వహణాధికారి - న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

? నరసరావుపేట సాయినగర్ మొదటి లైనులో డ్రైనేజీ పూడిక తీయడం లేదు. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. - మల్లేశ్వరరావు, స్థానికుడు ✔ సిబ్బందిని పంపి పూడిక తీయిస్తాం. - రామకోటయ్య, పారిశుద్ధ్య అధికారి - న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

పూడిక తీయించారు

స్పందనకు వందనం

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): రామిరెడ్డి పేటలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల వెనుక వీధిలో డ్రెయినేజీ పూడిక తీయక స్థానికులకు కలుగుతున్న ఇబ్బందిపై 'ఈనాడు' ఈ నెల 10న 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన పారిశుద్ధ్య అధికారి రమాదేవి దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించారు. సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

కు.ని.కి పాట్లు

20 రోజులుగా నిలిపివేత

నరసరావుపేట మండలం కె.ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన శాంతి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకునేందుకు పది రోజుల క్రితం ఏరియా వైద్యశాలలో ప్రసవానంతర కేంద్రానికి వచ్చింది. ఆపరేషన్ థియేటర్ బాగోలేదు వారం తర్వాత రావాలని సిబ్బంది తిప్పి పంపారు. రెండ్రోజుల క్రితం ఆపరేషన్ చేయించుకునేందుకు రాగా ఇంకా థియేటర్ సిద్ధం కాలేదని తెలపడంతో చేసేది లేక ప్రైవేటు వైద్యశాలకు వెళ్లింది.

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: నరసరావుపేట ప్రాంతీయ వైద్యశాలలో రోజుకు 5నుంచి పది మంది వరకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలకు వస్తుంటారు. ఈ వైద్యశాలలో నెలకు 90 నుంచి 100 వరకు కు.ని ఆపరేషన్లు జరుగుతుంటాయి. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మొత్తం 357 ఆపరేషన్లు జరిగాయి.

అధ్వానంగా ప్రసవానంతర కేంద్రం

గత 20 రోజులుగా కు.ని. శస్త్రచికిత్సలను వైద్యులు నిలిపివేశారు. ఈ విషయమై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో రోజూ మహిళలు వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వచ్చి వెనుదిరుగుతున్నారు. గడిచిన 20 రోజుల్లో సుమారు 40 మంది మహిళలు కు.ని. శస్త్రచికిత్సకు వచ్చి వెనుదిరిగి పోయారని అక్కడి వారు చెబుతున్నారు. ప్రసవానంతర కేంద్రం అధ్వానంగా ఉండటంతో అక్కడికి వచ్చిన వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎప్పుడు పెచ్చులు ఊడి పడతాయోనని భయాందోళన గడపాల్సిన పరిస్థితి. దీనికి తోడు మరుగుదొడ్లు లేక పక్కనే ఉన్న ఏరియా వైద్యశాలలో మరుగుదొడ్లను వినియోగించుకోవాల్సిన దుస్థితి. ఆసౌకర్యాల నడుమ కు.ని. శస్త్రచికిత్సలకు రావాల్సి వస్తుందని వాపోతున్నారు.

వారం రోజుల్లో అందుబాటులోకి తెస్తాం

కు.ని. ఆపరేషన్లు చేయటం లేదనే విషయమై పీపీ యూనిట్ వైద్యుడు రత్నకుమార్‌ను సంప్రదించగా ఆపరేషన్ థియేటర్‌లో సాంకేతిక లోపాల తలెత్తాయని, అందుకే ఆపరేషన్లు నిలిపివేశామని చెప్పారు. వారం రోజుల్లో థియేటర్ సిద్ధమవుతుందని తెలిపారు. మరుగుదొడ్ల బాగు చేయిస్తామని చెప్పారు.

జగన్మాతకు ఆషాఢ సారె

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

ప్రసాదాలు పంపిణీ చేసినట్లు

నూజండ్ల, న్యూస్‌టుడే: రవ్వారం శ్రీవెంకటేశ్వర జగన్నాత పీఠంలో అమ్మవారికి ఆషాఢమాస సారె సమర్పణను ఐక్యతతో శుక్రవారం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి సారె ఇవ్వడం ఇక్కడ ఆనవాయితీ అని పీఠం నిర్వాహకుడు దుర్గేశ్వరరావు వివరించారు.

శాకంబరిగా కనకదుర్గమ్మ

శావల్యాపురం, న్యూస్‌టుడే: శావల్యాపురంలో కనకదుర్గమ్మను ఆషాఢ శుక్రవారం సందర్భంగా శాకంబరిగా అలంకరించారు. అమ్మవారిని వివిధ రకాలైన కూరగాయలు, ఆకుకూరలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసినట్లు ఆలయ అర్చకుడు రావిపాటి భరత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకుడు రెడ్డి జ్వాలా నరసింహారావు, పాటిబండ్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు కేంద్రాలు పెంచాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

యడ్లపాడు, న్యూస్‌టుడే: నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకన సాగుతుండడంపై ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో వంకాయలపాడులోని సుగంధ ద్రవ్యాల పార్కులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. కొనుగోళ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిలకలూరిపేట, యడ్లపాడులో పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 20 రోజులు గడిచినా ఇప్పటివరకు 5 వేలు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోనే రైతుల వద్ద 99 వేల క్వింటాళ్ల పొగాకు దిగుబడి ఉందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఈ లెక్కన మిగిలిన నిల్వలు ఎప్పటికి కొనుగోలు చేస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యను మంత్రి అచ్చెన్నాయుడు, మార్క్‌ఫెడ్ ఎండీ దృష్టికి తీసుకువెళ్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి రైతుల సమస్య వివరిస్తానన్నారు. కార్యక్రమంలో తెదేపా నేతలు, అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేద కుటుంబాల్లో వెలుగులు

చిలకలూరిపేట గ్రామీణ: ముఖ్యమంత్రి సహాయనిధి లక్షలాది మంది పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తన నివాసంలో శుక్రవారం ఏర్పాటైన కార్యక్రమంలో 54మందికి రూ.35.17 లక్షల విలువైన చెక్కులను అందించి మాట్లాడుతూ పేదల కన్నీళ్లు, కష్టాలు తెలిసిన వ్యక్తి కనుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్‌ఎఫ్‌తో వారిని ఆదుకుంటున్నారన్నారు. తెదేపా నాయకులు కరీముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్, మద్దుమాల రవి, మద్దిబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బంది రక్తదానం

వినుకొండ, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన శిబిరంలో మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది రక్తదానం చేశారు. తహసీల్దార్ సురేష్‌తో పాటు 34 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని రెడ్‌క్రాస్ జిల్లా వైస్ ఛైర్మన్ ఆర్.శేషగిరిరావు తెలిపారు. కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తహసీల్దార్ తెలిపారు.

గణపవరం తెదేపా అధ్యక్షుడిగా అచ్చయ్య

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలో గణపవరం గ్రామ తెదేపా అధ్యక్షుడిగా కొల్లాపల్లి అచ్చయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి శుక్రవారం అచ్చయ్య కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

15 కి.మీ. మేర విద్యుత్తు తీగ చోరీ

చిలకలూరిపేట గ్రామీణ : మండలంలోని గుదేవారిపాలెం జగనన్న కాలనీలో విద్యుత్తు స్తంభాలకు ఏర్పాటు చేసిన తీగను దొంగలు చోరీ చేశారు. 15 కిలోమీటర్ల మేర ఉన్న తీగ చోరీ అయినట్లు శుక్రవారం రాత్రి గుర్తించిన విద్యుత్తు శాఖ ఏడీఈ అశోక్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామీణ ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేశారు.

సంక్షేమం.. అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

వినుకొండ: మహిళ నుంచి వివరాలు నమోదు చేసుకుంటున్న ఎమ్మెల్యే జీవీ

నరసరావుపేట: అర్జీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

వినుకొండ, నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వినుకొండ, నరసరావుపేట ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, అరవిందబాబు అన్నారు. ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోని తమ కార్యాలయాల్లో శుక్రవారం ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే పలు హామీలను నెరవేర్చిందన్నారు. నూజండ్ల మండలం భూమాయపాలెంకు చెందిన మహిళా రైతు పారా సుబ్బులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చి నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం నిర్మాణానికి ఎకరం భూమి తీసుకున్నారని, రాజకీయ కక్షతో 22ఏళ్లలో ఉండని గత వైకాపా ప్రభుత్వంలో పరిహారం ఇవ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఇదే సర్వే నెంబరులో ఉన్న ఇంకొందరు రైతులకు ఇబ్బంది పడుతున్నారని పరిహారం ఇప్పించాలని కోరారు. స్పందించిన జీవీ ఆంజనేయులు వెంటనే కలెక్టర్‌కు ఫోన్ చేసి పరిష్కరించాలని కోరారు. అనంతరం పప్పుల మిల్లుల యజమానులతో ఆయన సమావేశమయ్యారు. నియోజకవర్గంలో రైతుల వద్ద ఉన్న నిల్వలను లెక్కించి వ్యవసాయశాఖ అధికారులు ఇచ్చిన లెక్కలను పరిగణనలోకి తీసుకుని సరైన ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని వారికి సూచించారు.

ఎదురెదురుగా వాహనాలొస్తే వాగ్వాదమే!

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలో పసుమర్రు గ్రామం వద్ద మలుపులో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పుకోలేని పరిస్థితి నెలకొంటుంది. దీంతో వాహన చోదకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంటుంది. దీంతో బస్సుల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గ్రామీణ ఎస్సై అనిల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా రద్దీ సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు కానిస్టేబుల్‌ను పంపి సమస్య లేకుండా చూస్తామన్నారు.

కట్టడాలు.. చూడాలంటే కష్టాలు

యడ్లపాడు మండలం కొండవీడు కోట పర్యాటకంగా జిల్లాలోనే ప్రాధాన్యం సంతరించుకుంది. సెలవు రోజుల్లో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అయినా ఇప్పటికీ కోట ప్రాంతంలో పురాతన కట్టడాలకు వెళ్లే దారులు రాళ్లతో ఉండి నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల కొండపైకి వెళ్లే మార్గాలు లేక పర్యాటకులు కింది నుంచే వీక్షిస్తున్నారు. సమస్య సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పరిశీలిస్తామని చెప్పారు.

- న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

ఆదమరిస్తే కాలు విరగడం ఖాయం

పట్టణంలో నరసరావుపేట రోడ్డు నుంచి స్టేట్‌బ్యాంక్ (ఏడీబీ)కు వెళ్లే దారిలో పెట్రోలు బంక్ వద్ద డ్రెయినేజీ కాలువపై ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మె కుంగి గుంత ఏర్పడింది. ఈ మార్గంలో పాదచారులు, ద్విచక్రవాహన చోదకులు రాకపోకల సమయంలో ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురవడం ఖాయం. వాణిజ్య సముదాయం, బ్యాంకులకు వెళ్లేందుకు ఎక్కువ మంది ఈ దారినే వినియోగిస్తారు. సమస్యను మున్సిపల్ ఏఈఈ ఆదినారాయణ దృష్టికి తేగా కొత్త దిమ్మె ఏర్పాటు చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, వినుకొండ**

ఉరేసుకుని వివాహిత బలవన్మరణం

✤ కుటుంబ కలహాలే కారణం!

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: దంపతుల మధ్య వివాదం నెలకొన్న నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో భార్య ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండలంలోని రావిపాడులో జరిగింది. గ్రామీణ ఎస్సై కిషోర్ కథనం మేరకు రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామానికి చెందిన సి.శిరీష (29)కు నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన ఏడుకొండలుతో తొమ్మిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. కొద్దికాలంగా భార్యాభర్తలు పరస్పరం గొడవ పడుతున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శిరీష ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సాయంత్రం అయినా బయటకు రాకపోవడంతో చుట్టుపక్కల వారు తలుపులు తీసి చూసి వెంటనే పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లారీలోనే చోదకుడి మృతి

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం గణపవరంలోని ఓ మిల్లు వద్దకు లారీని అన్‌లోడింగ్‌కి తీసుకొచ్చిన సమయంలో దాన్ని నడుపుతున్న డ్రైవర్ దంతెల వీరభద్రరావు (60) లారీ క్యాబిన్‌లో పక్కకు ఒరిగి మృతిచెందాడు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. నాదెండ్ల ఎస్సై పుల్లారావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గ్యాస్ సమస్యతో గుండెపోటుకు గురై మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు.

పోగొట్టుకున్న ఉంగరం అప్పగింత

తిరుమల, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా వెల్లటూరు గ్రామానికి చెందిన బి.సుధాకర్ కుటుంబసభ్యులతో కలిసి ఈనెల 10న తిరుమలలో వకుళమాత అతిథి గృహంలో గది అద్దెకు తీసుకున్నారు. ఖాళీ చేసి వెళ్లే సమయంలో బంగారు ఉంగరం మరిచిపోయాడు. గది శుభ్రం చేసేందుకు వెళ్లిన పారిశుద్ధ్య సిబ్బంది గుర్తించి అతిథిగృహం సూపరింటెండెంట్లు శ్రీరామ్, శ్రీనివాసులకు అప్పగించారు. వెంటనే వారు భక్తుడిని కార్యాలయానికి పిలిపించి ఉంగరం అప్పగించారు.

ఎంపీగా పోటీ చేస్తా: మోదుగుల

వినుకొండ, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికలకు నాలుగేళ్ల సమయం ఉండగానే వైకాపా నాయకులు తాము కాబోయే ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించుకున్నారు. కారంపూడి రోడ్డులోని ప్రైవేటు కన్వెన్షన్‌లో శుక్రవారం ఆ పార్టీ విస్తృత సమావేశంలో మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ పల్నాడు రాజకీయాలంటే ఇష్టమని తాను ఎంపీగా పోటీ చేస్తానని ప్రకటించారు. శ్రీనివాసరెడ్డి, వేదికపై ఉన్న మహేష్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తారని బొల్లా బ్రహ్మనాయుడు మంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ఎన్టీఆర్ అంటే రూ.2కు కిలో బియ్యం, వైఎస్సార్ అంటే ఆరోగ్యశ్రీ గుర్తొస్తాయన్నారు. సమావేశంలో గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), చిలకలూరిపేట పట్టణం, వినుకొండ, నూజండ్ల, ఈపూరు, న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని మండల, పట్టణ కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ అధికారులు వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించారు. వివరాలిలా.. ✤ నరసరావుపేట పట్టణ, మండలంలో డీ-1, డీ-2, డీ-3 సెక్షన్ల పరిధిలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు. ✤ చిలకలూరిపేట పట్టణంలోని అన్ని ప్రాంతాలు, మండల పరిధిలో వేలూరు, కుక్కపల్లివారిపాలెం, పసుమర్రు, బొప్పూడి, కావూరు, కట్టుబడివారిపాలెం, నాదెండ్ల మండలంలో గణపవరం అవిశాయిపాలెం, కనపర్రు, ఇర్లపాడు, ఎండుగుంపాలెం, బుక్కాపురం, రాజుగారిపాలెం, చిరుమామిళ్ల, గొరిజవోలు, సంక్రాంతిపాడు, జంగాలపల్లి, యడ్లపాడు మండలంలో అన్ని గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని డీఈఈ అశోక్‌కుమార్ తెలిపారు. ✤ వినుకొండ 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని ఏనుగుపాలెం, వెల్లటూరు 33 కేవీ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు. ఏనుగుపాలెం, చీకటీగలపాలెం, జాలలపాలెం పేదలకాలనీ, నూజండ్ల మండలం ములకలూరు, చింతలచెర్వు, బొల్లాపల్లి మండలం వెల్లటూరు, మూగచింతలపాలెం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ✤ ఈపూరు మండలంలో ఈపూరు, ఊడిజర్ల, ముప్పాళ్ల, కొచ్చెర్ల విద్యుత్తు ఉపకేంద్రాల్లో నిర్వహణ పనుల నిమిత్తం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ గాంధీబాబు తెలిపారు.

విద్యుత్తు అక్రమ వినియోగంపై కొరడా

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : చిలకలూరిపేట నియోజకవర్గంలోని 14 గ్రామాల్లో విద్యుత్తు విజిలెన్స్ అధికారులు శుక్రవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. 29 మంది బృందాలుగా తనిఖీలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధికారులు మాట్లాడుతూ దాడుల్లో అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్న 58 కనెక్షన్లను గుర్తించి రూ.1,85,600 జరిమానా విధించినట్లు తెలిపారు. విజిలెన్స్ అధికారులతో పాటు డీఈఈ అశోక్‌కుమార్, ఏఈలు, విద్యుత్తు సిబ్బంది, పోలీసులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న తెదేపా నాయకులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : చిలకలూరిపేట - నరసరావుపేట మార్గంలో శుక్రవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి రోడ్డుపై పడిపోవడంతో తలకు గాయమైంది. ఆ సమయంలో అటుగా వెళ్తున్న తెదేపా నాయకులు జంగా వినాయకరావు, ఉప్పలపాటి సురేష్ వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌లో క్షతగాత్రుడిని చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. సకాలంలో వైద్యం అందడంతో బాధితుడికి ప్రాణాపాయం తప్పింది. అతను గంగన్నపాలెం వెళ్తున్నట్లు గుర్తించారు. మానవత్వం చాటిన తెదేపా నాయకులను స్థానికులు అభినందించారు.

పాస్ పోర్ట్ పోయినవి

పల్నాడు జిల్లా వినుకొండ మండలం ఉప్పరపాలెం గ్రామానికి చెందిన బండి శ్రీనివాసులు S/o బండి ఏడుకొండలు ఇంటి నెంబర్ 1-74 అని నాకు సంబంధించిన C9329547 నెంబర్ గల ఒరిజినల్ పాసుపోర్టు ది. 09-07-2025న మా స్వగృహం నుంచి వినుకొండ జిరాక్స్ సెంటర్ నకు వెళుతుండగా మార్గ మధ్యలో పోయినవి. దొరికిన వారు తెలియజేయగలరు.

8688569071

ఇంటి స్థలానికి దరఖాస్తు చేసుకోండి

వినుకొండ, న్యూస్‌టుడే: అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఇంటి స్థలం కోసం నిరుపేదలు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు ఇవ్వాలని తహసీల్దార్ ఎస్.సురేష్ సూచించారు. పట్టణంలో రెండు, గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున అర్హులకు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.

బహిరంగ ప్రకటన

పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన నాక్లయింట్ కిలారు వెంకట కుసుమ కుమారి (60 సం॥) W/o దామోదరరావు నుండి సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ అమ్మగారైన చాపలమడుగు సూర్యంబ (లేట్) మరియు అన్నయ్య చాపలమడుగ హరిబాబు మీద ఈ దావా షెడ్యూలు ఆస్తి మరియు ఇతర ఆస్తుల గురించి నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S 140/2014గా బాగా పంపిణీ దావా వేసి సదరు దావాను శ్రీ కోర్టు వారు దావా కొట్టివేయగా నాక్లయింట్ సదరు ఆర్డర్ మీద పిటిషన్ I.A 83/2019 వేయగా దానిని కూడా శ్రీ కోర్టు వారు కొట్టివేయగా దానిమీద అప్పీలుగా అమరావతి హైకోర్టులో సి.ఆర్.పి 2371/2023గా నమోదు కాబడి పెండింగ్లో ఉన్నందున ఈ క్రింది సుబాబుల్ తోట కూడా దావా ఆస్తిలో భాగమై ఉన్నందున సదరు తోటను నాక్లయింట్ అన్నగారైన చాపలమడుగు హరిబాబు అమ్మజూపినాడనియు, సదరు హరిబాబుకు పూర్తి హక్కులు లేవనియు తెలియజేయడమైనది. కావున ఇతరులెవ్వరు సదరు సుబాబులు తోట కొనేందుకు హక్కులు లేవనియు అలా ఎవరైనా కొనుగోలు చేసిన ఎడల వారి మీద మరియు చాపలమడుగు హరిబాబు మీద చట్టపరంగా చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రార్, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్, చిలకలూరిపేట మండలం, యడవల్లి గ్రామ సర్వే నెం. 114-C1-A, Ac 1.50 సెంట్లు భూమి మరియు అందులోని సుబాబుల్ తోటకు హద్దులు. **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** కిలారు మల్లికార్జునరావు చెందిన భూమి. **పడమర:** పర్చూరి ప్రమీల రాణి W/o శివ సత్యనారాయణ గారి భూమి, **ఉత్తరం:** పర్చూరి కృష్ణ & నారయ్య గారికి చెందిన భూమి.

మోదుగుల ఆరోగ్యం చౌదరి, ఎం.శ్రీనివాసరావు
న్యాయవాదులు, నరసరావుపేట.

తొలి ఏడాదిలోనే సుపరిపాలన అందించాం

వినుకొండ, చిలకలూరిపేట గ్రామీణ, నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే ప్రజలకు సుపరిపాలన అందించిందని వినుకొండ, చిలకలూరిపేట, నరసరావుపేట ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు అన్నారు. వినుకొండ పట్టణం 9వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ శుక్రవారం మాట్లాడుతూ రైతుల పేరుతో రాజకీయాలు చేయడం వైకాపా నాయకులకు అలవాటుగా మారిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వైకాపా నాయకుడు జగన్ సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ కౌన్సిలర్ షకీల తదితరులు పాల్గొన్నారు. చిలకలూరిపేట మండలం మానుకొండవారిపాలెం, వేలూరు, కుక్కపల్లివారిపాలెంలలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. వేలూరులో రూ.38 లక్షలతో మరమ్మతులు చేపట్టిన నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. కుక్కపల్లివారిపాలెంలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీ రహదారులు, డ్రెయిన్లు, మానుకొండవారిపాలెంలో రూ.32 లక్షలతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అక్కడే పాల ఉత్పత్తిదారులకు సంగం డెయిరీ ఆధ్వర్యంలో బోనస్ పంపిణీ చేసి మాట్లాడారు. తెదేపా నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరీముల్లా, జవ్వాజి మదన్, బండారుపల్లి సత్యనారాయణ, కందుల రమణ, తదితరులు వెంట ఉన్నారు. నరసరావుపేట 31, 32 వార్డుల్లో ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మేనిఫెస్టోలో చెప్పిన అన్ని పథకాలు నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో అక్రమాలెన్నో!

రాత్రి 11 దాటినా కొనసాగిన ప్రజావేదిక

ప్రజావేదికలో డ్వామా పీడీ , ఇతర అధికారులు

శావల్యాపురం, న్యూస్‌టుడే : మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మండలంలో 15 గ్రామ పంచాయతీల్లో 467 పనులకు రూ.7.90కోట్లు వెచ్చించారు. ఇందులో రూ.5.90కోట్లు కూలీల వేతనం, రూ.2కోట్లు మెటీరియల్ కింద ఖర్చు చేశారు. దీనిపై నిర్వహించిన తనిఖీల్లో చాలా గ్రామాల్లో కింది స్థాయి ప్రభుత్వ ఉద్యోగులకు మస్తర్ల నమోదు, ఒకే కుటుంబంలో రెండు జాబ్‌కార్డులు, సక్రమంగా కొలతలు లేకపోవడం వంటి అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. గుంటుపాలెం పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభకు తనను పిలవలేదని సర్పంచి మద్దినేని ఆంజనేయులు పీడీ సిద్ధలింగమూర్తి దృష్టికి తీసుకెళ్లగా కచ్చితంగా సమాచారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి ఫ్రాన్సిస్‌కు సూచించారు. అనంతరం సర్పంచి క్షేత్ర సహాయకుడిపై ఫిర్యాదు చేయగా, గతంలో పనిచేసిన క్షేత్రసహాయకుడు కూడా అవినీతికి పాల్పడినట్లు గ్రామానికి చెందిన అన్నవరపు నరేంద్ర తదితరులు పీడీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామాల వారీగా చేపట్టిన సామాజిక తనిఖీ రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి హీరాలాల్, రాష్ట్ర స్థాయి అధికారి ఈశ్వర్, ఎస్.ఆర్.పి. బత్తుల ఆవులయ్య, ఏపీడీ బూసిరెడ్డి, జూనియర్ క్వాలిటీ అధికారి ప్రభాకర్, ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య పాల్గొన్నారు.

15నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

వినుకొండ, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో ఈనెల 15, 16, 17, 18 తేదీల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని 4వ వార్డు సచివాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని 11, 12 వార్డు సచివాలయాల్లో ఏర్పాటయ్యే కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. చిరునామా మార్పులు, నవీకరణకు అవకాశం ఉందన్నారు.

సత్తెనపల్లి
• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

బంగారు కుటుంబాల సంఖ్య పెంచాలి

రెంటచింతల, న్యూస్‌టుడే : రెంటచింతల మండలంలో 1938 మందిని బంగారు కుటుంబాలుగా మార్చాలని మండల ప్రత్యేకాధికారి రాం బాలాజీరావు కోరారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమ యజమానులు, ప్రవాసాంధ్రులు, జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉద్యోగాలు చేస్తున్న అధికారులను, రాజకీయనేతలను, జడ్పీటీసీ, సర్పంచులను కలిసి పీ-4 పథకంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఇప్పటి వరకు 200 కుటుంబాలను మాత్రమే పీ-4లో చేర్చేందుకు మార్గదర్శకులు అంగీకరించారని, వీరి సంఖ్య 1938కి పెరగాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, పరాశక్తి వేణుగోపాలరెడ్డి, ఏఈ వెంకటేష్ పాల్గొన్నారు.

రహదారి పనుల నాణ్యత పరిశీలన

పెదకూరపాడు, న్యూస్‌టుడే : పెదకూరపాడు మండలం బుచ్చయ్యపాలెంలో రూ.35 లక్షల జిల్లా పరిషత్తు నిధులతో చేపట్టిన పుంత రోడ్డు, సీసీ రహదారి నిర్మాణ పనులను పంచాయతీరాజ్ డీఈ వాణీనాథ్ శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవతో 3.5 కిలోమీటర్ల మేర పంట పొలాలకు వెళ్లేందుకు బాహ్య వలయ పుంత దారి నిర్మాణానికి వినియోగించిన మట్టి, రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రహదారి మెటీరియల్, నాణ్యతను ఈఈ రమేష్, సిబ్బందితో కలసి పరిశీలించి నమూనాలు సేకరించారు. బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచి పరుచూరి పూర్ణచంద్రరావు తదితరులు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? కొండమోడు కూడలిలో వాహనాల వేగానికి పాదచారులు రహదారి దాటాలంటే భయపడుతున్నారు. - **సాగర్, వీరమ్మకాలనీ**
✔ వాహనాల రద్దీ సమయాల్లో పోలీసు సిబ్బందిని నియమించి రాకపోకలు క్రమబద్ధీకరిస్తాం. **-వేణుగోపాల్, ఎస్సై, రాజుపాలెం – న్యూస్‌టుడే, రాజుపాలెం**
? క్రోసూరు జడ్పీ పాఠశాల వెనుక భాగం తహసీల్దార్ కార్యాలయం వెళ్లే రహదారి మూల మీద చెత్తకుప్పలతో దుర్గంధం వెదజల్లుతోంది. - **నాగేశ్వరరావు**
✔ చెత్తకుప్పలు తొలగించే ఏర్పాటు చేయిస్తా. **-కె.వెంకయ్య, పంచాయతీ కార్యదర్శి, క్రోసూరు –న్యూస్‌టుడే, క్రోసూరు**

అమ్మవారిసేవలో సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ఛైర్మన్

దుర్గి, న్యూస్‌టుడే : అడిగొప్పల నిదానంపాటి అమ్మవారిని శుక్రవారం నాగార్జున సాగర్ కుడి కాలువ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పులుకూరి కాంతారావు దర్శించుకుని పూజలు చేశారు. వర్షాలు సకాలంలో పడి సాగర్ నిండాలని అమ్మవారిని ప్రార్థించారు. అర్చకులు ఆయన్ను ఆశీర్వదించారు.

నీళ్లు రంగు మారుతున్నాయ్..

సత్తెనపల్లి, పెదకూరపాడు, న్యూస్‌టుడే

- ట్యాంకులు, బావుల శుభ్రత పట్టని తీరు
- నీటి స్వచ్ఛతపై దృష్టి సారించాల్సిన తరుణం

సత్తెనపల్లి పట్టణంలో 20వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలు కుళాయిల ద్వారా సరఫరా అయ్యే నీరు రంగుమారి వస్తున్నాయని చెప్పారు. పిడుగురాళ్ల, మాచర్ల, దాచేపల్లి, గురజాల నగర పంచాయతీల్లోనూ ఇలాంటి ఫిర్యాదులు చాలా వస్తున్నాయి. ఇక గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో చూస్తే నీళ్లు తాగలేని పరిస్థితి ఉంది. వందలాది కుటుంబాల తాగునీటి అవసరాలు తీరుస్తున్న బావుల్లోనూ క్లోరినేషన్ ప్రక్రియ చేపట్టట్లేదు.

సత్తెనపల్లిలో కొన్ని వార్డుల్లో వస్తున్న రంగుమారిన నీరు

వించాయి. వందలాది మంది ఆసుపత్రుల పాలయ్యారు. రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు అక్కడకు రావాల్సి వచ్చింది. వాటి నుంచి గుణపాఠం నేర్వాల్సిన అవసరముంది.

గుణపాఠం నేర్వాలి..

గత ఏడాది వర్షాకాలంలో నీటి కలుషితం పిడుగురాళ్ల, దాచేపల్లిలో మరణాలు సంభ

నిధులు కేటాయించక..

వర్షాకాలం ముందుగా గ్రామాల్లోని రక్షిత పథకాల ట్యాంకులు, చెరువులు, బావుల్ని పరిశుభ్రం చేసేవారు. పంచాయతీలకు నిధుల కేటాయింపులు చేయక పోవడం, ఆర్థిక సంఘం నిధులు వేరే అవసరాలకు వినియోగించడంతో వైకాపా పాలనలో అయిదేళ్లు వాటిని పట్టించుకోలేదు.

మాదల ట్యాంకులో అపరిశుభ్రంగా నీరు

జలం సమృద్ధిగా ఉన్నా..

నాగార్జునసాగర్ కుడి కాలువతో సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో తాగునీటికి ఇబ్బందులు చాలా తక్కువ. అయితే ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించడంలో అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వైఫల్యం కనిపిస్తోంది. గ్రామాలు, నగర పంచాయతీలు, పట్టణాల్లో ఈ సమస్య ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ట్యాంకుల పరిశుభ్రత పూర్తిగా అటకెక్కింది. మండలానికి సగటున ఏనిమిది నుంచి పది వరకు రక్షిత పథకాలు నాలుగు నియోజకవర్గాల్లో ఉన్నాయి. మండలానికి రెండు, మూడు సమగ్ర పథకాలున్నాయి. ఓవర్‌హెడ్ ట్యాంకుల్ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాల్సి ఉండగా వాటిని పట్టించుకోవట్లేదు. పంచాయతీలు, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ మధ్య సమన్వయం లోపిస్తోంది. మాదల, దమ్మాలపాడు, ధూళిపాళ్ల, రెంటపాళ్ల, కొమెరపూడి, గణపవరంలో సమగ్ర రక్షిత పథకాలుండగా ట్యాంకుల శుభ్రత అంతంత మాత్రంగా ఉంది. ఇక పంచాయతీల్లో తాగునీటి అవసరాలు తీర్చే బావుల్లో క్లోరినేషన్ చర్యలు చేపట్టట్లేదు. దీంతో చెరువులు, బావుల్లో నీరు అరగంట సమయంలోనే రంగు మారి దుర్వాసన వస్తోంది.

వ్యాధుల వ్యాప్తికి అడ్డుకట్ట వేసేలా..

నీటి కాలుష్యంతో వర్షాకాలంలో ఎక్కువ వ్యాధులు ప్రబలుతాయి. అపరిశుభ్ర నీటితో అతిసారం వ్యాప్తి చెందుతుంది. ఫ్లోరిన్ సమస్య చాలా గ్రామాల్లో ఉంది. నీటి పరీక్షలకు అనుగుణంగా క్లోరినేషన్, స్వచ్ఛత చర్యలు చేపడితే చాలావరకు వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. నీటి వనరుల శుభ్రత జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలి. ట్యాంకులు, బావులు, బోర్ల వద్ద నీటి స్వచ్ఛతకు చర్యలు చేపడతామని ఆర్‌డబ్ల్యూఎస్, పురపాలక శాఖ అధికారులు 'న్యూస్‌టుడే' బృందంతో చెప్పారు.

కోర్టు భవన నిర్మాణానికి స్థల పరిశీలన

స్థలాన్ని చూస్తున్న జేసీ సూరజ్

గురజాల: పట్టణంలోని జిల్లా 10వ అదనపు కోర్టు భవన నిర్మాణానికి గుంటూరు ప్రిన్సిపల్ జడ్జి స్థలం కేటాయించాలని సూచించారు. దీంతో జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే శుక్రవారం స్థల పరిశీలన చేశారు. భవన నిర్మాణానికి ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఉన్న 0.81 సెంట్లు పరిశీలించారు. ఆర్డీవో వి. మురళీకృష్ణ, తహసీల్దార్ కుటుంబరావు, డిప్యూటీ తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, సర్వేయర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

న్యాయవాదులు, పోలీసులకు అభినందనలు

గురజాల, న్యూస్‌టుడే : స్థానికంగా 5న నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారంలో చొరవ చూపిన న్యాయవాదులు, పోలీసులకు జిల్లా 10వ అదనపు జడ్జి శరత్ బాబు ఆదేశాలతో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి వై. శ్రీనివాసరావు శుక్రవారం అభినందనలు తెలిపారు. న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించరా?

కారంపూడి : పరిశ్రమ నిర్మించుకోవడానికి భూమిలివ్వాలి.. మైన్స్‌లో పేలుళ్లు జరుపుతుంటే ఊరుకోవాలి.. స్థానికులకు మాత్రం ఉద్యోగ, ఉపాధి కల్పన చేయరు.. మీ ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు.. అంటూ శ్రీ సిమెంట్స్ యాజమాన్యంపై ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కారంపూడి మండలంలోని ఇనపరాజుపల్లెలో శ్రీ సిమెంట్స్ నేతృత్వంలో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించాలని ఎమ్మెల్యేను జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఏజీఎం లక్ష్మీనారాయణ, హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్ శ్రీనివాస్ కోరగా ఆయన వారిని నిలదీశారు. గ్రామ పరిధిలోని 700 ఎకరాలు మైనింగ్‌కు రైతులిస్తే ఒక్కరికీ ఉద్యోగం కల్పించలేదు.. దేవాలయ భూములున్న ప్రాంతంలో మైనింగ్ చేస్తూ వాటి నిర్వహణకు, ధూప, దీప, నైవేద్యాలకు నిధులివ్వటం లేదని అన్నారు. భూములిచ్చిన ఇనపరాజుపల్లె, కాచవరం గ్రామాల అభివృద్ధికి నివేదికలివ్వాలని వారికి సూచించారు.

ఆక్రమణలు అడ్డుకునేదెవరు?

ఆర్‌అండ్‌బీ స్థలంలో చేపడుతున్న అక్రమ నిర్మాణం

పంచారామ క్షేత్రమైన అమరావతిలో ఆక్రమణలు ఆడ్డే లేకుండా పోయింది. ఎవరైనా ప్రభుత్వ స్థలం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా వారి జోలికి ఏ అధికారి వెళ్లే పరిస్థితి లేదు. ఎవరైనా పోరులు గట్టిగా న్యాయస్థానాల్లో పిటిషన్లు వేసినా వారి ఆదేశాలతో మాత్రమే చర్యలు తీసుకునేలా క్షేత్రస్థాయిలో అధికారుల తీరు ఉంది. అమరావతి బస్టాండ్ వద్ద ఆర్‌అండ్‌బీ స్థలంలో కొన్ని రోజులుగా నిర్మాణం చేపడుతున్నా పట్టించుకునేవారే లేరు. పంచాయతీ, ఆర్‌అండ్‌బీ, ఆర్టీసీ అధికారులు ఒకరి మీద ఒకరు నెపం నెట్టుకుంటూ ఆక్రమణదారులకు సహకరిస్తున్నారు. అక్రమ నిర్మాణం కారణంగా బస్సులు బస్టాండ్‌లోకి వెళ్లే మార్గం కుచించుకు పోతోంది. నిర్మాణం పూర్తయి అందులో వ్యాపారం మొదలైతే బస్సులు లోపలికి వెళ్లే పరిస్థితి ఉండదు. ఆక్రమ నిర్మాణంలో హోటల్ నిర్వహించేందుకు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి వాహనాల పార్కింగ్ బస్సులు వెళ్లే మార్గంలో ఏర్పాటు చేస్తారు. దీంతో బస్సులు లోపలికి వెళ్లలేక బయట నుంచే తిరిగి వెళ్ళిపోవాల్సి వస్తుంది. బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లకుండా నియంత్రించేలా చేస్తున్న ఆక్రమ నిర్మాణాన్ని అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై సత్తెనపల్లి ఆర్టీసీ డీఎం విజయకుమార్‌ను ఆడుగగా ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ, ఆర్‌అండ్‌బీ అధికారులకు లేఖలు రాస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, అమరావతి

పాఠశాలల్లో ఫ్లోరోసిస్‌పై సర్వే

రాజుపాలెం: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ ఫ్లోరోసిస్ పరీక్ష నిర్వహించాలని జిల్లా రక్తపోటు, మధుమేహ విభాగం వైద్యుడు గిరిధర్‌కుమార్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఫ్లోరోసిస్ సర్వేపై శుక్రవారం రాజుపాలెం పీహెచ్‌సీలో సీహెచ్‌వోలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని వ్యాధి లక్షణాలు, ఎలా గుర్తించాలో వివరించారు.

వైకాపా నేత లాడ్జిపై చర్యలేవీ?

అమరావతి, న్యూస్‌టుడే : పంచారామ క్షేత్రమైన అమరావతిలో జూద శిబిరం నిర్వహించిన వైకాపా నేత లాడ్జిపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అమరేశ్వరాలయం ప్రధాన రాజగోపురానికి అతి సమీపంలో ఉన్న వైకాపా నేత లాడ్జిలో పోలీసులు తనిఖీలు చేయగా జూద శిబిరం వెలుగులోకి వచ్చింది. ఇందులో పాల్గొన్న వారి నుంచి రూ.10.38 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. వైకాపాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే అనుచరుడి సహకారంతో వైకాపా నేత దీన్ని నిర్వహించినట్లు సమాచారం. జూదమాడుతున్న వారిపై కేసులు నమోదు చేసిన పోలీసులు లాడ్జిపై చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వేమవరంలో.. ఇంటింటికి తిరుగుతున్న యువకులు

కప్ప తల్లి నీల్లాడి.. కడవతల్లికి నీళ్లు పోసి..

ఖరీఫ్ సీజన్ మొదలై దాదాపు 45 రోజులు అవుతున్నా, ఇంతవరకు వాన జాడ లేక అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. చినుకు కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని వేమవరంలో కొందరు యువకులు వర్షాలు కురవాలని ఒక కర్రకు కప్ప, వేపాకు కట్టారు. కప్ప తల్లి నీల్లాడి.. కడవ తల్లికి నీళ్లు పోసి.. కుర్రో మర్రో వానదేవుడా అంటూ ఇంటింటికి తిరిగారు. గ్రామస్థులు కప్పకు పసుపు, కుంకుమ చల్లి, జలాభిషేకం చేశారు.–న్యూస్‌టుడే, మాచవరం

చీకటి పడితే చిందులే

రైల్వే ట్రాక్ పక్కన మద్యం సీసాలు

పల్లెగుంత-గురజాల రహదారిలోని రైల్వేట్రాక్ పక్కన ప్రాంతం రాత్రి వేళ మందుబాబులకు అడ్డాగా మారింది. చీకటి పడితే మందుబాబులు అక్కడ మద్యం తాగుతూ సీసాలను ధ్వంసం చేస్తూ గొడవలకు దిగుతున్నారు. అటుగా ప్రయాణించాలంటే వాహనదారులు, స్థానికులు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

రైతాంగానికి సేవలు అందించాలి

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఛైర్మన్ వీరాస్వామి, వైస్ ఛైర్మన్, మీరాసాహెబ్, చిత్రంలో ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : రైతాంగానికి సేవలు అందించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం పట్టణంలోని నందమూరి తారక రామారావు మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ తురకా వీరస్వామి, వైస్ ఛైర్మన్ షేక్ మీరాసాహెబ్, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ యార్డు ద్వారా రైతులకు నాణ్యమైన సేవలు అందజేయాలని తెలిపారు. మార్కెట్ యార్డు కార్యదర్శి ఈశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ కమిటీ ఛైర్మన్ పులుకూరి కాంతారావు, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు రాజశేఖరరెడ్డి, వైద్యులు ఉన్నం నాగమల్లికార్జునరావు, జడ్పీటీసీ సభ్యుడు జంగా వెంకట కోటయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కె. అంకారావు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వి. వినోద్‌రెడ్డి, అమీర్‌అలీ, గొంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ✦ పిడుగురాళ్ల మండలం కామేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో రోటరీ ముందంజ

మాట్లాడుతున్న లైమ్ సిటీ క్లబ్ ప్రెసిడెంటు కోట రమేష్‌బాబు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : రోటరీ క్లబ్ ద్వారా ప్రపంచంలో ఏటా 400 బిలియన్ డాలర్ల సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు రోటరీ డిస్ట్రిక్ ఛైర్మన్ కె.ఎస్. ఆర్. కె. ప్రసాద్ చెప్పారు. గురువారం పట్టణంలోని లైమ్ అసోసియేషన్ భవనంలో రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వచ్చి ఆయన మాట్లాడుతూ ప్రజోపయోగ సేవా కార్యక్రమాలతో లైమ్‌సిటీ రోటరీ క్లబ్, క్లబ్ ప్రెసిడెంటుకు ఉత్తమ అవార్డులు వచ్చాయని కొనియాడారు. రోటరీ డిస్ట్రిక్ అవార్డు గ్రహీత పి. విష్ణుబాబు మాట్లాడుతూ గత ఏడాది వచ్చిన తుపాను వల్ల నష్టపోయిన లంక గ్రామాలకు క్లబ్ ద్వారా రూ. 25 లక్షల సరకులు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. 318 మంది పిల్లలకు వీల్‌ఛైర్స్, 100 మందికి కృత్రిమ కాళ్లు, 80 మందికి ఎల్ఎన్ 4 చేతులు అందజేసినట్లు చెప్పారు. క్లబ్ ప్రెసిడెంటుగా కోట రమేష్‌బాబు, కార్యదర్శిగా పచ్చిపులుసు పాపయ్య గుప్తా, కోశాధికారిగా ఊటుకూరి గురనాథరావుతో ప్రమాణ స్వీకారం చేశారు. లైమ్‌సిటీ క్లబ్ ప్రెసిడెంటు కోట రమేష్‌బాబు, అసిస్టెంట్ గవర్నర్ జుజ్జూరి మురళి, గుండా అశోక్ బాబు, కొత్త సత్యం, భవనాసి నరసింహారావు, గర్రె సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రెంటచింతలలో మోటార్ల చోరీ

రెంటచింతల, న్యూస్‌టుడే : రెంటచింతలకు చెందిన కార్తీక్‌రెడ్డి, తులసమ్మ పొలాల్లో రెండు విద్యుత్తు మోటార్లు చోరీ చేశారు. ఇటీవల 17 మందికి చెందిన కేబుల్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై శివనాగరాజు చెప్పారు. పట్టణంలోని మారుతీనగర్ ప్రాంతానికి చెందిన బత్తుల అంజలి (55) అనారోగ్య సమస్యలతో జూన్ 12న ఎలుకల మందు తినింది. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. ఎస్సై శివనాగరాజు కేసు నమోదు చేశారు.

పలువురిపై కేసులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు పట్టణ ఎస్సై శివనాగరాజు తెలిపారు. రెండు రోజుల్లో 50 కేసులు నమోదు చేసి ఒక్కొక్కరికి రూ. 200 జరిమానా విధించినట్లు చెప్పారు.

బోరు ఏర్పాటుకు భూమిపూజ

విజయపురిసౌత్ : మాచర్ల మండలం ఏకోనాంపేటలో బోరు ఏర్పాటుకు తెదేపా నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం భూమిపూజ చేశారు. తెదేపా నేత గుండాల శ్రీను కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు.

వేలంలో రూ.1.57 లక్షల ఆదాయం

అచ్చంపేట : మండలంలోని మాదిపాడు సమీపంలోని సత్తెమ్మతల్లి ఆలయంలో వివిధ వస్తు సామగ్రి వేలం ద్వారా రూ.1.57 లక్షల అదనపు ఆదాయం లభించిందని దేవాదాయ శాఖ ఈవో ఎం.కోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు.

చేనేత డిజైనర్‌కు సత్కారం

సత్తెనపల్లి : జాతీయ చేనేత పురస్కారం-2024కి ఎంపికైన పట్టణానికి చెందిన చేనేత ఇక్కత్ డిజైనర్ కర్నాటి మురళీని వివిధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. జాతీయ అవార్డుతో సత్తెనపల్లికి ఆయన గుర్తింపు తెచ్చారని వక్తలు అన్నారు. వివిధ సంఘాల నాయకులు బాబు, హనుమంతరావు, శ్రీనివాసరావు, భుజంగరావు పాల్గొన్నారు.

శాకంబరిగా అంకాళమ్మ

కారంపూడి : ఆషాఢమాసం పురస్కరించుకొని శక్తి స్వరూపిణి అంకాళమ్మ అమ్మవారిని శుక్రవారం శాకంబరి రూపంలో అలంకరించారు. అమ్మవారిని భక్తులు దర్శించి కుంకుమ పూజలు చేశారు.

శ్రీవారికి గరుడ వాహనసేవ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారికి గరుడ వాహనసేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామోత్సవంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు జలాభిషేకం

నీళ్లబిందెలతో వెళుతున్న గ్రామస్థులు

క్రోసూరు (అచ్చంపేట) న్యూస్‌టుడే : క్రోసూరు మండలం దొడ్లేరులో వర్షాల కోసం శుక్రవారం గ్రామదేవతలకు నీళ్ల బిందెలతో తరలివెళ్లి జలాభిషేకం చేశారు. పోలేరమ్మ, అంకమ్మ, తిరుపతమ్మ, బ్రహ్మంగారి ఆలయాల్లో పూజలు చేశారు.

పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ

క్రోసూరు (అచ్చంపేట), న్యూస్‌టుడే : విద్యార్థులు పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని మండల ఆరోగ్య విస్తరణాధికారి శ్యాంసన్ అన్నారు. పొగాకు వ్యతిరేక శుక్రవారం కార్యక్రమంలో భాగంగా నాగవరం పాఠశాలలో పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం. డేనియల్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవధాన్య సేద్యం.. భూమాతకు నైవేద్యం

క్రోసూరు (అచ్చంపేట), న్యూస్‌టుడే : నవధాన్య సేద్యం భూమాతకు నైవేద్యం లాంటిదని ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకుడు సైదయ్య అన్నారు. శుక్రవారం దొడ్లేరులో 30 రకాల విత్తనాలతో సేద్యం చేసిన పొలాన్ని ఆయన సందర్శించారు. పీఎండీఎస్ విధానం ఆచరిస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. కార్యక్రమంలో సావిత్రి, అరుణ, షహనాజ్, ఉష తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


కారంపూడి : ఇనపరాజుపల్లెలో మహిళలకు పథకాల ప్రతిని అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

సుస్థిర పాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రజల్ని ఆరా తీశారు. మండలంలోని ఇరుకుపాలెంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని తెలుసుకోవడంతో పాటు సమస్యలేమైనా ఉన్నాయా అని ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అన్నివిధాలా అభివృద్ధి చేస్తుందని ఆయన చెప్పారు. సీసీ డ్రైయిన్లు ప్రారంభించారు. తెదేపా మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, డీఎన్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ దరువూరి నాగేశ్వరరావు, సర్పంచి దరువూరి సుజాత, శ్రీనివాసరావు, కూటమి పార్టీల నాయకులు గోపాలరావు, కోటేశ్వరరావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తాం

కారంపూడి: రాష్ట్ర ప్రజల అభ్యున్నతి, అభివృద్ధి కాంక్షిస్తూ సుస్థిర పాలన అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గాదెవారిపల్లె, ఇనపరాజుపల్లె, కాచవరంలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇనపరాజుపల్లెలో రెండు సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.

మాచర్ల (కారంపూడి) : కారంపూడి ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో రూ.47.46 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి పంపిణీ చేశారు.

వెల్దుర్తి : బోదిలవీడులో మాచర్ల ఏడీఏ జగదీశ్వర రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతులకు డ్రోన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. మండల వ్యవసాయాధికారి గంగాధర్ బాలాజీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజిరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రం విధ్వంసానికి జగన్ కుట్రలు

అమరావతి: యాత్రల పేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతూ.. ఉనికి కోసం వైకాపా అధినేత జగన్ పాకులాడుతున్నారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ధ్వజమెత్తారు. వైకాపా ఐదేళ్ల అధ్వాన పాలనకు ప్రజలు బుద్ధి చెప్పి.. ఇంట్లో కూర్చోబెట్టినా ఆయనలో మార్పు రాలేదన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జూపూడిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలో పర్యటించారు. ముందుగా కాలనీలకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రానికి పెట్టుబడిదారులు రాకుండా వారిని అడ్డుకునేలా విధ్వంసం సృష్టించాలని వైకాపా కార్యకర్తలను రెచ్చగొడుతూ కుట్రలు పన్నుతున్నారని, అమాయక కార్యకర్తలు జగన్ చర్యలతో ఇబ్బందులు పడతారని గుర్తించుకోవాలని హితవు పలికారు. తెదేపా మండల అధ్యక్షుడు మంచినేని రాజ, నరసింహారావు, కనకరాజు, మధు, శ్యామ్ పాల్గొన్నారు.

జూపూడిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పాత కక్షల నేపథ్యంలో దాడి..

మాచవరం, న్యూస్‌టుడే : పాత కక్షలు మనసులో పెట్టుకొని ఇద్దరిపై మరో ఇద్దరు దాడి చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తగణేశునిపాడుకు చెందిన గంగాప్రసాద్, అనిల్‌కు, అదే గ్రామానికి చెందిన సదాశివరావు, సురేష్‌ల నడుమ గురువారం వాగ్వాదం జరిగింది. దీంతో గంగాప్రసాద్, అనిల్‌పై మిగతా ఇద్దరు కర్రలతో దాడి చేశారు. వీరికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు పిడుగురాళ్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గంగాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతిరావు తెలిపారు.

ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. నేత శివరాత్రి శ్రీనివాసరావు, డిపో అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు, జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ పి. వరప్రసాద్ జెండా ఆవిష్కరించారు. డిపో కార్యదర్శి బంగారు శ్రీనివాసరావు, గ్యారేజ్ ప్రెసిడెంటు రాజారావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించాలి

ముప్పాళ్ల : ఇంట్లో బాగున్న మీటర్‌ను తొలగించి.. అదానీ కంపెనీ స్మార్‌మీటర్లు బిగించడాన్ని ప్రజలు వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మాదలలో స్మార్ట్‌మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మోసపూరిత మాటలపై జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు వేసి స్థిరాస్తి వ్యాపారం చేస్తారా?

పిడుగురాళ్ల : మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శుక్రవారం ఓ వీడియో విడుదల చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద రోడ్డు వేసి తెదేపా వారు స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. దీనికి మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు.

పశు గణాభివృద్ధికి కృషి

కోనూరు (అచ్చంపేట) : పశు గణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెదేపా మండల అధ్యక్షుడు ఆశీర్వాదం అన్నారు. శుక్రవారం ఆయన కోనూరులో 50 శాతం రాయితీపై పశుదాణాను పంపిణీ చేశారు. స్థానిక పశు వైద్యశాల భవన దాత ప్రతినిధి గోళ్లమూడి అచ్యుత రామారావు, పశు వైద్యశాల వీఎల్‌వో స్వర్ణకుమారి, రామారావుపాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి కోర్టు
సత్తెనపల్లి EP 19/23
బిట్వీన్
SK. బాషా, S/o. మౌలాలి, R/o. నాగార్జుననగర్, సత్తెనపల్లి — పిటీషనర్ DHR
మరియు
(1) SK. అజీజ్ సాహెబ్ (మైనర్),
(2) SK. మౌలాబీ, W/o. అజీజ్‌సాహెబ్
(3) SK. ఇమాంవలి, S/o. అజీజ్‌సాహెబ్,
(4) SK. ఇలియాజ్, S/o. అజీజ్‌సాహెబ్
(5) SK. సాజిద, W/o. గౌస్, (6) SK. షాజిదా, W/o. మున్నా @ అమీర్ బాషా, C/o. డోర్ నం. 7-3-49, జెండా చెట్టు వీధి, సత్తెనపల్లి టౌన్.
— రెస్పాండెంట్స్ JDR
పై దావాలో DHR పిటిషన్ అమలు నిమిత్తం మీపైన పై కోర్టులో పిటిషన్ వేసియున్నారన్ని, దీనిపై కోర్టువారు మీ హాజరు నిమిత్తం అనేకసార్లు నోటీసులు పంపియున్నారన్ని, కాని మీరు సదరు నోటీసులను తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారన్ని, మీ హాజరు నిమిత్తం ది. 23-7-2025న వాయిదా అయివున్నదన్ని, మీరు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని, మీ ఆక్షేపణలు తెలియజేయగలరన్ని, లేనియెడల మీపై పరోక్షంగా కోర్టు తీర్మానించగలదని తెలియజేయడమైనది.
వాయిదా 23-7-2025 కోర్టు వారి ఉత్తర్వులతో...
అంకాళ్ళ వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది, సత్తెనపల్లి

(c) eenadu

నవదుర్గకు 101 పిండివంటలు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణంలోని కొత్తవలస నవదుర్గ అమ్మవారిని భక్తులు శాకంబరిగా శుక్రవారం అలంకరించారు. 101 రకాల పిండివంటలు, చీర, పసుపు, కుంకుమలను అమ్మవారికి సమర్పించారు. మహిళలు లలిత సహస్ర నామాలు పఠించారు.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రాక నేడు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర సాంఘిక, దివ్యాంగ, సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి శనివారం జిల్లాలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే విజయచంద్ర తెలిపారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని 1, 30 వార్డుల్లో నిర్వహించనున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. 11 గంటలకు కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం, సాయంత్రం 5 గంటలకు సీతానగరం మండలం నిడగల్లులో పర్యటిస్తారని తెలిపారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

మాట్లాడుతున్న ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఏపీ ఎన్జీవో సంఘం కృషి చేస్తోందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ ఛైర్మన్ ఎ.విద్యాసాగర్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి పార్వతీపురంలో జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ఎస్ కిశోర్ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఎలాంటి పరిస్థితుల్లో అయినా న్యాయం జరిగే వరకు ఉద్యోగుల పక్షాన నిలబడతామన్నారు. అన్ని జిల్లాల్లో సంఘం బలోపేతమయ్యేలా కృషి చేద్దామన్నారు. మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నాయకులు డీవీ.రమణ, సీహెచ్.పురుషోత్తం నాయుడు, సాయిరాం, శ్రీధర్, సురేష్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు.. ముఖహాజరు ఇంకెప్పుడు?

● గతేడాది కొందరు విద్యార్థులు కళాశాలలో హాజరువేసుకుని వసతి గృహాలకే పరిమితమయ్యారు. అధికారులకు అనుమానం వచ్చి పరిశీలించి.. వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

● ఈ విద్యాసంవత్సరం పది చదువుతున్న ఓ గిరిజన బాలిక ఆరోగ్యం బాగోలేదని ఓ ఉపాధ్యాయుడు ఎవరికీ చెప్పకుండా అర్ధరాత్రి వేళ దగ్గరలో ఉన్న ప్రభుత్వాసుపత్రి కాదని.. ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడే రోజంతా ఉంచారు. ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

ఇలాంటి ఘటనలు కట్టడి చేసేందుకు ఈ ఏడాది నుంచి ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో సీసీ కెమెరాలు, ముఖహాజరు అందుబాటులోకి తేవాలని గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసింది. కానీ ఒక్కచోట మాత్రమే సీసీ కెమెరాలు అమర్చగా.. ముఖ హాజరు ఆనవాళ్లే ఎక్కడా కనిపించడం లేదు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం

కొమరాడ బాలికోన్నత పాఠశాలలో అమర్చిన సీసీ కెమెరా

గతంలో తెదేపా పాలనా కాలంలో వేలిముద్రల ఆధారంగా హాజరు వేయాలని భావించి పాఠశాలలకు పరికరాలు అందజేశారు. సంకేతాలు అందడం లేదని మూణ్నాళ్లకే వాటిని మూలకు చేర్చారు. లోపాలు బయటపడతాయనే వీటిని వినియోగించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కొందరు విద్యార్థుల పేర్లు తప్ప.. భౌతికంగా ఉండటం లేదనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో ఉంటున్న ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ తదితర విద్యార్థులు కొందరు కళాశాలలకు వెళ్తున్నారో.. లేదో తెలియడం లేదు.

ఇవీ అభ్యంతరాలు..

- ఆశ్రమ పాఠశాలల్లో ముఖ హాజరు వేసేందుకు అవసరమైన పరికరాలు లేవు. ఉపాధ్యాయుల చరవాణులతో ప్రక్రియకు సమయం వృథా అవుతోంది.
- ఒక్కో పాఠశాలలో వందల సంఖ్యలో పిల్లలుంటారు. తరగతుల వారీగా అందరి హాజరు నమోదు, అప్‌లోడ్‌లో సమస్యలొస్తాయి.
- చాలాచోట్ల అంతర్జాల సేవలు లేకపోవడంతో ఇబ్బందులు.

పనిచేయడం లేదు.. జిల్లావ్యాప్తంగా 65 గిరిజన సంక్షేమ పాఠశాలల్లో నాలుగు చొప్పున సీసీ కెమెరాల ఏర్పాటుకు గిరిజన సంక్షేమ శాఖ ఆదేశించింది. బాలికల పాఠశాలల్లో ఏర్పాటు చేసినా ఎక్కడా పనిచేయడం లేదు. కొమరాడలో ఇటీవల 10 కెమెరాలు అమర్చగా పని చేస్తున్నాయి.

ఐటీడీఏ నిధులు వద్దా.. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనులకు ఐటీడీఏ నిధులు వినియోగించొచ్చు. తర్వాత తిరిగి ఐటీడీఏకు బదిలీ చేయాలి. గతంలో ఈ పద్ధతి అనుసరించేవారు. కానీ కొన్నాళ్లుగా ఆ వైపుగా అధికారులు వెళ్లడం లేదు.

ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటుకు కెమెరాలు లేదా నిధులు ఇవ్వాలని ఉన్నతాధికారులకు నివేదించాం. ముఖహాజరు అమలు చేయాల్సి ఉన్నా అనువైన పరిస్థితులు లేవు.

– ఆర్.కృష్ణవేణి, గిరిజన సంక్షేమశాఖ డీడీ

ఆరోగ్య సమాజమే అందరి లక్ష్యం

అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆరోగ్యకర సమాజమే అందరి లక్ష్యం కావాలని డీఎంహెచ్‌వో భాస్కరరావు పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పార్వతీపురంలో ర్యాలీ ప్రారంభించారు. ఆరోగ్యకర జననాలు, ఆసుపత్రి ప్రసవాలు పెరగాలన్నారు. కాన్పుల మధ్య తేడా, శారీరక-మానసిక ఆరోగ్యంపై గర్భిణులకు అవగాహన కల్పించారు. ఆర్బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారి జగన్‌మోహనరావు, డీపీఎంవో రఘుకుమార్, వైద్యులు విజయమోహన్, లావణ్య, కౌశిక్, రవిచంద్ర, గణేష్, లీలారాణి, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

నేనే అమ్మను..
అనాథలు కానివ్వను
● అన్న పిల్లలను కన్నబిడ్డల్లా చూసుకుంటా

పత్రం ఇస్తున్న నల్లమ్మ (పచ్చ చుడీదార్ ధరించిన మహిళ)

కొమరాడ, పార్వతీపురం, న్యూస్‌టుడే

అనుమానం పెనుభూతమై భర్త చేతిలో భార్య హతమైంది. భర్తకు కోర్టు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ దంపతుల బిడ్డల బాగోగులు చూడాలని అధికారులను ఆదేశించింది. అన్న పిల్లలను అనాథలు కానివ్వనని.. జన్మాంతం తల్లిగా ఉంటానని నిందితుడి సోదరి భరోసా ఇచ్చింది. చట్టప్రకారం దత్తత తీసుకుంటున్నట్లు చెప్పి.. కాగితాలపై చెరగని ప్రేమ ముద్ర వేసింది. కొమరాడ మండలం సుంకేసులో ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

సుంకేసుకు చెందిన గణపతి అనే వ్యక్తి సోదరుడితో పులమమ్మ అనే మహిళకు వివాహమైంది. వారికి ఇద్దరు బిడ్డలు జన్మించిన తర్వాత ఆయన మృతిచెందాడు. అన్న మరణించాక వదినను మరిది భార్యగా స్వీకరించే ఆచారం గిరిజనుల్లో ఉంది. అలా పులమమ్మను గణపతి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఓ పాప పుట్టింది. భార్యపై అనుమానంతో 2019లో గణపతి ఆమెను హతమార్చాడు. న్యాయస్థానం ఆయనకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చింది. తండ్రి జైలుకు వెళ్లడం.. తల్లి లేకపోవడంతో పిల్లల ఆలనాపాలన చూసేందుకు చర్యలు తీసుకోవాలని స్త్రీ,శిశు సంక్షేమశాఖను న్యాయస్థానం ఆదేశించింది. ఈ నేపథ్యంలో కొమరాడ సీడీపీఓ సుగుణకుమారి, ఎస్సై నీలకంఠం, శిశుసంరక్షణ సమన్వయకర్త సత్యంనాయుడు బృందం శుక్రవారం సుంకేసు వెళ్లి పిల్లలను శిశు సంరక్షణ గృహానికి తరలించేందుకు సన్నద్ధమయ్యింది.

అమ్మగా అడ్డుపడింది..

పిల్లలను తాను ఇవ్వలేనని.. అమ్మగా వారి ఆలనాపాలనా చూసుకుంటానని మేనత్త నల్లమ్మ(గణపతి సోదరి) వెల్లడించింది. 39 ఏళ్ల నల్లమ్మ ఇందుకు పెళ్లి కూడా వద్దనుకుందని గ్రామస్థులు చెప్పారు. దీంతో చట్టప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాల్సి ఉంటుందని నల్లమ్మ దగ్గర వాంగ్మూలాన్ని తీసుకొని అధికారులు వెనుదిరిగారు.

మురుగు అనుకునేరు..
మంచినీరేనట!!

చిత్రంలో మీరు చూస్తున్నది మురుగు నీరనుకుంటే పొరబడినట్లే. కుళాయిల నుంచి వస్తున్న రక్షిత జలం. పాలకొండ నగర పంచాయతీలో వడమ రక్షిత పథకం పరిధిలో శుక్రవారం సరఫరా అయిన తాగునీరు తీరిది. నేరుగా కాలువల మురుగునీరే కుళాయిల ద్వారా రావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. తరచూ రంగుమారిన, నలకలతో కూడిన నీరు సరఫరా అవుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి, శాశ్వత పరిష్కార మార్గం చూపాలని ప్రజలు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు.

– న్యూస్‌టుడే, పాలకొండ

మన్యానికి జ్వరమొచ్చింది..

ఓపీ సేవలకు రోగుల నిరీక్షణ

వాతావరణంలో మార్పులు, దోమల దండయాత్రతో వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో గుమ్మలక్ష్మీపురం మండలంలోని భద్రగిరి సామాజిక ఆసుపత్రికి రోగుల తాకిడి పెరిగింది. సాధారణ రోజుల్లో ఇక్కడ 100 నుంచి 150 మధ్య ఓపీ ఉంటుంది. శుక్రవారం 200లకు పైగా ఓపీ నమోదైంది. 50 పడకల ఆసుపత్రిలో ఒక్కో పడకపై ఇద్దరు, ముగ్గురికి చికిత్స అందించారు. ఎవరికీ ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యుడు రవికుమార్ తెలిపారు.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

ఒకే మంచంపై ముగ్గురికి వైద్యం

పల్లెల్లో పరిశుభ్రత తప్పనిసరి

పార్వతీపురం, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పక్షోత్సవాల్లో భాగంగా ప్రతి గ్రామం శుభ్రంగా ఉండేలా చూడాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. పారిశుద్ధ్య పక్షోత్సవాలు, వెక్టర్‌హైజిన్, పీఎం సూర్యఘర్ అంశాలపై మండలాల అధికారులతో శుక్రవారం దూరదృశ్య శ్రవణ సమావేశం నిర్వహించారు. ఈ నెల 16 నుంచి పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. కాలువల శుభ్రం, రోడ్డుకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లడం, తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్, నీటి పరీక్షల నిర్వహణలో అలసత్వం చూపొద్దని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను హెచ్చరించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద సౌరశక్తి ఆధారిత విద్యుత్తు వినియోగం పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఈపీడీసీఎల్ ఎస్ఈ మల్లికార్జునరావు, డీఎల్‌డీవో రమేశ్‌రామన్, డీఎంహెచ్‌వో భాస్కరరావు, డీపీవో కొండలరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా కదా..
మీరెలా వస్తారు..?
● కొఠియాలో రాష్ట్ర వైద్య సిబ్బంది అడ్డగింత

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండలంలోని కొఠియా వివాదాస్పద గ్రామాల్లో మరోసారి ఆంధ్ర వైద్య సిబ్బందిని ఒడిశా అధికారులు అడ్డగించారు. పణికి గ్రామంలో 104 శిబిరం నిర్వహించేందుకు శుక్రవారం తోణాం వైద్యాధికారి అజయ్‌కుమార్, సిబ్బంది వెళ్లారు. విషయం తెలుసుకున్న పొట్టంగి తహసీల్దారు దేవేంద్రసింగ్ దరువా ఆ గ్రామానికి చేరుకొని ఆంధ్ర సిబ్బందిని ప్రశ్నించారు. 'ఇది ఒడిశా ప్రాంతం.. మీరెలా వస్తారు.. వెళ్లిపోండి.. లేకపోతే పోలీసులను పిలవాల్సి వస్తుంద'ని బెదిరించారు. దీంతో చేసేది లేక సిబ్బంది ఎగువ గంజాయిభద్రకు వెళ్లి సేవలందించారు. గతంలోనూ పలుమార్లు ఒడిశా అధికారులు ఇలానే అడ్డుకున్నారు.

సిబ్బందికి వెళ్లిపోవాలని చెబుతున్న ఒడిశా తహసీల్దారు

ఆగండాగండి..
అలా తాగేయొద్దు!
● పరీక్షలతోనే స్వచ్ఛ జలం

న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

మన బోరు నీరే కదా.. ఆరోగ్యమే అనుకుంటున్నారా..? నీరు తాగే ముందు ఆగండి.. మన బిందెలో నీరు సురక్షితమో, కాదో.. నాణ్యతగా ఉన్నాయో, లేదో పరీక్షలు చేయించుకోవాలని చెబుతున్నారు నీటి సరఫరా విభాగం అధికారులు. నాణ్యత లోపిస్తే రోగాలు చుట్టుముడతాయని హెచ్చరిస్తున్నారు.

● ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో జలవనరుల్లోకి కొత్త నీరు చేరుతోంది. పలు గ్రామాల్లో నీరు కలుషితమై జ్వరాలు విజృంభిస్తున్నాయి. వీటి బారిన పడకుండా ఉండాలంటే ప్రయోగశాలల్లో నీటిని పరీక్ష చేయించుకోవాలి. జిల్లాలో పార్వతీపురం, పాలకొండ, సాలూరు, కురుపాంలో ల్యాబ్‌లు ఉన్నాయని, ఇక్కడ ఏటా వర్షాకాలం ముందు, తర్వాత బోర్లు, బావుల నీటిని విధిగా పరీక్షిస్తామని పాలకొండ నీటి నాణ్యత ల్యాబ్ మైక్రోబయాలజిస్ట్ ముద్దాడ శ్రీధర్ తెలిపారు. ప్రైవేటుగా చేసుకోవాలంటే నామమాత్రపు రుసుము చెల్లించాలని సూచించారు.

నీటిని పరీక్షిస్తున్న సిబ్బంది (పాత చిత్రం)

పరీక్షలకు ఎంత తీసుకుంటారంటే..

పరీక్ష- ధర (రూ..లలో): నీటి రంగు-25, పీహెచ్ శాతం-50, డిజాల్వ్‌డు సోయల్స్-100, అల్కానిటీ-100, కార్బొనేట్స్-50, బైకార్బొనేట్స్-50, సాంద్రత-100, కాల్షియం-50, మెగ్నీషియం-50, ఐరన్-100, సోడియం-50, పొటాషియం-50, అల్యూమినియం-100, ఫ్లోరైడ్-100, క్లోరైడ్-100, నైట్రేట్-100, సల్ఫేట్-100, సిలికాన్-100, టోటల్ క్లోరోఫాం బ్యాక్టీరియా-300, ఈకోలి-300.

ఆరోగ్యంపై ప్రభావం.. కలుషిత నీరు తాగితే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీర్ఘకాలిక రోగాల బారిన పడే ప్రమాదముందని అధికారులు చెబుతున్నారు.

అధికం.. అనర్థమే.. నీటిలో లవణాలు అధికమైతే జరిగే నష్టాలను అధికారులు ఇలా వివరించారు.

● **బోరాన్:** మోతాదుకు మించితే నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.
● **మెర్క్యూరీ:** మెదడు, నాడీవ్యవస్థకు నష్టం
● సోడియం క్లోరైడ్‌తో రక్తపోటు ● **సీసం:** చిన్నారుల శారీరక, మానసిక పెరుగుదలకు అవరోధంగా మారుతుంది. రక్తహీనత, మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. ● **కాల్షియం:** మలబద్ధకం, మూత్ర పిండాల్లో రాళ్లు ● **ఫ్లోరైడ్:** ఎముకలు, దంతాలకు దెబ్బ ● **సోడియం:** గుండె, మూత్ర పిండాలు, రక్త ప్రసరణ వ్యాధులకు ఆస్కారం ● **ఐరన్:** కడుపు నొప్పి తీవ్రతరం ● **మెగ్నీషియం సల్ఫేటు:** అతిసారం.

ఎరువులపై ఆందోళన వద్దు
● 20 వేల టన్నుల పంపిణీ పూర్తి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఖరీఫ్ సాగుకు సంబంధించి ఇప్పటివరకు సుమారు 20 వేల టన్నుల ఎరువులు పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 43,608 టన్నుల ఎరువు వినియోగించగా.. ఈ ఏడాది 45,277 టన్నులు కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే 19,937 టన్నులు రైతులకు అందజేశామన్నారు. రానున్న వారం రోజుల్లో మరో 1000 టన్నుల యూరియా, 300 టన్నుల డీఏపీ జిల్లాకు రానున్నట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాలు, పీఏసీఎస్‌లకు సరఫరా చేసేందుకు మార్క్‌ఫెడ్ వద్ద 560 టన్నుల ఎరువు సిద్ధంగా ఉందన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు ..

జిల్లాలో ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, నిబంధనలు అతిక్రమించినా, పక్క జిల్లాలు, రాష్ట్రాలకు తరలించినా సంబంధిత డీలర్లు, వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాబర్ట్‌పాల్ హెచ్చరించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తిస్తే ఆయా మండలాల వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. డీలర్లు ఎవరైనా ఇతర ప్రోడక్టులతో జత చేసినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవన్నారు.

నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్

పేగుబంధం.. పెంచలేక దూరం
● రూ.లక్షకు పసికందు విక్రయం?

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఆడబిడ్డగా పుట్టడం, నాలుగో సంతానం కావడం, పేదింట కాలు మోపడం ఓ పసికందుకు శాపమైంది. ఆ కారణాలతో తల్లిదండ్రుల నుంచి దూరమైంది. మరో కుటుంబానికి రూ.లక్షకు అమ్ముడుపోయింది. ఈ అమానవీయ ఘటన విజయనగరం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. నగరంలోని బుంగవీధికి చెందిన దంపతులు దినసరి కూలీలు. వారికి ఒక మగ పిల్లాడు.. ఇద్దరు కుమార్తెలు సంతానం కాగా.. ఇటీవల మరో పాప పుట్టింది. పేదరికం కారణంగా పెంచలేమని భావించి, బంధువుల ద్వారా ఒడిశాలోని కటక్ ప్రాంతానికి చెందిన దంపతులకు వారం కిందట బిడ్డను విక్రయించినట్లు శుక్రవారం వెలుగులోకి వచ్చింది. దీనిపై జిల్లా బాలల సంరక్షణ సమితి విభాగం అధికారులను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. విక్రయ విషయం తెలియలేదని, దర్యాప్తు చేసి, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

3..6..9.. కాస్త సాధనచేస్తే మనమే మేటి
● అభ్యసన సామర్థ్యాల్లో ముందంజ

న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

మూడు.. ఆరు.. తొమ్మిది.. తరగతులు చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు రాష్ట్ర సగటుతో పోలిస్తే ఉమ్మడి జిల్లాల సగటు బాగున్నా.. ఇంకాస్త కష్టించాలంటూ జాతీయ విద్య పరిశోధన శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్టీ) 'పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్' నివేదిక స్పష్టం చేస్తోంది. గతేడాది డిసెంబరులో ఎన్‌సీఈఆర్టీ ఎంపిక చేసిన పాఠశాలల్లో పై మూడు తరగతులకు సంబంధించి వివిధ సబ్జెక్టుల్లో పలువురు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఆ ఫలితాలను కొద్ది రోజుల క్రితం వెల్లడించారు. నివేదికలో రాష్ట్ర సగటుతో పోలిస్తే జిల్లా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల సగటు సంతృప్తికర ఫలితాలను ఇచ్చింది.

● మూడో తరగతికి సంబంధించి రాష్ట్ర సగటుతో పోలిస్తే మాతృభాషలో జిల్లా నాలుగు శాతం అభ్యసన సామర్థ్యాలతో ముందుంది. అదే గణితానికి వస్తే రెండు శాతం అధికం. ● ఆరో తరగతికి గణితంలో రాష్ట్ర సగటు 41 శాతం ఉంటే.. మన్యం ఆరు శాతం అధికంగా నమోదుచేసింది. ఈవీఎస్‌లోనూ మూడు శాతం ముందుంది. ● తొమ్మిదో తరగతిలో పరిశీలిస్తే.. మాతృభాష రాష్ట్ర సరాసరి 50 శాతంగా నమోదైతే జిల్లా రెండు శాతం తక్కువతో 48కి పరిమితమైంది. గణితంలో రాష్ట్ర సగటు కన్నా మూడు శాతం అధికంగా నమోదు చేసింది.

వివిధ సబ్జెక్టుల్లో జిల్లా, రాష్ట్ర సగటు(శాతాల్లో) ఇలా

సబ్జెక్టు	జిల్లా	రాష్ట్రం
మూడో తరగతి		
మాతృభాష	68	64
గణితం	63	61
ఆరో తరగతి		
మాతృభాష	51	48
గణితం	47	41
ఈవీఎస్	43	40
తొమ్మిదో తరగతి		
మాతృభాష	48	50
గణితం	38	35
సామాన్యశాస్త్రం	40	37
సాంఘికశాస్త్రం	36	37

సర్వే సాగిందిలా..	విజయనగరం	పార్వతీపురం మన్యం
మొత్తం పాఠశాలలు	93	83
పాల్గొన్న ఉపాధ్యాయులు	337	276
సర్వేలో పాల్గొన్న విద్యార్థులు	2,409	2,264



(c) eenadu

మక్కువ రోడ్డులో ముప్పుతిప్పలు

సాలూరు పురపాలిక పరిధిలోని మక్కువ బైపాస్ రోడ్డులో ఇలా..

ముగడవలస గ్రామ సమీపంలో ఏర్పడిన భారీ గుంతలు

సాలూరు పట్టణం నుంచి మక్కువ వెళ్లే రోడ్డు దారుణంగా మారింది. పార్వతీపురం మన్యం జిల్లాలోని కీలకమైన మార్గాల్లో ఇదొకటి. నిత్యం వేలాది వాహనాలు ఇటుగా రాకపోకలు సాగిస్తాయి. అయితే ఈ దారిలో వెళ్లాలంటేనే ప్రయాణికులు, చోదకులు వణికిపోతున్నారు. అడుగుకో గుంత కనిపిస్తోంది. వాటిని తప్పించే క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆటోలు, ద్విచక్రవాహనాలు ఎప్పటికప్పుడే మరమ్మతులకు గురై షెడ్లకు చేరుతున్నాయి. అభివృద్ధికి గతంలో నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులు రూ.56 కోట్లు మంజూరయ్యాయి. వైకాపా హయాంలో రూ.5.50 కోట్ల విలువైన పనులే జరిగాయి. వాటికి సైతం సకాలంలో బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు వెనకడుగు వేస్తున్నారు. తాజాగా రూ.23 కోట్లతో బాగు చేయాలని గిరిజన సంక్షేమశాఖ అధికారులు నిర్ణయించారు. నిధులు మంజూరైతేగానీ ఈ కష్టాలు తప్పవు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, తాత్కాలిక మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ ఏఈ విజయ్‌కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

– న్యూస్‌టుడే, సాలూరు

అయినోళ్లకు దూరంగా.. అవస్థలకు దగ్గరగా

న్యూస్‌టుడే– రాజాం గ్రామీణం

అధ్వానంగా మరుగుదొడ్లు

ఊడిన ఆసుపత్రి పైకప్పు

రాజాం మండలం పొగిరిలో ఉన్న లెప్రసీ ఆసుపత్రిలో రోగులను సమస్యలు వేధిస్తున్నాయి. అసలే అనారోగ్యంతో బాధపడుతున్నవారు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వైద్యాలయాన్ని 60 ఏళ్ల క్రితం డెన్మార్క్ దేశ సహకారంతో నిర్మించారు. అప్పట్లో అందుబాటులోకి వచ్చిన 11 గదులు దాదాపు శిథిలావస్థకు చేరుకున్నాయి. పై కప్పు ఊడి ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పైనుంచి నీరు పడి గదుల్లో చేరుతోంది. మరుగుదొడ్లు పూర్తిగా పాడైపోయాయి. విద్యుత్తు మోటారు గది శిథిలమవడంతో పాటు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. ఈ 20 పడకల ఆసుపత్రిలో నిత్యం 15 నుంచి 20 మంది రోగులు నిత్యం ఉంటారు. రోజువారి ఓపీ 20 వరకు ఉంటోంది. కానీ ఒక వైద్యాధికారి, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ మాత్రమే సేవలు అందిస్తున్నారు. ఫిజియోథెరపిస్టు, ఎంఎన్‌వో, రెండు స్లీపరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా సమస్యలపై వైద్యాధికారి కృష్ణమోహన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. భవనాల మరమ్మతులు, సిబ్బంది భర్తీ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. రూ.65 లక్షలతో ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.

కంటోన్మెంట్ శాఖలో పాస్‌పోర్టు స్లాట్లు

ఎస్.కోటలోని కార్యాలయంలో ఆన్‌లైన్ సేవలను తనిఖీ చేస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: తపాలాశాఖ విజయనగరం డివిజన్ పరిధిలోని 343 కార్యాలయాల్లో ఐటీ 2.0 సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి వచ్చిందని, ఇకనుంచి వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయని శాఖ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ తెలిపారు. అన్ని కార్యకలాపాలు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయన్నారు. శుక్రవారం ఎస్.కోటలోని కార్యాలయాన్ని సందర్శించి, దస్త్రాలు పరిశీలించారు. అందిస్తున్న సేవలపై సిబ్బంది, వినియోగదారులతో మాట్లాడారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. విజయనగరంలోని కంటోన్మెంట్ బ్రాంచిలో పాస్‌పోర్టు సేవా కేంద్రం ఉందని గుర్తుచేశారు. అక్కడే నేరుగా స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు. శాఖల్లోని ఆధార్ సేవా కేంద్రాల ద్వారా కొత్త కార్డులు పొందవచ్చని, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం సుకన్య సమృద్ధి యోజన డ్రైవ్ జరుగుతోందని, డివిజన్‌లో 1000 ఖాతాలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. శాఖ అందించిన ఏటీఎం కార్డుల ద్వారా ఏ బ్యాంకుల నుంచైనా డబ్బులు తీసుకోవచ్చని చెప్పారు.

పంటలకు బీమా.. రైతుకు ధీమా!

కొత్తవలస, ఎస్.కోట, గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్‌బీవై) కింద బీమా వర్తింపజేసేందుకు పంటలను ఎంపికచేసింది. విజయనగరం జిల్లాలో వరి, మొక్కజొన్న, నువ్వు, పత్తి, పార్వతీపురం మన్యం జిల్లాలో పత్తి, అరటి పంటలను గుర్తించారు.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఏఐసీ) సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పీఎంఎఫ్‌బీవై పథకాన్ని అమలు చేస్తోంది. పత్తి, అరటి, మొక్కజొన్న, నువ్వు పంటలకు జులై 15 తేదీలోగా, వరి పంటకు ఆగస్టు 15లోగా బీమా ప్రీమియం చెల్లించాలి.

నమోదు ఎలా?

కిసాన్ క్రెడిట్ కార్డ్(కేసీసీ)/వ్యవసాయ రుణం పొందినవారు సంబంధిత బ్యాంకు శాఖ ద్వారా బీమా పొందొచ్చు. రుణం పొందినవారు దగ్గర్లో ఉన్న బ్యాంకు/కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్‌సీ)/మీ సేవ/ బీమా కంపెనీ ద్వారా నియమించిన మధ్యవర్తుల(పీఓఎస్‌పీ) సహకారంతో రైతులు నేరుగా పీఎంఎఫ్‌బీవై పోర్టల్‌లో, పీఎంఎఫ్‌బీవై మొబైల్ అప్లికేషన్ ద్వారా బీమా పొందొచ్చు.

జిల్లా	పంట	విస్తీర్ణం (హెక్టార్లలో)
విజయనగరం	వరి	91,214
	మొక్కజొన్న	12,986
	పత్తి	2,142
	నువ్వు	5,585
పార్వతీపురం	అరటి	3,913
	పత్తి	4,047

ప్రీమియం ఇలా(ఎకరాకు రూ.లలో)..

పంట	బీమా మొత్తం	ప్రీమియం
పత్తి	38,000	1923
అరటి	60,000	3,036
వరి	40,000	200
మొక్కజొన్న	33,000	165
నువ్వు	13,000	65

ఎవరు అర్హులు..

వ్యవసాయ భూమి కలిగిన రైతులు, కౌలుదారులు ఈ పథకానికి అర్హులు.

రుణం తీసుకోని వారైతే..

సమీపంలోని కామన్ సర్వీస్ కేంద్రం, సచివాలయం, తపాలా కార్యాలయంలో ఆధార్, పంట వేసిన ధ్రువపత్రాన్ని, బ్యాంకు వివరాలను సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్‌లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి బీమా పొందొచ్చు.

సమర్పించాల్సిన పత్రాలు..

బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం జిరాక్సు, పంట వేసినట్లు వీఏఏ/వీహెచ్ఏ/వీఎస్ఏ ఇచ్చిన ధ్రువపత్రం సమర్పించాలి.

పరిహారం లెక్కించే విధానం

వాతావరణ ఆధారిత పంటల విషయంలో వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి వేగం, సాపేక్ష తేమ కారణంగా పంటలు నష్టపోతే దాన్ని అంచనా వేసి బీమా పరిహారం లెక్కించి చెల్లించనున్నారు. ప్రభుత్వం ఇచ్చే పంట కోతల ప్రయోగాల(సీసీఈ) వివరాల ప్రకారం నిర్దిష్ట దిగుబడి కంటే ఆ ఏడాది దిగుబడి తక్కువుంటే నష్టపరిహారం వస్తుందని కొత్తవలస ఏడీఏ భానులత, ఉద్యానశాఖ కురుపాం డివిజన్ అధికారిణి గిరిజ తెలిపారు.

సిరుల తల్లికి స్వర్ణ పుష్పార్చన సేవ

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లికి ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్వర్ణ పుష్పార్చన సేవ జరిగింది. 111 బంగారు పుష్పాలతో జరిగిన ఈ అర్చనను భక్తులు కనులారా తిలకించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

20న విజయనగరంలో పారా అథ్లెటిక్స్ పోటీలు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న జూనియర్, సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయనగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో జరగనున్నాయని ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు తెలిపారు. శుక్రవారం నగరంలోని తన కార్యాలయంలో టోర్నమెంటుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వచ్చే నెలలో జాతీయస్థాయి టోర్నమెంటు జరగనున్న నేపథ్యంలో ముందుగా జిల్లాస్థాయి మీట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 13 ఏళ్ల నుంచి 18 ఏళ్లలోపు దివ్యాంగ క్రీడాకారులు పాల్గొనవచ్చని, వివరాల కోసం 98493 77577 నంబరును సంప్రదించాలని సూచించారు. జిల్లా క్రీడా అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షుడు కె.దయానంద్, సారథి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సంక్షేమంపై దృష్టి

సమస్యలు వింటున్న ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎస్పీ మాధవ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించారు. అధికారులు, సిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలపై వినతులు అందజేశారు. వాటిపై ఆయన స్వయంగా చర్చించారు. అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఏఆర్ డీఎస్పీ థామస్‌రెడ్డి, డీసీఆర్బీ సీఐ ఆదాం, సీసీ సంతోష్‌కుమార్, ఆర్ఐ రాంబాబు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్ లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	90	150	160

పథకాల అమలు తీరు పరిశీలన

కేంద్ర బృందంతో కలెక్టర్ అంబేడ్కర్ తదితరులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు జాతీయ స్థాయి పర్యవేక్షణ కమిటీ(ఎన్ఎల్ఎంసీ) శుక్రవారం జిల్లాకు వచ్చింది. కలెక్టర్ అంబేడ్కర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి 10 రోజుల పర్యటన, కార్యక్రమాల వివరాలను కమిటీ సభ్యులు సునీల్ బంట, ఎన్.సింగ్ తెలియజేశారు. బాడంగి, బొబ్బిలి, విజయనగరం మండలాల్లో పర్యటించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండి సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈవో సత్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ సావిత్రి, డ్వామా పీడీ శారదాదేవి, సర్వే ఏడీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తితిదే సిబ్బంది నిజాయతీ

బ్రహ్మంకు బంగారు గొలుసును అందజేస్తున్న తితిదే అధికారులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులు వివిధ అతిథిగృహాల్లో పోగొట్టుకున్న, మరిచిపోయిన బంగారు వస్తువులను తితిదే అధికారులు తిరిగి వారికి శుక్రవారం అప్పగించారు. స్థానిక రాంభగీచా అతిథిగృహంలో విజయనగరానికి చెందిన మాలేడా బ్రహ్మం ఇటీవల గది తీసుకున్నారు. శ్రీవారి దర్శనానంతరం ఖాళీ చేసి వెళ్లిపోయారు. గది శుభ్రం చేసేందుకు వెళ్లిన సిబ్బంది రూ.3.20 లక్షల విలువైన బంగారు గొలుసును గుర్తించారు. తితిదే అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు భక్తుడికి సమాచారం అందించారు. తితిదే మేనేజర్ కామరాజు, ఓఎస్‌వో పీజీ సురేష్ భద్రతా సిబ్బంది సమక్షంలో అందజేశారు.

బకాయిలివ్వాలని డిమాండు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నుంచి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణం డిమాండు చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వివిధ కళాశాలల విద్యార్థులు విజయనగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ధర్నా నిర్వహించారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో 77ను రద్దు చేయాలని నినదించారు. చదువు పూర్తిచేసిన వారికి కళాశాల యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వడం లేదని చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షుడు సుమన్, సహాయ కార్యదర్శి వి.శ్రావణ్‌కుమార్, సభ్యులు రోహిత్, నితిన్, జాని తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లమో కోర్సులు నేర్పించబడును. అడ్మిషన్లు ప్రారంభం. Ct: సెంట్రల్ స్కూల్, బాలాజీనగర్ VZM. Ct: 9966666659, 9394789246.

REAL ESTATE

HOUSE FOR SALE

2BHK Individual House for Sale at KVR Estates, Sarika 200 Sq.yards ready to occupy. Cont: 9346295125.

LAND FOR SALE

విజయనగరం జిల్లా జామి మండలం జె. సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట ఒక్కసెంటు: 1,50,000/- మరియు 5.86 ఎకరాలు వ్యవసాయ పంటపొలం ఒక్కఎకరం: 35 లక్షలు అమ్మకానికి కలదు. సంప్ర:. 9063890162, 8106234196.

PLOT FOR SALE

400 Sq. Yds. (200+200) (E/N/S 33 ft. Roads) 100 mts. to Vizianagaram outer Highway, S.Appalanaidu Layout, Near Ramavaram Flyover Ph: 9644433336.

విజయనగరం, రామవరం రోడ్, కలెక్టరేట్ దగ్గర, వాసవీనగర్ లేఅవుట్ నందు 220 చ.గ. దక్షిణ ముఖం గల ఇంటి స్థలం అమ్మకం నకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే ✆ 9700112125, 9597467913.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

JOBS

మహిళలకు మంచి ఉద్యోగ అవకాశం. పోస్ట్: మేనేజర్. వయస్సు: 30+, మినిమం డిగ్రీ. రిటైర్డ్ టీచర్స్, ఏదైనా ఉద్యోగం చేస్తున్నవారు, హౌస్‌వైవ్స్ కూడా అర్హులే. ప్యాకేజ్: 15 లక్షలు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయినవారికి మాత్రమే. Con: 7330811149.

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

విజయనగరం సాయి గోల్డెన్ వెంచర్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్స్: 05, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్:05, టెలీకాలర్స్:05, ఆఫీస్ బాయ్:01, కారుడ్రైవరు:01, అకౌంటెంట్:01 కావలెను. ట్రైనింగ్ అండ్ సపోర్ట్ కలదు. మంచి జీతం, అలవెన్స్, బోనస్, భోజనం కలదు. ✆ 8247755114, 8125159959.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్రదించండి: 9121215168.

WANTED SENIOR PHARMACIST, Computer Operator. Life Line Medical Hub, Vizianagaram. Cont. Cell: 63019 50180.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

Oyo హోటల్ రూమ్స్ (Lodge) నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ cum రూమ్ బాయ్స్ కావలెను (Age below 28). భోజనం & వసతి కలదు. MVP కాలనీ, వైజాగ్. ✆ 7036488899.

WANTED
A Leading Woman & Child Hospital in Vizianagaram required working team
1) Anaesthetist (Part/Full Time)
2) Obstetrician and Gynecology (Part/Full Time)
3) O.T. Technician
4) X-ray Technician
5) Pharmacist
6) Receptionist Female (Age:35)
VENKATAPADMA HOSPITAL
3 Lamps Jn., Vizianagaram
Cell: 9985513355, 08922-227131,225777

FACULTY/ TEACHERS

KNBR Upper Primary School, కొత్త అగ్రహారం 1వ వీధి, విజయనగరం నందు వర్క్ చేయుటకు అనుభవంగల క్వాలిఫైడ్ టీచర్స్ కావలెను. జీతం అనుభవం ఆధారంగా ఇవ్వబడును. సెల్: 9391446385.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విజయనగరం డిగ్రీ కళాశాలలో విద్యార్థులు

ఒప్పంద అధ్యాపకులు కొనసాగేనా?

ఉత్తర్వుల కోసం ఎదురుచూపు

న్యూస్‌టుడే– చీపురుపల్లి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల కొనసాగింపు ఉత్తర్వుల కోసం ఎదురు చూస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో జూన్ 16న డిగ్రీ ద్వితీయ, తృతీయ ఏడాది తరగతులు ప్రారంభమయ్యాయి. ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలో వారి సేవలను కొనసాగిస్తూ ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులిస్తుంది. ఏప్రిల్ 30 నాటికి వారి గడువు ముగిసినా.. నేటికీ ఎటువంటి సమాచారం లేదు. దీంతో విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోంది.

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 12 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. వాటిల్లో 30 మంది ఒప్పంద అధ్యాపకులు పనిచేస్తున్నారు. చాలా కళాశాలల్లో ఒప్పంద అధ్యాపకులే కీలకం. డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానం అమలవుతున్న నేపథ్యంలో అధ్యాపక పోస్టులు తగ్గిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఏటా యథావిధిగా జరిగే ఒప్పంద అధ్యాపకుల కొనసాగింపు ప్రక్రియ ఆలస్యం చేస్తుండడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు.

ఉత్తర్వులొస్తాయి..

డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల సేవల కొనసాగింపు ఉత్తర్వులు త్వరలో వస్తాయి. డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ముందే రెన్యువల్ ప్రక్రియ జరిగిపోతుంది.

– పీవీ కృష్ణాజీ, ప్రధానాచార్యుడు, జిల్లా ఐడీ డిగ్రీ కళాశాల (చీపురుపల్లి)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ప్రియుడితో మనస్పర్థలు.. యువతి ఆత్మహత్య

అట్టాడ పుష్ప (పాతచిత్రం)

భోగాపురం, న్యూస్‌టుడే: ప్రియుడితో మనస్పర్థల కారణంగా ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భోగాపురం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సూర్యకుమారి వివరాల ప్రకారం నారుపేట గ్రామానికి చెందిన అట్టాడ పుష్ప(22) అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామానికి చెందిన సాయి ప్రేమించుకున్నారు. కొన్ని నెలలుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన పుష్ప గురువారం రాత్రి ఇంట్లో పంకాకు ఉరేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి, తగరపువలసలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. ఈమె ఓ ప్రైవేటు పరిశ్రమలో ఫిల్లింగ్ ఆపరేటర్‌గా విధులు నిర్వహించేది. ప్రియుడి వేధింపులే తన కుమార్తె మృతికి కారణమని ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మనోవేదనతో వివాహిత బలవన్మరణం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మనోవేదన కారణంగా ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విజయనగరంలోని రాజీవ్‌నగర్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నెల్లిమర్ల మండలానికి చెందిన పెయింటర్ బి.సురేష్‌తో స్థానికురాలు బి.మణి(24)కి రెండేళ్ల కింద వివాహమైంది. కొన్ని రోజులుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో ఆమె రాజీవ్‌నగర్‌లోని తన సోదరి ఇంట్లో ఉంటోంది. ఇటీవల సురేష్ వద్ద పనిచేసే ఓ యువకుడితో విజయవాడ వెళ్లిన ఆమెను కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం పంకాకు ఉరేసుకుంది. సదరు యువకుడి వేధింపుల వల్లే తన కుమార్తె చనిపోయిందని ఆమె తల్లి సూర్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

ఆదుకుంటాడనుకుంటే.. అనంత లోకాలకు

ఎం.శ్రీను (పాతచిత్రం)

కొత్తవలస, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృత్యువాత పడిన ఘటన కొత్తవలస మండలంలో జరిగింది. ఎస్సై హేమంత్ కుమార్ వివరాల ప్రకారం.. లక్కవరపుకోట మండలం భూమిరెడ్డిపాలేనికి చెందిన ఎం.శ్రీను(23), డి.అప్పలనాయుడు గురువారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై విశాఖ నుంచి గ్రామానికి బయలుదేరారు. మంగళపాలేనికి చేరుకోగానే గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో శ్రీను అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్ర గాయాలైన అప్పలనాయుడును స్థానికులు 108లో కేజీహెచ్‌కు తరలించారు. శ్రీను బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఒప్పంద కార్మికుడిగా పనిచేసేవాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. ఇద్దరు సోదరీమణులున్నారు. ఆదుకుంటాడనుకున్న వాడు అనంతలోకాలకు వెళ్లిపోవడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. అప్పలనాయుడు విశాఖ జీవీఎంసీ తరఫున వేపగుంటలో విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

200 కిలోల గంజాయి పట్టివేత

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలంలోని పెదమానాపురం సమీపంలో పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపడుతుండగా.. ఒడిశా నుంచి కారులో తరలిస్తున్న 200 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిసింది. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తప్పించుకున్న మరికొంతమంది కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారని తెలిసింది. దీనిపై పెదమానాపురం పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది. తదుపరి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని తాపీమేస్త్రీ మృత్యువాత

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని కొత్తపేట సమీపంలో లారీ ఢీకొని నెల్లిమర్ల మండలం కెల్ల గ్రామానికి చెందిన తాపీమేస్త్రీ ఎస్.ఆదినారాయణ(60) మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. పనికి వెళ్లేందుకు ఆదినారాయణ గురువారం ఉదయం తన సైకిల్‌పై వెళుతుండగా.. కొత్తపేట సమీపంలో లారీ ఢీకొంది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన అతడిని 108 వాహనంలో మహారాజా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు రెండో పట్టణ ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

మొక్కలిస్తాం రండి!!

అటవీశాఖ పిలుపు ● నర్సరీల్లో లక్షల్లో సిద్ధం

మొక్కలను తరలిస్తున్న సిబ్బంది

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు అటవీశాఖ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ ఏడాదికి లక్షలాది మొక్కలను ఉచితంగా అందించేందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 33 నర్సరీల్లో 20 లక్షలకు పైగా అందుబాటులో ఉంచింది. ఈ ఏడాది జూన్ 5న జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నుంచే ఇస్తోంది. గత నెల రోజుల్లో సుమారు 6.50 లక్షల వరకు పంపిణీ చేసింది. మరో రెండు నెలల్లో మిగిలిన వాటిని ఇవ్వనుంది.

రైతులకు ఉచితంగా..

అన్నదాతలు, ప్రభుత్వ శాఖలకు ఉచితంగా అందిస్తున్నారు. పరిశ్రమలు, ఇతర ప్రైవేటు సంస్థల వారికి కలెక్టర్ నిర్ణయించిన కనీస ధరకు ఇస్తున్నారు. తక్కువ ధర కావడంతో స్పందన వస్తోంది.

లభించే రకాలివీ..

ప్రస్తుతం నీలగిరి, సరుగుడు, మర్రి, రావి, చింత, వేప, అశోక, మారేడు, బాదం, కానుగ, దానిమ్మ, తెల్ల మద్ది, రేలా, ఉసిరి, పనస, టేకు, నేరేడు, యేగిస, ఎర్ర చందనం ఉన్నాయి. రైతులైతే 3 వేల వరకు ఉచితంగా పట్టుకెళ్లవచ్చు. సమీపంలో ఉన్న నర్సరీలకు వెళ్లి ఆధార్, చరవాణి సంఖ్య, తెల్లరేషన్ కార్డు, వన్‌బీ వివరాలు అందించాలి. అక్కడ దొరికే ఫారాన్ని నింపితే సరిపోతుంది. రవాణా ఛార్జీలను మాత్రం భరించాలి.

ప్రభుత్వ శాఖల్లో..

ప్రభుత్వ శాఖల వారు కూడా తీసుకెళ్లొచ్చు. స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వేత్తలు, సామాజిక సేవా సంఘాలు, సామాన్య ప్రజలు సైతం ఆశ్రయించవచ్చు. ఇప్పటివరకు ఇలాంటి వారు 22 హెక్టార్లలో 13200 మొక్కలు నాటినట్లు అటవీశాఖ పేర్కొంటోంది.

40 లక్షల వరకు..

'ఈ ఏడాది 40 లక్షల మొక్కలు అందించాలని భావిస్తున్నాం. అడవుల్లో లక్షల వరకు నాటాలని ప్రతిపాదన ఉంది. త్వరలోనే చర్యలు తీసుకుంటాం. సెప్టెంబరు వరకు ఉచితంగా తీసుకోవచ్చు' అని డీఎఫ్‌వో కొండలరావు తెలిపారు.

(c) eenadu

మూలకు చేరిన ఫీడర్ అంబులెన్సు

సాలూరు మండలంలోని దండిగాంలో 104 ఫీడర్ అంబులెన్స్ దుస్థితి ఇది. పాఠశాల ఆవరణలో నెల రోజులుగా వదిలేసినట్లు స్థానికులు చెబుతున్నారు. 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం గిరిజన గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో వీటిని ప్రవేశపెట్టింది. సాలూరు మండలంలో 3 వాహనాలు ఉండగా, ఒకటి వృథాగా మారింది. దీన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

నిధుల్లేవు.. కష్టాలు తీరవు

పాచిపెంట మండలంలోని కర్రివలస పంచాయతీలోని బొడ్డవలస, సీతంపేట రహదారి పనులకు రూ.60 లక్షలు మంజూరయ్యాయి. గతేడాది మార్చిలో ఎన్నికల ముందు మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఏడాదిన్నర అవుతున్నా నిధులు మాత్రం విడుదల కాలేదు. దీంతో రెండు గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. నిధులు వస్తే పనులు చేపడతామని జేఈ సత్యనారాయణ తెలిపారు. - న్యూస్‌టుడే, పాచిపెంట

అయిదేళ్లుగా వదిలేశారిలా..!

పాలకొండ ప్రజలకు తాగునీరు అందించాల్సిన పైపులు అయిదేళ్లుగా జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో వృథాగా పడి ఉన్నాయి. రూ.52 కోట్లతో ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు 2020లో పనులు ప్రారంభించి సగంలో వదిలేశారు. దీంతో పట్టణ ప్రజలు ఇళ్ల ముందే రక్షిత నీరు పట్టుకునే పరిస్థితి దూరమయ్యింది. సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

ఊరకట్ట చెరువులో నీరు నిలిచేనా..

జియ్యమ్మవలస మండలంలోని కన్నపుదొరవలసలోని ఊరకట్ట చెరువు దుస్థితి ఇది. గతంలో ఈ చెరువు నీటితో వందల ఎకరాల్లో పంటలు సాగు చేసేవారు. స్థానికులు అవసరాలు తీర్చుకునేవారు. ప్రస్తుతం పూర్తిగా గుర్రపు డెక్కతో నిండిపోయింది. మరోవైపు వ్యర్థాలు పేరుకుపోయాయి. శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఎంపీడీవో కె. ధర్మారావు మాట్లాడుతూ.. చెరువు పరిశీలించి బాగు చేస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

అత్యవసరమైతే ఆరుబయటకే..!

సాలూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 263 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి అందుబాటులో రెండే మరుగుదొడ్లు ఉన్నాయి. గత ప్రభుత్వం నాడు- నేడు పథకంలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు మంజూరు చేసింది. రూ.4 లక్షలతో మరుగుదొడ్లు, నీటి ట్యాంకు, బోరు పనులు జరిగాయి. వివిధ దశలో నిధులు మళ్లించడంతో పనులు అసంపూర్తిగా ఆగాయి. దీంతో విద్యార్థులు ఆరుబయటకు వెళుతున్నారు. రూ.లక్ష ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందని హెచ్ఎం జ్యోతి తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? రెడ్డివానివలసలో గెడ్డ వరద నీటితో రహదారి కోతకు గురవుతోంది. రక్షణ గోడ నిర్మించాలి. - **లక్ష్మీనాయుడు** ★ రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - **నారాయణరావు, డీఈ** - న్యూస్‌టుడే, సీతానగరం

? పాలకొండ మండలం పెదకోటపల్లిలో రక్షిత పథకం నిర్మాణ పనులు సగంలో ఆపేశారు. - **యశోవర్ధన్, వ్యాపారి** ★ ఉన్నతాధికారులకు నివేదించి పనులు ప్రారంభానికి చర్యలు చేపడతాం. - **ప్రవళిక, గ్రామీణ నీటిసరఫరా ఏఈ** - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? కవిటిభద్ర ప్రాథమిక పాఠశాలలో వర్షం నీరు నిలిచి విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. - **రాజయ్య** ★ పరిశీలించి చర్యలు చేపడతాం. - **ప్రసాద్, ఎంఈవో** - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? కురుపాంలో కాలువలు పూడికతో నిండిపోయాయి. - **చిన్నారావు** ★ వీధి కాలువల్లో పూడికను తొలగించి, బ్లీచింగ్ వేయిస్తాం. - **కె. సురేష్, ఈవో** ? సంతోషపురం నుంచి మీగడ వరకు రోడ్డు పనులు సగంలో నిలిచిపోయాయి. - **మిన్నారావు** ★ పరిశీలించి నిర్మాణం పూర్తి చేస్తాం. - **ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారి** - కురుపాం గ్రామీణం

మన పట్టణాలు మారవా..?

పార్వతీపురంలో మూలకు చేరిన డంపర్ బిన్లు

వసతులకు దూరమైన పురులు | **ప్రజలకు తప్పని కష్టాలు**

పార్వతీపురం పురపాలక, సాలూరు, పాలకొండ, న్యూస్‌టుడే: ఒకప్పుడు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పట్టణాలు నేడు ప్రజలకు సౌకర్యాల కల్పనలో వెనుకబడుతున్నాయి. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్‌లో భాగంగా గతంలో మంచి ర్యాంకులు సాధించిన సాలూరు, పార్వతీపురం పట్టణాల్లో ప్రస్తుతం సమస్యలు తాండవిస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీఆర్ఏపీ సర్వేలో డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మండపేట పురపాలిక ప్రథమ స్థానంలో నిలవగా.. మన పట్టణాలు ఎక్కడున్నాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది.

పారిశుద్ధ్య కార్మికులేరీ..

పట్టణాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు మెరుగు పడటం లేదు. పారిశుద్ధ్య విభాగంలో ఈ కొరత ఎక్కువ.

పట్టణం	విస్తీర్ణం చ.కి.మీ.లో	జనాభా (వేలల్లో)	కార్మికులు ప్రస్తుతం	కార్మికులు అవసరం
పార్వతీపురం	11.24	62	121	39
సాలూరు	19.5	55	120	30
పాలకొండ	10.74	40	59	51

రోడ్లపై చెత్త.. తాగునీటి కొరత..

గత తెదేపా పాలనలో ఇంటింటి చెత్త సేకరణ చేపట్టడంతో రోడ్లపై చెత్త వేయడం, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించడంతో బహిరంగ మలమూత్ర విసర్జన కొంతమేర తగ్గింది. గత వైకాపా పాలనలో చెత్త పన్ను విధించడంతో సమస్య మళ్లీ పునరావృతమైంది. తెదేపా పాలనలో ఆసియా అభివృద్ధి బ్యాంకు సహకారంతో ప్రారంభించిన మెగా తాగునీటి పథకాల పనులు వైకాపా ప్రభుత్వం పూర్తి చేయకపోవడంతో నీటి కొరత ఏర్పడింది. పార్వతీపురంలో మూడు రోజులకోసారి నీరు ఇస్తున్నారంటే ఎంత కొరత ఉందో అర్థం చేసుకోవచ్చు.

మూలకు చేరిన పరికరాలు..

గతంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి పురపాలికలకు కాంపాక్టర్, బాబ్‌కార్టు, పొక్లెయిన్లు, పుష్‌కార్టులు, ప్రధాన కూడళ్ల వద్ద వ్యర్థాలు వేసేందుకు చెత్త తొట్టెలు ఏర్పాటు చేశారు. గత అయిదేళ్లలో నిర్వహణ లేక చాలా వరకు పాడయ్యాయి. పార్వతీపురం, పాలకొండ పట్టణాల్లో డంపింగ్ యార్డు సమస్యతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

సౌకర్యాలు కల్పిస్తాం..

ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేలా పురల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పార్వతీపురం, సాలూరు, పాలకొండ కమిషనర్లు వెంకటేశ్వర్లు, ప్రసాద్, రత్నరాజ్ తెలిపారు. పారిశుద్ధ్యం మెరుగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు.

దేవీనగర్‌లో రోడ్డుపైనే మురుగు

శివారు భూములకు సాగునీరు అందిస్తాం

కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

సీతానగరం, న్యూస్‌టుడే: జలాశయాల ద్వారా శివారు భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే విజయచంద్ర పేర్కొన్నారు. మండలంలోని లచ్చయ్యపేట, రామవరం రెగ్యులేటర్లో శుక్రవారం చేపట్టిన కాలువల్లో పూడికతీత పనులను పరిశీలించారు. సీతానగరం ఆనకట్ట, వెంగళరాయసాగర్ కాలువ నుంచి నీరు అందించేందుకు రూ.40 లక్షలతో పూడికతీత పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం రామవరం, గుమ్మిడివరం సమీపంలో శిథిల కల్వర్టులను పరిశీలించారు. నాయకులు సత్యంనాయుడు, వేణుగోపాలనాయుడు, గుంపస్వామి, స్వామినాయుడు, సింహాచలం, ఉమామహేశ్వరరావు, సురేష్, డీఈ నారాయణరావు, ఏఈ సోమేశ్వరరావు ఉన్నారు.

చక్కెర కర్మాగారంలో చోరీలతో ఆందోళన

సీతానగరం, న్యూస్‌టుడే: మండలంలోని లచ్చయ్యపేట ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగారంలో విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల పవర్‌ప్లాంటులో రాగి తీగలు చోరీకి గురయ్యాయని సెక్యూరిటీ, ఉద్యోగుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం చక్కర్లు కొడుతున్నాయి. గతంలో విద్యుత్తు నియంత్రికలో రాగి, ఆయిల్ దొంగతనం చేయగా, ఇప్పుడు ప్లాంట్‌లోనూ ఇదే పరిస్థితి రావడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్మాగార ఆస్తులు భద్రంగా ఉంటే తమకు ఆర్థిక ప్రయోజనాలను యాజమాన్యం చెల్లిస్తుందనే ఆశతో వారున్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం కురుపాం ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మార్కెట్ యార్డు అభివృద్ధే లక్ష్యంగా సభ్యులు పనిచేయాలన్నారు. రైతులు పంటలను యార్డుకు తరలించి గిట్టుబాటు ధర పొందాలన్నారు. అనంతరం కమిటీ ఛైర్మన్‌గా కడ్రక కళావతి, ఉపాధ్యక్షుడిగా గౌరీశంకరరావుతో పాటు 12 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్‌చంద్రదేవ్, ట్రైకార్ డైరెక్టర్ పి. లావణ్య, నాయకులు డి. లక్ష్మణరావు, కె. రంజిత్‌కుమార్, కె. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఛైర్మన్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

ఆర్టీసీ ఈయూ ఆవిర్భావ దినోత్సవం

కలెక్టరేట్ ప్రాంగణం, పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల రక్షణ కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పోరాడుతుందని జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈయూ 74వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం పార్వతీపురంలో నిర్వహించారు. జెండా ఆవిష్కరించి, కేకు కోశారు. డిపో కార్యదర్శి కె. నర్సింగరావు, డీఏ. నాయుడు, కేబీ. లత, కేఎస్ఎం. రాజు పాల్గొన్నారు. ● ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు అండగా ఈయూ ఉంటుందని ఆ శాఖ జోనల్ కార్యదర్శి బీకే మూర్తి పేర్కొన్నారు. పాలకొండలో జెండా ఎగురవేశారు. కార్యదర్శి నాయుడు, అధ్యక్షుడు సాగర్, గౌరవాధ్యక్షుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు, సభ్యులు

నియామక ఉత్తర్వులు అందించాలని నిరసన

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: సచివాలయ ఆరోగ్య కార్యకర్తల విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 597 మంది ఉంటే 367 మందికి కౌన్సెలింగ్ చేపట్టి, అందరికీ స్థానాలు కేటాయించారన్నారు. కానీ నియామక ఉత్తర్వులు అడిగితే ఇవ్వడం లేదన్నారు. 11 రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. సేవలు చేయించుకొని, సమస్యలు పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు

16 నుంచి పారిశుద్ధ్య పక్షోత్సవాలు

ఉద్యోగులతో సమీక్షిస్తున్న కమిషనరు వెంకటేశ్వర్లు

జియ్యమ్మవలస, పార్వతీపురం గ్రామీణం, పురపాలిక, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఈనెల 16 నుంచి 30 వరకు పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో కె. ధర్మారావు సూచించారు. శుక్రవారం మండలస్థాయి అధికారులు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య పక్షోత్సవాలు నిర్వహించి గ్రామాల్లో చెత్తలేకుండా చూడాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ భరత్‌చంద్ర ఉన్నారు. ● పార్వతీపురంలో ఎంపీడీవో రమేష్, ఉప ఎంపీడీవో పాపారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బసవరాజు, ఏపీఎం సన్నిబాబు, పంచాయతీ కార్యదర్శులు సమావేశమై చర్చించారు. ● పార్వతీపురం పుర కార్యాలయంలో ఉద్యోగులతో కమిషనరు సీహెచ్. వెంకటేశ్వర్లు సమావేశమై సూచనలు చేశారు. ప్రజా ప్రతినిధులు, పుర, సచివాలయ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది భాగస్వామ్యంతో పనులు చేయాలన్నారు.

కారులో తరలిస్తున్న సారా స్వాధీనం

జియ్యమ్మవలస, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దాసరిపేట సమీపంలో ఓ కారులో తరలిస్తున్న 300 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు కురుపాం ఎక్సైజ్ సీఐ పి. శ్రీనివాసరావు తెలిపారు. పాలకొండ మండలం చినమంగళాపురానికి చెందిన డ్రైవర్ వి. సురేష్, చినమేరంగికి చెందిన బి. అనిల్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. సారా విక్రయించిన ఆర్. మాధవ్, బలరాం, శ్రీకాంత్, అశోక్, కళావతిపై కేసులు నమోదు చేశామన్నారు.

పాఠశాలకు వితరణ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పట్టణానికి చెందిన తెదేపా నాయకుడు ఎస్. సంతోష్ బీరువాను వితరణగా ఇచ్చారు. పాఠశాల దస్త్రాలను భద్రపరిచేందుకు వీలుగా అందించినట్లు ఆయన తెలిపారు.

బాలిక అదృశ్యం

కురుపాం గ్రామీణం: మండలంలోని నాగరకు చెందిన 17 ఏళ్ల బాలిక ఈనెల 4 నుంచి కనిపించడం లేదని ఆమె తండ్రి ఫిర్యాదు చేసినట్లు నీలకంఠాపురం ఎస్సై నీలకంఠరావు తెలిపారు. ఆమె ఆచూకీ తెలిస్తే స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలకు పరీక్ష

సాలూరు గ్రామీణం: జనవరివలస, రెయ్యివానివలస, అంటివలసలో ఉన్న జీపీఎస్ పాఠశాలలను ఐటీడీఏ డీడీఈవో జ్ఞానప్రకాశ్ శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. బోర్డుపై అంకెలు, అక్షరాలను చదివించి సామర్థ్యాలు పరీక్షించారు. మధ్యాహ్న భోజనాలను రుచి చూశారు. అధికారిణి కొండమ్మ ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్‌చంద్రదేవ్ అన్నారు. శుక్రవారం కురుపాంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఫుట్‌బాల్ కిట్లు అందజేశారు.

కొండపై ఏనుగులు

సీతంపేట: మండలంలోని వెదురువాడ కొండపై నాలుగు ఏనుగులు సంచరిస్తున్నట్లు అటవీశాఖ బీట్ అధికారి కె. దాలినాయుడు తెలిపారు. రెండు రోజులుగా ఇదే ప్రాంతంలో ఉన్నాయన్నారు. అటవీశాఖ సిబ్బంది, ట్రాకర్లు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు చెప్పారు.

పొగాకు విక్రయాలపై నిఘా

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని పార్కు కూడలి వద్ద స్థానిక ఎస్సై వై. అమ్మనరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమతి పత్రాలు పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వారిపై అపరాధ రుసుము విధించారు. పాఠశాలలకు సమీపంలో ఉన్న దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, పొగాకు ఉత్పత్తుల విక్రయాలు లేకుండా చూశారు.

పూడిక తీత పనులు

సీతానగరం, న్యూస్‌టుడే: మండలంలోని పాపమ్మవలసలో పక్కా కాలువలు పూడికతో నిండిపోవడంతో దుర్గంధం వెదజల్లేది. ఈ నెల 11న 'ఈనాడు'లో వార్త ప్రచురితమవగా సర్పంచి గౌరునాయుడు స్పందించారు. సిబ్బందితో కాలువలను శుభ్రం చేయించారు.

ఆరోగ్య కేంద్రం రోడ్డు బాగు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: గరుగుబిల్లి ప్రాథమిక వైద్యశాల గేటు ముందు బురదగా ఉండటంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యపై ఈనాడు 'మేమున్నాం..'కు స్థానికులు తెలియజేయగా వార్త ప్రచురితమైంది. వైద్యుడు సంతోష్‌కుమార్ స్పందించి ఆవరణ శుభ్రం చేయించి మట్టి వేయించారు.

కాలువలు శుభ్రం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ ప్రధాన రహదారిలో వీధి కాలువలను పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. పనికిరాని మొక్కలు పెరగడంతో సమస్యపై 'ఈనాడు'లో ఈ నెల 8న 'ఇలా ఉంటే మురుగు పారేదెలా' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన కమిషనరు రత్నరాజ్ చర్యలు చేపట్టారు.

చెత్త తొలగింపు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రత్యామ్నాయ దారిలో వేసిన చెత్తను పుర అధికారులు జేసీబీతో తొలగించారు. సమస్యపై ఈ నెల 2న ఈనాడులో 'యార్డు కాదు రోడ్డే' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన పుర కమిషనర్ చెత్త తొలగించాలని ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

స్పందనకు వందనం

స్పందించిన పోలీసులు

కురుపాం గ్రామీణం: మండల పరిధిలోని పలు గ్రామాల్లో వంతెనల సమీపంలో పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. దీనిపై ఇటీవల ఈనాడులో వార్తలు ప్రచురించగా.. పోలీసులు స్పందించారు. ఎల్విన్‌పేట సీఐ హరి, నీలకంఠపురం ఏఎస్సై ఎం. రాంబాబు, సిబ్బంది వేణు, కిరణ్, చినరాజు ఆధ్వర్యంలో పి. లేవిడి నుంచి నీలకంఠాపురం వెళ్లే మార్గంలో శుభ్రత పనులు చేపట్టారు.

మంచినీటి పథకం ప్రారంభం

కొమరాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు విప్ జగదీశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం అర్తాం సీతమాంబపురంలో రూ. 19.10 లక్షలతో నిర్మించిన మంచినీటి పథకం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనరు శేఖర్‌పాత్రుడు, సర్పంచి జి. శ్రీనివాసరావు, జి.వి. నాయుడు, నాయకులు ఎన్. మధు, డి.వి. నాయుడు, పి.వి. నాయుడు, డి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు తయారుచేయాలి

సీతంపేట, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో కె. సత్యం అన్నారు. సీతంపేటలో గ్రామ పంచాయతీ పురోగతి సూచికలు అనే అంశంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సూచనలు చేశారు. ఏఈలు సత్యం, వెంకటేష్, కార్యదర్శి బి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైళ్లలో ముమ్మర తనిఖీలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: గంజాయి రవాణా నియంత్రణలో భాగంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం సీతానగరం ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో రాయగడ- గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలును పరిశీలించారు. పార్వతీపురం రైల్వే స్టేషన్ నుంచి విజయనగరం వరకు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. అనుమానం ఉన్న వారిని ప్రశ్నించారు. ఈగల్, జీఆర్పీ పోలీసులు పాల్గొన్నారు.

ఆలయ ఆదాయం రూ.5.17 లక్షలు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి వేంకటేశ్వర కోదండ రామాలయం హుండీల్లో నగదును దేవస్థానం ఈవో వి.వి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. తోటపల్లి వేంకటేశ్వరస్వామి ప్రధాన ఆలయం, పుట్టుదేవుడు, రామాలయం నుంచి రూ. 5,17,488 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.

కొత్త పింఛన్లపై వాగ్వాదం

బలిజిపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసిన 144 మందికి ఎందుకు నేటికీ నగదు పంపిణీ చేయలేదని అధికారులను జడ్పీటీసీ సభ్యుడు ఎ. రవికుమార్ ప్రశ్నించారు. దీంతో ఎంపీపీ నాగమణి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో తెదేపా, వైకాపా సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. తెదేపాకు చెందిన నారన్నాయుడువలస సర్పంచి ఎస్. వెంకటరమణ, వెంగాపురం ఎంపీటీసీ సభ్యుడు జి. మురళి సమాధానం ఇస్తుండగా వైకాపా సభ్యులు ఘర్షణకు దిగారు. నగదు మంజూరు చేసే సమయంలో లబ్ధిదారుల పేర్లు వెబ్‌సైట్‌లో కనిపించలేదని ఏవో నగేష్ చెప్పగా.. ఆయనపైనా వైకాపా సభ్యులు మండిపడ్డారు. ఈ సమయంలో విద్యుత్తు సరఫరా లేకపోవడంతో సగంలోనే సమావేశం ముగించారు. ఉప ఎంపీపీలు బి. హేమలత, వి. సాయిరాం, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దారు బాలమురళీకృష్ణ, డీపీఎం శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘర్షణ పడుతున్న తెదేపా, వైకాపా సభ్యులు

యువకుడి ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, బలిజిపేట, న్యూస్‌టుడే: ఇంకెప్పుడూ ఫోన్ చేయొద్దని యువతి చెప్పడంతో మనస్తాపానికి గురైన యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బలిజిపేట మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఓ గ్రామానికి చెందిన నాగరాజు, మరో వివాహిత ప్రేమించుకున్నారు. విషయం తెలియడంతో ఆమెను భర్త మందలించాడు. దీంతో ఇకపై తనతో మాట్లాడవద్దని నాగరాజుకు ఆమె చెప్పడంతో పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు బాధితుడిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అవుట్‌పోస్టు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

విత్తన శుద్ధితో మేలైన దిగుబడులు

సామూహిక విత్తనశుద్ధి చేస్తున్న రైతులు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయంలో నాణ్యమైన పంటల దిగుబడుల కోసం విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ జి. అన్నపూర్ణ సూచించారు. శుక్రవారం మండలంలోని సీతంపేటలో రైతులతో సామూహిక విత్తనశుద్ధి చేయించారు. విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేస్తే క్రిమికీటకాల నుంచి రక్షణ లభిస్తుందన్నారు. పైరు ఏపుగా పెరుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్ బి. శ్రీరామ్, సిబ్బంది ప్రసాద్, దాశరథి, నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఫలితాలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కృషి, పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని భద్రగిరి పీటీజీ బాలికల కళాశాల ప్రిన్సిపల్ భారతి అన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. వైస్ ప్రిన్సిపల్ కల్యాణి, అధ్యాపకులు వసంతలక్ష్మి, వసుంధర, నీలారాణి, లక్ష్మి, ప్రసన్నకుమార్, గంగరాజు ఉన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

యూరియా సకాలంలో అందించండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్యామల

కొమరాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని ఎంపీపీ ఎస్. శ్యామల సూచించారు. కొమరాడలో జరిగిన మండల సమావేశంలో మాట్లాడారు. కొన్ని ఆర్‌ఎస్‌కేల్లో ఎరువు, యూరియా కరవు ఉందని కుమ్మరిగుంట, తొడుము సర్పంచులు జి. లక్ష్మణరావు, వై. సింహాచలం తెలిపారు. రైతులకు కోరినట్లు మందులు అందుబాటులో ఉంచుతామని ఏవో చెప్పారు. జంఝావతి ఎగువ కాలువ నీరు విడుదల చేయలేదని సభ్యుడు శరత్ తెలియజేయగా.. మోటార్లు దెబ్బతిన్నట్లు అధికారులు చెప్పారు. ఎంపీడీవో రమేష్, అధికారులు పాల్గొన్నారు.

నైపుణ్యాలతో ఉన్నత భవిత

పాలకొండ గ్రామీణం, సీతంపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటే ఉన్నత భవిష్యత్తు సొంతం అవుతుందని ప్రధానాచార్యుడు డా. శ్యాంబాబు పేర్కొన్నారు. పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఉప ప్రధానాచార్యులు జయమణి, అధ్యాపకులు రాజు, శాంతి పాల్గొన్నారు. ★ చిన్న కుటుంబంతో చింతలేని జీవితం పొందొచ్చని సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుశాంత్ జనా, వైస్ ప్రిన్సిపల్ వి. ప్రభాకరరావు అన్నారు. జనాభా నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రసంగిస్తున్న ప్రధానాచార్యుడు శ్యాంబాబు

భక్తిశ్రద్ధలతో పూజలు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పెదకోమటిపేట సీతారామాలయంలో వ్యాస పౌర్ణమి ఘనంగా జరిగింది. వినయ్ శర్మ ఆధ్వర్యంలో అష్టాదశ పురాణ పుస్తకాలను పూజించారు. గురువు గొప్పతనాన్ని భక్తులకు వివరించారు. విష్ణుసహస్ర పారాయణం చేసి మంగళ నీరాజనం, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ● పాలకొండ గ్రామీణం: సత్యసాయి జయంతి వేడుకల్లో భాగంగా పాలకొండ బాబా మందిరంలో శుక్రవారం అఖండ ఏక రుద్ర సామూహిక పారాయణం జరిగింది. ఆరు గంటల పాటు మహిళా భక్తుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

(c) eenadu

ఇసుక కావాలంటే... కానుక ఇవ్వాలంతే!

ఈనాడు, ఒంగోలు

సామాన్యులకు ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఎన్నో సడలింపులిచ్చింది. క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ఇసుక కావాలంటే నగదు రూపంలో కానుక ఇవ్వాల్సిందేనని డిపో నిర్వాహకులు వసూళ్లకు పాల్పడుతున్నారు. ప్రధానంగా పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో నేతల అండదండలతో మితిమీరిన వసూళ్లు సాగుతున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే మా ఇష్టం.. మాదే రాజ్యం.. అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

◗ అడ్డగోలుగా డిపో నిర్వాహకుల వసూళ్లు
◗ ఫిర్యాదులపై పట్టించుకోని అధికార గణం

కనిగిరి నిల్వ కేంద్రంలో ఇసుక నిల్వలు

◗ జిల్లాలో ఇసుక రీచ్‌లు అందుబాటులో లేనందున ప్రభుత్వం 12 నిల్వ కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దూరం ఆధారంగా రవాణా ఖర్చులు కలుపుకొని టన్నుకు ధర నిర్ణయించి ఆ మేరకు వసూలు చేయాలని సూచించింది. వాగులు, వంకలు ఉన్నచోట ట్రాక్టర్లతో స్థానికులు ఎవరైనా సొంతంగా ఇసుక తెచ్చుకునేవిధంగా నిబంధనలు సడలించింది. తక్కువ ధరకు ఇసుక లభ్యమైనా గృహ యాజమానులు తెచ్చుకునే అవకాశం కల్పించింది. నిల్వ కేంద్రం నిర్వాహకులు మాత్రం తమ దగ్గరే తాము చెప్పిన ధరకు కొనాల్సిందే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఒక వేళ ఎవరైనా సొంత వాహనాల్లో తెచ్చుకోవాలనుకున్నా వెంబడించి మరీ దాడులకు పాల్పడుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రహదారులపై సిబ్బందిని కాపలా పెట్టడం గమనార్హం.

◗ యర్రగొండపాలెం నిల్వ కేంద్రంలో టన్ను ఇసుక రూ.1,250కు విక్రయిస్తున్నారు. బయట రూ.900కే లభ్యమవుతున్నా డిపో నిర్వాహకులు అడ్డుకుంటున్నారు. గిద్దలూరు ప్రాంతంలోనూ అదే పరిస్థితి. బయట నుంచి ఇసుక తెచ్చుకుంటే ప్రత్యేకంగా కాపలా పెట్టిన సిబ్బంది వెంబడించి మరీ దాడులకు తెగబడుతున్నారు. టన్నుకు రూ.200 నుంచి రూ.300 వరకు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. మార్కాపురంలో డిపో నిర్వాహకుల దందా అంతా ఇంతా కాదు.. స్టాక్ పాయింట్ నుంచి ఇసుక తెచ్చుకోవాలంటే వారి వాహనాల్లోనే తీసుకెళ్లాలి. తూకం వేయించుకునే ఛార్జీ గృహ యజమానే భరించాలి. ఇక్కడ టన్ను ధర రూ.1,200 నిర్ణయించగా, బయట నుంచి ఎవరైనా తక్కువ ధరకు ఇసుక తెచ్చుకుంటే టన్నుకు రూ.200 చొప్పున నిల్వ కేంద్రం వారికి కప్పం కట్టాల్సిందే. కాసులు ఇస్తేనేగానీ బండిని కదలనీయరు. ఇదే మాదిరి మిగిలినచోట్ల వసూళ్లు సాగిస్తుండటంపై జిల్లా కేంద్రానికి వచ్చి బాధితులు ఫిర్యాదులు చేస్తున్నారు. వీటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బరితెగించి వ్యవహరిస్తున్నారు.

కేసులు నమోదు చేస్తాం

ఇసుక నిల్వ కేంద్రాలపై ఇప్పటికే ఫిర్యాదులొచ్చాయి. నిల్వ కేంద్రం నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. దాడులకు తెగబడటం వంటివి చేస్తే కేసులు నమోదు చేస్తాం. ఫిర్యాదులు వస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– టి.రాజశేఖర్, జిల్లా భూగర్భ గనులశాఖ అధికారి

శాకంబరిగా వాసవీమాత

కొమరోలులోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో వాసవీమాత శుక్రవారం శాకంబరీదేవిగా దర్శనమిచ్చారు. ఆషాఢ శుక్రవారం సందర్భంగా వాసవీ మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారితో పాటు ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించారు.

– న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం

మేల్కొంటే మేలు.. లేకుంటే కుదేలు!

◗ సైబర్ నేరాల్లో సత్వర అప్రమత్తతతోనే ప్రయోజనం ◗ 1930కు కాల్ చేస్తే రికవరీ సాధ్యమంటున్న పోలీసులు

➡ ఒంగోలు నగరానికి చెందిన ఓ పోలీసు ఉద్యోగి బంధువుకు ఫోన్‌కాల్ వచ్చింది.. మీ వివరాలు మా వద్ద ఉన్నాయని, మేం చెప్పిన ఖాతాలో డబ్బులు వేయకుంటే అరెస్టు తప్పదని హెచ్చరించారు. సదరు వ్యక్తి వెంటనే మేల్కొని పోలీసులను ఆశ్రయించారు. కాల్ వివరాలు గుర్తించిన పోలీసులు సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరిస్తున్నారని గుర్తించారు. పోలీసుల దృష్టికి వెంటనే తీసుకురావడంతో ముప్పు నుంచి బయటపడ్డారు.

బ్యాంకర్లతో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్ (పాత చిత్రం)

➡ కనిగిరి పట్టణానికి చెందిన విశ్రాంత అధికారికి ఒకరు ఫోన్ చేసి.. 'మీరు బయటవాళ్ల వద్ద డబ్బులు తీసుకున్నారు.. మీరివ్వల్సిన సొమ్ములు చాలా ఉన్నాయి.. మీ ఆధార్ కార్డు ఆధారంగా మా దగ్గర వివరాలు ఉన్నాయి.. తక్షణం డబ్బులు ఇవ్వకుంటే మిమ్మల్ని వెంటనే అరెస్టు చేస్తాం' అని చెప్పి విడతల వారీగా రూ.12 లక్షల వరకు కాజేశారు. మోసపోయానని గుర్తించిన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగి పోలీసులు సైబర్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న బ్యాంకు ఖాతాలను సీజ్ చేశారు. దీంతో ఆ బాధితుడు పోగొట్టుకున్న నగదు పొందేందుకు అవకాశం దక్కింది.

ఇటీవల సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టుల పేరుతో సామాన్యులను భయపెట్టి డబ్బులు గుంజే ప్రయత్నం చేస్తున్నారు. ఫోన్ రాగానే వెంటనే భయపడి చాలామంది సొమ్ములు సమర్పించుకుంటున్నారు. కాస్త నిదానంగా ఆలోచించి వెంటనే ఫిర్యాదు చేస్తే ఆ ముప్పులో చిక్కుకోకుండా బయటపడొచ్చని పోలీసులు చెబుతున్నారు. వాట్సప్ వీడియో కాల్ ద్వారా ఖాకీ యూనిఫాంతో పోలీసుస్టేషన్‌లో ఉన్నట్లు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తున్నారు. మత్తు పదార్థాలు వాడుతున్నారని, మీ పిల్లలు కేసుల్లో ఇరుక్కొన్నారని, ఆధార్ కార్డు దుర్వినియోగమైందని, అశ్లీల చిత్రాలు వీక్షిస్తున్నారని.. రకరకాలుగా భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. –ఈనాడు, ఒంగోలు

◗ ఇటీవల ఒంగోలు నగరానికి చెందిన వ్యాపారికి ఢిల్లీ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి డబ్బులు గుంజే ప్రయత్నం చేశారు. వెంటనే పోలీసులకు తెలపడంతో మోసగాళ్ల పని అని తేలింది. ఇలాంటి సందర్భాల్లో వెంటనే 1930 నంబరుకు చేస్తే, ఫోన్ చేసిన మోసగాళ్ల గురించి తెలుస్తోంది. మోసం బారినపడకుండా జాగ్రత్తపడవచ్చు. ఒకవేళ వాళ్లు భయపెట్టి డబ్బులు కాజేసినా వెంటనే ఈ నంబరుకు ఫిర్యాదు చేసి ఎలా మోసగించారనేది చెప్పాలి. ఆ మేరకు పోలీసులు నేరగాళ్ల ఖాతాలను వారు వినియోగిస్తున్న బ్యాంకులకు పంపించి స్తంభింపజేస్తారు. ఒకవేళ నేరగాళ్లు వారి ఖాతా నుంచి మరో ఖాతాకు బదలాయించినా ఆ ఖాతాను కూడా సీజ్ చేస్తారు. దీంతో డబ్బులు ఆలస్యంగానైనా దక్కించుకోవచ్చు. మోసపోయినప్పుడు ఎంత వేగంగా స్పందిస్తే అంత మేలు జరిగేందుకు అవకాశం ఉంటుందని సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారి సూర్యనారాయణ పేర్కొన్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

డిజిటల్ అరెస్టు పేరుతో జరిగే మోసాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఇలాంటి బెదిరింపులు వస్తే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. 1930కు గానీ, సైబర్ క్రైం వెబ్‌సైట్‌లో గానీ ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఎవరు భయపడి మోసపోవద్దన్నారు.

ఇలాగైతే చదువు కుంటుబడినట్లే!

ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అలాంటిది వెలిగండ్ల మండలం గణేషునిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు 80 మంది విద్యార్థులకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడు ఉన్నారు. ఫలితంగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠాలు బోధించలేని పరిస్థితి నెలకొంది. ఇక్కడ గత విద్యాసంవత్సరంలో నలుగురు ఉపాధ్యాయులుండగా, వీరిలో ప్రధానోపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేయగా, మరో ఇద్దరు ఉపాధ్యాయులు వేరే పాఠశాలలకు బదిలీపై వెళ్లిపోయారు. దీంతో కొత్తగా బదిలీపై ఎవరూ రాలేకపోవడంతో ఉన్న ఒకే ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాలను నడిపించాల్సి వస్తోంది. పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి పిల్లల చదువు కుంటుపడకుండా, వెంటనే నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో దాసుప్రసాద్ మాట్లాడుతూ బదిలీపై పాఠశాలకు ఉపాధ్యాయులెవరూ రావడంలేదని చెప్పడం గమనార్హం.

–న్యూస్‌టుడే, వెలిగండ్ల, కనిగిరి

ఔషధ దుకాణాల్లో తనిఖీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని ఔషధ దుకాణాల్లో శుక్రవారం జిల్లా ఔషధ నియంత్రణ విభాగం సహాయ డైరెక్టర్ జ్యోతి పర్యవేక్షణలో ఒంగోలు, బాపట్ల, మార్కాపురం డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాల, సుందరయ్య భవన్ రోడ్డు, అంజయ్య రోడ్డు, కొత్తపట్నం బస్టాండు కూడలి, 60 అడుగుల రోడ్డు ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. కొన్ని దుకాణాల్లో నమోదిత ఔషధ నిపుణులు (ఫార్మసిస్టులు) లేకపోవడం, అమ్మకాల బిల్లులు నమోదు చేయకపోవడం, కొన్నిచోట్ల గడువు ముగిసిన ఔషధాల నిల్వలుండడం గుర్తించారు. ఈ సందర్భంగా జనరిక్, ఇతర ఔషధాలు మొత్తం పది నమూనాలు సేకరించి విశ్లేషణకు గవర్నమెంట్ డ్రగ్ టెస్టింగ్ లేబొరేటరీకి పంపించినట్లు ఏడీ తెలిపారు. ఉల్లంఘనలపై సంబంధిత దుకాణాలు, సంస్థలకు నోటీసులు జారీ చేశామని, చర్యలు తీసుకుంటామన్నారు.

స్తంభాలు నేలచూపు... ప్రమాదాలు జనం వైపు!

చిత్రంలో కనిపిస్తున్నవి ఒంగోలు-కొత్తపట్నం రహదారిలో అల్లూరు వద్ద పంట పొలాల్లో ఒరిగిపోయిన విద్యుత్తు స్తంభాలు. చాలా రోజులుగా ఇదే పరిస్థితి నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రధాన రహదారి పక్కనే అందరికీ కనిపించేలా ఉన్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే వీటిని సరిచేయాలని రైతులు కోరుతున్నారు. –ఈనాడు, ఒంగోలు

బాలల జీవితాల్లో నవోదయం

◗ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు వచ్చిందంటే తమ బిడ్డ భవిత బంగారుమయమని తల్లిదండ్రులు భావిస్తారు. ఇప్పుడా సువర్ణావకాశాన్ని సొంతం చేసుకునే తరుణమొచ్చింది. నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ప్రవేశ పరీక్ష ప్రకటన విడుదలైంది. పేద, మధ్యతరగతి వర్గాలకు నాణ్యమైన విద్య అందించే 'జవహర్ నవోదయ విద్యాలయ'లో ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలో ఒంగోలు, కలుజువ్వలపాడులో నవోదయ విద్యాలయాలున్నాయి.

–న్యూస్‌టుడే, పామూరు

ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయం

నవోదయ విద్యాలయం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 3, 4 తరగతులు ఉత్తీర్ణత పొంది, ఏదైనా ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలలో అయిదో తరగతి చదువుతూ ఉండాలి. 01.05.2014 నుంచి 31.07.2016 జన్మించిన వారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకుని, ఇటీవల తీసుకున్న పాస్‌ఫొటో అతికించి అభ్యర్థి, తల్లిదండ్రుల సంతకం చేయాలి. ఈ ఫారాన్ని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ద్వారా ధ్రువీకరించి తిరిగి దాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ఒంగోలు, కలుజువ్వలపాడులో ఒక్కో విద్యాలయంలో 80 చొప్పున అందుబాటులో ఉన్నాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం, పట్టణ ప్రాంత విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయిస్తారు. మొత్తం సీట్లలో 33 శాతం సీట్లు బాలికలకు కేటాయిస్తారు. విద్యార్థులకు 12వ తరగతి వరకు ఉచితంగా సీబీఎస్ఈ సిలబస్‌లో విద్య అందిస్తారు. బోధనతో పాటు అన్నీ ఉచితంగా కల్పిస్తారు. మొత్తం వంద మార్కులకు పరీక్ష ఉంటుంది. మెంటల్ ఎబిలిటీ, గణితం, పేరాగ్రాఫ్స్ ఇలా మూడు విభాగాల్లో 80 ప్రశ్నలు ఉంటాయి. తగిన తర్ఫీదు పొంది సీటు సంపాదిస్తే మంచి భవిత సొంతమవుతుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎస్.పురం ఎంఈవో జగన్నాథం ప్రసాదరావు అన్నారు.

దరఖాస్తు గడువు జులై 29, 2025
పరీక్ష డిసెంబరు 13, 2025

వైకాపాకు ఈసారి ఒక్క సీటే!

◗ విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో అయిదేళ్లపాటు విధ్వంసకర పాలన చేసిన అరాచకవాది వైఎస్ జగన్‌కు ఈ సారి ప్రజలు ఒక్క సీటుకే పరిమితం చేస్తారని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పుల్లలచెరువు మండలం ఐ.టి.వరంలో రూ.4 కోట్లతో నిర్మించనున్న 33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని గాడిలో పెడుతుండే ఓర్వలేని జగన్ పరామర్శల పేరుతో సినిమాను తలపించే సెట్టింగులతో పథకం ప్రకారం బీభత్సం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు భరించలేని ప్రజలు రెండు నామాలు పెట్టి 11 సీట్లకు పరిమితం చేశాక నెలకోసారి బయటకొస్తున్నారని, ఈసారి ఒక్క సీటుకు పరిమితం చేస్తే నిత్యం జనాల్లోనే ఉంటారని ఎద్దేవా చేశారు. అనంతరం రూ.9 కోట్లతో చేపట్టనున్న ఆర్ అండ్‌బీ, పీఆర్ రహదారుల నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరించారు. తొలుత గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, తెదేపా వై.పాలెం, దర్శి నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు గూడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, సబ్‌కలెక్టర్ వెంకటత్రివినాగ్, ఎస్ఈ కె.వెంకటేశ్వర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉపకేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, పక్కన ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు

ఏకలవ్యలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాలలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయంలో అతిథి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపల్ ఈశ్వర్ సింగ్ తెలిపారు. సీబీఎస్ విధానంలో కెమిస్ట్రీ పీజీటీ-1, బయాలజీ పీజీటీ-1, జాగ్రఫీ లేదా పొలిటికల్ సైన్సు పీజీటీ-1, పీఈటీ-1 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 16లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

బాలుడి మృతిపై ఆందోళన

పోలీస్‌స్టేషన్ ఎదుట లింగోజిపల్లి గ్రామస్థుల ధర్నా

కంభం, న్యూస్‌టుడే : చిన్నారి పొదిలి లక్షిత్ (రెండున్నరేళ్లు) మృతికి న్యాయం చేయాలని కోరుతూ కంభం మండలం లింగోజిపల్లి గ్రామస్థులు స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. కేసును తప్పుదారి పట్టించేవిధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసును నీరుగార్చేవిధంగా ఎస్పీ స్టేట్‌మెంట్ ఇవ్వడంపై సీఐ మల్లి కార్జున, ఎస్.ఐ.నరసింహారావును ప్రశ్నించారు. లింగోజిపల్లి, సూరేపల్లి ప్రాంతంలో అడవి లేకున్నా బాలుడు దారితప్పి అడవిలోకి వెళ్లిపోయాడని, రెండు రోజులపాటు ఆహారం, నీరు లేక మరణించినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు ఎలా చెబుతారని నిలదీశారు. చిన్నారి మృతికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

అండగా ఉంటా... అభివృద్ధి చేస్తా

దళిత కుటుంబాన్ని దత్తత తీసుకున్న కలెక్టర్ గోపాలకృష్ణ

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఎన్డీయే ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పీ-4 కార్యక్రమంలో అమలులో భాగంగా మద్దిపాడు మండలం మల్లవరానికి చెందిన ఓ దళిత కుటుంబాన్ని ఇన్‌ఛార్జి కలెక్టర్ దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా గొల్లపాటి మరియమ్మ కుటుంబాన్ని సందర్శించి అండగా ఉంటానని, సర్వతోముఖాభివృద్ధికి బాసటగా నిలుస్తానని హామీ ఇచ్చారు. భర్త చనిపోవడంతో కూలి పనులు చేసుకుంటూ కుమార్తె, కుమారుడిని పోషించుకుంటున్నానని ఆమె తెలిపారు. ఇల్లు లేకపోవడంతో తల్లిదండ్రుల వద్ద తల దాచుకుంటున్నామని చెప్పడంతో వెంటనే ఇల్లు మంజూరు చేశారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరకులు, కూరగాయలు అందజేశారు. గ్రామంలోని సమస్యలను గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయనవెంట ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దారు ఆదిలక్ష్మీ, ఎంపీడీవో జ్యోతి, సర్పంచి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

దత్తత కుటుంబంతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

2,002 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో శుక్రవారం 2,002 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,312 బేళ్లు రాగా 1,126, ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,182 బేళ్లు రాగా 876 బేళ్లు తిరస్కరించారు. పొదిలి వేలం కేంద్రంలో పొగాకు కిలో అత్యధిక ధర రూ.281, అత్యల్ప ధర రూ.150 చొప్పున పలికింది.

అన్నదాత సుఖీభవ అర్హులు 2,72,824 మంది

◗ అర్హతలుండి పేర్లు లేకుంటే 13లోగా దరఖాస్తుకు అవకాశం

ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ సారి అర్హులైనే ప్రతి రైతుకు సాయం అందజేయాలనే లక్ష్యంగా గతంలో తయారు చేసిన జాబితాను నవీకరిస్తున్నారు. అనర్హులను తొలగించడంతోపాటు అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు స్పష్టమైన జాబితాను రూపొందిస్తున్నారు. ఇందుకోసం 'మనమిత్ర' యాప్‌ను ప్రవేశపెట్టారు. దీనిలో రైతులు పేర్లు సరిచూసుకుని లేనివారు తమ అర్హతలను ధ్రువీకరిస్తూ రైతు సేవా కేంద్రాల్లో తిరిగి అప్‌లోడ్ చేయించుకోవాల్సి ఉంటుంది.

–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

నాగులుప్పలపాడు మండలం కండ్లగుంట రైతు సేవాకేంద్రంలో జాబితాను పరిశీలిస్తున్న రైతులు

13 వరకే అవకాశం...

గతంలో లబ్ధి పొంది ప్రస్తుతం తమ పేర్లు లేనివారు, అర్హతలుండి జాబితాలో చేరనివారికి మరో అవకాశం కల్పించారు. ఈ నెల 13వ తేదీలోగా రైతులు వివరాలను సమర్పిస్తే పరిశీలించి జాబితాలో చేరుస్తారు. జిల్లాలో మొత్తం 5,31,369 మంది రైతులుండగా, ప్రాథమికంగా వ్యవసాయశాఖ పరిశీలన జరిపి 4,38,251 మంది అర్హుల జాబితాను రాష్ట్ర కార్యాలయానికి పంపించింది. దీనిని రియల్‌టైం గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) పరిధిలో పునఃపరిశీలన జరిపి 2,72,824 మంది రైతులు లబ్ధి పొందడానికి అర్హులని లెక్కలు తేల్చారు. వీరికి ఈకేవైసీ పూర్తిచేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు ఆదేశాలిచ్చారు. ఇప్పటివరకు 2,65,272 మంది రైతులకు ఈకేవైసీ పూర్తిచేశారు. అందుబాటులో ఉన్న మిగిలిన రైతులకు కూడా ఈకేవైసీ పూర్తి చేయనున్నారు.

మార్గదర్శకాలివి..

◗ పథకానికి ప్రభుత్వ భూమి సాగుదారులు అనర్హులు. డీకేటీ పట్టాదారులు, అసైన్డ్, ఇనాం భూములున్నవారు అర్హులు. ◗ దేవాదాయ భూముల్లో సాగుచేస్తున్నవారికి కౌలురైతులతోపాటు మొత్తం లబ్ధి రెండు విడతల్లో అక్టోబరు, జనవరిలలో అందిస్తారు. ◗ పథకం లబ్ధి కుటుంబంలో ఒకరికి మాత్రమే అందిస్తారు. వేరే కుటుంబం వారైతే గ్రామవార్డు సచివాలయం నుంచి కుటుంబ సర్వే పూర్తిచేయించుకోవాలి. ◗ రైతు భూమి వెబ్ ల్యాండ్‌లో వేరొక ఆధార్‌తో అనుసంధానం చేసి ఉంటే సంబంధిత రెవెన్యూ సిబ్బందిని కలిసి సరైన ఆధార్‌ను అనుసంధానించుకోవాలి. ◗ తప్పు ఆధార్‌తో అనుసంధానం చేసి ఉన్నా, చనిపోయినవారి భూమి మ్యుటేషన్ జరగాల్సి ఉన్నా, వెబ్‌ల్యాండ్‌లో ఆధార్‌కు జతకాలేదని గుర్తించినా ఇతర కారణాలున్నా సంబంధిత వీర్వోను సంప్రదించి సరిచేసుకున్న తరువాత రైతు సేవా కేంద్రానికి వెళ్లి వ్యవసాయ సహాయకుని ద్వారా దరఖాస్తు చేయాలి. ఇప్పటివరకు జిల్లాలో 1,410 మంది దరఖాస్తు చేయగా, 69 మంది రైతుల వివరాలు సంబంధిత తహశీల్దారు పరిశీలనకు పంపించినట్లు జేడీఏ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయం పన్ను చెల్లింపుదారులు, ఒకే కుటుంబంలో ఒకరికి మించి పేర్లు, పింఛనుదారులుంటే అనర్హులని తెలిపారు.

జిల్లాలోని మొత్తం రైతులు	ప్రాథమిక పరిశీలనలో గుర్తించింది	ఆర్టీజీఎస్ పరిశీలనలో నిర్ధారించింది	దరఖాస్తుకు ఇచ్చిన గడువు	ఇప్పటివరకు అందిన అర్జీలు	తహశీల్దార్ల పరిశీలనకు పంపినవి
5,31,369	4,38,251	2,72,824	ఈ నెల 13	1,410	69

నిలిచిన రామతీర్థం నీటి సరఫరా

చీమకుర్తి, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా రామతీర్థం జలాశయంనుంచి దిగువకు వస్తున్న నీటి ప్రవాహం నిలిచిపోయింది. జలాశయం దిగువ భాగాన ఆయా మేజర్, మైనర్ కాలువల కింద ఉన్న చెరువులన్నింటినీ జలాశయం నీటితో నింపారు. ఓబీసీ ద్వారా వచ్చి చేరుతున్న ప్రవాహం నిలిచి పోవడంతో జలాశయంలో కనీస నీటి నిల్వలు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో కొద్ది రోజుల కిందట దిగువకు నీటి విడుదలను నిలిపి వేశారు. ప్రస్తుతం రిజర్వాయర్ మట్టం 80 మీటర్లుగా ఉంది.

ఒంగోలు బ్రాంచి కాలువలో పారని నీరు

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల / ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రచురణ కొరకు
వివరాలకు సంప్రదించండి
ఈనాడు ప్రకటనల విభాగం
ఈనాడు కార్యాలయము, పేర్నమిట్ట, ఒంగోలు
* GST 5% అదనం
9701112824

(c) eenadu

మధ్యవర్తిత్వ శిబిరం ప్రారంభం

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ నిర్దేశం మేరకు మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు జిల్లాలోని న్యాయస్థానాలలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం మధ్యవర్తిత్వ శిబిరాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. భారతి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. భాస్కరరావు, న్యాయవాదులు పి. సుబ్బారావు, ఎన్. సత్యశ్రీనివాసులు, ఎస్. సరళ, ప్యానల్ న్యాయవాది వి. గ్రేస్ కుమారి, పారా లీగల్ వలంటీరు పి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న జిల్లా జడ్జి భారతి, తదితరులు

మేలు రకం దూడలే లక్ష్యం

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

జిల్లాలో పెయ్య దూడల సంఖ్య తగ్గడంతో పాల దిగుబడిపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో పాడి రైతుల అభ్యున్నతికి ఎన్డీయే ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో ఆడ పెయ్య దూడల సంతతిని పెంచే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. మేలు జాతి పశుసంతతిని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళిక చేపట్టింది. సాధారణంగా 50 శాతం ఆడ, మరో 50 శాతం మగ దూడలు జన్మిస్తాయి. మేలుజాతి వీర్యంతో 90 శాతం పెయ్య దూడలు జన్మించే అవకాశం ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 81,800 ఇంజెక్షన్లు వేయాలన్నదే లక్ష్యంగా నిర్ణయించింది.

◗ జిల్లాలో సుమారు 6 లక్షల చూడి, పాడి పశువులున్నట్లు అధికారుల అంచనా. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాల దిగుబడిని ఏటా 15 శాతం వరకు పెంచాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. పశువులకు పరీక్షలు నిర్వహించి వీర్యాన్ని ఎక్కించేవిధంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రణాళిక చేస్తున్నారు. దీనిపై ఈ నెల నుంచే క్షేత్రస్థాయిలో పాడి రైతులకు అవగాహన కల్పించి, తద్వారా మేలుజాతి వీర్యం ఇంజెక్షన్లు వేయనున్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలల్లో మేలుజాతి వీర్యాన్ని అందుబాటులో ఉంచి పశువులకు ఇంజెక్షన్లు చేసేవిధంగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. గతంలో మేలుజాతి వీర్యాన్ని రూ.500కు అందజేసేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెయ్య దూడల వృద్ధిని పెంచాలన్న ఉద్దేశంతో పోషకులకు రూ.150కే అందజేస్తోంది. తద్వారా ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. ధర తగ్గించడంతో ఎక్కువ మంది పాడి రైతులు ఇంజెక్షన్లకు ముందుకొచ్చే అవకాశం ఉంది.

తొలివిడతగా 10 వేల డోసులు

జిల్లాలోని పాడి రైతులు మేలుజాతి వీర్యాన్ని చూడి పశువులకు వేయించాలి. తొలి విడతగా మరో వారం రోజుల్లో నంద్యాల నుంచి 10 వేల డోసులు తీసుకొస్తున్నాం. అన్ని పశు వైద్యశాలల్లో అందుబాటులో ఉంచుతాం. మేలుజాతి వీర్యంపై క్షేత్రస్థాయిలో పశు పోషకులకు అవగాహన కల్పిస్తున్నాం. మేలు జాతి పెయ్య దూడలు జన్మిస్తే తద్వారా భవిష్యత్తులో పాల దిగుబడి పెరుగుతుంది.

-బి.రవి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి

వైకాపా తప్పుడు ప్రచారం నమ్మేదెవరు : మంత్రి స్వామి

టంగుటూరు, న్యూస్‌టుడే: వైకాపాకు గత ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా వారి తీరులో మార్పు రాలేదని, ఆత్మీయ సమావేశాల పేరిట గోబెల్స్ మాదిరి తప్పుడు ప్రచారాలు చేస్తే జనం నమ్మే పరిస్థితి లేదని మంత్రి బాలవీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం కొండపిలో వైకాపా సమావేశంలో ఆ పార్టీ నాయకుల విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి, గులకరాయి డ్రామాలను ప్రజలు ఇప్పటికే చూశారని, మాజీ మంత్రి బొత్స చొక్కా విప్పి హడావుడి చేస్తే.. ప్రజలు ఆయనకు అడ్రస్ లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు తమ తీరు మార్చుకోవాలని ఓ ప్రకటనలో హితవు పలికారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు డి.నెం.37-1-407/12, 1అంతస్తు, భాగ్యనగర్ 2వ లైన్, ఒంగోలు-523001.

ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారు / మరణించిన హామీదారు యొక్క చట్టబద్ధమైన వారసులకు డిమాండ్ నోటీసు

టు:

ఋణగ్రహీత: శ్రీమతి జూటికే ఎస్తేర్ రాణి, భర్త: తాతపూడి శరత్ బాబు, హెచ్.నెం.1-64, వెలిగండ్ల గ్రామం, వెలిగండ్ల మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523224.

మరణించిన హామీదారు / తనఖాదారు శ్రీ తాతపూడి శరత్ బాబు, తండ్రి : జేసుదాస్ గారి యొక్క చట్టరీత్యా వారసులు: (1). శ్రీమతి జూటికే ఎస్తేర్ రాణి, భర్త: తాతపూడి శరత్ బాబు, హెచ్.నెం.1-64, వెలిగండ్ల గ్రామం, వెలిగండ్ల మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523224. **(2). శ్రీ తాతపూడి అవినాష్ కిరణ్, తండ్రి : తాతపూడి శరత్ బాబు,** హెచ్.నెం.1-64, వెలిగండ్ల గ్రామం, వెలిగండ్ల మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523224. **(3). తాతపూడి సుష్మా దాస్, తండ్రి : తాతపూడి శరత్ బాబు,** హెచ్.నెం.1-64, వెలిగండ్ల గ్రామం, వెలిగండ్ల మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523224.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, కనిగిరి బ్రాంచ్ నుండి శ్రీమతి జూటికే ఎస్తేర్ రాణి, భర్త: తాతపూడి శరత్ బాబు వారు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	వడ్డీతో కలిపి తేది 30.06.2025 నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు
MSME-OD/OCC A/c. No.4485261000002	రూ. 39,00,000/- తేది: 26.04.2024	రూ. 39,05,766/-	11.90% p.a

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.29.06.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఏ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.39,05,766/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఐదు వేల ఏడు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఐటమ్-1 : ప్రకాశం జిల్లా, కనిగిరి ఎస్ఆర్ఓ, కనిగిరి మండలం, కనిగిరి టౌన్, సర్వే నెం.491/2, ఇంకొల్లువారి వీధి నందు విస్తీర్ణం 193.6 చ॥గ॥లు ఖాళీ స్థలంలోని డోర్ నెం.1-54 తో ఉన్న ఆర్‌సిసి రూఫ్ సింగిల్ స్టోర్డ్ రెసిడెన్షియల్ భవనం అన్ని అనుషంగిక హక్కులతో కలదు. **హద్దులు : తూర్పు :** ఇంకొల్లువారి వీధి, **దక్షిణం :** డి నెం.1-55 తో ఉన్న మార్క్ యొక్క ఇల్లు, **పడమర :** MPUP ఎలిమెంటరీ స్కూల్, **ఉత్తరం :** రోడ్డు. **టైటిల్ హోల్డర్ : శ్రీ తాతపూడి శరత్ బాబు, తండ్రి : జేసుదాస్**

ఐటమ్-2 : ప్రకాశం జిల్లా, కనిగిరి ఎస్ఆర్ఓ, కనిగిరి మండలం, కనిగిరి నగర పంచాయితీ, కనిగిరి గ్రామం, సర్వే నెం.462/1, ప్లాట్ నెం.60 యొక్క ఉత్తరం పోర్షన్ వైపు విస్తీర్ణం 78.33 చ॥గ॥లు లేదా 65.51 చ॥మీ॥లు స్థలంలోని ఇందులో 480 చ॥అ॥లు ఆర్‌సిసి భవనం, 78 చ॥అ॥లు ఆస్బెస్టాస్ బాత్‌రూమ్ డోర్ నెం.9-498/19A, అసెస్‌మెంట్ నెం.1150008658 తో కలదు. **హద్దులు : తూర్పు :** మండ్ల వెంకటేశ్వర్లు గారికి చెందిన స్థలం – ఇటు వైపున 60', **దక్షిణం :** ఈ నెంబరులోని దక్షిణం వైపున మిగిలిన స్థలం మరియు హక్కుదారునికి చెందిన ఇల్లు మరియు ఈ షెడ్యూల్ ఆస్తి యొక్క స్వంత గోడ – ఇటు వైపున 11.9', **పడమర :** దారి – ఇటు వైపున 60', **ఉత్తరం :** షేక్ సైదాని గారికి చెందిన ప్లాట్ నెం.61 – ఇటు వైపున 11.9'.

(రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది.08.09.2017 న డాక్యుమెంట్ నెం.4023/2017 ఎస్ఆర్ఓ కనిగిరి ప్రకారం)

టైటిల్ హోల్డర్ : శ్రీ తాతపూడి శరత్ బాబు, తండ్రి : జేసుదాస్.

తేది: 10.07.2025, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు డి.నెం.37-1-407/12, 1అంతస్తు, భాగ్యనగర్ 2వ లైన్, ఒంగోలు-523001.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1. M/s. సాంబశివ హార్డ్‌వేర్ గ్లాస్ ప్లై వుడ్ మరియు పెయింట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ కుందర్తి సాంబశివ రావు, తండ్రి : కుందర్తి గోవిందయ్య, డి నెం.4-442, పొదిలి రోడ్, దర్శి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247.
2. శ్రీ కుందర్తి సాంబశివ రావు, తండ్రి : కుందర్తి గోవిందయ్య, డి నెం.4-442, పొదిలి రోడ్, దర్శి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్), దర్శి బ్రాంచ్ నుండి M/s. సాంబశివ హార్డ్‌వేర్ గ్లాస్ ప్లై వుడ్ మరియు పెయింట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నారు ప్రొప్రయిటర్ శ్రీ కుందర్తి సాంబశివ రావు, తండ్రి: కుందర్తి గోవిందయ్య గారు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	వడ్డీతో కలిపి తేది 30.06.2025 నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు
MSME-OD/OCC A/c. No.36411400000131	రూ. 25,00,000/- తేది: 29.06.2024	రూ. 25,34,227/-	12.50% p.a

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.29.06.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఏ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.25,34,227/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ముప్పై నాలుగు వేల రెండు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ప్రకాశం జిల్లా, దర్శి మండలం, దర్శి గ్రామం, సర్వే నెం.789/1, సబ్ డివిజన్ తరువాత 789/1A, డోర్ నెం.4-442 లోని టూ పోర్షన్స్ ఇల్లు, దక్షిణం వైపున ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు మరియు ఖాళీ స్థలం. **హద్దులు : తూర్పు :** గుత్తికొండ హనుమాయమ్మ గారి ఇల్లు, **దక్షిణం :** ఎన్.ఎస్.పి కెనాల్ బాట, **పడమర :** రావుట మరియు పోవుట కొరకు బాట, **ఉత్తరం :** దరఖాస్తుదారు మరియు ఇతని సోదరుడు కుందుర్తి మల్లిఖార్జున రావు ఇంటికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ.

విస్తీర్ణం : తూర్పు నుండి పడమర : 65 అ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 13 అ॥లు. మొత్తం 910 చ॥అ॥లు లేదా 101 చ॥గ॥లలోని ఖాళీ స్థలం మరియు పైన చెప్పబడిన ఇల్లు 20 సంవత్సరాల క్రితం నిర్మించబడినది. **విస్తీర్ణం : తూర్పు నుండి పడమర :** 38 అ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 11½ అ॥లు. మొత్తం 437 చ॥అ॥లులోని ఆర్.సి.సి. స్లాబ్ భవనం మరియు కొత్తగా నిర్మించబడిన ఆర్.సి.సి. స్లాబ్ 1వ అంతస్తు ఇల్లు నిర్మించబడినది. పైన చెప్పబడిన ఇంటి నెం.4-442, అసెస్‌మెంట్ నెం.1241 లోని గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు ఇంటికి అమర్చిన తలుపులు, డోర్ ఫ్రేమ్స్ మరియు ఇంటికి అమర్చిన కిటికీలు మరియు అన్ని ఉడెన్ ఆర్టికల్స్, లేప్రటీన్ మరియు బాత్‌రూమ్, మెట్లు మరియు సర్వీస్ కనెక్షన్ నెం.2990 & 2996 (రెండు మీటర్లు) లోని ఎలక్ట్రిసిటీ మీటర్‌తో కలదు

టైటిల్ హోల్డర్ : శ్రీ కుందర్తి సాంబశివ రావు, తండ్రి : కుందర్తి గోవిందయ్య.

తేది: 10.07.2025, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వ్యవసాయ ఉత్పాదకత పెంపొందించాలి

మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ నారాయణ, పక్కన అధికారులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యవసాయ ఉత్పాదకతతోపాటు, దాని అనుబంధ రంగాల్లో జీవనోపాధి పెంపొందించేందుకు కృషి చేయాలని డీఆర్డీఏ పీడీ నారాయణ సూచించారు. స్థానిక భాగ్యనగర్‌లోని టీటీడీసీ భవన్‌లో శుక్రవారం జిల్లాలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో) సీఈవోలు, రైతు మిత్రలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన పంటల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. మునగ, వెదురు సాగుతో పాటు, షెడ్‌నెట్, తేనె టీగల పెంపకం, సోలార్ ఉపయోగాలను గురించి వివరించారు. కొర్ర మీను పెంపకంపై రైతులు ఆసక్తి చూపాలని సూచించారు. ఆయా రంగాల్లో చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది 6,500 ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వర్షాకాలం సీజన్ దృష్టిలో ఉంచుకుని ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఉద్యాన అధికారి సంధ్యారాణి, ఏపీఎం దానం, ఆదికారులు రూపశ్రీరాణి, లక్ష్మీరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

ప్రేమికుని తమ్ముడి కిడ్నాప్

◗ ఒంగోలులో రౌడీషీటర్ హల్‌చల్

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కుమార్తెను ప్రేమించిన యువకుడిపై కోపంతో అతని తమ్ముడిని ఓ తండ్రి కిడ్నాప్ చేయించాడు. ఇందులో పాల్గొన్న రౌడీషీటర్ గురువారం అర్ధరాత్రి ఒంగోలులో హల్‌చల్ చేశాడు. పోలీసులు రంగ ప్రవేశం చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మద్దిపాడు మండలం బసవన్నపాలేనికి చెందిన ఓ యువకుడు ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ ఒంగోలు నగరానికి చెందిన యువతిని ప్రేమించాడు. ఆమె తిరస్కరించిన అతని నంబర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టింది. దీంతో ఆ యువకుడు ఆమె తండ్రికి ఫోన్‌చేసి బెదిరించాడు. ఆయన ఆగ్రహించి పేర్నమిట్టకు చెందిన రౌడీషీటర్‌ను ఆశ్రయించాడు. దీంతో ఆ రౌడీషీటర్ ప్రేమికుడి గ్రామానికి ఇద్దరిమంది అనుచరులతో వెళ్లగా ఆ యువకుడు దొరక్కపోవడంతో అతని తమ్ముడ్ని కిడ్నాప్ చేసి ఒంగోలు తీసుకొచ్చారు. తర్వాత వారు స్థానిక బండ్లమిట్ట నగర్‌లోని బంధువుల ఇంటిలో ప్రేమికుడు ఉంటాడన్న ఉద్దేశ్యంతో అక్కడికి వెళ్లారు. అయితే ప్రేమికుడు కనిపించకపోవడంతో తమ్ముని చితకబాది, ఆ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల్ని బెదిరించి వెళ్లిపోయారు. అనంతరం బాధితుడు రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. సీఐ మేడా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆ రౌడీషీటర్ వెంట ఉన్న ప్రేమికుడి తమ్ముడిని విడిపించారు. అయితే రౌడీషీటర్ ఇతరులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఇంటి తాళం పగులగొట్టి బంగారం చోరీ

వివరాలు సేకరిస్తున్న సీఐ హజరత్తయ్య, ఎస్.ఐ. నాగమల్లేశ్వరరావు

టంగుటూరు, న్యూస్‌టుడే: ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు బంగారం చోరీ చేశారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. టంగుటూరు పంచాయతీ పరిధిలోని సెంటర్‌కు చెందిన దేవదాసు ఈ నెల 9న నిమ్మకూరులో చదువుతున్న కుమార్తె వద్దకు కుటుంబ సభ్యులతో వెళ్లారు. తిరిగి 10న రాత్రి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. బీరువాలోని నాలుగు సవర్ల బంగారాన్ని దుండగులు అపహరించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్‌జీబీఎస్ నగర్‌లోనూ..: కంభం: పట్టణ పరిధిలోని ఎల్‌జీబీఎస్ నగర్‌లో కోళ్ల రంగనాయకుల ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడినట్టు స్థానికులు చెబుతున్నారు. ఇంటి యజమాని రెండు నెలలుగా హైదరాబాద్‌లో ఉంటున్నారు. దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. రూ. లక్ష విలువైన సొత్తు చోరీకి గురైందని యజమాని చెప్పారు.

విద్యుత్తుశాఖ అధికారుల విస్తృత తనిఖీలు

కంభం: విద్యుత్తు శాఖ అధికారులు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా తనిఖీలు చేశారు. పర్యవేక్షక ఇంజినీరు కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు బృందాలుగా ఏర్పడి 2626 సర్వీసులు పరిశీలించారు. నిబంధనలు పాటించని వారిపై మొత్తం రూ. 3.65 లక్షల అపరాధ రుసుం విధించినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు నాగేశ్వరరావు, వెంకట నరసయ్య పాల్గొన్నారు.

రైలు ఢీకొని గొర్రెల కాపరి దుర్మరణం

◗ పది మూగజీవాలూ మృతి

రాచర్ల, న్యూస్‌టుడే: రైలు ఢీకొని గొర్రెల కాపరితో పాటు పది గొర్రెలు మృతి చెందాయి. ఈ సంఘటన మండలంలోని సత్యవోలు - గిద్దలూరు స్టేషన్ల మధ్య శుక్రవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు..రంగారెడ్డిపల్లికి చెందిన రాజకృష్ణ గొర్రెలు మేపుకునేందుకు వెళ్లారు. గొర్రెలు పట్టాలు దాటుతున్న సమయంలో గుంటూరు - కాచిగూడ రైలు వస్తోంది. అదే సమయంలో గుర్తైన రాజకృష్ణ వాటిని తోలేందుకు ట్రాక్‌పైకి వెళ్లారు. అదే సమయంలో రైలు ఢీకొనడంతో పది గొర్రెలు మృతిచెందగా, కాపరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రైలు ఆపి క్షతగాత్రుడిని అదే రైలులో గిద్దలూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో మాజీ సర్పంచి.. : రాచర్ల: విద్యుదాఘాతంతో మాజీ సర్పంచి మృతి చెందిన సంఘటన మండలంలోని ఒద్దులవాగుపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచి అన్నపురెడ్డి రాంభూపాల్‌రెడ్డి (59) తన పొలంలో మొక్కజొన్న పంట సాగు చేశారు. దానికి నీళ్లు పెట్టేందుకు ఉదయాన్నే పొలానికి వెళ్లారు. మోటారు వేసేందుకు వెళ్లగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య లక్ష్మీదేవి, ముగ్గురు పిల్లలున్నారు. మృతదేహాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

రాంభూపాల్‌రెడ్డి (పాత చిత్రం)

గ్రానైట్ రాయి పడి..: పొదిలి గ్రామీణం: గ్రానైట్ బండరాయి పడి ఓ కార్మికుడు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పొదిలి మండలం యేలూరు సమీపంలోని పాలిషింగ్ యూనిట్‌లో గ్రానైట్ బండ కట్ చేస్తుండగా, ప్రమాదవశాత్తూ రాయి కింద పడి ఉత్తరప్రదేశ్‌కు చెందిన సుధమ కుస్వాహ(30) మృతి చెందారు. విషయం తెలుసుకున్న పొదిలి ఎస్సై వి.వేమన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ..: సి.ఎస్.పురం: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందారు. ఎస్సై ఎం.వెంకటేశ్వరనాయక్ కథనం మేరకు..నెల్లూరు జిల్లా సీతారామపురానికి చెందిన సురేష్, వినోద్ గురువారం ద్విచక్ర వాహనంపై అయ్యలూరివారిపల్లి సమీపంలోని వెళుతున్నారు. వారి వాహనానికి గేదెలు అడ్డురావడంతో అదుపుతప్పి పడిపోవడంతో సురేష్(32)కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన్ను తిరుపతి వైద్యశాలలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు.

గిద్దలూరు ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌కు రిమాండ్

గిద్దలూరు పట్టణం: లంచం తీసుకుంటూ గురువారం పట్టుబడిన గిద్దలూరు ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ ఎ.కృష్ణమోహన్‌ను అనిశా అధికారులు శుక్రవారం నెల్లూరులోని ఏసీబీ కోర్టులో అనిశా అధికారులు హాజరుపరిచారు. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధిస్తూ నెల్లూరు సబ్ జైలుకు తరలించాలని పోలీసులను ఆదేశించారు.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ఒంగోలు నెక్ ధర.. గుడ్ల ధర 100 ఫ్లాక్ (ఆర్) రూ. 505 (హోల్‌సేల్ & రిటైల్) ★ నెక్ సూచించిన ధరకు ఈరోజు కోడి గుడ్డు ధర రూ.6/-

ప్రకాశం జిల్లాలో బాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

నెక్‌పాక్: బ్రాయిలర్ ఫారం ధర - 105, రిటైల్ లైవ్ - 117, చికెన్ విత్ స్కిన్ - 184, చికెన్ స్కిన్‌లెస్ - 210

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

పెద్దారవీడు: మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. ఓబులక్కపల్లెకు చెందిన దుగ్గెంపుడి రమణారెడ్డి(54) గురువారం నుంచి కనిపించడం లేదని, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లేకపోవడంతో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిండు గర్భిణిని కాపాడిన జీఆర్‌పీ పోలీసులు

ఒంగోలు నేరవిభాగం: భర్తతో గొడవపడి చనిపోయేందుకు వెళ్లిన తొమ్మిది నెలల గర్భిణిని ఒంగోలు జీఆర్‌పీ పోలీసులు గురువారం అర్ధరాత్రి కాపాడారు. నగర శివారు ప్రాంతానికి చెందిన వివాహిత గురువారం అర్ధరాత్రి రైల్వేట్రాక్‌పై ఆత్మహత్య చేసుకునేందుకు వెళుతుండగా..అనుమానమొచ్చిన జీఆర్‌పీ పోలీసులు ఆమెను ప్రశ్నించగా, ఆమె తన మనోవేదనను తెలిపారు. దీంతో కుటుంబీకులను పిలిపించి మాట్లాడారు.

వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి పట్టివేత

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్, ఈగిల్ పోలీసులు శుక్రవారం రైళ్లలో శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో నాలుగు కేజీల గంజాయి పట్టుబడింది. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు పోలీసు బృందాలు గంజాయి అక్రమ రవాణాపై దృష్టిపెట్టి ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసు బృందాలు వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు నుంచి నెల్లూరు వరకు ప్రయాణిస్తూ ప్రతి బోగీలో నిశితంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తి పోలీసులను చూసి జారుకున్నాడు. తనిఖీల్లో మహిళా పీఎస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు రెండో పట్టణ సీఐ మేడా శ్రీనివాసరావు, జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ మౌలా షరీఫ్, ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కొండయ్య, జీఆర్‌పీ ఎస్సై మధుసూదన్‌రావు ఈగల్ టీమ్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైలులో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు 2వ లైన్, భాగ్య నగర్, ఒంగోలు-523001, ☎ 08592-280410, 8332997013

అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన 29.07.2025 న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 29.07.2025, ఉ॥ 11.30 గం.ల నుండి మ॥ 12.30 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ధరావత్తును RTGS/NEFT ద్వారా చలాన్‌లోని ఖాతా వివరములకు తేది: 28.07.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

కెనరా బ్యాంక్, కలుజువ్వలపాడు బ్రాంచ్ (13689), ఫోన్: 9440905274, 8332997013

1 ఋణగ్రహీత: శ్రీ బండారు వెంకట నారాయణ, తండ్రి: శ్రీ సుబ్బయ్య, శ్రీమతి బండారు రమాదేవి, భర్త: శ్రీ బండారు వెంకట నారాయణ, హామీదారు: శ్రీ తమ్మిశెట్టి పెద్దన్న, తండ్రి: శ్రీ పెద్దన్న

తేది. 02.07.2025 నాటికి బకాయి మొత్తం: రూ.23,60,341/- + తేది 03.07.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, పొదిలి సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, మార్కాపురం మండలం, రాయవరం గ్రామం, రాయవరం పంచాయితీ, రైల్వే స్టేషన్ రోడ్డు, దుర్గమ్మ కాలనీ, రామాలయం దగ్గర, సర్వే నెం.77/4 నందు 451.00 చ॥గ॥ స్థలం మరియు అందులోని అసంపూర్తిగా నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: రైల్వే స్టేషన్ రోడ్డు, దక్షిణం: తమ్మిశెట్టి పెద్దన్న యొక్క స్థలం & గోగులదిన్నె రస్తా, పడమర: రస్తా, ఉత్తరం: కుంచల వెంకటయ్య & తమ్మిశెట్టి వెంకట రత్నం యొక్క స్థలం.

రిజర్వు ధర: రూ. 68,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,80,000/-

కెనరా బ్యాంక్, కురిచేడు బ్రాంచ్ (13665), ప్రకాశం జిల్లా. ఫోన్: 8919390313, 9440905279

2 ఋణగ్రహీత(లు): శ్రీ కసిబిసి గురునాథం @ పెద్ద గురునాథం, తండ్రి: పుల్లయ్య మరియు హామీదారు: శ్రీ అన్నెం అంజి రెడ్డి.

తేది. 22.06.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 1,68,039/- + తేది 23.06.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : శ్రీ కసిబిసి గురునాథం @ పెద్ద గురునాథం గారికి స్వంతమైన ఆస్తి: ప్రకాశం జిల్లా, మార్కాపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, దర్శి సబ్-జిల్లా, కురిచేడు మండలం, వెస్ట్ గంగవరం గ్రామ పంచాయితీ, సర్వే నెం.33, డి.నెం. 4-10 కలిగిన 309 చ॥గ॥ల విస్తీర్ణంగల భూమి మరియు అందులోనున్న బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: పాతర్ల గడ్డ, పశ్చిమం: దారి, ఉత్తరం: కాను కాశి రెడ్డి యొక్క ఇంటి స్థలం.

రిజర్వు ధర: రూ. 8,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 80,000/-

3 ఋణగ్రహీత: శ్రీమతి లింగా మల్లెమ్మ, భర్త: శ్రీ లింగా పాపయ్య మరియు హామీదారు: శ్రీ పాపారావు గణపర్తి, తండ్రి: శ్రీ గాలయ్య.

తేది. 22.06.2025 నాటికి బకాయి మొత్తం: రూ.1,98,375/- + తేది 23.06.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : శ్రీమతి లింగా మల్లెమ్మ, భర్త: శ్రీ లింగా పాపయ్య పేరునగల ఆస్తి: ప్రకాశం జిల్లా, మార్కాపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, దర్శి సబ్ జిల్లా, కురిచేడు మండలం, గ్రామపంచాయితీ వెస్ట్ వీరాయపాలెం(వెంగాయపాలెం), సర్వే నెం.169/1 నందు 96.8 చ॥గ॥ స్థలం మరియు అందులోని బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: లోనికి వెలుపలకు వెళ్లేరోడ్డు, దక్షిణం: పూట్ల పేరయ్య ఇల్లు, పడమర: లింగా రమణయ్య ఇంటి స్థలం, ఉత్తరం: లోనికి వెలుపలకు వెళ్లేరోడ్డు.

రిజర్వు ధర: రూ. 5,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 50,000/-

కెనరా బ్యాంక్, ఒంగోలు మెయిన్-II బ్రాంచ్ (13640), ఫోన్: 9491304364, 8332997013

4 ఋణగ్రహీత: శ్రీ చల్లా హరినారాయణ, తండ్రి: చిన వెంకయ్య మరియు హామీదారు: శ్రీ మోరబోయిన వెంకయ్య, తండ్రి: సుబ్బయ్య.

తేది. 30.06.2025 నాటికి బకాయి మొత్తం: రూ.6,67,390/- + తేది 01.07.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

ఆంధ్రప్రదేశ్ -523001, ప్రకాశం జిల్లా, ఒంగోలు, తూర్పు పాలెం, భరత్ నగర్, వీధి నెం. C13, ప్రహరీ గోడ ఇంటి నెం. 116, రెండవ లైను, గోపాల్ నగర్ ఎక్స్‌టెన్షన్ ఏరియా (APOG-GNE-C13-116), ఆర్.ఎస్. నెం. 74, ప్లాట్ నెం. 9, అసెస్‌మెంట్ నెం. 1035037917, డి. నెం. 1-77(1/1), రెసిడెన్షియల్ జి+3 బిల్డింగ్, హద్దులు: ఉత్తరం: యలగల గంగయ్య ఆస్తి– 22'6", దక్షిణం: రెడ్డిబోయిన ప్రసాదరావు-22'6", తూర్పు: పెరుగు రమణమ్మ ఆస్తి –30 అ॥, పడమర: ఇస్తళ్ల వెంకటేశ్వర్లు ఆస్తి – 30 అ॥.

రిజర్వు ధర: రూ. 42,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,20,00/-

కెనరా బ్యాంక్, దేవరాజుగట్టు బ్రాంచ్ (13708), ప్రకాశం జిల్లా. ఫోన్: 9030465473, 8332997013

5 ఋణగ్రహీత(లు): శ్రీ కుంచల వెంకటయ్య, తండ్రి: శ్రీ హనుమయ్య మరియు హామీదారు(లు): శ్రీ విడుదల ప్రసంగి, తండ్రి: జేమ్స్, శ్రీ దొక్కా అంజయ్య, తండ్రి: శ్రీ లక్ష్మయ్య.

తేది. 30.06.2025 నాటికి బకాయి మొత్తం: రూ.3,78,909/- + తేది 01.07.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

శ్రీ కుంచల వెంకటయ్యకు స్వంతమైన ఆస్తి : ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం, మార్కాపురం గ్రామం, ఎస్.నెం. 1202 & 1205/2, ప్లాట్ నెం. 37 లోని 608.35 చ॥గ॥ లేదా 508.66 చ॥మీ॥ ఇండస్ట్రియల్ భూమి మరియు షెడ్. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 38, దక్షిణం: 60".00" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 36, ఉత్తరం: ప్లాట్ నెం. 41.

రిజర్వు ధర: రూ. 20,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,00,000/-

కెనరా బ్యాంక్, సంతనూతలపాడు బ్రాంచ్ (13662), ప్రకాశం జిల్లా. ఫోన్: 8919390313, 9440905301

6 ఋణగ్రహీత(లు): మెస్సర్స్ వి.ఎస్.ఎస్.కె. ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ శ్రీమతి పి. ధనలక్ష్మి, భర్త: రామకృష్ణారెడ్డి మరియు హామీదారు(లు): శ్రీ పి రామకృష్ణారెడ్డి మరియు శ్రీ కాజా వెంకటరెడ్డి.

తేది. 30.06.2025 నాటికి బకాయి మొత్తం: రూ.43,09,038/- + తేది 01.07.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : శ్రీమతి పి. ధనలక్ష్మి, భర్త: రామ కృష్ణారెడ్డి స్వంతమైన ఆస్తి: ఐటమ్ నెం-1: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రేషన్, పిడతలగుడిపాడు గ్రామం, సర్వే నెం. 264/8 నందు ఎ. 0.98 సెంట్లలోనున్న ఎ. 0.05 సెంట్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి, దక్షిణం: కాజా అయ్యప్ప రెడ్డి భూమి, పడమర: మల్లవరపు వెంకట సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం: బోదపాలెం డొంక. ఐటమ్ నెం-2: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రేషన్, పిడతలగుడిపాడు గ్రామం, సర్వే నెం. 264/4ఎ నందు ఎ. 0.02 సెంట్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి, దక్షిణం: లంకపోతు బసవమ్మ భూమి, పడమర: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి, ఉత్తరం: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి.

రెండు ప్లాట్లు కలిపి మొత్తం ఒకే ప్లాటుగా మరియు అందులో నిర్మించిన ఏసిసి షీట్ రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు హద్దులు: తూర్పు: తాటిపర్తి అనసూర్యమ్మ యొక్క భూమి, దక్షిణం: కాజ అయ్యప్ప రెడ్డి & లంకపోతు బసవమ్మ యొక్క ఆస్తి, పడమర: మల్లవరపు వెంకట సుబ్బారెడ్డి & తాటిపర్తి అనసూర్యమ్మ యొక్క ఆస్తి, ఉత్తరం: బోదపాలెం డొంక/రోడ్డు & తాటిపర్తి అనసూర్యమ్మ యొక్క భూమి.

రిజర్వు ధర: రూ. 14,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,45,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08592-280410, 83329 97013.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet),

వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 10.07.2025, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

REAL ESTATE

FARM LANDS (ఎర్రచందనం, మహాగని మొక్కలు) గది కేవలం: 20,000/- మాత్రమే. ఒంగోలు బస్టాండు నుండి కేవలం 10 కిలోమీటర్లు మరియు NH-16కి 3కిలో మీటర్లు దూరం మాత్రమే. 21 గదులు, 31 గదులు Farm Land ప్లాట్లు కలవు. 89770 20021, 96590 20999.

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, అనంతవరం కమర్షియల్ గజం 10,000/-. అమరావతిలో గజం 7000/- మంగళగిరిలో గజం 15000/- Ph: 96035 30555.

LAND FOR SALE

ప్రకాశం జిల్లా, ముండ్లమూరు (మం), వేముల గ్రామం, మాగాణి వ్యవసాయభూమి (NSP) 61/2, 60/1-3.35ఎ ₹.20ల/ఎ ఖాతా 2184 మరియు 145/3, EX 1.82, ₹ 15.5ల/ఎ అమ్మకం కలదు. 80081 23851.

AGRICULTURE LANDS

ఒంగోలుకు దగ్గరలోని వల్లూరు గ్రామంలోగల 3 ఎకరముల అగ్రికల్చరల్ భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 8309252410.

JOBS

చీరాలలో 157 సం॥ విశ్వాసం కలిగిన కంపెనీతో కొత్త బ్రాంచ్‌లో పనిచేయుటకు మేనేజర్లు, ఫైనాన్షియల్ అడ్వైజర్స్, VRS, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ Loan/ MF/ Tax Cons ఎక్కువ డబ్బు సంపాదించాలనుకునే వారు. Age: 30-65 సం॥. ✆ 93916 41248, 89851 17531.

ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబాయి (CMPL Area) లో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ ఎక్స్టెన్షన్ ట్రైనీ కావలెను (experience / fresher). అర్హతః ఏదైనా డిగ్రీ మరియు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. Interview: గుంటూరు ఆఫీస్. Ph: 92487 24777, 99631 11817.

ఒంగోలు ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. వయస్సు (18-35) సం॥లోపు. జీతం : 12,000. సెల్ : 90305 90855.

WANTED JOB

Wanted Job: P. Rajesh, Age: 45, Qualification: B.Tech Civil Engineering, Cell No: 94931 85152, 90140 06648.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

ఓటర్ల జాబితా సవరణలో బీఎల్వోలదే కీలక పాత్ర

పెద్దదోర్నాల, మార్కాపురం గ్రామీణం, రాచర్ల, న్యూస్‌టుడే: స్థానిక వెలుగు కార్యాలయంలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం బీఎల్వోలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎంపీ సత్యనారాయణ ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ కృష్ణారెడ్డి బీఎల్వోలు, సూపర్‌వైజర్‌లకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. మార్కాపురం ఎమ్మార్వో కార్యాలయంలో బీఎల్‌వోలకు 3 రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా తహసీల్దారు చిరంజీవి మాట్లాడుతూ బీఎల్వోలు తమ తమ పరిధిలోని ఇంటింటికీ తిరిగి వివరాలను ఖచ్చితత్వంతో సరిచేయాలని చెప్పారు. శిక్షణానంతరం పాల్గొన్నవారికి ప్రశంసాపత్రాలు అందించారు. ● రాచర్ల రెవెన్యూ కార్యాలయంలో పోలింగ్ బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎల్. వెంకటేశ్వర్లు బీఎల్‌వోలకు యాప్‌పై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించారు. ధ్రువపత్రాలు అందజేశారు.

ధ్రువపత్రాలు అందుకున్న బీఎల్‌వోలతో నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు

మల్లికార్జుని సన్నిధిలో మంత్రి, ఎమ్మెల్యేలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి శుక్రవారం ఉదయం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. దేవస్థాన ఈవో, వేద పండితులు వారికి ఘనస్వాగతం పలికారు. మంత్రి, ఎమ్మెల్యేలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు

పారిశుద్ధ్య పనుల పరిశీలన

మల్లవరంలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో చిరంజీవి

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి మండలం మల్లవరం గ్రామాన్ని శుక్రవారం జడ్పీ సీఈవో చిరంజీవి సందర్శించారు. వీధుల్లో తిరిగి మురుగుకాలువలు, పారిశుద్ధ్యం ఎలా ఉందో పరిశీలించారు. చెత్త సేకరణను గమనించారు. ప్రతిరోజు ఇళ్ల వద్దకు రిక్షా వచ్చి చెత్త సేకరిస్తున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు తడిచెత్త, పొడి చెత్త విడిగా సేకరించి సంపద తయారీ కేంద్రానికి చేర్చాలన్నారు. అది అమలు అవుతుందో లేదో క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు పర్యటించినట్లు చెప్పారు. ప్రజలు చెత్తను కాలువల్లో, రోడ్లపై వేయకుండా చెత్తబుట్టల్లో వేసుకుని రిక్షాలు వచ్చినప్పుడు అందులో వేయాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య మెరుగు కోసం ఎంపీడీవో శోభన్‌బాబు, కార్యదర్శి పద్మకు సూచనలు ఇచ్చారు.

ఈ-పుస్తకాల జారీలో జాప్యం

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడు మండలంలోని మీర్జాపేట గ్రామసచివాలయం వద్ద తహసీల్దార్ కె.కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు జారీ చేయాల్సిన పట్టాదారి ఈ-పాసుపుస్తకాల పంపిణీలో గ్రామం వెనుకబడి ఉందన్నారు. ఎవరికైనా ఈ-పాసు పుస్తకం మంజూరు చేయాలంటే తప్పకుండా మీవద్ద ఉండే హక్కుదారి పత్రాలను అధికారులకు ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో వీఆర్వోలు సమస్యను పరిష్కరించకుంటే ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహిస్తామని అందులో మీ అర్జీలు ఇవ్వాలని రైతులను కోరారు.

ఆర్టీసీ కార్మికులకు అండగా ఈయూ

మార్కాపురం, పొదిలి, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ఎంప్లాయీస్ యూనియన్ అండగా ఉంటుందని జోనల్ సహాయ కార్యదర్శి సోమయాజులశాస్త్రి పేర్కొన్నారు. మార్కాపురం ఆర్టీసీ డిపో ఎదుట శుక్రవారం యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ చేసి అందరికి పంచిపెట్టారు. ● పొదిలిలో యూనియన్ నాయకులు దివాకర్ అధ్యక్షతన సీనియర్ నాయకులు కాలేబు జెండాను ఆవిష్కరించారు.. కేక్ కత్తిరించి యూనియన్ ఆధ్వర్యంలో సాధించిన విజయాలను నాయకులు గుర్తుచేశారు. కార్మికులకు, ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు, వారి హక్కులను రక్షిస్తూ అలు పెరగని పోరాటాలు చేస్తుందన్నారు.

మార్కాపురం ఆర్టీసీ డిపో వద్ద నినాదాలు చేస్తున్న యూనియన్ నాయకులు

ఆటపాటలతో అభ్యసనం

☛ అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రత్యేక పుస్తకాలు

అందజేసిన పుస్తకాలతో అంగన్‌వాడీ సిబ్బంది

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: బాల్యానికి భరోసా ఇవ్వడంతో పాటు చిన్నారుల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యకర రీతిలో ఎదిగేలా కూటమి ప్రభుత్వం మార్పులకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా 'నవ చేతన, ఆధార్ శిల' అనే పుస్తకాలను(హ్యాండ్ బుక్స్) రూపొందించి అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందికి అందజేసింది. వీటిలోని అంశాలను వారు అమలు చేయడంతో పాటు తల్లిదండ్రులకు వివరించాల్సి ఉంటుంది.

నవ చేతనతో...

'నవ చేతన' పుస్తకంలో పసిబిడ్డల పెంపకంలో తల్లి, కుటుంబ సభ్యులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వారితో ఎలా ప్రవర్తించాలి. చిట్టి బుజ్జిలకు అర్థమయ్యేలా ఎలా కబుర్లు, కథలు చెప్పాలి అనేది చిత్రాలతో సహా ఇచ్చారు. దీన్నిబట్టి 36 నెలలు అంటూ మూడేళ్ల వచ్చే వరకు ఏం చేస్తే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యకరంగా పెరుగుతారో వివరించారు. పిల్లలకు ఏ నెలలో ఎలాంటి అంశాలు నేర్పించాలో కూడా ఈ పుస్తకంలో వివరించారు. ఇందులోని అంశాలపై అంగన్‌వాడీ టీచర్ తమ వద్దకు వచ్చే బాలింతలకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. మార్కాపురం పట్టణంలో మొత్తం 80 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి.

ఆధార్ శిలతో...

'ఆధార్ శిల' పుస్తకంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే మూడు నుంచి ఆరేళ్ల పిల్లలకు వినోదాత్మకంగా పాఠాలు ఎలా బోధించాలో వివరించారు. అభ్యసన మొత్తం ఆటలు ఆడించే ప్రక్రియ గానే ఉంటుంది.

శిక్షణ ఇచ్చాం

పుస్తకాలను సిబ్బంది అందించాం. వీటిలోని అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు శిక్షణ ఇచ్చాం. అమలు తీరును పర్యవేక్షిస్తాం. - పద్మావతి, సీడీపీవో, మార్కాపురం

విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని విత్తనాలు, ఎరువుల, పురుగుమందుల దుకాణాలను శుక్రవారం వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తనిఖీచేశారు. ఖరీఫ్‌సీజన్‌లో రైతులు సాగుచేసే పంట విత్తనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఎరువులు, విత్తనాల అధిక ధరలకు అమ్మినా, బిల్లులు ఇవ్వకపోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి దుకాణంలో ధరల పట్టిక, నిల్వల పట్టిక కనిపించేలా ఏర్పాటుచేయాలని సూచించారు.

పొదిలిలో విత్తనాల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏవో శ్రీనివాసులు

మధ్యవర్తిత్వానికి ప్రాధాన్యం

మార్కాపురం: కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వానికి ఎంతో ప్రాధాన్యం ఉందని మార్కాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.బాలాజీ పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సు ఆయన మాట్లాడుతూ నలుగురు న్యాయవాదులుగా శిక్షణ పూర్తిచేసుకుని మధ్యవర్తులుగా నియమితులయ్యారని తెలిపారు. ఇరుపక్షాల సమస్యలు చేసుకుంటూ వారికి సత్వర న్యాయం అందేలా ఈ మధ్యవర్తులు వ్యవహరిస్తారన్నారు.

మాట్లాడుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బాలాజీ

పారదర్శకంగా ఈ-పంట నమోదు

బేస్తవారపేట, పెద్దదోర్నాల, మార్కాపురం గ్రామీణం, గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఖరీఫ్-2025కి సంబంధించి ఈ-పంటనమోదు ప్రక్రియను రైతుసేవా కేంద్ర సిబ్బంది, వీఆర్వోలు సంయుక్తంగా కలిసి నిర్వహించాలని ఏవో అబ్దుల్ రఫీక్, తహసీల్దార్ జితేంద్రకుమార్‌లు పేర్కొన్నారు. పంట నమోదు ప్రక్రియపై మండల రైతుసేవా కేంద్ర సిబ్బందికి, వీఆర్వోలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సీసీఆర్సీ కార్డులు కలిగిన రైతులకు సైతం ఈ పంటనమోదు చేయాలని సూచించారు. ● పెద్దదోర్నాల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు, రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఈ-పంట సర్వేపై శుక్రవారం అవగాహన కల్పించారు. తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్‌లు మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నాటికి ఖరీఫ్ ఈ-పంట నమోదు చేయాలని సూచించారు. ● మార్కాపురం విశ్రాంత ఉద్యోగుల భవనంలో శుక్రవారం రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బందికి ఇచ్చిన శిక్షణా కార్యక్రమంలో తహసీల్దారు చిరంజీవి పాల్గొని మాట్లాడారు. ఇరుశాఖల సిబ్బంది సమన్వయంతో నూతన విధానంలో ఈ-పంట నమోదు చేయాలని ఆదేశించారు. డిజిటల్ క్రాప్ సర్వేపై అవగాహన కల్పించారు. ● గిద్దలూరు తహసీల్దారు కార్యాలయం ఆవరణలో గ్రామ వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలకు ఈ-పంట నమోదుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో తహసీల్దారు ఎం.ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో జియో ఫెన్సింగ్ విధానంలో ఫీల్డ్ సర్వే చేసి ప్లాట్ ఐడీలు, పొలం గట్ల వెంట వేసిన పంటలను కూడా సర్వే చేయాలని కోరారు.

డిజిటల్ క్రాప్ సర్వేపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మార్వో చిరంజీవి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

పొదిలి, గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు జ్వరాల బారిన పడకుండా ఉండాలంటే దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులు చెప్పారు. డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా శుక్రవారం పొదిలి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ చేశారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మీ పరిసరాల్లో నీటి నిల్వలను గుర్తించాలని, వాటిని శుభ్రం చేసుకోవాలని, నీటి ట్యాంకుల మూతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ● గిద్దలూరు మండలం సంజీవరాయునిపేటలో శుక్రవారం డెంగ్యూ వ్యాధిపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రతి శుక్రవారం ఇంటిలో డ్రై డే పాటించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.రమేష్, ఆరోగ్య పర్యవేక్షకులు రమేష్, నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణం : పాఠశాల ఆవరణ నుంచి ర్యాలీగా వెళుతున్న విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది

నిర్మించారు... గాలికొదిలేశారు

పెద్దదోర్నాల: ప్రభుత్వం లక్షలది రూపాయలు వెచ్చించి పెద్దదోర్నాలలో రూ.1.20 కోట్లతో అన్ని హంగులతో కార్యాలయ భవనాలు నిర్మించారు. ఏళ్లు గడుస్తున్నా ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో కార్యాలయ ఆవరణలో చిల్లచెట్లు పెరిగి అసాంఘిక కార్యక్రమాలకు నెలవైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భవనాలు వినియోగంలోకి వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పెరిగిన చిల్లచెట్లు

సమస్యల పరిష్కారానికి కృషి

పొదిలి,న్యూస్‌టుడే: పొదిలి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని డీఎం శంకరరావు చెప్పారు. శుక్రవారం డయల్ యువర్‌డీఎం కార్యక్రమంలో ఫోన్లకు సమాధానం ఇచ్చారు. పొదిలి ప్రాంతాల నుంచి పలువురు సమస్యలపై డీఎంకు తెలియజేశారు.

నేడు ఆర్టీసీ డయల్ యువర్ డీఎం

మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రయాణికుల సమస్యలను తెలుసుకునేందుకు ఈ నెల 12వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్టీసీ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం.ఏ.ఎస్.నరసింహులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చరవాణి నంబరు 9959225699 ను సంప్రదించాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం: 8008574135
యర్రగొండపాలెం: 8008552658

మార్కాపురం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని పదో వార్డులో రెండు ఏళ్ల కిందట తాగునీటి పైపులైన్ కోసం కాలువలు తీసి వదిలేశారు. ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. - అల్లూరయ్య గౌడ్, మార్కాపురం పట్టణం

✓: నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. - భూపాల్‌రెడ్డి, ఏఈ, మార్కాపురం మున్సిపల్

?: పట్టణంలోని వడ్డెబజారులో ప్రతి రోజు రెండు నుంచి మూడు గంటల పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోతోంది. స్థానిక లైన్‌మెన్లకు సమాచారం ఇచ్చినా ఎవరి నుండి స్పందన లేదు. - శ్రీరాములు, వడ్డెబజారు, మార్కాపురం

✓: వడ్డెబజారులో ఉన్న విద్యుత్తు పరివర్తకంలో ఉన్న సమస్య కారణంగా అలా జరిగి ఉండవచ్చు. సరి చేస్తాం. - సీయానాయక్, ఏడీఈ, విద్యుత్తుశాఖ, మార్కాపురం

పొదిలి, న్యూస్‌టుడే:

?: పొదిలి పీఎస్‌ఆర్‌కాలనీలో పోలేరమ్మ దేవాలయం నుంచి కాలనీలోకి వెళ్లేదారిలో రోడ్డుపై చెత్తను వేస్తున్నారు. ఎప్పటికప్పుడు తొలగించాలి. - స్థానిక ప్రజలు

✓: రేపే సిబ్బందిని పంపి చెత్తను తొలగిస్తాం. చెత్త రిక్షాలు వచ్చినప్పుడు అందులో వేసుకోవాలని అవగాహన కల్పిస్తాం. - ఎ.మారుతీరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మౌలిక సదుపాయాలు కల్పించండి

పొదిలి : పొదిలి ఇస్లాంపేటలో శుక్రవారం కమిషనర్ కె.ఎల్.నారాయణరెడ్డి పర్యటించారు. 13 రోజుల తరువాత తాగునీరు వదిలారని మహిళలు అధికారులకు విన్నవించారు. అంతర్గత రహదారులు లేవని, మురుగునీటి కాలువలు లేకపోవడంతో వర్షాకాలంలో నడవడానికి ఇబ్బందిగా ఉందని, తమ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. దర్శి నుంచి నీరు సకాలంలో రాకపోవడం వల్ల ఆలస్యమైందని, రెండు గ్రూప్‌లుగా చేసి నీరు వదిలితే కింద ప్రాంతాల వరకు అందరికి నీరు వచ్చే అవకాశం ఉందని నీటిసరఫరా సిబ్బందికి సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.మారుతీరావు, సిబ్బంది ఉన్నారు.

కమిషనరుకు సమస్యలు విన్నవిస్తున్న మహిళలు

శిథిల సేతువులు... ప్రమాద హేతువులు!

☛ ఏళ్లుగా మరమ్మతులు కరవు.. ☛ భయాందోళనలో ప్రజలు

పూసలపాడులో కుంగిపోయి రాళ్లు తేలి అధ్వానంగా మారిన వంతెన

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేట మండలంలో దశాబ్దాల కిందట నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. చాలా చోట్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల రాళ్లు తేలి గుంతలమయంగా మారాయి. కనీసం మరమ్మతులు చేపట్టకపోవడంతో అవి ప్రమాదాలకు నెలవులుగా తయారయ్యాయి. నిత్యం రాకపోకలు జరిగే ప్రధాన రహదారులపై ఉన్న ఈ వంతెనలు ఎప్పుడు కూలిపోతాయోననే భయాందోళన ప్రజల్లో నెలకొంది.

* చెట్టిచర్ల గ్రామ సమీపంలో ఏళ్లనాటి వంతెన ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. వంతెన పై భాగం పగుళ్లు, అక్కడక్కడా గోతులు ఏర్పాడ్డాయి. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడ లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అధికారులు అక్కడ వంతెనపై కనీసం ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. వంగపాడు సమీపంలోని గుండ్లకమ్మ వాగుపై ఉన్న వంతెన, జనిసెల్లి సమీపంలోని వంతెనలు శిథిలావస్థకు చేరుకుని ఏక్షణంలోనైనా కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి.

వాగు పారితే రాకపోకలు బంద్

పూసలపాడు నుంచి ఆర్.కొత్తపల్లి వెళ్లే దారిలో దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన పూర్తిగా దెబ్బతింది. సిమెంట్ పెచ్చులు లేచిపోయాయి. వంతెన పై భాగమంతా నీటి ప్రవాహానికి కోతకు గురై భారీ గుంతలు ఏర్పడ్డాయి. వర్షం కురిసినప్పుడు నీరు వంతెనపై పారుతోంది. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

* బేస్తవారపేట-చిన్నకంభం దారిలో నిర్మించిన ఉప్పువాగు వంతెన తక్కువ ఎత్తులో ఉండటంతో ఉప్పువాగు పొంగితే రాకపోకలు నిలిచిపోతున్నాయి. బేస్తవారపేట పంచాయతీ పరిధిలోని పాపాయిపల్లి సమీపంలోని గిద్దలూరు-ఒంగోలు రహదారిపై ఉన్న పీతిరి వాగుకు కొన్నేళ్ల కిందట వరదలు పోటెత్తాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

వంగపాడు, జనిసెల్లి వంతెనలు పరిశీలిస్తాం. ఆర్.కొత్తపల్లి నుంచి పూసలపాడు వంతెన నిర్మాణానికి నిధుల లేమితో మరమ్మతు పనులు పూర్తి కాలేదు. బేస్తవారపేట నుంచి చిన్నకంభం వెళ్లే దారిలో వాగుపై ఉన్న వంతెనను, గిద్దలూరు-ఒంగోలు రహదారిపై ఉన్న పీతిరి వాగుపై ఉన్న వంతెనను సైతం పరిశీలించి సమస్యను స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వారి అనుమతితో ప్రతిపాదనలు తయారు చేసి పంపుతాం. నిధులు మంజూరు కాగానే వంతెనలకు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.– రమణమూర్తి, పంచాయతీరాజ్ ఏఈ (పీఐయూ), కంభం.

దోర్నాల-సానికవరానికి బస్సు సర్వీసు

ఈనాడు మీ తోడు

మార్కాపురం : ప్రజల కోరిక మేరకు దోర్నాల నుంచి తమ్మడపల్లె మీదుగా వయా సానికవరం గ్రామం వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును నడుపుతున్నట్లు మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజరు నరసింహులు తెలిపారు. ఈనాడు ఆధ్వర్యంలో గత నెల 22వ తేదీన ఆర్టీసీ డీఎంతో ఫోన్ ఇన్ కార్యక్రమంలో నిర్వహించామని, ఈ కార్యక్రమంలో ప్రజలు ఎక్కువ శాతం అడిగిన సమస్యను పరిష్కరించినట్లు శుక్రవారం ఆయన పేర్కొన్నారు. పెద్దారవీడు మండలంలోని తమ్మడపల్లె గ్రామం నుంచి సానికవరం గ్రామంలో ఉన్న పాఠశాలకు వెళ్లడానికి పాఠశాల విద్యార్థులతో పాటు మూడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. దీనిపై జిల్లా అధికారులతో మాట్లాడి బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ బస్సు రోజుకు ఉదయం, సాయంత్రం రెండు ట్రిప్పులు తిరుగుతోందని, బస్సులో 40 నుంచి 45 మంది ప్రయాణికులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు.

కంభంలో చోరీ

కంభం, న్యూస్‌టుడే : పట్టణ పరిధిలోని రహమత్‌నగర్ లోని తాళాలు వేసిన ఓ ఇంట్లో శుక్రవారం చోరీ జరిగింది. ఎస్సై నరసింహారావు కథనం మేరకు.. చల్లా కోటయ్య ఇంటికి తాళాలు వేసి పని మీద సలకలవీడు గ్రామానికి వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చే సరికి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి కటాంజనం గడియ, తాళాలు పగులగొట్టి బెడ్‌రూంలో ఉన్న రూ. 2,000 నగదు, సుమారు 3 తులాల బంగారం నగలను దోచుకెళ్లారు. బాధితులు ఫిర్యాద మేరకు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా సాయినాథుని రథోత్సవం

ఊరేగింపులో పాల్గొన్న మహిళా భక్తులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా పట్టణంలోని నెహ్రూబజార్‌లో వెలసిన శ్రీషిర్డీ సాయి బాబా రథోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి రథంపై ఉంచారు. అనంతరం మేళతాళాలు, భక్తిగీతాలు, కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. భక్తులు కాయకర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

శిథిలావస్థలో విద్యుత్తు స్తంభాలు

వాచస్పతి పాఠశాల వద్ద నెర్రలిచ్చిన స్తంభం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: శిథిలావస్థలో ఉన్న స్తంభాలు ఎప్పుడు కూలిపోతాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని వాచస్పతి పాఠశాల సమీపంలోని స్తంభానికి నెర్రలతో కూలిపోయే స్థితిలో ఉంది. ఇందిరానగర్‌లో సిమెంట్ పెచ్చులు ఊడి కూలిపోయేందుకు సిద్ధంగా మారింది. అయ్యప్ప నగర్, మూర్తిరెడ్డి బజారు, గోళ్లవారి వీధి, అంబేడ్కర్ నగర్, చైతన్య పాఠశాల, బస్టాండ్ కూడలి, ఎంపీడీవో కార్యాలయం ప్రాంతాల్లో స్తంభాలు విరిగి పడిపోయేలా ప్రమాదకరంగా మారాయి. చిన్నపాటి గాలికే తీగలు తెగిపడుతున్నాయి. చీటికి మాటికి విద్యుత్తు అంతరాయం ఏర్పడుతోంది. తీగలు రాసుకుని మంటలు ఏర్పడుతున్నాయి. ఎప్పుడో పాతకాలంలో వేసిన కేబుల్, కండక్టర్ వైర్లతో కారణంగా ఈ పరిస్థితి తలెత్తుతోంది. ఎక్కువ లోడు పడితే తీగలు తట్టుకోలేక పోతున్నాయి. హైఓల్టేజీ, లో ఓల్టేజీ సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. అధికారులకు, పాలకులకు ఈ సమస్యను తెలియజేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయాలపై విద్యుత్తు ఏఈ అల్లూరయ్యను సంప్రదించగా పట్టణంలోని పాడు పడిన స్తంభాల స్థానంలో కొత్తగా 9 స్తంభాలు మంజూరైనట్లు తెలిపారు. గుత్తేదారు త్వరలోనే వాటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఫేస్2 కింద కొత్త కండక్టర్ మంజూరైనట్లు పేర్కొన్నారు.. రెండు నెలలో మొత్తం తీగలు మారుస్తామని పేర్కొన్నారు.

వైపాలెం ఏఎంసీ ఛైర్మన్‌పై ఉత్కంఠ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ రిజర్వేషన్‌పై ఉత్కంఠ నెలకొంది. గతంలో ఒకసారి ఛైర్మన్ పదవిని ఎస్టీకి కేటాయించగా కీలక పరిణామాలతో దానిని మళ్లీ ఓసీకి కేటాయించారు. దీంతో తెదేపా మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు పేరును తెరమీదకు తెచ్చారు. ఇటీవల మళ్లీ వై.పాలెం ఏఎంసీ ఛైర్మన్ పదవి ఎస్టీకి కేటాయించినట్లు జీవో విడుదల చేశారు. మళ్లీ ఓసీకి కేటాయించారని శుక్రవారం సోషల్ మీడియాలో సంతకాలు లేని జీవో ఒకటి చక్కర్లు కొడుతుంది.

పొదిలి కమిటీ నియామకం : పొదిలి: ఎట్టకేలకు ముందుగా ప్రకటించిన విధంగానే బీసీ మైనార్టీకు ఛైర్మన్ పదవి దక్కింది. గౌరవ ఛైర్మన్‌గా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఛైర్మన్‌గా సయ్యద్ ఇమాంసాహెబ్, ఉపాధ్యక్షులుగా పందిటి త్రిమోతి, పలువురు సభ్యులుగా నియమితులయ్యారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

బేస్తవారపేట, కొమరోలు గ్రామీణం, మార్కాపురం, పెద్దారవీడు : మండలంలోని అక్కపల్లి 33 కేవీ విద్యుత్తు ఫీడర్‌లో మరమ్మతులు, దాని పరిధిలోని చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మండలంలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ సన్యాసిరావు శుక్రవారం తెలిపారు. ● కొమరోలు ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ● విద్యుత్తు పరివర్తకాల్లో ఉన్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కోమటికుంట, తిప్పాయపాలెం, భూపతిపల్లె, బొడిచెర్ల, గజ్జలకొండ, రాయవరం గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు మార్కాపురం మండల విద్యుత్తు ఏఈ నాగేంద్రారెడ్డి తెలిపారు.● పెద్దారవీడు మండలంలోని తోకపల్లి, బద్వీడు చెర్లోపల్లి, సానికవరం, మద్దలకట్ట గ్రామాల్లోను మరమ్మతుల కారణంగా శనివారంఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఇన్‌ఛార్జి ఏఈ నాగేంద్రారెడ్డి కోరారు.

ఎంపీటీసీ సభ్యురాలి దాతృత్వం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేటకి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు గుంటి స్వప్న తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రాథమిక పాఠశాల (మెయిన్) వంటగది మరమ్మతులకు తన వంతు సాయమందించారు. పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న ఆమె కుమారుడు చిస్‌లాన్ పేరిట ఆమె ఖాతాలో జమ అయిన రూ.13,000 తల్లికి వందనం నగదును అక్కడి పాఠశాల వంటగది మరమ్మతులకు తన కుమారుడు చేతుల మీదుగా శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులకు శుక్రవారం అందజేశారు.

సర్కారీ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన

రాచర్ల, న్యూస్‌టుడే : సర్కారీ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన జరుగుతోందని ఎంఈవో గిరిధర శర్మ పేర్కొన్నారు. మండలంలోని అనుమలవీడు, పాలకవీడు పాఠశాలలను శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలల దస్త్రాలు పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను చూశారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఎంఈవో గిరిధర శర్మ

రాత పుస్తకాల పంపిణీ : మండలంలోని జేపీ చెరువు ఆదర్శ ప్రాథమిక పాఠశాల (మెయిన్) విద్యార్థులకు శుక్రవారం దాత సహకారంతో రూ.20,000 విలువైన రాత, కాపీ రాత పుస్తకాలు, పలకలు, అట్టలు, పెన్నులు అందాయి.

సర్వేలు త్వరగా పూర్తి చేయాలి : సచివాలయ సిబ్బంది సర్వేలు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో వీరభద్రాచారి అన్నారు. పట్టణంలోని సచివాలయం-2ను శుక్రవారం తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త మృతికి సంతాపం

పెద్దదోర్నాల : యడవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్న యక్కంటి సుబ్బమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సీఐటీయూ కార్యదర్శి డీకేఎం రఫీ, జిల్లా రైతు సంఘం నాయకుడు డి.సోమయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు ముంతాజ్, వెంకటరత్నం, వెంకటలక్ష్మి సంతాపం వ్యక్తం చేశారు.

హోమియో మందుల అందజేత

రాచర్ల: మండలంలోని జేపీ చెరువు గ్రామానికి చెందిన వల్లెల గోపాల్‌రెడ్డి జ్వరం, జలుబు, ఆయాసం దగ్గుకు అవవసరమైన మందులను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME
I,GRANDHI SRAVYA SWAPNA (old name) w/o DEVISETTY JAGADISH KUMAR ,resident of Door no.7/663-K-38, 39 Kamala Happy Homes, Cumbum road,Markapur-523316,Prakasam Dt. A.P.
After marraige my surname as DEVISETTY SRAVYA SWAPNA (new name) W/o Devisetty Jagadish kumar. Here after my name is Known as DEVISETTY SRAVYA SWAPNA (new name) W/o Devisetty Jagadish kumar.

(c) eenadu

కనిగిరిలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

జరుగుమల్లి: దావగూడురులో మహిళకు కరపత్రం అందిస్తున్న దామచర్ల సత్య

కూటమి పాలనతోనే అభివృద్ధి, సంక్షేమం

కనిగిరి, న్యూస్‌టుడే: కూటమి పాలనతోనే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతాయని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీలోని కొత్తూరులో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామంలోని సమస్యలను ప్రజలు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికార్లు వెంటనే పరిష్కరించాలన్నారు. సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్తు ఆదా చేయాలని సూచించారు. రాయితీ గురించి వివరించి సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యుత్తు అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఏడాది పాలనలో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చారని తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

డ్రోన్లతో లాభసాటి వ్యవసాయం..

డ్రోన్ వ్యవసాయంతో లాభాలెన్నో ఉన్నాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పట్టణంలోని ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సాగుకు సమాయత్తం కార్యక్రమంలో పాల్గొని డ్రోన్లు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డ్రోన్ వ్యవస్థ వ్యవసాయంలో ఒక వినూత్న కార్యక్రమం అన్నారు. వీటిని ఉపయోగించడం ద్వారా పంటలను పర్యవేక్షించడం, రసాయనాలు చల్లడం భూ సర్వే వంటివి చేయవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీని ఉపయోగించుకుని రైతులు డ్రోన్లతో వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఇన్‌ఛార్జి ఏడీఏ షేక్ జైనులాబ్దిన్, తెదేపా నాయకులు వి.వి.మనోహర రావు, షేక్ జంషీర్, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, చెంచిరెడ్డి, అత్యాల రవి, నాగిరెడ్డి, సురేంద్రరెడ్డి, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

పామూరు: తిరగలదిన్నెలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

హామీలన్నీ నెరవేర్చుతూ..

జరుగుమల్లి: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. మండలంలోని దావగూడురులో శుక్రవారం ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. తల్లికి వందనం, గ్యాస్ సిలిండర్ నగదు వచ్చిందా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు పోకూరి రవీంద్ర, నాయకులు పోటు పెద్దబాబు, ఏలూరి రాంబాబు, కొండూరి శివారెడ్డి, మాజీ సర్పంచి బ్రహ్మేంద్ర, మక్కెన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

▶ పామూరు, సి.ఎస్.పురం: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పామూరు, సి.ఎస్.పురం మండలాల తెదేపా అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. ఆయా మండలాల్లోని తిరగలదిన్నె, కోవిలంపాడు, పదరాజుపాలెం గ్రామాల్లో వారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

▶ హనుమంతునిపాడు: మండలంలోని దాసళ్లపల్లి, కూటాగుండ్ల, నల్లగండ్ల గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు ఎస్.తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు మురహరి నరసయ్య, నాయకులు గాయం తిరుపతిరెడ్డి, రఘునాథ కాశిరెడ్డి పాల్గొన్నారు.

▶ దర్శి: కూటమి ఏడాది పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య తెలిపారు. పట్టణంలోని 3వ వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల అమలు తీరు, సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు సత్యనారాయణ, సుబ్బారావు, సునీత, శ్రీనాథ్, కరుణాకర్, దినకర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పామూరు, న్యూస్‌టుడే: బొట్లగూడూరు, పామూరు, వగ్గంపల్లి 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాల మరమ్మతుల దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్తు శాఖ ఏఈఈ షేక్ జిలాని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

▶ తాళ్లూరు: మండలంలోని పది గ్రామాల్లో ఉన్న 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాల్లో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ రామకృష్ణారెడ్డి తెలిపారు. మరమ్మతులతో పాటు, టవర్లకు ప్రధాన లైన్ల పనులు చేయిస్తున్న కారణంగా.. తాళ్లూరు, శివరాంపురం, మాధవరం, తూర్పుగంగవరం, దారంవారిపాలెం, తురకపాలెం, నాగంబొట్లపాలెం, బొద్దికూరపాడు, దోసకాయలపాడు, లక్కవరం ఉపకేంద్రాల పరిధిలో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా ఉండదన్నారు.

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

490 పొగాకు బేళ్ల తిరస్కరణ

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం 318 పొగాకు బేళ్లు తిరస్కరించినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని వెన్నూరు, చిన్న వెంకన్నపాలెం గ్రామాలకు చెందిన రైతులు కేంద్రానికి 1,076 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 758 కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.208.95 పలికిందన్నారు.

▶ టంగుటూరు: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం 172 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. మల్లవరప్పాడు, శివపురం, గొర్లమిట్ట, మట్టిపాడు గ్రామాలకు చెందిన రైతులు 874 బేళ్లను తీసుకురాగా.. 702 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.217 పలికినట్లు వేలం కేంద్ర నిర్వాహకుడు అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

అతివ ఆలోచన.. కుటుంబానికి ఆదాయార్జన

న్యూస్‌టుడే, కనిగిరి

☛ పొదుపు రుణంతో వ్యాపార రంగంలో రాణింపు

కనిగిరి పట్టణానికి చెందిన కొందరు మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరి మెప్మా ద్వారా ఉపాధికి బాటలు వేసుకున్నారు. బ్యాంకు రుణంతో పాటు, సొంతంగా మరికొంత పెట్టుబడి పెట్టి వ్యాపార రంగంలో రాణిస్తున్నారు. కుటుంబానికి తమ ఆదాయార్జనతో చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. తమతోపాటు మరికొంతమందికి ఉపాధి కల్పిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. ఇందుకుగాను వారు చేసిన కృషి, కుటుంబ సభ్యుల తోడ్పాటు తదితర వివరాలను వారి మాటల్లోనే తెలుసుకుందాం.

కిరాణా దుకాణంతో ఉపాధి

నా పేరు పేరూరి శ్రావణి. ఇంటర్ వరకు చదువుకున్నా. మాది ఎమ్మెస్సార్ రోడ్డు ప్రాంతం. పొదుపు సంఘంలో సభ్యురాలిగా చేరి మెప్మా ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నా. నా భర్త సహకారంతో కిరాణా దుకాణం ప్రారంభించా. సరకులను ఖాతాదారుల ఇళ్లకే పంపిస్తూ విజయవంతంగా వ్యాపారం చేస్తున్నాం. మా ఇద్దరు పిల్లలను బాగా చదివిస్తున్నాం. ఖర్చులన్నీ పోను నెలకు రూ.20 వేలకు పైగా ఆదాయం వస్తోంది. మా వద్ద మరో ఇద్దరు పనిచేస్తున్నారు.

బియ్యం వ్యాపారంతో...

నా పేరు ఆర్.వెంకట లక్ష్మమ్మ. ఇంటర్ వరకు చదువుకున్నా. మాది కనిగిరిలోని కొట్ల బజారు. నా భర్త వ్యాపారంతో కుటుంబం నడవడం కష్టమని భావించి నేను కూడా ఏదో ఒకటి చేయాలనుకున్నా. స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా చేరి, మెప్మా ద్వారా రూ.2 లక్షలు రుణం తీసుకున్నా. సొంతంగా మరికొంత నగదు వేసుకుని ఎనిమిదేళ్లుగా బియ్యం వ్యాపారం నిర్వహిస్తున్నాం. మా వద్ద మరో ఇద్దరికి ఉపాధి లభిస్తోంది. అన్ని ఖర్చులు పోను ప్రతినెలా రూ.25 వేలకు పైనే ఆదాయం వస్తోంది.

నేత్ర వైద్యం కోర్సు చేసి...

నా పేరు చెరుకూరి మనోజ. బీఏ చదివాను. మాది శివనగర్ కాలనీ. నేత్ర వైద్య సహాయకుల కోర్సు చేశారు. పొదుపు గ్రూపు ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నా. నా భర్త ద్వారా కొంత నగదు పెట్టుబడి పెట్టి సొంతంగా కళ్లజోళ్ల షాపు ఏర్పాటు చేశాం. విజయవాడ, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి మంచి అద్దాలు తీసుకొచ్చి, యువత, మహిళలు, ఉద్యోగులకు నచ్చిన ఫ్రేమ్ తయారు చేసి ఆదాయం పొందుతున్నాం. మా వద్ద మరొకరు పనిచేస్తున్నారు. నెలకు ఖర్చులన్నీ పోను రూ. 20 వేల వరకు ఆదాయం వస్తుంది.

రెడీమేడ్ వస్త్రాలు విక్రయిస్తూ..

నా పేరు నగర కంటి విమల. పట్టణంలోని బసవయ్య సెంటర్ ప్రాంతం. పొదుపు సంఘం ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నా. దీనికి మరికొంత సొంత నగదు వెచ్చించి రెడీమేడ్ వస్త్ర దుకాణం ఏర్పాటు చేశాం. మహిళలు, పిల్లలు, పెద్దలు, యువతకు సంబంధించిన అన్ని రకాల దుస్తులను ముంబయి, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి నా భర్త సాయంతో తెప్పించి విక్రయిస్తున్నాం. రుణ వాయిదాలను సకాలంలో చెల్లించడంతో పాటు ప్రతి నెల రూ.30 వేల వరకు ఆదాయం ఆర్జిస్తున్నాం. మా వద్ద మరొకరికి పని కూడా లభిస్తోంది.

జాబితాల్లో నకిలీ ఓట్లు తొలగించండి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: పోలింగ్ బూత్ స్థాయి అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని దర్శి నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎస్.జాన్సన్ సూచించారు. ముండ్లమూరు ఆదర్శ పాఠశాలలో శుక్రవారం బీఎల్వోలు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎల్వోలు భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పనిచేయాలన్నారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లిన సమయంలో చేపట్టాల్సి పనులు వివరించారు. శిక్షకుడు టి.రవిచంద్ర బీఎల్వోలు చేపట్టాల్సిన విధుల గురించి తెలియజేశారు. పలు అంశాలపై పరీక్ష నిర్వహించి వారి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎల్.లక్ష్మీనారాయణ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు దేవప్రసాదు పాల్గొన్నారు.

ముండ్లమూరులో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి జాన్సన్, పక్కన తహసీల్దారు లక్ష్మీనారాయణ

▶ సింగరాయకొండ గ్రామీణం: మండలంలోని బీఎల్వోలు పోలింగ్ బూత్ స్థాయిలో నకిలీ ఓటర్లు, ఒకే పేరుపై రెండు ఓట్లు నమోదైన వారిని గుర్తించి తొలగించాలని కొండపి నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి అరవకుమార్ ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఇన్‌ఛార్జి తహసీల్దార్ పుల్లారావు ఆధ్వర్యంలో బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే బూత్‌లో ఉండేలా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డీటీలు ప్రసాద్, బ్రహ్మయ్య, ఏఎస్వోలు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మెగా పీటీఎం వివరాల నమోదులో ప్రథమ స్థానం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం జరిగిన మెగా తల్లిదండ్రుల సమావేశాల కార్యక్రమ నిర్వహణకు సంబంధించి చిత్రాలు, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో జిల్లాలో సి.ఎస్.పురం మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని ఎంఈవోలు జగన్నాథం ప్రసాదరావు, రాజాల కొండారెడ్డిలు తెలిపారు. మెగా పీటీఎం కార్యక్రమాన్ని మండలంలో ఎంతో చక్కగా నిర్వహించి వివరాలను జాప్యం లేకుండా యాప్‌లో త్వరితగతిన నమోదు చేశామన్నారు. దీనిపై గుంటూరు ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, డీఈవో ఎ.కిరణ్‌కుమార్‌లు ఎంఈవోలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలను అభినందించినట్లు పేర్కొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే మన్ననలు

మద్దిపూడి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసినప్పుడే అందరి మన్ననలు అందుతాయని ఎంఈవో ఈవీ.రంగయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని కాకర్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినుల సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎనిమిది సంవత్సరాలుగా ఇక్కడే పనిచేసి పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయినుల సేవలు అభినందనీయమన్నారు. అయిదుగురు విద్యార్థులు సైతం ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించటం గొప్ప విషయమన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినులు సలోమి, మేరీకరుణమ్మ, వీరనారాయణమ్మ, సౌందర్యకుమారిలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 శ్రీనువాసులు, ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

తాళ్లూరు: మండలంలోని వెలుగువారిపాలెంలో శుక్రవారం పోలేరమ్మ, నాంచారమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 41 రోజుల మండల పూజల్లో భాగంగా వేకువజాము నుంచే గ్రామంలో ప్రత్యేక ఉత్సవాలు ఆరంభమయ్యాయి. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసాలుండి పొంగళ్లు వండి బోనాలతో ప్రదర్శనగా ఆలయాల వద్దకు మేళ తాళాల మధ్య తరలి వెళ్లారు. అమ్మవార్లకు పొంగళ్లు సమర్పించారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. భక్తులందరికీ నిర్వాహకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. పురోహితుడు గాజులపల్లి గౌతమ్‌శర్మ, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

అర్హులందరికీ విద్యార్థి మిత్ర కిట్లు

సి.ఎస్.పురం: సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించిన సామగ్రికి బయోమెట్రిక్ అథెంటికేషన్ వేయించాలి ఎంఈవో రాజాల కొండారెడ్డి తెలిపారు. మండలంలోని సి.నాగులవరం జడ్పీ ఉన్నత, చింతపూడి ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. మండలంలో 3,200 మంది విద్యార్థులకు కిట్లు అందించామని చెప్పారు. ఇంకా ఎవరికైనా కిట్లు అందకపోయినా, సరిపోక పోయినా వెంటనే సరఫరా చేస్తామని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు రోజూ స్టడీ అవర్లు నిర్వహించాలని సూచించారు. 9, 10 తరగతుల విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల్లో ఎంతమేరకు సిలబస్ పూర్తయిందో అడిగి తెలుసుకున్నారు. సి.నాగులవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో నూరు శాతం విద్యార్థులు ఏకరూప దుస్తులు, బూట్లు ధరించి పరిపూర్ణ కిట్ల సామగ్రితో హాజరయ్యేలా చర్యలు చేపట్టిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులను ఎంఈవో అభినందించారు. ప్రధానోపాధ్యాయులు బి.డేవిడ్, సీఆర్పీ శివరామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భర్తను హతమార్చిన భార్య, ప్రియుడికి జీవిత ఖైదు

నరసరావుపేట లీగల్: భర్తను హతమార్చిన కేసులో భార్య, ఆమెకు సహకరించిన వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయాధికారి ఎన్.సత్యశ్రీ శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. వినుకొండకు చెందిన శ్రీగిరికుమార్ (38)తో ప్రకాశం జిల్లా కురిచేడు మండలం బయ్యారం గ్రామానికి చెందిన స్వాతికి 2017లో వివాహమై ఇద్దరు సంతానం. శ్రీగిరికుమార్ లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. అతని భార్య స్వాతికి వినుకొండకు చెందిన పట్టేపురం అలియాస్ రాజారపు మారుతిబాబుతో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలుసుకున్న కుమార్ భార్యను నిలదీశాడు. దీంతో దంపతుల మధ్య కలహాలు ఏర్పడ్డాయి. 2023 ఫిబ్రవరి 11న రాత్రి కుమార్ ఇంట్లో నిద్రిస్తుండగా భార్య స్వాతి తన ప్రియుడుతో కలిసి కుమార్ మెడకు తాడు బిగించి గొంతు నులిమి హతమార్చారు. దీనిపై కుమార్ తల్లి శ్రీగిరి మేరి రోజ్లిన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. స్వాతి, మారుతిబాబుపై నేరం రుజువు కావడంతో జీవితఖైదు, రూ.10 వేల జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: హనుమంతునిపాడు మండలం తిమ్మారెడ్డిపల్లి - నల్లగండ్ల మధ్య క్రాస్ రోడ్డులో హెచ్చరిక బోర్డులు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. – ఎ.ఆంజనేయరెడ్డి, స్థానికుడు

✓: పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయిస్తాం. –ఎం.రంగసుబ్బారాయుడు, ఎంపీడీవో

?: కనిగిరి పట్టణంలోని బీసీ, ఇందిరా కాలనీల్లో విద్యుత్తు తీగలు చెట్ల కొమ్మల మధ్య ఉండడంతో గాలి వీచినప్పుడు నిప్పురవ్వలు ఏర్పడి మంటలు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో కరెంట్ సరఫరా నిలిచి పోతుంది. –స్థానికులు

✓: వెంటనే కొమ్మలు కొట్టించి తీగలు సరి చేసి ఇబ్బందులు లేకుండా చేస్తాం. –పవన్‌కుమార్, పట్టణ ఏఈ

?: మద్దిపూడి మండలం గుండ్లసముద్రం ఎస్టీ రాజుపాలెంలో వీధి దీపాలు వెలగడం లేదు. –బాలచంద్ర, స్థానికుడు

✓: సిబ్బందితో మాట్లాడి వీధి దీపాలకు మరమ్మతు చేయిస్తాం. –దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి

?: పామూరు మండలం రజాసాహెబ్‌పేటలో గాలులకు విద్యుత్తు తీగలు తెగి సరఫరా నిలిచిపోతోంది. నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలి. –మాలకొండ్రాయుడు, స్థానికుడు

✓: రజాసాహెబ్‌పేటలో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాం. నగదు చెల్లిస్తే స్తంభాలను ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకుంటాం. –షేక్ జిలాని, విద్యుత్తు శాఖ ఏఈఈ

?: కురిచేడు మండలం కల్లూరు ఎస్సీ కాలనీలో ప్రభుత్వం తాగునీటి కోసం ఏర్పాటు చేసిన నాలుగు బోర్లు మరమ్మతులకు గురవడంతో స్థానికులు ఆక్రమించి మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. – నవీన్‌కుమార్, స్థానికుడు

✓: రెండు రోజుల్లో బోర్లను స్వాధీనం చేసుకుని మోటార్లు ఏర్పాటు చేస్తాం. –బాషా, పంచాయతీ కార్యదర్శి

-న్యూస్‌టుడే, హనుమంతునిపాడు, కనిగిరి, మద్దిపూడి, పామూరు, కురిచేడు

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తం

హనుమంతునిపాడు: సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ఆరోగ్య, ఆశ కార్యకర్తలు గ్రామాల్లో అవగాహన కల్పించాలని వైద్యాధికారి సందీప్ సూచించారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్య, ఆశ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. ఉపకేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలని, డెంగీ వంటి విషజ్వరాలు ఉంటే పీహెచ్‌సీకీ సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో తాగునీటి క్లోరినేషన్‌తోపాటు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో చెన్నయ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

దర్శి: తెలిసీ తెలియని వయసులో మాదక ద్రవ్యాల బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని రాజంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం, నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ వాడటం వల్ల శారీరకంగా, మానసికంగా, సామాజికంగా తీవ్రమైన ప్రభావాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వివరించారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల జోలికి వెళ్లబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై రఘుసత్యనారాయణ, సిబ్బంది, ఉపాధ్యాయుడు చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలువలిలా.. మురుగు పారేదెలా?

మండల కేంద్రం హనుమంతునిపాడులో మురుగు కాలువల నిర్వహణ సరిగా లేకపోవడంతో దుర్వాసన వస్తోంది. దోమలకు ఆవాస కేంద్రాలుగానూ మారాయి. నాలుగేళ్ల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీలపై మూతలు వేయకపోగా చాలా వరకు పూడిపోయాయి. నాలుగు వీధుల్లోని కాలువల్లో పశువులు, ప్రజలు దాటడం కష్టంగా మారడంతో స్థానికులు కొన్ని చోట్ల పూడ్చివేశారు. వీటిని శుభ్రం చేయడానికి పారిశుద్ధ్య కార్మికులు రావడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా. . ఇప్పటి వరకు జరిగిన కాలువల నిర్మాణ పనులకు బిల్లులు చెల్లించామన్నారు. పెండింగ్ పనులకు అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. కాలువల నిర్వహణ పనులపై సర్పంచి సూచనలిస్తామని చెప్పారు. –న్యూస్‌టుడే, హనుమంతునిపాడు

అడ్డంగా చెట్లు... దాటాలంటే ఇక్కట్లు

మండల కేంద్రం పొన్నలూరు నుంచి రావులకొల్లు వెళ్లే రహదారి మధ్యలో రెండు చోట్ల చెట్లు విరిగి పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇటీవల వీచిన గాలులకు వృక్షాలు రహదారిపై నేలకొరగడంతో వాహన చోదకులకు అవస్థలు తప్పడం లేదు. కొన్ని రోజులగా రోడ్డుపై అడ్డంగా ఉన్నా ఎవరూ పట్టించుకోలేదని వాహనదారులు, స్థానికులు చెబుతున్నారు. దీనిపై ఎంపీడీవో సుజాతను వివరణ కోరగా.. సంబంధిత సిబ్బందికి ఆదేశాలిచ్చి కూలిన చెట్లను తొలగిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, పొన్నలూరు

పీహెచ్‌సీకి వైద్య సిబ్బంది రావడం లేదని ఫిర్యాదు

కనిగిరి, న్యూస్‌టుడే: మండలంలోని గురవాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సిబ్బంది రావడం లేదని గ్రామస్థులు శుక్రవారం డిప్యూటీ డీఎం హెచ్‌వో డాక్టర్ సుజనకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ పనిచేసే ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది విధులకు రాకుండా కనిగిరిలో ఉంటున్నారన్నారు. వాచ్‌మెన్, ఒక్క ఏఎన్ఎం తప్ప ఎవరు రావడం లేదని, మధ్యాహ్నం మూడు గంటలకే ఆసుపత్రి మూత వేస్తున్నారని వివరించారు. తాను ఆసుపత్రికి వస్తున్నానని, డిప్యూటీ డీఎంహెచ్‌వోగా కార్యక్రమాలు ఉంటే హాజరవుతున్నాని ఆమె తెలిపారు. సిబ్బంది విధులకు హాజరయ్యేలా చూస్తామని, విధులకు రాని వారిపై చర్యలు తీసుకుంటానని తెలపడంతో వారు వెళ్లిపోయారు.

శిరస్త్రాణం.. నిలుపుతుంది మీ ప్రాణం

ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై నాగమల్లేశ్వరరావు

టంగుటూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై నాగమల్లేశ్వరరావు సూచించారు. టంగుటూరు తహసీల్దార్ కార్యాలయ సమీపంలో శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారిని నిలిపి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 60 శాతం హెల్మెట్ ధరించకే మృతి చెందుతున్నారని వివరించారు. శిరస్త్రాణం ధరించి రోడ్డు ప్రమాదాలను నివారించడమే కాక, కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని కోరారు.

కంప్యూటర్ ఆపరేటర్ తప్పిదం వల్లే పేర్ల మార్పు

దర్శి, న్యూస్‌టుడే: దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ పేర్లలో తప్పిదాలు కంప్యూటర్ ఆపరేటర్ వల్లే జరిగాయని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నిర్ణయం ప్రకారం దారం నాగవేణిని ఏఎంసీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా నియమించినట్లు, దీనిపై ఎలాంటి మార్పు లేదని, అపోహలు వద్దని ఆమె తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్‌గా ప్రతిపాదించిన భాజపా నాయకురాలు మాడపాకుల నారాయణమ్మ పేరు పొరపాటున ఛైర్మన్‌గా వచ్చిందన్నారు. వైస్ ఛైర్మన్‌గా బీసీ వర్గానికి చెందిన కొడిగ మస్తాన్‌ను ఎంపిక చేసినట్లు, పొరపాటున బొడ్డు నాగేంద్ర పేరు వచ్చినట్లు వివరించారు. జీవోలో వచ్చిన తప్పిదాలను సరి చేయనున్నట్లు తెలిపారు.

బైకు ఢీకొని కురిచేడు వాసి మృతి

కలిగిరి (నెల్లూరు), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మేస్త్రీ మృతిచెందిన ఘటన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండలంలోని సంగం-కలిగిరి ప్రధాన రహదారిపై వెలగపాడు సమీపంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. కురిచేడుకు చెందిన మేస్త్రీ వెంకటేశ్వర్లు (50) వెలగపాడు సమీపంలోని లేఅవుట్ పనులకు కూలీలను తీసుకొచ్చి అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలో రాత్రి సమయంలో నడుచుకుంటూ వెళుతుండగా పాతనాపురం నుంచి కలిగిరికి బైకుపై రామచంద్రారెడ్డి, భార్యతో కలిసి వస్తున్నారు. చీకటిలో ఆయన్ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయాలపాలయ్యారు. వెంకటేశ్వర్లును కావలి ఏరియా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉమాశంకర్ తెలిపారు.

నిమ్మ.. రైతుకు కన్నీటి చెమ్మ!

న్యూస్‌టుడే, హనుమంతునిపాడు

☛ వారంలో భారీగా తగ్గిన ధరలు



కమీషన్ మార్కెట్‌కు అరకొరగా వచ్చిన నిమ్మ కాయలు

హెచ్‌ఎంపాడు మండలంలో రెండు రోజులుగా నిమ్మకాయల ధరలు నేలచూపులు చూస్తున్నాయి. వర్షాలు కురవడంతోపాటు వాతవరణంలో వచ్చిన మార్పులతో ఇతర రాష్ట్రాల్లో భారీగా రేట్లు తగ్గిపోయాయి. గత వారం కిలో రూ.40లు పలకగా.. ఈ వారంలో ఒక్కసారిగా రూ.10లకు పడిపోయింది. కనీసం కోత కూలి, పార్శిల్ ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. రూ.లక్షలు పెట్టుబడులు పెట్టి తోటలు కౌలుకు తీసుకున్న రైతులు భారీగా నష్టపోయారు. వర్షాలకు నిమ్మ కాయలు తెగుళ్లతో గుల్లబారి మచ్చలు ఏర్పడి నాణ్యత తగ్గాయి. దీంతోపాటు తెనాలి, గూడూరు ప్రాంతాల నుంచి ఇబ్బడిముబ్బడిగా బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ మార్కెట్లకు సరకు అధికంగా వస్తుండడంతో ధర తగ్గించారని కమీషన్‌దార్లు చెబుతున్నారు. కనిగిరి మార్కెట్ నుంచి చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్‌లకు ఎగుమతి నిలిచిపోయింది. ధర తగ్గడంతో కనిగిరి కమీషన్ మార్కెట్‌కు రోజుకు రెండు లారీలకు మించి గ్రామాల నుంచి సరకు రావడం లేదు. రైతులు కోతలు నిలిపి వేశారు. గతంలో మాదిరిగా మార్కెట్ కమిటీల ద్వారా నిమ్మకాయలు కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

ఎంపీటీసీ సభ్యులకు పనులు కేటాయించాలి

మాట్లాడుతున్న ఎంపీపీ సునీత

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఎంపీటీసీ సభ్యులకు మండల గ్రాంటు నుంచి పనులు కేటాయించాలని పూరిమెట్ల ఎంపీటీసీ సభ్యుడు చింతా వెంకటేశ్వరరావు, మరి కొందరు సభ్యులు ఎంపీడీవోను కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ సునీత అధ్యక్షతన జరిగింది. వారు మాట్లాడుతూ.. గత సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులకు పనులు కేటాయిస్తామని చెప్పి నేటికీ కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ.. ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు కూర్చొని సామరస్యంగా మాట్లాడుకోవాలని సూచించారు. 15 నెలలుగా గౌరవ వేతనాలు ఇవ్వడం లేదని పెదఉల్లగల్లు ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం ఏమిటని, విధిగా అందరూ హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి రాని వారికి నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ సమావేశానికి పలువురు మహిళా ప్రజాప్రతినిధులకు బదులు, వారి భర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రత్నరాజు, తహసీల్దారు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

విద్యార్థులకు వసతుల కల్పనే ధ్యేయం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యనం దిచడంతోపాటు వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం అమ్మనబ్రోలులోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌కు సరకుల నిల్వలకు వ్యత్యాసకంయవత్యాసం ఉండటం పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం అమ్మనబ్రోలు ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి రుచి చూశారు. వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి నిర్మలాజ్యోతి, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

పరిమిత జనాభా మేలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని వైద్య సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆనంద్‌మోహన్ మాట్లాడుతూ పరిమిత జనాభా మేలని, జనాభా పెరుగుదల వల్ల ఎదుర్కొనే పరిస్థితుల గురించి కూలంకషంగా వివరించారు. వైద్యశాల నుంచి మద్దిపాడు బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్స్ లలితమ్మ, రజితకుమారి, హెచ్‌వీలు సీతమ్మ, నాగరాజీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్ బాల కోటయ్య, హౌస్ సర్జన్‌లు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు

మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ర్యాలీ

గాంధీ పార్కులో కొత్త అందాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని రంగారాయుడు చెరువు గాంధీపార్కు కొత్త అందాలను సంతరించుకుంటోంది. మంగమూరురోడ్డు వైపున గల ప్రహరీని 15 అడుగులు లోపలికి మార్చి రహదారి విస్తరణ చేపడుతున్నారు. ఇకపై గోడ నిర్మించకుండా అందరికీ కనిపించేలా గ్రిల్స్ నిర్మిస్తారు. శుక్రవారం కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పార్కులో పనులు పరిశీలనకు రాగా వాకర్స్ ఆయనతో మాట్లాడారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరగా, శనివారం నుంచి బబుల్ నీటిని వాకర్స్‌కోసం ఏర్పాటు చేస్తామన్నారు. పిల్లలు ఆడుకునే జారుడుబల్ల రంధ్రాలు పడి దుస్తులు చిరిగిపోతున్నట్లు చెప్పారు. వాటిని మార్చి కొత్తవి ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాకర్స్‌తో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

విస్తరించిన కాలనీలు.. ప్రసరించాలి వెలుగులు

❖ 1000 స్తంభాలకు వీధిదీపాలు అవసరం ❖ అందుబాటులో 310

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం:

నగరంలో విస్తరిస్తున్న శివారు కాలనీల్లో వీధి దీపాలు ఏర్పాటుచేసి వెలుగులు ప్రసరించే విధంగా అధికారులు చర్యలు వేగవంతం చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ చర్యలు చేపడుతోంది.

సుపరిపాలనలో విన్నపాలు

ఇప్పటికే అధికారులకు అందిన అర్జీలతోపాటు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం సందర్భంగా మరికొన్ని ప్రాంతాల్లో వీధిదీపాలు కావాలని ప్రజలు కోరారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం ఇంకా 1000 స్తంభాలకు లైట్లు వేయాల్సి ఉంది. ప్రస్తుతం కార్పొరేషన్ గోదాంలో 310 దీపాలు అందుబాటులో ఉండటంతో వాటిని అత్యవసరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

ఎల్ఈడీ ఏజెన్సీ ఒప్పందం రద్దయ్యాక..

నగరంలో అన్ని రకాలు కలిపి 25 వేల వీధిదీపాలున్నాయి. రెండేళ్ల వరకు వీటిని ప్రైవేటు ఏజెన్సీ నిర్వహించేది. ఎల్ఈడీ దీపాలు సమకూర్చిన ఏజెన్సీనే వాటి నిర్వహణకు వర్కర్లను ఏర్పాటుచేసింది. వారితో కుదుర్చుకున్న ఏడేళ్ల ఒప్పంద గడువు ముగిసిపోవడంతో ఇప్పుడు కార్పొరేషన్ సొంతగా నిర్వహణ చేపట్టింది. వర్కర్ల నియామకం, వేతనాలు చెల్లింపు కోసం కొటేషన్లు పిలిచి ఒక గుత్తేదారుకు అప్పగించారు. ఆరు నెలలకు ఒకసారి ఈ విధంగా థర్డ్‌పార్టీకి బాధ్యత అప్పగిస్తారు. దీని కోసం ఏడాదికి రూ.60లక్షలు వరకు ఖర్చవుతోంది. ప్రస్తుతం 50 డివిజన్లలో 30 మంది ఎలక్ట్రికల్ వర్కర్లు పనిచేస్తున్నారు. మెటీరియల్ ఇంజినీరింగ్ విభాగం టెండర్లు పిలిచి కొనుగోలు చేస్తోంది. 50 డివిజన్లను రెండుగా విభజించి ఇద్దరు సూపర్‌వైజర్లను కార్పొరేషన్ నియమించింది. ఈ విధానం వల్ల సకాలంలో దీపాలు రిపేరు చేయగలుగుతున్నారు.

సీతారామపురంలో వీధి దీపాలు

ఐమాస్ట్ లైట్లు ఎప్పటికో మరి

నగరంలోని కూడలి ప్రాంతాల్లో ఎక్కువ ఓల్టేజీ గల ఐమాస్ట్ లైట్లు వేయాలని ప్రతిపాదించి రెండేళ్ల క్రితం టెండర్లు పిలిచారు. ఇంతవరకు గుత్తేదార్లు ఆ పనులు చేపట్టలేదు. వారికి కేటాయించిన సమయం ముగిసినా ఎలాంటి చర్యలు లేవు. ఒక్కొక్కటి మూడు లక్షలు వ్యయం కాగల ఈ దీపాలను కూడలిలో ఏర్పాటు చేస్తే చుట్టూ చాలాదూరం వరకు వెలుగులు ప్రసరిస్తాయి. ఇలాంటివి 10 చోట్ల ఏర్పాటు చేయాలని పిలిచిన టెండర్లు ఆచరణకు నోచుకోలేదు. కొప్పోలులో రెండు, మంగమూరురోడ్డు నుంచి కాలువకట్టమీదిగా సమతానగర్‌కు వెళ్లే మార్గంలో దుర్గమ్మ గుడి కూడలి వద్ద, పాత బైపాస్‌రోడ్డు, గుంటూరురోడ్డులో వేయాల్సి ఉంది. ఇప్పటికైనా వాటిపై దృష్టి సారించాల్సి ఉంది.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఒంగోలు గ్రామీణం: మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. ఒంగోలు నగర పరిధిలోని జడ్పీ కాలనీ, జర్నలిస్టు కాలనీ, శివ ప్రసాద్ కాలనీ, కొత్త డొంక తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉండదు. కోర్టు సెంటర్, సెంట్రల్ కేఫ్, శ్రీగిరి కొండ, ఆర్పీ రోడ్డు, జమ్మిచెట్టు బజారు, సాయి బాబా గుడి ఎదురు, గద్దలగుంట, రాజీవ్‌నగర్, వీఐపీ రోడ్డు, మంగమూరురోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తుశాఖ డీఈ పాండు రంగారావు తెలిపారు.

❖ కొత్తపట్నం: 132 కేవీ, 133 కేవీ విద్యుత్తు లైన్ మరమ్మతుల కారణంగా శనివారం సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. మడనూరు, ఈతముక్కల, రాజుపాలెం, వజ్జిరెడ్డిపాలెం, గమళ్లపాళెం గ్రామంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు ఏఈ చంద్రకాంత్ శుక్రవారం తెలిపారు.

ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్రనరసింహారెడ్డిలను సత్కరిస్తున్న ఆలయ ఈవో శ్రీనివాసరావు

సమస్యలు వింటూ..సంక్షేమం వివరిస్తూ..

చీమకుర్తి: స్థానికులు ప్రస్తావిస్తున్న సమస్యలు వింటూ...ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ చీమకుర్తి మండలం నిప్పట్లపాడులో ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ శుక్రవారం రాత్రి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని క్రిస్టియన్‌పాలెంలో ఆయన మొదట పర్యటించారు. మద్దిపాడు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ మన్నం రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గొట్టిపాటి రాఘవరావు, ఇస్తర్ల ఏడుకొండలు, కార్యనిర్వాహక అధ్యక్షులు కూనంనేని లోకేష్, క్లస్టర్ బాధ్యులు మన్నం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు గ్రామీణం: శ్రీశైలంలోని మల్లికార్జున భ్రమరాంబ దేవస్థానంలో శుక్రవారం ఉదయం ఒంగోలు, కనిగిరి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విజేతలతో ప్రధానాచార్యులు, అధ్యాపకులు

పోటీల విజేతలకు బహుమతులు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడు మండలం మైనంపాడులోని ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానాచార్యులు సామా సుబ్బారావు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. చిత్రలేఖన పోటీల్లో రావినూతల, బండ్లమూడి, పిడికిటివారి పల్లె విద్యార్థులు ఎం.వర్ష, కె.లాస్య, స్నేహలతా రెడ్డిలు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వ్యాసరచన పోటీల్లో రావినూతల, కొండమంజులూరు, కొండెపి పాఠశాలల విద్యార్థులు సీహెచ్.లక్ష్మి, సీహెచ్.పవన్ గోపీకృష్ణ, సీహెచ్.మోక్ష బాబు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. అధ్యాపకులు బి.తిరుపతయ్య, మార్కండేయులు, రమేష్‌బాబు, శ్రీనివాసరావు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో: ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన జనాభా దినోత్సవం కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.కల్యాణి, అర్థశాస్త్ర అధ్యాపకులు సీహెచ్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. లాభనష్టాలను వివరించారు.

ఘనంగా ఆషాఢ సారె వేడుకలు

పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి హరిహర క్షేత్రంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రాత్రి ఆషాఢ మాస సారె వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి శాకంబరీ అలంకారం చేశారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు అమ్మవారికి గోరింటాకు, సారె, లక్ష మల్లెలు సమర్పించారు. శిద్దా ట్రస్టు సభ్యులు వెంకటేశ్వర్లు, పాండు రంగారావు, పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

బోగస్ దివ్యాంగ గ్రూపులపై చర్యలు తీసుకోండి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో బోగస్ దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను రద్దుచేసి నిజమైన వారికి ప్రభుత్వ పథకాలు దక్కేలా చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ముల్లా మదార్‌వలి కోరారు. ఈ మేరకు శుక్రవారం మెప్మా పీడీ శ్రీహరిని కలసి వినతి పత్రం సమర్పించారు.

పంట నమోదు తప్పనిసరి

కొత్తపట్నం, న్యూస్‌టుడే: రైతులు వేసిన ప్రతి పంటను కూడా 'ఈ పంట'లో నమోదు చేయాలని తహసీల్దార్ కె.శాంతి, ఏవో కిషోర్ బాబు అన్నారు. శుక్రవారం కొత్తపట్నంలో రైతు సేవా కేంద్రంలో రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ పంటలో నమోదు చేయకపోతే రైతులకు ప్రభుత్వ పథకాలు అమలు కావని, పంట నష్ట పరిహారం పీఎం కిసాన్, పలు పథకాల లబ్ధి పొందలేరన్నారు. రైతులకు అవగాహన కల్పించాలని వీఆర్‌వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అజయ్ కుమార్, వీఆర్‌వోలు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ కె.శాంతి

JPS ICON
INDEPENDENT 3BHK FLAT for SALE
2200 Sq.ft/Floor
1st Cross Road 4th Lane, Bhagya Nagar
9121020919/8555953153

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఒంగోలు కర్నూల్ రోడ్డు : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **ఒంగోలు కర్నూలు రోడ్డు:** నగరంలో సీతారామపురం వినాయక స్వామి గుడి వద్ద రెండో లైన్ రోడ్డులో విద్యుత్తు దీపాలు పనిచేయడం లేదు. రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.– మధు, స్థానికుడు

✓: ఎక్కడైతే దీపాలు పని చేయడం లేదో గుర్తించి వాటికి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. – యేసయ్య, నగరపాలక ఇంజినీర్.

?: **ఒంగోలు గ్రామీణం:** స్థానిక కొప్పోలు రోడ్డులోని ఇందిరా కాలనీ 14వ లైన్‌లో కాలువలు సకాలంలో శుభ్రం చేయడం లేదు. తద్వారా మురుగునీరు నిలిచి దోమలు పెరుగుతున్నాయి. దీంతో విష జ్వరాల భయం నెలకొంది. – నూర్ అహ్మద్, స్థానికుడు.

✓: తక్షణమే కాలువల్లో పూడికతీత పనులు చేయిస్తాం. – కె.వెంకటేశ్వరరావు, కమిషనర్, నగరపాలక సంస్థ

స్పందనకు వందనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని సమతానగర్ ఏడో లైన్‌లో విద్యుత్తు స్తంభం వంగిపోయి ప్రమాదకరంగా ఉందని 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురించిందంతో పోలీసు అధికారి భావన్నారాయణ పరిశీలించారు. సమస్యను డీ-3 సర్కిల్ ఏఈ సుబ్రహ్మణ్యం శివప్రసాద్ వివరించారు. ఆయన తక్షణం స్పందించి విద్యుత్తు సిబ్బందిని అక్కడికి చేరుకొని స్తంభాన్ని సరిచేశారు.

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: సుజాతనగర్ ఒకటో లైన్ చివర కాలువలు శుభ్రం చేయక మురుగు ముందుకు సాగడం లేదు. దోమల సమస్య పెరిగిందని 'ఈనాడు' 'మేమున్నాం మీకు తోడుగా'కు గురువారం ప్రచురితమైన అంశానికి అధికారులు స్పందించారు. ఒకటో లైన్‌లో కాలువలు శుభ్రం చేయించారు.

మద్దిపాడు ఏఎంసీకి పూర్తి స్థాయి కమిటీ

అధ్యక్షురాలు మన్నం రాజేశ్వరి

చీమకుర్తి, న్యూస్‌టుడే: సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా చీమకుర్తికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు మన్నం ప్రసాదరావు సతీమణి రాజేశ్వరిని ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిటీ వైస్ ఛైర్మన్‌తోపాటు ఇతర సభ్యులను ప్రకటిస్తూ మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఎమ్మెల్యే బీఎన్.విజయ్ కుమార్ గౌరవ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. వైస్‌ఛైర్మన్‌గా షేకా ఖాజావలి (నాగులుప్పలపాడు, మద్దిరాలపాడు) నియమితులయ్యారు. సభ్యులుగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి 17మందిని ఎంపిక చేశారు. ఆయా మండలాల నుంచి వడ్డెంపూడి సుశీల, ముచ్చు సుబ్బారావు, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, తేళ్ల వరమ్మ, పైడి నాగేశ్వరరావు, భువనగిరి వెంకాయమ్మ, కండ్లగుంట వెంకట శ్రీలత, కామేపల్లి శ్రీనివాసరావు, మారెళ్ల శ్రీనివాసరావు, మిరియాల వెంకట రమణమ్మ, మద్ది వెంకట్రావు, కొణిజేటి ధనూష, పఠాన్ ప్రవీణ్ ఉన్నారు. చీమకుర్తి మండలం కె.వి.పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, సంతనూతలపాడు సర్పంచి, జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారి కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు.

ఆరోగ్య కేంద్రం... అభద్రతకు నిలయం

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం: ఒంగోలు మండలం కరవది గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని రెండేళ్ల క్రితం ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రోగులు రోజుకు 100 మందికిపైగానే వస్తున్నారు. వైద్య సేవలు కొంత మేర బాగున్నా భవనానికి ప్రహరీ లేకపోవడంతో భద్రత కొరవడింది.

ప్రహరీ నిర్మించాల్సిన ఆరోగ్య కేంద్రం

❖ శివారు ప్రాంతం కావడంతో..

మండలానికి కేటాయించిన 104 వాహనం స్థానికంగానే ఉండాలి. కానీ పీహెచ్‌సీ భవనానికి చుట్టూ ప్రహరీ లేకపోవడం కారణంగా సదరు వాహనం ఉంచేందుకు భద్రత కొరవడింది. గ్రామ శివారు ప్రాంతం కావడంతో రాత్రివేళ ఆకతాయిలు చేరి అధ్వానంగా చేస్తున్నారు. కొందరు జూదం ఆడుతున్నారు. మందుబాబులు తాగిసీసాలు అక్కడే పడేస్తున్నారు. పరిసర ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారినా పట్టించుకునే వారు లేకపోయారు. మరోపక్క పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నారు. దీంతో విష పురుగులు, పాములు సంచరిస్తూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టి, ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చూడాలని విన్నవిస్తున్నారు.

అమ్మబడును
TUMBLE DRY
world class laundry/ dry cleaning
Tumble Dry- Ongole Store అమ్మబడును
వివరములకు: 88010 55855

KVB Karur Vysya Bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
డివిజనల్ ఆఫీస్, విజయవాడ, ఫోన్: 0866-2485703
సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

వ.సెం	లాకర్ నంబర్ / వారి పేరు	లాకర్ నెంబరు	బకాయి మొత్తం(రూ.లలో)
	ఒంగోలు బ్రాంచ్, డి.నెం.37-1-172, 1వ అంతస్తు, శరవణ కాంప్లెక్స్, ఒంగోలు, ఆంధ్ర-523002		
1	లక్ష్మి ప్రసన్న మొలకలపల్లి	1422005C042	11,800.00
2	దిన రవితేజ కృష్ణారావు గ్రంధి	1422001B026	5,310.00

తేది : 12.07.2025, ప్రదేశం : విజయవాడ అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లి.

కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్, తదితరులు

క్షేత్ర స్థాయి అధికారులకు శిక్షణ

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిపాడు మండల పరిధిలోని బీఎల్‌వోలకు శిక్షణ ఇచ్చారు. సంతనూతలపాడు నియోజక వర్గ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఈఆర్ఓ వరకుమార్ ఆధ్వర్యంలో శిక్షణ ను పలువురు బీఎల్‌వోలతో స్కిట్ రూపంలో ప్రదర్శించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఈఆర్‌వో తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎన్నికల ఉప తహసీల్దార్ పి అరుణ, ట్రైనింగ్ బీఎల్‌వో నాగచంద్ర, నాలుగు మండలాల కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై 20 నుంచి వక్తృత్వ పోటీలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన, ఆసక్తి పెంచేందుకు ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఒంగోలు దేవుడు చెరువులోని ఎంసీఏ భవన్‌లో 'భారత రాజ్యాంగం'పై వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు తెలిపారు. స్థానిక ఎంసీఏ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు

ప్రకృతి వ్యవసాయంలో ముందంజ

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని, ఈతముక్కల గ్రామంలో ఆరోగ్యం పోషణ విభాగం వారి అంగన్‌వాడీ సెంటర్ నిర్వహించిన కార్యక్రమాలను విదేశీ ప్రతినిధి బృందం, జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజీవ్, రోహిణి గంజో మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంలో ప్రపంచంలో ఏపీ ఆదర్శంగా నిలిచిందన్నారు.

పోలీసుశాఖకు డ్రోన్ కెమెరా అందజేత

ఒంగోలు నగరం: నగరంలోని శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డ్రోన్ కెమెరాను అందజేశారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యా సంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎస్పీ మాట్లాడుతూ ఇదొక స్ఫూర్తిదాయక కార్యక్రమం అన్నారు. కళాశాల వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ దామోదర్‌కు డ్రోన్ కెమెరా అందజేస్తున్న వెంకటేశ్వర్లు

అర్హులందరికీ ఓటుహక్కు కల్పించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 18 సంవత్సరాలు నిండిన అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని ఆర్డీవో లక్ష్మీప్రసన్న సూచించారు. ఒంగోలు నియోజకవర్గంలోని బీఎల్వోలు, పర్యవేక్షకులకు ఓటరు జాబితా తయారీపై స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో చివరి రోజైన శుక్రవారం నాలుగో బ్యాచ్‌కు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడంలో బీఎల్వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

వృథా అరికట్టారు!

నాడు: తాగునీరు లీకవుతూ..

ఒంగోలు మామిడిపాలెం అంబేడ్కర్ కూడలిలో తాగునీటి ప్రధాన పైపులైను పగిలిపోయి నీరంతా నేలపాలవుతోందని 'ఈనాడు'లో 'వృథా.. తప్పని వృథ.!' శీర్షికన చిత్రకథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన నగరపాలక సంస్థ అధికారులు.. భూమిని తవ్వి, పైపులైను పగిలినచోట మరమ్మతులు చేశారు. వృథా అరికట్టారు.

–ఈనాడు, ఒంగోలు

నేడు: పైపులైను బాగుచేయడంతో..

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలోని మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లలో, పారిశుద్ధ్య ఇంజినీరింగ్ విభాగాల్లో పని చేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేతలు డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ సమితి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో శుక్రవారం డీఆర్వో ఓబులేసుకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు, నాసర్, కిషోర్, కోటయ్య పాల్గొన్నారు.

డీఆర్వో ఓబులేసుకు వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హెచ్‌ఎల్‌ఓసీ కందుకూరు బ్రాంచ్-64471, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, కందుకూరు, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు-జిల్లా
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద దిగువ వారికి
తేది : 16-06-2025
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పూజల్లో పాల్గొన్న మహిళలు

విశేషాలంకరణలో అమ్మవారు

శాకంబరి నమోస్తుతే

ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం నెల్లూరులోని రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శాకంబరి అలంకరణ ఆకట్టుకుంది. మహిళలు రాహుకాల పూజలు చేశారు. రాత్రికి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈవో జనార్దనరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

కార్పొరేషన్‌లో రూ. 830 కోట్లతో అభివృద్ధి పనులు

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

మంత్రి నారాయణ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నెల్లూరు కార్పొరేషన్‌లో రూ. 830 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం నగరంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన కార్పొరేషన్ అధికారులు, నగర నియోజకవర్గ తెదేపా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నగరాన్ని స్మార్ట్ సిటీగా మార్చేలా అడుగులు వేస్తున్నామన్నారు. అక్టోబరు 1 నాటికి అన్ని పనులు ప్రారంభమవుతాయన్నారు. అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు అందిస్తామని, నగరంలోని 13 స్కూళ్లను డిసెంబరుకల్లా వీఆర్సీ తరహాలో ఆధునికీకరిస్తామన్నారు. కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, తెదేపా నాయకుడు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

ముఖాముఖికి హాజరు.. కొలువుల్లో చేరరు!

జాబ్‌మేళాకు హాజరైన నిరుద్యోగులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనా కార్యాలయం, సీడాప్ సంయుక్తంగా జాబ్ మేళాలు నిర్వహిస్తోంది. గత మూడు నెలల్లో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో.. ఎస్టీ యువత నిమిత్తం ప్రత్యేకంగా రెండు జాబ్ మేళాలు నిర్వహించారు. ఇంత వరకు బాగానే ఉన్నా... ఎంపికైన అభ్యర్థుల్లో అత్యధికులు కొలువుల్లో చేరకపోతుండటం అధికారులను ఆలోచనలో పడేస్తోంది.

నియోజకవర్గం	సంస్థలు	అభ్యర్థుల హాజరు	ఎంపికైన వారు
కందుకూరు	16	208	83
కోవూరు	21	485	225
నెల్లూరు నగరం	17	207	114
కావలి	22	761	289
నెల్లూరు గ్రామీణం	21	431	207
సర్వేపల్లి	33	1403	438
ఉదయగిరి	20	698	276

చేరేది 50 శాతమే..

గత ఆర్థిక సంవత్సరంలో 69 జాబ్ మేళాలు నిర్వహించగా- 261 సంస్థలు భాగస్వామ్యం అయ్యాయి. 4,716 మంది అభ్యర్థులు వాటికి హాజరుకాగా.. 2031 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో 50 శాతం మాత్రమే ఆయా కొలువుల్లో చేరుతున్నారని సమాచారం. శ్రీసిటీలోని మూడు సంస్థలకు 70 మంది ఎంపికవగా.. చేరిన వారు పది మంది లోపే ఉంటారని అధికారులు పేర్కొంటున్నారు. మెగా జాబ్ మేళా పరిస్థితి.

కారణాలు ఇవిగో...

- పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన వారు ఎక్కువగా జాబ్‌మేళాకు హాజరవుతుండగా.. ఎక్కువ మంది నుంచి జీతం తక్కువనే సమాధానం వస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర జిల్లాలకు తక్కువ జీతానికి వెళితే.. అక్కడ ఉండేందుకు, నెలవారీ ఖర్చులకు సరిపోదనే భావన వారి నుంచి వ్యక్తమవుతోంది.
- పరిశ్రమల్లో మారుతున్న అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు లేక కొందరు.. పేరున్న పరిశ్రమలు కావంటూ మరికొందరు చేరడం లేదని తెలుస్తోంది. గుర్తింపు కలిగిన వాటిలో పనిచేస్తే జీతం, భద్రత ఉంటుందనే యోచనా ఎక్కువ మందిలో కనిపిస్తోందంటున్నారు. కాగా, మంచి సంస్థల్లో ఉద్యోగం రావాలంటే.. తగిన విద్యార్హతతో పాటు ఏదైనా పరిశ్రమలో పనిచేసిన అనుభవం ముఖ్యమని, వాటి సాధనపై శ్రద్ధ పెట్టాలని విషయ నిపుణులు సూచిస్తున్నారు.

లక్ష్యం నెరవేరేలా ప్రణాళికలు

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మినీ, మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాం. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరవుతున్నా.. ఎంపికైె, నియామకపత్రం తీసుకున్నవారిలో కొందరు ఉద్యోగాల్లో చేరడం లేదు. అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. లక్ష్యం నెరవేరేలా ప్రణాళికలు చేస్తున్నాం. – ఎం.వినయ్‌కుమార్, జిల్లా ఉపాధి అధికారి

సోమశిలకు జలసత్వాలు

జలాశయానికి చేరిన కృష్ణా జలాలు

జలాశయంలో నిల్వ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కృష్ణా జలాలు సోమశిలను చేరాయి. శుక్రవారం నమోదైన 1,131 క్యూసెక్కుల ప్రవాహం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అధికారుల అంచనా కన్నా ముందే జలాలు సోమశిలకు చేరడం.. కర్నూలు జిల్లాలో కురుస్తున్న వర్షాలతో కుందు నది ద్వారానూ కలిసొచ్చే అవకాశం ఉండటం జిల్లా రైతుల్లో ఆనందం నెలకొంది.

ఆదినిమ్మాయపల్లి వద్ద..

ఈ ఏడాది జులై నెలలోనే కృష్ణానదికి వరదలు ఉద్ధృతంగా వచ్చాయి. దాంతో శ్రీశైలం జలాశయం నిండి.. సాగర్‌కు నీటిని విడుదల చేశారు. అవి కాస్త పెన్నా ద్వారా సోమశిలను చేరాయి. 'శ్రీశైలం'లో ప్రస్తుతం 203. 43 టీఎంసీలు ఉండగా.. జలాశయంలోకి 1,75,233 క్యూసెక్కులు వస్తోంది. దాంతో తెలుగు గంగకు విడుదలను మరింత పెంచే అవకాశం ఉండగా.. అదే స్థాయిలో సోమశిలకు రానున్నాయి. శుక్రవారం ఉదయం కడప జిల్లా ఆదినిమ్మాయపల్లి వద్ద పెన్నాలో 1800 క్యూసెక్కుల ప్రవాహం నమోదైంది.

28.66 టీఎంసీల నిల్వ

సోమశిలలో 28.66 టీఎంసీల నిల్వ ఉండగా.. గురువారం జలాశయంలోకి 165 క్యూసెక్కుల ప్రవాహమే ఉంది. శుక్రవారం కృష్ణా జలాలు జత కావడంతో 1,131 క్యూసెక్కులకు పెరిగింది. జులైలోనే ప్రవాహం రావడంపై జిల్లా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయకట్టులో రెండో పంట సాగులో ఉంది. ప్రవాహం క్రమంగా పెరిగే పరిస్థితి ఉంది. తద్వారా తాగు, సాగునీటికి నిశ్చింత ఏర్పడింది.

అవును.. తాకాయి

సోమశిలకు కృష్ణాజలాల రాక మొదలైంది. జలాశయానికి వచ్చే ప్రవాహం పెరుగుదల ఆ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అది క్రమంగా పెరిగే అవకాశం ఉంది.
– శ్రీనివాసకుమార్, ఈఈ, సోమశిల ప్రాజెక్టు

తరుణీ తరుణం

మొబైల్ యాప్‌లో సభ్యుల వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల సభ్యుల సమావేశాలను ఒకప్పుడు మమ అనిపించేవాళ్లు. అవసరం లేకున్నా రుణం తీసుకోవడం.. ఒకరి బదులు మరొకరు తీసుకోవడం.. పూర్తిస్థాయిలో సభ్యులు లేకుండా రుణాలు పొందడం తదితర చర్యలు అక్రమాలకు తావివ్వడంతో పాటు లక్ష్యం దెబ్బతినేది. ఈ తరహా పరిస్థితులను చక్కదిద్దడంతో పాటు పొదుపు మహిళలను మరింత శక్తిమంతులుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ముఖ కవళికల ఆధారంగా..

జిల్లాలో 38,021 స్వయం సహాయక సంఘాలు ఉండగా- వీటిలో 3,80,210 మంది సభ్యులు ఉన్నారు. ఇకపై వీరంతా రుణం పొందాలంటే స్వయంగా బయోమెట్రిక్ వేయాల్సిందే. ఇందుకోసం వీఏవోలు ఒక్కో సభ్యురాలి నుంచి ముఖ కవళికలతో కూడిన మూడు చిత్రాలు తీసుకుని ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇప్పటికే 34,049 సంఘాల్లోని 3,40,490 మంది సభ్యుల చిత్రాలు అప్‌లోడ్ చేసి.. వాటిని ఏపీఎం లాగిన్లకు, 14,538 సంఘాల సమాచారాన్ని బ్యాంకర్లకు పంపించారు.

మొబైల్ యాప్‌లో..

మహిళలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని సభ్యులను చిన్నతరహా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణమైన అవసరాలు గుర్తించేందుకు ఇప్పటికే సర్వే చేపట్టారు. ఆయా అంశాలు యాప్‌లో నమోదు చేస్తున్నారు. రుణ మంజూరులో పారదర్శకత పాటించడంతో పాటు సభ్యులకు ఈ ఏడాది ఎలాంటి రుణం? ఎంత? ఎప్పుడు కావాలి? అనే అంశాలను సేకరించేందుకూ సూక్ష్మ రుణ ప్రణాళిక సర్వేను నిర్వహిస్తోంది. వీటిని సీసీల ద్వారా బ్యాంకర్లకు నివేదిస్తారు. స్త్రీనిధి, ఉన్నతి వివరాలు ఏపీఎం లాగిన్‌లోనూ ఉంటాయి.

- దీనిపై డీఆర్‌డీఏ పీడీ నాగ రాజకుమారి మాట్లాడుతూ.. మరో వారం రోజుల్లో సర్వే పూర్తవుతుంది. ఇక నుంచి సభ్యుల నగదు లావాదేవీలన్నీ ఆన్‌లైన్ లోనే జరుగుతాయి. అక్రమాలకు అవకాశం ఉండదు అని అన్నారు.

ఇదీ సంగతి

యాప్‌లో నమోదు పూర్తయిన సంఘాలు	34,049
ఏడాదిలో అవసరమైన రుణం	రూ. 1750 కోట్లు
రుణం అవసరం లేదన్న సంఘాలు	9,693

క్రీడలతో మానసిక ఉల్లాసం

క్రీడాజ్యోతిని వెలిగించి.. ఆటలను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఉద్యోగులు క్రీడలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ ఆనంద్ ఉద్బోధించారు. శుక్రవారం ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో పదో జిల్లా రెవెన్యూ క్రీడోత్సవాలు అట్టహాసంగా ప్రారంభించారు. కలెక్టర్ ఆనంద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, జేసీ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, రెవెన్యూ అధికారులు పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శాంతికపోతాలను ఎగురవేశారు. అంతకు ముందు క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నిత్యం పనిఒత్తిడి, సమయానికి భోజనం లేకుండా రెవెన్యూ ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, క్రీడలతో కాస్త మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశానికే రెవెన్యూ వ్యవస్థ తలమానికమన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ క్రీడల స్ఫూర్తితో న్యాయశాఖలోని ఉద్యోగులకూ నిర్వహించే యోచన చేస్తామన్నారు. కలెక్టర్, జేసీ వాలీబాల్ పోటీలను ప్రారంభించి.. కాసేపు సరదాగా ఆడారు. అనంతరం పరుగుపందెం పోటీలు ప్రారంభించారు. ఇన్‌ఛార్జి డీఆర్వో హుస్సేన్‌సాహెబ్, నెల్లూరు, కావలి ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ, డీఎస్వో విజయకుమార్, మెప్మా పీడీ లీలారాణి, కలెక్టరేట్ ఏవో విజయకుమార్, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లంపాటి పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైజంప్ చేస్తున్న ఉద్యోగిని

యూరియా కొరత.. ఆపై ధరల మోత

రైతులు పంటల సాగులో విరివిగా ఉపయోగించే యూరియా 15 రోజుల నుంచి అందుబాటులో లేదు. స్టాకు లేదని జిల్లాలోని కోఆపరేటివ్ సొసైటీలో బోర్డులు ప్రదర్శిస్తున్నారు. రూ. 266 అమ్మాల్సిన యూరియాను.. ప్రైవేట్ వ్యాపారులు రూ. 350 నుంచి రూ. 400కు అమ్ముతున్నారు. సొసైటీల్లో నానో యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నా.. ప్రచారం లేకపోవడంతో రైతులు ఉపయోగించడం లేదు. తెచ్చిన స్టాకు మూలన పెట్టారు. యూరియాను అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.
– ఈనాడు, నెల్లూరు

ఈ- వ్యర్థం.. వదిలిద్దాం!

సేకరణ కేంద్రాల ఎత్తివేతతో ఆచరణ అపహాస్యం

నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలో సేకరించిన ఈ-వ్యర్థాలు (పాత చిత్రం)

ఈనాడు, నెల్లూరు: మనిషి గమ్యమంతా ప్రస్తుతం ఎలక్ట్రానిక్ పరికరాలతో ముడిపడి సాగుతుండగా- అదే సమయంలో పాడైనవి సక్రమ పద్ధతిలో శుద్ధి చేయకుండా ఎక్కడపడితే అక్కడ పడేసి చేతులు దులుపుకొంటున్న పరిస్థితి నెలకొంది. దాంతో వాటి నుంచి వెలువడే ప్రమాదకర రసాయనాలు, వాయువులు మనుషుల ప్రాణాలను హరిస్తున్నాయి. దాంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ విషయంపై దృష్టిసారించింది. ఈ ఏడాది ఏప్రిల్ 19వ తేదీ నెల్లూరు నగరంతో పాటు ఇతర పట్టణాల్లోనూ సేకరణ కేంద్రాలు ప్రారంభించారు. దెబ్బతిన్న టీవీలు, మిక్సీలు, కంప్యూటర్ మౌస్‌లు, సెల్‌ఫోన్ ఛార్జర్లు.. ఇలా తొలి రోజు నగరంలో 250 కిలోల ఈ-వ్యర్థాలను స్థానికులు అందజేశారు. ఎవరు ఏమిచ్చారో పుస్తకంలో నమోదు చేసుకుని మరీ తీసుకున్నారు. అంతే.. మరుసటి రోజు నుంచి ఈ కేంద్రాలు తెరచుకోలేదు. సిబ్బంది జాడే లేదు. వార్డు సచివాలయాల్లో తీసుకుంటారని అధికారులు చెబుతున్నా.. ప్రచారం లేక పౌరులు వెళ్లడం లేదు. సచివాలయాల్లో పనిచేసే కొందరు.. చెత్త సేకరణ సమయంలో ఈ-వ్యర్థాలు కనిపిస్తే విడిగా తీసుకొచ్చి అందించాలని సూచిస్తున్నారు.

ఆరంభ శూరత్వమేనా!

ఈ వ్యర్థాల్లో కాడ్మియం, క్రోమియం, లెడ్, ప్లాస్టిక్ వంటి వాటిని సేకరించి సంపద సృష్టించాలన్నది ప్రభుత్వ ఆశయం. ప్రతి ఇంట్లో.. ఇప్పుడు ఈ- వ్యర్థాలు ఉంటున్నాయి. చాలా మంది వీటిని బయట పారేయలేక.. అటకపై పడేస్తున్నారు. ఇలాంటి వాటిని రీసైక్లింగ్ చేసేందుకు కొన్ని ప్రైవేటు సంస్థలు ముందుకొచ్చాయి. దాంతో ప్రభుత్వ ఆదేశాలతో నెల్లూరులో కలెక్టర్, కమిషనర్లు కార్యక్రమాన్ని ప్రాంభించారు. 700 కిలోలు సేకరించారు.

- దీనిపై ఇన్‌ఛార్జి అధికారి సాయికృష్ణ మాట్లాడుతూ.. ఈ-వ్యర్థాల సేకరణ పాయింట్‌ను నగరపాలక సంస్థలో నిర్వహిస్తున్నామన్నారు. అవగాహన కల్పిస్తామన్నారు.

సూక్ష్మ సేద్యానికి మోక్షం!

ఈ ఏడాది అమలు లక్ష్యం 6వేల హెక్టార్లు

బిందు, తుంపర సేద్యంపై రైతులతో మాట్లాడుతున్న జిల్లా అధికారి

ఈనాడు, నెల్లూరు: గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను కొద్దిగా చెల్లించడంతో ఇన్నాళ్లు ముఖం చాటేసిన కంపెనీలు బిందు, తుంపర సేద్య కంపెనీలు పరికరాల సరఫరాకు ముందుకొస్తుండగా.. వచ్చే అయిదేళ్లలో సూక్ష్మ సేద్యాన్ని మరింత విస్తరించేలా ప్రభుత్వం స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలోనూ పొందుపరిచింది.

- ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం(ఏపీఎంఐపీ), ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన(పీఎంకేఎస్‌వై) కింద రైతులకు రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలను రెండు దశాబ్దాలుగా అందిస్తుండగా- జిల్లాలో సుమారు 20వేల హెక్టార్లల్లో చేస్తున్నట్లు అంచనా. వైకాపా ప్రభుత్వ హయాంలో మొదటి మూడేళ్లు ఈ పథకాన్ని పక్కన పెట్టారు. చివరి రెండేళ్లు హడావుడి చేసినా.. నామమాత్రంగా ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. బకాయిలనూ చెల్లించకపోవడంతో కంపెనీలు పరికరాల సరఫరాను నిలిపివేశాయి. కూటమి ప్రభుత్వం ఆ బకాయిల్లో కొంత జమ చేయడంతో పాటు తాజాగా మరో రూ. 100 కోట్లు చెల్లించేందుకు సిద్ధమవడంతో.. పరికరాల అందజేతకు కంపెనీలు సిద్ధమయ్యాయి.

3,103 మంది దరఖాస్తు

జిల్లాలో 2025-26 సంవత్సరానికి 6వేల హెక్టార్లలో సూక్ష్మసేద్యం సాగు లక్ష్యంగా నిర్దేశించగా. . ఇప్పటికే రైతు సేవా కేంద్రాల ద్వారా 3103 మంది.. 3806. 86 హెక్టార్లలో సాగుకు అవసరమైన పరికరాలకు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 762 మందికి చెందిన 1080 హెక్టార్ల పొలం పరిశీలన పూర్తయింది. 619 మందికి చెందిన 870 హెక్టార్లకు అంచనాలు సిద్ధం చేశారు. 123 మంది 125.37 హెక్టార్లకు సంబంధించి తమ వాటా నగదు చెల్లించారు. త్వరలోనే వీరికి పరికరాలు, సామగ్రి పంపిణీ చేస్తారని అధికారులు చెబుతున్నారు.

రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు

బిందు, తుంపర సేద పరికరాలకు దరఖాస్తు చేయాలంటే.. నీటి వసతి, విద్యుత్తు సౌకర్యం ఉండాలి. ఆధార్‌కార్డు, 1-బీ, బ్యాంకు పాస్‌బుక్, గ్రామ రెవెన్యూ పటంతో స్థానిక రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చు. రైతు కోరుకున్న కంపెనీ నుంచి పరికరాలు తెప్పించుకునే వీలుంది. ఎస్సీ, ఎస్టీలకు కాకుండా.. మిగిలిన రైతులకు అయిదు ఎకరాల్లోపు పంటల సాగుకు 90 శాతం, అయిదు నుంచి 10 ఎకరాల్లోపు 70 శాతం, పది నుంచి 12.5 ఎకరాలకు 50 శాతం రాయితీపై పరికరాలు అందిస్తారు. తుంపర సేద్య పరికరాలను అందరికీ 50 శాతం రాయితీపై అందిస్తారు.

వచ్చేస్తున్నాయ్.. కంటైనర్ దుకాణాలు

నగరంలో స్మార్ట్ బజార్ పనులు వేగవంతం

సిద్ధమవుతున్న కంటైనర్ దుకాణాలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన 'స్మార్ట్ స్ట్రీట్ బజార్' పనులు జోరందుకున్నాయి. మూవబుల్ కంటైనర్లలో దుకాణాలు సిద్ధమవుతున్నాయి. ఒక్కో కంటైనర్ దుకాణాన్ని రూ. 6 లక్షలతో తీర్చిదిద్దుతున్నారు.

మైపాడు రోడ్డులో... నగరంలోని మైపాడు రోడ్డు.. జాఫర్‌సాహెబ్ కాలువ ప్రాంతంలో 'స్మార్ట్ స్ట్రీట్ బజార్' ఏర్పాటు చేశారు. ఇక్కడ 200 దుకాణాలను ఏర్పాటు చేసి.. చిరు వ్యాపారులకు అందించనున్నారు. ఒక్కో కంటైనర్‌లో నాలుగు దుకాణాలు నిర్మిస్తున్నారు. వాటికి సౌర విద్యుత్తు, ప్రాంగణంలో ఆహ్లాదకర పచ్చదనం, పార్కింగ్ సౌకర్యం, కంటైనర్లపై కూర్చొని.. ఆహార పదార్థాలు తినేలా హోటల్ తరహా సౌకర్యం కల్పిస్తున్నారు. ఉచిత వైఫై, సెల్ఫీ పాయింట్, తాగునీరు, మరుగుదొడ్లు, రంగురంగుల విద్యుద్దీపాలతో తీర్చిదిద్దనున్నారు.

చిరు వ్యాపారికి రూ. 2 లక్షల రుణం

చిరు వ్యాపారులపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా మెప్మా ఆధ్వర్యంలో రూ. 2 లక్షల చొప్పున రుణం అందిస్తున్నారు. నగరంలో అయిదు వేల మంది చిరు వ్యాపారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారంతా దరఖాస్తు చేసుకున్నారు. సోషల్ ఆడిట్ ద్వారా లబ్ధిదారుల తుది జాబితా తయారు చేశారు. మొదటి విడత 200 దుకాణాలు నిర్మించి.. అందిస్తారు. లాటరీ పద్ధతిలో షాపులు, స్థలాలు కేటాయించారు. దుకాణాల దగ్గర తగిన భద్రతా చర్యలు చేపడుతున్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our NELLORE BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
FT VZ	40	1,25,000	50,00,000
FT D	40	50,000	20,00,000
FT N	40	12,500	5,00,000
LT X	50	20,000	10,00,000

Please Contact Branch Manager **Mr. K.NAGESH BABU,** for further details. Mobile No: 8008143425
Land Line: 0861 - 2328451

GEETHANJALI
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
AUTONOMOUS, NAAC "A" Grade, Accredited by NBA, Nellore

AP POLYCET - 2025 1st Phase Allotments లో నెల్లూరు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపిన తల్లిదండ్రులకి మరియు విద్యార్థులకు మా హృదయపూర్వక అభినందనలు.

Branches Offered : DCME, DECE, DEEE, DME, DCE
EAPCET / POLYCET Code: GTNN
10-07-2025 గురువారం నుండి తరగతులు ప్రారంభమైనవి
వివరాలకు సంప్రదించండి : www.gist.edu.in
Cell: 99125 66220, 89850 07473, 80083 11214.

(c) eenadu

రోడ్డు కోత.. ప్రయాణికుల కలత

ఇందుకూరుపేట మండలం మైపాడు వెళ్లే మార్గంలో నారాయణరెడ్డిపేట మలుపు వద్ద పంట కాలువపై రోడ్డు కోతకు గురైన ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. మరమ్మతులు చేయకపోయినా.. కనీసం ప్రమాదాన్ని తెలుపుతూ హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. కోతకు గురైన కాలువ రోడ్డుకు రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

– ఈనాడు, నెల్లూరు

శిథిలమై... కూలేందుకు సిద్ధమై

వెంకటాచలం మండలం సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి నక్కల కాలువకు వెళ్లే ఎల్లువ కాలువపై నిడిగుంటపాళెం వద్ద సుమారు మూడు దశాబ్దాల క్రితం కల్వర్టు నిర్మించారు. ప్రస్తుతం కాలువపై ఉన్న రక్షణ గోడలు కూలిపోవడంతో పాటు, కల్వర్టు శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు వెళుతుండటంతో ఎప్పుడు కూలుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి నూతన కల్వర్టు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, వెంకటాచలం

ప్రమాదపుటంచున ఆహ్లాదం

సోమశిల జలాశయం వద్ద ఇటీవల పర్యాటకుల తాకిడి పెరిగింది. జలాశయం, పరిసర ప్రాంతాలను తిలకిస్తూ ఆహ్లాదంగా గడిపేందుకు సందర్శకులు వస్తున్నారు. పర్యాటకులు సెల్ఫీలు, నదిలో దిగేందుకు ప్రమాద ప్రాంతాల వద్దకు వెళుతున్నారు. కొందరు పర్యాటకులు జాగ్రత్తలు పాటించకుండా డైవర్షన్ కాలువ బ్రిడ్జి కిందకు వెళ్లి విన్యాసాలు చేస్తున్నారు. అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు చెబుతున్నారు. ప్రాజెక్టు డీఈ రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పోలీసుల సహాయంతో జలాశయ పరిసర ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, అనంతసాగరం

విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం మెరుగుకు కృషి చేయండి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రాథమిక తరగతుల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ఒ.ఆనంద్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బడి పిల్లల ప్రావీణ్యతపై నిర్వహించిన పరాఖ్ సర్వేక్షన్ సర్వే ఫలితాలపై ఉప, మండల విద్యాశాఖ అధికారులు, డైట్ అధ్యాపకులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో పిల్లల విద్యా సంబంధ విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల నాణ్యత ప్రమాణాలను పెంచాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు, సమగ్ర శిక్షా ఏపీసీ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికా సంరక్షణ చట్టాలపై అవగాహన

మర్రిపాడు, ఆత్మకూరు, న్యూస్‌టుడే: జీవించే, రక్షణ, భావప్రకటన హక్కు, బాలికా సంరక్షణ అభివృద్ధికి సంబంధించిన చట్టాలపై విద్యార్థినులకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అవగాహన కల్పించారు. శుక్రవారం మర్రిపాడు కస్తూర్బా విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. ఆత్మకూరులో గురుకుల పాఠశాలను తనిఖీచేసి విద్యార్థులు, ఉపాధ్యాయినులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

విద్యార్థినులతో భోజనం చేస్తున్న పద్మావతి

చేపల చెరువులు పరిశీలించిన త్రిసభ్య కమిటీ

చేజర్ల, న్యూస్‌టుడే: అనుమతిలేని చేపల చెరువుల కారణంగా పంట పొలాలకు ఇబ్బంది కలుగుతోందని కోటితీర్థం రైతులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఆత్మకూరు ఆర్డీవో పావని ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ శుక్రవారం గ్రామంలో విచారించారు. పంట పొలాలు, చేపల చెరువులు, ముంపునకు గురైన భూములను పరిశీలించారు. సంబంధిత శాఖల నివేదికల అనంతరం కార్యాచరణ చేపడతామని ఆర్డీవో ఫిర్యాదుదారులకు వివరించారు.

తెల్లరాయి అక్రమ నిల్వల స్వాధీనం

సైదాపురం, న్యూస్‌టుడే: సైదాపురం సమీపంలో తెల్లరాయి అక్రమ నిల్వలపై మైనింగ్‌శాఖ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలోని అనధికార యార్డులో నిల్వ ఉంచిన వాటిని సీజ్ చేసి స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగించారు. దీనిపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

విద్యార్థులు.. లక్ష్య సాధకులు

ఏపీ పీజీసెట్‌లో ఉత్తమ ర్యాంకులు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు ఆశలకు అనుగుణంగా ఆ విద్యార్థులు శ్రమిస్తున్నారు. అధ్యాపకుల ప్రోత్సాహంతో ప్రతిభ చూపుతున్నారు. ఇటీవల వెల్లడించిన ఏపీ పీజీసెట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి, కార్పొరేట్ విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోమని నిరూపించారు కందుకూరులోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు. ఇదే స్ఫూర్తితో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం తమ కళాశాల కీర్తికి నిదర్శనమని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రవికుమార్, ప్రొఫెసర్ రాజగోపాల్ హర్షం వ్యక్తం చేశారు.

ఇంగ్లీషు ప్రొఫెసర్‌నవుతా కాకాని శామ్సన్

వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురానికి చెందిన కాకాని కొండయ్య, నరసమ్మల కుమారుడు శామ్సన్. చిన్న వయసులోనే తల్లిదండ్రులు మృతి చెందగా, అమ్మమ్మ దగ్గర ఉంటున్నారు. కళాశాలలో బీఏ పూర్తి చేశారు. ప్రస్తుతం ఏపీ పీజీసెట్ ఆంగ్ల విభాగంలో 58వ ర్యాంకు సాధించారు. ఎంఏ పూర్తిచేసి ప్రొఫెసర్ కావాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నారు. పేద విద్యార్థులకు ఇంగ్లీషు నేర్పేందుకు కృషిచేస్తానని తెలిపారు.

మొక్కలపై పరిశోధన చేస్తా ఎస్.కె.ఉజ్మా

పట్టణానికి చెందిన ఎస్.కె.మస్తాన్‌వలి, హసీనాబీల కుమార్తె ఎస్.కె.ఉజ్మా. ఇటీవల విడుదలైన ఫలితాల్లో బోటనీ విభాగంలో 42వ ర్యాంకు సాధించారు. తండ్రి సెక్యూరిటీ గార్డు కాగా తల్లి టైలరింగ్ వృత్తి. ఎంఎస్సీ బోటనీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొక్కల్లో జన్యుపరమైన పరిశోధనలు చేసి నూతన మొక్కలు కనుగొనాలని ఉందని చెబుతున్నారు.

ఆంగ్లంలో పీహెచ్‌డీ ఇట్టా సింధూజ

కందుకూరుకు చెందిన ఇట్టా సింధూజ. తండ్రి తిరుపాలు వ్యవసాయం చేస్తుంటారు. తల్లి వరలక్ష్మి ప్రభుత్వ ఉపాధ్యాయిని. టీఆర్ఆర్‌లో డిగ్రీ పూర్తిచేసిన సింధూజ తమిళనాడు, కేరళ సెంట్రల్ విశ్వవిద్యాలయాల్లో నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షల్లో రెండింటిలోనూ అర్హత సాధించింది. తమిళనాడులో ఎంఏ ఇంగ్లీషు చదివేందుకు సన్నద్ధమవుతోంది. భవిష్యత్తులో పీహెచ్‌డీ చేసి ఆంగ్లంలో మరింత పట్టు సాధించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నారు.

సివిల్స్ వైపు దృష్టి సారిస్తా

మద్దిరాల శివ.. టంగుటూరుకు చెందిన మద్దిరాల వెంకట్రావు, పద్మ దంపతులు.. కూలి పని చేస్తుంటారు. వీరి కుమారుడు శివ డిగ్రీ పూర్తి చేశారు. పొలిటికల్ సైన్స్ విభాగంలో 161వ ర్యాంకు సాధించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో సీటు పొంది పీజీ పూర్తి చేసి సివిల్స్‌లో ర్యాంకు సాధించడమే ధ్యేయమని చెబుతున్నారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు అవకాశం

సంగం, ముత్తుకూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఎనిమిది బాలికల గురుకుల పాఠశాలల్లో పదో తరగతి, సీనియర్ ఇంటర్‌లో ప్రవేశాల కోసం సాంఘిక సంక్షేమ శాఖ ప్రత్యేక అవకాశం కల్పిస్తూ గురువారం రాత్రి నిర్ణయం తీసుకుంది. సంగం, బుచ్చిరెడ్డిపాళెం, కోడూరు, ముత్తుకూరు, బోగోలు, ఆదూరుపల్లి, కందలేరు, పెద్దపవనిలో పాఠశాలలున్నాయి. వాటిలో ప్రవేశం కోసం తమ దరఖాస్తులను నెల్లూరులోని గురుకుల పాఠశాలల కన్వీనర్ కార్యాలయంలో అందించాలని సూచించారు. సీనియర్ ఇంటరులో ప్రవేశం కోరే విద్యార్థులు జూనియర్ ఇంటర్‌లో 50 శాతం మార్కులు సాధించి ఉండాలని సంగం పాఠశాల ప్రధానాచార్యులు సుమతి శుక్రవారం తెలిపారు.

కువైట్‌లో నిర్మాణరంగ ఉద్యోగాలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కువైట్ దేశంలో నిర్మాణ రంగంలో ఉద్యోగావకాశాలు ఉన్నాయని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యూం ప్రకటనలో తెలిపారు. ఐటీఐ, డిప్లొమా విద్యార్హత కలిగి.. 25 నుంచి 50ఏళ్ల మధ్య వయసు కలిగిన వారు కువైట్లో రెండేళ్ల పాటు వారానికి ఆరు రోజుల వంతున.. రోజుకి 9గంటల చొప్పున పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇంటర్వ్యూ, టెక్నికల్ స్కిల్స్ ఆధారంగా నియామక ప్రక్రియ జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాల నుంచి ఐదేళ్లపాటు అనుభవం ఉన్న వారికి ఉచిత వసతి, రవాణా సదుపాయం కల్పిస్తారని వివరించారు. వైద్య సౌకర్యంతో పాటు వీసా, ప్రాసెసింగ్ ఖర్చులు, విమాన టికెట్లను నిర్మాణ సంస్థలు భరిస్తాయన్నారు. ఈనెల 12న రిజిస్ట్రేషన్ చేసుకోవాలని.. వివరాలకు 79896 13024, 99888 53335, 87126 55686, 87901 18349, 87901 17279 నంబర్లను సంప్రదించాలని కోరారు.

కాకాణి మీద పెట్టినవన్నీ సక్రమ కేసులే : సోమిరెడ్డి

పొదలకూరు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీద పెట్టినవన్నీ సక్రమ కేసులేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పొదలకూరు మండలం ఇనుకుర్తి గ్రామంలో ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో సోమిరెడ్డి మాట్లాడుతూ... వైకాపా నాయకులు అక్రమ కేసులని చెబుతున్నా అన్నీ సక్రమమేనని స్పష్టం చేశారు. జిల్లా చరిత్రలో మాజీ మంత్రి ఇన్ని రోజులు జైల్లో గడపటం ఇదే ప్రథమమని చెప్పారు. నాయకులు మస్తాన్‌బాబు, మల్లికార్జున్, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● పీ4 కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు పంచాయతీని అదాని కృష్ణపట్నం పోర్టు దత్తత తీసుకుందని, స్థానికంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పోర్టు ప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం సోమిరెడ్డి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. డంపింగ్ యార్డ్, స్టేడియం, కల్యాణమండపం నిర్మించే ప్రాంతాలను పరిశీలించి మాట్లాడారు. ముత్తుకూరుతో పాటు, గోపాలపురం, కృష్ణపట్నం గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని పది గిరిజన కాలనీలను పామాయిల్ కర్మాగారాల నిర్వాహకులు దత్తత తీసుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఇనుకుర్తిలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

ప్రసన్నకుమార్‌రెడ్డిపై కేసులో వివరాలు ఇవ్వండి

కోవూరు పోలీసులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: తెదేపా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో వైకాపా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై నమోదు చేసిన కేసులో పూర్తి వివరాలు సమర్పించాలని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు పోలీసులను హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈనెల 15కు వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు శుక్రవారం ఈమేరకు ఉత్తర్వులిచ్చారు. ప్రసన్నకుమార్‌రెడ్డి తరఫు న్యాయవాది సుబోధ్ వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్‌పై నమోదు చేసిన సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు జైలుశిక్షకు వీలున్నవేనన్నారు. పిటిషన్‌పై త్వరగా విచారణ జరపాలని కోరారు. ఆ అభ్యర్థనపై న్యాయమూర్తి స్పందిస్తూ.. ఏడేళ్లలోపు జైలుశిక్షకు వీలున్న కేసులో అరెస్టు గురించి ఆందోళన పడాల్సిన అవసరం ఏముందని వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ స్పందిస్తూ వ్యాజ్యం మొదటిసారి విచారణకు వచ్చిందన్నారు. వివరాలు సమర్పించేందుకు కొంత సమయం కావాలని కోరారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ. 9,347
సవర ధర:	రూ. 74,776
వెండి (గ్రాము :	రూ. 116. 40

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	103
రిటైల్	125
లేయర్	112
బ్రాయిలర్స్	181
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	206
లేయర్ మాంసం	190

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్	119
లేయర్	112
బ్రాయిలర్స్	216
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	240
లేయర్ మాంసం	190

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి చర్యలు

'న్యూస్‌టుడే'తో ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్

"అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీ, సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొన్ని కేంద్రాల భవనాలు పూర్తి కాలేదు. కలెక్టర్ అనుమతితో ఖాళీల భర్తీకి, భవనాల పూర్తికి చర్యలు తీసుకుంటున్నాం. చాలామంది చిన్నారులకు ఆధార్ కార్డులు లేవు. వారికి కార్డులు అందేలా కృషి చేస్తున్నాం"

అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొన్న పలు సమస్యలపై 'న్యూస్‌టుడే'తో ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్

న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ)

జిల్లావ్యాప్తంగా ఉన్న పోస్టుల ఖాళీలు, భవనాలు పూర్తికాకపోవడంపై నివేదికల్ని సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాం. జిల్లాలో కార్యకర్తల పోస్టులు 2,705 ఉంటే, అందులో 2654 మంది పనిచేస్తున్నారు. అంగన్‌వాడీ పోస్టులు 51, మినీ అంగన్‌వాడీ పోస్టులు పది, సహాయకుల పోస్టులు 147 ఖాళీలు ఉన్నాయి. అధికారుల పోస్టులు కూడా కొన్ని ఖాళీలున్నాయి. అందులో సీడీపీవో పోస్టులు ఆరు, గ్రేడ్-1 సూపర్‌వైజర్లు 19, గ్రేడ్- 2 పోస్టులు 32 ఖాళీలుండగా.. వీటి భర్తీ విషయం రాష్ట్ర ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం.

ఆధార్ కార్డులు లేని చిన్నారులు

కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో చాలామందికి ఆధార్‌కార్డులు లేవు. వారికి కార్డులు వచ్చేలా కృషి చేస్తున్నాం. జిల్లాలోని 38 మండలాల్లో 12 ప్రాజెక్టుల పరిధిలో ఆరేళ్ల నిండిన చిన్నారులు 1.32లక్షల మంది ఉన్నారు. వారిలో 7,579మందికి ఆధార్‌కార్డులు రావాల్సి ఉంది. అందరికీ వచ్చేలా చూస్తాం. జడ్పీ సహకారంతో 30 మండలాల పరిధిలో 43 అంగన్‌వాడీ భవనాల పనులు జరుగుతున్నాయి. వాటిలో ఇప్పటికే 19 పూర్తి దశకు చేరుకున్నాయి. మరో 17 పురోగతిలో ఉన్నాయి. ఏడు భవనాల పనులు పూర్తి కాలేదు. ఉపాధి హామీ పథకం కింద 12 ప్రాజెక్టుల పరిధిలో 152 భవనాలు కొత్తగా మంజూరయ్యాయి. వాటిలో 25 పూర్తయ్యాయి. మిగిలినవాటి విషయంలో కూడా శ్రద్ధ తీసుకుని ఆయా శాఖల సమన్వయంతో పూర్తి చేయిస్తాం. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయి. మిగిలిన వాటిపై కూడా వారికి అండగా నిలుస్తాం' అని తెలిపారు.

బంధువులే కడతేర్చారు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి శ్రీనగర్ కాలనీలోని అల్‌ఖైర్ ఫంక్షన్‌హాల్‌లో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కొండాపురం మండలం గరిమెనపెంటకు చెందిన **షేక్ మహమ్మద్ హమీద్**(39) ఉదయగిరిలోని బీసీ కాలనీకి చెందిన రేష్మాతో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. గతంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. ఉదయగిరి మండలం వెంగళరావునగర్ గ్రామానికి చెందిన తన సమీప బంధువులతో కలిసి 2023లో ఆర్టీసీ డిపో వెనుక శ్రీనగర్ కాలనీలో అల్‌ఖైర్ ఫంక్షన్ హాల్ నిర్మించారు. ఆర్థిక లావాదేవీల విషయమై ఏడాదికి పైగా వివాదం నెలకొనడంతో పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఈ వ్యవహారమంతా కోర్టు పరిధిలో ఉంది.

తాళం వేసేందుకు వెళ్లి.. సమీప బంధువులు ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్నారని హమీద్ శుక్రవారం రాత్రి కొందరు యువకులతో కలిసి తాళం వేసేందుకు వెళ్లాడు. విషయం తెలుసుకున్న వెంగళరావునగర్‌కు చెందిన బంధువులు గుంటుపల్లి ఉమర్‌అలీ, హనీఫ్‌లు బైకులో చేరుకొని కత్తి, రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ హమీద్ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. నిందితులు పెద్దగా కేకలు వేస్తూ అక్కడే ఉన్న బేసిన్ వద్ద ఆయుధాలను శుభ్రం చేసుకొని పరారయ్యారు. వెంట వచ్చిన యువకులు పోలీసు స్టేషన్‌కు చేరుకొని చెప్పడంతో ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి, శ్రీను సిబ్బందితో కలిసి ఘటనా స్థలంలో మృతదేహం పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం కలిగిరి సీఐ వెంకటనారాయణ, క్లూస్‌టీం సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి హత్య చేసి పారిపోయిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టారు.

కరేడులో బలవంతపు భూసేకరణ నిలిపేయాలి

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఉలవపాడు మండలం కరేడులో ఇండోసోల్ కంపెనీ ఏర్పాటుకు బలవంతపు భూసేకరణను నిలిపివేయాలంటూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ రాశారు. 8458 ఎకరాలను షిర్డీసాయి ఎలక్ట్రికల్ అనుబంధ సంస్థకు ఇవ్వడం దారుణమని లేఖలో పేర్కొన్నారు. భూసేకరణ చేపడితే కరేడు భూములతో పాటు ఉప్పరపాలెం,రామకృష్ణాపురం, బొట్టనగుంట గ్రామాలు కనుమరుగవుతాయన్నారు. ముందుగా గ్రామసభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాల మేరకు భూములు సేకరించాలనే కనీస నియమాన్ని పాటించలేదన్నారు. శాంతియుత ప్రదర్శన చేస్తున్నవారిపై పోలీసులు అక్రమంగా అరెస్టులు చేశారన్నారు. నాటి వైకాపా ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చేపట్టగా 'ఇండోసోల్ జగన్ బినామీ కంపెనీ అని.. ఇది ల్యాండ్‌స్కాం' అంటూ ఆనాడు మీరు ఆరోపించారంటూ ముఖ్యమంత్రిని ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. ప్రస్తుతం కరేడు ప్రజలు భూసేకరణపై వ్యతిరేకత వ్యక్తం చేసినా ఏకపక్షంగా సేకరణ చేయడం తగదన్నారు. గ్రామస్థులపై అక్రమ కేసులు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని లేఖలో వెల్లడించారు.

పార్టీలో చేరిన విజయలక్ష్మితో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తదితరులు

తెదేపా గూటికి జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్

నెల్లూరు (మార్కెట్ సెంటర్) : ఇందుకూరుపేట జడ్పీటీసీ సభ్యురాలు, జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ శ్రీహరికోట విజయలక్ష్మి తెదేపాలో చేరారు. నగరంలోని మాగుంట లేఅవుట్ వద్ద వీపీఆర్ నివాసంలో శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో ఆమెతోపాటు భర్త మాజీ ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్ తమ అనుచరులతో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు నచ్చకే తెదేపాలో చేరినట్లు తెలిపారు. తెదేపాలో ఏ కార్యకర్తకు అన్యాయం జరగదని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ముదివర్తిలో నాయకుల మధ్య చిన్నపాటి మనస్పర్థలు ఉండటంతో తెదేపా నేత ఇమామ్ బాష మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేశారని చెప్పారు. గ్రామస్థాయిలో నాయకుల మధ్య విభేదాలు లేకుండా కలిసిమెలిసి ఉండేలా కృషి చేస్తామన్నారు.

EENADU e Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc.) BA, B.Com., B.Sc., BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com., MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్థిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

REAL ESTATE

FLAT FOR SALE

నెల్లూరు సిటీ, ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో అపార్టుమెంట్, 3rd ఫ్లోర్‌లో 1560 Sft గల 3 BHK Flat, 40 లక్షలకే అమ్మకానికి కలదు. కొనదలచినవారు వివరాలకు సంప్రదించండి. ✆ 94415 82575

HOUSE FOR SALE

ఇల్లు అమ్మబడును
నెల్లూరు బాలాజీ నగర్ గీతాంజలి స్కూలు రోడ్డులో 47 అం॥ స్థలంలో 44 అం॥ కట్టుబడి గల 2 అంతస్తుల ఇల్లు అమ్మబడును.
80748 16969
99498 94102

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అల్లూరు మండలం, బట్రకాగొల్లు బస్టాండ్ పక్కన 20 అంకణముల ఇల్లు + షాపు, డబుల్ బెడ్ రూమ్ గల ఇల్లు అమ్మబడును. కేశవ ప్రొవిజన్స్, అల్లూరు. సంప్ర॥ ✆ 98494 15760

PLOT FOR SALE

అం॥ 30 వేల నుండి 4 లక్షల వరకు ద్వారకమయి, కాకుపల్లి, ఎన్టీఆర్ నగర్ హైవే, పద్మావతి, అల్లీపురంలలో ప్లాట్స్ బ్యాంకు లోనుతో అమ్మబడును. సంప్ర : 77020 23359

కృష్ణపట్నం పోర్టు, ముత్తుకూరు రోడ్డు, కాకుపల్లి మరియు బుచ్చిరెడ్డిపాళెం వద్ద వెంటనే ఇంటి నిర్మాణానికి అనువైన నుడా ప్లాట్లు, బ్యాంక్‌లోన్‌తో, కే॥ 15 లక్షలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొన్నవారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. ✆ 90320 14011

నెల్లూరు టౌన్‌కి దగ్గరగా అల్లీపురం, పెద్ద చెరుకూరు, 3వ మైలు, కొత్తకాలవ సెంటరు దగ్గర నుడా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ తక్కువ ధరకే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్. ✆ 91214 59131, 76619 63007

PLOTS FOR SALE
కమర్షియల్ ప్లాట్స్ : నెల్లూరు టౌన్ దగ్గరగా బొంబే హైవై, చెన్నై హైవే సమీపంలో నుడా & తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును. బ్యాంక్ లోన్ కలదు.
✆ 93469 48665
93817 79202

TO LET

Two Bedroom Flat Totally Renovated for Rent Flat No: 12, Raghava Apartment, Tekkemitta with Pooja, Attached Bath. Contact Sridhar. ✆ 97012 34748, 79835 10562

నెల్లూరు ఆచారి వీధి కలెక్టరేట్ ఎదురు లస్సీ షాప్ పక్క బిల్డింగ్‌లో 1st ఫ్లోర్ నందు 3 బెడ్ రూమ్ ఇల్లు, ఆఫీసులకు గానీ / ఫ్యామిలీస్‌కి గానీ అద్దెకి ఇవ్వబడును. ✆ 94411 23366

COMMERCIAL

నెల్లూరు అయ్యప్పగుడి సెంటర్, ఆటోనగర్ రోడ్డులో BSNL ఎక్స్ఛేంజ్ ఆఫీసు ఎదురుగా, 66 అం|| స్థలంలో, 4300 Sft అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 63002 33491

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ నెల్లూరులో పనిచేయుటకు అనుభవం కలిగిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టూ వీలర్ కంపల్సరీ, ఆకర్షణీయమైన జీతం. ✆ 95028 69730, 96000 39312

ఆత్మకూరులో రాబోయే ప్రతిష్ఠాత్మక వెంచర్, మదర్ ల్యాండ్ డెవలపర్స్ కంపెనీలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. Note: ఆత్మకూరు లోకల్ వారికి ప్రాధాన్యత. ఫ్రంట్ ఆఫీసు ఎగ్జిక్యూటివ్స్ (2F), ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ (1M), అకౌంటెంట్ (M/F). ✆ 89850 01001

శుభలక్ష్మి పసుపు సంస్థకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ -2, కలెక్షన్ బాయ్స్-3 కావలెను. పోతిరెడ్డిపాళెం. V ప్రభాకర్ ✆ 92478 88909

కావలెను
గీతామయి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు కావలెను.
సంప్రదించండి.
✆ 94400 96138, 80195 05040

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు
80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

కావలి

•కావలి • ఉదయగిరి • కందుకూరు

డిమాండ్లు నెరవేర్చాలి

కావలి, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తల జీతాలను పెంచాలని ఆశావర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండు చేశారు. శుక్రవారం కావలిలో నిర్వహించిన మహాసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్యారోగ్య శాఖకు చెందిన కార్యాచరణతోపాటు ఇతర పనులు కూడా అప్పగిస్తుండటాన్ని తప్పుబట్టారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు పసుపులేటి పెంచలయ్య, వసుంధరదేవి, రోజా, సౌందర్య, వరలక్ష్మి, స్రవంతి, హాజరత్తమ్మలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం నిర్వహణలో 12వ స్థానం

కావలి, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పారిశుద్ధ్యం నిర్వహణ అంశంలో రాష్ట్రంలోనే 12వ స్థానంలో నిలిచినట్లు కావలి కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ వెల్లడించారు. రాష్ట్రంలోని 77 పురపాలక సంఘాల్లో కావలికి ఈ స్థానం దక్కిందన్నారు. ఐవీఆర్ఎస్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించిందన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కావలి, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న నేపథ్యంలో కావలి గ్రామీణ పరిధిలో శనివారం కరెంటు సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈఈ చేజర్ల శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అంతరాయం ఉంటుందన్నారు. అలాగే కావలి- మద్దూరుపాడు అటునుంచి తుమ్మలపెంట సబ్‌స్టేషన్ 33కేవీ లైన్లను మెరుగుపరుస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బిట్రగుంటలో..

బిట్రగుంట: బోగోలు మండలంలో చెంచులక్ష్మీపురం, ముంగమూరు, వడ్డిపాళెం విద్యుత్తు ఉపకేంద్రాల మరమ్మతుల కారణంగా ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక డిస్కం ఏఈ జడరాయ ఒక ప్రకటనలో తెలిపారు.

త్వరలో రాయితీ బకాయిల విడుదల

మొక్కను నాటుతున్న డాక్టర్ కె.శ్రీనివాసులు

సీతారామపురం, న్యూస్‌టుడే: 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి ఉన్న రాయితీ బకాయిలు రూ.100కోట్లు రైతులకు త్వరలో విడుదల చేయనున్నట్లు రాష్ట్ర ఉద్యానశాఖ, పట్టుపరిశ్రమశాఖ సంచాలకులు డాక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. దుత్తలూరు మండలం వెంకటంపేటలో ఆయిల్ పామ్ రైతులతో శుక్రవారం ముఖాముఖి నిర్వహించారు. అనంతరం కలిగిరి మండలం కొత్తపేటలోని ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని, నర్సరీని పరిశీలించారు. రైతులు ఈ సాగుచేసినట్లయితే నాలుగోఏడాది నుంచి దిగుమతి ప్రారంభమవుతుందన్నారు. మొదటి మూడేళ్లపాటు రైతులు అంతరపంటగా పత్తి, వేరుసెనగ, కూరగాయలు, పూలమొక్కలు, అపరాలు సాగుచేసుకోవడంద్వారా ఆదాయాన్ని పొందవచ్చన్నారు. ఆయిల్‌పామ్‌మొక్కలతోపాటు వ్యవసాయ పరికరాలకు రూ.20వేల నుంచి రూ.1.50లక్షల వరకు రాయితీ లభిస్తుందన్నారు. జిల్లా ఉద్యానశాఖాధికారి ఎంవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 1,400 హెక్టార్లకుగాను 100హెక్టార్లలో మొక్కలు నాటారన్నారు. ఏపీఎంఐపీ పీడీ బి.శ్రీనివాసులు, 3ఎఫ్ ఆయిల్‌ఫాం కంపెనీ జీఎం విజయ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ షాక్ కొడుతోంది

అధికంగా బిల్లు వస్తోందంటున్న వినియోగదారులు

విద్యుత్తు అదాలత్‌లో ఫిర్యాదులు

న్యూస్‌టుడే, కావలి

విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో అధికంగా బిల్లులు వస్తున్నాయని వినియోగదారులు వాపోయారు. శుక్రవారం కావలిలో ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నాలుగు మండలాలకు సంబంధించి ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహించారు. ఛైర్‌పర్సన్‌గా విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి నేతృత్వంలో అర్జీలు స్వీకరించారు. ఆర్థిక, స్వతంత్ర సభ్యులు మధుకుమార్, విజయలక్ష్మి, డిస్కం ఎస్ఈ విజయన్, అకౌంట్స్ అధికారి మురళిరెడ్డి, కావలి ఈఈ కేవీఎస్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెరిగిన బిల్లులు కట్టలేకున్నామని.. బిల్లుల్లో వ్యత్యాసం పరిశీలించాలంటూ పాత,కొత్త బిల్లులను వినియోగదారులు అధికారులకు చూపించారు. సరఫరాలో అంతరాయాలు, నాణ్యత లేని విద్యుత్తుతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదులు చేశారు. ఛార్జీలు అధికమయ్యాయంటూ 17 మంది అర్జీలు ఇచ్చారు. స్మార్ట్ మీటర్లు వద్దని ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోలేదని సీపీఎం నాయకుడు తాళ్లూరి మాల్యాద్రి ఫిర్యాదు చేశారు. గౌరవరం, రాజువారిచింతలపాలెం గ్రామాల్లో సరఫరాలో అంతరాయాలు ఉన్నాయన్నారు. డిస్కం ఎస్ఈ విజయన్ మాట్లాడుతూ పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

సమస్యలు వివరిస్తున్న వినియోగదారుడు

రూ. 20వేలు బిల్లు వస్తోంది

సయ్యద్ మున్నా, జెండాచెట్టు

చిన్నపాటి మెకానిక్ షెడ్డుతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు ముందు మా షెడ్డుకు ప్రతి నెలా రూ.2వేల వరకు కరెంట్ బిల్లు వచ్చేది. ఇప్పుడు ప్రతి నెలా రూ.20వేలకు పైగానే వస్తోంది. అంత మొత్తం చెల్లించాలంటే కష్టంగా ఉంది.

సరఫరా సరిగా లేదు

రామిరెడ్డి కృష్ణారెడ్డి, పాతూరు

మా నివాసిత ప్రాంతంలో నిత్యం విద్యుత్తు సరఫరా సరిగా ఉండటం లేదు. అక్కడ విద్యుత్తు నియంత్రికను అభివృద్ధి చేస్తామన్నారు. ఆ ప్రతిపాదనలు అమలు చేయడం లేదు. రోజూ అర్ధరాత్రివేళల్లో కూడా సరఫరా నిలిచిపోతుంది. దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. సమస్య పరిష్కరించే చర్య తీసుకోవాలి. గతంలోనూ ఈ విషయమై ఫిర్యాదులు చేశాం. అధికారులు పట్టించుకోలేదు.

చర్యలు శూన్యం

కె.వెంకటేశ్వర్లు, గాయత్రినగర్

గతంలో రీడింగ్ ఎక్కువ వస్తుందని రుసుము చెల్లించి మరీ విద్యుత్తుశాఖ సిబ్బందితో ఇంటిలో మీటరును చూపించా. సాంకేతిక సమస్యలతో తప్పులున్నట్లుగా నిర్ధారించారు. అప్పట్లో అధికంగా వచ్చిన యూనిట్ల మొత్తాన్ని తగ్గిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు చర్యలు లేవు. రెండు సంవత్సరాలకు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాను.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: పట్టణంలోని వాణీనగర్ రెండో వీధి మొదటి విద్యుత్తు స్తంభానికి ఉన్న దీపం 15 రోజులు నుంచి వెలగడం లేదు. **- జిలానీబాషా**

సమాధానం: సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తాం. **- కె.అనూష, మున్సిపల్ కమిషనర్,- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

? గుడ్లూరు మండలంలోని ప్రధాన వీధిలో చేతిపంపులు మరమ్మతులకు గురయ్యాయి. **- వీరబాబు, స్థానికుడు**

✓ సరి చేయిస్తాం. **- వెంకటేశ్వరరావు, ఎంపీడీవో**

? ఉదయగిరి పట్టణంలోని బాలాజీనగర్‌లో గోమతి ప్రైవేటు పాఠశాల వద్ద మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. **- వెంకటేశ్వర్లు, స్థానికుడు**

✓ శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం. **- కరీముల్లా, పంచాయతీ కార్యదర్శి**

? లింగసముద్రంలో దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉంది. నివారణ చర్యలు చేపట్టాలి. **- మహేశ్**

✓ మందు పిచికారి చేయిస్తాం. **- మాధవరావు, పంచాయతీ కార్యదర్శి**

? కందుకూరు గ్రామీణం కొండముడుసుపాళెంలోని మహీధర్‌రెడ్డి కాలనీ వద్ద రహదారి పక్కనే చెత్త వేస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- కొండలరావు, గ్రామస్థుడు**

✓ పరిశీలించి శుభ్రం చేయిస్తాం.**- రత్నజ్యోతి, ఎంపీడీవో, - కందుకూరు గ్రామీణం**

ఎన్‌సీసీలో ప్రతిభ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీవివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌సీసీలో ఉత్తమ ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఎన్‌సీసీ 34బి ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ బి సర్టిఫికేట్ పరీక్ష నిర్వహించారు. అందులో మాస్‌డ్రిల్, రైఫిల్‌డ్రిల్, మాస్‌రీడింగ్ విభాగాల్లో కళాశాలకు చెందిన 32 మంది విద్యార్థులు మెరుగైన ప్రదర్శన చేసి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. హవల్దార్ సుధీర్‌కుమార్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ధ్రువీకరణ పత్రాలతో విద్యార్థులు

నాణ్యతా ప్రమాణాల మేరకు పనిచేయాలి

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: ఉపాధి పనులను నాణ్యతా ప్రమాణాల మేరకు నిర్ణీత సమయం వరకు పనిచేయాలని ఏపీడీ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం వలేటివారిపాలెంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి.. మస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకరి పేరుపై మరొకరు పని చేయకూడదన్నారు. ప్రమాదం జరిగితే నష్టపరిహారాన్ని పొందలేరన్నారు. పనికి రాకుండా హాజరు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పథకాల సద్వినియోగంతో ప్రగతి

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: బ్యాంకు ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలు వరం లాంటివని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజరు సురేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని జమీన్ ఉప్పలపాడులో జరిగిన జన సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనాలు పొందే పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, ఏపీవై, పీఎంజేడీవై, తదితర పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు సిబ్బంది రవికుమార్ పాల్గొన్నారు.

వసతిగృహాల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: వసతిగృహాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమాధికారిణి కె.శోభారాణి సూచించారు. స్థానిక సహాయ సంక్షేమ శాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం ఉదయగిరి డివిజన్ పరిధిలోని వసతిగృహ సంక్షేమాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి చోట వంద మంది విద్యార్థులు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం సరాసరి 50 నుంచి 75 మంది మాత్రమే ఉన్నారన్నారు. జిల్లాలోని 64 వసతిగృహాల్లో మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. త్వరలో పూర్తిచేస్తామన్నారు. మెనూప్రకారం విద్యార్థులకు భోజనం అందించటంతోపాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సాంఘిక సంక్షేమాధికారిణి శోభారాణి

జనాభా పెరుగుదలపై అవగాహన అవసరం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పెరుగుతున్న జనాభా, లభ్యమవుతున్న వనరుల మధ్య సమతుల్యత పాటించాలని టీఆర్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్. నరేంద్ర పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవ నేపథ్యంలో శుక్రవారం కళాశాలలో అర్థశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించే విధంగా జనాభా విధానం ఉండాలన్నారు. వీటిపై విద్యార్థులకు అవగాహన కల్గి ఉండాలన్నారు. కళాశాల ఐక్యూఏసీ రాజగోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏఐదే భవిష్యత్తు

కావలి, న్యూస్‌టుడే: భవిష్యత్తు అంతా కృత్రిమ మేధ (ఏఐ)పైనే ఆధారపడి ఉంటుందని జేఎన్‌టీయూ పరీక్షల విభాగం కంట్రోలర్ శివకుమార్ అన్నారు. శుక్రవారం కావలి విట్స్ కళాశాలలో నిర్వహించిన ఐసీసీఏఆర్ఐ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఇలాంటి సదస్సులు పరిశోధకులకు ఎంతగానో అక్కరకు వస్తాయన్నారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ పరిశోధన పత్రాలు సమర్పించేందుకు రావడం విశేషమన్నారు. ప్రిన్సిపల్ అనీల్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ ప్రత్యూషరెడ్డి, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనాపత్రాలతో ప్రొఫెసర్లు

తగ్గుతున్న నీటి మట్టం

రాళ్లపాడు జలాశయం నీటి మట్టం తగ్గుముఖం పట్టింది. జలాశయంలో ప్రస్తుతం 9.2 అడుగుల నీరు మాత్రమే నిల్వ ఉంది. ప్రాజెక్టు నుంచి గుడ్లూరు, రాళ్లపాడు-రోళ్లపాడు తాగునీటి పథకాలకు 17 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. వడగాలు వీస్తుండటంతో నీటి నిల్వ మరింత తగ్గే అవకాశం ఉందంటున్నారు. **- న్యూస్‌టుడే, లింగసముద్రం**

నోటుపుస్తకాల వితరణ

పబ్బులేటిపల్లి ప్రాథమికపాఠశాలకు చెందిన 54 మందికి ఉపాధ్యాయులు అన్నంగి ప్రసాద్ సొంతనిధులతో విద్యాసామగ్రిని సమకూర్చారు. పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఖాదర్‌బాషా, ఉపాధ్యాయులు మహేష్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు. పదోతరగతిలో మండల మొదటిస్థానం సాధించిన అజుబా పవిత్రకుమారికి రూ.1,116 ప్రోత్సాహకాన్ని అందించారు. **- న్యూస్‌టుడే, సీతారామపురం**

భారీ టిప్పర్లతో రోడ్డు గుల్ల

జాతీయ రహదారి నుంచి అనంతవరం, నారాయణపురానికి వెళ్లే రహదారి గ్రావెల్ టిప్పర్ల రాకపోకలతో పూర్తిగా దెబ్బతింది. గ్రామంలోని చెరువు నుంచి గ్రావెల్‌ను భారీ టిప్పర్లతో రాత్రిళ్లు నెల్లూరుకు తరలిస్తున్నారు. ఆ క్రమంలో రోడ్డు గుంతలమయంగా మారి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్ర వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి.. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, దగదర్తి**

పూర్వ విద్యార్థుల చొరవ

పూర్వ విద్యార్థుల దాతృత్వంతో కావలి పట్టణంలోని విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు బాగుపడ్డాయి. 1974-75 సంవత్సరం పదోతరగతి విద్యార్థులు అందుకోసం రూ. 1.52 లక్షల వరకు ఖర్చు పెట్టారు. పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ద్వారకానాథ్‌చౌదరి, పేరెంట్స్ కమిటీ కోఆప్షన్ సభ్యుడు మాలకొండారెడ్డి అభినందించారు. **- న్యూస్‌టుడే, కావలి**

వైభవంగా గ్రామోత్సవం

కలిగిరి: మండలంలోని సాయి బాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి.. కలిగిరి వీధుల్లో కనులవిందుగా గ్రామోత్సవం జరిపారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

గుడ్డు లేని భోజనం

న్యూస్‌టుడే, కావలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరులో ఆటంకాలు ఎదురవుతున్నాయి. విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విధంగా కొత్త మెనూ సిద్ధం చేసింది. వారంలో శనివారం మినహాయించి మిగిలిన అయిదు రోజులు ఉడికించిన గుడ్డు వడ్డించాలి. కావలి మండలంలోని వివిధ గ్రామాల్లో సక్రమంగా భోజనంలో గుడ్డు అందడం లేదు. ప్రధానంగా అన్నగారిపాలెం పంచాయతీతోపాటు ఆ మార్గంలోని సుమారు 20 పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

పాత గణాంకాల ప్రకారమే

విద్యా సంవత్సరం మొదలై నెలరోజులవుతున్నా, చాలా బడుల్లో విద్యార్థుల హాజరులో హెచ్చుతగ్గులు వస్తున్నాయి. ఈ క్రమంలో గుడ్లు ఏ పాఠశాలకు ఎన్నివ్వాలనే అంశంలో సదరు గుత్తేదారుడికి సరైన మార్గదర్శకాలు అందటం లేదు. విద్యార్థులు పెరిగిన చోట కూడా పాత గణాంకాల ప్రకారమే సరఫరా చేస్తున్నారు. ఈక్రమంలో చాలా చోట్ల ఇవి లేకుండానే భోజనం పెడుతున్నారు.

సరఫరా జరిగేలా చూస్తాం

వెంకటసుబ్బయ్య, మండల విద్యాధికారి, కావలి

ఇటీవల కొన్ని పాఠశాలల్లో గుడ్లు లేకుండానే మధ్యాహ్న భోజనం వడ్డించడం వాస్తవమే. ఈ విషయం పలువురు ప్రధానోపాధ్యాయులు నా దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా అధికారులకు తెలియజేశాం. అక్కడ నుంచి సరఫరా జరిగేలా చూస్తాం.

భర్తపై కేసు నమోదు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చెడు వ్యసనాలకు బానిసై తరచూ వేధిస్తున్నాడని భార్య ఇచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై బాల మహేంద్రనాయక్ వివరాల మేరకు మహదేవపురం పంచాయతీకి చెందిన మహిళ భర్త వేధిస్తున్నాడంటూ సోమవారం కలెక్టర్‌కు ప్రజావిజ్ఞప్తుల పరిష్కార వేదికలో వినతిపత్రం ఇచ్చారు. ఆ మేరకు మహిళ నుంచి ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

వివాహిత అదృశ్యంపై..

కావలి, న్యూస్‌టుడే: వివాహిత మహిళ అదృశ్యంపై కావలి ఒకటో పట్టణ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. గత కొద్ది రోజులుగా కనిపించడం లేదని ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

సీతారామపురం : రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన సంఘటన సీతారామపురం మండలం సోంపల్లిలో చోటుచేసుకుంది. వివరాల మేరకు... మండలంలోని సోంపల్లికి చెందిన గొల్లపల్లి సురేష్(35) బేల్దారి మేస్త్రిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. భార్య, ఐదుగురు ఆడ సంతానం ఉన్నారు. ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురంలో నూతనంగా ఇంటి పని ఒప్పుకొనేందుకు ద్విచక్రవాహనంపై గ్రామానికి చెందిన వినోద్‌తో కలిసి వెళ్లారు. అక్కడ నుంచి గురువారం రాత్రి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా.. అయ్యలూరివారిపల్లి సమీపంలో 167బి జాతీయరహదారిపై గేదె ఢీకొంది. దీంతో ఇద్దరికి తీవ్రగాయాలపాలయ్యారు. మెరుగైన వైద్యం నిమిత్తం తిరుపతి రూయా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సురేష్ శుక్రవారం మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు.

దారికాచి దాడి

లింగసముద్రం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారుడిపై దాడిజరిగిన సంఘటన మండల పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గంగపాలెం ఎస్సీ కాలనీకి చెందిన రాజేష్ వెంగళాపురం నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఆదర్శ పాఠశాల సమీపంలోని చప్టా వద్ద నలుగురు వ్యక్తులు దారికాచి అడ్డుకున్నారు. అనంతరం దాడి చేసి, గాయపరిచారు. ఈవిషయమై ఎస్సై నారాయణను వివరణ కోరగా బాధితుడి నుంచి ఫిర్యాదు అందలేదన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే కేసు నమోదు చేస్తామన్నారు.

బైకు ఢీకొని మేస్త్రీ దుర్మరణం

కలిగిరి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మేస్త్రీ మృతిచెందిన ఘటన సంగం-కలిగిరి ప్రధాన రహదారిపై వెలగపాడు సమీపంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు ప్రకాశం జిల్లా దర్శి మండలం కురిచేడుకు చెందిన మేస్త్రీ వెంకటేశ్వర్లు(50) వెలగపాడు సమీపంలోని లేఅవుట్ పనులకు కూలీలను తీసుకొచ్చి అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలో రాత్రి సమయంలో నడుచుకుంటూ వెళుతుండగా పాతనాపురం నుంచి కలిగిరికి బైకుపై రామచంద్రారెడ్డి, భార్యతో కలిసి వస్తున్నారు. చీకటిలో ఆయన్ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయాలపాలయ్యారు. వెంకటేశ్వర్లును కావలి ఏరియా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉమాశంకర్ తెలిపారు.

కూటమి పాలనలో ప్రజలంతా క్షేమం

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు క్షేమంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఉప్పుచెరువు ప్రాంతంలో శుక్రవారం సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. వలేటివారిపాలెం మండలం చుండి పంచాయతీ కాకర్లపాలేనికి చెందిన బెజవాడపురుషోత్తం, అమృతమ్మలు ఆయన సమక్షంలో తెదేపాలో చేరారు.

తల్లికి వందనం రాలేదు

కావలి, న్యూస్‌టుడే: తల్లికి వందనం కింద లబ్ధి చేకూరలేదంటూ ఓ మహిళ వాపోయారు. శుక్రవారం కావలి పట్టణంలోని పదో వార్డు ఎస్సీకాలనీలో తెదేపా నాయకులు ఇంటింటా తిరిగి 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఇనగంటి మహేశ్వరి అనే మహిళ వారికి తన సమస్య తెలియజేశారు. పది, తొమ్మిదో తరగతి చదువుతున్న ఇద్దరు బిడ్డల పేరిట తల్లికి వందనం రావాల్సి ఉందని అయినా, ఆ పథకం మంజూరు కాలేదని వాపోయారు. తిరుపతికి చెందిన ఓ వ్యక్తి తమ కుటుంబ ఆధార్‌తో మ్యాప్ అయినట్లు తేలిందన్నారు. కారు, భారీ భవనం ఉన్నట్లు రికార్డుల్లో నమోదైందన్నారు. ఈ విషయమై కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ స్పందిస్తూ ప్రస్తుతం ఆమెకు తల్లికి వందనం అందేలా చూస్తామన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

జలదంకి, న్యూస్‌టుడే: దుకాణాల్లో బాల కార్మికులతో పనులు చేయిస్తున్నారని, సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి చిన్నారులను పాఠశాలల్లో చేర్పించాలని లోక్ అదాలత్ కమిటీ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన జలదంకి గౌరవరం మేజర్ కాలువ గట్టున పూరి గుడిసెల్లో నివాసాలుంటున్న గిరిజనులకు అవగాహన కల్పించారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు

కావలి : డివైడర్‌ను ఢీకొనడంతో కారు ధ్వంసమైన ఘటన శుక్రవారం మండల పరిధిలో జరగింది. వివరాల మేరకు పట్టణానికి చెందిన చింతాల వెంకట్రావ్ ముసునూరు వైపు నుంచి వస్తుండగా కారు అదుపుతప్పి డివైడర్‌ను కొట్టింది. కారులో ఉన్న వారు సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

పందుల అపహరణ

కావలి : పందుల చోరీపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. బాధితుడు వివరాల మేరకు పీ. పెంచలయ్య.. తుమ్మలపెంట పంచాయతీ పరిధిలో ఉన్న కంపోస్టుయార్డు వద్ద పందులు పెంచుతుండగా 63 పందులను రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. న్యాయం చేయాలని కోరారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

వరికుంటపాడు : గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ షేక్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ తెలిపారు. శుక్రవారం సిబ్బందితో కలిసి వరికుంటపాడులోని గొలుసు దుకాణాలపై దాడులు నిర్వహించారు. 43 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు

తొలగని రీసర్వే చిక్కులు

న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీసర్వేతో భూవివాదాలు తీరుతాయని భావించిన రైతులకు కొత్త సమస్యలు తెచ్చిపెట్టాయి. వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకున్న అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ప్రజలు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వస్తోంది.

కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సుమారు 40కిపైగా రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే చేశారు. భూ విస్తీర్ణంలో మార్పులు, పేర్లల్లో తప్పులు వంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వీటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించింది. ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆదేశించింది. ఒక్క కందుకూరు మండలంలో పది గ్రామాలకు సంబంధించి 287 అర్జీలు వచ్చాయి. పరిష్కరించాల్సినవి 80వరకు ఉన్నాయి.


గ్రామసభలో అర్జీలు ఇస్తున్న మోపాడు గ్రామస్థులు (పాత చిత్రం)

దృష్టి సారించని అధికారులు

మండల స్థాయిలో చేయతగిన చిన్నపాటి మార్పులను మాత్రమే సవరించారు. పేర్ల తప్పులు, ఒకే ఎల్‌పి నంబర్‌లో ఉన్న భూములకు సవరణలు, విస్తీర్ణంలో తేడాలు రైతుల ఒప్పందం మేరకు సరిచేశారు. జిల్లా స్థాయిలో జరగాల్సిన భూమి స్థితి, కోరిలేషన్ మార్పులు నేటికీ అలాగే ఉన్నాయి. ఇటీవల అధికారులు, సిబ్బంది బదిలీలు జరగటంతో వీటిపై దృష్టి సారించటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు పరిష్కరించాల్సిన అర్జీలు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాయో తెలియడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రిజిస్ట్రేషన్లు జరగక..

ఆర్థిక సమస్యలతో భూములు అమ్మకాలు చేసిన రైతులు రీసర్వే తప్పుల వల్ల రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు చేసిన భూములను సైతం ప్రభుత్వానిగా నమోదు చేయటం, పట్టా భూములను అసైన్‌మెంట్‌గా రికార్డుల్లో ఎక్కించటంతో కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు.

● ఈ విషయమై కందుకూరు ఉపతహసీల్దార్ హుసేనయ్య మాట్లాడుతూ మండల స్థాయిలో కొన్ని పరిష్కరించామని మరికొన్ని అర్జీలను జిల్లా అధికారులకు దృష్టికి తీసుకెళ్లామన్నారు. వారి అనుమతుల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

● మోపాడుకు చెందిన ప్రభాకర్‌కు 8.69 ఎకరాల భూమి ఉంది. 2023లో గ్రామంలో భూసర్వే చేపట్టగా కనీస సమాచారం ఇవ్వలేదు. తొమ్మిది నెలల క్రితం భూమిని వేరే వ్యక్తులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ తన పట్టాభూమి కాస్త అసైన్‌మెంట్‌గా నమోదయినట్లు అధికారులు తెలిపారు. పది సెంట్లు విస్తీర్ణం తగ్గినట్లు చూపారు. నాటి నుంచి సమస్యపరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

ఎరువుల కొరత రానీయొద్దు

అంతసాగరం, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఎరువుల కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రెండో కారుకు పది వేల ఎకరాలు వరి పంటను రైతులు సాగు చేస్తున్నారన్నారు. రాత్రి వేళల్లో లారీల్లో వస్తున్న యూరియా లోడ్లు తెల్లవారేసరికి ఎలా మాయమవుతున్నాయని ప్రశ్నించారు. ఎంతమంది రైతులకు యూరియాను సరఫరా చేస్తున్నారో వ్యవసాయాధికారులు రికార్డులను చూపించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయాధికారుల నిర్లక్ష్యంతో రైతులకు యూరియా దొరకడం లేదని వాపోయారు. రైతులకు సరిపడ అందించకుంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

విద్యార్థికి నగదు అందజేత

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నరసాపురంలోని వీఆర్ఆర్ ఉన్నత పాఠశాలలో పదిలో 593 మార్కులు సాధించిన విద్యార్థి గుడి భార్గవ్‌కు పాఠశాల హెచ్ఎం నాగేశ్వరరావు రూ.10 వేలు, వ్యాయామ ఉపాధ్యాయుడు ముజీర్ 10 వేల రూపాయలు మొత్తం రూ.20,000 ఎంఈవో-2 సునీల్ చేతుల మీదుగా విద్యార్థికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు : 80085 73987, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : సంగం మండలం మక్తాపురం గ్రామం కూడలి వద్ద ప్రయాణికుల కోసం నిర్మించిన బస్సు షెల్టరు పరిస్థితి అధ్వానంగా ఉంది. మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి. **- రమణయ్య, స్థానికుడు**

సమాధానం: సమస్య పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **- షాలెట్, ఎంపీడీవో**

? పొదలకూరు మండలం కనుపర్తికి వెళ్లే రోడ్డు నిర్మిస్తామని వైకాపా ప్రభుత్వంలో రోడ్డుపై ఉన్న తారు లేపేసి మట్టి, కంకర పోసి వదిలేశారు. ఏడాది గడుస్తున్న రోడ్డు వేయలేదు. ద్విచక్రవాహనాల్లో వెళ్లేవారు దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారు. **- చంద్రయ్య, స్థానికుడు**

✓ నిధులు మంజూరైే వెంటనే పనులు ప్రారంభిస్తాం. **- సుధాకర్, పీఆర్ ఏఈ**

? పొదలకూరు రూరల్ పరిధిలోని నరసింహ కండ్రిక రహదారిలోని వీధి దీపాలు మరమ్మతులకు గురై గత పది రోజులుగా వెలగడం లేదు. **- పెంచలయ్య, స్థానికుడు**

✓ సిబ్బందికి చెప్పి బాగు చేయిస్తాం.
- సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి

? బుచ్చి నగర పంచాయతీ పరిధిలోని ఎనిమిదో వార్డు అయిదో వీధిలో కొన్ని రోజులుగా దీపం వెలగడం లేదు. **- రమణ, స్థానికుడు**

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాము.
- బాలకృష్ణ, నగర పంచాయతీ కమిషనర్

? కొడవలూరు మండలం పెమ్మారెడ్డిపాళెంలో కాలువలు శుభ్రం చేయక దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. **- రమేష్, స్థానికుడు**

✓ పరిశీలించి ఫాగింగ్ చేయిస్తాం.
- వెంకటసుబ్బారావు, ఎంపీడీవో

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

అన్నారెడ్డిపాలెం గ్రామస్థులతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండలంలోని అలగానిపాడు, అన్నారెడ్డిపాలెం, ముదివర్తిలలో సుపరిపాలనలో తొలిఅడుగు- ఇంటింటికి తెదేపా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆమె ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చింతాటి జగన్‌మోహన్, రవి, కృష్ణచైతన్య, హరిరెడ్డి, కృష్ణ, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

❖ కోవూరు మండలం వేగూరు, మోడేగుంట గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనుల గురించి వివరించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పవర్ టన్నెల్‌కు మరమ్మతులు... సాగునీరందక నెర్రెలు

సంగం మండలంలో నీళ్లు లేక ఎండుతున్న వరి నాట్లు

న్యూస్‌టుడే, సంగం

సోమశిల జలాశయంలోని పవర్ టన్నెల్‌లో తరచూ ఏర్పడుతున్న మరమ్మతులతో పెన్నా డెల్టాలో ఎడగారు సాగుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సంగం బ్యారేజి వద్ద నీటి మట్టం తగ్గిపోవడంతో కాలువలకు నీరు వెళ్లడం లేదు. సుమారు మూడు లక్షల ఎకరాల్లో సాగులోని పొలాలు ఎండుతుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ఎవరిది నిర్లక్ష్యం..

జలాశయం నుంచి డెల్టాకు సాధారణంగా 11, 12 గేట్ల ద్వారా రివర్స్ స్లూయిస్ మీదుగా సాగునీరు సరఫరా చేస్తారు. అయితే వాటిని నియంత్రించే రోప్ గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్నా, పట్టించుకోక మరమ్మతులు చేయకపోవడంతో అవి మూలనపడ్డాయి. క్రస్టు గేట్ల ద్వారా చేయడంతో, జలాశయం దిగువన రాకపోకలకు ఇబ్బందులు నెలకొన్నాయి. వాటిని అధిగమించేందుకు ప్రస్తుతం పవర్ టన్నెల్ ద్వారా చేస్తున్నారు.

ఇప్పటికే రెండుసార్లు...

అయితే ఇప్పటికే రెండుసార్లు వాటి యూనిట్లలో సాంకేతిక అంతరాయాలు ఏర్పడ్డాయి. గత నెలలో ఒకసారి, రెండు రోజుల క్రితం మరోసారి ఏర్పడటంతో డెల్టాకు సాగునీటి సరఫరా ఆగింది. సంగం బ్యారేజీలో నీటి మట్టం తగ్గడంతో కాలువలకు ప్రవాహం నిలిచింది. ఫలితంగా వరి నాట్లు ఎండుతుండటంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నారు.

❖ జలవనరుల శాఖ ఏఈ వినయ్‌కుమార్‌తో మాట్లాడగా సోమశిల నుంచి శనివారం నుంచి సరఫరా మెరుగవుతుందన్నారు. సంగం బ్యారేజి వద్దకు నీటి సరఫరా ఆగిన వెంటనే ఉన్నతాధికారుల ద్వారా సోమశిల జలాశయం అధికారుల దృష్టికి తీసుకెళుతున్నామని పేర్కొన్నారు.

10.5 అడుగులుండాలి...

సంగం బ్యారేజీలో 10.5 అడుగుల నీటి మట్టం ఉంటే దువ్వూరు, కనిగిరి జలాశయం ప్రధాన, బెజవాడ పాపిరెడ్డి, కనుపూరు, నెల్లూరు చెరువు కాలువలకు సాగునీటి సరఫరా సమర్థవంతంగా జరుగుతుంది. సోమవారం నుంచి గురువారం వరకు సంగం బ్యారేజీ వద్ద కేవలం 9.7 అడుగులు మాత్రమే నీటి మట్టం ఉండటంతో కాలువలకు సరఫరా ఆగింది. వేసవి తాపం, పడమటిగాలుల తాకిడితో పొలాలు నెర్రెలు బారాయి. పంట ఏపుగా ఎదిగే సమయంలో ఇలా జరగడంతో దిగుబడులపై ప్రభావం చూపుతుందని, కలుపు సమస్య అధికమవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

చులకనగా చూస్తున్నారని ఆత్మహత్యాయత్నం

పురుగుల మందు తాగిన ఇమామ్ బాషా

విడవలూరు, న్యూస్‌టుడే: 'పార్టీలో తనకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, అడుగడుగునా అవమానిస్తున్నారంటూ' తెదేపా జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఇమామ్ బాషా విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. స్థానికులు, బాధితుల వివరాల మేరకు.. ముదివర్తి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు ఇమామ్ బాషా పదేళ్లుగా పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ముదివర్తిలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వగ్రామంలో ప్రాధాన్యమివ్వకుండా చులకనగా చూశారని మనస్తాపం చెందారు. ఎమ్మెల్యే కార్యక్రమం పూర్తయిన తరువాత ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యమిస్తున్నారని, పదేళ్లుగా సొంత నగదు వెచ్చించి పలు కార్యక్రమాలు చేపట్టానన్నారు. ఒక్కసారిగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు గమనించి నెల్లూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

అర్హులందరికీ పథకాలు

సంక్షేమ పథకాల కరపత్రాల్ని అందిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

సైదాపురం, న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. మండలంలోని లింగసముద్రం, అనంతమడుగు గ్రామాల్లో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి పాలక ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. నియోజకవర్గ పరిశీలకులు రమణయ్య, నాయకులు సుబ్రమణ్యంరాజు, దిలీప్, సురేంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విడవలూరు, ఇందుకూరుపేట, బుచ్చి, కొడవలూరు, పొదలకూరు, అనంతసాగరం, న్యూస్‌టుడే: విడవలూరు మండలం ఊటుకూరు, రామతీర్థం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని డిస్కం ఏఈ శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ❖ ఇందుకూరుపేట మండలంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు డీఈ సురేంద్రబాబు పేర్కొన్నారు. ❖ బుచ్చి మండలం దామరమడుగు, రేబాల, జొన్నవాడ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు ఉండదని డీఈ సతీష్ చెప్పారు. ❖ కొడవలూరు మండలం కొత్తవంగల్లు, గండవరం, యల్లాయపాళెం, రామన్నపాళెం, పద్మనాభునిసత్రంలోని ఉదయం 9 నుంచి 12 వరకు విద్యుత్తు ఉండదని డిస్కం ఏఈ రాములు తెలిపారు. ❖ పొదలకూరు మండలం విరువూరు సబ్‌స్టేషను మరమ్మతుల కారణంగా ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నట్లు డీఈఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. ❖ అనంతసాగరం మండలం సోమశిల, చిలకలమర్రి, అనంతసాగరం, రేవూరు సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపేయనున్నట్లు ఏఈ సురేష్ పేర్కొన్నారు.

మురికి వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ

కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న మహిళలు, తెదేపా శ్రేణులు

బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతిరెడ్డిపై వైకాపా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుచ్చిలో కౌన్సిలర్లు, తెదేపా శ్రేణులు, మహిళలు కొవ్వొత్తులతో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఛైర్‌పర్సన్ సుప్రజ మాట్లాడుతూ మహిళలపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్న వారిపై వైకాపా అధినేత జగన్ చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, జగదీష్, సత్యం, ప్రత్యూష, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్టు

బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: కాగులపాడు వద్ద జరిగిన అపహరణ, హత్యాయత్నం కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం సీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఐ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరుకు చెందిన రమేష్, దగదర్తికి చెందిన సురేంద్రబాబులు 2004 నుంచి బెంగళూరులో వ్యాపారం చేస్తున్నారు. వీరి మధ్య ఆర్థిక లావాదేవీల్లో వివాదం నెలకొంది. సురేంద్రబాబు, తన స్నేహితులతో కలిసి ఈనెల 7న కాగులపాడు చంద్రారెడ్డి వైద్యశాల వద్ద కారులో వెళ్తున్న రమేష్‌ను అడ్డుకున్నారు. బలవంతంగా తన కారులో ఎక్కించుకొని తీసుకెళ్లి ఒక నిర్మానుష్య ప్రాంతంలో బంధించారు. రమేష్ చాకచక్యంగా తప్పించుకొని బయటపడి బుచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. కేసు విచారించి 11 మందిని నిందితులుగా తేల్చి వారిలో పది మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సంతోష్‌కుమార్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

పొగాకు కనిష్ఠ ధర కిలో రూ.159

మర్రిపాడు, న్యూస్‌టుడే : డి.సి.పల్లి పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం జరిగిన పొగాకు అమ్మకాల్లో కనిష్ఠ ధర కిలో రూ.159 పలికింది. వేలం కేంద్రానికి రైతులు 873 బేళ్లను వేలానికి తీసుకురాగా పరిశీలించిన కొనుగోలుదారులు 723 బేళ్లను కొనుగోలు చేశారు. 150 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ఠ ధర కిలో రూ.280 పలికింది.

ఉపాధ్యాయుడికి డీఈవో ప్రశంసలు

అనంతసాగరం, న్యూస్‌టుడే: ఐగాట్ కర్మయోగి కోర్సుల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన అనంతసాగరం మండలంలోని చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డిని శుక్రవారం డీఈవో బాలాజీ రావు అభినందించారు. వేసవి సెలవుల్లో 413 ఐగాట్ కర్మయోగి కోర్సులు పూర్తి చేసి జాతీయ స్థాయి లీడర్ బోర్డుపై పదో ర్యాంకు సాధించారు. శుక్రవారం నెల్లూరులోని తిక్కన ప్రాంగణంలో డీఈవో ఉపాధ్యాయుడిని అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు డిప్యూటీ డీఈవో జానకీ రామ్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్ బాబు, ఎంఈవోలు పాల్గొన్నారు.

నరుకూరులో పారిశుద్ధ్య పనులు

తోటపల్లిగూడూరు న్యూస్‌టుడే: తోటపల్లిగూడూరు మండలం నరుకూరులో శుక్రవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కొన్ని రోజులుగా ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో పారిశుద్ధ్య సిబ్బంది కాలువల్లో పూడికతీత, చెత్త తొలగించారు.

మట్టి కట్టలు కొల్లగొడుతున్నారు

పొదలకూరు మండలం అల్లూరి గ్రామ సమీపంలో సోమశిల దక్షిణ కాలువకు రెండు వైపులా ఉన్న మట్టి కట్టలను కొందరు ఇష్టానుసారంగా పొలాలకు తోలి చదును చేశారు. కొండలు, తిప్పలు, గుట్టలు తవ్వి తరలించే క్రమంలో కాలువ కట్ట మట్టిని సైతం అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, పొదలకూరు**

అలంకారప్రాయం

ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం గ్రామ దళితవాడలో ఏర్పాటు చేసిన శుద్ధ జలకేంద్రం అలంకారప్రాయంగా ఉంది. మదర్ ట్యాంకు నిర్వహణ లేకపోవడంతో తాగునీటి సరఫరా నిలిచింది. ట్యాంకు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డబ్బా నీరు రూ.20 వెచ్చించి తాగాల్సి వస్తోందని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని శుద్ధ జలకేంద్రాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషా మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి పథకం పునరుద్ధరణ చర్యలు చేపడతామని తెలిపారు. **- న్యూస్‌టుడే, ఏఎస్‌పేట**

మురుగు ఇలా.... రాకపోకలెలా?

సంగంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విద్యుత్తు ఉపకేంద్రం మధ్య నెల్లూరు-ముంబయి జాతీయరహదారి పక్కనే ఉన్న మురుగు కాలువలో పూడిక నిండటంతో నీరు వెలుపలకు వస్తోంది. రహదారిపై రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే కాలువలో పూడిక తీయిస్తే బాధలుండవని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శి నరసయ్య మాట్లాడుతూ సమస్య పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, సంగం**

ప్రహరీ లేక అవస్థలు

రాపూరు మండలంలో పది మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేశారు. రాపూరులో రెండు, సిద్ధవరం, రామదేవిపల్లి, గిలకపాడు, తెగచెర్ల, గోనుపల్లి, పెనుబర్తి, ఆకిలివలస, ఓబులాయపల్లి గ్రామాల్లోని ఒక్కో పాఠశాలలో 70 మందికి తగ్గకుండా విద్యార్థులు ఉన్నారు. తెగచెర్లలో అయిదుగురు ఉపాధ్యాయులకు గాను ఒక్కరే ఉన్నారు. ఆకిలివలస పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేవు. సిద్ధవరంలో ప్రహరీ లేక ఇబ్బందిగా మారింది. **- న్యూస్‌టుడే, రాపూరు**

రోడ్డుకు మరమ్మతులు చేయరూ

వెంకటాచలం మండలం నిడిగుంటపాళెం నుంచి పోలంరాజుగుంట గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. రోడ్డుపై దర్భలమిట్ట, ఆక్రంపేట కండ్రిగ తదితర గ్రామాల ప్రజలు ఈ మార్గంలో వెళుతుంటారు. గతంలో గ్రావెల్ రోడ్డుగా ఉన్న ఈమార్గాన్ని తారు రోడ్డుగా మార్చారు. ప్రస్తుతం ఆద్యంతం గుంతలమయంగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వెంకటాచలం**

అదుపు తప్పిన బైకు.. యువకుడి పరిస్థితి విషయం

ఆత్మకూరు : ముంబయి రహదారిపై వాసిలి వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పిన ఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఆత్మకూరులో ఫైనాన్స్ సంస్థలో పనిచేసే సందీప్, అద్భుతకుమార్ బుచ్చి వెళ్తోస్తుండగా ప్రమాదం జరిగింది. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్ఐ జిలానీ వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

రాపూరు: ఓబులాయపల్లి వద్ద శుక్రవారం ద్విచక్రవాహనం డివైడర్‌ను ఢీకొనడంతో నవాబుపేటకు చెందిన ముగ్గురు గాయపడ్డారు. బద్వేల్ నుంచి రాపూరు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది వైద్యం కోసం గాయపడ్డ వారిని రాపూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గజవాహన ఉత్సవం

సంగం, న్యూస్‌టుడే: మర్రిపాడులోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు గజవాహన ఉత్సవం జరిగింది. స్వామి వార్లను దర్శించుకున్న గ్రామస్థులు నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ

అనుమసముద్రంపేట : ఏఎస్‌పేట డిప్యూటీ ఎంపీడీవోగా మునిరత్నం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గూడూరు డీఎల్‌పీవో కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తూ పదోన్నతిపై ఏఎస్‌పేట డిప్యూటీ ఎంపీడీవోగా బదిలీపై వచ్చారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. కార్యాలయం సిబ్బందితో సమావేశమయ్యారు.

పదిహేనేళ్లుగా పునాదులకే పరిమితం

పొదలకూరు మండల పరిషత్తు సముదాయంలో 15 ఏళ్ల క్రితం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సీడీపీవో కార్యాలయ భవనానికి అప్పట్లో రూ.40 లక్షలు మంజూరు చేశారు. పనులు పూర్తి చేయించే బాధ్యతను గుత్తేదారుకు అప్పగించారు. మూడు సార్లు ప్రభుత్వాలు మారినా సీడీపీవో కార్యాలయ భవనం రూపుదాల్చడం లేదని స్థానికులు పెదవి విరుస్తున్నారు. సామాజిక ఆసుపత్రి పక్కన ముళ్ల చెట్ల మధ్య పునాదుల స్థాయిలోనే నిలిచింది. గతేడాది పొదలకూరు సీడీపీవో కార్యాలయాన్ని వెంకటాచలానికి మార్చేశారు. భవనం గురించి పట్టించుకునే వారెవరని ప్రశ్నిస్తున్నారు. **- న్యూస్‌టుడే, పొదలకూరు**

పది నెలలుగా నిర్లక్ష్యమేనా..!

న్యూస్‌టుడే, కలువాయి

మండల పరిధిలోని రాజుపాలెం పరమానంద ఆశ్రమం సమీపంలోని ప్రధాన రహదారిపై ఉన్న వంతెన గతేడాది వర్షాకాలంలో కొట్టుకుపోయింది. పది నెలలుగా ఆ మార్గంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. నెల్లూరు-సోమశిల ప్రధాన రహదారి కావడంతో నిత్యం వంద సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేసినప్పటికీ సరిగా లేక అవస్థలు తప్పడం లేదు.

❖ సోమశిల, కండలేరు వరద ప్రవాహ కాలువ డైవర్షన్ వద్ద ప్రధాన రహదారిపై అధికారులు వంతెన ఏర్పాటు చేశారు. గతేడాది వర్షాకాలంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో పెన్నానదిలోకి కొట్టుకుపోయింది. ర.భ అధికారులు డైవర్షన్ రోడ్డును ఏర్పాటుచేసి వంతెన మంజూరుకు ప్రతిప్రాదనలు చేసినా కార్యరూపం దాల్చడం లేదు. రోజులు గడిచే కొద్ది గడిచే కొద్ది లీకేజీలతో కోతకు గురవుతోంది. సంబంధిత అధికారులు వంతెన ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బందిలేకుండా చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. ర.భ ఏఈ మాట్లాడుతూ.. వంతెన ఏర్పాటుకు రూ.68 లక్షలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపామని, ఇంకా మంజూరు కాలేదని పేర్కొన్నారు.

రాజుపాళెం సమీపంలో ప్రధాన రహదారిపై కొట్టుకుపోయిన వంతెన

వేర్వేరు ప్రమాదాల్లో ఒకరి మృతి.. ముగ్గురికి గాయాలు

ప్రమాదానికి గురైన కారు

మనుబోలు, న్యూస్‌టుడే: మనుబోలు మండలంలో శుక్రవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా.. ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామానికి చెందిన లక్ష్మయ్య(22).. మనుబోలు మండలంలోని కొలనుకుదురులో రొయ్యల గుంతల వద్ద కాపలా ఉంటున్నాడు. ద్విచక్రవాహనంపై పని నిమిత్తం బద్దెవోలు పంచాయతీ పల్లిపాలేనికి వెళుతుండగా గేదె అడ్డురావడంతో తప్పించబోయి అదుపు తప్పి బోల్తాపడ్డారు. తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. ● తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం యాకసిరి గ్రామానికి చెందిన వర్ధన్ తన స్నేహితులు హరికృష్ణ, పవన్‌కుమార్‌లతో కలిసి స్కూటీపై పర్లపాడులోని బంధువుల ఇంటికి బయల్దేరారు. మడమనూరు వద్ద గుంతను తప్పించబోయి బోల్తా పడటంతో ముగ్గురికి గాయాలయ్యాయి. హరికృష్ణ తలకు గాయాలవగా గూడూరు వైద్యశాలకు తరలించారు. ● అడ్డరోడ్డు కూడలి వద్ద గూడూరు నుంచి నెల్లూరు వెళుతున్న కారును అదే మార్గంలో వెళుతున్న బొలెరో ట్రక్కు వాహనం అదుపుతప్పి ఢీకొంది. కారు డివైడర్‌పైకి దూసుకెళ్లి ఆగింది. బెలూన్స్ తెరుచుకోవడంతో ప్రమాదం తప్పింది. కారులో నలుగురు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిమితికి మించి.. ప్రమాదాలకు తలొంచి

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

పాఠశాల, కళాశాల విద్యార్థులను తరలించే ఆటోలు పుష్పక విమానాలను తలపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఆటోవాలాలు పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారు. కొన్ని చోట్ల బస్సు సౌకర్యం లేక, తల్లిదండ్రులు తమ పిల్లల్ని పాఠశాలకు తీసుకెళ్లేందుకు కుదరక గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రమాదమని తెలిసినా తప్పక ఆటోలను ఆశ్రయిస్తున్నారు. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లోని ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులను తరలిస్తున్నారు. సుమారు మూడు నుంచి అయిదు మీటర్ల దూరంలో ఉండే పాఠశాల, కళాశాలలకు ప్రయాణించాలంటే సగటున అరగంట సమయం పడుతుంది. అయితే కొందరు ఆటోవాలాలు సమయాన్ని ఆదా చేసుకునేందుకు సామర్థ్యానికి మించి విద్యార్థులను కుక్కేస్తున్నారు. దీనిపై అటు రవాణా శాఖ, ఇటు పోలీసులు సైతం పని ఒత్తిడి, సిబ్బంది కొరత కారణంగా ఆటోలపై పర్యవేక్షణ కొరవడడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటో

నిబంధనలు ఇలా...

● ఎట్టి పరిస్థితుల్లో డ్రైవర్ పక్కన ఎవ్వరినీ కూర్చోబెట్టుకోకూడదు. ఆవిధంగా ప్రయాణించడం ప్రమాదాలకు కారణమవుతుంది. ● డ్రైవర్‌కు లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి. ● పాఠశాలల విద్యార్థులను తీసుకెళ్లే వాహనం వివరాలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో నమోదు చేయించాలి. పోలీసులు ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇస్తారు. ● పిల్లలను తీసుకెళ్లే వాహనంపై స్కూల్ ఆటో అని ప్రత్యేకంగా రాయాలి.

● మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బాబు మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించి ఆటోల్లో విద్యార్థులను పరిమితికి మించి తరలించడం నేరమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో డ్రైవర్ పక్కన ఎవరినీ కూర్చోబెట్టుకుని ప్రయాణించకూడదన్నారు. మా తనిఖీల్లో పట్టుబడితే కేసులు నమోదు చేసి లైసెన్సు సైతం రద్దు చేస్తామన్నారు.

చేస్తున్నారిలా...

● కొందరు 10 నుంచి 15 మంది వరకు విద్యార్థులను వాహనంలో కుక్కుతున్నారు. డ్రైవర్ సీటులో కూడా ఇరువైపులా కూర్చోబెడుతున్నారు. ● పుస్తకాల బ్యాగులు, క్యారియర్లను వాహనానికి ఇరువైపులా తగిలిస్తుండటంతో చోదకులకు తగిలి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ● కొన్ని చోట్ల రోడ్లు గుంతలమయంగా ఉండటంతో కిక్కిరిసిపోయి పిల్లలు సాయంత్రానికి ఇళ్లకు వెళ్లేసరికి అలసిపోతున్నారు. ● ట్రాఫిక్ పోలీసులు, రవాణాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. కేసులు నమోదుకు చర్యలు తీసుకోవడం లేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తుల సంచారంపై ఆందోళన

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయ పరిసర ప్రాంతాల్లో ఇతర జిల్లాల, గుర్తు తెలియని వ్యక్తులు తిరుగుతున్నారని స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఈ నెల 1 నుంచి జలాశయంలో చేపల వేటను మత్స్యశాఖ అధికారులు నిషేధించారు. ఆ దిశగా జలాశయం వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా జలాశయంలో చేపల వేటను సాగిస్తున్నారు. విశాఖపట్నం, రాజమండ్రి, శ్రీకాకుళం, ఇతర జిల్లాల నుంచి జాలర్లను పిలిపించి జలాశయం ఎగువ ప్రాంతాల్లో వేట జరుగుతోందని పలువురు చెబుతున్నారు. జలాశయ పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచుదాం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): గర్భిణులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం జరిగేలా చూడాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిదే అని డీఎంహెచ్‌వో వి.సుజాత స్పష్టంచేశారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పొదలకూరు రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ.. బిడ్డ బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరాల వ్యవధి ఉండాలని, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను దంపతులు ఆచరించేలా చైతన్యపరచాలన్నారు. కార్యక్రమంలో డీఎల్ఏటీవో ఎస్.కె.ఖాదర్‌వలి, డీఐవో ఉమామహేశ్వరి, డీపీఎంవో రమేష్, డీఎంవో హుస్సేనమ్మ పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత

భాగవత శ్రవణం ముక్తిదాయకం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: భాగవత శ్రవణం ముక్తిదాయకమని రామకృష్ణ మిషన్ స్వామిజీ శ్రీ హృదానంద జీ మహారాజ్ అన్నారు. నెల్లూరు మూడో మైలు దగ్గర రామకృష్ణ మిషన్‌లో భాగవత ప్రవచన సప్తాహ కార్యక్రమాన్ని శుక్రవారం స్వామీజీ ప్రారంభించారు. పద్యసారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ వరకు కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా అవధాని కోట రాజశేఖర్ ప్రహ్లాద చరిత్రలోని మధుర ఘట్టాలను వివరించారు. కార్యక్రమంలో ప్రపంచ తెలుగు సమాఖ్య రీజియన్ ఛైర్మన్ నలుబోలు బలరామయ్యనాయుడు, పండితులు ఆగస్త్యరాజు సబ్బారావు, లక్ష్మీనారాయణ, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: వెంకటేశ్వరపురం జనార్దన్‌రెడ్డికాలనీలో పందుల సమస్య ఎక్కువగా ఉంది. ఇళ్ల మధ్య గుంపులుగా తిరుగుతున్నాయి. చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. – సుదర్శన్‌రావు

సమాధానం: పందులను నగరానికి దూరంగా తరలించేందుకు చర్యలు చేపడతాం.
– డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? కోటమిట్ట మెక్లిన్స్‌రోడ్డులో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. – అస్మా, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.
– డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి

-న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

రొట్టెల పండగ విజయవంతం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బారా షహీద్ దర్గా రొట్టెల పండగ విజయవంతమైన సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ, తెదేపా నాయకుడు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిలను క్యాంపు కార్యాలయంలో గంధోత్సవం నిర్వాహకులు సయ్యద్ గయాజ్, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మంత్రికి పవిత్ర గంధం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. షేక్ బాషా, సయ్యద్ ఖాదర్‌బాషా, దర్గా కమిటీ సభ్యులు షమీమ్ షఫీ పాల్గొన్నారు.

సిరిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి

నెల్లూరు(నేర విభాగం): సిరిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని భాజపా నాయకులు మిడతల రమేష్ శుక్రవారం సీఐడీ డీఎస్పీ ఎన్.కోటారెడ్డికి వినతి పత్రంఅందజేశారు. ఆయన మాట్లాడుతూ సిరిగోల్డ్ ఆగ్రా ఫార్మ్స్ ప్రైవేటు లిమిటెడ్ బోర్డు తిప్పేయడంతో పెట్టుబడులు పెట్టిన వారు నష్టపోయారన్నారు. ప్రజల వద్ద బాండ్లు కొనుగోలు చేయించిన ఏజెంట్లు కొందరు గ్రామాలు వదిలి బతుకుతున్నారని, మరికొందరు ఆస్తులు అమ్మి నగదు చెల్లించారని తెలిపారు. ఇప్పటి వరకు అప్పుల బాధతో 15 మంది మృత్యువాత పడ్డారన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఉన్న సిరిగోల్డ్ భూముల్లో వృక్ష సంపదకు రక్షణ లేకపోవడంతో తరలిపోయిందని, వేలం వేసి వచ్చిన నగదును బాధితులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కల్తీ కనరు.. తనిఖీలు చేయరు

నగరంలోని ఓ హోటల్‌లో రసంలో బల్లి వచ్చిందని వినియోగదారుడు ఫిర్యాదు చేయగా.. అధికారులు తనిఖీ చేశారు. ● శుక్రవారం ఆర్టీసీ సమీపంలోని ఓ హోటల్‌లో ఆహారంలో బొద్దింక వచ్చిన ఘటన జరిగింది. ● ఆరునెలల కిందట నగరపాలకసంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు ఓ హోటల్‌ను తనిఖీ చేసి నిల్వ ఉంచిన మాంసం గుర్తించారు. ● మద్రాసు బస్టాండు సమీపంలోని ఓ మాంసాహార హోటల్‌లో వివిధ రకాల పదార్థాలు తయారు చేయడానికి నిల్వ ఉంచిన మాంసాన్ని గుర్తించారు. అది బూజు పట్టి ఉంది. ● అధికారులు తరచూ తనిఖీలు చేస్తే అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కానీ నామమాత్రంగా చేస్తున్నట్లు విమర్శలొస్తున్నాయి.
– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నెల్లూరు నగరంలోని కొందరు హోటళ్ల నిర్వాహకులు కల్తీ ఆహారాన్ని వడ్డిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. హోటళ్లలో అపరిశుభ్రత తాండవిస్తోంది. నగరపాలకసంస్థ ప్రజారోగ్య విభాగం, ఆహార కల్తీ నియంత్రణశాఖ పూర్తిస్థాయిలో తనిఖీలు చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఫలితంగా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కుళ్లిన, బూజు పట్టిన మాంసాన్ని ఫ్రిజ్‌లో రోజుల తరబడి ఉంచి రంగులు కలిపి ప్రజలకు వడ్డిస్తున్నారు. రంగు, రుచి కోసం ఆహార దుకాణాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా హానికర రసాయనాలు కలిపి ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు. పర్యవేక్షణ లేమితో తనిఖీ వ్యవస్థ నామమాత్రమైంది.

రంగులద్దిన మాంసాహార విక్రయాలు

అనుమతులు లేనివే అధికం

జిల్లాలో పెద్దఎత్తున హోటళ్లు, తోపుడు బండ్లు 25 వేల వరకు ఉన్నాయి. ఇందులో సగానికిపైగా అనుమతులు లేనివే. కల్తీ ఆహార నియంత్రణ శాఖ అధికారులు 296 హోటళ్లపై తనిఖీలు నిర్వహించగా.. వాటిలో 15 సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. మరో 20 సంస్థలు కనీస ప్రమాణాలు పాటించడం లేదని గుర్తించి నోటీసులు జారీ చేశారు. విక్రయించే పదార్థాలపై కనీస వివరాలు ఇవ్వకపోవడంతో మరో 15 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేశారు.

ప్రయోగశాల లేక..

అధికారులు తనిఖీ సమయంలో సేకరించిన నమూనాలు పరీక్షించేందుకు రాష్ట్రంలో ప్రయోగశాల లేదు. దీంతో హైదరాబాద్ పంపుతున్నారు. నమూనాల ఫలితాలు వచ్చేసరికి నెలలు పడుతోంది. దాంతో తనిఖీలు తగ్గాయి.. హోటళ్ల నిర్వాహకుల నిర్లక్ష్యం పెరిగింది. అధికారులు స్పందించి.. చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

జిల్లాలో తనిఖీలు ముమ్మరం చేసి.. సాధ్యమైనన్ని నమూనాలు సేకరించి బాధ్యులపై కేసుల నమోదు చేస్తాం. హానికర రంగులు, రసాయనాల వినియోగం నియంత్రిస్తాం.
– వెంకటేశ్వరరావు, సహాయ ఫుడ్ కంట్రోలర్

సిఫార్సులు అవసరం లేదు.. ప్రజలకు మంచి చేయండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరుగ్రామీణం: ఎటువంటి సిఫార్సులు అవసరం లేదు.. ప్రజలకు మంచి చేయాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి 28వ డివిజన్ న్యూమిలిటరీ కాలనీలో అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ముఖాముఖి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. . ఎవరి సిఫారుసు అక్కర్లేదని, జనానికి మంచి చేయాలన్నారు. సమస్యల మీద ప్రజలు వస్తే వెంటనే వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రాజానాయుడు పాల్గొన్నారు. ● స్థానిక న్యూ మిలిటరీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెదేపా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు తెదేపా నాయకుడు గిరిధర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి రాజానాయుడు, మమతారెడ్డి, కార్పొరేటర్ అహల్య, డివిజన్ అధ్యక్షుడు సాయిసునీల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అందని జీతాలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: పదోన్నతులు పొందిన, బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు జీతాలు చెల్లించలేదని వెంటనే జూన్ నెలవి అందించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీవీ శేషులు, జీవీ చలపతి శర్మ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. చాలా మంది ఉపాధ్యాయులు రుణాలు తీసుకొని చెక్ బౌన్స్‌తో బాధపడుతున్నారని తెలిపారు.

తాగునీరు వృథా

నగరంలోని పలుచోట్ల తాగునీరు వృథాగా పోతోంది. పొదలకూరు రోడ్డు పద్మావతి సెంటర్ నేతాజీ నగర్ రెండో వీధి అడ్డ రోడ్డులో నాలుగు రోజులు నుంచి పైపు దెబ్బతిని నీరు రోడ్డు పాలవుతోంది. ఇక్కడే కాదు.. ఇలాంటి సమస్య నగరంలో పలుచోట్ల నెలకొంది. అసలే సరిగా నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

రహదారులపైనే పశువులు

నెల్లూరు నగరంలోని ప్రధాన రహదారులపై పశువులు గుంపులుగా తిరుగుతున్నాయి. కొందరు రూ.2వేల వంతున కొనుగోలు చేసి రోడ్లపై వదిలేస్తున్నారు. ఆరు నెలల తర్వాత వాటిని రూ.20వేల వంతున విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు తిని రోడ్లపై తిరుగుతున్నాయి. రాత్రిపూట చీకట్లో కన్పించక ద్విచక్రవాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మూలాపేట, మద్రాసు బస్టాండు సెంటరు, గుప్తాపార్కు, వాకర్స్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో ఎక్కువగా సంచరిస్తున్నాయి.
– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

కాలువలో పైపులు

నెల్లూరు నగరం కుక్కలగుంట ప్రాంతంలో కాలువలోనే తాగునీటి పైపులు దర్శనమిస్తున్నాయి. కుళాయి పైపులు లీకేజీ అయితే మురుగు నీరు అందులో చేరి తాగునీరు కలుషితమవుతుంది. కుళాయిల్లో వచ్చే నీరు దుర్వాసన వస్తోందని, ఇవి తాగితే అనారోగ్యం పాలవుతున్నామని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి పైపులు కాలువల్లో లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

తూములతో ప్రమాదం

పొదలకూరు రోడ్డులోని డైకస్ రోడ్డు సమీపంలో తూములు, వ్యర్థాలు బారుగా ఉన్నాయి. రహదారిపై నిత్యం పొదలకూరు, కలువాయి, రాపూరు, ఆదూరుపల్లి తదితర ప్రాంతాలకు వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. తూములు అక్కడక్కడ రోడ్డు అంచున ప్రమాదకరంగా ఉన్నాయి. వీటివల్ల ప్రజలు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. రాత్రిపూట ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

గుంతల దారితో రాకపోకలకు ఇక్కట్లే

నగరంలోని స్టోన్‌హౌస్‌పేట రోడ్డు ప్రమాదకరంగా మారింది. అభివృద్ధి పనుల్లో భాగంగా తవ్వేశారు. పనులు పూర్తయిన తర్వాత శిథిలాలు వేసి పూడ్చేశారు. గుంతలు పడటంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా అంతటికి హోల్‌సేల్ వ్యాపార కేంద్రం కావడంతో నిత్యం వేలాది మంది ప్రజలు వస్తుంటారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

వైభవంగా భద్రకాళిపూజ

ఉత్సవాలకి సిద్ధమైన శ్రీకృష్ణుడు, ధర్మరాజులుస్వామి, ద్రౌపదీదేవి

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలోని మూలాపేటలో కొలువుదీరిన ద్రౌపదీదేవి సమేత శ్రీకృష్ణ ధర్మరాజులస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి భద్రకాళీమాతకు పొంగళ్లు పూజలు చేయడం, ఆలయ నిబంధనలపు తదితర పట్టాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆసక్తిగా తిలకించారు.

ముగిసిన హోమాలు

నెల్లూరు(జడ్పీ): మూలాపేటలో కొలువుదీరిన కంచి కామాక్షమ్మ ఆలయంలో ఈ నెల 4నుంచి పదో తేదీ వరకు జరిగిన విశేష హోమాలు ముగియడంతో శుక్రవారం ప్రత్యేక శాంతిపూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ నందకిశోర్, కార్యనిర్వాహకులు ఉపాకుమార ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అలంకరించారు.

గోరింటాకు పండగ

నెల్లూరు(దర్గామిట్ట): నగరంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారిని గోరింటాకు అలంకరణ చేసి విశేష పూజలు చేపట్టారు. పలువురు మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకొని అమ్మవారిని పూజించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు షణ్ముగరావు, గురుబ్రహ్మం, ఆంజనేయులు, జనార్దన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గోరింటాకుతో అమ్మవారికి అలంకరణ

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అవసరం

వేదాయపాలెం పాఠశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాధిక

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామలింగాపురంలోని నారాయణ కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థులకు నమూనా ఎన్నికలను నిర్వహించారు. పాఠశాల క్లస్టర్ ప్రిన్సిపల్ డి.నరేంద్రరెడ్డి, ప్రిన్సిపల్ వెంకటరావు, రాయ్ సోషల్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్టోన్‌హౌస్‌పేటలోని నారాయణ స్కూల్లో జరిగిన ఎన్నికల్లో నారాయణ విద్యాసంస్థల ఏజీఎం రవివర్మ పాల్గొన్నారు. వేదాయపాళెంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్లో నమూనా ఎన్నికలు నిర్వహించారు. ● మాగుంట లేఅవుట్‌లోని విశ్వసాయి డాక్టర్ ఎస్ఆర్‌కే స్కూల్లో విద్యార్థులకు నమూనా ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జి.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

పోలీస్ కాలనీలో కంకర తేలిన రహదారులు

నెల్లూరు(టౌన్): నెల్లూరు నగరంలోని దర్గామిట్ట పోలీస్ కాలనీలో రోడ్లు కంకర తేలాయి. నిర్మాణ సమయంలో ప్రమాణాలు పాటించకపోవడంతో సమస్య ఏర్పడింది. కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

క్షయ బాధితులకు ఉచితంగా మందులు

ఖైదీలకు క్షయపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: టీబీ ముక్త్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్ర కారాగారంలో ఖైదీలకు టీబీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి ఎస్‌కే ఖాదరవల్లి మాట్లాడుతూ టీబీ లక్షణాలను తెలియజేశారు. 60 సంవత్సరాలు దాటిన వారు కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దగ్గు, జ్వరం తరచూ వస్తూ.. ఆకలి లేనివారు, ఆల్కహాల్ తీసుకునే వారు పరీక్షలు చేసుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే అన్ని ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ డాక్టర్ సన్యాసిరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ మహేష్ పాల్గొన్నారు.

ఉపాధి పెండింగ్ బిల్లులకు గ్రీన్ సిగ్నల్ : బీద

నెల్లూరు(మార్కెట్ సెంటర్): ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ పరిణామమని ఎమ్మెల్సీ ఉపాధి హామీ పెండింగ్ బిల్లుల సాధన కమిటీ సమన్వయకర్త బీద రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. గత తెదేపా పాలనలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను వైకాపా ప్రభుత్వం కక్షపూరితంగా నిలిపేసిందని తెలిపారు. వేలాదిమంది నష్టపోయారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక కేంద్రంతో సంప్రదింపులు జరిపి నిధుల విడుదలకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొన్ని రోజుల క్రితం వంద కోట్ల రూపాయలు విడుదల చేశారని, మరి కొన్ని రోజుల్లో మరో రూ.231కోట్లు విడుదల కానున్నాయని తెలిపారు. నిధుల విడుదలకు సహకరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పలు సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతులు, విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంలో భాగంగా శనివారం విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఈఈ ఎం.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ● శెట్టిగుంట రోడ్డులోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మూడోమైలు, ప్రశాంతి నగర్, వెంగళరెడ్డినగర్, రాజీవ్‌గాంధీ కాలనీ, ఇండస్ట్రీస్ ఏరియా, డీఎస్‌ఆర్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం ఉంటుంది. ఎన్టీఆర్ నగర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఎన్‌టీఆర్ నగర్, సరస్వతి నగర్, పుట్టవీధి, పద్మావతి నగర్, ఆదిత్యనగర్, బాలాజీ నగర్, పరిసర ప్రాంతాల్లో ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు ఉండదని తెలిపారు. కోటమిట్ట సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, చెట్లకొమ్మలు తొలగించే క్రమంలో జెండా వీధి, కోటమిట్ట, కామాటి వీధి, పరిసర ప్రాంతాల్లో ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం ఉంటుంది. రంగనాథ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఇసుకడొంక, రంగనాయకులపేట, కపాడిపాళెం, సంతపేట, రైల్వేస్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు ఉండదు. పడారుపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పడారుపల్లి, సప్తగిరి కాలనీ, సుందరయ్యకాలనీ, ఆర్టీఓ కార్యాలయం, మినీబైపాస్‌రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం ఉంటుంది. డైకస్ రోడ్డు సబ్‌స్టేషన్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా ఆచారి వీధి, పోస్టాఫీసు లైను, మధ్యపతివారి వీధి, ముంగమూరువారి వీధి, ఆచార వీధి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు ఉండదు. రాజేంద్రనగర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మనుమసిద్ధి నగర్, పుట్టాఎస్టేట్, గుప్తాపార్కు, ఈద్గామిట్ట, పోర్లుకట్ట, ములుమూడి బస్టాండ్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

ఆర్మీలో అవకాశాలపై అవగాహన

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఆర్మీలో ఉన్న అవకాశాలను ఎన్‌సీసీ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి, గుంటూరు డైరెక్టర్ కల్నల్ రాజత్‌సువర్ణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ఈఎంఈ, ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. భారత సైన్యంలో వివిధ విభాగాల్లో ఉన్న ఉద్యోగావకాశాలను వివరించారు. సైన్యంలో చేరేందుకు యువత ప్రేరణ పొంది దేశసేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం గోడ ప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కల్నల్ అరుణకుమార్, ఎల్‌టీ కల్నల్ ఎన్.దినేష్, కళాశాల డీన్ సుధారాణి, ప్రిన్సిపల్ నాగయ్య, ఎన్‌సీసీ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న ఆర్మీ రిక్రూట్‌మెంటు, ఎన్‌సీసీ అధికారులు

IN THE COURT OF THE FAMILY COURT JUDGE, NELLORE
I.A.No. 991/2024
M.C.No. 10/2024
1. Sd.Farzana W/o Sd.Shakeel
2. Sd.Shahanaz D/o Sd.Shakeel
3. Sd.Reehan S/o Sd.Shakeel
(The 2nd and 3rd Petitioners are being minors Represented by her mother Ist Petitioner) ... Petitioners
Vs
Sd. Shakeel ... Respondent

వేలం ప్రకటన

పై నెంబరున పిటిషనర్లు భరణం తాలూకు బాకీ మొత్తము రాబట్టు కొనుటకు రెస్పాండెంట్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే. 28-07-2025దిన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

ఆస్తి షెడ్యూలు

ఎ-షెడ్యూలు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్‌లో చేరిన, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో చేరిన, నెల్లూరు బిట్-1, మెక్లెన్స్ రోడ్డుకు పడమర డోర్ నెం. 20/1499కు సమీపం, సి.ఎ.యస్.నెం. 342లో య 0-70ట్లులో 290 1/2 అంకణములు స్థలమును ప్రస్తుతం కొలతలు వేయగా కొలతల ప్రకారం తేలిన విస్తీర్ణం 210 అంకణములు లేక 1680 చదరపు గజములు స్థలమునకు హద్దులు : తూర్పు : పారుదల కాలువ, దక్షిణం : రోడ్డు, పడమర : సయ్యద్ బిలాల్ అహ్మద్ గారి స్థలం కొంత వరకు, షేక్ సందాని గారి స్థలం కొంత వరకు, ఉత్తరం : షేక్ సందాని గారి స్థలం కొంతవరకు, పూసలపాటి ఓబులేసు వగైరాల ఇల్లు కొంతవరకు. ఈ హద్దులలోని 210 అంకణములు లేక 1680 చదరపు గజములు ఖాళీ స్థలములో సమిష్టిన 10.5 అంకణములు లేక 84.0 చదరపు గజములు అవిభక్త స్థలమున్నూ. యీ స్థలమునకు సంబంధించిన మామూలు రాకపోకల యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా.

బి-షెడ్యూలు : పై ఎ-షెడ్యూలులో కనుపరిచిన స్థలములో B.A.No. 1031/0041/B/NMC/MNGR/2019 రుగా అప్రూవ్ చేయించి నిర్మించుచున్న "SSB EMPIRE" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ నందు Third Floor లోని సెమిఫినిష్డ్ Flat No. 303 విస్తీర్ణం 1850 చదరపు అడుగులు కామన్ ఏరియాతో కలిపి ఆర్.సి.సి. శ్లాబు ఫ్లాట్‌కు హద్దులు. తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : లిఫ్ట్ ఏరియా కొంతవరకు, ఓపెన్ టు స్కై కొంత వరకు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని కామన్ ఏరియాతో కలిపి 1850 చదరపు అడుగులు గల ఆర్.సి.సి. శ్లాబ్ ఫ్లాట్‌న్నూ. కరెంటు కనెక్షన్ వగైరా "SSB EMPIRE" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ తాలూకు యావత్తు కామన్ అమెనిటీస్ & ఫెసిలిటీస్‌లో సమిష్టి హక్కులతో సహా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కార్ పార్కింగ్ ఏరియాలో నెం. 303కు గల కార్ పార్కింగ్ విస్తీర్ణం 100 చదరపు అడుగులున్నూ.

DHR Value of Rs. 50,00,000/-
Ameen Value of Rs. 47,00,000/-
Market Value of Rs. 38,23,750/-
P.రమాదేవి, B.A., B.L.,
పిటిషనర్లు తరఫు అడ్వకేట్, నెల్లూరు.

తెరపై ఈనాడు

ఎం.1 సినిమాస్.: స్క్రీన్. 1 సూపర్ మ్యాన్ 3డి, తెలుగు, నాలుగు షోస్ స్క్రీన్ ..2. ఓ భామ అయ్యో రామ తెలుగు, నాలుగు షోస్ స్క్రీన్..3. జురాసిక్ వరల్డ్ 3డి తెలుగు రెండు షోస్, 100 తెలుగు రెండు షోస్ **స్పైస్.సినిమాస్:** స్క్రీన్ 1. జురాసిక్ వరల్డ్ 3డీ, మూడు షోస్, ఎఫ్.1, ఇంగ్లీషు ఒక షో స్క్రీన్..2 మైబేబీ తెలుగు రెండు షోస్, కుబేర తెలుగు రెండుషోస్, స్క్రీన్.. 3.100 తెలుగు రెండు షోస్, ఎఫ్.1, ఇంగ్లీషు రెండుషోస్ స్రీన్.. 4 సూపర్‌మ్యాన్3డి, తెలుగు మూడు షోస్, సూపర్ మ్యాన్3డి, ఇంగ్లీషు ఒక షో స్క్రీన్..5 ఓ భామ అయ్యో రామ తెలుగు, నాలుగు షోస్ **రెయిన్ సినిమా:** స్క్రీన్ 1.. సూపర్ మ్యాన్3డి, తెలుగు, సూపర్ మ్యాన్3 డి ఇంగ్లీషు స్క్రీన్..2. ఓ భామ అయ్యో రామ తెలుగు, జురాసిక్ వరల్డ్ 3డీ, (తెలుగు), స్క్రీన్..3.. కుబేరా తెలుగు, ఓ భామ అయ్యో రామ తెలుగు, ఎఫ్1, ఇంగ్లీషు స్క్రీన్..4.. ది100 తెలుగు, వర్జిన్ బాయ్స్ తెలుగు, దీర్ఘాయుష్మాన్‌భవ, తెలుగు, బకాసుర రెస్టారెంట్, తెలుగు

హత్య కేసు దర్యాప్తు మళ్లీ నిర్వహించండి..

నిరసన చేపడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో రెండు నెలల క్రితం దారుణ హత్యకు గురైన రియల్టర్ చిన్నయ్య హత్య కేసును మళ్లీ దర్యాప్తు నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం చిన్నయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసులు మాదిగ, మందా పెంచలయ్య మాదిగ, వెంకటేశ్వర రావు మాదిగ, అంబేడ్కర్ మాదిగ తదితరులు జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్యను కలిసి వినతి పత్రం అందజేశారు. తొలుత వారు కేవీఆర్ పెట్రోల్ బంకు వద్ద నుంచి జిల్లా పోలీసు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ చిన్నయ్య హత్యకు వ్యాపార లావాదేవీల్లో నెలకొన్న విబేధాలతో పాటు వివిధ కారణాలున్నాయన్నారు. అసలు నిందితుల్లో కొందరు తప్పించుకున్నారని ఆరోపించారు.

ప్రసన్న కుమార్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వ్యక్తిగతంగా మాట్లాడిన మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు సార్లు గెలిచానని చెబుతున్న ప్రసన్న.. ఆయన భాష పట్ల ప్రతి ఒక్కరు చీదరించుకుంటున్నారని తెలిపారు. ప్రసన్న ఎమ్మెల్యేగా ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా దళితులను టార్గెట్ చేసి ఇబ్బందులు పెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సేవా సమితి అధ్యక్షుడు కాకి శ్రీనివాసులు, పలిగిలి చిన్నయ్య, ఆనందరావు, రియాజ్, దాసు, డానియల్, కోటి, సాల్మన్ పాల్గొన్నారు.

శివారుపై చిన్నచూపేలా?


పార్కు స్థలంలో నిలిచిన నీరు

న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

నెల్లూరు నగరంలోని శివారు ప్రాంతాలపై కార్పొరేషన్ అధికారులు దృష్టి పెట్టకపోవడంతో ఇళ్ల నుంచి వస్తున్న మురుగు నీరు ఒకేచోట చేరి చెరువులను తలపిస్తున్నాయి. దీనివల్ల దోమలు పెరిగి స్థానిక ప్రజలు జ్వరాలబారిన పడుతున్నారు. నగరం నుంచి మైపాడు వెళ్లే రోడ్డు మూడోమైలు వద్ద గణేష్ బృందావనం గార్డెన్‌లో 150 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గార్డెన్‌లో పార్కు కోసం ఎకరా పొలం వదిలారు. పార్కు నిర్మించక పోవడంతో అక్కడ నివాసం ఉంటున్న ప్రజల ఇళ్ల నుంచి వస్తున్న మురుగు నీరు వెళ్లేందుకు కాలువలు సరిగా లేక ప్రజలు జ్వరాలబారిన పడి అల్లాడుతున్నారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కార్పొరేషన్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడలేదని వారు మండిపడుతున్నారు. ప్రస్తుతం 20 మంది జ్వరాలతో అల్లాడుతున్నట్లు స్థానికులు తెలిపారు. మంత్రి నారాయణ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

భరించలేని వాసన

పార్కు స్థలంలో నీరు చేరడంతో రాత్రి పూట భరించరాని వాసనతో ఐదు సంవత్సరాలుగా నరక యాతన అనుభవిస్తున్నాం. సమస్యను ఎవరూ పట్టించుకోలేదు. – జి.శ్రీనివాసరావు

నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి

మురుగు నీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్నాం. కార్పొరేషన్ అధికారులు పార్కు స్థలం నుంచి నీరు బయటకు వెళ్లేలా చేస్తే సమస్య తీరుతుంది. – పి.వి.శేషయ్య

(c) eenadu

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే పాదయాత్ర

సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, మధుసూదన్‌రెడ్డి

ధర్మవరం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ధర్మవరంలో పాదయాత్ర చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శివానగర్ శివాలయంలో మంత్రి పూజలు నిర్వహించారు. తిక్కస్వామినగర్ నుంచి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డితో కలసి మంత్రి పాదయాత్ర చేశారు. ఇంటింటికి వెళ్లి సమస్యలపై అర్జీలు తీసుకున్నారు. శివానగర్, సంజయ్‌నగర్, గాంధీనగర్, ఇందిరానగర్, పీఆర్టీ కాలనీ మీదుగా పాదయాత్ర సాగింది. విద్యుత్తు, రహదారులు, కాలువలు, పింఛన్లు, చేనేత సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో విధ్వంసం జరిగింది. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వ్యవస్థలను గాడిన పెడుతున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావడం జగన్‌కు ఇష్టం లేదని, యాత్రల పేరుతో పర్యటనలు చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని, పరిష్కరించేందుకే ఇంటింటికి వెళ్తున్నామన్నారు. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మవరం అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నారు. ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కాటమయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేశ్‌చౌదరి, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగభూషణ, తెదేపా పట్టణాధ్యక్షుడు సుదర్శన్, భాజపా, జనసేన పట్టణాధ్యక్షులు జింకా చంద్రశేఖర్ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

★ అంతకుముందు ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. స్థానిక శివానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ చెన్నారెడ్డి, డా.సౌమ్య పాల్గొన్నారు.

కొన్ని ప్రాంతాలకు ఆర్టీసీ ఛార్జీలు తగ్గింపు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కొన్ని ప్రధాన నగరాలకు ప్రయాణించే ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది. ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకొనే క్రమంలో ప్రైవేటుకు దీటుగా వెళ్లేందుకు ఛార్జీలను తగ్గించింది. ఆషాఢమాసం కావడంతో పెద్దగా రద్దీ ఉండకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో వెళ్లే ప్రయాణికులకు కొంత ఊరట లభించింది. తగ్గింపు ఛార్జీలు ఈనెల 31 వరకు మాత్రమే అవకాశం కల్పించారు. వెన్నెల ఏసీ, స్లీపర్‌కు 20 శాతం, ఇంద్ర బస్సులకు 15 శాతం ఛార్జీలు తగ్గించారు. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, తిరుపతికి అనంతపురం నుంచి పోవడంతోపాటు తిరుగు ప్రయాణంలో కూడా వర్తిస్తుంది. అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం. సుమంత్ ఆర్ ఆదోని తెలిపారు.

ప్రాంతం	ప్రస్తుతం రూ.	తగ్గింపు రూ.
తాడిపత్రి-హైదరాబాద్	1105	884
అనంతపురం-విజయవాడ	961	817
అనంతపురం-చెన్నై	832	708
అనంతపురం-తిరుపతి	579	493

జిల్లేడుబండ.. రైతులకు గుదిబండ!

■ గత సర్కారు హయాంలో నిర్మాణానికి శ్రీకారం ■ సకాలంలో పూర్తిచేయక అయోమయస్థితి

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, ముదిగుబ్బ: శ్రీసత్యసాయి జిల్లాలోని పొడరాళ్లపల్లి వద్ద నిర్మిస్తున్న జిల్లేడుబండ జలాశయ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సాగు, తాగునీటి అవసరాల కోసం గత తెదేపా హయాంలో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.300 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ సర్కారు దోపిడీ లక్ష్యంగా నిర్మాణ వ్యయాన్ని మరో రూ.380 కోట్లు పెంచి రూ.680 కోట్లు చేసింది. ఇప్పటి వరకు కట్ట నిర్మాణానికే రూ.100 కోట్లు ఖర్చు చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చెరువును జలాశయం చేసేందుకు పనులు చేపట్టగా..తరువాత ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అటు చెరువు రూపుకోల్పోయి, ఇటు జలాశయమూ పూర్తి చేయక పోడం... పరిహారం తేల్చకపోవడంతో రైతుల పరిస్థితి అయోమయంగా మారింది.

చిత్రంలో కనిపిస్తున్నది జిల్లేడుబండ జలాశయ రక్షణ కట్ట. పొడవు 7.925 కిలోమీటర్లు. మొదటి నుంచి చివరి వరకు ఒక్కో ప్రదేశంలో ఒక్కోలా గరిష్ఠంగా 300 మీటర్ల వెడల్పుతో భూమి నుంచి 42 మీటర్ల ఎత్తులో నిర్మించారు.

నిర్మిస్తున్న ప్రాంతం: ముదిగుబ్బ, బుక్కపట్నం మండలాల మధ్య
నిల్వ సామర్థ్యం : 2.41 టీఎంసీలు
పనులు ప్రారంభమైంది : 2021, డిసెంబరు
గడువు తేదీ: 2024, డిసెంబరు
ముంపు భూములు: 2,500 ఎకరాలు
ఆయకట్టు : 25 వేల ఎకరాలు

కృష్ణా జలాలే ఆధారం

ప్రాజెక్టు నింపాలంటే కృష్ణా జలాలే ప్రధాన ఆధారం. దీనికి 5 కి.మీ దూరంలో బుక్కపట్నం మండలంలోని మారాల, 15 కి.మీ దూరంలోని ముదిగుబ్బలో 1 టీఎంసీ సామర్థ్యంతో యోగివేమన రిజర్వాయర్లున్నాయి. వాటిలో కృష్ణా జలాలను నింపడం లేదు. నీరులేక వేసవిలో అడుగంటిపోతున్నాయి. కొత్తగా 2.41 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే ప్రాజెక్టుకు నీరు ఎలా వస్తుందని, నిర్మాణమే అవసరం లేదని స్థానికుల నుంచి వ్యతిరేకత వస్తోంది.

పరిహారం తేల్చకనే పనులు

పొడరాళ్లపల్లికి 200 మీటర్ల దూరంలో రిజర్వాయర్ నిర్మిస్తున్నారు. 40 మీటర్ల ఎత్తులో జలాశయం ఉండటంతో గ్రామం మొత్తం ఊటెక్కే ప్రమాదముందని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ముంపు భూములకు మాత్రమే పరిహారం ఇస్తామని, ఊటెక్కితే ఇవ్వలేమని అధికారులు చెప్పడంతో గ్రామస్థులు వ్యతిరేకిస్తున్నారు. గ్రామానికి పునరావాసం కల్పించాలని, ఇళ్లు నిర్మించి ఇస్తేనే అంగీకరిస్తామని స్పష్టం చేస్తున్నారు. బుక్కపట్నం మండలంలోని గోపాలపురం, రామసాగరం, మారాల.. ముదిగుబ్బలోని చాగాపురం, మంగళమడక భూములు ముంపునకు గురవుతాయి. ముదిగుబ్బ నుంచి బుక్కపట్నం మీదుగా పుట్టపర్తికి 342వ జాతీయ రహదారి నూతనంగా నిర్మించడంతో భూముల విలువ పెరిగింది. ఎకరాకు రూ.20 లక్షలు పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

చెల్లించిన తరువాత చేపడతాం

- మల్లికార్జునుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, హెచ్ఎన్ఎస్

నాలుగైదు ఏళ్ల కిందట చేపట్టిన భూసేకరణలో అవార్డైనవాటికి పరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేస్తోంది. అందరికీ పరిహారం చెల్లించాక మళ్లీ పనులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటాం.

మహా సమాధి వద్ద భక్తులు

సత్యసాయి సేవలో అమెరికా భక్తులు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో అమెరికాకు చెందిన భక్తులు సందడి చేశారు. శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్‌కు చెందిన యుఎస్ఏ జోన్-1 భక్తులు మూడు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ప్రశాంతి నిలయానికి చేరుకున్నారు. ఉదయం వేద పఠనానంతరం సత్యసాయి ప్రేమతత్వం, సాయి సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి ప్రసంగించారు. సుమ నామూరి శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ విద్యా కార్యక్రమాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యసాయి విద్యా విధానం నిర్మాణాత్మక, విలువ-కేంద్రీకృత విధానం పిల్లలకు స్వామి బోధనలలో ఆధ్యాత్మిక విలువలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేలా ఉంటుందన్నారు. అనంతరం సత్యసాయి శత జయంతిని పురస్కరించుకుని '100 ఇయర్స్ ఆఫ్ ప్యూర్ లవ్' అనే స్మారక సంపుటిని ట్రస్ట్ ఆర్‌జే రత్నాకర్ చేతుల మీదుగా విడుదల చేశారు. మంగళహారతి అనంతరం భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

వేరుసెనగ వేయలేం..!

● ఉమ్మడి జిల్లాలో గణనీయంగా తగ్గిన సాగు విస్తీర్ణం

ఈనాడు, అనంతపురం: ఉమ్మడి అనంత జిల్లాలో ఒకప్పుడు 15 లక్షల ఎకరాల్లో వేరుసెనగ సాగు చేసేవారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం, పెట్టుబడులు పెరిగిపోవడంతో రైతులకు ఏటా నష్టాలు ఎదురవుతూ వస్తున్నాయి. గతంలో పొలాల్లో దిగుబడులు సైతం తగ్గిపోవడంతో వేరుసెనగ సాగుకు అన్నదాతలు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతోంది. ఉమ్మడి జిల్లాలో వేరుసెనగ సాధారణ విస్తీర్ణం 11.07 లక్షల ఎకరాలు. ప్రస్తుతం 3 లక్షల ఎకరాలకు మించి సాగు చేయడం లేదు. 2016-17 ఖరీఫ్‌లో 10.25 లక్షల ఎకరాల్లో పంట వేయగా.. 2024 వచ్చేసరికి 2.8 లక్షల ఎకరాలకు పడిపోయింది. ఖరీఫ్‌లో కీలకమైన జూన్, జులై నెలల్లో వరుణుడు ముఖం చాటేయడం.. విత్తనం ఆలస్యం కావడం తదితర కారణాలతో వేరుసెనగ సాగు కష్టతరంగా మారింది.

పడిపోతున్న ఉత్పత్తి

కొన్నాళ్లు.. వర్షాభావం, మరికొన్నాళ్లు భారీ వర్షాలతో వేరుసెనగ దిగుబడులు పడిపోతూ వస్తున్నాయి. 2016-17లో హెక్టారుకు 3,083 కిలోల ఉత్పత్తి రాగా.. 2021-22కు 625 కిలోలకు పడిపోయింది. ఐదేళ్లలోనే 5 రెట్ల మేర దిగుబడి పడిపోవడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదు. కనీసం ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు.

భారంగా మారిన పెట్టుబడులు

పెరిగిన పెట్టుబడులతో రైతులపై ఆర్థిక భారం ఎక్కువవుతోంది. ఎకరా పొలంలో విత్తనానికి రూ.12 వేలు, ఎరువులు, మందులకు రూ.6 వేలు, కూలీలు, కోతలకు రూ.12 వేల చొప్పున ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చవుతోంది. దిగుబడికి మద్దతు ధర లభించడం లేదు. క్వింటాకు రూ.6,700 వరకు కనీస మద్దతు ధర ఉండగా.. వ్యాపారులు ఇష్టానుసారంగా ధర తగ్గిస్తున్నారు. గతేడాది గరిష్ఠంగా రూ.5,800 మాత్రమే రైతులకు లభించింది.

కంది సాగుతో లాభాలు

- నారాయణ, చిన్నప్పేట, చెన్నేకొత్తపల్లి మండలం

ఏటా ఐదు ఎకరాల్లో వేరుసెనగ సాగు చేసేవాణ్ని. రెండేళ్లుగా సాగు చేయడం లేదు. కంది సాగు చేస్తున్నాం. తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తున్నాయి. ఎకరాకు 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వస్తోంది.

పట్టాలపైకి అమృత్ 2.0

● రూ.576.33 కోట్ల పనులకు టెండర్లు.. ● ఉమ్మడి జిల్లాలోని పట్టణాలకు ఉపయుక్తం

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: నగరాలు, పట్టణాల్లో మెరుగైన తాగునీటి సదుపాయాలు కల్పనకు ఉద్దేశించిన అమృత్ 2.0 పథకం అమలు విధానాలు కొలిక్కి వచ్చాయి. నగర, పురపాలికల్లో ఈ పథకం అమలుకు టెండర్లు పిలిచారు. రెండున్నర సంవత్సరాల క్రితమే అమృత్ 2.0 పనులు ప్రారంభించాల్సి ఉన్నా.. తీవ్ర జాప్యంతో తాగునీటి వనరులు, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు చేపట్టలేకపోయారు. రెండేళ్లుగా ఆయా ప్రాంతాల్లో పనులు నిర్వహించకపోవడంతో పలు పురపాలికల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. కేంద్రం సూచించిన మార్గదర్శకాల మేరకు తాగునీరు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించలేదనే ఉద్దేశంతో అప్పట్లో నిధులు ఆపేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేంద్రం దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఈ పనులను పట్టాలెక్కించారు.

★ వైకాపా హయాంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాకుండానే ఆయా ప్రాంతాలకు తాగునీటి సౌకర్యాలు కల్పించాలంటూ నిధులు కేటాయించారు. సగం ఇళ్లు కూడా పూర్తి చేయలేని దుస్థితి ఏర్పడింది. నివాసం లేని ప్రాంతాల్లో అమృత్ పథకం నిధుల వినియోగించుకోవడానికి అవకాశం లేకపోవడంతో ఎక్కడా పనులు ప్రారంభం కాలేదు.

డీపీఆర్‌పై సమీక్షలు: ఉమ్మడి జిల్లాలో ఎక్కడెక్కడ తాగునీరు సరఫరా, పైపులైన్లు, నీటి శుద్ధి ప్లాంట్లు అవసరమో ప్రజారోగ్య విభాగం గుర్తించింది. అందుకు సంబంధించిన ప్రాజెక్టు సిద్ధం చేసి నివేదించారు. డిపీఆర్‌పై పలు దఫాలుగా సమీక్షల అనంతరం ఓ కొలిక్కి వచ్చింది. ఉమ్మడి జిల్లాలో రూ.576.33 కోట్లు పనులకు టెండర్లు పిలిచారు. ఈనెల 21వ తేదీ తుది గడువు నిర్ణయించగా నెలాఖరులోగా అర్హులైన గుత్తేదారు సంస్థను ఎంపిక చేసి ప్రజల తాగునీటి, ఇతరత్రా అవసరాలు తీర్చనున్నారు.

ఇరు జిల్లాల్లో ఇలా..

ప్రాంతం	ఒనగూరే ప్రయోజనాలు	నిధులు (రూ.కోట్లు)
అనంతపురం	తాగునీరు, శుద్ధి ప్లాంటు	107.71
తాడిపత్రి		77.35
గుంతకల్లు	జలవనరుల వృద్ధి	42.12
రాయదుర్గం		78.42
శ్రీసత్యసాయి జిల్లాలో..		
హిందూపురం	తాగునీరు, నీటిశుద్ధి, పూడికతీత	108.21
ధర్మవరం	జలవనరుల వృద్ధి	36.21
కదిరి	నీటి వసతి, పూడికతీత	24.44
పెనుకొండ	జలవనరుల వృద్ధి	100.69
మడకశిర	„	1.18

మురుగునీటి శుద్ధి ప్లాంటు చేపట్టే అనంతపురం శివారు తడకలేరు ప్రాంతం

అనంత నగరంలోని మురుగు అంతా తడకలేరు నుంచి శింగనమల చెరువులో కలుస్తోంది. తడకలేరు వద్ద 10 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మురుగు నీటి శుద్ధి ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి స్థల సేకరణ, టెండర్లు పూర్తి అయ్యాయి. పనులు మాత్రం ప్రారంభం కాలేదు. తాజాగా 2.0 ద్వారా 18 ఎంఎల్‌డీ సామర్థ్యంతో అదే ప్రాంతంలోనే మురుగు నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రూ.70.32 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. రాబోవు రోజుల్లో నగరపాలక నుంచి వెళ్లే నీరు అంతా శుద్ధి అయ్యే అవకాశం ఉంటుంది.

రూ.210 కోట్లతో ఎస్కేయూ బడ్జెట్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం బడ్జెట్ రూ.210 కోట్లకు పాలకమండలి ఆమోదించింది. ఎస్కేయూ పాలకమండలి సమావేశం శుక్రవారం జరిగింది. ఇన్‌ఛార్జి ఉపకులపతి అనిత, రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేశ్‌బాబు, స్థానిక సభ్యులు హాజరయ్యారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి ఇతర సభ్యులు వర్చువల్‌గా పాల్గొన్నారు. బడ్జెట్ పెండింగ్‌లో ఉండగా శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమోదించారు. 2025-26 సంవత్సరానికి రాబడి రూ.186 కోట్లు, మూలధనం రూ.12.73 కోట్లు పొందుపరిచారు. ఇతరత్రా క్యాపిటల్ కలిపి రూ.210 కోట్లకు బడ్జెట్ రూపొందించారు. ఉద్యోగుల వేతనాలు, ఇతర వ్యయం రూ.200 కోట్లు కేటాయించారు. పీఎం ఉషా నిధులు రూ.20కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు పాలకమండలి ఆమోదించింది.

సమావేశంలో ఇన్‌ఛార్జి ఉపకులపతి అనిత, రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేశ్‌బాబు తదితరులు

దివ్యాంగుల భవితకు వరం!

తాడిమర్రిలో ప్రత్యేక అవసరాల విద్యార్థికి ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యుడు

ధర్మవరం పట్టణం, కదిరి, న్యూస్‌టుడే: మానసిక, శారీరక అంగ వైకల్యంతో బాధపడే చిన్నారులతోపాటు ప్రత్యేక అవసరాల (సీడబ్ల్యూఎస్ఎన్), విద్యార్థులకు భవిత కేంద్రాలు వరంగా నిలుస్తున్నాయి. ఈ కేంద్రాల్లో ఏటా మూడేళ్ల నుంచి 18 ఏళ్ల వయసున్న దివ్యాంగులకు ప్రవేశాలు కల్పిస్తున్నారు. ఐఈఆర్పీలు (ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్) ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తూ వైకల్యంతో బాధపడే బాలలను గుర్తిస్తున్నారు. వీరిని భవిత కేంద్రాలకు రప్పిస్తూ ఫిజియోథెరపీ, యోగాసనాలు, వ్యాయామాలు చేయిస్తూనే.. అర్థమయ్యే రీతిలో బోధన చేస్తున్నారు. దివ్యాంగుల్లోనూ ప్రతిభను వెలికితీసి వారిలో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందిస్తున్నారు.

● జిల్లా: శ్రీసత్యసాయి
● భవిత కేంద్రాలు : 32
● విద్యార్థుల సంఖ్య: 3,137

ప్రత్యేక భత్యం, యంత్రాలు

భవిత కేంద్రానికి వచ్చే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక భత్యం అందిస్తోంది. రవాణా ఛార్జీ కింద ప్రతి విద్యార్థికి ప్రతి నెలా రూ.300 చొప్పున పది నెలలకు రూ.3,000 తల్లి ఖాతాకు జమ చేస్తోంది. కేంద్రానికి రాలేని స్థితిలో ఉండి తల్లిదండ్రుల సాయంతో వచ్చే విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్ కింద విద్యార్థికి రూ.250 నుంచి రూ.300 వరకు అందిస్తారు. భవిత కేంద్రానికి రాలేని స్థితి ఉన్న విద్యార్థులకు హోంబేస్డు (హెచ్‌బీఈ) అలవెన్స్ కింద ప్రతి నెలా రూ.300 చొప్పున కేంద్రం ఎన్ని నెలలు పని చేస్తే అన్నింటికి ఈ భత్యం అందిస్తున్నారు. ఇవేకాక అలీమ్‌కోం శిబిరాల సమయంలో విద్యార్థుల అవసరాలను బట్టీ వినికిడి యంత్రాలు, వీల్‌ఛైర్లు, ట్రైసైకిళ్లు, బ్రెయిల్ కిట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

వైకాపా హయాంలో కష్టకాలం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో భవిత కేంద్రాల్లో మౌలిక వసతులు కొరవడి అధ్వానంగా ఉండేవి. విద్యార్థులకు భత్యాలను సకాలంలో చెల్లించేవారు కాదు. ఫలితంగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోయేది. ఐఈఆర్పీలే సొంత డబ్బు ఖర్చు పెట్టుకుని పనులు చేసుకునేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వంలో బకాయిపడిన భత్యాలను తల్లుల ఖాతాకు జమ చేసింది. విరివిగా కొత్త యంత్రాలను పంపిణీ చేసి దివ్యాంగులకు అండగా నిలిచింది.

వైకల్యం ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం చేయూత

- దేవరాజ్, ఎస్ఎస్ఏ, ఏపీసీ

సర్వే చేసి వైకల్యంతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి ఈ కేంద్రాల్లో చేర్పిస్తున్నాం. తల్లితండ్రులు సహకరిస్తే విద్యార్థులను ఉన్నతంగా తయారు చేసి, వారిలో మార్పులు చూపిస్తాం. ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల సంక్షేమం కోసం నిధులు మంజూరు చేస్తోంది. ఏటా యంత్రాలను పంపిణీ చేస్తోంది.



ముగ్గురు మేనేజర్లు, సూపర్‌వైజర్‌పై సస్పెన్షన్ వేటు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: సరిగ్గా పదేళ్ల క్రితం వంక పోరంబోకు భూములకు సహకార కేంద్రం అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రూ.20 లక్షల రుణం ఇచ్చారు. ఆ భూములకు పట్టాలు ఇవ్వడం రెవెన్యూ అధికారులు చేసిన మొదటి తప్పుకాగా.. నిబంధనలకు తిలోదకాలిచ్చి రుణాలు ఇవ్వడం బ్యాంకు అధికారులు చేసిన రెండో తప్పు. తర్వాత తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఐదేళ్ల క్రితమే పాసుపుస్తకాలు రద్దు చేశారు. అయితే బ్యాంకు అధికారులు మాత్రం రుణాలు వసూలు చేయకుండా గుట్టుగా ఉంచారు. అక్రమాలను గత ఏడాది మేలో 'ఈనాడు' వెలికితీసింది. అప్పటినుంచి వరుస కథనాలు ప్రచురితం కావడంతో అధికారులు విచారణకు ఆదేశించారు. ఏడాదిపాటు రెండు దశల్లో సాగిన ఈ విచారణలో తప్పు జరిగినట్లు నిర్ధారణ అయింది. నలుగురు అధికారులపై వేటు పడింది.

మంజూరుకు బాధ్యులు వీరే..

బ్యాంకు రుణం మంజూరు ఇచ్చేముందు తొలుత భూమి సాగులో ఉందా, లేదా?, పట్టా భూమా, లేక అసైన్‌మెంటా.. అనేది పరిశీలించకుండానే మేనేజరు, సూపర్‌వైజర్లు రూ.20 లక్షల రుణం ఒకే కుటుంబానికి మంజూరు చేశారు. కూడేరు రెవెన్యూ గ్రామంలో వంకపోరంబోకు భూములకు ఈ రుణాలు ఇవ్వడాన్ని 'ఈనాడు' గత ఏడాది మే నుంచి వరుసగా కథనాలు ఇవ్వడంతో అధికారుల్లో అలజడి తీవ్రమైంది. విచారణ పూర్తి చేసి.. రుణం మంజూరుకు బాధ్యులైన వారిని సస్పెండ్ చేశారు. ప్రస్తుతం పుట్టపర్తిలో మేనేజరుగా పనిచేస్తున్న పి.రాజేంద్రప్రసాద్, కొత్తచెరువు మేనేజరు ఎంఎల్ఎన్ మూర్తి, ధర్మవరం మేనేజరు నాగార్జున, కొత్తచెరువు శాఖలో సూపర్‌వైజర్‌గా ఉన్న అరుణకుమారిలపై సస్పెన్షన్ వేటు పడింది. ప్రధాన కార్యాలయంలో ఉన్న డీకే దుర్గాప్రసాద్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

ఆత్మకూరు సహకార సంఘంలో నిగ్గు తేలిన అక్రమాలు

తప్పు జరిగినందునే చర్యలు తీసుకున్నాం

- ఎం.కేశవరెడ్డి, బ్యాంకు ఛైర్మన్

అధికారులు ఇలా తప్పులు చేస్తే బ్యాంకు నష్టాల్లోకి వెళ్తుంది. వంకపోరంబోకు భూములకు రుణాలు ఇవ్వడం తప్పే. సంయుక్త కలెక్టర్ సిఫార్సు మేరకు ఆ నలుగురిని సస్పెండ్ చేశాం.

విచారణ ఇలా

విచారణకు తొలుత డీజీఎం రాంప్రసాద్‌ను నియమించారు. సిబ్బంది సరిగా సహకరించలేదంటూ ఐదారు నెలలు నానబెట్టారు. విచారణ తూతూమంత్రంగా చేసి నివేదిక ఇచ్చారు. ఆప్కాబ్ అధికారుల నుంచి ఒత్తిడి రావడంతో అక్రమాలు నిజమేనంటూ తదుపరి నివేదిక ఇచ్చారు. సంయుక్త కలెక్టర్ శివనారాయణ శర్మ మరోసారి డీసీఓ అరుణకుమారిని విచారణకు నియమించారు. ఆమె కూడా అక్రమాలు జరిగాయని తేల్చడంతో సస్పెండ్ అనివార్యమైంది.

నాకూ గుడ్డు వేయండి :మంత్రి

పరిగి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి వడ్డించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి మండల పరిధిలోని ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీని తనిఖీ చేశారు. అన్నం, పప్పు, కోడిగుడ్లను పరిశీలించారు. నాణ్యమైన భోజనం వండి పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి మంత్రి సహపంక్తి భోజనం చేశారు. తనకు గుడ్డు వేయండని అడిగి వేయించుకొని ఆరగించారు. పాఠశాలలో ప్రహరీ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని ఉపాధ్యాయులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

(c) eenadu

ఎఫ్ఐఆర్ నమోదైనా అరెస్టుపై ఉదాసీనత!

● ఫోర్జరీ సంతకాల కేసు పక్కదారి ● వివాదాస్పదంగా సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ వ్యవహార శైలి

జిల్లా సహకార శాఖ అధికారి కార్యాలయం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సంతకాలు ఫోర్జరీ చేసిన ఘనుడు అతను. సహకారశాఖ పనిచేసే ఉద్యోగులంతా అతని బాధితులే. ప్రతి ఉద్యోగిని బండబూతులు తిడతారన్న ఫిర్యాదులు.. మహిళలకు సంబంధాలు అంటగట్టి లేఖలు రాసిన దురాగతాలు.. ఆ శాఖలో అతని పేరు చెబితే హడల్.. అతని ఆగడాలు భరించలేక కొందరు సహకార శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఫోర్జరీ సంతకాల వ్యవహారం గుట్టురట్టయింది. వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయించాలని ఆదేశాలు అందాయి. మూడు నెలల తర్వాత ఎఫ్ఆర్ఐ నమోదు చేశారు. కేసులో తీవ్రత ఉన్నా.. ఇంతవరకు ప్రాథమిక విచారణ లేదు, అరెస్టు ఊసేలేదు. చిన్నపాటి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే క్షణాల్లో అరెస్టు చేసే పోలీసులు అతనిపై మాత్రం కరుణ చూపించడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అరెస్టు చూపని పోలీసులు

జిల్లా సహకార శాఖలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా సతీష్‌కుమార్ పనిచేస్తున్నారు. ఇతని వ్యవహార శైలిపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. విచారణకు ఆదేశించారు. అతను తెలివిగా సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు సంతకాలను ఫోర్జరీ చేసి ఎలాంటి చర్యలు తీసుకోకూడదని లేఖలను జిల్లా అధికారులకు పంపించారు. ఈ లేఖలపై ఆరా తీసిన అధికారులు ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అప్పటి డీఎల్‌సీఓ ప్రభాకర్‌రెడ్డిని ఆదేశించారు. అప్పట్లో కుంటిసాకులు చెప్పి అరెస్టు నుంచి తప్పించుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి కూడా భయపడి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విజయవాడ నుంచి ఉన్నతాధికారుల నుంచి హెచ్చరికలు రావడంతో మే నెలలో నాలుగో పోలీస్‌స్టేషన్‌లో సతీష్‌కుమార్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టని పోలీసులు దొరకలేదని సమాధానం చెబుతూ వస్తున్నారు. అతనిపై ఎలాంటి విచారణ చేయకుండా జీతాలు చెల్లిస్తున్నారు. ఎఫ్ఐఆర్ నమోదైనా ఎందుకు అరెస్టు చేయలేదని సహకారశాఖ అధికారులు ఇప్పటివరకు పోలీసులను అడిగిన దాఖలాలు కనిపించలేదు.

కారణాలు తెలుసుకుంటాం..

అతని వ్యవహారం ఫిర్యాదులు వచ్చిన విషయం వాస్తవమే. సీఎం, మంత్రి సంతకాలను ఫోర్జరీ చేసిన విషయంపై సతీష్ కుమార్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయించాం. పోలీసులు మాత్రం అతన్ని అరెస్టు చేయలేదు. అరెస్టు చేస్తే సస్పెండ్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఎందుకు అరెస్టు చేయలేదో కారణాలు తెలుసుకుంటాం.

- అరుణకుమారి, జిల్లా సహకారశాఖ అధికారిణి

అయినవాళ్లు.. కాటేసే నేరగాళ్లు..

బాలికలపై పెరుగుతున్న అత్యాచారాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: రక్షించాల్సిన వారే రాక్షసులుగా మారుతున్నారు. వావి వరసలు మరచి పసిపిల్లలు, ఊహ తెలియని మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. కఠిన చట్టాలు, గొప్ప సాంకేతిక ప్రగతి ఉన్నా నేటికీ ఇలాంటి అకృత్యాలు జరుగుతూనే ఉన్నాయి..

పరిచయస్థులతోనే ప్రమాదం

తెలిసినవారే.. అందులోనూ బాగా దగ్గర వారే వేధింపులకు ప్రయత్నించే ఘటనలు పెరిగిపోతున్నాయి. పసిపిల్లలకు చాక్లెట్ల వంటివి ఆశ చూపించి అత్యాచారాలకు పాల్పడుతుండటం, పాఠశాలకు వెళ్లే విద్యార్థినులతో సాన్నిహిత్యం పెంచుకుని లైంగిక ఆనందం పొందడం వంటి ఘటనలు ఎక్కువే. ఇటీవల కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఓ గ్రామానికి చెందిన 55 ఏళ్ల వ్యక్తి పక్కింట్లో ఉన్న ఆరేళ్ల చిన్నారికి మామిడిపండు ఆశచూపి అత్యాచార యత్నం చేశాడు. నెలక్రితం అనంతపురం నగరానికి చెందిన యాభై ఏళ్ల వ్యక్తి తన ఇంట్లో పనికి కుదిరిన 13ఏళ్ల అమ్మాయిపై లైంగిక దాడి చేశాడు. ఫలితంగా చిన్నారి గర్భం దాల్చింది. శింగనమల నియోజకవర్గంలోని ఓ గ్రామంలో ఇంటి బయట నిద్రిస్తున్న 12ఏళ్ల బాలికపై సమీపంలో నివసిస్తున్న దుర్మార్గుడు బలవంతంగా స్నానాల గదిలోకి లాక్కుపోయి అత్యాచార యత్నం చేశాడు. శ్రీసత్యసాయి జిల్లాలో ఓ గ్రామంలో స్థానికంగా 15 మందికి పైగా ఓ అమ్మాయిపై రెండేళ్ల పాటు అఘాయిత్యం కొనసాగించారు. పై ఘటనల్లో అఘాయిత్యాలకు పాల్పడిన అందరూ చుట్టుపక్కల ఇళ్లలో ఉన్నవారే, బాధితులకు బాగా తెలిసిన వారే. ఇలా కేసుల వరకు వచ్చినవి కొన్ని మాత్రమే.

జిల్లాలో ఇలా..

సంవత్సరం	మైనర్లపై అఘాయిత్యాలు
2021	92
2022	76
2023	72
2024	56
2025	19
మొత్తం	315

● సందేహాల నివృత్తి, ప్రత్యేక క్లాసులు పేరిట కొందరు ఉపాధ్యాయులు విద్యార్థినులకు దగ్గరై ప్రేమపాఠాలు నేర్పుతున్నారు. అభం శుభం తెలియని బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఏడాదిన్నర క్రితం రాప్తాడు నియోజకవర్గంలోని ఓ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. రాయదుర్గం నియోజకవర్గంలోనూ ఓ ఉన్నత పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు తొమ్మిది, పది తరగతులు చదివే విద్యార్థినులను చరవాణిలో వేధింపులకు గురిచేసేవాడు. విషయం బయటకు పొక్కడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు.

అప్రమత్తతతో రక్షణ..

పిల్లలు ఎంత చిన్నవారైనా ఒంటరిగా వదలవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలకు దగ్గరకు తీసుకునే వారి ప్రవర్తన ఎలా ఉందో గమనిస్తూనే ఉండాలని, పిల్లల ప్రవర్తనలో మార్పు వచ్చినా, ముభావంగా ఉన్నా తల్లిదండ్రులే చొరవ తీసుకుని ఆరా తీయాలి. చరవాణిల్లో కొందరు అశ్లీల చిత్రాలు చూసి ప్రేరేపితమైన విద్యార్థులు, తోటి విద్యార్థినుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడే ఆస్కారం ఉంది. వారిని నిత్యం గమనిస్తూ ఉండాలి. ఆడపిల్లలు ట్యూషన్‌కు, పాఠశాలకు వెళ్లే క్రమంలో ఎవరితో కలిసి వెళ్తున్నారు. ఎలా వెళ్తున్నారు, ఎప్పుడు ఇంటికి వస్తున్నారనే విషయాలపై కన్నేసి ఉంచాలి.

'బ్యాడ్ టచ్' పసిగట్టాలి

దగ్గర బంధువులు, ఇంటి పరిసరాల్లో ఉండే వారిని తల్లిదండ్రులే గమనిస్తూ ఉండాలి. పిల్లల పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే అడ్డుకోవాలి. పిల్లలు తప్పుదారిలో వెళ్తున్నారని తెలిస్తే సున్నితంగా తెలియజెప్పాలి. పాఠశాలల్లో 'గుడ్ టచ్..బ్యాడ్ టచ్' కార్యక్రమాల ద్వారా ఇవన్నీ వివరిస్తున్నాం.

- మహబూబ్ బాషా, డీఎస్పీ, మహిళ పోలీసుస్టేషన్, అనంతపురం

EENADU Classifieds

EDUCATION

అడ్మిషన్స్: APNCET (నర్సింగ్ సెట్)లో క్వాలిఫై కాని స్టూడెంట్స్‌కి B.Sc (MLT), BPT (ఫిజియోథెరపీ) గవర్నమెంట్ సీట్స్ అడ్మిషన్స్ జరుగుచున్నవి. Cont: C.Murali, 9030661651. అనంతపురం.

REAL ESTATE

LAND FOR SALE

అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డులో రజాక్ ఫంక్షన్ హాల్ దగ్గర నిర్మాణానికి అనువైన 4 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మకం. వాట్సాప్: 9701609689 కాల్స్ చెయ్యకండి.

PLOT FOR SALE

అనంతపురం టౌన్ JNTU ఎదురుగా LIC Colony నందు East/ North కార్నర్ ప్లాట్ అమ్మకమునకు కలదు. (డైరెక్ట్) Contact: 7396397439.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: SSC, ఇంటర్. Age: 25 సం॥పైన జీతం+ఇన్సెంటివ్స్. సెల్: 99639 44419.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు సివిల్ ఇంజినీర్స్. అర్హత: డిప్లమో/ డిగ్రీ, సూపర్‌వైజర్స్. అర్హత: ITI (సివిల్), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ. ఇంటర్వ్యూ: 12, 13 జులై. సంప్ర॥ కదిరి: 7093501055, అనంతపురం: 8341371036, శ్రీసత్యసాయి: 91212 15168.

AIRTEL Xstream Fiber పెనుకొండ టౌన్ నందు పనిచేయుటకు సేల్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ: 16,500 + ఇన్సెంటివ్స్. Qy: ఇంటర్/ డిగ్రీ. 2 వీలర్ & లైసెన్స్ ఉండవలెను. ఉమామహేశ్: 9000029003

Wanted APTITUDE Trainer: Required Aptitude Trainer to Train Engineering Graduates, Experienced Candidates Preferred. Salary Negotiable for Deserving Candidates. Contact: Corporate Training (&) Placement Officer. 7799797555.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

శభాష్.. మహేశ్

జాతీయస్థాయి పారాఫెన్సింగ్ పోటీల్లో సత్తా

పారాఫెన్సింగ్ పోటీల్లో తలపడుతున్న ఉమాపతి మహేశ్‌కుమార్

ధర్మవరం, న్యూస్‌టుడే: ఆ యువకుడు.. నాలుగేళ్ల వయసులో పోలియో బారినపడ్డాడు. అయినా కుంగిపోలేదు. చదువుతో పాటూ క్రీడలపై ఆసక్తి పెంచుకున్నాడు. క్రికెట్‌పై పట్టు సాధించి రాష్ట్రం తరపున జాతీయ దివ్యాంగుల జట్టులో స్థానం సాధించి ప్రతిభ చాటాడు. ఆ తర్వాత పారా ఫెన్సింగ్ క్రీడలో పట్టు సాధించాడు. ఇటీవల చెన్నైలో జరిగిన జాతీయ పారా ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆటలో ప్రతిభ చూపి బంగారు, కాంస్య పతకాలు దక్కించుకున్న ఉమాపతి మహేశ్‌కుమార్ గురించి స్ఫూర్తిదాయక కథనం.

● ధర్మవరం మండలం ధర్మపురి గ్రామానికి చెందిన ఉమాపతి మహేశ్‌కుమార్ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. ఎం.ఏ సోషల్ వర్క్, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదవడం. క్రీడలపై ఆసక్తితో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఫెన్సింగ్ అసోసియేషన్ సూచనలతో వీల్‌చైర్ ఫెన్సింగ్ క్రీడ నేర్చుకున్నాడు. 2020 నుంచి రాష్ట్రం తరపున ఆడుతూ భువనేశ్వర్, అంబాల, కోయంబత్తూర్, చెన్నైలో 5 నేషనల్ వీల్ చైర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్నాడు. 2024లో నేషనల్ పారా ఫెన్సింగ్‌లో కాంస్య పతకం సాధించాడు. అంతర్జాతీయ పారా ఫెన్సింగ్ ఛాంపియన్ పోటీల్లో దేశం తరపున పాల్గొని పతకం సాధించడమే తన లక్ష్యమని మహేశ్ చెప్పారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కదిరి శాఖ(03011), శ్రీ సత్యసాయి జిల్లా.

స్థిరాస్తి విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొనబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్థి, దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) & హామీదారు(ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **కదిరి శాఖ** కు రావాల్సిన బకాయి **Rs.15,49,054.16/- (రూపాయలు పదిహేను లక్షల నలభై తొమ్మిది వేల యాభై నాలుగు మరియు పదహారు పైసలు మాత్రమే)** మరియు దానిపై తదనంతర వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు రాబట్టుకొనుటకు **30.07.2025** తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది"** మరియు **"ఏది అక్కడ ఉన్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడతాయని ఇందుమూలముగా ముఖ్యంగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. **రిజర్వు ధర, బయానా కూడా దిగువ తెలుపబడినవి.**

ఋణగ్రస్తులు, కో-అప్లికెంట్ మరియు గ్యారంటారు/లు

1. **ఋణగ్రహీత :మెసర్స్ నూరాని శిల్క్ ఇండస్ట్రీస్, ప్రొ॥ శ్రీ కోలార్ మహబూబ్ బాషా,** డోర్.నెం.3/515, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కుమ్మరవాండ్లపల్లి, కదిరి 515591
2. **తనఖాదారు : శ్రీ కోలార్ మహబూబ్ బాషా,** డోర్.నెం.3/515, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కుమ్మరవాండ్లపల్లి, కదిరి 515591
3. **కో-అబ్లిగెంట్/గ్యారంటారు : శ్రీ షేక్ మహబూబ్ పీరా,** డోర్.నెం.3/512, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కుమ్మరవాండ్లపల్లి, కదిరి 515591

ఆస్థి వివరములు

ప్రాపర్టీ నెం.1:
ఎస్.ఆర్.డి. కదిరి మరియు హిందూపురము ఆర్.డి, కదిరి మండలము, కదిరి గ్రామ, మున్సిపల్ పరిధి, సర్వే నెం.309-2, ఎసి.8.04 లలో133.33 చ॥గ॥ల ఖాళీ స్థలము.
ప్రాపర్టీ నెం.2:
ఎస్.ఆర్.డి. కదిరి మరియు హిందూపురము ఆర్.డి, కదిరి మండలము, కదిరి గ్రామ, మున్సిపల్ పరిధి, సర్వే నెం.309-2, ఎసి.8.04 లలో 26.66 చ॥గ॥ల ఖాళీ స్థలము.
ప్రాపర్టీ నెం.3:
ఎస్.ఆర్.డి. కదిరి మరియు హిందూపురము ఆర్.డి, కదిరి మండలము, కదిరి గ్రామ, మున్సిపల్ పరిధి, సర్వే నెం.309-1, 133.33 sq.yds acs 5.84 or 2.361 hectors ఖాళీ స్థలము.

హద్దులు: ప్రాపర్టీ నెం.1: ఉత్తరము: 24 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణము:** రహంతుల్లాకు చెందిన స్థలము, **తూర్పు:** మహబూబ్ బాషాకు చెందిన స్థలము, **పడమర:** ఇనయతుల్లాకు చెందిన స్థలము
ప్రాపర్టీ నెం.2: ఉత్తరము: 24 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణము:** రహంతుల్లాకు చెందిన స్థలము, **తూర్పు:** అగర్ వలికు చెందిన స్థలము, **పడమర:**మహబూబ్ బాషాకు చెందిన స్థలము.
ప్రాపర్టీ నెం.3: సర్వే నెం.309-1 నందు **1వ లాట్ 192.66 చ॥గ॥లకు హద్దులు**
ఉత్తరము: కె. ప్రకాష్ కు చెందిన స్థలము, **దక్షిణము:** 24 అడుగుల వెడల్పు గల రస్తా, **తూర్పు:** కె. వెంకటప్ప కు చెందిన స్థలము, **పడమర:** 2వ లాటుకు చెందిన స్థలము
సర్వే నెం.309-1 నందు **2వ లాట్ 96.33 చ॥గ॥లకు హద్దులు**
ఉత్తరము: కె. ప్రకాష్ కు చెందిన స్థలము, **దక్షిణము:** 24 అడుగుల వెడల్పు గల రస్తా, **తూర్పు:** 1వ లాటు కు చెందిన స్థలము, **పడమర:** కె. మహబూబ్ బాషాకు చెందిన స్థలము.
కొలతలు: ప్రాపర్టీ నెం.1: విస్తీర్ణము **133.33** చ॥గ॥లు లేదా **2.75** సెంట్లు,
ప్రాపర్టీ నెం.2: విస్తీర్ణము **26.66** చ॥గ॥లు,
ప్రాపర్టీ నెం.3: విస్తీర్ణము **289** చ॥గ॥లు (192.66+96.33 Sq yds).

వేలం తేది మరియు సమయము
30.07.2025 మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు.
(10 నిముషముల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో)

రిజర్వు ధర: ఆస్థి నెం.1 మరియు 2 కొరకు: **రూ॥18,23,250** (రూపాయలు పద్దెనిమిది లక్షల ఇరవై మూడు వేల రెండు వందల యాభై మాత్రమే)
ఆస్థి నెం.3 కొరకు రూ॥43,92,800/- (అక్షరాల నలభై మూడు లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందలు మాత్రమే)
చెల్లించవలసిన ధరావత్తు : ఆస్థి నెం.1 మరియు 2 కొరకు **రూ॥1,82,325/-** (అక్షరాల ఒక్క లక్ష ఎనభై రెండు వేల మూడు వందల ఇరవై ఐదు మాత్రమే)
3వ ఆస్థి కొరకు రూ॥4,39,280/- (అక్షలరాల నాలుగు లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల ఎనభై మాత్రమే)
ధరావత్తు చెల్లించడానికి ఆఖరు తేది: **29.07.2025**
సవివరమైన నియమ నిబంధనలకొరకు ఈ క్రింద తెలిపిన లింక్ ను రెఫర్ చేయవలెను. రిజిస్ట్రేషన్ తదితర వివరములకు సంప్రదించవలసిన వెబ్‌సైట్: **https://baanknet.com**
రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమములకు చూడవలసిన వెబ్‌సైట్: **https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx**
వేలం సంబంధిత ఏవేని ఇతర వివరములకు సంప్రదించవలసిన ఇ-మెయిల్: ubin0803014@unionbankofindia.bank or contact
Mr.Saurabh Jain 7009601040 Union Bank of India, Kadiri Branch.
తేది:07.07.2025 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశము: కదిరి శాఖ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

మధ్యవర్తిత్వమే అత్యున్నతం

అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లునాయక్

హిందూపురం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో తమ కేసులు పరిష్కరించుకుంటే ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. శుక్రవారం న్యాయస్థానంలో మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు అవగాహన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కేసులు సత్వరం పరిష్కరించుకొనేందుకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు మధ్యవర్తిత్వం, రాజీలకు సముచిత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దీనివలన సమయం వృథా కాదని, ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉండవన్నారు. మధ్యవర్తిత్వంతో కేసు పరిష్కరించుకుంటే పునఃసమీక్షకు, అప్పీలుకు ఏమాత్రం అవకాశం ఉండదన్నారు. సమావేశంలో న్యాయవాదులు సిద్దు, రాజశేఖర్, కళావతి, సంతోషికుమారి, రవికుమార్, లోక్‌అదాలత్ హేమావతి పాల్గొన్నారు.

రానున్న ఐదు రోజుల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయశంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. వచ్చే ఐదో రోజులూ పగటి ఉష్ణోగ్రతలు 35.9 నుంచి 36.7 డిగ్రీలుగానూ, రాత్రి ఉష్ణోగ్రతలు 24.4 నుంచి 24.6 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. నైరుతి దిశగా గాలులు గంటకు 17 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 71 శాతం, మధ్యాహ్నం 45 శాతం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

వాసవీమాతకు మహా పుష్పయాగం

పుష్పాలతో మహిళలు

హిందూపురం పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వాసవీమాతకు 108 కమలాలతో హోమం, పూర్ణాహుతి చేశారు. బెంగళూరు నుంచి తెచ్చిన 300 కిలోల పుష్పాలతో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి పుష్పార్చన చేశారు. **- న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్**

కళ్లలో కారం చల్లి.. కత్తులతో పొడిచి

యువకుడి దారుణ హత్య

నవీన్

కదిరి పట్టణం, కదిరిగ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి మండలం బండవాండ్లపల్లికి చెందిన నవీన్ (32) దారుణహత్యకు గురయ్యాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. నవీన్ శుక్రవారం వేకువజామునే గ్రామ శివారులో బహిర్భూమికి వెళ్లాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతణ్ని అనుసరించారు. కళ్లలో కారంచల్లి, కత్తులతో పొడిచి కిరాతకంగా హతమార్చారు. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేనేత వృత్తిపై జీవనం సాగిస్తున్న నవీన్ భార్య రెండేళ్ల కిందట కుటుంబ కలహాలతో బలవన్మరణానికి పాల్పడింది. వారి ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. కదిరి అప్‌గ్రేడ్ సీఐ నిరంజన్ రెడ్డి సిబ్బందితో కలిసి బండవాండ్లపల్లికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబసభ్యులు, గ్రామస్థులతో హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని కదిరి ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. త్వరలోనే హంతకులను పట్టుకుంటామని సీఐ చెప్పారు.

మహిళలను అవమానపరిస్తే మద్దతేంటి జగన్?

మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర, న్యూస్‌టుడే : వైకాపా నేతలు మహిళల వ్యక్తిత్వాన్ని అవమానపరిచినా నోరు మెదపకుండా వారికి జగన్ మద్దతు తెలపడం నీచ సంస్కృతికి నిదర్శనమని ఎమ్మెల్యే, తితిదే పాలక మండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ వేదికగా మహిళలను అవమానపరిచినా, సాక్షి డిబేట్‌లో రాజధాని అమరావతి మహిళలను వేశ్యలతో పోల్చుతూ మాట్లాడి వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసినా, కాకినాడ మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి అత్యంత జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసినా జగన్ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. తల్లిని, చెల్లిని బయటకు పంపిన ఆయనకు మహిళల పై ఎలాంటి గౌరవం ఉందో అర్థమవుతుందన్నారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై చేసిన నీచమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 11 స్థానాలకు దిగజారిపోయినా వైకాపా నేతలకు బుద్ధి రాలేదన్నారు. మహిళలను అన్ని రంగాల్లో రాణిస్తుంటే వారిని ప్రోత్సహించాల్సింది పోయి అవమానించడం సరికాదన్నారు. వెంటనే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆమెకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

విహారానికి వెళ్లి.. అసువులు బాసి..

బీటీ ప్రాజెక్టులో మునిగి ఇద్దరి దుర్మరణం

జబివుల్లా

మన్సూర్‌బాష

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: భైరవానితిప్ప ప్రాజెక్టులో ప్రమాదవశాత్తు నీట మునిగి మన్సూర్ బాష(36), జబివుల్లా(32) దుర్మరణం చెందిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటకలోని రాంపురానికి చెందిన జబివుల్లా మూడురోజుల కిందట మొహర్రం వేడుక జరుపుకోవడానికి రాయదుర్గానికి వచ్చాడు. గురువారం మధ్యాహ్నం బంధువు మన్సూర్‌బాషతో కలిసి ద్విచక్ర వాహనంపై బీటీ ప్రాజెక్టుకు చూడటానికి వెళ్లారు. సాయంత్రం ఎడమ కాలువ గేట్ వద్ద చేపలు పట్టే ప్రయత్నాలు చేశారు. వారిద్దరికి ఈత రాకపోవటంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. రాత్రయినా ఎంతకూ ఇంటికి రాకపోవడంతో ఇరు కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం బీటీ ప్రాజెక్టుపై వద్ద స్థానికులు అనుమానాస్పదంగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. దీనిని సంబంధికులు గుర్తించి ప్రాజెక్టు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఎడమ కాలువ తూము వద్ద ఇద్దరి చెప్పులను గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గజ ఈతగాళ్ల సాయంతో ఇద్దరి మృతదేహాలను వెలికితీయించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

శోకసంద్రంలో కుటుంబాలు

కర్ణాటక రాంపురానికి చెందిన జబివుల్లాకు భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. మన్సూర్‌బాషకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇరు కుటుంబాల్లో కుటుంబ పెద్దలు అకాల మరణం చెందడం.. పిల్లలు చిన్నవారు కావడంతో తాము బతికేది ఎట్లాగని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

అల్లుడి హత్యకు రూ.4 లక్షల సుపారీ

మామ, మరో నలుగురి అరెస్టు

నిందితుల అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ శివరాముడు

ధర్మవరం, న్యూస్‌టుడే: ముదిగుబ్బలో సంచలనం సృష్టించిన తనకల్లు మండలం యర్రగుంటపల్లికి చెందిన విశ్వనాథ్ హత్య కేసులో ఐదుగురు నిందితులను ముదిగుబ్బ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. రూ.4 లక్షలకు సుపారీ ఇచ్చి అల్లుడిని మామే హత్య చేయించినట్లు విచారణలో వెల్లడయ్యింది. ధర్మవరం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ హేమంత్‌కుమార్, ముదిగుబ్బ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ శివరాముడు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

● విశ్వనాథ్ తన అత్త, మరదలితో వివాహేతర సంబంధం సాగించాడు. అత్తకు చెందిన నాలుగు ఎకరాల పొలంలో రెండు ఎకరాలు అమ్మేశాడు. ఇటీవల మళ్లీ రెండు ఎకరాలు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకొని, స్థిరాస్తి వ్యాపారుల నుంచి డబ్బు తీసుకున్నాడు. కుమారులకు ఆస్తిలో భాగం ఇవ్వకుండా అమ్మడమేమిటని విశ్వనాథ్‌ను మామ వెంకటరమణప్ప ప్రశ్నించగా అవమానపరిచాడు. తన కుటుంబానికి అల్లుడు అడ్డుగా ఉన్నాడని, ఎలాగైనా తప్పించాలని మామ కుట్ర పన్నాడు. తన స్నేహితుడు, గరిశనపల్లికి చెందిన కాటమయ్య ద్వారా ముంకముతక శంకర్ మధ్యవర్తిత్వంతో విశ్వనాథ్‌ను హతమార్చేందుకు రూ.4 లక్షలకు సుపారీ ఇచ్చాడు. అందుకు రూ.50 వేలు అడ్వాన్స్‌గా చెల్లించాడు. ఈనెల 1న టమాటా పంట డబ్బు రూ.50 వేలు ఇస్తానని చెప్పి విశ్వనాథ్‌ను కాటమయ్య ముదిగుబ్బకు రప్పించాడు. కాటమయ్య, రామకృష్ణ, మధుబాబులు కలిసి విశ్వనాథ్‌ను వేటకొడవళ్లతో నరికి తల, మొండెం వేరు చేసి పడేశారు. ఈ కేసులో వెంకటరమణప్పతోపాటు బత్తలపల్లి మండలం గరిశనపల్లికి చెందిన కమతం కాటమయ్య, ఎర్రాయపల్లికి చెందిన కమతం రామకృష్ణ, సాకే మధుబాబు, ఓబుళదేవరచెరువు మండలం శెట్టివారిపల్లికి చెందిన మంకముతక శంకర్‌ను రాళ్లఅనంతపురం క్రాస్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి మూడు వేటకొడవళ్లు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కదిరి కోర్టులో హాజరుపరచగా రిమాండుకు ఆదేశించినట్లు డీఎస్పీ వివరించారు.

గాండ్లపెంటలో దొంగల హల్‌చల్

ఇళ్లు, దుకాణాల్లో వరుస చోరీలు

బీరువాను పగులగొట్టిన దుండగులు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: గాండ్లపెంట మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. వరుసగా ఇళ్లలో, దుకాణాల్లో చోరీలకు పాల్పడ్డారు. కదిరి-రాయచోటి ప్రధాన రహదారి పక్కన ఉన్న దుకాణం తాళం పగులగొట్టి గ్యాస్ సిలిండర్, సామగ్రి, బియ్యం తదితర వస్తువులు ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు నాగకుమారి వాపోయారు. అక్కడి నుంచి ఎంపీడీవో కార్యాలయ సమీపంలో ఉన్న పామిడి మస్తాన్‌వలి ఇంటి తాళం పగలగొట్టి బీరువాను ధ్వంసం చేసి 4 తులాల బంగారు నగలు, రూ.10 వేలు నగదు ఎత్తుకెళ్లారు. తూపల్లి రహదారిలో సుభాన్ దర్జీ దుకాణంలో ఒక జత బట్టలు దోచుకెళ్లారు. అక్కడి నుంచి అంజన్‌రెడ్డి ఇంటి వైపు వస్తుండగా స్థానికులు గమనించి టార్చ్‌లైట్ వేయగా దొంగలు చెప్పులు వదిలేసి పరారయ్యారు. ఘటనా స్థలాన్ని గ్రామీణ సీఐ నాగేంద్ర, ఎస్ఐలు మగ్బూల్‌బాషా, వలిబాషా క్లూస్ టీమ్, డాగ్‌స్క్వాడ్‌తో వెళ్లి పరిశీలించారు. వేలిముద్రలు, ఆధారాలు సేకరించారు. బాధితుడు పామిడి మస్తాన్‌వలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వలిబాషా తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి దుర్మరణం

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని మోతుకపల్లి వద్ద శుక్రవారం సాయంత్రం ద్విచక్రవాహనానికి పంది అడ్డురావడంతో వాహనంలో వెనక కూర్చొన్న పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లికి చెందిన కాంతమ్మ(70) కిందపడి అక్కడికి అక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. తన అల్లుడు ఉమాశంకర్‌తో కలిసి కాంతమ్మ స్వగ్రామానికి వెళ్లే సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకొంది.

అదుపు తప్పి.. గుంతలోకి దూసుకెళ్లిన బస్సు!

50 మంది విద్యార్థులకు తప్పిన ప్రమాదం

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పిన ఘటన కూడేరు మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా.. కూడేరులోని సంగమేశ్వర ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు శుక్రవారం ఉదయం నాగిరెడ్డిపల్లి, ఇప్పేరు గ్రామాలకు చెందిన 50 మంది విద్యార్థులను తీసుకుని కూడేరు వైపు వస్తోంది. ఇప్పేరు దాటిన తరువాత బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో అదుపుతప్పి దారి పక్కనే ఉన్న గుంతలోకెళ్లి ఆగిపోయింది. ఈ ఘటనతో తమ పిల్లలకు ఏం జరిగిందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనగా తరలివచ్చారు. ఎవ్వరికీ ఏం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సీఐ రాజు ప్రమాద తీరును పరిశీలించి, బస్సు నిర్వహణలో లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందని గుర్తించి వెంటనే బస్సు జప్తుచేసి స్టేషన్‌కు తరలించారు.

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

జనాభా వృద్ధిని పెంచుదాం

పెనుకొండ, లేపాక్షి: దేశంలో జనాభా పెరగాలని స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఆ కళాశాల జంతుశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్ర జనాభా పెరుగుతున్నప్పటికీ సంతాన సాఫల్యత రేటు తగ్గుముఖం పడుతోందని, తద్వారా ఉత్పాదన శక్తి తగ్గి రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ జయప్ప, ఎన్ఎస్ఎస్ ఆధికారి ప్రతాప్, తెలుగు అధ్యాపకుడు రామన్న, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిచేత ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి వెంకట చిరంజీవి, ఎంపీహెచ్ఈవో సుబ్రహ్మణ్యం, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 80085 73018
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: కగ్గల్లు పంచాయతీలోని సుబ్బిరెడ్డిపల్లిలో పందులు, దోమల ప్రభావం ఎక్కువైంది. **-రాజప్ప**
సమాధానం: పందుల యాజమానులకు నోటీసులు పంపిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. **-శివకుమార్, ఈవోఆర్‌డీ**
సమస్య: బాలంపల్లిలో ఆర్టీటీ నిర్మించిన ఇళ్లవద్ద కాలువలు నిర్మించలేదు. **-మనోహర్**
సమాధానం: సిమెంటు కాలువలు నిర్మించేలా చర్యలు తీసుకుంటాం. **- సరస్వతి, ఎంపీడీవో** –న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం
సమస్య: ఆరోనపల్లి గ్రామంలోని దళిత కాలనీలో మురుగు నిలిచి ఇబ్బందిగా ఉంది. **-కదురప్ప**
సమాధానం: మురుగు నిలవకుండా శుభ్రం చేయిస్తాం. **-భాగ్యమ్మ, సర్పంచి, బసవనపల్లి.**
సమస్య: వలస నుంచి నడలుడెం వెళ్లే మట్టి రోడ్డు గుంతలమయమైంది. **-ఈరన్న**
సమాధానం: ఉపాధి అధికారులతో మాట్లాడి మట్టిని వేయిస్తాం. **-రామారావు, ఎంపీడీవో, అమరాపురం.** –న్యూస్‌టుడే, అమరాపురం
సమస్య : రొద్దం శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయం పక్కనే ఉన్న కాలువ పగిలిపోవడంతో మురుగు రోడ్డుపైకి చేరుతోంది. **-అశ్వర్థప్ప**
సమాధానం: శుభ్రతకు చర్యలు చేపడుతాం. పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదనులు పంపిస్తాం. **-రామ్‌కుమార్, ఎంపీడీవో, రొద్దం**
సమస్య: పెద్దగువ్వలపల్లి బస్టాండు వద్ద ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభాన్ని మార్పు చేయాలి. **-అంజనరెడ్డి**
సమాధానం: పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకొంటామన్నారు. **శ్రీనివాసమూర్తి, ఏఈ, విద్యుత్తు శాఖ, రొద్దం.** –న్యూస్‌టుడే, రొద్దం

సమస్యలు.. పరిష్కారం

హిందూపురం అర్బన్ : పట్టణంలో వివిధ కాలనీల్లో నెల కొన్న సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకు తోడుగా అన్న శీర్షికతో ప్రచురించడంతో సంబంధిత అధికారి స్పందించారు. పట్టణంలోని పరిగి రోడ్డు నుంచి ప్రభుత్వాసుపత్రికి వెళ్లే రహదారిలో చెతను, కందూరి కాంప్లెక్స్ రహదారి నుంచి ప్రైవేట్ బస్టాండుకు వెళ్లే రహదారిలో కాలువలను మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.

పొలం పిలుపు.. సాగులో గెలుపు

◆ అన్నదాతలకు బాసటగా శిక్షణ ◆ కూటమి ప్రభుత్వం చొరవ

బిసలమానేపల్లిలో రైతులకు క్షేత్ర స్థాయిలో సూచనలు ఇస్తున్న అధికారులు

లేపాక్షి, హిందూపురం, న్యూస్‌టుడే: వ్యవసాయంలో అన్నదాతలకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపుతూ సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఖరీఫ్‌లో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విత్తనం నుంచి పంట చేతికందే వరకు ప్రతి దశలో రైతులకు వ్యవసాయశాఖ అధికారులు సలహాలు, సూచనలు ఇస్తారు. ప్రకృతి సేద్యం, రసాయన ఎరువుల వాడకంలో జాగ్రత్తలు, విత్తన ఎంపిక, బయో ఎరువులు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తారు.

మూడు నియోజకవర్గాల పరిధిలో ఇలా....

నియోజకవర్గం	రైతులు	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
హిందూపురం	24,816	19,285
మడకశిర	43,957	40,601
పెనుకొండ	42,342	38,148

ప్రతి మంగళ, బుధవారాల్లో...

కూటమి ప్రభుత్వం ప్రతి మంగళ, బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా వ్యవసాయశాఖ అధికారులు ఒకే రోజు ఉదయం, సాయంత్రం రెండు గ్రామాలను క్షేత్ర స్థాయిలో సందర్శించాలి. ఏవో, ఉద్యానశాఖ అధికారి, ప్రకృతి వ్యవసాయ ఉద్యోగి, పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఇందులో భాగస్వాములవుతారు. రైతులు అవగాహన సదస్సులకు హాజరైతే వ్యవసాయ శాఖ అధికారులు చైతన్యం కల్పిస్తారు. వారంలో నాలుగు గ్రామాల వంతున నెలకు 16 గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం అమలు చేయాలి. పొలాలు పరిశీలించి చీడపీడల నివారణ, పోషకాల లోపాలు, సస్యరక్షణ పద్ధతులపై వివరిస్తారు.

ప్రకృతి సాగు ప్రోత్సహిస్తే ఫలితం..

వ్యవసాయ సాగులో రైతులు ఎక్కువగా రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగిస్తున్నారు. ప్రకృతి సాగు ప్రోత్సహించే సీఎన్ఎఫ్ సిబ్బందితో రైతులకు జీవామృతం, బీజామృతం తదితర కషాయాల తయారీపై అవగాహన కల్పించాలి. పొలం గట్లపై కూరగాయల మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలి

అధిక దిగుబడులు సాధించాలి

ఈ శిక్షణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలి. సాగులో పెట్టుబడులు తగ్గిస్తూ అధిక ప్రయోజనాలు కలిగేలా అధికారులు ఇచ్చే సూచనలు, సలహాలు రైతులు పాటించాలి. **-శ్రీలత, సురేంద్రనాయక్, వ్యవసాయాధికారులు, లేపాక్షి, హిందూపురం**

అర్హులకు పథకాలు అందేలా చర్యలు తీసుకోండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రమీళ

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అర్హులకు చేరకుంటే వెంటనే చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షురాలు ప్రమీళ అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్తు సమావేశపు గదిలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ సాంకేతిక కారణాలు, రీసర్వే గ్రామాల్లో చాలా మంది అర్హులు పైపథకాలకు ధూరం అవుతున్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులకు అన్యాయం జరగరాదన్నారు. అలాగే జనన, మరణ ధ్రువీకరణ, వివాహ నమోదు ప్రక్రియ పూర్తిగా పంచాయతీ కార్యదర్శుల బాధ్యతని, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి నమోదు చేయించే చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఆదేశించారు. పంచాయతీ సర్పంచులు చాలామంది హాజరుకాలేదు. ఉపాధ్యక్షురాలు రామలక్ష్మీ, ఎంపీడీవో నరేంద్రకుమార్, తహసీల్దార్ మారుతి, ఐసీడీఎస్ సీడీపీవో శాంతమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఈయూ ఆవిర్భావ దినోత్సవం

హిందూపురంలో జెండా ఎగరవేస్తున్న ఈయూ నాయకులు

హిందూపురం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండులో శుక్రవారం ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘం నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సంఘం జెండా ఎగరవేసి మిఠాయిలు పంచి, సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్‌కుమార్, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణస్వామి, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ బాబయ్య, రీజినల్ అసిస్టెంట్ సెక్రెటరీ జీవీ లక్ష్మీ, డిపో కార్యదర్శి మల్లికార్జున, గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులు అశ్వర్థ, ఇర్షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : ఆర్టీసీ డిపో ముందు ఈయూ నాయకులు, కార్మికులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈయూ రీజినల్ సభ్యుడు సిద్ధగంగప్ప, డిపో అధ్యక్షుడు ఎండీరఫీ, డిపో కార్యదర్శి రంగనాథ్, నారాయణస్వామి నాయక్, కేటీస్వామి తదితరులు పాల్గొన్నారు.

శాకంబరి అలంకరణలో వాసవీమాత

కన్యకాపరమేశ్వరి అమ్మవారు

సోమందేవపల్లి, న్యూస్‌టుడే: స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారు శుక్రవారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిఏటా ఆషాఢ మాసంలో బహుళ పాడ్యమి రోజు అమ్మవారిని అన్నిరకాల కూరగాయలతో అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. ఆర్యవైశ్య భక్తులు, ఇతర గ్రామస్థులు, మహిళలు, యువతులు దర్శించుకొని విశేష పూజలు జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

వెండి రథంపై ఊరేగింపు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో రూ. 2.40కోట్లతో నూతనంగా సువర్ణ వాసవిమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవిమహిళా మండలి హారతులు చేతపట్టి వెండిరథంలో ఉన్న వాసవీమాతకు ప్రాకారోత్సవం నిర్వహించారు.

అభివృద్ధి, సంక్షేమం కూటమితోనే సాధ్యం

పి.నరసాపురంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

పరిగి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు సుపరిపాలన అందించిందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పి. నరసాపురం గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనతో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గోకులం షెడ్ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఎస్. ఎన్. గోవిందరెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ, నాయకులు బాలాజీ, ప్రవీణ్ రెడ్డి, రాష్ట్ర వడ్డెర సాధికార సంఘం నాయకులు వి. హనుమయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గుడిబండ: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేర్కొన్నారు. గుడిబండ మండలం శంకరగల్లు గ్రామంలో శుక్రవారం సుపరిపాలనతో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సంక్షేమ పథకాలు వివరించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులు పంపిణీ చేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మాజీ కన్వీనర్ మద్దనకుంటప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, ఆసుపత్రి మాజీ కమిటీ ఛైర్మన్ శివకుమార్, నాయకులు దుర్గేశ్, శ్రీనాథ్, భీమరాజు, న్యాయవాది లక్ష్మీనరసప్ప, బాదిపల్లెప్ప, సత్యనారాయణ, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, శ్రీనివాసమూర్తి తదితరులు

డిగ్రీలో డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలి

మడకశిర, న్యూస్‌టుడే : డిగ్రీలో డబుల్ మేజర్ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని, మొదటి సంవత్సరం అడ్మిషన్లను ఆఫ్‌లైన్ పద్ధతిలో నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు శుక్రవారం నిరసన తెలియజేశారు. తక్షణమే ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించి ఇంటర్న్‌షిప్ భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు షాహిద్, లక్ష్మీనరసింహ, సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ వసతిగృహం నిర్మాణానికి రూ.1.83 కోట్లు

కొడిగెనహళ్లి (పరిగి): కొడిగెనహళ్లిలో నూతనంగా వసతి గృహాన్ని నిర్మించేందుకు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ రూ. 1.83 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసింది. పై నిధులతో ప్రస్తుతం పాతబడిన బీసీ వసతి గృహాన్ని పడగొట్టి ఆ స్థలంలోనే కొత్తగా వసతి గృహం నిర్మించేందుకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నలుగురు నిందితుల అరెస్టు

సోమందేవపల్లి: సోమందేపల్లిలో మంగళవారం మొహర్రం సందర్భంగా దళిత యువకులపై దాడి ఘటనలో నలుగురిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో శుక్రవారం డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో అరెస్టు చేసినట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు. గ్రామానికి చెందిన షారూక్, చరణ్‌తేజ, సాయి, అర్జున్ తదితరులు కలిసి స్థానిక దళిత కాలనీ యువకులు శేఖర్, మహేశ్, గిరి, అశోక్‌లపై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి పెనుకొండ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించినట్లు ఎస్సై వివరించారు.

3 నెలలు జైలు.. జరిమానా

పెనుకొండ : క్రూజర్ వాహనచోదకుడు అమర్‌నాథ్‌రెడ్డి2018 జూన్ 25వ తేదీ రాత్రి అజాగ్రత్తగా నడపడంతో బోల్తాపడిన ఘటనలో అప్పటి ఏఎస్సై సిద్ధయ్య కేసు నమోదు చేశారు. శుక్రవారం విచారించిన జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎం. బుజ్జప్ప ముద్దాయికి 3 నెలలు జైలుశిక్ష, రూ. 1500 జరిమానా విధించినట్లు ఎస్సై పి. వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

రైతుసేవా కేంద్రం.. మందుబాబులకు ఆవాసం

రత్నగిరి రైతు సేవా కేంద్రం పూర్తికాకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసంగా మారింది. వైకాపా ప్రభుత్వం ప్రచార ఆర్భాటంగా నిర్మించిన భవనం ముగింపు దశ పనులను విస్మరించడంతో ఇది మందుబాబులకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో నాగేశ్వర శర్మ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారులకు తెలిపి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. **-న్యూస్‌టుడే, రొళ్ల**

చిరిగిన తెరలు.. విద్యార్థినులకు అవస్థలు

పెనుకొండ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలోని గదుల కిటికీలకు అమర్చిన తెరలు పూర్తిగా చిరిగిపోవడంతో విద్యార్థినులు రాత్రులు దోమల బాధలతో అవస్థలు పడుతున్నారు. దోమలు లోపలికి రాకుండా పుస్తకాల బ్యాగు, భోజనం ఆరగించే ప్లేట్లు అడ్డుగా ఉంచారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా పాఠశాల సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, రెండురోజులు పనులు పూర్తి చేయించి సమస్య పరిష్కరిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, పెనుకొండ**

డి.రామగిరిలో ఎలుగుబంట్ల హల్‌చల్

మడకశిర గ్రామీణం : డి. రామగిరి గ్రామంలోని గుట్టలో శుక్రవారం సాయంత్రం మూడు ఎలుగుబంట్లు హల్‌చల్ చేశాయి. గుట్టలో నుంచి గ్రామం వైపు వస్తుండగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కేకలు వేశారు. అటవీ ప్రాంతంలో నీరు, ఆహారం దొరకకపోవడంతోనే పట్టపగలే గ్రామంలోకి చొరబడుతున్నాయని వాపోయారు. ప్రస్తుతం కుంట తెగిపోవడంతో అందులో నీరు నిలవక వన్యప్రాణులకు నీటి సమస్య ఏర్పడింది. దీంతో ఎప్పుడు పడితే అప్పుడు గ్రామం వైపు వస్తున్నాయని వాపోయారు. ఎలుగు బంట్ల నుంచి రక్షణ కల్పించాలన్నారు. సత్వరమే కొత్తకుంటకు మరమ్మతులు చేయాలని కోరారు. అటవీశాఖ అధికారి చాంప్లానాయక్‌ను వివరణ కోరగా కుంటకు మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కొడిగెనహళ్లి (పరిగి): పెద్దరెడ్డిపల్లి 33కేవీ ఉపకేంద్రం పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సంజీవప్ప తెలిపారు. కొడిగెనహళ్లి, మోదా, శ్రీరంగరాజుపల్లి, శాసనకోట గ్రామాల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

వలస కార్మికుల పిల్లల వినూత్న విజ్ఞప్తి

హిందీ ఉపాధ్యాయుడిని నియమించాలని వేడుకోలు

మోకాళ్లపై కూర్చొని మొక్కుతున్న వలసకార్మికుల పిల్లలు

హిందూపురం, హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి తమ తల్లిదండ్రులు పొట్టకూటికి ఇక్కడకు వచ్చారు. మేమూ ఇక్కడికే వచ్చాము. రోడ్లపై తిరుగుతున్న తమను చదువుకోవాలని తల్లిదండ్రులు ఇక్కడి పాఠశాలలకు పంపుతున్నారు. మేము అక్కడ హిందీ చదివి ఇక్కడ తెలుగు చదువుకోవడం సాధ్యం కావటం లేదు. హిందీలో పాఠాలు బోధించేందుకు ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని హిందూపురం గ్రామీణ మండలం తూముకుంట చెక్‌పోస్ట్ ప్రాథమిక పాఠశాలలో చదువుకొంటున్న వలస కార్మికుల పిల్లలు 50 మంది శుక్రవారం పాఠశాల ఆవరణంలో వినూత్నంగా మోకాళ్లపై కూర్చొని అధికారులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ పాఠశాలకు ఒక హిందీ ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై నియమించాలని స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ, మంత్రి సవిత దృష్టికి స్థానికులు గతంలో తీసుకెళ్లటంతో వారు వెంటనే స్పందించి ఈ విషయాన్ని ఆర్జేడీ తెలియజేశారు. ఆర్జేడీ తప్పక వచ్చే విద్యాసంవత్సరం నుంచి నియమించేలా చర్యలు తీసుకొంటామని తెలిపారు. అయితే ఇప్పటి వరకు నియమించక పోవటంతో వలస కార్మిక పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని హిందీ ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు

జ్యూస్‌దుకాణంలో కవర్లను కత్తిరించేస్తున్న సిబ్బంది

పెనుకొండ: పట్టణంలోని దుకాణాల్లో వినియోగదారులకు సరకులు కట్టించడానికి ఒక్కసారి వాడిపడేసే ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే వ్యాపారులపై చర్యలు తప్పవని కమిషనర్ సతీశ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌కేడీ నుంచి తెలుగుతల్లి కూడలి వరకు దుకాణాలు, తోపుడుబండ్లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి నుంచి 6.3 కిలోల ప్లాస్టిక్ కవర్లు గుర్తించి వాటిని నిర్వీర్యం చేశారు. మొదటి హెచ్చరికగా కవర్లు కత్తిరించామని, మరోసారి దొరికితే చట్టపరమైన చర్యలతో పాటు, అపరాధరుసుం విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

గోరంట్ల: గోరంట్ల పంచాయతీకి చెందిన ఓ వివాహిత కుటుంబ సమస్యల నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి ఇంటిలో విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రథమ చికిత్సలు చేసి హిందూపురం పంపించారు.

బాల్యవివాహాల కట్టడికి కృషి

రొళ్ల: గ్రామస్థాయిలో బాల్య వివాహాలు కట్టడికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మడకశిర సీడీపీవో నాగమల్లేశ్వరి, తహసీల్దార్ షేక్షావలి, ఎంఈవో శ్రీధర్‌లు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: MADAKASIRA
O.S.No. 159/2024
Between:-
Karnataka Bank Ltd., Madakasira Branch Madakasira tq ... **Plaintiff**
And
Golla Ramappagari Ramanjappa and another ... **Defendants**
SUMMONS TO DEFENDANT No 1 and 2
D1) Golla Ramappagari Ramanjappa S/o Golla Kariyappa, D.No. 5-23, R/o Rekulakunta, Madakasira Tq
D2) G.Lakshminarayana S/o G.Ramanjappa, D.No 5-23, R/o Rekulakunta, Madakasira Tq.
Sirs/Madam,
Please take summons that the plaintiff filed suit against you on the file of Junior Civil Judge Court, Madakasira and the same is posted to **28-08-2025** for your appearance. If you got any objections you can appear either in person or through advocate during working hours. Otherwise the matter will be decided ex-parte.
Hearing date 28-08-2025
Place: Madakasira Court
P.RAGHUNATHA SASTRY, Advocate, Madakasira. Cell: 9441167335

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: MADAKASIRA
O.S.No. 100/2024
Between:-
Shabirabee and others ... **Plaintiff**
And
Jayamma and others ... **Defendants**
SUMMONS TO DEFENDANT No 1 and 2
D3) Nagaveni D/o Sugurapaa, P.Byadigera, Agali Mandal, Madakasira Tq,
D4) Santhamma D/o Sugurappa P.Byadigera, Agali Mandal, Madakasira Tq,
Sirs/Madam,
Please take summons that the plaintiff filed suit against you on the file of Junior Civil Judge Court, Madakasira and the same is posted to **03-09-2025** for your appearance. If you got any objectios you can appear either in person or through advocate during working hours. Otherwise the matter will be decided ex-parte.
Hearing date 03-09-2025
Place: Madakasira Court
P.RAGHUNATHA SASTRY, Advocate, Madakasira. Cell: 9441167335

అందని సిమెంట్.. ఆగిన పనులు

ఉప్పార్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆగిపోయిన మరుగుదొడ్ల నిర్మాణ పనులు

మడకశిర గ్రామీణం, గుడిబండ, అమరాపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల సౌకర్యం కోసం

మరుగుదొడ్లు పూర్తికాక విద్యార్థుల అవస్థలు

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పాఠశాలలకు విడతవారీగా మరుగుదొడ్లు మంజూరు చేశారు. ఇందులో మొదటి విడత దాదాపు పూర్తయినా, రెండో విడత కింద నిర్మాణాలు సిమెంటు కొరత కారణంగా నేటికీ పూర్తికాకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఆరు బయటకు, కంపచెట్లలోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలోని రొళ్ల, అగళి, గుడిబండ, అమరాపురం మండలాల్లో రెండో విడత 152 మరుగుదొడ్లు మంజూరు కాగా ఇందులో 38 వరకు మాత్రమే పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశలలో నిలిచిపోయాయి.

అర్ధాంతరంగా ఆగినవి కొన్ని..

● మడకశిర మండలం ఉప్పార్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మరుగు దొడ్లు దాదాపు పూర్తికావచ్చిన ప్లాస్టింగ్, ఫ్లోరింగ్‌వంటి పనులు చేపట్టాల్సి ఉంది. ఒంటిపాళ్యం, క్యాంపురంలో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వైబీహళ్లి ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఆరు బయటకు వెళ్తున్నారు. చాలా పాఠశాలల సమీపాల్లో తుమ్మ చెట్లు అధికంగా ఉంటున్నాయి. విద్యార్థులు వాటిలోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ● గుడిబండ మండలంలో మద్దనకుంట, ముత్తుకూరు, వడ్రహట్టి, మందలపల్లి, కేఎన్‌పల్లి గ్రామాల పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి.

● అమరాపురం మండలంలో నాగోనపల్లి, కాచీకుంట, సున్నకల్లరహట్టి, హలుకూరు బీసీ కాలనీ, హేమావతి బీసీ కాలనీ, మద్దనకుంట, పుల్లీకుంట, వీరాపురం పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి.

వైబీహళ్లిలో మరుగుదొడ్ల దుస్థితి

కొన్నిచోట్ల ఉన్నా నీటి సమస్యే

కొన్ని పాఠశాలల్లో పాత మరుగుదొడ్లు ఉన్నా నీటి సౌకర్యం లేక వాటిని ఉపయోగించడం లేదు. కొత్త వాటిని పూర్తి చేసి నీటి సౌకర్యం కల్పిస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది.

రెండో విడత మరుగుదొడ్లు మండలాల వారీగా ఇలా..

మండలం	మంజూరు	పూర్తయినవి
మడకశిర	48	15
అగళి	18	4
రొళ్ల	32	5
గుడిబండ	22	6
అమరాపురం	32	8

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం

అర్ధాంతరంగా ఆగిన మరుగుదొడ్లు పూర్తి చేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరైన వెంటనే పనులు పూర్తి చేస్తాం. **- భాస్కర్, ఎంఈఓ, మడకశిర**

బూదిలి పంచాయతీకి ట్రాక్టర్

ట్రాక్టర్ ప్రారంభిస్తున్న ఎంపీడీవో, సర్పంచి, ఎంపీటీసీ సభ్యుడు

గోరంట్ల, న్యూస్‌టుడే: బూదిలి పంచాయతీకి స్వచ్ఛ భారత్ కింద ట్రాక్టర్ మంజూరు కావడంతో పంచాయతీ సర్పంచి రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు మంజునాథ్, ఎంపీడీవో నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పూజలు చేయించి శుక్రవారం ప్రారంభించారు. ప్రస్తుతానికి ఇంజిన్ మాత్రం వచ్చిందని, ట్యాలీ రావాల్సి ఉందని సర్పంచి పేర్కొన్నారు.

మంత్రి చొరవతో గుంతల దారికి మోక్షం

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని 1వ వార్డు ఇస్లాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయం కావడంతో ప్రజల ఇబ్బందులను గుర్తించిన మంత్రి సవిత చొరవ చూపారు. శుక్రవారం పట్టణ కన్వీనర్ శ్రీరాములు, 1వ వార్డు కౌన్సిలర్ గీతా ఆధ్వర్యంలో 20 ట్రాక్టర్ల మట్టి తోలించి గుంతలను పూడ్చివేసి తాత్కాలిక మరమ్మతులు చేయించారు.

అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక బస్సులు

మడకశిర : మడకశిర డిపో నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలానికి ఈ నెల 12న ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి వెళ్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. అరుణాచలం, స్వర్ణదేవాలయం, కాణిపాకం క్షేత్రాలను దర్శించుకోవడానికి అవకాశం కల్పించామన్నారు. వివరాలకు 7382862783, 7382862791 నంబర్లను సంప్రదించాలని డిపో సిబ్బంది తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గోరంట్ల బ్రాంచ్, శ్రీ సత్యసాయి జిల్లా

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా **"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా"** ఈ క్రింది బ్రాంచీలో **"బంగారు నగలు"** తాకట్టుపెట్టి అప్పు తీసుకొన్న ఈ దిగువ తెలిపిన ఖాతాదారులు గడువు మీరిననూ, పలుమార్లు కోరిననూ, అప్పు తిరిగి చెల్లించనందులకు రిజర్వు బ్యాంకు వారి నిబంధనల ప్రకారం దిగువ కనబరచిన షెడ్యూలు ప్రకారం **19-07-2025వ తేది శనివారం సా॥ 4.30 గం॥లకు బ్రాంచ్ ఆవరణం నందు బహిరంగ వేలము వేయబడును.**

క్ర. సం.	ఖాతాదారుని పేరు, చిరునామా	అకౌంట్ నెంబర్	అప్పు మొత్తం (సుమారుగా) రూ॥
	గోరంట్ల బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం: 7259215109		
1	రెడ్డివారి శంకరనారాయణ, # 4-504, పోలీస్ స్టేషన్ ప్రక్కన, గోరంట్ల	41048765380	75,000/-
2	తుమ్మటి శ్యామల, # 1-61, ఎగువగంగంపల్లి, గోరంట్ల	41537882792	95,000/-
3	శివప్ప జి, ముద్దలకుంటపల్లి గ్రామం, గౌనివారిపల్లి పోస్ట్	41535753075	1,20,000/-
4	రొద్ద క్రిష్ణమూర్తి, # 4-117, పెరుమాల్లపల్లి గ్రామం, పులేరు పోస్ట్	41505468211	1,00,000/-

వేలం షరతులు: 1) వేలం నందు పాల్గొనదలచినవారు రూ॥ 10,000/- ధరావత్తు కట్టి వేలములో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తమును అదే రోజు నగదును చెల్లించి నగలను పొందవలెను. 3) ఈ ఖాతాదారుడు మరణించిన యెడల అతని వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 4) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును. 5) వేలం ద్వారా వచ్చిన సొమ్ము బాకీ మొత్తమునకు సరిపోనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకొని మిగిలిన బాకీ మొత్తము రాబట్టుకొనబడును. 6) వేలం పాటలో పాల్గొనదలచినవారు ఏదైనా ఫోటో గుర్తింపు కార్డుతో రావలెను. 7) ఇందలి ఖాతాదారునకు ఏ ఇతర రుణములు ఉన్నచో మిగిలిన సొమ్ము ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. 8) ఈ ప్రకటనకు అయ్యే ఖర్చు పైన తెలిపిన ఖాతాదారుని నుంచి వసూలు చేయబడును. 9) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకువారికి పూచీలేదు.
గమనిక: ఏ విధమైన కారణం చూపకుండానే షరతులు మార్చుకొనుటకుగానీ, వేలం వాయిదా వేయుటకుగానీ, వేలం రద్దు చేయుటకు గానీ ఆయా బ్యాంకు మేనేజర్ల గారికి పూర్తి అధికారము కలదు.
తేది: 11-07-2025 **సం/- మేనేజర్**
స్థలం: గోరంట్ల స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోరంట్ల శాఖ

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

రూ.కోట్లల్లో పనులు.. రూ.లక్ష రికవరీ

ఓబులదేవచెరువు, న్యూస్‌టుడే: మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకానికి సంబంధించి మండల వ్యాప్తంగా రూ.కోట్లల్లో పనులు చేస్తే కేవలం రూ.లక్ష మాత్రమే రికవరీకి ఆదేశించారు. వీటికితోడు సామాజిక తనిఖీ బృందానికి వచ్చిన ఖర్చు రూ.1.87 లక్షలుగా అధికారులు వెల్లడించారు. శుక్రవారం సామాజిక తనిఖీకి సంబంధించి స్థానిక బాలుర సమీకృత వసతి గృహం ఆవరణలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 18వ సామాజిక తనిఖీ సంబంధించిన వివరాలను సంబంధింత సిబ్బంది వెల్లడించారు. కార్యక్రమంలో పీడీ విజయేంద్రప్రసాద్, అంబుడ్స్‌మన్ వెంకటశివారెడ్డి, ఎంపీడీఓ శివరామప్రసాద్‌రెడ్డి, ఏపీడీ జ్యోతి, ఎస్‌ఆర్‌పీ నీలకంఠ, విజిలెన్స్ సెక్షన్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఏపీఓలు మంజుల, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

పుట్టపర్తి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, నిరసనగా శనివారం అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ హెచ్చరించారు. శుక్రవారం హనుమాన్ కూడలి నుంచి గణేశ్ కూడలి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. నాయకులు గంగాద్రి, రమణ, గణేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఓడీసీ పీహెచ్‌సీ తనిఖీ

ఓబులదేవచెరువు: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్‌ఓ ఫైరోజాబేగం తనిఖీ చేశారు. ఇటీవల ఆకుతోటపల్లిలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన ఘటనకు సంబంధించి ప్రస్తుతం బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యాధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఓపీకి సంబంధించిన రికార్డును పరిశీలించారు. వైద్యాధికారులు భానుప్రకాశ్, కమల్‌రోహిత్ సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: ముదిగుబ్బలోని గాంధీవీధిలో నిత్యం రహదారిపై నీరు ప్రవహించడంతో రొచ్చుగా మారుతోంది. - మురళీమోహన్, ముదిగుబ్బ

సమాధానం: రహదారిపైకి నీరు వదలకుండా చర్యలు చేపడతాం. - లక్ష్మీదేవి, ముదిగుబ్బ సర్పంచి

సమస్య: నల్లయాకుంటపల్లిలో పంచాయతీ బోరు పనిచేయక పోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. చేతిపంపు మాత్రమే ఆధారంగా ఉంది. బోరును వినియోగంలోకి తీసుకురావాలి. - శేషాద్రి, నల్లయాకుంటపల్లి

సమాధానం: మరమ్మతులు చేయిస్తున్నాం. - అమృతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ముక్తాపురం

సమస్య: ముదిగుబ్బలోని సాయినగర్‌లో రహదారులు అధ్వానంగా మారాయి. సీసీ రోడ్డుపై కంకర కొట్టుకుపోవడంతో గుంతలమయంగా మారింది. ద్విచక్ర వాహనాల్లో వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. - మహ్మద్‌బాషా

సమాధానం: త్వరలోనే కొత్త రోడ్లు నిర్మిస్తాం. - మారుతి, పీఆర్ ఏఈ, ముదిగుబ్బ

– న్యూస్‌టుడే, ముదిగుబ్బ

పగలు వెలుగులు.. రాత్రి చీకట్లు

పుట్టపర్తిలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తం

పెద్దకమ్మవారిపల్లిలో అంధకారం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పలు చోట్ల పగలు, రాత్రి తేడా లేకుండా దీపాలు వెలుగుతున్నాయి. దీంతో వాటి కాలపరిమితి తగ్గిపోతోంది. పని చేయని దీపాలు విద్యుత్తు స్తంభాలకు దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్నాయి. వాటి వైపు కన్నెత్తి చూసే నాథుడే కరవయ్యారు. ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానికులే దీపాలను వెలిగించడం, ఆర్పడం చేస్తున్నారు. ప్రతి వార్డులోనూ దీపాలు వెలగని చోట్ల అంధకారం నెలకొంటుంది. అధికారులు, పాలకవర్గసభ్యుల మధ్య సఖ్యత లేకపోవడంతో పాలన గాడితప్పుతుంది. వీధి దీపాల నిర్వహణ లోపం తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోంది. ఇవి సరిగా వెలగక కారుచీకట్లు కమ్ముకుంటున్నాయి. రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో దీపాలు వెలగడం లేదని అధికారుల దృష్టికి తీసుకవెళ్లారు. వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

- ➤ జనాభా : 38 వేలు
- ➤ వార్డులు : 20
- ➤ మొత్తం వీధి దీపాలు : 2,671
- ➤ పని చేయనివి : 372

25 శాతం వెలగని దీపాలు

పుట్టపర్తి మున్సిపాలిటీలో 25 శాతం వీధి దీపాలు వెలగడం లేదు. ఇటీవల ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పెద్దకమ్మవారిపల్లిలో పర్యటించగా, పలువురు వీధిదీపాలు రెండు నెలలుగా వెలగడం లేదని ఫిర్యాదు చేశారు. ఒకటి నుంచి 20వ వార్డు వరకు ప్రతి వార్డులో 20 నుంచి 30 పాడైన దీపాలు ఉన్నాయి. కొత్త దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఏఈ రాజేశ్ తెలిపారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

ఎనుములవారిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని ఎనుములవారి పల్లి గ్రామంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వైద్య సిబ్బంది పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైద్యురాలు రోజా బాల్య వివాహాల నిషేధిత చట్టాన్ని గ్రామ ప్రజలకు వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎంపీహెచ్ఈఓ వేణుగోపాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తి: వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కూడలిలో వైద్యులు, వైద్యసిబ్బంది మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. డీఎంహెచ్‌వో ఫైరోజాబేగం తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో హర్షం

కరపత్రం అందిస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 19వ వార్డు ఇందిరానగర్‌లో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేశ్ చౌదరి, తెదేపా పట్టణాధ్యక్షుడు పరిశే సుధాకర్, నాయకులు పురుషోత్తంగౌడ్, సంధా రాఘవ, గుడిపాటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన

తాడిమర్రి: ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందని తెదేపా నాయకులు సదా, కిరణ్, రాజశేఖర్, రవి, శివ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పిన్నదరి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు.

ఇంజినీరింగ్ కార్మికుల వినూత్న నిరసన

ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న ఇంజినీరింగ్ కార్మికులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో తమ సమస్యల పరిష్కారం కోసం 17 రోజులపాటు నిరసనలు, దీక్షలు చేపడితే వాటిని నెరవేరుస్తున్నామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఇంజినీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు నాగరాజు ఆరోపించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణ పురపాలక శాఖ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కార్మికులు తెలుపుతున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు ఆకులు తింటూ నిరసన తెలిపారు. ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి వెళ్తామని, సీడీఎంఏకి నోటీసు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు జయకృష్ణ, అనిల్, బాబు, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో యువతకు ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సురేశ్‌బాబు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో యువతకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సురేశ్‌బాబు, మై భారత్ ప్రోగ్రాం ఇన్‌ఛార్జి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అతిథులు మాట్లాడుతూ భవిష్యత్తు బాగుండాలంటే వృత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు.

కుట్టుశిక్షణతో స్వయం ఉపాధి

ధర్మవరం న్యూస్‌టుడే: మహిళలు కుట్టు శిక్షణతో స్వయం ఉపాధి పొందవచ్చని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పీఆర్టీ కాలనీలో స్త్రీశక్తి భవన్‌లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ ఉచితంగా కుట్టుమిషన్ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కొనసాగిన కార్మికుల నిరసన

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని గ్రామీణ నీటి సరఫరా శాఖలో పనిచేస్తున్న కార్మికుల నిరసన శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. గత 10 నెలలుగా బకాయి పడిన వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ కార్మికులు నిరసన సమ్మె చేపడుతున్నారు. వేతనాలు చెల్లించే వరకు తాగునీటి సరఫరాను బంద్ చేస్తామని కార్మికులు స్పష్టం చేశారు.

వేతనాలు చెల్లించాలని డిమాండ్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: గ్రామీణ నీటిసరఫరా శాఖ కార్మికులకు బకాయి వేతనాలను ప్రభుత్వం చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కార్మికులు తాగునీటి సరఫరా నిలిపివేయడంతో ప్రజలు తాగేందుకు నీరు లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు విడుదల చేయాలని కోరారు.

సత్యసాయి భక్తుడి ఔదార్యం

అమిదాలకుంట(చెన్నేకొత్తపల్లి): మండలంలోని అమిదాలకుంటలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సత్యసాయి భక్తుడు శుక్రవారం విద్యాసామగ్రి అందజేశారు. కొత్తచెరువు మండలం కేశాపురం గ్రామానికి చెందిన రమేశ్ రెడ్డి ద్వారా సత్యసాయి భక్తుడు సామగ్రి పంపించగా ఉపాధ్యాయులు వాటిని విద్యార్థులకు అందజేశారు. ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులు 21 మంది ఉండగా రాతపుస్తకాలు, బ్యాగులు, ఇతర వస్తువులు అందజేశారు.

నేలకూలిన స్తంభం.. పొంచిన ప్రమాదం

ధర్మవరం పట్టణంలోని మార్కెట్‌యార్డు సమీపంలో డివైడర్ల మధ్య విద్యుత్తు స్తంభం నేలకూలి ప్రమాదకరంగా మారింది. ఇరవై రోజులవుతున్నా అధికారులు దాని గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. స్తంభం రోడ్డుపై పడితే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని పలువురు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయాన్ని పురపాలక శాఖ డీఈ వీరేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా స్తంభాన్ని తొలగించేస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

మూగబోయిన సెల్‌వన్ సేవలు

తలుపుల, న్యూస్‌టుడే: పొలతలవాండ్లపల్లి పంచాయతీ తురకవాండ్లపల్లిలో ఏర్పాటు చేసిన సెల్‌వన్ సేవలు గత కొంతకాలంగా మూగపోయినట్లు గ్రామస్థులు వాపోయారు. ఆ పంచాయతీలో సెల్‌వన్ సేవలు మినహా మరేఇతర సేవలు అందుబాటులో లేవు. గ్రామంలో సెల్‌టవర్ ఏర్పాటైన ఆనందంతో సెల్‌వన్ సిమ్‌లను ప్రజలు కొనుగోలు చేశారు. టవర్ నిర్మించారే కాని ఒక్క రోజు కూడా సిగ్నల్ పని చేసిన దాఖలాలు లేవని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సెల్‌వన్ అధికారుల వివరణ కోసం ప్రయత్నించగా స్పందించలేదు.

వంతెనపై రక్షణ ఏదీ?

బత్తలపల్లి మండలం మాల్యవంతం పెద్దకాలువ వంతెనపై రక్షణ దిమ్మెలు పగిలిపోయాయి. ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించబోయి పలువురు వాహనదారులు కాలువలో పడి గాయపడిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల ట్రాక్టర్‌ను తప్పించబోయిన సిమెంట్ లారీ కాలువలో బోల్తాపడింది. వంతెనపై రక్షణ దిమ్మెలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. సమస్యను ధర్మవరం ఆర్‌అండ్‌బీ డీఈ నాగపుల్లమ్మరావును దృష్టికి తీసుకెళ్లగా ప్రతిపాదనలు పంపాము. నిధులు మంజూరు కాగానే దిమ్మెలు ఏర్పాటు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, బత్తలపల్లి

అంగన్‌వాడీ కార్యకర్తపై చర్యలకు వినతి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిపట్టణం 10వ వార్డు అంగన్‌వాడీ కార్యకర్తపై చర్యలు తీసుకోవాలని పీఎన్‌ఎస్ ప్రగతి సంఘం మహిళలు నిరసన ప్రదర్శన చేపట్టారు. శుక్రవారం సీడీపీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన మహిళలు అంగన్‌వాడీ కార్యకర్త తీరును తప్పుపట్టారు. పౌష్టికాహారాన్ని పిల్లలు, గర్భిణులకు ఇవ్వకుండా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. నిరసన ప్రదర్శనలో సుగుణమ్మ, నరసమ్మ, మంజుల, ప్రసన్న పాల్గొన్నారు.

జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ కదిరి పట్టణ కార్యదర్శి నరసింహులు కోరారు. శుక్రవారం కదిరి కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 27, 28 తేదీలలో కదిరిలో రెండు రోజులపాటు జరిగే మహాసభలకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కరపత్రాల విడుదలలో జగన్‌మోహన్, బాబ్జాన్, సాంబశివ, ముస్తాక్, రామ్మోహన్, ఆంజనేయులు, సుధాకర్, రఫి పాల్గొన్నారు.

తెదేపా నాయకుడి హఠాన్మరణం

గంగన్న

బుక్కపట్నం, న్యూస్‌టుడే: బుక్కపట్నం ఎస్సీ కాలనీకి చెందిన తెదేపా నాయకుడు గంగన్న (80) శుక్రవారం హఠాన్మరణం చెందారు. వివరాలిలా.. ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి స్థానిక ఎస్సీ కాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె గంగన్న ఇంటికి వెళ్లారు. తన మనవరాలికి శ్రీకాకుళంలో ట్రిపుల్‌ఐటీ సీటు వచ్చింది. ఆడబిడ్డను అంతదూరం పంపటం కష్టంగా ఉంది. దగ్గరలో ఎక్కడైనా అదే కోర్సు చదువుకునేలా సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. అనుకూలమైన చోట సీటు వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చి వెళ్లిపోయారు. కాసేపటికే గంగన్న కుప్పకూలి పడిపోయినట్లు ఎమ్మెల్యేకు సమాచారం అందింది. ఆమె తన కారులో గంగన్నను పుట్టపర్తి జనరల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి బుక్కపట్నం వచ్చి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

మహిళ అదృశ్యంపై కేసు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ అదృశ్యంపై శుక్రవారం బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళా శుక్రవారం ఉదయం నుంచి కనిపించకుండా పోయిందని భర్త స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సోమశేఖర్ తెలిపారు.

ఈసారైనా రామగిరి ఎంపీపీ ఎన్నిక జరిగేనా?

మూడోసారి నోటిఫికేషన్

రామగిరి, న్యూస్‌టుడే : రామగిరి ఎంపీపీ ఎన్నికలకు ముహూర్తం ఎప్పుడు పెట్టారోగాని ఇప్పటికే రెండుసార్లు ఎన్నిక వాయిదా పడింది. ఈ నేపథ్యంలో తాజాగా ముచ్చటగా మూడోసారి ఈ నెల 16న ఎన్నిక నిర్వహించడానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. రామగిరి ఎంపీపీ మీనగ నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె స్థానంలో కొంతకాలంపాటు పేరూరు-1 ఎంపీటీసీ బాసే కరెన్న ఎంపీపీగా కొనసాగారు. మార్చిలో ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో అప్పట్లో మండలంలో ఉద్రిక్తత ఏర్పడింది. ఎంపీపీ ఎన్నిక విషయంలో మార్చి 26న రామగిరి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైకాపా, తెదేపా వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఉద్రిక్త వాతావరణం నడుమ మార్చి 27న భారీ పోలీస్ బందోబస్తుతో ఎన్నికలు నిర్వహించిన సభ్యులు ముగ్గురే హాజరుకావడంతో ఎన్నిక వాయిదా పడింది. తిరిగి మే 19న ఎంపీపీ ఎన్నికల నిర్వహించగా ఎంపీపీ స్థానం మహిళా రిజర్వేషన్ కావడంతో మహిళా సభ్యులు హాజరుకాక ఎన్నిక నిరవధిక వాయిదా పడింది. తాజాగా ఈ నెల 16న ఎంపీపీ ఎన్నిక నిర్వహించడానికి నోటిఫికేషన్ విడుదల కావడంతో ఉత్కంఠత నెలకొంది.

పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ఎంపిక

కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులను శుక్రవారం ఎంపిక చేసినట్లు పీఏసీఎస్ బ్యాంకు అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ఉన్న కొన్ని సహకార సొసైటీల్లో త్రిసభ్య కమిటీని గతంలో ఏర్పాటు చేశారు. ఆ కమిటీలు రద్దు కావడంతో మళ్లీ కొత్తగా త్రిసభ్య కమిటీ సభ్యులను నియమించారు. కనగానపల్లి మండల పీఏసీఎస్ కమిటీ అధ్యక్షుడిగా నెట్టెం వెంకటేశు, కమిటీ సభ్యులుగా మద్దెలచెర్వుకు చెందిన రామకృష్ణ, మామిళ్లపల్లికి చెందిన దేవరాజులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

సీకేపల్లి మండటం దామాజిపల్లి వ్యవసాయ పరపతి సొసైటీ అధ్యక్షుడిగా మండలంలోని ముష్టికోవెల గ్రామానికి చెందిన వెట్టి నరసింహులు నియమితులైనట్లు సొసైటీ సీఈఓ నరసరామ్ తెలిపారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధ్యక్షుడితోపాటు పులేటిపల్లి గ్రామానికి చెందిన రామస్వామి, కనుముక్కలకు చెందిన చిన్న నేలకోటప్ప డెరెక్టర్లుగా ఎంపికయ్యారన్నారు.

పాతాళంలోకి గంగ.. తాగునీటికి బెంగ

నూతన కాలువలో తీవ్ర సమస్య

నీటి కోసం బోరు వద్ద పడిగాపులు కాస్తున్న మహిళలు

తలుపుల, న్యూస్‌టుడే: పంచాయతీ కేంద్రమైన నూతన కాలువలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. గ్రామంలో 500కుపైగా జనాభా నివాసం ఉంటున్నారు. రెండు నీటి పథకాలు ఉన్నా, వాటిలో ఒకటి గతంలోనే అడుగంటి, ఎండిపోయింది. మరో బోరులో నీరు సన్నగా వస్తున్నాయి. వాటి కోసం గ్రామస్థులు బిందెలతో గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఆర్థిక స్థోమత ఉన్నవారు ట్యాంకర్లతో కొనుగోలు చేస్తున్నారు. పేదలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ బోర్లలోనూ నీరు అంతంత మాత్రంగానే వస్తున్నాయి. వాటిలోనూ చాలా బోర్లు అడుగంటిపోయాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

వెయ్యి అడుగులు బోరు వేసినా దుమ్మే

గ్రామంలో తాగునీటి కష్టాలను గుర్తించిన ప్రభుత్వం గురువారం రాత్రి సచివాలయం వద్ద 1,000 అడుగుల లోతు బోరుబావిని తవ్వించింది. అందులో చుక్కనీరు పడలేదు. అంతా తెల్లని దుమ్ము వచ్చిందని గ్రామస్థులు వాపోయారు. వర్షాలు కురిసే వరకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ట్యాంకర్లతో తరలించాలని సూచించా..

- జయమ్మ గ్రానీస జేఈ, తలుపుల

గ్రామంలో పాతాళగంగ అడుగంటిపోయింది. చుట్టూ ఎక్కడా నీరు లేవు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా బోరుబండిని పంపించారు. సచివాలయం వద్ద బోరు వేస్తే నీటి జాడే లేదు. ప్రత్యామ్నాయంగా ట్యాంకరుతో నీటిని తోలాలని పంచాయతీ కార్యదర్శికి సూచించాం.

ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, జీవో 77 రద్దు చేయాలని ఐఏఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద ఐఏఎస్ఎఫ్ నాయకులు ధర్నా చేశారు. డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కోర్సు పూర్తి చేసుకున్న వారు ఉద్యోగాలు, పై చదువులకు వెళ్లాలన్న వారికి సర్టిఫికెట్లు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్ఓ విజయసారథికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నరసింహమూర్తి, మహేంద్ర, అభిలాశ్, గణేశ్, పవన్‌సాయి, ప్రదీప్ పాల్గొన్నారు.

కష్టపడిన నాయకులు, కార్యకర్తలకే పదవులు

ర్యాలీలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తెదేపా శ్రేణులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: తెదేపా కోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకే తగిన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి సహకార సంఘం అధ్యక్షుడిగా విజయ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె తెదేపా శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.7 వేలు జమ చేయడం జరుగుతుందని, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

AP. RESIDENTIAL SCHOOL OF EXCELLENCE, కొడిగెనహళ్లి
లో జరుగు కార్యక్రమానికి విచ్చేయుచున్న స్కూల్ ఆణిముత్యాలకు & పూర్వ విద్యార్థులకు స్వాగతం! సుస్వాగతం!!

శ్రీ. కె. రామకృష్ణా రావు, IAS గారు
చీఫ్ సెక్రెటరీ, తెలంగాణ ప్రభుత్వము

శ్రీ. కె. వి. రాజేంద్రనాథ్ రెడ్డి, IPS గారు
మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ A.P

శ్రీ. కె. యస్. శ్రీనివాసరాజు IAS (Retd) గారు
తెలంగాణ ముఖ్యమంత్రి గారి ప్రిన్సిపల్ సెక్రెటరీ

శ్రీ. జి. పాలరాజు, IPS గారు
IG డైరెక్టర్, ఫోరెన్సిక్ ల్యాబ్స్ A.P.

శ్రీ. యస్. వి. రాజశేఖరబాబు, IPS గారు
కమిషనర్ ఆఫ్ పోలీస్, విజయవాడ

శ్రీ. కె. నయీముల్లా గారు ME, MBA, FIE
Retd. ఇంజినీర్ ఇన్ చీఫ్ (R&B) NDB ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

శ్రీ. డి. మురళీ మోహన్ గారు
డైరెక్టర్, AP స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ & ఫైర్ సర్వీసెస్

శ్రీ. పెరుగు సురేష్, ME (Hons) గారు
ప్రెసిడెంట్, అలుమిని అసోషియేషన్ APROSE

స్పందన SS హాస్పిటల్
స్పందన హాస్పిటల్
ధర్మవరం
డా. టి.యం. బషీర్, MBBS, DA.,
డా. Y. సోనియా, MD

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం

శనివారం జులై 12, 2025

కలగానే జెట్టీ..!

గంగపుత్రులకు తప్పని కష్టాలు

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు-మంచినీళ్లపేట తీరం మధ్య జెట్టీ నిర్మాణం ముందుకు సాగడం లేదు. జిల్లాలో సరైన ఉపాధి అవకాశాలు లేక పెద్దఎత్తున మత్స్యకారులు వలస బాట పడుతున్నారు. కూటమి ప్రభుత్వం జెట్టీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటే స్థానికంగానే జీవనం సాగించొచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

★ వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు-మంచినీళ్లపేట ఉప్పుటేరు తీరం వద్ద సుమారు రూ.12 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ (టీ జెట్టీ) నిర్మాణానికి 2020లో శ్రీకారం చుట్టారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో భారీ నీటిపారుదల శాఖ పర్యవేక్షణలో నిర్మాణం చేపట్టారు. మొదట దశ పనుల్లో భాగంగా తొలుత ఇసుక దిబ్బలు చదును చేసి కంకర పరుపు పనులు పూర్తి చేశారు. ఆ తరువాత సిమెంటు పలకలు వేసి వదిలేశారు. కొన్ని నెలలు గడిచాక ప్రహరీ నిర్మించి ఉప్పుటేరును ఆనుకొని రాళ్ల పరుపు, గ్రావెల్‌తో భూ మట్టం ఎత్తు పనులు చేశారు. భవనాలు, ప్లాట్‌ఫాం, సముద్రం నుంచి పడవల రాకపోకలకు డీప్ వాటర్ ఏర్పాటు పనులు చేపట్టకుండా వదిలేశారు.

★ జిల్లాలోని 6 నియోజకవర్గాల పరిధిలో 193 కి.మీ. తీర ప్రాంతం ఉంది. 11 మండలాల్లో 104 గ్రామాలున్నాయి. సుమారు 4,200 ఇంజిన్ బోట్లు, నాటు తెప్పలు, పడవలపై సుమారు 15 వేల మంది చేపల వేట సాగిస్తున్నారు. పరోక్షంగా మరో లక్ష మందికి పైగా జీవనోపాధి పొందుతున్నారు.

రాళ్లు పరిచి అసంపూర్తిగా వదిలేశారిలా..

సులువుగా వేటకు అవకాశం

జిల్లాలో అత్యధికంగా చేపల వేట సాగిస్తున్న గ్రామాల్లో వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట ఒకటి. ఇక్కడ సుమారు 90 మర బోట్లు, 150 వరకు నాటు తెప్పలున్నాయి. జెట్టీ, హార్బర్ వంటి సదుపాయాలు లేకపోవడంతో మత్స్యకారులు పడవల్ని ఒడ్డుకు చేర్చలేకపోతున్నారు. కెరటాల అవతలే లంగరు వేస్తున్నారు. అక్కడి నుంచి మరో నాటు తెప్ప ద్వారా తీరానికి చేరుకుంటున్నారు. వేట సాగని సమయంలో లేదా తుపాను హెచ్చరికల వేళ ఉప్పుటేరులో లంగరు వేసి భద్రపరుచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. జెట్టీ అందుబాటులోకి వస్తే రాత్రి, పగలు సులువుగా వేట సాగించే అవకాశం ఉంటుంది. వేట సామగ్రి భద్రపరుచుకోవచ్చు. చేపల రవాణాతో మంచి లాభాలు పొందొచ్చు. తుపాన్లు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించే సమయంలో ఇబ్బందులు పడకుండా జెట్టీ వద్దకు త్వరగా చేరుకోగలరు.

ప్రతిపాదనలు పంపాం..

జెట్టీ పనులు అసంపూర్తిగా నిలిచిపోయిన విషయం ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. నిధుల కేటాయింపునకు ప్రతిపాదనలు పంపాం. కొన్ని బిల్లులు అపరిష్కృతంగా ఉన్నాయి. త్వరలో కాంక్రీట్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం.

– అనిల్‌కుమార్, ఏఈ, నీటి పారుదల శాఖ, పలాస డివిజన్

ఎత్తు వేసి.. చిత్తు చేసి..

నిత్యం విధుల్లో నిమగ్నమయ్యే జిల్లా పోలీసు సిబ్బంది ఓ చోట చేరి సందడి చేశారు. చదరంగం పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యోగ బాధ్యతలను కాసేపు పక్కన పెట్టి ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ నువ్వా..నేనా అన్నట్లుగా పోటీ పడ్డారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో జరిగిన చదరంగం పోటీలను అదనపు ఎస్పీ కె.వి.రమణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఈనాడు శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

వివరాలు 12లో..

వీధికో దాదా.. రోజుకో దందా..!

జిల్లాలో పెరుగుతున్న రౌడీషీటర్ల ఆగడాలు

★ శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో ఇద్దరు స్థిరాస్తి వ్యాపారుల మధ్య ఆర్థిక లావాదేవీల విషయమై వివాదం తలెత్తింది. వారిలో ఓ వ్యక్తి ఇద్దరు మాజీ రౌడీ షీటర్లను ఆశ్రయించి రూ.20 లక్షలు ఇచ్చారు. వెంటనే వారిద్దరూ రంగ ప్రవేశం చేసి రాగోలులోని మరో వ్యాపారిని బెదిరించి రూ.కోటి విలువైన భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు.

★ పలాస పట్టణంలోని ఓ ఆర్మీ ఉద్యోగి ఐదేళ్ల కిందట ఇంటి స్థలం కొన్నారు. దాన్ని కొందరు ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించినా వదల్లేదు. అక్రమదారులకు మద్దతుగా ఓ రౌడీ షీటర్ రంగ ప్రవేశం చేసి డబ్బులిస్తే సమస్య పరిష్కరిస్తానని చెప్పాడు. లేదంటే స్థలం వదులుకోవాలని బెదిరించడంతో చేసేదేమీ లేక రూ.5 లక్షలు సమర్పించుకున్నారు.

★ జిల్లా కేంద్రం సమీపంలోని ఓ వైద్య కళాశాలలో పనిచేస్తున్న ఇద్దరు ప్రేమించుకున్నారు. వేర్వేరు కులాలు కావడంతో యువకుడు పెళ్లికి నిరాకరించాడు. వారి మధ్య విభేదాలు రావడంతో బాధితురాలు రౌడీషీటర్‌ను ఆశ్రయించింది. దీంతో అతను జోక్యం చేసుకుని యువకుడి తండ్రిని ఫోన్‌లో బెదిరించి రూ.1.50 లక్షలు తీసుకున్నాడు. అదే కుటుంబాన్ని పెద్దపాడుకు చెందిన మరో రౌడీ బెదిరించగా అతనికి రూ.20 వేలు ఇచ్చారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

జిల్లాలో రౌడీలు రెచ్చిపోతున్నారు. బెదిరింపులు, పంచాయితీలతో చెలరేగిపోతున్నారు. కొందరు స్థిరాస్తి వ్యాపారులు ముసుగులో దందాలు చేస్తున్నారు. ఇళ్ల స్థలాలు, వ్యక్తుల మధ్య వివాదాల్లో జోక్యం చేసుకుని వ్యవహారాన్ని సెటిల్‌మెంట్ల వరకు తీసుకెళ్తున్నారు. పోలీసుల వద్ద చేరిన ఫిర్యాదుల్ని సైతం కొందరు అధికారుల సహకారంతో వారే పరిష్కరిస్తున్నారు. వాటాలకు ఆశపడి అక్రమార్కులకు అండగా నిలుస్తూ దౌర్జన్యం చేస్తున్నారు. వివాదాలను పక్కదారి పట్టిస్తున్నారు. ఇటీవల కాలంలో జిల్లావ్యాప్తంగా అనేక ఆర్థిక లావాదేవీల్లో వీరి పాత్ర ప్రముఖంగా కనిపిస్తోంది. వారు బెదిరిస్తున్న ఆడియోలు సైతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసుస్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్న పోలీసులు

జిల్లాలో పోలీసు బాస్ ఎన్ని సంస్కరణలు తీసుకొస్తున్నా క్షేత్రస్థాయిలో ఆ శాఖ పనితీరు మెరుగుపడట్లేదు. రౌడీషీటర్లు మరింత రెచ్చిపోతున్నారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం కొందరు రాజకీయ నాయకులు, పోలీసుశాఖలోని అధికారులు వారితో సయోధ్యగా మెలగడమే ఇందుకు ప్రధాన కారణమని పలువురు మండిపడుతున్నారు. ముఖ్యంగా సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవద్దని ఎస్పీ ఎన్ని హెచ్చరికలు చేసినా నిత్యం ఫిర్యాదులు వస్తుండటం గమనార్హం.

జిల్లాలో మొత్తం రౌడీషీట్లు: 646 ఇంకా కొనసాగుతున్నవి: 113

తూతూమంత్రంగానే కౌన్సెలింగ్

జిల్లాలోని రౌడీషీటర్లపై నిఘా కొరవడింది. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశానుసారం వారానికోసారి వారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్‌ఇవ్వాలి. రౌడీలు ఎక్కడ ఉన్నారనే సమాచారం క్రమం తప్పకుండా తెలుసుకోవాలి. ఇవేమీ పూర్తిస్థాయిలో జరగట్లేదు. పలుచోట్ల ఆర్థిక వ్యవహారాలతో సంబంధమున్న రౌడీషీటర్లకు స్థానిక పోలీసులే అండగా నిలుస్తున్నారని సమాచారం. కొన్ని స్టేషన్‌లో కౌన్సెలింగ్‌కు పిలిపించి ఫొటోలు తీసి వదిలేస్తున్నారు.

నేరుగా ఫిర్యాదు చేయండి..

సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారిపై నిరంతర పర్యవేక్షణ ఉంచుతున్నాం. అలాంటి వారిపై ఫిర్యాదులొస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నాం. రౌడీషీటర్లపై ఎలాంటి ఫిర్యాదు వచ్చినా తక్షణమే స్పందిస్తాం. క్షేత్రస్థాయిలో పోలీసులతో ఏమైనా ఇబ్బందులుంటే నేరుగా ఉన్నత స్థాయిలో ఫిర్యాదు చేయొచ్చు. – సీహెచ్ వివేకానంద, డీఎస్పీ, శ్రీకాకుళం

టీచరమ్మ మాట.. ఊరంతా బడి బాట..!

భవానిని సన్మానిస్తున్న డీఈవో, గ్రామస్థులు

ఉపాధ్యాయ వృత్తి చిత్తశుద్ధితో నిర్వహిస్తే ప్రజలు కచ్చితంగా స్పందిస్తారని ఆ ఉపాధ్యాయురాలు నిరూపించారు. పాఠశాలను తీర్చిదిద్దడంలో ఆమె సంకల్పం విజయం సాధించారు. టెక్కలి మండలం గంగాధరపేట ప్రాథమిక పాఠశాలలో ఈ ఏడాది ఒక్క విద్యార్థే చదువుతుండే వాడు. జూన్‌లో జరిగిన బదిలీల్లో పాఠశాలకు వచ్చిన బుట్ట భవాని అక్కడి పరిస్థితిని చూసి చిన్నబోలేదు. గ్రామస్థులతో మమేకమై విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ బడిలో చదివించాలని కోరారు. ఆమె ఇచ్చిన భరోసాతో పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపకూడదని గ్రామస్థులు తీర్మానించుకున్నారు. సమీపంలోని లక్ష్మీపురం గ్రామంలోని విద్యార్థుల్ని సైతం తమ పాఠశాలకే పంపాలని, ఆటో ఛార్జీలు చెల్లిస్తామని ఉపాధ్యాయురాలు భరోసా ఇచ్చారు. దీంతో 22 రోజుల్లో విద్యార్థుల సంఖ్య 20కి పెరిగింది. ఆమె చొరవను గుర్తించిన గ్రామస్థులు పాఠశాలకు బెంచీలు, గ్రీన్ బోర్డులు, మైక్‌సెట్, శుద్ధజల యంత్రం సమకూర్చడంతో పాటు పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన ప్రైవేటు స్థలాన్ని అప్పగించి మైదానాన్ని సిద్ధం చేశారు. భవాని కృషిని జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య అభినందిస్తూ శుక్రవారం పాఠశాలకు వచ్చి ఘనంగా సన్మానించారు.

– న్యూస్‌టుడే, టెక్కలి

నిరీక్షణే మిగిలింది..!

హరిపురం (మందస), న్యూస్‌టుడే: మందస, వజ్రపుకొత్తూరు మండలాల సరిహద్దు పరిధిలో కార్గో విమానాశ్రయం ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలు వివరించడానికి పలాస ఆర్డీవో జి.వెంకటేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. ఈ విషయం తెలుసుకుని రాంపురం, మీలగంగువాడ, టి.గంగువాడ, వజ్రపుకొత్తూరు మండలం చీపురుపల్లి నుంచి రైతులు, మహిళలు రాంపురం గ్రామ సచివాలయం వద్దకు చేరుకున్నారు. నాలుగు గంటలు వేచి చూశాక ఆర్డీవో రావడం లేదని.. కార్యక్రమం వాయిదా పడినట్లు సర్పంచి పి.ధర్మారావు, ఎంపీటీసీ సభ్యుడు ఎస్.వాసు తెలపడంతో వారంతా అసహనానికి గురయ్యారు. సర్వేలు చేయించడంలో ఉన్న శ్రద్ధ అవగాహన సమావేశాలు నిర్వహించడంలో లేదని ఆక్షేపించారు.

రాంపురంలో అధికారుల కోసం వేచిచూస్తున్న రైతులు

నడిరోడ్డుపై దారుణ హత్య..

వచ్చుని పల్లెలో కక్షలు భగ్గుమన్నాయి.. ప్రతీకారేచ్ఛతో రగిలిపోయిన కొందరు మాటేసి నడిరోడ్డుపై ప్రత్యర్థిని అత్యంత కిరాతకంగా హతమార్చారు. ఎచ్చెర్ల మండలం ఫరీదుపేటకు చెందిన ఓ నాయకుడి అనుచరుడిని హత్యచేసిన ఘటన శుక్రవారం సంచలనమైంది..

వివరాలు 12లో

నీటి వెత.. నిర్జీవంగా వెద..!

వర్షాలు పడక, వంశధార కుడి, ఎడమ కాలువలకు సాగునీరు విడిచిపెట్టకపోవడంతో వరి వెదలు, నారుమడులు ఎండిపోతున్నాయి. కొండవలస గ్రామం ఎగువున ఉన్న సైలాడ చెరువు పరిధిలో వెదలో వేసిన వరి నీరులేక ఎండుముఖం పడుతోంది. నీరు వదలాలని రైతులు కోరుతున్నారు. వంశధార డీఈ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా త్వరలో విడిచి పెడతామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

దళారుల దగా.. జీడి రైతు వ్యధ..!

పిక్కల ధర తగ్గిపోతుందని కొనుగోళ్లు

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు, కాశీబుగ్గ

జిల్లాలో జీడి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. ఈ ఏడాది ఆరంభంలో మంచి ధర పలికింది. చివరలో కొంతమేర తగ్గడంతో నిరాశకు గురవుతున్నారు. పంట సాగుకు చేసిన అప్పులు భారంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో దళారులు సూచించిన ధరకు తప్పనిసరి పరిస్థితుల్లో విక్రయించాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది.

ఉద్దానం మండలాలైన వజ్రపుకొత్తూరు, మందస, పలాస, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో సుమారు 40 వేల ఎకరాల్లో జీడి సాగు చేస్తున్నారు. 16 వేల మెట్రిక్ టన్నులు దిగుబడులు సాధిస్తున్నారు. వీటి ఆధారంగా 400 పైగా పరిశ్రమలు నడుస్తుండగా వేలమంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారు. ఏటా సుమారు రూ.10 వేల కోట్లు లావాదేవీలు జరుగుతున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సాగుచేసిన రైతులకు కనీస ధర లభించక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.

అక్కుపల్లి నుంచి జీడి పిక్కల బస్తాలు తరలించడానికి సిద్ధం చేసిన వాహనం

మెరుగుపడినా నష్టమే..

కూటమి ప్రభుత్వం ఏర్పడగానే జీడిపిక్కల బస్తా (80 కిలోలు) ధర రూ.11 వేలు దాటగా.. ఈ ఏడాది రూ.13,500 పలికింది. మధ్యలో వ్యాపారులు, దళారులు కుమ్మక్కై జీడిపప్పు నిల్వలు పేరుకుపోతున్నట్లు ప్రచారం చేస్తూ పిక్కల ధరల పెరగకుండా అడ్డుపడ్డారని రైతు సంఘాల ప్రతినిధులు ఆరోపించిన విషయం విధితమే. ఈక్రమంలో కొన్ని రోజులు పరిశ్రమలను నిర్వాహకులు మూసేశారు. ప్రభుత్వం చొరవ తీసుకుని తెరిపించడంతో పిక్కల కొనుగోళ్లు మొదలయ్యాయి. బస్తా పిక్కల ధర రూ.12,500 నుంచి రూ.13 వేలకు కొనుగోలు చేస్తూ కొంత గడువు తర్వాత నగదు చెల్లిస్తామంటూ తూకాలు వేస్తున్నారు. గతం కంటే ధరలు మెరుగుపడినా నష్టాల నుంచి గట్టెక్కలేకపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి ఇతర పంటల మాదిరిగా రైతు సేవా కేంద్రాలు, మార్కెట్ యార్డుల ద్వారా కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

నమ్మించి మోసం..

ఉద్దానం, తీర ప్రాంతాల్లో ప్రధానంగా జీడి పిక్కల ధరలు పెరగకపోవడానికి మధ్య దళారులే కారణమని రైతులు చెబుతున్నారు. వారు చెప్పిన ధరకు విక్రయించకుంటే మరింత తగ్గిపోతుందని నమ్మించి మోసం చేస్తున్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో బస్తాకు 5 నుంచి 10 కిలోల మధ్య పిక్కలు అదనంగా దోచుకుంటున్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు

ప్రభుత్వ పరంగా రైతుల నుంచి జీడి పిక్కల కొనుగోళ్లకు అవకాశం లేదు. గతంలో ధరల విషయమై అధ్యయనం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొనుగోళ్లకు సంబంధించి చర్యలు తీసుకుంటాం.

– అంధ్రయ్య, కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పలాస

శాకంబరిగా సంతోషిమాత

ఆషాఢ మాసం సందర్భంగా పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత దేవస్థానంలో శుక్రవారం అమ్మవారు శాకంబరిగా దర్శనమిచ్చారు. అర్చకుడు మోదుకూరి కిరణ్‌కుమార్ నిర్వహణలో వివిధ రకాల పండ్లు, కూరగాయలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈవో సుకన్య పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

కూలిన మదుం.. అందని వంశధార జలం

సారవకోట మండలం బుడితి సమీపంలో వంశధార కాలువ మదుం కూలిపోవడంతో సుమారు 250 ఎకరాలకు సాగునీరు నిలిచిపోయింది. ఇటీవల 19ఆర్ వంశధార కాలువ అభివృద్ధి పనులు జరిగాయి. భారీ వాహనాలు రాకపోకల సమయంలో గట్టును ఆనుకుని ఉన్న కాలువ కూలిందని. దీంతో వెద విధానంలో వేసిన వరి చేను నీరు లేక ఎండిపోతోందని, అధికారులు స్పందించాలని ఎంపీటీసీ సభ్యుడు ఎం.మురళి, స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి సమస్య పరిష్కరిస్తానని ఏఈ భాను తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

కుటుంబ నియంత్రణపై అవగాహన అవసరం

ప్రజలు కుటుంబ నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి కె.అనిత పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం నగరంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న కుటుంబాలు ఉన్నప్పుడే దేశ పురోగతి సాధ్యపడుతుందన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

(c) eenadu

రాళ్లు విసిరి.. కర్రలతో కొట్టి..

● ఫరీదుపేటలో నడిరోడ్డుపై దారుణ హత్య

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం, ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం ఫరీదుపేట పంచాయతీలో శుక్రవారం పట్టపగలు దారుణ హత్య జరిగింది. గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త, ఎంపీపీ మొదలవలస చిరంజీవికి ప్రధాన అనుచరుడు సత్తారు గోపి హత్య (45) ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఫరీదుపేటకు చెందిన సత్తారు గోపి, సత్తారు కోటేశ్వరరావు ద్విచక్ర వాహనంపై కొయిరాళ్ల కూడలి వద్ద సర్వీసు రోడ్డులో ఎచ్చెర్ల వైపు వెళ్తున్నారు. అదే మార్గంలో ఉన్న ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తులు వారిపై మూకుమ్మడిగా దాడి చేశారు. గోపిని వెంబడించి మరీ రాళ్లు, ఇటుకలు విసిరి, కర్రలతో కొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదంతా చూసి కోటేశ్వరరావు పరుగులు తీశాడు. సమాచారం తెలుసుకున్న జేఆర్‌పురం సీఐ అవతారం, ఎచ్చెర్ల ఎస్సై సందీప్‌కుమార్ తన బృందంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఘటనా స్థలాన్ని, గ్రామాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో బందోబస్తు పెంచి పోలీసు పికెట్ విధించారు. గోపికి భార్య సుగుణ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఉప సర్పంచి.

గోపి (పాత చిత్రం)

కుటుంబ తగాదాలతోనే ఘాతుకం..

గ్రామంలో నెల రోజుల నుంచి ఓ కుటుంబానికి చెందిన భార్యాభర్తల వ్యక్తిగత గొడవలు ఈ ఘటనకు దారి తీసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కుటుంబ తగాదాపై రెండు రోజుల కిందట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదై విచారణ కొనసాగుతుంది. గోపి గత వైకాపా పాలనలో గ్రామ రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు. అతడిపై పోలీస్‌స్టేషన్‌లో పలు కేసులు ఉన్నాయి.

జాతీయ రహదారిపై ఆందోళన..

ఎంపీపీ మొదలవలస చిరంజీవి, గోపి కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులు అక్కడికి వచ్చి పోలీసు తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో పోలీసు పికెట్ ఉండగా హత్య జరగడంతో వారంతా నిరసన తెలిపారు. జాతీయ రహదారిపై బైఠాయించి బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బంది రావడంతో డీఎస్పీ వివేకానంద ఆందోళన కారులతో మాట్లాడి సర్దిచెప్పి ట్రాఫిక్ సమస్య పరిష్కరించారు.

సమస్యాత్మక గ్రామంగా గుర్తింపు

ఫరీదుపేట గడిచిన కొన్నేళ్ల నుంచి సమస్యాత్మక గ్రామంగా గుర్తింపు పొందింది. గతంలో గ్రామానికి చెందిన ఉప ఎంపీపీ కోటిపాత్రుని పోలినాయుడు, మొదలవలస రాంబాబు, కూన ప్రసాద్ హత్యకు గురికాగా తాజాగా సత్తారు గోపి హత్య జరగడంతో గ్రామంలో మరింత అలజడి రేగింది. ఇదే గ్రామానికి చెందిన తెదేపా నేత, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొత్తకోట అమ్మినాయుడుపై కూడా ప్రత్యర్థి వైకాపా నాయకులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామంలో శాంతిభద్రతలు నెలకొల్పేందుకు పోలీసులు మరింత అప్రమత్తం కావాల్సి ఉందని పలువురు కోరుతున్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

పాతబస్టాండ్, హిరమండలం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన వ్యాసరచన పోటీల్లో భూమిక పండా(హిరమండలం), తోట హరిణి(ఆమదాలవలస), మైలపల్లి రాజేశ్వరి(శ్రీకాకుళం) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. చిత్రలేఖనం పోటీల్లో శ్రీకాకుళానికి చెందిన రాయల విశాలి, ముద్దాడ గాయత్రి, కుప్పిలికి చెందిన బగాది నిహారికలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. డీఈవో తిరుమలచైతన్య బహుమతులు అందజేశారు.

ప్రథమ విజేత భూమిక పండాకు బహుమతి అందజేస్తున్న డీఈవో తిరుమల చైతన్య

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

పాతబస్టాండ్, శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో జిల్లా పోలీసుశాఖ ఉద్యోగులకు 'ఈనాడు-ఛాంపియన్' ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చదరంగం పోటీలు ఉత్సాహంగా సాగాయి. పోటీలను అదనపు ఎస్పీ కె.వి. రమణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని చెప్పారు. నిరంతరం విధుల్లో తలమునకలయ్యే ప్రభుత్వ ఉద్యోగులకు ఈ కార్యక్రమం ఆటవిడుపుగా ఉంటుందని చెప్పారు. ఆటలతో ఒత్తిడిని జయించవచ్చన్నారు. పోటీల్లో కానిస్టేబుళ్లు ఎస్.సత్యనారాయణ(ట్రాఫిక్), ఐ.రవికుమార్(డీఏఆర్-పీఎస్‌వో విభాగం) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఫిడే ఆర్బిటర్, ఆల్ ఇండియా చెస్ ఇన్ స్కూల్ కమిటీ సభ్యుడు సనపల భీమారావు పోటీలను పర్యవేక్షించారు.. జిల్లా చెస్ అసోసియేషన్ సభ్యులు బగ్గు అభినవ్ సహకారం అందించారు. విజేతలకు అదనపు ఎస్పీ కె.వి.రమణ, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కలేషా వలి బహుమతులు అందజేశారు.

విజేతలతో అదనపు ఎస్పీ కె.వి.రమణ, ఈనాడు శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కలేషా వలి, ఫిడే ఆర్బిటర్ సనపల భీమారావు

జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నారా..? ఆ సమయంలో ఏమైనా ఇబ్బంది ఎదురైతే పరిస్థితి ఏంటని ఎప్పుడైనా ఆలోచించారా..? అలాంటి అత్యవసర సమయాల్లో ఎంతో మందికి అండగా నిలుస్తున్నాయి ఎస్‌వోఎస్(సేవ్ అవర్ సోల్స్) బాక్స్‌లు. ఇంతకీ ఇవి ఎక్కడ ఉంటాయి.. ఉపయోగాలేంటి..? ఎలా వినియోగించాలో తెలుసుకుందాం రండి..

మార్గంలో ఆపద.. మీట నొక్కుదాం పదా..!

జాతీయ రహదారిపై అండగా ఎస్‌వోఎస్ బాక్సులు

న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

జిల్లాలో సుమారు 170 కిలోమీటర్ల పొడవున జాతీయ రహదారి ఉంది. ఈ మార్గంలో మూడు టోల్‌ప్లాజాలు ఉన్నాయి. ప్రతి రెండు కిలోమీటర్లకు రోడ్డుకు ఇరువైపులా ఎస్‌వోఎస్ బాక్సులు ఏర్పాటు చేశారు. వీటినే ఎమర్జెన్సీ కాల్ బాక్స్(ఈసీబీ)లు అని కూడా పిలుస్తారు. ప్రయాణికులు, వాహనాలకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఈ బాక్స్‌పై ఉన్న బటన్ నొక్కితే.. సమీప టోల్ ప్లాజాలోని కంట్రోల్ రూంకు సమాచారం వెళ్తుంది. ఆ బాక్స్ ద్వారా అక్కడి సిబ్బంది బాధితులతో మాట్లాడి సమస్య తెలుసుకుంటారు. సీసీ కెమెరాలను పరిశీలించి.. బాధితులు ఏ పరిస్థితిలో ఉన్నారో తెలుసుకుని.. ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది వెళ్లి సాయమందిస్తారు.

● పలాస-కాశీబుగ్గకు చెందిన అనిల్ ఏడు నెలల కిందట భార్య, పిల్లలతో కలిసి శ్రీకాకుళం నుంచి వస్తున్నారు. బెండిగేటు-మొగిలిపాడు మధ్యలో రాత్రి 11 గంటల సమయంలో పెట్రోల్ లేక ద్విచక్ర వాహనం ఆగిపోయింది. ఏం చేయాలో తోచలేదు. స్నేహితుడికి ఫోన్ చేస్తే ఎస్‌వోఎస్ సేవల గురించి చెప్పగా.. సమీపంలోని బాక్స్ వద్దకు వెళ్లి బటన్ నొక్కాడు. వెంటనే లక్ష్మీపురం టోల్ ప్లాజా కంట్రోల్ రూం సిబ్బంది మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. పది నిమిషాలకు ఇద్దరు వ్యక్తులు 2 లీటర్ల పెట్రోల్ తీసుకొచ్చి ఇచ్చి డబ్బులు తీసుకున్నారు. ఆయన కుటుంబంతో కలిసి ఇంటికి చేరుకున్నారు.

● ఇచ్ఛాపురానికి చెందిన కుమార్ ఇటీవల విశాఖపట్నం నుంచి కుటుంబంతో వస్తున్నారు. జాతీయ రహదారిపై నందిగాం సమీపంలోని కపులతంబూరు వద్దకు రాగానే ఇంజిన్‌లో సమస్య తలెత్తి కారు రహదారిపై ఆగిపోయింది. ఆ పక్కనే ఉన్న ఎస్‌వోఎస్ బాక్స్ నుంచి కాల్ చేయగా.. హైవే సిబ్బంది వచ్చారు. వాహనాన్ని పక్కకు తీశారు. దగ్గర్లోని మెకానిక్‌ను పిలిపించి బాగు చేయించారు.

జాతీయ రహదారిపై పలాస సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్‌వోఎస్ బాక్స్

ప్రయోజనాలు ఇవీ..

ప్రమాదం జరిగినా, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినా, రహదారికి అడ్డంగా చెట్లు పడిపోయి ఉన్నా, నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలిగినా, ఆరోగ్య సమస్యలకు సాయం కావాలన్నా, వాహనాలు మరమ్మతులతో ఆగిపోయినా, ఇతర ఏమైనా ఇబ్బందులున్నా ఎస్‌వోఎస్ సేవలను వినియోగించుకోవచ్చు. ఇంధనం లేక వాహనం ఆగిపోయినా డబ్బులు ఇస్తే తెచ్చి ఇస్తారు. ఒకవేళ ఎక్కడైనా ప్రమాదాలు జరిగి క్యాబిన్లలో డ్రైవర్లు ఇరుక్కుపోయినా, లారీలు అదుపుతప్పి పడిపోయినా స్థానికులు దీని ద్వారా సమాచారం తెలియజేయవచ్చు.

అవగాహన కల్పిస్తున్నాం..

ఎస్‌వోఎస్ అత్యవసర సేవలు రోజులో 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. దీనిపై అందరికీ అవగాహన కల్పిస్తున్నాం. జాతీయ రహదారిపై ఎలాంటి ఆపదలో ఉన్నా బటన్ నొక్కితే తక్షణమే సాయం అందిస్తాం. అవసరమైనవారు సేవలను వినియోగించుకోవాలి. – ధనరాజ్, మేనేజర్, లక్ష్మీపురం టోల్‌ప్లాజా

ఆటస్థలం ఆక్రమణపై ఉద్రిక్తత

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆటస్థలం ఆక్రమణ గుర్తించాలని విద్యార్థులు తహసీల్దార్, ఎస్సై ఇతర అధికారులకు వినతిపత్రాలు అందించారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఎదుట ఆందోళన చేయడంతో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. తహసీల్దార్ చరిత, ఎస్సై మధుసూదనరావు ఆట స్థలాన్ని పరిశీలించారు. రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి హద్దులు కళాశాలకు అప్పగించారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటస్థలంలో ఉన్న గడ్డికుప్పలను, ఇతర వస్తువులను తొలగించి శుభ్రం చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.రామ్మోహన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.పవిత్ర, డి.చందు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 1.50 ఎకరాల ఆటస్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేయడాన్ని ప్రజలంతా ఖండించాలన్నారు. విద్యార్థులు కనీసం ప్రార్థన, పార్కింగ్ ఇతర సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారన్నారు. వారికి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

పాఠశాల వ్యాన్ బోల్తా

ఇద్దరు విద్యార్థులకు గాయాలు

మందస, న్యూస్‌టుడే: మందస మండలం మహాదేవపురం సమీపంలో హరిపురం సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన వ్యాన్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. బడిలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మూడో తరగతి విద్యార్థి గేదెల ఉజ్వల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఐదో తరగతి విద్యార్థి మెట్ట తనుజ్‌కు, ఉజ్వల్ చెల్లి అరుణకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనను పాఠశాల యాజమాన్యం గోప్యంగా ఉంచింది. పిల్లలకు హరిపురంలోని ఓ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి వారి ఇళ్లకు పంపేసింది. ఉజ్వల్‌కు మెరుగైన చికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో విషయం వెలుగు చూసింది. తొలుత శ్రీకాకుళంలోని సర్వజనాసుపత్రికి.. అక్కడి నుంచి విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందస ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉజ్వల్

రూ.40 వేల విలువైన కుళాయిల చోరీ

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి బాలుర ఉన్నత పాఠశాల మరుగుదొడ్లలోని రూ.40 వేల విలువైన 20 కుళాయిలు గురువారం రాత్రి చోరీకి గురైనట్లు ప్రధానోపాధ్యాయుడు డబీరు గోవిందరావు తెలిపారు. శుక్రవారం ఉదయానికి తలుపులు తెరచి ఉండటంతో సిబ్బంది లోపలికి వెళ్లి చూడగా కుళాయిలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు హెచ్ఎం చెప్పారు.

భవిష్యత్తు క్వాంటమ్ కంప్యూటింగ్‌దే

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: భవిష్యత్తు క్వాంటమ్ కంప్యూటింగ్‌దేనని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పీలా సుజాత పేర్కొన్నారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దిల్లీలోని ఇండియా హేబిటేట్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన నేషనల్ క్వాంటమ్ మిషన్ (ఎన్.క్యూ.ఎం) ప్రత్యేక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీటిపై పరిశోధనకు సంస్థలు ముందుకు రావాలని సమావేశంలో వక్తలు తెలియజేశారన్నారు. అనంతరం రిజిస్ట్రార్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు జె.హుస్సేన్‌నాయక్‌ను కలిశారు. వర్సిటీలో ఎస్సీ కేటగిరీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై ఇటీవల వివరణ కోరుతూ కమిషన్ నుంచి లేఖ అందడంతో సంబంధిత సమాచారాన్ని హుస్సేన్‌నాయక్‌కు అందజేశారు.

వాయుసేనలో ఉద్యోగావకాశాలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: భారత వాయుసేనలో యువతకు మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు విభాగాల్లో ఉండే అవకాశాలను నియామక ప్రకటన ద్వారా వెల్లడించారని పేర్కొన్నారు. శాశ్వత ప్రాతిపదిక నియామకంలో ఎయిర్‌మెన్(మెడికల్ అసిస్టెంట్), నాలుగేళ్ల పాటు సేవలందించే అగ్నిపథ్ పథకం ద్వారా అగ్నివీర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నియామకాలకు సంబంధించి ప్రారంభమైన నమోదు ప్రక్రియ ఈ నెల 11 నుంచి జులై 31 తేదీ రాత్రి 11 గంటలకు ముగుస్తుందని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో నమోదుకు https://airmenselection.cdac.in, https://agnipathvayu.cdac.in లలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఉచిత నిర్బంధ విద్యతో సామాజికాభివృద్ధి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఉచిత నిర్బంధ విద్యను పటిష్ఠంగా అమలుచేస్తేనే సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుందని డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.ఆర్.రజని అన్నారు. వర్సిటీలో విద్యావిభాగం ఆధ్వర్యంలో భారత పునరావాస మండలి (ఆర్.సి.ఐ) సహకారంతో 'ప్రత్యేక విద్య-ఉచిత, నిర్బంధ విద్య హక్కు చట్టం' అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించే నిరంతర పునరావాస విద్య కార్యక్రమం (సీఆర్ఈ) శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ మాట్లాడుతూ.. ఈ తరహా శిక్షణ, అవగాహన తరగతులతో ప్రత్యేక విద్యాపాఠశాలలు, ఎన్జీవోల్లో పని చేసే బోధకులు, కౌన్సిలర్లు, శిక్షకుల నైపుణ్యాలు మెరుగుపడి మంచి ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయన్నారు. ప్రధానాచార్యులు ఎస్.ఉదయ్‌భాస్కర్, ఎం.అనురాధ, సి.హెచ్.రాజశేఖరరావు, సమన్వయకర్త ఎన్.శ్రీనివాసరావు, విద్యావిభాగం అధ్యాపకులు హనుమంతు సుబ్రహ్మణ్యం, జె.ఎల్.సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీసీ ఆచార్య రజని

మోటారుకు మరమ్మతులు

స్పందనకు వందనం

బూర్జ, న్యూస్‌టుడే: బూర్జ మండలంలోని లక్కుపురంలో ప్రజలు మూడు నెలలుగా తాగునీటికి పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో ఈ నెల 11న 'కుళాయిల వరుస.. నీరు రాక నిరాశ' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దానిపై పంచాయతీ కార్యదర్శి ఐ.రాజేష్ స్పందించారు. ఏటొడ్డుపర్త సమీపంలో నాగావళి వద్ద నున్న మోటారుకు మరమ్మతులు చేయించారు. లీకులు గుర్తించి, తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం తాత్కాలిక పనులు చేపట్టారు. పది రోజుల్లో శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

జీతాలు పెంచే వరకు పోరాడతాం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జీతాలు పెంచే వరకు పోరాడతామని పురపాలకశాఖ పరిధిలోని ఇంజినీరింగ్ విభాగం పారిశుద్ధ్య కార్మికులు పేర్కొన్నారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు టి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణి మాట్లాడుతూ సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పొరుగు సేవల ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలన విభాగం అధికారి జి.ఎ.సూర్యనారాయణకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.గురుమూర్తి, పార్థసారథి, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వకళల సమాహారం.. హరికథా కళారూపం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సర్వకళల సమాహారం హరికథా కళారూపమని తిరుపతికి చెందిన సీహెచ్ షణ్ముఖి భాగవతారిణి పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిరంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మహిషాసుర మర్దిని హరికథా గానం జరిగింది. మావుడూరు సూర్యప్రసాదరావు, మావుడూరు సత్యనారాయణ శర్మ వాద్య సహకారం అందించారు. సుమిత్ర కళాసమితి అధ్యక్షుడు ఇప్పిలి శంకరశర్మ, సుడా ఈఈ డా. పొగిరి సుగుణాకరరావు, ప్రసిద్ధ రంగస్థల నటుడు మెట్ట పోలినాయుడు ఆమెను సత్కరించారు. సమితి ప్రతినిధులు కిల్లాన ఫల్గుణరావు, వీవీఆర్‌మూర్తి, వరలక్ష్మి, నీరజా సుబ్రహ్మణ్యం, సత్యవతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖి భాగవతారిణిని సత్కరిస్తున్న సుమిత్ర కళాసమితి ప్రతినిధులు

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు

శ్రీకాకుళం పట్టణంలో దీపామహల్ వెనుక బ్యాంకర్స్ కాలనీలో శ్రీ శివ బాలాజీ టెంపుల్ దగ్గర 1750+100sft కార్ పార్కింగ్, ఉత్తర ఫేసింగ్ 5వ ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్స్ అమ్మబడును. 100% వాస్తు, లోన్ సౌకర్యం కలదు.

అరసవిల్లి రోడ్డులో కేశవరెడ్డి స్కూల్ ఎదురుగా, తెలుగు మునలయ్య లే-అవుట్ లో నూతనంగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 5వ ఫ్లోర్ 1470+100sft కార్ పార్కింగ్ తూర్పు ఫేసింగ్, READY TO OCCUPY.

Cont. : 89859 77777 9908487777

HOUSE FOR SALE

శ్రీకాకుళం మున్సబ్ పేట హైవే దగ్గర రెవిన్యూ ఎంప్లాయిస్ లేఅవుట్‌లో SUDA అప్రూవల్, 40 ఫీట్ రోడ్స్, 30x50లో నిర్మించిన 2ఫ్లోర్స్ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకమునకు కలదు. Ph: 9492764750.

LAND FOR SALE

శ్రీకాకుళం పొన్నాడ గ్రామంలో నార్త్ ఫేసింగ్ గల 15 సెంట్లు జిరాయితీ భూమి, 30 అడుగుల రోడ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర: 9398967515, 9989094040.

PLOT FOR SALE

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

TO LET

COMMERCIAL

శ్రీకాకుళం పెద్దపాడు రోడ్‌లో LG షోరూమ్ ప్రక్కన చాముండి గ్లాస్ & ప్లేవుడ్ మేడపైన 1st ఫ్లోర్‌లో 12x30 కొలతలు గల షాపు అద్దెకు ఇవ్వబడును. Ph: 9177910564, 9440343565.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

JOBS

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

Oyo హోటల్ రూమ్స్ (Lodge) నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ cum రూమ్ బాయ్స్ కావలెను (Age below 28). భోజనం & వసతి కలదు. MVP కాలనీ, వైజాగ్. ✆ 7036488899.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

13న జిల్లాస్థాయి ఈత పోటీలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి ఈత పోటీలు ఈ నెల 13న నిర్వహించనున్నట్లు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఎన్.ఎస్.వి.ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని శాంతినగర్ కాలనీ ఈత కొలనులో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. ప్రతిభ చూపినవారు విశాఖపట్నం ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 19, 20 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 94401 95754 నంబరును సంప్రదించాలని సూచించారు.

మిగులు సీట్ల భర్తీకి తక్షణ ప్రవేశాలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో మిగులు సీట్లలో తక్షణ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా శాఖ సమన్వయకర్త గ్రేస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీట్లను భర్తీ చేయడానికి అవకాశం ఉందని ఆసక్తి ఉండే వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 14న ఉదయం 9 గంటల నుంచి పెద్దపాడు గురుకుల పాఠశాలకు తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలతో నేరుగా హాజరు కావాలన్నారు. మరింత సమాచారానికి 97017 36862, 90003 14209 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

అనాథ పిల్లలకు చట్టపరమైన గుర్తింపు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాలోని అనాథ పిల్లలకు చట్టపరమైన గుర్తింపు అందించేందుకు ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా ఆదేశాల మేరకు శ్రీకాకుళం నగరంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ అందించడమే లక్ష్యంగా సర్వే చేయాలన్నారు. నిరాశ్రయులైన చిన్నారులకు ఆధార్ కార్డు వంటి ప్రభుత్వ గుర్తింపు కల్పించి విద్య, వైద్యం, సంక్షేమ పథకాల లబ్ధి అందుకునేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా గుర్తించిన 8 మందికి ఆధార్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సమావేశంలో తహసీల్దార్ గణపతిరావు, జిల్లా ఆసుపత్రి సంయుక్త సంచాలకులు బి.రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది ఇందిరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

నూతన డిపో ఉత్తర్వులు రద్దు చేయాలి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోను విడదీసి నూతన డిపో ఏర్పాటు చేయాలనే ఉత్తర్వులను రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద శుక్రవారం డిపోలోని హమాలీలకు సంబంధించిన పలు సమస్యలపై నిరసన తెలిపారు. ముందుగా రహదారులు, భవనాలశాఖ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎచ్చెర్లలోని డిపోను విడదీసి టెక్కలిలోని తిర్లంగి గ్రామంలో కొత్త గోదాం ఏర్పాటు తగదన్నారు. అలా చేస్తే 80 కుటుంబాలు ఉపాధి కోల్పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను కలిసి వినతి పత్రం అందించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఎచ్చెర్ల డిపో హమాలీల సంఘ ప్రధాన కార్యదర్శి డి.బంగారురాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్వీ రమణ, కోశాధికారి అల్లు సత్యనారాయణ, ఏపీ బీసీఎల్ హమాలీల సంఘ నాయకులు రమణ వారికి మద్దతు తెలిపారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సంఘాల నాయకులు

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	110	175	195

భూ కబ్జా కేసులో జిల్లా వాసి అరెస్టు

విశాఖపట్నం(పీఎంపాలెం), న్యూస్‌టుడే: తాతలు, ముత్తాతల పేరిట అమ్మిన భూములకు నకిలీ పత్రాలు సృష్టించి భూ ఆక్రమణలకు పాల్పడుతున్న ముగ్గురిని పీఎంపాలెం పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు పీఎంపాలెంలోని తన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన ఆర్.ఎస్.ఎస్.ప్రకాశరావు 1983లో రేవళపాలెంలో 300 గజాలు కొనుగోలు చేశారు. అదే లేఅవుట్‌లో పలువురు నివాసాలు నిర్మించుకోగా.. 1 నుంచి 5వ నంబరు వరకు ప్లాట్లు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయి. వీటి యజమానుల్లో ఒక్క ప్రకాశరావు తప్ప మిగిలిన వారంతా ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో ఉన్నారు. దీంతో ఖాళీగా ఉన్న ఈ ప్లాట్లపై రేవళ్లపాలెం గ్రామానికి చెందిన బెవర అనిల్‌కుమార్ అతని అన్న బెవర వెంకటేష్‌తో పాటు సారవకోట మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాగోటి దిలీప్‌కుమార్ కన్నేశారు. తమ తాత, ముత్తాతల పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి సుమారు 5 ప్లాట్లకు సంబంధించిన సర్వే నంబర్లతో దాదాపుగా 1300 గజాల స్థలాన్ని కాకినాడకు చెందిన మహిళ పేరున అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో రిజిస్ట్రేషన్ చేశారు. నకిలీ పత్రాలతో ఈ నెల 28న అర్ధరాత్రి ముగ్గురు మరికొంత మందిని వెంటబెట్టుకుని పొక్లెయిన్, లారీలతో వచ్చి ఆయా ప్లాట్లలో చదును పనులు చేసి స్వాధీనపర్చుకునే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న ప్రకాశరావు వెళ్లి నిలదీయడంతో కబ్జాదారులు భయభ్రాంతులకు గురి చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీంతో ముగ్గురు వ్యక్తులు తాతల పేరుపై నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు తెరతీసినట్లు గుర్తించారు. దిలీప్‌కుమార్ శ్రీకాకుళంలో నేర సంబంధిత కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించారు. నిందితులను రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీపీ పేర్కొన్నారు.

ఉరేసుకుని ఆత్మహత్య

పెనమలూరు, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి అప్పుల పాలై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం నుంచి వలస వెళ్లిన బోద్రోతు సింహాచలం(40) విజయవాడ సమీపంలోని పెనమలూరు పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో నివసిస్తున్నాడు. తాపీ పనులు చేస్తుంటాడు. మద్యం తాగే అలవాటు ఉండటంతో విపరీతంగా అప్పులు చేశాడు. ఈ నేపథ్యంలో భార్య సుజాత కొంత కాలం కిందట శ్రీకాకుళం వచ్చేసింది. ఈ నెల 10న సింహాచలం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు అతని భార్యకు సమాచారం ఇవ్వగా ఆమె వచ్చి శుక్రవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పులు, అతిగా మద్యం తాగడమే తన భర్త ఆత్మహత్యకు కారణంగా పేర్కొంది. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

రైతులు, జవాన్లకు సత్కారం

గురుపౌర్ణమి సందర్భంగా సోంపేట సత్యసాయి మందిరంలో శుక్రవారం జైజవాన్, జైకిసాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రైతులు ప్రజలకు ఆహారం అందిస్తున్నారని, సైనికులు దేశ రక్షణ బాధ్యత తీసుకున్నారని తెలిపారు. పలువురు అన్నదాతలు, జవాన్లను ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ చేపట్టి న్యాయం చేస్తామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. కాశీబుగ్గ పోలీసు ఠాణాలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సబ్‌డివిజన్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

సంక్షేమ పథకాలతో ప్రజలకు అండ

మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ అశోక్, నాయకులు

సోంపేట, ఇచ్ఛాపురం గ్రామీణం, మందస, న్యూస్‌టుడే: తీర ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తెదేపా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.. వైకాపా పాలనలో మత్స్యకారులపై కక్ష పెంచుకుని నిర్లక్ష్యం చేశారని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. సోంపేట మండలం గొల్లగండిలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నాయకుడు దివంగత నిట్ట కామరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జ్ఞానేశ్వరరావు సమకూర్చిన గొడుగులను ప్రోత్సాహకంగా పాఠశాల విద్యార్థులకు అందజేశారు. తీర ప్రాంతంలో నిర్మించతలపెట్టిన ఇక్షక పట్టాలు మంజూరు చేయాలని, రామయ్యపట్నం-గొల్లగండి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని నిట్ట గోపాల్, బి.కోదండరావు, గురుమూర్తి కోరారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి చంద్రమోహన్, నాయకులు జగన్నాథం, హరికృష్ణ పాల్గొన్నారు. ❖ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని మాజీ ఎంపీపీ దక్షిత డిల్లీరావు అన్నారు. ఇచ్ఛాపురం మండల పరిధి హరిపురం పంచాయతీలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు వర్షిణ ధర్మరాజు, ఎం.సూర్యనారాయణ, పి.బాల్లి, నారాయణ రెడ్డి, చంద్రశేఖర్, లోకేంటి పద్మనాభం, సాడి సహదేవరెడ్డి, కామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ❖ మందస మండలం సాబకోట, సింగుపురం, బుడంబోలో నేతలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ దుర్యోధనరావు, నాయకులు లింగరాజు, నవీన్‌యాదవ్, తిరుపతిరావు, మహేశ్ పాల్గొన్నారు.

కీచకులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాలలో బీఎస్సీ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సుల విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేసిన కీచకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైకాపా జిల్లా మహిళాధ్యక్షురాలు, పుర ఉపాధ్యక్షురాలు, ఉలాల భారతిదివ్య శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బాధితులు ఎదుర్కొన్న మానసిక వేదనను పరిగణనలోకి తీసుకుని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని, సమగ్ర దర్యాప్తు జరిగేలా ప్రభుత్వం పర్యవేక్షించాలని కోరారు. ఇలాంటివి పునరావృతం కాకుండా బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

పల్లెకు పైసల కష్టం..!

పంచాయతీలకు అందని 15వ ఆర్థిక సంఘం నిధులు

న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

❖ కవిటి మండలం ఇద్దివానిపాలెం, నెలవంక, మాణిక్యపురం తదితర గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల కాకపోవడంతో కాలువలు నిర్మించలేదు. వీధుల్లో ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచిపోతోంది. ప్రజలు దోమలు, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

❖ ఇచ్ఛాపురం మండలం ముచ్చింద్ర, బాలకృష్ణాపురం పంచాయతీల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. సొంత నిధులతో పరిసరాలు శుభ్రం చేసి బ్లీచింగ్ వేయిస్తున్నామని కార్యదర్శులు చెబుతున్నారు.

కవిటి మండలం ఇద్దివానిపాలెంలోని ఓ వీధిలో నిలిచిన మురుగు నీరు

పంచాయతీలకు 15వ ఆర్థిక ఆర్థిక సంఘం రెండో విడత నిధుల మంజూరులో జాప్యం జరగడంతో పల్లెల్లో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట మండలాల పరిధిలో 98 గ్రామ పంచాయతీలున్నాయి. గతేడాది అక్టోబరులోనే ఆయా నిధులు రావాల్సి ఉండగా కొందరు అధికారుల అలసత్వంతో జమ కాలేదు. దీని ప్రభావం పాలన, ప్రగతిపై పడుతోంది.

ఇదీ పరిస్థితి

పంచాయతీల్లో కొన్ని పనులకు 50 శాతం నిధులు, మిగిలిన మొత్తం ఇతర అవసరాలకు వినియోగిస్తారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, మరమ్మతులు, తాగునీరు, వీధి దీపాల ఏర్పాటు ఇలా అనేక పనులకు ఖర్చు చేస్తారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సొంత నిధులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నామని సర్పంచులు వాపోతున్నారు. ఈ ఆర్థికసంఘం నిధులు మంజూరుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల వివరాలు

మండలం	పంచాయతీలు	మొదటి విడతలో మంజూరు (రూ.లక్షల్లో)	రెండో విడత రావాల్సినవి
కవిటి	23	87	57
ఇచ్ఛాపురం	21	60	39
కంచిలి	31	77	51
సోంపేట	23	90	59

రూ.3.14 కోట్లు విడుదల

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆర్థిక సంఘం నిధులు మొదటి విడత (2024 నవంబరు) రూ.3.14 కోట్లు విడుదల చేసింది. రెండో విడత ఎప్పుడొస్తాయా అని సర్పంచులు ఎదురు చూస్తున్నారు. అవి అందుబాటులోకి రాక సీసీ రోడ్లు, కాలువల పనులు జరగడం లేదు. పారిశుద్ధ్యం లోపించి ప్రజలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు.

ఉన్నతాధికారులకు తెలియజేశాం..

ఆర్థిక సంఘం నిధుల మంజూరులో జాప్యం నెలకొనడంతో ఎదురవుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది. ఖాతాలకు జమ కాగానే పంచాయతీల్లో అభివృద్ధి పనులకు వినియోగిస్తాం. - అబ్దుల్ ఖాన్, ఎస్.కృష్ణ, డిప్యూటీ ఎంపీడీవోలు, కవిటి, ఇచ్ఛాపురం మండలాలు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

ఇచ్ఛాపురం : 9440437129
పలాస : 8008574279
కవిటి గ్రామీణం : 8309638875
పలాస గ్రామీణం: 7386408926
కంచిలి గ్రామీణం: 9704568738

?: కవిటి మండలం నెలవంక పంచాయతీలో చాలా మంది రైతులకు అడంగల్ లేక అన్నదాతా సుఖీభవకు దూరమవుతున్నాం. **- గ్రామస్థులు, నెలవంక** • మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకుంటే అడంగల్ అందజేస్తాం **- బి.మురళీ మోహనరావు, తహసీల్దార్ కవిటి**

?: ఇచ్ఛాపురం పట్టణ పరిధి రథం వీధి నుంచి మంగళవారంపేటకు వెళ్లే కూడలిలో రహదారి దారుణంగా ఉంది. **-జి.శంకర్, ఇచ్ఛాపురం** • రోడ్డు పనులు చేపట్టేలా గుత్తేదారును ఆదేశిస్తాం. **-ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం**

? పలాస మండలం బ్రాహ్మణతర్లాలో మార్కెట్ ప్రాంతం అపరిశుభ్రంగా ఉంది. **- స్థానికులు** • రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం. **- శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, బ్రాహ్మణతర్లా**

?: కంచిలి మండలం ఆర్.బెలగాం నుంచి కత్తివరం వెళ్లే రహదారికి ఇరువైపులా పొదలు పెరిగిపోవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. **- ఎం.ధర్మారావు, చిన్నకొజ్జిరియా** • పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- ధనుంజయ, ఏఈ, పంచాయతీరాజ్ శాఖ**

- న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, పలాస గ్రామీణం, కంచిలి గ్రామీణం

పారిశుద్ధ్యం..అధ్వానం

పలాస మండలం మామిడిపల్లిలో ట్యాంకు వీధి, మంకినమ్మ గుడికి వెళ్లే దారిలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయింది. వ్యర్థాల సేకరణకు రెండు నెలలుగా హరిత రాయబారులు విధులకు హాజరు కాకపోవడంతో సమస్య తలెత్తింది. బ్రాహ్మణతర్లాలో ప్రధాన రహదారి పక్కన, రైతు సేవా కేంద్రం సమీపంలో, ఇందిరా కాలనీ వద్ద రోడ్డు పక్కన చెత్త పడేస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వసంతకుమార్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా త్వరలోనే ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

పాలకులకు పట్టలేదు..జనానికి తప్పలేదు

ఇచ్ఛాపురం పట్టణంలో రథం వీధి-గోర్జీ వీధి కూడలిలో కుళాయి గొట్టాలకు సంబంధించిన వాల్వ్ రహదారి మధ్యలో ప్రమాదకరంగా ఉంది. గుంతపై ఏర్పాటు చేసిన ఇనుప పలక భారీ వాహనాల రాకపోకలతో కుంగిపోయింది. ప్రమాదాల నివారణకు దీనిపై స్థానికులు పెద్ద రాళ్లు వేసి కర్రకు ఎర్రజెండా కట్టారు. పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు.

-న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కాలువలు లేక చిక్కులు

పలాస మండలం లొత్తూరు ప్రధాన వీధిలో కాలువలు లేకపోవడంతో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం పడినప్పుడు మురుగు నీరు రోడ్డుపై పారుతోందని.. దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా త్వరలోనే కాలువలు నిర్మించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

అసంపూర్తిగా వదిలేశారు..

కవిటిలో గ్రామ సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం పంచాయతీ కార్యాలయంలోని ఇరుకు గదుల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి అప్పగిస్తే ఇబ్బందులుండవని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రవీణ్‌కుమార్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా నిధులు మంజూరు కాగానే పూర్తి చేస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

రేకుల షెడ్డు ఏర్పాటు చేయరూ..

వజ్రపుకొత్తూరు మండలం పూండి వద్ద గేటును మూసి అండర్ పాసేజ్ ఏర్పాటు చేశారు. వర్షం పడినప్పుడు వరద నీరు దీని నుంచి వెళ్లకుండా ఉండటానికి పైన రేకుల షెడ్డు నిర్మించలేదు. రోడ్డు దెబ్బతింటుండటంతో ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. ఈ విషయమై స్టేషన్ మాస్టర్ కృష్ణారావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

జీవనోపాధుల మెరుగుకు కృషి

మాట్లాడుతున్న ఏపీఎం ప్రసాదరావు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: గ్రామైక్య సంఘాల ద్వారా డ్వాక్రా మహిళలు జీవనోపాధులు మెరుగుపరుచుకునేలా కృషి చేయాలని ఏపీఎం ప్రసాదరావు అన్నారు. వజ్రపుకొత్తూరులోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం వీవోఏలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం ఉపాధి రంగాలపై అర్హులు ఆసక్తి పెంచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రుణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఎంఎస్ అధ్యక్షురాలు కోడ సరస్వతి, నక్క చంద్రకళ, నిర్మల, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

అవీ..ఇవీ..అన్నీ

ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ ప్రదానం



పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం చిన్నబడాంకు చెందిన అట్టా ఫణీంద్రకుమార్ ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ పట్టా సాధించారు. బెంగళూరులోని ఐఐఎస్సీలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో డీన్ ఆఫ్ మెకానికల్ సైన్సెస్ ఆచార్య సత్యం సుహాస్ నుంచి పట్టా అందుకున్నారు. బెంగళూరులోని డీఆర్‌డీవోలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో రీసెర్చ్ సైంటిస్ట్‌గా ఎంపికవడంతో తాత్కాలిక ప్రాతిపదికన పని చేస్తున్నారు. - న్యూస్‌టుడే, పలాస

జనాభా పెరుగుదలతో అభివృద్ధికి ఆటంకం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: జనాభా పెరుగుదల దేశాభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని ప్రిన్సిపల్ ఎం.భాస్కరరావు అన్నారు. కవిటి ఎస్‌వీజే డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, అధ్యాపకులు మాట్లాడారు. ప్రస్తుతం దేశ జనాభా 145 కోట్లకు పైగా ఉందని.. పెరిగే కొద్దీ విద్య, వైద్య సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పన ప్రభుత్వానికి భారంగా మారుతాయని పేర్కొన్నారు. అధ్యాపకులు పి.సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పీవోలు ఆర్.మహేశ్, జి.జగన్నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గేదెల పట్టివేత

కంచిలి, న్యూస్‌టుడే: కంచిలి మండల పరిధి జాతీయ రహదారి పైవంతెన వద్ద శుక్రవారం పోలీసులు 17 గేదెల్ని అక్రమంగా తరలిస్తున్నారని గుర్తించి పట్టుకున్నారు. గొల్లపుట్టుగ గ్రామానికి చెందిన కొర్రాయి దుర్యోధనకు చెందిన జీవాలను తమిళనాడుకు చెందిన లారీలో అలమండ సంతకు తరలిస్తుండగా పట్టుకున్నారు. వాహన చోదకుడు లక్ష్మణ్, పశువుల యజమానిపై ఏఎస్సై బి.కృష్ణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ బాధ్యతల స్వీకరణ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా యర్రా బాసుదేవు ప్రధాన్, సభ్యులుగా సిందుల గున్నయ్య, బొగిడియా భారతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. అనంతరం ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను కలిసి సామంత సామాజికవర్గాన్ని గుర్తించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. దుర్యోధన ఖగాష్, దొందవని, కృష్ణమురళి, రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అంకితభావంతో కూడిన విధులతో గుర్తింపు

ఏడీఏ జగన్‌మోహన్‌రావును సత్కరిస్తున్న వ్యవసాయాధికారులు

సోంపేట, పలాస, న్యూస్‌టుడే: రైతులకు అంకితభావంతో కూడిన సేవలందించి వ్యవసాయాధికారులు మంచి గుర్తింపు పొందారని ఏడీఏ టి.భవానీశంకర్ (సోంపేట) అన్నారు. బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఏడీఏ జగన్‌మోహన్‌రావు, వ్యవసాయాధికారులు ధనుంజయ, భార్గవి, అప్పారావు, సిబ్బంది కిరణ్, చిట్టిలను సోంపేటలోని వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. సోంపేట, కవిటి మండల వ్యవసాయాధికారులు బి.నర్సింహమూర్తి, పి.శ్రీదేవి పాల్గొన్నారు. ❖ ప్రజలకు మెరుగైన సేవలందిస్తే గుర్తింపు లభిస్తుందని ఏడీఏ ఎం.రామారావు (పలాస) అన్నారు. ఏడీఏగా పని చేసి బదిలీపై వెళ్లిన ఎల్‌పీ మధు, వజ్రపుకొత్తూరు ఏవో కిరణ్‌వాణి, సీనియర్ అసిస్టెంట్ రాజేష్, ఉద్యాన శాఖాధికారిణి శిరీషను ఘనంగా సత్కరించారు. వ్యవసాయాధికారులు పోలారావు, నాగరాజు, దానకర్ణుడు, ఉద్యాన శాఖాధికారి శంకర్‌దాస్, ఉద్యోగులు పాపారావు, గిరి శ్రీనివాసరావు, జ్యోత్స్న, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే సామాజిక స్పృహ అవసరం

ఇంటరాక్ట్ క్లబ్ కార్యవర్గ ప్రతినిధులను అభినందిస్తున్న రొటేరియన్లు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే చదువుతో పాటు, సామాజిక చైతన్యం, సేవాదృక్పథం అవసరమని రోటరీ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా.టి.మోహన్ వెంకటేశ్, కాదా రామకోటి అన్నారు. ఇచ్ఛాపురం రోటరీ క్లబ్ సామాజిక భవనం ఆవరణలో శుక్రవారం ఇంటరాక్ట్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.దక్కత త్రినాథరెడ్డి, రొటేరియన్లు జోహర్‌ఖాన్, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, పాక తులసీదాస్, డా.వేదవ్యాస్ తదితరులు నూతన సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాదాలక్ష్మీ కాంతమ్మ పుర బాలికోన్నత పాఠశాల, స్వర్ణభారతి, శాంతినికేతన్, జ్ఞానభారతి, రవీంద్రభారతి, సత్యసాయి, హెర్బన్ పాఠశాలల నుంచి 20 మంది విద్యార్థులతో కూడిన ఇంటరాక్ట్ క్లబ్‌లు ఏర్పాటు చేశారు. పి.దినేశ్‌కుమార్, కె.రామారావు, ఎల్‌సీరావు, కృష్ణారావు తదితరులు పాల్గొని సహకారం అందించారు.

అభివృద్ధి లక్ష్యాలపై నివేదిక రూపొందించండి

ప్రసంగిస్తున్న ఎంపీడీవో త్రినాథ్

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో 2023-24కు సంబంధించి పురోగతి సూచిక 2.0 సిద్ధం చేయాలని ఎంపీడీవో త్రినాథ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 29 అంశాలు, 9 అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి అన్ని శాఖల ప్రగతి సూచికలపై నివేదిక రూపొందించి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఏవో శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖాధికారిణి పి.శ్రీదేవి, డెప్యూటీ ఎంపీడీవో అబ్దుల్‌ఖాన్ పాల్గొన్నారు.

శాకంబరిగా విజయదుర్గ



సోంపేటలో శుక్రవారం విజయదుర్గ అమ్మవారిని శాకంబరిగా అలంకరించి పూజలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాట్లు చేసింది. - న్యూస్‌టుడే, సోంపేట

బస్ షెల్టర్‌ను బాగు చేశారు

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పాత బస్టాండు వద్ద ఉన్న ప్రయాణికులు వేచి ఉండే మందిరాన్ని పుర సిబ్బంది శుభ్రం చేశారు. బస్ షెల్టర్ పరిసరాలు అధ్వానంగా ఉన్నాయని ఓ ప్రయాణికుడు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకురాగా కమిషనర్ నల్లి రమేష్ స్పందించారు. పారిశుద్ధ్య విభాగాధికారి పి.ఉపేంద్రకుమార్ పర్యవేక్షణలో సిబ్బంది శుభ్రం చేసి బ్లీచింగ్, పొడి సున్నం వేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పైపులైన్ల ఏర్పాటుకు రూ.లక్ష మంజూరు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం మండల పరిధి ముచ్చింద్ర పెద్ద వీధిలో ఎక్కడ చూసినా మురుగు నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే రెండు, మూడు రోజులు ఇళ్లకే పరిమితమవుతున్నారని 'ఈనాడు'లో ఈ నెల 9న 'వ్యాధుల కాలం..ఇలాగైతే కష్టం' శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఎంపీడీవో కె.రామారావు స్పందించారు. శుక్రవారం ఆ ప్రాంతంలో మురుగు తొలగించి సమస్య పరిష్కరించారు. పైపులైన్ల ఏర్పాటుకు రూ.లక్ష మంజూరు చేశామని.. రెండు రోజుల్లో పనులు ప్రారంభించి శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.

చెత్త కనిపిస్తే ఊరుకోం

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: 'రోజూ ఒక గ్రామం వస్తాం. ఏ ఊరు వస్తామో ముందు రోజే చెబుతాం. ఉదయం ఎనిమిదిన్నర గంటల లోపే చేరుకుంటాం. అప్పటికి సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి. ఎక్కడైనా చెత్త కనిపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం' అని పలాస ఎంపీడీవో కారగ్గి వసంతకుమార్ అన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలు సచివాలయం పరిధిలో పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. పలాస మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఉదయం, సాయంత్రం తనిఖీ చేస్తామని.. కార్యాలయాల్లో లేని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు, పాల్గొన్నారు.

వారధి శిథిలం.. ప్రాణాలెలా పదిలం?

బాహుదా కాలువపై శిథిలావస్థకు చేరిన వంతెన

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నిర్లక్ష్యంగా వ్యవహరించి బాహుదా వంతెనను కూల్చేశారు. ఆ తరువాత పునర్నిర్మాణం అన్నారు. రాళ్లు పోగేసి అనుసంధానం చేశారు. రూ.40 లక్షలు వెచ్చించినా చిన్న వాహనాలకే పరిమితమైంది. రూ.కోట్లతో కొత్త వంతెన పేరిట కాగితాలపై లెక్కలు చూపి టెండరు కాకుండానే వైకాపా ప్రభుత్వ పెద్దలు చీకట్లో శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. వంతెన నిర్మించకపోయినా ప్రత్యామ్నాయ రహదారిలో చిన్న వంతెనలు, శిథిల కల్వర్టుల బలోపేతానికి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టణ వాసుల్లో ఆందోళన

బాహుదా నది వంతెన భాగం కూలిపోయిన నేపథ్యంలో 2023 మే నుంచి బెల్లుపడ మీదుగా అన్ని వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ మార్గంలో బెల్లుపడ ఛానల్‌పై చిన్న వంతెన ఉంది. రైతుల అవసరాలకు సిమెంట్ గొట్టాల ఆధారంగా కల్వర్టు మాదిరిగా నిర్మించారు. ప్రత్యామ్నాయ మార్గంగా వినియోగిస్తుండటంతో పట్టణ వాసుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

పొంచి ఉన్న ప్రమాదం

బరువైన వాహనాల రాకపోకలతో వంతెన పట్టు తప్పే ప్రమాదం పొంచి ఉంది. ఒడిశా నుంచి అక్కడికే వెళ్లే బస్సులు ఇదే మార్గంలో తిరుగుతున్నాయి. జాతీయ రహదారికి అనుసంధానంగా

రాకపోకలకు వాహనదారుల బెంబేలు

బెల్లుపడ ఇరుకు వీధుల మీదుగా ఉన్న దారిలో వాహనాల రాకపోకలు ఇబ్బందికరం.. ప్రమాదకరమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

❖ ఈ మార్గంలో పాఠశాలలు, వైద్యశాలలున్నాయి. భారీ వర్షాలు కురిస్తే చిన్న వంతెనకూ ముప్పు ఉంటుందని బెల్లుపడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాహుదా నదిపై తాత్కాలిక పనులతో పాటు చిన్న వారధినీ పటిష్ఠం చేయాలని కోరుతున్నారు. నదిపై కొత్త వంతెన నిర్మాణానికి రూ.23 కోట్లతో ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించింది. ఆయా పనులు త్వరగా చేపట్టి శిథిల వంతెనలను బలోపేతం చేయాలని.. రోడ్డును విస్తరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం..

వంతెన కూలిన తరువాత ప్రత్యామ్నాయ రహదారిగా దీన్ని గుర్తించే సందర్భంలో అధికారులు, నాయకులు పరిశీలించారు. ప్రస్తుతానికి ఇబ్బంది లేకపోయినా దీర్ఘకాలానికి ఉపయోగపడదు. నీరు చేరితే ఎలా ఉంటుందనే విషయమై పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతాం. ప్రమాదాల నివారణకు హెచ్చరికలు, తెలుపు గీతలు, వేగ నియంత్రికలు ఏర్పాటు చేశాం. పాత జాతీయ రహదారిపై వంతెనకు భారీ వాహనాల భారం లేదు. -రామినాయుడు, డీఈఈ, ఆర్‌అండ్‌బీ శాఖ

వరుస పద్ధతి నాట్లతో ప్రయోజనాలు

కంచిలి మండలం కొత్త అంపురం గ్రామానికి చెందిన మద్ది పార్వతి పొలంలో శుక్రవారం వరుస పద్ధతిలో నాట్లు వేసే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ విభాగం మండల యాంకర్ శివానందం మాట్లాడుతూ విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి ఘనజీవామృతం వేసి వరుసల పద్ధతిలో నాటితే సులభంగా కలుపు తీయొచ్చని.. రైతులకు ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. దేశవాళీ విత్తనాలు ఈ ప్రాంత వాతావరణ పరిస్థితులను తట్టుకుంటాయని వివరించారు. భవాని, రేవతి, మీనా, విజయలక్ష్మి, శ్రీదేవి, రైతులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

నెట్‌వర్క్ లేక..సేవలందక

ఇచ్ఛాపురం ఉప తపాలా కార్యాలయంలో సేవలు స్తంభించాయి. కొన్ని రోజులుగా నెట్‌వర్క్ లేదని వెలుపల బోర్డు పెడుతున్నారు. సాంకేతిక సమస్యను సరిచేసి సేవల్ని పునరుద్ధరించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజూ తపాలా కార్యాలయానికి వచ్చి నిరాశతో వెనుదిరుగుతున్నామని పలువురు వాపోయారు. ఈ విషయమై శుక్రవారం సిబ్బందిని నిలదీయడంతో పురుషోత్తపురం గ్రామీణ తపాలా కార్యాలయానికి వెళ్లాలని సలహా ఇస్తున్నారని విమర్శించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని సిబ్బంది తెలిపారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలు వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం పెద్దతామరాపల్లిలోని రెల్లివీధిలో రక్షిత మంచినీటి పథకం మోటారు మరమ్మతులకు గురైంది. తాగునీటికి ఇక్కట్లు ఎదుర్కొంటున్నాం. సంబంధిత అధికారులు స్పందించాలి. - మండల జడ్డయ్య, స్థానికుడు

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తాం. మోటారు బాగు చేయించి, ఇబ్బందులు తీరుస్తాం. - లక్ష్మణరేఖ, పంచాయతీ కార్యదర్శి, పెద్ద తామరాపల్లి - న్యూస్‌టుడే, నందిగాం

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

వసుధైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని 40 మంది పేద విద్యార్థులకు టెక్కలిలో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి తిరుమలచైతన్య శుక్రవారం ఈ కార్యక్రమంలో పాల్గొని తాను సైతం ఒక సైకిల్ వితరణకు నిధులు అందించారు. ఫౌండేషన్ ప్రతినిధులు పూజారి హరిప్రసన్న, ఈశ్వరరావును అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు తులసీరావు, చిన్నారావు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, టెక్కలి, సంతబొమ్మాళి

చిత్తశుద్ధితో పనిచేయాలి

బుడితి ఆసుపత్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

సారవకోట, న్యూస్‌టుడే: వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. మండలంలోని బుడితి సామాజికాసుపత్రిని శుక్రవారం ఆయన పరిశీలించారు. జీజీహెచ్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేసుకున్న ఇద్దరు బాలింతలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులకు చెప్పారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందన్నారు. ప్రసూతి వార్డులోని రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బగ్గు అర్చన, ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, సర్పంచి పొన్నాన శంకరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక వినతుల విభాగాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కొత్తూరు మండలం అల్లి గ్రామానికి చెందిన వారు తాగునీటి సమస్య పరిష్కరించాలని, బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరారు. హిరమండలం బస్టాండు కూడలి వద్ద మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు కాలువలు నిర్మించాలని కోరారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రాలు అందించారు.

బస్సుల్లేక కష్టబడి..!

- న్యూస్‌టుడే, సారవకోట, జలుమూరు, నరసన్నపేట గ్రామీణం

బస్సు సౌకర్యం లేక విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. గతంలో కొన్ని గ్రామాలకు ఆర్టీసీతో పాటు ప్రైవేటు సర్వీసులు నడిపేవారు. ఆటోల సంఖ్య పెరగడంతో బస్సుల్లో ప్రయాణించే వారు తగ్గిపోయారు. దీంతో చాలా వరకు వాటిని నిలిపేశారు. దూర ప్రాంతాల్లోని పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు వేరే దారి లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. మరి కొంత మంది సైకిళ్లతో వస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

★ టెక్కలి నుంచి చిన్నగుజ్జువాడ, సారవకోట మీదుగా శ్రీకాకుళానికి గతంలో ఆర్టీసీ బస్సు నడిచేది. టెక్కలి నుంచి బొంతు కూడలి మీదుగా మరో సర్వీసు తిరిగేది. వీటిని ప్రస్తుతం నిలిపేశారు.

★ నరసన్నపేట నుంచి తలతరియా, పెద్దదూగాం, కరవంజ మీదుగా బుడితి, శ్రీకాకుళం నుంచి తిలారు నడిచే బస్సులను ఆపేశారు. నరసన్నపేట నుంచి లుకలాం, సుందరాపురం, రెల్లివలస, చోడవరం వరకు రాకపోకలు చేసేవి. ప్రస్తుతం అవి లేక విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. కొన్నిచోట్ల సర్వీసులను తగ్గించడంతో కిక్కిరిసి ప్రమాదకరంగా రాకపోకలు చేస్తున్నారు.

దూరప్రాంతాల నుంచి వచ్చేవారు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
సారవకోట	79	410
జలుమూరు	77	355

జలుమూరు కూడలిలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు

రోడ్లు బాగుపడినా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా చాలా వరకు రోడ్లను అభివృద్ధి చేశారు. రహదారులు అద్దంలా మారినా గతంలో నిలిపేసిన సర్వీసులను పునరుద్ధరించేందుకు అధికారులు దృష్టి పెట్టడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తల్లిదండ్రులకు తెలియజేస్తున్నాం

ప్రాథమిక స్థాయి విద్యార్థులు కిలోమీటరు దాటితే, ఉన్నత పాఠశాల పిల్లలకు 3 కిలోమీటర్లు మించితే రవాణా ఛార్జీల కింద ప్రభుత్వం ఏడాదికి రూ.6 వేలు చొప్పున చెల్లిస్తుంది. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తున్నాం. ఏడాదిలో రెండు విడతలుగా ఈ మొత్తాన్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్టీసీ బస్సులకు సంబంధించి ఉన్నతాధికారులతో మాట్లాడతాం. - వెంకటరమణ, మాధవరావు, సారవకోట, జలుమూరు ఎంఈవోలు

పనికిరాని మొక్కల తొలగింపు

స్పందనకు వందనం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని విద్యుత్తు నియంత్రికలకు అల్లుకున్న పనికిరాని మొక్కల్ని ఆ శాఖ సిబ్బంది తొలగించారు. 'అల్లుకున్న నిర్లక్ష్యం' శీర్షికతో 'ఈనాడు'లో శుక్రవారం వార్త ప్రచురించడంతో ఏఈ మురళీమోహన్ స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

నరసన్నపేట, టెక్కలి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. నరసన్నపేటలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ★ తిర్లంగిలో టెక్కలి తెదేపా మండలాధ్యక్షుడు శేషగిరిరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

అటవీ హక్కులపై అవగాహన

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: దబర గ్రామంలో కొత్తగూడ వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అటవీ హక్కుల చట్టం 2006 పై గిరిజనులకు అవగాహన కల్పించారు. చిరంజీవి, నాగరాజు, కల్యాణి, హరిశ్చంద్రరావు కార్యక్రమంలో మాట్లాడారు. చిన్నసున్నాపురం, గొడ్డ, పొగడవెల్లి, సవర ఆంజనేయపురం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అనంతరం సిరి కంది, జొన్న విత్తనాలు పంపిణీ చేశారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా

సారవకోట మండలంలోని చీడిపూడి గ్రామం వద్ద బీటీ రోడ్డుపై గొయ్యి ఏర్పడటంతో రాకపోకలు చేసేవారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాద సూచికగా స్థానికులు గోతిలో రాళ్లు, సంచిని ఏర్పాటు చేశారు. నిత్యం రద్దీగా ఉండే మార్గంలో పరిస్థితి ఇలా ఉండటంపై పలువురు పెదవి విరుస్తున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ర.భ.శాఖ ఏఈ సరోజ వద్ద ప్రస్తావించగా.. సమస్యను పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, సారవకోట

వానాకాలం.. అయినా పట్టించుకోం

పోలాకి మండలంలోని పల్లిపేట కాలనీ ఎదురుగా ఉన్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ పనికిరాని మొక్కలు దట్టంగా పెరిగిపోయాయి. అసలే వర్షాకాలం కావడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది మరమ్మతులు చేపట్టాలన్నా ఇబ్బంది నెలకొందని చెబుతున్నారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, పోలాకి

వాహనదారుల ఉక్కిరిబిక్కిరి

కోటబొమ్మాళి సామాజికాసుపత్రి ఎదురుగా జాతీయ రహదారి పక్కన వ్యర్థాలకు నిప్పు పెడుతుండటంతో పొగతో వాహనదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రిలోని రోగులు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని పలువురు వాపోతున్నారు. సమస్యపై ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్‌ను వివరణ కోరగా.. ఇక్కట్లు తీరుస్తామని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

కేంద్రం ఉన్నా.. ఉపయోగం సున్నా

ఎల్ఎన్‌పేట మండలం ఎంబరాం పంచాయతీ బొడ్డవలస గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా మారింది. పంచాయతీ పరిధిలో మూడు గ్రామాలున్నాయి. ఆయా చోట్ల సేకరించిన చెత్తను ఊరి బయట వేస్తున్నారు. అధికారులు స్పందించి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా. . సిబ్బందికి తెలియజేస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

రోడ్డుపైకి కొమ్మలు.. తప్పని పాట్లు

నరసన్నపేట మండలం ఉప్పరిపేట- డోలపేట రహదారిలో చెట్ల కొమ్మలు రహదారి పైకి వ్యాపించడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని, రాత్రి వేళల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ డీఈఈ సత్యంనాయుడు వద్ద ప్రస్తావించగా.. సిబ్బందికి తెలియజేసి, జంగిల్ క్లియరెన్స్ చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

ఎట్టకేలకు మోక్షం.. గుత్తేదారుల హర్షం

విద్యుత్తునగర్‌లో నిర్మించిన రహదారి

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

వైకాపా నిర్వాకంతో నిలిచిపోయిన ఉపాధి హామీ పథకం బిల్లులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. కేంద్రం ఆమోదం లభించినట్లు కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. టెక్కలి డివిజన్‌లోని 11 మండలాల్లో బకాయిలున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

రావాల్సిన నిధులు

మండలం	రూ.లక్షల్లో
టెక్కలి	89.21
నందిగాం	45.56
సంతబొమ్మాళి	70.2
కోటబొమ్మాళి	46.89
పలాస	6.98
మందస	2
వజ్రపుకొత్తూరు	19.64
ఇచ్ఛాపురం	19.37
కంచిలి	14.74
కవిటి	18
సోంపేట	9.84

మరిన్ని పనులకు ఆస్కారం.. టెక్కలి డివిజన్‌కు సంబంధించి 2018- 19కి చెందిన సుమారు 3.42 కోట్లు చెల్లించాల్సి ఉంది. అవి పూర్తయితే మరిన్ని పనులు చేసేందుకు ఆస్కారం లభిస్తుంది.
– సూర్యప్రకాశరావు, ఈఈ, పీఆర్, టెక్కలి

జనాభా నియంత్రణతో ప్రగతి

టెక్కలి పట్టణం, పాతపట్నం, నరసన్నపేట, న్యూస్‌టుడే: జనాభా నియంత్రణతో ప్రగతి సాధించొచ్చని వక్తలు పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలు విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. నిరక్షరాస్యత, అవగాహన లోపమే జనాభా పెరుగుదలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ర్యాలీలు చేపట్టారు.

నరసన్నపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రదర్శన

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినికి బహుమతి అందిస్తున్న అధ్యాపకులు

ఖరీఫ్‌కు సన్నద్ధం కావాలి

కొత్తూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్‌కు ప్రకృతి సేద్యం సిబ్బంది సన్నద్ధం కావాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల వెలుగు సమాఖ్య కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. డివిజన్ బాధ్యుడు గోవింద్‌రెడ్డి, ఎంటీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు సారె సమర్పణ

కోటబొమ్మాళి: ఊడికలపాడులో గ్రామదేవతలకు శుక్రవారం సారె సమర్పించారు. పరిసర గ్రామాల భక్తులు పాల్గొని పూజలు చేశారు. చంద్రశేఖర్, కరుణాకరరావు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి

సారవకోట, న్యూస్‌టుడే: రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. చీడిపూడి కల్యాణ మండపంలో శుక్రవారం స్థానిక యువత నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్పంచి శంకరరావు, పార్టీ మండలాధ్యక్షుడు వెంకటరమణ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి పట్టణంలోని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెదేపా నేతలు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న సత్యసాయినగర్‌లో రూ.10లక్షల అంచనాతో సీసీ రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. మామిడి రాము, మెండ దమయంతి పాల్గొన్నారు.

వసపలో పూరిల్లు దగ్ధం

కొత్తూరు, న్యూస్‌టుడే: వసప ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న పూరిల్లు దగ్ధమైంది. గురువారం రాత్రి పది గంటల సమయంలో ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన ఎం.శంకరరావుకు చెందిన ఈ దుకాణంలో ఇటీవల మిన్నారావు అనే యువకుడు హత్య జరిగిన సంగతి తెలిసిందే. ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

వ్యభిచారం జరుగుతోందంటూ ఇంటికి తాళం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: బూరగాంలోని ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతోందంటూ కొంత మంది మహిళలు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత ఇంటికి బయట నుంచి తాళం వేసి పోలీసులకు సమాచారమందించారు. ఏఎస్సై కేశవరావు గ్రామానికి చేరుకుని విచారించారు. అత్తాకోడళ్ల మధ్య విభేదాల కారణంగా అత్త కొన్నాళ్లుగా వేరుగా ఉంటోందని, ఆమె స్థానికుల్ని రెచ్చగొట్టడంతో తప్పుడు ప్రచారం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లో వారు అంతా దగ్గరి బంధువులు, స్నేహితులేనని చెప్పారు.

విద్యుత్తు కోతలతో ఇక్కట్లు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళిలో నిర్వహణ పనులతో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపేయడంతో స్థానికులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఇన్‌ఛార్జి ఏఈ కృష్ణ చెప్పారు.

బాధ్యతల స్వీకరణ

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులుగా కె.అప్పలరాం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆయన బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన శ్యాంసుందరరావు ఆమదాలవలస బదిలీ అయినట్లు తెలిపారు.

శక్తియాప్‌తో మహిళలకు రక్షణ

జలుమూరు, న్యూస్‌టుడే: శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ లభిస్తుందని శక్తి టీం ఇన్‌ఛార్జి ఎస్సై బాలకృష్ణ అన్నారు. చల్లవానిపేటలోని వంశధార డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రధానాచార్యులు చిన్నారావు పాల్గొన్నారు.

కలమటను కలిసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రతినిధులు

బీసీలకు అండగా ప్రభుత్వం

కొత్తూరు, న్యూస్‌టుటుడే: బీసీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూటికుప్పల సురేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి కిల్లి కుమారస్వామి, ప్రతినిధులు మాతలలో శుక్రవారం కలమటని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను సన్మానించారు.

కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అవసరం

నరసన్నపేట, న్యూస్‌టుడే: అపరిష్కృతంగా ఉన్న కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అవసరమని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి సూచించారు. స్థానిక కోర్టు కార్యాలయంలో శుక్రవారం న్యాయవాదుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేసుల రాజీకి సిబ్బంది కృషి చేయాలని చెప్పారు. ఏపీపీ సంతోషిణి, న్యాయవాదులు గణేష్, అప్పారావు, నర్సింగరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి వాణి

అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయండి

మెళియాపుట్టిలో ప్రసంగిస్తున్న డీఎల్‌పీవో అలివేలుమంగమ్మ

మెళియాపుట్టి, నందిగాం, పోలాకి, జలుమూరు, కొత్తూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని టెక్కలి డీఎల్‌పీవో అలివేలు మంగమ్మ అన్నారు. మెళియాపుట్టి మండల పరిషత్తు కార్యాలయంలో సచివాలయం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ పండా ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ★ 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నందిగాం మండలంలో ఉన్న గ్రామాలకు సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవో కుమార్ పట్నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయలో నిర్వహించిన గ్రామ సచివాలయ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ★ పోలాకిలో ఎంపీడీవో జి.వి.రవికుమార్, ఈవోపీఆర్డీ బి.పద్మావతి, జలుమూరులో ఎంపీడీవో కె.అప్పలనాయుడు, కొత్తూరులో ఎంపీడీవో నీరజ, ఉప ఎంపీపీ ఎల్.తులసీవరప్రసాద్, బీవీఆర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

డెంగీ నివారణ అందరి బాధ్యత

ర్యాలీ చేస్తున్న వైద్యసిబ్బంది

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో డెంగీ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఎల్ఎన్‌పేట పీహెచ్‌సీ వైద్యురాలు ఎస్.సునీత పేర్కొన్నారు. జాతీయ డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది ప్రియాంక, వసుధ, పాపారావు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

కొండచిలువ హతం

జలుమూరు, న్యూస్‌టుడే: పెద్దదూగాం వద్ద శుక్రవారం తెల్లవారు జామున స్థానికులు కొండచిలువను హతమార్చారు. పొలం పనులకు బయలుదేరిన రైతులు గ్రామ సమీపంలో సంచరిస్తూ పశువుల శాలలోకి వెళ్లిన కొండచిలువను గమనించారు. మూగజీవాలకు ప్రమాదం వాటిల్లుతుందని గుర్తించి దూరంగా తరలించే ప్రయత్నం చేశారు. అవకాశం లేకపోవడంతో చివరికి హతమార్చారు.

విజ్ఞాన భాండాగారం.. పాఠకులకు వరం

– న్యూస్‌టుడే, నందిగాం

పుస్తకాలు ఆత్మీయ నేస్తాలు. విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. వీటికి నిలయాలైన గ్రంథాలయాలకు పాఠకుల తాకిడి రోజు రోజుకి పెరుగుతోంది. నిరుద్యోగులు పోటీ పరీక్షల నిమిత్తం, వృద్ధులు మహాభారతం, రామాయణం వంటి ఇతిహాసాలను చదివేందుకు, చిన్నారులు కథల పుస్తకాల కోసం వీటిని ఆశ్రయిస్తున్నారు. టెక్కలి నియోజక వర్గంలో టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం మండలాల్లో 4 ప్రభుత్వ గ్రంథాలయాలుండగా టెక్కలిలో మరొకటి ప్రైవేటుగా నిర్వహిస్తున్నారు.

నియోజకవర్గం వివరాలు

గ్రంథాలయం	పుస్తకాలు	పాఠకులు (సుమారు)
టెక్కలి	14,554	140
కోటబొమ్మాళి	3,275	60
సంతబొమ్మాళి	3,386	50
నందిగాం	4,734	70

టెక్కలి గ్రంథాలయంలో పాఠకులు

సౌకర్యాలు కల్పిస్తే మేలు

నియోజకవర్గంలోని 4 ప్రభుత్వ గ్రంథాలయాల్లో కోటబొమ్మాళికి సొంత భవనం లేదు. ఓ పాఠశాలలో దీన్ని నిర్వహిస్తున్నారు. ఎక్కడా మరుగుదొడ్లు లేకపోవడంతో సిబ్బంది, పాఠకులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. భద్రపరిచేందుకు సైతం సామగ్రి లేక పుస్తకాలు పాడవుతున్నాయని గ్రంథ పాలకులు వాపోతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

గ్రంథాలయాల్లోని సమస్యలను సిబ్బంది తెలియజేస్తే, ఉన్నతాధికారులకు నివేదిస్తాం. వారి ఆదేశాల మేరకు అభివృద్ధికి కృషి చేస్తాం. - వీవీజీఎస్ శంకరరావు, కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ

పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నా

ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రంథాలయంలో చదువుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాను. నాతో పాటు చాలా మంది పాఠకులు వస్తున్నారు. ప్రభుత్వం స్పందించి, సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది.
– కొన్న చరణ్‌కుమార్, నందిగాం

దాతలు ముందుకు రావాలి

పోటీ పరీక్షల ప్రకటనలు వెలువడుతుండటంతో నిరుద్యోగులు గ్రంథాలయానికి క్యూ కడుతున్నారు. వారికి కావాల్సిన అన్ని పుస్తకాలు సమకూర్చలేక పోతున్నాం. పుస్తకాలు అందజేసేందుకు దాతలు ముందుకు రావాలి.
- సత్తారు ఉదయకిరణ్, గ్రంథపాలకుడు, నందిగాం

ఏడాదిగా మోసపూరిత పాలన

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం మోసపూరిత పాలన సాగించిందని వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక జమ్ము కూడలిలోని ఓ కల్యాణ మండపంలో శుక్రవారం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధర్మాన కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, పార్లమెంటరీ పార్టీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్

బాధిత కుటుంబాలకు పరామర్శ

జలుమూరు, న్యూస్‌టుడే: బుడితి సీహెచ్‌సీలో శస్త్రచికిత్స వికటించి ఇద్దరు బాలింతలు మృతి చెందిన ఘటన తెలిసిందే. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వారి స్వగ్రామాలు యలమంచిలి, పాగోడు వెళ్లి శుక్రవారం పరామర్శించారు. జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలను ఆదుకునేలా తన వంతు కృషిచేస్తానని తెలిపారు.

బహిరంగ ప్రకటన

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం, టెక్కలి గ్రామ పంచాయతి గ్రామ కాపురస్తులైన ఇంద్రకుమార్ దేవ్, S/o. మేనకేతన్ దేవ్ అను నతను ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తుల విషయమై వాటా నిమిత్తం O.S. No. 07/2025గా మహారాజశ్రీ టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా వేసి ఉన్నారు. అయితే సదరు దావా పెండింగ్‌లో ఉండగా ప్రతివాదులైన దుర్గా శంకర్ ప్రసాద్ దేవ్, S/o. గోవింద్ చంద్ర జగత్ దేవ్ మరియు వగైరాలు దావా ఆస్తి అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నట్లుగా నా క్లైంట్‌కు తెలియవచ్చినది.

సదరు దావా ఆస్తిపై నా క్లైంట్‌కు వారసత్వ హక్కులు ఉన్నందున ఈ పత్రిక ప్రకటన మూలకముగా జన యావన్మందికి తెలియజేయడమైనది. ఎవరైనా అన్యాక్రాంతముగా సదరు భూములు కొనుగోలు చేసినచో వారిపై సివిల్ మరియు క్రిమినల్ చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనబడును అని ఈ బహిరంగ పత్రిక ప్రకటన మూలకముగా జన యావన్మందికి తెలియజేయడమైనది. ఈ క్రింది సర్వే నెంబర్‌లో ఆస్తులు గలవు.

షెడ్యూలు దాఖల ఆస్తి వివరములు: సర్వే నెంబర్: 59-2, 59-3, L.P. No. 1864, ఖాతా నెంబర్ - 892, ఎ. 3.39 సెం., సర్వే నెంబర్: 415/1B/B, Assessment No. 4410, Dr. No. 18-431.

Sd/- Pedada Babu Rao, B.com, B.L. Advocate
Off. & Res: Behind R.D.O's Office, Tekkali-532201, Srikakulam Dist. Cell No. 9849388394.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

శాకంబరిగా సంతోషిమాత

లావేరు మండలం మురపాక పంచాయతీ పీబీ నగర్‌కాలనీలోని సంతోషి మాత ఆలయంలో అమ్మవారిని శుక్రవారం 600 కిలోల కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు కూరగాయలు సమకూర్చారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇలా అమ్మవారిని అలంకరించడం తొలిసారి చెప్పారు. రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషిమాతను దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, లావేరు

తెరపై ఈనాడు

• కిన్నెర: ఓ భామా.. అయ్యో రామా. • కీర్తన: జురాసిక్ వరల్డ్ రీబర్త్ • కీర్తిక: 3బీహెచ్‌కే • మారుతి: ది 100 • సూర్యమహల్: కన్నప్ప • ఎస్‌వీసీ (రామలక్ష్మణ): కుబేర • సన్ మాక్స్: తమ్ముడు • సరస్వతి: సూపర్‌మ్యాన్

- న్యూస్‌టుడే, పాతబస్టాండ్

అనుమానిత ప్రాంతాల్లో డ్రోన్ నిఘా

ఆమదాలవలస మండలం, పురపాలికలోని అనుమానిత ప్రాంతాల్లో నిరంతరం డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం డ్రోన్ కెమెరాతో పలు అనుమానిత ప్రాంతాలు పరిశీలించినట్లు చెప్పారు. మద్యం, గంజాయి, జూదం, అసాంఘిక కార్యకలాపాలు తదితర చట్ట వ్యతిరేక పనులకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకుంటామని హెచ్చరించారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని పలు వార్డులను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో తెదేపా నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్

● **నాయకుల మధ్య తోపులాట:** అరసవల్లి, ఇల్లీసుపురం వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటిస్తున్న సమయంలో ఇల్లీసుపురం ప్రస్తుత వార్డు ఇన్‌ఛార్జి కోటేశ్వరరావుకు, ఇన్‌ఛార్జి రేసులో ఉన్న మరో వ్యక్తికి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. అనంతరం పంచాయతీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరగా.. అక్కడ కూడా గొడవ జరిగింది.

అవగాహన లేమితోనే అధిక జనాభా

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అవగాహన లేమి కారణంగానే అధిక జనాభా సమస్య తలెత్తుతుందని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కె.సుధ పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం పురుషుల డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ ఉప సంచాలకుడు వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ సమాజ చైతన్యం కోసమే ఈ దినోత్సవం జరుపుతున్నామన్నారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వై.పోలినాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి శ్రీనివాసరావు పాత్రో, వైస్ ప్రిన్సిపల్ ఎం.వి.సత్యనారాయణ అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌ఎస్‌ఎస్ డీడీ వెంకట్ ఉజ్వల్, చిత్రంలో అధికారులు

ఉప్పొంగితేనే గుర్తొస్తాయేమో..

● కూలేందుకు సిద్ధంగా వాగులపై కాజ్‌వేలు

● వర్షాకాలంలో ప్రజలకు తప్పని అవస్థలు

న్యూస్‌టుడే, లావేరు

నదులు, వాగులు, గెడ్డలపై నిర్మించిన కాజ్‌వేలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఏటా వర్షాకాలంలో వీటిపై నుంచి వచ్చిన వరద నీరు పొంగి ప్రవహించి రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి. దీంతో ఇరువైపులా ఉన్న గ్రామస్థులు ఇళ్లకే పరిమితం కావాల్సిన దుస్థితి. ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాల పరిధిలో ఉన్న కాజ్‌వేలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటి స్థానంలో వంతెనలు నిర్మిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం, ఆనక చేతులెత్తేయడం నాయకులకు పరిపాటిగా మారింది. ఫలితంగా ప్రజలు వర్షాకాలంలో నరకయాతన పడుతున్నారు.

శిథిలావస్థకు చేరిన కాజ్‌వేపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు

ఇదీ దుస్థితి..

లావేరు మండలం జాతీయ రహదారి అదపాక కూడలి నుంచి భీమునిపాలెం, అదపాక నుంచి గుర్రాలపాలెం గ్రామాల మధ్య 120 మీటర్ల పొడవున ఉన్న పెద్దగెడ్డ వర్షాకాలంలో ఉప్పొంగుతుంది. దీనిపై నుంచి సుమారు 30 గ్రామాల ప్రజలతో పాటు జి.సిగడాం, పొందూరు మండలాలకు చెందిన వారు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఎగువన ఉన్న విజయనగరం జిల్లాలో భారీ వర్షాలు కురిస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. సుమారు 80 మీటర్ల వరకు కాజ్‌వే శిథిలావస్థకు చేరుకుంది. గత ప్రభుత్వ హయాంలో వంతెన నిర్మాణానికి సుమారు రూ.10 కోట్లతో ప్రతిపాదనలు పంపినా కాగితాలకే పరిమితమయ్యాయి.

అదపాకలో వరద ప్రవాహ సమయంలో కాజ్‌వే దాటుతున్న స్థానికులు (పాత చిత్రం)

● రణస్థలం మండలంలోని పాతర్లపల్లి సమీపంలో ఉన్న భద్రకాళి అమ్మవారి ఆలయం సమీపంలోని ఉన్న గెడ్డవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. ఆ సమయంలో సుమారు 15 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. దీంతో పాటు సంచాం, మత్స్యకార గ్రామాలకు సమీపంలో ఉన్న కాజ్‌వేలు వర్షాకాలంలో ఉప్పొంగిపోతాయి. ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాల పరిధిలో పలు గ్రామాల మధ్య ఉన్న గెడ్డవాగులు చిన్నపాటి వర్షం కురిసినా వరద కాజ్‌వేలపై ప్రవహించి రాకపోకలు నిలిచిపోతాయి.

ప్రతిపాదనలు పంపించాం..

లావేరు మండలంలోని అదపాక, పాతరౌతుపేట, నేతేరు, లక్ష్మీపురం గ్రామాలకు ఆనుకుని పెద్దగెడ్డపై ఉన్న కాజ్‌వే స్థానంలో వంతెనల నిర్మాణానికి రూ.40 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. - ఎం.అంజనేయరాజు, ఆర్అండ్‌బీ ఏఈఈ

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: మండలంలో పొన్నాడ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ యోగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. పొన్నాడ, కొత్తపేట, వెంకటస్వామిపేట, తెప్పలవలస, సెడిదిపేట, మాలమజ్జిల తదితర గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

14న ఉద్యోగ మేళా

పాతబస్టాండ్: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 14 ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రులను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆరోజు ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిర్లక్ష్యం పెరిగిందిలా..

ఆమదాలవలస మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం ఆవరణలోని ఖాళీ స్థలంలో పనికిరాని మొక్కలు పెరిగిపోతున్నాయి. ఇక్కడే సమావేశాలు, మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నారు. ఈ ప్రాంతంలో విష సర్పాలు సంచరిస్తున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి వాటిని తొలగించాలని కోరుతున్నారు. దీనిని ఎంపీడీవో వెంకటరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

వంటతో తంటా..

రణస్థలం మండలంలోని నారువ ఉన్నత పాఠశాలలో ఆరుబయటే వంట చేస్తున్నారు. వంటగది చిన్నదిగా ఉండటం, గ్యాస్ లేక ఆరుబయట కట్టెలతో వండుతున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 98 మంది విద్యార్థులున్నారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు వద్ద ప్రస్తావించగా చిన్నగదిలో వంట చేయడానికి వీలు పడటం లేదు. గతంలో ఇక్కడ పనిచేసిన భోజన కార్మికులు గ్యాస్‌ను తీసుకెళ్లిపోవడంతో కట్టెలతో వండుతున్నారు. ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లామన్నారు. - న్యూస్‌టుడే, రణస్థలం

ఎండకు ఎండాలి.. వానకు తడవాలి

శ్రీకాకుళంరోడ్డు రైల్వేస్టేషన్‌లో నాలుగు ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. అందులో ప్రధానంగా రెండు, మూడు ప్లాట్‌ఫాంలపైన ప్రయాణికుల రద్దీ ఉంటుంది. అక్కడ పైకప్పు లేకపోవడంతో ఎండైనా, వానైనా.. ఆ చోట నిలబడి రైలు ఎక్కుతున్నారు. ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ ఉమామహేశ్వరరావు వద్ద ప్రస్తావించగా 'స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, త్వరలోనే పైకప్పు పనులు ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

మొక్కుబడి పనులతో అవస్థలు

శ్రీకాకుళం నగరం బలగ ప్రధాన మంచినీటి సరఫరా కేంద్రం నుంచి పలు ప్రాంతాలకు తాగునీరందించే ప్రధాన పైపులైనుకు కొత్తవంతెన వద్ద పెద్ద గండం పడింది. కొద్ది రోజులుగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో నీరు వృథాగా పోతోంది. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురించగా.. సిబ్బంది గురువారం మొక్కుబడిగా మరమ్మతులు చేశారు. అవి అక్కరకు రాకపోవడంతో శుక్రవారం నుంచి మళ్లీ తాగునీరు పైపులైను నుంచి లీకవుతోంది. ఈ విషయమై కమిషనర్‌ను వివరణ కోరగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

మట్టి రోడ్డేశారు..

స్పందనకు వందనం

ఆమదాలవలస మండలం పొన్నాంపేటకు వెళ్లే రహదారిలో కల్వర్టు చెరువు గట్టుపై చెత్త పేరుకుపోవడంతో ఆ మార్గంలో రాకపోకలు చేసేవారు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 3న 'తీరు మారదు చెత్త తొలగదు' శీర్షికన వచ్చిన వార్తకు స్పందించారు. చెత్తను తొలగించి రూ.50 వేలతో మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

పనికిరాని మొక్కల తొలగించారు

లావేరు మండల కేంద్రంలో ఉన్న గృహనిర్మాణశాఖ కార్యాలయ ఆవరణ పనికిరాని మొక్కలను సిబ్బంది తొలగలించారు. దీనిపై ఈ నెల 10న 'కమ్మేసిన నిర్లక్ష్యం' శీర్షికన వచ్చిన వార్తకు ఆ శాఖ ఏఈ రమేష్ స్పందించారు. - న్యూస్‌టుడే, లావేరు

తెదేపా మండలాధ్యక్షుల ఎన్నిక

ఎం. సురేష్

కె.రవికుమార్

లావేరు, జి.సిగడాం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ లావేరు, జి.సిగడాం మండలాధ్యక్షులుగా ముప్పిడి సురేష్, కుమరాపు రవి కుమార్ ఎన్నికయ్యారు. శుక్రవారం రణస్థలంలోని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు క్యాంపు కార్యాలయంలో ఈ ప్రక్రియ జరిగింది. ఎంపీ ప్రతిపాదించగా డీసీసీబీ ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, ఎచ్చెర్ల నియోజకవర్గం పరిశీలకులు అన్నెపు రామకృష్ణ మద్దతు తెలిపారు. తెదేపా జి.సిగడాం మండల ప్రధాన కార్యదర్శిగా కుదిరిల్ల బుజ్జి, మండల సమన్వయకర్త టంకాల మౌళీశ్వరరావు ఎంపికయ్యారు. పార్టీ నాయకులు చౌదరి నారాయణమూర్తి, తోటయ్యదొర, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం సంతసీతారాంపురం పంచాయతీలోని కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాలలో శుక్రవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. శ్రీ సాయి దంత వైద్య కళాశాల వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ప్రజా దంత ఆరోగ్య వైద్య విభాగం ఆచార్యులు ప్రత్యూష దంత సమస్యలు, వాటి సంరక్షణపై విద్యార్థులు అవగాహన కల్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ కె.మోష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

సాగునీటి కాలువ నిర్మాణానికి సహకరించండి

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామంలో సాగునీటి కాలువ నిర్మాణానికి స్థానిక రైతులు సహకరించాలని డ్వామా ఏపీడీ కె.లోకేశ్వరరావు తెలిపారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం సానివాడ పంచాయతీ పరిధిలో గార మండలం అంపోలు గ్రామానికి చెందిన బరాటం చెరువును ఆనుకుని ఉన్న భూమిలో సాగునీటి కాలువ తవ్వాల్సి ఉండగా.. కొందరు స్థానిక రైతులు అడ్డుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూమిలో తాము సాగు చేసుకుంటున్నామని, న్యాయస్థానంలో కూడా తమకు అనుకూలంగా స్టేటస్ కో వచ్చిందని రైతులు అధికారులకు తెలిపారు. అది డీపట్టా భూమి అని, దీనిపై అన్ని హక్కులు ప్రభుత్వానికి ఉంటాయని రెవెన్యూ సిబ్బంది తెలిపారు. కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనండతో ఎస్సై కె.రాము సిబ్బందితో అక్కడికి చేరుకుని వారికి సర్దిచెప్పారు. శ్రీకాకుళం, గార తహసీల్దార్లు ప్రసాదరావు, చక్రవర్తి, ఎంపీడీవో శైలజ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏపీడీ లోకేశ్వరరావు

సమస్యల పరిష్కారానికి కృషి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు సమస్యలపై వినతులను స్వీకరించారు. నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారమార్గాలకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో మహిళలు ఈ దర్బార్ ద్వారా తమ సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు.

దుర్గమ్మకు సారె సమర్పణ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: మండలం ఫరీదుపేట పంచాయతీ కొయిరాళ్లు కూడలి సమీపంలో ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆషాఢమాసం సారెను భక్తులు సమర్పించారు. వీధుల్లో ఊరేగింపు తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పంటల సాగు విధానం మార్చండి

లావేరు, న్యూస్‌టుడే: వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న వ్యవసాయ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ ఆర్.హరిబాబు అన్నారు. లావేరు మండలంలోని లావేరు, గోవిందపురం గ్రామాల్లో ఫెర్టికమ్, సీడ్‌డ్రిల్, డ్రమ్‌సీడర్ యంత్రాల ద్వారా సాగవుతున్న వరి సాగు ప్రదర్శనను క్షేత్రస్థాయిలో సందర్శించారు. కార్యక్రమంలో రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజరు పి.తవిటినాయుడు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారించండి

లావేరు, న్యూస్‌టుడే: పంచాయతీల్లో మౌలిక, అభివృద్ధి సూచికలపై ప్రతి ఒక్కరూ దృష్టిసారించాలని ఎంపీడీవో పి.వెంకటరాజు అన్నారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎం, సచివాలయం ఉద్యోగులు, పశువైద్యం, విద్యా తదితర శాఖలకు చెందిన అధికారులకు రిసోర్స్‌పర్సన్ శంకరరావు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో-2 మురళీకృష్ణ, ఉప ఎంపీడీవో పద్మజా పాల్గొన్నారు.

దేశ ప్రగతికి జనాభా ఉపయోగపడాలి

పొందూరు, న్యూస్‌టుడే: దేశ ప్రగతికి జనాభా ఉపయోగపడేలా ఉండాలని పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్.మధుసూదనరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతాసాగర్ అన్నారు. శ్రీ రామలింగేశ్వర పార్కులో స్వచ్ఛభారత్ నిధులు రూ.6 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఆమె శంకుస్థాపన చేశారు. నాయకులు తమ్మినేని విద్యాసాగర్, కూన ఆంజనేయులు పాల్గొన్నారు.

వానలు కురవాలని పూజలు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలో వానల కోసం గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. షళంత్రి గ్రామంలోని చిన్న,పెద్దలు కలిసి బిందెలతో శివాలయంలో శివలింగం మునిగేవరకు జలాభిషేకం చేశారు.

పీఏసీఎస్ అధ్యక్షురాలి నియామకం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస కృష్ణాపురం పరపతి సంఘం అధ్యక్షురాలిగా వెంకయ్యపేట గ్రామానికి చెందిన శిమ్మ మాధవిని ప్రభుత్వం నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. మాధవి నియామకంపై తెదేపా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

జి.సిగడాం: గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి కె.అనిత అన్నారు. జి.సిగడాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దస్త్రాలను పరిశీలించారు. వైద్యాధికారులు యశ్వంత్, సుమబిందు, పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయండి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సక్రమంగా వినియోగించాలని ఎంపీడీవో ఎం.పావని కోరారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్(పీఏఐ) శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పరిషత్తు ఏవో బి.వి.ఎస్ ప్రసాద్, ఈవోపీఆర్డీ రామారావు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ ఇంజినీరింగ్ అధికారులకు, ఏఎన్‌ఎంలకు సూచనలు సలహాలు ఇచ్చారు.



గొర్లెవానిపేట వాసికి డాక్టరేట్

గార(వమరవల్లి), న్యూస్‌టుడే: గార మండలం వమరవల్లి పంచాయతీ గొర్లెవానిపేట గ్రామానికి చెందిన రిక్క రాముడికి హోప్ థియోలాజికల్ యూనివర్శిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. సాహిత్యంలో ప్రతిభ కనబరిచినందుకుగాను హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో డైరెక్టర్ ఆఫ్ తెలంగాణ కాకుమాను జ్యోతి చేతులు మీదుగా దాన్ని అందుకున్నట్లు చెప్పారు.

విద్యార్థి దశలో క్రమశిక్షణ అవసరం

బూర్జ, న్యూస్‌టుడే : విద్యార్థి దశలో క్రమశిక్షణతో మెలగడం కీలకమని శ్రీకాకుళం డివిజన్ డీఎస్పీ సీహెచ్.వివేకానంద్ అన్నారు. మండలంలోని ఓవీపేట ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం 'నారీశక్తి' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్సై ఎం.ప్రవల్లిక, సిబ్బంది పాల్గొన్నారు.

లావేరులో సామాజిక తనిఖీలపై గ్రామ సభ

లావేరు, న్యూస్‌టుడే: లావేరు పంచాయతీలో 2024-25 మధ్య రూ.2.02 కోట్లతో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి వారం రోజులగా సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్‌పీ బి.సూర్యనారాయణ తెలిపారు. పంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర్వహించిన తనిఖీలకు సంబంధించిన వివరాలను వెల్లడించినట్లు పేర్కొన్నారు. మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఇనపకుర్తి తోటయ్యదొర, డీఆర్‌పీ రామారావు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేసిన ఇద్దరిపై కేసు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: పోలీసు కేసు లేకుండా చేయిస్తానని డబ్బులు వసూలు చేసిన ఘటనలో ఇద్దరిని శ్రీకాకుళం గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై కె.రాము తెలిపిన వివరాల ప్రకారం.. ఓ యువకుడు నమ్మించి మోసం చేశాడని యువతి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆ కేసును ఆసరాగా తీసుకుని పైల చంద్రశేఖరరావు అనే వ్యక్తి యువకుడి తండ్రి నుంచి రూ.1.50 లక్షలు, బొట్టా శేఖర్ అనే వ్యక్తి రూ.20 వేలు తీసుకున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిన పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని శుక్రవారం న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలు పరిశీలించి న్యాయమూర్తి ఇద్దరికీ బెయిల్ మంజూరు చేశారు.

జిల్లా విశేషాలతో పుస్తకం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా సాంస్కృతిక కళా వైభవం, చారిత్రక, పర్యటక రంగాల విశేషలతో పుస్తకాన్ని రూపొందించనున్నట్లు ఇంటాక్ సంస్థ కన్వీనర్ నూక సన్యాసిరావు, అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాథంనాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటాక్ శ్రీకాకుళం విభాగంలో శాశ్వత సభ్యుడిగా తర్లాడ అప్పలనాయుడిని గుర్తించి పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు.

పోటీతత్వం అలవర్చుకోండి

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు కృషి, పట్టుదలతో పాటు పోటీతత్వాన్ని అలవరుచుకుని క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో రాణిస్తారని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ పి.రాజా అన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం నైర వ్యవసాయ కళాశాలల్లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ జి.జోగినాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

MEGA FREE SEMINAR
SSC-CGL
BANK - POS
Date: 13/07
TIME: 10AM
Free Demo By: Venkata Ramana
IT INSPECTOR
Sri Aa Ka Sa Careers
Near Saraswathi Theater, Srikakulam ✆ 9133006999

CHANGE OF NAME
I, **MORTHA CALEB FELEX** S/O RAJ KUMAR MORTHA previously called as **MORTHA CALAB FELEX**, Presently Residing at D.No 12-2-38 Opp:G.G.H.School, Mandala Veedhi, Srikakulam Town, Mandal and District, Andhra Pradesh 532001, Now changed my name from **MORTHA CALAB FELEX** (Old name) to **MORTHA CALEB FELEX** (New name) henceforth I will be called as **MORTHA CALEB FELEX** for all Purposes.

CHANGE OF NAMES
I, **BESETTY APPALA SWAMY**, S/o. Ramana Rao, R/at Plot No.3, Surya Priya Signature, Visakha A Colony. Srikakulam Town and Municipal Corporation, Srikakulam District, A.P. Have changed my name From **Beseety Appalaswamy** (old name) to **BESETTY APPALA SWAMY** (New Name), My Father name From **Ramanarao Beseety** (Old Name) to **BESETTY RAMANARAO** (New Name). My Mother name From **Padminidevi Beseety** (Old Name) to **BESETTY PADMINIDEVI** (New Name) and my Wife name from **Rajasri Beseety** (Old Name) to **BESETTY RAJSHREE** (New Name) for all practical purposes

కప్పేద్దాం.. అడిగితే చూద్దాం..!

కళింగపట్నం పంచాయతీ అగ్రహారం వద్ద కాలువ కప్పేసి లే అవుట్‌కు వేసుకున్న దారి

గార, న్యూస్‌టుడే: వ్యవసాయ అవసరాలకు వినియోగించే పంట భూముల్లో కొందరు అక్రమంగా లే అవుట్లు వేసి పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు. నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం వెంచర్లు వేసి స్థిరాస్తి వ్యాపారాలు సాగిస్తున్నారు. అనుమతులు తీసుకోకపోయినా అడిగేవారు లేకపోవడంతో కాలువలను కప్పేసి.. లేఅవుట్లలోకి దారులు వేసుకుంటున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

గార మండలంలోని సీపీస్పీ రహదారిలో రామచంద్రాపురం, తూలుగు, వమరవల్లి, గొర్లెవానిపేట, తాన్‌సాహెబ్‌పేట, కె.మత్స్యలేశం పంచాయతీల పరిధిలో అనుమతుల్లేని లేఅవుట్లకు లెక్కే లేకుండా పోయింది. పంచాయతీ స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో దీనికి అడ్డుకట్ట పడట్లేదు. నిబంధనల ప్రకారం స్థిరాస్తి వ్యాపారులు ఎకరాకు 10 సెంట్ల రిజర్వ్ స్థలం బడులు, గుడులు, సామాజిక భవనాల నిర్మాణాలకు కేటాయించాల్సి ఉంది. మరో పది సెంట్లు రిజర్వు స్థలం పంచాయతీ అవసరాలకు ఉంచాలి. చదరపు గజానికి రూ.3 వేల పైచిలుకు పంచాయతీకి చెల్లించాలి. లేఅవుట్లలో రోడ్లు, కాలువల నిర్మాణానికి వీలుగా స్థలం విడిచిపెట్టాలి. ఇవేమీ పాటించకుండా పచ్చని పంట పొలాలను ప్లాట్లుగా మార్చి వ్యాపారులు లబ్ధి పొందుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

వ్యవసాయేతర అవసరాలకు సాగు భూమి వినియోగించాలంటే అనుమతి తప్పనిసరి. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేని లేఅవుట్లకు అపరాధ రుసుం విధిస్తాం. - చక్రవర్తి, తహసీల్దారు

బొమ్మికలో విషజ్వరాలు

బూర్జ, న్యూస్‌టుడే: బూర్జ మండలంలోని పెద్దపేట పంచాయతీ బొమ్మికలో సుమారు రెండు వారాలుగా పలువురు ఆదివాసీలు విషజ్వరాల బారిన పడుతున్నారు. స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది గ్రామంలో ఉచిత ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు మరో పక్క పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. జిల్లా మలేరియా అధికారి పి.వి.సత్యనారాయణ శుక్రవారం గ్రామాన్ని సందర్శించి పంచాయతీ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య లోపం కారణంగా ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించాలన్నారు. ఎంపీడీవో ఆర్.తిరుపతిరావు, డిప్యూటీ తహసీల్దారు బి.సత్యవతి, బూర్జ వైద్యాధికారి రాజశేఖర్, ఈవోపీఆర్డీ విజయలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి కల్యాణ్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న మలేరియా అధికారి

(c) eenadu

ప్రగతిపథంలో దూసుకెళుతున్న భారత్

వడపళని, న్యూస్‌టుడే: భారత్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, వచ్చే ఏడాదికి ఆర్థికంగా పుంజుకుంటున్న దేశాల్లో ఒకటిగా నిలుస్తుందని జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ తెలిపారు. ఐఐటీ మద్రాస్‌లో శుక్రవారం 62వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. అజీత్ డోభాల్ ముఖ్య అతిథిగా, ప్రముఖ భరతనాట్య కళాకారిణి, పద్మవిభూషణ్ గ్రహీత డాక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం గౌరవ అతిథిగా విచ్చేశారు. పట్టాలు అందుకున్న విద్యార్థులు, పతకాల విజేతలకు అజీత్ డోభాల్ శుభాకాంక్షలందజేశారు. వెయ్యేళ్ల భారతదేశ చరిత్రలో అత్యంత అదృష్టవంతుల తరానికి చెందిన వారని, తెలివితేటలు, నైపుణ్యం, నిబద్ధతను నిరూపించుకున్నారని విద్యార్థులకు కితాబిచ్చారు. అందరికీ మంచి భవిష్యత్తు ఉందని, సమాజానికి, దేశానికి, నాగరికతకు, అర్థవంతంగా తోడ్పడగలరా అన్న విషయాన్ని ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఐఐటీ పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్ ప్రపంచానికి పెద్ద ఆస్తిలాంటిదని పేర్కొన్నారు. ఐఐటీ ఆచార్యులు, డైరెక్టర్ వి.కామకోటి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఐఐటీ మద్రాస్‌లో ఘనంగా 62వ స్నాతకోత్సవం

అజీత్ డోభాల్ నుంచి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ప్రైజ్‌ను అందుకుంటున్న అనిరుధ్ బీఎస్ ◆ హాజరైన విద్యార్థులు, అతిథులు

పట్టాలు ప్రదానం..

బీటెక్ డిగ్రీలు 820 మందికి, బీటెక్ డ్యూయల్ డిగ్రీ 312, ఎంటెక్ 711, ఎమ్మెస్సీ 173, ఎంఏ 85, ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ 181, ఎంబీఏ 93, పీజీ డిప్లొమా 73, ఎంఎస్ 250, పీహెచ్‌డీ 570, జాయింట్ డిగ్రీలు 10 మందికి ఆస్ట్రేలియా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ వర్సిటీలతో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. బీటెక్, డ్యూయల్ డిగ్రీలో సీజీపీఏ స్కోరులో రాణించినందుకు 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ప్రైజ్'ను అనిరుధ్ బీఎస్‌కు అజీత్ డోభాల్ అందజేశారు.

విద్యార్థికి సీటు కేటాయింపు ఉత్తర్వు అందిస్తున్న డాక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం

కళలకు ప్రాధాన్యం..

పట్టభద్రులైన విద్యార్థులు వాస్తుశిల్పులు, నిర్మాతలు, దార్శనికులని, వారి సేవ కోసం భారత్ ఎదురు చూస్తోందని ఐఐటీ మద్రాస్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ డాక్టర్ పవన్ గోయెంక తెలిపారు. డాక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఐఐటీఎం కళలకు కూడా మంచి ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. లలితకళల్లో ప్రతిభకు గుర్తుగా ఇద్దరు విద్యార్థులను చేర్చుకోవడానికి ఐఐటీ అవకాశం కల్పించిందన్నారు. ఇద్దరిలో ఒకరు మహిళ ఉండటం గమనార్హమని అన్నారు. ఓ విద్యార్థికి సీటు కేటాయింపు ఉత్తర్వును ఆమె కామకోటితో కలిసి అందించారు. అనంతరం కృష్ణ చివుకుల బ్లాకులో 'ఐకేఎస్ కారిడార్'ను అజీత్ డోభాల్ ప్రారంభించారు. హ్యుమానిటీస్ విభాగ హెడ్, ఆచార్యులు ఎస్.గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అర్ధరాత్రి 2.33 గంటల నుంచి గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. లక్షలాది మంది భక్తులతో ప్రదక్షిణ బాట కిక్కిరిసింది. పలువురు భక్తులకు అన్నదానం చేశారు. తర్వాత భక్తులు 5 గంటలపాటు క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు.

ఆలయం ఎదుట భక్తజన సందోహం

దేవదాయశాఖ కళాశాలల్లో సౌకర్యాలుండవు

ప్రజలతో కరచాలనం చేస్తున్న పళనిసామి

ఈపీఎస్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రాష్ట్ర హిందూ దేవాదాయశాఖ తరఫున కళాశాలలు నిర్మిస్తే విద్యార్థులకు సరైన సౌకర్యాలు ఉండవని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిసామి పేర్కొన్నారు. 'ప్రజలను కాపాడుదాం, తమిళనాడును కాపాడుదాం' అనే నినాదంతో ఆయన చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా మూడోరోజైన గురువారం సాయంత్రం విళుపురంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. దేవదాయశాఖ నిధులతో నిర్మించిన కళాశాలలను విద్యార్థుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలుగా మార్చాలని తాము అడిగితే రెండు రోజులుగా చర్చ జరుగుతోందన్నారు. తమ హయాంలో ఒకే ఏడాదిలో 11 వైద్య కళాశాలలను రాష్ట్రానికి తీసుకొచ్చి రికార్డు సృష్టించామని తెలిపారు. డీఎంకే పాలనలో ఒక్క కళాశాలను కూడా తీసుకు రాలేదని ఆరోపించారు. ముందుగా ఆయన విళుపురం పాత బస్టాండు సమీపంలో ఉన్న ప్రైవేట్ అతిథిగృహంలో ముండియంబాక్కం, సెంజి, చెంబేడు చెరకు రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించారు. తర్వాత ముండియంబాక్కం నుంచి పాత బస్టాండు వరకు నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. తరువాత నాలుగు రోడ్ల కూడలిలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. వెంట పార్టీ విళుపురం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సీవీ షణ్ముగం, అనేక మంది నిర్వాహకులు ఉన్నారు.

ప్రజలు అన్నాడీఎంకేను నమ్మరు: ఎంపీ కార్తి చిదంబరం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో డీఎంకే, అన్నాడీఎంకే వద్దనుకునేవారి ఓట్లు విజయ్ పార్టీకి వెళతాయని ఎంపీ కార్తిచిదంబరం అన్నారు. పుదుకోట్టైలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల అన్నాడీఎంకే పాలనలో చేసినదేమీ లేకపోవడంతో ప్రజలు మార్పు కోరుకున్నారని చెప్పారు. మళ్లీ ప్రజలు అన్నాడీఎంకేను నమ్మకోరని తెలిపారు. అన్నాడీఎంకే భాజపాతో ప్రయాణాన్ని తమిళనాడు ప్రజలు కచ్చితంగా నిరాకరిస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయ్ ఎవరి ఓట్లు చీల్చనున్నారో తెలియడం లేదన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో పెరుగుతున్న మరణాలు

దేశంలోనే రెండోస్థానం

దిండుక్కల్‌లో జరిగిన ప్రమాదంలో నుజ్జయిన కారు (పాతచిత్రం)

ఈనాడు-చెన్నై

రోడ్లు రక్తమోడుతూనే ఉన్నాయి. డిజైన్లలో లోపాలు, గోతులు, ఇతరత్రా కారణాలతో ఎన్నో కుటుంబాలు తమవారిని కోల్పోతున్నాయి. ఐదేళ్ల క్రితం రోడ్డు ప్రమాదాల మరణాలతో పోల్చితే గతేడాదికి 19.62 శాతం మరణాలు పెరిగినట్లు గణాంకాలున్నా.. 2023 నుంచి వాటిని తగ్గించేందుకు ఎన్నో చర్యలు చేపడుతున్నామని పోలీసులు చెబుతున్నారు.

విధానం తేవడంలో ముందు..

ఇతర రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వానికన్నా ముందుగానే తమిళనాడు రోడ్డు భద్రత విధానాన్ని 2007లోనే తీసుకొచ్చింది. ఆ తర్వాత 2010లో కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రకటించింది. ఈ విషయంలో దేశానికి ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం ప్రమాదాల నివారణలో మాత్రం చాలా పాఠాలు నేర్చుకోవాల్సి వస్తోంది. 'ప్రమాదాల్లో మరణాలు' పెనుసవాల్‌గా మారుతున్నాయి.

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు
2020	49,844	14,527
2021	55,682	15,384
2022	64,105	17,884
2023	67,213	18,347
2024	67,183	18,074

రక్తం చిందుతూనే ఉంది

2022 నాటి గణాంకాలతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం.. దేశంలోనే ప్రమాద మరణాల్లో తమిళనాడు రెండోస్థానంలో నిలిచింది. ఇది రాష్ట్రానికి పెద్ద అపవాదుగా మారింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిణామాల్ని తీవ్రంగా పరిగణించడంతో ప్రయోగాలకు అడుగుపడింది. మూడేళ్లుగా శ్రమిస్తున్నామని పోలీసుశాఖ చెబుతోంది. 2022తో పోల్చితే 2023లో 2.52 శాతం మరణాలు పెరిగాయి. గతేడాది 1.05శాతం ఎక్కువగానే ఉన్నాయి. 2020తో పోల్చితే ఏకంగా 19.62 శాతం పెరిగాయి. తీసుకుంటున్న చర్యలు, నేర్చుకుంటున్న పాఠాలు సరిపోలేదనేది తెలుస్తోంది.

ఈ ఏడాది ఇలా

మొత్తం ఉల్లంఘన కేసులు - 5,72,777

మద్యం తాగి నడిపినవారిపై కేసులు - 94 వేలు

సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడుపున్నవారికి విధించిన జరిమానాలు- రూ.15లక్షలు

13శాతం తగ్గించగలిగాం..

ప్రమాదాల్లో చనిపోయేవారి సంఖ్య బాగా తగ్గిందని పోలీసుశాఖ చెబుతోంది. 2024 జనవరి-మే మాసాలతో పోల్చితే ఈ ఏడాది మృతులు 13శాతం తగ్గారని వెల్లడిస్తోంది. గతేడాది అదే మాసాల్లో 8,188 మరణాలు చోటుచేసుకోగా, ఈ ఏడాది 7,130 ఉన్నాయని వివరిస్తోంది. ఇదంతా తమ చర్యలవల్లేనని అంటోంది. వేగాన్ని నియంత్రించేలా స్పీడ్ డిటెక్షన్ పరికరాల్ని తేవడం, వాహనాల్ని, వాటి నంబర్‌ప్లేట్లను గుర్తించే సామర్థ్యం ఉన్న సీసీ కెమెరాల్ని అవసరమైనచోట్ల ఏర్పాటు చేశామని చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా 22,300 సీసీటీవీ, ఏఎన్‌పీఆర్ కెమెరాలున్నాయని పోలీసులు చెప్పారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 3,741 బ్లాక్‌స్పాట్‌లలో రక్షణచర్యలు చేపట్టామని వివరించారు.

కఠినంగా వ్యవహరిస్తున్నాం

పెరుగుతున్న వాహనాలకు తగ్గట్లే నియంత్రణ చర్యలు తీసుకుంటున్నాం. రోడ్డు భద్రత నిబంధనలకు సంబంధించిన ఉల్లంఘనలకు పాల్పడేవారిపై కఠిన జరిమానాలు విధిస్తున్నాం. పలుమార్లు ఉల్లంఘనలకు పాల్పడినవారి లైసెన్సులు రద్దుచేస్తున్నాం. రోడ్లలో డిజైన్ లోపాల్ని సవరించడం, ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా మంచి మార్పులొస్తున్నాయి. ప్రమాదకరంగా ఉన్న యూటర్న్‌లు సరిదిద్దాం. భద్రతపరంగా మరిన్ని చర్యలకు సిద్ధమవుతున్నాం.

– శంకర్ జివాల్, డీజీపీ

పాత విధానాల్లో లోపాలు

రోడ్డు ప్రమాదాలు నివారించడంలో తీసుకుంటున్న చర్యలు సంతృప్తిగా లేవు. చాలా లోపాలున్నాయి. 18ఏళ్ల క్రితం రూపొందించిన విధానాల్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ప్రమాదాలు, మరణాల తీరు ఎంతగానో మారుతోంది, వాటికి కారణాలు ఉంటున్నాయి. వాటికి తగ్గట్లు విధానాల్ని నవనీకరించాలి కదా. అలా చేస్తే సరైన మార్పు సాధ్యమవుతుంది.

– సౌమ్యా కణ్ణన్, సుస్థిర రవాణా పరిశోధకురాలు, సిటిజెన్ కన్స్యూమర్ అండ్ సివిక్ యాక్షన్ గ్రూప్(కాగ్)

పీఎంకేతో పొత్తు కుదుర్చుకునే కూటమిదే విజయం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల్లో పీఎంకేతో పొత్తు కుదుర్చుకునే కూటమే విజయం సాధిస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు రామదాస్ తెలిపారు. ఆగస్టు 10న మైలాడుదురై జిల్లా సీర్గాళి సమీపంలోని పూంపుహార్‌లో వన్నియర్‌సంఘం మహిళా మహానాడు నిర్వహించనున్నారు. ఆ ఏర్పాట్లను పరిశీలించడానికి శుక్రవారం రామదాస్ మైలాడుదురై వచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పూంపుహార్‌లో ఇప్పటి వరకు 13సార్లు ఆడిమాసంలో మహానాడు నిర్వహించామని తెలిపారు. తాజా మహానాడు కూడా బ్రహ్మాండంగా జరగనుందన్నారు. పురాతన కాలంనాటి తమిళుల కళాచారం, సంస్కృతిని చాటేలా ప్రదర్శన కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్బుమణి విషయమై మాట్లాడుతూ ఆయన తన ఇంటికి వచ్చి వెళ్లాడన్నారు. పీఎంకే బలంగా ఉందన్నారు. దేవదాయ శాఖ నిధులను కళాశాలల నిర్మాణానికి ఉపయోగించడంలో తప్పు లేదన్నారు.

మాట్లాడుతున్న రామదాసు

ఫోన్ ట్యాంపరింగ్ పరికరం.. కడలూర్ పశ్చిమ జిల్లా పీఎంకే, వన్నియర్ సంఘం జనరల్ కమిటీ సమావేశం శుక్రవారం విరుధాచలం పొన్నేరి బైపాస్ రోడ్డులోని ఓ కల్యాణ మంటపంలో నిర్వహించారు. పార్టీ గౌరవాధ్యక్షుడు జీకే మణి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో రామదాస్ మాట్లాడారు. దిండివనం తైలాపురం తోటలోని స్వగృహంలో తన గదిలో లండన్ నుంచి దిగుమతి చేసిన అత్యంత అధునాతన ఫోన్ ట్యాంపరింగ్ పరికరాన్ని ఉంచారని, ఎవరు, ఎందుకు పెట్టారో ఆరా తీస్తున్నామన్నారు.

రోజుకో మాట మారుస్తున్న ఈపీఎస్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: ఎన్టీకే ప్రధాన సమన్వయకర్త సీమాన్ ఆవులు, మేకలతో మాట్లాడే దుస్థితికి చేరుకున్నారని మంత్రి ఎస్ఎస్ శివశంకర్ ఎద్దేవా చేశారు. అరియలూర్‌లో రూ.14 కోట్లతో చేపట్టిన పథకాల ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి ఈపీఎస్ రోజుకో మాట మార్చుతున్నారన్నారు. భాజపా సిద్ధాంతాల గురించి కూడా ఆయన మాట్లాడుతున్నారని తెలిపారు. డీఎంకే కూటమి బలంగా ఉండటంతో అందరూ పళనిసామిని విమర్శిస్తున్నారన్నారు. సీమాన్ పశువులతో మాట్లాడే దృశ్యాలు చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు.

తాగునీటి సరఫరా వాహనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శివశంకర్

గత ఆర్థిక సంవత్సరంలో 33,60,382 దస్తావేజుల రిజిస్ట్రేషన్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా 33,60,382 దస్తావేజులు రిజిస్ట్రేషన్ అయినట్లు మంత్రి పి.మూర్తి పేర్కొన్నారు. ఒక్క చెన్నై నగరంలో 3,30,565 దస్తావేజుల రిజిస్ట్రేన్ జరిగిందన్నారు. చెన్నై నొలంబూర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో సమగ్ర సేవా కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం మహిళా బృందాల్లోని దివ్యాంగ మహిళలు ఈ కేంద్రాన్ని నిర్వహిస్తారని మంత్రి తెలిపారు. ఈ కేంద్రం ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కారంబాక్కం కె.గణపతి, వాణిజ్య, రిజిస్ట్రేషన్లశాఖ ప్రభుత్వ కార్యదర్శి శిల్పా ప్రభాకర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సేవాకేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పి.మూర్తి

తమిళనాడు తలవంచదు: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: కేంద్రం ఒత్తిళ్లకు తమిళనాడు తలవంచదని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కేంద్రానికి ఓ విషయాన్ని గుర్తు చేయాలనుకుంటున్నానని తెలిపారు. జనసంఖ్య నియంత్రణలో తమిళనాడు ముందంజలో ఉందన్నారు. మహిళలకు సగర్వంగా సాధికారత కల్పించిందని, అందరికీ ఆరోగ్యం, విద్య అందించిందని, సుస్థిర అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. అయినా తమకు తక్కువ నిధి, పార్లమెంట్ నుంచి గెంటివేతకు గురవుతున్న గళం వంటివే దక్కాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే నియోజకవర్గాల పునర్విభజనకు ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిసామి కేంద్రానికి మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. కేంద్రం ఒత్తిళ్లకు తమిళనాడు తల వంచదనే విషయాన్ని స్పష్టం చేస్తున్నానని పేర్కొన్నారు. 'అందరం ఏకమవుదాం, ఏకజట్టు వెర్సెస్ ఢిల్లీ జట్టు' అని తెలిపారు. మన నేల, భాష, గౌరవాన్ని కాపాడేందుకు 'ఓరణియిల్ తమిళ్‌నాడు' ఉద్యమంలో చేరాలంటూ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

అళగు ముత్తుకోన్‌కు ముఖ్యమంత్రి నివాళి

అళగు ముత్తుకోన్ చిత్రపటానికి స్టాలిన్ నివాళులర్పిస్తున్న దృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు అళగు ముత్తుకోన్ జయంతి సందర్భంగా ఆయనకు ముఖ్యమంత్రి స్టాలిన్ నివాళులర్పించారు. ఎగ్మూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి శుక్రవారం ముఖ్యమంత్రి పుష్పాంజలితో నివాళులర్పించారు. ఈ సందర్భంగా తన 'ఎక్స్' పేజీలో... బానిసత్వంతో బతకడం కన్నా స్వేచ్ఛాజీవిగా ప్రాణాలు కోల్పోదామంటూ నినదించి స్వాతంత్ర్య కాంక్ష బీజాన్ని తమిళ నేలపై అళగు ముత్తుకోన్ నాటారని తెలిపారు. ఆయన త్యాగం మనలో ఆరని జ్వాలగా వెలుగుతూనే ఉండనివ్వాలని పేర్కొన్నారు.

రాష్ట్రానికి చెందిన ముత్తుసెల్వి ప్రపంచంలోని ఏడు ఖండాల్లో ఉన్న ఎత్తైన శిఖరాలను అధిరోహించి రికార్డు సృష్టించిన నేపథ్యంలో సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. -న్యూస్‌టుడే, చెన్నై

ఉంగళుడన్ స్టాలిన్‌ను సద్వినియోగం చేసుకోండి

చెన్నై, న్యూస్‌టుడే: 'ఉంగళుడన్ స్టాలిన్' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... 'మీ సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వ అధికారులు మీ ఇళ్ల వద్దకే వచ్చి వినతులు పొంది, ఆ తర్వాత జరిగే 10వేల 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరాల ద్వారా పంచాయతీ ప్రాంతాల్లో 46 సేవలను, పట్టణ ప్రాంతాల్లో 43 సేవలను అందించనున్నారు. ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నానని పేర్కొన్నారు.

క్రీడాకారులకు చేయూత

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడు ఛాంపియన్స్ ట్రస్టు నిధి నుంచి రూ.36.08 లక్షల ఆర్థిక సాయం, క్రీడా ఉపకరణాలను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ శుక్రవారం చెన్నై సచివాలయంలో అందించారు. చెన్నై క్వీన్‌మేరీస్ కళాశాలలో క్రీడా సదుపాయాలు మెరుగుపరిచేందుకు రూ.20 లక్షల చెక్కును ప్రిన్సిపల్ ఉమామహేశ్వరికి అందించారు. జాతీయస్థాయిలో పతకం సాధించిన సైక్లింగ్ క్రీడాకారుడు ప్రజిత్‌కు రూ.9 లక్షల విలువైన అత్యాధునిక రేసింగ్ సైకిల్ ఇచ్చారు. నెదర్లాండ్స్‌లో జరగనున్న యూసీఐ ప్రపంచ గ్రావెల్ ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనేందుకు అర్హత సాధించిన తమిళనాడు సైక్లింగ్ క్రీడాకారుడు శ్రీనాథ్ లక్ష్మీకాంత్‌కు రూ.2 లక్షల చెక్కు అందజేశారు.

ఆసియా కప్ ఫుట్‌బాల్ పోటీకి 22 ఏళ్ల తర్వాత అర్హత సాధించిన భారతజట్టులో ఉన్న తమిళనాడు క్రీడాకారిణులు కార్తికా, ప్రియదర్శినిలకు తలా రూ.1.5 లక్షల చెక్కులు అందించారు. మంత్రులు ఏవీ వేలు, పళనివేల్ త్యాగరాజన్, మూర్తి, రాజేంద్రన్, తమిళనాడు యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి అతుల్య మిశ్రా, క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి మేఘనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్వీన్‌మేరీస్ కళాశాల ప్రిన్సిపల్‌కు చెక్కు ఇస్తున్న ఉదయనిధి స్టాలిన్

నేరాల అడ్డుకట్టకు చర్యలు

ప్యారిస్, న్యూస్‌టుడే: నేరాలు జరగకుండా అడ్డుకోవడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు డీజీపీ శంకర్ జివాల్ తెలిపారు. చెన్నైలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చాలాకాలంగా పరారీలో ఉన్న నిందితులను అరెస్టు చేసేందుకు 'ఆపరేషన్ అరం' నిర్వహించామని చెప్పారు. ఇందులో భాగంగా ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. అబుబకర్ సిద్ధిక్‌పై తమిళనాడులో ఐదు కేసులు, కేరళలో రెండు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కో కేసు ఉన్నాయన్నారు. రెండో నిందితుడు మొహ్మద్ అలీపై 1999 బాంబు పేలుళ్ల ఘటనతో పాటు 7 కేసులు ఉన్నాయని, అతన్ని ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. మూడో నిందితుడు టైలర్ రాజా 1996 నుంచి నాలుగు కేసుల్లో సంబంధం ఉందని, కర్ణాటక పోలీసులతో కలిసి అరెస్టు చేసినట్లు చెప్పారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు. నిందితులను అరెస్టు చేసిన 24 గంటల్లో కోర్టులో హాజరుపరచాలని, ఆ తర్వాత పోలీసులు కస్టడీకి తీసుకొని దర్యాప్తు చేయాలన్నారు. ప్రాథమిక దర్యాప్తులోనే పరారీలో ఉన్న వారు ఆయా ఊళ్లలో టెక్స్‌టైల్స్, కిరాణ దుకాణాలు తదితర వాటిలో పని చేస్తున్నట్లు, గుర్తింపు కార్డులను తరచూ మార్చేవారని తెలిసిందన్నారు. టైలర్ రాజాకి ఆల్ ఉమా ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉందని, మిగిలిన ఇద్దరికి ఎలాంటి సంస్థతో సంబంధం లేదన్నారు. ఈ కేసులో సంబంధం ఉన్న చాలామంది నిందితులు అరెస్టయ్యారన్నారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు సెల్వరాజ్ హత్యకేసులో టైలర్ రాజా పేరు లేదని, 1996లో నాగూర్‌లో సైదా హత్య కేసు, కోయంబత్తూరు జైలు వార్డన్ భూపాలన్, 1997లో మదురై జైలర్ సహాయకుడు జయప్రకాష్ హత్య కేసు, 1998లో కోయంబత్తూరు బాంబు పేలుడు కేసులు ఉన్నాయన్నారు. అబుబకర్ సిద్ధిక్ బాంబులు తయారు చేసేవాడని, అతని వాంగ్మూలం ఆధారంగా జరిపిన తనిఖీల్లో బాంబు తయారీ వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కేసులో 150 లేదా 160 మంది నిందితులు ఉన్నప్పుడు ఇద్దరు లేదా ముగ్గురు ఎంతో కాలం పరారీలో ఉంటే అది విజయవంతమైన ఆపరేషన్ అని చెప్పారు. అదే సమయంలో ఒక కేసులో సంబంధం ఉన్న 150 మంది పరారీలో ఉంటే ఆ కేసు ఓడిపోయినట్లేనని తెలిపారు. ఎనిమిదేళ్లుగా తమిళనాడు పోలీసులు ఉత్తమంగా విధులు నిర్వహిస్తున్నారని కితాబిచ్చారు. రాబోయే రోజుల్లో తమిళనాడులో ఉగ్రవాద కార్యకలాపాలు, కఠినమైన నేరాలు జరగవని తెలిపారు.

డీజీపీ శంకర్ జివాల్

'మిస్ అండ్ మిస్టర్'లో పాట తొలగించాలి

సంగీత దర్శకుడు ఇళయరాజా కేసు

ప్యారిస్, న్యూస్‌టుడే: నటి వనిత విజయకుమార్ నటించిన 'మిస్ అండ్ మిస్టర్'లో పాటను తొలగించాలని సంగీత దర్శకుడు ఇళయరాజా మద్రాసు హైకోర్టులో సివిల్ కేసు వేశారు. వనిత విజయకుమార్, డ్యాన్స్ మాస్టర్ రాబర్ట్ నటించిన మిస్ అండ్ మిస్టర్ సినిమా శుక్రవారం విడుదలైంది. ఇందులోని 'రాత్రి శివరాత్రి..' అనే పాటకు ఇళయరాజా సంగీతం సమకూర్చినట్లు, తన అనుమతి లేకుండా ఉపయోగించినందుకు ఆయన కేసు దాఖలు చేశారు. అందులో.. కాపీరైట్ చట్టప్రకారం తన పాటను ఉపయోగించే ముందు అనుమతి పొందాలన్నారు. అనుమతి లేకుండా పాటను కూడా మార్చారని తెలిపారు. అత్యవసర కేసుగా విచారించాలని ఇళయరాజా తరపు లాయరు శరవణన్ న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి వద్ద విన్నవించారు. సోమవారం విచారించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు.

ఆధ్యాత్మికతతో నిండిన ప్రభుత్వం అధికారంలోకి రానుంది: అన్నామలై

ట్రిప్లి కేన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో త్వరలో ఆధ్యాత్మికతతో నిండిన ప్రభుత్వం ఏర్పడుతుందని భాజపా జాతీయ జనరల్ కమిటీ సభ్యుడు అన్నామలై ఆశాభావం వ్యక్తం చేశారు. కోయంబత్తూరు జిల్లా సూలూరు వద్ద కామాక్షిపురి ఆధీనం 51వ శక్తిపీఠంలో గురుపౌర్ణమి, రెండో గురుమహా సన్నిధానం పంచలింగేశ్వర స్వాముల జయంతి, పూర్వ మహా గురు సన్నిధానం శివలింగేశ్వరస్వామి గురుపౌర్ణమి ఉత్సవాలకు ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి దర్శనం చేసుకుని మొక్కును నాటారు. దేశానికి రాజైనా, ముఖ్యమంత్రి అయినా సన్యాసి ముందు నేలపైనే కూర్చోవాలి అని అన్నామలై తెలిపారు. అలాంటి ప్రభుత్వం రాష్ట్రంలో కూడా ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌వీఎస్ ఎడ్యుకేషన్ గ్రూప్ వ్యవస్థాపకుడు కుప్పుసామి, భాజపా రాష్ట్ర రైతు విభాగం నాయకుడు నాగరాజ్, భక్తులు పాల్గొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక పుస్తకం విడుదల చేశారు. సామాజిక సేవలో రాణించిన వారికి అవార్డులు ప్రదానం చేశారు.

మాట్లాడుతున్న అన్నామలై

(c) eenadu

కారులో తైలాపురం తోటలోకి వెళ్తున్న అన్బుమణి

తండ్రి లేని సమయంలో తైలాపురం వెళ్లిన అన్బుమణి

వేళచ్చేరి: పీఎంకేలో తండ్రి, కుమారుడి మధ్య వివాదాల నేపథ్యంలో గురువారం కుంభకోణంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి రామదాస్ వెళ్లారు. ఈ క్రమంలో దిండివనం సమీప ఓమందూరులో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొనడానికి వెళ్లిన అన్బుమణి రాత్రి తైలాపురం తోటకు బయలుదేరి వెళ్లారు. అక్కడ ఆయన్ను చూసిన పీఎంకే నిర్వాహకులు కొంతమంది తోటలో నుంచి బయటకు వెళ్లారు. తరువాత అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని ఆప్యాయంగా పలకరించడంతో ఆమె కంట తడపెట్టుకున్నారు. తదుపరి పార్టీలో పరిణామాల గురించి కలత చెందిన అన్బుమణి తల్లి సరస్వతి ఓదార్చినట్లు సమాచారం.

కొబ్బరి పీచు ఉత్పత్తులను పరిశీలిస్తున్న శోభా కరంద్లాజే

రాష్ట్రంలో మహిళలకు భద్రత కరవు

కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే

ట్రిప్లికేన్: రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని కేంద్ర సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఆవేదన వ్యక్తం చేశారు. కోయంబత్తూరు జిల్లా పొళ్లాచ్చిలో కొబ్బరి పీచు ఉత్పత్తిదారులతో శుక్రవారం జరిగిన చర్చలో పాల్గొన్న ఆమె విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలకు విద్యుత్ ఛార్జీల పెరుగుదల సమస్య ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పరిశ్రమలను మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సాయం అందించట్లేదని ఆరోపించారు. లంచాలు, అవినీతి పెరిగిపోయాయని చెప్పారు. పొళ్లాచ్చిలో ప్రపంచ స్థాయి కొబ్బరి తాళ్ల ప్రయోగశాల, శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద తాళ్ల తయారీ కార్మాగారాలకు 35శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈశాఖ సంయుక్త కార్యదర్శి, కాయర్ బోర్డు ఛైర్మన్ శ్రీ విపుల్ గోయల్, కాయర్ బోర్డు కార్యదర్శి, కేంద్ర ఎంఎస్ఎంఈ విభాగం డైరెక్టర్ శ్రీజ అరుణ్, ఈ రంగానికి చెందిన పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రితన్య అత్త బెయిల్ పిటిషన్ తిరస్కరణ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్ జిల్లా అవినాశిలో వరకట్న వేధింపులతో నవవధువు రితన్య ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో భర్త కవిన్‌కుమార్, మామ ఈశ్వరమూర్తి, అత్త చిత్రాదేవిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే కవిన్‌కుమార్, ఈశ్వరమూర్తి బెయిల్ పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. ఈ నేపథ్యంలో అత్త చిత్రాదేవి బెయిల్ పిటిషన్ తిరుపూర్ జిల్లా ప్రధాన న్యాయస్థానంలో గత 9వ తేదీ విచారణకు వచ్చింది. అప్పుడు పిటిషన్‌పై విచారణను 11వ తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం విచారణకు రాగా... చిత్రాదేవి బెయిల్ పిటిషన్‌కి వ్యతిరేకంగా రితన్య తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ని విచారణకు స్వీకరించారు. ఇరు తరఫు వాదనలు విన్న న్యాయమూర్తి చిత్రాదేవి బెయిల్ పిటిషన్‌ని తిరస్కరిస్తున్నట్లు తీర్పునిచ్చారు.

నేడు ఐసీఎఫ్‌లో 'రోజ్‌గార్ మేళా'

వడపళని, న్యూస్‌టుడే: 'రోజ్‌గార్ మేళా జులై-2025' పేరిట ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో 51 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలను వీసీ ద్వారా అందజేయనున్నారు. అందులో భాగంగా కేంద్ర రైల్వే శాఖ, బ్యాంకులు, తపాలా, రెవెన్యూ తదితర శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ అందజేయనున్నారు. శనివారం ఐసీఎఫ్‌లోని డాక్టర్ అంబేడ్కర్ అరంగంలో ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమంలో ఐసీఎఫ్ జనరల్ మేనేజరు యు.సుబ్బారావు, అధికారులు, మంత్రులు తదితరులు పాల్గొంటున్నారు.

గంజాయిని మంటల్లో వేస్తున్న దృశ్యం

337 కిలోల గంజాయి ధ్వంసం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్ నగర సరిహద్దు ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలో 2019 నుంచి నమోదైన 135 గంజాయి కేసుల్లో 337 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.కోటి ఉంటుంది. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు తిరుప్పూర్ నగర గంజాయి నిర్మూలన బృందం గురువారం 337 కిలోల గంజాయిని కోవై మదుక్కరై సెట్టిపాళ్యంలోని దహన యంత్రంలో వేసి నాశనం చేశారు. పోలీస్ కమిషనర్ రాజేంద్రన్ పర్యవేక్షణలో మేజిస్ట్రేట్‌లు సెంథిల్‌రాజా, లోకనాథన్, కోవై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ అసిస్టెంట్ డైరెక్టర్ విజయకుమార్ పాల్గొన్నారు.

నత్తనడకన కొరుక్కుపేట పైవంతెన పనులు

ఇప్పటికే రెండుసార్లు వాయిదా

\- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై కొరుక్కుపేట వద్ద రైల్వే పైవంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇక్కడి లెవల్ క్రాసింగ్ వద్ద 2023 మార్చి 7వ తేదీన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. చెన్నై మహానగర కార్పొరేషన్‌తో కలిసి దక్షిణ రైల్వే రూ.96 కోట్ల వ్యయం అంచనాతో ప్రాజెక్టును చేపట్టింది. 7.4 మీటర్ల వెడల్పు, 840 మీటర్ల పొడవు, ఒక మీటరు పాదచారుల మార్గానికి వీలుగా డిజైన్ చేశారు. కొరుక్కుపేట రైల్వే గేటు వద్ద ప్రతిరోజూ 50వేల వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. రైళ్లు వచ్చే సమయంలో గేటు వేయడంతో 20 నుంచి 30 నిమిషాలు వాహనాలు ఆగిపోతుంటాయి. ఆ సమయంలో అటుగా వచ్చే అంబులెన్సులు, పాఠశాల బస్సులు కూడా వేచి ఉండాల్సి వచ్చేది. దీంతో అక్కడ పైవంతెన నిర్మాణానికి రైల్వేశాఖ, చెన్నై కార్పొరేషన్లు చొరవ తీసుకున్నాయి. శాశ్వత పరిష్కారం దిశగా నిర్మాణం తలపెట్టిన ఎళిల్ నగర్ రోడ్డు పైవంతెన ప్రస్తుతం నత్తనడకన సాగుతోంది. ఈ ఏడాది మే నెలలో పూర్తి

నిర్మాణంలో ఉన్న వంతెన

చేయాలని అధికారులు నిర్ణయించినా రెండు సార్లు వాయిదా పడింది. ఆర్కే నగర్ ఎమ్మెల్యే జేజే ఎబినేజర్ మాట్లాడుతూ.. పెండింగులో ఉన్న రైల్వే పనుల కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయని, ఆగస్టు నాటికి పూర్తి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు.

మరో నెల ఆలస్యం

కార్పొరేషన్ వంతెనల విభాగ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. తమ పనిలో భాగంగా చేయాల్సిన బ్లాక్ టాపింగ్, లైటింగ్ పనులు చాలా వరకు పూర్తయ్యాయన్నారు. రైల్వే విభాగం బౌస్ట్రింగ్ గిర్డర్ ఏర్పాటు చేయాల్సి ఉందని, ఆ పని పూర్తయిన తర్వాత ప్రాజెక్టు పూర్తవడానికి మరో నెల సమయం పడుతుందని తెలిపారు. పనుల్లో పురోగతి తక్కువగానే ఉందని, కొద్ది మంది కార్మికులు గోడలకు రంగులు వేస్తున్నారని, గిర్డర్లు సంబంధించిన పనుల్లో వేగం లేదని పలువురు స్థానికులంటున్నారు. ఎంజీఆర్ నగర్, అజీజ్ నగర్, నెహ్రూ నగర్ వంటి ప్రాంతాల ప్రజలు తండయార్‌పేట, సెంట్రల్‌కు కనెక్టివిటీ లేకపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు మరో ప్రధాన లింకు అయిన గణేశపురం పైవంతెన పనులు కూడా నెమ్మదిగా జరుగుతున్నాయి. దీనికి కూడా గడువు 2025 ఆగస్టు అయినప్పటికీ, కేవలం 30 శాతం మాత్రమే పనులు జరిగాయి. రెండు వంతెనల పనులు పూర్తికాకపోవడంతో బేసిన్ బ్రిడ్జి ప్రాంతం రద్దీగా మారింది.

పోటీ చేసే స్థానాలపై ఎన్నికల వేళ నిర్ణయం

ఎంపీ దురై వైగో

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే కూటమిలో ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తామనే దాని గురించి ఎన్నికల సమయంలో నిర్ణయిస్తామని ఎండీఎంకే ఉప ప్రధాన కార్యదర్శి, ఎంపీ దురై వైగో పేర్కొన్నారు. ఆయన శుక్రవారం తిరుచ్చిలో విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎండీఎంకే ఓ అనివార్యమైన రాజకీయ శక్తిగా నిరూపించే విధంగా సెప్టెంబరులో అన్నా జయంతి వేడుక తిరుచ్చిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్నాడీఎంకే అంటరాని పార్టీ కాదన్నారు. ఎంజీఆర్, జయలలితను కించపరిచే వ్యాఖ్యలు వైగో చేయలేదన్నారు. పార్టీకి ద్రోహం చేసేవారిని దూరం పెట్టడంపై అధ్యక్షుడే నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కూటమిలో 12 సీట్లు కావాలని ఎండీఎంకే ఎక్కడా అడగలేదన్నారు.

సదయాన్‌కుప్పం సబ్‌స్టేషన్ తనిఖీ

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తు బోర్డు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జె.రాధాకృష్ణన్ మనలి ప్రాంతం సదయాన్‌కుప్పంలో ఉన్న 400/230-110 కేవీ జీఐఎస్ సబ్‌స్టేషన్‌ను అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. స్టేషను ఆపరేషన్, నిర్వహణ, మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. లైన్ స్పాన్ల నిర్వహణలో సమస్యలు, చిక్కులు, వారు చేపడుతున్న చర్యల గురించి అక్కడి వారు ఎండీకి వివరించారు. ఆ ప్రాంతంలోని రెండు టవర్ల పునరుద్ధరణ పనులను సాంకేతిక నిపుణుల బృందం పూర్తి చేసింది. దీంతో బృందాన్ని రాధాకృష్ణన్ ప్రశంసించారు.

లోకోపైలట్‌ను సత్కరిస్తున్న ప్రయాణికులు

తిరువణ్ణామలై-నరసాపూర్ ప్రత్యేక రైలు

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నరసాపూర్‌కు ప్రత్యేక రైలు నడపాలని అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్ (ఏబీజీపీ) తరఫున జూన్ 30వ తేదీ కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో మంత్రి ఆదేశాలతో దక్షిణ రైల్వే తరఫున రైలు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం తిరువణ్ణామలై స్టేషనులో వీక్లీ ప్రత్యేక రైలుకు పూజలు జరిపి సేవలను ప్రారంభించారు.

జనాభా నియంత్రణపై అవగాహన కార్యక్రమం

చెన్నై, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా చెన్నై రిప్పన్ బిల్డింగ్ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జీసీసీ అధికారులు, సిబ్బంది పాల్గొని మేయర్ ప్రియ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ధ్రువ పత్రాలు, బహుమతులను మేయర్ ప్రదానం చేశారు. జీసీసీ ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, జాయింట్ కమిషనర్ జయశీలన్, కార్పొరేషన్ అధికారపక్ష నేత రామలింగం, స్థాయి సంఘం అధ్యక్షులు డాక్టర్ శాంతకుమారి, నగర సంక్షేమ అధికారి డాక్టర్ జగదీశన్, నగర వైద్యాధికారి డాక్టర్ రమోనా తదితరులు పాల్గొన్నారు.

ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న మేయర్ ప్రియ

పునాదిరాయి అందిస్తున్న మంత్రి ఆర్.గాంధీ

ఆలయాల పునర్నిర్మాణానికి భూమిపూజ

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా నెమిలి పంచాయతీ యూనియన్‌లోని పల్లూరు గ్రామంలో ఉన్న పురాతన అరుళ్‌మిగు తిరువళ్ళేశ్వరర్ ఆలయం, కావేరిపాకం పంచాయతీలోని అభయ వరదరాజ పెరుమాళ్ ఆలయం, శోళింగర్ పంచాయతీ యూనియన్‌లోని పెరుమ్‌గంజి గ్రామంలోని అరుళ్‌మిగు అగస్త్యేశ్వర ఆలయం పునర్నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. మూడు కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఆర్.గాంధీ పునాది రాళ్లను అందజేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్కాట్ ఎమ్మెల్యే జి.ఎల్.ఈశ్వరప్పన్, నెమిలి పంచాయతీ యూనియన్ అధ్యక్షుడు పెదవేలు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ల అధికారాల్లో ముఖ్యమంత్రుల జోక్యం తగదు

మహారాష్ట్ర గవర్నర్

టీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ల అధికారాల్లో ముఖ్యమంత్రులు జోక్యం చేసుకోకూడదని మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. శుక్రవారం తిరునెల్వేలిలో జరిగిన స్వాతంత్ర్య సమరయోధుడు వీరన్ అళగుముత్తుకోన్ గురుపూజ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన


అరుణాచలేశ్వరాలయంలో సీపీ రాధాకృష్ణన్, నయినార్ నాగేంద్రన్

విలేకర్లతో మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఎన్నో రకాల అధికారాలున్నాయని, వాటి ఆధారంగా అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేయవచ్చన్నారు. కానీ, వారు గవర్నర్ల అధికారాల్లో జోక్యం చేసుకోవడం తగదన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీని హతమార్చిన వారితో కరచాలనం చేయడం, వారిని అభినందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

● తిరుచ్చెందూర్ మురుగన్ సేవలో...

ప్యారిస్: తూత్తుకుడి జిల్లా తిరుచ్చెందూర్ సుబ్రహ్మణ్యస్వామిని శుక్రవారం మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ దర్శించుకున్నారు.

ఎడప్పాడి సీఎం అయితేనే ప్రజా సమస్యలకు పరిష్కారం

నటి గౌతమి

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం దక్కాలంటే ఎడప్పాడి పళనిసామి ముఖ్యమంత్రి కావాలని అన్నాడీఎంకే నాయకురాలు, సినీనటి గౌతమి పేర్కొన్నారు. ఆమె కన్నియాకుమరిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... గత నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న శాంతిభద్రతల సమస్య, ధరల పెరుగుదల మొదలైన సమస్యలకు రానున్న శాసనసభ ఎన్నికల్లో ఎడప్పాడి పళనిసామి గెలుపొందితేనే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. నటుడు విజయ్ భవిష్యత్తు కార్యకలాపాల ఆధారంగా ఆయన రాజకీయాల్లో గెలుపొందుతారో? లేదో? తెలుస్తుందన్నారు. అన్నాడీఎంకే, భాజపా కూటమి 234 నియోజకవర్గాల్లో గెలుపొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోరూరు, పూనమల్లి మున్సిపాలిటీ, సెనీర్‌కుప్పం, కరయాన్ చావడి, తులసీదాస్ నగర్, చిన్న మాంగాడు, కుమనన్‌చావడి ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ మేరకు అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాలను మూసేయట్లేదు

మంత్రి గీతాజీవన్

ప్యారిస్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను మూసేస్తున్నట్లు వచ్చే వార్తల్లో నిజం లేదని మంత్రి గీతాజీవన్ తెలిపారు. తూత్తుకుడిలో ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... బాల్య వివాహాలను అడ్డుకోవడానికి నాలుగేళ్లుగా పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, వాటి పునర్నిర్మాణం గురించి చర్చిస్తున్నట్లు తెలిపారు. కేంద్రాల్లో తక్కువ మంది పిల్లలు ఉంటే, వారిని పక్కనే ఉన్న కేంద్రాల్లో చేర్చేందుకు, అదేవిధంగా మరో ప్రాంతాల్లో కేంద్రాల అవసరం ఉంటే అక్కడ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

నకిలీ ప్రొఫెసర్ల నియామకాలను అడ్డుకోవాలి

సైదాపేట, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ కళాశాలల్లో నకిలీ ప్రొఫెసర్ల నియామకాలను అడ్డుకోవాలని మాజీ ముఖ్యమంత్రి ఓ.పన్నీర్‌సెల్వం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల్లో 300 మందికిపైగా నకిలీ ప్రొఫెసర్లు పనిచేస్తున్నట్లు ఏడాది క్రితమే బయటపడిందని తెలిపారు. తర్వాత అన్నా వర్సిటీ జరిపిన అధ్యయనంలో దాదాపు 295 కళాశాలల్లో 2 వేల మందికి పైగా ఉన్నారని, ఒక ప్రొఫెసర్ ఏకంగా 33 కళాశాలల్లో పనిచేస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ తన సిఫార్సులను సమర్పించిందని పేర్కొన్నారు. అందులో జరిమానా, తప్పు చేసిన వారిని విధుల నుంచి తొలగించడం, కాలేజీ గుర్తింపు రద్దు తదితర చర్యలు తీసుకోవాలని సూచించిందని చెప్పారు. అయితే అన్నా వర్సిటీ పాలక మండలి దీన్ని అమలు చేసేందుకు ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. దీంతో ఇంకా నకిలీ ప్రొఫెసర్లు కొన్ని కళాశాలల్లో కొనసాగుతూనే ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ వెంటనే నకిలీ ప్రొఫెసర్ల నియామకాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. * అన్నాడీఎంకే కార్యకర్తల హక్కుల పరిరక్షణ కమిటీ అధిష్ఠాన నిర్వాహకులు, జిల్లా కార్యదర్శుల సమావేశం 14వ తేదీ జరుగనున్నట్లు పన్నీర్‌సెల్వం తెలిపారు. చెన్నై వేప్పేరిలోని వైఎంసీఏ కల్యాణ మండపంలో జరిగే సమావేశంలో జిల్లా కార్యదర్శులు, నిర్వాహకులు తప్పకుండా పాల్గొనాలని సూచించారు.

రక్షించిన పిల్లులతో పోలీసులు, వాలంటీర్లు

పిల్లులను కాపాడిన స్వచ్ఛంద సంస్థ

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఈస్ట్ కోస్ట్ రోడ్డులోని ఓ ఇంట్లో 40 పిల్లులు, వాటి పిల్లలు ఆహారం, నీరు లేకుండా ఉన్నాయి. స్థానికులు, స్వచ్ఛంద సేవకులు వాటికి నీరు, ఆహారాన్ని అందించి సంరక్షణకు ప్రయత్నాలు చేశారు. అయితే ఓ పిల్లి తీవ్ర అనారోగ్యానికి గురై, పశు వైద్యుల సంరక్షణలో ఉన్నా మరణించింది. విషయం తెలుసుకున్న 'పీపుల్ ఫర్ క్యాటిల్ ఇన్ ఇండియా(పీఎఫ్‌సీఐ)' సంస్థ చొరవ తీసుకుని మిగిలిన పిల్లులను రక్షించేందుకు చర్యలు చేపట్టింది. వాలంటీర్లు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులతో కలిసి సహాయక చర్యలు చేపట్టి పిల్లులను కాపాడినట్లు సంబంధిత అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆది ఆంధ్రులు ఐక్యంగా మెలగాలి

టీనగర్, న్యూస్‌టుడే: ఆది ఆంధ్రులు ఐకమత్యంతో ముందుకు సాగాలని తమిళనాడు ఆది ఆంధ్ర అరుంధతీయ మహాసభ (టామ్స్) అధ్యక్షులు గొల్లపల్లి ఇజ్రాయెల్ సూచించారు.

కొత్త కార్యవర్గంతో గొల్లపల్లి ఇజ్రాయెల్

చెన్నై ట్రిప్లికేన్ నియోజకవర్గంలోని స్వతంత్ర నగర్ ఆది ఆంధ్ర ప్రజా సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం రాత్రి జరిగింది. ఇందులో పాల్గొన్న గొల్లపల్లి ఇజ్రాయెల్ మాట్లాడుతూ.. నగరంలోని 70కి పైగా ప్రాంతాల్లో ఆది ఆంధ్రుల ఆవాసాలుండగా వాటిలో సుమారు 7 లక్షల మందికి పైగా నివసిస్తున్నారని పేర్కొన్నారు. అందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాటైన స్వతంత్ర నగర్ ఆదిఆంధ్ర ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కృష్ణమూర్తి, కార్యదర్శిగా హరి, కోశాధికారిగా కేఎల్ శ్రీనివాసన్, ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, ఉప కార్యదర్శిగా విష్ణు ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. టామ్స్ ఉపాధ్యక్షుడు పాల్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖ డైరెక్టర్ నియామకంలో అవినీతి

పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ నియామకంలో అవినీతి జరిగిందని మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆరోపించారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. భాజపా-ఎన్నార్ కాంగ్రెస్ రహస్య నాటకం బయటపడిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆరోగ్యశాఖ డైరెక్టర్ నియామకానికి సంబంధించి పంపిన ఫైల్‌లో సెవ్వేలై పేరును తిరస్కరించి అనంతలక్ష్మిని నియమించారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం డైరెక్టర్‌గా సెవ్వేలైని ఎల్జీ నియమించారని తెలిపారు. తమ హయాంలో ఎల్జీగా ఉన్న కిరణ్‌బేడీ ఏకపక్షంగా వ్యవహరించినప్పుడు తాము పోరాడామని చెప్పారు. అప్పుడు ప్రతిపక్షనేతగా ఉన్న రంగసామి వేడుక చూశారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యశాఖ డైరెక్టర్ పదవికి రూ.కోటి బేరం కుదిరిందని, ముఖ్యమంత్రి కార్యాలయంలో ఓ ప్రధాన బ్రోకర్ రూ.50లక్షలు ఈ పదవికి ముందుగానే తీసుకున్నారన్నారు. అది లెఫ్టినెంట్ గవర్నర్ దృష్టికి వెళ్లిందన్నారు. 100 మద్యం దుకాణాలను ప్రారంభించాలని నిర్ణయించారని, ఆరు మద్యం తయారీ పరిశ్రమల నుంచి రూ.90కోట్ల వరకు చేతులు మారాయన్నారు. ఇందుకు సంబంధించి ఫైళ్లు ఎల్జీ వద్దకు వెళ్లాయన్నారు. ఆ ఫైళ్లను ఆయన పెండింగ్‌లో ఉంచారన్నారు. రాజీనామా చేస్తానని రంగసామి ఎల్జీని బెదిరించడం ప్రారంభించారని, ఆయన బెదిరింపులు ఎల్జీ వద్ద పనిచేయవని పేర్కొన్నారు.

కేంద్రం వైఖరి మార్చుకోవాలి: తంగం తెన్నరసు

సైదాపేట, న్యూస్‌టుడే: కీళడి వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం తన తీరు మార్చుకోవాలని రాష్ట్ర మంత్రి తంగం తెన్నరసు తెలిపారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంపై వ్యతిరేక ధోరణితో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కీళడి వ్యవహారంలో ఉద్దేశపూర్వకంగానే తమిళుల చరిత్రను కప్పిపుచ్చేందుకు యత్నిస్తోందన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ దీని గురించి ప్రజలకు వెల్లడించారని తెలిపారు. కీళడిలో లభించిన పురాతన వస్తువులన్నింటినీ తమిళనాడు ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయి మ్యూజియం ఏర్పాటు చేసి భద్రపరిచిందని చెప్పారు. ప్రస్తుతం కీళడి గురించి అవాస్తవ అభిప్రాయాలు వెల్లడించిన ఓ విశ్రాంత అధికారి ద్వారా మూడో విడత తవ్వకపు పనుల గురించి కేంద్రం అభిప్రాయం కోరిందని తెలిపారు. దీన్నిబట్టే కేంద్ర ఉద్దేశం అర్థమవుతుందని అన్నారు.

ప్రాచీన ఆలయాల్లో జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వెయ్యేళ్ల నాటి పురాతనమైన 714 ఆలయాలను గుర్తించి వాటి ప్రాచీనత మారకుండా పునరుద్ధరించి పరిరక్షించేందుకు 2022-23 ఏడాది నుంచి మూడేళ్లుగా ఏడాదికి రూ.100 కోట్ల చొప్పున, ప్రస్తుత ఏడాది రూ.125 కోట్లుగా మొత్తం రూ.425 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దాతల విరాళాలు కలిసి రూ.571.55 కోట్ల వ్యయంతో 352 ఆలయాలను పునరుద్ధరించి వాటిలో 60 ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించారు. ఈ క్రమంలో కన్నియాకుమరి, తూత్తుకుడి, తిరునెల్వేలి, తిరుచ్చిరాపల్లి, తంజావూర్, తిరువారూర్, నాగపట్టిణం, మయిలాడుతురై, కడలూర్, విళుపురం, కళ్లకురిచ్చి, కాంచీపురం, తిరువళ్లూర్, చెంగల్పట్టు, వేలూర్, రాణిపేట జిల్లాల్లోని 63 ఆలయాల్లో రూ.100 కోట్లతో జీర్ణోద్ధరణ పనులను ముఖ్యమంత్రి స్టాలిన్ శుక్రవారం సచివాలయం నుంచి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రులు దురైమురుగన్, పి.కె.శేఖర్‌బాబు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మురుగానందం తదితరులు పాల్గొన్నారు.



ఆలయాల జీర్ణోద్ధరణ పనులు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

ఆవిష్కరించిన పుస్తక ప్రతులతో సీఎం తదితరులు

ప్రభుత్వ అధికారులకు కొత్త వాహనాలు

చెన్నై: గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖ చేపడుతున్న పనుల నాణ్యతను పర్యవేక్షించడానికి, క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడానికి అనువుగా అధికారులకు కొత్త వాహనాలు అందించనున్నట్లు 2025-26 పద్దుల్లో ప్రకటించారు. ఆ మేరకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖ తరఫున రూ.17.65 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 198 వాహనాలను అదనపు బీడీవో, ప్రాజెక్టు సంచాలకులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, బీడీవోలు తదితర అధికారులకు అందించేలా ఆ వాహనాల సేవలను ముఖ్యమంత్రి స్టాలిన్ శుక్రవారం సచివాలయం ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు. అధికారులకు వాహనాల తాళం చెవులను అందించారు. కార్యక్రమంలో మంత్రులు పెరియసామి, పి.కె.శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యాశాఖ భవనాలు..

చెన్నై: రాష్ట్రంలో కడలూర్, దిండుగల్, ఈరోడు, కన్నియాకుమరి, కృష్ణగిరి, మయిలాడుతురై, నాగపట్టిణం, పుదుకోట్టై, రామనాథపురం, రాణిపేట, తిరుచ్చిరాపల్లి, నీలగిరి, తేని, తిరువణ్ణామలై, తిరునెల్వేలి, తూత్తుకుడి, విళుపురం, విరుదునగర్ జిల్లాల్లో 72 ప్రభుత్వ ఉన్నత, మహోన్నత పాఠశాలల్లో రూ.99.35 కోట్ల వ్యయంతో 403 తరగతి గదులు, 54 మరుగుదొడ్లు, 13 ప్రయోగశాలలు, 2 తాగునీటి తొట్టెలు నిర్మించారు. వాటిని సచివాలయం నుంచి శుక్రవారం ముఖ్యమంత్రి స్టాలిన్ అందుబాటులోకి తీసుకొచ్చారు.

తమిళాభివృద్ధి సంస్థ పనులకు నిధులు

చెన్నై: తమిళాభివృద్ధి సంస్థ పనులు ఆటంకం లేకుండా కొనసాగేందుకు రూ.2 కోట్లను బ్యాంకులో డిపాజిట్ చేసి దాని ద్వారా వచ్చే వడ్డీతో పనులు కొనసాగించనున్నట్లు గత ఏప్రిల్ 15న శాసనసభలో తమిళ అభివృద్ధిశాఖ 2025-26 పద్దుల్లో ప్రకటించారు. ఆ మేరకు సచివాలయంలో శుక్రవారం రూ.2.15 కోట్ల బ్యాంకు చెక్‌ను తమిళాభివృద్ధి సంస్థ ఛైర్మన్ రాజేంద్రన్‌కు ముఖ్యమంత్రి స్టాలిన్ అందించారు. వెంట ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రి సామినాథన్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మురుగానందం, పలువురు అధికారులు ఉన్నారు.

పుస్తకావిష్కరణ

చెన్నై: తమిళనాడు టెక్స్ట్ బుక్, ఎడ్యుకేషనల్ సర్వీసెస్ కార్పొరేషన్ తన 'ముత్తమిళరిజ్ఞర్ మొళిపేర్పు' పథకం కింద షికాగో ప్రపంచ తమిళ భాష ఫౌండేషన్‌తో కలిసి పుస్తకాన్ని రూపొందించింది. సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ఆవిష్కరించగా ప్రతులను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రులు వేలు, అన్బిల్ మహేశ్ పొయ్యామొళి తదితరులు అందుకున్నారు.

(c) eenadu

చిత్ర నిర్మాణంలోకి నాయిస్ అండ్ గ్రెయిన్స్

చెన్నై, న్యూస్‌టుడే: భారత దిగ్గజ మీడియా ప్రొడక్షన్, టాలెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ నాయిస్ అండ్ గ్రెయిన్స్ చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతోంది. ఈ సంస్థ బ్యానర్‌పై కార్తిక్ శ్రీనివాసన్, మహావీర్ అశోక్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి 'నాయిస్ శేఖర్' చిత్రం ఫేమ్ కిశోర్ రాజకుమార్ కథ రాసి, దర్శకత్వం వహించి కథానాయకుడిగా నటిస్తున్నారు. ఇది ప్రేమ, హాస్యం కలబోతతో రూపొందుతున్న చిత్రం. ఇందులో మలయాళ నటి అన్నా బెన్ నాయిక. ఈ చిత్రానికి పూజ కార్యక్రమం కూడా నిర్వహించారు.

పూజలో చిత్రబృందం

మెసెంజర్ ప్రత్యేక పోస్టరు ఆవిష్కరణ

చెన్నై: వీవీకే ఫిలిమ్ ఫ్యాక్టరీ పతాకంపై పా.విజయన్ నిర్మించిన చిత్రం 'మెసెంజర్'. చిత్రంలో కథానాయకుడిగా శ్రీరామ్ కార్తిక్, నాయికగా మనీషా జస్నాని, ఇతర ముఖ్యమైన పాత్రల్లో ఫాతిమా నహీమ్, వైశాలి రవిచంద్రన్, లివింగ్‌స్టన్, ప్రియదర్శిని రాజ్‌కుమార్, జీవా రవి, యమున తదితరులు నటించారు. చిత్రానికి రమేశ్ ఇలంగామణి కథ, స్క్రీన్‌ప్లే రాసి దర్శకత్వం వహించారు. చెన్నై, విళుపురం జిల్లా విక్రవాండిలో చిత్రీకరణ పనులు చేపట్టారు. ప్రస్తుతం ఆ పనులు పూర్తై చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక పోస్టరును పీఎంకే నేత అన్బుమణి రామదాస్ ఆవిష్కరించి చిత్రబృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

పోస్టరును ఆవిష్కరిస్తున్న అన్బుమణి

'శక్తి తిరుమగన్' సెప్టెంబరు 5న విడుదల

చెన్నై: సంగీత దర్శకుడు విజయ్ ఆంటోని కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'శక్తి తిరుమగన్'. ఇది నటుడిగా ఆయనకు 25వ చిత్రం. అరుణ్ ప్రభు దర్శకత్వంలోని ఈ చిత్రం సెప్టెంబరు 5న విడుదల కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.



హీరోగా మారిన ఇన్‌స్టా ఇన్‌ఫ్లుయెన్సర్ సతీశ్



చెన్నై: ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ సతీశ్ కథానాయకుడిగా అవతారమెత్తారు. తన భార్య దీప, తల్లితో కలిసి సతీశ్ రూపొందించిన వీడియోల పట్ల ప్రత్యేకంగా అభిమానులు ఉన్నారు. ప్రస్తుతం ఆయన 'టాట్టూ' అనే చిత్రం ద్వారా తమిళ చిత్రసీమకు కథానాయకుడిగా పరిచయమవుతున్నారు. వేణు దేవరాజ్ కథ రాసి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టరును చిత్రబృందం విడుదల చేసింది. భారతదేశంలోనే తొలి ఏఐ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రంగా దీనిని రూపొందిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

చెన్నై నగరంలో గురువారం రాత్రి జరిగిన నటుడు ఎ.శంకర్ అలియాస్ కింగ్‌కాంగ్ కుమార్తె కీర్తన-నవీన్ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొని వధూవరులకు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. వెంట మంత్రి సుబ్రమణియన్ తదితరులున్నారు. - న్యూస్‌టుడే, చెన్నై

డెయిరీ అధికారులే ఆత్మహత్యకు కారణం

● ఈ-మెయిల్‌లో పేర్కొన్న నవీన్

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుమల డెయిరీ యాజమాన్యమే తన ఆత్మహత్యకు కారణమని డెయిరీ ట్రెజరీ మేనేజరు పంపిన ఈ-మెయిల్‌లో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన నవీన్(37) చెన్నై మాధవరంలోని తిరుమల డెయిరీలో ట్రెజరీ మేనేజరుగా మూడేళ్లుగా పని చేస్తున్నారు. కంపెనీలో లెక్కలు చూడగా అతను రూ.40 కోట్లు మోసానికి పాల్పడినట్లు తెలిసింది. కంపెనీ తరఫున ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసేందుకు అతన్ని ఫోన్‌లో సంప్రదించారు. మరుసటి రోజు వస్తానని, నగదు తీసుకొస్తానని నవీన్ చెప్పాడు. పోలీసుల దర్యాప్తునకు భయపడిన ఆయన బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకొన్నాడు. అంతకు ముందు తన సోదరి, తిరుమల డెయిరీ అధికారులకు ఈ-మెయిల్ పంపాడు. ఆ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో.. నగదు తిరిగిచ్చినా జైల్లోనే ఉంటావని తనను డెయిరీ అధికారులు నరేష్, ముకుందన్ బెదిరించారని ఆ భయంతోనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపారు. మోసం గురించి తెలిసిన వెంటనే మొదటి విడతగా గతనెల 26న రూ.5 కోట్లు ఇచ్చానని, మిగిలినది మూడు నెలల్లో చెల్లిస్తానన్నారు. ఈ మోసంలో తనకు తప్ప మరెవరికీ సంబంధం లేదన్నారు. ఆస్తి పత్రాలు, పాస్‌పోర్ట్, బ్యాంకు చెక్కులను డెయిరీ యాజమాన్యం తీసుకొందని, ఇందుకు సంబంధించిన రుజువు కూడా ఇవ్వలేదన్నారు. డెయిరీలో పలు అక్రమాలు జరుగుతున్నాయని, తన మరణం వారి సామ్రాజ్యాన్ని త్వరలో నాశనం చేస్తుందని పేర్కొన్నాడు. డెయిరీ అధికారులు, తన కుటుంబీకుల పేర్లు పేర్కొని నవీన్ క్షమాపణలు కోరారు. మోసం వ్యవహారంలో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకుండా దర్యాప్తు జరిపినందుకు మాధవరం క్రైం బ్రాంచ్ ఇన్‌స్పెక్టరు విజయభాస్కరన్‌ను నిరీక్షణ జాబితాకు బదిలీ చేస్తూ చెన్నై పోలీసు కమిషనర్ అరుణ్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు.

అళగు ముత్తుకోన్‌కు నివాళి

సైదాపేట, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు అళగు ముత్తుకోన్ 268వ గురుపూజను పురస్కరించుకుని అన్నాడీఎంకే తరఫున మాజీ మంత్రులు జయకుమార్, గోకుల ఇందిరా, జిల్లా కార్యదర్శి బాలగంగా తదితర నేతలు చెన్నై ఎగ్మూర్‌లోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే కార్యకర్తల హక్కుల పరిరక్షణ కమిటీ సమన్వయకర్త పన్నీర్ సెల్వం, ఆయన మద్దతుదారులు విగ్రహానికి అంజలి ఘటించారు.

అళగు ముత్తుకోన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అన్నాడీఎంకే మాజీ మంత్రులు జయకుమార్, గోకుల ఇందిరా తదితరులు

ఓ పన్నీర్‌సెల్వం, ఆయన మద్దతుదారులు

వైభవంగా చంద్రశేఖరస్వామి ఊరేగింపు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో ఆణి మాస బ్రహ్మోత్సవాలు గత 7వ తేదీ ప్రారంభమయ్యాయి. ప్రతిరోజు వినాయకుడు, చంద్రశేఖరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ మాడ వీధుల్లో ఊరేగిస్తున్నారు. 5వ రోజైన శుక్రవారం ఉదయం తొలుత వినాయకుడిని, తర్వాత ఉన్నాములై సమేత చంద్రశేఖర స్వామిని మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అలంకరణలో ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి

వారాహి అమ్మవారికి పూజలు

గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

సైదాపేట, న్యూస్‌టుడే: మహా మంత్ర భజన మండలి గురువారం నుంచి నిర్వహిస్తున్న శ్రీ షోడశ నామ అఖండ సంకీర్తన సప్తాహంలో భాగంగా శుక్రవారం గోమాత, వారాహి అమ్మవారి పూజలు వైభవంగా జరిగాయి. భక్తులు అనేకమంది పాల్గొన్నారు. ఉత్సవ ఉభయదారులను మండలి అధ్యక్షులు వీరభద్రన్, జనార్దనరావు సత్కరించారు. కార్యదర్శి కొత్తల నరసింహులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కనులపండువగా కుంభాభిషేకం

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం సిరువాళపేటలోని ఆలయమ్మవారి ఆలయాన్ని కొత్తగా నిర్మించారు. ఈ క్షేత్రంలో శుక్రవారం కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాగ పూజలు, గోపూజ, ధన పూజ, కన్యపూజ నిర్వహించారు. వివిధ పుణ్య క్షేత్రాల నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలాలను గ్రామ దేవత ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయ విమాన కలశాలపై అభిషేకించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

ముక్తి పొందిన కంచి కామకోటి పీఠం 69వ అధిపతి జగద్గురు శ్రీ జయేంద్ర సరస్వతి కోరిక మేరకు గురువారం గురు పౌర్ణమిని పురస్కరించుకొని కేరళ రాష్ట్రం గురువాయూర్‌లోని గురువాయురప్పన్ ఆలయానికి కంచి పీఠం తరఫున 'జయేంద్ర' అని నామకరణం చేసిన ఏనుగును వితరణగా అందజేస్తున్న శంకర మఠం భక్తులు. - కాంచీపురం, న్యూస్‌టుడే

27, 28 తేదీల్లో రాష్ట్రంలో ప్రధాని పర్యటన?

సైదాపేట, న్యూస్‌టుడే: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 27, 28 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నట్లు సమాచారం. పెరంబలూరు, అరియలూరు, తంజావూరు జిల్లాల్లో ఆయన పర్యటిస్తారని, 27వ తేదీ అరియలూరు జిల్లా గంగైకొండ చోళపురంలోని ప్రసిద్ధ శివాలయాన్ని దర్శించి అక్కడ ఏటా జరిగే ఆడిమాస తిరునాలలో పాల్గొంటారని తెలుస్తోంది. ఇందుకుగాను ఏర్పాట్లను భాజపా సీనియర్ నేతలు, అధికారులు గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్నట్లు సమాచారం.

పుదుచ్చేరిలో కొత్త మంత్రిగా జాన్‌కుమార్

● ముగ్గురు నామినేటెడ్ ఎమ్మెల్యేలకు ఆమోదం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో భాజపా తరఫున కొత్త మంత్రిగా జాన్‌కుమార్, ముగ్గురు నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా పదవి స్వీకారానికి కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. పుదుచ్చేరి కూటమి మంత్రివర్గంలోని భాజపా మంత్రి సాయి శరవణన్‌కుమార్, ఆ పార్టీ తరఫున నియమితులైన నామినేటెడ్ ఎమ్మెల్యేలు రామలింగం, వెంకటేషన్, అశోక్‌బాబు గత నెల 27న పార్టీ అధిష్ఠానం సూచన మేరకు తమ పదవులకు రాజీనామా చేశారు. వారికి బదులు భాజపా సీనియర్ నిర్వాహకుడు సెల్వం, మాజీ ఎమ్మెల్యే దీప్పాయిందాన్, జీవీఎస్ రాజశేఖరన్ నామినేటెడ్ ఎమ్మెల్యే పదవులకి, జాన్‌కుమార్‌ను మంత్రి పదవికి ఎంపిక చేశారు. ఎల్జీ ద్వారా కేంద్ర హోంశాఖకు వారి పేర్లను సిఫార్సు చేశారు. 15 రోజుల తర్వాత శుక్రవారం నామినేటెడ్ ఎమ్మెల్యేలు ముగ్గురికి అనుమతి లభించింది. వారి పదవీప్రమాణం 14న జరగనుంది. ఇందుకు సంబంధించి గురువారం సాయంత్రం కేంద్ర హోం మంత్రిత్వశాఖ డిప్యూటీ కమాండెంట్ కనిష్క్ చౌదరి పుదుచ్చేరి ప్రధాన కార్యదర్శికి పంపిన ఆదేశాల్లో.. మంత్రి సాయి జే శరవణన్‌కుమార్ రాజీనామాను ఆమోదించామని తెలిపారు. పుదుచ్చేరి కొత్త మంత్రిగా జాన్‌కుమార్ నియామకానికి అనుమతిచ్చామన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాణిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట శుక్రవారం జనాభా నియంత్రణపై ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహించిన ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టరు చంద్రకళ - అరక్కోణం, న్యూస్‌టుడే

జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ తిరువళ్లూరులో శుక్రవారం నిర్వహించారు. ఆరోగ్య సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతాప్ అధ్యక్షత వహించి విద్యార్థులు పాల్గొన్న ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ అంబిక, డిప్యూటీ డైరెక్టర్లు ప్రభాకరన్, ప్రియారాజ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల పంపిణీ ప్రక్రియ పరిశీలన

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా కోటగిరి మున్సిపాలిటీ తిమ్మట్టి ప్రాంతంలో ఈనెల 15వ తేదీ 'స్టాలిన్ విత్ యూ' పథకాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో పథకానికి సంబంధించిన దరఖాస్తులను వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారు. ఈ పనులను జిల్లా కలెక్టర్ లక్ష్మీభవ్య గురువారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు పూర్తిగా అందేలా, అర్హులైన మహిళలకు ఆర్థిక సాయం సక్రమంగా అందడానికి ఈ పథకాన్ని రూపొందించారు.

డీఎంకే సభ్యత్వ నమోదు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి తాలూకాలో డీఎంకే కార్యకర్తలు సభ్యత్వ నమోదుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యే గోవిందరాజన్ అధ్యక్షతన వారు శుక్రవారం పెద్దికుప్పం, పుదువాయల్, పెరువాయల్, సిరుణియంతో పాటు 12 గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి డీఎంకే ప్రభుత్వం నాలుగేళ్లలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు.

భవానిసాగర్-కోవై రోడ్డుపై ఏనుగుల సంచారం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సత్యమంగళం పులుల అభయారణ్యం విళాముండి అడవి నుంచి బయటికి వచ్చిన రెండు ఏనుగులు వేకువజామున భవానిసాగర్-కోవై రోడ్డులో సంచరించాయి. దీంతో రైతులు, వాహన చోదకులు వ్యవసాయ ఉత్పత్తులను సంతకు తీసుకెళ్లలేని పరిస్థితి నెలకొంది. అనంతరం ఏనుగులు రోడ్డు నుంచి కరితోట్టంపాలయంలోని తంగరాజ్ అనే రైతు అరటి తోటలోకి ప్రవేశించి ధ్వంసం చేశాయి. భవానిసాగర్ రోడ్డులో ఏనుగులు సంచరిస్తుండటంతో వాహన చోదకులు జాగ్రత్తగా వెళ్లాలని అటవీ శాఖవారు సూచించారు.

● **విల్లివాక్కం:** గూడలూర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పగలు, రాత్రి సమయాలలో అడవి ఏనుగుల సంచారం పెరిగింది. ఇటీవలి కాలంగా రాజగోపాలపురం, హెల్త్ క్యాంప్, నడుగూడలూర్, మౌంట్ ప్లెసెంట్, పుష్పగిరి తదితర ప్రాంతాలలో కూడా సంచరిస్తున్నాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు అటవీ శాఖవారు ఏనుగుల సంచారాన్ని అడ్డుకోవడానికి చర్యలు చేపడుతున్నారు.

ఆస్పత్రిలో సేవలు ప్రారంభం

టీనగర్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణిలో కొత్తగా నిర్మితమైన జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో సేవలను శుక్రవారం ఎమ్మెల్యే చంద్రన్ ప్రారంభించారు. రోగులకు మిఠాయిలు అందజేసి స్వాగతం పలికారు. రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ఏప్రిల్ 18వ తేదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కనీస వసతుల కల్పన, నిర్మాణ పనులు పూర్తవడంతో సేవలను ప్రారంభించారు.

రోగులకు మిఠాయిలు పంచుతున్న ఎమ్మెల్యే చంద్రన్

డ్రోన్ కెమెరాలతో చిరుత కదలికలపై నిఘా

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా చెన్నిమలై సమీపం సిలాంగాట్టు వలసు ప్రాంతంలో చిరుతల సంచారం ఎక్కువైందని, రాత్రిళ్లు మేకలు, ఆవులు, కోళ్లు తదితర పెంపుడు జంతువులపై దాడిచేస్తున్నాయని స్థానికులు అటవీ శాఖాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో చిరుత పాదముద్రలు కనిపించిన ప్రాంతాలలో అటవీ శాఖవారు బోనులు ఉంచి డ్రోన్ కెమెరాల ద్వారా కదలికలను పర్యవేక్షిస్తున్నారు.

కెమెరా అమర్చిన డ్రోన్‌తో అటవీ శాఖ సిబ్బంది

విద్యుత్ కోతలను నివారించండి

తిరుత్తణి, న్యూస్‌టుడే: విద్యుత్ కోత సమస్యను పరిష్కరించాలని కోరుతూ తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి బుచ్చిరెడ్డిపల్లి ప్రాంతవాసులు కోరుతున్నారు. తిరుత్తణి విద్యుత్ బోర్డు కార్యాలయంలో గురువారం ఫిర్యాదుల పరిష్కార శిబిరం జరిగింది. ఇంజినీర్ శేఖర్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు పలువురు పాల్గొని స్థానికుల నుంచి వినతిపత్రాలు అందుకున్నారు. బుచ్చిరెడ్డిపల్లికి చెందిన చేనేత కార్మికులు తమ ప్రాంతంలో విద్యుత్ కోతల సమస్య తీవ్రంగా ఉందని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

అధికారికి వినతిపత్రాన్ని అందిస్తున్న బుచ్చిరెడ్డిపల్లి గ్రామస్థుడు

ప్రసవ సమయంలో మహిళ మృతి

● చికిత్సలో అనుమానం ఉందని బంధువుల ఆందోళన

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా కడవూర్ సమీపం ముత్తుగౌండంపట్టికి చెందిన కూలీ సురేష్(30) భార్య యోగప్రియ(28) నిండు గర్భిణి. ఈనెల 1వ తేదీ ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కరూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో చేర్చారు. 4వ తేదీ ప్రసవ వార్డుకు మార్చుతున్న సమయంలో ఉమ్మనీటి పొర చిరిగినట్లు వైద్యులు తెలిపారని యోగప్రియ కుటుంబీకులు చెబుతున్నారు. దీంతో 5వ తేదీ ఉదయం శస్త్రచికిత్స ద్వారా శిశువును బయటకు తీశారు. తల్లికి అధిక రక్తస్రావం కావడంతో గర్భసంచి తొలగించాలని, లేకుంటే ప్రాణానికి ప్రమాదమని వైద్యులు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 9వ తేదీ యోగప్రియ మృతి చెందారు. దీంతో ఆమె భర్త, బంధువులు మృతిలో అనుమానం ఉందని ఆరోపిస్తూ ఆస్పత్రి మార్చురీని ముట్టడించి ఆందోళనకు దిగారు. డీఎస్పీ సెల్వరాజ్ నేతృత్వంలో పోలీసులు అక్కడకు చేరుకుని వారితో మాట్లాడటంతో శాంతించారు.

125 మందిపై కేసు నమోదు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: నిత్యావసరాల ధరలు పెంపునకు నిరసనగా గురువారం వివిధ కార్మిక సంఘాల తరఫున తిరువళ్లూరు రైతు బజారు వద్ద ఆందోళన చేపట్టారు. తిరువళ్లూరు-తిరుపతి రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించిన 58 మంది మహిళలతో పాటు 125 మందిపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

క్రైం కార్నర్

అరుణాచల గిరి ప్రదక్షిణలో తెలంగాణ భక్తుడి హత్య

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి గిరి ప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ భక్తుడు హత్యకు గురయ్యాడు. పోలీసుల వివరాల మేరకు... తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా సౌందరాపురం గ్రామానికి చెందిన విద్యాసాగర్ (32) అనే వ్యక్తి శుక్రవారం వేకువజామున గిరి ప్రదక్షిణ చేస్తున్నారు. ఆ సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు అతన్ని ఢీకొట్టారు. కిందపడిన విద్యాసాగర్ యువకులతో వాగ్వాదానికి దిగారు. ఆక్రోశించిన యువకులు తమ వద్ద ఉన్న కత్తితో దాడి చేసి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన విద్యాసాగర్‌ను తోటి భక్తులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితులు తిరువణ్ణామలైకి చెందిన గుగనేశ్వరన్ (22), తమిళరసన్ (25)ను అరెస్టు చేశారు.

నీళ్ల అండాలో పడి రెండేళ్ల బాలుడి మృతి

ఆర్కేనగర్: దిండుక్కల్ జిల్లా వేడచందూర్ సమీపం ఆత్తుమేడుకు చెందిన మునియప్పన్ (28), గాయత్రి (25) దంపతులు స్టీలు పాత్రల వ్యాపారం చేస్తున్నారు. వీరికి కుమార్తె సార్శ్రీ (8), కుమారుడు దురైపాండి (2) ఉన్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం మునియప్పన్ వ్యాపారానికి వెళ్లి ఇంటికి రాగా కుమారుడు కనిపించలేదు. దీంతో ఇల్లు మొత్తం వెతికారు. అప్పుడు నీరు నింపి ఉన్న అండాలో పడి ఉండటాన్ని గమనించి బయటకుతీసి వెంటనే ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా అవడి కామరాజర్ నగర్‌కు చెందిన దీనదయాళన్ (22) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఈయన 3 నెలల క్రితం లారన్‌జీనా అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నారు. అభిప్రాయ భేదాలతో లారన్‌జీనా సేక్కాడులోని పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి మనోవేదనతో ఉన్న దీనదయాళన్ శుక్రవారం సేక్కాడులోని రైల్వే వంతెనపై నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు చెన్నై జీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆవడి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత..

అరక్కోణం, న్యూస్‌టుడే: వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన రాణిపేట జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నెమిలి సమీపంలోని తిరుమల్‌పూర్ గ్రామానికి చెందిన వినోద్(27) ఉత్తరమేరూరు ప్రాంతానికి చెందిన కౌసల్య అనే యువతిని ప్రేమించి పెద్దలను ఒప్పించి రెండు నెలల కిందట పెళ్లిచేసుకున్నాడు. కొద్దిరోజుల తర్వాత వినోద్ ఆన్‌లైన్ జూదానికి బానిసయ్యాడు. భార్యకు పుట్టింటివారు వివాహ సమయంలో ఇచ్చిన 15 సవర్ల బంగారు నగలను, పల్సర్ బైక్‌ను కూడా అమ్మేసి ఆన్‌లైన్ జూదంలో వెచ్చించి పోగొట్టుకున్నాడు. కౌసల్య పుట్టింటికి వెళ్లిపోయింది. ఆన్‌లైన్ జూదం ఆడనని అత్తమామ, భార్యను నమ్మించి మళ్లీ కౌసల్యను ఇంటికి తెచ్చుకున్నాడు. ఈ నేపథ్యంలో కౌసల్య శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వినోద్ ఫిర్యాదు చేశాడని నెమిలి పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని అరక్కోణం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కౌసల్య మరణంలో అనుమానం ఉందని ఆమె బంధువులు ఫిర్యాదు చేశారు.

చోరీ కేసులో ఇద్దరికి మూడేళ్ల జైలుశిక్ష

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా కున్నూర్ జయంతి నగర్‌కు చెందిన అజయ్(25), అంబేడ్కర్ నగర్‌కు చెందిన జోసఫ్ ఆల్విన్(23) కలిసి అరువంగాడు ఓసట్టి ప్రాంతానికి చెందిన గీతా అనే మహిళ ఇంట్లో చొరబడి రూ.60 వేలు నగదు, గృహోపకరణ వస్తువులు చోరీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు 2022లో అరువంగాడు పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ కేసు కున్నూర్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణలో ఉంది. ఈ నేపథ్యంలో గురువారం విచారణ ముగిసింది. నేరం రుజువు కావడంతో అజయ్, జోసఫ్ ఆల్విన్‌కి తలా 3 ఏళ్ల జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

కంటైనర్ లారీలో మంటలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: శ్రీపెరుంబుదూర్ నుంచి కాట్టుపల్లి హార్బర్‌కు గురువారం సాయంత్రం ఎలక్ట్రానిక్ ప్యానెల్ బోర్డుల లోడుతో ఓ కంటైనర్ లారీ బయలుదేరింది. మదురైకు చెందిన రాజేష్ డ్రైవరు. లారీ వండలూర్ ఔటర్ రింగ్ రోడ్డులో తిరుముల్లై సిడ్కో వద్ద వెళుతుండగా ఉన్నట్టుండి ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. వెంటనే డ్రైవర్ లారీని రోడ్డు పక్కన ఆపి దిగి దూరంగా వెళ్లాడు. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. క్యాబిన్ పూర్తిగా దగ్ధమైంది.

కాంచీపురం జిల్లా ఉత్తిరమేరూర్ తాలూకా ఆసూర్ ప్రాంతంలోని తారు ఉత్పత్తి పరిశ్రమలో శుక్రవారం అగ్ని ప్రమాదం సంభవించడంతో మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది - కాంచీపురం, న్యూస్‌టుడే

గర్భిణిని లైంగికంగా వేధించి రైలు నుంచి తోసేసిన కేసులో 14న శిక్ష వివరాలు వెల్లడి


హేమంత్‌రాజ్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గర్భిణిని లైంగికంగా వేధించి జోలార్‌పేట వద్ద వెళ్తున్న రైలు నుంచి కిందికి తోసేసిన నిందితుడిని దోషిగా ప్రకటించిన కోర్టు సోమవారం శిక్ష వివరాలు వెల్లడించనున్నట్లు పేర్కొంది. ఏపీలోని చిత్తూరుకు చెందిన 35ఏళ్ల మహిళ భర్తతో తిరుప్పూర్ జిల్లా అవినాశిలో ఉంటూ ఉద్యోగం చేసేది. నాలుగు నెలల గర్భిణిగా ఉన్నప్పుడు ఒంటరిగా ఈ ఏడాది ఫిబ్రవరి 6న కోయంబత్తూరు నుంచి తిరుపతి వెళ్లే ఇంటర్‌సిటీ రైలులో జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణించింది. రైలు తిరుప్పత్తూరు జిల్లా జోలార్‌పేట వచ్చినప్పుడు ఆ మహిళ మాత్రమే కంపార్ట్‌మెంట్‌లో ఉన్నది. అందులోకి ఎక్కిన కేవీకుప్పానికి చెందిన హేమంత్‌రాజ్ అనే యువకుడు లైంగికంగా వేధించి, తీవ్రంగా దాడిచేసి వెళ్తున్న రైలు నుంచి కిందికి తోసేశాడు. తీవ్ర గాయాలకు గురైన మహిళ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. ఎనిమిది సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు హేమంత్‌రాజ్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. తిరుప్పత్తూరు కోర్టులో కొనసాగుతున్న విచారణ ముగిసిన నేపథ్యంలో హేమంత్‌రాజ్‌ను దోషిగా ప్రకటించింది. శిక్ష వివరాలు సోమవారం(14న) వెల్లడించనున్నట్లు కోర్టు తెలిపింది.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా గోపి సమీపంలోని వాయ్‌క్కాల్‌మేడు ప్రాంతానికి చెందిన కృష్ణసామి(48), పుదుక్కాడు ప్రాంతానికి చెందిన శీనివాసన్(55) స్థానికంగా ఉన్న మద్యం దుకాణంలో బుధవారం రాత్రి మద్యం తాగారు. అప్పుడు ఇద్దరి మధ్య ఓ విషయంలో గొడవ జరిగింది. శీనివాసన్ ఆగ్రహంతో కృష్ణసామిపై దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన కృష్ణసామిని పక్కనున్న వారు గోపి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు పెరుందురై ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. దీంతో పోలీసులు శీనివాసన్‌ని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మత్తుపదార్థాల కేసులో ముగ్గురు...

ప్యారిస్: చెన్నై సెవెన్‌వెల్స్ పోలీసులకి అందిన సమాచారం మేరకు గురువారం సెవెన్‌వెల్స్ పెరియన్న వీధిలో గస్తీ నిర్వహించారు. ముగ్గురు ఓజీ గంజాయితో ఉన్నట్లు గుర్తించారు. శ్రీప్రేమ్‌కుమార్, రాజన్, అలెక్స్ సంతోష్‌లను అరెస్టు చేసి, వారి నుంచి 750 గ్రాముల ఓజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో శ్రీప్రేమ్‌కుమార్ సినీరంగంలో అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా ఈ కేసులో పరారీలో ఉన్న మరి కొందరి కోసం గాలిస్తున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించినట్లు పోలీసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఉద్యోగాల పేరిట మోసానికి పాల్పడిన ఇద్దరు...

పెరియపాళ్యం: తిరువళ్లూరు జిల్లా ఎల్లాపురం యూనియన్‌లో 23 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ ప్రతాప్ ఇటీవల ప్రకటించారు. ఇదిలా ఉండగా రూ.5 లక్షలు ఇస్తే అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రకటించి అమాయకుల నుంచి కొందరు డబ్బులు వసూలు చేసి మోసగిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదులందాయి. ఆయన ఆదేశాల మేరకు జిల్లా అధికారిణులు లలిత, రాజేశ్వరి, ఊత్తుకోట డీఎస్పీ పద్మశ్రీ దర్యాప్తు జరిపి పెరియపాళ్యం సమీప ఆత్తుపాక్కంలోని ఓ హోటల్లో బస చేసిన తిరుత్తణి సమీప నడమరం గ్రామానికి చెందిన స్టీఫన్, కడంబత్తూరుకు చెందిన భవనేశ్వరిని శుక్రవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3.56 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఊత్తుకోట కోర్టులో హాజరుపరచి పుళల్‌జైలుకు తరలించారు.

అరెస్టయిన నిందితులు

లంచం తీసుకున్న విద్యుత్ మండలి ఏఈ...

విల్లివాక్కం: కృష్ణగిరి జిల్లా శూలగిరి సమీపంలోని ఇనకబీరణప్పహళ్ళికి చెందిన కదిరప్ప అనే రైతు తన పొలంలో కోళ్లఫాం ఏర్పాటు చేయడానికి అక్కడ ఉన్న లో ఓల్టేజ్ విద్యుత్తు స్తంభాన్ని మార్చి హై ఓల్టేజ్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ఆన్‌లైన్‌లో అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. అనంతరం అత్తిముగం విద్యుత్ మండలి కార్యాలయానికి వెళ్లి ఏఈ ఉదయకుమార్‌ని సంప్రదించగా రూ.15 వేల లంచం అడిగాడు. దీంతో కదిరప్ప గురువారం జిల్లా అవినీతి నిరోధకశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరకు గురువారం సాయంత్రం కదిరప్ప రసాయనం పూసిన కరెన్సీ నోట్లు ఏఈ ఉదయకుమార్‌కు ఇస్తుండగా అక్కడే పొంచి ఉన్న అనిశా అధికారులు అతన్ని అరెస్టు చేశారు.

ఈనాడు తిరుపతి

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: కూటమి ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి కృతనిశ్చయంతో ఉంది. గత నెలలో ధరలు పతనమవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకున్నారు. తోతాపురి కిలోకు రూ.4 అదనంగా చెల్లిస్తామని ప్రకటించారు. తాజాగా రైతుల బ్యాంకుల ఖాతాల్లో నగదు జమ చేయాలని నిర్ణయించారు. ఈ నెల 9న జరిగిన కేబినెట్ సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని అన్నదాతలకు రూ.260 కోట్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రోత్సాహం..

తోతాపురి రైతుకు ఈ నెలలో డబ్బు ఇవ్వడానికి కసరత్తు

ముందే సాకారం..!

వివరాలు పునఃపరిశీలన తర్వాత చెల్లింపులు

ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో దాదాపు 5 లక్షల టన్నుల మామిడి దిగుబడి వచ్చింది. పల్పుమిల్లుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో రెండేళ్లుగా పరిశ్రమల్లో ఆడిందిన గుజ్జు నిల్వలు ఉన్నాయి. సీజన్ ప్రారంభానికి ముందు సుమారు 2 లక్షల టన్నుల సరుకు పేరుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం బహుళ జాతి సంస్థలతో సంప్రదింపులు జరిపినా వారు కూడా నిల్వలు తీసుకోవడానికి అంగీకరించలేదు. చివరకు ఎగుమతుల పరంగా సర్కార్ సహకరించడంతో దాదాపు 1.60 లక్షల టన్నులు అమ్ముడుపోయింది. కాకపోతే తక్కువ ధరకు విక్రయించారు. ఈ ఏడాది గిట్టుబాటు అయ్యేలా లేదని తొలుత పారిశ్రామిక వర్గాలు భావించాయి.

ఐదేళ్లు ఒక్క పైసా ఇవ్వని వైకాపా

గతంలోనూ తెదేపా ప్రభుత్వం కిలోకు రూ.2.50 చెల్లించి అన్నదాతలను ఆదుకుంది. ఇప్పుడు కూడా ఎవరూ అడగకుండానే రూ.4 ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఐదేళ్ల వైకాపా హయాంలో రెండుసార్లు ధరలు తగ్గినా అప్పటి సీఎం జగన్ కనీసం ఆ అంశంపై సమీక్షించలేదు. 'పెద్దయన' ఆదేశాలతో పరిశ్రమలు సిండికేట్ అయినా మందలించిన పాపాన పోలేదు. ఈ నెల 9న బంగారుపాళ్యం మార్కెట్ యార్డుకు వచ్చిన జగన్.. రోడ్ షోగా వచ్చి సమావేశం నిర్వహించారు. రైతుల వద్దకు వెళ్లి కష్టం తెలుసుకోలేదు. కర్మాగారాల వద్దకు వెళ్లి ఉంటే ఆయనకు కష్టం అర్థమయ్యేది. ఇవేవీ ఆయనకు పట్టలేదు.

ఆగస్టులో ఇవ్వాలనుకున్నా..

తెలుగు ప్రభుత్వం మామిడి సీజన్ ముగిసిన తర్వాత రైతులకు అదనంగా ప్రకటించిన ధర మేరకు డబ్బులు ఇవ్వాలని భావించింది. విడతల వారీగా రైతు సరుకు తెస్తారు కాబట్టి చివర్లో వివరాలు సేకరించి ఆగస్టులో నగదు జమ చేయాలని భావించారు. అన్నదాతల నుంచి డిమాండ్ రావడంతో నెల రోజుల ముందే వారి ఖాతాల్లో డబ్బు వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటివరకు వచ్చిన వివరాలను పునఃపరిశీలించి జులైలోనే సొమ్ములు ఇవ్వనున్నారు. అదే విధంగా పరిశ్రమల యాజమాన్యాలు కూడా త్వరగా నగదు ఇస్తే రైతాంగానికి ఎంతో ఉపశమనం లభిస్తుంది.

కలెక్టర్ల చొరవ..

చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు సుమిత్‌కుమార్, వెంకటేశ్వర్.. పరిశ్రమలవారితో పలుమార్లు సమావేశమై 90 శాతం కర్మాగారాలు ఉత్పత్తి ప్రారంభించాయి. రైతులకు నష్టం వాటిల్లకూడదని కిలో తోతాపురికి రూ.12 కనీస ధర చెల్లించాలని స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వం రూ.4, కంపెనీలు రూ.8 ఇవ్వాలని ఆదేశించారు. అత్యధిక శాతం సంస్థలు కిలోకు రూ.5-6 మాత్రమే చెల్లించాయి. రెట్టింపు దిగుబడులు రావడంతో ఈ మొత్తం రైతులకు గిట్టుబాటు అయింది.

శరవేగంగా క్రీడా వికాస కేంద్ర నిర్మాణం



చంద్రగిరి ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో క్రీడా వికాస కేంద్రం(ఇండోర్ మైదానం) నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆర్చి ఆకృతిలో నిర్మాణ పనులు చేపట్టగా 60 శాతం వరకు జరిగాయి. వైకాపా ప్రభుత్వం హయాంలో నిర్లక్ష్యానికి గురవగా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు ఊపందుకున్నాయి. రూ.1.53 కోట్ల వ్యయంతో ఎమ్మెల్యే నాని, శాప్ ఛైర్మన్ రవినాయుడు క్రీడా వికాస కేంద్రం పునర్ నిర్మాణానికి పూజలు చేసి పనులు ప్రారంభించారు. చంద్రగిరిలో ఇండోర్ స్టేడియం అధునాతన సౌకర్యాలతో రూపుదిద్దుకుంటుండటంతో స్థానిక క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, చంద్రగిరి

వైద్య సేవ మాటున దోపిడీ

ప్రైవేట్‌గా నగదు వసూళ్లు

❖ తిరుపతికి చెందిన ఓ న్యాయవాది విరిగిన ఎముకల శస్త్ర చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కింద చేయనున్నారు. ఆ సమయంలో సరి చేసే అవసరమైన ఇంప్లాంట్స్, ఇతర వస్తువులతో పటిష్ఠంగా అమర్చాల్సి ఉంది. అయితే రూ.1.50 లక్షలు చెల్లించి శస్త్ర చికిత్స చేసుకున్నారు. తర్వాత ట్రస్టుకు ఫిర్యాదు చేయడంతో నగదు వసూళ్లపై కలెక్టర్ విచారణ చేపట్టారు.

❖ రామచంద్రాపురం మండలానికి చెందిన వ్యక్తి కుడి చేయి స్పందన తగ్గింది. నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించగా ఎన్టీఆర్ వైద్యసేవ పరిధిలో ఓపీ చూశారు. రూ.15 వేలు చెల్లించుకుని యాంజియోగ్రామ్, రక్త పరీక్షలు చేసి మెడ నరానికి స్టంట్ వేయాలని చెప్పారు. శస్త్ర చికిత్సకు తగినంత డబ్బు ఎన్టీఆర్ వైద్య సేవ కింద మంజూరు చేయగా రూ.50 వేల పైగా తీసుకున్నారు.

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: అనారోగ్యంతో ఎన్టీఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ ఆస్పత్రులను సంప్రదించే పేదలను దోచుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ఉచిత శస్త్ర చికిత్సలకు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నాయి. వైద్యసేవలో అడ్మిట్ పొందాక పరీక్షలకు ఒప్పిస్తారు. సమస్య తీవ్రంగా ఉంది.. ట్రస్టు ఇచ్చే సొమ్ము సరిపోదని, అదనంగా కొంత పెట్టుకుంటే ఆపరేషన్ చేస్తామంటారు. అప్పటికప్పుడు ఇంకొకదానికి వెళ్లలేక డబ్బు కట్టి ఆపరేషన్ చేయించుకుంటున్నారు. ట్రస్టుకు ఫిర్యాదు చేస్తారని వీడియో, రాత పూర్వక సమ్మతి తీసుకుంటారు. ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఆహారం, ఇళ్లకు చేరేందుకు బస్సు ఛార్జీలు అందజేయాలని రోగుల కుటుంబాలకు తెలీదు.. చెప్పకుండ వచ్చినప్పుడు పట్టించుకోరని ఫిర్యాదు చేయడం లేదు.

85 ఫిర్యాదులపై విచారణ

ఎన్టీఆర్ వైద్యసేవ కింద చికిత్స పొందిన 240 మంది రోగులు 104, ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా గత మూడు నెలల్లో ఫిర్యాదులు చేశారు. విచారణకు 85 మంది మాత్రమే స్పందించారు. 85 ఫిర్యాదులను ఈ-ఆఫీసు ద్వారా కలెక్టరుకు పంపితే వసూళ్లను బట్టి రెండు, మూడింతల జరిమానా విధించారు. పది పడగా ఫిర్యాదులు వచ్చే ఆస్పత్రులను సస్పెండ్ చేస్తారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 3,257 శస్త్ర చికిత్సలకు అనుమతులున్నాయి. సుమారు వెయ్యి రకాల సర్జరీలు మాత్రమే జిల్లాలో చేస్తున్నట్లు సమాచారం. రూ.లక్షకు పైబడిన శస్త్ర చికిత్సలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేయడం లేదు. స్విమ్స్ ఆస్పత్రిలో వైద్యసేవ కింద మంజూరైన సొమ్ముకు మాత్రమే వైద్యం అందించి ఇతర చికిత్సలకు డబ్బు వసూలు చేస్తున్నారు.

ఏడాది	శస్త్ర చికిత్సలు	ఖర్చు (రూ.కోట్లలో)
2023 - 24	33,371	65.0
2024 - 25	21,128	39.68
2025 - 26	4,890	9.30

(ఇప్పటి వరకు)

అక్రమానికి పాల్పడితే కఠిన చర్యలు

ఎన్టీఆర్ వైద్యసేవ పరిధిలోని శస్త్ర చికిత్సలకు అదనపు వసూళ్లకు పాల్పడటం తప్పు. డబ్బులు అడిగితే బాధితులు 104కు డయల్ చేస్తే చర్యలు తీసుకుంటాం. - డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా సమన్వయకర్త, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు

ట్రస్టు పరిధిలోని ఆస్పత్రులు: ప్రైవేట్- 38 | ప్రభుత్వ జిల్లా ఆస్పత్రులు- 2 | ఏరియా- 2 | పీహెచ్‌సీలు- 57 | సీహెచ్‌సీలు- 10 | తితిదే- 3

డబ్బులు పంపితే.. దోషం పోగొడతాం!

ముక్కంటి భక్తులకు ఎర వేస్తున్న మోసగాళ్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'జాతక దోషాలున్నాయి. డబ్బులు పంపితే దోషపూజలు చేయిస్తాం' అంటూ కొందరు ప్రైవేటు వ్యక్తులు భక్తులను బురిడీ కొట్టించేందుకు యత్నిస్తున్నారు. ప్రధానంగా రాహు, కేతు సర్పదోష నివారణ పూజల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతి సంతరించుకున్న శ్రీకాళహస్తి కేంద్రంగా ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో పనిచేసే అర్చకునికి ఈ తరహా పోస్టు రావడం గమనార్హం.

స్థలంలో ఇక్కడకు వచ్చే భక్తుల ఫోన్ నంబర్లు సేకరించి వారికి ఫోన్ చేసి డబ్బులు పంపమని చెబుతున్నారు. వ్యక్తుల రాహుకేతు పర్యాటకలు, వారి పేరిట మేమే పూజలు చేయిస్తామని నమ్మించి మోసగిస్తున్నారు. గతంలోనూ ఈ తరహా ఫోన్‌కాల్స్ వచ్చే వారిని ముక్కంటి ఆలయ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టడంతో కొన్నాళ్లు పాటు సద్దుమణిగింది.

సానికేతురల లక్ష్యం: వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడి క్షేత్రంలో రాహు, కేతు పూజలు చేయించుకునేందుకు వచ్చే యువతే లక్ష్యంగా ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారు. ఉద్యోగం, వివాహం, సంతానం సమ...

చరవాణి నంబర్లు సేకరించి..

ప్రైవేటు లాడ్జీల్లో బస చేసే భక్తుల వివరాలు సేకరించి నెల తర్వాత మోసగాళ్లు వాళ్లకు ఫోన్లు చేసి మభ్యపెడుతున్నారు. అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూజలే కాకుండా హోమాలు, యాగాలు, శాంతి పూజలంటూ.. రూ.వేలు దోచుకుంటున్నారు. ■ ఇటీవల ముక్కంటి ఆలయ అర్చకుని కుటుంబ సభ్యులకు కూడా ఈ తరహా ఫోన్‌కాల్ రావడంతో వారు అవాక్కయ్యారు. సదరు వ్యక్తి బయట ప్రాంతంలో ఉండటంతో ఇటీవలే కాల్ వచ్చిందని భావిస్తున్నారు. ముక్కంటి భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ అధికారికంగా పరోక్ష సేవలు నిర్వహిస్తోందని, ప్రైవేటు వ్యక్తుల మోసాలకు గురికావద్దని అధికారులు సూచిస్తున్నారు

తిరుచ్చిపై సిరులతల్లి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం తిరుచ్చిపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.

సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ పెరిగింది. శుక్రవారం వారాంతం ప్రారంభం కావడంతో భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. వీరికి దాదాపు 16 గంటల్లో, రూ.300 టికెట్ల భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 63,473 మంది దర్శించుకున్నారు. రూ.4.54 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

ప్రసన్న వేంకటేశ్వరుడి పుష్పయాగానికి అంకురార్పణ

వడమాలపేట, న్యూస్‌టుడే: అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి పుష్పయాగానికి శుక్రవారం అంకురార్పణ అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి సర్వసేనాపతి విష్వక్సేనుడు తిరుచ్చిలో ఆసీనుడవగా.. గ్రామంలో తిరిగిన సేనాపతి అంకురార్పణకు అవసరమైన పుట్ట మట్టి, నవధాన్యాలు తీసుకురాగా వేదపండితులు ఆలయ ఆవరణలో అంకురార్పణ నిర్వహించారు. మేది ప్రతిమను రూపొందించి మనంగా పూజలు చేశారు. ఆలయాధికారి వేణుగోపాలరాజు, ప్రధాన అర్చకులు తిప్పాచార్యులు, సూర్యకుమారాచార్యులు పాల్గొన్నారు. పుష్పయాగంలో భాగంగా శనివారం ఉదయం 8.00-10.30గంటల మధ్య యాగశాలలో వైదిక కార్యక్రమాలు, 11.00-12.00 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరుడికి స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం 2.30-5గంటల మధ్య పుష్పయాగం నిర్వహించనున్నారు. అనంతరం వీధోత్సవం జరగనున్నట్లు ఆలయాధికారి తెలిపారు.

అంకురార్పణలో అర్చకులు

టన్నుల కొద్దీ ప్లాస్టిక్..!

పట్టణంలో బీడీకాలనీ సమీపంలో విన్నమాల కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను శుక్రవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రత్యక్షంగా చూసి కంగుతిన్నారు. తొలి అడుగు పర్యటనకు వెళ్లిన ఆమెకు స్థానికులు శ్మశానవాటిక వెళ్లే కల్వర్టు ఇరుకుగా ఉందని సమస్యను వివరించగా పరిశీలించారు. కాలువలో టన్నుల కొద్దీ ప్లాస్టిక్ ఉండటంతో వెంటనే కమిషనర్‌ను తొలగించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైకాపా నిర్లక్ష్యంతోనే పారిశుద్ధ్యం మారిందన్నారు. కొన్ని నెలలు కిందట పురపాలిక శాఖ ఈ కాలువలో పూడిక తీత పేరుతో రూ.లక్షలు ఖర్చుచేయడం కొసమెరుపు. - న్యూస్‌టుడే, నాయుడుపేట

మఠం భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

తిరుపతి (గ్రామీణ, బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: మఠం భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో రామ్మోహన్ పేర్కొన్నారు. అవిలాల వద్ద ఉన్న పరకాల మఠం, హథీరాంజీ మఠం భూములను కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ఎండోమెంట్ ఈవో బాపిరెడ్డి, తహసీల్దార్ రామాంజులునాయక్, డీఎస్పీ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. 'తిరుపతి గ్రామీణ, అర్బన్ మండలాల్లోని సర్వే నం.145, 147లో హథీరాంజీ, పరకాల మఠానికి సంబంధించి వివాదం నడుస్తోంది. దీనిపై హైకోర్టు స్టేటస్‌కో విధించింది. పరకాల మఠం ద్వారా పొందిన నరసింహారెడ్డి అతని తరపు మనుషులు కోర్టు ధిక్కారానికి పాల్పడి నిర్మాణాలు చేస్తున్నారు' అని తెలిపారు. ఇందులో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని నిర్మాణదారులను పిలిపించి అధికారులు మాట్లాడారు. అవిలాల సర్వే నం.146 వాగు పోరంబోకు భూమిని కూడా కొందరు వ్యక్తులు ఆక్రమించారు. దీనిపై నోటీసులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో ఆక్రమణలు తొలగించడానికి వెళ్లగా సేతుమాధవ్ అనే వ్యక్తి తహసీల్దార్‌ను అడ్డుకున్నాడు. ఇది సర్వే నం.147కి సంబంధించిన భూమి అని, 146 కాదని వాదించారు. సర్వే చేసి ఆక్రమణలు తొలగిస్తుండగా మళ్లీ అడ్డుకునే యత్నం చేశారు. తహసీల్దారు ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులను అడ్డుకున్న లింగేశ్వరనగర్‌కు చెందిన దండు కామేశ్వరి, ఎన్.యశోద, సి.బాలాజీ, పి.సేతుమాధవ్, పి.మోహన్, సాయిచరణ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ చిన్న గోవిందు తెలిపారు.

నిర్మాణదారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ రామాంజులునాయక్

ఈకేవైసీకి త్వరపడండి..!

13 లోపు దరఖాస్తులకు ఆహ్వానం

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: అన్నదాత-సుఖీభవ, పీఎం కిసాన్ యోజన ద్వారా జిల్లాలోని 2.50 లక్షల కుటుంబాలకు సాయం అందనుంది. ఈ మేరకు రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా తుది జాబితా ఖరారైంది. జిల్లాలోని 33 మండలాలకు చెందిన 1.55 లక్షల మంది అర్హత పొందారు. ఈనెల 13లోగా వెబ్‌ల్యాండ్‌లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల్ని కూడా అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చంద్రగిరి, తిరుపతి గ్రామీణ, పుత్తూరు, రామచంద్రాపురం శ్రీకాళహస్తి మండలాల్లో ఈకేవైసీ వందకు మించి పెండింగ్‌లో ఉన్నాయి.

పథకానికి అర్హులు:	1,54,775
ఈకేవైసీ చేసుకున్న వారు:	1,50,090
పెండింగ్‌లో ఉన్న వారు:	2,385
తిరస్కరణకు గురైన వారు:	2,300

అర్హుల జాబితా పరిశీలిస్తున్న రైతులు

వివిధ కారణాలతో ఆధార్‌తో సరిపోలని దరఖాస్తులను సైతం వెంటనే పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం చూస్తోంది.

అర్హులందరికీ లబ్ధి

రైతులకు పెట్టుబడి అందించేందుకు అమలు చేస్తున్న అన్నదాత-సుఖీభవ పథకం అర్హులందరికీ అందుతుంది. మీమీ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించిన జాబితాలో పేరు లేకపోతే ఈ నెల 13 లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నా.. పూర్తి చేసుకోవాలి. - ప్రసాదరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి

పౌరసేవల్లో పొదుపు మహిళలు

పట్టణ ప్రాంతాల్లో కామన్ సర్వీసు సెంటర్ల ఏర్పాటు

పుత్తూరు, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పుర ప్రజలకు పౌర సేవలందించేందుకు కామన్ సర్వీసు సెంటర్లు (సీఎస్‌సీ) అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే మెప్మా ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు పూర్తి కాగా, పురపాలికలు, నగరపాలికల పర్యవేక్షణలో 'డిజి లక్ష్మి' పేరిట ఏర్పాటు కానున్నాయి. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని పట్టణ ప్రాంతాల్లో 536 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. పొదుపు సంఘాల్లో ఒక్కో సమాఖ్య పరిధిలో ఒక కేంద్రాన్ని కేటాయించారు. ఆయా సమాఖ్య పరిధిలో డిగ్రీ పూర్తిచేసిన వారికి అవకాశం కల్పించారు. పెట్టుబడి సొమ్ము రూ.2 లక్షలు బ్యాంకు రుణం అందిస్తారు. కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, అంతర్జాల సౌకర్యాన్ని సమకూర్చుకోవాలి.

పొదుపు మహిళకు వేలిముద్ర యంత్రం అందిస్తున్న పుత్తూరు కమిషనర్ మంజునాథ్‌గౌడ్

కేంద్రాల ఏర్పాటు ఇలా..

ప్రాంతం	లక్ష్యం	ప్రస్తుతం
తిరుపతి	169	144
పుత్తూరు	46	43
శ్రీకాళహస్తి	61	39
గూడూరు	75	36
వెంకటగిరి	39	28
సూళ్లూరుపేట	28	17
నాయుడుపేట	38	36

సేవలివీ.. విద్యుత్తు బిల్లులు, పన్నులు, ఎల్ఐసీ పాలసీలు, రైతులు బీమా సొమ్ము చెల్లించవచ్చు. కార్మికులు ఈ-శ్రమ్ కార్డులు పొందవచ్చు.

త్వరలో ప్రారంభిస్తాం..

గుర్తించిన ప్రాంతాల్లో త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మహిళలు నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఆదాయం పొందవచ్చు. - రవీంద్ర, పీడీ, మెప్మా

తిరుమలలో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై విభాగాల వారీగా అధికారులతో అదనపు ఈవో వెంకయ్యచౌదరితో కలిసి తితిదే ఈవో జె.శ్యామలరావు సమీక్షించారు. స్థానిక అన్నమయ్య భవనంలో నిర్వహించిన సమీక్షలో జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ(వర్చువల్‌గా), డీఎఫ్‌వో ఫణికుమార్ నాయుడు, సీఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చెప్పుకోలేని బాధ.. సిగ్గుచేటు కాదా..!

చిల్లకూరు మండలం వరగలి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం 13 ఏళ్ల కిందట మొదలుపెట్టిన మరుగుదొడ్డి గది నిర్మాణం నేటికీ అసంపూర్తిగా దర్శనమిస్తోంది. కొద్దిపాటి నిధులు కేటాయిస్తే గది వినియోగంలోకొచ్చే అవకాశం ఉంది. ఇక్కడి పాఠశాలలో దాదాపు 24 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారు అత్యవసర సమయాల్లో మలమూత్ర విసర్జనకు వెళ్లే వీలులేక ఎవరికీ చెప్పుకోలేని బాధ అనుభవిస్తున్నారు. బడిలో అన్ని వసతులు కల్పించాలని అధికారులు చెబుతున్నా.. ఇక్కడి పరిస్థితిని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు కాదా.. అని పలువురు పెదవి విరుస్తున్నారు. - **న్యూస్‌టుడే, చిల్లకూరు**

ఆవు నెయ్యి ముసుగులో పామాయిల్, రసాయనాల సరఫరా: సీబీఐ

ఈనాడు, అమరావతి: తితిదే లడ్డూ ప్రసాదం తయారీకి నకిలీ నెయ్యి సరఫరా చేసిన కేసులో సిట్ తరపున సీబీఐ స్టాండింగ్ కౌన్సెల్ పీఎస్‌పీ సురేశ్‌కుమార్ హైకోర్టులో శుక్రవారం వాదనలు వినిపించారు. 'ఆవు నెయ్యి సరఫరా చేసే అర్హతలేదని తెలిసినా ఫోర్జరీ దస్త్రాలతో పిటిషనర్ తితిదే టెండర్లో పాల్గొన్నారు. పామాయిల్, రసాయనాలతో కలిపి తయారు చేసిన పదార్థాన్ని ఆవు నెయ్యి ముసుగులో తితిదేకు సరఫరా చేశారు. బెయిలిస్తే సాక్షులను ప్రభావితం చేసే ప్రమాదం ఉంది' అని పేర్కొన్నారు.

ఏఆర్ డెయిరీ ఎండీ బెయిల్‌పై ముగిసిన వాదనలు..

ఇదే కేసులో బెయిలు మంజూరు చేయాలని కోరుతూ ఏఆర్ డెయిరీ ఎండీ రాజు రాజశేఖరన్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వు చేస్తున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు ప్రకటించారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి,
యస్.వి.యూనివర్శిటీ, తిరుపతి-517502, ఫోన్ నెం. : 93218 23026

ఇ-వేలం అమ్మకం ప్రకటన (చర / స్థిరాస్తుల అమ్మకం కొరకు)

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల 30 రోజుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన స్థిరాస్తులు బ్యాంకునకు తనఖా వుంచి పొందిన ఋణము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి వారు బకాయి సొమ్మును ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుండి తిరిగి రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై దిగువ తెలిపిన బకాయి సొమ్ములను మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలను రాబట్టుకొనుటకు ఋణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తేది.14.08.2025 న సదరు ఆస్తులను ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుదురని తెలియజేస్తూ ఈ నోటీసు జారీ చేయబడినది.

తిరుపతి బ్రాంచ్ (43590), అన్నమయ్య సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి, తిరుపతి జిల్లా-517501. ఫోన్: 9137543590

ఋణగ్రహీత/(లు) : 1(ఎ) శ్రీ మేకల లిఖిత్ రెడ్డి, తల్లి : శ్రీమతి రెడ్డి రాణి ఎమ్., ఫ్లాట్ నం.501, యల్.యస్.అట్రియా, 5వ అంతస్తు, ఫ్లాట్ నెం.501, వైకుంఠపురం-తుమ్మలగుంట రోడ్, తిరుపతి, తిరుపతి జిల్లా-517501 ...TLU05 లోని ఋణగ్రహీత.
1(బి) శ్రీమతి రెడ్డిరాణి, భర్త: లేటు ఎమ్.వేణుగోపాల్ రెడ్డి, ఫ్లాటు నెం.501, ఎల్.ఎస్.అట్రియా, 5వ అంతస్తు, ఫ్లాట్ నెం.501, వైకుంఠపురం-తుమ్మలగుంట రోడ్, తిరుపతి, తిరుపతి జిల్లా-517501 .....TLU05 లోని సహ-ఋణగ్రహీత మరియు ...TLU15 ఋణగ్రహీత
బకాయి మొత్తం : తేది.30.06.2025 నాటికి మేకల లిఖిత్ రెడ్డి-రూ.24,96,496.79 పై., రెడ్డిరాణి ఎమ్.-రూ.16,21,745.91 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఇతర చార్జీలు.
స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్, తుమ్మలగుంట గ్రామం మరియు పంచాయితీ, నెం.21, వైకుంఠపురం-తుమ్మలగుంట రోడ్డు, సర్వే నెం.లు 12/4ఎ & 12/4బి (పాత సర్వే నెం.12/4) లలోని 74.68 చ.గ.లు అవిభాజ్యపు వాటా, 1826 చ.అ.లు ఫ్లాటు విస్తీర్ణంతో "L S ATRIA" నందు 5వ అంతస్తులోని ఫ్లాటు నెం.501తో గల ఎమ్.రెడ్డి రాణి గారికి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి.
హద్దులు: తూర్పు: బి.వనజాక్షి గారికి చెందిన భూమి, పడమర: పి.మునస్వామి రెడ్డి మరియు పి.బత్తిరెడ్డి గార్లకు చెందిన భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పి.తారకరామ రెడ్డి మరియు ఇతరులకు చెందిన భూమి.
ఫ్లాటునకు హద్దులు: తూర్పు: కామన్ కారిడార్ మరియు ఫ్లాటు నెం.502, పడమర: ఓపెన్ టు స్కై, కామన్ కారిడార్ మరియు ఫ్లాటు నెం.510, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.83,30,000.00 | ధరావతు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం : రూ.83,300.00

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : ఏమి లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 14-08-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిమిషముల చొప్పున సమయం పొడిగించబడును)

వేలం విక్రయం వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు రిజిస్ట్రేషన్ & లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ను సందర్శించగలరు.

తేది : 11.07.2025, ప్రదేశం : తిరుపతి | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

104FM Tirupati ఈ FM 104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈ స్టార్ మీ స్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

సాగు చేస్తేనే.. యూరియా

ఏవోలు ప్రతిపాదిస్తేనే సరఫరా ◆ నియంత్రణకు ప్రభుత్వ కసరత్తు

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: మోతాదుకు మించి యూరియా వినియోగిస్తున్న నేపథ్యంలో అన్నదాతలు కొరత ఎదుర్కొంటున్నారని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగానే సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరాలో పలు నిబంధనలు అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది ముందస్తు వర్షాలతో శ్రీకాళహస్తి, గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో వరి విస్తారంగా సాగవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో 10-15 రోజులుగా యూరియా కొరతతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు, హోల్‌సేల్ డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

జిల్లాలో యూరియా నిల్వ (టన్నుల్లో)..

రైతు సేవా కేంద్రాల్లో:	800
ప్రైవేటు డీలర్లు:	3100
మార్క్‌ఫెడ్ వద్ద:	300
సహకార సంస్థల్లో:	350
హోల్‌సేల్ దుకాణాల్లో:	150

ప్రతిపాదిస్తేనే..

మా మండలంలో పంటలు సాగవుతున్నాయి.. యూరియా అవసరమని మండల వ్యవసాయాధికారులు జిల్లా శాఖకు ప్రతిపాదిస్తేనే సదరు మండలానికి యూరియా సరఫరా చేస్తారు. ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారులు సాగు విస్తీర్ణాన్ని పరిశీలించి నివేదిస్తే ఎలాంటి సమస్య రాదు. నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే ఆ మండల రైతులకు సమస్యలు తప్పవు. 'కొన్ని ప్రాంతాల్లో సీజన్ ముగిసింది. మరికొన్ని ప్రాంతాల్లో పంటలు లేతదశలో ఉన్నాయి. జిల్లాకు ఇప్పటికే 10 వేల టన్నుల యూరియా తెప్పించాం. మరో ఐదు వేల టన్నుల నిల్వలున్నాయి. కొరత రాకుండా చర్యలు తీసుకుంటా'మని జేడీఏ ప్రసాదరావు తెలిపారు.

(c) eenadu



24వ వర్ధంతి

మంచితనానికి మారుపేరుగా నిలిచి,
మా అందరి హృదయాలలో
చెరగని ముద్రవేసుకుని
మీరు దైవసన్నిధికి చేరి 24 సం॥లు
గడిచినను మీ జ్ఞాపకాలు
మరవలేకున్నాము
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

శ్రీ యాపగంటి రెడ్డెన్న
Retd. H.M.
(మరణం: 12-07-2001)

భార్య: ఆర్.ఎన్.సరస్వతమ్మ,
రిటైర్డ్ టీచర్
మరియు కుటుంబసభ్యులు

బీవీఎస్సీ విద్యార్థులు పశువైద్య కళాశాలలకు బదిలీ

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: పాడిరైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీ ఐదేళ్ల వైకాపా పాలనలో అస్తవ్యస్తంగా మారింది. గత పాలకుల తీరుతో విజయనగరం జిల్లా గరివిడిలో మంజూరు చేసిన పశువైద్య కళాశాల విద్యార్థుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. 2021లో భారత పశువైద్య మండలి(వీసీఐ) నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రారంభించి ప్రవేశాలు కల్పించిన వైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో ఇప్పటికీ తుది అనుమతులు లభించలేదు. దీంతో 2021లో కళాశాలలో ప్రవేశాలు పొంది ప్రస్తుతం బీవీఎస్సీ(ఏహెచ్) నాలుగో సంవత్సరం చదువుతున్న 69 మంది విద్యార్థులను అక్కడి నుంచి తిరుపతి, కృష్ణా జిల్లా గన్నవరం, కడప జిల్లా ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలకు బదిలీ చేశారు.

పర్యాటకం.. అభివృద్ధి సాకారం

❖ వడమాలపేటలో 12.7 ఎకరాల కేటాయింపు ❖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ నిర్మాణానికి శ్రీకారం

పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పర్యాటక రంగానికి పట్టాభిషేకం చేసింది.. గత ఐదేళ్ల వైకాపా పాలనలో పర్యాటక రంగాన్ని నిర్వీర్యం చేశారు.. జిల్లాలోని నగరి నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించిన మాజీ వైకాపా ప్రజాప్రతినిధి మంత్రిగా పనిచేసినా జిల్లాలోని పర్యాటక రంగానికి ఒరిగింది శూన్యం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగ అభివృద్ధికి ఒడిఒడిగా అడుగులు పడుతున్నాయి.. దీనిలో భాగంగానే వడమాలపేట మండలం ఎస్వీపురం వద్ద పర్యాటక రంగానికి 12.70 ఎకరాల భూమిని కేటాయించడం గమనార్హం.

తిరుపతి జిల్లా వడమాలపేట మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. తిరుపతి-చెన్నై జాతీయ రహదారి పుత్తూరు వద్ద గతంలో వెలసిన హాయలాండ్ పున్నమి రిసార్ట్ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్మించి ప్రారంభించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఆ రిసార్ట్ ఆదాయ పరంగా అభివృద్ధి చెందింది. 2010లో తిరుపతి-చెన్నై రోడ్డు విస్తరణలో కొంత భాగాన్ని తొలగించారు. అనంతరం మూసివేశారు. తెదేపా హయాంలో ప్రైవేటుకు లీజుకిచ్చారు. అయినా ఆశించిన స్థాయిలో నడవలేదు. తిరుపతి-చెన్నై మధ్య భక్తులు, పర్యాటకులు సేద తీరేందుకు సౌకర్యవంతమైన హోటళ్లు లేవు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అంజేరమ్మ కనుమ వద్ద ఫైవ్ స్టార్ రిసార్ట్ ఏర్పాటు చేస్తే అటు భక్తులకు, ఇటు పర్యాటకులకు, వివిధ ప్రాంతాల నుంచి పిల్లలతో వచ్చే వారికు అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పర్యాటకశాఖను ఆదేశించడంతో అధికారులు సైతం పరిశీలించారు. ఆపై పర్యాటకశాఖకు భూమి కేటాయించారు.

అంజేరమ్మ కనుమ వద్ద కేటాయించిన భూమి ఇదే

మంత్రివర్గ ఆమోదం.. వడమాలపేట మండలం ఎస్వీపురం సమీపంలో అంజేరమ్మ కనుమ వద్ద సర్వే నంబరు 428/2లో 90సెంట్లు, 428/3లో 12.40 ఎకరాలతో కలిపి 12.70 ఎకరాలు కేటాయించారు. ఈ భూమిని ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ, విజయవాడ పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాజెక్టుకు బదలాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తాజాగా భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చారు.

ప్రైవేటు సంస్థ ద్వారా అభివృద్ధి.. అంజేరమ్మ కనుమ వద్ద ప్రైవేటు సంస్థకు లీజు పద్ధతిన భూమి అప్పగించనున్నారు. తద్వారా స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు దక్కే అవకాశం ఉంది. త్వరలో విధివిధానాలు ఖరారయ్యే అవకాశం ఉన్నాయి.

యువతకు ఉద్యోగావకాశాలు.. అంజేరమ్మ కనుమ వద్ద పర్యాటకశాఖ రిసార్ట్స్ నిర్మించడం వల్ల స్థానికంగా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంది. కూటమి ప్రభుత్వం ఒక్కో రంగాన్ని ఒక్కో ప్రాంతంలో అభివృద్ధికి చర్యలు చేపడుతోంది. ఇది ఎంతో శుభపరిణామం.
- గాలి భానుప్రకాష్, ఎమ్మెల్యే, నగరి

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

పరిపాలనా కార్యాలయం: లెవల్-3, వాక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్, సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్), ముంబయి - 400051. ఫోన్: 022-4241 0400, 022-4060-3100 వెబ్‌సైట్: www.shriramfinance.in/auction రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ : డి.నెం.14/16, 1వ అంతస్తు, ఐసిఎస్ రోడ్డు, గూడూరు, తిరుపతి జిల్లా 524101 & శాఖ కార్యాలయం: గూడూరు

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్‌అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2022 ప్రకారం **తేది: 12.02.2025**న జారీ చేసిన **ఉద్దేశిత అమ్మకం ప్రకటన** జారీ చేసిన గడువు ముగిసిన అనంతరం జారీ చేస్తున్న స్థిరాస్తుల అమ్మకం ఈవేలం నోటీసు. దిగువ తెలిపిన వారందరూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎ ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 - చట్టంలోని 54/2002 క్రింద 8(6)తో చదువబడే సెక్షన్ 13(8) క్రింద ఉద్దేశించిన మీ యొక్క విమోచన హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనందున ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడినది. ఈ నోటీసు రుణగ్రహీతలకు/ గ్యారంటార్లకు / తనఖాదారులకు / సహ-రుణగ్రహీతలకు/ కో-అప్లికెంట్లకు తెలియజేయడమైనది. ఇందుమూలముగా **1) కుడిరి రామక్రిష్ణ,** తండ్రి గున్నయ్య, డి.ఆర్. వీధి, తడ కండ్రిగ, తడ మండలం నెల్లూరు జిల్లా - 524401 **2) కుడిరి శోభారాణి,** భర్త కె.రామక్రిష్ణ డి.నెం.3-4, ఎంఆర్‌ఓ ఆఫీస్ దగ్గర, బోడిలింగాలపాడు, తడ కండ్రిగ తడ మండలం, నెల్లూరు జిల్లా - 524401 **3) మీజూరి సుధీర్ కుమార్** తండ్రి మీజూరి జేమ్స్, డి.నెం.2-72, కుడిరి గ్రామం & పోస్ట్, సూళ్లూరుపేట మండలం, నెల్లూరు జిల్లా - 524121

1) మేము మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడే ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-2, చెన్నై, తేది: 09.11.2022, సిపి 69-76 ఆఫ్ 2022** యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌లిమిటెడ్ గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022వ తేదిన కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం 2013 క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా రిజిస్టర్డ్ కంపెనీ అయి వున్నామని మీకు తెలియజేయడమైనది. **జోనల్ కార్యాలయం/బ్రాంచ్ కార్యాలయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.9/113, మిద్దెపైన, పార్కు వీధి, సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా - 524121 మరియు శాఖ కార్యాలయం : సూళ్లూరుపేట (ఇకపై కంపెనీ / లెండర్ గా వ్యవహరింబడతారు)** కలిగి వున్న మేము ఈ నోటీసు జారీ చేస్తున్నాము.

2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇకపై సర్ఫేసి చట్టంగా వ్యవహరించబడుతుంది) లోని సెక్షన్ 13(2) క్రింద మేము **తేది: 09.06.2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసు సూచిస్తూ మీ యొక్క రుణఖాతా నెం.**SLRPTTF2102270002** లోని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే సౌకర్యం కింద మంజూరు చేయబడిన మొత్తమును అనగా బకాయి మొత్తం **రూ. 29,39,815/- (ఇరవై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల పదహైదు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోపు చెల్లించాలని మిమ్ములను కోరియున్నాము. అప్పటి నుండి మీరు డిమాండ్ చేసిన మొత్తమును చెల్లించడంలో నిర్లక్ష్యం వహించి విఫలమైనారు.

3) తదనుగుణంగా సెక్యూర్డ్ క్రెడిటార్ **తేది: 09.10.2023** వ తేదిన సెక్షన్ 13(4) క్రింద నోటీసు జారీ చేసినారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి వారు నోటీసులో ఇప్పటికే భౌతికంగా తేదిం 22.11.2024న అడ్వకేట్ కమీషనర్ వారి సహకారంతో స్వాధీనం చేసుకున్నారని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి వారు నోటీసులో ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారని మరియు ఇక్కడ మీకు తెలియజేస్తూ సర్ఫేసి చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం అన్ని అభ్యర్థనలను పాటించామని మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇక్కడ వివరించిన విధంగా చట్టం మరియు నియమ నిబంధల ప్రకారం బహిరంగ వేలం మరియు/లేదా మరేఇతర పద్ధతిద్వారా స్థిరాస్తున్న విక్రయించాలని ప్రతిపాదించింది. ఈ నోటీసు ప్రచురించిన 30 రోజుల అనంతరం చట్టంలోని నియమ నిబంధనల ప్రకారం **తేది: 09.06.2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసులో నోటిపై చేయబడిన మొత్తము అనగా **రూ. 29,39,815/- (ఇరవై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల పదహైదు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా వున్నది అక్కడే & అక్కడ ఏమి ఉన్నది అదే" అను పద్ధతిలో పబ్లిక్ ఈవేలం ద్వారా ఆన్‌లైన్‌లో విక్రయించబడుతుంది.

రుణగ్రహీత / సహరుణగ్రహీత/ గ్యారంటీ దారులు/ తనఖాదారులపేర్లు	13(2) డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది	స్థిరాస్తి వివరములు	ధరావత్తు సమర్పణకు బ్యాంకు ఖాతా వివరాలు	ఈవేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి & ఆస్తి తనిఖీ తేది
1) కుడిరి రామక్రిష్ణ, తండ్రి గున్నయ్య, డి.ఆర్. వీధి, తడ కండ్రిగ, తడ మండలం నెల్లూరు జిల్లా - 524401 **2) కుడిరి శోభారాణి,** భర్త కె.రామక్రిష్ణ డి.నెం.3-4, ఎంఆర్‌ఓ ఆఫీస్ దగ్గర, బోడిలింగాలపాడు, తడ కండ్రిగ తడ మండలం, నెల్లూరు జిల్లా - 524401 **3) మీజూరి సుధీర్ కుమార్** తండ్రి మీజూరి జేమ్స్, డి.నెం.2-72, కుడిరి గ్రామం & పోస్ట్, సూళ్లూరుపేట మండలం, నెల్లూరు జిల్లా - 524121	చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.29,39,815/-** (ఇరవై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల పదహైదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ + ఛార్జీలు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క రుణ ఖాతా నెం. **SLRPTTF2102270002** క్రింద గల బకాయి డిమాండ్ నోటీసు తేది: **09.06.2023**	22.11.2025 భౌతిక స్వాధీనం తాకట్టు రుణభారాలు తెలియవు	శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్లూరుపేట సబ్ జిల్లా, తడ రెవిన్యూ మండలం, తడ కండ్రిగ గ్రామ పంచాయతీ, తడ కండ్రిగ గ్రామ నత్తం, సంజీవనగర్ కాలనీ ఏరియా, సర్వేనెం.186 లో ఎ.0.10 సెంట్లు లేదా 484 చ.గ.ల స్థలం మరియు ఇందున నిర్మించిన డి.నెం.3-4 గల స్లాబ్ బిల్డింగ్ మరియు కరెంటు సర్వీస్ నెం.914తో సహా. హద్దులు: తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: తొండా సాలమన్ ఖాళీ స్థలం, ఉత్తరం: తొండా కుమార్ ఖాళీ స్థలం, దక్షిణం: ఇల్లు మరియు కుడిరి సుబ్రమణ్యం ఖాళీ స్థలం మరియు ఇల్లు. ఈ హద్దుల మధ్య ఖాళీ స్థలం పూర్తి విస్తీర్ణం 4356 చ.అ. లేదా 484 చ.గ. లేదా 404.624 చ.మీ. లేదా 60 అంకణములు36 చ.అ. మరియు ఇందున నిర్మించిన శ్లాబ్ బిల్డింగ్ యొక్క కొలతలు: 26×26అ. = 676చ.అ., ద్వారములు, ద్వారబంధనములు , కిటికీలు ఎలక్ట్రిసిటీ కనెక్షన్, బాత్‌రూమ్, లెట్రిన్, మెట్లు తదితరాలతో సహా.	"శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్" బ్యాంక్ పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, శాఖ: బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి - 400710, ఖాతానెం. 230010200005265, IFSC Code : UTIB 0000230	18.08.2025 ఉ.11గం॥ల నుండి మ.1.00గం॥ల వరకు	శ్రీ బి.శ్రీనివాసులు, సెల్: 7013073475 శ్రీ ఎస్.వి.సుబ్బయ్య సెల్:87909 64446, కస్టమర్‌కేర్ నెంబరు : 022-40081572 ఆస్తుల పరిశీలన తేది : 08.08.2025 ఉ.11గం॥ల నుండి సా.5.00 గం॥ల మధ్య కస్టమర్‌కేర్ నెంబరు : 022-40081572 ఆస్తుల పరిశీలన తేది : 08.08.2025 ఉ.11గం॥ల నుండి సా.5.00 గం॥ల మధ్య

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ గ్యారంటీదారులకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేనది పైన తెలిపిన బకాయి మొత్తమును వడ్డీతోపాటు ఖర్చులతో కలిపి ఇ-వేలము తేదికి ముందు అనగా **18.08.2025** లోపు చెల్లించవలెను. లేనిచో ఆస్తిని వేలు ద్వారా విక్రయించి బకాయిని వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకొనబడును. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, అసద్‌ఖాన్, సెల్: 7128695102, గౌరవ్ నంబూద్రి, సెల్: 98339229415** గౌరవ్ నంబూద్రి ఈమెయిల్ **<gaurav.n@samil.in>** మరియు ఆస్తి సంబంధిత వివరాలకై **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ బి.శ్రీనివాసులు సెల్: +91 7013073475** సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేకి అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home**ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

ప్రదేశము: సూళ్లూరుపేట.తేది:11.07.2025 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఉపాధి కల్పన.. సామాజిక భద్రతకు ఈఎల్ఐ

తిరుపతి(నగరవిభాగం): తయారీ రంగానికి ప్రోత్సాహం.. అన్ని రంగాల్లో ఉపాధి కల్పన మెరుగుతోపాటు సామాజిక భద్రత లక్ష్యంగా ఉపాధి ఆధారిత ప్రోత్సాహక(ఈఎల్ఐ) పథకం పనిచేస్తోందని తిరుపతి ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్-2 నరేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారికి నెల వేతనం (రూ.15 వేల వరకు) ప్రోత్సాహకంగా అందిస్తారు. ఆరు నెలల సర్వీసులో మొదటిసారి, ఏడాది పూర్తయ్యాక రెండో విడత సొమ్ము జమ చేస్తారు. పొదుపు అలవాట్లు పెంపొందించేందుకు నిర్ణీత కాలానికి డిపాజిట్ చేస్తారు. నెలకు రూ.లక్ష వేతనం పొందే ఉద్యోగులు అర్హులుగా నిర్ణయించారు. ఉద్యోగాలు కల్పించేలా అన్ని రంగాల్లోని యాజమాన్యాలకు రెండేళ్ల పాటు ప్రోత్సాహకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. తయారీ రంగానికి చెందిన యాజమాన్యాలకు మరో రెండేళ్లు ప్రోత్సాహకాలిస్తుంది. ఆరు నెలల నిరంతర ఉపాధి కోసం యాజమాన్యాలకు రెండేళ్లపాటు నెలకు రూ.3 వేల ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ఈపీఎఫ్ఓలో నమోదు చేసుకున్న సంస్థలు 2-5 మందికి తప్పనిసరిగా ఆరు నెలల నిరంతర ఉద్యోగం కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం గురించి ఉద్యోగులు, తయారీ సంస్థలు అవగాహన పొందాల'ని కోరారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

తిరుపతి(నగరం): విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు.

29న ఐసర్‌లో జాతీయ సదస్సు

ఏర్పేడు: తిరుపతి భారతీయ విజ్ఞాన శిక్షణా పరిశోధన సంస్థ (ఐసర్) కెమిస్ట్రీ ఫర్ సస్టైనబులిటీ, టుడే అండ్ టుమారో (సీఎస్‌టీటీ-2025) అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనుంది. ఈ నెల 29, 30న జరిగే ఈ సదస్సుకు పెద్ద ఎత్తున శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారని ఐసర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.భట్టాచార్య శుక్రవారం తెలిపారు. గ్రీన్ కెమిస్ట్రీలో ఇటీవల కాలంలో సాధించిన పురోగతిని ప్రదర్శిస్తారు. అంతే కాకుండా ప్రస్తుత పర్యావరణంలో ఎదురయ్యే సవాళ్లకు వినూత్న రసాయన పరిష్కారాలు, స్థిరమైన సాంకేతికతలతో పరిష్కరించే అంతర విభాగ పరిశోధనల గురించి చర్చించనున్నారు. ఈ సదస్సు బ్రిడ్జి రీసెర్చ్, రియల్ వరల్డ్ అప్లికేషన్‌కు డిసిప్లీనరీ సహకారానికి ఉపయోగపడుతుందని డైరెక్టర్ వివరించారు.

విద్యుత్తు ఏఈపై వేటు

బీఎన్‌కండ్రిగ: విధుల్లో అలసత్వం వహించిన విద్యుత్తు ఏఈ చలపతిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు ఏడీఈ సుధాకర్ శుక్రవారం తెలిపారు. బీఎన్‌కండ్రిగలో ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన 33 కేవీ లైను మరమ్మతు పనులు సక్రమంగా నిర్వహించలేదన్నారు. రైతులకు సక్రమంగా విద్యుత్తు పంపిణీ చేయకపోవడం, సమస్యలపై స్పందించకపోవడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతున్నా పట్టించుకోలేదు. దీనిపై వినియోగదారులు నేరుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో ఎస్ఈ సురేంద్రనాయుడు ఆదేశాల మేరకు ఆయన్ను విధుల నుంచి తప్పించి ఎస్ఈ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు.

బీ ఫార్మసీ సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన బీ ఫార్మసీ నాలుగో సంవత్సరం ద్వితీయ సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని పరీక్షల కార్యాలయం అధికారులు తెలిపారు.

భక్తులు పోగొట్టుకున్న ఆభరణాల అప్పగింత

భక్తుడికి బంగారు గొలుసు అప్పగిస్తున్న రాంభగీచా మేనేజర్ కామరాజు, ఓఎస్‌వో పీజీ సురేష్ తదితరులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులు పలు అతిథిగృహాల్లో పోగొట్టుకున్న, మరిచిపోయిన బంగారు వస్తువులను తితిదే అధికారులు వారికి శుక్రవారం అప్పగించారు. స్థానిక రాంభగీచా అతిథిగృహంలో విజయనగరానికి చెందిన మాలేడా బ్రహ్మం గదిని పొందారు. శ్రీవారి దర్శనానంతరం రూ.3.20 లక్షల బంగారు గొలుసును గదిలో మరచిపోయి వెళ్లారు. గది శుభ్రం చేసే సిబ్బంది గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు భక్తుడికి తెలిపారు. తితిదే మేనేజర్ కామరాజు, ఓఎస్‌వో పీజీ సురేష్ భద్రతా సిబ్బంది సమక్షంలో భక్తుడికి సొత్తు అందజేశారు.

❖ వకుళమాత అతిథిగృహంలో పల్నాడు జిల్లా వెల్లిటూరుకు చెందిన బి.సుధాకర్ కుటుంబసభ్యులతో కలిసి ఈ నెల 10న గదిని అద్దెకు తీసుకున్నారు. గదిలో బంగారు ఉంగరం మరిచిపోగా పారిశుద్ధ్య సిబ్బంది గుర్తించి అతిథి గృహం సూపరింటెండెంట్లు శ్రీరామ్, శ్రీనివాసులుకు తెలిపారు. వెంటనే వారు భక్తుడికి తెలిపి కార్యాలయంలో ఉంగరాన్ని అప్పగించారు.

విద్యుదాఘాతంతో యూపీ వాసి మృతి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలంలోని మేనకూరు సెజ్ పరిధిలోని గ్రీన్ ల్యామ్ కంపెనీలో హెల్పర్‌గా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన జి.పశ్వాన్(27) గురువారం రాత్రి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. గ్రీన్ ల్యామ్ కంపెనీలో ఆరు నెలలుగా పశ్వాన్ అతని సోదరుడు రోహిత్‌లు పనిచేస్తున్నారు. గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో పశ్వాన్ విధులు ముగించుకుని స్థానిక కోనేటిరాజుపాలెం సమీప డార్మెంటరీకి చేరుకున్నాడు. అక్కడ ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురవడంతో తోటి కార్మికులు హుటాహుటిన సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	98
రిటైల్	120
లేయర్	112
బ్రాయిలర్	174
బ్రాయిలర్ స్కిన్ లెస్	198
లేయర్ మాంసం	190

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బలిజ కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జులై 12న), రేపు (ఆదివారం, జులై 13న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు
91547 72006
80080 02165
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

రీజనల్ ఆఫీస్, తిరుపతి. ఫోన్ నెం. 0877-2221464

అద్దెకు/ లీజుకు భవనము కావలెను

మా గాజులమండ్యం శాఖను నూతన భవనంలోకి మార్చుటకు గాను అద్దె/లీజు ప్రాతిపదికన గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ వసతులతో కూడిన 1500 చ.అ.ల వరకు కార్పెట్ ఏరియా గల భవనం కావలెను. ఆసక్తి గల వారు **తేది.25-07-2025 మధ్యాహ్నం 3 గంటల లోపు** దరఖాస్తు ఫారములు పంపవలెను.

పూర్తి వివరములకు బ్యాంకు వెబ్‌సైట్ **www.iob.in** లేదా మా గాజులమండ్యం బ్రాంచ్, బ్రాంచ్ మేనేజర్: **89259 50700** ను సంప్రదించగలరు.

సం/- చీఫ్ రీజనల్ మేనేజర్

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

రీజనల్ ఆఫీస్, తిరుపతి. ఫోన్ నెం. 0877-2221464

అద్దెకు/ లీజుకు భవనము కావలెను

మా రేణిగుంట శాఖను నూతన భవనంలోకి మార్చుటకు గాను అద్దె/లీజు ప్రాతిపదికన గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ వసతులతో కూడిన 1800 చ.అ.ల వరకు కార్పెట్ ఏరియా గల భవనం కావలెను. ఆసక్తి గల వారు **తేది.25-07-2025 మధ్యాహ్నం 3 గంటల లోపు** దరఖాస్తు ఫారములు పంపవలెను.

పూర్తి వివరములకు బ్యాంకు వెబ్‌సైట్ **www.iob.in** లేదా మా రేణిగుంట బ్రాంచ్, బ్రాంచ్ మేనేజర్: **89259 50155** ను సంప్రదించగలరు.

సం/- చీఫ్ రీజనల్ మేనేజర్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

పరిపాలనా కార్యాలయం: లెవల్-3, వాక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్, సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్), ముంబయి - 400051. ఫోన్: 022-4241 0400, 022-4060-3100 వెబ్‌సైట్: www.shriramfinance.in/auction రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ : డి.నెం.14/16, 1వ అంతస్తు, ఐసిఎస్ రోడ్డు, గూడూరు, తిరుపతి జిల్లా 524101 & శాఖ కార్యాలయం: గూడూరు

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్‌అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2022 ప్రకారం **తేది: 17.05.2025**న జారీ చేసిన **ఉద్దేశిత అమ్మకం ప్రకటన** జారీ చేసిన గడువు ముగిసిన అనంతరం జారీ చేస్తున్న స్థిరాస్తుల అమ్మకం ఈవేలం నోటీసు. దిగువ తెలిపిన వారందరూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 - చట్టంలోని 54/2002 క్రింద 8(6)తో చదువబడే సెక్షన్ 13(8) క్రింద ఉద్దేశించిన మీ యొక్క విమోచన హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనందున ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడినది. ఈ నోటీసు రుణగ్రహీతలకు/ గ్యారంటార్లకు / తనఖాదారులకు / సహ-రుణగ్రహీతలకు/ కో-అప్లికెంట్లకు తెలియజేయడమైనది. ఇందుమూలముగా **1) మదన్‌కుమార్ లక్ష్మణన్** తండ్రి లక్ష్మణన్, ఆరంబాకం, ఎగుమదురై, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 **2) మదన్ ఆనంది** భర్త మదన్‌కుమార్ లక్ష్మణన్, ఆరంబాకం, ఎగుమదురై, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 **(గ్యారంటారు) 3) ఎస్.దినేష్** తండ్రి శ్రీధరన్ ఆరంబాకం, ఎగుమదురై, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 **(గ్యారంటారు)**

1) మేము మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడే ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-2, చెన్నై, తేది: 09.11.2022, సిపి 69-76 ఆఫ్ 2022** యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌లిమిటెడ్ గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022వ తేదిన కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం 2013 క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా రిజిస్టర్డ్ కంపెనీ అయి వున్నామని మీకు తెలియజేయడమైనది. **జోనల్ కార్యాలయం/బ్రాంచ్ కార్యాలయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.9/113, మిద్దెపైన, పార్కు వీధి, సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా - 524121 మరియు శాఖ కార్యాలయం : సూళ్లూరుపేట (ఇకపై కంపెనీ / లెండర్ గా వ్యవహరింబడతారు)** కలిగి వున్న మేము ఈ నోటీసు జారీ చేస్తున్నాము.

2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇకపై సర్ఫేసి చట్టంగా వ్యవహరించబడుతుంది) లోని సెక్షన్ 13(2) క్రింద మేము **తేది: 03.09.2022** న జారీ చేసిన డిమాండ్ నోటీసు సూచిస్తూ మీ యొక్క రుణఖాతా నెం.**SLRPTTF2103020002** లోని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే సౌకర్యం కింద మంజూరు చేయబడిన మొత్తమును అనగా బకాయి మొత్తం **రూ.1,69,90,303/- (ఒక కోటి అరవై తొమ్మిది లక్షల తొంభై వేల మూడు వందల మూడు రూపాయలు మాత్రమే)**మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోపు చెల్లించాలని మిమ్ములను కోరియున్నాము. అప్పటి నుండి మీరు డిమాండ్ చేసిన మొత్తమును చెల్లించడంలో నిర్లక్ష్యం వహించి విఫలమైనారు.

3) తదనుగుణంగా సెక్యూర్డ్ క్రెడిటార్ **తేది: 16.11.2022** వ తేదిన సెక్షన్ 13(4) క్రింద నోటీసు జారీ చేసినారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి వారు నోటీసులో ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారని మరియు ఇక్కడ మీకు తెలియజేస్తూ సర్ఫేసి చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం అన్ని అభ్యర్థనలను పాటించామని మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇక్కడ వివరించిన విధంగా చట్టం మరియు నియమ నిబంధల ప్రకారం బహిరంగ వేలం మరియు/లేదా మరేఇతర పద్ధతిద్వారా స్థిరాస్తున్న విక్రయించాలని ప్రతిపాదించింది. ఈ నోటీసు ప్రచురించిన 30 రోజుల అనంతరం చట్టంలోని నియమ నిబంధనల ప్రకారం **తేది: 03.09.2022**న జారీ చేసిన డిమాండ్ నోటీసులో నోటిపై చేయబడిన మొత్తము అనగా **రూ.1,69,90,303/- (ఒక కోటి అరవై తొమ్మిది లక్షల తొంభై వేల మూడు వందల మూడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా వున్నది అక్కడే & అక్కడ ఏమి ఉన్నది అదే" అను పద్ధతిలో పబ్లిక్ ఈవేలం ద్వారా ఆన్‌లైన్‌లో విక్రయించబడుతుంది.

రుణగ్రహీత / సహరుణగ్రహీత/ గ్యారంటీ దారులు/ తనఖాదారులపేర్లు	13(2) డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది	స్థిరాస్తి వివరములు	ధరావత్తు సమర్పణకు బ్యాంకు ఖాతా వివరాలు	ఈవేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి & ఆస్తి తనిఖీ తేది
1) మదన్‌కుమార్ లక్ష్మణన్ తండ్రి లక్ష్మణన్, ఆరంబాకం, ఎగుమదురై, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 **2) మదన్ ఆనంది** భర్త మదన్‌కుమార్ లక్ష్మణన్, ఆరంబాకం, ఎగుమదురై, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 **3) ఎస్.దినేష్** తండ్రి శ్రీధరన్ ఆరంబాకం, ఎగుమదురై, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201	చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,69,90,303/- - (ఒక కోటి అరవై తొమ్మిది లక్షల తొంభై వేల మూడు వందల మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ + ఛార్జీలు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క రుణ ఖాతా నెం. **SLRPTTF2103020002** క్రింద గల బకాయి డిమాండ్ నోటీసు తేది: **03.09.2022**	20.01.2025 భౌతిక స్వాధీనం తాకట్టు రుణభారాలు తెలియవు	శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్లూరుపేట సబ్ జిల్లా, సూళ్లూరుపేట మండలం, కోటపోలూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్కదాఖలా నేషనల్ హైవే రోడ్డునెం.16కు తూర్పు వైపు: **ఐటం నెం.1:-** పట్టానెం.1165, మెట్ట సర్వేనెం.348/3, 349/2బి2 రియు 354/1బి లో ఎ.1.46 సెంట్లు లేదా 0.584 హెక్టార్ల భూమిని మార్పు చేసి కోటపోలూరు గ్రామ పంచాయతీ వారిచే బి.ఎ.నెం.6/2009 తేది: 24.09.2009 గా అప్రూవల్ పొంది నారాయణ లేఅవుట్ పేరున వేసిన ఇంటి ప్లాట్లలో ప్లాటు నెం.1 యొక్క కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 41.25అ. లేదా 12.573 మీ. పడమర వైపు: 45.25అ. లేదా 13.792 తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 51.25 అ. లేదా 15.621 మీ. ఉత్తరం వైపు: 47.25అ. లేదా 14.401 మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 2122 చ.అ. లేదా 235.88 చ.గ. లేదా 197.11 చ.ఈ. లేదా 29 అంకణముల 35 చ.అ. స్థలం **ఐటం నెం.2:-** పట్టా నెం.1510, మెట్ట సర్వేనెం.348/2బిలో ఎ.0.96 సెంట్లు మరియు సర్వేనెం.349/2ఎ2 లో ఎ.0.06 సెంట్లు వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.1.02 సెంట్లు మరియు ఇందులోని స్థలానికి కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 2 1/2 అ. లేదా 0.762 మీ.తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 113 3/4అ. లేదా 34.671మీ. ఉత్తరం వైపు: 113 3/4అ. లేదా 34.671మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 142.1875 చ.అ. లేదా 15.80 చ.గ. లేదా 13.208 చ.మ.అ. లేదా 1 అంకణములు 70.1875చ.అ. స్థలం పై తెలిపిన రెండు ఐటం నెం.1 & 2 యొక్క పూర్తి విస్తీర్ణం 2264.19 చ.అ. లేదా 251.57 చ.గ. లేదా 210.318 చ.మీ. లేదా 31 అంకణములు 32.19 చ.అ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్ కు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.22లోని ఖాళీ భూమి & కాలువ, పడమర: ఎన్‌హెచ్ 16 రోడ్డు ఉత్తరం: చిన్న కాలప్పగారి మోహన్‌రెడ్డి ప్రహరీ గోడ, దక్షిణం: ప్లాటు నెం.2 & 22 (ఖాళీ భూమి) పైన తెలిపిన రెండు ఐటంనెం.1 & 2 యొక్క పూర్తి విస్తీర్ణం 2264.19 చ.అ. లేదా 251.57 చ.గ. లేదా 210.318 చ.మీ. లేదా 31 అంకణముల 32.19 చ.అ. స్థలం రియు ఇందున నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్‌లో ఒక్కొక్క ఫ్లోర్ యొక్క విస్తీర్ణం 1800 చ.అ. మరియు మూడవ & నాల్గవ అంతస్తులు ఒక్కొక్క ఫ్లోర్ విస్తీర్ణం 500 చ.అ. మరియు ఇందుకు అమర్చియుండు ఫిక్చర్లు, మరియు అనుబంధాలు 1.5 టన్నుల ఏ.సి - 16 పాయింట్లు, 62.5 కె.వి. జనరేటర్, హెవీ కెపాసిటీ లాండ్రి, 3 బోరు బావులు, 1/2 హెచ్.పి. మోటార్లు-2 **రిజర్వు ధర : రూ.1,58,09,580/-** **ధరావత్తు మొత్తం : రూ.15,80,958/-** **బిడ్ ఇంక్రిమెంటు : రూ.50,000/- & అదే గుణాంకాలలో** **ధరావత్తు సమర్పణకు ఆఖరు తేది : 13.08.2025** ఉ.10గం॥ల నుండి సా.5.గం॥ల లోపు	"శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్" బ్యాంక్ పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, శాఖ: బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి - 400710, ఖాతానెం. 230010200005265, IFSC Code : UTIB 0000230	14.08.2025 ఉ.11గం॥ల నుండి మ.1.00గం॥ల వరకు	శ్రీ బి.శ్రీనివాసులు, సెల్: 7013073475 శ్రీ ఎస్.వి.సుబ్బయ్య సెల్:87909 64446, కస్టమర్‌కేర్ నెంబరు : 022-40081572 ఆస్తుల పరిశీలన తేది : 06.08.2025 ఉ.11గం॥ల నుండి సా.5.00 గం॥ల మధ్య కస్టమర్‌కేర్ నెంబరు : 022-40081572 ఆస్తుల పరిశీలన తేది : 06.08.2025 ఉ.11గం॥ల నుండి సా.5.00 గం॥ల మధ్య

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ గ్యారంటీదారులకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేనది పైన తెలిపిన బకాయి మొత్తమును వడ్డీతోపాటు ఖర్చులతో కలిపి ఇ-వేలము తేదికి ముందు అనగా **14.08.2025** లోపు చెల్లించవలెను. లేనిచో ఆస్తిని వేలు ద్వారా విక్రయించి బకాయిని వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకొనబడును. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, అసద్‌ఖాన్, సెల్: 7128695102, గౌరవ్ నంబూద్రి, సెల్: 98339229415** గౌరవ్ నంబూద్రి ఈమెయిల్ **<gaurav.n@samil.in>** మరియు ఆస్తి సంబంధిత వివరాలకై **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ బి.శ్రీనివాసులు సెల్: +91 7013073475** సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేకి అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home**ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

ప్రదేశము: సూళ్లూరుపేట.తేది:11.07.2025 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

HEALTH & CARE

శ్రీ విష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: Dr. K. కీర్తన గారిచే పురిటి బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24x7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 63035 53359.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి లో కరకంబాడి రోడ్డు లోని గెస్ట్ లైన్ డేస్ హోటల్ వెనుక, రాధేశ్యామ్ అపార్ట్ మెంట్ నందు ఫ్లాట్ నెం: 101, 2500 Sft, ఫుల్ ఫర్నిష్డ్, అమ్మకమునకు కలదు. Cont: 9845458960, 9440310989.

తిరుపతిలో మార్గ్ అపార్ట్ మెంట్, H బ్లాక్, D.No: 507 లోని 3BHK అపార్ట్ మెంట్ అమ్మకానికి కలదు. విశాలమైన గదులు, పార్కింగ్, బాల్కాని, 24 గంటల భద్రత కలదు. Cont: 9000890991.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర TCL కంపెనీకి ఎదురుగా ఇంటి నిర్మాణానికి అనువైన అన్ని వసతులతో TUDA అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. ✆ 82470 75857, 94943 92069.

అతి తక్కువ ధరల్లో, 46 సులభ వాయిదాల్లో, తుడా / డిటిసిపి అప్రూవ్డ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు: 91145 61456.

తిరుపతి CITY URBAN లోకేషన్ గల రేణిగుంట యోగానంద ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన, శ్రీనివాస మంగాపురం దాటగానే నారాయణ కాలేజీ ఎదురుగా, C. రామాపురం, తనపల్లి, కమ్మపల్లి మరియు ఏర్పేడు, IIT& IISERలకు సమీపాన KOBAKA వద్ద 3 Star Resortsతో TUDA అప్రూవల్స్ Layouts నందు Open Plots సేల్స్‌కు కలవు. Contact: ✆ 95055 02346.

తిరుపతి airport వెనుక కలనరీ, డెక్కన్ యూనివర్సిటీ, TCL కి అతి చేరువులో కురకాల్వ నందు తుడ ఫైనల్ అప్రూవెల్ ప్లాట్ అంకనం 42,000/- మాత్రమే. Cont: 80997 85333.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

3.50 Lakhs Getting per Month Rental on 15 Nos-2BHK Flats & 30 Bedrooms New Standalone Service / Homestay Apartment for Sale in Tirupati Town , Opp to Taj Hotel, Price : 7.5 Cr : ✆ 83286 57882 , 91820 74441, 94401 80840.

LEASE/ RENT

GENERAL

తిరుపతి - బైరాగిపట్టెడ, 1170 sft, గ్రౌండ్ ఫ్లోర్, ఆఫీసెస్/ SPA/ ఏజెన్సీస్/ స్టాకిస్ట్‌లకు అనువుగా ఉంటుంది. Opp: సారా హాస్పిటల్. Cont: ✆ 91002 98051. Available from Oct-2025.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted for primary Teachers (Subject: English, Science & Telugu), depends upon skills, attractive salary, Contact: 77318 09480.

WANTED TEACHERS Reputed School in Renigunta seeking Passionate and Dedicated Teachers for High School (Maths, Physics, Social & P.E.T. Female) Cont: ✆ 79956 57405.

WANTED MARKETING Executives to Promote Olympiad Exams in Schools, Salary: 20K to 30K Qua: Degree + English Fluency. ✆ 94406 53530.

తిరుపతి, MRపల్లి, ధనలక్ష్మీనగర్‌లో D.No: 23-1-102/16 నెంబర్‌లోని బాలాజీ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు కావలెను. జీతం: 16,000/-. ✆ 89776 07644.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమీషన్ Based Agents కావలెను. ✆ 8978066698.

ప్రముఖ, ప్రసిద్ధిగాంచిన కంపెనీలో Team leaders గా చిత్తూరు, తిరుపతి, మదనపల్లిలో పనిచేయుటకు M/F కావలెను. Part/Full Time. Qual: Degree, MBA, MCA etc. Cell: 94403 51657.

తిరుపతి, చిత్తూరు మరియు కడప జిల్లాలో Medical Equipment సేల్స్ చేయుటకు సేల్స్ పర్సన్ (M) కావలెను. జీతం: 20-25K + TA, DA. సంప్ర॥ 83286 75684.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని శుక్రవారం తెల్లవారుజామున అభిషేక సేవలో తెదేపా సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు, గుజరాత్ సీఎస్ పంకజ్‌కుమార్, తెలంగాణ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ దర్శించుకున్నారు. **తిరుచానూరు:** శ్రీపద్మావతీ అమ్మవారిని గుజరాత్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పంకజ్ దర్శించుకున్నారు.

కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: కలెక్టర్ వెంకటేశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా అధికారులు పలువురు ఆయన్ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జేసీ శుభం భన్సల్, డీఆర్వో నరసింహులు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ దేవేంద్రరెడ్డి తదితరులు ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: నగరంలోని నార్త్, దామినేడు, ఈస్ట్, సౌత్ సెక్షన్లు, మంగలం, అవిలాల పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ చంద్రశేఖర్‌రావు తెలిపారు. **చంద్రగిరి:** చంద్రగిరి, తిరుపతి గ్రామీణ మండలాల పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ చిన్నరెడ్డెప్ప పేర్కొన్నారు.

15 లోగా పంటల బీమా చేయించుకోవాలి

పాకాల, న్యూస్‌టుడే: మండలంలో వేరుసెనగ సాగు చేసిన రైతులు ఈ నెల 15వ తేదీ లోగా పంటల బీమా చేయించుకోవాలని వ్యవసాయాధికారి హరితకుమారి శుక్రవారం పేర్కొన్నారు.

అంబులెన్సుల వద్ద ఎమ్మెల్యే శ్రీనివాసులు తదితరులు

ఉచిత అంబులెన్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ఆస్పత్రి వద్ద ఉచిత అంబులెన్స్ సేవలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. జేఎంసీ ట్రస్టు ఆధ్వర్యంలో రాజేష్ ఆచారి అంబులెన్సులను అందుబాటులోకి తెచ్చారు. ఎంతో దూరం నుంచి స్విమ్స్‌కు వచ్చే రోగులు అంబులెన్స్ కోసం వేల రూపాయలు వెచ్చించాల్సి వస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఇందుకు ఖర్చు, డ్రైవర్ బత్తా మినహా ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. జనసేన నాయకులు రాజారెడ్డి, బాలిశెట్టి కిషోర్, బండ్ల లక్ష్మీపతి, వేణుగోపాల్, దూది శివ, పగడాల మురళి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండును పరిశీలించిన ప్రాంతీయ మేనేజరు

పాకాల, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండును తిరుపతి జిల్లా ప్రాంతీయ మేనేజరు జగదీష్, డిపో మేనేజరు బాలాజీ శుక్రవారం సందర్శించారు. బస్టాండు ఆవరణలో ఉన్న దుకాణాలు, వాటికున్న అనుమతుల వివరాలను కంట్రోలర్ రవిచంద్రను అడిగి తెలుసుకున్నారు.

పది మంది హెచ్‌సీలకు ఉద్యోగోన్నతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో హెడ్ కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న పది మందికి అదనపు ఎస్సైలుగా ఉద్యోగోన్నతి, పోస్టింగ్ ఇస్తూ ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉత్తర్వులిచ్చారు. షేక్ జిలానీ పీర్ రేణిగుంట యూపీఎస్‌కు, టి.గోపాల్ అలిపిరి పీఎస్, జి.మురళి తిరుపతి పడమర పీఎస్, శ్రీనివాసులను ఆర్సీపురం పీఎస్ అదనపు ఎస్ఐలుగా నియమించారు. వెంకటేశ్వరరావు తిరుపతి రూరల్ పీఎస్, ఈశ్వర సింగ్ ఏర్పేడు యూపీఎస్‌కు, పురుషోత్తం ఆచ్చారి చంద్రగిరి పీఎస్, రాజగోపాల్ రెడ్డి ఎయిర్‌పోర్టు పీఎస్‌కు పంపారు. సీఐడీ నుంచి సత్యనారాయణ, సుబ్రహ్మణ్యంరెడ్డి ఇంటెలిజెన్స్ నుంచి రిలీవ్ అయ్యాక పోస్టింగ్ ఇవ్వనున్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ తదితరులు

జనాభా స్థిరీకరణలో మగవారి పాత్ర ముఖ్యం

తిరుపతి(వైద్యవిభాగం): జనాభా స్థిరీకరణలో మగవారి పాత్ర కీలకమని డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద అవగాహన ర్యాలీ ప్రారంభించగా.. ఎస్వీఎంసీ ప్రధాన మార్గం వద్దకు చేరింది. డీపీఎంఓ శ్రీనివాసరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు సెల్వియా, శ్రీనివాసుల రెడ్డి, హరిత, డీఐవో చత్రప్రకాష్ రెడ్డి, మలేరియా అధికారి రూమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణకు భరోసా

మంగళం అవుట్‌పోస్టుకు స్టేషన్ హోదా కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని మంగళం అల్లరిమూకలకు, భూకబ్జాదారులకు, ఎర్రచందనం అక్రమ రవాణా, గంజాయి బ్యాచ్‌లకు, అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రంగా పేరుగాంచింది. సమస్యాత్మకమైన ఈ ప్రాంతంలో పోలీసు సేవలు పూర్తిస్థాయిలో సాధారణ ప్రజలకు దక్కడం లేదు. పోలీసు వ్యవస్థ అరకొర సిబ్బందితో వారికి భరోసా కల్పించలేకపోతోంది. మంగళంలో పోలీసు అవుట్‌పోస్టు ఉన్నా ప్రజలకు భద్రత కల్పించలేకపోతోంది. దీంతో 10 కి.మీ దూరంలో ఉన్న తిరుచానూరులోని పోలీస్ స్టేషన్‌కు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే మంగళంలోని పోలీస్ అవుట్ పోస్టుకు పోలీస్ స్టేషన్ హోదా కల్పించేందుకు కూటమి నేతల చొరవతో పోలీసు శాఖ ప్రయత్నాలు ప్రారంభించింది.

విస్మరించిన వైకాపా నాయకులు

మంగళం అవుట్ పోస్టుకు పోలీసు స్టేషన్ స్థాయి కల్పించాలని వైకాపా పాలనలో నిర్ణయం తీసుకున్నారు. అయితే నాటి పాలకులు ఇచ్చిన హామీని పక్కన పెట్టి, తమవారికి, కావలసిన వారికి మేలు చేసుకునే నెపథ్యంలో పోలీసు స్టేషన్ సర్కిళ్ల పునర్విభజన అంశాన్ని ఆసరాగా చేసుకుని అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మంగళం అవుట్‌పోస్టును తిరుచానూరు పోలీసు స్టేషన్ పరిధిలోకి తీసుకొచ్చారు. 5 కి.మీ దూరంలోని అలిపిరి పోలీస్ స్టేషన్ నుంచి పది కి.మీ దూరంలోని తిరుచానూరు స్టేషన్ కిందకు అవుట్ పోస్టును చేర్చడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మంగళం పోలీసు అవుట్‌పోస్ట్

కూటమి సర్కారు చొరవ

మంగళం పోలీస్ అవుట్‌పోస్టు పరిధిలో క్రైమ్ రేటు పెరుగుతూ వస్తోంది. దీంతో స్టేషన్ హోదా కల్పించేందుకు కూటమి నాయకులు ప్రభుత్వానికి తాజాగా ప్రతిపాదనలు పంపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో ప్రతిపాదనలు వాస్తవ రూపం దాల్చనున్నాయి. ఇందుకు పోలీసు ఉన్నతాధికారులు కూడా పచ్చజెండా ఊపినట్టు తెలిసింది. ఆరునెలల్లో అవుట్ పోస్టుకు పోలీస్ స్టేషన్ హోదా రానుందని పోలీసులు చెబుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** బాలాజీ కాలనీలోని ఎన్.టి.ఆర్ కూడలిలో ఉన్న హైమాస్క్ విద్యుత్ దీపాలు వెలగడం లేదు. **- సుమన్, వ్యాపారి**

సమస్య: ఖాదీ కాలనీ కూడలి నుంచి తిరుమల బైపాస్ రోడ్డును కలుపుతూ నిర్మించిన రోడ్డు అసంపూర్తిగా ఉంది. డివైడర్లు ఏర్పాటు చేయాలి. **-నాగరాజ్ రెడ్డి**

సమాధానం: దీపాల మరమ్మతు చేయిస్తాం. రోడ్డు పూర్తి చేస్తాం. **-శ్యాం సుందర్, ఎస్ఈ, నగరపాలిక**

తాగునీటి లీకేజీకి అడ్డుకట్ట

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి కొత్తపేట ఆర్‌ఎఫ్ రోడ్డులో పగిలిపోయిన తాగునీటి పైపులైన్ స్థానంలో కొత్తది ఏర్పాటు చేశారు. 'ఈనాడు' మేమున్నాం మీకు తోడుగాలో ఇటీవల వచ్చిన వార్తకు పంచాయతీ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి స్పందించారు.

స్పందనకు వందనం

వెలిగిన దీపం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: పీవీపురం యానాది కాలనీలో విద్యుత్ వీధి దీపం వెలగకపోవడంతో 'ఈనాడు' మేమున్నాం మీకు తోడుగాలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి వీధి దీపాన్ని ఏర్పాటు చేశారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని తదితరులు

ప్రతి సమస్యా పరిష్కరిస్తాం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళం పరిధిలోని బీటీఆర్‌పురంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెదేపా నాయకులు చలపతి, నాగేశ్వరాచారి, బాలాజీ, సురేష్‌నాయుడు, మహేశ్వరి, జానకి తదితరులు పాల్గొన్నారు.

కందారపు రాజమ్మ నేత్రదానం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: అనారోగ్యంతో మృతి చెందిన కందారపు రాజమ్మ నేత్రాలు దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. ఆమె కుమారులు, సీఐటీయూ నాయకులు కందారపు మురళి, కందారపు సురేంద్ర తల్లి నేత్రాలు రుయా కంటి విభాగానికి అందజేసేందుకు అంగీకారం పత్రం ఇచ్చారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో స్విమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం మృతి చెందడంతో నేత్ర దానానికి అంగీకరించారు.

నేడు బలిజ భవన నిర్మాణంపై సమావేశం

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతిలోని బలిజ కులస్థులంతా పార్టీలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలని శుక్రవారం ఓ ప్రైవేటు హోటల్లో జరిగిన సమావేశంలో ఆ సంఘ నేతలు నిర్ణయించారు. బలిజ భవన నిర్మాణ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు శనివారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్వగృహంలో కమిటీలోని సభ్యులంతా హాజరు కావాలన్నారు.

అవగాహన ఒప్పందం

తిరుపతి(పశువైద్య విశ్వవిద్యాలయం): తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య వర్సిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ(ఎన్‌ఐఏబీ) మధ్య శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. పశువైద్య వర్సిటీ పరిపాలన భవనంలో ఎన్‌ఐఏబీ డైరెక్టర్ డా.తారుశర్మ, పశువైద్య వర్సిటీ వీసీ డా.జె.వి.రమణ అవగాహన పత్రాలపై సంతకాలు చేశారు.

బ్యారేజీ నీరు విడుదల

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీకి నాలుగు రోజుల కిందట తెలుగు గంగ జలాలను స్థానిక ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సహకారంతో అధికారులు 150 క్యూసెక్కులు విడుదల చేశారు. బ్యారేజీలోని నీటిని తూపిలి చెరువుకు శుక్రవారం జలవనరుల శాఖ అధికారులు, తెదేపా నేతలు కలిసి గేట్లు వదిలారు. తెదేపా మండలాధ్యక్షుడు మధురెడ్డి, తూపిలి సాగునీటి అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, మాజీ అధ్యక్షుడు ద్వారకానాథ్ రెడ్డి, మధురెడ్డి, కోటయ్య, డీఈ చంద్రశేఖర్, ఏఈలు కృష్ణయ్య, శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

నేడు గజల్ శ్రీనివాస్ శ్రీమద్భగవద్గీత గానం

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో కచ్చపి ఆడిటోరియంలో శనివారం సాయంత్రం 5.30 గంటలకు శ్రీమద్భగవద్గీత గజల్ గానాన్ని గజల్ శ్రీనివాస్ ఆలపించనున్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్, స్థానిక ప్రముఖులు హాజరవుతారు.

మత్తు నియంత్రణకు విద్యాలయాల్లో ఈగల్ క్లబ్‌లు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: మత్తు వ్యసనాలకు విద్యార్థులు అలవాటు పడకుండా నిలువరించేందుకు ప్రతి పాఠశాల, కళాశాలలో ఈగల్ టీమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తిరుపతి డీఎస్పీ భక్తవత్సలం పేర్కొన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ పేరిట స్థానిక ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో కలిసి ఈగల్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. పిన్సిపల్ సత్యనారాయణ, తూర్పు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో దేశంలోనే అగ్రగామిగా ఏపీ

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: రానున్న నాలుగేళ్లలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు శుక్రవారం 38వ డివిజన్‌లో పర్యటించారు. యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

మాట్లాడుతున్న ఆచార్య జీవి సుబ్బారెడ్డి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జేఎన్‌టీయూ ఆయిల్ టెక్నలాజికల్ ఫార్మాసూటికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ జీవి సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం వెంకట్రామాపురంలో గల సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. బీ ఫార్మసీ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు పట్టాలు అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేసింది. రేణిగుంటకు చెందిన మైథిలి లైఫ్ సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల కోసం బేలచూపులు

- ☛ ఐదేళ్లు పట్టించుకోని వైకాపా
- ☛ కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: పేదలకు పక్కా ఇంటి కల సాకారం చేయాలని తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేసింది. లబ్ధిదారులు సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోడానికి అనుమతిచ్చింది. వివిధ దశల్లో పనులు పూర్తయిన ఇళ్లకు మూడేళ్లు బిల్లులు మంజూరు చేస్తూ వచ్చారు. 2014-19లో చివరలో నిర్మాణాలు ప్రారంభించిన లబ్ధిదారులకు, ఇళ్లు పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు ఎన్నికల కారణంగా బిల్లులు మంజూరు కాలేదు. తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వీటి గురించి పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వమైనా ఎన్టీఆర్ గృహాలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

నిర్మాణం పూర్తయి బిల్లు పెండింగ్‌లో ఉన్న ఇల్లు

మండలం	బేస్‌మెంట్	శ్లాబ్	శ్లాబ్ పూర్తి	పూర్తయిన ఇళ్లు	బిల్లులు చెల్లించాల్సినవి	బకాయిలు (రూ.లక్షల్లో)
చిన్నగొట్టిగల్లు	44	6	179	95	325	60.42
చంద్రగిరి	62	13	242	118	435	95.49
పాకాల	104	23	331	218	677	167.00
రామచంద్రాపురం	38	8	179	190	415	104.50
తిరుపతి గ్రామీణ	57	23	351	189	620	170.92
ఎర్రావారిపాళెం	27	5	199	12	243	43.81

చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకోడానికి 2014-19లో తెదేపా అనుమతిచ్చింది. ఒక్కో ఇంటికి రూ.2.5 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించింది. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. విడతల వారీగా మంజూరైన నిధులతో ఇళ్లు వివిధ దశలకు చేరుకున్నాయి. ఇంతలో ఎన్నికలు రావడంతో 2715 ఇళ్లకు సంబంధించి బిల్లుల మంజూరుకు బ్రేక్ పడింది. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఐదేళ్లు ఎన్టీఆర్ గృహనిర్మాణాల ఊసెత్తలేదు. జగనన్న లేఅవుట్లు అంటూ కాలం వెళ్లదీసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బిల్లులు మంజూరు చేస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు.

నియంత్రిక అనుమతులకు ముడుపులు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు పొందేందుకు అధికారులు ముడుపులు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక టౌన్ క్లబ్ కూడలికి సమీపంలోని ఓ హోటల్‌కు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు యాజమాన్యం ఏపీఎస్పీడీసీఎల్ నుంచి రూ.6.50 లక్షలతో అనుమతులు పొందారు. కాగా ఆ నగదుకు పైన రూ.2లక్షలు అదనంగా అధికారులు తీసుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా ట్రాన్స్‌ఫార్మర్‌ను పుట్‌పాత్ ఆక్రమించి కట్టడం ఏమిటని పాదచారులు, పక్కన దుకాణదారులు వాపోతున్నారు. నూతనంగా వేసిన రోడ్డును తవ్వాల్సిన అవసరం ఏముందంటూ ప్రశ్నిస్తున్నారు.

హోటల్ వద్ద రోడ్డుపై తవ్విన గుంత

సీఎంను కలిసిన తిరుమల తెదేపా అధ్యక్షుడు

తిరుమల, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌ను తిరుమల తెదేపా అధ్యక్షుడు రాజుయాదవ్ శుక్రవారం అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తన కుమారుడు భరత్ యాదవ్ వివాహ పత్రికను అందజేసి పెళ్లికి రావాలని ఆహ్వానించారు.

పురమిత్ర యాప్‌తో ఇంటి వద్దకే సేవలు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: పురపాలిక శాఖ రూపొందించిన పురమిత్ర యాప్‌తో ఇంటి వద్దకే నగరపాలిక సేవలు అందుతాయని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేకి ప్రజలు సహకరించాలని నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య కోరారు. తిరుమలరెడ్డి నగర్ వార్డులో జరుగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియను శుక్రవారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. శిక్షణ కలెక్టర్ రఘువంశీ, ఉప కమిషనర్ అమరయ్య పాల్గొన్నారు.

సామాజిక భద్రత కలిగి ఉండాలి

తిరుపతి(మహిళా వర్సిటీ): విద్యార్థులు ఆహార, విద్య, ఉద్యోగ, సామాజిక భద్రత కలిగి ఉండాలని స్విమ్స్ సంచాలకులు రవికుమార్ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్, పద్మావతి మెడికల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. సహాయ ఆచార్యులు భవాని, ప్రవల్లిక సుధారాణి, పద్మావతి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఉషాకళావతి, పద్మావతి కళాశాలల ప్రిన్సిపల్ నారాయణమ్మ పాల్గొన్నారు.

- **వేద వర్సిటీ చర్యలపై తితిదే గుర్రు..** తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదేకి అనుబంధంగా ఉన్న ఎస్వీ వేద విశ్వవిద్యాలయం 20వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శనివారం వర్సిటీ ఆవరణలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తితిదే ఛైర్మన్, ఈవో, విద్యాశాఖ అధికారి, స్థానిక ఎమ్మెల్యేని ఆహ్వానించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. వీసీ, రిజిస్ట్రార్ చర్యలపై తితిదేలోని పెద్దలు గుర్రుగా ఉన్నట్లు సమాచారం.
- **ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష..** తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్(రూసా) పథకం కింద జరుగుతున్న ప్రాజెక్టుల పురోగతి అంచనా నిమిత్తం శుక్రవారం ఎస్వీయూ వీసీ ఛాంబర్‌లో సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ఆచార్య రామ్మోహనరావు ఈ సమావేశానికి హాజరై విశ్వవిద్యాలయ అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. వీసీ అప్పారావు ప్రస్తుత రూసా సంబంధిత కార్యకలాపాలు, క్యాంపస్‌లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, రూసా కోఆర్డినేటర్ రమాశ్రీ, ఎస్వీయూ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు పాల్గొన్నారు.
- **కేంద్ర బృంద సభ్యుడి పర్యటన..** చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: భాకరాపేట గ్రామంలో శుక్రవారం కేంద్ర బృందం సభ్యుడు దామోదరన్ పర్యటించారు. గ్రామంలోని పారిశుద్ధ్యం, మురుగునీటి నిర్వహణను పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, దేవాలయం, వారపు సంతలను పరిశీలించారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో ఏడుగురికి జైలుశిక్ష

తిరుపతి (లీగల్): నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ఏడుగురు వాహన చోదకులకు రెండు రోజుల జైలుశిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధిస్తూ నాల్గో అదనపు మున్సిఫ్ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. 28 మంది నిందితులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధించింది.

భాకరాపేట ఘాట్‌లో రోడ్డు ప్రమాదం

హెరిటేజ్ ఉద్యోగి దుర్మరణం

మహబూబ్ బాషా (పాతచిత్రం)

చంద్రగిరి గ్రామీణ: మరో రెండు నెలల్లో ఉద్యోగ విరమణ పొందాల్సిన ఓ ఉద్యోగిని రోడ్డు ప్రమాదం కబళించింది. చిన్నగొట్టిగల్లు మండలం దీందార్లపల్లికి చెందిన ఎస్.మహబూబ్ బాషా(58) కాశిపెంట్ల వద్ద ఉన్న హెరిటేజ్ సంస్థలో పనిచేస్తున్నాడు. శుక్రవారం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. భాకరాపేట ఘాట్‌లో నల్లరాతి మడుగు వంక మలుపు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న టమాటా లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొని కాలువలోకి దూసుకెళ్లింది. మహబూబ్ బాషా(58) అక్కడికక్కడే మృతి చెందగా లారీ డ్రైవర్‌కి తీవ్ర గాయాలయ్యాయి. చంద్రగిరి పోలీసులు లారీ డ్రైవర్‌ని 108లో రుయాకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

కలెక్టర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కోనేటి ఆదిమూలం

నాగలాపురం, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం ఆయన ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిశారు. కైలాసకోనలో పోలీసు ఔట్‌పోస్టు ఏర్పాటు చేయాలని కోరారు. **పిచ్చాటూరు:** ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఎంపీడీవోలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. స్థానిక మండల కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ ఎంపీడీవోలతో శుక్రవారం సమీక్షించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

శ్రీకాళహస్తి: ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని డిస్కం తిరుపతి గ్రామీణ ఈఈ చిన్నరెడ్డప్ప శుక్రవారం తెలిపారు. **సత్యవేడు:** సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రవి తెలిపారు. **రేణిగుంట:** రేణిగుంట డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ రమేష్‌బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురవరాజుపల్లె, కుక్రకాలువ, తూకివాకం, గాజులమండ్యం, ఎల్లమండ్యం, కరకంబాడి ఉప కేంద్రాల పరిధిలో కోత ఉంటుందన్నారు. **నాగలాపురం:** మండలంలో విద్యుత్తు సరఫరాకు శనివారం ఉదయం అంతరాయం ఉంటుందని ఏఈ పృథ్వీరాజ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఇతర అధికారులు

అంగరంగ వైభవంగా ఆడికృత్తిక ఉత్సవాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆడికృత్తిక వార్షిక ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. ఊరందూరులోని ఆయన స్వగృహంలో శుక్రవారం ముక్కంటి ఆలయ అధికారులతో గోడపత్రికలు ఆవిష్కరించారు. ఆలయ డిప్యూటీ ఈవో ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ఏఈవో మోహన్ పాల్గొన్నారు. **విమర్శలు..:** సాధారణంగా దక్షిణామూర్తి సన్నిధిలో ఆవిష్కరించే గోడపత్రులను ఊరందూరులో ఆవిష్కరించడంపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు గుప్పుమన్నాయి. పంచాయతీరాజ్ అతిథి గృహంలో శుక్రవారం పురపాలక సంఘ అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ప్రధాన సమస్యల గురించి ఆరా తీశారు. పుర కమిషనర్ సంజీవకుమార్ పాల్గొన్నారు.

ఉపాధితో యువతకు ఆర్థిక భరోసా.. తొట్టంబేడు: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు చూపి కుటుంబాలను ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాలో 154 మందికి నియామక పత్రాలు అందించారు.

తుడా నిధులతో జ్యోతినగర్ అభివృద్ధి.. రేణిగుంట: జ్యోతినగర్ సమస్యలను పరిష్కారిస్తామని, ఇక్కడ తుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన జ్యోతినగర్‌లో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. మండల పార్టీ అధ్యక్షుడు మునిచంద్రశేఖర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు మహబుబ్‌బాషా పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి పట్టణం మిట్టకండ్రిగలో పిల్లర్లకు పరిమితమైన అదనపు గది నిర్మాణం

విలీనం.. కష్టాలకు మూలం

● అసంపూర్తి పనులతో అవస్థలు ● పట్టణ పాఠశాలల్లో ఇక్కట్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురపాలిక పరిధి ఆయా వీధుల్లోని నివాస గృహస్థులకు అందుబాటులో బాగున్న పాఠశాలలను గత ప్రభుత్వం విలీన ప్రక్రియతో చేపట్టిన ప్రయోగం వికటించడమే కాకుండా పలు పాఠశాలల పురోభివృద్ధిని నిర్వీర్యం చేసింది. అంతేకాకుండా నాడు-నేడు పథకం ద్వారా ఆర్భాటం చేసింది తప్ప.. ఎన్నికలకు ముందు ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. వీటి కారణంగా ఈ విద్యా సంవత్సరంలో పట్టణ పరిధిలోని పాఠశాలలతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రాథమికోన్నతకు మంగళం

శ్రీకాళహస్తి పురపాలికలో గతంలో 21 ప్రాథమిక, 7 ప్రాథమికోన్నత, 3 ఉన్నత పాఠశాలలు ఉండేవి. అయితే గత ప్రభుత్వం చేపట్టిన విలీన ప్రక్రియతో 20 ప్రాథమిక పాఠశాలలు, మూడు ఉన్నత పాఠశాలలు మాత్రమే మిగిలాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక 20 పాఠశాలల్లో 15 పాఠశాలలను ప్రీమోడల్ పాఠశాలలుగా, 5 స్కూళ్లను బేసిక్ స్కూళ్లుగా మార్చింది. మూడు ఉన్నత పాఠశాలలు అలాగే కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ పుణ్యమానంటూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ప్రాథమికోన్నత పాఠశాలలకు పూర్తిగా మంగళం పలకడం విశేషం. ప్రస్తుతం ఉన్న ప్రైవేటు పాఠశాలల పోటీ నేపథ్యంలో ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

నిధుల్లేక.. పనులు సాగక

పట్టణ పరిధిలో నాడు-నేడు పథకం తొలి విడతలో పాఠశాలలకు రూ.366.94 లక్షలు వ్యయం చేశారు. అలాగే రెండో విడతలో 18 పాఠశాలలకు రూ.639.27 లక్షలు వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. అయితే పలు పాఠశాలల్లో ఏళ్ల తరబడి కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రధాన ఉన్నత పాఠశాలలైన బాబుఅగ్రహారం, భాస్కరపేట, ఎన్టీఆర్ కాలనీల్లో ఇంకా అదనపు భవనాలు పూర్తికాలేదు. ఇప్పటికీ ఆయా పాఠశాలల్లో ఏళ్ల తరబడి నిర్మాణ సామగ్రి, సిమెంటు బస్తాలు, ఇతరత్రా ఉపకరణాలు అక్కడే ఉండటంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.

అనాలోచిత అభివృద్ధితో అవస్థలు

విలీన ప్రక్రియ చేసేందుకు ముందుగా పలు పాఠశాలలను నాడు-నేడు ద్వారా అభివృద్ధి పరిచింది. మళ్లీ అమల్లోకి తీసుకువచ్చిన విలీన ప్రక్రియ పుణ్యమానంటూ అభివృద్ధి చేసిన పాఠశాలలను విలీనం చేయడంతో పాఠశాలల్లో అన్నీ వసతులు ఉన్నా అందుకు తగ్గ విద్యార్థులు లేకపోవడంతో చేపట్టిన అభివృద్ధి నిరుపయోగంగా మారింది.

పనులు వేగవంతం

నాడు-నేడు పథకం ద్వారా పూర్తి స్థాయిలో నిధులు మంజూరు కాలేదు. అవి రాగానే అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ చర్యలు చేపట్టాం. **- బాలయ్య, ఎంఈవో, శ్రీకాళహస్తి**

బాబు అగ్రహారం పురపాలక పాఠశాలలో అసంపూర్తి పనులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

ఏర్పేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని చింతలపాళెం సమీపంలో ఎస్‌ఎస్ కెనాల్‌కు ఆనుకుని పల్లం- బీవీపురం రహదారి పక్కన రోడ్డు కోతకు గురైంది. దీంతో వాహనదారులకు ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. **- వెంకటేష్, స్థానికుడు**

సమాధానం: వెంటనే స్థలాన్ని పరిశీలించి కోతకు గురైన రోడ్డును బాగుచేసి సమస్య పరిష్కరిస్తాం.
- ప్రమీల, ఆర్‌అండ్‌బీ ఏఈ, ఏర్పేడు

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని మదనంజేరి గ్రామ వీధుల్లో దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు అవస్థలు పడుతున్నాం. అధికారులు స్పందించాలి. **-సురేష్, స్థానికుడు**

సమాధానం: వెంటనే పరిశీలించి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. **- లవకుమార్, పంచాయతీ కార్యదర్శి**

విద్యుత్తు తీగల బిగింపు

సత్యవేడు: మండలంలోని జడేరి వద్ద 11 కేవీ తీగలు తెగి పడి ప్రమాదకరంగా మారడంతో అధికారులు శనివారం వాటిని సరిచేశారు. సమస్యపై స్థానికుల ఫిర్యాదుతో 'ఈనాడు'లో 11న మేమున్నాం.. మీకుతోడుగాలో వార్త ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి బాబుయాదవ్ విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తీగలు సరి చేశారు.

రికార్డుల మాయంపై విచారణ

కేవీబీపురం: గ్రామ సచివాలయాల్లో ఈవోపీఆర్డీ తరుణాక్ష రెడ్డి శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ముందుగా ఆయన అంజూరు సచివాలయంలో రికార్డులు పరిశీలించారు. ఈనెల నాలుగో తేదీన 'ఈనాడు'లో 'అవినీతి భయం.. రికార్డులు మాయం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా అధికారులు విచారణకు ఆదేశించారు. దీంతో ఆయన వెంటనే తనిఖీలు చేపట్టారు. అన్ని సచివాలయాల కార్యదర్శులను పిలిపించి విచారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పిదాలు, రికార్డుల మాయంపై సమగ్ర నివేదిక జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు.

అన్నదానం ప్రారంభిస్తున్న బృందమ్మ, రిషితారెడ్డి

ఘనంగా బృందమ్మ పుట్టిన రోజు వేడుకలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ పుట్టిన రోజు వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆమె కోడలు రిషితారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులతో కలసి కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎన్టీఆర్ కూడలి వద్ద అన్నదానం ప్రారంభించారు.

మనోన్మణికి ప్రత్యేక ఊంజల్‌సేవ

ఉయ్యాలపై కొలువుదీరిన మనోన్మణి అమ్మవారు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన మనోన్మణి అమ్మవారికి ప్రాకారోత్సవాన్ని ఘనంగా జరిపారు. శుక్రవారపు అమ్మవారుగా పూజలందుకునే మనోన్మణికి ఉదయం ప్రత్యేక ఊంజలసేవ జరిపారు. **ఏర్పేడు:** మండలంలోని పాపానాయుడుపేట సాయిబాబా ఆలయంలో ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

నారాయణవనం: ఊయల సేవలో పద్మావతీదేవి

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీపద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ఊంజల్ సేవను వేడుకగా నిర్వహించారు. ఆలయాధికారి నాగరాజు, అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, శ్రీనివాసరాఘవ భట్టాచార్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాకాంబరిగా శ్రీవాసవీమాత..
శ్రీకాళహస్తి: ఆషాడమాసం సందర్భంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శాకాంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని బజారువీధిలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో కాయగూరలతో విశేష రీతిలో అలంకరణలు చేపట్టారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఛత్తీస్‌ఘడ్ మంత్రి కేదార్ కశ్యప్ వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో వచ్చిన ఆయనకు శుక్రవారం ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మోహన్, తితిదే పాలకమండలి సభ్యులు బొంగునూరి మహేందర్‌రెడ్డి వేర్వేరుగా వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. గుజరాత్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పంకజ్‌జోషి, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీనివాస్, కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు, ఇండియన్‌బ్యాంక్ సీఈవో బినోద్ కుమార్ వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు.

తితిదే పాలకమండలి సభ్యులు మహేందర్‌రెడ్డికి తీర్థప్రసాదాలు అందిస్తున్న అధికారులు

కన్యాకుమారి రైలులో 'ఈగల్' తనిఖీలు

రేణిగుంట, న్యూస్‌టుడే: గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా కట్టడిలో భాగంగా ఈగల్ బృందం కన్యాకుమారి రైలులో తనిఖీలు చేపట్టింది. శుక్రవారం రేణిగుంట రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కిన బృంద సభ్యులు, స్థానిక పోలీసులు ఇక్కడ్నించి పాకాల వరకు రైలులో ప్రయాణిస్తూనే బోగీలు పరిశీలించారు. ప్రయాణికుల బ్యాగులు తనిఖీ చేశారు. అనుమానితుల వివరాలు సేకరించారు. అనుమానాస్పద కదలికలపై సమాచారం ఇవ్వాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

గుంత.. చింత

పట్టణంలో అసలే ఇరుకు రహదారులు.. ఆపై నిత్యం ట్రాఫిక్ కష్టాలు. ఫలితంగా వాహనదారులు, చోదకులు, స్థానికులకు నిత్యం కష్టాలే. తాజాగా రహదారిపై ఇష్టానుసారంగా గుంతల తీస్తుండటంతో పరిస్థితి దారుణంగా ఉంది. మండలకేంద్రంలో శ్రీకాళహస్తి-తడ రహదారికి పక్కనే ఇటీవల ఓ టెలికాం సంస్థకు చెందిన గుత్తేదారులు కేబుల్ తీగలు భూగర్భంలో అమర్చేందుకు గోతులు తవ్వారు. వాటిని పూడ్చకుండా రోజుల తరబడి అలాగే వదిలేశారు. దీంతో ప్రమాదాలు జరిగాయి. పాదచారులు ఆ గుంతల్లో పడి గాయాలపాలయ్యారు. పట్టణంలో రహదారి పక్కనే ఇలా గుంతలు దర్శనమిస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.



- న్యూస్‌టుడే, వరదయ్యపాళెం

వంతెన కింద ఇసుక తవ్వకాలు

స్వర్ణముఖినదిలో ఇసుక తవ్వకాలపై నిషేధం అమలు కావడం లేదు. రాత్రీపగలు తేడా లేకుండా నిత్యం ట్రాక్టర్లతో తరలిస్తూ విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వ్యవసాయబావులు, ప్రధాన రహదారులు, వంతెనల వద్ద కూడా ఇసుక తోడేస్తున్నారు. శ్రీకాళహస్తి-పాపానాయుడుపేట ప్రధాన రహదారిపై ముసలిపేడు సమీపంలోని స్వర్ణముఖినది వంతెన కింద ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అక్రమ రవాణాను అరికట్టాలని అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదని రైతులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

పది మంది హెచ్‌సీలకు ఉద్యోగోన్నతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో హెడ్ కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న పది మందికి అదనపు ఎస్‌ఐగా ఉద్యోగోన్నతి, పోస్టింగ్స్ ఇస్తూ ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉత్తర్వులిచ్చారు. షేక్ జిలానీ పీర్ రేణిగుంట యూపీఎస్‌కు, టి.గోపాల్ అలిపిరి పీఎస్, జి.మురళి తిరుపతి పడమర పీఎస్, శ్రీనివాసులను ఆర్‌సీపురం పీఎస్ అదనపు ఎస్‌ఐలుగా నియమించారు. వెంకటేశ్వరరావు తిరుపతి రూరల్ పీఎస్, ఈశ్వర సింగ్ ఏర్పేడు యూపీఎస్‌కు, పురుషోత్తం ఆచ్చారి చంద్రగిరి పీఎస్, రాజగోపాల్ రెడ్డి ఎయిర్‌పోర్టు పీఎస్‌కు పంపారు. సీఐడీ నుంచి సత్యనారాయణ, సుబ్రహ్మణ్యంరెడ్డి ఇంటెలిజెన్స్ నుంచి రిలీవ్ అయ్యాక పోస్టింగ్ ఇవ్వనున్నారు.

బ్యారేజీ నీరు విడుదల

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీకి నాలుగు రోజుల కిందట తెలుగు గంగ జలాలను స్థానిక ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సహకారంతో అధికారులు 150 క్యూసెక్కులు విడుదల చేశారు. బ్యారేజీలోని నీటిని తూపిలి చెరువుకు శుక్రవారం జలవనరుల శాఖ అధికారులు, తెదేపా నేతలు కలిసి గేట్లు వదిలారు. తెదేపా మండలాధ్యక్షుడు మధురెడ్డి, తూపిలి సాగునీటి అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, మాజీ అధ్యక్షుడు ద్వారకానాథ్‌రెడ్డి, మధురెడ్డి, కోటయ్య, డీఈ చంద్రశేఖర్, ఏఈలు కృష్ణయ్య, శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికే ప్రాధాన్యం

నాగలాపురం: గొల్లవారికండ్రిగలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నేతలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదల సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చిందని తెదేపా బీసీ విభాగం నేతలు అన్నారు. పట్టణంలోని ఆరో వార్డులో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. రవి, ఉమేష్, బాలాజీరెడ్డి, మునిరాజాయాదవ్, నారాయణ, రామచంద్రయ్య పాల్గొన్నారు. **ఏర్పేడు:** తెదేపా రాష్ట్ర అధికారప్రతినిధి గురవారెడ్డి ఆధ్వర్యంలో పంగూరు పంచాయతీలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. పొన్నారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. **కేవీబీపురం:** మండలంలోని అంజూరు, అంజూరు పాలెం పంచాయతీల్లో కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నాయకులు హెలెన్, శంకర్‌రెడ్డి సతీష్ నాయుడు, మునస్వామి యాదవ్ పాల్గొన్నారు. **సత్యవేడు:** మండల కేంద్రంలో వివిధ ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. మురళి, జనార్దన్, బాబి పాల్గొన్నారు. **నాగలాపురం:** మండలంలోని టీపీపాళెం, గొల్లవారికండ్రిగలో తెదేపా నేతలు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు ప్రేమ, వేంబాకం సర్పంచి ధనపాల్, యాచేంద్రనాయుడు, శ్రీనివాసులుయాదవ్ పాల్గొన్నారు.

పీడీ పరిశీలన

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు వెలుగు కార్యాలయాన్ని పీడీ శోభన్‌బాబు పరిశీలించారు. శుక్రవారం కార్యాలయానికి చేరుకుని మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 13న కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్, మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో ఐఐటీలో ఆహార శుద్ధికేంద్రాన్ని ప్రారంభించనున్నారు. సంఘాల సక్రమ నిర్వహణతో ఆర్థిక ప్రగతి సాధించవచ్చని వివరించారు. స్థానిక అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

బీఎన్ కండ్రిగ, న్యూస్‌టుడే: ఇటీవల ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా మండలానికి విచ్చేసిన ఉపాధ్యాయులకు సంబంధించి వేతనాల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు రామచంద్రయ్య కోరారు. జిల్లా కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈఓలు రవీంద్రనాథ్, ముని సుబ్రమణ్యంకు వినతి పత్రం అందించారు.

విద్యార్థుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి

విద్యార్థినికి బ్యాగు అందిస్తున్న రాస్ ప్రతినిధులు

రేణిగుంట, న్యూస్‌టుడే: విద్య వెనుకబడ్డ పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు గ్రామాల్లో సాయంత్రం ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహించి వారిపై ప్రత్యేక దృష్టి పెడతామని రాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్.మల్లవరంలో విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి అందజేసి మాట్లాడారు. పదో తరగతి పూర్తయిన పిల్లలకు కెరియర్ గైడెన్స్ అవగాహన కల్పించి ఉన్నత చదువులపై అవకాశం కల్పిస్తామని తెలిపారు. తెదేపా సీనియర్ నాయకులు మునస్వామినాయుడు, చిన్నారెడ్డి, బొబ్బిలిరెడ్డి, హెచ్‌ఎం వెంకటరమణ పాల్గొన్నారు.

పేదలపై ఇంటి పన్ను భారం వద్దు

పారిశుద్ధ్యంపై పీఎస్‌ను ఆరా తీస్తున్న డీపీవో సుశీలాదేవి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో త్రివిక్రమరావు

సత్యవేడు, నాగళాపురం, న్యూస్‌టుడే: పెద్ద పెద్ద భవంతుల వారు పన్నులు తక్కువ చెల్లించడంతో పంచాయతీ నిర్వహణ కష్టమవుతుందని, మరో కొలతలు తీసి పన్నులు సవరించాలని డీపీవో సుశీలాదేవి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 'స్వర్ణ పంచాయతీ- పారిశుద్ధ్యం నిర్వహణ' కార్యక్రమంపై కార్యదర్శులతో సమీక్షించారు. ఇంటి పన్ను విషయంలో పేదలపై భారం మోపకుండా, పన్నులు ఎగ్గొడుతున్న వారిపై దృష్టి సారించాలని కోరారు. వాణిజ్య ప్రాంతం, నివాస ప్రాంతాలకు పన్నుల విభజన సహేతుకంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం నాగలాపురం బీసీకాలనీ, బజారు వీధులలో ఆమె కాలినడకన వెళ్లి పారిశుద్ధ్య పరిరక్షణలో సిబ్బంది పనితీరు పట్ల గ్రామస్థుల చెంత అభిప్రాయసేకరణ చేశారు.

హద్దుమీరితే తాట తీస్తాం.. తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రజాజీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తాట తీస్తామంటూ రౌడీషీటర్లను శ్రీకాళహస్తి రెండో పట్టణ సీఐ నాగార్జునరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. శుక్రవారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆయన పలువురు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాల్లో చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఘర్షణలకు దిగేతే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. కదలికలపై నిరంతరం నిఘా ఉంచామన్నారు.

● పాఠశాల, కళాశాలల సమీప చిల్లర దుకాణాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయాలు చేస్తే సహించబోమని రెండో పట్టణ సీఐ నాగార్జునరెడ్డి హెచ్చరించారు. సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన తనిఖీలు చేపట్టి కొన్నింటిని సీజ్ చేశారు. దుకాణాదారులకు జరిమానా విధించారు. అంతకు ముందు పురుషుల డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.

బెల్టుదుకాణ నిర్వాహకుడి అరెస్టు .. శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయిరాం థియేటర్ సమీపంలో శీతల పానీయాల దుకాణంలో బెల్టు దుకాణం నిర్వహిస్తున్న రాంబాబును పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో తనిఖీలు చేపట్టగా 26 క్వార్టర్లు దొరికినట్లు పట్టణ సీఐ గోపి తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు వివరించారు.

చేపల లారీ బోల్తా.. శ్రీకాళహస్తిగ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: అదుపుతప్పి చేపల లారీ బోల్తాపడిన ఘటన శ్రీకాళహస్తి మండలంలోని నారాయణపురం సమీపంలోని రేణిగుంట- నాయుడుపేట ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగింది. నెల్లూరు నుంచి తిరుపతి వైపు వెళ్తున్న చేపల లోడు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో డ్రైవర్ స్వల్పంగా గాయపడగా వైద్యశాలకు తరలించారు.

చెత్తశుద్ధి కరవు

పేరుకుపోయిన వ్యర్థాలు

పోలీస్‌క్వార్టర్స్ వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు

సత్యవేడు, న్యూస్‌టుడే: శివారు నియోజకవర్గ కేంద్రం సత్యవేడులో సమస్యలు వేధిస్తున్నాయి. సత్యవేడు, వరదయ్యపాళెంను మెగా పంచాయతీలు చేస్తామని సీఎం నారా చంద్రబాబు ఎన్నికలకు ముందు ప్రజలకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్నా ఆ మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించలేదు. ఫలితంగా సమస్యలు అలాగే ఉన్నాయి. ఇంటింటి చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు సరిగ్గా జరగడం లేదు. సరిపడా కార్మికులు లేరనే సాకులు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు. సత్యవేడులోని ఉలవసేను, పోలీస్‌క్వార్టర్స్ కాలనీలు మండల కేంద్రానికి దూరంగా ఉంటాయి. ఈ ప్రాంతాల్లో మరి దారుణంగా పరిస్థితి ఉంది.

ఎక్కడబడితే అక్కడే..

ఆర్టీసీ బస్టాండ్ వెనుక వీధిలో చెత్త నిల్వ చేరింది. పంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. సమీప దుకాణదారులు వ్యాపారాలు చేసుకోలేక అవస్థలు పడుతున్నారు. గృహస్థులు ఆత్మ భవనంలో చెత్త పడేస్తున్నారు. పోలీస్‌స్టేషన్ సమీపంలోని చావడి వీధి చివరలో దుర్వాసనతో అల్లాడుతున్నారు. చిన్నపాటి వర్షానికే రహదారులు మడుగులుగా మారుతున్నాయి. నేతాజీ రోడ్డు గుండాలరెడ్డి వీధిలో చిన్నపాటి వర్షానికే నీరు చేరుతుంది. ఉలవసేను చర్చి సమీపంలో రోడ్డు లోతట్టు కావడంతో మునిగిపోతుంది.

● ఉలవసేను అటవీ ప్రాంతం నుంచి వర్షపునీరు తెలుగు గంగ కాలువ మీదుగా జడ్జి క్వార్టర్స్ ఆనుకుని కొటమిట్ట కాలనీ, బస్టాండ్‌ల మీదుగా అగ్రహారం చెరువుకు చేరుతుంది. కాలువ వెంబడి పిచ్చిమొక్కలు తొలగించి ఆరు నెలలు కావొస్తున్న పంచాయతీ అధికారులు అటువైపు చూడలేదు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి మునిరవికుమార్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

జడ్జి క్వార్టర్స్ ఎదుట కాలువలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమిలో చేపట్టిన ఇంటి నిర్మాణ పనులను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. తొట్టంబేడు సర్వే సంఖ్య 294లోని స్థానిక బీడీ కాలనీలో కొంత ప్రభుత్వ భూమి ఉంది. స్థానికులు ఇటీవల అక్రమంగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది వారికి నోటీసులు అందజేశారు. ఆ స్థలం తమదేననీ నిరూపించని పక్షంలో ప్రభుత్వం నిబంధనలు అనుసరించి అక్రమ నిర్మాణాలు తొలగించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ తహసీల్దార్ జీవన్‌కుమార్ తెలిపారు.

ఘనంగా జనాభా దినోత్సవం

వరదయ్యపాళెం, సత్యవేడు: పీహెచ్‌సీల పరిధిలో ఘనంగా జనాభా దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం వైద్యాధికారులు ద్వైత, క్రిస్టల్‌దాస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనర్థాలు వివరించారు

విద్యాసామగ్రి వితరణ.. వరదయ్యపాళెం: వెంగారెడ్డికండ్రిగ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మండల తెదేపా అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు విద్యాసామగ్రిని వితరణగా అందించారు. హెచ్‌ఎం ఆనంద్, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా వద్ద స్వచ్ఛమైన, నాణ్యత గల కొలతలతో విక్రయించబడును.
మా సేవలు కస్టమర్లకు ఎప్పటికి గౌరవంగా ఋణపడి ఉంటాము.
అందరికీ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
Bharat Petroleum
SRI SAI AGENCY
(Petro Products)
Pichatur By Pass Road

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమం

భూపయ్యకాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, తెదేపా నాయకులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలోనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. స్థానిక భూపయ్యకాలనీ, బీడీ కాలనీ, పోగగొట్టం కాలనీ ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శుక్రవారం ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. కాలనీ వాసులు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తెదేపా నాయకులు షేక్ రఫీ, సుబ్బారావు, రాజేష్, ముత్యాలయ్య, రేవతి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు
రెండో రకం: కిలో రూ. 15 నుంచి రూ. 20 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్ (రైతు ధర)	119
లేయర్	112
బ్రాయిలర్	216
బ్రాయిలర్ స్కిన్‌లెస్	240
లేయర్ మాంసం	190

బ్యారేజీ నీరు విడుదల.. వాకాడు: స్వర్ణముఖి బ్యారేజీ నాలుగు రోజుల కిందట తెలుగు గంగ జలాలను స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సహకారంతో అధికారులు 150 క్యూసెక్కులు విడుదల చేశారు. బ్యారేజీలోని నీటిని తూపిలి చెరువుకు శుక్రవారం జలవనరుల శాఖ అధికారులు, తెదేపా నేతలు కలిసి గేట్లు వదిలారు.

ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యం

అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీల్ కుమార్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరు మండలం తిప్పవరపాడు, కందలి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనుల శిలాఫలకాలను ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నాయకులు రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లురాజు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

కూరగాయలు విక్రయిస్తున్న మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి: సంక్షేమ పథకాల అమలుతో పేదలకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం 14వ వార్డు జొగ్గులబావిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పథకాలను వివరించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి నీటి సరఫరా పెంచుతామన్నారు. కాలువలు పరిశుభ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. కూరగాయల వ్యాపారం చేస్తున్న మహిళతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. నేతలు రాజేశ్వరరావు, గంగాధర్, ఆనంద్, ప్రసాద్, రవి పాల్గొన్నారు.

సొమ్మొకరిది.. సోకొకరిది

ప్రభుత్వ నిర్ణయం లేకుండానే రెవెన్యూ ఆస్తులు ఇతర శాఖలకు

నాయుడుపేటలో పోలీస్ సబ్ డివిజన్‌కు కేటాయించిన రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవనం

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణ అభివృద్ధి దృష్ట్యా ప్రజాప్రతినిధులు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తే మరికొందరు స్వార్థ ప్రయోజనాలతో వనరులను పక్కదారి పట్టిస్తున్నారు. పారిశ్రామికంగా అనుకూలమైనది పట్టణం అన్ని ప్రాంతాలకు అనుకూలమైనదని 2013లో అప్పటి మంత్రిగా ఉన్న రామనారాయణరెడ్డి ఇక్కడ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారు. విన్నమాల సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని రెవెన్యూ శాఖకు కేటాయించి ఆర్డీవో, తహసీల్దారు, డివిజనల్ ఖజానా, సబ్ ట్రెజరర్, సబ్ రిజిస్ట్రారు వంటి కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉండేలా భవనాల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేశారు. మొదటి దశలో రూ.ఐదు కోట్లతో ఆర్డీవో కార్యాలయానికి పక్కాభవనం నిర్మించగా... రెండో దశలో డివిజన్ ఖజానా కార్యాలయ భవనం ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లా ఏర్పడిన తరువాత కొందరు స్వార్థ రాజకీయాల కోసం ఏకంగా ఆర్డీవో కార్యాలయాన్ని సూళ్లూరుపేటకు మార్పు చేశారు. అక్కడ సొంత భవనం లేకపోయినా శిథిల భవనంలో అతికష్టంగా రెవెన్యూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

ధారాదత్తంగా..

అన్ని హంగులతో రూ.5కోట్ల ఖర్చుతో నిర్మించిన నాయుడుపేట ఆర్డీవో కార్యాలయ భవనాన్ని సబ్‌డివిజన్ పోలీస్ కార్యాలయానికి ఇచ్చేశారు. ఇక్కడ డీఎస్పీ, ఐదుగురు మాత్రమే సిబ్బంది ఉన్నారు. వీరికి భారీ విస్తీర్ణం కలిగిన భవన సముదాయం కేటాయించడంతో ఓజిలి, పెళ్లకూరు, నాయుడుపేట మండలాలకు ఇది అందుబాటులో లేకుండా పోయింది. ఈమూడు మండలాల్లో రెవెన్యూ పరంగా వనరులు, అధికారులు పని తీరుపై పర్యవేక్షణ లేకుండా కొత్తగా విభజన చేసిన సత్యవేడు, వరదయ్యపాలెం, బుచ్చినాయుడుకండ్రిగ గ్రామాలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఆమోదం లేకుండానే..

పట్టణంలో గతంలో తాలూకా కార్యాలయ భవనం ఉన్న విలువైన రెవెన్యూ స్థలంలో ఉన్నతాధికారులు రాకపోకలను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ అతిథి గృహం నిర్మించాలని ప్రతిపాదనలున్నాయి. కానీ ఈ స్థలాలను వైకాపా.. పట్టణ ఆరోగ్యకేంద్రానికి కొంత కేటాయించారు. తాజాగా మిగిలిన ఎకరంలో ప్రభుత్వం ఆమోదం లేకుండా పురపాలక సంఘం కార్యాలయ భవనానికి కేటాయించారు. వీటి మధ్యలో పలుచోట్ల విలువైన స్థలలున్నా.. ఉద్దేశపూర్వకంగానే కేటాయించారనే విమర్శలున్నాయి.

◗ రెవెన్యూ ఆస్తులు ఆమోదం లేకుండా కేటాయించడంపై తహసీల్దారు రాజేంద్రతో అడగ్గా.. జిల్లా అధికారుల సూచనతో స్థలం కేటాయించామన్నారు.

తూ.కొ. అధికారుల తనిఖీలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ జ్యూలరీలో శుక్రవారం తిరుపతి తూనికల కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేశారు. అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి మధ్యాహ్నం 12 గంటలకు దుకాణానికి చేరుకుని నిల్వ ఉన్న బంగారు, బిల్లుల వివరాలు పరిశీలించి నమోదు చేసుకున్నారు. కొన్ని పత్రాలను తమ వెంట తీసుకెళ్లారు. పూర్తి వివరాలు వెల్లడించేందుకు విముఖత వ్యక్తం చేశారు.

ఈగల్ క్లబ్ అవగాహన సదస్సు

సూళ్లూరుపేట: పట్టణంలోని వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఈగల్ క్లబ్ ఆధ్వర్యాన అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ జే.సుబ్రహ్మణ్యం, సభ్యులు, పోలీసులు పాల్గొన్నారు.

బీఎల్వోలకు శిక్షణ

కోట, న్యూస్‌టుడే: బీఎల్వోలు ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రకారం పారదర్శకంగా ఓటర్లను ఇంటింటికెళ్లి నమోదు చేయాలని కోట తహసీల్దారు జయజయరావు పేర్కొన్నారు. స్థానిక ఎంఆర్‌సీ భవనంలో శుక్రవారం 52 పోలింగ్ కేంద్రాల బీఎల్వోలకు శిక్షణ నిర్వహించారు. రిసోర్సు పర్సన్ ఉదయ్‌కుమార్ సూచనలు, సలహాలిచ్చారు. వచ్చే ఏడాదికి కూడా 18 ఏళ్లు నిండుతున్న యువతీ యువకులను గుర్తించాలన్నారు. **బాలాయపల్లి, న్యూస్‌టుడే:** బూత్ స్థాయి అధికారులకు శుక్రవారం ఎన్నికల కమిషన్ నిర్దేశించిన జాతీయ శిక్షణ కార్యక్రమం తహసీల్దారు విజయలక్ష్మి నిర్వహించారు. ఇన్‌ఛార్జి డిప్యూటీ తహసీల్దారు సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధే లక్ష్యం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పంచాయతీలను 2030 నాటికి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎంపీపీ తనూజారెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేసేలా అడుగులు వేస్తుందన్నారు. వైస్ ఎంపీపీ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మెలోకి పురపాలక కార్మికులు.. గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక శాఖలో పనిచేస్తున్న కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు సీఐటీయూ నాయకుడు బీవీ రమణయ్య తెలిపారు. పట్టణంలోని ప్రాంతాల్లో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26వేలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. సంఘం నాయకులు వెంకటరమణయ్య, మణి, శ్రీనివాసులు, చంద్రయ్య, శివ, రాఘవ, చంద్రమోహన్ పాల్గొన్నారు.

కొత్తపట్నంలో సుపరిపాలనలో తొలి అడుగు

కొత్తపట్నంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

కోట, న్యూస్‌టుడే: కొత్తపట్నం పంచాయతీలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కింద ఏడాది పాలనపై తెదేపా నాయకులు ఇంటింటికెళ్లి అభివృద్ధి పనులపై ప్రచారం చేశారు. తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి అనూక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు.

ఎమ్మెల్యే వస్తేనే బ్లీచింగ్ చల్లుతారు..!

డ్రెయిన్ బండలపై సున్నంతో కలరింగిచ్చారిలా..

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో ఏ ప్రాంతంలోనైనా ఎమ్మెల్యే పర్యటన ఉంటేనే అక్కడ బ్లీచింగ్ చల్లుతారు. ఇదీ స్వచ్ఛమైన బ్లీచింగ్ కాదు.. కలరింగ్ కోసం సున్నమే. పట్టణంలో అన్నీ ప్రాంతాల్లో ఓపెన్ డ్రెయినేజీ సిస్టం ఉంది. పారిశుద్ధ్య వ్యవస్థపై పర్యవేక్షణ కొరవడటంతో మురుగు కాలువలు పొంగి రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసన వ్యాపిస్తోంది. కొందరు గృహ యజమాన్లు మరుగుదొడ్లకు సంబంధించి సెప్టిక్ ట్యాంకుల పైపు మురుగు వదిలేస్తుంటారు. దీంతో కాలువలన్నీ పూడికతో నిండి చెత్తాచెదారంతో పేరుకుపోతోంది. వ్యర్థాలు తొలగించినప్పుడు క్రిములు వృద్ధి చెందకుండా వారానికి రెండు సార్లు బ్లీచింగ్ చేయాలి. బ్లీచింగ్, ఫినాయిల్, సున్నం కొనుగోలుకు ఏటా రూ.10 లక్షలు పైగా ఖర్చు చేస్తున్నారు. కానీ ఆరు నెలలకు ఒక సారికూడా మురుగు కాలువల వద్ద చేసిన దాఖలాల్లేవు. సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీ భూపయ్యకాలనీ, లోతువానిగుంట, పొగగొట్టం, రజక కాలనీ ప్రాంతాల్లో పర్యటన చేయడంతో కాలువల్లో బ్లీచింగ్ చల్లి పట్టణాన్ని శుభ్రపరిచారనే భ్రమ కలిగించేలా అధికారులు కలరింగ్ ఇస్తున్నారని స్థానికులు పెదవి విరుస్తున్నారు.

బదిలీలు.. బాధ్యతల స్వీకరణ

పురపాలక డీఈఈ.. సూళ్లూరుపేట: పురపాలక సంఘం డీఈఈ యు.శ్రీనివాసులును గూడూరుకు బదిలీ చేస్తూ ఈఎన్‌సీ ఉత్తర్వులిచ్చారు. ఆయన స్థానంలో నెల్లూరు ప్రజారోగ్యశాఖలో ఏఈఈగా ఉన్న రాజేష్‌కుమార్‌ను పూర్తి అదనపు బాధ్యతలు డీఈఈగా నియమిస్తూ ఉత్తర్వులు వచ్చాయి. **మండల సర్వేయర్‌గా.. సూళ్లూరుపేట:** మండల సర్వేయర్‌గా కె. తారక రామారావు తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ సర్వేయర్ కె.శరత్‌ను తడకు బదిలీ చేశారు. **డిప్యూటీ ఎంపీడీవోగా.. బాలాయపల్లి:** స్థానిక డిప్యూటీ ఎంపీడీవోగా టి.రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటాచలం మండల పరిషత్తు సీనియర్ సహాయకుడిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడ నియమితులయ్యారు. **మిగతా చోట్ల ఇన్‌ఛార్జిలే...** వెంకటగిరికి డిప్యూటీ ఎంపీడీవోగా జంగాలపల్లి గ్రామ కార్యదర్శి వెంకటరమణయ్య ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. డక్కిలిలో రాపూరుకు చెందిన డిప్యూటీ ఎంపీడీవో అల్లాభక్షు వైకాపా పాలనలో పొదలకూరు ఈవోపీఆర్డీగా భారీ అవకతవకలకు పాల్పడినట్లు తేల్చి రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనరేట్ వేటు వేసింది. అప్పట్నుంచి వెలికల్లు గ్రామ కార్యదర్శి నరసింహులు ఇన్‌ఛార్జిగా ఉన్నారు. అక్కడి ఎంపీడీవో గుణశేఖర్‌రెడ్డిని గత నెలలో వెంకటగిరికి బదిలీ చేయడంతో కీలక పోస్టులు ఇన్‌ఛార్జిల పరమయ్యాయి.

డివైడర్‌పైకి దూసుకొచ్చిన కంటైనర్

సూళ్లూరుపేట పట్టణ సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి ఓ కంటైనర్ అదుపుతప్పి మధ్యలోని డివైడర్ పైకి చేరింది. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. శుక్రవారం దానిని డివైడర్‌పై నుంచి క్రేన్‌ల సాయంతో రహదారిపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. **- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట**

ఇళ్లకు వెళ్లాలంటే.. మురుగు తొక్కాల్సిందే

చిల్లకూరు గొల్లపాలెంలోని ఓ వీధిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. దీంతో మురుగు ముందుకెళ్లే దారి లేక వీధిలోనే నిల్వ చేరుతుంది. చిన్నపాటి వర్షం కురిస్తే పరిస్థితి దయనీయంగా మారుతోంది. నీటి నిల్వ కారణంగా అపరిశుభ్రతతోపాటు దుర్గంధం వెదజల్లుతోంది. స్థానికులు ఇళ్లలోకి వెళ్లాలంటే మురుగు తొక్కాల్సి వస్తోంది. కాలువలు నిర్మించాలని స్థానికుల కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిల్లకూరు**

ఉప్పు నీళ్లే దిక్కా?



జరుగుమల్లిలోని రక్షిత మంచి నీటి పథకం ఓవర్‌హెడ్ ట్యాంకు శిథిలమైంది. పగుళ్లు ఇచ్చి పెచ్చులూడి పడుతున్నాయి. దీనికి తోడు నీరు కొంత మేరకు ఉప్పగా ఉంటోంది. దీంతో స్థానికులు దాహార్తి తీర్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలోనే ప్రత్యేక స్కీం ద్వారా స్వర్ణముఖి నుంచి పైపులైన్ ద్వారా సక్రమంగా తాగునీరు రావడం లేదు. అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్‌ను అడగ్గా పీఎం ఆదర్శ గ్రామాల పథకం కింద ట్యాంకు మరమ్మతులకు రూ.5లక్షలు నిధులు మంజూరయ్యాయని త్వరలోనే మరమ్మతులు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, కోట**

వసతిగృహం అందుబాటులోకి వచ్చేనా..!

అక్కంపేట ఆదర్శ పాఠశాలలో చదువుకునే బాలికల కోసం పదేళ్ల క్రితం నిర్మాణం చేపట్టిన వసతి గృహం అసంపూర్తిగానే మిగిలింది. వైకాపా ప్రభుత్వం కనీసం భవనం పూర్తికి కూడా సహకారం అందించలేదు. దాంతో నిరుపయోగంగా మారింది. ఆదర్శ పాఠశాలలో 240 మంది దాకా విద్యార్థులు విద్యాభ్యాసం సాగిస్తున్నారు. వీరిలో దాదాపు 140 మంది బాలికలున్నారు. చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టి, వసతిగృహాన్ని పూర్తిచేసి కూటమి ప్రభుత్వం లోనైనా అందుబాటులోకి తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తడ

నాగులమ్మ తల్లిగా దుర్గామల్లేశ్వరి

నాగులమ్మ అలంకరణలో దుర్గా మల్లేశ్వరి అమ్మవారి

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో తిమ్మాజీకండ్రిగ సమీపంలో స్వర్ణముఖినది తీరంలోని శ్రీదుర్గామల్లేశ్వరి అమ్మవారు అషాడమాసం శుక్రవారం సందర్భంగా నాగులమ్మ తల్లి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయంలో సందడి నెలకొంది. పట్టణంలో ముకాంబిక అమ్మవారు, బ్రహ్మణ వీధిలోని జంబుకేశ్వరుని ఆలయం అఖిలాండేశ్వరిదేవి అమ్మవారి ఆలయాల్లోనూ పూజలు చేశారు.

సీతారాముల శాంతి కల్యాణం

కల్యాణోత్సవాన్ని జరిపిస్తున్న అర్చకులు

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని వల్లిపేడు వల్లిపేటయ్య స్వామివారి ఆలయ ప్రాంగణంలో సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. వాకాడు మండలం బాలిరెడ్డిపాలెంలోని పట్టాభిరామాలయం కేంద్రంగా నడుపుతున్న సంస్థ నేతృత్వంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి హైమావతమ్మ కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయ, సహకారాలతో అర్చకులు దీవి అనంతాచార్యులు ఆగమోక్తంగా జరిపించారు. భక్తులు తిలకించారు.

పోలేరమ్మను దర్శించుకున్న డీఎస్పీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ తల్లిని గూడూరు డీఎస్పీ గీతాకుమారి దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పోలీసులతో కేసులు పురోగతిపై చర్చించారు. రాత్రిపూట గస్తీ మరింత పెంచాలని సూచించారు.

అందుబాటులో వైద్యం

కోట: కోటలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్, ఇతర అంటు వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉందని వైద్యాధికారి డోమ్‌ప్రియారావు వెల్లడించారు. 'ఈనాడు'లో 'గుట్టలుగా కొబ్బరి బొండాల వ్యర్థాలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన వైద్యాధికారి వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే పరీక్షలు చేయించుకోవాలన్నారు.

మారిన స్టార్టర్, మీటర్

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: మండలంలోని దామానెల్లూరులో నేలపైనే చెట్టు కింద ఉంచిన తాగునీటి పథక స్టార్టర్, మీటర్‌ను ఎట్టకేలకు పిల్లలకు అందకుండా స్తంభానికి ఏర్పాటు చేశారు. గ్రామ కూడలిలో తాగునీటి పథకానికి చెందిన స్టార్టరు, మీటరు చెట్టు కింద పడేశారు. దీంతో ప్రమాదం పొంచి ఉందని 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ సిబ్బంది వెంటనే ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేశారు.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు.. కోట, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్నారు. 'ఈనాడు'లో సమస్య ప్రచురితమైంది. స్పందించిన ఆర్టీసీ డీఎం సిబ్బందిని ఆదేశించడంతో పనులు చేపట్టారు.

నీటి సరఫరా పునరుద్ధరణ.. నాయుడుపేట: పుదూరు పంచాయతీ కుప్పరగుంట ఎస్టీ కాలనీలో నీటి సరఫరా కాకపోవడంతో 'ఈనాడు'లో సమస్య ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి వెంట్రారావు మరమ్మతులకు గురైన విద్యుత్తు మోటారును సరి చేయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు : 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 96188 78782
వెంకటగిరి : 80085 73966
సమయం 10 AM TO 1 PM

బాలాయపల్లి, న్యూస్‌టుడే : సమస్య : కయ్యూరులో మూడు రోజులుగా వీధి దీపాలు వెలగక రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం. **- చంద్రమౌళి**

సమాధానం: ఎందుకు వెలగలేదో సమస్య గుర్తించి సరి చేయిస్తాం. **- మోహన్‌రాజు, సచివాలయ కార్యదర్శి**

చిల్లకూరు, న్యూస్‌టుడే : సమస్య : వరగలి గ్రామ పంచాయతీ పరిధిలో కుక్కలు, కోతులు, పందుల బెడద ఎక్కువగా ఉంది. **- శ్రీనివాసులు**

సమాధానం: నివారణకు చర్యలు తీసుకుంటాం.
- ఉమామహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య: పెళ్లకూరు మండలం పాలచ్చూరులో ఇండస్ కాఫీ పరిశ్రమ యాజమాన్యం సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన శుద్ధజల ప్లాంటు మరమ్మతులకు గురైంది. **- స్థానికులు**

సమాధానం: పరిశ్రమ ప్రతినిధులతో చర్చించి వినియోగంలోకి తీసుకొస్తాం. **- శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి**

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని దేగవారికండ్రిగ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. **- ఎన్.హరి**

సమాధానం: అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుంటాం. **- శేఖర్, డీఈఈ**

పేరుకే పట్టణం.. పల్లే నయం

✦ పగుళ్ల రోడ్లతో ప్రజల అవస్థలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పేరుకే పట్టణం. ఎక్కడ చూసినా పగుళ్ల రోడ్లే దర్శనమిస్తున్నాయి. రహదారుల పరిస్థితి చూస్తే పల్లెలే నయం అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలోని 25 వార్డుల్లో 65వేల మంది నివసిస్తున్నారు. కొన్ని చోట్ల రహదారుల్లేక స్థానికులే స్వయంగా నగదు ఖర్చు పెట్టుకుని వేసుకుంటున్నారు. వర్షాల సమయంలో రాకపోకలు సాగించలేక సొంత నిధులతో రహదారులు వేసుకున్న సందర్భాలున్నాయి. రోడ్ల అంచులు కుంగిపోయి అధ్వానంగా ఉన్నాయి. సైడు కాలువలో నీరు రోడ్లపై పొర్లుతుంటే దుర్వాసన వస్తోందని వారు వాపోతున్నారు.

రోడ్డు పొడవునా కుంగిపోయిందిలా..

ఏ వీధి చూసినా అంతే

పట్టణంలోని రాజగోపాలపురంలోని ఐదారు వీధులు, గిండివారి, పాత బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, బజారు, కుమ్మర వీధులు, రజకకాలనీ, చుట్టుపక్కల కాలనీల్లోనూ రోడ్లు దెబ్బతినడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పెద్ద గుంతలు పడ్డాయి. కాలువలు ఒరిగిపోయాయి. మలుపుల్లో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రధాన డ్రైనేజీ కాలువలు ఆనుకుని పగుళ్లు బారాయి. పాలకులు, అధికారులు మరమ్మతులకు పట్టించుకోవడం లేదు. అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేస్తూ అత్యవసరమైన వాటికి కేటాయించడం లేదు. * ఈ విషయమై కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లాను వివరణ కోరగా రహదారులు బాగు చేసేందుకు ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే పనులు చేస్తామన్నారు.


పాత ఉపఖజానా కార్యాలయం పక్క వీధిలో పరిస్థితి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలో రాజుపాళెం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి నెల్లూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజుపాళెం గ్రామానికి చెందిన మేకల మస్తానయ్య(50) శుక్రవారం మృతి చెందారు. సన్ సిటీ దగ్గర పనిచేస్తున్న ఇతను గురువారం రాత్రి ఏడు గంటలకు రహదారి దాటుతుండగా నాయుడుపేట నుంచి నెల్లూరుకు అతివేగంగా వెళ్తున్న కారు ఢీకొట్టడంతో స్థానికులు గుర్తించి నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎస్సై కె.శ్రీకాంత్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచి మృతి

పెళ్లకూరు, న్యూస్‌టుడే: మండలంలో పెన్నేపల్లి మాజీ సర్పంచి కోవూరు ఏడుకొండలు(50) శుక్రవారం గుండెనొప్పితో బాధపడుతూ మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు మధ్యాహ్నం సమయంలో భుజం నొప్పి, ఆయాసం రావడంతో కుటుంబ సభ్యులు పట్టణంలోని ఓ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతదేహానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, తెదేపా మండలాధ్యక్షుడు సంచి కృష్ణయ్య తదితరులు నివాళులర్పించారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

తడ, వెంకటగిరి, కోట, న్యూస్‌టుడే: తడ, వెంకటగిరి, కోట, బాలాయపల్లి, వాకాడు, డక్కిలి, మండలాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ మురళి, ఏడి చిన్నయ్య, డీఈఈ ముని రవిచంద్ర తెలిపారు. రేపు.. సూళ్లూరుపేట: మన్నారుపోలూరులోని ఉపకేంద్రంలో కొత్త కండక్టర్ ఏర్పాటు చేస్తుండటంతో ఆదివారం సరఫరా ఉండదని ఎస్ఈ సురేంద్రనాయుడు తెలిపారు.

'దోషులను శిక్షించాలి'

వాకాడు: నెల్లూరులో కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లో జరిగిన ఘటనలో దోషులను వెంటనే శిక్షించాలని వైకాపా నేత రామ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన వాకాడులో వైకాపా నేతలతో కలిసి మాట్లాడారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు.

త్వరలో రైల్వే కింది వంతెన నిర్మాణం

సూళ్లూరుపేట: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపాన త్వరలోనే రైల్వే కింది వంతెన నిర్మాణం చేపడతామని ఆ శాఖ డివిజనల్ ఇంజినీరింగ్ హెడ్ వికాస్ యాదవ్ పేర్కొన్నారు. నిర్మాణానికి సంబంధించి శుక్రవారం ఆయనతోపాటు చెన్నై డివిజన్ ఏడీఎన్ మురారీకుమార్, స్థానిక ఏడీఎన్ మోహిత్‌తో కలిసి ఇక్కడ ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. వంతెనను కేవలం ఆటోలు, ద్విచక్ర వాహనాలు, అంబులెన్సు వెళ్లేలా, ఎవరికీ ఇబ్బంది లేకుండా, దుకాణదారులు నష్టపోకుండా నిర్మిస్తామని వికాస్ యాదవ్ చెప్పారు.

స్థానికుల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంటున్న రైల్వే అధికారులు

ఉద్యమ స్ఫూర్తి కొనసాగిస్తాం

వెంకటగిరి: ఆర్టీసీ కార్మికులు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తారని ఈయూ జోనల్ సంయుక్త కార్యదర్శి రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆర్టీసీ డిపో వద్ద ఈయూ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నక్కా వెంకటేశ్వరరావు, నేతలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KANI PEER MOHIDDIN** (Old Name) S/o. PEER MOHAMMED resident at D.No. 10-115, Bandaruraja Street, Sullurpet Town & Mandal, Tirupati District, AP. I changed my name to **KANI PEER MOHIDEEN** Henceforth I will be known as **KANI PEER MOHIDEEN**

(c) eenadu

ఈనాడు విశాఖపట్నం

ఈ మేడలు... ఆశల జాడలు

విశాఖ నగరంలోని సింహాచలం అప్పన్న తొలి పావంచా సమీపంలో ఇటీవల రహదారిని విస్తరించారు. ఈ క్రమంలో రోడ్డు పక్కనే ఉన్న కొన్ని ఇళ్లు కూల్చేశారు. మరో దారి లేక... మిగిలిన కొద్ది పాటి విలువైన స్థలంలోనే దుకాణాలకు అనుకూలంగా నిర్మించుకున్నారు. తక్కువ స్థలంలో అంతెత్తుగా కట్టిన మేడలను చూసి అటుగా వెళ్లిన ప్రతి ఒక్కరు ఆసక్తిగా చూస్తున్నారు.

– ఈనాడు, విశాఖపట్నం

ఇదీ.. జనాభా లెక్క

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: దేశ జనాభా శుక్రవారం సాయంత్రం 5.30గంటలకు 145,48,71,513కు చేరుకుంది. అదే సమయానికి రాష్ట్ర జనాభా 5,70,46,843గా నమోదైంది. ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని జనాభా పరిశోధన కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనాభా డిజిటల్ క్లాక్‌లో ఈ గణాంకాలు దర్శనమిచ్చాయి. అందులో ప్రతి సెకనుకు దేశంలో, రాష్ట్రంలో పుడుతున్న వారి సంఖ్య నమోదవుతుంటుంది. అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా అధికారులు ఈ వివరాలు పేర్కొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు పద్మశాలి అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' పద్మశాలి అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జులై 12న), రేపు(ఆదివారం, జులై 13న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 9154918858, 8008001686 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

దండుకుంటాం.. ఇదంతా 'మామూలే'

★ ఇదీ.. నగరంలో కొందరు పోలీసుల దందా
★ సీపీ హెచ్చరిస్తున్నా మారని తీరు

ఈనాడు–విశాఖపట్నం: నగరంలో పోలీసుల తీరు విస్తుగొలుపుతోంది. పర్యాటకులకు రక్షణ కల్పించాలని పంపిస్తే.. వేధించి డబ్బులు దండుకుంటున్నారు. మద్యం సిండికేట్ల మామూళ్లకు సలాం కొడుతున్నారు. స్టేషన్ గడపతొక్కే సివిల్ పంచాయితీల్లోనూ తలదూర్చుతున్నారు. ఇటీవల విశాఖ కమిషనరేట్ పరిధిలో అవినీతి ఆరోపణలపై 8 మంది కానిస్టేబుళ్లు, హోంగార్డులపై సీపీ శంఖబ్రత బాగ్చీ వేటు వేశారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

అక్రమార్కులకు తోడుగా..

కమిషనరేట్ పరిధిలో 142 మద్యం దుకాణాలు, వందకుపైగా బార్లు ఉన్నాయి. కొందరు పోలీసులు మద్యం సిండికేట్‌గా చక్రం తిప్పుతున్న వ్యాపారులతో కుమ్మక్కై... ఇతర మద్యం దుకాణాల యజమానులను వేధింపులకు గురి చేస్తున్నారు. ఇటీవల సిండికేట్‌లో లేని ఓ మద్యం దుకాణ యజమాని అధికారికంగా మరో చోటుకు మార్పిడికి ఉత్తర్వులు తెచ్చుకున్నా సిండికేట్ అడ్డుకుంది. ఓ సీఐ ఈ సిండికేట్‌కు అనుకూలంగా వ్యవహరించినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఇటీవల టౌన్ కొత్త రోడ్డులోని మద్యం దుకాణం వద్దకు వెళ్లి అక్రమ మద్యం అంటూ 120 బాటిళ్లు సీజ్ చేశారు. అందులో 60 సీసాలు సొంతానికి ఉపయోగించుకున్నారు. ఫిర్యాదులందగా ఒక కానిస్టేబుల్, ఇద్దరు హోంగార్డులపై వేటు పడింది.

★ ఇటీవల పీఎంపాలెం స్టేషన్ పరిధిలోని బీచ్ మొబైల్ కానిస్టేబుల్ ఒకరు పర్యాటకుల నుంచి వసూళ్లు చేసిన విషయం నిజమేనని తేలింది.

డిమాండ్ చేసి..: తీరంలో పర్యాటకులకు రక్షణ కల్పించడానికి ప్రత్యేక బృందాలను సీపీ నియమించారు. ★ మొబైల్ సిబ్బందిలో కొందరు ప్రేమ జంటలను 'ఏ కళాశాల? మీ తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు ఇవ్వండి' అంటూ బెదిరించి డబ్బులు గుంజుతున్నారు. ★ మద్యం తాగుతున్న వారిని గుర్తించి స్టేషన్‌కు రావాలంటూ బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. సొమ్ములు నేరుగా తీసుకోకుండా వైన్, పాన్, ఇతర దుకాణాల్లో ఫోన్‌పేలు చేయిస్తున్నారు.

అంతా వారిష్టం

భర్త తనను వదిలి వెళ్లిపోయాడని ఓ స్టేషన్ పరిధిలో మహిళ ఫిర్యాదు చేశారు. అయితే పారిపోయిన భర్తకు పోలీసు అధికారి ఒకరు సహకరిస్తున్నారంటూ మహిళ కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. ★ తన వీడియోలు తీసి మోసం చేశారని, దీనిపై పోలీసులు కేసు నమోదు చేయడం లేదంటూ ఓ యువతి సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టు వైరల్‌గా మారింది.

★ కొన్ని చోట్ల భూవివాదాల్లో తలదూర్చుతూ, ఓ వర్గానికి కొమ్ముకాస్తున్నారన్న విమర్శలున్నాయి. సీపీ పదేపదే హెచ్చరిస్తున్నా వీరిలో మార్పు రావడం లేదు.

గంజాయి నిర్మూలనపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో వేల ఎకరాల్లో గంజాయిని సాగు చేస్తే..'కూటమి' పాలనలో సాగు నియంత్రణ చర్యలు అమలు చేసి.. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షులు గండిబాబ్జీ అన్నారు. శుక్రవారం ఆయన నగర తెదేపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో గంజాయి సాగు చేసిన 300 గిరిజన గ్రామాల్లో ఇప్పుడు ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. వైకాపా హయాంలో రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలకు నిలయంగా మార్చిన విషయాన్ని మరిచిపోయిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖ అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలు అమలు చేస్తుందన్నారు.

WANTED GRADUATES

CA firm seeks Graduates in Commerce. Computer Knowledge essential.
Apply with biodata to osuribabu23@gmail.com
N. RAMAKRISHNA, Waltair Uplands, VSP.
Ph: 7989352199

WANTED

Persons with rich experience, RETIRED EMPLOYEES, HOME MAKERS may offer their services to our prestigious organisation either on SALARY or COMMISSION BASIS with flexible timings and ADEQUATE SUPPORT AND GUIDANCE FROM SENIORS.
Details Con: G. JANAKI - DGM
A.S.R. NAGAR, VIZAG
✆7659811555

అదిగో.. కొత్త రోప్‌వే!

★ ఒకటిన్నర కిలోమీటర్లు ప్రయాణించేలా ప్రణాళిక
★ కైలాసగిరి వద్ద మరో పర్యాటక ఆకర్షణ

రోప్‌వే నమూనా

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ నగర అందాలను వీక్షించేందుకు కైలాసగిరి వద్ద కొత్త పర్యాటక సౌకర్యాలు కల్పించేలా విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ప్రణాళిక రూపొందించింది. ఇప్పటికే కొండపై జిప్‌లైనర్, స్కై సైక్లింగ్ నిర్వహిస్తున్నారు. త్వరలో 'గ్లాస్ బ్రిడ్జి' అందుబాటులోకి రానుంది.

ప్రస్తుతం: ప్రస్తుతమున్న రోప్‌వేను పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ కంపెనీ నిర్వహిస్తోంది. లీజు ముగియడంతో లైసెన్సు రద్దు చేసి అక్కడ కొత్తది నిర్మించనున్నారు. ప్రస్తుతమున్న రోప్‌వే క్యాబిన్లు పాత తరహాలో ఉన్నాయి. కింది నుంచి కేవలం 400 మీటర్లే ప్రయాణిస్తుంది. దీంతో పర్యాటకులకు ఇందులో ప్రయాణించిన అనుభూతి కలగడం లేదు.

ఇదీ ఆలోచన: కొత్తగా నిర్మించే రోప్‌వే కొండ కింద సముద్రం సమీపంగా తెలుగు మ్యూజియం వరకు వెళ్లేలా మార్గం నిర్ణయించారు. నిర్మించు, నిర్వహించు, అప్పగించు (బీవోటీ) ప్రాతిపదికన ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఆసక్తి ఉన్న సంస్థల నుంచి టెండర్లు ఆహ్వానించారు. ఈ నెల 22న ప్రీబిడ్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఆగస్టు అయిదో తేదీలోగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

కైలాసగిరి కేంద్రంగా: 'ముఖ్యమంత్రి చంద్రబాబు కైలాసగిరి కేంద్రంగా విశాఖలో పర్యాటక సౌకర్యాల కల్పన పెంచాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు కొత్త వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నాం. 'గ్లాస్ బ్రిడ్జి' ఆగస్టుకు అందుబాటులోకి వస్తుంది. అత్యాధునిక రోప్‌వే ప్రజలకు గొప్ప అనుభూతి కలిగిస్తుంది' అని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పేర్కొన్నారు.

మధ్యలో 4 స్టేషన్లు..

» తెన్నేటిపార్క్ వద్ద ప్రారంభమయ్యే రోప్‌వే కైలాసగిరి కొండ మీదుగా ప్రయాణిస్తూ తెలుగు మ్యూజియం వద్దకు చేరుకోవడంతో ముగుస్తుంది. తిరిగి అక్కడే ఎక్కి కిందికి చేరుకోవచ్చు.

» కిలోమీటరున్నర మేర నిర్మించనున్న కొత్త మార్గంలో నాలుగు స్టేషన్లు ఉంటాయి. పర్యాటకులు వారికి నచ్చిన చోట దిగొచ్చు. అలాగే నచ్చిన చోట మళ్లీ ప్రారంభమవ్వొచ్చు.

» ఒక్కో క్యాబిన్లో ఎంత మంది ప్రయాణించొచ్చనే దానిపై చర్చిస్తున్నారు. కొన్ని 6 నుంచి 8 మందికి, కొన్ని 20 మందికి సరిపోయేలా ఆకృతులు పరిశీలిస్తున్నారు.

» ప్రతి రోప్‌వే స్టేషన్లో రెండు లిఫ్టులు, నిరీక్షణ గది, ఫుడ్ స్టాల్, ఫొటోబూత్, నీటి సదుపాయం ఉంటుంది.

» తెన్నేటిపార్క్ వద్ద 90 కార్లు, వంద ద్విచక్ర వాహనాలు నిలిపేందుకు ఏర్పాట్లు చేస్తారు.

తనిఖీల పేరుతో ట్రాఫిక్ ఏఎస్‌ఐ హల్‌చల్

వాహనాల తాళాలు లాక్కొని నిలిపేసిన వైనం

వాహన చోదకులతో ఏఎస్‌ఐ ప్రసాద్ వాగ్వాదం

మాధవధార, న్యూస్‌టుడే: వాహనాల తనిఖీ పేరుతో కంచరపాలెం పోలీస్‌స్టేషన్ ట్రాఫిక్ ఏఎస్‌ఐ ఎం.వి.ఎస్.ప్రసాద్ శుక్రవారం మధ్యాహ్నం హల్‌చల్ చేశారు. జాతీయ రహదారిపై ఆర్‌అండ్‌బీ కార్యాలయం వద్ద తనిఖీలు నిర్వహించి పలు వాహనాల తాళాలు లాక్కొని దాదాపు గంట పాటు నిలిపివేశారు. వాహన తనిఖీ లేదా కేసులు నమోదు చేయాలంటే కచ్చితంగా ఎస్‌ఐ, సీఐ స్థాయి అధికారి పర్యవేక్షణ ఉండాలి. వారెవరూ లేకుండా ఏఎస్‌ఐ తనిఖీల పేరుతో వాహనాలను అడ్డుకున్నారు. శిరస్త్రాణం, ఇతర పత్రాలు లేకపోతే వాహన నెంబర్‌ను ఫొటో తీసుకొని ఆన్‌లైన్‌లోనే అపరాధ రుసుం విధించాల్సి ఉంటుంది. కానీ, ఆ చర్యలు తీసుకోకుండా చోదకుల నుంచి తాళాలను దౌర్జన్యంగా లాక్కున్నారు. సిగ్నల్స్ మధ్యలోకి వెళ్లి ఒక చోదకుడిని ఆపేందుకు ప్రయత్నించగా అతను కిందపడిపోయాడు. ఆసుపత్రులకు, పాస్‌పోర్టు కార్యాలయానికి, పాఠశాలలకు వెళ్లాలని, అపరాధ రుసుం విధించి పంపించాలని కోరినా వదలలేదని, తమపై దురుసుగా ప్రవర్తించారని పలువురు వాపోయారు. అందులోని ఓ వ్యక్తి సీఐకి ఫోన్ చేసి విషయం తెలియజేయడంతో అపరాధ రుసుం విధించి వాహనదారులను పంపించాలని చెప్పినా.. వినకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. ఈ ఘటనపై సీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు కొందరు తెలిపారు. ఈ ప్రాంతంలో నిత్యం హోంగార్డులు, కానిస్టేబుల్, కింద స్థాయి సిబ్బంది తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నారని వారిని నియంత్రించాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.

మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కారం

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు, చిత్రంలో న్యాయమూర్తి ఆర్.సన్యాసినాయుడు, న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కె.శ్రీనివాస్, ఎల్.పార్వతీనాయుడు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : రాజీకి అర్హత కలిగిన వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఎంతో మేలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయవాదుల సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కరించుకుంటే కలిగే ప్రయోజనాలపై ప్రజలకు, కక్షిదారులకు వివరించేందుకు 90 రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్.పార్వతీనాయుడు, న్యాయమూర్తులు ఆర్.సన్యాసినాయుడు, ఎం.వెంకటరమణ, వి.శ్రీనివాసరావు, పి.రాజారామ్, లోక్‌అదాలత్ జాతీయ శిక్షకులు ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో ఖరీదైన వైద్యం

విమ్స్‌లో తలసీమియా ప్రత్యేక వార్డు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర జిల్లాల్లో తలసీమియా వ్యాధితో బాధపడేవారి సంఖ్య పెరుగుతోంది. దీనికి చికిత్స ఖరీదుతో కూడినది. బాధితులకు చికిత్స అందించడానికి కేజీహెచ్‌లో ప్రత్యేకంగా వార్డు ఉంది. రోగుల సంఖ్య పెరిగిపోవడంతో చికిత్సలో ఇబ్బందులు వస్తున్నాయి. ఆ ఆసుపత్రిపై భారం తగ్గించడానికి విమ్స్‌లో ఇటీవల తలసీమియా ప్రత్యేక వార్డును అందుబాటులోకి తెచ్చారు. ఈ రుగ్మత ఉన్నవారి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉంటుంది. నిర్లక్ష్యం వహిస్తే చివరికి మృత్యువాత పడతారు. తొలిదశలో గుర్తిస్తే నయం చేయడం సులువు అవుతుందని వైద్యులు చెబుతున్నారు.

ఎలాంటి చికిత్స లభిస్తుందంటే: వార్డులో 50 పడకలు ఏర్పాటు చేశారు. ఈనెల 5వ తేదీ నుంచి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇక్కడ ముగ్గురు వైద్యులు, 12 మంది వైద్య సిబ్బందిని నియమించారు. వ్యాధిగ్రస్తులకు రక్తం మార్పిడి చేయడం, రక్తంలో ఐరన్ నియంత్రణకు మందులు అందించటం, అవసరమైన వారికి ఎముక మజ్జ మార్పిడి చేయడం, జన్యు థెరపితోపాటు ఆహారం విషయంలో చేసుకోవాల్సిన మార్పులపై వైద్యులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తారు.

విమ్స్‌లో ఏర్పాటు చేసిన తలసీమియా వార్డు

వ్యాధి లక్షణాలు ఇవే...: చిన్న శారీరక శ్రమకే అలసిపోవడం, రోజంతా నీరసంగా ఉండడం. ఆకలి లేకపోవటం, ఏ పనిపైన ఆసక్తి లేకపోవటం. నిత్యం నిద్రపోవాలని అనిపించటం, చర్మం పసుపురంగులోకి మారటం, పచ్చ కామెర్లతో బాధపడటం, పిల్లల్లో ఎదుగుదల లోపంతోపాటు బక్కగా ఉండి పొట్టబాగా పెరిగిపోయి ఉంటుంది. అంటువ్యాధుల బారిన పడడం, ఛాతిలో నొప్పి, ఊపిరి తీసుకోవటంలో ఇబ్బందులు. ముదురు పసుపు రంగులో మూత్రం రావటం, తరచూ జ్వరం బారిన పడడం వంటి లక్షణాలు వ్యాధిగ్రస్తుల్లో కనిపిస్తాయి. తల్లిదండ్రులలో ఎవరికైనా తలసీమియా ఉంటే వారికి పుట్టే పిల్లలకు ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది.

ఆధునిక పరికరాలతో: ఉత్తరాంధ్రలో పౌష్టికాహార లోపంతో బాధపడేవారిలో రక్తహీనత అధికంగా ఉన్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గిరిజనుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వీరు తలసీమియా వ్యాధి బారిన పడుతున్నారు. దీనికి చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది. పేద కుటుంబాలకు తీవ్ర భారం అవుతోంది. విమ్స్ ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలు, వైద్య పరీక్షల ద్వారా వ్యాధి తీవ్రతను గుర్తిస్తాం. రక్తం మార్పిడి చేయడం, మందులు అందించటం, వ్యాధిని నియంత్రణలో పెట్టుకునేలా కౌన్సెలింగ్ ఇవ్వడానికి సౌకర్యాలు ఏర్పాటు చేశాం.

– డాక్టర్ రాంబాబు, విమ్స్ డైరెక్టర్

గిరుల నడుమ ఇళ్లు.. ఆశ్చర్యపోయేను కళ్లు!!

విశాఖపట్నం మహా నగరంలో పలు ప్రాంతాల్లో పచ్చని గిరులు కనువిందు చేస్తుంటాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కొండలపై పచ్చని వృక్షాలతో కళకళలాడుతున్నాయి. ఎటు చూసినా ప్రకృతి ఆహ్లాదకరంగా కనిపిస్తోంది. అలాంటి కొండల మధ్యలో ఉన్న విశాలాక్షినగర్ ఇది. సింహాచలం కొండ చివరి నుంచి హనుమంతువాక వైపు చూస్తే ఇదిగో ఇలా ఆకుపచ్చని అందాల నడుమ నివాసాలు అలరిస్తాయి. – ఈనాడు, విశాఖపట్నం

ప్రణాళిక విభాగానికి 11 ఫిర్యాదులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థలో శుక్రవారం నిర్వహించిన పట్టణ ప్రణాళిక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి 11 ఫిర్యాదులు వచ్చాయి. ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకరరావు హాజరై వినతులు స్వీకరించారు.

నౌకాదళ విన్యాసాల నిర్వహణపై చర్చ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నౌకాదళం ఆధ్వర్యంలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే ఐఎఫ్‌ఆర్, మిలాన్, తదితర వేడుకల విజయవంతానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో నౌకాదళం, ఎయిర్‌పోర్టు, విశాఖ పోర్టు, కస్టమ్స్, రెవెన్యూ, జీవీఎంసీ, పోలీసు, పర్యాటకశాఖ అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో నౌకాదళం అధికారి రజనీష్‌శర్మ, సంయుక్త కలెక్టర్ మయూర్‌అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, డీసీపీలు అజిత, మేరీప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

నౌకాదళం అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

(c) eenadu

20 రోజుల్లో 'ఆస్తి పన్ను' విధింపు..!

మీకు తెలుసా?

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగే తాగు నీటి సరఫరా, భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, ఇంటింటా చెత్త సేకరణ, విద్యుత్తు మీటర్ కనెక్షన్... తదితర సేవలు పొందాలంటే తప్పకుండా ఆస్తి పన్ను రశీదు ఉండాల్సిందే. ★ జీవీఎంసీ ఆస్తి పన్ను విధించమని... ఆస్తికి సంబంధించిన పత్రాలు, లింక్ డాక్యుమెంట్స్, ప్రస్తుత మార్కెట్ విలువ నిర్ధారిస్తూ ధ్రువీకరణ పత్రం, యజమాని ఆధార్‌కార్డు, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ- తాజాగా ఆస్తిపై జరిగిన లావాదేవీలు నిర్ధారించే పత్రం) జిరాక్స్, ఆస్తిపై నోటరీ అఫిడవిట్‌తో కలిపి... ఆస్తి పన్ను విధించాలని కోరుతూ కమిషనర్‌కు రాసిన లేఖను జత చేసి సమీప వార్డు సచివాలయంలో సమర్పించాలి. ★ జీవీఎంసీ ఆర్‌ఐ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్), ఏఆర్‌ఓ (రెవెన్యూ అధికారి) క్షేత్రస్థాయిలో పరిశీలించి, పత్రాలన్నీ సరిగ్గా ఉంటే ఆస్తి పన్ను విధింపులను జోనల్ కమిషనర్‌కు సిఫార్సు చేస్తారు. ★ 100 గజాల వరకు జోనల్ కమిషనర్ స్థాయిలో ఆస్తి పన్ను విధింపు ఉంటుంది. ఆపైన డీసీఆర్(రెవెన్యూ ఉపకమిషనర్)కు దస్త్రాన్ని పంపిస్తారు. 400 గజాల కంటే ఎక్కువ స్థలం ఉన్న దస్త్రానికి జీవీఎంసీ కమిషనర్ అనుమతి పొందాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ మొత్తాన్ని సుమారు 20 పని దినాల్లో పూర్తి చేసి, యజమాని పేరుపై ఆస్తి పన్ను విధిస్తారు.

ఆర్థిక వ్యవహారాల్లో నాయకత్వం ముఖ్యం

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులతో డీఆర్‌ఎం లలిత్ బోహ్రా

ఆనందపురం, న్యూస్‌టుడే: భారత ఆర్థిక వ్యవస్థలో పెనుమార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో నాయకత్వ సామర్థ్యాలు ఎంతో అవసరమని వాల్తేరు డివిజన్ రైల్వే ప్రాంతీయ మేనేజర్ లలిత్ బోహ్రా పేర్కొన్నారు. ఐఐఎంవీ గంభీరం ప్రాంగణంలో ఒడిశా రాష్ట్రంలోని సంబల్‌పూర్‌కు చెందిన మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ సంస్థలో పని చేస్తున్న 21 మంది అధికారులకు ఆర్థిక అభివృద్ధి - నాయకత్వ సామర్థ్యంపై ప్రోగ్రామ్ కార్యశాల ఐదు రోజుల పాటు నిర్వహించారు. ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రంగంలో నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమన్నారు. మానవీయ విలువలు, భావోద్వేగాలు, ఆర్థిక సంబంధాలు వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్ అనూరాధ, బిషాఖా మజుందార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకం

మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య

ఈనాడు-విశాఖపట్నం: పర్యావరణ పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని, పరిశ్రమల మధ్య పోటీతత్వం పెంచాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం సీఐఐ, పీసీబీతో కలిసి ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ... పరిశ్రమల్లో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ ఆడిట్‌లను క్రమం తప్పకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అత్యంత ప్రాధాన్యతాంశంగా సమీక్షల అజెండాలో చేర్చాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాలు నివారించడంలో ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు, రోజువారీ భద్రతా కసరత్తులు చాలా ముఖ్యమని తెలిపారు. పరిశ్రమల భద్రత, పర్యావరణ పురోగతి వంటి సమీక్షల్లో మొదటి రెండుస్థానాల్లో ఉండాలన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి సాంకేతికత మాత్రమే దీర్ఘకాలిక పరిష్కారమన్నారు. అందుకే గ్రీన్ టెక్నాలజీ తప్పనిసరని వివరించారు. ఈ క్రమంలో ప్రభుత్వం కూడా తగు ప్రోత్సాహకాలిచ్చేందుకు కసరత్తు చేస్తోందన్నారు. వ్యర్థాలను వనరులుగా చూడాలని, ఒంగోలులోని ఓ టెక్స్‌టైల్ ప్లాంటు ఉదాహరణను వివరించారు. జూట్ బ్యాగులు సాధారణ పౌరులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామిక సాంకేతిక ఫోరమ్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. సీఐఐ ఏపీ ఛైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ .. భవిష్యత్‌లో పారిశ్రామికాభివృద్ధి జీరో ఉద్గార వ్యవస్థలు, బలమైన పర్యావరణ పర్యవేక్షణపై ఆధారపడి ఉంటుందన్నారు. ప్రపంచ అంచనాలకు అనుగుణంగా ప్రమాణాలను పాటించాలని పిలుపునిచ్చారు. వ్యర్థజలాలను భారంగా కాకుండా వనరుగా పరిగణించాలని ఏయూ పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బాల ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధ్యక్షులు నరసింహ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

ANDHRA UNIVERSITY VISAKHAPATNAM

No.UE/e-PTN (6)/AU/VSP/2025-26. Date:11-07-2025

TENDER NOTICE

Short time e-tenders are invited through e-procurement for 10- Civil works, 01-Purchase of Computer, Monitors and Laptops **with Last Date : 19-07-2025 by 03:00 PM.**

For details visit: https:// tender.apeprocurement.gov.in.

Sd/- Registrar

PUBLIC NOTICE

All the public in general are hereby informed through this public notice that one of my clients, intending to enter into a Development agreement with GPA in respect to the below schedule property with **Hanumanthu Muralidhar and Mediboyina Venkata Appala Surya Prakash**, who said to have acquired by sale deed 3760/2023, registered at Visakhapatnam SRO. Hence, if any one has any objection over the above sale transactions such as encumbrances, attachments, agreements etc., may raise the same within 5 days from the date of this notice in writing to the under mentioned.

SCHEDULE : All that site measuring an extent of 290.5 Sq.yds. or 242.89 Sq.mts., of site with house bearing Door No.6-15-10/B, , situated in Plot No.LIG-38 of Eastpoint Colony, Covered by Block No.22, Town Survey No.382A of Waltair Ward, with in the limits of the Greater Visakhapatnam Municipal Corporation and Visakhapatnam SRO and bounded by :
East : T.S No.380 part Plot No.37 LIG
South: 30 Feet Wide Road
West T.S No.380 part
North: T.S No.380 part

M. HARI MEHAR
Advocate, 54-11-20,
Opp.Veeru Babu Temple,
Isukathota,Visakhapatnam
Ph.No. 9246625646

దారంతా దారుణం... ఆదమరిస్తే ప్రమాదం

అక్కయ్యపాలెం నుంచి మద్దిలపాలెం వరకూ జాతీయ రహదారి పనులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. నిక్షేపంగా ఉన్న చోట అభివృద్ధి పేరిట తొలిచినా పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారు. ప్రధాన రహదారికి సుమారు ఏడెనిమిది అడుగుల మేర వదిలేసి పనులు చేస్తుండటం గమనార్హం. దీంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోజులు గడిచిపోతున్నా ఇదే పరిస్థితి ఉండటంపై విమర్శలు వస్తున్నాయి. **- ఈనాడు, విశాఖపట్నం**

శక్తిసదన్ నుంచి యువతి పరార్

పెందుర్తి, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణా బాధితురాలిగా పెందుర్తిలోని శక్తిసదన్‌లో ఆశ్రయం పొందుతున్న యువతి సదన్ నుంచి పారిపోయిన ఘటనపై పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ కె.వి.సతీశ్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇటీవల సుజాతనగర్‌లో వ్యభిచారం కేసులో పట్టుబడిన యువతులను శక్తిసదన్‌కు తరలించారు. కోల్‌కతాకు చెందిన యువతి (23) శుక్రవారం నిర్వాహకుల కళ్లుగప్పి తప్పించుకుని పారిపోయింది. గృహం ప్రతినిధుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి యువతి కోసం గాలింపు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి (గెస్టు) అధ్యాపకులుగా పనిచేయడం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా వృత్తివిద్య శాఖాధికారి మజ్జి ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. భౌతిక శాస్త్రం, జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం, ఫిజియోథెరపి అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. డిగ్రీ, పీజీలలో 50 శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. దరఖాస్తులను పిఠాపురంకాలనీలోని వృత్తివిద్య శాఖాధికారి కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30గంటల లోపు అందజేయాలన్నారు. అదేరోజు ఇంటర్వ్యూలు జరుగుతాయని, ఒరిజనల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు. ఎంపికైన వారు కృష్ణాకళాశాల, అగనంపూడి, ఇస్లాంపేట, పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 0891-2713791 ఫోన్ నెంబరులో సంప్రదించాలని సూచించారు.

తిరుమల డెయిరీ అధికారులే ఆత్మహత్యకు కారణం

ఈ-మెయిల్‌లో పేర్కొన్న నవీన్

చెన్నై(ప్యారిస్), న్యూస్‌టుడే: తిరుమల డెయిరీ యాజమాన్యమే తన ఆత్మహత్యకు కారణమని డెయిరీ ట్రెజరీ మేనేజరు పంపిన ఈ-మెయిల్‌లో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖకు చెందిన నవీన్(37) చెన్నై మాధవరంలోని తిరుమల డెయిరీలో ట్రెజరీ మేనేజరుగా మూడేళ్లుగా పని చేస్తున్నారు. కంపెనీలో లెక్కలు చూడగా అతను రూ.40 కోట్ల మేర మోసానికి పాల్పడినట్లు తెలిసింది. కంపెనీ తరఫున ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసేందుకు అతన్ని ఫోన్‌లో సంప్రదించారు. మరుసటి రోజు వస్తానని, నగదు తీసుకొస్తానని నవీన్ చెప్పాడు. పోలీసుల దర్యాప్తునకు భయపడిన ఆయన బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకొన్నాడు. అంతకు ముందు తన సోదరి, తిరుమల డెయిరీ అధికారులకు ఈ-మెయిల్ పంపాడు. ఆ వివరాలు వెలుగులో వచ్చాయి. అందులో.. నగదు తిరిగిచ్చినా జైల్లోనే ఉంటావని తనను డెయిరీ అధికారులు నరేష్, ముకుందన్ బెదిరించారని ఆ భయంతోనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపారు. మోసం గురించి తెలిసిన వెంటనే మొదటి విడతగా గతనెల 26న రూ.5 కోట్లు ఇచ్చానని, మిగిలినది మూడు నెలల్లో చెల్లిస్తానన్నారు. ఈ మోసంలో తనకు తప్ప మరెవరికీ సంబంధం లేదన్నారు. ఆస్తి పత్రాలు, పాస్‌పోర్ట్, బ్యాంకు చెక్కులను డెయిరీ యాజమాన్యం తీసుకొందని, ఇందుకు సంబంధించిన రుజువు కూడా ఇవ్వలేదన్నారు. డెయిరీలో పలు అక్రమాలు జరుగుతున్నాయని, తన మరణం వారి సామ్రాజ్యాన్ని త్వరలో నాశనం చేస్తుందని పేర్కొన్నాడు. డెయిరీ అధికారులు, తన కుటుంబీకుల పేర్లు పేర్కొని నవీన్ క్షమాపణలు కోరారు. మోసం వ్యవహారంలో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకుండా దర్యాప్తు జరిపిందుకు మాధవరం క్రైం బ్రాంచ్ ఇన్‌స్పెక్టరు విజయభాస్కరన్‌ను నిరీక్షణ జాబితాకు బదిలీ చేస్తూ చెన్నై పోలీసు కమిషనర్ అరుణ్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	81	70
లైవ్	103	90
డ్రెస్డ్	149	150
స్కిన్‌లెస్	170	160

పెళ్లి పెట్టుబడి చీరలపై భారీ తగ్గింపు

50% నుండి 60% వరకు తగ్గింపు

JSR SILKS

జగదాంబ థియేటర్ కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9866027578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ వైష్ణవ శ్రీనివాస, తండ్రి : ఎమ్. చాంద్ వైష్ణవ, ప్లాట్ నెం.ఎ/3/5, సర్వే నెం.73, బ్లాక్ బి, ఎపిఐఐసి ఏరియా, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటో నగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530012. శ్రీ వైష్ణవ శ్రీనివాస, తండ్రి : ఎం.చాంద్ వైష్ణవ, ఫ్లాట్ నెం.508, నాల్గవ అంతస్తు, సూర్యటవర్స్, యస్.నెం.45/39, ప్లాటు నెం.10, 11 & 12, డోర్ నెం.3-299/13/40, హాస్పిటల్ రోడ్డు, ప్రశాంతినగర్, వార్డు నెం.56, గల్లవానిపాలెం, అగనంపూడి గ్రామం, గాజువాక, విశాఖపట్నం-530046. డిమాండ్ నోటీసు తేది: 29-09-2022

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.28.09.2022 నాటికి రూ.1,59,31,995/- + తేది.29.09.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. ప్రస్తుత బకాయి మొత్తం: తేది.09-07-2025 నాటికి రూ.1,99,16,130/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

(ఆస్తి ఐడి:SBIN90662441680): గాజువాక జోన్-5, అగనంపూడి గ్రామం, గల్లవానిపాలెం, వార్డు నెం.56, ప్రశాంతి నగర్, ఆసుపత్రి రోడ్డు, సర్వే నెం.45/39, ప్లాటు నెం.10, 11 & 12లోని 1226.93 చ॥గ॥లులో 33 చ॥గ॥లు లేదా 27.59 చ॥మీ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు సూర్యటవర్స్, నాల్గవ అంతస్తు (జి+4)లోని 1105 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో కలిపి) ప్లింత్ ఏరియాతో డోర్ నెం.3-299/13/40తో గల ఫ్లాట్ నెం.508 శ్రీ వైష్ణవ శ్రీనివాస, తండ్రి: చాంద్ వైష్ణవ గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.53/2020, తేది.07.01.2020, ఎస్‌ఆర్‌ఓ లంకెలపాలెం ప్రకారం). ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఫ్లాట్ నెం.507, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, మొత్తం భవనంనకు హద్దులు : తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.6, 7, 8, 9, 9ఎ.

రిజర్వు ధర : రూ.37,00,000/- ధరావత్తు : రూ.3,70,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 18-08-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:14-07-2025 నుండి 17-08-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి. 2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయువలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:10-07-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FOR SALE

Wholesale & Retail Pharmacy Shop for Sale at Allipuram. Monthly Shop Rent 20K. 8978272360 & Retail Pharmacy Shop for Sale at MVP Colony Monthly Shop Rent 20K. ✆ 9177932360.

BUILDING CONSTRUCTION

TDR FOR SALE
Contact for Plan Approvals, Constructions.
PILLA BRAHMAJI RAO
Rtd. Building Inspector
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

ఇళ్ల స్థలాలు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గజాలపు స్థలాలు డెవలప్‌మెంట్ / అపార్ట్ రేటుకు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

EDUCATION

TUITIONS

JK Coaching Centre Tuition only Mathematics for class X (SSC, CBSE Syllabus) MVP Colony Sector-7, VSP Contact : 9440444833, 6301089821.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

FURNITURE & FURNISHING

GRAND LIVING
PREMIUM FURNITURE MALL
custom furniture, the ultimate luxury
5 FLOORS BIGGEST FURNITURE MALL
SOFA EXCHANGE MELA
MVS JEWEL PARK BUILDING, OPP ASILMETTA BUSSTOP, VIZAG
84532 89999 / 90527 51666

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS **వైజాగ్.** జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు * ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ * అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో @ అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్ @ శ్రీ నవోదయ Jr. కాలేజ్, గురుద్వార్ మరియు ICAS App.లో క్లాసులు Ct: J. శ్రీనివాస్ 9966666659, 9441389808.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డెన్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సేవ్య, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9248514644

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్ ✆ 8919106992, 9059595022.

REAL ESTATE

FLAT FOR SALE

AKKAYYAPALEM

అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ దగ్గరలో కొత్త 2Bhk ఫ్లాట్ 52 లక్షలకే అమ్మకం. ✆ 9866321992

BEACH ROAD

2 Un used Flats for Sale. 3BHK, 2340 Sft. each, on 7th & 8th Floor, direct Seaview & 2 Car parkings @ Mythri Atlantis Apt. behind Grand Bay Hotel, Beach Road. ✆ 8977919923, 8977919920.

DWARAKANAGAR

FLAT FOR SALE
1220 Sq.Ft., 2 BHK, East Facing, 5th Floor Flat at Dharmasadan Apartment, Old Jail Road, Visakhapatnam
7702089036

KURMANNAPALEM

2 BHK 1223 Sft with Cupboards, Lift, Carparking, 3 Yrs Old S.W/F Vadlapudi Nr. Sivalayam, VEPZ Road. Cont: 9949701827.

MVP COLONY

2BHK Flat Sale, 1020 SFt, 50 UDS, Car Parking, MVP Sec-1, Sita Mansion Apartment. ✆ 8919783928, 9441751044 (No Brokers).

N A D

1150 Sft Flat West Facing 20 Feet Road Near Karasa Indian Oil Pump Near Nad. ✆ 9949174550.

PENDURTHI

చిన్నముషిడివాడ శారదాపీఠం దగ్గరలో, BRTS రోడ్డుకి 1 Km న్యూ గ్రూప్‌హౌస్ నందు N/F 2 BHK (900+80), కార్ పార్కింగ్‌తో ఈస్ట్ ఫ్లాట్ 32 లక్షలకు 2 ఫ్లాట్స్ అమ్మకం కలవు. ✆ 70755 53377.

SUJATHANAGAR

2 BHK Dream Home Sapthagiri Nagar, Chinamushidiwada (Beside Maseed) East Facing 1090 Sq. Ft. Spacious, well-lit, and perfect for families ✆ Call now: 8886702221.

SHEELANAGAR

Sheelanagar, Pawan Residency B-block 4F, East face, 2Bed, 2Bath, 980sft Next to Kim's icon hospital. Vizag. ✆ 9971845081

YENDADA

Commercial Spaces and Residential Flats Pre Launch Units available at Yendada and PM Palem. Ph : 9391742173

GENERAL

Deluxe 3BHK 1539 SFt. E/W Flats Opp. Road to 3 Town PS. Under Construction at Chinawaltair. Pl. Cont: 9573493811.

HOUSE FOR SALE

SUJATHANAGAR

VUDA 3BHK Duplex Houses for Sale. 2400 Sft. with Car Parking at Sujathanagar Teachers Layout. Contact: 9848215235, 0891-2558326.

LAND FOR SALE

GENERAL

విజయనగరం జిల్లా జామి మండలం జి. సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట ఒక్కసెంటు॥ 1,50,000/- మరియు 5.86 ఎకరాలు వ్యవసాయ పంటపొలం ఒక్కఎకరం॥ 35 లక్షలు అమ్మకానికి కలదు. సంప్ర॥. 9063890162, 8106234196.

PLOT FOR SALE

ANANDAPURAM

Urgent Sale, Kusuluwada, Nr. Anandapuram, Vizag.216 Sq.yds, N/E Corner, VMRDA Aprd. Market Price 30L, Now 25L only. Ph: 7997939997

BHEEMILI

Nerellavalasa, Near Beach Road VUDA Layout Villa Plots for Sale with Clear Title @ Bank Loan available. Ph.: 8897956418.

డైరెక్ట్ ఓనర్, 266 చ॥గ॥ ఉత్తర ఫేసింగ్ ప్లాట్ నెం. 11. ఖాళీస్థలం అమ్మకం ASR వుడా లేఅవుట్, భీమిలి దగ్గర రేటు 65 లక్షలు. సెల్: 8333085135.

BHOGAPURAM

Highway facing @ polipalli & Savaravalli Jn. All corner plots North/East facing 200,400,533 sq.yds with 90% bank loan. ✆ 8309646918.

Plots Near Bhogapuram Airport N/E Facing Plots 226 Sq.Yrds. adjacent to 60 Ft. Highway approach Road. Offer Price on Spot Bookings @ 11,999/- Per Sq.Yd. ✆ 9848117979.

KAPULUPPADA

1452 Sq Yds 80 feet road compound wall with shed site for sale. Nr. upcoming Cognizant Technology Software company at Kapuluppada ✆ 9959705699, 9666929203.

VZM ROAD

Ashadam Offer 1/2 KG Silver, VMRDA Approved (80% Bank Loan), Opp. Raghu Engg. College, 1 KM from Highway, Only 5 Plots available. Cont: 9347353716.

GENERAL

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ల శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

శ్రీమిత్రవారి ప్రతిష్ఠాత్మకమైన వెంచర్ "గోల్డెన్ మెడోస్" శౌంర్యాం హైవేని ఆనుకొని VMRDA Approved తో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు అమ్మకం. ✆ 9154822222.

తగరపువలస, భోగాపురం & పెందుర్తిలో ఉడా అప్రూవ్ లేఅవుట్లో ఇళ్ళ స్థలాలు బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 9393232313.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

COMMERCIAL SPACE FOR SALE
4690 Sft. 3rd Floor with Car Parking of 100 sft. in Stilt Floor, with 130 sqyrds UD/US Share.
Dwarakanagar Main Road Visakhapatnam
Ph: 9290035755

LEASE/ RENT

GENERAL

Rent/Lease @ MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

TO LET

BHEEMILI

2BR 10 flats TOLET group housing / coaching center / Office / Hostel etc., at Bhimili Anandavanam road point ✆ 9493026234 / 9515725367.

CHODAVARAM

చోడవరం నౌడువీధి Bank of India ఆవరణలో 1250 SFt. కలిగిన బిల్డింగ్ ఆఫీసులకు, బ్యాంకులకు, వాణిజ్య అవసరాలకు అద్దెకు ఇవ్వబడును. Cont: 9849525224.

MADHURAWADA

3BHK 2030 Sft Semi Furnish Flat 2nd Flr, Nysa Homes Opp. India Bulls Apts, Midhilapuri Madhurawada. ✆ 8790655762.

GENERAL

Newly Painted Flat Eswar Gudipaty Resi, Ready to Occupy, Vizag Beach Road, Nr. Girijan Corporation Arabica Coffee Shop, Approx 1850 Sft, Sea View 2 Car Parks. ✆ 7702423699.

2BHK Fourth Floor with Car Park Eswar Gudipaty Residency Ready to Occupy Vizag Beach Rd, Nr. Girijan Corporation Arabica Coffee. ✆ 7702423699

COMMERCIAL

MADHURAWADA

Commercial Space Available for Rent. 3Floors, Each Floor 1400 Sft. Suitable for Hospitals, Hostels, Offices. Near Car Shed Junction, P.M.Palem 100 Mts from NH-5. ✆ 9160918812, 9052319523.

MADDILAPALEM

3BHK 2nd Floor Commercial Flat for Rent. Suitable for Offices / any Commercial Purpose at Maddilapalem Highway, Between Jayabheri & CMR Central. ✆ 8500340656.

GENERAL

1540 Sft Space For Rent/ Lease Bank/ Office/ Godown Darapalem Opp: Bangaramma Temple, Visakhapatnam. ✆ 8978352979, 9398142642.

Commercial Warehouse (3500 Sq.Ft) for rent in Thalavalsa, Visakhapatnam all amenities. Ph: 9440878300/ 7981741475

Comrl. Space (Bank/ Office) GD Flr. 1078 Sft. # 36-46-19, above Hamsa Honda, Opp. Muthoot Fin. BRTS Road, Kancharapalem, Vizag. ✆ 9848053626, 9848283626.

JOBS

Wanted (1) Accounts Manager (M/F), having knowledge in Tally. (2) Executive Manager (M/F). People Mailed before need not apply. Email Resume: info@premcoals.in

Wanted receptionist at the Advanced Dental Care Center, Lawsonsbay Colony, Beach Road, Near Waltair Depot. Contact : 9642544334, 08912564334.

Urgently Required Staff for New Products Launching in 2025-26. * Managers: M/F * Office Incharges: M/F * P.R.O's Female. Preffered Retd. Persons. Salary +Incentives Decide in interview On: 12th & 13th. Ph: 7093442345.

Wanted Telecallers & Marketing Managers for Corporate Ltd. Company. Eligibility 26 Years & above. Priority will given to the people who worked on any respected Govt./ Private/ Central/ Retd. Insurance & I.T. Sector. Con: K.Uma Maheswari. Phone: 7680083117.

Looking for a Site Engineer with minimum 10 Years of Civil experience for Executing Commercial Project. Contact: 7337036333.

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

Wanted Experienced Marketing Executives. Working Place Gajuwaka. Salary Negotiable. Whatsapp: 9346519358, 9346410329.

Wanted Full Time Accountant with Min. Exp. of 3-5 years, Skills Requried Tally, Inventory Audit, Data Entry, Tax Accounts & MS Excel must. Location: 26-23-18, Chaitanya Nagar, NH-5 Road, Gajuwaka, VSP 530026. Send Resumes: dharmana.gmsales@gmail.com . Ph: -919885049399.

Required DRA Certified Executive, Team Leader, Telecaller & Backend for Bank Recovery in Visakhapatnam. Attractive Salary. Ph: 9885556922.

Office Admin Managers, Office Chief Admin Officers. Retd/ VRS Emp. Income : 1,00,000 to 1,60,000/-. ✆ 9182689386/ 8555099125.

Walk-in-Interview. A Multi Crore Org. Required the below Positions in VSP Divisional Office (1) Divisional Managers: 5, M/F, Qlf: Retd./ VRS /Wouldbe Retd., Managers and Above Caders in Any Dept. Monthly Package 1.40 Lakhs. (Salary +Incentives) (2) Office Assistants: M/F, 10 Posts. Qlf: Any Degree, Min. 2Yrs. Exp. in any Dept., Monthly Package: 70,000/- (Salary+ Incentive Nego) Interviews On: 12th & 13th-July. Ph: 8121100599.

Jobs Full / Part Time. AP RERA Reg. Public Ltd. Co. Wanted Following... (1) Manager Trainees (M/F). (2) AGM (M/F). Incentives : Monthly - 1,60,000/-. Annum - 19,20,000/- as per Company Norms. Qlf : Previous Working in any Dept. Intrw on : 12 & 13 July. ✆ Meghanadh, Sr. DGM. Ph:9963666488.

WANTED
Bank based Company
Offering Part Time / Full Time Employments. Age: above 30yrs. Qlf: 10th / Inter / Any Degree (only for Married Female's)
Salary : 30k to 50k.
Free Training will be provided with Monthly Stipend with Govt. Certification.
Job Location: Cadlabs, R&B Jn, Nr NAD Kotha Road.
to Schedule Interviews Call:
93925 83011 / 73824 64473

ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS, టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ ✆ 9704480659.

మహిళలకు మంచి ఉద్యోగ అవకాశం. పోస్ట్: మేనేజర్. వయస్సు: 30-, మినిమం డిగ్రీ. రిటైర్డ్ టీచర్స్, ఏదైనా ఉద్యోగం చేస్తున్నవారు, హౌస్‌వైఫ్స్ కూడా అర్హులే. ప్యాకేజ్: 15 లక్షలు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయినవారికి మాత్రమే. Con: 7330811149.

ప్రముఖ బ్యాంక్స్ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ & మేనేజర్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. Cell: 98855 96666.

కళ్యాణి ప్రైసెస్‌లో పనిచేయుటకు సేల్స్ పర్సన్స్ Female & Male కావలెను. అనుభవం: 0-2 సం॥లు జీతం: 15K- 20K, విశాఖపట్నం. ✆ 8179141616, 8977772269.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర॥ విశాఖపట్నం. 8341371036.

ప్రొఫెషనల్ కొరియర్‌లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి. షాప్ నెంబర్ 37, ఉడా కాంప్లెక్స్, సిరిపురం విశాఖపట్నం. ఫోన్ నెంబర్ 0891 2540701, 7675842052.

* **Visakha** Industry Security & Rama Associates సంస్థల యందు (హౌస్ కీపింగ్/ సెక్యూరిటీ) మార్కెటింగ్ చేయుటకు మంచి అనుభవం గల మార్కెటింగ్ ఆఫీసర్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్ : 9948885487, 9248111689.

Oyo **హోటల్** రూమ్స్ (Lodge) నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ cum రూమ్ బాయ్స్ కావలెను (Age below 28). భోజనం & వసతి కలదు. MVP కాలనీ, వైజాగ్. ✆ 7036488899.

DRIVERS

10సం॥ అనుభవం కలిగిన డాక్టర్ గారి కారుకి డ్రైవర్ కావలెను. MVP కాలనీ వారికి ప్రాధాన్యత. వయస్సు॥ 35 సం॥ నుండి 45 సం॥ మధ్య నో ఆల్కాహాల్, నో స్మోకింగ్. ఫోన్: 9440156996.

MEDICAL

Wanted Marketing Managers Maximum 5 Years Experienced in Health Care Sector SR Hospital Opp: Raithu Bazar, Gopalapatnam, VSP. ✆ 8297952222.

N.A.D. Jn.,దగ్గర మెడికల్ హోల్ సేల్స్‌లో లైన్‌మేన్స్, డెలివరి బాయ్స్ అనుభవం గలవారు మరియు మెడికల్ షాపు దగ్గర డాక్టర్ క్లినిక్ & ల్యాబ్‌లో పనిచేయుటకు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cont : 9618574849, 6300429836.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1- **జురాసిక్ వరల్డ్** (మార్నింగ్, ఫస్ట్ షో), **కన్నప్ప** (మ్యాట్నీ, సెకెండ్ షో) స్క్రీన్-2 - **తమ్ముడు**

అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యం

సబ్బవరం, న్యూస్‌టుడే: అదృశ్యమైన బాలిక ఆచూకీ లభించినట్లు ఎస్సై బి.సింహాచలం శుక్రవారం తెలిపారు. మే9 నుంచి తన కూతురు కనిపించలేదని సబ్బవరం మండలానికి చెందిన తల్లిదండ్రులు సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆమె శ్రీకాకుళం జిల్లా మందస మండలం బుడారి సింగి గ్రామంలో ఉన్నట్లు తెలుసుకుని అక్కడికి వెళ్లారు. అనంతరం ఆమెను తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికను తీసుకెళ్లిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

పెందుర్తి

ఆర్పీలకు ట్యాబ్‌ల అందజేత

వేపగుంట, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల మహిళలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకే ఆర్పీలకు ప్రభుత్వం ట్యాబ్‌లు అందజేస్తోందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. జీవీఎంసీ జోన్-8 కార్యాలయంలో పెందుర్తి నియోజకవర్గం పరిధి 93, 94, 95, 96, 97 వార్డులకు చెందిన పలువురు ఆర్పీలకు శుక్రవారం ఎమ్మెల్యే ట్యాబ్‌లు అందజేశారు. జోన్‌లోని 10 వార్డులకు 119 ట్యాబ్‌లు మంజూరయ్యాయని ఏపీడీ చిరంజీవరావు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ హేమవతి, కార్పొరేటర్లు బల్ల శ్రీనువాసరావు, రాపర్తి కన్నా, శానాపతి వసంత, కూటమి నేత పిన్నింటి పార్వతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం కంఫర్ట్ హోమ్స్ సమీపంలో 20ఏ/2 స్తంభానికి ఉన్న వీధి దీపం గత కొన్నాళ్లుగా వెలగడం లేదు. వీధిలో అంధకారం నెలకొంటోంది. - కొమ్మ శ్రీనివాసరావు, కంఫర్ట్ హోమ్స్. ✓: వెలగని వీధి దీపాలకు త్వరలోనే మరమ్మతు చేయిస్తాం. - హరి బహదూర్, ఏఈ, 95వ వార్డు

వేపగుంట, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 94వ వార్డు గౌతంనగర్‌లో ఎస్ఎస్26బీసీ విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపం నెల రోజులుగా వెలగడం లేదు. - బ్రహ్మానందరావు, గౌతంనగర్. ✓: వెలగని వీధి దీపానికి మరమ్మతులు చేస్తాం. - హరిబహదూర్, ఏఈ, 95వ వార్డు

పరవాడ, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం సచివాలయం సమీపంలోని వెనుకలైన్‌లో ఎస్ఎస్/13ఏ2/1, 2/2, 2/3, ఎస్ఎస్13ఏ3/1, 3/2,3/3 స్తంభాలకు వీధి దీపాలు లేకపోవడంతో చీకటి కమ్మేస్తుంది. - సత్యహరీష, స్థానికులు. ✓: క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. - రౌతు శ్రీనివాసరావు, కార్పొరేటర్

పిలుపు అందుకొని.. సమస్యను విన్నవించుకుని..

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుతో 'ఈనాడు ఫోన్ ఇన్'కు విశేష స్పందన

ప్రజల సమస్యలను ఫోన్‌లో వింటున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, పక్కన జెడ్పీ హేమవతి

ఈనాడు తోడు

వేపగుంట, న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలోని సమస్యలను ప్రజలు నేరుగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుతో చెప్పుకొనేందుకు 'ఈనాడు ఫోన్‌ఇన్' ద్వారా అవకాశం కల్పించింది. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఎమ్మెల్యే ఎంతో ఓపికతో ప్రజలు చెప్పే ప్రతీ సమస్యను విని వాటిని ఎలా పరిష్కరిస్తామో వారికి వివరించారు. జెడ్పీ హేమవతితో పాటు పలు విభాగాల అధికారులు, కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, శానాపతి వసంత పాల్గొన్నారు.

ప్రశ్న: వేపగుంట శివాలయం వీధిలో కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నాం. చినముషిడివాడ ఆక్సీజన్ డిఫెన్స్ కాలనీ, చాణక్యనగర్, రోడ్లు వేయలేదు. వేపగుంట-పినగాడి రహదారి అభివృద్ధి చెందక ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. పులగవానిపాలెం సబ్‌రోడ్డులో వేగనిరోధకాలు వేయాలి. దొగ్గవానిపాలెం జనచైతన్య లేఅవుట్‌లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. 95వ వార్డు వరలక్ష్మీనగర్‌లో, 94వ వార్డు వెంకటసాయినగర్ ఆసుపత్రి వెనుక, ఆర్‌ఆర్‌వెంకటాపురం కాలనీల్లో రోడ్లు, కాలువలు లేవు. చినముషిడివాడ కొత్తఊరు పాతఊరు మధ్యలో రహదారి కల్వర్టు లేక ఇబ్బందులు పడుతున్నాం. 97వ వార్డు శ్రమశక్తినగర్‌లో రహదారి నిర్మాణం పెండింగ్‌లో ఉండిపోయింది.

- ఈశ్వరమ్మ, వేపగుంట, మధు, శేఖర్‌రావు, బాలనాగవరాహగిరి, రామకృష్ణ, మెహిద్దీన్, చినముషిడివాడ, నారాయణమూర్తి, రమణకుమార్, చాణక్యనగర్, బాదిరెడ్డి తులసీరావు, రాంపురం, శ్రీనివాసరావు, పైడివాడ అగ్రహారం, లత, పెందుర్తి, రఘురాం, ఎస్.ఎన్.రాజు, దొగ్గవానిపాలెం, వేణి వరలక్ష్మీనగర్. ఎస్.నాగమణి వెంకటసాయినగర్

ఎమ్మెల్యే: జోన్-8 పరిధిలోని అన్ని వార్డుల్లోనూ రహదారులు, కాలువల సమస్యలను అంచలంచెలుగా పరిష్కరిస్తున్నాం. ఇప్పటికే చాలావరకు నిర్మించాం. కొన్ని కాలనీల్లో టెండరు దశల్లో ఉన్నాయి. కొద్దిరోజుల్లోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరిస్తాం.

ప్ర: చినముషిడివాడ శ్మశానవాటిక సమస్యకు వేరొకచోట భూమిని కేటాయిస్తామన్నారు. ఇంకా కేటాయించలేదు. ఇబ్బందులు పడుతున్నాం. పోర్లుపాలెంలో రైల్వే వాళ్లు ప్రైవేట్ భూముల్లో పనులు చేసేస్తున్నారు. పరవాడ మండలం కన్నూరులో ఓ భూ సమస్య పరిష్కారం కాలేదు. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరువాడలో ప్రభుత్వ భూముల ఆక్రమణ ఎక్కువగా జరుగుతున్నాయి. వేపగుంట వుడా, సింహాచలం దేవస్థానం భూసమస్యలు పరిష్కారం కాకపోవడంతో అవస్థలు పడుతున్నాం. చినముషిడివాడ వుడాకాలనీ లేఅవుట్‌లో బౌండరీ గుర్తించి ఫెన్సింగ్ వేయాలి. ఆస్తి సమస్యపై రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

- ఎన్.జగ్గారావు, చాణక్యనగర్, రాపర్తి కృష్ణమోహన్, పోర్లుపాలెం, వెంకటరావు, పరవాడ, అప్పారావు, సబ్బవరం, నర్సింగరావు, ధర్మారావు, వుడాకాలనీ, బలిరెడ్డి శ్రీనివాస్, సబ్బవరం

ఎమ్మెల్యే: శ్మశానం ప్రత్యామ్నాయ స్థలం కోసం చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే పరిష్కరిస్తాం. పోర్లుపాలెం, పరవాడలో భూ సర్వే చేయిస్తాం. వేపగుంట వుడా, సింహాచలం దేవస్థానం భూ సమస్యపై అధికారులతో విస్తృతంగా కసరత్తు చేస్తున్నాం. ఇప్పటికే రెవెన్యూ, దేవస్థానం అధికారులు ఓ అంగీకారానికి వచ్చేలా చేశాం. చినముషిడివాడ వుడా లేఅవుట్‌లో సర్వే చేయించి ఎవరైనా ఆక్రమించినట్టు తేలితే వెనక్కి తీసుకుని రహదారులను అభివృద్ధి చేస్తాం.

ప్ర: జీవీఎంసీ 94వ వార్డు శివాలయం వీధిలో ప్రశాంతినగర్ వద్ద కాలువలు శుభ్రతకు నోచుకోవడం లేదు. కృష్ణరాయపురం శివారులో చెరువులోకి మురుగు నీరు చేరి తీవ్ర దుర్వాసన వస్తోంది. - ఈశ్వరమ్మ, ప్రశాంతినగర్ వేపగుంట, టి.వి.రమణమూర్తి, పురుషోత్తపురం హెచ్‌బీకాలనీ

ఎమ్మెల్యే: జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులను వెంటనే అక్కడకు పంపించి పరిశీలన చేయించి మురుగు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.

ప్ర: నా భర్త చనిపోయి ఏడాది అవుతోంది. ఇప్పటివరకు వితంతు పింఛను మంజూరు చేయలేదు. నేను వృద్ధాప్యంలో ఉన్నాను. మాపాపకు తెదేపా హయాంలో బుద్ధిమాంద్యం పిల్లలకు ఇచ్చే పింఛను ఇచ్చారు. వైకాపాలో కొన్నాళ్లు ఇచ్చారు. మధ్యలో ఎందుకో నిలిపివేశారు. చాలా ఇబ్బందులు పడుతున్నాం.

- శ్యామల వేపగుంట, కొన్నూరు లక్ష్మి, మడక అప్పలనర్సమ్మ పరవాడ, మెహర్‌బాబా, పెందుర్తి ఎల్ఐసీ కాలనీ, సీతాలక్ష్మి ఆర్‌ఆర్‌వెంకటాపురం

ప్ర: పురుషోత్తపురం బస్టాపులో మెట్రో బస్సులు ఆపమని ఎన్నో పర్యాయాలు అర్జీలు ఇచ్చాం. రిక్వెస్టు స్టాపు అని ఆర్టీసీ అధికారులు బోర్డు పెట్టారు. అయినా బస్సులు ఆపడం లేదు. - వడ్డి శ్రీనివాసరావు, పురుషోత్తపురం

ఎమ్మెల్యే: వెంటనే ఆర్టీసీ ఆర్ఎంతో మాట్లాడి అక్కడ మెట్రో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటాం.

ఫోన్‌ఇన్‌కు వచ్చిన ఫిర్యాదులు విభాగాల వారీగా..

రోడ్లు, కాలువలు	21
వివిధ భూసమస్యలు	8
దేవస్థానం, వుడా భూసమస్య	7
పింఛన్లు	5
టిడ్కో ఇళ్లు	3
విద్యుత్	3
ప్రజారోగ్యం	2
పట్టణ ప్రణాళిక	2
తల్లికివందనం	3
యూజీడీ	3
మంచినీటి సరఫరా	1
విద్యాశాఖ	1
చౌకదుకాణాలు	1
ఆర్టీసీ	1
మొత్తం	61

జడ్పీ సీఈవో క్షేత్రస్థాయి పర్యటన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురంలో చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని జెడ్పీ సీఈవో నారాయణమూర్తి శుక్రవారం సందర్శించారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకును పరిశీలించి క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న సచివాలయ నిర్మాణం, జల్‌జీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, ఈవోపీఆర్‌డీ చైతన్య, పంచాయతీ కార్యదర్శి రజనీ, నాయకులు తమరాన బంగారునాయుడు, అంగటి నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నారాయణమూర్తి

ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల సభ

ప్రహ్లాదపురం(వేపగుంట), న్యూస్‌టుడే: సింహాచలం ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల సభ నిర్వహించారు. గిరి ప్రదక్షిణ భక్తులను కొండపైకి, దిగువకు తీసుకెళ్లేందుకు డ్రైవర్లు, కండక్టర్లు క్రమశిక్షణతో ఎంతో ఓపికతో విధులు నిర్వహించడాన్ని ఆర్ఎం అభినందించారు. కొండపైకి 55 బస్సులు, మిగిలిన ప్రాంతాలకు 155 బస్సుల్లో భక్తులను వారి గమ్యాలకు చేర్చామన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ సేవలందించిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు అవార్డులను ప్రకటించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శరత్, అసిస్టెంట్ మేనేజర్ రమణమూర్తి, అసిస్టెంట్ ఇంజినీర్ కొండలరావు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఎం బి.అప్పలనాయుడు

అవీ ఇవీ

ఉత్తమ నైపుణ్యాలతో మెరుగైన ఉద్యోగాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుకునే వయసులోనే నైపుణ్యాలను సాధించడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఈసీఈ విభాగాధిపతి వరప్రసాద్ అన్నారు. ఇండస్ట్రీ కనెక్ట్‌లో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీఈ తృతీయ సంవత్సరం విద్యార్థులకు నైపుణ్యాల పెంపుదల, ఆవశ్యకత, ఉపయోగాలను వరప్రసాద్ వివరించారు. జులై 14 నుంచి ప్రారంభం కానున్న ఉచిత శిక్షణ కార్యక్రమం గురించి తెలియజేశారు. ప్లేస్‌మెంట్ అధికారి జయలక్ష్మి, సీఎస్ఆర్ అధికారి జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఈసీఈ విభాగాధిపతి వరప్రసాద్

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

పరవాడ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా సీనియర్ నాయకుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు అన్నారు. పరవాడ మండలం ముత్యాలమ్మపాలెంలో శుక్రవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. త్వరలోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాతా సుఖీభవ పతకం సొమ్ము రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించడంతో పాటు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.ముత్యాలు, అప్పారావు, కృష్ణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతున్న రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు ముత్యాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజలకు సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధిని జోడుగుర్రాలుగా కూటమి ప్రభుత్వం దూసుకుపోతుంటే మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులకు కంటగింపుగా ఉందని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తిలో శుక్రవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా' కార్యక్రమంలో పీలా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, పెంటకోట రాజేంద్రప్రసాద్, వేగి గోవింద్, అప్పారావు, కిల్లి రమేశ్, పీలా జితేంద్ర, చంద్రమౌళి, చిన్ని, వానపల్లి నరసింగరావు, గొంప త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో ప్రచారం చేస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, నాయకులు

మదీన్‌బాగ్(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వ వార్డు మదీనాబాగ్‌లో శుక్రవారం వార్డు తెదేపా అధ్యక్షుడు పాల అచ్చిలనాయుడు ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో పాటు త్వరలో అమలు చేయనున్న పథకాలు గురించి వివరించారు.

దాడులు అరికట్టాలని వినతి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : తెనాలిలో దళిత యువకులను నడిరోడ్డుపై కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, మల్లంలో దళితవాడను సాంఘిక బహిష్కరణ చేసిన దోషులపై కేసులు నమోదు చేయాలని విదసం ప్రతినిధులు కోరారు. వారు శుక్రవారం ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా ఇంఛార్జి మంత్రి డీబీవీ స్వామిని కలిసి వినతిపత్రం అందించారు. విదసం సమన్వయకర్త బూసి వెంకటరావు, జాజి ఓంకార్, గుడివాడ ప్రసాద్ పాల్గొన్నారు.

వసతి గృహంలో సమస్యల మోత

ఫోకస్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ పరిధి మెట్టపాలెం ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో పలు సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇక్కడ ప్రస్తుతం 3 నుంచి పదో తరగతి వరకు 55 మంది బాలికలు ఉంటున్నారు. 30 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉండటంతో ఈ ఏడాది వేసవి సెలవుల్లో వీటిని నేలమట్టం చేశారు. 2012లో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ.9.78 లక్షలు వెచ్చించి నిర్మించిన అదనపు భవనం వీరికి దిక్కుగా మారింది. ఈ ఒక్క గదిలోనే అమ్మాయిలంతా నెట్టుకొస్తున్నారు. సామగ్రి ఉంచుకోవడానికి, పడుకోవడానికి ఈ గది సరిపోక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అందరూ ఒకేగదిలో ఉండటం వల్ల చదువుకోవడానికి ఆటంకం కలుగుతోందని బాలికలు వాపోతున్నారు. వార్డెన్ సైతం తన విధులను ఈ గదిలోనే నిర్వర్తిస్తున్నారు. నిర్వహణలో భాగంగా వంటగది వరండాలోనే ఉన్నా ఆ గది సరిపోక ఇబ్బంది పడుతున్నారు. ఈ భవనం ఎదురుగా నిర్మిస్తున్న వంటగది పూర్తికావడం లేదు. దీనిపై వార్డెన్ రజనిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా నూతన భవనాల నిర్మాణం కోసం ఎన్టీపీసీ యాజమాన్యం సీఎస్ఆర్ నిధులు రూ.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు.

బాలికలు ఉంటున్న భవనం, వరండాలో నెట్టుకొస్తున్న వంటగది..

ఆక్రమణల తొలగింపు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లి సర్వే నం.1 ప్రభుత్వ భూమిలో ఆక్రమణ నిర్మిస్తున్న కట్టడాలను సబ్బవరం తహసీల్దార్ బి.చిన్న కృష్ణ పరిశీలించి వాటిని వెంటనే తొలగించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఇంటి పునాదులను శుక్రవారం సిబ్బంది తొలగించారు.

కట్టడాలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ట్రాలర్ ఢీకొని ఉద్యోగి మృతి

అశోక్‌రెడ్డి (పాతచిత్రం)

మాధవధార, న్యూస్‌టుడే: ట్రాలర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఉద్యోగి మృతి చెందిన ఘటన షీలానగర్ నుంచి పోర్టు అనుసంధానంగా ఉన్న రహదారిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరవాడ మండలం ముత్యాలమ్మపాలెంలో నివాసముంటున్న ముమ్మన అశోక్‌రెడ్డి(45) పోర్టులోని ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్‌గా పని చేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి విధులకు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా షీలానగర్ నుంచి పోర్టుకు వెళ్లే రహదారిలో వంతెన నిర్మాణ పనులు జరుగుతుండటంతో వంతెన కింద నుంచి వెళ్తుండగా మారుతి సర్కిల్ వద్ద వెనుక నుంచి వచ్చిన ట్రాలర్ అశోక్‌రెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. అశోక్‌రెడ్డి కిందపడిపోవడంతో ట్రాలర్ అతని పైనుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఎయిర్‌పోర్టు పోలీసులు అక్కడకు చేరుకుని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈయనకు భార్య లలిత, కుమార్తె(ఇంటర్), కుమారుడు(ఏడో తరగతి) ఉన్నారు. ఇంటి యజమాని ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

రైతుల ఉపాధికి భరోసా కల్పించాలి

గండి బాబ్జీకి వినతిపత్రం అందిస్తున్న వాలిమెరక గ్రామస్థులు

రాంపురం(పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం వాలిమెరక జుత్తాడ పంచాయతీ పరిధిలోని ఫలసాయం రైతుల ఉపాధికి ప్రభుత్వం భరోసా కల్పించాలని ఆ గ్రామ రైతులు కోరారు. ఏపీ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్, పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇంఛార్జి గండి బాబ్జీ రాంపురంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు వినతులు సమర్పించారు. వాలిమెరక పంచాయతీలోని సర్వే సంఖ్య 98లో దశాబ్దాలుగా జీడిమామిడి తోటల ద్వారా ఫలసాయం పండించుకుంటున్నామన్నారు. తాజాగా ఆ భూమి ఇళ్ల స్థలాలకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. లబ్ధిదారుల నుంచి ఆ భూములు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. 20 ఫిర్యాదులు వచ్చినట్లు బాబ్జీ కార్యాలయం తెలిపింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కునిగంటి కనకరాజు, శానాపతి శంకర్రావు, రైతులు పాల్గొన్నారు.

శాకంబరిగా కనకదుర్గమ్మ

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్ పురం గ్రామంలో కొలువైన కనకదుర్గమ్మ శుక్రవారం శాకంబరిగా పూజలందుకున్నారు. ఆషాఢ మాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త కాయిత ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారికి విశేష పూజలు జరిపారు. భక్తులు అధికసంఖ్యలో జగన్మాతను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

రేపు శ్రవణ నక్షత్ర పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై కొలువైన శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 13న శ్రవణ నక్షత్ర పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యులు శుక్రవారం తెలిపారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు జరుపుతామన్నారు. పరిసర గ్రామాల భక్తులు స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

WANTED
SITE IN-CHARGE (Male)
Salary:15,000/- + Conveyance
Walk in interview
July:12 (Saturday)
10 am to 5 pm
TERRACON ROYALE
Near Pinagadi Junction, Towards Pendurthi to Sabbavaram highway road
Contact: 9346601899

CHANGE OF NAME
I, BADDHIGAM RADHA MALLIKA, W/o.VAKA CHANDRA SEKHARA REDDY, Previously called as VAKA RADHA MALLIKA, Residing at Door No.8-91/1, Plot No.106, LIC Colony, Sujathanagar, Visakhapatnam-530051, Now changed my name from VAKA RADHA MALLIKA (Old name) to BADDHIGAM RADHA MALLIKA (New name) henceforth I will be called as BADDHIGAM RADHA MALLIKA for all purposes

ఘనంగా జనాభా దినోత్సవం

పరవాడలో ర్యాలీని ప్రారంభిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారిణి జయశ్రీకరిష్మా

పరవాడ, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పెందుర్తి నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరవాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారిణి జయశ్రీకరిష్మా ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యకరమైన సంతానం కోసం బిడ్డకు బిడ్డకు కనీసం మూడేళ్ల సమయమిచ్చేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. డాక్టర్ హారిక, సీహెచ్‌వో సాయిరాం, పీహెచ్ఎన్ జానకిరామ్, సిబ్బంది పాల్గొన్నారు. జీవీఎంసీ 77వ వార్డు పరిధి దేవాడ పీహెచ్‌సీలో వైద్యాధికారి ప్రదీప్ ప్రసాదురాజా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలకు చిన్న వయసులో వివాహం చేయరాదన్నారు. గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా కాన్పు సమయంలో తల్లీ బిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది అన్నపూర్ణ, శ్రీనివాసరావు, గోపాలం, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి, న్యూస్‌టుడే: జనాభా దినోత్సవం సందర్భంగా ఏయూలో నిర్వహించిన వివిధ పోటీల్లో పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎల్.మాధవి, కె.డిల్లీశ్వరి, ఎం.ఐశ్వర్య, ఆర్.వై.జోయ్, జబీనా యాస్మిన్, వి.భవ్యశ్రీ ప్రతిభ చూపి బహుమతులు సాధించారు. వీరిని ప్రిన్సిపల్ ఫ్లోరా, కరస్పాండెంట్ థియోఫిలస్ అభినందించారు.



వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపిన ఆదర్శ్ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం డిగ్రీ కళాశాలలో ఆర్ట్స్ అండ్ కామర్ డిపార్టుమెంట్లకు చెందిన అధికారులు డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి హాజరై మాట్లాడారు. జనాభా పెరుగుదలతో పాటు వారి పోషణ, రక్షణకు అనుసరించాల్సిన విధానాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.శంకర్, ఎస్.సత్యనారాయణ, వి.రామకృష్ణ, వాణిజ్య విభాగాధిపతి ఎం.గోవిందరావు, పాల్గొన్నారు.

డ్రైనేజీలోకి దూసుకెళ్లిన లారీ

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: జాతీయ రహదారి లంకెలపాలెం కూడలిలో గురువారం అర్ధరాత్రి ఓ ట్రాలర్ లారీ అదుపుతప్పి డ్రైనేజీలోకి దూసుకెళ్లింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ నుంచి ఇనుప లోడుతో ఖమ్మం వెళ్తున్న ట్రాలర్ లారీ లంకెలపాలెం కూడలికి వచ్చేసరికి అదుపుతప్పి పరవాడ మార్గం వైపు ఉన్న ఫ్రీలెఫ్ట్‌లోని సిమెంట్ దిమ్మెలను ఢీకొట్టి రహదారి పక్కనున్న డ్రైనేజీలోకి దూసుకెళ్లి ఆగింది. అర్ధరాత్రి కావడంతో ఎటువంటి వాహనాలు, పాదచారులు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్రేన్ సహాయంతో లారీని అక్కడినుంచి తరలించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఇక్కడ తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కూడలిలో ప్రయాణమంటే భయాందోళన తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. గతనెల 23న గంగవరం పోర్టు నుంచి సిద్ధిపేటకు పప్పుల లోడుతో వెళ్తున్న లారీ ఇక్కడి కూడలిలో అదుపుతప్పి ముందున్న వాహనాలపై దూసుకెళ్లడంతో ఐదుగురు మృతి చెందగా మరో 13 మంది గాయపడ్డారు. ప్రమాదాల నివారణకు అధికార యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

కొత్తూరులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పంచకర్ల

సబ్బవరం, న్యూస్‌టుడే: 88వ వార్డులో 3.30 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఆనందదాయకంగా ఉందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ఆయన శుక్రవారం 88వ వార్డు పరిధిలో ఇందిరా నగర్, కొత్తూరు బీసీ కాలనీ, రాశీ నగర్, కొత్తూరు, నాగరాజు తోట, వెదుళ్లనరవ ఎన్టీఆర్ కాలనీ, శివాలయం తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, కల్వర్టులు, కాలువలు, తదితర పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ మొల్లి ముత్యాలునాయుడు, వార్డు తెదేపా అధ్యక్షుడు గంతకోరు శివకుమార్, జనసేన అధ్యక్షులు వి.శ్రీకాంత్, ఇందల రమణ, గవర సత్యం, ఉరుకూటి శ్రీను, చట్టి రాము, జీవీఎంసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పనుల్లో నాణ్యత, నిబంధనలపై ప్రత్యేక దృష్టి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇంజినీరింగ్ పనుల నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పని ప్రాంతంలో కచ్చితంగా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో నాణ్యత కొరవడుతోందని, నిబంధనలు అమలు కావడం లేదని 'ఈనాడు'లో గత నెల 17న 'కళ్ల ముందున్న నాణ్యత నీళ్ల', ఈనెల 4న 'అధ్వాన దోచేయడం...' శీర్షికలతో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో కమిషనర్ స్పందించారు. ప్రతి బిల్లు చెల్లింపుకు ముందు పనికి సంబంధించిన నాణ్యత ప్రయోగశాల ఇవ్వాలని సూచించారు. పనులు పూర్తి చేయకుండా బిల్లులు పెడితే... కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

ఏయూ కంప్యూటర్ కేంద్రంలో అక్రమాలపై ఆరా

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయ కంప్యూటర్ కేంద్రంలో విద్యార్థుల జవాబు పత్రాల రీవాల్యుయేషన్‌లో చోటుచేసుకున్న అక్రమాలపై ఈనెల 2న 'మామూలేదు కాదు... మార్కుల మాంత్రికులు' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనానికి ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు ఇంటెలిజెన్స్ విభాగ అధికారులు వర్సిటీకి వచ్చి విచారణ చేశారు. వివిధ వర్గాలను కలిసి సమాచారం సేకరించారు. నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం. రీవాల్యుయేషన్‌లో అక్రమాలు వాస్తవమేనని ఆ నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది.

టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు

ఉపాధికి దారిచూపే వృత్తివిద్యా కోర్సులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: దయాళ్‌బాగ్ విద్యాకేంద్రం ఆధ్వర్యంలో వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. వీటిని నేర్చుకున్న మహిళలు, ఇతర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ప్రస్తుతం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈనెల 15వ తేదీ వరకు గడువు ఉంది. ★ ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ టైలరింగ్, టెక్స్‌టైల్ డిజైనింగ్ అండ్ ప్రింటింగ్ (పదో తరగతి అర్హత), కటింగ్ అండ్ సూయింగ్ (8వ తరగతి), ఆఫీస్ అసిస్టెంట్ అండ్ కంప్యూటర్ ఆపరేటర్ (ఇంటర్), ద్విచక్ర, నాలుగు చక్ర వాహనాల మోటార్ మెకానిజం (పదో తరగతి) కోర్సుల్లో ఏడాదిపాటు శిక్షణ ఇస్తారు. చరవాణి మరమ్మతు, నిర్వహణ (పదోతరగతి) కోర్సుల్లో మూడు నెలలపాటు శిక్షణ ఉంటుంది. శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ఆసక్తి కలవారు విశాలాక్షినగర్ దయాళ్‌బాగ్ విద్యాకేంద్రంలో లేదా 99633 40611 ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోర్సుల సమన్వయకర్త దక్షిణామూర్తి తెలిపారు.

రేపు 'ఒలింపిక్ డే' పరుగు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: 'ద' జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 'ఒలింపిక్ డే' పరుగు నిర్వహిస్తామని సంఘ ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) సభ్యులు ఎం.ఎ.రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని... రన్‌కు సంబంధించిన టీషర్ట్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ.... "జీవీఎల్ వర్షాల కారణంగా పరుగు రద్దయింది. ఇప్పుడు జిల్లాలోని 32 క్రీడా సంఘాల ప్రతినిధుల సూచనలతో భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఆరోజు ఉదయం ఆరు గంటలకు బీచ్‌రోడ్‌లోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ప్రారంభమయ్యే పరుగు... నోవాటెల్ ఎదురుగా ఉన్న పిల్లల పార్కు వద్ద ముగుస్తుంది. పరుగులో పీఈటీలు, పీడీలు, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా విజేతలు, విద్యార్థులు పాల్గొంటారు. ఆసక్తి గల వారు హాజరుకావొచ్చు" అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, వివిధ క్రీడా సంఘాల సభ్యులు మోహన్ వెంకట్రామ్, యూ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీషర్ట్స్ ఆవిష్కరిస్తున్న శాప్ సభ్యులు, ఇతర ప్రతినిధులు

జనాభాకు అనుగుణంగా సౌకర్యాల కల్పన జరగాలి

మాట్లాడుతున్న వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాల కల్పన జరగాలని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయ స్టాటిస్టిక్స్ విభాగంలో శుక్రవారం అంతర్జాతీయ జనాభా దినోత్సవం నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్య సాధనకు యువతరం కృషి చేయాలన్నారు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్‌ఐ) పూర్వ ఆచార్యులు టీజే రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జనాభా పెరుగుదల కారణంగా తలెత్తుతున్న పర్యవసానాలను అర్థం చేసుకోవాలన్నారు. జనాభా అధ్యయన గణాంకాలను సిద్ధం చేసే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జనాభా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య బి.మునిస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 జనాభా అధ్యయన కేంద్రాలు పనిచేస్తున్నాయని, ఏయూలో 1977 నుంచి ఈ కేంద్రం సేవలు అందిస్తోందని వివరించారు. కృష్ణా వర్సిటీ మాజీ వీసీ ఆచార్య ఎస్.రామకృష్ణారావు, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందించారు.

పరిశ్రమలకు ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం

గాజువాక, న్యూస్‌టుడే: చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అన్ని విధాలుగా జీటెక్ సహకారం ఉంటుందని గీతం టెక్నాలజీ ఎనేబిలింగ్ సెంటర్ (జీటెక్) కో-ఆర్డినేటర్, ప్రొఫెసర్ రాజా పణిప్పన్ అన్నారు. శుక్రవారం గాజువాక సమీప శ్రీనగర్‌లోని ఓ హోటల్‌లో ఎంఎస్ఎంఈ కనెక్ట్-2025 పేరిట నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. పరిశ్రమల అవసరాలకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి గీతంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే జీటెక్ ద్వారా ఆహార శుద్ధి పరిశ్రమలు, రైతులకు సాంకేతిక అందించామన్నారు. పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీఐసీడీఈ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హర్షవర్ధన్, డీఎస్‌టీ సభ్యుడు రవికుమార్, భారత ప్రభుత్వ శక్తి సమర్థత సేవల మాజీ సంచాలకులు డాక్టర్ యోగేశ్వరరావు వివిధ అంశాలపై మాట్లాడారు. ఎన్‌ఐటీ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణ, ప్రొఫెసర్ రవికుమార్, జీటెక్ నిపుణులు శ్యాం, డాక్టర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జీటెక్ కో-ఆర్డినేటర్ రాజా

యూఎస్ సెయిలింగ్ సిబ్బందిని రక్షించిన తీరగస్తీ దళం

యూఎస్ సెయిలింగ్ బోటు వద్దకు వెళ్తున్న ఇండియన్ కోస్టుగార్డు నౌక 'రజవీర్' సిబ్బంది

సింధియా, న్యూస్‌టుడే: ప్రమాదంలో చిక్కుకున్న యూఎస్ సెయిలింగ్ బోటు 'సీ ఏంజెల్' సిబ్బందిని భారతీయ తీరగస్తీ దళం రక్షించిందని ఐసీజీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. ఈనెల 10న యూఎస్‌కు చెందిన 'సెయిలింగ్ బోటు అండమాన్ నికోబార్‌కు 52 నాటికల్ మైళ్ల దూరాన ఆగ్నేయ దిశలో ప్రయాణం చేస్తుండగా అననుకూల వాతావరణ పరిస్థితులు తలెత్తాయి. దీంతో అందులోని ఇద్దరు సిబ్బంది ప్రమాదం బారిన పడినట్లు మెరైన్ సహాయక కేంద్రానికి సమాచారం అందింది. భారతీయ తీర గస్తీదళానికి చెందిన ఐసీజీ వెసెల్ 'రజవీర్'తో హుటాహుటిన వెళ్లిన సిబ్బంది ఇద్దరు యూఎస్ నావికులను బోటు సహా సురక్షితంగా శుక్రవారం ఉదయం కాంప్‌బెల్ బే హార్బర్‌కు తీసుకొచ్చారని ఐసీజీ వర్గాలు వివరించాయి.

పేదరికం లేని సమాజమే 'కూటమి' లక్ష్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి డీబీవీ స్వామి అన్నారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీ-4 కార్యాచరణపై జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. '2029 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. విశాఖలో 73,452 బంగారు కుటుంబాలను గుర్తించాం. మరోసారి పరిశీలించి, జులై 28లోగా తుది జాబితా సిద్ధం చేయిస్తాం. అలాగే 12 వేల మంది సంపన్నులు, పారిశ్రామిక వేత్తలు, విద్యావేత్తలను మార్గదర్శకులుగా గుర్తించాం. ఆగస్టు 15 నాటికి జాబితాలో ఉన్న వారిని మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. విశాఖను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయి. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు తొలి విడతగా రూ.7వేలు ఇస్తాం' అని మంత్రి పేర్కొన్నారు. కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ.. మార్గదర్శకుల ద్వారా బంగారు కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, ఎంపీ శ్రీభరత్, ప్రభుత్వ విప్‌లు చిరంజీవిరావు, గణబాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న ఇంఛార్జి మంత్రి డీబీవీ.స్వామి, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గణబాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, కలెక్టర్ హరేంధిరప్రసాద్, తదితరులు

కలెక్టర్‌కు అర్చకుల ఆశీర్వచనం

సింహాచలం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణ మహోత్సవం విజయవంతంగా జరగడానికి సహకరించిన విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్‌ను సింహాచలం దేవస్థానం ఈవో వేండ్ర త్రినాథరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌లను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈవో త్రినాథరావు స్వామివారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఈ సీహెచ్.రమణ, డీఈఈ రామరాజు, వేద పండితులు పాల్గొన్నారు.

కలెక్టర్ హరేంధిరప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌ను కలిసిన ఈవో త్రినాథరావు, ఆలయ వర్గాలు

పార్కు, ఖాళీ స్థలాల పరిరక్షణే ధ్యేయం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థకు చెందిన పార్కులు, ఖాళీ స్థలాల పరిరక్షణే ధ్యేయంగా పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన తన ఛాంబర్‌లో ప్రణాళికాధికారులతో మాట్లాడారు. కొందరు అధికారుల తీరుతోనే జీవీఎంసీ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నట్టు ఫిర్యాదులు అందుతున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జీవీఎంసీ పరిధిలో పార్కులు, ఖాళీ స్థలాల వివరాలు సమర్పించాలని, వివాదాల్లో ఉన్న వాటిపై దృష్టి సారించి, వాటి పరిరక్షణకు న్యాయస్థానాల్లో బలమైన వాదనలు వినిపించాలన్నారు. ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి ప్రభాకర్‌రావు, నగర ప్రణాళిక అధికారులు మీనాకుమారి, ధనుంజయరెడ్డి, ఉప ప్రణాళిక అధికారులు, సహాయ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న మేయర్

'జీవీపీ' ఆచార్యులకు జాతీయ అవార్డులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ, ఎంవీపీకాలనీ ప్రాంతాల్లోని గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఆచార్యులు జాతీయ స్థాయి అవార్డులు సాధించారు. కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటెన్సీస్ (సీఎస్‌సీ), భారత ప్రభుత్వం గుర్తించబడిన నీతి ఆయోగ్ ప్రతినిధుల ద్వారా ఈ అవార్డులను శుక్రవారం సంబంధిత కళాశాలల్లో అందుకున్నారు. విశిష్ట విద్యావేత్త, పరిశోధకులు, యూజీ కోర్సుల డైరెక్టర్‌గా సేవలందిస్తున్న దిట్టకవి గిరిధర్‌కు 'ఎక్సలెన్స్ ఇన్ లీడర్‌షిప్ అండ్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్' అవార్డు, కంప్యూటర్ విభాగాధిపతి కె.కృష్ణకుమార్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డు, దిట్టకవి సరితకు 'ఎక్సలెన్స్ ఇన్ స్టూడెంట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరియర్' డెవలప్‌మెంట్ అవార్డులు వచ్చాయి. విద్యాభివృద్ధితో పాటు విద్యార్థులు, బోధనా సిబ్బందిని నూతన ఆవిష్కరణల దిశగా ప్రోత్సహిస్తున్న కృషికి గుర్తింపుగా వీరికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులు దక్కడం అభినందనీయమని జీవీపీ ప్రిన్సిపల్ ఆచార్య కె.ఎస్.బోస్ తదితరులు కొనియాడారు.

సీఎస్‌సీ ప్రతినిధి ద్వారా అవార్డు అందుకుంటున్న యూజీ కోర్సుల డైరెక్టర్ గిరిధర్

ప్రభుత్వ సంస్థల నిర్వహణపై ఆరా

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ సంస్థల నిర్వహణ, పనితీరుపై ఏపీ లెజిస్లేచర్ కమిటీ సభ్యులు సమీక్షించారు. శుక్రవారం కలెక్టరేట్‌కు చేరుకున్న కమిటీ సభ్యులకు కలెక్టర్ హరేంధిరప్రసాద్ స్వాగతం పలికారు. అనంతరం కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో... ప్రభుత్వ సంస్థల వార్షిక నివేదికలు, అకౌంట్స్, ఇతర అంశాలపై చర్చించారు. కలెక్టర్‌తో పాటు, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, వీఎంఆర్‌డీఏ సంయుక్త కమిషనర్ రమేష్, పర్యాటక సంస్థ డివిజనల్ మేనేజర్ జగదీష్, పర్యాటకశాఖ అధికారి మాధవి తమ పరిధిలో నిర్వహిస్తున్న కార్యకలాపాలను కమిటీకి వివరించారు. ప్రభుత్వ సంస్థల నిర్వహణ తీరును మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను కమిటీ ద్వారా ప్రభుత్వానికి అందిస్తామని కూన రవికుమార్ తెలిపారు. విశాఖపట్నం, శ్రీకాకుళం స్మార్ట్‌సిటీకి సంబంధించిన అంశాలపై ఆయా కమిషనర్లు వివరించారు. సమావేశంలో కమిటీ సంయుక్త కార్యదర్శి పీవీ.సుబ్బారెడ్డి, జీవీఎంసీ ఏడీసీ వర్మ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులతో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

వైజాగ్ కన్వెన్షన్‌లో ఐఐసీఎఫ్ మెగా ఎక్స్‌పో

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం వైజాగ్ కన్వెన్షన్‌లో దేశంలో అతిపెద్ద ఎక్స్‌పోగా పేరొందిన 'ఇండియా ఇంటర్నేషనల్ కన్స్యూమర్ ఫెయిర్' (ఐఐసీఎఫ్) ఆధ్వర్యంలో వివిధ రకాల దేశీయ, విదేశీ ఉత్పత్తులతో నిర్వహిస్తున్న ప్రదర్శన వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఈ నెల 14 వరకు జరిగే ఈ ప్రదర్శనలో ఉషా ఇంటర్నేషనల్ ఇంటీరియర్స్, ఆకర్షణీయ ఫర్నీచర్, వెస్పా, హేలీ డేవిడ్సన్ తదితర ద్విచక్రవాహనాలు, రియల్ ఎస్టేట్స్, ఆటోమొబైల్స్, ప్రముఖ గృహోపకరణాలు, మారుతి, నెక్సా వంటి కార్లు తదితరాలు స్టాల్స్ ద్వారా ప్రదర్శనగా ఉంచి విక్రయాలు చేస్తున్నారు. వివిధ రకాల ఫర్నీచర్ సామగ్రిపై 70 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నామన్నారు. ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఐఐసీఎఫ్ ఎక్స్‌పోలో ఫర్నీచర్

ఐక్య కార్యాచరణతో షిప్‌యార్డు బలోపేతం

షిప్‌యార్డులో పర్యటిస్తున్న ఎంపీ శ్రీభరత్, సీఎండీ హేమంత్ ఖత్రీ తదితరులు

సింధియా, న్యూస్‌టుడే: విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డు దేశానికే గర్వకారణంగా నిలుస్తోందని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. దేశ రక్షణ రంగానికి కీలక ఉత్పత్తులను అందిస్తున్న షిప్‌యార్డును మరింత బలోపేతం చేసేందుకు ఐక్య కార్యాచరణతో ముందుకు వెళతామని చెప్పారు. శుక్రవారం ఆయన షిప్‌యార్డుని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ యార్డు ఆధునికీకరణ, మౌలిక సదుపాయాల కల్పన, కొత్త ఆర్డర్లు సాధించడం వంటి అంశాలపై యాజమాన్యంతో చర్చించామన్నారు. అలాగే కీలక సమస్యలను రక్షణ మంత్రిత్వశాఖ అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. సంస్థలో ఉద్యోగుల పదవీ విరమణ, సీనియర్ ఉద్యోగుల సమస్యలు, ఇంటర్, డిగ్రీ కళాశాలల పునరుద్ధరణ వంటి ప్రధాన అంశాలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఎంపీ తొలుత సీఎండీ కమొడోర్ హేమంత్ ఖత్రీ, సంస్థ డైరెక్టర్లతో కలిసి యార్డులోని పలు విభాగాలను పరిశీలించారు.

జడ్పీ ఛైర్‌పర్సన్‌ను మార్చాల్సిందే

వైకాపా కీలక నేతలతో జడ్పీటీసీ సభ్యులు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: 'జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారు. గ్రాంట్లను తనకు నచ్చినట్లు మంజూరు చేస్తున్నారు. జడ్పీటీసీ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వడంలేదు' అని పలువురు వైకాపా జడ్పీటీసీ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఛైర్‌పర్సన్‌ను మార్చాల్సిందేనని వారు తేల్చి చెప్పినట్లు సమాచారం. వైకాపా అధినేత జగన్‌తో మాట్లాడిస్తే తమ గోడు వినిపించుకుంటామని మూకుమ్మడిగా చెప్పారు. జడ్పీ ఛైర్‌పర్సన్, వైకాపా జడ్పీటీసీ సభ్యుల మధ్య రచ్చకెక్కిన వివాదం సమసిపోయేలా చేయడంలో వైకాపా ముఖ్య నేతలు విఫలమయ్యారు. విశాఖపట్నంలో బీచ్ రోడ్డులోని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నియోజక వర్గాల ఇన్‌ఛార్జిలు, వైకాపా జడ్పీటీసీ సభ్యులతో అత్యవసరంగా భేటీ అయ్యారు. సభ్యులందరూ ఛైర్‌పర్సన్ వ్యవహార శైలిని తప్పుపడుతూ ఆమె తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు మాట్లాడుతూ.. ఛైర్‌పర్సన్ పద్ధతి ఏం బాగోలేదు. ఒక్కొక్కరిని ఒక్కోలా చూస్తున్నారు. గత నాలుగేళ్లలో ఇలా చెప్పుకొనే పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో మేమంతా వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకోవడంతో మీరు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు' అని పేర్కొన్నారు. బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని, ఏకపక్ష నిర్ణయాలు సరికాదని ఛైర్‌పర్సన్ సుభద్రకు సూచించారు. 'కొన్ని రోజులు ఎటువంటి రచ్చ చేయకండి.. నెల తర్వాత అధినేత జగన్ వద్దకు తీసుకెళ్తా'నని సభ్యులకు సూచించారు. సుమారు మూడు గంటలకుపైగా సమావేశం నిర్వహించినా పంచాయితీ తేలకుండానే ముగిసింది.

తల్లిని మరువలేక బలవన్మరణం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: తల్లి చనిపోయిందనే మనస్తాపంతో కుమారుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంవీపీ స్టేషన్ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొత్త వెంకోజీపాలెంలో నివసిస్తున్న అడారి అశోక్‌కుమార్ (34) డాక్‌యార్డులో ఓ గుత్తేదారు వద్ద పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య అలేఖ్య, నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు. ఏడాది కిందట తల్లి చనిపోయింది. అప్పటి నుంచి మానసికంగా కుంగిపోయాడు. తల్లిని మరువలేక తరచూ కుమిలిపోయేవాడు. గురువారం గురుపౌర్ణమి పురస్కరించుకొని భార్య, కుమారుడు ఆలయానికి వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న అశోక్‌కుమార్ బెడ్‌రూమ్‌లో ఫ్యాను హుక్కుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధ్యాహ్నం భార్య ఇంటికి వచ్చి చూడగా తలుపులు వేసి ఉన్నాయి. తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లగా అశోక్‌కుమార్ ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ మురళీ ఆధ్వర్యంలో హెచ్‌సీ సత్యనారాయణ, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ అప్పలరాజు

భూ కబ్జా కేసులో ముగ్గురి అరెస్టు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: తాతలు, ముత్తాతల పేరిట అమ్మిన భూములకు నకిలీ పత్రాలు సృష్టించి భూ ఆక్రమణలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పీఎంపాలెం పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు పీఎంపాలెంలోని తన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన ఆర్.ఎస్.ఎస్.ప్రకాశరావు 1983లో రేవళపాలెం దరి బ్యాంక్ ఆఫీసర్స్ హౌసింగ్ కాలనీ లేఅవుట్‌లో 300 గజాలు (ప్లాట్ నెం-4) కొనుగోలు చేశారు. ఇదే లేఅవుట్‌లో పలువురు స్థలాలు కొనుగోలు చేసి నివాసాలు నిర్మించుకోగా 1 నుంచి 5వ నెంబరు వరకు ప్లాట్లు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయి. వీటి యజమానుల్లో ఒక్క ప్రకాశరావు తప్ప మిగిలిన వారంతా వేరే రాష్ట్రాలు, విదేశాల్లో ఉన్నారు. దీంతో ఖాళీగా ఉన్న ఈ ప్లాట్లపై రేవళ్లపాలెం గ్రామానికి చెందిన బెవర అనిల్‌కుమార్ అతని అన్న బెవర వెంకటేష్‌తో పాటు శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాగోటి దిలీప్‌కుమార్‌లు కన్నేశారు. తమ తాత, ముత్తాతల పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి సుమారు 5 ప్లాట్లకు సంబంధించిన సర్వే నెంబర్లతో దాదాపుగా 1300 గజాల స్థలాన్ని కాకినాడకు చెందిన మహిళ పేరున అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో రిజిస్ట్రేషన్ చేశారు. నకిలీ పత్రాలతో గత నెల 28న అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు మరి కొంత మందిని వెంటబెట్టుకుని జేసీబీ, లారీలతో వచ్చి ఆయా ప్లాట్లలో చదును పనులు చేసి స్వాధీనపర్చుకునే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న ప్రకాశరావు వెళ్లి నిలదీయడంతో కబ్జాదారులు భయభ్రాంతులకు గురి చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీంతో ముగ్గురు వ్యక్తులు తాతల పేరుపై నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు తెరతీసినట్లు గుర్తించారు. ఇదే మాదిరిగా 2019, 2025 జనవరిలో సైతం మరో రెండు భూ కబ్జా కేసుల్లో వీరి పాత్ర ఉన్నట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. మూడో వ్యక్తి దిలీప్‌కుమార్ శ్రీకాకుళంలో నేర సంబంధిత కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించారు. సంబంధిత ముగ్గురు వ్యక్తులపై ల్యాండ్‌గ్రాబింగ్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీపీ పేర్కొన్నారు. కేవలం రెవెన్యూ కార్యాలయంలో మాత్రమే ఉండే మధురవాడకు చెందిన అడంగల్, ఎఫ్ఎంబీ బైండింగ్ రికార్డులను వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. అలాగే వీరు చేసిన మరిన్ని భూ కబ్జాలు వెలుగులోకి వస్తున్నాయని, సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ, ఎస్ఐ డి.రాము, కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

19న విశాఖలో తలసీమియా రన్

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణకు ఏర్పాట్లు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 19న సాయంత్రం 6 గంటలకు విశాఖపట్నం ఆర్కేబీచ్ రోడ్డులో తలసీమియా రన్ (3కే, 5కే, 10కే) నిర్వహిస్తామని ట్రస్ట్ సీఈఓ కె.రాజేంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం విశాఖలోని ఓ హోటల్లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బాధితులకు భరోసా కల్పించడంతో పాటు, వైద్యపరంగా సాయం చేసేందుకు సామాజిక బాధ్యతగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే రన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ప్రముఖ క్రీడాకారిణి కరణం మల్లీశ్వరి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. అదేరోజు రాత్రి బీచ్‌రోడ్డులో గాయకుడు సమీర్ భరద్వాజ్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ ఉంటుందన్నారు. ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎ.గోపి మాట్లాడుతూ తలసీమియా బాధితులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే 25 పడకలతో ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు సుభాష్, వంశీశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈఓ కె.రాజేంద్రకుమార్, చిత్రంలో ఎగ్జిక్యూటివ్ అధికారి గోపి

ఇనార్బిట్ మాల్‌లో సినిమా స్క్రీన్లకు అల్లు అరవింద్ పూజలు

విశాఖపట్నం(మాధవధార), న్యూస్‌టుడే: విశాఖ నగరంలోని కైలాసపురం వద్ద నిర్మిస్తున్న ఇనార్బిట్ మాల్‌లో ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ తీసుకున్న సినిమా స్క్రీన్లకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి పూజలు నిర్వహించారు. ఏషియన్ అల్లు అర్జున్(ఏఏఏ) సినిమాస్ పేరుతో మాల్‌లోని 8 స్క్రీన్లను తీసుకున్నట్లు అల్లు అరవింద్ తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన పనులు ప్రారంభించి 2026 వేసవి నాటికి పూర్తవుతాయన్నారు. విశాఖ నగరంలో టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ తదితర ఐటీ సంస్థలతో పాటు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు ఊపందుకోవడంతో మాల్స్‌కు మంచి డిమాండ్ ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, గీతా ఆర్ట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాత అల్లు అరవింద్, ఎమ్మెల్యే గంటా, తదితరులు

హామీల అమలుకు డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీల అమలుకు మంత్రి లోకేశ్ చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు పీజీ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉన్న జీఓ నంబర్-77ను రద్దు చేయాలని, ఇతర సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. సంఘం నాయకులు హేమానంద్, అభిషేక్, ప్రకాష్, సూర్య, అభి తదితరులు పాల్గొన్నారు.



ఆందోళనలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

సహకార సంఘాలకు ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో మత్స్యశాఖ-సహకార శాఖ ఆధ్వర్యంలో మత్స్యకారుల అభివృద్ధికి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు, జిల్లా సహకార శాఖ అధికారిణి ప్రవీణ తెలిపారు. శుక్రవారం మత్స్యశాఖ కార్యాలయంలో జాతీయ సహకార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘాల సభ్యులు ఎం.గురునాథరావు, ఆదిబాబు, మత్స్యశాఖ అధికారులు ధనుంజయరావు, ప్రసాద్, విజయకృష్ణ, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారిణి ప్రవీణ

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. 'ప్రణాళికా బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం' అని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్.రమేష్, డాక్టర్ హారిక, డాక్టర్ ఎస్.వి.సమత, శశిభూషణ్, మలేరియా, టీబీ విభాగాల సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు

(c) eenadu

భీమిలి

సి ని మా లు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ : ఓ భామ అయ్యో రామ
రాములమ్మ : వర్జిన్ బోయ్స్
తాతా : కుబేర
సప్తగిరి: 3బీహెచ్‌కే

కార్మికుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస జ్యూటు మిల్లు కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కార్మిక ఐక్య కార్యాచరణ కమిటీ నేతలు కోరారు. జ్యూటు మిల్లు గేటు వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్‌ను శుక్రవారం సందర్శించి మీడియాతో మాట్లాడారు. ఈనెల 20వ తేదీ వరకే అర్జీలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు దల్లి అప్పలరెడ్డి, జీరు వెంకటరెడ్డి, కొండపు ఈశ్వరరావు, మద్దుల వెంకటగురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ రెయిలింగ్‌కు మరమ్మతులు

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏడో వార్డు అల్లూరి సీతారామరాజునగర్ లోని యూపీహెచ్‌సీ ప్రాంగణంలో రోగులు నడిచి వెళ్లే ర్యాంప్ వద్ద దెబ్బతిన్న స్టీల్ రెయిలింగ్‌ను మధురవాడ ప్రజాసంక్షేమ సంఘం ప్రతినిధులు శుక్రవారం మరమ్మతులు చేయించారు. రెయిలింగ్ లేక ర్యాంప్‌పై నడుచుకుంటూ ఆసుపత్రిలోకి వెళ్లేందుకు రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఆసుపత్రి వైద్యాధికారి పి.మానసలక్ష్మి సంఘం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సంఘం గౌరవాధ్యక్షుడు ఎస్.నాయుడు, అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాష్ తదితర సభ్యులంతా కలిసి నగదు విరాళాలు సేకరించి మరమ్మతులు పూర్తి చేయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: ఓజోన్ వ్యాలీ (మధురవాడ)లో రోడ్డు గోతులమయంగా ఉంది. – కె.సురేంద్ర, మధురవాడ
✓: త్వరలో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

?: తారకరామలేఅవుట్(రుషికొండ)లో వీధి దీపాలు వెలగడం లేదు. – లేఅవుట్ వాసులు
✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – గాయత్రీ, విద్యుత్ ఏఈ

?: ఒమ్మివానిపాలెం ప్రధానమార్గంలో ఆకతాయిల బెడద తీవ్రంగా ఉంది. – రుషికొండ వాసులు
✓: సంబంధిత ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తాం. – పీఎంపాలెం గస్తీ పోలీసులు

?: ఎంవీవీ సిటీ గేట్-2(పీఎంపాలెం) ఎదురుగా ఉన్న రోడ్డులో విద్యుద్దీపాలు వెలగడం లేదు. – అపార్ట్‌మెంట్ వాసులు
✓: విద్యుద్దీపాలకు మరమ్మతులు చేపడతాం. – గాయత్రీ, విద్యుత్ ఏఈ

?: మిథిలాపురి కాలనీ(మధురవాడ)లో ఇరువైపులా ఆక్రమణలతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. – కాలనీ వాసులు
✓: ఆక్రమణలు తొలగిస్తాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ

ప్రైవేటుకు దీటుగా బోధన

మధురవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

కొమ్మాది, న్యూస్‌టుడే

ప్రభుత్వ జూనియర్ కళాశాల

మధురవాడ పరిసర ప్రాంతాలకు ఏకైక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గత తెదేపా ప్రభుత్వంలో రూ.2.30 కోట్ల నిధులతో బక్కన్నపాలెం సమీపంలో నవోదయ విద్యాలయం వెనుక వైపు అత్యాధునిక వసతులతో కళాశాల భవన సముదాయాన్ని ఏర్పాటు చేశారు.

★ 8 తరగతి గదులు, జంతు, వృక్ష, రసాయన, భౌతికశాస్త్రాలకు చెందిన నాలుగు ప్రయోగశాలలు, ఒక గ్రంథాలయం, సమావేశ మందిరం, ఒక ప్రిన్సిపల్ గది ఏర్పాటు చేశారు. వేర్వేరుగా సహజ అవసరాలు తీర్చుకునేందుకు అమ్మాయిలకు 10, అబ్బాయిలకు 14 మరుగుదొడ్లు నిర్మించారు.

★ ఇక్కడ ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ, సీఈసీ గ్రూపుల్లో ద్వితీయ సంవత్సరంలో 112 మంది విద్యార్థులు చదువుతుండగా, ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో ఇప్పటి వరకు 98 మంది ప్రవేశాలు పొందారు. రెగ్యులర్ అధ్యాపకులు నలుగురు, ఒప్పంద ఉపాధ్యాయులు ఇద్దరు, గెస్ట్ ఫ్యాకల్టీలు ఐదుగురితో ఇక్కడ ఐఎఫ్‌పీ (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్) స్మార్ట్ టీవీల ద్వారా డిజిటల్ బోధన చేపడుతున్నారు.

అన్నీ సమకూర్చి..: కూటమి ప్రభుత్వంలో కళాశాలలు ప్రారంభమైన తొలి వారంలోనే సర్వేపల్లి విద్యార్థి మిత్ర పేరిట విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలు అందించారు. తల్లికి వందనం కింద రూ.13 వేల తల్లుల ఖాతాల్లో జమచేశారు. వైకాపా ప్రభుత్వంలో నిలిపేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించారు. ఆర్వో ప్లాంటును సమకూర్చారు.

ప్రవేశాలు పొందాలంటే..: ప్రవేశాలకు సంబంధిత ధ్రువపత్రాలతో నేరుగా కళాశాలకు రావాలి. విద్యార్థితో పాటు తల్లిదండ్రుల ఆధార్, రేషన్ కార్డులు, కుల, బదిలీ ధ్రువీకరణ పత్రాలు, మార్కుల జాబితా, తల్లి బ్యాంకు ఖాతా, రెండు ఫొటోలు తీసుకెళ్లాలి.

31లోపు దరఖాస్తు చేయాలి

కార్పొరేట్‌కు దీటుగా తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో పాఠ్యాంశాలను బోధిస్తున్నాం. ఈ ఏడాది ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాం. ఇక్కడి భవనంలో అన్ని వసతులున్నాయి. ఈ నెల 31లోపు ప్రవేశాలు పొందాలి. – ఐ.మల్లేశ్వరరావు, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్, మధురవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల

వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తాం

మధురవాడ, న్యూస్‌టుడే: జోన్-3 ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు అందించి వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సింహాచలంనాయుడు అన్నారు. ఇంత వరకు ఈపీడీసీఎల్ జోన్-1 ఈఈగా పని చేసిన ఆయన జోన్-3కి బదిలీపై వచ్చి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మధురవాడ, భీమిలి, ఆనందపురం, గోపాలపట్నం, పెందుర్తి, వాల్తేర్, సీతమ్మధార తదితర డివిజనల్ సబ్‌డివిజన్ల అధికారులు, విద్యుత్తు సంఘాల నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు టి.కిరణ్‌కుమార్, రమేష్, రాజశేఖర్, రామునాయుడు, సీహెచ్.కోటేశ్వరరావు, సుమన్, గాయత్రి, జ్యోతి, ఉదయ్‌కిరణ్, ఏఈ అల్లు తైజం తదితరులు పాల్గొన్నారు.

జోన్-3 ఈఈ సింహాచలంనాయుడికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఈపీడీసీఎల్ అధికారులు

ఆర్పీలకు ట్యాబ్‌ల పంపిణీ

అడివివరం, న్యూస్‌టుడే: మెప్మాలో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్లకు (ఆర్పీ) ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. వీటిని జీవీఎంసీ 98వ వార్డు పరిధిలోని పది మంది ఆర్పీలకు వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం అందజేశారు. జోన్-8 యూసీడీ విభాగం ఏపీడీ చిరంజీవి పాల్గొన్నారు.

ఆర్పీలకు ట్యాబ్‌లు అందజేస్తున్న కార్పొరేటర్ పీవీ.నరసింహం

అ వీ ఇ వీ

నేడు శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ శిల్పారామం (జాతర)లో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పరిపాలనాధికారి రమేష్‌రెడ్డి తెలిపారు. నగరానికి చెందిన శ్రీరాజేశ్వరి కూచిపూడి కళానిలయం కళాకారులతో శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు చేపడుతున్నామని, అధిక సంఖ్యలో సందర్శకులు, కళాభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

చేతి పంపు బోర్లు ఏర్పాటుకు చర్యలు

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం మండలంలోని పది గ్రామాల్లో 10 చేతిపంపు బోరులను జిల్లా పరిషత్ నిధులతో వేయిస్తున్నట్లు ఎంపీపీ కె.రాంబాబు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు సుంకర గిరిబాబు నిధుల నుంచి మండలానికి రూ.15 లక్షలు కేటాయించగా నీటి సమస్య ఉన్న గ్రామాల్లో చేతి పంపు బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

బోరు ఏర్పాటుకు చేపడుతున్న పనులు

అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏడో వార్డు పరిధి మధురవాడ ఆర్టీసీ డిపో సమీపం నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తుల భవన సముదాయంపై అనధికారిక అంతస్తు వేస్తున్నారని మేయర్ పీలా శ్రీనివాసరావుకు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ శుక్రవారం ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ నిబంధనలు పాటించకుండా కొందరు వైకాపా నాయకుల అండదండలతో ఈ నిర్మాణం జరుగుతోందన్నారు. జీవీఎంసీ ప్రణాళిక విభాగం అధికారులు స్వయంగా పరిశీలించి అనధికారిక అంతస్తును తొలగించాలని కోరారు.

పెద్దిపాలెంలో విద్యుత్తు చౌర్యం

ఆనందపురం, న్యూస్‌టుడే: పెద్దిపాలెం పంచాయతీ పరిధిలోని యర్రకొండవాని కల్లాలు గ్రామంలో విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో విద్యుత్తు శాఖ లైన్‌మెన్ సహకారమందిస్తున్నట్లు పట్టించుకోకుండా ఓ రాజకీయ నాయకుడి సాయంతో బెదిరిస్తున్నారని అంటున్నారు. ఇళ్లతో పాటు పొలాలకు అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఏఈ మండల అధికారుల వద్ద ప్రస్తావించగా తనకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు కంచాల వితరణ

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: సాయి సంహిత ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్లేట్ల కంచాలను శుక్రవారం వితరణగా ఇచ్చింది. సంస్థ వ్యవస్థాపకులు, హ్యూమన్ రిసోర్స్ సెల్ (హెచ్‌ఆర్‌సీ) రాష్ట్ర కోశాధికారి రెడ్డి పల్లి అప్పలరాజు, సర్పంచి దంతులూరి ఉమాదేవి, ఉప సర్పంచి చిట్టిబాబు హాజరై విద్యార్థులు వీటిని అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ ఇక్కట్లు..

ఎండాడ, న్యూస్‌టుడే: 8వ వార్డులో ఎండాడ నుంచి బీచ్‌కు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా నేటికీ కొలిక్కి రాలేదు. 60 అడుగులకు విస్తరించి తారు రోడ్డుగా మార్చేందుకు రూ.7 కోట్ల జీవీఎంసీ నిధులతో ఆరు నెలల కిందట పనులు చేపట్టారు. కొంతమేర తారు రోడ్డు నిర్మాణం చేపట్టి అర్ధాంతరంగా పనులు నిలిపేశారు. దీంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎండాడ నుంచి బీచ్‌రోడ్డుకు, వైద్యశాలకు, పలు గ్రామాలకు, కాలనీలకు వెళ్లాలన్న ఇదే కీలక మార్గం. ఇంత ప్రాధాన్యమున్న రహదారి విస్తరణ పనులను నెలలు తరబడి కొనసాగించడంతో స్థానికులు ఇబ్బందులు గురవుతున్నారు. ఇటీవల ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రెండుసార్లు రోడ్డును పరిశీలించి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించినా ఫలితం లేదు. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఏఈ శ్రీనివాస్ స్పందిస్తూ.. ఈ దారిలో స్థల సమస్యలు ఉండటంతో పనులు నిలిపివేయాల్సి వచ్చిందన్నారు.

అస్తవ్యస్తంగా ఎండాడ-బీచ్ రహదారి

ఇరుకుమార్గం.. భారీ వాహనం

అసలే ఇరుకుమార్గం. దానికి తోడు రెండు వైపుల నుంచి వాహనాలు వెళ్తే ట్రాఫిక్ నిలిచిపోవడం ఖాయం. దానికి తోడు భారీ వాహనాలు తోడైతే పరిస్థితి మరింత దారుణం. ఫలితంగా వాహనదారులు నిత్యం పరేషాన్. ఇదే దుస్థితి శుక్రవారం మధ్యాహ్నం మధురవాడ నేవీ మార్గంలో భారీ వాహనం ప్రవేశించడంతో ఎదురైంది. ఆ మార్గంలో భారీ వాహనాలు రాకూడదని నిబంధన ఉన్నా ఆ వాహనం కొమ్మాది కూడలి నుంచి ప్రవేశించడంతో రెండు వైపుల వచ్చే వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. అక్కడ ట్రాఫిక్ పోలీసులు సైతం లేకపోవడంతో వాహనచోదకులకు మరింత పరీక్ష పెట్టింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ మార్గంలో భారీ వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొమ్మాది

నిలిచిన ట్రాఫిక్

ఆకట్టుకున్న నమూనా పార్లమెంటు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస సాయిరవీంద్ర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నమూనా పార్లమెంటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు భారతీయ పార్లమెంటులో జరిగే విధంగా సభను నిర్వహించి ఆకట్టుకున్నారు. ఓటింగు విధానంపై అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ బోగిల కృష్ణ, ప్రిన్సిపల్ వాండ్రాసి సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటింగు విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

కూటమి ప్రభుత్వంలో 'సుపరిపాలన'

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: జీవీఎంసీ ఒకటో వార్డు తగరపువలస బాలాజీనగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరై రూ.57 లక్షల జీవీఎంసీ నిధులతో బాలాజీనగర్ పాలిమెట్ల ప్రాంతంలో నిర్మించనున్న రోడ్లు, కాలువలు, కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఏడాది పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనంతగా సంక్షేమ పథకాలను అందిస్తూ మరోవైపు అభివృద్ధి, రాజధాని, పోలవరం నిర్మాణాలను శరవేగంగా చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే దక్కుతుందన్నారు. బాలాజీనగర్ నుంచి పాలిమెట్ల ఐదిదారులకు అనుసంధాన రోడ్లు, ప్రజల కోరిక మేరకు ఈ ప్రాంతంలో చౌకధరల దుకాణాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు, ఏఈ సురేశ్, కూటమి నాయకులు కొప్పల రమేష్, తమ్మిన సూరిబాబు, పిట్టా సురేశ్, దొంతల పైడిరాజు, గరే చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమిలి బోయివీధిలో...

భీమునిపట్నం, న్యూస్‌టుడే: పేదల బతుకుల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పేర్కొన్నారు. భీమిలి బోయివీధిలో శుక్రవారం తెదేపా ఆధ్వర్యంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూకరాజు మాట్లాడుతూ.. చేపలవేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ఇచ్చే రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచడం జరిగిందన్నారు. త్వరలోనే మత్స్యకారులకు రాయితీతో వేట పరికరాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నాయకులు కాసరపు నాగరాజు, వాడమదుల సత్యారావు, కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు.

డెంగీ వ్యాధి నివారణపై అవగాహన

పీఎంపాలెం, న్యూస్‌టుడే: వర్షాకాలం నేపథ్యంలో కాలానుగుణంగా వచ్చే వ్యాధులు ప్రబలకుండా ప్రజలంతా ముందు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరో వార్డు తెదేపా, జనసేన నాయకులు గరే గురునాథ్, వి.సంతోష్‌నాయుడు అన్నారు. వార్డు శానిటరీ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ ఎన్.సాయికుమార్, మలేరియా ఇన్‌స్పెక్టర్ మంగరాజు తదితరుల ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీవానిపాలెం గ్రామంలో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త వేరు చేయడం, డెంగీ, మలేరియా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. శానిటరీ సూపర్‌వైజర్ రెడ్డి, సచివాలయ కార్యదర్శులు, ఆర్పీలు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న తెదేపా నాయకులు

అందుబాటులోకి బస్‌షెల్టర్

సాగర్‌నగర్: బీచ్‌రోడ్డు సాగర్‌నగర్ ముఖ్య కూడలిలో జీవీఎంసీ అధికారుల పర్యవేక్షణలో కొత్తగా బస్‌షెల్టర్‌ను నిర్మించారు. పదేళ్ల క్రితం జీవీఎంసీ నెలకొల్పిన షెల్టర్ శిథిలావస్థలో ఉండటంతో దీని స్థానే కొత్తది అందుబాటులోకి తీసుకొచ్చారు.

CHANGE OF NAME

I, **SAGIRAJU CHANAKYA SATYANARAYANA VARMA** (New Name), S/o Sri SAGIRAJU RAMACHANDRA RAJU, previously called as **SAGIRAJU CHANIKYA SATYANARAYANA VARMA** (Old Name) R/o. Visakhapatnam District 531162, Andhra Pradesh. Now changed my name from **SAGIRAJU CHANIKYA SATYANARAYANA VARMA** to **SAGIRAJU CHANAKYA SATYANARAYANA VARMA**. Henceforth I will be called as **SAGIRAJU CHANAKYA SATYANARAYANA VARMA** (New Name) for all purposes.

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో శుక్రవారం నిత్య కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

స్వామి, అమ్మవార్లు

★ సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మీ అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో అధిష్ఠింపజేశారు. నాదస్వర మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ దేవతామూర్తులను ఆలయ బేడా మండపంలో కనులపండువగా తిరువీధి నిర్వహించారు. ధూపదీప సేవలు చేసి నివేదనలు సమర్పించారు.

బోటు మునక.. మత్స్యకారులు సురక్షితం

తగరపువలస, న్యూస్‌టుడే: విశాఖ ఫిషింగ్ హార్బరు నుంచి చేపలవేటకు వెళ్లిన మెకనైజ్డ్ బోటు శ్రీకాకుళం జిల్లా కొయ్యాం తీరంలో శుక్రవారం మునిగిపోయింది. ఆ సమయంలో బోటు డ్రైవర్‌తో పాటు పది మంది కలాసీలు అందులో ఉన్నారు. బోటు కింది భాగం నుంచి నీరు చేరడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అక్కడ తీరానికి అయిదు కిలోమీటర్ల దూరంలోనే ఈ ఘటన జరగడంతో మత్స్యకారులు అంతా ఖాళీ ఆయిల్ క్యాన్లపై ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. రూ.60 లక్షలకు పైగా విలువైన బోటు, వలలు పోయినట్లు బోటు యజమాని ధనరాజు చెప్పారు.

ఒడ్డుకు సురక్షితంగా చేరిన మత్స్యకారులు

ఘనంగా జనాభా దినోత్సవం

విద్యార్థులతో డైట్ ప్రధానాచార్యులు ఎల్.సుధాకర్, అధ్యాపకులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భీమిలిలోని జిల్లా విద్య శిక్షణ సంస్థ (డైట్) ప్రాంగణంలో ఉమ్మడి విశాఖ జిల్లాస్థాయిలో హైస్కూలు విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 20 హైస్కూళ్ల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిత్రలేఖనంలో విశాఖ ప్రకాశరావుపేట జీవీఎంసీ హైస్కూలు విద్యార్థి బి.దనుష్(ప్రథమ) స్థానం చిట్టివలస జెడ్పీ హైస్కూలు విద్యార్థిని కె.వినీల (ద్వితీయ), అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బుచ్చంపేటకు జెడ్పీ హైస్కూలు విద్యార్థిని ఇ.లలిత (తృతీయ) సాధించారు. ★ వ్యాసరచన పోటీల్లో చిట్టివలస జెడ్పీ హైస్కూలు విద్యార్థి ఆర్.కార్తీక్(ప్రథమ), అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బుచ్చంపేట జెడ్పీ హైస్కూలు విద్యార్థిని ఎన్.భాగ్యశ్రీ(ద్వితీయ), విశాఖ ప్రకాశరావు పేట జీవీఎంసీ హైస్కూలు విద్యార్థి ఎస్.వివంజలిన్ (తృతీయ) గా నిలిచారు. విజేతలకు డైట్ ప్రధానాచార్యులు ఎల్.సుధాకర్ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు.

మధురవాడ, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారిణి దీపికాదేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, వివిధ విభాగాల వైద్య సిబ్బంది జనాభా నియంత్రణ పద్ధతులు, నివారణ చర్యలపై అంతా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మీనాకుమారి, పర్యవేక్షణాధికారి పరమేశ్వరరావు, సిబ్బంది టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం, సురేష్, సత్యవతి, మణికంఠ, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: అదుపు లేకుండా జనాభా పెరగడం వల్ల రానున్న కాలంలో పెను సవాళ్లను ఎదుర్కొనే విపత్కర పరిస్థితి ఏర్పడుతుందని భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.పి.సురేఖ పేర్కొన్నారు. కళాశాల ప్రాంగణంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. జనాభా ఒక సమస్యగా కాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు డా.సి.హెచ్.విష్ణుమూర్తి, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మధురవాడ పీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బంది

పత్రికా ప్రకటన

నా క్లయింట్లు అయిన 1. శ్రీ నాగోతి అప్పలరాజు మరియు 2. శ్రీ నాగోతి బుజ్జి వెంకట ప్రసాద్, డోర్ నెం.7-109, రేవళ్లపాలెం, మధురవాడ, విశాఖపట్నం, కాపురస్తులు నాకిచ్చిన భోగట్టా ప్రకారం, విశాఖపట్నం సిటీ, మధురవాడ, రేవళ్లపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో గల సర్వే నెంబర్. 202/పి, 203/పి మరియు 204/పి, ప్లాట్ నెం.43లో గల విస్తీర్ణం 300 చ॥ గజములు లేక 250.839 చ॥ మీటర్లు గల ఖాళీ నివేశన స్థలమును శ్రీమతి నీలాద్రి ప్రసన్న కుమారి, W/o. లేటు ఉమామహేశ్వరరావు నీలాద్రి గారి తల్లి నుండి రిజిస్టర్ వీలునామా నెం. No: 219/1988, బుక్ నెం.III, తే.24-05-1988దిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్, విశాఖపట్నం వారి మూలముగా దఖలపడిన స్థలమును ఆమె వారసురాలు అయిన శ్రీమతి నీలాద్రి ప్రసన్నకుమారి గారు విక్రయించుకొనుటకు నిర్ణయించుకొని నందున సదరు స్థలమును నా క్లయింట్లు ఉభయులు కొనుగోలు చేయుటకు సేల్-అగ్రిమెంట్ తే.28-05-2025న వ్రాసుకొని, అడ్వాన్స్ యిచ్చినందున, సదరు స్థలముపై ఎటువంటి లావాదేవీలు గాని, హక్కులు గాని, కోర్టు వివాదాలుగాని, మరియు బ్యాంకు అప్పులు గాని ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7 దినములలోగా అభ్యంతరములు నేరుగా గాని, న్యాయవాది ద్వారా గాని, తగు ఆధారాలతో తెలియజేయగలరని, లేనియెడల ఈ ఇంటిస్థలంపై అమ్మకముదారునికే పూర్తి హక్కులు కలవని భావించి నా క్లయింట్ రిజిస్ట్రీ చేయించుకొనబడునని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

ప్లాట్‌కు హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.36 ఉత్తరం: ప్లాట్ నెం.42, దక్షిణం: ప్లాట్ నెం.44.

ఇట్లు
శ్రీ గొరజాన కృష్ణమూర్తినాయుడు,
అడ్వకేట్ - నోటరీ పబ్లిక్,
మధురవాడ – విశాఖపట్నం,
తేది 11-07-2025 విశాఖపట్నం.
Ph: 9440419145, 8688028324.

పడకేసిన పారిశుద్ధ్యం

పద్మనాభం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు తీసుకొచ్చినా క్షేత్ర స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ అధ్వానంగా ఉంది. దీంతో ప్రజలు అనేక అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఒక్క రేవిడి ప్రాథమిక ఆసుపత్రికే రోజుకు పది నుంచి పన్నెండు డయేరియా కేసులు వస్తున్నాయని ఆసుపత్రి వైద్యుడు మండల సర్వసభ్య సమావేశంలో వెల్లడించడంతో తీవ్రత అర్థం చేసుకోవచ్చు. గ్రామాల్లో పూర్తి స్థాయిలో మురుగు కాలువలు లేకపోవడం, ఉన్న వాటిలో పూడిక తీయకపోవడం ఇందుకు కారణం. ఫలితంగా రోడ్డుపై, ఇళ్ల మధ్యలో మురుగు నిలిచి ఈగలు, దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. పలు చోట్ల తాగునీరు కలుషితమవుతోంది. గ్రామాల్లో ఇళ్ల నుంచి పారిశుద్ధ్య కార్మికులు చెత్తను సేకరిస్తున్నా కాలువలు మాత్రం అధ్వానంగా ఉంటున్నాయి. చాలాచోట్ల పంచాయతీ పాలకులు వైకాపాకు చెందిన వారు కావడంతో అధికారులు, నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో ఈ పరిస్థితి అని పలువురు భావిస్తున్నారు. మండలంలో ప్రధానంగా పద్మనాభం, రెడ్డిపల్లి, కృష్ణాపురం, బి.ఆర్.తాళ్ళవలస, బొత్సపేట, అయినాడ, పాండ్రంగి, అనంతవరం, పాత కొవ్వాడ తదితర గ్రామాల్లో ఇదే సమస్య ఉత్పన్నమవుతోంది. వచ్చేది వర్షా కాలం కావడంతో ఇప్పటి నుంచే పాలకులు మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కృష్ణాపురంలో రాకపోకలు సాగించే మార్గంలో మురుగు

వృద్ధులకు వైద్య పరీక్షలు

మధురవాడ, న్యూస్‌టుడే: టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మధురవాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో కృష్ణానగర్‌లోని ఓ వృద్ధాశ్రమంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల నుంచి కఫం శాంపిల్స్ సేకరించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి దీపికాదేవి అక్కడ ఆశ్రయం పొందుతున్న 35 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన సూచనలు అందించారు. శిబిరంలో పర్యవేక్షణాధికారి పరమేశ్వరరావు, టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం, సురేష్, అనూష, ఇసాక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పీహెచ్‌సీ వైద్యాధికారిణి, సిబ్బంది

జాతర గట్టుపై అన్నసమారాధన

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ బృందం

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం జాతర గట్టుపై వెలసిన శ్రీదుర్గాలమ్మ ఆలయంలో అమ్మవారికి అర్చకులు పట్నాల హరిప్రసాద్‌శర్మ, మూర్తిశర్మలు ప్రత్యేక పూజలను శుక్రవారం నిర్వహించారు. పిలకవానిపాలెంకు చెందిన లక్ష్మణ్‌రావు, వరలక్ష్మి దంపతుల ఆర్థిక సాయంతో పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. మధ్యాహ్నం స్వతంత్రనగర్ నివాసి పోతిన అప్పారావు, లక్ష్మి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, కార్యదర్శి నాగోతితాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ యతం వీరవెంకట సత్యశివప్రసాద్ ఇచ్చిన సంజాయిషీ ప్రకారం సంగంరెడ్డి పార్థసారథి, S/o పాపయ్య, వారి భార్య సంగంరెడ్డి అంజలి, W/o పార్థసారథి, D.No.10-2-8/6, Flat No. SF2 గార్లు ఇరువురు ఏకస్తులై నా క్లయింట్ యతం Veera Venkata Sathya Shiva Prasad, S/o Satyanarayana గారికి వ్రాసి ఇచ్చిన జనరల్ పవర్‌ఆఫ్ అటార్నీ Doc. No.7468/ 2024 భీమినిపట్నం రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ చేయబడిన Documentను ఏవిధమైన నోటీసులు ఇవ్వకుండా క్యాన్సిల్ చేసినందున దాని క్యాన్సిలేషన్ చెల్లదని, ఈ ఆస్తిని ఎవరైనా కొనుగోలు చేసిన దానిపై జరుగు ఆర్థిక లావాదేవీలకు గాను, నా క్లయింట్ బైండు చేయబడడు మరియు ఆర్థిక లావాదేవీలు చేసిన వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును.

DWARAMPUDI SAVITRI, M.A., LLM
High Court Advocate, Mangalagiri.

(c) eenadu

విశాఖ తూర్పు

నిరుద్యోగ యువతకు క్విజ్ పోటీలు

సీతంపేట, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా శ్రీనగర్‌లోని విశాఖ పౌర గ్రంథాలయంలో క్విజ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. గ్రంథాలయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి.వి. సూర్యారావు క్విజ్ మాస్టర్‌గా వ్యవహరిస్తూ వర్తమాన అంశాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, చరిత్ర, రాజ్యాంగం, భారత ఆర్థిక వ్యవస్థ, భూగోళ విజ్ఞానం మొదలైన విషయాలపై ప్రశ్నలు సంధించారు. 50 మంది ఆరు బృందాలుగా ఏర్పడి ఈ పోటీలో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమాన్ని గ్రంథపాలకులు దుర్గారాణి, రామలక్ష్మి పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న నృత్యోత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో నాట్య రవళి డ్యాన్స్ సంస్థ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరుగుతున్న నృత్యోత్సవాలు ఆకట్టుకుంటున్నాయి. రెండోరోజు శుక్రవారం సుమారు 150మంది కళాకారులు కూచిపూడి, భరత నాట్యం నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ప్రతిభ కనబర్చిన వారిని నిర్వాహకులు జ్ఞాపికలతో సత్కరించారు. సంస్థ ప్రతినిధి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న కళాకారులు

అఖిల భారతీయ క్షత్రియ మహాసభకు ఎంపిక

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అఖిల భారతీయ క్షత్రియ మహాసభ (యువకి) జాతీయ అధికార ప్రతినిధిగా విశాఖకు చెందిన **దాట్ల శ్రీనివాసవర్మ** నియామకమయ్యారు. రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారని జాతీయ అధ్యక్షులు కున్వర్ అవినాష్ సింగ్ వెల్లడించారు. దక్షిణభారత దేశంలో సంస్థ కార్యకలాపాలు మరింత విస్తరించడానికి చేసిన కృషికి ఈ పదవి లభించిందన్నారు. సంస్థ సేవలు మరింత వేగవంతం చేస్తానని వర్మ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య	ఎంవీపీ కాలనీ: 8008574768 / మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 15వ వార్డు ఎంఎంటీసీకాలనీలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన తట్టుకోలేకపోతున్నాం. – గోపి, ఎంఎంటీసీకాలనీ. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి వ్యర్థాలు తరలించేలా చర్యలు తీసుకుంటాం. – **కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: ఎంవీపీకాలనీ ఆరు, ఏడు సెక్టార్లలో దోమలు విపరీతంగా వృద్ధి చెందాయి. చర్మవ్యాధులు, జ్వరాల బారిన పడుతున్నాం – **డోల పద్మావతి, గృహిణి** ✓: మీ ప్రాంతంలో దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – **బి.శ్రీనివాసరావు, మలేరియా పర్యవేక్షకుడు**

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌లలో వీధిదీపాలు వెలగటం లేదు. ఆకతాయిలు, వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. – **కె. రాజు, రాజీవ్‌నగర్.** ✓: పరిశీలించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – **గాయత్రి, ఏఈ**

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: పెదవాల్తేరు కల్యాణమండపం సమీపంలో చెత్త పేరుకుపోయింది. దోమలు, ఈగలు విపరీతంగా వృద్ధి చెందాయి. – **సి.హెచ్.జ్యోతి, పెదవాల్తేరు** ✓: వెంటనే సిబ్బందిని పంపించి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – **శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: గిరి ప్రదక్షిణ రోజున ప్రసాదాల ఆకులు, టీ కప్పులు పెదగదిలి, చినగదిలి సర్వీసు రోడ్డు కాలువల్లో పేరుకుపోయాయి. – **పి.భరత్, చినగదిలి** ✓: వెంటనే సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేయిస్తాం. –**ఆర్.రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

రెండు ఆసుపత్రులకు ఒక్కరే వైద్యులు

ఆరిలోవ, న్యూస్‌టుడే

రెండు ఆసుపత్రులకు ఒక్కరే వైద్యులు.. రెండింటిలోనూ ఆమే వైద్య సేవలు అందించాల్సి వస్తోంది. నిత్యం వందలాది మంది రోగులు వస్తుంటారు. వారికి పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేయడం తలకు మించిన భారంగా మారింది. ఇదీ నియోజకవర్గంలోని ఆరిలోవ, బాలాజీనగర్ యూపీహెచ్‌సీల దుస్థితి.

★ ఆరిలోవ ఆఖరి బస్‌స్టాప్ వద్ద ఉన్న యూపీహెచ్‌సీలో ఆరు నెలలుగా వైద్యులు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేదలు ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో నిత్యం వందలాది మంది ఆసుపత్రికి వస్తున్నారు. వారికి నర్సులే వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి. దీంతో బాలాజీనగర్‌లో పనిచేస్తున్న వైద్యురాలు కిరణ్ లలితాదేవిని ఆ ఆసుపత్రికి ఇన్‌ఛార్జిగా నియమించారు. శుక్రవారం ఉదయం

వైద్య పరీక్షలు చేస్తున్న నర్సులు

ఆమె ఇక్కడికి వచ్చారు. అదే సమయంలో బాలాజీనగర్ ఆసుపత్రికి నెలవారీ పరీక్షల కోసం పదుల సంఖ్యలో గర్భిణులు చేరుకున్నారు. వైద్యురాలు లేకపోవడంతో ఆమె వచ్చేవరకు ఆసుపత్రి ప్రాంగణంలో గంటలకొద్దీ వేచి ఉండాల్సి వచ్చింది.

★ ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు నెలవారీ బాలాజీనగర్ యూపీహెచ్‌సీలో ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఇస్తారు. ప్రతినెలా 9వ తేదీన జరగాల్సిన ఈ కార్యక్రమం గిరి ప్రదక్షిణ కారణంగా 11వ తేదీకి వాయిదా వేశారు. శుక్రవారం డాక్టర్ కిరణ్ లలి

వైద్య సేవలు అందక రోగుల అవస్థలు

తాదేవి ఆరిలోవ ఆసుపత్రికి ఇన్‌ఛార్జిగా వెళ్లడంతో బాలాజీనగర్ యూపీహెచ్‌సీలో నర్సులు గర్భిణులకు రక్తపోటు(బీపీ), మధుమేహం(షుగర్), థైరాయిడ్ రక్త పరీక్షలు చేయాల్సి వచ్చింది. మధ్యాహ్నం తర్వాత డాక్టర్ వచ్చి పరీక్షల నివేదికలు చూసి సేవలు అందించారని, అప్పటి వరకు గర్భిణి అయిన కోడలికి తోడుగా ఉన్నానని సహాయకురాలిగా వచ్చిన పైడమ్మ వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి 11వ వార్డు బాలాజీనగర్ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరిలోవ ఆఖరి బస్‌స్టాప్ వద్ద ఉన్న యూపీహెచ్‌సీలో వైద్యులు ఎక్కువ కాలం పనిచేయడంలేదని, ఇప్పటికి ఇద్దరు రాజీనామా చేసి వెళ్లిపోయారని, త్వరలో వైద్యులను నియమించి సమస్యను పరిష్కరిస్తామని డీఎంహెచ్ఓ జగదీశ్వరరావు తెలిపారు.

ప్రకృతి యోగాపై అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రకృతి చికిత్సాలయంలో శుక్రవారం ప్రకృతి యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భాజపా వైద్య విభాగం, శ్రీగాయత్రి వెల్ఫేర్ కల్చరల్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకుడు ఎస్‌వీఎస్.ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ప్రకృతి యోగా మంచి ఔషధంగా పని చేస్తుందన్నారు. అనంతరం వైద్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, శ్రీలక్ష్మి దంపతుల్ని సత్కరించారు.

లేఅవుట్లలో చురుగ్గా గృహ నిర్మాణాలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా వ్యాప్తంగా అర్హులకు కేటాయించిన పలు లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని ఏపీ గృహనిర్మాణ సంస్థ పీడీ చందక సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జులై 8న పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విశాఖలో సమీక్ష నిర్వహించారన్నారు. లేఅవుట్‌లలో ఎంత మేరకు పనులు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఎంత వరకు జరిగిందో వివరించామన్నారు. గుత్తేదారులతో సమావేశం ఏర్పాటు చేసి లక్ష్యాలను వివరించామన్నారు. ప్రతినెల గుత్తేదారులతో ఎంవీపీకాలనీ సెక్టార్-12 కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి ఇళ్ల నిర్మాణ పురోగతి గురించి తెలుసుకుంటున్నామన్నారు. వెనుకబడి ఉన్న లేఅవుట్లకు అధికారులను పంపించి తనిఖీలు చేయిస్తామని చెప్పారు.

యంత్రం వచ్చే.. వ్యర్థాలు తొలగించే..!

ఆరిలోవ, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణ అనంతరం బీఆర్టీఎస్ మార్గం వ్యర్థాలతో నిండిపోయింది. అధికారులు పారిశుద్ధ్య కార్మికులతో కాలువలను శుభ్రం చేయించారు. అయితే వ్యర్థాలు రోడ్డుకి అంటుకుపోయి ఉండటంతో కార్మికులు తొలగించడం కష్టసాధ్యంగా మారింది. దీంతో రోడ్లను శుభ్ర పరిచే యంత్రాన్ని రప్పించారు. శుక్రవారం హెల్త్‌సిటీ నుంచి హనుమంతువాక వరకు ఈ యంత్రం రహదారిపై ఉన్న వ్యర్థాలు, ఇసుక, దుమ్మును తొలగించింది. జీవీఎంసీ ఏఎంహెచ్ఓ కిషోర్, జెడ్సీ కనకమహాలక్ష్మి శుభ్రతను పర్యవేక్షించారు.

గుట్టుగా.. మైదానంలో గుట్టలుగా..!

దర్పణం

ఆరిలోవ, న్యూస్‌టుడే: హెల్త్‌సిటీ సమీపంలోని మైదానం చుట్టూ భవన నిర్మాణ వ్యర్థాలు కుప్పలుగా పోగు పడుతున్నాయి. జోన్-2 పరిధిలోని పలు ప్రాంతాల నుంచి భవన నిర్మాణ వ్యర్థాలను కొందరు రాత్రి సమయంలో లారీల్లో తెచ్చి మైదానంలో వేస్తున్నారని స్థానికులు తెలిపారు. రాత్రి సమయంలో నిర్మానుష్యంగా ఉండటం, రక్షణగా కంచె లేకపోవడంతో వ్యర్థాలతో మైదానం నిండిపోతోంది. గతంలో రైల్వే జోన్ స్థలానికి వెళ్లే మార్గంలో వేసేవారు. ప్రస్తుతం అక్కడ అడ్డుకట్ట వేయడంతో ఖాళీగా ఉన్న

మైదానంపై కన్నుపడింది. ప్రస్తుతం దాని చుట్టూ నింపేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయంలో శుక్రవారం నిత్య కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు.

పట్టుతప్పితే 'ఊచ'కోతే..!

క్లిక్ క్లిక్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో పార్కింగ్ కేంద్రం వద్ద పర్యాటకులు చెత్త వేయకుండా గెడ్డపై సేఫ్టీగార్డు(ఊచల చట్రం) ఏర్పాటు చేశారు. ఇటీవల కొందరు దానిపై ఇనుప ఊచలు తొలగించారు. ఇక్కడ పలువురు గట్టుపై కూర్చొంటారని, ప్రమాదవశాత్తు పడితే గాయపడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్తగా ఊచల చట్రం ఏర్పాటు చేయాలని కోరారు.

స్పందనకు వందన

మంచినీటి సమస్య పరిష్కారం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు ఇందిరానగర్‌లో మూడు రోజులుగా కుళాయిలు సక్రమంగా రావడం లేదని, వచ్చిన నీరు కూడా రంగుమారి దుర్వాసనతో ఉంటోందని శుక్రవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ఏఈ సురేష్ స్పందించారు. మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

ఎట్టకేలకు చెత్త తరలింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 21వ వార్డు చినవాల్తేరు చర్చి సమీపంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవిందరావు స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగించారు.

అదును చూసి షెడ్డు.. గెడ్డ విస్తరణకు అడ్డు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు తోటగరువు ప్రాథమిక పాఠశాల వెనుక భాగం నుంచి బీఎన్‌ఆర్‌నగర్‌కు వెళ్లే వంతెన వద్ద వద్ద గెడ్డ స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించారు. ఏడాది కిందట పైభాగాన నుంచి గెడ్డకు రక్షణగోడ నిర్మాణం చేపట్టారు. ఇక్కడ రేకుల షెడ్డు అడ్డంగా ఉండటంతో వంతెన వరకు జరగాల్సిన నిర్మాణం ఆగిపోయింది. గెడ్డ విస్తరణ పనులకు ఈ షెడ్డు అడ్డంగా ఉండిపోయింది. సామాజిక ప్రదేశాలు ఉమ్మడి అవసరాలైన అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సామాజిక భవనం లాంటి నిర్మాణాలకు ఉపయోగించాలి గానీ కొంతమంది ఆక్రమించి ఉపయోగించుకోవటం

గెడ్డ స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు

ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక సచివాలయ పట్టణ ప్రణాళిక కార్యదర్శి నాగరాజు వివరణ కోరగా ఏడాది నుంచి దశలవారీగా షెడ్ నిర్మించారు అన్నారు. జీవీఎంసీ, రెవెన్యూ విభాగానికి సమాచారం ఇచ్చామని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బంగారం చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు వివేకానందనగర్‌లో తాళం వేసిన ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నిందితుడిని ఆరిలోవ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం సాయంత్రం ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో క్రైం ఏసీపీ లక్ష్మణరావు వివరాలు వెల్లడించారు. వివేకానందనగర్‌లో నివాసం ఉంటున్న దర్శినప్రియ ఈనెల 5న కుటుంబ సభ్యులతో కలిసి పార్వతీపురం మన్యం జిల్లా వడ్డంగిలో అత్తారింటికి వెళ్లింది. 7న ఇంటికి రాగా వెనుక తలుపు తెరిచి ఉండడం గమనించింది. బీరువా చూడగా తలుపులు విరగ్గొట్టి ఉన్నాయి. అందులో ఉన్న మూడు వరసల నెక్లెస్, ఉంగరం, బ్రేస్‌లెట్ కనిపించలేదు. ఈ మేరకు ఆరిలోవ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాలు పరిశీలించి దొంగతనానికి పాల్పడింది అదే కాలనీకి చెందిన విశలక్ష్మి సాయికుమార్‌గా గుర్తించారు. గురువారం పాతడెయిరీఫారం కూడలి మద్యం దుకాణం వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా తానే చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. ఆభరణాలను స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు పంపించారు. కేసును ఛేదించడంలో ప్రతిభ చూసిన సీఐ చక్రధర్, ఎస్సై హరికృష్ణలను అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న క్రైం ఏసీపీ లక్ష్మణరావు

కలెక్షన్ ఏజెంట్ అదృశ్యం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆర్థిక సమస్యలతో కలెక్షన్ ఏజెంట్ అదృశ్యమయ్యాడు. ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కె.ఆర్.ఎం. కాలనీలో నివాసముంటున్న పవన్ కృష్ణ (33)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువారం ఆయన ఆలయానికి వెళ్లారు. సాయంత్రం సుమారు 6గంటలకు ఇంటికి రాగా పవన్‌కృష్ణ కనిపించలేదు. అర్ధరాత్రి అయినా రాకపోవడంతో తెలిసిన వారి వద్ద వెదికినా జాడలేకపోవడంతో భార్య ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ మురళీ ఆధ్వర్యంలో హెచ్.సి. నూకరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పవన్ కృష్ణ ఓ ఫైనాన్స్ కంపెనీలో రోజువారీ డబ్బులు కలెక్షన్(కలెక్షన్ ఏజెంట్) చేస్తుంటాడు. ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడని భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు.

'హామీలను నెరవేర్చడంలో విఫలం'

ఆటోమోటివ్(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శాసన మండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మద్దిలపాలెంలోని వైకాపా కార్యాలయంలో తూర్పు నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా హామీలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వ మోసాన్ని ఇంటింటికి తెలియజేయాలని కోరారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని జిల్లాలకే పరిమితం చేయడం సరికాదన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు, ఎమ్మెల్సీ వరుదుకల్యాణి, జి.రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా కనకదుర్గ అమ్మవారు

హెచ్‌బికాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డు హెచ్‌బీకాలనీ సంజీవగాంధీ కాలనీలో వెలసిన కనకదుర్గ అమ్మవారిని శుక్రవారం శాకంబరిదేవిగా అలంకరించారు. ఆషాఢమాసం శుక్రవారం సందర్భంగా ఈ అలంకరణ చేసినట్లు ఆలయ అర్చకులు శర్మ తెలిపారు. భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

శాకంబరిదేవి అలంకరణలో అమ్మవారు

ఆర్పీలకు ట్యాబ్‌లు అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: డిజిటల్ విధానంలో సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతాయని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. శుక్రవారం ఎంవీపీకాలనీ సెక్టార్-1 కల్యాణమండపంలో తూర్పు నియోజకవర్గ ఆర్పీలు 125మందికి ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్పీలు పనితీరును మరింత మెరుగుపర్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను త్వరితగతిన లబ్ధిదారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

బోటు మునక.. మత్స్యకారులు సురక్షితం

తగరపువలస, న్యూస్‌టుడే: విశాఖ ఫిషింగ్ హార్బరు నుంచి చేపలవేటకు వెళ్లిన మెకనైజ్డ్ బోటు శ్రీకాకుళం జిల్లా కొయ్యాం తీరంలో శుక్రవారం మునిగిపోయింది. ఆ సమయంలో బోటు డ్రైవర్‌తో పాటు పది మంది కలాసీలు అందులో ఉన్నారు. బోటు కింది భాగం నుంచి నీరు చేరడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అక్కడ తీరానికి అయిదు కిలోమీటర్ల దూరంలోనే ఈ ఘటన జరగడంతో మత్స్యకారులు అంతా ఖాళీ ఆయిల్ క్యాన్లపై ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. రూ.60 లక్షలకు పైగా విలువైన బోటు, వలలు పోయినట్లు బోటు యజమాని ధనరాజు చెప్పారు.

ఒడ్డుకు సురక్షితంగా చేరిన మత్స్యకారులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ విజయబాబు

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: దేశంలో విద్యావంతులు, ఆరోగ్యవంతులు పెరిగితే ఆర్థికాభివృద్ధి జరుగుతుందని డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు అన్నారు. శుక్రవారం కృష్ణా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్నకుటుంబం ఆర్థికంగా సమాజంలో ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆలయానికి నష్టం కలిగించొద్దని వినతి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రహదారి విస్తరణ పనుల్లో మద్దిలపాలెం సీఎంఆర్ సెంట్రల్ దరి భూలోకమాత ఆలయానికి ఎటువంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ విషయాన్ని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఆలయానికి ఎదురుగా ఉన్న మూడు రహదారులను రెండుగా మార్చడం తమ పరిధిలో లేదన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భేరి గురునాథరెడ్డి, జీరి అప్పలస్వామి రెడ్డి, కోశాధికారి శివకుమార్‌రెడ్డి, కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రణవ్‌గోపాల్‌కు అమ్మవారి చిత్రపటం బహూకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

విలువైన స్థలం వృథాగా వదిలేశారు..!

ఫోకస్

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన విలువైన స్థలంలో ఇతరులు పాగా వేశారు. శివాజీపాలెం వైపు ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల వసతిగృహం సమీపంలో ఏయూకి చెందిన సుమారు 2 ఎకరాల స్థలం ఉంది. అందులో పెద్దఎత్తున తుప్పలు మొలిచి ఉన్నాయి. చుట్టూ ప్రహరీ నిర్మించినప్పటికీ స్థానికులు అందులోనే పశువుల్ని కట్టేస్తున్నారు. అందులోకి ఇతరులను రానివ్వకుండా అడ్డుగా డబ్బాలు పెట్టేస్తున్నారు. తుప్పలు, చెట్లు కొట్టేసి ఆటస్థలంగా మారిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. రూ.కోట్ల విలువైన స్థలాన్ని నిరుపయోగంగా వదిలేయడంపై విమర్శలొస్తున్నాయి. ఒక రోజు ఏయూ విద్యార్థులు శ్రమదానం చేస్తే నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉండదు.

ఇతరులు రాకుండా అడ్డుగా డబ్బా ఏర్పాటు

మైదానంలో తిష్ఠవేసిన పశువులు

ఇప్పటికైనా వర్సిటీ అధికారులు స్పందించి స్థలాన్ని మైదానంగా మార్చి అందుబాటులోకి తీసుకు రావాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. – ఈనాడు, విశాఖపట్నం

ఏయూ సమాచారం

'నోటిఫికేషన్‌లో రోస్టర్ పాటించకపోవడం అన్యాయం'

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ అతిథి అధ్యాపకుల నియామకాల నోటిఫికేషన్‌లో రిజర్వేషన్, రోస్టర్ నిబంధనలు పాటించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ తెలిపారు. ఈ మేరకు నగర పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని ఆరేటి మహేష్ ఆధ్వర్యంలో ఏయూ అతిథి అధ్యాపకుల సంఘం కన్వీనర్ డాక్టర్ సురేష్ మీనన్, మాలమహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షులు శిర్ల శ్యామ్ సుందర్, దాసు, విక్రమ్ తదితరులు ప్రభుత్వ అతిథిగృహంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 5న ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దుచేయాలని మహేష్ కోరగా మంత్రి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావును కలిసి వినతిపత్రం అందించారు.

మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామికి వినతిపత్రం ఇస్తున్న ఆరేటి మహేష్, డాక్టర్ సురేష్ మీనన్ తదితరులు

గంజాయి మొక్కల పెంపకంపై దర్యాప్తు

మాధవధార, న్యూస్‌టుడే: ఇటీవల జ్ఞానాపురం వద్ద ఓ ప్రైవేట్ స్థలంలో గంజాయి మొక్కలు బయటపడటంతో శుక్రవారం కంచరపాలెం సీఐ కె.రవికుమార్, రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించారు. సుమారు 13 ఎకరాలు ఒక బిషప్ పేరు మీద ఉందని, ప్రస్తుతం ఇక్కడ ఖాళీగా ఉండటంతో చుట్టు పక్కల ప్రజలు నడకదారిగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో పలురకాల పిచ్చి మొక్కల మధ్యలో రెండు అనుమానిత గంజాయి మొక్కలను గుర్తించామని, నిర్ధారణ కోసం వాటిని ల్యాబ్‌కు పంపించామన్నారు. ఉన్నతాధికారుల సూచన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యువతే.. దేశ భవిత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: యువతే దేశ భవితగా నిలుస్తున్నారని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ఏయూ విద్యా విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువతరం విలువైన మానవ వనరులుగా నిలవాలని సూచించారు. విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ యువతను సమాజ ఉపయుక్తంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకతను వివరించారు. తమిళనాడు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు అన్నవరపు చంద్రమోహన్ జనాభా వృద్ధి, పర్యవసానాలు, పరిష్కారాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్, అలీ, రాము, ప్రవీణా దేవి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ అన్నారు. ఏయూ అంతర్జాతీయ విద్యార్థుల వసతిగృహం ఆవరణలో శుక్రవారం ఉదయం విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీఎల్)సౌజన్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వివిధ పండ్ల జాతులు, దీర్ఘకాలం జీవించే మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ముందుకు వచ్చి మొక్కలను అందించిన వీసీటీపీఎల్ అధికారులను వీసీ అభినందించారు. కార్యక్రమంలో వీసీటీపీఎల్ ప్రతినిధులు కెప్టెన్ సుదీప్‌బెనర్జీ, ఎంఎన్ రావు, జిత, మధు, కుమార్, ధనుంజయ్, ఏయూ ఉద్యాన విభాగ డీన్ ఆచార్య ఎస్‌బీ పడాల్, అకడమిక్ డీన్ ఆచార్య శ్రీనివాసరావు, వృక్షశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సంధ్యా దీపిక, తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటి నీరు పోస్తున్న వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్

ట్రాలర్ ఢీకొని ఉద్యోగి మృతి

మాధవధార, న్యూస్‌టుడే: ట్రాలర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఉద్యోగి మృతి చెందిన ఘటన షీలానగర్ నుంచి పోర్టు అనుసంధానంగా ఉన్న రహదారిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పరవాడ మండలం గొర్లెవానిపాలెంలో నివాసముంటున్న ముచ్చుల అశోక్ రెడ్డి(45) పోర్టులోని ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి విధులకు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా షీలానగర్ నుంచి పోర్టుకు వెళ్లే రహదారిలో వంతెన నిర్మాణ పనులు జరుగుతుండటంతో వంతెన కింద నుంచి వెళ్తుండగా మారుతి సర్కిల్ వద్ద వెనుక నుంచి వచ్చిన ట్రాలర్ అశోక్ రెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. అశోక్‌రెడ్డి కిందపడిపోవడంతో ట్రాలర్ అతని పైనుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎయిర్‌పోర్టు పోలీసులు అక్కడకు చేరుకొని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈయనకు భార్య లలిత, కుమార్తె(ఇంటర్), కుమారుడు(ఏడో తరగతి) ఉన్నారు. ఇంటి యజమాని ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

అశోక్‌రెడ్డి (పాతచిత్రం)

పరిశోధనల్లో నైతిక విలువలకు పెద్దపీట

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విభిన్న రంగాలకు చెందిన నిపుణులతో విశ్వవిద్యాలయ విద్యార్థులను అనుసంధానం చేసే 'శతాబ్దివాణి' కార్యక్రమం శుక్రవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జియో ఫిజిక్స్ విభాగంలో 'ద ఆర్ట్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్' అనే అంశంపై మాట్లాడారు. నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తూ పరిశోధనలు చేయాలన్నారు. పరిశోధన అంశాన్ని ఎంపిక చేసుకునే విధానం, ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించడానికి అనుసరించాల్సిన మార్గాలను సూచించారు. కార్యక్రమంలో ఔట్‌రీచ్ డీన్ ఆచార్య కె.రమాసుధ మాట్లాడారు. ప్రిన్సిపల్ ఆచార్య గిరిజా శంకర్, ఆచార్య పద్మశ్రీ, ఆచార్య సీతామాణిక్యం, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ ఆనంద గజపతి రాజు, తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

నేను హొత నాగ లక్ష్మి సౌమ్య D/O ఎస్ వి కృష్ణారావు, D.No.4-63-2 TF-3, శ్రీదేవి ఎనక్లేవ్ లాసన్స్‌బే కాలనీ, విశాఖపట్నంలోని నివసిస్తున్నాను, నేను 03-05-2025న MVP నుండి ఎండాడ ప్రయాణిస్తున్నప్పుడు నా యొక్క ఒరిజినల్ ఇంటి డాక్యుమెంట్ (నెంబర్ 5737/2006) పోయినవి. ఎవరికైనా దొరికినయెడల దయచేసి నా ఫోన్ నెంబర్ కి తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. ఫోన్. 9703946777

విశాఖ ఉత్తరం

'నోటిఫికేషన్‌లో రోస్టర్ పాటించకపోవడం అన్యాయం'

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ అతిథి అధ్యాపకుల నియామకాల నోటిఫికేషన్‌లో రిజర్వేషన్, రోస్టర్ నిబంధనలు పాటించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ తెలిపారు. ఈ మేరకు నగర పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని ఆరేటి మహేష్ ఆధ్వర్యంలో ఏయూ అతిథి అధ్యాపకుల సంఘం కన్వీనర్ డాక్టర్ సురేష్ మీనన్, మాలమహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షులు శిర్ల శ్యామ్ సుందర్, దాసు, విక్రమ్ తదితరులు ప్రభుత్వ అతిథిగృహంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 5న ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దుచేయాలని మహేష్ కోరగా మంత్రి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావును కలిసి వినతిపత్రం అందించారు.

పరిశోధనల్లో నైతిక విలువలకు పెద్దపీట

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విభిన్న రంగాలకు చెందిన నిపుణులతో విశ్వవిద్యాలయ విద్యార్థులను అనుసంధానం చేసే 'శతాబ్ది వాణి' కార్యక్రమం శుక్రవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జియో ఫిజిక్స్ విభాగంలో 'ద ఆర్ట్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్' అనే అంశంపై మాట్లాడారు. నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తూ పరిశోధనలు చేయాలన్నారు. పరిశోధన అంశాన్ని ఎంపిక చేసుకునే విధానం, ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించడానికి అనుసరించాల్సిన మార్గాలను సూచించారు. ఔట్‌రీచ్ డీన్ ఆచార్య కె.రమాసుధ మాట్లాడారు. ప్రిన్సిపల్ ఆచార్య గిరిజా శంకర్, ఆచార్య పద్మశ్రీ, ఆచార్య సీతామాణిక్యం, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ ఆనంద గజపతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 39వ వార్డు చిలకపేట వీధుల్లోని మురుగు కాలువలపై సిమెంట్ పలకలు లేక, నివాసితులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. –సురేఖ, నివాసితురాలు ✓: పరిశీలించి కాలువపై పలకలు వేయిస్తాము. – సన్యాసిరావు, ఏఈ.

?: జీవీఎంసీ 29వ వార్డు వార్డుబాయ్ కాలనీలోని భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూతలు రహదారి కన్నా రెండు అడుగుల మేర ఎత్తు ఉన్నాయి. వాహన చోదకులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. – రాఘవ, స్థానికుడు ✓: పరిశీలించి మూతలు సరి చేయిస్తాము. –ప్రభాకర్‌రావు, ఏఈ.

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: సీతమ్మధార సబ్బం హరి నివాసం దాటి రెండో కుడివైపు మార్గంలో గోతుల్లో కంకరరాళ్లు వేయడంతో అటుగా ప్రయాణాలు కష్టతరంగా మారాయి. – సత్యనారాయణ, స్థానికుడు ✓: గిరి ప్రదక్షిణ కోసం గుంతల్లో రాళ్లు వేసి పూడ్చాం. త్వరగా నిర్మాణం చేపడతాం. – రాజ్‌కుమార్, పైపులైన్ ప్రాజెక్ట్ ఏఈ

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 24వ వార్డు గాంధీనగర్ అభయాంజనేయ స్వామి ఆలయం ఎదురు మార్గంలో వీధి దీపాలు నెలలు కాలంగా వెలగడం లేదు. రాత్రుళ్లు అంధకారం అలముకుంటోంది. – రెడ్డి, స్థానికుడు ✓:పరిశీలించి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – స్వామి, సచివాలయం సిబ్బంది

వాహనం మొరాయిస్తోంది.. నడ్డి విరుగుతోంది..

కంచరపాలెం, న్యూస్‌టుడే: ఆ రోడ్డులో రోజూ వేలాది వాహనాలు ప్రయాణిస్తాయి. ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డులోని గుంతలను రోజూ చూస్తారు. వాటి వల్ల వచ్చే ఇబ్బందులను సైతం అనుభవిస్తారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇదీ నగరంలో కీలక ప్రాంతమైన కంచరపాలెం మెట్టు నుంచి తాటిచెట్లపాలెం వరకు ఉన్న రోడ్డు దుస్థితి. గజానికో గుంత ఉన్న ఈ మార్గంలో తరచూ ప్రయాణిస్తుంటే వాహనం మొరాయించడంతో పాటు నడ్డి విరుగుతోందని చోదకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డులోని వీధి దీపాలు అంతంతమాత్రంగానే వెలగడంతో రాత్రుళ్లు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అటు ఎన్ఏడీ నుంచి కంచరపాలెం మెట్టు మీదుగా రైల్వేన్యూకాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్‌కు, అటు జ్ఞానాపురం నుంచి అక్కయ్యపాలెం జాతీయ రహ

గోతులో మధ్యలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న వాహనాలు

రహదారిలో భారీ గుంత

దారికి వెళ్లేందుకు అనువైన మార్గం కావడంతో అత్యధికమంది ఈ దారి గుండానే ప్రయాణాలు సాగిస్తారు. ఇంత రద్దీ రోడ్డు గత కొంతకాలంగా గతుకులమయంగా మారినా వాటిని పూడ్చేందుకు కనీసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని నగరవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు, నాయకులు ఇప్పటికైనా స్పందించి ఇక్కడ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

పథకాల అమలులో పారదర్శకత

అల్లిపురం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు అమలు చేసే కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సూర్యాబాగ్ దరి జోన్-4 కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న రిసోర్స్‌పర్సన్(ఆర్పీ)లకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టే వివిధ కార్యక్రమాలు, సర్వేలు త్వరితగతిన పూర్తి చేయడానికి, పథకాల అమల్లో పారదర్శకత పాటించేందుకు ట్యాబ్‌లు ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్యానాయుడు, ఏపీడీ పద్మావతి, దక్షిణం తెదేపా ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్, భాజపా నాయకులు శంకరరావు, యూసీడీ సీవోలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, తదితరులు

వైభవుడికి ప్రత్యేక పూజలు

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్‌కాలనీ కప్పరాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్యక్షేత్రంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. శనివారం ఉదయం 5:30 గంటలకు శ్రీవారికి సుప్రభాత సేవ, అర్చన, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన భవంతిలో నారాయణ సేవ, సాయంత్రం 6:45కు సంకల్ప సిద్ధి హారతి, భక్తి పాటలు ఉంటాయని ఈవో బండారు ప్రసాద్ తెలిపారు.

సచివాలయ సిబ్బంది సేవలు మరువలేనివి

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది సేవలు మరువలేనివని ఏ ప్రాంతంలో పని చేస్తున్నా ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేసి వారి మన్నలను పొందాలని డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పేర్కొన్నారు. కైలాసపురం, శాంతినగర్ సచివాలయంలో శుక్రవారం బదిలీపై వెళ్తున్న సిబ్బందిని శుక్రవారం ఆయన సత్కరించి, మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, బి.గోవిందరాజు, కె.చిన్నా పాల్గొన్నారు.

దాడులు అరికట్టాలని వినతి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : తెనాలిలో దళిత యువకులను నడిరోడ్డుపై కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, మల్లంలో దళితవాడను సాంఘిక బహిష్కరణ చేసిన దోషులపై కేసులు నమోదు చేయాలని విదసం నాయకులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా ఇంఛార్జి మంత్రి డీబీవీ.స్వామిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడుల్ని అరికట్టేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. విదసం సమన్వయకర్త బూసి వెంకటరావు, ఇతర సభ్యులు జాజి ఓంకార్, గుడివాడ ప్రసాద్, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి డీబీవీ.స్వామికి వినతిపత్రం అందిస్తున్న విదసం నాయకులు

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ర్యాలీ

గురుద్వారా, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కోరారు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. తెలంగాణ తరహాలో సంస్థలన్నీ విలీనం చేసి వేతనాలు నేరుగా కార్మికులకు చెల్లించాలని తెలిపారు. జేఎల్ఎం, గ్రేడ్-2లకు పాత సర్వీస్ నిబంధనల ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని కోరారు. సమస్యలపై యాజమాన్యం, ప్రభుత్వం స్పందించకుంటే జులై 21న

ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

'చలో విజయవాడ' పేరుతో విద్యుత్తు సౌధ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, ఎస్.శ్రీనివాస శేఖర్, ప్రతినిధులు శంకరరావు, కార్యదర్శులు వెంకన్నబాబు, సూర్యనారాయణ, మల్లేశ్వరరావు, భాస్కర్, శివరామకృష్ణ, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ ప్రతినిధులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి జగదాంబ, డాబాగార్డెన్స్, టీఎస్సార్‌కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ నాయకుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని, షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు.

'సంతానోత్పత్తి రేటు తగ్గుతోంది'

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : ప్రపంచ వ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు తగ్గుతోందని, మహిళల పునరుత్పత్తి ఆరోగ్యంపై దృష్టి సారించాలని డాక్టర్ లిఖిత పేర్కొన్నారు. శుక్రవారం జ్ఞానాపురం సమీప సెయింట్ జోసెఫ్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డాక్టర్ లిఖిత మాట్లాడుతూ... సమాజంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ప్రజల జీవన విధానం మారుతుందని, ఆ మేరకు సంతానోత్పత్తిపై ప్రభావం పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మాణిక్య కుమారి, ప్రిన్సిపల్ డాక్టర్ షైజీ, అధ్యాపకులు ఎన్.జ్యోతి, నాగరాజు, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్ కళాశాలలో విద్యార్థుల మానవహారం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆర్.మంజుల మాట్లాడుతూ.. విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తే.. జనాభా పెరుగుదలను వాస్తవ అభివృద్ధిగా మలిచే వీలుంటుందన్నారు. అనంతరం జనాభా పెరుగుదల, ఎదురయ్యే సవాళ్లు, ఇతర అంశాలపై విద్యార్థినులు అవగాహన కల్పించారు. అధ్యాపకులు కె.ఎల్.శిరీష, ఎస్.తులసి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ అంశాలను వివరిస్తున్న విద్యార్థినులు

గంజాయి మొక్కల పెంపకంపై దర్యాప్తు

మాధవధార, న్యూస్‌టుడే: ఇటీవల జ్ఞానాపురం వద్ద ఓ ప్రైవేట్ స్థలంలో గంజాయి మొక్కలు బయటపడటంతో శుక్రవారం కంచరపాలెం సీఐ కె.రవికుమార్, రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించారు. సుమారు 13 ఎకరాలు ఒక బిషప్ పేరు మీద ఉందని, ప్రస్తుతం ఇక్కడ ఖాళీగా ఉండటంతో చుట్టుపక్కల ప్రజలు నడకదారిగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో పలురకాల పిచ్చి మొక్కల మధ్యలో రెండు అనుమానిత గంజాయి మొక్కలను గుర్తించామని నిర్ధారణ కోసం వాటిని ల్యాబ్‌కు పంపించామన్నారు. ఉన్నతాధికారుల సూచన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ కె.రవికుమార్, రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు.

వ్యాధుల నివారణకు ప్రకృతి యోగా దివ్య ఔషధం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రకృతి చికిత్సాలయంలో శుక్రవారం ప్రకృతి యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భాజపా వైద్య విభాగం, శ్రీగాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకుడు ఎస్‌వీఎస్.ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ప్రకృతి యోగా మంచి ఔషధంగా పని చేస్తుందన్నారు. అనంతరం వైద్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, శ్రీలక్ష్మి దంపతుల్ని సత్కరించారు. నాయకులు ఆర్.రవికుమార్, బి.శ్రీహరిరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ లక్ష్మీనారాయణ, శ్రీలక్ష్మి దంపతుల్ని సత్కరిస్తున్న దృశ్యం

శాకంబరిగా పార్వతీదేవి

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 14వ వార్డు నరసింహనగర్ శివారు గణేష్‌నగర్‌లోని త్రిముఖ విఘ్నేశ్వర పంచాయతన దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చొప్పల్లి భాస్కరరావు, వి.ఎస్.కుమార్ ఆధ్వర్యంలో ఆలయంలో కొలువైన పార్వతీదేవిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో శాకంబరిగా అలంకరించారు. ఆలయ అధ్యక్షుడు టి.ఎస్.ఎన్.మూర్తి, కార్యదర్శి ఎం.ఎస్.ప్రకాశరావు, కోశాధికారి ఎం.రంగారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్పందనకు వందనం

న్యూస్‌టుడే, జగదాంబకూడలి

✦ జీవీఎంసీ 36వ వార్డు గొడారిగోతులు వీధిలోని చెత్తకుండీ వద్ద పేరుకుపోయిన వ్యర్థాల సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి శుభ్రత పనులు చేయించారు.

✦ జీవీఎంసీ 37వ వార్డు గొల్లవీధి భజన కోవెల వద్ద రాత్రి సమయాల్లో ఆకతాయిల బెడద ఎక్కువైందన్న సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు ఒకటో పట్టణ సీఐ జీడీ.బాబు స్పందించారు. తమ సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేసి, ఆకతాయి చర్యలను నియంత్రిస్తున్నారు.

కొత్త విద్యుత్తు స్తంభం ఏర్పాటు: మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీ ప్రధాన కూడలి వద్ద తుప్పుపట్టి కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇనుప స్తంభాన్ని తొలగించి వాటిస్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు. గతంలో స్తంభం సమస్యపై 'ఈనాడు'లో పొంచి ఉన్న ప్రమాదం శీర్షికతో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఎన్‌జీజీఓస్‌కాలనీ నివాసిత సంక్షేమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ట్రాలర్ ఢీకొని ఉద్యోగి మృతి

మాధవధార, న్యూస్‌టుడే: ట్రాలర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఉద్యోగి మృతి చెందిన ఘటన షీలానగర్ నుంచి పోర్టు అనుసంధానంగా ఉన్న రహదారిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పరవాడ మండలం గొర్లెవానిపాలెంలో నివాసముంటున్న ముచ్చుల అశోక్‌రెడ్డి(45) పోర్టులోని ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి విధులకు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా షీలానగర్ నుంచి పోర్టుకు వెళ్లే రహదారిలో వంతెన నిర్మాణ పనులు జరుగుతుండటంతో వంతెన కింద నుంచి వెళ్తుండగా మారుతి సర్కిల్ వద్ద వెనుక నుంచి వచ్చిన ట్రాలర్ అశోక్‌రెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. అశోక్‌రెడ్డి కిందపడిపోవడంతో ట్రాలర్ అతని పైనుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎయిర్‌పోర్టు పోలీసులు అక్కడకు చేరుకొని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈయనకు భార్య లలిత, కుమార్తె(ఇంటర్), కుమారుడు(ఏడో తరగతి) ఉన్నారు. ఇంటి యజమాని ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

అశోక్‌రెడ్డి (పాతచిత్రం)

లేఅవుట్లలో చురుగ్గా గృహ నిర్మాణాలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా వ్యాప్తంగా అర్హులకు కేటాయించిన పలు లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని ఏపీ గృహనిర్మాణ సంస్థ పీడీ చందక సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జులై 8న పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి విశాఖలో సమీక్ష నిర్వహించారన్నారు. లేఅవుట్‌లలో ఎంతమేరకు పనులు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఎంత వరకు జరిగిందో వివరించామన్నారు. గుత్తేదారులతో సమావేశం ఏర్పాటు చేసి లక్ష్యాలను వివరించామన్నారు. ప్రతినెల గుత్తేదారులతో ఎంవీపీకాలనీ సెక్టార్-12 కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి ఇళ్ల నిర్మాణ పురోగతి గురించి తెలుసుకుంటున్నామన్నారు. వెనుకబడి ఉన్న లేఅవుట్‌లకు అధికారులను పంపించి తనిఖీలు చేయిస్తామని చెప్పారు.

పాఠశాలకు వ్యాయామ పరికరాల వితరణ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే వ్యాయామం, చదువుపై దృష్టి సారించి దేశ అభివృద్ధికి పాటుపడాలని జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి పేర్కొన్నారు. పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ సురభి సభ్యులు వ్యాయామ పరికరాలను అందజేశారు. క్లబ్ అధ్యక్షురాలు టి.సత్యశ్రీ, లక్ష్మీదేవి, కార్యదర్శి ఎం.హర్ష, కోశాధికారి ఎం.వి.వి.అశోక్, మహిళా ప్రతినిధి పిల్లి రమణితో కలసి శుక్రవారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకుమారి క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రత్నం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పరికరాలను ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయిని, తదితరులు

రాజీతో కేసుల పరిష్కారం

గాజువాక, న్యూస్‌టుడే : ఇరువర్గాల మధ్య రాజీమార్గంతో కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలని 8వ అదనపు జిల్లా జడ్జి ఎస్.కవిత అన్నారు. శుక్రవారం గాజువాక కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి పలు అంశాలపై మాట్లాడారు. మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, అదనపు జిల్లా జడ్జి జి.షణ్ముఖరావు ఆధ్వర్యంలో కక్షిదారులకు వివిధ అంశాలను వివరించారు. న్యాయమూర్తి వెంకటశేషమ్మ, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

11వ వర్ధంతి

కీ.శే. కిలపర్తి అప్పలనాయుడు గారు
టిడిపి మాజీ అధ్యక్షులు, 45వ వార్డు
జననం: 08-07-1982
మరణం: 12-07-2014

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మీరు చిన్నవయస్సులోనే రాజకీయ రంగంలో ఓ వెలుగు వెలిగి ఎన్నో ఉన్నత పదవులు అధిరోహిస్తారనుకున్న మాకు మరియు 45వ వార్డు ప్రజలకు మీ మరణం తీరనిలోటు. మా నుండి దూరమై నేటికి 11 సంవత్సరములైనా మీ మధుర జ్ఞాపకాలతో...

భార్య: కిలపర్తి రూప
కుటుంబ సభ్యులు
45వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు

ఇంటింటికీ తిరిగి.. పథకాలు వివరించి..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 44వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెం(పెద్దూరు)లో శుక్రవారం తెదేపా రాష్ట్ర బి.సి.సెల్ ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేష్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి.నజీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు షేక్ సోనా, పందిరిపల్లి శ్రీను, మోహన్‌రావు, కాళ్ల శ్రీనివాస్, రెడ్డి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల అందజేస్తున్న ఎం.డి.నజీర్, కొయిలాడ వెంకటేష్ తదితరులు

నిరుద్యోగ యువతకు క్విజ్ పోటీలు

సీతంపేట, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా శ్రీనగర్‌లోని విశాఖ పౌర గ్రంథాలయంలో క్విజ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. గ్రంథాలయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి.వి.సూర్యారావు క్విజ్ మాస్టర్‌గా వ్యవహరిస్తూ వర్తమాన అంశాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, చరిత్ర, రాజ్యాంగం, భారత ఆర్థిక వ్యవస్థ, భూగోళ విజ్ఞానం మొదలైన విషయాలపై ప్రశ్నలు సంధించారు. 50 మంది ఆరు బృందాలుగా ఏర్పడి ఈ పోటీలో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమాన్ని గ్రంథపాలకులు దుర్గారాణి, రామలక్ష్మి పర్యవేక్షించారు.

విజేతలతో క్విజ్ నిర్వాహకుడు సూర్యారావు

బ్యాంకు రుణాలపై శిక్షణ

అక్కిరెడ్డిపాలెం (ఆటోనగర్), న్యూస్‌టుడే : కెనరా బ్యాంక్, ఎంఎస్ఎంఈ సులభ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఆటోనగర్ వాసీ సమావేశ మందిరంలో ఎంఎస్ఎంఈ మెగా క్లస్టర్ సమావేశం నిర్వహించారు. కెనరా బ్యాంక్ ఏజీఎం మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పారిశ్రామికవేత్తలు, ఖాతాదారులతో మాట్లాడారు. బ్యాంకు రుణాలు, రాయితీలపై అవగాహన పెంచుకుని, సులువుగా సేవలు పొందాలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు జీవీవీ.ప్రసాద్, రాజశేఖర్, ఎంఎస్ఎంఈ ఏడీ చంద్రమౌళి, వాసీ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, కెనరా బ్యాంక్ చట్టివానిపాలెం బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

లీగల్ ప్రకటన

[illegible]

Date: 11-7-2025
K. DAKSHINA MURTHY (KDM), Advocate
Flat No. II/V, Sowmith Apartments, # 12-1-16,
Kannayyapeta, Visakhapatnam.Cell:9848146393

గిరిజన విద్యార్థుల సహాయానికి నిర్ణయం

మురళీనగర్, న్యూస్‌టుడే: మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు కె.మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. గిరిజన గ్రామాలైన మాడుగుల, కొత్తపాలెం ప్రాంతాల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, అట్టలు అందజేయాలని సభ్యులంతా నిర్ణయించారు. అనంతరం నడవండి-నడిపించండి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నడక ప్రాముఖ్యాన్ని బహుళ అంతస్తుల ప్రాంగణంలో నివాసితులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి పి.కమల, పూర్వ అధ్యక్షురాలు ఎం.శేషామణి, డి.శిరీష తదితరులు పాల్గొన్నారు.

నడకపై అవగాహన కల్పిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: వాసవ్య మహిళా మండలి, కుషాల్ మెటర్నిటీ మెంటల్ హెల్త్ కార్యకర్తలు కంచరపాలెం మెట్టు వద్ద శుక్రవారం మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రుతుక్రమంలో, మెనోపాజ్ సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆ సమయంలో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ముందుగానే గుర్తించి అవసరమైన నివారణ, వైద్య చికిత్సలు తీసుకోవాలన్నారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న వాసవ్య మహిళా మండలి, కుషాల్ బృందం సభ్యులు

పొగాకు నిర్మూలనకు సంతకాల సేకరణ

సీతంపేట, న్యూస్‌టుడే: పొగాకు వాడకం వల్ల జరిగే నష్టాలను ప్రజల్లో అవగాహన కల్పించి నిర్మూలనపై ప్రజల సంతకాలను సేకరించే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో చేపట్టారు. ఈ మేరకు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం గోడపై సంతకాల సేకరణ చేపట్టారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంతకం చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

మార్కెట్‌లో దుకాణాల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక కణితి మార్కెట్ రోడ్డులో అనధికార దుకాణాలు, అడ్డదిడ్డ పార్కింగ్ సమస్యపై గురువారం 'ఈనాడు'లో 'మారని తీరు. . బజారు రోడ్డులో బేజారు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి శుక్రవారం ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు స్పందించారు. తమ సిబ్బందితో కొత్త గాజువాక నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు ఉన్న అనధికార దుకాణాలు తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా మార్జిన్లు వేశారు. వ్యాపారులు రహదారిపైకి రాకుండా సూచనలు ఇచ్చారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న సీఐ కోటేశ్వరరావు

'మహిళలంటే వైకాపా నాయకులకు చిన్నచూపు'

గోపాలపట్నం: కోవూరు తెదేపా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దారుణమని, ఇది రాజకీయ వ్యవస్థకే కళంకమని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. శుక్రవారం గోపాలపట్నంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీలో, మీడియా ముందు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసే నాయకులను రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరించాలన్నారు. పైశాచిక ఆనందం కోసం వైకాపా నాయకులు మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. దీంతో రాజకీయాల్లోకి మహిళలు రావాలంటే బయపడుతున్నారన్నారు. వైకాపా నీచ సంస్కృతిని ప్రజలు ఛీదరించుకుంటున్నారని పేర్కొన్నారు. సింహాచలం గిరిప్రదక్షిణను విజయవంతం చేసిన నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 32 కిలోమీటర్ల పొడవునా భక్తులకు స్వచ్ఛంద సంస్థలు, యువత సేవలు అందజేయడం అభినందనీయమన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, న్యూస్‌టుడే: **సమస్య:** జీవీఎంసీ 73వ వార్డు వుడాకాలనీ అయ్యప్పస్వామి ఆలయ సమీపంలోని గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి, మురుగు నీరు ముందుకెళ్లడం లేదు. –బి.సాయి, వుడాకాలనీ, **సమాధానం:** జేసీబీతో పూడిక వ్యర్థాలు తీయిస్తాం. –డాక్టర్ కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్, **?:** బీసీరోడ్డు భానోజీతోట ప్రాంతంలో ఎగువ ప్రాంతాలకు కుళాయిల ద్వారా నీటి సరఫరా సరిగా జరగడం లేదు. –అన్నాజీరావు, బీసీరోడ్డు **✔:** నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. –కేదార్‌నాథ్, ఏఈ

వ్యర్థాల గుట్టలు తొలగించారు..!

స్పందనకు వందనం

కైలాస్‌నగర్ (గాజువాక), న్యూస్‌టుడే: గాజువాక పరిసరాల్లో అపరిశుభ్రతపై ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు జీవీఎంసీ ప్రజా ఆరోగ్య సిబ్బంది స్పందించారు. శుక్రవారం కణితి రోడ్డు, కైలాస్‌నగర్, బీసీరోడ్డు, సీతారామ్‌నగర్‌లో ప్రత్యేక శుభ్రత పనులు చేపట్టారు.

నిర్వహణ లేక నిరుపయోగం..!

కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని స్థానికుల డిమాండ్

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి కూడలిలోని ఎన్టీఆర్ పార్కుకు నిర్వహణ లేక అధ్వానంగా మారింది. ఇక్కడ రూ. లక్షల వ్యయంతో నిర్మించిన దుకాణ సముదాయం నిరుపయోగంగా ఉంది.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచిపోయినా స్థానిక ప్రజాప్రతినిధులు పార్కు నిర్వహణపై దృష్టి సారించకపోవడంతో అభివృద్ధి అడుగులు పడటం లేదు. పదేళ్ల పాటు ఎంతోమందికి ఆనందం, ఆహ్లాదం అందించిన పార్కు నేడు దయనీయస్థితికి చేరింది.

ఇదీ పరిస్థితి...!: సుమారు ఇరవై ఏళ్ల కిందట అగనంపూడి ప్రాంతం పరవాడ శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఉండేది. నాటి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎంపీ గంటా శ్రీనివాసరావు నేతృత్వంలో ఎన్టీఆర్ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో పార్కును ప్రారంభించారు.

★ అప్పట్లోనే రూ. 2. 50 లక్షల వ్యయంతో ప్రత్యేకంగా దుకాణ సముదాయం నిర్మించారు. పిల్లలు, యువకులు ఆడుకునేందుకు వీలుగా క్రీడా పరికరాలు కొనుగోలు చేసి,

ఎన్టీఆర్ పార్కులో మూతపడిన దుకాణ సముదాయం

అమర్చారు. ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలు నాటి పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు.

★ పార్కులో దుకాణాలను అద్దెకు ఇవ్వడం ద్వారా వచ్చే ఆదాయంతో నిర్వహణ చేపట్టాలని నిర్ణయించారు. తొలుత కొంతకాలం కార్యకలాపాలు బాగానే కొనసాగాయి. ఆ తర్వాత ప్రభుత్వాలు మారడంతో పట్టించుకునే వారే కరవయ్యారు. అలా దుకాణాలు మూతపడడంతో ఆదాయం లేక చేతులెత్తేశారు. క్రీడా పరికరాలు పాడయ్యాయి. పచ్చని మొక్కలు కనుమరుగయ్యాయి.

ఎమ్మెల్యే చొరవ చూపితే...: ఆ తర్వాత జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో అగనంపూడి ప్రాంతం గాజువాక నియోజకవర్గంలోకి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరడంతో ఎన్టీఆర్ పార్కు అభివృద్ధిపై స్థానికుల్లో ఆశలు చిగురించాయి. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించి, మెరుగైన నిర్వహణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దుకాణ సముదాయానికి మరమ్మతులు చేయిస్తే.. మళ్లీ ఆదాయం వస్తుందని, తద్వారా పార్కుకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

సాగని పనులు.. కదలని వాహనాలు

దర్పణం

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే : భూగర్భ పైపులైన్ల కోసం తవ్విన గోతుల్ని నెల రోజుల నుంచి అలాగే వదిలేశారు. పనులు ముందుకు సాగకపోవడంతో నిత్యం గాజువాక సమీప చినగంట్యాడ జగ్గుసెంటర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. శుక్రవారం ఉదయం ఓ లారీ మున్సిపల్ రోడ్డు నుంచి కణితిరోడ్డులోకి మలుపు తిరుగుతున్న క్రమంలో పైపులైన్ గొయ్యి వద్ద ముందుకు వెళ్లే వీల్లేక నిలిచిపోయింది. దీంతో ఇతర వాహనాలు ఒకదాని వెనుక మరొకటి నిలిచిపోయాయి. రోజూ ఉదయం, సాయంత్రం ఇదే పరిస్థితి ఎదురవుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి... పైపులైన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

జగ్గుసెంటర్ వద్ద నిలిచిన ట్రాఫిక్

హాకర్‌జోన్‌లో ఆక్రమణల తొలగింపు

సింధియా (జవహర్‌నగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెం వ్యాపార సముదాయంలోని హాకర్ జోన్‌లో ఆక్రమణలను శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది తొలగించారు. 2013లో ఈ వ్యాపార సముదాయంలో దుకాణదారులకు పార్కింగ్ ప్రదేశాన్ని కేటాయించారు. తర్వాత ఆ ప్రదేశంలో పలువురు దుకాణాలను ఏర్పాటు చేశారు. వ్యాపారుల కోసం హాకర్ జోన్ నిర్మించినా అక్కడికి ఎవరూ వెళ్లలేదు. దీంతో దాన్ని కొంత మంది ఆక్రమించారు. రాత్రిపూట ఆకతాయిలు, మందుబాబులు, గంజాయి తాగే వారికి అడ్డాగా మారింది. స్థానికుల ఫిర్యాదు మేరకు జీవీఎంసీ ఉద్యోగులు హాకర్‌జోన్‌లోని ఆక్రమణలను తొలగించారు.

బాలల ఆటలకు చోటేది..?

మైదానంలోకి చేరిన మురుగునీరు

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఖాళీ ప్రాంగణంలో నిత్యం విద్యార్థులు ఆటలాడుతుంటారు. ఆ ప్రాంగణంలో అనధికార వాహనాల పార్కింగ్‌తో పాటు, పశువుల తిష్టతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. దీంతో వర్షం కురిసినప్పుడల్లా నీరంతా అక్కడే నిల్వ ఉంటూ బురద పేరుకుపోతోంది. ఈ సమస్యను పరిష్కరించాలని పాఠశాల హెచ్ఎం కాంతం, పీడీ ఇస్మాయిల్, ఇతర ఉపాధ్యాయులు కోరుతున్నారు. గురువారం పాఠశాలలో జరిగిన సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు సమస్య వివరించారు.

అటు వెళ్తే.. 'దిమ్మె' తిరగాల్సిందే!

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదగంట్యాడ సమీప దల్లివానిపాలెం ప్రధాన రహదారిలో ఉన్న తాగునీటి పైపులైను వాల్వు రక్షణకు ఇటీవల జీవీఎంసీ సిబ్బంది నిర్మించిన సిమెంట్ దిమ్మె ప్రమాదకరంగా మారింది. దీంతో నిత్యం రాకపోకలు సాగించేవారు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతంలో ఈ ప్రాంతంలో చిన్న వాల్వు ఉండేది. నీటి సరఫరాలో సమస్యల్ని పరిష్కరించేలా పిట్ వాల్వు ఏర్పాటు చేసి.. దానిపై సిమెంటు దిమ్మె నిర్మించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టానుసారంగా పనులు చేపట్టారని, నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

దల్లివానిపాలెం రహదారిపై ప్రమాదకరంగా ఇలా...

బాధ్యతగా.. గోతుల పూడ్చివేత

అక్కిరెడ్డిపాలెం (శీలానగర్), న్యూస్‌టుడే: శీలానగర్ కూడలి నుంచి నరవ వైపు, విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల వైపు వెళ్లే రహదారులు గోతులతో అధ్వానంగా మారాయి. దీంతో నిత్యం రాకపోకలు సాగించే విద్యార్థులు, వివిధ సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్పందించిన ఎస్టీబీఎల్ ఛైర్మన్ గుత్తికొండ బాబాజీ శుక్రవారం సిబ్బందితో మరమ్మతు పనులు చేయించారు. సుమారు మూడు కిలోమీటర్ల రహదారిలో ఉన్న గోతులు కాంక్రీట్ మిక్సర్ వేసి, చదును చేయించారు. ఆయా పనుల్ని ఎస్టీబీఎల్ ఉద్యోగి గంగా మహేశ్ పర్యవేక్షించారు. గోతుల పూడ్చివేతతో రాకపోకలు సాగించే వారు ఎస్టీబీఎల్ సేవల్ని ప్రశంసించారు.

పనులు చేస్తున్న కార్మికులు

రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లు అందజేత

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నారని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. శుక్రవారం గోపాలపట్నం పెట్రోల్ బంకు కూడలి సమీపంలోని ఓ ప్రైవేట్ కల్యాణమండపంలో 89, 90, 91, 92వ వార్డులకు చెందిన ఆర్పీ(మెప్మా రిసోర్స్ పర్సన్స్)లకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. డ్వాక్రా మహిళలు వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిడ్కో ఇళ్లను వచ్చే పండగలోపు లబ్ధిదారులకు అప్పగిస్తామని తెలిపారు. కార్పొరేటర్లు వెంకటరమేశ్, బొమ్మిడి రమణ, ఏపీడీ చిరంజీవి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు అందుకున్న ఆర్పీలతో ఎమ్మెల్యే గణబాబు, తదితరులు

మరిడిమాంబ ఆలయానికి వితరణ

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి కొండయ్యవలస కాలనీలోని మరిడిమాంబ ఆలయానికి శుక్రవారం మకర తోరణం వితరణగా ఇచ్చారు. దాత దాట్ల సుబ్రహ్మణ్యం రాజు దంపతులు రూ. 15వేలతో చేయించిన మకర తోరణాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందించారు. కార్యక్రమంలో ప్రతినిధులు బి. శ్రీను, బి. కన్నారావు, ఎస్. నర్సింగరావు, ఎస్. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ప్రతినిధులకు మకరతోరణం అందిస్తున్న దాతలు

శాకంబరిగా దుర్గమాంబ

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి కూడలిలోని శ్రీ దుర్గమాంబ ఆలయంలో అమ్మవారిని శుక్రవారం శాకంబరిగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ బొర్రమాంబ పారాయణ సేవా సమితి మహిళలు లలిత, విష్ణు సహస్రనామ పారాయణం చదివి వినిపించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి పాలన

మాట్లాడుతున్న మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి చిత్రంలో ఎమ్మెల్సీ చిరంజీవిరావు, ఎమ్మెల్యే గణబాబు తదితరులు

మల్కాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనా పథకాలను పెట్టిస్తున్నారని మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. 62వ వార్డు త్రినాథపురంలో శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో దెబ్బతిన్న రాష్ట్రం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కారణంగా కోలుకుంటోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం, అమలు చేసిన హామీలను ఎమ్మెల్సీ పీవీఎన్ చిరంజీవిరావు వివరించారు. చంద్రబాబు పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబు అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి నాయకులు మురిపల్లి కామరాజు, బొప్పన సత్యనారాయణ, నీలాపు జోగి, శీల రత్నం, కోటేశ్వర రాము, లక్ష్మి, దిలీప్, చంద్రశేఖర్, గంగాధర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన ప్రజలు

చోదకులకు వాహనాల అప్పగింత

గోపాలపట్నం, న్యూస్‌టుడే: సింహాచలం గిరిప్రదక్షిణ సందర్భంగా పలువురు భక్తులు వాహనాలను పోగొట్టుకున్నారు. కొంత మంది పార్కింగ్ ప్రదేశాలను మరిచిపోవడం, బండి పెట్టిన చోట లేకపోవడంతో గోపాలపట్నం క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఎస్సై గోవిందమ్మ, సిబ్బందితో కలిసి ఆయా వాహనాలను గుర్తించారు. శుక్రవారం ఫిర్యాదుదారులకు వాటిని అప్పగించారు.

చోదకులకు తాళాలు అందజేస్తున్న క్రైం ఏఎస్సై గోవిందమ్మ, సిబ్బంది

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని కణితి ఉన్నత పాఠశాల ఇంఛార్జి హెచ్ఎం అన్నారు. శుక్రవారం పాఠశాలలో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మానవత్వ సేవా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి నగదు అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

సాయినాథునికి పూజలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక సమతా నగర్ శిర్డీ సాయి శాంతి ధామంలో గురుపౌర్ణమి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం బాబాకు ప్రత్యేక ఆరాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కొల్లి సత్యంబాబు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 74వ వార్డు సిద్ధేశ్వరంలో నూతన రామాలయం నిర్మాణానికి 64వ వార్డు వైకాపా అధ్యక్షుడు ధర్మాల శ్రీను రూ. 75 వేలు ఆర్థికసాయం అందజేశారు. శుక్రవారం పెదగంట్యాడలో నిర్వహించిన కార్యక్రమంలో వైకాపా సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీకి నగదు అందించారు.

నగదు అందజేస్తున్న దేవన్‌రెడ్డి తదితరులు

ఎస్టీబీఎల్‌లో సినిమాలు

స్క్రీన్-1: కుబేరా, స్క్రీన్-2: స్పైడర్‌మ్యాన్ స్క్రీన్-3: 100, స్క్రీన్-4: ఓ భామా.. అయ్యో రామ

రాజీతో కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న అదనపు జడ్జి కవిత, చిత్రంలో షణ్ముఖరావు, తదితరులు

గాజువాక, న్యూస్‌టుడే : ఇరువర్గాల మధ్య రాజీ మార్గంతో కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలని 8వ అదనపు జిల్లా జడ్జి ఎస్. కవిత అన్నారు. శుక్రవారం గాజువాక కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి పలు అంశాలపై మాట్లాడారు. మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, అదనపు జిల్లా జడ్జి జి. షణ్ముఖరావు ఆధ్వర్యంలో కక్షిదారులకు వివిధ అంశాలను వివరించారు. న్యాయమూర్తి వెంకటశేషమ్మ, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

'ప్రజల్లోకి.. ప్రభుత్వ పథకాలు'

గాజువాక, న్యూస్‌టుడే : కూటమి ఏడాది పాలనను పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సుపరిపాలన-తొలి అడుగు' కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వార్డు పరిశీలకుల పాత్ర కీలకమని గాజువాక తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గాజువాక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ వార్డులకు పరిశీలకులను నియమించారు. అనంతరం ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ... అన్ని వార్డుల్లోనూ చురుగ్గా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ నాయకులు రతన్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాదుల శ్రీనివాస్

అప్రమత్తతతో సీజనల్ వ్యాధులు దూరం

కరపత్రాలు ప్రదర్శిస్తున్న కార్పొరేటర్ బొండా జగన్, తదితరులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. శుక్రవారం కణితి హైస్కూల్‌లో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డు నాయకులు విజయరామరాజు, ప్రకాష్, కనకరాజు, ఆనంద్‌కుమార్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ అప్పారావు, తిరుమలనగర్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లతో పేదలపై ఆర్థిక భారం: సీపీఎం

మల్కాపురం, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించి, ఇళ్లలో బిగించకుండా అడ్డుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పిలుపునిచ్చారు. 63వ వార్డు కాకరలోవలో శుక్రవారం సీపీఎం నాయకులు నిర్వహించిన పాదయాత్రలో జగ్గునాయుడు మాట్లాడారు. స్మార్ట్ మీటర్లతో పేదలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. విద్యుత్తు కావాలంటే రీఛార్జ్ చేసుకోవాలని, బ్యాలెన్స్ అయిపోగానే సరఫరా నిలిపేస్తారన్నారు. పెంచిన విద్యుత్తు ఛార్జీలను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. నాయకులు పెంటారావు, నిలయ్యరాజు, ఈశ్వరరావు, రామారావు, వాసు, నరేష్, ఆదినారాయణ పాల్గొన్నారు.

పైపులైన్లకు మరమ్మతులు.. నిలిచిన నీటి సరఫరా

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 90, 91వ వార్డు లక్ష్మీనగర్ కొండవాలు ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లు దెబ్బతిన్నాయి. దీంతో జీవీఎంసీ అధికారులు శుక్రవారం సాయంత్రం వరకు తాగునీటి సరఫరా నిలిపివేసి పైపులైనుకు మరమ్మతులు చేపట్టారు. తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పైపులైన్లకు మరమ్మతులు చేపడుతున్నామని సమాచారం ఇవ్వకుండా నీటి సరఫరా నిలిపేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పనులు చేస్తున్న సిబ్బంది

IN THE HON'BLE COURT OF THE SPECIAL JUDGE FOR TRIAL AND DISPOSAL OF COMMERCIAL DISPUTES AT: VISAKHAPATNAM
Between: C.O.S. 07/2025
M/s. Chikkala Naidu & Co.
a Partnership Firm, Rep. by its Managing Partner
Sri Chikkala Ravi Naidu ...Plaintiff
And
Karusudi Satya Suresh ...Defendant
SUMMONS
To, The Defendant:
Karusudi Satya Suresh, S/o. Late K. Veerraju, aged 54 years, R/at Flat No.212, M.K. Grand, Sheela Nagar, Visakhapatnam-530 012.
Please take notice that the above suit is filed against you for recovery of a sum of Rs.1,41,59,751/- (Rupees: One Crore Forty One Lakhs Fifty Nine Thousand Seven Hundred and Fifty One Only) with subsequent interest and costs and the matter stands posted to 31-07-2025 for your appearance either in person or through an Advocate at 10:30 A.M. failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.
(By Order of the Hon'ble Court)
S. ARUN DEV &
K. RAJA GOPALA RAO, Advocates
Visakhapatnam. Cell: 98483 66903

బ్యాంకు రుణాలు, రాయితీలపై అవగాహన

అక్కిరెడ్డిపాలెం (ఆటోనగర్), న్యూస్‌టుడే : కెనరా బ్యాంక్, ఎంఎస్ఎంఈ సులభ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఆటోనగర్ వాసీ సమావేశ మందిరంలో ఎంఎస్ఎంఈ మెగా క్లస్టర్ సమావేశం నిర్వహించారు. కెనరా బ్యాంక్ ఏజీఎం మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పారిశ్రామికవేత్తలు, ఖాతాదారులతో మాట్లాడారు. బ్యాంకు రుణాలు, రాయితీలపై అవగాహన పెంచుకుని, సులువుగా సేవలు పొందాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు జీవీవీ.ప్రసాద్, రాజశేఖర్, ఎంఎస్ఎంఈ ఏడీ చంద్రమౌళి, వాసీ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, కెనరా బ్యాంక్ చట్టివానిపాలెం బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెనరా బ్యాంక్ ఏజీఎం మధుసూదన్‌రెడ్డి

తరగతుల ప్రారంభానికి కృషి

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కునగరం విశాఖ విమల విద్యాలయంలో తరగతుల నిర్వహణ లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా శుక్రవారం ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఉక్కు అధికారులు, డియోస్ ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎయిడెడ్ అనుమతులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, వెంటనే తరగతులు ప్రారంభించాలని ఎమ్మెల్సీ సూచించారు. సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో చర్చిస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు

మహిళల స్వీయ ఆరోగ్యంపై శ్రద్ధ

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : నిత్యం పని ఒత్తిడిలో ఉండే మహిళలు స్వీయ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, కుటుంబ ఆరోగ్యంపై దృష్టి సారించాలని అనుసాగర్ ఫిట్‌నెస్ వరల్డ్ (ఏఎస్ఎఫ్‌డబ్ల్యూ) వ్యవస్థాపకురాలు అనురూప అన్నారు. శుక్రవారం ఉక్కునగరంలో మహిళలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని.. ఆరోగ్యం, వ్యాయామం, యోగా తదితర అంశాలపై మాట్లాడారు. కార్యక్రమానికి ప్రత్యేక దుస్తుల్లో హాజరైన మహిళలు కాసేపు నృత్య ప్రదర్శనలతో ఉత్సాహంగా గడిపారు.



కార్యక్రమానికి హాజరైన మహిళలు

క్షయవ్యాధిపై నియంత్రణే లక్ష్యం

మల్కాపురం, న్యూస్‌టుడే: క్షయవ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని కార్పొరేటర్ గల్లా చిన్నా అన్నారు. 63వ వార్డు జైఆంధ్రకాలనీలో శుక్రవారం జిల్లా లెప్రసీ, టీబీ విభాగ వైద్యాధికారి మనోహర్ ఆధ్వర్యంలో జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నా మాట్లాడుతూ సరైన అవగాహన లేకపోవడం వల్లే చాలా మంది క్షయవ్యాధి బారిన పడుతున్నారన్నారు. ప్రాథమిక దశలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో డాక్టరు మనోహర్ బీపీ, మధుమేహం, రక్త పరీక్షలు చేశారు.

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: గోపాలపట్నం ప్రభుత్వ ఆసుపత్రి టీబీ విభాగం ఆధ్వర్యంలో స్థానిక రైతుబజార్‌లో రైతులకు క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. పలువురి రైతులకు కఫం పరీక్షలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకులోయ అందాలు తిలకించేందుకు వచ్చిన కొత్త జంట రోడ్డు ప్రమాదానికి గురైంది. స్థానికుల వివరాల ప్రకారం.. విశాఖపట్నంలోని గాజువాకకు చెందిన పల్లవి దంపతులు శుక్రవారం బైకుపై అరకులోయ వచ్చారు. చాపరాయి జలవిహారిని తిలకించేందుకు అరకు నుంచి బయలుదేరారు. మార్గమధ్యలోని పంతల చింత మలుపులో కుక్క అడ్డుగా రావడంతో బైకు అదుపుతప్పింది. ఈ ప్రమాదంలో దంపతులకు గాయాలయ్యాయి. పల్లవి తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతుండగా ప్రైవేటు వాహనంలో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

తీవ్రంగా గాయపడిన పల్లవి

ప్రారంభోత్సవ ఆహ్వాన శుభాకాంక్షలు
తేది. 12-07-2025 స్థిరవారం (శనివారం)
green trends
UNISEX HAIR & STYLE SALON
ప్రారంభకులు
ఉదయం గం॥ 10.30 ని॥లకు
పద్మశ్రీ ఫంక్షన్ హాల్ వద్ద, చినగంట్యాడలో
సెల్: 8367293949
సాయంత్రం గం॥ 3.30 ని॥లకు
విశాఖ హాస్పటల్ ప్రక్కన, కూర్మన్నపాలెంలో
సెల్: 6309622722
ప్రారంభోత్సవ ఆఫర్
అన్ని రకాల సెలూన్ సర్వీస్‌లపై 30% డిస్కౌంట్ Conditions Apply
సురభి (సినీ నటి)
అందరికీ ఇదియే మా ఆహ్వానం
మేనేజ్‌మెంట్: గ్రీన్ ట్రెండ్స్, చినగంట్యాడ, కూర్మన్నపాలెం

(c) eenadu

శాకంబరి శరణు శరణు

ఆషాఢ మాసం సందర్భంగా జామిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీ మాతను శుక్రవారం అర్చకుడు మధ్వరావు రవికుమార్ ఆధ్వర్యంలో వివిధ కూరగాయలతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ సన్నిధిలో మహిళలు సామూహికంగా లలితా సహస్రనామ పారాయణం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వాసవీ మాతను దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, జామి

జిందాల్ రైతులకు వారంలోగా పరిహారం

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: జిందాల్ భూములకు సంబంధించి మిగిలిన రైతులకు వారం రోజుల్లో పరిహారాన్ని అందజేయాలని కలెక్టర్ అంబేడ్కర్ ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబరులో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు జరిగిన చెల్లింపులు, బకాయిలపై ఆరా తీశారు. 28 ఎకరాల అసైన్డ్ భూములకు సంబంధించి 12 మందికి పరిహారం ఇవ్వాల్సి ఉందని చెప్పారు. భూములు తీసుకున్న సమయంలో ప్రభుత్వ నిర్ణయించిన పరిహారం మాత్రమే అందజేస్తామని ప్రకటించారు. గొట్టిపుటాపుట్లు, స్థలాలు కోల్పోయిన వారిని ఆదుకోవాలని జిందాల్ ప్రతినిధులను సూచించారు. జేసీ సేతు మాధవన్, ఆర్డీవో కీర్తి, ఎస్.కోట తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీతో 'ఈనాడు' ఫోన్-ఇన్ సాగిందిలా..

అక్రమార్కులకు హెచ్చరిక.. బాధితులకు భరోసా..!



'ఫోన్-ఇన్'లో సమస్యలు నమోదు చేసుకుంటున్న ఎస్పీ వకుల్ జిందాల్

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

ఈనాడు, విజయనగరం: ఉద్యోగాలిప్పిస్తామని మోసాలు.. గంజాయి, అమ్మకాలు.. ఆకతాయిల వేధింపులు.. ట్రాఫిక్ సమస్యలు.. ప్రమాదాలు.. భూ ఆక్రమణలు, ఆర్థిక నేరాలు.. ఇలా జిల్లాలోని ఎన్నో సమస్యలు ఎస్పీ వకుల్ జిందాల్ దృష్టికి వచ్చాయి. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 'ఫోన్-ఇన్' కార్యక్రమాన్ని జిల్లావాసులు సద్వినియోగం చేసుకున్నారు. కాల్‌చేసిన వారిలో హోం మంత్రి వంగలపూడి అనిత సైతం ఉండడం గమనార్హం.

? గజపతినగరం కూడలిలో వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి. - కొల్లూరు కొండరాజు

ఎస్పీ: ➡ పంచాయతీ, ఎన్‌హెచ్ అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతాం.

? విజయనగరంలోని కన్యకాపరమేశ్వరి ఆలయ సమీపంలో ఆటోలను అడ్డంగా పెట్టి, ఇతర వాహనాలు వెళ్లకుండా చేస్తున్నారు. - శివప్రసాద్, విజయనగరం

➡ ఆటో చోదకులకు కౌన్సెలింగ్ ఇస్తాం.

? వ్యవసాయ భూముల్లో రూ.30 వేల విలువైన మోటారు ఇంజిన్ పోయింది. - చంద్రశేఖర్, బొండపల్లి

➡ అక్కడి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతాం.

? 2018లో వివాహం జరిగింది. మనస్పర్థలతో 2023లో పుట్టింటికి వచ్చేశా. అత్తింటివారు పిల్లలను తీసుకెళ్లిపోయారు. వారిని కలిసేందుకు కూడా అవకాశం ఇవ్వడం లేదు. - టి.సంధ్యారాణి, గాజులరేగ

➡ రెండో పట్టణ పోలీసు స్టేషన్‌కు వెళ్లండి. మీ భర్తను పిలిపించి మాట్లాడతాం.

? దాసన్నపేట నుంచి ఎర్రచెరువు వరకు వేగని యంత్రికలను ఆకతాయిలు తొలగిస్తున్నారు. - ఎ.వేణుగోపాలరావు, రింగ్‌రోడ్డు

➡ ఆకతాయిలపై చర్యలు తీసుకుంటాం.

? కొత్తవలస వారపు సంతలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటోంది. - రామకృష్ణ, కొత్తవలస

➡ అక్కడి సీఐతో మాట్లాడి, సమస్య లేకుండా చూస్తాం.

? నా భార్యను ఓ సంస్థలో ఏజెంటుగా చేర్పిస్తానని చెప్పి, అజయ్‌వర్మ అనే వ్యక్తి రూ.లక్ష తీసుకొని తిరిగి చెల్లించలేదు. - పి.సింహాచలం, విజయనగరం పట్టణం

➡ కేసు నమోదు చేసి, చర్యలు తీసుకుంటాం.

? మా ఇంట్లో జరిగిన చోరీలో బంగారం, వెండి వస్తువులు పోయాయి. న్యాయం చేయాలి. - ఎర్రినాయుడు, సోంపురం

➡ సొత్తు రికవరీకి ఎస్.కోట గ్రామీణ సీఐను ఆదేశించాం.

? నా భార్య పేరిట లోచర్లలో వ్యవసాయ భూమి ఉంది. సాగును కొందరు అడ్డుకుంటున్నారు. - జి.కృష్ణ, తెర్లాం

➡ తెర్లాం పోలీసులకు ఫిర్యాదు చేయండి. చట్ట పరిధిలో చర్యలు చేపడతాం.

? సిటీస్టాండులో లౌడ్ స్పీకర్లు పెడుతున్నారు. తోపుడు బళ్ల వల్ల ఇబ్బంది ఎదురవుతోంది. ● రింగురోడ్డులోని వెంకన్న ఆలయం వద్ద బస్సులు ఆపడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. - శుభం శ్రీనివాస్, దేవీ నాగరాజు, విజయనగరం

➡ అక్కడి వారికి అవగాహన కల్పించేలా చూస్తాం. ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం.

? కుమిలి మార్గంలోని మద్యం దుకాణం వద్ద రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - కామేశ్వరరావు, డెంకాడ

➡ చర్యలు చేపట్టాలని విజయనగరం గ్రామీణ పోలీసులను ఆదేశించాం.

? కామాక్షినగర్, లోవర్ ట్యాంకు బండ్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. - జె.నర్సింగరావు, సాంబశివరావు, విజయనగరం

➡ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.

? ఉద్యోగి పేరిట గజపతినగరానికి చెందిన కె.వెంకట సాయిరాం రూ.25 లక్షలు తీసుకుని బెదిరిస్తున్నాడు. - జగదీశ్, గజపతినగరం

➡ గజపతినగరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. చట్టపరంగా చర్యలు చేపడతాం.

? రాజాంలో కొందరు ఆటో చోదకులు గంజాయికి అలవాటు పడి ఇబ్బంది పెడుతున్నారు. - చిట్టిబాబు, రాజాం

➡ ఆకస్మిక దాడులతో కఠిన చర్యలు తీసుకుంటాం.

? రేగిడి పరిసరాల్లో చోరీలు పెరుగుతున్నాయి. - వెంకటరమణ, రేగిడి

➡ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తాం.

? విశాఖలోని మా స్థలాన్ని ఆక్రమించుకునేందుకు జామికి చెందిన కొందరు తప్పుడు పత్రాలు సృష్టించారు. - యుగంధర్‌రెడ్డి, విశాఖపట్నం

➡ తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై కేసు నమోదు చేయాలని జామి ఎస్సైని ఆదేశించాం.

? గజపతినగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, ఇతర దుకాణాల వద్ద రహదారిని వ్యాపారులు ఆక్రమించారు. - స్థానికుడు

➡ తొలగించేలా అధికారులతో మాట్లాడతాం.

పేగుబంధం.. పెంచలేక దూరం

● రూ.లక్షకు పసికందు విక్రయం?

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఆడబిడ్డగా పుట్టడం, నాలుగో సంతానం కావడం, పేదరికం కారణంగా ఓ పసికందును శాపమైంది. ఆ కారణంగా తల్లిదండ్రుల నుంచి దూరమైంది. మరో కుటుంబానికి రూ.లక్షకు అమ్ముడుపోయింది. ఈ అమానవీయ ఘటన విజయనగరం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. నగరంలోని బుంగవీధికి చెందిన దంపతులు దినసరి కూలీలు. వారికి ఒక మగ పిల్లాడు.. ఇద్దరు కుమార్తెలు సంతానం కాగా.. ఇటీవల మరో పాప పుట్టింది. పేదరికం కారణంగా పెంచలేనని భావించి, బంధువుల ద్వారా ఒడిశాలోని కటక్ ప్రాంతానికి చెందిన దంపతులకు వారం కిందట బిడ్డను విక్రయించినట్లు శుక్రవారం వెలుగులోకి వచ్చింది. దీనిపై జిల్లా బాలల సంరక్షణ సమితి విభాగం అధికారులను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. విక్రయ విషయం తెలియలేదని, దర్యాప్తు చేసి, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పీఏసీఎస్ అధ్యక్షులు వీరే

చీపురుపల్లి, గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు సేవలందించే ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల (పీఏసీఎస్) అధ్యక్షుల నియామకానికి పచ్చజెండా ఊపింది. అధ్యక్షుడితో పాటు ఇద్దరు సభ్యులతో కూడలిన త్రిసభ్య పాలకమండలిని నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. రెండో విడతలో విజయనగరం, గజపతినగరం, చీపురుపల్లి, రాజాం నియోజకవర్గాల్లోని 16 పీఏసీఎస్‌లకు అధ్యక్షులుగా నియమితులైన వారి వివరాలివీ..

సొసైటీ	అధ్యక్షుడు
గాజులరేగ	కోరాడ వెంకట్రావు
జొన్నవలస	పి.అప్పలనర్సింహరాజు
గంట్యాడ	బూడి అప్పలనాయుడు(గాంధీ)
పోరలి అగ్రహారం	వంగపండు అలివేణి
కెల్ల	కె.విమలారాణి
గూడెం	పిల్లా అప్పలనాయుడు
తెట్టంగి	తిరుమలరాజు కిరణ్‌కుమార్
రామలింగాపురం	ఇప్పిలి సురేష్
పెదనడిపల్లి	అలమండ నర్సింహమూర్తి
బొండపల్లి	శంభాన సూర్యనారాయణ
మెరకముడిదాం	ముదునూరు కృష్ణమూర్తిరాజు
శాతంవలస	పిన్నింటి అప్పలనాయుడు
సోమలింగాపురం	శివ్వూరి వెంకటపతిరాజు
రాజాం	వంగ గోవిందరావు
రేగిడి	కర్నేన మహేశ్వరరావు
శివ్వాం	బెజ్జిపురపు రవికుమార్

ఉద్యోగులకు అండగా ఉంటాం

మాట్లాడుతున్న ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

విజయనగరం ఉడాకాలనీ: ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటూ, వారికి రావాల్సిన ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఏపీఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, డి.వి.రమణ తెలిపారు. ఇటీవల ఎన్నికైన వీరు శుక్రవారం జిల్లాకు చేరుకోగా.. వివిధ సంఘాల నాయకులు స్వాగతం పలికారు. జడ్పీ కార్యాలయం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన అభినందన సభలో వారిద్దరూ మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగులు దాచుకున్న డబ్బులు చెల్లించలేదని, కూటమి ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరిస్తుందని భావిస్తున్నామన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బాషా, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

3.. 6.. 9..

సాధనచేస్తే మనమే మేటి

న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

మూడు.. ఆరు.. తొమ్మిది.. తరగతులు చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు రాష్ట్ర సగటుతో పోలిస్తే ఉమ్మడి జిల్లాల సగటు బాగున్నా.. ఇంకాస్త కష్టించాలంటూ జాతీయ విద్య పరిశోధన శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్టీ) 'పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్' నివేదిక స్పష్టం చేస్తోంది.

గతేడాది డిసెంబరులో ఎన్‌సీఈఆర్టీ ఎంపిక చేసిన పాఠశాలల్లో పై మూడు తరగతులకు సంబంధించి వివిధ సబ్జెక్టుల్లో పలువురు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఆ ఫలితాలను కొద్ది రోజుల క్రితం వెల్లడించారు. నివేదికలో రాష్ట్ర సగటుతో పోలిస్తే విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల సగటు సంతృప్తికర ఫలితాలను ఇచ్చింది. ఈ సామర్థ్యాలను మరింత మెరుగు పరచాలని నివేదిక సూచించింది.

➤ తొమ్మిదో తరగతికి వస్తే మాతృభాష రాష్ట్ర సరాసరి 50 శాతంగా నమోదైతే విజయనగరంలో 58 శాతంతో ముందుంది. గణితంలోనూ ఆరు శాతం అధికంగానే నిలిచింది.

➤ మూడో తరగతికి సంబంధించి రాష్ట్ర సగటుతో పోలిస్తే మాతృభాష, గణితంలో జిల్లా రెండు శాతం అధిక అభ్యసన సామర్థ్యాలతో ముందుంది.

➤ ఆరో తరగతికి వస్తే మాతృభాషలో రాష్ట్ర సగటుకన్నా అధికంగా అయిదు శాతం, గణితంలో తొమ్మిది శాతం అభ్యసన సామర్థ్యాలతో నిలిచింది. ఈవీఎస్‌లో రాష్ట్ర సరాసరి 40 శాతం ఉంటే జిల్లా అయిదు శాతం ఫలితాలతో ముందుంది.

సర్వే సాగిందిలా..	విజయనగరం	పార్వతీపురం మన్యం
మొత్తం పాఠశాలలు	93	83
పాల్గొన్న ఉపాధ్యాయులు	337	276
సర్వేలో పాల్గొన్న విద్యార్థులు	2,409	2,264

వివిధ సబ్జెక్టుల్లో జిల్లా, రాష్ట్ర సగటు(శాతాల్లో) ఇలా

సబ్జెక్టు	జిల్లా	రాష్ట్రం
మూడో తరగతి		
మాతృభాష	66	64
గణితం	63	61
ఆరో తరగతి		
మాతృభాష	53	48
గణితం	50	41
ఈవీఎస్	45	40
తొమ్మిదో తరగతి		
మాతృభాష	58	50
గణితం	41	35
సామాన్యశాస్త్రం	40	36
సాంఘికశాస్త్రం	40	37

అట్టడుగు నుంచి అద్వితీయానికి

● పారిశుద్ధ్యం మెరుగులో విజయనగరం

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

పరిశుభ్రంగా నగరంలోని ఓ వీధి

విజయనగరం ఒకప్పుడు వ్యర్థాలకు నిలయం. ఏ ప్రాంతానికి వెళ్లినా చెత్త, చెదారాలే. దీంతో పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో నాటి పురపాలిక సంఘం ఆరోపణలు ఎదుర్కొనేది. నగరపాలిక స్థాయికి ఎదిగినా పరిస్థితి మారలేదు. ఏ సర్వే జరిగినా అట్టడుగున ఉండేది. ప్రస్తుతం సేవలు మెరుగు పడుతున్నాయి. ఏ అంశంలోనైనా సంస్థ మొదటి పది స్థానాల్లో నిలుస్తోంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 17 నగరపాలికల్లో చేపట్టిన ఐవీఆర్ఎస్ సర్వేలో రెండో స్థానం సాధించింది. మెరుగైన సేవల వైపు అడుగులు వేస్తోంది.

నగరంలో నిత్యం 124 టన్నుల మేర చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో 96 శాతానికి పైగా జిందాల్ విద్యుదుత్పత్తి కేంద్రానికి తరలిస్తున్నారు. మిగిలినదాన్ని డంపింగ్ యార్డులో పోగు చేస్తూ, కొంత పునర్వినియోగానికి ఉపయోగిస్తున్నారు. తడిచెత్తతో ఎరువు తయారు చేస్తున్నారు. 24 గంటలూ షిఫ్ట్ విధానంలో కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు.

వర్షాకాలానికి ముందే..

సంస్థ పరిధిలో 360 కి.మీ మేర కాలువలున్నాయి. వర్షాకాలానికి ముందే వాటిల్లో పూడిక తొలగించారు. ప్రతి 10 రోజులకోసారి పరిశీలిస్తారు. 480 కి.మీ.లు విస్తరించిన ఉన్న రహదారులను శుభ్రం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్నవారితో పాటు అదనంగా 45 మంది పారిశుద్ధ్య కార్మికులను ఒప్పంద ప్రాతిపదికన తీసుకునేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

సంకల్ప బలం ఇదీ..

- ఒప్పంద కార్మికులు: 430
- రెగ్యులర్: 181
- స్వీపింగ్ యంత్రాలు: 02
- ఫాగింగ్ పరికరాలు: 10
- డంపర్ బిన్లు: 98
- పుష్‌కార్టులు: 100

క్షేత్రస్థాయి పర్యటనలతో

రోజూ ఓ సచివాలయం పరిధిలో పర్యటిస్తూ, సమస్యలను గుర్తించి, కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరిస్తున్నాం. ఈ ప్రక్రియలో సహాయ కమిషనర్లు, ప్రజారోగ్య అధికారి, సూపర్ వైజర్లు సైతం భాగస్వాములవుతున్నారు. దీంతో మెరుగైన ఫలితాలు దక్కుతున్నాయి. తదుపరి సర్వేలో తొలిస్థానం సాధించే దిశగా ముందుకెళ్తున్నాం.

– పి.నల్లనయ్య, కమిషనర్

నాన్నను రోడ్డున పడేశారు..

80 ఏళ్ల వృద్ధుడి ఆవేదన

ఈ వృద్ధుడి పేరు పిల్లా సన్యాసిరావు. స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని రమణయ్యపేట. అక్కడే ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేసేవారు. ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితం రాజాం వచ్చారు. ఒక మిల్లు వద్ద(రుణ లావాదేవీల్లో ఓ బ్యాంకు స్వాధీనం చేసుకున్నది) కాపలాదారుగా ఉండేవారు. భార్య పద్మావతి మూడేళ్ల క్రితం కాలం చేయడంతో ఒంటరయ్యారు. మిల్లు లావాదేవీలు కొలిక్కి రావడంతో ఇతని ఉద్యోగం పోయింది. వృద్ధుడికి ముగ్గురు కుమారులు. విజయవాడ, హైదరాబాద్, రాజాంలోని ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్నారు. రాజాంలోని కుమారుడి చెంతన ఉండగా.. 'నువ్వు ఉంటే నా భార్య నన్ను వదిలేస్తానంటోంది' అని చెప్పడంతో సన్యాసిరావు నిర్ఘాంత పోయాడు. వేరే ఇంట్లో అద్దెకుండేంత ఆర్థిక స్థోమత లేదు. దీంతో పట్టణంలోని చీపురుపల్లి రహదారిలో మెహర్‌బాబా కాలనీకి వెళ్లే దారిలో వాణిజ్య సముదాయం అరుగుపై 15 రోజులుగా తల దాచుకుంటున్నారు. ఇతని పరిస్థితి గమనించిన కాలనీవాసులు పూటకొకరు ముందుకొచ్చి అన్నంపెట్టి కడుపు నింపారు. జీవిత చరమాంకాన అయినవారు రోడ్డున పడేశారని శుక్రవారం 'న్యూస్‌టుడే' ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువుల కోసం స్వగ్రామంలో ఉన్న రెండు ఇళ్లు అమ్మేశానని, ప్రభుత్వం ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను నెలకు రూ.4 వేలుతోనే బతుకుతున్నానని కన్నీరుమున్నీరయ్యారు. రాజాం పురపాలిక కొండంపేటలోని అనాథ వృద్ధాశ్రమంలో నిర్వాహకుడు శ్రీనివాస్ వృద్ధుడికి ఆశ్రయం కల్పించారు. దుస్తులు మార్పించి సపర్యలు చేశారు. ఇందులో సామాజిక కార్యకర్తలు పెంకి చైతన్యకుమార్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, రాజాం

అక్రమ వసూళ్లు.. అడిగితే దాడులు!

● టోల్‌ప్లాజా సిబ్బంది తీరుపై లారీ డ్రైవర్ల ఆందోళన

టోల్‌ప్లాజా వద్ద ఘర్షణ పడుతున్న లారీ డ్రైవర్లు, టోల్‌ప్లాజా సిబ్బంది

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలం నాతవలస టోల్‌ప్లాజా సిబ్బంది రాత్రి సమయాల్లో లారీ డ్రైవర్ల నుంచి అక్రమంగా నగదు వసూలు చేస్తున్నారంటూ లారీ యాజమాన్య సంఘం నాయకులు, చోదకులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఇరువర్గాల ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల వివరాల మేరకు... కాటా డిస్‌ప్లేలు మరమ్మతులకు గురయ్యాయని చెప్పి అంతర్రాష్ట్ర లారీల నుంచి సిబ్బంది రూ.వేలల్లో నగదు వసూలు చేస్తున్నారంటూ లారీ యాజమాన్య సంఘ ప్రతినిధులు, చోదకులు టోల్‌గేట్ వద్ద ఆందోళనకు దిగారు. సిబ్బంది వారిని అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం పెరిగి పరిస్థితి ఘర్షణకు దారితీసింది. ఎస్సై సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.

చర్చలతో సమస్యకు పరిష్కారం

లారీ యాజమాన్య సంఘం రాష్ట్ర ప్రతినిధులు, టోల్‌ప్లాజా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ఏఐ ఎక్స్‌పర్ట్ బి.తిరుపతిరావు డెంకాడ పోలీసు స్టేషన్‌లో భోగాపురం గ్రామీణ సీఐ జి.రామకృష్ణ, ఎస్సై సన్యాసినాయుడుతో చర్చలు జరిపారు. లారీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహారథి మాట్లాడుతూ ఈ నెల 9న రాత్రి విశాఖ నుంచి శ్రీకాకుళం వైపు అధిక లోడుతో వెళ్తున్న లారీని కొందరు టోల్‌గేట్ సిబ్బంది అడ్డుకుని కర్రలతో దాడి చేసి, అక్రమంగా నగదు వసూలు చేశారన్నారు. అదే సమయంలో కారులో వెళ్తున్న తాను చూసి ప్రశ్నిస్తే.. తనపైనా దాడికి యత్నించారని ఆరోపించారు. యాజమాన్యం తీరుపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. శ్రీకాకుళం నుంచి వచ్చిన తూనికలు, కొలతల అధికారి పి.వి.రంగారెడ్డికి పనిచేయని కాటాల గురించి మహారథి, సంఘం సంయుక్త కార్యదర్శి బి.శేషగిరి వివరించారు. కంప్యూటరైజ్డ్ కాటాలు అమర్చే వరకు ఎలాంటి రుసుములు వసూలు చేయబోమని టోల్‌ప్లాజా ప్రతినిధులు చెప్పడంతో సమస్య సద్దుమణిగింది.



అన్నదాత ఆశలకు బీటలు



గజపతినగరం మండలం కాలంరాజుపేటలో బీటలు వారిన నారు మడి

నారుకు నీరందక అవస్థ

న్యూస్‌టుడే– సంతకవిటి, గజపతినగరం

రైతన్నలకు ఈ ఏడాది ఆదిలోనే అవస్థలు తప్పడం లేదు. పది రోజుల కిందటి వరకూ తేలికపాటి వర్షాలు పడడం.. సాగునీటి వనరుల నుంచి ముందుగా కాలువలకు జలాలు విడుదల చేస్తామని అధికారులు చెప్పడంతో కర్షకులు ఖరీఫ్‌నకు సంబంధించి నారుమడులు సిద్ధం చేశారు. జిల్లాలో వారం రోజులుగా ఎండల తీవ్రత అధికంగా ఉంది. చినుకు జాడలేదు. కాలువల ద్వారా సైతం నీరు రాకపోవడంతో గజపతినగరం, సంతకవిటి మండలాల్లో నారుమడులు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాటిని కాపాడుకునేందుకు నానాపాట్లు పడుతున్నారు. వీలున్నచోట దూరప్రాంతాల నుంచి పైపులు ద్వారా నీటిని తెచ్చి తడుపుతున్నారు.

సంతకవిటి మండలం ఎంఆర్ అగ్రహారంలో పైపు ద్వారా తడులు అందిస్తూ..

➤ సంతకవిటి మండలంలో మడ్డువలస కాలువల ద్వారా 14,500, నారాయణపురం కుడి ప్రధాన కాలువ ద్వారా 5,500, సాయన్నగెడ్డ, చిన్న, పెద్ద కెనాల్, ఎండువాని కాలువల ద్వారా మూడు వేల ఎకరాలకు ఖరీఫ్‌లో సాగు నీరు అందాల్సిఉంది. ఈ నెల 7న హడావుడిగా మడ్డువలస నీటిని విడుదల చేసిన అధికారులు మరమ్మతు పనుల పేరిట మళ్లీ నిలిపేశారు. ఈ నెల 15 తరువాత సాగునీరు విడుదల చేస్తామని మడ్డువలస డీఈఈ నాగేశ్వరరావు తెలిపారు.

➤ గజపతినగరం మండలం పిడిశీల, కాలంరాజుపేట, డోలపాలెం గ్రామాల్లోని పొలాలను మండల వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్ పరిశీలించారు. 13-0-45 ఎరువును లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి నారు తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు.

(c) eenadu

మక్కువ రోడ్డులో ముప్పుతిప్పలు

సాలూరు పట్టణం నుంచి మక్కువ వెళ్లే రోడ్డు దారుణంగా మారింది. పార్వతీపురం మన్యం జిల్లాలోని కీలకమైన మార్గాల్లో ఇదొకటి. నిత్యం వేలాది వాహనాలు ఇటుగా రాకపోకలు సాగిస్తాయి. అయితే ఈ దారిలో వెళ్లాలంటేనే ప్రయాణికులు, చోదకులు వణికిపోతున్నారు. అడుగుకో గుంత కనిపిస్తోంది. వాటిని తప్పించే క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆటోలు, ద్విచక్రవాహనాలు ఎప్పటికప్పుడే మరమ్మతులకు గురై షెడ్లకు చేరుతున్నాయి. అభివృద్ధికి గతంలో నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులు రూ.56 కోట్లు మంజూరయ్యాయి. వైకాపా హయాంలో రూ.5.50 కోట్ల విలువైన పనులే జరిగాయి. వాటికి సైతం సకాలంలో బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు వెనకడుగు వేస్తున్నారు. తాజాగా రూ.23 కోట్లతో బాగు చేయాలని గిరిజన సంక్షేమశాఖ అధికారులు నిర్ణయించారు. నిధులు మంజూరైతేగానీ ఈ కష్టాలు తప్పవు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, తాత్కాలిక మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ ఏఈ విజయ్‌కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

– న్యూస్‌టుడే, సాలూరు



సాలూరు పురపాలిక పరిధిలోని మక్కువ బైపాస్ రోడ్డులో ఇలా..

ముగడవలస గ్రామ సమీపంలో ఏర్పడిన భారీ గుంతలు

అయినోళ్లకు దూరంగా.. అవస్థలకు దగ్గరగా

న్యూస్‌టుడే– రాజాం గ్రామీణం

రాజాం మండలం పొగిరిలో ఉన్న లెప్రసీ ఆసుపత్రిలో రోగులను సమస్యలు వేధిస్తున్నాయి. అసలే అనారోగ్యంతో బాధపడుతున్నవారు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వైద్యాలయాన్ని 60 ఏళ్ల క్రితం డెన్మార్క్ దేశ సహకారంతో నిర్మించారు. అప్పట్లో అందుబాటులోకి వచ్చిన 11 గదులు దాదాపు శిథిలావస్థకు చేరుకున్నాయి. పై కప్పు ఊడి ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పైనుంచి నీరు పడి గదుల్లో చేరుతోంది. మరుగుదొడ్లు పూర్తిగా పాడైపోయాయి. విద్యుత్తు మోటారు గది శిథిలమవడంతో పాటు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. ఈ 20 పడకల ఆసుపత్రిలో నిత్యం 15 నుంచి 20 మంది రోగులు నిత్యం ఉంటారు. రోజువారి ఓపీ 20 వరకు ఉంటోంది. కానీ ఒక వైద్యాధికారి, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ మాత్రమే సేవలు అందిస్తున్నారు. ఫిజియోథెరపిస్టు, ఎంఎన్‌వో, రెండు స్లీపరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా సమస్యలపై వైద్యాధికారి కృష్ణమోహన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. భవనాల మరమ్మతులు, సిబ్బంది భర్తీ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. రూ.65 లక్షలతో ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.

అధ్వానంగా మరుగుదొడ్లు

ఊడిన ఆసుపత్రి పైకప్పు

కంటోన్మెంట్ శాఖలో పాస్‌పోర్టు స్లాట్లు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: తపాలాశాఖ విజయనగరం డివిజన్ పరిధిలోని 343 కార్యాలయాల్లో ఐటీ 2.0 సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి వచ్చిందని, ఇక నుంచి వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయని శాఖ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ తెలిపారు. అన్ని కార్యకలాపాలూ ఆన్‌లైన్‌లోనే జరుగుతాయన్నారు. శుక్రవారం ఎస్.కోటలోని కార్యాలయాన్ని సందర్శించి, దస్త్రాలు పరిశీలించారు. అందిస్తున్న సేవలపై సిబ్బంది, వినియోగదారులతో మాట్లాడారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. విజయనగరంలోని కంటోన్మెంట్ బ్రాంచిలో పాస్‌పోర్టు సేవా కేంద్రం ఉందని గుర్తు చేశారు. అక్కడే నేరుగా స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు. శాఖల్లోని ఆధార్ సేవా కేంద్రాల ద్వారా కొత్త కార్డులు పొందవచ్చని, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం సుకన్య సమృద్ధి యోజన డ్రైవ్ జరుగుతోందని, డివిజన్‌లో 1000 ఖాతాలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. శాఖ అందించిన ఏటీఎం కార్డుల ద్వారా ఏ బ్యాంకుల నుంచైనా డబ్బులు తీసుకోవచ్చని చెప్పారు.

ఎస్.కోటలోని కార్యాలయంలో ఆన్‌లైన్ సేవలను తనిఖీ చేస్తున్న సూపరింటెండెంటు శ్రీనివాస్

20న విజయనగరంలో పారా అథ్లెటిక్స్ పోటీలు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న జూనియర్, సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయనగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో జరగనున్నాయని ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు తెలిపారు. శుక్రవారం నగరంలోని తన కార్యాలయంలో టోర్నమెంటుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వచ్చే నెలలో జాతీయస్థాయి టోర్నమెంటు జరగనున్న నేపథ్యంలో ముందుగా జిల్లాస్థాయి మీట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 13 ఏళ్ల నుంచి 18 ఏళ్లలోపు దివ్యాంగ క్రీడాకారులు పాల్గొనవచ్చని, వివరాల కోసం 98493 77577 నంబరును సంప్రదించాలని సూచించారు. జిల్లా క్రీడా అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షుడు కె.దయానంద్, సారథి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ క్రింది చిట్ గ్రూపులు మా విజయనగరం బ్రాంచి వద్ద లభించును

చిట్ గ్రూపు	వ్యవధి నెలల్లో	నెలవారీ వాయిదా	చిట్ విలువ
LT V	50	1,00,000	50,00,000
LT CC	50	60,000	30,00,000
FT D	40	50,000	20,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000

తదుపరి వివరాల కొరకు బ్రాంచి మేనేజర్ శ్రీ S.V.V.N బాపిరాజు గారిని సంప్రదించగలరు.
మొబైల్ నెం.లు 80080-01652, 9154987886. ల్యాండ్‌లైన్: 08922-222877.

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్ లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	90	150	160

పంటలకు బీమా.. రైతుకు ధీమా!

కొత్తవలస, ఎస్.కోట, గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్‌బీవై) కింద బీమా వర్తింపజేసేందుకు పంటలను ఎంపికచేసింది. విజయనగరం జిల్లాలో వరి, మొక్కజొన్న, నువ్వు, పత్తి, పార్వతీపురం మన్యం జిల్లాలో పత్తి, అరటి పంటలను గుర్తించారు.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఏఐసీ) సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పీఎంఎఫ్‌బీవై పథకాన్ని అమలు చేస్తోంది. పత్తి, అరటి, మొక్కజొన్న, నువ్వు పంటలకు జులై 15వ తేదీలోగా, వరి పంటకు ఆగస్టు 15లోగా బీమా ప్రీమియం చెల్లించాలి.

నమోదు ఎలా?

కిసాన్ క్రెడిట్ కార్డ్(కేసీసీ)/వ్యవసాయ రుణం పొందినవారు సంబంధిత బ్యాంకు శాఖ ద్వారా బీమా పొందొచ్చు. రుణం పొందినవారు దగ్గర్లో ఉన్న బ్యాంకు/కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్‌సీ)/మీ సేవ/బీమా కంపెనీ ద్వారా నియమించిన మధ్యవర్తుల(పీఓఎస్‌పీ) సహకారంతో రైతులు నేరుగా పీఎంఎఫ్‌బీవై పోర్టల్‌లో, పీఎంఎఫ్‌బీవై మొబైల్ అప్లికేషన్ ద్వారా బీమా పొందొచ్చు.

జిల్లా	పంట	విస్తీర్ణం (హెక్టార్లలో)
విజయనగరం	వరి	91,214
	మొక్కజొన్న	12,386
	పత్తి	2,142
	నువ్వు	5,585
పార్వతీపురం	అరటి	3,913
	పత్తి	4,047

రుణం తీసుకోని వారైతే..

సమీపంలోని కామన్ సర్వీస్ కేంద్రం, సచివాలయం, తపాలా కార్యాలయంలో ఆధార్, పంట వేసిన ధ్రువపత్రాన్ని బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్‌లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి రసీదు పొందొచ్చు.

పరిహారం లెక్కించే విధానం

వాతావరణ ఆధారిత పంటల విషయంలో వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి వేగం, సాపేక్ష తేమ కారణంగా పంటలు నష్టపోతే దాన్ని అంచనా వేసి బీమా పరిహారం లెక్కించి చెల్లించనున్నారు. ప్రభుత్వం ఇచ్చే పంట కోతల ప్రయోగాల(సీసీఈ) వివరాల ప్రకారం నిర్దిష్ట దిగుబడి కంటే ఆ ఏడాది దిగుబడి తక్కువుంటే నష్టపరిహారం వస్తుందని కొత్తవలస ఏడీఏ భానులత, ఉద్యానశాఖ కురుపాం డివిజన్ అధికారిణి గిరిజ తెలిపారు.

ప్రీమియం ఇలా(ఎకరాకు రూ.లలో)..

పంట	బీమా మొత్తం	ప్రీమియం
పత్తి	38,000	1923
అరటి	60,000	3,036
వరి	40,000	200
మొక్కజొన్న	33,000	165
నువ్వు	13,000	65

ఎవరు అర్హులు..

వ్యవసాయ భూమి కలిగిన రైతులు, కౌలుదారులు ఈ పథకానికి అర్హులు.

సమర్పించాల్సిన పత్రాలు..

బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం జిరాక్స్‌లు, పంట వేసినట్లు వీఏఏ/వీహెచ్ఏ/వీఎస్ఏ ఇచ్చిన ధ్రువపత్రం సమర్పించాలి.

సిరుల తల్లికి స్వర్ణ పుష్పార్చన సేవ

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లికి ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్వర్ణ పుష్పార్చన సేవ జరిగింది. 111 బంగారు పుష్పాలతో జరిగిన ఈ అర్చనను భక్తులు కనులారా తిలకించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

పథకాల అమలు తీరు పరిశీలన

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు జాతీయ స్థాయి పర్యవేక్షణ కమిటీ(ఎన్ఎల్ఎంసీ) శుక్రవారం జిల్లాకు వచ్చింది. కలెక్టర్ అంబేడ్కర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి 10 రోజుల పర్యటన, కార్యక్రమాల వివరాలను కమిటీ సభ్యులు సునీల్ బంట, ఎన్.సింగ్ తెలియజేశారు. బాడంగి, బొబ్బిలి, విజయనగరం మండలాల్లో పర్యటించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండి సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈవో సత్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ సావిత్రి, డ్వామా పీడీ శారదాదేవి, సర్వే ఏడీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృందంతో కలెక్టర్ అంబేడ్కర్ తదితరులు

తితిదే సిబ్బంది నిజాయతీ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులు వివిధ అతిథిగృహాల్లో పోగొట్టుకున్న, మరిచిపోయిన బంగారు వస్తువులను తితిదే అధికారులు తిరిగి వారికి శుక్రవారం అప్పగించారు. స్థానిక రాంభగీచా అతిథిగృహంలో విజయనగరానికి చెందిన మాలేడా బ్రహ్మం ఇటీవల గది తీసుకున్నారు. శ్రీవారి దర్శనానంతరం ఖాళీ చేసి వెళ్లిపోయారు. గది శుభ్రం చేసేందుకు వెళ్లిన సిబ్బంది రూ.3.20 లక్షల విలువైన బంగారు గొలుసును గుర్తించారు. తితిదే అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు భక్తుడికి సమాచారం అందించారు. తితిదే మేనేజర్ కామరాజు, ఓఎస్‌వో పీజీ సురేష్ భద్రతా సిబ్బంది సమక్షంలో అందజేశారు.

బ్రహ్మంకు బంగారు గొలుసును అందజేస్తున్న తితిదే అధికారులు

రైతుల సంక్షేమమే ధ్యేయం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం కురుపాం ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ. . మార్కెట్ యార్డు అభివృద్ధే లక్ష్యంగా సభ్యులు పని చేయాలన్నారు. రైతులు పంటలను యార్డుకు తరలించి గిట్టుబాటు ధర పొందాలన్నారు. అనంతరం కమిటీ ఛైర్మన్‌గా కడ్రక కళావతి, ఉపాధ్యక్షుడిగా గౌరీ శంకరరావుతో పాటు 12 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్‌చంద్రదేవ్, ట్రైకార్ డైరెక్టర్ పి.లావణ్య, నాయకులు డి.లక్ష్మణరావు, కె.రంజిత్‌కుమార్, కె.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లొమా కోర్సులు నేర్పించబడును. అడ్మిషన్లు ప్రారంభం. Ct: సెంట్రల్ స్కూల్, బాలాజీనగర్ VZM. Ct: 9966666659, 9394789246.

REAL ESTATE

HOUSE FOR SALE

2BHK Individual House for Sale at KVR Estates, Sarika 200 Sq.yards ready to occupy. Cont: 9346295125.

LAND FOR SALE

విజయనగరం జిల్లా జామి మండలం జి. సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట ఒక్కసెంటు 1,50,000/- మరియు 5.86 ఎకరాలు వ్యవసాయ పంటపొలం ఒక్కఎకరం 35 లక్షలు అమ్మకానికి కలదు. సంప్ర. 9063890162, 8106234196.

PLOT FOR SALE

400 Sq. Yds. (200+200) (E/N/S 33 ft. Roads) 100 mts. to Vizianagaram outer Highway, S.Appalanaidu Layout, Near Ramavaram Flyover Ph: 9644433336.

విజయనగరం, రామవరం రోడ్, కలెక్టరేట్ దగ్గర, వాసవీనగర్ లేఅవుట్ నందు 220 చ.గు. దక్షిణ ముఖం గల ఇంటి స్థలం అమ్మకం నకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే ✆ 9700112125, 9597467913.

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ల శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

JOBS

మహిళలకు మంచి ఉద్యోగ అవకాశం. పోస్ట్: మేనేజర్. వయస్సు: 30+, మినిమం డిగ్రీ. రిటైర్డ్ టీచర్స్, ఏదైనా ఉద్యోగం చేస్తున్నవారు, హౌస్‌వైఫ్స్ కూడా అర్హులే. ప్యాకేజ్: 15 లక్షలు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయినవారికి మాత్రమే. Con: 7330811149.

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

విజయనగరం సాయి గోల్డెన్ మెంబర్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్స్: 05, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్:05, టెలీకాలర్స్:05, ఆఫీస్ బాయ్:01, కారుడ్రైవరు:01, అకౌంటెంట్:01 కావలెను. ట్రైనింగ్ అండ్ సపోర్ట్ కలదు. మంచి జీతం, అలవెన్స్, బోనస్, భోజనం కలదు. ✆ 8247755114, 8125159959.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్రదించండి: 9121215168.

WANTED SENIOR PHARMACIST, Computer Operator. Life Line Medical Hub, Vizianagaram, Cont. Cell: 63019 50180.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

Oyo హోటల్ రూమ్స్ (Lodge) నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ cum రూమ్ బాయ్స్ కావలెను (Age below 28). భోజనం & వసతి కలదు. MVP కాలనీ, వైజాగ్. ✆ 7036488899.

WANTED
A Leading Woman & Child Hospital in Vizianagaram required working team
1) Anaesthetist (Part/Full Time)
2) Obstetrician and Gynecology (Part/Full Time)
3) O.T. Technician
4) X-ray Technician
5) Pharmacist
6) Receptionist Female (Age:35)
VENKATAPADMA HOSPITAL
3 Lamps Jn., Vizianagaram
Cell: 9985513355, 08922-227131,225777

FACULTY/ TEACHERS

KNBR Upper Primary School, కొత్త అగ్రహారం 1వ వీధి, విజయనగరం నందు పని చేయుటకు అనుభవంగల క్వాలిఫైడ్ టీచర్స్ కావలెను. జీతం అనుభవం ఆధారంగా ఇవ్వబడును. సెల్: 9391446385.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విజయనగరం డిగ్రీ కళాశాలలో విద్యార్థులు

ఒప్పంద అధ్యాపకులు కొనసాగేనా?

ఉత్తర్వుల కోసం ఎదురుచూపు

న్యూస్‌టుడే– చీపురుపల్లి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల కొనసాగింపు ఉత్తర్వుల కోసం ఎదురు చూస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో జూన్ 16న డిగ్రీ ద్వితీయ, తృతీయ ఏడాది తరగతులు ప్రారంభమయ్యాయి. ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలో వారి సేవలను కొనసాగిస్తూ ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులిస్తుంది. ఏప్రిల్ 30 నాటికి వారి గడువు ముగిసినా.. నేటికీ ఎటువంటి సమాచారం లేదు. దీంతో విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోంది.

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 12 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. వాటిల్లో 30 మంది ఒప్పంద అధ్యాపకులు పనిచేస్తున్నారు. చాలా కళాశాలల్లో ఒప్పంద అధ్యాపకులే కీలకం. డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానం అమలవుతున్న నేపథ్యంలో అధ్యాపక పోస్టులు తగ్గిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఏటా యథావిధిగా జరిగే ఒప్పంద అధ్యాపకుల కొనసాగింపు ప్రక్రియ ఆలస్యం చేస్తుండడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు.

ఉత్తర్వులొస్తాయి..

డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల సేవల కొనసాగింపు ఉత్తర్వులు త్వరలో వస్తాయి. డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ముందే రెన్యువల్ ప్రక్రియ జరిగిపోతుంది.

– పీవీ కృష్ణాజీ, ప్రధానాచార్యుడు, జిల్లా ఐడీ డిగ్రీ కళాశాల (చీపురుపల్లి)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ప్రియుడితో మనస్పర్థలు.. యువతి ఆత్మహత్య

భోగాపురం, న్యూస్‌టుడే: ప్రియుడితో మనస్పర్థల కారణంగా ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భోగాపురం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సూర్యకుమారి వివరాల ప్రకారం నారుపేట గ్రామానికి చెందిన అట్టాడ పుష్ప(22) అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామానికి చెందిన సాయి ప్రేమించుకున్నారు. కొన్ని నెలలుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన పుష్ప గురువారం రాత్రి ఇంట్లో పంకాకు ఉరేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి, తగరపువలసలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. ఈమె ఓ ప్రైవేటు పరిశ్రమలో ఫిల్లింగ్ ఆపరేటర్‌గా విధులు నిర్వహించేది. ప్రియుడి వేధింపులే తన కుమార్తె మృతికి కారణమని ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అట్టాడ పుష్ప (పాతచిత్రం)

మనోవేదనతో వివాహిత బలవన్మరణం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మనోవేదన కారణంగా ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విజయనగరంలోని రాజీవ్‌నగర్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నెల్లిమర్ల మండలానికి చెందిన పెయింటర్ బి.సురేష్‌తో స్థానికురాలు బి.మణి(24)కి రెండేళ్ల కింద వివాహమైంది. కొన్ని రోజులుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో ఆమె రాజీవ్‌నగర్‌లోని తన సోదరి ఇంట్లో ఉంటోంది. ఇటీవల సురేష్ వద్ద పనిచేసే ఓ యువకుడితో విజయవాడ వెళ్లిన ఆమెను కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం పంకాకు ఉరేసుకుంది. సదరు యువకుడి వేధింపుల వల్లే తన కుమార్తె చనిపోయిందని ఆమె తల్లి సూర్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

ఆదుకుంటాడనుకుంటే.. అనంత లోకాలకు

కొత్తవలస, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృత్యువాత పడిన ఘటన కొత్తవలస మండలంలో జరిగింది. ఎస్సై హేమంత్ కుమార్ వివరాల ప్రకారం.. లక్కవరపుకోట మండలం భూమిరెడ్డిపాలేనికి చెందిన ఎం.శ్రీను(23), డి.అప్పలనాయుడు గురువారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై విశాఖ నుంచి గ్రామానికి బయలుదేరారు. మంగళపాలేనికి చేరుకోగానే గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో శ్రీను అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్ర గాయాలైన అప్పలనాయుడును స్థానికులు 108లో కేజీహెచ్‌కు తరలించారు. శ్రీను బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఒప్పంద కార్మికుడిగా పనిచేసేవాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. ఇద్దరు సోదరీమణులున్నారు. ఆదుకుంటాడనుకున్న వాడు అనంతలోకాలకు వెళ్లిపోవడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. అప్పలనాయుడు విశాఖ జీవీఎంసీ తరఫున వేపగుంటలో విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎం.శ్రీను (పాతచిత్రం)

200 కిలోల గంజాయి పట్టివేత

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలంలోని పెదమానాపురం సమీపంలో పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపడుతుండగా.. ఒడిశా నుంచి కారులో తరలిస్తున్న 200 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిసింది. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తప్పించుకున్న మరికొంతమంది కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారని తెలిసింది. దీనిపై పెదమానాపురం పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది. తదుపరి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని తాపీమేస్త్రీ మృత్యువాత

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని కొత్తపేట సమీపంలో లారీ ఢీకొని నెల్లిమర్ల మండలం కెల్ల గ్రామానికి చెందిన తాపీమేస్త్రీ ఎస్.ఆదినారాయణ(60) మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. పనికి వెళ్లేందుకు ఆదినారాయణ గురువారం ఉదయం తన సైకిల్‌పై వెళుతుండగా.. కొత్తపేట సమీపంలో లారీ ఢీకొంది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన అతడిని 108 వాహనంలో మహారాజా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు రెండో పట్టణ ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

మొక్కలిస్తాం రండి!!

అటవీశాఖ పిలుపు ● నర్సరీల్లో లక్షల్లో సిద్ధం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు అటవీశాఖ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ ఏడాదికి లక్షలాది మొక్కలను ఉచితంగా అందించేందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 33 నర్సరీల్లో 20 లక్షలకు పైగా అందుబాటులో ఉంచింది. ఈ ఏడాది జూన్ 5న జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నుంచే ఇస్తోంది. గత నెల రోజుల్లో సుమారు 6.50 లక్షల వరకు పంపిణీ చేసింది. మరో రెండు నెలల్లో మిగిలిన వాటిని ఇవ్వనుంది.

రైతులకు ఉచితంగా..

అన్నదాతలు, ప్రభుత్వ శాఖలకు ఉచితంగా అందిస్తున్నారు. పరిశ్రమలు, ఇతర ప్రైవేటు సంస్థల వారికి కలెక్టర్ నిర్ణయించిన కనీస ధరకు ఇస్తున్నారు. తక్కువ ధర కావడంతో స్పందన వస్తోంది.

లభించే రకాలివీ..

ప్రస్తుతం నీలగిరి, సరుగుడు, మర్రి, రావి, చింత, వేప, అశోక, మారేడు, బాదం, కానుగ, దానిమ్మ, తెల్ల మద్ది, రేలా, ఉసిరి, పనస, టేకు, నేరేడు, యేగిస, ఎర్ర చందనం ఉన్నాయి. రైతులైతే 3 వేల వరకు ఉచితంగా పట్టుకెళ్లవచ్చు. సమీపంలో ఉన్న నర్సరీలకు వెళ్లి ఆధార్, చరవాణి సంఖ్య, తెల్లరేషన్ కార్డు, వన్‌బీ వివరాలు అందించాలి. అక్కడ దొరికే ఫారాన్ని నింపితే సరిపోతుంది. రవాణా ఛార్జీలను మాత్రం భరించాలి.

ప్రభుత్వ శాఖల్లో..

ప్రభుత్వ శాఖల వారు కూడా తీసుకెళ్లొచ్చు. స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వేత్తలు, సామాజిక సేవా సంఘాలు, సామాన్య ప్రజలు సైతం ఆశ్రయించవచ్చు. ఇప్పటివరకు ఇలాంటి వారు 22 హెక్టార్లలో 13200 మొక్కలు నాటినట్లు అటవీశాఖ పేర్కొంటోంది.

మొక్కలను తరలిస్తున్న సిబ్బంది

40 లక్షల వరకు..



'ఈ ఏడాది 40 లక్షల మొక్కలు అందించాలని భావిస్తున్నాం. అడవుల్లో లక్షల వరకు నాటాలని ప్రతిపాదన ఉంది. త్వరలోనే చర్యలు తీసుకుంటాం. సెప్టెంబరు వరకు ఉచితంగా తీసుకోవచ్చు' అని డీఎఫ్‌వో కొండలరావు తెలిపారు.

(c) eenadu

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

ధర్నాలు, ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: వ్యక్తులు, సంస్థలు ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, బంద్‌లు నిర్వహించాలనుకుంటే సెక్షన్ 30, 31 పోలీసుచట్టం 1861 ప్రకారం స్థానిక సబ్‌డివిజనల్ పోలీసు అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ ఎస్.రాఘవులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాల్గొనేవారి సంఖ్య, వాహనాల వివరాలు, ఏ మార్గంలో నిర్వహిస్తారో తెలియజేస్తూ ముందుగా దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలన్నారు. ఆగస్టు 10వ తేదీ రాత్రి 10 వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయన్నారు.

మానసాదేవికి పూజలు

చీపురుపల్లి గ్రామీణం: రామలింగాపురంలోని మానసాదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. తులసి దళాలు, పూలతో అలంకరించారు.

పారిశ్రామికవాడ అభివృద్ధికి సూచనలు

పీయూసీ సమావేశంలో ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి, న్యూస్‌టుడే: పీయూసీ అధ్యక్షుడు కూన రవికుమార్ అధ్యక్షతన విశాఖ కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన పీయూసీ (పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ) సమావేశంలో ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు. బొబ్బిలి పారిశ్రామికవాడ అభివృద్ధికి సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. విశాఖ పోర్టుకు బొబ్బిలి పారిశ్రామికవాడ దగ్గరగా ఉందని, ఆ దిశగా అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని, విజయనగరం జిల్లాలోని పలు ప్రాంతాలను వీఎంఆర్‌డీఏతో అనుసంధానం చేయాలని కోరానన్నారు. బొబ్బిలి ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడినట్లు పేర్కొన్నారు.

పైపై పనులతో ప్రయోజనం కలిగేనా?

సంతకవిటి, న్యూస్‌టుడే: ఖరీఫ్ సమయం ముంచుకొచ్చింది. రైతులకు సాగునీటి కష్టాలు ఎదురవకుండా ఉండేందుకు ప్రభుత్వం రూ.లక్షల నిధులు మంజూరు చేసింది. కానీ కాలువల్లో పైపై పూడికతీత పనులు చేపడుతున్నారని రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంతకవిటి మండలంలోని మద్దువలస ప్రధాన కాలువ, ఉప కాలువల్లో పూడికతీత పనులు తూతూమంత్రంగా జరుగుతున్నాయని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ.70 లక్షలతో పూడికతీత

తాలాడ- సోమన్నపేట మధ్య మద్దువలస ప్రధాన కాలువలో పైపైన చేపట్టిన పూడికతీత పనులు

సంతకవిటి మండల పరిధిలోని మద్దువలస ప్రధాన, 24ఎల్, 25ఎల్, 28ఎల్ కాలువలు, వాటిపైన ఉన్న ఉపకాలువల్లో పూడికతీత పనులకు ప్రభుత్వం రూ.70 లక్షలు మంజూరు చేసింది. తాలాడ- సోమన్నపేట, బిల్లాణి, మామిడిపల్లి, గ్రామాల మధ్య మద్దువలస ప్రధాన కాలువలో పూడికలు తొలగించాల్సి ఉంది. కానీ అలా చేయకుండా కాలువకు ఇరువైపులా ఉన్న గట్లపై మొక్కలను, గడ్డిని పైపైనే తీస్తున్నారు. ఇదేం తీరని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలాగైతే ఆఖరి సాగు చేపట్టేదెలాగని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇబ్బంది పడుతున్నామని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం మద్దువలస డీఈఈ నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించగా.. కాలువలో నీరు ఉండటంతో యంత్రాలతో పూడికతీత పనులు చేయలేకపోతున్నామని, ఖాళీలతో పనులు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పీఎంశ్రీ పథకం.. పాఠశాలలకు వరం

కంచరాంలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్

న్యూస్‌టుడే- సంతకవిటి, రాజాం గ్రామీణం, చీపురుపల్లి గ్రామీణం

గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకాన్ని అమలు చేస్తున్నాయి. రాజాం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి, నిధులు విడుదల చేయడంతో క్రీడా మైదానాల అభివృద్ధి, ఇంకుడు గుంతలు, కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటు జరుగుతోంది. విద్యా సంవత్సరం ముగింపునాటికి అన్ని పనులు పూర్తిచేయాల్సి ఉంది. చాలా చోట్ల ఇప్పటికే పలు పనులు పూర్తి చేశారు. కొన్నిచోట్ల స్థల సమస్యతో హెచ్‌ఎంలు నిధులను వెనక్కి పంపించారు.

రూ.23.30 లక్షలతో పనులు..

రాజాం నియోజకవర్గంలోని సంతకవిటి, రాజాం, రేగిడి, వంగర మండలాల్లో ఆరు జడ్పీ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి, రూ.23.30 లక్షలు మంజూరు చేశారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు మంజూరు చేశాయి. మందరాడ, ఏవీపురం, కంచరాం, డోలపేట పాఠశాలలకు రూ.4.25 లక్షల చొప్పున వెచ్చించి ఆవరణలో పరుగుపందెం ట్రాక్, వాలీబాల్, ఖోఖో, లాంగ్‌జంప్, కబడ్డీ, బ్యాడ్మింటన్ తదితర కోర్టులు అభివృద్ధి చేశారు. ఈ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటుకు రూ.1.27 లక్షల చొప్పున కేటాయించారు. కంచరాంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. మందరాడ, ఏవీ పురం, డోలపేట పాఠశాలల్లో పనులు చేయాల్సి ఉంది.

వంగరలో నిధులు వెనక్కి..

వంగర మండలంలోని మద్దువలస సాంఘిక సంక్షేమ పాఠశాలలో పీఎంశ్రీ పథకంలో క్రీడామైదానం, మౌలిక వసతుల కల్పనకు రూ.6.25 లక్షలు మంజూరు చేశారు. నిర్మాణాలకు స్థలం లేకపోవడంతో పాఠశాల హెచ్‌ఎం నిధులను వెనక్కి పంపించినట్లు మండల విద్యాశాఖాధికారి జగదీశ్వరి తెలిపారు. ❖ రేగిడి మండలం లక్ష్మీపురం ఉన్నత పాఠశాలను రెండో విడతలో ఎంపిక చేశారు. నిధులు మంజూరు కావాల్సి ఉందని విద్యాశాఖాధికారి పి.ఎర్రయ్య తెలిపారు.

అందుబాటులోకి మైదానాలు..

గరివిడి మండలం కోనూరు పాఠశాలలో సిద్ధం చేసిన శుద్ధజల కేంద్రం

చీపురుపల్లి నియోజకవర్గంలోని గుర్ల మండలం వల్లాపురం ఉన్నత పాఠశాలలో రూ.12 లక్షలతో ప్రయోగశాల, రూ.2 లక్షలతో వాలీబాల్, త్రోబాల్, బాల్‌బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేసినట్లు హెచ్‌ఎం వి.అప్పారావు తెలిపారు. ❖ చీపురుపల్లి మండలం మెట్టపల్లి పాఠశాలలో మైదానం, ప్రత్యేకావసరాల పిల్లలకు ర్యాంపు సదుపాయం కల్పించారు. ❖ మెరకముడిదాం మండలం గర్భాం ఆదర్శ పాఠశాలలో మైదానం అభివృద్ధి పనులు జరిగాయి. కిచెన్ గార్డెన్ నిర్మాణంలో ఉందని ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. ఇంకుడు గుంతలు, కిచెన్‌గార్డెన్ పనులు కొనసాగుతున్నాయి. ❖ గరివిడి మండలం కోనూరులో ప్రయోగశాలలతో పాటు పాఠశాల భవనాలపై నుంచి వర్షపునీరు ఇంకేలా ఇంకుడు గుంతలు నిర్మించారు. క్రీడా కోర్టులు, శుద్ధ జలం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి	80085 74367
గజపతినగరం	80085 74332
రాజాం	80085 74308
గరివిడి	80085 74348

?: డోలపేట తనిఖీ కేంద్రం వద్ద కల్వర్టు పూర్తి చేసి రాజాం- పాలకొండ రహదారిలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగించాలి. **-స్థానికులు** ● కల్వర్టు పైకప్పు పూర్తయింది. అప్రోచ్ రహదారి నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకుంటున్నాం. **-నాగభూషణరావు, ర.భ. శాఖ జేఈ** - న్యూస్‌టుడే, రాజాం

?: రామభద్రపురం కూరగాయల మార్కెట్‌లో పక్కా షెడ్లు లేక ఇబ్బంది పడుతున్నాం. **- వర్తకులు** ● షెడ్లు నిర్మించడానికి పంచాయతీ నిధులు వెచ్చిస్తాం. **- ఈశ్వరరావు, సర్పంచి, మేజర్ పంచాయతీ** - న్యూస్‌టుడే, రామభద్రపురం

?: బోనంగి బీసీ వసతి గృహనికి వెళ్లే రహదారిలో తుప్పలు పెరిగాయి. **- విద్యార్థులు** ● వెంటనే తొలగిస్తాం. **- సన్యాసినాయుడు, వార్డెన్** - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

అందరికీ మెరుగైన వైద్యం.. గుర్ల: ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఉత్తరాంధ్ర విద్యార్థిని అధ్యక్షుడు సంగిరెడ్డి రమణమూర్తి అన్నారు. పాలవలసలో పైలేరియా రోగులకు ప్రభుత్వం సమకూర్చిన కిట్లను పంపిణీ చేశారు. నాయకులు పైడినాయుడు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

పనులు పూర్తికాక.. అవస్థలు తీరక

రేగిడి మండలంలోని ఆమదాలవలస గ్రామ సచివాలయ నిర్మాణం ఏళ్లుగా అసంపూర్తిగా ఉంది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవనంలోనే కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నారు. భవనం పగుళ్లు వచ్చి వర్షానికి కారిపోతోంది. నాలుగేళ్ల క్రితం సచివాలయ భవనం మంజూరైనా.. ఇంతవరకు నిర్మించకపోవడంపై స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గుత్తేదారుకు నోటీసు ఇచ్చి పూర్తయ్యేలా చూస్తామని ఎంపీడీవో శ్యామలాకుమారి అన్నారు. - న్యూస్‌టుడే, రేగిడి

భవనం పూర్తయ్యేదెన్నటికో..?

బొబ్బిలి మండలం కలవరాయిలో వైకాపా హయాంలో చేపట్టిన వెల్‌నెస్ కేంద్రం నిర్మాణం స్తంభాల దశలోనే నిలిచిపోయింది. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం, నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిపోవడంతో గుత్తేదారుడు ముఖంచాటేశారు. దీంతో స్తంభాల చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగి అధ్వానంగా తయారైంది. ప్రస్తుతం ఆరోగ్య సిబ్బంది చిన్న అద్దె గదిలో విధులు నిర్వర్తిస్తున్నారు. చాలీచాలని భవనంలో నానా అవస్థలు పడుతున్నారు. నిర్మించిన మేరకు బిల్లులు చెల్లించామని, నిధుల కోసం ప్రభుత్వానికి నివేదించామని ఏఈ రాజశేఖర్ తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

ఇలాగైతే రోగాలు రావా?

బొబ్బిలి పట్టణంలో కాలువల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పలుచోట్ల పూడిక తొలగిస్తున్నా.. మళ్లీ చేరిపోతున్నాయి. తితిదే కల్యాణ మండపం ఎదుట కాలువ నిండా పూడికలు ఉన్నాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పైవంతెనకు వెళ్లే దారిలో కాలువలపై ఉన్న పలకలు తొలగించి శుభ్రం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు మళ్లీ అదే పరిస్థితి నెలకొంది. ఇళ్ల నిర్మాణాల వ్యర్థాలు వేస్తున్నారని పలువురు వాపోతున్నారు. చెత్త వేస్తున్నవారిని గుర్తించి నోటీసులు ఇస్తున్నామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీ అన్నారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రాజాం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకటరావు అన్నారు. రాజాంలోని ఆయన కార్యాలయంలో వికాస తరంగిణి రూపొందించిన కరప్రతులను శుక్రవారం ఆవిష్కరించారు. మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో వికాస తరంగిణి కృషిని అభినందించారు. కేంద్ర కార్య నిర్వాహక కార్యదర్శి టీటీవీ రమణమూర్తి, సారథి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచి టంకాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

నిరసన శిబిరంలో కార్మికులు

గరివిడి, న్యూస్‌టుడే: ఎనిమిది నెలలుగా జీతాలు చెల్లించకపోతే కుటుంబాలతో ఎలా బతకాలంటూ గరివిడి కొండపాలెం మేజరు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు. శుక్రవారం సిటూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సిటూ కార్మిక సంఘం ప్రతినిధులు అంబల్ల గౌరినాయుడు, విశ్వనాథరాజు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేశారు. ఏటా డిపాజిట్‌గా స్వీకరించిన రూ.10 వేలు కొన్నేళ్లుగా చెల్లించలేదని, వాటిని కూడా చెల్లించాలన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

పులిగుమ్మిలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కళావెంకటరావు

మెరకముడిదాం, న్యూస్‌టుడే: అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే కళావెంకటరావు అన్నారు. శుక్రవారం పులిగుమ్మిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. తెదేపా మండలాధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు, ఏఎంసీ ఛైర్మన్ తాడ్డి చంద్రశేఖర్, కోట్ల మోతీలాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. ✻ **రామభద్రపురం, బాడంగి:** రామభద్రపురం మేజర్ పంచాయతీలో తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, బాడంగి మండలం మల్లంపేటలో బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ✻ **గరివిడి:** మహిళలకు ఆగస్టు నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెదేపా రాష్ట్ర కార్యదర్శి రామ్‌మల్లిక్‌నాయుడు తెలిపారు. దుమ్మెద, దువ్వాం, కోడూరు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

14న కేంద్ర బృందం పర్యటన

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడానికి కేంద్ర బృందం జిల్లాకు చేరుకుంది. జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, బాడంగి మండలాల్లో పర్యటించనుంది. ఆయా మండలాల్లో ఉపాధి పథకం నిధులతో చేపట్టిన గోకులాలు, నీటికుంటలు, రింగ్, సరిహద్దు కందకాలు, ఉద్యాన తోటలు తదితర పనులతో పాటు ఇళ్ల నిర్మాణాలు, పింఛన్లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించనున్నారు. 14న బొబ్బిలి మండలం వెలగవలస, గోపాలరాయుడుపేట, శివడవలస, బాడంగి మండలంలో లక్ష్మీపురం, పెద్దపల్లి గ్రామాల్లో పనులను పరిశీలిస్తారని ఎంపీడీవో రవికుమార్ తెలిపారు.

ఆగస్టు 15 వరకు పంటల బీమాకు గడువు

సంతకవిటి, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో రైతులు తమ పంటలకు తప్పనిసరిగా బీమా చేసుకోవాలని సంతకవిటి ఏవో యశ్వంత్‌రావు తెలిపారు. ఈ ఏడాది పంటలకు బీమా చెల్లించేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ సమన్వయ కమిటీ తేదీలు ప్రకటించినట్లు చెప్పారు. మొక్కజొన్నకు జులై 31 నుంచి ఆగస్టు 15 వరకూ ప్రీమియం చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు.

అబలకు అండ.. అక్రమాలకు అడ్డుకట్ట

సమావేశంలో స్వయం సహాయక సంఘ సభ్యులు

న్యూస్‌టుడే- గుర్ల

స్త్రీనిధి రుణాల చెల్లింపుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కొత్తగా స్త్రీనిధి యాప్‌ను తీసుకొస్తోంది. ఇక మీదట దీని ద్వారానే లావాదేవీలు జరగాల్సి ఉంటుంది. దీంతో అవకతవకలకు ఆస్కారం ఉండదని అధికారులు భావిస్తున్నారు.

పారదర్శకతకు పెద్దపీట..

స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం స్త్రీనిధి రుణాలు అందిస్తుంది. చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో 929 సంఘాల్లో 3359 మంది సభ్యులు రూ.24.25 కోట్ల స్త్రీనిధి రుణాలు పొందారు. మహిళలు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేటప్పుడు వీవో ఖాతాకు జమ చేస్తారు. దాన్ని తిరిగి స్త్రీనిధికి చెల్లిస్తారు. నిధులు జమచేసిన విషయాన్ని సభ్యులు వీవో ఏకు తెలియజేయాలి. ఈ విధానం ద్వారా నిధులు పక్కదారి పట్టే ఆస్కారం ఉంటుందని భావిస్తున్నారు. అందుకే కొత్తగా స్త్రీనిధి యాప్‌ను తీసుకొస్తున్నారు. దీని ద్వారా సభ్యులు ఎంత రుణం తీసుకున్నారు? ఎంత చెల్లించారు? ఇంకా ఎంత చెల్లించాల్సి ఉందనే సమాచారం ప్రతి నెలా సభ్యులకు తెలుస్తుంది. దీని వల్ల పారదర్శకతకు పెద్దపీట వేసినట్లవుతుంది.

మండలం	స్త్రీనిధి పొంది సంఘాలు	సభ్యులు	రుణాలు (రూ.కోట్లలో)
చీపురుపల్లి	243	913	6.75
గరివిడి	246	959	6.25
గుర్ల	226	820	6.25
మెరకముడిదాం	214	667	5

అక్రమాలకు చెక్..

ప్రభుత్వం వచ్చే నెల నుంచి స్త్రీనిధి యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తుంది. దీని ద్వారా సభ్యులు తీసుకున్న రుణాలు చెల్లించిన రుణాల వివరాలు తెలుస్తాయి. నగదు రహితంగా చెల్లింపులు ఉంటాయి. ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఉండదు. - భారతి, ఏపీఎం, వెలుగు

శివాలయంవీధిలో రహదారి నిర్మాణం

స్పందనకు వందనం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలో శివాలయంవీధిలో సిమెంటు రహదారి, కాలువ నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తిచేశారు. ఏళ్లుగా రాళ్లు తేలి, గోతులమయమై రాకపోకలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో పలుమార్లు ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. రూ.8 లక్షల ఉపాధి హామీ నిధులతో రహదారి, కాలువ నిర్మాణం చేపట్టారు.

ఓటర్ల నమోదు చేపట్టాలి

బీఎల్వోలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఆర్డీవో రామ్మోహనరావు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తులు స్వీకరించాలని ఆర్డీవో రామ్మోహనరావు కోరారు. మండల పరిషత్తు కార్యాలయంలో బీఎల్వోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. శిక్షణ పొందిన బీఎల్వోలకు ధ్రువపత్రాలు అందజేశారు. తహసీల్దారు శ్రీను, డీటీ గౌరీశంకరరావు పాల్గొన్నారు. ● **గజపతినగరం:** ఓటర్ల జాబితాల తయారీలో తప్పులు దొర్లితే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని నియోజకవర్గ ఈఆర్వో, ప్రత్యేక ఉపకలెక్టరు ప్రమీలా గాంధీ అన్నారు. మరుపల్లి బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన బీఎల్వోల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ● **రాజాం గ్రామీణం:** పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలని తహసీల్దారు రాజశేఖర్ అన్నారు. తహసీల్దారు కార్యాలయంలో బీఎల్వోలకు శిక్షణ ఇచ్చారు.

'రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది'

ప్రచారంలో రాజన్నదొర

మెంటాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తోంది రెడ్‌బుక్ రాజ్యాంగమని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. శుక్రవారం మండలంలోని ఇద్దనవలస గ్రామంలోని ఎస్టీ కాలనీలో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమంపై ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు.

కోళ్లఫారంను పరిశీలించిన కమిటీ సభ్యులు

కోళ్లఫారంలోని షెడ్డులు పరిశీలిస్తున్న బృంద సభ్యులు

మెంటాడ, న్యూస్‌టుడే: బిరసాడవలసకు సమీపంలో ఉన్న కోళ్లఫారాన్ని జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో నియమించిన వివిధ శాఖల అధికారులతో కూడిన బృందం శుక్రవారం పరిశీలించింది. అక్కడి భద్రతా ఏర్పాట్లు తనిఖీ చేశారు. 2.16 ఎకరాల గెడ్డ భూమి, 0.82 సెంట్లు రస్తా ఆక్రమణలను విడిచిపెట్టాలని కోళ్లఫారం నిర్వాహకులకు తహసీల్దారు అరుణకుమారి ఆదేశించారు. కాలుష్య నియంత్రణ, పశుసంవర్ధక, రెవెన్యూ, వైద్యారోగ్య, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

దొంగను పట్టుకున్న ప్రయాణికులు

రామభద్రపురం: రామభద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శుక్రవారం నగదు, ఫోన్లు దొంగలిస్తుండగా.. ప్రయాణికులు ఒకరిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కాంప్లెక్స్‌లో నిత్యం ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

బాలవికాస్ కేంద్రం ప్రారంభం

బొబ్బిలి గ్రామీణం: దిబ్బగుడివలస పంచాయతీ రాచ్చేరువలస గిరిజన గ్రామంలో సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలవికాస్ కేంద్రాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు బోధనా పరికరాలు, పుస్తకాలు అందించారు. ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారకుడు దూపం వాసు, జిల్లా ఉపాధ్యాయ కన్వీనర్ జగన్నాథం సర్పంచి రామారావు పాల్గొన్నారు.

వ్యాసరచనలో ప్రతిభ

గరివిడి: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో కొండపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.కోమలి తృతీయస్థానం సాధించినట్లు హెచ్‌ఎం రాము తెలిపారు. విజేతలకు డైట్ ప్రిన్సిపల్ రామకృష్ణ బహుమతులు అందజేశారన్నారు.

జనాభా దినోత్సవ ర్యాలీ

బొబ్బిలి: జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐటీఐ వద్ద అవగాహన ర్యాలీ జరిగింది. పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాల్సిన అవసరముందని జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు అన్నారు. రోటరీ ప్రతినిధులు శ్రీనివాసన్, శివకాంత్ పాల్గొన్నారు.

మూడో లైను ట్రయిల్ రన్

గజపతినగరం: గజపతినగరం రైల్వేస్టేషన్ నుంచి చంపావతినదిపై ఉన్న వంతెన వరకు వేసిన మూడో రైల్వే లైనులో శుక్రవారం గూడ్సు రైలుతో ట్రయిల్ రన్ వేశారు. రైల్వేగేటు వద్ద, ఇతర ప్రాంతాల్లో లైను నిర్మాణ పనులను సరిచేసేందుకు ఈ విధంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. గేటు వద్ద రహదారి ప్రయాణికులకు కాసేపు అంతరాయం కలిగింది.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

చీపురుపల్లి: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో ఎస్ఎస్ సూర్యకుమారి హెచ్చరించారు. పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. గోదాములోని నిల్వలు, పుస్తకాల్లో నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు బిల్లు తీసుకోవాలని సూచించారు.

శాస్త్రవేత్తకు ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్

రఘుపాత్రుని భీమారావు

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం మండలం బొద్దాం గ్రామానికి చెందిన శాస్త్రవేత్త రఘురామపాత్రుని భీమారావు ప్రతిష్ఠాత్మకమైన ఆసియా, పసిఫిక్ ఇంజినీరింగ్ సంస్థల ఫెడరేషన్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. ఈయన ఒడిశాలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. సొసైటీ ఫర్ మైనింగ్, మెటలర్జీ అండ్ ఎక్స్‌ప్లోరేషన్, యునైటెడ్ స్టేట్స్ సభ్యుడిగా ఎంపికయ్యారు. ఇందులో సీనియర్ కేటగిరీలో అయిదేళ్ల పాటు వ్యక్తిగత సభ్యుడిగా చేస్తారు. ఈ నెల నుంచి అమల్లోకి వస్తుంది. ఈ మేరకు మలేషియాలోని ఫెడరేషన్ ప్రతినిధులు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

పాలిటెక్నిక్ రెండో ఏడాదిలో ప్రవేశం

గజపతినగరం, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ రెండో సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తివిద్యా కోర్సుల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపల్ పీఎల్ఎన్.ప్రకాశరావు పట్నాయక్ తెలిపారు. సీఎస్ఈ నుంచి ముగ్గురు, సీఈటీ నుంచి ఏడుగురు పాలిటెక్నిక్ రెండో ఏడాదిలో ప్రవేశాలు పొందారన్నారు. రాష్ట్రంలో మొదటి, మూడో ర్యాంకులు సాధించిన ఎన్.శ్రావణ్‌కుమార్, వి.పుష్పలను అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తివిద్యా కోర్సులు చదివిన విద్యార్థులు వేలాది మంది పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరి ఉద్యోగాలు సాధిస్తున్నట్లు తెలిపారు.

సీజన్ మొదలైనా ఎరువులేవీ?

ఏఈవోను ప్రశ్నిస్తున్న సర్పంచులు

రేగిడి, న్యూస్‌టుడే: వ్యవసాయ సీజను ప్రారంభమైనా రైతుసేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఎందుకు ఉంచలేదని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఏఈవో విజయలక్ష్మిని ప్రశ్నించారు. ఎంపీపీ అప్పలనర్సమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎరువుల పంపిణీలో ఏఈవో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మొక్కజొన్న వేసిన వారికి ఇవ్వలేదని బూరాడ సర్పంచి శశిభూషణరావు ఆరోపించారు. 1బీ ఉన్నవారికి మాత్రమే ఇచ్చినట్లు ఆమె చెప్పారు. పాడైన స్తంభాలు, కాలిన ట్రాన్స్‌ఫార్మర్లు, లైట్లు వేసేందుకు ఎనర్జీ అసిస్టెంట్లు లేక పడుతున్న ఇబ్బందులను సభ్యులు ఏకరువు పెట్టారు. కొత్తగా 160 స్తంభాల మార్పిడికి ప్రతిపాదించామని, 14 చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోగా.. వాటిని కూడా అతి త్వరలో అమరుస్తామని ఏఈ సురేష్‌కుమార్ చెప్పారు. విశాఖ రహదారిలో మండల పరిధిలో మరమ్మతులు చేపడతామని ఏఈ సతీష్ సమాధానం ఇచ్చారు. ఎంపీడీవో శ్యామలా కుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

బొబ్బిలిలో సీపీఐ 14వ మహాసభలు

మహాసభల లోగో ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలిలో ఈ నెల 26, 27 తేదీలో సీపీఐ 14వ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు కార్యదర్శి రమణ తెలిపారు. శుక్రవారం వీటికి సంబంధించిన లోగోను బొబ్బిలిలో ఆవిష్కరించారు. 26న ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాల నరసింగరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుజ్జల ఈశ్వరయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు వెల్లడించారు.

మధ్యవర్తిత్వంతో వివాదాల పరిష్కారం

అవగాహన కల్పిస్తున్న జడ్జి విజయ్ రాజ్‌కుమార్

గజపతినగరం, న్యూస్‌టుడే: కక్షిదారులు చిన్నచిన్న వివాదాలను ముందస్తుగా కోర్టు పరిధిలో మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమమని భారత అత్యున్నత న్యాయస్థానం ఆలోచించి చర్యలు తీసుకుందని గజపతినగరం కోర్టు న్యాయమూర్తి ఎ.విజయ్ రాజ్‌కుమార్ అన్నారు. మండల న్యాయసేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు ఆవరణలో కక్షిదారులకు అవగాహన కల్పించారు. ఇరు వర్గాలు సమ్మతించకుంటే ఎవరికి వారు కోర్టుకు వెళ్లొచ్చన్నారు.

సేవా కార్యక్రమాలను వినియోగించుకోవాలి

విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న గోపాలరాజు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవా కార్యక్రమాలను వినియోగించుకోవాలని గజపతినగరం ఏఎంసీ ఛైర్మన్ పీవీవీ గోపాలరాజు అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు మహదేవు సాంబమూర్తి వర్ధంతి సందర్భంగా శుక్రవారం కేజీబీవీలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఏడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఎం.కృష్ణమూర్తి, చంద్రశేఖర్, ఈశ్వరరావు, ప్రిన్సిపల్ శివపద్మ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో మెరుగైన ఫలితాలు

మాట్లాడుతున్న ఎంపీపీ సులోచన

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: అధికారులు గ్రామాల్లో సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ సులోచన అన్నారు. రాజాం మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ✶ **వంగర:** ఎంపీడీవో రఘునాథాచారి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ ముఖర్జీ మాట్లాడారు. ✶ **సంతకవిటి:** పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల సిబ్బందికి జరిగిన శిక్షణ కార్యక్రమంలో చీపురుపల్లి డీఎల్‌డీవో ఎ.హేమసుందర్, ఎంపీడీవో కె.సురేష్‌కుమార్ మాట్లాడారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	8008574326
భోగాపురం	70959 54646

?: కానుకుర్తివారి వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. - స్థానికులు, విజయనగరం

★ అక్కడ దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకుంటాం. - స్రవంతి, ఏఈ, నగర పాలక సంస్థ - విజయనగరం పట్టణం

?: వేపాడ మండలంలో వావిలపాడు నుంచి దేవరాపల్లికి వెళ్లేందుకు రహదారి ఇరుకుగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. - బీల సతీష్, వావిలపాడు ★ ఈ రోడ్డు విస్తరణకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే పనులు చేయిస్తాం. - స్వామి, ర.భ శాఖ జేఈ, ఎస్.కోట. - న్యూస్‌టుడే, వేపాడ

దీపాలు వెలిగాయ్

స్పందనకు వందనం

విజయనగరం పట్టణం: విజయనగరంలోని పూల్‌బాగ్ రోడ్డులో ఉన్న లక్ష్మీగణపతికాలనీ సుబ్రహ్మణ్య స్వామి కోవెల వెనుక దారిలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ఏఈ స్రవంతి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

ముప్పు తొలగింది

విజయనగరం పట్టణం: నగరంలోని బొబ్బాదిపేటలో విద్యుత్తు తీగలపై అల్లుకున్న తీగలు, చెట్ల కొమ్మలను ఏపీఈపీడీసీఎల్ సిబ్బంది తొలగించారు. ఇక్కడి సమస్యలపై ఈనెల 9న 'ఈనాడు'లో వచ్చిన చిత్ర కథనానికి అధికారులు స్పందించి, ఈ చర్యలు చేపట్టారు.

తెరపై ఈనాడు

★ ఎన్సీఎస్: 3 బిహెచ్‌కె ★ శ్రీకృష్ణ: జురాసిక్ వరల్డ్ రీబర్త్(తెలుగు డబ్బింగ్) ★ లీలామహల్: కుబేర ★ రంజనీ స్క్రీన్-1: ఓ బామా.. అయ్యో రామ. ★ శివరంజనీ స్క్రీన్-2: కుబేర, తమ్ముడు ★ హిమగిరి: సూపర్ మ్యాన్(తెలుగు) ★ సప్తగిరి: ఓ బామా.. అయ్యో రామ

- న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే

ఈనాడు ఫోన్‌ఇన్‌లో ఎస్.కోట పంచాయతీ ఈవో

శృంగవరపుకోట మేజరు పంచాయతీలో కనీస మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రధానంగా పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేస్తామని పంచాయతీ ఈవో అనురాధ అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరిస్తున్నారు. కొందరు రోడ్లపై, కాలువల్లో వేస్తున్నారు. వారికిచ్చిన చెత్త బుట్టల్లో వేస్తే సమస్య ఉండదు. శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమంలో ఆమె ప్రజలు తెలిపిన సమస్యలకు సమాధానం చెప్పారు.

సమస్య: పట్టణంలో మయూరి హోటల్ పక్క నుంచి విద్యుత్తు కార్యాలయానికి వెళ్లే రోడ్డులో వేగని యంత్రికలు ఎత్తుగా వేశారు. దీంతో చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. - శ్రీకుమార్, ఎస్.కోట

ఈవో: స్పీడ్ బ్రేకర్లు పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

సమస్య: శ్రీనివాసాకాలనీ నుంచి టీచర్సు కాలనీకి వెళ్లే రోడ్డు మధ్యన తవ్వేసి కల్వర్టు పేరుతో పలకలు అస్తవ్యస్తంగా వేశారు. దీనికి అనుమతి ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోగలరు.

సమస్య: పుణ్యగిరి న్యూ కాలనీలో ఇళ్లకు ఇంటి పన్నులు వేస్తే పంచాయతీకి ఆదాయం వస్తుంది. అభివృద్ధి పనులకు వీలుంటుంది. -దుర్గాప్రసాద్, ఎస్.కోట

★ ఉపాధి పథకంలో పనులు చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచేస్తాం. రోడ్డు పక్కన ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. ★ తప్పకుండా చర్యలు తీసుకుంటాం. అందరూ పన్నులు కడితే అభివృద్ధికి వీలుంటుంది.

సమస్య: టీచర్సు కాలనీలో చెత్త నిర్వహణలేదు. కుళాయిలకు నీరు రావడం లేదు. - గణపతిరావు, శృంగవరపుకోట

★ చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం. ఇంటింటికీ కుళాయిల పనులు పూర్తికాగానే నీరిస్తారు.

సమస్య: పట్టణంలో ప్రభుత్వోన్నత పాఠశాల పక్కనే మాంసం విక్రయ దుకాణాల కారణంగా విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. - చిప్పాడ శేషగిరి, వార్డు సభ్యుడు, పెద్దవీధి.

★ అక్రమంగా దుకాణాల తొలగింపునకు ఎన్‌హెచ్ అధికారులు తహసీల్దారుకు లేఖ రాశారు. వీటి తొలగింపునకు త్వరలో నోటీసులిచ్చి చర్యలు చేపడతారు.

సమస్య: రైల్వే న్యూ కాలనీలో రైస్ మిల్లు వెనుక ఇళ్లకు రోడ్డు, కాలువలు లేవు. మేము తవ్వుకున్న కాలువలను కూడా పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేయడం లేదు. - కుమార్, ఎస్.కోట.

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం.

సమస్య: రాజు చెరువు వద్ద కొందరు అక్రమంగా ఇళ్లు, దుకాణాలు నిర్మించుకున్నారు. వాటికి నోటీసులిచ్చి తొలగించేలా చర్యలు తీసుకోవాలి. - శేషగిరి, పెద్దవీధి, ఎస్.కోట

★ రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఆక్రమణదారులకు నోటీసులిచ్చి ఖాళీ చేయించేలా చర్యలు తీసుకుంటాం.

సమస్య: పుణ్యగిరి న్యూ కాలనీలో రహదారుల్లేవు. వర్షమొస్తే బురదగా మారడంతో రాకపోకలకు కష్టంగా ఉంది. పిల్లలు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితి. అత్యవసర సమయాల్లో రోగులను తీసుకెళ్లాలన్నా ఆటోలు లోపలికి రావడం లేదు. కనీసం క్రషరు బుగ్గి, కంకర వేయించండి. కొత్తగా నిర్మించిన కాలువపై పలకలు వేయాలి. - దుర్గాప్రసాద్, గణపతిరావు, ప్రసాద్, దేవి, పుణ్యగిరి న్యూ కాలనీ.

ఈవో: కాలనీలో ప్రస్తుతం కాలువలు నిర్మిస్తున్నారు. ఉపాధి పథకంలో రహదారుల నిర్మాణానికి నిధుల కోసం పంచాయతీ కార్యవర్గంతో చర్చించి తీర్మానం చేస్తాం. తాత్కాలిక ఏర్పాట్లు చేస్తాం.

ఘనంగా యోగా కేంద్రం వార్షికోత్సవం

సభలో పాల్గొన్న మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే

జామి: విజినిగిరి గ్రామంలోని శ్రీయోగా కేంద్రం 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గాదె శ్రీనివాసులనాయుడు, రామా యోగా ట్రస్టు ఛైర్మన్ టి.వి.నరసింహారావు హాజరయ్యారు. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కరోనా సమయంలో యోగా వల్ల కలిగిన మేలు వివరించారు. నరసింహారావు నిత్య సాధనతో ప్రయోజనాలు వివరించారు. నిర్వాహకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ధ్యేయం

కరపత్రాలతో ప్రచారంలో పాల్గొన్న నాగార్జున, అదితి గజపతిరాజు

విజయనగరం ఉడాకాలనీ, గ్రామీణం, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విజయనగరంలోని 5, 6, 7 డివిజన్లలో ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు శుక్రవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం నవాబుపేటలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్‌గజపతిరాజు హాజరయ్యారు. నాయకులు ప్రసాదుల కనకమహాలక్ష్మి, ఐవీపీ రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు. ★ పడాలపేట, నారాయణపురంలో జరిగిన కార్యక్రమాల్లో విజయనగరం పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎమ్మెల్యే పాల్గొన్నారు. కూటమితో విజయవంతమైన పాలన సాగుతోందన్నారు. బొద్దుల నరసింగరావు, గంటా పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

మాట్లాడుతున్న టి.నరసయ్య

వైద్యవిభాగం, న్యూస్‌టుడే: నగరంలోని ఓ పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, వారి ఆరోగ్యాలను కాపాడాలని జైభీమ్‌రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టొంపల నరసయ్య డిమాండు చేశారు. శుక్రవారం విజయనగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనావాసాల మధ్య పరిశ్రమ పెట్టడం తగదన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ నెల్లిమర్ల మండలం గుషిణి పంచాయతీలో భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎం.వెంకటనాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శుక్రవారం పోలిపల్లిలో ఆయన స్వగృహంలో కార్యకర్తే అధినేత కార్యక్రమం నిర్వహించారు. రైతులు, నాయకులు భూ సమస్యలు, విమానాశ్రయ నిర్వాసితులు సమస్యలు, సీసీ రహదారులు, విద్యుత్తు సమస్యలపై వినతులు అందజేశారు.

ఇరు వర్గాలపై కేసు నమోదు

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని పాటూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో జరిగిన గొడవకు సంబంధించి ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు వల్లంపూడి ఎస్ఐ సుదర్శన్ శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఐసీడీఎస్ వియ్యంపేట సీడీపీవో ఉమాదేవి, ఏసీడీపీవో లక్ష్మీబాయి సమక్షంలో సమావేశం నిర్వహించారు. అదే సమయంలో గ్రామానికి చెందిన ద్వారపూడి రామకృష్ణతో పాటు ముగ్గురు మహిళలు కేంద్రానికి వచ్చి తనపై దౌర్జన్యం చేసి దాడిచేసినట్లు కార్యకర్త రుద్ర వెంకటలక్ష్మి ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ చెప్పారు. గర్భిణినైన తనపై కార్యకర్త మరో ఇద్దరు మహిళలు కాళ్లతో తన్నారని అదే గ్రామానికి చెందిన ద్వారపూడి స్నేహలత ఫిర్యాదుపై కేసు నమోదు చేశామన్నారు.

బ్లాక్ స్పాట్‌ల్లో హెచ్చరిక బోర్డులు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలంలో రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న విశాఖపట్నం-అరకు జాతీయ రహదారిపై మూడు ప్రమాదాల బ్లాక్ స్పాట్లను పోలీసులు గుర్తించి ప్రయాణికుల్ని అప్రమత్తం చేసే విధంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. తాడివానిపాలెం వే బ్రిడ్జి, తుమ్మికాపల్లి కూడలి, నిమ్మలపాలెం కటింగ్‌లు వద్ద వీటిని శుక్రవారం సీఐ షణ్ముఖరావు సిబ్బందితో పెట్టించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి

డెంకాడ: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను మెరుగుపరిచేలా పంచాయతీ అధికారులు, కార్యదర్శులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి డి.వి.మల్లికార్జునరావు కోరారు. చింతలవలస గ్రామాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన పారిశుద్ధ్య పనులు పరిశీలించారు.

నిరుపయోగంగా చక్రాల కుర్చీ

విజయనగరంలోని తహసీల్దారు కార్యాలయం వెనుక భాగంలో పెద్దఎత్తున వీల్‌ఛైర్లు దర్శనమిస్తున్నాయి. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలకు ఓట్లేసేందుకు వచ్చిన దివ్యాంగులు, వృద్ధుల కోసం వీటిని ఉపయోగించారు. అనంతరం ఓ గదిలో ఇలా పడేశారు. కొన్ని నెలలుగా నిరుపయోగంగా కనిపిస్తున్నాయి. వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఇస్తే దివ్యాంగులకు చేయూత నివ్వొచ్చు. పరిశీలిస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. - న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

కళ్లేపల్లిలో ముమ్మరంగా శుభ్రత పనులు

ఈనాడు కథనానికి స్పందన

ఎల్.కోట, న్యూస్‌టుడే: మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో ఎట్టకేలకు శుక్రవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పెద్ద గుంతలో ఉన్న మురుగును తొలగించడానికి జేసీబీని వినియోగిస్తున్నారు. గ్రామంలో కాలువలు లేక, పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మురుగు రోడ్డుపై నిల్వ ఉంటోంది. దీనిపై 'ఈనాడు'లో 'కళ్లేపల్లిలో పారిశుద్ధ్యం అధ్వానం' శీర్షికతో సోమవారం ఇచ్చిన కథనంపై డిప్యూటీ ఎంపీడీవో కుమార్, లీలావతి స్పందించారు. ఉదయం సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కల్వర్టు బాగు చేయడానికి చర్యలు తీసుకున్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవి

భోగాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో వివిధ అనారోగ్యాలకు గురై చికిత్స చేయించుకున్న బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే లోకం మాధవి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. శుక్రవారం ముంజేరులో ఎమ్మెల్యే స్వగృహంలో పూసపాటిరేగ మండలానికి చెందిన నడిపేన పుష్ప రూ.1,42,290, కాకి గురుమూర్తి రూ.1,15,508, నెల్లిమర్ల మండలానికి చెందిన బుగత రాజేంద్రప్రసాద్ రూ.52,646, తలాడ శ్రీను రూ.39,883, అక్షింతల పద్మావతి రూ.42,205, డెంకాడ మండలానికి చెందిన సీహెచ్. అస్మిత రూ.35,681లు అందజేశారు.

చెరుకుపల్లి కొండపై ఆక్రమణల అడ్డగింత

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని చెరుకుపల్లి కొండపై ఇటీవల ఆక్రమణలను రెవెన్యూ అధికారులు అడ్డుకుని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయినా కొందరు కొండ చదును చేస్తుండడంతో శుక్రవారం అధికారులకు వెళ్లి పనులు అడ్డుకుని, చదును చేస్తున్న యంత్రాన్ని స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషనుకు తరలించినట్లు తహసీల్దారు రమణమ్మ తెలిపారు. వీఆర్వో సంతోషి, పోలీసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

యంత్రాన్ని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు

కనకదుర్గకు మనసారె పంపించే!

ఉత్తరాంధ్ర భవానీ దీక్ష సేవా పీఠం అధ్యక్షుడు పులపా మల్లేష్ ఆధ్వర్యంలో వెయ్యిమంది భవానీ భక్తులు విజయవాడ కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించేందుకు శుక్రవారం పూసపాటిరేగ నుంచి బయలుదేరారు. ఏటా ఆషాఢ మాసంలో ఫలాలు, పిండివంటలు, వస్త్రాలు, విగ్రహం సమర్పిస్తున్న ఆనవాయితీ. ఆ మేరకు ముందస్తుగా ఆలయ ఈవో సీన నాయక్‌ని కలిసి అనుమతులు తీసుకున్నామన్నారు.

- న్యూస్‌టుడే, పూసపాటిరేగ

సందడిగా జనాభా దినోత్సవం

ధ్రువపత్రాలు చూపిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

నెల్లిమర్ల, ఎస్.కోట, ఎల్.కోట: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా డైట్ కళాశాల ప్రిన్సిపల్ కె.రామకృష్ణారావు శుక్రవారం బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ స్థానంలో ఎం.గౌతమ్, ద్వితీయ పి.కార్తీక, తృతీయ ఎస్.గీతామాధురి, వ్యాచరచన పోటీల్లో ప్రథమ వి.చరిష్మా, ద్వితీయ వి.వర్షిత, తృతీయ స్థానంలో ఎం.కోమలి నిలవగా బహుమతులు అందజేశారు. ★ ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ వాసుదేవరావు, ఎల్.కోటలోని మహాత్మా జ్యోతిబాపులే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ యూవీకే పాత్రో పాల్గొన్నారు. ★ విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: పిల్లల విషయంలో దంపతులు నియంత్రణ పాటించాలని డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి సూచించారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నగరంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తన కార్యాలయంలో జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కుటుంబాలకు ప్రాముఖ్యతనివ్వాలని కోరారు. అదనపు డీఎంహెచ్‌వో కె.రాణి, టీకాల అధికారిణి అచ్యుతకుమారి, ఉప డీఎంహెచ్‌వో ఎన్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి తదితరులు

క్రీడా ఎంపికలు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: కడపలోని వైఎస్ఆర్ క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ఉమ్మడి జిల్లాల క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ శుక్రవారం రాజీవ్ మైదానంలో ప్రశాంతంగా జరిగింది. డీఎస్‌డీవో ఎస్.వెంకటేశ్వరరావు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి కృష్ణంరాజు పర్యవేక్షించారు. 50 మందికి పైగా పాల్గొన్నారని, వివిధ రకాల క్రీడల్లో ప్రతిభ చూపారని డీఎస్‌డీవో చెప్పారు.

జనసైనికుల నిరసన

ఎస్.కోట: పదవుల కోసం కాదు.. ప్రజల కోసం పనిచేసే నాయకుడే కావాలంటూ జనసైనికులు శుక్రవారం ఆర్‌కే ఫంక్షను హాలు వద్ద ఆందోళన చేపట్టారు. జనసేన నియోజకవర్గ ఇంచార్జిగా నియమించిన వబ్బిన సత్యనారాయణను తొలగించాలంటూ నాయకులు సతీష్, సూర్యనారాయణ, దేవ ప్లకార్డులతో నిరసన తెలిపారు.

ఓటర్లుగా నమోదు కావాలి

విజయనగరం పట్టణం: అర్హులైన ప్రతిఒక్కరూ ఓటర్లుగా నమోదు కావాలని నగరపాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య ఆదేశించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో జరిగిన కార్యశాలలో మాట్లాడారు. ★ క్షేత్ర పర్యటనలో భాగంగా కమిషనర్ వివిధ ప్రాంతాలు పరిశీలించారు.

నెల్లిమర్ల: నెల్లిమర్లలోని ఏఈఆర్వో కె.శ్రీకాంత్ సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బీఎల్‌వోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం ధ్రువపత్రాలను అందజేశారు.

విద్యార్థులకు అవగాహన

రింగురోడ్డు: ప్రపంచంలో జనాభా పెరుగుతున్నా.. అందుకు తగ్గట్లుగా వనరులు లేవని నెహ్రూ యువకేంద్రం అధికారి ప్రేమ్‌భరత్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం, సెట్విజ్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెట్విజ్ మేనేజర్ కె.వెంకటరమణ, కళాశాల ఉప ప్రధానాచార్యుడు భాస్కరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

నేరవార్తా విభాగం: సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. నగరంలోని తన కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్‌డే నిర్వహించారు.

పుస్తెలతాడు చోరీ

నేరవార్తా విభాగం: విజయనగరం మండలంలోని గుండాలపేట గ్రామానికి చెందిన పి.సత్యవతి తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా, గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో బెదిరించి, మూడు తులాల బంగారు పుస్తెలతాడుతో పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

ఎట్టకేలకు చర్యలు

విజయనగరం రింగ్‌రోడ్డు: బాలాజీ కూడలిలో పోలీసులు ఎట్టకేలకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. ఇక్కడ రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోతున్నాయి. ఈక్రమంలో కొందరు ఫ్రీ వాకర్ జోన్ మీదుగా వెళుతున్నారు. దీంతో పాదచారులకు అవస్థలు తప్పడం లేదు. దీనిపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు రావడంతో శుక్రవారం సీఐ సూరినాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు స్టాపర్లను ఏర్పాటు చేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఉడాకాలనీ: ప్రజలంతా మొక్కలు నాటేందుకు ప్రాధాన్యమివ్వాలని డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున కోరారు. శుక్రవారం నగరంలోని డీసీసీబీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

నాబార్డ్ డీడీఎం టి.నాగార్జున, జిల్లా సహకార అధికారి రమేష్, సీఈవో ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి: నలుగురిపై కేసు

ఎల్.కోట, న్యూస్‌టుడే: వ్యక్తిపై దాడికి పాల్పడిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ జిల్లాలోని మహిళతో, మండలంలోని గంగుబూడి గ్రామానికి చెందిన ఎర్రా అప్పలరాజుకు ఆరేళ్ల క్రితం వివాహమైంది. అతని భార్య అదే గ్రామానికి చెందిన చిన్నతో చనువుగా ఉండడంతో అప్పలరాజు అతన్ని వారించాడు. వినకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లిన అప్పలరాజుపై ముసుగు వేసుకున్న నలుగురు వ్యక్తులు దాడి చేసి పారిపోయారు. స్థానికులు అతన్ని ఎస్.కోట ఆసుపత్రికి తరలించారు. తనపై కోపం పెంచుకున్న చిన్న ఇది చేసుంటాడన్నాడు. అతని భార్య, ప్రియుడు చిన్న, మరో ఇద్దరిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

21 మద్యం సీసాల స్వాధీనం

నేరవార్తావిభాగం: జమ్ము సమీపంలో 11 మద్యం సీసాలతో బి.శ్రీరాములును, 10 సీసాలతో పి.పైడినాయుడును అదుపులోకి తీసుకున్నామని గ్రామీణ ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

పేద విద్యార్థులకు సీట్లు కేటాయించాలి

మాట్లాడుతున్న వైద్యాధికారిణి సీతల్‌వర్మ

కొత్తవలస, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులిచ్చినా అధికారులు పూర్తిగా అమలుచేయడం లేదని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆక్షేపించారు. కొత్తవలస ఎంపీపీ ఎన్.గోపమ్మ అధ్యక్షతన ఎంపీడీవో ఎస్.రమణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఆయన ఈ సమస్యను ప్రస్తావించారు. దీనిపై ఎంఈవోలు జి.శ్రీదేవి, బి.శ్రీనివాసరావు ఇచ్చిన సమాధానంతో ఆయన సంతృప్తి చెందలేదు. తన విద్యా సంస్థ నుంచే ప్రక్షాళన మొదలు పెడతానని స్పష్టంచేశారు. ఆదర్శ పాఠశాల, కేజీబీవీల్లో సీట్ల కేటాయింపులో పారదర్శకత లేదని అప్పన్నపాలెం సర్పంచి దేముడు ఆరోపించారు. కాలానుగుణ వ్యాధులకు ప్రజలు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి వైద్యాధికారులు సీతల్‌వర్మ, గోపాలకృష్ణ తెలిపారు.

పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

జామి, న్యూస్‌టుడే: జడ్డేటివలసలో పారిశుద్ధ్య పనులను జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో అన్ని వీధులూ తిరిగి చెత్త నిర్వహణపై స్థానిక మహిళలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎంపీడీవో నీలం అప్పలనాయుడు, ఉప ఎంపీడీవో ఉమ ఉన్నారు.

నిర్వాసితుల సమస్య పరిష్కరించండి

నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న జిందాల్ నిర్వాసితులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే లలితకుమారి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కలగజేసుకొని జిందాల్ భూ నిర్వాసితుల సమస్య పరిష్కరించి ఆదుకోవాలని కోరుతూ బాధితులు నల్లజెండాలతో నిరసన తెలిపారు. శుక్రవారం ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్ల జగన్ ఆధ్వర్యంలో వీరంతా జాతీయ రహదారి పక్కన నినాదాలు చేశారు.

బకాయిల విడుదలకు డిమాండు

విజయనగరం ఉడాకాలనీ: ప్రభుత్వం నుంచి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణం డిమాండు చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వివిధ కళాశాలల విద్యార్థులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ధర్నా నిర్వహించారు. జీవో 77ను రద్దు చేయాలని నినదించారు. చదువు పూర్తిచేసిన వారికి కళాశాల యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వడం లేదని చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షుడు సుమన్, సహాయ కార్యదర్శి వి.శ్రావణ్‌కుమార్, సభ్యులు రోహిత్, నితిన్, జాని పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు, నాయకులు

సద్వినియోగం చేసుకోవాలి

ఖాతాదారులు, మహిళలతో జీఎం సుమేష్‌కుమార్

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: పంజాబ్ నేషనల్ బ్యాంకు తీసుకొచ్చిన అగ్రికల్చర్ ఔట్ రీజ్ ప్రోగ్రామ్‌ను శుక్రవారం విజయనగరంలోని కార్యాలయంలో జనరల్ మేనేజర్ సుమేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఖాతాదారులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమయ్యారు. సర్కిల్ హెడ్ ఆనంద్‌కుమార్, బ్రాంచి మేనేజర్లు శరత్‌చంద్ర, రాజశేఖర్, తేజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాలపై నిర్లక్ష్యం వద్దు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తు పాలకుల నిర్లక్ష్యంతో దుర్భరమౌతోందని దళిత ఉద్యమ నేతలు ఆతవ ఉదయభాస్కర్, గంటాన అప్పారావు, పేడ్డా సూరిదేముడు విమర్శించారు. పట్టణంలో ఆర్‌కే ఫంక్షను హాలులో సంక్షేమ వసతిగృహాలు, అంబేడ్కర్ గురుకులాల పరిరక్షణపై రౌండు టేబుల్ సమావేశం అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ప్రతినిధి బోనెల ఈశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మెనూ పెంచాలని, కాస్మెటిక్స్ ఛార్జీలు విద్యార్థులకే ఇవ్వాలని, పక్కా భవనాలు నిర్మించాలని, కలెక్టరు వసతిగృహాల్లో పర్యటించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న దళిత ఉద్యమ నేత ఉదయభాస్కర్

(c) eenadu

700ల్లో మనదొకటి

పాల్‌కి ఎంపికైన పెనుగొండ గురుకుల పాఠశాల

ఈనాడు డిజిటల్, భీమవరం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు సర్కారు ప్రత్యేక చర్యలు చేపట్టింది. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో పర్సనలైజ్ అడాప్టివ్ లెర్నింగ్(పాల్) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గణితం, ఆంగ్లం, తెలుగులో వెనుకబడిన విద్యార్థులకు విషయం అర్థమయ్యేలా బోధించడం దీని ముఖ్యోద్దేశం. వ్యక్తిగతంగా శ్రద్ధ పెట్టి, వారి స్థాయిలో విషయాన్ని(కంటెంట్) అర్థమయ్యేలా చెప్పడం, పై తరగతుల్లో పాఠాలను సులభంగా అర్థం చేసుకునేలా తీర్చిదిద్దడం వంటి కార్యక్రమాలను చేపడతారు. రాష్ట్ర వ్యాపంగా 700 పాఠశాలలను ఎంపిక చేయగా జిల్లాలో పెనుగొండలోని గురుకుల పాఠశాల ఎంపికైంది.

ఏఐ ద్వారా విశ్లేషణ: జిల్లాలో 16 పాఠశాలల్లో పాల్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. కృత్రిమ మేథస్సు(ఏఐ), డేటా విశ్లేషణ ద్వారా విద్యార్థి అభ్యసన స్థాయికి అవసరమైన డిజిటల్ కంటెంట్‌ను అందిస్తారు. 6 నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు ఆయా తరగతులకు ఉండాల్సిన సామర్థ్యాలపై పాఠాల కంటెంట్‌ను ట్యాబ్‌లలో నిక్షిప్తం(అప్‌లోడ్) చేస్తారు. ఇందుకోసం ఎంపికైన పాఠశాలకు 40 ట్యాబ్‌లను ప్రభుత్వం అందజేస్తుంది.

మదింపు ఇలా: ట్యాబ్‌లో ఉన్న పాఠాల కంటెంట్ మొత్తం ఏఐ ఆధారంగా పనిచేస్తుంది. తొలుత వీడియోలో పాఠం వస్తుంది. అనంతరం దానిపై కొన్ని ప్రశ్నలు వస్తాయి. ఆ సమయంలో వాటికి సమాధానం ఇచ్చిన విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. జవాబుల ఆధారంగా తర్వాత పాఠాలు వస్తాయి. జవాబులు తప్పుగా రాస్తే.. ఎలా ఎందుకు ఎక్కడ తప్పుచేశారో విశ్లేషిస్తుంది. దీనిద్వారా విద్యార్థుల సామర్థ్యాలను మదింపు చేయడంతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పాల్ జిల్లా నోడల్ అధికారి ఏలూరి శ్రీనివాస్ తెలిపారు.

త్వరలో తాడేపల్లిగూడెంలో ఆగనున్న వందేభారత్ : మంత్రి

మాట్లాడుతున్న శ్రీనివాసవర్మ

తాడేపల్లిగూడెం అర్బన్, టూటౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌లో అతి త్వరలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఆగనుందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ వెల్లడించారు. శుక్రవారం ఆయన తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌ని పరిశీలించారు. అనంతరం రైలులో దిల్లీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెం అభివృద్ధికి కేంద్రప్రభుత్వ నిధులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమన్నారు. రూ.45 కోట్లతో తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌ని కేంద్రం అభివృద్ధి చేస్తోందన్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు మరిన్ని రైళ్లు తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌లో ఆగేలా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈతకోట తాతాజీ, నార్ని తాతాజీ తదితర నాయకులు పాల్గొన్నారు.

మంచినీళ్లా.. వెంట తెచ్చుకోవాల్సిందే!

✪ నరసాపురం మండలం పెదమైనవాని లంక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంటు ఇది. మరమ్మతులు చేయించకపోవడంతో రెండేళ్ల కిందటే మూలకు చేరింది. ఈ పాఠశాలలో 265 మంది విద్యార్థులు ఉండగా వారంతా ఇళ్ల నుంచి సీసాల్లో తాగునీటిని తెచ్చుకుంటున్నారు. మండలంలో మరికొన్ని పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి.

✪ అత్తిలి బాలుర ఉన్నత పాఠశాలలో నీటి శుద్ధి యంత్రం పనిచేస్తున్నా దానికి అనుసంధానంగా ఉండే స్టాండు మూలన చేరి ఏడాది దాటింది. సుమారు 300 మంది విద్యార్థులకు నిత్యం తాగునీటి కోసం అగచాట్లు తప్పడం లేదు. వసతి పాఠశాలలో రెండేళ్ల కిందట ఆర్వో ప్లాంటు పాడైంది. మరికొన్ని చోట్ల మోటార్లు పని చేయకపోవడంతో వాటిని పక్కన పెట్టేశారు.

మార్టేరు, అత్తిలి గ్రామీణ, నరసాపురం గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ, పెనుగొండ గ్రామీణ, నరసాపురం, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో గత వైకాపా సర్కారు నాడు-నేడు పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లలో మూడో వంతు మూలన చేరాయి. కొన్ని చోట్ల అవి పట్టుమని పది రోజులు కూడా పని చేయలేదు. ఏళ్ల తరబడి వాటి మరమ్మతులు చేయించకపోవడంతో విద్యార్థులు తాగునీటికి అలమటిస్తున్నారు. ఎక్కువ శాతం మంది ఇళ్ల నుంచి సీసాల్లో నీటిని తెచ్చుకుని తాగుతున్నారు. మరికొందరు పాఠశాలల్లో బోరు, పంచాయతీ కుళాయిల నీటిని తాగి దాహార్తి తీర్చుకుంటున్నారు. మరమ్మతుల విషయమై సదరు కంపెనీ ప్రతినిధులను సంప్రదిస్తున్నా ఫలితం లేకపోవడంతో మొత్తం కొందరు ఉపాధ్యాయులు సొంతంగా ఈసీ(?)కుని ప్రైవేటు వ్యక్తులతో మరమ్మతులు చేయిస్తున్నారు. కొని తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం, సాంకేతిక సమస్యలు, నీటి లవణాల వంటి సమస్యలతో అవి పనిచేయడం లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

ప్రభుత్వ బడుల్లో తాగునీటి ఇక్కట్లు

ఇంటి నుంచి తెచ్చుకున్న నీటి సీసాలతో సిద్ధాంతం ఉన్నత పాఠశాల విద్యార్థులు

✦ 370 మంది విద్యార్థులున్న సిద్ధాంతం ఉన్నత పాఠశాలకు దాతలు 1000 లీటర్ల సామర్థ్యం ఉన్న నీటి శుద్ధి యంత్రాన్ని సమకూర్చగా అది కొద్దికాలం కిందట పాడైంది. గతేడాది పూర్వ విద్యార్థులు ఇచ్చిన మరో చిన్న యంత్రంతో నెట్టుకొస్తున్నారు.

✦ నరసాపురం టేలర్ ప్రాథమిక పాఠశాలలో మంచి నీటి ట్యాంకు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం నీటి డబ్బాలు తెచ్చి విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నారు. 400 మంది విద్యార్థులున్న అల్లూరి బాలికోన్నత పాఠశాలలో శుద్ధ జలం ఊసే లేదు.

✦ పెనుమంట్ర మండలంలోని పోలమూరు ఉన్నత పాఠశాలలో నీటి శుద్ధి యంత్రం తరచూ మరమ్మతులకు గురవుతోంది. మామిడూరు ప్రాథమిక పాఠశాల(ఆల్)లో యంత్రం కొన్నేళ్ల క్రితం మరమ్మతులకు గురైంది.

జిల్లాలో ఇలా.. ప్రభుత్వ పాఠశాలలు 1375 | ఆర్వో ప్లాంట్లు ఉన్నవి 603 | విద్యార్థుల సంఖ్య 98,600

నష్టపోకుండా పరిహారం చెల్లిస్తాం : జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 165 నిర్మాణానికి సంబంధించిన భూసేకరణలో రైతులకు ఎలాంటి నష్టం లేకుండా పరిహారం చెల్లిస్తామని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. భీమవరం, గునుపూడి, రాయలం, చినఅమిరం, తాడేరు రైతులతో ఆయన శుక్రవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. రైతులు లేవనెత్తిన 24 అభ్యంతరాలపై విచారణ జరిపారు. అలైన్‌మెంట్‌లో మార్పు తమ పరిధిలో లేదని, నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని ఆయన వారికి వివరించారు. భూములు ఇవ్వడం తమకు అంగీకారమే కానీ పరిహారం మాత్రం త్వరగా ఇప్పించాలని రైతులు ఆయనను కోరారు. సమావేశంలో ఎస్‌డీసీ శ్రీనివాస్, తహసీల్దార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: 'వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ కచ్చితంగా రహదారి నిబంధనలు పాటించాలి. చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి సంఖ్య ఇటీవల బాగా ఎక్కువైంది. మా తనిఖీల్లో పట్టుబడితే ఉపేక్షించేది లేదు. మొదటిసారి దొరికితే రూ.1000, రెండో సారి అయితే రూ.10 వేలు జరిమానా విధిస్తున్నాం. నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలు పాటిస్తే అలాంటి వాటిని చాలా వరకు తగ్గించవచ్చు. ఇక నుంచైనా అందరూ నిబంధనలు పాటించాలని' జిల్లా రవాణాధికారి ఉమామహేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆయన జిల్లాలో పలువురు సమస్యలు విని సందేహాలు నివృత్తి చేశారు.

? **సమస్య:** నా వయసు అరవై ఏళ్లు. డ్రైవింగ్ లైసెన్సు రెన్యువల్ చేయించుకోవచ్చా? **- డీవీ సుబ్బరాజు, భీమవరం**

✔ **జిల్లా రవాణా అధికారి:** వైద్యుడి నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకుని దాని ఆధారంగా పొందవచ్చు.

? ఆర్టీసీ, పోలీసు శాఖల్లో చాలా వరకు కాలం చెల్లిన వాహనాలను వినియోగిస్తున్నారు. వాటి నుంచి వస్తున్న పొగ వల్ల వాతావరణం కలుషితమవుతోంది. **- బి.రత్నసాగర్, నరసాపురం**

✔ మీరు గమనించిన అటువంటి వాహనాల ఫొటో తీసి వాట్సాప్ పెట్టండి. కచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

? వీరవాసరంలో రాత్రయితే విపరీతమైన శబ్దాలతో సైరన్లు మోగిస్తూ ఒకే వాహనంపై నలుగురు చొప్పున తిరుగుతున్నారు. **- నక్కెళ్ల శివరామకృష్ణ, వీరవాసరం**

✔ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు మేము తనిఖీలు చేస్తాం.

చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడపొద్దు

✧ అతిక్రమిస్తే రూ.10 వేలు జరిమానా ✧ 'ఈనాడు' ఫోన్ ఇన్‌లో జిల్లా రవాణాధికారి

? గతంలో నా నాలుగు చక్రాల వాహనాన్ని వేరే వారికి విక్రయించాను. ఇప్పటికీ అది నా పేరునే ఉన్నట్లు చూపడంతో తల్లికి వందనం పథకానికి అర్హత లేదంటున్నారు. **- వెంకటేశ్వరరావు, తణుకు**

✔ మీ నుంచి వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి పేరున మార్చిన ధ్రువీకరణ పత్రాన్ని ఆన్‌లైనులో అప్‌లోడ్ చేయండి. తర్వాత అధికారులను కలవండి.

సమస్యలు వింటున్న జిల్లా రవాణాధికారి ఉమామహేశ్వరరావు

? స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్సు రెన్యువల్ ఎలా చేయించుకోవాలో చెప్పడం లేదు. బొలెరో వాహనాల్లో రవాణా సామర్థ్యం పెంచాలి. **- బీవీవీ సత్యనారాయణ, పాలకొల్లు**

✔ మీ ప్రాంతంలో ఉన్న సీఎస్‌సీ కేంద్రానికి వెళ్లి అక్కడ రుసుము చెల్లించి రెన్యువల్ చేసుకోవచ్చు. బొలెరో వాహనాల్లో రవాణా సామర్థ్యం పెంచడం మా చేతుల్లో ఉండదు.

? నా డ్రైవింగ్ లైసెన్సు గడువు ముగిసిపోయింది. మళ్లీ పొందొచ్చా? **- భాస్కర్, భీమవరం**

✔ గడువు ముగిసి ఐదేళ్లు దాటితే రెన్యువల్‌కి అవకాశం లేదు. ఫారం1 (ఏ)తో పాటు వైద్యుడి ధ్రువీకరణ పత్రాన్ని ఆన్‌లైనులో సమర్పించండి. మళ్లీ ఎల్ఎల్ఆర్ తీసుకుని డ్రైవింగ్ పరీక్షకు హాజరు కావాలి.

శాకంబరిగా బలుసులమ్మ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం పురస్కరించుకుని తాడేపల్లిగూడెం పురదేవత బలుసులమ్మ శుక్రవారం శాకంబరిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సుమారు 10 టన్నుల కూరగాయలతో అమ్మవారిని, ఆలయ ప్రాంగణాన్ని అలంకరించారు. విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

గోదారమ్మకు పంచ హారతులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి వేడుకలను సిద్ధాంతంలో వశిష్ఠ గోదావరి తీరంలో గురువారం రాత్రి హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కలగా భద్రుడు బ్రహ్మత్వంలో గోదావరి మాతకు పూజలు చేసి పంచ హారతులు ఇచ్చారు.

ప్రయాణ భారం దిగింది

బతికుండగానే చంపేశారు

12లో

14న అప్రెంటిస్‌షిప్ మేళా

ఏలూరు విద్యా విభాగం: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 14న అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యుడు డి.భూషణం తెలిపారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, వృత్తివిద్య కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 08812-230269 నంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

50 వేల నుంచి 6.25 లక్షల క్యూసెక్కులకు..

✦ క్రమంగా పెరుగుతోన్న వరద ✦ ప్రస్తుతానికి ముప్పు లేదు: అధికారులు

పెదమల్లం వద్ద ప్రవాహ ఉద్ధృతి

ఆచంట, న్యూస్‌టుడే: వారం రోజులుగా గోదావరికి వరద ఉద్ధృతి కొనసాగుతూనే ఉంది. 50 వేల క్యూసెక్కులతో మొదలైన వరద తాకిడి శుక్రవారం నాటికి 6.25 లక్షల క్యూసెక్కులకు చేరింది. భద్రాచలం వద్ద 9.30 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని దిగువకు వదిలితే ఆచంట నియోజవర్గంలో లంక గ్రామాలు వరద తాకిడికి గురవుతాయి. శుక్రవారం రాత్రికి సిద్ధాంతం, కోడేరు, కరుగోరుమిల్లి గ్రామాల్లో రేవుల మెట్లపైకి నీరు చేరింది. భద్రాచలం వద్ద గతేడాది నీటి మట్టం 50 అడుగులు దాటిన సమయంలో పెదమల్లం లంక, మర్రిమూల, అయోధ్యలంక, పుచ్చల్లంక, భీమలాపురం ఏటిగట్టు దిగువ ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది.

కొట్టుకుపోయిన బాటలు.. ర్యాంపులు.. వరద ఉద్ధృతితో పెదమల్లం లంక తదితర ప్రాంతాల్లో ఇసుక తిప్పలపై వేసిన బాటలు కొట్టుకుపోయాయి. కోడేరు వద్ద ఇసుక, మట్టి తరలించేందుకు నిర్మించిన ర్యాంపులు కొట్టుకుపోయాయి. సిద్ధాంతం నుంచి పెదమల్లం, కోడేరు, దొడ్డిపట్ల మీదుగా నరసాపురం వరకు ఏటిగట్టుకు ఒక మోస్తరు వరద వల్ల ఎలాంటి ముప్పు లేదని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది యలమంచిలి మండలం పరిధిలో ఏటిగట్టు ఎత్తు పెంచారు. సిద్ధాంతం నుంచి కరుగోరుమిల్లి వరకు, కరుగోరుమిల్లి నుంచి నరసాపురం వరకు రెండు సెక్షన్ల పరిధిలో ఏడు గట్టు వెంబడి గాడులు పూడ్చేందుకు, రాతి కట్టడాలకు ప్రతిపాదనలు చేసినా నిధులు రాలేదు. ఏటిగట్టు పటిష్ఠంగా ఉందని.. ప్రస్తుత వరదతో ఎలాంటి ముప్పులేదని ఇరిగేషన్ హెడ్‌వర్క్స్ ఏఈ జి.పవన్‌కుమార్ తెలిపారు.

కేసుల రాజీకి ప్రాధాన్యం

ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

వన్ కె వాక్‌లో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన కేసుల రాజీకి ప్రాధాన్యమిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం 'మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం'పై వారోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం స్థానిక జిల్లా న్యాయస్థానం ప్రాంగణం నుంచి అగ్నిమాపక కేంద్రం కూడలి వరకు వన్ కె వాక్ నిర్వహించారు. శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. లోక్‌అదాలత్‌లో తగాదాలు, భూ వివాదాలు, సివిల్, వాహన ప్రమాద, బ్యాంకు లావాదేవీలు, రాజీ యోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. మధ్యవర్తిత్వానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 80 మంది న్యాయవాదులు, విశ్రాంత న్యాయమూర్తులు, సమాజ సేవా కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని, ఏడో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు, న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రత్నప్రసాద్, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సుఖీభవ లెక్కకు.. తేలిన రైతుల లెక్క

- జిల్లాలో 1,02,302 మంది అర్హులు
- 13 వరకు ఫిర్యాదులకు అవకాశం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవకు అర్హులైన రైతుల లెక్క తేలింది. జిల్లాలో 1,05,614 మందిలో 1,02,302 మంది అర్హత సాధించినట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే వారి జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచారు. కేంద్రం పీఎం కిసాన్ ద్వారా రూ.6 వేలు, అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించిన జాబితాల్లో పేరు పరిశీలించుకుని అనర్హుల జాబితాలో ఉంటే అన్నదాత సుఖీభవ వెబ్‌సైట్‌లో ఆధార్ సంఖ్య నమోదు చేసి వివరాలు తెలుసుకోవచ్చు. అనర్హులుగా చూపితే అందుకు గల కారణాలు అక్కడే తెలుసుకుని అవసరమైన ధ్రువపత్రాలు ఈ నెల 13 లోపు అందజేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్.వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 775 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వ్యవసాయ సహాయకులు ఫిర్యాదులను పరిశీలించి అర్హులను నిర్ణయిస్తారని తెలిపారు.

99 శాతం ఈకేవైసీ పూర్తి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకానికి 1,02,302 మంది రైతులకు గాను 1,01,999 మంది ఈకేవైసీ పూర్తిచేయించుకున్నారని అధికారులు తెలిపారు. 303 మంది స్థానికంగా అందుబాటులో లేకపోవడం, ఇతర కారణాలతో ఈకేవైసీ చేయించుకోలేదని పేర్కొన్నారు.

ఇటీవల వర్షాలు కురిసినప్పుడు గోతులమయమైన జాతీయ రహదారిలో వాహనదారుల అవస్థలు

వానొస్తే దమ్ము.. ఎండొస్తే దుమ్ము!

తణుకు ఉండ్రాజవరం కూడలిలోని జాతీయ రహదారి పైవంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ కూడలి నుంచి ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర రహదారి గోతులమయమైంది. వానొస్తే గోతుల్లో నీరు చేరి వాహనదారులు పడిపోతున్నారు. ఇటీవల ఓ వ్యక్తి మృతి చెందారు. ఎండొస్తే గోతుల్లో బురద ఆరిపోయి పెద్ద ఎత్తున దుమ్ము రేగుతోంది. వాహనాల రాకపోకలప్పుడు అవస్థలు పడుతున్నారు. ఉండి కెనాల్ రోడ్డులోని ఆర్వోబీ వంతెన నిర్మాణం పూర్తికాకపోయినా ఇరువైపులా రహదారిని బాగుచేశారు. ఇక్కడ కూడా ఇరువైపులా రహదారిని బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు. **-ఈనాడు, తణుకు**

జాతీయ రహదారిలో పెద్దఎత్తున రేగుతున్న దుమ్ముతో ఇబ్బందులు

బస్సు ప్రయాణానికి స్త్రీకారం

జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్న ఆర్టీసీ అధికారులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఆగస్టు 15నుంచి ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. అందులో భాగంగా జిల్లాలో దాని కోసం కసరత్తు మొదలైంది. ఎన్ని బస్సులు ఉన్నాయి? ఉచిత ప్రయాణం వల్ల ఎంత వరకు మహిళా ప్రయాణికులు పెరిగే అవకాశం ఉంది.. ఉన్న బస్సులు సరిపోతాయా అనే దానిపై లెక్కలు కడుతున్నారు.

✪ ప్రభుత్వం ఉచిత ప్రయాణంపై ఇంకా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వలేదు. ప్రారంభ తేదీపై స్పష్టత రావడంతో అధికారులు ఆ దిశగా ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో నిత్యం 85 వేల మంది బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. వారిలో 43 వేల మంది మహిళా ప్రయాణికులే ఉంటారని అంచనా. వీరి సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టారు. జిల్లా కేంద్రమైన భీమవరంలో బస్టాండ్ లోపల మరుగుదొడ్లను ఆధునికీకరిస్తున్నారు. పాలకొల్లులోనూ ఈ పనులు జరుగుతున్నాయి. మంచి నీటి సౌకర్యం, కుర్చీలు, పంకాలు పెంచనున్నారు. తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం డిపోల్లోనూ అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నారు.

బస్సు కోసం వేచి చూస్తున్న మహిళా ప్రయాణికులు

జిల్లాలో ఇలా.. పశ్చిమ గోదావరిలో భీమవరం, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెంలో డిపోలు ఉన్నాయి. మొత్తం బస్సులు 295 ఉండగా వాటిలో పల్లె వెలుగు-211, ఎక్స్‌ప్రెస్‌లు-19, సూపర్ లగ్జరీ-26, అల్ట్రా డీలక్స్-24, ఇంద్ర-11, స్టార్ లైనర్ 4 ఉన్నాయి. 'ఉచిత ప్రయాణం వల్ల మహిళా ప్రయాణికుల సంఖ్య కచ్చితంగా పెరుగుతుంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని బస్సుల సామర్థ్యాన్ని పెంచుతున్నాం. బస్టాండ్లలో మహిళలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని' జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్ తెలిపారు.

అధర గొడుతున్న టెంకాయ!

టోకు మార్కెట్లో రూ.20

పాలకొల్లు, న్యూస్‌టుడే

ఉమ్మడి జిల్లాలో కొబ్బరి ధరలు చరిత్ర సృష్టిస్తున్నాయి. జూన్‌లో వెయ్యి కాయలకు రూ.17 వేల వరకు కొనసాగిన ధరలు తాజాగా రూ.20 వేలకు చేరాయి. మునుపెన్నడూ లేనంతగా రికార్డు స్థాయి ధర పలకడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. దిగుబడులు కూడా సరాసరిన పర్వాలేదనిపిస్తున్నాయి. పెద్ద సైజులో ఉండే లంక కొబ్బరి కాయలైతే వ్యాపారులు పోటీపడి రూ.21 వేలకు కొనుగోలు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో పెదవేగి, పశ్చిమలో యలమంచిలి ప్రాంతాలు కొబ్బరి సాగుకు పెట్టింది పేరు. ఉభయ జిల్లాల్లో పాలకొల్లు కేంద్రంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలకు కొబ్బరికాయలు ఎగుమతి అవుతాయి.

❖ పశ్చిమ గోదావరి జిల్లాలో ఏటా 2.10 కోట్ల కొబ్బరికాయల దిగుబడి వస్తుందని అంచనా. ఏలూరు జిల్లాలో సుమారు 5 కోట్ల వరకు ఉంటుంది. ప్రస్తుత ధరల ప్రకారం కొబ్బరి రైతుల వార్షికాదాయం సుమారు రూ.100 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు.

	కొబ్బరి విస్తీర్ణం (ఎకరాల్లో)	రైతులు
ఏలూరు	35,500	25,350
పశ్చిమ	14,000	9,800

మున్ముందు మరింత డిమాండ్.. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఉత్పత్తి తగ్గడమే ఇక్కడి కాయలకు డిమాండ్ పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు తోటల వద్దే రైతులతో ధర ఖరారు చేసుకొని కాయలను తరలిస్తున్నారు. ఆషాఢ మాసంలోనే ఇంతటి ధరలు ఉన్నాయంటే.. రానున్న శ్రావణమాసంతో పండగల సీజన్ ప్రారంభం కానుండటంతో ధర మరింత పెరుగుతుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు.

(c) eenadu

ఆగని అతుకులు.. దారంతా గతుకులు!

జాతీయ రహదారిపై గోదావరి నది మీదుగా యలమంచిలి మండలం చించినాడ- దిండి మధ్య ఉన్న వంతెనపై ఏర్పడిన గుంతలను ఇటీవల పూడ్చి తారుతో మరమ్మతులు చేపట్టారు. దీంతో వంతెన పొడవునా అతుకులే దర్శనమిస్తున్నాయి. వీటి కారణంగా భారీ వాహనాలు రాకపోకల సమయంలో కుదుపుల కారణంగా కంపనాలు ఏర్పడుతున్నాయి. దీంతో అతుకులు ఊడిపోయి మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయి. ఈ అంశంపై ఏఈ వెంకటరమణ స్పందిస్తూ నిర్వహణ పనుల్లో భాగంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టామన్నారు. శాశ్వత పనులకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. - ఈనాడు, యలమంచిలి

✦ మాది ముదినేపల్లి మండలంలోని చినకామనపూడి గ్రామం. మా ఊళ్లో ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి తగ్గించారు. దీంతో 6, 7, 8 తరగతులకు 4 కి.మీ. దూరంలో ఉన్న వడాలి లేదా చిగురుకోటలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సమయంలో రవాణా ఛార్జీలు ప్రతి నెలా రూ.600 ఇవ్వడం వల్ల కొంత భారం తగ్గుతుందని ఏడో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని పేర్కొంది.

కలిదిండిలో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ప్రయాణ భారం దిగింది

● విద్యార్థులకు రవాణా ఖర్చులు
● ఏడాదిలో నాలుగు దఫాలుగా చెల్లింపు

కలిదిండి, న్యూస్‌టుడే

విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ప్రయాణ భరోసా కల్పించింది. దూర ప్రాంతంలో ఉన్న బడికి ఆర్టీసీలో వెళ్లే వాళ్లకు రవాణా భత్యం ఇవ్వనుంది. ఉమ్మడి జిల్లాలో 3,179 ప్రభుత్వ పాఠశాలల్లో 2.56 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వాళ్లందరికీ ఇది ఉపయుక్తంగా ఉంటుంది.

★ విద్యా హక్కు చట్టం ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు పాఠశాల దగ్గర్లో ఉండాలి. పాఠశాల నిర్ణీత దూరం కంటే ఎక్కువగా ఉంటే చిన్నారులకు రవాణా ఛార్జీలు ఇవ్వాల్సి ఉంది. దీనిని అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ మేరకు అర్హులైన విద్యార్థులను గుర్తించి జాబితాలు తయారు చేశారు. 3 కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉన్న 6-8 తరగతులు బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని ఏడాది చివరిలో కాకుండా నాలుగు దఫాలుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయనున్నారు.

అర్హులందరికీ వర్తించేలా..

విద్యా సంస్కరణల్లో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయిని తగ్గించడంతో 6-8 తరగతుల విద్యార్థులు దూర ప్రాంతాల్లో బడులకు వెళ్లాల్సిన నేపథ్యంలో ఆటో ఖర్చులు, ద్విచక్ర వాహనానికి ఇంధనం పెట్టు బడి భారం కాకుండా రవాణా ఛార్జీలు దోహదపడతాయి. అర్హులైన విద్యార్థులందరికీ ఇది వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పంకజ్‌కుమార్ తెలిపారు.

బడికెళ్లాలంటే బల్లకట్టెక్కాల్సిందే!

పెంటపాడు మండలం రావిపాడులోని పేదల కాలనీ వెంకయ్యకాలువ పక్కనే ఉంది. 120 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను కేటాయించినా సరైన రహదారి, పంటకాలువపై వంతెన లేకపోవడంతో 20 మంది మాత్రమే ఇళ్లను నిర్మించుకొని నివాసముంటున్నారు. సౌకర్యాలు కల్పించాలని అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, తాత్కాలికంగా బల్లకట్టును మాత్రమే ఏర్పాటుచేశారన్నారు. నిండుగా ప్రవహిస్తున్న పంటకాలువలో బడికెళ్లేందుకు విద్యార్థులు నిత్యం ఇలా అవస్థలు పడుతున్నారు. ఏమాత్రం అదుపుతప్పినా ప్రమాదమే. ప్రత్యామ్నాయంగా జాతీయ రహదారి మీదుగా చుట్టూ తిరిగి అయిదు కిలోమీటర్ల మేర ఉన్న మట్టి, బురదరోడ్డులో ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు పరిశీలించి దగ్గర దారిగా ఉన్న పంటకాలువపై వంతెన నిర్మించాలని వారంతా కోరుతున్నారు. - ఈనాడు, తాడేపల్లిగూడెం

అవతలి ఒడ్డునున్న బల్లకట్టును లాగుతున్న విద్యార్థులు

జాగ్రత్తగా అడుగెయ్..

అలసత్వం వహిస్తే సహించబోం

బాలుర ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న విజయప్రతాప్‌రెడ్డి

తణుకు, న్యూస్‌టుడే: విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో అలసత్వం వహిస్తే సహించబోమని రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత, మున్సిపల్ నం.16, ఎంపీయూపీ పైడిపర్రు పాఠశాలలతో పాటు పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యంలో పోషక విలువలుంటాయని, అన్నం వండేటప్పుడు గంజి వార్చొద్దని నిర్వాహకులకు సూచించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ అడ్వైజర్ కరణం బాల స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి రోజూ గుడ్డు తినాలని, పసుపు సొన తినడం ద్వారా ఆరుసార్ల జీవనశైలి వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు. అనంతరం పట్టణం, పైడిపర్రులోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను చూసి చిన్నారులతో ముచ్చటించారు. రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యుడు జె.కృష్ణ కిరణ్, డీఈవో మురళీ సత్యనారాయణ, ఎంఈవో ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం పర్యటన

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం శుక్రవారం పర్యటించింది. ఈ సందర్భంగా ఆలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించి తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో బృంద నాయకురాలు ఎం.మధుమతి, జి.రవికిరణ్, ఎం.సంతోష్‌కుమార్, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్తుతో బిల్లులు తగ్గుముఖం: కలెక్టర్

స్పిన్నింగ్ మిల్లును పరిశీలిస్తున్న నాగరాణి

తణుకు, న్యూస్‌టుడే: జిల్లాలోని పరిశ్రమలు సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని, తద్వారా విద్యుత్తు భారాన్ని తగ్గించుకునేందుకు వీలవుతుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం తణుకు, ఇరగవరం మండలాల్లోని రామభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, వాన్‌బరీ మెట్ ఫార్మా, ఆంధ్రాసుగర్స్ లిమిటెడ్‌ను ఆమె సందర్శించి మాట్లాడారు. పరిశ్రమల్లో నిబంధనల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. పరిశ్రమలు ప్రమాద రహితంగా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా పరిశ్రమలకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల ప్రత్యేకత, పనితీరు తదితర విషయాలను సంస్థ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పనిచేస్తున్న సిబ్బంది స్థానికులా, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చారా, వేతనాలు ఏ విధంగా ఇస్తున్నారు, ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేస్తున్నారా, కార్మికుల రక్షణకు చేపట్టిన రక్షణ చర్యలు, సాంకేతిక నిపుణుల కొరత, ఆన్‌సైట్ ప్లాన్ సమర్పించారా లేదా తదితర వాటిపై ఆరా తీశారు. ఆమె వెంట జిల్లా పరిశ్రమలశాఖ అధికారి మంగపతిరావు, ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ముళ్లపూడి నరేంద్రనాథ్, రామభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పీఎస్ఆర్ఎస్ రాజు, వాన్‌బరీ మెట్ ఫార్మాకంపెనీ ప్లాంట్ హెడ్ ముత్యాల వీవీఎన్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అమర్‌నాథ్‌లో మహిళకు అస్వస్థత

కేంద్ర మంత్రి చొరవతో చికిత్స

ఉండి, న్యూస్‌టుడే: ఉండి మండలం కలిగొట్లకు చెందిన నారాయణ లక్ష్మీ నరసకుమారి (66) విజయవాడ పాయకాపురంలో నివాసముంటున్నారు. ఆమె తన కుటుంబ సభ్యులతో 10 రోజుల కిందట 70 మంది బృందంతో అమర్‌నాథ్ వెళ్లారు. ఈ నెల 9న అక్కడ శివాలయం మెట్ల వద్దకు డోలీపై వెళ్లేసరికి సొమ్మసిల్లి పడిపోయారు. దర్శనం అనంతరం కొండ దిగుతుండగా వైద్య శిబిరంలో ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రత్యేక అంబులెన్స్‌లో శ్రీనగర్ ఆసుపత్రికి తరలించారు. నరసకుమారి సోదరుడు, కలిగొట్ల గ్రామ తెదేపా అధ్యక్షుడు యశోద కృష్ణయ్య కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను శుక్రవారం భీమవరంలో కలిసి ఆమె పరిస్థితిని వివరించారు. ఆయన శ్రీనగర్‌లో అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆమె ఐసీయూలో ఉన్నారు.

శ్రీనివాసవర్మతో మాట్లాడుతున్న బాధితురాలి సోదరుడు యశోద కృష్ణయ్య

రాష్ట్ర స్థాయి పోటీలకు మండపాక విద్యార్థి


నాగసత్య గణేశ్

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి లేజర్ రన్ (రన్నింగ్ అండ్ షూటింగ్) పోటీలకు మండపాక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్. నాగసత్య గణేశ్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కె పీజేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్‌కేఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో ప్రథమ స్థానం సాధించారన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో పల్నాడు జిల్లా నర్సరావుపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా గణేశ్, పీడీ సంకు సూర్యనారాయణను పాఠశాల ఉపాధ్యాయులు, తెదేపా మండల అధ్యక్షుడు ఆత్మకూరి రామకృష్ణ, గ్రామ సర్పంచి జానా వెంకటలక్ష్మి, ఎస్ఎంసీ ఛైర్మన్ గూడూరి మహాలక్ష్మి అభినందించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MEDCHAL
I.A. No. 796 OF 2023 & I.A. No. 797 OF 2023
IN
O.S. No. 182 OF 2023
BETWEEN: -
N. Padmavathi & others - Petitioners/ Plaintiffs
AND
V. Venkatapathi Raju & others - Respondents / Defendants
To
1. Vatsavai Venkatapathi Raju, S/o Late V. Narsimha Raju, Aged about: 75 years, Occ: Retd. Service, R/o H.No.26/5/68, Ward No.3, Bhimavaram, West Godavari, Andhra Pradesh.
- Respondent/ Defendant No. 1
Please take notice that the Plaintiffs have filed the above suit against you and others for Suit For Declaration Of Title & Perpetual Injunction and the same is posted for your appearance on 12-08-2025, kindly make it convenient to appear either in person or through an Advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided in your absence.
// By Order of Court//
Sd/- C. KRISHNA, Advocate
H.No.42-593/2/1, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyd. Ph: **9848921353**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MEDCHAL
O.S. No. 182 OF 2023
BETWEEN: -
N. Padmavathi & others - Plaintiffs
AND
V. Venkatapathi Raju & others - Defendants
To
1. Vatsavai Venkatapathi Raju S/o Late V. Narsimha Raju, Aged about: 75 years, Occ: Retd. Service, R/o H.No. 26/5/68, Ward No.3, Bhimavaram, West Godavari, Andhra Pradesh.
8. Vatsavai Satyavathi W/o Late V. Krishnam Raju, Aged about: 75 years, Occ: Household, R/o Bheemavaram, West Goadavri District.
9. Vatsavai Ramalinga Raju, S/o late Krishnam Raju, Aged about: 48 years, Occ: Business,R/o Bheemavaram, West Godavari District.
Defendants No. 1, 8 and 9.
Please take notice that the Plaintiffs have filed the above suit against you and others for Suit For Declaration Of Title & Perpetual Injunction and the same is posted for your appearance on 12-08-2025, kindly make it convenient to appear either in person or through an Advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided in your absence.
// By Order of Court//
Sd/- C. KRISHNA, Advocate
H.No.42-593/2/1, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyd. Ph: **9848921353**

రిజిస్ట్రేషన్ శాఖలో సంస్కరణలు

వారసత్వ ఆస్తుల దస్త్రాలపై త్వరలో మార్గదర్శకాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే

రిజిస్ట్రేషన్ శాఖలో కూటమి ప్రభుత్వం ప్రజోపకార సంస్కరణలు తీసుకొస్తోంది. ఇప్పటికే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రారంభించిన స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ సత్ఫలితాలిచ్చాయి. క్రయ, విక్రయదారులు ఎలాంటి నిరీక్షణ లేకుండా.. చక్కగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. తాజాగా వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లలోనూ సర్కారు వెసులుబాటు కల్పించనుంది.

ఏలూరులో జిల్లా కార్యాలయం వద్ద రద్దీ

త్వరలో విడుదల

వారసత్వ ఆస్తులను వారసులు తహసీల్దారుకు దరఖాస్తు చేసి.. కాగితాలపై రాసుకుంటున్నారు. కొందరు ఆ ఆస్తులకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం లేదు. ఫలితంగా మృతుల పేర్లు భూముల దస్త్రాల్లో ఉండిపోతుండటంతో.. సమస్యలు తలెత్తుతున్నాయి. పైగా వీటికి మ్యూటేషన్లు సకాలంలో చేయడం లేదని, తహసీల్దారు కార్యాలయాలకు తిప్పించుకుంటున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల సమీక్ష నిర్వహించారు. ఆయన ఆదేశానుసారం త్వరలోనే మార్గదర్శకాలు రానున్నాయి.

రూ.100 రుసుముతో..

గ్రామ/ వార్డు సచివాలయాల్లో నూతన విధానం అమలు చేయనున్నారు. వారసత్వ భూముల సంక్రమణ భాగస్వామ్య రిజిస్ట్రేషన్లను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం ఆస్తి విలువ రూ. 10 లక్షల్లోపు ఉంటే రూ. 100కు, ఆపైన ఉంటే రూ. 1000 రుసుమును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు.

కలెక్టర్‌కు రద్దు చేసే అధికారం

రిజిస్ట్రేషన్లు అక్రమ పద్ధతుల్లో చేపడితే, వాటిని రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీకి దఖలు చేస్తూ ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. రిజిస్ట్రేషన్ అక్రమంగా సాగినట్లు ఫిర్యాదు అందగానే జిల్లా రిజిస్ట్రార్ వాటిని పరిశీలిస్తారు. ఆధారాల ప్రాతిపదికన కమిటీకి సిఫార్సు చేస్తారు. ఆధారాలు పరిశీలించాక, అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయడానికి అవకాశం ఉంటుంది.

బతికి ఉండగానే చంపేశారు

నకిలీ ధ్రువపత్రంతో ఆస్తి రిజిస్ట్రేషన్

పాలకొడేరు, న్యూస్‌టుడే: బతికి ఉన్న వ్యక్తి చనిపోయినట్లు నకిలీ మరణ ధ్రువపత్రం చూపి ఆస్తి మొత్తాన్ని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని మోసం చేసిన ఘటనలో శుక్రవారం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై ఎం.రవివర్మ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వేండ్ర గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధుడు కె.నాగేశ్వరరావుకు గ్రామంలో ఇళ్లు, స్థలంతో పాటు 3.41 ఎకరాల పంట భూమి ఉంది. ఇతని కుమారుడు చనిపోవడంతో కోడలు సూర్యకుమారి, మనవడు, మనవరాలు ఆస్తి తమ పేరున రాయాలని గత కొంత కాలంగా హింసిస్తున్నారు. మరో నలుగురు సహాయంతో వృద్ధుడిని ఇంటి నుంచి బయటకు గెంటేశారు. నాగేశ్వరరావు చనిపోయినట్లు నకిలీ మరణ ధ్రువపత్రంతో భీమవరంలోని గునుపూడి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 2019లో ఇళ్లు, ఆస్తి మొత్తాన్ని కోడలు రిజిస్ట్రేషన్ చేయించుకుంది. దీనిపై నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోడలు సూర్యకుమారితో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

ప్రదర్శన ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయి కోరారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ప్రదర్శన శుక్రవారం జరిగింది. వైద్యులు దేవసుధాలక్ష్మి, ధనలక్ష్మి, భావన, కీర్తి, ఎంఎస్ ప్రసాద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కంపెనీలో పెట్టుబడి పేరుతో మోసం

పాలకోడేరు, న్యూస్‌టుడే: వేండ్ర గ్రామానికి చెందిన జి.కృష్ణమోహన్, పి.వెంకటదుర్గాశ్రీనివాస్, పి.వెంకటదుర్గాప్రసాద్, పి.నాగేశ్వరరావులు సెల్ టవర్స్ ఏర్పాటు ఆలోచనతో గ్లోబల్ సొల్యూషన్ పేరిట ఒక కంపెనీని స్థాపించారు. కొండేపూడి శివారు రామచంద్రపురం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పాలా సాయికిశోర్‌ని కంపెనీలో పెట్టుబడిదారుడిగా ఆహ్వానించారు. దీంతో సాయికిశోర్‌తో పాటు ఇతని స్నేహితులు కలిసి కంపెనీలో రూ. 69.25 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. మొదట్లో కొంత వరకు లాభాన్ని పంచారు. అనంతరం లాభం, పెట్టుబడి ఇవ్వకుండా కాలయాపన చేశారు. డబ్బులు అడిగితే చంపుతామని బెదిరింపులకు దిగడంతో శుక్రవారం పాలకోడేరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కంపెనీ పేరుతో మోసం చేసిన కృష్ణమోహన్‌తో పాటు మిగిలిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవివర్మ తెలిపారు.

తూనికలు కొలతల శాఖ తనిఖీలు

కేసు నమోదు చేస్తున్న అధికారి నాగరాజారావు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: జిల్లాలో రొయ్యలు, చేపల కొనుగోలు కేంద్రాల్లో తూనికలు కొలతల శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేసి ఎనిమిది కేసులు నమోదు చేసినట్లు జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ వి.వి.నాగరాజారావు తెలిపారు. మొగల్తూరు, కాళీపట్నం, జగన్నాథపురం, గొల్లవానితిప్ప గ్రామాల్లో నాలుగు, భీమవరం పరిసర ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ టి. రాంబాబు మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఇటీవల ఆక్వా రైతులు తూకంలో మోసం చేస్తున్నారని కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయడంతో తనిఖీలు చేశామన్నారు. ఎక్కడా తూకంలో తేడాలు లేవని ఎలక్ట్రానిక్ కాటాలకు ముద్రలు (సీలు) వేయకపోవడంతో కేసులు నమోదు చేశామన్నారు.

కళాశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ

ఏడుగురి సస్పెన్షన్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు కొందరు జూనియర్లను శౌచాలయం దగ్గర అడ్డుకున్నారు. ఈ నెల 5న సంఘటన జరగ్గా, ఏడుగురు విద్యార్థులను కళాశాల యాజమాన్యం సస్పెండ్ చేసినట్లు తెలుస్తుంది. తన కుమారుడ్ని ఇబ్బందులకు గురిచేసిన వారి వివరాలు తనకు ఎందుకు చెప్పలేదని ఓ విద్యార్థి తండ్రి ప్రిన్సిపల్‌ను శుక్రవారం నిలదీయడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ విషయమై జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ప్రభాకరరావును అడగ్గా సస్పెండ్ చేసిన సమాచారం తెలియదని, వెంటనే వివరాలు తెలుసుకుంటానన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

పోరాటాలకు సన్నద్ధంకండి

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర ప్రజా పోరాటాలు సాగిస్తూ కూటమి పార్టీలకు, వైకాపాకు ప్రత్యామ్నాయంగా సీపీఐ మూడో రాజకీయ శక్తిగా ఎదగాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక వంక సత్యనారాయణ సురాజ్య భవన్‌లో నిర్వహించిన సీపీఐ జిల్లా సమితి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు సీపీఐ పోరాడుతోందన్నారు. అగ్రి గోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ సుదీర్ఘ కాలంగా చేస్తున్న పోరాటాలకు ఫలితం వచ్చే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. భాజపా మతతత్వ పాలన దేశంలో ప్రజల మధ్య అనైక్యతకు దారితీసి విద్వేషాలు పెంచుతోందన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, నెక్కంటి సుబ్బారావు, బొద్దాని నాగరాజు, పుష్పకుమారి, నాగలక్ష్మి, సీతారాం ప్రసాద్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2021 Model Mahindra Thar Maroon Colour, 60,000 KM, For Sale. ✆ 98482 42831.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52843.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

రాజు న్యూరో & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, రాజమండ్రి నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ★నర్సింగ్ స్టాఫ్ (GNM/B.Sc) ★ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Cont: 98853 96111.

భీమవరం YAMAHA షోరూం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ ✆ 97010 51199, 83677 91999.

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీ యందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ॥ 14000 to 16000. Ph: 91339 87779, 96526 74226.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

భీమవరం

•భీమవరం •ఉండి

మధ్యవర్తిత్వంతో డబ్బు, సమయం ఆదా

మాట్లాడుతున్న న్యాయమూర్తి సుధారాణి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం వల్ల కక్షిదారుల సమయం, డబ్బు ఆదా అవుతాయని భీమవరం సివిల్ జడ్జి ఎం.సుధారాణి అన్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మధ్యవర్తిత్వ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కక్షిదారులకు అవగాహన కల్పించారు. చాలాకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న కేసులు రాజీ చేసుకునేందుకు మధ్యవర్తిత్వం దోహదపడుతుందని పేర్కొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

అవగాహన కల్పిస్తున్న సీఐ కాళీచరణ్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సైబర్ మోసాలకు పాల్పడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని భీమవరం రెండో పట్టణ సీఐ జి.కాళీచరణ్ అన్నారు. సైబర్ నేరాలపై పట్టణంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ మాట్లాడారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును విద్యార్థులకు వివరించారు. వాటి బారిన పడకుండా ఉండటంతో పాటు ప్రజలను చైతన్యవంతులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై కె.రామారావు, ప్రిన్సిపల్ వి.కె.జె ప్రసూన, అధ్యాపకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

భీమవరం పట్టణం	:80085 74471	వీరవాసరం	:80085 74475
భీమవరం మండలం	:80085 74533	ఉండి	:80085 74526
ఆకివీడు	:80085 74525	పాలకోడేరు	:80085 74467
కాళ్ల	: 80085 74474		

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? గొల్లలకోడేరు శివారు ఉండి పంట కాలువ వద్ద డ్రెయినేజీ పగిలిపోయి సిమెంట్ రోడ్డు మీదుగా మురుగు కాలువలో కలుస్తుంది. దీంతో పంట కాలువలో నీరు కలుషితం అవుతోంది. **- పి.రామరాజు, రైతు, గొల్లలకోడేరు**

✔ డ్రెయినేజీకి మరమ్మతులు చేసి మురుగునీరు కాలువలోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాం. **- కె.సుజాత, కార్యదర్శి**

ఉండి, న్యూస్‌టుడే: ? ఉండి చినవంతెన కూడలి నుంచి చిక్కాల వీరన్ననగర్ వరకు ప్రధాన పంట కాలువలో చెత్త పడేస్తున్నారు. దాని వల్ల ఎదురయ్యే నీటి కాలుష్యానికి అరికట్టేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలి. **- రామకృష్ణ, స్థానికుడు**

✔ కాలువ గట్ల వెంబడి చెత్త వేయొద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. పరిశీలించి నివారణ చర్యలు తీసుకుంటాం. **- అనిల్‌కుమార్, గ్రామ కార్యదర్శి, ఉండి**

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? చినరంగనిపాలెం పరిధిలో పైపులైన్ల మరమ్మతులతో నీరు కలుషితమవుతోంది. లీకేజీలను అరికట్టండి. **- బి.శ్రీనివాసరావు, ప్రైవేటు ఉద్యోగి**

✔ మరమ్మతులు చేయిస్తాను. **- పి.త్రినాథరావు, పురపాలక ఎంఈ**

? పట్టణంలోని వీధి దీపాలను సకాలంలో వేయడం లేదు. దీంతో చాలా రోడ్లు అంధకారంలో ఉంటున్నాయి. కొన్నిచోట్ల ఉదయం ఆర్పకపోవడంతో పగలు వెలుగుతూనే ఉంటున్నాయి. **- రామకృష్ణ, పీపీ రోడ్డు**

✔ వీధి దీపాలు కొత్తవి వేయించాం. సాయంత్రం, ఉదయం వేళల్లో పరిశీలించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- వై.శ్రీను, భీమవరం పురపాలక డీఈ**

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడులోని సమతానగర్ తదితర నివాసిత ప్రాంతాల పరిధిలో రహదారులు గోతులమయంగా ఉన్నాయి. అభివృద్ధి చేయాలి. **- నరసింహమూర్తి, స్థానికుడు**

✔ పరిశీలించి దశల వారీగా రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. **- కృష్ణమోహన్, నగర పంచాయతీ కమిషనర్**

? ఆకివీడులోని పలువార్డుల పరిధిలో కుళాయిల ద్వారా పూర్తి స్థాయిలో శుద్ధి చేసిన నీరు సరఫరా కావడం లేదు. **- శ్రీనివాసరావు**

✔ ఫిల్టర్‌బెడ్లలో ఇసుక మార్పిడి పనులు చేయించాం. స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. **- సురేష్, ఏఈ**

? ఆకివీడులోని పలు వార్డుల పరిధిలో అనేక ఏళ్ల క్రితం నిర్మించిన సీసీ డ్రెయినేజీల్లో పలుచోట్ల గోడలు విరిగిపోయి ఆయా ప్రాంతాల్లో మురుగు రోడ్డు మీదకు వస్తుంది. **- వెంకట్రావు**

✔ పరిశీలించి డ్రెయినేజీల ద్వారా మురుగునీరు సక్రమంగా పారుదల అయ్యేలా చర్యలు తీసుకుంటాం. **- సాకేత్‌బాబు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఆక్రమణలు తొలగించి.. డ్రెయిన్లు తవ్వించి

స్పందనకు వందనం

చిలుకూరు (ఉండి), న్యూస్‌టుడే: చిలుకూరులోని బీసీ కాలనీలో నెలకొన్న మురుగునీటి సమస్యపై ఈ నెల నాలుగో తేదీన 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకుతోడుగా' శీర్షికన ప్రచురితమైన వార్తకు పంచాయతీ పాలకవర్గం, గ్రామ కార్యదర్శి రవికుమార్ స్పందించారు. అన్ని ప్రాంతాల్లో రహదారుల వెంబడి ఆక్రమణలను తొలగించి కచ్చా డ్రెయిన్లు తవ్విస్తున్నామని కార్యదర్శి తెలిపారు.

పేదింటి కల.. నెరవేరక విలవిల

గ్రామాలకు దూరంగా లేఅవుట్ల ఏర్పాటు

వీరవాసరం, భీమవరం గ్రామీణ, కాళ్ల, పాలకోడేరు, ఉండి, న్యూస్‌టుడే: ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తున్నామంటూ ప్రచారంతో ఊదరగొట్టిన వైకాపా ప్రభుత్వం పేదల సొంతింటి ఆశలకు గండి కొట్టింది. భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో జగనన్న లేఅవుట్లకు నివాస యోగ్యం కాని చోట రూ.కోట్లు ఖర్చు చేసి భూములు కొనుగోలు చేయడంతో పాటు వాటి అభివృద్ధికి రూ.లక్షలు వెచ్చించింది. తీరా అక్కడ ఇల్లు కట్టుకునే అవకాశం లేకపోవడంతో లేఅవుట్లు అన్నీ నిరుపయోగంగా మిగిలాయి.

భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో 126 లేఅవుట్లలో 20,133 మందికి స్థలాలు కేటాయించారు. వీరిలో 15,153 మందిని మొదటి విడత ఇళ్ల నిర్మాణానికి ఎంపిక చేశారు. కొమరాడ, దొంగపిండి, బాలేపల్లి, అండలూరు, కాళ్ల, పాలకొడేరు, గొరగనమూడి, తదితర గ్రామాల్లో రూ.కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన లేఅవుట్లలో ఒక్క లబ్ధిదారుడు కూడా పనులు ప్రారంభించలేదు. ఇళ్లు నిర్మించకపోతే పట్టాలు రద్దు చేస్తామని హెచ్చరించినా పట్టించుకోలేదు.

ఎక్కడెక్కడో... ఒక గ్రామంలో నివసించే పేదలకు మరో చోట స్థలాలు కేటాయించడం వల్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ముందుకు రాలేదు. వీరవాసరం మండలం బాలేపల్లి గ్రామంలో వీరవాసరం, దూసనపూడి, మెంటేపూడి గ్రామాల లబ్ధిదారులకు స్థలాలు కేటాయించారు. కాళ్ల లేఅవుట్‌లో దొడ్డనపూడి, సీసలి, జువ్వలపాలెం, కలవపూడి, పల్లిపాలెం గ్రామాల నిరుపేదలకు స్థలాలు ఇచ్చారు.

బాలేపల్లిలో ఇదీ పరిస్థితి

భీమవరం నియోజకవర్గంలోని బాలేపల్లిలో 110, కొమరాడలో 56 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారు. ఊరికి దూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాలు కావడంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాలేదు. దీంతో ఆయా లేఅవుట్ల అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు వృథా అయ్యాయి.

పాలకోడేరులో సచివాలయం ఒక్కటే నిర్మించారు

ఉండి నియోజకవర్గంలోని పాలకోడేరులో 179, కాళ్లలో 357, మహదేవపట్నంలో 219 మందికి ఇళ్లు మంజూరు చేశారు. ఈ గ్రామాల్లో లేఅవుట్లు నివాస యోగ్యం కావని, స్థలాలను మార్చాలంటూ పలు మార్లు లబ్ధిదారులు ఆందోళనలు చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఎవరూ ఇళ్లు నిర్మించలేదు.

నియోజకవర్గం	లేఅవుట్లు	ఇళ్లు మంజూరు	పూర్తి	వివిధ దశల్లో ఉన్నవి
భీమవరం	49	8324	410	2655
ఉండి	77	6,829	1820	4880

గృహ నిర్మాణ శాఖ డీఈ పి.శివరామరాజు మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న లేఅవుట్లను ఏమి చేయాలనే విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు.

శాకంబరిగా దుర్గాదేవి

కాళ్ల, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా కోమటిగుంటలో దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త వై.రామాంజనేయులు దంపతుల ఆధ్వర్యంలో మహిళలు ఆడపడచు సారెను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు.

దీపారాధన చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు సతీమణి సత్యవాణి

మావుళ్లమ్మ సన్నిధిలో ధాన్యలక్ష్మి పూజ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా భీమవరం మావుళ్లమ్మ అంతరాలయంలో ధాన్యలక్ష్మి పూజ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సతీమణి సత్యవాణి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ప్రధానార్చకుడు మల్లికార్జునశర్మ, వేదపండితులు రైతులు పాడి పంటలతో, భక్తులు సిరి సంపదలతో ఉండాలని కోరుతూ పూజలు చేశారు. తొలిసారిగా అమ్మవారి సన్నిధిలో ధాన్యలక్ష్మి పూజ చేసి భక్తులకు ధాన్యం, పసుపు కొమ్ములు అందించినట్లు ఆలయ సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ తెలిపారు. సాయంత్రం ఆలయంలో, అమ్మవారి శాకంబరి అలంకరణ తొలగించి కూరగాయలు భక్తులకు పంపిణీ చేశారు.

వెండి సమర్పణ.. భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మెంటేవారితోటలో బాలాత్రిపుర సుందరి ఆలయానికి పట్టణానికి చెందిన పట్నాల బ్రహ్మాజీ దంపతులు 250 గ్రాముల వెండి సమర్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

భక్తులకు విస్తృత ఏర్పాట్లు.. పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పుష్కరాల సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ హరిసూర్యప్రకాశ్ సూచించారు. పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలు పంపామని వివరించారు.

చివరి మజిలీలోనూ అవస్థలే

పిచ్చిమొక్కల మధ్య నుంచి మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకువెళ్తున్న కుటుంబ సభ్యులు

వీరవాసరం, న్యూస్‌టుడే: మండల కేంద్రం వీరవాసరంలో ఇప్పటి వరకు ప్రభుత్వ పోరంబోకు భూములను ఆక్రమిస్తూ వచ్చిన కబ్జాదారుల కన్ను శ్మశానవాటికలపై పడింది. దీంతో అంత్యక్రియలకు జాగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరవాసరంలో సామాజిక వర్గాల వారీగా అంత్యక్రియలకు శ్మశానవాటికలు ఉన్నాయి. వీటిలో కొన్నింటి చుట్టూ పంచాయతీ గోడలు నిర్మించింది. మరికొన్నింటికి లేకపోవడంతో ఆక్రమణదారులు పశువుల పాకలు, గడ్డివాములు వేసుకుంటున్నారు. దీనికి తోడు పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. కొందరు స్థానికులు వ్యర్థాలను శ్మశానవాటిక మార్గంలో వేయడంతో లోపలికి వెళ్లాలంటే ఇబ్బందిగా మారింది. వెంటనే షెడ్లు, దహన సంస్కారాలకు బీడు పొయ్యి వంటివి ఏర్పాటుచేసి పిచ్చిమొక్కలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఆక్రమణలు తొలగించి నిర్వహణ పనులు చేయిస్తానని పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి తెలిపారు.

మహిళకు కరపత్రం అందిస్తున్న తెదేపా నాయకులు

కూటమితోనే అభివృద్ధి

శృంగవృక్షం (పాలకోడేరు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఏడాదిలో రుజువైందని శృంగవృక్షం తెదేపా సీనియర్ నాయకులు కలిదిండి బుజ్జి అన్నారు. శుక్రవారం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి, ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పార్టీ నాయకులు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాట్లు వేయడంలో జాగ్రత్తలు

వెంప (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: సార్వా నాట్లు వేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రసాద్ సూచించారు. భీమవరం మండలం వెంప తదితర గ్రామాల్లో ఆయన శుక్రవారం నారుమడులను పరిశీలించారు. నారు లేత ఆకుపచ్చగా ఉంటేనే దుబ్బు వెంటనే కడుతుందన్నారు. నాలుగు నుంచి ఆరు ఆకులుంటేనే నాట్లు వేయాలన్నారు. పొలం స్వభావాన్ని బట్టి నాట్లు ఎలా వేయాలి? సాగు ఎలా ప్రారంభించాలనే దానిపై సలహాలు అందజేశారు.

విద్యార్థులతో పాలకవర్గం, అధ్యాపకులు

అపూర్వ సమ్మేళనం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 1996-2000 మధ్య ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ చదివిన పూర్వ విద్యార్థుల రజతోత్సవం శుక్రవారం నిర్వహించారు. తరగతి గదుల్లో కూర్చొని కళాశాల రోజులను గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్ల కిందట వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ చదువుకుని దేశ విదేశాల్లో స్థిరపడ్డామని సంతోషం వ్యక్తం చేశారు. అధ్యాపకులను సన్మానించారు. కరస్పాండెంట్ ఎస్.ఆర్.కె నిశాంత వర్మ, ఉపాధ్యక్షుడు ఎస్.వి.రంగరాజు, ప్రిన్సిపల్ కె.వి.మురళీకృష్ణంరాజు, ఈఈఈ విభాగాధిపతి బి.ఆర్.కె వర్మ తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసాల సాగుకు రాయితీలు

కాళ్ల, న్యూస్‌టుడే: పశుగ్రాసాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కాళ్ల మండల ఇన్‌ఛార్జి పశు సంవర్ధక అధికారిణి కె.భార్గవిసత్య అన్నారు. కోపల్లెలో పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా గడ్డి పెంచే ప్రాంతాలకు వెళ్లి మాట్లాడారు. పశువులు పోషకాహారం గల గడ్డి తినడం వల్ల పాల ఉత్పత్తి పెరిగి, జీర్ణవ్యవస్థ మెరుగ్గా ఉంటుందన్నారు. ఉపాధి హామీ పథకంలో 10 నుంచి 50 సెంట్ల వరకు 100 శాతం రాయితీతో బహువార్షిక పశుగ్రాసాలు సాగు చేసుకోవచ్చని సూచించారు. జేఈవో సూర్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

వ్యర్థాలు వేస్తాం.. ఈ నీరే తాగేస్తాం

ఉండి సర్‌ప్లస్ వియర్ ఎదుట కాలువలో వ్యర్థాలు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి పంట కాలువలో ప్రజలు చెత్తా చెదారం ఇంకా వేస్తూనే ఉన్నారు. థర్మాకోల్ షీట్లు, ప్లాస్టిక్ సీసాలు వివిధ రకాల వ్యర్థాలు, కళేబరాలు పడేస్తున్నా అడ్డగించే అధికారులు కానరావడం లేదు. తాగునీటి కోసం వినియోగించే ఈ జల వనరులు కాలుష్యం బారిన పడుతున్నా స్పందన లేదు. చిలకంపాడు నుంచి వస్తున్న ఉండి ప్రధాన పంట కాలువలో పడేస్తున్న వ్యర్థాలను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. జల వనరుల శాఖ ఉండి ఏఈ ఫణిశంకర్ మాట్లాడుతూ.. పంట కాలువలో నీరు కలుషితం చేయొద్దని ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉండి సర్‌ప్లస్ వియర్ నుంచి వ్యర్థాలు బొండాడ డ్రెయిన్‌లోకి విడుదల చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.

ఆరుబయటే ఉంచాలి.. పాడైతే మోసుకెళ్లాలి

శృంగవృక్షం (పాలకోడేరు), న్యూస్‌టుడే: శృంగవృక్షం జడ్పీ ఉన్నత పాఠశాలలో సైకిల్ షెడ్డు లేకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. సుమారు 350 మందిలో సగం మందికి పైగా ఇంటి నుంచి సైకిళ్లపై వస్తున్నారు. షెడ్డు లేకపోవడంతో క్రీడా మైదానం, చెట్ల కింద పార్కు చేస్తున్నారు. దీంతో వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతుండటంతో కొత్త సైకిళ్లు సైతం దెబ్బతింటున్నాయని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో టైర్లలో గాలి తగ్గిపోవడం, తరచూ పంక్చర్లు పడుతుండటంతో బాలికలు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాతలైనా ముందుకు వచ్చి సైకిల్ షెడ్డు నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

రూ.లక్షలు పోశారు.. వదిలేశారు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం సంత మార్కెట్‌లో గతేడాది నిర్మించిన షెడ్లు నిరుపయోగంగా మారాయి. ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన పాతవి శిథిలావస్థకు చేరడంతో ఇటీవల రూ.21 లక్షలతో మూడు కొత్తగా నిర్మించారు. షెడ్లలో కూరగాయలు, మాంసం, చేపల దుకాణాలు ఏర్పాటుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. చేపలు, మాంసం దుకాణాల్లో మురుగు బయటకు వెళ్లేందుకు రూ.1.50 లక్షలతో డ్రెయిను నిర్మించారు. రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన ఈ షెడ్లు వినియోగంలోకి తీసుకురాకపోవడంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి మాట్లాడుతూ త్వరలోనే వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అవి ఇవి అన్నీ

విద్యుత్తు సరఫరా నిలిపివేత.. చినకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: చినకాపవరం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో విద్యుత్తు తీగలపై వాలిన చెట్ల కొమ్మలను తొలగించే నిమిత్తం శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పెదకాపవరం, చినకాపవరం గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

బీఎల్వోలకు కొనసాగిన శిక్షణ.. భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: బూత్‌స్థాయి అధికారులు (బీఎల్వోలు) నిబంధనల మేరకు పని చేయాలని కేఆర్‌సీసీ ఉప కలెక్టర్ శివన్నారాయణరెడ్డి అన్నారు. భీమవరం మున్సిపల్ సమావేశ మందిరంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన శుక్రవారం బీఎల్వోలను ఉద్దేశించి మాట్లాడారు. పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. ఎన్నికల విభాగం సీనియర్ సహాయకుడు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు.. ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడుకు చెందిన వైకాపా నాయకులు ఎండీ మస్తాన్‌వలీ, అతని సోదరుడు బాసిత్ గురువారం తనతో గొడవపడి అసభ్యకరంగా మాట్లాడి విధులకు ఆటంకం కలిగించారని ఆకివీడు నగర పంచాయతీ మేనేజర్ దంగేటి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

మద్యం విక్రేత అరెస్టు.. ఆకివీడు, న్యూస్‌టుడే: చెరుకుమిల్లిలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న దుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని, అతని నుంచి ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ధర్నా

డీఆర్వో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మున్సిపల్ శాశ్వత-పొరుగు సేవలు, ఒప్పంద కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని మున్సిపల్ వర్కర్ల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిలారి మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి తాడికొండ కోటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. ఆ సంఘం, ఏఐటీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. వేతనాలు పెంచాలని, ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని నినాదాలు చేశారు. డీఏలు, మెడికల్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. అనంతరం డీఆర్వో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు హరీష్, చిత్తరంజన్, నీలాపు శ్రీను, రెల్లా రాము, బంగారు దుర్గారావు పాల్గొన్నారు.

తాగునీరు సరఫరా చేయాలని నిరసన

బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని 38వ వార్డు లంకపేటలో పైపులైన్లకు మరమ్మతులు చేసి తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు అధికారులను డిమాండ్ చేశారు. తాగునీటి కోసం లంకపేట మహిళలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. లంకపేటలో నాలుగు రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో ట్యాంకర్లతో సరఫరా చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. నాయకులు ఎం.వైకుంఠరావు, డి.త్రిమూర్తులు, టి.లక్ష్మి పాల్గొన్నారు.

ఇక ప్రజలకు రక్షిత జలాలు

- రెండు గ్రామాలకు నేరుగా పైపులైన్లు
- రూ.1.62 కోట్లు మంజూరు

పెన్నాడలో పైపులైన్ నిర్మాణం

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: నియోజకవర్గ వ్యాప్తంగా ఆక్వా సాగు పెరగడంతో పంట కాలువల్లో జలాలు కలుషితమవుతున్నాయి. గ్రామాల్లోని మంచినీటి చెరువుల్లోకి సైతం కలుషిత నీరే చేరుతుంది. ఫిల్టర్‌బెడ్‌లు, మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు చేసినా ఫలితం ఉండటం లేదు. ఈ కారణంగా పెన్నాడ, మోగల్లులో స్థానికులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు దృష్టికి వెళ్లడంతో రూ.1.62 కోట్లతో శాశ్వత పరిష్కారానికి నాంది పలికారు.

నేరుగా ప్రధాన కెనాల్ నుంచి.. రెండు గ్రామాల పరిధిలోని మంచినీటి చెరువులకు శుద్ధ జలాన్ని సరఫరా చేసేందుకు జీఅండ్‌వీ కెనాల్ నుంచి పైపులైన్ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెన్నాడకి వేండ్ర నుంచి సుమారు మూడున్నర కి.మీ మేర పైపులైన్లు వేసేందుకు రూ.50 లక్షలు మంజూరయ్యాయి. నెల రోజుల క్రితం పనులు ప్రారంభించగా మూడు కిలోమీటర్లు పూర్తయ్యాయి. మోగల్లుకు వేండ్ర నుంచి సుమారు 4.9 కి.మీ పొడవున పైపులైన్ ఏర్పాటుకు రూ.1.12 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులు పూర్తయితే చెరువులకు పంట కాలువలతో పని లేకుండా ప్రధాన కెనాల్ నుంచి నీరు చేరుతుంది.

ఒకటి లేదా రెండు రోజుల్లో మోగల్లు పనులు కూడా ప్రారంభమవుతాయని, రెండు నెలల్లో పూర్తి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న భాజపా నాయకులు

ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని వినతి

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఇక్కడ హాల్ట్ కల్పించాలని మండల భాజపా నాయకులు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను కోరారు. శుక్రవారం వీరవాసరంలో నిర్వహించిన మండల భాజపా సమావేశంలో మండల అధ్యక్షుడు వేండ్ర దివాకర్ మాట్లాడుతూ అరుణాచలం రైలు వీరవాసరంలో ఆపేలా కృషి చేసిన కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు ఆకుల లీలాకృష్ణ, కురెళ్ల నరసింహారావు, దగ్గు రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికవేత్త భారతిలక్ష్మి మృతి

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఆధ్యాత్మికవేత్త, విశ్రాంత హిందీ ఉపాధ్యాయిని ఎస్.వి.భారతిలక్ష్మి (86) శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఈమె స్వాతంత్ర్య సమరయోధుడు, హిందీ ప్రచారకుడు సూర్యనారాయణమూర్తి కుమార్తె. తనకు వచ్చే పింఛన్ సొమ్ముతో విద్యార్థులతో భగవద్గీత చదవడం, నేర్పించడం పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడంతో పాటు హిందీపై ప్రచారం చేస్తున్నారు. ఈమె మృతికి పలువురు ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

14న ఉచిత కంటి వైద్య శిబిరం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఆనంద ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 14న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యులు పరీక్షలు చేస్తారు. ఉచితంగా కళ్ల అద్దాలు ఇస్తారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఏలూరు ఆశ్రం ఆసుపత్రిలో చేయిస్తారు.

పంట బీమా ప్రీమియం రూ.210

పాలకోడేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పంట బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని పాలకోడేరు వ్యవసాయాధికారిణి బి.సంధ్య తెలిపారు. ఎకరానికి రూ.210 చొప్పున ప్రీమియం చెల్లిస్తే విపత్తుల సమయంలో పంటకు నష్టం వాటిల్లితే పరిహారం అందుతుందని పేర్కొన్నారు.

IN THE COURT OF THE 3rd Addl. DISTRICT JUDGE: BHIMAVARAM

In the mater of Guardianship of Minor/ward's property

G.W.O.P. No. 31/2025

Veluri Lalitha Srija, Female, aged 14 years, having born on 23-10-2010

Petitioner: Veluri Anatha Lakshmi Kameswari, W/o. (Late) Hanumantha Rao, Hindu, Female, aged 52 years, D.No. 12-3-24, Housewife, Ayyagari Street, Gunupudi, Bhimavaram, Bhimavaram JCJC, Cell No. 94917 17576, email: No.

Respondent: Nil

పిటీషనరు దాఖలు చేసిన పబ్లికేషను

[illegible]

PETITION SCHEDULE

An extent of 1010 sq. yds. of site out of 2020 sq. yds. of site i.e., westemside of Ac. 0-59 cts. in R.S.No. 147 of Bhimavaram Village, Bhimavaram Municipal Area, Bhimavaram Mandal, Bhimavaram Sub-Registry, West Godavari Dt., within the following boundaries: **East:** Share of Vangala Lakshmi Narasamamba, **South:** Site sold by Tatavarthi Guriyogi Ramachandra Gupta, **West:** Share of Veluri Naga Kameswara Sarma, **North:** By-pass road.

Sd/- **K.V.Suryanarayana**

Advocate for Petitioner, Bhimavaram, Cell: 98494 04488

Sd/- **P.Ramakrishna,** Advocate, Eluru

భీమవరం సినిమాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	తమ్ముడు
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	ది 100
కిశోర్ స్క్రీన్ 1	తమ్ముడు
కిశోర్ స్క్రీన్ 2	మార్గన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	ఓ భామ అయ్యో రామ
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	సూపర్ మ్యాన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	జూరాసిక్ వరల్డ్ 3డీ (తెలుగు)
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	3 బీహెచ్‌కే
విజయలక్ష్మి స్క్రీన్	మార్గన్

తల్లీబిడ్డ ఆరోగ్యంతోనే ప్రగతి

పెదకాపవరంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మానవహారం

ఉండి, న్యూస్‌టుడే: తల్లి, బిడ్డ ఆరోగ్యంతోనే సమాజ ప్రగతి సాధ్యమని వైద్యాధికారిణి పీఎల్ సునంద తెలిపారు. ఉండి పీహెచ్‌సీలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన ప్రదర్శనలో ఆమె మాట్లాడారు. సీహెచ్‌వో కృష్ణకుమార్, పీహెచ్ఎన్ హెప్సీకుమారి, ఏఎన్ఎంలు కృష్ణవేణి, అనూష పాల్గొన్నారు.

పెదకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది గ్రామంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. వైద్యుడు రమేష్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన మాతృత్వం కోసం గర్భధారణ మధ్య సమయం, అంతరం అవసరమన్నారు. సీహెచ్‌వో జీవీ రమణ, ఎండీ సుభాన్, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. వైద్యాధికారి రంగంనాయుడు మాట్లాడుతూ ప్రసవాల మధ్యలో సమయం పాటించాలని సూచించారు. డాక్టర్లు ఎస్.సునీల్, డి.సునీత పాల్గొన్నారు.

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: దుంపగడప వీవీగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని వివరించారు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

5,295 హెక్టార్లలో ఖరీఫ్ సాగు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో 5,295 హెక్టార్లలో ఖరీఫ్ సాగుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఇన్‌ఛార్జి ఏడీఏ ఎస్‌కే అబ్దుల్ రహీం తెలిపారు. నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల పరిధిలో వరి సాగు కోసం 264 హెక్టార్లలో నారుమడి అవసరమవుతుందన్నారు. ప్రస్తుతం 101 హెక్టార్లలో రైతులు నారుమడులు వేశారన్నారు. ఖరీఫ్ సీజన్లో ఎంటీయూ 1318, 1232, 1293, 1140, పీఎల్ 1100, ఎంటీయూ ఎంసీయూ 100 రకాలను రైతులు వినియోగిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే నాట్లు ప్రారంభమవుతాయన్నారు. ఖరీఫ్ సాగులో పాటించాల్సిన జాగ్రత్తలపై 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించామని రహీం పేర్కొన్నారు.

భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు

క్షేత్ర పరిశీలనలో అధికారులు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాల సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ హరిసూర్యప్రకాశ్ సూచించారు. పంచారామ క్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఆలయంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని ఆయన వివరించారు. డీఈఈ శ్రీనివాస్, ఈవో ముచ్చర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
నరసాపురం: 80085 74504
పాలకొల్లు : 80085 74510
ఆచంట : 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని చిక్కాల వారి వీధిలో వీధిదీపాలు వెలగడం లేదు. - **కె. కృష్ణారావు, నరసాపురం**
✔ మరమ్మతులు చేయిస్తాం. - **ఎం. అంజయ్య, పురపాలక కమిషనర్**
? పట్టణంలోని పువ్వాడ వారి వీధిలో డ్రెయినులో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు నిలిపోతోంది. - **సి.గిరిబాబు, నరసాపురం**
✔ పరిశీలించి చర్యలు చేపడతాం. - **వి.ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ? సరిపల్లి శివారు చినమామిడిపల్లి పంట కాలువ వెంబడి కొబ్బరి డొక్కలు, చెత్త వేస్తున్నారు. - **ఎన్.సత్యనారాయణ, సరిపల్లి** ✔ వ్యర్థాల తొలగించేలా గ్రామ కార్యదర్శికి సూచిస్తాం. - **కె.నాగేంద్రకుమార్, ఈవోపీఆర్డీ**
పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? భగ్గేశ్వరంలో ప్రధాన రహదారి పక్కనే చెత్త వేస్తున్నారు. దుర్వాసన భరించలేకపోతున్నాం. - **గణేశ్, స్థానికుడు** ✔ పరిశీలించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తాం. - **రవిశంకర్ పంచాయతీ కార్యదర్శి**
పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ పరిధి రాజగూడెంలో పది రోజులుగా మూడు వీధి దీపాలు వెలగడం లేదు. - **తానేటి భాస్కరకుమార్, స్థానికుడు** ✔ మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటాం. - **టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో**

చల్లగ చూడాలి.. దండిగ పండాలి

నరసాపురం: అలంకరణలో పుంతలో ముసలమ్మ

పెనుగొండ: కామాక్షమ్మ

శాకంబరి అలంకరణలో జగన్మాత దర్శనం

సిద్ధాంతంలో పార్వతీమాత

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆషాఢ మాస శుక్రవారం సందర్భంగా పలు ఆలయాల్లో అమ్మవార్లను శాకంబరి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. నరసాపురంలోని రాయిపేట పుంతలో కొలువైన పుంతలో ముసలమ్మ (శీతల మాత)ను కూరగాయలు, ఆకుకూరలతో ప్రత్యేకంగా అలంకరించారు.

పెనుగొండ, గ్రామీణ న్యూస్‌టుడే: పెనుగొండలోని కామాక్షి మాత, సిద్ధాంతంలో నందీశ్వరస్వామి పార్వతీమాతను శాకంబరి రూపంలో అలంకరించి భక్తులతో పూజలు చేయించారు.

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం భగ్గేశ్వరంలో కనక దుర్గమ్మను శాకంబరీదేవిగా అలంకరించారు. భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలు, గాజులు, పండ్లు, మిఠాయిలు సమర్పించారు. పలువురు భక్తులు కుంకుమ పూజలు చేయించుకున్నారు.

ముఖధారమ్మకు మహా నైవేద్యం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు అబ్బిగట్టపాలెం రేవు చెరువు గట్టున కొలువైన ముఖధారమ్మ ఆలయంలో ఆషాఢమాస మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో హోమాలు, అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అనంతరం నైవేద్యాలను కుంభం పోసి అమ్మవారికి సమర్పించారు.

కీలక మార్గం.. మలుపుల్లో గండం!

కానరాని ప్రమాద సూచికలు

లిఖితపూడి వద్ద ఇలా..

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో కీలక మార్గాల్లో ఒకటైన నరసాపురం- మత్స్యపురి- భీమవరం ప్రధాన రహదారిలో పలు చోట్ల మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. నరసాపురం నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రమైన భీమవరంతో అనుసంధానం చేసే ఈ మార్గంలో రెండు పట్టణాల మధ్య 12 చోట్ల మలుపులు ఉన్నాయి. కొన్ని చోట్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనపడని పరిస్థితి నెలకొంది. ● జొన్నలగరువు- ఆడేరు మధ్య, కె.బేతపూడి గ్రామ సచివాలయం వద్ద, తుమ్మలపల్లిలో మూడు చోట్ల, వీరవాసరం మండలం మత్స్యపురి రాయకుదురు వద్ద, బొబ్బనపల్లి ప్రధాన రహదారిలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ● కొప్పర్రులోని యూనియన్ బ్యాంకు కూడలిలో, జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద, లిఖితపూడి సుబ్బారాయుడు పేటలో పంట కాలువ వద్ద మలుపులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు గానీ, వేగనిరోధకాలు గానీ ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రి వేళ వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

కె.బేతపూడి గ్రామ సచివాలయం వద్ద

ప్రతిపాదనలు పంపాం

ఈ రహదారిలో మలుపుల వద్ద వేగ నిరోధకాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాం. నిధులు మంజూరైన వెంటనే తదుపరి చర్యలు చేపడతాం. పుష్కరాల నాటికి ఇలాంటి పనులన్నీ పూర్తి చేసే అవకాశం ఉంది. - **జీవీఎస్ కిరణ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ డీఈఈ**

మెరుగుపడిన పారిశుద్ధ్యం

లక్ష్మీనగర్‌లో ఫాగింగ్

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'వాట్సాప్ ప్రజాగొంతుక' కార్యక్రమానికి స్పందన లభించింది. పాలకొల్లు లక్ష్మీనగర్, జీ ప్లస్ కాలనీల్లో చెత్తను రోడ్లపై వేస్తున్నారు. దోమల బాధ ఎక్కువగా ఉంటుందని స్థానికులు ఈ కార్యక్రమంలో అధికారులకు విన్నవించారు. దీనిపై స్పందించిన ప్రజారోగ్యాధికారి పి.లక్ష్మణ్‌కుమార్ ఆయా ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం పారిశుద్ధ్య పనులు చేయించారు. డ్రెయిన్లలో అవరోధాలు తీయించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. ఆయా పనులను సిబ్బంది కిరణ్ తదితరులు పర్యవేక్షించారు.

కాలువలో వ్యర్థాల తొలగింపు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని మిస్సమ్మ ఆసుపత్రి సమీపాన డ్రెయిను పూడికపోయి తీరుపై ఈ నెల 9న 'రోడ్డుపైనే మురుగు..' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి పురపాలక కమిషనర్ అంజయ్య స్పందించారు. ఆ ప్రాంతంలో పూడిక తొలగింపు పనులను శుక్రవారం చేయించారు.

మహా రుద్రయాగానికి శ్రీకారం

ఆలయంలో పూర్ణకుంభంతో ప్రదక్షిణ

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలోని రామేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద శ్రీచండీ సహిత మహారుద్ర యాగం శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ యాగశాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. తొలుత చిలుకూరి సీతారాం దంపతులు భక్తులతో కలిసి మేళతాళాలతో పూర్ణ కుంభంతో రామలింగేశ్వర ఆలయంలో, గ్రామంలో ప్రదక్షిణలు చేశారు. అనంతరం నెమలూరుకు చెందిన శ్రీరామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో యాగం ప్రారంభించారు. సాయంత్రం అగ్ని మథనం, మహారుద్ర హోమం, భ్రమరాంబ క్రతువు జరిపారు. రాత్రి శివకల్యాణం నేత్రపర్వంగా జరిగింది. జంధ్యాల శ్రీనివాస్ సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు యాగం జరుగుతుంది.



ప్రదర్శనలో న్యాయమూర్తులు, న్యాయవాదులు

రాజీ మార్గంతో వివాదాల పరిష్కారం

నరసాపురం, న్యూస్‌టుడే: రాజీమార్గంతో వివాదాలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి జి.గంగారావు అన్నారు. రాజీ పద్ధతిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక కి.మీ. ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభించి కక్షిదారుల విలువైన సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. ఈ సందర్భంగా గాంధీబొమ్మ కూడలిలో న్యాయవాదులు, పోలీసు సిబ్బంది మానవహారంగా ఏర్పడ్డారు. న్యాయమూర్తులు ఆర్.వరలక్ష్మి, ఎస్.రాజ్యలక్ష్మి, డీఎస్పీ జి.శ్రీవేద అరవింద, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగొండి బాలాజీ, మాజీ అధ్యక్షుడు చల్లా దానయ్యనాయుడు, పలువురు న్యాయవాదులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

తాగునీటి పథకాలకు రూ.80 కోట్లు: మంత్రి

బాడవ: స్థానికులతో మాట్లాడుతున్న రామానాయుడు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.80 కోట్ల విలువైన పనులు చేయనున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయన యలమంచిలి మండలం బాడవలో శుక్రవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి మహిళల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో ఈ గ్రామానికి వచ్చినపుడు తాగునీరు ఇప్పించాలని పలువురు మహిళలు కోరారని.. దాని కోసం రూ. 39 లక్షలతో వివిధ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, నాయకులు కోడి విజయ భాస్కర్, ముచ్చర్ల శ్రీనివాస్, రాయి శ్రీనివాస్, సత్యనారాయణ, బొప్పన హరికిశోర్ పాల్గొన్నారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే: కూటమి ఏడాది పాలనలో మహిళలకు ఎంతో మేలు జరిగిందని వారే చెబుతున్నారని తెదేపా రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు కర్నేని రోజా రమణి అన్నారు. పాలకొల్లు 8వ వార్డులో మహిళా నాయకులతో కలిసి ఆమె పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల అమలుపై మహిళల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి పాలనలో మహిళలకు భద్రతతో పాటు గౌరవం పెరిగిందన్నారు. నాయకులు అంజలి, రెల్లి రమాదేవి, పి.సత్య పాల్గొన్నారు.

సకాలంలో సమాచారం ఇవ్వండి

ఆచంట, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసిన వారికి సకాలంలో వివరాలు అందించాలని ఎంపీడీవో బి.కృష్ణమోహన్ ఆదేశించారు. ఆచంటలో పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెత్త సేకరణ, పిల్లల ఆధార్ నమోదుపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

ఆచంట: పుస్తకాలు ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ, నాయకులు

ఆచంట, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విజ్ఞానం సొంతమవుతుందని రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ పేర్కొన్నారు. పెనుగొండకు చెందిన రచయిత సత్యనారాయణమూర్తి రచించిన 'తుమ్మెదా.. ఓతుమ్మెద' కథల పుస్తకాన్ని ఆయన శుక్రవారం ఆచంటలో ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు సురేష్‌బాబు, తెదేపా నాయకుడు గొడవర్తి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నీళ్లొచ్చినా నిండని చెరువు

మొగల్తూరు, న్యూస్‌టుడే: కేపీపాలెంనార్తులోని సమగ్ర రక్షిత మంచినీటి పథకం వద్ద ఉన్న చెరువు (సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు) నేటికీ నిండలేదు. కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేయడం, శివారున ఉండటంతో చెరువును పూర్తి స్థాయిలో నింపడంలో జాప్యం చోటు చేసుకుంది. దీనికి తోడు కాలువ నీరు బురదగా ఉండగా.. దానినే ఫిల్టర్లలోకి తోడుతున్నారు. దీంతో ఫిల్టర్లు తరచూ మరమ్మతులకు గురై ప్రజలకు శుద్ధి జలాల సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. ఈ సమస్యపై 'న్యూస్‌టుడే' గ్రామీణ నీటిసరఫరా విభాగ ఏఈ మోహనరావును సమాచారం కోరగా వెంటనే చెరువులను పూర్తిస్థాయిలో నింపుతామన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతానని తెలిపారు.

రిజర్వేషన్లతోనే సంచార జాతులకు న్యాయం

సమావేశంలో మాట్లాడుతున్న అనచంద్రప్రసాద్

పాలకొల్లు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తేనే సంచార జాతుల వారికి న్యాయం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అనచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. పాలకొల్లులోని నాయీ బ్రాహ్మణ సామాజిక భవనంలో సంచార జాతుల సంఘం ఆత్మీయ సదస్సు శుక్రవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ సంచార జాతుల వారికి 200 యూనిట్ల వరకు విద్యుత్ రాయితీ అందించాలని, సంబంధిత కార్పొరేషన్ ద్వారా ఉపాధి పొందేలా రుణాలు ఇప్పించేందుకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. నాయకులు భాస్కరరావు, వర్మ, ఆకుడి రామారావు, రాసూరి శ్రీను, సుబ్బరాజు పాల్గొన్నారు.

గర్భిణులతో సాధన చేయిస్తున్న వైద్యులు

వ్యాయామంతో సహజ కాన్పులకు అవకాశం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: గర్భిణులు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే సహజ కాన్పులకు అవకాశం ఉంటుందని పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకురాలు యర్రా మాధురి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాంతీయ ఆసుపత్రిలో వ్యాయామంపై గర్భిణులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఆమె పర్యవేక్షణలో గర్భిణులతో కొద్దిసేపు వ్యాయామ సాధన చేయించారు. వైద్యులు అనిత, యోచన, సునయన తదితరులు పాల్గొన్నారు.

కేపీపాలెం: ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న రామరాజు తదితరులు

పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి

మొగల్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు అధ్యక్షతన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని కేపీపాలెం నార్తు, కేపీపాలెంసౌత్ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు తీరును వివరించారు. గ్రామంలోని తాగునీటి పథకాన్ని సందర్శించిన నిర్వహణపై ఏఈ మోహనరావును ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రక్షిత మంచినీరు అందించాలని సూచించారు. నీటిసంఘం అధ్యక్షుడు కడలి వీరమోహన్, నాయకులు మోటుపల్లి రామభాస్కరరావు, చినిమిల్లి రాధాకృష్ణ, బొక్కా పెద్దిరాజు, నాగిడి రాంబాబు, తంగెళ్ల ప్రసాద్, లక్కు శ్రీను, పాలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆచంట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోందని తెదేపా నాయకుడు పితాని వెంకటసురేశ్, జడ్పీటీసీ సభ్యులు సురేశ్‌బాబు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా వారు కొడమంచిలిలో శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై కరపత్రాలు పంచారు. మన్నె సత్యనారాయణబాబు తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని నాయకులు తెలిపారు. వడలిలోని పలు ప్రాంతాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా గ్రామ అధ్యక్షుడు ఉప్పలపాటి చంటి, నాయకులు బొర్రా త్రిమూర్తులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాల జోలికి వెళ్లొద్దు

మాట్లాడుతున్న ఎస్సై పృథ్వీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పాలకొల్లు పట్టణ ఎస్సై జి.పృథ్వీ సూచించారు. పట్టణ సీఐ కె.రజనీకుమార్ ఆధ్వర్యంలో 'ఓ యువతా మేలుకో' అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఏఎస్ఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. గంజాయి, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలను యడ్లపల్లి బృందం ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన ద్వారా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి, ఏఎస్సై మార్లింగం తదితరులు పాల్గొన్నారు.

విచారణ జరుపుతున్న ఆర్డీవో రాజు

వృద్ధ తల్లిదండ్రుల బాధ్యత బిడ్డలదే

నరసాపురం, న్యూస్‌టుడే: వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి బిడ్డలదే అని ఆర్డీవో దాసి రాజు స్పష్టం చేశారు. వయోవృద్ధుల ట్రిబ్యునల్‌కు అందిన పలువురి ఫిర్యాదులపై ఆయన శుక్రవారం విచారణ జరిపారు. ఆయా కుటుంబాల్లో సభ్యులతో మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశారు. పెనుగొండకు చెందిన తాటితూరి ఉషకు నెలకు రూ.2 వేల భరణం ఇవ్వడంతో పాటు వైద్య బాధ్యతలు చూసుకోవాలని ఆమె కుమారుడు ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు. సిద్ధాంతానికి చెందిన కత్తుల వెంకటేశ్వరరావును ఇల్లు ఖాళీ చేసి అతడి తల్లి నాగరత్నానికి అప్పగించాలని తీర్పు చెప్పారు. ఎన్టీఆర్ కాలనీకి చెందిన బండి సత్యనారాయణను అతడి తల్లి వెంకటనర్సమ్మ బాగోగులు చూసుకోవాలని ఆదేశించారు. వారతిప్ప గ్రామానికి చెందిన బర్రె వీర్లవెంకమ్మకు ప్రతి నెల 5వ తేదీలోపు రూ.1500 చెల్లించాలని ఆమె పెద్ద కుమారుడిని ఆదేశించారు. కుమ్మరపురుగు పాలేనికి చెందిన కోట్ల వెంకటసత్యనారాయణ సంరక్షణ బాధ్యలతను చెరో ఆరు నెలలు చూసుకోవాలని ఆయన ఇద్దరు కుమారులను ఆదేశిస్తూ ఆర్డీవో తీర్పు చెప్పారని వీఆర్వో ఆర్.జ్యోతి తెలిపారు. విచారణకు ట్రిబ్యునల్ సభ్యుడు మేళం దుర్గాప్రసాద్ సహకారం అందించారు.

విధుల్లో అజాగ్రత్త వద్దు: ఎస్ఈ

రఘునాథ్‌బాబుతో సిబ్బంది

ఆచంట, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు వేగంగా సేవలు అందించడంతో పాటు విధులు నిర్వహించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ ఆలపాటి రఘునాథ్‌బాబు సిబ్బందికి సూచించారు. ఆచంటలో శుక్రవారం 'ఆపరేషన్ డివిజన్ నరసాపురం' కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులలో ఒకరికి సురక్ష శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్తు పనులు చేసే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రాథమిక చికిత్స, ఆర్థిక క్రమశిక్షణ అంశాలను వివరించారు. ఈఈ కె.మధుకుమార్, డీఈఈ రామకృష్ణ, ఇన్‌ఛార్జి ఏఈ రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

లంకలకోడేరు: ప్రదర్శనలో వైద్య సిబ్బంది

పాలకొల్లు, న్యూస్‌టుడే: జనాభాలో యువత పాత్ర దేశాభివృద్ధిలో కీలకమని ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి అన్నారు. స్థానిక ఏఎస్ఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైపుణ్యం ఉన్న మానవ వనరులు దేశ ప్రగతికి తోడ్పడతారని వివరించారు.

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: బిడ్డకు బిడ్డకు మధ్య రెండు, మూడు సంవత్సరాల వ్యవధి ఉండేలా చూసుకోవాలని వైద్యురాలు ఎం.నవ్యజీవన్ సూచించారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం నిర్వహించిన అవగాహన ప్రదర్శనలో ఆమె మాట్లాడారు.

అధ్యాపకులకు అఖిలపక్షం మద్దతు

నరసాపురం, న్యూస్‌టుడే: దీక్ష చేస్తున్న బీజీబీఎస్ మహిళా కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులకు శుక్రవారం అఖిలపక్ష నాయకులు మద్దతు తెలిపారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

పారదర్శకంగా విధులు నిర్వహించాలి

నరసాపురం, న్యూస్‌టుడే: ఓటరు జాబితా సవరణ విధులను పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీవో దాసి రాజు బీఎల్వోలకు సూచించారు. శుక్రవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

చేపల వేలంతో రూ.70 వేల ఆదాయం

పోడూరు, న్యూస్‌టుడే: గుమ్మలూరు మంచినీటి చెరువులో ఒక రోజు చేపలు పట్టుకునేందుకు శుక్రవారం పంచాయతీ కార్యాలయ శుక్రవారం వేలం పాట నిర్వహించారు. దీని ద్వారా రూ.70 వేల ఆదాయం సమకూరినట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టుకున్న ఘటనలో బాలుడు మృతి చెందాడు. పాలకొల్లు పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలో టిడ్కో గృహ సముదాయంలో నివసిస్తున్న దూపాటి ఇజ్రాయేలు (17) స్థానిక సర్వీసింగ్ కేంద్రంలో పని చేస్తున్నాడు. గురువారం రాత్రి పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా సాయిబాబా ఆలయ సమీపాన ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడి తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం భీమవరంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనిపై అతడి సోదరుడు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జి.జె.ప్రసాద్ కేసు నమోదు చేశారు.

బడిని కొనసాగించాలంటూ ఆందోళన

నిరసన తెలుపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: తమ అభీష్టానికి వ్యతిరేకంగా మోసపూరిత తీర్మానాలు చేయించిన ఎంఈవోపై చర్యలు తీసుకోవడంతో పాటు స్థానిక పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలంటూ పెనుమంట్ర ఎల్ఈ పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణలో సర్పంచి తాడిపర్తి ప్రియాంక ఆధ్వర్యంలో విద్యార్థులు బైఠాయించి 'దండం పెడతాం మా బడిలోనే చదువుకోనియండి సారూ' అంటూ నినదాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పాఠశాలల విలీనం వ్యవహారం ఎంఈవో నకిలీ సంతకాలతో నివేదిక ఇచ్చి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. విలీనానికి అంగీకరిస్తున్నట్లు ఇచ్చిన తీర్మానంలో వేలిముద్రలు వేసే వారిని కూడా సంతకాలు చేసినట్లు చూపారని తెలిపారు. ఇటీవల ఆందోళన చేసిన సందర్భంలో పాఠశాలను కొనసాగిస్తామని చెప్పిన ఎంఈవో ఇప్పుడు మాట మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని సదుపాయాలు ఉన్న పాఠశాలలో 3, 4, 5 తరగతుల విద్యార్థులు 28 మందిని ఎలాంటి సదుపాయాలు లేని బడికి తల్లిదండ్రులు ఎలా పంపిస్తారని ప్రశ్నించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారికి తహసీల్దారు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పెనుమంట్ర దళితవాడలోని ప్రాథమిక పాఠశాల విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఏ) జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

బహిరంగ వేలం నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడు
SARFAESI యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకమునకు వేలం ప్రకటన

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారికి దిగువ తెలిపిన రుణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న బ్యాంకునకు తాకట్టు పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" అనే ప్రాతిపదికన SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 21-08-2025, సమయము: సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ప్రధాన కార్యాలయము, రాజమహేంద్రవరం

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 20-08-2025, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : జాంపేట

1) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి మహంతి రవణమ్మ, భర్త: శ్రీనివాసరావు, (2) శ్రీమతి వలిరెడ్డి పద్మజ, భర్త: సుబ్బారావు,
2) హామీదారుడు: శ్రీ వలిరెడ్డి సుబ్బారావు, తండ్రి: నాగేశ్వరరావు
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ. 9,28,838/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 94 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి మహంతి రవణమ్మ మరియు శ్రీమతి వలిరెడ్డి పద్మజ లకు చెందిన గృహ భవనం, డోర్.నెం.20-14-8, రామచంద్రరావు పేట, రాజమహేంద్రవరం, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.3171/2012, తేదీ:21-05-2012 మరియు సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి గోడ, పడమర: ఉమ్మడి గోడ, ఉత్తరం: కన్సర్వెన్సీ సందు, దక్షిణం: రాజ వీధి.
రిజర్వు ధర: రూ.45,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,50,000/-

1. అత్యధిక బిడ్డుతో విజయవంతమయిన పాటదారుడు పాటధర మొత్తంలో 25% వెంటనే అధీకృత అధికారికి చెల్లించవలసి ఉంటుంది మరియు మిగిలిన మొత్తము 15 రోజులలోగా చెల్లించవలసి ఉంటుంది. పాట మొత్తం సొమ్మును 15 రోజులలోపు చెల్లించకపోయిన యెడల జమ చేసిన 25% సొమ్ము నిలిపివేయబడుతుంది. మరియు ఆస్తిని మరలా విక్రయించుటకు బ్యాంకునకు అధికారం ఉంటుంది.
2. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆస్థిని పరిశీలించడానికి ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి, ప్రధాన కార్యాలయములో అనుమతి పొందిన తరువాత అధీకృత అధికారిని సంప్రదించి ఏదైనా పని దినమున పని వేళలలో చూసుకొనవచ్చును.
3. ఏమైనా స్థానిక పన్నులు లేదా ఎక్సైజ్ డ్యూటీ మరియు ఏ రకమైన చట్టపరమైన బకాయిలు ఆస్తిపై ఉన్న యెడల అవి చెల్లించు భాద్యత కొనుగోలుదారు వహించవలెను. ఆస్తి రిజిస్ట్రేషన్ కు అయ్యే స్టాంప్ డ్యూటీ ఖర్చులు మరియు ఇతరములు కొనుగోలుదారుడే చెల్లించవలెను.
4. ఆస్థి అమ్మకానికి సంబంధించి తుది నిర్ణయం బ్యాంక్ వారిదే, దానిపై ప్రశ్నించే అధికారము ఉండదు.
5. ఎటువంటి కారణములను చూపకుండా వేలము/అమ్మకములను రద్దు చేయు లేదా వాయిదా వేయు అధికారము బ్యాంక్ కలిగి ఉంటుంది.

ప్రదేశం : రాజమహేంద్రవరం, తేది : 10.07.2025 సం/- అధీకృత అధికారి, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

మధ్యవర్తిత్వంతో సమస్యల పరిష్కారం

ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న న్యాయాధికారులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: చాలా వరకు సమస్యలు న్యాయస్థానాలను ఆశ్రయించకుండానే మాట్లాడి పరిష్కరించుకోవచ్చని 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా సూచించారు. మధ్యవర్తిత్వం చేయడంపై స్థానిక కోర్టు ఆవరణలో స్పెషల్ డ్రైవ్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్జిలు కె.మాధవి, ఎస్.సూర్యకిరణ్‌శ్రీ, కె.లలితా దేవి పాల్గొన్నారు.

శ్మశానంలో చెత్త తొలగింపు

పెంటపాడు, న్యూస్‌టుడే: పెంటపాడులో డంపింగ్ గ్రౌండ్ లేకపోవడంతో ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను శ్మశానానికి వెళ్లే మార్గంలో ఇరువైపులా వేస్తుండటంతో అంత్యక్రియలు నిర్వహించేవారు దుర్గంధంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనిపై ఈనెల 11న 'ఈనాడు'లో 'శ్మశానమే డంపింగ్‌యార్డు' శీర్షిక కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి గోడి బాలకృష్ణ శుక్రవారం జేసీబీ సాయంతో శ్మశానంలో వేసిన చెత్తను తొలగించే ప్రక్రియ చేపట్టారు.

శాకంబరిగా యల్లారమ్మ

తణుకు, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం మండలంలోని మండపాక యల్లారమ్మను కూరగాయలతో శాకంబరిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మండపాక గ్రామంతో పాటు, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పి.సూర్యనారాయణ, అర్చకులు కె.బలరామ కృష్ణ, కెఎస్ఎస్ రాజు పాల్గొన్నారు.

వసతిగృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న నాగరాణి

పెంటపాడు, న్యూస్‌టుడే: పెంటపాడు మండలం పరిమెళ్లలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని శుక్రవారం కలెక్టర్ సీహెచ్ నాగరాణి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. వారితో కొద్ది సేపు క్యారంబోర్డు ఆడారు. పాఠ్యాంశాల్లో ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని వసతిగృహ సంక్షేమాధికారి రామకృష్ణను సూచించారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీలో డ్రెయిన్ సదుపాయం లేక దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అక్కడి నివాసితులు కలెక్టర్‌కు విన్నవించారు. ఆమె స్పందించి సమస్యను పరిష్కరించాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో సత్యనారాయణను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పిచ్చయ్య, తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, వీఆర్వో పద్మ తదితరులు పాల్గొన్నారు.

యువత మంచి ఆలోచనలతో ముందుకు సాగాలి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: నవ భారత నిర్మాణంలో యువత మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని ప్రిన్సిపల్ టి.అశోక్ పేర్కొన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం ప్రాంగణంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను శక్తివంతం చేయడం ద్వారా సమానత్వం, ఆశాజనక ప్రపంచాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కుటుంబ నిర్మాణంలో యువత నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించండి

ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

తణుకు, న్యూస్‌టుడే: ప్రతి రోజూ డ్రై డే పాటించడం ద్వారా మాత్రమే డెంగీ నివారణ సాధ్యమని తణుకు సబ్ యూనిట్ అధికారి జి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఇరగవరంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి వై. మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు చోట్ల నీటి నిల్వలను గుర్తించి వాటిని తొలగింపజేశారు. దోమల మందు పిచికారీ చేయించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కంకిపాటి శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ మూర్తి, ఆరోగ్య కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కీలక వంతెనలపై నిర్లక్ష్యమేల..!

కడకట్ల వంతెనపై ఫుట్‌పాత్ ఇలా..

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఒకటో పట్టణం నుంచి రెండో పట్టణానికి రాకపోకలు సాగించేందుకు ఏలూరు కాలువపై నిర్మించిన పోలీస్ ఐలాండ్, కడకట్ల వంతెనలు ఎంతో కీలకంగా ఉన్నాయి. ఈ రెండింటి మీదుగా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వీటి నిర్వహణపై ఏళ్ల తరబడి నిర్లక్ష్యం నీడలు అలముకున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

మొక్కలు మొలుస్తున్నాయి.. పోలీస్ ఐలాండ్ వద్ద ఉన్న వంతెనను సుమారు అయిదు దశాబ్దాల కిందట నిర్మించారు. అప్పటి నుంచి నేటి వరకు కనీస మరమ్మతులు చేపట్టిన దాఖలాలు లేవు. అయిదేళ్లకోసారి మాత్రమే రంగులు అద్ది చేతులు దులుపుకొంటున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో వంతెనకు ఇరువైపులా మొక్కలు మొలుస్తున్నాయి. దీనికి తోడు కాంక్రీటు పిల్లర్లు, రక్షణ గోడలు బీటలువారి ఇనుప చువ్వలు బయటకి చొచ్చుకువస్తున్నాయి. భారీ వాహనాలు వంతెన మీదుగా వెళ్తున్నప్పుడు కాంక్రీటు పెచ్చులుగా ఊడుతోంది.

పోలీస్ ఐలాండ్ వద్ద వంతెనపై మొక్కలు మొలిచాయి ఇలా..

కాలిబాట కకావికలం.. రెండు దశాబ్దాలు కూడా పూర్తికాని కడకట్ల వంతెన శిథిల దశకు చేరుకుంది. ఇప్పటికే కాలిబాట చాలా వరకు ధ్వంసమైంది. కాలుపెడితే చాలు సిమెంటు పలకలు విరిగిపోతున్నాయి. రక్షణ గోడ సైతం బీటలు వారి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. గడ్డర్లు అయితే కిందటే విరిగిపోయాయి. చిన్నపాటి వాహనాలు వెళ్లినా వంతెన ఊగిసలాటకు గురవుతోంది. వంతెనపై ఏర్పాటు చేసిన వీధి దీపాలు రాత్రి వేళల్లో వెలుగుతాయో లేదో తెలియని పరిస్థితి. 'పట్టణంలోని రెండు వంతెనలకు మరమ్మతులు నిర్వహించేందుకు నిధులు కేటాయించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. మరమ్మతులు చేపట్టేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తాం.' అని ఆర్‌అండ్‌బీ ఏఈ రవి తెలిపారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకుంటూ వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఫుడ్ కమిషన్ ఛైర్మన్ సీహెచ్ విజయ్ ప్రతాప్ రెడ్డి సూచించారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలు, పెదతాడేపల్లి గురుకుల పాఠశాలలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, విద్యార్థులతో మాట్లాడి రేషన్, ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులు క్రమం తప్పకుండా టీహెచ్‌ఆర్(టేక్ హోమ్ రేషన్) తీసుకోవాలని సూచించారు. లేని పక్షంలో రికార్డుల నుంచి వారి పేర్లను తొలగించాలని సిబ్బందికి సూచించారు. పిల్లల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, సీడీపీవో టీఎల్ సరస్వతి, ఎంఈవోలు వి.హనుమ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పీ4 అమలు: ఆరిమిల్లి

కరపత్రం అందజేస్తున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీ4 విధానంపై ప్రతిపక్షనాయకులు బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇరగవరం మండలం కాకిలేరు, పొదలాడ గ్రామాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలు పంపిణీ చేశారు. పీ4 విధానంపై మాజీ మంత్రి కారుమూరి ఇక్కడి పారిశ్రామిక వేత్తలు, ప్రైవేటు వ్యక్తులను వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారని అన్నారు. పేదలకు విద్య, వైద్యం వంటి రంగాల్లో వ్యక్తిగత అవసరాలను తీరుస్తూ సహాయం చేసే విధంగా పి4 విధానాన్ని ప్రణాళికబద్ధంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. పొదలాడ డ్రెయినేజీకి, ఇరగవరం శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం

6వ వార్డులో కరపత్రాలు పంచుతున్న వలవల బాబ్జీ

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంలోనే సుపరిపాలన సాధ్యమని భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జీ అన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లిగూడెం పట్టణంలోని 6వ వార్డులో పట్నాల రాంపండు అధ్యక్షతన నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను నాయకులు ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. బాబ్జీ మాట్లాడుతూ త్వరలో అన్నదాత సుఖీభవ పథకంలో రైతుల ఖాతాల్లో సొమ్ములు జమవుతాయన్నారు. ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్య కల్పనకు ప్రభుత్వం తీసుకోనుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు నక్కా చిట్టిబాబు, గొర్రెల శ్రీధర్, దొడ్ల బాలాజీ, పద్మనాభుని మురళీ పాల్గొన్నారు.

ఫుటేజ్‌లు పరిశీలించి.. సంచి అందించి!

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానికంగా ఓ మహిళా కళాశాలలో వెంకట కృష్ణవేణి డిగ్రీ చదువుతున్నారు. శుక్రవారం సాయంత్రం కళాశాల విడిచాక, ఆటో ఎక్కి కొత్త బస్టాండ్ వద్ద దిగారు. పొరపాటున తన సంచి ఆటోలో మరిచిపోయారు. అందులో విలువైన ధ్రువపత్రాలు ఉండటంతో.. మూడో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. సీఐ కోటేశ్వరరావు స్పందించి సీసీ ఫుటేజ్‌లు పరిశీలించారు. ఆటో ఎక్కడుందో కనిపెట్టారు. డ్రైవర్ నాగేశ్వరరావుతో మాట్లాడటంతో.. సంచి ఆటోలోనే ఉందని చెప్పారు. ఆపై స్టేషన్‌కు తీసుకొచ్చి విద్యార్థినికి అందజేశారు.

అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే సహించం: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న బొలిశెట్టి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ.. ప్రజా ప్రతినిధులపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి కొట్టు అవినీతి గురించి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. రెండో పైవంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.18 కోట్లకు అనుమతులు ఇస్తే అక్రమంగా రూ.34 కోట్లకు బిల్లు చేయించుకున్నారని ఆరోపించారు. తద్వారా వచ్చిన రూ.5 కోట్లతో ప్రస్తుతం ఉంటున్న ఇంటిని నిర్మించారని విమర్శించారు. రూ.25 లక్షల మున్సిపల్ పన్నులు ఎగవేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	79950 67078
పెంటపాడు	79939 36123
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402

పెంటపాడు, న్యూస్‌టుడే : ? పెంటపాడు కనకసుందరరావు కాలనీలో వారంరోజులుగా చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో ఇళ్లల్లో చెత్త పేరుకుపోయింది. **- రాజేశ్, స్థానికుడు**

✔ త్వరితగతిన చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకుంటాం. **- బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి**

? పెంటపాడు మండలం దర్శిపర్రులో విలేజ్ క్లినిక్ వద్ద డ్రెయినేజీలోని మురుగు మిడ్ లెవల్ కాలువలో కలుస్తుండటంతో తాగునీటి జలాలు కలుషితమవుతున్నాయి. **-ప్రసాద్, స్థానికుడు**

✔ కాలువలో కలవకుండా చర్యలు తీసుకుంటాం. **- శేషవేణి, సర్పంచి**

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తాడేపల్లిగూడెంలో
డెటార్ ఐ.పి.నెం. 24/2025

మధ్య:
దేవ బాలకృష్ణ ... పిటీషనర్
Vs
దేవ శ్రీనివాస్ వగైరా ... రెస్పాండెంట్స్

ఈ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా. పై నంబర్ గ్రంథములో పిటీషనర్ పిటీషన్ దాఖలు చేసియున్నారు. రెస్పాండెంట్స్‌పై ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని డెటార్ ఐ.పి. శ్రీ కోర్టు వారి ఎదుట పై నెంబర్ వ్యాజ్యము దాఖలు చేసియున్నారు. అందుపై ఎట్టి అభ్యంతరాలు, ఆక్షేపణలు గాని ఉన్నయెడల తేది. 13-8-2025న ఉదయం 10.30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గాని హాజరై తెలియ పర్చవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నెంబర్ గ్రంథము తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

పై కోర్టు వారి ఉత్తర్వులతో
సం/- **శ్రీమతి మడికే సత్యవాణి**
తాడేపల్లిగూడెం న్యాయవాది
తేది: 11-07-2025 సెల్: 86395 08214

PUBLIC NOTICE

It is informed to the general public that my Client, **Lotus Educational Society** represented by its President Tirumalla Suribabu S/o. Dhana Koteswara Rao and and Secretary cum Correspondent Sri. Bollisetti Rajesh S/o. Sriniva have informed that they have lost the Original Regd. Sale Deed (Link) **Doc. No.739/2004,** dated:25-02-2004 at SRO, Tadepalligudem, executed by 1. Athirnti Surya Rao and 2. Athinti Srihari in favor of **Sri. Bollisetti Srinivas** S/o. Satyanarayana of below mentioned Schedule of Property. If anybody found the above Document, same may be intimated / hand over the same to the below mentioned office. My Client further states that they want to avail loan by mortgaging the schedule mentioned property. If any person has any claim / interest / dispute over the said transaction, the same may be intimated to the undersigned within 7 (seven) days from the date of this publication, failing which, no further claims / objections will be entertained and my client will proceed with the same.

SCHEDULE OF PROPERTY

All that the an extent of Ac.2-55 cents in R.S. No. 854/2B and Ac.0-13 cents in R.S.No.856/4, the total Extent of **Ac.2-68 cents** (or) 1.08 Hects Vacant Land situated at Tadepalli Rev-enge Village, Pedatadepalli Gram Panchayath Area, Pedatadepalli Village, Tadepalligudem Sub-Div, Tadepalligudem Mandal, West Godavari District and bounded by; North: Donor's Land (Bolisetty Srinivas), South: Road, East: Land belongs to Pasumarthi Puli Raju, West: Land belongs to Pasumarthi Seshagiri Rao

Sd/- **P. Santosh Kumar**, Advocate
#1-8-506/2/A/1, Adnan Chambers,
Prakashnagar, Begumpet,
Secunderabad -16. Ph:09440067560

పర్యవేక్షణ లోపం.. ప్రజలకు శాపం

శివ బాలాజీ నగర్‌లో సమస్యల తిష్ఠ

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం కొమరవరంలోని శివ బాలాజీ నగర్‌లో కాలనీ వాసులు సమస్యలతో సతమతమవుతున్నారు. సుమారు 100 ఇళ్లు ఉండే ఈ కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ కరవైంది. ప్రతి రోజూ గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నప్పటికీ కాలనీలోకి మాత్రం కార్మికులు సక్రమంగా రావడంలేదని ఆందోళన చెందుతున్నారు.

పన్నులు చెల్లిస్తున్నా.. కాలనీలో ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను, తాగునీరు తదితర పన్నులు ఏటా చెల్లిస్తున్నా ఆ స్థాయిలో సౌకర్యాలు మాత్రం సమకూర్చడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పన్నులు కట్టించుకోవడంలో ఉన్న శ్రద్ధ పనులు చేయడంలో ఎందుకు ఉండటంలేదని ప్రశ్నిస్తున్నారు.

దోమల బెడద.. కాలనీలో డ్రెయినేజీలో పూడిక తొలగించకపోవడంతో మురుగు సక్రమంగా పారడం లేదు. ఖాళీ స్థలాల్లోకి చేరుతోంది. ఎక్కువ కాలం నిలిచిపోవడంతో దుర్వాసన, దోమల బెడద సమస్యలతో తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు.

అధ్వానంగా డ్రెయినేజీ

ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు

మరమ్మతులు చేసినా.. మళ్లీ అదే పరిస్థితి

ప్రత్తిపాడులో దెబ్బతిన్న రహదారి

పెంటపాడు, న్యూస్‌టుడే : పెంటపాడు మండలం ప్రత్తిపాడు నుంచి తాడేపల్లిగూడెం పట్టణంలోకి వెళ్లే ప్రధాన రహదారి పలు చోట్ల దెబ్బతింది. తారు దెబ్బతిని కంకర తేలడంతో బస్సులు, ద్విచక్ర, ఇతర వాహనాల చోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రిళ్లు ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందేమోనని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఈ రహదారికి రెండు నెలల క్రితం అధికారులు మరమ్మతులు చేయించారు. పనుల్లో నాణ్యతలోపం, వర్షాల కారణంగా మళ్లీ అదేచోట్ల తారుపోయి కంకర తేలడంతో ప్రమాదకరంగా మారింది. దీనిపై ర.భ.శా ఏఈ రవిబాబు మాట్లాడుతూ రహదారికి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

హామీలు విస్మరిస్తున్న ప్రభుత్వం

తణుకు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం మాదిరిగా కూటమి ప్రభుత్వం కూడా ప్రజలపై భారాలు వేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ విమర్శించారు. శుక్రవారం స్థానిక అమరవీరుల భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ పాలనలో 9 సార్లు విద్యుత్తు బిల్లు పెంచిందన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు భారాలు తగ్గిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలు విద్యుత్తుని వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ప్రతాప్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి పాలనను నిరసిస్తూ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి అడ్డగర్ల అజయకుమారి, జిల్లా కమిటీ సభ్యులు కామన మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులపై పోరాడండి

నినాదాలు చేస్తున్న నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కార్మిక హక్కుల సాధనకై పోరాటాలు సాగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దుకోసం విస్తృత స్థాయిలో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ వెంకటరమణ, కె.శ్రీనివాస్, ఆర్‌ఎల్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన అవసరం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్నగూడెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శ్రీహర్ష ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. స్పర్శ లేని మచ్చలు ఉన్న వారిని గుర్తించి సకాలంలో వైద్యం అందేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత తప్పనిసరి

సూచనలిస్తున్న శ్రీతేజ

తణుకు, న్యూస్‌టుడే: అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయొద్దని, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విజయవాడకు చెందిన డాన్ బాస్కో నవజీవన బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీతేజ అన్నారు. శుక్రవారం సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎన్‌వీటీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షితమైన డిజిటల్ పౌరులుగా ఉండేందుకు సైబర్ నేరాలపై వివిధ రకాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరం జరిగిన గంటలోపే 1930 నంబర్‌కు

ప్రకృతి సేద్యానికి పిలుపు.. రైతులకు మేలుకొలుపు

పెంటపాడు మండలంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో రవికుమార్

పెంటపాడు, న్యూస్‌టుడే: రైతులకు ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులతో సస్య రక్షణపై అవగాహన కల్పించడానికి కూటమి ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రైతులకు సాగులో ఎదురయ్యే సమస్యలకు వ్యవసాయాధికారులు పరిష్కారం చూపుతున్నారు. పెట్టుబడి ఖర్చులను తగ్గిస్తూ, అధిక దిగుబడులు సాధించేలా అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఖరీఫ్ విత్తనం నాటే దగ్గర నుంచి పంట చేతికందే వరకు ప్రతి దశలో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు చేదోడుగా నిలుస్తున్నారు. ప్రకృతి సేద్యం, రసాయన ఎరువుల వాడకంలో జాగ్రత్తలు, విత్తనాల ఎంపిక, బయో ఎరువుల యాజమాన్య పద్ధతుపై అవగాహన కల్పిస్తున్నారు.

ప్రతి మంగళ, బుధవారాల్లో.. ఈ ఏడాది తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల్లో సుమారు 48,650 ఎకరాల్లో 18,856 మంది రైతులు వరి సాగు చేస్తున్నారు. పొలం పిలుస్తోంది ద్వారా అధికారులు ప్రతి మంగళ, బుధవారాల్లో క్షేత్ర సందర్శన చేసి రైతుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. వారంలో నాలుగు గ్రామాల చొప్పున నెలకు 16 గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు ఎక్కువగా వినియోగించడంతో నేల కలుషితమవుతోంది. దీంతో భూమిలో పోషకాలు నశించి చీడపీడలు పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని వివరిస్తున్నారు. ప్రకృతి సాగును ప్రోత్సాహించేలా సీఎస్ఎఫ్ సిబ్బంది రైతులకు జీవామృతం, బీజామృతం తదితర కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్నారు. 'రైతులకు ఆధునిక వ్యవసాయ శాస్త్రీయ పరిజ్ఞానం, పంటల ఉత్పత్తి పెంచేందుకు సూచనలు, సలహాలు అందిస్తున్నాం' అని పెంటపాడు వ్యవసాయాధికారి చీర్ల రవికుమార్ తెలిపారు.

కాలువలో దూకి యువకుడి ఆత్మహత్య!

దెందులూరు, న్యూస్‌టుడే: పోలవరం కాలువలోకి దూకి గుర్తుతెలియని యువకుడు(30) ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. కాలువ సమీపంలో అతడి పాదరక్షలు, చరవాణి లభించాయి. కాలువలో ఎవరు.. ఎందుకు దూకారన్న వివరాలు తెలియరాలేదు.

భూములు కౌలు హక్కు బహిరంగ వేలం ప్రకటన

ప.గో.జిల్లా, తణుకు మండలం, తేతలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం సంపూర్ణ హక్కుభుక్తంలో గల సదరు గ్రామ సర్వే నెం: 313/1, 2, 73/2 లలో గల య 14-41 సెంట్లు భూమిని 2 ప్రతులుగా సం.2025-2026 నుండి సం.2027-2028 వరకు 3 సంవత్సరముల కాలంనకు సేద్యం చేసుకొనే హక్కునకు గాను ది.21-7-2025 సోమవారం ఉదయం 10 గంటలకు శ్రీస్వామి వారి ఆలయం వద్ద కౌలు హక్కు బహిరంగ వేలం జరుపబడును. ఆసక్తిగలవారు రూ.10,000/-లు ధరావతుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. ఇతర పాట షరతులు పాట కాలమందు చదివి వినిపించబడును.

తేది: 09-07-2025 సం/- **తేతలి సీతారామ సుబ్రహ్మణ్యం**
తేతలి గ్రామం వంశపారంపర్య ధర్మకర్త

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న మునిస్వామి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కల్లుగీత సహకార సొసైటీ అధ్యక్షుడు దాసరి సూరిబాబు విజ్ఞప్తి చేశారు. స్థానిక సీఐటీయూ భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గుబ్బల నాగభూషణం, పెనుమర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

రవితేజ (పాతచిత్రం)

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతిచెందిన ఘటనపై గ్రామీణ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు.. తాడేపల్లిగూడెం మండలం పట్టింపాలెం గ్రామానికి చెందిన నీలం రవితేజ(32) గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై తాడేపల్లిగూడెం వస్తుండగా కొండ్రుప్రోలు వేపచెట్టు వద్ద లారీ వెనక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో రవితేజకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పారిపోతుండగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గ్రామీణ ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెడ్డి సామాజికవర్గ ఐక్యతకు కృషి

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: రెడ్డి సామాజికవర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ పనిచేస్తోందని సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ సీహెచ్‌వీవీఎన్.రెడ్డి తెలిపారు. శుక్రవారం తాడేపల్లిగూడెం పట్టణం తాళ్లముదునూరుపాడులో ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌వీవీఎన్.రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజికవర్గంలోని పేదల అభివృద్ధికి సంస్థ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పోతంశెట్టి లక్ష్మి, కర్రి సురేష్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంఘర్షణ లేని సమాజం అవసరం

తణుకు, న్యూస్‌టుడే: ప్రకృతి పరంగా, సామాజిక పరంగా సంఘర్షణ లేని సమాజాన్ని సాధించడానికి కృషి చేయాలని సామాజికవేత్త డీవీవీఎస్ వర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సమాజం- స్వచ్ఛంద సేవ అనే అంశంపై ప్రసంగించారు. లయన్స్ క్లబ్, మానవత సంస్థ వివిధ రకాల సేవలు చేస్తున్నాయని కొనియాడారు. రోటరీ అధ్యక్షుడు కలగర వెంకటకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధాకర్, వి వెంకటరాజు, బుచ్చిబాబు, అరుణసారధి, ఆంజనేయులు, రామకృష్ణారావు, సరళాదేవి, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

మా రేమండ్ షాప్ నందు ప్యాంటింగ్ & షర్టింగ్స్ కొన్నవారికి మా వద్దనే ఉచితంగా కుట్టించి ఇవ్వబడును.
శశి స్కూల్ ప్రక్కన, తణుకు

(c) eenadu

పెద్దపులీ.. కెమెరాకు చిక్కవే తల్లీ!

గత ఏడాది కంటే తగ్గిన సంఖ్య

తొమ్మిదిలో కన్పించింది మూడే

సిద్దవటం రేంజిలో పులుల ఆచూకీ కోసం కెమెరా అమర్చుతున్న అటవీ సిబ్బంది

సిద్దవటం, న్యూస్‌టుడే : టైగర్ కారిడార్ ప్రాంతంలో ఈ ఏడాది పులుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. పులుల గణనలో భాగంగా కారిడార్ అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కెమెరాలకు గత ఏడాది కంటే తక్కువగా కన్పించడంతో అవి ఏమయ్యాయన్న సంశయం అటవీశాఖ అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది. పులుల సంఖ్య తగ్గిందంటే వాటికి ఆవాస ప్రాంతాలు అనుకూలంగా లేనట్లా? లేదా తగిన నీరు, ఆహారం లభ్యం కాలేదా? లేదా ఇంకా ఏదైనా ప్రమాదంలో చిక్కుకున్నాయా? అన్నది ప్రస్తుతం చిక్కువీడని ప్రశ్నగా మారింది.

మూడు నెలల కిందట వ్యాఘ్ర గణన

జాతీయ పులుల గణనలో భాగంగా టైగర్ కారిడార్ అటవీ ప్రాంతాల్లో ఈ ఏడాది మార్చి అయిదో తేదీ నుంచి అటవీ అధికారులు పులుల గణన చేపట్టారు. నాగార్జునసాగర్‌లోని శ్రీశైలం టైగర్ రిజర్వులోని అటవీ ప్రాంతమైన గుండ్ల బ్రహ్మేశ్వర వైల్డ్‌లైఫ్ అభయారణ్యం పరిధిలో నంద్యాల, గిద్దలూరు, ఒంగోలు, అన్నమయ్య, వైఎస్సార్, కడప, తిరుపతి జిల్లాల వరకు టైగర్ రిజర్వు కారిడార్ విస్తరించింది. ఈ జిల్లాల పరిధిలో పులుల గణన చేపట్టారు. ● పైఅటవీ ప్రాంతాల్లో ముందుగానే గుర్తించిన సుమారు 500 లొకేషన్లలో 1000 వరకు సాంకేతిక డిజిటల్ కెమెరాలు అమర్చారు. నలభై రోజుల పాటు సాగిన ఈ గణన ఏప్రిల్ 14వ తేదీ ముగియగా మరికొన్ని రోజుల పాటు అధికారులు కెమెరాలను అలాగే ఉంచి తర్వాత తొలగించారు. కెమెరాల్లో నిక్షిప్తమైన వన్యప్రాణుల చిత్రాలను విశ్లేషించేందుకు టైగర్ కారిడార్ పరిధిలో ఉన్న అన్ని రేంజీల అధికారులు శ్రీశైలంలోని టైగర్ రిజర్వు బయోల్యాబ్‌కు పంపారు. ● పులుల గణనలో కెమెరాల్లో నిక్షిప్తమైన చిత్రాలను శ్రీశైలంలోని టైగర్ రిజర్వు బయోల్యాబ్ విభాగం అధికారులు రెండున్నర నెలల పాటు విశ్లేషించారు. దాదాపుగా విశ్లేషణ పూర్తి కాగా ఇప్పటికే పులులు ఎన్ని ఉన్నాయో అధికారులు ఒక నిర్ధారణకు వచ్చారు. గతంలో కంటే ఈ దఫా పులులు తక్కువగా కెమెరాలలో నమోదైనట్లుగా సమాచారం

● నాలుగులో మిగిలింది రెండే : గత ఏడాదిలో నమోదైన తొమ్మిది పులులు ప్రస్తుతం కెమెరాల్లో నమోదు కాకపోవడంపై ఎన్నో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కడప జిల్లాలో గత ఏడాది నాలుగు పులులు ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చగా ఈ ఏడాది పోరుమామిళ్ల, వనిపెంట ప్రాంతాల్లో రెండు పులులు మాత్రమే కెమెరాల్లో నమోదైనట్లు సమాచారం. దీనిని అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.

టైగర్ కారిడార్ పరిధిలో 2023, 2024 సంవత్సరాల్లో తొమ్మిది పులులున్నట్లు నిర్ధారణ అయింది. గత ఏడాది కంటే ప్రస్తుతం (ఈ ఏడాది) కేవలం మూడు పులులు మాత్రమే కెమెరాలకు చిక్కినట్లు సమాచారం. మరో ఆరు పులులు కెమెరాల్లో నమోదు కాలేదు. కేవలం 3 మాత్రమే కెమెరాల్లో చిక్కాయి.

త్వరలో వివరాలు వెల్లడిస్తాం

జిల్లాలో పోరుమామిళ్ల, వనిపెంట అడవుల్లోనే ప్రతి ఏటా పులులు కెమెరాల్లో కన్పిస్తున్నాయి. ఈ ఏడాది కూడా అవే ప్రదేశాల్లో ఉన్నట్లుగా సమాచారం తెలిసింది. ఈ నెల 20వతేదీన జాతీయ పులుల దినోత్సవం జరగనుండగా ఈ సంవత్సరానికి గాను పులులు ఎన్ని ఉన్నాయో ప్రభుత్వం వెల్లడిస్తుంది. జిల్లాలో గత ఏడాది నాలుగు నుంచి అయిదు పులులు ఉన్నట్లుగా తెలిసింది. ఈ ఏడాదిలో ఎన్ని పులులు ఉన్నాయో లెక్క తేలాల్సి ఉంది. జిల్లాలో పులులకు కావాల్సిన ఆవాసాలు, ఆహారం బాగానే ఉన్నాయి. **- వినీత్‌కుమార్, డీఎఫ్‌వో, కడప**

చెత్తను కరిగిస్తాం... స్వచ్ఛత సాధిస్తాం!

● కంపోస్ట్ యార్డుల్లో బయోమైనింగ్

● అక్టోబరు-2 నాటికి పరిశుభ్రతే లక్ష్యం

- న్యూస్‌టుడే, కడప నగరపాలక

● 2019-24 : ఈ అయిదేళ్ల కాలంలో కంపోస్ట్‌యార్డులు చెత్త కొండల్లా మారాయి! చెత్తపన్ను వసూళ్లపై పెట్టిన శ్రద్ధ చెత్త ప్రక్షాళనపై పెట్టకపోవడంతో జిల్లాలోని పుర, నగరపాలక సంస్థల పరిధిలోని కంపోస్ట్ యార్డుల్లో లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. కుళ్లిన ఈ చెత్తకుప్పల నుంచి వచ్చే దుర్వాసన కాల్చిన చెత్త నుంచి వచ్చే పొగతో కంపోస్ట్ యార్డులకు సమీపంలో ఉండే ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైకాపా పాలకులు పెంచిన చెత్తకొండలను కరిగించాలని తీర్మానించారు. కంపోస్ట్ యార్డుల్లోని లెగసీవేస్ట్‌ను వచ్చే అక్టోబరు-2 నాటికి పూర్తిగా తొలగించి కంపోస్ట్ యార్డులను శుద్ధి చేయాలని పాలకులు నిర్ణయించారు. దీనిలో భాగంగా ఈ బాధ్యతలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు అప్పగించారు. జిల్లాలో కడప నగరపాలక సంస్థతో బాటూ మరో ఏడు పురపాలక సంస్థల్లోని కంపోస్ట్ యార్డులను ఈ పథకంలో భాగంగా శుభ్రం చేస్తారు. కడప నగరపాలక పరిధిలో కొలుములపల్లి వద్ద 99 ఎకరాల్లో పేరుకుపోయిన చెత్తను ప్రక్షాళన చేసే పనులను ఇప్పటికే ప్రారంభించారు.

బయోమైనింగ్ ద్వారా ప్రక్షాళన చేసిన తర్వాత ఏర్పడిన అంత్య పదార్థం

● బయోమైనింగ్ మొదలయ్యింది : కంపోస్ట్ యార్డుల్లోని చెత్తను 'లెగసీ వేస్ట్ ల్యాండ్ రిక్లమేషన్ త్రూ బయోరెమిడియేషన్ అండ్ బయోమైనింగ్' ప్రక్రియ ద్వారా శుద్ధి చేయడానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తరుణి అనే సంస్థను టెండర్ల ద్వారా ఎంపిక చేసింది. ఒక్క మెట్రిక్ టన్ను చెత్తను శుద్ధి చేయడానికి రూ.725 ఈ సంస్థకు చెల్లిస్తారు. కడప కార్పొరేషన్ పరిధిలోని కొలముల పల్లి కంపోస్ట్ యార్డులో పేరుకుపోయిన చెత్తను ప్రక్షాళన చేయడానికి రూ.27.53 కోట్లు చెల్లించాల్సి ఉంది. చెత్త బయోమైనింగ్ కోసం తరుణి సంస్థ ఏడు యంత్రాలను కంపోస్ట్ యార్డులో వినియోగిస్తోంది. కడపలో దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రక్షాళన చేయాలి. ఇప్పటికే సుమారు లక్ష టన్నుల చెత్తను శుద్ధి చేసినట్టు అధికారులు చెబుతున్నారు. బయోమైనింగ్ ద్వారా కంపోస్ట్ యార్డులోని చెత్తను శుద్ధి చేసిన తర్వాత ఆర్‌ఎఫ్‌డీ (మండే స్వభావం గల వ్యర్థాలు) వ్యర్థాలను కర్మాగారాలకు ప్రత్యేకించి సిమెంటు పరిశ్రమలకు తరలిస్తారు. మిగిలిన బయో సాయిల్‌ను పల్లంగా ఉండే ప్రాంతాలను, గుంతలను పూడ్చడానికి వినియోగిస్తారు. తద్వారా కంపోస్ట్ యార్డుల్లోని చెత్త మొత్తాన్ని ఇతర రూపాల్లోకి మార్చి ఆ వ్యర్థాలను వినియోగంలోకి తీసుకువస్తారు. దీంతో కంపోస్ట్ యార్డులు పరిశుభ్రంగా మారతాయి. వీటిని ఉద్యానవనాలుగా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

జిల్లాలోని వివిధ నగర, పురపాలక సంస్థల్లోని వ్యర్థాలు

పుర-నగరపాలక సంస్థ	నిల్వ చెత్త (మెట్రిక్ టన్నుల్లో)
కడప	4 లక్షలు
ప్రొద్దుటూరు	70,730
బద్వేల్	11,926
పులివెందుల	1,01,236
జమ్మలమడుగు	4,960
మైదుకూరు	11,244
ఎర్రగుంట్ల	2,021
కమలాపురం	763

● కడప నగరపాలక సంస్థలో తరుణి సంస్థ బయోమైనింగ్ పనులను ఏడు యంత్రాలతో చేపట్టి అక్టోబరు-2 నాటికి కంపోస్ట్‌యార్డును శుద్ధి చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వాతావరణం అనుకూలించి పనులు సజావుగా సాగితే అనుకున్న గడువుకు లక్ష్యాన్ని చేరుకోవచ్చని అంచనా. జిల్లాలోని ఇతర పురపాలక సంస్థల్లో ఇంకా పనులు మొదలుపెట్టలేదు. ఆయా కంపోస్ట్ యార్డుల్లో ఉన్న చెత్త పరిమాణం తక్కువగా ఉండడం వల్ల స్వల్ప వ్యవధిలోనే అక్కడి చెత్తను శుద్ధి కరించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అక్టోబరు నాటికి జిల్లాలోని నగర, పురపాలక సంస్థల కంపోస్ట్‌యార్డుల రూపురేఖలు మారనున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కమనీయం.. సౌమ్యనాథ కల్యాణం

సౌమ్యనాథ స్వామి కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

నందలూరు, న్యూస్‌టుడే: జిల్లాలో సుప్రసిద్ధ ఆలయం సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి కల్యాణ మహోత్సవం కమనీయంగా సాగింది. ఆలయ ప్రాంగణంలోని కల్యాణ వేదికను వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. పాంచరాత్ర ఆగమ పండితులు రఘునందన్, పవన్‌కుమార్, మనోజ్‌కుమార్, సునీల్‌కుమార్, సాయి స్వాముల ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణ వేడుకలను ఘనంగా జరిపించారు. మేళతాళాలు, మంత్రోచ్ఛరణల నడుమ మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాల క్రతువును నిర్వహించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి కల్యాణ వేదిక వద్దకు పట్టు వస్త్రాలు తీసుకురాగా వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణం అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామిని ఆలయం చుట్టూ పల్లకిలో ఊరేగించారు. రాత్రి సౌమ్యనాథ స్వామి గజ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : మంత్రి

ఎగువగొట్టివీడులో మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి హారతి పడుతున్న మహిళలు

చిన్నమండెం, గాలివీడు, న్యూస్‌టుడే : ఎన్డీఏ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బోడిరెడ్డిగారిపల్లెలోని తన నివాసంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఏఎన్‌ఎంగా పనిచేస్తున్న భద్రావతి అనారోగ్య పరిస్థితుల కారణంగా విధులకు హాజరు కాలేకపోతున్నాని, తనకు న్యాయం చేయాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి సంబంధిత ఉన్నతాధికారితో వీడియోకాల్ చేసి మాట్లాడారు. అనారోగ్యంగా ఉన్న ఆమెకు వెసులుబాటు కల్పించాలని సూచించారు. ఇందుకు ఉన్నతాధికారి సహకరిస్తామని చెప్పినట్లు మంత్రి తెలిపారు. అంతకు ముందు గాలివీడు మండలం ఎగువగొట్టివీడులో ఆయన పర్యటించారు. కస్పాలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తిరుపతి-చర్లపల్లి రైలు గడువు పొడిగింపు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : చర్లపల్లె-తిరుపతి-చర్లపల్లె మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలు (07017/07018) గడువును పొడిగించినట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టరు జనార్దన్ తెలిపారు. ఈ రైలును జులై నెలాఖరు వరకు నడపాలని ముందుగా రైల్వే అధికారులు నిర్ణయించిందన్నారు. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో రైలును ఆగస్టు నెలాఖరు వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శనగ... ధరలేక బెంగ

● మగ్గుతున్న 80 వేల మెట్రిక్ టన్నులు

● గోదాములు దాటక అన్నదాతల ఆందోళన

- న్యూస్‌టుడే, జమ్మలమడుగు

శనగ ధరలు పతనం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ఈ ఏడాది ఎకరాకు అయిదు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా ధర రూ.5,700 వరకు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం క్వింటా మద్దతు ధర రూ.5,650 ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా రైతులు ఆసక్తి చూపక పోవడంతో వాటిని మూసేశారు. ● ఉమ్మడి కడప జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో శనగ సాగు చేయగా సరాసరి 6 నుంచి 8 క్వింటాళ్ల మేర దిగుబడి వచ్చినట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో శనగ సాగు ఎక్కువ కాగా పులివెందుల, కమలాపురం, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు, కడప తదితర ప్రాంతాల్లో సాగుచేస్తారు. జిల్లాలో 18 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర రూ.5,650 ప్రకటించి మార్క్‌ఫెడ్ ద్వారా నాఫెడ్ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించినా రైతులు తమ సరకును తీసుకురాలేదు. ఎకరాకు పెట్టుబడి రూ.35 వేల వరకు వెచ్చించిన రైతులు మద్దతు ధరకు విక్రయిస్తే తమకు నష్టమే మిగుతుందని శనగలను గోదాముల నుంచి బయటకు తీసుకురావడం లేదు. జిల్లాలో సుమారు 80 వేల మెట్రిక్ టన్నుల శనగలు గోదాముల్లో మగ్గుతున్నట్లు అంచనా. కందులతో పాటు శనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, రైతులు ముందుకు రాకపోవడంతో వాటిని మూసేసినట్లు జిల్లా మార్క్‌ఫెడ్ అధికారులు చెబుతున్నారు.

మద్దతు ధర పెంచాలి : శనగలకు మద్దతు ధర కనీసం రూ.7,500 ప్రకటించాలి. అప్పుడే రైతులకు కాస్త ఊరట కలుగుతుంది. నేను 30 ఎకరాల్లో శనగ సాగు చేస్తే ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చు పెట్టాను. ఎకరాకు అయిదు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మార్కెట్‌లో సరైన ధర లేక గోదాముల్లోనే దాచుకున్నాను.
- హరి, శనగ రైతు, ఎస్.ఉప్పలపాడు, జమ్మలమడుగు మండలం

ఆరడుగుల బుల్లెట్టు.. ఉల్లంఘనుల పనిపట్టు

వాహనంపై ఎస్పీ అశోక్‌కుమార్

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం అత్యాధునిక ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసిందని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. జిల్లాకు కేటాయించిన 16 వాహనాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. వీటిలో కడప ట్రాఫిక్‌కు ఏడు, ప్రొద్దుటూరుకు నాలుగు, పులివెందులకు రెండు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలుకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించారు. ఎస్పీ మాట్లాడుతూ.. ఎక్కడైనా రద్దీగా ఉన్నా, గొడవలు జరుగుతున్నా ఈ వాహనాలకు ఏర్పాటు చేసిన సైరన్‌తో ట్రాఫిక్‌ను నియంత్రించవచ్చన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినప్పుడు ఈ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీలు సుధాకర్, వెంకటేశ్వర్లు, బాలస్వామిరెడ్డి, అబ్దుల్‌కరీం, భావన, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వర్లు, సీఐలు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా అదితి సింగ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి శిక్షణకు వెళ్లారు. మొహలిలోని ఐఎస్‌బీ ప్రాంగణంలో ఈ నెల 11వ తేదీ నుంచి అడ్వాన్స్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం ఇన్ పబ్లిక్ పాలసీపై జరిగే శిక్షణలో ఆయన పాల్గొంటారు. ఆయన స్థానంలో జేసీ అదితిసింగ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ నెల 20వ తేదీ వరకు ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా ఆమె వ్యవహరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

కృష్ణమ్మ జలహారం

ఆనకట్ట నుంచి పరవళ్లు తొక్కుతున్న నీటి ప్రవాహం

వల్లూరు, న్యూస్‌టుడే: శ్రీశైలం మల్లన్న పాదాలు కడిగి పోతిరెడ్డిపాడు నీటి నియంత్రణ కేంద్రం నుంచి జిల్లావైపు పరుగులు పెట్టిన కృష్ణమ్మ ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్దకు శుక్రవారం చేరింది. పంచనదీ సంగమంగా పేరొందిన ఈ ప్రాంతం వర్షాల్లేక మిగతా నదీ పరవళ్లు కన్పించక ఎదురుచూస్తున్న నీటి నియంత్రణ కేంద్రానికి కృష్ణవేణి పరవళ్లతో జలహారం వేసినట్లయింది. కృష్ణమ్మ వచ్చే దారిలో చిత్రావతి, పెన్నా, కుందూ, పాపఘ్ని నదీ పాయలను తడుముతూ, తడారి ఎడారిలా మారిన వాటన్నింటికీ జీవం నింపుతూ మొదటగా బోణీ కొట్టింది. ఆనకట్ట నుంచి దిగువకు 1,800 క్యూసెక్కుల నీటి ప్రవాహం వెళ్తోందని, ప్రస్తుత నీటి మట్టం సుమారు ఎనిమిది అడుగులు ఉందని ఏఈ గంగిరెడ్డి పేర్కొన్నారు. నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ఎవరూ వెళ్లొద్దని హెచ్చరించారు. జులై నెల ప్రారంభంలోనే ఆనకట్టకు జలాలు రావడంతో అన్నదాతలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆ చిత్రమే ఇది.

ఉత్తరాదికి మన టమాట

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు మార్కెట్ యార్డుకు టమాటాల రాక పెరగడంతో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. మూడు రోజుల క్రితం మొదటి రకం టమాట బాక్సు ధర రూ.800లు పలకగా శుక్రవారం నాటికి రూ.200 దిగజారి రూ.600లకు చేరింది. ములకలచెరువు మార్కెట్ నుంచి మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ తదితర ప్రాంతలకు ఎగుమతి అవుతున్నాయి. వాతావరణ మార్పులతో పంట దిగుబడుల్లో నాణ్యత తగ్గడంతో ధరల్లోనూ మార్పు వచ్చింది. మార్కెట్‌కు జిల్లాలోని మదనపల్లె, సీటీఎం, తంబళ్లపల్లె, బి.కొత్తకోట, పీటీఎం మండలాలతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని బత్తలపల్లి, నల్లచెరువు, కదిరి, ఎన్‌పీకుంట, ధర్మవరం, తనకల్లు మండలాల నుంచి కాయలను రైతులు తీసుకువస్తున్నారు.

దర్శనానికి ముక్కుమూసుకుని రామా!

చెట్టు వద్ద నిల్వ ఉన్న మురుగుతో దుర్వాసన వస్తోంది. జగభిరాముడి దర్శనం కోసం వస్తున్న భక్తులు తొలుత ఇక్కడ ఉన్న కుళాయిల వద్ద కాళ్లు, చేతులు, ముఖం శుభ్రంగా కడుక్కొని ఆలయంలోకి ప్రవేశించడం ఆనవాయితీగా వస్తోంది. వ్యర్థ జలాలు బయటికి వెళ్లడానికి గతంలో తితిదే సివిల్ విభాగం సాంకేతిక నిపుణులు పైపులైను ఏర్పాటు చేశారు. నీరు వెళ్లడానికి గొట్టాలున్నా పూర్తి స్థాయిలో బయటికి వెళ్లడం లేదు. ఇక్కడ కొంతమేర నిలుస్తోంది. ఎక్కువ రోజులు అలాగే ఉండటంతో మురుగుగా మారుతోంది. ఇక్కడే రామయ్య క్షేత్రం చారిత్రక నేపథ్యంపై కేంద్ర పురావస్తుశాఖ అధికారులు సూచిక కూడా ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్న బోర్డు వద్ద దుర్గంధం వెదజల్లుతోంది. మర్రి చెట్టు కింద ఉన్న అరుగు, ఉద్యానంలో యాత్రికులు కాసేపు కూర్చోని సేద తీరుతున్నారు. దుర్వాసన రావడంతో పర్యాటకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కోదండరామా ఏమిటీ దుర్గతి అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తితిదే అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

రైళ్లలో పోలీసు బృందాల ఆకస్మిక తనిఖీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప-రాజంపేట మార్గంలోని రైళ్లల్లో శుక్రవారం ఈగల్, రైల్వే, ఆర్పీఎఫ్, పోలీసు, డాగ్ స్క్వాడ్ బృందాలు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ బాలస్వామిరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనలో భాగంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల బ్యాగును పరిశీలించారు. పోలీసు జాగిలాలతో తనిఖీ చేశారు. రైళ్లలో గంజాయి అక్రమ రవాణా జరుగుతుంటే 1972కు సమాచారం ఇవ్వాలన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ఏపీని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. తనిఖీల్లో ఎస్సైలు అమర్‌నాథ్‌రెడ్డి, సునీల్‌కుమార్ రెడ్డి, మల్లయ్య సిబ్బంది ఉన్నారు.

జాగిలంతో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రచార మోత.. మారని బడి రాత

● నాడు-నేడు పూర్తయ్యేదెన్నడు?

● గత వైకాపా ప్రభుత్వం నిర్వాకం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తామని వైకాపా ప్రభుత్వం ప్రచార మోత మోగించింది. నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జమానాలో బడి రాత మారలేదు. కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తాం. విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తాం అంటూ ఊరు, వాడ డప్పుకొట్టారు. నిధుల్లేక ప్రగతి చతికిలపడింది. సర్కారు సరస్వతీ నిలయాల్లో అసౌకర్యాలు వెక్కిరిస్తున్నాయి. అసంపూర్తి పనులతో విద్యార్థులను బోలెడు బాధలు వెంటాడుతున్నాయి. కూటమి ప్రభుత్వంపై భావి పౌరులు, గురువులు ఆశలు పెట్టుకొన్నారు. ● జిల్లాలో మన బడి 'నాడు-నేడు' రెండో దశ పనులకు 2021 ఆగస్టు 16న శ్రీకారం చుట్టారు. తొలుత నాటి వైకాపా పాలకులు హడావిడి చేశారు. సమగ్ర శిక్ష అభియాన్, పంచాయతీరాజ్, ప్రజారోగ్య, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ, ఏపీఈడబ్ల్యూఐడీసీ విభాగాల సాంకేతిక నిపుణులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. సకాలంలో పద్దు కేటాయించలేదు. కాసుల కటకటతో ప్రగతి పడకేసింది. చాలాచోట్ల నిధుల్లేక మధ్యలోనే ఆపేశారు. మెరుగైన సౌకర్యాలు సమకూరుతాయని ఆశించిన విద్యార్థులు, గురువులకు నిరాశే మిగిలింది.

గడ్డకట్టిన నిర్లక్ష్యం

సీతాపురం ప్రాథమిక పాఠశాలలో మన బడి నాడు-నేడు రెండో విడతలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని రూ.12 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే చేసిన వాటికి రూ.8.65 లక్షలు ఖర్చు చేశారు. ప్రధాన తరగతి గదికి ఇంకా తలుపులు, కిటికీలను అమర్చలేదు. మరుగుదొడ్లను పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. వంట గదిలో చేపట్టిన పనులు కూడా ఆగిపోయాయి. సకాలంలో పనులు చేయకపోవడంతో వైకాపా ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంటు బస్తాలు కూడా గడ్డ కట్టాయి.

రెండో విడతలో నాడు-నేడు పనుల సమాచారం

- ఎంపికైన పాఠశాలలు: 996
- మంజూరైన పనులు: 6,162
- అంచనా విలువ: రూ.289.56 కోట్లు
- మొదలు పెట్టిన పనులు: 4,359
- మొదలుకాని పనులు: 1,803
- మొత్తం చేసిన ఖర్చు: రూ.198.10 కోట్లు

● చేయాల్సిన పనులివే : చిన్న, పెద్ద మరమ్మతులు, తాగునీటి సరఫరా, విద్యుత్తు తోపాటు ఫ్యాన్లు, దీపాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు కావాల్సిన సామగ్రి, ఆంగ్ల ప్రయోగశాల, రక్షణ గోడ, నీటి సరఫరాతో మరుగుదొడ్లు, రక్షణ గోడ, ఆకుపచ్చ బల్ల, రంగులు, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు చేయాలని నాడు నిర్ణయించారు.

ఎక్కడ చూసినా అసంపూర్తే

అంచనా విలువ ఎక్కువగా ఉన్న పనులకైతే టెండర్లు పిలిచి గుత్తేదారులకు అప్పగించాలి. ఎంత పెద్ద పనైనా తల్లిదండ్రుల కమిటీ ద్వారా నామినేషన్ విధానంలో అప్పట్లో వైకాపా నాయకులకు కట్టబెట్టారు. తొలి విడతలో చేపట్టిన పనులకు బిల్లులు ఆశాజనకంగా విడుదల చేశారు. రెండో దశలో మాత్రం కాసుల కొరత వెంటాడింది. సిమెంటు, ఇసుక, ఇతర భవన నిర్మాణ సామగ్రి సరఫరాలో తీవ్ర జాప్యం జరిగింది. రూకల్లేక బిల్లుల కోసం నెలలకొద్దీ ఎదురు చూడాల్సి వచ్చింది. ఈ కారణంగా పనులను మధ్యలోనే నిలిపివేశారు. కొన్నిచోట్ల అసలు మొదలు పెట్టలేదు. మొండిగోడలు దర్శనమిస్తున్నాయి. కనీసం తాగేందుకు నీరు అందుబాటులో లేదు. శౌచాలయాల నిర్మాణంలో అంతులేని నిర్లక్ష్యం చేశారు.

SKANDHANSHI GROUP
SKANDHANSHI INFRA PROJECTS INDIA PVT. LTD.
కడపలో పనిచేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్స్ కావలెను

WALK IN INTERVIEW
12th & 13th JULY 2025
TIMINGS
10 AM - 7 PM
ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మరియు కర్నాటక రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో సువిఖ్యాతమైన సంస్థ స్కంధాన్షి లో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను.
అర్హత | విద్యార్హత: ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ | వేతనం: ₹ 30,000/-* MONTHLY FIXED SALARY | ప్రదేశం: కడప
Address: 1/99-2, Rajeev Park Road, George Reddy Street, Kadapa, AP-516004.
CALL US ON: +91 91212 18799

(c) eenadu

ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆందోళన

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు

జిల్లా సచివాలయం: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ శుక్రవారం కడప కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టింది. మహవీర్ కూడలి నుంచి ర్యాలీగా వచ్చిన విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఫీజు విద్యార్థుల శాపంగా మారిన 77 జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు అఖిలాండ్, తేజ, పీటర్, ఆశోక్, సమంత్, లోకేశ్వరం పాల్గొన్నారు.

కోదండరాముడికి రజత పళ్లేల వితరణ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట కోదండ రామాలయంలో పూజా కైంకర్యాల నిర్వహణకు అవసరమైన రెండు రజత పళ్లేలను రాజంపేట మండలం వెలవలి గ్రామానికి చెందిన రావుల రామమని రెడ్డి, రావుల వసంతకుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం బహూకరించారు. రామాలోరి సన్నిధికి తీసుకొచ్చి ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాతల కుటుంబ సభ్యులను ఆలయ నిర్వాహకులు సత్కరించారు.

నవీన్‌కుమార్‌కు వెండి పళ్లేలు అందజేస్తున్న వసంతకుమార్‌రెడ్డి

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు

ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్‌లో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ

ఈనాడు మీతోడు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : జిల్లాలో విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు సరఫరా సంస్థ ఎస్ఈ రమణ పేర్కొన్నారు. 'ఈనాడు మీతోడు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యుత్తు వినియోగదారుల సమస్యలకు సమాధానాలిచ్చారు. లో ఓల్టేజీ సమస్యలు పరిష్కరిస్తామని, వాలిన స్తంభాలను సరి చేస్తామని వివరించారు. శాశ్వతమైన పరిష్కారాలను సరిదిద్దుతాని వినియోగదారులకు అసౌకర్యం లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో కడప ఈఈ హరిసేవ్యానాయక్, కాల్ సెంటర్ డీఈ నాగమునిస్వామి, టెలికం ఏడీఈ మునిశ్వర్‌రెడ్డి, ఏఈ నీరజ, జేఈ శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యుత్తు వినియోగదారులకు సమాధానమిస్తున్న ఎస్ఈ రమణ, చిత్రంలో ఈఈ హరిసేవ్యానాయక్, తదితరులు

?: తరచూ విద్యుత్తు కోతలు విధిస్తున్నారు. విద్యుత్తు ఎప్పుడు వస్తుందో? పోతుందో? తెలియడం లేదు. చాలా ఇబ్బందులు పడుతున్నాం. స్థానిక ఏఈ కార్యాలయ సిబ్బంది ఫోన్ చేసినా పట్టించుకోవడం లేదు.
- నాగసుబ్బయ్య, విద్యానగర్, బద్వేలు - వీరేంద్ర బాబు, సుధీర్‌కుమార్, సునీల్, గంగాధర్, చెన్నూరు

✓: డీఈ, ఏఈలను పంపించి పరిస్థితిని తెలుసుకుంటాం. లోడు ఎక్కువ కారణంగా తరచూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగి ఉండొచ్చు. అవసరమైతే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తాం. లైన్ ట్రిప్ కాకుండా చూస్తాం.

?: జీవీఆర్ ట్రాక్టర్ ఢీకొట్టడంతో మా వీధిలోని విద్యుత్తు స్తంభం విరిగిపోయింది. అధికారులు కొత్త స్తంభాన్ని మార్చినా విద్యుత్తు తీగలు సరిచేయపోవడంతో ఇళ్లకు అతి సమీపంలో తీగలు వెళ్తున్నాయి.
- వెంకటసుబ్బయ్య, ప్రొద్దుటూరు, సగిలిగుడు పల్లె

✓: అధికారులను పంపించి పరిస్థితిని తెలుసుకుంటాం. ప్రమాదకరంగా ఉంటే వెంటనే కేబుల్ వేయిస్తాం.

?: మా నాన్న పేరుతో వ్యవసాయ సర్వీసు ఉంది. మా పొలం పక్కనే మరో రైతు మోటారుకు విద్యుత్తు తీసుకున్నారు. ఆ తీగలు అతి కిందికి సాగి వేలాడుతున్నాయి. తీగలను సరిచేయకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.
- గిరిధర్‌రెడ్డి, అనిమెల, వీరపునాయునిపల్లె

✓: ఆ ప్రాంత ఏఈకి ఫోన్ చేసి చెబుతాను. ఆయన సిబ్బందిని తీసుకుని వస్తారు. ప్రమాదం లేకుండా తీగలు పైకి లాగి ఏర్పాటు చేస్తారు.

?: బెల్లం మండి వీధిలో దసరాకు జమ్మి వృక్షం కొట్టే కార్యక్రమం ఉంటుంది. సమీపంలోనే దసరా రామంది. ఆనవాయితీగా వృక్షం ఏర్పాటు చేసుకునే ప్రాంతంలో విద్యుత్తు తీగలున్నాయి. చెట్టును కొట్టే క్రమంలో తీగలకు తగులుతోంది. ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సమస్య పరిష్కరించండి.
- అనిల్‌కుమార్, బెల్లంమండి వీధి, కడప

✓: అధికారులను ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తారు. ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటాం.

?: మా ఇంటి దగ్గర విద్యుత్తు స్తంభం ఓ పక్కకు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉంది. చర్యలు తీసుకోవాలి.
- స్వాతి, చిన్నచౌకు, కడప నగరం.

✓: స్తంభాన్ని పరిశీలించి మార్చాల్సి వస్తే వెంటనే కొత్తది ఏర్పాటు చేస్తాం.

?: చేనేత రాయితీకి సంబంధించి ఎలా దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వం వసతి కల్పించింది. దాన్ని పొందాలంటే ఏం చేయాలి?
- రమేష్‌కుమార్, అలంఖాన్‌పల్లె, కడప

✓: చేనేత కార్మికులకు వంద యూనిట్ల వరకు ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. సర్వీసు నంబరుతో మీ ప్రాంత ఏఈని కలవండి.

?: ఓం శాంతినగర్ రోడ్ నెంబర్ 20లో లోఓల్టేజీ సమస్య ఉంది. చర్యలు తీసుకోండి.
- సుబ్రమణ్యం, వివేకానందనగర్, కడప

✓: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

?: మా వీధిలోని విద్యుత్తు తీగలపైన చెట్టు కొమ్మలు పడుతున్నాయి. చెట్టుకొమ్మలు తగిలిన ప్రతిసారి విద్యుత్తు సరఫరా ఆగిపోతోంది.
- తిరుపాలు, పాలిమెర వీధి, మైదుకూరు

✓: సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం.

?: ఎన్నిలకు ఉచిత విద్యుత్తు సదుపాయం ఉన్నప్పటికీ మా ప్రాంతంలో ఉన్నవారికి పథకం వర్తింపజేయాలి.
- అంజనేయులు, జమ్మలమడుగు

✓: పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటాం.

?: ఎస్సీ వసతి గృహం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేక పోవడంతో ప్రమాదకరంగా ఉన్నాయి.
- అరుణకుమారి, నాగులకట్టవీధి, జమ్మలమడుగు

✓: ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె వేయించి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటాం.

?: చిన్నపల్లెలు పేరుతో వ్యవసాయ సర్వీసు తీసుకున్నాం. నెలన్నర కిందట డబ్బులు చెల్లించాం. స్పందించి సర్వీసు ఇచ్చి ట్రాన్స్‌ఫార్మర్ పెట్టి పంట సాగు చేసుకుంటాం.
- జీవన్, సంధ్యాలంపేట, మైదుకూరు

✓: వెంటనే ఏఈని కలిస్తే సమస్య పరిష్కరిస్తాం.

?: రోజుకు మూడు, నాలుగు గంటలు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. కడప నగరం టెలికం నగర్, ప్రకృతి నగర్ సమస్య అధికంగా ఉంది.
- ప్రసాద్, టెలికం నగర్, కొండారెడ్డి, ప్రకృతి నగర్, కడప నగరం

✓: రెండు ప్రాంతాలను పరిశీలించి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం.

?: పొన్నతోట ప్రాంతంలో నాలుగు విద్యుత్తు స్తంభాలు అవసరం కానున్నాయి. ఎస్సీ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి.
- శేఖర్, ఆంజనేయపురం, జమ్మలమడుగు

✓: స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల విషయంపై అక్కడి అధికారులను సంప్రదించండి.

గంజాయి నిర్మూలనే లక్ష్యం

ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఎస్సైకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలో అనుమతులు లేకుండా మద్యం దుకాణాల వద్ద గదులు ఏర్పాటు చేసి మద్యం తాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన నేరాలపై సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.. గంజాయి నిర్మూలనే పోలీసుల లక్ష్యమన్నారు. అదృశ్యమవుతున్న వారి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూదం నివారణకు సమష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లాను గంజాయి రహితంగా మార్చాలన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసేవారిపై, విక్రయించే వారిపై నిఘా ఉంచి దాడులు చేయాలని ఆదేశించారు. గంజాయి తాగే ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. ఠాణాకు వచ్చే మహిళలు, ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని కోరారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో నిరంతరం నిఘా ఉంచాలని, కార్డన్ సర్చ్‌లు పెంచాలన్నారు. పల్లెనిద్ర కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఒక్కో డివిజన్ పరిధిలోని నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీలు సుధాకర్, బాలస్వామి రెడ్డి, అబ్దుల్‌కరీం, వెంకటేశ్వర్లు, భావన, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు, మురళీనాయక్‌తో పాటు సీఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

పలువురికి ప్రశంసలు..: జిల్లాలో విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు ఎస్పీ శుక్రవారం కడపలోని పోలీసు కార్యాలయంలో ప్రశంసాపత్రాలు, నగదు బహుమతి అందజేశారు. చోరీ కేసుల్లో సొమ్ము రికవరీ, పలు కేసుల్లో నిందితులను తగిన సాక్ష్యాధారాలతో కోర్టులో హాజరుపరచగా వారికి జీవిత ఖైదు శిక్షపడేలా కృషి చేసిన పోలీసులకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతి అందజేశారు.

కడప డివిజన్ పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : కడప ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ హరిసేవ్యానాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండో శనివారం కావడంతో విద్యుత్తు సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపేస్తున్నామన్నారు. కడప నగరం, చెన్నూరు, వల్లూరు, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

పాల ఆటో ఢీకొని బాలిక మృతి

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండలంలోని మూలవారిపల్లె గ్రామానికి చెందిన రామ్మోహన్ కుమార్తె అంజలి (3) శుక్రవారం రాత్రి పాల ఆటో ఢీకొనడంతో ఘటన స్థలంలోనే మృతి చెందింది. పాప రోడ్డుపైకి వచ్చిన సమయంలో ఆటో ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సీఐ మోహన్ తెలిపారు.

వివాహిత బలవన్మరణం

బద్వేలు, న్యూస్‌టుడే: భర్తకు వేరే మహిళతో వివాహేతర సంబంధం ఉండడాన్ని జీర్ణించుకోలేని ఓ వివాహిత తనకు తాను కత్తితో పొడుచుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బదేలు పట్టణ ఎస్ఐ సత్యనారాయణ వివరాల మేరకు.. స్థానిక సిద్దవటంరోడ్డులోని ఎస్టీకాలనీకి చెందిన జగన్నాథుల రామలక్ష్మమ్మ (40), ఇంటి పాత్రలు అమ్ముకుని వ్యాపారం చేసే జగన్నాథుల రవికి 18 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వ్యాపారం చేసే క్రమంలో రవికి వేరే మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయాన్ని రామలక్ష్మమ్మ భర్తను నిలదీశారు. ఇదే విషయమై బుధవారం రాత్రి కూడా దంపతుల మధ్య ఘర్షణ జరిగింది. ఈక్రమంలో రామలక్ష్మమ్మ కత్తితో తనకు తాను పొడుచుకుని ప్రాణాపాయస్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కడపలోని రిమ్స్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం మృతిచెందారని ఎస్ఐ వెల్లడించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM VIth ADDL.DISTRICT JUDGE :: KADAPA
MVOP: No. 29 /2025

1. Chennareddigari Chandra Sekhar Reddy, S/o C.Chenna Reddy, aged about 55 years, Hindu, Cultivation,
2. Chennareddigari Obulamma, W/o C.Chandra Sekhar Reddy, aged about 50 years, Hindu, House Wife,
3. Chennareddigari Chandra Mohan Reddy, S/o C.Chandrasekhar Reddy, aged about 28 years, Hindu, Un-employee, All are R/at D.No: 1/61, Pathasangatipalli (V), Pendlimarri (M), YSR Kadapa District, AP State-516216. ...Petitioners No: 1 to 3

VS

1. Gondipalli Uthaiah, S/o G.Bala Mallaiah, aged about 40 years, Hindu, R/at D.No: 2/67, Thummaluru (V), Pendlimarri (M), YSR Kadapa (D), AP State-516128 and 2 Others.
.....Respondents No:1 to 3

NOTICE

Please take this notice that the above MVOP (Motor Vehicle Original Petition) case filed by the petitioners praying the Hon'ble Court to allow the compensation petition against Respondents No: 1 to 3 and case stands posted on 22-07-2025 for appearance of Respondent No: 1 of you before the Hon'ble Court at 10.30 AM either by yourself or through your advocates failing which the matter will be decided in your absence.

Advocate for the petitioner
V.ESWARA REDDY, B.Com., BL.,

నిల్వ ఉన్న పొగాకు బేళ్ల పరిశీలన

పొగాకును పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమోహన్, ఏడీఏ మురళీధర్

బి.కోడూరు: మున్నెల్లి, తువ్వపల్లె, తమటంవారిపల్లె, రాజుపాలెం, గుంతపల్లె, బోడుగుండుపల్లె, రెడ్డివారిపల్లె, దంతెలపల్లె తదితర గ్రామాల్లో పొగాకు బేళ్ల నిల్వలను శుక్రవారం కంపెనీ ప్రతినిధులు పరిశీలించారు. మండలంలో రూ.10 కోట్ల విలువైన పొగాకు బేళ్లు మిగిలిపోయాయి. వీటిని కంపెనీ కొనుగోలు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నట్లు ఇటీవల కూటమి నాయకులు ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు. ఈక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, బి.కోడూరు తహసీల్దారు దస్తగిరయ్య మున్నెల్లి గ్రామానికి వెళ్లి రైతులతో మాట్లాడారు. పొగాకు వలన రైతులు నష్టపోయినట్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్లలో ఉన్నటువంటి పొగాకు బేళ్లను ఆర్డీవో పరిశీలించారు. అక్కడే ఉన్న పొగాకు కంపెనీ ప్రతినిధులు, కంపెనీ యాజమాన్యంతో మాట్లాడారు. రైతులందరి పొగాకు బేళ్లను కొనుగోలు చేసి న్యాయం చేయాలని వారికి సూచించారు.

ఏఈవోగా బాలరాజు

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట కోదండ రామ గ్రూపు ఆలయాలకు బాధ్య సహాయ కార్యనిర్వహణాధికారిగా బాలరాజుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తితిదే ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 30న డిప్యూటీ ఈవో నటేష్‌బాబు ఉద్యోగ విరమణ చేయడంతో తితిదే ధర్మకర్తల మండలి విభాగంలో డిప్యూటీ ఈవోగా పనిచేస్తున్న ప్రశాంతికి తాత్కాలికంగా పర్యవేక్షణ చేయాలని ఉన్నత స్థాయి నుంచి ఆదేశాలందాయి. ఇక్కడ పరిపాలన ప్రతిపాదనలు, ఇతర పనులు వేగవంతంగా జరగాలని తిరుపతి సాధారణ విభాగం (జనరల్ సెక్షన్)లో ఏఈవోగా పనిచేస్తున్న బాలరాజును ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆయన ఒంటిమిట్ట కోదండ రామాలయం, దేవునికడప లక్ష్మీ వెంకటేశ్వరస్వామి, జమ్మలమడుగు నారాపుర వెంకటేశ్వర స్వామి, తాళ్లపాక, నందలూరు సౌమ్య నాథస్వామి ఆలయాల్లో పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కొండాపురం, న్యూస్‌టుడే: అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం చిత్రావతి వంతెన నుంచి కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు, సుగుమంచిపల్లె,

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, పక్కన భూపేష్‌రెడ్డి, బీటెక్ రవి, నాయకులు, అధికారులు

ఓబన్నపేట పునరావాస కాలనీలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.7.16 కోట్లతో పైపులైన్ పనులను తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, భాజపా నాయకుడు శివనారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యమన్నారు. జగన్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. గత వైకాపా పాలకులు సంకేపల్లె వంతెనను నిర్లక్ష్యం చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.64 కోట్లతో పనులు పునఃప్రారంభించామన్నారు. గండికోట నిర్వాసితులకు రూ.464 కోట్లు త్వరలో ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. లావనూరులో కొత్త విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరో వారం రోజుల్లోపు చిత్రావతి నదికి నీరు విడిపిస్తామన్నారు. పులివెందుల తెదేపా ఇన్‌ఛార్జి రవీంద్రనాథరెడ్డి మాట్లాడుతూ పి.అనంతపురం సర్కిల్ నుంచి సింహాద్రిపురం రహదారిలో సింగిల్ రోడ్డు ఉన్న చోట్ల డబుల్ చేయాలని కోరారు. అంతకు ముందు వ్యవసాయశాఖ జేడీ చంద్రానాయక్ ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పథకాలను వివరించారు. 780 మంది రైతులకు రాగి, సోయచిక్కుడు, జొన్న, కంది మినీ కిట్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

హత్యాయత్నం సెక్షన్ వర్తింపు తగదు

☛ పోలీసులకు హై కోర్టు ఆదేశాలు

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె మండలంలోని ఓ గ్రామంలో ఈ నెల 7న అదృశ్యమైన బాలిక ఉదంతంపై పోలీసు స్టేషన్, పోలీసులపై ఆందోళనాకారులు దాడి చేసిన ఘటనకు సంబంధించి హత్యాయత్నం సెక్షన్ తగదని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఆ సెక్షన్‌ను వినియోగించరాదని, కేవలం 41-ఎ కింద నోటీసు జారీ చేయాలని న్యాయస్థానం వేంపల్లె పోలీసులను ఆదేశించింది. పోలీస్‌స్టేషన్‌పై దాడికి సంబంధించి బాలిక బంధువులు, గ్రామస్థులు పోలీస్‌స్టేషన్‌పై దాడి చేయడంతో పాటు కుర్చీలు, కిటికీ అద్దాలు పగులగొట్టారని, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై రాళ్లతో దాడి చేసి హత్యాయత్నం చేశారంటూ 150 మందికిపైగా 307, ఇతర సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయంలో పోలీసులు సంబంధం లేని సెక్షన్లు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని జడ్పీటీసీ మాజీ సభ్యుడు షబ్బీర్‌వల్లి, మదీనాపురానికి చెందిన దర్బార్ బాషా హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఈ కేసులో 307 సెక్షన్ వర్తించదని, అరెస్టులు చేయకుండా కేవలం 41-ఎ నోటీసు జారీ చేసి ముందుకెళ్లాలని సూచించింది.

11 మంది అరెస్టు : వేంపల్లె పోలీసుస్టేషన్‌పై దాడి చేసిన కేసులో పక్కీరుపల్లెకు చెందిన షేక్ హుస్సేన్, రాజీవ్‌కాలనీకి చెందిన షేక్ మాలిక్‌బాషా, మరో 9 మందిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వారిని జమ్మలమడుగు న్యాయస్థానంలో హాజరుపరిచారు. హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు వారికి 41-ఎ నోటీసు జారీ చేసి ఇళ్లకు పంపించారు.

EENADU
Classifieds

AUTO

REAL ESTATE

VEHICLES FOR SALE

Sundaram Finance Ltd, Sonalika Tiger 50 Model 2023 AP-40-N-4521 ఎక్కడ ఎలా ఉన్నా కండీషన్లో ట్రాక్టర్ అమ్మకం కలదు. సెల్: 8500667209, 8985966465.

Tractor For Sale AP-40-AH-2585 Tafe-241 DI Tractor-HP-42-2023 Model, ఎక్కడ ఎలా ఉన్నా కండీషన్లో అమ్మకమునకు కలవు. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, కడప. సెల్: 8500667209, 8500667213.

HOUSE FOR SALE

ఇల్లు అమ్మకానికి- కలసపాడు H.NO: 3-136-1, ఆర్యవైశ్య అమ్మవారిశాల వీధి 5.62 సెంట్లు (98X25), 2450 చ.అ. G+1 ఇంటి అమ్మకం, గ్రౌండ్ ఫ్లోర్: 2BHK (1200 చ.అ.), ఫస్ట్ ఫ్లోర్: 1BHK (650 చ.అ), 3 ఏళ్ల పాతది, ఫుల్ ఫర్నిష్డ్, రెడీ టు మూవ్ ఆన్ కి సిద్ధంగా ఉంది. ధర: రూ.1.20 కోట్లు (చర్చించవచ్చు) సంప్రదించండి: రమేష్ - 8247067863.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Samsung Mobile Pvt. Ltd., Kadapa, Mydukur, Proddutur Job Vacancy. Qualification: Inter, Degree, Salary: 15000 Incentive around by the Company. Kadapa Cell: 8801784423.

ప్రొద్దుటూరు HGN ఏజన్సీ నందు పనిచేయుటకు అవుట్‌డోర్/షాపు సేల్స్‌మెన్స్, టూల్స్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 9100463787, 9515089758.

ప్రముఖ SML షోరూం నందు పని చేయుటకు సీనియర్ మెకానిక్స్, సీనియర్ ఎలక్ట్రీషియన్ కావలెను. Cont: 7075183999, 7075184999

పల్లా హాస్పిటల్, 7 రోడ్స్ సర్కిల్ నందు పని చేయుటకు C-ARM టెక్నీషియన్స్ కావలెను Contact: 9849040153.

BUSINESS SERVICES

FOR SALE

Branded Saloon for Sale Kadapa Fully Equipped Unisex Saloon in a Prime Location Running Business with Trained Staff & Regular Clients Modern Interiors Beauty & Bridal Setup Products included. Cont: A.N.Reddy, 9908259555.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ.. 350/- మాత్రమే

Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ఇసుక తవ్వకాలపై అనిశా విచారణ

సిద్దవటం, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వంలో సిద్దవటం మండలంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలపై ఏసీబీ అధికారులు రహస్య విచారణ చేపట్టారు. గత వైకాపా ప్రభుత్వంలో నాలుగేళ్లకు పైగా సిద్దవటం మండలంలోని ఎస్.రాజంపేట, జంగాలపల్లె, జ్యోతి, మూలపల్లె, వంతాటిపల్లె గ్రామాల్లోని పెన్నానదిలో భారీగా ఇసుక తవ్వకాలు జరిపారు. నిబంధనలకు విరుద్ధంగా యంత్రాల వినియోగం, ఎక్కువ లోతులో తవ్వకాలు, రాత్రింబవళ్లు రవాణా, మరికొన్ని అక్రమాలు చోటు చేసుకున్నట్లు అప్పట్లో ప్రజల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత పాలనలో జరిగిన ఇసుక అక్రమాలపై చర్యలు తీసుకునేందుకు అధికారులు ముందడుగు వేశారు. ఈ మేరకు విజయవాడకు చెందిన ఏసీబీ అధికారులు సిద్దవటం మండలంలోని ఎస్.రాజంపేట, జ్యోతి, జంగాలపల్లె, మూలపల్లె గ్రామాల్లో మూడు రోజులుగా పర్యటించారు. పెన్నానది ప్రాంతాలను సందర్శించారు. అప్పట్లో పెన్నాలో జరిపిన తవ్వకాలపై ఆరా తీశారు. ఇష్టానుసారంగా తవ్వకాలు, నిబంధనలు ఉల్లంఘన, ఇతరాత్ర అంశాలపై విచారణ కొనసాగిస్తున్నారు.

ఆధార్‌తో లింక్ చేసుకుంటేనే నగదు జమ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : తల్లికి వందనం పథకం కోసం అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఆధార్ సంఖ్యను ఎన్‌పీసీఐ పోర్టల్‌కు లింక్ చేసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఇంటర్ చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు బ్యాంకు అకౌంట్‌కు మాత్రమే నగదు జమ చేస్తామన్నారు. జిల్లాలో 1,896 మంది ఇంటర్ విద్యార్థులు సమీపంలోని తపాలా కార్యాలయానికి వెళ్లి లింక్ చేసుకుంటేనే తల్లికి వందనం పథకం డబ్బులు జమ అవుతాయన్నారు.

పశుగ్రాసం పెంపకంతో పాడి లాభదాయకం

చాపాడు, న్యూస్‌టుడే: పశుగ్రాసం పెంచుకోవడంవల్ల పాడి రైతులకు లాభదాయకంగా ఉంటుందని జేడీ శారదమ్మ తెలిపారు. శుక్రవారం చాపాడు మండలం భద్రిపల్లెలో జేడీ పర్యటించి పశుపోషకులతో మాట్లాడారు. గ్రాసం పెంపకంలో ఏక, బహువార్షిక రకాలుగా పెంచాలన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా పది సెంట్లకు రూ.3 వేలు చొప్పున ఇస్తారని చెప్పారు. శైలేజ్ గడ్డి పెంపకానికి రూ.25 లక్షలు రాయితీ ఉంటుందని, కోతయంత్రం ఇస్తారని వివరించారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్‌పై రైతులకు అవగాహన కల్పించారు. డిప్యూటీ డైరెక్టరు వీరబ్రహ్మం, ఏడీ గురివిరెడ్డి, చాపాడు పశువైద్యాధికారి మహమ్మద్‌గౌస్ పాల్గొన్నారు.

పశుగ్రాస పెంపకంపై అవగాహన కల్పిస్తున్న జేడీ శారదమ్మ, డాక్టర్లు

రవాణాశాఖ లక్ష్యం రూ.218.75 కోట్లు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రవాణాశాఖకు లక్ష్యాలు నిర్దేశిస్తుంది. అందులో భాగంగా వైఎస్సార్ కడప జిల్లాకు 2025-26 ఏడాదికి సంబంధించి రూ.218.75 కోట్ల లక్ష్యాన్ని కేటాయించింది. వీటిల్లో మూడు నెలల పన్నులు రూ.64.54 కోట్లు, జీవిత పన్ను రూ.129.80 కోట్లు, ఫీజులు రూ.14.48 కోట్లు, తనిఖీలు రూ.5.40 కోట్లు, యూజర్ ఛార్జీలు రూ.4.49 కోట్లను కేటాయించారు. ఈ లక్ష్యాలను 2026 మార్చి చివరిలోగా సాధించాలి. రూ.218.75 కోట్లను జిల్లాలోని ఆయా రవాణా శాఖ బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు, అదనపు బ్రేక్ ఇన్‌స్పెక్టర్లకు కేటాయిస్తారు.

క్రీడా పాఠశాల ప్రవేశానికి ముగిసిన జిల్లాస్థాయి ఎంపికలు

బ్యాడ్మింటన్ విజేతలతో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసమూర్తి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : వైఎస్సార్ క్రీడా పాఠశాలలో 4, 5 తరగతుల ప్రవేశానికి సంబంధించి చేపట్టిన జిల్లాస్థాయి ఎంపికలు శుక్రవారంతో ముగిశాయి. డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో ఎంపికలను ఇండోర్, డీఎస్ఏ స్టేడియాల్లో నిర్వహించారు. ముందుగా విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు. అనంతరం ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. అయిదో తరగతి ప్రవేశానికి వైఎస్సార్ కడప జిల్లా తరఫున 51 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా.. 36 మంది ఎంపికలకు హాజరయ్యారు. ఇందులో ఇద్దరిని ప్రాథమిక వైద్య పరీక్షల్లో తిరస్కరించారు. అనంతరం విద్యార్థులకు సామర్థ్య పరీక్షలను నిర్వహించారు. అందులో భాగంగా వారికి స్టాండింగ్ బ్రాడ్‌జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, షటిల్‌రన్, మెడిసిన్ బాల్, 600 మీటర్ల పరుగు, ఫ్లెక్సిబులిటీ సామర్థ్య పరీక్షలను నిర్వహించారు. రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హులైన వారి వివరాలను శాప్ తెలియజేస్తుందని డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి తెలిపారు.

ఆసక్తికరంగా బ్యాడ్మింటన్ పోటీలు: కడప ఏడురోడ్లు: ఏపీ, తెలంగాణ జోన్-బి (కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు) జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ఆసక్తికరంగా సాగాయి. డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి, కడప బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మన్ జిలానీబాషా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారని అభినందించారు. జోనల్ స్థాయిలో జరిగే పోటీల్లో మరింత ప్రతిభ కనబర్చాలని సూచించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ... గత నెలలో త్రోబాల్ జోనల్‌స్థాయి పోటీలు నిర్వహించామని.. ఇప్పుడు జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఆగస్టు 2న రీజనల్ స్థాయి త్రోబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు సీఐఎస్‌సీఈ కౌన్సెల్ అనుమతి ఇచ్చిందన్నారు. అనంతరం అండర్-14, 17, 19 విభాగాలకు సంబంధించి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల రిజిస్ట్రార్ రహమతుల్లా, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, భీమయ్య, శిక్షకుడు సుమంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీలకు పది మంది ఎంపిక : కడప ఏడురోడ్లు: ఏసీఏ అండర్-19 మల్టీ డే అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు కడపలో గత నెల 22 నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహించారు. కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు జిల్లాల జట్లు పోటీ పడ్డాయి. ఉత్తమ ప్రదర్శన చేసిన 22 మందిని సౌత్‌జోన్ జట్టుకు సెలెక్టర్లు ఎంపిక చేశారు. ఇందులో వైఎస్సార్ కడప జిల్లా నుంచి ఏకంగా పది మంది ఎంపిక కావడం విశేషం. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా సౌత్‌జోన్ జట్టుకు జిల్లావాసులు ఎంపిక కావడంపై జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎంపికైన జిల్లా క్రీడాకారులు వీరే..: వైఎస్సార్ కడప జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ప్రణవ్‌రెడ్డి, నాగకుల్లాయప్ప, ప్రణీల్‌రెడ్డి, గురువిఘ్నేష్, ఆర్థిత్‌రెడ్డి, రోహిత్ వర్మ, చరణ్‌రెడ్డి, చేతన్‌రెడ్డి, ధీరజ్‌రెడ్డి, సుదర్శన్ సౌత్‌జోన్ జట్టుకు ఎంపికయ్యారు. త్వరలో జరిగే అంతర్ జోనల్‌స్థాయి క్రికెట్ పోటీల్లో వీరు సౌత్‌జోన్ జట్టు తరఫున ఆడనున్నారు.

నకిలీ పట్టాల బాగోతంపై విచారణ

కడప, న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వం హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన బద్వేలులో నకిలీ పట్టాల బాగోతంపై బద్వేలు పట్టణ పోలీసులు లోతుగా అధ్యయనం చేస్తున్నారు. ఇందులో పాత్ర ఉన్నవారిని గుర్తించి విచారణను చేపట్టమని బద్వేలు పోలీసులకు ఆదేశాలందాయి. ఈక్రమంలో ఇటీవల పట్టణ పోలీసులు కలసపాడు మండలం రాజుపాళెం వీఆర్వో, తెల్లపాడు, పాతరామపురం వీఆర్ఏలను అదుపులోకి తీసుకుని విచారణను జరిపి వివరాలను సేకరించారు. విచారణ మొదలవగానే ఇందులో ఉన్న అనుమానితులు ఒకరొకరే ఆరోగ్యం బాగోలేదన్న కారణం చూపి కడపలోని వివిధ ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చేరుతున్నారు. నకిలీ పట్టాల తయారీ కేసుకు సంబంధించి బద్వేలు పట్టణ పోలీసులు విచారణ నేపథ్యంలో ఇద్దరు ఆసుపత్రికి వెళ్లి చేరడం చర్చనీయాంశంగా మారింది.

సార్వత్రిక పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీఈవో షంషుద్దీన్, అధికారులు

కడప విద్య, న్యూస్‌టుడే : వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపేసిన వారికి సార్వత్రిక పాఠశాల చక్కటి అవకాశమని డీఈవో షంషుద్దీన్ తెలిపారు. నగరంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు పూర్తి బాధ్యతతో ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ ప్రవేశాల ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు.

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

ఒప్పంద కార్మికుల నిరసన

ద్విచక్ర వాహన ర్యాలీ చేస్తున్న ఒప్పంద కార్మికులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘ కార్యాలయ ఇంజినీరింగ్ విభాగ ఒప్పంద కార్మికులు శుక్రవారం నిరసనలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కనీస వేతనాలతోపాటు పలు సౌకర్యాలను కల్పించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కొద్ది రోజుల నుంచి నిరసన చేపడుతున్నారు. సంఘ అధ్యక్షుడు గంగాధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సహాయ కార్యదర్శి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చోరీ సొత్తు రికవరీ చేసిన సీఐకు ప్రశంసలు

ఖాజీపేట, న్యూస్‌టుడే: ఖాజీపేట సీఐ మోహన్‌కు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఈజీ.అశోక్ కుమార్ నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. మండలంలో ఇటీవల చోటు చేసుకున్న దొంగతనాల కేసుల్లో చోరీ సొత్తుని రికవరీ చేసి నిందితులను అరెస్టు చేయడంలో విశేషంగా ప్రతిభ చూపినందున సీఐకి ఈ అవకాశం దక్కింది.

ఎస్పీ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న సీఐ మోహన్

చురుగ్గా వెల్లాల సంజీవరాయ స్వామి ఆలయ పనులు

నిర్మాణంలో ఉన్న ఆలయం

రాజుపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లాలలో సంజీవరాయుని స్వామి నూతన ఆలయ పనులు చురుగ్గా సాగుతున్నాయి. పునాది దాటి పైన మళ్లీ నాలుగు అడుగుల వరకు ఎత్తు పెంచారు. నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.90 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీంతోపాటుగా భక్తుల విరాళాలు రూ.65 లక్షలు సమకూరాయి. దీంతో పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

విభజన హామీల అమలు కోరుతూ 18న చలో దిల్లీ

కరపత్రాలు విడుదల చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే : రాష్ట్ర విభజన హామీలు, కడప ఉక్కు పరిశ్రమ సాధనకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జులై 18న చేపట్టనున్న ‘చలో దిల్లీ’ కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో ‘చలో దిల్లీ’ కార్యక్రమ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు విస్మరించిందని విమర్శించారు. వాటిని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ కార్యదర్శి విశ్వనాథ్, సభ్యులు రమేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ

ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించిన విద్యార్థినులు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ చేతి సంచులు, గ్లాసులు, టీ కప్పులను వినియోగించకుండా బహిష్కరిస్తే పర్యావరణ పరిరక్షణ, కాలుష్య రహితమైన స్వచ్ఛత సాధ్యపడుతుందని ప్రొద్దుటూరు ప్రభుత్వ పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాస ప్రసాదు తెలిపారు. శుక్రవారం స్థానిక గోపవరంలోని పశువైద్య కళాశాల ఆవరణంలోని బోధన, శస్త్ర చికిత్స సముదాయ పరిసరాల్లో మూగజీవాల వైద్య సేవలకు వచ్చిన ప్రజలు వదిలిపెట్టిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమీకరించారు. ప్లాస్టిక్ యేతర వస్తువుల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నామని విద్యార్థులన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారిణి ఇందిర, సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందాయపల్లె ఎద్దుల బీడు పరిశీలన

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గోవిందాయపల్లె గ్రామంలో శుక్రవారం ఆర్డీవో చంద్రమోహన్, తహసీల్దారు దస్తగిరయ్యతో కలిసి ఎద్దుల బీడు భూమిని పరిశీలించారు. మున్నెల్లి గ్రామ రెవెన్యూ పొలంలో సర్వేనెంబర్లు 767, 775, 793 మొత్తం 19 ఎకరాల భూమిని గత ప్రభుత్వంలో వైకాపా నాయకులు ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారు. ఈ భూమిని పరిశీలించి వారికి నోటీసులు ఇస్తామని ఆర్డీవో గ్రామస్థులకు తెలిపారు. ఈ విషయంపై ఆర్డీవోను ‘న్యూస్‌టుడే’ చరవాణి ద్వారా ‘న్యూస్‌టుడే’ సంప్రదించగా ఎద్దులబీడు భూమి ప్రస్తుతం కోర్టు పరిధిలోని ఉందన్నారు. గోవిందాయపల్లె గ్రామస్థులకు త్వరలోనే న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కొండారెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యర్థాల నుంచి శక్తి ఉత్పత్తికి విద్యార్థుల ప్రయోగాలు

ప్రొద్దుటూరు వైద్యం: స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో గ్లోబల్ ఎనర్జీ ఇండిపెండెన్స్ డే నిర్వహించారు. వ్యర్థ పదార్థాలు, ప్రకృతి సంపద ద్వారా ఎనర్జీని ఎలా సృష్టించాలనే విషయంపై విద్యార్థులు ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. సోలార్, సాయిల్ ఎనర్జీలను వ్యర్థ పదార్థాల నుంచి సృష్టించే 15 విభాగాలను ఏర్పాటు చేశారు. కరస్పాండెంట్ అర్కుటవేముల హరినారాయణ మాట్లాడుతూ.. అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు.

మాన్యం భూమి కబ్జాపై పోలీసులకు ఫిర్యాదు

బద్వేలు: రూపారాంపేట శివాలయం మాన్యం భూమి కబ్జాపై దేవాదాయ శాఖ ఈవో రామలింగారెడ్డి శుక్రవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నలభై సెంట్లను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బద్వేలుకు చెందిన చెవుల రంగయ్యకు శివాలయం మాన్యం భూమి కబ్జాలో పాత్ర ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కబ్జాదారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని శివాలయం మాన్యం భూమికి రక్షణ కల్పించాలని కోరారు.

గోడ కూలదోశారని...

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే : స్థానిక పెద్దశెట్టిపల్లెలోని తన ఇంటి ముందు రోడ్డు ముగింపు ఉన్న ఐదు అడుగుల సొంత స్థలంలో ఏర్పాటు చేసుకున్న గోడలు, బండరాళ్లను దౌర్జన్యంగా ప్రత్యర్థులు కూలదోసినట్లు మాజీ సర్పంచి భారతి, ఆమె భర్త వెంకట సుబ్బయ్య శుక్రవారం తహసీల్దారు గంగయ్యకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

ప్రమాదంలో సెక్యూరిటీ గార్డుకు తీవ్ర గాయాలు

అట్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని రెడ్డిపల్లె సమీపంలో శుక్రవారం ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొనడంతో పడిగే కృష్ణఫర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈయన కడప నుంచి బద్వేలుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గుంతపల్లెకు చెందిన ఈయన రిత్విక్ కనస్ట్రక్షన్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. రెడ్డిపల్లె వద్ద జరిగిన ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితికి చేరారు. ద్విచక్రవాహనం ముందు భాగం నుజ్జయింది. వెంటనే స్థానిక పోలీసులు కడప రిమ్స్‌కు తరలించారు.

రోడ్డు దాటుతుండగా మహిళకు...

ముద్దనూరు: ముద్దనూరు-తాడిపత్రి ప్రధాన రహదారిలో శుక్రవారం మహిళ తమ సొంత పనిపై రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల మేరకు.. ఉమ్మారెడ్డిపల్లె వద్ద ప్రధాన రహదారిలో దేవమ్మ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం వచ్చి ఢీకొనడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. మహిళను వెంటనే 108 సిబ్బంది ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి కర్నూలు ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

ఖాజీపేటలో చోరీకి యత్నం

ఖాజీపేట, న్యూస్‌టుడే: బస్టాండ్ సమీపంలో అమితాబ్ నివాసంలో గురువారం రాత్రి ముగ్గురు దొంగలు చోరీకి యత్నించారు. బాధితులు బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి శుక్రవారం ఉదయం ఇంటికి తిరిగి చేరుకోగా ఇంటి తలుపుల తాళాలు పగిలి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దుండగులు ఇంట్లోకి ప్రవేశించి నాలుగు బీరువాలను పగలకొట్టారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసులు మాట్లాడుతూ బాధితులు బంగారు ఆభరణాలు ధరించి బంధువుల ఇంటికి వెళ్లిన కారణంగా ఇంట్లో చోరీ జరగలేదని ఖాజీపేట సీఐ మోహన్ తెలిపారు. సీసీ కెమెరాల పుటేజీని పరిశీలిస్తూ పూర్తి వివరాలు సేకరిస్తామని పేర్కొన్నారు.

సిరిపురి చిన్నారులు... జిరాఫీ చెస్‌లో పిడుగులు

–న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు

చదరంగం ఆటలో అదనంగా జిరాఫీలు చేర్చి 68 గళ్లతో డ్రా అనేది లేకుండా ప్రొద్దుటూరు విద్యార్థులు నడమల భాగ్యశ్రీ, సాయి కిరణ్‌రెడ్డి జిరాఫీ చెస్ ఆటను రూపొందించారు. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ఈ క్రీడపై ఆసక్తి పెంచుకున్న విద్యార్థినులు శిక్షణ పొందుతూ, జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. చెస్ గురువుల ప్రేరణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడవ్వడంతో పట్టుదల, ఏకాగ్రతతో సాధన చేస్తూ మేధాశక్తిని పెంపొందించుకుంటూ విద్యలో కూడా రాణిస్తున్నారు. వారి సాధించిన ప్రతిభ, విజయాలు తోటి చిన్నారులకు స్ఫూర్తిదాయకం.

జిల్లా స్థాయి జిరాఫీ చెస్ పోటీల్లో తలపడుతున్న చిన్నారులు

జాతీయ స్థాయిలో ఆడటమే లక్ష్యం

నా పేరు **భట్ల సిరి.** ఆరో తరగతి చదువుతున్నా. మాది విజయనగరవీధి. నాల్గో తరగతి నుంచి జిరాఫీ చెస్ ఆడుతున్నా. ప్రతి ఆదివారం జరిగే జిరాఫీ చెస్ పోటీల్లో క్రమం తప్పకుండా పాల్గొంటున్నా. 145 గేమ్స్ ఆడగా 122 గెలిచాను. బెస్ట్ స్కాలర్ బిరుదును పొందాను. 303వ సండే పోటీల్లో రన్నర్‌గా నిలిచాను. 2024 డిసెంబరులో జిల్లా స్థాయి సింగిల్స్ పోటీల్లో రన్నర్‌గా నిలిచాను. కలెక్టరవ్వాలని లక్ష్యం ఉంది.

స్వర్ణ పతకమే నా స్వప్నం

నా పేరు **ఎం.బిల్వానీ.** ఆరో తరగతి చదువుతున్నా. మాది పాండురంగస్వామి వీధి. మూడో తరగతి నుంచి జిరాఫీ చెస్ నేర్చుకుంటున్నా. ఇప్పటి వరకు 180 గేమ్స్ ఆడగా 104 గెలిచాను. ఉత్తమ స్కాలర్ బిరుదు సాధించాను. సండే జిరాఫీ చెస్ పోటీల్లో రెండు సార్లు రన్నర్‌గా నిలిచాను. ఒక్కసారి విజేతయ్యాను. గతేడాది ఆగస్టులో జరిగిన జిల్లా స్థాయి అండర్-19 పోటీల్లో సింగిల్స్, డబుల్స్‌లో విన్నర్‌గా నిలిచాను. భవిష్యత్తులో బంగారు పతకం, ఐపీఎస్ కావడమే నా కల.

కోచ్ కావడమే నా కల

నా పేరు **బి.గీతిక.** 9వ తరగతి చదువుతున్నా. ఆరో తరగతి నుంచి జిరాఫీ చెస్ నేర్చుకుంటున్నా. సండే జరిగే పోటీల్లో 125 గాను 102 గేమ్స్ గెలిచాను. ఉత్తమ స్కాలర్ బిరుదు పొందాను. 305 సండే పోటీల్లో రన్నర్‌గా, గతేడాది అండర్-19 జిల్లా స్థాయి డబుల్స్‌లో రెండు సార్లు రన్నర్‌గా నిలిచాను. జాతీయ స్థాయిలో ఆడాలని ఉంది. డాక్టర్‌నై ప్రజా సేవ చేయడమే నా ఆశయం.

ఆత్మస్థైర్యానికి ఎంతో ఉపయోగం

నా పేరు **ధనిరెడ్డి కస్తూరి.** ఆరో తరగతి చదువుతున్నా. మాది హౌసింగ్ బోర్డు కాలనీ. మూడో తరగతి నుంచి జిరాఫీ చదరంగాన్ని నేర్చుకుంటున్నా. ప్రతి ఆదివారం జరిగే పోటీల్లో పాల్గొంటున్నా. 155 గేమ్స్‌కు 79 గెలిచాను. యంగ్ స్కాలర్ బిరుదు సాధించాను. గతేడాది ఆగస్టు, డిసెంబరులో జరిగిన అండర్-19 జిల్లా స్థాయి పోటీల్లో డబుల్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచాను. భవిష్యత్తులో ప్రధాన కోచ్ కావాలని, జిల్లా ప్రభుత్వ ఆఫీసరవ్వాలని లక్ష్యం ఉంది.

శాకంబరిగా జగన్మాత దర్శనం

ప్రత్యేక అలంకరణలో గాయత్రీదేవి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే : ఆషాఢ మాసం సందర్భంగా ప్రొద్దుటూరులోని వసంతపేటవీధి రామేశ్వరంరోడ్డులో ఉన్న యోగివేమన గాయత్రీదేవి మందిరంలో అమ్మవారికి కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో శుక్రవారం ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు 108 సార్లు గాయత్రి మంత్రాన్ని పఠించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

లక్ష మల్లెపూలతో అమ్మవారికి పూజలు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని పోరుమామిళ్లరోడ్డులో ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢ మాసం మూడో శుక్రవారం సందర్భంగా లక్ష మల్లెపూలతో కనకదుర్గమ్మ అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ప్రత్యేక అలంకారంలో వాసవీమాత

కలసపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం రాత్రి ఆషాఢ మాసంలో భాగంగా శాకంబరీదేవి అలంకారంలో వాసవీమాత దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య మహిళలు అమ్మవారిని కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ మహిళ మండలి బృందం, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

దర్శనమిస్తున్న అమ్మవారు

ప్రత్యేకాలంకారంలో వాసవీమాత

ఆయిల్‌పామ్ రైతులకు ప్రోత్సాహం

మైదుకూరు, న్యూస్‌టుడే : ఆయిల్‌పామ్ పంట సాగుతోపాటు అంతరపంటలు సాగు చేసే రైతులకు నాలుగేళ్లపాటు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మైదుకూరు నంద్యాలంపేట వద్ద ఉద్యానశాఖ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆయిల్‌పామ్‌కు సాగుకు ముందుకు రావాలని సూచించారు. మండలంలో సాగులో ఉన్న ఉద్యాన పంటలపై ఆరా తీశారు. ప్రతి పంటను ఈ-పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు. బిందు సేద్యం ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మ నీటిపారుల పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

బస్సుల సామర్థ్యం మెరుగుకు చర్యలు అవశ్యం

టైర్లను పరిశీలిస్తున్న ఆర్ఎం గోపాలరెడ్డి, బద్వేలు డీఎం చైతన్య నిరంజన్

బద్వేలు, న్యూస్‌టుడే: వచ్చే నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు కానుందని ఆర్టీసీ ఆర్ఎం గోపాలరెడ్డి పేర్కొన్నారు. బద్వేలు ఆర్టీసీ బస్టాండు, గ్యారేజీని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎక్కడా ఆటంకం కల్గకుండా క్షేత్ర స్థాయిలో ఆర్టీసీ డీఎంలు శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. బస్సులు మార్గమధ్యలో ఆగకుండా కండీషన్‌లో ఉంచాలని సూచించారు. ప్రయాణికులు చేయి ఎత్తిన చోట బస్సులను ఆపి డ్రైవర్లు ఎక్కించుకోవాలని ఆదేశించారు. బద్వేలు ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాయక్ పాల్గొన్నారు.

కు.ని.పై అవగాహన ర్యాలీలు

వైఎంఆర్‌కాలనీలో ర్యాలీ చేస్తున్న యూహెచ్ఎస్ డాక్టర్లు హిమబిందు, అనూష, తదితరులు

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లోని మండలాల్లో శుక్రవారం వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆసుపత్రుల ఎదుట వైద్యులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు అత్యవసర గర్భనిరోధక మాత్రలు, ప్రసవానంతరం తలెత్తే సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ ఏడాది ప్రధాన ఉద్దేశమైన ‘ప్రణాళికాబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం’ అనే అంశంపై వివరించినట్లు చెప్పారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, బృందం**

పనుల అడ్డగింత... ఆటో కార్మికుల నిరసన

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న ఆటో స్టాండ్ స్థలంలో మున్సిపల్ అధికారులు పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా ఆ ప్రాంతంలో మరుగుదొడ్ల నిర్మాణానికి పనులు చేపడుతున్నారు. గత కొన్నేళ్లుగా ఆ ప్రాంతంలో ఆటో కార్మికులు పార్కింగ్ ఏర్పాటు చేసుకుని, జీవనోపాధి పొందుతున్నారు. శుక్రవారం అధికారులు ఆ ప్రాంతంలో గుంతలు తవ్వుతుండగా సీఐటీయూ నాయకులు పనులను అడ్డుకున్నారు. ప్రతిరోజు మున్సిపాలిటీకి టోల్ గేట్ చెల్లిస్తున్నా అధికారులు ఆటో కార్మికుల పొట్టకొట్టడం దుర్మార్గమని సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు ఏసుదాసు అన్నారు. తమకు పాతబస్టాండ్ సర్కిల్ ఆటో స్టాండ్ కేటాయించి పనులు చేయాలని ధర్నాకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న కమిషనర్ సంఘటన స్థలానికి చేరుకొని రెండ్రోజుల్లో ఆటో కార్మికులకు పార్కింగ్ స్టాండ్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు.

పాతబస్టాండు సర్కిల్‌లో ధర్నా చేస్తున్న కార్మికులు

కాలువలు అస్తవ్యస్తం... వసతులు దూరం

• వాహనాల రద్దీతో పెరుగుతున్న ట్రాఫిక్ • అధికారులు పట్టించుకోవాలని వేడుకోలు

– న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 11వ సచివాలయం పరిధిలో మురుగుకాలువలు అస్తవ్యస్తంగా ఉంటోంది. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని పట్టణవాసులు వాపోతున్నారు. స్థానిక సుబ్బిరెడ్డికొట్టాలవీధి, హోమస్‌పేట, రాజీవ్‌సర్కిల్ నుంచి ఎద్దుల వెంకటసుబ్బమ్మ ఉన్నత పాఠశాల మీదుగా బేకరివీధి వరకు సచివాలయం ఉంది. 2,867 జనాభాలో 837 గృహాలు ఉన్నాయి. వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఉన్న పెద్ద సచివాలయంగా గుర్తింపు ఉంది. హోమస్‌పేటలో సెంట్రల్ పార్కింగ్ వలన వాహనాల రద్దీ అధికంగా ఉంటోంది. వాహనాల మధ్య స్థలం పెద్దగా ఉండడంలేదు. కొద్ది నెలల కిందట ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు సంయుక్తంగా సెంట్రల్ పార్కింగ్ తొలగించాలని నిర్ణయించారు. ఈ విధానం అమలుకు నోచుకోలేదు. కాలువలో మురుగునీరు సక్రమంగా చాలా చోట్ల పారడం లేదు. సుబ్బిరెడ్డికొట్టాలలోని మార్కెట్‌యార్డు వద్ద నుంచి మడూరుకాలువపైకి వెళ్లే దారిలో రోడ్డు పూర్తిస్థాయిలో దెబ్బతింది. హోమస్‌పేటలో రోడ్డుకు రెండు వైపులా ఆక్రమణలు జరిగాయి. మడూరుకాలువల్లోకి కొందరు ఆసుపత్రిలోని వ్యర్థాలను వరదకాలువల్లో పడేయడం వలన దుర్వాసన వస్తోందని సుబ్బిరెడ్డికొట్టాలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ వీధిలోనే ఏర్పాటు చేసిన ఆహారశాలలోని పొగంతా కిందనే విడుదల చేయడంతో రహదారిపై రాకపోకలు చేసే వారిని ఇబ్బందులకు గురిచేస్తోంది. చిన్నపిల్లల పార్కు ఆధునికీకరణకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.6.12 లక్షలు టెండర్ పిలిచినా పనులు అసంపూర్తిగా ఉంటోంది. ఈ వీధిలోనే చిన్నపాటి సందులో కాలువలు, రోడ్డు పల్లపు ప్రాంతంగా ఉండడంతో మురుగు పారేందుకు అనువుగా కాలువలు లేవు. పురపాలక ఉన్నత పాఠశాలలోని మురుగు తమ ప్రాంతంలోకి వస్తోందని ఆ ప్రాంతవాసులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు సమీపంలో జమ్మలమడుగు బస్టాప్ ఉన్నా వెనుక ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతో దుర్వాసన వస్తోంది.

రాజీవ్ కూడలి సమీప వీధిలో పారని మురుగుకాలువ

ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం

హోమస్‌పేటలో సెంట్రల్ పార్కింగ్ వలన నిత్యం వాహనాల రద్దీతో ఉంటుంది. వాహనాలకు మధ్య గ్యాప్ కనిపించడం లేదు. దీంతో ఇంధన వ్యయం అధికంగా ఉంటోంది. ఆసుపత్రులు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాల్లో వాహనాల రద్దీతో రణగొణ ధ్వనుల మధ్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. **-సురేష్‌రెడ్డి, స్థానికుడు**

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కొండాపురం, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి భూపేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గండ్లూరు, వెంకటాపురం, బ్రాహ్మణపల్లె, కొండాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమం, అభివృద్ధిని రెండింటికీ అధిక ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని వివరించారు. సామాజిక పింఛను రూ.4 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కూటమి పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు.

సహకార సంఘాల ఛైర్మన్ల నియామకం

మైదుకూరు, ఖాజీపేట, బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే : మైదుకూరు పరిధిలోని సహకార సంఘాలకు ఛైర్మన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. మైదుకూరుకు పాశం మారుతీకుమార్, ఖాజీపేట మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన జి.ఆర్.హరినాథరెడ్డి, బి.మఠం మండలం సోమిరెడ్డిపల్లెకు వై.సాంబశివారెడ్డి, దువ్వూరుకు పి.రామమోహన్‌రెడ్డి, చాపాడు మండలం అల్లాడుపల్లెకు ఎం.నరసింహారెడ్డి నియమితులయ్యారు. అధికారికంగా ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది.

అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణకు ఆదేశం

మైదుకూరు : మైదుకూరులో మాధవరాయస్వామి ఆలయ భూములకు సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్లపై నిగ్గు తేల్చేందుకు రిజిస్ట్రేషన్, స్టాంపుల విభాగం అధికారులు సిద్ధమయ్యారు. రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని రిజిస్ట్రేషన్, స్టాంపుల విభాగం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ జిల్లా రిజిస్ట్రార్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈమేరకు మైదుకూరు పట్టణానికి చెందిన ఫిర్యాదుదారుడు చొక్కం రమేష్‌కు సమాచారం ఇచ్చారు. ఎన్.మైదుకూరు పరిధిలోని 1845/1, 1845/2, 1845/4, 1845/3ఏ, 1845/3బీ, 1845/3సీ సర్వేనెంబర్లలో 10.20ఎకరాలు విస్తీర్ణానికి సంబంధించి 2010 నుంచి 2022 వరకు 133 రిజిస్ట్రేషన్లు జరిగాయని చేసిన ఫిర్యాదుకు స్పందించిన రిజిస్ట్రేషన్, స్టాంపుల విభాగం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ మైదుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్లను పరిశీలించి నిబంధనల ఉల్లంఘనపై సమగ్ర విచారణ జరిపి నివేదించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆదేశించారు.

భూపరిహారం పెంచాలని డిమాండ్

ప్రొద్దుటూరు గ్రామీణ: జాతీయ రహదారి-440 ఏర్పాటులో భాగంగా భూములు, నివేశన ప్లాట్లు కోల్పోతున్న తమకు పరిహారం పెంచకపోతే అప్పుల ఊబిలో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతామని కొత్తపల్లె భూనిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తపల్లె పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి తమకు న్యాయం చేయాలని సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డిని వారు కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

రాజుపాళెం, న్యూస్‌టుడే : రాజుపాళెంలో శుక్రవారం మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పవన్‌నరసింహులు, ఉపాధ్యక్షుడిగా మారయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్యాణి, కార్యదర్శిగా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మురళి, కార్యవర్గ సభ్యులు నాగరాజు, రామకృష్ణ, వెంకటసుబ్బయ్య, నరసింహులుగా ఎన్నికయ్యారు. ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా ఓబులేశు చిన్నయ్య, ఉపాధ్యక్షులుగా స్వామిదాసు, నాగయ్య ఎన్నికయ్యారు.

బాధ్యతల కేటాయింపునకు ప్రతిపాదనలు

ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పదవులకు అభ్యర్థులను నియమించేందుకు అధిష్ఠానానికి ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఆయా శాఖల అధికారులను ‘న్యూస్‌టుడే’ వివరణ కోరగా ఏఎంసీ కార్యదర్శి రత్నరాజు, డీసీవో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కార్యాలయం నుంచి పంపిన అభ్యర్థులు నిబంధనల మేరకు అర్హులైతేనే ప్రభుత్వం ఆ నామినేటెడ్ పదవులకు ఎంపిక చేస్తుందని వివరించారు.

రైతుల నుంచి పొగాకు కొనుగోళ్లు

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువతంబళ్లపల్లెలో సాగైన పొగాకును శుక్రవారం పొగాకు కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారు. 300 ఘట్టాలు (22,500 కిలోలు) తీసుకెళ్లాలని రైతులు కోరారు. గ్రామంలో మరో 600 నుంచి 800 ఘట్టాలు ఇంకా ఉందన్నారు. దీన్ని కూడా కొనుగోలు చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

16న చాపాడు మండల ఉపాధ్యక్షులు-2 ఎన్నిక

చాపాడు, న్యూస్‌టుడే: చాపాడు మండల నూతన ఉపాధ్యక్షులు-2 ఎన్నిక ఈ నెల 16న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీర కిషోర్ తెలిపారు. పల్లవోలు ఎంపీటీసీ సభ్యురాలు, మండల ఉపాధ్యక్షురాలుగా ఉన్న నగిర్తి సుందరమ్మ(70) ఈ ఏడాది మే 22న మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ స్థానం భర్తీ చేసేందుకు జిల్లా జాయింటు కలెక్టరు పరిశీలకులుగా, పులివెందుల డీఎల్‌డీవో సమక్షంలో ఈ ఎన్నిక జరగనుంది. 11 మంది ఎంపీటీసీ సభ్యులుండగా 50 శాతం మంది ఎన్నికకు హాజరు కావల్సి ఉంది.

బహిరంగ నోటీసు

నా క్లయింట్ బండి పిచ్చోళ్ళ పెద్దక్క, భర్త బండి పిచ్చోళ్ళ తిరుమలయ్య @ అబ్బెన్న, వయస్సు 60 సంవత్సరాలు, హిందూ, డోర్ నెం. 25/157, బండివారిపల్లి గ్రామం, మైదుకూరు పోస్ట్, కడప జిల్లా యొక్క తగిన సూచనల ప్రకారం ఈ నోటీసు ఏమనగా! దిగువ తెల్పిన ఆస్తి విషయమై గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, ప్రొద్దుటూర్ ఫైల్‌లోని దావా O.S. No. 6/2019 నందు ప్రతివాదిపై సివిల్ సూట్ దాఖలు చేయబడి విచారణ కోసం పెండింగ్‌లో ఉంది. కోర్టు వారికి తెలియకుండా, సమ్మతి లేకుండా లేదా ముందస్తు నోటిఫికేషన్ లేకుండా క్రింది ఆస్తి క్రయవిక్రయాలు జరిపిన, చట్టపరమైన విధానాలను అతిక్రమించినట్లుగాను, నా క్లయింట్ హక్కులను ఉల్లంఘించినట్లుగా భావింపబడునని అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

షెడ్యూల్ - 1: కడప జిల్లాలోని మైదుకూరు మండలం, ఎన్.మైదుకూరు గ్రామ పొలాలలో ఉన్న వ్యవసాయ భూములు సర్వే నెం. 2176లో 51 సెంట్లు మరియు సర్వే నెం. 2177/3లో 55 సెంట్లు, ఒకే ప్లాట్‌గా, మొత్తం ఏ 1.06 సెంట్లు విస్తీర్ణం **తూర్పు :** బి.పిచ్చోళ్ళ తిరుమలయ్యకు చెందిన భూమి, **పశ్చిమం :** రెడ్డెప్పగారి పుల్లారెడ్డి, చిన్న పుల్లారెడ్డి భూమి, **ఉత్తరం :** బి.పిచ్చోళ్ళ తిరుమలయ్యకు చెందిన భూమి, **దక్షిణం :** కంభ బాట (రస్తా).

షెడ్యూల్ - 2 : కడప జిల్లా, మైదుకూరు మండలం, ఎన్.మైదుకూరు గ్రామ పొలాలలో ఉన్న వ్యవసాయ భూములు సర్వే నెం. 2180లో 68 సెంట్లు వ్యవసాయ భూములు **తూర్పు :** పోరుమామిళ్ల ప్రధాన రహదారి, **పశ్చిమం :** బావి కట్ట మరియు ప్రతివాది భూమి, **ఉత్తరం :** బండి పిచ్చోళ్ళ తిరుమలయ్య భూమి, **దక్షిణం :** గుండంరాజు సుబ్బయ్య భూమి.

ఇట్లు : డి.మధురెడ్డి, న్యాయవాది, ప్రొద్దుటూరు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

సమష్టి కృషితోనే తెలుగు భాష పరిరక్షణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మూల మల్లికార్జునరెడ్డి, రచయితలు

మారుతీనగర్, న్యూస్‌టుడే : తెలుగు భాషను పరిరక్షించుకునేందుకు ఈ నెల 12, 13 తేదీల్లో కర్నూల్ టీజీ కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి తెలుగు భాష పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు మూల మల్లికార్జునరెడ్డి తెలిపారు. సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం స్థానిక సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. పరిశోధనా కేంద్రం సంచాలకులు పార్వతి, తాళపత్ర పరిశోధకుడు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత చాటుతున్న వినియోగదారుల హక్కుల కమిషన్ సభ్యులు

వినియోగదారుల హక్కులపై అవగాహన

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం ద్వారకానగర్‌లోని జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యాసంస్థలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తే రేపటి తరానికి మేలు జరుగుతుందన్నారు. ప్రశ్నించే విధానం మొదలైతే నాణ్యమైన వస్తువులు పొందే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా అధ్యక్షుడు కిషోర్, నాయకులు ఉమామహేశ్వరరావు, కోటసుబ్బారావు, సుబ్బారెడ్డి, బద్వేలు సురేష్, చలపతి, ఈశ్వరయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందులలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గత నెల 30న భాకరాపురానికి చెందిన దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, ఆయన భార్య సరస్వతిపై అదే ప్రాంతానికి చెందిన పవన్‌కుమార్‌రెడ్డి, అతని కుమారుడు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన శంకర్‌రెడ్డిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. దంపతులపై దాడికి పాల్పడిన పవన్‌కుమార్‌రెడ్డి, అతని కుమారుడిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్య

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందులలోని యర్రగుడిపల్లెకు చెందిన ఇంటర్ విద్యార్థిని (18) మనస్తాపానికి గురై శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ విషయమై పులివెందుల పోలీసులను వివరణ కోరగా తమకు ఫిర్యాదు అందలేదన్నారు.

బావపై కత్తితో దాడి

చెన్నూరు, న్యూస్‌టుడే : బావపై బామ్మర్ది కత్తితో దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని రాకామిపల్లెలో గురువారం చోటు చేసుకుంది. తమ బంధువులకు చెందిన ఇంటి స్థలం విషయమై మస్తాన్, విజయ్ గొడవకు దిగారు. గొడవ పెద్దది కావడంతో విజయ్ తన బావ మస్తాన్‌పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఘటనలో తీవ్రంగా గాయపడిన మస్తాన్‌ను నగరంలోని ఓ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రక్తదానం మహోన్నత కార్యం

కమలాపురం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కడప స్టెప్ సీఈవో సాయిగ్రేస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ట్రస్టు ఛైర్మన్ విజయ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి మధు, సభ్యులు ఉమేష్ చంద్ర, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, కొండారెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిబ్బంది లేక ఇబ్బంది!

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత వేధిస్తోంది. ఫలితంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కష్టమవుతోంది. కొన్నేళ్లుగా సిబ్బంది సంఖ్యను పెంచకపోవడంతో పాటు ఉన్న సిబ్బందిని ఇతర విభాగాలకు కేటాయిస్తుండటంతో సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. ఇంత పెద్ద నగరాన్ని కొన్ని సందర్భాల్లో కేవలం 17 మంది ట్రాఫిక్ పోలీసులు పర్యవేక్షించాల్సి వస్తోంది. నగర జనాభా సుమారు నాలుగున్నర లక్షలు. సుమారు 2 లక్షల ద్విచక్రవాహనాలు.. 50 వేల కార్లు, పది వేల ఆటోలున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి మరో 500 ఆటోలు, ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు నగరంలోకి వస్తుంటాయి. వీటన్నింటి రాకపోకలు పర్యవేక్షణ, క్రమబద్ధీకరణలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర కీలకం.

◆ వాహనాల సంచారంపై కొరవడిన పర్యవేక్షణ



ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

అలా నెట్టుకొస్తున్నారు..

నిబంధనల ప్రకారం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో 48 మంది పోలీసులుండాలి. కానీ 27 మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన 21 మందిని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ 27 మంది కూడా ఎప్పుడూ పూర్తి స్థాయిలో విధులు నిర్వహించలేదు. సీఎం, ఇతర నాయకుల పర్యటనలు, వీఐపీలు, వీవీఐపీలు, ఇతర ప్రాంతాల్లో ఏవైనా జాతరలు, సభలు, సమావేశాలుంటే అక్కడికి కూడా కనీసం 10 మంది ట్రాఫిక్ కానిస్టేబుళ్లను పంపిస్తున్నారు. దీంతో మిగిలిన 17 మందితో విధులు నిర్వహించాల్సి వస్తోంది. వీరిలో కూడా కోర్టు విధులు, సెంట్రీ ఇలా చెప్పుకొంటూ పోతే పలు రకాల విధులు నిర్వహించాలి. పేరుకు ట్రాఫిక్ కానిస్టేబుల్ తప్ప విధులన్నీ బయటనే ఉంటున్నాయి. నిబంధనల ప్రకారం ట్రాఫిక్ కానిస్టేబుళ్లను ఇతర విధులకు కేటాయించకూడదు. వారు కేవలం ట్రాఫిక్ విధులు మాత్రమే నిర్వహించాలి. నగరంలో రద్దీ ప్రాంతాల్లో కానిస్టేబుళ్లు లేకుంటే ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది.

రోడ్డు ప్రమాదాలు కూడా..

గతంలో నగర పరిధిలో ఏవైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే సంబంధిత స్టేషన్ పోలీసులు చూసుకునేవారు. కానీ కొంతకాలంగా పోలీసు ఉన్నతాధికారులు రోడ్డు ప్రమాదాలను ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు బదలాయించారు. దీంతో వారిపై మరింత అదనపు భారం పడింది. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే ఎస్సైతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు వెళ్లాల్సి వస్తుంది. రోడ్లపై కానిస్టేబుళ్లు లేకుంటే ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది. పోలీసు ఉన్నతాధికారులు రోడ్డు ప్రమాదాలపై పునరాలోచించాలి.

మా పరిధిలో లేదు

ట్రాఫిక్ పోలీసు స్టేషన్లలో సిబ్బంది విషయం మా పరిధిలో లేదు. బయట విధులకు కొందరు వెళ్తున్నప్పటికీ, ఉన్న సిబ్బందితోనే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నాం. ఎక్కడా ఎలాంటి సమస్య రాకుండా ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్నాం.

\- జావెద్, ట్రాఫిక్ సీఐ, కడప

మాట్లాడుతున్న ఉద్యానాధికారి రాఘవేంద్రారెడ్డి

ఆయిల్‌ఫామ్ సాగుకు రాయితీ

లింగాల, న్యూస్‌టుడే: ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాయితీని అందిస్తోందని పులివెందుల ఉద్యానాధికారి రాఘవేంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆయిల్‌ఫామ్ మెగా ప్లాంటేషన్‌లో భాగంగా వెలిదండ్ల రైతు సేవాకేంద్రంలో ఉద్యానశాఖ, ఎంకే అగ్రోటెక్ ప్రైవేట్‌లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగు చేయదలచుకున్న రైతులకు అవగాహన కల్పించారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

మారుతీనగర్, న్యూస్‌టుడే : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించొచ్చని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా సూచించారు. స్థానిక కళాశాలలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రాయల్ కరిముల్లా, అధ్యాపకులు గురుమోహన్, విజయలక్ష్మి, అనురాధ, షాలిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంలో డ్రోన్ కెమెరాలతో నిఘా

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలోని పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకతాయిల ఆట కట్టించేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచామని ఎస్సైలు శాంతమ్మ, శ్రీనివాసులు పేర్కొన్నారు. నగరంలోని పలు కళాశాలల వద్ద శుక్రవారం మహిళా ఠాణా ఎస్సైలు, సిబ్బంది నిఘా ఉంచారు. పాఠశాలలు, కళాశాలల వద్ద బాలికలు, మహిళలకు భద్రత కల్పించేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నామన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వినతి

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యుత్తు ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం విద్యుత్తు ఎస్‌ఈ రమణకు వినతిపత్రం అందజేశారు. ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులకు జీతాలు చెల్లించాలన్నారు. సంఘాలకు ఎన్నికలు నిర్వహించి గుర్తింపు పొందిన సంఘాలతో యాజమాన్యం చర్చలు జరిపి సమస్యలపై పరిష్కారం చూపాలన్నారు. నాయకులు మల్లికార్జునరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరంలోని పాలెం పాపయ్యవీధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. డివిజన్ బాధ్యుడు జయవర్ధన్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేష్ పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న బీటెక్ రవి

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతూ సుపరిపాలన అందిస్తోందని తెదేపా పులివెందుల బాధ్యుడు బీటెక్‌రవి తెలిపారు. సింహాద్రిపురంలోని బుడ్డయ్యపాళెం 1వ వీధిలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. నాయకులు పుష్పాల శ్రీధర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కమలాపురం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చదిపిరాళ్ల ఎస్సీ కాలనీలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు అందజేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం మండలంలోని కొండాయపల్లె వద్ద ఉన్న శ్రీ నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఏర్పాటు చేసిన హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.


సమస్యలు ఆలకిస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

వేంపల్లె : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సింగారెడ్డి రామమునిరెడ్డి అన్నారు. స్థానిక కాపులవీధిలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, తెదేపా నేతలు నామా వేమకుమార్, జబీబుల్లా, మూలి వేణుగోపాల్‌రెడ్డి, గిరి, కొండయ్య, పాల్గొన్నారు.

కనీస వేతనాలు చెల్లించాలని ఆందోళన

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐటీయూసీ కార్మికులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, సమ్మె కాలంలో ఒప్పందాలు అమలు చేయాలని కోరుతూ శుక్రవారం కడప కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు కేసీ బాదుల్లా మాట్లాడుతూ... 36వ జీవో ప్రకారం ఇంజినీరింగ్, పార్కు కూలీలు, ఆఫీస్ సిబ్బంది, టౌన్‌ప్లానింగ్ సిబ్బందికి కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలన్నారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి మద్దిలేటి, నాయకులు నరసింహులు, తారకరామారావు, సుబ్బరాయుడు, చంద్ర, జాన్, జనార్దన్, రాజశేఖర్, వెంకటాద్రి పాల్గొన్నారు.

వాసవీమాతా నమోస్తుతే

చెన్నూరులో శాకంబరిగా..

కడప అమ్మవారిశాలలో పూజల్లో పాల్గొన్న మహిళలు... విశేష అలంకరణలో వాసవీ మాత

వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పండ్లు, కూరగాయలతో విశేషంగా అలంకరించారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

\- న్యూస్‌టుడే బృందం

పులివెందులలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో.. ⟷ వేంపల్లెలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

కమలాపురం, న్యూస్‌టుడే : ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా జాతీయ మహాసభలు జరుగుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. శుక్రవారం స్థానిక షాదీఖానాలో నిర్వహించిన ఏరియా మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22 నుంచి 24 వరకు బద్వేలులో, ఆగస్టు 20 నుంచి 25వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు, సెప్టెంబరు 21 నుంచి 24వరకు చండీగఢ్‌లో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగసుబ్బారెడ్డి, గుంటి వేణుగోపాల్, ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వెల్లటూరు సొసైటీ అధ్యక్షుడిగా సురేంద్రారెడ్డి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: వెల్లటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా పాతసంగటిపల్లెకు చెందిన సురేంద్రారెడ్డి, సభ్యులుగా పాలేటి, పుష్పరాజ్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా శుక్రవారం వల్లూరు మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లెలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎల్‌డీవో విజయలక్ష్మి

లింగాల, న్యూస్‌టుడే: మండల పరిషత్తు పరిధిలో 15వ ఆర్థికసంఘం నిధులు దుర్వినియోగం కావడంతో డీఎల్‌డీవో విజయలక్ష్మి శుక్రవారం విచారణ చేపట్టారు. మండలానికి రూ. 75లక్షలు 15వ ఆర్థికసంఘం నిధులు మంజూరయ్యాయి. ఇందులో రూ. 45లక్షలకు పనులకు సరైన పత్రాలు లేక పోవడంతో అప్పటి ఎంపీడీవోలకు నోటీసులు జారీచేసి ఎంపీడీవో కార్యాలయంలో విచారణ చేపట్టారు.

మాజీ సైనికుల సమావేశం రేపు

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే : కడప సీఎస్ఐ పాఠశాల ఆవరణలో ఆదివారం మాజీ సైనికుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రమణయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఉమ్మడి కడప జిల్లాలకు చెందిన మాజీ సైనికులు హాజరుకావాలన్నారు. ఇళ్ల స్థలాల కోసం పత్రాలు తీసుకుని రావాలన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

కార్మికుల సంక్షేమమే ఆర్టీసీ ఈయూ లక్ష్యం

ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న నాయకులు

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులకు అండగా ఉందని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏఆర్. మూర్తి పేర్కొన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సింహపురికాలనీలోని యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు. అనంతరం కేకు కోసి కార్మికులు, ఉద్యోగులకు కేకులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంప్లాయిస్ యూనియన్ అనేక పోరాటాలు చేసి ఎన్నో సమస్యలను పరిష్కరించిందన్నారు. నాయకులు రఘురామ్‌గౌడ్, బాలవెంకటేష్ పాల్గొన్నారు.

● ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ విజయాలకు చిరునామా అని ఆర్టీసీ ఈయూ జోనల్ అధ్యక్షుడు కెకె. కుమార్ పేర్కొన్నారు. ఆర్టీసీ ఈయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కడప శివారులోని ఆర్టీసీ జోనల్ వర్కుషాపు వద్ద ఈయూ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ఆవిర్భావం నుంచి ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నో విజయాలు సాధించిందని కొనియాడారు. ఈయూ ప్రాంతీయ అధ్యక్షులు రామాంజినేయులు, కార్యదర్శి అంకిరెడ్డి, రవినాయక్, సుబ్బారెడ్డి, సుబ్బయ్య తదితరులున్నారు.

మాట్లాడుతున్న కెకె.కుమార్, చిత్రంలో నాయకులు

ఉదయ్‌పూర్ ఫైల్స్ సినిమా నిలిపివేయాలని వినతి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ఓ మతాన్ని చెడుగా చూపించేలా ఉన్న ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రాన్ని తక్షణమే నిలిపేయాలని పీసీసీ కార్యదర్శి పఠాన్ మహ్మద్ అలీఖాన్ శుక్రవారం జేసీ అదితిసింగ్‌కు వినతి పత్రం అందించారు. కడప కలెక్టరేట్‌లో జేసీని కలిసిన కాంగ్రెస్ నాయకులు సినిమాలోని పలు అంశాలను వివరించారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సినిమాను నిలిపేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహ్మతుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ వర్గీకరణకు డిమాండ్

అరవిందనగర్ (కడప) : ఎస్టీ వర్గీకరణకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నామని గిరిజనాభివృద్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కడపలోని సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తరహాలో ఎస్టీ వర్గీకరణ కూడా చేయాలన్నారు. ఎరుకల, యానాది వర్గాలకు చెందినవారు నిరుపేదలుగా, విద్యార్థులు కూలీలుగా మారుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎస్టీ వర్గీకరణ చేపట్టాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, నాయకులు శ్రీనివాసులు, సిద్దు, ఈశ్వర్, నాగేంద్ర, దామోదర్, మల్లికార్జున పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ర్యాలీలో పాల్గొన్న వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది

వేంపల్లెలో ర్యాలీలో వైద్యాధికారి పృథ్వీకుమార్‌రెడ్డి, వైద్య సిబ్బంది

కడప వైద్యం, న్యూస్‌టుడే : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆ శాఖ జిల్లా కార్యాలయం నుంచి ఐటీఐ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జనాభా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. బాల్యవివాహాలతో కలిగే నష్టాలు, శిశు మరణాలకు కారణాలు, లింగ నిష్పత్తి ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఉమామహేశ్వరరావు, డీఐఓ శశిభూషణం పాల్గొన్నారు.

వేంపల్లె : మండలంలో ప్రపంచ జనాభా సందర్భంగా శుక్రవారం తాళ్లపల్లె వైద్యాధికారి నేతృత్వంలో వైద్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక జనాభా అనర్థాలకు మూలమన్నారు. వైద్యాధికారులు సుభాషిణి, శాంతి, నిహారిక, సీహెచ్‌వో వెంకటరత్నం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీవున్నిసాబేగం, ఎంపీహెచ్‌ఈవో ఫక్రుద్దీన్, సూపర్‌వైజర్ అరుణాదేవి, తదితరులు పాల్గొన్నారు.

పసుపు, అరటి పంటలపై రైతులకు అవగాహన

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో రైతులకు పసుపు, అరటి పంటలపై శాస్త్రవేత్తలు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కడప జిల్లాలో పండించే అరటి పంటకు దేశ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఈశ్వర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శిల్పకళ అన్నారు. మండలంలోని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘాలకు సమగ్ర పోషక యాజమాన్యంపై శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు భాగవతప్రియ, లీలావతి పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

In the Court of the Hon'ble 7th Addl. District Judge, Kadapa

E.P : 24/2015 / O.S : 37/2014

K.Prabhakar Reddy having died his L.Rs K.Vasantha and 2 others - **D.Hrs**

Vs

K.Cheppal Reddy - **J.Dr**

Sale Notice

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా! D.Hrs, J.Dr పై పైన తెలిపిన E.P. డిక్రీ అమౌంట్ రికవరి కొరకు దాఖలు చేసినారు. పై E.P. లోని ఆస్తిని వేలం వేయుటకు కోర్టు వారు ఆర్డర్ ఇచ్చి వున్నారు. సదరు ఆస్తిని వేలంవేయుటకు Sale Notice order చేసి వున్నారు. E.P. లోని ఆస్తిని రాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో **26-07-2025**వ తేదీన ఉదయం 10.30 గం॥లకు వేలం జరుగుతుంది. కాబట్టి ఆసక్తి కలవారు ఎవరైనా పాల్గొనవచ్చును.

Schedule

Agriculture Land situate at Guduru Grama Polam Village fields, Y.S.R. District, Sy. No. 292 an extent of Ac.0.13 Cents and Sy. No. 310/A and 310/B an extent of Ac. 0.17 Cents both Sy. Nos continuous plot an extent of Ac. 1.30 Cents out of Ac. 0.35 Cents.

Bounded by : East : Road, **West** : Suram Subbaiah, **North** : Land of Ismail and panta kalva, **South** : Land of Anitha in the same survey number.

Market Value : Rs. 30,00,000/-

By the Court order

C.SUBBA REDDY, Advocate for D.Hr